THE LARGEST CIRCULATED TELUGU DAILY

RIVI. No. M. 3938.
HRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 133
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
7-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పి. యస్. పి. కార్యదర్శి పదవికి లోహియా రాజీనామా?

హిండోర్, జూన్ 5—ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి డాక్టర్ రామమనోహర్ లోహియా ఆ పదవికి రాజీనామా నిచ్చినట్టు తెలుస్తున్నది. (యు. పి. ఐ.)

కడప-కర్నూలు కాలువ అభివృద్ధి - రాష్ట్ర ప్రభుత్వం స్కీమును కేంద్రం ఆమోదించవచ్చు

సిద్ధేశ్వరం ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని జరిగిన విజ్ఞాపనల పరిశీలన తర్వాత ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ వైఖరి

కె. సి. కెనాల్‌ను వెడల్పుచేస్తే సిద్ధేశ్వరం ఆనకట్ట ఎత్తు 120 అడుగులకు మించనక్కర్లేదట

కర్నూలు, జూన్ 5— కడప-కర్నూలు కాలువ అభివృద్ధికి 3 కోట్ల 90 లక్షల ఖర్చుతో ఆంధ్ర ప్రభుత్వం తయారుచేసిన స్కీమును కేంద్ర ప్రభుత్వం ఆమోదించ వచ్చునని ఇక్కడి సూచనలను బట్టి తెలుస్తున్నది.

ఇండియా ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ నేడు సుంకేశుల ఆనకట్టవద్దకు వెళ్ళి కడప-కర్నూలు కాలువ అభివృద్ధికి తయారు చేయబడిన స్కీమును గురించి స్వయంగా అన్ని విషయాలు తెలుసుకున్నారు.

తుంగభద్ర నదినుంచి సుంకేశుల ఆనకట్ట వద్ద ప్రారంభమయ్యే ఈ కాలువను స్వయంగా శ్రీ దేశముఖ్ సందర్శించారు. ఆయన వెంట శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ యం. వెంకటకృష్ణయ్యర్, జిల్లా కలెక్టర్ సయ్యద్ అహమ్మద్ ఖాన్ సుంకేశుల వెళ్ళి వచ్చారు. వీరికంటె ముందుగానే ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథం, ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ డి సంజీవయ్యగారలు సుంకేశుల వెళ్ళి అక్కడ దేశముఖ్ దంపతులకు స్వాగత మిచ్చారు. ఆనకట్ట ప్రాంతాన్ని చూసింతరువాత ఆనకట్టను అభివృద్ధి చేయదలచినట్టైతే తయారు చేయబడిన ప్రతిపాదనలలో సాంకేతిక వివరాలను ఇండియా ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్‌కు చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యరుగారు వివరించారు

ఆనకట్ట ఎత్తును పెంచాలని, మూడడుగుల ఎత్తుగల ఆటోమేటిక్ షట్లర్లను పెట్టాలని, కాలువ మొదటి 72 మైళ్ళవరకు 90 అడుగుల వెడల్పు వుండేటట్టుగా పెంచాలని ఈ ప్రతిపాదనలలో సూచించబడిన విషయాలు అన్నీ చిత్రపటాలతో ఇండియా మంత్రికి వివరించారు. నీరు వెలిసిపోకుండా కట్టలపై దేవదారు వృక్షాలను నాటాలనికూడా ఇందులో ప్రతిపాదించబడింది. ఈ అభివృద్ధి కార్యక్రమమంతా పూర్తియైన పిమ్మట అదనంగా మూడులక్షల ఎకరాలు సాగుకాగలవని, ఇప్పుడు 72 వేల ఎకరాలు మాత్రమే సాగవుతున్నవనికూడా శ్రీ దేశముఖ్‌కు వివరించబడింది

ఈ అభివృద్ధి కార్యక్రమాలకు 3 కోట్ల 90 లక్షలు ఖర్చుకాగలవని అంచనావేయబడింది.

ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే, సిద్ధేశ్వరం ఆనకట్ట ఎత్తు 120 అడుగులకే పరిమితంచేసి, ఆ విధంగా హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్రాలలో కలిసి 50 వేల ఎకరాలు మునిగిపోవలసిన అవసరంలేకుండా చేయవచ్చునని, సిద్ధేశ్వరం ప్రాజెక్టు ఖర్చు తగ్గిపోగలదని చెప్పారు,

ఆదిలో పడవల రవాణాకు ఇరిగేషన్ వసతులకు వీలుగా ఈ కాలువ త్రవ్వబడింది కాని, ఇప్పుడు 75 మైళ్ళదూరంవరకే పడవలు నడుస్తున్నవి. మొత్తం కాల్వ పొడవు 193 మైళ్ళు వెనుకబడిన ప్రాంతాల, కరువు ప్రాంతాల అభివృద్ధికిగాను ఆంధ్ర ప్రభుత్వం తయారుచేసి, కేంద్రానికి పంపిన మధ్యరకం స్కీములు ఇరవైఎనిమిదింటిలోను కడప-కర్నూలు కాలువ అభివృద్ధి స్కీము ఒకటి ఈ ఇరవై ఎనిమిదింటిలోను 17 స్కీములను మాత్రమే కేంద్రం ఆమోదించింది. పంచవర్ష ప్రణాళికకింద కేటాయించబడిన 40 కోట్ల రూపాయల పరిధిలోను ఆంధ్ర

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్ర ప్రభుత్వంపై విశ్వాస రాహిత్య ప్రతిపాదన

సమర్థించడానికి కె. ఎల్. పి. సంసిద్ధత

గుంటూరు, జూన్ 5— ఆంధ్ర అసెంబ్లీ కృషికార్ లోక్‌పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు నేడిక్కడ యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి ఇంటర్వ్యూ చేయగా మద్యనిషేధ సమస్యపై అసెంబ్లీ చేసిన నిర్ణయాన్ని ఆంధ్ర ప్రభుత్వం అమలు జరపని యెడల దానిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఎవరు ప్రతిపాదించినా తమ పార్టీ తప్పక సమర్థించగలదన్నారు.

రాజమూర్తి కమిటీ నివేదికను అమలు జరపాలని అసెంబ్లీ నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే.

ఫ్రెంచి-ఇండియాను అగ్రరాజ్యాలకు పారిస్ అమ్మివేయనున్నదా?

-లీనీకరణ కాంగ్రెసు కార్యదర్శి సూచన

పుదుచ్చేరి, జూన్ 6— పుదుచ్చేరిని, ఇతర ఫ్రెంచి స్థావరాలను "తనకంటె పెద్ద రాజ్యాలకు" ఫ్రాన్సు అమ్మదలచిందని, పారిస్ సంప్రదింపులు విఫలంకావడానికి అదే కారణమని నేడు ఫ్రెంచి ఇండియా కేంద్ర లీనీకరణ కాంగ్రెస్ కార్యదర్శి, న్యాయవాది సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ ఎన్. పెరుమాళ్ ఆరోపించారు.

ఇండియాలోని ఈ స్థావరాలవల్ల ఫ్రాన్సుకు ఆర్థికంగా నష్టమేగాని లాభం లేదని, ఆ పరిస్థితిలో వీటిని విడిచిపెట్టడానికి ఫ్రాన్సు అంగీకరించడం లేదంటే అందుకు వేరే కారణాలు, స్వార్థంవుండి వుండాలని శ్రీ పెరుమాళ్ ప్రకటించారు యుద్ధ సమయంలో ఏదో అగ్రరాజ్యానికి వీటిని మిలిటరీ స్థావరాలుగా అమ్మివేసే వుద్దేశం ఫ్రాన్సుకు వుండి వుండాలన్నారు

పారిస్ సంప్రతింపులు విఫలమైనందుకు విచారాన్ని ప్రకటిస్తూ, ఇక్కడ ఈ స్థావరాలలోని ప్రజోద్యమాన్ని అడుగులోకి తొక్కటానికే వ్యవధికోసమే ఫ్రాన్సు ఈ నాటకమాడినట్లు కనిపిస్తున్నదని, అదే ఫ్రాన్సు వుద్దేశమైతే, అది పొరపడిందని, ఈ స్థావరాలు ఇండియాలో లీనమయ్యేవరకు ఫ్రెంచి ఇండియా ప్రజలు నిద్రపోరని ఆయన ఉద్ఘాటించారు.

ఫ్రెంచి పోలీసు బలం పెంపుదల

ఇక్కడికి 12 మైళ్ళదూరంలోవున్న బాహూర్ కమ్యూన్‌లో లోగడ ఫ్రెంచి పోలీసుల బలం 30 నుంచి 200 కు పెంచబడిందని. ప్రజోద్యమాన్ని అణచివెయ్యడానికే అక్కడ పోలీసుల సంఖ్య హెచ్చించబడిందని తెలుస్తున్నది

ఫ్రెంచి ఇండియా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్ శివరత్నం నేడు ఒక ప్రకటన చేస్తూ, గౌరవంగా వైదొలగడానికి ఇండియా ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని కూడ ఫ్రాన్సు జారవిడుచుకొన్నదని, ఇక ఫ్రెంచి అధికారానికి ప్రజలే స్వస్తి చెప్పవలసివున్నదని, అందుకు ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు రావాలని ఉద్బోధించారు

"పోలీసుశాఖ విషయంలో రాజీలేదు"

పారిస్, జూన్ 5—ప్రస్తుతం ఫ్రెంచి ఇండియాలోవున్న పరిస్థితి దృష్ట్యా అక్కడ పోలీసుశాఖ, ఇతర ముఖ్యశాఖలు ఇండియా ప్రభుత్వం చేతులో వుండవలసిన అవసరం కలదని నేటిరాత్రి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఇండియా ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ ఆర్. కె నెహ్రూ పేర్కొన్నారు.

ఇతర ఏ శాఖ విషయంలోనైనా రాజీపడగలమేగాని, పోలీసుశాఖ విషయంలో రాజీకి తావులేదని ఆయన స్పష్టపరిచారు

ఇండియా ప్రభుత్వాధికారులు (ఉమ్మడి పరిపాలనా పద్ధతిలో) ఏవో కొన్ని మామూలు అప్రధాన శాఖలను నిర్వహించాలని, లేక ఫ్రెంచి పరిపాలనకు సలహాదారులుగా వుండవచ్చునని ఫ్రాన్సు సూచించిందని, ఇందుకు ఇండియా అంగీకరించలేదని ఆయన అన్నారు. ప్రజాపక్షంచే నిరసించబడ్డ విదేశీ పరిపాలనకు ఇండియా సలహాదారుగా వుండజాలదన్నారు ఫ్రెంచి అధికారులకు ఇండియా ప్రభుత్వాధికారులు లొంగి వుండజాలరన్నారు.

ఈ విధంగా ఈ సంప్రతింపులు విఫలమైనాయని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు వాస్తవ పరిస్థితులను, ప్రజల కోరికలను గుర్తించకుండా ఒక పక్షం కేవలం చట్టాన్నే పట్టుకొని ప్రేలాడడం కారణంగా ఈ సంప్రదింపులు విఫలమైనాయన్నారు.

లీనీకరణోద్యమ నాయకుని వ్యాఖ్య

కారైక్కాల్, జూన్ 5— ఇండియాలోని ఫ్రెంచి స్థావరాల భవిష్యంపై పారిస్‌లో జరిగిన సంప్రతింపులు విఫలం కావడం మిక్కిలి శోచనీయమని తెలుపుతూ లీనీకరణోద్యమ సంఘం ప్రధాన కార్యదర్శి మిస్టర్ లియాన్ సెయింట్ జీన్ తమ భూభాగాలపై విదేశీయులపరిపాలనను ఫ్రెంచి ఇండియా ప్రజలు, ఇండియన్ యూనియన్ కూడా ఎంతమాత్రం సహింపజాలరని నేడిక్కడ పునరుద్ఘాటించారు

(మిగతా 2 వ పేజీలో)

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో బీద ప్రాంతాలకు ప్రాధాన్యం

-శ్రీ చింతామణి దేశముఖ్ వివరణ

కర్నూలు, జూన్ 6— దేశంలోని పేద ప్రాంతాలు ఉపేక్షించబడే ప్రమాదం జరక్కుండా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తగు జాగ్రత్తలు తీసుకోబడగలవని నేడు నందికొట్కూరులో గాంధీ మెమోరియల్ హైస్కూలు కొత్త బ్లాకుకు శంకుస్థాపన చేస్తూ ఇండియా ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ వెల్లడించారు.

నందికొట్కూరు కర్నూలుకు 17 మైళ్ళ దూరంలో వుంది.

ఇంతవరకు ఆహారోత్పత్తికి ప్రాధాన్యత ఇచ్చి, దాని అభివృద్ధికి శక్తి సామర్థ్యాలన్నిటిని కేంద్రీకరించిన ప్లానింగ్ కమిషన్ ఇక కరువు కోరలలో బాధపడే ప్రాంతాల (రాయలసీమ వంటి ప్రాంతాల) అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ దేశముఖ్ అన్నారు.

సిద్ధేశ్వరంవంటి ప్రాజెక్టులను నిర్మించాలన్న కోరికను గురించి, "ఇది రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన విషయము, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లానింగ్ కమిషన్ ముందు తమ ప్రతిపాదనలను పెట్టవలసివున్నదని ఆయన అన్నారు. ఆ ప్రతిపాదనలన్నిటిని దగ్గర పెట్టుకొని విదేశాలనుంచి మనకు ఎంత సహాయము లభించగలదో చూచుకొని దేశం మొత్తానికి ప్లానింగ్ కమిషన్ ఒక ప్రణాళిక పరిమాణం తయారుచేస్తుందన్నారు.

ఆ తర్వాత ప్రతిరాష్ట్రం అవసరాలను, ఆ రాష్ట్రం సమకూర్చుకోగల శక్తి సంపదలను గురించి చర్చించి, ఆ దృష్టితో ప్రణాళిక సమగ్రరూపాన్ని ప్లానింగ్ కమిషన్ తయారు చేస్తుందన్నారు ప్రణాళిక విభజనకు ఇంతకు మించిన వేరే పద్ధతిని ప్లానింగ్ కమిషన్ సూచించగలదని తానుభావించడం లేదన్నారు కాగా, మొత్తంమీద ప్రణాళిక ఏ రాష్ట్రంలో నిర్వహించబడే భాగం ఆ రాష్ట్రం శక్తి సామర్థ్యాలమీద ఆధారపడి వుంటుందన్నారు.

ఈ పరిస్థితిలో వెనుకబడ్డ ప్రాంతాలు ఉపేక్షించబడే ప్రమాదం లేదా అని అడగవచ్చునని, ఈ విషయంలో ప్లానింగ్ కమిషన్ తగు జాగ్రత్తలు తీసుకోగలదనడంలో తనకు అనుమానం ఏమీ లేదని ఆయన అన్నారు.

ఆంధ్రవంటి క్రొత్త రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు అయినా కేంద్ర సహాయంతోనే జరగవలసి వుంటుందని, కేంద్ర సహాయం అప్పు రూపంలో వుంటుందని ఏ రాష్ట్రం విషయంలోనైనా, అది ఎంతకోని ప్రాజెక్టు నిర్మాణం కోసం దానిపై అప్పును రుద్దడం ప్రోత్సాహనం కాదని శ్రీ దేశముఖ్ అన్నారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు విదేశ ధనసహాయం ఎక్కువగా లభించకపోవచ్చునన్నారు

ఆగ్నేయ ఆసియా రక్షణపై వాషింగ్టన్ చర్చలు

ఫలప్రదంగా కొనసాగుతున్నవట

వాషింగ్టన్, జూన్ 4—ఆగ్నేయ ఆసియా రక్షణను గురించి ఇక్కడ సమావేశం జరుపుతున్న అయిదు రాజ్యాల సైనిక నాయకుల చర్చలు 'ఫలప్రదం'గా కొనసాగుతున్నట్లు అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది

వచ్చేసంవత్సరం టర్కీకి ఇతోధికంగా అమెరికా మిలిటరీ సహాయం

వాషింగ్టన్, జూన్ 6— టర్కీకి వచ్చే సంవత్సరం ఇతోధికంగా సైనిక సహాయాన్ని వాగ్దానం చేస్తూ, ఇప్పుడు ఆమోదించబడివున్న 50,00 లక్షల డాలర్ల మిలిటరీ సామాగ్రిని అత్యంత త్వరితంగా రవాణా చేయగలనని టర్కీకి నేడు అమెరికా హామీనిచ్చింది.

వాషింగ్టన్‌లో టర్కీ ప్రధాని ఎడ్నాన్ మెండెరెస్ జరిపిన సంప్రతింపులపై వెలువడిన సమష్టి ప్రకటనలో ఈ విషయం వెల్లడించబడింది టర్కీ ప్రధాని నేడే వాషింగ్టన్ నుంచి బయలుదేరి వెళ్లారు.

ఇప్పుడు అమలులోవున్న పరస్పర రక్షణ సంధికింద వచ్చే ఏడు టర్కీకి ఆర్థిక సహాయానికి తగు ఏర్పాట్లు చేయవలసిందిగా కూడా అమెరికన్ కాంగ్రెసును అర్థించబడినట్టు కూడా ఈ ప్రకటనలో వివరించబడింది

1955 ఆర్థిక సంవత్సరానికిమించి అమెరికా తరపున ఆర్థిక సైనిక సహాయాలకు ఎలాంటి వాగ్దానాలుచేసే అధికారం లేకపోయినప్పటికీ టర్కీ అవసరాలను గుర్తించి రెండు దేశాల లక్ష్యాల సాధనకు అనుగుణమైన చర్యలు తీసుకొనవలెనని కూడా నిర్ణయించబడినట్టు వివరించబడింది

వ్యవసాయ పరికరాల ఉత్పత్తి సంస్థ

అంకారా, జూన్ 6—వ్యవసాయ పరికరాల ఉత్పత్తికై 100 లక్షల డాలర్ల పెట్టుబడితో జాయింట్ టర్కో-అమెరికన్ కంపెనీని స్థాపించడానికి అమెరికా పెట్టుబడుల సంస్థకు, టర్కీ ప్రభుత్వానికి నేడు ఒడంబడిక జరిగింది.

ఈ కంపెనీ ఉత్పత్తిచేసే పరికరాలవల్ల అయిదేండ్లలో టర్కీ స్వయం సమృద్ధం కాగలదని అంచనా వేయబడింది.

'అవసరమైతే మార్షల్ లా'

కల్లోలం కలిగిస్తే పరిశ్రమలను మూసివేస్తానని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ హెచ్చరిక

ఢాకా, జూన్ 6— కమ్యూనిస్టులను నాశనం చేయడానికి తూర్పు పాకిస్తాన్‌లోని పరిశ్రమలలో కార్మికుల వివాదం నివారించడానికి తను తీవ్ర చర్యలు తీసుకుంటానని తూర్పు బెంగాలీ గవర్నర్ మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో హెచ్చరించాడు.

ఆహార, వాణిజ్యాభివృద్ధి రంగాలలో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధపరచడంకోసం వచ్చేవారం కరాచీనుంచి నిపుణులు ఢాకాకు వస్తున్నారని ఆయన తెలిపాడు వీరు ఈ నెల మధ్యన నివేదికను అందజేస్తారని, అది అంగీకరించబడగానే అమలు కాగలదని గవర్నర్ తెలిపాడు. ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"తూర్పు పాకిస్తాన్ నేడు ప్రశాంతంగా వుంది కాని, ఏ జిల్లాలో నన్నా కల్లోలం ఏర్పడితే మాత్రం మార్షల్ లా విధించడానికి కూడా సంకోచించను రాష్ట్రంలో అవసరానికి మించి సైనికులు నియమించబడ్డారు కాని శాంతిభద్రత మొదట సివిల్ అధికారులదే తూర్పు బెంగాల్‌లో 40 వేల మంది పోలీసు లున్నారు.

"రాష్ట్ర పరిపాలనను పునర్నిర్మాణం చేయడం మొదలు ... మేజిస్ట్రేటులకు నైతికబలం తగ్గింది వారు జిల్లాలలో స్వేచ్ఛగా తిరిగే ఏర్పాట్లుచేస్తాను ఇటీవల అల్లరు జరిగిన ఆదంజీ జూట్ మిల్లులో కమ్యూనిస్టులను ఏరి పారవేయడానికి ఒక ప్రత్యేక సంఘం నియమించాను ఐదు వేల మందికి పైగా కార్మికులున్న ప్రతి పరిశ్రమ సంస్థలోను ఇలాంటి సంఘాలు నెలకొల్పబడుతాయి. ఈ పరిశ్రమలన్నీ ప్రభుత్వ రక్షితలుగా ప్రకటించబడుతాయి వీటిలో ఫోటోలుగల ప్యాసులతోనే ప్రవేశించడానికి అనుమతించబడుతుంది.

చిన్న పరిశ్రమలలో కమ్యూనిస్టులైన వారు నియమించబడకుండా చూచే బాధ్యత మేనేజరులది

"కార్మికులకు గృహ వసతి కలిగించడం కోసం సంక్షేమ సంఘాలు ఏర్పాటు చేయబడుతాయి

"ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగంనుంచి ప్రభుత్వంపట్ల భక్తి ప్రపత్తులులేనివారు తొలగించబడుతారు మేజిస్ట్రేట్లకు సర్వాధికారాలివ్వబడుతాయి

"యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం లైసెన్సు రుసుము రద్దుచేయడంవల్ల ప్రభుత్వానికి ఏటా 48 లక్షలు నష్టం కలుగుతుంది దీనివల్ల వరి పండే భూములలో ఎక్కువ జనుము పండించడం జరుగుతుంది జనుము పంట విశేషం కావడంవల్ల జనపనార ధర తగ్గడం, బియ్యం కరువు కావడం తటస్థిస్తుంది"

అవసరమైతే తమ పరిసర భారతరాష్ట్రాల గవర్నర్‌లతో సంప్రతింపులు జరుపుతానని, పశ్చిమ బెంగాల్, అస్సాం గవర్నర్ల నుంచి ఉభయ రాష్ట్రాల ప్రజల సమష్టి సమస్యల పరిష్కారంపట్ల ఇష్టం ప్రకటిస్తూ జవాబులు వచ్చాయని గవర్నర్ మీర్జా ఒక సమాధానంగా అన్నాడు

ఖుల్నా, చంద్రఘోన, ఆదంజీ మిల్లులలో కల్లోలం ఏర్పడడానికి తూర్పు పాకిస్తాన్ నుంచి పెట్టుబడి ఉపసంహరించబడడమే కారణమని అంతర్జాతీయ ద్రవ్యనిధి ఖుల్నాలో పేపర్ మిల్లు నిర్మాణంకోసం అప్పు మంజూరు చేయడానికి నిరాకరించిందని అన్నాడు ఇకమీదట ఏ మిల్లులోనన్నా కల్లోలం ఏర్పడితే దానిని మూసివేయించడానికి జంకనని కూడా గవర్నర్ నొక్కి చెప్పాడు

[మరికొన్ని వార్తలు 2, 6 పేజీలలో]

కొరియా సమస్యా పరిష్కారానికి చైనా, రష్యాల కొత్త పథకాలు

కొత్త మాటలతో పాడిన పాత పాటేనని

యునైటెడ్ స్టేట్స్ తిరస్కృతి

చైనాను సమర్థిస్తూ మొలటాఫ్ చే పంచసూత్ర ప్రణాళిక ప్రతిపాదన

జెనీవా, జూన్ 5— కొరియా సమస్యా పరిష్కారానికి చైనా. రష్యాలు నేటి 19 రాజ్యాల సమావేశంలో కొత్త ప్రతిపాదనలను చేశాయి.

కొన్ని ప్రధాన సమస్యలపై పాశ్చాత్య, కమ్యూనిస్టు రాజ్యాలు ఆమోదిస్తున్న అంశాలు కలవని రెండు దేశాలు అన్నాయి.

అయితే యివి కొత్తరూపం కల్పించబడ్డ పాత ప్రతిపాదనలే అంటూ అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్ తిరస్కరించాడు.

మొత్తంమీద అమెరికా వైఖరితోనే బ్రిటిష్ ప్రతినిధివర్గం ఏకీభవించింది

పరిష్కారం కుదుర్చుకొనడంలో మనం ఎంతమాత్రం నిరాశపడరాదన్న బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ వాక్యాలనే చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై తన ప్రతిపాదనల సందర్భంగా పేర్కొన్నాడు

కొరియాలో యుద్ధవిరమణ పర్యవేక్షణ కార్యాన్ని యిప్పుడు నిర్వహిస్తున్న స్విట్జర్లెండ్, స్వీడన్, పోలెండ్, చెకోస్లోవేకియాలతో ఏర్పడ్డ తటస్థ రాజ్యాల కమిషన్‌వంటి సంస్థనే మొత్తం కొరియాలో ఎన్నికల పర్యవేక్షణకు నియమించాలని చైనీస్ ప్రధాని సూచించాడు

ఈ నాలుగు రాజ్యాల కమీషన్‌నే అందుకు నియమించాలని మిస్టర్ చౌ ఎన్-లై అన్నట్లు ముందు అనుకున్నారు కాని ఒక చైనీస్ ప్రతినిధి "అటువంటి కమిషన్" అనే చైనీస్ ప్రధాని అన్నాడని స్పష్టీకరించాడు

సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ చైనీస్ ప్రతిపాదనను సమర్థిస్తూ ఒక పంచసూత్ర ప్రణాళికను ప్రతిపాదించాడు

మే 13 వ తేదీని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ చేసిన ప్రతిపాదనలు తప్పక పరిశీలించ దగినట్టివన్నారు

కొరియా సమస్యపై సోమవారం జరుగు రహస్య సమావేశం జరపాలన్న సూచనపై ఇంకా ఎట్టి నిర్ణయం జరగలేదని బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు అన్నారు.

ఏ మైనా సోమవారంనాటికి బహిరంగ సమావేశం ఏర్పాటు చెయ్యబడినమాట నిజమని ఒక చైనీస్ ప్రతినిధి అన్నాడు.

కొరియా సమస్యపై చర్చల విరమణకు అమెరికా, దక్షిణ కొరియాలు యత్నించకుండా వారించడంకోసమే రష్యా, చైనాల ప్రతిపాదనలు నిర్దేశించబడినవని నేటి సమావేశానంతరం పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు పేర్కొన్నారు

అయితే మొత్తం కొరియాలో ఎన్నికలపై మితరాజ్యసమితి పర్యవేక్షణకు కమ్యూనిస్టులు అంగీకరించని పక్షంలో సంభాషణలను విరమించడానికి అమెరికా సిద్ధంగా వున్నదని మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్ స్పష్టంగా సూచించాడు.

కొరియా భవిష్యత్ నిర్ణయానికి సంబంధించిన కొన్ని అంశాలను పాశ్చాత్య, కమ్యూనిస్టు ప్రతినిధివర్గాలు ఆమోదించివున్నవని మిస్టర్ చౌ ఎన్-లై అన్నాడు

మొలటాఫ్ పథకం

కొరియాలో శాంతి పరిష్కారానికి వీలుగా 19 రాజ్యాల సమావేశం అయిదు ప్రధాన సూత్రాలను ఆమోదించాలని మిస్టర్ మొలటాఫ్ సూచించాడట.

ఆ సూత్రాలివి:

మొదటిది: సమైక్య స్వతంత్ర ప్రజాస్వామిక రాజ్యంగా కొరియా అవతరణకు వీలుగా మొత్తం కొరియాలో స్వేచ్ఛా ఎన్నికలు జరిపించాలి.

రెండవది. ఈ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లకు అంతా కొరియన్ పక్షాలే వుండగల సంఘాన్ని నియమించాలి

మూడవది. ఎన్నికలకు పూర్వం ఒక నిర్ణీతమైన గడువుకు లోపుగా కొరియానుంచి విదేశ సైన్యాలు ఉపసంహరించబడాలి

నాలుగవది: ఎన్నికల పర్యవేక్షణకు ఒక అంతర్జాతీయ సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలి.

అయిదవది. దూర ప్రాచ్యంలో శాంతిస్థాపనకు అన్ని ఆసక్తిగల రాజ్యాలు కొరియా అభివృద్ధి, సమైక్య సాధనలకు పూచీ [illegible]

ఈ పథకాన్ని ప్రవేశపెట్టడానికి కొరియా సమస్యపై [illegible] చర్చలను మిస్టర్ మొలటాఫ్ కోరాడు

ప్రధాన సూత్రాలపై అంగీకారం కుదిరితే పరిష్కారకృషి సఫలం కాగలదనికూడా మిస్టర్ మొలటాఫ్ అన్నాడు.

కొరియాలో ఎన్నికలు క్రమంగా, న్యాయసమ్మతంగా జరగడానికి వీలులేకుండా ప్రభుత్వంపై ఇంకా ఎక్కువ అధికారాలుగల మరొక సంస్థను ఏర్పాటుచేసే వుద్దేశంతోనే రష్యా, చైనాలు యీ ప్రతిపాదనలను చేసినవని అమెరికన్ ప్రతినిధి వర్గనాయకుడు జనరల్ వాల్టర్ బెడెల్ స్మిత్ అన్నాడు.

కొరియాలో ఎన్నికలపై సమితి పర్యవేక్షణ ప్రతిపాదనపై ప్రపంచరాజ్యాల అభిప్రాయాన్ని మన్నించడానికి అమెరికా సిద్ధపడగలదన్నాడు.

ఎన్నికల నిర్వహణాధికారం అంతా కొరియన్ పక్షాలేగల సంఘానికిచ్చినపుడు అంతర్జాతీయ పరిశీలకసంఘం సాధించగల ప్రయోజనం ఏదీలేదని, కొరియాలో అటువంటి కమిషన్ నియామకంఫలితంగా ఏర్పడ్డదిక్కులను తాము మరువజాలమని ఆయన అన్నాడు

ఒకప్రక్క జెనీవాలో చర్చలు కొనసాగుతున్న సమయంలోనే యుద్ధవిరమణ సంధి షరతులకు పూర్తిగా భిన్నమైన పరిస్థితిలో ఉత్తర కొరియాకు ఆయుధాలు చేరవేయబడుతున్నవని, దీనిని కనిపెట్టాలంటే కమిషన్‌లోని కమ్యూనిస్టు సభ్యులు అంగీకరించరని ఆయన అన్నాడు.

ప్రపంచాధిపత్యానికి కమ్యూనిస్టుల ఎత్తు

సెనేటర్ నోలెండ్ ఆరోపణపై చైనా ఖండన

జెనీవా, జూన్ 5—ప్రపంచాధిపత్యానికై కమ్యూనిస్టులు ఎత్తులు వేస్తున్నారని సూచించే చైనీస్ పథక మిది" అని ఆరోపిస్తూ జూన్ రెండవతేదీని సెనేటర్ విలియం నోలెండ్ చేసిన ప్రకటన పూర్తిగా కల్పితమైనదని, సెనేటర్ నోలెండ్, చైనీస్ నేషనలిస్టు ప్రధాన కేంద్రమైన ఫార్మోజాలోని ఆయన భాగస్వాములు ఏకమై సృష్టించిన దొంగపత్రమని ఒక చైనీస్ ప్రతినిధి నేటిరాత్రి అన్నాడు.

జెనీవా నగరలో అమెరికా ఎదుర్కొంటున్న పరిస్థితుల కనుగుణ్యంగానే యిది కల్పించబడినట్లుకనిపిస్తున్నదని జెనీవాచర్చలు ఫలించకుండా వారించి, ఉద్రిక్త వాతావరణాన్ని నెలకొల్పడానికే యిది ఉద్దేశించబడ్డదనీ కూడా చైనీస్ ప్రతినిధి అన్నాడు:

ఆంధ్రప్రభ

సచిత్ర వార పత్రిక

9-6-54 64 పేజీలు వెల. 4 అ.

ఇందులో

మారని జీవితాలు (కథ) —శ్రీమతి సత్యవతీదేవి
మీ ఆకర్షణ శక్తి — సాముద్రికం—
గాలిలో దీపాలు (కథ) —యస్. ఆర్. నరిడి
జాలి (కథ) —శ్రీ కె. సభా
తమాషా బొమ్మలు, తోటపని —(ప్రమదావనం)
సంయుక్త —(బొమ్మల కథ)
వివేకవతి (బాలప్రభ) —శ్రీ యం. ఎ[illegible]

ఇంకా

వర్ణచిత్రాలు. [illegible], భూమి-సీరియల్, పల్లెపాటలు. గొలుసుకథ, చిత్రప్రభ, బాలప్రభ సీరియల్ మొదలగునవి.

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్,
మద్రాసు-4 — బెంగుళూరు-3

RADIO
COILED COIL LAMPS
FOR BETTER BRIGHTER LIGHTING

మీ ఆనందం కొరకు
నూర్జహాన్ సెంటు
వాడండి
ఎక్కువ రోజులు పరిమళము నిలచును

జ్ఞాపకమున్నదా?
ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వద్దు నెం. 8 కు మీ ఎంట్రీలను పంపారా?
రు 22,500 లకు పైగా గెలవండి.
కడపటి ముగింపు తేదీ: జూన్ 12

1954 జూన్ 7, సోమవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ సప్తమి
సప్తమి తె॥ 3-30 గంటలవరకు
మఖ రా॥ 8-23 గంటలవరకు
వర్జ్యం. ఉ॥ 7-52 నుంచి 9-32 గంటలవరకు
తె॥ 4-52 గంటలనుంచి

అలీఘర్ కొట్లాటలో మందికి గాయాలు

ఆగ్రా, జూన్ 5—నేటిఉదయం ఇక్కడ ఒక దుకాణదారుకు, సరుకు కొనుక్కోడానికి వచ్చిన ఒక వ్యక్తికి మధ్య బిరుసుదర విషయంలో ఏర్పడిన పేచీవచ్చి, అది రెండు మతాలవారి మధ్య కొట్లాటగా పరిణమించడం వల్ల సుమారు 20 మందికి గాయాలు తగిలాయని, కొన్ని దుకాణాలు లూటీ చేయబడ్డాయని తెలుస్తున్నది. కొన్ని దుకాణాలు తగులబెట్ట బడ్డాయట.

ఈ సందర్భంలో అక్కడ 144 సెక్షను అమలుజరుపబడింది సుమారు 40 మంది అరెస్టు చేయబడ్డారు.

తపాలా సంచుల దోపిడీ

ముజఫర్‌పూరి, జూన్ 5— నేటి ఉదయం లక్నో-కథియవార్ ప్యాసింజర్ రైలులోని మెయిల్ వాన్‌లో సాయుధులైన నలుగురు ప్రవేశించి, ఇన్సూర్ కవర్‌లతో సహా అనేక మెయిల్ సంచులను దోచుకొనిపోయారు ఈశాన్య రైల్వేలు నసరాయ్, భగవాన్‌పూర్ స్టేషన్‌ల మధ్య ఈ దోపిడీ జరిగింది ఆర్. యన్ యస్. సార్టర్‌ను వీరు కత్తితో పొడిచినట్టుకూడా తెలుస్తున్నది ఈ సార్టర్ ఇప్పుడు ముజఫర్‌పూర్ ఆసుపత్రిలో చేర్చబడినాడు వాళ్ళు ఏమేమి దోపిడీ చేసిందీ లెక్కలు తేల్చబడుతున్నవి

వివాహమహోత్సవాలు

తిరుపతి, జూన్ 5—కర్నూలులో సుప్రసిద్ధ ఆంధ్ర సంస్కృత పండితులైన శ్రీ రాచర్ల రామచంద్రాచార్యులుగారి కుమార్తె చి॥సౌ॥ అరవిందమ్మకు, శ్రీ చేట్లూరి రామానుజశర్మకు, తాసీల్దారు శ్రీ వై. సి నరసింహాచార్యులు కుమారుడు శ్రీ వై మురళీధర్‌కు, చి॥ సౌ॥ సువర్ణమ్మాళ్‌కు స్థానిక పరకాల మఠంలో నేడు అతి వైభవంగా వివాహం జరిగింది.

ప్రాచ్య పరిశోధనా లయం సంగీతం రీడరు రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, సుప్రసిద్ధ జ్యోతిశ్శాస్త్రజ్ఞులు శ్రీ రాళ్ళపల్లి గోపాలకృష్ణమాచార్యులు, తిరుపతి వెంకటేశ్వర కాలేజి ఫిలాసఫీ ప్రొఫెసర్ శ్రీ కె సి వరదాచార్యులు. ఆర్కియాలాజికల్ శాఖ మైసూరు రేంజి ఇన్‌ఛార్జి ఆఫీసర్ శ్రీ బాణగిరి శ్రీ కృష్ణమాచార్యులు, మధుర త్యాగరాయ కళాశాల సైకాలజీ ప్రొఫెసర్ శ్రీ ఆర్ ఫణీశాయి మున్నగు ప్రముఖులు వివాహానికి వచ్చారు

కృష్ణాజిల్లా పెదకళ్లేపల్లి గ్రామంలో సంగీత సారస్వతోత్సవ మహోత్సవ సభలు ఈ నెల 11, 12, 13 తేదీలలో జరుగుతవి పెక్కుమంది పండితులు, కవులు, గాయకులు, నటకులు సభలలో పాల్గొనగలరని శ్రీ కొడాలి వెంకటరామారావుగారు తెలియజేస్తున్నారు.

వ్యష్టిలో, సమష్టిలో అపూర్వ పరివర్తనం

నైతిక పునరుజ్జీవనోద్యమం సాధిస్తున్న ఫలితాల వివరణ

ఫ్రాంక్ బుక్మన్

కాక్స్ (స్విట్జర్లెండ్) జూన్ 4—నేడిక్కడ జరిగిన నైతిక పునరుజ్జీవన వాదుల ప్రపంచ సమావేశంలో మిస్టర్ ఫ్రాంక్ బుక్మన్ మాట్లాడుతూ, నైతిక పునరుజ్జీవనోద్యమంవల్ల వ్యష్టిలో సమష్టిలో అపూర్వ పరివర్తనం కలిగిందని పేర్కొన్నారు తన 76 వ జన్మదినోత్సవం సందర్భాన చేసిన ఈ ప్రసంగంలో ఆయన యింకా యిలా పేర్కొన్నారు:—

"ఈ ప్రసంగం మొరాకోలో సిద్ధం చెయ్యబడింది. తక్కిన ఆఫ్రికా ప్రాంతాల వలెనే మొరాకో కూడా ఆధునిక యుగ సమస్యలను పెక్కింటిని యెదుర్కొంటున్నది. రాజనీతిజ్ఞులను కలవరపరచే ప్రశ్న అక్కడకూడ బయలుదేరింది. మానవుల మధ్య అడ్డుగోడలు లేకుండా చెయ్యడానికి సాధనోపాయం ఏమైనా వున్నదా?

"ఆరు నెలల కిందట యూరపునుంచి దాదాపు 60 మంది ఒక ప్రత్యేక విమానంలో మధ్య ఆఫ్రికాకు చేరుకొన్నారు. వారిలో అనేక దేశాల వారున్నారు. నైతిక పునరుజ్జీవన దళంగా వీరు బయలుదేరి, ఆఫ్రికాలోని పలు ప్రాంతాల వారితో కలిసి ఆఫ్రికా పర్యటనకు పూనుకొన్నారు

కేప్‌టౌన్‌లో ఒక చారిత్రక సంఘటన జరిగింది. వర్ణవివక్షత లేకుండా సిటీ హాల్‌లో నైతిక పునరుజ్జీవ సంఘంవారి ఆధ్వర్యాన జరిగిన సమావేశం గురించి "కేప్‌టైమ్స్" పత్రిక కింది విధంగా ప్రకటించింది:

"ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ యువజన లీగ్ వ్యవస్థాపకుడు, తొలి అధ్యక్షుడు డాక్టర్ విలియమ్ కోమో మాట్లాడుతూ, విప్లవం వల్లనే ఆఫ్రికాకు మోక్షమున్నదని తాను లోగడ విశ్వసిస్తూ వచ్చానని, కిందటి సంవత్సరం ఆసాకాలో నైతిక పునరుజ్జీవన వాదుల సమావేశానికి వెళ్ళినప్పటినుంచీ తనలో పరివర్తనం కలిగిందని పేర్కొన్నారు ఆయన ఆ మాట తెలిపేసరికి హర్షధ్వానాలు మిన్నుముట్టినాయి.

తర్వాత చార్జీ డేనియల్ అనే ఫుట్‌బాల్ ఆటగాడు మాట్లాడుతూ, కొన్ని వ్యతిరేకశక్తులు తమ స్వప్రయోజనం కొరకు జాతి విభేదాలను వినియోగించుకొంటున్నవని, అట్టి విచ్ఛేదక శక్తులను పరిహరించడానికే తాను తన జీవితమంతా కృతనిశ్చయుడైనానని పేర్కొన్నారు.

ఈ ఉభయ వక్తలు కూడా పెద్ద సంచలనం కలిగించారు. ఆఫ్రికాను ఈశ్వర నిర్దిష్టమైన క్రొత్త పద్ధతిలో పునర్నిర్మించడానికి వీరు కృతనిశ్చయులైనారు.

నేటాల్‌లోకూడా యిటువంటి అనుభవమే కలిగింది. వర్గ వివక్షతలేకుండా రెండువేల మంది సిటీహాల్‌లో గుమిగూడారు ఇక్కడ డాక్టర్ కోమో మాట్లాడుతూ యిలా అన్నారు:—

"జాతీయతకంటె ఉన్నతమైన దానిని నేను చూస్తున్నాను ఉదాత్తమైన ఆదర్శం నాకు కనబడుతున్నది. ప్రతిచోట, ప్రతి వ్యక్తికీ అవసరమైన ఆదర్శం కనుకనే అది ఉదాత్తమైనదని చెబుతున్నాను. నా ప్రజలు పురోగమించడానికి యిదే ఉత్తమ మార్గం.

"డర్బన్‌లోని భారతీయులు నైతిక పునరుజ్జీవన దళాన్ని గాంధీ మెమోరియల్‌హాల్‌కు ఆహ్వానించారు భారతీయ సాంస్కృతిక సంఘం కార్యదర్శి ఆ సందర్భంలో వందన సమర్పణ చేస్తూ ఇలా పేర్కొన్నారు:— మేము మా హాల్‌కు గాంధీజీ పేరు మాత్రం పెట్టుకొని సంతృప్తిపడ్డాం, మీరు ఆయన ఆదర్శాలనే మీ హృదయంలో, జీవితంలో ప్రతిష్ఠించుకొన్నారు."

ఆఫ్రికాలోని అన్ని ప్రాంతాల వారు ఇదే అభిప్రాయం ప్రకటించారు నైగీరియాలోని కేంద్ర మంత్రులు. ప్రాంతీయ మంత్రులు, ఇతర నాయకులు కలిసి నైతిక పునరుజ్జీవన దళం వారికి ఆహ్వానం పంపుతూ, నైతికమైన పునాదులపైనే స్వయం పరిపాలనాధికారం కల నైగీరియా ప్రభుత్వం ప్రతిష్ఠింపబడాలని తాము కోరుతున్నట్టు పేర్కొన్నారు

బ్యాంగ్‌కాక్‌లో నైతిక పునరుజ్జీవనవాదుల సమావేశం జరిగినప్పుడు ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా, జపాన్ మున్నగు ప్రాంతాలనుంచి అనేక మంది డెలిగేట్లు వచ్చారు మలయన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ స్పీకర్ ఆ సందర్భంలో మాట్లాడుతూ ఈ నూతనాదర్శంవల్ల సమైక్యం సిద్ధిస్తుందని. ఈ ఆదర్శాన్ని ప్రభుత్వ వ్యవహారాలలో కూడా ప్రతిష్ఠించడానికి తాను ప్రయత్నించగలనని అన్నారు

ఈ ఆదర్శం అన్నిచోట్ల, అందరు వ్యక్తులకుఉపకరించేదే అయినప్పటికీ, ప్రభుత్వంలో వున్నవారు, పరిశ్రమాధిపతులు దీనిని తమ విధానంగా అవలంబిస్తే యింకా ఎక్కువ ఫలితాలు కలుగుతాయి

దక్షిణ భారతంలోని తేయాకు తోటల కార్మికుల ప్రాంతీయ కార్యదర్శి ఈ విధానాన్ని అవలంబించి యిలా పేర్కొన్నారు:— "ఇది నిర్మాణాత్మకమైనది, దీని ప్రభావంవల్ల కార్మికులకు, పరిశ్రమాధిపతులకుకూడా మేలు కలుగుతుంది ఇది ప్రజలలో, సాంఘిక వర్గతులలోనుకూడా పరివర్తనం కలిగిస్తుంది ఇది దేశవిభేదాలకు, జాతివిభేదాలకు, పార్టీవిభేదాలకు అతీతమైనది

"దీనినిబట్టి విభిన్న బందాలమధ్యనే అనుబంధం కల్పించవచ్చునని స్పష్టమౌతున్నది

"నైతిక పునరుజ్జీవనవాదులు రొడీషియాలో "జాన్" అనే నాటకం ప్రదర్శించినప్పుడు కూడా ప్రేక్షకులలో అపూర్వ పరివర్తనం కలిగింది. మధ్యఆఫ్రికా సమాఖ్య ప్రధాని సర్ గాడ్‌ఫ్రే హిగ్గిన్స్ ఆ ప్రదర్శనాన్ని ఎంతో మెచ్చుకొంటూ కేబుల్ పంపాడు

"ఫ్రెంచి సోషలిస్టు పత్రిక "లా ట్రిబ్యున్" కూడా ఈ నాటకాన్ని ప్రశంసించింది ఫ్రెంచి యజమానులు, ఫ్రెంచి కార్మిక నాయకులు కూడా ఈ సందేశాన్ని జర్మనీ, హాలెండ్, ఇటలీ, ఉత్తర ఆఫ్రికాలకు కొనిపోవడం మరింత ఆశ్చర్యకరం.

"మానవులను సమైక్యంచేసే మర్మమేది? అమెరికాలో 50 లక్షలమంది పనివారు గల కార్మికసంస్థను యెదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే బాధ్యత ఆ సంస్థ ఉపాధ్యక్షునిపై పడింది పరివర్తనంద్వారా నే-వ్యక్తిగతంగాను, సాంఘికంగాను, జాతీయ రంగంలోను, అంతర్జాతీయరంగంలోను పరివర్తనం కలిగినప్పుడే ప్రపంచం సమైక్యమౌతుందని ఆయన కార్మికులకు ఉద్బోధించాడు. తర్వాత ఆ యూనియన్ శాఖకు అంతర్జాతీయోద్యోగి అతణ్ణి ఇలా ప్రశ్నించాడు.—"జాన్! గృహజీవితంలోను, యూనియన్‌లోను కలిగిన విభేదాలను ఎలా పరిష్కరించుకోడం?'

అంతట తనలోనే మొదట ఎలా పరివర్తనం కలిగిందో, తను మారినందువల్ల యితరులు కూడా ఎలా మారుతూ వచ్చారో జాన్ వివరించాడు.

ప్రపంచంలో అందరు ముఖ్యంగా పరిశ్రమాధిపతులు, కార్మిక నాయకులు నైతిక పునరుజ్జీవన వాదాల సందేశం విన్నప్పుడే స్పర్థలు అంతరించి,ప్రపంచం ఏకమౌతుంది."

గాంధి మహాత్ముని సద్బోధనలు

నైతిక పునరుజ్జీవన సంఘంలో బొంబాయి మేయర్ వివరణ

కాక్స్ సూ మాంట్రూ (స్విట్జర్లెండ్), జూన్ 4— స్వచ్ఛమైన నిష్కపటత, పావన జీవనము, స్వార్థరాహిత్యము, స్వచ్ఛమైన ప్రేమ అనే నాలుగు నైతిక పునరుజ్జీవన సూత్రాలను జీవితంలో ఆచరణలోపెట్టడం ఎలాగో గాంధిమహాత్ముడు భారతీయులకు నేర్పాడని బొంబాయి మేయరు శ్రీ దయాభాయ్ వి పటేల్ నేడిక్కడ ప్రపంచ నైతిక పునరుజ్జీవన సాధన సంఘములో ప్రసంగిస్తూ వివరించారు.

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం

జరపడానికి కట్జూ సమ్మతి

కర్నూలు, జూన్ 5-ఇండియా ప్రభుత్వం హోంశాఖామంత్రి డాక్టర్ కైలాసనాథ్ కట్జూ జులై 5 తేదీన గుంటూరులో ఆంధ్ర హైకోర్టుకు ప్రారంభోత్సవం జరపడానికి సమ్మతించినట్టు తెలుస్తున్నది ఇందుకు లోగడ ఆంధ్ర ప్రభుత్వం ఆహ్వానం పంపింది

కె. సి. కెనాల్

(1 వ పేజీ తరువాయి)

రాష్ట్రం వంతుకు వచ్చిన అయిదుకోట్ల రూపాయలు ఈ 17 స్కీములకు సరిపోగలవు

ఈ కార్యక్రమానికి కేటాయించబడిన అయిదుకోట్ల రూపాయలలోను దాదాపు నాలుగుకోట్లు ఈ ఒక్క ప్రణాళికకే ఖర్చు కానున్నందున ఇంత మొత్తాన్ని ఈ ఒక్కస్కీముకే ఖర్చు చేయడం సమంజసమా కాదా అన్నవిషయం స్వయంగా విచారించి తెలుకోడానికే శ్రీ దేశ్‌ముఖ్ ఇక్కడికి వచ్చినట్టు తెలుస్తున్నది

ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు కొంతమంది కడప-కర్నూలు కాలువఅభివృద్ధి స్కీము నిలిపివేసి సిద్ధేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించవలసిందని విజ్ఞాపనలు పంపినట్టుకూడా తెలుస్తున్నది

కడప-కర్నూలు కాలువ అభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వం తయారు చేసిన దానిని కేంద్ర ప్రభుత్వంఆమోదించవచ్చునని ఇక్కడి సూచనలవల్ల తెలుస్తున్నది.

ఇక మహమ్మద్ అలీ సర్దుకున్నట్టే!

కరాచీ అభిజ్ఞవర్గాల వ్యాఖ్య

కరాచీ, జూన్ 5—పాకిస్తాన్‌లో చెలరేగిన "టీకప్పు తుపాను" చల్లారింది. ఎలాగయితేనేమి ప్రధాని మహమ్మద్ అలీ తన ఉద్యోగాన్ని మరికొంతకాలం కొనసాగించుకొనే అవకాశం—మరొక క్రొత్త కల్లోలం కలిగేవరకు—కల్పించుకున్నాడు దీనితో ఈయన సహచరులైన మరి యిద్దరు మంత్రులు సర్ జఫ్రుల్లా, ముస్తాక్ అలీ గుర్మానీ కూడా కొంత హాయిగా ఊపిరి తీసుకున్నారు వీరిద్దరినీ తొలగించాలని, ముస్లింలీగ్ వారే రెండునెలలుగా ఆందోళన జరుపుతుండడం "ఆంధ్రప్రభ" పాఠకులకువిదితమే

ఈ తుపాను పశ్చిమ పాకిస్తాన్‌లో తూర్పు పాకిస్తాన్‌లో జరిగినంత తీవ్రంగా జరుగలేదు సింధు రాష్ట్రంలో గవర్నర్ ముగ్గురు ఎదురుతిరిగిన మంత్రులను బర్తరఫ్ చేయడంవల్ల ముఖ్యమంత్రి పీర్జాదా అబ్దుస్సత్తార్‌కు లాభమే కలిగింది. ఎదురుతిరిగిన ఈ ముగ్గురు విశ్రాంతికోసం యూరోపుకు వెళ్లారు. దీనితో పీర్జాదా ప్రతిపక్షం నడుము విరిగి చల్లబడింది బర్తరఫ్ చేయబడిన మంత్రులలో ఒకరైన రషీదీ యూరోప్ నుంచి తిరిగివచ్చిన తర్వాత తన పాతపత్రిక "ఈస్టర్న్ ఎక్స్‌ప్రెస్"కు సంపాదకుడుగా పనిచేస్తాడట పీర్ పగారో ఇవింక రాజకీయాలలో జోక్యం చేసుకోనని ప్రభుత్వానికి మాటయిచ్చాడు.

"పీర్‌సాహెబ్" (మతగురువు)లు ఇద్దరూ రాజకీయ రంగంనుంచి వైదొలగడంతో పీర్జాదా (పిల్ల పీర్‌జాదా) తన ముఖ్య మంత్రి పదవిని నిరాఘాటంగా అనుభవించే అవకాశం కలిగింది.

ఇక పశ్చిమ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ముంతాజ్ అలీ దౌల్తానా పంజాబ్ అల్లర్ల దర్యాప్తు సంఘం నివేదిక ఆధారంగా తనపై గవర్నర్ జనరల్ చేసిన ఆరోపణనుంచి విడివడడానికి ఫెడరల్ కోర్టులో పెనగులాడుతున్నాడు

కరాచీ చీఫ్ కమిషనర్ అబు తాలిబ్ నక్వీ లోగడ రక్షణశాఖ జాయింట్ సెక్రటరీగా పనిచేసినవాడు గనుక, తూర్పు పాకిస్తాన్ గవర్నర్ ఇస్కందర్ మీర్జాలాగే సింధులో ఒకే విధమైన చర్యలు తీసుకుంటున్నాడని తోస్తున్నది ఇటీవల దాదాపు 15 మంది కమ్యూనిస్టులను ముందు జాగ్రత్తకోసం అరెస్టుచేయడంబట్టి ఈయన మీర్జా దారిలో నడుస్తున్నాడని ఊహించుకోవచ్చు.

గవర్నర్-జనరలేమో అబోటాబాద్ సమీపంలోని వేసవి విశ్రాంతి భవనంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ప్రధాని మహమ్మద్ అలీ ఈ నెల 9 వ తేదీన టర్కీ వెళుతున్నాడు కేంద్ర ప్రభుత్వం మంత్రులలో ఎక్కువ మంది పర్యటనలో వున్నారు రాజ్యాంగ పరిషత్తు సభ్యులు కూడా కొందరు ఇళ్ళకు, మరికొందరు మర్రే కొండలకు విశ్రాంతికోసం వెళ్లారు పార్లమెంటరీ కార్యక్రమం, రాజ్యాంగ రచన తిరిగి ఈ నెల 19 వ తేదీనుంచి ప్రారంభం కాగలదు.

తూర్పుపాకిస్తాన్‌లో ఇటీవలి ప్రళయాంతక పరిస్థితిని చూచి, ముగ్గురు నాయకులు రాజకీయ రంగంలో లేకపోవడాన్నిబట్టి-సుహ్రావర్దీ చికిత్స నిమిత్తం జ్యూరిచ్‌కి వెళ్ళారు. భాషానీ శాంతి మహాసభలో పాల్గొనడంకోసం తూర్పు బెర్లిను కు వెళ్లాడు. ఫజ్ లుల్ హక్ తన ఇల్లుకదిలి క్రొత్తగాలికోసం ఎదురుచూస్తున్నాడు. రెండవరకం నాయకులు కొందరు జెయిలులో నున్నావుండడం సంభవిస్తున్నది లేక అజ్ఞాతవాసంలో వుండరాదన్న సంభవిస్తున్నది.

వస్తుతానికి తూర్పు పాకిస్తాన్ ప్రశాంతంగా వుంది కాని శాంతంగా వుండివుండిగాని రగుల్కొందనేది అందరికీ తెలిసిన విషయమే. ఒక్కటి మాత్రం స్పష్టం ఫజ్‌లుల్ హక్ భవితవ్యం మాత్రం ఇక శాశ్వతంగా ధ్వంసమైనట్టే. యునైటెడ్ ఫ్రంట్ క్రొత్త నాయకుని ఎన్నుకోవాలి దీనికోసం సంతింపులు కొనసాగుతున్నాయి ఈసారి చాల గంభీరమైనవాణ్ణి విశేష రాజకీయానుభవం అపార త్యాగంచేసిన వాణ్ణి ఎన్నుకోవలసివుంది

సుహ్రావర్దీ ప్రకటన

అవామీలీగ్ నాయకుడు హెచ్ సుహ్రావర్దీ చికిత్సనిమిత్తం జ్యూరిచ్‌కు వెళ్ళేముందు కింది విధంగా ప్రకటన చేశాడు:

"తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌లో గవర్నర్ పరిపాలన నెలకొల్పడం వుచితమని భావించడం" అత్యంత విచారకరం ముస్లింలీగ్ ఇటీవల ఎన్నికలలో ఘోర పరాజయం పొందినదానిదృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న చర్య అనుమానించతగిందే ఒక పార్టీ విజయంపొందిన వెంటనే ఈ విధంగా జరగడం తని విని ఎరుగనిది కాదు దీనిని ముస్లింలీగ్‌ను ఓడించిన పార్టీలకు ప్రతికూలంగా వినియోగించుకొనడం జరగకుండా వుందని"

అలా పాకిస్తాన్‌ను అనుగ్రహించాలని ప్రభుత్వం ప్రజలు ఇతోధిక దేశ ప్రాభవానికి, దేశ సమైక్యానికి న్యాయమార్గంలో కృషి చేయాలని కోరుతూ ఆయన తన ప్రకటనను ముగించాడు.

హైదరాబాద్ ముఖ్యమంత్రి

సికిందరాబాద్, జూన్ 5—శరణార్థుల పునరుజ్జీవనశాఖా మంత్రుల సమావేశంలో పాల్గొనడానికై హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు నేడు ఇక్కడినుంచి విమానంలో ఢిల్లీమీదుగా శ్రీనగర్ వెళ్లారు.

ఈ సమావేశం ముగిసిన పిమ్మట ఆయన కొద్దిరోజులు కాశ్మీర్‌లో విశ్రాంతి తీసికొని 25 వ తేదీ ప్రాంతంలో తిరిగివస్తారు.

దేశంలో విద్యావిధానాలను సంస్కరించేందుకై ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన విద్యావిషయక మహాసభకు కాశ్మీర్ సదర్-ఇ-రియాసత్ ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీనగర్‌లో అగ్ని ప్రమాదాలు

వంద దుకాణాలు, ఇళ్లు కాలిపోగా పెక్కు లక్షల ఆస్తినష్టం

శ్రీనగర్, జూన్ 5—నిన్న ఇక్కడ ఘోరమైన అగ్నిప్రమాదం జరిగి, వందకు పైగా దుకాణాలు, ఇళ్ళు కాలిపోయాయి నిప్పును ఆర్పడానికి వందలకొలది సైనికులు, ప్రజలు మిలిషియా దళాలవారు, స్థానిక అగ్నిమాపకదళంవారు రెండు గంటలపాటు పోరాడవలసి వచ్చింది

స్థిరచరాస్తులనష్టం వివరాలు విశ్వసనీయంగా తెలియడంలేదు కాని, కొన్ని లక్షల రూపాయల వరకు వుంటుందని భావించడుతున్నది

ప్రాణనష్టమేమీ కలగలేదు కొన్నియిళ్ళలో విదేశ యాత్రికులుకూడా వున్నారట వారు తమ గదులకు మంటల వేడి తగిలేలోగానే ఖాళీచేసి వెళ్లారు

మంటలను ఆర్పుతున్నప్పుడు అగ్నిమాపకదళాల కార్యకలాపాన్ని తనిఖీచేసిన వారిలో భారత సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ రాజేంద్రసింగ్‌జీ కూడా వున్నారు.

కాశ్మీర్ మంత్రులు, ఏరియా కమాండర్ మేజర్ జనరల్ థాపర్, జమ్ము - కాశ్మీర్ మిలిటరీ కమాండెంట్ బ్రిగేడియర్ బిల్లిమోరియా కూడా హాజరై తగు ఉత్తరువులిచ్చారు

ఈ నిప్పు మొదట జీలం నదిగట్టులోని ఒక పెద్ద భవనంనుంచి అంటుకుని, తక్కిన ఇళ్ళవరునకు వ్యాపించింది ఈ భవనం నది నీటిమట్టానికి దాదాపు 30 అడుగుల ఎత్తుండడంవల్ల అగ్నిమాపక దళాలు పై అంతస్థుకు నీళ్ళు కొట్టడం కష్టమైంది. అందువల్ల నిప్పును ఆర్పడంలో ఆలస్యమైంది.

బొగ్గయిపోయిన దుకాణాలలో అల్లుకపని, కర్రపని, తివాచీలు, పట్టు, దుకాణాలు,తక్కిన దుకాణాలున్నాయి. కొన్ని దుకాణాల నుంచి సరకులు తొలగింపబడ్డాయి. కొన్నిటినుంచి తొలగించడం సాధ్యంకాలేదు నిన్న శుక్రవారం సెలవుకావడంవల్ల దుకాణదారులు దుకాణాలలో లేరుగనుక సరకులు మరొక చోటికి చేరవేయడం సాధ్యంకాలేదు

మరి ముగ్గురు గూర్ఖా పరిషత్ కార్యకర్తల అరెస్టు

ఖట్మండూ, జూన్ 5—నిన్నరాత్రి మరి ముగ్గురు గూర్ఖా పరిషత్ కార్యకర్తలు అరెస్టు చేయబడ్డారు. దీనితో అరెస్టుచేయబడిన కార్యకర్తల సంఖ్య ఏడుకు పెరిగింది.

టిబెట్ పై ఇండియా-చైనా సంధి

ఢిల్లీ అమలుపరుస్తున్న వైనం

న్యూఢిల్లీ, జూన్ 5—టిబెట్‌పై నెలరోజుల క్రిందట చైనాతో తాను చేసుకున్న ఒడంబడికను అమలుపరచడం ఇండియా యిప్పుడు ప్రారంభించింది.

ఈ ఒడంబడికను చైనీస్ ప్రభుత్వం జూన్ మూడవ తేదీని ధ్రువపరచినట్టు ఇక్కడకు చేరిన సమాచారం తెల్పుతున్నది

ఒడంబడికపై సంతకాలు జరిగినందుకు ఆనందసూచకంగా దలైలామా మే 30 వ తేదీని పెద్దవిందు చేశాడు

గ్యాంట్సే, యాటుంగ్‌లలోని ఇండియన్ సైనిక శిబిరాలను మూసివేసి, అక్కడ నిల్పబడివున్న సుమారు నూరుమంది భారత సైనికులను ఉపసంహరింపజేయడానికి భారత ప్రభుత్వం అక్కడకు ఒక సైనికాధికారిని పంపుతున్నది ఈ ఉపసంహరణ కార్యక్రమం మూడు మాసాలలో పూర్తిచేయబడగలదని తెలుస్తున్నది.

టిబెట్‌లో ఇండియా ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న విశ్రాంతిగృహాల అప్పగింత విషయమై పెకింగ్‌లో అప్పుడే సంప్రతింపులు ప్రారంభమైనాయి

టిబెట్‌లో ఇండియా ప్రభుత్వం నిర్వహిస్తున్న తంతి-తపాలా వ్యవస్థను చైనీస్ ప్రభుత్వానికి అప్పగింత పెట్టడానికి ముందు ఆశాఖ వినియోగంలో వున్న వస్తు సామాగ్రుల పట్టికలను తయారు చేయించడానికి ఒక భారత ప్రభుత్వోద్యోగి అప్పుడే అక్కడకు పంపబడ్డాడు.

మానస సరోవరానికి యాత్రలు నిరాఘాటంగా ప్రారంభమైనట్టు టిబెట్ నుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నవి ఇండియా-చైనా ఒడంబడిక ప్రకారం యాత్రికులకు సరిహద్దులోని తనిఖీ స్థావరాలలో ప్రయాణపు పర్మిట్‌లను చైనీస్ అధికారులిస్తారు

టిబెట్‌తో మామూలుగా వాణిజ్యం నెరవుతున్న వర్తకులకు సర్టిఫికెట్లనుమంజూరుచేయవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

ఇండో-చైనాకు క్రొత్త ఫ్రెంచి సైన్యాలు

రవాణాలో సహాయానికి అమెరికాకు అభ్యర్థన

వాషింగ్టన్, జూన్ 5—ఇండో-చైనాకు క్రొత్త సైన్యాలను పంపడంలో సహాయపడవలసిందని ఫ్రాన్సు నేడు అమెరికానుకోరింది.

దియన్ బియన్ ఫూ పతనంలో నష్టపడ్డ సేనలస్థానే క్రొత్త సైన్యాలను పంపడానికి ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించుకొన్న పిదప రవాణా విషయంలో ఫ్రాన్సు తమ సహాయం కోరగలదని అమెరికన్ ప్రభుత్వం అనుకుంటూనే వున్నందున ఈ సూచనకు అమెరికా సమ్మతించడం నిస్సందేహమని యిక్కడి అధికారులు అన్నారు.

ఇండో-చైనాకు తటస్థ రాజ్యాల కమిషన్

ఫ్రాన్సు సూచనకు కోటెలవాలా హర్షం

కొలంబో, జూన్ 5—ఇండో-చైనాలో తటస్థ రాజ్యాల కమిషన్‌కు కొలంబో సభలో పాల్గొన్న ఆసియా రాజ్యాలను ఎన్నుకొనడానికి ఫ్రాన్సు అంగీకరించడం వల్ల లంక ప్రధాని సర్‌జాన్ కోటెలవాలా నేడు హర్షం ప్రకటించాడు

ఇండో-చైనాకు జనరల్ ఎలై పయనం

పారిస్, జూన్ 5—ఇండో-చైనాలో క్రొత్త ఫ్రెంచి సర్వ సేనానిగా నియమించబడిన జనరల్ పాల్ ఎలై తన పదవీ స్వీకరణకు రేపు బయలుదేరి వెళుతున్నాడని, ఆయనకు డిప్యూటీగా జనరల్ రావుల్ సాలాన్ నియమించబడ్డాడనీ ఫ్రెంచి ప్రభుత్వ రక్షణ శాఖ మంత్రివర్గం నేడు ప్రకటించింది

ఫ్రెంచి-ఇండియా

(1 వ పేజీ తరువాయి)

ఇండియాలో కొన్ని ప్రాంతాలలో వున్న విదేశీయ కలోనియల్ పరిపాలనకు వెంటనే స్వస్తి చెప్పడానికి మరింత దీక్షగా కృషి చేయాలని ఆయన ఈ సందర్భంలో నేదొక ప్రకటన చేస్తూ ఫ్రెంచి ఇండియా ప్రజలను ఉద్బోధించాడు.

ఎట్టి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండేలాగ కారైక్కాల్ విలీనీకరణ సంఘం తన ఉద్యమాన్ని ప్రజల తరంగా చేస్తున్నదనీ, తన లక్ష్యాన్ని సాధించడానికి అది న్యాయసమ్మతమైన శాంతియుత మార్గాల నన్నింటినీ వినియోగించగలదనీ ఆయన స్పష్టం చేశాడు

పుదుచ్చేరిలోని ఇండియన్ యూనియన్ కాన్సులేట్‌కు ఎదురుగా జరిగిన ప్రదర్శనాలను గురించి వ్యాఖ్యానిస్తూ, ప్రస్తుత పరిస్థితులలో ఇట్టి ప్రదర్శనాల వల్ల పరిస్థితి అనవసరంగా మరింత క్లిష్టరూపం ధరించగలదనీ, విలీనీకరణవర్గం, విలీనీకరణ వ్యతిరేకవర్గాలు రెండింటినీబట్టికూడా స్థానిక ఫ్రెంచి ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ గూండా చర్యలు చెలరేగకుండా తగు బందోబస్తుచేసి ప్రజల శాంతి భద్రతలను కాపాడాలని పేర్కొన్నాడు.

పురుషులతో సమంగా స్త్రీలకు జీతం, బత్తెం

జాతీయ మహిళా కాంగ్రెస్ తీర్మానం

కలకత్తా. జూన్ 5—నేడిక్కడ జరిగిన జాతీయ మహిళా కాంగ్రెస్ మహాసభలో కార్ఖానాలు, టీ తోటలు, గనులు, ఆఫీసులు, దుకాణాలు, వాణిజ్య సంస్థలు, ప్రభుత్వోద్యోగాలు మున్నగు వాటిలో పురుషులతో సమానంగా పనిచేసే స్త్రీలకు పురుషులతో సమానంగా జీతం ఇవ్వాలనే సూత్రాన్ని అమలుపరచాలని కోరుతూ తీర్మానించింది

ఈ సిద్ధాంతాన్ని లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ గడచిన ఏప్రిల్ నెల బొంబాయిలో జరిగిన సమావేశంలో ఈ సూత్రాన్ని వుల్లంఘించడం భారత రాజ్యాంగాన్ని వుల్లంఘించడం వంటిదని ప్రకటించబడినందుకు సంతోషం ప్రకటించబడింది

ఈ సభలో ఇండియా, పాకిస్తాన్, నేపాల్, బ్రిటన్, ఆస్ట్రేలియాల ప్రతినిధులు దాదాపు 1,000 మంది పాల్గొన్నారు.

10 వేల జనాభాగల ప్రాంతంలో ప్రసూతి, శిశు సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, గర్భిణులకు, పిల్లలకు ఉచితంగా పాలు సరఫరా మున్నగు సౌకర్యాలు కలిగించాలని మరొక తీర్మానంలో పేర్కొనబడింది.

కీన్యాకు వెళ్ళి అక్కడి స్త్రీల, శిశువుల పరిస్థితులను పరిశీలించడానికి భారత స్త్రీలు గల ఒక కమిషన్‌ను నియమించాలని మరొక తీర్మానం చేయబడింది రంగుభేదాన్ని నిర్మూలించడానికై కీన్యాలో జరుగుతున్న ఉద్యమం సమర్థించబడింది

బర్మా,ఇటలీ, చైనా, సోవియెట్ యూనియన్ సౌభ్రాత్ర సంఘాల సభ్యులకు భారత ప్రభుత్వం భారత దేశంలో ప్రవేశించడానికి వీసాలు ఇవ్వడం నిరాకరించినందుకు నిరసిస్తూ తీర్మానించబడింది.

అంత విద్యావంతులుగాని గృహిణులకు ఇంటి పని పోగా మిగిలిన తీరికను వినియోగించుకొనడంకోసం కుట్టుపని మున్నగు చేతి పనులు నేర్పే సంస్థలను వాడవాడ నెలకొల్పాలని, గ్రామీణ స్త్రీలకోసం చేతి పనుల కేంద్రాలు నెలకొల్పి, అవిధంగా తయారైన వస్తువుల అమ్మకానికి కేంద్రప్రభుత్వంఏర్పాట్లు చేయాలని సూచిస్తూ తీర్మానించబడింది

నర్సుల పరిస్థితి చక్కబరచాలని కోరుతూ తీర్మానించబడింది.

గంటలకు 50 మైళ్ళ వేగంతో గాలితో పెద్దవర్షం శనివారంనాడు పంజాబులో రాష్ట్రమంతటా కురిసింది.

గుంటూరుకు ముగ్గురు జిల్లా మున్సిఫులు

ఆంధ్ర గెజెట్ ప్రకటనలు

కర్నూలు, జూన్ 4—1954 వేసవి సెలవుల అనంతరం గుంటూరు మున్సిఫు కోర్టుకు ముగ్గురు జిల్లా మున్సిఫులు వుండాలని ఆంధ్ర గవర్నర్ ఉత్తరువు చేశారు.

• • •

కాకినాడ, అమలాపురం, భద్రాచలం, పెద్దాపురం సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్లు, రాజమండ్రి జాయింటు మేజిస్ట్రేటు తమతమ ప్రాంతాలలో ప్రజారోగ్య చట్టం క్రింద మేజిస్ట్రేటు విధులను కూడా నిర్వహించడానికి ప్రభుత్వం అధికార మిచ్చింది

• • •

కనీస వేతనాల చట్టం షెడ్యూలులో పేర్కొనబడిన కార్మికుల వర్తింపజేసే జీవన వ్యయ సూచీ నిర్ణయించే అధికారం ఆంధ్ర ప్రభుత్వ ఆర్థిక సలహాదారుకు ఇవ్వబడినది.

• • •

కర్నూలులోని గవర్నమెంటు ప్రెస్సుకు ఫ్యాక్టరీల చట్టంలోని 51, 52, 54, 56 సెక్షన్ల నుంచి మినహాయింపు ఇవ్వబడింది అయితే, చట్టంలోని 59 (1) సెక్షన్ మేరకు కార్మికులకు "ఓవర్ టైమ్" వేతనాలు ఇవ్వాలనీ, నిబంధనల మేరకు "ఓవర్ టైమ్" రిజిస్టర్లను వుంచాలనీ విధించబడింది. 1954 ఏప్రిల్ 1 వ తేదీనుంచి ఈ ఉత్తరువులు అమలులోకి వస్తాయి.

• • •

జూన్ 16 వ తేదీనుంచి 20 వ తేదీవరకు మదనపల్లి తాలూకా బీరంగి గ్రామానికి పశువ్యాధి నివారణచట్టం నిబంధనలు వర్తింపజేయబడుతాయి.

• • •

కడప జిల్లా గండికోట గ్రామం 1954 జూన్ 1 వ తేదీనుంచి రాయచోటి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లానుంచి లక్కిరెడ్డిపల్లి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాకు మార్చబడింది.

• • •

మద్రాసు వాణిజ్య పంటల మార్కెట్ కమిటీల నిబంధనలకు ఈ వారం గెజెట్‌లో సవరణ ప్రకటింపబడింది.

• • •

గ్రామ పంచాయతీల చట్టం, ఎస్టేట్ల రద్దు చట్టం, ఆంధ్ర యూనివర్సిటీ చట్టాలను సవరిస్తూ అనధికార బిల్లులు ఈ వారం గెజెట్‌లో ప్రకటింపబడినయి. ఈ మూడు బిల్లులు లోగడనే శాసనసభలో ప్రతిపాదింపబడినవి. మద్రాసు వేతనాల చెల్లింపు నిబంధనలకు, విద్యా విషయక నిబంధనలకు, వాణిజ్యపంటల నిబంధనలకు, సర్వేచట్టం నిబంధనలకు, వ్యావసాయిక తెగుళ్ళ నివారణ నిబంధనలకు కూడా సవరణలు ప్రకటింపబడినవి.

ఉద్యోగాలు

కర్నూలు, జూన్ 4—అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలోని టెంపరరీ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ప్రొఫెసర్ శ్రీ ఎస్ శ్రీనివాసన్ సెలవు అనంతరం అదే పదవిలో తిరిగి నియమించబడ్డారు

గుంటూరు అసిస్టెంటు కలెక్టర్ శ్రీ వి శ్రీనివాసాచారికి మే 31 వ తేదీనుంచి 27 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది మే 8 వ తేదీని ఆయన రాజమండ్రి, సబ్-కలెక్టర్‌గా నియమించబడ్డారు ఈ ఉత్తరువు అమలులోనే వుంటుంది.

పబ్లిక్‌వర్క్సు డిపార్టమెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ యం శేషు మాధవరావు గుంటూరు స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా తాత్కాలికంగా పని చేస్తారు

మారుటేరు అగ్రికల్చరల్ రీసెర్చి స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీ హెచ్. వి కృష్ణమూర్తికి ఏప్రిల్ 5 వ తేదీ నుంచి 45 రోజులపాటు సెలవు మంజూరుచేయబడింది.

ఆదోని, అసిస్టెంట్ కాటన్ స్పెషలిస్టు శ్రీ కె సత్యనారాయణమూర్తికి 18 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది

నెల్లూరు తహసీల్దార్ మిస్టర్ హషేమ్ అనంతపురం ల్యాండ్ ఎక్విజిషన్‌కు స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమించబడ్డారు

ఆ స్థానంలోవున్న శ్రీ పి. సీతారామయ్య పరిశ్రమలు, వాణిజ్యశాఖడైరెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తారు; ఈ స్థానంలోవున్న శ్రీ టి రామమోహనరావు అనంతపురం, టెంపరరీ డిప్యూటీకలెక్టర్‌గా నియమించబడ్డారు.

ఆ స్థానంలోవున్న మిస్టర్ ఫజ్లుల్లా షెరీఫ్ తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తారు ఈ స్థానంలోవున్న శ్రీ ఆర్. ఎస్ ప్రకాశరావు కృష్ణాజిల్లా కలెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తారు.

పశ్చిమగోదావరి తహసీల్దార్ తాత్కాలికంగా డిప్యూటీ-కలెక్టర్‌గా నియమించబడిన తర్వాత గుంటూరు, జనరల్ డ్యూటీకి బదిలీ చేయబడ్డారు ఈ స్థానంలోవున్న మిస్టర్ పి. జాకబ్ కృష్ణాజిల్లా కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తారు

విశాఖపట్నం, తహసీల్దార్, మిస్టర్ అబీద్ బేగ్ తాత్కాలికంగా డిప్యూటీకలెక్టరుగా నియమించబడిన తర్వాత బొబ్బిలి ఎస్టేట్సు మేనేజర్‌గా బదిలీచేయబడ్డారు.

కడప తహసీల్దార్ శ్రీ టి. సుబ్బనరసయ్య తాత్కాలికంగా డిప్యూటీ-కలెక్టర్‌గా నియమించబడిన తర్వాత కర్నూలు జనరల్ డ్యూటీకి బదిలీ చేయబడ్డారు.

అనంతపురం తహసీల్‌దార్ శ్రీ కె నారాయణ అయ్యర్ తాత్కాలికంగా డిప్యూటీకలెక్టర్‌గా నియమించబడిన తర్వాత నెల్లూరు జనరల్ డ్యూటీకి బదిలీ చేయబడ్డారు.

శ్రీ వై. నారాయణమూర్తి అసిస్టెంటు సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తారు.

అనంతపురం తహసీల్దార్ శ్రీ ... సింగారావు తాత్కాలికంగా డిప్యూటీ-కలెక్టర్‌గా నియమించబడిన తర్వాత కర్నూలు ల్యాండ్ ఎక్విజిషన్‌కు స్పెషల్ డిప్యూటీ-కలెక్టర్‌గా నియమించబడ్డారు.

తూర్పు గోదావరిజిల్లా, తహసీల్దార్ శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి తాత్కాలికంగా డిప్యూటీ-కలెక్టర్‌గా నియమించబడిన తర్వాత కృష్ణా జనరల్ డ్యూటీకి బదిలీ చేయబడ్డారు.

ఆ స్థానంలో వున్న శ్రీ ఎస్ వెంకన్న చిత్తూరుజిల్లా కలెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంటుగా పనిచేస్తారు. ఈ స్థానంలో వున్న శ్రీ డి. కోటేశ్వరరావు ట్రెజరీ ట్రెయినింగ్‌కు డిప్యూట్ చేయబడ్డారు.

కృష్ణా తహసీల్దార్ మిస్టర్ షేక్ అహమ్మద్ తాత్కాలికంగా డిప్యూటీ-కలెక్టర్‌గా నియమించబడినతర్వాత విశాఖపట్నం జనరల్ డ్యూటీకి బదిలీ చేయబడ్డారు.

ఆ స్థానంలో వున్న శ్రీ కె. సూర్యారావు ఆంధ్ర వ్యవసాయ, మత్స్యశాఖ డైరెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంటుగా బదిలీ చేయబడ్డారు.

ఆంధ్ర సహకారసంఘాల రిజిస్ట్రార్ క్రింద ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్‌గావున్న శ్రీ కె. సూర్యారావు కర్నూలు జనరల్ డ్యూటీకి బదిలీచేయబడ్డారు.

హైవేస్‌శాఖ అసిస్టెంటు ఇంజనీర్ శ్రీ టి. సూర్యారావుకు జూన్ 15 వ తేదీదాకా సెలవు మంజూరుచేయబడింది.

హైవేస్ శాఖ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ సి హెచ్ అప్పయ్య కాకినాడ వస్తు సర్కిల్‌కు బదిలీ చేయబడ్డారు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ హెచ్ రాఘవేంద్రరావు జూనియర్ ఇంజనీరుగా రివర్టయ్యారు

తెనాలిలోని గవర్నమెంట్ ఆసుపత్రిలో, అసిస్టెంటు సర్జన్‌గావున్న డాక్టర్ యం. ఇమాముద్దీన్‌కు ఏప్రిల్ 26 వ తేదీనుంచి 61 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

మచిలీపట్నం హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలోని వుమన్ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ బి కోమలవల్లికి మే 15 వ తేదీనుంచి 60 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది.

చిత్తూరు గవర్నమెంటు హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలోని అసిస్టెంటు సర్జన్ డాక్టర్ పి. శేషగిరిరావు తాత్కాలికంగా చిత్తూరు జిల్లాలోని పుత్తూరులోవున్న లోకల్ ఫండు డిస్పెన్సరీలో తాత్కాలికంగా నియమించబడ్డారు.

డాక్టర్ మహమ్మద్ జఫార్‌ఖాన్ కర్నూలు జిల్లాలోని పత్తికొండలోవున్న గవర్నమెంటు డిస్పెన్సరీలో అఫీషియేటింగ్ అసిస్టెంటు సర్జన్‌గా నియమించబడ్డారు

ఆ స్థానంలోవున్న డాక్టర్ ఏ జి కృష్ణమూర్తి అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలోవున్న లోకల్ ఫండ్ డిస్పెన్సరీలో నియమించబడ్డారు

ఆ స్థానంలోవున్న డాక్టర్ ఎస్ జయంతి విశాఖపట్నంలో అసిస్టెంటుజిల్లా మెడికల్ ఆఫీసర్‌గా నియమించబడ్డారు

డాక్టర్ జాన్. ఎస్ నారాయణ్ విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆసుపత్రిలో అసిస్టెంటు సర్జన్‌గా నియమించబడ్డారు

(మిగతా 7-వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

టెంపరరీ అసిస్టెంటు సర్జన్ డాక్టర్ పి. వి. జగన్నాథరావు చిత్తూరుజిల్లాలోని పల్లిపట్టులో వున్న లోకల్‌ఫండు డిస్పెన్సరీలో నియమించబడ్డారు ఈ స్థానంలోవున్న శ్రీ బి. అప్పాగోపాల్‌కు సెలవు మంజూరు చేయబడింది.

అసిస్టెంటు సర్జన్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు కర్నూలు జిల్లాలోని జిమ్మాపురంలో వున్న ప్రైమరీ కేంద్రంలో నియమించబడ్డారు.

ఆ స్థానంలో వున్న డాక్టర్ బి. హెచ్ అప్పారావు కర్నూలు జిల్లాలోని కర్నూలు-కడప కెనాల్ ఏరియాలో వున్న కమ్యూనిటీ ప్రాజెక్టు కేంద్రమైన అల్లూరులోని ప్రైమరీ ఆరోగ్య కేంద్రంలో నియమించబడ్డారు.

అసిస్టెంటు సర్జన్ డాక్టర్ ఎన్. రంగాచారి గుంటూరు జిల్లాలోని కొల్లిపరలో వున్న ప్రైమరీ కేంద్రంలో నియమించబడ్డారు

ఆ స్థానంలో వున్న డాక్టర్ టి వెంకటస్వామి గుంటూరు జిల్లాలోని గోర్లలలోవున్న లోకల్‌ఫండ్ డిస్పెన్సరీలో నియమించబడ్డారు

మచిలీపట్నంలోని గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీపై వున్న అసిస్టెంటు సర్జన్ డాక్టర్ కె ఎస్ వీరరాఘవన్ అదే ఆసుపత్రిలో తాత్కాలికంగా రేడియోలోజిస్టుగా నియమించబడ్డారు

డాక్టర్ ఎస్ గోవిందరాజులు విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీలో నియమించబడ్డారు.

అసిస్టెంటు సర్జన్ డాక్టర్ ఏ జి కృష్ణమూర్తి కర్నూలులోని గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో రిజర్వు డ్యూటీపై నియమించబడ్డారు.

అసిస్టెంటు సర్జన్ డాక్టర్ కె సుందరరావు అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంలో వున్న లోకల్‌ఫండ్ డిస్పెన్సరీలో నియమించబడ్డారు

అనంతపురం జిల్లాలోని ధర్మవరంలోవున్న లోకల్‌ఫండ్ డిస్పెన్సరీలో వుమన్ అసిస్టెంటుగావున్న డాక్టర్ యం వి సోలొమన్ అనంతపురంలోని గవర్నమెంటు హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలో తాత్కాలికంగా నియమించబడ్డారు ఈ స్థానంలోవున్న డాక్టర్ వి రాజరత్నం బదిలీ చేయబడ్డారు.

శ్రీ డి రామస్వామి బనగానపల్లి అఫీషియేటింగ్ డిప్యూటీ సూపరింటెండెంగా పని చేస్తారు ఈ స్థానంలోవున్న శ్రీ డి వెంకటేశ్వర్లు రాజమండ్రిలో అఫీషియేటింగ్ డిప్యూటీ సూపరింటెండెంటుగా పని చేస్తారు

ఆ స్థానంలో వున్న శ్రీ జి పి తిరుపతం గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటుకు పర్సనల్ అసిస్టెంటుగా నియమించబడ్డారు

శ్రీ పి ఎన్ రామచంద్రారెడ్డి కర్నూలులో సి ఐ డి స్పెషల్ బ్రాంచి, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా పనిచేస్తారు

శ్రీ ఏ కె చిండన్‌నంబియార్ సెలవు అనంతరం రెడ్‌హిల్స్‌వద్ద వున్న ఆంధ్ర బెటాలియన్, స్పెషల్ ఆర్మడు పోలీసుకు, అసిస్టెంటు కమిషనర్‌గా పనిచేస్తారు.

యూరోపియను, మల్లెవేయను - మధిమి, ఈ వయసులోమన్నా 'ఓవల్ టిన్' త్రాగితే లాభము కలుగును. భోజనముతో కూడాగాని లేక అటు తర్వాతగాని ఈ రుచికరమైన పానీయం మన అనుదిన భోజనముతో శక్తి పుష్టికరమైనవదార్థముల నిమ్మటచేసిండా యునయుక్తమైనది మిక్కిలి బలహీనులు, చంటి బిడ్డలు కూడా దీని త్రాగి జీర్ణించుకొనవచ్చును 'ఓవల్ టిన్'లో ప్రకృతిలోని ఉత్తమమైన ఆహారములు కొన్ని-పండిన బార్లీ మాల్టుం పరిశుభ్రమైన ఆవుపాల మీగడ. ప్రత్యేకంగా తయారైన కోకో ఫాశ తప్పైడు. విటమినులు కలిసివున్నాయి ఇంకా దీనిలో బలకరమైన విటమిను బి అండ్ డి లు చేరియున్నాయి. 'ఓవల్ టిన్' త్రాగటము వెంటనే ప్రారంభించుము అయితే అది 'ఓవల్ టిన్' అని మాత్రం ఖాయము చేసికోండి. ఇంకే సతిలీసరుకైనా యిలా వుండదు



తయారీదారులు:-గ్రహామ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ఓ వ ల్ టి న్

ప్రపంచములో ప్రియమైన ఆహార పానీయం

OV. 394

ఇండో-చైనా శాంతిచర్చలు విఫలం కాగల ప్రమాదం

యుద్ధ విరమణ సంధి కంట్రోల్‌పై అభిప్రాయభేదాల ఫలితంగా

జెనీవా, జూన్ 6—

ఇండో-చైనాలో యుద్ధవిరమణ పర్యవేక్షణ సమస్యపై పాశ్చాత్య కమ్యూనిస్టు రాజ్యాలమధ్య ఏర్పడ్డ విభేదాలు జెనీవా సమావేశం ఇంచుమించుగా విఫలమైపోగల ప్రమాదాన్ని తెచ్చిపెట్టినవని యిక్కడి సమావేశవర్గాలవారు నేడు అన్నారు.

"ఇండో-చైనా సమస్యపై నెలరోజుల క్రితం చర్చలు ప్రారంభమైన పిదప యుద్ధ విరమణ సంధి కంట్రోల్ సమస్యపై సమగ్రంగా చర్చ జరిగింది నేడే ఈ చర్చలో ప్రధాన విభేదాలు బయటపడ్డాయి ఒకరు చెప్పినది మరొకరు కాదని త్రోసిపుచ్చడమే ఈ విభేదాలకు కారణమని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

గత రెండురోజుల సంభాషణలు పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులకు విరాశ కలిగించినవి అయితే వారిలో చాలామంది చర్చల వల కూన్యత వాటి వైఫల్యానికి దారి తీయబోదనే విశ్వసిస్తున్నారు

యుద్ధవిరమణ సంధి పర్యవేక్షణ సమస్యపై విదేశాంగమంత్రులు సమావేశంలోగాక బయట ముఖాముఖీ చర్చలు జరపడంవల్లనే పరిష్కారమార్గం కనుగొనబడగలదని నిన్నటి సమావేశంలోనే అన్యాపదేశంగా అంగీకరించబడ్డది

ఈ చర్చలు మిత్రరాజ్య సమితిలో నిఇండియా ప్రతినిధి శ్రీ వి కె కృష్ణమీనన్ వరంగానే జరుగుతున్నవి ఉభయపక్షాల మధ్య ఏర్పడివున్న విభేదాలను తగ్గించడానికి ఆయన సంప్రతింపులు సాగిస్తున్నారు.

ఇంతవరకు మధ్యవర్తిగా విశేష కృషి సాగించినది బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్. ఆయన యిప్పుడు లండన్‌లో వున్నారు.

యుద్ధ విరమణ సంధి కంట్రోల్ సందర్భంగా తటస్థ రాజ్యాల కమిషన్‌లో విధులు, అధికారాల సమస్యే యింకా తేలలేదు తటస్థ రాజ్యాల కమిషన్‌లో ఏ రాజ్యాలకు సభ్యత్వం ఇవ్వబడాలన్న సంగతి పైన కూడా ఈ వారం అంతా చర్చలు జరిగినవి

ఇండియా, పాకిస్తాన్ పోలెండ్ చెకొస్లోవాకియాలనే తటస్థ రాజ్యాల కమిషన్‌కు ఎన్నుకోవాలని రష్యా గత సోమవారం నాడు ప్రతిపాదించగా, కొరియాలో రెండు కమ్యూనిస్టు రాజ్యాలను, రెండు నాన్ కమ్యూనిస్టు రాజ్యాలను తటస్థ రాజ్యాల కమిషన్‌కు ఎన్నుకొనగా వికటీకమైన పరిస్థితి ఏర్పడ్డదంటూ పాశ్చాత్య రాజ్యాలు దానిని తిరస్కరించాయి

కొలంబోలో సభలో పాల్గొన్న అయిదు ఆసియా రాజ్యాలు—ఇండియా, పాకిస్తాన్, సింహళం, బర్మా, ఇండోనీసియాలతో కమిషన్ ఏర్పాటు చెయ్యాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ సూచించాడు

ప్రధాన నిర్ణయాలు అమలు జరగడానికి వీలులేకుండా వీటో ప్రయోగించే అధికారం కమిషన్‌లో ఏ రాజ్యానికి వుండనిపక్షంలో ఈ ప్రతిపాదనను సమర్థిస్తానని ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిడో అన్నారు.

ఫ్రాన్సు వైఖరి

జెనీవా చర్చల ఫలితం తనకు అతిముఖ్యమైనప్పటికీ ఫ్రాన్సు ఏ కొత్త ప్రతిపాదనలు చెయ్యక సమావేశం వెలుపల ఉత్సాహంగా పరిష్కార సాధనాభిలాషతో ఏ ప్రతినిధులతోను సంప్రతించక ముభావంగా వుంటున్నది

రాజకీయంగాను, సైనికంగానుకూడా ఫ్రాన్సు దుర్బలపరిస్థితిలో వున్న సమయంలో ఇక్కడ చర్చలు సాగిస్తున్న బిడో వియత్‌మిన్‌లపట్ల చైనీస్ కమ్యూనిస్టులపట్ల కఠినంగా వ్యవహరించడంలో అమెరికా అడుగుజాడలనే అనుసరిస్తున్నట్లు కనిపిస్తుంది.

ముష్యూర్ బిడో ఒక వారం క్రితం ఫ్రెంచి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ జూన్ మాస మధ్యంలోగా జెనీవా చర్చలు ఫలించక పోయినట్లయితే ఇండో-చైనాలోని తన బలాల రక్షణకు తగుచర్యలు గైకొనడానికి ఫ్రాన్సుకు అధికార ముండగలదని అన్నాడు.

ఈ సందర్భంలో అమెరికన్ ఫ్రెంచి ప్రభుత్వాల మధ్య అప్పుడే సమాలోచనలు కొనసాగుతున్నవని, వియత్‌మిన్ బలాలకు యుద్ధంలో విజయాలు కలిగినా కఠిన వైఖరిని వహించడానికే ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించి చర్యలు తీసుకొంటున్నదని సమావేశ వర్గాలవారు అన్నారు.

అమెరికా వైఖరిపై 'ప్రావ్దా' విమర్శ

ఇండో-చైనాలో తటస్థ రాజ్యాల కమిషన్‌ను ఏర్పాటు చెయ్యాలన్న నిర్ణయం విఫలం కావడానికి దారితీయగల వైఖరినే అమెరికా జెనీవా చర్చలలో వహిస్తున్నదని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'ప్రావ్దా' నేడు ఆరోపించింది

'తటస్థరాజ్యాల కమిషన్‌లో నాన్-కేపిటలిస్టు రాజ్యాలకు సభ్యత్వం వుండరాదనడం కోమిన్‌టర్న్ వ్యతిరేక ఒడంబడిక విధానాన్ని జ్ఞప్తికి తెస్తున్నదని కూడా ఈ పత్రిక అన్నది

ప్రతిష్టంభనపై మోలటాఫ్, బిడోల చర్చ

జెనీవా, జూన్ 5—యుద్ధవిరమణ సంధి కంట్రోల్ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను గురించి చర్చించేనిమిత్తం సోవియెట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మోలటాఫ్, ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిడో సోమవారం నాడు సమావేశమౌతారని విశ్వసనీయవర్గాల వారు అన్నారు

మోలటాఫ్‌తో మీనన్ చర్చ

జెనీవా జూన్ 5—ఇండో-చైనా సమస్యను గురించి చర్చించడం నిమిత్తం మిత్రరాజ్య సమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడు సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాఫ్‌ను కలుసుకొన్నారు పక్షంరోజుల క్రితం శ్రీ మీనన్ ఇండో-చైనా కొరియా శాంతి సంభాషణలలో పాల్గొంటున్న కమ్యూనిస్టు, నాన్-కమ్యూనిస్టు ప్రతినిధులతో సాగిస్తున్న జనాంతిక సమాలోచనల సందర్భంగా మిస్టర్ మోలటాఫ్‌ను కలుసుకొనడాని కిది రెండవసారి.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిడోతో శ్రీ మీనన్ రెండవసారిగా నేడు సంభాషిస్తారనుకొంటున్నారు.

అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్‌తో రెండు గంటల పాటు జరిపిన చర్చలు ముగిసిన వెంటనే శ్రీ మీనన్ సోవియెట్ విదేశాంగ మంత్రితో సమావేశం కావడం జరిగింది.

మంత్రివర్గానికి ఈడెన్ నివేదిక

లండన్, జూన్ 6—ఇండో-చైనా, కొరియా సమస్యలపై జెనీవాలో కొనసాగుతున్న చర్చల వరిణి గురించి సర్ విన్‌స్టన్ చర్చిల్ మంత్రివర్గానికి మిస్టర్ ఈడెన్ నివేదించాడు

మంత్రివర్గం సమావేశానికి ముందు మిస్టర్ ఈడెన్ సర్ విన్‌స్టన్ చర్చిల్‌ను కలుసుకొన్నారు.

"జెనీవాలో మంగళవారంనాటి సమావేశానికి తిరిగి వెడతాను"అని మిస్టర్ ఈడెన్ లండన్ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో అన్నాడు

పక్షం క్రితం లండన్‌నుంచి జెనీవా కు వెడుతూ వచ్చే ఒకటి రెండువారాలలో ప్రధాన నిర్ణయాలు జరగవచ్చునని జోస్యం చెప్పారే అని ప్రశ్నించగా ఆయన, నవ్వుతూ తాను యిప్పుడు చెప్పినదానినిబట్టే జోస్యం. వివమైనదో కాలేదో నిర్ణయించుకోవచ్చునని తాను కొత్తగా చెప్పవలసినదేమీ లేదని అన్నాడు.

"మరొక యుద్ధానికై చైనా రష్యాతో కుట్ర చేయడం లేదు"

మిస్టర్ బెవాన్ అభిప్రాయం

మిడ్‌ఫోనర్ (ఉత్తర సోమర్సెట్) జూన్ 5—చైనీస్ రైతుల, కార్మికుల మనోభావాలను చక్కగా అర్థం చేసుకొనగలవారు బ్రిటిష్ రైతుల, కార్మికుల ప్రతినిధులే గనక వారిని కలుసుకోడానికి బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతినిధివర్గం వచ్చే శరత్కాలంలో చైనాకు బయలుదేరి వెడుతున్నదని లేబర్‌పార్టీలోని వామపక్ష వర్గ నాయకుడు మిస్టర్ అనూరిన్ బెవాన్ నేడిక్కడ జరిగిన నేలబొగ్గు కార్మికుల మహాసభలో పేర్కొన్నారు

చైనాకు లేబర్‌పార్టీ ప్రతినిధివర్గంలో పార్టీ నాయకుడు మిస్టర్ అట్లీ, మిస్టర్ బెవాన్‌లతో వహా మొత్తం ఎనమందుగురు సభ్యులు వెడుతున్నారు

మిస్టర్ బెవాన్ ఇంకా క్రిందివిధంగా వివరించాడు.

'బ్రిటన్, చైనాలు రెండింటిలోను కూడా రైతులు, కార్మికులు క్రిందివర్గాలుగా పరిగణింపబడి, చిరకాలం అనాదరించబడ్డారు

"పాశ్చాత్యరాజ్యాలపై యుద్ధం ప్రకటించడంద్వారా మూడవ ప్రపంచ మహాయుద్ధాన్ని తెచ్చి పెట్టడానికి చైనా రష్యాతో కుట్ర చేస్తున్నదని నేను భావించడం లేదు

"క్రెమ్లిన్ అంతపనిని చేస్తుందని నేను అనుకోను క్రెమ్లిన్ నాయకులు ప్రపంచాన్ని తప్పు దృక్పథంతో వీక్షిస్తున్నారని నా అభిప్రాయం."

ఈజిప్టును గురించి జోస్యంగా ప్రకటిస్తూ, బ్రిటన్ గనక సూయజ్ కాలువ మండలాన్ని ఖాళీచేసి వైదొలగి రాకపోతే ఇక కొద్ది మాసాలలో ఈజిప్టులో కమ్యూనిస్టు చర్యలు పెచ్చు పెరిగి పోతున్న వార్తలను బ్రిటిష్ పత్రికలు ప్రకటిస్తే ఎవరూ ఆశ్చర్యపడ నవసరం లేదని ఆయన స్పష్టం చేశాడు.

బ్రిటన్ బంధించిన ఇంపీరియలిస్టు శృంఖలాలను, అనేక శతాబ్దాలుగా ప్రకృతి కల్పించిన అభివృద్ధి నిరోధాలను ఛేదించుకోవడాన్ని ఇండియా, చైనా, ఇండొనేసియా, పాకిస్తాన్‌లు, ఇప్పుడు మధ్యప్రాచ్య దేశాలు ప్రారంభించాయనీ, ఈ దేశాల ప్రజలు బ్రిటన్‌తో శాంతి సామరస్యయుత సంబంధాలను నెరపుతూ తృతీయ ప్రపంచ మహాయుద్ధం రాకుండా నివారించాలంటే అందుకు బ్రిటనే నాయకత్వం వహించాలనీ ఆయన వాదించాడు ఆ నాయకత్వాన్ని అమెరికా వహించబోదని స్పష్టం చేశాడు.

కమ్యూనిజం వ్యాప్తిని సైనిక చర్యల ద్వారా నిరోధించాలని అమెరికా విశ్వసిస్తున్నదనీ, ప్రజల స్థితిగతులను చక్కబరచడం ద్వారా దానిని నివారించవచ్చునని తాను విశ్వసిస్తున్నాననీ తెలియజేశాడు

ఇండో-చైనా సమస్యను గురించి మధ్య

(మిగతా 6 వ కాలంలో)

జపాన్‌లో విప్లవ ప్రమాదం?

పార్లమెంటులో ఉభయపక్షాల మధ్య కొనసాగుతున్న వివాదాల దుష్పరిణామం

టోకియో, జూన్ 5—

జపాన్‌లో పార్లమెంటు సభ్యుల సమ్మె ఫలితంగా దేశమందంతటా ప్రదర్శనాలు ప్రారంభం కాగలవని ఇచ్చటి రాజకీయ పరిశీలక వర్గాల వారు భయపడుతున్నారు. దేశంలో విప్లవం ప్రజ్వలించవచ్చుననే భయంతోనే ప్రధాని యోషిదా తన ప్రపంచ పర్యటనను వాయిదా వేసుకున్నట్టు తెలుస్తున్నది

ప్రధాని ప్రపంచ పర్యటనకై బయలుదేరడానికి ముందుగానే పోలీసు బిల్లును ఆమోదింపజేసే నిమిత్తం పార్లమెంటు సమావేశాన్ని మరి రెండు రోజులవరకు పొడిగించడానికి ప్రభుత్వ పక్షం చేసిన ప్రయత్నాన్ని సోషలిస్టు సభ్యులు తీవ్రంగా ప్రతిఘటించిన ఫలితంగా దిగువ సభలో గురువారం నాడు ఉభయపక్షాలకు మధ్య హోరాహోరి పోరాటం జరిగిన సంగతి పాఠకులకు విదితమే

పోలీసు దళాన్ని కేంద్ర ప్రభుత్వం అజమాయిషీ క్రిందకు తేవడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ బిల్లుపై చర్చకై పార్లమెంటు సమావేశాన్ని మరి పది రోజులవరకు పొడిగించడానికి నేడు దిగువ సభ చేసిన నిర్ణయాన్ని ఎగువసభ ధ్రువపరచడానికి వీలులేకుండా సోషలిస్టు సభ్యులు దాని అధ్యక్షుని, ఉపాధ్యక్షుని వారి గదులలోనే నిర్బంధంలోవుంచి గదులకు బయట తాళాలు వేశారు

నేటి ఉదయం దిగువ సభలో పార్లమెంటు సమావేశాన్ని మరి పది రోజులవరకు పొడిగించాలనే లిబరల్ పార్టీ (ప్రభుత్వపక్షం) ప్రతిపాదన ఆమోదించబడింది ఈ సందర్భంలో జరిగిన వోటింగును సోషలిస్టుసభ్యులు బహిష్కరించారు

దిగువ సభ నిర్ణయాన్ని ఆమోదించడానికి సభ్యులు సమావేశం కావాలని సూచిస్తూ ఎగువసభ అధ్యక్షుడు యహోచీ కావై నేటి మధ్యాహ్నం గంటను మ్రోగించినప్పుడు క్రిందటి గురువారంనాడు దిగువసభలో జరిగినట్టుగానే ఇక్కడకూడా ఉభయపక్షాల సభ్యుల మధ్య పెద్దపెట్టున పోరాటం జరగగలదని అందరు భయపడ్డారు. ప్రభుత్వపక్ష సభ్యులు తమతమ స్థానాలలో కూర్చున్నారు కాని, సోషలిస్టు సభ్యులు మాత్రం అధ్యక్షుని ఆయన గదినుంచి సభలోనికి రానివ్వడానికి పూర్తిగా నిరాకరించారు, మరి కొందరు సోషలిస్టులు ఉపాధ్యక్షునికూడా ఆయన గదిలోనే నిర్బంధంలో వుంచి తలుపు తాళంవేశారు

సాధారణ సంఘం ఆమోదాన్ని పొందకుండానే అధ్యక్షుడు ఎగువ శాసనసభ సమావేశాన్ని చట్ట విరుద్ధంగా ఏర్పాటు చేశాడని వారు వాదించారు

ఎగువ సభా భవనంలో నేటి మధ్యాహ్నమంతా కూడా పరిస్థితి మహోద్రిక్తంగా వున్నది. ఉభయపక్షాలవారి మధ్య ఇంక కొట్లాట తప్పదని తోచడంతోనే అధ్యక్షుడు లొంగివచ్చి సమావేశం వాయిదా వేయబడినట్టు ప్రకటించాడు

దిగువ సభ నిర్ణయం మాత్రం ఇప్పటికీ యథాతథంగా వున్నట్టే పరిగణించ బడుతున్నది.

బెల్జియన్ విమానంపై రష్యన్ విమానం కాల్పులు

యూగోస్లావియాపై దుర్ఘటనలో ఒకని మరణం

గ్రాజ్ (ఆస్ట్రియా), జూన్ 5—నేటి ఉదయం హంగరీ భూభాగం నుంచి ఒక సోవియెట్ మిగ్‌జెట్ ఫైటర్ విమానం ఆకస్మికంగా వచ్చి యుగోస్లావియాపై ప్రయాణం చేస్తున్న తన విమానంపై కాల్పులు జరిపిందనీ, తత్ఫలితంగా తన విమానంలోని రేడియో ఆపరేటర్ తక్షణం మరణించాడనీ, తాను, ఇంజనీర్ గాయపడ్డామనీ నేడిక్కడ దిగిన బెల్జియన్ రవాణా విమానం కెప్టెన్ (బెల్జియన్) తెలియజేశాడు.

తాను దెబ్బతిని పడిపోగానే, తనతో వహాయంగావున్న బ్రిటిష్ సైమావికుడు తన విమానాన్ని జాగ్రత్తగా నడిపించి సురక్షితంగా క్రిందికి దింపాడని ఇతడు వివరించాడు

ఈ విమానం ఆస్ట్రియాలోని బ్రిటిష్ ఆక్రమిత మండలంలోగల గ్రాజ్ సమీపంలోని పెల్లెనాఫ్ విమానాశ్రయంలో దిగింది ఇది బ్రిటన్‌నుంచి యూగోస్లావియాకు పందులను గొనుకు వెడుతూవుండగా ఈ దుర్ఘటన జరిగింది.

తూర్పు ఆఫ్రికాలో విప్లవకారుల కాల్చివేత

నైరోబీ, జూన్ 4—గత 24 గంటలలో రక్షకదళాలు 32 మంద విప్లవకారులను హతమార్చినట్లు తూర్పు ఆఫ్రికా ప్రభుత్వ ప్రధాన కార్యాలయం ప్రకటించింది

న్యేరీవద్ద బ్రిటిష్ సైనికులకు ఒక పెద్ద ముఠాకు జరిగిన పోరాటంలో 13 మంది విహతులైనారట, కిన్షిరివద్ద విప్లవకారుల స్థావరంపై సైనికులు జరిపిన దాడిలో 18 మంది తీవ్రగాయాలపాలైనారట

రేడియో ధార్మిక శక్తితో కూడిన వర్షం

ఇండియాకు హెచ్చరిక

రంగూన్, జూన్ 5—రేడియో ధార్మిక శక్తితోకూడిన వర్షం బర్మా, ఇండియా, ఇండొనేసియా మున్నగు ఆగ్నేయ ఆసియా దేశాలపై పడవచ్చునని టోక్యో యూనివర్శిటీ ప్రెసిడెంట్, జపనీస్ మితవాద సోషలిస్టు నాయకుడు అయిన డాక్టర్ నిగెయోషి మట్సుమే నేడిక్కడ హెచ్చరిక చేశాడు

డాక్టర్ మట్సుమే యూరపుకు బయలుదేరి వెడుతూ దారిలో నేడిక్కడ ఆగాడు ఈయన ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ, స్వీడన్‌లలో సోషలిస్టు పార్టీ నాయకుల సభలలోను, ఇంకా యితరపార్టీల సభలలోను ఉపన్యసించడానికి వెడుతున్నాడు. ఈయన అక్కడ అటామిక్, హైడ్రోజన్ బాంబుల ప్రయోగం వల్ల కలిగే మహానర్థాలను గురించి హెచ్చరిక చేయదల్చుకున్నాడు

జపాన్‌కు ఇంతకుముందు రవాణాశాఖ మంత్రిగా పనిచేసిన డాక్టర్ మట్సుమే నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్టితో ప్రసంగిస్తూ ఇంకా యిలా వివరించాడు:

"జపాన్‌లో కురిసిన వర్షంలో, రేడియో ధార్మిక శక్తి వున్నట్టు కనుగొనబడింది. వర్షపాతం విస్తారంగావుండే ఆసియాదేశాలలో కూడా వర్షంలో ఈ శక్తి వుండగలదని భయపడుతున్నాను ఇట్టి వర్షం పడే దేశాలన్నీ ఏకమై అటామిక్, హైడ్రోజన్ బాంబులు కల దేశాలకు వాటి ప్రయోగాలను వెంటనే విరిసివేయాలనీ, పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగాలపై కంట్రోలుకు ఒక సమర్థమైన అంతర్జాతీయసంస్థ స్థాపించబడాలనీ విజ్ఞప్తిచేయడం మిక్కిలి అవసరం.

"రేడియో ధార్మికశక్తితోకూడిన వర్షం, ధూళి పడడంవల్ల దుష్ఫలితాలు వెంటనే కానరాకపోవచ్చు కాని కొంతకాలానికి అవి కనపడి తీరతాయి.

"ఇటీవల పసిఫిక్ మహాసముద్రంలో అమెరికన్ హైడ్రొజన్ బాంబు ప్రయోగం ఫలితంగా రేడియో ధార్మికశక్తి ప్రసారానికి గురిఅయిన జాపనీస్ జాలరులు ఆస్పత్రికాలం బ్రతుకుతారని నే ననుకోను."

డాక్టర్ మట్సుమే ఇటలీలో జరగనున్న సోషలిస్టు కాంగ్రెస్ మహాసభకు హాజరై, హైడ్రొజన్ బాంబు దుష్ఫలితాలను గురించి జాపనీస్ సోషలిస్టు విచారణ సంఘం సేకరించిన సమాచారాన్ని వివరిస్తాడు.

ఇటీవల బర్మాలోని కాల్యాలో జరిగిన ఆసియా సోషలిస్టు మహాసభ ఆసియా, ఆఫ్రికాలోని వలసరాజ్య ప్రజల వమస్యా పరిష్కారానికి కార్యరూపం ధరించే విర్యాణాత్మక నిర్ణయాలు చేయకపోవడంవల్ల ఇండొనీసియాలోని పియోదన్నూర్ పార్టీ నాయకుడు, మహాసభ ప్రతినిధులలో ఒకరు అయిన మిస్టర్ టి స్టిమ్ గురువారంనాడు విమర్శించారని పత్రికా వార్త

బాల్కన్ రాజ్యాలకు సంయుక్త సంప్రతింపుల సంఘం

గ్రీస్, టర్కీ, యూగోస్లావియాల నిర్ణయం

ఏథెన్స్, జూన్ 6—

ఈ మూడురాజ్యాల ప్రతినిధులతోను ఒక సంయుక్త సంప్రతింపుల సంఘాన్ని నెలకొల్పడానికి గ్రీస్, టర్కీ, యూగోస్లావియాలు నిశ్చయించుకున్నట్టు నేడిక్కడ ప్రకటించబడింది.

యూగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో ఇక్కడ నాలుగు రోజులుగా జరిపిన సంప్రతింపుల ఫలితంగా ఈ నిర్ణయం చేయబడింది. ఈ మూడు బాల్కన్ రాజ్యాలమధ్య లోగడ జరిగిన మిత్రత్వ ఒడంబడిక సైనికసంధిగా రూపొందించ బడాలని కూడా ఈ చర్చలలోనే నిర్ణయించబడింది

కొత్తగా నెలకొల్పబడుతున్న సంప్రతింపుల సంఘంలో గ్రీస్ టర్కీ, యూగోస్లావియాల ప్రతినిధులు సమాన సంఖ్యలో సభ్యులుగా వుంటారు ఈ సంఘం ఈ మూడు రాజ్యాల రాజధానులలోను ఒక్కొక్క సారి ఒక్కొక్కచోట సమావేశమౌతూ వుంటుంది

ఏథెన్స్‌లో మార్షల్ టిటో జరిపిన సంభాషణల వివరాలు ఇచ్చటి టర్కిష్ రాయబారికి ఎప్పటికప్పుడు పూర్తిగా తెలియజేయబడ్డాయనీ, ఈ చర్చలలో జరిగిన నిర్ణయాలతో ఆయన పూర్తిగాఏకీభవించాడనీ సంప్రతింపుల పరిసమాప్తి కాగానే నేడు చేయబడిన అధికార ప్రకటనలో విశదం చేయబడింది

మూడు బాల్కన్ రాజ్యాల మధ్య మైత్రి ఒడంబడిక 16 నెలలక్రితం అంకారాలో జరిగింది

ట్రియెస్ట్ భాగంపై ఇటలీ, యూగోస్లావియాల మధ్య రేగుతున్న వివాదం సందర్భంగా ఈ ఒడంబడిక వ్యతిరేక ఫలితాలకు దారితీయవచ్చుననీ, ఏమైనా జాగ్రత్తగా వ్యవహరించవలసిందని బ్రిటన్, అమెరికాలు సలహా యిచ్చాయనీ ఒక గ్రీక్ విదేశాంగశాఖ ప్రతినిధి అన్నాడు

ఈ మాసాంతంలో బెల్‌గ్రేడ్‌లో జరగనున్న ఈ మూడుదేశాల విదేశాంగమంత్రుల సమావేశంలోనే ఈ ఒడంబడిక స్వరూపం నిర్ణయం కాగలదని మార్షల్ పాపగోస్ అన్నాడు

బాల్కన్ రాజ్యాల రక్షణ ఒడంబడిక

గ్రీస్, యూగోస్లావియాల నిర్ణయం

ఏథెన్స్, జూన్ 4—బాల్కన్ రాజ్యాల మైత్రి ఒడంబడికను సైనిక ఒడంబడికగా రూపొందించడానికే గ్రీస్‌ను ఇప్పుడు సందర్శిస్తున్న ప్రెసిడెంట్ టిటో నిర్ణయించుకొన్నాడని గ్రీక్ ప్రధాని మార్షల్ పాపగోస్ నేడు అన్నాడు

ముట్టడి జరిగేపక్షంలో బాల్కన్ రాజ్యాలు మరింత కట్టుదిట్టంగా ఆత్మరక్షణ చేసుకొనడమే గ్రీస్ యూగోస్లావియాల మధ్య జరగనున్న ఈ ఒడంబడిక లక్ష్యమని ఆయన వివరించాడు

ఈ మార్పు ఎప్పుడు కార్యరూపం ధరించి సైనిక ఒడంబడికలపై సంతకాలు జరిగేదీ ఆయన చెప్పలేదు

రాజకీయ ఖైదీలు

పి. ఎస్. పి. కార్యవర్గ తీర్మానం

ఇండోర్, జూన్ 6—ప్రజా - సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న జరిపిన రెండవ సమావేశంలో మధ్యప్రదేశ్‌లోని భిండ్, మోర్నా జిల్లాలలో బందిపోటు ప్రమాదం గురించి, రాజకీయ ఖైదీలను గురించి రెండు తీర్మానాలు చేసింది ఈ రెండు తీర్మానాలుకూడా నేడు ప్రారంభం కానున్న కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించబడగలవు

మధ్యప్రదేశ్‌లోను ఆ రెండు జిల్లాలలోను ప్రజలు కాపురం చేయడానికే వీలులేకుండా వున్నదనీ, అండగొండులైన పోలీసులు రాజకీయనాయకుల అండలతోవున్న బందిపోట్లను అవలేకరపోతున్నారనీ పైగా అమాయక హరిజనులు నానా హింసలకు గురిఅవుతున్నారనీ పేర్కొని విశ్వాంతిక న్యాయవిచారణ జరిపించాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

ఇప్పుడు రాజకీయ ఖైదీలు 'సి' క్లాసు ఖైదీలుగా మామూలు నేరస్థులతోపాటుగానే పరిగణించబడుతున్నారని చెప్పి రాజకీయ ఖైదీలవట్ల మర్యాదగా గౌరవంగా ప్రభుత్వం, అధికారులు వ్యవహరించాలని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

రైల్వే ఆదాయాన్ని వేరుచేయడానికి ప్రత్యేక సంఘ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 6—ఇండియా ప్రభుత్వం జనరల్ ఆదాయంనుంచి రైల్వే ఆదాయాన్ని వేరుచేయడానికి నియమించబడిన ప్రత్యేక సంఘంలో ఈ క్రింది సభ్యులు నియమించబడ్డారు

లోక్ సభనుంచి:—శ్రీ యమ్ అనంతశయనం అయ్యంగార్ (అధ్యక్షుడు), శ్రీ బి రామచంద్రారెడ్డి, శ్రీ కె ఆనందనంబియార్, శ్రీ ఎస్ డి దేశముఖ్, శ్రీ ఆర్ వెంకట్రామన్, శ్రీ బసంత్‌కుమార్, శ్రీ సత్యేంద్ర నారాయణ సిన్హా, శ్రీ నాగేశ్వరప్రసాద్ సిన్హా, శ్రీ నరేంద్రనాథ వాసీ, శ్రీ రామ్‌శరణ్, సర్దార్ లాల్‌సింగ్, శ్రీ తులసీదాస్ కిలాచంద్

రాజ్యసభనుంచి:—శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీ ఆర్ యం దేశముఖ్, శ్రీ బి సి ఘోష్, శ్రీ గోపీనాథ సింగ్, శ్రీ టి వి కమలస్వామి, శ్రీ ఒదుల్లా సాహెబ్.

స్వంతంగా ఇంజెక్షన్‌లు చేసుకోడానికి కొత్త సిరింజ్

కోపెన్‌హాగన్, మే 29—అతిమూత్ర వ్యాధివున్నవారు, ఇతరులు స్వంతంగా సులభంగా ఇంజక్షన్‌లుచేసుకోడానికి క్రిస్టియన్‌బాచ్ అనే అతిమూత్ర వ్యాధిగ్రస్తుడు ఒక ఆటోమాటిక్ సిరింజ్‌ను (ఇంజక్షన్ గొట్టం) కనిపెట్టాడు

ఎంతటి వారైనా తనకు తాను సూదిగుచ్చుకోవాలనే సరికి జంకడం జరుగుతున్నది. ఈయన కనిపెట్టిన చిన్న యంత్రానికి ఒక స్ప్రింగ్ అమర్చబడి వుంటుంది ఇంజక్షన్ ఇవ్వబడవలసినచోట సూదినిపెట్టి, స్ప్రింగ్‌ను సరిచేసి ఉంచితే ఉండి ఉండి ఒక్కసారి చిటుక్కున అది పొడిచేస్తుందట

(5 వ కాలం తరువాయి)

టిస్తూ, ఇండో-చైనాలో ఫ్రెంచి విధానాన్ని సమర్థించడానికి తన సైనికులలో ఒక్కనిని కూడా బలిపెట్టజాలనని బ్రిటన్ అమెరికాకు ఏనాడో స్పష్టంచేసి వుండవలసిందన్నాడు ఫ్రెంచి ఇంపీరియలిజంకు స్వస్తి చెప్పడానికి ఇండో చైనా ప్రజలు ప్రయత్నిస్తున్నారనీ, ఇండియా కొన్ని సంవత్సరాల క్రిందట చేసిన పనిని వారు కొంచెం ఆలస్యంగా ఇప్పుడు చేస్తున్నారనీ ఆయన వక్కాణించాడు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

గుడివాడ కాలేజి, గుడివాడ

వేసంగి శలవుల తరవాత కాలేజి 16-6-54 బుధవారంనాడు తెరవబడును. దిగువ కోర్సులలో విద్య గరపబడును.

1 ఇంటర్మీడియేట్

పార్టు I ఇంగ్లీషు

పార్టు II తెలుగు, హిందీ, సంస్కృతం.

పార్టు III

(ఏ) లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ.

(బి) బయోలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ.

(సి) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, ఎకనమిక్సు, బ్యాంకింగ్.

(డి) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడు ఇంగ్లీషు,

(ఇ) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడు తెలుగు.

(ఎఫ్) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ అడ్వాన్సుడు హిందీ

(జి) ఇండియన్ హిస్టరీ, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్సుడు ఇంగ్లీష్

(హెచ్) ఎకనమిక్ జాగ్రఫీ, ఎకనమిక్ హిస్టరీ, ఎకనమిక్సు బ్యాంకింగు, అకౌంటెన్సీ, జనరల్ కమర్షియల్ నాలెడ్జి.

(ఐ) లెక్కలు, అకౌంటెన్సీ, జనరల్ కమర్షియల్ నాలెడ్జి, ఎకనమిక్సు, బ్యాంకింగు

2 బి ఏ డిగ్రీ

పార్టు I ఇంగ్లీషు

పార్టు II తెలుగు, హిందీ.

పార్టు III

(ఏ) లెక్కలు. (స్పెషల్ సబ్జెక్టు ఆస్ట్రానమీ)

(బి) హిస్టరీ మెయిన్

(సి) ఎకనమిక్సు మెయిన్.

(డి) తెలుగు.

(ఇ) ఇంగ్లీషు

3 బి కాం డిగ్రీ

ఆప్షనల్ సబ్జెక్టులు అడ్వాన్సుడు అకౌంటింగు, ఆడిటింగు

4 బి ఎస్ సి డిగ్రీ

జూ ఆలజీ మెయిన్ (బాటనీ, కెమిస్ట్రీ సబ్సిడియరీస్)

ప్రాస్పెక్టస్ కాపీలు, అప్లికేషను ఫారము ఒకఅణా స్టాంపు పంపించి తెప్పించుకొనవచ్చును కాలేజి ఆఫీసులోగూడ నిజమైన అభ్యర్థులకు కాపీలు యివ్వబడును దరఖాస్తులు, ఫలితము ప్రకటింపబడిన తేది నుండి 15 రోజులలోగా ప్రిన్సిపాలుకు అందవలెను

కాజ వెంకట్రామయ్య,
కరస్పాండెంట్

కావలెను

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు లోకల్ లైబ్రరీ అధికారము క్రిందయున్న బ్రాంచి లైబ్రరీలలో బ్రాంచి లైబ్రేరియనుల ఉద్యోగాలకు 10-6-54 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి ఈఉద్యోగాలకు కావలసిన అర్హతలు:

1. పబ్లిక్ సర్వీసుకుగాని, యూనివర్సిటీ కోర్సుకుగాని ఎలిజిబిలిటీతో ఎస్ ఎస్ ఎల్.సి పాసు కావాలి. మరియు

2. ఒక యూనివర్సిటీ లైబ్రేరియన్ షిప్‌లో సర్టిఫికేటు కోర్సు జయప్రదంగా పూర్తి చేసి యుండాలి.

వయసు: 1-6-54 తేదీన 24 సంవత్సరాలు లోపు వయస్సు కలిగి యుండవలెను.

జీతం: రు 45-2-85 లు, జీతముక్కలు రు 65-5-125 లకు మార్చడానికి ఆలోచింపబడుచున్నది. లైబ్రేరియన్‌షిప్‌లో సర్టిఫికేటు కోర్సు చదువనివారుగూడా దరఖాస్తు చేయవచ్చును సెలెక్టు అయినతరువాత వారు 8 నెలలపాటు లైబ్రేరియన్‌షిప్‌లో సర్టిఫికేటు కోర్సు చదివే నిమిత్తము వారలకు పంపబడెదరు సదరు కోర్సు కాలములో అలవెన్సులు, స్టయిపెండులు యివ్వబడును అట్టి అభ్యర్థులు లోకల్ లైబ్రరీ అథారిటీలో కనీసము 5 సంవత్సరాలు పనిచేస్తారని హామీ యిస్తూ రెండు సూరిటీలతో వారు బాండువ్రాసి యివ్వవలెను దరఖాస్తులు సకాలములో పంపి దరఖాస్తుదారులందరు 11-6-54 తేదీన ఉదయం 8 గంటలకు పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు డిస్ట్రిక్టు సెంట్రల్ లైబ్రరీ భవనమునందు "ఇంటర్‌వ్యూ చేయుటకు హాజరు కావలెను తదితర వివరములకు డిస్ట్రిక్టు లోకల్ లైబ్రరీ అథారిటీ పశ్చిమ గోదావరి, ఏలూరునుండి తెలుసుకొనవచ్చును 15-5-54 న జరిగిన సెలక్షను రద్దుచేయడమైనది

(సం) మహమ్మద్ మహబూబ్ అలీ,
సెక్రటరి, లోకల్ లైబ్రరి అథారిటీ, పశ్చిమ గోదావరి, ఏలూరు, 2-6-54

ప్రకటన

శ్రీ భావనారాయణ సంస్కృత కళాశాల, పొన్నూరు

పై కళాశాలకు అనుబంధముగా శ్రీ వైఖానస ఆగమ పాఠశాల తెరువబడి యీ క్రింది తరగతులలో ది 1-6-54 నుండి ఉచితముగా పాఠములు చెప్పబడుచున్నవి ప్రవేశించగోరు వైఖానస విద్యార్థులు ది 16-6-54 తేదీలోపల దరఖాస్తులు పంపవలయును

సప్తాహంత తిరువారాధనకు సంబంధించిన మంత్రములు సూత్రములు మరియు నిత్యార్చన ప్రయోగము, పంచామృత స్నపనము, ఆస్థానపుష్పాంజలి, మహారాజాశీర్వాదము, మంత్రప్రశ్న ప్రథమాది చతుర్థ పాదముల సవ్యాఖ్యాసూత్రప్రశ్న, ప్రథమాది చతుర్థ ప్రశ్నములు సవ్యాఖ్యా, అంకురార్పణ భేరీతాడన, అష్టగద్యలు, బ్రహ్మోత్సవ మరియు నంవత్సరోత్సవ ప్రయోగము, వైవాహిక దేవీ సంవాదము, శిక్షావల్లి, భృగువల్లి ఆనందవల్లి, శ్రీ నారాయణోపనిషత్తులు, స జ్ఞాన సంభవము ఉత్తమ బ్రహ్మవిద్యాపారము పారమార్థ్యకోపనిషత్తులున్నూ, సర్వదైవత్య ఎన్నముసూత్రప్రశ్న సహితము, ప్రతిష్ఠా పన్నములు ప్రథమ ద్వితీయ ఎన్నముల యొక్క ప్రయోగము కర్షణాద్యుత్సవాంత ప్రతిష్ఠా విధియు, అగ్నిమోచరణ, పుణ్యాహవచనము, సంస్కృత సాహిత్యము, ఇట్లు,

పొన్నూరు, 4-6-54
ఏ పి చౌదరి,
కరస్పాండెంట

టెండరు నోటీసు

తెనాలి తాలూకా నందివెల్గు గ్రామంలో పంచాయతీ బోర్డు క్రింద, యీ దిగువ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు యీ దిగువ సంతకముచేసిన వారిచేత ది 15-6-54 సా 4 గంటలలోపున ఆఫీసుకో తీసుకొనబడును వివరములు పంచాయతీ బోర్డు ఆఫీసులో తెలుసుకొనవచ్చును

చేయవలసిన పని	పని మొత్తం	డిపాజిటు
స్మశానములో షెడ్డు కట్టుట—	875-0 0	100-0-0
ఊర చెరువుకు కట్టుట, లిపెట్టుమెంటుకట్టుటకు	875-0-0	100-0-0
ఉప్పరవారి బజారు కల్వర్టు కట్టుటకు రు	325-0 0	40-0-0

(సం) కళ్యాణం వాగీశ్వరరావు
ప్రెసిడెంటు, పంచాయతీ బోర్డు నందివెల్గు

నేడు మీరు మెక్లీన్స్‌తో



పండ్లు తోముకొంటిరా?

అవును, అందులోని రహస్య మిదే ..వాస్తవమేమనగా దంతములను సరియైన విధముగా తోముకొనిన యెడల అవి ఎక్కువకాలము ఆరోగ్యవంతముగా వుండును రోజుకు రెండు సార్లు మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో పరిశుభ్రము చేసినయెడల దంతములు స్వచ్ఛముగానుండి, చిగుళ్లు గట్టిపడి, నోటి దుర్గంధము పోవును యీ మార్పును మీరు గమనించగలరు మెక్లీన్స్‌లో చేర్చబడిన ఒక ప్రత్యేక పదార్థము దంతముల మీది గారను తొలగించి, వాటికి సహజమైన తెల్లదనమును, ప్రకాశమును చేకూర్చును

"నావంటి దంతములను గర్వముతో కలిగియుండుటకు ఎవరికైనను మెక్లీన్స్ టూత్‌పేస్టును సిఫార్సు చేయుచున్నాను."



క్లోరోఫిల్ కలిపినదిగూడా లభించును.

MTY-38 TEL

ఉస్మానియా యూనివర్శిటీ

కేంద్రం స్వాధీనం చేసుకునే సంకల్పాన్ని విరమించుకోవాలని

శ్రీ కాళేశ్వరరావుగారి విజ్ఞప్తి

విజయవాడ, మే 2— విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"ఉస్మానియా యూనివర్శిటీని కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి పూనుకొనడం పూర్తిగా అనుచితం. ప్రధానంగా హైదరాబాద్ రాష్ట్రప్రజల ప్రయోజనార్థమే ఆ యూనివర్శిటీ స్థాపించబడింది. హైదరాబాదులో వున్న యూనివర్శిటీ ఆదొక్కటే.

"కేంద్రప్రభుత్వం అజమాయిషీ క్రింద వున్న అలిఘర్, కాశీ విశ్వవిద్యాలయాలు దాదాపు మతతత్వం గలవే. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో ఇవేకాక అల్లాహాబాద్, లక్నో, ఆగ్రా యూనివర్శిటీలు కూడా వున్నవి వాటి వల్ల ఆయా ప్రాంతీయ అవసరాలు తీరగలవు.

"హైదరాబాద్ స్టేట్‌లో ప్రాంతీయ భాషలు పూర్తిగా అలక్ష్యం చెయ్యబడి, చిన్న తరగతులనుంచి పెద్ద తరగతులవరకు విద్యాబోధ ఉర్దూలో జరుగుతున్న కాలంలో నైజాం ప్రభుత్వం ఉస్మానియా యూనివర్శిటీని స్థాపించింది ఏమైతేనేమి, అది సమగ్రమైన యూనివర్శిటీగా ఏర్పాటు చెయ్యబడింది రాష్ట్రంలోని అన్ని సైన్సు కాలేజీలను, ఆర్ట్సు కాలేజీలను ఎఫిలియేట్ చేసే అధికారం దానికివ్వబడింది.

"హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరి, అక్కడ ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పాటు అయినతర్వాత ప్రాంతీయ భాషలైన తెలుగు, మహారాష్ట్ర, కన్నడ భాషలకు ప్రభుత్వం హెచ్చు ప్రాధాన్య మివ్వడం ప్రారంభించింది.

"ఇంగ్లీషులో కూడా అక్కడి విద్యా ప్రమాణం యితర యూనివర్శిటీలతో సమాన స్థాయికి తీసుకురావడానికి ఇప్పటి ప్రభుత్వం కృషి చేస్తున్నది. అక్కడి ప్రజల ప్రస్తుతావసరాలకు అనుగుణంగా ఉస్మానియా యూనివర్శిటీని అభివృద్ధికి తీసుకురావడానికి హైదరాబాద్ ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ప్రభుత్వం సంకల్పం వల్ల విఘాతం కలుగుతుంది. యీ పద్ధ్దరకాని ఉపయోగపడే విధంగా దానిని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చడంవల్ల ఇప్పుడిప్పుడే ప్రాధాన్యం పొందుతున్న తెలుగు, మహారాష్ట్ర, కన్నడ భాషలకు అపకారం జరగగలదు సుందరమైన ఉస్మానియా యూనివర్శిటీ భవనాలను, పరికరాలను కేంద్రమే స్వాధీనం తీసుకొనడం అన్యాయం.

"నేటి ... ఆలీ కమిషన్ నియమింపబడకు హైదరాబాద్ స్టేట్ విడగొట్టబడ్డానికి, మధ్య ... నగరం, తెలంగాణా త్వరలోనే ఏర్పడి ... కలిసిపోవడానికి అవకాశాలు కొట్టొచ్చినట్లుగా వున్నవి. అందరం ఆశిస్తున్నట్లు త్వరలోనే జరిగే పక్షంలో 3½ కోట్ల జనాభా కలిగిన విశాలాంధ్రకు మూడు యూనివర్శిటీలు వుండడం అవసరం ఉస్మానియాయూనివర్శిటీ ఆంధ్రా యూనివర్శిటీ, వేంకటేశ్వర యూనివర్శిటీ కావాలి హిందీ, ఇంగ్లీషు ఆదనంగా నేర్పబడినా ఈ మూడు యూనివర్శిటీలలో తెలుగులో అత్యున్నత విద్యబోధింపబడ్డం అవసరం ఈ మూటిలో దేనిని కేంద్రప్రభుత్వానికి అప్పగించడానికి ఆంధ్రదేశం ఒప్పుకొనజాలదు. అన్ని భాషలవారికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత హైదరాబాద్ ప్రభుత్వానికి ఈ విషయమై నిర్ణయం చేసే అధికారం లేదు ఏమైనప్పటికీ ఫజల్ ఆలీ కమిషన్ నిర్ణయం ప్రకటిత మయ్యేవరకు మనం వేచి వుండాలి హైదరాబాద్‌లో ఏర్పడనున్న ఆంధ్రప్రభుత్వమే ఈ విషయమై తుది నిర్ణయం చెయ్యవలసి వుంది. కనుక, ఉస్మానియా యూనివర్శిటీని స్వాధీనం చేసుకునే సంకల్పాన్ని విరమించవలసిందిగా, లేదా ప్రస్తుతానికి వాయిదా వెయ్యవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నాను."

'కాంగ్రెస్‌ను బలపరచడం హరిజనులకు క్షేమం'

మంత్రి శ్రీ సంజీవయ్యగారి హితవు

విజయనగరం, మే 29— విశాఖ జిల్లా హరిజన మహాసభ మే28వతేదీసాయంకాలం భీమునిపట్నం తాలూకా రఘుమండ గ్రామంలో జరిగింది. సభకు విశాఖజిల్లా కాంగ్రెసుసంఘ అధ్యక్షులు శ్రీ మిస్సుల సూర్యనారాయణ మూర్తిగారు అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్ర సహకార, కార్మిక, హరిజన, గ్రామోద్ధరణశాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు మహాసభకు ప్రారంభోత్సవం చేశారు.

విశాఖజిల్లా హరిజన మహాసభ తరపున, భీమునిపట్నం తాలూకా కాంగ్రెసు తరపున శ్రీ కసిరెడ్డి పావయ్యగారు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు. సభకు జిల్లాలోని గ్రామాలనుంచి వేలకొలది హరిజనులు వచ్చారు కొంతమంది హరిజనులు మంత్రికి వినతిపత్రాలు సమర్పించుకున్నారు. మంత్రి సభను ప్రారంభిస్తూ గాంధీమహాత్ముడు హరిజనుల పురోభివృద్ధికి చేసిన కృషిని తెలియజేశారు. హరిజనుల కష్టాలు తనకు బాగా తెలుసునని ఆ కష్టాలన్నీ తాను స్వయంగా అనుభవించాననీ అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం హయాంలో కంటె యిప్పుడే హరిజనులకు ఎక్కువ సహాయం కలుగుతున్నదన్నారు అప్పటికంటె యిప్పుడే హరిజన బాలబాలికలు ఎక్కువమంది స్కూళ్ళలో చదువుతున్నారన్నారు వారి నిమిత్తం ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం 36 లక్షల రూపాయలు విద్య, వసతి, భోజన సదుపాయముల నిమిత్తం ఖర్చు చేస్తున్నదని చెప్పారు. హరిజనులను ఆదరిస్తున్న కాంగ్రెసు సంస్థనే బలపరచి ప్రభుత్వాన్ని సుస్థిరం చేయవలసిందిగా కోరారు.

పిమ్మట శ్రీ యన్. వి. చలమాజీగారు విశాఖజిల్లా కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వసుమర్తి వెంకటసుబ్బారావుగారు, శ్రీ ఎ గోపాలంగార్లు కాంగ్రెసు, హరిజనులు—వారి పురోభివృద్ధి" గురించి ఉపన్యసించారు

పిమ్మట సభలో క్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు:

రఘుమండ గ్రామంలో 8 సంవత్సరాల నుంచి వర్షం లేమిచే పంటనష్టం కలుగుతున్నదని ప్రభుత్వమునకు కట్టవలసిన రు 6,142లు ఆరుమాసాలలో కట్టుటకు ప్రభుత్వం వ్యవధి యివ్వవలసిందిగా కోరారు.

30 సంవత్సరాల నుంచి ఈ గ్రామభూములకు సీటివసతి నిచ్చే 8 చెరువుల మరమ్మత్తు వెంటనే చేయించవలసిందిగా అర్థించారు.

రఘుమండ గ్రామానికి ఒకటిన్నర మైలు దూరంలో వున్న వెదుర్లవలస, అమకాం, గుంకలాం, బెల్లాం, తమ్మాపురం, గొడ్డుపాలెం, పేడాడ, బొడ్డవలస గ్రామాల జనాభా 6500. రఘుమండలో ఆసుపత్రి పెట్టినచో చుట్టుప్రక్కల గ్రామాల స్త్రీపురుషులకు వైద్య సహాయం లభించగలదని సూచించారు.

విశాఖ జిల్లాబోర్డువారు చింతలవలసనుంచి రఘుమండ గ్రామమునకు రోడ్డు నిమిత్తం రు 18,000లు ఖర్చు పెట్టుటకు తీర్మానించారు నేటికి రోడ్డు వేయలేదు వెంటనే రోడ్డు వేయించవలెనని ప్రభుత్వాన్ని కోరారు.

రఘుమండ గ్రామంలో బ్రాంచి పోస్టాఫీసు నెలకొల్పవలసిందిగా సూచించారు.

జొన్నగుడ్డిలో గాంధీజీ ఉచిత వైద్యశాల

మే 28 వ తేదీ సాయంకాలం విజయనగరం జొన్నగుడ్డిలో శ్రీ ఆకాశపు గవరయ్యగారిచే నడుపబడుతున్న గాంధీజీ ఉచిత వైద్యశాలకు మంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. అనేకమంది పెద్దలు, హరిజనులు సభకు వచ్చారు. మంత్రి మాట్లాడుతూ వెనుకబడిన గ్రామాలలో ఒకటి అయిన జొన్నగుడ్డి హరిజనవాడలో ఈ వైద్యశాల నడపబడ్డం ప్రశంసనీయమన్నారు

రాష్ట్రమంతటా మాజీ గీత పనివారల సత్యాగ్రహం

10 వ తేదీనుంచి ప్రారంభించాలని

గుంటూరు సమావేశం ధ్రువీకరణ

గుంటూరు, జూన్ 5— రామమూర్తి కమిటీ నివేదికపై ఆంధ్ర అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వంచేత అమలు జరిపించడానికై రాష్ట్రం మొత్తంలో సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించాలని నేడు మాజీగీత పనివారు తీర్మానించారు

నేటి సాయంత్రం శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను ఇక్కడ జరిగిన మాజీ గీతపనివారల సమావేశంలో ఈ తీర్మానం చేయబడింది పదవతేదీనుంచి రాష్ట్రమంతటా సత్యాగ్రహోద్యమం ప్రారంభించబడుతుంది.

ఉద్యమ ప్రారంభ కారణం

శ్రీ లచ్చన్నగారి వివరణ

బారువ, జూన్ 1—"ఆంధ్ర శాసన సభ రామమూర్తికమిటీ నివేదికను చర్చించి, బలపరచి నివేదికలోని సిఫార్సులను వెంటనే అమలుచేయవలసిందిగా తీర్మానించింది. శాసనసభ చేసిన తీర్మానం అమలుచేయనవసరం లేదని డిప్యూటీ ప్రధాని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పుతున్నారు. గీతపనివాళ్ళకు వృత్తి చూపడంలో ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ కనపరచడం లేదు ఇక సత్యాగ్రహంచేయకతప్పదు 10 వ తేదీలోగా గీతపనివాళ్ళకు జీవనభృతిని కల్పించడానికి తగు ప్రయత్నాలు చేయకపోతే 10 వ తేదీనుండి రాష్ట్రవ్యాపిత సత్యాగ్రహాన్ని నడపడానికి పూనుకొంటున్నా"రని శ్రీ గౌతు లచ్చన్నగారు నేడు యిక్కడ జరిగిన గొప్ప బహిరంగసభలో ఉద్ఘాటించారు.

ఈ బహిరంగ సభకు స్థానికనాయకులు శ్రీ తెప్పలపున్న య్యనాయుడుగారుఅధ్యక్షతవహించారు శ్రీయుతులు గంటి భోగయ్య పంతులు, యల్ యస్ పాణిగ్రహి, పల్లభరావు, బలరామయ్య, అయ్యన్నగౌడగార్లు వేదిక నలంకరించారు

శ్రీ లచ్చన్నగారు ఇంకా యిలా ప్రసంగించారు.

"నేను, దుగ్గభాసాము మద్యనిషేధమునకై 1930 లో ఈ గ్రామంలోనే కల్లు షాపుల వద్ద పికెటింగు చేసి, లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లాము ఇప్పుడు నేను మద్యనిషేధం పోవాలంటున్నాను. మద్యనిషేధం వల్లనే త్రాగుడు అధికమైంది అవినీతి పెరిగిపోయింది లంచగొండితనం మితిమీరింది దొంగసారాయి ఉత్పత్తికి అంతులేదు మెరికలవంటి యువకులు యీ దొంగసారాయికలవాటుపడి ఆరోగ్యం కోల్పోయి, రోగపీడితులవుతున్నారు. శాసనం అమలు చేయడానికి నియమించబడిన ప్రొహిబిషన్ శాఖోద్యోగులు మామూళ్ళ నేర్పాటు చేసుకొని దొంగసారాయి ఉత్పత్తిని నిరోధించడానికి బదులు అధికంగా ఉత్పత్తి అయ్యేందుకు సహాయపడుతున్నారు మద్యనిషేధం విషయమై గాంధీజీ పేరు ఉపయోగించుచున్నారు అయితే, ఇలా గాంధీజీ సిద్ధాంతంగూర్చి చెప్పువారలే ఇటీవల ఎన్నికల్లో పాల్గొన్నప్పుడు ఓటర్లను త్రాగించి ఓట్లు సంపాదించుకొన్నవాళ్లే.

నైతిక ప్రవృత్తికి సంబంధించిన శాసనాలు చేసినప్పుడు మన మే స్థాయిలో వున్నామో, నేటి మన సంఘ నైతికస్థాయి ఏ ప్రమాణంలో వున్నదో అంచనా వేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం విస్మరించరాదు. ఈ సత్యాన్ని గుర్తించుకోకుండా మంకు పట్టు పట్టడం శోచనీయం

రేషనింగ్, కంట్రోల్‌సిద్ధాంతరీత్యామంచివే కావి, మనదేశంలో ఆదెంతటి నైతికపతనానికి దారితీసినదో మనప్రజలకు అనుభవమే గదా!

వ్యక్తిగతంగా కాంగ్రెసువాదులంతా మద్యనిషేధం పోవాలంటూ యున్నారు. కాని కాంగ్రెసు హైకమాండ్ తీర్మానాన్ని అనుసరించి మద్యనిషేధాన్ని సమర్థించుచున్నామని చెప్పుతున్నారు సిద్ధాంతాల్లో వీరికుండే విశ్వాసమెలా వుందో మన కర్థమౌతుంది

నేడు మద్యనిషేధం విషయమై ఆంధ్రప్రభుత్వంలో అతిపట్టుదల చూపుచున్నవారు సంజీవిరెడ్డిగా రొక్కరే మిగిలినవారంతా నిషేధం పోవాలన్న అభిప్రాయంతో నున్నవారే. ఈ భిన్నాభిప్రాయ ఫలితంలో రామమూర్తి కమిటీ నియమించబడింది.

కమిటీ తన అభిప్రాయం వ్రాయకపూర్వమే సంజీవరెడ్డిగారు నిషేధాని కనుగుణ్యంగా కమిటీ తన రిపోర్టులో సిఫార్సు చేయవలసిందిగా బహిరంగసభలలో హెచ్చరించారు.

నిష్పాక్షికమైన వారలని, నిపుణులని కమిటీ సభ్యులగూర్చి చెప్పి వారి నివేదిక పనికిమాలినదని ప్రభుత్వం నిర్ణయించేయడం ఎంత సమంజసంగా వున్నదో ఆలోచించండి.

"కమిటీ రిపోర్టుపై శాసనసభ చర్చించి నివేదికను బలపరిచి, అందలి సూచనలను అమలుచేయవలసిందిగా ఆంధ్ర శాసనసభ ఇటీవల తీర్మానం అమలుచేయనవసరంలేదని సంజీవరెడ్డిగారు తెలియజేస్తూ వుండడం ఎంతటి ప్రజాస్వామికంగా వున్నదో ఆలోచించండి.

ఇక మేము సత్యాగ్రహం చేయక తప్పదు. యీ సత్యాగ్రహం కల్లు త్రాగించుటకుగాని, త్రాగి తందనలాడందనే ఆశయంకొరకు కాదు. మాజీ గీతపనివాళ్ళకు జీవనభృతి కలిగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సత్యాగ్రహం నడుపబడుతున్నది.

10 వ తేదీలోగా గీతపనివాళ్ళకు జీవనభృతి కలుగజేయడానికి తగు ప్రయత్నాలు చేయనిచో 10 వ తేదీనుండి సత్యాగ్రహాన్ని నడుపడానికి పూనుకొంటున్నాను.

ఈ సందర్భంగా ప్రజలుకూడా ఒక ముఖ్యవిషయం ఆలోచించాలి ఈ సత్యాగ్రహం గీతపనివాళ్ళది మాత్రమేయని భావించరాదు మద్యనిషేధం దుష్ఫలితాలు రాష్ట్ర ప్రజలందరిపై వ్యాపించి వున్నవి ప్రభుత్వానికి ఇందు మూలంగా వచ్చిన ఆర్థిక నష్టము ప్రజలపై అదనపు పన్నులకు కారణమైంది నిషేధ శాఖోద్యోగుల కొరకు, కేసులు నడిపించడానికి 70 లక్షలు అదనంగా ఖర్చగుచున్నది ప్రభుత్వానికి ఆదాయ నష్టంతోపాటు, అదనపు ఖర్చు, ప్రజలకు పన్నులభారం, సంఘానికి అవినీతి-యివి మద్యనిషేధం ఇచ్చే ఫలితాలు

ఇట్టి దురదృష్టకర విధానం ప్రజలందరికి సంబంధించింది కాబట్టి ప్రజోద్యమాలను బలపరచి, జయప్రదంగా నిర్వహించిన బారువా ప్రజలు ఈ వుద్యమాన్ని కూడా బలపరచి, విజయవంతంగా నడిపించవలెనని పురజనులను శ్రీ లచ్చన్నగారు కోరారు

ఇటీవల ప్రారంభించబడిన సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్షల ననుభవిస్తున్న సత్యాగ్రహయోధులను ఈ సభవారు అభినందిస్తూ రామమూర్తి కమిటీ సిఫారసులను అమలుపరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సభవారు తీర్మానించారు

జైలులోవున్న గీతపనివారితో శ్రీ లచ్చన్నగారి చర్చ

రాజమండ్రి, జూన్ 4—కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న (యం యల్ ఏ.)గారు గత రాత్రి వాల్తేర్ నుంచి ఇక్కడికి కారులో వచ్చారు. ఆయన నేరుగా సెంట్రల్ జెయిలుకు వెళ్ళి, నిర్బంధంలో వున్న గీతపనివారిని చూశారు.

శ్రీ ఆర్ అయ్యన గౌడ (ఆంధ్రరాష్ట్ర గీత పనివారి కార్యాచరణ సంఘం), శ్రీ టి కృష్ణదేవరాయలు (బారువ కృషీకార్ లోక్ పార్టీ కార్యదర్శి), శ్రీ కె గాంధీరావుగార్లు, శ్రీ లచ్చన్నగారితో కూడా వచ్చారు.

శ్రీ లచ్చన్నగారు వాల్తేరు నుంచి రాజమండ్రి వస్తూడగా గాంధీగ్రాంలో నిన్న వుదయం 11 గంటలకు లేబర్ యూనియన్ వర్కర్ల సమావేశం ఏర్పాటు చెయ్యబడింది శ్రీయుతులు సీతయ్యనాయుడు, జి. కె. నాయుడు, కె సూకిరాజు, పి పార్వతీశ్వరరావునాయుడుగార్లు, తదితరులు సభలో పాల్గొన్నారు. శ్రీ లచ్చన్నగారికి గాంధీగ్రాం లేబర్ యూనియన్ వర్కర్లు సూటవదార్ల నిధి సమర్పించారు.

శ్రీ లచ్చన్నగారు సభానంతరం అనకాపల్లికి వచ్చారు అక్కడ విశాఖజిల్లా లోక్ పార్టీ అధ్యక్షులు శ్రీ వి వి రమణ (యం ఏ.) గారు ఆయనకు స్వాగతమిచ్చి విందుచేశారు

శ్రీ రమణ ప్రభృతులతో కలిసి శ్రీ లచ్చన్నగారు యలమంచిలికి వచ్చారు.

శ్రీ లచ్చన్నగారికి శ్రీ సిక్క కన్నయ్యనాయుడుగారు, తదితరులు స్వాగతమిచ్చి మేళతాళములతో ఊరేగించారు. తరువాత జిల్లా గీత పనివారి కార్యాచరణ సంఘం తరఫున ఏర్పాటు చెయ్యబడిన సంఘంలో శ్రీ లచ్చన్నగారు పాల్గొన్నారు.

ఇక్కడ సెంట్రల్ జెయిలులోవున్న 110 మంది గీత పనివారితో శ్రీ లచ్చన్నగారు మాట్లాడారు

వ్యవసాయాభివృద్ధికి అప్పులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, మే 31—గన్నవరం తాలూకా కిసాన్ సమ్మేళనం కార్యకర్తల, సానుభూతిపరుల సమావేశం నిన్న యిచ్చట శ్రీ పుట్టగుంట శివరామకృష్ణారావుగారి అధ్యక్షతను జరిగింది. సమావేశమునకు తాలూకా నలువైపులనుండి సుమారు 30 మంది కార్యకర్తలు హాజరైనారు.

గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసు ఆవరణయందున్న శ్రీ రంగాజీ విగ్రహమును తొలగించినందులకు నిరసన తెల్పుతూ, విగ్రహాన్ని యథాస్థానంలో ప్రతిష్ఠించవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రప్రభుత్వం లోటు బడ్జెట్‌ను భర్తీ చేయుటకు వేయ తలపెట్టిన అదనపు పన్నులను ఉపసంహరించుకోవలసిందిగా కోరుచూ ఇంకొక తీర్మానం చేశారు.

వ్యవసాయమన నేమో తెలియని వారికి రాజకీయ బాధితులను పేరిట బంజరుభూములనిచ్చి యథాతథంగా నుంచుటకంటె వ్యవసాయమే జీవనోపాధిగాగల పేదరైతు కూలీలకిచ్చి అధికాహారోత్పత్తికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వంవారిని కోరారు

బుడమేరు స్కీమును వెంటనే అమలు జరుపవలసిందిగాను, నందికొండ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించవలసినదిగాను కోరారు

చెఱుకు ధరను రు. 1-7-0 ల నుంచి రు 1-12-0 లకు పెంచి సిస్మాఫార్ములాను అమలులో నుంచవలసిందిగా కోరారు

పొగాకు మార్కెట్టు సౌకర్యాలు కల్పించవలసినదిగా అర్థించారు

వ్యవసాయాభివృద్ధికి ఆంధ్ర ప్రభుత్వమీయ తలపెట్టిన అప్పులను తీసుకొని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడవలసిందిగా రైతు సోదరులను హెచ్చరించారు

ఈనాం రైతుల రక్షణబిల్లును రక్షణమే ప్రవేశపెట్టవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

"నిషేధం వచ్చినాక స్త్రీలు కూడా త్రాగుతున్నారు"

శ్రీ లచ్చన్నగారి వివరణ

యలమంచిలి, జూన్ 4—"నేటి కాంగ్రెసు మంత్రివర్గం నీతినియమాలను ఏమాత్రం పాటించక వట్టి బూటక కపట నాటకాన్ని ఆడుతున్నది." అని, అసెంబ్లీ కె ఎల్ పార్టీ నాయకుడు అగు శ్రీ సర్దార్ గౌతు లచ్చన్నగారు నేడు యలమంచిలి పిల్లక్కుపేట రామకోవెలవద్ద విశాఖజిల్లా గీతపనివారల కార్యాచరణసంఘంవారి ఆధ్వర్యాన శ్రీ వి వి. రమణగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించారు

శ్రీ లచ్చన్నగారికి గీతపనివాంధ్ర సంఘంవారు సన్మానపత్రం సమర్పించారు శ్రీ డబ్బీరు సీతారామమూర్తిగారు సభకు ప్రారంభోత్సవం జరిపారు, శ్రీ లచ్చన్నగారు ఉపన్యసిస్తూ ఇంకా ఇలా అన్నారు:

బాపూజీ సిద్ధాంతాలలో మద్యనిషేధం చాల ముఖ్యమైనదని కాంగ్రెసువారు ప్రభుత్వంలోనికి రాకముందు తాను తన కుటుంబం మద్యనిషేధప్రచారమునకు ఎన్నో కష్టాలు పడినామని అన్నారు

1946 సంవత్సరంలో రాష్ట్రమంతటా నిషేధంఎలా అమలులోనికి వచ్చిందీ వివరించి అంతకు ముంది గ్రామానికి ఒకే ఒక్క దుకాణం వుంటే ఇప్పుడు యింటింట సారా బట్టీలు, దుకాణాలు లేచినవని, సారా టోకుగాను చిల్లరగాను పురుషులతో పాటు స్త్రీలు కూడ అమ్మడమే గాక త్రాగుడుకు కూడ అలవాటుపడి అవినీతికిపాలగుతున్నారని త్రాగుబోతులు హెచ్చగుతున్నారని అన్నారు. ప్రొహిబిషను ఉద్యోగస్థులు, త్రాగుబోతులు ఏకమై లంచగొండితనం మితిమీరి అసలు దానికంటె దొంగసారా ఖరీదు కూడ ఎక్కువ అయి అనారోగ్యం ప్రబలుతున్నప్పటికీ ఈ నిషేధము అమలు పర్చుటవలన కలిగే ఫలితాలు ఎట్లున్నప్పటికీ సిద్ధాంతాలు మంచివే గనుక దానిని ఆచరణలో ప్రభుత్వం వుంచక తప్పదని అయినప్పటికీ గీత పనివారల నిరుద్యోగ సమస్య తీర్చుటకు గాను వ్యవసాయానికి బంజరు భూములు యిచ్చి, నీరా, బెల్లం తయారు చేసే సొసైటీలను ఏర్పరచి వారికి వృత్తులు కల్పించెదమని బూటకాలు చెప్పి వారికి బ్రతుకుతెర్వులు కల్పించక పోవడంచేత పొట్టకూటికిగాను ఎట్టి అవినీతి పనులకైనను లోనుగాక తప్పదని అన్నారు

యీ గీత పనివారలకు సత్యాగ్రహం తప్ప వేరు దిక్కులేని కారణాన కృష్ణాజిల్లాలో ఇంత వర్కు సత్యాగ్రహం చేసి 190 మంది జైలుకు వెళ్ళారని, జూన్ తే 10 దీ లోగా ఈ నిషేధం రద్దు పర్చని ఎడల ఆంధ్రరాష్ట్రమంతటా గీతపనివారలు సత్యాగ్రహం ప్రారంభించగలరని ఇందుకు గీత పనివారలకు ప్రజలు కూడ తమ పూర్తి సహకారం మివ్వాలని కోరారు.

హిందూ మత బోధలో శిక్షణ

వేసంగి తరగతుల ముగింపు

తిరుపతి, జూన్ 4—నాలుగు వారాలుగా తిరుపతి దేవస్థానం వారు జరుపుతున్న వేసవి కాల హిందూ మత పాఠశాల మే 29 వ తేదీతో ముగిసింది. కడపటి దినం జరిగిన సభకు తిరుపతి దేవస్థాన నిర్వాహకోద్యోగి శ్రీ చెలికాని అన్నారావుగారు అధ్యక్షత వహించారు. పాఠశాలలో శిక్షణ పొందిన వారికి ఆయన సర్టిఫికెట్లు పంచిపెట్టారు పాఠశాలను నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర ప్రాచ్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వరదన్న రామానుజస్వామిగారు పాఠశాల నివేదిక సమర్పించారు. ఈ సంవత్సరం పాఠశాలకు నలుగురు స్త్రీ విద్యార్థులతో సహా 47 మంది శిక్షణ పొందారు. మొత్తం 21 మంది ఉపన్యసించారు శ్రీయుతులు కె యస్. రామస్వామి శాస్త్రి, యస్. సచ్చిదానందంపిళ్లై, అణ్ణామలై విశ్వవిద్యాలయ వేదాంత పండితులు శ్రీ రామానుజాచార్యులు, మైసూరు వేదాంత పండితులు శ్రీ యం యామునా చార్యులు, వివేకానంద కళాశాల వేదాంత పండితుడు శ్రీ పి. శంకర నారాయణ అయ్యర్, మద్రాసు విశ్వవిద్యాలయం ద్రావిడభాష ఉపన్యాసకులు శ్రీ వి ఆర్. పురుషోత్తంనాయుడు, విజయవాడ సంస్కృత ఉపన్యాసకులు శ్రీ జె పురుషోత్తం, రామకృష్ణా మఠమునకు చెందిన స్వామి పరమార్థానందాజీ, తిరుపతికి చెందిన డాక్టర్ కె సి వరదాచారి, డి. టి తాతాచార్యులు గారు ఉపన్యసించారు.

మతవిషయమై జరిగిన పరీక్షలో మిస్ శారద, శ్రీ సి రాధాకృష్ణన్, శ్రీ టి వి రామానుజాచారిగార్లు వరుసగా మొదటి మూడుస్థానాలు పొందారు. వారికి దేవస్థానం వారు రు 15, 10, 5లు బహుమతు లిచ్చారు

విద్యార్థులకు శ్రీ వెంకటేశ్వరుని ఫొటో, ప్రసాదం, సర్టిఫికెట్లు ఇవ్వబడినవి.

విద్యార్థుల తరపున మిస్ జానకి, శ్రీయుతులు నారాయణరావు, పి అంకన్నా, రామానుజాచారి దేవస్థాన అధికార్లకు కృతజ్ఞతను తెలిపారు

టెలిఫోన్ నెంబర్ల మార్పు

మద్రాసు, జూన్ 4—మౌంటురోడ్డులోని టెలిఫోన్ ఎక్స్చేంజీ అభివృద్ధి చేయబడుతున్నందున, 1955ప్రారంభంలో మైలాపూర్, కిల్పాక్‌లలో క్రొత్త ఎక్స్చేంజీలు స్థాపించబడనున్నందున ప్రస్తుతంవున్న టెలిఫోన్ నెంబర్లలో కొన్ని మారే అవకాశమున్నదని, ఈ మార్పులు 1954 అక్టోబర్‌లోను, 1955 ఏప్రిల్‌లోను ప్రచురించబడే టెలిఫోన్ డైరెక్టర్లతో చేర్చబడగలవని, మార్పులుచెందిన నెంబర్లు వారివారికి ముందుగా తెలియజేయబడతాయని మద్రాసుజిల్లా టెలిఫోన్ మేనేజర్ ప్రకటిస్తున్నారు

మదనపల్లె తాలూకాలో మలేరియా ఉధృతం

నివారణకు తీవ్రతర చర్యలు తీసుకోనాలని విజ్ఞాపన

మదనపల్లె, మే 31—సుమారు అయిదు మాసాలుగా మలేరియా ఈ తాలూకాలో ముఖ్యంగా బండ్రేవు, ముసలికుంట, గోపిదిన్నె, గూడిపల్లి, బోళసముద్రం, సోమపాళెం, బురకాయలకోట, ములకలచెర్వు, రంగసముద్రం, కదిరినాథునిచెర్వు, దేవులచెరువు, రామానాయునికోట, పెద్దపాళెం, బికాయలపల్లి, పీరంగి, పెద్దతిప్ప సముద్రం, టి సదుం, మద్దయ్యగారిపల్లె, మద్దినాయునిపల్లె, వేపూరి కోట, గట్టు, కోనువారిపల్లె, ముదివేడు, కుక్కరాజుపల్లె కురబలకోట, మున్నగు ప్రాంతాలలో భారీఎత్తున వ్యాపించి ప్రజలను, రైతులను పీడిస్తున్నది.

పుడిసెడు గంజిచేసుకొని త్రాగడానికి కూడ వీలులేనంత దుస్థితి అనుభవిస్తున్నారు ఇక్కడికి వచ్చిన వైద్యదళాలవల్ల సంతృప్తికరంగా పని జరగలేదు నాలుగు మాసాల నుంచి జ్వరంతో బాధపడుచుండువారు కూడా కలరు కొన్నిచోట్ల పసిబిడ్డలకు జ్వరగడ్డ కూడా ఏర్పడినది. ఒకొక్క గ్రామంలో అత్యధిక సంఖ్యాకులలో ఈ వ్యాధి వ్యాపించడం చేత ప్రభుత్వపు ఆరోగ్య శాఖవారు క్వైనా బిళ్ళలు చాలినన్ని పంపకం చెయ్యలేదు దాదాపు నాలుగువేల మందికిపైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారు ఇప్పుడు మరల వ్యవసాయ కార్యక్రమాలు జరుపుకొనే రోజులు, అచ్చటచ్చట వర్షాలు పడుతున్నవి చేతికివచ్చిన వరిపంటలు కోతలు చేయాలి ఈ వ్యాధివల్ల వ్యవసాయ పనులు నిలిచిపోగలవు సుమారు ఏడు సంవత్సరాలు క్షామపీడనతో నానాబాధలు గురిఅయి, ఆకులు, అలములు మేసిన బీద రైతాంగం నేడు కటికవ్యాధులతో బాధపడుతున్నారు. బికాయలపల్లె గ్రామపు కస్బాల మలేరియా బాధితుల జాబితామేరకు సుమారు 400 మంది ప్రజలు బాధపడుతున్నారు వీరికి కనీసం ఒక్కొక్కనికి 10 మాత్రలు చొప్పున, 4000 మాత్రలయినా కావలసి వుంటుంది 1,200 మాత్రలకు మించి పంపకం లేదు మలేరియా మిక్చర్, ఇంజెక్షనులు సరిగా అందరికి యివ్వలేదు

ఈ విషయమై స్థానిక నాయకులు నియోజక అసెంబ్లీ సభ్యులు కదిలివచ్చి సహాయపడి ఈ పీడిత ప్రజలను మలేరియాదేవత బారినుంచి రక్షించవలయునని యిందు మూలకముగా మదనపల్లె పట్టణ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి విజ్ఞప్తి చేస్తున్నారు.

అనంతపురంలో ఆస్తిపన్ను హెచ్చింపు

మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

అనంతపురం, జూన్ 2— ప్రభుత్వ ఆదేశానుసారం నూటికి 1½ చొప్పున ఆస్తిపన్ను హెచ్చు చెయ్యడానికి ఇటీవల చెయిర్మన్ శ్రీ యం. సుబ్బయ్య సెట్టిగారి అధ్యక్షతను సమావేశమైన అనంతపురం మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ పట్టణంలో మంచినీరు సరఫరా చెయ్యడానికి ప్రభుత్వం 5 లక్షల 25 వేల రూపాయలు ఋణం మంజూరు చేసేందుకు మునిసిపాలిటీ తన ఆర్థిక స్తోమతను వృద్ధిచేసుకొనవలసిందిగా నిర్దేశించింది. నూటికి 2½ వంతుల చొప్పున పన్ను ఎక్కువ చెయ్యవలసిందిగా ప్రభుత్వం సూచించింది.

తీర్మానానికి ముందు చెయిర్మన్ కౌన్సిల్ సభ్యులకు ఇలా తెలియజేశారు:

"ఇటీవల మంత్రులవద్దకు రాయబారం వెళ్ళినప్పుడు మునిసిపాలిటీ కోరిన ఋణ సహాయాన్ని గురించి ఆలోచించడానికి అంగీకరించారు అయితే, మునిసిపాలిటీ నూటికి 2½ వంతుల చొప్పున పన్ను ఎక్కువ వేయాలని ప్రభుత్వం సూచించింది. అలా అయితేనే ఋణమివ్వడానికి అంగీకరించారు. ఈ ప్రకారం 26 వేల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుంది. ఋణం తీర్చుకొనడానికి వీలు కలుగుతుంది కనుక పన్ను హెచ్చింపుకు సభ్యులందరు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను."

శ్రీయుతులు వి గోపాలకృష్ణ, ఎ. నారాయణప్పగార్లు ప్రతిపాదనను వ్యతిరేకించారు. తీర్మానం వోటుకు పెట్టగా పదిమంది అనుకూలంగా, ఏడుగురు వ్యతిరేకంగా వోటుచేశారు తీర్మానం ఆమోదింపబడింది.

మునిసిపల్ ఆఫీసు భవన నిర్మాణానికి లక్ష 50 వేల రూపాయలమేరకు తయారు చెయ్యబడ్డ ఎస్టిమేట్లను మంజూరు చేశారు.

స్థానిక గృహ నిర్మాణ సంఘంవారు ఇటీవల నిర్మించిన రమణ నగర్‌కు విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడానికి, మురుగు దొడ్లు కట్టించడానికి తీర్మానించారు.

'మృచ్ఛకటిక' కావ్యగానం

శ్రీ ఉప్పల వేంకటకవి కృతి

గుంటూరు, జూన్ 3— గత నెల 29 వ తేదీ శనివారం సాయంత్రం ఆంధ్ర సంసత్సమావేశం శ్రీ పాలపర్తి రామమూర్తిగారి ఆవరణలో జరిగింది శ్రీ తిరుపతి శాస్త్రి శేషులు శతావధాని చళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి శిష్యులు సత్కవులు శ్రీ ఉప్పల వేంకటశాస్త్రిగారు తమ రచనలు 'మృచ్ఛకటిక'(పద్యానువాదం) 'కర్ణుడు' అను వానినుండి కొన్ని పట్టాలు చదివి శ్రోతల నానందపరిచారు శ్రీ నోరి నరసింహశాస్త్రిగారు పోతన భాగవత ప్రాశస్త్యాన్ని గురించి ప్రసంగించారు చిరంజీవి అకుల అన్నపూర్ణమ్మ వీణ వాయించారు.

ఏలూరు మునిసిపల్ కౌన్సిలర్లపై మానసష్టపు దావా

ఏలూరు, జూన్ 2— ఏలూరు జర్నలిస్టు శ్రీ యం కోటయ్య నాయుడుగారు మునిసిపల్ కమిషనర్ మిస్టర్ మహ్మద్ మహిమూద్ హుస్సేన్, చెయిర్మన్ శ్రీ డి. వెంకటరావుగారు, మరి 23 కౌన్సిలర్లపైన ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ 500, 500 లతో చేర్చి 114 వ సెక్షన్ కింద మానసష్టపు దావా వేశారు దావా పిటీషన్ పశ్చిమ గోదావరిజిల్లా మేజిస్ట్రేటు (జుడిషల్) శ్రీ యం. వెంకటప్పగారివద్ద దాఖలు చెయ్యబడింది

తాను గౌరవకంగల ఏలూరు పౌరుడనని, ఆస్తిపరుడనని,ఏలూరు చిల్లర పొగాకువర్తకుల, సిగర్, మాన్యుఫ్యాక్చరర్లసంఘానికి అధ్యక్షుడనని, చిరకాలానుభవం గలిగిన జర్నలిస్టునని, పశ్చిమ గోదావరిజిల్లా జర్నలిస్టుల సంఘం కార్యవర్గ సభ్యుడనని శ్రీ కోటయ్య నాయుడుగారు తన దరఖాస్తులో పేర్కొన్నారు

పిటీషన్‌లో దిగువ అంశాలు పేర్కొనబడినవి:

"ఏలూరు మునిసిపల్ ఏరియాలో టి యస్. 1734,1579/1 నెంబర్లు గల భూమి రోడ్డుగా, డ్రెయినేజీ, పోరంబోకగా రిజిస్టర్ అయి కౌన్సిల్ అధీనంలో వున్నది ఈరెండు భూములలో పడమరనుంచి తూర్పుకు పెద్ద డ్రెయినేజీ కాలువ ప్రవహిస్తున్నది దీనిలోకి చిన్నచిన్న మురుగు కాలువలు అనేకం వచ్చి కలుస్తున్నవి

"కొందరు డ్రెయినేజికి, రోడ్డుకు మధ్య వున్న స్థలంలో అక్రమంగా, అధికారం లేకుండా అనేక షెడ్డులు వేసుకున్నారు పాకలు వేసుకొన్నవారికి ఆ స్థలాలను కౌలుకివ్వడానికి మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. కాని, పౌరుల ఆందోళనను గమనించి 1953 ఆగస్టు నెలవరకు ఆ విషయం నిలిపివేసింది కాని, కౌలు కాలాన్ని 12 నెలలకుపైగా పొడిగించింది. ఇందుకు 5-సి నిబంధన ప్రకారం ముందుగా స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్‌అనుమతి పొందాలి కాని, కౌన్సిల్ అట్టి అనుమతి పొందకనే ఈ పని చేసింది"

అంతట శ్రీ కోటయ్యనాయుడుగారు జర్నలిస్టు హోదాలో ప్రభుత్వానికి ఈ విషయం తెలియజేశారు జిల్లాకలెక్టర్ ఆ స్థలాన్ని పరిశీలించి, ఆ స్థలాన్ని కౌలు కివ్వరాదని, ఆక్రమణదారులను వెంటనే ఖాళీచేయించవలసిందని కలెక్టర్ ఏలూరు కమిషనర్‌కు తెలియజేశారు

కమిషనర్, చెయిర్మన్, మరి 23 కౌన్సిలర్లు యిందుకు వ్యతిరేక వైఖరిని వహించారని ఫిర్యాది ఆరోపించారు కమిషనర్ ప్రోత్సాహంపై చెయిర్మన్ అధ్యక్షతను 23 కౌన్సిలర్లతో ఏప్రిల్ 2 వ తేదీని అత్యవసర సమావేశం జరిపి, కలెక్టర్ ఉత్తరువులకు వ్యతిరేకంగా 195.. ఏప్రిల్ 1 వ తేదీనుంచి మరొక సంవత్సరం స్థలాన్ని కౌలు కివ్వడానికి ఆమోదిస్తూ తీర్మానంచేశారని ఆరోపించారు. మునిసిపల్ పరిపాలనలోను, ముఖ్యంగా ఈ విషయంలోను ఫిర్యాది జర్నలిస్టునని చెప్పుకొంటూ చీటికిమాటికి జోక్యం కలుగజేసుకుంటున్నందుకు నిరసిస్తూ తీర్మానం చేశారట. ఫిర్యాది పిటీషన్‌లను మన్నించవలదని ప్రభుత్వానికి సిఫారసుచేస్తూ మరొక తీర్మానం చేశారట. తీర్మానం నకళ్లు కలెక్టర్‌కు ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులకు పంపబడినవి.

తీర్మానంలో తనపై చెయ్యబడ్డ ఆరోపణలు నిజం కావని, అవి తన గౌరవ ప్రతిష్ఠలకు భంగకరంగావున్నవని, వారుకక్షిదారులని ఫిర్యాది తన పిటీషన్‌లో పేర్కొన్నారు.

జిల్లా మేజిస్ట్రేటు కేసు విచారణను జూన్ 9 వ తేదీకి వాయిదా వేశారు.

చీపురుపల్లి తాలూకా కాంగ్రెస్ కమిటీ మే 31 వ తేదీని ఇక్కడ సమావేశమై 20 ఏళ్లగా తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులుగా సేవచేసిన శ్రీ అధికార్ల జగన్నాథస్వామిగారి మృతికి సంతాప తీర్మానం చేసింది. ఆయన కుటుంబానికి సానుభూతి తెలియజేసింది. తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ వంద్రంగి సత్యనారాయణ పట్నాయక్‌ను ఎన్నుకున్నది. కార్యవర్గాన్ని నియమించడానికి ఆయనకు అధికార మిచ్చింది.

రేడియో

(జూన్ 8, మంగళవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు వి వలె, 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు వి వలె, 1-40 (హిం తె వా), 2-0 మద్రాసు వి వలె; 2-15 మహాభారత్ — ప్రసంగం (హిం), (మద్రాసునుండి రిలే); 4-0 (రి); సాయంత్రం 5-30 కంభంపాటి అక్కాజీరావు (వీ), 6-0 సంగీత శిక్షణ, 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం— తనలోతాను, విశేషాలేమిటి? వ్యవసాయగోష్ఠి; ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం— ఇవటూరు చెల్లాయి, గిరుగు భారతి గీతావళి; 7-30 వాద్యబృందం, 7-45 (రి), 8-0 కంభంపాటి అక్కాజీరావు (వీ), 8-30 (స్టూ రి); 9-0 (ఆం వా); 9-15 మన మ్యూజియములు: ప్రసంగం దేవత రామ మోహనరావు (ఆం); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 కె వి చెల్లప్ప (గా); 8-0 (ఆం.వా); మధ్యాహ్నం 12-30 టి కె. సీతారామన్ (గా), 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 మహాభారత్—ప్రసంగం (హిం), ఎన్. వి రాజగోపాల్; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం 5-30 తిరుప్పార్కడల్ శ్రీనివాసయ్యంగార్ (వ); 6-0 (ఆం. వా)— స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 కె. వి కృష్ణన్ (గా); 7-0 (స్టూ. రి), 7-45 తిరుచ్చి వలె-తిరువడ మరుదూర్ పి. ఎస్. వీరాస్వామిపిళ్లై (నా), వెంకటేశన్ (డవుల్); 9-0 (ఆం వా); 9-15 (హిం. పా); 9-30 కివలూర్ సుబ్రహ్మణ్యయ్యర్, 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం, 1-0(స్టూ రి); 1-30(ఆం వా); 1-40 (రి); 1-50 (తె వా); 2-0 నిలయ విద్వాంసుడు (సా); 4-0 శకుంతలా శ్రీనివాసన్ (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థులకార్యక్రమం; 7-30 పండవర్ణ వ్రణాళిక: పాడిపంటలు-ప్రసంగం; కె రఘురామయ్య; 9-30 తిరుచ్చి వలె—కె. వి నటరాజన్: వాద్యబృందం సహా; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 వి. ఎస్. లక్ష్మినారాయణ్, 7-45 హెచ్. ఆర్. కుర్దుకర్, బృందం (భ); 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎస్.బి. దేశ్‌పాండే (భ. జై. బహార్); 8-45 హెచ్. ఆర్. కుర్దుకర్, బృందం (భ); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 మహిళా సమాజం కార్యక్రమం; 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 6-30 ఎస్. బి. దేశ్‌పాండే (భయార్ శ్రీ); 6-45 హెచ్. ఆర్. కుర్దుకర్, బృందం (భ); 6-30 (రి); 6-44 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ—మీ సమస్య లేమిటి: రైతుల ప్రశ్నలకు సమాధానాలు; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—ని ష్కామ కర్మ: గీతా ప్రవచనం, విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు; 8-0 తిక్కనకవి—ప్రసంగం; 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-30 (రి); 8-30 సంగీత సదస్సు; 9-0 (ఆం. ఓ. వా); 9-30 నాటిక (ఉ); 10-0 ఎస్. బి. దేశ్‌పాండే (భయార్ భాగేశ్వరికాన్రా); 10-30 ప్రసార సమాప్తి.

రాష్ట్రాల పునర్విభజన విచారణ సంఘం అధ్యక్షులు ఫజల్ ఆలీ, సభ్యులు పండిత్ హృదయనాథ్ కుంజ్రూ, సర్దార్ పణిక్కర్‌లు శుక్రవారంనాడు బెంగుళూరునుంచి కశ్మీర్ చేరారు.



A LAKH TO BE WON—AND A FEW DAYS LEFT!

over Rs. 1,00,000 — ONE LAKH MUST BE WON

FIRST PRIZE Rs. 75,000 FOR ALL-CORRECT OR NEAREST ALL-CORRECT ENTRIES | Runners-up Rs. 25,000 | EXTRA PRIZES FOR ALL ENTRANTS WITH UNDER FIVE ERRORS | FREE ENTRIES

SQUAREWORD D-28

CLUES ACROSS

4 In seeking to spare their feelings we sometimes encourage bad SIN—ERS (G or N)

6 Courteous man usually heeds when someone is trying to —ELL him something (S or T)

9 Political reformers are usually impatient of political DE—AY (C or L)

11 Careful driver usually dislikes being driven by one who isn't SA—E (F or M)

12 Person who is —RANK is often inconsiderate of people's feelings (C or F)

13 Cynic may well say that being unselfish is best way to EN—URE poverty! (D or S)

15 When we're in bad mood we often hurt those —EAREST to us (D or N)

16 Modern mother is apt to be impatient of sentimentalists who —UDDLE her child a lot (C or M)

17 When prospective customer is slow to make up his mind, shrewd salesman will seldom H—RRY him (A or U)

CLUES DOWN

1 There's more than a little hope for coward when exposure of his cowardice tends to SHA—E him (K or M)

2 Few men are so wicked that they are really past C—RING (A or U)

3 In negotiations between two powers, small concession often PRE—ENTS difficulties (S or V)

4 Warfare calls for man who is by nature S—AYER (L or T)

5 Apparent contradictions in world political news may well —ADDEN young idealist! (M or S)

7 It would be little exaggeration to say that twentieth century taxation has made many a man —EAN! (L or M)

8 When people try to —ARNISH a man's reputation it's often through self-interest (T or V)

10 We're often A—USED by people who really need our sympathy (B or M)

14 Woman may well be called LA—Y who wouldn't chase man however much she loved him (D or Z)

Our Compiler explains the Adjudication Committee's reasoning on EVERY Squareword clue The publication of these explanations is normally spread over three issues of the Sunday Standard.

Squareword clues may be abbreviated and such words as "a" "an" and the omitted. The Compiler uses the Concise Oxford and Chambers's Twentieth Century Dictionaries

IMPORTANT ANNOUNCEMENT

Would you like to see for yourself how we handle your entries? We shall be pleased to show you our Department at work Just send us your name and address and we shall tell you when to come This is to avoid too many competitors coming at one time Each group to be shown round will be made up of about six people It would be difficult to explain details to more people at a time So, now's your chance — a chance you've never had before *in any competition!*

SQUAREWORDS SERVICE

SOLUTION AND PRIZE LIST

The Official Solution of Squareword D-28 will be published (subject to Rules & Conditions) as follows —

On June 18— Indian Express Madras "Indian Express Bombay and Delhi (City editions)

On June 19— Indian Express Bombay and Delhi (Dak editions)

On June 20— Sunday Standard Madras and Delhi (All editions) and Sunday Standard Bombay (2nd Dak and City)

On June 27— Sunday Standard Bombay (1st Dak)

The prize list which may be abridged will be published (subject to Rules & Conditions) in the Sunday Standard all editions on July 11

NOTE —IF IT IS POSSIBLE TO PUBLISH THE ABOVE EARLIER THAN ANNOUNCED WE SHALL DO SO

A SQUAREWORDS SERVICE

A copy of the Official Solution will be sent to you by post if you ask us to do so

We shall also send you an Extra Entry Form by post if you ask us to

NOTE —It is the missing LETTERS of your Selections that you must insert in the columns For example, your Selection for Clue 4 Across must be either G or N, your Selection for Clue 6 Across must be either S or T, and so on

Here, once again, we offer over Rs. 1,00,000 in prize-money There has been no increase in the entry fee nor in the number of clues It is an ordinary Squareword—but with a really big offer Remember, the prize-money MUST be won So why should YOU not win it? Certainly, you cannot win it unless you try So get down to it now The first clue to be solved is No 4 Across The Alternatives are SINGERS and SINNERS Off you go! And don't be late in sending in your entries

CLOSING DATE

(Subject to Rules and Conditions)

Saturday, June 12,

4 p m for Hand Delivery Boxes,

6 p.m for Posted Entries,

which must be posted to

Squareword D-28, Express Estates, Madras-2.

MAKE SURE...

THAT the complete entry form is sent;

THAT your first entry is on the entry square;

THAT you have filled in whatever Free entry columns you are entitled to;

THAT no entry columns paid for are left blank,

THAT you enclose Money Order receipt, Postal Order or Cash Receipts in EXACT payment of all entries sent,

THAT the Money Order receipt, Postal Order or Cash Receipt is correctly addressed to Squareword D-28,

THAT the entry form is in the name of one competitor only,

THAT there are no blank letter spaces, erasures, alterations or pencilled or indistinct letters on your entry form,

THAT your entries are delivered to us on or before the Closing Date

The Way We Saw It!

How the Committee Solved the Clues of Squareword D-26

By Our Compiler

Clue 6 Down

Often the CHEEKIER a child the more likely he is to have been pampered (Cheerier) — I wonder if any competitors rejected CHEEKIER on the ground that **often** did not go far enough, that it is **usually** or **always** the case that the cheekier a child the more likely he is to have been pampered But might not a child become cheeky because he is neglected, because he has to fight his own battles and to stand up for himself? Think of the beggar boys in the city streets Cheeky they are but pampered they certainly have not been We did not think, therefore, we were understating the case in saying that **often** the CHEEKIER a child the more likely he is to have been pampered So far as CHEERIER was concerned, we did not think that a child's being cheery has to anything like the same extent much to do with his having been pampered Whether a child is cheery depends much more on his nature and outlook than on his upbringing

Clue 8 Down

With forethought, many a traffic CRASH could have been avoided (Crush) — We thought it truer to say that many a traffic CRASH could have been avoided with forethought More care on the part of the drivers, more attention to checking of brakes or tyres or more care on the part of other road-users might well have prevented many a crash We did not think there was so much to be said for CRUSH because when a traffic crush is expected traffic police are normally there to control it When it occurs unexpectedly it is not due so much to the lack of forethought as to the lack of say wide roads And, of course, a traffic crush might simply happen for no apparent reason — it just happens that an unusually large number of vehicles are at the same place at the same time

Clue 9 Down

How exasperating it usually is when someone we thought a fool FOOLS us! (Foils) — Here was a good example of how reference to our past decisions can lead competitors to correct solving of clues In Commonsense Crossword No 278 I compiled a clue which read, when solved, as follows: "How maddening it is to be badly fooled by someone you know to be a FOOL!" Now that clue said **How maddening !** and **badly fooled.** Here we had **How exasperating it usually is** ! and FOOLS (or **Foils**) But quite apart from this precedent the Committee thought it true to say that it is usually very exasperating when someone we thought a fool makes **fools of** us So far as FOILS was concerned they did not believe it is so frequently as usually very exasperating when someone we thought a fool foils us because it might well be in a trivial matter or one in which we are indifferent about the outcome He might even frustrate us in something that might turn out to be to our advantage not to have done!

Clue 11 Down

It usually takes longer to do job when workers are FEW|NEW — The logical extension of the clue was " than when they are many" (read with FEW) or " than when they are not new" (read with NEW) So far as FEW was concerned we were able to think of occasions to the extent allowed for by **usually** when it does **not** take longer to do a job when workers are few than when they are many, occasions when "too many cooks spoil the broth"! But when we considered the merits of NEW we found we could say much the same — that **usually** allowed adequately for the occasions when it does not take longer to do a job when workers are NEW than when they are not new We, therefore, took the view that FEW and NEW were equally apt here

Do you send many Entries?

For the convenience of those competitors who send more than 17 entries we have printed a supply of special entry forms usable for any number of entries. These can be had on application We are not publishing this entry form in the Sunday Standard because the demand does not justify its publication. Please ask for your requirements and make sure your name and address are clearly written It's part of the Squarewords service.

Clue 12 Down

Business man nowadays can seldom afford to be RUDE! (Dude) — We were not prepared to say, even flippantly, that a business man nowadays can **seldom afford** to be a DUDE. It surely does not cost so much relatively speaking, to be a dude And even nowadays a business man surely makes a profit. Remember, the clue merely said **can seldom afford** It did not say that the business man **wants** to be a dude We thought we were on safer ground with RUDE because with the end of rationing and with private enterprise coming back once more into its own, customers are becoming again the people who are always right! We therefore believed that a business man nowadays can **seldom** afford to be RUDE (that is, to his customers or clients)

Clue 13 Down

It's apt to shake fussy woman when shop-keeper gives her what she needs without LOT of trouble (Jot) — Does it not shake (rather than that it is merely **apt to** shake) a **fussy** woman when shop-keeper gives her what she wants without a JOT (that is, without the smallest amount) of trouble? We thought so We preferred LOT because the clue said **apt to shake** Remember, the shop-keeper gives her what she wants without a LOT of trouble And she is a **fussy** woman, a woman who busies herself restlessly with trifles

NEXT WEEK: COMMENTS ON D-27

RULES AND CONDITIONS

See also Directions and Conditions on Entry Forms

1 All entries must be on Squareword Entry Forms Every blank letter space in every Entry entered must be clearly filled in with only ONE block letter in INK or typewritten The Competitor's surname initials and address must be written in INK on each Entry Form submitted All Entry Forms in the same cover must be for the same Squareword Competitors with different surnames may submit their entries in one cover provided that the entry fee in respect of each individual competitor is paid for separately

2 Entry fees must be sent by Indian or British Postal Orders Money Orders or Squareword Cash Receipts Sterling payments must be at the rate of 1s 6d per rupee Postage stamps or Postal Orders bearing postage stamps will not be accepted Postal Orders must be crossed and made payable to Squareword D-28, Madras-2 Money Orders must be addressed to Squareword D-28, Express Estates Madras-2 Money Order Receipts, Postal Orders and/or Squareword Cash Receipts must be enclosed with Entry Forms and their official numbers written in the spaces provided on the Entry Forms

3 All entries not sent by post must be in the HAND DELIVERY BOXES at Squareword Offices Express Estates, Madras-2 or in the other HAND DELIVERY BOXES in Madras by 4 p m on Saturday, June 12 1954 All POSTED entries must be received by 6 p m on Saturday June 12 1954 This closing date may be extended without notice but any such extension will be announced in the "Indian Express," prior to such an extended closing date No responsibility can be accepted for entries lost, mislaid or delayed

4 In an entry square, each word containing a wrong letter or any alteration, erasure, indistinct letter, pencilled letter, mutilation substitution or omission shall count as a wrong word In an entry column any alteration, erasure, indistinct letter pencilled letter mutilation, substitution or omission shall count as a wrong letter.

5 The First Prize will be awarded to the Competitor who enters a Solution that agrees with the officials All Correct Solution that is a Solution that in the opinion of the Adjudication Committee contains the most apt answers to the Clues In the event of no All-Correct entry being entered, the First Prize will be awarded to the Competitor who is nearest correct In the event of a tie the First Prize will be divided equally The runners-up prize-money will be distributed among such Competitors and in such proportion as the Competition Editor thinks fit A Competitor can receive only one prize in this Squareword

6 Employees of the promoters of Squarewords are not allowed to compete

7 Any entry that does not comply with the Rules and Conditions or with the directions and conditions printed on the Form containing the entry is liable to disqualification Where the entry fees sent by any Competitor are insufficient for the number of entries entered by such Competitor and enclosed in one cover, all or any such entries shall be liable to disqualification It is an express condition of entry that the decision of the Competition Editor on all matters relating to this Squareword shall be final and legally binding

8 The Competition Rules and Conditions comprise a binding contract between the promoters of Squarewords and each Competitor and such contract shall in every case be deemed to be made in Madras and intended to be entirely carried out in Madras No suit in regard to any matter arising in any respect under this Competition shall be instituted in any court save the Civil Courts at Madras or the Small Causes Courts at Madras, No other court shall have jurisdiction to entertain any such suit

9 No suit shall be instituted in respect of a claim for a prize unless notice in writing setting out in clear terms the grounds of such claim has been given to the Competition Editor within 15 days after the publication of the prize-list of this Squareword

10 In no case shall the promoters of Squarewords be liable for a claim for a prize arising under this Squareword after the expiration of three months from the date of the publication of the prize-list unless the claim is then the subject of a pending action

..... CUT HERE ..... **ENTRY FORM FOR SQUAREWORD D-28** ..... CUT HERE .....

ENTRY No 1 (Re 1/-) ON THIS SQUARE



D-28

ENTRY Nos	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY	1/-	/8/	1/-	1/-	/8/-	FREE	FREE	1/-	1/-	/8/	FREE	1/-	1/-	/8/	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS — CLUES ACROSS 4																
6																
9																
11																
12																
13																
15																
16																
17																
LEAVE THIS BLANK — CLUES DOWN 1																
2																
3																
(a) 4																
5																
(b) 7																
(c) 8																
10																
(d) 14																

D-28

This Entry Form must be submitted complete and in the name of only one person Unused entry columns must be cancelled in ink Pencil entries are not allowed Every two Re 1/- entries entered by you entitle you to one Half-Fee entry If you enter only one Re 1/- entry you are not entitled to a Half-Fee entry Free Entries are allowed as follows:

For your first six entries TWO FREE entries

For your next three entries, ONE FREE entry

And for EACH additional lot of three entries TWO FREE entries

D-28 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding

I ENCLOSE HEREWITH Money Order Receipts / Squareword Cash Receipts / Postal Orders } Nos

SURNAME in Ink and Block Letters Mr Mrs Miss .... INITIALS ....

VALUE — Rs As

ADDRESS

CUT ALONG THIS DOTTED LINE

..... CUT HERE ..... **ENTRY FORM FOR SQUAREWORD D-28** ..... CUT HERE .....

ENTRY No 1 (Re 1/-) ON THIS SQUARE



D-28

ENTRY Nos	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY	1/-	/8/-	1/-	1/-	/8/-	FREE	FREE	1/-	1/-	/8/	FREE	1/-	1/-	/8/-	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS — CLUES ACROSS 4																
6																
9																
11																
12																
13																
15																
16																
17																
LEAVE THIS BLANK — CLUES DOWN 1																
2																
3																
(a) 4																
5																
(b) 7																
(c) 8																
10																
(d) 14																

D-28

This Entry Form must be submitted complete and in the name of only one person. Unused entry columns must be cancelled in ink Pencil entries are not allowed Every two Re 1/- entries entered by you entitle you to one Half-Fee entry If you enter only one Re 1/- entry you are not entitled to a Half-Fee entry Free Entries are allowed as follows:

For your first six entries TWO FREE entries

For your next three entries ONE FREE entry:

And for EACH additional lot of three entries, TWO FREE entries

D-28 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding.

I ENCLOSE HEREWITH Money Order Receipts / Squareword Cash Receipts / Postal Orders } Nos

SURNAME in Ink and Block Letters Mr Mrs Miss .... INITIALS

VALUE — Rs As

ADDRESS

CUT ALONG THIS DOTTED LINE

మైనారిటీల హక్కుల రక్షణ

తూర్పు బెంగాల్ గవర్నర్‌కు దౌలత్‌రామ్ హామీ

షిల్లాంగ్ జూన్ 4—అస్సాం, తూర్పు బెంగాల్‌లలోని మైనారిటీలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించగలదని అస్సాం గవర్నర్ శ్రీ జయరాందాస్ దౌలత్‌రామ్ తూర్పు బెంగాల్ గవర్నర్ మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జాకుహామీ నిచ్చారు

ఈయన గవర్నర్ పదవి స్వీకరించగానే అస్సాం, తూర్పు బెంగాల్‌లోని మైనారిటీల యిబ్బందులు నివారించడంలో తన సహకారం వుండగలదని అస్సాం కూడా అటువంటి సహకారానికి హామీ యివ్వవలెనని కోరుతూ అస్సాం గవర్నర్‌కు తంతిపంపారు దానికి సమాధానంగా శ్రీ దౌలత్‌రామ్ పై హామీ నిచ్చారు తూర్పు పాకిస్తాన్‌లోని మైనారిటీలు గౌరవంగా జీవించడానికై వసతి పదుపాయాలు సమకూర్చగలనని కూడా తూర్పు బెంగాల్ గవర్నర్ అస్సాం గవర్నర్‌కు హామీ యిచ్చినట్టు తెలుస్తున్నది

మేజర్ జనరల్ మీర్జా పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు కూడా ఇటువంటి తంతినే పంపినట్లు తెలుస్తున్నది

హక్ బర్తరఫ్: అరబ్ పత్రికల నిరసన

("ఆంధ్రపత్రిక' ఢిల్లీకార్యాలయం నుంచి)

న్యూఢిల్లీ జూన్ 4—తూర్పు బెంగాల్ ప్రధాని మిస్టర్ ఫజ్‌లుల్ హక్‌ను కేంద్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయడాన్ని ఒక్క 'న్యూయార్క్ టైమ్స్' పత్రిక తప్పితే ప్రపంచంలోని తక్కిన పత్రికలన్నీ ముఖ్యంగా మధ్య ప్రాచ్యదేశాల పత్రికలు తీవ్రంగా విమర్శించినవి

బాగ్దాద్ నుంచి వెలువడే దినపత్రిక 'సాదల్ అక్బార్' కరాచీ చర్యను ఖండిస్తూ స్వేచ్ఛగా జరిగిన ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వం కూలద్రోస్తే ఎన్నికల విలువేమిటని ప్రశ్నించింది టర్కీతో ఒడంబడిక, అమెరికానుంచి సైనిక సహాయం పొందడం ఈ చర్యకు దోహదమిచ్చినవా? అనికూడా ప్రశ్నించింది

కరాచీ ఢాకాల మధ్య ఘర్షణ రావచ్చుననుకొన్నాము కాని కరాచీ అంతటి చర్యకు దిగుతుందనుకోలేదని మరొక బాగ్దాద్ పత్రిక 'అల్‌షాబ్' పేర్కొన్నది ఇట్టి 'సైనిక ఆక్రమణ'వల్ల సమస్యలు పరిష్కారం కావని హెచ్చరించింది కూడా

అమెరికా కుట్రవల్ల కరాచీ తీవ్రచర్య తీసుకొన్నట్లు మరొక స్వతంత్ర పత్రిక 'అల్ అయం' వ్యాఖ్యానించింది.

ఐక్యరాజ్యసమితి ఉద్యోగి సతి గెర్ట్రూడ్ షెపెన్ వెల్డ్‌మర్ ఖాన్ మూడవ తేదీన హార్క్‌లో వాషింగ్టన్ బ్రిడ్జినుంచి దూకి ఆత్మహత్య చేసుకొంది ఈ వార్త విన్న భర్త పుట్టలోనే కూలిపోయి తేరుకోలేదని న్యూయార్క్ వార్త

తూర్పు పాకిస్తాన్ నుంచి ఇండియాకు జనపనార వర్తకుల వలసలు

—మహిళతోసహా 580 మంది అరెస్టు

కరాచీ, జూన్ 5—

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన విధించబడిన కారణంగా ఢాకాలోని మార్వాడీ జనపనార వర్తకులు ఢాకాను వదలి వెళ్ళుతున్నారని "మార్నింగ్ న్యూస్" పత్రిక నేడు ప్రకటించింది.

నారాయణ్‌గంజ్ స్కూలు ప్రధానోపాధ్యాయిని ముంతాజ్ బేగం నేడు అరెస్టు చేయబడింది అరెస్టు చేయబడిన మొదటి మహిళ ఈమే నేడొక ఎం ఎల్ ఎ కూడా అరెస్టు చేయబడ్డాడు దీనితో అరెస్టు చేయబడిన ఎం ఎల్ ఏల సంఖ్య 12 అయింది.

తూర్పు పాకిస్తాన్‌లోని జనపనార పరిశ్రమలో నూటికి 80 వంతులు నడుపుతున్న ఈ మార్వాడీ వ్యాపారస్థులు వారంకిందనే కలకత్తా ప్రయాణానికి విమానంలో సీట్లు రిజర్వు చేసుకున్నారట

గురువారంవరకు 532 మంది అరెస్టు చేయబడినారని ఈ పత్రిక తెలిపింది

కమ్యూనిస్టులు, ఇతర అవాంఛనీయ వ్యక్తులు అజ్ఞాతవాసం వెళ్ళడమేకాక తదితర విదేశాలకు పారిపోవడమో జరుగుతున్నదని కూడా ఈ పత్రిక తెలుపుతున్నది

పాకిస్తాన్ రేడియో మాత్రం తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలనను ప్రశంసిస్తూ చేస్తున్న కొన్ని ప్రకటనలనుతప్ప తూర్పుబెంగాల్‌కు సంబంధించిన మరే వార్తను ప్రకటించడంలేదు

పశ్చిమ పాకిస్తాన్‌లోని ఉరుదూ, ఇంగ్లీషు దిన పత్రికలు పూర్తిగా విరుద్ధంగా పాకిస్తాన్ పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు మియా ఇఫ్తికారుద్దీన్ పత్రిక ఇమ్‌రోజ్ మాత్రం తూర్పు బెంగాల్‌లో గవర్నర్ రాజ్యం వివేకవంతమైన చర్య కాదని విమర్శించింది

తూర్పు పాకిస్తాన్ నాయకులు చాలవరకు, పశ్చిమ పాకిస్తాన్‌లోని కొన్ని రాజకీయ పక్షాలు ప్రజాస్వామిక విరుద్ధమైన ఈ చర్యకు ప్రతికూలంగా వున్నవని, కాని ముస్లిం లీగ్ వారు మాత్రం యునైటెడ్ ఫ్రంట్ అధికారానికి వచ్చినది మొదలు 92 వ సెక్షన్ విధించాలని కోరుతూనే వున్నారని, ప్రభుత్వం లీగ్ పలుకే పాటించిందని 'ఇమ్‌రోజ్' తెలిపింది

"గవర్నర్-జనరల్ తూర్పు బెంగాల్‌లో గవర్నరు పరిపాలన అమలుజరపడానికి ఫ్రంట్ మంత్రివర్గంపై ఎలాంటి అరోపణలూ చేయకపోవడం ఆశ్చర్యకరం సింధ్, పంజాబ్, మంత్రివర్గాలను, నజీముద్దీన్ ప్రధానిగా వున్న కేంద్ర మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసినప్పుడు గవర్నర్-జనరల్ ఆ మంత్రివర్గాలపై నేరాలు ఆరోపించారు గవర్నర్ పరిపాలనను సమర్థిస్తూ ప్రధాని మహమ్మద్ ఆలీ చేసిన రేడియో ప్రసంగంలో ఫజ్‌లుల్ హక్ ద్వేషాలను గురించి ఆనుమానించడం మాత్రమే కనిపిస్తుంది ఫజ్‌లుల్ హక్ దేశద్రోహి అని ప్రధాని ఆరోపించారు కాని, ఇది కొత్తేమీ కాదు ముస్లింలీగ్ వారు తమ ఎన్నికల ప్రచారంలో ఫజ్‌లుల్ హక్‌ను ఎంత దుర్మార్గునిగా వర్ణించాలో వర్ణించారు కాయిదే ఆజం జిన్నాకూడా ఫజ్‌లుల్ హక్‌ను అసహ్యించుకొనేవాడని ప్రధాని మహమ్మద్ ఆలీ మరొక అడుగు ముందుకు వెళ్లారు కాయిదే ఆజం చెప్పిన దానికి ప్రతికూలంగా ఫజ్‌లుల్ హక్‌కు సింధ్ గవర్నర్ గిరి ఇవ్వడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎందుకు సిద్ధపడిందో తెలుసుకొనదానికి ప్రజలకు అధికారం వుంది' అని 'ఇమ్‌రోజ్' తను వ్యాఖ్య ముగించింది

సిల్హట్‌లో నిషేధాజ్ఞలు

గౌహతి, జూన్ 4—సిల్హట్‌లోను, ఇతర సబ్ డివిజనల్ పట్టణాలలోను నిషేధాజ్ఞలు విధించబడ్డాయని ఇక్కడికి చేరిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

సిల్హట్ పోలీసులు నేడు 100 ఇళ్ళను సోదాచేసి అస్సాం రాష్ట్ర ముస్లింలీగ్ మాజీ ప్రధాన కార్యదర్శి మహమూద్ ఆలీ ఆయన భార్యను, మరి పదిమంది విద్యార్థులను అరెస్టు చేశారు

సిల్హట్‌జిల్లాలోని పట్టణ వీధులలో మిలిటరీ దళాలు గస్తీ చేస్తున్నాయి

ఏజెన్సీలో చింతపండు కరువు

వెంకటాపురం, జూన్ 1—శ్రీ పునులూరి కోదండరామయ్యగారు ఇలా వ్రాస్తున్నారు -

"నేను మే 18 వ తేదీనుంచి తూర్పుగోదావరిజిల్లా నూగూరు తాలూకా గ్రామాలలో సంచారం చేస్తున్నాను ఏ గ్రామం వెళ్ళినా చింతపండు లేదని ప్రజలు గోలపెడుతున్నారు ఏజెన్సీ ప్రదేశంనుంచి వెల్లడికి ప్రతి సంవత్సరం కొన్ని వేల రూపాయల చింతపండు ఎగుమతి అవుతుంది ఈ సంవత్సరం చింతకాయ కాయలేదు మందులోకైనా చింతపండు యిచ్చట దొరకడం లేదు సుమారు మూడు మాసాలనుంచి పాటకజనం చింతపండు కొరకు చాలా బాధపడుతున్నారు ఇచ్చట కూరగాయలుగాని నిమ్మ, మామిడి వగైరా యితర ఫలములుగాని దొరకవు.

జాగీర్దారీల రద్దుచట్టం సవరణ

రాజస్థాన్ అసెంబ్లీ తొలిఆమోదం

జైపూర్ జూన్ 5—మూడురోజుల చర్చ అనంతరం నేడు రాజస్థాన్ భూమి సంస్కరణల జాగీర్ల రద్దుచట్టం సవరణ బిల్లును నేడు రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదించింది

ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికై ఈ బిల్లును ప్రకటించాలని శ్రీ మాన్‌సింగ్ ప్రతిపాదించిన సవరణను త్రోసిపుచ్చి, తర్వాత బిల్లు నామోదించింది

బిల్లును సెలెక్టు కమిటీకి పంపాలని కోరుతూ రాజా మాన్‌సింగ్ ప్రతిపాదించిన సవరణకు అనుకూలంగా తొమ్మిది మంది, ప్రతికూలంగా 15 మంది వోటు చేయడం వల్ల అది కూడా త్రోసిపుచ్చబడింది ప్రతిపక్ష సభ్యులు 12 మందికి పైగా వోటింగ్‌లో పాల్గొనలేదు

ఈ బిల్లులో నష్టపరిహారం చెల్లింపుకు సొంతకమతాలకు సంబంధించిన క్లాజులపై అసెంబ్లీలోని జాగీర్దారీ సభ్యులు వోట్లు చేయరాదని డిప్యూటీ స్పీకర్ రూలింగ్ ఇచ్చారు

బిల్లు మొత్తంమీద చర్చలో వారు పాల్గొని వోటుచేయవచ్చునని కూడా ఈ రూలింగ్‌లో డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు

కేడెట్‌లకు ప్రెసిడెంట్ పతకాలు

డెహరాడూన్ జూన్ 4—క్లిమెంట్ టౌన్‌లోని భారత సైనిక శిక్షణ కేంద్రంలో (ఇండియన్ మిలిటరీ అకాడమీ) ప్రాథమిక శిక్షణ పొందిన 151 మంది కేడెట్‌లు శిక్షణ కేంద్రం విడచి వెళ్లుతున్న సందర్భంలో విన్యాసం జరిపారు భారత వైమానిక దళాధిపతి ఎయిర్ మార్షల్ ముఖర్జీ విన్యాసానికి హాజరై వందన స్వీకారం చేశారు

ఈ శిక్షణకేంద్రంలో ఇంతవరకు ఎనిమిది జట్లు శిక్షణ పొందినవి

నేడు, విన్యాసానంతరం పతకబహూకరణ జరిగింది శిక్షణ కాలంలో అద్వితీయ ప్రతిభ చూపిన స్క్వాడన్ కేడెట్ కెప్టెన్ అమర్జిత్ సింగ్‌కు ప్రెసిడెంట్ స్వర్ణ పతకం, ద్వితీయునిగా యెంచబడిన వింగ్ కేడెట్ కెప్టెన్ ఎలీకె మాధుర్‌కు స్వర్ణ పతకం బహూకరించబడినవి

బొంబాయి వెళ్ళే విమానం నిలుపుదల

మద్రాసు, జూన్ 5—నేటి మధ్యాహ్నం 11-21 గంటలకు మద్రాసునుంచి బొంబాయి వెళ్లుతున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ వారి విమానం యంత్రంలో లోపం వుండడంచేత కొద్ది నిమిషాలలోనే తిరిగి వచ్చింది

ఈ విమానం కొలంబోనుంచి వచ్చి బొంబాయినిపోతున్నది దన్ ఫ్లే దాటకముందే వైమానికుడు లోపాన్ని కనిపెట్టి విమానాన్ని వెనక్కు త్రిప్పుకొని వచ్చారు విమానాశ్రయంలో ఖాళీగా వున్న మరొక విమానం ఈ ప్రయాణీకుల నెక్కించుకొని మధ్యాహ్నం 12 45 గంటలకు బయలుదేరి బొంబాయి వెళ్ళింది.

చిన్న పరిశ్రమల అభివృద్ధి

అంతర్జాతీయ ప్లానింగ్ సంఘం సిఫారసులు

న్యూ ఢిల్లీ, జూన్ 5—

ఇండియాలో చిన్న పరిశ్రమలలోని ప్రస్తుతపు కొరతలకు కారణాలు వాటి నిర్వహణం సమర్థంగా లేకపోవడం, ఉత్పత్తికి ఆధునిక పద్ధతులను వాడకపోవడం మాత్రమేనని నేడు అంతర్జాతీయ ప్లానింగ్ జట్టువారు తమ నివేదికలో పేర్కొన్నారు.

పరిశ్రమలలో ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం అత్యవసరమని ఆధునికీకరణవల్ల ఉద్యోగావకాశాలు పెరగగలవని ఈ నివేదికలో స్పష్టంగా పేర్కొన బడింది

ఇండియాలోని చిన్న పరిశ్రమల సమస్యలను పరిశీలించడం కోసం ఫోర్డ్ ధర్మ సంస్థ ఆధ్వర్యాన ఈ అంతర్జాతీయ ప్లానింగ్‌దళాన్ని ఇండియా ప్రభుత్వం ఆహ్వానించి వుంది ఈ దళం నేడు 81 పేజీల నివేదికను సమర్పించింది ఈ నివేదికలో పారిశ్రామికాభివృద్ధికి, ఉద్యోగావకాశాలను పెంపొందించ డానికి అనేక సూచనలు చేయబడ్డాయి

"ముందుచూపు గల పారిశ్రామిక ప్రణాళికలో ఒక భాగంగా ఆధునికీకరణను ప్రవేశపెట్టాలి అది దేశాభివృద్ధిని ప్రోత్సహిస్తుంది ఎక్కువ వేగంగా అభివృద్ధిని సాధిస్తుంది ఆధునికీకరణ లేకపోతే, ఆధునిక యాంత్రిక విజ్ఞానంతో పిచ్చిగా పోటీపడి ఇండియా పనివారు చేతిపని నిపుణులు తమ నేర్పును శక్తిని వ్యర్థం చేసుకోగలరు అని ఆ నివేదికలో స్పష్టపరచబడింది

ఎక్కువ సరుకును, ఎక్కువ సంపదను ఉత్పత్తి చేయడంకోసం ఇండియా పనివారికి సహాయం చెయ్యకపోతే వేతనాలు పెరగడానికి గాని జీవన ప్రమాణం హెచ్చడానికి గాని అవకాశం వుండదని అందు స్పష్టపరచబడింది

ఎన్నో సంస్థల నిర్మాణానికి ఈ ప్లానింగ్ జట్టువారు సిఫారసులు చేశారు నాలుగు ప్రాంతాలలో చిన్న పరిశ్రమలకోసం బహుప్రయోజక సాంకేతిక విద్యాలయాలను నెలకొల్పాలని డిజైనుకు ఒక జాతీయ విద్యాలయాన్ని ఒక కస్టమర్స్ సర్వీస్ కార్పొరేషనును స్థాపించాలని, ఉత్తర అమెరికాలో ఒకటి, ఐరోపాలో ఒకటి రెండు ఎగుమతుల అభివృద్ధి కార్యాలయాలను ఏర్పాటు చెయ్యాలని ఈ నివేదికలో సిఫారసు చెయ్యబడింది

ఉత్పత్తి శిక్షణ ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఒకచిన్న పరిశ్రమల కార్పొరేషన్‌ను వ్యవహారి పాలనతో కూడిన ఒక మార్కెటింగ్ సర్వీస్ కార్పొరేషను నెలకొల్పబడాలని కూడా ఈ నివేదికలో సూచించ బడింది

ప్రపంచంలో ఏ దేశంలోనూ జరగనంత ఎక్కువగా సమర్థంగా ఆంతరంగిక వ్యాపారం ఇండియాలో జరుగుతుందని. ఈ వ్యాపారాన్ని పట్టణాలలోను, పల్లెలలోను కూడ పూర్తిగా అభివృద్ధిపరిస్తే ప్రపంచంలో ఇదివరకెన్నడూ కనివిని యెరుగనంతటి పారిశ్రామిక విప్లవాన్ని అది కలిగించగలదని, దాని ద్వారా ప్రపంచంలో అత్యధికంగా ఉత్పత్తి చేసే, వినియోగించే అగ్రదేశాలలో ఇండియా ఒకటి కాగలదని ఈ నివేదికలో ఉద్ఘాటించబడింది

చిన్న పరిశ్రమల అభివృద్ధి మందకొడిగా వుండడానికి కారణం ప్రైవేటు వ్యాపారులు చొరవగా ముందుకు రాకపోవడమేనని ఈ నివేదికలో పేర్కొన బడింది ప్రభుత్వ పుత్తర్వుల మీద, ప్రభుత్వ బేరాలమీద ఎక్కువగా ఆధారపడడం, ఉత్పత్తి, మార్కెటింగు విధానాలు పాతపద్ధతిలో వుండడం, పరపతి సౌకర్యాలు లేకపోవడం, అభివృద్ధికి క్రమపద్ధతిని పూనుకోక పోవడం కూడ చిన్న పరిశ్రమల అభివృద్ధి మందకొడిగా వుండడానికి కారణాలుగా చెప్పబడ్డాయి

నిర్వహణలోను ఉత్పత్తిలోను సరియైన పద్ధతి లేకపోవడం ఉత్తమ ఆధునిక పద్ధతులను అవలంబించక పోవడం ఈ కొరతకు ప్రధాన కారణాలుగా పేర్కొన బడింది

"ఆధునిక యంత్రాలను పద్ధతులను ఉపయోగించుకోడాన్ని అరికట్టడంలో అర్థంలేదు ఆధునికీకరణను అరికడితే అభివృద్ధి ఆగిపోయి ఇండియా చిన్న పరిశ్రమలు వెనకబడి పోగలవు అని ఈ నివేదికలో స్పష్టం చేయబడింది

సాంకేతిక నిరుద్యోగానికి సంబంధించిన భయాలే ఆధునికీకరణను వ్యతిరేకిస్తున్నాయని ఈ వ్యతిరేకతలో అర్థంగాని, ఆ భయాలలో సత్యంగాని లేదని, ఆధునికీకరణలోనే ఎక్కువ ఉద్యోగావకాశాలు కలవని ఈ నివేదికలో స్పష్టం చేయబడింది

పరిశ్రమలు స్వక్రమంగా సుస్థిరంగా అభివృద్ధి పొందాలంటే ప్రైవేటు వ్యాపారులు చొరవచేసి ముందుకు రావడాన్ని ప్రోత్సహించాలని ఈ నివేదికలో ఉద్బోధించబడింది

"పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలో, ప్రభుత్వ ప్రాతిపదిక చొరవ కంట్రోలు అవసరమైన విషయాలలో అందుకు ప్రభుత్వం పూనుకొంటూ వీలైనంత త్వరలో అటువంటి పరిశ్రమల పూర్తి యాజమాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకే విడిచిపెట్టడానికి, తాను ఉపసంహరించుకోడానికి ఆత్రపడుతున్నదని ప్రభుత్వం స్పష్ట చెయ్యాలని అందు కోరబడింది పరిశ్రమల యాజమాన్యంలో కొంత బాధ్యతను ప్రభుత్వం వహిస్తూ, లాభాలు మాత్రం పారిశ్రామిక యజమానులే తీసుకోవాలన్న పద్ధతి మంచిదికాదని పేర్కొన బడింది

చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఏవో యధాలాపం కృషివల్ల లాభంలేదని సమగ్రాభివృద్ధికి కావలసిన అన్ని విషయాలను పరిశీలించవలసివున్నదని అందు వక్కాణించబడింది ఉత్పత్తిని, వేతనాలను పెంచడానికి, తక్కువ ఖర్చుతో ఎక్కువ నాణ్యంగల సరుకును తయారు చెయ్యడానికి కృషి జరగాలని చెప్పబడింది

సాంకేతిక శిక్షణకు సలహాలకు మంచి డిజైనుల అభివృద్ధికి, దేశంలోను-విదేశాలలోను భారతీయ చేతిపని వస్తువుల మార్కెటింగుకు అవసరమైన సూచనలను ఎన్నో చేస్తూ, ఈ చిన్నపరిశ్రమల అభివృద్ధికి ప్రస్తుతం చాలినంత ఆర్థిక స్తోమతు లేదని, కాగా, వ్యాపార బ్యాంకులు ఈ పరిశ్రమలకు అప్పులు పెట్టాలని ఈ నివేదిక సూచించింది సహకార బ్యాంకులు తమ పారిశ్రామిక రంగాన్ని విస్తరింప జేసుకోవాలని సూచించబడింది సహకార సంఘాలు స్వతంత్రంగా నిర్వహించబడాలని, వాటినుంచి ప్రభుత్వ జోక్యం ఉపసంహరించబడాలని పేర్కొన బడింది ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజలే సహకార సంఘాలను ఏర్పరచుకోవాలని వాటిని తానే ఏర్పాటు చేసే బాధ్యతనుంచి ప్రభుత్వం క్రమంగా వైదొలగాలని, సహకారోద్యమంలో ప్రజలకు తరిఫీదునిచ్చే కార్యక్రమాలు విరివిగా నిర్వహించబడాలని ఈ నివేదికలో సిఫారసులు చెయ్యబడ్డాయి.

దక్షిణ ఇండియాలోని (గుంతకల్లులోని) చేనేత పనివారి సహకార సంఘానికి చెందిన నూలు మిల్లు ఒక మహోదాత్తమైన ఉదాహరణంగా ఈ నివేదికలో పేర్కొనబడింది అక్కడ ఆ మిల్లును అతి ఆధునికమైన పద్ధతులలో నిర్మించడం ద్వారా ఆ సంఘం తన సభ్యులకు హెచ్చు లాభాన్ని చూపగలుగు తున్నదని పేర్కొనబడింది ఒక ఉన్నత కార్యవర్గం (హైలెవెల్ బోర్డు) ద్వారా అతి ఆధునికంగా నిర్వహించబడడానికి దానికి స్వేచ్ఛనిస్తే, ప్రపంచ వస్త్రపరిశ్రమాభ్యుదయంలో ఇది నిజంగా ఒక ఉపాసనా పీఠమే కాగలదని, ఆధునికీకరణవల్ల ఎక్కువ వేతనాలు ఎక్కువ ఉద్యోగాలు ఏ విధంగా సాధ్యమో ప్రపంచానికి అది చూపగలదని ఈ నివేదికలో చెప్పబడింది

కాగా, ఒక చిన్న పరిశ్రమల కార్పొరేషన్‌ను ప్రభుత్వం నెలకొల్పాలని, దానికి ప్రాంతీయ, రాష్ట్రీయశాఖలు వుండాలని ఈ నివేదికలో సిఫారసు చెయ్యబడింది. నమ్మకమైన ఆర్డర్లతో పనిచేయడం ద్వారా చిన్న పరిశ్రమలు అభివృద్ధి పొందడానికి కృషి చెయ్యడమే ఈ కార్పొరేషను ప్రధానవిధి ప్రభుత్వానికి కావలసిన సరుకులో నూటికి 25 వంతులైనా మామూలు ధరలకు ఈ చిన్న పరిశ్రమల నుంచి కొనబడడానికి ఆర్డర్లను సేకరించవలసిన బాధ్యత ఈ కార్పొరేషనుకు వుంటుంది

పెద్దయెత్తున సరుకును ఉత్పత్తిచేసే పద్ధతులలో పనివారికి శిక్షనివ్వడం కోసం ఒక పైలట్ కర్మాగారాన్ని నెలకొల్పాలని కూడా ఈ నివేదికలో సిఫారసు చెయ్యబడింది

టిబెట్‌పై ఇండియా-చైనా సంధి

దలై, పంచన్ లామాల సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 3—ఇండియాకు చైనాలోని టిబెట్ ప్రాంతానికి మధ్య వాణిజ్యాభివృద్ధి సాధనకై ఇండియా చైనాల మధ్య ఇటీవల జరిగిన ఒడంబడికను తాను పూర్తిగా సమర్థిస్తున్నానని దలైలామా చైనీస్ రిపబ్లిక్ చైర్మన్ మావ్ సే-టుంగ్‌కు మే 20 వ తేదీని పంపిన సందేశంలో తెల్పినట్లు నేడు ఇక్కడ ప్రకటించబడిన ఒక టాస్ వార్త తెల్పుతున్నది

ఈ ఒడంబడికను బలపరుస్తూ పంచన్ లామా కూడా మావోకు ఒక సందేశం పంపించినట్లు తెలుస్తున్నది

ఇండియాకు వెళ్ళిన లంక భారతీయులు

తిరిగి రావడానికి సింహళ ప్రభుత్వం అవరోధాలు కల్పించిందట

కొలంబో, జూన్ 5—ఇండియా వెళ్ళిన లంక భారతీయులు సరియైన పాస్‌పోర్టులు పొందినమీదట సింహళానికి తిరిగి రాదలచితే ప్రభుత్వం వారిని అడ్డగించబోదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు

'వీసా' నిబంధనల అమలుకు పూర్వం ఇండియా వెళ్ళిన లంక భారతీయ కార్మికులు ఆ నిబంధనలు అమలులోకి రాగానే సింహళానికి హుటాహుటిగా తిరిగి వచ్చినారని ఆయన ఈ సందర్భంలో తెలియజేశారు

సైనిక ఆస్పత్రులలో నర్సింగు శిక్షణ

న్యూఢిల్లీ జూన్ 3—ఢిల్లీ, పూనా, లక్నోలలోని సైనిక ఆస్పత్రులలో ప్రొబేషనర్ నర్సులగా శిక్షణ పొందడానికి ఆ అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడు తున్నాయి

అభ్యర్థులు మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి వయస్సు 18 నుంచి 30 లోపు వుండవచ్చును. అవివాహితులు లేక విడాకులు పొందినవారు లేక పిల్లలులేని వితంతువులుగాని అయివుండాలి శిక్షణ పూర్తిఅయి, రిజిష్ట్రేషను వచ్చిన తర్వాత 5 సంవత్సరాలకు తక్కువ కాకుండా సైనిక నర్సింగు సర్వీసులో పని చేస్తామని ఒప్పందంమీద సంతకం చేయాలి

శిక్షణకాలం మూడు సంవత్సరాలు, శిక్షణకాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు, నౌకర్లు, యూనిఫారమ్ అలవెన్సు, ప్రయాణపు సౌకర్యాలు గాక నెలకు 30-5-40 స్కేలులో స్టయిఫెండు ఇవ్వబడుతుంది. దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలు కావలసినవారు డి జి ఆఫీసు, ఎ యఫ్ యం యస్ యం యస్ యస్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్సు, యఫ్ బ్లాక్, డి హెచ్ క్యు పి ఓ న్యూఢిల్లీ—11 చిరునామాకు వ్రాయాలి దరఖాస్తు ఫారాలు అవసరమైన సర్టిఫికేట్లతో సహా 1954 జూలై 15 లోగా పై చిరునామాకు చేరాలి

బొంబాయినుంచి మెంగుళూరు మీదుగా కొచ్చిన్‌కు ప్రతిరోజూ వెళ్ళివచ్చే విమానం శనివారంఉదయం మెంగుళూరులో మంచువల్ల వాతావరణం సక్రమంగా లేనందున దిగలేకపోయిందని, అందుచేత మెంగుళూరులో దిగవలసివున్న 9 మంది ప్రయాణీకులు కొచ్చిన్ గాపోబడినారని మెంగుళూరువార్త

BSY 730-TEL

అదిగో ఫ్రాంటియర్ మెయిల్ వెడుతోంది

సిగ్నలు వాలింది. నెమ్మదిగా రైలు కదిలింది, వందలకొలది టన్నుల ఆహార ధాన్యాలూ అత్యవసరపదార్థాలూ, ఉత్తరాలూ, పత్రికలూ, రవాణా అయ్యాయి వేలాది ప్రజలు భారత దేశంలో నలుమూలలకూ ప్రయాణమయ్యారు. ఆసియా ఖండంలో భారతీయ రైల్వేలక్షే అగ్రస్థానం. దేశానికి జీవనాడైన ఈ రైల్వేలపై రవాణా నిరాటంకంగా సాగేటందుకు, పంచవర్ష ప్రణాళికక్రింద ప్రతిఒక్క-రూపాయికీ రెండణాలు ఖర్చుపెడుతున్నారు. రైళ్ల సంరక్షణకూ, రైలు-మార్గాల పునర్వ్యవస్థీకరణకూ మాత్రమే ఈ ధబ్బంతా వ్యయమైపోతోంది, నానాటికి అభివృద్ధి చెందుతున్న జాతీయ పరిశ్రమల అవసరాలు తీర్చడానికి రైల్వేలను విస్తృతపరచేటందుకు, అదనంగా మరికొంత ధనాన్ని సేకరించవలసి వుంటుంది. సువిశాలమైన ఈ భారతదేశంలో నాలుమూల ప్రాంతాలకు సహితం, ధమురు అందచేయడానికి, ఆయిలు పరిశ్రమకు, భారతీయ రైల్వేలే ప్రధాన సౌకర్యాలు. ఇక మేము మాతరఫునించి, అత్యావశ్యకమైన అనేక పెట్రోలియం పదార్థాలను భారత రైల్వేలకు సరఫరా చేస్తాము కందెన నూనెలు, కొళకూమంట నార్పేటందుకూ సహాయపడే నూనెలూ, ఫర్నెసులకూ డీసెలు ఇంజన్లకూ అవసరమయ్యే నూనెలూ, కెరసినాయిలులూ, మోటారుబండ్ల పెట్రోలూ, వీటన్నింటినీ రైల్వేలకు సప్లయి చేస్తాము.

బర్మా షెల్.. భారత జీవితంలో ముఖ్య భాగమై యున్నది

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express' Press, Old Madras Club Compound CLUBHOUSE. Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 134
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
8-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

శుక్రమండలంలో జీవకోటి

లండన్, జూన్ 6—శుక్రమండలంలో ఇప్పటినుంచి ఏ క్షణంలో నైనా జీవకోటి ఉత్పత్తి కావచ్చునని రష్యన్ జ్యోతిర్వేత్త ప్రొఫెసర్ నికోలాయ్ బరబషోవ్ విశ్వసిస్తున్నాడని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

ప్రతి రాత్రీ విసుగులేకుండా గ్రహ, నక్షత్రాలను పరిశీలించే ఈప్రొఫెసర్‌కు శుక్రమండలంలో విశాల ప్రాంతాలు జలమయమైన వనడానికి ప్రమాణాలు దొరికాయట.

30 కోట్ల సంవత్సరాల క్రితం భూమండలంలో తొలిసారిగా జీవకోటి పొడ చూపినప్పుడు నేడు శుక్రమండలంలో వున్న పరిస్థితే వుండినదని ప్రొఫెసర్ నికోలాయ్ వాదం.

మద్రాస్ హైకోర్టునుంచి ఆంధ్రకు 60 మంది ఉద్యోగుల కేటాయింపు

కొత్త వారిని పెక్కుమందిని వేసుకోవలసిన అవసరం కలదట

రాష్ట్రపతి ఉత్తరువు ఆలస్యమవుతున్నందుకు గుంటూరుకు పోదలచిన లాయర్ల ఆందోళన

మద్రాసు, జూన్ 8—

మద్రాసు హైకోర్టు సిబ్బందిలో గల సుమారు 60 మంది ఆంధ్రులు ఆంధ్ర హైకోర్టుకు కేటాయించబడినట్టు, ఇంకా చాలామంది కావలసి వున్నందున మరి కొందరు లోయర్ డివిజన్ గుమాస్తాలను కొత్త వారిని తీసుకుంటున్నట్టు తెలుస్తున్నది.

కాని హైకోర్టు విషయంలో ఇంకా రాష్ట్రపతి ఉత్తరువు రానందున గుంటూరుకు వెళ్ళదలచిన మద్రాసులోని తెలుగు లాయర్లు కొంత ఆందోళన ప్రకటిస్తున్నారు.

ఆంధ్ర హైకోర్టుకు కొత్తగా భర్తీ చేసుకోవలసిన ఉద్యోగుల విషయంలో మొదటి జట్టు అభ్యర్థులను గత శనివారంనాడు స్పెషల్ ఆఫీసర్ న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావుగారు 'ఇంటర్వ్యూ' చేశారు. కాని హైకోర్టుకు గుంటూరులో ప్రారంభోత్సవం జరిగిన పిమ్మటనే కొత్తగా అవసరమైన వారందరినీ తీసుకుంటారు.

ఆంధ్ర హైకోర్టుకు ఇక్కడినుంచి రికార్డుల రవాణా జూన్ 15 వ తేదీన ప్రారంభమవుతుంది. ఏని ప్రారంభించడానికి అవసరమైన స్వల్ప సిబ్బంది కూడా అప్పుడే గుంటూరుకు బయలుదేరుతుంది.

న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావుగారు ఇంతవరకు జరిగిన ఏర్పాట్లను తనిఖీచేసి, జులై 5 వ తేదీన హైకోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమాలకు తుదిరూపు యిచ్చే నిమిత్తం జూన్ 10 వ తేదీన గుంటూరుకు బయలుదేరి వెళ్లుతున్నారు. గ్రంథాలయంలో ఆంధ్ర హైకోర్టుకు ఆరు కోర్టు హాల్సులోను, గ్రంథాలయంలోను అవసరమైన సామానులు అమర్చబడుతున్నట్టు తెలుస్తున్నది.

ఈలోగా ఆంధ్ర హైకోర్టు స్థాపన విషయంలో రాష్ట్రపతి ఉత్తరువు ఇంకా ఎందుకు రాలేదని ఇక్కడినుంచి గుంటూరుకు కుటుంబాలతో తరలి పోదలచిన తెలుగు లాయర్లు పదేపదే అడుగుతున్నారు. ఇప్పటి పరిస్థితిలో తమ బిడ్డలను మద్రాసులోనే స్కూళ్ళలోను, కాలేజీలలోను చేర్పవలసి వుంటుందో, లేక గుంటూరుకు తీసుకుపోవలసి వుంటుందో తెలియని తికమకలో పడ్డామని వారు అంటున్నారు.

ఈ సందర్భంలో రాష్ట్రపతి ఉత్తరువులు త్వరలో రాకపోతే తగు ఏర్పాట్లు చేసుకోడంలో తమకు చాలా అసౌకర్యం కలుగుతుందని వారు అంటున్నారు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ పర్యవేక్షణ

"కొలంబో రాజ్యాల" సభ్యత్వానికి అగ్రరాజ్యత్రయం ఆమోదం

జెనీవా, జూన్ 7—ఇండో-చైనాలో యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో "కొలంబో రాజ్యాలకు" సభ్యత్వం వుండాలనే సూచనను పాశ్చాత్య అగ్రరాజ్యత్రయం ఆమోదిస్తున్నట్టు ఫ్రెంచి విదేశాంగ మంత్రి మస్యూర్ జార్జెస్ బిదో నేడు సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటావ్‌కి తెలియ పరచగలడని తెలుస్తున్నది.

ఈ తొమ్మిది రాజ్యాల సమావేశంలో దాదాపు ప్రతిష్టంభన ఏర్పడడంతో యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో అయిదు "కొలంబో రాజ్యాలకు" (ఇండియా, పాకిస్తాన్, లంక, బర్మా, ఇండొనేసియాలు) సభ్యత్వం వుండాలని ప్రతిపాదించడానికి ఫ్రాన్సు సమ్మతించింది.

ఈ సంఘంలో ఇండియా, పాకిస్తాన్, పోలెండ్, చెకోస్లోవేకియాలకు ప్రాతినిధ్యం వుండాలని ఇంతకు ముందు రష్యా, చైనా వియత్‌మిన్‌లు చేసినసూచనను నాన్-కమ్యూనిస్టు రాజ్యాలు తిరస్కరించాయి.

ఇప్పుడు ఆ సంఘంలో అయిదు "కొలంబో రాజ్యాలకు" సభ్యత్వం యివ్వడానికి అగ్రరాజ్యత్రయం (బ్రిటన్, అమెరికా ఫ్రాన్సులు) ఏకగ్రీవంగా అంగీకరించినట్టు

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం ఏర్పాటు

—చెన్నుఘంటమ్మగారి అధ్యక్షత క్రింద

కర్నూలు, జూన్ 7—

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను విస్తరించే నిమిత్తం యిప్పటి కంటె నిర్దుష్టంగాను, కట్టుదిట్టంగాను నిర్వహించే నిమిత్తం రాష్ట్రీ సాంఘిక సంక్షేమ సలహా సంఘాన్ని ఆంధ్ర ప్రభుత్వం నియమిస్తున్నది.

కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ మాదిరిగానే యిది పనిచేస్తుంది.

దీనిలో కేంద్ర సాంఘిక సంక్షేమసంస్థ నామినేటుచేసే నలుగురు సభ్యులు, ఆంధ్ర ప్రభుత్వం నామినేట్ చెయ్యగల సభ్యులు నలుగురు వుంటారు. అధ్యక్షిణి, రాష్ట్రప్రభుత్వమే కేంద్రసంస్థ అధ్యక్షురాలితో సంప్రతించి నియమించవలసి వుంటుంది.

ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, తాను, కేంద్రసంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఈ బోర్డు నియామకం గురించి చర్చించామని, రాష్ట్రీ సంస్థకూడా కేంద్ర సంస్థవలెనే ప్రధానంగా అనధికార సంస్థవలె వుండాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ సాధనలో త్రీల సంక్షేమానికి, పిల్లల సంక్షేమానికి, అనాథలైన చిన్న పిల్లల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యం వుంటుంది కనుకను, ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు ప్రముఖపాత్ర వహించాలి కనుకను ఈ సంఘంలో స్త్రీలకే సాధ్యమైనంత ఎక్కువ ప్రాతినిధ్య మివ్వాలని కూడా అంగీకరించబడినట్టు ఆయన తెలిపారు.

ఈ ఏడు ఆగస్టు 15 వ తేదీన ఆంధ్రలో ప్రారంభించబడనున్న సాంఘిక సంక్షేమ విస్తరణ కార్యక్రమాల పర్యవేక్షణ కూడా ఈ సంస్థకు అప్పగించబడగలదని సంఘసేవ చేసే సంస్థలకు, కేంద్ర సంస్థకు ఈ రాష్ట్రీ సంస్థ అనుబంధంగా వుంటుందని కూడా ఆయన తెలిపారు.

రాష్ట్రీ సాంఘిక సంక్షేమ సలహాసంఘానికి అధ్యక్షురాలుగా ఆంధ్ర మహిళాసభ కార్యదర్శి శ్రీమతి చెన్నుఘంటమ్మ ఏ ని కృష్ణారావుగారిని నియమించడానికి ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ సమ్మతించారు.

ఈ సంఘంలో సభ్యులుగా రాష్ట్రీ ప్రభుత్వం కిందివారిని నామినేటు చేసింది: శ్రీమతి కెడల రామసుబ్బమ్మగారు, శ్రీమతి తిమ్మా కోటమ్మరెడ్డిగారు (ఎమ్ ఎల్ ఏ) ఆంధ్ర ప్రభుత్వం డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ బి నటరాజన్, శ్రీమతి జమునాబాయి.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ కింది వారిని నామినేటు చేసింది: శ్రీమతి బి బుచ్చికృష్ణమ్మగారు, శ్రీమతి దమయంతిగారు, లేడీ ఎస్ వెంకటసుబ్బారావుగారు, శ్రీ ఎన్ సుబ్బారావుగారు.

కొత్తగా ఈ సంఘం నియమించబడిందికనుక రాష్ట్రీ మహిళాసంక్షేమ సలహాసంఘం రద్దు చెయ్యబడుతుంది.

కోడూరులో గత శనివారంనాడు ఆంధ్రదేశంలో తొలిసారిగా ఫలపుష్పాల అభివృద్ధి సమస్యల పరిశీలనకు సమావేశం జరిగింది. దీనికి ఇండియా వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ దేశముఖ్ హాజరైనారు ఆంధ్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు

ఆంధ్రలో ఫలపరిశ్రమ

ఫలప్రదమైన మార్గాలను అనుసరించి ఇతోధిక ఫలసాయం తీయాలని కోడూరు మహాసభలో మంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ ఉద్బోధ

కర్నూలు, జూన్ 6—

నేడు కోడూరులో జరిగిన ఆంధ్ర రాష్ట్రీ ఫలోత్పత్తి మహాసభకు ఇండియా వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్ ప్రారంభోత్సవం చేస్తూ, వ్యవసాయ వృత్తిలో అదనపు ఆదాయాన్ని సమకూర్చగల కృషిలో పండ్ల పరిశ్రమ చాలా లాభదాయకమైనదని నిస్సంకోచంగా చెప్పడం జరుగుతున్నప్పటికీ, దానిని చాలామంది విని యోగించుకొనక పోవడంపట్ల విచారాన్ని ప్రకటించారు.

దేశంలో ఫల పరిశ్రమ లాభదాయకమైన పద్ధతిలో సరిగా అభివృద్ధి చెందాలంటే తోటల పెంపకంపట్ల పూర్తి శ్రద్ధ చూపవలసి వుంటుందని కూడా అన్నారు. ఉత్పత్తి దృష్ట్యా దేశంలో పండ్ల పెంపకం పరిశ్రమను ప్రోత్సహించవలసి వుంటుందని కూడా అన్నారు. ప్రతి ఎకరాకు ఎక్కువ పండ్లు పండించే పద్ధతులను అనుసరించడం ద్వారాను, పండ్ల తోటల విస్తీర్ణాన్ని పెంచడం వల్లను అధికోత్పత్తిని సాధించవచ్చునని కూడా అన్నారు. ఇండియన్ యూనియన్ మొత్తంమీద 31 లక్షల 80 వేల ఎకరాలలో అన్ని రకాల పండ్లు పండింపబడుతున్నవని, వీటిలో మామిడి, అరటి, నారింజ, జామ పండ్లు ముఖ్యమైనవని చెప్పారు. దేశంలోని అన్ని ప్రాంతాలలో వీటిని పండిస్తున్నారని, పండ్లతోటలలో నూటికి 89 వంతుల తోటలు వీటికి చెందినవేనని వీటిలో మామిడి తోటలు హెచ్చుగా దాదాపు 22 లక్షల ఎకరాలలో వున్నవనీ అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో కూడా మామిడితోటలు హెచ్చుగా కలవని, రాష్ట్రంలోని పండ్లతోటల విస్తీర్ణంలో నూటికి 72 వంతులు—అంటే లక్ష 60 వేల ఎకరాలలో మామిడితోటలు కలవని కూడా ఉదాహరించారు.

దేశజనాభాతో పోల్చిచూచినప్పుడు ఇండియాలో పండ్లతోటలు చాలా తక్కువగా వున్నట్టు చెప్పవచ్చునన్నారు. ప్రతి ఎకరా పండ్లతోటకు 104 మంది ప్రజలు వున్నారని పాలస్తీనాలో 7, కాలిఫోర్నియాలో 3 మంది మాత్రమే కలరని, ఆ దేశాలు తమ పండ్లను విదేశాలకు ఎగుమతిచేసి విశేషంగా లాభాలు తీస్తున్నవని కూడా చెప్పారు. కనక అనేక రకాల భూములు, శీతోష్ణ పరిస్థితులు కల ఇండియాలో ఫల పరిశ్రమను అభివృద్ధి చేయడం చాలా అవసరమన్నారు. ప్రజలకు పుష్టికరమైన ఆహారాన్ని సమకూర్చడానికి కూడా ఫలపరిశ్రమ చాలా అవసరం కాగలదన్నారు.

ఇండియాలో సాలీనా 19 కోట్ల మణుగుల పండ్లు ఉత్పత్తి అవుతున్నవని, వీటిలో నూటికి 25 వంతులు చెడిపోగల వనుకుంటె, మనిషికి రోజుకు ఒకటిన్నర ఔన్సుల పండ్లు సప్లయి కాగలవని, మనిషికి రోజుకు రెండు ఔన్సుల పండ్లు అవసరం కాబట్టి అని ఆహార శాస్త్రజ్ఞులు అంచనా వేశారని అంటూ అభ్యుదయాన్ని సాధించిన ఇతర దేశాలలో వారు తినేదానికి ఇంతకంటె ఎక్కువగా పండ్లు తింటూ వుంటారన్నారు. పండ్ల వాడకం కూడా ఇక్కడ స్త్రీలలోనే హెచ్చుగా వుంటున్నదని, ఫల పరిశ్రమకు తగిన రక్షణ లేనందున మార్కెట్‌కు పండ్లు చేరిన కాలంలో ధరలలో విపరీతమైన మార్పులు వుంటున్నవని కూడా అన్నారు.

తోటల పెంపకాన్ని గురించి ప్రస్తావిస్తూ, వ్యవసాయ శాఖామంత్రి ఇలా అన్నారు —

"చెట్లు బాగా పెరగడానికి వీలుగా చెట్టుకూ చెట్టుకూ మధ్య తగినంతగా ఖాళీ వదలడం లేదు. దీనిలో ఆధునిక ఏర్పాట్లు చాలా మందికి తెలియవు. ఎరువుల వాడకం కూడా తగినట్టుగా లేదు. ఇరిగేషన్ సదుపాయాలు కూడా చెట్ల అవసరాలకు అనుగుణంగా వుండడం లేదు. తోటలకు వచ్చే తెగుళ్ళను గురించి తగు శ్రద్ధ చూపడం లేదు కూడా.

"నిల్వచేసే సదుపాయాలు లేనందున, రవాణా సౌకర్యాల లోపంవల్ల మార్కెటింగ్ ఏర్పాట్లు సరిగా లేనందున చాలా పండ్లు వృధాపోతున్నవి. చివరకు పండ్లను కోయడం, ఒకచోటికి చేర్చడంలో కూడా పాతపద్ధతులను అనుసరిస్తున్నందున తగినలాభాలను ఉత్పత్తిదారు పొందలేకపోతున్నాడు. నష్టంకూడా విపరీతంగా వుంటున్నది. వీటికి తోడు పండ్ల ధరలు దూరప్రాంతాలలో విపరీతంగా వుండి, తోటలు వున్న చోట్ల చాలా తక్కువగా, ఉత్పత్తి ఖర్చులు కూడా గిట్టనట్టుగా వుంటున్నవి. ఈ కారణాలన్నింటివల్లను పండ్ల తోటలన్నీ దాదాపు నష్టంతోనే పెంచబడుతున్నవి. ఈ తోటలను ఆధునిక పద్ధతులలో పెంచి, వ్యాపార సంస్థలకువలె నిర్వహించినప్పుడు విపరీతమైన లాభాలు తప్పక రాగలవు."

ఆ తరువాత వ్యవసాయ పరిశోధక సంస్థలలో సాగుతున్న ఫలపరిశోధనలను గురించి వ్యవసాయ మంత్రి వివరించారు కూడా.

ఈ మహాసభ సందర్భంలో "పాడి పంటలు" ప్రత్యేక ఫలసంచికను కూడా ప్రకటించారు. ఈ సంచిక అందంగాను ఆంధ్ర రాష్ట్రంలో ఫలపరిశ్రమకు సంబంధించిన అమూల్యమైన వ్యాసాలతోను వుంది.

పాడి పంటల సంపాదకోద్యోగి శ్రీ జి సత్యనారాయణగారు రచించిన "మాలి" అనే వనమహోత్సవ నాటికను ఆంధ్ర ఉద్యోగి కళామండలి (మద్రాసు) వారు జయప్రదంగా ప్రదర్శించారు. ఆంధ్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు (ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు, వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ ఎం. కాంతిరాజుగారు, ఇతర ఉద్యోగులు, ఎలుపురు పురప్రముఖులు ఈ ప్రదర్శనానికి హాజరైనారు. ప్రచారానికి ఉద్దేశించిన ఈ నాటకం ప్రేక్షకులకు కొత్త ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని కలిగించిందికూడా.

బియ్యం ధర తగ్గిపోవచ్చు

ప్రపంచమంతట సరుకు నిల్వ తేలిన కారణంగా

న్యూఢిల్లీ, జూన్ 6—ఈ సంవత్సరం ఆఖరుకు ప్రపంచం మొత్తం మీద 20 లక్షల టన్నుల బియ్యం అదనంగా నిలవ తేలుతుందని భావించబడుతున్నది. దాదాపు ప్రతి దేశంలోను బియ్యం నిలవ తేలడంవల్ల బియ్యం ధరలు ఈసారి తప్పక తగ్గే సూచనలున్నాయని సమర్థులైన పరిశీలకులు తెలుపుతున్నారు.

తన బియ్యం అమ్మకంకోసం భారత దేశానికి వాణిజ్య రాయబార వర్గాన్ని పంపిన థాయ్‌లెండ్‌లో నేటికి 18 లక్షల టన్నుల బియ్యం నిలవవుందని, ఈ నిలవలు ఈ సంవత్సరం ఆఖరుకు 40 లక్షలకు తగ్గవచ్చునని అంటున్నారు. భారతదేశంలో ఈ సంవత్సరం ఆఖరుకు ఐదులక్షల టన్నుల బియ్యం అదనంగా నిలువవుంటుందని, కనుక బర్మాతో లోగడ మాట యిచ్చిన బియ్యం దిగుమతి చేసుకొనడం తప్ప ఇతర దేశాలనుంచి దిగుమతిచేసుకొనడానికి ఆదుర్దాపడడం లేదని తెలుస్తున్నది.

నేపాల్ హోం శాఖా మంత్రి హెచ్చరిక

నేపాల్, ఇండియాల మధ్య విభేదాలు కల్పిస్తే సహించబోమని

ఖట్మండూ, జూన్ 7—నేపాల్ హోం శాఖామంత్రి శ్రీ టంక్ ప్రసాద్ ఆచార్య నిన్న ఒకచోట ప్రసంగిస్తూ, ఇండియా, నేపాల్ దేశాల మధ్య విభేదాలు కలిగించే చర్యలను సహించబోమని హెచ్చరించాడు.

ఇవన్నీ అసంతృప్తి చెందిన రాజకీయజ్ఞులు తిరిగి అధికారం సంపాదించుకొనడానికి వేస్తున్న ఎత్తులేనని ఆయన అన్నాడు.

ఈయన నేపాల్ ఆడినారంలోని మహోత్తరి జిల్లాలో పర్యటనచేసి తిరిగి వచ్చాడు. గడచిన నెల 28 వ తేదీన ఇండియా పార్లమెంటరీ రాయబారవర్గానికి ప్రతికూలంగా జరిగిన ప్రదర్శనలను ఈయన నిరసించాడు. ఈ ప్రదర్శనలకు విదేశాలవారి ప్రోత్సాహముందని నేపాల్ ప్రజలకు ఈ ప్రదర్శనల ఎడ్ల సానుభూతి ఎంతమాత్రమూ లేదని హోంశాఖా మంత్రి అన్నాడు. దేశంలో అరాజకం కలిగిస్తున్న ఈ వర్గాలపట్ల ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకుంటుందని మంత్రి హెచ్చరించాడు.

ఈజిప్టు 'కుట్రదారునికి' మరణశిక్ష

విధించాలని ప్రాసిక్యూషన్ వాదం

కెయిరో, జూన్ 7—మే ఒకటవ తేదీన "సైన్యంలో తిరుగుబాటు లేవదీయడానికై కుట్రపన్నిన వారికి నాయకత్వం వహించినట్లుగా ఆరోపించబడిన కెప్టెన్ అహమ్మద్ అలీ హసన్ ఎల్ మిశ్రీ విచారణ నేడు ఇక్కడి ప్రత్యేక న్యాయస్థానంలో కొనసాగించబడినప్పుడు ప్రాసిక్యూషన్‌వారు నేర వివరణ చేస్తూ మిశ్రీకి మరణశిక్ష విధించాలన్నారు. మరి 15 మంది ఆఫీసర్ల విచారణ విడివిడిగా జరిగిన పిమ్మట మిశ్రీ కేసుపై న్యాయస్థానం తీర్పు యిస్తుందట.

విదేశాలకు పాకిస్తాన్ డబ్బు చెల్లింపు

నూతన విధానం ప్రకటన

కరాచీ, జూన్ 7—పాకిస్తాన్ ఇతర దేశాలకు డబ్బు చెల్లించే పద్ధతిని సవరిస్తూ పాకిస్తాన్ ప్రభుత్వం నేడు అసాధారణ గెజెట్‌లో ప్రకటించింది.

అమెరికా భారత దేశాలకు (డాలరీ మారకం దేశాలకు) యునైటెడ్ స్టేట్స్ డాలర్లలోగాని, కెనడా డాలర్లలోగాని డబ్బు చెల్లించబడుతుంది. అమెరికా ఖాతాదేశాలలోని బ్యాంకుల ఖాతానుంచి రూపాయలలోను, స్టర్లింగ్ ఖాతానుంచి స్టర్లింగ్ రూపంలోను చెల్లించవచ్చు.

స్టర్లింగ్ మారకం దేశాలలో బ్యాంకుల ఖాతానుంచి రూపాయలలో చెల్లించవచ్చు.

పాకిస్తాన్ నుంచి జరిగిన దిగుమతులకు భారతీయులు చెల్లించే డబ్బు, దిగుమతి చేసుకొనే దేశంలోని బ్యాంకు ఖాతానుంచి ఇండియా రూపాయలలోగాని, పాకిస్తాన్ రూపాయలలోగాని చెల్లించవచ్చు. ఖాతా మార్పు సౌకర్యంగల దేశాలలో వసించేవారి ఖాతానుంచి స్టర్లింగ్ రూపంలోనూ చెల్లించవచ్చు.

కర్నూలు, జూన్ 5—పారిశ్రామిక వివాదాల చట్టానికి సంబంధించినంతవరకు ఆరు మాసాలదాకా చక్కెరపరిశ్రమను ప్రజోపయోగకరమైన పరిశ్రమగా ఆంధ్రప్రభుత్వం ప్రకటించింది.

ప్రధాని నెహ్రూతో ఫ్రెంచి రాయబారి ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, జూన్ 6—ఇండియాలోని ఫ్రెంచి రాయబారి కౌంట్ ఎస్ ఆస్ట్రోరోగ్ నేటి ఉదయం పారిస్‌నుంచి తిరిగి రాగానే ప్రధాని నెహ్రూను కలుసుకొని మాట్లాడాడు.

ఫ్రెంచి ఇండియా స్థావరాల భవిష్యత్తును నిర్ణయించేటందుకు పారిస్‌లో జరిగిన సంప్రదింపులు విఫలం కావడాన్ని గురించి బహుశా ఆయన ప్రధాని నెహ్రూతో సంభాషించివుండవచ్చునని భావించబడుతున్నది.

ఫ్రాన్సులో ప్రస్తుతం వున్న రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఫ్రెంచి ప్రభుత్వం ఎంతవరకు చెయ్యగలదో అంతవరకు ఈ సమస్యా పరిష్కారంకోసం చేసిందని ఇక్కడి ఫ్రెంచి వర్గాల వారు భావిస్తున్నారు.

ఎప్పటికైనా ఈ స్థావరాలను ఇండియాకు బదిలీ చెయ్యక తప్పదన్న విషయం ఫ్రెంచి వర్గాలలో పూర్తిగా గుర్తించబడింది. అయితే ఈ బదిలీని ఎప్పుడు, ఏ విధంగా చెయ్యాలన్న విషయంలోనే వారు అభిప్రాయభేదాలను కలిగి వున్నట్టు చెప్పబడుతున్నది.

పారిస్‌నుంచి శ్రీ ఆర్. కె. నెహ్రూ తిరిగి రాగానే ఇకముందు ఏమిచెయ్యాలనే

హక్‌ను ఆయన పార్టీ సభ్యులు కలుసుకొనబోగా పోలీసుల అభ్యంతరం

—యునైటెడ్ ఫ్రంట్ ఆఫీసుకు తాళాలు

ఢాకా, జూన్ 6—

ఇక్కడ నేడు మధ్యాహ్నం జరుగవలసిన యునైటెడ్‌ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీ సమావేశం ప్రజారక్షణ ఆర్డినెన్సుకింద జారీచేయబడిన ఉత్తరువు ప్రకారం నిషేధించబడింది.

సమావేశం ఏర్పాటు చేయబడిన పార్టీ ఆఫీసును పోలీసులు మూసి, తలుపులకు తాళంవేసి, సీలుచేశారు.

ఫజ్‌లుల్ హక్‌ను చూడడానికి యునైటెడ్‌ఫ్రంట్ ఎం ఎల్ ఏలు, ఆయన ఇంటికి వెళ్ళగా ఇంటిముందు కావలావున్న సాయుధ సైనికులు అడ్డగించారు.

కాని, నిన్న సాయంకాలంవరకు పార్టీ సభ్యులను, ఎం ఎల్ ఏలను ముగ్గురు ముగ్గురిని ఒక మారు హక్‌ను చూడడానికి వదిలారు.

ఈ పరిస్థితి దృష్ట్యా దాదాపు వందమంది పార్టీ సభ్యులు నేడు మధ్యాహ్నం మాజీ మంత్రి అబుహుసన్ సర్కార్ ఇంటిలో గంటకుపైగా ఇష్టాగోష్ఠి జరిపారు. పార్టీ సమావేశం కూడా లాంఛనంగా అక్కడే జరపడానికి నిర్ణయించారు.

కాని పార్టీ సమావేశం ప్రారంభం కావడానికి కొంచెం ముందుగా ఒక పోలీసు ఆఫీసరు కొందరు పోలీసులను వెంటబెట్టుకుని వచ్చి, పార్టీ సమావేశంపైనిషేధంవుండగా, బహిరంగంగా అది జరపడానికి అనుమతించబోమని సర్కార్‌కు స్పష్టపరిచారు. తర్వాత సర్కార్ ఇంటిచుట్టు, తక్కిన మాజీమంత్రుల ఇళ్ళచుట్టూ కూడా పోలీసు కాపలా పెట్టబడింది.

ఢాకా జిల్లా మేజిస్ట్రేటు సంతకంతో గల ఒక ఉత్తరువు ప్రతులు నేడు మధ్యాహ్నం యునైటెడ్ ఫ్రంట్ ఆఫీసు గోడలకు అతికించబడ్డాయి.

ముందుగానే జిల్లా మేజిస్ట్రేటు అనుమతి లేకుండా రాజకీయ సమావేశాలకు అనుమతించడం ప్రజాశ్రేయస్కరం కాదని పేర్కొంటూ ఆ ఉత్తరువులో తెలుపబడింది.

జ్యూరిచ్‌కు సుహ్రావర్దీ ప్రయాణం

కరాచీ, జూన్ 6—అవామీ లీగ్ నేత మిస్టర్ సుహ్రావర్దీ చికిత్సకోసం స్విట్జర్లెండు బయలుదేరాడు.

ఈయన నెలరోజులుగా కాలేయ వ్యాధితో బాధపడుతుండడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

పోలీసులకు ముస్లింలీగ్ వర్గాల...

విశ్వసనీయంగా మైనారిటీ నాయకుల అరెస్టు

తూర్పు పాకిస్తాన్‌లో యునైటెడ్ ఫ్రంట్ కార్యకర్తల విచ్చలవిడిగా జరుగుతున్న అరెస్టు చేయబడుతున్నవారిలో మైనారిటీలకు చెందినవారే అత్యధిక సంఖ్యాకులని తిప్పెరా, నవఖాళీ జిల్లాల నుంచి ఇక్కడికి చేరుతున్న వార్తలు తెలుపుతున్నాయి.

ఇటీవలనే కాలికాథా నాయకుడు శ్రీ శైలేన్ భట్టాచార్య, (ఉదుసన్‌ఖర్ భట్టాచార్య), బ్రాహ్మణ్‌బరియా నాయకుడు శ్రీ ఎ ఛటర్జీ, సచ్చైలీ యునైటెడ్ ఫ్రంట్ ప్రముఖుడు అరెస్టు చేయబడ్డారు.

నవఖాళీ జిల్లాలోని మైనారిటీ నాయకులందరూ, తూర్పు బెంగాల్ గవర్నర్ పాలన అమలుజరిగిన వెంటనే అరెస్టు చేయబడ్డారని నవఖాళీనుంచి ఇప్పుడే ఇక్కడికి తిరిగివచ్చిన పలుకుబడి గల ఒక పెద్ద మనిషి తెలిపాడు.

బ్రాహ్మణ్‌బరియా జిల్లాలో ఇటీవల ఎన్నికలలో ఓడిపోయిన ప్రముఖ ముస్లింలీగ్ నాయకులు యునైటెడ్ ఫ్రంట్ కార్యకర్తలను అరెస్టుచేయడంలో పోలీసులకుతోడ్పడుతున్నారని అత్యంత విశ్వసనీయమైన వర్గాలనుండి తెలుస్తున్నది.

కొన్ని రోజుల క్రితం కొమిల్లాకు వెళ్ళిన ఒక త్రిపురా సంస్థానం ఉపాధ్యాయిని అరెస్టు చేయబడిందని మరొక వార్త తెలుపుతున్నది. (యు పి ఐ)

ఫ్రెంచి ఇండియా భావిపై చర్చలు: తిరిగి కొనసాగవచ్చు

న్యూఢిల్లీ, జూన్ 7—ఫ్రెంచి స్థావరాల భవిష్యత్తు గురించిన పారిస్ సంప్రతింపులు విఫలమై పోయినప్పటికీ, అవి త్వరలోనే తిరిగి కొనసాగించబడవచ్చునని నేడిక్కడి అధికార వర్గాలవారు సూచించారు.

అయితే, ఈ సంప్రతింపులు ఏ పద్ధతిలో, ఏ రూపంలో, ఎవరిద్వారా పునరుద్ధరించబడగలవో మాత్రం తెలియదు.

పారిస్ సంప్రదింపులకు నాయకత్వం వహించిన శ్రీ ఆర్ కె నెహ్రూ రేపు 9 వ తేదీని ఢిల్లీకి రాగలరట.

విషయం ఆలోచించబడగలదట.

ఘోషా స్త్రీలకు సౌకర్యాలు

కారైక్కాల్, జూన్ 5—ఇండియా యూనియన్, ఫ్రెంచి స్థావరాల మధ్య రాకపోకలు జరపడానికి పర్మిట్లకోసం దరఖాస్తులు పెట్టుకునేవారు దరఖాస్తులతో తమ ఫొటోలు కూడా సంపాలన్న నిబంధన నుంచి ముస్లిం ఘోషాస్త్రీలను ఇండియా ప్రభుత్వం మినహాయించిందని నేడు కారైక్కాల్ ముస్లిం యువజనసంఘం కార్యదర్శి మిస్టర్ ఎస్. హమీద్ మారికార్ వెల్లడించారు.

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
9-6-54 64 పేజీలు వెల. 4 అ.

ఇందులో

మారని జీవితాలు (కథ) —శ్రీమతి సత్యవతీదేవి
మీ ఆకర్షణ శక్తి — సాముద్రికం—
గాలిలో దీపాలు (కథ) —యన్. ఆర్. నంది
జాలి (కథ) —శ్రీ కె. సభా
తమషా బొమ్మలు, తోటపని —(ప్రమదావనం)
సంయుక్త —(బొమ్మల కథ)
వివేకవతి (బాలప్రభ) —శ్రీ యం. ఏబెల్

యింకా
వర్ణచిత్రాలు, ఫోటోలు, ధూమి-సీరియల్, పల్లెపాటలు, గొలుసుకట్టు, చిత్రప్రభ, బాలప్రభ సీరియల్ మొదలగునవి.



భారతదేశమున మొట్టమొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్ని రకముల ఫౌంటెన్ కలములకు నచ్చిన రంగులలో దొరకును
2½ జౌన్సుల బాటిలు అణాలు 8

ఆంధ్రస్టేట్ పంచాయతీ యూనియన్ మహాజనసభ

రాజమండ్రిలో వీరేశలింగం హైస్కూలు భవనములో

27 జూన్ ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు జరుగును.

1954-55 సంవత్సరమునకు అనుబంధ రుసుము చెల్లించిన పంచాయితీ ప్రతినిధులెల్లరు సభలో పాల్గొనవచ్చును

సభలో చర్చనీయాంశము

(1) యూనియన్ నూతన నిబంధనావళి ఆమోదించుట

(2) నూతన నిబంధనావళి ప్రకారము యెన్నికలు జరుపుట.

(3) అధ్యక్షునిచే ప్రవేశ పెట్టబడు యితర విషయములు.

వరసింహదేవర సత్యనారాయణ
అధ్యక్షుడు.
రాజమహేంద్రవరం, 27-5-54

సంగ్రహ ప్రకటనలు

టెండర్లు

గుంటూరు జిల్లాబోర్డువారి యాజమాన్యము క్రింద వున్న పెదపూడి, మానర్ల పారిశ్రామిక పాఠశాలలలో అన్ని రకములుగల కొయ్య పనులు (వర్కు షాపు) [illegible] చేయుటకు ప్రతి [illegible] తెలుపు [illegible] గల అందరు పని [illegible] జిల్లాబోర్డు ఆఫీసులో 15-6-54 సాయంత్రం 4 గంటల లోపుగా దాఖలు చేయవచ్చును. మరియు పదలు పారిశ్రా [illegible] 1954-55 (స్కూలు [illegible]) [illegible] చేసుకొనవచ్చును.

[illegible] షరతులు, తదితర వివరములకు 0-8-0 పోస్టేజి స్టాంపులతో సదరు స్కూల్స్ కరస్పాండెంటు అనగా గుంటూరు జిల్లాబోర్డు రెవిన్యూ ఆఫీసరు గారికి దాఖలు చేసుకొనవచ్చును

(సం) కె రామకోటయ్య,
జిల్లాబోర్డు కార్యదర్శి

హెచ్చరిక

గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా వల్లభరావుపాలెం గ్రామ కాపురస్తులు వట్టికూటి సాంబశివరావు మైనర్ గార్డియన్ తల్లి సుబ్బమాంబ తెలియచేయున దేమనగా,

మైనరు కుమారుని తండ్రి కృష్ణయ్యగారు దుర్వ్యసనములకులోనై జాయింటు కుటుంబము తాలూకు ఆస్తిని లాలూచీగానున్నూ, ప్రతిఫల శూన్యముగానున్నూ అన్యాక్రాంతము చేయుచు షుమారు సంవత్సరకాలము నుండి యిల్లనక, వాకిలనక తిరుగుచున్నారు ఆయన తన జాయింటు కుటుంబం తాలూకు ఆస్తిమీద చేసే అన్యాక్రాంతములు మైనరు కుమారుని హక్కులను ఏ విధముగాను బైండు చేయజాలవు ఈ పరిస్థితులలో ఎవరున్నూ సదరు జాయింటు ఆస్తిమీద ఎట్టి రుణములు యివ్వవద్దనీ, చెల్లవనీ తెలియచేయడమైనది

వట్టికూటి సాంబశివరావు మైనర్
గార్డియన్ తల్లి వట్టికూటి సుబ్బమాంబ
వల్లభరావుపాలెం, 2-6-54

తూర్పుకృష్ణాలో బంజరు భూముల సమస్య

రెవిన్యూమంత్రికి విజ్ఞాపన

కైరు, జూన్ 1—కృష్ణాజిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారిని సందర్శించి తూర్పు కృష్ణాజిల్లాలో బంజరు భూముల సమస్య గురించి ఒక మెమోరాండం సమర్పించారు.

పేదలైన సాగుదారులకు జమాదారులకు వుచితంగా పట్టాలుయిస్తూ, మిగిలిన బంజర్లను పేద రైతులకు వుచితంగా పంచే నిమిత్తం ప్రత్యేకంగా ఒక డిప్యూటీ కలెక్టర్‌ను, సిబ్బందిని నియమించాలని మెమోరాండంలో కోరారు

రాష్ట్రం మొత్తంలో బంజరు భూముల సమస్యనుగురించి వారంరోజులలో మంత్రివర్గం సమావేశమై నిర్ణయాలు చేయగలదని లాంపేరు బంజరుపంపకం సందర్భంలో చేయబడిన నిర్ణయాలే ఇతర బంజర్ల విషయంలో కూడా యించుమించు అమలు జరపబడ గలవనీ మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు
1954 జూన్ 8 మంగళవారం

ఆంధ్రలో ఫలోత్పత్తి

మానవుని దేహ, మనోబలాలు వృద్ధి కాదగిన పదార్థాలు ఫలజాతులలో మిక్కుటంగా కలవని పూర్వులు, ఆధునికులు కూడా అంగీకరించిన విషయం

అయినా, ఇతర నాగరక జాతులతో పోల్చినప్పుడు భారత ప్రజలు అనుదినం తమ ఆహారంలో ఫలరసాలను చాలా తక్కువగా పుచ్చుకుంటున్నారు.

అమెరికాలోని కాలిఫోర్నియా మొదలైన ప్రాంతాలలో ఆహారపు పంటలకంటె మూడు నాలుగు రెట్లు అధిక భూభాగంలో ఫలజాతులను పండించి, విదేశాలకు ఎగుమతులు చేసి కోట్లకు కోట్లు ధనరాసులను పోగు చేసుకుంటున్నారు.

నానా విధ శీతోష్ణ స్థితులకు నిలయం కావడంచేతనేమి, నదులు, అడవులు, కొండలకు కొదువలేకుండడం వల్లనేమి ఇంచుమించు ప్రపంచంలోని ఫలజాతులన్నిటినీ ఇండియాలో పండించవచ్చు. ఇతర పంటలకంటె ఫలజాతులవల్ల మూడు, నాలుగు రెట్లు ఎక్కువ ఆదాయాన్ని కూడా గడించవచ్చు.

అయినా, ఇండియాలో దేశీయుల ఆహారానికి గాని, విదేశాల ఎగుమతులకుగాని ఫల పరిశ్రమ తగినంతగా వృద్ధిపొందలేదు.

ఆంధ్రదేశంలో పలువిధ ఫలజాతులకు అనువైన శీతోష్ణస్థితి, అత్యంత సారవంతమైన భూమి, నదులు, అడవులు మొదలైన అనుకూల్యాలన్నీ ఉన్నవి. తగు ప్రోత్సాహమే ఉంటే ఆంధ్రదేశం ఫలపరిశ్రమలో ఇతర రాష్ట్రాలనే గాదు, విదేశాలను కూడా మించి పోగలదు.

ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో దాదాపు 2¼ లక్షల ఎకరాల నేలలో 7,40,000 టన్నుల ఫలోత్పత్తి జరుగుతున్నట్లు అంచనా వేయబడింది

అందులో 1,60,917 ఎకరాలలో (నూటికి 72 వంతులు) పలురకాల మామిళ్లు, 28,263 లలో నారింజ, నిమ్మ, సాతుకుడి, బత్తాయిలు, 21,674 ఎకరాలలో అనేకరకాల అరటిపండ్లు పండించబడుతున్నవి. మిగిలిన వానిలో ముఖ్యమైనవి జీడి మామిడి, జామ, సపోటా వగైరాలు.

ఫలాలన్నిటికీ రాజుగా చెప్పదగిన మామిడిపండుకు ఆంధ్రదేశం ప్రశస్తి గాంచింది. ఆల్ఫాన్సో, గోవాలకు మొగం వాచిపొయ్యే బొత్త రాహులు స్వర్గానికి బెత్తెడు ఎడానికి కొనిపొయ్యే మన హిమయుద్దీన్, మన జహంగీర్, మన బంగనపల్లి, మన సువర్ణరేఖలను చవిచూచి ఉండరు.

అంతేకాదు, రుచికిగానీ, సువాసనకుగానీ, ఆరోగ్యానికిగానీ అరటిపండ్లలో మన తెల్ల చక్రకేళీ, కర్పూర చక్రకేళీ, అమృతపాణులకు తక్కినవన్నీ తీసికట్టే.

శ్రేష్ఠమైన నారింజ, నిమ్మ, దబ్బ, సాతుకుడి, బత్తాయిపండ్లకు కూడా ఆంధ్రదేశం ఇతర రాష్ట్రాలలో సయితం పేరు పొందింది

వ్యాపారరీత్యా ఈ ఫలజాతులు చాలా ముఖ్యమైనవి త్వరలో అమలు జరుగనున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు వీటి సాగుకు ఎక్కువగా ఉపకరించగలవు. కాబట్టి ఆంధ్రదేశంలో ఈ ఫలజాతులను విశేషంగా ఉత్పత్తి చేయడానికి వీలున్నది

పోతే, మామిడిచెట్లను, అరటిచెట్లను విశేష పరిశ్రమ అవసరం లేకుండానే పైరు చేయవచ్చు

ఆంధ్ర రాష్ట్రంలో రమారమి 35 లేక 40 లక్షల ఎకరాలు సాగుకు యోగ్యమైన బంజరు భూమి ఉన్నట్లు గణించబడింది

ఈ బంజరుభూములను ఫలోత్పత్తికి వినియోగపరిచి ప్రభుత్వం అందుకు తగిన సదుపాయాలను ప్రజలకు కలగజేసిన పక్షంలో ఆంధ్రదేశం యావద్భారతానికే గాక, విదేశాలకు సయితం ఉత్తమ ఫలాలను సరఫరా చేయగల స్థితిని అచిరకాలంలోనే అందుకోవచ్చు

శాస్త్రీయ పద్ధతులు అవలంబించి శ్రేష్ఠమైన విత్తనాలను, అంట్లను సేకరించుకొనడం, వాటికి అనువైన ఎరువులను ఉపయోగించడం, ఇతర స్థలాలకు పండ్లను ఎగుమతి చేయడంలో తగు జాగరూకత వహించడం మొదలైనవి ఫల పరిశ్రమకు చాలా ముఖ్యమైన విషయాలు.

ఈ సందర్భంలో గుర్తుంచుకోదగిన మరొక ముఖ్య విషయం, అధికోత్పత్తినే ప్రధానంగా చూచుకుని కొన్ని రసాయనిక ఎరువులను వాడడంవల్ల ఉత్పత్తి ఎక్కువ కావడం జరిగినా ఫలాల రుచి, నాణ్యతలు తరిగిపోతున్నవి

ఇందువల్ల తాత్కాలికంగా ఉత్పత్తిదారుడికి ఎక్కువలాభం వచ్చినా క్రమంగా అతడు నష్టపడడం సంభవిస్తుంది. అందువల్ల పంట రుచి తరగని ఎరువులను మాత్రమే ఎన్నుకొనడం అవసరం

ఆంధ్ర దేశంలోగల ఫలజాతుల వైవిధ్యాన్నీ, ఇతర అవకాశాలను బట్టి ముందే సౌష్ఠవమైన ప్రణాళికల నేర్పరుచుకొని ఫలోత్పత్తిని కొనసాగించే పక్షంలో ఆరుతువు, ఈరుతువు అన్న భేదం లేకుండా సంవత్సరం పొడుగునా పలురకాలైన పండ్లను ఉత్పత్తి చేస్తూ ఉండవచ్చు.

ఈ విషయంలో కోడూరులోని ఫలవృక్ష పరిశోధకస్థానం మొదలైన పరిశోధక సంస్థల కృషిగాని, మొన్న అక్కడ కేంద్ర వ్యవసాయమంత్రిచే ప్రారంభించబడిన ఫలోత్పత్తి మహాసభ వంటి కార్యక్రమాలు గాని హెచ్చుగా ఉపయోగపడగలవు

విజయవాడ రేడియో కేంద్రం

1948 సంవత్సరాంతంలోనే ప్రారంభమై, ప్రత్యేకం ఆంధ్రులకు కావలసిన కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నప్పటికీ, విజయవాడ రేడియో కేంద్రం ఇంతకాలంగా తగినంత అభివృద్ధి చెందకపోవడానికి ఆంధ్రదేశంలో రేడియో శ్రోతలు గానీ, విజయవాడ కేంద్ర నిర్వాహకులుగానీ, దాని కార్యక్రమాలలో పాల్గొనే కళాకోవిదులు గానీ బాధ్యులు కారు

విజయవాడ కేంద్రంలో నెలకొల్పబడిన ట్రాన్స్‌మిటర్ ఒకే ఒక కిలోవాట్ శక్తి కలిగి వుండటంచేత పై కేంద్రంనుంచి ప్రసారమయ్యే కార్యక్రమాలు నూరు మైళ్ళకు మించి సక్రమంగా వినిపించవు.

కార్యక్రమాలు రాష్ట్రంలో నాలుగు మూలలకూ చక్కగా వినిపించినప్పుడుగాని శ్రోతల సంఖ్య పెరగదు. కార్యక్రమాల ప్రమాణం వృద్ధిరావడం కూడా కొంతవరకు శ్రోతల సంఖ్య, రేడియో సెట్ల సంఖ్య పెరగడం పైనే ఆధారపడి ఉంటుంది

పై కారణాలవల్ల విజయవాడ రేడియో కేంద్రం తగినంత అభివృద్ధి చెందకపోవడానికి ప్రభుత్వమే ప్రధాన బాధ్యత వహించక తప్పదు

[illegible] ప్రత్యేకాంధ్రరాష్ట్రం ఏర్పడకపూర్వం ఆంధ్ర ప్రాంతానికి తక్కువ ప్రసార శక్తిగల ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పడానికి ఏదైనా సాకు కనిపించినప్పటికీ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన పిమ్మట మాత్రం అలాంటి దానికి కూడా అవకాశం లేదు.

ఇటీవల జరిగిన ఆందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం తమ లోటునుగుర్తించినందుకూ, విజయవాడలో 20 కిలోవాట్ల ప్రసార శక్తిగల ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పడానికి నిశ్చయించినట్టు సమాచారమంత్రి డాక్టర్ కేస్కర్ నిన్న ప్రకటించినందుకూ హర్షిస్తున్నాము.

ఇకనైనా విలంబం జరగకుండా త్వరలో ఈ పనిని ముగించాలనీ, దీనితోపాటు జనసామాన్యానికి అందుబాటులో వుండగల చౌకరకపు మీడియం వేవ్ సెట్లను కూడా ప్రభుత్వం తయారు చేయించాలనీ కోరుతున్నాము.

తూర్పు బెంగాల్‌లో కమ్యూనిస్టులు ఏరివేయబడుతున్నారని కరాచీనుంచి లీగ్ ప్రముఖులు ప్రకటనలు చేస్తున్నారు

అణుశాస్త్రజ్ఞులపై ఆరోపణల విచారణ

విరమించాలని ఐసెన్‌హోవర్‌కు శాస్త్రజ్ఞుల విజ్ఞప్తి

న్యూయార్క్, జూన్ 7—అమెరికన్ శాస్త్రజ్ఞుల ఫెడరేషన్ సభ్యులు పదిమంది అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు నేడు ఒక బహిరంగలేఖ వ్రాస్తూ, పరమాణు శాస్త్రజ్ఞులపై ఆరోపణల దర్యాప్తును విరమించాలని కోరారు ఇట్టి దర్యాప్తు అమెరికాకు ఆత్మహత్యాసదృశం కాగలదని హెచ్చరించారు కూడా

గత వారమే డాక్టర్ ఆపన్ హైమర్‌ను అమెరికా ప్రభుత్వంపట్ల భక్తిగల పౌరునిగా యెంచికూడా కొన్ని పరమాణు శాస్త్ర రహస్యాలు ఆయనకు వెల్లడి చేయరాదని దర్యాప్తు సంఘం తీర్పు యిచ్చిన విషయం పాఠకులకు విదితమే దరియాప్తు పద్ధతిని పునఃపరిశీలించవలసిందిగాకూడా శాస్త్రజ్ఞులు ఐసెన్‌హోవర్‌ను కోరారు ప్రభుత్వం పట్ల భక్తి ప్రపత్తులుకల ఒక శాస్త్రజ్ఞుడు నిష్కపటంగా సలహా ఇచ్చినందువల్ల ఆయనపై నిర్బంధాలు విధించడం అమెరికాకే మహా ప్రమాదం తేగలిగినట్టిదని వారు హెచ్చరించారు

"ఇట్టి పద్ధతి కొనసాగడం మన రక్షణ సంస్థలలో స్వతంత్ర భావాలుకలవారిని తొలగించడమే కాగలదు కొత్తగా కనిపెడుతున్న ఒక్కొక్క ఆయుధం పూర్వపు ఆయుధాలను తృణప్రాయం చేస్తున్న ఈ యుగంలో ఈ విధానం అమెరికా ఆత్మహత్యకు దారితీయగలదు. ఒకవ్యక్తికావాలని కాని, అనాలోచితంగాకాని యుటం రహస్యాలను అవాంఛనీయులైనవారికి వెల్లడిచేయవచ్చు ననడానికి గట్టి ఆధారాలు దొరికితేనే అతడు అమెరికా భద్రతకు ప్రమాద కారకుడుగా యెంచడం భావ్యము" అని వారా లేఖలో పేర్కొన్నారు

డాక్టర్ ఆపెన్ హైమర్, దరియాప్తు సంఘం తీర్పుపై పరమాణుశక్తి సంఘానికి అప్పీలు చేసుకోడానికి అనుమతి యివ్వబడింది

కొరుక్కుపేటలో అగ్ని ప్రమాదం: 9 గుడిసెలు దగ్ధం

మద్రాసు, జూన్ 7—కొరుక్కుపేటలో నేటి ఉదయం అగ్నిప్రమాదం జరిగి ఎల్లాయ ముదలి వీధిలోని తొమ్మిది గుడిసెలు కాలిపోయాయి ఆ పేటలో దాదాపు 3 నుంచి నాలుగు వందలదాకా గుడిసెలు వున్నాయి అగ్నిమాపక దళంవారు సకాలంలో వచ్చి [illegible] పెద్ద ప్రమాదం జరిగివుండేది ఒక వెయ్యి రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది ఇద్దరికి స్వల్పగాయాలు తగిలాయి వారికి చికిత్స చేయబడుతున్నది.

“గోదావరి గట్టులను అలక్ష్యం చేయము”

—ఉప ముఖ్యమంత్రి హామీ

రాజమండ్రి, జూన్ 6—గోదావరి నదిగట్టును బలపరచవలసిన అవసరాన్ని గురించి ప్రభుత్వం మరచిపోలేదని, త్వరలోనే చీఫ్ ఇంజనీర్ గట్టు మరమ్మత్తు పనులను పూనుకొనగలరని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు రాజమహేంద్రవరం మునిసిపల్ చెయిర్మన్‌కు తెలియజేసినట్టు చెప్పబడుతున్నది

శ్రీ సంజీవరెడ్డిగారు కర్నూలు వెడుతూ ఇక్కడికి నిన్నసాయంత్రం కారులో వచ్చారు

స్థానిక మునిసిపల్ చెయిర్మన్ ఉప ముఖ్యమంత్రిని కలుసుకొని రాజమహేంద్రవరం దగ్గర గోదావరి నదిగట్టును త్వరలో వృద్ధిచేసి బలపరచవలసిన ఆవశ్యకతను గురించి తెలియజేశారు వరదలకు కట్ట తెగే ప్రమాదం కలగకుండా వెంటనే చర్య తీసుకొనవలసిందిగా కోరారు

చెయిర్మన్ చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పైని పేర్కొన్న విధంగా సమాధాన మిచ్చారు. కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభించే ముందు చీఫ్ ఇంజనీర్ గోదావరి వరదబాధితుల సహాయసంఘ సభ్యులలో ఒకరైన చెయిర్మన్‌తో సంప్రతించగలరని కూడా ఆయన అన్నారట

11 లక్షల 25 వేలతో కడపకు నీటి సరఫరా స్కీము

ప్రభుత్వం మంజూరు

కడప, జూన్ 3—కడప మునిసిపాలిటీ ప్రాంతంలో మంచి నీటి సరఫరాను అభివృద్ధిచేసే నిమిత్తం 11 లక్షల 25 వేల ఖర్చు మేరకు రూపొందించబడిన పథకాలను ఎస్టిమేట్లను ప్రభుత్వం ఆమోదించినట్టు (అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్) నిన్న యిక్కడికి వచ్చిన జి వో వల్ల తెలుస్తున్నది ఈ పథకాలలో చీఫ్ ఇంజనీర్ అవసరమైన మార్పులు చెయ్యగలరట.

ఈ స్కీముకు టెక్నికల్ శాంక్షన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వం పి డబ్ల్యు డి చీఫ్ ఇంజనీర్‌ను (జనరల్ అండ్ బిల్డింగ్స్) కోరింది.

మునిసిపల్ వాటర్ సప్లయిని అభివృద్ధి చెయ్యవలసిన ఆవశ్యకతనుగురించి 1949 వ సంవత్సరంనుంచి సూచించబడుతూనే వుంది శానిటరీ ఇంజనీర్ పరిశీలన జరిపి, 11 లక్షల 25 వేలకు ఒక స్కీము తయారుచేశారు ఈ స్కీము అమలుజరిపేపక్షంలో ఏటా 26 వేల రూపాయలు ఖర్చు కాగలదని ఆయన పేర్కొన్నారు చీఫ్ ఇంజనీర్ ప్లానులను ఎస్టిమేట్లను పరిశీలించారు స్కీములో కొన్ని మార్పులు అవసరం కావచ్చునని ఆయన సూచించారు మార్పుల వల్ల స్కీముకు కాగల ఖర్చులో తేడా వుండదనికూడా ఆయన పేర్కొన్నారు

స్కీము ఖర్చు 11 లక్షల 25 వేలకు అప్పు చెయ్యడానికి కౌన్సిల్ లోగడ తీర్మానించింది నీటి సప్లయి, డ్రెయినేజి పద్దుకింద ఖర్చు తగ్గించి, ఆదాయాన్ని వృద్ధిచెయ్యడానికి కూడా కౌన్సిల్ తీర్మానించింది.

జపాన్ ప్రధాని పర్యటన విరమణ

న్యూఢిల్లీ, జూన్ 7—తాను ప్రపంచ పర్యటనను గడువు లేకుండా వాయిదా వేసుకున్నట్టు ఇండియా ప్రభుత్వానికి జపాన్ ప్రధాని యోషిదా తెలియజేశాడు

ఆదిలో అనుకున్న ప్రకారం పర్యటన పూర్తి చేసుకొని టోకియోకు తిరిగి వెళ్ళే [illegible] ఆయన ఇండియాలో ఆగవలసి వున్నది అయినా ఇండియా ప్రభుత్వానికి అతిథిగా వుండవలసిందని ఆయనను ఆహ్వానించడం [illegible], ఆయన ఆమోదించారు ఇప్పుడు ఆ పర్యటనను తాను వాయిదా వేసుకున్నట్లు ఆయన తెలియజేశాడు

దుగ్గిరాల బై-ఎలక్షన్

కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఆర్థిక మంత్రి సందేశం

తెనాలి, జూన్ 3—దుగ్గిరాల బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఎం పి స సందేశం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి చేరింది

(1 వ పేజీ తరువాయి)

ముష్యూర్ బిదో నేడు మిస్టర్ మొలటావ్‌కు తెలియపరచ గలడని తెలుస్తున్నది.

జెనీవా సమావేశంలో ఇండో-చైనాపై జరగగల ఒడంబడికలోని షరతులు తమకు ఆమోదయోగ్యం కాగలపక్షంలో యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘంలో సభ్యత్వాన్ని స్వీకరించడానికి "కొలంబోరాజ్యాలు" తమ సుముఖత్వాన్ని ఇదివరకే సూచించినట్టు తెలుస్తున్నది

ఈ అయిదు రాజ్యాలకు పర్యవేక్షక సంఘములో సభ్యత్వంవుండాలని పాశ్చాత్యరాజ్యాలు అధికార రీత్యా ప్రతిపాదించి నప్పుడు ఆ సూచన పట్ల కమ్యూనిస్టు రాజ్యాల వైఖరి ఏ విధంగా వుండగలదో మిస్టర్ మొలటావ్ నేడుసూచించడమంటే సందేహాస్పదమేనని ఇక్కడ సమావేశవర్గాలవారు భావిస్తున్నారు.

ఇండో-చైనా సమస్యపై రేపు సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయబడాలని నేడు మిస్టర్ మొలటావ్ కోరాడు

బిదోతో మీనన్ సంప్రతింపులు

జెనీవా, జూన్ 6—మిత్రరాజ్య సమితిలో ఇండియా ప్రతినిధి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడిక్కడ ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ జార్జెస్ బిదోను కలుసుకొని, ఇండో-చైనాలో శాంతి పునస్థాపన సమస్యను గురించి ఆయనతో చర్చించాడు

మే 28 వ తేదీ తరవాత వీరి ఉభయుల మధ్య జరిగిన సమావేశాలలో ఇది రెండవది

ఈ సమావేశం ఆదిలో నిన్న రాత్రికి ఏర్పాటు చేయబడిందిగాని నిన్న ముష్యూర్ బిదో కోరికపై నేటికి వాయిదా వేయబడింది నిన్న కొరియా సమస్యపై సమావేశం పూర్తి అయే సరికి చాలా ప్రొద్దు పోవడమే ఇందుకు కారణమని తెలుస్తున్నది

గత పదిహేను రోజులలోను ఇక్కడ ఇండో-చైనా చర్చలలో పాల్గొంటున్న తొమ్మిది రాజ్యాల ప్రతినిధులను కూడా విడివిడిగా ప్రయివేటుగా కలుసుకొని శ్రీ మీనన్ సంప్రతింపులు జరిపాడు

శ్రీ మీనన్ నిన్న సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటావ్‌ను కలుసుకుని చర్చలు జరిపాడు

కేసీ ఆశాభావం

మెల్బోర్న్, జూన్ 7—ఇండో-చైనా సమస్య సంప్రతింపులద్వారా పరిష్కారం కాదోదని నిరాశ చెందవలసిన పని లేదని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ ఆర్ జి కేసీ నేడిక్కడ పేర్కొన్నాడు

ఈయన నేటి రాత్రి ఇక్కడ నుంచి సిడ్నీ మీదుగా జెనీవాకు తిరిగి వెడుతున్నాడు.

కనీసం మిత్రరాజ్యాలకు సంబంధించినంతవరకు ఆ సమస్య శాంతియుత పరిష్కారానికై తమ యావచ్ఛక్తిని వినియోగించి కృషి చేయగలమని ఆయన అన్నాడు

నెహ్రూతో సమావేశానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 7—ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ ఆర్. జి కేసీ [illegible]వాకు వెడుతూ దారిలో జూన్ పదవ గురువారంనాడు ఇక్కడ ఒకసారిఆగి ప్రధాని నెహ్రూతో సంప్రతింపులు జరుపగలడు.

ఈయన ఆనాడు ఇండియా ప్రభుత్వానికి అతిథిగా వుంటాడు ఆ మరునాడు ఇక్కడ నుంచి కరాచీవెళ్ళి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌తో చర్చలు జరుపుతాడు

కరాచీనుంచి మిస్టర్ కేసీ ఆదివారం నాటికి జెనీవా చేరగలడని తెలుస్తున్నది

(తొలి వార్తలు 3-వ పేజీలో)

గీతపనివారికి బంజరు భూముల పంపకం

ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ గోపాలరెడ్డిగారి అభిభాషణ

తెనాలి, జూన్ 3—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి గత మంగళవారంనాడు ఇక్కడికి సమీప గ్రామమైన మున్నంగిలో ఘన స్వాగత మివ్వబడింది

శ్రీ గోపాలరెడ్డిగారి వెంట శ్రీయుతులు యం వెంకటరాజు, వి సత్యనారాయణ (తెనాలి తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు), యల్ లక్ష్మి రెడ్డి గార్లు వున్నారు వారందరిని గ్రామస్థులు మేళతాళాలతో ఊరేగించారు

తరువాత వల్లభాపురం పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ సుబ్బారెడ్డిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది గ్రామస్థుల తరపున, పంచాయతీ బోర్డు తరపున శ్రీ గోపాలరెడ్డిగారికి సన్మాన పత్రాలు సమర్పించబడినవి

సన్మాన పత్రాలకు శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ కాంగ్రెసుప్రభుత్వం పంచవర్ష ప్రణాళిక, హరిజనోద్ధరణ, వెనుకబడిన జాతుల అభివృద్ధి మున్నగువిషయాలలో చేసిన ఘనకార్యాలను పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోతుందనికూడా చూడక పేదల క్షేమంకొరకు మద్యనిషేధచట్టం అమలుపరచబడిందని తెలియజేశారు ప్రభుత్వం ప్రజల మేలుకోరి అనేక ప్రాజెక్టులను తలపెట్టిందని చెప్పారు.

మద్యనిషేధంవల్ల గీతపనివారికి వృత్తులు పోయినవిషయమై ప్రస్తావించి, త్వరలో వారికి బంజరుభూములు పంపకం చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు.

కనుక, కొద్దికాలం ఓపిక వహించవలసిందని, వేగిరపడి గీతపనివారు సత్యాగ్రహం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలదని ఆయన కోరారు నిరుద్యోగాన్ని, దారిద్ర్యాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నదని శ్రీ గోపాలరెడ్డిగారు వక్కాణించారు.

సమయ సందర్భాలు లేకుండా ఆయిన దానికి కానిదానికి ప్రభుత్వాన్ని విమర్శించి, గవర్నర్ పరిపాలన అనివార్యంకాగల పరిస్థితులను కల్పించవలదని ఆయన విజ్ఞప్తి చేశారు

దుగ్గిరాల బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థినే బలపరచవలసిందిగా అభ్యర్థించారు. శ్రీ యం నాగేశ్వరరావుగారు కూడా ప్రసంగించారు

శ్రీ గోపాలరెడ్డిగారు తుమ్మపూడి చిలువూరు, వల్లభాపురం గ్రామాలకు వెళ్ళి అక్కడ ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సభలలో ప్రసంగించారు.

మలబార్‌లో బియ్యంరేషన్ హెచ్చింపు

మద్రాసు, జూన్ 7—జూన్ 13 వ తేదీ నుంచి మలబార్‌లో రేషనింగ్ అమలులో వున్న ప్రాంతంలోను నీలగిరి దక్షిణ కెనరా జిల్లాలోని వోళ్ళరగ్ తాలూకాలోను బియ్యం రేషన్ 7 నుంచి 12 ఔన్సుల దాకా పెంచడానికి ప్రభుత్వం నిశ్చయించినట్టు మద్రాసు ఆహార మంత్రి శ్రీ సి, సుబ్రహ్మణ్యంగారు నేడు ప్రకటించారు

లండన్, జూన్ 4—ఇంపీరియల్ కాలేజీలో నేడు సంభవించిన ప్రేలుడు ఫలితంగా శంభునాథ్ ముఖర్జీ, నిర్యేంద్ర బెనర్జీ అనే యిద్దరు విద్యార్థులు గాయపడ్డారని తెలుస్తున్నది.

పౌర స్వాతంత్ర్యాలపై నిర్బంధాలు

కాంగ్రెస్ ప్రభుత్వాలపై ఆచార్య కృపలానీ విమర్శ

ఇండోర్ జూన్ 6—ప్రజా సోషలిస్టు పార్టీ అధ్యక్షులు ఆచార్య కృపలాని నేడిక్కడ పార్టీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాలు పౌరస్వాతంత్ర్యాలను అణచి వేస్తున్నవని నిరుద్యోగ సమస్యను పరిష్కరించ డానికి చర్యలు తీసికోవడం లేదని విమర్శించారు ఆయన యింకా యిలా అన్నారు

"ఏ అగ్రరాజ్య కూటంతోను సంబంధం పెట్టుకోకుండా వుండే ఇండియా వైదేశిక నీతితో నేను ఏకీభవిస్తున్నాను అన్ని దేశాలకు సభ్యత్వ ముండేటట్టు మిత్రరాజ్యసమితి తన నిబంధనావళిని సవరించాలి

కాంగ్రెస్‌తో చేతులు కలపకుండానే కేరళ రాష్ట్రంలో ప్రజాసోషలిస్టు ప్రభుత్వం యిప్పటి వరకు నిర్వర్తించిన కార్యక్రమాలను అందరు ప్రశంసిస్తున్నారు.

"భాషారాష్ట్రాల నిర్మాణానికి ప్రజా సోషలిస్టుపార్టీ సుముఖత్వమే చూపుతుంది అయితే ఆర్థిక స్థితిగతుల దృష్ట్యాను పరిపాలనా సౌలభ్యం దృష్ట్యాను కూడా అవి నిర్మాణ సాధ్యమై వుండాలి ఫజలీ అలీ కమిషన్ తన నివేదికను ప్రకటించిన వెంటనే ప్రభుత్వం దానిని అమలు జరపాలి

"ప్రజాసోషలిస్టుపార్టీ మద్యనిషేధానికి అనుకూలమే అయితే యింతవరకు అది ప్రవేశ పెట్టబడినచోట్ల మాత్రం తగిన వాతావరణాన్ని సృష్టించనిదే అమలుపరచకూడదు

"బ్రిటిష్ ప్రభుత్వ హయాంలోకంటె యిప్పుడే పౌరస్వాతంత్ర్యాలు ఎక్కువ కుంచించబడుతున్నాయి ఇందునిమిత్తం కొత్త కొత్త శాసనాలు నిర్మించబడుతున్నాయి

రాజ్యాంగ బద్ధమైన ప్రజాందోళనను అణచి వెయ్యడానికి ఈ శాసనాలు వినియోగించ బడుతున్నాయి. ఇదెక్కడి రాజకీయ స్వాతంత్ర్యమో అర్థం కావడంలేదు

"పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుతూనే వున్నది నిరుద్యోగం పెరిగిపోతూనేవున్నది. పంచవర్ష ప్రణాళిక విఫలమయింది కనుకనే మనం రెండవ పంచవర్ష ప్రణాళిక గురించి వాగ్దానాలు చేస్తున్నాం.

"ప్రణాళికా నిర్మాతలు బ్రిటన్ అమెరికాలలో వలెనే మన దేశంలో కూడా పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి ప్రయత్నించడం వల్లనే ప్రణాళిక విఫలమయింది. మన దేశంలో ఏ జనాభా విషయమై వీరు విస్మరిస్తున్నారు లేకపోతే నిరుద్యోగం ఒకపక్క పెరిగిపోతుండగా, పరిశ్రమల పునర్వ్యవస్థీకరణ గురించి మాట్లాడేవారా ?

"స్వదేశీ ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాలి కొనుగోలుదార్లకు సరసమైన ధరలకు వస్తువులను సరఫరాచెయ్యడం అంతకష్టం కాదు అయితే పెట్టుబడిదారులు తమ కర్తవ్యాన్ని సక్రమంగా పాలించాలి అలా పాలించలేకపోతే పరిశ్రమలు జాతీయం చెయ్యక తప్పదు. ఈ సందర్భంలో చైనా పద్ధతిని అవలంబించాలి. పెట్టుబడిదారులను వారు నిర్మూలించలేదు దేశాభివృద్ధికోసం వారూ పాటుపడతారు అందుకు తగ్గ ప్రతిఫలం పొందుతారు, వాటాదారులకు డివిడెండులు వస్తాయి ఇండియామాత్రం నూటికి ఆరు వంతులకంటె డివిడెండులు మించకూడదు"

ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యదర్శి డాక్టర్ లోహియా నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ, కాంగ్రెస్‌వారుకాని, కమ్యూనిస్టులుకాని ప్రజాశ్రేయస్సును సాధించగల విధంగా దేశ పరిపాలన చెయ్యలేరని, ఒకరు అమెరికాను అనుకరిస్తే వేరొకరు రష్యాను అనుకరిస్తారని అన్నారు

“రుహానీ రాణి”

“ఎయిర్ ఇండియా”కు కొత్త విమానం

బొంబాయి జూన్ 6—ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వారు కొత్తగా ఖరీదు చేసిన సూపర్—కాన్‌స్టలేషన్ విమానం 'రుహానీ రాణి' నేడు బొంబాయి చేరింది అధికార, అనధికార ప్రముఖులు పలువురు ఈ విమానాన్ని సందర్శించారు

జూన్ 19 వ తేదీనుంచి ఈ విమానం బొంబాయి-లండన్ సర్వీసులో వారానికి ఒకసారి లండన్ వెళ్ళి వస్తూ వుంటుంది

ఇలాంటి విమానాలను మరికొన్నింటిని కూడా కంపెనీ ఖరీదు చేస్తున్నది

“ముందు ప్రజలు, తర్వాత లాభం”

వ్యాపార లక్ష్యం కావాలని శ్రీ జైయిన్ అభిభాషణ

పాట్నా, జూన్ 6—దేశంలోని ప్రజల సంక్షేమానికి పారిశ్రామికులు వ్యాపారస్తులు కృషిచెయ్యాలని, తమ శక్తి సామర్థ్యాలన్నిటిని ప్రజా శ్రేయస్సుకోసమే వినియోగించాలని నేడు బీహార్ వాణిజ్యమండలి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ సుప్రసిద్ధ పారిశ్రామికుడు శ్రీ శాంతిప్రసాద్ జైయిన్ ఉద్బోధించారు

అభివృద్ధి అభ్యుదయాలకోసం లాభం తీయాలన్న యత్నం వుండవలసిందేగాని అయితే అది జాతీయ శ్రేయస్సు దృష్టితో పరిమితం చెయ్యబడాలని ఆయన అన్నారు

బరోడానుంచి [illegible] ప్రయాణాలకు వీలుగా హౌరా [illegible] మార్గాన్ని ఏర్పరించాలని [illegible] తాలూకా కాంగ్రెసు వర్కింగ్ మహాసభ [illegible] పంపింది

అక్టోబరులో చర్చిల్ పదవీ విరమణ?

ఈడెన్ ప్రధాని పదవి వహించవచ్చునట

లండన్, జూన్ 4—పది రోజుల విరామానికై బ్రిటిష్ పార్లమెంటు ఈ రాత్రి వాయిదా వేయబడినప్పుడు ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ పదవీ విరమణ వదంతి సత్యాసత్యాలను తెలుసుకోవాలనే ఆసక్తి చాలా మంది సభ్యులలో కానవచ్చిందని, త్వరలోనే చర్చిల్ పదవీ విరమణ చేయనున్నట్లు కొందరు దృఢంగా విశ్వసిస్తున్నారని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు

ప్రధాని ఏమిచేసినా, బ్రిటిష్ రాణితో సంప్రతించడం మొదలు, కానివేళలో మంత్రివర్గ సమావేశంలో పాల్గొనడంవరకు ఏ కార్యకలాపం కొనసాగించినా దానిపై ఊహలు, కొత్త కొత్త వ్యాఖ్యలు వినవస్తున్నవి.

చర్చిల్ 80 వ జన్మదినోత్సవం జరుపుకొని ఆరునెల లయింది గత జూన్ మాసాంతంలో ఆయనకు సుస్తీచేసింది మహా అయితే కొద్ది నెలలే జీవిస్తాడని, శరద్రుతువులో కన్సర్వేటివ్ మహాసభకు ఆయన అంత్య సందేశమివ్వవచ్చునని అప్పుడు అందరూ అనుకున్నారు

ఇప్పుడు సర్ చర్చిల్ బాగా ఆరోగ్యంగా ఉన్నాడు. వచ్చే అక్టోబరులో జరుగనున్న కన్సర్వేటివ్ పార్టీ మహాసభలో ఆయన పదవీ విరమణను ప్రకటించవచ్చునని ఇప్పుడు ఊహించబడుతున్నది.

ఈ సంవత్సరాంతంలోగా డిప్యూటీ ప్రధాని మిస్టర్ ఆంథొనీ ఈడెన్‌కు మిస్టర్ చర్చిల్ తన పదవీ బాధ్యతలు అప్పగించదలచాడని అంటున్నారు. 1956 కు కన్సర్వేటివ్ ప్రభుత్వకాలం ఐదేళ్ళు నిండుతుంది అంతవరకు ఈడెన్ ప్రధాని పదవి వహించే అవకాశం లభించగలదని చెప్పబడుతున్నది.

గయానానాయకులకు "శాంతి సూచన"

జార్జిటౌన్, జూన్ 6—పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ తిరిగి ప్రభుత్వం నెలకొల్పడానికి వీలుకుదిరే గల చాలామంది శాంతిపూర్వకమైన సూచనలు చేసినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు మిస్టర్ ఎల్ ఎఫ్ ఎస్. బర్న్‌హామ్ నేడు తొలిసారి ఇక్కడ ఒప్పుకొన్నాడు.

పార్టీ అధికార పత్రికలో ఆయన ఈ విషయాన్ని సంపాదకీయంలో ప్రస్తావించి స్వయం నిర్ణయాధికారంపై పార్టీ లక్ష్యాలను ఇన్నాళ్ళుగా ప్రతిఘటించిన వ్యక్తులు, రాజకీయ లక్ష్యాలు లేక ఏ ఎండకు ఆ గొడుగు పట్టే మరి కొందరు పై సూచనలు చేసినట్లు వెల్లడించాడు. అసెంబ్లీలో పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీకి మెజారిటీ వున్నప్పుడు పార్టీని కూలద్రోయడానికి ప్రయత్నించింది కూడా వీరే నని పేర్కొన్నాడు.

బ్రిటిష్ అనుకూల పత్రిక సూచన

బ్రిటిష్ గయానాలో కర్ఫ్యూ విధించే ఆలోచనలను విరమించ వలసిందని గవర్నర్ సర్ ఆల్‌ఫ్రెడ్ సావేజ్‌ను హెచ్చరిస్తూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలపరచే "క్లారియన్" అనే పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

ఎక్కడికక్కడ విఫలమౌతున్న పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ శాసనధిక్కారణ కార్యక్రమానికి, కర్ఫ్యూ విధించడం వల్ల ప్రాధాన్యమూ, బలమూ సమకూరగలవని ఆ పత్రిక హెచ్చరించింది కూడా

గయానాకు బ్రిటిష్ పటాలాలు

లండన్ ఆమోదం

జార్జిటౌన్, జూన్ 4—ఒక్కొక్క పటాలంలో 600 మంది సైనికులు వుండగల రెండు వెస్టిండీస్ సైనిక పటాలాలను బ్రిటిష్ గయానాలు శాశ్వతంగా ఏర్పాటు చెయ్యాలన్న సూచనను బ్రిటిష్ మంత్రివర్గం నేడు ఆమోదించింది

జగన్ సతిపై కేసు

కల్లోలాలతో సంబంధించిన సమయంలో పోలీసుల చర్యలను వివరించే ఒక రహస్య గ్రంథాన్ని దగ్గర అట్టే పెట్టుకొన్నందుకు గయానా మాజీ ప్రధాని డాక్టర్ చెడ్డీ జగన్ సతిపై పోలీసులు కేసు పెటారు జూన్ 18 వ తేదీన ఆమె మెజిస్ట్రేటు కోర్టులో హాజరౌతుంది

మే 26 వ తేదీని విక్టోరియా రాణీ శిలావిగ్రహం పేల్చివేయబడిన సందర్భంలో గోలీసులు డాక్టర్ జగన్ యింటిని సోదా చేసిన సన్నివేశంలోనే ఈ పుస్తకం దొరికిందట

దీనితో ప్రభుత్వంపట్ల పోలీసు దళం విశ్వాసం విషయమై దర్యాప్తు చెయ్యవలసినదిగా గవర్నర్ సర్ ఆల్‌ఫ్రెడ్ సావేజ్ ఉత్తరువు చేశాడన్న వార్తలు నిజం కావని న్యాయమంత్రిశాఖ కార్యదర్శి అన్నాడు.

కాలనీల వ్యవహారాలు

మిత్రరాజ్యసమితి చర్చల పట్ల బ్రిటన్ విమర్శ

లండన్, జూన్ 5—మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘ సభలో అన్యతంత్ర ప్రాంతాల విషయమై సభ్యులు 'బాధ్యతారహితంగాను, ఒక్కొక్కప్పుడు తీవ్రంగాను' ఉపన్యాసాలు చేసినట్లు బ్రిటిష్ [illegible] రాజ్య వ్యవహారాల శాఖ ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించిన వార్షిక నివేదికలో విమర్శించింది

సమితి చర్చలలో కొంచెం న్యాయమైన సలహాలు, నిర్మాణాత్మకమైన సూచనలు [illegible] వివాదానికే ప్రాధాన్యమిచ్చి వచ్చును [illegible] రాజ్యాలను కించపరచడానికి ప్రయత్నించినట్లు కూడా ఆ నివేదికలో పేర్కొనబడింది

గత సెప్టెంబర్-డిసెంబర్ లలో జరిగిన మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘ సభలో తూర్పు ఆఫ్రికా ఫెడరేషన్ విషయమై ఇండియా చేసిన విమర్శలు ఈ నివేదికలో తీవ్రంగా విమర్శించబడినవి

లంక భారతీయుల సమస్య విషయమై మద్రాసు అభిప్రాయాలు

—కేంద్ర ప్రభుత్వం అడుగనున్నదట

న్యూఢిల్లీ, జూన్ 8—

సింహళ పౌరసత్వం నిరాకరించబడి, భారత పౌరసత్వం పొందని భారతీయ సంతతివారికి ఉద్యోగాలను, బియ్యం రేషన్‌లను లంక ప్రభుత్వం నిలిపివేయదలచడంపై ఇండియా ప్రభుత్వం తమ అభిప్రాయాలను కొలంబోకు తెలియపరచే ముందు మద్రాసు ప్రభుత్వంతో సమాలోచనలు జరపవచ్చునని తెలుస్తున్నది.

తోట కార్మికులలోని భారతీయ సంతతివారు ఇండియావస్తే సింహళానికి తిరిగి పోనివ్వరని కూడా తెలుస్తున్నది.

లంక పౌరసత్వం నిరాకరించబడే పక్షంలో ఏ దేశ పౌరసత్వం లేని భారతీయులు లంకలో నాలుగైదు లక్షల వరకు వుండవచ్చునని అంచనావేయబడింది. వీరిలో అత్యధికులు లంకలో జనించి స్థిరపడినవారే ఇటువంటివారికి బియ్యం రేషన్‌లు, ఉద్యోగాలు నిరాకరించడం మానవతకు విరుద్ధమని ఇండియా ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

లంక పౌరసత్వం నిరాకరించబడినవారు భారత పౌరసత్వం తీసుకోడానికి ప్రోత్సహిస్తామని లంక ప్రభుత్వం ఇండో-సిలన్ ఒడంబడికలో హామీ నిచ్చింది. ఇప్పుడు కొలంబో చర్య చూసినట్లయితే లంక ప్రభుత్వం ప్రోత్సాహమివ్వడం కాక ఒత్తిడి చేస్తున్నట్లే విదితమౌతున్నది.

లంక ప్రభుత్వం ఒత్తిడివల్ల, నిర్బంధం వల్ల వీరు భారతపౌరసత్వం కోసం దరఖాస్తులు పెట్టుకొంటే ఇండియా హైకమిషనర్ కార్యాలయం వాటిని క్రమమైనవిగా గుర్తించజాలదని, వారికి భారత పౌరసత్వం ఇవ్వజాలదని చెప్పబడుతున్నది

ఇండియా తీవ్రవైఖరి

లంక భారతీయులకు సంబంధించినంత వరకు లంక ప్రభుత్వ విధానాలవల్ల ఇండియా ప్రభుత్వం తీవ్రవైఖరిని అవలంబించవచ్చునని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు లంక భారతీయుల సమస్యను మైత్రీ పూర్వకంగా, మానవత్వం దృష్టితో పరిశీలించవలెనా లేక లంక భారతీయులను వారికి భారినే వదిలివేయవలెనా అన్న సమస్య ఇప్పుడు ఇండియాప్రభుత్వాన్ని ఎదుర్కొన్నది

ఉన్నతాధికారులతో తిరిగి చర్చ

లంక భారతీయుల సమస్యపై ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు ఉన్నతాధికారులతో సంప్రతించారు లంకలో ఇండియా హైకమిషనర్ శ్రీ సి సి దేశాయ్ విదేశ వ్యవహారాలశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్. రాఘవన్‌పిళ్ళై, కామన్‌వెల్తు వ్యవహారాల సెక్రటరీ శ్రీ ఎస్ దత్తు ఈ చర్చలలో పాల్గొన్నారు

శ్రీ దేశాయ్ ఢిల్లీ కొత్త ఆదేశాలతో వచ్చేవారం కొలంబోకు పయనం కానున్నారు

లంకలో భారతీయులు పనిచేసే తోటలపై సెస్సు

సగానికి తగ్గించబడిన వైనం

కొలంబో, జూన్ 6—లంకనుంచి ఇండియాకు వెళ్ళే భారతీయ కార్మికుల సంఖ్య బాగా తగ్గిపోయినందున, భారతీయ కార్మికులను నియోగించే తేయాకు, రబ్బరు తోటల నుంచి వసూలు చేయబడే సెస్సు సగానికి సగం తగ్గించివేయబడింది

ఈ సెస్సువల్ల లభించిన ధనం లంకనుంచి ఇండియాకు వెళ్ళే భారతీయ కార్మికులకు తగు సదుపాయాలను కల్పించడానికి తిరుచిరపల్లిలోవున్న లంక లేబర్ కమిషనర్ కార్యాలయాలచే వినియోగించబడుతున్నది

లంకలోని భారతీయ కార్మికుల ఇండియా ప్రయాణాలపై నిర్బంధాలు కఠినతరం చేయబడినందున ఇండియాకు భారతీయ కార్మికుల ప్రయాణాలు బాగా తగ్గిపోయినవట

డిటెన్యూల విషయమై అమెరికా-చైనా చర్చ

జెనీవా, జూన్ 5—అమెరికా ప్రతినిధులు నేడు తొలిసారిగా కమ్యూనిస్టుచైనా ప్రతినిధులను కలుసుకొని ఉభయులకు సంబంధించిన సమస్యలపై సమాలోచించారు కమ్యూనిస్టు చైనాను అమెరికా గుర్తించలేదని, మిత్రరాజ్యసమితిలో దాని ప్రవేశాన్ని ప్రతిఘటించిందని పాఠకులకు విదితమే

అమెరికా ప్రతినిధివర్గం వారు చైనీస్ అధికారులను కలుసుకొని చైనాలో అరెస్టులో వున్న అమెరికన్ జాతీయుల సమస్యగురించి, అమెరికాలో డిటెయిన్ చెయ్యబడ్డ చైనీస్ విద్యార్థుల సమస్యగురించి సంభాషించినట్లు కమ్యూనిస్టుచైనా ప్రతినిధివర్గం అధికార ప్రతినిధి ఒకడు నేడు ఇక్కడ ప్రకటించాడు.

ఇంకా ఇట్టి సమావేశాలు జరగనున్నట్లు కూడా ఆయన వెల్లడించాడు

ఇండో-చైనాపై యాటంబాంబు వెయ్యాలట

అమెరికన్ సెనేటర్ బ్రిడ్జెస్ సూచన

వాషింగ్టన్, జూన్ 7—ఇండో-చైనాలోని అమెరికనుల ప్రాణాలు కాపాడడం కోసం అమెరికా సేనలు పంపే బదులు ఇండో-చైనాపై యాటంబాంబు ప్రయోగించడమే మంచిదని రిపబ్లికన్ సెనేటర్ స్టయిల్స్ బ్రిడ్జెస్ నిన్న ఇక్కడ టెలివిజన్ గోష్ఠిలో వక్కాణించాడు.

యాటంబాంబును ఎక్కడ ఉపయోగించినా తనకు ఇష్టమేనని, కొరియాలో దానిని ప్రయోగించి వుండవలసిందని కూడా ఆయన అన్నాడు.

ఇండో-చైనాపై జెనీవా చర్చలలో ముఖ్య ఘట్టం

—ఈ వారంలో ఏర్పడగలదట

జెనీవా, జూన్ 6—

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంథొనీ ఈడెన్ లండన్‌లో తక్కిన మంత్రివర్గ సభ్యులతో సంప్రతించినమీదట, జెనీవా సమావేశం ఫలితాన్ని అటో యిటో తేల్చివేయడానికి తగు సూచనలను తీసుకుని మంగళవారంనాటికి ఇక్కడకు తిరిగి రాగలడని తెలుస్తున్నదని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు.

కమ్యూనిస్టులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోడానికి మరింత వ్యవధి యివ్వబడాలనే మిస్టర్ ఈడెన్‌వాదాన్ని బ్రిటిష్ ప్రభుత్వం బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

కొరియా, ఇండో-చైనాలు రెండింటిలోను కూడా తమకు వీటో అధికారాలు వుండాలని కమ్యూనిస్టులు పట్టుపడుతున్న కారణంగా జెనీవా సమావేశంలో ఇప్పుడు దాదాపు ప్రతిష్టంభన పరిస్థితి ఏర్పడివున్నది ఈ సమావేశం ప్రారంభమై రేపటితో ఆరువారాలు పూర్తి అయి ఏడవ వారం ఆరంభమౌతుంది వచ్చేవారంలో ఈ సమావేశం పరిణతం హెచ్చా అటో యిటో తేల్చివేయబడవచ్చునని విశ్వసించబడుతున్నది.

ఇది యిలాగవుండగా ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ జార్జెస్ బిడో విధానాలు వచ్చే బుధవారం నాడు పారిస్‌లో ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో అతి నిశితమైన విమర్శకు గురి కాబోతున్నవి

ఇండో-చైనాలో ముష్యూర్ బిడో విధానాలను గర్హిస్తూ ఆయనను బర్తరఫ్ చేయడానికే నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు) నిర్ణయించగల పక్షంలో జెనీవా సమావేశంలో చర్చలు చాలా రోజుల వరకు—ఫ్రాన్సులో తిరిగి కొత్త ప్రభుత్వం స్థాపించబడేవరకు వాయిదా పడవచ్చు.

జెనీవా సంభాషణలతీరు ఇండో-చైనాలో అత్యంత కీలక ప్రాంతమైన ఎర్రనది డెల్టాలో ఎప్పటి కప్పుడు మారిపోతున్న సైనిక పరిస్థితిపై కూడా ఆధారపడి వుంటుంది అక్కడ వియత్‌మిన్‌లు తాడో పేడో తేల్చివేసే విధంగా తమ సైన్యాలన్నిటిని వినియోగించి పెద్ద పెట్టున ముట్టడిని ప్రారంభించగల పక్షంలో దాని ప్రభావం జెనీవాలో మెరపుతీగవలె కానరాగలదు

జెనీవా చర్చలవల్ల సత్ఫలితం కలగడం సందేహాస్పదమని ఇప్పటికే భావిస్తున్న అమెరికా అప్పుడు సంభాషణలనుంచి వెంటనే విరమించగలదని ఇచ్చటి పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘం

ఇండో-చైనా సమస్యా పరిష్కారాన్నికై ఇక్కడ తొమ్మిది రాజ్యాల మధ్య సంభాషణలు అంతా క్రిందటి వారంలోనే స్పష్టమైన రూపానికి వచ్చాయి అయితే, అక్కడ యుద్ధ విరమణపై ఎవరు, ఏ విధంగా పర్యవేక్షణ జరపాలనే సమస్యపై ఉభయ పక్షాల మధ్య అప్పుడే పేచీవచ్చి వాటి గతి మందగించింది

సంయుక్త సైనిక సంఘంతో నిమిత్తం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించగల యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘం ఒకటి పోలెండ్, చెకోస్లోవాకియా, ఇండియా, పాకిస్తాన్‌లకు సభ్యత్వంతో నియమించబడాలని రష్యా, చైనా, వియత్‌మిన్‌లు కోరుతున్నవి ఈ రెండుసంఘాలు కూడా, వాటిపై ఉన్నతాధికారాలతో ఇక్కడ తొమ్మిదిరాజ్యాలచే నియమించబడగల సంఘానికి బాధ్యత కలిగి వ్యవహరించాలి.

కొరియాలో యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘం సమర్థంగా పనిచేయకుండా కమ్యూనిస్టులు అవరోధాలు కల్పిస్తున్నట్లు తాము అనుభవాన్ని బట్టి గ్రహించామనే సాకుతో పాశ్చాత్య రాజ్యాలు ఈ సూచనను తిరస్కరించి, పూర్తిగా ఆసియన్ రాజ్యాలకు ప్రాతినిధ్యంతో ఈ పర్యవేక్షక సంఘం నియమించబడాలని సూచించాయి

ఈ సూచన ప్రకారం బహుశా కొలంబో రాజ్యాలనబడే ఇండియా, పాకిస్తాన్, లంక బర్మా, ఇండొనేసియాలకు ప్రాతినిధ్యం వుండగల ఈ పర్యవేక్షక సంఘం సంయుక్త సైనిక సంఘంపై కంట్రోలు వహిస్తూ యుద్ధవిరమణకు వ్యాఘాతం కలిగించిన వారిపై తగు చర్యలు తీసుకుంటూ, తాను ఎట్టి చర్య తీసుకోవాలని సందేహం వచ్చినప్పుడు మాత్రం ఇక్కడ ఉన్నతాధికారాలతో నియమించబడే సంఘానికి తనకు కర్తవ్యాన్ని తెల్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ వుంటుంది

ఇక్కడ ఒకవైపున రాజకీయ నాయకులు ఇండో-చైనాలో యుద్ధవిరమణ సాధనను గురించి వాదోపవాదాలు జరుపుతూ వుండగా, మరొక వైపున ఉభయ పక్షాల సైనిక కార్యాలయాల ప్రతినిధులు ఏకకాల మందే యుద్ధ విరమణ జరపడానికి, ప్రధాన యుద్ధరంగమైన వియత్‌నామ్‌లో సైన్యాల నన్నిటిని కేంద్రీకరించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చలు సాగిస్తున్నారు.

ఇండో-చైనాపై సమావేశంలో తీవ్రమైన అభిప్రాయ భేదం ఏర్పడిన మరొక అంశం లావోస్, కంబోడియాల ప్రతిపత్తి సమస్య ఇండో-చైనాను ఏక ఖండంగా పరిగణించి వ్యవహరించాలని కమ్యూనిస్టులు పట్టుబడుతూవుండగా, లావోస్, కంబోడియాలనుంచి వియత్‌మిన్ సైన్యాలు ఉపసంహరించుకోబడితే చాలునని పాశ్చాత్య రాజ్యాలు వాదిస్తున్నవి

ఈలోగా, కొరియా సమస్యపై ఇక్కడ కొనసాగుతున్న 19 రాజ్యాల సమావేశంలో, ఉభయపక్షాలు ఆమోదించిన అంశాలుకొన్ని కలవని నిన్న మిస్టర్ మోలటాఫ్ ప్రకటించినప్పటికీ, ప్రతిష్టంభన ఏర్పడినట్లే నేడు పాశ్చాత్యరాజ్యాలు పరిగణిస్తున్నవి

(తాజా వార్తలు 1-వ పేజీలో)

"రెడ్ ఇంపీరియలిజంను రష్యా విడనాడితేనే ప్రపంచానికి శాంతి"

—మాజీ బ్రిటిష్ ప్రధాని అట్లీ హెచ్చరిక

కోపెన్‌హేగన్, జూన్ 5—

ప్రపంచంలో సుస్థిరశాంతిని స్థాపించాలంటే, తన కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ప్రపంచమందంతటా వ్యాపింపజేయడమే తన విధ్యుక్త ధర్మమనే "పిచ్చి నమ్మకాన్ని" రష్యా విడనాడడం ముఖ్యంగా అవసరమని బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకుడు మిస్టర్ క్లెమెంట్ అట్లీ నేడిక్కడ స్పష్టం చేశాడు

ఆదివారం ఇక్కడ గడపడానికి మిస్టర్ అట్లీ భార్యా సమేతంగా నిన్న వచ్చాడు

డెన్మార్క్ ప్రభుత్వపక్షం (సోషల్ డెమొక్రాటిక్ పార్టీ) నేడు కోపెన్‌హేగన్‌లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జరిపిన సమావేశంలో ప్రసంగిస్తూ మిస్టర్ అట్లీ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"రష్యన్ కమ్యూనిస్టు ఇంపీరియలిజం తన విశ్వాసాలను తక్కిన ప్రపంచమంతటిచేత బలవంతంగా అవలంబింపజేయడానికి ప్రయత్నిస్తున్నది పాత ఇంపీరియలిజం కేవలం తన రాజ్య విస్తరణకై మాత్రమే ప్రయత్నించగా ఈ రష్యన్ కమ్యూనిస్టు ఇంపీరియలిజం రాజ్య విస్తరణతోపాటు ప్రజల మనస్సులనుకూడా తన ప్రాభవ ప్రభావాలకు లోబరచుకోడానికి కృషిచేస్తున్నది

"పాశ్చాత్యరాజ్యాల సోషలిస్టులమైన మేము ఉగ్గుబాలతో నేర్చుకున్న స్వచ్ఛందమైన సోషలిజంకు ఈ రష్యన్ సిద్ధాంతం పూర్తిగా భిన్నమైనట్టిది"

జర్మనీ ఆయుధ పునర్ధారణ సమస్యను గురించి ముచ్చటిస్తూ ఆయన ఇలా అన్నాడు

"జర్మనీ ఆయుధ పునరుద్ధారణకు అనుమతించడం వల్ల అక్కడ అభివృద్ధి నిరోధక శక్తులు జర్మన్ సైనిక వాదాన్ని తిరిగి తలయెత్త జేయవచ్చుననే మాట నిజమే అయినప్పటికీ నిరాయుధమై తటస్థంగా వుండే జర్మనీ దురాక్రమణ నుంచి రక్షణకు ఏ విధంగాను ఉపకరించబోదు అందుచేతనే జర్మనీ ఆయుధ పునర్ధారణ చేసి యూరప్ రక్షణ వ్యవస్థలో సభ్యత్వం పొందాలని నేను కోరుతున్నాను.

"రష్యా తూర్పుజర్మనీలో చేసిన పనినే పాశ్చాత్యరాజ్యాలు పశ్చిమ జర్మనీలో చేస్తూవుంటే ప్రపంచంలో కమ్యూనిస్టులు ప్రతిఘోట ఆక్షేపణ తెల్పుతూ విపరీతంగా ఆందోళన చేస్తున్నారు ఇంతకంటె నంగనాచితనం, కపటనాటకం వేరేదైనా వుంటుందా? రష్యా తూర్పుజర్మనీని ఆయుధ సమన్వితం చేసింది పశ్చిమ జర్మనీ నిరాయుధంగా వుంటే తూర్పు జర్మనీ నుంచి ముట్టడి జరిగితే అది ఆత్మరక్షణను గావించుకొనగలదా?

యాటంబాంబుల యుద్ధం

"యాటంబాంబులతో యుద్ధమే గనుక జరిగితే అది ప్రపంచాన్ని పూర్తిగా దారిద్ర్యంలోను, పాశవికత్వంలోను ముంచివేయగలదనడానికి శెట్టి సందేహంలేదు. ఈ మహోపద్రవం కేవలం అణ్వస్త్రాలను నిషేధించడం వల్ల తొలగేదికాదు ప్రపంచ రాజ్యాలన్నీ ఏకమై అసలు యుద్ధాన్నే బహిష్కరించి సోషలిస్టు సూత్రం మానవ సౌభ్రాత్రాన్ని అమలు జరిపినప్పుడే ప్రపంచం నిజమైన అభ్యుదయాన్ని పొందగలదు.

"మన నాగరికత నేడు ఎంత పెళుసైన పునాదులపై నిలిచివున్నదో ప్రపంచాన్ని హెచ్చరించడం నా విధ్యుక్త ధర్మంగా భావిస్తున్నాను

"మానవుని బుద్ధికుశలత ఫలితంగా ప్రపంచాన్ని సమైక్యం గావించడం సాధ్యమైనప్పుడు అది మానవుని అవివేకంవల్ల భగ్నం కావలసిందేనా?"

"ఆసియా కమ్యూనిస్టుల వశం కాగలదు"

రిపబ్లికన్ సెనేటర్ సూచన

వాషింగ్టన్, జూన్ 5—పశ్చిమ రాజ్యాలు 30 రోజులలో ఇండో-చైనాలో యుద్ధాన్ని అమీ తుమీ తేల్చనిపక్షంలో ఆసియా కమ్యూనిస్టులవశం కాగలదని అమెరికన్ సెనెట్‌లో రిపబ్లికన్ నాయకుడు విలియమ్ నోలాండ్ నేడు ఇక్కడ ఒక గోష్ఠిలో తన అభిప్రాయంగా చెప్పాడు.

"సైనిక-బలప్రదర్శనం వల్లనే ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించ వీలౌతుంది ఇండో-చైనాను కమ్యూనిస్టులు ఆక్రమించుకొంటూ వున్నప్పటికీ మిత్రరాజ్యాలు జెనీవాలో చర్చలు కొనసాగించుకొంటూ వుండవచ్చుననే అభిప్రాయాన్ని ఇకనైనా విడనాడి బ్రిటన్, ఫ్రాన్సులు కార్యరంగంలోకి దిగకపోతే అమెరికా, పసిఫిక్ మండలంలోని తన మిత్రరాజ్యాలు-ఆస్ట్రేలియా, ఫిలిప్పీన్స్, నేషనలిస్ట్ చైనా, కొరియాల—సహకారంతో తానేమి చేయగలిగిందీ నిర్ణయించుకోవాలి 30 రోజులలో ఒక నిర్ణయానికి వస్తేనే ఆసియాలో కమ్యూనిజాన్ని నిరోధించడమో ఆసియా కమ్యూనిస్టుల వశం కావడమో తేలిపోగలదు'' అని ఆయన అన్నాడు.

ఆగ్నేయ ఆసియా రక్షణకు అమెరికా పంపగల సేన

అయిదురాజ్యాల సైనికసమావేశంలో వివరణ

వాషింగ్టన్, జూన్ 8—

ఆగ్నేయ ఆసియా రక్షణ అత్యవసరం కాగలపక్షంలో కొన్ని షరతులపై తాను అక్కడకు తరలించగల సేనల సంఖ్యలనుగురించి అమెరికా నేడిక్కడ బ్రిటన్, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల సైనిక నాయకులకు తెలియపరచింది.

ఆగ్నేయ ఆసియా రక్షణ సమస్యపై ఇక్కడ ఈ అయిదు రాజ్యాల సైనిక నాయకులు సమావేశమై చర్చలను కొనసాగిస్తున్న సంగతి పాఠకులకు విదితమే

పై విషయాన్ని ఈ సమావేశం సన్నిహిత వర్గాలవారు నేడు విశదం చేశారు

అమెరికా తన కొత్త రక్షణ ప్రణాళిక దృష్ట్యా ప్రస్తుతం తనకుగల 20 డివిజన్‌ల సాయుధ బలాలను 17 డివిజన్‌లకు తగ్గించివేసుకుంటున్నది

ఇండో-చైనాలో జోక్యం కలిగించుకోవడానికిగాని, తాను రూపొందించదల్చుకున్న పది రాజ్యాల ఆగ్నేయ ఆసియా రక్షణ సైనిక సంధికిగాని అక్కడకు అదనంగా కొన్ని డివిజన్‌ల సైన్యాన్ని పంపవలసిరాగల పక్షంలో అమెరికా తన కొత్త రక్షణ ప్రణాళికను తదనుగుణంగా సవరించుకోవలసి వుంటుందని ఒక అమెరికన్ సైనిక ప్రతినిధి తెలియజేశాడు జెనీవా సమావేశం విఫలం కాగల పక్షంలో అమెరికా ఈ పది రాజ్యాల సైనిక సంధిని ఏర్పాటు చేయగలదని తెలుస్తున్నది

బ్రిటన్‌కుగల అన్ని డివిజన్‌ల సైన్యం కూడా విదేశాలలోనే నిల్పబడి వున్నదనీ, బ్రిటన్‌లో శాశ్వతంగా నిల్పబడి వున్న సైన్యాలేమీ లేనందున అది ఆగ్నేయ ఆసియా రక్షణ ప్రణాళికలో పాల్గొనవలసి వస్తే విదేశాలలోని తన సైన్యాలను విపరీతంగా పునర్విభజించవలసి వుంటుందని బ్రిటిష్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ సర్ జాన్ హార్డింగ్ నేటి సమావేశంలో స్పష్టం చేశాడట

పోతే తన సైనికులను విదేశాలలో సేవకై పంపరాదని నిషేధిస్తున్న శాసనాన్ని తగు విధంగా సవరించుకుంటే తప్ప ఫ్రాన్సు ఆసియాకు అదనంగా తన సేనలను పంపజాలదని ఫ్రెంచి ప్రతినిధి తెలియజేసినట్లు తెలుస్తున్నది

ఈ సైనిక నాయకులు తిరిగి మంగళవారం నాడు సమావేశమై తమ చర్చలను కొనసాగిస్తారు

తమ హక్కులకోసం ఉద్యమం

సాగించడానికి జాతీయ మహిళా కాంగ్రెస్ నిర్ణయం

కలకత్తా, జూన్ 6—భారత మహిళలకు పురుషులతో సమానంగాను, న్యాయంగాను హక్కులు కలిగించే చట్టాన్ని వెంటనే ఆమోదించాలని కోరుతూ వచ్చే పార్లమెంటు సమావేశానికి ప్రజల సంతకాలతో మహజర్ పంపుకోవాలని జాతీయ మహిళా కాంగ్రెస్ నేడు తీర్మానించింది

ఏ విషయంలోను వివక్షత చూపరాదని భారతరాజ్యాంగంలో స్పష్టంగా వున్నప్పటికీ, స్త్రీలు ఇంకా అవమాన కరమైన అస్వతంత్రమైన జీవితం గడపడానికి గురిచేయబడుతున్నారని, కాగా స్త్రీల హక్కుల సంపాదనకోసం జాతీయ మహిళా కాంగ్రెస్ శక్తివంతమైన సమైక్యోద్యమాన్ని ప్రారంభించడానికి నిర్ణయించిందని ఈ తీర్మానంలో స్పష్టపరచబడింది ప్రత్యేక వివాహాలబిల్లు, హిందూ వివాహాల, విడాకులబిల్లు వంటి సాంఘికమైన చట్టాలను చేయడంలో పార్లమెంటు బుద్ధిపూర్వకంగా ఆ విలంబన జరుపుతున్నదని ఈ తీర్మానంలో విచారం ప్రకటించబడింది

తమకు స్వంతభూమి ఉండాలనేది కర్షకస్త్రీల బలవత్తరవాంఛ అని, శ్రీ కర్షకస్త్రీలకు భూములపై అనాదిగాగల హక్కు అన్యాయమైన చట్టాలద్వారా నిరాకరించబడిందని మరొక తీర్మానంలో తెలుపబడింది

నేటితో సమాప్తి కావలసిన సమావేశం నియమావళి ఆమోదంకోసం రేపటికి పొడిగించబడింది

భారతీయులలో ఒకవర్గం వారిని "ఆంగ్లో-ఇండియన్" అని వ్యవహరించడం తగదని ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి పండిట్ గోవింద వల్లభపంత్ అన్నాడు.

సాదీ అరేబియాకు రష్యాతో రాజకీయ సంబంధాలు

పునఃస్థాపనకు యత్నం

కెయిరో, జూన్ 6—1938 తర్వాత నేటికి సోవియట్ యూనియన్‌లో రాజకీయ సంబంధాలు తిరిగి నెరపుకోడానికి సాదీ అరేబియా సన్నాహాలు చేస్తున్నట్లు ప్రసిద్ధ అరబిక్ వార్తా పత్రిక "అల్ అహ్రం" నేడు ఒక వార్తను ప్రకటించింది.

1938 లో ఈ రెండు దేశాల రాజకీయ సంబంధాలకు విఘాతం కలిగిన విషయం పాఠకులకు విదితమే.

ఈజిప్షియన్ మంత్రి ప్రయాణం

కెయిరో, జూన్ 6—సాదీ అరేబియా రాజు సాద్‌తో మధ్యప్రాచ్య, అరబ్ రాజ్యాల సమస్యలను చర్చించడం నిమిత్తం ఈజిప్టు జాతీయ శ్రేయోభివృద్ధి శాఖామంత్రి మేజర్ సాలా సలీం నేడుఇక్కడనుంచి విమానంలో బయలుదేరి వెళ్ళాడు.

ఆయన మెక్కా కూడా సందర్శించి కొద్ది రోజులలో కెయిరోకు తిరిగి వస్తాడు.

శాన్ ఫ్రాన్సిస్కోలో ఇండియా కాన్సల్

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 5—1952 జులై నుంచి ఇక్కడ ఇండియా కాన్సల్-జనరల్‌గా వున్న మిస్టర్ ఎమ్ అజీమ్ ఇండియా ప్రభుత్వంలో విదేశ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రెటరీ పదవిని నిర్వహించడంకోసం నేడు న్యూఢిల్లీకి బయలుదేరి వెళుతున్నాడు ఆయన స్థానే నియమించబడిన శ్రీ ఎస్ కె బెనర్జీ ఆగస్టు ఒకటవతేదీన పదవీ స్వీకారం చేస్తారు

ఇజ్రాయల్ దళాలు యుద్ధ విరమణసంధిని అతిక్రమించినట్లు యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘానికి జోర్డాన్ మహాజరు పిర్యాదు చేసిందని అమ్మన్ వార్త

పయోరియా

మీ ఆరోగ్యమునకు హానిని తెచ్చును

మీ దంత వైద్యుని చూడండి

పయోరియానూ రానివ్వకండి.

ఫోర్‌హాన్స్

మీరు ఎప్పుడు రుచి చూడని చాలా మంచికాఫీ...

ఆ! ఆదే ఈ శుద్ధమైన కాఫీ ఉపయోగాలు ఇంపైన సువాసనతో బలమునిచ్చును ఎన్నో కప్పులకాఫీ యగును. అందుకే, వెలకొలది స్టేన్స్ ఎఱ్ఱ లేబిల్ ప్యూర్ కాఫీ కొంటారంటే అది వింతకాదు. ఎఱ్ఱ లేబిల్ ప్యూర్ కాఫీ తాజాగా, గాలి చొరనట్లు ప్యాక్ చేయబడి ¼ పౌ, 1 పౌ, 3 పౌ, 7 పౌ టిన్నులలో దొరకును. నేడే ఒక టిన్ను కొనండి.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్,
కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

మహబూబ్ నగర్ ఏజంట్లు: ముత్యాలు అండ్ సన్సు, జనరల్ మర్చంట్సు.
కాకినాడ ఏజంటు: శ్రీ కరణం హనుమంతరావు, మర్చంటు, తిరుమలరావు వీధి, గాంధినగరు.

Stanes
స్టేన్స్ ఎఱ్ఱ లేబిల్ ప్యూర్ కాఫీ
ప్రతి యొక్కరు కొనదగు చక్కని కాఫీ

ప్రసిద్ధి చెందిన మొట్ట మొదటి వారిని అనుసరింపుము...



మరియు దీనితో నింపుము

Castrol
THE MASTERPIECE IN OILS

ప్రపంచమంతటా పందెములలో పాల్గొనే డ్రయివర్లు ఎల్లప్పుడూ కాస్ట్రోల్ మీదనే ఆధారపడతారు. ఇది వారి విజయాలకు తోడ్పడిన నూనెలలో శ్రేష్ఠమైనది. ప్రపంచమంతటా లక్షోపలక్షల మోటారిస్టులు, మోటార్ సైకిలిస్టులు కూడ తృప్తికరమైన ఫలితాలతో కాస్ట్రోల్ నే వాడుతారు.

సి. సి. వేక్‌ఫీల్డు అండ్ కో లిమిటెడ్
(ఇంగ్లాండులో స్థాపింపబడింది)
హెడ్డాఫీసు: బొంబాయి.

బ్రాంచీలు. కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, కొచ్చిన్, సికింద్రాబాద్, లక్నో, తేజ్‌పూర్.

నూటికి పది కమిషన్

స్క్వేర్ వర్డ్సు నగదు రశీదులు స్టాకుచేసి జారీ చేస్తుండడానికి మాత్రమే ఏజంట్లు కావలెను

అమ్ముడుపోని నగదు రశీదులను తిరిగి వాపసు చేయవచ్చును.

కనీసం ఆర్డరు రు. 50/- లు సొమ్ము ముందుగా చెల్లించాలి

వివరములకు

డిపార్టుమెంట్ సి. ఆర్. స్క్వేర్ వర్డ్సు,
మద్రాసు - 2.

ఇండియాలో బ్యాంకీల వ్యాపారం

మామూలు స్థాయికి వచ్చినట్టు రిజర్వు బ్యాంకి నివేదిక

బొంబాయి, జూన్ 6—1953లో ఇండియా బ్యాంకింగ్ వ్యవహారాలు ఒడుదుడుకులు లేకుండా నడిచినవని రిజర్వు బ్యాంకి వారు దేశంలోని బ్యాంకీల అభివృద్ధి, బ్యాంకీల నడకను గురించి నేడు ప్రకటించిన వార్షిక నివేదికను బట్టి తెలుస్తున్నది.

కొరియా యుద్ధానంతర పరిస్థితుల వల్ల 1951 లో బ్యాంకీల వ్యాపారం చాలా జోరుగా సాగగా, 1951 నవంబరులో ఇండియా ప్రభుత్వం అనుసరించిన నూతన ఆర్థిక విధానానికి అనుగుణంగా వ్యవహరించడానికి 1952 లో ఇండియన్ బ్యాంకీలు ప్రయత్నించినవి. ఇక ఇప్పుడు పరిశీలన జరిగిన 1953 వ సంవత్సరంలో దేశం మొత్తంమీద బ్యాంకీల నడక దాదాపు మామూలు పరిస్థితికి వచ్చింది. కనకనే ఇన్ఫ్లేషన్ నివారణకుగాను ఇండియా ప్రభుత్వం అనుసరించిన కొత్త విధానానికి అనువుగా తమ పరిస్థితులను సర్దుబాటు చేసుకొనడంలో మన బ్యాంకీలు జయప్రదమైనట్టు తలంచబడుతున్నది కూడా

దేశంలోని ఆర్థిక కార్యక్రమాలకు, బ్యాంకీలు చూపించే పరపతి సౌకర్యాలకు మధ్య వుంటున్న సంబంధాలు కూడా మామూలు స్థితికి వస్తున్నవని ఈ వార్షిక నివేదికలో పేర్కొనడం జరిగింది. అధికోత్పత్తితోపాటు ధరలుకూడా పెరిగి, వర్తక వాణిజ్యాలు జోరుగా సాగినప్పటికీకూడా పరపతి సౌకర్యాలు కావాలని కోరేవారు చాలా పరిమితంగా వుండి, వారికి సంతృప్తికరమైన సదుపాయాలను బ్యాంకీలు చేసినవనికూడా స్పష్టపరచడం జరిగింది 1953లో 118 కోట్లు, 1952లో 66 కోట్లు పరపతి సదుపాయాలు చూపగా 1953లో 10 కోట్ల రూపాయలు మాత్రమే బ్యాంకీలు అప్పుగాఇవ్వడాన్నిబట్టి ఈ అభిప్రాయానికి వచ్చారు బ్యాంకీలవ్యాపారం జోరుగా సాగేకాలంలోకూడా 1951-52లో కనుపించిన దానికంటె 1952-53లో బ్యాంకీలద్వారా పరపతి పెరుగుదల 86 కోట్లమేరకు మాత్రమే పెరిగింది. వ్యాపారం మందంగాసాగేకాలంలో కనిపించే తరుగుదలకూడా గత ఏడాదికంటె చాలా తగ్గింది వ్యాపారం మందంగాసాగే కాలంలో బ్యాంకీలకు విరివిగా డబ్బుచేరడాన్ని బట్టి చూడగా, అవసరమైన కాలంలో కేవలం వర్తకవ్యాపారాలకుమాత్రమే అప్పులు కావాలనికోరడం జరుగుతున్నదని గత ఏడాది నివేదికలో ప్రకటించిన అభిప్రాయం ధ్రువపడుతున్నట్టు ఉదహరించారుకూడా ఇలా స్వల్పమైన మొత్తాలు అప్పుగాఇవ్వడంలో బ్యాంకీలు కూడా ఎలాంటి చిక్కులుపడలేదు. రిజర్వుబ్యాంకీనుంచి అవసరమైన మొత్తాలను అప్పుగా తీసుకొనే [illegible] విధంగా [illegible] బాట్లు చేయబడుతున్నవి అయితేకాక రిజర్వు బ్యాంకికే గత రెండు సంవత్సరాలనుంచి, ఓపెన్ మార్కెట్ విధానాన్ని అనుసరిస్తున్నట్టు, ఇవ్వ [illegible] బ్యాంకీల నుంచి కరదుగా అప్పులు తీసుకొనడం అనేది ఇండియాలోని అన్ని బ్యాంకీలకు తప్పని సరి అవుతున్నది దీని వల్ల రిజర్వుబ్యాంకి, ఇతర బ్యాంకీల మధ్య సంబంధాలు మరింత సన్నిహితమై పరస్పరం ఒకరి నొకరు అర్థం చేసుకొని వ్యవహరించుకొనడం ప్రారంభమైనది పంచవర్ష ప్రణాళిక నిర్వహణలో బ్యాంకీలపై గల బాధ్యతల దృష్ట్యా ఇది అభిలషణీయమైన అభివృద్ధిగా భావించవచ్చునని కూడా ఈ నివేదికలో సూచించారు.

ఈ ఏడాదిలో షెడ్యూల్ బ్యాంకీలలోని డిపాజిట్ల మొత్తం 1952 లో కంటె ఎనిమిది కోట్లు అదనంగా పెరిగినవి 1952 డిశంబరు నాటికి గల డిపాజిట్ల మొత్తం 814 కోట్లు 1952 లో డిపాజిట్ మొత్తాలు తగ్గి 1953 లో హెచ్చుకావడాన్నిబట్టి దేశవిభజన అనంతరం బ్యాంకీల డిపాజిట్లలో కానవస్తున్న తగ్గుదలలు ఇక నిలిచిపోయినట్టుగా భావించవచ్చునని తలంచబడుతున్నది

ఈ డిపాజిట్ల పెరుగుదలలో కూడా మరొక విశేషం వుంది ఇండియా షెడ్యూల్ బ్యాంకీలలో డిపాజిట్ల పెరుగుదల 17 కోట్లు కాగా ఎక్స్చేంజ్ బ్యాంకీల డిపాజిట్లలో తరుగుదల 9 కోట్లుగా వుంది 1952 లో ఎక్స్చేంజి బ్యాంకీలు విరివిగా డిపాజిట్లు కలిగివుండి, ఈ ఏడాది తగ్గిపోవడం గమనార్హంగా వుంది

బ్యాంకీల ఆఫీసులు ఇంకా తగ్గుతూనే వున్నది 1953 25 ఆఫీసులు తగ్గినవి ఇవన్నీ నాన్-షెడ్యూల్ బ్యాంకీలకు సంబంధించినవే

1953 లో 18 పెద్ద ఇండియన్ షెడ్యూల్ బ్యాంకీల లాభనష్టాలనే చూడగా లాభాలు 30 లక్షల నుంచి 28 కోట్ల 60 లక్షల వరకు పెరిగినట్టు తెలుస్తున్నది. ఈలాభం కూడా డిస్కౌంట్ రేటు, వడ్డీ రేటు హెచ్చుగావుండడం వల్లనే వచ్చినట్టు రిజర్వు బ్యాంకి నివేదికలో పేర్కొన్నారు

చేనేత పరిశ్రమ అభివృద్ధి

రాష్ట్రాలకు కేంద్రం కేటాయింపులు

న్యూఢిల్లీ, జూన్ 6—చేనేత పరిశ్రమాభివృద్ధికిగాను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు విరాళాలకింద, అప్పులకింద ఇంకొక 13,28,000 రూపాయలను ఇండియా ప్రభుత్వం మంజూరు చేసింది.

తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్లో 15 అమ్మకం డిపోలు, మొబైల్ వ్యాన్లు నిర్వహించడానికి ఉత్పత్తి అయ్యే సరుకు నాణ్యం కాపాడ్డానికి, ఆ నాణ్యం తగ్గకుండా చూడ్డానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసేందుకుగాను 83,000 రూపాయలు కేటాయించబడినవి.

పెప్సూకు 4,312 రూపాయలు, మద్రాసు 3,000 రూపాయలు, హిమాచలప్రదేశ్కు 2,006 రూపాయలు కేటాయించబడినవి విరాళాల కింద నైతేనేమి, ఋణాలకింద నైతేనేమి మే 31 వ తేదీవరకు చేనేతపరిశ్రమాభివృద్ధికి 17,95,285 రూపాయలను ఇండియా ప్రభుత్వం మంజూరుచేసింది.

పారిశ్రామికాభివృద్ధితో దేశాభ్యుదయ సాధన

కర్నూలు కౌన్సిల్ సన్మాన సభలో ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ వివరణ

కర్నూలు, జూన్ 6—

ఇండియా ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నేటి సాయంకాలం ఇక్కడ మాట్లాడుతూ ఇండియా జాతీయ ఆదాయాన్ని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకొనాలన్నది నిర్ణయించడమే ప్లానింగ్ కమిషన్ ప్రధాన కర్తవ్యంగా వున్నదని స్పష్టపరిచారు.

కర్నూలు పురపాలక సంఘంవారు చేసిన పౌర సన్మానానికి శ్రీ దేశముఖ్ సమాధానం చెబుతూ, ప్రజల జీవన ప్రమాణం పెంచడం ప్లానింగ్ ప్రధాన లక్ష్యం కావాలని అన్ని వర్గాలవారు ఆమోదించారని, ఆ లక్ష్య సాధనకు జాతీయ ఉత్పత్తి, వినియోగాలు ఉపాంగాలు కాగలవని, దానినే మరొక మాటలో జాతీయ ఆదాయం పెరుగుదల అని అంటున్నారని కూడా అన్నారు జాతీయ ఆదాయాన్ని పెంచిన తరువాత, దానిలో ఎంత భాగాన్ని తిరిగి దేశాభివృద్ధి ప్రణాళికలకు వినియోగించడానికి వీలుంటుందో కూడా ఆలోచించాలన్నారు. అభివృద్ధిచెందిన దేశాలు వాటి జాతీయ ఆదాయంలో నూటికి పాతిక వంతులు అభివృద్ధి ప్రణాళికలకు వినియోగించుకుంటున్నవని ఇండియాలో నూటికి అయిదు లేక ఏడు వంతులు మాత్రమే వినియోగించుకుంటున్నామని వివరించారు కూడా.

ఇండియా జాతీయ ఆదాయంలో ఇంత తక్కువ భాగాన్ని అభివృద్ధి ప్రణాళికలకు వాడుకొనడానికి గల కారణాలను వివరిస్తూ ఆర్థికమంత్రి ఇలా అన్నారు;—

"ప్రజలు చాలా పేదరికంలో బ్రతుకుతున్నారు కనక అభివృద్ధి ప్రణాళికలకు వారు చాలా తక్కువ మొత్తాలను మాత్రమే ఇవ్వగలరు అందువల్ల జాతీయ ఆదాయాన్ని పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది. ప్లానింగ్ కమిషన్ ప్రధాన కర్తవ్యంగా వుంది ఇది దాదాపు ఒక తరం వారికి చేతినిండా పని చూపుతుంది. వరుసగా కొన్ని ప్రణాళికలను దూరదృష్టితో తయారు చేసి ఉత్సాహంతో అమలుజరిపినప్పుడు మన జాతీయ ఆదాయాన్ని 1970 నాటికి రెట్టింపు చేయడం సాధ్యం కాగలదని నేను భావిస్తున్నాను అలా జరిగినప్పుడు మనంకూడా మన జాతీయ ఆదాయంలో నూటికి 20 వంతుల వరకు అభివృద్ధి ప్రణాళికలకు వినియోగించుకొనగలుగుతాము "

"ఇతర దేశాల ఆర్థికాభివృద్ధిని గమనించినప్పుడు ఇండియా అభివృద్ధికి ప్లానింగ్ కమిషన్ ఉద్దేశిస్తున్న వరవడి ఏమాత్రం హెచ్చు కాదని తెలుసుకొనవచ్చు కనక మనం చాలా ఆశాజనకమైన కృషిని ప్రారంభించామని సగర్వంగా చెప్పుకోవచ్చు అయితే ప్రారంభదశలో ఇది మనకు అంత సులభంగా అర్థం కాదు కూడా."

రెండవ పంచవర్ష ప్రణాళికను గురించి ప్రస్తావిస్తూ, అభివృద్ధి ప్రణాళికలకు ఇప్పటికి వలె జాతీయ ఆదాయంలో నూటికి ఏడు వంతులు కాక పది వంతులు కేటాయింపు చేయడం ఎలాగన్న విషయాన్ని తెలుసుకొన్న తరువాతనే రెండవ ప్రణాళికను గురించి ఆలోచించడం జరుగుతుందన్నారు దేశంలోని ప్రకృతి సంపదను, మానవ శక్తిని ఎలా వినియోగించుకొనాలన్నది దీనిలో ప్రధానాంశంగా వుంటుందన్నారు యంత్రాలను వాడకుండా కేవలం మానవ శక్తికి మాత్రమే వినియోగిస్తే దేశంలో ఉత్పత్తి పెరుగుదల అట్టే హెచ్చుగా వుండదని, అందువల్ల ఎంతో కొంత పారిశ్రామిక అభివృద్ధికి అనువైన పథకాన్ని తయారుచేసుకొనవలసి వుటుందన్నారు

" దేశంలో పరిశ్రమలు పెరగనప్పుడు, విదేశాలలో తయారైన సరుకులు మార్కెట్లో విరివిగా అమ్ముడుపోవడం జరిగి, విదేశ వాణిజ్యంలో నష్టంవచ్చి, దేశం ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాకపోవడం జరుగుతుందని హెచ్చరిక చేశారు

"అభివృద్ధి ప్రణాళికలకు కావలసిన సొమ్మును పన్నులుగా, అప్పులుగా రాబట్టడం సాధ్యంపడదని, ఇలా చేయడంవల్ల ప్రజల కొనుగోలు శక్తిలోను, దేశం ఉత్పత్తిలోను గమనీయమైన పెరుగుదల కానవచ్చే సమయం వచ్చినా, వానితో పాటుగా ధరలు పెరిగి ఉత్పత్తి వ్యయం కూడా హెచ్చిపోగలదని అప్పుడు విదేశమార్కెట్లలో ఇండియా సరుకులు అమ్ముడుపోక విదేశ వాణిజ్యం దెబ్బతినిపోయి అంతర్జాతీయంగా ఇండియా దివాళా తీయగలదని హెచ్చరిస్తూ ఏదేశానికైనా ఇంతకుమించిన ప్రమాదం మరొకటి వుండదని నొక్కి వక్కాణించారు

దేశంలో ద్రవ్యాన్ని పెంచిడానికి కూడా కొంతపరిమితి కలదని,ఆపరిమితిని స్పష్టంగా ఆర్థిక శాస్త్రజ్ఞులు కూడా నిర్ణయించలేకపోతున్నారని ఉదాహరించారు. ఇండియా ప్రభుత్వం కూడా చాలా జాగ్రత్తగా లోటు బడ్జెట్లులతో వ్యవహరించడానికి పూనుకుంటున్నదని అంటూ, ఆదిలో 70 కోట్లు, ఆ తరువాత 140 కోట్లు, ఇప్పుడు 250 కోట్లు లోటుతో వ్యవహరిస్తున్నదన్నారు ఇలా లోటు బడ్జెట్లులను మితిమించి తయారుచేస్తే మహాప్రమాదం రాగలదన్నారు

విదేశ ఆర్థిక సహాయాన్ని గురించి ప్రస్తావిస్తూ, రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో హెచ్చు సహాయం రాకపోవచ్చునన్నారు ఇండియాకు ఆత్మగౌరవం స్వయం పోషణ శక్తికలదని, ఆ విషయాన్నే ప్రధాని నెహ్రూ నొక్కివక్కాణిస్తూ స్వయం పోషకులం కావాలని పదేపదే చెయుస్తున్నారని తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాల అవసరాలను గురించి స్వయంగా తెలుసుకొనడానికిగాను తాను పర్యటనకు బయలుదేరానని, అన్ని ప్రాంతాలకు సహాయం చేయాలని తాను కోరుతున్నప్పటికీ ఆ ఉత్సాహంలో తనకు గల పరిమితులను దాటి వ్యవహరించి అసలు లక్ష్యానికే ప్రమాదం తెచ్చిపెట్టగలనేమోనన్న ఆందోళన చెందుతున్నట్టు చెప్పారుకూడా.

(మిగతా 6 వ పేజీలో)

నేపాల్-టిబెట్ సరిహద్దులో చైనా బారకాసులు

నిర్మింపబడినట్టు జపాన్ పర్వతారోహకుల వివరణ

ఖట్మండూ, జూన్ 5—చైనీస్ ప్రభుత్వం నేపాల్-టిబెట్ సరిహద్దులో కయోరాంగ్వద్ద మిలిటరీ బారకాసులు నిర్మించిందని ఇటీవల గనేష్ హిమల్ హిమగిరి శిఖరారోహణకు ప్రయత్నించి విఫలులై తిరిగివచ్చిన జపాన్ దళంవారు నేడిక్కడ తెలిపారు.

గనేష్ హిమల్ శిఖరాధిరోహణ సందర్భంలో తాము 22వేల అడుగుల ఎత్తున వున్నప్పుడు ఈ బారకాసులను చూచామని, సైనికుల సంచలన మేమీ కనిపించలేదని, ఈ బారకాసులు బహుశా "రూట్ ట్రూప్ పోస్ట్"లు (రూట్ మార్చ్ చేసే సైనిక దళాల శాలాలు) కావచ్చునని జపాన్ పర్వతారోహకుల దళం నాయకుడు ఎం. ఎం. సుర్యామా అన్నాడు

రేడియో

(జూన్ 9, బుధవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం, 7-0 (తె వా); 7-15 మద్రాసు వి వలె, 7-30 మద్రాసు వలె, 8-0 (ఆం వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు వి వలె 1-40 (హిం తె వా); 2-0 మద్రాసు వి వలె; 2-15 మహాభారతము — ప్రసంగం (హిం), (మద్రాసునుండి రిలే); 4-0 (రి); సాయంత్రం 5-30 తిరుపతి పొన్నారావు (వ); 6-0 సంగీత శిక్షణ, 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం—ఏలియాల; విశేష లేమిటి; చేనేత పరిశ్రమాభివృద్ధి (ప్ర), ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-శతక పారాయణం భీరకరివేల్పు శతకం పి. వెంకటశామయ్య, 7-30 (రి), 7-45 రాష్ట్ర పరిపాలనా విషయాలు; ప్రజారోగ్యం (ప్ర): 8-0 పార్కు బెంచి (నాటిక); 8-30 (ప్ర); 8-50 తిరుపతి పొన్నారావు (వ), 9-0 (ఆం. వా); 9-15 (ర), 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 ఆర్. శారద (వీ); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 ఎన్. రాజమ్మాళ్ (వ); 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 మహాభారత్—ప్రసంగం (హిం), ఆర్. సారంగపాణి; 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం 5-30 ఏ. లక్ష్మీనరసు (వీ). 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 చంద్రా సంఘట్ (గా); 7-0 (రామనాటకం); 7-30 ఇంద్ర సమ్మేళనం; 8-0 శ్రీ సుబ్రహ్మణ్యం (వీ); 8-30 (ప్ర); 9-0 (ఆం వా); 9-15 ఎస్. పి నటరాజన్ (వే). 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (స్థా. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0(స్థా రి); 1-30(ఆం వా); 1-40 (రి); 1-50 (తె వా); 2-0 నిలయ విద్వాంసుడు (గో); 4-0 హరి అచ్యుత రామయ్య (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్థా రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు (ప్ర); 8-0 పార్కు బెంచి (నాటిక) అరుద్ర, 8-30 తిరువత్తూర్ చెల్లమ్మాళ్ (గా); 9-15 (రి), 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 పద్మా గోపాలకృష్ణన్ (గా), 7-45 హాశిమ్ ఆలీ, బృందం (ఖవాలీ)8-0 (ఆం హిం వా),8-30 (ఖయాల్), 8-45 హాశిమ్ ఆలీ, బృందం (ఖవాలీ),మధ్యాహ్నం.12-30(రి);1-0(పు); 1-10 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 (రి); 5.45 సంగీత సాధన; 6-0 'సాహితీ వాహిని' సాహిత్య కార్యక్రమం-ఇ. సుబ్రహ్మణ్యం; 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-పల్లెపాటలు, 7-0 (తె వా); 7-15 గ్రామసీమ-కులం తప్పు; రూపకము-జి విజయరాఘవాచారి శతక పఠనం; వేమన శతకం; విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు, 8-0 (ఖయాల్); 8-15 హాశిమ్ ఆలీ, బృందం (ఖవాలీ); 8-30 (ప్ర); 8-50 (రి), 9-0 (ఆం. ఉ. వా), 9-30 పద్మా గోపాల కృష్ణన్ (గా); 10-30 ప్రసార సమాప్తి

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

ఏలూరు గ్రామ కాపురస్తులు శ్రీ కవిగొళ్ల జనార్దనగుప్తగారివల్ల తమకురావలసినఇన్కం టాక్సు బాకీ వసూలు నిమిత్తం వారి తాలూకు ఏలూరు తూర్పు వీధిలో వారు నివసించుచున్న మేడ, స్థలము వేలమునకు తెచ్చుచున్నట్లుతెలియుచున్నది వారునాక్లయింటు శ్రీమతి అద్దేపల్లి లక్ష్మీనరసమ్మగారికి 29-10-48 తేదీన సదరు ఆస్తిని రు 20,000/- లకు తనఖా పెట్టినందున నా క్లయింటు ఏలూరు జిల్లాకోర్టు ఫైలు ఓ ఎస్ 31/51 దున తనఖా మొత్తమునకు దరిమిలా వడ్డీకి, ఖర్చులకు తనఖా డిక్రీ పొంది యున్నారు. కాని ఇండియా గవర్నమెంటు వారు ఏలూరు జిల్లాకోర్టు ఫైలు ఓ ఎస్ 58/52 దున సదరు తనఖా తమను బైండు చేయదని డిక్లరేషను పొందియున్నారు సదరు డిక్రీపైని నాక్లయింటు మదరాసు హైకోర్టుకు ఎ ఎస్ నెం 273/54 దున అప్పీలు చేసియున్నారు. సదరు అప్పీలు పెండింగుగా ఉన్నది. సదరు అప్పీలు పర్యవసానము అన్నివిధముల క్రయదారులను బైండు చేయునదన్నీ, నా క్లయింటు చేసే అన్ని వాదముల ఫలితములకు లోబడి క్రయము జరుగగలదనిన్ని సదరు ఆస్తి కొనదలచిన వారందరికి ఇందుమూలముగా తెలియచేయడమైనది

మదరాసు, 7-6-54. బుద్ధిరాజు రాజభూషణరావు, మద్రాసు హైకోర్టు ఎఎస్ 273/54 అప్పెలెంటు తరపు అడ్వకేటు

ప్రకటన

మాచర్ల పెదపూడి బోర్డు పారిశ్రామిక పాఠశాలలో ఈ దిగువ నుదహరించబడిన ఖాళీలకు 25-6-54 తేదీ సా. 4 గంటలకు దరఖాస్తులు తీసుకొనబడును

	ఖాళీలు.	స్కేలు.
ఆటవస్తువులు తయారుచేయు ఇన్స్ట్రక్టర్లు	2	రు 50-3-80
ప్రేము పని ఇన్స్ట్రక్టర్లు	2	,,
కమ్మరము పని ఇన్స్ట్రక్టర్లు	1	,,

దరఖాస్తుదార్లు ఇండస్ట్రియల్ స్కూలు లీవింగు సర్టిఫికెటు కల్గియుండి రికగ్నైజు కాబడిన ఏ వర్కుషాపులోనైన రెండు సంవత్సరముల అనుభవము కల్గియుండినటువంటివారున్ను, లేక ఆంధ్ర గవర్నమెంటు పరిశ్రమల జాయింట్ డైరెక్టరు గారి అనుమతికి లోబడి 10 సంవత్సరముల అనుభవముతో పై వృత్తులలో తరిఫీదు పొందినవారు తయి ఉండవలెను ఇతర వివరములకు గుంటూరు జిల్లాబోర్డు రెవిన్యూ ఆఫీసరు గారికి వ్రాసుకొనవలెను

(సం) కె రామకోటయ్య, పర స్పెషల్ ఆఫీసరు

శ్రీ భావనారాయణ సంస్కృత కళాశాల, పొన్నూరు

పై కళాశాలకు అనుబంధముగా శ్రీ వైఖానస ఆగమ పాఠశాల తెరువబడి యీ క్రింది తరగతులలో ది 1-6-54 నుంచి ఉచితముగా పాఠములు చెప్పబడుచున్నవి ప్రవేశించగోరు వైఖానస విద్యార్థులు ది 16-6-54 తేదీలోపల దరఖాస్తులు పంపవలయును

సప్తాహంద తిరువారాధనకు సంబంధించిన మంత్రములు సూత్రములు మరియు నిత్యార్చన ప్రయోగము పంచామృత స్నపనము, అష్టోత్తర సపుష్పాంజలి, మహారాజాశీర్వాదము, మంత్ర ప్రశ్న ప్రథమాది చతుర్థ పాదముల వరకు, సూత్రప్రశ్న, ప్రథమాది చతుర్థ ప్రశ్నములు వరకున్నూ, అంకురార్పణ భేరీతాడన, అష్ట గద్యలు, బ్రహ్మోత్సవ మరియు సంవత్సరోత్సవ ప్రయోగము, వైవాహిక దేవీ సంవాదము, శిక్షావల్లి, భృగువల్లి, ఆనందవల్లి, శ్రీ నారాయణోపనిషత్తులు, సజ్జన సంభవము ఉత్తమ బ్రహ్మవిద్యాపారము, పారమాత్మ్యకోపనిషత్తులున్నూ, సర్వదైవత్య పన్నము సూత్రప్రశ్న సహితము, ప్రతిష్ఠా పన్నములు, ప్రథమ ద్వితీయ పన్నముల మొక్క ప్రయోగము, కర్షణాద్యుత్సవాంత ప్రతిష్ఠా విధియు, ఆగమోపకరణ, పుణ్యాహవచనము, సంస్కృత సాహిత్యము. ఇట్లు,

పొన్నూరు, 4-6-54 } కె ఏ పి చౌదరి, కరస్పాండెంటు

రామదాస్ కో-ఆపరేటివ్ ఇన్స్టిట్యూట్, రాజమండ్రి

1954-55 సం॥రం కో-ఆపరేటివ్ సూపర్ వైజర్ల ట్రయినింగు 1-7-1954 తేదీన ప్రారంభించబడును. కాలేజి కోర్సుకు లేక పబ్లికు సర్వీసుకు అర్హతగల ఎస్. ఎస్ ఎల్. సి ప్యాసయినవారు చేర్చుకొనబడుదురు మహమ్మదీయులు, షెడ్యూల్డు మరియు వెనుకబడిన జాతులవారు ఎస్.ఎస్.ఎల్.సి కి హాజరు అయి తప్పినను ఈ దిగువ కనీసపు మార్కులను సంపాదించినయెడల ప్రవేశమునకు అర్హత కల్గియుందురు. ఇంగ్లీషు 20%, లెక్కలు 20%, తెలుగు 25%: మొత్తం 9 నెలల కోర్సుకు ఫీజు రు 50/- దరఖాస్తులు, దరఖాస్తుదారుని పేరు, వయస్సు, కులము, విద్యా యోగ్యతలు, అడ్రసు మొదలగు వివరములతో నెల్లూరు, తెనాలి, విజయవాడ, మచిలీపట్నం ఏలూరు, రాజమండ్రి, రామచంద్రపురం, అమలాపురం, కాకినాడ, విజయనగరం, శ్రీకాకుళం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ద్వారా గాని లేక ఇన్స్టిట్యూటునకు గాని 20—6—1954 తేదీలోగా పంపబడవలయును వివరములు సెంట్రలు బ్యాంకులను గాని, ఇన్స్టిట్యూటునుగాని అడిగి తెలుసుకొనవచ్చును.

రాజమండ్రి, 4-6-1954 } ఓ బాపినీడు, సూపరింటెండెంటు.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్

నేషనల్ మోటార్ ఇంజనీరింగ్ ఇన్స్టిట్యూట్, 6-ఏ, సౌత్ కూవం రోడ్డు పుదుప్పేట, మద్రాసులో ఒక సంవత్సరపు డిప్లమా కోర్సులకు అడ్మిషనులు తీసుకొనబడుతున్నవి ప్రాస్పెక్టసుకు 4 అణాల బిళ్ళలు ప్రిన్సిపాలుకు పంపవలెను

ఏజంట్లు కావలెను

మావద్ద తయారు కబడిన నూలు పట్టు, జముకాణములకు ఆర్డర్లు సేకరించుటకు, మంచి కమీషన్ పద్ధతిపై అన్ని స్థలములకు ఏజంట్లు కావలెను వివరములకు శ్రీ మాదయ్య కార్పెట్ వర్క్సు దళవాయిపేట పోస్టు, (వయా) భవాని పోను

కావలెను

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు లోకల్ లైబ్రరీ అధికారము క్రిందయున్న బ్రాంచి లైబ్రరీలలో బ్రాంచి లైబ్రేరియనుల ఉద్యోగాలకు 10-6-54 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి ఈఉద్యోగాలకు కావలసి అర్హతలు:

1. పబ్లిక్ సర్వీసుకుగాని, యూనివర్శిటీ కోర్సుకుగాని ఎలిజిబిలిటీతో ఎస్ ఎస్.ఎల్ సి ప్యాసు కావాలి. మరియు,
2. ఒక యూనివర్శిటీ లైబ్రేరియన్ షిప్లో సర్టిఫికేటు కోర్సు జయప్రదంగా పూర్తి చేసి యుండాలి.

వయసు: 1-6-54 తేదీన 24 సం॥కు లోపు వయస్సు కలిగి యుండవలెను

జీతం: రు. 45-2-85 లు, జీతముస్కేలు రు. 65-5-125 లకు మార్చడానికి ఆలోచింపబడుచున్నది. లైబ్రేరియనీ షిప్లో సర్టిఫికేటు కోర్సు చదువనివారుగూడా దరఖాస్తు చేయవచ్చును. సెలెక్టు అయినతరువాత వారు 3 నెలలపాటు లైబ్రేరియన్షిప్లో సర్టిఫికేటు కోర్సు చదివే నిమిత్తము వారేరుకు పంపబడెదరు సదరు కోర్సు కాలములో అలవెన్సులు, స్టయిపెండు యివ్వబడును అర్హత అభ్యర్థులు లోకల్ లైబ్రరీ అథారిటీలో కనీసము 5 సం॥లు పనిచేస్తారని హామీ యిస్తూ రెండు సూరిటీలతో వారు బాండువ్రాసి యివ్వవలెను దరఖాస్తులు సకాలములో పంపే దరఖాస్తుదారులందరు 11-6-54 తేదీన ఉదయం 8 గం॥కు పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు డిస్ట్రిక్టు సెంట్రల్ లైబ్రరీ భవనమునందు "ఇంటర్వ్యూ చేయుటకు హాజరు కావలెను; ఇదివరలో వివరములకు డిస్ట్రిక్టు లోకల్ లైబ్రరీ అథారిటీ పశ్చిమ గోదావరి, ఏలూరునుండి తెలుసుకొనవచ్చును 15-5-54 న జరిగిన ప్రకటనను రద్దుచేయడమైనది.

(సం) మహమ్మద్ మహబూబ్ అలీ సెక్రటరి, లోకల్ లైబ్రరి అథారిటీ, పశ్చిమ గోదావరి, ఏలూరు, 2 6 54

ఆంధ్రా స్టేట్, పరిశ్రమల వాణిజ్యశాఖ

నెల్లూరుజిల్లా, గూడూరులో గవర్నమెంటు సిరమిక్ స్కూలునందు 1954 జూలై మొదటి వారం నుంచి ప్రారంభింపబడు (1) కుమ్మరపని రిఫ్రాక్టరీలు, (2) గ్లాసు ఎనామిల్ డిప్లమో కోర్సులలో అడ్మిషనుకు దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ కోర్సు కాలపరిమితి 3 సంవత్సరములు

కనీస అర్హతలు: కాలేజి కోర్సుకు అర్హతతో ఎస్. ఎస్. ఎల్ సి ప్యాసు కావలెను

వయస్సు: 15,20 సం॥ల మధ్య వయస్సు కలిగివుండాలి

ఈ కోర్సులలో ఒక్కొక్కదానికి 15 మంది అభ్యర్థులు సెలెక్టు చేసుకొనబడతారు ఒక్కొక్క కోర్సులో విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రు 25/- స్టయిపెండు యివ్వబడుతుంది సిరమిక్ ఫ్యాక్టరీచే సిఫారసు చేయబడినవారికి ప్రాముఖ్య మివ్వబడుతుంది

స్వంత అడ్రెసు వ్రాసి స్టాంపు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తు మీద గూడూరు గవర్నమెంట్ సిరమిక్ ఫ్యాక్టరీ సిరమిక్ ఎక్స్పర్టు నుండి దరఖాస్తుఫారాలు ప్రాస్పెక్టస్ పొందవచ్చును. దరఖాస్తులు 21 6 54 లోగా గూడూరులోని సిరమిక్ ఎక్స్పర్టుకు చేరాలి

(సం) పి. పి ఐ వైద్యనాథన్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు

యస్. యస్ అండ్ యస్ కాలేజి నర్సరావుపేట

జూన్ 21 వ తేది కాలేజి తెరవబడును 1 వ అండ్ 3 వ సంవత్సరము క్లాసులలో విద్యార్థులను జూన్ ఆఖరువరకు చేర్చుకొనబడును. ఈ క్రింది కోర్సులు ఇవ్వడ గరపబడును.

పార్టు I ఇంటరు.
పార్టు II తెలుగు, హిందీ
పార్టు III 1. లెక్కలు, ఫిజిక్సు అండ్ కెమిస్ట్రీ 2. జియాలజి ఫిజిక్సు అండ్ కెమిస్ట్రీ 3 అకౌంటెన్సీ, బ్యాంకింగు అండ్ లెక్కలు. 4 అకౌంటెన్సీ బ్యాంకింగు అండ్ ఎకనామిక్ జాగ్రఫీ 5. ఇండియన్ హిస్టరీ బ్రిటిష్ హిస్టరీ, అండ్ బ్యాంకింగ్ 6 ఇండియన్ హిస్టరీ బ్రిటిష్ హిస్టరీ, అండ్ స్పెషల్ తెలుగు

బి. ఏ:
పార్టు II తెలుగు అండ్ హిందీ
పార్టు III 1. లెక్కలు. 2 ఎకనామిక్స్ (మెయిన్), 3 హిస్టరీ (మెయిన్)

కావలసిన పోస్టేజిబిళ్ళలుగాని లేక స్టాంపు అంటించిన కవరుగాని పంపిన దరఖాస్తు ఫారములు కావలసినవారికి పంపబడను

బి రంగనాయకులు, ప్రిన్సిపాలు

'దేశాభ్యుదయాన్ని కోరి మలేరియాను రూపుమాపండి'

ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రత్యేక సందేశం

న్యూఢిల్లీ జూన్ 7—"ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలను తీయడం మాత్రమే గాక, దేశాభ్యుదయ కార్యక్రమాలను మందగింప చెయ్యడంలో కూడ మలేరియా ప్రముఖ పాత్ర వహిస్తున్నది" అని నేడు ప్రారంభమైన జాతీయ మలేరియా నిరోధక ప్రచార వారోత్సవాల సందర్భంలో ఒక సందేశాన్ని పంపుతూ ప్రెసిడెంట్ ప్రసాద్ పేర్కొన్నారు

దేశాన్ని ఎదిరిస్తున్న ఈ భయంకర "ఆరోగ్య—ఆర్థిక" సమస్యను పరిష్కరించడానికి పూను కొన్నవారికి జోహారులర్పిస్తూ, ఈ సమస్యపై ఇతోధికంగా దృష్టిని, కృషిని కేంద్రీకరించవలసిన అవసరంగురించి ఆయన వక్కాణించారు.

"మన కాలొనైజేషన్ స్కీములు, అభివృద్ధి ప్రణాళికలు, పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయం ముందుకు సాగడాన్ని అరికడుతూ, దేశాభ్యుదయాన్ని మలేరియా అనేక విధాలా భగ్నపరుస్తున్నది" అని అంటూ, ఈ సమస్యకు మొత్తం ఆరోగ్య సమస్యలన్నిటిమీదా ప్రాధాన్యత ఇస్తున్నందుకు ఆయన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ను అభినందించారు.

పంచవర్ష ప్రణాళికలో ఆరోగ్యమంత్రి సూచనలను పొందుపరిచిన ప్లానింగ్ కమిషన్ వారి చర్యను కొనియాడుతూ ఈ ప్రణాళికలో వచ్చే మూడేళ్లకు ఇండియా ప్రభుత్వం 10 కోట్ల రూపాయలను కేటాయించిందని ఆయన అన్నారు (ఇందులో అమెరికా సహాయం, అంతర్జాతీయ శిశు సంరక్షణ నిధి సహాయం కలవు) మలేరియా నిర్మూలన కార్యక్రమాలు జరిగే రాష్ట్రాలు 5 కోట్ల రూపాయలు పెట్టుకొంటాయి ఈ కార్యక్రమం రెండు సంవత్సరాలుగా అమలు జరుగుతున్నవి. మొదటి సంవత్సరం ఫలితాలు సంతృప్తికరంగా వున్నాయని ఆయన పేరొన్నారు.

ఇంత కొద్దికాలంలోనే మలేరియానుంచి 7 కోట్ల మందికి రక్షణ కల్పించడం ప్రశంసనీయమని అంటూ, ఈ ప్రణాళికలో నిర్దేశించబడ్డ లక్ష్యం, మలేరియా ప్రాంతాలలోని 12 5 కోట్ల మందికి రక్షణ కల్పించాలన్న లక్ష్యం సిద్ధించగలదని తాను హృదయపూర్తిగా ఆశిస్తున్నానని ప్రెసిడెంట్ పేర్కొన్నారు

మనందరం, దేశంలో ఎక్కడ, ఏమూల వున్న వారమైనప్పటికి ఈ మలేరియా నిరోధక సంస్థల వారి కార్యక్రమాలకు పూర్తిగా తోడ్పడాలని, మలేరియా నిరోధక చర్యలను తీసుకోవాలని ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రజలను ఉద్బోధించారు

జాతీయ మలేరియా నిరోధక ప్రచార వారోత్సవాలు నేడు దేశమంతటా ప్రారంభమైనాయి.

ఈ సందర్భంలో ఇండియా మలేరియా ఇన్స్టిట్యూటు డైరక్టరు లెఫ్టినెంట్ కర్నల్ జస్వంత్సింగ్ నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ వారోత్సవాల సందర్భంలో దేశమంతటా మలేరియా నిరోధక చర్యలను ఇతోధికంగా తీసుకోవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడ్డాయని అన్నారు.

మొత్తం దేశంలోని 36 కోట్ల జనంలోను 8 కోట్లమంది మాత్రమే మలేరియా నుంచి 1½ కోట్ల రూపాయల ఖర్చుతో రక్షణ కల్పించబడ్డారని, ఇంకా 20 కోట్ల మందికి రక్షణ కల్పించబడవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు

ఇప్పుడు ఇండియాలో 125 మలేరియాలో కంట్రోలు యూనిట్లు పనిచేస్తున్నాయని శ్రీ జస్వంత్ సింగ్ పేర్కొన్నారు.

లక్క పరిశ్రమ స్థితిగతులు

న్యూఢిల్లీ, జూన్ 6—ఇండియా విదేశ వాణిజ్యంలో లక్క అతి ప్రధానమైన వస్తువు ఇండియాలో లక్క ఉత్పత్తి, ఎగుమతి, దిగుమతి, ధరలు, లక్క పరిశ్రమలోని కార్మికుల వేతనాలు మొదలైన విషయాలతో ఇండియా ప్రభుత్వ ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఎకనామిక్సు అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ కార్యాలయంవారు "ఇండియాలో లక్క పరిశ్రమ 51-52" అనే కొత్త కరపత్రాన్ని ప్రచురించారు లక్క పరిశ్రమ లోనివారికి, వ్యాపారస్తులకు, ఇది చాల ఉపయోగపడుతుంది ఇట్టి కరపత్రాలు సంవత్సరానికి ఒకటి చొప్పున వరుసగా ఇకముందు ప్రచురించబడతాయి.

శ్రీ కొత్త రఘురామయ్యగారు

న్యూఢిల్లీ, జూన్ 6—ఈ నెల 10 వ తేదీ నుంచి రైల్వే అవినీతి విచారణ కమిటీ సమావేశాలలో పాల్గొనే నిమిత్తం పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు నేడు గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్లో మద్రాసుకు బయలుదేరి వెళుతున్నారు శ్రీ రఘురామయ్యగారు నిన్ననే కాశ్మీర్ నుంచి ఢిల్లీకి తిరిగివచ్చారు.

లాభదాయకం కాని నిర్వాసుల ఆస్తిపాస్తుల వేలం—ఇండియా ప్రభుత్వ నిర్ణయం

శ్రీనగర్, జూన్ 6—

వచ్చే ఆదాయంకంటె నిర్వహణకోసం అయ్యే ఖర్చు ఎక్కువగా వుండే నిర్వాసుల ఆస్తులను వేలంద్వారా అమ్మివెయ్యడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించిందని నేడు పునరావాస సమావేశం చర్చల సందర్భంలో వెల్లడించబడింది.

నిర్వాసులకు సంబంధించిన లాభదాయకం కాని ఆస్తులను ఈ విధంగా వేలం ద్వారా అమ్మివెయ్యడానికి ఇండియా ప్రభుత్వం గత సంవత్సరమే నిశ్చయించింది అయితే, ఆ నిర్ణయం నేటివరకు అనామతులో పెట్టివుంచబడింది

ఈ విధమైన ఆస్తులు ఇండియాలో 3, 4 వేలవరకు వుండగలవట

ఈ ఆస్తుల వేలంపాటలలో నిర్వాసులు, ఇతరులు కూడ పాల్గొనవచ్చును వీటిని అమ్మివెయ్యడం ద్వారా వచ్చే డబ్బు నిర్వాసులకు ఇవ్వబడే నష్టపరిహారం నిధికి జమకట్టబడుతుంది.

నిర్వాసుల ఆస్తుల సమస్యను, శరణార్థులకు నష్టపరిహారం ఇచ్చేసమస్యనుసమన్వయపరిచే ఒక విధానాన్ని అనుసరించడంకోసం నేటి సమావేశంలో రెండుగంటలసేపు చర్చ జరిగింది శరణార్థులకు నష్టపరిహారం ఇవ్వడంలో అనవసర ఆలస్యాలు జరగకుండా వుండేటందుకు ఆ నష్టపరిహారం నిధికి వీలైనంత మొత్తాన్ని వీలైనంత త్వరలో సేకరించాలని భావించబడింది

ప్రస్తుతం లభిస్తున్న లెక్కల ప్రకారం దేశంలోని నిర్వాసుల ఆస్తులు క్రిందివిధంగా న్నాయి. పట్టణాలలోని భవనాలు 2,97,000, పట్టణాలలోని ఇళ్లస్థలాలు 36 000; పరిశమలు 1,500; వ్యవసాయపు భూములు సుమారు 60,00 000 ఎకరాలు; గ్రామాలలో వుండే ఇళ్లు, ఆస్తులు సుమారు 75,000.

ఈ నిర్వాసుల ఆస్తులమీద రావలసిన అద్దెలు, శిస్తుల బకాయాలను త్వరలో వసూలుచేసి పరిహారం నిధికి జమకట్టవలసిందిగా ఈ ఆస్తుల నిర్వహణదారులను ఈ సమావేశం కోరింది. వసూలు కావలసిన బాకీలు సుమారు 3, 4 కోట్ల రూపాయలు కలవట నిర్వాసుల ఆస్తులకు సంబంధించిన కేసులు 2 500 వరకు కోర్టులలో పెండింగులో వున్నాయి.

ఇండియా ప్రభుత్వపు పునరావాస శాఖ సలహాదారు శ్రీ మెహర్చంద్ ఖన్నా అధ్యక్షతను వున్న ఈ సమావేశం ప్రారంభమయింది. దీనిలో పునరావాసశాఖ కార్యదర్శులు, నిర్వాసుల ఆస్తుల నిర్వాహకులు, కస్టోడియనులు పాల్గొన్నారు.

ఈ సమావేశానికి ఇండియా పునరావాస శాఖ మంత్రి శ్రీ జెయిన్ ప్రారంభోత్సవం చేస్తూ, నిర్వాసుల ఆస్తుల సమస్యను పరిష్కరించడానికి పాకిస్తాన్తో ఇండియా ప్రభుత్వం జరిపిన సంప్రదింపులు ఏవిధంగా విఫలమైనవో వివరించారు

ఇక విసుగెత్తి, నిర్వాసుల ఆస్తులను స్వాధీనంచేసుకొని శరణార్థులకు పరిహారం ఇచ్చే విధానాన్ని అమలుపరచడానికి గత మాసంలో ఇండియా ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన పేర్కొన్నారు

ఈ సంవత్సరం మార్చినెలాఖరువరకు కేంద్రప్రభుత్వం శరణార్థులకోసం 60 కోట్ల రూపాయలతో 2 00,000 ఇళ్లు కట్టినట్టు వెల్లడించబడింది ఈ గృహాలలో పశ్చిమ పాకిస్తాన్ నుంచి సుమారు 24½ లక్షల మంది శరణార్థులు వుంటున్నారు

శరణార్థులకు పరిహారంగా ఇచ్చేటందుకు వీలైనన్ని నిర్వాసుల ఆస్తులను సిద్ధంచేసి పెట్టవలసిందిగా ఈ శాఖ కార్యదర్శులను, కస్టోడియనులను శ్రీ జెయిన్ కోరారు.

నిర్వాసితులకు గృహ వసతి

నిర్వాసుల పునరావాసం కోసం జరుగుతున్న గృహ నిర్మాణ కార్యక్రమం ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోపుగా పూర్తికావాలని సిఫారుసు చేయడానికి పునరావాస శాఖ కార్యదర్శుల సభలో నిర్ణయించబడింది

గృహనిర్మాణ కార్యక్రమం పూర్తి కావడంలో చిక్కులు కలవని బొంబాయి, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, భోపాల్ రాష్ట్రాల ప్రతినిధులు సూచించగా, కేంద్రప్రభుత్వ పునరావాస శాఖ ఉద్యోగులు ఈ విషయమై ఆ రాష్ట్ర ప్రతినిధులతో చర్చించాలని నిర్ణయించబడింది. ఈ చర్చలు ఈ నెల 9 వ తేదీన జరుగవచ్చు

నిర్వాసులకు అడ్వాన్సుగా అప్పు లిచ్చే విధానాన్నిగురించి కూడా చర్చలు జరిగాయి నష్టపరిహారంకోసం చేసుకొన్న దరఖాస్తులు తనిఖీ చేయబడి సక్రమంగా నిర్ణయించబడిన నిర్వాసులకే ఇకమీద గృహనిర్మాణం అప్పు ఇవ్వడం ఉచితమని నిశ్చయించబడింది

1950 నాటి నిర్వాసుల అప్పు సర్దుబాటు చట్టానికి సంబంధించినంతవరకు ఇంతవరకు జరిగిన అభివృద్ధిని సమీక్ష చేయబడింది తుది నష్ట పరిహార ప్రణాళిక అమలుకు ప్రధానమైన నిర్వాసుల ఆస్తి విలువకట్టడానికి సంబంధించిన మరొక చిన్న అంశం కూడా చర్చించి పరిష్కరించబడింది

పంజాబ్ ప్రతినిధివర్గం హాజరుకానందున నిర్వాసితుల ఆస్తినిగురించి ఎంత నష్టపరిహారం ఇవ్వాలనేదీ నిర్ణయించబడలేదు.

"మంచు మనిషి" కోసం అన్వేషణ

బ్రిటిష్ జట్టు వైఫల్యం

ఖట్మండూ, జూన్ 6—"మంచు మనిషి"ని కనుగొనడం కోసం బ్రిటిష్ పర్వతారోహకుల జట్టు ఎవరెస్ట్ శిఖరంగల ప్రాంతంలో 16 వేల అడుగులు మొదలు 20 వేల అడుగుల ఎత్తు వరకు జరిపిన అన్వేషణ విఫలమైంది

ఋతుపవనం అనుకూలంగా లేనందున అన్వేషణ ఆపివేయబడింది

అమానుషాకృతి గల 'మంచు మనిషి' కనిపించినట్టు ఎవరెస్ట్ శిఖరారోహకులతో వెళ్లిన షేర్పాలు, తక్కినవారు తెలుపడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే ఇది ఒక రకం ఎలుగుబంటి అని, టిబెట్ విహారాలలో ఈ జాతికి చెందిన వాటి శరీరాలు భద్రపరచబడ్డాయని, దీనినిటిబెట్ వారు 'మృగ' అని వ్యవహరిస్తారని టెన్సింగ్ నార్కే చెన్నపురికి వచ్చినప్పుడు ఒక ఇంటర్వ్యూలో అనడం కూడా పాఠకులకు విదితమే

"మంచుమనిషి" అన్వేషణకోసం వెళ్ళిన జట్టు వారందరూ పత్రికా రచయిత రాల్ఫ్ ఇజ్జర్డ్తోసహా ఖత్రివారం ఖట్మండూకు తిరిగి వచ్చారు

ఈ జట్టువారు "మంచుమనిషి"ని చూడడం అలా వుండగా, దాని ఆచూకీకూడా తెలుసుకోలేకపోయినా, 17 వేల అడుగులకు ఎత్తుగా అవల వున్న జీవరాశి జీవితాలను మాత్రం తెలుసుకోగలిగారు

" ఈ జట్టు వెంట వెళ్ళిన భారతీయుడు డాక్టర్ బిశ్వాస్ (ఇండియా ప్రభుత్వం జూలాజికల్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్) ఇంతవరకు ఎవరికీ తెలియని 92 రకాల పక్షులను సంపాదించాడు వీటిని ఈయన కలకత్తా జూకు తీసుకొని వెళ్తున్నాడు

"మంచు మనిషి మాతో దాగుడుమూతలు ఆడుతున్నా డనుకుంటున్నాను లేదా, మంచు మనిషే మమ్మల్ని వెంటాడుతున్నాడేమో; కాని, ఏదో ఒక పెద్ద జంతువు మంచుకప్పిన హిమగిరి శిఖరాలలో నివసిస్తున్నట్టు మాత్రం నమ్ముతున్నాము దీనికి దాఖలాలు కూడా వద్ద వున్నాయి ' అని పర్వతారోహకులదళం వారు తెలిపారు

శ్రీ వి. వెంకటప్పయ్యగారు

మద్రాసు, జూన్ 7 — సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వి వెంకటప్పయ్యగారు సెలవు అనంతరం తిరిగి మచిలీపట్నం సర్కిల్, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్గా నియమించబడ్డారు

చెన్నపురి భవితవ్య సమస్య

ఆంధ్రుల వైఖరి ఇంకా తెలుసుకోలేదని పండిట్ కుంజ్రూ వివరణ

మద్రాసు, జూన్ 6—రాష్ట్రాల పునర్విభజన సమస్యా పరిశీలక సంఘసభ్యుడు పండిట్ హృదయనాథ కుంజ్రూ నేడు ఇక్కడి నుంచి బొంబాయి వెళ్ళారు

ఈ సందర్భంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, జూన్ 30 వ తేదీలోగా నివేదికను సమర్పించవలసిందిగా తమ కమిటీ కోరబడిందని, ఆ గడువు లోపలనే నివేదికను సమర్పించడానికి తాము కృషి చేస్తున్నామని, ఇంతవరకు తమ కార్యక్రమం సాఫీగా, సవ్యంగా జరిగిపోయిందని అన్నారు.

చెన్నపురి భవితవ్యం గురించి ఏమైనా విజ్ఞప్తులు వచ్చినవా అని ప్రశ్నించగా, ఏదో ఒకటివచ్చినట్టుగాజ్ఞాపకమనిచెబుతూ,ఆంధ్రుల వైఖరి తెలుసుకోడానికి తామింకా ఆంధ్ర రాష్ట్రానికి వెళ్ళలేదుగా అన్నారు.

దక్షిణాదిన తమ కార్యక్రమం దాదాపు పూర్తి అయినట్టేనని కూడా ఆయన వివరించారు

మద్రాసుకు కొత్త పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్

మద్రాసు, జూన్ 6—పోలీసు, రైల్వేను, సి బి డి శాఖల డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ వి ఆర్ రాజరత్నంగారు మద్రాసు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్గా నియమించబడినారు

ప్రస్తుతం ఈ పదవిని నిర్వహిస్తున్న మిస్టర్ జె దేవసహాయం మద్రాసు సర్వీసు నుంచి వచ్చే మంగళవారంనాడు రిటైరవుతారు తర్వాత మైసూరు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ పదవిని స్వీకరిస్తారు కొత్త పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ మంగళవారంనాడే ఈ పదవిని స్వీకరిస్తారు

వెనుకబడిన జాతుల అభివృద్ధికి సహాయం

షెడ్యూల్డు తరగతులతోపాటు చెయ్యాలని అభ్యర్థన

విశాఖపట్టణం, జూన్ 3 — మే నెల 30 వ తేదీ వుదయం విశాఖపట్టణం సిటీ హైస్కూలు ఆవరణలో వెనుకబడినజాతుల విషయ నిర్ణయ సభ శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను జరుపబడింది. వెనుకబడిన జాతుల ఆర్థిక స్థితిగతులు ర్శించబడినవి రాబోవు వెనుకబడిన జాతుల మిషన్ సభ్యులకు సమర్పించబోయే నివేదిక స్వరూపం, వెనుకబడిన జాతుల జాబితాలో రవలసిన కులాలు—మున్నగు విషయాలను గురించి కూడా చర్చించారు. వెనుకబడిజాతుల సర్వతోముఖాభి వృద్ధికిగాను తీసికొనదగు ర్యలను గురించి కొన్ని నిర్ణయాలు చేశారు

సాయంకాలం విశాఖపట్టణ పురమందిరం ఆవరణలో బహిరంగసభ జరుపబడింది సభకు సుమారు 2,000 మంది హాజరైనారు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుంచి పలువురు ప్రతినిధులు వచ్చారు సమావేశకర్త శ్రీ చింతగంటి మోసెస్‌గారు సభికులకు స్వాగతం చెప్పారు శ్రీ గౌతు లచ్చన్నగారు సభకు అధ్యక్షత వహించారు

శ్రీ లచ్చన్నగారు ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఎంతకాలం వెనుకబడిన జాతులవారు అభ్యుదయం లేకుండా వుంటారో అంతకాలం రాష్ట్రానికి పురోభివృద్ధివుండదన్నారు. ఇటీవల కొందరు వెనుకబడిన జాతులవారిని తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడాన్ని తీవ్రంగా గర్హించి, ఈ సంఘానికి భవిష్యత్తు రాజకీయ ప్రమేయం లేని వారి చేతిలో వుండేనే వుండగల దన్నారు వెనుకబడినవర్గాలవారు సుసంఘటిత పడి తమ హక్కుల రక్షణ కోసం శాంతియుత పోరాటాన్ని సాగించవలసినదిగా ఉద్బోధించారు

శ్రీ ప్రొక్కం లక్ష్మీనరసింహంగారు ఉపన్యసిస్తూ, సమాజంలో ఎంతకాలం ఈ వెనుకబడిన వర్గాలు వుంటవో అంతకాలం మన సమాజానికి క్షేమం వుండదని, ప్రజాస్వామిక వ్యవస్థలో ఇంకా వెనుకబడిన వర్గాలు ఉండడం శోచనీయమని అన్నారు ప్రభుత్వం తక్షణం వారి అభ్యుదయానికి సహాయ కార్యక్రమాలు అమలు జరపాలని సూచించారు

శ్రీ తృపతిన రంగనాయకులుగారు (పశ్చిమ గోదావరి వెనుకబడినజాతుల సంఘాధ్యక్షులు) మాట్లాడుతూ ఆంధ్ర ప్రభుత్వం వెనుకబడిన జాతుల పట్ల చూపుతున్న విధానాన్ని నిశితంగా విమర్శించారు వారి పురోభివృద్ధికి సత్వరం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

శ్రీ వి వి యస్. ... రావుగారు ప్రసంగిస్తూ, జనాభాలో సగానికి పైగా ఈ జాతులవారు వున్నప్పటికీ అటు కేంద్రం గాని ఇటు రాష్ట్రంగాని ఈ జాతులకు అన్ని రంగాలలో తగు ప్రాతినిధ్య మివ్వక పోవడం ... ప్రభుత్వాలలో ఈ వర్గాలవారికి తగు ప్రాతినిధ్యమీయవలసినదిగా కోరి, వెనుకబడిన వర్గాలు సంఘటితపడితే వారిని ప్రతిఘటించే శక్తి ఉండదని నుడివారు

శ్రీ లచ్చన్నగారు తమ అంత్యోపన్యాసంలో సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన జాతుల అభివృద్ధికిగాను ప్రభుత్వం విలంబన లేకుండా పాటుపడవలసినదిగా కోరారు శ్రీ మోసెస్‌గారి అభివందనముతో సభ ముగిసినది సభలో క్రింది తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగాల విషయాలలో షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులకు కలుగజేసిన సౌకర్యాలను వెనుకబడిన జాతులవారికి కూడ వర్తింపజేయవలసిందిగా కోరడమైంది.

వెనుకబడినజాతులకు చెందినవారి తల్లిదండ్రుల ఆదాయం 1,500 రూపాయలు ... పు ఉన్నవారి పిల్లలకే సగం జీతం ... చిత వేతనం ప్రభుత్వం మంజూరు చేస్తున్నది ... టి జీవనప్రమాణం పెరుగుదల దృష్ట్యా ఈ మొత్తాన్ని రు 3,000 కు పెంచవలసిందిగా రారు.

ఆంధ్ర ప్రభుత్వం వెనుకబడిన జాతుల క్షేమ శాఖను ప్రత్యేకంగా ఏర్పరచి, సమర్థులైన వెనుకబడిన జాతుల అభ్యర్థులనే శాఖలో నియమించవలసిందిగా తీర్మానించడమైనది.

రాష్ట్రంలో వెనుకబడిన జాతుల అభివృద్ధికి ... ఆంధ్ర ప్రభుత్వంచే కేటాయింపబడిన మొత్తం రెండు లక్షల పైచిలుకు రాష్ట్ర ... నుకబడిన జాతుల జనాభా దృష్ట్యా చాల తక్కువ అని, జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన జాతుల సర్వతోముఖాభివృద్ధికిగాను ఈ మొత్తాన్ని కనీసం 20 లక్షలవరకు హెచ్చించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది.

ఈనాడు ప్రభుత్వంలో వెనుకబడిన వర్గాల ... లకు ఉద్యోగ నియామకం విషయంలో ... పరిమితిని పెంచాలని, వెనుకబడిన జాతులవారికి అన్ని శాఖలలో అన్ని హోదాలకు దామాషా నిష్పత్తిలో ఉద్యోగాలు కేటాయింపబడాలని. ప్రమోషన్ల విషయంలో ఈ సూత్రమే వర్తింప జేయాలని. రిటైర్‌మెంట్ ... యంలో వయః పరిమితిని పెంచాలని ... ర్థించడమైనది

ఈనాడు వెనుకబడిన జాతులవారిలో ... సంఖ్యాకులు గ్రామీణ వృత్తులు ... లే ఆధారంగా జీవిస్తున్నారు. ఈనాడు ఈ వృత్తులు ... [illegible]

ప్రాధాన్య మివ్వవలసినదిగా తీర్మానించడమైనది

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల నియామకం విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వ శాఖలలో తప్పనిసరిగా వెనుకబడినజాతుల వారికి, హరిజనులకు ప్రాతినిధ్యమివ్వవలసిందిగా కోరుతూ తీర్మానించడమైనది

మద్యనిషేధాన్ని రద్దుచేసి నిరుద్యోగులైన మాజీ గీతపనివారికి వృత్తి కల్పించవలసిందిగా కృష్ణాజిల్లాలో సాగిస్తున్న సత్యాగ్రహోద్యమంపట్ల సానుభూతిని తెలియజేశారు

రాబోవు కమిషన్‌కు నివేదికను తయారుచేసి సమర్పించుటకుగాను శ్రీయుతులు ... రామిరెడ్డి, కొరగంజి ...య్య, పాతూరు ఆర్. రమణ, పాతూరు చింతగంటి మోసెస్ ఆత్తిలి వెంకట్రావుగార్లతో ఒక ఉపసంఘం నియమిస్తూ తీర్మానించడమైనది

[illegible]

పీచుపరిశ్రమకు రవాణా సౌకర్యాలు

ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి విజ్ఞాపన

ఇచ్ఛాపురం, జూన్ 2—డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి ఇటీవల ఇక్కడ జరిగిన సభలో పట్టణ కాంగ్రెసు తరపున జనాబ్ సా(?)బుద్దీన్, తాలూకా కాంగ్రెస్ తరపున శ్రీ జగన్నాధంగార్లు మెమొరాండములు సమర్పించారు వాటిలో వారు దిగువ విషయాలు తెలియజేశారు

"బాహుదా నదిపై వంతెన నిర్మించాలి, మెజిస్ట్రేటు కోర్టు తిరిగి స్థాపించాలి వైద్యశాలను అభివృద్ధి చెయ్యాలి, నీటి సరఫరా ప్రణాళికను మంజూరు చెయ్యాలి. కొబ్బరి పరిశ్రమ కేంద్రమగు ఉద్దానంలో సహకార సంఘాలు నెలకొల్పాలి, కొబ్బరి పీచు, త్రాడు మున్నగు వస్తువుల ఎగుమతికి రవాణా సౌకర్యాలు, వాగన్‌లు ఏర్పాటు చెయ్యాలి."

శ్రీకాకుళం జిల్లాలో సుమారు 95 లక్షల రూపాయల ఖర్చుతో నాలుగు ప్రాజెక్టులు ఇటీవలనే ప్రారంభింపబడినవని, వంశధార, బాహుదా ప్రాజెక్టులను గూర్చి గట్టి వాగ్దానం చేయలేనని, సాధ్యమైనంతమేరకు తోడ్పడగలనని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు వంశధార ప్రాజెక్టును గూర్చి ఒరిస్సా ప్రభుత్వంతో చర్చించదలచినట్లు తెలియజేశారు

కృషిక్ లోక్‌పార్టీ కార్యకర్త శ్రీ రంగబాబుగారు కృతజ్ఞత తెలుపుతూ, వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో, కమ్యూనిటీప్రాజెక్టు, జాతీయ విస్తరణ కార్యక్రమాలను ప్రవేశపెట్టినందుకు హర్షం వెలిబుచ్చారు.

పిమ్మట మంత్రి కటకం వెళ్ళారు ఇంతకుముందు బరంపురంనుంచి ఆంధ్రసోదరులు వచ్చి మంత్రిని కలుసుకొని తమ కష్టనిష్ఠురాలు తెలియజేశారు.

ఏజెన్సీ అభివృద్ధికి సహాయం

గవర్నర్‌కు శ్రీ కోదండ రామయ్యగారి విజ్ఞప్తి

భద్రాచలం జూన్ 1—శ్రీ వుసూలూరు కోదండ రామయ్య (అఖిలభారత షెడ్యూల్డు ఏజెన్సీల సంఘాధ్యక్షులు) గారు ఇలా వ్రాస్తున్నారు:—

ఇటీవల నేను గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేదిని వాల్తేరులో కలుసుకొని ఏజెన్సీ అభివృద్ధి సమస్యను గురించి తెలియజేశాను ఆ సందర్భంలో ఆయన ఇలా అన్నారు; "లోగడమీరు సూచనలుచేసిన పిమ్మట నాసిధి నుంచి భద్రాలం, నూగురు తాలూకాలకు చాలా ధనంకాలనీలకు మంజూరు చేశానుకోలవరం ... సహాయం అవసరంలేదని జిల్లా అధికార్లవద్దనుంచి. వార్తవచ్చిందున అచ్చట కాలనీల ప్రయత్నం జరగలేదు బట్టలు విరివిగా పంచకంచేసే నిమిత్తం కలెక్టర్లకు సంఘాలు ఇంకా చేతనైన సహాయం చేద్దామని కుతూహలంగా వున్నది భద్రాచలం ... కూడా వున్నది. అచ్చటి ఎండలు తలుచుకుంటేనే భయంగావుంది అక్టోబరు మాసంలో ప్రయాణం అనుకూలంగా వుంటుందని అనుకుంటున్నాను"

"మీ అధికార కాలంలో మా ఏజెన్సీ అభివృద్ధి చెందాలని కోరగా—"మా శక్తికొలది అభివృద్ధికి ప్రయత్నం చేయగలమని చెప్పారు."

ఆంధ్రా యూనివర్సిటీ

యం. యస్ సి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 7—గత మార్చి, ఏప్రిల్ మాసాలలో జరిగిన ఈ కింది పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ప్రకటిస్తున్నాము.

అప్లయిడ్ ఫిజిక్స్‌లో యం. యస్. సి. డిగ్రీ పరీక్ష-ఫైనల్

ఫస్ట్ క్లాసు—591, 592, 595, 596, 597, 599, 601, 602, 603.

సెకండ్ క్లాసు—588, 589, 593, 594

బి. ఎ. (ఆనర్స్) డిగ్రీ II పార్టు II బ్రాంచి ఫిలాసఫీ

ఫస్టు క్లాసు—లేరు

సెకండ్ క్లాసు—147, 148.

థర్డ్ క్లాసు—150 మాత్రమే.

తెలుగునాడు

గుంతకల్లు హరిజన బాలికల వసతిగృహం కమిటీ సమావేశం శ్రీ సి ఆరుణాచలంగారి ఇంటియందు శ్రీ అరుణాచలంగారి అధ్యక్షతన జరిగింది హాస్టలు అభివృద్ధికిగాను ప్రజలవద్దనుండి విరాళాలు వసూలుచేసే విషయం ఏకగ్రీవంగా ఆమోదించారు హాస్టలులో ప్రస్తుతమున్న బాలికలు కాక అదనంగా నలుగురిని చేర్చుకొనుటకు తీర్మానించారు హాస్టలు కమిటీకి శ్రీ డబ్బు రామారావుగారు కార్యదర్శిగా వుండుటకుగాను మునిసిపాలిటీ కమిషనును ఎన్నికను కోరుటకుగాను ఇద్దరు గౌరవ సభ్యులను రాయబారం పంపాలని తీర్మానించారు

తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు ఏర్పాటుచేసినందుకు ఆంధ్ర శాసనసభకు కృతజ్ఞత తెలుపుతూ మే 31 వ తేదీన జరిగిన తిరుపతి ఫోరం సమావేశంలో తీర్మానించారు ప్రారంభంనుంచి ఎఫిలియేటింగ్ యూనివర్సిటీ ఏర్పాటుచెయ్యనందుకు అసంతృప్తి తెలియజేశారు రాయలసీమ కళాశాలను ఈ రెండు సంవత్సరాలకు మరొక యూనివర్సిటీకి ఎఫ్లిలియేట్ చేసి విద్యార్థులకు ప్రయాస కలిగించక మద్రాసు విశ్వవిద్యాలయంలోనే వుంచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు సభకు శ్రీ వి యస్. వెంకటనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ బలరామరెడ్డిగారు వందన సమర్పణచేశారు.

• • •

శ్రీమత్ రామానుజ సిద్ధాంత సభ్ సంప్రదాయసభ ప్రథమ వార్షికోత్సవం, నమ్మాళ్వార్ దేవాలయంలో జరిగినది. శ్రీ చిన్న జియ్యంగార్లు సభకు అధ్యక్షత వహించారు కార్యదర్శి శ్రీ టి ఏ. పి. శ్రీనివాసాచార్యులుగారు నివేదిక చదివారు. కాంచీపురం శ్రీ ప్రతివాది భయంకరం అణ్ణంగరాచార్యులు స్వామిగారు వైష్ణవ సంప్రదాయాన్ని గూర్చి ఉపన్యసించారు.

పొన్నూరు పొన్నూరు పంచాయతీ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను కర్నూలుజిల్లా కొనగి పప్పుగేరు పంచాయతీకి బదిలీ చేసిన సందర్భంలో పొన్నూరు పంచాయతీ బోర్డువారు బోర్డు ఆఫీసులో బోర్డు అధ్యక్షుడు శ్రీ అధరాపురపు శేషగిరిరావుగారి అధ్యక్షతన సమావేశమై ఆయనను అభినందిస్తూ తీర్మానం చేశారు. ఆర్థికశాఖామాత్యులు శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు జూన్ నెల రెండవ వారంలో యిచ్చటికి రానున్న సందర్భాన ఆయనకు పౌర సన్మానం చెయ్యడానికి ఏకగ్రీవంగా మరొక తీర్మానం చేశారు.

బాపట్ల బాపట్ల మారుతీ భజన సమాజం వారు జరిపిన శ్రీ సువర్చల హనుమజ్జయంత్యుత్సవాలు ఇటీవల నాలుగు రోజులు వైభవంగా జరిగినవి. నగర సంకీర్తనం, మంత్రజపం, నామ సంకీర్తనం, కథా సంకీర్తనం, సూర్య నమస్కారాలు, భగవద్ గీతా పారాయణం సామాజికులచే సమష్టిగ జరుపబడినవి వివిధ ప్రాంతాలనుంచి గాయకులు, హరి కథా ప్రావీణ్యులు, ఉపన్యాసకులు ఉత్సవాలలో పాల్గొన్నారు.

* • *

బాపట్ల జాతీయ హిందీ పాఠశాలవారు జూన్ నెల 1 వ తేదీనుండి పగటిపూట, రాత్రులయందు హిందీ తరగతుల నడుపుటకు ఏర్పాటు చేశారు. లోగడ రాత్రులయందే హిందీ ప్రబోధం చేసేవారు

తాడేపల్లిగూడెం పత్రికా విలేకరులు గాక అన్యులు పంపువార్తలను సంపాదకశాఖవారు ప్రకటించుచుండుటకు అయిష్టత తెలుపుతూ స్థానిక పత్రికా విలేకరుల సంఘ సమావేశంలో ఒక తీర్మానం గావింపబడినది పశ్చిమ గోదావరి జిల్లా పత్రికా విలేకరుల మహాసభ జులై నెలలో జరుపుటకు కూడా నిశ్చయింపబడింది. శ్రీ గజపతి రాయవర్మ అధ్యక్షులుగాను; శ్రీయుతులు డి రామకృష్ణారావు, కోటికృష్ణారావుగార్లు కార్యదర్శులుగాను, శ్రీ వై.యసి. యన్.మూర్తిగారు కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు తాత్కాలిక కమిటీపై కార్యక్రమం జరుపుటకు ఏర్పాటు గావించబడింది

గూడూరు స్థానిక ప్రజలు ప్రస్తుత మైకా వ్యాపారదుస్థితికి గురిఅయి వున్నందున 1 వ తేదీ నుండి విధించవలసియున్న ... ఎన్నును ఒక సంవత్సరంవరకు వాయిదా వేయవలసిందిగా శ్రీ మూరిశెట్టి కృష్ణయ్యగారు. తదితర కౌన్సిలర్లు ప్రతిపాదించిన తీర్మానం గూడూరు మున్సిపల్ కౌన్సిల్ వారు ఆమోదించారు ఈ విషయమై స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ వద్దకు, ప్రభుత్వ ... ల వద్దకున్నూ రాయబారం వెళ్ళడానికి శ్రీయుతులు పనుపులేటి శిద్ధయ్య నాయుడుగారు (మున్సిపల్ చెయిర్మన్), పూడి వీరరాఘవయ్యగారు (వైస్ చెయిర్మన్), మూరిశెట్టి కృష్ణయ్య (కౌన్సిలర్) నియమింపబడ్డారు

ద్రాక్షారామ ప్లానింగ్‌శాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు, కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ మాగంటి బాపినీడుగారితోను, మాజీ మంత్రి శ్రీ వి కూర్మయ్యగారితోను కలిసి ద్రాక్షారామ చేరువలో నున్న తోటపేట వచ్చి, పి ఆర్. దళాకాల సంఘ సేవా సమితి వారి సాంఘిక సేవవిద్యా కేంద్రాన్ని దర్శించారు మంత్రిని, ఇతర ప్రముఖులను విద్యార్థి నాయకుడు శ్రీ వై వెంకటరత్నం, సంఘ సభ్యులు శ్రీయుతులు ఎస్ వి రావు, వి వి యస్ రావు, జె వి ఆర్ మూర్తిగార్లు పుష్పమాలాలంకృతులను చేశారు సాంఘిక విద్యాప్రచారకులు శ్రీ ఆర్జయ్యగారు శర్మగారు కార్యక్రమంలో పాల్గొన్నారు సమితి ... [illegible] ... చేశారు.

రాజమండ్రి ఇక్కడ కేంద్ర పొగాకు పరిశోధనాలయంలో స్టాటిస్టీషియన్‌గా పని చేస్తున్న శ్రీ వేముల నారాయణమూర్తిగారికి అమెరికన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌వారు స్కాలర్‌షిప్ నిచ్చి అమెరికా పంపుతున్న సందర్భంలో నిన్న పొగాకుపరిశోధనాలయం డైరెక్టరు, అధికారులు, సిబ్బంది ఆయన గౌరవార్థం తేనీటివిందుచేసి ఘనమైన వీడ్కోలు నిచ్చారు. శ్రీ నారాయణమూర్తిగారు ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టభద్రులు కొంతకాలం బొంబాయి విశ్వవిద్యాలయమున అధ్యాపకులుగా పనిచేసి ప్రస్తుతం యిక్కడ పొగాకు పరిశోధనాలయంలో స్టాటిస్టిక్సు శాఖాధిపతిగా నున్నారు.

మంగళగిరి ఈ పట్టణంలో కల్యాణి పుష్కరిణి సమీపంలో 4 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు రజకుల ఇండ్లు 2. పద్మశాలి వర్తకుల యిల్లు 1 ఒకటి కాలిపోయినవి. నీటి ఎద్దడి వున్నా, పడగాడ్పు విపరీతంగా కొట్టుతున్నా ప్రజలు మంటలు చాలావరకు ఆర్పగలిగారు గుంటూరు నుంచి ఫైర్ ఇంజను వచ్చి మంటలు నార్పింది దాదాపు రు 5000/-లు నష్టంకలిగినట్లు చెప్పారు. పంచాయతీ నీటిలారీలు చుట్టుపట్లవారికి నీరు సప్లయి చేసినవి.

యలమంచిలి యలమంచిలి తాలూకా హెల్తు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూవున్న శ్రీ అయల సోమయాజుల కామేశ్వరరావుగారు పోలవరం రేంజికి బదిలీఅయిన సందర్భంలో ఆయన గౌరవార్థం వారికివి. వారి స్థానే అక్కడనుండి యిచ్చటికి బదిలీ అయిన శ్రీ గంటి నరసింహమూర్తిగారికి పంచాయతీ బోర్డువారు అల్పాహారవిందు చేశారు

• • •

శ్రీరామనవమి భక్తసమాజంవారు శ్రీ సుంకర అప్పలస్వామిగారి యాజమాన్యాన 2 వేల మంది బీదలకు అన్నదానం చేశారు. ఇందుకుగాను ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయులును, డిప్యూటీ స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి జె రాజుగారును తోడ్పడినారు.

బెజవాడలో 20 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్ సంస్థాపన

ప్రభుత్వం సంకల్పించినట్లు డాక్టర్ కేస్కర్ ప్రకటన

అహమ్మదాబాద్‌లో కొత్త ట్రాన్స్‌మిటర్‌కు ప్రారంభోత్సవం

అహమ్మదాబాదు, జూన్ 6—

ఇక్కడకు 16 మైళ్ళ దూరంలో బరేజా వద్ద నెలకొల్పబడ్డ 50 కిలోవాట్ల మీడియం-వేవ్ ట్రాన్స్‌మిటర్ స్టేషన్‌కు ఇండియా బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి డాక్టర్ బి. వి. కేస్కర్ నేడు ప్రారంభోత్సవం చేశారు. విజయవాడ, హైదరాబాద్, మద్రాస్ మున్నగు కొన్ని పట్టణాలలో 20 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లను ప్రభుత్వం నెలకొల్పదలచిందని ఆయన ఈ సందర్భంలో ప్రకటించారు.

ప్రస్తుతం అహమ్మదాబాద్, బరోడాలలో వున్న ట్రాన్స్‌మిటర్ల ప్రసారశక్తి చాలా తక్కువ వాటిస్థానే ఈ కొత్త హైపవర్ మీడియమ్—వేవ్ ట్రాన్స్‌మిటర్ నెలకొల్పబడింది

డాక్టర్ కేస్కర్ ఇలా అన్నారు —

"జాతీయ పునరుజ్జీవనానికి బ్రాడ్‌కాస్టింగ్ కూడా పూర్తిగా దోహదమివ్వాలి పంచవర్ష ప్రణాళికలో బ్రాడ్‌కాస్టింగ్‌కు సంబంధించినంతవరకు దేశంలో పెక్కు ప్రసార కేంద్రాలను నెలకొల్పాలని ఉపలక్షించబడింది ఈ ప్రణాళిక ప్రకారం దేశంలో యిటువంటి 50 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లను ఆరింటిని నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించింది

"ఆర్థికమాంద్యం మూలంగాను, డబ్బు కొరతవల్లను 1950 లో దిగుమతి చేసికోబడ్డ ట్రాన్స్‌మిటర్లను నెలకొల్పడానికి వీలులేకపోయింది. వాటిని గిడ్డంగులలోనే వుంచేశారు ఎంతో వొత్తిడి చేసిన పిమ్మట కలకత్తాలో ఒక ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పే నిమిత్తం డబ్బు మంజూరు చెయ్యడానికి ఆర్థికశాఖ సమ్మతించింది దీనితర్వాత ఈ ఏడు మార్చిలో బొంబాయిలో ఒక ట్రాన్స్‌మిటర్ నెలకొల్పబడింది. నేడు నెలకొల్పబడ్డ ఈ హైపవర్ మీడియమ్-వేవ్ ట్రాన్స్‌మిటర్ మూడవదన్నమాట. ఈ ఏడే జలంధర్, బెంగుళూరు, లక్నోలలో ఇటువంటి ట్రాన్స్‌మిటర్లను మరి మూడింటిని నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించింది

"ఈ 50 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లుకాక, ఇండోర్, జయపూర్, పాటియాలా, మద్రాస్, హైదరాబాద్, విజయవాడ, తిరువేంద్రం, ఢిల్లీలలో 20 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లను, కటక్‌లో 10 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను, పూనాలో అయిదు కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించింది."

మీడియమ్-వేవ్ ట్రాన్స్‌మిటర్‌లనే ఏల నెలకొల్పుతున్నదీ వివరిస్తూ ఆయన యిలా అన్నారు

"షార్ట్-వేవ్ ప్రసారంవలె ఎక్కువ దూరం వినబడకపోయినా, మీడియమ్-వేవ్ ప్రసారం అంతకంటె ఎక్కువ స్పష్టంగా, నిలకడగా వినబడుతుందని రేడియో ప్రవీణులు అనుభవాన్నిబట్టి చెబుతున్నారు అన్నిటికంటె ముఖ్యమైన విషయం మీడియమ్-వేవ్ కార్యక్రమాలను తక్కువ ఖరీదుకల మామూలు రేడియో సెట్లద్వారా కూడా వినవచ్చు. ఎక్కువమంది ప్రజలు రేడియో సెట్లు కొనేటట్లు ప్రోత్సహించాలంటే వాటి ఖర్చు తగ్గించాలి; మీడియమ్-వేవ్ కార్యక్రమాలకు మాత్రమే పనికివచ్చే రేడియోలే అన్నిటికంటె చౌక.

"అయితే మొత్తం దేశానికి ప్రసారం కావలసివున్న కార్యక్రమాల నిమిత్తం విదేశాలలోనివారికి ప్రసారం కావలసివున్న కార్యక్రమాల నిమిత్తం కొన్ని శక్తివంతమైన షార్ట్-వేవ్ కేంద్రాలు కూడా నెలకొల్పబడుతున్నాయి.

"క్రొత్తగా నెలకొల్పబడ్డ అహమ్మదాబాద్ కేంద్రంవల్ల ఇండియాలోని యితర ప్రాంతాలవారు గుజరాత్, సౌరాష్ట్రాల సంస్కృతిని గురించి తెలిసికోడానికి వీలు కలుగుతుంది.

"ఆలిండియా రేడియో ఇంజనీర్లు చాలా ప్రావీణ్యంతో ఎంతో కష్టపడి ఈ క్రొత్త స్టేషన్లు నెలకొల్పారు విదేశాలలోని ఇంజనీర్లకు మన దేశంలోని ప్రవీణులు, ఇంజనీర్లు ఎంతమాత్రం తీసిపోరు విదేశాలనుంచి ఈ విషయంలో మనం ఎట్టి సహాయం పొందవలసిన అవసరం లేకపోవడం మనకు గర్వకారణం"

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన ఇండియా ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎమ్. సి షా మాట్లాడుతూ యిలా అన్నారు

"రేడియో కార్యక్రమాలు ఎక్కువ గ్రామాల వారికి అందుబాటులో వుండేటట్లు చేసే నిమిత్తమే దేశంలోని వివిధ ప్రాంతాలలో హైపవర్ మీడియం-వేవ్ స్టేషన్లు ఎక్కువగా నెలకొల్పబడుతున్నా తక్కువధర రేడియోలు కొనుక్కోగల ఎక్కువమందికి అవకాశం కలుగుతుంది మన దేశంలో వినియోగించబడే రేడియో సెట్లలో అధికభాగం మన దేశంలోనే తయారయ్యే రోజు ఎంతో దూరంలో లేదని ఆశిస్తున్నాను.

"డాక్టర్ కేస్కర్ నిర్విరామ కృషి వల్లనే పంచవర్ష ప్రణాళికలో బ్రాడ్‌కాస్టింగ్ శాఖకు సంబంధించినంతవరకు యింతకృషి జరిగింది.

ఇదివరకు అహమ్మదాబాదు రేడియో కార్యక్రమాలు 5,400 చతురపు మైళ్ళ ప్రాంతానికి మాత్రమే వినబడేవి 14 లక్షల రూపాయలతో ఇప్పుడు నెలకొల్పబడ్డ ఈ కొత్త స్టేషన్ కార్యక్రమాలు 40,000 చతురపు మైళ్ళ ప్రాంతానికి వినబడతవి.

బొంబాయి, జూన్ 5—నిన్న బొంబాయిలో రైలు ప్రమాదం సంభవించినచోట ఆ పట్టాలన్ని బాగుచేయడానికి నేడు అనేక క్రేన్‌లు పనిచేస్తున్నవి విక్టోరియా టెర్మినస్‌కు 8 మైళ్ళ దూరంలో లోకల్ ట్రెయిన్‌కు ఈ ప్రమాదం సంభవించిన సంగతి పాఠకులకు విదితమే

నేటి సాయంత్రానికే రైలుమార్గాన్ని బాగుచేయడం పూర్తి అవుతుందని రైల్వే అధికారులు అంటున్నారు

నేటి ఉదయం కూడా ఎలెక్ట్రిసిటీ నిలిచిపోయినందున రెండుగంటలసేపు లోకల్ రైళ్ళు నడువలేదు

"ఉస్మానియా" భవిష్యత్తు

రాష్ట్ర పునర్నిర్మాణం తుది రూపం దాల్చేవరకు సమస్యను వాయిదా వేయాలని సూచన

సెనెట్, అకడెమిక్ కౌన్సిలు సంయుక్త సమావేశంలో తీర్మానం

హైదరాబాద్, జూన్ 7—

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకొని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చాలనే ఆలోచనను రాష్ట్ర పునర్నిర్మాణాన్ని గురించి తుది నిర్ణయాలు జరిగేవరకు వాయిదా వేయాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ, నేడిక్కడ జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనెట్, అకెడెమిక్ కౌన్సిల్‌ల ప్రత్యేక సంయుక్త సమావేశంలో తీర్మానించబడింది.

తీర్మానానికి అనుకూలంగా 32 వోట్లు ప్రతికూలంగా 29 వోట్లు వచ్చాయి, మొత్తం 123 మంది సెనెట్, అకెడెమిక్ కౌన్సిల్‌సభ్యులలో 82 మంది హాజరయ్యారు 21 మంది తటస్థంగా వున్నారు. వోటింగు బహిరంగంగా జరిగింది.

రాష్ట్రంలోని మహారాష్ట్రులకు, కన్నడులకు కలిగిన విశ్వ విద్యాలయ విద్యా శిక్షణావకాశం భగ్నంకాకూడదని తీర్మానంలో వాయిదాకు కారణం తెలుపబడింది.

కార్మిక శాఖామంత్రి డాక్టర్ మేల్కోటే తీర్మానాన్ని బలపరచగా, స్పీకరు శ్రీ కాశీనాథ్‌రావు వైద్య ప్రతికూలంగావోటు చేశారు.

ఆంధ్ర మహాసభ వరంగల్‌జిల్లా కమిటీ సమావేశం

వరంగల్. జూన్ 3—ఆంధ్ర మహాసభ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం మే 31 వ తేదీన శ్రీ రావిళ్ళ జానకిరామయ్యగారి అధ్యక్షతన ఖమ్మంలో శ్రీ చిర్రావూరి లక్ష్మీనర్సయ్యగారి ఇంట్లో సమావేశమైనది శ్రీ రావిళ్ళ జానకిరామయ్యగారు, శ్రీ పట్టికొండ నాగేశ్వరరావుగారు, శ్రీ కె యల్ నరసింహారావు (యం యల్. ఏ)గారు, శ్రీ జి రాఘవయ్యగారు, శ్రీ పెండ్యాల రాఘవరావు (ఎం పి.)గారు, శ్రీ చిర్రావూరి లక్ష్మీనర్సయ్య (ఖమ్మం మున్సిపల్ చెయిర్మన్) గారు మొదలగువారు హాజరయ్యారు ప్రత్యేకాహ్వానంపై క్రిందివారు కూడా హాజరయ్యారు. శ్రీ కొనిదెన సత్యనారాయణగారు, శ్రీ కర్నాటి కృష్ణయ్య (యం యల్. ఏ) గారు, శ్రీ మంచికంటి రామకృష్ణారావు (తెలంగాణ కిసాన్ సభ సహాయ కార్యదర్శి) గారు, శ్రీ వీరమాచినేని ప్రసాదరావు (య పి) గారు మున్నగువారు ప్రసంగించారు.

తిరువాన్‌కూర్-కొచ్చిన్ యూనియన్‌లో 19 వ దినపత్రిక

క్విలన్, జూన్ 7—ఈ పట్టణంలో నాల్గవ మళయాళ దినపత్రిక "దినమణికి" నేడు ప్రారంభోత్సవం జరిగింది

ఈ పత్రికకు వెనుక రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగాను, అసెంబ్లీ సభ్యుడుగాను పని చేసిన శ్రీ శంకర్ మేనేజింగ్ ఎడిటర్.

ఈ కొత్త దినపత్రికతో సహా 9,15? చదరపు మైళ్ళ విస్తీర్ణం, 93 లక్షల జనాభా కలిగి వున్న తిరువాన్‌కూర్-కొచ్చిన్ యూనియన్‌లో 19 దినపత్రికలు ... [illegible] ... ఇందులో 18 దినపత్రికలు మళయాళ పత్రికలు పోగా ఒకటి తమిళ దినపత్రిక.

తాంబరం శానిటోరియం రైల్వేస్టేషన్

శ్రీ గిరిగారిచే ప్రారంభోత్సవం

మద్రాసు, జూన్ 6—మద్రాసు బీచ్-తాంబరమ్ లైనుమీద క్రోమ్‌పేట-తాంబరం స్టేషన్‌ల మధ్య 'శానిటోరియమ్'కు వెళ్ళే రోగులకు, ప్రేక్షకులకు ప్రయాణ సౌకర్యం కల్పించడానికి కొత్తగా నిర్మించబడిన ఒక రైల్వే స్టేషన్‌కు యూనియన్ కార్మికమంత్రి శ్రీ వి వి గిరిగారు నేటిరాత్రి ప్రారంభోత్సవం జరిపారు.

ఈ కొత్త రైల్వేస్టేషన్ పేరు—'తాంబరం శానిటోరియమ్'.

తాంబరంనుంచి నేటి సాయంత్రం 6-57 గంటలకు తొలిసారిగా ఈ కొత్త స్టేషన్‌కు వచ్చిన ఒక బండి కొంతసేపు ఆగిన తర్వాత ఆ స్టేషన్‌నుంచి మొట్టమొదటిసారిగా ప్రయాణీకులను తీసుకొని వెళ్ళింది. వారిలో యూనియన్ కార్మిక మంత్రి, దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ మిస్టర్ టి ఏ జోసఫ్, శానిటోరియమ్ సూపరింటెండెంటు డాక్టర్ కె ఎస్ రావుగార్లు వున్నారు ఎలుపురు ప్రముఖ ప్రేక్షకులు తోరణాలతో అలంకరించబడిన ట్రెయిన్‌లో కొత్త స్టేషన్‌నుంచి క్రోమ్‌పేట దాకా ప్రయాణం చేశారు

శ్రీ డి అప్పారావుగారి స్వాగత వచనములతో నూతన రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం మొదలైంది శ్రీ అప్పారావుగారే ఈ స్టేషన్ స్థాపనకు కారకులు. దానిని స్థాపించడంలో ఎదురైన చిక్కుల గురించి ఆయన వివరించారు

మేజర్ రావుగారు మాట్లాడుతూ, 'స్టేట్ ఎంప్లాయీస్ ఇన్సూరెన్సు స్కీము'ను ప్రవేశపెట్టిన యూనియన్ కార్మిక మంత్రి శ్రీ గిరిగారిని ప్రశంసించారు ఆగ్నేయ ఆసియా దేశాలలోనే అటువంటి సంస్కరణ ఇంతకు పూర్వం ప్రవేశ పెట్టబడలేదని తాను భావిస్తున్నానని, శ్రీ గిరిగారు సర్వదా కష్టజీవుల స్నేహితునివలె వ్యవహరించారని మేజర్ రావుగారు తెలిపారు

శానిటోరియమ్ సూపరింటెండెంటు మేజర్ కె ఎస్ రావుగారు సభకు అధ్యక్షత వహించారు

ఈ కొత్త స్టేషన్ స్థాపనసభకై ... [illegible]

మేజర్ రావుగారు ప్రశంసించారు

దక్షిణ రైల్వే జనరల్-మేనేజర్ మిస్టర్ టి ఏ జోసఫ్‌గారు మాట్లాడుతూ, ఈ స్టేషన్ శ్రీ అప్పారావుగారి పట్టుదలకు చిహ్నంగా నెలకొల్పబడిందని తెలిపారు

యూనియన్ కార్మిక మంత్రి శ్రీ వి వి గిరిగారు కూడా శ్రీ అప్పారావుగారి కృషిని ప్రశంసించారు

శ్రీ గిరిగారు ... శానిటోరియమ్‌కు ... శ్రీ యం నరసింహం ... శ్రీ అప్పారావుగారు చేసిన కృషినిగూర్చి వందన సమర్పణ చేశారు.

వీరచక్రం పొందినవారికి అదనంగా రాష్ట్రాల బహుమతి

భూమిగాని, రొఖ్ఖంగాని ఇవ్వడానికి రాష్ట్రాల సమ్మతి

న్యూఢిల్లీ జూన్ 6—ధైర్యసాహసాలను ప్రదర్శించినందుకు భారతప్రభుత్వపు పరమవీరచక్ర, మహావీరచక్ర, వీరచక్ర-అనే పతకాలు పొందినవారికి ప్రత్యేకంగా భూమిగాని, రొఖ్ఖంగాని బహుమతి యివ్వాలనే కేంద్రప్రభుత్వంసూచనకు చాలవరకు రాష్ట్రప్రభుత్వాలన్నీ ఆమోదించాయి

ఈ మూడు పతకాల ఏర్పాటుచేసినప్పుడు వీటిని పొందినవారికి ప్రత్యేకపింఛను ఇవ్వాలని కూడా కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. స్వాతంత్ర్యానికి ముందున్నట్లుగానే, ఈ పతకాలు పొందినవారు ఏరాష్ట్రంవారైతే ఆరాష్ట్రప్రభుత్వాలుకూడా, వారి ధైర్యసాహసాలపట్ల గౌరవచిహ్నంగా భూమినిగాని, రొక్కమూమైన బహుమతిని గాని ఇవ్వడం ఉచితమని సూచించింది రాష్ట్రప్రభుత్వాలకు దీనికి అంగీకరించి, అవి ఇవ్వదలచిన గ్రాంటుల పరిమితిని తెలియజేశాయి ఇక ఒకటి రెండు రాష్ట్రప్రభుత్వాలు మాత్రమే జవాబు తెలుపవలసివుంది.

చెన్నరాష్ట్ర ప్రభుత్వం మూడు పతకాలు పొందినవారికి క్రమంగా 4,000, 2,000, 1,000రూపాయల రొఖ్ఖం బహూకరించాలని నిర్ణయించింది. కేరళ యూనియన్ ప్రభుత్వం 3,500 2,000 1,500 నిర్ణయించింది మైసూరు ప్రభుత్వం పరమవీరచక్రం పొందినవారికి 25 యకరాల మెట్టగాని, 10 యకరాల మాగాణిగాని, మహావీరచక్రం పొందినవారికి 12½ యకరాల మెట్టగాని, ఎనిమిది యకరాల మాగాణిగాని. వీరచక్రం పొందినవారికి ఎనిమిది యకరాల మెట్టగాని, రెండెకరాల మాగాణీగాని ఇవ్వడానికి నిర్ణయించింది. హైదరాబాద్ ప్రభుత్వం 5,000 రూపాయలు లేక 25 యకరాల భూమి, 15 యకరాల లేక 3,000 రూపాయలు,10 యకరాల లేక 2,000 రూపాయలు నిర్ణయించింది.

సాలిస్బరీ (దక్షిణ రొడీషియా), జూన్ 5—అధిక వేతనాలను కోరుతూ దక్షిణ రొడీషియన్ రైల్వేమెన్ ప్రారంభించిన సమ్మె నేడు ఉత్తర రొడీషియాకు కూడా వ్యాపించింది. దీని ప్రభావం దక్షిణాఫ్రికాపై కూడా కానవస్తున్నది. సాలిస్బరీ పోలీసులు నేడు ఇద్దరు సమ్మె నాయకులను అరెస్టుచేశారు.

కొండెవరం-ఇసుకపల్లి రోడ్డు

ప్లానింగ్ మంత్రిచే ప్రారంభోత్సవం

కొండెవరం, జూన్ 1—కమ్యూనిటీ ప్రాజెక్టు వారిచే నిర్మించబడుచున్న కొండెవరం-ఇసుకపల్లిరోడ్డుకు ప్లానింగు మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు మొన్న ప్రారంభోత్సవం చేశారు ఈ ఉత్సవానికి కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ మాగంటి బాపినీడు, అసిస్టెంటు ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ రామారావుగార్లు, హాజరైనారు.

ఆనాడే మంత్రి కొండెవరం పంచాయతి బోర్డువారు నూతనంగా నెలకొల్పిన రేడియోకు కూడా ప్రారంభోత్సవం జరిపారు.

కొండెవరం ప్రజలు మంత్రికి స్వాగతం యిచ్చి పూలమాలలతో గౌరవించారు.

కృష్ణ ఆనకట్ట రోడ్డుపై రాకపోకలు బంద్

మద్రాసు, జూన్ 5— విజయవాడవద్ద కృష్ణ ఆనకట్ట రోడ్డుమీద అన్ని రకాల రాకపోకలు నదిలో నీటి మట్టం హెచ్చడం మూలంగా జూన్ 4వ తేదీనుంచి బంది చేయబడ్డాయి ఏడాది చివరివరకు ఈ రోడ్డు మూసివేయబడివుంటుందని దక్షిణ భారత ఆటోమొబైల్ అసోసియేషన్ కార్యదర్శి ఇంకా ఇలా తెలియజేస్తున్నారు.

కొన్ని రోజులవరకు రోడ్డుపై రాకపోకలు పూర్తిగా సాగవు ప్రస్తుతం కృష్ణకు తగిలిన నీరు ఇటు కార్లు వెళ్ళడానికిగాని అటు పడవలు ఆడటానికిగాని వీలులేని విధంగావుంది. వచ్చే వారంలో పడవలు ఆడటానికి వీలుగా నీటి మట్టం పెరుగుతుందని ఆశించబడుతున్నది.

మోటార్ బండ్లవారు తమ రాకపోకల గురించి విజయవాడలోని ఆనకట్ట సూపరింటెండెంటుకు ముందుగా తెలియపరిస్తే పడవలు సిద్ధం చేయబడుతాయి. ప్రయివేట్ పడవలు కూడా వున్నాయి మోటారిస్టులు తమ కార్లను అటు ఇటూ రైల్వేవ్యాగన్ల ద్వారా కూడా చేర్చుకొనవచ్చు.

కృష్ణ నీటి మట్టం

జూన్ 5 వ తేదీకి కృష్ణానది నీటి మట్టం ఆనకట్టపై 3.8 అడుగులు వుంది ఇంకా 0.41 అడుగుల దాకా హెచ్చవచ్చునని సూచింపబడుతున్నది.



రేపటి గడియారం ఈ రోజునే!

ఉదాహరణకు, గడియారానికి కీ ఇవ్వడానికి గూడ జ్ఞాపకం లేకుండ ఆధునిక జీవితం మహావేగంగా పరుగెత్తుతున్నది! అందువల్లనే నేటి మానవుడు అందమైన 'శాండో ఆటోమటిక్' సెల్ఫు వైండింగ్ వాచీని కొనుక్కొని, ప్రతి ఉదయం కీ ఇవ్వవలసిన అవసరం లేకుండ మాత్రమే కాక, దానిని గురించి జ్ఞాపకం ఉంచుకొన అవసరం గూడ లేకుండ శ్రమను తగ్గించు కుంటున్నారు.

పై బొమ్మలో చూపిన నెం. 3013 'శాండో ఆటోమటిక్' మోడల్ చూడండి. అది అందమైన గడియారం దాని స్టెయిన్లెస్ స్టీల్ కేసులో హై-ప్రెసిషన్ ఆటోమటిక్ మూమెంట్ అమర్చబడి ఉన్నది. ఒక సెంటర్ సెకండ్ హాండ్, 17 జ్యూయల్సు, వాటర్‌ప్రూఫ్, షాక్‌ప్రూఫ్, ఆంటి మాగ్నెటిక్, యిన్ని విశిష్ట లక్షణాలతో ఖరీదు రు 207/- మాత్రమే

'శాండో ఆటోమటిక్' మోడల్ నెం 3023 (పైన చూపబడలేదు) 3013 మోడల్ కంటె కొంచెంచిన్నది ఇది లేడీ డాక్టర్లకు, నర్సులకు అనువైనది ఖరీదు రు 228/-లు ఒక్కొక్క మోడలులో రు 3/- అదనంగా చెల్లిస్తే రేడియం డయల్సులోగూడ దొరుకును

ఆధునికంగా వుండి

'SANDOW AUTOMATIC'

ఒక శాండో ఆటోమటిక్

సెల్ఫు వైండింగ్ వాచ్ కొనండి.

FAVRE-LEUBA & CO. LTD.

ఫేవర్‌లూబా అండ్ కో. లిమిటెడ్, బొంబాయి - కలకత్తా

పసిబిడ్డల మృదుచర్మానికి

మరింత రక్షణ అవసరం

కూటికురా సోప్ CUTICURA SOAP ముఖమల్‌వలె మున్నటైన పసిబిడ్డల చర్మం మనుపును కాపాడి, ఆరోగ్యకరంగా వుంచుతూ, ఉష్ణప్రదేశాలకు అవసరమైన చల్లదనం కలిగిస్తుంది.

554

కుటిక్యూరా సోప్

CUTICURA SOAP

క్రీడా లోకం

పిచ్చయ్యా మెమోరియల్ చెడుగుడు పోటీలు

మానికొండ జట్టు విజయం

తెనాలి, జూన్ 6—కొల్లూరు గ్రామంలో జరిగిన ఆంధ్రరాష్ట్రచెడుగుడు పోటీలు నిన్న సమాప్తి చెందినవి జి పి సి యం. టీము (మానికొండ) వారు కడపటి పోటీలో విజయం సాధించారు శివాజీ టీము (తక్కెళ్ళపాడు) వారు ద్వితీయులుగా వచ్చారు విన్నర్సు ఆరుగురికి ఆరు బంగారు ఉంగరములు ఒక పెద్ద వెండి కప్పు బహూకరించినారు ద్వితీయులుగా వచ్చినవారికి ఆరు వెండి కప్పులు ఇవ్వబడినవి కొల్లూరు హైస్కూలు హెడ్మాస్టరుగారు బహుమతులను సమర్పించారు (ఒ వి)

మెహరాలీ బృందం గెలుపు

రేపల్లె బాడ్మింటన్ టోర్నమెంట్సులో

రేపల్లె, జూన్ 5—రేపల్లె సరస్వతీ గ్రంథాలయ సంఘంవారి యాజమాన్యాన అయిదురోజులనుంచి జరుగుచున్న బ్యాడ్మింటన్ పోటీలలో జట్టుకు ఐదుగురు పాల్గొనేవాటిలో విన్నర్సుగావచ్చిన మొహరాలీ టీము (రేపల్లె) రన్నర్సు నేతాజీ టీము (రేపల్లె)లకు డబుల్సులో విన్నర్సుగా వచ్చిన నేతాజీ టీము బి (మంగళగిరి) రన్నర్సుగా వచ్చిన నేతాజీటీము ఎ. (రేపల్లె)లకు ప్రత్యేక ప్రతిభ చూపిన శ్రీ వి రజితేశ్వరరావుగారికి (అడవలదీవి) ఆంధ్రదేశ బాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభల సీతారామశాస్త్రిగారిచే రజతపాత్రలు నిన్న ఇక్కడ బహూకరింపబడినవి. (మ. వి)

స్థానిక ఆటలలో ఒలింపిక్ చిహ్నాలు

ఉపయోగంపై ఆంధ్రరాష్ట్ర సంఘం హెచ్చరిక

విజయవాడ, జూన్ 6—స్థానిక క్రీడోత్సవాల ప్రారంభోత్సవాలలో ఒలింపిక్ జ్యోతిని వెలిగించడం కపోతాలను ఎగురవేయడం వంటి ఒలింపిక్ సంప్రదాయాలు అనుసరించడం అంతర్జాతీయ, భారత ఒలింపిక్ సంస్థ నిబంధనలకు విరుద్ధమని ఆంధ్రదేశంలోని అన్ని క్రీడా సంఘాలూ స్పోర్ట్సు కమిటీలు గ్రహించవలెనని ఆంధ్ర ఒలింపిక్ సంఘ కార్యదర్శి శ్రీ జి ఎస్ రామచంద్రమూర్తిగారు ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు

హిర్జీ, జోన్సు

ప్రపంచ బిలియర్డ్సు పోటీలలో పాల్గొంటారట

సిడ్నీ, జూన్ 5—సెప్టెంబర్‌లో ఇక్కడ జరుగనున్న ప్రపంచ ఎమెచూర్ బిలియర్డ్సు ఛాంపియన్ షిప్ పోటీలలో ఇండియా ఆటగాండ్రు చంద్రాహిర్జీ, విల్సన్ జోన్సు పాల్గొంటారు

ఫ్రాంక్ ఎడ్వర్డ్సు (బ్రిటన్), జి రీస్ (దక్షిణాఫ్రికా), లెస్లీ డ్రీఫీల్డ్ (బ్రిటిషర్, ప్రపంచ ఛాంపియన్) మున్నగువారు కూడా పాల్గొననున్నారు.

ఇతర వార్తలు

ఒక మైలును మూడు నిమిషాల 59.4 సెకండులలో పరుగెత్తి చరిత్ర సృష్టించిన బ్రిటిష్ యువకుడు బానిస్టర్ ఐదవ తేదీన వైట్ సిటీ (లండన్)లో అరమైలు పరుగు పందెములో ప్రథముడుగా రాలేకపోయాడు స్టాన్‌స్లావ్ జంగ్‌విర్త్ అనే చెకొస్లోవేకియా ప్రవీణుడు అరమైలును ఒక నిమిషం 50.7 సెకండులలో పరుగెత్తి ప్రథముడుగా వచ్చాడు. బానిస్టర్ ఈయనకంటె రెండుగజాలు వెనుక బడ్డాడు.

ఇండియా డేవిస్‌కప్పు ఆటగాడు రామనాధన్‌కృష్ణన్ బ్రెసెల్సు లాన్ టెన్నిస్ టోర్నమెంట్సులో పాల్గొంటూ నాల్గవతేదీన గ్యిమారెస్ (బ్రెజిల్) ను 4-6, 6-2, 6-3 గేములతో ఓడించి సెమిఫైనల్‌కు వచ్చాడు ఐదవతేదీన సెమిఫైనల్‌లో ఎల్. మెయిన్ (కెనడా) శ్రీ ఆర్. కృష్ణన్‌ను 6-4, 6-2 గేములతో ఓడించాడు

జూన్ ఐదవతేదీన కార్డిఫ్ (ఇంగ్లండు)లో పాకిస్తాన్, గ్లామర్గన్ జట్లుకు మూడురోజుల క్రికెట్ పోటీ ప్రారంభమైంది. మొదటి రోజున పాకిస్తాన్ మొదటబ్యాటింగ్ ప్రారంభించి 277 పరుగులకు ఆల్ ఔట్ అయింది గ్లామర్గన్ ఒక వికెట్టు నష్టానికి 24 పరుగులు గావించింది.

జాతీయాదాయం నూటికి పదిపంతుల పెరుగుదల

పంచవర్ష ప్రణాళిక గడువు పూర్తి అయ్యేసరికి కలుగగల ఫలితం

న్యూఢిల్లీ, జూన్ 6—

తొలి పంచవర్ష ప్రణాళికలో ఉపలక్షించినవిధంగా ప్రణాళిక గడువు పూర్తి అయ్యేసరికి, కాలమాన పరిస్థితులు వ్యతిరేకంగా వుంటే తప్ప—ఇండియా జాతీయాదాయం నూటికి పదివంతులవరకు పెరగడంలో సందేహంలేదని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి. టి. కృష్ణమాచారి నేడు ఢిల్లీ రేడియోనుంచి చేసిన బ్రాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక యింతకంటె ఉదాత్తంగా వుండాలని, తత్సాధనకై యింతకంటె ఎక్కువ కృషి జరగాలని ఆయన పేర్కొన్నారు.

ఇది చాలా క్లిష్టమైన కార్యమేనని, అభివృద్ధి సాధన అనేది ఎప్పుడూ క్లిష్టంగానే వుంటుందని, జాగరితమైన, కృతనిశ్చయమైన జాతి సాధించలేనిదేమీ లేదని ఆయన వక్కాణించారు.

శ్రీ వి టి కృష్ణమాచారి యింకా యిలా అన్నారు.—

"పంచవర్ష ప్రణాళికను కేవలం కొన్ని పథకాల సముదాయంగామాత్రమే ఎరిగణించడానికి వీలులేదు నూతన జీవితం గడపడానికి భారతీయులు చేసేకృషిని అది ప్రతిఫలిస్తుంది నవసమాజాన్ని నిర్మించాలని నూతన దృక్పథం కలిగించడానికి మనం కృషి చేస్తున్నాం. పంచవర్ష ప్రణాళికలోని పథకాలను అమలు జరపడం అవసరమే అనుకోండి ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న కృషి తరచు సమీక్షించ బడుతూనే వున్నది. సాంకేతికంగా రంగంలోను పరిపాలనా రంగంలోను కూడా భావిప్రణాళికల అమలుకు పునాదులు వెయ్యాలని పంచవర్ష ప్రణాళిక ఉపలక్షిస్తున్నది

"పంచవర్షప్రణాళిక గడువులోని తొలి మూడు సంవత్సరాలలోను దాదాపు 945 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడినాయి మొదటి రెండు సంవత్సరాలలో అయిన ఖర్చు తక్కువైనా, మూడవ సంవత్సరంలో ఖర్చు కొంత ఎక్కువయింది. నాల్గవ సంవత్సరంలో కూడా ఎక్కువఖర్చుజరిగేసూచనలే కానవస్తున్నాయి తుది సంవత్సరంలో కూడా ఈ స్థాయినే ఖర్చు జరిగితే మొత్తం పంచవర్ష ప్రణాళికకు ఉద్దేశించబడ్డ 2,244 కోట్ల రూపాయల వ్యయం పూర్తి అవుతుంది.

"1952వ సంవత్సరాంతానికి రూపొందించబడ్డ ప్రణాళిక ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 2,069 రూపాయల ఖర్చుతో అభివృద్ధి ప్రణాళికలను రూపొందించవలసివున్నది. అసలు ప్రణాళిక చిత్తు ప్రతిలో దాదాపు 1800 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టాలని నిర్దేశించబడింది ఆ చిత్తు ప్రతిలో చేసిన మార్పుల మూలంగా 2,069 రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించబడింది అటుపిమ్మట, నిరుద్యోగాన్ని తగ్గించే పథకాల నిమిత్తం ప్రత్యేకంగా 175 కోట్లు ఖర్చు పెట్టాలని తీర్మానించబడింది దీంతో అంతా కలిపి 2,244 కోట్ల రూపాయలు ఖర్చు తేలుతుందన్న మాట ఇదంతా నెరవేరాలంటే శీఘ్రగతిని ఖర్చు జరగవలసివున్నది ఇంతడబ్బు ప్రభుత్వం ఖర్చుపెట్టడమంటే ఆర్థిక వ్యవస్థపై పెద్ద భారం పడవెయ్యడమన్నమాట ఇందుకు వలయుడబ్బు సేకరించుకోవడమేకాక, తగు సాధన సామగ్రిని, పరిపాలనా నిర్వాహకులను సాంకేతిక విషయ ప్రవీణులనుకూడా సిద్ధపరచుకోవలసి వున్నది"

తర్వాత ప్రణాళికలో వివిధ కార్యక్రమాల నిమిత్తం ఎంతెంత మొత్తం కేటాయించబడిందో వివరిస్తూ ఆయన యిలా అన్నారు —

"మొదటి మూడు సంవత్సరాల లోను మొత్తం ప్రణాళికలో ఉద్దేశించబడ్డ మొత్తంలో నూటికి దాదాపు 53 వంతుల వరకు ఖర్చు పెట్టబడింది విద్యుచ్ఛక్తి, యిరిగేషన్‌ల విషయంలో కూడా నూటికి 53 వంతుల వరకు ఖర్చు పెట్టబడింది. రవాణా, రహదారులకు నూటికి 48 వంతులు, పరిశ్రమలకు దాదాపు 22 వంతులు, సంఘసేవా కార్యక్రమాలకు 43 వంతులు, యితర కార్యకలాపాలనిమిత్తం 72 వంతులు ఖర్చు పెట్టబడింది.

"పంచవర్ష ప్రణాళిక అమలు ప్రారంభమైనప్పటినుంచీ దేశంలోని ఆర్థిక పరిస్థితి చక్కబడింది. వర్షాలు సరిగా పడడం కొంతవరకు కారణమైనా, దేశీయుల కృషి చాలావరకు కారణమని చెప్పవచ్చు. ఆహార పదార్థాల కొరత, ముడిపదార్థాల కొరత అంతరించిపోయినాయి తిండిగింజల విషయంలో పంచవర్ష ప్రణాళిక త్వరలోనే నిర్దిష్టమన్నది బియ్యం ఉత్పత్తి, గోధుమ ఉత్పత్తి, జనుం ఉత్పత్తి, పత్తి ఉత్పత్తి కూడా చాలా పెరిగినాయి పారిశ్రామికోత్పత్తి కూడా 1951 కంటె 1953 లో ఎక్కువ కావడాన్నిబట్టి మన ఆర్థిక స్థితిగతులు కొంతవరకు అభివృద్ధి చెందినట్టు ద్యోతకమౌతున్నది ఈ అభివృద్ధిని యితోధికంగా సాధించడ మెలాగనేదే యిప్పటి మన సమస్య. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు కూడా యిది అవసరం

"గడచిన మూడు సంవత్సరాలలోను పరిపాలనా సౌష్ఠవం పెంపొందించడానికి కూడా చాలా కృషి జరిగింది క్షేమోరాజ్య నిర్మాణానికి అవసరమయ్యే పరిపాలనా యంత్రాగాన్ని నిర్మించడానికి కృషి జరుగుతుంది అప్పుడే ప్రజల జీవన ప్రమాణం పెరిగి, సాంఘిక న్యాయం కలుగుతుంది. ప్రణాళిక అమలు తృప్తికరంగా సాగుతున్నది దాని లక్ష్యాలు తప్పక సిద్ధించగలవనే ఆశ కలుగుతున్నది."

జోధ్‌పూర్‌లో యమ పూజ

జోధ్‌పూర్, జూన్ 6—యముని ప్రసన్నునిచేయడానికి పిల్లలను మసూచికనుంచి, ఎండవడనుంచి రక్షించడానికి ప్రాచీన సంప్రదాయంప్రకారం నిన్న రాత్రి దాదాపు 50 మంది స్త్రీలు దివమొలతో కత్తులు, కర్రలు, జిరిసెలు తిప్పుతూ నగర మధ్యంనుంచి శివారులోనిశ్మశానానికి పూరేగింపు జరిపారు

దానిలో వారు "ఖేమ్‌కుశల్, హట్ మాయి మూసల్" (క్షేమం, కుశలం, మూసల్ మాతా తొలగిపో") అని మార్వాడీ భాషలో నినాదాలు చేశారు.

జోధ్‌పూర్‌లో వడగాడ్పులు ఎక్కువైనప్పటి నుంచి యమ పూజ అప్పుడప్పుడు జరుపబడుతున్నది.

పరిశ్రమలద్వారా దేశాభ్యుదయం

(4 వ పేజీ తరువాయి)

"చారిత్రకంగా కర్నూలు పట్టణానికి గల ప్రాధాన్యతను ఇదివరలో తాను తెలిసికొని ఒక అభిప్రాయానికి రావడం జరిగిందని, ఇప్పుడు పట్టణాన్ని స్వయంగా చూచిన తర్వాత దాని ప్రాధాన్యతనుగురించితనకుగల అభిప్రాయం దృఢపడినదన్నారు రాష్ట్రరాజధాని కావడంతో చారిత్రకంగా దాని ప్రాముఖ్యం ఇంకా పెరిగినదని కూడా చెప్పారు.

"కర్నూలుపౌరులు తనకు ఆదరంతో చేసిన సన్మానానికి అభినందనాలు తెలియజేశారు పట్టణానికి కొత్తగావచ్చినగౌరవానికితగినట్టుగా చేయడానికి సాగుతున్న ప్రయత్నాలను తాను గుర్తించానని రాష్ట్ర ప్రభుత్వం కూడా శ్రద్ధతో తగిన సదుపాయాలు చేస్తున్నదనే నమ్ముతున్నామన్నారు తుంగభద్రకు ఆనకట్ట ఏర్పాటును గురించి ఈ మధ్యను కేంద్ర డిప్యూటీ మంత్రి పరిశీలించి వెళ్లినట్లు తాను పత్రికలలో చదివానని అంటూ, ఆవంతెన నిర్మాణానికి ఒకచోటికంటె మరొకచోట ఎక్కువ ఖర్చు కాగల అవకాశాలు వున్నప్పుడు మాత్రమే ఈ విషయంలో తన జోక్యం వుంటుందన్నారు ఇతరతా వ్యవహారాలన్నీ సంతృప్తికరంగా వున్నప్పుడు పట్టణం పరిసరాలలోను, తుంగభద్ర వంతెన నిర్మాణానికి కొంత హెచ్చు ఖర్చు అయినప్పటికీ దానికి తాను వ్యతిరేకించనన్నారు అలాగే రేడియో స్టేషన్‌ను రాజధానిలో ఏర్పాటుచేయడం జరిగితే అందుకు తాను అడ్డురానన్నారు కూడా"

మెమొరాండాలు

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ గత రెండురోజులుగా ఇక్కడ వున్నప్పుడు సమర్పించబడిన దాదాపు ఇరవై మెమొరాండాలలోను ఆంధ్రరాష్ట్రంలోని అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలని ప్రధానంగా కోరడం జరిగింది.

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ వారి మెమొరాండంలో సిద్ధేశ్వరం ప్రాజెక్టును వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో అధికాహారోత్పత్తికాక కరువు నివారణ ప్రధాన లక్ష్యంగా వుంచుకొని ప్రాజెక్టుల ముందు వెనకలను నిర్ణయించాలని, అందులోను ఆంధ్రరాష్ట్రం ఆహార ధాన్యాలలో మిగులు రాష్ట్రమని ఈ మెమొరాండంలో పేర్కొన్నారు.

కర్నూలుజిల్లా లోకసేవక సంఘం కార్యదర్శి శ్రీ డి వి సుబ్బారావుగారు అనేక రాష్ట్రాలకు సంబంధించినదీ లోయప్రాజెక్టులను గురించి కేంద్రం తలపెట్టిన బిల్లు త్వరగా శాసనం చేయాలని, దానివల్ల ప్రాజెక్టులకు సంబంధించిన అనేక తగాదాలు సమసిపోగలవని వివరించారు.

శ్రీ యం. సుబ్బారెడ్డి (యం. యల్. ఏ) శ్రీ కె. వెంకటశెట్టి (యం ఎల్. ఏ) కడప-కర్నూలు కాల్వ రీమోడల్ పథకాన్ని విరమించాలని కోరారు. అందు కింద కేటాయించిన నిధితో సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే ప్రారంభింపజేయాలని సూచించారు శ్రీ జి మల్లయ్య(యం యల్ ఏ) గారు తుంగభద్ర ఎగువ కాల్వపథకాన్ని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని కోరారు.

రాయలసీమ ఆర్థిక అభివృద్ధి సంఘానికి చెందిన శ్రీ జి శివభాష్యంగారు వరదరాజ ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యతను కోరారు ఆంధ్ర ప్రజాపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ఎస్ నాగప్పగారు కర్నూలు తాలూకాలోని ఇదురూరు గ్రామంలో బంజరు సాగును గురించి వివరించారు. మరొక మెమొరాండంలో ఆంధ్ర హరిజన్ స్కూల్, హాస్టలుకు నగం మొత్తాన్ని కేంద్రం గ్రాంటుగా ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు

రాజధాని అభివృద్ధి సంఘంవారు తమ మెమొరాండంలో ఆంధ్రరాజధానిగా కర్నూలు పట్టణం అభివృద్ధికి కేంద్రం కనీసం 5 కోట్లు గ్రాంటుగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర వెనుకబడిన జాతులసంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. శంకరయ్యగారు రాష్ట్రంలో షెడ్యూల్ తరగతులు, జాతులపట్ల హెచ్చు శ్రద్ధ చూపుతూ ఇతర వెనుకబడిన జాతుల సౌకర్యాల సంగతిని విస్మరిస్తున్నారని తమ మెమొరాండంలో వివరించారు. వెనుకబడిన తరగతుల సంఘం నియమింపబడినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ ఈ తరగతుల సర్వతోముఖాభివృద్ధికి హెచ్చుసదుపాయాలు కావాలని కోరారు.

సాంఘిక సేవా సంస్థలు

నేటి ఉదయం రెడ్‌క్రాసు మెటర్నిటీ సెంటర్‌లో జరిగిన కర్నూలు సాంఘిక సేవా కార్యకర్తల సమావేశంలో కేంద్ర సాంఘిక సేవా సంస్థ చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఉపన్యసిస్తూ ఇండియాలోవలె అనేక సేవా సంస్థలు ఇంతగా ఆర్థిక సహాయాన్ని పొందడం మరే దేశంలోను జరగలేదన్నారు. కేంద్ర సంస్థనుంచి 777 సాంఘిక సేవా సంఘాలు ఆర్థిక సహాయాన్ని పొందినవని, ఇలా సహాయం చేయడానికి కేంద్రం నాలుగు కోట్లు కేటాయించినదని దానిలో వచ్చే రెండు సంవత్సరాలలోను ఖర్చుకు మూడున్నర కోట్ల మిగిలి వున్నదని అంటూ సాంఘిక సేవా సంస్థలు దేశంలో విద్యా వ్యాప్తికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు

వచ్చే పది సంవత్సరాలలో 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అక్షరాస్యతను కలిగించడం రాజ్యాంగ బాధ్యతగా వున్నదని, దానికిగాను 52 కోట్లు కేంద్రం ఖర్చు చేస్తున్నదని, ఈ కృషిలో అందరి సహకారం కావాలని కోరారు

దేశ్‌ముఖ్ దంపతులకు కడపలో పౌరసన్మానం

కడప, జూన్ 7—ఇండియా ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ సి డి. దేశ్‌ముఖ్, ఆయన సతీమణి, కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ నేడిచ్చటికి వచ్చిన సందర్భంలో వారికి స్థానిక మునిసిపల్ కౌన్సిల్‌వారు పౌరసన్మానం చేశారు

సన్మానపత్రంలో ఇలా తెలియజేశారు:

"పంచవర్ష ప్రణాళికవల్ల, నేషనల్ ప్లానింగ్ స్కీములవల్ల ఈ పట్టణ ప్రజలకు సహాయం చెయ్యడానికి మాకు శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నాము హరిజనకాలనీకో ఒక ప్రసూతి కేంద్రాన్ని నెలకొల్పడానికి, హైస్కూలును పునర్నిర్మించడానికి సంకల్పించాము

"మరిరెండేళ్ళకు ఈ స్కూలు స్థాపించబడి శతాబ్దమవుతుంది

"ఈ పట్టణానికి మంచినీటివసతివంటి కనీస సౌకర్యాలుసైతా లేవు ఈ విషయమై బహుకాలంగా ఆందోళన చెయ్యగా ఇటీవల 11 లక్షల 25 వేల ఖర్చుతో మోడిఫైడ్ నీటి సరఫరా ప్రణాళికను ఆంధ్రప్రభుత్వం ఆమోదించింది.

హరిజనుల క్షేమంపట్ల ప్రభుత్వోద్యోగుల అశ్రద్ధ

—మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం విమర్శ

ఇండోర్, జూన్ 7—

దేశంలో నిరుద్యోగానికి, దారిద్ర్యానికి పరిష్కారమార్గం భూములను న్యాయంగా పంచిపెట్టడం ఒక్కటేనని నేడు ఇండియా కమ్యూనికేషన్సు శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం ఉద్ఘాటించారు.

గ్రామాలలో సొంతభూములు లేని వారిలో భూమి కావాలనే కోరిక విపరీతంగా వున్నదని, ఆ కోరిక తీర్చబడకపోతే, అది ఒక విప్లవానికి దారితీయవచ్చునని శ్రీ జగ్‌జీవన్‌రాం హెచ్చరించారు.

ఇక్కడ చిమన్‌బాగ్ మైదానంలో జరిగిన మధ్యభారత్ హరిజన రైతుకూలీ సమ్మేళన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ పట్టణాలలోని ప్రజలు నిరుద్యోగమో అని గోలపెడుతూ వుంటారని, గ్రామసీమలలో ఎంత విపరీతమైన నిరుద్యోగం ప్రబలి వున్నదో ఎవరూ ఆలోచించరని, పట్టణాలలో కంటె పల్లెలలోనే అత్యధికమైన నిరుద్యోగం కలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు

గ్రామాలలో హరిజనులు, వెనుకబడ్డ జాతులు నిరుద్యోగానికి బాగా గురిఅయి వున్నారని చెబుతూ, నిరుద్యోగానికి, దారిద్ర్యానికితోడు పైగా సవర్ణుల పీడ ఒకటి హరిజనులకు కలదని శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు

హరిజనుల ముఖ్య సమస్యలలో దారిద్ర్యం ప్రధానమైందని అంటూ, వారిపట్ల హిందూ సమాజం వైఖరి మారనంతవరకు వారి యీ ఘోరసమస్య అలానే పీడిస్తూ వుండగలదని ఆయన అన్నారు.

అధికాహారోత్పత్తికి పెద్దపెద్ద మొత్తాలను ప్రభుత్వం ఖర్చు పెట్టినప్పటికీ ఫలితం కలుగకపోవడానికి కారణం గురించి చెపుతూ మంచి విత్తనాలను, ఎరువులను, నీటిని సరఫరా చేసినంతమాత్రం చేత లాభం వుండదని, భూమి తనదన్న సంతృప్తి వ్యవసాయదారుకు కలిగించవలసిన అవసరం వున్నదని ఆయన అన్నారు. సేద్యం చేసినవాడికి దాని ఫలితం దక్కుతుందో లేదో తెలియనప్పుడు ఇతర సౌకర్యాలెన్నివున్నా లాభం లేదన్నారు. సేద్యగానికి తిండి లేకపోవడం దేశానికే లజ్జాకరమన్నారు.

దేశంలో జమిందారీ, జాగిర్దారీ వ్యవస్థలు రద్దు చేయబడ్డప్పటికీ, భూస్వాములు మొదలైన బాంతుల స్వప్రయోజకులు వ్యవసాయ కూలీలను పీడిస్తున్నారని శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు.

హరిజనుల, వ్యవసాయ కూలీల జనసంఖ్య తగ్గినట్టు జనాభా లెక్కలు చూపుతున్నాయని, దీనివల్ల ఈ వ్యవసాయదారుల ఆర్థిక పరిస్థితి ఎంత ఘోరంగా వున్నదో స్పష్టమవుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆచార్య వినోబా భావే భూదానయజ్ఞం గురించి చెపుతూ, దేశ పరిస్థితిని ఆయన చక్కగా గ్రహించాడని, ధౌర్జన్య విప్లవం నుంచి దేశాన్ని కాపాడడానికి ఆయన ఉద్యమ సాఫల్యత తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు

తమ బాగుకోసం ఇతరులపై ఎక్కువగా ఆధారపడవద్దని హరిజనులకు ఆయనసలహా యిచ్చారు కష్టపడి పని చెయ్యడం ద్వారా హరిజనులు తమ కాళ్ళ మీద తామే నిలబడాలన్నారు

హరిజనులను, వెనుకబడ్డ జాతులను రక్షించడానికి చట్టాలు చెయ్యబడ్డాయని, అయితే వాటి అమలు సందర్భంలో చట్టాలవల్ల లాభం బలవంతులకేగాని బలహీనులకు కాదని తేలిందని ఆయన అన్నారు.

హరిజనుల క్షేమంపట్ల ప్రభుత్వోద్యోగులు కూడా తగిన శ్రద్ధ తీసుకోవడం లేదన్నారు.

పణిక్కర్ పట్ల నెహ్రూ వైఖరి

లోగడ ప్రధాని చేసినాడనే ప్రకటన ఖండన

న్యూఢిల్లీ, జూన్ 6—చైనాలోని ఇండియా మాజీ రాయబారి సర్దార్ కె యం పణిక్కర్‌ను గురించి ప్రధాని నెహ్రూ అన్నట్టుగా ప్రచారమైన ఒకమాటను ఆయన ఎన్నడూ అని వుండలేదని ప్రధాని కార్యాలయం నేడు ప్రకటించింది.

మిస్టర్ రాజాహతీసింగ్ ఇటీవల చైనాను గురించి వ్రాసిన "విండో ఆన్ చైనా" అన్న పుస్తకంలో సర్దార్ పణిక్కర్‌ను గురించి ప్రధాని పండిట్ నెహ్రూ కిందివిధంగా అన్నట్టు పేర్కొనబడింది :—

"తాను పైకిరావడానికి పెకింగ్‌లో కమ్యూనిస్టుగాను, వాషింగ్‌టన్‌లో ప్రజాస్వామిక పరిరక్షకుడుగాను వ్యవహరించడానికి సర్దార్ పణిక్కర్ వెనుకాడడు."

ఈ పుస్తకం ఇటీవల అమెరికాలో ప్రచురించబడింది. నేడు ఇండియాప్రధాని కార్యాలయం ఈ కిందిప్రకటనచేసింది:

"సర్దార్ పణిక్కర్‌నుగురించి ఇలా ప్రకటనను ఎన్నడూ పండిట్ నెహ్రూ చేసివుండలేదు పైగా ఇలా తను అన్నట్టుగా పేర్కొనబడుతున్నదని ఒక ఏడాదిక్రితం ఆయనకు తెలియగానే శ్రీహతీసింగ్‌కు ప్రధాని ఒక లేఖ వ్రాసి ఈ విధంగా తను ఎన్నడూ అనివుండలేదని తెలియజేశారు అందుకు శ్రీ హతీసింగ్ సమాధానమిస్తూ వీలైతే ఈ మాటను తీసివేయవలసిందని తన పుస్తకాన్ని ప్రచురిస్తున్న వారికి తాను వ్రాసినట్టుగా తెలియజేశారు."

స్వదేశ రక్షణ

విదేశ సాయం తగదని డాక్టర్ కట్జూ హెచ్చరిక

ఇండోర్, జూన్ 5—కొన్ని షరతులకు లోబడి విదేశాల సహాయం పొంది దేశాన్ని రక్షించుకొనే కంటే, స్వదేశ రక్షణకు స్వీయ సాధనసంపత్తి పైనే ఆధారపడ్డం మంచిదని ఇండియా ప్రభుత్వం దేశీయ శాఖామంత్రి డాక్టర్ కైలాసనాధ కట్జూ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

మందసూర్ మునిసిపాలిటీ తనకు సమర్పించిన స్వాగతపత్రానికి జవాబు చెపుతూ పై విధంగా ఆయన అన్నారు.

మధ్యభారత్‌లో పదిరోజులు పర్యటించిన సందర్భంలో ఆయన అనేక గ్రామాలను సందర్శించారు గ్రామస్థుల పురోభివృద్ధి కార్యక్రమాలకు పంచాయితీలపై ఆధారపడవలెనని కూడా ఆయన ఉద్బోధించారు

స్వతంత్ర భారతంలో మహిళలకు గల బాధ్యతలు వివరిస్తూ వారు సంఘ సేవకు పూనుకోవాలని హెచ్చరించారు ఆదివాసుల స్థితిగతులకు సానుభూతి తెల్పారు. వారి స్థితిగతులను చక్కబరచడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రెండూ శాయశక్తులా ప్రయత్నిస్తున్నవని వారు అన్నారు నిన్న సీతాములో ప్రసూతి చికిత్స కేంద్రానికి ప్రారంభోత్సవం జరపారు.

రాజస్థాన్ జాగీర్ల రద్దుచట్టం సవరణ

ముఖ్యమైన క్లాజు ఆమోదం

జైపూర్, జూన్ 5-రాజస్థాన్ భూస్వామ్య సంస్కరణల, జాగీర్ల రద్దుచట్టం సవరణ బిల్లులోని అనేక క్లాజులను నేడు రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదించింది

మతసంస్థలు, దేవాలయాలు, పూజా మందిరాలు మున్నగువాటికి ఆదాయం వినియోగించబడుతున్న జాగీర్లుతప్ప,మిగతా అన్నిజాగీర్లను ప్రభుత్వం వశపరచుకోవాలన్న క్లాజు కూడా నేడు ఆమోదించబడినవాటిలో వున్నది

అసలు చట్టంలో సాలీనా అయిదువేలు, అంతకుమించి ఆదాయం వస్తున్న జాగీరులను ప్రభుత్వం వశపరచుకోడానికి మాత్రమే అధికారం వున్నది.

రష్యానుంచి భారత మహిళా ప్రతినిధివర్గం తిరిగిరాక

బొంబాయి, జూన్ 5—సోవియట్ రష్యా సందర్శించిన భారత మహిళా ప్రతినిధివర్గంలోని ఐదుగురు-శ్రీమతులు వయొలెట్ ఆల్వా (ఎమ్ పి), ఊర్మిళా మెహతా, బీగం అలీజహీర్, పిరోజావిడియా, పూర్ణిమ బక్సాసాగరలు-మాస్కోనుంచి విమానంలో నేడు ఇక్కడికు తిరిగి వచ్చారు

జపాన్ నుంచి సింహళం వెళ్తున్న అయిదుగురు సభ్యులు గల బౌద్ధుల రాయబార వర్గం ఒకటి ఆదివారంనాడు చెన్నపురిలో దిగింది.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 7—

అమ్మకం వస్తు	రు	అ.	పై.
నవరం చిల్లలధర	60	0	0
పొట్లా బంగారం	88	2	0
మూసా బంగారం	87	0	0
వెండి వందతులాలు	161	0	0
వెండి తులం 1-5	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు) 141 143-0-0

వేరుసెనగనూనె బజారు ధర :—

3% ఎన్ ఎన్ ఎ. రెడీ	257-0-0
ఆముదం 500 తిరుపత్తూరు	205-0-0
పేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాలో సహీ	17-0-0

కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్

రాజా బ్రేండ్	29-8-0
ఆరోన్సు బ్రేండ్	30-0-0
ఎవరెస్టు బ్రేండ్	30-0-0

పంచదార (224 పౌనుల బస్తా)

ఫార్మోసాన్	86 8-0
స్పానిష్ (133 పౌనులు)	49-8-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 7—

అమ్మకం వస్తు	రు	అ.	పై
పొట్లా బంగారం రెడీ ...	86	15	0
వెండి 100 తులాలు	158	6	0
నవరసు	59	4	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 7—

వేరుసెనగపప్పు రెడీ 136-0-0; జూన్ — జూలై — వేరుసెనగనూనె రెడీ 12-5-0; జూన్ — జూలై 13-14-6 వేరుసెనగపిండి రెడీ 194-0-0; జూన్ — జూలై 196-0-0, — గుత్తి వేరుసెనగకాయ 5-8-0, కోరమండల్ 5-0-0.

దూది: లక్ష్మి 385-0-0, 390-0-0పారం 345-0-0— ప్రత్తి లక్ష్మి 142-0-0, ముంగారి 116-0-0 పారం 118-0-0.

తాడేపల్లిగూడెం బియ్యం, అపరాల మార్కెట్

తాడేపల్లిగూడెం, జూన్ 7—ధాన్యం (166 పౌ॥ అక్కుళ్లు రు 20/8, నల్లార్లు 16/— గరిక సన్నం 19/0. కొత్త కృష్ణకాటుకలు 20/12. సన్న కృష్ణకాటుకలు కొత్తవి 21/0, బంగారు తీగెలు 21/8, కిచ్చిలి సంబా 21/8

పచ్చిబియ్యం 164 పౌనుల బస్తా - సంచి కాక అక్కుళ్లు 30/8, గరికసన్నం 28/, కృష్ణకాటుకలు కొత్తవి 33/0, సన్న కృష్ణకాటుకలు కొత్తవి 33/8, కిచ్చిలి సంబా 34/0.

పచ్చజొన్నలు 200 కుంచాలపుట్టి 167/-170/,రాగులు 140/0,సజ్జలు 140/, కందులు 190/0 — కుంచుళ్లు 145/0-150/0, ఉలవలు 245/0—250/0, ధనియాలు 225/0, వేరుసెనగకాయ 96 పౌనులు 17/0, పప్పు 177 పౌనులు 53/0 — నూనె 24పౌనులు 13/15, పిండి 160 పౌనులు 16/4—16/8, నువ్వులపిండి (చెక్క) 500 పౌ॥ 58/0, బెల్లం 500 పౌ॥ 120/-, మిర్చి 25/-30/-, మినుములు 24 కుంచాలు 41/0, సెనగలు 32/0, సెనగపప్పు 39/0, బొబ్బర్లు 30/0, చింతపండు 24 పౌనులు 10/0.

(మిగతా 3 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

ఏగుమతిరేట్లు: 164పౌనుల బస్తాసంచితో అక్కుళ్ల వడ్లు —, పచ్చి బియ్యం 31/0, ఉప్పుడు 32/0, గరిక సన్నం వడ్లు— పచ్చి బియ్యం 30/0, ఉప్పుడు బియ్యం 32/0, నల్లార్లు వడ్లు —, ఎంబియ్యం పచ్చివి 27/0, ఉప్పుడు 30/8, సన్న కృష్ణకాటుకలు వడ్లు 26/8, పచ్చిబియ్యం (కొత్తవి) 38/0 బంగారుతీగెలు వడ్లు 23/8, పచ్చిబియ్యం 36/8, కిచ్చిలిసంబావడ్లు 26/0, పచ్చిబియ్య (కొత్తవి) 36/0.

వచ్చజొన్నలు 205 పౌనులు 23/0, రాగులు 17/12, సజ్జలు 18/8, ఉలవలు 26/, కందులు 225 పౌనులు 24/0, కుంకుడు 112 పౌనులు 16/0, పైరు నువ్వులు 164 పౌనులు 74/0, పునాస నువ్వులు 65/0, ధనియాలు 82 పౌనులు 25/0, తాటిబెల్లం 500 పౌనులు పుట్టి 50/0.

1954 జూన్ 8, మంగళవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ అష్టమి
అష్టమి తె॥ 4-33 గంటలవరకు
పుబ్బ రా॥ 9-51 గంటలవరకు
శేష వర్జ్యం: ఉ॥ 6-34 గంటలవరకు
తె॥ 5-38 గంటలనుంచి

హైదరాబాద్, విజయవాడ మద్రాసు పిలుస్తోంది



కవిరాజ్ పండిత్ దురాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు
వీరు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు
వారిని దిగువ చోట్ల చూడండి
తాజ్‌మహల్ హోటల్. 88 అబ్బువర్తు వీధి సికింద్రాబాద్, ఫోన్ 7474
ప్రతినెల 10 మధ్యాహ్నం 11 తేదీలలో
వెల్‌కమ్ హోటల్: సుమతి బిల్డింగ్ గాంధీనగర్, విజయవాడ 2 ఫోన్ 286
ప్రతినెల 12, 13 తేదీలలో
అంబాసడర్ హోటల్: 151 మౌంట్‌రోడ్ మద్రాసు ఫోన్ 86923
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి
పై షెడ్యూలు గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకొండి
నవరత్న కల్పవాడండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము
దిగువ జబ్బులకు అమోఘ నివారిణి
గుండె జబ్బులు, నరముల బలహీనత సంబంధమైన వ్యాధులు, రక్తం వికృతులు, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము,
ఇది తిరిగి ఆరోగ్యమును చేకుర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది
ఢిల్లీ, బెంగుళూరు,కోయంబత్తూరు కాలికట్, కొట్టాయం, క్విలన్ ఏజెంటులు అడ్రెసులకు కరపత్రములకు వ్రాయండి.
Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India)
Grams: Navratna. — Phone 401

"రావల్ చలవరాళ్లు"
ఇప్పుడు మద్రాసులో దొరకును
అపూర్వమైన అవకాశము
రావల్ అండ్ కంపెని
306 లింగిచెట్టి వీధి మద్రాసు 1
టెలిఫోన్ 4657

జ్ఞాపకమున్నదా
ఇండియన్ లాన్‌గ్వేజ్ న్యూస్‌పేపర్సు
మీ ఎంట్రీలను పంపారా
రు 22 500 లకు పైగా నెల్ల
కడపటి ముగింపు తేదీ
జూన్ 12



రోజుకి అరగంట

మీకు తెలిసే ఉంటుంది. మంత్రంవేసి తేలుబాధను తగ్గించేవారు ప్రతి ఊరిలోను ఉంటారు మంత్రసహాయంతో, పాముకాటుతో ప్రమాదంలేకుండా చేసేవారుకూడా ఉన్నారు పూర్వం శత్రునాశనానికి మంత్రప్రయోగాలు చేసినట్లు ఆధారాలున్నాయి మంత్రాలలో అట్టి మహిమఉంది మంత్రశక్తి అనేపుస్తకాన్ని చదివితే, వాటి అద్భుతరహస్యాలు తెలుసుకొని, మీ జీవితంలో ఉపయోగించుకొని అభివృద్ధి పొందవచ్చును.

దుష్టశక్తులు

కొందరు దుస్వప్నాలతోను, దెయ్యాలతోను బాధపడుచుంటారు అలాంటి వాటిని తరిమివేసి సుఖపడుటకు వీలుగా, నిఖరమైన మంత్రాలు, చేయవలసిన పద్ధతులు మంత్రశక్తి అనే పుస్తకంలో వ్రాయబడ్డాయి.

మితిలేని మంచి

కొంద రెప్పుడూ నిరాశతోను, శరీర రోగాలతోను, నిత్యము నరకసమానమైన బాధలు పడుచుంటారు. ఇలాంటివారి విముక్తికిగాను ప్రాన్సుదేశపు గొప్ప మంత్ర శాస్త్రవేత్త ఒక అమోఘ మంత్రాన్ని కనిపెట్టేడు అది మంత్రశక్తి అనే పుస్తకంలో తెలుసుకోగలరు. ఆ మంత్రాన్ని ప్రతిరోజు నిద్రపోయే ముందు పదిసార్లు, ఉదయం నిద్రలేవగానే పదిసార్లు నోట్లో చదువుకొంటే మీ శరీరంలో ఎలాంటి రోగమున్నా పోతుంది ఇంకా ఏవిధమైన రోగము రాకుండా చేస్తుంది మనస్సులోకి నిరాశ అనేది రాకుండా తలపెట్టినపని ప్రతిదీ జయంఅవుతుంది. ఇదివరకు అనేకవేలమంది యీ మంత్రాన్ని పఠించి జీవితాన్ని సద్వినియోగం చేసుకోగలిగేరు.

ఇతర వివరాలు

ఇంకా వివిధరకాల మంత్రాలను ప్రయోగించి విరోధులను స్నేహితులుగా చేసుకోవచ్చు ఇతరుల మనస్సులో ప్రేమను పుట్టించవచ్చు అధికారుల మన్ననలను పొందవచ్చు ఈ విధంగా, మానసిక సంబంధమైన ప్రతి పనిని మంత్రప్రయోగముతో సాధించటానికి మార్గాలు అన్ని వివరాలతోను మంత్రశక్తి అనే పుస్తకంలో ఉన్నాయి. ఇందులో అన్ని విషయాలు నిదర్శనాలతో విరూపించి వ్రాయబడినాయి.

అనేక విధాల ఉపయోగించును

ఈ మంత్రశక్తి అనే పుస్తకంలో తేలుమంత్రము, మలయాళ, పిశాచ, తాంత్రిక మొదలయిన అన్నిరకాల మంత్రాలుకూడా ఉన్నాయి. వాటి రహస్యాలు, నేర్చుకోవటానికి మార్గాలు అన్ని వివరాలతోను వ్రాయబడ్డాయి దానిలో చెప్పినప్రకారము రోజుకి అరగంట ప్రయత్నంచేస్తే ఎలాంటి మంత్రాన్నయినా నేర్చుకోవచ్చు. వీటితో యితరులకుకూడ సహాయముచేసి పేరుపొందవచ్చు చదువుటకు అద్భుతముగా ఉండును దీనివెల పోస్టుఖర్చులతో సహా రూ 2-8-0 మాత్రమే ప్రజాస్థాన్ బుక్‌డిపో, 49/2 లజ్‌చెర్రి రోడ్డు, మైలాపూరు మద్రాసు అనే ఎడ్రస్సుకు ఒక ఉత్తరం వ్రాసినచో, వి. పి. పోస్టుద్వారా ఒక పుస్తకము మీ యింటికికూడా పంపబడును.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO. at the "Indian Express" Press. Old Madras Club Compound. CLUB HOUSE. Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd No M 3938
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి 17 సంచిక 135
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు· బుధవారం
9-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800891

శాంతిసాధనకు నెహ్రూ సూచనలు

—ప్రపంచ శాంతి మహాసభ సమర్థన

న్యూఢిల్లీ జూన్ 8—కొరియా ఇండో చైనాల సమస్యల విషయంలోను హైడ్రోజన్ బాంబులను ప్రేల్చి చూసే ప్రయోగాల విషయంతోను ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన ప్రతిపాదనలను ఇటీవల బెర్లినులో జరిగిన ప్రపంచ శాంతి మహాసభ పూర్తిగా ఆమోదించిందని స్టాలిన్ శాంతి బహుమతి పొందిన డాక్టర్ కిచ్లూ నే డిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు

"కృష్ణపై పెద్ద ప్రాజెక్టు; కాని అదేదో నిర్ణయం ఇంకా జరగలేదు"

అది నందికొండ, సిద్ధేశ్వరం, తుంగభద్ర ఎగువ కాల్వాలలో ఏదో ఒకటి కావచ్చునట

"ఏ ప్రాజెక్టు పని ముందు ప్రారంభించేదీ రాష్ట్ర ప్రభుత్వమే సూచించా"లని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ వివరణ

మద్రాసు, జూన్ 8—

నందికొండ, సిద్ధేశ్వరం, తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టు పనులన్నింటిని ప్రారంభించవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం చేసిన సూచనను ప్లానింగ్ కమిషన్‌కు చెందిన టెక్నికల్ కమిటీ ముందుగా పరిశీలించవలసి వుంటుందని, ఆ తరువాతనే ఆ ప్రాజెక్టుల సమస్య ప్లానింగ్ కమిషన్ పరిశీలనకు వస్తుందని ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ నే డిచ్చట స్పష్టం చేశారు.

కృష్ణానది ప్రాజెక్టులు ప్లానింగ్ కమిషన్‌లో చర్చకు వచ్చినప్పుడు ఆంధ్ర ప్రభుత్వాన్ని కూడా సంప్రతిస్తారని, అప్పుడు ఈ ప్రాజెక్టులలో తనకు ఏ ప్రాజెక్టు కావాలో రాష్ట్ర ప్రభుత్వం సూచించవలసి వుంటుందని కూడా అన్నారు.

ఉదాహరణకు టెక్నికల్ కమిటీవారు తుంగభద్ర ఎగువకాల్వను త్రవ్వించాలని సూచించడం జరిగితే, తమకు ముందుగా నందికొండ ప్రాజెక్టు కావాలని ఆంధ్రప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సూచించవచ్చునని కూడా శ్రీ దేశముఖ్ వివరించారు.

ఆంధ్ర, హైదరాబాదుల మధ్య ఒడంబడిక నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి మాత్రమే కుదిరినది కాని సిద్ధేశ్వరం ప్రాజెక్టు విషయంలో కుదరలేదని కూడా ఇండియా ఆర్థిక మంత్రి నేడిచ్చట జరిపిన పత్రికా విలేకరుల సమావేశంలో అంగీకరించారు.

తాను ఆంధ్రరాష్ట్రంలో పర్యటన చేస్తూవుండగా కృష్ణానదిపై కొన్ని ప్రాజెక్టుల నిర్మాణాన్ని గురించి, మరికొన్ని మైనర్ ఇరిగేషన్ సదుపాయాలను గురించి అనేక విజ్ఞప్తులు వచ్చినవని అంటూ అయన ఇలా అన్నారు.

"ఇవన్నీ చాలా అవసరమని ఇప్పుడు మీరు చెబుతున్నారు తగినంతగా ఆర్థిక స్తోమతలేనప్పుడు, ఏ ప్రాజెక్టు తమకు కావాలో రాష్ట్రప్రభుత్వం చెప్పాలి. తమ టెక్నికల్ కమిషన్‌లు చెప్పిన సలహాలను ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాలకు అందజేస్తుంది ఆ సలహాలను ఆధారంగా తీసుకొని "మాకు ఈ ప్రాజెక్టు కావాలి ఈ ప్రాజెక్టువద్దు" అని రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పవలసివుంటుంది వర్చలు, సలహాలు జరిగిన తరువాత కూడా తమకు ఫలానా ప్రాజెక్టు అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా చెప్పినప్పుడు ఆ ప్రకారం ఆ రాష్ట్రానికి కావలసిన సొమ్మును ఇవ్వడం లేదా అప్పుగా మాత్రమే ఇవ్వగలమని చెప్పడం మినహా కేంద్రం చేయగలిగినది మరేమీ లేదు "

కృష్ణానదిపై నందికొండ సిద్ధేశ్వరం ప్రాజెక్టుల నిర్మాణానికివచ్చిన పోటీని గురించి ప్రస్తావిస్తూ ఆర్థిక మంత్రి ఇలా అన్నారు —

"ఈ రెండు ప్రాజెక్టులను ఒకేదఫా ప్రారంభించడం అనేది నా వూహకు అందని విషయంగావుంది వాస్తవిక దృష్టితో చూస్తే ఇది అసాధ్యమైన పని కనుకనే కృష్ణానదిపై ఒక ప్రాజెక్టు నిర్మాణానికి మేము అంగీకరించాము అందువల్ల దీనికి సంబంధించిన వివిధ విషయాలను సమగ్రంగా పరిశీలించిన పిమ్మట ఈ రెండు ప్రాజెక్టులలోను ఏదో ఒక దానిని ఎన్నుకోవాలి. అలాంటి పరిస్థితులలో మీకు కావలసిన దేమిటని ఆయా ప్రాంతాల ప్రజలను అడగడంలో తప్పులేదు గ్రామీణ ఆ ప్రాంతాలవారు పెద్దపెద్ద కోర్కెలను కోరడంలేదు, పెద్దప్రాజెక్టుల సంగతి వదిలి వేస్తే, నీటి సప్లయిలు, పాఠశాలల భవనాలు, హైస్కూల్సును మాత్రమేవారు కోరుతున్నారు ,

"సిద్ధేశ్వరం, పులిచింతల ప్రాజెక్టులకంటె నందికొండ కింద అధికాహారోత్పత్తి సాధ్యం కనక ఇండియా ప్రభుత్వంవారు, ప్లానింగ్ కమిషన్‌కూడా నందికొండ నిర్మాణానికి సమ్మతించారా" అన్న ప్రశ్నకు ఆర్థికమంత్రి ఇలా సమాధానం చెప్పారు —

"ఈ విషయంలో ఇప్పుడే ఒక అభిప్రాయాన్ని నేను చెప్పలేను అయితే ఒక్క విషయాన్ని మాత్రం చెప్పగలను తొలిపంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో ఆహారసమస్య అత్యంత ప్రధానమైన సమస్యగా వుంది ఇప్పుడు దానికి ఆ ప్రాధాన్యతలేదు శ్రద్ధ చూపవలసిన ఇతర విషయాలు అనేకం వున్నవి అధికాహారోత్పత్తికి సంబంధించివున్న మరొక ముఖ్య సమస్య కరువు కాటకాలలో బాధపడుతున్న ప్రాంతాలకు కొంత సహాయంచెయ్యడం ఇది, చాలా పెద్దసమస్య కరువుకాటకాలులేని ప్రాంతాలలో ఎకరాకు ఏ 300 రూపాయలనో ఖర్చుచేస్తే ఎంతో కొంత పంట చేతికి వస్తుంది. కరువు ప్రాంతాలలో 750 రూపాయలు, 1200 రూపాయలు ఖర్చుచేసినా ఫలితం గ్యారంటీలేదు. కనక మొత్తం మీద చూస్తే రెండవ పంచవర్ష ప్రణాళికలో దేశంలో దుర్భిక్షాన్ని అనుభవించే ప్రాంతాలపట్ల హెచ్చుశ్రద్ధ చూపడం జరుగుతుందని నేను చెప్పగలను "

నందికొండ ప్రాజెక్టు ఆంధ్ర, హైదరాబాద్ ప్రాంతాలకు సంబంధించి వున్నందున రెండు ప్రభుత్వాలు ఖర్చులను పంచుకొనడమే కాక రెండు రాష్ట్రాలను ఆ ప్రాజెక్టు సంతృప్తి పరచగలదని ఒకరు సూచించగా కేంద్ర ఆర్థిక మంత్రి ఇలా అన్నారు :

"ప్రణాళిక ఖర్చు యావత్తు కేంద్రం నుంచి సహాయంగా పొందుతారు కనక ఆ ప్రణాళిక వ్యయాన్ని రెండు రాష్ట్రాలు పంచుకొనడంతో భారం తగ్గుతుందనే వాదన పరిశీలనకు నిలిచేది కాదు ప్రణాళిక కింద అమలుజరగవలసిన పథకాలవల్ల ఎలాంటి ఫలితాలు వుండగలవో టెక్నికల్ కమిటీ పరిశీలించి తుది నిర్ణయం చేస్తుంది ఆ పరిశీలనలో రాష్ట్రాల సరిహద్దులకు ప్రాధాన్యత వుండదు అదీ కాక రాష్ట్రాల సరిహద్దుల సమస్యలు యావత్తూ ప్రస్తుతం పరిశీలనలో వున్నవని ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి కూడా

కృష్ణ లోయ ప్రాజెక్టులను గురించిన వివాదం పుట్టు పూర్వోత్తరాలను గురించి ఆయన ప్రస్తావించి ఇలా అన్నారు.

'ప్రథమ పంచవర్ష ప్రణాళిక సిద్ధపరచబడినప్పుడు కృష్ణానదిపై ఒక ప్రాజెక్టు నిర్మించడానికి అవకాశం కల్పించబడింది దానికోసం ఎంచవర్ష ప్రణాళిక మొత్తం పెట్టుబడిలో 10 కోట్ల రూపాయలు కేటాయించబడాయి ఈ ప్రాజెక్టులన్నీ పంచవర్ష ప్రణాళిక నాల్గవ సంవత్సరంలోగాని, ఐదవ సంవత్సరంలోగాని నిదానంగా ప్రారంభించ వచ్చునసే అంచనాతో ఈ కేటాయింపు జరిగింది ఈ కృష్ణానది ప్రాజెక్టుతోపాటే దేశం మొత్తం మీద మరి నాలుగు ప్రాజెక్టులు—కోసి, కోయనా, చాంబల్, మరొక ప్రాజెక్టు లు ప్రారంభించాలని ప్లానింగ్ కమిషన్ ఉద్దేశించింది ఈ ప్రాజెక్టులకో కృష్ణానది ప్రాజెక్టు పని తప్ప తక్కిన పాటిగు ప్రాజెక్టుల పని ఇదివరకే ప్రారంభించడమో, ప్రారంభించ నుండడమో జరిగింది కనుకనే కృష్ణానదిపై ఏదో "ఒక ప్రాజెక్టు" నిర్మించబడుతుందనే నిర్ణయంకూడా జరిగింది అప్పటి మద్రాసు ప్రభుత్వం ప్రతిపాదించిన మొదటి కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టును నిర్మించడం కష్టమని ప్లానింగ్ కమిషన్ నియమించిన

(మిగతా 6 వ పేజీలో)

ఫ్రెంచి ఇండియా విమోచనకు కార్యక్రమం

వివిధ రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరగాలని సూచన

పుదుచ్చేరీ జూన్ 8—ఫ్రెంచి ఇండియాలో ఇంకా మిగిలివున్న ప్రాంతాలను విమోచన గావించడంకోసం భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయించడానికి ఫ్రెంచి ఇండియా రాజకీయ పక్షాలన్నీ ఒక రౌండ్ టేబుల్ సమావేశం జరపాలని మొన్న రాత్రి కోటకుప్పంలో ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వి సుబ్బయ్య ఉద్బోధించారు

ముత్యాలపేటలో ఫ్రెంచి అధికారులు సాయుధ పోలీసులను కాపలా పెట్టినప్పటికీ, సరిహద్దులోని ఇండియా యూనియన్ గ్రామంలో జరిగిన ఈ సభకు సుమారు 3000 మంది వరకు ఫ్రెంచి ఇండియా పౌరులు పాల్గొన్నారు.

పారిస్ సంప్రదింపులు కొనసాగుతున్న సమయంలోనే పుదుచ్చేరిలో ఫ్రెంచి అధికారులు తమ స్థానాన్ని బలపరుచు కొన్నారని తమ పోలీసు-బలాన్ని వృద్ధిచేసు కొన్నారని శ్రీ సుబ్బయ్య అన్నారు పారిస్ సంప్రతింపులు విఫలం కావడానికి పూర్తి బాధ్యత ఫ్రాన్సుదే నన్నారు.

ఇక ఈ స్థావరాల విమోచనకు లీనికరణోద్యమ సంస్థలన్నీ కలిసి ఒక సమష్టి కార్యక్రమాన్ని రూపొందించవలసి వున్నదని అంటూ, ఇంతవరకు విమోచన పొందింపబడ్డ స్థావరాలను ఇండియా ప్రభుత్వం తీసుకోవాలని ఆయన కోరారు

లీనీకరణ భావాలు కల వారుగా అనుమానించబడే వారిమీద ఫ్రెంచి అధికారులు తీవ్ర నిర్బంధ విధానాలను అమలు జరుపుతున్నారని, అందుకు కారణం ఫ్రెంచి అధికారులు భయాందోళితులుగా వుండడమేనని ఆయన అన్నారు కొద్ది రోజులలో ప్రజాందోళన తీవ్రతరం కాగలదన్నారు

శ్రీ కృష్ణమీనన్‌తో ఆర్. కె. నెహ్రూ సంప్రదింపులు

న్యూఢిల్లీ, జూన్ 7—పారిస్ సంప్రదింపులలో పాల్గొన్న ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించిన శ్రీ ఆర్ కె నెహ్రూ నేడు పారిస్ నుంచి జెనీవాకు వెళ్ళారు

మిత్రరాజ్య సమితికి ఇండియా ప్రతినిధి అయిన శ్రీ వి. కె కృష్ణమీనన్‌తో మాట్లాడి అక్కడినుంచి ఢిల్లీకి బైలుదేరగలనని ఆయన పేర్కొన్నారు

ఇండియా ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ సతీసమేతంగా మంగళవారం ఉదయం చెన్నపురి వచ్చినపుడు రైలు స్టేషన్‌లో వారికి స్వాగత మివ్వబడింది

బ్రిటన్ అభ్యంతరం చెప్పివుండకపోతే...

గత ఏప్రిల్ 28 వ తేదీని ఇండో-చైనా యుద్ధంలో అమెరికా ప్రవేశించి వుండేదట

వాషింగ్టన్, జూన్ 7—

తన మిత్రరాజ్యాలు, కాంగ్రెస్ అంగీకరించే పక్షంలో ఇండో-చైనా యుద్ధంలో జోక్యం పెట్టుకొనడానికి గత ఏప్రెల్ నెలలోనే అమెరికా రెండుసార్లు సిద్ధపడ్డదని "వాషింగ్టన్ పోస్ట్" పత్రిక నేడు అన్నది. అయితే, బ్రిటన్ దీనికి అంగీకరించనందున అమెరికా నిర్ణయం ఫలించలేదని కూడా ఈ పత్రిక వ్రాసింది.

జెనీవాలో సభ ప్రారంభమైన ఏప్రిల్ 26 వ తేదీనే ఇండో—చైనాలో అమెరికా జోక్యానికి అనుమతిస్తూ ఒక సంయుక్త తీర్మానాన్ని ఆమోదించవలసినదిగా కాంగ్రెస్‌ను కోరడానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఉద్యుక్తుడైనాడు

డియన్‌బియన్ ఫూ దుర్గంలో చిక్కుపడ్డ ఫ్రెంచి దళాలకు సహాయంగా ఫిలిప్పీన్స్‌లోని అమెరికన్ విమానాలు, విమానవాహక నౌకలలోని విమానాలు వెళ్ళి జోక్యం కలిగించుకొనడానికి ఏప్రిల్ 28 వ తేదీ నిర్ణయించ బడ్డది

అమెరికన్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు అడ్మిరల్ రాడ్‌ఫర్డ్ ఉభయ పక్షాల కాంగ్రెస్ నాయకులతోను ఏప్రిల్ మూడవ తేదీని ప్రసంగిస్తూ అమెరికా జోక్య ప్రతిపాదనను సాయుధబలాల నాయకులలో కొందరు ఆమోదించలేదని అన్నాడు

విదేశాంగమంత్రి మిస్టర్ డలెస్ యితర మిత్రరాజ్యాల నాయకులతో ఈ ప్రతిపాదనను గురించి చర్చించిన మీదట బ్రిటన్ అంగీకరించలేదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తెలియజేశాడు.

ఈ జోక్యం ప్రతిపాదన మూలంగా బ్రిటన్, అమెరికాల మధ్య ఏర్పడ్డ విభేదాలు నేటివరకు కొనసాగుతున్నవని కూడా 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక అన్నది.

అమెరికాపై 'ప్రావ్దా' ఆరోపణ

లండన్, జూన్ 7—ఇండో-చైనా యుద్ధాన్ని విస్తరించ బూనినందుకు దక్షిణ అమెరికన్ రాజ్యాల వ్యవహారాలలో జోక్యం పెట్టుకొంటున్నందుకు సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' నేడు అమెరికాను విమర్శించిందని 'టాస్' వార్తా సంస్థ తెలుపుతున్నది

మిత్రరాజ్యసమితి పేరున ఇండో-చైనా యుద్ధంలో జోక్యం కలిగించుకొనే ఉద్దేశంతో థాయిలెండ్‌కు పరిశీలకులను పంపాలన్న అమెరికా భద్రతాసంఘపై విధించిందని గ్వాటిమాలలోకూడా జోక్యం కలిగించుకొనే అభిప్రాయంతో ఆ దేశానికి వ్యతిరేకంగా దుష్ప్రచారం సాగిస్తున్నదనీ కూడా ఈ పత్రిక అన్నది,

దక్షిణ కొరియా తీరంలో పూసాన్ సమీపంలో గురువారం ఒక నాటుపడవ తలకిందులుకాగా దానిలోవున్న 22 మంది ప్రయాణీకులు, 8 మంది పడవవారు మునిగిపోయినారని సోల్ వార్త.

చర్చిల్ పదవీ విరమణ

డెయిలీ హెరాల్డ్ వ్యాఖ్య

లండన్, జూన్ 7—బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ పదవీ విరమణ యత్నంలో వున్నట్లు లేబర్ పత్రిక "డెయిలీ హెరాల్డ్" నేడు సంపాదకీయంలో పేర్కొన్నది.

మిస్టర్ ఈడెన్‌కు ప్రధాని పదవి అప్పగించడానికి ఆయన ఇంతవరకూ వున్నట్లు కూడా పత్రిక వ్యాఖ్యానించింది

"ఈడెన్ విషయంలో ఆయన అభిమతమేదైనా చర్చిల్ శత్రువులు ఆయన్నిక పంపివేయడానికే నిశ్చయించారు అందుకు కార్యక్రమం ఇప్పుడు ప్రారంభిస్తున్నారు కూడా పార్లమెంటు సభ్యుల జీతాల సమస్యను వారిందుకు ప్రాతిపదికగా యెంచుకొన్నారని 'డెయిలీ హెరాల్డ్' వ్యాఖ్యానించింది. టోరీ పార్టీలో అరాచకం ఏర్పడినట్లు కూడా పేర్కొన్నది.

ఆగ్నేయ ఆసియా పరిస్థితి పరిశీలన

ఉపసంఘం కృషి సంపూర్తి

వాషింగ్టన్, జూన్ 7—ఆగ్నేయ ఆసియా రక్షణ సమస్యల పరిశీలనకై అయిదు మిత్ర రాజ్యాల సేనానులచే నియమించబడిన ఉపసంఘం రేపు ఆ సేనానులకు తమ నివేదికను అందజేయగలదని తెలుస్తున్నది

అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల సీనియర్ సైనికోద్యోగులు ఇండో-చైనా ఆగ్నేయ ఆసియాలలో సైనిక పరిస్థితుల పరిశీలనకు పూనుకొన్న సందర్భంలోనే గత గురువారంనాడు ఈ ఉపసంఘాన్ని నియమించారు

ప్రాక్పశ్చిమ దేశాల మధ్య ఉద్రిక్తత

నిస్పృహ చెంద నవసరం లేదని ఐసెన్‌హోవర్ ప్రకటన

యుటాబీచ్ (నార్మండీ), జూన్ 6—ద్వితీయప్రపంచ సంగ్రామంలో మిత్రరాజ్యాల విజయం దశమ వార్షికోత్సవం సందర్భంగా ఇప్పటి అమెరికా ప్రెసిడెంట్, యుద్ధకాలంలో యూరప్ సుప్రీం కమాండర్ ఐసెన్ హోవర్ ఒక సందేశం పంపిస్తూ యుద్ధకాలంలో చాలా గొప్ప సహకారం చూపిన అమెరికా బ్రిటన్, రష్యాల మధ్య ఇప్పుడు శాంతి కాలంలో అంత సామరస్యం లేకపోయినప్పటికీ అందుకు నిస్పృహ చెందనవసరం లేదని అన్నాడు.

"యుద్ధంలో మనకు విజయం సమకూర్చిన ధైర్యసాహసాలు అకుంఠితదీక్ష ఇప్పుడు మన శాంతి స్వాతంత్ర్యాల సాధన మహా కార్యక్రమంలో కూడా తోడ్పడి కృతకృత్యులం చెయ్యగలవ'ని ఆయన అందులో పేర్కొన్నాడు.

కలం, పత్తి బొగ్గు మున్నగునాటి ఎగుమతులపై వున్న విధినిషేధాలన్నింటిని థాయిలాండ్ ప్రభుత్వం తొలగించినట్లు బ్యాంగ్‌కాక్ వార్త.

పంచవర్ష ప్రణాళిక

విఫలమైందని ఆచార్య కృపలానీ విమర్శ

ఇండోర్, జూన్ 7—పూర్వం బ్రిటిష్ పరిపాలకులకంటె, నేటి స్వతంత్ర భారత దేశంలో మన పరిపాలకులు ఎక్కువ నిర్బంధ విధానాన్ని అనుసరిస్తున్నారని గత సాయంత్రం ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ప్రజా-సోషలిస్టుపార్టీ చెయిర్మన్ ఆచార్య జె బి కృపలానీ విమర్శించారు

అధికారం వికేంద్రీకరించబడి, దానిని ప్రజలు బాగా వుపయోగించ గలిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామికం, స్వాతంత్ర్యం అవుతుందని కృపలానీ అన్నారు.

దేశంలోకి వినోదవస్తువులను యంత్రాలను దిగుమతి చెయ్యడమేగాక, విదేశీ పెట్టుబడులను కూడా మన ప్రభుత్వం ఆహ్వానిస్తున్నదని అంటూ, ప్రజావసరాలను గుర్తించక విదేశీ పద్ధతిలో నిర్వహించడానికి పూనుకోవడంవల్ల పంచవర్ష ప్రణాళిక విఫల మయిందని శ్రీ కృపలానీ అన్నారు. ఈ ప్రణాళికకు ఎంతో ఖర్చు పెట్టబడుతున్నదని, అయినా గ్రామీణ ప్రజల స్థితిగతు లేమీ బాగుపడలేదని అన్నారు.

గవర్నర్లకు, రాజప్రముఖ్‌లకు పెద్ద పెద్ద జీతాలిస్తూ ప్రజల డబ్బు వృథా చెయ్యబడుతున్నదని, ఈ పదవులు అనవసరమని, వాటిని ఎత్తి వెయ్యాలని ఆయన సూచించారు.

ప్రజా స్వామికంలో ప్రజలే పరిపాలకులని, తమ హక్కులను తాము గుర్తించుకొని ప్రజలు మెలగగల్గితే ఏ ప్రభుత్వం కూడా నిరంకుశంగా తమను పరిపాలించజాలదని ఆయన ప్రజలను ఉద్బోధించారు.

బొంబాయి రాష్ట్రానికి జోగ్ విద్యుచ్ఛక్తి

బెంగుళూరు జూన్ 7—బొంబాయి రాష్ట్రానికి జోగ్ ప్రాజెక్టు నుంచి విద్యుచ్ఛక్తిని సరఫరా చేసే విషయమై బొంబాయి, మైసూరు, ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నవి

పోర్టు సయ్యద్ సంఘటనలు:

బ్రిటన్‌కు ఈజిప్ట్ సమాధానం

కెయిరో, జూన్ 7—పోర్టు సయ్యద్ సమీపంలో గత మాసంలో బ్రిటిష్ మిలిటరీ డిపోలో సంభవించిన అగ్నిప్రమాదానికి తనకు బాధ్యత ఏమీ లేదని ఈజిప్షియన్ ప్రభుత్వం తెలియజేసింది.

ఇస్మాయిలియాలో ఇద్దరు బ్రిటిష్ సైనికుల హత్య విషయంలో కూడా తన కెలాంటి బాధ్యత లేదని కూడా ఈజిప్షియన్ ప్రభుత్వం తెలియజేసింది.

ఈ సమాధానాన్ని ఈజిప్ట్ విదేశాంగ మంత్రి డాక్టర్ మహమ్మద్ ఫాజీ కెయిరోలోని బ్రిటిష్ రాయబారి రాల్ఫ్ స్టీవెన్‌సన్‌కు అందజేశాడు.

సూయజ్‌కాలువ మండలం ప్రాంతంలో సంఘటనలు జరగకుండా బ్రిటిష్ సైనికాధికారులతో ఈజిప్షియన్ పోలీసులు సహకరించగలరని కూడా ఈ సమాధానంలో పేర్కొనబడింది.

మన శాసనాలలో రిపబ్లిక్ ప్రసక్తి

న్యూఢిల్లీ, జూన్ 7—ఇకముందునుంచి పార్లమెంటు నిర్మించే శాసనాలలోను, ప్రెసిడెంట్ జారీచేసే ఆర్డినెన్సులలోను, ప్రకటనలలోను, నియామకపు ఉత్తరువులలోను పరకాలను బహూకరించే స్వరులలోను, ఒడంబడికలలోను సంధులలోను యితర పత్రాలలోను మామూలుగా పేర్కొనే తేదీతోపాటు, రిపబ్లిక్ అవతరించిన పిమ్మట అది ఎన్నవ సంవత్సరమోకూడాపేర్కొనాలని ఇండియా ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర, మద్రాసు సరిహద్దు వివాదాలు

మద్రాసు ప్రభుత్వ వైఖరి

మద్రాసు, జూన్ 8—చిత్తూరు వంటి వివాదాస్పదమైన సరిహద్దు ప్రాంతాల గురించి పరిశీలించడానికి సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించాలనే విషయంపై మద్రాసు ప్రభుత్వం కేంద్రానికి ఇదివరకే ఒక సూచన చేసిందని యూనియన్ అధికారుల నుంచి తమకు ఎటువంటి సమాధానం ఇంకా రాలేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాడార్‌గారు నే డిక్కడ చెప్పారు

సరిహద్దు తగాదాలను సరిహద్దు నిర్ణాయక సంఘం ద్వారాకంటె పరస్పరం రాయబారాల ద్వారా పరిష్కరించుకోవాలనే సూచనపట్ల సుముఖత్వం ప్రకటిస్తూ, ఇటీవల ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం పంతులుగారు మద్రాసులో వ్యక్తపరిచిన అభిప్రాయాలను పత్రికా విలేకరులు ఆయన దృష్టికి తేగా మద్రాసు ముఖ్యమంత్రి పై విధంగా చెప్పారు.

ఈ విషయంపై మద్రాసు ప్రభుత్వం తమ అభిప్రాయాలను విస్పష్టంగా ప్రకటించిందని, ఇండియా ప్రభుత్వం నిర్ణయంకోసం తాము ఎదురు చూస్తున్నామని శ్రీ కె. కామరాజ నాడార్‌గారు తెలిపారు

బ్రిటన్‌కు చైనీస్ వాణిజ్య బాయుబారం

త్వరలోనే బయలుదేరగలదట

జెనీవా, జూన్ 7—చైనా, బ్రిటన్‌ల వాణిజ్య విస్తరణను గురించి చర్చల నిమిత్తం లండన్‌కు ఒక రాయబారవర్గాన్ని పంపవలసిందన్న బ్రిటిష్ వ్యాపారవేత్తల ఆహ్వానాన్ని చైనా అంగీకరించినట్లు నేటి రాత్రి యిక్కడ ప్రకటించబడ్డది.

కొందరు బ్రిటిష్ వర్తక ప్రముఖులు త్వరలోనే పెకింగ్‌కు బయలుదేరి వెళతారు వీరి ప్రయాణాలకు తేదీలు ఇంకా నిర్ణయం కాలేదు

తుంగభద్ర ఎగువ కాల్వ పరిశోధనకు ఉత్తరువు

అనంతపురంలో స్పెషల్ డివిజన్ ఏర్పాటుకుకూడా ఆంధ్ర ప్రభుత్వం మంజూరు

ఒక ఏడాదిముందే ఎగువ పెన్నారు ప్రాజెక్టు పూర్తిచేయడానికి వీలుగా డబ్బు కేటాయింపు

అనంతపురం, జూన్ 4—

తుంగభద్ర ఎగువకాల్వ స్కీమును పరిశోధించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువుచేసింది. ఈ సందర్భంలో వివరమైన ప్లానులు, అంచనాలు తయారుచేసే నిమిత్తం అనంతపురంలో ఒక స్పెషల్ డివిజన్ ఏర్పాటును కూడా ప్రభుత్వం మంజూరు చేసింది.

ఎగువకాల్వను కణేకల్‌వద్దనే ఆపుచేసే దానికి బదులుగా గుంతకల్లువరకు పొడిగించి అనంతపురం, కడప జిల్లాలకు నీటిపారుదల సౌకర్యాలను కల్పించే అవకాశాలను గురించి ఈ పరిశోధనలో పరిశీలించబడుతుంది ఈ ఎగువ కాల్వనుంచి కొన్ని బ్రాంచికాలువలు త్రవ్వి పెన్నహోబిలంవద్ద తుంగభద్ర పెన్నా నదులను కలపడంద్వారా మధ్య పెన్నా ప్రాజెక్టు ప్రాంతాలకు తాడిపత్రి, పులివెందుల జమ్మలమడుగు తాలూకాలకు నీరు పారించే అవకాశాలనుకూడా పరిశోధిస్తారు

ఈ పరిశోధనలు సాగించి సవివరమైన ప్లానులు, అంచనాలు సిద్ధంచేసేనిమిత్తం అనంతపురం ప్రధాన కార్యాలయంగా ఒక స్పెషల్ ఎగ్జిక్యూటివ్ డివిజన్‌ను ఆంధ్ర ప్రభుత్వము మంజూరు చేసిందని సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ సి శేషావతారంగారు నే డిచ్చట విలేకరులకు తెలిపారు

ఎగువ పెన్నా ప్రాజెక్టు పనిని త్వరితంగా సాగించడానికి అవసరమైన సొమ్మునుకూడా ప్రభుత్వం కేటాయించిందనీ మొదట నిర్ణయించిన దానికంటె ఒక ఏడాది ముందే అనగా 1955 జూన్‌లో మొదటిపంటకు నీరు వదలడానికి వీలుగా ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాగలదని తాము ఆశిస్తున్నామనికూడా ఆయన చెప్పారు

పెన్నా-కుముద్వతి ప్రాజెక్టు గండ్లు అన్నీ మరమ్మతు చేయబడి కట్టలు బలపరచబడినాయనీ. పెన్నా, జయమంగళ నదులలో వరదనీటిని అదుపులో పెంచడానికి వీలుగా "అండర్ టన్నెల్స్" నిర్మాణం, ఒకేవైపుకు నీరు ప్రవహించే షట్టర్, ఏర్పాటు ప్రభుత్వం తగిన డబ్బు మంజూరు చేసినంతనే త్వరలో ప్రారంభం కాగలవన్నారు

రు 75,000 ల ఖర్చుతో పరిగి చెరువు కట్టను బలపరిచే పని పెన్నానదికి వరదలు వచ్చేలోగానే ఆ నీటిని చెరువుకు మళ్లించడానికి వీలుగా జులై నాటికి పూర్తి చేయబడగలదన్నారు పరిగి చెరువు క్రింద రైతులు ఈ ఏడాది మొదటి పంటను పెట్టుకోగలరని తమ అభిప్రాయమన్నారు

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ పరిస్థితి

సభ్యుల సంఖ్య సగానికి తగ్గిపోయిందట

పారిస్, జూన్ 8—ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ నేడు పెక్కుమంది ప్రముఖ ట్రేడ్ యూనియన్ సభ్యులను పార్లమెంటు సభ్యులను కేంద్ర కార్యవర్గంనుంచి తొలగించింది

కొత్త సభ్యులుగా చిన్నవారు చేరాలనీ, సభ్యుల ఆత్మ పరిశోధన చేసుకొంటూ వుండాలని కమ్యూనిస్టు పార్టీ చేస్తూవచ్చిన తీర్మానాల ఫలితంగా గత ఏడేళ్ళలోనే పార్టీ సభ్యుల సంఖ్య 8,00,000 నుంచి సగానికి దిగజారిపోయిందట.

ఆంధ్రరాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి ఢిల్లీచే కోటి రూపాయల మంజూరు

["ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి] న్యూఢిల్లీ, జూన్ 7—

గ్రామీణ రోడ్ల అభివృద్ధి నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన 20 కోట్ల రూపాయలలోను ఆంధ్ర ప్రభుత్వానికి కోటి రూపాయలు, మద్రాసు ప్రభుత్వానికి కోటి రూపాయలకు పైగాను కేటాయింపు జరిగింది.

పంచవర్ష ప్రణాళికకింద రోడ్ల అభివృద్ధికి జరిగిన కృషినిగురించి మంగళవారంనాడు బెంగుళూరులో జరగనున్న చీఫ్ ఇంజనీర్ల సమావేశంలో సమీక్షించబడుతుంది ఇండియా రవాణా శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఓ. వి అళగేశన్ దీనికి ప్రారంభోత్సవం చేస్తారు

పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడ్డ మొత్తం 14 కోట్ల రూపాయలలో మొదటి మూడు సంవత్సరాలలో 12 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడింది

కేంద్ర రోడ్ల నిధిలో శేషించిన మొత్తాన్ని వినియోగించే విషయమై కూడా ఈ సమావేశం పరిశీలించగలదని తెలుస్తున్నది.

నేషనల్ హైవేస్‌కాకుండా వివిధ రాష్ట్రాల మధ్య రాకపోకల సౌకర్యం కల్పించే ముఖ్యమైన రోడ్లను అభివృద్ధిపరచి ఆ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి దోహదమిచ్చే నిమిత్తం ఇండియా ప్రభుత్వం యిటీవలనే 20 కోట్ల రూపాయలు మంజూరు చేసింది ఈ మొత్తంలో పదికోట్ల రూపాయలు వర్తమాన సంవత్సరంలోను, పై సంవత్సరంలోను శేషించిన దానిని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలోను ఖర్చు పెట్టవలసివున్నది ఆంధ్ర రాష్ట్రానికి కోటి రూపాయలు మద్రాసు రాష్ట్రానికి కోటి రూపాయలకు పైగాను కేటాయింపు జరిగింది.

కావలెను

యాదవ కమిటీ మిడిల్ స్కూలు,
పాత గుంటూరు, గుంటూరు

ఒక డ్రాయింగు అర్హతగల క్రాఫ్ట్ ఇన్ స్ట్రక్టరు (హయ్యర్ టి టి సి) 2 ఒక సెకండరీ గ్రేడు అర్హతగల హిందీ పండితుడు, 3 ఒక తెలుగు పండితుడు, 4 ఒక హెడ్ మాస్టరు బి ఎ బి ఇడి కావలెను గుంటూరు డిస్ట్రిక్టు డి ఇ ఓ, గారికి కాపీని పంపుచూ దరఖాస్తులను సెక్రటరీగారికి 12-6-54 తేదీలోగా చేరునట్లు పంపవలెను

అమ్మకము

పబ్లిక్ కారియర్ చెవ్రలెట్ 1948 లారీ, పెట్రోలుతో నడిచేది మంచి స్థితిలో ఉన్నది పర్మిట్లుతో అమ్మబడును కరెంట్ ఎఫ్ సి పూర్తిగా ఇన్‌స్యూర్ చేయబడింది వివరములకు: అంబికా కాఫీ వర్క్సు, చిత్తూరు

High Fluidity
LIBERTY INK
అత్యావశ్యము
16, BROADWAY-MADRAS-1

సంగ్రహ ప్రకటనలు

టెండరు

వుయ్యూరు పంచాయితీ ఏరియాలోని యీ దిగువ రోడ్లకు మెటలుపేయుట వగైరాలు రు 7,400/-లకు వేయించవలెనని యున్నది గాన సదరు పనులను ఎగ్జిక్యూటు చేయదలచిన రిజిస్టర్డు కంట్రాక్టర్లు 5% డిపాజిట్టు చెల్లించి, ఆ డిపాజిట్టు రసీదులను తమ తమ సీల్డు టెండర్లకు అంటించి యీ దిగువ సంతకము చేసిన వుయ్యూరు పంచాయితీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారి చిరునామాకు 17-6-54 తేది సాయంకాలము 3 గంటల లోపుగా అందునట్లు పంపుకోనవలెను. ఆ సీల్డు టెండర్లను సదరు 17-6-54 తేది సాయంకాలము 4 గంటలకు పంచాయితీ ఆఫీసులో శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే విప్పబడును సదరు పనులను 31-7-54 తేది లోపుగా పూర్తి చేయవలసి యున్నది

1. శ్మశాన భూమిలో మెరక వేయుటకు రు 2,400/-
2. విశ్వబ్రాహ్మణవీధికి మెటలుచేయుట. రు 1,800/-
3. షేక్ యమాం సాహెబుగారి వీధికి మెటలు వేయుట రు 1,600/-
4. నాయి బ్రాహ్మణ వీధికి రీటైనింగు గోడలు కట్టుట, రు 1,500/-

తదితర వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకోనవచ్చును.

(సం) కె. సూర్యనారాయణ,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
పంచాయితీ ఆఫీసు, వుయ్యూరు, కృష్ణా జిల్లా

విశాఖజిల్లాలో రైతుల యిబ్బందులు

రెవిన్యూ మంత్రికి జిల్లా రైతుసంఘం విజ్ఞాపన

విశాఖపట్నం, జూన్ 8—రెవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారికి వాల్తేరులో గత 27 వ తేదీన విశాఖపట్నంజిల్లా రైతు సంఘం తరపున రాయబారం వెళ్ళి మెమొరాండం సమర్పించబడినది.

వెంటనే ఈనాములను రద్దుచేస్తూ, రైతుల తొలగింపును నిషేధిస్తూ, కోర్టులలోని దావాలను, డిక్రీలను నిలుపుదల చేయాలని మెమొరాండంలో కోరారు

తీర్వా శాస్త్రీల పై విధించిన పెనాల్టీలు రద్దుచేయించి, ఆయకట్టులో లేకుండా సాగవుతున్న భూములను ఆయకట్టులో చేర్చుకొని, ఎల్లవు రేఖ విధించాలని కోరారు

బంజరు భూముల ఆక్రమణ పై విధించిన పెనాల్టీలు రద్దుచేసి, ఆక్రమణదారులకు పట్టా లివ్వాలనీ, ఎస్టేట్ల సర్వే పూర్తి అయ్యే వరకు రైతుల అనుభవంలో వున్న చెట్లను వారి అనుభవమునకు వదలి పెట్టాలనీ జమీందారీ యేరియాలోని జలాధారాల మరామత్తులు వెంటనే ప్రారంభించాలనీ కోరారు

విషయాలన్నీ విని మంత్రిగారు తగు చర్య తీసికొంటామనీ, ఈనాముల విషయంలో రాష్ట్రపతికి వ్రాసినామనీ అక్కడనుండి జవాబు వచ్చినవెంటనే చర్య తీసుకొందుమనీ పెనాల్టీల విషయంలో కలెక్టరుకు వ్రాస్తామనీ చెప్పారు

శ్రీ ఏ. సూర్యనారాయణ కాలధర్మం

మద్రాసు, జూన్ 8—మద్రాసు న్యాయవాది శ్రీ ఏ. సూర్యనారాయణగారు జూన్ 4వ తేదీని నెల్లూరులోని తన గృహంలో స్వర్గస్థులయ్యారు ఈయన వయస్సు 63 సంవత్సరాలు శ్రీ ఏ వి సుబ్రహ్మణ్యంగారు ఆయనకు ఏకైకపుత్రుడు మద్రాసు కార్పొరేషన్‌కు ఆయన సుమారు 10 ఏళ్ళపాటు న్యాయశాఖ సలహాదారుడుగా పని చేశారు

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి టి రంగస్వామి అయ్యంగార్ నేడు మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తులు శ్రీ పి రాజగోపాలన్, శ్రీ కె రామస్వామి గౌండర్ గార్ల సమక్షాన ఆయన మంచి ప్రసక్తి తెచ్చారు శ్రీ సూర్యనారాయణగారికి మంచి ప్రాక్టీసు వుండేదని ఆయన చెప్పారు న్యాయమూర్తి శ్రీ రాజగోపాలన్‌గారు కూడా ఆ వే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్లవెంకటేశ్వర రావు
1954 జూన్ 9 బుధవారం

ఉస్మానియా విశ్వవిద్యాలయం

హైదరాబాద్ రాష్ట్ర విభజన, పునర్నిర్మాణాల విషయమై తుది నిర్ణయం జరిగేవరకు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రయత్నం గానీ, దానిని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చే ఆలోచనను గానీ విరమించుకోవలసిందని ఉస్మానియా విశ్వవిద్యాలయం సెనేట్ అకెడమిక్ కౌన్సిళ్ళ సంయుక్త సమావేశంలో అధిక సంఖ్యాకులచే ఆమోదించబడిన తీర్మానం రాష్ట్ర వ్యాప్తమైన ప్రజాభిప్రాయానికి ప్రతిబింబమే గాని వేరుకాదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంపై కేంద్రప్రభుత్వం కన్ను వేయడం మొదలుకొని ఇప్పటికి రెండు సంవత్సరాలనుంచి హైదరాబాద్‌లోని వివిధ భాషలకు చెందిన ఆంధ్రులు, మహారాష్ట్రులు, కన్నడులు, కాంగ్రెస్, తదితర రాజకీయ పక్షాలకు సంబంధించిన వారందరూ కేంద్ర ప్రభుత్వ చర్యకు ప్రాతికూల్యాన్ని ప్రకటిస్తూనే వున్నారు.

మొన్న జరిగిన సెనేట్, అకెడమిక్ కౌన్సిళ్ల ప్రత్యేక సమావేశంలో సయితం కాంగ్రెస్ పార్టీకి చెందిన హైదరాబాద్ కార్మిక, అభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ మేల్‌కోటే, రాష్ట్ర అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే ఉభయులు కూడా పై నుదహరించిన తీర్మానాన్ని బలపరిచారు.

అంతకు రెండు రోజుల క్రితం జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యాయ సంఘం కూడా కేంద్ర ప్రభుత్వం చర్యకు అసమ్మతిని ప్రకటిస్తూ విశ్వవిద్యాలయ స్వపరిపాలనా, ప్రతిపత్తికేమి, ప్రాంతీయ భాషల అభివృద్ధికేమి ఈ మార్పు భంగకరమని తీర్మానించింది.

అదే విధంగా ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రుల కార్యవర్గం కూడా ఈ సమస్యను, తిరగదోడడం పట్ల ఆందోళనను ప్రకటించి, మార్పు ఎంతమాత్రం కూడదని నొక్కి చెప్పింది.

ఆంధ్ర, మహారాష్ట్ర, కన్నడులే గాక ముసల్మానులలోనూ బాధ్యత గలవారు పలువురు విశ్వవిద్యాలయ పునర్నిర్మాణానికి ప్రతికూలురనడానికి హైదరాబాద్ డిప్యూటీ మేయర్ మీర్ మహమ్మదలీఖాన్ వెల్లడించిన అభిప్రాయమే నిదర్శనం.

ఇన్ని విధాల ప్రజాభిప్రాయం విదితమైన తరువాత కూడా కేంద్ర ప్రభుత్వం తన సంకల్పాన్ని విరమించుకోని పక్షంలో దాని చర్య ప్రజాస్వామిక విధానానికి విరుద్ధం కావడమే గాక దక్షిణ దేశంలో హిందీ భాషను అభివృద్ధి చెయ్యాలన్న ఏ సత్సంకల్పంతో కేంద్రం ఈ పనికి పూనుకున్నదో ఆ సంకల్పానికే హాని కలగవచ్చు.

భాషా సమస్య ప్రధాన పాత్ర వహించిన తూర్పు బెంగాల్ ఎన్నికల నుంచి ఇండియా గుణపాఠం నేర్చుకొనవలసిందని భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఇటీవల కాంగ్రెస్ పార్లమెంటరీ సభ్యుల కిచ్చిన సలహా గమనించినవారికి మా హెచ్చరిక ప్రాముఖ్యం గ్రాహ్యం కాకపోదు

ఇంతేకా, ఉస్మానియా యూనివర్సిటీని హిందీ విశ్వవిద్యాలయంగా మార్చరాదనడాన్ని హిందీ ప్రచారానికి ప్రాతికూల్యంగా తప్పుదలచరాదు

తమిళదేశంలో ఏవో కొన్ని వర్గాలను మినహాయిస్తే హిందీని జాతీయభాషగా ఆమోదిస్తూ ఇండియా రాజ్యాంగం కావించిన నిర్ణయాన్ని ఆక్షేపించేవారుగానీ దానిని అమలు జరపడానికి ఇష్టపడని వారు గానీ ఎవ్వరూ లేరు

రాజ్యాంగంచే జాతీయభాషగా ఆమోదించబడక పూర్వమే హిందీ ప్రచార సభ ద్వారా దక్షిణదేశంలో కొనసాగిన హిందీ వ్యాప్తి ఔత్తరాహ నాయకుల ప్రశంసలకు విశేషంగా పాత్రమైంది ఈనాటికి కూడా దాక్షిణాత్యులలో హిందీ ప్రచారం ఇతోధికంగా సాగిపోతున్నది.

అయితే, హిందీ మాతృభాషగా గల కొందరు ఉత్తరదేశస్థులు ముచ్చటపడేటంత శీఘ్రంగా ఆ ప్రచారం కొనసాగక పోవచ్చు ఈ విషయంలో ఉత్తరాదివారు ఎంతమాత్రం అసహనాన్ని ప్రదర్శించరాదనీ, బలవంతంగా హిందీని మనకు నేర్పుతున్నారన్న భావాన్ని దక్షిణదేశస్థులలో జనింపచేయరాదనీ పండిట్ నెహ్రూ పదేపదే హెచ్చరిస్తున్నారు.

ప్రాంతీయ భాషలద్వారా విద్యాబోధన జరగవలెనన్న సిద్ధాంతాన్ననుసరించి ఉత్తరదేశంలోని పలు యూనివర్సిటీలు ఫక్తు హిందీ విశ్వవిద్యాలయాలుగా పరిణామం కాంచక తప్పదు.

ఇక దక్షిణ దేశానికి సంబంధించిన విశ్వవిద్యాలయాలు హిందీ భాషా వ్యాప్తిని, దాని అభివృద్ధిని ప్రత్యేక కళాశాలల స్థాపనద్వారా, ఇంకా అనేక విధాల ప్రోత్సహించవచ్చు.

ఇదంతా అలా వుంచి, ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్, అకెడమిక్ కౌన్సిల్ సభ్యులచే ఆమోదించబడిన తీర్మానం కోరుతున్నట్లు హైదరాబాద్ విభజన, పునర్నిర్మాణాల సమస్య ఖాయంగా తేలేవరకు విశ్వవిద్యాలయ పునర్నిర్మాణాన్ని వాయిదా వేయమనే.

పోను, ఇంగ్లీషు బదులు ప్రాంతీయ భాషలద్వారానే యూనివర్శిటీ విద్యను కూడా బోధించాలని ఈ మధ్యనే కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించడంబట్టీ, ఫజల్ ఆలీ కమిషన్ ద్వారా హైదరాబాద్ భవిష్యత్తు కూడా ఇదమిత్థమని త్వరలోనే నిర్ణయం కానుండడంబట్టీ అంతవరకైనా ఈ సమస్యను వాయిదా వేయడం సహేతుకం కాదా?

బందివాని హత్య, మరొకనికి గాయాలు

రాజమండ్రిలో 15 మంది అరెస్టు

రాజమండ్రి, జూన్ 8—నిన్నరాత్రి 11 గంటల వేళ ఇక్కడ ముద్దదాసు (వయస్సు 20 సంవత్సరాలు) అనే బందీ వానిని ఎవరో కత్తితో పొడిచి చంపివేశారు ఆతని శవం పెద్ద బజారు దగ్గర మురుగు కాలువలో పారవేయబడింది.

కొట్టావలస నరసింహులు అనే మరొకని వారు తీవ్రంగా గాయపరచబడ్డారు ఆతను ప్రభుత్వం ఆసుపత్రిలో చేర్చబడ్డాడు

ఈ సందర్భంలో పోలీసువారు పట్నాల అప్పలస్వామి అనే అతని యింటిపై దాడి చేసి, అతనిని, మరి 14 మందిని అరెస్టు చేశారు వారివద్ద నుంచి బాకులు, కర్రలు స్వాధీనం చేసుకొనబడినవట ఆ సమయంలో కొందరు ఆయింట్లో నుంచి పారిపోయినారట వారికోసం పోలీసులు వెదుకుతున్నారు

అరెస్టు చెయ్యబడ్డ వారిలో చాలా మంది నిషాలో వున్నారని తెలుస్తున్నది

నేడు అన్ని జట్ల పనివారు బళ్ల వారు సుమారు వెయ్యిమంది పని మానివేశారు గూండా చర్యలను ఖండిస్తూ పోలీసువారు తగిన చర్య తీసుకోవాలని నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

కేరళలో ఆదివారంనాడు హోరుగాలితో బాటుగా వానకొట్టింది ఆలెప్పీలోను, పరిసరప్రాంతాలలోను అనేక చెట్లు కూలిపోయినవి తాటితోపులు ఎడిపోయినవి ఈ ఏడు ముమ్మరంగా వున్నవని స్థానికుల అభిప్రాయం.

ప్రధాని పదవినుంచి విరమించడానికి చర్చిల్ నిర్ణయించాడని, ఈడెన్‌కు బాధ్యత అప్పగించడానికే వేచి వున్నాడని ఒక లండన్ పత్రిక వార్త

అఫ్ఘనిస్తాన్‌కు పాక్ గోధుమ సిమెంట్

సరఫరాకు నిర్ణయం

కరాచీ, జూన్ 7—పాకిస్తాన్ ప్రభుత్వం అఫ్ఘనిస్తాన్‌కు 10 వేల టన్నుల గోధుమ సరఫరా చేయడానికి నిశ్చయించిందని పాక్ ఆహారశాఖామంత్రి కయూంఖాన్ చెప్పినట్లు పాకిస్తాన్ రేడియో నేడు తెలిపింది

11 వేల టన్నుల సిమెంటుకు, ఐదువేల టన్నుల చక్కెరకు అఫ్ఘనిస్తాన్ చేసిన అభ్యర్థనను పాకిస్తాన్ ప్రభుత్వం మన్నించిందని కయూంఖాన్ అన్నాడట

ఈ వస్తువుల సరఫరా- సహాయం కింద జరుగుతుందో, వినిమయమో, అమ్మకమో స్పష్టంగా తెలియడంలేదు

ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఆర్థిక సంబంధాలను దృఢతరం చేయడానికి త్వరలోనే ఒక పాకిస్తాన్ వాణిజ్య రాయబార వర్గం అఫ్ఘనిస్తాన్‌కు బయలుదేరుతున్నదని కయూంఖాన్ అన్నాడు దీనిని బట్టి పాకిస్తాన్ అఫ్ఘనిస్తాన్ మైత్రినెంత విలువైనదిగా భావిస్తున్నదీ స్పష్టం కాగలదని కయూంఖాన్ అన్నట్లు పాకిస్తాన్ రేడియో తెలిపింది.

బళ్ళారికి రాజప్రముఖ్ రాక

సన్మానపత్రం సమర్పణకు మునిసిపల్ కౌన్సిల్ నిరాకరణ

బళ్లారి, జూన్ 8—జూన్ 30 వ తేదీనుంచి మైసూరు రాజప్రముఖ్ బళ్లారిజిల్లాలో మూడు రోజులపాటు పర్యటన చేస్తారని, ఈ సందర్భంలో బళ్లారి పట్టణంలో అత్యవసరంగా చేయించవలసిన మరమ్మతులకు రు 3,500 రాజప్రముఖ్‌కు స్వాగత సన్మానాలకు రు 1,500 లు మంజూరు చేయాలనీ చేయబడిన ప్రతిపాదనను నిన్న సాయంత్రం బళ్లారి మునిసిపల్ కౌన్సిల్ త్రోసిపుచ్చింది

ఈ ప్రతిపాదన స్థానే శ్రీ రాజగోపాలశెట్టిగారు, మైసూరులో లీనీకరణ పిమ్మట బళ్లారి పట్టణం అనేక కష్టాలకు లోనైనదనీ, మైసూరులో బళ్లారి లీనీకరణ జరిగినప్పటినుంచి బళ్ళారికి వచ్చే ప్రభుత్వాధికారులకు సన్మానపత్రాలు సమర్పించడానికి కౌన్సిల్ ఎన్నడూ సమ్మతించలేదనీ, ఆ విధానానికి అనుగుణంగానే రాష్ట్రప్రభుత్వ ప్రతినిధిగా వస్తున్న రాజప్రముఖ్‌కు ఈ కౌన్సిల్ సన్మానపత్రం సమర్పించజాలదనీ, ఇలా తీర్మానించడంలో గొప్ప విద్యావేత్త, ఉన్నత సంస్కృతీపరులు అయిన మహారాజాను వ్యక్తిగతంగా అగౌరవపరచే వుద్దేశం ఎంతమాత్రం లేదనీ ఒక తీర్మానం ప్రతిపాదించారు ఈ తీర్మానం 13 5 వోట్లతో ఆమోదింపబడింది చెయిర్మన్ శ్రీ యం దొడ్డబసప్పగారు సమావేశానికి అధ్యక్షత వహించారు

డియన్ బియన్ ఫూ పతనానికి కారణం

నవారె వివరణ

సైగాన్, జూన్ 7—ఇంతవరకు ఇండోచైనాలో ఫ్రెంచి సర్వసేనానిగా వున్న జనరల్ నవారె నేడు ఒక ప్రకటన చేస్తూ ఫ్రాన్సునుంచి రెండు డివిజన్ల సైన్యం (సుమారు 22 000 మంది సైనికులు) ఫిబ్రవరి మధ్యానికి పంపివుంటే డియన్ బియన్ ఫూను కాపాడడానికి అవకాశం వుండేదని అన్నాడు

ఎ. ఐ. సి. సి. సభకు ముమ్మరంగా ఏర్పాట్లు

అజ్మీర్, జూన్ 8—ఇక్కడ జరగనున్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం ఏర్పాట్ల కోసం ఆహ్వానసంఘం కార్యనిర్వాహక వర్గం ఒకదానిని నియమించింది

ఒక పెద్ద మండపం నిర్మాణం అప్పుడే ప్రారంభమైంది

గుంటూరుకు అదనంగా రైళ్లు

బెజవాడ, తెనాలి పట్నాలనుంచి నడుపుతారట

మద్రాసు, జూన్ 8—జులై 5 వ తేదీనుంచి గుంటూరులో ఆంధ్ర హైకోర్టు ప్రారంభం కాబోతున్న సందర్భంలో దక్షిణ రైల్వే వారు జులై 1వ తేదీనుంచి విజయవాడ నుంచి గుంటూరుకు, తెనాలి నుంచి గుంటూరుకు కూడా రెండు షటిల్ రైళ్ళను అదనంగా నడుపబోతున్నారు. గుంటూరుకు హైకోర్టు పనులమీద ఉదయమే వెళ్ళి సాయంత్రం వచ్చేవారికి సౌకర్యంగా వుండడానికి ఈ రైళ్లు అదనంగా వేయబడుతున్నాయి గుంటూరులో వున్న హైకోర్టులోగాని, దానికి సంబంధించిన ఇతర ఆఫీసులలోను పనిచేసేవారు తెనాలి, బెజవాడ పట్నాలలో నివసిస్తూ గుంటూరులో పనులు చూసుకొని అదే రోజున తిరిగి పోవడానికి వీలుగా గుంటూరు-తెనాలి, గుంటూరు-బెజవాడల మధ్య వేగంగా నడిచే రైలుబండ్లు ఇటొకటి అటొకటి నడుపుతారు

గుంటూరులో పనవున్న వ్యక్తి బెజవాడలో ఉదయం 9-45 గంటలకు బయలుదేరి 10-35 గంటలకు గుంటూరుచేరి పని చూసుకొని తిరిగి సాయంత్రం 4-55 గంటలకు గుంటూరులో బయలుదేరి 5-45 గంటలకల్లా బెజవాడ చేరుకోవచ్చు

అలాగే, తెనాలినుంచి ఉదయం 10-2 గంటలకు బయలుదేరి 10-40 గంటలకు గుంటూరుకు చేరి, తిరిగి సాయంత్రం 5-5 గంటలకు గుంటూరులో బయలుదేరి 5-45 గంటలకల్లా తెనాలి చేరుకోవచ్చు

ఇలా అదనంగా వేయబోయే రైళ్ళు ఆ స్టేషన మధ్య ఇంకా ఎక్కడా ఆగవు

బెజవాడ నుంచి ఇప్పుడు క్రొత్తగా గుంటూరుకు వేయబోయే రైలును బెజవాడకు బందరునుంచి వచ్చే రైలుబండితో కలిపివేయబడుతుంది ఇందువల్ల బెజవాడ, బందరుల మధ్యగల స్టేషన్లు అన్నిటికి ఉదయం సాయంత్రం గుంటూరుకు వెళ్ళి రావడానికి రైలుబండ్ల సౌకర్యం ఉంటుంది

ఆగ్నేయ ఆసియా రక్షణ సంధి

ఇండియా వైఖరిపై ఎల్లెన్ వివరణ

వాషింగ్టన్, జూన్ 7—ఆసియాలో ఆసియనులే నాయకత్వం వహిస్తున్నారనీ పాశ్చాత్యరాజ్యాల వెనుకనుండి తమ శక్తిస్తోమతలతో దురాక్రమణను మాత్రమే ప్రతిఘటిస్తున్నాయనీ తోచేపక్షంలో ఇండియా పొరుగు రాజ్యాలతో ఒక రక్షణ ఒడంబడికను చేసుకొనవచ్చునని ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జార్జి వి ఎల్లెన్ నేడు అన్నాడు

అమెరికన్ పత్రిక "న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్టు"తో జరిపిన ఇంటర్వ్యూలో ఇండియాకు జాతీయ చైతన్యం హెచ్చు అనీ, కమ్యూనిస్టులు మరింత చేరువకు వచ్చినపుడే ఆ ప్రమాదాన్ని ఇండియా గ్రహించవచ్చునని మిస్టర్ ఎల్లెన్ అన్నాడు.

"కమ్యూనిస్టు చైనావల్ల ఇండియాకు భయం భక్తికూడా వున్నట్లు నాకు తట్టుతున్నది చైనా శక్తిస్తోమతలనే భారతీయులు మెచ్చుకొంటారు ఆ శక్తిస్తోమతల పరిణామాలు ఏ విధంగా వుండగలవో అని ఆందోళనా పడుతున్నారు" అని ఆయన అన్నాడు

ఐసెన్‌హోవర్ విధానాలు

స్టాసెన్ సమర్థన

సైరాకోస్, (న్యూయార్కు) జూన్ 7—అమెరికా విదేశ సహాయ కార్యక్రమం డైరెక్టర్ మిస్టర్ హెరాల్డ్ స్టాసెన్ నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ గౌరవనీయమైన, సుస్థిర శాంతిస్థాపనమే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ విధానాల లక్ష్యమని అన్నాడు

పంజాబ్, యు. పి. రాజస్థాన్ భాగాలతో విశాల ఢిల్లీ రాష్ట్రం

ఫజల్ ఆలీ కమీషన్‌కు రాష్ట్ర ప్రభుత్వ నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 7—ప్రస్తుత ఢిల్లీ రాష్ట్రంతో ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, పెప్సు రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలను చేర్చి, విస్తృత ఢిల్లీ రాష్ట్రాన్ని నిర్మించాలని కోరుతూ, ఢిల్లీరాష్ట్ర ప్రభుత్వం ఫజల్ ఆలీ కమిషన్‌కు ఒక మెమోరాండంను సమర్పించింది.

ఈ మెమోరాండంను ఢిల్లీ రాష్ట్రప్రభుత్వం నియమించిన ఐదుగురు రాష్ట్ర శాసన సభ్యులు తయారు చేశారు.

ప్రస్తుతం ఢిల్లీ రాష్ట్రంలో (1) ఆగ్రా డివిజను, (2) మీరట్ డివిజను, (3) ఉత్తరప్రదేశ్‌ను సమగ్రంగా పెంచడానికి అవసరమైన ప్రాంతాలను మినహాయించి రోహిల్‌ఖండ్ డివిజను, (4) సిమ్లాజిల్లాను, రూపార్, ఖార్వార్ తాలూకాలను, హిసార్‌లో కొన్ని ప్రాంతాలను మినహాయించి అంబాలా డివిజను, (5) పెప్సునుంచి మోహిందర్‌గఢ్ జిల్లా, జింద్, నర్వానా తాలూకాలు, (6) రాజస్థాన్ నుంచి ఆల్వార్, భరత్‌పూర్ జిల్లాలను చేర్చాలని ఆ మెమోరాండంలో సూచించబడింది.

ఈ విధంగా ఢిల్లీ రాష్ట్రాన్ని విస్తరింపచేస్తే దాని విస్తీర్ణం 53,472 చదరపు మైళ్ళుగా వుండగలదని, జనాభా 2,91 53,604 మంది వుండ గలరని అందు పేర్కొనబడింది

ఈ ప్రాంతం వారంతా మాట్లాడే భాష ఒక్కటేననీ దానిని పశ్చిమ హిందీ, లేక హిందుస్తానీ అంటారనీ అందు పేర్కొనబడింది ఈ కొత్త రాష్ట్రానికి ఏడాదికి 30 కోట్ల రూపాయల ఆదాయం రాగలదని అంచనా వెయ్యబడింది

ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ జనాభా 6 కోట్లు ఆదాయం 52 కోట్లు ఉత్తరప్రదేశ్‌తో పోల్చిచూస్తే విస్తృత ఢిల్లీ రాష్ట్రం సమర్థంగానే వుండేటట్లు కనిపిస్తున్నదని పేర్కొనబడింది

ఆచార్య నరేంద్రదేవ్ ప్రకటన

పూనా, జూన్ 7—భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించడం తనకు సమ్మతమేనని నేడు సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్ ప్రకటించారు.

ఈయన చికిత్స కోసం లండన్ వెళుతూ, ఇక్కడ దిన్‌షా మెహతా ప్రకృతి చికిత్సా కేంద్రంలో చికిత్స పొందుతున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను చూచిపోవడం కోసం ఇక్కడికివచ్చారు

ఉత్తర ప్రదేశ్ పరిపాలనకు వీలుగా లేనంత పెద్దదిగా వున్నదనీ, దానిని విభజించాలని చేయబడుతున్న ప్రతిపాదనలను ఖండిస్తూ, ఇండియాలో బొంబాయి తర్వాత సమర్థంగా పరిపాలన జరుగుతున్న రాష్ట్రాలలో రెండోది ఉత్తరప్రదేశేనని ఆచార్య నరేంద్రదేవ్ అన్నారు

ఇంగ్లాండుదేశం తన ఆరుకోట్ల జనాభాతో రమారమి ఉత్తరప్రదేశ్ అంతేవున్నదనీ, ఒకే ఒక యూనిట్‌గా ఇంగ్లాండు పరిపాలన సాధ్యమైనప్పుడు ఉత్తరప్రదేశ్ పరిపాలన సాధ్యంకాదనడంలో అర్థం కనిపించదని ఆయన పేర్కొన్నారు

"సి" తరగతి రాష్ట్రాలను రద్దు చెయ్యాలని, ఇక అటువంటి కొత్త రాష్ట్రాలు సృష్టించ గూడదని ఆయన అన్నారు

ఇండియాలో ఉర్దూ ఒక ప్రాంతీయ భాష కాదని, హిందీకి, ఉర్దూకు తేడా ఎంతో లేదని, కాగా ఉర్దూ రాష్ట్రం ఏర్పడే అవకాశం లేదని ఒక ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు

బొంబాయినగరం భవిష్యత్తు

బొంబాయినగరంమీద తమ హక్కులను గుర్తించడానికి ఫజల్ ఆలీ కమిషన్ నిరాకరిస్తే, అప్పుడు మహారాష్ట్రులు ఏమిచెయ్యాలి అని ప్రశ్నించగా ప్లెబిసైట్‌ను కోరాలి అని ఆచార్య నరేంద్రదేవ్ చెప్పారు నగరంలోగల ఇతరులు వ్యాపారస్థుల వైపునకాక, మహారాష్ట్రుల వైపుకే మొగ్గుచూపగలరని తాను విశ్వసిస్తున్నా నన్నారు

భూదాన యజ్ఞం ఉద్యమానికి తాను వ్యతిరేకి కాననీ, అయితే దానివల్ల పెద్ద లాభమేమీ లేదని ఆయన అన్నారు భూస్వాములలో తగినంత హృదయపరివర్తనను తెచ్చి కలిగించ లేదన్నారు.

కొరియాపై రహస్య చర్చకు వాయిదా

కమ్యూనిస్టు ప్రతిపాదనల పరిశీలనకు వీలుగా

జెనీవా, జూన్ 7—శనివారంనాడు కమ్యూనిస్టులు చేసిన కొత్త ప్రతిపాదనలను నాన్ కమ్యూనిస్టు రాజ్యాలు పరిశీలించడానికి వీలుగా కొరియా సమస్యపై నేడు జరగవలసి వున్న ఏడు రాజ్యాల రహస్య సంభాషణలను వాయిదా వెయ్యడానికి సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటావ్ అంగీకరించారు.

ఇప్పుడు కొరియాలో యుద్ధవిరమణ సంధిని పర్యవేక్షిస్తున్నటువంటి కమిషన్‌నే మొత్తం కొరియాలో ఎన్నికల పర్యవేక్షణకు నియమించాలని కమ్యూనిస్టులు ప్రతిపాదించారు కొరియాలో యుద్ధవిరమణను పర్యవేక్షిస్తున్న కమిషన్‌లోని రాజ్యాలు పోలెండ్ చెకోస్లొవేకియా, స్వీడన్, స్విట్జర్లెండ్ లు

విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ లేని సమయాలలో బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరిస్తున్న రీడింగ్ ప్రభువు మిత్రరాజ్యసమితి తరఫున వ్యవహరిస్తూ నేటి రహస్య సమావేశాన్ని వాయిదా వెయ్యడానికి అంగీకరించవలసిందని సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటావ్‌ను కోరారు.

తాము అవలంబించదగు విధానాన్నిగురించి చర్చించడం నిమిత్తం సమావేశం జరపాలనుకొన్న నాన్ కమ్యూనిస్టు రాజ్యాలు టెలిఫోన్ సంప్రతింపులకు పిమ్మట సమావేశ ప్రయత్నాన్ని విరమించుకొన్నవి

అభ్యంతరాలు చెప్పింది సమితి ప్రతినిధులే

జెనీవా, జూన్ 6—కొరియాలో యుద్ధవిరమణ సంధి పర్యవేక్షణ కార్యక్రమానికి తాము ప్రతిబంధకాలు కలిగిస్తున్నట్లు చెయ్యబడిన ఆరోపణలను చెకోస్లొవాకియా పోలెండ్‌లు నేడు తిరస్కరిస్తూ మిత్రరాజ్యసమితి ప్రతినిధులే ప్రతిబంధకాలు కలిగిస్తున్నారనీ ప్రత్యారోపణ చేశాయి.

కొరియాలో అమెరికన్ పత్రికలు చేసిన పని

శాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 6—కొరియాలో సైనికంగా ప్రధానమైన సమాచారాలు తమకు అమెరికన్ పత్రికల వల్లనే తెలుస్తూ వచ్చినట్లు కమ్యూనిస్టులు తనకు చెప్పారని ఉత్తర కొరియనులకు ఖైదీగా చిక్కిన సమితి సేనాని మేజర్ జనరల్ విలియం ఎఫ్. డీన్ నేడు యిక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నాడు

మలేరియా నిరోధం

శ్రీమతి రాజకుమారి అమృత కౌర్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 7—ఏ దేశం నుంచి అయినా మలేరియాను పూర్తిగా తొలగించడం అసాధ్యమేమీకాదు అని, ప్రభుత్వ కృషికి ప్రజలు విశేషంగా తోడిడితే ఈ లక్ష్యాన్ని సులువుగానే సాధించవచ్చునని నేడు జాతీయ మలేరియా నిరోధక ప్రచార వారోత్సవాల సందర్భంలో ఆలిండియా రేడియో నుంచి మాట్లాడుతూ ఆరోగ్య శాఖామంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ పేర్కొన్నారు

మలేరియా నిర్మూలన ప్రాధాన్యతను ప్లానింగ్ కమిషన్ గుర్తించిందని, 15 కోట్ల రూపాయల కార్యక్రమాలను అది ఆమోదించిందని శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ అన్నారు 1953-54 లో 90 మలేరియా నిరోధక యూనిట్లను నెలకొల్పడం తమ లక్ష్యమన్నారు ఇంతవరకు 150 లక్షల ఇళ్ళలో డి డి టి మందు చల్లబడిందన్నారు

తాజావార్తలు

సికింద్రాబాద్, జూన్ 8—హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలోని తెలంగాణ ప్రతినిధులు నేడిచ్చట సమావేశమై రెండు తెలుగు భాషా రాష్ట్రాలు కావాలని తీర్మానించారు

మంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి అనుకూలంగా 31 మంది వోటుచేయగా, 13 మంది మాత్రమే వ్యతిరేకించారు, మొత్తం 107 మంది ప్రతినిధులలోను 44 మంది మాత్రమే ఈ సభకు హాజరైనారు

తెలుగు ప్రాంతాలన్నింటిని చేర్చి విశాలాంధ్రరాష్ట్ర నిర్మాణం జరగాలని మాజీ మంత్రి శ్రీ వి బి. రాజుగారు తెచ్చిన తీర్మానం వోడించబడింది దానికి అనుకూలంగా 13 వోట్లు, వ్యతిరేకంగా 31 వోట్లు వచ్చినవి

భారత వాణి

దక్షిణాదిలో గాంధీజీ చిత్రం ప్రదర్శనానికి ఏర్పాట్లు

ఉదకమండలం, జూన్ 7—గాంధీజీ జీవిత విశేషాలను తెలిపే "భారత వాణి" అనే కొత్త డాక్యుమెంటరీ చిత్రాన్ని జూన్, తొమ్మిదవ తేదీ బుధవారంనాడు యిక్కడ గవర్నర్ అధ్వర్యాన ప్రదర్శించడానికి యేర్పాటు జరిగింది గాంధి స్మారక నిధి తాలూకు గాంధి ఫిలిమ్స్ కమిటీ అధ్యక్షులు శ్రీ దేవదాస్‌గాంధి ప్రస్తుతం యిక్కడ వున్నారు ఆయన ఈ సందర్భంలో ఒక ప్రకటన చేస్తూ, ఉదకమండలంతో ప్రారంభించి, దేశంలోని ప్రధాన నగరాలలో ఈ చిత్రాన్ని ప్రదర్శింపజేయడానికి తామేర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు ఉదకమండలం తర్వాత, కూనూరులోను కోయంబత్తూరులోను ఈ చిత్రం ప్రదర్శించబడుతుంది.

గాంధిఫిలిమ్స్ కమిటీ లక్ష్యాలనుగురించీ "భారతవాణి" చిత్రంలోని అంశాలనుగురించీ వివరిస్తూ శ్రీ దేవదాస్ గాంధి యిట్లా అన్నారు —

"గాంధి ఫిలిమ్స్ కమిటీని గాంధిస్మారక నిధి సంఘంవారు నియమించారు, గడచిన మూడు సంవత్సరాలలోను ఈ కమిటీ గాంధిజీ జీవితానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రాల సర్జనంలో నిమగ్నమైవున్నది ప్రపంచం మొత్తంపై ఎమెచ్యూర్లవద్దనుంచి, వృత్తిరీత్యా ఛాయాగ్రాహకులైన వారి వద్దనుంచి వారివద్ద గల గాంధి డాక్యుమెంటరీ చిత్రాలన్నిటినీ సేకరించడానికి ఈ కమిటీ మొదట పూనుకొన్నది అలా దాదాపు లక్ష అడుగుల పొడవుగల ఫిలిం సంపాదించబడింది దీనిలో చాలావరకు సాంకేతికంగా అద్భుతమైనదని చెప్పవచ్చు తక్కినది నాసిరకంగా వున్నా, చారిత్రక ప్రాధాన్యంమాత్రం చాలా వున్నది.

"ఇప్పటివరకు లభించిన వాటిలో అన్నిటికంటె పాత ఫిలిం 1912 లో దక్షిణాఫ్రికాలో నిర్మించినది 1000 అడుగుల వర్ణచిత్రం కూడా వున్నది వివిధ ఛాయాగ్రాహకులు తీసిన చిన్న చిన్న మూకీ చిత్రాలు దీనిలో వున్నాయి 1940, 42, 44, 45, 46, 47, సంవత్సరాలలో జరిగిన సంఘటనలకు, 1948 జనవరిలో జరిగిన మహాత్ముని అంత్యక్రియలకు సంబంధించిన చిత్రాలివి

16 మిల్లి మీటర్ల వర్ణచిత్రాలకు శబ్దాన్ని సమకూర్చడం కష్టంగా వున్నది అయినా ఈ చిత్రాలలోను కొన్నిటిని కలిపి వాటికి హిందీ వ్యాఖ్యానాన్ని, బ్యాక్ గ్రౌండ్ సంగీతాన్ని సమకూర్చారు దీనినే తమిళంలో జెమినీస్టూడియోవారు ఫిలిమ్స్ కమిటీ నిమిత్తం నిర్మిస్తున్నారు.

ఈ వర్ణచిత్రాలన్నిటిని కలిపి వివిధ దేశభాషలలోను, ఇంగ్లీషులోను వ్యాఖ్యానంతో ఒక సమగ్ర చిత్రంగా నిర్మించే ప్రయత్నం జరుగుతున్నది

ఇక భారతవాణి చిత్రం 35 మిల్లిమీటర్ల చిత్రం దీనికి ఇంగ్లీషు వ్యాఖ్యానాన్ని శ్రీమతి మీరాబెన్, ప్యారేలాల్, శ్రీ దేవదాస్ గాంధి సమకూర్చారు

ఇది పూర్తి జీవితగాథ కాదు, గాంధీజీ జీవితంలోని ముఖ్యమైన సంఘటనలను మాత్రం యిది చిత్రిస్తుంది ఒకవిధంగా యిది భారతస్వాతంత్ర్యోద్యమ చిత్రణమని కూడా చెప్పవచ్చు 1929 డిసెంబర్ నుంచి 1932 వరకు జరిగిన సంఘటనలు ఈ చిత్రంలో వున్నాయి రెండవ రౌండ్ టేబుల్ మహాసభ సందర్భంలో గాంధీజీ ఇంగ్లండ్‌కు వెళ్ళడం కూడా దానిలో చూపబడింది ప్రధానంగా విదేశీయుల నిమిత్తం నిర్మించబడినప్పటికీ ముందు భారతదేశంలో ప్రదర్శించబడుతున్నది

"బొంబాయి ఢిల్లీ నగరాలలో విశేష జనం ఈ చిత్రాన్ని తిలకించారు టిక్కెట్లమూలంగా వచ్చే డబ్బు గాంధీ స్మారకనిధికి జమకట్టబడుతుంది

గాంధీజీ సమగ్ర జీవితాన్ని చిత్రించే ఫిలిములను, కొన్ని చిన్న ఫిలిములను ప్రధానమైన దేశభాషలలోను కొన్ని ముఖ్యమైన ప్రపంచభాషలలోను నిర్మించాలని గాంధి ఫిలిమ్స్ కమిటీ సంకల్పం.

మద్రాసు, జూన్ 8—లంకలోని భారతీయ వ్యాపారులకు ప్రాతినిధ్యం వహించే ఒక త్రిసభ్య రాయబార కమిటీవారు త్వరలో ఇండియా ఆర్థికమంత్రిని కలుసుకోగలరని తెలుస్తున్నది

లంకనుంచి ఇండియాకు పెట్టుబడి, వస్తువులు లాభాలను తెచ్చుకొనడానికి గల అవకాశాల గురించి వారు మంత్రికి తెలియజేస్తారట సిలోన్‌లోని భారతీయ వర్తక మండలి ప్రెసిడెంటు శ్రీ కె జి రావుగారు ఆ రాయబార వర్గానికి నాయకత్వం వహిస్తారని కూడా తెలుస్తున్నది

సంగ్రహ ప్రకటనలు

బాపట్లలో మేడ అమ్మకం

బాపట్ల మునిసిపాలిటీ 9 వ వార్డు నల్లమడ రోడ్డులోవున్న నా తాలూకు రెండు అంతస్తుల మేడ, దానికి సంబంధించిన స్థలము విక్రయించదలచినాను ఎక్కువ కాలం కంట్రాక్టు పద్ధతిలో అద్దెకు కూడా ఇవ్వబడును కావలసినవారు 15-6-54 లోగా సదరు మేడలో నన్నుగాని, నా తరఫు వారినిగాని విచారించుకొనవచ్చును. పోతూరి లక్ష్మీనరసింహారావు

కావలెను

పశ్చిమ గోదావరిజిల్లా ఏలూరు లోకల్ లైబ్రరీ అధికారము క్రిందయున్న బ్రాంచి లైబ్రరీలలో బ్రాంచి లైబ్రేరియనుల ఉద్యోగాలకు 10-6-54 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈఉద్యోగాలకు కావలసి అర్హతలు

పబ్లిక్ సర్వీసుకుగాని, యూనివర్శిటీ కోర్సుకుగాని ఎలిజిబిలిటీతో ఎస్.ఎస్.ఎల్ సి ప్యాసు కావాలి మరియు,

ఒక యూనివర్శిటీ లైబ్రేరియన్ షిప్‌లో సర్టిఫికేటు కోర్సు జయప్రదంగా పూర్తి చేసి యుండాలి.

వయసు: 1-6-54 తేదీన 24 సం॥కు లోపు వయస్సు కలిగి యుండవలెను.

జీతం: రు. 45-2-85 లు, జీతముస్కేలు రు. 65-5-125 లకు మార్చడానికి ఆలోచింపబడుచున్నది. లైబ్రేరియన్‌షిప్‌లో సర్టిఫికేటు కోర్సు చదువనివారుగూడా దరఖాస్తు చేయవచ్చును. సెలెక్టు అయినతరువాత వారు 3 నెలలపాటు లైబ్రేరియన్‌షిప్‌లో సర్టిఫికేటు కోర్సు చదివే నిమిత్తము వాడ్రేకు పంపబడెదరు. సదరు కోర్సు కాలములో అలవెన్సులు, స్టయిఫెండులు యివ్వబడును. అట్టి అభ్యర్థులు లోకల్ లైబ్రరీ అథారిటీలో కనీసము 5 సం॥లు పనిచేస్తారని హామీ యిస్తూ రెండు షూరిటీలతో వారు బాండువ్రాసి యివ్వవలెను దరఖాస్తులు సకాలములో పంపి దరఖాస్తుదారులందరు 11-6-54 తేదీన ఉదయం 8 గం॥కు పశ్చిమ గోదావరిజిల్లా, ఏలూరు డిస్ట్రిక్టు సెంట్రల్ లైబ్రరీ భవనమునందు ఇంటర్‌వ్యూ చేయుటకు హాజరు కావలెను ఇతరవివరములకు డిస్ట్రిక్టు లోకల్ లైబ్రరీ అథారిటీ పశ్చిమ గోదావరి, ఏలూరునుండి తెలుసుకొనవచ్చును 15-5-54 న జరిగిన సెలక్షను రద్దుచేయడమైనది

(సం) మహమ్మద్ మహబూబ్ అలీ, సెక్రటరి, లోకల్ లైబ్రరి అథారిటీ, పశ్చిమ గోదావరి, ఏలూరు, 2-6-54.

2 సంవత్సరములు వయస్సు నుండి 6 సంవత్సరముల వయస్సు వరకు యుండే అనలు ఒంగోలు జాతి ఆబోతులు ఈ దిగువ ఉదహరించిన లక్షణము గలవిగా యుండవలెను

1 ఆబోతుయొక్క ముక్కుభాగము నలుపుగా యుండవలెను.

2 ఏ విధమైన మచ్చలుగాని శరీరమునందు ఏ భాగమున యుండరాదు

3 ఆబోతుయొక్క తోక చివర యుండు వెంట్రుకలు నలుపుగా యుండవలెను

4 వసుపు వర్ణము, బూడిద వర్ణములుగల మచ్చలు శరీరమునందు దెబ్బలను కాన రాకూడదు.

పై ఉదహరించిన లక్షణములు గల ఆబోతు దూడలు విక్రయించుటకున్నవని మీరు తెలియపర్చదలచినచో మాకు జూన్ 21 వ తారీకు 1954 లోపున ఈ కింద తెలియపరచిన ఎడ్రస్‌కు ఇంగ్లీషులో వ్రాయవలెను.

ఇతరులు ఎవరైనవ్వటికి పైన వ్రాసిన లక్షణములు గల ఆబోతు దూడలను మాకు విక్రయించేటట్లుగా సహాయపడిన వారికి ఒక్కొక్క ఆబోతు దూడకు రు 100/- చొప్పున యిచ్చుటకు మేము నిశ్చయించినాము

Nowroji Framji & Sons,
Viramgam, (Western Ry)

కావలెను

మునిసిపల్ స్కూల్సులో దిగువ ఉద్యోగాలకు అర్హత గల స్త్రీ పురుషుల నుండి, 20-6-54 లోగా కమీషనరుకు చేరులాగున దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులలో వయస్సు, అర్హతలు, ఉన్న యెడల లోగడ అనుభవము గురించిన పూర్తి వివరములను తెలుపవలెను

స్థానిక సంస్థలకు వర్తించు స్కేల్సులో జీతము, అలవెన్సులు యివ్వబడును

1 ఉర్దు ట్రెయిండ్ ముస్లిం టీచర్లు (హైయరు గ్రేడ్)

2 బి, ఇడి అసిస్టెంట్లు (సోషల్ స్టడీస్, లెక్కలు)

3 సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్లు

4 తెలుగు పండితులు-సెకండ్ గ్రేడ్.

5 హిందీ పండితులు-సెకండ్ గ్రేడ్.

6. ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (వై ఎం సి ఏ ట్రెయిండ్)

7 డ్రాయింగ్ మాస్టర్లు.

8 మాన్యుయల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు

బి సూర్యనారాయణరావు, కమీషనరు, విశాఖపట్టణం మునిసిపల్ ఆఫీసు

ప్రకటన

సర్ సి రామలింగారెడ్డి కాలేజి, ఏలూరు. 21-6-54 తేది తిరిగి తెరవబడును. దిగువ కోర్సులలో విద్య గరపబడును.

1 బి ఏ ఎస్‌సి, పార్టు II:

తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దు

పార్టు III:

లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీ,ఫిజిక్సు, కెమిస్ట్రీ; బాటని, జూ ఆలజీ, బాటని, కెమిస్ట్రీ, అకౌంటెన్సీ, బ్యాంకింగ్, కమర్షియల్ లాజిక్స్

ఇండియన్ హిస్టరి, బ్రిటిష్ హిస్టరి, ఎకనమిక్సు, బ్యాంకింగ్

ఇండియన్ హిస్టరి, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్సుడు తెలుగు.

ఇండియన్ హిస్టరి, బ్రిటిష్ హిస్టరి, అడ్వాన్సుడు తెలుగు.

2 డిగ్రీ కోర్సులు:

బి. ఎస్‌సి, ఫిజిక్సు, (మెయిన్) లెక్కలు, కెమిస్ట్రీ సబ్సిడియరీలతో

* కెమిస్ట్రీ (మెయిన్) లెక్కలు, ఫిజిక్సు సబ్సిడియరీలతో

* కెమిస్ట్రీ (మెయిన్) బాటని, జూ ఆలజీ, సబ్సిడియరీలతో.

* బాటని (మెయిన్) జూఆలజీ, కెమిస్ట్రీ సబ్సిడియరీలతో.

కాం: స్పెషల్ సబ్జెక్టులు

1 అడ్వాన్సుడు ఆడిటింగ్, అకౌంటింగ్

2 కరెన్సీ, ఎక్స్ఛేంజి.

బి ఏ పార్టు II:

తెలుగు, సంస్కృతం, ఉర్దు, హిందీ

పార్టు III

గ్రూప్ (I) లెక్కలు.

* గ్రూప్ (IV) హిస్టరి, ఎకనమిక్సు, హిస్టరి మెయిన్‌తో

గ్రూప్ (V) హిస్టరి, ఎకనమిక్సు, ఎకనమిక్సు మెయిన్‌తో.

ఎన్. బి చుక్కలు మార్కుచేసిన గ్రూపులు, యూనివర్సిటీ ఆమోదమునకు లోబడి ఉండును

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారం, రెండు అణాలు స్టాంపులు పంపి దరఖాస్తు మీద పొందవచ్చును.

జూనియర్ తరగతులలో అడ్మిషన్ 21-6-54 సోమవారం ఉ. 10 గం ల నుండి ప్రారంభమగును

(సం) డి ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్, 4-6-54

ఇండో-చైనా సమస్య:

ఆసియా రాజ్యాలతోనే యుద్ధ విరమణ సంఘం ఏర్పాటుకు రష్యా ప్రాతికూల్యం

జెనీవా, జూన్ 7—

ఇండో-చైనా యుద్ధ విరమణ సంఘాన్ని కొలంబో సభలో పాల్గొన్న అయిదు ఆసియా రాజ్యాలతోనే ఏర్పాటుచెయ్యాలన్న ప్రాను ప్రతిపాదనను రష్యా నేడు తిరస్కరించిందని ఒక సమావేశవర్గంవారు అన్నారు.

అయితే, ఈ సంఘంలో మూడు ఆసియా రాజ్యాలకు ఒక కమ్యూనిస్టు రాజ్యానికీ సభ్యత్వమిచ్చే ప్రతిపాదన చేస్తే, దానిని గురించి రష్యా పరిశీలించగలదని సోవియెట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మోలటాఫ్ ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిదోకు నేడు అంతరంగికంగా సూచించాడని కూడా ఈ వర్గంవారు అన్నారు.

కొలంబో సభలో పాల్గొన్న అయిదు రాజ్యాలతోను యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘం ఏర్పాటుకు పాశ్చాత్య అగ్రరాజ్యాలు సమ్మతించినవని ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిదో, ముష్యూర్ మోలటాఫ్‌తో జరిపిన 50 నిమిషాల సమావేశంలో తెలియజేశాడు

యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో కమ్యూనిస్టు రాజ్యాలకు కూడా స్థానం వుండాలని ముష్యూర్ మోలటాఫ్ పట్టుపట్టాడు తొమ్మిది రాజ్యాల సమావేశం ఈ సూచనను క్రిందటి వారమే తిరస్కరించింది

ఈ సమస్యపై బిదో మోలటాఫ్‌ల మధ్య అతి సామరస్య పూర్వక వాతావరణంలో చర్చలు జరిగినవని, అయితే ఏ నిర్ణయాలు జరగలేదని ఒక ఫ్రెంచి ప్రతినిధి అన్నాడు

గత వారంలో తొమ్మిది రాజ్యాల సమావేశంలో ప్రతిష్ఠంభన ఏర్పడ్డ విమ్మటనే కొలంబో సభలో పాల్గొన్న అయిదు ఆగ్నేయ ఆసియా రాజ్యాలతోను యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలన్న ప్రతిపాదనకు ప్రాను అంగీకరించింది.

జనరల్ వాన్‌ఫ్లీట్ పర్యటన

వాషింగ్టన్, జూన్ 8—ఉద్యోగంనుంచి విరమించుకొన్న అమెరికన్ సేనాని జనరల్ జేమ్స్ వాన్‌ఫ్లీట్ దూరప్రాచ్య పరిస్థితి పరిశీలనకు వెళ్ళినసందర్భంలో ఇండో-చైనాను కూడా దర్శిస్తాడని ఒక అభిజ్ఞవర్గంవారు నేడు అన్నారు.

ఇండో-చైనాకు జనరల్ ఎలైరాక

సైగాన్, జూన్ 8—ఇండో-చైనాలో కొత్త ఫ్రెంచి సర్వసేనానిగాను హైకమీషనర్ జనరల్‌గాను నియమించబడిన జనరల్ పాల్ ఎలై నేడు తన డిప్యూటీ జనరల్ రావుల్ సాలాన్‌తో యిక్కడకు వచ్చాడు

విమానాశ్రయంలో యింత వరకు సర్వసేనానిగావున్న జనరల్ నవారే, యింత వరకు హైకమీషనర్ జనరల్‌గావున్న ముష్యూర్ మారిస్ డీజన్, వియట్‌నామ్ ప్రధాని ప్రిన్స్ బూలోక్ కలుసు కొన్నారు

కరాచి-ఢాకా సరాసరి విమానయానం

పాక్ ప్రధానిచే ప్రారంభోత్సవం

కరాచీ, జూన్ 7—పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ ఆలీ నేటి సాయంకాలం తొలిసారిగా ఏర్పాటు చేయబడిన సరాసరి కరాచీ-ఢాకా విమానయానానికి ప్రారంభోత్సవం జరిపాడు

పాకిస్తాన్‌కు గల విచిత్ర భౌగోళిక పరిస్థితి దృష్ట్యా, కరాచీ నుంచి ఢాకాకు సరాసరి విమానయానం ప్రారంభించడం "చరిత్రాత్మక సంఘటన" అని ఆయన అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు —

"ప్రయాణ సౌకర్యాలు అందరికీ సులభంగా వుండడంకోసం పాకిస్తాన్ ప్రభుత్వం విమాన ప్రయాణం టికెట్టు ఒక్కొక్క దానికి 50 రూపాయలు సబ్సిడీ ఇవ్వడానికి నిశ్చయించింది దీనివల్ల ప్రభుత్వానికి సంవత్సరానికి 10 లక్షల రూపాయల ఆదనపు ఖర్చుకాగలదు

"ఈ విమానయానానికి పెట్రోలు వన్ను కూడ మినహాయించబడుతుంది ఈలాటి విమానయానాన్నే ఈ నెలాఖరులో కరాచీ నుంచి లాహోర్ మీదుగా ఢాకాకు కూడా ఏర్పాటు చేస్తాము"

ఓరియంటల్ ఎయిర్‌వేస్ పాకిస్తాన్ ఇంటర్ నేషనల్ ఎయిర్ సర్వీస్‌తో కలిపి వేయబడుతుందని కూడా పాక్ ప్రధాని సూచించాడు

దేహ సౌష్ఠవ పరీక్ష

మద్రాసు, జూన్ 7— విద్యాసంస్థలలో వివిధ కోర్సులకు విద్యార్థులను ఎంచుకొనేటప్పుడు దేహ సౌష్ఠవాన్ని (పర్సనాలిటీని) పరీక్షించడం కొత్త విషయం కాదని, ఈ పద్ధతి ప్రపంచంలోని అన్ని నాగరిక దేశాలలోను వున్నట్టిదేనని నేడు మద్రాసు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఏ బి షెట్టి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

ఇక్కడ మద్రాసులోని వృత్తివిద్యా సంస్థలకు విద్యార్థులను ఎన్నుకోడానికి నియమించబడ్డ సెలక్షన్ కమిటీ ఈ దేహ సౌష్ఠవ పరీక్షను నిర్వహిస్తుందని ఆయన అన్నారు

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌వారు కొత్తగా ఖరీదుచేసిన సూపర్-కాన్‌స్టలేషన్ విమానం "ఝాన్సీరాణి" బొంబాయి వచ్చినప్పటి ఫొటో

లంక పార్లమెంటులో భారతీయుల ప్రాతినిధ్యం

నామినేషన్ పద్ధతికి స్వస్తి చెప్పి, ఎన్నికల నిర్వహణకు సింహళ ప్రభుత్వ నిర్ణయం

కొలంబో, జూన్ 7—

ఇండియన్, పాకిస్తానీ పౌరసత్వం చట్టం కింద లంక పౌరులుగా రిజిస్టర్ చేయబడిన వారిని లంక పార్లమెంటులో సరాసరి నియమించే పద్ధతి విరమించబడుతున్నది.

వారు, వారికి ప్రత్యేకించబడిన నియోజక వర్గాలనుంచి తప్ప తక్కిన వాటినుంచి ఎన్నిక కావడం నిషేధించబడుతున్నది కూడా

ఇందుకు సింహళం రాజ్యాంగానికి తగు సవరణలను ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది

సింహళం ప్రజాప్రతినిధుల సభలో ఇంతవరకు 101 మంది సభ్యులు వున్నారు ఈ సభ్యత్వాన్ని 105 కు పెంచి నాలుగు స్థానాలను సింహళ పౌరులుగా రిజిస్టర్ చేయబడిన వారికి ప్రత్యేకించడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే ఈ నిర్ణయం అనుసరించే పైన పేర్కొన్న రాజ్యాంగ సవరణలను ప్రభుత్వం తలపెట్టింది

సింహళ పౌరులుగా రిజిస్టర్ చేయబడిన భారతీయ సంతతివారికి ప్రత్యేకించబడిన స్థానాలకు సింహళీయులు-అదినుంచి సింహళ పౌరులైనవారు పోటీచేయడం నిషేధిస్తూ ఒక నిబంధనకూడా కొత్త సవరణలలో చేర్చబడుతుందట.

ఇంతవరకు సింహళం పార్లమెంటులో రెండు స్థానాలకు సింహళ పౌరసత్వంకల భారతీయ సంతతివారు నామినేట్ చేయబడుతున్నారు ఇందులో ఒక స్థానం దిగువ సభలోనిది రెండవది సెనెట్‌లోనిది ఇంతవరకు రెండు స్థానాలు "ముఖ్యుల తరగతి"కి చెందినవి, ఇకమీదట ఈ తరగతికి సింహళ పౌరసత్వంకల భారతీయులు తీసుకోబడరు వారికి నాలుగు స్థానాలు ప్రజాప్రతినిధుల సభలో ప్రత్యేకించబడుతున్నవి ఈ సభలో ఆరు స్థానాలకు నామినేట్ చేసేపద్ధతి ఇకముందు కూడా కొనసాగించబడుతుంది

జులైలో సవరణల ప్రతిపాదన

ఇండో-సిలన్ ఒడంబడిక ననుసరించి పై సవరణలను జులై మొదటివారంలో పార్లమెంటులో ప్రతిపాదించనున్నామని ప్రధాని సర్ జాన్ కొతెలెవాలా నేడు ప్రతినిధుల సభలో ప్రకటించాడు

సవరణలు రెండు తరగతులుగా వుంటవన్నాడు.

ఇందులో మొదటిది లంక పౌరులుగా రిజిస్టర్ చేయబడిన వారికి ప్రజా ప్రతినిధుల సభలో ప్రాతినిధ్యమివ్వడం రెండవది లంక పౌరసత్వం తీసుకున్నవారికి విడి వోటర్ల జాబితాలు తయారుచేయడం,

ప్రభుత్వ వ్యతిరేకచర్యలలో పాల్గొనేవారి పౌరసత్వం రద్దుచేయడానికై ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని కూడా ప్రధాని ప్రస్తావించి "లంక వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనే విదేశీయులు, దేశద్రోహానికి ఒడిగట్టుకొనేవారు లంకలో ఉండ వీలులేదు" అన్నాడు

'విసా' వల్ల ప్రయాణాల తగ్గుదల

రామనాథపురం, జూన్ 7—లంక నుంచి ఇండియా రాదలచినవారు లంకలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయంనుంచి 'విసా' లు పొందవలెననే నియమాన్ని జూన్ ఒకటవ తేదీనుంచి అమలు పరచినందున లంకనుంచి వచ్చేవారి సంఖ్య బాగా పడిపోయింది తత్ఫలితంగా ధనుష్కోడి తలైమన్నార్ మధ్య ఓడలు రోజువిడిచి రోజు మాత్రమే నడుపబడుతున్నవి

లంకలోని ఇండియా హైకమిషనర్ ఫస్ట్ సెక్రటరీ శ్రీ సిన్హా ఆచారి ఈ మధ్య ఇక్కడకు వచ్చినప్పుడు మండపంలోని క్వారెన్‌టైన్ క్యాంపు సందర్శించి సింహళం పలన, కార్మిక శాఖాధికారులతోకూడా సంప్రతింపులు జరిపారు

అదనపు బియ్యం నిల్వలు

చైనా, బర్మాలతో చేసుకొన్న ఒడంబడికల ఫలితంగా లంకలో ఈ సంవత్సరాంతానికి లక్ష టన్నుల బియ్యం అదనపు నిల్వ వుండగలదని, ఇందులో కొంత భాగాన్ని నష్టానికి అమ్ముకోవలసి వచ్చేటట్లున్నదని ఆహార వ్యవసాయశాఖా మంత్రి మిస్టర్ జె ఆర్ జయవర్ధనే నేడు ప్రజాప్రతినిధుల సభలో ప్రకటించాడు ఇకమీదట ఇట్టి పరిస్థితి ఏర్పడకుండా చైనా, బర్మాలతో వాణిజ్య ఒడంబడికను సవరించవలసి వుంటుందని కూడా ఆయన అన్నాడు.

బాల్కన్ రాజ్యాల సంధి ముసాయిదా

రచనకు కమిటీ నియమించబడుతుందట

ఏథెన్స్, జూన్ 7—యూగోస్లావియా ప్రెసిడెంట్ మార్షల్ టిటో ఇటీవల గ్రీసు, టర్కీలు సందర్శించినప్పుడు మూడు దేశాల ప్రభుత్వాలు చేసుకోదలచిన రాజకీయ, సైనిక మిత్రత్వసంధి ముసాయిదాను తయారు చేయడానికై రాజకీయ, సైనిక ప్రతినిధులుకల ఒక కమిటీని మూడు దేశాలు సమష్టిగా నియమించ నున్నవని ఒక అధికారవర్గం నేడు ఇక్కడ ప్రకటించింది.

ఈ కమిటీ మూడు దేశాలలోని ఒక రాజధానిలో సమావేశం కాగలదని కూడా తెలుస్తున్నది మూడు దేశాల విదేశాంగ మంత్రులు బెల్గ్రేడ్‌లో సభ జరపడానికి లోగడ నిర్ణయించబడింది ఆసభ తేదీకి ముందే సంధి ముసాయిదా తయారైతే, సభ సందర్భంలోనే సంతకాలు కూడా చేయబడగలవని తెలుస్తున్నది

జులై మొదటివారంలో గ్రీసు, టర్కీ, యూగోస్లావియా విదేశాంగ మంత్రులు బెల్గ్రేడ్‌లో సమావేశం కానున్నట్లు చెప్పబడుతున్నది.

అమెరికా, టర్కీల సంప్రతింపులు

న్యూయార్క్ జూన్ 6—అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తోను, ఇతర అధికారులతోను సంప్రతింపులు జరిపిన మీదట టర్కిష్ ప్రధాని మెండెరిస్ నేడు న్యూయార్క్‌నుంచి విమానంలో స్వదేశానికి తిరిగి బయలుదేరి వెళ్ళాడు

అంతకుముందు ఆయన ఒక ప్రకటన చేస్తూ అమెరికా టర్కీకి పెద్దపెట్టున చేయదగు సైనిక సహాయంగురించి సంపూర్ణంగా సమ్మతి కుదిరిందని, సైనిక సహాయ కార్యక్రమానికి అనుబంధంగా అమెరికా చెయ్యగల ఆర్థిక సహాయం ఫలితాలు కూడా సువిదితమైనవని అన్నాడు

గ్రీసు, యూగోస్లావియాలతో టర్కీకిగల బాల్కన్ సంధిని మూడుదేశాల మధ్య మైత్రినుదృఢ మయ్యేటిగా రూపొందించడానికి టర్కీ కృత నిశ్చయుమైనదని ఆయన పేర్కొన్నాడు పాకిస్తాన్‌తో సంధిని మరి కొన్ని అంశాలకు అనువర్తింప జేయగలమని కూడా ఆయన వెల్లడించాడు

ఉత్తర అట్లాంటిక్ రక్షణ సంధిలో పేర్కొనబడిన ప్రమాణానికి టర్కీ సాయుధసేనలను త్వరితగతిని అభివృద్ధిచేయడానికి అమెరికా టర్కీలు నిర్ణయించినట్లు టర్కిష్ ప్రధాని తెలియజేశాడు

కృష్ణమీనన్‌కు గ్లాస్గో యూనివర్సిటీ "డాక్టరేట్"

లండన్, జూన్ 7—మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ కృష్ణమీనన్‌కు గ్లాస్గో యూనివర్సిటీ డాక్టర్ ఆఫ్ లా పట్టాన్ని బహూకరించడానికి నిశ్చయించింది

సార్ భావిపై త్వరలోనే చర్చ

జెనీవా, జూన్ 7—సార్ సమస్యపై చర్చలను కొనసాగించడానికై ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిదో త్వరలోనే పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ ఎడినోవర్‌ను కలుసుకొంటాడని యిక్కడి ఫ్రెంచివర్గాలవారు నేడు అన్నారు

ఈ సమావేశం జరిగే తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

సాలుకు 18 లక్షల మంది కొత్త నిరుద్యోగులు

ఇండియాను ఎదుర్కొంటున్న విషమ సమస్య

జెనీవా, జూన్ 7—

ఇండియాలో నిరుద్యోగుల సంఖ్య ఏడాదికి దాదాపు 18,00,000 వంతున పెరుగుతున్నదని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె పి త్రిపాఠి నేడు ఇక్కడ అంతర్జాతీయ కార్మిక సంస్థ మహాసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

కొత్తగా ఏర్పడుతున్న ఉద్యోగాల సంఖ్య దీనితో పోల్చవీలులేనంత తక్కువగా ఉన్నదన్నాడు నిరుద్యోగం బాగా పెరిగి, ఉద్యోగాలు బాగా తగ్గిపోతే ఆసియాకే కాక మొత్తం ప్రపంచానికే అది ప్రమాదకరం కాగలదని ఆయన నొక్కిచెక్కాణించాడు.

ఇంకా ఇలా పేర్కొన్నాడు:

"ఆసియా ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ఆర్థిక శాస్త్ర ప్రవీణులు, ఇతర పరిశోధకులు తిరిగి తీవ్రంగా ఆలోచనలు జరపవలసివుంటుందని మేము భావిస్తున్నాము అంతర్జాతీయ కార్మికసంస్థ ఈ కార్యభారాన్ని వహించినట్లయితే అది ఆసియాకే కాక మొత్తం ప్రపంచానికే శ్రేయోదాయకం కాగలదని కూడా మా విశ్వాసం.

ఆసియా ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణకు ప్రాతిపదిక ఒకటి కనిపిస్తున్నది అనతికాలంలోనే అందరికి ఉద్యోగాలు లభించగల వద్దతిని ఆర్థిక వ్యవస్థను తిరిగి రూపొందించాలి కేవలం ఉత్పత్తిని ఇతోధికం చెయ్యడమే లక్ష్యమైన ఏ యితర ఆర్థిక ప్రణాళిక ఫలప్రదం కాజాలదు

ఇండియాలోను, కలోనియల్ ప్రాంతాలలోను పరిశ్రమల ఆధిపత్యం పద్ధతి ఒక విధమైన ఫ్యూడల్ సంప్రదాయంలో నడుతూవచ్చింది.

ఇందువల్ల అధికారము, లాభాలు యజమానుల పరమైనవి. నష్టంవస్తే దాని దుష్ఫలితాలను కార్మికులు, వాటాదార్లు పంచుకోవడం జరుగుతున్నది పెద్దనగరాలలో తన్నత క్కినచోట్ల వున్నటువంటి ఈ పద్ధతి బాధ్యతారహితమైనది. దీనికి వెంటనే స్వస్తిచెప్పాలి.

పరిశ్రమలను మరింత సామర్థ్యంతో నిర్వహించడానికి, కార్మికుల వేతనాలు హెచ్చించడానికి, ప్రజల కొనుగోలు శక్తి పెంపొందడానికి, విదేశాలతో వర్తక వాణిజ్యాలు వృద్ధి పొందడానికి దోహదమిచ్చే విధానాన్ని రూపొందించాలి

జీవితావసర వస్తువుల ఉత్పత్తికి ప్రధాన కేంద్రమైన ఆసియాలో ధరలను స్థిరం చెయ్యడం కూడా చాలా అవసరం ఆసియాకు ప్రోత్సాహకరంగా వుండగల ప్రమాణంలో ధరలను ఎంత చప్పున స్థిరం చేస్తే అంత మంచిది మొత్తం ప్రపంచానికే అది మేలు కాగలదుకూడా





రేడియో

(జూన్ 10, గురువారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె. 1-30 మద్రాసు ఏ వలె; 1-40 (హిం తె. వా); 2-0 మద్రాసు బి వలె; 2-15 మహాభారత్ — ప్రసంగం (హిం). (మద్రాసునుండి రిలే), 4-0(రి); సాయంత్రం 5-30 గుమ్ములూరి వెంకటరమణమ్మ (గా), 6-0 సంగీతశిక్షణ. 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం — కోటలాటి కోట : పాట. విశేషాలేమిటి? వ్యవసాయ గోష్ఠి. ప్రకటనలు. ధరలు. వాతావరణం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం— ఎమ్ దుర్గాప్రసాద్; గీతావళి; 7-30 (రి), 7-45 సంస్కృత కావ్యగానము — పువ్వాడ శేషగిరిరావు; 8-0 వద్దు సోమేశ్వరరావు (వీ), 8-30 గుమ్ములూరి వెంకటరమణమ్మ (గా), 9-0 (ఆం వా); 9-15 ఎమ్ దుర్గాప్రసాద్, గీతావళి: 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం, 7-30 ఎస్ రామచంద్రన్ (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 పి ఎస్ కోకిలం (గా). 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా). 1-50 (రి); 2-15 మహాభారత్—ప్రసంగం (హిం). ఆర్. శ్రీనాథన్; 4-30 (రి), సాయంత్రం 5-30 ఎమ్ వి నటరాజ సుందరం(నా); 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు. వాతావరణం. వాణిజ్య వార్తలు (ఆం); 6-25 పి ఎల్. సరస్వతీదేవి (గా); 7-0 విలయవిద్యాంసుడు (క్లా); 8-15 రాగం తానం. పల్లవి—జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (గా), లాల్గుడి జి జయరామన్ (వ), పాలఘాట్ రఘు (మృ). 9-0 (ఆం వా). 9-15 (స్థా రి). 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270 3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (స్థా. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె వా); 2-0 విలయవిద్యాంసుడు (రి); 4-0 తె కాంత (వీ), సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్థా రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ప్రముఖవ్యక్తులు : 'ఏదో వరవాలేదు' అనేవారు—ప్రసంగం; శ్రీరంగం శ్రీనివాసరావు; 7-45 (స్థా. రి); 8-30 రాగప్రస్తారం : హిందోళం — విర్వహణ . విలయవిద్యాంసుడు; 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0(తె. వా); 7-15 ఎమ్. శ్రావస్తుకుమార్ (గా); 7-45 బి. హెచ్. ఖురేషీ (వ); 8-0 (ఆం హిం వా); 8-30 శైలజా మహాబలేశ్వర్‌కర్ (ఖయాల్ లలిత్); మధ్యాహ్నం; 12-30 (రి); 1-0శ్రీసంసార్; 1-45 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 శైలజా మహాబలేశ్వర్‌కర్ (ఖయాల్ పూరియా ధనశ్రీ); 5-45 బి హెచ్ ఖురేషీ (మ.గీ), 6-0 సాహిత్యకార్యక్రమం (హిం); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ — మదుపేరానిపాత్రలు; హాతింతాయి ప్రసంగం; 7-0 (తె వా); 7-15 గ్రామసీమ—(స్త్రీలకు) జానపద సాహిత్యంలో స్త్రీ జీవితం: మాతృదళ—వై. సీతాకుమారి, శ్రీరామ జననం : స్త్రీలపాట; మాతృగీతాలు కావ్యపఠనం - ఊరిబావి ముచ్చటలు. 8-0 ప్రసంగం (హిం); 8-15 శైలజా మహాబలేశ్వర్‌కర్ (ఖయాల్, బేహాగ్) 8-30 (స్థా రి); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అద్వైకొండు; నాటిక—రచన: ఆత్రేయ; 10-0 సింగరాజు సూర్యనారాయణరాజు (గా); 10-30 ప్రసార సమాప్తి.

తాంబరం, క్రోంపేట రైలు స్టేషన్‌ల మధ్య కొత్తగా ఆదివారంనాడు తాంబరం శానిటోరియం స్టేషన్‌కు ఇండియా కార్మికమంత్రి శ్రీ వి. వి. గిరిగారు ప్రారంభోత్సవం జరిపారు

"స్నేహపూర్వకమైన సహకారం జోక్యం కాదు"

ఇండియా–నేపాల్ సంబంధబాంధవ్యాలపై త్రిభువన్ రాజు విశదీకరణ

ఖట్మండూ, జూన్ 7—

నేపాల్ సర్వతంత్ర స్వతంత్రాధికారాలకు భంగం కలుగకుండా, అది ఏ రాజ్యకూటంలోనూ చేరకుండా పురోగామి దేశాలతో సరిసమానంగా ముందంజ వేయడమే నేపాల్ వైదేశిక నీతి లక్ష్యమని నేడు అడ్వైజరీ అసెంబ్లీలో చదువబడిన నేపాల్ రాజు త్రిభువన్ ప్రసంగంలో స్పష్టపరచబడింది.

నేపాల్ రాజు అడ్వైజరీ అసెంబ్లీకి హాజరు కానందున యువరాజు ఆయన ప్రసంగాన్ని చదివి వినిపించారు. ఈ ప్రసంగంలో ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు స్థూలంగా తెలుపబడ్డాయి. నేపాల్ రాజు తన ప్రసంగంలో ఇండియా నేపాల్ సంబంధ బాంధవ్యాలను ప్రస్తావించి, నేపాల్ ఇతర దేశాల నుంచి సహాయం పొందడంకన్నా భారత దేశం నుంచే విశేషంగా సహాయం పొందడానికి భౌగోళిక సంబంధం, సహజ ప్రాచీన సాంస్కృతిక సంబంధం మాత్రమే కారణం కాక ఉభయ దేశాల విధానాలు ఒక్కటి కావడం, ఉభయ దేశాల సిద్ధాంతాలు ఒక్కటే కావడం, కూడా కారణమన్నారు. ఈ రెండు దేశాలు ఇరుగు పొరుగున వుండడాన్ని బట్టి పరస్పరం సుఖదుఃఖాలు పంచుకోవడం కూడా సహజమే కాక, లాభకరమని కూడా ఆయన అన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇలాటి సహాయం పొందడం వల్ల సహాయం పొందుతున్న దేశాలకు అవమాన మేమీ లేదు సహాయం చేస్తున్న దేశాలు ఈ సహాయం పొందుతున్నందుకు వెనుకబడిన దేశాలను తక్కువ చూపు చూడడ మనేది కూడా లేదు. ఇలాటి స్నేహపూర్వకమైన సహకార సంబంధాలను జోక్యంగా వర్ణించడం తన దుర్బుద్ధిని తానే బట్టబయలు చేసుకోవడం వంటిది

"నేపాల్ అలాటి సహాయాన్ని ఒక్క దేశంనుంచే పొంది ఇతర దేశాలతో సంబంధ బాంధవ్యాలు పెట్టు కొనకపోతే, అలాటి ఆరోపణలకు అవకాశం వుంటుంది.

"కాని, నేపాల్ ప్రభుత్వం బ్రిటన్ అమెరికా, ఫ్రాన్స్, ఇండియా దేశాలతో రాయబార సంబంధాలు కలిగి వుండడం మాత్రమే కాక, ఉత్తరానవున్న దేశాలతోను ఇలాటి రాయబారి సంబంధం ఏర్పాటు చేసుకొనడానికి సిద్ధంగా వుంది నేపాల్‌కు ప్రపంచారోగ్య సంస్థ, ప్రపంచ విజ్ఞాన సమితి—కొలంబో ప్రణాళికవంటి అంతర్జాతీయ సంస్థలలో సభ్యత్వం కలదు మిత్రరాజ్యసమితి సభ్యత్వానికి కూడా ప్రయత్నిస్తున్నది"

"రాయబారవర్గం పూర్తిగా అనధికారమైనది ఇండియా, నేపాల్ ప్రభుత్వాల అనుమతితో ఏర్పాటు చేయబడింది. భారత ప్రజల సద్భావాలను నేపాల్ ప్రజలకు అందజేయడం రాణాల పాలన తర్వాత నేపాల్ ప్రజల ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిస్థితులను తెలుసుకొనడం ఈ రాయబారవర్గం లక్ష్యం.

"మాది అధికార పూర్వకమైన రాయబారవర్గమనే అపోహ ఖట్మండూ ప్రజలకు కలిగింది విషయాల సేకరణకు వచ్చినట్టు కూడా అపోహ కలిగింది. కనుకనే మే మక్కడ గౌచార్ విమానాశ్రయంలో దిగగానే నిరసన ప్రదర్శనాలు జరిగాయి.

"భారత దేశంపట్ల నేపాల్‌తో అపార సద్భావం కలదని విశ్వసిస్తున్నాము. గౌచార్ విమానాశ్రయంలో జరిగిన నిరసన ప్రదర్శనాలు నేపాల్ ప్రజల భావాలకు గాని, ఖట్మండూ నగర పౌరులలో అత్యధిక సంఖ్యాకుల భావాలకుగాని ప్రాతినిధ్యం వహించవని మేము విశ్వసిస్తున్నాము. పాత పరిపాలన మూర్తుతో దెబ్బతిన్నవారు నూతన పరిపాలనలో ప్రధాన స్థానం ఆక్రమించుకోలేనివారు ఈ నిరసన ప్రదర్శనాలకు ప్రధాన కారణం."

చిన్న చిన్న పరిశ్రమల అభివృద్ధి

ఫోర్డు సంస్థ నిపుణుల సూచనల అమలుకు ఢిల్లీ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 7—

ఇండియా ప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో చిన్న పరిశ్రమలకుగాను ప్రాంతీయపు టెక్నలాజికల్ సంస్థలను నాల్గింటిని, మార్కెటింగ్ సర్వీసు కార్పొరేషన్‌ను ఒకదాన్ని, చిన్న పరిశ్రమల కార్పొరేషన్‌ను ఒకదాన్ని నెలకొల్పడానికి నిర్ణయించారు.

ఇండియాలోని చిన్న పరిశ్రమలను గురించి ఫోర్డు సంస్థకు చెందిన అంతర్జాతీయ నిపుణులసంఘం చేసిన సూచనలపై ఈ నిర్ణయం జరిగినట్టు కేంద్ర వర్తక వాణిజ్యశాఖవారు నేడు ప్రకటించారు.

ఈ సంఘంవారు చేసిన ఇంకా అనేక సూచనలు ప్రభుత్వం పరిశీలనలో కలవట కూడా.

ప్రాంతీయంగా నెలకొల్పబడిన టెక్నాలజీ సంస్థలు సర్వీసు ఏజన్సీలుగా పనిచేస్తూ చిన్న పరిశ్రమలకు సంబంధించిన సాంకేతిక సమస్యలు, మేనేజిమెంటు వ్యవహారాలలో సహాయపడుతూ వుంటవి అంతేకాదు చిన్న పరిశ్రమలకు అప్పులు, ఆర్థిక సదుపాయాలను సమకూర్చడం, తగినన్ని ముడి వస్తువులను సేకరించి పెట్టడం, లాభం తీసేటట్టుగా మార్కెటింగ్ సదుపాయాలు చేయడం, ఉత్పత్తి కార్యక్రమాన్ని సమన్వయ పరచడం ద్వారా చిన్న పరిశ్రమలు పెద్ద పరిశ్రమలకు అనుబంధంగా వుండేటట్టు చేయడం కూడా వీటి బాధ్యతగా వుంటుంది.

ఈ టెక్నాలజీ సంస్థల కార్యక్రమంలో పాలుపంచుకొని వాటితో కలిసి పనిచేయడానికి మార్కెటింగ్ సర్వీసు కార్పొరేషన్ ఉద్దేశించబడింది పోతే గవర్నమెంటు ఆర్డర్ల ప్రకారం ఉత్పత్తిని కొనసాగింప చేయడానికి చిన్న పరిశ్రమల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నారు.

వీటిని ఏర్పాటుచేయడంతోపాటు చిన్న పరిశ్రమల డైరెక్టరు, ఆయన ఎక్స్ అఫీషియో చెయిర్మన్‌గా వుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల ప్రతినిధులతో కూడిన చిన్నపరిశ్రమల బోర్డును కూడా ఏర్పాటుచేయాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు ఈ పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది కూడా.

ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న సంస్థల కార్యక్రమాన్ని సమన్వయపరచి, దేశంలో చిన్న పరిశ్రమల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి అమలు జరిపించడం ఈ డైరెక్టరు ప్రధాన కర్తవ్యంగా వుంటుంది. ఇక చిన్న పరిశ్రమల బోర్డులో కూడా త్వరలోనే చిన్న, పెద్ద పరిశ్రమల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం జరుగుతుంది.

అంతర్జాతీయ నిపుణులు సూచించిన ప్రకారం చిన్న పరిశ్రమల కార్పొరేషన్‌లు రాష్ట్రాలలో కూడా బ్రాంచీలను ఏర్పాటుచేసి రాష్ట్రప్రభుత్వం ఆర్డర్ల మేరకు ఉత్పత్తులు కొనసాగింప చేయవలసి వుంటుంది. ఈ విధంగా ఆర్డర్లు ఇచ్చి చిన్న పరిశ్రమలకు తగిన చూపి, ప్రోత్సహించడమే కాక సాంకేతిక వ్యవహారాలలోను, మేనేజిమెంట్ పద్ధతులలోను తగిన సహాయాన్ని ఈ సంస్థవారు చేస్తారు ప్రభుత్వానికి అవసరమైన వస్తువులలో నూటికి 25 వంతు అ నరుకులనైనా మార్కెట్ ధరలతో సమానమైన ధరలకు లభించేటట్టు చేయడం ఈ కార్పొరేషన్ ప్రధాన బాధ్యతగా వుంటుంది.

టెక్నలాజికల్ సంస్థల నిర్వహణకుగాను కేంద్రంలో ఒక అధికారిని నియమించాలని కూడా అంతర్జాతీయ నిపుణులు సూచించారు కూడా

మాత్రమే ప్రభుత్వం పరిశ్రమలకు ఖర్చు చేయబడి మిగిలిన మొత్తం ప్రయివేటు పారిశ్రామికులకు అందజేయడం జరుగుతుంది ప్రయివేటు పారిశ్రామికరంగానికి పెట్టుబడిగా 233 కోట్లు, పాత యంత్రాల స్థానే కొత్తవి ఏర్పాటు చేయడం వగైరాలకు 150 కోట్ల రూపాయలు అవసరం కాగలదని అంచనా వేశారు ఈ విధంగా కోటాలు నిర్ణయించడం జరిగినా 1951 ఆగస్టు, 1953 మార్చి మధ్య ప్రయివేటు పరిశ్రమలలో పెట్టుబడి 52 కోట్ల రూపాయలు వున్నట్టు తెలుస్తున్నది.

ఇలాంటి సమస్య లన్నింటినీ ప్లానింగ్ కమిషన్‌వారు సమీక్షించి, ప్రయివేటు పరిశ్రమలు ఎంతవరకు అభివృద్ధి చెందినదీ తెలుసుకొనగలరని చెప్పబడుతున్నది

పరిశ్రమలలో ఉత్పత్తి అంకెలను బట్టి చూడగా టెక్స్‌టైల్సు ఉత్పత్తి ప్రణాళిక అంచనాలను దాటినప్పటికీ, బైసిక్‌ల్సు వంటి పరిశ్రమలు దేశంలో నెలకొల్పబడినా ఉత్పత్తి తగినంతగా కొనసాగడం లేదని, మరి కొన్ని పరిశ్రమలలో పరిస్థితి చాలా నిరుత్సాహాన్ని కలిగిస్తున్నదని భావించడం జరుగుతున్నది కూడా.

పారిశ్రామిక అభివృద్ధి

త్వరలో నివేదిక ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 7—తొలి పంచవర్ష ప్రణాళికకింద దేశంలో పారిశ్రామిక అభివృద్ధిని గురించిన నివేదికను ప్లానింగ్ కమిషన్ తయారుచేస్తున్నట్టు నేడు తెలియవచ్చింది

తొలి పంచవర్ష ప్రణాళికకు గత సెప్టెంబరులో అనుబంధంగా చేర్చిన ప్రకరణలో పేర్కొనబడిన 42 పెద్ద పరిశ్రమల అభివృద్ధిని త్వరలో సమీక్షించి ప్రకటిస్తారట కూడా

పారిశ్రామిక అభివృద్ధికి ఉద్దేశించిన 477 కోట్ల రూపాయల ఖర్చులోను 94 కోట్లు

ప్లాఫ్ కమిటీ నివేదికపట్ల హర్షం

ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుని ప్రకటన

మద్రాసు, జూన్ 8—ప్లాఫ్ కమిటీ నివేదిక పట్ల ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ కె వి సోమయాజులుగారు హర్షం ప్రకటిస్తూ ఇలా పేర్కొన్నారు:—

"ఈ కమిటీ అద్భుతమైన నివేదికను అందచేసింది. ప్రభుత్వం ప్రజలుకూడా పరిశీలించవలసిన అంశాలు దీనిలో చాలావున్నాయి మారకపు సౌలభ్యం లేని ప్రాంతాలలో మారకపు సౌకర్యాలను పొందడానికి ఇప్పుడు అవలంబించబడుతున్న పద్ధతి ప్రస్తుత పు సేవింగ్స్ పద్ధతి కొనసాగినంతకాలం పారిశ్రామికాభివృద్ధికి అవరోధాలు తప్పవని కమిటీ పేర్కొనడం ముదావహం.

"ఉత్పత్తిలో పెరుగుదలకంటె కార్మికుల కిచ్చే ప్రతిఫలం ఎక్కువగా వుండకూడదని కమిటీ చేసిన సూచన కూడా ఉత్తమమైనది బీమా చట్టంలోని 27-ఎ సెక్షన్ను సవరించాలనే సూచనవల్ల బీమా కంపెనీలు ప్రయివేటు పరిశ్రమలకు ఎక్కువ పెట్టుబడి పెట్టడానికి వీలుకలిగింది.

"ప్రయివేటు పరిశ్రమలు సముచితమైన పాత్రను నిర్వహించాలంటే, ఈ కమిటీ సూచించినట్టు కొంతకాలంవరకు పరిశ్రమలను జాతీయం చెయ్యడం జరగదనే హామీ నిచ్చే విషయమై ప్రభుత్వం యోచించాలి.

"ఈ కమిటీ యింకా పెక్కు ప్రయోజనకరమైన సూచనలు చేసింది. ప్రభుత్వం వాటిని జాగ్రత్తగా పరిశీలించి అమలుపరిస్తే దేశం ఆర్థికాభివృద్ధికి ప్రయివేటు పరిశ్రమాధిపతులు తోడ్పడానికి వీలవుతుంది"

"భూదాన యజ్ఞ ప్రయోజనం పరిమితం"- నరేంద్రదేవ్ వ్యాఖ్య

"నూతన దృక్పథం కలిగించే శక్తి దానికి లేదు"

పూనా, జూన్ 7—

నూతన దృక్పథాన్ని ప్రబోధించే శక్తి భూదాన యజ్ఞానికి వున్నట్టు తాను విశ్వసించడం లేదని, భూదాన యజ్ఞానికి తాను వ్యతిరేకిని కాకపోయినప్పటికీ, అదొక తత్త్వ సిద్ధాంతమని భావించేవారితో తాను ఏకీభవించజాలనని ప్రజా-సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్ర దేవ్ నేడిక్కడ ప్రకటించారు.

వైద్య చికిత్సకై యూరప్‌కు వెళ్ళబోయే ముందు, శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను కలిసికోడానికి ఇక్కడకు వచ్చిన ఆచార్య నరేంద్రదేవ్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు:—

"భూదానయజ్ఞం వల్ల కొంత నైతిక ప్రబోధం జరుగుతుందని నొప్పుకొంటాను కాని తత్త్వతః దానివల్ల కలిగే ప్రయోజనం చాలా పరిమితమైనది ఈ ఉద్యమం హృదయ పరివర్తనంపై ఆధారపడింది. వర్గ పోరాటంలో విశ్వాసం కల నేను, కేవలం ధర్మబోధవల్ల ఆర్థిక,సాంఘిక పరిణామాలు కలుగుతాయని విశ్వసించజాలను ఈ ఉద్యమం వల్ల భూములులేని పేదలలో కొంత చైతన్యం కలిగిన మాట వాస్తవమే కొంతమంది ధనికులు భూరి విరాళా లిచ్చి ఈ ఉద్యమానికి దోహద మిచ్చిన మాట నిజం. కాని, మొత్తంమీద పేదవారిలో కలిగినంతగా హృదయ పరివర్తనం ధనికులలో కలగలేదు

"భూదానయజ్ఞం ప్రారంభమైన పరిస్థితులను పరిశీలించడం అవసరం జమీందారీల రద్దుకై నిర్మించబడ్డ శాసనాలవల్లను నష్టపరిహారంలేకుండా భూముల పంపకం జరగాలని సోషలిస్టు, కమ్యూనిస్టు పార్టీలు చేసిన ప్రచారం వల్లను ఉద్యమానికి అనుకూలమైన వాతావరణం యేర్పడింది ఈ పరిస్థితులలో భూములను కాపాడుకోడంకోసం కంటె విరాళమివ్వడం మంచిదనే ఉద్దేశంతో భూస్వాములు యివ్వలేకపోయినా కొన్ని భూములను విరాళమిచ్చారు."

ఒక ప్రశ్నకు ఆచార్య దేవ్ సమాధానమిస్తూ భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్నిర్మాణం తన కిష్టమేనని, పార్ట్ 'సి' రాష్ట్రాలను రద్దుచెయ్యాలనే తాను కోరుతున్నానని అన్నారు ఉత్తర ప్రదేశ్‌లోని తూరు జిల్లాలతో ఒక నూతన రాష్ట్రాన్ని నిర్మించాలని యు పి. లోని కొంతమంది శాసన సభ్యులు చేస్తున్న ఆందోళనకు తాను వ్యతిరేకినని కూడా ఆయన అన్నారు

భాషా రాష్ట్రాల పునర్నిర్మాణంవల్ల ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలతో ఉరుదు భాషా రాష్ట్రమొకటి యేర్పడగలదని రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నాయకుల అభిప్రాయంతో తాను ఏకీభవించజాలనని చెబుతూ, ఇండియాలోని ఏ ప్రాంతంలోను కూడా ఉరుదు ప్రాంతీయ భాషా ప్రతిపత్తి లేదని ఆయన వక్కాణించారు

బొంబాయి నగరంపై మహారాష్ట్రులకు హక్కున్నదనే విషయాన్ని ఆయన అంగీకరించారు పణిక్కర్ ఆర్ కమిషన్ వారి కోర్కెను తిరస్కరిస్తే మహారాష్ట్రులు ఏమి చెయ్యవలసివుంటుందని ప్రశ్నించగా, స్లైట్ నైట్ జరపవలసిందిగా వారప్పుడు కోరవచ్చునని, స్లైటినైట్ మహారాష్ట్రులకే అనుకూలంగా పరిణమించగలదని తన విశ్వాసమని ఆయన బదులు చెప్పారు

అఖిల భారత ముదిరాజ మహాసభ జూన్ 11, 12, 13 తేదీలలో హైదరాబాదులో రాజుకోటీలోని తిలక్ స్మారక భవనమునందు శ్రీ కె కృష్ణస్వామి ముదిరాజుగారి అధ్యక్షత జరుపుటకు నిర్ణయింపబడినది

వైర్‌లెస్ సెట్ల కొనుగోలు

గూర్ఖా నాయకుని ఒప్పుదల

ప్రస్తుతం పోలీసు కస్టడీలో వున్న గూర్ఖా పరిషద్ నాయకుడు మృగేంద్రశంషేర్ విన్న పోలీసులకు ఇచ్చిన వాఙ్మూలంలో తను నాలుగు వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్‌లను రిపీవర్లను న్యూయార్క్‌లో సైన్యానికి చెందిన ఒక డిపో నుంచి ఖరీదు చేశానని, అవి 'వార్ టార్' రకంవని అంగీకరించాడు వీటిని తను అమెరికాకు వెళ్ళినప్పుడు ఇతర సామగ్రితోపాటు ఖరీదు చేశానని "బి" పారంకింద వీటిని ఇండియా కస్టమ్స్ అధికారులు తనిఖీచేసి అందజేశారని ఆయన తెలిపాడు ఈ పార్సలును ఇండియా కస్టమ్స్ అధికారులకు తనిఖీ నిమిత్తం అందజేసిన విధంగానే నేపాల్ అధికారులకు కూడా అందజేయబడిందని, వీటిని కొనడంలో తనకు దురాలోచన లేమీ లేదని అన్నారు.

ఈ వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్ సెట్లు ఎంత దూరంవార్తలను అందజేస్తాయి, ఎంతవరకు ఉపయోగపడుతాయి అనే విషయాన్నిగురించి వైర్‌లెస్ నిపుణుల పరిశీలనకు పంపబడుతుందని ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు ఇంకా ఈ విషయంలో దర్యాప్తు జరుపబడుతున్నది ఏమైనా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా ప్రభుత్వానికి లాంఛనంగా గాని, ఇష్టాగోష్ఠిగాగాని నిరసన తెలిపే వుద్దేశం లేదని కూడా ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

నేపాల్‌లో సుస్థిర పరిపాలన చిహ్నాలు

ఇండియా పార్లమెంటు సభ్యుల అభిప్రాయం

న్యూఢిల్లీ, జూన్ 7—ఇటీవల నేపాల్‌లో పర్యటనచేసి వచ్చిన ఆరుగురు ఇండియా పార్లమెంట్ సభ్యుల రాయబారవర్గం నేడు చేసిన ప్రకటనలో నేపాల్‌లో ఇప్పటి రాజకీయ పరిస్థితి ఎలావున్నా పరిపాలనలో సుస్థిరత ఏర్పడే సూచనలు, కొన్ని సంవత్సరాలలో ప్రజాస్వామ్య శక్తులు అభివృద్ధి అయ్యే సూచనలు కనిపిస్తున్నవని తెలిపారు. ప్రకటనలోని మరికొన్ని వివరాలివి:—

"భారతదేశంపై జరిగే సంపుటనల ప్రభావం నేపాల్‌లో శరీక మానదు నేపాల్‌లో ఏ పార్టీ అధికారంలోవున్నా సుస్థిర ప్రభుత్వం నెలకొనాలనే అభిలాష ప్రజలలో కనిపిస్తున్నది. ప్రసంగం మొత్తం మీద అత్యంత ధైర్య సాహసం పంతులని పేరెన్నిక గన్న నేపాలీలలో కటిక దరిద్రం వుండడం మాత్ర చూడక తప్పింది కాదు.

ప్రపంచం మొత్తంలో వరిపంట పెరుగుదల

అమెరికా వ్యవసాయశాఖవారి అంచనా

వాషింగ్టన్, జూన్ 7—ప్రపంచ మొత్తంలో ఈ ఏడు వరిపంట రాబడి కొత్త రికార్డును స్థాపించగలదని అమెరికా ప్రభుత్వం వ్యవసాయ శాఖవారి అంచనాలవల్ల తెలుస్తున్నది. ఆయిదు ఖండాలలోను వరిపంట అంచనాలను లెక్కించబట్టి, మూడవసారి లెక్కలను సరిచేసిన పిమ్మట ఈ సంవత్సరం జూలై ఆఖరుకు ప్రపంచం మొత్తంలో వరిపంట 2,87,0,000 లక్షల పౌనులు (తూకం) వుండగలదని తేలినట్టు నిరుడు ఇదే కాలంలో 25,40,000 లక్షల పౌనులు మాత్రమే వున్నట్టు కూడా ఈ అంచనాలలో వివరించబడింది.

చైనా, ఉత్తర కొరియా, రష్యాలను మినహాయిస్తే మిగతా ప్రపంచంలో ఈ యేడు నూటికి 18 పాళ్ల వరి ఉత్పత్తి పెరగడానికి ఆసియాలో సాగు అయిన భూమి విస్తీర్ణం పెరగడమే కారణమని అమెరికా విదేశ వ్యవసాయ శాఖ నిపుణులు చెప్పారు.

అన్ని ఖండాలలోను ఇందుకు ముందెన్నడూ పండనంత ఎక్కువ పంట ఈ ఏడు పండుతున్నదని అయితే యూరప్‌లోను దక్షిణ అమెరికాలోను ఈ ఏడు యీ పెరుగుదల చాలా కొద్దిగానే కలదని కూడా ఈ నిపుణులు వివరించారు.

వాతావరణ పరిస్థితులు

ఆసియాలో ఈ ఏడు ఆశ్చర్యకరంగా వాతావరణ పరిస్థితులు అమితంగా బాగున్నవని ఉత్పత్తి బాగా పెరగడానికి ఇది దోహదమివ్వగలదని వివరిస్తూ ముఖ్యంగా ఇండియా, పాకిస్తాన్‌లలో అనేక సంవత్సరాలు ఎన్నడూ లేనంత అనుకూలంగా ఈ ఏడు వాతావరణ పరిస్థితులు కలవని కూడా వీరు వెల్లడించారు.

సరిగా నాట్ల సమయానికి తగినంతగా వర్షాలు కురిసి, ఎక్కువ భూమి సాగు కావడానికి దోహద మివ్వగలదని కూడా వీరు సూచించారు.

జూన్ 1 వ తేదీని జరుగవలసిన ఆంధ్ర రాష్ట్ర చర్మకారసంఘ పంచమ వార్షికోత్సవము జూన్‌నెల చివరివారంలో జరుగుతుందని ఆంధ్రరాష్ట్ర చర్మకార సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు (ఎం ఎల్. ఏ)గారు వ్రాస్తున్నారు.

ఆంధ్రా హోమియోపతి బిల్లు

వెంటనే శాసనం చెయ్యాలని విజ్ఞప్తి

వెలూరు, జూన్ 2—ఆంధ్ర రాష్ట్ర హోమియోపతి వైద్యులసంఘ సమావేశం 1 వ తేదీని ఇచ్చట డాక్టర్ ఏ వి. యస్. శర్మగారి ఆధ్యక్షతను జరిగింది.

ఈ సభ కార్యవర్గం సూచించిన విధంగా త్వరలో ఆంధ్రా హోమియోపతి బిల్లును వెంటనే శాసనం చెయ్యాలని కోరుతూ తీర్మానం చేశారు.

హోమియోపతి వైద్యులలో శేషా మూపక ఆందరిని ఒకే విధంగా చూడవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేశారు

నూతన కార్యవర్గానికి దిగువ పేర్కొన్న సభ్యులు ఎన్నుకోబడ్డారు డాక్టర్ యం పురుషోత్తంగారు అధ్యక్షులు, డాక్టర్ వి యస్ రామసుబ్రహ్మణ్యంగారు ఉపాధ్యక్షులు, డాక్టర్ యం బి జి తిలక్‌గారు ప్రధాన కార్యదర్శి, డాక్టర్ యం రామకృష్ణరావుగారు సంయుక్త కార్యదర్శి

విజయవాడలో 3 దుక్కుల వాన

విజయవాడ, జూన్ 7—చిన్న సాయంత్రం ఇచ్చట పెద్దవర్షం కురిసింది ఇక్కడ మ్రగ్గిపోతున్న ప్రజానీకానికి ఈ వాన కొంత హాయి గొలిపింది మొత్తం మూడు దుక్కులకు పైగా కురిసినట్టు రికార్డు చెయ్యబడింది

ఏటా మృగశిర కార్తె రెండవ పాదంలో వర్షం కురిసేది. ఈ యేడు ముందుగా కురిసింది.

ఉల్లాసముగానుందుదు!
మృదువుగా నుందుదు!
సౌఖ్యముగా నుందుదు!

ఉల్లాసముగా నుందుదు! స్నానము చేసిన పిమ్మట, శరీరమంతటను చార్మిస్ టాల్కమ్ పౌడర్ అద్దుకొనినయెడల మీరు ఎంతో ఉల్లాసముగా ఉందురు. మృదువుగా నుందుదు! సున్నితమైన భాగములపై చార్మిస్ టాల్కమ్ పౌడర్ ఎక్కువగా అద్దుకొనినతో, దాని సార వట్టునలె మృదువుగా నుండి మీ శరీర మును పెళుసుబారనీయదు.

సౌఖ్యముగా నుందుదు! స్వల్పవ్యయముతో సౌఖ్యమనుభవించుటకు చార్మిస్ టాల్కమ్ పౌడరును తరచుగా వాడండి.

చార్మిస్
టాల్కమ్ పౌడర్
మనోహరముగా సుఖమునిచ్చు పరిమళముగలది

కాల్గేట్ వారి చార్మిస్ పరిమళ ద్రవ్యములతో ముఖమునకు ఉపయోగించుటకు అన్ని విధములైన శరీరములకును సంపూర్ణముగా తగియుండెను. సర్వోపయుక్తమైనవి ప్రసిద్ధమైన క్రీము, స్నో రెండు గలవు.



ఓవర్‌సీర్ డిప్లమో కోర్సు

మద్రాస్ ఆంధ్ర స్టేట్స్ సివిల్ ఇంజనీరింగ్ పరీక్షలో స్పెషల్ సర్టిఫికెట్‌కు విద్యార్థులకు విద్య గరపబడును. ఇది గిండి, ఇంజనీరింగ్ కాలేజి, యితర వివిధ పోలిటెక్నిక్‌ల ఓవర్‌సీర్ డిప్లమాకు సమానమైనదిగా గవర్నమెంటుచే రికగ్నైజు చేయబడింది ఎస్. ఎస్. ఎల్. సి ప్యాసైనా, తప్పినా దీనిలో చేరవచ్చును. మంచి పురోభివృద్ధికి అవకాశ మున్నది.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్ కోర్సు

సిటీ అండ్ గిల్డ్సు ఆఫ్ లండన్ ఇన్‌స్టిట్యూట్ మోటార్ వెహికల్ మెకానిక్సు కోర్సులో విద్యార్థులకు విద్య గరపబడును. కోర్సు ఒక సంవత్సరం. ఎస్. ఎస్. ఎల్. సి ప్యాసైనా, తప్పినా దీనిలో చేరవచ్చును. ఇందులో ప్యాసైన వారికి గవర్నమెంటు ట్రాన్సుపోర్టులో నెలకు రు 105 నుండి రు 250 వరకు తప్పక ఉద్యోగం దొరుకుతుంది.

ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారం, రు 1/- మనీ ఆర్డరు ద్వారా పంపి, ప్రిన్సిపాల్, ఎ టి కాలేజి, మద్రాసు-21, నుండి పొందవచ్చును.

హైదరాబాద్, విజయవాడ, మద్రాసు పిలుపు



కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు వీరు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు వారిని దిగువ చోట్ల చూడండి.

రాజ్‌మహల్ హోటల్ 88, అక్బుభర్ట వీధి, సికింద్రాబాద్. ఫోన్. 7474
ప్రతినెల 10 మధ్యాహ్నం, 11 తేదీలలో
వెల్‌కమ్ హోటల్. సుమతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ-2, ఫోన్: 286
ప్రతినెల 12, 13 తేదీలలో
అంబాసడర్ హోటల్. 151, మౌంట్‌రోడ్, మద్రాసు ఫోన్: 86923
ప్రతినెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి వైద్యుల గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకొండి

నవరత్న కల్ప వాడండి

ఆది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషపెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.

ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం. ఇటువంటి ఔషధముల్లో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది

ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కాలికట్, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం అడ్రెసులకు కరపత్రములకు వ్రాయండి.

Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams. Navratna. — Phone. 401

DAYAL INK (REGD.)
సర్వజన ప్రియమైన
దయాల్ ఇంక్
ఎల్లప్పుడు ఉపయోగించుడు
DAYALBAGH INK FACTORY
KAKINADA

లేక మున్నదా?

ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 8 కు మీ ఎంట్రీలను పంపారా?

రు 22,500 లకు పైగా గెలవండి.

కడపటి ముగింపు తేదీ: జూన్ 12

నూర్జహాన్ సెంటు వాడండి

అమ్మకం నోటీసు

విశాలమైన ప్రదేశంలో నిర్మింపబడిన తిరుమలై తిరుపతి దేవస్థానముల తాలూకు దిగువ విశ్రాంతి గృహములు బహిరంగ వేలములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే దిగువ తెలిపినచోట్ల ఆయా రోజులలో అమ్మబడును. పాట పెట్టదలచినవారు రు 500/- (అయిదు వందలు) ధరావతు సొమ్ముకట్టి అమ్మకంలో పాల్గొనవలెను హెచ్చుపాటదారు, ఇంకను దినంగా, మొత్తం పాటలో నాల్గవ వంతుకు పోయే మిగతా సొమ్ము చెల్లించవలెను. టేబిలు బోర్డువారి ఖాయమునకు లోబడి అమ్మకములు జరుగును. అమ్మకం షరతులు అమ్మకం సమయంలో చదవబడును

1 ఆరంబాకం రెస్టు హౌస్. ఆరంబాకం 19-6-54 ఉ 9 గం లకు జి టి రోడ్డు ప్రక్కన నిర్మింపబడింది — మామిడి చెట్లు మొదలైనవి కూడ కలవు
విలువ రు. 17,000/-

2 చిలమత్తూర్ రెస్టు హౌస్. చిలమత్తూర్ 19-6-54 ఉ. 9 గం కు
విలువ రు 1700-/

3 మదనపాకం రెస్టు హౌస్ 19-6-54 మ 12 గం లకు
విలువ రు 1,500/-

4 పెన్నలూరుపేట రెస్టు హౌస్ పెన్నలూరుపేట 19-6-54 సా 3 గంటలకు
విలువ రు. 7 000/-

5 పెన్నలూరుపేట రెండవ తరగతి రెస్టు హౌస్ పెన్నలూరుపేట 19-6-54 సా 3 గంటలకు.
విలువ రు 5,000/-

6 రెస్టు హౌస్ 19-6-54 సా 3 గం లకు
విలువ రు 000/-

(సం)
తిరుమలై తిరుపతి దేవస్థానముల

గుంటూరుజిల్లా గీతపనివారి సభ

ప్రథమ సత్యాగ్రహుల నిర్ణయం

గుంటూరు, మే 6 — రామమూర్తి కమిటీ నివేదికపై అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని ప్రభుత్వంచేత అమలు జరిపించే నిమిత్తం, రాష్ట్రి వ్యాప్తంగా సత్యాగ్రహం జరిపించడానికి గుంటూరు జిల్లా మాజీ గీతపనివారు తీర్మానించిన సంగతి "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది సభా వివరాలు ఇలా తెలుస్తున్నవి

గుంటూరుజిల్లా కల్లు గీతపనివార్ల ప్రథమ మహాసభ నిన్న మధ్యాహ్నం శ్రీ ఏకాదండయ్య పంతులు హాలులో వైభవంగా జరిగింది సభకు సుమారు 300 మంది ప్రతినిధులు హాజరైనారు

ప్రథమంలో ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ పద్దెంగుంట వెంకటేశ్వర్లుగారు జిల్లాలో కల్లు గీతపనివారు అనుభవిస్తున్న కష్టనష్టాలను తెలియజేశారు ఈ సందర్భంలో మహాసభ జరపవలసిన ఆవశ్యకతను గురించి చెప్పి, ప్రతినిధులందరు తమకు సంబంధించిన సమస్య లన్నిటిని గురించి సావధానంగా చర్చించి, తగు నిర్ణయాలుగావించి మహాసభను జయప్రద మొనర్చవలసిందిగా కోరారు.

తరువాత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తుమ్మూరు నరసింహారావుగారు ప్రతినిధు లందరికి స్వాగతం చెప్పి సభాధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించిన శ్రీ గౌతు లచ్చన్న గారికి తమ కృతజ్ఞత తెలిపారు

శ్రీ అంకెం వెంకటపతిగారు సభ ప్రారంభించారు ఈ సమస్య కేవలం కల్లు గీతపనివారిదే కాదన్నారు వారితోబాటు కుమ్మరి, కమ్మరుల వృత్తులు నశించిన వన్నారు నిరుద్యోగం ప్రబలి, దేశ సంపద క్షీణించి దారిద్ర్యం పెచ్చుపెరిగి పోతున్నదన్నారు ఇట్టి దుర్భర పరిస్థితులలో కల్లు గీతపనివారు స్వతంత్రమైన, గౌరవప్రదమైన జీవనం గడపటం అసంభవ మౌతున్న దన్నారు. శ్రీ లచ్చన్నగారి నాయకత్వాన రాష్ట్రంలోని కల్లు గీతపనివార లందరు 'అవసరమైన త్యాగాలు చేసి తమ హక్కులు సాధింపకోగలరని ఆశించారు.

అనంతరం శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు ప్రసంగిస్తూ, మద్యపాన సమస్య మనకు కొత్తది కాదని, శ్రీ ప్రకాశం గారు మద్రాసు రాష్ట్రంలో ప్రథమ కాంగ్రెసు ప్రభుత్వాధినేతగా వుండి మద్యపాన నిషేధ చట్టం నిదానంగా ఒక్కొక్క జిల్లావారిగా సక్రమంగా అమలు చేద్దామని తలంచారని, ఈసారి మరల ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రిగా వారువచ్చి, ఈ సమస్యను స్థాకల్యంగా పరిశీలించుటకు రామమూర్తి కమిటీని నియమించారని, ఆ కమిటీ సిఫారసులను అమలు జరపాలనే పట్టుదలగా వున్నారని అన్నారు అయితే, కాంగ్రెసు మంత్రులు, సభ్యులు మరల వారిని పదవీభ్రష్టులను చేయాలని ప్రయత్నించటం వలయునని తలంపుతో వారిని అనేక విధాల బెదిరిస్తున్నారని, ప్రకాశం పంతులుగారు ధీరులు కనుక, యిటువంటి బెదిరింపులకు లొంగక తమ కర్తవ్యాన్ని నిర్వహింపగలరని చెప్పారు.

"రామమూర్తి కమిటీ సిఫార్సుల విషయంలో అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని అమలు జరుపకపోతే మంత్రివర్గం మీద ప్రవేశపెట్టే అవిశ్వాస తీర్మానాన్ని మీరు బలపరుస్తారా?" అని సభ్యులలో ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, "ప్రకాశంగారు పడిపోవటం నా కిష్టంలేదు. వారు కామధేనువు వంటివారు. అవు పొదుగుమీద నీరు చల్లుతుంటే తప్ప పాలు యివ్వదు కదా? అందువల్ల మనందరం సత్యాగ్రహం చేయడం నీళ్ల చల్లడం వంటిది" అన్నారు.

ఆయన యింకా ఇలా చెప్పారు:

"మరల అసెంబ్లీ సమావేశం సెప్టెంబరు నెలలో — అనగా ఇంకా 3, 4 నెలలకుగాని, జరుగదు. అంతవరకు ఈ సమస్య పరిష్కారం కాకుండా వుంటుందని నేననుకోను లచ్చన్నగారు ధీరుడు ప్రకాశంగారికి గుండెకాయ లాంటివారు ఈ రహస్యం మీకు తెలియదు. అందువల్ల లచ్చన్నగారు అరెస్టు కాకుండానే ఈ సమస్య పరిష్కారం కాగలదనే నా విశ్వాసం ఈ సమస్య పరిష్కారానికి నేను కూడా లచ్చన్నగారి నాయకత్వాన సత్యాగ్రహం చేసి జైలుకు వెళ్ళటానికి సిద్ధంగా వున్నాను. సత్యాగ్రహాన్ని మన మెంత పుధృతం చేయగలిగితే మన ఆశయం అంత త్వరగా సిద్ధిస్తుంది. ప్రకాశంగారు సముద్రం వంటి హృదయం కలవారు మనం జైలుకు వెళ్ళడం ఆయన సహించలేరు. శ్రీ ప్రగడ కోటయ్యగారు జైలుకు వెళ్ళినప్పుడు చేనేత వారి కష్ట నష్టములను తెలిసినవారు గనుక, ఆయన శ్రీ కోటయ్యగారిని, వారి అనుచరులను వెంటనే వదలిపెట్టించి, చేనేత సమస్యా పరిష్కారాని కెంతో కృషిచేస్తూ వున్నారు"

తరువాత శ్రీ లచ్చన్నగారు తమ అధ్యక్షోపన్యాసంలో సత్యాగ్రహంవిషయమై వచ్చిన విమర్శలను సుదీర్ఘంగా పరిశీలించారు త్రాగమని తాను ప్రచారం చేయడంలేదన్నారు కాని, త్రాగుడును పూర్తిగా అరికట్ట లేమనే సత్యాన్నిగ్రహించి, వాస్తవిక పరిస్థితులదృష్ట్యా శాసనం చేయా లన్నారు ఢిల్లీలో వారానికి ఒకరోజు మాత్రమే షాపులలో బ్రాందీ వగైరాల అమ్మకం నిషేధించా రన్నారు. ఆ రోజు కూడా ఇంటివద్ద త్రాగటాన్ని నిషేధించ లేదన్నారు దేశానికి దాస్య విముక్తి అయిన తరువాత వచ్చిన ప్రథమ స్వాతంత్ర్యదినం నాడు ఢిల్లీలో సారాషాపులలో అమ్ముటకు ఏలుబడి రోజున కూడా ప్రకాశికం అంతా సంతోషంతో పొత్తనలో పాల్గొనుటకు వీలుగా ప్రధాని నెహ్రూ ఆరోజు ఆ నిషేధాన్ని తొలగించా రన్నారు కాంగ్రెసు పెద్దలలో, పెద్ద పెద్ద వుద్యోగులలో ఎంతమంది త్రాగుటలేదు? అని ప్రశ్నించారు

ఈ మద్యనిషేధ శాసనంవల్ల ప్రభుత్వానికి చాలా రాబడి పోతున్నదని, అందువల్ల ఎంతోఅవసరమైన కార్యక్రమం నాగింపబడుకు అవకాశంలేకపోతున్నదని అన్నారు ఆ లోటు భర్తీచేయుటకు అమ్మకంపన్ను అమలు జరు

"ఆర్థిక స్వారాజ్యానికి సహకారోద్యమమే రాచబాట" - శ్రీ వి. వి. గిరి ఉద్ఘాటన

మద్రాసు, జూన్ 8 —

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ వారి నూతన భవనానికి (మౌంట్‌రోడ్ నం. 5-6) నిన్న సాయంత్రం యూనియన్ కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు పలువురు పెద్దల సమక్షాన ప్రారంభోత్సవం జరిపారు. మద్రాసు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు సభకు అధ్యక్షత వహించారు.

సొసైటీ ప్రెసిడెంటు శ్రీ వి. పార్థసారథిగారు సభికులకు స్వాగతం చెబుతూ, సొసైటీ గుణగణాలు ప్రశంసనీయమైనవిగా వున్నాయని, అమలులోవున్న మొత్తం వ్యాపారం 1¼ కోట్ల జీవితభీమా నిధితో 4½ కోట్ల దాకా కలదని, తర్వాత జరిగిన లెక్కలు శక్తి సామర్థ్యాలవృద్ధిని చూపాయని తెలిపారు.

సహకార, భీమా విధానాల లక్ష్యం ఒకటే కావున కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు విధానం లాభదాయకంగా, ఇతోధికంగా నిర్వహింపబడాలంటే ప్రాథమిక సహకార సంఘాలు బహుళ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా ఒక సమగ్రమైన పథకాన్ని రూపొందించడం అత్యవసరమని ఆయన అన్నారు.

సహకారోద్యమపు ప్రధాన లక్ష్యాలు స్వయం సహాయాన్ని, పొదుపును పెంపొందించడమే కాబట్టి ప్రాథమిక సహకారసంఘాలు తమ సభ్యులలో పొదుపుతనాన్ని పెంపొందించడం అవసరమని కూడా శ్రీ పార్థసారథిగారు వక్కాణించారు.

ఆరోగ్య విషయాలపై వాటాదార్లకు వైద్య నిపుణుల సలహాలను పొందేటట్టు చూడడమే కాక వారికి ఉచితవైద్య సహాయంకూడా చేయడానికి గల అవకాశాలను గురించి ఆయన పేర్కొన్నారు.

సొసైటీ గత 23 ఏళ్ళ చరిత్రతో కూడిన ఒక చిన్న నివేదికను సమర్పిస్తూ, సొసైటీ కార్యదర్శి శ్రీ వి వెంకటాచలంగారు కీర్తిశేషులైన శ్రీ వి రామదాసు పంతులుగారి కృషిని ప్రశంసించారు.

మద్రాసు నగరం మధ్యలో తాము ప్రస్తుతం పెట్టుబడి పెట్టి భవనాన్ని కొనడంవల్ల మంచి ఫలితాలు చేకూరగలవని ఆశిస్తున్నామని చెబుతూ, దేశంలోని ఇటువంటి సంస్థలలో తమ సొసైటీ అత్యంత ప్రముఖ స్థానాన్ని పొందినదని శ్రీ వెంకటాచలంగారు చెప్పారు

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు తన అధ్యక్షోపన్యాసంలో శ్రీ వి. రామదాసు పంతులుగారి కృషిని ప్రశంసించారు.

శ్రీ పంతులుగారి వంటి మహనీయులచే స్థాపింపబడిన ఈ సంస్థ శ్రీ పి. యస్. కుమారస్వామి రాజా, తదితరులవంటి ప్రతిభావంతుల సేవలను పొంది దిన దినాభివృద్ధి పొందినట్టు లెక్కలు చెబుతున్నాయని శ్రీ రాజమన్నార్‌గారు తెలిపారు.

అటువంటి సంస్థకు ఒక భవనం వుండడం ముఖ్యమని, మద్రాసు నగరం మధ్యలో దానిని సంపాదించ గల్గినందుకు అభినందిస్తున్నానని ప్రధాన న్యాయమూర్తి చెప్పారు ఆయన ఇంకా ఇలా చెప్పారు. —

"ఇటీవలనే జరిగిన సహకారోద్యమపు స్వర్ణోత్సవం సందర్భంలో దేశంలో ప్రజాస్వామిక విధానం అభివృద్ధి పొందడంలో సహకార విధానపు ప్రాముఖ్యత గురించి నొక్కివక్కాణించడానికి నాకు అవకాశం లభించింది ఆసందర్భంలో శ్రేయోరాజ్యం నిర్మించడంలో అది వహించగల పాత్రను గురించి కూడా నేను చెప్పాను ఈ సమయంలో సహకారోద్యమపు ప్రధాన లక్ష్యాలేమిటో ప్రజాస్వామిక విధానపు ప్రధాన లక్ష్యాలుకూడా అవేనని వివరించదలచాను. గ్రామపరపతి సంఘాలను, అందులో ముఖ్యంగా వ్యవసాయదారుల ఋణవిమోచనకోసం సహకార సంఘాలను నెలకొల్పడానికి సహకారోద్యమం ప్రథమంగా ఉద్దేశింపబడినా, ఇతర ఆర్థికరంగాలలో కూడా సహకారోద్యమపు విధానాలను చాల సక్రమంగా అమలుపరచవచ్చుననే విషయం అచిరకాలంలో గుర్తించబడిందని కూడా నేను సూచించాను. తర్వాత వెంటనే సహకార పద్ధతిపై కొనుగోలుదార్ల సంఘాలు నిర్మింపబడినవి.

"దానితర్వాత వివిధ రంగాలలో సహకార సంఘాలు స్థాపించబడ్డాయి. గ్రామీణ జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలోను — వ్యవసాయం మొదలుకొని నాటకశాల వరకు. సహకార పద్ధతి అమలు జరపబడే రోజుకోసం నేను ఎదురు చూస్తున్నాను జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలో సహకార పద్ధతి అమలులోకి రావాలని నేను భావిస్తున్నాను.

"కేవలం వ్యవసాయదారుల ఋణ విమోచన జరపడానికిగాని, కొనుగోలుదారులకు సక్రమమైన ధరలకు వస్తువులను అందజేయడానికిగానికాక సామాన్య మానవుని జీవితానికి సంబంధించిన ప్రతి రంగంలో కూడా సహకార పద్ధతి అవలంబించబడాలని నేను ఆశిస్తున్నాను.

"సహకార సంఘాలకు భీమారంగంలో గొప్ప అవకాశం వుంది. సామాన్య మానవునికి గల అత్యంత క్లిష్ట సమస్యలలో ఒక సమస్య ఇందువల్ల తీరిపోవడానికి అవకాశం వుంది.

"ముఖ్యంగా చాల స్వల్ప ఆదాయం గడించే వ్యక్తులు పిత్రార్జితం గాని. నిల్వచేసుకొన్న సొమ్ముగాని లేకపోతే వారు అకాల మృత్యువాత బడినప్పుడు గాని, వృద్ధాప్యంలో గాని తమ తమ కుటుంబాలను పోషించుకొనడం కష్టసాధ్యం, భీమాకంపెనీ సహాయం లేనిదే ఆ సమస్య పరిష్కరింప బడదు కాని, కమర్షియల్ ఇన్సూరెన్సు కంపెనీలవల్ల వారికేమీ లాభంలేదు. వెయ్యి రూపాయల కంటె తక్కువ మొత్తాలను ఇన్సూరు చెయ్యడానికి ఈ కంపెనీలు అంగీకరించడం లేదు. అందుచేతనే కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సంఘాలు ఈ రంగంలో కూడా అవసరం. వెయ్యి రూపాయల కంటె తక్కువ మొత్తాలను ఇన్సూర్ చేయడానికి ఇవి అంగీకరిస్తాయి ఇందుకు చట్టరీత్యా వాటికి అధికారం ఇవ్వబడుతున్నది.

"ఇవి పేద చేనేత పనివానికి, శిల్పికి, ప్రాథమికోపాధ్యాయునకు అటువంటి ఇతర వ్యక్తులకు తోడ్పడుతాయి. పొదుపుతనం కూడా వీటివల్ల వారికి అలవడుతుంది జాయింట్ స్టాక్ కంపెనీలకంటె కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు కంపెనీలవల్ల వాటాదారులకు ఇంకొక లాభం వుంది. ఆ కంపెనీలకు వచ్చే లాభాలను వాటాదార్లు పంచుకొనవచ్చు ఈ లాభాలన్నిటి దృష్ట్యా పెట్టుబడిదారీ విధానానికి సహకారోద్యమం ఒక్కటే శక్తిమంతమైన, ఆచరణ యోగ్యమైన, వాంఛనీయ మైన ప్రత్యామ్నాయ విధానమని నేను దృఢంగా నమ్మాను

"ప్రయివేట్ పెట్టుబడి విధానం స్థానంలో స్టేట్ ప్రభుత్వపు పెట్టుబడి విధానం కంటె కూడా సహకార విధానం ఉత్తమం" వివిధ కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సంఘాల మధ్య సహకారం అవసరం విలీనీకరణ ద్వారా ఇది సాధించబడవచ్చు. ఇది డైరెక్టర్లు పరిశీలించవలసిన సమస్య."

సొసైటీ వారి నూతన భవనానికి ప్రారంభోత్సవం జరుపుతూ, యూనియన్ కార్మిక మంత్రి శ్రీ వి వి గిరిగారు రాష్ట్రంలోనేకాక యావత్తు దేశంలోనే శ్రీ రామదాసు పంతులుగారివంటి ప్రతిభా వంతులైన వారు ప్రజలకు నాయకత్వం వహించడంతో సహకారోద్యమం వృద్ధి పొందిందని తెలిపారు శ్రీ గిరిగారు ఇంకా ఇలా అన్నారు: —

"నేను సహకారోద్యమంలో పూర్తిగా పనిచేయడం లేదు దానికి సన్నిహితమైన ఇంకొక సంస్థలో నేను పనిచేస్తున్నాను గత 35 ఏళ్ళ నుంచి నేను ట్రేడ్ యూనియన్ వాదిగా వున్నాను. ఈ రెండు ఉద్యమాల లక్ష్యం ఒక్కటే ప్రతి ఒక్కరికి అందరికి అంతా ప్రతివానికి' అను లక్ష్యం ఆ రెండిటికి వర్తిస్తుంది ఈ యుగంలో ఉన్న సత్యాన్ని ప్రజలు గుర్తించే పక్షంలో ప్రపంచ ఆర్థిక ఆరిష్టాలలో చాలా భాగం తేలిక అవుతాయని పోతాయి గొప్ప త్యాగంతో సాధించిన

సత్యాగ్రహం వెంటనే జరపవలసిందిగా తీర్మానించారు.

గుతున్నదన్నారు. ఈ పన్ను ప్రజలను ఎంతగానో బాధించుచున్న దన్నారు. ఇంకా యిలా తెలియజేశారు: —

త్రాగుడు మూలంగా వచ్చే ఆదాయం పాపపుడబ్బుకదా?" అన్నప్రశ్నకు సమాధానంగా ఈ శాసనం మూలంగా అధికారులలో చెలరేగిన లంచగొండితనం ప్రజలలో ప్రబ్బరిల్లుతున్న అవినీతి-అంతకన్నా మహాపాపం అన్నారు. ఈ శాసనంవల్ల అనారోగ్యమైన కల్లు, సారాయి తయారయి ప్రజల ఆరోగ్యం చెడి త్రాగేవాళ్ళ సంఖ్య ఎక్కువయిందన్నారు ఈ శాసనం అమలు పరచటానికి ప్రభుత్వం ఎందుకు డబ్బు ఖర్చు చేయవలసివస్తుందన్నారు గాంధిగారి పేరుతో ఈ సిద్ధాంతం ప్రచారంచేయబడుతున్నదనీ అయితే గాంధీజీ తాము చేసినదానిలో ఏదైనా పొరపాటు వుంటే వెంటనే ఆ పొరపాటు గ్రహించి సవరించుటకు ప్రయత్నించేవారని, చేతకాక పోయినా మూర్ఖంగా పట్టుపట్టేవారు కారని అన్నారు కాంగ్రెసు మంత్రులకుగాని, కాంగ్రెసువాదులకుగాని ఈ సిద్ధాంతంలో విశ్వాసం వుందా అంటే, అదిమాత్రం శూన్యం అంటారు.

ప్రకాశంగారి హయంలోయింత అక్రమం, అన్యాయం జరగడం చాల విచారకరమన్నారు, ఆంధ్రకేసరి అని పేర్గాంచి తామే ప్రజలు ప్రజలే తామని ప్రకటించుకొన్న ప్రకాశంగారు ఈ అరాచకాన్ని అరికట్ట తగు శాసనం చేయకపోతే ప్రజావిశ్వాసం గోల్పోయి ప్రజాప్రాతినిధ్యం వహించుటకు అనర్హులు కాగల రన్నారు.

తరువాత తీర్మానాలు చర్చకు వచ్చినవి కృష్ణాజిల్లాలో సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళిన సత్యాగ్రహులను, ఆంధ్ర శాసన సభలో రామమూర్తి కమిటీ సిఫారసును వెంటనే అమలుపరచ వలసిందిగా తీర్మానించిన శాసన సభ్యులను అభినందిస్తూ తీర్మానించారు.

రామమూర్తికమిటీ నియామకం సమయంలో అసెంబ్లీ కమిటీ సిఫారసులను అమలుపరచ గలమని ప్రభుత్వం చేసిన ప్రకటన ప్రకారం వార్తేరుకో ఆంధ్ర శాసన సభ చేసిన తీర్మానం వెంటనే అమలు పరచ వలసిందిగా తీర్మానించారు

అట్లు అమలుపరచక పోయిన పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 10 వ తేదీ నుంచి సత్యాగ్రహం ప్రారంభించి, ఆ కార్యక్రమం నిర్వహించుటకు శ్రీ ఏ భగవంతరావు, అధ్యక్షులు, గారు అధ్యక్షులుగాను, వి వెంకటేశ్వర్లుగారు కార్యదర్శిగాను, బి అప్పయ్య, రాఘవయ్య, పి వెంకయ్యగార్లు సభ్యులుగా కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేస్తూ తీర్మానించారు

శ్రీయుతులు బి అప్పయ్య. డి గురునాథం, ఎస్ రామయ్య గార్లు ప్రథమ సత్యాగ్రహులుగా నిర్ణయింపబడ్డారు

ఆంధ్రా యూనివర్సిటీ

బి. యస్‌సి. (ఆనర్స్)

డిగ్రీ పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జూన్ 5 — ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1954 వ సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలలో జరిగిన బి యస్ సి. (ఆనర్స్) పరీక్షలో దిగువ పేర్కొన్న రిజిస్టర్డు నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు: —

పార్ట్ 2 — కెమిస్ట్రీ (మెయిన్)

ఫస్ట్ క్లాసు: 390 మాత్రమే.

సెకండ్ క్లాసు: 387 388 391 392 393 394 395 396 398 399 401 మరియు 402.

థర్డ్ క్లాసు: లేదు

బి. యస్‌సి. డిగ్రీకి యోగ్యత కలిగినవారు: 389 మరియు 397.

స్వప్రయోజనానికి రాజకీయపు పార్టీలు

స్థాపించతగదని

శ్రీ చంద్రమౌళిగారి హితవు

తెనాలి, జూన్ 3 — ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నిన్న సాయంత్రం బుర్రిపాలెం వెళ్ళారు అక్కడ వారికి గ్రామస్థులు ఘన స్వాగత మిచ్చారు.

పిమ్మట ఏర్పాటు చెయ్యబడ్డ బహిరంగ సభలో శ్రీ చంద్రమౌళిగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించిన ఘనకార్యాలను పేర్కొన్నారు.

స్వప్రయోజన సాధనకై రాజకీయ పార్టీలను స్థాపించుకొనడాన్ని ఆయన విమర్శించారు. స్వార్థపరులు చేసే వినాదాలకు భ్రమించవలదని హెచ్చరించారు, రాజకీయ రంగంలో కలిగే జయాపజయాలకు పెద్ద ప్రాధాన్య మివ్వరాదన్నారు. పరాజయం కలిగినంతనేతమ ప్రాబల్యంకోసం కొత్త పార్టీలను ఏర్పాటు చేసుకొనడం తగదని చెప్పారు కాంగ్రెస్ నాయకత్వాన్నే శిరసావహించవలసిందిని, దుగ్గిరాల బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థినే బలపరచవలసిందని కోరారు.

శ్రీ గోపాలరెడ్డిగారు మున్నటిస్తూ, వ్యక్తులనుకాక సంస్థలనే గౌరవించాలన్నారు రాష్ట్ర సంక్షేమ సాధనకు కాంగ్రెస్‌తో సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీ యస్. జనార్ధనరావు నాయుడు (బుర్రిపాలెం పంచాయతీబోర్డు అధ్యక్షుడు) గారు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎమ్ నాగేశ్వరరావుగారికి నూటపదహార్లు సమర్పించారు. సిరిపురం, ఈమని మున్నగు గ్రామాలలో జరిగిన సభలలో శ్రీ చంద్రమౌళిగారు ఉపన్యసించారు

రాష్ట్ర రాజకీయ బాధితుల మహాసభను జూన్ 8 వ వారంలో జరిపే విషయంపై ఆలోచించే నిమిత్తం ఈనెల 10 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు గుంటూరు జిల్లా రాజకీయ బాధిత సర్వసభ్య సమావేశం చీరాలలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సచ్చిపులను సుబ్రహ్మణ్యంగారి యింటియందు శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను జరుపబడుతుంది

స్వరాజ్యం.తో ఆర్థిక స్వరాజ్యం కూడా మేళవింప బడకపోతే అది వాస్తవ స్వరాజ్యమనిపించుకోదు. ఆర్థిక స్వరాజ్యం వల్లనే లక్షలాది ప్రజలకు విముక్తి కలుగజేయబడుతుంది "

పలువురు ప్రముఖులవద్ద నుంచి వచ్చిన సందేశాలను సభారంభంలో శ్రీ వి. వెంకటాచలంగారు చదివారు.

సొసైటీ ప్రెసిడెంటు శ్రీ వి. పార్థసారథిగారు వందన సమర్పణ చేశారు.

విపణివీధి

నవరను రేటు

మద్రాసు, జూన్ 8 —

అమ్మకం పన్ను	రు	అ	పై
నవరం చిల్లలధర	60	0	0
పాట్లా బంగారం	88	4	0
మూసా బంగారం	87	4	0
వెండి వందతులాలు	161	0	0
వెండి తులం 1-కి	1	11	0

వేరుసెనగ గింజలు

(531 పౌనులు) 17 140-0-0

వేరుసెనగనూనె బజారు ధర: —

3% ఎస్. ఎస్. ఏ రెడీ 248-0-0

ఆముదం 50 తిరుపత్తూరు 205-0-0

సేలమ్ లోటస్, స్వేన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా 17-0-0

కొబ్బరినూనె కాలంబో 37½ పౌండ్

రాజా బ్రేండ్	29-8-0
ఆరోస్ బ్రేండ్	30-0-0
ఎవరెస్టు బ్రేండ్	30-0-0

పంచదార (224 పౌనుల బస్తా)

ఫార్మోసాన్	36 8-0
స్పానిష్ (133 పౌనులు)	49-8-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 8 —

అమ్మకం పన్ను	రు	అ	పై
పాట్లా బంగారం రెడీ ...	86	7	0
వెండి 100 తులాలు	158	1	0
నవరను	59	0	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 8 —

వేరుసెనగపప్పు రెడీ 125-0-0; జూన్ — జూలై — వేరుసెనగనూనె రెడీ 11-4-0. 11-8-0, జూన్ 13-8-0, జూలై 13-13-6 వేరుసెనగపిండి రెడీ 189-0-0; జూన్ 191; జూలై 193-0-0, ఆగస్టు 194-0-0; గుత్తి వేరుసెనగకాయ5-8-0;కోరమండల్ 5-0-0

దూది: లక్ష్మి 405-0-0, ఫారం 341-0-0 — ప్రత్తి లక్ష్మి 145-0-0; ముంగారి 116-0-0 ఫారం 118-0-0. పత్తిగింజలు రెడీ లక్ష్మి 12-8-0; ఫారం 10-8-0.

న్యూయార్కు ప్రత్తి (జూలై)

న్యూయార్కు, జూన్ 7 —

నేటి ఓపెనింగ్	—	34 30
నేటి క్లోజింగ్	—	34 30

1954 జూన్ 9, బుధవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ నవమి
నవమి 60-0 పూర్తిగ
ఉత్తర రా॥ 11-47 గంటలవరకు
శేష వర్జ్యం ఉ॥ 7-22 గంటలవరకు

తిరుపతిలో మతబోధన కళాశాల

స్థాపనకు అనుమతి

తిరుపతి, జూన్ 7 — ఆంధ్ర ప్రభుత్వ హిందూ మత ధర్మాదాయ కమిషనర్ తిరుపతిలో ఈ సంవత్సరంనుండి హిందూ మత బోధనకుగాను కళాశాలను, హరికథలు నేర్పించుటకు ఒక పాఠశాలను స్థాపించుటకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అనుమతి యిచ్చారు.

తెలుగుభాషలో మాత్రం తరగతులు నడుపుటకు ఉత్తర్వు చేయబడినది. తిరుపతి ప్రాచ్య కళాశాలలో తెలుగు, అరవ విద్వాన్ తరగతులలో చేర్చుకొనబడువారికి, దేవస్థానంవారు ఈ సంవత్సరంనుండి ఉచిత భోజన వసతులు కల్పిస్తేనినారు

బొంబాయి రేవుకు చెందిన 400 మంది సివిలియన్ ఉద్యోగులు ఓవర్ టైమ్ అలవెన్సు ఉచితంగా యూనిఫారమ్‌లు కావాలని, తమ యూనియన్‌ను గుర్తించాలని కోరుతూ ఆదివారం అర్ధరాత్రినుంచి సమ్మె చేస్తున్నారు.

అమ్మా!
మీయొక్క పిల్లవానికి డ్యూమెక్స్ బేబీ ఫుడ్ ఇష్టముగా నుండును

తల్లిపాలకు సమానమైనటువంటి డ్యూమెక్స్ బేబీ ఫుడ్, హిందూ దేశ పరిస్థితులకు ప్రత్యేకముగా తగినట్లు తయారుచేయబడి, ఇప్పుడు హిందూ దేశములో అమ్మకమునకు ఉంచబడినది. మీ పిల్లవానికి అది ఇష్టముగా నుండును. అది అతిసునాయాసముగా జీర్ణమగును, అది పిల్లలను ఎల్లవేళయందు సుఖముగాను, హాయిగాను ఉంచును.

డ్యూమెక్స్ బేబీ ఫుడ్ నీటిలో సరాసరి కలసి పోవును త్వరగా రుచికరమగు ఆహారముగా తయారగును. ఇది చాలా సులభమైనది.

డ్యూమెక్స్ బేబీ ఫుడ్, ప్రత్యేకముగా తయార్చేరి చేసేనటువంటి ఆవులయొక్క పిలమునుంతో కూడిన శ్రేష్ఠమైన పాలనుండి తయారుచేయబడినది

మీ పిల్లలకు ఈ శిశు ఆహారము శ్రేయస్కరమైనది. ఇది అదనపు ఖర్చులేకుండా దొరకును.

అందువలన డ్యూమెక్స్ నేడే కొనండి, ఇది ప్రతి చోటను సులభముగా దొరకును



డ్యూమెక్స్ ఫీడ్ సీసాను మీరు సంపాదించుట ఎట్లనగా మీరు మూడు డ్యూమెక్స్ బేబీ ఫుడ్ డబ్బాలనుండి కూపన్లను ప్రోగుచేయండి వాటిని డ్యూమెక్స్ లిమిటెడ్, బేబీ ఫుడ్ డిపార్టుమెంటు, పి. ఓ. బాక్స్ 639, బొంబాయి — 1. కి పంపండి. మీరు వెంటనే ఒక డ్యూమెక్స్ ఫీడ్ సీసాను అందుకుంటారు — అది బ్రద్దలవదు: అది ఆరోగ్యకరమైనది.

వారికి డ్యూమెక్స్‌ను ఇవ్వండి - వాళ్ళ ఎట్లాగున పెరుగుతారో చూడండి.

B.I.S.N.CO.LTD.

మద్రాసు - నాగపట్నం - పెనాంగ్ - సింగపూరు

S. S. "RAJULA" (యస్. యస్. రజూలా)

మద్రాసు నుండి:	నాగపట్నం నుండి:
11 జూన్ 1954	12 జూన్ 1954 ప్రయాణమగును.

ప్రయాణం చేయురోజున ఉ 6 గం తరువాత పరుకులు ఎక్కించుకొనబడవు.

స్టీమరు యొక్క వలసిన ఏర్పాట్లు:

మద్రాసునుంచి: 11-6-1954 ఖర్తులులేని ప్రయాణీకులు ఉ. 8 గం లకు, సెలూన్ ప్రయాణీకులు వైద్యపరీక్షకు, స్టీమరులో ఎక్కుటకు మ 12 గంటల పైగాను, 1 గంట లోపుగాను హాజరుకావలసినదిగా కోరబడుచున్నారు.

నాగపట్నంనుండి: 12-6-1954 ఖర్తులులేని తరగతికి ఉ 8 గం లు, అండ్ సెలూనుకు ఉ 8 గం లు

11-6-1954 తేదీ మ॥ 1 గం॥కు పైన వచ్చు ప్రయాణీకులు వైద్యపరీక్షకు ఆలస్యమగుదురు గాన, ఓడలో యెక్క నిరాకరింపబడవచ్చును.

బిన్నీ అండ్ కో (మద్రాసు) లి॥ 7, అర్మీనియన్ వీధి, మద్రాసు-1.	మధుర కంపెనీ లిమిటెడ్, వస్తులైన్ బీచ్ రోడ్డు, నాగపట్నం.



లైఫ్ బాయ్ సబ్బు
ప్రతిదిన మలినములోని క్రిములనుండి మిమ్ములను కాపాడును

L. 244-X72 TL

ఇండియాలో తయారుచేయబడినది.

కృష్ణా నదిపై పెద్ద ప్రాజెక్టు

"వచ్చే రెండు సంవత్సరాలలో ఏదో ఒకదాన్ని ప్రారంభించాలన్న నిర్ణయంలో మార్పులేదు"

ఇండియా ఆర్థిక మంత్రి స్పష్టీకరణ

కర్నూలు, జూన్ 7—

కృష్ణానదిపై ఒక మేజరు ప్రాజెక్టును తొలి పంచవర్ష ప్రణాళిక గడువులోనే ప్రారంభించాలని ప్లానింగ్ కమిషన్ చేసిన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని, ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నేడిచ్చట ప్రకటించారు.

కృష్ణా నదిపై సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టుల నిర్మాణాన్ని గురించి ఆలోచనలు జరుగుతున్న సంగతి పాఠకులకు విదితమే. ఇక్కడికి 85 మైళ్ల దూరంలో వున్న చాగలమర్రిలో గ్రామ పంచాయతీ బోర్డువారు సమర్పించిన సన్మాన పత్రానికి శ్రీ దేశముఖ్ సమాధానం చెబుతూ సిద్ధేశ్వరం ప్రాజెక్టు కావాలని తనకు సమర్పించబడిన మెమోరాండాలు, విజ్ఞప్తులను గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు. —

"వర్షాభావ ప్రాంతాల అవసరాలు తెలుసుకొని ప్రజలతో పరిచయం కలిగించుకొనడానికి గాను నేను పర్యటనకు బయలుదేరాను ఈ పర్యటనలో మేమెంతో అనుభవాన్ని పొందుతున్నాము రాయలసీమ ప్రాంతం కరువు కాటకాలతో బాధపడుతూ వున్నదని పర్యటనకు బయలుదేరే ముందే నాకు తెలుసు ఈ ప్రాంతాలను గురించిన అనేక మేజరు, మైనరు ఇరిగేషన్ పథకాలు, ప్రతిపాదనలు ఎస్తూ వున్నవి మైనరీ ఇరిగేషన్ పనులకు సంబంధించినంతవరకు ఈ మధ్యనే కొన్ని మంజూరు చేయబడినవి కాని ఇప్పుడు మీ శాసన సభ్యులు, మంత్రులు, తదితర ప్రతినిధులు కూడా కృష్ణానదిపై ఒక మేజరు ప్రాజెక్టు కావాలని కోరుతున్నారు పంచవర్ష ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలలోను ఈ ప్రాంతాలకు లాభం కలిగించే ఒక ప్రాజెక్టు నిర్మాణాన్ని కృష్ణానదిపై ప్రారంభించడానికి కొత్త మొత్తాన్ని కేటాయించివున్న సంగతి మీకు తెలుసు. కనక మేజరు ప్రాజెక్టు కట్టడానికి సంబంధించిన తొలి నిర్ణయంలో ఎలాంటి మార్పులేదు.

"పోతే ఈ ప్రాజెక్టులను గురించి నిపుణుల సంఘంవారు ఒక నివేదికను తొలి పంచవర్ష ప్రణాళిక తుది స్వరూపం తయారౌతూ వుండగా సమర్పించారు. అసలు పథకంలో కొన్ని సవరణలను వారు సూచించారు ఈ మధ్యనే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ నివేదికను పరిశీలించి, ఈ ప్రాంతంలోని నదీలోయ ప్రాజెక్టులను గురించి ప్లానింగ్ కమిషన్‌కు కొన్ని సూచనలు చేసిందని విన్నాను ఈ విధంగా సూచించబడిన అన్ని ప్రాజెక్టులను గురించి ఇంజనీర్ల కమిటీవారు పరిశీలించగలరు ఆ కమిటీ సూచనలు అందినతరువాత రాష్ట్ర ప్రభుత్వానికి ప్లానింగ్ కమిషన్‌కు మధ్య సంప్రతింపులు జరగగలవనడంలో నాకెలాంటి సందేహంలేదు. ఈ ప్రాంతంలో ఒక్క కృష్ణానదిపైన మాత్రమే కాక తుంగభద్ర ఎగ్రైరాలన్నింటికి సంబంధించిన ప్రాజెక్టులను గురించిన సమాచారం పూర్తిగా ప్లానింగ్ కమిషన్‌కు తెలుసుకూడా నేను కూడా ప్లానింగ్ కమిషన్‌లో సభ్యుడను కనక అక్కడ వచ్చే అనేక రిపోర్టులతోపాటు ఈ పర్యటనలో నాకు చేరగల నివేదికలను కూడా చూచి పరిస్థితులను పూర్తిగా తెలుసుకొనగలుగుతాను ఇప్పుడు మీరు చేసిన విజ్ఞప్తులన్నింటిని గురించి తగు రీతిని ఆలోచించగలనని మాత్రమే ఇప్పుడు చెప్పగలను

మెమోరాండాలలోని మరికొన్ని విషయాలకు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ సమాధానం చెబుతూ ప్రజలు నగదురూపంలో కాని, కాయకష్టం ద్వారా కాని కొంత మొత్తాన్ని సమకూర్చినప్పుడు ప్రభుత్వంకూడా అందుకు సమానమైన మొత్తాన్ని సహాయంగా ఇవ్వగలదన్నారు.

దేశముఖ్ దంపతులు రెండురోజులపాటు ఆంధ్రరాజధానిలో వుండి నేడే అక్కడనుంచి బయలుదేరి వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు, ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ వి. కె రావు, హోంశాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ బి జె నాయుడుగార్లు వీరిని సాగనంపారు రెవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డి, ఆయన సతీమణి శ్రీమతి రామసుబ్బమ్మ, కలక్టరు మిస్టర్ అహ్మద్ గార్లతో కలిసి కర్నూలు నుంచి బయలుదేరి సంధ్యాలవచ్చి అక్కడ ఫలహారం తీసుకున్నారు అక్కడ కర్నూలు (రూరల్) జిల్లా డి ఎస్. పి శ్రీ బి యస్. కల్యాణరావుగారిని పరిచయం చేశారు.

అక్కడనుంచి కర్నూలు-కడప సరిహద్దులో వున్న చాగలమర్రికి దేశముఖ్ దంపతులు వచ్చారు కడపజిల్లా కలెక్టరు శ్రీ ఎ కృష్ణస్వామి, ఎస్ పి శ్రీకృష్ణమూర్తి డి ఎస్ పి శ్రీ వెంకటేశ్వర్లుగార్లు స్వాగతం చెప్పారు.

పౌరసన్మానం

కర్నూలు పురపాలక సంఘంవారు సమర్పించిన సన్మానపత్రానికి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ సమాధానం చెబుతూ పంచవర్ష ప్రణాళిక ఢిల్లీలో తయారైనదే కాని ప్రజలకు సంబంధించినది కాదన్న వాదనను విమర్శించారు ప్రజల లాభానికి రాష్ట్రప్రభుత్వాలు తయారుచేసిన పథకాలను పంచవర్ష ప్రణాళికలో చేర్చడం జరిగినదన్నారు.

గ్రామాలకు నీటి సప్లయి సమస్య పరిష్కారం మైతే చాలవరకు సంతృప్తి చెందవచ్చునని, స్థానిక కార్యక్రమాలలో 17,000 పనులు చేర్చబడినవనీ, దీనికింద ప్రతి గ్రామానికి కనీసం ఒక్క నూతినైనా త్రవ్వుతున్నా రని అన్నారు ఇక బస్తీలలో నీటి సప్లయికి గాను 10 కోట్లు ప్రణాళికలో కేటాయించి నప్పటికీ పంపులు వగైరాలు సప్లయి కాక ఆ మొత్తం ఖర్చు కాకుండా మిగిలిపోవడంతో ఆ సప్లయిలకు తగిన ఏర్పాట్లను ప్రభుత్వం చేసినదన్నారు ఇలాంటి సమస్యలను గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులకు గాను కొంతమంది ఆఫీసర్లను పంపించాలన్న ఆలోచన కలదని కూడా అన్నారు.

ఈ సన్మాన సభకో అనేకమంది పుర ప్రముఖులు పాల్గొన్నారు మంత్రులు శ్రీ విశ్వనాథం, శ్రీ సంజీవయ్యగార్లు, చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డి, పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ శ్రీ పి కె మోనప్ప తదితర అధికారులు కూడా హాజరైనారు

తుంగభద్ర హైలెవెల్ ఛానల్

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని శ్రీ దేశముఖ్‌కు విజ్ఞప్తి

కడప, జూన్ 7— ఇండియా ప్రభుత్వ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ సి. డి దేశముఖ్ తన సతీమణి శ్రీమతి దుర్గాబాయ్‌గారితో కలిసి కర్నూలు నుంచి నేటి మధ్యాహ్నం యిక్కడికి వచ్చారు

రహదారీ బంగళాలో శాసన సభ్యులు, పార్లమెంటుసభ్యులు మంత్రిని కలుసుకున్నారు రైతుల తరపున శ్రీ వై ఈశ్వరరెడ్డి(ఎం పి) గారు మంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు తుంగభద్ర హైలెవెల్‌ఛానల్‌ను, గండికోట ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చి తద్వారా రాయలసీమలో కరువు నివారణకు సహాయపడవలసిందని ఆయన కోరారు

జిల్లా కలెక్టర్ శ్రీ ఎ కృష్ణస్వామిగారు స్థానికాధికారులను మంత్రికి పరిచయం చేశారు. ఆంధ్ర వ్యవసాయశాఖామంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారుకూడా మంత్రి శ్రీ దేశముఖ్‌ను కలుసుకున్నారు.

రాజకీయ నాయకులతోను, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతోను శ్రీ దేశముఖ్ చర్చలు జరిపారు సాయంత్రం మంత్రి శ్రీ దేశముఖ్‌కు పౌరసన్మానం చెయ్యబడింది. అనేక విషయాలతోపాటు పట్టణానికి నీటి సరఫరా ప్రణాళికను నేషనల్ ప్లానింగ్ స్కీములో చేర్చి త్వరగా అమలుపరచవలసిందిగా కూడా కోరారు.

అనంతరం శ్రీమతి దుర్గాబాయ్‌గారు అంధ బాలుర పాఠశాల హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేశారు.

దేశముఖ్ దంపతులు కర్నూలునుంచి ఇక్కడికి వచ్చినప్పుడు దారిలో మైదకూరు వద్దవున్న ఆనందాశ్రమాన్ని సందర్శించారు అక్కడ వారికి శ్రీ రామలింగారెడ్డిగారు స్వాగత మిచ్చి మెమోరాండం సమర్పించారు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడానికి శ్రీ దేశముఖ్ వాగ్దానం చేశారు.

శ్రీ దేశముఖ్‌కు విజయవాడ కౌన్సిల్ పౌరసన్మానం

విజయవాడ, జూన్ 8— ఈ నెల 25 వ తేదీని ఇండియా ప్రభుత్వ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ సి డి దేశముఖ్ తన సతీమణి, సంక్షేమ సంఘం చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయ్ గారితో కలిసి ఇక్కడికి వచ్చునప్పుడు ఆయనకు పౌరసన్మానం చెయ్యడానికి విజయవాడ చెయిర్మన్ డాక్టర్ టి వి. యస్. చలపతిరావుగారి అధ్యక్షతను ఇటీవల సమావేశమైన మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

కుటీర పరిశ్రమలలో తయారైన వస్తువులు

విదేశాలలో అమ్మకానికి ఏర్పాట్లు

బొంబాయి, జూన్ 7—ఇండియా వాణిజ్య శాఖామంత్రి శ్రీ డి పి కర్మార్కర్ విదేశాలలో భారతీయ కుటీర పరిశ్రమలలో ఉత్పత్తిఅయిన సరుకుల అమ్మకానికిగల అవకాశాలను గురించి దర్యాప్తు జరుగుతున్నదని నేడు ఇక్కడ వెల్లడించారు.

శ్రీ కర్మార్కర్ నేడు బొంబాయిలోని అఖిలభారత ఖాదీ, కుటీర పరిశ్రమల బోర్డు కార్యాలయాలను సందర్శించారు. పిమ్మట బోర్డు చెయిర్మన్, సభ్యులుగల సమావేశంలో ఉపన్యసిస్తూ పై విషయాన్ని ఆయన వెల్లడించారు

విదేశాలలో భారతీయ వాణిజ్యవేత్తలు తమ వస్తువుల ప్రదర్శనాలను ఏర్పాటు చేస్తూవుండడం అవసరమని, ఇలాంటి దానికి ఏదైనా ఒక కేంద్ర సంస్థ వుండే బాగుంటుందనికూడా ఆయన అన్నారు.

దక్షిణ, ఉత్తర రొడీషియాలలోని వాలా ప్రాంతాలలో గత శుక్రవారం నుండి సమ్మె చేస్తున్న రైల్వే పనివారలు తిరిగి తమ తమ పనులకు వస్తున్నట్లు సాలిస్‌బరీ వార్త.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO. at the "Indian Express" Press, Old Madras Club Compound. CLUB HOUSE, Mount Road, Madras.



మద్రాసు చీఫ్ జస్టిస్ శ్రీ రాజమన్నార్‌గారి అధ్యక్షతను సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ నూతన భవనానికి ఇండియా కార్మిక మంత్రి శ్రీ వి. వి. గిరిగారు ప్రారంభోత్సవం చేశారు. రాజమన్నార్‌గారు ప్రసంగిస్తున్నప్పటి చిత్రం.

ఆంధ్రకు పెద్ద ప్రాజెక్టు

(1 వ పేజీ తరువాయి)

చిన ఖోస్లాకమిటీ అభిప్రాయ పడినందున కృష్ణానది ప్రాజెక్టును గురించి చర్చించడానికి వీలుకలుగలేదు తర్వాత రాష్ట్ర విభజన జరిగింది గనుక ఈ విషయమై పరిశీలన ముందుకు సాగలేదు.

"ఈ విషయమై జరుపుతున్న పరిశీలనలో ఇది రెండవ ఘట్టం ప్లానింగ్ కమిషన్ కేంద్ర ప్రభుత్వం డిప్యూటీ మంత్రి శ్రీ హాదే అధ్యక్షతన నియమించిన సాంకేతిక నిపుణుల సంఘం (ఆంధ్ర ప్రభుత్వం సూచించిన) వివిధ ప్రణాళికల సాంకేతిక, నిర్వహణాది విషయాలను సమగ్రంగా పరిశీలించి తన అభిప్రాయాలు తెలుపుతుంది. దామోదర వ్యాలీ ప్రాజెక్టు నిర్మాణంలో దాదాపు ఎనిమిది ఘట్టాలు వున్నప్పటికీ, ఈ నిపుణుల సంఘం ఏ ప్రణాళికలను ఏఏ ఘట్టంలో ఏ దశలో కొనసాగించవలసింది సూచిస్తుంది కృష్ణానదిపై నిర్మించే ఈ ప్రణాళిక ప్రథమ పంచవర్ష ప్రణాళిక లోభాగమే. ప్రథమ పంచవర్ష ప్రణాళిక పూర్తి కావడానికి గడువు ఇక రెండేళ్లమాత్రమే వుంది. కనుక కృష్ణానదిపై నిర్మించబోయే ప్రాజెక్టు త్వరలో ప్రారంభం కానున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు భారంకాకుండా చూడవలసివుంది కనుక నిపుణులసంఘం ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ఎక్కువభారంకాని ప్రణాళికను ప్రారంభించవచ్చుననే జవాబును సిద్ధపరచవలసి వుంటుంది.

"సాంకేతిక నిపుణుల సిఫార్సుల తర్వాత ప్లానింగ్ కమిషన్, ఆంధ్రప్రభుత్వాల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో తను ఏ ప్రాజెక్టును ఉత్తమమని భావిస్తున్నదీ స్పష్టపరచడం ఆంధ్ర ప్రభుత్వం కర్తవ్యం.

"క్షామపీడిత ప్రాంతాలవల్ల ఎక్కువ శ్రద్ధ వహించాలనే సూత్రాన్నిబట్టి తుంగభద్ర ఎగువ కాలువను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చేపక్షంలో ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చే కృష్ణానది ప్రాజెక్టులలో నందికొండకే ప్రాధాన్యమివ్వాలనే ప్రతిపాదనకు బలం చేకూరగలదు నేనిప్పుడు ఆంధ్రదేశంలోని ఒక ప్రాంతంలో మాత్రమే పర్యటన జరిపాను. అక్కడివారు సిద్ధేశ్వరం ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాలువ నిర్మాణం జరుగాలని తీవ్రంగా కోరుతున్నారు నేను ఆంధ్రదేశంలోని మరొక ప్రాంతానికి వెళ్ళినప్పుడు నందికొండ ప్రాజెక్టు కావాలని అంతటి వుత్సాహోద్రేకాలతోనే కోరుతారని అనుకుంటున్నాను."

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణా కూడా రాయలసీమలాగే కరువు ప్రాంతం కాదా? ఈ దృష్టితో చూస్తే నందికొండను మొదట నిర్మించాలనే వాదం బలపడుతుంది గదా-అని ఒకరు ప్రశ్నించగా, శ్రీ దేశ్‌ముఖ్, జవాబుచెబుతూ, "నేను తెలంగాణా కరువు సంగతిని రాయలసీమ కరువుప్రాంతాలతో పోల్చి పరిశీలించలేదు ఇంతకూ హైదరాబాదీ భవిష్యత్తే సందిగ్ధంగా వుంది కాదా?" అని పరిహాసంగా అన్నారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పేర్కొన్న పెక్కు స్కీములకు కేంద్ర ప్రభుత్వం చేసే ధన సహాయం తీరును గురించి ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ ఇలా అన్నారు.

"ఆయా రాష్ట్రాలకున్న ఆర్థిక స్తోమతకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సహాయం వుంటుందనుకుంటున్నాను ఆ సహాయం రాష్ట్రాలకు అవార్డులాగ వుండదనుకుంటాను. రాష్ట్రం పేదగానో, వెనుకబడినదిగానో వుంటే ఆ విషయం కేంద్ర ప్రభుత్వం సహాయం చేయడంలో ఆలోచనీయాంశంగా పరిగణించబడుతుంది."

మోడల్ హైస్కూల్స్ స్థాపనకు యోచన

బహుళార్థ సాధకములైన మోడల్ హైస్కూల్స్‌ను నెలకొల్పడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద కొంత సొమ్ము ఖర్చుపెట్టాలని విద్యాశాఖ చేసిన ప్రతిపాదనలను ప్లానింగ్ కమిషన్ యోచిస్తున్నదని కూడా ఆర్థిక మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ తెలియజేశారు ప్రతిజిల్లాలోను ఒక్కొక్కటి చొప్పున వీటిని నెలకొల్పాలని విద్యాశాఖ యోచించింది ఈ స్కూల్స్‌లో సాంకేతిక శిక్షణకు, యంత్ర విషయాలలో శిక్షణకు ప్రాధాన్యమివ్వబడుతుంది దేశంలో సెకండరీ విద్య అభివృద్ధి పరచడానికి ఈ ప్రతిపాదనలు ఉద్దేశించబడ్డవని ఆయన తెలియజేశారు

పంచవర్ష ప్రణాళికకింద పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి ప్రయివేటు పరిశ్రమాధిపతులు తగినంత కృషిజరపలేదనే ఆరోపణను ఆర్థికమంత్రి ఖండించారు తొలి పంచవర్ష ప్రణాళికకింద పారిశ్రామికాభివృద్ధి ఆశించినంత గానే జరిగిందని చెబుతూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికసమగ్రంగా వుండవలెనంటే ప్రయివేటు పరిశ్రమలలో జరగతగు ఉత్పత్తికి కూడా కొన్ని లక్ష్యాలను నిర్దేశించడం అవసరమని ఆయన అన్నారు.

ప్రజలవద్ద నుంచి ఋణంచేసి ప్రణాళికను అమలుపరుచాలనే కొత్త ప్రయోగాన్ని ప్రభుత్వం చేస్తున్నదని, యిది జయప్రదమౌతుందో లేదో తాను చెప్పజాలనని, అది జయప్రదమైతే మాత్రం ఎక్కువ డబ్బు లభ్యపడగలదని ఆయన తెలియజేశారు.

జాతీయ ప్రణాళిక ఋణానికి కనీసం 100 కోట్లు రూపాయలైనా లభించేవరకు దానిని సంక్షేపించే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టంగా తెలియజేశారు

వర్తమాన సంవత్సరంనుంచీ లోటు బడ్జెట్ పద్ధతి అవలంబించబడిందని, ఈ ఋణం ద్వారా వచ్చేసొమ్ము ఆ లోటును కొంతవరకు తీర్చడానికి వినియోగించబడగలదని, ఆయన అన్నారు.

తమిళనాడులోని కొన్ని జిల్లాలతో పోల్చి చూస్తే ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలు జాతీయ ప్రణాళిక ఋణానికి ఎక్కువ విరాళాలివ్వలేదని కూడా ఆయన సూచించారు.

సెప్టెంబర్ చివరి వారంలో వాషింగ్టన్‌లో జరగగల ప్రపంచ బ్యాంకి సమావేశానికి తాను హాజరుకాగలనని అటుపిమ్మట అక్టోబర్ మొదటి వారంలో ఆట్టావాలో జరగగల కొలంబో ప్రణాళిక సలహా సంఘ సమావేశానికి కూడా హాజరుకాగలనని ఆయన తెలియజేశారు

శాలిస్బరీ, (దక్షిణ రొడీషియ) జూన్ 6 - పోర్ట్మెన్‌లచేత అనధికార సమ్మె చేయించినందుకు బ్రిటిషు నాయకుడు ఛార్లెస్ టైలర్ దేశంనుంచి బహిష్కరింపబడినందుకు నిరసనగా రైల్వేగార్డులు, ఇంజను డ్రైవర్లు సమ్మె చేయడానికి నిర్ణయించారు.

కలకత్తా వర్షాలలో రేడియో ధార్మిక శక్తి తగ్గుదల

కలకత్తా, జూన్ 7— కలకత్తాలో పడుతున్న వర్షాలలో రేడియో ధార్మికశక్తి క్రమంగా తగ్గుతున్నదని కలకత్తా యూనివర్సిటీకి చెందిన పరమాణు శాస్త్రజ్ఞులొకరు నేడు యిక్కడ ప్రకటించారు.

నిన్న నేడు కురిసిన వర్షాలలో రేడియో ధార్మికశక్తి లేదనే చెప్పవచ్చునని ఆయన అన్నారు.

పార్లమెంటు ఎన్నికలు మరి మూడు రోజులలో ప్రారంభంకానున్న వనగా బాగ్దాదుకు దక్షిణంగా 112 మైళ్ళ దూరంలో వున్న నజాఫ్ పట్టణంలో జూన్ ఆరవ తేదీన ఒక ప్రదర్శనం దాని మీదట సంఘర్షణ జరిగి ఒకరు మరణించారని, చాలామంది క్షతగాత్రులైనారని బాగ్దాద్ వార్త.

కేరళలో కాంగ్రెస్ వైఖరి

పి. ఎస్. పి. కి అల్టిమేటమ్ యిచ్చినమాట అసత్యమని శ్రీ అగర్వాల్ ప్రకటన

కొట్టాయం, జూన్ 7—కొన్ని కార్యక్రమాలను అమలు పరచకపోతే కాంగ్రెస్, యిక యిప్పటి ప్రభుత్వాన్ని బలపరచజాలదని ప్రజా-సోషలిస్టు పార్టీకి కేరళ కాంగ్రెస్ పార్టీ "అల్టిమేటమ్" యిచ్చినట్లు ప్రకటించబడ్డ వార్తలను కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్ ఎన్ అగర్వాల్ నేడు ఖండించారు

ఇవి కేవలం ఆధారహితమైనవని చెబుతూ ఆయన యింకా యిలా పేర్కొన్నారు —

"రాజకీయంగా ఏదో ఒక తంత్రంపన్ని తిరిగి అధికారంలోకి రావడానికే కాంగ్రెస్ తాపత్రయ పడుతున్నదనే అభిప్రాయం కలిగించడానికి ప్రయత్నం జరిగింది అధికారానికి అంటిపెట్టుకోవాలనే తలంపు కాంగ్రెస్‌కు లేదు అయితే కాంగ్రెస్ తూష్ణీంభావం మాత్రం వహించి వూరుకోదు. కేరళ రాజకీయాలనులోను యితర త్రాను కూడా కాంగ్రెస్ నిర్వహించవలసిన విశిష్ట పాత్ర వుండనేవున్నది. మేము ప్రజాసోషలిస్టుపార్టీతో సహకరిస్తున్నది అవసరాన్నిబట్టికాదు సద్భావంతోనే సహకరిస్తున్నాం. అయితే వారు కూడా మాపట్ల అట్టి సద్భావం ప్రదర్శించినప్పుడే ఈ సహకారం పొసగుతుంది అందువల్ల ప్రజాసోషలిస్టు పార్టీవారు నెరపే సహకారంపైన, నిర్మాణాత్మకమైన రాజనీతిజ్ఞతపైన కేరళ మంత్రివర్గ సుస్థిరత్వం ఆధారపడుతుంది.

"కాంగ్రెస్‌మాత్రం అధికారంలో వున్నా లేకపోయినా ప్రజాసేవ చేస్తూనే వుంటుంది"

వాటికన్ సిటీ, జూన్ 7— ఈ రాత్రి పోప్ 12 వ పయస్ టెలివిజన్ ప్రోగ్రాములో పాల్గొని ఎనిమిది దేశాలలోని 90 లక్షల ప్రేక్షకులకు సందేశం వినిపించేశారు ఇటాలియన్, ఫ్రెంచి, జర్మన్, ఇంగ్లీషు, డచ్ భాషలలో ఆయన ఆ సందేశం చెప్పారు

క్రీడా లోకం

బ్రస్సెల్స్‌లో ఇండియా టెన్నిస్ జంట విజయం

బ్రస్సెల్స్, జూన్ 7—ఇక్కడ జరిగిన అంతర్జాతీయ లాన్‌టెన్నిస్ టోర్నమెంట్లు డబుల్స్ ఫైనలును ఇండియా ఆటగాండ్రు నరేంద్రనాథ్, నరేష్‌కుమార్‌లు గెలుచుకొన్నారు.

కడపటి పోటీలో వీరు లార్నిమెయునే (కెనడా), ఇర్విన్ డార్ఫ్‌మాన్ (అమెరికా) లను 6-2, 5-7, 9-7 గేములతో ఓడించారు.

మిక్స్‌డ్ డబుల్స్ ఫైనలు ఫలితా లివి: శ్రీ నరేష్‌కుమార్, మిసెస్‌వాన్‌గ్లిస్టెన్ (బెల్జియం) మిస్ ఎం. దమంట్(మెక్సికో)లు శ్రీ నరేంద్రనాథ్ 7-5, 6-2 గేములు.

మొదటి ఇన్నింగ్స్‌లో పాక్ పైచేయి

గ్లామర్గన్‌తో జరిపిన క్రికెట్ పోటీలో

కార్డిఫ్, జూన్ 7—గత శనివారంనాడు ఇక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్, గ్లామర్గన్ కంటె 73 పరుగులు ఎక్కువలో వుంది. రెండవరోజు (సోమవారం) ఆట అపుచేసే సరికి స్కోరు యిలా వుంది.

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్-277 (మక్సూద్ అహమ్మద్ 75; పూలియర్ 62 పరుగులకు ఐదు వికెట్లు).

గ్లామర్గన్: మొదటి ఇన్నింగ్స్-204.

పాకిస్తాన్: రెండవ ఇన్నింగ్స్-ఒక వికెట్టు నష్టానికి 46 పరుగులు.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

5 & 6 మౌంట్ రోడ్, మద్రాసు-2

సొసైటీ అధ్యక్షులు
1932 నుండి 1954 వరకు

1. శ్రీ వి రామదాస్ పంతులు
ఫౌండర్, ప్రెసిడెంట్—1932-41 వరకు
2. శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా
(ఇప్పటి ఒరిస్సాగవర్నర్) 1941-46 వరకు
3. శ్రీ వి వియన్న పంతులు
1946 నుండి 1949 వరకు.
4. శ్రీ వి. పార్థసారథి
1949 మే నుండి



సంగ్రహ చరిత్ర

సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్ 6-1-1932 తేదీన మద్రాస్ ప్రావిన్షియల్ కో ఆపరేటివ్ యూనియన్, మద్రాస్ ప్రావిన్షియల్ కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్వర్యం క్రింద రిజిష్టరు చేయబడింది సొసైటీ ప్రథమ అధ్యక్షులు స్వర్గీయ గౌ॥ శ్రీ వి రామదాస్ పంతులుగారు వీరి దూరదృష్టి, పట్టుదల, అధిక శ్రమవల్లనే సొసైటీకి శాశ్వతంగా పటిష్టమైన పునాది ఏర్పడింది

ఈ సహకార ఉద్యమసంస్థాపన సందర్భంలో దాని శక్తి సామర్థ్యాల గురించిగాని, భవిష్యస్థితి గురించిగాని సంస్థాపకులకు ఎట్టి అనుమానాలు లేవు. కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు వంటి కొత్త సంస్థను నెలకొల్పడానికి గల ఆవశ్యకత యేమిటని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవస్థాపకులు క్రింది విధంగా వివరించారు —

"రైతులకు అవసరం కలిగినప్పుడు ఆర్థిక సహాయంచేయడానికి దేశంలో పెద్దవి చిన్నవి జాయింట్ స్టాకు బ్యాంకులు—సాహూకార్లు ఉండగా, కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు, సెంట్రల్ బ్యాంకులు, ప్రావిన్షియల్ బ్యాంకులు అవతరించడానికి అవసరమేమి కలిగింది? శక్తివంతంగా సరుకుల పంపిణీ జరిపే నిమిత్తం బోలు వర్తకులు, చిల్లర వర్తకులు ఉండగా కో-ఆపరేటివ్ స్టోరులను స్థాపించవలసిన అవసరం ఏమి కలిగింది ?

పెట్టుబడిదారు కాలుపెట్టే ప్రతి రంగంలో అటువంటి పనికే సహకార సంస్థ ప్రవేశిస్తుంది అయితే పెట్టుబడిదారుల ఆశయంతో కాక, ప్రజోపకారమనే సేవా పరాయణతతో ఈ సహకార సంస్థలు నడుం కట్టుకొని పని చేయుచుండును"

సొసైటీ మొట్టమొదట రు. 10 లక్షల అనుమతి పొందిన షేరు మూలధనంతో ప్రారంభింపబడింది. షేరు 1 కి రు 1/- వంతున 10 లక్షల షేరులుగా మూలధనం విభజింపబడింది సొసైటీ బైలాల ప్రకారం ప్రతి పాలిసీహోల్డరు ఒక షేరు హోల్డరై వుండాలి. సొసైటీ షేర్లు తీసుకొనే సహకార సంస్థలుగూడ సభ్యత్వానికి అనుమతింపబడినవి కంట్రోలర్ ఆఫ్ కరెన్సీవద్ద అవసరమైన గవర్నమెంటు ప్రామిసరీ నోట్లు డిపాజిటుచేసి సొసైటీ రిజిస్టరు చేయించుకొనగలగడానికి ప్రథమంలో మద్రాసు ప్రావిన్షియల్ కో ఆపరేటివ్ బ్యాంకు, రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు షేరు మూలధనానికి చందాలు వేసినవి. 1938 లో భీమా చట్టం ప్యాసు అయినప్పుడు, డివిడెండ్లు గాని వడ్డీగాని చెల్లింపగల షేరు మూలధనం కో-ఆపరేటివ్ లైఫ్ ఇన్స్యూరెన్సు సొసైటీలు కలిగి ఉండడానికి వీలులేకపోయింది. అందువల్ల సొసైటీ బైలాలు సవరణ చేయబడి, షేరు మూలధనం సభ్యులకు వాపసు చేయబడింది. కాని, వాపసు చేయడానికి వీలులేని సభ్యత్వ రుసుము మాత్రం, వ్యక్తులసభ్యులలో ఒక్కొక్కరినుండి రు 1/- వంతున యున్ను సహకార సంస్థలలో ఒక్కొక్క సంస్థనుండి రు 25/-వంతున యున్ను ఉంచుకొనబడింది అందువల్ల ప్రస్తుత కంపెనీ నిర్మాణంలో షేరు హోల్డర్లు లేరు అందరు పాలిసీహోల్డర్లు, సహకార సంస్థలు మాత్రమే సొసైటీ సభ్యులుగా ఉన్నారు.

భీమా చట్ట ప్రకారం సొసైటీ, సహకార సంస్థ అయినందువల్ల రు. 1,000/-కంటె తక్కువ మొత్తాలకు కూడా పాలిసీలను జారీ చేయగలిగింది ఒకరి జీవితంమీద భీమా చేయదగిన గరిష్ఠ మొత్తం రు 15,000/-లు. రు. 1000/- లకంటె తక్కువ మొత్తాలకు పాలిసీలను సొసైటీ జారీచేయగలిగినందువల్ల ముఖ్యంగా రైతులు, ప్రాథమిక పాఠశాలలో పాధ్యాయులు మొదలైనవారికి, జీవిత భీమా విషయంలో ఎంతో ప్రయోజనకరంగా సేవ చేయడానికి వీలయింది.

సొసైటీ తన మనుగడకే ప్రథమ దశలో ఎన్నో అవాంతరాలను, కష్టాలను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ, సౌష్ఠవమైన పద్ధతులలో అది అభ్యుదయంపొందింది రు 1.25 కోట్ల జీవిత నిధిని నిర్మించగల్గడమే కాకుండ, పాలిసీ హోల్డర్లకు అన్ని వాల్యుయేషనులలోను బోనసులను డిక్లేరు చేయగలిగింది దీర్ఘవాయిదాల కో-ఆపరేటివ్ క్రెడిట్ రంగంలో సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ చేసిన అమూల్యమైన సేవల దృష్ట్యా, కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు కృషిని తీవ్రతరం చేయవలసిన అగత్యము విస్పష్టంగా కనబడుతున్నది

రు. 1,25,87,000 ల సొసైటీ మొత్తం ఆస్తులలో రు 22,09,800 లు కో-ఆపరేటివ్ ల్యాండ్ మార్టుగేజి బ్యాంకుల డిబెంచర్లలోను రు 20,54,072 లు కో-ఆపరేటివ్‌హౌస్ మార్టుగేజి బ్యాంకులలోను పెట్టుబడి పెట్టబడినవి.

31-12-53 నాటికి సొసైటీ వ్యాపార లెక్క

జీవిత నిధి
ప్రీమియం రాబడి మొదటి సంవత్సరము రెన్యూయలు
అమలులోవున్న వ్యాపారం 34050 పాలసీలు [illegible] వాల్యు

వాల్యుయేషను ఫలితములు

సం.		మిగులు-మొత్తం	డిక్లేరుచేసిన బోనసు	
1936	రు.	29,286-12-6	సొ[illegible] రు. 1000 [illegible]	
			యావజ్జీవం [illegible] రు [illegible]	ఎంటోమెంటు రు 10
1940	రు.	2,449-7-9		
1945	రు.	2,00,000-0-0	రు. 6	రు 6
1948	రు.	2,91,298-0-0	రు. 8	రు. 6
1950	రు.	3,30,220-9-11	రు. 10	రు. 7-8
1952	రు.	4,81,673-12-2	రు. 12	రు. 10

భీమాలో ఉత్తమమైన అన్ని ప్రణాళికలను ఈ సొసైటీ యివ్వగలదు భీమాదారులకు ప్రీమియంరేట్లు చాలా అనుకూలంగా వున్నవి ముఖ్యంగా ఇటీవల ప్రీమియం రేట్లు తగ్గించబడిన తరువాతను. అన్ని వాల్యుయేషనులలోను బోనసులను అధికంగా యివ్వడంవల్లను భీమాదారులకు చాల లాభకరంగా నున్నది సొసైటీ పాలిసీ షరతులు నిబంధనలు సరళంగా వున్నవి. భీమాదారులకు అవసరమైన అన్ని విధములైన భీమా ప్లానులు సొసైటీలో ఏర్పాటు చేయబడ్డవి అందువల్ల ఆదర్శమైన ఈ కో-ఆపరేటివు ఇన్స్యూరెన్సు సొసైటీ చేకూర్చే ప్రయోజనాలను వినియోగించుకొని భీమాదారులు తమ ఆదాలను వృద్ధిచేసికొని భీమా రక్షణ పొందుదురు గాకయని ఆశించుచున్నాము



డైరెక్టర్ల బోర్డు:

1. శ్రీ వి పార్థసారథి, బి. ఏ. బి ఎల్. అధ్యక్షులు.
2. శ్రీ పి కస్తూరిపిళ్లై ఉపాధ్యక్షులు
3. శ్రీ కే. కృష్ణమూర్తి బి ఏ బి ఎల్
4. శ్రీ టి ఎ రామస్వామిరెడ్డి, బి ఏ బి ఎల్
5. శ్రీ కె వేంకటరత్నం, బి ఏ బి. ఎల్.
6. శ్రీ పి కాలియప్ప గౌండర్, బి.ఏ.బి ఎల్
7. శ్రీ వి కోదండరామరెడ్డి
8. డా॥ కె సుబ్బరామయ్య
9. శ్రీ వి జగ్గరాజు
10. శ్రీ ఆర్ కే వెంకటస్వామి నాయకర్.
11. శ్రీ జి ఎం. హిమాచలపతి

కార్యదర్శి శ్రీ వి వేంకటాచలం ఎం ఏ బి ఎల్.

బ్రాంచీలు. సి సి బి బిల్డింగ్సు, ఇన్నీస్‌పేట, రాజమండ్రి 8, గోపాలపురం, కోయంబత్తూరు ఎం డి సి సి బ్యాంక్ బిల్డింగ్సు, మధురై 2-ఏ సౌత్ ఎస్ప్లనేడు, కడలూరు (ఎన్ టి) "శ్రీబాగ్", అనంతపురం. 37, విధాన్‌సభ మార్గ్, లక్నో. ఓంపుపర్న్, పాట్నా. ఉయాగొనల్ రోడ్డు, బిష్టుపూర్, జంషెడ్‌పూర్. సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్సు, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd No M 3938
ANDHRA PRABHA, MADRAS
సంపుటి 17 సంచిక 136
6 పేజీలు· వెల ఒక అణా
మద్రాసు గురువారం
10-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

ఘం 8892

తుంగభద్రపై వంతెన: త్వరలోనే పని ప్రారంభం

కర్నూలు జూన్ 9—తుంగభద్రపై కర్నూలు రైల్వే వంతెన వద్ద రోడ్డు వంతెన నిర్మించాలనే ప్రతిపాదనపై భారత ప్రభుత్వం తుది నిర్ణయం చేసింది కనుక వంతెన పని త్వరలోనే ప్రారంభం కాగలదని ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ తెలిపారు. ఈ వంతెనకు 45 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని కన్యాకుమారినుంచి కాశీకివెళ్లే రహదారిని ఈ వంతెన కలుపుతుందని ఆయన తెలిపారు. ముందు నిర్మించబోయే సిద్దేశ్వరం ప్రాజెక్టుకింద ఈ రోడ్డు వంతెన మునిగిపోదని ఆంధ్ర ప్రభుత్వం యూనియన్ ప్రభుత్వానికి హామీ యిచ్చిందని శ్రీ రెడ్డిగారన్నారు కూడా.

రామమూర్తి కమిటీ నివేదిక పరిశీలన—ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

మద్యనిషేధ సూత్రానికి విరుద్ధం కాని సూచనలు వెంటనే అమలు జరగగలవని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

కర్నూలు, జూన్ 9—ఆంధ్ర ప్రభుత్వం మద్యనిషేధ సమస్యపై రామమూర్తి కమిటీ నివేదికను పరిశీలిస్తుందని, మద్యనిషేధ విధానానికి వ్యతిరేకించని సూచనలను త్వరలోనే అమలు జరుపుతుందని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిచ్చట ప్రకటించారు.

కల్లు దుకాణాలు తిరిగి ప్రారంభించడానికి కాంగ్రెసు వాదిగాను, వ్యక్తిగతంగాను తాను వ్యతిరేకిస్తున్నట్టు కూడా శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టపరిచారు.

రామమూర్తి కమిటీ నివేదికను అమలుజరపాలని రాష్ట్ర అసెంబ్లీ సిఫార్సు చేసిన మాట నిజమేనని అంగీకరిస్తూ "రిపోర్టును సమగ్రంగా పరిశీలించకుండానే ప్రభుత్వం దానినెలా అమలుజరుపుతుంది" అని ప్రశ్నించారు కూడా.

తూర్పు పాకిస్తాన్‌లో తీవ్ర నిర్బంధ విధానం

మైనారిటీ సంఘీయులలో అలజడి

కలకత్తా, జూన్ 8—గవర్నర్ పరిపాలన నెలకొల్పబడిన తరువాత తూర్పు బెంగాల్‌లోని అనేక ప్రాంతాలలో అధికారులచే దారుణ పద్ధతులు అవలంబించబడుతున్నట్టు రాష్ట్రంలోని పలుప్రాంతాల వార్తలు సూచిస్తున్నవి.

తక్కిన ప్రదేశాలలో కంటె కొమిల్లాలో పోలీసువారి నిరంకుశ చర్యలు మితిమీరుతున్నవి. ఇక్కడి మైనారిటీ సంఘాల ప్రజలు పూర్తిగా ధృతి చెడి వున్నారు. మైనారిటీ సంఘాల స్థానిక నాయకులంతా—వారేరాజకీయ పక్షానికి చెందిన వారైనా—నిర్బంధించబడ్డారు.

పట్టణంలోనూ, పరిసరాలలోనూ పోలీసులు, మిలిటరీవారు అట్టహాసంగా తిరుగుతూండటం మరింత భయోత్పాతానికి హేతువైంది.

ఇటీవల ఇండియాకు వచ్చినవారు తెల్పిన వార్తలనుబట్టి అచిరకాలంలో తూర్పు బెంగాల్ నుంచి విశేష సంఖ్యాకులు ఇండియాకు తరలి రావచ్చునని తెలుస్తున్నది.

ఢాకాలో ఇంతవరకు 694 మంది అరెస్టు చెయబడినారనీ, వారిలో 14 మంది తూర్పు బెంగాల్ అసెంబ్లీ సభ్యులనీ, అరెస్టయిన వారిలో కడఎటివారు ఢాకా నియోజక వర్గంనుంచి ఎన్నుకొనబడిన హిందూసభ్యుడు శ్రీ విజయచటర్జీఅనీ తెలుస్తున్నది.

తూర్పుబెంగాల్ అసెంబ్లీ మాజీసభ్యులూ, బారిసాల్ కాంగ్రెస్ నాయకులలో ప్రముఖులూ అయిన శ్రీ సతిన్ సేన్ అరెస్టుచేయబడిన వార్త కూడా స్థిరపరచబడింది. అధికార ప్రకటనను బట్టి రాష్ట్రంలో అంతటా ప్రశాంత పరిస్థితి నెలకొని ఉన్నదట.

నారాయణగంజ్‌లో (ఇదివరకు అల్లరి జరిగిన) జూట్‌మిల్లు మూడు వారాలు మూసి వేయబడిన పిమ్మట నిన్న తిరిగి ప్రారంభించబడింది మిల్లులను సైనికులు కాపలా కాస్తున్నారు.

ప్రభుత్వంచే నియమింపబడిన కమిటీద్వారా కార్మికులలో "కోరదగని వారి"ని తొలగించే పని త్వరలో ప్రారంభం కావచ్చుననుకొంటున్నారు.

యునైటెడ్‌పార్టీ ప్రస్తుత కార్యాలయాన్ని మూసివేయవచ్చునట ఆ భవనాన్ని పోలీసులు కాపలా కాస్తూనేవున్నారు. జూన్ 6 నుంచి అసెంబ్లీపార్టీ భవనాన్ని సాయుధబలాలు ఆక్రమించుకొనివున్నవి.

వ్యాపారానికి పెద్దదెబ్బ

తూర్పు బెంగాల్‌లో జరిగిన అల్లరులు అక్కడి వ్యాపారానికి కూడా నష్టం కలగజేసినవి వంగేతరులైన వ్యాపారస్థులు తూర్పుబెంగాల్‌లో పెట్టుబడులు పెట్టడం మానివేయడంచేత కోట్లకొలది మూలధనం పశ్చిమ పాకిస్తాన్‌కు తరలించబడింది బెంగాలీలు, అన్యుల మధ్య వైమనస్యాలు బాగా తలయెత్తినవి. ప్రభుత్వంలో ప్రజల విశ్వాసం సడలింది న్యాయమైన, నిపుణమైన పరిపాలన స్థాపింపబడగలదని పాక్ ప్రధాని బోగడ ప్రకటించి వున్నారు. మిస్టర్ ఇస్కందర్ మీర్జా అధిపత్యాన కేంద్రప్రభుత్వం ఒకటూరి గవర్నర్ పరిపాలనను ఏర్పాటుచేసిన పిమ్మట పూర్తిగా అనుకూల పరిస్థితులు ఏర్పడేవరకు దానిని ఉపసంహరించకపోవచ్చును ప్రధాని ప్రకటనను నిరూపించే విషయంలో కొత్త గవర్నర్ ఎంతవరకు సఫలం చెందగలడో ఆయన పరిపాలనా విధానంపై ఆధారపడి ఉండగలదు. దేశంలో రాజకీయంగా అసంతృప్తి కేమాత్రం లోటుచేదు కొంచెం అవకాశం చిక్కితే చాలు ఎదిపాలనలో పొరపండులు వస్తే వా రెండరో ఉన్నారు.

పటువాఖాలీలో పోలీసు కాల్పులు

15 మంది మృతి, 100 మందికి గాయాలని "జుగంధర్" వార్త

కలకత్తా, జూన్ 9—బారిసాల్ జిల్లా పటువాఖాలీలో గత గురువారం పోలీసులు తుపాకులు ప్రేల్చడం చేత పదిమంది మరణించారనీ, నూర్గురికి గాయాలు తగిలాయనీ. మృతి చెందిన వారిలో ఇద్దరు ముస్లిం విద్యార్థులనీ "జుగంధర్" (బెంగాలీ దిన పత్రిక) ప్రకటించింది. ఈ సంఘటన యస్. డి. ఓ. ఇంటి ముందు జరిగినట్లు చెప్పబడింది.

72 గంటలవరకు పట్టణంలో కర్ఫ్యూ ఉత్తరువు అమలుజరపబడిందనీ, 500 మంది అరెస్టు చేయబడినారనీ, అరెస్టయిన వారిలో యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు మహియుద్దీన్ అహమద్, మైనారిటీ సంఘానికి చెందిన పలువురు కలరని కూడా పై పత్రిక ప్రకటించింది.

నారాయణగంజ్‌లో 144వ సెక్షన్

ఫ్యాక్టరీ ఉన్న నారాయణగంజ్ ప్రాంతం అంతటిలో 144 వ సెక్షన్ రెండు నెలలవరకు ఉత్తరువు చేయబడింది.

"కమ్యూనిజం, ముల్లాయిజం"లు పాకిస్తాన్ శత్రువులు

తూర్పు బెంగాల్ గవర్నర్ ప్రకటన

ఢాకా, జూన్ 9—తూర్పు బెంగాల్ శాంతి భద్రతల సంరక్షణ నిమిత్తం ఇప్పటివరకు మొత్తం రాష్ట్రంలో 706 మంది అరెస్టు చేయబడినారని నూతన గవర్నర్ మేజర్-జనరల్ ఇస్కందర్ మీర్జా పత్రికావిలేకరుల సమావేశంలో నేడు ప్రకటించారు.

నిర్బంధించబడినవారిలో 150 మంది కమ్యూనిస్టులు, "వారి సహచరులు" అని కూడా గవర్నర్ వెల్లడించారు. పరిశీలన సంఘం ఒకటి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడగలదనీ, నిర్బంధితుల కేసులన్నీ ఆ సంఘానికి నివేదించబడగలవని వారన్నారు నారాయణగంజ్ జూట్‌మిల్లు అల్లరుల విచారణకై వేరొక న్యాయవిచారణ సంఘం నియమించబడనున్నదని కూడా వా[illegible] తెలియజేశారు రాజకీయ కారణాలపై అరెస్టులు జరపబడలేదనీ, నిర్బంధించబడినవారు "శాసనాన్ని ఉల్లంఘింపగల ప్రమాదకర శక్తు"లకుచెందినవారని అంటూ గవర్నర్ ఈ కింది విధంగా హెచ్చరించారు: "[illegible] శక్తులను అవకాశం చేసుకొని అనంత[illegible] ద్వేషాన్ని మాత్రం రెచ్చగొట్టే రాజకీయ వాదుల ఆటలు సాగనీయము"

రాష్ట్రంలో సివిల్ అధికారానికి తోడ్పడగల సైనిక బలం ప్రస్తుతం రాష్ట్రంలో వున్నదనీ, సైనికులు ప్రజలకు మిత్రులుగా మెలగగలరనీ వారన్నారు.

"హిందూ మిత్రులు" తక్కినవారి వలెనే పాకిస్తాన్ పౌరులని అంటూ, వారి గౌరవం తమ గౌరవంగా భావించగలమనీ, అయితే వారు కూడా మనోవాక్కాయ కర్మల పాకిస్తానీయులై, ఐక్యభంగానికి సంబంధించిన కలలు వారిక కనరాదన్నారు

రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగే చర్యలను వారించగలమనీ, అందుకు అవసరమైన విధాన మేదైనప్పటికి అవలంబించ డానికి వెనుదీయమనీ గవర్నర్ సూచించారు.

"కమ్యూనిజం" పాకిస్తాన్‌కు మొదటి శత్రువు, "ముల్లాయిజం" రెండవ శత్రువనీ, తమ వరకు తాము మాట్లాడే పక్షంలో పాకిస్తాన్‌లో కమ్యూనిస్టు పార్టీని నిషేధించడం తమకు సమ్మతమనీ, రాష్ట్రీయాభిమానం, వర్గాభిమానం మొదలైన సంకుచితాభిప్రాయాలను త్యజించవలసిందనీ గవర్నర్ పరిపాలనను అవసరమైన దానికంటె ఒక్కరోజు అధికంగా వుంచబోమనీ గవర్నర్ ప్రకటించారు.

సూయజ్ సమస్య ప్రతిష్టంభన పరిష్కారానికి యత్నం—ఇండియా కొత్త ప్రతిపాదన

కెయిరో, జూన్ 8—సూయజ్ కాలువ భావిపై బ్రిటన్, ఈజిప్టుల మధ్య ఏర్పడ్డ ప్రతిష్టంభన పరిష్కారానికి జరుగుతున్న కొత్త ప్రయత్నాన్ని గురించి త్వరలోనే ఒక ప్రకటన వెలువడవచ్చునని ఒక ఈజిప్షియన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేటిరాత్రి అన్నాడు.

ఆంగ్లో-ఈజిప్షియన్ వివాదంలో అనుకూలమైన ఒక కొత్త పరిణామం త్వరలోనే ఏర్పడగలదని ఈ ప్రతినిధి అన్నాడు అయితే మరే వివరాలను సూచించలేదు.

ఇండియా ప్రతిపాదన

ఇదే సమయంలో సూయజ్ స్థావరాన్ని అవసరం కలిగినప్పుడు ఉపయోగంలో పెట్టడం విషయమై ఇండియా ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసింది, ఈ సమస్యే ఉభయ దేశాల మధ్య ముఖ్య విభేదానికి కారణం.

బ్రిటిష్ టెక్నీషియనులు సైనికుల ఉడుపులు ధరించవచ్చునా కూడదా అన్నది రెండవ పేచీ ఈజిప్షియను బ్రిటిష్, భారతీయ సభ్యులు ముగ్గురితో ఒక కమిటీని ఏర్పాటు చెయ్యాలని, బ్రిటిష్ సేనలు సూయజ్ మండలానికి తిరిగి రాదగు పరిస్థితులను నిర్ణయించడమే ఈ కమిటీ కర్తవ్యమని ఇండియా ప్రభుత్వం తన ప్రతిపాదనలో పేర్కొన్నది.

పారిస్. జెనీవాలలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌ను కలుసుకొన్న తర్వాతనే మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ఈ ప్రతిపాదన చేశారు

కెయిరోలోని ఇండియా రాయబారి నవాబ్ అలియవర్ జంగ్ ద్వారానే ఇండియా ప్రతిపాదన ఈజిప్షియన్ విదేశాంగ మంత్రికి అందజేశారట.

అమెరికా ఆర్థిక సహాయం

అదేపనిగా కొనసాగడం జరగదని హెచ్చరిక

బొంబాయి, జూన్ 8—అమెరికా ప్రభుత్వం విదేశాలకు ఒక కాలనియమమంటూ లేకుండా ఆర్థిక సహాయాన్ని కొనసాగిస్తూ వుండజాలదని నిన్న ఇక్కడ రోటరీక్లబ్బులో మాట్లాడుతూ, బొంబాయిలోని అమెరికా కాన్సల్ జనరల్ మిస్టర్ విలియం టి టర్నర్ పేర్కొన్నాడు

అమెరికాలో "వ్యాపారం చెయ్యాలి, సహాయం కాదు" అనే నినాదం బలపడుతున్నదని అంటూ, ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ కూడా సహాయం పద్ధతిస్థానే అప్పు పద్ధతిని వీలైనంత త్వరలో అమలుపరచాలని కాంగ్రెస్‌కు సిఫారసు చేశాడని మిస్టర్ టర్నర్ అన్నాడు.

కెన్యాలో విప్లవకారులు తమ ప్రయత్నాలను ఉపసంహరించి, పోతే కాల్పులు, మరణాలు ఇంకా ఎక్కువ కాగలవని మంత్రి మైకేల్ బ్లండెల్ ఒక హెచ్చరిక చేసినట్లు నైరోబి వార్త.

ఈఏడే తిరుపతి యూనివర్సిటీ ప్రారంభం

అన్ని ఏర్పాట్లూ జరిగిపోతున్నవట

కర్నూలు, జూన్ 9—ఈ సంవత్సరం నుంచే తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రారంభించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తున్నది.

విశ్వవిద్యాలయానికి అవసరమైనభవనాలు, తగిన సామగ్రి సిద్ధంగావున్నవి. విశ్వవిద్యాలయం ప్రారంభంకావడానికి ముందు ప్రొఫెసర్లు మున్నగు సిబ్బందినియామకం మాత్రమే జరగవలసివుంది.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ బిల్లు ఇండియా ప్రెసిడెంట్ ఆమోదంకోసం పంపబడింది.

థాయ్‌లాండ్ మాజీ మంత్రి అరెస్టు

బాంగ్‌కాక్, జూన్ 9—ఉబల్‌రాజ్‌హాని రాష్ట్రంలో గతవారం 28 మంది అరెస్టు చేయబడినారు. వీరిలో ఒక మాజీమంత్రి, ఎనిమిది మంది శాసనసభ్యులుకలరు. వీరు త్వరలో రాజద్రోహ నేరానికి విచారించ బడగలరని తెలుస్తున్నది.

అందం: డెందం

న్యూఢిల్లీ, జూన్ 8—శ్రీనగర్ అందాలు కుప్పపోసినట్టుగా వుండే పట్నం కాబట్టి ఇక్కడ కార్మిక సమస్యలవంటి తీవ్రవిషయాలపైకి డెందం పోదని చెపుతూ కార్మిక స్థాయిసంఘంలోని కార్మిక ప్రతినిధులు సదరుసంఘ సమావేశాన్ని మరొకచోట జరిపే నిమిత్తం వాయిదా వేయించారు.

యజమానుల, కార్మికుల, ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన ఈ స్థాయి సంఘాన్ని ఇండియా కార్మికశాఖ శ్రీనగర్‌లో సమావేశపరిచింది.

సమావేశం అజెండాలోని తీవ్ర సమస్యల చర్చకు ఈ ప్రదేశం అనుకూలమైనట్టిదిగా వుండలేదని, ఇక్కడ వ్యవహారం మాట్లాడడానికి ఇష్టం కలగడం లేదని కార్మిక ప్రతినిధులు అభ్యంతరం చెప్పారు. ప్రతినిధులకు ఇది ఒక మంచి సెలవుదినంగా పరిగణించబడవచ్చునన్నారు.

పారిశ్రామిక సంబంధాల బిల్లు, న్యాయమైన వేతనాలు, వేతన నిర్ణాయక విధానం మొదలైన సమస్యలను చర్చించే నిమిత్తం మే చివరి వారంలో జరగవలసిన ఈ సమావేశం ప్రస్తుతం వాయిదా పడివుంది

హైకోర్టు విషయంలో రాష్ట్రపతి ఉత్తరువు

సకాలంలో రాగలదట

కర్నూలు, జూన్ 8—జులై 5 వ తేదీన గుంటూరులో అసెంబ్లీ సిఫార్సుమేరకు ఆంధ్ర హైకోర్టు స్థాపనకు అంగీకరిస్తూ రాష్ట్రపతి ఉత్తరువు త్వరలోనే రాగలదనీ, ఆ వెంటనే గుంటూరును హైకోర్టుకు ప్రధాన స్థానంగా నిర్ణయిస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీచేయగలరనీ నేడిచ్చట అధికారపూర్వకంగా తెలిసింది.

గుంటూరులో హైకోర్టు స్థాపన తేదీ వాయిదా పడవచ్చునని కొందరికి కలిగిన భయ సందేహాలను నివారించడానికిగాను అధికారులు నేడీ సమాచారం తెలిపారు.

ప్రారంభంలో ప్రధాన న్యాయమూర్తితో సహా ముగ్గురు న్యాయమూర్తులను మద్రాసు నుంచి ఆంధ్ర హైకోర్టుకు బదిలీ చేస్తారు కొత్త ప్రధాన న్యాయమూర్తి పదవిని స్వీకరించిన పిమ్మట మిగిలిన న్యాయమూర్తులు నియమించబడతారు.

పుదుక్కోటలోని మహాగణపతి మిల్స్‌వద్ద మూసివేసిన ఆ మిల్లును తిరిగి ప్రారంభించాలని కోరుతూ ఇద్దరు కార్మికులు సోమవారం నాడు నిరశనవ్రతం ప్రారంభించారు. పత్తి కొరత కారణంగా మే 11 వ తేదీన ఇది మూసివేయబడింది.

ఇండో చైనా యుద్ధం

ఎర్రనది డెల్టాపై వియత్‌మిన్ బలాల పురోగతి

హనోయ్‌కి 10 మైళ్లలోని కొన్ని గ్రామాల ఆక్రమణ

సైగాన్, జూన్ 8—దియన్‌బియన్‌ఫూ దుర్గాన్ని వశపరుచుకున్న వియత్‌మిన్ సైనికులలో 10,000 మంది హనోయ్‌కి వృత్తరంగా 37 మైళ్ళ దూరంలోనికి ఎర్రనది డెల్టాకు చేరువగా చొరబడ్డారని ఫ్రెంచి సైన్యాధికారులు నేడు ప్రకటించారు.

మరి 30,000 మంది సైనికులు రెడ్, బ్లాక్ నదీ లోయలగుండా హనోయ్ వైపుగానే చొరబడుతున్నారు.

హనోయ్‌కి 10 మైళ్ళ దూరంలోని కొన్ని గ్రామాలను వియత్‌మిన్ వశపరచుకున్నారు కూడా.

2,000 లేక 3,000 మంది వియత్‌మిన్ సైనికులు దియన్‌బియన్‌ఫూ దుర్గానికి దక్షిణంగా లావోస్ ఈశాన్య భాగంలో చివరగా వున్న శామ్‌నువాను చేరుకొన్నారు

ఫ్రెంచి విమానదారులకు గురికానక్కర లేకుండా వుండాలనే వియత్‌మిన్‌లు ఈ మార్గంలో పురోగమిస్తున్నారట.

వియత్‌మిన్ క్షతగాత్రులైన సైనికులను తమకు అప్పగించే ఏర్పాట్లు చెయ్యడాన్ని గురించి చర్చించడానికి ఫ్రెంచి ప్రతినిధులను దిన్‌కావూ దగ్గరకు, అక్కడకు దక్షిణంగా కొంతదూరం లోని ప్రెవెన్ వంతెన వద్దకు వచ్చే శుక్రవారంనాడు పంపవలసిందని వియత్‌మిన్ సైన్యాధికారులు ఫ్రెంచి సైన్యాధికారులకు నేడు సూచించారు.

ఆరుకోట్ల ఖర్చుతో 17 ఇరిగేషన్ ప్రాజెక్టులు

ప్రభుత్వం త్వరలో నిర్మించనున్నదని డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, జూన్ 9—రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 17 ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం త్వరలో పూనుకోనున్నదని, ఇందుకు ఆరుకోట్ల రూపాయలకు పైగా ఖర్చుకాగలదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నేడిక్కడ ప్రకటించారు.

కొరత ప్రాంతాలలోను, వెనుకబడ్డ ప్రాంతాలలోను నీటివసరులు కల్పించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం కేటాయించిన మొత్తం నుంచే ఈ ప్రాజెక్టులకు వలయు సొమ్ము ఖర్చు పెట్టబడుతుంది ఈ ప్రాజెక్టుల వల్ల నాలుగు లక్షల ఎకరాలకు పైగా సాగులోకి రాగలదు.

తొలి పంచవర్ష ప్రణాళిక గడువు పూర్తి అయ్యేలోపునే ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాగలదని తాను ఆశిస్తున్నట్టు శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు.

వీటిలో ప్రధానమైనది కర్నూలు-కడప కాల్వ అభివృద్ధి ప్రణాళిక. ఈ ప్రణాళికకు ఇండియా ప్రభుత్వం ఆమోదం తెలిపింది 193 మైళ్ల పొడుగున ఈ కాలువను వెడల్పు చెయ్యడానికి, సుంకేశిలవద్ద తుంగభద్ర ఆనకట్టను మూడు అడుగులు ఎత్తు చెయ్యడానికి ఈ ప్రణాళిక తలపెట్టబడింది 3 90,00,000 రూపాయలు ఖర్చు కాగల ఈ ప్రణాళికవల్ల 2,08,000 ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది వీటిలో చాలా భాగం కడపజిల్లాలో కల భూములే.

(8 వ కాలం తరువాయి)

మధ్యప్రాచ్య రక్షణ విధానంలో టర్కీ-పాకిస్తాన్ రెండూ రెండు కోటలుగా అమెరికా భావిస్తున్నది ప్రస్తుతం ఇన్ని సరిహద్దులో గల తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితి కల్లోలంగా వున్న కారణంగా, పాకిస్తాన్‌కు అమెరికా సహాయం తక్షణం కావలసివున్నదని ఇక్కడ భావించబడుతున్నది. తూర్పు పాకిస్తాన్ పరిస్థితి మధ్యప్రాచ్య రక్షణ వ్యూహ నిర్మాణాన్ని ఆలస్యం చెయ్యగలదేమోనని కూడా ఇక్కడ భయం వ్యక్తం చెయ్యబడింది

అదీగాక, పరాన్‌స్తాన్‌పై ఆఫ్ఘనిస్తాన్ హక్కులను రష్యా బలపరుస్తున్నట్టు వస్తున్న వార్తలపట్ల అమెరికా అధికారులు శ్రద్ధ వహించి వున్నట్టు. వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పబడుతున్నది ఈ విషయాలను ఆగ్నేయాసియా సమస్యలను ఇక్కడి అమెరికా అధికారులతోను, ముఖ్యంగా మిస్టర్ డల్లెస్‌తోను జఫ్రుల్లా చర్చించగలడంటున్నారు

భార్యబట్టి భర్త జాతి నిర్ణయం!

మలాన్ కొత్త ఉత్తరువు

కేప్‌టౌన్, జూన్ 7—భారతీయ స్త్రీని వివాహమాడిన శ్వేతజాతీయుడు మలాన్ కొత్త ఉత్తరువునుబట్టి భారతీయుడుగా పరిగణించబడుతాడు. చైనీస్, మలయన్ మహిళలను వివాహమాడిన శ్వేత జాతీయులు కూడా చైనీయులుగాను, మలయనులుగాను గుర్తించబడుతారు.

జాతి ప్రాంతాల చట్టంలో వివిధ జాతీయులను నిర్వచిస్తూ దక్షిణాఫ్రికా ప్రభుత్వం తమ గెజెట్‌లో ప్రకటనలు చేసింది వీటినిబట్టి ఇండియన్ భార్య కల శ్వేత జాతీయుడు ఇండియనుగా ప్రభుత్వం పరిగణిస్తుందన్న మాట

శ్రీనగర్, జూన్ 8—యూనియన్ పునరావాస శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాద్‌జైన్ నేడిక్కడ సమావిష్టమైన పునరావాస శాఖ మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ, యూనియన్ ప్రభుత్వంలో పునరావాస శాఖనుగాని, ముఖ్యమైన రాష్ట్రాలలోని పునరావాస శాఖలనుగాని వెంటనే రద్దుచేసే ప్రసక్తి లేదని అన్నారు

ప్రతి విషయాన్ని దాని గుణదోషాలనుబట్టి నిర్ణయిస్తామని అన్నారు.

గ్రీస్, యూగోస్లావియాలతో రక్షణ సంధికి పాకిస్తాన్ ప్రయత్నం

సంప్రతింపులకోసం ఇస్తాంబుల్‌కు ప్రధాని మహమ్మద్ అలీ ప్రయాణం

(పాకిస్తాన్‌లో "ఆంధ్రప్రభ" విలేకరి జమీర్‌సిద్ధిక్) కరాచీ, జూన్ 8—పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ నేడు రాత్రి పాకిస్తాన్ ప్రభుత్వం విదేశాంగశాఖ కార్యదర్శి మిస్టర్ జె ఎ రహీంతో పాటు ఇస్తాంబుల్ బయలుదేరాడు పాకిస్తాన్ విదేశాంగ శాఖామంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా, అవసరమైతే వాషింగ్టన్‌నుంచి విమానంలో ఇస్తాంబుల్ వచ్చి వీరిని కలుసుకుంటారు.

యుగోస్లావియా-గ్రీస్-టర్కీల త్రైపాక్షి సంధిలో చేరిన గ్రీస్‌కు మహమ్మద్ ఆలీ వెళ్ళవచ్చునని తెలుస్తున్నది

మిస్టర్ మహమ్మద్ ఆలీ టర్కీకి, తర్వాత గ్రీస్‌కు చేస్తున్న ప్రయాణానికి ఇక్కడి విదేశ రాయబార వర్గాలవారు అత్యధిక ప్రాధాన్య మిస్తున్నారు

టర్కీ—పాకిస్తాన్ ఒడంబడికను విస్తరింపజేయడానికి చేసే ప్రయత్నాలు మధ్యప్రాచ్య దేశాలవరకే పరిమితంగా వుండకపోవచ్చునని కూడా ఈ వర్గాలవారు సూచిస్తున్నారు ఈ ఒడంబడిక టర్కీతో మైత్రిగా వున్న పొరుగు దేశాలు గ్రీస్, యూగోస్లావియాలతో పాకిస్తాన్‌ను కలపవచ్చునట.

ఈ ఒడంబడిక మధ్యప్రాచ్యంలోని ఇతర దేశాలకు వర్తింపజేయడంలో విలంబన జరిగితే, ఈలాటి ఒడంబడికలు జరుపుకొనడంలో మత ప్రసక్తి ఏమీలేదని స్పష్టపరచడం కోసం పాకిస్తాన్, ఇతర యూరోపియన్ దేశాలతోనే తొందరగా జరిగే అవకాశం తెలుస్తున్నది.

తూర్పు బెంగాల్‌లో కల్లోలం ఏర్పడి, మహమ్మద్ ఆలీ టర్కీలోనో, గ్రీస్‌లోనో వుండడం కన్న తూర్పు బెంగాల్‌లో వుండడం అవసరమైన ఈ సందర్భంలో ఆయన (ఆలీ) పాకిస్తాన్‌ను వదలి విదేశాలకు బయలుదేరడంవల్ల యూరప్ దేశాలతోనే త్వరలో పాకిస్తాన్ ఒడంబడిక చేసుకోవచ్చుననే విషయానికి ఇక్కడ చాల ప్రాధాన్య మివ్వబడుతున్నది. ఇంతకూ ఫజ్‌లుల్ హక్ తన బర్తరఫ్‌కు కొన్నిరోజుల ముందు ప్రధాని మహమ్మద్ ఆలీతో సంప్రతించినప్పుడు స్వజన్మ స్థానమైన తూర్పు బెంగాల్‌కు స్వయంగా వచ్చి, పరిస్థితిని పరిశీలించి, బాధిత ప్రజలను సమాధానపరచవలసిందిగా కోరడం పాఠకులకు విదితమే.

కాని ఆలీ బహుశా ఇతోధిక దేశశ్రేయస్సును కాంక్షించి విదేశాలకు వెళ్ళడానికే నిర్ణయించాడు ఈయన రాజ్యాంగ పరిషత్తు కార్యకలాపంలో పాల్గొనడానికి తిరిగి ఈ నెల 16 వ తేదీన కరాచీకి తిరిగి వస్తున్నాడు

ఆలీ వివరణ

పాక్, ప్రధాని పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తను టర్కీకి వెళ్ళడం ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన టర్కీ-పాకిస్తాన్ రక్షణసంధి ఫలితమే నన్నాడు.

ప్రస్తుతం అమెరికాలోవున్న పాకిస్తాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ టర్కీకి వచ్చి, తను జరిపే చర్చలలో పాల్గొంటాడనే వార్తలను ఆయన ఖండించాడు. తను టర్కీలో వున్నప్పుడు టర్కీ ప్రెసిడెంట్ పాకిస్తాన్‌కు వచ్చే తేదీని నిర్ణయిస్తానని ఆలీ అన్నాడు. ఆలీ ఒకవారం రోజులపాటు టర్కీలో వుంటాడు.

లోగడ వాయిదా వేయబడిన యూరోప్, మధ్యప్రాచ్య దేశాల పాకిస్తాన్ రాయబారుల మహాసభ ఈ నెల ఆఖరులో స్విట్జర్‌లెండులో జరుగుతుంది. ఈ మహాసభ ఈనెల 4 వ తేదీన జరుగవలసింది. దీనికి ఆలీ అధ్యక్షత వహిస్తాడు.

మధ్యప్రాచ్య రక్షణ వ్యూహం

అమెరికాతో పాక్ విదేశాంగమంత్రి కార్యక్రమంపై ఊహలు

వాషింగ్టన్, జూన్ 8—పాకిస్తాన్ విదేశాంగమంత్రి మిస్టర్ జఫ్రుల్లాఖాన్ త్వరలో ఇక్కడికి వచ్చినప్పుడు పాకిస్తాన్‌కు అమెరికా ఆర్థిక, సైనిక సహాయానికి సంబంధించిన విషయాలను గురించి కూడా అమెరికా అధికారులతో చర్చించవచ్చునని ఊహించబడుతున్నది.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య గల కాలువ నీటి తగాదా విషయంలో మిస్టర్ జఫ్రుల్లాఖాన్ ఇక్కడికి వస్తున్నారు. అయినా, టర్కీకి అమెరికా సహాయం విషయంలో టర్కీ-అమెరికా సంప్రతింపులు ముగిసే సమయానికి ఆయన రావడం జరుగుతున్నది కాబట్టి అమెరికా-పాకిస్తాన్ సహాయ ఒడంబడిక విషయంలో కూడా మాట్లాడడానికి ఆయనకు వీలుంటుందంటున్నారు

(మిగతా 4 వ కాలంలో)

ఫిలిప్స్ మోడలు 316 బి రేడియో
PHILIPS
"PHILIPS WONDER DRY BATERY RADIO"
1 అద్భుతమైన ఈ రేడియో ఒక బ్యాటరీమీద 11 నెలలు వాడవచ్చును.
2 చాలా సంవత్సరములు నమ్మకముగా పనిచేయును.
3 వాల్వులకు గూడా గ్యారంటీ కలదు
4. ఇంతకంటె మంచి రేడియో లేదని అందరు వాడి ప్రశంసించుచున్నారు.
నేడే కొని ఆనందించండి.
విజయ అండ్ కో., మెయిన్‌రోడు, గుంటూరు. | హింద్ ట్రేడర్సు, అరండల్‌పేట, గుంటూరు.

జయ ట్యుటోరియల్ కాలేజి
కొల్లూరు (పి ఓ); గుంటూరు జిల్లా.
ప్రారంభము: 10—6—54
ఆంధ్ర మెట్రిక్, 8 వ తరగతి పబ్లిక్ పరీక్షలకు శిక్షణ యివ్వబడును.
ఆంధ్ర మెట్రిక్ కోర్సునకు ప్రీ మెట్రిక్, జూనియర్, సబ్ జూనియర్ తరగతులు కూడ గలవు
లేబరేటరీ, హాస్టల్ సౌకర్యము లున్నవి.
వివరములకు 4 అణాల బిళ్లలు పంపవలెను.
వి సీతారామ క్రిష్ణయ్య BALT, ప్రిన్సిపాల్. (సం.) కె కుటుంబరావు, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు.

కేశములు సౌందర్యాభి వృద్ధికి
కాశ్మీర్-కుసుమం
శ్రేష్ఠమైన సూనెలలో నానపెట్టుకు
సుగంధి చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
ముఖ గజ్జలు కాళ్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూరు ఊదువత్తులు
రంజగూడు-పండ్లపొడి
వ్యాక్సీక్ వారి
నమ్మకమైన 80 ఆయుర్వేద ఔషధములు
యునైటెడ్ కన్సరన్, మద్రాస్-1
బ్రాంచి:— బెజవాడ

శ్రీ చోడిశెట్టి
చంద్రరావుగారు
కోకోనట్సు మర్చంట్సు
బ్యాంకర్సు అండ్ లాండ్‌లార్డ్సు,
పాలకొల్లు

2-6-1954 తేదీన పాలకొల్లు పంచాయితీ కోర్టు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని ఓడించి విజయము పొందిరి,

ఈస్టరన్ రైల్వే టెండర్లు

ఖా త్తరులో ఈ రైల్వే గ్రెయిన్ షాపుకు 3,200 మణుగుల బియ్యం డెలివరీ చార్జీలు చేకుండ సప్లయి చేసే నిమిత్తం నిర్ణీత ఫారాలలో సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి 1954 జూలై 25 లోగా సప్లయిలు పూర్తి చేయవలెను టెండర్లు వాల్తేరులోని ఈస్టరన్ రైల్వే డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు ఆఫీసుకు 16-6-54 ఉ. 11-30 గం లోగా అందునట్లు పంపవలెను

పూర్తి వివరములతో టెండరు ఫారాలు జూనియర్ గ్రెయిన్ను ఇన్‌స్పెక్టర్, ఈస్టరన్ రైల్వే, వాల్తేరునుండి 15-6-54 వరకు ఆఫీసు వేళలలో ఎప్పుడైనను రు 1/- చెల్లించి పొందవచ్చును.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

సెంట్ థెరిసా కాలేజీ, ఏలూరు, ప॥గో॥జిల్లా జూన్ 21వ తేదీన కాలేజీ ప్రారంభింపబడును. రిజిస్ట్రేషన్ ఫీజు 3 రూ॥ లతో స్వంత అడ్రస్‌గల పోస్టు కవరు పంపినయెడల ప్రవేశ దరఖాస్తు ఫారములు పంపబడును దిగువ వివరింపబడిన కోర్సులలో విద్య బోధింపబడును పార్టు II తెలుగు, హిందీ; పార్టు III ఇండియన్ హిస్టరీ బ్రిటిష్ హిస్టరీ, సివిక్సు అండ్ ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, ఇంగ్లీషు తెలుగు, సంగీతము హాస్టలు వసతి గలదు

ఎస్. కే బి ఆర్. కాలేజీ అమలాపురం

దిగువ కోర్సులలో అడ్మిషనుకు కాలేజి 18-6-54 తేదీన తెరవబడును:

బి ఏ

పార్టు I ఇంగ్లీషు

పార్టు II తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ

పార్టు III (1) లెక్కలు, (2) హిస్టరి (3) ఎకనమిక్సు.

బి కాం:

మామూలు పార్టు I ఇంగ్లీషు, పార్టు II హిందీ కమర్షియల్ సబ్జెక్టులు

ఇంటర్మీడియేట్:

పార్టు I ఇంగ్లీషు.

పార్టు II తెలుగు సంస్కృతం, హిందీ, ఉర్దు

పార్టు III

1 లెక్కలు ఫిజిక్సు కెమిస్ట్రీ

2 బయోలజీ, ఫిజిక్సు కెమిస్ట్రీ

3 ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, ఎకనమిక్సు, బ్యాంకింగ్.

4 ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడు తెలుగు.

5 అకౌంటెన్సీ, జనరల్ కమర్షియల్ నాలెడ్జి, ఎకనమిక్సు బ్యాంకింగ్; ఎకనమిక్ జాగ్రఫీ, ఎకనమిక్ హిస్టరీ

దరఖాస్తు ఫారములు, ప్రాస్పెక్టస్ కోరినవారికి రెండు అణాలు పోస్టు బిళ్లలు పంపితే సప్లయి చేయబడును

పి రామచంద్రరావు,
ప్రిన్సిపాల్ అమలాపురం, 2-6-54

కర్నూలులో దొంగసారా స్వాధీనం

కర్నూలు జూన్ 9—హంద్రి నదిలో పాతి పెట్టబడిన 6 గ్యాలన్ల దొంగసారా నిన్న ఎక్సైజు శాఖ కర్నూలు అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ పి నాగిరెడ్డిగారు ఈ సందర్భంలో ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు
1954 జూన్ 10 గురువారం

నందికొండ

నందికొండ ప్రాజెక్టు రాగలదని ఆనందిస్తున్నవారికి ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నిన్న పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించిన కొన్ని విషయాలు ఆశ్చర్య విషాదాలను కలిగించగలవనడంలో సందేహం లేదు నందికొండ విషయమై ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలకు ఒడంబడిక కుదిరిందని, దాన్ని శ్రీ సంజీవరెడ్డిగారు గడచిన ఏప్రెల్ 8 వ తేదీని ప్లానింగ్ కమిషన్‌కు న్యూఢిల్లీలో స్వయంగా అందజేశారని విన్న మీదట నందికొండ వద్ద పునాది రాయి ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న వారికి సిద్ధేశ్వరం, పులిచింతల, తుంగభద్ర ఎగువ కాల్వ మొదలైన ప్రాజెక్టుల ప్రతిపాదనలతో పాటు నందికొండ పథకాన్ని కూడా గుదిగుచ్చి పంపడం తప్ప ఆంధ్ర ప్రభుత్వం మరేమీ చేయలేదని నిన్న వెల్లడైన చిదంబర రహస్యం —నిజమే—ఆశ్చర్యంతో పాటు విషాదాన్ని కలిగించక మానదు।

కృష్ణ, గోదావరి నదులు రెండింటిలో దేనిపై ముందుగా ప్రాజెక్టును నిర్మించాలనే చర్చ దీర్ఘంగా కొనసాగిన మీదట, "ముందు కృష్ణపైనే" అనే నిర్ణయం జరిగింది. ఈ నిర్ణయాన్ని పురస్కరించుకొనే "కృష్ణపై ప్రాజెక్టు" కోసం నలభై కోట్ల రూపాయలను ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రత్యేకించింది ఈ కేటాయింపుకు ఎదురుగా పంచవర్ష ప్రణాళికలో ఒక "డ్యాష్" వుండడానికి కారణం కృష్ణపై ఎక్కడ ఏ ప్రాజెక్టును ముందుగా కట్టవలెనన్న విషయం తేలక పోవడమే! దీనికి సంబంధించిన చర్చ కూడా అనంతంగా కొనసాగుతున్నందువల్లనే ఒక నిర్ణయానికి రావడానికి వీలుగా ప్లానింగ్ కమిషన్ ఖోస్లా కమిటీని నియమించింది ప్రత్యేక నిపుణులతో కూడిన ఆ కమిటీ వారు—నిష్పాక్షికులైన ప్రముఖులతో కూడిన ఆ కమిటీ వారు—చూడవలసిన స్థలాలన్నింటిని చూచిన మీదట, తెలుసుకోవలసిన విషయాలన్నింటిని తెలుసుకొన్న మీదట "ముందు నందికొండ, తర్వాత సిద్ధేశ్వరం, చిట్టచివర పులిచింతల" అని నివేదిక వ్రాశారు. ఆ నివేదిక ప్రకారం వెంటనే పని ప్రారంభం కాకపోవడానికి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కాని, ప్రత్యేక ప్రభుత్వం కాని లేకపోవడమే కారణమని భావించడం భ్రమ తప్ప వేరు కాదని ఇప్పుడు నిరూపిత మవుతున్నదనే మరి తీర్మానించుకోవచ్చునేమో!

"నందికొండే ముందు" అని ఖోస్లా కమిటీ చెప్పింది. "నందికొండే ముందు" అని ఆంధ్రులలో అత్యధిక సంఖ్యాకులకు విశ్వాసం కుదిరింది. ఈ పరిస్థితిలో ఆంధ్ర ప్రభుత్వ ధర్మం "నందికొండే ముందు" అని ప్లానింగ్ కమిషన్‌కు నిర్దుష్టంగా చెప్పడమే కాదా? ఇందుకు వ్యతిరేకంగా తక్కిన ప్రతిపాదనలతో పాటు నందికొండ పథకాన్ని కూడా గుదిగుచ్చి పంపించడంలో అంతరార్థమేమిటి? "అన్నీ అవసరమే, అన్నీ వెంటనే ప్రారంభం కావాలి, అన్నీ ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే చేరాలి" అనేదే ఆంధ్ర ప్రభుత్వం అభిప్రాయమైతే దాన్ని అది ఎలా సమర్థించుకో గలదు? కృష్ణపై ఏదో ఒక ప్రాజెక్టు మాత్రమే పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేయబడిన సంగతి ఆంధ్ర ప్రభుత్వానికి తెలియదా? పైగా, నందికొండ వెంటనే ప్రారంభించవలసిన ప్రాజెక్టు కాని పక్షంలో దాని విషయమై హైదరాబాద్‌తో రాయబారాలు ఎందుకు జరపవలసి వచ్చింది? ఈ రాయబారాల ఉద్దేశం "నందికొండ సంగతిని ఆంధ్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదు సుమీ!" అన్న భ్రమను లోకానికి కలిగించడం మాత్రమేనా?

"నందికొండ విషయంలో ఆంధ్ర ప్రభుత్వోద్దేశాలను శంకించవల"దని మన ఉప ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అసెంబ్లీలో సయితం హెచ్చరించిన సంగతి మాకు తెలియక పోదు. కాని, నందికొండ విషయమై ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల ఇంజనీర్లు కలిసి సిద్ధపరచిన నివేదికను ప్లానింగ్ కమిషన్‌కు దానిపై ఏవిధమైన అభిప్రాయ ప్రకటన లేకుండా అందజేసిన ఆంధ్ర ప్రభుత్వం ముందుగా నందికొండను సాధించ గోరుతున్నదని ఎలా అనుకోవడం?

ఈ విషయంలో గమనించదగు విశేషాలు మరి రెండు వున్నాయి విశాలాంధ్ర నిర్మాణం జరగాలని ఆంధ్ర ప్రభుత్వం ఫజుల్ అలీ కమిషన్‌కు మెమొరాండం సమర్పించింది ఆ ప్రభుత్వమే హైదరాబాద్ ముఖ్యంగా కావాలని పట్టు పట్టుతున్న—తెలంగాణాకు ప్రత్యేకించి మహోపకారం చేయగల—నందికొండ ప్రాజెక్టు విషయమై అంటీ అంటనట్టు వ్యవహరిస్తున్నది. తమ ఈ వైఖరి వల్ల విశాలాంధ్ర నిర్మాణం పట్ల తెలంగాణాకు విముఖత ఏర్పడగలదని గ్రహించగల విజ్ఞత ఆంధ్ర ప్రభుత్వానికి లేదనుకోవాలా? లేక విశాలాంధ్ర నిర్మాణాన్ని మాటవరసకు మాత్రం కోరినదని అనుకోవాలా? ఏమైనా, ఆంధ్ర ప్రభుత్వ వైఖరిలోని పరస్పర వైరుధ్యాన్ని తెలంగాణా అప్పుడే గుర్తించక పోలేదు. విశాలాంధ్ర నిర్మాణానికి వ్యతిరేకంగా తెలంగాణా కాంగ్రెస్ వాదులు నిన్ననే ఒక తీర్మానం చేశారు!

పోతే, గమనించవలసిన రెండవ విషయం: వాల్తేరు అసెంబ్లీ సమావేశం తర్వాత కర్నూలుకు తిరిగి వెళుతూ మధ్యలో రెండు రోజులు మద్రాసులో మకాం వేసిన ప్రకాశం పంతులుగారు పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ "నందికొండ ప్రాజెక్టు వస్తే, చాలామందికి చాలా లాభమేకాని, ఆ విషయమంతా సంజీవరెడ్డిగారే చూస్తున్నారు-వారినే అడగండి" అనే ధోరణిని అవలంబించారు మేజర్ ప్రాజెక్టులను పోలిన ముఖ్య విషయంలో ఆంధ్ర మంత్రివర్గం సమష్టి బాధ్యతతో వర్తించడం లేదని దీన్నిబట్టి స్పష్టం కాదా? ఇదే నిజమైతే, ఇంతకంటె విమర్శనీయ విషయం వుండగలదా? పైగా, నదీలోయ ప్రాజెక్టులవంటి ప్రధాన విషయంతో తమకు ఏమీ నిమిత్తం లేనట్టు ఒక రాష్ట్ర ముఖ్య మంత్రి చెప్పడం విడ్డూరం కాదా?

ఆంధ్ర ప్రభుత్వం మన మేజర్ ప్రాజెక్టుల విషయమై ఇంత అసంతృప్తికరంగా వ్యవహరించడం ఎంత బాధాకరమైనా, ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ ఈ విషయంలో నిశ్చితాభిప్రాయాలకు త్వరపడి రాకుండా, అన్ని ప్రాంతాలు తిరిగి, అన్ని విషయాలను స్వయంగా తెలుసుకొనడానికి ఉద్యుక్తులై వుండడం ముదావహం కాని, అయినను మేము రెండు సంగతులను నివేదించ గోరుతున్నాము నందికొండ ప్రాజెక్టు ఆవార ధాన్యాలను ఇతోధికంగా ఉత్పత్తి చేయడానికి మాత్రమే ఉపయోగపడదు; గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని మెట్ట ప్రాంతాలను—ఆర్థికంగా హీనస్థితిలో సున్న ప్రాంతాలను—అది సముద్ధరిస్తుంది కూడా! పోతే, మేజర్ ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు గీసిన గీటును కేంద్ర ప్రభుత్వం దాటబోదనడం దేశహితం దృష్టినుంచి భావ్యంగా తోచదు తక్కిన అన్ని విషయాలలోవలె దీనిలో కూడా కేంద్రం రాష్ట్రాలకు నాయకత్వం వహించి, వాటిని ముందుకు నడపాలి



"నందామయా! గురుడ! నందామయా!"

వంశధార ప్రాజెక్టు

పక్షం రోజులలో స్థల నిర్ణయం జరగగలదని డిప్యూటీ ముఖ్యమంత్రి హామీ

టెక్కలి, జూన్ 8—వంశధార ప్రాజెక్టు స్థలాన్ని నిర్ణయించే బాధ్యత కేవలం ఇంజనీర్లదేనని, తదితరులదికాదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన బహిరంగ సభలో చెప్పారు

సభకు ఎట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ శివల సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు సభ ఎట్టణ తాలూకా కాంగ్రెస్ కమిటీల సంయుక్త యాజమాన్యాన ఏర్పాటు చెయ్యబడింది శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు —

"బ్రిటిష్ హయాం నాటినుంచీ ఇటు శ్రీకాకుళం విశాఖలు, అటు రాయలసీమ (రాయలసీమ) వెనుక బడివున్నవని అందరికీ తెలిసిందే, అసలు మన (ఆంధ్ర) ప్రాంతమే వెనుకబడివున్నది స్వరాజ్యం సంపాదించామే గాని సురాజ్యం పొందడానికి కృషి చెయ్యవలసివుంది వంశధార రిజర్వాయర్ కావలెనని ఏకగ్రీవంగా కోరడం అత్యంత సమంజసం కాని, గొట్ట, సింగిడి, మదనాపురం—ఈ మూటిలో ఫలానా గ్రామంలో మాత్రమే వంశధార రిజర్వాయర్ నిర్మించాలని కీచులాటలాడడం, వివాదాలు పెకడం, రచ్చ కెక్కడం తగదు ఇవి మన ఆంధ్రుల సహజ లక్షణాలా అని అనిపిస్తున్నవి

"మన చీఫ్ ఇంజినీర్ శ్రీ వెంకటకృష్ణ అయ్యర్‌గారు రాబోవు నెల రోజులలోనో, లేక పదిహేనురోజులలోనో సమగమగు నివేదిక ప్రభుత్వానికి సమర్పింపనున్నారు పోతే ఆంధ్రరాష్ట్రం ఏర్పడి సుమారు ఎనిమిది నెలలు మాత్రమే అయింది ఈ స్వల్ప కాలంలో దాదాపు 15 ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రారంభించబడినవి ఇది మన విజయములని గొప్ప చెప్పుకొనడంగాదు పైగా, చేయతగు కార్యాలు ఎన్నో గలవు ఆంధ్రప్రభుత్వం ఉపేక్షించడం లేదు

"వంశధార తుంగభద్ర తుదికాల్వవంటి భారీపనులకు కేంద్రం సహాయం, అర్థికస్తోమత తగినంతగాలేని మన ఆంధ్రప్రభుత్వానికి అత్యంత అవసరం ఇవిగాక మిగుల ప్రసిద్ధి చెందిన మేజర్ ఇరిగేషన్ పనులు అయిన సిద్ధేశ్వరం, నందికొండ వున్నవి కాగా, గత నెలలో 85 లక్షల అంచనాగల, నాలుగు ప్రాజెక్టులకు ఈ జిల్లాలో శంకుస్థాపన చెయ్యబడింది వానివలన సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, పాలకొండ తాలూకాలు అభివృద్ధి చెందగలవు

సమావేశకర్త శ్రీ కూర్మన్నగారు సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు

"ఒక శతాబ్దంనుంచి ఆందోళన జరుగుతున్న వంశధార రిజర్వాయర్ చరిత్ర క్లుప్తంగా సమీక్షించిరిపి, శ్రీకాకుళం మండలం అభివృద్ధికి వంశధార రిజర్వాయర్‌ను యిటుపై ఎట్టి విలంబన జరుగకుండా చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను."

విజ్ఞాపన పత్రాలు సభలో చదువబోగా 'వ్యవధి తక్కువ, తిరిగివాటినిచూచి, ఆలోచించి తగు విధంగా చేస్తాను' అని మంత్రి చెప్పారు

మద్యనిషేధ సమస్య గురించి ప్రసంగిస్తూ శ్రీ సంజీవ రెడ్డిగారు ఇలా అన్నారు.

"అమాయిక ప్రజలను మోసంచేసి సంపాదించిన ఆదాయంతో కళాశాలలు, వైద్యశాలలు, నీటివాగులు ఏర్పాట్లు చేయడంకంటె అధిక ధనవంతులపై కాస్త ఎక్కువ పన్ను విధించడం మంచిది లేదా ప్రాజెక్టులవల్ల మేలు పొందే రైతులపై అభివృద్ధి పన్నులు విధించవచ్చు గాంధీజీచే పోషించబడ్డ 70 ఏళ్ళ కాంగ్రెస్‌కిట్టులంగి సతెరవడానికి ఒప్పుకొనదు దొంగసారాయి ఎవరో తయారు చేస్తున్నారని, మద్యనిషేధం జయప్రదం కాలేదని చెప్పడం, దానిని రద్దుచేయాలనడం, సారాయి తయారీకి ఏర్పాట్లు యిమ్మని కోరడం హాస్యాస్పదం దొంగతనం, వ్యభిచారం వంటివి మారాలంటే నిర్మూలం కాలేదుగాన వాటిని కూడా యొక్క హెంగాదని... మద్యనిషేధం రద్దు కోరడం, ధనవంతులకు కావాలంటే ఏర్పాట్లు యిస్తాం కాని, అప్పుచేసి ఆయి కూలి తెచ్చుకొనే అమాయకపు కూలీని మోసంచేసి, ద్రోహం చేసి, దుర్మార్గంగా

ఆంధ్ర వాణిజ్యమండలి

మద్రాసు జూన్ 8—శ్రీయుతులు ఎస్ వెంకటరంగం, సి ఆదిశేషు, సి వా... దేవన్‌గార్లు వరుసగా ఆంధ్ర వాణిజ్యమండలి ప్రెసిడెంటు, లైబ్రేరియన్, లీగల్ అడ్వైజర్లుగా తిరిగి ఎన్నుకొన బడ్డారు

మాజీ ప్రెసిడెంటు శ్రీ పి నారాయణ, శ్రీ కె వెంకటశెట్టిగార్లు కమిటీలోకి కో-ఆప్టు చేసుకొన బడ్డారు శ్రీ ఎరీ శ్రీనివాసన్, శ్రీ బొట్టి నారాయణగార్లు కమిటీ సభ్యులుగా ఎన్నుకొన బడ్డారు

తయవ్వాదికి, కిలారు సూనా ఆయుర్వేదంలో గల చికిత్సా విధానాన్ని పరిశీలించి నివేదిక తయారుచేసేందుకై అయిదుగురు సభ్యులతో ఒక పరిశీలకసంఘాన్ని అఖిల భారత ఆయుర్వేద మహాసభాధ్యక్షుడు పండిట్ శివశర్మ నియమించారు

కొరియాపై సర్వసభ్య సమావేశాలే యుక్తం

16 మిత్రరాజ్యాల సూచన

జెనీవా, జూన్ 8—కొరియాలో శాంతి పరిష్కారంపై కమ్యూనిస్టు రాజ్యాలతో తాము రహస్య సమాలోచనలకు అంగీకరించడం సిద్ధంగా లేమని 16 నాన్—కమ్యూనిస్టు రాజ్యాలు నేడు అన్నాయి

కొరియా సమైక్య సాధనకు జరుగుతున్న ప్రతిపాదనల విషయంలో కమ్యూనిస్టులు ఎంత కపటంగా వర్తిస్తున్నది బహిరంగంగా ప్రకటించడానికి మరొక సర్వసభ్య సమావేశమే జరగాలని ఈ రాజ్యాల ప్రతినిధులు అన్నారు

సర్వసభ్య సమావేశం బహుశా శనివారం నాడు జరగవచ్చు ననుకొంటున్నారు. ఏప్రిల్ 26 వ తేదీని కొరియా సమస్యపై చర్చలు ప్రారంభమైన తర్వాత జరిగిన సమావేశాలలో యిది 14 వది కాగలదు

మిత్రరాజ్యసమితి సూచనపై ఏడురాజ్యాల రహస్య సమావేశం నిన్న వాయిదా పడడంతో నేడు ఈ 16 రాజ్యాల సమావేశం ఏర్పాటు చెయ్యబడింది

ఈ రహస్య సమావేశం రేపు జరవచ్చునని అనుకొన్నారు

90 నిమిషాలపాటు నేడు జరిగిన సమాలోచనలకు పిమ్మట ఒక ప్రతినిధి 'రహస్య సమావేశాలు జరపడంవల్ల కమ్యూనిస్టు ప్రతిపాదనలకు మనం మరింత ప్రాధాన్య మిచ్చినట్లు కావచ్చుననే మాలో చాలామంది ప్రతినిధులు భావించా'రని అన్నాడు

దక్షిణ కొరియన్ ప్రతినిధి సూచన

సోల్, జూన్ 8—జెనీవా సమావేశం నుంచి వైదొలగడానికి 90 రోజులు ఆగవలదని దక్షిణ కొరియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ ప్యున్‌యంగ్‌టాయ్ తన ప్రభుత్వాన్ని కోరాడని ఒక అభిజ్ఞవర్గంవారు నేడు అన్నారు 50 రోజుల క్రితం ప్రారంభమైన చర్చలు ఫలించే సూచన కనిపించడంలేదని, ప్రెసిడెంట్ 90 రోజుల లోపుగానే అటువంటి చర్యకు పూనుకొనే పక్షంలో ముందుగా ఆమెరికన్ ఉద్యోగులతో సంప్రతిస్తాడనీ ఈ వర్గంవారు అన్నారు

ఇకపోతే ఇవాళ పార్లమెంటు మీద గల కాంగ్రెస్ పార్టీలను గురించి ఇలా అన్నారు.

సంపాదించిన పైకంతోనా విజ్ఞాన విలయాలగు కళాశాలలు నిర్మించడం, వైద్యశాలలు ఏర్పాటు చేయడమూను: ధనసంపాదనకు యితర మార్గాలే లేవా? ధనికులపై మరికొంత ఎన్ను విధించవచ్చు అభివృద్ధిపన్నులు వేయవచ్చు ఈ విధంగా ఆదాయం వృద్ధిచేసుకొనవచ్చు"

కాంగ్రెసేతర రాజకీయ పార్టీలను గురించి ఇలా అన్నారు.

"ఇవి ఎప్పుడు పుట్టాయి? వీటికి చరిత్ర కలదా? గత చరిత్ర ఎట్టిది? లేక ఎన్నికల సందర్భంలో ఉద్భవించినపార్టీలేనా యివి? ఇతర దేశాల ధనసహాయంతో నియమింపబడిన ఏజెంట్లా ఈ పార్టీలవారు? ప్రజాహితకార్యాలు ఏమి చేశారు వీరు?

'కాంగ్రెసువాడు ప్రతిచోటలో స్వర్గమని చెప్ప సాహసించరు ఒకవేళ ఎవరైనను కాంగ్రెస్ వాది అట్టి ప్రగల్భాలు పలికినచో తక్షణమే మూసైన మందలింపు పైనుంచి రాగలదు.

బంజరు భూములను గూర్చి ఇలా అన్నారు

"తలగొట్టడానికి ఉద్యమించి నూరు ఎకరాలవాని పొలం పదిమందికి పంచితే, మరి కొన్నాళ్ళకు పదిఎకరాల వాని తలగొట్టి యింకా ముక్కలు చేయవలదా?

"ఈ పద్ధతికి అంతం వుండదు కాని, పెద్ద రైతులవద్దనుంచి భూములను స్వాధీనం చేసుకొనడానికి (అనగా జమీందారీ స్వాధీనపు పరిచే) చట్టం చేసుకోవచ్చు"

శ్రీ కూర్మన్నగారి కృతజ్ఞతతో సభ ముగిసింది పిదప మంత్రి వాల్తేరు వెళ్ళారు

శ్రీయుతులు బొడ్డేపల్లి రాజగోపాలరావు (యం. పి) హనుమంతు సత్యనారాయణ దొర (యం యల్ ఏ) జిల్లా కాంగ్రెసు కార్యదర్శులు తమ్మినేని పాపారావు రత్నాల రామచంద్ర చౌదరి, సబ్-కలెక్టర్ నరసింహరాజు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు డివిజనల్ ఇంజినీర్ సభలో పాల్గొన్నారు

జాతీయ ప్రణాళిక సర్టిఫికేట్లు

పోస్టాఫీసులలో విక్రయ అమ్మకానికి ఏర్పాటు

న్యూఢిల్లీ జూన్ 8— ఒకేసారి 5 రూపాయలు, 10 రూపాయలు ఖర్చుపెట్టి జాతీయ ప్రణాళిక సర్టిఫికేట్లను కొనజాలని వారి సౌకర్యార్థం పోస్టాఫీసులలో అణా, బేడ, పావలా ఖరీదుచేసే జాతీయ సేవింగ్సు స్టాంపులను అమ్మడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి ఆ స్టాంపులను పోస్టాఫీసులలో ఉచితంగా ఇచ్చే నేషనల్ సేవింగ్సు కార్డుల మీద అంటించవచ్చు, అందు చే అట్టివారు తడవకు అణాలేక బేడ లేక పావలా ఖరీదుచేసే బిళ్ళలను కొని ఆ కార్డుమీద అంటించవచ్చు ఆ విధంగా ఆ కార్డుమీద అంటించిన బిళ్ళల విలువ 5 రూపాయలకు, గాని 10 రూపాయలు గాని అయిన తర్వాత ఆ కార్డును జాతీయ ప్రణాళిక సర్టిఫికేటుకు మార్చుకోవచ్చు.

జాతీయ ప్రణాళిక సర్టిఫికేట్లు విక్రయింపబడుతున్నంతకాలం ఈ స్టాంపులు విక్రయింపబడతాయి ఒకటిగాని అంతకుమించిగాని కార్డులమీద అంటించబడిన సేవింగ్సు స్టాంపులు విలువ 25 లేక 50 రూపాయల వరకూ, పెరిగితే వాటిని అదే విలువగల జాతీయ ప్రణాళిక సర్టిఫికేటు క్రింద మార్చుకోవచ్చునని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది కూడా.

మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు

కర్నూలు, జూన్ 9— ఆంధ్ర ప్రభుత్వం ఆర్థికశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ నెల 14 వ తేదీన ఢిల్లీకి వెళ్ళనున్నారు

జూలై 5 వ తేదీన గుంటూరులో ప్రారంభించబడే ఆంధ్ర హైకోర్టు విషయమై ఈయన యూనియన్ ప్రభుత్వంతో చర్చించవచ్చునని తెలుస్తున్నది.

పారిస్ సంప్రతింపుల వైఫల్యా కారణం

శ్రీ ఆర్. కె. నెహ్రూ వివరణ

బొంబాయి, జూన్ 9—"ఫ్రెంచి స్థావరాల భవిష్యత్తును గురించిన పారిస్ సంప్రదింపులు పూర్తిగా జయప్రదం కాకపోయినప్పటికీ, ప్రధాన విషయాలలో మన వైఖరిని, పరిష్కారం శాంతియుతంగా జరగాలన్న మన కోరికను ఫ్రెంచి ప్రభుత్వానికే గాక, ఫ్రెంచి ప్రజలకు కూడా స్పష్ట పరచడానికి ఈ సంప్రదింపులు తోడ్పడ్డాయి" అని నేడు జెనీవా నుంచి ఢిల్లీకి వెళుతూ ఇక్కడ ఆగిన శ్రీ ఆర్ కె నెహ్రూ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

కొన్ని విషయాలలో ఉభయపక్షాలకు ఏకాభిప్రాయం కుదిరిందని అయితే, ప్రధాన సమస్య అలానే వుండిపోయిందని, కాగా అభిప్రాయాలు కలవని ఈ సమస్య విషయంలో సంప్రతింపులు ఆపివెయ్యడం మంచిదని ఉభయపక్షాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సంప్రతింపులలో అసలు విషయానికి రాకుండా ఫ్రెంచి ప్రభుత్వం మూడు వారాలపాటు గడిపి వేసిందని తాను విమర్శించినట్టుగా పత్రికలు ప్రకటించిన వార్తలో నిజం లేదని శ్రీ నెహ్రూ అన్నారు

కొన్ని విషయాలలో ఉభయ పక్షాల మధ్య ఒప్పందం కుదిరిందన్నారు అయితే పరిపాలనాధికారాన్ని బదిలీ చెయ్యడం విషయంలోనే అంగీకారం కుదర లేదన్నారు. ఫ్రెంచి ప్రతినిధులు తమ ప్రతిపాదనలను ఏదో ఒక రోజున అంగీకరించ గలరనే భావంతోనే తాము ఇన్ని రోజులు అక్కడ ఆగామన్నారు

నిజానికి పారిస్‌లో వాస్తవమైన సంప్రతింపులు జరగనేలేదంటూ ఇండియాలోని ఫ్రెంచి రాయబారి యిక్కడికిరాగానే చేసినప్రకటనను ఆయనదృష్టికి తేగా, ఫ్రెంచి రాయబారి చేసిన ప్రకటనలో సత్యంలేదని శ్రీ ఆర్ కె నెహ్రూ అన్నారు

ఈ సంప్రదింపులు యికముందు కొనసాగించబడగల అవకాశం గురించి ప్రశ్నించగా, తమ పారిస్ సంప్రదింపుల వివరాలను ప్రధాని నెహ్రూకు నివేదించినమీద గాని ఈ విషయంలో ఇప్పుడప్పుడే తానేమీ చెప్పలేనన్నారు

శ్రీ ఆర్. కె. నెహ్రూ ఇండియాకు ప్రయాణం

జెనీవా, జూన్ 8—పారిస్ సంప్రదింపులలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ ఆర్ కె నెహ్రూ నేడు ఇక్కడినుంచి విమానంలో ఇండియాకు బైలుదేరారు.

ఆయన ప్రతినిధివర్గంలోని ఇతర సభ్యులు ఢిల్లీకి చేరగానే పారిస్ సంప్రతింపులను గురించి ఇండియా ప్రభుత్వానికి నివేదించగలరట

నిన్న పారిస్‌నుంచి ఇక్కడికివచ్చిన శ్రీ ఆర్ కె నెహ్రూకు నేడు విమానాశ్రయంలో శ్రీ వి కె కృష్ణమీనన్, జెనీవాలోని ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ సేన్ గార్లు వీడ్కోలిచ్చారు.

ఫ్రెంచి అనుకూల వర్గాల వైఖరి

కారైక్కాల్, జూన్ 8—పారిస్ సంప్రతింపుల సందర్భంలో ఫ్రెంచిప్రభుత్వం అవలంబించిన వైఖరిపట్ల ఇక్కడిరెండు ఫ్రెంచి అనుకూల పక్షాలు సంతోషాన్ని వెలిబుచ్చుతూ తీర్మానాలు చేశాయి. ఈ పక్షాలు కొంతమంది పత్రికలతోను, పెన్షనర్లతోను, ఉద్యోగులతోను కూడిన నే ఏర్పరచబడినట్టివి

ఇండియా ప్రభుత్వం తీసుకొన్న వివిధ చర్యలను రద్దుచెయ్యడానికి, ఫ్రెంచి ఇండియా ప్రజల హక్కులను రక్షించడానికి ప్రపంచ న్యాయస్థానం ద్వారాను, ఇతర అంతర్జాతీయ సంస్థలద్వారాను ఫ్రాన్సు చర్య తీసుకోవాలని ఈ పక్షాలు కోరాయి

రైల్వేలలో అవినీతి విచారణ కమిటీ

మద్రాసు జూన్ 9—రైల్వేలలో అవినీతి విచారణ కమిటీ వారు జూన్ 12 వ తేదీకి మద్రాసు వస్తారు ఆ కమిటీ చెయిర్మన్ శ్రీ జె బి కృపలాని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ గదిలో వారు సమావేశ మౌతారు.

ఇండియాకు అమెరికా సహాయం

తన వైఖరిపై మిస్టర్ ఎల్లెన్ వివరణ

(ఆంధ్రప్రభ ప్రత్యేక విలేకరి)

కలకత్తా, జూన్ 8—ఇండియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జార్జి ఎల్లెన్ నేడిక్కడ కలకత్తా రోటరీ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌కు సైనిక సహాయం చెయ్య నిశ్చయించినందుకు తత్ఫలంగా అమెరికా ఇండియాకు ఆర్థిక సహాయం చెయ్యడానికి వెనకాడితే చాలా శోచనీయ పరిణామాలు కలిగివుండేవని పేర్కొన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు.—

"ఇండియాకు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని మేము చాలావరకు తగ్గిస్తే అనేకమంది ఏమంటారో తెలుసునా? 'ప్రపంచ సమస్యల పరిష్కారానికి మీకు తెలిసిన పరిష్కారమార్గ మొక్కటే- తుపాకులను పంపించడం' అని అనవచ్చు.

"దురాక్రమణ నుంచి రక్షణ కల్పించడం అవసరమైనట్టే ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడం కూడా అవసరమని మా విశ్వాసం. ఇండియాకు ఆర్థిక సహాయాన్ని కొనసాగించాలనే అభిప్రాయం కలవారు ఇలా వాదిస్తున్నారు

"రెండు దేశాలమధ్య అభిప్రాయ భేదాలున్నమాట నిజమే. కాని, అభిప్రాయ భేదాలకు అవకాశ మున్నప్పుడే స్వాతంత్ర్యం సార్థకమౌతుంది అటువంటి విభేదాలున్నందువల్ల ఉభయ దేశాల సంబంధ బాంధవ్యాలకు ఎంతమాత్రం భంగం కలగదు"

ఇండియాకు ఆర్థిక సహాయాన్ని కొనసాగించడం ఎలా సమర్థనీయమని నేను భావిస్తున్నానో తెలుపవలసిందని అమెరికా కాంగ్రెస్ నన్ను కోరింది ఇండియా సహాయం చెయ్యడం అమెరికాకే శ్రేయస్కరమని నావిశ్వాసం. అమెరికాతో ప్రజల జీవన ప్రమాణం ఎక్కువ వెనకబడివున్న యితర దేశాల అభివృద్ధి సాధనకు సహాయపడడం దాని విద్యుక్తధర్మం. ప్రపంచంలో అసూయలు, స్పర్థలు, విద్వేషాలు బయలుదేరి ప్రపంచాన్ని కల్లోలితం చేస్తాయి

"తామిచ్చే సొమ్ము సక్రమంగా వినియోగించబడాలనిమాత్రం కాంగ్రెస్ కోరుతున్నది. గడచిన 12 నెలల అనుభవాన్నిబట్టి ఇండియాకివ్వబడ్డ మొత్తం సక్రమంగా వినియోగించబడగలదని నేను చెప్పగలను. ఇదే నేను కాంగ్రెస్‌కుకూడా తెలియజేశాను ఈ రెండు దేశాలలోని ప్రజల జీవనప్రమాణాలలో గల వ్యత్యాసాన్ని పరిహరించడానికి, ప్రపంచంలో కమ్యూనిజం ప్రవర్తిల్లడానికి ఏమీ సంబంధం లేదనికూడా నేను స్పష్టంగా చెప్పాను ప్రపంచంలో ఒక్క కమ్యూనిస్టు అయినా లేకపోయినప్పటికీ అమెరికా ఇండియాకు ఆర్థిక సహాయం యిదేవిధంగా చేసివుండేది. ... కమ్యూనిజాన్ని అరికట్టే బాధ్యతను ఇండియా ప్రభుత్వానికే వదలిపెట్టాలని నేను కాంగ్రెస్‌కు సూచించాను. ఆ బాధ్యత అమెరికా కాదు, దానిని అమెరికా నెత్తినపెట్టుకోడం పెద్ద పొరపాటు కాగలదు

నెహ్రూ అభిప్రాయాల ప్రాముఖ్యం

మిస్టర్ కేసీ వివరణ

సింగపూర్, జూన్ 8—ఆగ్నేయ ఆసియా సమస్యలను గురించి ప్రధాని నెహ్రూతో సుదీర్ఘంగా సంభాషించాలని తాను ఉవ్విళ్ళూరుతున్నానని, ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆర్. జి కేసీ నేడిక్కడ విశదం చేశాడు

పండిట్ నెహ్రూ అభిప్రాయాలకు అమిత ప్రాముఖ్యం కలదని ఆయన వివరించాడు.

జెనీవా సంప్రతింపుల ద్వారా ఇండో చైనా యుద్ధవిరమణకు జరగగల ఒడంబడికను ఆసియారాజ్యాలు పూర్తిగా గుర్తించాలని తాను ఆదినుంచి స్పష్టంచేస్తున్నాననీ ఆగ్నేయ ఆసియా వ్యవహారాలు కేవలం ఆసియాకు సంబంధించినటివనీ, ప్రస్తుతం జెనీవా సమావేశం ఒకవేళ విఫలమైనప్పటికీ విస్పృహ చెందక ఇండో-చైనా సమస్య శాంతియుత పరిష్కారానికి మరొకసారి ప్రయత్నించాలని మిస్టర్ కేసీ పేర్కొన్నారు

మిస్టర్ కేసీ ఇక్కడనుంచి ఢిల్లీ వెళ్ళి ప్రధాని నెహ్రూతో అక్కడ ఒక రోజు గడిపి జెనీవాకు బయలుదేరి వెడతారు.

ఫ్రెంచి పార్లమెంటులో చర్చ వాయిదా

పారిస్, జూన్ 8—ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో ఇండో-చైనా సమస్యపై చర్చ, నేడు ప్రధాని లానియల్ విజ్ఞప్తిపై సోమవారానికి వాయిదా వేయబడింది.

విదేశాంగమంత్రి ముష్యూర్ బిడో జెనీవాలో అత్యంత ముఖ్యమైన సమావేశాలలో పాల్గొని రేపు ఇక్కడకు వస్తున్నాడనీ, ఆయన రేపు ఈ సభలో ఉపన్యసించగలడనీ ముష్యూర్ లానియల్ చర్చను వాయిదా వేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ విశదం చేశాడు.

నేడు నేషనల్ అసెంబ్లీలో సంగ్రహంగా జరిగిన చర్చలో రక్షణమంత్రి ముష్యూర్ రెనె ప్లెవెన్, ఇండో-చైనాలో సైనిక పరిస్థితి ఫ్రాన్సుకు వ్యతిరేకంగా పరిణమించడానికి తన విధానాలే కారణమని కొందరు సభ్యులు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పాడు

మద్రాసు జూన్ 8— మ... ఇన్‌స్పెక్టర్-జనరల్‌గా నియమి... వి ఆర్ రాజరత్నంగారు నేటి ... ఉద్యోగాన్ని స్వీకరించారు

శ్రీ రాజరత్నంగారు గడచిన మూడు రైల్వేస్, సి ఐ డి శాఖ డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్‌గా పని చేశారు ఈయన వయస్సు 52 సంవత్సరాలు.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మునిసిపల్ స్కూల్సులో దిగువ ఉద్యోగాలకు అర్హతగల స్త్రీ పురుషుల నుండి, 20-6-54 లోగా కమీషనరుకు చేరులాగున దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులలో వయస్సు, అర్హతలు, ఉన్న యెడల లోగడ అనుభవము గురించిన పూర్తి వివరములను తెలుపవలెను

స్థానిక సంస్థలకు వర్తించు స్కేల్సులో జీతము, అలవెన్సులు యివ్వబడును

ఉర్దూ ట్రెయిండ్ ముస్లిం టీచర్లు (హైయరు గ్రేడ్)
2. బి. ఇడి అసిస్టెంట్లు (సోషల్ స్టడీస్, లెక్కలు)
3 సెకండరీ గ్రేడ్ అసిస్టెంట్లు
4 తెలుగు పండితులు-సెకండ్ గ్రేడ్.
5 హిందీ పండితులు-సెకండ్ గ్రేడ్.
6 ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు (వై. ఎం. సి. ఏ. ట్రెయిండ్)
7 డ్రాయింగ్ మాస్టర్లు.
8 మాన్యుయల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు

బి సూర్యనారాయణరావు, కమిషనరు, విశాఖపట్టణం మునిసిపల్ ఆఫీసు

లూథరన్ అంధుల పాఠశాల, రెంటచింతల, గుంటూరు జిల్లా

"అంధులకు బ్రెయిలు విద్యను నేర్పుటలో స్పెషలు సర్టిఫికెట్లు పొంది కాంపిటెన్సు సర్టిఫికెట్టు గలిగిన ఒక బి ఇ డి లేక దానికి సరిపోవు అసిస్టెంటును, ఒక హయ్యరు గ్రేడు అసిస్టెంటును కావలెను గవర్నమెంటు స్కేలు + స్పెషల్ పే + డి.ఏ. యివ్వబడును 1 జూలై 1954 నుండి పనిలో చేరవలెను 25-6-1954 లోపుగ దరఖాస్తులు దిగువ వారికి చేరవలెను. దరఖాస్తు నకలు డి ఇ ఓ (నార్తు) గుంటూరుకు పంపవలెను

మేనేజర్ అండ్ కరెస్పాండెంటు

ఆవహారు వుమెన్సు ట్యుటోరియల్ కాలేజీ. నరసాపురం, పశ్చిమ గోదావరిజిల్లా (స్త్రీలకు మాత్రమే)

జూలై 1 వ తేదీనుండి తెరువబడును

తరగతులు —(1) ఆంధ్రా మెట్రిక్. (2) ఆంధ్రా మ్యూజిక్ డిప్లమో, (3) గవర్నమెంటు టెక్నికల్ మ్యూజిక్ పరీక్షలు, (4) దక్షిణ భారత హిందూస్తాన్ ప్రచారిక్ సభ వారి పరీక్షల కోర్సులకు చేర్చుకొనబడుదురు సమర్థులైన ఉపాధ్యాయులచే శిక్షణ యివ్వబడుచుండును

వితంతువులకు, అనాథ స్త్రీలకు 12 మందికి ఉచిత భోజనము, విద్య, వసతులు గలవు ఇతరులకు హాస్టలు ఏర్పాట్లు గలవు.

పూర్తి వివరములకు రెండు అణాల స్టాంపులతో యీ దిగువ అడ్రస్సుకు వ్రాయవలెను

చెల్లి. బి ఏ బి కాం. ఎస్ ఇ బి. ఫౌండర్-సెక్రటరీ,
హెచ్. ఎస్ పి. వి ఎస్. సంఘం,
నరసాపురం, ప. గో. జిల్లా

ఎస్. ఆర్. ఎస్. కాలేజి, ఒంగోలు

ఎండాకాలం శెలవుల తర్వాత కాలేజి 21-6-54 తేది తిరిగి తెరవబడును ఆర్ట్సు, సైన్సులలో ఇంటర్మీడియేటుకు విద్య గరపబడును పార్టు I ఇంగ్లీషు; పార్టు II తెలుగు, హిందీ, సంస్కృతం. పార్టు III దిగువ సబ్జక్టులలో అపూర్వ కాంబినేషన్లు ఇండియన్ హిస్టరీ; బ్రిటిష్ హిస్టరీ, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్సుడు తెలుగు, అడ్వాన్సుడు హిందీ, అడ్వాన్సుడు సంస్కృతం; లాజిక్, లెక్కలు, ఎకనమిక్ జాగ్రఫీ, ఎకనమిక్ హిస్టరీ, ఎకనమిక్సు, బ్యాంకింగ్, అకౌంటెన్సీ, జనరల్ కమర్షియల్ నాలెడ్జి దరఖాస్తులు 15-6-54 వరకు తీసుకొనబడును దరఖాస్తు ఫారములు 8 అణాలు చెల్లించి ఆఫీసులో పొందవచ్చును దరఖాస్తుదార్లు తమ దరఖాస్తులను రు 2/- రిజిష్ట్రేషన్ రుసుముతోను, మెట్రిక్‌లోగాని ఎస్ ఎస్ ఎల్ సి లోగాని వచ్చిన మార్కుల స్టేటుమెంటుతోను పంపవలెను సెలెక్టు అయిన దరఖాస్తుదారులకు అడ్మిషన్ కార్డులు పంపబడును

ప్రతాపగిరి రామమూర్తి, ఎం. ఏ., ప్రిన్సిపాల్

టెండర్లు

గుంటూరు జిల్లాబోర్డువారి యాజమాన్యము క్రింద వున్న పెదవూడి, మాచర్ల పారిశ్రామిక పాఠశాలలలో అన్ని రకములుగల కొయ్య పనులు (ఫర్నిచరు) తయారు చేయుటకు ప్రతి వస్తువునకగు మజూరి రేటు తెలుపు సీలు, వేయబడిన టెండర్లు నిపుణతగల అందరు పనివారలు, వర్కుషాపుల మేనేజర్లు, తదితరులు గుంటూరు జిల్లాబోర్డు ఆఫీసులో 15-6-54 తేదీ సాయంత్రం 4 గంటల లోపుగా దాఖలు చేసుకొనవచ్చును మరియు సదరు పారిశ్రామిక పాఠశాలలకు 1954-55 (స్కూలు సంవత్సరమునకు) పనిముట్లు మిషనరీ పేకు కర్ర యితర ముడి సరుకు సప్లయికి కూడా టెండర్లు దాఖలు చేసుకొనవచ్చును

టెండరు షరతులు, తదితర వివరములకు రు 0-8-0 పోస్టేజి స్టాంపులతో సదరు స్కూళ్ల కరస్పాండెంటు అనగా గుంటూరు జిల్లాబోర్డు రెవిన్యూ ఆఫీసరు గారికి దాఖలు చేసుకొనవచ్చును

(సం) జె రామకోటయ్య,
జిల్లాబోర్డు కార్యదర్శి,

టెండరు నోటీసు

గిద్దలూరు పంచాయితీ (కర్నూలు జిల్లా)

1954 55 సం॥ కిస్తేరి పనులు సుమారు రు 8 000/- లకు యెగ్జిక్యూటివ్ ఆఫీసరుచే 19-6-54 వ తేదీ సా॥ 4 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును యితర వివరములు ఆఫీసులో తెలిసికొనవచ్చును

(సం) ఆర్ సుబ్బారెడ్డి
యెగ్జిక్యూటివు ఆఫీసరు.

"ఇండో-చైనాలో ఇంతలో అమెరికా జోక్యం పెట్టుకొనబోదు" - మిస్టర్ డల్లెస్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 8—

కమ్యూనిస్టుల దురాక్రమణ విధానంలో విపరీతమైన మార్పు వస్తే తప్ప ఇండో-చైనాలో అమెరికా ఒంటరిగా జోక్యం కలిగించుకొనబోదని అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

ఇండో—చైనా సమస్యపై కమ్యూనిస్టులతో జెనీవాలో రాయబారాలు ఎంతకాలం కొనసాగాలనే విషయాన్ని ఫ్రాన్సు, ఇండో-చైనాలోని మూడు అసోసియేట్ రాజ్యాలు నిర్ణయించుకోవాలని మిస్టర్ డల్లెస్ అన్నాడు.

ఆగ్నేయ ఆసియాలో 'సమష్టి చర్య తీసుకొనే పరిస్థితి ఎప్పటికప్పుడు మారుతున్నదని. ఏడాదిక్రితం ఆచరణ సాధ్యమైన పరిస్థితి యీనాడు పాత బడిపోయినట్లు కనిపిస్తున్నదని, ఆనాటికానాడు పరిస్థితి దిగజారిపోయినట్లుగానే తాను భయపడుతున్నానని మిస్టర్ డల్లెస్ అన్నాడు.

ఇండో—చైనాలో అమెరికా సైనిక చర్య తీసుకొనడానికి అవకాశమిచ్చే తీర్మానాన్ని ఆమోదించవలసినదిగా కాంగ్రెస్‌ను కోరే ఆలోచన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు ప్రస్తుతం లేదని ఆయన అన్నాడు

సమష్టిచర్య తీసుకొనడం ప్రతిపాదనపై మొత్తంమీద ఒడంబడిక కుదరనందున, అట్టి అధికారాన్ని కోరడం అవసరం కాదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ భావించాడని మిస్టర్ డల్లెస్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నాడు.

ఇండో-చైనాలో అమెరికా తనకుతానై ఒంటరిగానైనా చర్య తీసుకొనగల పరిస్థితి ఏర్పడగలదేమోఅని ప్రశ్నించగా కమ్యూనిస్టుల దురాక్రమణ విధానంలో విపరీతమైన మార్పువస్తే తప్ప ఇండో-చైనాలో అమెరికా ఒంటరిగా జోక్యం కలిగించుకొనబోదని మిస్టర్ డల్లెస్ జవాబిచ్చాడు

కమ్యూనిస్టుల విధానంలో అటువంటి మార్పు ఏ పరిస్థితిలో సంభవించవచ్చునని ప్రశ్నించగా కొరియాలో వలెనే ఇండో-చైనాలోగాని దూర ప్రాచ్యంలోని యితర ప్రాంతాలలో గాని కమ్యూనిస్టులు దురాక్రమణకు పూనుకొంటే అట్టి పరిస్థితి ఏర్పడవచ్చుననీ, కమ్యూనిస్టులు ఒక ప్రక్క శాంతి స్థాపనను గురించి కృషిచేస్తూ మరొక ప్రక్క ఇండో-చైనాలోనే యుద్ధ కృషిని తీవ్రం చేస్తున్నారని, యీ చర్య తాము శాంతినే కాంక్షిస్తున్నామన్న మాటకు విరుద్ధమైనదనీ ఆయన అన్నాడు

ఏ ప్రధాన నిర్ణయాలనైనా చేసే బాధ్యత ముఖ్యంగా ఫ్రాన్సు, వియత్‌నామ్, లావోస్, కంబోడియాలదై వున్నందున ఈ విషయంలో ఏదో ఒక విధానాన్ని నిర్ణయించడానికి తాను యత్నించబోనని ఆయన అన్నాడు.

ఈ పరిస్థితి నెదుర్కొనడానికి ఎట్టి చర్య తీసుకొంటే యుక్తమై వుండేదని మీరు అభిప్రాయ పడుతున్నారని ప్రశ్నించగా ఇండో-చైనాలో సమష్టి చర్య తీసుకొనడం యుక్తమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఏడాది క్రితమే సూచించాడని, అయితే తనకు ఆ ప్రతిపాదన మార్చి 29 వ తేదీని మాత్రమే అందినదని అమెరికన్ విదేశాంగ మంత్రి అన్నాడు.

సమష్టి చర్య అంటే ఆగ్నేయ ఆసియాలో సాధ్యమైనంత ఎక్కువ భూభాగం తమ మిత్ర రాజ్యాల ఆధీనంలో వుండేటట్లు చూడడమే నని ఆయన అన్నాడు,

ఈ సమష్టి చర్యను సాధించడానికి రెండు మార్గాలలో కృషి కొనసాగుతున్నదనీ, అందులో ఒకటి ఇండో-చైనాలోని అసోసియేట్ రాజ్యాల స్వాతంత్ర్య ప్రతిపత్తిని ఫ్రాన్సు స్పష్టీకరించడమైతే మరొకటి ఆగ్నేయ ఆసియాకు శాంతి పర్యవేక్షక సంఘాన్ని పంపవలసినదిగా మిత్రరాజ్య సమితికి భద్రతా సంఘం పెట్టుకున్న దరఖాస్తు అనీ ఆయన వివరించాడు.

కొరియాపై చర్చలు నిష్ప్రయోజకం

కొరియా సమస్యపై జెనీవాలో సమాలోచనలు త్వరలో విఫలమైపోయి, ముగియగలవనే తాను భావిస్తున్నాననీ, సక్రమంగా ప్రారంభమైన కొరియా సమాలోచనలు కమ్యూనిస్టుల వైఖరిలో పెద్ద మార్పు సంభవిస్తే తప్ప వాటిని కొనసాగించి ప్రయోజనం లేదని మిస్టర్ డల్లెస్ అన్నాడు.

కొరియా సమస్యపై జెనీవాలో సమాలోచనలు ఏ తేదీని ముగియగలవో తాను చెప్పజాలనని మిస్టర్ డల్లెస్ అన్నాడు.

అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, ఆస్ట్రేలియా న్యూజిలెండ్‌ల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ ఫిలిప్పీన్స్, థాయ్‌లెండ్ లతో ప్రత్యేకంగా సైనిక చర్చలు జరిగినవనీ, రాజకీయ సమస్యల పరిష్కారానికి ఏ నిర్ణయాలనైనా చెయ్యవలసివస్తే, సైనిక పరిస్థితులు కూడా వాటికి దోహద మీయగలగడానికి వీలుగా సైనిక పరిస్థితిని పూర్తిగా గ్రహించడమే వాషింగ్టన్ చర్చల లక్ష్యమనీ కూడా మిస్టర్ డల్లెస్ అన్నాడు

ఉత్తర యూగోస్లావియాలోని స్లోవాకియాలో మూరీ నదికి గతవారాంతంలో వరదలు వచ్చినందువల్ల మూడు గ్రామాలకు నష్టం వాటిల్లినదనీ 21 మంది మరణించారని ఆరవ తేదీ రాత్రి బెల్‌గ్రేడ్‌లో అధికారరీత్యా ప్రకటించబడింది.

బర్మా కమ్యూనిస్టులలో చీలికలు

చాలా మంది ప్రభుత్వానికి లొంగిపోతున్నారట

రంగూన్, జూన్ 8—కమ్యూనిస్టు, కరెన్‌వర్గాలలో చీలికలు వచ్చినందున చాలా మంది విప్లవకారులు తమంత తాముగా ప్రభుత్వానికి లొంగిపోతున్నారు

ఆయుధాల పంపిణీ విషయంలోను, వ్యాధుల వ్యాప్తివల్లనూ వైద్యసదుపాయాల లేమివల్లనూ చీలికలు ఏర్పడినట్లు తెలుస్తున్నది

కాయారాష్ట్రంలో ఐదుగురు స్త్రీలతో సహా 150 మంది విప్లవకారులు లోయిగ్‌వద్ద ప్రభుత్వానికి వశమైనారట. వారు ఆయుధాలు మందుగుండు కూడా అధికారులకు అప్పగించినారట లామైంగ్‌లోను 120 మంది విప్లవకారులు ఆయుధాలతో సహా తమకు తాముగా పట్టుబడ్డారు.

కమ్యూనిస్టుల ఆధీనంలో వున్న ప్రాంతాల నుంచి కూడా ఇట్టి వార్తలు వస్తున్నవి వైట్. రెడ్‌ఫ్లాగ్ కమ్యూనిస్టు నాయకులైన థాకిన్ థాన్‌టున్, థాకిన్ సోయిలు తమ నాయకత్వం వదులుకోవడంతో ఆ పార్టీలలో విచ్ఛిత్తి ప్రారంభమైనట్లు తెలుస్తున్నది

లిబియా దక్షిణ ప్రాంతంలో మహోధృతంగా విజృంభించిన మిడుతల దండులు తూర్పుదిశగా చొచ్చుకు పోతూ ఈజిప్టు, సూడాన్‌లను కలవర పెడుతున్నవని జూన్ ఆరవతేదీన కెయిరోనుంచి వార్త వచ్చింది

నీగ్రో విద్యార్థులకు ప్రవేశం నిరాకరణ

మెమ్‌ఫిస్ (టెన్నెసీ) జూన్ 7-మెమ్‌ఫిస్ ప్రభుత్వ కళాశాలలో చేరడానికై వచ్చిన ఐదుగురు నీగ్రో విద్యార్థులను అధికారులు చేర్చుకోలేదు

ప్రభుత్వ కళాశాలలో నీగ్రో, శ్వేత విద్యార్థులకు వివక్షత పాటించరాదనే నిర్ణయాన్ని ఎలా అమలుపరచాలో సుప్రీంకోర్టు నిర్ణయించేవరకు తాను నీగ్రో విద్యార్థులను చేర్చుకోజాలనని కాలేజి ప్రెసిడెంట్ మిస్టర్ జి. ఎమ్ స్మిత్ ప్రకటించాడు.

గ్వాటిమాలాలో ఒక నెల రోజులు రాజ్యాంగం రద్దు

—కమ్యూనిస్టు ప్రమాద వృద్ధికారణంగా

న్యూయార్క్, జూన్ 8—

గ్వాటిమాలా రాజ్యాంగ మిచ్చిన రక్షణలను 30 రోజులపాటు రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినట్లు గ్వాటెమాలా నగరం నుంచి చేరిన వార్తలను న్యూయార్క్ రేడియో కేంద్రం నేడు బ్రాడ్ కాస్ట్ చేసింది. గ్వాటెమాలాలో ప్రస్తుత మేర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం అట్టి చర్య తీసుకొన్నదట.

గ్వాటెమాలకు ఇటీవల ఓడలలో ఆయుధాలు చేరినట్లుగా వచ్చిన వార్తలు కేంద్ర అమెరికాలోను, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోను తీవ్ర సంచలనాన్ని కలిగించినవి

"ఆల్ఫెమ్" అనే ఒక స్వీడిష్ నౌకద్వారా ఆ ఆయుధాలు చేరవేయ బడినవట. ఈ నౌక రాకపోకలపై నిఘా వేయవలసిందని స్వీడన్‌ను అమెరికా కోరింది అంతేకాక గ్వాటెమాలాకు అనుకొని వున్న హోండూరాస్ నికరాగ్వాలకు సైనిక సామాగ్రిని పంపింది కూడా.

పనామా కాల్వ ప్రాంతంలో కమ్యూనిస్టులకు సైనిక స్థావరం నిర్మించే లక్ష్యంతో ఈ గ్వాటెమాలాకు విపరీతంగా ఆయుధాలు తరలించ బడుతున్నవని క్రిందటినెల విదేశాంగశాఖ వ్యాఖ్యానించింది

రియో సంధి ననుసరించి అఖిల అమెరికన్ రాజ్యాల విదేశాంగ మంత్రులసభ జరిపి గ్వాటెమాలాలో కమ్యూనిజం విరోధ సమస్యపై చర్చ జరపడానికి అమెరికన్ రిపబ్లిక్కులు నిశ్చయించినవని వాషింగ్టన్‌లోని అభిజ్ఞ రాజకీయ వర్గాలవారు వెల్లడించారు

ఈ 21 అమెరికన్ రాజ్యాలవారు కేవలం సభ జరపడం గురించే కాక గ్వాటెమాలాలో కమ్యూనిజం నిరోధానికి తీసుకోదగు చర్యల గురించికూడా కొన్ని అభిప్రాయాలు కలిగి వున్నట్లు చెప్పబడుతున్నది

రియో సైనిక రక్షణసంధి పరంగా తీసుకొనగల చర్యలుగురించి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అమెరికన్ రాజ్యాలతో సంప్రతింపులు జరుపుతూవున్నది

ఇటీవల గ్వాటెమాలాకు కమ్యూనిస్టు రాజ్యాలనుంచి 2000 టన్నుల ఆయుధాలు దిగుమతికావడంపై వివరాలను, గ్వాటెమాలలో కమ్యూనిజం వ్యాప్తిపై మెమొరాండంను అమెరికా ప్రభుత్వం, లాటిన్ అమెరికన్ విదేశాంగశాఖ కార్యాలయాలకు పంపినది

క్యూబాలో జాగ్రత్తలు

హవానా, జూన్ 8—క్యూబాలో నివసిస్తున్న రష్యను, కమ్యూనిస్టు రాజ్యాలకు చెందినవారందరి పూర్తి పోగట్టాను అందజేయవలసిందిగా దేశీయ శాఖామంత్రి సీనార్ రామెన్ హెర్మిడా నేడు ఉత్తరువులు జారీచేశాడు.

కమ్యూనిస్టు చర్యలలో పాల్గొనే విదేశీయులను బహిష్కరించడానికి ప్రభుత్వం ఇటీవలనే ఒక చట్టం చేసింది ఈ చట్టం వర్తించగల వారెవరైనా కలరేమో తెలుసుకొనడం కోసం రష్యను, కమ్యూనిస్టు రాజ్యాల పౌరుల విలాసం, వృత్తి మున్నగు వివరాలు తీసుకోబడుతున్నవట

బర్మాకు తపాలు

మద్రాసు జూన్ 8—ఎస్. ఎస్ జలదుర్గ నౌక ఈ జూన్ 14 వ తేదీ మద్రాసు నుండి బర్మాకు బయలు దేరుతున్నది జూన్ 12 వ తేదీ ఉదయం పది గంటల వరకు మద్రాసు నగరంలోని సబ్ పోస్టు ఆఫీసులలోను. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు జనరల్ పోస్టు ఆఫీసులోను పోస్టు చేయబడిన తపాలు అంతా ఇందులో పంపించబడగలదు.

అహమ్మదాబాద్, జూన్ 7— అహమ్మదాబాద్ జిల్లా స్కూలుబోర్డువారు ఈ ఏడాది నెలకొల్పనున్న తమ కొత్త ప్రాథమిక పాఠశాలలకు 65 మంది ఉపాధ్యాయులు కావాలని ప్రకటించగా 1000 మంది అభ్యర్థుల దగ్గర నుంచి దరఖాస్తులు వచ్చాయి.

దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ కార్మికుల దుస్థితి

విచారణ జరపాలని అంతర్జాతీయ కార్మిక సంస్థకు విజ్ఞప్తి

జెనీవా, జూన్ 8-దక్షిణాఫ్రికాలో ఆఫ్రికన్ కార్మికులపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై విచారణ జరపాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ మహాసభకు ఇంటర్నేషనల్ ఫ్రీ ట్రేడ్ యూనియన్స్ కన్‌ఫెడరేషన్ నేడు విజ్ఞప్తి చేసింది

ఆఫ్రికన్ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులను, సంఘాలలో చేరే స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వం నిరాకరించిందని కన్ఫెడరేషన్ దాఖలు చేసిన అర్జీలో పేర్కొనబడింది

ట్రేడ్ యూనియన్ సంస్థల, వాటిసభ్యుల హక్కులను కాపాడే విధంగా చట్టాలను సవరించవలసిందని దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి సూచించవలసిందిగా అంతర్జాతీయ కార్మిక సంస్థ కోరబడింది

ప్రపంచ సామరస్యం

సాధ్యమని కార్మికసంస్థ సభలో ప్రసంగాలు

జెనీవా, జూన్ 8—అంతర్జాతీయ కార్మిక సంస్థ సభిక దేశాల సాంఘిక వ్యవస్థలు భిన్నమైనప్పటికీ ఈ దేశాలు సామరస్యం నెరపుకొనడంసాధ్యమేనని నేడిక్కడ అంతర్జాతీయ కార్మికసంస్థ మహాసభ సమావేశాలు కొనసాగినప్పుడు రష్యన్ ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ నికొలాయ్ ఐవన్ విచ్ రాగోవ్‌స్కీ నొక్కి వక్కాణించాడు.

1953 లో సోవియెట్ ఫ్యాక్టరీలలోను, ఇతర సంస్థలలోను 470 లక్షలమంది కార్మికులు కలరని, జీవితావసర వస్తువుల ఉత్పత్తిని వృద్ధిచేసి తూర్పు పశ్చిమ రాజ్యాలమధ్య వాణిజ్యం వృద్ధి చెయ్యడానికి రష్యా ఇప్పుడు తలపెట్టిందని ఆయన వెల్లడించాడు

జపనీస్ ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ ఇచిరో నకయామా మాట్లాడుతూ, జపాన్‌లో మత్స్య పరిశ్రమప్రధానమైనదని, ఇటీవల అమెరికన్ పసిఫిక్ ప్రాంతంలో జరిపిన హైడ్రోజన్ బాంబు పాటవం పరీక్షలవల్ల మత్స్య పరిశ్రమకు చాలా హానికలిగిందని అన్నాడు జపాన్ ఆర్థిక వ్యవస్థ క్రమంగా అభివృద్ధి చెందుతున్నదన్న వార్తలు నిజంకావని ఆయన అన్నాడు

"కొత్త హైడ్రోజన్ బాంబును అందరికీ చూపాలి"

వాషింగ్టన్, జూన్ 8—కొత్తరకం హైడ్రోజన్ బాంబును రష్యాతో సహా అన్ని రాజ్యాల ప్రతినిధులకు చూపినట్లయితే హైడ్రోజన్ బాంబువల్ల కలుగగల మహోపద్రవం సువిదితమై యుద్ధనివారణకు మార్గమేర్పడగలదని అమెరికా పరమాణుశక్తి సంఘంలో సభ్యుడు మిస్టర్ థామస్ ముర్రే నేడు ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ సూచించాడు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ పర్యవేక్షణ

తీవ్ర విభేదాలు ఏర్పడినట్లు బిదో ప్రకటన

జెనీవా, జూన్ 8—

ఇండో-చైనాపై సమావేశం "శాంతిమార్గంగుండా కొంతవరకు" పురోగమించినప్పటికీ, ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య ఇప్పుడు అతి తీవ్రమైన విభేదాలు తలయెత్తినవని ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిదో నేడిక్కడ పేర్కొన్నాడు.

ఇండో-చైనా సమస్యా పరిష్కార కృషి సందర్భంగా నేడిక్కడ జరిగిన తొమ్మిది రాజ్యాల బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో ఏ రాజ్యాలకు సభ్యత్వం వుండాలనే విషయమై పాశ్చాత్యరాజ్యాలకు, కమ్యూనిస్టు రాజ్యాలకు మధ్య తీవ్రమైన అభిప్రాయభేదాలు వచ్చినవనీ, ఇండో-చైనా యుద్ధంలో పాల్గొంటున్న ఉభయపక్షాల సైనిక ప్రతినిధులమధ్య యుద్ధవిరమణ శ్రేణి నిర్ణయానికి సంబంధించి ఇక్కడ ప్రారంభమైన చర్చలు అతిమందంగా కొనసాగుతున్నవని ముష్యూర్ బిదో పేర్కొన్నాడు.

ఇండో-చైనాపై ఈ తొమ్మిది రాజ్యాలు ఇంతకుముందు 12 సార్లు రహస్య సమావేశాలు జరిపినపిదపనే ఈబహిరంగ సమావేశం ఏర్పాటుచేయబడింది.

యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో తటస్థరాజ్యాలకు సభ్యత్వం వుండాలనే కమ్యూనిస్టు సూచనపట్ల అభ్యంతరం తెల్పుతూ అట్టి సంఘానికి వీటో అధికారాలు వుండరాదని ముష్యూర్ బిదో పేర్కొన్నాడు

పర్యవేక్షణ సంఘం

ఉభయ పక్షాల ప్రతినిధులతోను కూడిన సంయుక్త యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘం అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు లోబడి పనిచేయాలని, మిస్టర్ మోలటాఫ్ సూచించినట్లు ఇండియా. పాకిస్తాన్, పోలెండ్, చెకోస్లోవాకియాలకు సభ్యత్వం వుండగల పర్యవేక్షణ సంఘం ఎవరికీ ఎట్టి హామీలు ఇవ్వజాలదనీ తెల్పుతూ ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఇంకా క్రిందివిధంగా వివరించాడు:

"అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ కాను ఏవైనా క్లిష్ట సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చినప్పుడు వాటిని ఒక ఉన్నతాధికార సంస్థకు పరిష్కారార్థం ప్రతిపాదించే ఏర్పాటు వుండడం అవసరం ఈ సమావేశంలో పాల్గొంటున్న రాజ్యాలే ఈ సంఘాలను నియమించాలని నా అభిప్రాయం. ఉన్నతాధికార సంఘం కూడా పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించలేకపోతే అవి ఈ సమావేశంలో సభ్యత్వం గల రాజ్యాలకు తిరిగి ప్రతిపాదించబడాలి.

"మేము ఎంతగా సామరస్య పూర్వకమైన దృక్పథంతో చర్చిస్తున్నప్పటికీ అతి ముఖ్యమైన అంశాలపై, ప్రధానంగా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘం నియామకంపై కమ్యూనిస్టులకు మాతో తీవ్రమైన అభిప్రాయభేదాలు రావడం మిక్కిలి శోచనీయమని చెప్పక తప్పదు.

"కాగా, హామీల సమస్యను ఇంకా ఈ సమావేశం పరిశీలించ నేలేదు, హామీలు యివ్వబడాలనే సూత్రం ఆమోదించబడింది-అంతే ఈ హామీలు వీటో అధికారాలద్వారా రద్దుచేయబడరాదని మాత్రం నేను గట్టిగా పట్టుపట్ట దల్చుకొన్నాను

"ఇండో-చైనా యుద్ధంలో పాల్గొంటున్న ఉభయపక్షాలకు అదనంగా సేనలుగాని, యుద్ధ సామగ్రిగాని చేరవేయబడకుండా తగు కట్టుదిట్టమైన చర్యలను తీసుకొనడమే అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ నిర్వహించవలసిన పని అని వియత్‌మిన్ ప్రతినిధులు వాదిస్తున్నారు కాని అది సరికాదు అదనపు సేనలు తీసుకురాబడకుండా చూడడం ఆ కమిషన్ నిర్వహించవలసిన విధులలో ఒకటి గాని, అది ఒక్కటే దాని విధికాదు.

"ఇండో - చైనాలో యుద్ధవిరమణ సాధనకు ఫ్రాన్సు మే 24 వ తేదీని ఏడు అంశాలతో కూడిన ప్రణాళికను, అటుపిమ్మట రష్యా అయిదు అంశాలతో కూడిన ప్రణాళికను ప్రతిపాదించాయి. ఈ రెండు ప్రణాళికలు ప్రాతిపదికగా ఈ సమావేశంలో చర్చలు ప్రారంభమైనాయి. ఇండో-చైనాలో యుద్ధవిరమణ జరగాలనే సూత్రాన్ని ఉభయ పక్షాలవారు కూడా పూర్తిగా ఆమోదించారు, అయితే, యుద్ధవిరమణ వియత్‌నామ్, లావోస్, కంబోడియాలలో ఏకకాలమందే జరగాలా అనే విషయమై అభిప్రాయభేదాలు ఏర్పడ్డాయి"

కంబోడియా ప్రణాళిక

వియత్‌నామ్, లావోస్, కంబోడియాలలో యుద్ధవిరమణ ఏకకాలమందే జరగాలని సూచిస్తూ కంబోడియన్ ప్రతినిధి వర్గం నేడు అందుకు సంబంధించి తాను రూపొందించిన ప్రణాళికను తొమ్మిదిరాజ్యాల సమావేశానికి సమర్పించింది

ఈ ప్రణాళికను సమర్పించడంద్వారాకంబోడియా ఒక మెట్టుక్రిందికి దిగి వచ్చినట్లే కాని కంబోడియన్ విదేశాంగమంత్రి ఈ మూడు రాష్ట్రాలలోను విడివిడిగా శాంతి సంధులు జరగాలని పట్టుపడుతున్నాడు

ఇండో-చైనా సమస్యపై నేడిక్కడ జరిగిన అయిదవ సర్వసభ్య సమావేశంలో కంబోడియన్ విదేశాంగ మంత్రి తన ప్రసంగం పూర్తిఅయిన పిమ్మట ఈ క్రింది నాలుగు అంశాలతోను కూడిన ప్రణాళికను సమర్పించాడు

ఆ అంశాలు ఇవి (1) కంబోడియా, లావోస్ వియత్‌నామ్‌లలో ఏకకాలముందే యుద్ధవిరమణజరగాలి (2)కంబోడియానుంచి వియత్‌మిన్ సేనలన్నీ పూర్తిగా ఉపసంహరించుకోబడి వియత్‌నామ్‌లో కేంద్రీకరించబడాలి. ప్రభుత్వ సైన్యానికి, పోలీసులకు

యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో ప్రాతినిధ్యం సమస్య

జెనీవా సభలో ప్రాక్పశ్చిమ రాజ్యాల వాద ప్రతివాదాలు

జెనీవా, జూన్ 8—ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో కమ్యూనిస్టు రాజ్యాలకు సభ్యత్వం వుండాలా, కూడదా అనే విషయమై నేడు జెనీవా సమావేశంలో రష్యాకు, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య తీవ్ర వాదోపవాదాలు చెలరేగాయి.

ఈ యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో కొలంబో రాజ్యాలు అయిదింటికి (ఇండియా, పాకిస్తాన్, లంక, బర్మా, ఇండొనేసియాలు) మాత్రమే సభ్యత్వం వుండాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంథొనీ ఈడెన్ నేడు అధికార రీత్యా ప్రతిపాదించాడు

అయితే, సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాఫ్ ఈ సంఘంలో పోలెండ్ చెకోస్లోవాకియా, ఇండియా, పాకిస్తాన్‌లకు నాలుగింటికి ప్రాతినిధ్యం వుండాలని పునరుద్ఘాటించాడు

యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో నిష్పాక్షికంగా వ్యవహరించే దేశాలకు మాత్రమే సభ్యత్వ మివ్వబడాలని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ బెడెల్‌స్మిత్ నేడు స్పష్టం చేశాడు.

మిస్టర్ మోలటాఫ్ సూచించిన దేశాలకు సభ్యత్వంతో స్థాపించబడే పర్యవేక్షణ సంఘం "ఎవరికీ ఎట్టి హామీలను యివ్వలేదు" దని ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిదో హెచ్చరించాడు.

ఇండో-చైనా సమస్యపై నేడు తిరిగి బహిరంగంగా జరిగిన తొమ్మిది రాజ్యాల సర్వసభ్య సమావేశంలో ఆయా రాజ్యాల విదేశాంగ మంత్రులు పైవిధంగా తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు గత మూడు వారాలుగా ఈ సమస్యపై రహస్య సమావేశాలు జరుగుతున్న సంగతి పాఠకులకు విదితమే

నేటి సమావేశంలో చర్చలు దాదాపు అయిదు గంటలసేపు కొనసాగాయి క్రిందటి ఏప్రిల్ 26 వ తేదీని జెనీవాలో దూర ప్రాచ్య సమస్యలపై సమావేశాలు ప్రారంభమైన పిమ్మట ఒకేనాటి సమావేశంలో ఇంతసేపు చర్చలు ఎన్నడూ జరిగి వుండలేదు

ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో అయిదు కొలంబో రాజ్యాలకు" సభ్యత్వం వుండాలని ప్రతిపాదిస్తూ మిస్టర్ ఈడెన్, ఆ సంఘం మెజారిటీ నిర్ణయం ప్రకారం వ్యవహరించే మాట వుంటే దాని చర్యలలో ప్రతిష్టంభన ఏర్పడే ప్రమాదం వుండబోదని స్పష్టం చేశాడు.

మోలటాఫ్ ఆరోపణ

అమెరికా విధానాలను అతి నిశితంగా విమర్శిస్తూ సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ మోలటాఫ్ ఇలా అన్నాడు:

"కొన్ని దేశాలలోని దురాక్రమణ వర్గాలవారు జెనీవా సమావేశం జయప్రదమైపోతుందేమోనని భయపడుతున్నారు కాగా, ఏడేళ్లగా కొనసాగుతున్న ఇండో-చైనా యుద్ధానికి స్వస్తి చెప్పడం పూర్తిగా అసాధ్యమని నిరూపించడానికి కొన్ని ప్రతినిధి వర్గాలవారు ప్రయత్నిస్తున్నారు కూడా.

"యుద్ధాన్ని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరింప జేయడమే ఇట్టి వైఖరిని అనుసరించడంలో వారి ప్రధానోద్దేశమని నేను వేరే చెప్ప నవసరం లేదు తనకు, ఇండో-చైనాకు మధ్యగల సరిహద్దు పర్యవేక్షణకు మిత్రరాజ్య సమితి పరిశీలకులు పంపబడాలంటూ ఇటీవల థాయ్‌లెండ్ చేసిన విజ్ఞప్తి ఆంతర్యం, ఇండో-చైనా అంతరంగిక వ్యవహారాలలో అమెరికా జోక్యం కలిగించుకోడానికి ఒక సాకును వెదకి పెట్టడం తప్ప వేరేమీ కాదు"

పిమ్మట వియత్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్ వాన్ డాంగ్ సోవియెట్ విదేశాంగ మంత్రిని బలపరుస్తూ, ఇండో-చైనాకు, తనకు మధ్య సరిహద్దుకు సమితి పర్యవేక్షకులను పంపవలసిందిగా థాయ్‌లెండ్ అమెరికా ప్రేరేపణతోనే విజ్ఞప్తి చేసిందనీ, ఇండో-చైనా యుద్ధంలో అమెరికా జోక్యం ద్వారా ఈ యుద్ధాన్ని ప్రపంచ యుద్ధంగా మార్చడానికి పాశ్చాత్య రాజ్యాలు ప్రయత్నిస్తున్నవనీ ఆరోపించాడు.

నేటి సమావేశానికి ఆధ్యక్షత వహించిన మిస్టర్ ఈడెన్, మిస్టర్ మోలటాఫ్ సూచించినట్లు పర్యవేక్షణ సంఘంలో రెండు కమ్యూనిస్టు రాజ్యాలకు, మరి రెండు నాన్-కమ్యూనిస్టు రాజ్యాలకు సభ్యత్వం వుండడం వల్ల ఏదైనా విషయంపై అది నిర్ణయం చేయడంలో ప్రతిష్టంభన ఏర్పడగల ప్రమాదం కలదని స్పష్టం చేశాడు.

శ్రీ మీనన్ సంభాషణలు

ఈలోగా, మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె కృష్ణమీనన్ వివిధ ప్రతినిధివర్గాల నాయకులను ప్రయివేటుగా కలుసుకొని ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి గల అవకాశాలను గురించి వారితో చర్చలు కొనసాగిస్తున్నారు.

నేడు ఆయన లావోస్ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి అయిన మిస్టర్ ఫాయ్ సేనాని కొనేను కలుసుకుని సంభాషణలు జరిపారు గత 15 రోజులలో వీరు ఉభయులు చర్చలు జరపడం ఇది రెండవసారి

జెనీవాకు ఈడెన్ పునరాగమనం

బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంథోనీ ఈడెన్ క్రిందటి వారాంతంలో లండన్‌లో తన ప్రభుత్వంతో సంప్రతింపులు పూర్తి చేసుకొని నేడు విమానంలో ఇక్కడకు తిరిగివచ్చాడు.

ఇండో చైనాలో యుద్ధవిరమణకు, దానికి భంగం కలగకుండా పర్యవేక్షణకు తగు చర్యలపై జెనీవా సమావేశంలో ముందు అంగీకారం కుదరాలని మిస్టర్ ఈడెన్ లండన్ నుంచి బయలుదేరినప్పుడు పత్రికా విలేకరులతో అన్నాడు

లంక భారతీయుల సమస్య

ఢిల్లీ ఇంకా మద్రాసుతో సంప్రతించలేదట

మద్రాసు, జూన్ 8—లంక పౌరసత్వం నిరాకరించబడిన భారతీయ సంతతి వారిపై లంక ప్రభుత్వం తీసుకొనదలచిన చర్యలు, వాటి ఫలితాలు గురించి ఇండియా ప్రభుత్వం ఇంకా తమతో సమాలోచించలేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజనాడార్ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు

లంక భారతీయులపై మద్రాసు అసెంబ్లీ ఇటీవల ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి అందజేశామని ఆయన ఈ సందర్భంలో తెలియచేశారు. దానిపై ఢిల్లీ సమాధానం వచ్చిందా?అని ప్రశ్నించగా అటువంటి సమస్యలు ఇండియా ప్రభుత్వమే ఆలోచించవలసి వున్నందున వాటిపై సమాధానా లిచ్చే ఆధారం లేదని తెలియపరిచారు.

లంకలో మాతృభాషలో విద్యాబోధ

కొలంబో, జూన్ 7— సింహళం లోని సీనియర్ సెకండరీ స్కూల్సులో మాతృభాషలోనే విద్యాబోధనను వెంటనే అమలువరచడం వ్యతిరేకిస్తూ అఖిలసింహళ ఉపాధ్యాయ సంఘం తీర్మానించింది. మాతృభాషలో విద్య గరపడం లక్ష్యమైతే తమ కభ్యంతరంలేదని, జాతీయ భాషలు, ముఖ్యంగా సింహళీస్ ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించకలిగినంతగా ఇంకా వృద్ధిపొందలేదని వారు పేర్కొన్నారు

లంకలోని చాలా స్కూళ్లలో ఇప్పటికీ ఇంగ్లీషులోనే విద్యాబోధ జరుగుతున్నది కొన్ని స్కూళ్లలో మాత్రం మాతృభాషలో కూడా విద్యాబోధనకు సదుపాయాలు వున్నవి.

మిస్టర్ ఇసార్

కొలంబో, జూన్ 7—లంకలో ఇండియా డిప్యూటీ హై కమిషనర్‌గా నియమించబడిన మిస్టర్ ఆర్. ఎఫ్ ఇసార్ మద్రాసు నుంచి నేడు ఇక్కడకు వచ్చారు.

బెల్‌గ్రేడ్, జూన్ 7—యూగోస్లావియా మాజీ నాయకుడు మిలోవాన్ డుయిలాస్ అనుయాయులలో ప్రప్రముఖుడైన దూనన్ దొమినిక్ తన నియోజకవర్గం ప్రజల విశ్వాసం పోగొట్టు కొన్నందువల్ల పార్లమెంటులో తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చినట్లు ఇక్కడి ఒక వార్తా సంస్థ ప్రకటించింది.

ఇంకొక అనుయాయుడు కోట్‌పార్టీ కేంద్ర సంఘం మాజీ సభ్యుడు అయిన గుస్త స్ట్రిల్యేన్ కేంద్ర కమిటీలో తీవ్ర వాదోపవాదాలు చేసి ఆవెను వెంటనే ఆత్మహత్య చేసుకొన్నాడు.

ఇక డుయిలాస్ సానుభూతి పరులలో ప్రముఖుడు ఒక్కడే మిగిలి వున్నాడు. ఆయన డెడిఎర్ టిటన్. ఈయన ఈమధ్య పెద్దగా చెప్పదగిన కార్యక్రమాలలో పాల్గొన్నట్టు కన్పించదు

త్వరగా నురగను తెచ్చు సన్‌లైట్ బాద కుండ తెల్లగాను మరియు ప్రకాశవంతముగాను ఉతుకును

నేను అదృష్టవంతుడను ఎందుకనగా నా భార్య సన్‌లైట్ సబ్బుతో నా బట్టలను ఉతికి రక్షించును. సన్‌లైట్ యొక్క చాల, ఎక్కువైనటువంటియు, త్వరగా పనిచేయు నటువంటియునైన నురగ మలినమునంతటిని బట్టలను బాధకుండ పోగొట్టును. ఈ విధముగా నా బట్టలు చాల కాలముండును. అందువలన నా ఖర్చు తగ్గును.

మీరు సన్‌లైట్ సబ్బుతో బట్టలను సులభముగా ఉతుకుటచే మీకు ఎక్కువ తీరిక ఉంటుంది సన్‌లైట్ యొక్క చురుకైన నురగ మలినమును బయటికి తరిమివేసి రంగు బట్టలను మిక్కిలి ప్రకాశవంతముగా చేయును.



S. 220-X52 TE

ఇండియాలో తయారుచేయబడినది.

విశాలాంధ్ర స్థాపనకు తెలంగాణా కాంగ్రెస్ వ్యతిరేకత

2 తెలుగు రాష్ట్రాలు నెలకొనాలని తీర్మానం

44 మంది మాత్రమే పాల్గొన్న సభ తీర్మానం

చెల్లదని విశాలాంధ్ర వాదుల వ్యాఖ్య

["ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి] సికిందరాబాద్, జూన్ 8— హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోని తెలంగాణా ప్రతినిధులు నేడిచ్చట సమావేశమై, హైదరాబాద్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసే పక్షంలో రెండు తెలుగు భాషా రాష్ట్రాలు నెలకొల్పాలని తీర్మానించారు.

సరఫరా శాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రతిపాదించిన ఈ తీర్మానానికి 31 మంది అనుకూలంగా వోటు చేయగా, 13 మంది వ్యతిరేకించారు. సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ మల్లప్ప కొల్లూరు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ రాష్ట్ర విచ్ఛిత్తి, తర్వాత తెలంగాణాను, ఆంధ్రరాష్ట్రాన్ని కలిపి విశాలాంధ్రను నెలకొల్పాలని మాజీ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు ప్రతిపాదించిన తీర్మానం 18 వోట్ల మెజారిటీతో వోడిపోయింది. ప్రతికూలంగా 31 వోట్లు, అనుకూలంగా 18 వోట్లు వచ్చాయి.

ఈ వార్తను "ఆంధ్రప్రభ" కాజావార్తలో విన్న వెంటనే ప్రకటించడం పాఠకులకు విదితమే. దాని వివరాలు నేడు తెలుస్తున్నవి.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోని తెలంగాణా ప్రతినిధులు మొత్తం 107 లోను 44 మంది మాత్రమే నేటి సమావేశానికి హాజరయ్యారు గనుక, విశాలాంధ్ర అభిమానులూ, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర నిర్మాణాన్ని విమర్శించే వారూ నేడు జరిగిన తీర్మానం చెల్లదంటున్నారు. తక్కిన ప్రతినిధులు నేటి సమావేశంలో పాల్గొనకపోవడానికి కారణం కేవలం ఉపేక్షేనని పరిశీలకులు అంటున్నారు.

రాష్ట్రాల పునర్నిర్మాణం, ప్రధానంగా పునర్నిర్మాణం చేయబడే రాష్ట్రాల రక్షణ, పరిపాలనా సౌలభ్యం, ఆర్థిక స్తోమత, ఆర్థిక పురోభివృద్ధి, యావద్దేశరక్షణ పురోభివృద్ధి దృష్ట్యా జరగాలని, ఈ రాష్ట్ర పరిహద్దుల నిర్మాణం సూచించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపసంఘాన్ని నియమించాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానంలో తెలుపబడింది.

రాజ్యసభ సభ్యుడు శ్రీ బి. వి. గురుమూర్తిగారు ప్రసంగిస్తూ, తగినంత అభివృద్ధి పొందని తెలంగాణా ప్రజలకు కొన్ని రక్షణలతో ఒకే తెలుగురాష్ట్రం నెలకొల్పాలన్నారు.

రాష్ట్ర విద్యాశాఖా ఉపమంత్రి శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారు రెండు తెలుగు రాష్ట్రాలు నిర్మించబడాలనే తీర్మానాన్ని బలపరుస్తూ, విశేషంగా అభివృద్ధి అయిన తెలుగు ప్రాంతాలు ఎంతో అభివృద్ధి అవసరమైన తెలంగాణావంటి వెనుకబడిన ప్రాంతాన్ని కబళించివేసే ఇబ్బందికి పాల్పడరాదన్నారు.

హైదరాబాద్ డిప్యూటీమేయర్ మిస్టర్ అహమ్మద్ అలీఖాన్ విశాలాంధ్ర నిర్మాణాన్ని సమర్థించారు కాని, షాజహాబేగం (ఎం. ఎల్. ఏ) విశాలాంధ్రవల్ల హైదరాబాదీకు ఏవిధంగానూ లాభంలేదని వాదించారు.

యావదాంధ్ర ప్రజలకు శ్రేయస్సు చేకూర్చడానికి ఏకరాష్ట్ర నిర్మాణ మొక్కటే మార్గమని మాజీమంత్రి శ్రీ బసవరాజుగారు వాదించారు.

డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రసంగిస్తూ, ఒకే భాషగల ప్రాంతాలలో ఒకే రాష్ట్రం నెలకొల్పాలని కాంగ్రెస్ ఎప్పుడూ అనలేదని. పెద్ద రాష్ట్రాలు నెలకొల్పడంవల్ల దేశానికి హితకరం కాదని అన్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో కమిషన్ రాష్ట్రం నెలకొల్పాలని శ్రీ కోదాటి నారాయణరావుగారు, రెండు తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన వివరాలు తెలంగాణా కాంగ్రెస్ ప్రతినిధుల సమావేశానికి అందజేయాలని శ్రీ శేఖరయ్యగారు డాక్టర్ చెన్నారెడ్డిగారి తీర్మానానికి ప్రతిపాదించిన సవరణలు రెండూ ఉపసంహరించుకోబడ్డాయి.

కన్నడుల నిర్ణయం

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోని కన్నడ ప్రతినిధులు నేడు సమావేశమై, సంయుక్త కర్నాటకం నెలకొనే పక్షంలో నిజాం కన్నడ ప్రాంతాలు దానిలో లీనం కావడానికి అంగీకరిస్తూ, ఎటూ మొగ్గని తీర్మానం చేసింది ఆ రాష్ట్రంలో హైదరాబాద్ ప్రజలకు తగినన్ని రక్షణలు కల్పించాలని కోరబడింది. రెండు కన్నడ రాష్ట్రాలు నెలకొనే పక్షంలో నిజాం కన్నడులు ఆ రెండిటిలో ఏదో ఒక దానిలోచేరే స్వాతంత్ర్యమివ్వాలని తీర్మానంలో సూచించబడింది.

ఇటీవల వర్ధనిలో సమావేశమైన నిజాం కాంగ్రెస్ మహారాష్ట్ర ప్రతినిధులు బొంబాయి రాజధానిగా నెలకొనే సంయుక్త మహారాష్ట్రంలో నిజాం, మరాఠీ ప్రాంతాలను చేర్చాలని తీర్మానించారు

హైదరాబాద్ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఇదివరకే ఫజల్ ఆలీ కమిషన్‌కు నివేదిక అందజేసింది ఆయా భాషా ప్రాంతాల భవిష్యత్తును గురించి నిర్ణయించడం ఆ ప్రాంతాల ప్రతినిధులకు వదిలివేయబడింది ఈ ప్రతినిధుల నిర్ణయాలను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలించి ఫజల్ ఆలీ కమిషన్‌కు మరొక నివేదికను అందజేస్తుంది

బహిష్టు

ఏ కారణం వలన యైనా బహిష్టు కాకుండా నిలిచిపోయినా "చుంబకే శేతని" ని ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా, సులభంగా బహిష్టు అవుతుంది. అమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టు (గ్యారంటీ) ఇస్తాము గర్భాన్ని మొంటు విడదీస్తుంది, గ్యారంటీడ్ రు. 6-0-0. "ధంధేల్-నబ" మీ ఇష్టానుసారం సంతానం నిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది నిరపాయమైనది, శాశ్వతగుణ మిస్తుంది. రు. 6-0-0 లు. శాశ్వాలిక గుణమిస్తుంది రు. 3-0-0 లు. వి.పి. ఖర్చు రు. 1/- ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, దుండగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పోగొట్టుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే చాలును. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0. ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయుడు:

Kaviraj C. KABYATIRTHA,
70, Cornwallis Street, Calcutta-6.
Stockists:- Milton & Miller,
157, Broadway, Madras.

ఏకైక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం ఆవశ్యకత

తెలుగు ప్రతినిధులందరినీ సమావేశపరచాలని సూచన

హైదరాబాద్, జూన్ 8—దేశంలోని తెలుగు ప్రాంతాల భవిష్యత్తును నిర్ణయించడం కోసం తెలుగుప్రాంతాల ప్రతినిధులందరినీ సమావేశపరచాలని కోరుతూ మాజీమంత్రి శ్రీ వల్లూరి బసవరాజు, శ్రీ పాగ పుల్లారెడ్డి, మరి పదకొండుమంది ప్రముఖ తెలంగాణా కాంగ్రెసువారు హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. వి. రంగారెడ్డిగారికి సమష్టిగా ఒక లేఖ పంపారు

ఈ పదముగ్గురూ నేడు తెలంగాణా కాంగ్రెస్ డెలిగేట్ల సమావేశంలో ఒకే తెలుగు రాష్ట్రానికి అనుకూలంగాను, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రానికి ప్రతికూలంగాను వోటు చేసినవారు.

31 మంది డెలిగేట్లు రెండు తెలుగు రాష్ట్రాలు కావాలని చేసిన తీర్మానం తెలుగు ప్రజా ప్రతినిధులందరి అంగీకారంగా భావించడానికి అవకాశంలేదని, ఈనాటి అతి ముఖ్యమైన నిర్ణయాల విషయంలో మెజారిటీ, మైనారిటీ అభిప్రాయాలనే కటుకుల దృష్టితో చూడరాదని, తెలుగు భాషా ప్రాంతాల ప్రతినిధులందరూ నిర్ణయించవలసిందేగాని, తెలంగాణ మాత్రమే చేయజాలదని వారా లేఖలో తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్ని తెలుగు ప్రాంతాల ప్రతినిధులను విస్తృతంగా సమావేశపరచి దాని నిర్ణయాలను ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలనకు పంపాలని వారు కోరారు.

వ్యవసాయ సంస్కరణ

ఏ. ఐ. సి. సి. నిర్ణయంకోసం మద్రాసు ప్రభుత్వం ఎదురు చూస్తున్నదట

మద్రాసు, జూన్ 8—మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన భూమి సంస్కరణల బిల్లు రూపవ్యవహారాదులకు వచ్చే సమావేశంలో ఈ సమస్యపై అఖిలభారత కాంగ్రెసు కమిటీ తీసుకొనబోయే నిర్ణయం తెలిసిన తర్వాతనే తుదిరూపం ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజనాడార్ గారు నేడు సెక్రటేరియట్ వద్ద పత్రికా విలేకరులు జరిపిన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

ఆగస్టులో జరుపబడనున్న రాష్ట్ర శాసనసభ సమావేశంలో ఆ బిల్లు ప్రవేశపెట్టబడకపోవచ్చునని ఆయన సూచించారు.

వ్యక్తిగతంగా తాను కోరేది ఒక సమగ్రమైన భూసంస్కరణయే కాని ఆ విధానంలో ఏదో ఒక చిన్న మార్పు కాదని, కొన్ని విషయాలను ముందు చూసుకొని తర్వాత మరి కొన్ని విషయాలను పరిశీలిస్తారో ఏమో ఇంకా ఈ విషయంపై అఖిలభారత కాంగ్రెసు కమిటీవారి నిర్ణయం ఎలా వుంటుందో తనకు తెలియదని, ఏదైనా, బిల్లు తుది స్వరూపం ఆ కమిటీ తీర్మానంపై చాలవరకు ఆధారపడి వుంటుందని శ్రీ నాడార్ గారు తెలిపారు.

ప్రాథమిక విద్యావిధానాన్ని పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలన్న విషయం త్వరలో పరిశీలింపబడుతుందని ఆయన అన్నారు. ఆగస్టులో అసెంబ్లీ సమావేశం జరపాలని ప్రస్తుతానికి నిర్ణయించబడిందని కూడా శ్రీ నాడార్ తెలిపారు.

త్రిపురలోని కస్టమ్స్ శాఖకు చెందిన ప్రివెంటివ్ ఉద్యోగులు శింగార్ బిల్ విమానాశ్రయంలో కలకత్తా వెళ్ళడానికి ఎక్కిన వైమానికుని వద్ద 80 తులాల బంగారాన్ని, 187 తులాల వెండిని పట్టుకున్నారు.

గ్రామసీమల రోడ్ల అభివృద్ధిపట్ల శ్రద్ధ

అవసరమని బెంగుళూరు సభలో డిప్యూటీ మంత్రి శ్రీ అలగేశన్ అభ్యర్థన

బెంగుళూరు, జూన్ 8—నేడిక్కడ ప్రారంభమైన రోడ్ల అభివృద్ధి మహాసభకు అధ్యక్షతవహించిన కేంద్రప్రభుత్వం రవాణా శాఖ డిప్యూటీమంత్రి శ్రీ అలగేశన్ ప్రసంగిస్తూ, అభివృద్ధి ప్రణాళికల కార్యక్రమం అసంతృప్తికరంగా జరక్కపోయినా, పరిస్థితిని జాగ్రతగా సమీక్షించి, పంచవర్ష ప్రణాళిక లక్ష్యపూర్తికి తగినచర్యలు తీసుకోవలసిన అవసరం వున్నదని అన్నారు.

రాష్ట్ర ప్రణాళికలను ఆయన ప్రస్తావించి, కొన్ని రాష్ట్రాలు గడువుకన్న ముందుగానే తమ కార్యక్రమాన్ని సమాప్తిచేయగా, మరి కొన్ని రాష్ట్రాలు వెనుకబడివున్నవని అన్నారు.

రెండు రోజులపాటు జరిగే ఈ మహాసభకు 40 మందికిపైగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇంజనీర్లు హాజరయ్యారు. 128 కోట్ల రూపాయల పెట్టుబడితో కొన్ని సంవత్సరాల క్రితం ప్రారంభించిన ఐదేళ్ళ రోడ్ల అభివృద్ధి ప్రణాళికను గురించి సమీక్షిస్తారు, రవాణాలో జరుగుతున్న చిక్కులను, వాటిని తొలగించి, ప్రణాళిక కార్యక్రమం కొనసాగించడంలో పరస్పర సహాయాన్ని గురించి చర్చించబడుతాయి.

శ్రీ అలగేశన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :—

"పంచవర్ష ప్రణాళిక మూడు సంవత్సరాలలోను-1953-54 ఆఖరువరకు 300 మైళ్ళ కొత్త రోడ్లు వేయబడ్డాయి. 20 పెద్ద వంతెనలు వేయబడ్డాయి 2,100 మైళ్ళ రోడ్లు అభివృద్ధి చేయబడ్డాయి.

"ఇంతవరకు ఖర్చు చేయగా మిగిలిన డబ్బును వ్యయం చేసే విషయం కూడా నేడు చర్చించవలసి వుంది. గ్రామసీమలలో రోడ్ల అభివృద్ధిని గురించి చర్చించాలి, దీనికోసం 1953-54 నుంచి ప్రారంభమయ్యే మూడు సంవత్సరాలకు కేంద్ర ప్రభుత్వం 60 లక్షల రూపాయలు కేటాయించింది.

"ఇది కేంద్రప్రభుత్వం చేసే సహాయంలో మూడోవంతు. గ్రామీణులు ఈ ప్రణాళికకు మూడోవంతు, రాష్ట్రప్రభుత్వాలు మూడోవంతు చెల్లించవలసి వుంటుంది. ఈ ప్రణాళిక పట్ల విశేషంగా శ్రద్ధ చూపబడినట్లు కనిపించదు"

రేడియో

(జూన్ 11, శుక్రవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె, 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె, 1-30 మద్రాసు ఏ వలె; 1-40 (హిం. తె. వా); 2-0 మద్రాసు బి వలె; 2-15 మహాభారత్ — ప్రసంగం (హిం), (మద్రాసునుండి రిలే): 4-0(రి); సాయంత్రం 5-30 కోసూరు నాగభూషణం (వా); 6-0 సంగీతశిక్షణ, 6-15 ప్రాంతీయవార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-రంగులరాట్నం (పిల్లలకు), 7-30 తెలియని లోటులు: నాటిక — రచన: ఎస్. ఆర్. వంది; 7-45 కూచిపూడి నాట్య సాంప్రదాయము — ప్రసంగం, తాండవకృష్ణ; 8-0 కర్లపాలెం చంద్రమౌళి (గా); 8-30 అల్లూ సత్యవతి (వ); 9-0 (ఆం. వా); 9-15 వాద్యబృందం; 9-30 ప్రసార సమాప్తి

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 కె వి. జానకి; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 తంజావూర్ ఎన్ గోపాలకృష్ణయ్యర్ (గా); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 మహాభారత్ —ప్రసంగం (హిం), గోవింద్ అవస్తే; 4-30 (రి), సాయంత్రం 5-30 అలమేలూ పట్టాభిరామన్ (గా); 6-0 (ఆం. వా) — స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 ఎస్. నరసింహులు: 7-0 (స్టూ, రి); 7-30 (రి); 7-45 పి ఎస్ వేదాచలం (గా), తిరుచ్చి బాలసుబ్రరాయులు (వ), పాలఘాట్ కె కుంజుమణి (మృ); 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 విలయ విద్వాంసుడు (వ); 4-0 ఎస్. పి. కృష్ణమాచారి (వ); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ. రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-30 యు. ఆర్. జీవరత్నం-(ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి సహా); 9-50 (స్టూ. రి); 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 ఎ. ఆర్ వెంకటరామన్ (గా); 7-45 ఎస్. సి. వర్మార్ (గీ); 8-0 (ఆం హిం వా); 8-30 సుశీలా నంజుండయ్య (భయాల్ దేశోడి); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 సుశీలా నంజుండయ్య (భయాలీ మధువంతి); 5-45 ఎఫ్ వీ. వర్మార్ (గీ. ఘ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ — జానపద సాహిత్యంలో జీవితం: పండుగలు—(వ), పల్లెపాటలు; జి. కృష్ణమూర్తి: 7-0 (తె వా); 7-15 గ్రామసీమ—పల్లెల్లో పండుగలు: వాక్చిత్రము, పల్లెపాట: ఎల్లయ్య పల్లెపాటలు; విశేషాలు; వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు; 8-0 నాటకము: ప్రాక్పశ్చిమముల విభిన్న దృక్పథము, ప్రసంగం: 8-15 జి కృష్ణమూర్తి (గీ); 8-30 పి. భువనేశ్వరి (గా); 9-0 (ఆం. ఉ వా); 9-30 మహమ్మద్‌ఖాన్ (తబ్లా); 9-45 సుశీలా నంజుండయ్య (భయాల్ దర్బారీకాన్ర); 10-15 మహమ్మద్‌ఖాన్ (తబ్లా); 10-30 ప్రసారసమాప్తి



సింధియా
మద్రాసు — రంగూన్ సర్వీస్
ఎస్. ఎస్. "జలదుర్గ"



పై స్టీమరు ప్రయాణీకులతో మద్రాసు నుండి రంగూనుకు 14-6-54 న బయలుదేరనున్నది స్టీమరులో ఎక్కుట 14-6-1954 సౌత్ క్వే నెం. 2 వద్ద మధ్యాహ్నం 2 గంటలకు.
మిగతవివరాలకు దిగువవారిని కలుసుకొనండి

ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు.1 టెలిఫోన్: నెం. 4972/3
డెక్ ప్యాసింజర్ బ్రోకర్లు: Telegram: "JALANATH"
ఓ. ఎస్. సతక్ తంబి మొరికార్ అండ్ కో.,
25, ఎర్రబాలుచెట్టి వీధి, జి. టి. మద్రాసు
Telegrams: "PEACE" Telephone: No 4728

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగు ఏజెంట్లు:
ది సింధియా స్టీం నావిగేషన్ కం॥ లి॥
మద్రాసు-నాగపట్టణం-మలయా
S. S. "జలగోపాల్"



మద్రాస్ నుండి 24-6-54 నాగపట్టణం నుండి 25-6-1954 బయలుదేరును. సెలూన్ వసతి పూర్తిగా బుకింగ్ అయినది. సరాసరి కంపెనీ ఏజంట్లవద్ద ఖర్చులేని ప్యాసేజీ టిక్కెట్లు తీసుకొనవచ్చును.
ఖర్చులేని ప్రయాణీకులకు ఈ స్టీమరులో పరిమితమైన సంఖ్యలో బంకులు అమర్చబడినవి దాక్టీల వివరాలు వగైరా ఏజంట్లనుండి తెలిసికొనవచ్చును.
బియ్యంగు, పోర్టు స్వెట్టెన్‌హాం, సింగపూరులకు సరుకులు అంగీకరింపబడును.
మిగిలిన వివరములకు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ,
41. లింగిచెట్టి వీధి, మద్రాసు-1 — పండగ శాలై, నాగపట్టణం.
టెలిఫోన్ నెం. 4972/3. — టెలిఫోన్: నెం. 72.
Telegrams: EASTSHIPCO — Telegrams: EASTSHIPCO

కొమ్మమూరు కాల్వకు గ్రామస్థుల స్వయంకృషితో నిర్మించిన వంతెన

—ఆచార్య రంగాచే ప్రారంభోత్సవం

పొన్నూరు, జూన్ 8—ఇచ్చటికి రెండు మైళ్ళ దూరంలో వున్న వల్లభరావుపాలెం గ్రామంవద్ద కొమ్మమూరు కెనాల్‌కు నిర్మించబడిన వంతెనకు నిన్న సాయంకాలం భారత కృషిక్ లోక్‌పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగాగారు ప్రారంభోత్సవం చేశారు.

ప్రతిదినం వల్లభరావుపాలెంనుంచి పొన్నూరుకు ప్రజ కృషికి రావలసిన అగత్యం వున్నది. బహుకాలంనుంచి కొమ్మమూరు కాల్వ రహదారిని విడదీస్తున్నందువలన ప్రజలు యిబ్బంది పడుతున్నారు. వర్షకాలంలో ముఖ్యంగా ఈ కాల్వను 'సంగడి' సహాయంతో ప్రజలు దాటుతున్నప్పటికి బళ్ళకు, పశువులకు ఇబ్బందిగా వున్నది. కాల్వను వల్లభరావుపాలెం అనుకొని వున్నది గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేజెండ్ల బాపయ్య చౌదరిగారు ప్రజల సహాయ సహకారాలతో, ప్రజల సమష్టి ధన సహాయంతో ఈ వంతెనను నిర్మించగలిగారు వంతెన నిర్మాణానికి రు 54 వేల రూపాయలు ఖర్చు అయింది. సగం డబ్బు ప్రభుత్వం ఇస్తానని వాగ్దానం చేసినట్లు, రు 6,500 లు మాత్ర మిచ్చినట్లు, మిగిలిన సొమ్ము త్వరలో యివ్వనున్నట్లు సభలో పంచాయతీ అధ్యక్షుడు తన నివేదికలో తెలియజేశారు.

ధనికులు, పేదలు అనే వివక్షత లేకుండా గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబంవారు వంతెన నిర్మాణానికి విరాళమిచ్చారు ప్రజలు సమష్టిగా కాయకష్టం చేసి ఈ వంతెన నిర్మించారు.

ప్రారంభోత్సవం చెయ్యడానికి ఆచార్య రంగాగారు వంతెన సమీపానికి రాగానే గ్రామ ప్రజలుఆయనను ఆహ్వానించి, పూలమాలవేసి ప్రారంభోత్సవం చెయ్యవలసినదిగా కోరారు జయజయధ్వానాల మధ్య రంగాగారు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆరు జతల ఎడ్ల బండిమీద బ్యాండు వాయిద్యాలతో రంగాగారిని, బాపయ్యగారిని వూరేగిస్తూ లైబ్రరీ వద్దకు తీసుకువచ్చారు.

అచ్చట బహిరంగసభ జరిగింది హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల నూతన భవనానికి ఆచార్య రంగాగారు ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరుజిల్లా లోక్‌పార్టీ కార్యదర్శి శ్రీ గోవాడ వరంధామయ్య చౌదరిగారు సభకు అధ్యక్షత వహించారు.

జిల్లాబోర్డు కార్యదర్శి శ్రీ జాస్తి రామకోటయ్య డివిజనల్ ఇంజనీర్ శ్రీ రామకృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ ఆఫీసర్ శ్రీ రాజారావు, డిప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ వాహబ్ సాహెబ్, అసిస్టెంటు ఇంజనీర్, వలుపేరు వున్నత అధికారులు, అనధికారులు సభకు వచ్చారు.

వల్లభరావుపాలెం గ్రామపంచాయతీ తరపున ఆచార్య రంగాగారికి శ్రీ కె యర్ సింహాగారు స్వాగతపత్రం సమర్పించారు పంచాయతీ అధ్యక్షుని నివేదికను, పంచాయతీవారి నివేదికను శ్రీ సింహాగారు చదివారు శ్రీ బాపయ్యచౌదరిగారి మీద కొండవీటి వెంకటకవిగారు రచించిన పద్య కుసుమాంజలిని శ్రీ బండారు మోహనరావుగారు చదివి బాపయ్యగారికి సమర్పించారు

ఈ వంతెనకు "బాపయ్య పంచాయతీ వంతెన" అని నామకరణం చేయబడినది.

ఆచార్య రంగాగారు తమ వుపన్యాసంలో ఇలా చెప్పారు:—

"ధవళాలకు, సినిమాలకు, గవర్నర్ల పేర్లు మంత్రుల పేర్లు, పెట్టబడుతున్నవి కాని, గ్రామస్థుల పేర్లు పెట్టడం లేదు మీ బాపయ్యగారికి ఉన్నత విద్య లేదు ఆయన పట్టణాలలో నివసించడం లేదు. అయినప్పటికీ ఆయన గ్రామస్థుల సహకారంతో సమష్టిగా ఈ పని సాధించడం విశేషం. ఆతడు నా శిష్యుడు అయినందువల్ల నేను ఎక్కువగా సంతోషపడుతున్నాను ఎంతమంది అధికారులను కూడగట్టుకున్నారో ఆశ్చర్యంగా వుంది. ఆ అధికార్లను గురించి తెలుసుకుంటుంటే మరింత ఆశ్చర్యం కలుగుతున్నది అందులో కొంతమంది నాకు స్నేహితులు, మరి కొంతమంది సహపాఠకులు. వారు ధనవంతులుకూడా. ధనవంతులు ప్రజలలో వుండి పనిచేస్తూ, వుద్యోగాలకు వెళ్ళకుండా వుంటే మంచి దనుకొనేవాడిని. అలా వారు వెళ్ళుతుంటే బాధపడేవాడిని. అది పొరబాటని యిప్పుడు గ్రహించాను కారణం అట్టివారు ప్రభుత్వంలో వుండబట్టే బాపయ్యలాంటి ప్రజాహితవాదులు చేసే యిలాంటి పనులు నిర్వహించబడుతున్నవి

"పంచాయతీలంటే నాకు భయం, వాటిలో పార్టీలుంటవని నా అనుమానం, కాని, మీ గ్రామంలో నేను అనుకున్నదానికి విరుద్ధంగా వుంది, నా రసక, పీరసక కులభేదం లేక మీగ్రామంలోని సర్వప్రజలు సమష్టిగా-యింతటి పనిచేసుకో గలిగారు అంటే సంతోషంగావున్నది ఇలా సమష్టిగా చేసుకుపోతుంటే కమ్యూనిటీ ప్రాజెక్టు ఆఫీసర్లతో పనిలేదు. పార్టీలుంటే పనులుజరుగవు. గ్రామాలలోనివారు ఒక్కుమ్మడిగా కలిసి పనులు చేసుకోడానికి— చేయించుకోడానికి పూనుకోవాలి. సమష్టిగా వంతెన కట్టుకున్నట్లే. గ్రామ స్వరాజ్యం సంపాదించుకోడానికి ప్రతివక్కరూ కృషి చేయాలి ప్రజలందరు సహకరించాలి రైతుకూలీ ప్రజారాజ్యం కావాలంటే—బాపయ్య లాంటి మనుష్యులు—మీ గ్రామ ప్రజవంటి ప్రజలు—మీ పంచాయతీ లాంటి పంచాయతీలు కావాలి అప్పుడే రైతుకూలీప్రజారాజ్యస్థాపనజరుగగలదు అది నెరవేరుతుందని నా ఆశయం.

చిల్లింగాయపాలెం బాపూజీ దళంవారు "బాపయ్య బుర్రకథ" చెప్పారు వల్లభరావుపాలెం ఆంధ్ర జాతీయ నాట్యమండలివారి తరపున బుర్రకథ దళంవారికి శ్రీ వరంధామయ్యగారు వెండికప్పు బహూకరించారు

వంతెన పనిలోను, పాఠశాల భవన నిర్మాణంలోను సేవచేసిన బేలుదారునకు పంచాయతీ తరపున శ్రీ రంగాగారు వెండి తాసీ బహూకరించారు

గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగజేయమని ప్రభుత్వాన్ని కోరారు. పోస్టాఫీసు ఏర్పాటుచెయ్యవలసిందని పోస్టల్ అధికారులను కోరారు శ్రీ కె యర్ సింహాగారు అందరికి అభినందనములు తెలియజేశారు

నాటికలు ప్రదర్శించబడినవి అతిథులకు, దూరంనుంచి వచ్చిన అధికార, అనధికారులకు విందు చేయబడినది

ఫజల్ ఆలీ కమిషన్

జూన్ 30 వ తేదీకి కర్నూలుకు రాగలదట

కర్నూలు, జూన్ 8—ఫజల్ ఆలీ కమిషన్ సభ్యులు ఈ నెల 27 వ తేదీన బెంగుళూరు నుంచి బయలుదేరి అనంతపురం మీదుగా బళ్లారికి వెళ్ళి అక్కడ రెండు రోజులున్న పిమ్మట జూన్ 30 వ తేదీకి కర్నూలుకు రాగలరని తెలుస్తున్నది.

కర్నూలుకు వచ్చే ముందు కమిషన్ సభ్యులు తుంగభద్ర డామును సందర్శిస్తారు.

రాజోలు తాలూకాలో వడగాడ్పులు

రాజోలు, జూన్ 7—రాజోలుతాలూకాలో ఐదారు రోజులనుంచి విపరీతంగా వడగాడ్పులు వీస్తున్నవి ఇంతటి వడగాడ్పులు గత రెండు మూడు సంవత్సరాలుగా లేవని అంటున్నారు

"తూర్పు బెంగాల్‌నుంచి శరణార్థుల వలస"

—ఇంకా కొనసాగుతూనే వున్నదట

శ్రీనగర్, జూన్ 7— యూనియన్ పునరావాసశాఖ మంత్రి శ్రీ ఏ. పి. జెయిన్ అధ్యక్షత క్రింద నేడు పునరావాసశాఖ మంత్రుల సమావేశం ఇక్కడ ప్రారంభమయింది.

పునరావాసశాఖ మంత్రుల సమావేశాలలో ఇది మూడవదని, బహుశా ఇదే ఆఖరుది కూడ కావచ్చునని, పునరావాస కార్యక్రమాల విషయంలో ఇంకా మిగిలివున్న పనిని అతి త్వరలో ఇక ముగించవలసివున్నదని శ్రీ జెయిన్ పేర్కొన్నారు. రాష్ట్రాలలో పునరావాసశాఖ కార్యకమాలను ఇక విద్య, ఆరోగ్య శాఖలకు అప్పగించబడ వచ్చునన్నారు.

తాను చెప్పిన ఈ మాటలు తూర్పు పాకిస్తాన్ శరణార్థుల విషయంలో వర్తించవని, వారి విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసింది చాలకలదని శ్రీ జెయిన్ అన్నారు

ఈ సమావేశంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ మాట్లాడుతూ, తూర్పు పాకిస్తాన్ శరణార్థులు ఇంకా పశ్చిమ బెంగాల్‌లోకి వచ్చి పడుతున్నారని అన్నారు పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చే శరణార్థులకు ఆత్మ విశ్వాసమైనా వుంటుందని, తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చే శరణార్థులకు అది కూడ లేదని ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల ఆర్థిక వ్యవస్థలో ఈ శరణార్థులు కలిసిపోయేటట్లు చూడవలసిందిగా ఆయా రాష్ట్రాల మంత్రులను ఆయన కోరారు.

శరణార్థుల సమస్యలను సమర్థంగా పరిష్కరించిన పునరావాస శాఖామంత్రులకు కాశ్మీర్ ముఖ్యమంత్రి బక్షీగులాం మహమ్మద్ ఒక సందేశంలో అభినందనలను అర్పించారు.

పరిహారం గరిష్ఠ పరిమితి హెచ్చింపు

నిర్వాసితులకు ఇవ్వబడగల పరిహారం. అది ఆస్తి బదిలీ చెయ్యడం ద్వారా ఇవ్వబడే సందర్భంలో, గరిష్ఠ పరిమితి 8,000 రూపాయల నుంచి 50,000 రూపాయల వరకు పెంచబడిందని శ్రీ జెయిన్ వెల్లడించారు

ఇంకా నిరుద్యోగసమస్యచే బాగా పోషించబడుతున్న శరణార్థుల పట్టణాలలో ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి చెయ్యడానికి అవసరమైన చర్యలనుగురించి నిన్న ఇక్కడ జరిగిన పునరావాస శాఖాకార్యదర్శుల సమావేశంలో చర్చించబడింది చిన్నపరిశ్రమల స్థాపనను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఈ సమావేశంలో సిఫారసు చెయ్యబడింది.

సైన్స్, మెడిసిన్, టెక్నాలజి మున్నగు విషయాలలో విదేశాలలో ఉన్నతవిద్య నభ్యసించేవిద్యార్థులకు అడ్వాన్సు లివ్వడానికై ఒరిస్సా లోక్ స్టయిపెండ్ ఫండ్ అన్న పేరుతో ఒక నిధిని ఒరిస్సా ప్రభుత్వం స్థాపించింది

GOOD NEWS!
SQUAREWORD D-28
HAND DELIVERY BOXES
are now situated as shown below

MADRAS
Squareword Offices. Express Estates. Mount Road.
N. G. Raju Bros. 8/12. Thyagaraya Road. T Nagar.
Hardayal. 45. Rattan Bazar.
My Coffee Bar. 1/11B. Mount Road
P S. Rajan. News Mart. 52. Mannady Street.
R S. Vasan. 10. Singarachari Street. Triplicane.
Triplex. 1/B. Hunters Road. Vepery.
G O. V. Naidu. 89. Mannady Street.
Abdullah Cutlery Stores. Room No. 4. Y. M. C A. Buildings. Esplanade.
Chakravarthy Bros. 35. Main Road. Perambur.
K S. Syed. Star News Agency. Broadway.
Kasim News Agency. 5. Mannady Harbour Area.
K Sankaran Nair 96. M S Koil Street. Royapuram.

BOMBAY
Sunday Standard Offices. Sassoon Dock. Colaba.
Sunday Standard Offices. 1st Floor. Bharat House. Apollo Street. Fort.
Psycho Press. Podar Chambers 15 Store Lane. Parsi Bazar St. Fort. Bombay.
Rajaram Paper Stall. Dhobi Talao
Current Book Stall. Opp Palace Talkies. Byculla.
B P Dhuri. Newspaper Agent. Shivaji Park. Dadar.

DELHI
Indian Express Offices. Mori Gate.
New Book Depot. Connaught Place.
Janta News Agency. Arya Samaj Road. Karol Bagh.

BANGALORE
Express Newspapers Ltd. 7. Kempe Gowda Road. (opposite Asiatic Building).

CALCUTTA
Makhu Ram & Co. 81. Harrison Road.

COIMBATORE
Express Newspapers Ltd. No. 12/17. Variety Hall Rd.

HYDERABAD
Express Newspapers Ltd. 68. Kingsway. Secunderabad.

MADURAI
Express Newspapers Ltd. 165. West Masi St.

SALEM
Express Newspapers Ltd. Town Railway Station Rd.

TRICHINOPOLY
T. S. Rangachari. Agent. Indian Express. No. 6. China Bazaar Road. Teppakkulam.

TRIVANDRUM
Bhaskar's Book Shop. Opposite G P.O.

VIJAYAWADA
Express Newspapers Ltd. Gandhinagar

Extra Entry Forms (Free) and Cash Entry Receipts available at all the above addresses.
Hand Delivery Boxes will be closed at 4 p.m. on Saturday, June 12.
Closing Date for posted entries (including posted entries from Madras) is 6 p.m. on Saturday June 12 Posted entries should be addressed to Squareword D-28. Express Estates, Madras-2

హైదరాబాద్, విజయవాడ, మద్రాసు విజిట్



కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నవరత్నకల్ప కని పెట్టినవారు వీరు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు వారిని దిగువ చోట్ల చూడండి
తాజ్‌మహల్ హోటల్ 88, అబ్బుల్లా వీధి, సికింద్రాబాద్. ఫోన్: 7474
ప్రతినెల 10 మధ్యాహ్నం, 11 తేదీలలో వెల్‌కమ్ హోటల్: సుమతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ-2, ఫోన్: 286
ప్రతినెల 12, 13 తేదీలలో అంబాసడర్ హోటల్: 151, మౌంట్‌రోడ్, మద్రాసు ఫోన్: 86023
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు.
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు. సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి పై షెడ్యూలు గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకొండి
నవరత్న కల్ప వాడండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము. దిగువ జబ్బులకు అమోఘ నివారిణి · గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు. రక్తం విష మెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము
ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది
ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కాలికట్, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం అడ్రెసులకు కరపత్రములకు వ్రాయండి.
Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams: Navratna. — Phone· 401.

బంజరు భూములకు పట్టాలు

—అర్హత గలిగిన ఆక్రమణదారుల కివ్వాలని సూచన

[చీరాలలో నేడు(జూన్ 10 వ తేదీని) రొంపేరు బంజరు భూముల పంపిణీ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుగనున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఈ వ్యాసాలను ప్రకటిస్తున్నాము.
—ఎడిటర్]

రొంపేరు బంజరులను ఆక్రమించివున్న వారిలో భూవసతి లేని పేద ప్రజలకు తోడు, వ్యవసాయ కూలీల ప్రయోజనము కొరకేర్పడిన కౌలుదార్ల సహకార సంఘాలు కూడా వున్నాయి ఈ కౌలుదార్ల సహకార సంఘాలలో చాల భాగం 1949 సంవత్సరానికి ముందే స్థాపించబడినవి ఇవి మొత్తం 19 వరకు ఉన్నవి కాని. రొంపేరు మురుగు కాల్వకు కట్టబడిపోని పంట పొలాల మీదికి మురుగు రాకుండగా యేర్పాట్లు చేసిన తర్వాత, రొంపేరుకు యిరువైపులవున్న బంజరులను ఫలవంతమైన పంట పొలాలుగా మార్చుటకు అవకాశం యేర్పడింది ఈ పరిస్థితిలో మరి కొన్ని కౌలుదార్ల సహకార సంఘాల నిర్మాణం జరిగింది అధికాహారోత్పత్తి ఉద్యమానికి ననుసరించి ఈ సంఘాలకు రొంపేరు బంజరులు తాత్కాలిక సాగుకు యివ్వబడినవి దూర ప్రాంతాల నుంచి వచ్చిన పేద ప్రజలు పేద వృత్తి లేక యీ రొంపేరు బంజరులను సమష్టిగా ఆక్రమించుకోవడం కూడా జరిగింది ఈ విధంగా రొంపేరు బంజరులను వేలాది పేద ప్రజలు వ్యక్తిగతం గాను, సమష్టి గాను, సహకార

శ్రీ ప్రగడ కోటయ్య

సంఘాల వరంగాను ఆక్రమించుకొన్నారు. ఈ ఆక్రమణదారుల గొడవలు యెక్కువగా నున్న సమయంలోనే కొన్ని వందల రాజకీయ బాధితులకు కూడా ఈ రొంపేరు బంజరులు కేటాయించ బడ్డాయి.

రొంపేరు డ్రెయినేజి పూర్తి కావడంతో ఈ బంజరులను యెవరికి వారు హెచ్చుగా ఆక్రమించుకోవడానికి ప్రతి సంవత్సరం ప్రయత్నాలు జరుగుతూ వచ్చాయి ఈ ప్రయత్నాలు. చివరకు ఆక్రమణ దారుల మధ్య వివాదాలుగా బయలుధేరి, చాలచోట్ల దెబ్బలాటలకు కూడా దారితీసినవి ఇట్టి దెబ్బలాటలు ఆక్రమణ దారులలో పరిపాసైనవి భూమిని ఆక్రమించుకోవడం సాధ్యం కాక పోతే, ఒకరు పండించిన పైరును మరొకరు కోసికొనిపోవు దురదృష్టకర పరిస్థితులు కూడా ఏర్పడ్డాయి. ఇందువల్ల ఆక్రమణదారులు పోలీసు అధికారులచుట్టూ, కోర్టుల చుట్టూ తిరిగి అనవసర వ్యయం చేయడం జరుగుచున్నది.

ఈ బంజరుల విశేషభాగం నా నియోజకవర్గంలోనే వున్నాయి ఆక్రమణ దారులలో యెవరికి వారువచ్చి, తాము ఆక్రమించివున్న భూములకు పట్టా లిప్పించవలసిందిగా కోరుతున్నారు. నిజానికి భూముల విషయంలో నాకు అంతగా అనుభవంలేదు అన్నదు కౌలుదార్ల సహకార సంఘాల నిర్వహణలో అనుభవం వున్న శ్రీయుతులు వేమవరపు వెంకటేశ్వర్లు, పూసపాటి ఆదినారాయణ పంతులు, రైతు సమస్యలలో అనుభవంవున్న శ్రీ యుతు బి కొనరాజు అమ్మయ్య, బాదిన సుబ్బారావు. పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరిగార్ల సలహాలను, సహాయమును తీసికొని యీ రొంపేరు బంజరుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించుటకై శ్రీ కొనరాజు అమయ్యగారిని అధ్యక్షులుగాను, శ్రీ అక్కల కోటయ్యగారిని కార్యదర్శిగాను, శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగారిని ఆఫీసు కార్యదర్శిగాను యేర్పాటుచేసి. రొంపేరు ఇరిగేషన్ డెవలెప్‌మెంటు కమిటీ అను అనధికార సంఘాన్ని 38 సభ్యులతో నిర్మాణం చేశాను.

ఈ భూముల పంపకానికి అనధికారులతో కూడిన కమిటలని నియమించాలని కొందరు సూచించారు. ఈ సూచనను అమలుపరచడంలో వున్న ప్రమాదాలను ప్రభుత్వపు దృష్టికి తెచ్చాము. అనధికారులు అనగానే రాజకీయ పార్టీలకు సంబంధించినవారు ప్రవేశించి, యెవరి మనుష్యులకు వారు లాభం చేకూర్చడానికి సహజంగా చేసే ప్రయత్నంలో అర్హులైన ఆక్రమణదారులకు తీరని అన్యాయం జరగడం సంభవమని చెప్పాము ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రాజాజీ కూడా అంగీకరించి మేము కోరినట్లుగా రొంపేరు బంజరుల సమస్యను సమగ్రంగా ప్రభుత్వమునకు నివేదించుటకై ఒంగోలు సబ్ కలెక్టరు అధ్యక్షులుగాను, జిల్లా వెల్ ఫేర్ ఆఫీసరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సభ్యులుగాను ఒక కమిటీని 1953 జనవరిలో నియమించారు ఈ కమిటీ నిర్వహించవలసిన విధులను గూర్చి కూడా ప్రభుత్వానికి నివేదించాము.

భూముల పంపకానికి వుత్తరువులు చేయవలసిందని ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేశాము వెంటనే నిర్ణయం తీసికోని యెడల ఆంధ్రరాష్ట్ర అవతరణతో అనేక కొత్త సమస్యలు తలయెత్తి ప్రధానమైన యీ రొంపేరు సమస్య వెనుక్కు నెట్టబడుతుందేమో అన్న భయాన్ని తెలియజేశాము కాని, అతి ప్రధానమైన యీసమస్యను ఆంధ్ర ప్రభుత్వం పరిష్కరించడమే సముచితమని మద్రాసు ప్రభుత్వం చెప్పింది

ఇటీవల ఇండియన్ యూనియన్‌లోని వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖామంత్రులు ఢిల్లీలో సమావేశమై జాతీయ వికాస కేంద్రాలలో వ్యవసాయ కూలీల ప్రయోజనం కొరకు సమష్టి సేద్యపు సహకార సంఘాలను నెలకొల్పాలని ఒక తీర్మానం చేశారు ఈ సూచన మేరకు సమష్టిగా సేద్యము చేయుటకు ముందుకు వచ్చే వ్యవసాయ కూలీలకు సహకార సంఘాలను ఏర్పాటుచేసి, ప్రభుత్వపు భూములను కౌలుకు యిచ్చి యెరువులను, విత్తనాలను సరఫరాచేసి, తదితర సౌకర్యాలను కల్పించి క్రమంగా సమష్టి సేద్యమును ప్రోత్సహించాలని నిర్ణయించ బడింది.

ప్రభుత్వపు భూములు ఖాళీగా వున్నప్పుడు, ఆ భూముల సేద్యమునకు సరియైన నీటి వసతులు వున్నప్పుడు భూవసతి లేని వ్యవసాయ కూలీలు సహకార సంఘాలుగా ఏర్పడి ఆ భూములను కౌలుకు తీసుకొని, వాటిని రోజు కూలీపై సేద్యము చేయడానికి అంగీకరించవచ్చును వ్యవసాయములేని రోజులలో వారంతా నిర్వహించుటకు వీలైన కుటీర పరిశ్రమలను నెలకొల్పి, తీరిక సమయాలలో ఏదో కొంత ఆదాయము రాబట్టుటకు కూడా ప్రయత్నించ వచ్చును ఇట్టి సంఘాలను రొంపేరు ఏరియాలో ఏర్పాటుచేసి ప్రతి సంఘానికి ఒక వెయ్యి ఎకరాలు కౌలుకు యివ్వాలని, సమష్టిగా రోజు కూలీపై పని చేయువారు ఆ సంఘాలలో సభ్యులుగా చేరవచ్చుననే సూచనను జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి చేసినట్లు తెలిసినది కాని, యీ సూచనను అమలుపరుచుటలో ప్రభుత్వం ఎదుర్కొనవలసిన సాధక బాధకాలు చాల వున్నాయి. భూముల నుంచి ఆక్రమణదారులను వెళ్ళగొట్టి భూమిని సహకార సంఘం పరం చేయడం అసాధ్యము చాల కల్లోలమునకు దారి తీస్తుంది అందుకనే వివాదాలు లేని కొన్ని సందర్భాలలోను అర్హులైన ఆక్రమణదారులకు ఆక్రమించియున్న భూములకు పట్టా లివ్వవలసిందని సూచించాము అట్టి వారందరు ఎరువులు, విత్తనాలు, ఎద్దులు కొనుక్కోవడానికి అవసరమగు పరపతి సౌకర్యాలు కలిగించగల సహకార సంఘాలను అవసరాన్ని అనుసరించి ఏర్పాటు చేసుకోవచ్చును. వివాదాలున్న సందర్భాలలో అర్హతకలిగిన ఆక్రమణదారులకు రాజీ పద్ధతిపై ఆక్రమణ భూమిని పంచి, పట్టా లివ్వాలని సూచించాము ఇదే విధానమును రాజకీయ బాధితుల విషయంలో కూడా వర్తింప జేయవచ్చును భూమి పరిమితి 2½ యెకరాలకు మించరాదని నివేదించాము.

ఈ సూచనలను చాలవరకు ప్రభుత్వం అంగీకరించింది. నాలుగు మాసాల లోపల పంపకం పూర్తి కావాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది భూమిని సర్వేచేసి సబ్ డివిజన్ చేయుటకు ప్రత్యేకపు సిబ్బంది యివ్వబడింది అధికారులు సహనంతో యీ సమస్యను పేదలకు లాభకరంగా పరిష్కరించుటకై సర్వవిధాల పూనుకోవాలి అభివృద్ధి నిరోధకులు తెచ్చే అడ్డంకులను అధిగమించుటకు అధికారులు కృత నిశ్చయులై యుండాలి అప్పుడే ప్రభుత్వపు నిర్ణయంవల్ల పేద ప్రజలకు లాభిస్తుంది.

ఇంకా ప్రభుత్వం చేయదగు అవసర కార్యక్రమాలు కూడా వున్నాయి, రొంపేరుకు పడమరవున్న భూములకు కొమ్మమూరు కాల్వనుంచి వెంటనే పంటనీరు సరఫరా చేయుటకు పూనుకోవాలి ఇందుకు కొత్త ప్రణాళికలు అవసరంలేదు కొమ్మమూరు కాల్వనుంచి తూర్పుకు వస్తున్న పంట కాల్వలను రొంపేరు మురుగు కాల్వకు పడమర వున్న డ్రెయిన్ ఛానల్‌వరకు తీసుకొనివస్తే, పడమర భూములకు పుష్కలంగా పంటనీరు లభిస్తుంది స్టూవర్ట్ పురఛానల్ సైఫన్ 5000 యకరాలకు నీరు సరఫరా చేయుటకు వీలుగా పెంచబడిందిగాబట్టి, అఛానల్‌ను రొంపేరుకు తూర్పు భాగంలో ఎత్తిడానికి తీసుకొని పోతే, తూర్పు భూములు పల్లపు సాగులోకి వస్తాయి.

రొంపేరు భూములకు నీరు

కొమ్మమూరు కెనాల్ నుంచి సరఫరాచెయ్యదగునని సూచన

ఆంధ్ర దేశమున రొంపేరు బంజరు భూముల సమస్య ప్రాధాన్యం వహించినది బంజర్ల పంపకంలో రొంపేరు భూముల పంపకానికి నాందీప్రస్తావన కాబోవుచున్న పరిస్థితులలో ఈ భూముల చరిత్ర కొంత తెలుసుకొనుట అవసరం.

బాపట్లనుండి చినగంజాంవరకు రైల్వే లైనుకు పడమరగా రొంపేరు బంజరు భూము లున్నవి. సహజంగా ఈ భూములు పైనున్న భూములకంటే పల్లంగా నుండుటచే చీరాలకు పడమరగా అయిదు మైళ్ళ దూరాన నున్న—కొమ్మమూరు-కెనాల్ (కృష్ణ కాల్వ) కు కుడి పైపున 405 చదరపు మైళ్ళలో కురిసే వర్షపు నీరంతా వరద రూపమునవచ్చి రొంపేరు భూములను చేరుచున్నది ఈ నీరు నరసరావుపేట ప్రాంతమున నున్న కొండల నుండికూడా వస్తున్నది కొమ్మమూరు కెనాల్‌కు ఎడమవైపున నున్న డెల్టా భూములలో 91 చదరపుమైళ్ళ మేరనుంచి వచ్చే మురుగు కూడా రొంపేరులో చేరుచున్నది ఈ విధంగా వస్తున్న వరద, మురుగు నీరు రొంపేరు (మురుగుకాల్వ) ద్వారా చినగంజాంవరకు పెళి, సముద్రంలో కలుస్తున్నది. ఈ రొంపేరు కృష్ణా డెల్టాలోకెల్ల పెద్ద

శ్రీ అక్కల కోటయ్య

దిగానుండి 23 మైళ్ళ పొడవున్నది చిరకాలంగా ప్రవహిస్తున్న వరదనీటివల్ల వచ్చే మట్టితో రొంపేరు పూడిపోవుటచే దానికి పడమర పైపున వర్షాలు బాగా కురిసినపుడెల్లా పెద్ద వరదవచ్చి రొంపేరు కిరువైపులా నున్న భూములపై పడుచున్నది

ఈ విధంగా వచ్చే వరదనీరు సుమారు 20 వేల ఎకరాలలో నిలిచి నెలల తరబడిగా ఒక మహాసముద్రంవలె వుంటుంది ఈ వరదనీరు మిక్కుటమైనపుడు రొంపేరు భూములకు మాత్రమే కాక ప్రక్కన వున్న మాగాణి భూములకు, గ్రామాలకు కూడా వరద దెబ్బ తగులుచున్నది. అంతేకాక రొంపేరుకు తూర్పు నుండి పడమరకు వెళ్ళే రోడ్లన్నీ వరద నీటిలో మునిగి రాకపోకలు నిలిచిపోవుచున్నవి

రొంపేరు భూములకు వరద నీటి యిబ్బంది తొలగించుట ఒకటే ముఖ్య మార్గంగా కనిపిస్తున్నందున చిరకాలంనుండి ఇక్కటి ప్రజలు రొంపేరు డ్రెయినేజి స్కీముకై ఆందోళన చేస్తున్నారు 1937లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంవల్ల ప్రజలు మరింత ఉత్సాహంతో ఆందోళన సాగించారు ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు, రాయబారాలు పంపబడినవి నాటి ఆందోళనలో ముఖ్యులు నాకు తెలిసినంతమట్టుకు కీ. శే మాధవపెద్ది కాళిదాసు పంతులు, శ్రీ ఆకురాతి రంగనాయకులు, జి శేషయ్యగార్లు వారితో నేను, మరికొందరు మిత్రులు కూడా వున్నాము ప్రజల విజ్ఞప్తులను పరిశీలించుటకై నాడు మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ మంత్రిగా వున్న శ్రీ ప్రకాశం పంతులుగారున్నూ, పి డబ్లు మంత్రిగారైన కీ శే యాకూబ్ హుసేన్ గారు వచ్చి రొంపేరు భూములను పరిశీలించి త్వరలో రొంపేరు స్కీమును అమలుజరిపి, ప్రజల యిబ్బందులు తొలగలవని చెప్పినారు కాని, 1939లో ప్రపంచయుద్ధం ప్రారంభమగుటచే కాంగ్రెస్‌వారు పదవులను వదలుటం వల్ల ఈ స్కీము కొంత వెనుకబడిపోవుటకు కారణమైనది. కాని అడ్వయిజర్ల పాలనలో కూడా ప్రజలు తిరిగి ఆందోళన సాగించారు 1949 ఏప్రిల్ 29 వ తేదిన రొంపేరు ప్రాజెక్టు స్కీము గవర్నమెంటువారిచే ఆమోదించబడినది ఈ స్కీముకై ప్రభుత్వం మంజూరు [illegible] 1,05,50,000లు ఈ

స్కీము విషయమై అడ్వైజర్లలో ఒకరైన శ్రీ కొంతి రామమూర్తి పంతులుగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నట్లు తెలిసినది.

వరదలతో తరుచుగా రొంపేరు భూములు మునిగిపోతున్నా భూమి సారవంతమైన దగుటచే కాలమానం సరిగా ఉంటే కొద్దో గొప్పో పండుతుందనే ఆశతో ఈ ప్రాంతపు పేదరైతులు, కూలీలు ప్రతి సంవత్సరం భూమిని ఆక్రమించి పైరులు వేస్తూవుంటారు ఇలా పైరులు వేయుటవల్ల ఆక్రమణదారులకు లాభంకంటె నష్టమే చాలా ఎక్కువ కలిగింది 1947లో రొంపేరు ప్రాజెక్టు స్కీము పని ప్రారంభం కాగానే ప్రజలు ఆశతో భూములపై ఎగబడ్డారు.

రొంపేరు, స్కీము మంజూరుకు ముందు వరదవల్ల భూములు మునిగిపోతవనే కారణమున రొంపేరు కాలువకు పడమర ఆరుఫర్లాంగుల వరకు సేద్యం చేయరాదని ప్రభుత్వం నిషేధించింది

రొంపేరు స్కీము అమలులోనికి వచ్చిన తరువాత ఈ ఆరుఫర్లాంగులలో 4½ఫర్లాంగుల మేర ప్రభుత్వం నిషేధాన్ని తొలగించినది ఇందువలన 8,026 ఎకరాల భూమి సేద్యానికి ఉపయుక్తమైనది. 1949 సంవత్సరంనాటికి ఈ భూమిని ఆక్రమించిన ఆక్రమణదారుల సంఖ్య 5,441. రొంపేరుభూముల ఆక్రమణదారులసంఖ్య యిప్పటికి 6 895. ఈ విధంగా ఆక్రమణదారులసంఖ్య దినదినము పెరుగుటచే పరస్పరం తగాదాలు ప్రారంభమైనవి.

1952 లో శాసనసభ్యుడుగా చీరాల నియోజకవర్గంలో విజయంగాంచిన శ్రీ ప్రగడ కోటయ్యగారికి నేను, మరికొందరు మిత్రులు రొంపేరుభూముల పంపకానికై ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసుకొనునట్లు కృషి చేయవలసిందని విజ్ఞప్తిచేశాము

దానితో రొంపేరు బంజరు భూముల చరిత్ర విషయంలోనే గాక, మొత్తం బంజరు భూముల చరిత్రలోనే ఒక నూతనాధ్యాయం ప్రారంభమైనదని చెప్పక తప్పదు అప్పటి నుంచీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ దనరాజుగారు ఎంతో శ్రద్ధతో రొంపేరు ఆక్రమణదారుల సమస్యను పరిశీలిస్తున్నారు.

కాని ఇంతవరకు రొంపేరుకు పడమరగా నున్న బంజర్లను గురించి మాత్రమే పరిశీలన జరుగుతున్నది కాని, రొంపేరు కాలువకు తూర్పున కూడా 5,000 ఎకరాల బంజరు వున్నది. ఈ 5 000 ఎకరాలలో వెయ్యి ఎకరాల బంజరు భూమిని ఆక్రమించిన వారికి పట్టాలు ఇవ్వవలసివున్నది. ప్రభుత్వం పడమర నున్న 8,000 ఎకరాలతోబాటు ఈ వెయ్యి ఎకరాల విషయం కూడా పరిశీలించి ఆక్రమణదారులకు పట్టా లివ్వడం అవసరం

ఇప్పటివరకు జరిగిన పనినిబట్టి చూడగా ఎంత పెద్ద వరద వచ్చినప్పటికీ ఎప్పటికప్పుడు సముద్రంలోనికి పోతుందని, ఒక్క చుక్క కూడా, మురుగునీరు కాని, వరదనీరు కాని భూములలో నిలవదని చెప్పుచున్నారు. రొంపేరు స్కీమువల్ల 9,000 ఎకరాల భూమి సుక్షేత్రమైన మాగాణి కావడమేగాక మరి 9,000 ఎకరాల మాగాణిభూమికి వస్తున్న వరదనీటి ముంపు బాధ తొలగి రైతుల కష్టాలు తీరుతవి, చీరాలనుండి చిలకలూరిపేటకు రాకపోకలకు ఇకముందు ఎలాంటి యిబ్బంది ఉండదు పేటపాలెంనుండి సంతరావూరు వెళ్ళే మార్గంలో రొంపేరు డ్రెయిన్‌పై రోడ్డుకాం కట్టుటవలన వేటపాలెంనుండి సంతరావూరు, తిమ్మసముద్రం, ఇంకొల్లు పరిసర గ్రామాలకు ఉన్న రాకపోకల యిబ్బంది తొలగుతుంది అంతేకాక ఈ రోడ్డు యికముందు ఒంగోలునుంచి చిలకలూరిపేటమీదుగా వెళ్ళే, మద్రాసు, కలకత్తా ట్రంక్ రోడ్డుకు కూడా కలుపుచు [illegible] మేర్పడుచున్నది [illegible] పట్ల పైన

ముత్తాయపాలెంవద్ద మురుగుకాల్వపై వంతెన కడుతున్నందువల్ల ఫారెస్టునుండి సరుకుల రవాణాకు, సముద్రస్నానం వెళ్ళడానికి మంచి వసతి ఏర్పడుచున్నది.

మురుగునీటి బాధ ఇంతటితో తీరినా రొంపేరు బంజరుభూములకు పంటనీరు సప్లయిచేయవలసిన పని ఇంకా స్కీముక్రింద జరగవలసియున్నది కొమ్మమూరు కెనాల్ (కృష్ణ కాల్వ) నుండి తూర్పుకువస్తున్న కొన్ని పంటకాల్వలను మరికొంత పొడవు త్రవ్వటవలననూ, అవసరమైన పంటకాలువలను కొత్తవి త్రవ్వటవలననూ, రొంపేరుభూములకు పంటనీర్లు లభిస్తుంది. అయితే ఈ నీరు కేవలం పడమర వున్న భూములకు మాత్రమేకాక రొంపేరు భూమికి తూర్పున వున్న 5,000 ఎకరాలకు కూడా సప్లయిచేయవలసియున్నది ఇప్పటికే రొంపేరు ఉత్తరభాగంలో స్టూవర్టుపురం ఛానల్ నుండి వస్తున్న పంట నీరు మురుగు కాల్వకు సైఫన్ కట్టి తూర్పుభూములతో ఒక వెయ్యి ఎకరాలకు సప్లయిచేస్తున్నారు ఈ నీరు ఇంకా 4,000 ఎకరాలకు సప్లయిచేసే నిమిత్తం ఈ సంవత్సరమే సైఫన్ పెద్దదిగా కట్టబడుచున్నది.

రొంపేరు భూములు చాలకాలం క్రిందనే ఆయకట్టులో చేరివున్నప్పటికీ రొంపేరు స్కీము పూర్తికానందువల్ల నీరు సప్లయి చేయబడలేదు. కృష్ణా రెగ్యులేటర్ తయారైన పిదప లభించే అదనపు నీరు రొంపేరు తూర్పు, పడమరల భూములకే కాక కుందేరుకు తూర్పునున్న గురుపు భూములకు కూడా సప్లయి చేయవచ్చు. ప్రస్తుతం రొంపేరు స్కీముక్రింద రొంపేరుకు పడమరనున్న 8,206ఎకరాలకు, తూర్పుననున్న 5,000 ఎకరాలకు నీరు సరఫరా చేయుటవలన సాలుకు ఎకరాకు సగటున పది బస్తాల చొప్పున లెక్క వేసినప్పటికీ 1 32,000 బస్తాల ధాన్యం అదనంగా పండుతుంది. రొంపేరు భూముల పంపకంవల్ల కనీసం 5,000 కుటుంబాలకైనా నికరమైన భూవసతి ఏర్పడి వృత్తి లభిస్తుంది

గీతపనివారి సత్యాగ్రహం

బందరు తాలూకాలో ఆరుగురి అరెస్టు

బందరు, జూన్ 6— రాష్ట్ర గీత పనివారి కార్యాచరణసంఘ ఆదేశానుసారం బందరు తాలూకా గూడూరు, సీతారాంపురం గ్రామాలలోని రెండు దళాలు ముందుగా అధికారులకు తెలియచేసి 4 వ తేదీ సాయంత్రం సత్యాగ్రహం చేసి అరెస్టు చెయ్యబడ్డారు గూడూరులో అరెస్టు చేయబడ్డవారు కోడేటి గోపయ్య, దావు వెంకటస్వామి, ఒలివేల వెంకటేశంగార్లు. సీతారాంపురంలో అరెస్టు చెయ్యబడినవారు వేముల నాగభూషణం, మురాల గోవిందయ్య. యార్లగడ్డ ధర్మారావుగార్లు. వీరందరిని నిన్న రాత్రికి బందరు తీసుకువచ్చారు, బందరు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ యస్ వెంకటస్వామి నాయుడుగారు ఈరోజు విచారించి గుడివాడ క్యాంపులో ఒక్కొక్కరికి సంవత్సరం చొప్పున శిక్షలు విధించారు

కమ్యూనిస్టుపార్టీచే సత్యాగ్రహం

ప్రారంభం కావచ్చునట

గుంటూరు, జూన్ 6—కృషీకార్ లోక్ పార్టీ వారు గీతపనివారి తరఫున సాగించే సత్యాగ్రహ ఫలితాలను చూచినతర్వాత అవసరమైతే బహుశా ఆన పార్టీవారు రాష్ట్ర వ్యాప్తంగా సత్యాగ్రహం చెయ్యవచ్చునని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు నేడు యు పి. ఐ. విలేకరి ఇంటర్వ్యూ చెయ్యగా తెలియజేశారు

జూన్ 15 వ తేదీని సత్యాగ్రహం ప్రారంభం కావచ్చునని, అది మద్యనిషేధానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనను తీవ్రతరం చెయ్యడానికి ఉద్దేశించబడగలదని ప్రభుత్వానికి నోటీసు యివ్వకుండానే నీరా గీయడం, ఆఫీసులలో, కోర్టులలో పికెటింగ్ చెయ్యడం జరుగగలదని ఆయన తెలియజేశారు.

మద్యనిషేధం విషయమై అసెంబ్లీ చేసిన నిర్ణయాన్ని అమలుపరచనందుకు ప్రభుత్వ వైఖరిని ఆయన విమర్శించారు. అసెంబ్లీ చేసిన నిర్ణయం అమలుపరచదలచుకొనకపోతే రాజీనామా చెయ్యడమే ప్రభుత్వానికి కర్తవ్యమన్నారు

ఈ సమస్య త్వరలో పరిష్కారం కాకపోతే ఈసారి అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం తన పార్టీ ప్రవేశపెట్టగలదనికూడా ఆయన సూచించారు.

క్రీడాలోకం

ఇండియాలో పాక్ హాకీ జట్టు పర్యటన

ఐదు టెస్టు పోటీలలో పాల్గొంటుందట

అమృతసర్, జూన్ 8—పాకిస్తాన్ హాకీ ఫెడరేషన్ వచ్చే నవంబర్‌లో ఇండియాకు ఒక హాకీ జట్టును పంపనున్నదని, అది ఐదు టెస్టు పోటీలలోను, 10 మామూలు పోటీలలోను పాల్గొంటుందని నేడు యిక్కడ ప్రకటించబడింది.

ఇండియా హాకీ ఫెడరేషన్ అనుబంధ సంఘాలు జులై 30 వ తేదీలోగా తమతమ ఆటగాండ్ర గురించి, ఆటస్థలాలు గురించి ఫెడరేషన్‌కు వివరాలు తెలియజేస్తే పర్యటన కార్యక్రమం తయారుచేయగలమని ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బి యల్. గుప్తా ప్రకటించారు

పాక్-గ్లామర్గన్ క్రికెట్ పోటీ డ్రా

కార్డిఫ్, జూన్ 8—పాకిస్తాన్, గ్లామర్గన్ క్రికెట్ జట్లులపోటీ నేడు—ఆట చివరిరోజున వర్షంమూలాన లంచ్ విరమణానంతరం రద్దు చేయవలసి వచ్చింది.

మొదటి ఇన్నింగ్సును పాకిస్తాన్ 277 పరుగులకు, గ్లామర్గన్ 204 పరుగులకు పూర్తి చేసినవి. రెండవ ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ ఐదు వికెట్లకు 137 పరుగులు గావించిన మీదట 'డిక్లేర్' చేసింది. తరువాత గ్లామర్గన్ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి మూడు వికెట్లకు 28 పరుగులు చేయగా వర్షం అడ్డగించింది. అందుమీదట పోటీ "డ్రా"గా ముగిసినట్లు ప్రకటించబడింది.

"ఫుట్‌బాల్ బాలెట్"

మద్రాసు, జూన్ 9—సోషల్ సర్విస్ సొసైటి వారు గత మే 30 వ తేదీన చెన్న రాష్ట్రం అగ్ర ఫుట్‌బాల్ ఆటగాండ్ర ఎన్నికకై జరిపిన బాలెట్‌లో క్రింది వారు ఎన్నికైనట్లు ప్రకటించబడింది.

గోల్ మూర్తి (విమ్కో); లెఫ్ట్‌బ్యాక్: అంజనేయులు (విమ్కో); రైట్‌బ్యాక్: బాలగోపాల్ (విమ్కో); లెఫ్ట్‌హాఫ్; మురుగేశన్ (బి అండ్ సి, మిల్స్); సెంటర్‌హాఫ్. గురునాథన్ (సదరన్‌రైల్వే); రైట్‌హాఫ్; సుందరరాజ్ (విమ్కో); లెఫ్ట్‌ఔట్; సచ్చిదానందం (విమ్కో), లెఫ్ట్‌యిన్: జనార్దన్ (విమ్కో); సెంటర్ ఫార్వర్డ్: తంగరాజ్ (విమ్కో); రైట్‌యిన్: తణికాచలం (సదరన్ రైల్వే); రైట్ ఔట్: బాలసుబ్రహ్మణ్యం (విమ్కో).

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 9—

అమ్మకం వస్తు	రూ.	అ.	పై.
నవరం చిల్లలధర	59	12	0
పాట్నా బంగారం	87	0	0
మూసా బంగారం	86	4	0
వెండి పందతులాలు	158	0	0
వెండి తులం 1-3	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	132	135-0-0
వేరుసెనగనూనె బజారు ధర :—		
3% ఎస్. ఎస్. ఎ. రెడీ		247-0-0
ఆముదం 500 తయపస్తూరు		205-0-0
సేలమ్ లోటస్, స్వైన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		16-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		30-0-0
అరోన్స్ బ్రేండ్		30-0-0
ఎవరెస్టు బ్రేండ్		30-0-0
పంచదార (224 పౌనుల బస్తా)		
పార్మోసాన్		88 8-0
స్పానిష్ (133 పౌనులు)		49-8-0

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 8—

నేటి ఓపెనింగ్	—	34 29
నేటి క్లోజింగ్	—	34 26

1954 జూన్ 10, గురువారం
జయనామసంవత్సర
జ్యేష్ఠ శుద్ధ నవమి
నవమి ఉ॥ 7-2 గంటలవరకు
హస్త రా॥ 2-8 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 9-1 నుంచి 10-46 గం॥వరకు

బదరీ - ఉత్తరదేశ యాత్రలు
7-7-54 శుభముహూర్తమున రాజమండ్రి నుండి లక్ష్మియాత్రా స్పెషలు వారి రిజర్వుడు కేరేజీలు బయలుదేరును



60 క్షేత్రములు 5000 మైళ్ళ భూప్రదక్షిణము 66 రోజుల ప్రయాణము
తక్కువ డబ్బుతో ఎక్కువ యాత్రలు చేయండి.
బదరీలో జరుగబోవు మహాక్రతువులో పాల్గొనండి
ఉత్తరదేశ యాత్రతో బదరీ యాత్రకు రు. 350/-
ఈ మహాక్రతువులో పాల్గొనుటకు చాలామంది యాత్రికులు ఎక్కువ ఉత్సాహము చూపుచున్నారు కాబట్టి అర్జంటుగా యాత్రికుని 1 కి రు 50-0-0 చొప్పున అడ్వాన్సులు పంపి కావలసిన సీట్లు రిజర్వు చేసుకొనవలెను.
శంతి: లక్ష్మీప్రెస్, రాజమండ్రి. పూర్తి వివరములకు వ్రాయండి: మేనేజరు, లక్ష్మీప్రెస్, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

భారతదేశమున మొట్టమొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్నిరకముల ఫౌంటెన్ కలములకు అన్నిరంగులలో దొరకును
2½ సన్నుల బాటిలు అణాలు 8

వైద్య సోదరులకు విజ్ఞప్తి
గవర్నమెంటు రిజిస్టర్డు ఆయుర్వేద డిప్లొమా పోస్టు ద్వారా పొందవచ్చును.
[illegible]
యం. సూర్యనారాయణ,
త్రి ఆర్. ఎస్ (పోస్టు) అనంతపురంజిల్లా.

ఆయుర్వేదాచార్య
శాస్త్రి సుబ్రహ్మణ్యశాస్త్రి గారి
పంచబాణ రసాయనము
ఇంద్రియ బలమునకు దివ్యమగు ఔషధము
20 రోజులకు 40 మాత్రలు రు 10/-
సమస్త ఆయుర్వేద ఔషధములు కోరినను క్యాటలాగు ఉచితము.
ఆంధ్రరత్న ఆయుర్వేద నిలయం, బాడీపేట, అండల్‌పేట పి. ఓ. గుంటూరు.

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిస్టర్డు)
తెల్ల వెంట్రుకలను పోగొట్టును
రంగులను పూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా సువాసన గల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగావుంచును ఇదిగాక మెదడుకు చలవ నిచ్చును. "ఉన్మాదము తలనొప్పి"వగైరా జబ్బుల నాశనము "జ్ఞాపకశక్తి"ని, కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు 9-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0, 3 సీసాలు రు 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు 18/-లు ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-
INDRA LABORATORIES,
P O Katri, Sarai (Patna)

జ్ఞాపకమున్నదా?
ఇండియన్ లాంగ్వేజి స్క్వేర్‌పజిల్ నెం. 8 పు మీ ఎంట్రీలను పంపారా?
రు 22,500 లుం పైగా గెలవండి
ఆఖరు ముగింపు తేదీ: జూన్ 12



ఫిలిప్సు ఎలెక్ట్రికల్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, కలకత్తా-20,
దక్షిణ ఇండియాలో లాంపులకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
వర్నన్ అండ్ కో., లిమిటెడ్, 38, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు.



తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు
ASP TI 2/54

జాతీయ ప్రణాళికకు ఋణ సేకరణ

కనీసం 100 కోట్లు అవసరమని శ్రీ దేశముఖ్ సూచన

మద్రాసు, జూన్ 8—ప్రస్తుతం సేకరించ బడుతున్న జాతీయ ప్రణాళిక ఋణంకింద కనీసం కోటి రూపాయలైనా వసూలు కావాలని తాను కోరుతున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నేడిచ్చట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఈ ఏడాది బడ్జెటులో లోటువచ్చిన 250 కోట్ల రూపాయల లోటును కొంతవరకు భర్తీ చేయడానికి ఈ అప్పు ఉద్దేశించ బడినదన్నారు. ఇందులో 75 కోట్లు ఏపాటుకు బడ్జెటులో కేటాయింపు జరిగినదన్నారు. పోతే రాష్ట్రాలకు దాదాపు 25 కోట్ల రూపాయలను కేంద్రం సహాయంగా ఇచ్చినదన్నారు కూడా.

జాతీయ ప్రణాళిక ఋణానికి తగినంత సొమ్ము మద్రాసు రాష్ట్రంలో వసూలు అవుతున్నందుకు హర్షాన్ని ప్రకటించారు. మద్రాసుతో పోల్చిచూస్తే ఆంధ్ర హైదరాబాదులలో వసూళ్లు "అంత బాగాలేవు" అన్నారు. బొంబాయిలో గ్రామీణ ప్రాంతాలలో వసూళ్ళు కూడా అంతబెద్దగా లేవన్నారు. ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహాన్ని కలిగించాలన్నారు కూడా.

మధ్యప్రదేశ్‌లో సాంఘిక విద్యాబోధన

నాగపూర్, జూన్ 7—మధ్య ప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది రాష్ట్రం మొత్తం మీద నాలుగు వేల అక్షరజ్ఞాన ప్రచార కేంద్రాలను స్థాపించడానికి నిర్ణయించింది. సాంఘిక విద్యా బోధనలో పౌరవిజ్ఞాన బోధనకు అనుబంధంగా ఒక సంవత్సరం పాటు అక్షరజ్ఞాన ప్రచారం జరుగుతుంది. జులై ఒకటవ తేదీ నుంచి ఈ కేంద్రాలు పారంభం కాగలవు

1948 నుంచి సాంఘిక విద్యావ్యాప్తి ప్రణాళికలో ఒక భాగంగా వేసవికాలం వర్షాకాలం చలికాలం "శిబిరాలను" ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర వాలంటీర్లు కలిసి ఈ కేంద్రాలను నడుపుతూ వున్నారు. ఇప్పటికి దాదాపు తొమ్మిది లక్షలమందికి అక్షరజ్ఞానం కలదన్న సర్టిఫికేట్లు యిచ్చినారు కూడా. ఈ కేంద్రాలనే ఇంకా హెచ్చు చేస్తున్నారు



దేశముఖ్ దంపతులకు కర్నూలు పురపాలకసంఘం సన్మానపత్రం సమర్పించింది

సందికొండ విషయమై ఆంధ్రప్రభుత్వం అలక్ష్యం

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి హెచ్చరిక

సత్తెనపల్లి, జూన్ 7—శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు.—

"కృష్ణానదీ జలాలను దక్షిణాదికి తరలించే ప్రయత్నాన్ని ఆంధ్రప్రజానీకం ఐక్యకంఠంతో ప్రతిఘటించింది. అటుపైన అనేక సాకులతో ఖోస్లాకమిటీ నివేదికను త్రొక్కిపెట్టడం జరిగింది. ఏమైనా, చివరికి అవరోధాలన్నీ తీరి, నందికొండ ప్రాజెక్టును గురించి ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాల నివేదిక ఏప్రిల్ 8వ తేదీన ఆంధ్ర పబ్లిక్ వర్కుస్ మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారి ద్వారా కేంద్రం ప్లానింగ్ కమిటీకి అందింది. ఇప్పుడది కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది. వెంటనే దాని ప్రకారం పని ప్రారంభిస్తారని ప్రజానీకం వువ్విళ్లూరుతున్నది.

"ప్రజల ఆశ ఈ విధంగావుండే అసలు పరిస్థితులు భయం కలిగిస్తున్నవి. ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు నందికొండ ప్రాజెక్టు వివరాలతో పంపిన సమష్టి నివేదిక ఢిల్లీ చేరిన అనంతరం పార్లమెంటు ఆంధ్ర సభ్యులు కున్వర్ సేన్‌ను కలిస్తే, ప్రాజెక్టు విషయం త్వరలో తేలుస్తామని, తమ చైనా ప్రయాణం వల్ల జాగు జరిగిపోయిందని చెప్పారు. అటుతర్వాత ఇండియా ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్‌ను కలిస్తే, ఇప్పటికి చాలా ప్రాజెక్టులు నిర్మాంచామని, వాటికి అనుకున్నదానికన్న అధికంగా ఖర్చుపెట్టవలసి వచ్చిందని, అది ఎంతకు పెరిగిపోతుందో బోధపడడంలేదని, ఏమైనా, ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకు ఇదమిత్థంగా తేల్చి ఫలానా ప్రాజెక్టును ప్రారంభించవలసిందిగా కోరనే లేదని చెప్పినట్లు తెలుస్తున్నది.

"హైదరాబాద్ ప్రభుత్వం తాము ఆంధ్ర ప్రభుత్వంతో కలిసి పంపింది ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన వివరాలతో కూడిన రిపోర్టే గాని, రికమెండేషను కాదని తేల్చుకొని కాబోలు, మరల తమ రికమెండేషను పంపినట్లు తెలుస్తున్నది. నిన్న మొన్న శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు మాట్లాడుతూ, మరార్వాడాలో పూర్ణానది ప్రాజెక్టును, తెలంగాణాలో నందికొండ ప్రాజెక్టును నిర్మించవలసిందిగా రికమెండేషన్‌ను పంపామని చెప్పారు.

"ఇటు ఆంధ్ర ప్రభుత్వం తరపున శ్రీ సంజీవరెడ్డిగారు వాల్తేరు సమావేశంలో నాలుగైదు సమయాలలో తమను అనుమానించనవసరం లేదని, తానే నందికొండ రిపోర్టును స్వయంగా అందజేశానని, ఆంధ్ర ప్రభుత్వం కూడా నందికొండ ప్రాజెక్టు విషయంలో పూర్తిగా శ్రద్ధ కలిగివున్నదని, ఇక తాత్సారం జరిగితే, అది కేంద్రంద్వారానే జరగాలని, అందరం కలిసి కేంద్రం నుంచి ప్రాజెక్టు సాధించాలని అన్నారు.

"అంతకుముందు కర్నూలు సమావేశంలో అడిగినప్పుడు తమ ప్రభుత్వం 590 అడుగుల ఎత్తు డాముకే మొదటినుండి అంగీకారం తెలుపుతూ వచ్చిందని, మేము రిపోర్టు కూడా పంపామని చెప్పారు. ఆ తర్వాత రిపోర్టు పంపించారు. ఆంధ్ర ప్రభుత్వం పంపిన రిపోర్టుతోనే రికమెండేషన్ కూడా పంపిందనేభావం అందరికీ కలిగింది. శ్రీ సంజీవరెడ్డిగారు మొన్న వాల్తేరు సమావేశంలో ఆంధ్ర అసెంబ్లీలో తుంగభద్ర ఎగువ కాల్వను పంచవర్ష ప్రణాళికలో చేర్చేందుకు అందరు అంగీకరిస్తే, శాసనసభ తీర్మానం కూడా పంపుదామన్నారు. ప్రతిపక్షం కూడా అంగీకరించింది. 25వ తేదీ అనధికార తీర్మానం చర్చకు నిర్ణయించారు.

"ఆ తీర్మానంలో ప్రథమ పంచవర్ష ప్రణాళికలో తుంగభద్ర ఎగువ కాల్వకు ప్రథమ స్థానం యివ్వవలెననివుండే, అందుపైన నేను నందికొండ ప్రాజెక్టు తుంగభద్ర ఎగువ కాల్వలకు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రథమ స్థానం యివ్వవలెనని కేంద్ర ప్రభుత్వాన్ని, ప్లానింగ్ కమిషన్‌ను ఆంధ్ర ప్రభుత్వంద్వారా కోరుతున్నామని సవరణద్వారా కోరితిని. తీరా చేసి, అసలు తీర్మానమే చర్చకు రాలేదు. కారణం ఎవరికీ బోధపడలేదు.

"ఈనెల 6వ తేదీ కర్నూలుకు ఇండియా ప్రభుత్వం ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్‌గారు వచ్చినప్పుడు కొందరు శాసనసభ్యులు ఆయనకు విజ్ఞప్తి నివ్వగా, అందుపైన "ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఏ ప్రాజెక్టుకు ప్రాధాన్యం యివ్వాలం అనే విషయం రాష్ట్ర ప్రభుత్వం సూచించవలసి వుందని అనడంతో ఆంధ్ర ప్రభుత్వం యేమీ తేల్చి చెప్పలేదని, అది పంపినది రిపోర్టుమాత్రమే కాని, రికమెండేషను కాదని తేలుతున్నది అదీకాక, రికమెండేషన్ పంపివుంటే, శ్రీ దేశ్‌ముఖ్ అదే సందర్భంలో కర్నూలులో చెప్పినట్టు, నందికొండ ప్రాజెక్టు సూచింపబడింది కనుక, పులిచింతల పరిటుకోవచ్చుననడం చూస్తే, పులిచింతలను కూడా సూచించారా అని అనుమానం కలిగించుచున్నది ఏమైనా నెల్లూరు, కృష్ణా, గుంటూరు జిల్లా మెట్ట తాలూకాల వారు నందికొండకే ప్రాధాన్య మివ్వాలని, చిట్టచివర పులిచింతల తీసికోవలెనని 1952 నుండి ఆందోళన చేస్తున్న విషయం అందరికి తెలిసిందే

"ఈ అన్ని విషయాలను గమనిస్తే, తుంగభద్ర ఎగువకాల్వ తీర్మానంలో నందికొండ ప్రాజెక్టు సవరణ రాగానే చర్చనే ప్రభుత్వం ఎందుకు విరమించుకున్నదో బోధపడుతుంది. మీ సవరణ వల్లనే తీర్మానంపై చర్చ ఆగింది అని ఒక రిద్దరు మిత్రులు అంటే, దానిలో ఇంత అంతరార్థం వుందని తెలంచలేక పోయాను.

"ఏమైనా, హైదరాబాదు, ఆంధ్ర ప్రభుత్వాల సాంకేతిక విషయాల నివేదికను మాత్రమే ఆంధ్ర ప్రభుత్వం అందజేసింది కాని, అది సిఫారసుకాదని తేలిపోతున్నది అందువలన ఆంధ్రులు (ముఖ్యంగా నెల్లూరు, గుంటూరు, కృష్ణాజిల్లా మెట్ట తాలూకావారు) కింది హెచ్చరిక చేయవలసి వుంది:

నందికొండ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించవలసిందిగా వెంటనే కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని వొత్తిడి చేయాలి ఎవరు ఏ పార్టీకి చెందినా ఈ విషయంలో కలిసి ఆందోళన చేయాలి.

"హైదరాబాద్ ప్రభుత్వం, అచటి తెలంగాణా ప్రజలు కూడా ఈ విషయంలో తీవ్రమైన ఆందోళన చేయాలి

"ఈ నెల 26వ తేదీని శ్రీ సి డి దేశముఖ్ గుంటూరువస్తున్నారు ఖోస్లాకమిటీ వచ్చినపుడు సమావేశమైనవారికి సూచింతల మంచి ఆయనకు స్వాగతమివ్వి, ఈ విషయంలో తమ వాంఛితాన్ని తెలియచెప్పుకోవాలి."

వందమంది ఉపాధ్యాయుల తగ్గింపు

అనంతపురం జిల్లాబోర్డు చర్య

అనంతపురం, జూన్ 7—అనంతపురం జిల్లా బోర్డు ప్రాథమిక విద్యా బడ్జెటులోని లోటును భర్తీ చేసే నిమిత్తం లోగడ తీసుకొన్న నిర్ణయానుసారం బోర్డు ప్రాథమికోపాధ్యాయులు సుమారు వందమంది జూన్ 1వ తేదీ నుంచి తగ్గించబడ్డారు

తగ్గించబడ్డ వారిలో చాలామంది ట్రెయినింగ్ పొందని వారు, ఒకసారి రిటైరై అయి తిరిగి పనిలో ప్రవేశించిన వారు, గ్రామాలలోని స్కూళ్లు ఏవీ మూసివెయ్యబడ లేదు.

ముందుగా ప్రభుత్వం అనుమతి పొందకుండా, కేవలం బడ్జెటులోటు అనే కారణంతో స్కూళ్ళను మూసివేయవలదని స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి బోర్డు స్పెషల్ ఆఫీసరుకు జారీచేసిన సర్క్యులర్‌లో తెలియజేశారు

బోర్డు జనరల్ అక్కౌంట్సులో మూడు లక్షలు, ప్రాథమిక విద్యాబడ్జెటులో మూడు లక్షలు లోటు ఏర్పడ్డట్టు రికార్డు చెయ్యబడింది.

బోర్డు బడ్జెటు ఎస్టిమేట్లను ప్రభుత్వం పరిశీలించి సిబ్బందిని తగ్గించుకోవలసిందిగా సలహా యిచ్చింది.

ఇంగ్లీషులో, తమిళంలో విద్యాబోధ

కర్నూలు స్కూళ్ళలో అవకాశం కల్పించడానికి ప్రభుత్వం ఆలోచన

కర్నూలు, జూన్ 8—మద్రాసు నుంచి యిక్కడికి వచ్చిన ఆఫీసర్ల సెక్రెటేరియట్ సిబ్బంది పిల్లలకోసం ఈ పట్టణంలోని హైస్కూళ్ళలో ఇంగ్లీషులోను, తమిళంలోను విద్యాబోధ జరిపించే సౌకర్యం కల్పించడానికి ఆంధ్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు నేడిక్కడ తెలుస్తున్నది.

ఇంగ్లీషులోను తమిళంలోను విద్యాబోధ చేసే నిమిత్తం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చెయ్యడానికి తగినంత మంది విద్యార్థులున్నారో, లేదో తెలుసుకునే నిమిత్తం సమాచారం సేకరించ బడుతున్నది.

కర్నూలులో బాలురకు మూడు హైస్కూళ్లు, బాలికలకు రెండు హైస్కూళ్ళు ఉన్నవి.

దేశంలో నిల్వ తేలిన పొగాకు అమ్మకం

ప్రాచ్యదేశాలలో మార్కెట్ల పరిశీలనకు రఘురామయ్యగారి అధ్యక్షతను కమిటీ

మద్రాసు, జూన్ 9—ఇండియాలోని పొగాకు నిలవలను ప్రాచ్యదేశాలకు ఎగుమతి చెయ్యడానికి గల అవకాశాలను పరిశీలన చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక రాయబార వర్గాన్ని నియమించినట్లు తెలుస్తున్నది. ఈ రాయబార వర్గానికి పార్లమెంటు సభ్యులు శ్రీ కొత్త రఘురామయ్యగారు నాయకులు, శ్రీయుతులు యస్. నరహరి, మద్ది వెంకట సుబ్బారావు, మిస్టర్ గుబె, డాక్టర్ యం. ఎస్. పటేల్ (కార్యదర్శి) సభ్యులుగా నియమించబడినారు. వీరు చైనా, జపాన్, హాంకాంగ్, థాయ్‌లెండ్, ఇండోనేసియా, సింగపూరులను సందర్శించనున్నారు.

ఈ నెలాఖరులోగా రాయబారవర్గం బయలుదేరగలదని తెలుస్తున్నది.

శ్రీ కొత్త రఘురామయ్యగారు నిన్నటి దినమే ఢిల్లీనుంచి మద్రాసుకు వచ్చినారు, నిన్న శ్రీ యస్. నరహరి, మద్ది వెంకట సుబ్బారావు, పటేల్‌గార్లు శ్రీ రఘురామయ్యగారిని కలుసుకొని రాయబారం కార్యక్రమ వివరాలు చర్చించినట్లు తెలుస్తున్నది. నేడు కూడా వారు సమావేశమైనారట.

అనంతపురం జిల్లాకు మైనర్ ఇరిగేషన్

ఒక లక్ష 45 వేలు మంజూరు

అనంతపురం, జూన్ 7—1954-55 సంవత్సరానికి అనంతపురం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులు నిర్వహించే నిమిత్తం లక్ష 45 వేల రూపాయలు, గ్రామాలలో నీటి సరఫరా స్కీము అమలుపరచడానికి లక్ష రూపాయలు ఆంధ్రప్రభుత్వం కేటాయించింది.

జాతీయ విస్తరణ కార్యక్రమాలు అమలు జరుగుతున్న చోట్ల హిందూపురం బ్లాక్‌కు 34 వేల రూపాయలు, మడకశిర బ్లాక్‌కు 16 వేల రూపాయలు కూడా ప్రభుత్వం మంజూరుచేసింది. ఈ గ్రాంటులు ఇరిగేషన్ స్కీములకు ధన సహాయం చెయ్యడానికి, రైతులకు ఋణాలు మంజూరు చెయ్యడానికి ఉద్దేశించబడినవి. రైతులకిచ్చే ఋణం ఏటా స్వల్పంగా వసూలు చెయ్యబడుతుంది.

మీ పాత టైరులు క్రొత్త వానిషలే తయారు చేయవచ్చును

—ఒకసారి కాదు, రెండు మూడు సార్లు. చాలకాలం పనిచేసి చెడిపోకముందే మీ టైర్లను టైర్ సోల్సుకు పంపండి. త్రెడ్ గుర్తు ఇంకను కనబడుతున్నప్పుడే వాటిని ఊడదీసి సగంకంటె తక్కువ ఖరీదులో కొత్తటైర్ మైలేజిని పొందండి.



తక్కువ ఖరీదులో ఎక్కువ టైర్ మైలేజి ఎక్కువ టైర్ భద్రత

టైర్‌సోల్సు

అతి తక్కువ కర్చులో ఇంకను కొత్తటైరు మైలేజికి

స్టేన్సు మోటార్సు (సౌత్ ఇండియా) లిమిటెడ్

"టైర్ సోల్సు డిపార్టుమెంట్" కోయంబత్తూర్ అండ్ మద్రాసు

ఫ్యాక్టరీలు

కోయంబత్తూరు, మద్రాసు, కోట్టాయం, బెంగుళూరు అండ్ కలకత్తా

ప్రతి పట్టణంలో "టైర్ సోల్సు" డీలరు వున్నాడు EP

KIRLOSKAR-PETTER

ఇంజనులు, పంపులు, మోటార్లు మావద్ద దొరకును.

రేడియో & ఎలక్ట్రికల్స్

ఇంజనీర్లు - కంట్రాక్టర్లు

Grams: Radelect విజయనగరం Phone: 111.

గుంటూరులో హైకోర్టు స్థాపన

ప్రజల సౌకర్యానికి 1-7-54 నుండి అదనంగా ఎక్స్‌ప్రెస్ బండ్లు

బెజవాడ - గుంటూరు:

* మచిలీపట్టణంనుండి ఉ 6 గం. లకు బయలుదేరే బండి బెజవాడకు ఉ 9-35 గం.లకు చేరి అక్కడి నుండి ఉ 9-45 గం కు బయలుదేరి మధ్య ఆగకుండ సరాసరి గుంటూరుకు ఉ. 10-35 గం కు చేరుతుంది.
* గుంటూరు నుండి సా 4-55 గం లకు బయలుదేరే బండి మధ్య ఆగకుండ సరాసరి బెజవాడకు సా. 5-45 గం.లకు చేరి అక్కడినుండి యిప్పటివలె మచిలీపట్టణం రా. 8-55 గం. కు చేరుతుంది.
* గుంటూరునుండి ఎక్స్‌ప్రెస్ ఉ. 11-05 గం లకు బయలుదేరి బెజవాడకు 12 గం. లకు చేరి అక్కడినుండి సా. 3-15 గం. కు బయలుదేరి గుంటూరుకు సా. 4-05 గం. కు చేరుతుంది.

తెనాలి - గుంటూరు:

* తెనాలినుండి ఉ 10-02 గం కు బయలుదేరి మధ్య ఆగకుండ గుంటూరుకు ఉ 10-40 గం కు చేరుతుంది గుంటూరునుండి సా. 5-05 గం కు బయలుదేరి తెనాలి సా. 5-42 గం కు చేరుతుంది.
* గుంటూరునుండి ఉ 9 గం లకు బయలుదేరి తెనాలి ఉ 9-50 గం లకు చేరుతుంది. తెనాలి నుండి సా 5-52 గం. లకు బయలుదేరి మధ్య ఆగకుండ గుంటూరు సా 6-28 గం. కు చేరుతుంది

నోటు. ఉన్న అవకాశాలనుబట్టి శ్రద్ధగా సర్దుబాట్లుచేసి సాధ్యమైనంతవరకు ఉత్తమమైన ఏర్పాట్లు చేయబడ్డాయి. బెజవాడ—దొనకొండ మధ్యను, తెనాలి—గుంటూరు మధ్యను, ఇతర రైళ్ల రాక పోకల విషయంలో చేయబడిన స్వల్పమార్పులను ఆయా స్టేషన్లలోని నోటీసులలో చూచుకొనవచ్చును



నొప్పితో అవస్థనా?

"నోపెయిన్"

బాధను వెంటనే గుణపరచును.

ఒక కలకత్తా కెమికల్ తయారింపు

దక్షిణ ఇండియా ఆఫీసు. 5/149, బ్రాడ్వే, మద్రాసు

ఈ పాటలతోపాటు యింకా అనేక పాటలు దిగువ చిత్రంలో చూచి, వినండి.

నయా చాంద్ హోగా నతారా రహేంగే, దిల్ మేరా హై దివానా మొహబత్‌కా! పియా మైన్ తూ హై బవారి.... దేఖో ఓ చాంద్ మస్కే కర్తా హై ఇషారే.

ఫిల్మిస్తాన్ వారి షార్ట్

నటించినది: * శ్యామ, * శశికళా

2వ వారం అశోక్ - మద్రాస్

అశోక్ హైదరాబాద్

ఇంకా తదితర కేంద్రాలలో

త్వరలో: శేషమహల్ - విజయవాడ. అశోక్ - విజయనగరం. వెలెక్షు - విశాఖపట్టణం.

విశాలాంధ్రలో 2వ వారం

ప్రతిపట్టణంలో ఘనవిజయంసాధించిన ఆదర్శచిత్రం



మనోహర్ పిక్చర్స్‌వారి

మనోహర

తెలుగు

డైరెక్షన్: ప్రసాద్

పూర్ణా రిలీజ్

RIGHTS CONTROLLED BY RADHAKRISHNA FILMS LTD ALLEPPEY

BALAN

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 17 సంచిక : 137
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
11-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

800893

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

పట్టభద్రులైన అంధులు

సికిందరాబాద్, జూన్ 9—ఈ ఏడు ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన బి. ఎ పరీక్షలో యిద్దరు అంధ విద్యార్థులు—అబ్రహాం లింకన్ (నైజాం కాలేజి), సయ్యద్ హుస్సేన్ (యూనివర్సిటీ కాలేజి) ఉత్తీర్ణులైనారు. ఇండియా ప్రభుత్వం, ఉస్మానియా యూనివర్సిటీ వీరికి స్కాలర్‌షిప్పు లిచ్చింది. యూనివర్సిటీలో వీరు పోస్టు గ్రాడ్యుయేట్‌కోర్సులు చదవాలని సంకల్పించుకొన్నారు.

జులై 5 నుంచి ఆంధ్రా హైకోర్టు ప్రారంభం- ప్రెసిడెంట్ ఉత్తరువు

ముగ్గురు జడ్జీలతో పని మొదలు; తర్వాత బహుశా మరి ముగ్గురి నియామకం

బందీగా నాటిన మొక్క ప్రధాని పదవిలో ఇచ్చిన కాన్క

న్యూఢిల్లీ, జూన్ 9—తొమ్మిది సంవత్సరాల క్రిందట 1945లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అల్మోరా జిల్లా జైలులో రాజకీయ ఖైదీగావుండగా ఆయన జైలు ఆవరణలో ఒక రేగిమొక్కను నాటారు.

తర్వాత కొలదికాలానికే ఆయన జైలునుంచి విడుదలచేయబడ్డారు. భారత స్వాతంత్ర్యం సిద్ధించడంవల్ల కలిగిన ఆనందోత్సాహలలోను, పరిపాలనా విషయాలలో గురుతర బాధ్యతలను నిర్వహించడంలోను నిమగ్నులై నందున ఆ రేగి చెట్టు సంగతి ఆయన పూర్తిగా మరచిపోయారు.

నేడు పండిట్ నెహ్రూకు అల్మోరా జిల్లా జైలు సూపరింటెండెంటు వద్దనుంచి రేగిపండ్లు పార్సెలు వచ్చింది. అవి నెహ్రూజీ బందీగా వున్నప్పుడు ఆ జైలు ఆవరణలో నాటిన రేగు చెట్టు తొలి ఫలాలు. జైలు సిబ్బంది ఆ మొక్కను జాగ్రత్తగా పెంచడంవల్ల ఈనాడు అది ఒక పెద్దచెట్టుగా పెరిగింది.

ఆ పార్సెలుతోపాటు ఆ జైలు సూపరింటెండెంటు వ్రాసిన లేఖలో యీ విధంగా వున్నది: "మీరు ఆనాడు నాటిన రేగిమొక్క ఈనాడు పెద్ద చెట్టు అయింది. దానిని అందరూ అతి పవిత్రమైనదిగా భావించి అత్యంత శ్రద్ధాభక్తులతో దానిని చూస్తున్నారు. తొలిసారిగా ఆ చెట్టుకుకాసిన ఫలాలను మీకు కానుకగా పంపుతున్నాము. వాటిని మీరు అతి సంతోషంతో స్వీకరించి మీ ఆశీర్వచనాలను పంపగోరుతున్నాము".

1954 ("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 9— జులై 5 వ తేదీ నుంచి ఆంధ్రా హైకోర్టు ప్రత్యేకంగా ఏర్పాటు కాగలదని ప్రకటిస్తూ ఇండియా ప్రభుత్వం నేడొక నోటిఫికేషన్ జారీ చేసింది.

ఇండియా ప్రభుత్వం హోంశాఖ వారు జారీ చేసిన ఈ నోటిఫికేషన్‌లో ఇలా వుంది.-

"1954 జులై 5 వ తేదీనుంచి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టును ఏర్పాటు చేయాలని సిఫార్సు చేస్తున్న తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి, ఆంధ్రరాష్ట్ర చట్టంలోని 28 వ సెక్షన్ 2 వ సబ్-సెక్షన్ ప్రకారం ఆ తీర్మానం ప్రెసిడెంట్‌కు దాఖలు చేయడం జరిగినందున జులై 5 వ తేదీన "ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పాటు కావాలని ఇందుమూలంగా ప్రెసిడెంట్ చే నిర్ణయించడమైనది"

ఆంధ్ర హైకోర్టు గుంటూరులో స్థాపించబడుతుంది.

ముగ్గురు జడ్జీలతో ప్రారంభం

మద్రాసు, జూన్ 10 —జులై 5 వ తేదీ నుంచి ఒక చీఫ్ జస్టిస్, ఇద్దరు జడ్జీలతో ఆంధ్ర హైకోర్టు ప్రారంభం కాగలదని కర్నూలునుంచి నేడిచ్చటకు వచ్చిన డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికా విలేకరులతో చెప్పారు. ఇంకా అదనంగా జడ్జీలను నియమించడమనేది ఇండియా ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారమని, అదనంగా జడ్జీలు అవసరమైతే వారు నియమించగలరనీ శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

హైకోర్టు స్పెషల్ ఆఫీసరు శ్రీ కె సుబ్బారావుగారు నేడిచ్చటనుంచి బయలుదేరి గుంటూరు వెడుతున్నారు.

ఐ. సి. యస్. జడ్జీల నియామక సమస్య

కర్నూలు, జూన్ 10—ఆంధ్ర హైకోర్టులో జడ్జీలుగా శ్రీయుతులు కె సుబ్బారావు, పి చంద్రారెడ్డి, కె ఉమామహేశ్వరంగార్లుకాక మరొక జడ్జీని కూడా మద్రాసు హైకోర్టునుంచి తీసుకొనడం తథ్యమని, ఈ విషయం దాదాపు పరిష్కారమైనట్లేనని అతివిశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఉమ్మడి మద్రాసు హైకోర్టులోని అయిదుగురు ఐ సి యస్ జడ్జీలలోను కనీసం ఇద్దరినైనా ఆంధ్ర హైకోర్టుకు తీసుకోవాలని ఇండియాప్రభుత్వం సూచించిందని ఒక్కరిని మాత్రమే తీసుకొనడానికి ఆంధ్రప్రభుత్వం సమ్మతించినదని చెప్పబడుతున్నది కూడా.

ఈ సందర్భంలోనే జస్టిస్ మాక్, జస్టిస్ బాలకృష్ణయ్యరీగార్ల పేర్లు మద్రాసు వర్గాలలో సూచించబడుతున్నవి.

ఆంధ్రహైకోర్టుకు మొత్తంఆరుగురుజడ్జీలు వుండగలరట. ఆరవ వారిని న్యాయవాదులనుంచి నియమించడం జరుగుతుందట. జులై 5 వతేదీ నుంచి ముగ్గురు జడ్జీలతో మాత్రమే ఆంధ్ర హైకోర్టు ప్రారంభమౌతుందట.

ప్రస్తుతం అమల్లో వున్న సంప్రదాయాల ప్రకారం కొత్త జడ్జీల నియామకం చీఫ్ జస్టిస్‌తో సంప్రతించిన మీదట జరుగుతుంది కనక, ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవీ స్వీకరణ జరిగిన తరువాతనే ఖాళీలను భర్తీ చేయగలరని చెప్పబడుతున్నది కూడా.



జూన్ అయిదవ తేదీన దేశముఖ్ దంపతులు కర్నూలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు, రెవిన్యూ మంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు, చీఫ్ సెక్రెటరీ శ్రీ ఓ. పుల్లారెడ్డిగారు స్వాగత మిచ్చినప్పుడు తీసిన ఫొటో

బేగం లియాకత్ అలీఖాన్

నెదర్లెండ్స్‌లో పాకిస్తాన్ రాయబారిగా నియామకం

హేగ్, జూన్ 9—నెదర్‌లెండ్స్‌లో పాకిస్తాన్ రాయబారిగా బేగం లియాకత్ అలీఖాన్ నియమించబడినట్లు నేటిరాత్రి ప్రకటించబడింది.

ముస్లిం దేశంలో రాయబారి పదవికి స్త్రీ నియమించబడడానికిదే మొదలు.

ఇంతవరకు పాకిస్తాన్ తరపున నెదర్‌లెండ్స్‌లో ఛార్జి-డి-ఎఫెయిర్స్‌గావున్న ఆయనకు మధ్యప్రాచ్యదేశాలలో దేనిలోనో ఒక పదవి సమకూర్చబడగలదట.

యూరప్ సైన్యం ఒడంబడిక

ధ్రువీకరణకు ఫ్రెంచి అసెంబ్లీ సంఘం తిరస్కృతి

పారిస్, జూన్ 9—ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీకి చెందిన విదేశ వ్యవహారాల సంఘం యూరోపియన్ సైనిక ఒడంబడిక ధ్రువీకరణకు వ్యతిరేకంగా నేడు వోటు వేసింది. ధ్రువీకరణకు అనుకూలంగా 18 వోట్లు,వ్యతిరేకంగా 24 వోట్లు వచ్చాయి.

యూరోప్ సైన్యం ఒడంబడికపైన రక్షణ ఒడంబడికపైన 1952 మే నెలలోనే పారిస్, బాన్‌లలో సంతకాలు జరిగినప్పటికీ అంతవరకు ఇటలీ, ఫ్రాన్సులే వాటిని ధ్రువపరచలేదు.

జర్మన్ సైనిక పటాలాలతో సహా ఆరు యూరోపియన్ రాజ్యాల సైన్యాన్ని నిర్మించడానికి, పశ్చిమ జర్మన్ ఆక్రమణను తుదముట్టించడానికి వుద్దేశించబడినవి.

నూతన ప్రాథమిక విద్యా విధానం వెంటనే రద్దు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తున్నదని మంత్రి పట్టాభి రామారావుగారి ప్రకటన

కర్నూలు, జూన్ 10—ఒక సంవత్సరం నుంచి అమలు జరుగుతూవున్న నూతన ప్రాథమిక విద్యా ప్రణాళికను ఉపసంహరిస్తూ ఆంధ్రప్రభుత్వం వుత్తర్వులు జారీ చేస్తున్నదని, ఈ ఉపసంహరణ వెంటనే జరగగలదని నేడు విద్యాశాఖమంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు.

లోగడ ప్రాథమిక విద్యా పరిశీలక సంఘం ఏకగ్రీవంగా సిఫారసుచేసిన సమైక్య ప్రణాళికను సాధ్యమైతే అమలు పరచగలమని మంత్రి అన్నారు. ఈ పరిశీలకసంఘం అభిప్రాయము, ప్రజాభిప్రాయముకూడా నూతన ప్రాథమిక విద్యా ప్రణాళికకు వ్యతిరేకంగా వున్నాయని, అందువల్లనే దానిని ఉపసంహరించడం జరుగుతున్నదని ఆయన వివరించారు.

ఈ విషయంలో నిన్ననే పదవీ స్వీకారం చేసిన విద్యాశాఖ డైరెక్టరు శ్రీ డి ఎస్ రెడ్డిగారితో తాను చర్చించగలనని, ఈ పరిశీలసంఘంవారి సిఫారసులలో సాధ్యమైనన్నిటిని అమలుపరిచే దృష్టితోనే ఈ చర్చలు జరపగలనని మంత్రి అన్నారు.

ఈ సమైక్య ప్రణాళికను అమలుజరపడం ఈ సంవత్సరానికి వీలుపడకపోతే, తాత్కాలికంగా కొద్దికాలంపాటు పాతపద్ధతికే మరల వెళ్లవలసివుంటుందని ఆయన అన్నారు.

ఈ సిఫారసులలో ఆర్థిక విషయాలకు సంబంధించిన వాటిని అమలుపరిచే ముందు చాల పరిశీలించవలసి వుంటుందన్నారు.

పాఠ్య పుస్తకాలను సరఫరా చేసే బాధ్యతను ప్రభుత్వమే స్వీకరించాలన్న సిఫారసుకు తాను సుముఖుడనేనని శ్రీ పట్టాభిరామారావుగారన్నారు. అయితే, ఈ సిఫారసును ఈ సంవత్సరమే అమలుపరచడం కష్టమన్నారు.

కృష్ణా సిమెంటు కార్మికుల సమ్మె

ఆరుగురు స్త్రీలతో సహా ఎనిమిదిమంది అరెస్టు

మంగళగిరి, జూన్ 8—కృష్ణా సిమెంటు కంపెనీ వర్కర్లు 800 మంది గత నెల 20వ తేదీనుంచి సమ్మెసాగిస్తున్నారు. ఇప్పటికి సమ్మెదార్లలోనుంచి దాదాపు 60 మంది పనిలోకి వెళ్లారు. ఇంకా కొందరు పనిలోకి వెళ్ళదలచుకున్నారట.

కొందరు పనిలోకి వెళ్ళవస్తున్నవారి కళ్లలో కారం కొట్టినట్లు, కృష్ణా సిమెంటు హాల్టు స్టేషన్ బుకింగ్ గుమాస్తాపై దౌర్జన్యం చేసినట్లు, అందుమీద గుంటూరు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రాఘవేంద్రరావు మంగళగిరి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి టి నికోడమస్‌గార్లు రిజర్వు బందోబస్తుతో వెళ్ళి ఆరుగురు స్త్రీలను, ఇద్దరు మగవారిని గతరాత్రి అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

సిమెంటు కంపెనీవద్ద రిజర్వు లోకల్ పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయబడింది.

"రాష్ట్ర వాణి"

కర్నూలు, జూన్ 10—ఆంధ్ర ప్రభుత్వం సమాచార శాఖవారు త్వరలోనే తెలుగులోను, ఇంగ్లీషులోనుకూడా 'రాష్ట్ర వాణి' పక్ష పత్రికను ప్రకటించనున్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని గురించి, ఆంధ్ర ప్రభుత్వం కార్యక్రమాలను గురించి ఉపయోగకరమైన వ్యాసాలు సమాచారం వుండే ఈ పత్రికను, ప్రజలకు అది ఉపయోగపడడాన్ని బట్టి వార పత్రికగా ప్రచురించడానికి ఆలోచన జరుగుతున్నదట కూడా.

గుత్తి న్యాయవాది హత్య

అనంతపురం, జూన్ 10—గుత్తిలో న్యాయవాది శ్రీ జి నాగిరెడ్డిగారు హత్య చెయ్యబడ్డట్టు నేడిక్కడికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వద్ద నుంచి వచ్చిన టెలిగ్రామ్ వల్ల తెలుస్తున్నది.

వార్త రాగానే జిల్లా పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ సాతూరి గుత్తికి వెళ్ళారు.

సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు నిజాం ప్రభుత్వం సమ్మతి

నందికొండ ఒడంబడికలో ఇది లిఖిత పూర్వకంగా కలదని సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, జూన్ 10—సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి తాము అభ్యంతరం చెప్పబోమని హైదరాబాద్ ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి హామీయిచ్చిందని, నందికొండప్రాజెక్టుపై ఉభయప్రభుత్వాలు కలిసి సమర్పించిన నివేదికలో ఈ విషయం లిఖిత పూర్వకంగా పేర్కొనబడిందనీ శ్రీ సంజీవరెడ్డిగారన్నారు. సిద్ధేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టు అని కూడా కర్నూలునుంచి నేటి వుదయం మద్రాసుకువచ్చిన ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు "ఆంధ్రప్రభ" విలేకరితో అన్నారు.

ఆంధ్రదేశంలో నిర్మించబడవలసిన ప్రాజెక్టులు చాలా కలవనీ, వాటిని రెండవ పంచవర్ష ప్రణాళికలోనేగాక, తర్వాత అమలు జరిగే పంచవర్ష ప్రణాళికలలోకూడా చేర్చవచ్చుననీ, గోదావరి జలాన్ని పూర్తిగా వినియోగించుకుంటే మొత్తం దక్షిణ భారత స్వరూపమే మార్చవచ్చుననికూడా ఆయన పేర్కొన్నారు.

అంతగా అయితే, ఆ నిబంధన బాగుండదేని రాష్ట్రపతి సూచించవచ్చుననీ, ఆయన అలా సూచించేపక్షంలో ఆ నిబంధన సవరింపబడగలదని తాము హామీ యివ్వగలమన్నారు.

ఒకవేళ బిల్లుకో లోపాలు వున్నాయనే కారణంతో రాష్ట్రపతి అనుమతి నిరాకరించే పక్షంలో వచ్చే ఏడాదిలోనే ఆయన సూచించే లోపాల నన్నిటినీ సవరించగలమని హామీయిస్తూ బిల్లును ఆమోదింపజేయడానికి ప్రయత్నించగలమన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛాన్సలర్‌గా వుండాలనే నిబంధన కొత్తగా అసంగతంగా వుందని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి గొప్ప భవిష్యత్తు కలదని తాము భావిస్తున్నామనీ ఇదివరకు భారతదేశంలోని ఏ యూనివర్సిటీలోను లేని కొత్త కోర్సులు ఇచ్చట ఏర్పాటు చేయబడగలవనీ తమిళంతోసహా ప్రాచ్య భాషల అభివృద్ధికి ఈ యూనివర్సిటీ కృషిచేయగలదనీ అన్నారు. ఇండియాలోని గొప్ప భాషలలో తమిళం ఒకటని, ఈ భాష నేర్చుకోడానికి దక్షిణ దేశంలోని వారికి తిరుపతి యూనివర్సిటీలో అన్ని అవకాశాలు కలుగజేయడానికి తాము ప్రయత్నించగలమని ఆయన తెలిపారు.

శ్రీ సంజీవరెడ్డిగారు నేటి సాయంత్రం యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ సి డి దేశముఖ్‌గారిని కలుసుకుంటారు. రేపు రాత్రికి బయలుదేరి కర్నూలుకు వెడతారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ బిల్లు

రాష్ట్రపతి ఆమోదం తప్పక లభించగలదని ఆశాభావం

తిరుపతిలో యూనివర్సిటీ స్థాపనకు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నవనీ, కొత్త యూనివర్సిటీకి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఛాన్సలర్‌గా వుండాలని బిల్లులో పేర్కొనబడిన కారణంగా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం నిరాకరించబడుతుందని తాము భావించడం లేదని శ్రీ రెడ్డిగారు పేర్కొన్నారు.

బాగ్దాద్, జూన్ 9—ఇరాక్‌లో ఎన్నికల సందర్భంగా అభ్యర్థుల, అభిమానుల మధ్య జరిగిన సంఘర్షణలో ఇద్దరు మరణించారని, పెక్కుమంది గాయపడ్డారని దేశీయ వ్యవహారాల శాఖామంత్రి ప్రకటించారు.



టర్కీ-పాకిస్తాన్ రక్షణ సంధి

మధ్యప్రాచ్య రాజ్యాలకు విస్తరణకై యోచన

అంకారా, జూన్ 10—టర్కీ, పాకిస్తాన్‌ల సైనిక ఒడంబడికను మధ్య ప్రాచ్యంలోని యితర రాజ్యాలకు కూడా విస్తరించడానికి గల అవకాశాలను గురించి కూడా పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మదాలీ టర్కిష్ ప్రభుత్వ నాయకులతో జరిపే సమావేశంలో చర్చించ వచ్చునని తెలుస్తున్నది. ఈ దేశాల మధ్య సాంకేతిక, సైనిక, ఆర్థిక సహకారానికిగల అవకాశాలను గురించి కూడా చర్చించబడవచ్చు ననుకొంటున్నారు.

ఇస్తాంబూల్‌కు పాక్ ప్రధాని రాక

ఇస్తాంబూల్, జూన్ 9—పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మదాలీ నేడు విమానంలో కరాచీనుంచి ఇక్కడికి వచ్చారు.

ఈయన రేపు అంకారాకు వెళ్ళి టర్కిష్ నాయకులను కలుసుకొని మాట్లాడగలరట. ఈయన టర్కీలో నాలుగు రోజులపాటు వుండగలరు.

టర్కీ ప్రధాని మిస్టర్ మెండెరెస్ ఏథెన్సులో గ్రీక్‌నాయకులతో సంప్రదించి నేడిక్కడికి వచ్చారు. రేపు అంకారాలో ఆయన పాక్‌ప్రధానితో సంప్రదించగలరట.

లెబనీస్ ప్రధానితో అలీ సంభాషణ

బీరూట్, జూన్ 9—విమానంలో ఇస్తాంబూల్‌కు వెళుతూ నేడిక్కడ వుదయం ఆగిన పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ లెబనీస్ ప్రధాని అబ్దుల్లా యఫీతో సమీప మధ్యప్రాచ్య రాజకీయ పరిస్థితిని గురించి సంభాషించారు.

అలీ మొదట బీరూట్‌లోనే యఫీతో సంభాషించి తర్వాత పర్వత విశ్రాంతి కేంద్రమైన భాందోన్‌కు వెళ్ళి యఫీతోను, లెబనీస్ విదేశాంగశాఖ సెక్రటరీ-జనరల్‌తోను చర్చలు జరిపారు.

ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టర్

మద్రాసు, జూన్ 10—ఆంధ్ర ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ డి సదాశివరెడ్డిగారు నేడు తన పదవిని స్వీకరించారు.

ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి ఆస్ట్రేలియా మంత్రి కొత్త పథకం

—మునుముందుగా నెహ్రూతో చర్చ

("ఆంధ్రప్రభ" విలేకరి) కలకత్తా, జూన్ 9— ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి ప్రాతిపదికగా కొన్ని కొత్త సూచనలను తాను జెనీవాకు తీసుకువెడుతున్నానని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి మిస్టర్ ఆర్. జి. కేసీ నేడిక్కడ విశదం చేశాడు.

ఆసియా దేశాల వ్యవహారాలలో ఇండియా ప్రముఖపాత్ర నిర్వహించవలసివున్నది గనక ఈ సూచనలను గురించి తాను మునుముందుగా ప్రధాని నెహ్రూతో చర్చించదలిచానని ఆయన పేర్కొన్నాడు.

వెనక బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేసిన మిస్టర్ కేసీ ఆస్ట్రేలియానుంచి జెనీవాకు వెడుతూ నేడిక్కడ ఆగాడు. ఈయన రేపు ఇక్కడనుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నాడు.

ఈ సూచనలను గురించి జెనీవాలో తాను బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌తోను, అమెరికన్ ప్రతినిధి వర్గనాయకుడు మిస్టర్ బెడెల్ స్మిత్‌తోనుకూడా చర్చించగలనని ఆయన అన్నాడు.

ఇండో-చైనాలో పరిస్థితిని గురించి ముచ్చటిస్తూ అక్కడ పరిస్థితి గత ఆరువారాలలోను విషమ రూపం ధరించిందనీ, ముఖ్యముగా ఎర్రనది డెల్టాలో సైనిక పరిస్థితి మరింతగా విషమించిందనీ, అయినప్పటికీ జెనీవా సంప్రతింపుల ద్వారా ఇండో-చైనా సమస్య పరిష్కరించబడగలదనే తాను ఇప్పటికీ ఆశిస్తున్నాననీ మిస్టర్ కేసీ తెలియజేశాడు.

అంతర్జాతీయ రంగంలో ప్రధాని నెహ్రూ అశేష గౌరవ ప్రతిష్ఠల నార్జించుకొనడమేకాక ఆయన వైఖరిని ఆగ్నేయ ఆసియా రాజ్యాలు తరచు తమకు ఒరవడిగా స్వీకరిస్తున్నందుననే తన సూచనలను గురించి తాను మునుముందుగా ఆయనతో చర్చించదలిచానని వివరించాడు.

జెనీవాలో ఈ సూచనలనపై బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులతో మాత్రమే కాకుండా కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధులతో కూడా చర్చించాలని కోరుతున్నానని అన్నాడు.

ఆగ్నేయ ఆసియా రక్షణసంధి

ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థా నిర్మాణానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాల ప్రసక్తి తెచ్చి, అట్టి సంస్థ స్థాపనపట్ల ఇండియా సుముఖంగా లేదని తనకు తెలుసుననీ, ఆసియా దేశాలు ఆత్మరక్షణ విషయంలో పరస్పరం సహాకరించుకోవాలంటె అట్టి పరస్పర రక్షణ సహాయ సంస్థలో వీలైనన్ని ఆసియా దేశాలు చేరడం మంచిదని తాను అభిప్రాయపడుతున్నానని మిస్టర్ కేసీ పేర్కొన్నాడు.

అమెరికా సైనిక ప్రోమత విషయంలో మొత్తం ప్రపంచంలో అత్యంత ప్రబలమైన దేశమై వున్నదున ఈ రక్షణ వ్యవస్థ స్థాపనకు దాని నాయకత్వం అనివార్యమని తాను భావిస్తున్నా నన్నాడు.

ప్రెస్ ట్రస్ట్ అఫ్ ఇండియా విలేకరి ఇలా వ్రాస్తున్నాడు —

"ప్రధాని నెహ్రూతో చర్చించడానికి తాను ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి కొన్ని కొత్త సూచనలను-ఒక విధంగా ఒక కొత్త ప్రణాళికను తీసుకు వచ్చినట్టు మిస్టర్ కేసీ విశదం చేశాడు.

ఢిల్లీకి మిస్టర్ కేసీ ఆగమనం

న్యూఢిల్లీ, జూన్ 10— ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి మిస్టర్ ఆర్. జి. కేసీ నేటి మధ్యాహ్నం కలకత్తా నుంచి విమానంలో ఇక్కడకు వచ్చాడు.

ఆగ్నేయ ఆసియా సమస్యలను గురించి చర్చించే నిమిత్తం ఈయన ప్రధానినెహ్రూను నేటి సాయంకాల 4-30 గంటలకు కలుసుకొనగలడని తెలుస్తున్నది.

ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి జెనీవా సమావేశంలో సమర్పించడానికి తన వద్ద తన సొంత ప్రణాళిక ఏమీలేదనీ మనం అవలంబించే వైఖరిపైనే ఈ సమస్యా పరిష్కారం ఆధారపడివుంటుందనీ మిస్టర్ కేసీ పాలం విమానాశ్రయంలో దిగగానే పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ విశదం చేశాడు.

తాను జెనీవాకు వెళ్ళి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్, అమెరికన్ ప్రతినిధి వర్గ నాయకుడు మిస్టర్ బెడెల్ స్మిత్‌లతో చర్చలు జరపడానికి ముందు ఇక్కడ ప్రధాని నెహ్రూతో సంప్రతింపులు జరపదలిచానని తెలియజేశాడు. జెనీవానుంచి ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్ళడానికి ముందు తాను లండన్‌కు, వాషింగ్టన్‌కుకూడా ఒకసారి వెళ్ళిరావాలని ఆశిస్తున్నా నన్నాడు.

ఇండో-చైనాలో యుద్ధవిరమణ పర్యవేక్షణకై నియమించబడే తటస్థ రాజ్యాల సంఘం ఏయేరాజ్యాలకు సభ్యత్వం వుండాలనే సమస్యపై జెనీవాలో అంగీకారం కుదరకపోవడం పెద్ద ప్రతిబంధకంగా, పరిణమించగలదా? అని ప్రశ్నించగా, అది ఇండో-చైనా సమస్యకు సంబంధించిన ఒకానొక అంశం మాత్రమేననీ, సంప్రతింపుల ద్వారా ఇండో-చైనా సమస్య పరిష్కరించబడాలన్నదే ఆ సమావేశం ప్రధాన లక్ష్యమనీ, సంప్రతింపుల ద్వారా జరగగల ఈ పరిష్కారం స్వతంత్ర ఆసియా రాజ్యాల అభిప్రాయాలకు, ధృక్పథానికి అనుగుణంగా వుండాలనీ, ఈ విషయంలో ప్రధాని నెహ్రూ ప్రముఖపాత్ర నిర్వహించవలసి వున్నదనీ మిస్టర్ కేసీ విశదం చేశాడు.

మిస్టర్ కేసీ ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు.

"నేను ఆస్ట్రేలియానుంచి బయలుదేరడానికి ముందు ఈ సమస్యను గురించి మా మంత్రివర్గ సభ్యులతో సాకల్యంగా చర్చించాను. వారు నా వైఖరితో పూర్తిగా ఏకీభవిస్తున్నారు."

యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో ఏయే రాజ్యాలకు ప్రాతినిధ్యం వుండాలనే విషయమై కమ్యూనిస్టు నాన్-కమ్యూనిస్టు వైఖరులకు మధ్యమ మార్గాన్ని అవలంబించ దల్చుకున్నారా? అని ప్రశ్నించగా, మిస్టర్ కేసీ 'అవు'నని సమాధానమిచ్చాడు.

ఇండో-చైనా సమస్య అతి ముఖ్యమైనదనీ దానిని జెనీవా సమావేశం వలానా తేదీలోగా పరిష్కరించాలని గడువు పెట్టడం భావ్యంకాదనీ ఆయన మరొకప్రశ్నకు సమాధానంగా తెలియజేశాడు.

ఆగ్నేయ ఆసియా రక్షణసంధికి తగు ఏర్పాటులు చేయడానికిముందు అవసరమైతే కామన్‌వెల్త్ ప్రధానులసమావేశం ఏర్పాటు చేయబడవచ్చునని సూచించాడు.

మిస్టర్ కేసీకి విమానాశ్రయంలో ఇండియా విదేశాంగశాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్ ఆర్ పిళ్లె, శ్రీ ఐ ఎన్ చోప్రా, ఆస్ట్రేలియా కెనడాల హైకమిషనర్లు ఇంకా ఇతర ఉన్నతోద్యోగులు స్వాగత మిచ్చారు.

పారిశ్రామిక అభివృద్ధి సంస్థ

సెప్టెంబరునుంచి పని చేయగలదట

బొంబాయి, జూన్ 9—ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన సారథ్య సంఘంవారు కార్పొరేషన్‌కు చిత్తు నియమావళిని తయారు చేయడానికిగాను నేడిచ్చట శ్రీ ఎ రామస్వామి మొదలియార్ అధ్యక్షతను సమావేశమైనారు. వీరు తయారుచేసిన కార్పొరేషన్ మెమొరాండం నియమావళిని ప్రపంచబ్యాంకీ ఆమోదానికి పంపిస్తున్నారు. సెప్టెంబరునాటికి కార్పొరేషన్ పనిచేయగలదని తలంచబడుతున్నది. ఈ సారథ్య సంఘంవారే కార్పొరేషన్ ఏర్పాట్లను గురించి ప్రపంచ బ్యాంకీతో సమాలోచనలు జరిపారు కూడా.

నేడు జరిగిన సారథ్యసంఘ సమావేశంలో శ్రీ ఎ డి ష్రాఫ్, శ్రీ జి డి బిర్లా, శ్రీ హీరేన్ ముఖర్జీ, శ్రీ కస్తూరిభాయ్ లాల్‌భాయ్‌గార్లు పాల్గొన్నారు.

యానాం పరిస్థితి

కర్నూలు, జూన్ 10—ఫ్రెంచి యానాంలో విలీనీకరణోద్యమం యథారీతిగా సాగుతూనే వున్నదని ఇక్కడికి వస్తున్నవార్తలు తెలుపుతున్నాయి.

పారిస్ సంప్రదింపులు విఫలమైనాయి కనుక, ఇక ఈ స్థావరాలను కలుపుకోడానికి ఇండియా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విలీనీకరణవాదులు కోరుతున్నారు.

సిటీ టెక్నికల్ కాలేజీ

23/127, ఏలూరు రోడ్డు, విజయవాడ - 2.

ఈ సంవత్సరము 25-6-54 తేది నుండి తిరిగి ప్రారంభము

ప్రతి దినం ఉదయం 10-30 నుండి 1 గంటవరకు, సాయంత్రం 2 నుండి 4-30 వరకు ప్రాక్టికల్సుతో సహా పనిచేయును

ఓవర్సీర్ డ్రాఫ్ట్సమన్ కోర్సు-పది మాసములు:-S S L C గాని, మెట్రిక్ గాని, చదివి తప్పినను చదువ నచ్చులు. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారు గవర్నమెంటులోగాని, ఇతరచోట్లగాని నెకు సుమారు 130 నుండి 200 వరకు సంపాదించగలరు. మా కాలేజీ నుండి క్రిందటి మూడు సంవత్సరముల్లో చదివినవారు సుమారు 80% ఉద్యోగములలో ఉన్నారు.

A. M I E. కోర్సు – 3 సంllలు :—వస్తు గ్రూపు M P C తో ఇంటరు ప్యాసయినవారు చదువ నచ్చులు. ప్యాసయినవారు B E లేక B Sc ప్యాసయిన వారితో ఉద్యోగములకు సమానార్హులు. మన రాష్ట్రంలో ఈ ఉద్యోగాలకు ఎక్కువ ప్రాధాన్యత గలదు.

ప్రాస్పెక్టసుకు అడ్మిషను ఫారంకు ఒక రూపాయ M O ద్వారా పంపవలెను.

ప్రిన్సిపాలు

ఎదురు చూడండి! రేపే విడుదల

బాలమిత్ర

— జన్మదిన సంచిక —

బాలమిత్రుల ఐదుఏళ్లు తెరిచారు అయిదేళ్లు నిండి ఆరో యేడు ప్రవేశించిన "బాలమిత్ర" కూడా ఎసందైన కథలతో ముస్తాబై రేపే వెలువడుతుంది మీ కాపీ కోసం నేడే మీ యేజెంటుకి చెప్పి వుంచండి

మేనేజరు, "బాలమిత్ర"



పూర్ణా థియేటరు ప్రొప్రయిటరు బంగారు శోభనాద్రిచే కాకినాడలో నూతనముగా నిర్మింపబడిన

లక్ష్మీటాకీస్ (లక్ష్మీభవనం)

ప్రారంభం నేడే.

టి. సూర్యనారాయణ రావు, బి. ఇ., ఏ. యం. ఐ. ఇ., కన్సల్టింగ్ యింజనీరు, 23/127, ఏలూరురోడ్డు :: విజయవాడ - 2

నవీన భవన నిర్మాణం, వంతెనలు, నీటి పారుదల సౌకర్యాలు, ఫ్యాక్టరీలు, పంపింగ్ ప్రాజెక్టులు, సెప్టిక్ టాంక్ మరుగు దొడ్లు మొదలైన వానికి యింజనీరింగు సలహాలకు మమ్ము సంప్రదించండి

ఆర్. సి. సిమెంటు కాంక్రీటు కట్టడములు మా ప్రత్యేకత.

మీ కలప సమస్య తీర్చుకొనండి!

ఖరీదులో అంతకన్న మేలైనది దొరకదు.

అండమాన్ కలప కొనండి.

14-6-54 ఉ 11 గం. లకు డిపో ఆఫీసువద్ద వేలంలో అమ్మబడును

మిగిలిన వివరములకు ఆఫీసర్ ఇన్-చార్జి, అండమాన్ గవర్నమెంట్ టింబర్ డిపో, ఎల్. టి. యార్డు, మద్రాసు హార్బర్, మద్రాసు - 1.

ఈస్టరన్ రైల్వే

రైల్వే స్థలం మీద రోడ్లు, బండ్ల, రహదారులు కాలిబాటల మూసివేత

దిగువ స్టేషన్ల వద్దను, సెటిల్మెంట్ల వద్దను, ఈస్టరన్ రైల్వే హద్దులలోవున్న ప్రయివేట్లు రోడ్లు, బండ్ల రహదారులు, కాలి బాటలు 15-6-1954 తేదీ ఉ 6 గం. ల మొదలు 24 గం.లు ప్రజల రాక పోకలకు మూసి వేయబడును.

పంత్ర గాచి, పోర్టు బ్లోస్టర్, దాంగ్రైల్, మైలు 17/20; మైలు 17/22, ఖర్గపూర్ సెటిల్మెంటు (ఏ) దక్షిణపు వైపు (బి) ఉత్తరపు వైపు. పురులియా. అనారా, అద్రా, రంకనాలి, భాగా, మొహుదా, మురి, రాంచి శాంతి పహారి, బంకూర, ఆపోజిట్ మైలు 144/3 బంకూర, చాట్నమధ్య. ఘట్‌సిలా, టాటా నగర్, సిని, చక్రధర్‌పూర్, చైబాస, డోంగోపోసి, జార్సుగూడ, రాయఘర్, బిలాస్‌పూర్ సెటిల్మెంటు, కర్గిరోడ్డు, పెండ్రారోడ్డు, సాడోల్, ఉమరాయ్, కాట్ని, డ్రగ్, రాయిపూర్, రాజ్‌నంద్‌గాన్, డోన్‌గర్‌గర్, గోండియా; కన్హన్, నాగపూర్, మోతిబాగ్, తుంసార్ రోడ్, గంగా ఝరి, గుడ్మా, సలేక్రాస, బోర్దాలా, చికోల్రి, నైనపూర్, హౌబాగ్, చింద్వారా, నగ్‌భిర్, పంచ్‌మారిరోడ్డు, టాల్‌చార్, ఖుర్దారోడ్డు, బర్హంపూర్, ఇచ్ఛాపురం, పలాసా, వాల్తేరు (లోకో సెటిల్మెంటు రోడ్డు తప్ప) రాయగడ్, కాంటాబంజి, అర్ధద సెటిల్మెంటు

చీఫ్ ఇంజనీర్.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

కారంచేడు పంచాయతీ యేరియాలోని రోడ్ల మరమ్మతు పనులకుగాను సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీలువేయబడిన టెండర్లు 21-6-54 తేదీన సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. టెండరు డిపాజిటు ఎస్టిమేటు మొత్తమునకు నూటికి 5/-మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

కారంచేడు, తేది 8-6-54 } తుమ్మల సాంబశివరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

శ్రీ రాజా ఇనుగంటి వెంకట రామారావుగారి మృతి

రాజమండ్రి, జూన్ 7— అన్నవరం దేవస్థానం ట్రస్టీ శ్రీ రాజా ఇనుగంటి వెంకట రామారావుగారు నిన్న సాయంకాలం ఆరు గంటలకు సామర్లకోటలో తన సోదరుడు చిన్నారావుగారి భవనంలో [illegible] మృతిచెందారు

పోలో ఆటలో ఈయన పేరు పొందారు ఇంపీరియల్ [illegible] ప్రాముఖ్యం వహించారు ఈయనకు ఒక కుమార్తె, ఇరువురు కుమారులు గలరు

ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు

1954 జూన్ 11, శుక్రవారం

తూర్పు బెంగాల్ పరిస్థితి

అయిదారేళ్ళ పాకిస్తాన్ చరిత్రలో ప్రభుత్వాలు తలకిందు కావడం గానీ, ప్రధాన మంత్రులు తొలగించబడడంగానీ నిత్యకృత్యంగా పరిణమించింది.

మంత్రివర్గాల బర్తరఫులు లీలా మాత్రమైన ముస్లింలీగు ప్రభుత్వానికి తూర్పు బెంగాల్ లో నూతనంగా ఏర్పడిన ఫజ్లుల్ హక్ మంత్రివర్గాన్ని కూలదోయడం మంచినీళ్ళ ప్రాయం.

అంతే గాక, తూర్పు బెంగాల్ ఎన్నికలలో జరిగిన పరాభవంతో కుమిలిపోతున్న ముస్లింలీగ్ నాయకత్వం హక్ మంత్రివర్గ పతనానికి సర్వవిధాలా యత్నిస్తుందని కూడా అనేకులు ఊహించిన విషయమే.

కాని, మంత్రివర్గం ఏర్పాటై పూర్తిగా ఆరువారాలు నిండినవో లేదో ఇంతలోనే ప్రజా ప్రభుత్వం అంతరించి గవర్నర్ పరిపాలన నెలకొల్పబడడం సంభవిస్తుందని మాత్రం ఎవ్వరూ అనుకోలేదు.

పాకిస్తాన్ గవర్నర్-జనరల్ పుచ్చుకున్న చర్య ఫలితంగా తూర్పు బెంగాల్ అసెంబ్లీలోని మొత్తం ముస్లిం స్థానాలు 224 లో 215 స్థానాలకు గెలిచి అధికారంలోకి వచ్చిన యునైటెడ్ ఫ్రంట్ పదవీభ్రష్టం కావడమేగాక ముద్దయిగా కూడా తయారైంది. ఇదివర కెన్నడూ ఎన్నికల ముఖ మెరుగని ముస్లిం లీగు ఫిర్యాదిగా కుర్చీలో కూర్చున్నది.

ప్రజా ప్రతినిధి ప్రభుత్వాన్ని రద్దుచేసి గవర్నర్ పాలనను అమలు జరపడంతో తూర్పు బెంగాల్ రాష్ట్రమంతటా అధికార నిరంకుశత్వం ప్రబలిపోయిందనీ, సైనిక పరిపాలనకు తుల్యమైన పరిస్థితులు ఏర్పడడంచేత ప్రజలలో, విశేషించి మైనారిటీ సంఘాలలో భయాందోళనలు అతిశయించాయనీ రాష్ట్రం నలుమూలలనుంచీ వార్తలు వెలువడుతున్నవి.

గవర్నర్ పాలన ప్రారంభమైంది మొదలుకొని నిన్నటి వరకు మొత్తం రాష్ట్రంలో 734 మంది అరెస్టు కాబడినట్టు నిన్న ఢాకానుంచి వెలువడిన అధికార ప్రకటనే తెలుపుతున్నది. ఇది గాక, పోయిన గురువారం పటుఖాలీలో 500 మంది అరెస్టు చేయబడినారనీ, పోలీసు కాల్పుల వల్ల పదిమంది మృతిచెందడం, నూర్గురు గాయపడడం సంభవించిందనీ కలకత్తాలోని "యుగాంతర్" పత్రిక ప్రకటించింది.

తూర్పు బెంగాల్ పత్రికలపై కఠినమైన సెన్సార్‌షిప్ అమలు జరపబడడంచేత అక్కడ జరుగుతున్న అధికారుల నిరంకుశ చర్యలుగానీ, ప్రజల కష్టనిష్ఠురాలు గానీ పూర్తిగా బయటకు పొక్కడం లేదు.

ప్రధానంగా ఖుల్నా, చిటగాంగ్, నారాయణగంజ్ ప్రదేశాలవద్ద జరిగిన అల్లరులను వారించలేకపోయిందన్న నెపంపైనే హక్ మంత్రివర్గానికి తిలోదకాలిప్పించడం జరిగింది.

హక్ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి ముస్లింలీగు వర్గాలే ఈ సంఘటనలను కల్పించినట్టు యునైటెడ్ ఫ్రంట్ పక్షాభిమానులు అంటున్నారు. అదేమైనా, ఖుల్నా, నారాయణగంజ్ వగైరా సంఘటనలకు కారకులెవ్వరో సమగ్రమైన విచారణ కావించిన పిమ్మటనే హక్ మంత్రివర్గానికి వాటి బాధ్యతను అంటగట్టి ఉండవలసింది.

అలాగాకుండా, ముందే మంత్రివర్గాన్ని రద్దుచేసి ఇప్పుడు అల్లరుల విషయమై న్యాయవిచారణ జరపనున్నామని ప్రకటించడం చేత ఏదోక సాకుపై హక్ మంత్రివర్గాన్ని తొలగించడమే కరాచీ ఉద్దేశమన్న విమర్శకు బల మేర్పడుతున్నది.

తూర్పు బెంగాల్‌లోని హిందువుల గౌరవాన్ని తమ గౌరవంగా భావించగలమనీ, త్రికరణ శుద్ధిగా పాకిస్తాన్ పౌరుల మనే భావం వారిలో కలగాలనీ గవర్నర్ సికందర్ మిర్జా నిన్న తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

తూర్పు బెంగాల్ హిందువులు అన్యథా ప్రవర్తించినట్టు రుజువు లేనప్పుడు వారి దేశభక్తిని శంకించవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. కాని, యునైటెడ్ ఫ్రంటుకు చెందిన ముస్లిం పౌరులతో పాటు హిందూ నాయకులను కూడా విచక్షణ లేకుండా నిర్బంధించడం చేత మైనారిటీ సంఘాలకు చెందిన ప్రజలు ఆందోళన చెందడం సహజం.

ఒకటి రెండు ప్రదేశాలలో జరిగిన అల్లరులకు గానీ, ఒకరిద్దరు మంత్రులాడిన అసందర్భపు మాటలకుగానీ మొత్తం రాష్ట్రంలోని ప్రజాప్రతినిధి ప్రభుత్వాన్ని రద్దు చెయ్యడమే ప్రజాస్వామికమని ప్రకటించుకునే పాకిస్తాన్ కీర్తికి పెద్ద కళంకం.

సాధ్యమైనంత త్వరలో గవర్నర్ పాలనను ముగింపుజేసి, ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం చేతనే అస్వ్యానత తొలగిపోగలదు.

తూర్పు పాకిస్తాన్‌లో గవర్నర్ పాలన

శోచనీయమని

ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ ప్రకటన

లాహోర్, జూన్ 9—తూర్పు బెంగాల్‌లో ఫజ్లుల్‌హక్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి, గవర్నర్ పరిపాలనను నెలకొల్పినందుకు ఖాన్ అబ్దుల్‌గఫర్‌ఖాన్ పాకిస్తాన్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

రావల్పిండిలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, బల ప్రయోగం ద్వారా సమస్యలెప్పుడూ పరిష్కారం కావని, అందువల్ల ప్రజలలో విద్వేషాలుమాత్రం రేకెత్తుతవని అన్నారు.

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలనను యేర్పాటు చేసివుండకూడదని, విభేదాలుంటే అన్నదమ్ములు పరిష్కరించుకొన్నట్టు పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ నిన్ననే కరాచీ నుంచి రావల్పిండి వచ్చారు రాజ్యాంగ పరిషత్తు సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఆయన వారం రోజుల లోపల తిరిగి కరాచీ వెళ్తారు

అఖిల పాకిస్తాన్ ఇస్లాంలీగ్ పంజాబ్ శాఖ అధ్యక్షుడు మిస్టర్ కైజర్ ముస్తాఫా నేడొక ప్రకటన చేస్తూ, గవర్నర్ పరిపాలన ప్రారంభించబడ్డ తర్వాత తూర్పు బెంగాల్‌లో అరెస్టు చెయ్యబడ్డ వారందరినీ విడుదల చెయ్యాలని కోరారు.

"వెంటనే ఎన్నికలు జరపాలి"

లాహోర్, జూన్ 9—ప్రస్తుతం మొత్తం దేశంలో విచక్షణా రహితంగా జరుగుతున్న అరెస్టులవల్ల ఆజాద్ పాకిస్తాన్ పార్టీ (వామపక్షం) తీవ్రమైన ఆందోళన ప్రకటించింది పౌరస్వాతంత్ర్యాలపై జరుగుతున్న ఈ దాడి వల్ల విద్వేషాలు, నిస్పృహ యింకా ఎక్కువ అవుతాయని పేర్కొన్నది.

ఢాకాలో పోలీసు గస్తీలను గురించి ప్రభుత్వ ప్రకటన

ఢాకా, జూన్ 9—తూర్పు బెంగాల్ ప్రభుత్వం కింది విధంగా ఒక ప్రకటన చేసింది —

యునైటెడ్ ఫ్రంట్ పార్టీ కార్యాలయాన్ని ఇంకా పోలీసులు కాపలా కాస్తూనే వున్నారని, అసెంబ్లీ పార్టీ భవనాన్ని సాయుధబలాలు ఆక్రమించుకొని వున్నవని కొన్ని కలకత్తా వార్తా పత్రికలలో ప్రకటించబడింది వాస్తవ విషయం మాత్రం ఇది — 144 వ సెక్షన్ ఉల్లంఘించబడకుండా చూసే నిమిత్తం జూన్ ఆరవ తేదీన యునైటెడ్ ఫ్రంట్ పార్టీ కార్యాలయం వద్ద, పోలీసులు కాపలా వుంచబడ్డారు అసెంబ్లీ సమావేశాలు ప్రస్తుతం జరగడంలేదు కనుక, ఈ భవనాన్ని గస్తీల నిమిత్తం స్థానికాధికారులు రాజకీయ నాయకులతో సంప్రతించిన పిమ్మట వినియోగించుకొన్నారు

నైనిటాల్, జూన్ 9—ఇండియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు ఆయన మూడు రోజుల పాటు ఇక్కడ వుంటారు.

"రామమూర్తి కమిటీ రిపోర్టును ఆంధ్ర ప్రభుత్వం పరిశీలిస్తుంది"—డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రకటన

సాంఘిక సంక్షేమ సహాయ ప్రణాళికలు

ఆగస్టు 15 నుంచి 300 కేంద్రాలలో ప్రారంభం

మద్రాసు, జూన్ 10—ఆంధ్రరాష్ట్రంలో మొత్తం 62 సాంఘిక సంక్షేమ సంస్థలు కలవని, వీటిలో 30 మహిళాసంక్షేమ కార్యక్రమాలను, 10 పిల్లల సంక్షేమ కార్యక్రమాన్ని, మిగిలినవి ఇతర రకాల కార్యక్రమాలను కొనసాగిస్తున్నవని, మద్రాసు రాష్ట్రంలో 82 సాంఘిక సంక్షేమ సంస్థలు కలవని కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నేడిచ్చట ప్రకటించారు

1954 మే 17 వ తేదీనాటికి ఆంధ్ర రాష్ట్రంలోని సంస్థలకు 2,13,000 రూపాయలు, మద్రాసు రాష్ట్రంలోని సంస్థలకు 2,73,800 రూపాయలు ఇవ్వడం జరిగినదని కూడా తెలియజేశారు.

నిన్న సాయంకాలం మౌంటురోడ్డులోని ప్రభుత్వ భవనంలో జరిగిన సాంఘిక సంక్షేమ కార్యకర్తల సమావేశంలో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మాట్లాడుతూ, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థవారికి ఆర్థిక సహాయంకోసం దేశంలోని 10,000 స్వచ్ఛంద సాంఘిక సంక్షేమ సంస్థలలోను 1216 నుంచి మాత్రమే అర్జీలు వచ్చినవని, వీటిలో 762 సంస్థలకు 24,21,300 రూపాయల సహాయం మంజూరైనదని, ఇలా సహాయం చేయడానికి నాలుగుకోట్లు ప్రత్యేకించబడినదని వివరించారు దేశంలోని 27 రాష్ట్రాలలోను 25 రాష్ట్రాలు ఈ సహాయాన్ని పొందిన వన్నారు,

ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి దేశం మొత్తంమీద 300 సాంఘిక సంక్షేమ సహాయ కార్యక్రమాలను ప్రారంభించాలని కేంద్ర సంస్థ నిర్ణయించిందని, వాటిలో 17 కార్యక్రమాలు మద్రాసు రాష్ట్రానికి కేటాయించబడినవని అన్నారు ప్రతి 20 గ్రామాలను ఒక ప్రాజెక్టుగా చేసి ఈ కార్యక్రమాలు అమలు జరుపుతారని, ఒక్కొక్క దానికి 50,000 రూపాయలు ఖర్చు కాగలదని, అందులో సగం మొత్తాన్ని కేంద్రం గ్రాంటుగా ఇస్తుందని కూడా వివరించారు

ఈ కార్యక్రమాలను ఏ సంస్థలకు అప్పగింత పెట్టవలసినది నిర్ణయించడానికి గాను జులై 3 వ తేదీన కేంద్ర సంఘం సమావేశమౌతున్నదని, 15 వ తేదీకి తుది నిర్ణయాలుజరిగి ఆగస్టు 15వతేదీకి కార్యక్రమాలు ప్రారంభం కాగలవని తలంచబడుతున్నదన్నారు జూన్ నెలాఖరుకు అన్ని రాష్ట్రాలలోను సాంఘిక సంక్షేమ సంస్థలను నెలకొల్పడం పూర్తికాగలదని ఆశిస్తున్నామన్నారు

ఈ కార్యక్రమాలలో మహిళలు ప్రధాన పాత్రను నిర్వహించగలరనిఅంటూ జాతీయ ప్రణాళికకు విరివిగా సొమ్ము సేకరించాలని విజ్ఞప్తి చేశారు

చెన్నరాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం

మద్రాసు, జూన్ 9—కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారితో సంప్రదించిన పిమ్మట మద్రాసు ప్రభుత్వం 8 మంది సభ్యులతోకూడిన రాష్ట్రసాంఘిక సంక్షేమ సలహా సంఘాన్ని నియమించింది ఆ సంఘం చెయిర్మన్‌గా డాక్టర్ ముత్తులక్ష్మీరెడ్డిగారిని నామినేట్ చెయ్యాలని అంగీకరించబడింది.

ఎలిజబెత్ రాణికి ప్రెసిడెంట్ అభినందనాలు

న్యూఢిల్లీ, జూన్ 9 — రేపు ఎలిజబెత్ రాణి జన్మదినోత్సవం - ఈ సందర్భంలో ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కింది విధంగా సందేశం పంపించారు —

"ఇండియా ప్రభుత్వం తరఫున, ఇండియా ప్రజల తరఫున నా తరఫున మీ జన్మదినోత్సవ సందర్భంలో హృదయ పూర్వకమైన అభినందనాలు శుభా కాంక్షలు తెలుపుతున్నాను."

జులై 21 వ తేదీని [illegible] దుర్గాబాయి దేశముఖ్‌గారు [illegible] తారు.

భారతీయులు భూములు కొనడంపై విధినిషేధాలు

—లంక ప్రభుత్వపు పార్టీ ఆలోచన

("ఆంధ్రప్రభ" విలేకరి) కొలంబో, జూన్ 9—

సింహళ పౌరస్వత్వం లేనివారు సింహళంలో భూములు కొనడం నివారించడానికై ఉద్దేశించబడిన ఒక తీర్మానాన్ని ప్రభుత్వపు పార్లమెంటరీ పార్టీ నేటి ఉదయం ఇక్కడ చర్చించి ప్రత్యేక ఉపసంఘం పరిశీలనకు పంపింది.

లంక పౌరులుగా నమోదు చేయబడినవారు, వారు నివసించే రాష్ట్రం భాషను విధిగా అభ్యసించవలెననే ఇంకో తీర్మానాన్ని కూడా చర్చించి ఇంకొక ప్రత్యేక ఉపసంఘం పరిశీలనకు దానిని పంపినది

సింహళీయేతరులు భూములు కొనడం నివారించే తీర్మానాన్ని కాండ్యన్ వర్గానికి చెందిన ఒకరు ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది ఆ సూచనపై ఆయన ఒత్తిడి చేయనప్పటికీ అవాంఛనీయులు భూములు కొనకుండా నివారించవలెనని మటుకు నొక్కి వక్కాణించినట్లు తెలుస్తున్నది

సెనెటర్ జస్టిన్ కోటెలెవాలా ఈ ప్రతిపాదనను బలపరుస్తూ, బర్మా మున్నగు దేశాలలో ఇట్టి నిర్బంధాలు వున్నవని చెప్పినాడట

భారతీయులు లంక ఉత్తర ప్రాంతంలోని భూములు ఖరీదు చేయడం వల్ల సింహళీయులకు భూములు లేకుండా పోతున్నవని పై ప్రతిపాదనను సమర్థించిన మరొక సభ్యుడు—మిస్టర్ సుగథదాస వక్కాణించాడు

అయితే, చాలామంది సభ్యులు ఈ ప్రతిపాదనను ప్రతిఘటించారు సింహళీయేతరులు భూముల క్రయం చెయ్యకుండా చేస్తే భూముల ధర ఒక్కసారిగా పడిపోయి, దేశ ఆర్థిక వ్యవస్థను తారుమారుచేయగలదనివారు హెచ్చరించారు

చర్చ అనంతరం ఈ సమస్యను ఒక ప్రత్యేక ఉపసంఘం పరిశీలనకు పంపడానికి పార్టీ నిర్ణయించింది

'కొత్త పౌరులు', వారు వసించే రాష్ట్రం భాషను విధిగా అభ్యసించడానికై చర్య తీసుకోవాలని మిస్టర్ జస్టిన్ కోటెలెవాలా ఒక తీర్మానం ప్రతిపాదించాడు కొందరు "కొత్త పౌరులు" పదప్రయోగం విరమించాలని సూచించారు ఈ సమస్య యావత్తూనూ ఒక ప్రత్యేక ఉపసంఘం పరిశీలనకు పెట్టడానికి పార్టీ తుదకు నిర్ణయించింది

ఈ ప్రతిపాదనను అమలుపరచడానికి ప్రభుత్వానికి తగినంతధనంలేదని విద్యామంత్రి మిస్టర్ ఎమ్. డి. బాండా చెప్పినట్లున్నూ, అదే కారణంపై తీర్మానాన్ని ప్రతిఘటించినట్లున్నూ తెలుస్తున్నది

10 ఏండ్లపాటు పార్లమెంటులో భారతీయులకు ప్రాతినిధ్యం

ఇండియన్, పాకిస్తానీ రిజిస్ట్రేషన్ చట్టం కింద లంక పౌరులుగా చేర్చుకోబడినవారికి ప్రత్యేక నియోజకవర్గాలను పదేండ్లపాటు ఏర్పాటుచేయడంకోసం లంక రాజ్యాంగానికి చెయ్యదలచిన సవరణలను ప్రభుత్వపు పార్లమెంటరీ పార్టీ నేడు ఆమోదించింది

జులై ఐదవతేదీన ఈ రాజ్యాంగ సవరణ పార్లమెంటు దిగువసభలో ప్రతిపాదించబడుతుందని, మరునాడు చర్చించి ఆమోదించబడుతుందని తెలుస్తున్నది

బుధవారంనాడు సెనేట్‌కూడా చర్చిస్తే, ఆ సాయంకాలమే గవర్నర్ దానిని ఆమోదించగలడని తెలియ వచ్చింది

లంక భారతీయుల సమస్య

త్వరలోనే పరిష్కారం

కాగలదని శ్రీ దేశాయ్ ఆశాభావం

బొంబాయి, జూన్ 9—లంక భారతీయుల సమస్య త్వరలోనే పరిష్కరించబడగలదనే ఆశాభావాన్ని లంకలో ఇండియా హైకమీషనర్ శ్రీ సి. సి. దేశాయ్ నేడు ఇక్కడ ఒక గోష్ఠిలో ప్రకటించారు

నేటి ఉదయమే ఆయన విమానంలో కొలంబోకు తిరిగి బయలుదేరారు.

లంక భారతీయులను ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కార మార్గాలు కనిపెట్టడంలో సింహళ ప్రభుత్వం ఇతోధిక సహకారం చూపెందని ఆయన అన్నాడు.

ఇండో-సిలన్ ఒడంబడికను ఒడుదుడుకులు రావచ్చు కాని, ఒడంబడికను పూర్తిగా త్రోసివేసే ఉద్దేశం అటు లంకకు కాని, ఇటు ఇండియాకు కాని లేదని చెప్పారు ఒడంబడిక నుంచి కొద్ది ప్రయోజనం పొందడానికి ప్రయత్నాలు జరిగి వుండవచ్చునని, నిబంధనలు నిర్దిష్టంగా లేని ఒడంబడిక అమలులో అట్టిది సంభవమేనని అన్నారు

భారతీయులకు బియ్యం రేషన్‌లు నిలిపివేయడం గురించి ప్రస్తావించి, సింహళ పౌరస్వత్వం నిరాకరించబడినవారికి కంట్రోల్ ధరలకు బియ్యం ఇవ్వబడదని, బైట మార్కెట్లలో వారు బియ్యం తెచ్చుకోడంపై ఎట్టి అభ్యంతరం వుండదని శ్రీ దేశాయ్ అన్నారు

'టునీసియా సహాయ సంఘం'

కొలంబో, జూన్ 10—ఫ్రెంచివారినుంచి విముక్తి పొందడానికై టునీసియనులకు సహాయ సహకారాలుసమకూర్చడం నిమిత్తం నేడిక్కడకొందరు పార్లమెంటు సభ్యులతోను, పురప్రముఖులతోను "టునీసియా సహాయ సంఘం" పేర ఒక సంఘం స్థాపించబడింది మాజీ ప్రధాని డడ్లీ సేనానాయకే ఈ సంఘంలో కలడు

లండన్‌కు తేయాకు ఎగుమతులు

కొలంబో జూన్ 9— లండన్‌లో జరిగే తేయాకువేలంపాటలకు సింహళప్రభుత్వం ఈ యేడు కూడా నిరుడు పంపినంత తేయాకు కోటాను పంపగలదని వాణిజ్యశాఖా మంత్రి మిస్టర్ సేనానాయకే నేడు యిక్కడ ప్రకటించారు ముందు సంవత్సరాలలో కోటాలు తగ్గించబడగలవని ఆయన సూచించాడు కూడా

రహదార్ల అభివృద్ధి

చీఫ్ ఇంజనీర్ల సమాలోచనలు

బెంగుళూరు, జూన్ 9—రోడ్ల సౌకర్యాల అభివృద్ధికి పంచవర్ష ప్రణాళికలో కేటాయించిన కోటాలమేరకు పని జరగడానికి తీసుకోన వలసిన చర్యల గురించి రెండు రోజులుగా ఇక్కడ సమావేశమైన రాష్ట్రాల చీఫ్ ఇంజనీర్లు చర్చించుకున్నారు

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో రాష్ట్రాల ఇంజనీర్లు వివరించిన చిక్కులను కేంద్ర అధికారులు వినడం జరిగింది సిమెంటు, ఉక్కు సప్లయిలు సంతృప్తికరంగా లేవని, వీటి రవాణాకు రైల్వేలలో వాగను సౌకర్యాలు కూడా తక్కువగా వున్నవని తెలియవచ్చింది

రాష్ట్రాలలోను, రాష్ట్రాల మధ్య రాకపోకలకు ప్రధానంగా ఉపయోగించే రోడ్లకు సంబంధించిన పథకాలను వెంటనే తయారు చేయడానికి చీఫ్ ఇంజనీర్లు సమ్మతించారు ఇందుకింద వచ్చే నాలుగు సంవత్సరాలలోను ఖర్చుకు 20 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది పోతే జాతీయ రహదార్ల అభివృద్ధికి కేటాయించిన 54 కోట్లలోను 27 కోట్లు మాత్రమే వచ్చే రెండు సంవత్సరాలలో ఖర్చు కాగలదట ఈ పథకాల కింద 640 మైళ్ల కొత్త రోడ్లు వేసి 40 వంతెనలు కట్టి 2500 మైళ్ళ రోడ్లను మరమ్మతు చేయవలసివుంది.

చిత్తూరు జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీ

యూనియన్ ఆర్థికమంత్రి వాగ్దానం

కడప, జూన్ 8—చిత్తూరు జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకు సాధ్యమైన సహాయం యావత్తు చేయగలమని నిన్న యిచ్చట యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ వాగ్దానం చేశారు.

చిత్తూరుజిల్లా రైతుల తరఫున శ్రీయుతులు టి. విశ్వనాథరెడ్డి, పి. రామచంద్రారెడ్డి, యం. శ్రీరామరెడ్డి, జి. రామచంద్రనాయుడు, గుర్వప్పనాయుడు, యం. యం. రత్నం, ఎ. కన్నయ్యనాయుడు, కె. మునిస్వామిపిళ్లై, జి. రఘునాయకులు, యన్. పి. చెంగల్రాయ నాయుడుగార్లు నిన్న యిచ్చట రహదారి బంగళాలో యూనియన్ ఆర్థికమంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు. ఆ సమయంలో ఆంధ్ర వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, సహకార శాఖ రిజిస్ట్రారు శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడు, వ్యవసాయశాఖ సెక్రటరీ శ్రీ యం. టి. రాజుగారు, చిత్తూరులోని సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రారు అచ్చట వున్నారు.

చిత్తూరు జిల్లాలో వ్యవసాయం పూర్తిగా చెరువుల పైన, బావుల పైన ఆధారపడి వుందనీ, వాటిలో చాలా భాగం నిరుపయోగంగా వున్నందున, వెంటనే పాత చెరువులను మరమ్మతు చేయిస్తూ కొత్త వాటిని త్రవ్వించాలనీ, వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి హెచ్చుగా సప్లయి చేయించాలనీ, చిన్న పెద్ద పరిశ్రమలు స్థాపించాలనీ మెమోరాండంలో కోరారు

చిత్తూరు జిల్లాలో సహకార పద్ధతిపై ఒక చక్కెర ఫ్యాక్టరీ స్థాపించాలని కోరుతూ, ఇందుకు ప్రారంభంలో రు. 50 లక్షల పెట్టుబడి కావలసి వుంటుందనీ, అందులో రు 25 లక్షలు విరాళంగాను, మరో రు 25 లక్షలు వడ్డీ లేని అప్పుగాను ఇప్పించాలనీ, జిల్లాలో వివిధ పరిశ్రమల స్థాపనకుగల అవకాశాలను పరిశోధించి, జయప్రదంకాగల అవకాశంవున్న పరిశ్రమలకు పెట్టుబడి యిప్పించాలనీ అభ్యర్థించారు

మంత్రి సమాధానమిస్తూ, చక్కెరఫ్యాక్టరీ లాభసాటిగా వుండడమేగాక, విదేశాలనుంచి చక్కెర దిగుమతులను తగ్గించి విదేశ మారకాన్ని నిల్వచేసుకోడానికి కూడా తోడ్పడగలదనీ, కాబట్టి ఈ సందర్భంలో సాధ్యమైనంత వరకు సహాయం చేయగలమనీ చెప్పారు.

కడపజిల్లా వ్యవసాయ ఉత్పత్తిదారుల తరఫున శ్రీ వై. ఆదినారాయణరెడ్డి (ఎం. ఎల్. ఏ.) శ్రీ యం. దిబ్బారెడ్డిగార్లు ఒక మెమోరాండం సమర్పిస్తూ, కొన్ని వాణిజ్య పంటల ఎగుమతిపై నిర్బంధాలు విధించడం వ్యవసాయదారులకు చాలానష్టంకలిగిస్తున్నదనీ, వెంటనే నాటి ఎగుమతికి సౌకర్యాలు కల్పించాలనీ కోరారు

కడపజిల్లా రైతుసంఘం తరఫున శ్రీ వై. ఈశ్వరరెడ్డి (యం. పి.), శ్రీ యన్. శివరామరెడ్డి (యం. యల్. ఎ.) గార్లు ఒక విజ్ఞాపన సమర్పిస్తూ, తుంగభద్ర ఎగువ కాల్వ స్కీమును, గండికోట ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించి వెంటనే పని ప్రారంభించాలని కోరారు వీటికింద 19 కోట్ల రూపాయల ఖర్చుతో 3,80,000 ఎకరాల భూమికి నీటిపారుదల సౌకర్యం ఏర్పడగలదని పేర్కొన్నారు

విజ్ఞాపనలోని అంశాలను శ్రద్ధగా పరిశీలించగలమని మంత్రి వాగ్దానం చేశారు.

తేకేదారీ విధానం రద్దుకు యు. పి. ఆలోచన

లక్నో, జూన్ 8-ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రాంపూర్ జిల్లాలో అమలులోవున్న తేకేదారీ లక్డేదారీ భూమిశిస్తు విధానాలను జులై 1 వ తారీకునుంచి రద్దు చేయడానికి ఆలోచిస్తున్నది

ఈ రెండు పద్ధతులు-మధ్యతరగతి జమీందారీ కాలపు ఏర్పాటులు-ఇంకా రాంపూర్ జిల్లాలో అమలులో వున్నాయి.

రాజస్థాన్‌లో జాగీర్ల రద్దు

అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం

జైపూర్, జూన్ 8—రాజస్థాన్ భూమి సంస్కరణ, జాగీర్ల స్వాధీనం (సవరణ) బిల్లు (1954) నేడు రాజస్థాన్ అసెంబ్లీలో కాంగ్రెస్‌వారు సంతోషంతో బల్లలు గుద్దుతుండగా, హర్షనినాదాలు చేస్తుండగా ఆమోదించబడింది. దేవదాయ, ధర్మదాయాలకు సంబంధించినవిమినహా తక్కిన జాగీర్ల స్వాధీనానికి ఈ బిల్లు అధికారమిస్తుంది.

ప్రభుత్వానికి, క్షత్రియ మహాసభ ప్రతినిధులకు జరిగిన ఒడంబడికను ఫలప్రదం చేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది జాగీర్లను స్వాధీన పరచుకున్నందుకు జాగీర్లకు నష్టపరిహారంగా జాగీర్ల నికరాదాయాని ఏడింతల మొత్తం పునరావాసపు గ్రాంటు ఆదాయాన్ని బట్టి రకరకాలుగాను ఇవ్వబడుతుంది.

బిల్లుపై జరిగిన చర్చలను రెవిన్యూ శాఖ మంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ఉపసంహరిస్తూ, రాజస్థాన్ భూమి సంస్కరణలలో ఈ బిల్లు విప్లవాత్మకమైన చర్య అని, ప్రభుత్వానికి జాగీర్దార్లకు మధ్య జరిగిన సంప్రతింపుల సందర్భంలోవున్న సామరస్య, సౌహార్దభావాలతోనే దీనిని అమలుజరుపాలని కోరాడు.

బిల్లు ఆమోదించబడిన తర్వాత అసెంబ్లీ సమావేశం జులై 19 వ తేదీకి వాయిదా వేయబడింది

(3 వ పేజీ తరువాయి)

న్నారు ఇండో-చైనా యుద్ధాన్ని తక్కిన ప్రాంతాలకు కూడా వ్యాపింప జేయడమే వీరి పరమోద్దేశ మనడానికేమీ సందేహంలేదు ఈ సమావేశం ఫలప్రదం కావడం వారికెంతమాత్రం యిష్టంలేదు, వీరి విధానం కేవలం జెనీవా సమావేశంలో ప్రతిష్టంభన ఏర్పడడానికి మాత్రమే ఉపకరిస్తున్నది."

రష్యాపై అమెరికా ఆరోపణలు

తరవాత అమెరికా ప్రతినిధివర్గనాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్ ఉపన్యసిస్తూ ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో కొలంబో రాజ్యాలు అయిదింటికి అయినా సభ్యత్వం వుండాలి, లేదా అది మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంక్రిందనైనా వుండాలని స్పష్టంచేసినట్టు సమావేశ వర్గాలవారు విశద చేశారు

1939 లో జర్మనీతో రష్యా కుదుర్చుకున్న నిరాక్రమణ సంధి ప్రసక్తి తెచ్చి ఆయన రష్యా విధానాన్ని అతితీవ్రంగా విమర్శించాడు

యుద్ధవిరమణ పర్యవేక్షణకు కమ్యూనిస్టులు చేసిన సూచనలు నిర్మాణాత్మకంగా లేవని త్రోసిపుచ్చాడు ఈ క్రింది మూడు విషయాలను సమావేశం కార్యరూపం పొందించాలని ఆయన పునరుద్ఘాటించాడు. అవి (1) లావోస్, కంబోడియాల నుంచి వియత్‌మిన్ సైన్యాలను పూర్తిగా ఉపసంహరింపజేయడం (2) ఉభయపక్ష ప్రతినిధులతో కూడిన మిశ్రమ యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘాలను తటస్థ రాజ్యాల కమిషన్ ఆధ్వర్యం క్రింద వుంచడం ఈ తటస్థ రాజ్యాల అంతర్జాతీయ కమిషన్ కొలంబో రాజ్యాలు అయిదింటికి సభ్యత్వం వుండాలి లేదా అది మిత్రరాజ్యసమితి ఆధ్వర్యం క్రింద వుండి పని చేసేటట్లు చేయాలి

సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ మొలటాఫ్, చైనీస్ రిపబ్లిక్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై చేసిన సూచనలు "నిర్మాణాత్మకంగా లేనందుకు" తనకు ఎంతో ఆశాభంగం కలిగిందని మిస్టర్ బెడెల్ స్మిత్ అన్నాడు కూడా

వియత్‌నామ్ ప్రతినిధి వాదం

ఇంతకుముందు వియత్‌నామ్ విదేశాంగమంత్రి మిస్టర్ గుయెన్ క్వాక్ దిన్ మాట్లాడుతూ ఇండో-చైనాలో యుద్ధవిరమణను మిత్రరాజ్యసమితి ఆధ్వర్యం వహించాలని పునరుద్ఘాటించాడు

యుద్ధ విరమణ పర్యవేక్షణకు ఉభయపక్షాల ప్రతినిధులతోను కూడిన మిశ్రమ సంఘాలు నియమించబడాలనే కమ్యూనిస్టు ప్రతిపాదన ఆమోద యోగ్యమైనది కాదని ఆయన త్రోసిపుచ్చాడు 1946 లో ఫ్రెంచివారు, వియత్‌మిన్‌లు కలిసి ఈ విధంగా నియమించిన మిశ్రమ సంఘాలు విఫలమైనవనీ ఈ సందర్భంలో ఉదాహరించాడు.

యుద్ధ విరమణ పర్యవేక్షణకై నియమించబడే తటస్థ రాజ్యాల సంఘం జెనీవా సమావేశంలో పాల్గొంటున్న తొమ్మిది రాజ్యాల ఆధ్వర్యం క్రింద వుంచబడాలనే సూచనను విమర్శిస్తూ, ఈ సూచనను ఆమోదిస్తే వియత్ విభజనకు ఆమోదించినట్టే కాగలదనీ, ఈ సమావేశంలో పాల్గొంటున్నవి తొమ్మిది ప్రతినిధివర్గాలైనా రాజ్యాలు మాత్రం ఎనిమిదేనని ఆయన వక్కాణించాడు.

పర్యవేక్షణ సంఘంలో ఇండియా, పాకిస్తాన్, పోలెండ్, చెకోస్లోవేకియాలకు సభ్యత్వం వుండాలనే సోవియెట్ సూచన ఎంతమాత్రం తమకు ఆమోదయోగ్యం కాదని తిరస్కరించాడు

వియత్‌నమీస్ సైన్యాన్ని గురించి నిన్న సోవియెట్, వియత్‌మిన్ ప్రతినిధులు అవమానకరంగా మాటాడినందుకు వియత్‌నామ్ విదేశాంగమంత్రి ఆక్షేపణ తెలియజేశాడు

లావోస్ ప్రతినిధి ప్రకటన

పిమ్మట లావోస్ విదేశాంగమంత్రి ప్రసంగిస్తూ తన దేశంనుంచి వియత్‌మిన్ సేనలు పూర్తిగా ఉపసంహరించబడాలని, తమ దేశం వ్యవహారం తక్కిన దేశాలతో నిమిత్తం లేకుండా ప్రత్యేకంగా పరిష్కరించబడాలని [illegible] లావోస్ కోరుతున్నదని తెలియజేశాడు.

అంతట, తొమ్మిది రాజ్యాల సమావేశం రేపటికి వాయిదా వేయబడింది

సంగ్రహ ప్రకటనలు

కావలెను

...హరు వుమెన్సు ట్యూటోరియల్ కాలేజి, నరసాపురం, పశ్చిమ గోదావరిజిల్లా (స్త్రీలకు మాత్రమే)

జూలై 1 వ తేదీనుండి తెరువబడును. తరగతులు:-(1) ఆంధ్రా మెట్రిక్, (2) ...ధా మ్యూజిక్ డిప్లమో, (3) గవర్న...మెంటు టెక్నికల్ మ్యూజిక్ పరీక్షలు, (4) ...ల భారత హిందూస్తాన్ ప్రచారిక సభ పరీక్షలకోర్సులకు చేర్చుకొనబడుదురు. ...ర్హతలైన ఉపాధ్యాయులచే శిక్షణ యివ్వ...బడును.

...విశంతువులకు, అనాథ స్త్రీలకు 12 మందికి ...త భోజనము, విద్య, వసతులు గలవు. ...రులకు హాస్టలు ఏర్పాట్లు గలవు.

పూర్తి వివరములకు రెండు అణాల స్టాంపు ...యీ దిగువ అడ్రస్సుకు వ్రాయవలెను.

...ఎ. ఎస్. చెట్టి, బి. ఎ. డి. కాం. ఎఫ్. ఐ. వి.
ఫౌండర్-సెక్రటరీ,
హెచ్. ఎస్. పి. వి. ఎస్. సంఘం,
నరసాపురం, ప. గో. జిల్లా.

లూథరన్ అంధుల పాఠశాల,
రెంటచింతల, గుంటూరు జిల్లా.

"అంధులకు బ్రెయిలు విద్యను నేర్పుటలో సర్టిఫికెట్లు పొంది కాంపిటెన్సు సర్టి...గలిగిన ఒక బి. ఇ డి లేక దానికి ...వు అసిస్టెంటును, ఒక హయ్యరుగ్రేడు ...టును కావలెను గవర్నమెంటు ...+స్పెషల్ పే+డి ఏ యివ్వబడును ...లై 1954 నుండి పనిలో చేరవలెను. ...6-1954 లోపుగ దరఖాస్తులు దిగువ...కి చేరవలెను. దరఖాస్తు నకలు డి ఇ. ఓ ...) గుంటూరుకు పంపవలెను.

మేనేజర్ అండ్ కరెస్పాండెంటు

...ఆర్ వి. యస్. సి వి. యస్ పాఠశాల (...చిలకలూరిపేట, గుంటూరు జిల్లా) లో పని ...టకు ఈ క్రింది అర్హతలు గల ఉపాధ్యా...లు కావలెను. దరఖాస్తులు వెంటనే సెక్ర...గారికి పంపవలెను. జీతము లోకల్ బోర్డు ప్రకారము కరువు భత్యము గవర్నమెంటు ప్రకారము దరఖాస్తు కాపీని దానిని దక్షిణ గుంటూరు జిల్లా విద్యాధికారి, షిప్పలుగారికి పంపవలెను.

ఇద్దరు-మాథమేటిక్సు, బి. యిడి లు.
ఒక సైన్సు, బి యి డి.
ఒక సోషల్ స్టడీస్, బి యి డి.
ఒక తెలుగు పండితుడు (జూనియర్ గ్రేడు)

సెక్రటరీ

మిషినరీ అమ్మకం

కర్నూలు జిల్లా నంద్యాల గ్రామం శ్రీ ...యా ఆయిలు మిల్లు అండ్ ఇండస్ట్రీసి ...కు 10 హెచ్. పి 150 ఎల్ బీలు ...షర్ గల స్టీమ్ బాయిలరును, 1946 ...డల్ ఫోర్డు లారీయున్ను, 5 టన్నుల అయిరన్, ఎక్సుపెల్లర్లకు పనికి వచ్చే స్పేంగు వరములు యితర స్పేరు సామా...లు, బెల్టింగులు, పుల్లీలు, షాఫ్టింగులు వగైరాలున్ను, వర్కుషాపుకు పనికి వచ్చే ...లు వగైరాలున్ను 13-6-54 తేది ...యం 10 గంటలనుండి నంద్యాల ఎస్ ...గన్నగారి ఫ్యాక్టరీలో వేలములో అమ్మ...

వివరములకు: శ్రీ వర్దం శెట్టి జంబు... శ్రీ మేడం శివయ్యశెట్టి శ్రీ బిమ్ము పుల్లయ్యశెట్టి, నంద్యాల్, అను వారిలో కైనను వ్రాయవచ్చును

నోటీసు

1913 సం ఇండియన్ కంపెనీల చట్టము ...సరించి మద్రాసు హైకోర్టువారు ఒ పి 154/53 లో జారీ చేసిన ఆర్డర్సు ప్రకా... వాలంటరీ లిక్విడేషనులోనున్న కమలా స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు విషయములో ప్రచురించబడిన

కమలాపురం స్పిన్నింగు అండ్ వీవింగు ...యొక్క మెంబర్ల ప్రత్యేక సమావేశము దిగువ తెల్పిన విషయములను చర్చించు ...30-6-54 తేదీ బుధవారం సాయం...గం 3-0 లకు కమలాపురం గ్రామ ...దిలో జరుగును మెంబర్లు యావన్మంది ...క హాజరు కావలసినదిగా కోరడమైనది

విషయములు

(౧) కంపెనీ లిక్విడేషనును గురించి వాలంటరీ లిక్విడేటరు రిపోర్టును పరిశీలించి ఆమోదించుట (హైకోర్టువారి ఆర్డరు ననుసరించి కంపెనీ తాలూకు నిల్వ సొమ్మును రిజర్వు బ్యాంకులో డిపాజిటు చేయడమైనది)

క్లెయిములు ఆమోదించబడి రు 1/-కు 0-8-0 లు చొప్పున ప్రథమ డివిడెండు యివ్వబడిన, కంపెనీ తాలూకు మెంబర్లు లిక్విడేషను ముగించుట వలన తమకు రావలసిన కురవలా సొమ్మును గురించి జమువలసిన చర్యను నిర్ణయించుట గజరాజు అండ్ కంపెనీ వారికి లీగల్ రిప్రజెంటేటివు అనే పేరుతో డి ఎ ఎస్ రాజు వారి క్లెయిమును అడ్మిట్ చేయవలసినదిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు

కంపెనీ తాలూకు లిక్విడేషన్ అక్కౌంటు స్టేటుమెంటు లిక్విడేటరు గారి వెంటనము కోర్టు ఖర్చులు మెంబర్ల ప్రథమ డివిడెండు, రిజర్వు బ్యాంకులో డిపాజిటు వగైరా వివరములు పరిశీలించి ఆమోదించుట

...పట్నం, } పి వి ఎస్ రాజు
...-6-1954 } వాలంటరీ లిక్విడేటరు

రష్యాతో వివాదాల పరిష్కారం

శాంతి విధానాలను విస్మరించ రాదని చర్చిల్ హెచ్చరిక

లండన్, జూన్ 10-పశ్చిమ రాజ్యాలు ఒక చెంపన సైనిక సంపత్తివివృద్ధి చేసుకుంటున్నప్పటికీ సోవియెట్ రష్యాతో తమకు గల విభేదాల, వివాదాల నివారణకు గల శాంతిమార్గలను విస్మరించ రాదని బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు యిక్కడ హెచ్చరించాడు

ద్వితీయ ప్రపంచ సంగ్రామ విజయం దశమ వార్షికోత్సవ సభలో ఆయన ఉపన్యసిస్తూ "కమ్యూనిస్టు రాజ్యాలు, పశ్చిమ రాజ్యాలు శాంతి సామరస్యాలతో మెలగి, కాలం గడచిన కొద్దీ తమ విభేదాల నివారణకు కృషిచేయాలి ఇది ఉభయ దేశాలకూ శ్రేయస్కరమూ, క్షేమదాయకమూ" అని అన్నాడు.

ఇదే సభలో ప్రసంగించిన జనరల్ ఆల్ఫ్రెడ్ ఎమ్. గ్రుయెంథర్ (యూరపులోని మిత్రరాజ్య సైన్యం సుప్రీం కమాండర్) అణ్వస్త్రాల ప్రయోగాన్ని ప్రస్తావించాడు.

మూడేండ్ల పిమ్మట యుద్ధం వస్తే అణ్వస్త్రాలను ప్రయోగించగలమని ఆయన నొక్కి వక్కాణించాడు.

రష్యాలో ప్రభుత్వంచే ఋణ సేకరణ

పంచవర్ష ప్రణాళిక అమలుకు

లండన్, జూన్ 9—సోవియెట్ ప్రభుత్వం ప్రజలనుంచి 1,600 కోట్ల రూబుల్స్ అప్పుగా తీసుకొనదలచిందని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

అధికార మారకం రేటు ప్రకారం 11 20 రూబుల్స్ ఒక పౌను కాగలదు అంటే మొత్తం ఋణం దాదాపు 145,44,54,545 పౌనులు కావచ్చు.

సాలుకు నూటికి మూడు రూబుల్స్ వడ్డీ చొప్పున 20 ఏళ్ళకు అసలుతో సహా తిరిగి యిచ్చే షరతుపై ఋణ స్వీకరణ జరుగుతుందని సోవియెట్ మంత్రివర్గం ప్రకటించింది. పంచవర్ష ప్రణాళిక అమలుకు ఈ మొత్తం వినియోగించబడగలదని కూడా మంత్రివర్గం వివరణ చేసింది.

డచ్-ఇండొనీసియన్ యూనియన్ రద్దు

జకార్తా రాయబారం నడుపుతుందట

జకార్తా, జూన్ 9—హాలెండు, ఇండొనీసియాల మధ్య స్నేహ సద్భావాలు వృద్ధి కావడానికి డచ్—ఇండొనీసియన్ యూనియన్ రద్దు చెయ్యడం, పశ్చిమ న్యూగినీని ఇండొనీసియాకు తిరిగి అప్పగించడం అవసరమని డచ్ ప్రభుత్వానికి ఇండొనీసియా ప్రభుత్వం సూచించినట్లు ప్రముఖ పత్రిక "మెర్డేకా" ప్రకటించింది.

వీటిపై చర్చలు జరపడానికి ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సునార్యో ఈ నెల ...పక్షంలో ఒక రాయబార వర్గాని...గకు తీసుకొని వెళుతున్నట్లు తెలుస్తు...

అమెరికా రాయబారి నేపాల్ ప్రయాణం

ఖట్మండూ, జూన్ 9—ఇండియా లో అమెరికా రాయబారి మిస్టర్ జి వి. ఎల్లెన్ (ఈయన నేపాల్‌కు కూడా రాయబారి) రేపు ఇక్కడికి వస్తున్నారు. ఆయన ఇక్కడ రెండురోజుల పాటు వుండగలరట.

ఈయన రాకకు కారణం తెలియదు కాని, లోగడ భారతీయ పార్లమెంటరీ రాయబార వర్గానికి వ్యతిరేకంగా ఇక్కడ జరిగిన ప్రదర్శనలను గురించి చేయబడ్డ విమర్శలే ఈయన రాకకు కారణమై వుండవచ్చునని రాజకీయ వర్గాలలో భావించబడుతున్నది ఆ ప్రదర్శనలు విదేశీయుల చేత- ముఖ్యంగా అమెరికా వారిచేత ప్రోత్సహించబడ్డాయని కొన్ని వర్గాలలో విమర్శించబడివుంది.

సామ్రాజ్యవాదులతో చేతులు కలపడం ద్వారా శాంతికి భంగం కలిగించడానికి దేశాన్ని యుద్ధస్థావరంగామార్చడానికి యత్నిస్తున్న ప్రతిపక్షస్తులపై కఠినచర్యలను తీసుకోవాలని ఈ వారంలో ఇక్కడ సమావేశమైన నేపాలీ ప్రజాపరిషత్తు కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది

హోం శాఖా మంత్రి శ్రీ టంకాప్రసాద్ అధ్యక్షతక్రింద జరిగిన ఈ తీర్మానంలో గత కొద్ది రోజులలోను జరిగిన సంఘటనలు ఈ ప్రతిప వర్గాల గుట్టుమట్టులను తెలపడానికి చాలునని పేర్కొనబడింది.

త్రిభువన్‌రాజు ఆరోగ్య స్థితి

తీవ్రమైన గుండె నీరసంతో బాధపడుతున్న త్రిభువన్‌రాజు పరిస్థితి అభివృద్ధి పొందుతున్నదని నేడు ఆయన చికిత్సకోసం ప్రత్యేకంగా ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చివున్న డాక్టర్ ఎడ్మండ్ రోనాల్డ్ ప్రకటించాడు.

బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రముఖుని మృతి

లండన్, జూన్ 10—ఇప్పటి బ్రిటిష్ లేబర్‌పార్టీ సంస్థాపకులలో ఒకరైన మిస్టర్ ఆర్థర్ గ్రీన్‌వుడ్ నేడు యిక్కడ మృతి చెందాడు ఈయనవయస్సు 70 సంవత్సరాలు ఈయన 30 సంవత్సరాలకుపైగా పార్లమెంటు సభ్యుడుగా వున్నాడు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ పర్యవేక్షణ

"కమ్యూనిస్టు రాజ్యాలకు ప్రాతినిధ్యాన్ని నిరాకరిస్తే ఏకాభిప్రాయం కుదరబోదు"

చైనా ప్రధాన మంత్రి చౌ ఎన్-లై హెచ్చరిక

జెనీవా, జూన్ 9—

ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షణకు నియమించబడే అంతర్జాతీయ సంఘంలో కమ్యూనిస్టు రాజ్యాలకు ప్రాతినిధ్యం లేకుండా చేయబడగల పక్షంలో అట్టి సంఘ నియామకంపై అసలు అంగీకారం కుదరడమే "అసాధ్యం" కాగలదని చైనీస్ రిపబ్లిక్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై నేడిక్కడ తొమ్మిది రాజ్యాల సమావేశంలో హెచ్చరించాడు.

ఇండో-చైనాలో యుద్ధవిరమణ పర్యవేక్షణకు చేయబడవలసిన ఏర్పాటులపై తమ పట్టును సడలించడానికి పాశ్చాత్య రాజ్యాలు కమ్యూనిస్టు రాజ్యాలు నిరాకరిస్తున్నందున నేటి రాత్రి కూడా ఈ విషయమై చర్చలలో ప్రతిష్టంభన తొలగలేదు.

ఇండో-చైనా సమస్య పరిష్కారానికై ఇక్కడ తొమ్మిది రాజ్యాల మధ్య నెల రోజులుగా సంప్రతింపులు కొనసాగుతున్న సంగతి పాఠకులకు విదితమే

మిస్టర్ చౌ ఎన్-లై నేడు సోవియెట్ విదేశాంగమంత్రి, వియత్‌మిన్ ఉపప్రధాని చిన్న చేసినవాదాన్ని బలపరచి, అమెరికా, ఫ్రాన్సుల విధానాలను మరొకసారి విశేషంగా విమర్శించాడు

నిన్న, నేడు జరిగిన సర్వసభ్య సమావేశాలలో జరిగిన చర్చలఫలితంగా అణుమాత్రంకూడా ప్రయోజనం కలగలేదని నేటి సమావేశానంతరం ఒక బ్రిటిష్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు నేడు మిస్టర్ చౌ ఎన్-లై ప్రసంగంతో కమ్యూనిస్టుల "మొండివైఖరి" పూర్తిగా ఘనీభవించిందని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

రేపు తిరిగి ఏడవ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

అమెరికా, ఫ్రాన్సులపై విమర్శ

నేటి సర్వసభ్య సమావేశంలో ఉపన్యసిస్తూ మిస్టర్ చౌ-ఎన్ లై ఇలా అన్నాడు:

"రాజకీయ సమస్యలు పూర్తిగా పరిష్కరించబడినప్పుడే సుస్థిర శాంతిస్థాపన సుగమం కాగలదు. ఇండో-చైనా సమస్యపై సత్వరంగా ఒడంబడిక కుదరాలంటే, అందుకు సంబంధించిన ఉభయ పక్షాల మధ్య ముఖాముఖి సంప్రతింపులను ఏర్పాటు చేయాలని సభవారిని కోరుతున్నాను.

"కొన్ని రాజ్యాల ప్రతినిధులు కేవలం అమెరికా విధానాన్నే అనుసరిస్తూ, దాని అడుగు జాడలలో నడుస్తున్నవి ఇది ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి పెద్ద ప్రతిబంధకంగా పరిణమిస్తున్నది.

"ఫ్రాన్సులోని యుద్ధప్రియ వర్గాలు, ఇండో-చైనాలో అమెరికా ఎలాగైనా జోక్యం కలిగించుకొనేటట్లు చేయడానికి, ఇండో—చైనాలో యుద్ధాన్ని కొనసాగించే నిమిత్తం అమెరికా నుంచి ఇతోధికంగా సహాయం పొందడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నవి ఈ సమావేశంలో చర్చలు ఒక కొలిక్కి రాకుండా ఇది ఇలాగే నిరవధికంగా కొనసాగేటట్లు చేయడానికి వారు అనేక విధములైన పన్నాగాలను పన్నుతున్నారు

"ఇండో-చైనాలో రాజకీయ సమస్యలు, సైనిక సమస్యలు ఒకదానితో ఒకటి ముడిపడి పెనవైచుకొని వున్నవి వాటిని పూర్తిగా విడదీయడానికి సాధ్యం కాదు."

తటస్థరాజ్యాలకు సభ్యత్వం

ఇండో-చైనాలో యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘంలో ఇండియా, పాకిస్తాన్, పోలెండ్ చెకోస్లోవేకియాలకు సభ్యత్వం వుండాలని రష్యాచేసిన ప్రతిపాదనను బలపరుస్తూ మిస్టర్ చౌ ఇలా పేర్కొన్నాడు.

"కమ్యూనిస్టు రాజ్యాలు తటస్థంగా వుండజాలవని కొందరు భావిస్తున్నారు అయితే, కొరియాయుద్ధంలో పాల్గొనడానికి సేనలను పంపని రాజ్యాలు తటస్థరాజ్యాలుగా పరిగణించబడాలని కొరియా యుద్ధవిరమణ ఒడంబడికలో నిర్వచించబడింది అంతర్జాతీయ వ్యవహారాలలో ఈ నిర్వచనం శిరోధార్యమైనది.

"కమ్యూనిస్టు రాజ్యాలు తటస్థంగా వుండజాలనప్పుడు కేపిటలిస్టు రాజ్యాలు కూడా తటస్థంగా వుండజాల వన్నమాటే, కొరియాలో యుద్ధవిరమణకు ముందుగల కొన్ని పరిస్థితులు ఇప్పుడు ఇండో-చైనాలోకూడా ఏర్పడివున్నవనే సంగతిని గుర్తించడానికి కొందరు నిరాకరించగల పక్షంలో ఇంక ఒడంబడిక కుదిరడం కష్టసాధ్యమే కాగలదు

"పోతే, తటస్థ రాజ్యాల పర్యవేక్షణ సంఘం, ఉభయపక్షాల సంయుక్త పర్యవేక్షణ సంఘాలు ఒక దానిపై ఒకటి ఆధారపడి వుండేవిగా కాకుండా స్వతంత్ర సంస్థలుగా వుండాలి. అవి పరస్పరాంగీకారంపై తమ తమ విధులను నిర్వర్తిస్తూ వుండాలి.

అమెరికాపై విమర్శ

"అమెరికా తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లన్నట్లు మొండి వైఖరిని అనుసరిస్తున్నది అది ఈ సమావేశంవల్ల సత్ఫలితం కలుగక పోవచ్చుననే సందేహం మనస్సులో పెట్టుకొని వ్యవహరిస్తున్నది అమెరికన్ ప్రభుత్వాధికారులు ఈ సమావేశం వెలుపల ఆగ్నేయ ఆసియా రాజ్యాల దురాక్రమణ ఎదుర్కొటస్థాపనకు ఏర్పాట్లు చేస్తూ, దూర ప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితి ఇనుమడించడానికి దోహదకరమైన ప్రచారాన్ని సాగిస్తు...

(మిగతా 4 వ పేజీలో)

"జెనీవా సంభాషణలలో విలంబన అనివార్యం"

తాలిమి చూపాలని ఫ్రెంచి పార్లమెంటు సభ్యులకు విదేశాంగమంత్రి బిదో వినతి

పారిస్, జూన్ 9—

జెనీవాలో ఇండో-చైనా సమస్యపై సంభాషణలు ఇంకా కొనసాగుతూ వున్న సందర్భంలో కొంత ఓరిమి వహించవలసినదిగా విదేశాంగ మంత్రి ముష్యూర్ బిదో ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీకి నేడు విజ్ఞాపన చేశాడు.

ఇండో-చైనా సమస్యపై ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ చర్చలలో పాల్గొనడానికై జెనీవా నుంచి తొందరగా వచ్చిన ముష్యూర్ బిదో ప్రసంగిస్తు జెనీవా సంభాషణలలో విలంబన వల్ల పారిస్‌లో చికాకు పడుతున్న సూచనలు ఏమాత్రం కనిపించినప్పటికీ అవి వియత్‌మిన్ లను చర్చలను ఇంకా పొడిగిస్తూనే సైనిక పరిస్థితిని చక్కబరుచుకోడానికి ప్రోత్సాహించగలవని అన్నాడు.

లానియల్ ప్రభుత్వం పతనం కాకుండా వారించే వుద్దేశంతో ఫ్రాన్సు ప్రతిష్ఠలకు భంగంకలగకుండా జెనీవా చర్చలలో శాంతిని సాధించడమే తన ప్రధానలక్ష్యమని సభ్యులకు ముష్యూర్ బిదో హామీ యిచ్చాడు.

'ఈ లక్ష్యంతోనే జెనీవాలో నేను వ్యవహరిస్తున్నాను. తుది వరకు ఈ లక్ష్య సాధనకే అక్కడ కృషి చేస్తాను" అని ఆయన అన్నాడు.

ముష్యూర్ బిదో ఇంకా ఇలా అన్నాడు:

"అట్లాంటిక్ ఒడంబడికలో ఫ్రాన్సు-అమెరికాతో కొన్ని నిర్దిష్ట లక్ష్యాలను ఆశించి తన రక్షణ భద్రతలకు అనుగుణమైన ఒప్పందాలను చేసుకొన్నది ఆ ఒడంబడికలు మినహా యితర విషయాలలో తన యిచ్చానుగుణంగా ప్రవర్తించే అధికారం ఫ్రాన్సుకు కలదు

"ఇండో—చైనాలోని అసోసియేట్ రాజ్యాలతో కూడా ఫ్రాన్సుకు ఒప్పందాలు కలవు ఫ్రాన్సులో అవి సంపూర్ణ విశ్వాసం వుంచి వర్తిస్తే వాటిని ఫ్రాన్సు శత్రువుకు ఎన్నటికీ బలిపెట్టబోదు

"సంభాషణలు ఇంకా కొనసాగడమే గమనార్హమైన విశేషంగా నాకు తోస్తున్నది. ఏ సమస్యపైనా అంతర్జాతీయంగా చర్చలు కొనసాగడమే దుర్ఘటమైన సంగతి అటువంటి చర్చలు త్వరగా కొనసాగడం అరుదు జెనీవా సమావేశానికి కూడా యిది వర్తించక మానదు.

"సంభాషణలు ఫలించడానికి వీలుగా సర్వ విధాల యత్నించడం ప్రభుత్వానికి ధర్మం అయితే, ఒక వేళ అవి విఫలమై పోయిన పక్షాన ఏర్పడదగు పరిస్థితి దృష్ట్యా తీసుకోవలసిన చర్యలకు సిద్ధపడడం కూడా అవసరమే

"ఈ సందర్భంలో ఇండో—చైనాలోని ఫ్రెంచి బలాల రక్షణ మనకు ప్రప్రథమ కర్తవ్య మౌతున్నది.

"జూన్ 10 వ తేదీ లోగా జెనీవాలో నేను ముఖ్యమైన ఫలితాలను సాధించలేకపోతే ప్రభుత్వం అధికారంనుంచి తప్పించబడగలదనే వార్తలను నేను పత్రికలలో చదివాను

"ఫ్రాన్సు గౌరవప్రతిష్ఠలకు లోటు కలగకుండా మరెవరైనా యింతకంటె ఎక్కువ ప్రయోజనాలను సాధించగలరనితోస్తే ప్రభుత్వాన్ని తప్పకుండా అధికారంనుంచి తప్పించవచ్చు.

"జెనీవాలో విజయంతప్పదనే హామీపై ప్రభుత్వంపట్ల విశ్వాసం ప్రకటించవలసినదిగా నేను మిమ్ము కోరబోవడం లేదు అయితే ఫ్రాన్సు చిత్తశుద్ధితో, దీక్షతో కృషిచేస్తున్నదన్న అభిప్రాయాన్నే మన ప్రతికక్షులకు కలిగించాలి

"కొన్ని రాజ్యాలకు అధికప్రాబల్యం కొన్నిటికి తక్కువప్రాబల్యం లేకుండావుండడం పైనే శాంతి పరిరక్షణ ఆధారపడివుంటుంది ఫ్రాన్సుకు ప్రధాన మిత్రరాజ్యమైన అమెరికా ఆసియాలోని కొన్ని రాజ్యాలు ఇండో-చైనాలో కమ్యూనిస్టులకు విజయం కలిగితే ఆసియాలో వేర్వేరు రాజ్యాల ప్రాబల్యానికి అసమపరిస్థితి ఏర్పడగలదని భావించే పక్షంలో ఫ్రాన్సు తనకేమి సంబంధం లేనట్లు ఊరుకొనబోదు

"స్వాతంత్ర్య పరిరక్షణకు ఫ్రాన్సు తన కృషిని కొనసాగించడమూ, మానడమూ అన్నదే జెనీవా చర్చలలో ముఖ్యసమస్య"

ముష్యూర్ బిదో ప్రసంగాన్ని అసెంబ్లీ సభ్యులలో కొందరు హర్షించారు. కాని పెక్కుమంది డీగోల్‌పార్టీ సభ్యులు, కన్సర్వేటివులు కూడా మౌనంగానే వున్నారు.

ముష్యూర్ బిదోకు పిమ్మట రాడికల్‌పార్టీ వామపక్ష సభ్యుడు మిస్టర్ మెండెస్-ఫ్రాన్సు ప్రసంగిస్తూ ఇండో-చైనా యుద్ధంలో సంపూర్ణ విజయం సాధించాలని ప్రభుత్వానికి, మరొక లక్ష్యం లేదని, ఇండియా ప్రతిపాదనలను, చైనీస్ ప్రతిపాదనలను ముష్యూర్ బిదో పూర్తిగా పెడచెవిని పెట్టినాడన్నీ విమర్శించాడు.

ముష్యూర్ బిదో వెంటనే ఈ మాటను ఖండిస్తూ ఇండియా ప్రతినిధి శ్రీ వి కె కృష్ణమీనన్ కోరినపుడల్లా తాను కలుసుకొన్నానని అన్నాడు.

ఇండో-చైనాపై చర్చను మాజీ ప్రధాని ముష్యూర్ ఎడువార్డ్ దలడీర్ నిన్న ప్రారంభిస్తూ మే 29 నుండి జెనీవా చర్చలలో పరిష్కారానుకూలమైన సూచనలు ఏవీ కానరాలేదని అన్నాడు.

జూన్ 15 వ తేదీ ప్రాంతంలో ఒక అల్టిమేటమ్ యిచ్చిన పిదప సమావేశం ముగియగలదనే వార్తలు వ్యాపిస్తున్నవనీ, యీ పరిస్థితి యుద్ధానికి విషమ స్థితిని కలిగించవచ్చునని అన్నాడు.

"పరిష్కారం పట్ల ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సుముఖంగా వున్నా, వైస్- ప్రెసిడెంట్ మిస్టర్ రిచర్డ్ నిక్సన్, జనరల్ జేమ్స్ వాన్ ఫ్లీట్, అడ్మిరల్ ఆర్థర్ రాడ్‌ఫర్డ్‌లు పరిష్కారానికి అడ్డు పడుతున్నారని తోస్తున్నది సేనలతో ముట్టడిద్వారా గాక యాటం బాంబు ప్రయోగం ద్వారానే ఓడించాలని జనరల్ వాన్‌ఫ్లీట్ లక్షిస్తున్నాడు ఈ పరిస్థితిలో ఇండో-చైనాలో యుద్ధవిరమణ పేరున ఏర్పడ్డ విరామకాలంలో చైనాపై ముట్టడులకు స్థావరాలను నిర్మించుకొనడానికి అమెరికా యత్నించవచ్చునని చైనీస్ ప్రధాని చౌఎన్-లై భయపడడంలో ఆశ్చర్యం లేదు" అని కూడా ముష్యూర్ దలడీర్ అన్నాడు

ఓటు ద్వారా తిరిగి విశ్వాస ప్రకటన

ప్రభుత్వం ప్రతిపాదన

పారిస్, జూన్ 10—ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ సభలో కార్యక్రమంపై వోటు తీసుకొనడం సందర్భంగా ఓడిపోయిన ఫ్రెంచి ప్రభుత్వం తనపట్ల శనివారంనాడు వోటు ద్వారా విశ్వాసం ప్రకటించవలసినదని కోరింది

ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెయ్యబడే ప్రతిపాదనలను ముందుగా చర్చించాలని సూచించబడితే, అట్టి సూచనలను తిరస్కరించాలనే ప్రభుత్వం రాత్రి చర్చలో కోరి ఓడిపోయింది

ఈ సందర్భంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా 324 వోట్లు, అనుకూలంగా 269 వోట్లు వచ్చాయి

సమితి ప్రత్యేక సమావేశం సంభవం

న్యూయార్క్, జూన్ 9 — జెనీవా చర్చల ఫలితంపట్ల తనకు ఇంకా ఆశాభావం కలదనే మిత్రరాజ్య సమితి సెక్రటరీ-జనరల్ మిస్టర్ డాగ్ హామర్ షెల్డ్ నేడు అన్నాడు

జెనీవా చర్చలలో విఫలమైతే ఏర్పడగల పరిణామాలను గురించి వ్యాఖ్యానించమని కోరగా, "అట్టి పరిస్థితి ఏర్పడితే దానిని గురించి మిత్రరాజ్యసమితే సమీక్షించవలసి వుంటుంది అది సమితి బాధ్యత" అని ఆయన అన్నాడు

ఈ వేసవిలో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరగవచ్చునని అయితే యి వేసవికు అట్టి ప్రతిపాదన ఏదీ జరగలేదనీ కూడా మిస్టర్ హామర్ షెల్డ్ అన్నాడు.

కొటెలెవాలాపై అవిశ్వాస తీర్మానం

ప్రతిపక్ష నాయకుని సన్నాహం

('ఆంధ్రపత్రిక' ప్రత్యేక విలేకరి)

కొలంబో, జూన్ 10—కొటెలెవాలా మంత్రివర్గంపై అవిశ్వాసరాహిత్యతీర్మానం తేవడానికై ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ భండారనాయకే సిద్ధంగా వున్నాడు

ప్రధాని తన పార్టీ సభ్యులకు తమ తమ నియోజకవర్గాలలో వెంటనే అమలుపరచదగు మూడు ప్రాజెక్టులను సూచించవలసిందిగా సర్క్యులర్ పంపించినాడట. తమకు ఇట్టి సర్క్యులర్ పంపలేదు కాబట్టి ప్రధాని నిష్పక్షపాతంపై తమకు విశ్వాసం లేదని ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు.

శుక్రవారంనాడే చర్చ

ప్రతిపక్షీయులు సమష్టిగా ప్రతిపాదించనున్న అవిశ్వాస తీర్మానంపై రేపే (శుక్రవారం) ప్రజాప్రతినిధుల సభలో చర్చ జరుగుతుంది.

జెనీవా చర్చలలో విలంబన

అమెరికా అభిమతం కాదట

జెనీవా, జూన్ 9—ఇండో-చైనా శాంతి సంభాషణలను నిర్నియతంగా కొనసాగించడం అమెరికా అభిమతం కాదని ఒక ఉన్నత అమెరికన్ వర్గంవారు నేడు అన్నారు

తొమ్మిది రాజ్యాల చర్చలలో ఇంకా వేరే సారాల ... తన పేరు ప్రకటించబడడానికి ... ఈ వర్గంవారు అన్నారు

అలాగే మూడు వారాలలో పూర్తి కాగలదనే అభిప్రాయంతో కొరియాలో చర్చలకై వెళ్ళిన అమెరికా అక్కడ 27 మాసాలు వున్నదనీ, అదే పరిస్థితి ఇక్కడకూడా కొనసాగడం అమెరికా అభిమతం కాదనీ, జెనీవా నుంచి మాస్కోకు వెళ్ళి తిరిగివచ్చిన దాదిగా ముష్యూర్ మోలటాఫ్, కఠినుగా వ్యవహరిస్తున్నాడనీ ఈ వర్గంవారు అన్నారు

యుద్ధవిరమణ సంధి పర్యవేక్షణ సంఘానికి వీటో అధికారం వుండాలని కమ్యూనిస్టులు పట్టు పట్టినంతకాలం ఇండో-చైనాపై ఒడంబడిక సాధ్యపడదనీ, పర్యవేక్షక సంఘంలో ఒక కమ్యూనిస్టు రాజ్యానికి సభ్యత్వమివ్వడానికైనా అమెరికా అంగీకరించకలదు కాని వీటో అధికారం యివ్వబడడానికి సమ్మతించదని ఈ వర్గంవారు అన్నారు.

కొలంబో సభలో పాల్గొన్న రాజ్యాలతోనే కమిషన్ ఏర్పాటు ప్రతిపాదనను తీవ్రంగా పరిశీలించా లన్నారు.

వియత్‌మిన్‌లు కంబోడియా, లావోస్‌ల నుంచి ఉపసంహరించుకోవాలన్న బ్రిటిష్ విదేశాంగ మంత్రి ప్రతిపాదనను అమెరికా సమర్థించగలదని కూడా వీరు అన్నారు

సూడాన్ పాఠశాలలకు ఉపాధ్యాయులు

భారతీయులనుంచి దరఖాస్తులకు అభ్యర్థన

న్యూఢిల్లీ, జూన్ 9—సూడాన్‌లోని సెకండరీ పాఠశాలలలోను, బాలికల ట్రెయినింగ్ కళాశాలలోను, ఉత్తర సూడాన్‌లోని బాలికల ఇంటర్ మీడియేట్ పాఠశాలలలోను పని చేయడానికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు కావాలని సూడాన్ ప్రభుత్వం దగ్గరనుంచి ఢిల్లీకి సమాచారం చేరింది ఈ సందర్భంలో ఇండియానుంచి అర్హులైన అభ్యర్థులు పంపించిన దరఖాస్తులను గురించి సూడాన్ ప్రభుత్వం యోచించగలదు.

అభ్యర్థులు ఆర్ట్స్, సైన్సు. లేదా గృహనిర్వహణ శాస్త్రంలో పట్టభద్రులైవుండాలి, లేదా యూనివర్శిటీ డిగ్రీకి తుల్యమైన డిప్లొమాను కలిగివుండాలి విద్యాబోధనలో అనుభవజ్ఞులై వుండాలి. ఇవి కాకుండా విద్యాబోధన డిప్లొమానుకూడా వారు కలిగివుంటే మంచిది. ఉపాధ్యాయినులకు వయస్సు 25-35 సంవత్సరాలు ఉపాధ్యాయులకు వయసు 23-40 సంవత్సరాలు, వారిలో ఉపాధ్యాయినులకు జీతం ఈజిప్షియనుపౌనులు ఏడాదికి 860-1340 వరకు వారి అర్హతలనుబట్టి ఇవ్వబడగలదు ఉపాధ్యాయులకు ఏడాదికి 1075-1675 ఈజిప్షియన్ పౌనులు ఇవ్వబడగలదు. ఇవి కాకుండా కొంత కరువుభత్యం, 60 ఈజిప్షియనుపౌనులు దుస్తుల అలవెన్సు ఇవ్వబడగలదు

ఇందుకు సంబంధించిన దరఖాస్తు ఫారములను విదేశాంగ వ్యవహారాలశాఖ (ఎ డబ్ల్యు. టి సెక్షన్)నుంచి పొందవచ్చు.

పాకిస్తాన్ ప్రగల్భాలు

ఆఫ్ఘన్ రాయబారి ఖండన

కరాచీ, జూన్ 9— ఆఫ్ఘనిస్తాన్‌కు పాకిస్తాన్ 5,000 టన్నుల చక్కెరను సరఫరా చేసినట్టు పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం శుద్ధ అభూతకల్పనతో కూడుకొన్నట్టిదని, అందులో పీసమెత్తుకూడా సత్యం లేదని నేడు పాకిస్తాన్‌లో ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ మహమ్మద్ రఫీక్ ప్రకటించాడు.

ఆఫ్ఘనిస్తాన్ కోరిన 10,000 టన్నుల గోధుమను ఇవ్వడానికి పాకిస్తాన్ నిశ్చయించిందన్న ప్రచారం కూడా శుద్ధ కల్పన మాత్రమేనని సర్దార్ రఫీక్ అన్నాడు

"పాకిస్తాన్‌నుంచి మేము ఒక్క నలుసైనా చక్కెరను స్వీకరించలేదు గోధుమ కావాలని అసలే కోరలేదు" అని ఆయన ప్రకటించాడు

మొన్న సోమవారం పాకిస్తాన్ రేడియో పాకిస్తాన్ ఆహార శాఖామంత్రి ప్రకటనను ఉదాహరిస్తూ, ఆఫ్ఘనిస్తాన్‌కు 5,000 టన్నుల చక్కెరను సరఫరా చేసిందని, 10,000 టన్నుల గోధుమ కావాలన్న ఆఫ్ఘనిస్తాన్ కోరికను తీర్చడానికి నిశ్చయించిందని ప్రచారం చేసివుంది

మలయా విప్లవకారుల స్థావరం విధ్వంసం

పెనాంగ్, జూన్ 9—ఉత్తర మలయాలోని పర్వత శ్రేణులలో కెడాశిఖరంవద్ద విప్లవకారులు దాగివున్న ఒక ప్రదేశంపై న్యూఫౌండ్ లాండ్ "అనే బ్రిటిష్ యుద్ధనౌక నేడు అత్యంత ప్రమాదకరమైన ప్రేలుడు గుండ్లు ప్రయోగించి విధ్వంసం చేసింది సి ఎస్ గాడ్విన్ అనే బ్రిటిష్ సీనియర్ పోలీసు అధికారిని విప్లవకారులు కొద్దిరోజులక్రితం అదే ప్రాంతంలో హత్యచేసినారు ఇందుకు ప్రతీకార చర్యగా బ్రిటిష్ యుద్ధనౌక విప్లవకారుల స్థావరాన్ని ప్రేల్చివేసిందట

ఇంకొక స్థావరంకూడా ప్రేల్చబడిందని విమానంలో పర్యటించి వచ్చిన ఒక సైనికాధికారి ప్రకటించాడు

యూనియన్ కార్మికమంత్రి శ్రీ వి వి గిరిగారు జూన్ 9 వ తేదీని విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు

అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజక్షన్ మాత్రమే కనిపెట్టారు నాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి, ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు కంటిపొర ఇతర చిక్కులు సంభవించును, వీనస్ చారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖము నుండి బయట పడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యంలేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి: ఉచితంగా పంపెదము 60 బిళ్ళల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరీ, (A H)
పోస్టుబాక్సు నెం. 587, కలకత్తా

PHILIPS ఫిలిప్స్ రేడియోలు వాయిదాలమీదగూడ యిచ్చుటకు ఏర్పాటు గలదు అపూర్వమైన అవకాశము, నేడే కొని ఆనందించండి
హింద్ ట్రేడర్సు, గుంటూరు.

శ్రీ చోడిశెట్టి
చంద్రరావుగారు
కోకోనట్సు మర్చంట్సు
బ్యాంకర్స్ అండ్ లాండ్‌లార్డ్సు,
పాలకొల్లు

2-6-1954 తేదీన పాలకొల్లు పంచాయితీ కోర్డు ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని ఓడించి విజయము పొందిరి.

'క్రౌన్' మరియు 'సన్' బ్రాండ్సు అల్యూమినియం పాత్రలనే వాడండి.

"క్రౌన్ మరియు సన్" బ్రాండ్ అల్యూమినియం పాత్రలు స్వచ్ఛతకు, ఉత్కృష్టతకు ప్రసిద్ధమైనవి ఇంతేకాక, ఈ ఉత్పత్తిలో ఇండియా సుప్రసిద్ధ మాన్యుఫాక్చరర్సుల అనుభవము నేర్పు ఈ పాత్రలలో ఇమిడి యున్నది. అందంగాను కుదురుబాటుగాను గట్టిగాను వుండి మనుష్యుల ఆరోగ్య దృష్ట్యా కేవలం నిరపాయమైనవి.

నాశిరకం లోహంలో తయారుచేయబడిన యితర మాదిరినరుకులను తీసుకోవద్దు

జీవన్‌లాల్ (1929) లిమిటెడ్,
క్రౌన్ బ్రాండ్ అల్యూమినియం పాత్రల మాన్యుఫాక్చరర్లు
మైసూర్ ప్రీమియర్ మెటల్ ఫ్యాక్టరి
సన్ బ్రాండ్ అల్యూమినియం పాత్రల మాన్యుఫాక్చరర్లు

ACME MANUFACTURING CO. LTD.,
Antop Hill, Wadala, Bombay,
(A Walchand Group Industry)

మద్రాసు మరియు ఆంధ్రకు ఏజంట్లు:
మెస్సర్సు, ఫోర్మా బ్రదర్సు,
"ఫోర్మా హౌస్" మింట్ స్ట్రీట్, మద్రాసు.



అజీర్ణబాధ జీవితాన్ని దుఃఖభాజనం చేస్తుంది; దాని మూలంగా ముఖ వయసు ముదిరి పోయినట్లు కనిపించడమేకాక మీకు అట్టి బాధనే కలిగిస్తుంది మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పొడరు సత్వరం బాధావిముక్తి నొసగుతుంది, ఎందుకంటే అది అతిమృదువైన పొడరు; దీనిలో వివిధ వస్తువులు సరియైన పాళ్లలో నిర్దుష్టంగా శాస్త్రీయ సూత్రానుగుణ్యంగా చేర్చి వున్నవి, ఇది మూడు పనులు చేస్తుంది—మృదువైన జీర్ణకోశానికి బాధోపశమనం కలిగిస్తుంది, ఆమ్లత్వాన్ని విరిచి వేస్తుంది బాధను అణచివేస్తుంది. మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పొడరు పేరుచెప్పి, అదే కావాలని కోరండి ప్రతి ప్యాకెట్టు మీదా ముద్రించబడివుండే 'Alex C Maclean' 'అలెక్స్ సి మెక్లీన్' అను అసలైన సంతకాన్ని జాగ్రత్తగా పరిశీలించి కొనండి.



మెక్లీన్
బ్రాండ్ స్టమక్ పౌడర్ ఎల్లప్పుడూ ఒక సీసాను అందుబాటుగా ఉంచుకొండి.

ఒక్క మోతాదు
వెంటనే నివారిస్తుంది
కడుపు నొప్పుడు
కడుపు ఉబ్బరం
గుండె మంట
ఆమ్లత్వం, వికారం
అజీర్ణ సంబంధ మైనవి.

LIST 8-TEL

1954 సెప్టెంబరు ఇంటర్ మీడియెట్ పరీక్షలు.

ఆంధ్రా యూనివర్సిటీ గెలుపు ధ్రువము.

ఇంగ్లీషు టెక్స్టులు—డీటెయిల్డు అండ్ నాన్ డీటెయిల్డు—1954 కు అపోలో ఎగ్జామినర్సూ తెలుగు పార్టు 2 కు ప్రభాత్ ఎగ్జామినరునూ చదువండి

పబ్లిషర్సు:-మినర్వా బుక్ డిపో, బందరు

ఏ సందర్భమైనా కోడక్ స్నేప్‌షాట్‌కు అద్భుతమైన అవకాశమున్నది

సంవత్సరాలు ఎంత త్వరగా జరిగి పోతాయి! ఇంకా కొన్ని ఏళ్లలో మీ కళ్ల ముందే మీ చిన్న అబ్బాయి పెరిగి పెద్దవాడవుతాడు కాని ఎంత ఆశ్చర్యము. 'కోడక్' స్నేప్‌షాట్లు అతని బాల్యము లోని ప్రతి విలువైన క్షణమును మీకు కళ్లకు కట్టినట్లు జ్ఞాపకము తెస్తాయి మరియు 'కోడక్' ఫిల్ముతో మంచి చిత్రములు తీయుట ఎంతో సులభము

వెరిక్రోమ్: బయలు సాధారణ వెలుతురులో ఏ కెమేరాతోనైనా చిత్రములు తీయుటకు ఫీరైన ఫిల్ము

ప్లస్—ఎక్స్: పెద్ద, వివరాలైన ఎన్‌లార్జ్‌మెంట్లు ఇచ్చే సూక్ష్మమైన చిత్రములు తీయుటకు తగినది.



సూపర్—ఎక్స్‌ఎక్స్: త్వరితగతి గల వస్తువుల చిత్రములను మరియు మసక వెలుతురులో లేక యింటిలో చిత్రములు తీయుటకు ఉత్తమమైనది

ప్రతి విధమైన చిత్రమునకు తగిన 'కోడక్' ఫిల్ము దొరకును

కోడక్ లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితము)

బొంబాయి – కలకత్తా – ఢిల్లీ – మద్రాసు

క. 9930

క్రీడా లోకం

దక్షిణ భారత బిలియార్డ్సు పోటీలు

చెన్నపురిలో ప్రారంభం

మద్రాసు, జూన్ 10—చెన్నపురి ఆంధ్ర మహాసభవారు నిన్నటినుంచి తమ కార్యాలయంలో దక్షిణ భారత ప్రొఫెషనల్ (బిలియార్డ్సు ఆటను వృత్తిగా యెంచినవారికి) టోర్నమెంటు నిర్వహిస్తున్నారు.

రాష్ట్రీ అగ్రఆటగాండ్రు ఆర్. రంగనాధన్, కె. వి. భాస్కరన్, ఏ. వీరభద్రన్, కరుణాకరన్‌లే కాక సింహళం ఆటగాడు జె. అల్బీన్ కూడా వీటిలో పాల్గొంటున్నారు.

పోలో ఆంధ్ర ఆటగాని మరణం

సామర్లకోట, జూన్ 8—సుప్రసిద్ధ పోలో ఆటగాడు శ్రీ ఇనుగంటి వెంకట రామారావుగారు గుండెజబ్బువలన సామర్లకోటలో జూన్ ఐదవ తేదీన పరమపదించారు. వారు వెంకటగిరి సంస్థానంలో 1896 లో జన్మించినారు. బాల్యంనుంచి వీరికి ఆటలయందు చాలా ఆసక్తి వుండేది. పోలో ఆటలో, పందెపు గుర్రముల ట్రెయినింగులో పేరు ప్రఖ్యాతులు సంపాదించినారు. 1937 లో జయపూర్ (ఇండియా)పోలో టీములోపాల్గొని ఇంగ్లండునందు ఆడి గెలుపొందినారు. 1951 నుంచి 1953 వరకు ఆర్. సి. టి. సి. మరియు ఎస్. టి. సి. లకు ట్రెయినర్‌గా వున్నారు. అన్నవరం దేవస్థానము ధర్మకర్తగా వుండి సంస్కృత పాఠశాల మొదలుగునవి స్థాపించారు.

మొదటి టెస్టుకు పాకిస్తాన్ జట్టు

లండన్, జూన్ 9–ఇంగ్లండు, పాకిస్తాన్ జట్లులకు రేపు లార్డ్సు ఆట స్థలంలో మొదటి టెస్టు క్రికెట్‌పోటీ ప్రారంభంకానున్నది. గత కొలదిరోజులుగా అక్కడ వర్షం పడుతున్నది. ఇప్పుడిప్పుడే ఆటస్థలం ఎండి గట్టిపడుతున్నది. పాకిస్తాన్ ఆటగాండ్రకిది కొంతవరకు అనుకూలమే నని చెప్పబడుతున్నది.

మొదటి టెస్టులో పాల్గొనే పాకిస్తాన్ జట్టులో క్రింది ఆటగాండ్రు వుండగలరు:

ఏ. హెచ్. కర్దార్ (కెప్టెన్), ఫజల్ మహమ్మూద్, ఇమ్తియాజ్ అహమ్మద్, మక్సూద్ అహమ్మద్, హనీఫ్ మహమ్మద్, ఖాన్ మహమ్మద్, అలిముద్దీన్, వకర్ హసన్, షుజయుద్దీన్, జుల్ఫికర్ అహమ్మద్, ఖలిద్ వజీర్.

లార్డ్సు ఆటస్థలంలో ప్రేక్షకుల స్థానాల కప్పులలో పావురాలు గూళ్ళుకట్టుకొనివున్నవి. ఆటస్థలంలో వీటి 'అల్లరి' చేయడం పరిపాటి అయిపోయింది. వాటిని తొలగించడానికయ్యే ఖర్చు 5,000 పౌనులట

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 10—

వేరుసెనగపప్పు రెడీ 130-0-0; జూన్—జూలై—వేరుసెనగనూనె రెడీ 12-4-0. జూలై 13-14-9, ఆగస్టు 12-12-3; వేరుసెనగపిండి రెడీ 189-0-0; జూలై 192-0-0, ఆగస్టు 195-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-8-0; కోరమండల్ 5-2-0.

దూది: లక్ష్మి 365-0-0—385, పారం 338-0-0— ప్రత్తి లక్ష్మి 138-4-0; ముంగారి 112-0-0; పారం 115-0-0, ప్రత్తిగింజలు రెడీ లక్ష్మి 13-0-0; పారం 10-8-0.

అమెరికా గోధుమ ధరలు బుషెలుకు పది సెంటుల వంతున తగ్గించినందున కెనడా, విదేశాలకుపంపే గోధుమ ధరలను బుషెలుకు 10 1/8 సెంటులు వంతున తగ్గించినట్లు విన్నిపెగ్ వార్త.

కర్నూలుకు డీసెల్ కారులు

ఆంధ్ర వాణిజ్య మండలి విజ్ఞప్తికి రైల్వేబోర్డు సమాధానం

మద్రాసు జూన్ 9—ఆంధ్ర రాజధానిగా వున్న కర్నూలు నుంచి రాకపోకలకు రైల్వే సౌకర్యాలు ఎక్కువ చేయాలని రైల్వే మంత్రి శ్రీ లాల్‌బహాదూర్ శాస్త్రిగారికి ఆంధ్ర వాణిజ్యమండలి లోగడ ఒక విజ్ఞప్తి చేసింది. గతసారి వాణిజ్యమండలి కార్యాలయాన్ని మంత్రి సందర్శించినపుడు చేయబడిన ఈ విజ్ఞప్తిలో గుంతకల్లు, నంద్యాల, కర్నూలు పట్టణాల మధ్య రాకపోకలకు తరుచుగా వేగంగా తిరిగే డీసెల్ కారులు నడిపి కర్నూలులో గృహవసతి యిబ్బందులను నివారించాలనీ, గుత్తినుంచి ద్రోణాచలంవరకు ఒక రైలు మార్గం నిర్మించి కర్నూలుకుతక్కువకాలంలో రాకపోకల సౌకర్యం కల్పించే విషయం పరిశీలించాలనీ కోరారు.

ఈ విజ్ఞప్తికి రైల్వేబోర్డు క్రిందివిధంగా సమాధానమిచ్చింది.

"పైవిధంగా నడపడానికి తగిన మీటర్ గేజి డీసెల్ కారులు ప్రస్తుతం రైల్వేశాఖవద్ద లేవు పైగా గుంతకల్లు, నంద్యాల సెక్షన్‌లోను ద్రోణాచలం-కర్నూలు సెక్షన్‌లోను కర్నూలుకు ప్రయాణీకులు కూడా చాలా తక్కువగా వుంటున్నారు. ఉదాహరణకు కర్నూలునుంచి గుంతకల్లు-నంద్యాల సెక్షన్‌లోని స్టేషన్లకు ప్రయాణం చేసేవారు రోజుకు సగటున 128 మంది, కర్నూలుకు ప్రయాణం చేసేవారు 70 మంది మాత్రం వుంటున్నారు. ఇంత తక్కువమంది ప్రయాణీకులకోసం ఆ సెక్షనులో తరుచుగా తిరిగే డీసెల్ బండ్లు నడపవలసిన అగత్యం లేదు"

కాని కొన్ని మీటర్‌గేజి డీసెల్ కారుల కోసం ప్రభుత్వం విదేశాలకు ఆర్డర్లు ఇచ్చి వుందనీ అవి రాగానే ఈ సెక్షన్‌కు కొన్నింటిని కేటాయించే విషయం పరిశీలించబడగలదనీ రైల్వేబోర్డు హామీ యిచ్చింది.

గుత్తినుంచి ద్రోణాచలంకు కొత్తరైలు మార్గం వేయాలనే ప్రతిపాదన రెండవ పంచవర్ష ప్రణాళిక సందర్భంలో యోచింపబడవలసిన ప్రాజెక్టులలో చేర్చబడిందని, ఆ ప్రణాళికలో ఏయే రైలుమార్గాల నిర్మాణం అవసరమో నిర్ణయించేటప్పుడు ఈ విషయం పరిశీలింపబడగలదనీ బోర్డు తెలియజేసింది

మెయిన్ లైను స్టేషన్లనుంచి కర్నూలుకు ప్రయాణ కాలం తగ్గించాలనే విషయంలో ఇంజను శక్తి, లాగవలసిన బరువు, మార్గంలో వంపులు వగైరాలను దృష్టిలో వుంచుకొని సాధ్యమైనంత తక్కువ కాలంలోనే బండ్లు నడుపబడుతున్నాయనీ, స్టేషన్లలో బండి నిలిచే కాలంకూడా సాధ్యమైనంత తక్కువగానే వుందనీ, ఇప్పుడున్న హాల్టులలో ఏఒక్కదానిని మినహాయించడం కూడా వాంఛనీయం కాదని, ఈ పరిస్థితిలో ద్రోణాచలం-కర్నూలు మార్గంలోగాని,ద్రోణాచలంనంద్యాల సెక్షన్‌లోగాని ప్రయాణకాలాన్ని తగ్గించడానికి అవకాశం లేదనీ తెలియజేయబడింది.

కర్నూలు కాలేజీలో బాలికలకు ప్రవేశం

తొలిసారిగా ఈ సంవత్సరం

కర్నూలు, జూన్ 9—ఇక్కడ 1947 లో స్థాపించబడిన ఉస్మానియా కాలేజీలో ఈసంవత్సరం తొలిసారిగా విద్యార్థినులకు ప్రవేశమివ్వబడుతున్నది.

ఇందుకు కాలేజీ అధికారులు మద్రాసు విశ్వ విద్యాలయంనుంచి అనుమతి పొందారు

ఆంధ్ర ప్రభుత్వం సెక్రటేరియెట్ ఆఫీసర్ల కుమార్తెల కాలేజీ చదువుకోసం ఈ ఏర్పాటు చేయబడింది. ఈ విద్యార్థినులకు కాలేజీ ఏర్పాటుచేసే సౌకర్యాల కోసం ఖర్చయ్యే డబ్బులో సగం ఆంధ్ర ప్రభుత్వం భరిస్తుంది. దాదాపు 10 వేల రూపాయాలు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

ఆంధ్రా యూనివర్సిటీ

యం. యస్‌సి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 10—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1954 సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలలలో జరుపబడిన దిగువ పేర్కొన్న పరీక్షలలో క్రింది రిజిష్టర్డ్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు విశ్వవిద్యాలయం రిజిష్ట్రార్ ప్రకటిస్తున్నారు —

యం యస్‌సి. డిగ్రీ పరీక్ష–జియోఫిజిక్స్, ఫైనల్ బ్రాంచి 1

మీటియోరాలజీ, ఓషనాగ్రఫీ.

ఫస్ట్ క్లాసు: 621 మాత్రమే.

సెకండ్ క్లాసు 619 622 623 624 625 626 మరియు 627.

బ్రాంచి 2—ఫిజిక్స్ ఆఫ్ ది ఎర్త్

ఫస్ట్ క్లాసు: 643 652 653 మరియు 654

సెకండ్ క్లాసు: 641 642 645 646 647 648 650 651 మరియు 656

644 రిజిష్టర్డ్ నెంబరు గల విద్యార్థి ఫలితం తరువాత ప్రకటించబడగలదు.

దేశీయ వైద్యంలో కంపౌండర్ల పరీక్షలు

మద్రాసు జూన్ 8—మద్రాసు ప్రభుత్వం పరీక్షల శాఖ కమిషనర్ ఇలా తెలియజేస్తున్నారు

"దేశీయ వైద్యంలో కంపౌండర్ల పరీక్షలు 1954 జూలైలో జరుపబడుతాయి. పెనాల్టి లేకుండా జూన్ 23 వ తేదీలోగా పరీక్ష రుసుం చెల్లించవచ్చు. ఆ తర్వాత పెనాల్టీతో జూన్ 30 వ తేదీలోగా పరీక్ష రుసుం చెల్లించవచ్చు.

ఆరోగ్య విషయక శిక్షణకు మూడు కేంద్రాల ఏర్పాటు

అమెరికన్ సాంకేతిక సహకార సంస్థతో ఇండియా ప్రభుత్వం ఒడంబడిక

("ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 9—కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమానికి దోహద మిచ్చే నిమిత్తం మూడు ఆరోగ్య విషయక శిక్షణ కేంద్రాలను నిర్వహించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం, అమెరికన్ సాంకేతిక సహకారసంస్థ ఒక ఒడంబడిక చేసికొన్నాయి.

ఈ కేంద్రాలు నాజఫగఢ్‌లోను (ఢిల్లీ), పూనమల్లిలోను (మద్రాసు) సింగూర్‌లోను (పశ్చిమ బెంగాల్) నెలకొల్పబడుతాయి. అమెరికా ఈ సందర్భంలో 37,000 డాలర్లను విరాళమిస్తుంది ఇండియా ప్రభుత్వం 75,000 రూపాయలు ఖర్చుపెట్టవలసి వుంటుంది

ఇండియా ప్రభుత్వం ఫోర్డు ధర్మసంస్థతో చేసికొనగల వేరొక ఒడంబడిక కింద ముందు కాగల ఖర్చు నిమిత్తం 3,53,105 డాలర్లను ఫోర్డు ధర్మసంస్థ యివ్వవలసి వుంటుంది. హాస్టల్సు నిర్మాణానికి, సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడానికి కాగల ఖర్చులు దీనిలో చేరుతవి. ఈ మూడు కేంద్రాల నిర్వహణకు మొదటి రెండు సంవత్సరాలలో కాగల ఖర్చును పూర్తిగాను, మూడవ సంవత్సరం కాగల ఖర్చు సగంవరకు, నాల్గవ సంవత్సరం కాగల ఖర్చులో మూడవవంతు కూడా దీనిలో చేరివున్నది. అటుపిమ్మట ఈ కేంద్రాల నిర్వహణ కయ్యే ఖర్చు యావత్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తాయి.

ప్రధానమైన ఆరోగ్యవిషయాలలో శిక్షణ యివ్వడానికి ఈ కేంద్రాలలో స్వల్పకాలిక శిక్షణ తరగతులు యేర్పాటుచెయ్యబడుతాయి కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమంకింద పని చేసేవారికి కూడా యిక్కడ శిక్షణ యివ్వబడుతుంది కొత్తగా జరిగిన ఈ ఒడంబడిక కింద ఈ కేంద్రాలకు అవసరమయ్యే సాధన సంపత్తి మాత్రమే కాక నిపుణులను కూడా ఏంపుతారు

ప్రపంచ ప్రజాస్వామిక శాంతి మహాసభ

కాంగ్రెస్ వాదులు చేరరాదని ఎ. ఐ. సి. సి. సర్క్యులర్

("ఆంధ్రపత్రిక" కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 8—ప్రపంచ ప్రజాస్వామిక శాంతి మహాసభతో కాంగ్రెస్‌వాదులు యికముందు ఎట్టి సంబంధం పెట్టుకోతగదని ఆదేశిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంవారు ఒక సర్క్యులర్ జారీచేశారు. పండిట్ నెహ్రూ సూచనపైన ఈ సర్క్యులర్ పంపబడింది. ఈ మహాసభ విదేశాలలోని కొన్ని సంస్థల ఏలుబడికింద పనిచేస్తున్నట్లు తెలిసినందువల్ల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ విధంగా ఆదేశమివ్వడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఇండియా శాంతి విధానాన్ని బలపరచే లక్ష్యంతో ఒక ఏడాదికిందట నెలకొల్పబడ్డ ఈ ప్రపంచ ప్రజాస్వామిక శాంతి మహాసభలో, పార్లమెంటులోని కొంతమంది ప్రముఖ కాంగ్రెస్ సభ్యులు కూడా నాయకత్వం వహించి వున్నారు.

ఏ. ఐ. సి. సి. సర్క్యులర్ లో కింది విధంగా పేర్కొనబడింది:

"గడచిన ఫిబ్రవరి 12 వ తేదీన ఒక సర్క్యులర్ జారీ చెయ్యబడింది. కొన్ని "శాంతి సంస్థలు" శాంతి సాధన నిమిత్తం పనిచేస్తున్నట్టు పైకి కనబడుతున్నప్పటికీ కొన్ని రాజకీయ ప్రయోజనాలను సాధించడానికి 'అవి ఉద్దేశించబడ్డవని, కాంగ్రెస్ వాదులు అట్టి సంఘాలలోను, సభలలోను చేరకూడదని ఆ సర్క్యులర్‌లో పేర్కొనబడింది. అయితే ఈ ఉత్తరువులు ప్రపంచ ప్రజాస్వామిక శాంతి మహాసభకు వర్తించవని కూడా దానిలో వివరించబడింది.

"తదనంతరం చేరిన భోగట్టాను బట్టి ప్రపంచ ప్రజాస్వామిక శాంతి మహాసభ పని చేసే తీరు సంతృప్తికరంగా లేదని, కొన్ని బయటి సంస్థల ఏలుబడికి లోనైవున్నదని అందువల్ల కొన్ని రాజకీయ ప్రయోజనాల నిమిత్తం అది వ్యవహరిస్తున్నదని తెలియవచ్చింది కనక, యితర శాంతిసంస్థల విషయంలో లోగడ వర్కింగ్‌కమిటీ యిచ్చిన వుత్తరువు ఈ ప్రపంచ ప్రజాస్వామిక శాంతి మహాసభకు కూడా యికముందు వర్తిస్తుంది దానిని కాంగ్రెస్‌వాదులు ప్రోత్సహించకూడదు."

ఇండియా–స్వీడన్‌ల వ్యాపారం

న్యూఢిల్లీ, జూన్ 8—ఇండియా, స్వీడన్ దేశాలు 1954 లో దిగుమతి చేసుకునే వస్తుల జాబితాలు నేడు ఈ దేశాల వ్యాపార ఒడంబడికకు జతపరచ బడ్డాయి

ఇండియా నుంచి స్వీడన్‌కు ఎగుమతి కోసం ఉంచగల వస్తువులలో నూలుబట్టలు, సిల్కు, రేయన్‌బట్టలు, శాలువలు, చీరలు, జనపనార: ఉన్ని వస్తువులు, రబ్బరు వస్తువులు, తోళ్లు, తోలుసామానులు, నూనెలు, నూనెగింజలు కాఫీ, తేయాకు సుగంధద్రవ్యాలు, కుటీర పరిశ్రమల్లో తయారయ్యే వస్తువులు మొదలైనవి కలవు

స్వీడన్ నుంచి ఇండియాకు లభించగల వస్తువులలో దప్పాపాలు, కాల్షియం కార్బైడ్ మందులు కొయ్యసాదు, న్యూస్ ప్రింటు కాగితం, యంత్రాలు మొదలైనవి కలవు.

రష్యాకు భారతీయ రైల్వే ప్రతినిధివర్గం ప్రయాణం

నాలుగు వారాలపాటు పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 9—సోవియెట్ యూనియన్ రైల్వే మంత్రిత్వశాఖ ఆహ్వానం పై భారతీయ రైల్వేశాఖ ఉన్నతోద్యోగులతో కూడిన ఒక ప్రతినిధివర్గం జూన్ 20వ తేదీన విమానంలో రష్యాకు బయలుదేరుతున్నారు. రష్యాలో రైల్వే రవాణా ఏర్పాటులను అక్కడ సాధించబడిన విజయాలను వారు పరిశీలిస్తారు. ఇండియన్ రైల్వేబోర్డు రవాణాసభ్యుడు శ్రీ యస్ యస్ వశిష్ఠ్ ఆ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. రైల్వేబోర్డుకు చెందిన శ్రీ పి. సాహే, జాయింటు డైరెక్టరు శ్రీ డి శాండిల్యా ఆ ప్రతినిధి వర్గంలోపి ఇతరసభ్యులు. వీరు రష్యాలో నాలుగు వారాలపాటు వుంటారు

ఆ ప్రతినిధివర్గం జూన్ 20 వ తేదీన ఎయిర్ ఇండియా విమానంలో బొంబాయి నుంచి రోమ్‌కు బయలుదేరుతుంది. అక్కడి నుంచి రైలులో ఇటలీ ఆస్ట్రియాలగుండా సోవియెట్ రష్యాకు వెడతారు. వారు తమ తిరుగుప్రయాణంలో స్వీడెన్, పశ్చిమజర్మనీ, ఫ్రాన్సు, బ్రిటను, స్విట్జర్లెండులకు వెళ్ళి అక్కడి రైల్వేలను పరిశీలిస్తారు.

వ్యవసాయ ఆర్థిక సమస్యలు

ఢిల్లీకి అమెరికన్ నిపుణులసలహా

న్యూఢిల్లీ, జూన్ 8—వ్యవసాయానికి సంబంధించిన ఆర్థిక సమస్యల పరిశీలనలో సలహాలు చెప్పడానికిగాను ఇండియా ప్రభుత్వం ఆహ్వానించిన ఇద్దరు అమెరికన్ నిపుణులు తమ ప్రాథమిక నివేదికలో వ్యవసాయ సంబంధమైన ఆర్థిక పరిశోధనల పరస్పరక్రమాన్ని భవిష్యత్తులో రాగల అవసరాల దృష్ట్యా సూచించారు. ఈ నిపుణుల పేర్లు ప్రొఫెసర్ జాన్ డి. బ్లాక్ (హార్వర్డ్),మిస్టర్ హగ్ స్టూవర్ట్ (అమెరికా వ్యవసాయశాఖ). వీరిద్దరు రెండు నెలలు ఇండియాలో వుండి వెనక జరిగిన పరిశోధనలను, ఇకముందు ఉద్దేశించిన పరిశోధన పథకాలను పరిశీలించారు.

ఈ పరిశీలనల ఫలితంగా వ్యవసాయక రంగంలో ఆర్థిక సంబంధమైన పరిశోధనలు కింది వరసలో జరగాలని వీరు సూచించారు: (1) కమతంలోను, గ్రామంలోను వ్యవసాయక ఉత్పత్తి; (2) కుటుంబంలో వినియోగం, వాడకం; (3) వ్యవసాయ సరుకుల ధరలు, మార్కెటింగ్; (4) పల్లెలలో పరపతి, (5) భూమి అమరకపు పద్ధతులు; (6) దేశం యావత్తు ఒక ఆర్థిక భాగంగా పరిశీలన.

ఢిల్లీలో మద్యనిషేధం

దర్యాప్తు సంఘం నియామకం

న్యూఢిల్లీ, జూన్ 8-ఇండియా రాజ్యాంగంలోని ఆదేశనియమావళి నిబంధనలప్రకారం ఢిల్లీలో మద్యనిషేధం అమలుజరపడాన్ని గురించి, ఢిల్లీపట్టణం భారత రాజధానిగాను, అనేక విదేశ రాయబారి కార్యాలయాలకు కేంద్రంగాను వుండడాన్ని దృష్టిలో వుంచుకొని పరిశీలనలు జరపడానికిగాను ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వంవారు తొమ్మిదిమంది సభ్యులతో ఒక కమిటీని నియమించారు. డిప్యూటీమంత్రి శ్రీ శివచరణ్ గుప్త ఈ కమిటీకి చెయిర్మన్‌గా వున్నారు.

(8 వ కాలం తరువాయి)

(స్త్రీ. 8); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 కొన్ని నమ్మకాలు - తత్వపరిశీలన తంత్రము–ప్రసంగం, ఎ ఆర్ పొన్ను స్వామి; 9-15 విజయవాడ వలె; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే): 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి, పి కుప్పుస్వామి (వ): 7-45 భజన్; 8-0 (ఆం. హిం. వా); 8-30 అబ్దుల్ రహ్మాన్, బృందం (ఖవాలీ); 8-45 (రి); మధ్యాహ్నం: 12-30 (రి): 1-0 సావిత్రి జగదీశన్ (గా); 1-30 (రి); 1-50 (తె.వా); సాయంత్రం 5-30 గీతావళి, 5-45 భజనగోష్ఠి; 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ కార్యక్రమం; 7-0 (తె. వా): 7-15 గ్రామసీమ కార్యక్రమం — విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు, 8-0 ప్రసంగం (ఆం), 8-15 అబ్దుల్ రహ్మాన్, బృందం (ఖవాలీ), 8-30 (రి), 8-45 అబ్దుల్ రహ్మాన్, బృందం (ఖవాలీ). 9-0 (ఆం. ఉ. వా), 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

ఎగ్మూర్–తాంబరం మధ్య ఎలక్ట్రిక్ రైళ్లు

పథకానికి కేంద్రం ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 9—దక్షిణ రైల్వేలో ఎగ్మూరు—తాంబరం (మద్రాసు) మధ్య 15 మైళ్ళ ప్రధాన రైలు మార్గానికి వెంటనే విద్యుచ్ఛక్తిని సప్లయిచేసి రైళ్ళను నడిపించే పథకాన్ని ఇండియా ప్రభుత్వం ఆమోదించినట్లు తెలుస్తున్నది. ఈ ఏడాదిలో అమలు జరిగే ఈ కార్యక్రమానికి అవసరమైన సొమ్మును కూడా మంజూరుచేసి నారట త్వరలోనే దీనికి సంబంధించిన అధికార ప్రకటన రాగలదని తలంచబడుతున్నది.

ఎగ్మూరు-తాంబరం రైలుమార్గానికి విద్యుచ్ఛక్తిని సప్లయిచేయడంవల్ల చెన్నపట్టణానికి ఎక్కువగా ఎలక్ట్రిక్ రైళ్ళ రాకపోకలు కొనసాగించడానికి వీలుకలుగుతుంది ఆ తరువాత చెంగల్పట్టు, విల్లుపురంవరకు ఎలక్ట్రిక్ రైళ్లు నడిపించడానికి అవకాశం కూడా కలగవచ్చునని తెలుస్తున్నది

ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుని నిరశనదీక్ష

గుంటూరు, జూన్ 8— చిలుకలూరిపేట బి. యల్. టి డి కంపెనీ బ్రాంచి మేనేజర్ కార్మికుల పట్ల అనుసరిస్తున్న విధానం పట్ల అసమ్మతి తెలుపుతూ ప్రజాసోషలిస్టుపార్టీవారు గత నెలరోజులుగా చేస్తున్న విజ్ఞప్తులు, వినేదికలు, విఫలమైనందున ఆంధ్రరాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గసభ్యులు వి. యల్ సుందరరావుగారు ఈనెల 8వ తేదీ నుంచి 21రోజులు ఉపవాసం చేయుటకు నిశ్చయించినట్లు ప్రకటిస్తున్నారు

ఈ విషయమై ఆంధ్రరాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చక్రధర్‌గారు కలకత్తాలోని బి యల్. టి డి కంపెనీ, అధికారులకు టెలిగ్రాం ద్వారా తెలియచేశారని తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వపు ఫిల్ము డివిజన్ ప్రధాన నిర్మాత శ్రీ ఎమ్ భవనాని 7 వ తేదీన లండన్ చేరుకున్నారు లండన్‌లోని ఫిలిం స్టుడియోలు సందర్శించినమీదట 10 వ తేదీని అమెరికా వెడతారు.

నెల్లూరు పవర్ కంపెనీ స్వాధీనం

నష్టపరిహారం కోసం హైకోర్టులో అర్జీ దాఖలు

మద్రాసు, జూన్ 9—మద్రాసు విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థల స్వాధీనచట్టం (1949) ప్రకారం తమ విద్యుచ్ఛక్తి సంస్థను స్వాధీనం చేసుకొంటూ అప్పటి మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును రద్దు పరచి, తమ ఆస్తులను అన్యాయంగా స్వాధీనం చేసుకున్నందుకు న్యాయమైన నష్టపరిహారాన్ని చెల్లించేటట్టు ప్రభుత్వానికి ఆదేశంచాలని కోరుతూ నెల్లూరు పవర్ అండ్‌లైట్ కంపెనీ తరపున దాఖలు చేసుకొనబడిన ఒక అర్జీని సెలవుల్లో సమావేశమైన మద్రాసుహైకోర్టులో విన్న న్యాయమూర్తి శ్రీ పి. రాజగోపాలన్ గారు అడ్మిట్ చేసుకున్నారు.

స్వాధీనం చేసుకొనబడిన కంపెనీకి చెందిన ఆస్తులలో ప్రధానమైన మార్పు లేమీ జరుపకుండా వుండాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఒక ఉత్తరువు జారీ చేయాలని కూడా ఒక అర్జీ దాఖలు చేసుకొనబడింది.

ఆ కంపెనీ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం వున్న రోజులలో స్వాధీనం చేసుకొనబడినందున, అంతేగాక, ఆ సంస్థ ఆంధ్ర రాష్ట్రంలోనిది అయినందున కూడా ఈ రెండు అర్జీలమీద ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాల రెండింటికి నోటీసులు జారీ చెయ్యాలని న్యాయమూర్తి ఆదేశించారు.

పిటీషనర్ తరఫున శ్రీ కె. ఎస్ చంపకేశ అయ్యంగార్, శ్రీ కె. సి. శ్రీనివాసన్ గార్లు హాజరయ్యారు.

శ్రీ గిరిగారివద్దకు బ్యాంకి ఉద్యోగుల రాయబారం

మద్రాసు,జూన్ 8—ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్‌బ్యాంక్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్‌లకు చెందిన ఉద్యోగుల తరఫున ఒక రాయబారవర్గంవారు నేటి ఉదయం యూనియన్ కార్మిక మంత్రి శ్రీ వి వి గిరిగారిని కలుసుకొని తమ యిబ్బందులను సవివరంగా తెలియజేస్తూ ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఆ రాయబార వర్గానికి శ్రీ నాగయ్యగారు నాయకత్వం వహించారు

రేడియో

(జూన్ 12, శనివారం)

విజయవాడ 367.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు వలె; 1-40 (హిం. తె. వా); 4-0 ఫలితావాణి కార్యక్రమం; సాయంత్రం 5-30 జోస్యుల విశ్వనాథం (గా); 6-0 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం—ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకార్యక్రమం—వివిధోక్తులు; రూపకం; 7-30 (రి); 8-0 జోస్యుల విశ్వనాథం (గా); 8-30 పి. కె సరోజ (గా); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) — కాశ్మీర్, పంజాబ్, హిమాచల ప్రదేశ జానపద గీతాలు, 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 టి. కె గోవిందరావు (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మహిళా మండలి కార్యక్రమం, 1-30 (రి); 1-40 (హిం. వా), 1-50 (రి); 2-15 సరస్వతీ రామమూర్తి (గా); 2-45 (రి). సాయంత్రం 5-30 లలితాభాయి కామన్న (వీ); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 కె ఎన్. రాజం, కె. ఎన్. కమలం; 7-0 (స్త్రీ, రి); 7-45 బంగ్రసమ్మేళనం; 8-15 మనక్కాల్ ఎస్ రంగరాజన్; 9-0 (ఆం వా), 9-15 రాజం పుష్పవనం (గా); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె వా)–వాతావరణ సూచన; 7-15 (రి); 7-30 బాలానందం–నిర్వహణ: న్యాపతి కామేశ్వరి; మధ్యాహ్నం 1-0 (స్త్రీ రి); 1-30 (ఆం వా); 1-40 (రి); 1-50 (తె వా); 2-0 విలయ విద్యాంసుడు (వీ); 4-30 (రి); సాయంత్రం 6-15 ప్రాంతీయవార్తలు, 6-25

(మిగతా 5 వ కాలంలో)

మోబిలాయిల్

3 విధాలుగా మీ ఖర్చు తగ్గిస్తుంది

1 అరుగుదలం తగ్గిస్తుంది అన్ని శీతోష్ణస్థితులలోనూ అవసరమైన జిగురుశక్తి (ల్యూబ్రికేషన్) ఇయ్యడంవలన

2 మరమ్మత్తులు తగ్గిస్తుంది ఇంజన్‌లో అపాయకరమైన బొగ్గు చేరకుండాచేసి

3 పెట్రోలు వాడుక తగ్గిస్తుంది కార్బొన్ అడ్డు తగులకుండా రక్షించి అవిచ్ఛిన్నమైన ఇంజన్‌శక్తి నష్టం కాకుండా చేసి

మోబిలాయిల్

అవసరమైన త్రివిధోపయుక్తమగు మోబిలాయిల్ మీకు దగ్గరలో ఎర్రని గుర్రం బొమ్మ కలిగియుండిన మోబిలాయిల్ కొనవచ్చు



...ఖర్చులు ఇంకా తగ్గించుటకు

ఎస్-54 గల మోబిల్‌గ్యాస్ వాడండి

ఏ పంపునుండైనా దొరికే పెట్రోలులలో సర్వోత్తమమైనది

స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ (కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)



కాస్సెల్స్, ఆనంద్, లకీ, ఆజాద్ పంకాలు

మార్చ్‌వెల్ ఎలెక్ట్రికల్సు (ఇండియా) లిమిటెడ్

పోస్టు బాక్సు 1430, ఢిల్లీ

KX 59 TG

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:

గార్డన్ వుడ్‌రాఫ్ అండ్ కో. (మద్రాస్) లిమిటెడ్,

పి. ఓ బాక్సు నెం 42 - మద్రాసు-1 - ఫోన్. 2978 (3 లైన్లు)

హైదరాబాద్ విజయవాడ మద్రాసు లలోను

త్రివిరాజ్ ఎండిటి దురాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నవరత్నకల్ప కనుపెట్టినవారు వీరు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు వారిని దిగువ చోట్ల చూడండి

తాజ్‌మహల్ హోటల్ 88 అబుఖర్షు వీధి సికింద్రాబాద్ ఫోన్ 7474 ప్రతినెల 10 మధ్యాహ్నం, 11 తేదీలలో

వెల్‌కమ్ హోటల్ సుమతి బిల్డింగ్ గాంధీనగర్ విజయవాడ 2 ఫోన్ 286 ప్రతినెల 12 13 తేదీలలో

అంబాసడర్ హోటల్ 151 మౌంట్‌రోడ్ మద్రాసు ఫోన్ 86923 ప్రతినెల 14 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి పై షెడ్యూలు గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకోండి

నవరత్న కల్ప వాడండి

అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము దిగువ జబ్బులకు అమోఘ నివారిణి గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు రక్తం విష మెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము మూర్ఛ, మూలవ్యాధి ఉబ్బసము ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది

ఢిల్లీ, బెంగుళూరు,కోయంబత్తూరు, శేలం, కాలికట్, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం అడ్రెసులకు కరపత్రములకు వ్రాయండి

Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India)
Grams Navratna — Phone 401



ఈస్టరన్ రైల్వే టెండర్లు

వాల్తేరులో ఈ రైల్వే గ్రెయిన్ షాపుకు 200 మణుగుల బియ్యం డెలివరీ డ్యూటీలు లేకుండ సప్లయి చేసే నిమిత్తం ఫ్లోర్ సాపు లలో సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. 1954 జులై 25 లోగా సప్లయి పూర్తి చేయవలెను టెండర్లు వాల్తేరులోని ఈస్టరన్ రైల్వే డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ సూపరింటెండెంటు ఆఫీసుకు 16-6-54 ఉ 11-30 గం లోగా అందునట్లు పంపవలెను

పూర్తి వివరములతో టెండరు ఫారాలు జూనియర్ గ్రెయిన్స్/ఇన్‌స్పెక్టర్ ఈస్టరన్ రైల్వే, వాల్తేరునుండి 15-6 54 వరకు ఆఫీసు వేళలలో ఎప్పుడైనను రు 1/- చెల్లించి పొందవచ్చును

జ్ఞాపకమున్నదా!

ఇండియన్ లాన్ స్క్వేర్ స్క్వేర్‌వర్డు నెం 8 ఎ మీ ఎంట్రీలను పంపారా?

రు 22,500 లకు పైగా గెలవండి

ఆఖరు తేదీ జూన్ 12

నియోజకవర్గాల పునర్విభజన

కార్యక్రమాన్ని ప్రస్తుతానికి విరమించాలని శ్రీఅనంతశయనం అయ్యంగార్ ప్రభృతుల సూచన

చిత్తూరు జూన్ 7—లోక్ సభ డిప్యూటీ స్పీకరు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ టి సి విశ్వనాధంగార్ శ్రీ ఆర్ బి సుదర్శనం (యం యల్ ఎ)గారు శ్రీ కె ఆదికేశవులు నాయుడు (ఎం ఎల్) గారు మరి కొందరు నేడిక్కడ సమావేశమై నియోజకవర్గాల పునర్విభజన సంఘం చేసిన ప్రతిపాదనలను గురించి చర్చించారు

నియోజకవర్గాల పునర్విభజనకు విభజన సంఘం అధ్యక్షుడు ప్రతిపాదించిన సూత్రాలు రాజ్యాంగం అంతర్యానికి విరుద్ధంగా వున్నవని, ఫజల్ ఆలీ కమిషన్ సిఫారసులేవో తెలిసి రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగేవరకు నియోజకవర్గాల పునర్విభజన సంఘం కృషిని నిలిపివెయ్యాలని సిఫారసు చేశారు

యావద్భారతానికి కాకపోయినా, కనీసం మద్రాసు, ఆంధ్రరాష్ట్రాలలోనే నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమాన్ని నిలుపుదల చెయ్యవలసిందని కోరారు ఆ రాష్ట్రాలలో సరిహద్దుల విషయమై మార్పులు జరిగే అవకాశం వున్నందున యిప్పుడు ఏర్పాటు చేసే నియోజకవర్గాలవల్ల తరువాత చిక్కులు కలుగగలవని సూచించారు

సంఘం అధ్యక్షుడు సూచించిన సూత్రాల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఒక జిల్లాకు మరొక జిల్లాకు వ్యత్యాసం ఏర్పడుతుందన్నారు చిత్తూరుజిల్లా జనాభా 18 లక్షల ఆయినప్పటికీ రెండు తాలూకాలుతప్ప జిల్లాలోని మిగతా ప్రాంతమంతటినీ ఒకేఒక ఏకసభ్య నియోజకవర్గంకింద విభజించాలని సూచించబడిందని, కడపజిల్లా జనాభా 11 లక్షలే అయినప్పటికీ దానిని ప్రత్యేకంగా జనరల్, పార్లమెంటరీ నియోజకవర్గంగా విభజిస్తూ, ఆ జిల్లాను చిత్తూరుజిల్లాలోని రెండు తాలూకాలతో చేర్చి పార్లమెంటుకు మరొక ఏకసభ్య నియోజకవర్గంగా ఏర్పాటుచెయ్యాలని పేర్కొనబడిందని, ఈ విధంగా చెయ్యడంవల్ల 11 లక్షల జనాభా కలిగిన కడప జిల్లాకు ఏక సభ్య స్థానాలు రెండు వుండడం, 18 లక్షల జనాభా కలిగిన చిత్తూరు జిల్లాకు పార్లమెంటుకు ఏక సంఖ్య నియోజక వర్గం అసలే లేకపోవడం జరుగుతుందని శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రభృతులు విమర్శించారు

ప్రజాస్వామ్యం సార్థకం కావడానికి ప్రజానీకంతో ప్రతినిధులు సాన్నిహిత్యాన్ని వృద్ధి చేసుకొనడం అత్యవసరమని,ప్రతిపదేళ్ళ కొకసారి నియోజక వర్గాలను పూర్తిగా తారుమారు చేసివేయడం రాజ్యాంగానికి విరుద్ధమని సమావేశంలో సూచించారు

లోక్ సభలో జరిగిన విమర్శలను తర్జన భర్జనలను నియోజకవర్గాల పునర్విభజన సంఘం అధ్యక్షునికి పంపుతానని న్యాయశాఖ మంత్రి చెప్పినప్పటికీ, సంఘం అధ్యక్షుడు లక్ష్య పెట్టక ఆక్షేపణలు తెలియజేయడానికి పాత తేదీలనే నిర్ణయించారని, నిజానికి యిప్పుడు వ్యవధిలేదని కూడా పేర్కొన్నారు

ఇప్పటి నియోజక వర్గాలలో వీలైనంత స్వల్పంగానే మార్పులు జరగాలని, సంఘం సూచనలు అత్యధిక సంఖ్యాకుల ఆమోదం పొందవలసివుందని గుర్తించవలసిందిగా విభజన సంఘాన్ని కోరారు

బాహాటంగా కల్లు అమ్మకం

మోరి ప్రాంతంలో

మోరి, జూన్ 7—ఈ ప్రాంతంలో వీధుల గుండా కల్లు అమ్మకం విచ్చలవిడిగా సాగుతున్నది అందరికీ అందుబాటులో వుండేందుకు గంపలలో కడవలను కల్లుతో నింపి ముంతలతో కొలిచి ఈ అమ్మకం చేస్తున్నట్లు తెలుస్తున్నది

గీత వేళకు తాడిచెట్లకింద త్రాగేందుకు పెక్కుమంది గిన్నెలతోను ముంతలు చేత పట్టుకొని కూర్చొని త్రాగి పోతున్నారు ఆదిఅట్లావుండగా బాహాటంగా వీధులలో కల్లు అమ్మకం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది.

ప్రభుత్వోద్యోగుల అజమాయిషీగాని దానిని అరికట్టబడేయే యితర చర్యగాని తీసుకొనబడ్డం లేదు (మ వి)

కార్మికుల ఆరోగ్య రక్షణ

తిరుపతి జూన్ 7—పరిశ్రమలలో ఆరోగ్య పరిస్థితులను తనిఖీ చేసే డాక్టర్లకు రోజులో కొద్దికాలం కార్మికులకు వైద్య సహాయం నిమిత్తం నియమించబడిన డాక్టర్లకు కలకత్తాలోని 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైజీన్ అండ్ పబ్లిక్ హెల్త్ లో ప్రతి సంవత్సరం మూడేసి మాసాల స్వల్పకాలిక శిక్షణ యివ్వబడగలదనీ పారిశ్రామిక సంఘాలు రైల్వేలు రాష్ట్రప్రభుత్వాలు మునిసిపల్ కౌన్సిల్స్ ఎంపేవారికి అగ్రస్థానం యివ్వబడగలదనీ ఇండియా ప్రభుత్వం ఒక లేఖ ఎంపినట్టు తెలుస్తున్నది

పంటల పోటీలు

పంటల పోటీల ఉత్సవాన్ని ఇతర అధికారులతో కలిసి జయప్రదంగా నిర్వహించుటకు స్థానిక సంఘాలు వెంటనే చర్య తీసుకోవలసినదిగా స్థానిక సంఘాల ఇన్‌స్పెక్టర్ ఆదేశించారు సభలు, పూరెగింపులు ఏర్పాటు చేసి ఉద్యమ లక్ష్యాలను ప్రజలకు వివరిస్తూ ప్రాముఖ్యమెంత హెచ్చువుంటే పోటీలో ప్రాణం పోసినట్లు చేయాలని సూచించారు.

... ఏతివారి ఎన్నా [illegible] పరిరింది చిత్తూరు జిల్లా గాండి ... సమావేశం ఈ నెల 14 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు నగిరిలో జరుగుతుంది

విశాఖ జిల్లాలో ఉపాధ్యాయుల బర్తరఫ్

మంత్రి వద్దకు రాయబారం

విశాఖపట్నం జూన్ 6—విశాఖపట్నం జిల్లా ప్రాధమికోపాధ్యాయ సంఘం అధ్యక్షుల దాదాపు 50 మంది ఉపాధ్యాయులు వాల్తేరులో గల అసెంబ్లి సమావేశం జరిగిన భవనంలో ఈ నెల 1 వ తేదీన విద్యాశాఖ మంత్రి శ్రీ యస్ బి ఎ పట్టాభి రామారావు గారిని కలుసుకొని, ఒక మెమొరాండం సమర్పించారు ఈ రాయబారవర్గంలో విశాఖపట్నం జిల్లా శాసనసభ్యులైన శ్రీ కందర్ప రామేశం శ్రీ కె గోవిందరావు శ్రీ యం వి భద్రం శ్రీ బోజము గంగయ్య నాయుడు గార్లు ఆంధ్రరాష్ట్ర ప్రాధమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ శింగిరాజు రామకృష్ణయ్యగారు పాల్గొన్నారు

విశాఖపట్నంలో 8 ఏ రూలు క్రింద దాదాపు 300 మంది ఉపాధ్యాయులు ఇటీవలనే బర్తరఫ్ చేయబడ్డారనీ, సంవత్సరాల తరబడి సర్వీసు గల వీరిని ఖాయం చేయక ఇంక్రిమెంటులు యివ్వక, ప్రావిడెంట్ ఫండు చందాదారులుగా చేర్చుకొనక పోవుటచే ఇబ్బంది పడుతున్నారని వారు మంత్రికి తెలిపారు ఆ విషయం పూర్తిగా పరిశీలించి తగు రక్షణ కల్పించెదమని మంత్రి వాగ్దానంచేశారు మెమొరాండంలోని మునిసిపల్, ఎయిడెడ్, మేనేజిమెంట్ల సమస్యలను కూడా పరిశీలించగలమన్నారు

ఉపాధ్యాయులు పవిత్రమైన బాధ్యతలు నెరవేర్చవలసిన వారనీ, వారు రాజకీయ పార్టీలలో జోక్యం కలిగించుకున్నచో కఠిన చర్య తీసుకుంటామనీ మంత్రి హెచ్చరించగా, రాష్ట్ర కార్యదర్శి సమాధాన మిస్తూ, ఉపాధ్యాయులకు ఎట్టి రాజకీయ ఎజెల వ్యవహారాలతో సంబంధంలేదనీ, విద్యాభివృద్ధికి, తమ హక్కుల రక్షణకు తమ సంఘాల ద్వారానే తీవ్ర కృషి సాగించగలమనీ, ఉపాధ్యాయులకు చిక్కులు కలిగించేందుకు వారికి రాజకీయాలు ఆపాదించే వారి మాటలను నమ్మవద్దనీ చెప్పారు

రాజంపేటకు నీటి కొళాయిల స్కీము

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారికి అభ్యర్థన

రాజంపేట, జూన్ 6—ఆంధ్రరాష్ట్ర స్వపరిపాలనా శాఖామాత్యులు శ్రీ పి తిమ్మారెడ్డిగారు కోడూరునందు జరిగిన పండ్ల ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేసి రాజంపేటకు ఈరోజు మధ్యాహ్నం వచ్చారు ఆయన వెంట శ్రీ టి యన్ విశ్వనాధరెడ్డి (యం పి), శ్రీ వై ఆదినారాయణ రెడ్డి (యం యల్ ఏ), శ్రీ పి వెంకట సుబ్బయ్య (యం యల్ ఏ) గార్లు వున్నారు

రాజంపేట రహదారి బంగళాలో పుల్లంపేట పంచాయతీబోర్డు ప్రెసిడెంటు శ్రీ టి రామకృష్ణారెడ్డిగారు మంత్రికి పూలమాల వేశారు రాజంపేట డివిజన్ అసిస్టెంటు కలెక్టర్ శ్రీ యం ఆర్ పాయ్ మంత్రిగారికి స్వాగతమిచ్చారు శ్రీయుతులు ఎ చంగల్‌రెడ్డి వి వి రత్నంగార్లు మంత్రి గౌరవార్థం విందుచేశారు అధికారులు, కాంగ్రెస్ నాయకులు విందులో పాల్గొన్నారు

రాజంపేట పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ యం సి ఆంజనేయులుగారు మంత్రిని సందర్శించి, రాజంపేట పంచాయతీ ఏరియాలోని బంజర్లను పేదలకు ఇండ్లు కట్టుకొనడానికి యివ్వవలసిందిగా కోరారు

రాజంపేటలో నీటి కొళాయిలకు ఏర్పాటు చెయ్యవలసిందని కోరగా పంచాయతీ ఆఫీసర్‌తో మంత్రి నీటికొళాయిలకు ఎస్టిమేట్లు తక్షణం తయారు గావింప వలసిందని ఆదేశించారు

బస్సు స్టాండు ఏరాటును గురించి విన్నవించగా బస్సు స్టాండు తాత్కాలికంగా నిర్మించి ఎస్సుల రుసుము పంచాయతీ బోర్డు వసూలు చేసుకొన వలసిందిగా మంత్రి చెప్పారు

సాయంత్రం రాజంపేట తాలూకా యువజన కాంగ్రెస్ సంఘమువారు శ్రీ వంకదారి సత్యనారాయణ సత్రంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో మంత్రి ఉపన్యసిస్తూ ఈ పట్టణమునందు యువకులందరు కలసి ఒకే ఎత్తున క్రిందటేరి కాంగ్రెస్ ప్రతిష్ఠను యినుమడింపజేసినందుకు అభినందించారు

ప్రజలు తమకు కావలసిన సదుపాయాలను ప్రభుత్వానికి కాంగ్రెస్ సంస్థ ద్వారా తెలియజేసినచో తప్పక ఇళ్ళ స్థలాలు, బంజరు భూములు అడవులలోని ఎరువు ఆకులు మంజూరు చేసెదనని మంత్రి హామీ యిచ్చారు మంత్రికి తేనీటివిందు చెయ్యబడింది

తాలూకా యువజన కాంగ్రెస్ కార్యదర్శి పంచాయతీబోర్డు వారు ఈ సంవత్సరం ఇండ్ల పన్నులు కాంగ్రెస్ వారికి హెచ్చించారనీ కమ్యూనిస్టులకు పన్నులు తగ్గించారని మంత్రికి తెలిపారు

శ్రీ వి ఆర్ సత్యనారాయణగారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ వారు ఆరు నెలల నుంచి చేస్తున్న సేవను తెలియజేశారు

గుంటూరు జిల్లా బంజరు మహాసభ రేపల్లెలో జూన్ 13వ తేదీన జరుగుతుంది శ్రీ బలిజేపల్లి వెంకటసుబ్రహ్మణ్యంగారు సభకు అధ్యక్షత వహిస్తారు మహాసభ ప్రారంభకులుగా ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ఆహ్వానించబడినారు మహాసభలో ప్రసంగించుటకు శ్రీ డి సంజీవయ్య (ఆంధ్ర ప్లానింగ్ శాఖ మంత్రి) శ్రీయుతులు ఏ వి కె రాజా గౌతు లచ్చన్న రామస్వామి నాయుడు గోటయ్య యం వి సుబ్బారెడ్డి వావిలాల గోపాలకృష్ణయ్య బి సి కొండయ్య పి నారాయణగార్లను ఆహ్వానించబడినారు

తెలుగునాడు

భద్రాచలం భద్రాచలం పూర్వ విద్యార్థుల సంఘ వార్షికోత్సవం 2 వ తేదీని స్థానిక నేతాజీ క్లబ్బు ఆవరణలో జయప్రదముగా జరుపబడింది సభకు డాక్టర్ జి రఘునందన గారు అధ్యక్షత వహించారు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ సి రామారావుగారు వార్షిక నివేదిక సమర్పించారు శ్రీ డి యల్ దాసుగారు మరికొందరు ప్రసంగించారు ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు డాక్టర్ శ్రీమతి వి వి జి సుగుణగారు ఎందిపెట్టారు కార్యదర్శి శ్రీయామిజాల శంకరం అభివందనములలో సభ ముగిసినది సభా ప్రారంభమునకు ముందుగా సభ్యులకు తేనీటి విందు చేశారు

టెక్కలి స్థానిక "మధుసూదన కల్చరల్ క్లబ్బు తాలూకా వార్షికోత్సవం గత 27 వ తేదీన శ్రీ గజరావు నీలకంఠం పట్నాయక్ అధ్యక్షతను జరిగింది పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శివల సుబ్బారావుగారు ప్రధాన ఆతిథ్యం స్వీకరించారు క్లబ్బు కార్యవర్గ సభ్యుడు శ్రీ శివరాం గంతాయత్ సంఘము సాధించినపురోభివృద్ధిని తెలియజేశారు శ్రీయుతులు మధుసూదనదేవు (టెక్కలి రాజా), బెండి కూర్మన్న (రాష్ట్ర కాంగ్రెసు) గరిమెళ్ల జగన్నాధరావు (అడ్వకేటు) శివల సుబ్బారావు, నీలకంఠంగారలు ఉపన్యసించారు పిమ్మట కార్యదర్శి శ్రీ బ్రహ్మంగారు నివేదిక చదివారు

ఇరగవరం నెల రోజులుగా ఈ గ్రామములో నడుస్తున్న చంద్రశేఖర ధర్మశాస్త్ర విద్యాలయం (వేసవి పాఠశాల) సమాప్తమైన సందర్భంలో మే 31 వ తేదీ వుదయం 8 గంటలకు శ్రీ పరమశివేంద్రస్వామివారి అధ్యక్షతను మహాసభ జరిగింది విద్యాలయ నిర్వాహకులగు జటావల్లభుల పురుషోత్తంగారు స్నాతకోపన్యాసం చేశారు ఆయన అధ్యాపకులు శ్రీ తంగిరాల సూర్యనారాయణశాస్త్రిగారిని, శ్రీ సూర్యసుబ్బావగారిని, శ్రీ బాలగంగాధర శర్మగారిని అభినందించారు

భీమవరం ఇచ్చటి బర్మాషెల్ పెట్రోలు బంకు భీమవరం, మోటార్ ట్రాన్సు పోర్టు కంపెనీ యాజమాన్యం క్రిందికి వచ్చిన సందర్భంలో దానికి శ్రీ కె సత్యనారాయణ (రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ నరసాపురం) గారు ప్రారంభోత్సవంచేశారు ఈసందర్భంలో జరిగిన తేనేటి విందుకు పుర ప్రముఖులు, ఉద్యోగులు పలువురు హాజరైనారు

రేపల్లె గాంధి నగరులోని శ్రీ సరస్వతీ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవం గ్రంథాలయ వసతి గృహంముందు అలంకరింపబడిన విశాలమైన పందిరిలో శ్రీ నేతి వెంకటరమణ (పంచాయతీ బోర్డు అధ్యక్షులు) గారి అధ్యక్షతను జయప్రదంగా జరిగినది శ్రీ కాండూరి సీతారామయ్యగారు సభను ప్రారంభించారు. శ్రీ బోడేపూడి వెంకటావు, శ్రీ పంచాంగం రామానుజాచార్యులుగార్లు మాట్లాడినమీదట కార్యదర్శి నివేదికను శ్రీ చింతలపాటి వెంకట శేషాచలపతిగారు చదివినారు శ్రీ వి ఆర్, అవధానిగారి వందన సమర్పణతో సభ ముగిసింది

రేపల్లె బోర్డు హైస్కూలునుంచి గత మార్చిలో యస్ యస్ యల్ సి పరీక్షకు వెళ్ళిన విద్యార్థులలో నూటికి, 60 వంతులు వరకు కృతార్థులైనట్లు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ రామకృష్ణారావుగారు తెలిపారు

రొంపిచెర్ల వాయల్‌పాడు తాలూకా రొంపిచెర్ల గ్రామంలో గత 20 వ తేదీ నుంచి 12 రోజులు స్థానిక పంచాయతీ బోర్డు ఆధ్వర్యమున గొప్ప పశువుల పరీక్ష జరిగింది ఈనెల1వ తేది సాయంత్రం పశువుల పరీక్షలో పంచాయతీబోర్డు వుపాధ్యక్షులు శ్రీ జి కృష్ణయ్యగారి అధ్యక్షతన బహిరంగ సమావేశం జరిగింది పశువుల డాక్టర్ శ్రీ నాగరాజరావుగారు పశువుల అభివృద్ధినిగురించి చెప్పారు మనదేశం అనాదిగా వ్యవసాయం పైననే ఆధారపడినదని పంచాయతీబోర్డువారు మంచిపశువులకు మూడు బహుమతులు యిచ్చారు ఉపాధ్యక్షులు శ్రీ జి కృష్ణయ్యగారిప్రసంగంతో సభసమాప్తమైనది

కాకినాడ స్థానిక పాపులర్ ట్యుటోరియల్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఈనెల 4 వ తేదీన ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్యగారి జన్మదినోత్సవం జరిపారు స్కూలు ప్రిన్సిపాల్ శ్రీ మహాధర కామేశ్వరరావు గారు విప్లవ వీర గోష్ఠి ని గురించి నవ బాహుబలమునకాన్ని గురించి ఉపన్యసించారు శ్రీయుతులు తోలేటి సాంబమూర్తి, గారు తదితరులు రామదండును గురించి, గోపాలకృష్ణయ్యగారి జీవిత చరిత్రను గూర్చి ముచ్చటించారు మహీధర శ్రీ రామమూర్తి గారి వందనసమర్పణతో సభ ముగిసింది

దుగ్గిరాల బై-ఎలెక్షన్

కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచడానికి క్రైస్తవ ఫెడరేషన్ నిర్ణయం

గుంటూరు జూన్ 6—ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ ఫెడరేషన్ నిన్న సాయంత్రం యల్ వి ఆర్ క్లబ్‌లో డాక్టర్ పాలస్‌గారి అధ్యక్షతను సమావేశమై దుగ్గిరాల నియోజకవర్గం నుంచి ప్రస్తుతం జరుగుతున్న ఆంధ్ర అసెంబ్లి బై ఎలక్షనులో కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ మేడూరి నాగేశ్వరరావు గారిని బలపరచడానికి నిర్ణయించింది

గుంటూరుజిల్లా ఆదిఆంధ్ర సంఘం కార్యవర్గ శ్రీ మాదాసు నాగయ్యగారి అధ్యక్షతను సమావేశమై కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారినే బలపరచడానికి నిశ్చయించింది

చిత్తూరు చిత్తూరు జిల్లాలోని శిష్యూని టీ ప్రాజెక్టు ప్రాంతంలో భారత్ స్కౌట్లు, గైడుల శిబిరం ఏర్పాటుచేసే నిమిత్తం భారత్ స్కౌట్ల జిల్లా కమిషనర్ శ్రీ వి కె రాజగోపాల అయ్యంగార్ 6 వ తేదీ సాయంత్రం వేల మూరువారి గృహంలో సభ జరిపారు

తిరుపతి పెద్దతిరుపతిలోని వర్తకులు ఇటీవల ఒక సంఘం స్థాపించుకుని తిరుమల కొండలోని వర్తకులు ప్రతి అమావాస్య రోజున అంగళ్ళను మూసివేయుటకు నిశ్చయించి ప్రప్రథమంగా గత 31 వ తేదీన అంగళ్ళను మూసివేశారు యాత్రికుల సౌకర్యార్థం శాఖకు ఒక్కొక్క అంగడిని తెరిచివుంచారు ఈ సంఘానికి అధ్యక్షులుగా శ్రీ కే వి మునసామిశెట్టి ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ (కాళహస్తి) కృష్ణయ్యశెట్టి, గౌరవ దర్శిగా యన్ సుబ్రహ్మణ్యంశెట్టి కోశాధికారిగా జాదా వెంకోబరావుగార్లు ఎన్నుకోబడ్డారు

ఏటికొప్పాక కూలి పనివారికి సహకార సంఘం

మంత్రి శ్రీ సంజీవయ్యగారి వాగ్దానం

ఏటికొప్పాక జూన్ 5—ఆంధ్ర ప్రభుత్వ ప్లానింగ్ కార్మిక శాఖల మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు గత 30 వ తేదీన ఎటికొప్పాకకు వచ్చారు సింధియా కార్మికులు, పంచదార కార్మికులు లక్కపని కార్మికులు, పుర ప్రముఖులు మంత్రికి ఊరేగింపుగా వచ్చి స్వాగత మిచ్చి పెద్ద ఊరేగింపుతో సభావేదికవద్దకు తీసుకొని వెళ్లారు ఇచ్చట ప్రఖ్యాత కుటీర పారిశ్రామికులైన లక్క పనివారల నైపుణ్యాన్ని స్వయంగా మంత్రి పరిశీలించారు తరువాత పంచదార కార్మికులు, లక్కపని కార్మికులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఉపన్యసించారు ఈ సభకు శ్రీ కె వి ఎస్ పద్మనాభరాజు (యం యల్ ఎ) గారు అధ్యక్షత వహించారు

గత ఏప్రిల్ నెలలో చక్కెర మిల్లు కార్మికులకు, యజమానులకు మధ్య జరిగిన ఒడంబడిక తమకు సంతోషం కలిగించినదనీ దానికి విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే న్యాయం కల్గుగజేయుటకై ప్రభుత్వ మున్నదనీ మంత్రి చెప్పారు

లక్కపని కార్మికులకు సహకారసంఘం ఏర్పాటు చేసుకొనుటకై ఇచ్చటనుండి విశాఖ వెళ్ళిన వెంటనే డిప్యూటీ రిజిస్ట్రారును పంపిస్తాననీ, ఈ కుటీర పరిశ్రమ అభివృద్ధికి విదేశాలలో మార్కెట్లు సౌకర్యాల నిమిత్తం కృషి చేస్తామని చెప్పారు.

అనంతపురం జిల్లాలో బంజర్ల పంపకం

కుటుంబానికి 10 ఎకరాలు ఇవ్వాలని కమ్యూనిస్టుల సూచన

అనంతపురం, జూన్ 7—అనంతపురం జిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం నిన్న, మొన్న ఇచ్చట జరిగింది

రాయలసీమ ప్రజానీకాన్ని శాశ్వత కరువు నుంచి విముక్తి నొందించగల తుంగభద్ర ఎగువకాల్వ, గండికోట మున్నగు ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలని కోరుతూ సభలో తీర్మానించారు

ఆంధ్ర మంత్రివర్గం ఇతర సమస్యల వలెనే ప్రాజెక్టుల నిర్మాణాన్ని కూడా సర్కారు రాయలసీమ విభేదాలను రెచ్చగొట్టడానికే వినియోగించు కొంటున్నదనీ, ఎగువ కాల్వ ప్రాజెక్టు నిర్మాణాని కవసరమైన సాంకేతిక పరిశీలన లన్నీ పూర్వం మెకంజీ పూర్తి చేశాడు కాబట్టి ఎట్టి విలంబనా లేకుండా ఆంధ్రప్రభుత్వం కాల్వ నిర్మాణానికి వెంటనే పూనుకోవాలనీ పేర్కొన్నారు వెంటనే బంజర్లు భూమిలేని రైతులకు పంచటానికి తగిన చర్యలు తీసుకోవాలనీ, అందుకు తగిన సిబ్బందిని చేర్చాలనీ, ఈ జిల్లాలో ఉన్న భూసారము మొదలైన పరిస్థితుల దృష్ట్యా పది ఎకరాల పరిమితి కుటుంబానికి నిర్ణయించాలని సూచించారు

అనంతపురం జిల్లాబోర్డు ఉపాధ్యాయులను తగ్గించాలనే ఉత్తర్వును రద్దుచేసి బోర్డుకు తగిన సహాయంచేసి విద్యాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని కోరారు

పశ్చిమగోదావరిజిల్లా రైతు నాయకుడు శ్రీ ఆన్నె వెంకటేశ్వరరావుగారిపై జరిగిన అత్యాచారాలకు కారకులైన అధికారులను బర్తరఫ్ చేసి తగినశిక్ష విధించాలని కోరారు

ఉదిరి పంచాయతీబోర్డు అధికారిపై ప్రభుత్వం తన చర్య నుపసంహరించుకోవాలనీ, రామమూర్తికమిటీ నివేదికపై అసెంబ్లీ చేసిన నిర్ణయాన్ని అమలు జరపాలని కోరారు

ర్యాలి గ్రామానికి శ్రీ అలగేశన్ రాక

పొడగట్లపల్లి మే 31—ఇండియా ప్రభుత్వ రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ ఓ వి అలగేశన్ తూర్పు గోదావరి జిల్లాలో గౌతమీ నదిపై ఆలమూరువద్ద నిర్మించబోవు బ్రిడ్జి స్థలమును పరిశీలించి, అచటనుంచి ర్యాలి గ్రామమందలి శ్రీ జగన్మోహిని కేశవస్వామి దర్శనం చేసుకున్నారు

దేవాలయం ధర్మకర్తలు శ్రీ పెన్మెత్స వెంకటపతి రాజుగారు మంత్రికి ఆయన వెంటవచ్చిన శ్రీ [illegible] వెంకటరావు శ్రీ యం తిరుమలరావుగారిలకు ప్రభుత్వ లాంఛనాలతో స్వాగతమిచ్చారు మంత్రి న్యాయవిగ్రహ ప్రాశస్త్యమును కొనియాడారు

అచటనుంచి మంత్రి ప్రభృతులు వశిష్టపై బొడసకుర్రులంక వద్ద నిర్మించబోవు వంతెన ప్రదేశమును తనిఖీ చేశారు మంత్రికి ఆయనతో వచ్చిన అతిథులకు శ్రీ పెన్మెత్స సత్యనారాయణ రాజుగారు మధ్యాహ్నము విందుచేశారు ఆతిథ్యమును స్వీకరించి మంత్రిగారు యచటనుంచి బయలుదేరి మధ్యాహ్నం భోజనమునకు ధవళేశ్వరం వెళ్లారు

ఫీల్డులేబర్ సొసైటీలకు దేవాలయాల భూములు

మంత్రి శ్రీ విశ్వనాధంగారి హితవు

కాకినాడ, జూన్ 6—ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ఇటీవల యిక్కడికి వచ్చిన సందర్భంలో పొలమూరుపాడుకు వెళ్ళి చూచారు ఆయన వెంట శ్రీ పైడా వెంకట నారాయణ (యం పి), జిల్లా కలెక్టర్ శ్రీ హెచ్ సాంబమూర్తి గార్లు తదితర అధికారులు వున్నారు ఈ గ్రామంలో ఫీల్డులేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు దేవాలయం భూములు కౌలు కివ్వబడినవి

శ్రీ వెంకట నారాయణగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది మంత్రి శ్రీ విశ్వనాధంగారు ఉపన్యసిస్తూ సొసైటీలకు దేవాలయం భూము లివ్వడంవల్ల దేవాలయాలకు సొసైటీలకు కూడా లాభదాయకమన్నారు సొసైటీలు సక్రమంగా పని చేసే పక్షంలో ఇతర చోట్ల కూడా దేవాలయాల భూములను సొసైటీల కివ్వడానికి వీలు కలుగుతుందని మంత్రి చెప్పారు

శ్రీ వెంకట నారాయణగారు ఉపన్యసిస్తూ దేవాలయాల భూములను హరిజనులకు కౌలు కివ్వడంవల్ల హరిజనులకు కలిగే ప్రయోజనాన్ని తెలియజేశారు

శ్రీ యం మీరయ్యగారు వందన సమర్పణ చేశారు

ఇంతకుముందు గ్రామస్థుల కోర్కెపై గ్రామానికి శ్రీ వెంకటనారాయణగారు వెనుకటి పేరు మార్చి విశ్వనాధపురం" అని పేరుపెట్టారు

ఫ్రెంచి ఇండియా విలీనీకరణోద్యమ నాయకులు (యానాం చెందినవారు) మంత్రి విశ్వనాధంగారిని కలుసుకొని తమ కష్ట నిష్టురాలను తెలియజేశారు విలీనీకరణ సమస్య ఇండియా ప్రభుత్వానికి సంబంధించినదని, తాను కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారమే వ్యవహరించగలనని మంత్రి సమాధానం చెప్పారు

శ్రీ వెంకట నారాయణగారు మంత్రికి విందుచేశారు పిమ్మట శ్రీ విశ్వనాధంగారు కర్నూలుకు వెళ్లారు

హోమియోపతి డాక్టర్ల రిజిస్ట్రేషన్

గుంటూరు జిల్లాసంఘం సూచన

రేపల్లె, జూన్ 7—గుంటూరు జిల్లా హోమియోపతి మహాసభ నిన్న యిచ్చట ఆర్ కె రంగాన్ హోమియో ఫిజిషియన్ కాలనీలో డాక్టర్ ముక్తేవి రంగాచార్యులుగారి అధ్యక్షతను జరిగింది

శ్రీ టి వి యన్ పంతులుగారు హోమియోపతి వైద్యం విశిష్టతను గురించి చెప్పారు సంఘీయులలో రెండు సంఘాలు వ్యవహరించడం మంచిది కాదని ప్రాక్టీషనర్లు అందరు తమ పేర్లు రిజిస్టర్ చేయించుకొనవలసిందని ప్రాథమిక దశలోవున్న హోమియో వైద్యం అభివృద్ధికి యెక్కువ ఐకమత్యంతో కృషి చెయ్యాలని అన్నారు

సభాధ్యక్షులు ఈ సంఘంలో ప్రాక్టీషనర్లకు, అభిమానులకు కూడా తావు వున్నదని చెప్పారు

నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ ఆర్ కె రంగనాయకులుగారు జిల్లా సంఘం గత చరిత్రను తెలియజేశారు అఖిలభారత మహాసభలు ఎప్పుడు ఉత్తరాదినే జరుగుతున్నవని ఈసారి సభను ఆంధ్రకు ఆహ్వానించి రేపల్లెలో జరుపుటకు కృషి చేయుదుననీ, అందుకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

సభకు అన్నితాలూకాలనుంచి ప్రతినిధులు వచ్చారు శ్రీ ఆర్ కె రంగనాయకులుగారు తమ వసతి భవనంలో అల్పాహార విందు చేశారు

ఈ సంఘీయులలో కీర్తిశేషులైన వడమూడి సంగమేశ్వరరావు, అడుసుమిల్లి హేమయ్య శ్రీరామకవచం బుచ్చయ్యగార్ల మృతికి సంతాప తీర్మానం చేశారు

జులై 2, 3 తేదీలలో డాక్టర్ హానిమాన్ వర్ధంతి జరపడానికి నిర్ణయించారు తమపేర్లను జిల్లాకలెక్టరుగారివద్ద రిజిష్టర్ చేయించుకొనని వారు ఆయా నెలాఖరులోగా తమతమ దరఖాస్తులను వివరాలతోజిల్లాసంఘానికి రూపాయి రుసుముతో పంపవలెనని కోరారు గుడివాడ హోమియో కాలేజీకి లక్షరూపాయలు విరాళ మివ్వ నిర్ణయించిన ఆంధ్ర సర్కారును అభినందిస్తూ తీర్మానించారు

ఆంధ్రసర్కారు హోమియో వైద్యపురోభివృద్ధికి జస్టిస్ సోమయ్యకమిటీని నియమించినందులకు హర్షిస్తూ ఆ కమిటీవారు వివిధ జిల్లా సంఘాల అభిప్రాయాలు సేకరించి జులై నెలాఖరులోగా తమ నివేదికను ప్రభుత్వానికి అందచేయవలసినదిగా కమిటీకి ఆదేశ మివ్వవలెనని ప్రభుత్వాన్ని కోరారు

నూతన సంవత్సరం కార్యవర్గానికి దిగువ పేర్కొన్నవారు ఎన్నికైన వారు అధ్యక్షులు శ్రీ ఆర్ కె రంగనాయకులుగారు ఉపాధ్యక్షులు శ్రీ బొట్ల వెంకటచలపతిరావుగారు, కోశాధికారి శ్రీ వి జి అక్కుభొట్లుగారు కార్యదర్శులు శ్రీ నారపరాజు కోదండరామయ్య ముక్తేవి రంగాచార్యులుగార్లు సభ్యులు శ్రీయుతులు కె ఉమాపతిశర్మ, కంభంపాటి సుబ్రహ్మణ్యం కేశరాజు సూర్యనారాయణ ఉలిగుంద లక్ష్మీనరసింహారావు, యం సాగరరావు, వి వి సుబ్బయ్యగార్లు





GOOD NEWS!
SQUAREWORD D-28
HAND DELIVERY BOXES
are now situated as shown below

MADRAS
Squareword Offices Express Estates Mount Road
N G Raju Bros 8|12 Thyagaraya Road T Nagar
Haidayal 45 Rattan Bazar
My Coffee Bar 1|11B Mount Road
P S Rajan News Mart 52 Mannady Street
R S Vasan 10 Singarachari Street Triplicane
Triplex 1|B Hunters Road Vepery
G C V Naidu 89 Mannady Street
Abdullah Cutlery Stores Room No 4 Y M C A Buildings Esplanade
Chakravarthy Bros 35 Main Road Perambur
K S Syed Star News Agency Broadway
Kasim News Agency 5 Mannady Harbour Area
K Sankaran Nair 96 M S Koil Street Royapuram

BOMBAY
Sunday Standard Offices, Sassoon Dock, Colaba
Sunday Standard Offices 1st Floor Bharat House, Apollo Street Fort
Psycho Press Podar Chambers 15 Store Lane Parsi Bazar St Fort Bombay
Rajaram Paper Stall, Dhobi Talao
Current Book Stall Opp Palace Talkies Byculla
B P Dhuri Newspaper Agent Shivaji Park Dadar

DELHI
Indian Express Offices, Mori Gate
New Book Depot Connaught Place
Janta News Agency, Arya Samaj Road, Karol Bagh

BANGALORE
Express Newspapers Ltd, 7 Kempe Gowda Road (opposite Asiatic Building)

CALCUTTA
Makhu Ram & Co, 81 Harrison Road.

COIMBATORE
Express Newspapers Ltd, No 12|17, Variety Hall Rd

HYDERABAD
Express Newspapers Ltd, 68 Kingsway, Secunderabad

MADURAI
Express Newspapers Ltd, 165 West Masi St

SALEM
Express Newspapers Ltd, Town Railway Station Rd

TRICHINOPOLY
T S Rangachari Agent Indian Express No 6 China Bazaar Road Teppakkulam

TRIVANDRUM
Bhaskar's Book Shop, Opposite G P O.

VIJAYAWADA
Express Newspapers Ltd, Gandhinagar

Extra Entry Forms (Free) and Cash Entry Receipts available at all the above addresses

Hand Delivery Boxes will be closed at 4 pm on Saturday, June 12

Closing Date for posted entries (including posted entries from Madras) is 6 pm on Saturday June 12 Posted entries should be addressed to Squareword D-28 Express Estates Madras 2

బొంబాయి రాష్ట్ర విభజన

అనవసరమని గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు సూచన

అహ్మదాబాదు, జూన్ 8 — బొంబాయి రాష్ట్రాన్ని భాషా ప్రయుక్తంగా విభజించినప్పుడు బొంబాయి పట్టణాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని, గుజరాతీ జిల్లాలను సౌరాష్ట్రం, కచ్ ప్రాంతాలను చేర్చి సంయుక్త గుజరాత్ రాష్ట్రాన్ని నిర్మించాలని కోరుతూ గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీవారు, మహాగుజరాత సమితివారు, గుజరాత్ సాహిత్య సభవారు ఫజలీ ఆలీ కమిషన్‌ను కోరుతున్నారు అసలు బొంబాయి రాష్ట్రాన్ని ఇప్పటికివలెనే యథాతథంగా వుంచాలని కూడా వీరు అభిప్రాయపడుతున్నారు

సంయుక్త గుజరాత్ రాష్ట్ర నిర్మాణం జరిగినప్పుడు దాని విస్తీర్ణం 78 వేల చదరపు మైళ్ళు. జనాభా 175 లక్షలు. రెవిన్యూ శాఖను లోటు దాదాపు నాలుగుకోట్లు వుండగలదట.

ఈ మెమొరాండం యు పి గవర్నరు శ్రీ కె. యం మున్షీ సలహా ప్రకారం ఏడుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీ తయారు చేసింది గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కూడా దానిని ఆమోదించింది.

రాష్ట్రాల పునర్విభజన

ఇది అదనుకాదని వాణిజ్య మండలి సూచన

బొంబాయి, జూన్ 7 — రాష్ట్రాల పునర్విభజనకు ప్రస్తుతం ఎంతమాత్రం అదనుకాదని భారత వాణిజ్యమండలి కార్యవర్గం ఫజలీ ఆలీ కమీషన్‌కు సమర్పించిన మెమొరాండంలో పేర్కొన్నది.

ఈ సమయంలో భాషాప్రయుక్త రాష్ట్ర విభజన సూత్రంపై రాష్ట్రాలను పునర్విభజించడమంటూ జరిగితే దేశం ఛిన్నా భిన్నమైపోయి సమైక్యతకు భంగం వాటిల్లగలదని, నవభారత నిర్మాణానికి కృషి ప్రారంభం కావలసిన ఈ తరుణంలో భాషా రాష్ట్ర విభేదాలతో పరస్పర రాగ ద్వేషాలతో దేశం అల్లకల్లోలమైపోగలదని కూడా ఇందులో పేర్కొనబడింది

జాతీయ భావాన్ని పెంపొందించడమే ఇప్పుడు జాతీయ ప్రభుత్వం ప్రధాన కర్తవ్యమని పేర్కొని ఒకవేళ పునర్విభజన తప్పదని నిర్ణయిస్తే దేశ శ్రేయస్సు ఒకటిమాత్రమే ప్రాతి పదికగా ఈ విభజన జరగాలని సూచించింది.

అలాంటి సందర్భంలో బొంబాయినగరాన్ని, పరిసర ప్రాంతాలను కలిపి ప్రత్యేక రాష్ట్రం చేసి దానిని సరాసరి ఇండియన్ యూనియన్ ఒక ఫెడరల్ యూనిట్‌గా ఏర్పాటు చేయాలని కూడా ఈ మెమొరాండంలో పేర్కొనబడింది.

ప్రాంతీయ, పరిపాలనా సౌలభ్యాల దృష్ట్యానేమి, ఆర్థిక సౌష్ఠవ దృష్ట్యానేమి కీలక ప్రాంతంగా దానికి గల ప్రాధాన్యం దృష్ట్యానేమి బొంబాయికి ప్రత్యేక రాష్ట్రం కాగల అర్హతలు గలవని వివరించి అనేక భాషల వారికీ, మతాల వారికీ నివాసప్రాంతమై అమూల్యమైన సంస్కృతీ సంప్రదాయాలకు నిలయమైన బొంబాయి నగరం ప్రత్యేక రాష్ట్రంగా స్వీయ సంపత్తిపై నిలబడగలదని కూడా ఇందులో ఉదహరించబడింది.

విదేశీయ పెట్టుబడులు

మిత్రరాజ్య ఆర్థిక సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 8 — 1946-52 లో వివిధ దేశాలలో పెట్టుబడుల ధోరణిని గురించి మిత్రరాజ్య సమితి ఆర్థికశాఖవారు చేసిన పరిశీలనలను బట్టి చూస్తే విదేశాల పెట్టుబడులనేవి బహుకొద్ది దేశాలలో కాక ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలలో ఎక్కువగా ఆకర్షింప బడుతున్నవని తెలుస్తున్నది. కొన్ని లాటిన్ అమెరికన్ దేశాలు కూడా అమెరికా పెట్టుబడులను పొందినవని కూడా తెలియ వచ్చింది.

ఈ మధ్యను పెట్రోలియం పరిశ్రమలలో విదేశీ పెట్టుబడులు విపరీతంగా ఆకర్షింపబడుతున్నవి. పశ్చిమ యూరపియన్ దేశాలకు చెందిన వలస ప్రాంతాలకు కూడా పెట్టుబడులు ఆకర్షింపబడుతున్నవి.

ప్రపంచంలోని అన్ని దేశాలలోను అమెరికానుంచి ఎక్కువ పెట్టుబడులు వస్తున్నవి. 1952 ఆఖరుకు ప్రపంచం మొత్తంమీద అమెరికన్ పెట్టుబడి 21 కోట్ల డాలర్లుగా వున్నది. 1950 చివరకు దేశాలవారీగా అమెరికన్ పెట్టుబడి వివరాలు ఇవి:—

యునైటెడ్ కింగ్‌డం 8470 లక్షల డాలర్లు; యూరపు 8730 లక్షల డాలర్లు; కెనడా 3570 లక్షల డాలర్లు, ఆస్ట్రేలియా 2010 లక్షల డాలర్లు; న్యూజిలెండ్ 250 లక్షల డాలర్లు, ఇండియా 380 లక్షల డాలర్లు; పాకిస్తాన్ 80 లక్షల డాలర్లు.

హిల్లరీ ఆరోగ్యం

న్యూఢిల్లీ, జూన్ 8 — ఎవరెస్టు విజేతలలో ఒకరైన సర్ ఎడ్మండ్ హిల్లరీ తాను ఆరోగ్యంగా వున్నట్లు ఆల్ ఇండియా రేడియో ద్వారా తెలియజేశారు.

మకాలూ శిఖరానికి పశ్చిమంగా వున్న బరున్ హిమానీ నదంపై హిల్లరీ కాలుజారి పడిపోయిన గాయాలు తగిలి నిమోనియా జ్వరం కూడా వచ్చిందని, అనారోగ్యంగా వున్నాడని వచ్చిన వార్తలు "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE Mount Road, Madras.

కీర్తిశేషులు శ్రీ బొమ్మిరెడ్డి నరసింహారెడ్డిగారి స్మారకార్థం వారి కుమారులు ఓబులవారి పల్లెలో తమ స్వంత తోటలోనిర్మించిన ప్రసూతి శిశుసంరక్షణాలయానికి మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు

కోడూరులోని ఫల పరిశోధన కేంద్రంలో కొత్తగా స్థాపించబడిన పళ్లరసం ఫ్యాక్టరీలో సీసాలలో రసం పట్టే విధానాన్ని శ్రద్ధగా తిలకిస్తున్న ఇండియా వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ పి. ఆర్. దేశముఖ్



శ్రీ రామకోటేశ్వరరావుగారికి బెంగుళూరులో సన్మానం



మే 16 వ తేదీనుండి 20 వ తేదీ వరకు తిరుత్తణిలో చిత్తూరు జిల్లా కె. ఎమ్. పి. ఆధ్వర్యాన నిర్వహింపబడిన రైతాంగ విద్యాలయ నిర్వాహకులతో ఆచార్య రంగా



మే 25 వ తేదీ [illegible] గ్రామంలో జరిగిన మాధ్యమిక పాఠశాల భవన ప్రారంభోత్సవం. జిల్లా రిజిస్ట్రార్ శ్రీ యం. పి. కరియప్ప, పాఠశాల కమిటీ సభ్యులు చిత్రంలో వున్నారు

కాంగ్రెస్ వాదులలో అంతరంగిక భేదాలు

పార్టీ లోపలనే చర్చించుకొనడం తగునని మైసూరువారికి శ్రీ అగర్వాల్ హితవు

బెంగుళూరు, జూన్ 9 — కాంగ్రెస్ వాదులలో అంతరంగికంగా ఉత్పన్నమయ్యే విభేదాలను గురించి పార్టీలోనే చర్చించుకోవాలని, బహిరంగ సభలలోను, పత్రికలలోను అటువంటి విభేదాలను గురించి చర్చించ గూడదని నేడు మైసూరు కాంగ్రెస్ శాసన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘసభ్యులు, రాష్ట్రంలోని పార్లమెంటు సభ్యులుగల రహస్య సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ హెచ్చరించారు.

అంతరంగిక విభేదాలను గురించి పార్టీలో స్వేచ్ఛగాను, నిర్మొగమాటంగాను చర్చించుకోవలసి వుంటుందని వాటిని బహిరంగంగా చర్చించ గూడదని ఆయన అన్నారు.

ఈ సంప్రదాయాన్ని, పార్టీ క్రమశిక్షణను ఇక ముందు ఎవరైనా భిగ్నం చేసే పట్టయితే, అట్టి వారిపై కాంగ్రెస్ హైకమాండు చేత కఠినచర్య తీసుకోబడగలదని శ్రీ అగర్వాల్ పేర్కొన్నారు.

ఈ సమావేశానంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మంత్రివర్గానికి, ప్రదేశ్ కాంగ్రెసుకు మధ్య సామరస్య[illegible] నికి మంత్రులు, కాంగ్రెస్ [illegible] ప్రతినిధులు గల ఒక [illegible] ఏర్పరచాలని కూడా [illegible] శ్రీ అగర్వాల్ పేర్కొన్నారు. [illegible] సభలో ప్రవేశపెట్టగల విషయాల ప్రధాన విధానాలను ఈ సంఘం చర్చిస్తుందని, తీవ్రమైనవిభేదాలు గల విషయాలు కేంద్ర పార్లమెంటరీబోర్డు తుది నిర్ణయానికి వదలబడతాయని ఆయన వివరించారు.

మైసూరు కాంగ్రెస్ వాదులలో గల విభేదాలను గురించి ఉభయ పక్షాల వారితోను తాను చర్చించానని, తన నివేదికను త్వరలోనే కాంగ్రెస్ అధ్యక్షునికి అందజేయ గలనని ఆయన వెల్లడించారు.

అగర్వాల్ రేపు బొంబాయి మీదుగా ఢిల్లీకి బైలుదేరగలరు.

శాసనసభకు, ప్రదేశ్ కాంగ్రెస్‌కు మధ్య సామరస్యాన్ని సుస్థిరం చెయ్యడం కోసం ప్రతి రాష్ట్రంలోను సమన్వయ సంఘాలను ఏర్పరచవలసిందిగా కొన్ని నెలల క్రితమే కేంద్ర పార్లమెంటరీ బోర్డు రాష్ట్ర ప్రభుత్వాలను, ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలను కూడా కోరివున్నదని, ఈ విధానాన్ని అవలంబించడంవల్ల కొన్ని రాష్ట్రాలలో మంచి ఫలితాలు కలిగాయని శ్రీ అగర్వాల్ పేర్కొన్నారు. ఈ పద్ధతిని మైసూరులో కూడా అమలు పరచవలసిందిగా తాను సూచించానన్నారు. ఈ సమన్వయ సంఘం రాష్ట్రంలో వచ్చే రెండు మూడు సంవత్సరాలలో నిర్వహించబడవలసిన అభివృద్ధి కార్యక్రమాలను స్పష్టంగా రూపొందించడానికి ప్రయత్నించాలని కూడా తాను కోరానన్నారు.

కుమారుడు పరీక్ష తప్పినందుకు తండ్రి ఆత్మహత్య

మధురై, జూన్ 8 — తన కుమారుడు ఇంటర్ మీడియెట్ పరీక్షలో రెండవసారి కూడా ఫెయిలైనందుకు సుబ్బునాయకన్ అనే ఒక 60 సంవత్సరాల వృద్ధు ఉరిపోసుకుని మరణించాడు. ఈ దుర్ఘటన పిమ్మక్కాలీ అనే గ్రామంలో నిన్నరాత్రి జరిగింది

మధురై టౌన్ పోలీసు స్టేషన్ సబిన్‌స్పెక్టరు మిస్టర్ గౌస్ మహమ్మద్ పంచనామా చేసి శవాన్ని పరీక్షకు పంపాడు.

ఔషధాల చట్టం సవరణకు

బిల్లు — అసాధారణ గెజెట్‌లో ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 8 —

ఇండియా ఔషధచట్టం క్రింద నేరాలకు శిక్షలను కఠినతరం చెయ్యడం కోసం వుద్దేశించబడ్డ సవరణ బిల్లు నేడు ఇండియా అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

రాజ్య సభ కార్యక్రమ నిర్వహణ సూత్రావళిలోని 40 వ నిబంధన క్రింద రాజ్యసభ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ గారు చేసిన వుత్తర్వు ననుసరించి ఈ ఔషధచట్టం సవరణ బిల్లు ప్రకటించబడింది.

ఈ బిల్లులో హెచ్చు శిక్షలకు అవకాశం కల్పించడం మాత్రమే గాక, సంతాన నిరోధానికి సంబంధించిన రసాయనిక ద్రవ్యాలను క్రిమి నాశక ఔషధాలను కూడా ఈ చట్టం క్రిందకు ఈ బిల్లు తెస్తున్నది. ఈ ఔషధాల ప్రమాణాన్ని పడిపోకుండా నిలపడమే ఈ బిల్లు వుద్దేశం. అన్ని రాష్ట్రాలలోను ఈ చట్టాన్ని ఒకేవిధంగా అమలుపరచడానికి వీలుగా ఇంతవరకు రాష్ట్రప్రభుత్వాల చేతులలో వున్న అధికారాలు ఈ బిల్లులో కేంద్రానికి ఇవ్వబడుతున్నాయి.

గత ఏడు సంవత్సరాలలోను ఈ చట్టం చేస్తున్నపనిని పరిశీలించి, దానిదృష్ట్యా ఈ సవరణలు ప్రతిపాదించబడ్డాయని ఈ బిల్లు వుద్దేశాలలో పేర్కొనబడింది.

ఔషధాల సాంకేతిక సలహాసంఘం (బోర్డు)లో డ్రగ్ కంట్రోలర్ ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా వుండాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది. ఇండియా వైద్య పరిశోధక సంఘానికి ఔషధ నిర్మాణ సంఘానికి ఈ బోర్డులో ప్రాతినిధ్యం కలిగించడానికి కూడా కొన్ని మార్పులు ఈ బిల్లు ద్వారా తలపెట్టబడ్డాయి.

ఈ చట్టం క్రింద నిబంధనావళికి వ్యతిరేకంగా ఎటువంటి ఔషధమునైనా తయారు చెయ్యడం, అమ్మడం, నిలువచేయడం వంటి నేరాలకు ఇప్పుడు ఒక సంవత్సరం వరకు శిక్షగాని, 500 రూపాయల వరకు జరిమానాగాని, రెండూగాని విధించబడుతున్నాయి. ఈ బిల్లులో శిక్ష ఏడాదినుంచి 3 ఏండ్ల వరకు పెంచబడింది. రెండవ సారి, ఆ తరువాత కూడా చేయబడే నేరానికి శిక్ష 5 సంవత్సరాలవరకు పెంచబడింది. శిక్షతోపాటు జరిమానాకూడా విధించబడవచ్చు.

ఈ నేరాలను విచారించి తీర్పుచెప్పే కోర్టులకు ఈనేరాలకు సంబంధించిన వార్తలను నేరస్థుని ఖర్చు మీద పత్రికలలో ప్రకటించడానికి అధికారాలు ఇవ్వబడ్డాయి. క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ సూత్రాలతో సంబంధం లేకుండా ఈ బిల్లులో పేర్కొనబడ్డ శిక్షలువిధించే అధికారం ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్లకు, ఫస్టుక్లాసు మేజిస్ట్రేట్లకు వుంటుంది. నేరాలు చేసే కంపెనీల డైరెక్టర్ల మీద, అధికారులమీద కూడా బాధ్యత నుపెట్టడానికి ఈ బిల్లులో మరొకసవరణ చేర్చబడింది.

మార్మగోవా రేవులో ఓడ విధ్వంసం

తుపాను రాగా లంగరు తెగిన ఫలితం

బొంబాయి, జూన్ 8 — జూన్ 4 వ తేదీని పోర్చుగీస్ గోవాకు తుఫాన్ తగిలినప్పుడు మార్మగోవా రేవులో వున్న 7,400 టన్నుల బరువు మోసే లైబీరియన్ ఫ్రైటర్ "ఈవ్ జెనియా" అను నౌక లంగరు తెగిపోవడం వల్ల పోయి ప్రమాదంలో చిక్కుకోగా రెండుగా పగిలిపోయినట్లు నేడిక్కడి షిప్పింగ్ వర్గాల వారికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

జూన్ 4 వ తేదీని మార్మగోవా రేవులో యూరప్‌కు తీసుకొనివెళ్ళే నిమిత్తం ఆ ఫ్రైటర్ నౌకలో 6,500 టన్నుల ముడి ఇనుము ఎక్కించ బడుతున్నది. ఆ సమయంలో తుపాను చెలరేగింది. ఆ నౌక లంగరు తెగిపోయింది. రేవుకు దగ్గరలో నీటిలోపల వున్న ఒక రాతిగట్టుకు వెళ్ళి అది కొట్టుకొనడం వల్ల రెండుగా పగిలిపోయింది. అది పూర్తిగా ధ్వంసమైపోయిందనే చెబుతున్నారు. నౌకలోవున్న వారందరు రక్షింపబడ్డారు

మాంగోలియా షిప్పింగ్ కంపెనీకి చెందిన "ఈవ్ జెనియా" అను ఈ నౌక 1952 లో ఇంగ్లాండులో నిర్మింపబడిందట.

జూలై 21 వ తేదీని కరైకుడిలో అలగప్ప పురుష్ కాలేజీకి యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ ప్రారంభోత్సవం జరుపుతారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

జూలై నుంచి పని ప్రారంభం కాగలదట

తిరుపతి, జూన్ 8 — తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వచ్చే నెల ప్రారంభం కాగలదని, అందుకు జరగవలసిన కడపటి ఏర్పాటులన్నీ పూర్తి అవుతున్నవని యూనివర్శిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె. రంగధామారావుగారు నేడిక్కడ "ఆంధ్రప్రభ" విలేకరి ఇంటర్వ్యూ చెయ్యగా తెలియజేశారు.

యూనివర్శిటీ మొదటి రెండేళ్ళు రెసిడెన్షల్‌గా వుండాలని అసెంబ్లీ నిర్ణయించడంవల్ల ఇతర కాలేజీలు ఎఫీలియేషన్‌కు సంబంధించిన వివరాలను రూపొందించుకొనడానికి వీలు కలుగగలదని ఆయన అన్నారు.

బేసిక్ కోర్సుల విషయంలో పెద్ద తేడా లేనందున ఈ మార్పువల్ల పెద్ద చిక్కు కలుగదని కూడా ఆయన అన్నారు.

1954 జూన్ 11, శుక్రవారం
జయ నామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ దశమి
నవమి ఉ॥ 7-50 గంటలవరకు
చిత్త తె॥ 4-46 గంటలవరకు
వర్జ్యం: ప॥ 10-59 నుండి 12-45 గం॥వరకు

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 10 —

అమ్మకం వస్తు	రు.	అ.	పై.
సవరం చిల్లరధర	59	12	0
పొట్లా బంగారం	87	0	0
మూసా బంగారం	85	12	0
వెండి వందతులాలు	159	0	0
వెండి తులం 1-కి	1	11	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	132	136-0-0
వేరుసెనగనూనె బజారు ధర :—		
3% ఎస్. ఎన్. ఎ. రెడీ		250-0-0
ఆముదం 500 తిరువత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		16-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రాండ్		29-12-0
ఆరోన్స్ బ్రాండ్		29-12-0
ఎవరెస్టు బ్రాండ్		29-4-0
పంచదార (224 పౌనుల బస్తా)		
పార్మోసాన్		86-8-0
స్పానిష్ (133 పౌనులు)		49-4-0

తాడేపల్లి గూడెం

బియ్యం, అపరాల మార్కెట్

తాడేపల్లిగూడెం, జూన్ 9 — ధాన్యం (166 పౌ॥ అక్కుళ్లు రు. 20/4, నల్లాలు 16/4— గరిక సన్నం 18/12, కొత్త కృష్ణ కాటుకలు 21/, సన్న కృష్ణ కాటుకలు కొత్తవి 21/4-21/8, బంగారు తీగెలు 22/-22/8, కిచ్చిలి సంబా 22/0.

పచ్చిబియ్యం 164 పౌనుల బస్తా సంచి కాక అక్కుళ్లు 30/8, గరికసన్నం 27/, కృష్ణకాటుకలు కొత్తవి 33/0, సన్న కృష్ణకాటుకలు కొత్తవి 33/8, కిచ్చిలి సంబా 34/0.

పచ్చ జొన్నలు 200 కుంచాల పుట్టి 170/, రాగులు 145/0, సజ్జలు 140/, కందులు 190/0 — కుంకుళ్లు 145/0, ఉలవలు 245/-250/0, దనియాలు 220/0.

వేరుసెనగకాయ 96పౌనులు 16/8-17/0, పప్పు 177 పౌనులు 48/-49 — నూనె 24 పౌనులు 12/1, పిండి 160 పౌనులు 16/, నువ్వులపిండి (చెక్క) 500 పౌ॥ 50/0, బెల్లం 500 పౌ॥ 120/-, మిర్చి 28/-, మినుములు 24 కుంచాలు 40/— 41/0, సెనగలు 30/0, సెనగపప్పు 37/0, పచ్చ పెసలు 30/0, చింతపండు 24 పౌనులు —

ఎగుమతిరేట్లు: 164పౌనుల బస్తాసంచితో, అక్కుళ్లు పప్పు 35/, పచ్చి బియ్యం 33/0, ఉప్పుడు 32/8, గరిక సన్నం పప్పు 23, పచ్చి బియ్యం 28/12, ఉప్పుడు బియ్యం 32/8, నల్లాలు పప్పు —, ఎర బియ్యం పచ్చివి —, ఉప్పుడు — కృష్ణకాటుకలు పప్పు 23/0, పచ్చిబియ్యం (కొత్తవి) 35/8 బంగారుతీగెలు పప్పు 7/2, పచ్చిబియ్యం 37/8, కిచ్చిలిసంబా పప్పు —, పచ్చిబియ్యం (కొత్తవి) 36/8.

పచ్చజొన్నలు 205 పౌనులు 23/0, రాగులు 17/8, సజ్జలు 18/8, ఉలవలు 26/, కందులు 225 పౌనులు 23/0, కుంకుళ్లు 112 పౌనులు 15/8—16/0, పైరు నువ్వులు 184 పౌనులు 65/0, పునాస నువ్వులు —, దనియాలు 82 పౌనులు 24/0, రాటిల్లు, 500 పౌనుల పుట్టి 50/0.

న్యూయార్క్ ప్రత్తి (జూలై)

న్యూయార్క్, జూన్ 9 —

నేటి ఓపెనింగ్	—	34 27
నేటి క్లోజింగ్	—	34 23

'డూలక్స్'
అన్నిరకాల వాహనాలకు అత్యుత్తమమైన ఫినిష్



అన్నిరకాల వాహనాలకూ మిక్కిలి మన్నికయైన ఫినిష్ అగు 'డూలక్స్' ప్రపంచం అంతటా ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లచే విశేషంగా వాడబడుచున్నది. భారతీయ వాతావరణపరిస్థితులకు అనువుగా 'డూలక్స్' ఇండియాలో ఉత్పత్తి చేయబడినది, ఇండియాలో అన్ని ప్రాంతాలలోను దీనిని ట్రాన్స్‌పోర్ట్ అధికారులు ఉపయోగిస్తున్నారు. 'డూలక్స్'కు గల మహత్తరప్రసిద్ధిని మీరు విశ్వసించవచ్చు.
ఇతరరకముల ఫినిషులలో ఈ క్రిందివి కూడా కలవు:
'డూకో' కార్ ఫినిషెస్
'వికోల్' ఇండస్ట్రియల్ ఫినిషెస్

ఉత్పత్తిదారులు:
ది ఆల్కలీ అండ్ కెమికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్,
కలకత్తా బొంబాయి మద్రాసు కాన్పూర్ న్యూఢిల్లీ
అహ్మదాబాదు అమృత్‌సర్ బెంగుళూరు కొచ్చిన్
ఐ. సి. ఐ. వారిచే నియమించబడిన స్టాకిస్టులనుండి, డీలర్లనుండి ఎల్లచోట్లా లభిస్తాయి.
IX-6394 TG

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 17 సంచిక : 138
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శనివారం
12-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు.

8 00894

థాయ్‌లెండ్‌లో భూదాన యజ్ఞం

బాంగ్‌కాక్, జూన్ 11—థాయ్‌లెండ్‌లో భూమి పంపకం న్యాయంగా జరుగడానికి ఆ దేశ ప్రభుత్వం భూదానోద్యమం ప్రారంభించ నున్నది.

భూములు లేనివారిలో కమ్యూనిస్టుల పలుకుబడిని తగ్గించడంకోసం ఈ భూదానోద్యమం ప్రారంభించడం అవసరమని ప్రభుత్వం గ్రహించింది.

రాష్ట్రంలో బస్సు సర్వీసులను జాతీయం చేయడానికి యోచన

ముందుగా కొన్ని కేంద్రాలలో గవర్నమెంటు మోటారు సర్వీసులను నడిపిచూస్తారట

గుంటూరు-కర్నూలు మధ్య సరాసరి బస్సు ప్రయాణాలకు ఏర్పాట్లు కూడా

మద్రాసు, జూన్ 11—

ఆంధ్రరాష్ట్రంలో మోటారు రవాణాను కూడా మద్రాసు రాష్ట్రంలో వలెనే జాతీయం చేయాలని ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు అతి విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

కొంతకాలం ప్రభుత్వం పరిశీలనలోవున్న ఈ ప్రతిపాదనలు ఇంకా ప్రాథమిక దశలోనే వున్నవి అందువల్ల మద్రాసులోను, తదితర దక్షిణాది రాష్ట్రాలలోను జాతీయం చేయబడిన మోటారు రవాణా సర్వీసులు పరిశీలన చేయాలని, దానికి ఆంధ్రపోలీసు అవకాశాలను గురించి సలహా చెప్పమని రాష్ట్ర ప్రభుత్వం వారు రవాణా శాఖ అధికారులను కోరినారట వారి సలహాలననుసరించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుంది.

ఆంధ్రరాష్ట్రంలోని మోటారు సర్వీసులలో ఒక ప్రత్యేకతవుంది చాలా సర్వీసులు వ్యక్తులకు సంబంధించిన సర్వీసులుగా వున్నందున, వాటిని జాతీయం చేయడంలో కొన్ని చిక్కులు అవరోధాలు కలవు కూడా

అదీకాక, ఒక వేళ మోటారు సర్వీసులను ప్రభుత్వం జాతీయం చేయదలిస్తే, ముందుగా అందుకు అనువైన కేంద్రాలను ఎన్నిక చేసి, ఆ తరువాత క్రమక్రమంగా రాష్ట్రం అంతటికి ఎధకాన్ని వర్తింపజేయవలసి వుంటుంది, అలా అయితే అనేక సహజ సౌకర్యాలను కలిగివున్న కృష్ణా జిల్లాను ఇందుకు ఎన్నిక చేయవచ్చునట

మోటారు సర్వీసులు తగినంతగా లేని చోట్ల తగిన ఏర్పాట్లు చేయాలనికూడా ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదట గుంటూరులో జులై 5 వ తేదీనుంచి హైకోర్టును ఏర్పాటు చేయడంతో మోటారు సర్వీసులను హెచ్చు చేయవలసిన సమస్య ఏర్పడింది గుంటూరు నుంచి లేదా కర్నూలు నుంచి బయలుదేరే కొత్త రూట్లకు అనేక అర్జీలు కూడా వచ్చినవి గుంటూరు-నెల్లూరు, గుంటూరు-కర్నూలు, కర్నూలు-నెల్లూరు రూట్లు కూడా కోరబడుతున్నవి గుంటూరులో హైకోర్టు ప్రారంభించబడితే తరువాత ఈ అర్జీలను గురించి పూర్తిగా పరిశీలించి, రైల్వే అధికారులతో రవాణా రద్దీ సమస్యలను గురించి చర్చించిన పిమ్మట రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదని తెలుస్తున్నది.

తగాదాలుతీర్చడానికి తగిన వ్యక్తి

కడప, జూన్ 9— యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ సి డి. దేశముఖ్ ఈవారంలో కడపకు వచ్చినపుడు జిల్లా కాంగ్రెసుకమిటీ ఒక మెమొరాండం సమర్పిస్తూ జిల్లాలోని గ్రామాలన్నీ పార్టీ కక్షలతోను, తగాదాలతోను సతమత మవుతున్నాయనీ, ఈ అరిష్టాన్ని నిర్మూలించడానికి తగు చర్యలు తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు

"ఇలాంటి పనులకు వినోబాజీ వద్దకు పోవాలి. ఆయనే ఇందుకు తగినవాడు" అని ఆర్థికమంత్రి వెంటనే తడుముకోకుండా సలహా యిచ్చారు

మెంజీస్ ప్రభుత్వానికి మెజారిటీ

మెల్‌బోర్న్, జూన్ 10—మేనెల 20 వ తేదీని జరిగిన ఎన్నికల ఫలితంగా ఆస్ట్రేలియన్ ప్రతినిధుల సభలో మెంజీస్ ప్రభుత్వానికి యిప్పుడు ఏడు స్థానాల మెజారిటీ మాత్రమే వుండగలదని నేడు ప్రకటించబడింది ఇదివరలో 20 స్థానాల మెజారిటీ వుండేది.

కొలంబియాలో సంఘర్షణలు

బొగోటా, జూన్ 10— విద్యార్థులకు, సైనికులకు మధ్య నిన్న జరిగిన సంఘర్షణలో 15 మంది పౌరులు మరణించారు

కొలంబియా రాజధాని నగరంలో సైనిక శాసనం విధించబడ్డది

ఆంధ్రనుంచి 400 టన్నుల ఉల్లిపాయల ఎగుమతి

—కేంద్రప్రభుత్వంచే కోటా నిర్ణయం

కర్నూలు, జూన్ 11—

ఆంధ్రరాష్ట్రం నుంచి 400 టన్నుల ఉల్లిపాయలను తూర్పు దేశాలకు ఎగుమతి చేయడానికి ఇండియా ప్రభుత్వం అనుమతించినదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడిచ్చట ప్రకటించారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఈ నెల మూడవ వారంలో ఢిల్లీ వెళ్ళినప్పుడు ఆంధ్ర రాష్ట్రం నుంచి ఉల్లిపాయల ఎగుమతికి ఇంకా ఎక్కువ కోటా కావాలని కోరనున్నారట బెల్లం ఎగుమతికి కూడా అనుమతించాలని సూచించదలచారట కూడా

ఆంధ్రరాష్ట్రం నుంచి పదివేల టన్నుల ఉల్లిపాయల ఎగుమతికి అనుమతించాలని ఆంధ్రప్రభుత్వం ఇదివరలో కేంద్రానికి సూచించింది.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఈ ఎగుమతులను గురించి ప్రస్తావిస్తూ, అనేక సరకులకు, పంటలకు ఎగుమతికోటాలను రాష్ట్రప్రభుత్వంతో సంప్రతించి కేంద్రం నిర్ణయించవలసి వున్నదని అన్నారు ఇప్పుడు ఎగుమతికోటాలు నిర్ణయిస్తున్న పద్ధతి చాలా తికమక కలిగిస్తూ కొన్ని పంటలు లోటుగావున్న రాష్ట్రాలకు కూడా ఎగుమతికోటాలు ఇవ్వడం జరుగుతున్నదన్నారు కూడా

ఇరాక్‌లో ఎన్నికలు

ఏ పార్టీకీ సంపూర్ణమైన మెజారిటీ లేదట

బాగ్దాదు (ఇరాక్), జూన్ 10—ఇరాక్‌లో ఎన్నికల తుది ఫలితాలు నేడు తెలియరావడంతో కాన్‌స్టిట్యూషనల్ యూనియన్ పార్టీ పార్లమెంటులో తనకు లోగడ గల పూర్తి మెజారిటీని కోల్పోయినట్లు తేటపడ్డది

56 స్థానాలలో యింతవరకు సంపూర్ణమైన మెజారిటీ కలిగివున్న ఈ పార్టీకి యిప్పుడు 51 స్థానాలే లభించినవి

ఇండిపెండెంట్ సభ్యులనుంచి పొందగల తోడ్పాటుపై యీ పార్టీకి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటుచెయ్యగల అవకాశాలు ఆధారపడి వుంటాయి

మితవాదులైన ఉమ్మా సోషలిస్టులకు 14 స్థానాలు, నేషనల్ ఫ్రంట్‌కు 12 స్థానాలు లభించాయి

నేషనల్ ఇస్టిక్లల్, సోషలిస్ట్ నేషనల్ ఇండిపెండెంట్ గ్రూపుల సభ్యులతోనే నేషనల్ ఫ్రంట్ కొత్తగా ఏర్పడ్డది

తాను తిరిగి అధికారానికి వస్తే 1930 లో జరిగిన ఆంగ్లో-ఇరాకీ ఒడంబడికను రద్దు చేస్తానని కాన్‌స్టిట్యూషనల్ యూనియన్ పార్టీ అన్నది

135 మంది సభ్యులు గల ఇరాక్ పార్లమెంటులో ఇండిపెండెంట్లు ఎవరికి సమర్థిస్తే ఆ పార్టీకి మెజారిటీ లభించగలదు

అంకారాలో టర్కీష్, పాక్ ప్రధానుల చర్చ ప్రారంభం

మధ్యప్రాచ్యంలోని ఇతర రాజ్యాలను కూడా కూడగట్టుకొనడమే సంభాషణల లక్ష్యమట

అంకారా, జూన్ 10—

పాకిస్తాన్, టర్కీ ప్రధానుల మధ్య చర్చలు ఉభయ దేశాల మధ్య మైత్రిని యితోధికంగా పెంపొందించడానికే నిర్దేశించబడినవని అంటున్నప్పటికీ, నిజానికి అవి మధ్యప్రాచ్యంలోని యితర రాజ్యాలను తమతో కలుపుకొనడానికి ఉద్దేశించబడినవని కొందరు టర్కిష్ అధికారులు నేడు సూచించారు.

ఇక్కడ జరిగే సంభాషణలలో టర్కీలోని అమెరికన్ రాయబారి మిస్టర్ వారెన్ ముఖ్యమైన పాత్రను నిర్వహించవచ్చు ననుకొంటున్నారు.

మిస్టర్ మహమ్మదాలీ నేడు కెమల్ అటాటర్కీ సమాధిని దర్శించాడు సాయంత్రం టర్కీ ప్రధాని పాకిస్తాన్ ప్రధాని గౌరవార్థం విందు చేశాడు

టర్కీ, పాకిస్తాన్‌ల మధ్య సాధ్యమైనంత ఎక్కువగా సహకారాన్ని పెంపొందించడానికే ఈ సంభాషణలు నిర్దేశించబడినవని టర్కిష్ అధికారులు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నప్పటికి మధ్య ప్రాచ్యంలోని యితర రాజ్యాలను టర్కీ పాకిస్తాన్‌ల కూటమిలోనికి చేర్చుకోవడమే ఈ సంభాషణల లక్ష్యమని కొందరు టర్కిష్ అధికారులు పాకిస్తాన్ ప్రధాని చేసిన ప్రకటనలు సూచించాయి మిస్టర్ మహమ్మదాలీతో విదేశాంగ శాఖ ఉపమంత్రి మిస్టర్ ఇబ్రహిమ్ సిరియా లెబనాన్, జోర్డాన్‌లలోని పాకిస్తాన్ రాయబారి డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ కూడా వున్నారు.

పాక్ ప్రధాని నేడు ఇక్కడకు రాగానే ఒక గొప్ప "ముస్లిం" రాజ్యంనుంచి వచ్చిన నాయకుడని టర్కిష్ పత్రికలు ప్రకటించినవి

అయితే, టర్కిష్ అధికారవర్గాలు వెంటనే పాకిస్తాన్ ప్రతినిధివర్గం రాకలో "ముస్లిమ్" విశేషం ఏమీలేదని వ్యాఖ్యానించాయి

నగరంలో తోరణాలు మున్నగు అర్భాటాలు ఏమీలేవు

ఇటీవల మార్షల్ టిటో, గ్రీస్‌రాజు వచ్చినపుడు కూడా తమ నాయకుల రాకను టర్కిష్ ప్రజలు గుర్తించాలని ఆ దేశాల రాయబార కార్యాలయాలే కొన్ని వేల రూపాయలు ఖర్చుపెట్టి జెండాలు, తోరణాలు మున్నగు వాటితో అట్టహాసం చేశాయట

మిస్టర్ మహమ్మదాలీ మూడు రోజులు యిక్కడ వుంటాడు ఆయనతో బాటు, యిద్దరు సహాయకులు వున్నారు టర్కీ ప్రధాని మిస్టర్ అద్నాన్ మెండరిస్, విదేశాంగ మంత్రి కోప్రూలు కాబినెట్టు రాజ్యాల రాయబారులు పాక్ ప్రధానిని రైలుస్టేషన్‌లో కలుసుకొన్నారు, మిస్టర్ మహమ్మదాలీ స్టేషన్ వద్దనే సైనికవందనం కూడా స్వీకరించాడు

"సమాధానానికి రావడమో, వైఫల్యాన్ని అంగీకరించడమో మరి తేల్చివేయాలి"

ఇండో-చైనాపై తొమ్మిది రాజ్యాల సభకు బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ హెచ్చరిక

పాశ్చాత్యరాజ్యాల వైఖరిపై మోలటాఫ్ విమర్శ

జెనీవా, జూన్ 10—

తమ విభేదాలను తొలగించుకొని ఒక సమాధానానికి రావడమో, లేక తమ కృషి విఫలమైనట్లు అంగీకరించడమో చేయవలసిన తరుణమిప్పుడేతెంచిందని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంథొనీ ఈడెన్ నేడిక్కడ ఇండో-చైనా సమస్యా పరిష్కారానికై చర్చలు జరుపుతున్న తొమ్మిది రాజ్యాల సమావేశంలో స్పష్టం చేశాడు.

మిస్టర్ ఈడెన్ హెచ్చరికను అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ బెడెల్ స్మిత్ బలపరిచాడు, ఈ హెచ్చరికతో దాదాపు అయిదు వారాలుగా కొనసాగుతున్న ఈ సంప్రతింపులలో అటో యిటో తేలిపోగల ఘట్టం ఏర్పడిందని పాశ్చాత్య వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు

అయితే, నేడు రష్యా ఇండో-చైనాకు సంబంధించిన రాజకీయ సమస్యలనుగురించి సైనిక సమస్యలనుగురించి కూడా చర్చ జరగాలని తిరిగి కోరింది.

ఇండో-చైనాలో ఏడేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి స్వస్తి చెప్పడం ఎలాగ? అని పైకి కొందరు అంటున్నప్పటికీ, నిజానికి వారు ఇండో-చైనాలో జోక్యం కలిగించుకొనే నిమిత్తం వాషింగ్టన్‌లోను, ఇతరత్రా జరుగుతున్న సంభాషణలు పూర్తి కావడానికి వ్యవధిని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారని సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాఫ్ ఆరోపించాడు.

ప్రాథమిక సమస్యలపై చర్చకు ఉపక్రమింప జేసి సమావేశ ఫలితాన్ని అటో యిటో తేల్చి వేయడానికే మిస్టర్ ఈడెన్ హెచ్చరిక ఉద్దేశించబడిందని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధివర్గాలవారు హర్షిస్తున్నారు

నేటి చర్చను ప్రారంభిస్తూ మిస్టర్ ఈడెన్ ఇంకా యిలా పేర్కొన్నాడు:

"గత కొద్ది రోజులుగా జరిగిన చర్చలలో ఇండో-చైనా సమస్య పరిష్కారం విషయంలో ప్రాక్పశ్చిమరాజ్యాల మధ్య విభేదాలు మరింత ఘనీభవించినవని చెప్పక తప్పదు

"ఈ విభేదాలు తొలగించబడాలనే బ్రిటిష్ ప్రతినిధి వర్గం ఇప్పటికీ కోరుతున్నది, అయితే, మన దృక్పథాలలో ఎట్టి మార్పు లేక ఇప్పుడున్నట్టే ఇంకా కొనసాగగల పక్షంలో ప్రపంచానికి ఆ విషయాన్ని మనం చెప్పివేసి మన కృషి విఫలమైనట్లు అంగీకరించడమే మనకు విధ్యుక్త ధర్మం కాగలదు.

'ఇండో-చైనాలో యుద్ధవిరమణ పర్యవేక్షణ విషయంలోను, లావోస్, కంబోడియాల విషయంలోను ఒక వైపున నాన్-కమ్యూనిస్టు రాజ్యాలకు మరొకవైపున రష్యా, చైనా, వియత్‌మిన్‌లకు మధ్య అభిప్రాయ భేదాలు నేడు మరింత తీవ్రంగాను, విస్తృతంగాను వున్నవి"

ఇండో-చైనాలో యుద్ధవిరమణ జరిగిన ఆరు మాసాలలోగా వియత్‌నామ్‌లో నిష్పాక్షికంగా ఎన్నికలు జరపబడాలని వియత్‌మిన్ ఉపప్రధాని చేసిన సూచనను మిస్టర్ మోలటాఫ్ నేడు బలపరిచాడు

ఇండో-చైనా యుద్ధాన్ని తక్కిన ప్రాంతాలకు కూడా విస్తృతం గావించడానికి, అందు నిమిత్తం కొన్ని కొత్త "దురాక్రమణపర రాజ్యకూటాలను" స్థాపించడానికి జరుగుతున్న ప్రయత్నాలను నిరోధిస్తే ఈ సమావేశం ఆశయం సఫలం కాగలదని ఆయన నొక్కాణించాడు

ఈ సమావేశం కేవలం ఇండో-చైనాలో శాంతి స్థాపనకు మాత్రమే కృషిచేయాలనీ, నేడు మిస్టర్ ఈడెన్ చేసిన హెచ్చరిక ఇందుకు దోహదకరంగా పరిణమిస్తే ఈ సమావేశం ప్రధాన లక్ష్యం సిద్ధించగలదని వివరించాడు

మిస్టర్ మోలటాఫ్, వియత్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్ వాన్ డాంగ్‌లు చేసిన ప్రసంగాలు కేవలం అప్రస్తుత ప్రశంసలుగా వున్నవని, అవి ఇండో-చైనాలో ఫ్రెంచి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్ల ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు) సభ్యులకు మరింత అసహ్యం కలగజేయడానికి ఉద్దేశించబడినవని నేటి సమావేశానంతరం ఒక అమెరికన్ ప్రతినిధి పేర్కొన్నాడు.

మిస్టర్ ఈడెన్ తన ప్రసంగంలో చెప్పవలసిన రెండు ముక్కలు కచ్చితంగా ముక్కుకు సూటిగా చెప్పాడని ఇతడు మెచ్చుకున్నాడు ఈ సమావేశ ఫలితంపట్ల మిస్టర్ ఈడెన్ వలెనే తమ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్ కూడా నిరాశాభావం కలిగి వున్నాడని విశదం చేశాడు

ఫ్రెంచి ప్రతినిధులు కూడా మిస్టర్ ఈడెన్ ఉపన్యాసం అతి సరసంగాను, సమయానుకూలంగాను వున్నదని శ్లాఘించారు.

నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన మిస్టర్ ఈడెన్ రేపటి సమావేశంలో కొరియా సమస్యపై చర్చ జరగగలదని ప్రకటించాడు

ఇండో-చైనా సమావేశం ఇకముందు కార్యక్రమాన్ని నిర్వహించడంలో అనుసరించదగు ఉత్తమ విధానాన్ని తాను మిస్టర్ మోలటాఫ్‌తో చర్చించి నిర్ణయించదలిచానని మిస్టర్ ఈడెన్ చేసిన సూచనను సభవారు ఆమోదించారు కమ్యూనిస్టులకు, నాన్-కమ్యూనిస్టురాజ్యాలకు మధ్య గల ప్రధాన విభేదాలను తన ఉపన్యాసంలో సమీక్షిస్తూ మిస్టర్ ఈడెన్ ఇలా అన్నాడు:

గత రెండురోజుల బహిరంగ చర్చలలోను ఈ విభేదాలు మరింత తీవ్రంగాను, విస్తృతంగాను అయినట్లు స్పష్టమైంది

'ఇండో-చైనా యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో కొలంబో రాజ్యాలకు (ఇండియా, పాకిస్తాన్, లంక, బర్మా, ఇండొనీసియాలు) ప్రాతినిధ్యం వుండాలనే బ్రిటన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నది

"ఆ సంఘంలో ఇట్టి నిజమైన తటస్థరాజ్యాలకే సభ్యత్వం వుండాలి ఆ సంఘం తన నిర్ణయాలను మెజారిటీ వోటుద్వారా చేయాలి యుద్ధవిరమణపై నిష్పాక్షికంగా, సమర్థంగా పర్యవేక్షణ జరగడం అన్నింటికంటె ముఖ్యమైన విషయం.

"కాగా, కమ్యూనిస్టులు కొరియాలో వలె రెండు కమ్యూనిస్టు దేశాలకు, రెండు నాన్-కమ్యూనిస్టు దేశాలకు సభ్యత్వంతో పర్యవేక్షణ సంఘం ఏర్పాటు చేయబడాలని సూచిస్తున్నారు అలాగ చేస్తే అటి సంఘంలో ప్రతి సభ్యరాజ్యానికి కూడా వీటో అధికారం వుంటుందన్నమాట ఇటి సంఘంవల్ల పర్యవేక్షణ కార్యక్రమం సవ్యంగా జరగక తరచు ప్రతిష్టంభన ఏర్పడుతూ వుంటుంది

"యుద్ధవిరమణ పర్యవేక్షణ సంఘ నియామక సమస్య విషయంలో వలెనే లావోస్ కంబోడియాల భవితవ్యసమస్య విషయంలో కూడా కమ్యూనిస్టు, నాన్-కమ్యూనిస్టు ప్రతినిధి వర్గాల మధ్య విభేదాలుతీవ్రంగానేవున్నవి

"చిన్న రాజ్యాలైన లావోస్, కంబోడియాలపై వియత్‌మిన్ ఆక్రమంగా దండయాత్ర జరుపుతున్నది. ఆ దేశాలలో వియత్‌నమీస్ మైనారిటీ వర్గాలున్నందున వాటి రక్షణకై తాము దండయాత్ర జరుపుతున్నట్లు వియత్‌మిన్‌లు వాదిస్తున్నారు దీనికి చెకొస్లోవాకియాపై దండెత్తడానికి హిట్లర్ చెప్పిన కుంటి సాకుకు భేదమేమీ లేదు

"ఈ సమావేశ లక్ష్యం ఫలప్రదం కావడానికి తగుమార్గాల నన్నింటిని మనం అన్వేషించాము మనమధ్య ఏయే అంశాలపై తీవ్ర అభిప్రాయభేదా లేర్పడివున్నవో ఇప్పుడు మన కందరికి తెలుసు కనుక మనం ఏదో ఒక సమాధానానికి రావడమో, లేక మన కృషి విఫలమైనట్లు అంగీకరించడమో చేయవలసిన తరుణం ఇప్పుడు వచ్చింది"

పిమ్మట,ఇండో-చైనాలోని అసోసియేటెడ్ రాష్ట్రాల స్వాతంత్ర్య సమస్యపై సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ మోలటాఫ్, అమెరికన్ ప్రతినిధివర్గనాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్ వాదోపవాదాలకు దిగారు

ఆ అసోసియేటెడ్ రాష్ట్రాల స్వాతంత్ర్యాన్ని అమెరికన్ పత్రికలు సయితం నిమర్శించాయనీ. ఇండో-చైనాలో సుస్థిర శాంతినెలకొనాలంటే అప్పటిసైనిక సమస్యలతోపాటు ఆ రాష్ట్రాలకుస్వాతంత్ర్య ప్రదానం, అక్కడ జనరల్ ఎన్నికల నిర్వహణ మున్నగు రాజకీయ సమస్యలపై కూడా ఏకకాలమందే తగు నిర్ణయాలు చేయబడాలని మిస్టర్ మోలాటాఫ్ స్పష్టం చేశాడు

(మిగతా 2 వ పేజీలో)

కోర్టెరుగని పట్టణం

అహమ్మదాబాద్, జూన్ 10—

ఇక్కడికి సమీపంలోని మహమ్మదాబాద్ పట్టణం కోర్టు మొగమే ఎవరుగని కారణంగా ఇతర పట్టణాలకు ఆదర్శప్రాయమైంది

ఈ పట్టణంలో గడచిన 60 సంవత్సరాలుగా సివిల్ దావాలుగాని, క్రిమినల్ కేసులు గాని లేవట

జాతీయ విస్తరణ ప్రణాళిక అమలులో అగ్రగామిగా వున్నందుకు మహమ్మదాబాద్ తాలూకాను బొంబాయి రాష్ట్రం కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రధానాధికారి కెప్టెన్ మొహితే ప్రశంసించాడు

నెహ్రూతో కేసీ దీర్ఘ చర్చ

ఇండియా, ఆస్ట్రేలియాల వైఖరి చాలావరకు ఒకే తీరుగా కలదట

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 10—

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి మిస్టర్ ఆర్. జి. కేసీ నేటి మధ్యాహ్నం ఇక్కడకు రావడంతోనే ప్రధాని నెహ్రూను కలుసుకొని సుమారు గంటన్నరసేపు ఆయనతో చర్చలు జరిపాడు. ఆయన తిరిగి రాత్రి విందులో మరొకసారి ప్రధానిని కలుసుకొని సంప్రతించాడు.

తొలి సమావేశం పూర్తి అయిన పిమ్మట మిస్టర్ కేసీ ప్రధానితో తన సంభాషణల ఫలితం సంతృప్తికరంగా వున్నట్టు కనిపించాడు

మిస్టర్ కేసీని సాగనంపడానికి ప్రధాని నెహ్రూ ఆయనతో బయటికి వచ్చినప్పుడు జెనీవా సమావేశానికి, సంబంధించి ఇండియా ఆస్ట్రేలియాలు ఏకీభవించిన అంశా లేమైనా కలవా? అని పత్రికా విలేకరులు ప్రశ్నించగా ప్రధాని చిరునవ్వుతో "చాలావున్న"వని సమాధానం చెప్పారు

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ఇలా వ్రాస్తున్నాడు

నేటి మధ్యాహ్నం సమావేశంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి ప్రధాని నెహ్రూతో ఆగ్నేయ ఆసియా సమస్యలను గురించి, ముఖ్యంగా ఇండో-చైనాపై జరుగుతున్న జెనీవా సంభాషణలను గురించి చర్చించాడు ఈ చర్చలు విదేశాంగ శాఖా కార్యాలయంలోని ప్రధాని గదిలో జరిగాయి

ప్రధానితో తన సంభాషణలు సంతృప్తికరంగా కొనసాగాయని, జెనీవాలో చర్చించబడుతున్న అంశా లన్నిటిని గురించి తాము కూడా చర్చించామని ఈ సమావేశం పూర్తి కాగానే మిస్టర్ కేసీ బయట వేచివున్న పత్రికా విలేకరులకు తెలియజేశాడు

"మూడు చిన్న దేశాల భవితవ్యం ఇప్పుడు నిర్ణయించబడవలసి వున్నది ఈ విషయమై మన మందరం కూడా మిక్కిలి ఆందోళన చెందుతున్నాము చాలాకాలం నుంచి ఈ కలోనియలిజం ప్రతివారికి ఒక పెద్ద సమస్యగా పరిణమించింది ఇండో-చైనాలో భాగాలైన వియత్‌నామ్, లావోస్, కంబోడియాలు ఈ కలోనియలిజంనే ఎదుర్కొంటున్నవి ఈ చిన్న దేశాలకు బలవంతంగా ఒక ప్రభుత్వాన్ని స్థాపించడానికి పైవారు ప్రయత్నిస్తున్నారు మనకు ఇంతకు ముందు తెలిసిన కలోనియలిజం కంటె దారుణమైన కమ్యూనిస్టు కలోనియలిజంను ఇప్పుడు ముఖ్యంగా లావోస్ కంబోడియాలు ఎదుర్కొనవలసి వస్తున్నది కమ్యూనిస్టు వియత్‌మిన్‌లు వియత్‌నామ్ ప్రజలె లావోస్, కంబోడియాల ప్రజలకు జాతిభేదం వున్నది నిజానికి లావోస్ ప్రజలు సయామీస్ ప్రజలు ఒకే జాతికి చెందినటివారు అలాగే కంబోడియా ప్రజలకు జాతి దృష్ట్యా భారత దేశంతో అత్యంత సన్నిహిత సంబంధం కలదు వారి ఆచార సంప్రదాయాలు, భారతీయుల ఆచార సంప్రదాయాలు ఒకే తీరైనవి. వీరికి, వియత్‌నామ్ ప్రజలకు ఏ విషయంలోను సామ్యం లేదు

'కనుక, ఏ విధంగా చూసినా, లావోస్, కంబోడియాలలో వియత్‌మిన్‌లు వుండడం

(మిగతా 4 వ పేజీలో)

ఇండో-చైనా సమస్య పరిష్కారానికి ఇండియా తోడ్పాటు

అత్యవసరమని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 11—ఇండో-చైనా సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కావాలంటే స్వతంత్ర-ఆసియా రాజ్యాలన్నీ కలిసి, ముఖ్యంగా ఇండియా అందుకు కృషి చేయడం మిక్కిలి అవసరమని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ ఆర్ జి కేసీ నేటి ఉదయం ఇక్కడనుంచి కరాచీకి బయలుదేరడానికి ముందు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ స్పష్టం చేశాడు.

ఇండో-చైనా భవితవ్యాన్ని ఆసియా రాజ్యాలు కాక, ఆసియాకు దూరంగావున్న ఇతర ఖండాల రాజ్యాలు నిర్ణయిస్తే అది పూర్తిగా విపరీతమే కాగలదని ఆయన వక్కాణించాడు

నిన్న తాను ప్రధాని నెహ్రూతో జరిపిన సంప్రతింపుల ప్రసక్తి తెచ్చి, ఆగ్నేయ ఆసియాలో పరిస్థితిపై ప్రధాని నెహ్రూ వెలిబుచ్చిన అభిప్రాయాలకు, ఆస్ట్రేలియా అభిప్రాయాలకు ప్రధానమైన భేదా లేమీ లేవని ఆయన విశదం చేశాడు

మిస్టర్ కేసీ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

సిరియా మంత్రివర్గం రాజీనామా

పార్టీ నాయకులతో అధ్యక్షుని సంప్రతింపు

దమాస్కస్, జూన్ 10—సిరియన్ మంత్రివర్గం నిన్నరాత్రి రాజీనామా యిచ్చింది. సిరియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు హషీంబే అల్ అటాస్సి కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యడం విషయమై స్వతంత్ర, సోషలిస్టు పార్టీ నాయకులతో సంప్రతిస్తున్నారు.

మంత్రివర్గంలో ఏర్పడ్డ విషమస్థితి కనీసం 48 గంటలలోపుగా తొలగక పోవచ్చునని భావించబడుతూ వుంది.

మూడు నెలలలోగా ఎన్నికలు జరిపిస్తానన్న వాగ్దానం నిలుపుకొనలేక పోవడమే మంత్రివర్గం పతనానికి కారణమట.

అమెరికన్, చైనీస్ సంభాషణలు

తమ తమ పౌరుల సమస్యపై

జెనీవా, జూన్ 10—తమ తమ దేశాలలోని అమెరికన్, చైనీస్ పౌరుల భావిని గురించి అమెరికన్, చైనీస్ ఉద్యోగులు నేడు యిక్కడ సంభాషణలను ప్రారంభించారు. ఈ సంభాషణలు ఒకగంటసేపు జరిగాయి.

నేటి చర్చలలో పెకింగ్‌లోని బ్రిటిష్ ఛార్జి-డి-ఎఫెయిర్స్ మిస్టర్ హంఫ్రెరి ట్రెవెల్యన్ కూడా పాల్గొన్నాడు.

శనివారంనాడు జరిగిన తొలి సమావేశంలో మిస్టర్ ట్రెవెల్యన్ అమెరికన్, చైనీస్ అధికారులను ఒకరి కొకరిని పరిచయం చేశాడు.

అమెరికన్ ప్రతినిధి మిస్టర్ ఎలెక్సిస్ జాన్సన్ (చెకొస్లోవేకియాలోని అమెరికన్ రాయబారి) చైనీస్ రిపబ్లిక్ ప్రతినిధికి చైనాలో నిర్బంధంలోవున్న అమెరికనుల జాబితాయిచ్చి, వారిని విడుదల చెయ్యవలసినదిగా కోరాడని సమావేశానంతరం ప్రకటించబడింది.

రెడ్‌క్రాస్‌ద్వారా నిర్బంధితులకు ఉత్తరాలు అందజేయబడుతున్నవని, రెడ్‌క్రాస్ ద్వారానే నిర్బంధితులు ఉత్తరాలు పంపిస్తున్నారని చైనీస్ ప్రతినిధి అన్నాడు.

23 రాజ్యాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సమావేశం తిరిగి జూన్ 16 వ తేదీని జరుగుతుంది.

టర్కీలో బల్గేరియన్ గూఢచారుల అరెస్టు

ఇస్తాన్‌బుల్, జూన్ 10—గూఢచారి చర్యలు సాగిస్తున్నారనే ఆరోపణపై నలుగురు బల్గేరియన్‌లను పోలీసులు అరెస్టుచేశారు.

వారందరూ శరణార్థులమని చెప్పుకొన్నారట వారిలో ఒకరు సైనిక రహస్యాలను తెలుసుకోడానికి ప్రయత్నించినట్లు చెప్పబడుతున్నది.

అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యస్ యన్ అగర్వాల్ తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్‌లోని పాలైలో సోమవారంనాడు మావత్తుపూజా జిల్లా కాంగ్రెసు కమిటీ మహిళాశాఖకు ప్రారంభోత్సవం జరిపారు

ఆంధ్రప్రభ

సచిత్ర వార పత్రిక

16-6-54 61 పేజీలు వెల. 4 అ.

ఇందులో

భర్తలూ - భార్యలూ —కథ: శ్రీ ఇచ్ఛాపురం జగన్నాథరావు.
మీ ప్రేమ —సాముద్రికం.
భూమి —సీరియల్.
అబోతులు లేగ దూడలు —కథ: 'వన శ్రీ'
శరత్ 'పరిణీత' —(ప్రమదావనం)
సంయుక్త —(బొమ్మల కథ)
బహుమానం ఎవరికి? —(బాలప్రభ)
సంఘానికీ చిత్రపరిశ్రమకీ అడ్డుగానున్న గోడలు కూలిపోతున్నాయి —మిస్ నర్గీస్ (చిత్రప్రభ)

యింకా

తెలుపు - నలుపు గొలుసుకట్టు, పల్లె పాటలు, బాలప్రభ గేయం, బాలప్రభ సీరియల్ చిత్రాలూ, ఫొటోలూ వగైరా—

మంచి అవకాశము

జగత్ప్రసిద్ధిగాంచిన ఫిలిప్స్ రేడియోలు అమ్ముటకు ఎల్లూరు, సత్తెనపల్లి నర్సారావుపేట, చిలకలూరిపేట, ఒంగోలు, కందుకూరు, కావలి, బాపట్ల తాలూకాలలో ఎటువంటి కలిగిన ఏజంట్లు కావలెను.

వివరములకు నేడే వ్రాయండి.

హింద్ ట్రేడర్సు, గుంటూరు

జయ టుటోరియల్ కాలేజి, పొన్నూరు. 14-6-54 న తెరువబడును అనుభవజ్ఞులైన అధ్యాపకులు అన్ని పరీక్షలకును చక్కని శిక్షణ నిత్తురు. వెంటనే చేరి విజయమును సాధించుడు

మంత్రవాది లక్ష్మీకాంతం

కావలెను

"అంటిసెప్టు" క్రిమి సంహారి, "న్యూట్రోమిన్" (ఎరువుల ఆహారం) పూర్తి ఎరువులు మున్నగువాటికి దక్షిణ ఇండియా అంతటా ప్రాతినిధ్యంలేని ప్రతి జిల్లాలో డిపో మేనేజర్లు కావలె నెలకు రు 100/-లు మొదలుకొని రు 200/-ల వరకు జీతము, కమిషన్, గోడౌన్ అద్దె వగైరాలు యివ్వబడును రు 3000/- డిపాజిటు అవసరం వివరములకు: ఐ ఎఫ్ అండ్ ఐ సి, 19, బ్యాంక్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి. జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి.

టెండరు నోటీసు

36" స్వీప్, రెగ్యులర్సు, ఫిట్టింగులతో కంప్లీటుగా వున్న పది ఎలెక్ట్రిక్ సీలింగ్ పంకాలు గుంటూరు డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసుకు సప్లయి చేసేనిమిత్తం పిలువేసిన టెండర్లు గుంటూరు డిస్ట్రిక్టుబోర్డు స్పెషల్ ఆఫీసరుకు 18-6-54 మ॥ 1 గం॥ లోగా చేరులాగున కోరబడుచున్నవి

(సం) జే. రామకోటయ్య, For స్పెషల్ ఆఫీసరు డిస్ట్రిక్టుబోర్డు ఆఫీసు, గుంటూరు

★ కుష్ఠు

★ తెల్లబొల్లి

వగైరాలకు సలహానిమిత్తం మాకువ్రాయండి

PAHARPUR OUSHADHALAYA
Motijhel, Dum-Dum, Cal -28

సంగ్రహ ప్రకటనలు

ఆటోమోబైల్ ఇంజనీరింగ్

నేషనల్ మోటార్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్, 6-ఏ, కౌల్ కూవం రోడ్డు, పుదుప్పేట, మద్రాసులో ఒక సంవత్సరపు డిప్లమా కోర్సులకు అడ్మిషనులు తీసుకొనబడుచున్నవి. ప్రాస్పెక్టసుకు 4 అణాల బిళ్ళలు ప్రిన్సిపాలుకు పంపవలెను.

కావలెను

ఆర్. ఆర్. బి.హెచ్. ఆర్. హైస్కూలు, పిఠాపురమునకు ముగ్గురు తెలుగు పండితులు (లోయర్ ఫారములలో బోధించుటకు), ఇద్దరు మాథమాటిక్సు బి. ఇడీలు. ఒక సైన్సు బి. ఇడీ కావలెను బి ఏ బి ఎస్‌సి వారు కూడ దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తులు 25-6-54 లోగా పంపుతూ ఒక కాపీ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, తూర్పు గోదావరి, కాకినాడకు పంపవలెను.

లూథరన్ అంధుల పాఠశాల, రెంటచింతల, గుంటూరు జిల్లా.

"అంధులకు బ్రెయిలు విద్యను నేర్పుటలో స్పెషలు సర్టిఫికెట్టు పొంది కాంపిటెన్సు సర్టిఫికెట్టు గలిగిన ఒక బి ఇ డి లేక దానికి సరిపోవు అసిస్టెంటును, ఒక హయ్యరుగ్రేడు అసిస్టెంటును కావలెను గవర్నమెంటు స్కేలు + స్పెషల్ పే + డి.ఏ. యివ్వబడును జూలై 1954 నుండి పనిలో చేరవలెను 5-6-1954 లోపుగ దరఖాస్తులు దిగువ వారికి చేరవలెను. దరఖాస్తు నకలు డి ఇ ఓ (నార్తు) గుంటూరుకు పంపవలెను

మేనేజర్ అండ్ కరెస్పాండెంటు

ప్రకటన

బిషప్ అజరయ్య బాలికల హైస్కూలు, విజయవాడ.

2-వ తరగతి నుండి 3-వ ఫారం వరకు ప్రవేశ పరీక్ష 15-6-54 ఉదయం 9 గంటలకు జరుపబడును. స్కూలు 17-6-54 తేదీ గురువారం తెరవబడును.

ప్రిన్సిపాల్

టెండరు నోటీసు

నందిగామ పంచాయతి బోర్డుకు (కృష్ణాజిల్లా) 1954-55 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ, లైటింగు, ఫర్నిచరు మరియు కన్‌సర్‌వెన్సీ ఆర్టికల్సుకు సీలువేయబడిన టెండర్లు 21-6-54 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు తీసుకోబడును ఒక్కొక్కదానికి డిపాజిట్టు రు 50/-లు సీలు టెండర్లు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును టెండరు కండిషనులు, సప్లయివేయు సామానుల లిస్టు కావలసినవారు రెండు రూపాయలు చెల్లించి పొందవచ్చును

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

నందిగామ పంచాయతి బోర్డుఆఫీసు 9-6-54

ఆంధ్రప్రభ

ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు

1954 జూన్ 12 శనివారం

ఇండో-చైనా

రమారమి రెండు నెలలు సంప్రతింపులు కొనసాగిన పిమ్మట ఇండో-చైనా సమస్యపై సమాధానం కుదరకపోగా ఇరుకక్షల మధ్య విభేదాలు మరింత తీవ్రమైనట్టు బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంథోని ఈడెన్ ప్రకటించడం మిక్కిలి శోచనీయం.

సర్వసభ్య సమావేశాలలో ఇరుకక్షలకు చెందిన ప్రతినిధులు చేసిన ప్రసంగాలేమి, నిన్న మొన్న జెనీవానుంచి వెలువడిన వార్తలేమి సమాధానావకాశం పట్ల నిరాశను సూచించవలేదు

కొరియా వ్యవహారంలోవలె ఇండో-చైనా విషయంలో కూడా బ్రిటన్ వగైరా దేశాలు తనతో కలిసిరాకపోవన్న ధీమాతో ఇండో-చైనా యుద్ధంలో తాము ప్రత్యక్షంగా చెయి జేసుకునే అవకాశం లేకపోలేదని అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ అప్పుడప్పుడు బెదిరిస్తూ వచ్చారు.

కాని, బ్రిటన్ ఈసారి "తాన తంధానా" అనడానికి సిద్ధంగా లేదని గ్రహించిన తరువాత ఇండో-చైనాలో అమెరికా జోక్యానికి మిస్టర్ డల్లెస్ కొన్ని అసాధ్యమైన షరతులు సూచించి, ఇతర దేశాల సహకారం లేనిది అమెరికా ఒక్కటే యుద్ధానికి దిగదని చల్లగా జారుకున్నారు. నెపం ఏదైతేనేమి అమెరికా ప్రత్యక్షంగా యుద్ధంలో జోక్యం కలిగించుకోకపోవడం హర్షించదగిందే.

ఇతర దేశాల జోక్యం ఫ్రెంచివారికి ఉపకరించగలదని నిన్న పత్రికావిలేకరులతో ముచ్చటించిన అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సయితం తమ వాక్యాలకు అపార్థం కల్పించవద్దనీ, అలాంటి తోడ్పాటును తాము తలపెట్టలేదనీ వెంటనే మాట సర్దుకున్నారు. ఇదీ ఒక మేలే.

పోతే, జెనీవా సంప్రతింపులలో ఉభయవర్గాలమధ్య ఉదయించిన వివాదాంశాలలో ప్రధానమైంది యుద్ధవిరమణ పర్యవేక్షణకుగాను ఏయే దేశాలను నిర్ణయించాలి అన్నది.

పోలెండ్, చెకొస్లవోకియా, ఇండియా, పాకిస్తానుల నియామకాన్ని రష్యా సూచించగా, ఇండియా, పాకిస్తాన్, సింహళం, బర్మా, ఇండొనీసియా రాజ్యాల పేర్లను బ్రిటన్ సూచించింది.

పోలెండ్, చెకొస్లవోకియాలు కమ్యూనిస్టు వర్గానికి చెందిన హేతువుచే "అవి తటస్థ రాజ్యాలు"గా పరిగణించ వీలులేదని అమెరికా ఆక్షేపించగా, "కాపిటలిస్ట్" రాజ్యాలకు మాత్రం ఆ ఆక్షేపణ ఎందుకు వర్తించరాదని అవతలి పక్షంవారు వాదించారు

చివరకు పర్యవేక్షణ సంఘంలో కనీసం ఒక్క కమ్యూనిస్ట్ రాజ్యానికైనా స్థానం కల్పించవలసిందని రష్యా, చైనాలు పట్టు పట్టడంచేత బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు కూడా మరొకమెట్టు దిగివచ్చే పక్షంలో సత్వరం విషయమై సమాధానం సాధ్యం కాకపోదు.

అద్దేవిధంగా, పర్యవేక్షణ సంఘం నిర్ణయాలను గైకొనే విషయంలోనైనా సర్వాంగీకారం ఉండవలెననే షరతు విడనాడి, అధిక సంఖ్యాక వ్యక్తిపై నిర్ణయాలు చెయ్యడానికి రష్యా చైనా వర్గం ఒడంబడవచ్చు.

పదేనిమిది సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతూ, ఇతరదేశాలు జోక్యం కలిగించుకొనడంవల్ల మరొక ప్రపంచ సంగ్రామంగా పరిణమించగల ఇండో-చైనా యుద్ధాన్ని వారించడానికి ఉభయపక్షాలు ఇచ్చి పుచ్చుకున్న ధోరణిలో సమాధానానికి రావడం అవసరం.

యుద్ధ విరమణతో పాటు ఇండో-చైనా భాగాలైన వియత్‌నామ్, లావోస్, కంబోడియా దేశాలు మూటికీ పరదాస్యం తొలిగి, సంపూర్ణ స్వాతంత్ర్యం లభించేట్టు చూడడం కూడా ప్రధానం.

హైకోర్టు ఏర్పాట్ల తనిఖీ

జస్టిస్ సుబ్బారావుగారిచే

గుంటూరు, జూన్ 11—జులై 5 వ తేదీని యిక్కడ హైకోర్టు స్థాపించడానికిజరగవలసిన ఏర్పాట్లు పూర్తిచేసే నిమిత్తం స్పెషల్ ఆఫీసర్ జస్టిస్ సుబ్బారావుగారు తన సిబ్బందితో కలిసి మద్రాసునుంచి నేటి ఉదయం యిక్కడికి వచ్చారు.

న్యాయశాఖ కార్యదర్శి శ్రీ బి సి హెచ్ నారాయణమూర్తిగారు, సూపరింటెండింగ్ ఇంజనీరు (బిల్డింగ్స్) శ్రీ జి ఎ నరసింహారావుగార్లతో కలిసి జస్టిస్ సుబ్బారావుగారు హైకోర్టు భవనాలు నిర్మాణమవుతున్న చోటికి వెళ్లారు అక్కడ వారికి జిల్లా జడ్జి శ్రీ వేమూరి సత్యనారాయణరావుగారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి వి. రాఘవయ్యగారు స్వాగత మిచ్చారు

ప్రధానమైన భవనానికి ఉత్తరంగా కడుతున్న పెద్దబ్లాక్ పెద్దభవనం అందాన్ని మరుగుపరుస్తున్నదని, మంగుళూరు పెంకుతో వేసే కప్పువల్ల బారకాసులవలె కనబడుతున్నదని, ఇప్పటికి ఏర్పాటు అయిన చతురస్రాకార భవనం సొంపుకూడా మంగుళూరు పెంకుకప్పువల్లతగ్గిపోయిందని, కనుక మంగుళూరు పెంకు కప్పు తీసివేసి డాబా వేయడం బాగుంటుందని శ్రీ రాఘవయ్యగారు స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుబ్బారావుగారికి సూచించారు

హైకోర్టు ఆవరణలో వున్న ఫైర్ స్టేషన్, ఎక్స్ సర్వీస్ ఎంప్లాయిమెంటు ట్రాన్స్‌పోర్ట్ సొసైటీ, ట్రెయినింగ్ స్కూలు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు ఇక్కడనుంచి కదిలించే ఆలోచన విరమించుకోవలసిందే నన్నారు

హైకోర్టు ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేసే నిమిత్తం స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుబ్బారావుగారు యిక్కడ మరి రెండు రోజులు వుంటారు.

పాటియాలా విద్యార్థులపై పేము బెత్తాల ప్రయోగం

సీట్ల రిజర్వేషన్‌కు ప్రతికూలంగా ప్రదర్శనాలు జరుపగా

పాటియాలా, జూన్ 10—పాటియాలా మెడికల్ కాలేజీలో ప్రభుత్వం నామినేట్ చేయడానికి వీలుగా నాలుగు సీట్లను అట్టే పెట్టడానికి జరిగిన నిర్ణయానికి ప్రతికూలంగా ప్రదర్శనాలు చేసిన విద్యార్థులపై పోలీసులు పేము బెత్తాలు ప్రయోగించారు

ప్రధాననగరవీధులలో పూరేగింపు జరిపిన దాదాపు 500 మంది విద్యార్థులు చెదరిపోవడానికి నిరాకరించగా పోలీసులు బెత్తాలు ప్రయోగించారు.

విద్యార్థులు సెక్రటేరియట్ ఎదుట, ముఖ్యమంత్రి ఇంటి ఎదుట ప్రదర్శనాలు జరిపారు దాదాపు 30మంది విద్యార్థులు డిటెయిన్ చేయబడ్డారు నగరంలోని పుస్తకాలదుకాణదారులు విద్యార్థులను సమర్థిస్తూ తమ దుకాణాలు మూసివేశారు.

వచ్చే బుధవారం లండన్‌లో అంతర్జాతీయ గోధుమ పరిశీలక సంఘం సమావేశమై ఇటీవల కెనడా, అమెరికాలు గోధుమ ధరలు తగ్గించడంపై చర్చ జరిపేవరకు అమెరికా గోధుమ ధరను ఇంకా తగ్గించబోదని వాషింగ్టన్ వార్త

(1 వ పేజీ తరువాయి)

మిస్టర్ బెడెల్‌స్మిత్ సమాధానం చెబుతూ, లావోస్, కంబోడియా వియత్‌నామ్‌ల సర్వ స్వతంత్ర ప్రతిపత్తిని అమెరికా గుర్తించిందనీ అవి తమ స్వాతంత్ర్యాన్ని సుఖంగా అనుభవించడానికి అక్కడనుంచి వియత్‌మిన్ సైన్యాలు వైదొలగిపోవడం ఒక్కటే తరవాయి అనీ పేర్కొన్నాడు

తమ స్వతంత్ర ప్రతిపత్తిని గురించి ఎవరికైనా సందేహం వుంటే వారు ఒకసారి తమ దేశాలకువచ్చి అచ్చటి పరిస్థితిని స్వయంగా చూడవచ్చునని లావోస్, కంబోడియాల ప్రతినిధులు ఆహ్వానించారు

వియత్‌నామ్‌లో నిష్పాక్షికంగా ఎన్నికలు జరపబడాలని వియత్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్‌వాన్ డాంగ్ చేసిన సూచనకు జవాబు చెబుతూ వియత్‌నామ్ విదేశాంగమంత్రి మిస్టర్ గుయెన్ క్వాక్‌డిన్ ఎప్పుడైనా అంతర్జాతీయ సంఘ ఆధ్వర్యం క్రింద ఎన్నికలు జరపబడితే వియత్‌నామ్‌కు ఎట్టి అభ్యంతరం వుండబోదని తెలియజేశాడు ఇందుకు వియత్‌మిన్ ప్రతినిధి సమాధానం చెప్పలేదు



ఆంధ్ర ప్రభుత్వం స్థాపించగోరుతున్న పక్ష పత్రిక "రాష్ట్ర వాణి" ముఖ పత్రానికి ఆలోచించదగు ఒక నమూనా

ధాన్యం, బియ్యం అమ్మకాలపై పన్ను మినహాయింపు

ప్రభుత్వం వుత్తరువు

కర్నూలు, జూన్ 11—1954 ఏప్రిల్ 16 వ తేదీనుంచి మే 31 వ తేదీవరకు ప్రొక్యూర్‌మెంట్ ఏజెంట్లు తమ స్వంత ఖాతా నిలవను ప్రభుత్వానికి అమ్మిన ధాన్యం, బియ్యంపై అమ్మకం పన్ను మినహాయిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు ఈ ఉత్తరువు వర్తిస్తుంది

మిల్లు బట్టలు, నూలు రవాణా

ఆంధ్రరాష్ట్రంనుంచి మద్రాసు రాష్ట్రానికి మైసూరు రాష్ట్రంలోని హర్పనహళ్ళి హడగళ్ళి, కుడ్లిగి, హోస్పేట, సొండూరు, సిరిగుప్ప, బళ్ళారి తాలూకాలకు మిల్లు బట్టలు, నూలు రవాణా చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం అనుమతించింది.

కనీస వేతనాల నిబంధనలు

1948 లో పార్లమెంటు ఆమోదించిన కనీస వేతనాల చట్టం మేరకు అవసరమైన నికరమైన నిబంధనలను ఆంధ్ర ప్రభుత్వం తయారుచేసి నేటి గెజెట్‌లో ప్రకటించింది

ఆడిట్ ఫీజుల మినహాయింపు

అందరు గాని, అత్యధిక సంఖ్యాకులుగా గాని మత్స్య పారిశ్రామికులు సభ్యులుగా వున్న రిజిస్టర్డు సహకార సంఘాలకు ఆడిట్ ఫీజును మినహాయిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది ఈ మినహాయింపు 1953 జులై 1 వ తేదీతో ప్రారంభమై 1954 జూన్ 30 వ తేదీతో అంతమయ్యే సంవత్సరం లాభాలకు వర్తిస్తుంది

రాయదుర్గ తాలూకాలో 3648 ఎకరాల ప్రాంతం

రిజర్వు అడవిగా ఏర్పాటు చేయబడుతుందట

కర్నూలు, జూన్ 11—అనంతపురం జిల్లాలో రాయదుర్గ తాలూకాలోని సుమారు 3648 ఎకరాల ప్రాంతాన్ని రిజర్వుడు అడవిగా ఏర్పాటు చెయ్యాలని ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

ఆ నిర్ణయాన్ని అమలు పరచడానికి ధర్మవరం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను ఫారెస్టు సెటిల్‌మెంటు ఆఫీసర్‌గా ఆంధ్ర ప్రభుత్వం నియమించింది ఈ ఆఫీసర్ నిర్దేశింపబడిన ఆ ప్రాంతంలో ఏ వ్యక్తయినా తన హక్కులున్నట్టు తెలిపేపక్షంలో వాటిని గురించి విచారించి తగురీతిగా నిర్ణయిస్తారు ఇలా విచారణ జరిగే సమయంలో ప్రభుత్వం తరఫున అనంతపురం డివిజన్ జిల్లా ఫారెస్టు ఆఫీసర్ హాజరవుతారు

సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఉత్తరువులపై అనంతపురం జిల్లా కలెక్టరుకు అప్పీలు చేసుకునే అవకాశం ఇవ్వబడింది

ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు

కర్నూలు జూన్ 11— ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశంగారు జూన్ 15 వ తేదీని కర్నూలునుంచి బయలుదేరి బెంగుళూరు వెడతారు శ్రీ ప్రకాశంగారు అక్కడ 15 రోజుల పాటు వుంటారు

శ్రీ ప్రకాశంగారు బెంగుళూరులో కంటికి ఆపరేషన్ చేయించుకుంటారని తెలుస్తున్నది.

శ్రీ ప్రకాశంగారు బెంగుళూరులో వుండి చికిత్స చేయించుకొనడానికి తగు సౌకర్యాలు ఏర్పాటు చేయబడుచున్నాయి

జూన్ 8 వ తేదీ రాత్రి తూర్పు జర్మనీలో మాజీ విదేశాంగ మంత్రికి 15 సంవత్సరాల కఠిన శిక్ష విధించబడిందని ... మాజీ మంత్రులు ... బెర్లిన్ రేడియో ... న్నారు.

వేరుసెనగ ఎగుమతి

ఇంకా కోటా నిర్ణయించనందుకు కేంద్రంపై మంత్రి శ్రీ తిమ్మారెడ్డి విమర్శ

కర్నూలు, జూన్ 11—

దక్షిణ భారతంలో, ముఖ్యంగా ఆంధ్రదేశంలో గత నాలుగైదు నెలలుగా వేరుసెనగ ధరలు పడిపోయినందున ఏర్పడిన తీవ్రమైన ఆర్థిక పరిస్థితులను ఇండియా ప్రభుత్వం వాణిజ్య శాఖవారు గుర్తించకపోవడం చాలా విచారకరమని వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

"వేరుసెనగ నూనె ధర చాలా హెచ్చుగా కలదన్న అభిప్రాయంవున్నట్టు కనిపిస్తున్నది కాని గత రెండు మూడు సంవత్సరాల వేరుసెనగపప్పు ధరలు, నూనెధరలు పరిశీలించి చూస్తే, ధరలు చాలా పడిపోయినవని స్పష్టం కాగలదు" అని కూడా శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు.

1953-54 లో ఆంధ్ర దేశంలో వేరుసెనగకాయ 7,93,200 టన్నులు పప్పు ఆరున్నర లక్షల టన్నులు పండింది. వెంటనే ఎగుమతికి లక్ష టన్నుల వేరుసెనగ సిద్ధంగావుందని కూడా ఆయన వివరించారు ఆంధ్రరాష్ట్రంలోని వేరుసెనగ ఉత్పత్తిదారుల కష్టనష్టాలను సానుభూతితో పరిశీలించాలని, వెంటనే వేరుసెనగకు ఎగుమతి కోటాను ఇవ్వాలని కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబురావు దేశముఖ్, ఆర్థిక మంత్రి శ్రీ సి డి దేశముఖ్‌గార్లకు ఆంధ్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని కూడా అన్నారు

వేరుసెనగ ధరలు తగ్గడంవల్ల రైతులు నిరుత్సాహపడి, తక్కువ పంట పండించడంతో వచ్చే ఏడాదికి వేరుసెనగ నూనె కొరత ఏర్పడగల ప్రమాదం కూడా కలదని, ఈ విషయాలన్నింటిని కేంద్ర వాణిజ్య శాఖ వారు గుర్తించి వుండవలసినదని కూడా పేర్కొన్నారు ఈ ఏడాది పండించిన వేరుసెనగ చాలావరకు ఉత్పత్తిదారులవద్దనే వుందని, ఇంకా ఎగుమతికోటాను కేంద్రం నిర్ణయించక పోవడం "ఘోరమని" కూడా ఆంధ్ర వ్యవసాయ మంత్రి విమర్శించారు

మంత్రి ఇంకా ఇలా తెలిపారు.

"ఇతర నూనెల ధరల విషయంలో తగ్గింపును ప్రకటించిన ఇండియా ప్రభుత్వం వేరుసెనగనూనె విషయంలో కూడా కొంతచేయవలసివుంది లోగడ సంవత్సరాలలో వేరుసెనగ పండించబడిన ప్రాంతంతగినట్టు లెక్కలు చూపడు అంతేగాక దేశంలో వేరుసెనగ పంటలు అభివృద్ధి పొందుతున్నట్టు కూడా సాధారణ అంచనాలు చూపుతున్నాయి కాని, ధరలు ఏ పరిస్థితులవల్ల హెచ్చు తగ్గులు వుంటున్నవో అటు కేంద్రం గాని ఇటు రాష్ట్ర ప్రభుత్వాలుగాని పూర్తిగా పరిశీలించలేదు రాష్ట్రంనుంచి ఎగుమతి చేయదగిన వ్యాపార పంటల స్థితిగతుల గురించి ఉత్పత్తిదారులకు రాష్ట్ర వ్యవసాయ శాఖవారే తగు సంజాయిషీ చెప్పవలసివుంది వాణిజ్య పంటల ధరల గురించి యూనియన్ వాణిజ్యశాఖవారు బాగా తెలుసుకొనకపోవడం దురదృష్టం గత పంటకాలం తర్వాత వేరుసెనగ ధర బాగా పడిపోయింది ప్రస్తుతం వేరుసెనగ మణుగు నాలుగు రూపాయలు లేదా దానికంటె కొంచెం ఎక్కువగా వుంది కాని, పంటకుముందు వేరుసెనగ ధర మణుగు 10 రూపాయలదాకా వుంది ధరలు ఇంకా పడిపోతాయేమోననే భయంకూడా వుంది

"ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం తొందరగా తగుచర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నాను ఆంధ్రకు న్యాయమైన ఎగుమతి కోటాను నిర్ణయిస్తారని భావిస్తున్నాను ఈ నెల మూడవ వారంలో ఢిల్లీ వెళ్ళడానికి నిర్ణయించుకొన్నాను అప్పుడు ఎగుమతి కోటాలను వేరుసెనగకేకాక ఉల్లి, బెల్లం మిర్చివంటి ఇతర వాణిజ్యపంటల విషయంలో నిర్ణయించవలసిన అగత్యాన్ని గురించి యూనియన్ మంత్రులకు తెలియచేస్తాను ఆంధ్ర ప్రజల రాబడి ... స్థితిగతులు యూనియన్ వాణిజ్య రవాణాశాఖలపై ఆధారపడివున్నాయి"

"వ్యవసాయదారుల పరిస్థితులను సమగ్రంగా అర్థం చేసుకోకపోవడం వల్లనే ఈ చిక్కులు ఏర్పడ్డాయి ప్రభుత్వానికి సమాచారం తెలుపడానికి ఆధారాలుగా వున్న లెక్కలే అసంపూర్ణంగా కూడా వున్నాయి."

ఆత్మకూరు అధ్యక్ష, ఉపాధ్యక్షుల తొలగింపు

కర్నూలు, జూన్ 11— తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకాలోని ఆత్మకూరు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ సత్తి పెదవెంకటరెడ్డి, వైస్-ప్రెసిడెంటు, శ్రీ చిరాల సర్వారెడ్డిగార్లు తమ తమ పదవుల నుంచి తొలగింపబడినట్టు ఒక గెజెట్టు ప్రకటన తెలుపుతున్నది.

వారు బుద్ధిపూర్వకంగా తమ విధులను నిర్వర్తించడం లేదని, పంచాయతీ బోర్డు సొమ్మును దుర్వినియోగపరచారని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ ఆరోపించారు.

ఒంగోలు సెకండరీ ట్రెయినింగ్ స్కూలు

350 మంది విద్యార్థులు బాండు షరతులు పాటించలేదట

కర్నూలు, జూన్ 11—1940-42. 1946-48 సంవత్సరాలలో ఒంగోలు సెకండరీ ట్రెయినింగు పాఠశాలలో శిక్షణ పొందిన విద్యార్థులు 350 మందికి పైగా తమ శిక్షణ కాలంలో వ్రాసి యిచ్చిన బాండ్ల షరతులను నెరవేర్చలేదని నేటి గెజెట్‌లో ప్రకటించబడింది

ప్రస్తుతం వీరంతా ఎక్కడ వున్నదీ కూడా తెలియడం లేదట

ఇండియాకు వస్తు సహాయం

కొలంబో ప్రణాళిక పరంగా రానున్నదట

లండన్, జూన్ 10—ఇండియా పాకిస్తాన్, సింహళం, బర్మాలకు కొలంబో ప్రణాళిక ననుసరించి 2,00,000 పౌనుల విలువగల వస్తుసామగ్రి-పాఠ్యగ్రంథాలు మొదలుకొని ఇంజనీరింగ్ పరికరాలవరకు-పంపబడుతున్నవని బ్రిటిష్ కోశాంగశాఖ ప్రకటించింది

వెల్లూర్‌లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు 12,500 పౌనుల విలువగల సామగ్రి. భౌగోళిక పరిశోధక సంస్థకు 80 పౌనుల విలువగల గ్రంథాలు పూనాలోని నేవల్ కెమికల్ లేబరేటరీకి 10 000 పౌనుల విలువగల సామగ్రి చేరనున్నవట

మద్రాసు, జూన్ 12—మద్రాసు కార్పొరేషన్ స్పెషల్ ఇంజినీరు, సర్ త్యాగరాయ విద్యాసంస్థలఅధ్యక్షులు శ్రీ ఎమ్మి రామస్వామి శెట్టిగారి అకాల మరణమునకు సంతాపం ప్రకటించడానికి సర్ త్యాగరాయ కళాశాల ఆవరణలో శనివారం (12-6-54) నాడు సాయంకాలం 5-30 గంటలకు ఉత్తర మద్రాసు బహిరంగసభ జరుగును. మద్రాసు కార్పొరేషన్ మేయర్ శ్రీ ఆర్ మునుస్వామి పిళ్లైగారు అధ్యక్షత వహిస్తారు

వృత్తి కళాశాలలకు సెలక్షన్ కమిటీల నియామకం

కర్నూలు, జూన్ 11—ఆంధ్రరాష్ట్రంలోని ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలకు, వ్యవసాయ కళాశాలకు కింది సభ్యులతో సెలక్షన్‌కమిటీలను ప్రభుత్వంనియమించింది

ఇంజనీరింగ్ కాలేజీ సెలక్షన్ కమిటీలో కిందివారు సభ్యులు —ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి ఎస్ కృష్ణగారు (అధ్యక్షుడు), ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణఅయ్యర్, కాకినాడ ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ ఈ కమిటీకి ప్రొఫెసర్ దామోదరం (కాకినాడఇంజనీరింగ్ కాలేజి) కార్యదర్శిగా (సభ్యత్వం మాత్రం వహించరు) పనిచేస్తారు

మెడికల్ కాలేజీ సెలక్షన్ కమిటీలో కిందివారు సభ్యులుగా వుంటారు:—

డాక్టర్ వి ఎస్. కృష్ణగారు (అధ్యక్షుడు), మద్రాసు మాజీమంత్రి డాక్టర్ ఎమ్ వి కృష్ణారావుగారు, విశాఖపట్నంలోని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్.

వ్యవసాయ కళాశాల సెలక్షన్ కమిటీలో కిందివారు వుంటారు:—

పార్లమెంట్ సభ్యుడు శ్రీ బి రామచంద్రారెడ్డిగారు (అధ్యక్షుడు) మద్రాసు మాజీమంత్రి శ్రీ బిక్కిన వెంకటరత్నంగారు, బాపట్లలోని వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్.

ఈ వృత్తి కళాశాలలకు విద్యార్థుల సెలక్షన్ గత రెండు సంవత్సరాలలోను అవలంబించబడే సూత్రాల ప్రకారమే జరుగుతుంది

కాకినాడ, అనంతపురం రెండు ఇంజనీరింగ్ కాలేజీలలోను రెండు వందల మంది విద్యార్థులకు సీట్లు వుంటాయి వీటిలో కొన్ని యితర రాష్ట్రాలనుంచి వచ్చేవారికి కేటాయించబడతాయి విశాఖపట్నం,గుంటూరులలోనిమెడికల్ కాలేజీలలో మొత్తం 125 సీట్లు వున్నవి

గిండీ ఇంజినీరింగ్ కాలేజీలోని టెలి-కమ్యూనికేషన్స్ హైవేస్ కోర్సులలో ఆంధ్ర విద్యార్థులకు అయిదు సీట్లను కేటాయించాలని ఆంధ్రప్రభుత్వం మద్రాసు ప్రభుత్వాన్ని కోరినట్టుకూడా తెలియవచ్చింది.

చెన్నరాష్ట్రంలో జిల్లాబోర్డు ఎన్నికల పద్ధతి

మద్రాసు, జూన్ 9—జిల్లాబోర్డు సభ్యుల ఎన్నికకు సంబంధించిన నిబంధనావళిలోని 44 (1) నిబంధన ప్రకారం అన్ని జిల్లాబోర్డు సభ్యుల ఎన్నిక సందర్భంలో బ్యాలట్ కాగితంపై గుర్తుపెట్టే పద్ధతి అవలంబించబడడం ద్వారా ఓటింగ్ జరుపబడాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది.

వేతనాల చెల్లింపు నిబంధనల సవరణ

కర్నూలు, జూన్ 11—ఫ్యాక్టరీల చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆమోదంతో పనివారికి యజమానులు ఇచ్చిన అడ్వాన్సుల వసూలును కొన్ని అసాధారణ పరిస్థితులలో వాయిదా చేయడానికి అవకాశమిస్తూ వేతనాలు చెల్లింపు నిబంధనలను ఆంధ్ర ప్రభుత్వం సవరించింది

ఈ సవరణ 1952 ఏప్రిల్ 1 వ తేదీనుంచి అమలులోకి వచ్చినట్టు భావించబడుతుంది.

శ్రీ సంజీవరెడ్డి గారు

ఆంధ్రఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డిగారు జూన్ 14వ తేదీని కర్నూలు నుంచి బయలుదేరి చీరాల వెడతారు

జూన్ 15 వ తేదీని ఆయన తెనాలి సందర్శించిన తర్వాత జూన్ 16వ తేదీ నుంచి 18 వ తేదీ దాకా దుగ్గిరాల నియోజకవర్గంలో పర్యటించి తిరిగి జూన్ 19 వ తేదీని గుంటూరు మీదుగా కర్నూలు వస్తారు

జూన్ 8 వ తేదీన బెట్టియా (బీహార్)లో జరిగిన బీహార్ రాజకీయ మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ సింగ్ దెవ్ (ఎం ఎల్ సి) ప్రసంగిస్తూ, మన్‌భూం జిల్లాను పశ్చిమ బెంగాల్‌లో లీనంచేసే ప్రయత్నాన్ని ఆ జిల్లా ప్రజలు తీవ్రంగా ప్రతిఘటిస్తారని హెచ్చరించారు.

ఎ. ఐ. సి. సి. కి దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ లేఖ

మలాన్ ప్రభుత్వం నిలిపివేసిందట

న్యూఢిల్లీ, జూన్ 10—దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ 21 వ వార్షిక సమావేశానికి అభినందన సందేశం పంపవలసిందిగా కోరుతూ ఆ సంస్థ (దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్, ఎ ఐ సి సి. కార్యాలయానికి పంపిన లేఖను దక్షిణాఫ్రికా అధికారులు నిలిపివేశారు. జాతివివక్షణ విధానానికి విరుద్ధంగా తాము సాగిస్తున్న పోరాటాన్ని బలపరచవలసిందిగా కోరుతూ దాదాపు నెలరోజుల కిందట అది పంపినలేఖ, ఆ సమావేశం ముగిసిన పిమ్మటనే యిక్కడకు చేరింది

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్‌కు చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు మావ్ సే-టుంగ్ పంపిన సందేశంలో యిలా వున్నది:—

"దక్షిణాఫ్రికాలోని శ్వేతేతరులు జాతి వివక్షకు విరుద్ధంగా ప్రజాస్వామిక స్వత్వాల సాధనకై అవలంబిస్తున్న న్యాయమైన వైఖరిని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. భారతీయులను, శాంతి, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అభ్యుదయంమున్నగువాటికై పోరు సల్పుతున్న తక్కిన దక్షిణాఫ్రికా వాసులను ఏకం చెయ్యడంలో మీ సమావేశం జయప్రదం కాగలదని ఆశిస్తున్నాను"

ఈ సందేశాన్ని ఇక్కడి చైనీస్ రాయబారి కార్యాలయం వారు సర్క్యులేట్ చేశారు.

అమెరికా ఆర్థిక సహాయం

ఇండియా రాయబారి మెహతా ప్రశంస

న్యూయార్క్, జూన్ 10—ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశాలు ఇతర దేశాల మేలుకై నిర్వహించే ఉత్తమోత్తమ కార్యక్రమాలలో అమెరికా చతుస్సూత్ర ప్రణాళిక ఒకటని తాను విశ్వసిస్తున్నానని అమెరికాలో ఇండియా రాయబారి శ్రీ జి ఎల్. మెహతా మంగళవారంనాడు ఇక్కడ ఒక పత్రికా విలేకరితో జరిపిన గోష్ఠిలో పేర్కొన్నారు.

అమెరికా సాంకేతిక నిపుణులను పంపడం, ధనరూపంలో, వస్తురూపంలో సహాయం చేయడం అతిముఖ్యమైన సేవగా యెంచతగిందని ఆయన అన్నారు. అంతర్జాతీయ సహకార చరిత్రలో ఇది విశిష్ట ఘట్టం కాగలదని అన్నారు

అమెరికా ఆర్థిక, సాంకేతిక సహాయ కార్యక్రమం ఆసియా రాజ్యాలకు చాలా ప్రయోజనకరంగా వున్నదని కూడా ఆయన పేర్కొన్నారు

ఇండియాలో కమ్యూనిజంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, పంచవర్ష ప్రణాళిక ద్వారా ఆర్థిక, సాంఘికరంగాలలో సాధింపబడుతున్న అభివృద్ధి విద్రోహకర చర్యలను నిరోధిస్తున్నదని, సైనిక సన్నాహాల కంటె పటుతరంగా యిది వున్నదని వ్యాఖ్యానించారు.

ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇండియా తటస్థరాజ్యం కాదని, శాంతి స్థాపనకు పాటుపడేవారికి తోడ్పడడానికి ఇండియా సతతం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు

కాశ్మీర్‌లో భారత సైన్య కృషి

రాష్ట్ర మంత్రి జోహార్లు

శ్రీనగర్, జూన్ 10—కాశ్మీర్ రెవిన్యూ శాఖామంత్రి సైయద్ మీర్ కాసిం నేడు లేహ్‌లో జరిగిన కాశ్మీర్ జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, కాశ్మీర్ - జమ్ము- లదఖ్ కాశ్మీర్ రాష్ట్రంలో అభిన్న భాగాలని, ఈ మూడు భాగాలు సమానంగా అభివృద్ధి పొందినప్పుడే రాష్ట్రం యావత్తూ అభ్యుదయం పొందగలదని అన్నాడు.

రాష్ట్రీయ దురభిమానం, మత దురభిమానం రాష్ట్రాభివృద్ధికి శత్రువులవంటివని, వాటిని తల ఎత్తనివ్వరాదని అన్నాడు

ఆర్థిక శాఖామంత్రి పండిట్ డోగ్ర ప్రసంగిస్తూ, సంస్థానంలో భారత సైన్యం సేవను ప్రశంసించాడు.

జెనీవాలో జరిగిన ఒక ఒడంబడికచే ననుసరించి షాంగ్‌హై కమ్యూనిస్టు అధికారులు 'విసా'యిచ్చి పంపివేసిన ఐదుగురు బ్రిటిష్ పౌరులు, ఒక అమెరికను బ్రిటిష్ స్టీమర్ "పోయాంగ్"లో ఎనిమిదవ తేదీన హాంగ్ కాంగ్ చేరుకొన్నారు

ఆంధ్రప్రభ ప్రకటన

చిత్తూరుజిల్లా, పాకాలలో 12-6-54 నుండి శ్రీ వి ఎం ధర్మలింగం బదులు పాకాలలోని న్యూస్ ఏజంటు శ్రీ జే చంద్రభాన్ సింగ్ తన బాధ్యతమీద "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", 'ఆంధ్రప్రభ', ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక'లను అమ్ముటకు ఏజంటుగా నియమించబడెను

నెల్లూరుజిల్లా, కందుకూరులో 12-6-54 నుండి శ్రీ పి వరదయ్యకు బదులు, కందుకూరు, నందవారి వీధిలో న్యూస్ ఏజంటు, శ్రీ ఎస్ మార్కండేయశర్మ తన బాధ్యతమీద 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక" లను అమ్ముటకు ఏజంటుగా నియమించబడెను

మేనేజరు,

ఆంధ్రప్రభ, మద్రాసు-2.

"మొత్తం ప్రపంచంలోనే అమెరికాకు ప్రస్తుతం కమ్యూనిస్టు ప్రమాదం

—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 10—

దూరప్రాచ్యంలో మాత్రమేకాక మొత్తం ప్రపంచంలోనే కమ్యూనిస్టు ప్రమాదం ఎక్కువ అవుతున్నందువల్ల అమెరికా నిశ్చయంగా తీవ్రమైన పరిస్థితిని యెదుర్కొంటున్నదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ వక్కాణించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రమాదాన్ని కేవలం మిలిటరీ చర్యలద్వారా మాత్రమే యెదుర్కొనడం చాలదని వివరించారు.

"అమెరికాను ఈనాడు ఎదుర్కొంటున్న ప్రమాదాలతో పోల్చిచూస్తే, గతంలో యెదుర్కొన్న ప్రమాదాలు చాలా స్వల్పమైనవని నౌకాదళ చర్యల పర్యవేక్షణాధికారి అడ్మిరల్ రాబర్ట్ కార్నే యిటీవల చేసిన ప్రకటనలను గురించి ఏమైనా వ్యాఖ్యానిస్తారా" అని పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా ఆయన ఇలా అన్నారు:—

"సామ్యం తెచ్చేనిమిత్తం చరిత్రలోని పాత విషయాలను తవ్వడం మానెయ్యాలని నా ప్రయత్నం కాని, అమెరికా ఈనాడు నిశ్చయంగా తీవ్రమైన పరిస్థితినే యెదుర్కొంటున్నదాఅని మాత్రం ప్రశ్నిస్తే "అవును"అని సమాధానం చెప్పక తప్పదు

సోవియెట్ రాజ్యకూటంలోని దేశాలు సమైక్యంతో ఎక్కడ పడితే అక్కడ హఠాత్తుగా దాడి చెయ్యడానికి "సర్వసన్నద్ధమై వున్నందువల్లనే ఈ విషమ స్థితి యేర్పడింది ఈ ప్రమాదాన్ని ఎదుర్కోడానికి స్వతంత్రదేశాలు సైనికంగా పటిష్ఠములై వుండాలి. అవసరం వస్తే వెంటనే బయలుదేరి ప్రమాదాన్ని యెదుర్కోడానికి కేంద్ర ప్రాంతాలలో సర్వసన్నద్ధంగా సాయుధ బలాలు వుండాలి.

"కాని, కమ్యూనిస్టు ప్రమాదాన్ని యెదుర్కోడానికి సాయుధబలాలతో సిద్ధపడినంత మాత్రాన చాలదు, స్వతంత్ర దేశాలు విశ్వాసబలం కూడా పొంది మేధాశక్తితో వ్యవహరించాలి.

"కమ్యూనిజం అనేక మంది ప్రజలకు ఆకర్షణ కలిగించింది. అయితే కమ్యూనిస్టులు నిర్బంధంగా కాక బచ్చికంగానే ఈ ఆకర్షణ కలిగిస్తున్నారు. ఈ విషయాన్ని మనం ఎంత మాత్రం అలక్ష్యం చెయ్యకూడదు

"ఈ ప్రమాద తీవ్రతను గుర్తించ లేకపోతున్నందుకు ఆందోళన పడుతున్నాను. కమ్యూనిస్టుల దాడి ఎప్పుడూ విస్తృతంగా వుంటుందనేవిషయాన్ని ప్రతివ్యక్తీజ్ఞాపకముంచుకోవాలి. మనం సంతృప్తితో కాలం గడపడానికి ఎంతమాత్రం వీలులేదు.

అమెరికాలో పెక్కుమంది మేధావులు కమ్యూనిజాన్ని బలపర్చడం నాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఇది నాకు దుర్గ్రాహ్యంగా వున్నది. అటువంటి సిద్ధాంతం మానవ హృదయాన్ని ఎలా ఆకర్షిస్తుందో—ముఖ్యంగా సోవియెట్ యూనియన్‌లో అది అమలుపరచబడుతున్న తీరు చూసిన తర్వాత—నాకు తెలియడంలేదు

"ప్రతివ్యక్తి ఈ సమస్యను విశాల దృక్పథంతో చూస్తే, అమెరికాను నేడు యెదుర్కొంటున్న సమస్య ఎంత తీవ్రమైనదో అర్థమౌతుంది."

తన వైదేశిక నీతిపై వివరణ

వాషింగ్టన్, జూన్ 10—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ ఒకసభలో మాట్లాడుతూ, కమ్యూనిస్టులు ఉద్వేత్తుగా ప్రారంభించగల దాడిని యెదుర్కొని, నిర్జించే నిమిత్తం పాటవం సంపాదించడానికి, దాంతో పాటు ప్రపంచంలో దారిద్ర్యాన్ని, వ్యాధులను, అజ్ఞానాన్ని నిర్మూలించడంలో తోడ్పడడానికి కూడా తనవైదేశికనీతి ఉద్దిష్టమయిందని పేర్కొన్నారు ఆయన యింకా యిలా అన్నారు

"విదేశాలకు సహాయం చేసే విషయంలోను, ఆంతరంగిక వ్యవహారాలలోను నేను రూపొందించిన విధానాలను కాంగ్రెస్ ప్రజలు కూడా సమర్థించాలని నా అభ్యర్థన

"దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తించడానికి ఈ విధానాలు ఉద్దేశించబడ్డాయి.

"నేటి ప్రపంచ పరిస్థితులనుబట్టి కట్టుదిట్టమైనరక్షణ కార్యక్రమం అవసరమౌతున్నది విమానబలాన్ని, అణ్వస్త్రాలనుకూడా ఈ సందర్భంలో దృష్టిలోకి తీసికోవాలి

"అయితే, దీర్ఘకాలిక ప్రయోజనాల నిమిత్తం మన వైదేశికనీతి, రక్షణ విధానం కూడ ప్రపంచ నిస్సైనీకరణకే ఉద్దిష్టం కావాలి ఆయుధభారంనుంచి మానవకోటికంతకు విముక్తి కల్పించాలి యాటం, హైడ్రోజన్ బాంబులవల్ల ఉత్పన్నమౌతున్న భీకర సమస్యలకు సమంజసమైన పరిష్కార మార్గాలను కనుగొనాలి"

పాకిస్తాన్ వాయువ్య రాష్ట్రం గవర్నర్ ఖ్వాజా షహబుద్దీన్ ఈజిప్టులోను, మేజర్ జనరల్ ఎస్ ఎమ్ రాజా ఇరాన్‌లోను పాకిస్తాన్ రాయబారులుగా నియమించబడినట్లు కరాచీ వార్త

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లోగడ ప్రకటించినట్లు జూన్ 25 న గాక జూన్ 21 వ తేదీనే రానున్నారని యూగోస్లావ్ న్యూస్ ఏజన్సీ టాంజుగ్ ప్రకటించింది.

లిబియాలో అమెరికాకు సైనిక స్థావరాలు

త్వరలో సంభాషణలు

బెన్‌గాజి, జూన్ 10—లిబియాలో అమెరికాకు సైనిక స్థావరాలు ఏర్పాటుచేసే విషయమై సంప్రతింపులు పూర్తిచేయడానికిగాను లిబియా ప్రధాని ముస్తాఫా బెన్‌హ్లిమ్ ఈ వారంలో వాషింగ్టన్‌కు బయలుదేరవచ్చునని తెలుస్తున్నది.

సూరత్‌లో నాగిన్‌దాస్ త్రిభువన్‌దాస్ అనే 52 సంవత్సరాల జూదగాడు జూన్ 8 వ తేదీన తనయింటిని సోదాచేయడానికి పోలీసు రాగా, రెండవ అంతస్తులోని తన యింటి నుంచి కిందికిదూకి మరణించాడు.

ఫ్రెంచి అసెంబ్లీకి లానియల్ హామీ

జెనీవా చర్చలు విఫలమైతే తీసుకోదగు చర్యలపై సంప్రతించగలమని

పారిస్, జూన్ 10—ఇండో-చైనా సమస్యపై ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో జరిగిన చర్చను ముగిస్తూ జెనీవా చర్చలు విఫలమైతే ఇండో-చైనాలో తిరిగి యుద్ధం కొనసాగించదగు పరిస్థితులను గురించి అసెంబ్లీతో సంప్రతించగలమని ప్రధాని ముష్యూర్ జోసెఫ్ లానియల్ హామీ ఇచ్చాడు

సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మొలటాఫ్ ప్రసంగంలో రాజీ పడే అభిలాష అంతగా కానరావడంలేదని, ఒడంబడిక అవకాశాలు తక్కువగా వున్నప్పటికీ ఫ్రాన్సు ఎంతమాత్రం అశ్రద్ధవహించక వాటిని పరిశీలిస్తూనే వుండగలదని ముష్యూర్ లానియల్ అన్నాడు

జెనీవాలో సమాలోచనలను సాగిస్తూనే యుద్ధ సన్నాహాలను చేసుకొనడానికై ప్రభుత్వానికి అవకాశమివ్వాలని ఆయన అన్నాడు

ఇదేసమయంలో జెనీవా సంభాషణలలో ఏర్పడ్డ నూతన పరిణామాలదృష్ట్యా ఇండో-చైనా పరిస్థితిని సమీక్షించడానికి ఫ్రెంచి ప్రభుత్వంలోని సీనియర్ మంత్రులు నేడు యిక్కడ సమావేశమౌతున్నారు.

ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ వుండే రాడికల్ పార్టీ నాయకుడు పియరీ మెండెస్-ఫ్రాన్స్‌తో ప్రధాని లానియల్ నేడు సమావేశం జరిపాడు. ఈ సమావేశం వివరాలు లభ్యం కాలేదు.

మిస్టర్ మెండెస్-ఫ్రాన్స్ నిన్నరాత్రి అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రసంగిస్తూ అమెరికా. ఫ్రాన్సులలోని సంఘటనల పరిణామం, విజయగర్వితులైన వియత్‌మిన్‌ల ఎత్తులు-ఇండో-చైనాలో విపత్కర విపరీతమైన పరిస్థితిని కల్పించినవనీ, అమెరికాతోగాని, వియత్‌మిన్‌లతోగాని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ ప్రత్యక్షంగా వ్యవహరించజాలదు గాన తన నిర్ణయాలను ప్రభుత్వంపైనే విధించవలసివుంటుందనీ అన్నాడు.

యుద్ధ విస్కరణగాక శాంతిస్థాపనే తన

(మిగతా 6-వ కాలంలో)

పర్ణజాతి వోటర్ల బిల్లు

దక్షిణాఫ్రికా పార్లమెంటులో తీవ్ర నిరసన

మూడింట రెండువంతుల మెజారిటీని మలాన్ ప్రభుత్వం తిరిగి సాధించ లేకపోవచ్చునట

కేప్‌టౌన్, జూన్ 10—

కేప్‌టౌన్ వర్ణ జాతుల వోటర్లకు విడిజాబితా ఏర్పాటు చేయడానికై ప్రధాని డాక్టర్ మలాన్ చేస్తున్న ప్రతిపాదనలకంటె గర్హ్యమైనవి, సిగ్గుమాలినవి తానెన్నడూ విననైనా వినలేదని నేడు దక్షిణాఫ్రికా సెనేట్, అసెంబ్లీల సమష్టి సభలో పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ జె. జి. యన్. స్ట్రాస్ ప్రకటించాడు.

కేప్‌టౌన్ వర్ణజాతులకు విడి ప్రాతినిధ్యమిచ్చే సమస్య మూడేండ్లుగా తెగకుండావున్న విషయం పాఠకులకు విదితమే. ఇట్టి ప్రాతినిధ్యంకోసం 1951 లో ప్రభుత్వం ఒకబిల్లు రూపొందించింది కాని అది శాసనసభలో 2/3 మెజారిటీతో ఆమోదించబడనందున చెల్లదని న్యాయస్థానాలు తీర్పు యిచ్చినవి. ఇప్పుడు ఆ బిల్లును సవరించడానికి ప్రభుత్వం పూనుకొన్నది.

ఈ సవరణ ఇప్పటి సమష్టి (రంగుజాతులకు, శ్వేతజాతీయులకు కలసివున్న) వోటర్ల జాబితాలోని రంగుజాతుల వోటర్లు తమ పేర్లను అందులోనే ఉంచడానికి కాని, వేరు చేయడానికి కాని అవకాశ మిస్తుంది. కొత్తగా వోటర్లయ్యే వర్ణజాతుల పేర్లు విధిగా విడిగా నమోదు చేయడం బిల్లు ముఖ్యలక్ష్యాలలో మరొకటి

ప్రధాని డాక్టర్ మలాన్ నేడు సెనేట్, అసెంబ్లీల సమష్టిసభలో మూడవసారి పరిశీలనకు ప్రతిపాదించాడు.

అటు పిమ్మట, పార్లమెంటులో ప్రతిపక్షం నాయకుడు మిస్టర్ స్ట్రాస్ ప్రభుత్వం సవరణ బిల్లుపై వ్యాఖ్యానిస్తూ దిఫా పద్ధతిపై వర్ణజాతులకు ప్రత్యేక ప్రాతినిధ్య మివ్వడానికిది ఉద్దేశించబడిందన్నాడు. తమ యునైటెడ్‌పార్టీ ఈ బిల్లును పూర్తిగా ప్రతిఘటిస్తుందని పునరుద్ఘాటించాడు.

పార్లమెంటులో శ్వేతజాతీయులకు, వర్ణజాతులవారికి ప్రత్యేక ప్రాతినిధ్య మివ్వడం ఉభయ జాతులకు శ్రేయస్కరం కాదని ఆయన నొక్కి వక్కాణించాడు.

లేబర్‌పార్టీ సభ్యులు, ఆఫ్రికన్ ప్రతినిధులు కూడా తామీ బిల్లును యింకా ప్రతిఘటిస్తూనే వున్నామని తెలియజేశారు. యునైటెడ్ పార్టీ నుంచి చీలిపోయిన వర్గం మటుకు ప్రభుత్వ బిల్లును బలపరుస్తామన్నది ఈ వర్గంలో ఆరుగురు సభ్యులు కలరు.

కావలసిన మెజారిటీ రాకపోవచ్చునట

సోమవారంనాడు తృతీయ పఠనం ప్రారంభం కాగలదని ప్రభుత్వవర్గాల ద్వారా తెలియవచ్చింది.

తృతీయ పఠనం సందర్భంలోనే సభ్యులలో ముగ్గురికి ఇద్దరు వంతున అంగీకరిస్తే తప్ప బిల్లు చట్టం కాజాలదు ఇట్టి మెజారిటీకి ప్రభుత్వానికి ఇంకా 15 వోట్లు అవసరమై వున్నవి. పైన పేర్కొన్న ఆరుగురు మలాన్‌ను బలపరచవచ్చు. అప్పటికీ తొమ్మిది తక్కువవుతాయి. ఇవి లభించవని పరిశీలకులు అంటున్నారు.

విద్యార్థుల విజ్ఞాపన

కేప్‌టౌన్ యూనివర్సిటీ విద్యార్థులు నేడు సభ జరిపి కొత్తగా నిర్మించనున్న వసతి భవనంలో అన్నిజాతులవారికి ప్రవేశ మివ్వవలసిందని కోరే తీర్మానాన్ని తిరిగి బలపరచారు.

రిపబ్లిక్ వ్యతిరేక పోస్టర్లు

డర్బన్, జూన్ 10—నేడు డర్బన్‌లో పెక్కుచోట్ల నేటాల్‌కు రిపబ్లిక్ వద్దనే పోస్టర్లు తిరిగి అంటించబడినవి. "బ్రిటిష్ బ్రదర్ హుడ్" అని తమకు తామే పేరుపెట్టుకున్న ఒక రహస్యసంస్థ ఇట్టి పని చేస్తున్నట్లు తెలుస్తున్నది.

"ఇండో-చైనా యుద్ధంలో జోక్యం ఫ్రాన్సుకు చేయూత కావచ్చు"

—ఐసెన్‌హోవర్ అభిప్రాయం

వాషింగ్టన్, జూన్ 10—ఇండో-చైనాలో ఫ్రెంచి బలాలు అతి విషమ పరిస్థితి నెదుర్కొంటున్నవని అయితే డియన్‌బియన్‌ఫూ దుర్గంవద్ద జరిగిన యుద్ధం నాటికంటె అవి యిప్పుడు రక్షణ సన్నాహాలను మరింత విశిష్టంగా చేసుకొని వున్నవనీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

ఇండో-చైనా యుద్ధంలో బయటి జోక్యం నిశ్చయంగా ఫ్రాన్సుకు సహాయకారం కావచ్చునని, అయితే తన మాటలకు ఎవరూ అపార్థం కల్పించరాదనీ, ఏ విధమైన అపోహలో పడరాదనీ ఆయన అన్నాడు.

తాను కేవలం సైనిక పరిస్థితుల దృష్ట్యానే చెబుతున్నాననీ, వియత్‌నమీస్ ప్రజల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొన లేకపోవడం వల్లకూడా ఫ్రెంచి ప్రభుత్వం చిక్కుపరిస్థితి నెదుర్కొంటున్నదని ఆయన అన్నాడు.

శత్రుబలాలు అకస్మాత్తుగా ముట్టడించగల పెక్కు స్థానాలను కాపాడుకోవలసి రావడం ఫ్రెంచి బలాలకు మిక్కిలి కష్టసాధ్యమైనదని, ఎప్పుడు, ఎక్కడ ముట్టడి జరిపేదీ నిర్ణయించుకోగల అనుకూల పరిస్థితి శత్రువుకు కలిగినదనీ ఆయన అన్నాడు.

డియన్‌బియన్‌ఫూ పతనంతో ఎర్రనది డెల్టాలో ఫ్రెంచి బలాలు కాపాడుకొనవలసిన ప్రాంతం చిన్నదైనందున ఆ బలాల కార్యభారం తక్కువగానే వున్నదనీ, డియన్‌బియన్‌ఫూలోవలె ఒకచోట చిక్కుపడ్డసేనల సహాయానికి అడవులగుండా సహాయాన్ని పంపవలసిన అవసరం తప్పడం ఫ్రెంచి బలాలకు మరొకమేలు అనీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా యిలా అన్నాడు:

"విదేశాలనుంచి అదనంగా సైనికసహాయం జరిగితే దీనిని వినియోగించుకొని ఫ్రెంచి బలాలు తమ పరిస్థితిని చక్కబరుచుకొనగలవు. అయితే ఇండో-చైనా సైనిక పరిస్థితిలో ఏర్పడ్డ కొత్త పరిణామాలనుగురించి ఒక అభిప్రాయానికిరాకుండా, ఆ సహాయాన్ని నేను సమకూర్చదలచుకొన్నానని అనలేదు. ఈ సంగతిని పత్రికావిలేకరులు గమనించాలి కేవలం సైనికపరిస్థితిదృష్ట్యానే నేను మాట్లాడుతున్నాను"

"ఇండో-చైనాలో పరిస్థితి దిగజారడం దృష్ట్యా అమెరికా మిలిటరీ బడ్జెట్ అంచనాలను సవరించే అవసరం ఏర్పడుతుందా" అని ప్రశ్నించగా ప్రస్తుతంలో అట్టి అవసరం ఏదీ లేదని ఆయన అన్నాడు.

ఇండో-చైనా విషయంలో అనుసరించవలసిన విధానాలను సైనికబలం సహాయంతో అమెరికా ఒంటరిగా సాధింపజాలదనే మిస్టర్ డల్లెస్ తానుకూడా స్పష్టంచేశామని, యిటువంటి చర్యకు అన్నివిధాల అనుకూలమైన పరిస్థితి ఏర్పడాలేకాని ఎక్కడో యుద్ధం చెయ్యడానికి పరుగెత్తడం నిష్ప్రయోజకమని ఆయన అన్నాడు.

జులై నెలలో కాంగ్రెస్‌సభ వాయిదా పడడానికి ముందు అత్యవసర పరిస్థితిలో తనకు తానై చర్య తీసుకొనడానికి అధికార మివ్వకుండా కాంగ్రెస్ సభ వాయిదా పడడానికి అంగీకరిస్తారా అని ప్రశ్నించగా అంత అత్యవసర చర్య తీసుకొనే పరిస్థితి ఏర్పడితే కాంగ్రెస్‌కు తాను ప్రతిపాదించగలనని కూడా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

డల్లెస్ ప్రకటన

అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ నిన్న రాత్రి ఓమాహాలో ప్రసంగిస్తూ ఇండో-చైనాలో ఏమి చేసినప్పటికీ అది నైతిక ధర్మాలకు అనుగుణంగానే వుండాలని, ఆ ధర్మాలు అమెరికన్ ప్రజలకు బాగా తెలిసినవే అని అన్నాడు.

శాంతికైనా, యుద్ధానికైనా ఆర్థిక పరిస్థితులె కారణం కాగలవనీ, యూరోపియన్ రాజ్యాలను ఆర్థికంగా సమన్వయపరచడానికి ముందుగా చర్యలను గైకొనకపోవడమే మార్షల్ ప్రణాళిక లోపాలలో ఒకటి అనీ మిస్టర్ డల్లెస్ అన్నాడు.

సీటిల్‌లో ప్రసంగిస్తూ ఇండో-చైనా విషయమై థాయిలెండ్ భద్రతా సంఘానికి చేసిన ఫిర్యాదును అమెరికా సమర్థించగలదని కూడా మిస్టర్ డల్లెస్ అన్నాడు

దక్షిణ రొడీషియాలో రైల్వే కార్మికసమ్మెదారుల బ్రిటిష్ నాయకుడు మిస్టర్ ఫ్రాన్సిస్ రాబర్ట్ జెయిలర్‌ను స్వదేశానికి పంపివేయాలనే ప్రభుత్వపు ఉత్తరువు సక్రమమైనదని సాలిస్‌బరీ హైకోర్టు తీర్పు యిచ్చినట్లు సాలిస్‌బరీ నుంచి జూన్ తొమ్మిదవ తేదీన వార్త వచ్చింది.

ఎలిజబెత్ రాణి జన్మదినోత్సవం

సోమర్సెట్ మాహాంకు పెద్దగా సత్కారం

లండన్, జూన్ 10—బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు తన జన్మదినోత్సవం సందర్భంగా బకింగ్‌హామ్ భవనం ముందు రాజసంప్రదాయం ప్రకారం సైనికవందనం స్వీకరించింది. విన్‌స్టన్ అనే హయారూఢయై, రాణి సైనిక విన్యాసాన్ని తిలకించింది.

ఆమె వెనుకగా మరొక గుర్రంపై ఎడిన్‌బరో డ్యూక్ అధిష్ఠుడై విన్యాసాన్ని వీక్షించాడు

అనేక వేలమంది ప్రజలు, ముఖ్యంగా పిల్లలు విన్యాసస్థలి చుట్టూ చేరి విన్యాసాన్ని తిలకించి, బ్రిటిష్ రాణిని అభినందించారు.

జన్మదినోత్సవం సందర్భంగా ప్రముఖులు బిరుదులతో సత్కరించబడినారు

జగత్ప్రసిద్ధ కథకుడు సోమర్సెట్ మాహాం "కంపానియన్స్ ఆఫ్ ఆనర్"గా చేర్చుకోబడినాడు. ఇది బిరుదు కాకపోయినప్పటికీ, చాలా గొప్ప రాజమన్ననగా పరిగణించబడుతున్నది

సుప్రసిద్ధ చరిత్రకారుడు డాక్టర్ ఆర్థర్ బ్రియాంట్‌కు నైట్ బిరుదం, "ఎవరెస్ట్ శిఖరారోహణను" పిల్చుగా తీసిన కెమెరామన్ టామ్ స్టోబర్ట్‌కు ఓ. బి. ఇ. (ఆఫీసర్ ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్) బిరుదం ఇవ్వబడినవి నరాల జబ్బుల నివారణలో ప్రపంచముఖ్యుడైన సర్ రసెల్ బ్రెయిన్ కూడా సత్కరించబడినాడు

జెనీవాలో ఉత్సవం

జెనీవా, జూన్ 10—ఇక్కడి కామన్‌వెల్త్ పౌరులు నేడు బ్రిటిష్‌రాణి జన్మదినోత్సవం జరిపారు. కామన్‌వెల్త్ కాన్సల్స్ జనరల్ జెనీవా మహాసభకు వచ్చిన పశ్చిమ రాజ్యాల ప్రతినిధులకు, బ్రిటిషర్‌లకు విందుచేశారు.

బ్రిటిష్ విదేశాంగ శాఖామంత్రి మిస్టర్ ఆంథొని ఈడెన్ ఈ సాయంకాలం కామన్‌వెల్త్ సభ్యులకు విందు చేయబోతున్నాడు.

పరమాణుశక్తి సమస్యలపై చర్చ

అంతర్జాతీయ సమావేశానికి ఇండియా ప్రతినిధుల పయనం

ఆర్బర్, (మిచిగాన్) జూన్ 10—పరమాణు శక్తికి సంబంధించిన ఇంజనీరింగ్ వ్యవహారాలపై చర్చకు జూన్ 20 వ తేదీన యిక్కడ జరగనున్న అంతర్జాతీయ సమావేశానికి ఇండియానుంచి ఏడుగురు పరమాణుశక్తి శాస్త్రజ్ఞులు హాజరు కానున్నారు

వీరు ఇండియా వైజ్ఞానిక పరిశోధనశాఖ కార్యదర్శిడాక్టర్ ఎస్ ఎస్ భట్నగర్, భారతీయ పరమాణు శక్తి పరిశోధక సంఘం సభ్యులు ఆరుగురు ఈ ఆరుగురు సభ్యుల పేర్లివి:—

డాక్టర్ బ్రహ్మప్రకాశ్, డాక్టర్ ఆర్ రామన్న, డాక్టర్ ఎస్ ఎస్. రావు, డాక్టర్ జగదీశ్ శంకర్, డాక్టర్ కె ఎస్. సింగ్, డాక్టర్ జి ఎస్. తెండూల్కర్.

డాక్టర్ తెండూల్కర్ టాటా రీసర్చి ఇన్‌స్టిట్యూట్ తరపున యురేనియంపై ఒక పరిశోధనపత్రం సమర్పిస్తారు

ఈ సమావేశంలో పాల్గొనగల యితర దేశాలివి.—ఆస్ట్రేలియా, అర్జెంటీనా, బెల్జియం, బ్రెజిల్ కెనడా, ఇంగ్లండ్, ఫ్రాన్స్, ఇటలీ, మెక్సికో, నెదర్లెండ్స్, నార్వే, స్వీడన్, స్పెయిన్, స్విట్జర్లెండ్

సూయజ్ పేచీలో ఇండియా జోక్యం

తమకేమీ తెలియదని బ్రిటన్ ప్రకటన

లండన్, జూన్ 9—సూయజ్ మండలం భాషపై బ్రిటన్ ఈజిప్టుల మధ్య కొనసాగుతున్న వివాద పరిష్కారానికి ఇండియా ప్రతిపాదనలు చేసిన వైనం తమకు తెలియదని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి నేడు అన్నాడు

ఈ ప్రతిపాదనల సంగతి తమకు తెలియదని ఢిల్లీలోని అధికార వర్గాల వారు కూడా అన్నారు.

"భారతీయులను లంక పౌరులుగా గుర్తించాలి"

ఒత్తిడిద్వారా ఇండియా పౌరసత్వ మిప్పించ గోరితే ఫలితం వుండదని శ్రీ దేశాయ్ హెచ్చరిక

కొలంబో, జూన్ 10—

సింహళ ప్రభుత్వం వాస్తవ పరిస్థితులను ఎదుర్కొని, ప్రస్తుతం ఏ పౌరసత్వంలేని భారతీయులను సింహళ పౌరులుగా గుర్తించడమే ఇండో-సిలన్ సమస్యా పరిష్కారానికి ఏకైక మార్గమని నిన్న ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన సింహళంలో ఇండియా హైకమిషనర్ శ్రీ సి. సి. దేశాయ్ వక్కాణించాడు.

ఇండో-సిలన్ ఒడంబడిక అమలుకు లంక ప్రభుత్వం తలపెట్టిన శాసనాన్ని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు, ఇండియా ప్రభుత్వానికి వివరించినానని శ్రీ దేశాయ్ తెలియజేశాడు ఇండియా వైఖరి యథాతథంగానేవున్నదని వెల్లడించాడు

బైటి ఒత్తిడివల్లకాని ఉద్యోగాలు రేషన్‌లు పోతవనేభీతి కొద్దికాని భారతీయ పౌరసత్వం కోరేవారికి అది యివ్వబడదని, స్వచ్ఛందంగా కోరేవారికి మాత్రమే భారతీయ పౌరసత్వం మంజూరు చేయబడుతుందని ఆయన వివరం చేశాడు.

లంకలో అభివృద్ధి ప్రణాళికలు

అమలుకు ప్రభుత్వంచే ఋణ సేకరణ

కొలంబో, జూన్ 10—సింహళప్రభుత్వం ప్రజలనుంచి 70 లక్షల రూపాయల ఋణం సేకరించదలచినట్లు సెంట్రల్ బ్యాంకి ప్రకటించింది.

ఈ సంవత్సరం బడ్జెట్‌లో రాగల లోటును భర్తీ చెయ్యడానికి, జాతీయ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఈ మొత్తం సరిపెట్టబడగలదని భావించబడుతున్నది బడ్జెటు వచ్చే నెలలో పార్లమెంటులో ప్రతిపాదించబడుతుంది

ఏడాదికి నూటికి రు 3-4-0 వడ్డీ వంతున పదేండ్లకు తిరిగి ఇచ్చే పద్ధతిపై ఋణాలు సేకరించబడుతవట ఒక్కొక్కరు యివ్వగల కనీస ఋణం మొత్తం 100 రూపాయలకు నిర్ణయించబడింది

లంకలో కురిసిన వర్షంలో కూడా రేడియో ధార్మిక శక్తి?

కొలంబో, జూన్ 10-గత మే చివరివారంలో సింహళం దక్షిణ భాగంలోని గాలెలో పడినవర్షంలో రేడియో ధార్మిక శక్తివున్నదేమో విచారించవలసిందని సింహళ ప్రభుత్వాన్ని కోరుతూ గాలె మునిసిపల్ కౌన్సిల్ నిన్న ఒక తీర్మానం చేసింది

కలకత్తాలో కూడా సరిగా అదే రోజులలో, వేళలలో రేడియో ధార్మిక శక్తితో కూడిన వర్షం పడినందున గాలెపై పడిన వర్షంలో కూడా రేడియో ధార్మిక శక్తి వున్నట్లు ఒక సభ్యుడు అనుమానించినాడట

గాలెలో మే చివరివారంలో పడినంత వర్షం 50 ఏళ్ళలో ఎన్నడూ కురవలేదట వరదలవల్ల 400 యిళ్లు విధ్వంసమైనవట.

గాజాకు స్వపరిపాలన

త్వరలో ఇవ్వనున్నట్లు ఈజిప్షియన్ మంత్రి ప్రకటన

కెయిరో, జూన్ 10—ఈజిప్టు-ఇస్రాయెల్ సరిహద్దులోగల గాజాకు త్వరలో స్వపరిపాలనాధికారం యివ్వబడుతుందని ఈజిప్షియన్ యుద్ధ మంత్రి లెఫ్టినెంట్ కర్నల్ హుస్సేన్ ఎల్ షెఫే నేడు ప్రకటించాడు.

ఈజిప్షియన్ విప్లవ వార్షికోత్సవంనాడు—జులై 23 వ తేదీన అధికార ప్రకటన వెలువడ గలదట

1947 లో పాలస్తీనాను మిత్రరాజ్యసమితి విభజించినప్పుడు గాజాను అరబ్ ప్రాంతంగా నిర్ణయించింది. 1948 లో గాజాను అరబ్ రక్షణలోనే వుంచడంకోసం ఈజిప్టు ఆక్రమించింది గత జనవరిలో ఈజిప్టు ప్రెసిడెంట్ నజీబ్ గాజా పరిపాలనలో సంస్కరణలు అమలు పరచాడు

గాజా సరిహద్దున ఈజిప్షియన్‌లకు, ఇస్రాయీలీలకు చాలాసార్లు సంఘర్షణలు జరిగినవి.

లండన్‌లో భారతీయ చిత్రకళా ప్రదర్శనం

లండన్, జూన్ 8—బెల్జియం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ స్కూలులో లలిత కళాశాఖాధినేత శ్రీ కె సి ఎస్ పణిక్కర్ రచించిన వర్ణచిత్రాలు, రేఖా చిత్రాలు నిన్న సాయంకాలం ఇక్కడ ప్రదర్శించ బడినవి. ఇండియా హైకమిషన్ ఆర్ట్స్ అండ్ కల్చర్ కౌన్సిల్ వారు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనంలో పణిక్కర్ రచించిన 38 చిత్రాలు కలవు.

చిత్రకళా సంస్థలను పరిశీలించడ నిమిత్తం ఆయన పాశ్చాత్య దేశాలలో పర్యటిస్తున్నాడు

ఇండియా యువ వ్యంగ్య చిత్రకారుడు మిస్టర్ ఏ ఎమ్ ఆబహం రచించిన వ్యంగ్య చిత్రాలు మరొకచోట ప్రదర్శించబడినవి ప్రసిద్ధ వ్యంగ్య చిత్రకారుడు మిస్టర్ డేవిడ్ లాంగ్టన్ ఈ చిత్రప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశాడు

కెనడాలో తేయాకు అమ్మకం వృద్ధి చెయ్యడానికై కృషిచేయగల 'కెనడా టీ కౌన్సిల్'కు టొరాంటోలో జూన్ 17 వ తేదీన ప్రారంభోత్సవం జరుపబడుతుంది. కౌన్సిల్‌కు లంక, ఇండియా తేయాకు ఉత్పత్తి దారులు తోడ్పడగలరని కొలంబో వార్త.

కీన్యా శాసనసభ

యూరోపియన్ సభ్యులకు కొత్త సంఘం

నైరోబీ, జూన్ 9—కీన్యా లెజిస్లేచర్‌లోని ఎలెక్టెడ్ (ఎన్నిక కాబడిన) యూరోపియన్ సభ్యులు యూరోపియనుల హక్కుల రక్షణకు సమైక్యంగా పాటుపడే నిమిత్తం కొత్తగా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోడానికి, ఇప్పటి 'యూరోపియన్ ఎలెక్టెడ్ మెంబర్స్ ఆర్గనైజేషన్'ను రద్దుచేయడానికి నిర్ణయించారు.

లిటిల్టన్ ప్రణాళికతో సహా ఇతర విషయాలపై కూడా స్వతంత్ర విధానం అవలంబించడానికి సభ్యులకు స్వేచ్ఛ యివ్వబడుతుందట. కర్నల్ ఇ ఎస్. గ్రోగన్ మటుకు కొత్త సంఘంలో చేరలేదు.

జార్జిటౌన్, జూన్ 9—ప్రభుత్వానికి వ్యతిరేకమైన పుస్తకాలు మున్నగునవి పొంది వున్నారనే ఆరోపణపై పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకులకు, మరికొందరికి పోలీసులు సమన్లు జారీచేశారు వీరు జూన్ 18 వ తేదీన మేజిస్ట్రేటు కోర్టులో హాజరు కావలసివుంటుంది.

సమన్లు జారీచేయబడిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ ప్రముఖులలో క్రిందివారు కలరు:

పార్టీ ప్రధాన కార్యదర్శిని మిసెస్ జేనెట్ జగన్, మాజీ మంత్రులు డాక్టర్ జె పి లక్ష్మణసింగ్, మిస్టర్ అష్టన్ ఛౌక్.

(4 వ కాలం తరువాయి)

ప్రధాన లక్ష్యమని ఫ్రాన్సు స్పష్టీకరించడమే కాక, అట్లాంటిక్ ఒడంబడికపరంగా నిర్ణయించుకొన్న యుద్ధతంత్రం మార్పు అవసరమని కూడా తన మిత్రరాజ్యాలకు ఫ్రాన్సు సూచించాలనీ ఆయన అన్నాడు.

ఇదివరలో నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడుగా పని చేసిన రాడికల్ పార్టీ నాయకుడు ముష్యూర్ ఎడువార్డు హెరియట్ చాల రోజులనుంచి అస్వస్థతగా వుంటున్నందున పెక్కుమాసాలకు పిమ్మట తిరిగి నేడు హాజరైనాడు. ఆయన రాగానే సభ్యులు గౌరవ సూచనగా లేచి నిలబడి హర్షధ్వానాలు చేశారు.

వియత్‌మిన్ సైన్యం యిప్పుడు ఆధునికమైన పద్ధతులలో సన్నద్ధమైవున్నదని, త్వరలోనే యూరప్‌లోని అత్యుత్తమ సైన్యాలతో పోల్చదగు ప్రమాణాల నందుకొనగలదని డీగోల్ పార్టీ సభ్యుడు జనరల్ పియర్ కోనిగ్ అన్నాడు. జనరల్ నివారె అత్యంత సమర్థుడనీ, ఇండో-చైనా విషయంలో ఎవరో ఒకరుగాక పెక్కుమంది మంత్రులు జోక్యం కలిగించుకొంటున్నారని కూడా ఆయన అన్నాడు ఫ్రాన్సుకు యిప్పుడు సమర్థుడైన నాయకుడు అవసరమన్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వంపైన, బిదో విధానంపైన తమకు విశ్వాసంలేదని, తాము డీగోల్‌పార్టీలోని కొందరు మిత్రులతో సహా ప్రభుత్వానికి వ్యతిరేకంగానే వోటుచేస్తామని మరొక డీగోల్‌పార్టీ సభ్యుడు ముష్యూర్ జాక్సిస్ గోసెల్లి అన్నాడు.

అనికాలు గల కాలికి
కార్‌నోసాల్
అత్యద్భుత నివారిణి
1 మందుపూయుటకు పూర్వం వున్న పాదములు
2, అదే పాదాలు కార్‌నోసాల్ ఉపయోగించిన పిమ్మట కలిగిన సుగుణము వల్ల,
1 1/4 ఔన్సు బుడ్డి రు 1-14-0, వి పి చార్జి ప్రత్యేకం. 2
వ్యాపార నిబంధనలకు రిసర్చి రెమెడీస్- కొచ్చిన్-2. మద్రాసుకు సప్లయిదార్లు
అమర్‌చంద్ శోభాచంద్ 95, నైనియప్ప నాయకన్‌వీధి, మద్రాసు 3.

మీ ఇండ్లను, ఆస్పత్రులను, ఫ్యాక్టరీలను, గిడ్డంగులను, కాలనీలను, షాంపేషన్లను పైరులను, పొలాలను కాపాడేందుకు
"ఆంటిసెక్ట్" క్రిమిసంహారిణి వాడండి.
1 పౌ. 2 పౌ. డబ్బాలలో 15% డిడిటి తో అమ్మబడును.
వివిధ శాతములలో భారీగా గూడ దొరకును. ప్రతి చోట అమ్మబడును.
ఐ. ఎఫ్ అండ్ ఐ. సి.
19 బ్యాంక్‌వీధి, పోర్టు, బొంబాయి.
డిపోలు. తంజావూరు, పాలకొల్లు (ప. గో. జిల్లా)
పైరులు ఎక్కువ ఫలసాయం యిచ్చేందుకు మా "లయన్ బ్రాండ్" పూర్తి ఎరువు, పశువులు ఎక్కువ పాలు ఇచ్చేందుకు "న్యూట్రోమిన్" (సమపాళ్ళ పశువుల ఆహారం) గూడ వాడండి డిస్ట్రిబ్యూటర్లు, స్టాకిస్టులుకావలెను జాబులు ఇంగ్లీషులో వ్రాయాలి.

ఆంధ్రదేశంలో అన్ని ప్రాంతాల యందును సేల్సు డిపోలు గలవు.

శ్రేష్ఠమైనది—గ్యారంటీ గలది
రోజా పుష్పం
మార్కు
అగ్గిపెట్టెలనే
కొనండి.
తయారు చేయువారు:
1. పోప్ ది కింగ్ మాచ్ ఫ్యాక్టరి, కోయిల్‌పట్టి.
2. ది ఈస్టు ఇండియా మాచ్ ఫ్యాక్టరీ, కోయిల్ పట్టి.



నిపుణుల ఎన్నిక...
"ఆర్. ఇ." 125 సి. సి.
నుండి
"మీటర్" 692 సి. సి.
వరకు వివిధ మోడల్సులో దొరకును
రాయల్ ఎన్‌ఫీల్డు
ఎన్‌ఫీల్డు సైకిల్ కంపెనీ లిమిటెడ్., రెడిచ్, ఇంగ్లండ్.
ఇండియాకు సోల్ రిప్రజెంటెటివులు: హేల్సు బ్రదర్సు (ఇండియా) లిమిటెడ్.
కే. లేఖరాజ్ బిల్డింగ్, కార్నక్ బ్రిడ్జి, బొంబాయి-3.
దిగువచోట్ల కొత్త మోడలు చూడండి.
డీలర్లు: మద్రాస్ మోటార్సు లిమిటెడ్, 38-సి, మౌంట్‌రోడ్, మద్రాసు-2
MEDIAAD RE-1A

GOOD NEWS!
SQUAREWORD D-28
HAND DELIVERY BOXES
are now situated as shown below

MADRAS
Squareword Offices, Express Estates, Mount Road.
N. G. Raju Bros., 8|12, Thyagaraya Road T Nagar
Hardayal, 45, Rattan Bazar
My Coffee Bar, 1|11B, Mount Road
P S. Rajan, News Mart, 52, Mannady Street
R S Vasan, 10, Singarachari Street, Triplicane
Triplex, 1|B, Hunters Road, Vepery
G C V Naidu, 89, Mannady Street.
Abdullah Cutlery Stores, Room No 4, Y M C A. Buildings, Esplanade
Chakravarthy Bros., 35, Main Road, Perambur
K S Syed, Star News Agency, Broadway.
Kasim News Agency, 5, Mannady Harbour Area
K Sankaran Nair, 96, M. S Koil Street, Royapuram.

BOMBAY
Sunday Standard Offices, Sassoon Dock Colaba
Sunday Standard Offices, 1st Floor, Bharat House, Apollo Street, Fort.
Psycho Press, Podar Chambers, 15 Store Lane, Parsi Bazar St. Fort, Bombay.
Rajaram Paper Stall, Dhobi Talao
Current Book Stall, Opp Palace Talkies, Byculla
B P. Dhuri, Newspaper Agent, Shivaji Park, Dadar

DELHI
Indian Express Offices, Mori Gate.
New Book Depot, Connaught Place.
Janta News Agency, Arya Samaj Road, Karol Bagh

BANGALORE
Express Newspapers Ltd, 7, Kempe Gowda Road, (opposite Asiatic Building).

CALCUTTA
Makhu Ram & Co, 81, Harrison Road.

COIMBATORE
Express Newspapers Ltd, No 12|17, Variety Hall Rd

HYDERABAD
Express Newspapers Ltd, 68, Kingsway, Secunderabad

MADURAI
Express Newspapers Ltd, 165, West Masi St.

SALEM
Express Newspapers Ltd, Town Railway Station Rd

TRICHINOPOLY
T S Rangachari, Agent, Indian Express, No 6, China Bazaar Road, Teppakkulam

TRIVANDRUM
Bhaskar's Book Shop, Opposite G P O.

VIJAYAWADA
Express Newspapers Ltd, Gandhinagar

Extra Entry Forms (Free) and Cash Entry Receipts available at all the above addresses

Hand Delivery Boxes will be closed at 4 pm on Saturday, June 12

Closing Date for posted entries (including posted entries from Madras) is 6 pm, on Saturday, June 12 Posted entries should be addressed to Squareword D-28, Express Estates, Madras-2

తెలంగాణా రాష్ట్రంకోసం కాంగ్రెస్ తీర్మానం

వివిధపక్షాల ఖండన, మండనలు

హైదరాబాద్, జూన్ 10—రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొల్పాలని హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ తెలంగాణా ప్రతినిధులు చేసిన తీర్మానం పెక్కు సంస్థలు, పలువురు నాయకుల ఖండన, మండనలకు గురిఅయింది

ప్రజా-సోషలిస్టు పక్షం శాసనసభలో వున్న ముల్కీ సంఘ్‌కు అనుబంధంగా వున్న పెక్కు కార్మికసంస్థల కార్యవర్గం రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొనాలనే తీర్మానాన్ని సమర్థించింది. తెలంగాణా, మరాఠ్వాడా, కర్నాటకలలోని తెలుగు ప్రాంతాలు, చాందా జిల్లా కలిపి ప్రత్యేక తెలంగాణారాష్ట్రం నెలకొల్పాలని తీర్మానించింది

హైదరాబాద్ బట్టల వ్యాపారస్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణగారు ఫజల్ అలీ కమిషన్‌కు అందజేసిన మెమోరాండంలో విశాలాంధ్ర నిర్మాణాన్ని సమర్థించారు హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలు విశాలాంధ్రకు రాజధాని కావాలని, ఆంధ్రలోని అభివృద్ధి చెందిన ప్రాంతాలవారు వెనుకబడిన తెలంగాణాను వుపేక్షిస్తారనే అనుమానం నిరాధారమని, ఆంధ్ర రాష్ట్రంలోను కొన్ని ప్రాంతాలు మాత్రమే ముందంజ వేశాయిగాని, తక్కిన ప్రాంతాలు తెలంగాణా లాగా వెనుకబడే వున్నాయని, విశాలాంధ్రలో భాగం కావడం తెలంగాణాకే ఆర్థికంగా ప్రయోజనకరమని, విశాలాంధ్రలో వాణిజ్య వ్యాపారాలకు బాల ప్రోత్సాహం వుండగలదని అన్నారు

ప్రముఖ వైద్యుడు, విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ కె రంగాచార్యులుగారు తెలుగు ప్రాంతాల భవిష్యత్తును నిర్ణయించడం కోసం తెలుగు ప్రాంతాల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని అభ్యర్థించారు.

శ్రీ పుల్లారెడ్డిగారి వివరణ

విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీ పాగ పుల్లారెడ్డి (ఎం. ఎల్. ఎ)గారు నేడు చేసిన ప్రకటనలో ఇలా వివరించారు

"రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొనాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు కాంగ్రెస్ ప్రతినిధుల సభలో ప్రతిపాదించిన తీర్మానంలో రెండు రాష్ట్రాల జనాభాను, విస్తీర్ణాన్ని గురించి స్పష్టపరచలేదు కాని, ఈ తీర్మానాన్ని సమర్థించిన కొందరు మాత్రం రాయలసీమ, నిజామాబాద్ మెదక్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు ఒక రాష్ట్రంగాను, సర్కార్ జిల్లాలు, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలు మరొక రాష్ట్రంగాను నెలకొల్పాలని ఇష్టాగోష్ఠిలో సూచించారు అంటే ఈ ప్రతిపాదన తెలంగాణాను మాత్రమే కాక, ఇప్పటి ఆంధ్రరాష్ట్రాన్ని కూడా చీల్చాలని కోరుతున్న దన్న మాట."

రాష్ట్రీ భూదానయజ్ఞ సమితి కన్వీనర్ శ్రీ [illegible] కేశవరావుగారు నేడు చేసిన ప్రకటనలో తెలంగాణాను ముక్కలు చేయడం [illegible] తెలుగు ప్రాంతాల కన్నిటికీ ఒకే రాష్ట్రం వుండాలని ఆయన వివరించారు

కమ్యూనిస్టు ఎం. పి. ల అభిమతం

"రెండు తెలుగు రాష్ట్రాలుండాలని హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ తెలంగాణా ప్రతినిధులు తీర్మానించడంలో ఉద్దేశం హైదరాబాద్ రాష్ట్ర విచ్ఛిత్తిని విరోధించి, విశాలాంధ్ర, ఐక్య కర్ణాటక, సంయుక్త మహారాష్ట్రాలు నెలకొనకుండా చేయడమేనని తెలంగాణా ఆంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి (ఎం. పి.), కార్యదర్శి శ్రీ రావి నారాయణరెడ్డి (ఎం. పి) గార్లు నేడు విమర్శించారు

విశాలాంధ్ర ప్రజోద్యమానికి కాంగ్రెస్ వారు భయపడుతున్నారని, యావదాంధ్ర కర్షక శ్రామిక వర్గ ఐక్యానికి బెదిరిపోతున్నారని వారు అన్నారు. వారిద్దరు ఇంకా ఇలా అన్నారు:—

"ఈ నిర్ణయం కాంగ్రెస్‌వారిలో అభ్యుదయ సంకుచిత భావాలను ప్రతిబింబించదు. విశాలాంధ్రలో సర్కారువారు పెత్తనం చెలాయిస్తారనే అనుమానం తెలుగువారిలో విద్వేష బీజాలు నాటడంకోసం కల్పించబడింది. విశాలాంధ్రలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధివల్ల ప్రత్యేకశ్రద్ధ చూపేట్టు చేయడం ప్రజాస్వామిక ఉద్యమం లక్ష్యం. తెలంగాణా కాంగ్రెస్‌వారు రాష్ట్ర విచ్ఛిత్తి సాధనకు, సంపూర్ణ భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణానికి తమ బలాన్ని కూడాగట్టుకుని "ఆంధ్రప్రజల వైక్యానికి ప్రతికూలంగా జరిగే కుట్రకు" తగిన జవాబు చెప్పాలని కోరుతున్నాము"

విశాలాంధ్ర ఆవశ్యకత

శ్రీ అనంతశయనం అయ్యంగార్ స్పష్టీకరణ

తిరుపతి, జూన్ 9—నిన్న తిరుపతి పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో లోక్‌సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఉపన్యసిస్తూ, ఆంధ్రరాష్ట్రంలో శాంతి ఏర్పడాలంటే అందుకు విశాలాంధ్ర స్థాపన ఒక్కటే మార్గమని వక్కాణించారు. తెలుగు మాట్లాడే వారికి రెండు రాష్ట్రాలు వుండడం శ్రేయస్కరం కాదనికూడా ఆయన హెచ్చరించారు.

సభకు స్థానిక శాసనసభ్యులు శ్రీ కె. ఆదికేశవులు నాయుడుగారు అధ్యక్షత వహించారు

శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇలా చెప్పారు —

"జనాభా హెచ్చుగావున్న రాష్ట్రానికే హెచ్చు బలముఏర్పడుతున్నది అందుచేత విశాలాంధ్ర ఏర్పడితే ఆంధ్ర రాష్ట్రానికి బలముబడి ఎక్కువగా వుంటుంది ప్రస్తుతం మనకు బలముబడి అంతగాలేదని చెప్పవచ్చు హైదరాబాద్‌లోని మనవారికి కొంత భయం కలిగింది గత సంవత్సరం నేను హైదరాబాద్‌లో పర్యటన చేసినప్పుడు కొత్తగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకావడంవల్ల విశాలాంధ్ర స్థాపనపట్ల తెలుగు మాట్లాడేవారిలో ఉత్సాహం కనబడింది. కాని, ఈ సంవత్సరం వారిలో ఉత్సాహం అంత కనపడలేదు మన అసెంబ్లీలోని సభ్యులు కొంతకాలానికి అభిప్రాయాలను మార్చుకుంటూ వున్నారు ఇట్టి పరిస్థితిని చూచి, ఆ ప్రాంతంలోని మనవారు సందేహపడుతున్నారు. హైదరాబాద్‌లోని తెలుగుజిల్లాలను చేర్చి ఒక్క రాష్ట్రంగా ఏర్పాటుచెయ్యాలని కొందరి అభిప్రాయం. అట్టి అభిప్రాయం గల కొందరితో నేను మాట్లాడాను రాయలసీమ జిల్లాలు, హైదరాబాద్‌లోని తెలుగు మాట్లాడే జిల్లాలు ఏలిమిడి కలిసినచో సర్కారు జిల్లాలవారు ఏమిచేయరని చెప్పాను.

"తెలంగాణా జిల్లాలు అన్ని విధాల రాయలసీమ జిల్లాలవలెనే వున్నవన్నాను కొందరు మనతో కలియడం కష్టం లేదని తెలియజేశారు. మీరు మాతో కలియ నక్కర లేదు. మేము మీతో కలుస్తామని తెలియజేశాను.

"హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర ఏర్పాటు చెయ్యడంవల్ల వారి సందేహాలు నివారణ కాగలవు. ప్రస్తుత ఆంధ్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని తెలుగు ప్రజలకు నమ్మకం కలిగించడానికి పూనుకోవాలి. ప్రజాస్వామ్యంలో నమ్మక మున్న శాసనసభ్యులు ప్రభుత్వంచేత ప్రయోజనకరమైన పనులు చేయించాలి. ఇప్పటి 'నిత్యగండం పూర్ణాయుస్సు' పద్ధతి మారాలి.

"ఆంధ్ర ప్రభుత్వాన్ని గురించి అచ్చటచ్చట చులకనగా మాట్లాడుకొనడం విచారకరం. శ్రీ ప్రకాశంగారు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసినప్పుడు ఐక్యతకు కృషి చేస్తారని అందరు ఆశించారు. ఇంకను అట్టి పరిస్థితి వచ్చుటకు తీవ్రకృషి చేస్తున్నట్టు కనపడ్డంలేదు.

"కేంద్రప్రభుత్వం శక్తివంతంగలేక అభివృద్ధికరమైన కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు, మా కాలంవారు కృషిచేసి మా ధర్మం నెరవేర్చాం ఇక యువకులు స్వరాజ్యాన్ని కాపాడుకొనడానికి, అభివృద్ధి పొందడానికి కృషిచేయవలసి వున్నది రష్యానుంచి వచ్చిన పెద్దలు కూడా మన ప్రభుత్వ విధానాన్ని ప్రశంసించారు. మన ప్రభుత్వం చెయ్యరానిపని చేయలేదు చేయవలసిన పనులు చేయక మానలేదు."

పిమ్మట శ్రీ అనంతశయనంగారు, నియోజక వర్గాల పునర్విభజన సంఘం సిఫార్సులను విమర్శిస్తూ మాట్లాడారు. లోక్‌సభలో తిరుపతికి స్థానం లేకపోవడం విచారకరమన్నారు

అధ్యక్షులు శ్రీ ఆదికేశవులునాయుడుగారు మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ బిల్లు, ఆంధ్ర అసెంబ్లీలో ఎట్లు చర్చింపబడినదీ వివరించారు.

"మొదటినుంచి కూడా పత్రికల వారికి కర్నూలు రాజధాని కావడం ఎంత యిష్టమో, తిరుపతిలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం కూడా అంతే యిష్టం. ప్రాంతీయ విభేదాలు ఏర్పడుతాయనే ప్రచారంతోనే ప్రాంతీయ అభిమానాన్ని ప్రకటిస్తూ వచ్చారు" అని ఆయన అన్నారు.

తిరుపతి ఒక్క ఆంధ్రులకే కాక యావద్భారత ప్రజానీకాన్ని ఒక్కటిగా చేస్తుందని తిరుపతిలో ప్రాంతీయ విభేదాలు ఎన్నడూ ఏర్పడలేదని, అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు తిరుపతికి రావడమే దీనికి నిదర్శనమని చెప్పారు

తిరుపతి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ పి ఖాస్ గురవారెడ్డిగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

పొగాకు నిల్వల అమ్మకం

పశ్చిమ దేశాలకు కూడా వాణిజ్య రాయబార వర్గాన్ని పంపాలని తిమ్మారెడ్డిగారి సూచన

కర్నూలు, జూన్ 11—

ఆంధ్ర దేశంలో నిల్వ తేలిన పొగాకును విదేశాలలో విక్రయించడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ప్రాచ్యదేశాలకే కాక, పశ్చిమ దేశాలకు కూడా ఒక వాణిజ్య ప్రతినిధివర్గాన్ని పంపడం అవసరమని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ సందర్భంలో ప్రాచ్యదేశాలకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపడానికి ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయం గురించి ప్రస్తావిస్తూ, పత్రికలలో చూచిన దానికంటె తనకీ విషయమై ఎక్కువ తెలియదని, ఈ ప్రతినిధివర్గంలో నియమించబడ్డ వారి పేర్లు పత్రికల ద్వారానే తనకు తెలియరావడం ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు

ఈ వాణిజ్య ప్రతినిధివర్గంలో తన ప్రతినిధిని కూడా నియమించాలని ప్రభుత్వం ఆతృత చెందుతున్నదని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి కూడా వ్రాశామని, ఇంతవరకు సమాధానం రాలేదని ఆయన అన్నారు.

శ్రీ రఘురామయ్యగారి నాయకత్వాన ఇండియా ప్రభుత్వం నియమించిన ప్రతినిధివర్గం సభ్యులు జూన్ 18 వ తేదీన జపాన్‌కు వెళ్తారు అటుపిమ్మట వారు చైనా, ఇండొనీసియా, మున్నగు ఇతర ఆసియా దేశాలకు వెళ్తారు

గుంటూరు జిల్లాలో వర్తకులవద్ద నేమి, వ్యవసాయదారులవద్దనేమి నిల్వవుండిపోయిన పొగాకు దాదాపు రెండుకోట్ల రూపాయలు ఖరీదు చేస్తుందని అంచనా వెయ్యబడింది.

గడచిన ఏప్రిల్ 30 వ తేదీన డండం విమానాశ్రయంలో జరిగిన దర్భాంగా ఏవియేషన్ డకోటా విమాన ప్రమాదాన్ని గురించి న్యాయమూర్తుల దర్యాప్తు జూన్ 8వ తేదీన ప్రారంభమైంది ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించారు.

జాతీయ యువజన దళాల సలహా సంఘం

ఆంధ్ర ప్రాంతానికి ఏర్పాటు

కర్నూలు, జూన్ 11— ఆంధ్రరాష్ట్రానికి జాతీయ యువజన దళాల సలహా సంఘాన్ని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి పట్టాభిరామారావుగారి అధ్యక్షతను 13 మంది సభ్యులతో ఇండియా ప్రభుత్వం నియమించింది ఈ సలహా సంఘం సభ్యుల వివరాలు ఇవి.—

విద్యాశాఖ కార్యదర్శి, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, విద్యాశాఖ డైరెక్టరు మద్రాసు ప్రాంతం జి ఎస్ యల్ లెటినెంట్ కర్నల్ ఎస్ ఎన్. చౌదరి, శ్రీ ఎ ఎస్ త్యాగరాజన్ కాకినాడ గవర్నమెంట్ ఆర్ట్సుకాలేజీ, శ్రీ టి. ప్రకాశం (గుంటూరు హిందూ కాలేజీ హైస్కూలు హెడ్‌మాస్టర్) చిత్తూరు బోర్డు హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ యం. సి శేషాచలం; జాతీయ యువజనదళాల రెండవ సర్కిల్ కమాండర్ డాక్టర్ సి. సత్యనారాయణగారు, కేప్టెన్, పేరరాజు కాకినాడ, సి. అన్నాపూరా (తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు)ర్ శ్రీమతి వి అమ్మన్నరాజా, (మద్రాసు అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్.) ఆర్థిక శాఖ డిప్యూటీ కార్యదర్శి

పండిట్ నెహ్రూతో శ్రీ ఆర్. కె. నెహ్రూ సమావేశం

పారిస్ మంతనాలపై వివరణ

న్యూఢిల్లీ, జూన్ 10—ఇండియా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె నెహ్రూ నేడు ప్రధాని పండిట్ నెహ్రూను కలిసికొని ఫ్రెంచి ఇండియా స్థావరాల భవిష్యం గురించి పారిస్‌లో జరిగిన సంభాషణలను గురించి తెలియజేశారు

విదేశాంగ శాఖ సెక్రటరీ—జనరల్ శ్రీ యన్. ఆర్ పిళ్ళె కూడా ఆ సందర్భంలో అక్కడ వున్నారు

"సదవకాశాన్ని ఫ్రాన్స్ జారవిడిచింది"

కడలూరు, జూన్ 9—ఫ్రెంచి ఇండియా కేంద్ర విలీనీకరణ సంస్థ అధ్యక్షుడు ముష్యూర్ సెల్లానే నాయకర్ పారిస్ సంప్రతింపుల వైఫల్యాన్ని గురించి క్రింది ప్రకటన చేశారు

"తన వలస విధానంలోని చిత్తశుద్ధిని ప్రపంచానికి నిరూపించుకోడానికి, ఇండియా ప్రజలతో గల స్నేహబంధాన్ని దృఢం చేసికోడానికి చిక్కిన అవకాశాన్ని ఫ్రాన్స్ జారవిడిచింది చిత్తశుద్ధితో రెఫరెండం జరపాలంటే ముందు శాంతిభద్రతలను నెలకొల్పడం అవసరం అందుకు ఇప్పటి ఫ్రెంచి ఇండియా అధికారులపై ఆధారపడి లాభం లేదని, కనకనే పోలీసు శాఖను తమకు అప్పగించాలని ఇండియా ప్రభుత్వం కోరింది న్యాయమైన ఈ కోర్కెను ఫ్రాన్స్ నిరాకరించినందు వల్ల ఈ స్థావరాలను విడనాడడం దాని కిష్టం లేదని తేలిపోయింది

మాహే గుండా రాకపోకలకు తాత్కాలికంగా అవరోధం

తెలిచ్చేరి, జూన్ 11—మాహే గుండా వెళ్ళే కాలికట్, కాన్నూర్ ట్రంక్ రోడ్డు పైన, మాహేవద్దగల బోటుగేట్లను ఫ్రెంచిఇండియా అధికారులు మూసివేసి, రెండు గంటలపాటు రాకపోకలకు అవరోధం కల్పించారు మాహే అడ్మినిస్ట్రేటర్ ఈమధ్య విసాలేకుండా ఇండియన్ సరిహద్దు గుండా వెళ్ళగోరినప్పుడు ఇండియన్ పోలీసులు ఆటకాయించిన దానికి ప్రతీకారంగా ఈ చర్య తీసికొనబడినట్లు మాహే పోలీసులు తెలియజేశారు

యానాంకు ఆక్టింగ్ అడ్మినిస్ట్రేటర్ నియామకం

కారైక్కాల్, జూన్ 11—యానాంలో ప్రస్తుతం మేజిస్ట్రేటుగా వున్న ముష్యూర్ శివను విస్తృతాధికారాలతో యానాంకు అక్టింగ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించబడినట్లు ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. ఫ్రెంచి ఇండియా సెక్రటరీ-జనరల్ ముష్యూర్ ఎనర్జిలో యిటీవలనే యానాంవెళ్ళి, అక్కడ జరిగిన దౌర్జన్యాలను గురించి ప్రాథమిక దర్యాప్తు చేసినమాట "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ముష్యూర్ శివ కారైక్కాల్ నివాసి.

బ్రిటిష్ ఉద్యోగి కారుపై దాడి

పుదుచ్చేరి, జూన్ 10—నిన్న టిరాత్రి ఇక్కడి బ్రిటిష్ వైస్‌కాన్సల్ మిస్టర్ బర్లో కారుపై సుమారు 15 మంది గూండాలు దాడి జరిపినట్టు తెలుస్తున్నది

మిస్టర్ బర్లో కడలూరుకు పోయి తిరిగి వస్తుండగా రెడ్డిపాలెం సమీపంలో ఈ సంఘటన జరిగిందట దుండగు లెవరో తెలియదు కారు పాడయింది మిస్టర్ బర్లో మొదలియార్ పేట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రోడియార్ మిల్లులకు చెందిన మరొక కారుకూడ అదేరాత్రి, అదే ప్రాంతంలో దుండగుల జట్టు ముట్టడించిందట. కారు చెడిపోయిందని, ఎవరికీ గాయాలు తగలలేదని తెలుస్తున్నది.

కేవల్‌సింగ్ ఢిల్లీ ప్రయాణం

ఇండియా ప్రభుత్వంతో సలహాచేసే నిమిత్తం ఇక్కడి ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ కేవల్‌సింగ్ నిన్న ఢిల్లీకి ప్రయాణమై వెళ్లారు పారిస్‌నుంచి తిరిగివచ్చిన ఇండియా ప్రతినిధివర్గం సభ్యులనుకూడ ఈయన కలుసుకొని మాట్లాడగలరు.

న్యూఢిల్లీ, జూన్ 9—ప్రెస్ కమిషన్ సభ్యుడు డాక్టర్ సి పి రామస్వామి అయ్యర్ బొంబాయికి వెడుతూ నేటిసాయంకాలం ఇక్కడికి వచ్చినప్పుడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, సిమ్లాలో సమావేశమైన ప్రెస్ కమిషన్‌వారు తమ నివేదికను పూర్తిగా తయారుచేశారని తెలియజేశారు. ఈ నివేదికపై సంతకాలు చేయడానికిగాను ప్రెస్ కమిషన్‌వారు జులై 14 వ తేదిన బొంబాయిలో సమావేశమౌతున్నారట కూడా డాక్టర్ రామస్వామి అయ్యర్ ఒకరోజు బొంబాయిలోవుండి జూన్ 11 వ తేదికి మద్రాసు చేరుతారు.

(1 వ పేజీ తరువాయి)

ఎంతమాత్రం సబబుకాదు అయితే, ముఖ్యంగా లావోస్‌లో వియత్‌మిన్‌లు అధిక సంఖ్యలో వుండి, దానిలో విశాల ప్రాంతాన్ని- దాదాపు సగం భాగాన్ని ఆక్రమించుకొనివున్నట్టు మనకు తెలుసు, లావోస్‌లో వియత్‌నామ్ పౌరులు మైనారిటీలో వున్నందున వారి రక్షణకు తాము ఆ దేశాన్ని ఆక్రమించుకుంటున్నట్టు వియత్‌మిన్‌లు వాదిస్తున్నారని పత్రికలలో చూస్తున్నాము దీనికి, హిట్లర్ చెకొస్లోవాకియాపై దండెత్తడానికి చెప్పిన కుంటిసాకుకు భేదం ఏమీలేదు

"కాగా, వియత్‌మిన్ కమ్యూనిస్టులు లావోస్ కంబోడియాలనుంచి ముందు పూర్తిగా వైదొలగిపోవాలన్నది అందరు అంగీకరించిన విషయమే.

"అయితే, నేనిప్పుడు చెబుతున్న విషయాలన్నింటితోను ప్రధాని నెహ్రూ ఏకీభవించారని నేనిప్పుడు చెప్పబోవడంలేదు నిన్న ఆయనతో నేను సుదీర్ఘంగా చర్చలు జరిపాను ఆగ్నేయ ఆసియా పరిస్థితిపై ప్రధాని నెహ్రూ అభిప్రాయాలకు, ఆస్ట్రేలియా అభిప్రాయాలకు ప్రధానమైన భేదమేమీ లేదని మాత్రమే నేను చెప్పదల్చుకున్నాను.

"జెనీవాలో నేను శ్రీ కృష్ణమీనన్‌ను కలుసుకొనగలనని ఆశిస్తున్నాను

"ఆయన అక్కడ మరికొన్ని రోజులు వుండగలరనే భావిస్తున్నాను"

రేపు ఒకవేళ ఫ్రెంచి మంత్రివర్గం పతనమైతే దాని ప్రభావం జెనీవా సంభాషణలపై ఏవిధంగా వుండగలదని ఒక విలేకరి ప్రశ్నించగా, అంతర్జాతీయ వ్యవహారాలపై అట్టి సంఘటన ముందు స్పష్టంగా కానరాగలదని చెప్పడం తప్ప ఫ్రాన్సు ఆంతరంగిక విషయాలను గురించి తను చర్చించజాలనని మిస్టర్ కేసీ జవాబు చెప్పారు ఏమైనా, జెనీవా సంభాషణలు మాత్రం కొనసాగితీరవలసిందే అని ఆయన స్పష్టం చేశారు

ఇండో-చైనా సమస్య పరిష్కారం మనం అవలంబించే వైఖరిపైన ప్రధానంగా ఆధారపడి వుంటుందని నిన్న తాను అన్న పలుకులను స్పష్టీకరించడానికి మిస్టర్ కేసీ నిరాకరించారు

విలేకరి: "ఇండో చైనా సమస్యా పరిష్కారానికి ఉపకరించగలట్టి వైఖరి ఇండియాకు కలదని మీరు భావిస్తున్నారా?"

మిస్టర్ కేసీ. "ఓ, తప్పకుండావున్నది."

విలేకరి: "ఈ వైఖరి ఫలితంగా జెనీవా సమావేశంలో కొత్త సూచనలు చేయబడగలవంటారా?"

మిస్టర్ కేసీ "ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టం, చేయబడవచ్చుననే ఆశిస్తున్నాను"

ప్రశ్న: "నిన్న మీరు ప్రధాని నెహ్రూతో జరిపిన సంభాషణల ఫలితంగా జెనీవాలో ఇండో-చైనా సమస్యకు ఒక ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం రూపొందించబడగలదని మీరు భావిస్తున్నారా?"

మిస్టర్ కేసీ: "ఈ ప్రశ్నకు అవును కాదు అనే మాటలలో సమాధానం చెప్పవలసి వస్తే నేను 'అవును' అనే చెప్పదల్చుకున్నాను"

ఆయన ఇంకా యిలా అన్నారు:

"అనతికాలంలోనే లావోస్, కెంబోడియాలు సంపూర్ణ స్వాతంత్ర్యం పొందగలవని నేను భావిస్తున్నాను అతిత్వరలోనే ఈ విషయమై ఒక ప్రకటన జరగగలదని ఆశిస్తున్నాను పోతే, ఇండో-చైనా సంపూర్ణ స్వాతంత్ర్యం పొందినట్టుకూడా త్వరలోనే ప్రకటన జరగగలదని భావిస్తున్నాను

"అయితే, ఫ్రెంచివారు ఆకస్మికంగా వైదొలగిపోవడం వియత్‌నామ్ ప్రజలకు యిష్టంలేదు, వియత్‌నామ్ ప్రజలవిజ్ఞప్తిపైనా ఫ్రెంచివారు అక్కడ ఇంకా వుండవలసిన పరిస్థితి ఏర్పడగలదు

"మొత్తంమీద ఇండో-చైనా సమస్య సంతృప్తికరంగా పరిష్కారం కావడానికి ఆసియాలోని స్వతంత్రరాజ్యాల సమైక్య కృషి, ముఖ్యంగా ఇండియా తోడ్పాటు మిక్కిలి అవసరమని నేను మరొకసారి స్పష్టం చేయదల్చుకున్నాను. ఆసియాలో వున్న ఇండో-చైనా భవిష్యత్తును ఆసియా రాజ్యాలుకాక ఎక్కడో దూరంగావున్న ఇతర ఖండాలలోని రాజ్యాలు నిర్ణయించబూనడం విపరీతమేకాగలదు"

నిన్నటి సంభాషణల సందర్భంలో, ఈ సంవత్సరాంతంలోగా ఒకసారి ఆస్ట్రేలియాకు రావలసిందిగా మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను తాను ఆహ్వానించినట్లు మిస్టర్ కేసీ విశదం చేశారు.

ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డిపార్టుమెంటు - మద్రాసు

స్టేట్‌లోని సాంకేతిక సంస్థలలో ప్రవేశం 1954-55

ఈ డిపార్టుమెంటు కంట్రోలు క్రింద నున్న సాంకేతిక సంస్థలలో డిప్లమా. సర్టిఫికేట్ కోర్సులలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఈ సంస్థలు 1—7—1954 తేదీ తిరిగి తెరవబడును. ప్రిన్సిపాలుకు దరఖాస్తులు చేరవలసిన కడపటి తేది 24—6—1954 ఎస్ ఎస్ ఎల్ సి లేదా ఇంటర్మీడియేట్ పరీక్షముల ప్రకటింపబడిన తరువాత ఎనిమిది అణాలు మనీ ఆర్డరు ద్వారా పంపిగాని, ఆయా సంస్థలలో చెల్లించిగాని, డిప్లమా కోర్సులలో అడ్మిషనుకు దరఖాస్తు ఫారములు, సంగ్రహ ప్రాస్పెక్టస్ పొందవచ్చును అడ్మిషన్ గురించిన వివరములు దిగువ తెలుపబడినవి:

1. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ, వాషర్‌మన్‌పేట, మద్రాసు-21.

(1) లెదర్ టెక్నాలజీలో డిప్లమా కోర్సు (3 సం॥ లు)
తోలు పరిశ్రమతో సంబంధము కలిగి యున్నవారికి ప్రాముఖ్య మివ్వబడును.
కనీస యోగ్యత—ఎస్ ఎస్. ఎల్. సి (కాలేజికి ఎలిజిబుల్)
రుసుము ,, —సాలుకు రు 24/—
స్కాలర్ షిప్‌లు. అయిదుగురికి ఒక్కొక్కరికి నెలకు రు 30/—లు.

(2) సర్టిఫికేట్ కోర్సు: తోలు సామానుల తయారీంపు (3 సం॥ లు)
కనీస యోగ్యత—3 వ ఫారం ప్యాసు కావలెను తోలు సామానుల తయారింపు పరిశ్రమతో సంబంధము కలిగియున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.
రుసుము—సాలుకు రు 12/—లు.
స్కాలర్ షిప్‌లు, ఐదుగురికి ఒక్కొక్కరికి నెలకు రు 20/—లు.

(3) ఆర్టిసన్ కోర్సు (2 సం॥ లు)
హరిజనులకు, వృత్తి రీత్యా తోళ్ళ పనులు చేస్తూ చదవను, వ్రాయను తెలిసినవారికి మాత్రమే ప్రవేశము మితపరుపబడినది
రుసుము లేదు. అయితే, ఒక్కొక్కరికి నెలకు రు 25/-ల చొ॥ 12 గురికి స్టయిపెండ్లు యివ్వబడును

2. గవర్నమెంటు టెక్స్‌టయిల్ ఇన్‌స్టిట్యూట్, వాషర్‌మన్‌పేట, మద్రాసు 21

(ఇందులో ఏ కోర్సులకు గూడ ట్యూషన్ రుసుము వసూలు చేయబడదు)

(1) నేత పనివారికి ప్రత్యేక కోర్సు (5 నెలలు)
వంశపారంపర్యాగాని, వృత్తిగాగాని నేతపని చేయుచు, 20, 30 యేండ్ల మధ్య వయస్కులకు మాత్రమే మితపరుపబడినది తమ మాతృభాషలో చదువను, వ్రాయను తెలిసి వుండవలెను 20 మంది విద్యార్థులకు జీవనభృతి యివ్వబడును.

(2) అల్లికలో ఆర్టిసన్ కోర్సు (చేతి పద్ధతి) 10 నెలలు.

(3) చే మగ్గముల నేతలో ఇన్‌స్ట్రక్టర్సు కోర్సు (10 నెలలు)

(4) చలవచేయుట, రంగువేయుట, గుడ్డ ప్రింటింగు, చేతి పద్ధతిలో ఇన్‌స్ట్రక్టర్సు కోర్సు (10 నెలలు) ముగ్గురు విద్యార్థులకు జీవన భృతి యివ్వబడును — 8 వ తరగతిగాని, 3 వ ఫారంగాని ప్యాసు కావలెను వయస్సు 16 యేండ్లకు తక్కువ వుండగూడదు

(5) మర మగ్గముల నేతలో ప్రత్యేక కోర్సు (3 నెలలు)

3. గవర్నమెంటు కాయిర్‌స్కూల్, బేపూర్, కొజికోడె 3, మలబార్, పీచు సామానుల తయారింపులో సర్టిఫికేట్ కోర్సు (2 సం. లు)

లోకల్ బోర్డులనుండి, ప్రయివేటు స్కూళ్ళనుండి ట్రెయింట్ టీచర్లున్ను, 3 వ ఫారం గాని, 8 వ తరగతిగాని ప్రమాణము అర్హత కలిగియుండి, 17 సం॥ లు అంతకు పై వయస్సు గల బాలబాలికలున్ను చేర్చుకొనబడుదురు దీనికి రుసుము లేదు చేరిన అభ్యర్థులందరు ఒక్కొక్కరికి నెలకు రు 18/—ల స్టయిపెండుకు అర్హులగుదురు

దరఖాస్తు ఫారములు కొజికోడె 3, బేపూర్‌పోస్టు, గవర్నమెంటు కాయిర్‌స్కూల్, సూపరింటెండెంటునుండి పొందవచ్చును.

4 గవర్నమెంట్ స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు, ఎగ్మూరు, మద్రాసు

		సాలుకు రుసుము
(1) డిప్లమా కోర్సులు		
పెయింటింగ్ అధ్యాపకుల కోర్సు	(1 సం॥రం)	రు 36/-
మాడలింగ్	(3 సం॥లు)	రు 36/-
కొయ్యపని (అధ్యాపకుడు)	(2 సం॥లు)	రుసుము లేదు
రేకుల పని	(3 సం॥లు)	రుసుము లేదు
ఎంగ్రేవింగ్	(3 సం॥లు)	రుసుము లేదు
కంసాలి పని	(3 సం॥లు)	రుసుము లేదు
ఎనామెలింగ్	(2 సం॥లు)	రుసుము లేదు
డిజైన్	(3 సం॥లు)	రుసుము లేదు
(2) సర్టిఫికేటు కోర్సులు		సాలుకు రుసుము
జనరల్ డ్రాయింగ్	(2 సం॥లు)	రు 12/-
పెయింటింగ్	(3 సం॥లు)	రు 30/-
కమర్షియల్ ఆర్టు	(3 సం॥లు)	రు 30/-
కమర్షియల్ ఆర్టు అధ్యాపకుల కోర్సు	(1 సం॥రం)	రు 36/-
కొయ్యపని ఎలిమెంటరీ	(3 సం॥లు)	రుసుము లేదు

పోలిటెక్నిక్కులలో ప్రవేశము గురించిన సాధారణ నిబంధనలు దిగువ తెలుపబడినవి

వయో పరిమితి: ఎస్. ఎస్ ఎల్. సి. విద్యార్థులు 1-7-54 తేదీకి 18 యేండ్ల లోపు ఇంటర్మీడియేట్లు 20 యేండ్లలోపు వయస్సు కలిగియుండవలెను వెనుకబడిన తరగతులకు వయోపరిమితి 2 సం॥లు హెచ్చింపబడినది.

కోర్సుల కాలపరిమితి: ఇతరత్రా తెలియజేసిన తప్ప, డిప్లమా కోర్సుకు 3 సం॥లు, సర్టిఫికేటు కోర్సుకు 2 సం॥లు జరుగును,

ట్యూషన్ రుసుములు: సినెమటోగ్రఫీ. సౌండ్ యింజనీరింగ్ కోర్సుకు ట్యూషన్ రుసుము సాలుకు రు 100/- లు, యితర అన్ని డిప్లమా కోర్సులకు సాలుకు రు 72/- లు, సదరు రుసుములు రెండు సమాన వాయిదాలలో చెల్లించవలెను. టెక్నికల్ టీచర్సు ట్రెయినింగ్ డిప్లమా కోర్సుకు రుసుము లేదు. చేర్చుకొనబడిన విద్యార్థు లందరికి నెలకు రు 30/- లు స్టయిపెండు యివ్వబడును. పూర్తి టైం సర్టిఫికేట్ కోర్సులకు రుసుము లేదు సినిమా ఆపరేటర్ల కోర్సుకు మాత్రము సాలుకు రు 50/- ల రుసుము వసూలు చేయబడును. పార్టు-టైం సర్టిఫికేట్ కోర్సుకు సాలుకు రు 12/- లు రుసుము వసూలు చేయబడును,

స్కాలర్ షిప్పులు స్టయిపెండ్లు: అర్హులైన కొంతమంది విద్యార్థులకు ఇవ్వబడును

5. సెంట్రల్ పోలిటెక్నిక్ పాఫమ్స్, ట్రాడ్వే, మద్రాసు

(ఎ) డిప్లమా కోర్సులు (పూర్తి-టైం)
1 సినెమటోగ్రఫీ, సౌండ్ యింజనీరింగ్; 2 సివిల్ యింజనీరింగ్; 3. ఎలెక్ట్రికల్ యింజనీరింగ్, 4 ఫిషరీస్, టెక్నాలజీ, నావిగేషన్; 5 మెకానికల్ యింజనీరింగ్, 6 ప్రింటింగ్ టెక్నాలజీ; 7. శానిటరీ యింజనీరింగ్; 8 టెక్నికల్ టీచర్సు ట్రెయినింగ్ (1 సం॥రం)

డిప్లమా కోర్సులు (పార్టు-టైము)
1. ఎలెక్ట్రికల్ యింజనీరింగ్ (4 సం॥లు); 2. మెకానికల్ యింజనీరింగ్ (4 సం॥లు). 3 ప్రింటింగ్ టెక్నాలజీ (5 సం॥లు).

(బి) సర్టిఫికేట్ కోర్సులు (పూర్తి-టైము)
1. కమ్మరపని; 2 బిల్డింగ్, స్ట్రక్చరల్ డ్రాఫ్ట్సుమన్‌షిప్; 3 సినిమా ఆపరేటర్ కోర్సు(18 నెలలు); 4. ఎలెక్ట్రిక్ అండ్ గాస్ వెల్డింగ్; 5 ఫిటింగ్, ఎరెక్టింగ్; 6 లైట్ మెటల్ కాస్టింగ్; 7. మెకానికల్ డ్రాఫ్ట్సుమన్‌షిప్, 8 స్టీం యింజన్ బాయిలర్ అటెండెంటుల కోర్సు; 9. మోటార్ వైండింగ్; 10. లినో టైప్ వర్కర్సు 11 జనరల్ మెకానిక్సు (5 సం॥లు)

సర్టిఫికేటు కోర్సులు (పార్టు-టైము)
1. కంపోజింగ్, ప్రూఫ్‌రీడింగ్; 2 ఎలెక్ట్రిక్ వైరింగు; 3 మెషిన్ మైండింగు, బైండింగు, 4 మెటల్ వర్కర్స్ డ్రాయింగు, 5 ప్లమింగ్, బిల్డింగ్ డ్రాయింగు, 6 వుడ్ వర్కర్స్ డ్రాయింగు.

సర.—పార్టు-టైం కోర్సులలో ప్రవేశము (డిప్లమో అండ్ సర్టిఫికేట్) రిజిస్టరు కాబడిన వర్కుషాపులలోని నిజమైన అప్రంటిసులకు మితపరుపబడినది.

6. టమిల్‌నాడు పోలిటెక్నిక్, మధురై

ఎ) డిప్లామా కోర్సులు
1. ఆటోమొబైల్ యింజనీరింగ్, 2 సివిల్ యింజనీరింగు, 3 ఎలెక్ట్రికల్ యింజనీరింగు, 4 మెకానికల్ యింజనీరింగు

(బి) సర్టిఫికేటు కోర్సులు
1 జనరల్ మెకానిక్సు (5 సం॥లు), 2 కమ్మరపని, 3 బీరువాలు వగైరా చేయుట, 4 ఎలెక్ట్రిక్ వైరింగు, 5. ఫిటింగ్, ఎరెక్టింగ్ 6 ఆటబొమ్మలు తయారింపు, 7 మౌల్డింగు, 8. మెషినిస్టులు, టర్నర్సు, 9. కంపోజింగ్, ప్రూఫ్ రీడింగు, 10. మెషిన్ మైండింగు, బైండింగు, 11. ఆటోసర్వీసింగ్, 12. లైట్ మెటల్ కాస్టింగ్, 13 ఎలెక్ట్రిక్ గాస్ వెల్డింగ్.

7. ఆర్థర్ హోప్ పోలిటెక్నిక్, కోయంబుత్తూరు.
(ఎ) డిప్లమా కోర్సు
1. ఆటోమొబైల్ యింజనీరింగు.
(బి) సర్టిఫికేట్ కోర్సులు
1 ఆటోసర్వీసింగు, మెయింటెనెన్సు, 2. రేడియో సర్వీసింగ్, మెయింటెనెన్సు

8. కేరళ పోలిటెక్నిక్, కొజికోడ్.
(ఎ) డిప్లొమా కోర్సులు
1. కెమికల్ యింజనీరింగ్, 2. సివిల్ యింజనీరింగ్, 3. ఎలెక్ట్రికల్ యింజనీరింగ్, 4 వుడ్ టెక్నాలజీ, 5. మెకానికల్ యింజనీరింగు.
(బి) సర్టిఫికేట్ కోర్సులు
1. బీరువాలు వగైరాల తయారింపు (3 సం॥లు), 2 ఎలెక్ట్రిక్ అండ్ గాస్ వెల్డింగ్, 3. ఎలెక్ట్రిక్ వైరింగ్, 4. జనరల్ మెకానిక్సు (5 సం॥లు), 5. జనరల్ మెకానిక్సు (3 సం॥లు), 6 లైట్‌మెటల్ కాస్టింగ్, 7 కమ్మరిపని, 8. పెంట్రీపని, 9. మిషినిస్టులు, టర్నర్లు, 10 ఫిట్టింగ్ ఎరెక్టింగ్, 11 ఆటబొమ్మల తయారీ.

9. కర్నాటక పోలిటెక్నిక్, మంగుళూరు.
(ఎ) డిప్లమా కోర్సులు
1 ఆటోమొబైల్ యింజనీరింగ్, 2. సివిల్ యింజనీరింగ్, 3. మెకానికల్ యింజనీరింగ్.
(బి) సర్టిఫికేట్ కోర్సులు
1, ఆటో-సర్వీసింగ్, 2 బీరువాలు వగైరాల తయారింపు (3 సం॥), 3 ఎలెక్ట్రిక్ అండ్ గాస్ వెల్డింగ్, 4 జనరల్ మెకానిక్స్ (3 సం॥లు), 5 షీట్ మెటల్ వర్క్, 6. ఎలెక్ట్రిక్ వైరింగ్, 7. ఇటుకలు గచ్చుపని, 8. టర్నర్లు, మిషినిస్టులు.

ప్రవేశమునకు అర్హతలు:

ఆటోమొబైల్ యింజనీరింగ్, సివిల్ యింజనీరింగ్, ఎలెక్ట్రికల్ యింజనీరింగ్	ఫిజిక్సు, లెక్కలు లేదా కెమిస్ట్రీ ఆప్షనల్సుతో యూనివర్సిటీకోర్సులకు, పబ్లిక్ సర్వీసులకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎస్. ఎల్. సి ప్యాసు కావలెను లేదా యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు ఎలిజిబిలిటీ అర్హత సంపాదించి అకడమిక్ కోర్సుగాని, ప్రీ టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకున్న ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను.
మెకానికల్ యింజనీరింగ్, శానిటరీ యింజనీరింగ్	లేదా కాంపోజిట్ మాథమాటిక్సుతో ప్రీ-అకడమిక్ కోర్సు తీసుకొని ఎస్ ఎస్. ఎల్. సి ప్యాసు కావలెను లేదా హైయర్ సెకండరీ కోర్సుల క్రింద యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు ఎలిజిబిలిటీ అర్హత సంపాదించి, యింజనీరింగుతో ప్రీ టెక్నలాజికల్ కోర్సు తీసుకొనవలెను.
	ఫిజిక్సు, కెమిస్ట్రీ, బాటనీ లేదా జూయాలజీ ఆప్షనల్సుతో యూనివర్సిటీకోర్సుకుగాని పబ్లిక్ సర్వీసుకు గాని ఎలిజిబిలిటీ కలిగి ఎస్. ఎస్ ఎల్. సి. ప్యాసు కావలెను. లేదా అకడమిక్ కోర్సుగాని, ప్రీ - టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకొని ఎస్. ఎస్. ఎల్. సి ప్యాసై యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు ఎలిజిబిలిటీ సంపాదించవలెను
ఫిషరీస్ టెక్నాలజీ అండ్ నావిగేషన్	లేదా ఎకడమిక్‌కోర్సుగాని జనరల్ లేదా కాంపోజిట్ మాథమాటిక్సుతో ప్రీ-టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకొని యూనివర్సిటీ కోర్సులకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసుకావలెను.
వుడ్ టెక్నాలజీ	కెమిస్ట్రీ ఆప్షనల్సుతో యూనివర్సిటీ కోర్సుకుగాని, పబ్లిక్ సర్వీసుకుగాని ఎలిజిబిలిటీ ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను. లేదా అకడమిక్ కోర్సుగాని ప్రీ - టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకొని యూనివర్సిటీ ప్రవేశమునకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను లేదా ఎకడమిక్ కోర్సుగాని జనరల్ లేదా కాంపోజిట్ మాథమాటిక్సుతో ప్రీ - టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకొని యూనివర్సిటీ కోర్సుకు ఎలిజిబిలిటీ కలిగి ఎస్. ఎస్. ఎల్. సి. కావలెను.
ప్రింటింగ్ టెక్నాలజీ	ఫిజిక్సు, మాథమాటిక్సు లేదా కెమిస్ట్రీ ఆప్షనల్సుతో యూనివర్సిటీ కోర్సులకుగాని పబ్లిక్ సర్వీసుకుగాని ఎలిజిబిలిటీ గలిగి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను. లేదా అకడమిక్ కోర్సుగాని ప్రీ - టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకొని యూనివర్సిటీ కోర్సు ప్రవేశమునకు ఎలిజిబిలిటీతో ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను. లేదా ఎకడమిక్ కోర్సుగాని, జనరల్ లేదా కాంపోజిట్ మాథమాటిక్సుతో ప్రీ - టెక్నలాజికల్ కోర్సుగాని తీసుకొని యూనివర్సిటీ కోర్సుకు ఎలిజిబిలిటీ కలిగి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను.
సినెమటోగ్రఫీ సౌండ్ యింజనీరింగ్	మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, ఆప్షనల్సుతో ఆర్ట్సు ఇంటర్మీడియేట్ లేదా ఎల్. ఇ. ఇ. డిప్లొమా కలిగియుండవలెను.
కెమికల్ యింజనీరింగ్	మాథమాటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, ఆప్షనల్సుతో ఆర్ట్సు ఇంటర్మీడియేట్.
టెక్నికల్ టీచర్సు ట్రెయినింగు కోర్సు	మద్రాసు టెక్నలాజికల్ డిప్లమా ఎగ్జామినేషన్ బోర్డువారిచే యివ్వబడిన డిప్లొమా లేదా సమానమైనది కలిగియుండవలెను

సర.—హైయర్ సెకండరీ కోర్సుల క్రింద తమ సబ్జక్టుగా యింజనీరింగుతో ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసైన అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును.

సర్టిఫికేట్ కోర్సులు	రేడియో సర్వీసింగుకు మాథమాటిక్సు ఫిజిక్సుతో యూనివర్సిటీ కోర్సుకు ఎలిజిబిలిటీ కలిగి ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసు కావలెను హైయర్ సెకండరీ కోర్సుల క్రింద ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో కాంపోజిట్ మాథమాటిక్సు చదువువారికి ప్రాముఖ్య మివ్వబడును. సినిమా ఆపరేటర్లకు ఎస్. ఎస్. ఎల్. సి. కంప్లీటు చేయవలెను ఇతర సర్టిఫికేట్ కోర్సులకు 8 వ తరగతి, 3 వ ఫారంగాని ప్యాసు కావలెను.

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు

బెడుదూరు హత్యా కేసు

అప్పీలులో ఉరిశిక్ష రద్దు

మద్రాసు జూన్ 10—బెడుదూరు గ్రామంలో 1953 ఏప్రిల్ 6 వ తేదీని నారప్ప అనే వ్యక్తిని గొగ్గి మల్లప్ప అనే ఆయన హత్య చేశాడన్న నేరంపై కడప సెషన్స్ జడ్జి విధించిన మరణశిక్షను అప్పీలులో రద్దుచేస్తూ మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ పి రాజగోపాలన్, శ్రీ కె రామస్వామి గౌండర్‌గార్లు నేడు తీర్పు చెప్పారు.

తిరుపతిలో విషప్రయోగం కేసు

ఒకని అరెస్టు

తిరుపతి, జూన్ 8—నిన్న సాయంత్రం ఇచ్చట పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పి వెంకటాచల రెడ్డిగారు కడపజిల్లాకు చెందిన జయం వెంకటపతి అనే వానిని అరెస్టు చేశారు అతనివద్దనుంచి ఉమ్మెత్త గింజలను, అందుకు సంబంధించిన మరికొన్ని వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు కూడా తెలుస్తున్నది

ఇటీవల తిరుపతిలో కొందరు దేవుడు ప్రసాదం పేరుతో విషం కలిపిన పదార్థాలు తినిపించి వారికి తెలివితప్పిన పిమ్మట డబ్బు అపహరించడం జరిగింది చిత్తూరులో కూడా ఈ విధంగానే కొన్ని నేరాలు జరిగినవి

తెలియని వ్యక్తులు దేవుడిప్రసాదం పేరుతో పెట్టే వస్తువులను తినవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.

రొంపేరు బంజరుల పంపకానికి ప్రారంభోత్సవం

—మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారిచే

పొన్నూరు, జూన్ 10—

రొంపేరు బంజరుభూముల పంపకానికి నేటి మధ్యాహ్నం చీరాలలో ప్లానింగు మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ప్రభుత్వం ఆమోదించిన ఉత్తరువుసుకూడా ఆయన ప్రకటించారు.

రొంపేరు ఇరిగేషన్ డెవలప్‌మెంటు కమిటీ వారు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు

రొంపేరు బంజరు పంపకం సందర్భంలో ప్రభుత్వం చేసిన ఉత్తరువు క్రింది విధంగా వుంది.

"1946 ఏప్రిల్ 29 వ తేదీ గల పబ్లిక్ వర్క్సు శాఖ వారి నెం 1255 రు జి ఓ లో మంజూరు చేయబడిన స్కీము ఫలితంగా బాపట్ల తాలూకాలోని రొంపేరు డ్రెయిన్ అభివృద్ధి చేయబడి రొంపేరు ప్రాంతంలో విస్తారమైన పోరంబోకు భూములు సాగుకు లాయకుగా చేయబడినవి. ఈ భూములను తాత్కాలికంగా కౌలుకు ఇప్పించాలని కోరుతూ హరిజనులు, వెనకబడిన జాతులవారు, రాజకీయ బాధితులు మున్నగువారు అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసుకొన్నారు

రొంపేరు ప్రాంతంలోని భూముల మంజూరు విషయంలో తగు ప్రతిపాదనలు చేసేనిమిత్తం ఒంగోలు సబ్-కలెక్టర్, గుంటూరు జిల్లా సంక్షేమ శాఖాధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ప్రభుత్వం ఒకకమిటీని ఏర్పాటు చేసింది ఈ భూముల మంజూరు ప్రతిపాదనలకు సంబంధించిన వివిధ విషయాలపై సమాచారం సేకరించేనిమిత్తం ఒక స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకూడా నియమింపబడ్డారు

కమిటీనివేదికను దానిపై గుంటూరుజిల్లా కలెక్టరు, రెవిన్యూబోర్డు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పంపిన రిమార్కులను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించిన పిమ్మట క్రింది ఉత్తరువు జారీ చేస్తున్నది

(1) 2-6 ఫర్లాంగుల మధ్యగల మొత్తం భూమి, 1½-2 ఫర్లాంగులమధ్య ఇరిగేషన్ చీఫ్ ఇంజినీరు ఆక్షేపణ లేని ప్రాంతం, పేరాలకు ఎగువను చినగంజాంలోని అప్పేరుకు దక్షిణంగా మూలపాలెం, జమ్ములపాలెం కంకటపాలెం వగైరా గ్రామాలకోగల 2,425 ఎకరాల భూమి మంజూరుకు అనుమతించబడింది ఇది రొంపేరు పోరంబోకులో అంతర్భాగంగా వుండడమేకాక రొంపేరు అభివృద్ధి స్కీముదీనికి లాభించింది. ఆరవ ఫర్లాంగు సరిహద్దుకు అవల, రొంపేరు ప్రక్కనే గల 2 200 ఎకరాల శిస్తు నిర్ణయించిన బంజరు భూమి కూడా మంజూరుచేయబడుతుంది.

(2) ఈ భూములు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిద్ధంచేసిన జాబితా మేరకు శివాయ్ జమాదారులకు మంజూరుచేయబడుతాయి

(3) మంజూరు చేయదగిన గరిష్ఠ పరిమితి ఒక్కొక్క వ్యక్తికి మాగాణి అయితే 2½ ఎకరాలు, మెట్ట అయితే 5 ఎకరాలుగా నిర్ణయించబడింది అయితే, ఆ వ్యక్తికి ఇతర చోట్లగల భూములను కూడా లెక్కలోకి తీసుకొని దానితో కూడా కలిపి మాగాణి అయితే 2½ ఎకరాలు, మెట్ట అయితే 5 ఎకరాలు మంజూరు చేయాలి నూటికి 10 వంతులకు మించకుండా హెచ్చు తగ్గులు వున్నా ఫర్వాలేదు

(4) ఏ. మంజూరైన భూమిని ఇతరులకు అన్యాక్రాంతం చేయకూడదు వంశపారంపర్యంగా అనుభవించవచ్చు. (బి) మంజూరైన భూమిని పట్టదారు లేక అతని కుటుంబసభ్యులు స్వంతంగా సాగుచేయాలి స్వంత అజమాయిషీ క్రిందగాని, కుటుంబంలోని మరొకరి అజమాయిషీ క్రింద గాని కూలీలతో సాగు చేయించుకోవచ్చు. (సి) పై షరతులకు భంగం కలిగించే పక్షంలో మంజూరును రద్దుచేసి తన యిష్టం వచ్చిన మరొకరికి ఆ భూమిని మంజూరు చేసే అధికారం ప్రభుత్వానికి వుంది

(5) మార్కెట్ విలువతో పని లేకుండా భూమి వుచితంగా మంజూరు చేయబడుతుంది

(6) రిజిష్టరైన సహకార సంఘాలకు పై నిబంధలమేరకు వాటిలోని సభ్యులకువ్యక్తిగతంగా ఎంతభూమి మంజూరు చేయడానికి వీలవుతుందో అంత భూమి మాత్రమే మంజూరు చేయబడుతుంది. రిజిష్టరు కాని సంఘాలకు కూడా అదే విధంగా మంజూరు చేయబడుతుంది. కాని, లాంఛనంగా మంజూరు చేసేలోగా ఆ సంఘాలను రిజిష్టరు చేయాలి

(7) ఇదివరకే శాశ్వత పట్టాలు పొందిన రాజకీయ బాధితుల భూముల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు తాత్కాలికంగా మాత్రమే మంజూరైన సందర్భాలలో మంజూరు నాటికి ఆ భూములు శివాయి జమాదారుల ఆక్రమణలో లేకపోయిన పక్షంలోనే మంజూరు ఖాయం చేయబడుతుంది పైన పేర్కొన్న (3) వ అంశంలోని భూమి పరిమితులు రాజకీయ బాధితులకు వర్తించవు (8) సంఘాలు యిచ్చే కార్యక్రమం నాలుగు మాసాలలో పూర్తికావాలి

(9) ఈ కార్యక్రమ నిర్వహణకు 1953 మే 1 వ తేదీగల జి ఒ మేరకు మంజూరై పనిచేస్తున్న సిబ్బంది కాక అదనంగా ఒక అప్పర్ డివిజన్ గుమాస్తా, ఒక టైపిస్టు, ఒక్కొక్కరికి ఇద్దరు గొలుసు లాగేవారితో ఇద్దరు తాలూకా సర్వేయర్లు ఒక అటెండరు ఒక జిల్లా సర్వేయర్, ఒక డ్రాఫ్టుమన్, జిల్లా సర్వేయర్‌కు ఒక బంట్రోతు మంజూరు చేయబడ్డారు

పై ఉత్తరువు అమలుకు గుంటూరుజిల్లా కలెక్టరు తగుచర్యలు తీసుకుని పక్షానికి ఒకసారి జరిగిన పనిని వివరిస్తూ రెవిన్యూ బోర్డుద్వారా ప్రభుత్వానికి నివేదికలు ఎంపుతూ వుండాలి"

రాష్ట్రంలో బోర్డు హైస్కూళ్ళు

విద్యాశాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారి ప్రకటన

కర్నూలు, జూన్ 10—రాష్ట్రంలో జిల్లా బోర్డుల ఆధ్వర్యాన నడుస్తున్న హైస్కూళ్లు మూసివేయబడవలసిన పరిస్థితి ఏర్పడదని తాము నమ్ముతున్నట్టు నేడు విద్యా శాఖా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు ప్రకటించారు.

చాలమంది దాతలు ఇది వరలో వాగ్దానం చేసిన విరాళాలు వసూలు కాకపోవడంవల్ల రాష్ట్రంలో సుమారు ఒక 100 బోర్డు హైస్కూళ్లు మూసి వేయబడవచ్చు నన్న భయం లోగడ వెల్లడించబడింది.

అయితే ప్రభుత్వ విజ్ఞప్తులను పురస్కరించుకొని దాతలు చాలమంది తమ పూర్వపు వాగ్దానాలను చెల్లించడానికి ఇప్పుడు ముందుకు వస్తున్నారని శ్రీ పట్టాభి రామారావుగారన్నారు లోగడ తాను గుంటూరుజిల్లా వెళ్ళినప్పుడు ఈ విషయాన్ని స్వయంగా చూశానన్నారు

విరాళాలు వసూలు కావడానికి జూన్ 10 వ తేదీ చివరితేదీగా నిర్ణయించబడిందని, మరికొంచెం వ్యవధినిస్తే మొత్తం విరాళాలన్నీ వసూలుకాగలవని తాను విశ్వసిస్తున్నానని ఆయన పేర్కొన్నారు

జాతీయ విస్తరణ కేంద్రాల సర్వే

చాలాభాగం ముగిసినట్టు ప్రకటన

కర్నూలు, జూన్ 10—గత ఉగాదినాడు రాష్ట్రంలో ప్రారంభోత్సవం జరిగిన 22జాతీయ విస్తరణ కేంద్రాలలో చాలాభాగం ప్రాథమిక సర్వే కార్యకలాపాలు సమాప్తమైనవనీ, గ్రామాలతో సంబంధం పెంపొందించుకొని దంతోపాటు గ్రామ సేవకులు ప్రజల అవసరాలను, అందుబాటులో వున్న సౌకర్యాలను బట్టి అంచనా వేసుకొనడానికి ఈ సర్వే ఉపయోగపడగలదనీ డెవలప్‌మెంటు కమిషనర్ డాక్టర్ నటరాజన్ నేడిచ్చట ఒక ఇంటర్వ్యూలో తెలిపారు భవిష్యత్తులో కూడా వివిధ రంగాలలో సాధించవలసిన అభివృద్ధిని అంచనా వేసుకొనడానికి కూడా ఈ సర్వే ఉపయోగకరంగా వుండగలదన్నారు

ఆయా ప్రాంతాలలో వర్షపాతం, నీటి పారుదల సౌకర్యాలు, వ్యవసాయ విధానాలు, భూస్వామ్య విధానం, గృహవసతి పరిస్థితి ఆర్థిక వసతులు, పరిశ్రమలు, వినోద కార్యక్రమాలు మున్నగు వాటికి సంబంధించిన వివరాలు సేకరించబడినవన్నారు. ఈ వివరాలకు మూడు కాపీలు తయారు చేయబడినవని ఒకటి బ్లాక్ ఆఫీసరువద్ద, మరొకటి జిల్లా కలెక్టరువద్ద, మూడవది డెవలప్‌మెంటు కమిషనరువద్ద వుంటాయనీ తెలిపారు

ఈ 22 బ్లాకులలోను 1587 గ్రామాలు, అనగా రాష్ట్రంలోని మొత్తం గ్రామాలలో నూటికి పదివంతులు చేరివున్నాయి ఈ బ్లాకులకు అవసరమైన సిబ్బంది నియామకం పూర్తి అయినదనీ, వారు తమతమ పనులలో స్థిరపడుతున్నారనీ కమిషనర్ తెలిపారు

ప్రతి బ్లాకు ఒక బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ క్రింద వుంటుంది. ఆయనకు ఇద్దరు సాంఘిక విద్యా వ్యవస్థాపకులు (ఒకరు స్త్రీ, మరొకరు పురుషుడు) సహాయంగా పని చేస్తారు. వ్యవసాయానికి ఒకరు, పంచాయతీలు, సహకారోద్యమాలకు ఒకరు, పశుగణాభివృద్ధికి ఒకరు, నీటిపారుదల వ్యవహారాలకు ఒకరు వ్యవస్థాపకులు వుంటారు

దేశం మొత్తంలో ఈ బ్లాకులలో సాంఘిక విద్యా వ్యవస్థాపకులుగా హెచ్చుమంది స్త్రీలను నియమించినందుకు ఇటీవల ఇచ్చటకు వచ్చిన కేంద్ర సంక్షేమ సంస్థ చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఆంధ్ర ప్రభుత్వాన్ని అభినందించారు

డాక్టర్ ఎస్. దక్షిణామూర్తి

ఆంధ్ర ఆరోగ్యశాఖ డైరెక్టరుగా నియామకం

కర్నూలు, జూన్ 11—కొంతకాలం కిందటవరకు అంతర్జాతీయ ఆరోగ్యసంస్థలో పనిచేస్తూ వున్న డాక్టర్ ఎస్ దక్షిణామూర్తి గారు ఆంధ్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ డైరెక్టరుగా నియమింపబడినారు ప్రస్తుతం ఆ పదవిని నిర్వహిస్తున్న డాక్టర్ డి సుబ్బారావుగారు వారి పూర్వపు ఉద్యోగానికి రివర్టు చేయబడినారు

ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్

మద్రాసు, జూన్ 10—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ నేడు సాయంత్రం 4-55 గంటలకిల్లా మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు రావడానికి బదులు దారిలో ఎక్కడో ఆగిపోవడం వల్ల మూడుగంటలు ఆలస్యంగా వచ్చింది

మద్రాసు, జూన్ 9—త్యాగరాయనగర్‌లోని మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ కార్యాలయంలో జూన్ 12 వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు శ్రీమతి రుక్మిణి అరండేల్ (యం పి) గారు నృత్యం అనుశీర్షికపై ఉపన్యసిస్తారు

తిరువాన్కూరు-కొచ్చిన్ యూనియన్ హైకోర్టు బెంచి తిరువేంద్రంలో సెలవులు బడిందని, జస్టిస్ కె ఎస్ గోవింద పిళ్లై జస్టిస్ టి కె జోసెఫ్ ఈ బెంచి న్యాయమూర్తులుగా నియమించబడ్డారని హైకోర్టు రిజిస్ట్రారు జూన్ 8 వ తేదీన ప్రకటించారు

ప్రభుత్వ కాలేజీలలో విద్యార్థులకు సీట్లు

మద్రాసులో నిబంధనావళి సవరణ

మద్రాసు జూన్ 10—1954-55 లో గవర్నమెంటు కాలేజీలలో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించిన నిబంధనావళిలో కొన్ని మార్పులు ప్రవేశ పెట్టాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది

ఈ ఏడాదిలో అభ్యర్థులు దిగువ నిబంధనల ప్రకారం ఎంచుకొనబడుతారని ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

గవర్నమెంటు వృత్తి కళాశాలల్లో విద్యనభ్యసించే నిమిత్తం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం వున్న రోజుల్లో అభ్యర్థులు ప్రాంతీయ పద్ధతి ప్రకారం ఎంచుకొనబడేవారు జనాభాను బట్టి వివిధ ప్రాంతాలకు సీట్లు కేటాయించబడుతూ వుండేవి ఇందుకోసం రాష్ట్రం నాలుగు ప్రాంతాలుగా—పశ్చిమ కోస్తా, తమిళజిల్లాలు, సర్కార్లు, రాయలసీమ - విభజించబడింది అన్ని జిల్లాలకు తగు ప్రాతినిధ్యం కలుగ జెయ్యడానికి జిల్లాలకు కోటాలు నిర్ణయించే పద్ధతి దాని స్థానంలో ప్రవేశ పెట్టబడింది దీని ప్రకారం మొత్తం సీట్లలో రాష్ట్రం వెలుపలినుంచి వచ్చే విద్యార్థులకు రిజర్వు చేయబడిన సీట్లు తగ్గించబడుతాయి మిగతా వాటిలో నూటికి 15 వంతుల సీట్లు షెడ్యూల్డు తరగతులవారికి ఇవ్వబడుతాయి వెనుకబడిన జాతులవారికి నూటికి 25 వంతుల సీట్లు కేటాయించబడుతాయి మిగతా సీట్లు వివిధ జిల్లాలమధ్య విభజించబడుతాయి

మెడికల్ కాలేజీలలో స్త్రీ అభ్యర్థులకు రాష్ట్రంలోని అభ్యర్థుల కున్న సీట్లలో నూటికి 20 వంతుల సీట్లు కనీసంగా ఇవ్వబడుతాయి

వృత్తి కళాశాలలకు సెలక్షన్ కమిటీలను నియమిస్తూ మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్టు తెలుస్తున్నది.

వైద్యుల పిల్లలకై మెడికల్ కాలేజి

డాక్టర్ సి. యస్. పటేల్ సూచన

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి)

బొంబాయి, జూన్ 9—ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ సి ఎస్ పటేల్ నేడిక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ మెడికల్ కాలేజీలలో ప్రవేశమిచ్చే నేటి పద్ధతి ఏమీ బాగుండలేదని, వైద్యులు తమ పిల్లల నిమిత్తం తమంత తాముగా ఒక మెడికల్ కాలేజీని నిర్వహించుకోవాలని పేర్కొన్నారు వైద్యుల పిల్లలకు సహజంగా వైద్యంపట్ల ఆసక్తి వుంటుందని, కాని వారిలో పెక్కుమందికి ఈ వృత్తిని అవలంబించే అవకాశం లభించడం లేదని కనక వైద్యులు తన సూచనగురించి శ్రద్ధగా పరిశీలించాలని ఆయన పేర్కొన్నారు

వైద్యులకు పునశ్చరణ తరగతులు

న్యూఢిల్లీ జూన్ 9—ఇండియా ప్రభుత్వ వైద్య సదుపాయాల కల్పన ప్రణాళిక క్రింద నియమించబడిన వైద్యులకు పునశ్చరణ తరగతులు వరుసగా నిర్వహించ బడతాయి ఆ తరగతులను కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయంవారు ఏర్పాటు చేస్తున్నారు మొదటి బ్యాచికు జూన్ 10 నుంచి జూన్ 30 వరకూ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయబడ్డాయి

రోగనిదానంలోను, చికిత్సలోను ఆధునిక పద్ధతులను వైద్యులకు తెలియచేయడమే ఈ తరగతులను ఏర్పాటు చేయడంలోని ప్రధానోద్దేశం ఈ కార్యక్రమంలో వైద్యవృత్తిలో వున్న సీనియర్ సభ్యులే పాల్గొంటారు

ఇదిగాక వైద్యుల సమావేశాలు తరుచుగా ఏర్పాటు చేయబడుతూ వుంటాయి వైద్యవిషయాలకు సంబంధించిన అతిక్లిష్ట సమస్యలు ఆ సమావేశాలలో చర్చించబడతాయి. కేంద్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో ఉత్తమశ్రేణికి చెందిన వైద్యగ్రంథాలయం వున్నది ఈ ప్రణాళిక క్రింద నియమించబడ్డ వైద్యఉద్యోగులు ఆ గ్రంథాలయాన్ని పూర్తిగా వినియోగించుకోవచ్చు

యల్. ఐ యం. డాక్టర్ల పేర్లు

మద్రాసు, జూన్ 10—జి సి ఐ యం, యల్ ఐ యం డిప్లొమాలు పొందిన డాక్టర్ల పేర్లను టెలిఫోన్ డైరెక్టరిసిలో 'వైద్యులు' అను శీర్షిక కిందకాక 'డాక్టర్లు' అన్న శీర్షిక కిందనే నమోదు చెయ్యాలని టెలిఫోన్ అధికారులకు తెలియ పరచడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించినట్టు ఆరోగ్య మంత్రి శ్రీ ఏ బి షెట్టిగారు నేడు సెక్రెటేరియట్ వద్ద పత్రికా విలేకరులకు చెప్పారు.

ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షుని గౌరవార్థం విందు

మద్రాసు, జూన్ 10—శ్రీ జె వి సోమయాజులుగారు ఆంధ్ర వాణిజ్యమండలి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంలో ఆయన గౌరవార్థం శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరిగారు గతరాత్రి తమ గృహంలో విందు చేశారు

ఆంధ్ర ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి మునికన్నయ్య నాయుడు ఆంధ్రరాష్ట్ర కేంద్ర భూమితనఖా బ్యాంకి కార్యదర్శి శ్రీ యం దత్తాత్రేయులుగార్లు, తదితర ప్రముఖులు విందుకు హాజరైనారు

కృష్ణామండల రచయితల ద్వితీయ మహాసభ బందరు టౌను హాలులో జూన్ 13 వ తేదీ సాయంకాలం 4 గంటలకు బందరు ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమాన్ యస్ టి జి వరదాచార్యులుగారి అధ్యక్షత క్రింద జరుగుతుంది.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ

ఈ ఏడే ప్రారంభించ బడగలదని విద్యామంత్రి ప్రకటన

కర్నూలు, జూన్ 10—విద్యా మంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభి రామారావుగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ, ఈ సంవత్సరంనుంచీ శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీని ప్రారంభించాలని తాను ఆతృతచెందుతున్నానని, అయితే కొత్త యూనివర్సిటీకి చీఫ్ జస్టిస్ ఛాన్సలర్‌గా వుండాలనే ప్రతిపక్షం సవరణమూలంగా, మన కృషిలో కొంత విలంబన జరగవచ్చునని పేర్కొన్నారు

ఎంతో కొంత విలంబన జరిగినా, కనీసం ఆగస్టునాటికైనా కొత్తయూనివర్సిటీని ప్రారంభించవచ్చునని, ప్రస్తుతానికి కాలేజీలు ఎఫిలియేట్ చెయ్యబడవు కనక యిలా చెయ్యడంవల్ల చిక్కులు కలగవని అన్నారు, అకెడమిక్ సంవత్సరం కొంచెం ఆలస్యంగా ప్రారంభమైనాకొంచెం ఆలస్యంగా ముగిసేటట్టుయూనివర్సిటీ అధికారులు నిర్ణయించవచ్చునని కూడా ఆయన అన్నారు

దేశముఖ్ దంపతులు

మద్రాసు, జూన్ 10—నిన్న సాయంత్రం దేశముఖ్ దంపతులు జెమినీ స్టుడియోను సందర్శించారు

శ్రీ ఎస్ ఎస్. వాసన్‌గారు వారికి స్వాగతమిచ్చారు తర్వాత స్టుడియోకు సంబంధించిన వివిధ భాగాలను వారికి ఆయన చూపారు ఒక హిందీపిలిం షూటింగ్‌ను వారు చూశారు

దేశముఖ్ దంపతులు నేటి ఉదయం విమానంలో త్రివేంద్రం వెళ్లారు వారు మద్రాసుకు తిరిగి జూన్ 17 వ తేదీని వస్తారు

• • •

మంగళగిరి, జూన్ 7—భారత ప్రభుత్వ ఆర్థిక శాఖ మాత్యులు శ్రీ చింతామణి దేశముఖ్ ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారితో కలిసి ఈ ప్రాంతంలో నూతనంగా నిర్మింపబడుతున్న బేతపూడి హరిజన కాలనీని ఈ నెల 26 వ తేదీని సందర్శించడానికి రానున్నారు ఆ సందర్భంలో మంగళగిరి పంచాయతి బోర్డువారు శ్రీ దేశముఖ్ దంపతులకు సన్మానం చెయ్యడానికి ఏర్పాట్లు చేస్తున్నారు శ్రీ దేశముఖ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానమునకు వచ్చి స్వామినిదర్శించగలరని తెలుస్తున్నది

తెలుగు షార్టుహాండ్

కర్నూలు, జూన్, 10—తెలుగుటైపు రైటరు, షార్టుహాండ్ సమస్యల పరిశీలనకు నియమింపబడిన కమిటీ కోరిన ప్రకారం దాని నివేదికను అందజేయవలసిన గడువును జులై 31 వ తేదీవరకు ఆంధ్రప్రభుత్వం పొడిగించింది

ఈ కమిటీ సభ్యులు జూన్ 19, 20 తేదీలలో విశాఖపట్నం, 21, 22 తేదీలలో మచిలీపట్టణంవెళ్ళి ఆయా ప్రాంతాలవారి సూచనలు, సలహాలు పొందదలచారు కూడా

రేడియో

(జూన్ 13, ఆదివారం)

విజయవాడ 357 1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె వా); 7-15 మద్రాసు బి వలె, 7-30 మద్రాసు ఏ వలె 8-0 (ఆం వా), మధ్యాహ్నం 1-0 మద్రాసు వలె, 1-30 మద్రాసు ఏ వలె; 1-40 (హిం తె. వా); 4-0 బొమ్మరిల్లు - నిర్వహణ పొందూరి వెంకటేశ్వరరావు, సాయంత్రం 5-30 కె, జగ్గన్ (వే), 6-0 పై శారదాదేవి (గీ) 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 (తె వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 (స్టూ రి). 7-45 పై శారదాదేవి (గీ); 8-0 టి ఎస్ సి వెంకటనారాయణాచార్యులు (పి), జె సింహాచలం (మృ). 9-0 (ఆం వా), 9-15 'రసమయి' సాహిత్యకార్యక్రమం—నిమిషాలు: అనుభూతులు, కథానిక—రచన హితశ్రీ. 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం, 7-30 (రి). 8-0 (ఆం వా), 8-15 హరికేశనల్లూరు ఎమ్ వైద్యలింగం (గా); మధ్యాహ్నం 1-0 ఏ ఐ ఆర్ వాద్యగోష్ఠి, 1-30 (రి), 1-40 (హిం. వా); 1-50 (రి), 2-10 (రి); 3-0 కె ఆర్. లక్ష్మి (గా), చిత్తూర్ గోపాలకృష్ణన్ (వ), ఎస్ వి ఎస్ నారాయణన్ (మృ). 4-30 (రి), సాయంత్రం 5-30 తేరళందూర్ వి శ్రీనివాసాచారి, 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, (ఆం), 6-25 ఎస్ శ్యామల (గా), 6-45 కె ఎస్. కృష్ణన్ (గా), 7-30 (రి), 7-45 విజయలక్ష్మి నటరాజన్ (గా), 9-0 (ఆం వా), 9-15 తంజావూర్ ఆర్ బాలసుబ్రహ్మణ్యం (గా); 9-45 (రి), 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె వా)—వాతావరణ సూచన; 7-15 (రి); 8-30 (స్టూ రి); మధ్యాహ్నం 1-30 (ఆం వా); 1-40 (రి), 1-50 (తె వా), 2-0 నిలయ విద్వాంసులు (వే), 2-15 ఆట విడుపు — నిర్వహణ న్యాపతి రాఘవరావు, 4-0 (స్టూ రి), సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-30 టి కె రామచంద్రన్ (వ), 9-15 'రసమయి' సాహిత్య కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 9-45 (స్టూ. రి), 10-0 (రి), 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 నోరి నాగభూషణం(వ), 7-30 ఎమ్. వెంకటనరసింహాచారి (గీ); 7-45 వి కమలాకర్ (గీత్), 8-0 (ఆం హిం వా); 8-30 బెంగాలీబాయ్ (ఖయాల్ శుక్లబిలావల్), 9-0 పిల్లల కార్యక్రమం 9-45 బాలవినోదం కార్యక్రమం, మధ్యాహ్నం 12-30 ఉమంగ్ అవుర్ తరంగ్, 1-0 బెంగాలీబాయ్ (ఖయాల్ బృందావనీ సారంగ్); 1-30 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 ఆర్ జి హొన్నావర్ (ది); 5-45 వి కమలాకర్ (గీ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ — సంజయరాయబారం పురాణ కాలక్షేపం, గీతావళి - ఎమ్ వెంకటనరసింహాచారి, 7-0 (తె వా); 7-15 గ్రామసీమ—

(మిగతా 6 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

లోకాభిరామాయణం రూపకం, గీతావళి: ఎమ్ వెంకటనరసింహాచారి, విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, దరలు. 8-0 నోరి నాగభూషణం (వ), 9-0 (ఆం ఉ వా); 9-30 ఆర్ జి హొన్నావర్ (ది). 9 45 బెంగాలీబాయ్ (ఖయాల్ మారుబేహాగ్), 10-15 ఆర్ జి హొన్నావర్ (ది). 10-30 ప్రసార సమాప్తి.



పెయిన్ కిల్లర్
తలుపు సరాసరి మీ ఎముకలనుండి ఉత్పత్తియగు నొప్పిని పెయిన్ కిల్లర్ సుసక్రమంగా సేవించిన అట్టి బాధలన్నిటిని పూర్తిగ పోగొట్టును.
మరియు జలుబు, బేదులు, కడుపులోని / నొప్పి, వంకర, నొప్పి మొదలగు వాటికై.
PERRY DAVIS'
PAINKILLER
ఒక బాటలు ఎ మంచి దుకాణంలో నైన కొనండి

జలుబులు, శైత్యం


జలుబులు, శైత్యం దగ్గులు గొంతు పుండు, ఇన్‌ఫ్లూయెంజా, బ్రాంకైటిస్, ఇతర బాధలు వచ్చినప్పుడే పెప్సు సేవించండి. పెప్సు వచ్చిందంటే క్రిమి నిర్మూలనకరమైన ఔషధసారాలు రొమ్ము, శ్వాస కోశాంతర్భాగాలలో ప్రవేశిస్తున్నట్లు మీకే తెలుస్తుంది. పెప్సు క్రిములను సంహరించి, వాపును పోగొట్టి శ్వాసోపశమనం కలిగిస్తాయి పెప్సునే వైద్యులు సిఫారసు చేస్తారు.
పెప్సు సేవించండి.
PEPS
క్రిమి సంహారకరమైన గొంతు, రొమ్ము బిళ్లలు.
సోల్ ఏజంట్లు: దాదా అండ్ కంపెనీ, పి. టి. మద్రాసు.

కుష్టు-బొల్లి
చికిత్సగ్యారంటీ * కేటలాగుడబితం
రు1000 ల బహుమానం
గుణమీరకని ఋజువు చేయువారు
జయరాం & కో. పసలపూడి
రామచంద్రపురం తాలూకా తూ గో జిల్లా

సహకార సంఘాలద్వారా నీరాగీత:

కేంద్ర ప్రభుత్వం సలహాదారు సూచన

కర్నూలు, జూన్ 10—నీరా గీతకు లైసెన్సులు వ్యక్తులకు గాకుండా, సహకార సంఘాలకు మాత్రమేయిస్తే, నీరా విషయంలో జరిగే అక్రమాలను నిరోధించడానికి వీలుకాగలదని తాటిబెల్లం పరిశ్రమలో కేంద్రప్రభుత్వ సలహాదారైన శ్రీ గజానన్ నాయక్ నేడిచ్చట ఒక ఇంటర్వ్యూలో సూచించారు.

మద్యనిషేధ నిబంధనలకు భంగం కలుగకుండా చేసే నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం స్వయంగా కొన్ని ఆదర్శ నీరా కేంద్రాలను ప్రారంభించడం మంచిదని ఆయన సూచించారు.

ప్రస్తుతం బొంబాయి, మైసూరు ఉత్తర ప్రదేశ్, బీహార్, హైదరాబాద్, మద్రాసు రాష్ట్రాలలో నీరా స్కీములు జయప్రదంగా అమలు జరుగుతున్నా యన్నారు.

గీతపనివారికి సరియైనసలహాలు ఇవ్వడం, విక్రయ సౌకర్యాలు కల్పించడం లేకపోయినందువల్లనే నీరా దుర్వినియోగం చేయడం జరుగుతున్నదనీ, ముఖ్యంగా నీరాకు, అందుకు సంబంధించిన పదార్థాలకు మార్కెట్ సౌకర్యాలు వుంటే దుర్వినియోగాన్ని నిర్మూలించవచ్చుననీ అన్నారు.

ఆంధ్రప్రభుత్వం అమలు జరుపగోరుతున్న తాటిబెల్లం పరిశ్రమ స్కీము సందర్భంలో అఖిల భారత ఖాదీ, గ్రామోద్యోగసంఘం ప్రతినిధులు, కేంద్రప్రభుత్వ సలహాదారు అయిన నాయక్ ఇచ్చటికి వచ్చారు.

పరిశుద్ధమైన నీరా పట్ల ప్రజలకు ఆసక్తి పెంపొందించి తగినంత సరుకు సప్లయి చేయగలమనీ, సున్నం వేస్తే కొన్ని గంటలు నీరా పులియకుండా వుంచడం సాధ్యమనీ, కాని మంచుగడ్డవేస్తే నీరా పులిసిపోకుండా దూర ప్రదేశాలకు కూడా రవాణా చేయవచ్చుననీ, కొంచెం బియ్యపు అన్నం కూడా కలిపితే నీరాకు మంచి రుచి రాగలదనీ అన్నారు

ఆంధ్రలో, ముఖ్యంగా పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాలలో చిరకాలంగా తాటిబెల్లం పరిశ్రమ కలదనీ, ఈ పరిశ్రమ సంగతి బాగా తెలియని కొన్ని జిల్లాలలో నీరా దుర్వినియోగం చేయడం జరుగుతున్నదనీ అన్నారు నీరాతో ఐస్‌క్రీమ్ బిస్కట్లు, టాపీ, వగైరా కూడా తయారు చేయవచ్చునని ఆయన తెలిపారు.

తాటిబెల్లం పరిశ్రమవిషయంలోను, నీరాతో తయారయ్యే ఇతర వస్తువుల విషయంలోను సాంకేతిక శిక్షణ సందర్భంలో అఖిల భారత ఖాదీ గ్రామోద్యోగ సంఘంవారు అవసరమైన సహాయం చేయగల రన్నారు తాటిబెల్లం పరిశ్రమను సంఘ సంస్కరణ క్రియగా ఎంచుకోవా లన్నారు.

తాటిబెల్లం పరిశ్రమ

కేంద్ర ప్రభుత్వ సలహాదారుతో ఆంధ్ర మంత్రుల చర్చ

కర్నూలు, జూన్ 10—తాటిబెల్లం పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా మాజీ గీతపనివారి నిరుద్యోగం నివారించడానికిగల అవకాశాలను గురించి కేంద్ర ప్రభుత్వ సలహాదారు శ్రీ గజాననినాయక్‌తో ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశం, మద్యనిషేధ మంత్రి శ్రీ యస్ బి పి. పట్టాభిరామారావుగార్లు నేడిచ్చట చర్చించారు.

మద్యనిషేధ సూత్రాలకు ఇబ్బంది లేకుండా మాజీగీతపనివారికి తాటిబెల్లం పరిశ్రమద్వారా హెచ్చుగా పని చూపవచ్చునని శ్రీ గజానన నాయక్ విలేకరులతో అన్నారు.

ఈ స్కీమును అమలుజరపడానికి ఆంధ్ర ప్రభుత్వం ఇష్టపడే పక్షంలో అఖిలభారత గ్రామ పరిశ్రమల సంఘంద్వారా సహాయం ఏర్పాటుచేయబడగల దన్నారు.

కల్లుగీత సత్యాగ్రహులకు రెండేళ్ల కఠిన శిక్షలు

గుంటూరు మేజిస్ట్రేటుచే

గుంటూరు, జూన్ 11—నిన్న యిచ్చట ఇద్దరు కల్లుగీత సత్యాగ్రహులకు అడిషనల్ ఫస్టు క్లాస్ మేజిస్ట్రేటు రెండేసి సంవత్సరాల కఠినశిక్షలు విధించారు

ఇటీవల గుంటూరుజిల్లా గీతపనివారి మహాసభలో చేయబడిన తీర్మానం మేరకు కంతేరు వాస్తవ్యుడైన శ్రీ సి హెచ్ నాగేశ్వరరావు, జూపూడి వాస్తవ్యుడైన శ్రీ కల్లూరి కోటేశ్వరరావు అనేవారు పట్టణం పొలిమేరలో వున్న ఈతచెట్లనుంచి కల్లుగీసి సత్యాగ్రహం చేశారు

పోలీసులువారిని వెంటనే అరెస్టుచేసి అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటుఎదుట హాజరు పరచగా ఆయన ముద్దాయి లిద్దరికిచెరి రెండేళ్ల కఠినశిక్ష విధించారు

మోదుకూరులో గీత పనివారి సత్యాగ్రహం

నలుగురికి సంవత్సరం చొప్పున కఠిన శిక్ష

తెనాలి జూన్ 11—తెనాలి తాలూకా మోదుకూరు గ్రామంలో నిన్న గీతపనివారు సత్యాగ్రహం చేశారు మద్యనిషేధ శాసనాన్ని బహిరంగంగా ఉల్లంఘించడానికి [illegible] శాసనాన్ని రద్దు చెయ్యాలని నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు

సత్యాగ్రహులు కల్లు గీయగా, పోలీసు ఇన్‌స్పెక్టర్ కె ఇ శామ్యూల్ అరెస్టు చేశారు వారిపై తెనాలి అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ జి అంకయ్యనాయుడు గారి వద్ద చార్జీ షీటు దాఖలు చేశారు ఆయన సత్యాగ్రహులు ఒక్కొక్కరికి సంవత్సరం కఠినశిక్ష విధించారు శిక్ష విధింపబడినవారందరు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు పంపబడ్డారు

శిక్షపడ్డ సత్యాగ్రహులు శ్రీయుతులు దాసరి అచ్చయ్య, దాసరి గురవయ్య వీరంకి రాఘవయ్య, సింహాద్రి రాఘవయ్యగార్లు.

ఇజ్రాయెల్‌కు నెహ్రూ కానుక

టెల్‌అవీవ్, జూన్ 10—ఇజ్రాయెల్‌కు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ కానుకగా యిచ్చిన పులిపిల్ల 'సలీమ్' నేడు యిక్కడకు చేరింది ఇజ్రాయెల్ ఇండియాల మధ్య రాజకీయ సంబంధాలు యింకా ఏర్పడకున్నా ఇజ్రాయెల్ ఎడల ఇండియాకు గల సుహృద్భావానికిది సూచన అని ఇజ్రాయెల్ పత్రికలు ప్రకటించినవి

అమ్మకం నోటీసు

విశాలమైన ప్రదేశంలో నిర్మింపబడిన తిరుమలై తిరుపతి దేవస్థానముల తాలూకు దిగువ విశ్రాంతి గృహములు బహిరంగ వేలములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే దిగువ తెలిపినచోట్ల ఆయా రోజులలో అమ్మబడును పాట పెట్టదలచినవారు రు. 500/- (అయిదు వందలు) ధరావతు సొమ్ముకట్టి, అమ్మకంలో పాల్గొనవలెను హెచ్చుపాటదారు, ఇంకను అదనంగా, మొత్తం పాటలో నాల్గవ వంతును [illegible] మిగతా సొమ్ము చెల్లించవలెను ట్రస్టీలబోర్డువారి ఖాయమునకు లోబడి అమ్మకములు జరుగును అమ్మకం షరతులు అమ్మకం సమయంలో చదవబడును

1. ఆరంబాకం రెస్టు హౌస్, ఆరంబాకం [illegible]-6-54 ఉ 9 గం లకు జి టి రోడ్డు, ప్రక్కన నిర్మింపబడింది — మామిడిచెట్లు [illegible] కూడ కలవు

విలువ రు. 17,000/-

2 చిలమత్తూర్ రెస్టు హౌస్ చిలమత్తూర్ [illegible]-6-54 ఉ, 9 గం కు

విలువ రు 4,700-/

3 మదరపాకం రెస్టు హౌస్ మదరపా[illegible] 19-6-54 మ 12 గం లకు

విలువ రు 1 500/-

పెన్నలూర్ పేట మొదటి తరగతి రెస్టు పెన్నలూరుపేట 19-6-54 సా 3 గం లకు

విలువ రు 7 000/-

పెన్నలూరుపేట రెండవ తరగతి రెస్టు ను పెన్నలూరుపేట 19 6-54 సా 3 గం లకు,

విలువ రు 5 000/-

[illegible] రెస్టుహౌసు—[illegible] పేట 19-6-54 సా 3 గం [illegible]

విలువ రు [illegible]000/-

(సం) సి అన్నారావు
ఎగ్జిక్యూటివు ఆఫీసరు
తిరుమలై తిరుపతి దేవస్థానము, తిరుపతి

"మీ డబ్బుకు కమ్మని తాజా టీనే ఎక్కువగా పుచ్చుకొనండి" అని పొదుపు నెరిగిన ఈ గుజరాతీ ఇల్లాలు చెప్పుచున్నది.



మీరు కొనే బ్రూక్ బాండ్ టీ, నేర్పయిన మేళవింపు, చెమ్మ చొరనీయని ప్యాకింగుతో తేయాకు తోటల నుండి దుకాణములకు త్వరితముగా సరఫరా చేయుటచేత మంచి తాజాగానూ అతిశుభ్రము గానూ యుండును.

ఎల్లప్పుడు కొనండి

బ్రూక్ బాండ్ ప్యాకెట్ టీ

క్రీడా లోకం

ఇండియా, ఫ్రాన్సు డేవిస్ కప్పు పోటీ

కార్యక్రమం వివరణ

పారిస్, జూన్ 10— యూరోపియన్ మండలం డేవిస్‌కప్పు టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఇండియా-ఫ్రాన్సులకు పోటీ శుక్రవారంనాడు ఇక్కడ ప్రారంభమౌతుంది మొదటి రోజున శ్రీ రామనాథన్, కృష్ణన్, హెఃఖులెట్‌లు నరేష్‌కుమార్, పాలీకిమీలు పోటీ చేస్తారు

రష్యన్ చెస్ ఆటగాండ్రు

అమెరికాకు పయనం

మాస్కో, జూన్ 10—న్యూయార్క్‌లో జూన్ 16వ తేదీనుంచి అమెరికన్ చెస్ ఆటగాండ్రతో పోటీ చేయడం నిమిత్తం సోవియెట్ ప్రముఖ చదరంగం ఆటగాండ్రు నేడు ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి వెళ్ళారు.

ప్రపంచ ఛాంపియన్ బొట్వినిక్‌కు గట్టి పోటీదారైన వసిలి స్మయిస్లోవ్, డేవిడ్ బ్రాన్‌స్టీన్ టీములో కలరు బొట్వినిక్ కూడా న్యూయార్కు వెడతారనుకున్నారుకాని ఏ కారణం వల్లనో అలా జరగలేదు

అమెరికా ప్రభుత్వం, సోవియెట్ ఆటగాండ్రకు ఇచ్చిన 'వీసా'లోవారు న్యూయార్కు నగరంనుంచి ఎటువైపూ 25 మైళ్ళకుమించి పోరాదని వున్నది

మంచూపై గంటకు 421 మైళ్ళ వేగంలో ప్రయాణించిన ప్రముఖుడు

అలమొగార్డో, న్యూమెక్సికో జూన్ 10—లెఫ్టినెంట్ కర్నల్ జాన్ పిస్టేప్ అనే ఒక అమెరికన్ వైమానిక దళాధికారి రేడియో శబ్దంగాలవేసే మంచూపై నడుపబడే బండిని ("స్లెడ్.") గంటకు 421 మైళ్ళ వేగంలో పోనిచ్చి ప్రపంచ రికార్డు స్థాపించాడు.

పాక్ - ఇంగ్లండు మొదటి టెస్టు వాయిదా

లండన్, జూన్ 10— లార్డ్సులో నేడు ప్రారంభం కావలసిన ఇంగ్లండు - పాకిస్థాన్ మొదటి క్రికెట్ టెస్టు పోటీ వర్షం మూలాన నేడు ప్రారంభించబడలేదు ఆట స్థలంలో మడుగులు చాలా ఏర్పడినవి.

ఆంధ్ర ఫుట్‌బాల్ జట్టుకు ధన సహాయం

రాజమండ్రి, జూన్ 11—జులైలో మద్రాసులో జరుగనున్న అఖిలభారత ఫుట్‌బాల్ టోర్నమెంటుకు, ఆంధ్రరాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఒక జట్టును పంపడానికి వీలుగా 600 రూపాయల విరాళం ఇవ్వడానికి రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ బుధవారంనాడు తీర్మానించింది.

చెన్నరాష్ట్ర హోమియోపతి వైద్యసంఘం

మద్రాసు, జూన్ 9—మద్రాసులో హోమియోపతి వైద్యశాలలను నడపడానికి 1½ లక్షల రూపాయలను కేటాయించాలని ప్లానింగ్ కమిషన్‌వారిని అభ్యర్థిస్తూ మొన్న సోమవారంనాడు ఇక్కడ సమావేశమైన చెన్నరాష్ట్ర హోమియోపతి వైద్య సంఘం కార్యనిర్వాహక కమిటీవారు ఒక తీర్మానాన్ని ఆమోదించారు న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణరావుగారు సమావేశానికి అధ్యక్షత వహించారు ఈ సందర్భంలో ఒక రాయబార వర్గంవారు ప్లానింగ్‌కమిషన్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ వి టి. కృష్ణమాచారి, ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్‌గార్లను కలుసుకొన బోతున్నారు హోమియోపతిక్ ఇన్‌ఫరమేషన్ డైరెక్టరీని ప్రచురించాలని కూడా వారు నిర్ణయించారు

అక్కౌంట్స్ టెస్టు పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 11—1954 ఏప్రిల్‌లో స్థానిక సంస్థల ఉద్యోగులకు జరుపబడిన అక్కౌంట్స్ టెస్ట్ పరీక్షలలో ఈ దిగువ రిజిస్టర్ నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రకటిస్తున్నారు.

16, 17, 19, 20

జపాన్ సుహృద్భావ రాయబారవర్గం

మద్రాసు, జూన్ 10—బుద్ధగయపై అధికారం అంతర్జాతీయ బౌద్ధసంస్థకు అప్పగించినందుకు భారత జాతికి కృతజ్ఞత తెలిపే నిమిత్తం ఇండియాకు వచ్చిన జపాన్ సుహృద్భావ రాయబారవర్గంవారు కొలంబోనుంచి నేటి ఉదయం విమానంలో ఇక్కడికి వచ్చారు

ఆ రాయబారవర్గంలో ఇద్దరు బౌద్ధ సన్యాసులు, ముగ్గురు సామాన్య బౌద్ధులు వున్నారు ఇండో-జాపనీస్ సాంస్కృతిక సంఘం కార్యదర్శి శ్రీ యం ఆర్ మూర్తి తదితరులు వారికి స్వాగతమిచ్చారు వారు రేపు కలకత్తా వెళతారు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express' Press Old Madras Club Compound CLUB HOUSE Mount Road, Madras.

ఫజ్‌లుల్ హక్ కోర్కెకు ఫిరోజ్‌ఖాన్ సమర్థన

పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్రాలు పాక్ సమాఖ్యలో ఉప సమాఖ్యగా వుండాలని కూడా సూచన

లాహోర్ జూన్ 10—

పశ్చిమ పంజాబ్ ముఖ్యమంత్రి మాలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, పరిమితాధికారాలు గల కేంద్ర ప్రభుత్వం నెలకొనాలని తూర్పు బెంగాల్ ప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదన, ఆ రాష్ట్రప్రతినిధులు పట్టుదలమాపే పక్షంలో కేంద్ర పాకిస్థాన్ ప్రభుత్వం అంగీకరించవలసిందని అన్నాడు.

'బర్తరఫ్ చేయబడిన తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి ఫజ్‌లుల్‌హక్ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు కరెన్సీ—ఈ మూడు విషయాలలో మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి అధికారం వుండాలని కోరాడు తూర్పు బెంగాల్ వారు కోరినట్లు ఆ రాష్ట్రానికి రాష్ట్రీయ స్వయం నిర్ణయాధికారం ఇచ్చే పక్షంలో పాకిస్థాన్ సమాఖ్యలో పశ్చిమ పాకిస్థాన్ రాష్ట్రాలు ఉపసమాఖ్యగా వుండడం ఉచితమని నా వ్యక్తిగతాభిప్రాయం అని ఫిరోజ్‌ఖాన్ నూన్ అన్నాడు

సింధు లోయ ప్రాంతాన్ని గురించి ప్రపంచ బ్యాంకి సిద్ధపరచిన నివేదికను పాకిస్థాన్ తోసివేసిందా, అని ప్రశ్నించినందుకు ఆయన జవాబు చెబుతూ, ఈ విషయమై సంప్రతింపులకా సున్నితమైన దశలో వున్నవని, ప్రపంచ బ్యాంకి నివేదిక మధ్యవర్తిత్వం వంటిదేకాని పరిష్కర్తృత్వం కాదని అన్నాడు

లాహోర్‌లో "కాఫీ హౌసస్" అంటే తనకు ఎంతమాత్రం గిట్టదనే వార్తను ఫిరోజ్‌ఖాన్‌నూ ఖండించాడు.

మేధా జీవులు, అలవాటుగా కాఫీహౌస్‌లకు వెళ్లేవారు ప్రభుత్వ ప్రతికూల ప్రచారం చేస్తారనే ఆరోపణతో ఈ కాఫీ హౌసెస్‌ను మూసివేయాలని ప్రభుత్వం వుత్తరువుచేస్తుందనే వదంతి సత్యంకాదని, తాను ఒకప్పుడు స్థానిక కాఫీ హౌస్‌కు వెళే వాళ్ళని, తరచు వెళ్ళదలచుకున్నానని కూడా అన్నాడు

లాహోర్ జెయిలుకు అక్బర్‌ఖాన్ బదిలీ

రావల్పిండి కుట్రకేసులో శిక్షించబడిన మాజీ మేజర్ 'జనరల్ అక్బర్‌ఖాన్ సింధ్ హైదరాబాద్ జెయిలు నుంచి లాహోర్ సెంట్రల్ జెయిలుకు బదిలీ చేయబడ్డాడు,

రావల్పిండి కుట్రకేసులో శిక్షితుడైన మరొక ఖైదీ మాజీ ఎయిర్ కమాండోర్ జంజువా ముల్తాన్ జెయిలుకు బదిలీ చేయబడ్డాడు

రావల్పిండి పత్రికా సంపాదకుని అరెస్టు

రావల్పిండి,, జూన్ 10—"పాకిస్తాన్-కాశ్మీర్" అనేస్థానిక వారపత్రిక సంపాదకుడు మిస్టర్ ఎమ్ అబ్బాస్‌నిన్న పంజాబ్ ప్రజారక్షణచట్టం కింద అరెస్టు చేయబడ్డాడు

పాకిస్థాన్ ప్రభుత్వం కాశ్మీర్ వ్యవహారాల శాఖలోని అధికారులను దూషిస్తూ మే 28వ తేదీన ఒక వ్యాసం ప్రకటించినందుకు ఈయన అరెస్టు చేయబడ్డాడని తెలుస్తున్నది.

అబ్బాస్ ప్రస్తుతం లాకప్‌లో వుంచబడ్డాడు

కరాచీలో ముగ్గురు కమ్యూనిస్టుల అరెస్టు

కరాచీ, జూన్ 9—ఇక్కడ నేటి రాత్రి కమ్యూనిస్టులని చెప్పబడుతున్న ముగ్గురు అరెస్టు చేయబడ్డారు

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన విధించబడినప్పటినుంచి ఇక్కడ అరెస్టు చేయబడినవారి సంఖ్య దీనితో 15 అరెస్టు చేయబడిన వారిలో పత్రికా రచయితలు, కార్మిక నాయకులు, ఒక ప్రొఫెసర్, ఒక లాయర్ వున్నారు

తూర్పు బెంగాల్‌లో కమ్యూనిస్టుల ప్రచారం

కరాచీ, జూన్ 10—ఈద్ పండుగనాడు చిట్టగాంగ్ (తూర్పు బెంగాల్) మసీదులలో కొన్ని పత్రికలు తూర్పుబెంగాల్ నూతన ప్రభుత్వానికి ఎదురు తిరగవలసిందని రెచ్చగొట్టే కరపత్రాలు పంచిపెట్టారని "జంగ్" పత్రిక నేడొక వార్తను ప్రకటించింది

ఈద్ పండుగరోజును శోకదినంగా పరిగణించాలని పోస్టర్లు కూడా అతికించారని ఈ పత్రిక ప్రకటించింది

ఇటీవల కమ్యూనిస్టులు తమ చర్యలను తీవ్రతరం చేస్తున్నారని పత్రిక తెలుపుతున్నది

సింధ్ ఆనకట్టకు గండ్లు

లాహోర్, జూన్ 10— డేరాగాజీ ఖాన్ జిల్లాలో సింధునది ఆనకట్టకు గండ్లు పడిన కారణంగా రాజ్‌పూర్ పట్టణంలో చాలాభాగం మునిగిపోయిందని, దీనివల్ల వేలమంది నిరాశ్రయులయారని, గోధుమపంట మునిగిపోయిందని ముల్తాన్ నుంచి వచ్చిన తాజా వార్తలవల్ల తెలుస్తున్నది

వరదబాధితులకు సహాయం చేయడంలో సైనికులు సివిల్ ఇంజినీర్లకు తోడ్పడుతున్నారు

ఝీలం, చీనాబ్ నదులకు వరదలు వచ్చాయనే వార్త సరికాదని నేడు అధికార ప్రకటన ప్రకటించబడింది

సింధు జలాల వినియోగం వివాదం

ప్రపంచ బ్యాంకితో జఫ్రుల్లాఖాన్ చర్చ

వాషింగ్టన్, జూన్ 10—సింధునదీ జలాల వినియోగం విషయమై ఇండియా, పాకిస్థాన్‌లకు ఏర్పడిన వివాద పరిష్కారానికి ప్రపంచ బ్యాంకివారు సూచించిన ప్రతిపాదనలను గురించి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ జఫ్రుల్లాఖాన్ ప్రపంచ బ్యాంకి అధికారులతో సంప్రతింపులు జరిపాడు ఇంతవరకు బ్యాంకి ప్రతిపాదనలపై తుది నిర్ణయం జరగలేదు

ఉభయ దేశాలకు ఎంత నీటిని వినియోగించుకొనడమనే విషయమై వివాదం ఏర్పడినప్పుడు, ఈ సుదీర్ఘ వివాద పరిష్కారానికి ప్రపంచ బ్యాంకి తగు యోచన లివ్వడానికి పూనుకొనడం పాఠకులకు విదితమే

సింధు లోయిలోని మూడు పడమటినదుల నీటిని ఇండియా వాడుకోవాలని బ్యాంకి సూచించిందని తెలుస్తున్నది.

మద్రాసు రాష్ట్రంలో భూసంస్కరణలు

త్వరలో బిల్లు రాగలదని మంత్రి ప్రకటన

మధుర జూన్ 7—మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ సమస్యల పరిష్కారానికి కొద్ది మాసాలలోనే బిల్లు ప్రతిపాదింపబడగలదని ఇచ్చట కాంగ్రెసు కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ భక్తవత్సలం అన్నారు

రాజకీయ బాధితులలో అవసరమైన వారికి సహాయం చేసే విషయం ప్రభుత్వం పరిశీలింపగలదని కూడా ఆయన తెలిపారు

కేరళలో భూస్వామ్య సంస్కరణలు

వచ్చే అసెంబ్లీ సమావేశంలోనే బిల్లు ప్రతిపాదన

ఇండోర్, జూన్ 9—వ్యవసాయ సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాలవారికి సాధ్యమైనంత ఎక్కువ సహాయం కలిగేటట్టు సమగ్రమైన బిల్లు వచ్చే కేరళ అసెంబ్లీ సమావేశంలో ప్రవేశ పెట్టబడగలదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ థానుపిళ్లై యిక్కడి సమావేశమైన ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గానికి పంపిన నోటులో పేర్కొన్నారు అసెంబ్లీలో సంఖ్యాబలం తక్కువగా వున్నంతమాత్రాన ప్రజా-సోషలిస్టు పార్టీ ప్రభుత్వం తన లక్ష్యాల నుంచి, సిద్ధాంతాల నుంచి తప్పి చరించదని ఆయన స్పష్టపరచారు మార్చి 15వ తేదీ నుంచి జూన్ నాల్గవతేదీ వరకు ప్రభుత్వం సాగించిన పాలనను శ్రీ థానుపిళ్లై సమీక్షించారు

అసెంబ్లీలో సంఖ్యా బలం తక్కువైనా ప్రజాబలం ప్రభుత్వానికి కలదని, కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంతో నెరపుతున్న సహకారం నిర్నిబంధమైనదని ఆయన పేర్కొన్నారు

తక్కువ జీతాలుగల ప్రభుత్వోద్యోగుల జీతభత్యాలను హెచ్చించి, ఉద్యోగుల జీతాలలోని అసమానత్వాన్ని సవరించడానికి ప్రభుత్వం పూనుకొన్నదని, మద్య నిషేధాన్ని కఠినంగా అమలు జరపడానికి కూడా నిశ్చయించిందని ప్రభుత్వావసరాల నిమిత్తం ఖాదీని, ఖాదీరంపోట్ల చేనేత వస్త్రాలను కొనాలని ఆదేశించబడిందని శ్రీ థానుపిళ్లై పేర్కొన్నారు

అలాగే విద్యకున్నగుయితర విషయాలలో ప్రజా-సోషలిస్టు ప్రభుత్వం గైకొన్న చర్యలను ఆయన వివరించారు కూడా

పన్నుల దర్యాప్తు సంఘం నివేదిక

అక్టోబరునాటికి పూర్తి కాగలదట

అహమ్మదాబాదు, జూన్ 8— పన్నుల దర్యాప్తు సంఘం నివేదిక ఈ ఏడాది అక్టోబరు నెలాఖరుకు ఇండియా ప్రభుత్వానికి అందజేయబడగలదని కేంద్ర ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యం సి షా నేడిచ్చట పత్రికా విలేకరులకు తెలియజేశారు ఈ నివేదికలోని సూచనలను దృష్టిలో వుంచుకొని 1955-56 బడ్జెట్టును తయారుచేస్తారు కనుక ఆ బడ్జెట్టులో పన్నులమార్పుల ప్రతిపాదనలు కొన్ని వుండవచ్చునన్నారు

దేశం అంతటా ఒకే విధమైన అమ్మకం పన్నుల విధానం వుండదని మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు చేసిన ప్రకటన సరికాదని శ్రీ షా అన్నారు ఒకే రకమైన అమ్మకంపన్ను వుండడానికి ఒకటి రెండు రాష్ట్రాలు వ్యతిరేకించినా మాటనిజమేనని అంటూ పన్నుల దర్యాప్తు సంఘం నివేదిక వచ్చిన తరువాత దేశం అంతటా ఒకేరకమైన అమ్మకంపన్ను చట్టం అమలు జరిగేటట్టు చేయడానికి కేంద్రం ప్రయత్నించగలదని చెప్పారు.

గాంధీజీ ఆత్మకథకు స్పానిష్ భాషలో అనువాదం

బ్యూనస్ ఎయిర్స్, జూన్ 10—రెండు ప్రసిద్ధ భారతీయ గ్రంథాలు బ్యూనస్ ఎయిర్సులో స్పానిష్ భాషలో ప్రచురించబడ నున్నవి అర్జంటీనాలో భారతదేశం ఎట్ల నానాటికి ఆసక్తి హెచ్చుతున్నదని చెప్పడానికి ఇది నిదర్శనం గాంధీజీ ఆత్మకథకు స్పానిష్ అనువాదాన్ని ప్రచురించడంకోసం లాటిన్ అమెరికాలో ప్రసిద్ధ ప్రచురణ కర్తలలో ఒకరైన మెసర్స్ గుల్లెర్మో క్రాఫ్ట్ లిమిటెడ్ వారు నవజీవన ట్రస్టుతో ఒక కాంట్రాక్టు కుదుర్చుకున్నారు

ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ గారు రచించిన "హిందూ వ్యూ ఆఫ్ లైఫ్" అనే గ్రంథాన్ని ప్రచురించడంకోసం లండన్ కంపెనీ జార్జి అల్లెన్ అండ్ అన్‌విన్ లిమిటెడ్ కంపెనీతో మెసర్స్ క్రైరాన్ లిమిటెడ్ సంస్థ ఒక కాంట్రాక్టును కుదుర్చుకుంది

వచ్చే అక్టోబర్‌లో వైస్-ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ గారు బ్యూనస్ ఎయిర్స్‌కు రానున్న సందర్భంలో ఈ రెండు గ్రంథాలు ప్రచురించబడ నున్నవి

పంచవర్ష ప్రణాళిక ఫలితాలు

అమెరికన్ నిపుణుల పరిశీలనలు

న్యూఢిల్లీ, జూన్ 9— ఇండియా పంచవర్ష ప్రణాళిక కింద జరుగుతున్న కృషితో పరిచయం కలిగించుకొనడానికి సాంకేతిక సహాయ కార్యక్రమం అమలుజరుగుతున్న తీరును పరిశీలించడానికి వచ్చిన అమెరికన్ ప్రతినిధివర్గంవారు నేడు ప్లానింగ్ కమిషన్ సభ్యులను కలుసుకొని దాదాపు గంటసేపు సమాలోచనలు జరిపారు

పంచవర్ష ప్రణాళికలోని వివిధ సమస్యలను గురించి ముఖ్యంగా జీవన ప్రమాణం, అభివృద్ధికి నిర్ణయించిన కోటాలు, పల్లెలు పట్టణాల సమస్యలు, ప్రయివేటు, పబ్లిక్‌పరిశ్రమలు, ఆర్థిక వనరులు, ఇంతవరకు సాధించిన ఫలితాలను గురించి ముఖ్యంగా సమాలోచనలు జరిగినట్లు తెలుస్తున్నది ప్లానింగ్ మంత్రి శ్రీ నందా, కమిషన్ సభ్యుడు శ్రీ కె సి నియోగి, మంత్రివర్గం కార్యదర్శి శ్రీ వై ఎన్. సుక్తాంకర్ గారు ఈ సమాలోచనలలో పాల్గొన్నారు మిస్టర్ జడ్‌సన్ బిమిస్ నాయకత్వాన అమెరికన్ ప్రతినిధి వర్గం సభ్యులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు

కేంద్రంలో జలవిద్యుత్‌శాఖ,ఆర్థిక,ఆహార వ్యవసాయ శాఖలవారిని కలుసుకొని, కొన్ని ప్రాజెక్టు ప్రాంతాలను చూచిన తరువాత ఈ కమిటీవారు తిరిగి ప్లానింగ్ కమిషన్‌ను కలుసుకొనదలచారు కూడా

"న్యూయార్కు టైమ్సు" ప్రశంస

విదేశ సాంకేతిక సహాయాన్ని పూర్తిగా వినియోగించుకొనడంలో దేశీయ నిపుణులకు ఎంతచక్కని అవకాశాలను కలిగించవచ్చునో ఇండియా ఆచరణలో చూపించినదని "న్యూయార్కు టైమ్సు" పత్రిక ఈ మధ్యను జరిపించిన సర్వేలో పేర్కొన్నది ఇండియా పంచవర్ష ప్రణాళిక మూడు సంవత్సరాలమీద ఇచ్చిన సాంకేతిక సహాయంతో అమోఘమైనఅభివృద్ధిసాధించబడినదనికూడావ్రాసింది.

ఇండియాలో పారిశ్రామిక వివాదాల తగ్గుదల

జెనీవా, జూన్ 9—ఇండియాలో గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు కంపెనీలకు మధ్యగల సంబంధాలలో గమనీయమైన మార్పు వచ్చిందని ఇండియా ప్రతినిధి, బెంగాల్ కార్మికమంత్రి శ్రీ కె పి ముఖర్జీ నేడు అంతర్జాతీయ కార్మికసంస్థ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు ఇండియాలో తొలి పంచవర్ష ప్రణాళిక అమలుజరుగుతున్నదని, అప్పుడే రెండవ పంచవర్ష ప్రణాళికను గురించిన ఆలోచనలు ప్రారంభమైనవని కూడా చెప్పారు దేశంలో తగినంత హెచ్చుమందికి పని చూపించడం ఈ ప్రణాళిక లక్ష్యమని కూడా అన్నారు 1950 నుంచి పారిశ్రామిక వివాదాలు తగ్గినవని 1953 లో దాదాపు కార్మిక వివాదాలు లేవని చెప్పవచ్చునని కూడా అన్నారు అంతే కాక ప్రభుత్వం నియమించిన త్రైపాక్షిక సంఘాలద్వారా కార్మికులకు కంపెనీలకు మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొంటున్నవని కూడా అన్నారు

ఇండియా ఆర్థికమంత్రితో శ్రీ సుబ్రహ్మణ్యంగారి సమావేశం

మద్రాసు జూన్ 9—ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశ్‌ముఖ్‌ను మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు నేటి ఉదయం కలుసుకున్నారు

శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఇండియా ఆర్థికమంత్రితో రాష్ట్రంలో జాతీయ ప్రణాళిక ఋణంకింద జరిగిన వసూళ్ళగురించి, పంచవర్ష ప్రణాళిక అభివృద్ధిగురించి చర్చించినట్టు తెలుస్తున్నది

జాతీయప్రణాళిక ఋణం కింద మద్రాసు రాష్ట్రంలో జరిగిన వసూళ్ళపట్ల ఇండియా ఆర్థికమంత్రి చాల సంతృప్తిని వెల్లడించారని, ఈ విషయంలో మద్రాసు రాష్ట్రం చేసినంత బాగా ఇంకేరాష్ట్రం చేయలేదని శ్రీ దేశముఖ్ రిమార్కు చేశారని శ్రీ సుబ్రహ్మణ్యంగారు పత్రికా విలేకరులతో చెప్పారు మద్రాసు రాష్ట్రంలో వసూలైన మొత్తం సుమారు 6½ నుంచి 7 కోట్ల రూపాయలు దాకా వుందని ఆయన అన్నారు

పార్లమెంటు సమావేశం

న్యూఢిల్లీ జూన్ 9—వచ్చే పార్లమెంటు సమావేశం ఆగస్టు 23వ తేదీన ప్రారంభం కాగలదని తెలుస్తున్నది

ఈ సమావేశం ఆరువారాలపాటు జరుగగలదట

రూర్కెలాలో ఉక్కు ఫ్యాక్టరీ

ఏర్పాటుపై జర్మన్ నిపుణుల ప్రాథమిక నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 9—ఇండియా ప్రభుత్వం రూర్కెలాలో నెలకొల్పదలచిన ఉక్కు ఫ్యాక్టరీని గురించి జర్మన్ నిపుణులు తయారుచేసిన ప్రాథమిక నివేదిక హిందూస్థాన్ స్టీల్ కంపెనీ బోర్డువారు ఆమోదించడంతో ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి ప్రారంభమైనదని చెప్పవచ్చు. ఈ సంవత్సరాంతానికి వీరి తుది నివేదిక తయారు కాగలదని అప్పుడు ఈ ఫ్యాక్టరికి యంత్రాలు, పరికరాలకోసం ప్రపంచ దేశాలనుంచి టెండర్లు పిలుస్తారని తెలుస్తున్నది ఈలోగా ఫ్యాక్టరీ నిర్మాణ ప్రాంతంలో భూములు స్వాధీనం చేసుకొనడం, వాటిని చదును చేయడం వగైరా కార్యక్రమాలు సాగుతూ వుంటవట

నేడు జరిగిన బోర్డు సమావేశానికి శ్రీ ఎ కె చాందా అధ్యక్షత వహించారు ఆయన ఇండియా ఆడిటర్ జనరల్ పదవిని స్వీకరించిన తరువాత బోర్డు చెయిర్మన్ పదవి నుంచి విరమిస్తారు

ఈ ఫ్యాక్టరీ వ్యవహారాల పరిశీలనకు వచ్చిన ఇద్దరు జర్మన్ నిపుణులు త్వరలోనే జర్మనీకి వెడుతున్నారు జర్మనీలోని ఉక్కు ఫ్యాక్టరీలలో తర్ఫీదు పొందడానికిగాను 180 మంది భారతీయ నిపుణులను జర్మనీ పంపించాలని బోర్డువారు నేడు నిర్ణయించారు

ఈ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి మొత్తం 72 కోట్లు ఖర్చు కాగలదట ఒరిస్సా రాష్ట్రంలోని రూర్కెలా హిరాకుడ్ ప్రాజెక్టుకు 90 మైళ్ళ దూరంలో వుంది అక్కడ దాదాపు 60 చదరపు మైళ్ళ ప్రాంతానికి హీరాకుడ్ నుంచి విద్యుచ్ఛక్తిని సప్లయి చేయగలరు కూడా ఈ ఫ్యాక్టరీకి అవసరమైన ముడి ఇనుము గనులు దగ్గరలో వున్నవి దాదాపు 10 000 మందికి ఈఫ్యాక్టరీ పని చూపుతుంది మొత్తం నాలుగు సంవత్సరాలలో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి కాగలదు

రైల్వేలలో అవినీతి విచారణ కమిటీ

మద్రాసు జూన్ 10—రైల్వేలలో అవినీతి విచారణ కమిటీ చెయిర్మన్ శ్రీ జె బి కృపలానీ బొంబాయినుంచి విమానంలో నేడిక్కడికి వచ్చారు ఆ కమిటీ నేటినుంచి జూన్ 14వ తేదీ దాకా మద్రాసులో సాక్ష్యం సేకరిస్తుంది

దక్షిణరైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఆ కమిటీవారు సమావేశమౌతారు ఆ కమిటీ చెయిర్మన్‌గాక మొత్తం 11 మంది సభ్యులలో 10 మంది నగరంలోనేవున్నారు కార్యదర్శి శ్రీ హెచ్ ఎన్ త్రివేదికూడా ఇక్కడేవున్నారు వచ్చే డిసెంబరులోగా తమ కార్యక్రమం పూర్తిఅవుతుందని తాము ఆశిస్తున్నామని శ్రీ కృపలానీ చెప్పారు ఇప్పటికి ఢిల్లీలో మాత్రమే ఆ కమిటీ తనకార్యక్రమాన్ని పూర్తిచేసింది అసలు ఈ కమిటీ 1953 అక్టోబరులో నియమింపబడింది.

మద్రాసు ఆంధ్ర హరిజన సంఘం

మద్రాసు, జూన్ 3—త్యాగరాయ నగర్‌లోని గాంధీపురం ఆది-ఆంధ్ర హరిజన కేంద్ర సంఘం కార్యాలయంలో మే 30వ తేదీ సాయంత్రం మద్రాసు ఆంధ్ర హరిజన కేంద్ర సంఘం కార్య నిర్వాహక కమిటీ సమావేశం జరుపబడింది ఈ దిగువ తీర్మానములు ఆమోదింపబడ్డాయి

ఫజల్ ఆలీ కమిషన్‌కు కేంద్ర సంఘం తరఫున మే 14వ తేదీని సమర్పించబడిన విజ్ఞాపన పత్రంలోని విషయాలను కమిటీ బలపరుస్తున్నది

మద్రాసు నగరం స్టేట్ రాష్ట్రంగా ఏర్పడే వరకు ఈ సంఘం పట్టుదలతో కృషిచేస్తుంది

మద్రాసులోని ఆంధ్ర హరిజన సంక్షేమం కోసం ఈ సంఘం కృషి చేస్తుంది కార్యదర్శిగా శ్రీ పందిటి అంకయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ చెలికా అయ్యులు, శ్రీ చెరుకూరు వరదయ్య గార్లు ఎన్నుకొనబడ్డారు

బెంగుళూరు, జూన్ 9—బెంగుళూరు-సేలంల మధ్య మీటర్-గేజ్ రైల్వే లైన్ నిర్మింపబడుతుందని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ ఓ వి అలగేశన్‌గారు నిన్న సాయంత్రం హోసూరులో జరిగిన ఒక బహిరంగసభలో ప్రకటించారు త్వరలో ట్రాఫిక్ ఇంజనీరింగ్ సర్వే కార్యక్రమాలు నిర్వహింపబడుతాయని కూడా ఆయన తెలిపారు ఈ లైన్ నిర్మాణానికి 3 కోట్ల రూపాయల దాకా ఖర్చు కాగలదని తెలుస్తున్నది

బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన ఫ్యాక్టరీని శ్రీ అలగేశన్ సందర్శించారు

'మంచు మనిషి' అడుగు జాడలు

బౌద్ధ హిమగిరిశిఖరం దారిలో మరల కనిపించాయట

ఖట్మండూ జూన్ 10—21,850 అడుగుల ఎత్తయిన బౌద్ధ హిమగిరి శిఖరాన్ని ఎక్కడానికి ప్రయత్నించి వైఫల్యంతో తిరిగి వచ్చిన బ్రిటిష్ పర్వతారోహకుల దళం నాయకుడు కమాండర్ స్మైల్స్ పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ, తన జట్టువారు బౌద్ధ శిఖరం దారిలో 15 వేల అడుగుల ఎత్తున "యేటి" (మంచుమనిషి) అడుగుజాడలు చూచారన్నారు

ఈ జట్టు 18 వేల అడుగుల ఎత్తువరకు వెళ్ళి వెనుదిరిగింది

వాతావరణం సరిగా లేనందున తమ జట్టు శిఖరాన్ని ఎక్కలేకపోయారని, తాము శిఖరం దక్షిణ, పశ్చిమ ప్రాంతాలలో పూర్తిగా పరిశీలించామని ఆయన అన్నారు

కంటోన్మెంట్ ప్రాంతాల పాలన

సివిల్ ఏరియా కమిటీలకు ఇతోధికారాలు

న్యూఢిల్లీ, జూన్ 8—సివిల్ ప్రాంతాల పరిపాలన విషయంలో కంటోన్మెంట్ బోర్డులకు గల కొన్ని ముఖ్యమైన అధికారాలను 'సివిల్ ఏరియా కమిటీ'లకే అప్పగింతపెట్టాలని ఇండియాప్రభుత్వం నిశ్చయించింది

సివిల్ ప్రాంతాల పరిపాలనను, కంటోన్మెంట్ బోర్డులతో నిమిత్తం లేకుండా యిక సివిల్ ఏరియా కమిటీలే నిర్వహించడానికి యిందువల్ల వీలవుతుంది కంటోన్మెంట్ ప్రాంతాల పరిపాలన ప్రజాస్వామిక పద్ధతులలో కొనసాగేటట్లు చెయ్యడానికే ఈ నిర్ణయం జరిగింది కంటోన్మెంట్ చట్టాన్ని యిందునిమిత్తం సవరించవలసివున్న దికూడా

పి. ఎస్. పి. నిబంధనావళి

జనరల్ కౌన్సిల్‌చే ఆమోదం

ఇండోర్, జూన్ 8—తనపార్టీ చిత్తు నిబంధనావళిని ఎక్కువ సవరణలు లేకుండానే నేడు ప్రజాసోషలిస్టుపార్టీ జనరల్ కౌన్సిలు కార్యవర్గము ఆమోదించాయి. దానితో ఈ సమావేశాలు ముగిశాయి.

పార్టీ నిబంధనావళికి సూచించబడ్డ సవరణలలో ముఖ్యమైనవి: (1) ఎఫిలియేటింగ్ సభ్యత్వం పద్ధతి సమర్థంగా లేనట్లు కనుగొనబడడం వల్ల ప్రాంతీయ సంఘాలతోపాటు పారిశ్రామిక సంఘాలు కూడా నెలకొల్పబడాలని సూచించబడింది.

(2) యాక్టివ్ సభ్యత్వ రుసుం ఒక రూపాయినుంచి 3 రూపాయలకు పెంచబడింది.

(3) స్థానిక సంస్థలకు, శాసనసభలకు పార్లమెంటుకు అభ్యర్థులను సూచించే అధికారం నియోజకవర్గాలకు, జిల్లా సంఘాలకు ఇవ్వబడింది.

ప్రెసిడెంట్ ప్రసాద్ అస్వస్థత

సిమ్లా, జూన్ 9—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ సోమవారంనుంచి అస్వస్థతగా వున్నారు వీపునొప్పివల్ల రాత్రిళ్లు నిద్ర లేకుండా గడిపారు ఈ రోజు కులాసాగానే వున్నారని త్వరలోనే ప్రభుత్వం కార్యక్రమాలలో పాల్గొనగలరని మిలిటరీ కార్యదర్శి జనరల్ చటర్జీ నేడు ప్రకటించారు

విపణివీథి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 11—

అమ్మకం వన్ను	రు	అ	పై
నవరం చిల్లరధర	59	6	0
పొట్లా బంగారం	86	10	0
మూసా బంగారం	85	12	0
వెండి వందతులాలు	158	12	0
వెండి తులం 1-కి	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	130	133-0-0
వేరుసెనగనూనె బజారు ధర :—		
3% ఎస్ ఎస్ ఎ. రెడీ		256-0-0
ఆముదం 500 తిరుపత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వేన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		16-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-4-0
ఆరోన్స్ బ్రేండ్		29-12-0
ఎవరెస్టు బ్రేండ్		29-4-0
పంచదార (224 పౌనుల బస్తా)		
ఫార్మోసాన్		86 0-0
స్పానిష్ (133 పౌనులు)		49-2-0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 11—

వేరుసెనగపప్పు రెడీ 134-0-0, —జులై—వేరుసెనగనూనె రెడీ 13-8-0- జులై 13-14 6, ఆగష్టు 12-14-6, వేరుసెనగపిండి రెడీ 196-0-0, జులై 197-0-0 ఆగష్టు 200-0-0, గుత్తి వేరుసెనగకాయ 1-6-0, కోరమండల్ 5-4-0.

దూది: లక్ష్మి — 370, ఫారం 336-0-0— ప్రత్తి లక్ష్మి 138-0-0, ముంగారి 114-0-0, ఫారం 116-0-0, ప్రత్తిగింజలు రెడీ లక్ష్మి—ఫారం—

న్యూయార్కు ప్రత్తి (జులై)

న్యూయార్కు, జూన్ 10—

నేటి ఓపెనింగ్	—	34 24
నేటి క్లోజింగ్	—	34 17

1954 జూన్ 12, శనివారం

జయనామ సంవత్సర

జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి

ఏకాదశి ఉ॥ 9-48 గంటలవరకు

స్వాతి పూర్తిగా

వర్జ్యం. ప॥ 10-55 నుంచి 12-41 గం॥వరకు

చిదంబరం చెట్టియార్ మెమోరియల్ ప్రెపరేటరీ స్కూల్

మద్రాసు, జూన్ 9—పురశవాక్కమ్‌లో నేడు ఉదయం యం సిటి యం. చిదంబరం చెట్టియార్ మెమోరియల్ ప్రెపరేటరీ స్కూలును మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు ప్రారంభోత్సవంజరిపారు. బడికివెళ్ళి చదువుకొనే బిడ్డల లేతమనస్సులను సక్రమమైన మార్గాలలో పెట్టడంలో అటువంటి స్కూళ్ళకుగల ప్రాధాన్యాన్ని గురించి మంత్రి నొక్కిచెప్పారు. కీర్తిశేషులైన శ్రీ చిదంబరం చెట్టియార్ చిత్రపటాన్నికూడా మంత్రి ఆవిష్కరించారు

మద్రాసు, జూన్ 14—బ్రాడ్వేలోని సోహా (86) భవనంలో జూన్ 12వ తేదీ సాయంత్రము 5 గంటలకు క్రాఫ్ట్ (టెయిలరింగ్‌కోర్సు) 11వ వార్షిక మహాసభ జరుపబడుతుంది డిప్యూటీ కమిషనర్ శ్రీ పి కె రంగనాయకులు సభకు అధ్యక్షత వహిస్తారు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి కె శేషాద్రిగారు సర్టిఫికేట్లు పంచుతారు.

విజయవాడ, మద్రాసు పిలుపు



కవిరాజ్ పండిట్ మురారిదత్ శర్మ వైద్యశాస్త్రి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నవరత్నకల్ప కనిపెట్టినవారు వీరు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు. వారిని దిగువ చోట్ల చూడండి

వెల్‌కమ్ హోటల్: సుమతి బిల్డింగ్, గాంధీనగర్, విజయవాడ-2, ఫోన్. 286. ప్రతినెల 12, 13 తేదీలలో

అంబాసడర్ హోటల్ 151, మౌంట్‌రోడ్, మద్రాసు ఫోన్: 86923. ప్రతినెల 14, 15 తేదీలలో

వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు

ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి. పై షెడ్యూలు గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకోండి.

నవరత్నకల్ప వాడండి.

అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.

దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము

ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది

ఢిల్లీ, హైద్రాబాద్, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కాలికట్, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం అడ్రెసులకు కరపత్రములకు వ్రాయండి.

Manager
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams: Navratna, — Phone: 401.

భారతదేశమున మొట్ట మొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్నిరకముల ఫౌంటెన్ కలములకు పన్నెండురంగులలో దొరకును
2½ ఔన్సుల బాటిలు అణాలు 8

మంచి వస్త్రాలు ధరించువారు తళతళలాడే షూలనే తొడుగుతారు

కివీ
బూట్ పాలిష్

కొత్తది! కాల్గేట్ వారి
శాస్త్రీయంగా తయారుచేయబడిన
నైలాన్ టూత్ బ్రష్
మీనోటికి సరి పోతుంది!



మీటూత్‌బ్రష్ బాగావున్నదా? మెత్తబడగానే మార్చివేయండి. ఎందుచేతనంటే అది పళ్లను పరిశుభ్రం చేయలేదు సరిగదా, చిగుళ్లకు, నోటికి కూడా హానికరం కాగలదు. మీ కుటుంబీకులవి కూడా పరిశీలించండి. నేడే వారికి కాల్గేట్ కొనండి!

హార్డ్ • మీడియమ్ • సాఫ్ట్ కుంచెలు

• త్రివిధోపయోగాలు. పళ్లలోపల వెలుపల కూడా పరిశుభ్రం చేస్తుంది మృదువుగా తోముకుంటే చిగుళ్లుగట్టిపడుతుంది.
• ఆరోగ్యప్రదమైన ప్లాస్టిక్ గొట్టంలో సీలువేయబడి వున్నది.
• పరిశుభ్రం చేయబడిన నైలాన్‌కుచ్చులు ప్లాస్టిక్ పిడిలో బిగించిన మృదువైన కుంచె
• పళ్ల వెనుక, పైనా, కిందా పూర్తిగా, తేలికగా పరిశుభ్రంచేసే శాస్త్రీయ ఆకారం.
• మృదువుగా పళ్లను తోముతుంది.

మన్నికైన మెరుగును పెగురకొట్టదు

కాల్గేట్ టూత్ బ్రష్ డీలక్స్
ఆరోగ్యప్రదమైన ప్లాస్టిక్ గొట్టంలో
పురుషులకు • స్త్రీలకు • పిల్లలకు

తెలుగు చిత్రకళామతల్లికి
శ్రీ రాజరాజేశ్వరి ఫిల్మ్ కంపెనీవారు సమర్పించు
భక్తిరస ప్రధాన చిత్రం
సక్కుబాయి
తారాగణం:
కన్నాంబ, ఎస్. వరలక్ష్మి, రేలంగి, సూరిబాబు మొదలయినవారు.
దీపావళి విడుదల
విశాలాంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు
చన్విప్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, విజయవాడ

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 16 సంచిక: 24
10 పేజీలు: వెల రెండణాలు
మద్రాసు: ఆదివారం
13-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

సహకార స్వర్ణోత్సవం

భారత సహకారోద్యమ స్వర్ణోత్సవం సందర్భంలో "ఆంధ్రప్రభ" ప్రత్యేక సంచికను నేడు ప్రకటిస్తున్నది. అర్ధ శతాబ్దిగా ఆంధ్రదేశంలో బహు ముఖాలుగా అభివృద్ధి చెందిన సహకారోద్యమ స్వరూప, స్వభావ, విశిష్టతలను వివరించే ప్రత్యేక వ్యాసాలు లోపలి పేజీలలో చూడవచ్చు.

తొలి పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యమివ్వతగు ప్రాజెక్టులు

తుంగభద్ర ఎగువకాల్వ, నందికొండ, వంశధార ప్రణాళికలను ఆంధ్ర ప్రభుత్వం సిఫారసు చెయ్యగలదట

సిద్ధేశ్వరం నిమిత్తం నందికొండను వెనక్కు నెట్టడం లేదని డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, జూన్ 12—

తొలి పంచవర్ష ప్రణాళికలో తుంగభద్ర ఎగువకాల్వకు, నందికొండ, వంశధార ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చెయ్యనున్నట్టు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు నేడిక్కడ వక్కాణించారు.

ఆయన యింకా యిలా అన్నారు

"పంచవర్ష ప్రణాళికలో చేర్చే నిమిత్తం ఈ ప్రాజెక్టుల మధ్య పోటీ వుండవలసిన అవసరం లేదు తుంగభద్ర ఎగువ కాల్వ, యిదివరకే పూర్తి అయిన తుంగభద్ర ప్రాజెక్టులోని ఒక భాగమే ఇక నందికొండ విషయం చెప్పాలంటే కృష్ణానదిపై నిర్మింప తగు ప్రాజెక్టులలో పూర్తిగా దర్యాప్తు జరిగి ఇండియా ప్రభుత్వానికి అందజేయబడింది యిదొక్కటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ, ఈ ప్రాజెక్టు విషయంలో హైదరాబాదు ప్రభుత్వంతో ఒడంబడిక చేసికోడానికి ప్రయత్నం చేస్తూనే వున్నది

"సిద్ధేశ్వరం ప్రాజెక్టుముందు నిర్మించబడేటట్టు చేసే నిమిత్తం నందికొండ ప్రాజెక్టును ప్రభుత్వం తొక్కిపెడుతున్నదనే విమర్శ చెయ్యడం అన్యాయమని నా అభిప్రాయం సిద్ధేశ్వరం ప్రాజెక్టు వెనకబడివున్న ఒక ప్రాంతానికి లాభదాయకమై వ్వటికీ దానిని గురించి దర్యాప్తు జరగవలేదనే విషయాన్ని ఈ సందర్భంలో దృష్టిలో పెట్టుకోవాలి నిజానికి, దానిని గురించి, రాష్ట్రప్రభుత్వం తలచుకొంటే ఎట్టుపట్టగలదు కూడా

"వంశధార ప్రాజెక్టు దర్యాప్తు పూర్తి అయింది కనకను, శ్రీకాకుళంవంటి వెనుకబడివున్న ప్రాంతానికి అది లాభదాయకం కనకను దానికి కూడా ప్రాధాన్య మివ్వాలని రాష్ట్రప్రభుత్వం అర్థిస్తుంది.

"మొదట ప్రభుత్వం చేసిందల్లా—ఆంధ్ర రాష్ట్రంలోని ఇరిగేషన్ అభివృద్ధి ప్రణాళికలన్నిటినీ కేంద్రానికి అందజెయ్యడం, అంతేవాటన్నిటినీ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని మేము ఆశించామని భావించకూడదు"

వంశధార ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణానికి స్థలనిర్ణయం జరిగిందా? అని ప్రశ్నించగా ఆయన యిలా బదులు చెప్పారు:

"ప్రస్తుతం దృష్టిలోవున్న మూడు స్థలాలలో ఏదో ఒక దానిని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు నిర్ణయిస్తారు ఈ విషయంలో రాజకీయవాదులకు సంబంధం వుండకూడదు

"ఏ ప్రాంతంలో ఎన్నెన్ని భూములు నీట మునిగిపోవచ్చుననే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్థలనిర్ణయం చెయ్యాలి. మదనాపురంవద్ద రిజర్వాయరు కడితే సుందరమైన కోయలోని కొన్ని భూములు నీటమునుగుతాయి. మరొకచోట అయితే ఒరిస్సా ప్రాంతంలోని భూములు మునుగుతాయి ఈ విషయమై నేను యిటీవల భువనేశ్వర్‌కు వెళ్ళినప్పుడు ఒరిస్సా ముఖ్యమంత్రితో మాట్లాడాను.

"ఒరిస్సా సరిహద్దు వద్ద గల స్థలాన్ని ఎన్నుకొంటే, ఉభయ ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చెయ్యవలసి వుంటుంది ఆ ప్రాంతంలో యిదివరకు పనిచేసి వున్నవారు కనక ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎల్ వెంకటకృష్ణయ్యర్ ఈ స్థల నిర్ణయంలో సలహా యివ్వగలుగుతారు

"వంశధార ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావడానికి ఎనిమిది కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

"తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణానికి 19 కోట్లు, నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి 240 కోట్లు ఖర్చు అవుతుంది

"తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చదగు ప్రాజెక్టులను గురించి ఇండియా ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం చెయ్యగలదనే ప్రశ్నకు ఆయన యిలా సమాధాన మిచ్చారు

"నిర్ణయంచేసేముందు తమకుగల ద్రవ్యాదికాన్ని గురించి, విదేశాలనుంచి లభించగల సహాయంగురించి ఇండియాప్రభుత్వం పరిశీలించుకోవలసి వుంటుంది"

"ఆయా ప్రణాళికల నిమిత్తం రాష్ట్రప్రభుత్వం సేకరించగల ద్రవ్యాదికాన్ని బట్టి కూడా యిది ఆధారపడుతుందికదా?" అన్న ప్రశ్నకు "అవును" అని బదులు చెప్పారు

మూడు ప్రణాళికలనూ కనక ఇండియా ప్రభుత్వం ఆమోదిస్తే, పంచవర్ష ప్రణాళికలోని మిగిలిన కాలంలో కోటి రూపాయలకంటె ఒక్కొక్క ప్రాజెక్టుకు ఎక్కువ ఖర్చు పెట్టవలసిన అవసరం లేదని, తక్కిన పని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో కొనసాగించబడుతుందని ముందు ప్రణాళికలను ఆమోదించడమే ముఖ్యమని ఆయనఅన్నారు

ఇటీవల తాను మద్రాసు వెళ్లినప్పుడు ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్‌తోను ప్లానింగ్‌కమిషన్ ఉపాధ్యక్షుడు వి టి కృష్ణమాచారితోను ఈవిషయాలన్నిటినిగురించి సంప్రతించి వచ్చానని ఆయన తెలిపారు

శ్రీ సంజీవరెడ్డిగారు నేడు మద్రాసు నుంచి తిరిగి వచ్చారు

యూనియన్ పతాక ప్రతిష్ఠ

కాశ్మీర్ సెక్రటేరియట్‌పై తొలిసారిగా

శ్రీనగర్, జూన్ 11—కాశ్మీర్ సెక్రటేరియట్ భవనంపై నేడు తొలిసారిగా ఇండియన్ యూనియన్ పతాక కాశ్మీర్ పతాకంతో పాటు ఎగురవేయబడింది.

1947 వ కాశ్మీర్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో లీనమైన తర్వాత సెక్రటేరియట్ భవనంపై యూనియన్ పతాక స్థాపించడం ఇదే మొదటు.

గడచిన డిసెంబర్‌లో కాశ్మీర్ ప్రభుత్వ కార్యాలయాలు కాశ్మీర్ శీతకాల రాజధాని అయిన జమ్ముకు బదిలీ చేయబడినప్పుడు "బాహు" కోటపై యూనియన్ పతాక ప్రతిష్ఠించబడింది శ్రీనగర్‌లోని "హరిపర్వత్" కోటపై మాత్రం యూనియన్ పతాక ప్రతిష్ఠించబడింది

మద్రాసునుండి కర్నూలుకు ఆంధ్ర కార్యాలయాల తరలింపు

వసతి దొరికినవెంటనే జరుగగలదని ఉప ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, జూన్ 12—

చెన్నపురిలో వున్న దాదాపు 23 ఆంధ్ర ప్రభుత్వం కార్యాలయాలు తగు వసతి దొరికినవెంటనే కర్నూలుకు తరలించబడుతాయని ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడొక ఇంటర్వ్యూలో తెలిపారు.

"కర్నూలులో కొత్త సెక్రటేరియట్ భవన నిర్మాణం జులై కంతా పూర్తవుతుంది. చెన్నపురిలోని కొన్ని ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలనన్నా కర్నూలుకు బదిలీ చేయవచ్చునని లోగడ అనుకున్నాము కాని, సెక్రటేరియట్ భవన నిర్మాణం పూర్తికావడానికి మరికొంత వ్యవధి కావాలి గనుక ప్రభుత్వ కార్యాలయాల మార్పులోకూడా కొంత విలంబన జరుగవచ్చునని భావిస్తున్నాను' అని శ్రీ రెడ్డిగారన్నారు

"చెన్నపురిలోని కొన్ని కార్యాలయాలు గుంటూరుకు తరలించబడవా?" అని ప్రశ్నించగా, "గుంటూరుకు హైకోర్టు కార్యాలయాలన్నీ ఇప్పుడు తరలించబడుతున్నవి గనుక కోర్టుతో సంబంధంగల (క్వాసీ జుడిషియల్) కార్యాలయాలు కూడా అక్కడికే తరలించబడుతాయి" అని ఆయన జవాబు చెప్పారు

విశాఖపట్నం చాలదూరంగా వుంది గనుక చెన్నపురిలోని ఆంధ్ర ప్రభుత్వం కార్యాలయాలు అక్కడికి తరలించే అవకాశం వుంటుందని తాను భావించడంలేదని ఆయన మరొక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఫ్రెంచి బలాలకు విషమ స్థితి

ఇండో-చైనాపై జనరల్ ఎలై నివేదిక

(రిమో(ఫే-హోర్) పారిస్, జూన్ 11-వియత్‌నామ్‌లోని తన సైన్యాలు పరాజయ ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నవని ఫ్రెంచి ప్రభుత్వంతో చెప్పడంకోసం ఇండో-చైనాలోని కొత్త ఫ్రెంచి సర్వసేనాని జనరల్ ఎలై వచ్చే వారంలో పారిస్‌కు విమానంలో వెడుతున్నారు.

ఫ్రెంచి పత్రికలు ప్రకటించడానికి అనుమతించబడుతున్న దానికంటె పరిస్థితి చాలా విషమంగా వున్నదని జనరల్ ఎలై నివేదిస్తారు.

ఆయన నివేదికలో ఫ్రెంచి ప్రజలకు దిగ్భ్రాంతి కలిగించే అంశాలు రెండు వుంటాయి. మొదటిది: హనోయ్‌ని నిలుపుకోవడం కల్ల రెండవది: ఎర్రనది డెల్టాలో కాలూని నిలిచే అవకాశాలు బహుతక్కువ హనోయ్‌ని ప్రతిఘటన లేకుండా వదిలివేయడానికి యిష్టంలేనందున జనరల్ ఎలై, ఆయన సహచరులు యుద్ధశ్రేణిని సాధ్యమైనంత కురుచ చెయ్యడానికే యోచన చేస్తున్నారు

హనోయ్ హైఫాంగ్‌లవద్ద ప్రతిఘటన సాగించడానికైనా ఫ్రాన్సు వాగ్దానం చేసిన 20,000 కొత్త సైన్యం, అమెరికన్ నౌకా, విమాన దళాలతోపాటు నౌకాదళ సైనికులు అవసరంఅయితే సైనికులను, నౌకా విమానాలను పంపడానికి అమెరికనులు యిప్పుడు అంతగా ఉత్సాహించడంలేదని తోస్తున్నది.

ఈ పరిస్థితిలో ఎర్రనది డెల్టాను ఖాళీచేసి, ఇండో-చైనా మధ్యరంగం కాపాడుకొనడానికి ప్రయత్నించడమే యుక్తంగా కనిపిస్తున్నది

హనోయ్‌లో ఫ్రెంచిబలాల ధైర్యం, అనిశ్చిత స్థితిలో వున్న ప్రజల స్థైర్యంకూడా సడలిపోయాయి.

మొలటాఫ్‌తో ఈడెన్ చర్చ

తుది ప్రయత్నంగా

జెనీవా, జూన్ 11—ఇండో-చైనా సంభాషణలలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించే వుద్దేశంతో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంథోని ఈడెన్ తుదిప్రయత్నంగా సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్‌ను రేపు కలుసుకొంటున్నారు

రేపటి సమావేశం విఫలమైతే, ఉభయపక్షాలవారు తమ వైఖరులపై ప్రకటనలు చెయ్యడంతో సమావేశం వచ్చే వారంలో ముగియవచ్చు

ఫ్రెంచి ప్రభుత్వంపట్ల నేషనల్ అసెంబ్లీ రేపు విశ్వాసం ప్రకటించకపోతే చర్చలు నిర్నియతంగా వాయిదావడవచ్చునని సమావేశ వర్గాలవారు అన్నారు

యుద్ధవిరమణ సంధి కంట్రోల్, లావోస్‌లో సంఘర్షణలు జరిగినవి గూండాల బారి నుంచి తప్పించుకొని ఇండియన్ ప్రాంతాలకు వలస వెళ్ళినవారి యిళ్ళు దోచుకోబడినవి కొందరు భారతీయులను అపహరించుకుపోయి అకారణంగా యానాంలో నిర్బంధించడం కూడా జరిగింది.



గాంధీ జనసంఘం కో-ఆపరేటివ్ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ సొసైటీలో (సిద్దాపురం-నెల్లూరు) బుట్టలు అల్లుతున్న ఎరుకలు (సహకారోద్యమ స్వర్ణోత్సవ ప్రత్యేక సంచిక లోపలి పేజీలలో)

ఫ్రెంచి ఇండియాకు రాకపోకలు - తిరిగి విధి నిషేధాల విధింపు

న్యూఢిల్లీ, జూన్ 12—

ఇండియా, ఫ్రెంచి ఇండియాల మధ్య రాకపోకలకు సంబంధించిన పర్మిట్ నిబంధనలను వెంటనే కఠినతరం చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం తలపెట్టిందని విదేశ వ్యవహారాల శాఖ సెక్రటరీ శ్రీ ఆర్. కె నెహ్రూ నేడు ఇక్కడ ప్రకటించారు.

ఫ్రెంచి ఇండియా భావిపై పారిస్‌లో ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాలు జరిగిన సంప్రతింపులు గురించి పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఆయన పై విషయం తెలియజేశారు

పారిస్‌లో సంభాషణలు ప్రారంభమయ్యే ముందు సుహృద్భావ సూచకంగా ప్రయాణ నిబంధనలను ఇండియా ప్రభుత్వం సడలించింది

ఫ్రెంచి ప్రభుత్వం కూడా ఇట్టి సుహృద్భావాన్ని ప్రకటిస్తుందని ఇండియా ప్రభుత్వం ఆశించింది కాని అట్టిది జరగక పోగా సరిహద్దులలోని ఫ్రెంచి ఇండియా అధికారులు దమననీతిని ప్రదర్శించారని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించారు

ఇప్పుడు సంప్రతింపులు ముగిసినవి కాబట్టి సంప్రతింపులకు ముందున్న పరిస్థితులనే తిరిగి కల్పించడానికి ఇండియా నిశ్చయించిందనికూడా ఆయన అన్నారు సంప్రతింపులకు ముందు ఒకవైపు ప్రయాణానికే పర్మిటు యివ్వబడేది సంప్రతింపులు జరుగుతున్న కాలంలో రాకపోకలు రెండింటికి అనుమతించబడింది ఇప్పుడు తిరిగి పాతపద్ధతి ప్రవేశపెట్టబడుతుందన్నమాట. ఫ్రెంచి ప్రభుత్వానికి ఇండియా ప్రభుత్వం తమ నిర్ణయాలను తెలియజేసిందని ఆయన అన్నారు

పారిస్ సంప్రతింపులు ఇండియా కోరికపైనే నిలిపి వేయబడినవన్నారు పరిపాలన బాధ్యత అప్పగింత విషయంలో ఉభయ దేశాలకు గల అభిప్రాయభేదాన్ని సంప్రతింపులు తొలగించనందువల్ల ఇండియాయే ఇక సంభాషణలు ఆపివేయవచ్చునని సూచించిందని చెప్పారు.

సంప్రతింపులు "రద్దు" చేయాలని ఫ్రెంచి ప్రతినిధివర్గం సూచించిందని, పరిష్కార మార్గంలేదనే అభిప్రాయం కలుగజేయకూడదనే ఉద్దేశంతో సంప్రతింపులను "రద్దు" చెయ్యడంకంటె "నిలిపివేస్తే" మంచిదని ఇండియా సూచించిందని అన్నారు ఈమేరకే సంప్రతింపులు విఫలమైనవన్నారు పోలీసు, ఆర్థిక, న్యాయశాఖలపై అధికారాన్ని వెంటనే అప్పగించడానికి ఫ్రెంచి ప్రతినిధివర్గం సమ్మతించక పోవడమే సంప్రతింపుల వైఫల్యానికి కారణమన్నారు.

కొన్నింటిపై రాజీ

కొన్ని సమస్యలపై ఇండియా, ఫ్రెంచి ప్రభుత్వాలమధ్య సమాధానం కుదిరిందని ఇవి ఫ్రెంచి-ఇండియా పరిపాలనను తుదకు ఇండియాకు అప్పగించడానికి దోహదమివ్వగలవని అన్నారు ఫ్రాన్సు ప్రతిపాదించిన రెఫరెండం తుదకు విరమించబడిందని అన్నారు.

ఫ్రాన్సునుంచి రాయబారవర్గం

త్వరలో ఇండియా రానున్నదట

బొంబాయి, జూన్ 12—ఫ్రెంచి ఇండియా సమస్యపై ఇండియా ప్రభుత్వంతో రాయబారాలు కొనసాగించడం నిమిత్తం ఫ్రెంచి ప్రభుత్వం ఇండియాకు త్వరలో ఒక రాయబారవర్గాన్ని పంపనున్నదని పారిస్ నుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన ఫ్రెంచి-ఇండియా సెనేటర్ శ్రీ ఆర్ ఏ ఎమ్ ఏ ఎక్కిరిస్వామి పిళ్ళై పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించాడు.

ఇండియాతో ఏదో ఒకరాజీకి రావాలని ఫ్రాన్సు కాంక్షిస్తున్నదని, అయితే గౌరవప్రదమైన రాజీ కావాలని ఫ్రాన్సు పట్టుదలగా వున్నదని ఆయన అన్నాడు.

యానాంకు కొత్త అడ్మినిస్ట్రేటర్

కారైక్కాల్, జూన్ 11—యానాంలో జస్టిస్ ఆఫ్ పీస్ మస్యూర్ సీవా, యానాం తాత్కాలిక పరిపాలకుడుగా (అడ్మినిస్ట్రేటర్) నియమించబడినట్లు ఫ్రెంచి-ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది

ఇటీవల యానాం—ఇండియా సరిహద్దు

అదనంగా బియ్యం సేకరణ

మూడు రేవు పట్టణాలలో గిడ్డంగుల నిర్మాణం

కర్నూలు, జూన్ 12—ఆంధ్ర ప్రభుత్వం యింతవరకు రెండు లక్షల ముప్పయిమూడు వేల టన్నుల బియ్యాన్ని సేకరించిందని తెలుస్తున్నది అంతేకాదు, మద్రాసు, తిరువాన్‌కూర్ కొచ్చిన్ యూనియన్ ప్రభుత్వాలకు ఇవ్వగలనని ఆంధ్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన రెండు లక్షల టన్నులకు మించియే అవి సేకరించిందన్నమాట

మద్రాసు, తిరువాన్‌కూర్—కొచ్చిన్ యూనియన్ ప్రభుత్వాలకు ఇవ్వదలచిన రెండు లక్షల టన్నులలోను అధికభాగం ఆంధ్రరాష్ట్రంనుంచి ఎగుమతి చేయబడింది రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన అదనపుధాన్యం మద్రాసులోని కేంద్ర ప్రభుత్వం నిల్వలకు పంపబడుతుంది

ఆంధ్రరాష్ట్రంలో రేవులు పట్టణాలు కాకినాడ, విశాఖపట్నం, బందరులలో కేంద్ర ప్రభుత్వం బియ్యం నిల్వచేయడానికై గిడ్డంగులను నిర్మించడానికి నిర్ణయించినట్టు తెలుస్తున్నది

సన్న బియ్యాన్ని పదివేల టన్నుల వరకు విదేశాలకు ఎగుమతి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతికి ఆంధ్ర ప్రభుత్వం వ్రాసినట్టుకూడా తెలుస్తున్నది.

దేరాడూన్‌లో అటవీ పరిశోధన కేంద్రం, కళాశాలల ప్రెసిడెంట్ శ్రీ సి ఆర్. రంగనాథన్, యూనియన్ వ్యవసాయ, ఆహార, మంత్రిత్వశాఖలో అడవుల ఇన్‌స్పెక్టర్-జనరల్‌గా పదవీ విరమణ చేసిన శ్రీ ఎం డి చతుర్వేదిగారిస్థానే ఇన్‌స్పెక్టర్-జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ పదవీస్వీకరణ చేశారు

ఈనాం రైతుల రక్షణ బిల్లు

అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆంధ్ర ప్రభుత్వానికి ప్రెసిడెంట్ అనుమతి

కర్నూలు, జూన్ 12—

ఈనాం రైతుల రక్షణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆంధ్ర ప్రభుత్వానికి ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అనుమతిని ప్రసాదించినట్టు నేడిక్కడ తెలుస్తున్నది.

ఈ విషయమై ఒక బిల్లును క్రిందటి అసెంబ్లీ సమావేశంలోనే ప్రవేశపెట్టడానికి ఆంధ్ర ప్రభుత్వం తల పెట్టిందిగాని, అప్పటికి ప్రెసిడెంట్ అనుమతి ఇంకా రానందున ప్రవేశపెట్ట లేక పోయింది

ఈనాం రైతుల రక్షణ బిల్లును ప్రవేశపెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలవిలంబన జరుపుతున్నందుకు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్ట దలచానని కె ఎల్ పి నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారు క్రిందటి అసెంబ్లీ సమావేశంలో నోటీసు నిచ్చారు. అయితే, ప్రెసిడెంట్ అనుమతి అందడంతోనే ప్రభుత్వం బిల్లును తప్పక ప్రవేశపెట్టగలదని రెవిన్యూ మంత్రి శ్రీ కె కోటిరెడ్డిగారు అప్పుడు హామీ నివ్వగా శ్రీ లచ్చన్నగారు తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

"ఇండో-చైనాలో శాంతికై అమెరికా తల వొగ్గబోదు"

యుద్ధంలో జోక్యానికి షరతులను వివరిస్తూ విదేశాంగమంత్రి డల్లెస్ ప్రకటన

లాస్ ఏంజిలస్, జూన్ 11—

అమెరికా తనకు తానై ఇండో-చైనా యుద్ధంలో జోక్యం కలిగించుకొనదంపల్ల అక్కడ శాంతి నెలకొనదేమోననీ, అయితే శాంతికోసం అమెరికా తలవొగ్గబోదని విదేశాంగ మంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ నేడు అన్నాడు.

లాస్ ఏంజిలస్ ప్రపంచ వ్యవహారాల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ మిస్టర్ డల్లెస్ ఇంకా ఈ విధంగా అన్నాడు

"కొరియాలో చైనా జరిపినది బాహాటమైన దురాక్రమణ ఇండో-చైనాలో పెకింగ్ ప్రభుత్వం సాగిస్తున్నది వియత్‌మిన్‌లకు సైనిక సరఫరాలు కల్లోలం ప్రేరేపించడమే గాని కమ్యూనిస్టు చైనా బాహాటంగా దండయాత్ర జరపని ఇండో-చైనాలో అమెరికా తనకు తానే యుద్ధంలో జోక్యంపెట్టుకొనడం ద్వారా శాంతిస్థాపన సంభవం కానేరదని మేము అభిప్రాయపడుతున్నాము కొన్ని పరిస్థితులలోనే జోక్యం సాధ్యపడగలదు. ఆ పరిస్థితులు యివి:

"న్యాయతః అక్కడ ప్రభుత్వాలు నడుపుతున్న అధికారులు ఆహ్వానించాలి, లావోస్ కంబోడియా వియత్‌నామ్ లకు సంపూర్ణ స్వాతంత్ర్యానికి హామీ యివ్వాలి, మిత్రరాజ్యసమితి అక్కడి పరిస్థితిగురించి ఆందోళన పడుతున్నటు తేటపడాలి, ఆ ప్రాంతంలోని కొన్ని రాజ్యాలు కూడా సమష్టి ప్రయత్నంలో పాల్గొనాలి, యుద్ధంలో గెలుపు లభించేవరకు తాను వైదొలగనని ఫ్రాన్సు వాగ్దానంచెయ్యాలి

'ఇండో-చైనాలోగాని, మరెక్కడయినా గాని చైనీస్ కమ్యూనిస్టులు సైనిక దురాక్రమణ విధానాన్ని కొనసాగించడానికే నిశ్చయించుకొన్నట్టు కనిపిస్తే, అప్పుడు కొత్త సమస్య ఉత్పన్నం కాగలదు పసిఫిక్ ప్రాంతంలోగాని, ఆగ్నేయ ఆసియా ప్రాంతంలోగాని కమ్యూనిస్టు చైనా సైనికంగా దురాక్రమణకు తలపడితే దాని పట్ల తీవ్రవైఖరిని వహించగలమని నేను ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తరఫున స్పష్టీకరించి వున్నాము

"అటువంటి పరిస్థితి ఏర్పడితే అమెరికా మిత్రరాజ్యసమితి ద్వారా చర్యకు ప్రతిపాదిస్తుంది తన మిత్రరాజ్యాలను సంప్రతిస్తుంది. అయితే, రక్షణ, భద్రతలకు సంబంధించినంతవరకు తుది నిర్ణయాలు చేసే బాధ్యత అమెరికాకుకూడా వుండకపోదు

అమెరికా భద్రతకు ప్రమాదం

"లొంగుబాటుద్వారా శాంతిని సాధించడం సులభమని జెనీవా సభకు వెళ్ళడానికి ముందుగానే నేను చెప్పివున్నాను అయితే, శాంతికోసం అలా లొంగిపోయే తలంపు అమెరికాకు లేదు

"కమ్యూనిస్టు చైనాతో యుద్ధానికి తలపడే తలంపు కూడా అమెరికాకు లేదు అలాంటి తలంపే వుంటే కొరియాలో చైనీస్ దురాక్రమణ పరుల ఉనికేనే దానికి కారణంగా తీసుకొని వుందుము అయితే, ఏవో బెదిరింపులు ఎదురైనప్పటికి గత జులైలో చైనీస్ కమ్యూనిస్టులతో యుద్ధవిరమణ సంధిని చేసుకొన్నాము దీనిని బట్టి శాంతి స్థాపనకు యిష్టత, సమర్థత కూడా మనకు కలవని నిరూపితమయింది."

ఉత్తర ప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు పన్నాలాల్ (కాంగ్రెసు)ను కాంగ్రెసు నుంచి బహిష్కరిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అలగురాయ్‌శాస్త్రి ఉత్తరువులు జారీచేశారని నైనిటాల్ వార్త.

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్ ఎస్ ఎల్ సి అభ్యసులు (ప్యాసైనా, తప్పినా) ఈ కోర్సును స్వయంగా గాని, పోస్టు ద్వారాగాని మద్రాసు-ఆంధ్ర గవర్నమెంట్ పరీక్షకు చదవ వచ్చును. పోస్టల్ విద్యార్థులకుగూడ ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును. హాస్టలు వసతికలదు. తగిన ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం విద్యార్థులకు ఈ సంస్థ గ్యారంటీ ఇస్తుంది. ప్రాస్పెక్టసుకు, మనీఆర్డరు ద్వారా ఎనిమిది అణాలు ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజీ, 97, స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 కు పంపండి మీ పేరు అడ్రెసు విడి అక్షరాలలో మనీ ఆర్డరు కూపను మీద వ్రాయవలెను కాలేజి 21-6-54 తేది తెరవబడును

సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్‌సి., బి ఇ, ఎ ఎం ఐ ఇ (ఇండియా)
ప్రిన్సిపాల్.

SCREEN

ప్రాతినిధ్యంలేని ఏరియాలలో సోల్ ఏజన్సీకి న్యూస్ ఏజంట్ల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ పత్రిక ప్రతి శుక్రవారం ప్రచురింపబడుతుంది — బహుళంగా స్టుడియో, ఫిలిం వార్తలు, అనేక వినోద విషయాలు, ఆకర్షణీయమైన ఫిలింతారల చిత్రాలు ప్రకటింపబడతాయి

ఖరీదు ఒక్కొక్క ప్రతి 4 అణాలు

వివరములకు

సర్క్యులేషన్ మానేజర్
స్క్రీన్
న్యూస్ పేపర్‌హౌస్, హానూస్‌డాక్, కొలాబా, బొంబాయి - 5.

"చిత్ర"

(ఉత్తమ సినిమా మాస పత్రిక)

జులై సంచికనుండి పూర్తి త్రివర్ణ ముఖ చిత్రంతో వెలువడుతుంది. ఘాటైన విమర్శలు. అందమైన స్టిల్సు. మా ప్రత్యేక శీర్షికలు వార్తలు, విశేషాలు మా "చిత్ర" ముఖ్యాకర్షణలు. సాంపిల్ కాపీకి వ్రాయండి.

లేనిచోట్ల ఏజంట్లు కావాలి.

విడిప్రతి 8 అణాలు. సాలు చందా 6 రూ.

వివరములకు: చిత్ర, 8, అభిరామపురం, 4 వ వీధి, మద్రాసు-18

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ఎక్సరే, సైన్ స్టూడెంట్సు నోట్ బుక్కులు, ఇతర స్టేషనరీ సామానులు సరసమైన ధరలకు దొరుకును. సౌత్ ఇండియన్ సప్లయర్సు, 206, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.

గోదావరి సెంట్రలు కో-ఆపరేటివు స్టోర్సు లిమిటెడ్, రాజమండ్రి వారి MDE 785, MDE 786 ఫోర్డు లారీలు మంచి స్థితిలో నున్నవి అమ్మకమునకు సిద్ధముగా నున్నవి కావలసినవారు లారీలు చూచుకొని 21-6-54 తేదీలోగా టెండరు మా ఆఫీసులో దాఖలు చేయవలెను.

ఆంకరాజు శంకరరావు, కార్యదర్శి

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించినపనులను చేయు విషయమై సీల్డు టెండర్లు ఒంగోలు మునిసిపల్ కమీషనరుచే, ఒంగోలు మునిసిపల్ ఆఫీసులో 22-6-54 తేదీ మధ్యాహ్నం 1 గం వరకు అందుకొనబడును.

యెస్టిమేటు పేరు. మొత్తము ధరావత్తు

1. ఒంగోలు కొత్తపట్నం రోడ్డు సిమెంటు కాంక్రీటు శేయరు 2" అం. మంద ముగల రోడ్డును వగుల కొట్టుటకున్నూ, సదరు రోడ్డును సర్ఫేస్ డ్రెస్సింగ్ చేయుట రు 18,000 500/- (డిపార్టుమెంటలు వారు సప్లయిచేయు బిటుమిన్ తో)

సదరు కాంట్రాక్టుకు సంబంధించిన యెస్టిమేట్లు, ఇతర వివరములు మరియు టెండరు ఫారము ఒకటికి రు. 5-1-3 ఖరీదు ఒంగోలు మునిసిపల్ ట్రెజరీలో జమకట్టి 10-6-54 మొదలు 21-6-54 తేదీలోపుగా పొందవలెను ధరావత్తు కట్టిన మొత్తమునకు రశీదు సదరు టెండరు ఫారముతో కలిపి పంపవలెను

కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, ఒంగోలు, 5-6-54.

విజయనగరం మునిసిపాలిటీ

దిగువ ఖాళీలకు అర్హతగల వారినుండి నిర్ణీత ఫారములో 24-6-54 సా. 4 గంటల వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. నాలుగు అణాలు చెల్లించి దరఖాస్తు ఫారం పొందవచ్చును.

1. ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్ స్ట్రక్టర్—వ గ్రేడ్. జీతం స్కేలు రు. 45-2-75.
2. మాన్యువల్ ట్రెయినింగ్ ఇన్ స్ట్రక్టర్ రు. 45-2-85.
3. డ్రాయింగ్ మాస్టరు రు. 45-2-85.
4. తెలుగు పండిట్ (ఎలిమెంటరీ స్కూళ్లకు) రు. 40-1½-55-2-75.
5. ఉర్దూ హైయ్యర్ గ్రేడ్ టీచరు రు. 30-1-45
6. హెల్తు విజిటర్ రు. 60-2-100 మరియు రు. 10/- వి. ఏ.
7. మీటర్ రీడర్ రు. 45-3-60.

డి. విశ్వనాథరెడ్డి, కమీషనరు

ప్రకటన

కినాడ ప్రిన్సిపల్ సబు కోర్టులో
ఓ. ఎస్. 33/1954

వాది: సదరన్ ఇండియా మెన్యూర్ అండ్ సావింగ్ వర్క్సు, సామర్లకోట, రిజిస్టర్డు ఆఫీసు తరపున మేనేజింగ్ పార్టనర్, మహమ్మద్ ఇబ్రాహిం.

ప్రతివాది: ఎం. ఎస్. మహమ్మద్ షరీఫ్, గిర్మాజీపేట, వరంగల్.

రు 4,165-3-6 లకు, వాది ప్రతివాదిపైని దాఖలు చేసిన సదరు దావా ప్రతివాది అపియరెన్సు నిమిత్తము 24-6-1954 తేదీ 10-30 గంటలకు పై కోర్టులో వాయిదా అయివున్నట్లు తెలియపరచడమైనది.

ఏ. ఎల్. నరసింహమూర్తి, అడ్వకేటు.

సెప్టెంబర్ మాసారంభంలో అసెంబ్లీ సమావేశం

కర్నూలు, జూన్ 11—సెప్టెంబర్ మాసారంభంలో అసెంబ్లీ తిరిగి సమావేశం కాగలదని, ఇప్పటి జిల్లా బోర్డులకు ప్రత్యామ్నాయంగా నెలకొల్ప తగు సంస్థలకు సంబంధించిన బిల్లు అప్పుడు ప్రవేశపెట్ట బడగలదని తెలుస్తున్నది.

జిల్లా బోర్డుల స్పెషలు అఫీసర్ల పదవీ కాలపరిమితిని గడచిన ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఆరు నెలల వరకు ప్రభుత్వం పొడిగించింది,

అంకారా, జూన్ 11—టర్కీ-పాకిస్తాన్ మిత్రత్వ సంధిని నేటిరాత్రి టర్కిష్ గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు) ఏకగ్రీవంగా ధ్రువపరచింది.

ఈ సమావేశానికి, ప్రస్తుతం ఇక్కడ వున్న పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ కూడా హాజరైనారు.

ఆంధ్రపత్రిక

1954 జూన్ 13, ఆదివారం

సహకార స్వర్ణోత్సవం

వ్యక్తి క్షేమాన్ని సంఘంకోసం గానీ, సంఘ శ్రేయాన్ని వ్యక్తి లాభం కొరకు గానీ త్యాగం చెయ్యకుండా ఉభయ ప్రయోజనాలను సమన్వయ దృష్టితో సాధింపచూచేది సహకారోద్యమం.

అన్యోన్య సహాయం, ఐకమత్యం, సమష్టి లాభం, స్వావలంబం మొదలైన ఉన్నత ఆశయాలతో సహకారోద్యమం ప్రజాదరణకు, ప్రభుత్వ సహాయానికి పాత్రం కావడంలో ఆశ్చర్యం లేదు.

అంతేకాదు; లక్ష్య లక్షణాలలో ప్రజాస్వామిక విధానానికీ, సహకారోద్యమతత్వానికీ గల సన్నిహితత్వం వల్ల కూడా గత అర్థ శతాబ్దంలో ఈ ఉద్యమం దేశం నలుమూలలా వ్యాపించి ప్రస్తుతం స్వర్ణోత్సవాన్ని జరుపుకో గలగడం ముదావహం.

ఇండియా మొత్తంపై సహకారోద్యమంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రానిదే పైచెయ్యి. ఇటీవల ఏర్పడిన ప్రత్యేకాంధ్ర రాష్ట్రమైనా సహకారోద్యమ వ్యాప్తిలో తక్కిన ప్రాంతాలకు ఎంతమాత్రం తీసిపోలేదు.

ఆంధ్రదేశంలో ఈ నాడు పలు విధములైన సహకార సంఘాలు 11,000 వున్నవి. వీటన్నిటిలో మొత్తం 13,33,000 సభ్యులున్నారు. ఈ సంఘాలన్నిటికి చేరి 26 కోట్ల 74 లక్షల రూపాయల పెట్టుబడి కలదు. ఇందులో, వ్యవసాయదారులకు అప్పు లిచ్చే వ్యవసాయ పరపతి సంఘాల సంఖ్య సుమారు 6,800.

ఇవిగాక, సరుకుల క్రయ విక్రయ సంఘాలు, ఇరిగేషన్ సహకార సంఘాలు, సమష్టి వ్యవసాయ సంఘాలు, చేనేత సహకార సంఘాలు, సహకార గృహనిర్మాణ సంఘాలు, ఇండియా మొత్తంపై ఓం ప్రథమంగా ఇటీవల గుంతకల్లులో నెలకొల్పబడిన సహకార స్పిన్నింగు మిల్లుతో సహా సంఖ్యలలో నేమి, వైవిధ్యంలో నేమి ఆంధ్ర సహకారోద్యమం పురోగమనాన్ని సూచిస్తుండవచ్చు.

ప్రప్రథమంలో రైతులకు కేవలం అప్పులిచ్చి పుచ్చుకోడానికి మాత్రమే ఉద్దేశించబడిన సహకారోద్యమం క్రమక్రమంగా ఇతర వృత్తులకు, ఇతర ప్రయోజనాలకు కూడా వినియోగించబడినా, రాష్ట్ర వైశాల్యాన్నీ, జన బాహుళ్యాన్ని బట్టి యోచించే పక్షంలో ఇంతవరకు జరిగిన ఉద్యమ వ్యాప్తి తక్కువగానే ఎంచవలసి వుంటుంది.

వ్యవసాయదారులకు ఋణాలిచ్చి వసూలు చేసుకోవడమేగాక, వారు పండించిన పంటను అమ్మిపెట్టడం, సకలార్థ సాధక సంఘాల ద్వారా వారి నిత్య జీవితానికి అవసరమైన వస్తుజాలాన్ని సమకూర్చిపెట్టడం మొదలైన బాధ్యతలను కూడా సహకార శాఖ ముందు ముందు నిర్వర్తించ గలిగి వుండాలి.

రైతులు బండ్లు చేయించుకోడానికి, ఎడ్లు కొనుక్కోడానికి, నూతులు తవ్వించుకోడానికి, భూమి మరమ్మతులు కొనసాగించుకో గలందుకు, నీటి వనర్లు ఏర్పాటు చేసుకోడానికి, పాత బాకీలు తీర్చుకోడానికి మొదలైన అక్కరలన్నిటికీ స్వల్ప వాయిదాలు, మధ్యరకపు వాయిదాలు, దీర్ఘకాలపు వాయిదాలకు కూడా అప్పులివ్వడానికిగాను పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేసింది.

ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగపరచుకొని, గ్రామ ప్రాంతాలలో, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు, పేదా బిక్కికి ఉపకరించే విధంగా ఆంధ్రదేశం అంతటా ఉద్యమాన్ని విస్తరింపజేసే బాధ్యత శాసనకర్తలు, ప్రభుత్వోద్యోగులపైనే గాక ప్రజా నాయకులపైన కూడా సమంగా ఉన్నది.

సమష్టి మద్రాసు రాష్ట్రానికే గాదు, యావద్భారత దేశానికి సయితం కీర్తిశేషులు శ్రీ వి. రామదాసు పంతులు, మోచర్ల రామచంద్రరావు గార్లు సహకారోద్యమ నాయకులుగా పరిగణించబడడం ఆంధ్రులు గర్వించదగిన విషయం.

ఆంధ్రరాష్ట్ర స్థాపన అనంతరం ఆంధ్రులు ఆ ఖ్యాతిని ద్విగుణీకృతం చేసుకోవాలని ఆశిస్తున్నాము.

లంక ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ఓటమి

కొలంబో, జూన్ 11—లంక ప్రజా ప్రతినిధుల సభ ప్రతిపక్షం సమష్టిగా లంక ప్రభుత్వంపై తెచ్చిన అభిశంసన తీర్మానం నేడు ప్రజా ప్రతినిధుల సభలో 58-21 వోట్లతో ఓడించబడింది.

కొన్ని నియోజకవర్గాల సభ్యులకు మాత్రమే తమ ప్రాంతంలో కావలసిన ప్రాజెక్టుల వివరం సూచించమని ప్రధాని కోటెలెవాలా సూచించడం పక్షపాతం ప్రదర్శించడమని ప్రతిపక్షం తెచ్చిన తీర్మానంలో పేర్కొనబడింది.

సర్ కోటెలెవాలా తన చర్యను సమర్థిస్తూ లంకకు ఇది కొత్త కాదన్నాడు. ప్రభుత్వపు పార్టీ సభ్యులను తమ ప్రాజెక్టులను సూచించమనడం బడ్జెట్ లో తగు సదుపాయం చెయ్యడానికని, ప్రతిపక్ష సభ్యులు కూడా తమకు అవసరమైన ప్రాజెక్టులను సూచించే స్వేచ్ఛ పొంది వున్నారని పేర్కొన్నాడు. తమ చర్యలన్నింటి లక్ష్యం ప్రజాక్షేమమేనని అంటూ లంకను ఆగ్నేయాసియాలో కెల్ల విశిష్టమైన ప్రజాస్వామిక రాజ్యంగా తాము రూపొందించదలచామన్నాడు.

కమ్యూనిస్టు నాయకుడు పీటర్ క్యునిమన్ మాట్లాడుతూ ప్రధాని ప్రజాస్వామిక పద్ధతులను నిరోధిస్తున్నాడని విమర్శించాడు.

తదుపరి తీర్మానం వోటుకు పెట్టగా వీగిపోయింది.

భారతీయుల ప్రాతినిధ్యపు బిల్లు

కొలంబో, జూన్ 11—లంక పౌరసత్వం ఇవ్వబడిన భారతీయులకు పార్లమెంటరీ ప్రాతినిధ్యమివ్వడానికై ఉద్దేశింపబడిన బిల్లులను నేడు ప్రధాని సర్ జాన్ కొటెలెవాలా ప్రజా ప్రతినిధుల సభలో ప్రతిపాదించాడు.

ఇందులో ఒకటి ప్రజా ప్రతినిధుల సభ సభ్యత్వాన్ని 101 నుంచి 105 కు పెంచి ఆ నాలుగు స్థానాలు ఇండియన్, పాకిస్తానీ పౌరసత్వం చట్టం కింద లంక పౌరసత్వానికి అర్హులైనవారికి ప్రత్యేకించడానికి ఉద్దేశించబడింది. రెండవది, ఇండో-సిలన్ ఒడంబడిక ప్రకారం, కొత్త పౌరులకు పదేండ్ల పాటు విడి వోటర్ల జాబితా ఏర్పాటు చేయడానికై ఉద్దేశించబడింది.

బ్యాంకి రేటు తగ్గింపు

కొలంబో, జూన్ 12—బ్యాంకి వడ్డీరేటు నూటికి మూడు రూపాయలనుంచి రెండున్నర రూపాయలకు తగ్గించినట్లు విన్న రాత్రి ప్రకటించబడింది.

కనీస వేతనాల చట్టం

ఆంధ్ర ప్రభుత్వంచే నియమావళి ప్రకటన

కర్నూలు, జూన్ 11—1948 లో పార్లమెంటు ఆమోదించిన కనీస వేతనాల చట్టం మేరకు అవసరమైన నియమావళిని ఆంధ్ర ప్రభుత్వం నేటి గెజెట్ లో ప్రకటించింది.

ఈ నియమావళి మేరకు వస్తురూపంలో చెల్లించబడిన వేతనాల నగదు విలువను, చౌకరేట్లకు సప్లయి చేసిన జీవితావసర వస్తువుల విలువను లెక్క కట్టడంలో ఆ విధంగా వేతనాలు చెల్లించిన నెలకు ముందు మూడు మాసాలలోను సమీపంలోగల మార్కెట్ లోని సగటు చిల్లర ధరలను లెక్కలోకి తీసుకోవాలి. ఈ లెక్కలు ఎప్పటి కప్పుడు ప్రభుత్వం జారీచేసే సూచనల మేరకు నిర్ణయించబడాలి.

వేతనాలు చెల్లింపుకాలం ఒక నెలకు మించకుండా వుండాలనీ, నెల పూర్తి అయిన పిమ్మట పదిరోజులు మించకుండా వేతనాలు చెల్లించబడాలనీ ఒక వ్యక్తి పనినుంచి తొలగించబడినపుడు, లేక రాజీనామా యిచ్చినపుడు పని నిలిపివేసిన రెండవ ఆఫీసు రోజు మించకుండా అతని వేతనాలు చెల్లించివేయాలని పేర్కొనబడింది.

ఈ నియమావళి మేరకు ఒక సలహా బోర్డును, ఒక సలహా కమిటీని ప్రభుత్వం నియమించవచ్చును. ఈ సంస్థలకు అవసరమైన సాక్షులను పిలిపించడానికి వేతనాలు, పని గంటలు, సెలవులు మున్నగువానిని నిర్ణయించడానికి నియమావళిలో అవకాశం యివ్వబడింది.

ఫజల్ ఆలీ కమిషన్ కు నిజాం కాంగ్రెస్ రెండవ నివేదిక

తుది నిర్ణయానికి 15 వ తేదీన కార్యవర్గ సభ

సికిందరాబాద్, జూన్ 11—హైదరాబాద్ రాష్ట్ర విచ్ఛిత్తి తర్వాత రాష్ట్రంలోని మూడు భాషా ప్రాంతాల భవిష్యత్తును గురించి ఫజల్ ఆలీ కమిషన్ కు అందజేసే సప్లిమెంటరీ మెమోరాండం విషయమై హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఈ నెల 15 వ తేదీన తుది నిర్ణయం చేయగలదు.

మే 13 వ తేదీన మొదటి మెమొరాండంను కాంగ్రెస్ కార్యవర్గం ఫజల్ అలీ కమిషన్ కు అందజేయడం 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే.

రెండవ మెమొరాండం అందజేయడానికి ఈ నెల 20 వ తేదీవరకు గడువివ్వాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ఫజల్ అలీ కమిషనును కోరింది.

మూడు భాషాప్రాంతాల ప్రతినిధులు చేసిన నిర్ణయాలు ఆధారంగా ఈ సప్లిమెంటరీ మెమొరాండం సిద్ధపరచబడుతుంది. మరాఠ్వాడా, కర్ణాటక ప్రతినిధులు ఐక్య కర్ణాటక, సంయుక్త మహారాష్ట్రాలు నెలకొన్నప్పుడు, వాటిలో చేరడానికి అంగీకారం తెలుపుతూ తీర్మానించడం, తెలంగాణా డెలిగేట్లు మాత్రం రెండు తెనుగు రాష్ట్రాలు కావాలని తీర్మానించడం పాఠకులకు విదితమే కాని తెలంగాణా కాంగ్రెస్ వర్గాలలో కొందరు ఈ నిర్ణయంపట్ల అసంతృప్తి ప్రకటిస్తున్నారు విశాలాంధ్ర నిర్మాణంకోసం సంతకాల పుద్యమం ప్రారంభించారు.

20 మంది తెలంగాణా కాంగ్రెస్ డెలిగేట్ల సంతకాలుగల ఒక లేఖను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు 15 వ తేదీన జరిగే ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో చర్చకు తెస్తారు. తెలుగు ప్రాంతాల భవిష్యత్తు నిర్ణయానికి తెలుగు ప్రాంతాల ప్రతినిధులందరినీ సమావేశపరచాలని ఈ 20 మంది తమ లేఖలో కోరారు.

విశాలాంధ్రకోసం కమ్యూనిస్టుల ప్రచారం

హైదరాబాద్ ను విచ్ఛిన్నంచేసి, విశాలాంధ్రను నెలకొల్పాలనే తమ ప్రచారంలో భాగంగా 200 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు నేడు సాయంకాలం సైకిళ్ళపై ప్రదర్శనం జరిపారు.

డాక్టర్ రాజ్ బహదూర్ గౌడ్ (ఎం. పి) నాయకత్వాన ఈ ప్రదర్శనం ప్రధాన నగర వీధులలో జరిగింది. హైదరాబాద్ సంస్థానాన్ని విచ్ఛిన్నం చేయాలని, రాజప్రముఖ్ గిరిని రద్దుచేయాలని, విశాలాంధ్రను నెలకొల్పాలని నినాదాలు చేశారు.

విశాలాంధ్ర సంసత్

విశాలాంధ్ర సంసత్ ఈ నెల 13, 14 తేదీలలో మహార్షి శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు (ఎం. ఎల్. సి. మద్రాసు) గారి అధ్యక్షతన జరుగుతుంది. సత్వర విశాలాంధ్ర స్థాపనకు ప్రణాళిక సిద్ధపరచడంకోసం తెలంగాణా ఆంధ్ర మహాసభ ఈ సంసత్ ను ఏర్పాటు చేసింది.

తెలంగాణా రాష్ట్రం: మజ్దూర్ సంఘ్ సమర్థన

సోషలిస్టుల అధికారంలోవున్న హైదరాబాద్ రాష్ట్ర మజ్దూర్ సంఘం నేడు ఫజల్ ఆలి కమిషన్ కు అందజేసిన నివేదికలో భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానికి వీలుగా హైదరాబాద్ సంస్థానాన్ని విచ్ఛిన్నం చేయాలని, తొమ్మిది తెలంగాణ జిల్లాలను ప్రత్యేక రాష్ట్రంగా రూపొందించవచ్చునని తెలుపబడింది.

లోగడ మజ్దూర్ సంఘ్ కార్యవర్గం ఆమోదించిన తీర్మానంపై సిద్ధపరచబడిన ఈ మెమోరాండంలో తెలంగాణా స్వయంపోషకత్వం రుజువుచేసే సహజ సంపద, ఆర్థిక స్తోమత మున్నగునవి వివరించబడ్డాయి.

తెలంగాణాను ప్రజాభిప్రాయానికి ప్రతికూలంగా ఆంధ్రరాష్ట్రంలో లీనం చేసే పక్షంలో ఉభయప్రాంతాల ప్రజలలో విద్వేషం కష్టాలు ఏర్పడగలవని మెమోరాండం ఉపోద్ఘాతంలో హెచ్చరించబడింది. ఆంధ్రరాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు తెలంగాణా ప్రజలలో అనుమానాలు కలిగిస్తున్నవని, కాగా, తెలంగాణా ప్రజలు నిరాటంకంగా తమ అభివృద్ధిని సాధించుకొనడానికి అవకాశ మివ్వాలని తెలుపబడిందికూడా.

తెలంగాణా జనాభాను గురించి మెమొరాండంలో ఇలా తెలుపబడింది:—"తెలంగాణా జనాభా (127 లక్షలు) అస్సాం (90 24 లక్షలు), మధ్యభారత్ (79.5 లక్షలు), సౌరాష్ట్ర (41.5 లక్షలు), పెప్సు (34 7 లక్షలు), మైసూరు (40 7 లక్షలు), తిరువాన్ కూరు-కొచ్చిన్ యూనియన్ (42 8 లక్షలు) రాష్ట్రాల జనాభాకంటే చాలా ఎక్కువ. తెలంగాణా విస్తీర్ణం 51 వేల చదరపుమైళ్ళు కనుక పశ్చిమ బెంగాల్, తూర్పు పంజాబ్, సౌరాష్ట్ర, మైసూరు, తిరువాన్కూరు. కొచ్చిన్, పెప్సు రాష్ట్రాలకన్నా పెద్దది.

"తొమ్మిది తెలంగాణా జిల్లాల సాలుసరి రాబడి 21 కోట్లు రూపాయలు, కనుక తెలంగాణా రాష్ట్రం 16 కోట్ల 92 లక్షల రాబడి గల తూర్పు పంజాబ్, 12 కోట్ల 74 లక్షల రాబడి గల మధ్య ప్రదేశ్, 10 కోట్ల 56 లక్షల రాబడి గల అస్సాం, 11 కోట్ల 78 లక్షల రాబడి గల ఒరిస్సా (ఇవన్నీ 'ఏ' తరగతి రాష్ట్రాలే) రాష్ట్రాలకన్న, మైసూరు, తిరువాన్కూరు-కొచ్చిన్, రాజస్థాన్, పెప్సు సౌరాష్ట్రంతోపాటు దాదాపు అన్ని 'బి' తరగతి రాష్ట్రాల కన్నా ఆర్థికస్తోమత కలదై వుంటుంది. (ఈ వివరాలు 1952-53 బడ్జెటులనుంచి తీసుకోబడ్డాయి)

"ఇక పరిశ్రమల విషయం. తెలంగాణాలో పరిశ్రమలు ఇతర రాష్ట్రాల పరిశ్రమల పరిస్థితితో పోలిస్తే చాల మెరుగుగా వుంటాయి. తెలంగాణాలో సాలుకు దాదాపు రెండుకోట్ల 75 లక్షల విలువగల 13 లక్షల టన్నుల బొగ్గును వుత్పత్తి చేసే మూడు బొగ్గుగనులున్నాయి. మూడు బట్టల మిల్లులు ఒక చక్కెర కార్ఖానా, ఒక కాయితంమిల్లు రెండు పవర్ ఆల్కహాలిక్ ఫ్యాక్టరీలు. రెండు గ్లాస్ ఫ్యాక్టరీలు, నాలుగు సిగరెట్టు కార్ఖానాలు వున్నాయి"

ఈ మెమోరాండను మజ్దూర్ సంఘ్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గిరి, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సోమయాజులు, శ్రీ సత్యనారాయణమూర్తిగార్లు సిద్ధపరచారు.

హైదరాబాద్ రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గా, రాయిచూరు, నాందేడ్ జిల్లాలలోని తెలుగు ప్రాంతాలు, మధ్య ప్రదేశ్ లోని బస్తర్, చాందా జిల్లాలు తెలంగాణా రాష్ట్రంలో చేర్చాలని మెమోరాండంలో కోరబడింది.

"యాటంవ్యాధి"

టోకియో, జూన్ 11—దక్షిణ జపాన్ లోని సాటసొమిసాకిప్రాంతంలో రేడియో ధార్మిక శక్తి కల వర్షపు నీరు త్రాగిన ఏడుగురు వ్యాధిగ్రస్తులైనారు.

వారి రక్తంలోని తెల్ల కణాలసంఖ్య (కార్పసల్ కౌంట్) సగానికి సగం—10,000 నుంచి 5,000లకు—తగ్గింది. కగోషిమా యూనివర్సిటీలో వారికి చికిత్స గరపబడుతున్నదట.

గంగా నదిలో పడవ మునక

నలుగురి మృతి

కాశీ, జూన్ 12—ఇక్కడికి అయిదు మైళ్ళలోవున్న రామనగర్ సమీపంలో గంగా నదిలో నిన్న పడవ మునిగినందున నలుగురు మరణించారని అందులో ఆరేండ్లబాలిక కలదని తెలుస్తున్నది.

పెద్దగాలికొట్టగా పడవ అటూఇటూ ఊగిందని దానిలో పడవలోనివారు హటలెత్తి అంతా ఒక ప్రక్కకు చేరారని అప్పుడు అది తల్లకిందులైందని, వొడ్డునగల పడవవారు ఇది చూచి గబగబావెళ్ళి కొందరిని రక్షించినారని తెలుస్తున్నది.

ఐదు లక్షల ఎకరాలకు పైగా బంజర్ల పంపకానికి ఉత్తరువు

ఈ నెలాఖరులోగా జారీ కాగలదని న్యాయశాఖామంత్రి శ్రీ విశ్వనాధంగారి ప్రకటన

చీరాల, జూన్ 11—"స్పెషల్ డిప్యూటీ కలెక్టరు తయారు చేసిన జాబితానుసరించి రొంపేరు బంజరులు అర్హులైన ఆక్రమణదారులకు నాలుమాసాలలోపల పంచుటకు ప్రభుత్వం ఈనెల 7 వ తేదీన ఉత్తరువులు జారీచేసింది. ఇంకా సాగుకు లాయికీ అయిన 5, 6 లక్షల యకరాల బంజరులను పేద ప్రజలకు పంచుటకు ఈనెల 30 వ తేదీ లోపుగా ఉత్తరువులు జారీ చేయనున్నాము" అనినిన్న యిచ్చటరొంపేరు యిరిగేషన్ డెవలప్ మెంటు కమిటీ యాజమాన్యమున జరిగిన రొంపేరు భూముల పంపకం ప్రారంభోత్సవ మహాసభను ప్రారంభించేస్తూ ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు చెప్పారు.

సభకు శ్రీ ప్రగడ కోటయ్యగారు అధ్యక్షత వహించారు. నిన్న సాయంకాలం 4 గంటలకు ఆంధ్ర మంత్రులు శ్రీ విశ్వనాథం, శ్రీ సంజీవయ్యగారలు చీరాలకు విచ్చేశారు వారి వెంట రొంపేరు ఇరిగేషన్ డెవలప్ మెంటు కమిటీ ప్రముఖులు శ్రీయుతులు కొనరాజు అమ్మయ్య, బాచిన సుబ్బారావు, ప్రగడ కోటయ్య, పొన్నూరు పంచాయితీబోర్డు అధ్యక్షులు ఆదరాపురపు శేషగిరిరావు, జిల్లా కలెక్టరు శ్రీ యన్. రామేశం, జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ ధర్మరాజు, ఒంగోలు సబ్ కలెక్టరు సుందరేశన్, రొంపేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఎన్. ధనరాజ్ గారలు వచ్చారు. పేరాల గేటువద్ద శ్రీ అక్కల కోటయ్య, కె. యల్. పి ప్రముఖులు దగ్గుపాటి రాఘవయ్య, పాటిబండ్ల శ్రీమన్నారాయణచౌదరి, శ్రీ కారుమంచి కోటయ్యగారలు మంత్రులకు స్వాగతం చెప్పి పుష్పమాలాంకృతులను చేశారు.

మంత్రులు వెంటనే జయంతిపేట జవహర్ నగర్ లేబరు కాలనీలనుచూచి, ఆ బంజరులను గ్రామకంఠాలుగా మార్చుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుకు చెప్పారు. చీరాల పరిసరాలలో పూరిపాకలు వేసికొనివున్న బంజరులను కూడా గ్రామ కంఠములోకి మార్చి, పాకలు నిర్మించుకుని వున్న పేదలకు పట్టాల్నిచ్చుటకు రెవెన్యూ అధికారులు వెంటనే పూనుకోవాలి అని కూడా చెప్పారు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ నలగల ఆనందరావుగారు ఒక విజ్ఞప్తిని అందచేశారు

ఒంగోలు సబ్ కలెక్టరు శ్రీ సుందరేశన్ (ఐ. ఎ. యస్.) స్పెషల్ డిప్యూటీ కలెక్టరు శ్రీ యన్. ధనరాజ్, కృష్ణా వెస్టరన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రొంపేరు స్పెషల్ ఇంజనీరులను వెంట బెటుకుని రొంపేరు భూములవద్దకువెళ్ళి, రొంపేరు భూములకు వెంటనే నీరు సరఫరా చేయుటకు అధికారులు ఆలోచిస్తున్న ప్రణాళికల వివరాలను తెలుసుకొన్నారు. రొంపేరు ఎడమర భూములతో పాటు తూర్పు భూములకుగూడా ఎంట నీరు సరఫరా చేయుట కనువైన ప్రణాళికను సిద్ధపరచి, వెంటనే ప్రభుత్వానికి పంపాలని మంత్రులు ఇంజనీరింగు అధికారులను కోరారు. స్టూవర్టుపురం ఛానలుకు యిటీవల పెట్టబడిన పెద్దసైఫన్ ద్వారా కారంచేడు రోడ్డుకు ఉత్తరాననున్న భూములకు ఈ సంవత్సరంలో పంటనీరు సరఫరా చేయుందాలని రైతులు యిచ్చిన అర్జీలు వెంటనే పరిశీలించబడి, పరిష్కరించ బడగలవని మంత్రులు తెలియజేశారు.

కుందేరుకు అవలనున్న 4, 5 వేల యకరాల గరువు భూములకు పంటనీరు సరఫరా విషయంలో కృషి చేయుటకు కె యల్ పి. ప్రముఖులు శ్రీ దగ్గుబాటి రాఘవయ్యగారి అధ్యక్షతను యేర్పడిన ఆంధరత్న యిరిగేషన్ కమిటీ (రిజిష్టర్డు) తరపున మంత్రులకు ఒక విజ్ఞాపన అంద జేయబడింది.

ఈ భూముల పరిశీలనానంతరం మంత్రులు రహదారి బంగళాకు వచ్చారు. చీరాల పురప్రముఖులు, మున్సిపల్ ఛైర్మన్, శ్రీయుతులు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు, వెన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరి, వి. సి. కేశవరావు ప్రభృతులు మంత్రులకు స్వాగతం చెప్పి పుష్పమాలాలంకృతులను చేశారు. నర్సాయపాలెంలో కమ్యూనిస్టులు జరుపుచున్న ఆక్రమాలను గూర్చి శ్రీ కారుమంచి కోటయ్యగారు ఒక విజ్ఞప్తిని సమర్పించారు. శ్రీ వి. సి. కేశవరావు తదితర ప్రముఖులు రొంపేరు రైతుల తరపున మంత్రులకు విజ్ఞప్తులు అందజేశారు.

అనంతరం మంత్రులు, శ్రీ కోటయ్యగారు కలసి చీరాల వి. ఆర్. యస్. కాలేజీ భవనాలను దర్శించారు శ్రీ పూటుకూరి రామయ్య శ్రేష్ఠి, డాక్టర్ సౌలన సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఉటుకూరు రామారావుగారలు మంత్రులకు స్వాగతం చెప్పి, కాలేజీ భవనాలను చూపారు.

ఇచటినుండి రాగానే చీరాల గడియారం స్తంభంవద్ద రొంపేరు యిరిగేషన్ డెవలప్ మెంట్ కమిటీ యాజమాన్యమున రొంపేరు బంజరు పంపకం సందర్భంలో యేర్పాటు చేయబడిన సభకు శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు ప్రారంభోత్సవం జరిపారు.

సోడాయాష్ ఫ్యాక్టరీ స్థాపనకు సహాయం

ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 10—ఆంధ్రరాష్ట్రంలో ఒక సోడాయాష్ ఫ్యాక్టరీని నెలకొల్పవలసిందిగా ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలను కోరుతున్నది. అవసరాలకు తగినంతగా సోడాయాష్ సరఫరా కానందువల్ల కొత్త ఫ్యాక్టరీల స్థాపనను ప్రోత్సహించడం మంచిదని ప్రభుత్వం నిశ్చయించింది.

గ్లాసు పరిశ్రమలోను, లాండ్రీలలోను ఇది విశేషంగా వినియోగించబడుతుంది. టెక్స్ టైల్స్, కాగితం పరిశ్రమలలోను, యితర రసాయనిక పరిశ్రమలలోను కూడా దీని అవసరం చాలా వున్నది.

ఈ ఫ్యాక్టరీ స్థాపనను ప్రోత్సహించడానికి న్యాయంగా అవసరమైన సహాయం చెయ్యడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నది. ఈ ఉద్దేశం వున్న వ్యక్తులుకాని, కంపెనీలుకాని తమ ఆర్థిక ప్రతిపత్తిని గురించి, వ్యాపారానుభవాన్ని గురించి ప్రభుత్వం వద్దనుంచి తాము అపేక్షించే సహాయం గురించి 1954 జులై 31 లోగా కర్నూలులోని ప్రభుత్వం అభివృద్ధిశాఖ కార్యదర్శికి తెలియజెయ్యాలి.

ప్రెసిడెంట్ ప్రసాద్ కు అస్వస్థత

సిమ్లా, జూన్ 11—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ కు నేటి ఉదయం కొంచెం జ్వరం తగిలినందున మరి కొద్దిరోజులపాటు విశ్రాంతి తీసుకోవలసిందిగా ఆయనకు డాక్టర్లు సలహా యిచ్చారు.

నిన్నరాత్రి ప్రెసిడెంట్ తలనొప్పితో బాధపడుతున్నారనీ, ఆయనకు సుఖంగా నిద్రపట్టలేదనీ ఆయన మిలిటరీ సెక్రటరీ మేజర్-జనరల్ ఛటర్జీ తెలియజేశారు. ప్రస్తుతం సిమ్లాలో వాతావరణం డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు సరిపడలేదనీ, సిమ్లా నుంచి తొందరగా ఢిల్లీకి తిరిగి వెళ్ళిపోవలసిందిగా ఆయనకు డాక్టర్లు సలహా యిచ్చారని కూడా మిలిటరీ సెక్రటరీ పేర్కొన్నాడు.

అబిసీనియా నుంచి వచ్చిన కొత్త రాయబారి రేపు ప్రెసిడెంట్ ప్రసాద్ కు తన నియామక పత్రాలను సమర్పిస్తున్నాడు.

ఇటలీలోకార్మికుల సంబంధమైన ఇబ్బంది వల్ల ఆ దేశానికి పంపబడే తంతి వార్తలలో కొంత విలంబన జరుగవచ్చునని విదేశాలకు కమ్యూనికేషన్స్ డైరెక్టర్-జనరల్ నేడు ప్రకటించారు.

ఏడు కొండలవానికి రత్నఖచితమైన "వరదహస్తం"

తిరుపతి జూన్ 11—2,45,600 రూపాయల ఖర్చుతో కొత్తగా తయారు చెయ్యబడ్డ నవరత్న ఖచితమైన "వరదహస్తాన్ని" తిరుపతి వెంకటేశ్వరస్వామి విగ్రహానికి (మూల విరాట్టుకు) నేడు అలంకారంగా అమర్చారు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ సి అన్నారావుగారి సూచనపై ఈ ఏర్పాటు జరిగింది.

230 క్యారెట్ల 2,144 రత్నాలు ఈ హస్తంలో తాపడం చెయ్యబడినవి. వీటి ఖరీదు 01,0000 రూపాయలు 40 క్యారెట్ల పచ్చలు 97 వున్నవి. వీటి వెల 12,000 రూపాయలు 50 క్యారెట్ల కెంపులు 212 వున్నవి. వీటి వెల 1,000 రూపాయలు. 490 తులాల బంగారం వుంది. దీని ఖరీదు 44,100 రూపాయలు, మజూరీ 6,500 రూపాయలు అయింది.

"రైల్వేలలో, అవినీతి విపరీతం"

యూనియన్ ప్రతినిధుల సాక్ష్యం

మద్రాసు, జూన్ 11—రైల్వేలలో అవినీతి విచారణ కమిటీవారు నేడు రైల్వే పోలీసు, వాచ్ అండ్ వార్డ్ శాఖల ప్రధానోద్యోగుల వద్దనుంచి సాక్ష్యం సేకరించారు రెండు రైల్వే యూనియన్ల ప్రతినిధులు కూడా నేడు సాక్ష్య మిచ్చారు

రైల్వే ఉద్యోగులలో అవినీతి విపరీతంగా ప్రబలి వుందని, ఉద్యోగులు బాధ్యతా రహితంగా ప్రవర్తించడంవల్లనే పబ్లిక్ ఆస్తులు సంపు విద్రోహాలచే నష్టం కలిగించబడ్డాయని యూనియన్ నాయకులు కమిటీ వారికి చెప్పినట్టు తెలుస్తున్నది. తమ ఆరోపణలకు ఆధారాలుగావున్న లెక్కలను కూడా వారు సమర్పించారట.

కర్నూలు మునిసిపల్ సరిహద్దులు

కర్నూలు, జూన్ 11—"బి" క్యాంపుకు ఎదురుగావున్న తుంగభద్ర ఇండస్ట్రీస్ వరకు మునిసిపల్ సరిహద్దులను పెంచడానికి కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ వారు ప్రస్తుతం యోచిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రభుత్వం ఆమోదంకోసం దానికి సంబంధించిన వివరాలు పంపబడుతున్నాయి.

నంద్యాల రెవిన్యూ డివిజన్ ఆఫీసు

బనగానపల్లెకు మార్పు

కర్నూలు, జూన్ 11—నంద్యాల రెవిన్యూ డివిజన్ ప్రధాన కార్యాలయం బనగానపల్లికి తరలింపబడుతున్నది.

ఆంధ్ర రాష్ట్రావతరణకు పూర్వం డివిజన్ కేంద్రంగా వున్న నంద్యాల 1953 అక్టోబరు 1 వ తేదీ పిమ్మట జిల్లా ప్రధాన కార్యాలయాలకు కేంద్రం అయింది. పూర్వం సంస్థానంగా వున్న బనగానపల్లెలో కొన్ని జిల్లా ఆఫీసులు ఇదివరకే పనిచేస్తున్నవి.

విద్యుచ్ఛక్తి పంపకం

మైసూరు, ఆంధ్ర మద్రాసు ప్రతినిధుల చర్చలు

కర్నూలు, జూన్ 12—ప్రస్తుతం గల విద్యుచ్ఛక్తిని మద్రాసు, ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలమధ్య పంచుకొనే విషయమై చర్చలు జరపడానికిగాను త్వరలో మూడు రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం జరుగనున్నది.

ముందు మూడురాష్ట్రాలతరపున సెక్రటరీలు హాజరై చర్చలు జరిపిన పిమ్మట త్వరలో మంత్రుల సమావేశం కాగలదని ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గారు నేడు ఇక్కడ వెల్లడించారు.

(3 వ పేజీ తరువాయి)

బస్తీలలో గృహవసతులు పెంపు చేయడానికి 116సహకార గృహనిర్మాణ సంఘాలు కృషి చేస్తున్నవి. ప్రభుత్వం ఉదారంతో చేస్తున్న సహాయంతో ఆంధ్రలోని అన్ని ముఖ్యపట్టణాలలోను గృహనిర్మాణ సంఘాలు జయప్రదంగా పని చేస్తున్నవి.

పట్టణాలలో మాత్రమే కాక పల్లెలలో కూడా సహకార గృహనిర్మాణ సంఘాలు పని చేస్తున్నవి. గుంటూరు జిల్లాలోని అమరావతికి చెందిన బాపూజీనగర్ సొసైటీ చాలా ప్రశంసనీయంగా పనిచేసింది. మిగిలిన సొసైటీలు కూడా ప్రాథమికమైన చిక్కులను ఎదుర్కొంటున్నప్పటికి త్వరలోనే అభివృద్ధి చెందగలవని ఆశించవచ్చు.

ఈ విధంగా ఆంధ్ర దేశంలో వివిధ రంగాలలో సాగుతున్న సహకారోద్యమాన్ని గురించి ఇంకా చెప్పవచ్చు సహకార సూత్రాలను ఏవిధంగా ఏయే రంగాలలో ప్రవేశపెట్టి జయప్రదం చేయవచ్చునో సూక్ష్మంగా వివరించడానికే పైవిషయాలను తెలియజేశాను. ఒకే రకమైన అవసరాలు, కోర్కెలు గలవారి ఆర్థిక సమస్యలను పరిష్కరించి అభివృద్ధిపరచడానికి ప్రయత్నించే పద్ధతి ఒక పద్ధతిని సహకారం అన్నారు, దీనికి కొన్ని పరిమితులు వున్నమాట నిజం. కాని కొన్ని రంగాలలో సహకార పద్ధతి తప్పక జయప్రదం కాగలదు ఇది కూడా ప్రజల విశ్వాసం, వారి శ్రద్ధ, సమైక్యత, సేవాభావం, నాయకత్వంమీద చాలవరకు ఆధారపడి వుంటుంది ఇది నిజంగా ఒక సవాలు వంటిది. సంకల్ప బలం, సమధికోత్సాహం, ఆచరణీయమైన ఆదర్శబలం కలిగిన ఆంధ్రులు ఈ సవాలును అందుకొని సహకారోద్యమంలో ఆదర్శనీయులుగా ముందుకు సాగిపోగలరనే విశ్వసిస్తున్నాను.

కర్నూలు స్కూళ్ళలో ఎక్కువ సీట్లు

మునిసిపల్ కౌన్సిల్ కు పౌరుల విజ్ఞాపన

కర్నూలు, జూన్ 11—రాజధాని స్థాపించబడిన తర్వాత వెలుపలినుంచి ఎక్కువ వచ్చిన దృష్ట్యా స్థానిక మునిసిపల్ హైస్కూలు, మిడిల్ స్కూళ్ళలో సీట్లను అభివృద్ధిపరచాలని కర్నూలు పౌరులు, విద్యార్థుల తల్లిదండ్రులు మునిసిపల్ కౌన్సిల్ వారిని కోరినట్టు తెలుస్తున్నది కొత్తగా ఏర్పడిన అవసరాల దృష్ట్యా పోవునంత సిబ్బందిని సమకూర్చాలని వారు అభ్యర్థించారట.

మూడవ ఫారమ్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులు నాల్గవ ఫారమ్ లో సీట్లు సంపాదించడం కష్టంగా భావిస్తున్నట్టు కొంతమంది కౌన్సిలర్లు కూడా తెలియజేశారని ప్రకటించబడింది

హైస్కూలులో తమిళ సెక్షన్ ప్రారంభించాలని జిల్లా విద్యాశాఖాధికారికి రసు చేశారు. ఈ విషయంలో మునిసిపల్ కౌన్సిల్ వారి ఆమోదంకోసం ఎదురుచూస్తున్నారు.

సిమెంటు కార్మికుల సమ్మె విరమణ

యూనియన్ జనరల్ బాడీ తీర్మానం

విజయవాడ, జూన్ 11—కృష్ణా సిమెంటు కంపెనీ కార్మికులు వెంటనే సమ్మెను విరమించి, జూన్ 14 వ తేదీనుంచి పనిలో చేరడానికి నిర్ణయిస్తూ నిన్న తాడేపల్లిలో జరిగిన కార్మిక యూనియన్ సర్వసభ్యసమావేశం తీర్మానించారు.

గత మేనెల 10 వ తేదీనుంచి సిమెంటుకంపెనీ రోజుకూలి పనివారు సుమారు 600 మంది సమ్మె చేస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

1949 లో తగ్గించబడినవారిని తిరిగి పనిలో చేర్చుకోవాలనీ పండుగలకు సెలవు ఇంటిఅద్దె అలవెన్సు, సిపులలవెన్సు, మాసాల బోనసు ఇవ్వాలని వారు కోరారు.

కార్మికులు తిరిగిపనిలో చేరిన 15 రోజులలోగా వారికోర్కెలను పరిశీలించి సమాధానపరచడానికి చర్యలు తీసుకోబడగలవనీ, దాంతోపాటు పరిష్కర్తకు నివేదించాలని విషయంపై లోగడ చేసిన నిర్ణయం ప్రభుత్వం పునరాలోచింపగలదనీ కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు హామీ యిచ్చినందున, సమ్మె విరమణకు నిశ్చయించబడినట్టు తీర్మానంలో పేర్కొనబడింది.

కర్నూలులో పెక్కు రోడ్లకు తారు

ప్రభుత్వంచే 4 లక్షలకు సొమ్ము మంజూరు

కర్నూలు, జూన్ 11—కర్నూలు పట్టణంలోని పెక్కు రోడ్లకు తారు వెయ్యడానికి ఆంధ్రప్రభుత్వం 4,12,000 రూపాయలలో సగం గ్రాంటుగాను, సగం అప్పుగా మంజూరు చేసింది.

వచ్చే సమావేశంలో మునిసిపల్ కౌన్సిల్ వారు తారు వేయదగిన ముఖ్యమైన రోడ్లను గురించి, ఆ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అదనపు సిబ్బంది నియామకం గురించి చర్చిస్తారని తెలుస్తున్నది.

మునిసిపల్ రహదారి బంగళాను అభివృద్ధి పరచడానికి కూడా ప్రభుత్వం 30,000 రూపాయలను మంజూరు చేసింది,

పాకీవాళ్ళ పరిముస్లు అభివృద్ధికోసం, బంలో ఫ్లష్-అవుట్ మడుగుదొడ్ల నిర్మాణంకోసం 90,000 రూపాయలను అప్పు కోరుతూ మునిసిపల్ కౌన్సిల్ వారు కొన్న అర్జీని ప్రభుత్వం త్రోసిపేసి అయినా, ఆ ప్రతిపాదనను పున:పరిశీలించవలసిన అగత్యాన్నిగురించి ప్రభుత్వానికి చెప్పడానికి కౌన్సిల్ నిశ్చయించింది.

వివాహం సందర్భంలో విందు

మద్రాసు, జూన్ 11—తన పుత్రుడు చిరంజీవి శ్రీనివాసన్ వివాహం శ్రీ T. రంగాచారిగారి పుత్రిక సౌభాగ్యవతి సుకతో జరిగిన సందర్భంలో వృత్తీ ఇన్వెన్సు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పార్థసారథిగారు నేటిసాయంత్రం గృహంలో గొప్పవిందు చేశారు.

ఆ విందుకు నగరంలోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు. వారిలో హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు, ప్రముఖులుకూడా వున్నారు.

విందుకు హాజరైన వారిలో శ్రీయుత మద్రాసు ముఖ్యమంత్రి కె. కామరాజ నాడార్, ఆచార్య కృపలానీ, శ్రీమతి సుచేత కృపలానీ, న్యాయమూర్తి. పి ఎస్ రామస్వామి, మూర్తి ఏ. యస్. పి. అయ్యర్, అడ్వకేట్ జనరల్, వి. కె. తిరువెంకటాచారి, మంత్రి హెచ్. సీతారామరెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ వి. ఎస్. రాయన్, పోలీసు కమిషనర్ ఎస్. పార్థసారథిఅయ్యంగార్, డాక్టర్ యు కృష్ణారావు, శ్రీమతి అమ్ముస్వామినాథన్. పి వి యల్. ఎతిరాజ్, రామనాథ గోయెంకా, డి. సి. కొఠారి, సర్ మహమ్మద్ ఉస్మాన్ ప్రభృతులు వున్నారు వధూవరులకు బహుమతు లిచ్చి ఆశీర్వదించారు

నేడు ఉదయం గృహప్రవేశ ఉత్సవం ఘనంగా జరుపబడింది.

సహకారోద్యమ స్వర్ణోత్సవం - ప్రత్యేక సంచిక

ఆంధ్ర సహకారోద్యమం మహోజ్వల చరిత్ర

11,000 సంఘాలు, 1,333 వేల సభ్యులు, 2,674 లక్షల రూపాయల

పెట్టుబడితో సాగుతున్న కృషి

ఈ వారంలో ఆంధ్ర దేశంలోని సహకారవాదులు ఎంతో ఉత్సాహంతో సహకారోద్యమ స్వర్ణోత్సవాన్ని జరుపుకుంటున్నారు సేవా భావంతో, స్వయం సహాయం, పరస్పర సహాయం, సంఘీభావమే బలం, అందరూ ప్రతి ఒక్కరికీ, ప్రతి ఒక్కరూ అందరికీ సహాయం చేసుకోవాలనే ప్రాతిపదికపై సాగుతున్న సహకారోద్యమం అన్ని దేశాల వారిని జాతి, రంగు విచక్షణ లేకుండా అధిక సంఖ్యాకులుగా ఆకర్షించింది ఆర్థికంగా వెనుకబడి వుండి, సంఘంలో పలుకుబడి కలిగిన వారిని, దోపిడికి గురి అవుతున్న వర్గాలను ఈ ఉద్యమం బాగా ఆకర్షించింది ఈ ఉద్యమం స్వచ్ఛందమైనదిగా వుండి, ప్రజాస్వామ్య ధోరణిని కలిగివుండి, మానవవ్యక్తిత్వానికి ప్రాధాన్యతను గుర్తించి, ఒక మనిషికి ఒకే వోటు అనే సిద్ధాంతంపైన పనిచేస్తున్న సహకార ఉద్యమాన్ని "ఆచరణలో ఆర్థిక ప్రజాస్వామ్య"మని పేర్కొనవచ్చును కూడా.

శ్రీ

కె. సుబ్రహ్మణ్యం నాయుడు

(ఆంధ్ర ప్రభుత్వం సహకారసంఘాల రిజిస్ట్రారు)

రెండు కారణాలవల్ల ఈ ఉత్సవానికి ప్రాముఖ్య ప్రాధాన్యతవుంది. ఇంతవరకు సాధించిన ఫలితాలు, పొందిన అనుభవాలు, తెచ్చుకున్న లాభనష్టాలు, కనిపించిన బలహీనతలు పర్యాలోకన చేసుకొని భవిష్యత్తులో మరింత పూనికతోను, విశ్వాసంతోను పనిచేయడానికి పునాదులు వేసుకొనే అవకాశం దీనివల్ల కలగడం మొదటికారణం. ఈ ఉత్సవం సందర్భంలో సహకారోద్యమం లక్ష్యాల పట్ల ప్రజానీకానికి నమ్మకా... మానికి అవసరమైన ఉత్సాహాన్ని ప్రజలలో కలిగించడానికి కొత్తవారిని చేర్చుకొనడానికి వీలు చిక్కడం రెండవకారణం. ఉద్యమంలో ఆమోదింపదగిన బలహీనతలు లోపాలువున్న మాట నిజం. కాని వీటి సంగతి అందరికీ తెలుసును కనుకనే వాటిని చక్కబరచడానికి ఉద్యమ నాయకులు శక్తివంచన లేకుండా పని చేస్తారు: ఇది పూర్వంకంటె నేడు ఎంతో అవసరం కూడాను.

ఇండియన్ యూనియన్‌లోని అన్ని రాష్ట్రాలలోనికెల్లా ఆంధ్రరాష్ట్రంలో కూడా సహకారోద్యమం తగురీతిని అభివృద్ధిచెందింది వివిధ రకాలకు చెందిన 11,000 సహకార సంఘాలు 13 లక్షల 33 వేలమంది సభ్యులతో

తిరుపతి కో-ఆపరేటివ్ టౌను బ్యాంకి భవనం

26కోట్ల74లక్షలరూపాయల నిర్వహణనిధితో పనిచేస్తున్నవి సంఘాల సంఖ్యలోను, రకాలలోను కూడా ఆంధ్రకు ఇండియా సహకారోద్యమంలో సముచిత స్థానం వుంది. అన్నింటిని గురించి కాక పోయినా ఆంధ్రరాష్ట్రములో వివిధ రంగాలలో సహకార సంస్థలు నిర్వహిస్తున్న కృషిని గురించి కొంతవరకైనా ఈ సందర్భంలో వివరించడం సముచితం కాగలదు.

రైతులకు ఆయాసమయాలలో ఆర్థిక సహాయంచేసే వ్యవసాయ పరపతి సహకార సంఘాలు దాదాపు 6,800 వరకువున్నవి వీటికిగల అనేక పరిమితుల దృష్ట్యా త్వరగా తగినంత సహాయాన్ని తన సభ్యులకు చేయలేక పోతున్నది, ఈ లోపాన్ని సరిదిద్దడానికి గ్రామీణ బ్యాంకీల ఏర్పాటు జరగాలన్న దనవుంది అంటే ఇతర సంస్థలనుంచి సొమ్ము తెచ్చుకొని అప్పులు పెట్టే పరపతి సహకార సంఘాల స్థానే స్వయం పోషకమైన, ఆధునిక బ్యాంకింగ్ సదుపాయాలు కలిగిన బ్యాంకీలను నెలకొల్పడం దీని ప్రధాన లక్ష్యమన్నమాట. తూర్పు గోదావరి జిల్లాలోని అలమూరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకి, పశ్చిమ గోదావరిజిల్లాలోని పనిపేదులకో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకి కొంతవరకు ఈ దృష్టిలోనే పనిచేస్తూ వ్యవసాయానికి ఆర్థిక సహాయం చేయడానికి ముఖ్యంగా డెల్టా ప్రాంతాలలోగల అవకాశాలను స్పష్టపరుస్తూ కొంత ఉత్సాహాన్ని కలిగిస్తున్నవి

దాదాపు 180 మార్కెటింగ్ సంస్థలు సహకార మార్కెటింగ్ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నవి. వీటిలో చాలవరకు పంటల మీద అప్పులను ఇస్తున్నవి సరుకు సేకరణ, రకాలవారీ విభజన, రవాణా, నిల్వ, సరుకును ఎన్నికచేయడం వగైరాలన్నీ మార్కెటింగ్ కిందకు వస్తవి. వీటిలో కూడా తగు కృషికి ప్రయత్నాలు సాగుతున్నవి అయితే జయప్రదంగా మార్కెటింగ్ వ్యవహారాలను నిర్వహించిన సంస్థలు కూడా కొన్ని వున్నవి. అనకాపల్లి కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీవారు బెల్లం వ్యాపారాన్ని చక్కగా నిర్వహించి చెరకు ఉత్పత్తిదారుల అభిమానాన్ని చూరగొన్నారు వీరు కేవలం బెల్లం వ్యాపారాన్ని కొనసాగించడమే కాక చెరకు ఉత్పత్తిదారులకు అవసరమైన రసాయనక ఎరువులను, వ్యవసాయ పనిముట్లనుకూడా సప్లయిచేస్తున్నారు తాపేశ్వరం మార్కెటింగ్ సొసైటీవారు బెల్లంమీద అప్పులు యిస్తున్నారు. స్వంతసొమ్ముతో గిడ్డంగులను కూడా ఏర్పాటు చేస్తున్నారు. గుంతకల్లు మార్కెటింగ్ సొసైటీవారు తమ సభ్యులకు చెందిన ప్రత్తి పంటను గుంతకల్లులోని నూలు మిల్లుకు అమ్మి రైతులకు మంచిధర వచ్చేటట్లు చూస్తున్నారు.

ఇరిగేషన్ సదుపాయాలను సమకూర్చడంలో కూడా సహకార సంస్థలకు స్థానం కలదని తుల్యభాగ లిప్పు ఇరిగేషన్ సొసైటీవారు (రాయవరం) నిరూపించారు వారు విద్యుచ్ఛక్తితో నడిపే రెండు పంపులను ఏర్పాటుచేసి వెయ్యి ఎకరాలలో రెండవ మాగాణి పంటను పండిస్తున్నారు కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యాలయంకింద ప్రోత్సహించబడి ప్రజల స్వయం కృషితో సాగుతున్న ఈ కార్యక్రమంవల్ల దాదాపు 300 మంది చిన్న రైతులు లాభం పొందుతున్నారు నిక్కవోలు లింగాలచెరువు ఇరిగేషన్ కో-ఆపరేటివ్ సొసైటీలో 264 ఆయకట్టుదార్లు వున్నారు వీరుకూడా ఎలక్ట్రిక్ పంపులద్వారా 465 ఎకరాలను సాగుచేస్తున్నారు

సహకారవ్యవసాయం,సహకార కాలనీలు కూడా ప్రారంభమైనవి భూవసతిలేని నిరుపేదలకు ఇవి ఎంతగా సహాయపడగలవో గాంధీ జనసంఘం అగ్రికల్చరల్ కాలనైజేషన్ సొసైటీ (సిద్ధాపురం నెల్లూరు జిల్లా) వల్ల స్పష్టపడుతున్నది. యానాది, ఎరుకల, బోయ, వడ్డీ వగైరా తెగలకు చెందిన 150 కుటుంబాలు (మరి 50 కుటుంబాలు నివాసాన్ని కోరుతున్నవి.) ఇక్కడ నివాస మేర్పరచు కొని వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా చేసుకున్నవి ఒకప్పుడు అడవిగావున్న ఈ ప్రాంతం ఇప్పుడు చక్కని గ్రామంగా అభివృద్ధిచెందింది చేపలుపట్టడం, చాపలుఅల్లడం, కోళ్ళ పెంపకం వీరిఉపవృత్తులుగా వున్నవి

చేనేతవారిలో సహకారోద్యమం చాలావరకు అభివృద్ధి చెందింది. మాస్టర్ వీవర్ల దోపిడీకి గురిఅవుతున్న చేనేతవారికి ఎంతో సహాయం చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయంకూడా దీనికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తున్నది చేనేతవారి సహకార కృషికి చక్కని నిదర్శనం ఎమ్మిగనూరు (కర్నూలుజిల్లా) చేనేత సహకార సంఘం దానిలో 1700 మంది సభ్యులు వున్నారు వాటాధనం రు 94 000 దీనికి స్వంతంగా అద్దకం, ప్రింటింగ్ ఏర్పాట్లు, కాలెండరింగ్ పరికరాలు వున్నవి దీని సాలీనా ఉత్పత్తి 14 లక్షలు. వస్త్రాలమ్మకానికి ఆరు స్వంత ఎంపోరియంలు ఏర్పాటు చేసింది చేనేత వస్త్రాలు మారుమూల గ్రామాలకు కూడా కొనిపోయి అమ్మడానికి ఒక మొబయిల్ వ్యానుకూడా వుంది కొత్త రకం వస్త్రాల నేతకు అనువుగా ఫ్రేములమగ్గాలను ఏర్పాటు చేశారు దీనికి భవనాల కాలనీకూడా వుంది దీనిలో సొసైటీవారు 10 లక్షలు పెట్టుబడి పెట్టారు చేనేతవారికి గృహవసతిని సమకూర్చడానికి వీరు చేసిచూపిన కృషి అవర్ణనీయమైనది ఆటస్థలం, పార్కు, అతిథిభవనం రేడియోతో ఈ కాలనీ ఎంతో ఆకర్షణీయంగావుంది.

పోతే చేనేతవారు సహకారోద్యమం ద్వారా గుంతకల్లులో స్వంత నూలుమిల్లును నెలకొల్పుకున్నారు దీనిద్వారా వీరు తమకు కావలసిన నూలును కొంతవరకైనా సమకూర్చుకుంటున్నారు కేవలం చేనేతవారికి మాత్రమేకాక గుంతకల్లు ప్రాంతంలోని ప్రత్తి ఉత్పత్తిదారులకు కూడా ఈ మిల్లు సహాయపడుతున్నది

పారిశ్రామిక రంగంలో విశాఖపట్నం జిల్లాలోని ఏటికొప్పాక పంచదార ఫ్యాక్టరీ సహకార ప్రాతిపదికపై భారీ పరిశ్రమగా జయప్రదంగా నిర్వహింపబడుతున్నది చాలా కాలంగా ఇది 75 టన్నుల ఫ్యాక్టరీతో పని చేస్తూ రెండు సంవత్సరాల కిందటనే 35 లక్షల పెట్టుబడితో 600 టన్నుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకున్నది. దీనివల్ల ఆ ప్రాంతంలోని మూడు తాలూకాలలోని 1,550 చెరుకు ఉత్పత్తిదారులకు సహాయం జరుగుతున్నది వీరే ఈ ఫ్యాక్టరీకి యజమానులుగా వుండి, దానిని నడుపుకుంటూ ధరలను సరిచేసుకుంటూ లాభాలను తామే పంచుకుంటున్నారు.



తుల్యభాగలిప్పు ఇరిగేషన్ కో-ఆపరేటివ్ సొసైటీ. రాయవరం (తూర్పు గోదావరి జిల్లా)

విశాఖపట్నం, గుంటూరు జిల్లాలలో మాజీ—సైనికులు కో-ఆపరేటివ్ మోటారు ట్రాన్స్‌పోర్టు సొసైటీలు జయప్రదంగా పనిచేసి పేరు తెచ్చుకున్నవి. ముందు సరుకుల రవాణాతో ప్రారంభించిన ఈ సొసైటీలు ప్రయాణీకుల ట్రాన్స్‌పోర్టును కూడా ప్రారంభించినవి.

వినియోగదార్ల సహకార సంఘాలు మాత్రమేకాక కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకీలు, సహకార గృహనిర్మాణ సంఘాలు కూడా పట్టణ ప్రజల ఆర్థిక జీవితంలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తూ వారికి ఎంతగానో సహాయం చేస్తున్నవి. అనేక మంది మధ్య తరగతి ప్రజలు పొదుపు చేసుకున్న స్వల్పమైన ఆదాయాలను అర్బన్ బ్యాంకీలు ఆకర్షించి వారికి తగిన పరపతి సౌకర్యాలు చూపుతున్నవి ఇలాంటివి ఆంధ్రలో 62 వున్నవి. ఇదికాక ఉద్యోగులకు, తదితరులకు సంబంధించినవి మరి 368 సొసైటీలు కలవు కూడా.

(మిగతా 2 వ పేజీలో)

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

5 & 6, మౌంట్ రోడ్, మద్రాసు-2

సొసైటీ అధ్యక్షులు
1932 నుండి 1954 వరకు

1. శ్రీ వి. రామదాసు పంతులు
పౌండర్, ప్రెసిడెంట్ — 1932-41 వరకు
2. శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా
(ఇప్పటి ఒరిస్సా గవర్నరు) 1941-46 వరకు
3. శ్రీ వి వియన్న పంతులు
1946 నుండి 1949 వరకు
4 శ్రీ వి. పార్థసారథి
1949 మే నుండి

...నిమిత్తం లోను వర్తకులు, చిల్లర వర్తకులు ఉండగా కో-ఆపరేటివ్ స్టోరులను స్థాపించవలసిన అవసరం ఏమి జరిగింది?

పెట్టుబడిదారు కాబట్టి ప్రతి రంగంలో అటువంటి పనికే సహకార సంస్థ ప్రవేశిస్తుంది అయితే పెట్టుబడిదారుల ఆశయంతో కాక, పరోపకారమనే సేవా పరాయణతతో ఈ సహకార సంస్థలు నడుం కట్టుకొని పని చేయుచుండును."

సొసైటీ మొట్టమొదట రు 10 లక్షల అనుమతి పొందిన షేరు మూలధనంతో ప్రారంభింపబడింది షేరు 1 కి రు 1/- వంతున 10 లక్షల వాటాలుగా మూలధనం

భీమా చట్ట ప్రకారం సొసైటీ, సహకార సంస్థ అయినందువల్ల రు 1 000-/- కంటె తక్కువ మొత్తాలకు కూడా పాలసీలను జారీ చేయగలిగింది. ఒకరి జీవితంమీద భీమా చేయదగిన గరిష్ఠ మొత్తం రు. 15 000/లు రు 1 000/-ల కంటె తక్కువ మొత్తాలకు పాలసీలను సొసైటీ జారీచేయగలిగినందువల్ల ముఖ్యంగా రైతులు, ప్రాథమిక పాఠశాలల పాధ్యాయులు మొదలైనవారికి, జీవిత భీమా విషయంలో ఎంతో ప్రయోజనకరంగా సేవ చేయడానికి వీలయింది.

సొసైటీ తన మనుగడకే ప్రథమ దశలో ఎన్నో అవాంతరాలను, కష్టాలను



సంగ్రహ చరిత్ర

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్ 6-1-1932 తేదీన మద్రాస్ ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ యూనియన్, మద్రాస్ ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్వర్యంక్రింద రిజిష్టరు చేయబడింది సొసైటీ ప్రథమ అధ్యక్షులు స్వర్గీయ గౌ॥ శ్రీ వి రామదాసు పంతులుగారు. వీరి దూరదృష్టి, ఎట్టడల అధిక శ్రమవలనే సొసైటీకి శాశ్వతంగా ఎట్టిమైన పునాది ఏర్పడింది.

ఈ సహకార ఉద్యమ సంస్థాపన సందర్భంలో దాని శక్తి, సామర్థ్యం గురించిగాని భవిష్యత్తిని గురించిగాని సంస్థాపకులకు ఎట్టి అనుమానాలు లేవు కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సువంటి కొత్త సంస్థను నెలకొల్పడానికి గల ఆవశ్యకత యేమిటని అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వ్యవస్థాపకులు క్రిందివిధంగా వివరించారు.—

"రైతులకు అవసరం కలిగినప్పుడు ఆర్థిక సహాయంచేయడానికి దేశంలో పెద్దవి, చిన్నవి జాయింట్ స్టాకు బ్యాంకులు — సాహుకార్లు ఉండగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు, సెంట్రల్ బ్యాంకులు, ప్రొవిన్షియల్ బ్యాంకులు అవతరించడానికి అవసరమేమి కలిగింది? శక్తివంతంగా ఎరువుల ఎంపెనీ జరిపే

...విభజింపబడింది. సొసైటీ బైలాల ప్రకారం ప్రతి పాలిసీహోల్డరు ఒక షేరు హోల్డరై వుండాలి సొసైటీ షేర్లు తీసుకొనే సహకార సంస్థలుగూడ సభ్యత్వానికి అనుమతింపబడినవి కంట్రోలర్ ఆఫ్ కరెన్సీవద్ద అవసరమైన గవర్నమెంటు ప్రామిసరీ నోట్లు డిపాజిటుచేసి సొసైటీ రిజిస్టరు చేయించుకొనగలగడానికి ప్రథమంలో మద్రాసు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంకు, రాష్ట్రంలోని కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు షేరు మూలధనానికి చందాలు వేసినవి. 1938 లో భీమా చట్టం ప్యాసు అయినప్పుడు, డివిడెండ్లు గాని, వడ్డీ గాని చెల్లింపగల షేరు మూలధనం కో-ఆపరేటివ్ లైఫ్ ఇన్స్యూరెన్సు సొసైటీలు కలిగి ఉండడానికి వీలులేకపోయింది. అందువల్ల సొసైటీ బైలాలు సవరణ చేయబడి. షేరు మూలధనం సభ్యులకు వాపసు చేయబడింది కాని. వాపసు చేయడానికి వీలులేని సభ్యత్వ రుసుము మాత్రం వ్యక్తుల సభ్యులలో ఒక్కొక్కరినుండి రు 1/- వంతున యున్ను సహకార సంస్థలలో ఒక్కొక్క సంస్థనుండి రు 25/- వంతునయున్ను ఉంచుకొనబడింది అందువల్ల ప్రస్తుత కంపెని నిర్మాణంలో షేరు హోల్డర్లు లేరు అందరు పాలసీ హోల్డర్లు సహకార సంస్థలు మాత్రమే సొసైటీ సభ్యులుగా ఉన్నారు

31-12-53 నాటికి సొసైటీ వ్యాపార లెక్కలు

జీవిత నిధి	రు	1,24,71,373
ప్రీమియం రాబడి మొదటి సంవత్సరము రెన్యూయల్సు	రు	24 18 627
అమలులోవున్న వ్యాపారం 34050 పాలసీల ఫేస్ వాల్యూ	రు	4 48,30,398-15-0

వాల్యుయేషను ఫలితములు

సం		మిగులు మొత్తం	డిక్లేరుచేసిన బోనసు	
1936	రు	29,286-12-6	సాలుకు రు 1000 కు	
			యావజ్జీవితం రు 15	ఎండోమెంటు రు 10
1940	రు	2,449-7-9	...	
1945	రు	2 00,000-0-0	రు 6	రు 6
1948	రు	2,91,298-0-0	రు 8	రు 6
1950	రు	3,30,220-9-11	రు 10	రు. 7-8
1952	రు	4,81,673-12-2	రు 12	రు 10

ఎదుర్కొనవలసి వచ్చినప్పటికీ స్వాభావమైన పద్ధతులలో అది అభ్యుదయంపొందిరు 1 20 కోట్ల జీవిత నిధిని నిర్మించగల్గడమే కాకుండా, పాలిసీ హోల్డర్లకు అన్ని వాల్యుయేషనులలోను బోనసులను డిక్లేరు చేయగలిగింది దీర్ఘవాయిదాల కో-ఆపరేటివ్ క్రెడిట్ రంగంలో సౌత్ ఇండియా కో ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ చేసిన అమూల్యమైన సేవలదృష్ట్యా కో ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు కృషిని త్వరతరం చేయవలసిన అగత్యము విస్పష్టంగా కనబడుతున్నది

రు 1 25 87 000 ల సొసైటీ మొత్తం ఆస్తులలో రు 22 09 800 లు కో ఆపరేటివ్ ల్యాండు మార్టుగేజి బ్యాంకుల డిబెంచర్లలోను రు 20 54 072 లు కో ఆపరేటివ్ హౌస్ మార్టుగేజి బ్యాంకులలోను పెట్టుబడి పెట్టబడినవి

భీమాలో ఉత్తమమైన అన్ని ప్రయోజనాలను ఈ సొసైటీ యివ్వగలదు భీమాదారులకు ప్రీమియంరేట్లు చాలా అనుకూలంగా వున్నవి ముఖ్యంగా ఇటీవల ప్రీమియం రేట్లు తగ్గింపబడిన తరువాతను, అన్ని వాల్యుయేషనులలోను బోనసులను అధికంగా యివ్వడంవల్లను భీమాదారులకు వాలలాభకరంగా నున్నది సొసైటీ పాలిసి షరతులు నిబంధనలు సరళంగా వున్నవి. భీమాదారులకు అవసరమైన అన్ని విధములైన భీమా పానులు సొసైటీలో ఏర్పాటు చేయబడ్డవి అందువల్ల ఆదర్శమైన ఈ కో ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ చేపట్టే ప్రయోజనాలను వినియోగించుకొని భీమాదారులు తమ ఆదాలను వృద్ధిచేసుకొని భీమారక్షణ పొందుదురు గాతయని ఆశించుచున్నాము



యూనియన్ ప్రభుత్వ కార్మికశాఖా మంత్రి శ్రీ వి. వి. గిరి, మద్రాసులో 7-6-54 సోమవారంనాడు సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్స్యూరెన్సు సొసైటీ నూతన కార్యాలయమునకు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పి. వి. రాజమన్నార్ అధ్యక్షత వహించారు.

బ్రాంచిలు: సి సి బి బిల్డింగ్సు, ఇన్నీస్‌పేట, రాజమండ్రి 3, గోపాలపురం, కోయంబత్తూరు. ఎం. డి సి. సి. బ్యాంక్ బిల్డింగ్సు, మదురై. 2-ఏ. సౌత్ ఎస్ప్లనేడు, కడలూరు (ఎన్ టి) "శ్రీబాగ్", అనంతపురం. 37, విధాన్‌సభ మార్గ్, లక్నో. కదంకువన్, పాట్నా. దయాగొనల్ రోడ్డు, బిస్తాపూర్, జంషెడ్‌పూర్. సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్సు, సుల్తాన్ బజార్, హైదరాబాద్ (దక్కన్)

ఆంధ్ర సహకార సమ్మేళనం

సహకారవాదులు తెలుగునాడులో తొలిసారిగా నెలకొల్పిన ప్రజా సంస్థ

1919 లోనే సహకారోద్యమం శక్తిని గుర్తించిన ధనుమంది అభ్యుదయవాదులు శ్రీ ఎస్. వి సుబ్బయ్యనాయుడు గారి నాయకత్వాన. ఆంధ్ర సహకార సమ్మేళనము"ను స్థాపించారు విజయవాడ కేంద్రంగా ఈ సంస్థను నెలకొల్పడానికి ఒక అర్జీని అప్పటి విజయవాడ అసిస్టెంటు రిజిస్ట్రారుకు దాఖలుచేశారు అదివెంటనే ఆమోదింపబడింది అప్పటి అసిస్టెంటు రిజిస్ట్రారు శ్రీ వేమూరి నరసింహారావుగారు 1919 డిశంబరు 9 వ తేదీన ఈ సంస్థను రిజిస్టరు చేశారు సహకారోద్యమంలో నేటికి 33 సంవత్సరాలు సేవచేసిన ఈ ఆంధ్రదేశ సహకార సమ్మేళనం ఆ విధంగా ఆరంభమైనది.

ఈ సమ్మేళనం ప్రారంభమైన వెంటనే చురుకుగా పని చేయడం ప్రారంభించింది డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య పంతులుగారి అధ్యక్షతను 1920 ఫిబ్రవరి రెండవ తేదీన బెజవాడలో తొలి సభ జరిగింది నాటినుంచి ఆంధ్రదేశం అంతటా 17 దఫాలు రాష్ట్ర సభలు జరపబడినవి ఈ మధ్యనే 17 వ మహాసభ 1950 నవంబరు 26 27 తేదీలలో అంటే కాంగ్రెసు కార్యదర్శిగావున్న శ్రీ ఎకా వెంకటరావుగారి అధ్యక్షతను తెనాలిలో జరిగింది ఈ సమ్మేళనం రజతోత్సవం 1947 ఏప్రిల్‌లో మంత్రి శ్రీ వి వి గిరిగారి అధ్యక్షతను రాజమండ్రిలో జరిగింది.

సమ్మేళనం ఆరంభదశలో శ్రీయుతులు వి రామదాసు పంతులు, గుడూరు రామచంద్రుడు, డాక్టరు పి. గురుమూర్తి ప్రభృతులు సంఘం అభివృద్ధికి ఎంతోగానో కృషి చేశారు.

సమ్మేళనం తరపున "సహకారము" అనే సహకార మాసపత్రికను 1921 జనవరి నుండి ప్రచురిస్తున్నారు. నేటివరకు ఇది ప్రచురింపబడుతూనే వుంది ఈ పత్రికకు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు తొలి ఎడిటర్. ఆ తరువాత శ్రీ గూడూరు రామచంద్రుడు, శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య, శ్రీ నరసింహదేవర సత్యనారాయణ, శ్రీ వెన్నెలకంటి అప్పారావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగార్లు

శ్రీ

పి. యస్. గురవారెడ్డి

(కార్యదర్శి, ఆంధ్రదేశసహకార సమ్మేళనము)

ఈ పత్రికను నడిపి ఆంధ్రదేశంలో సహకార భావాలను, సహకార ఉద్యమాన్ని వ్యాప్తిలోనికి తెచ్చారు నరసింహదేవర సత్యనారాయణగారు ప్రస్తుతం ఈ పత్రికకు ఎడిటర్‌గాను, ప్రచురణకర్తగాను వున్నారు రాష్ట్రంలోను, ఇరాయి ప్రాంతాలలోని సహకార వాదులలో ఈ పత్రిక బహుళ ప్రచారంలో వుంది.

ఆంధ్రదేశ సహకార సమ్మేళనము ప్రధాన లక్ష్యాలు ఇవి — సహకారోద్యమ వ్యాప్తి, సహకారవిద్య, ప్రచారం, పరిశోధనల నిర్వహణ, ప్రోత్సాహం, ఆంధ్ర సహకార సభ, జిల్లా సహకార సభలను నిర్వహించి ఆంధ్రదేశంలో సహకార ఉద్యమానికి సంబంధించిన అధికార ప్రతినిధిగా వ్యవహరించడం; సహకార సమస్యలు, సహకార విద్యను గురించి ఉపన్యాసాలు ఇప్పించడం, శిక్షణ తరగతులు నడిపించడం, ప్రజలకు, అనుబంధ సంస్థలకు కూడా సమాచార కేంద్రంగా వుండడం, గ్రంథాలయం పఠనాలయం నిర్వహణ; గ్రామీణ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి కొత్తరకం సంఘాలను ప్రోత్సహించడం.

ఈ సమ్మేళనానికి అనుబంధంగా ఈ మధ్యనే 25,000 రూపాయల పెట్టుబడితో ఒక ముద్రణాలయం ఏర్పాటు చేయబడింది సహకారసాహిత్యం వగైరాల ప్రచురణకు ఉద్దేశించబడిన దీనికి 1953 నవంబరు 12 వ తేదీన అఖిల భారత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. జి. సరయా ప్రారంభోత్సవం చేశారు ఒక ఉద్యమ ప్రచారానికి ఉద్దేశించిన సంస్థకు స్వంతంగా ముద్రణాలయము వున్న ఉదాహరణ ఇండియాలోనే లేదు

ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత సమ్మేళనము కార్యక్రమాలు పెరిగినవి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర సహకార సంఘం ఆస్తులు, అప్పులు విభజింపబడి. మూడువ వంతు వాటా ఈ సమ్మేళనానికి వచ్చింది రాజమండ్రి, అనంతపురంలలోని సూపర్‌వైజరీ టూర్స్‌కు చెందిన ట్రెయినింగ్ సెంటర్లు దీని మేనేజిమెంటు కిందకు వచ్చినవి ఇప్పుడు పంచాయతిదార్ల ట్రెయినింగ్ తరగతులను హెచ్చుగా నడపాలని తలంచి ఇందుకు సంబంధించిన పథకాన్ని రిజిస్ట్రారు ఆమోదానికి పంపించబడింది.

ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

విజయవాడ-2

(ఆంధ్రస్టేట్‌లో కో-ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకులకు పెట్టుబడి పెట్టే సెంట్రల్ ఏజన్సీ)

హెడ్డాఫీసు. బకింగ్‌హాంపేట పోస్టు, విజయవాడ-2

మద్రాసు బ్రాంచి: 11/12, సెకండ్‌లైన్ బీచి, మద్రాసు-1

ప్రెసిడెంట్ బిక్కిన వెంకటరత్నం

సెక్రటరి టి ఎస్ కృష్ణారావు

అనుమతి పొందిన మూలధనం	రు 15 00 లక్షలు
చెల్లించిన మూలధనం	రు 10 20 లక్షలు
స్టాచుయరీ, తదితర రిజర్వులు	రు. 24 00 లక్షలు
మొత్తం వ్యాపార మూలధనం	రు 390 00 లక్షలు పైగా

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఫిక్సెడ్, సీజన్ డిపాజిట్లమీద ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు.

దరఖాస్తుమీద రేట్లు తెలిసికొనవచ్చును.

చేనేత వస్త్ర వినియోగదారులకు శుభవార్త

రిబేటు కాలపరిమితి 30-6-54 వరకు పొడిగించబడినది

ఇండియా గవర్నమెంటు సెస్‌నిధి ప్రణాళిక క్రింద మావిక్రయశాలల అన్నిటిలోను, ప్రాథమిక చేనేత సహకార సంఘములలోను చేనేతవస్త్ర విక్రయముపై రూపాయకు 0-1-6 రిబేటు ఇవ్వబడుచున్నది

1-0-0 విలువగల వస్త్రాలను 0-14-6 కే కొని

యీ జాతీయ పరిశ్రమను కాపాడండి.

★ చేనేత వస్త్రాలపై అమ్మకము పన్నుకూడ లేదు ★

ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము లి.,

18/191, గాంధీనగర్, విజయవాడ-2.

స్థాపితము : 1919

దిడిస్ట్రిక్టు కో-ఆపరేటివ్

సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్,

చిత్తూరు.

అన్నిరకముల కో-ఆపరేటివ్‌లకు

ధనం పెట్టుబడి పెట్టే ఆధార సంస్థ

లెక్కలు గవర్నమెంటుచే ఆడిట్ చేయబడును

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును

రావుబహదూర్ జి గురువప్ప నాయుడు, ప్రెసిడెంటు.

తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్

నెం. 2599, తిరుపతి.

స్థాపితము 2-2-1918 — ఆంధ్ర స్టేట్‌లో ప్రధానమైన టౌన్ బ్యాంకు స్వంతభవనం 1937 లో తెరవబడింది రజతోత్సవం 31-3-1943

స్వంత భవనపు ప్రస్తుతం విలువ		రు 1 లక్ష
చెల్లించిన షేరు మూలధనం	—	రు 2 1 లక్షలు
రిజర్వులు	—	రు 1 0 లక్షపైగా
డిపాజిట్లు	—	రు. 13.2 లక్షలు
వ్యాపార మూలధనం	—	రు 16 4 లక్షలు

ఫిక్సెడ్ డిపాజిట్లు దిగువ వడ్డీరేట్లకు తీసుకొనబడును

వడ్డీ ప్రతి అర్ధ సంవత్సరమునకు చెల్లించబడును

6 నెలలకు —	3%	2 సం॥ కు —	4%
1 సం॥ కు —	3½%	3 సం॥ అంతకుపైగా	4½%

అన్నివిధములైన బ్యాంకింగ్ సౌకర్యములు చేయబడును

పి రాధాపతి, బి ఏ, ప్రెసిడెంట్.



సంఘటన అనంతరం భీమా కొనలేరు

ఇపుడు మీ ఆస్తి, సరుకులు, కారు వగైరా

భీమాచేసి నిశ్చింతగా ఉండండి

వివరములకు:

కో-ఆపరేటివ్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్సు సొసైటీ లిమిటెడ్

ఫోన్: 4361 (గ్రామ్సు): "COOPFIRE"

పో బా నం 1249

379, నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు, మద్రాసు-1.

ప్రెసిడెంట్:

శ్రీ టి ఎం. చిన్నయ్య పిళ్లై, ఎం ఏ, బి ఎల్,

అడ్వొకేటు, మద్రాసు

సెక్రటరీ:

శ్రీ పి షణ్ముగం, బి ఏ,

చేనేత సహకారోద్యమం

-అర్ధశతాబ్ది చరిత్ర సమీక్ష

శ్రీ

ప్రగడ కోటయ్య

(యం యల్. ఏ)

(ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర చేనేత కాంగ్రెస్)

రైతులకు పరపతి సౌకర్యములు కలిగించే ఉద్దేశ్యముతో, ఆదిలో 1904 వ సంవత్సరంలో ఈ రాష్ట్రములో పరపతి సంఘాల నిర్మాణము జరిగింది పిమ్మట, పట్టణవాసులకు తగు పరపతి సౌకర్యములు కలిగించుటకై, పరిమితిగల పూచీ పద్ధతిపై పట్టణ బ్యాంకుల నిర్మాణము జరిగింది మొదట, ఈ పట్టణ బ్యాంకులు గ్రామములలోని పరపతి సంఘాలకు ఋణాలిచ్చినవి తర్వాత జిల్లా సహకార బ్యాంకులు నెలకొల్పబడినవి

గ్రామాలలో రైతుల తర్వాత విశేషంగా వున్న చేనేత పారిశ్రామికులకు సహాయపడుటకై సహకారసంఘాలు 1912 వ సంవత్సరము తర్వాత నిర్మాణము చేయబడినవి చేనేత పారిశ్రామికులకు నూలు సరఫరా చేసి, వారు తయారుచేసిన బట్టలనుకొని, విక్రయించటానికి వీలుగా నిర్మాణము చేయబడిన ఈ సహకార సంఘాలు ఆంధ్రదేశంలోని ప్రధాన చేనేత కేంద్రాలలో కొంత కాలము పని చేసినవి. అనంతపురం జిల్లాలో ఉరవకొండ, ధర్మవరం, గుంటూరు జిల్లాలో భట్టిప్రోలు, బలపరం, పొన్నూరు గోదావరి జిల్లాలో మోరి గంజాం జిల్లాలో బరంపురం మొదలగు చేనేత కేంద్రాలలో ఏర్పడిన సహకార సంఘాలు మొదటిలో చేనేత పారిశ్రామికుల కుపయోగపడినా, మొదటి ప్రపంచయుద్ధం వచ్చి, నూలుధరలు పెరిగి, నూలు కరువేర్పడడంతో చేనేత పారిశ్రామికులకు సహాయపడలేక పోయినవి కావలసిన నూలును సరసమైన ధరలకు కొని సభ్యులకు సరఫరా చేయుటకై ఈ సహకార సంఘాలకు ప్రత్యేకమైన వసతులేవీ కల్పించబడలేదు పైగా, ఈ కాలములోనే మొదటిసారిగా మిల్లులలో బట్టల ఉత్పత్తి పెరిగి చేనేత పరిశ్రమకు కావలసిన నూలు లభించకుండా పోయింది అంతేకాక, చేనేత సహకార సంఘములకు కావలసిన నూలును మిల్లుల నుండి తీసికొని సరఫరా చేయుటకు ప్రభుత్వము పూనుకొనలేక పోయింది సరైన ఎగుమతి సౌకర్యములు కూడా లేకపోయినందున విదేశాల మార్కెట్లు కూడా చేనేత పరిశ్రమ వదులుకోవలసివచ్చింది చేనేత పారిశ్రామికుల ఆర్థికాభివృద్ధికై నిర్మాణముచేయబడిన సహకారసంఘాల కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వమునుండి సరైన సహాయము లభించనందున ఎన్నటి సంఘాలన్నట్లు మూలబడి పోయినవి అప్పటికే చేనేత పారిశ్రామికుల పరిస్థితి కొంత ఆందోళనకరంముగా పరిణమించింది

ఇందుచేత, చేనేత పరిశ్రమాభివృద్ధికై మద్రాసు ప్రభుత్వం తప్పని సరిగా కొంత ఆలోచన చేయవలసిన అవసరమేర్పడింది ఈ ఆలోచనా ఫలితమే మద్రాసులో చేనేత శిక్షణాలయ నిర్మాణము అంతేకాక, సంచార శిక్షణాలయాలను ఏర్పాటు చేసి "త్రో షటిల్" మగ్గాల స్థానే "ఫ్లయి షటిల్" మగ్గాలు స్థాపింపజేశారు ఈ కృషి కంతటికి ఆనాటి జస్టిస్ పార్టీ నాయకులు సర్ పిట్టి త్యాగరాయచెట్టిగారు ఎంతగానో తోడ్పడ్డారు ఈ మార్పుతో చేనేతబట్టల ఉత్పత్తి పెరిగినదే తప్ప చేనేత పారిశ్రామికుని ఆర్థిక జీవితములో చెప్పుకోతగినంత మార్పు కలుగలేదు ఉత్పత్తి పెరుగుదలతో పాటు చేనేత మజూరీలు పెరగలేదు కాని, పూర్వ 'త్రో షటిల్' మగ్గముపై రోజుకు 5 గజాలు బట్ట నేయగలిగిన చేనేత పారిశ్రామికుడు ఈ మార్పువలన రోజుకు 10 గజాలు నేయటం సులువైంది మొదటిలో ఈ ఫ్లయి షటిల్" మగ్గాలద్వారా సన్ననిరకం బట్టలు నేయడం సాధ్యపడదన్న అభిప్రాయం వుండేది కాని, అవసరాన్నిబట్టి, మగ్గము యొక్క బరువును, ఇతర పరికరములను అమర్చుకోవడముతో ఎంతటి సున్నితమైన రకాల బట్టలనైన "ఫ్లయిషటిల్" మగ్గముపై నేయడము సులభసాధ్యమని ఋజువైంది

ఈ విధముగా, 1925 వ సంవత్సరము నాటికి చేనేత పరిశ్రమ పరికరములలో మార్పువచ్చి, అధికోత్పత్తిని చేయగలిగినప్పటికిని చేనేతపారిశ్రామికుని ఆర్థిక జీవితములో ఆశించినంతగా అభివృద్ధి కనిపించలేదు దీనికి కారణము బట్టల యంత్రాల అభివృద్ధికి విశేషమైన ప్రోత్సాహము ఇవ్వడమే

1896 వ సంవత్సరములో ఈ దేశములోని మిల్లు బట్టలపై ఎక్సయిజు సుంకము విధించబడినది దీని ఉద్దేశము, బ్రిటనునుండి విశేషంగా దిగుమతి యౌతున్న మిల్లుబట్టలకు భారతీయ మిల్లుబట్టల పోటీలేకుండ చేసికోవడమే ఇలా మిల్లుబట్టలపై విధించబడిన ఎక్సయిజు డ్యూటీ పరోక్షముగ చేనేత పరిశ్రమకు కొంత రక్షణ కల్పించింది నూలు దిగుమతులపై సుంకాలు విధించవలెనని మిల్లు యజమానులు ఆ కాలంలో ఆందోళన లేవదీసి కృతకృత్యులైనారు ఈ చర్యవలన, చౌక ధరలకు పూర్వం అందుచుండిన విదేశీ మరనూలు చేనేత పరిశ్రమకు గిట్టుబాటు కాకుండా పోయింది ఈ అదనులో దేశీయ మర నూలు ధరలుకూడ గిట్టుబాటు కాకుండ పెంచబడినవి ఇందుకు తోడుగా దేశీయమిల్లుబట్టలపై విధించబడిన ఎక్సయిజు డ్యూటీని తొలిగించవలెనని మిల్లు యజమానులు తీవ్రమైన ఆందోళన చేయడంతో, 1926లో యీ ఎక్సయిజుడ్యూటీ రద్దు చేయబడింది దేశీయ మిల్లుల అభివృద్ధి పేరిట ఈ ఎక్సయిజు డ్యూటీ రద్దు కావడము వాంఛనీయముగా కనపించినా, దీని ఫలితముగా చేనేత పరిశ్రమపై ఆధారపడివున్న కోట్లాది గ్రామీణులకు అన్యాయము జరుగనున్నదని ఆనాడే ఆచార్య రంగాగారు సుస్పష్టము చేశారు కాని, రంగాగారి ఈ కేకను, దురదృష్ట వశాత్తు నాడు జాతీయవాదులు చాలమంది అపార్థము చేసుకొన్నారు

కాలవశంచేత, క్రమంగా చేనేత పరిశ్రమ తనకు ముడివస్తువులైన నూలు కొరకు పూర్తిగా దేశీయ మిల్లులపై ఆధారపడవలసిన దుర్గతి యేర్పడింది గిట్టుబాటు ధరలకు నూలు అందే మార్గ మేమైనా వున్నదా అంటే అదీ కన్పించలేదు ఇది ఇలా వుండగా— ఏటేట విదేశీయ మరనూళ్ళ దిగుమతుల మీద, బట్టల దిగుమతులమీద సుంకాలు విధించబడి దేశీయ మిల్లులకు రక్షణ కల్పించబడినది ఈవిధముగా బట్టల మిల్లులు క్రమంగా అభివృద్ధిచెందడమేగాక, చేనేత పరిశ్రమను పూర్తిగా దెబ్బకొట్టటానికి అవసరమగు బలాన్నికూడ చేకూర్చుకొన్నవి ఈ సత్యాన్నే 1932 వ సంవత్సరములో నియమించబడిన టారిఫ్ బోర్డువారు చెప్పారు కాని, ప్రయోజనములేకపోయింది మరల 1934 వ సంవత్సరములో టెక్స్‌టైల్ టారిఫ్ ఎమెండ్‌మెంటు బిల్లుద్వార విదేశ మరనూళ్ళపై దిగుమతి సుంకాలను పౌను 1 కి 0-2-0 వరకు పెంచటానికి నిర్ణయం జరిగింది ఈసారి మాత్రం జాతీయవాదులు కొందరు ఈ చర్యవలన చేనేత పరిశ్రమకు జరుగగల అన్యాయాన్ని గుర్తించగలిగినారు అందుచేత, చేనేతపరిశ్రమకు సహాయము చేయకుండ, నూళ్ళ దిగుమతులపై సుంకాలను పెంచటానికి వీలులేదని అభ్యంతరము పెట్టారు అప్పుడే ఇండియా ప్రభుత్వము చేనేత పరిశ్రమాభివృద్ధికి సాలుకు 5 లక్షల రూపాయల చొప్పున 5 సంవత్సరములపాటు ఇవ్వటానికి అంగీకరించింది ఈ సహాయం చివరకు 1934-35 నుండి 10 సంవత్సరాల పాటు ఇవ్వబడింది

చేనేత పారిశ్రామికులు, బట్టల యంత్రాల పోటీకిలోను మధ్య వర్తకుల చేతులలో చిక్కి కొంత నష్టపడటం కూడ జరుగుతున్నది కేంద్రప్రభుత్వము ఇచ్చిన గ్రాంటు సహాయముతో చేనేత సహకారసంఘములను నెలకొల్పి నూలు కొనుగోలు, బట్టల విక్రయములో మధ్యవర్తులకు చెందుచున్న లాభాలను చేనేత పారిశ్రామికులకు అందజేయవలెనని ఉద్దేశించబడినది అప్పటిలో మద్రాస్ ప్రభుత్వపు పరిశ్రమల డైరెక్టర్‌గావుండిన శ్రీ వి రామకృష్ణగారు ఈ కృషికి ఎంతో దోహదము ఇచ్చారు చేనేత పరిశ్రమ బాగుపడవలెనంటే సహకారపరంగా సంఘటితము కావలెనని శ్రీ రంగాగారు అప్పటికే చాలాకాలంగా చెపుతూ వచ్చారు

1935 వ సంవత్సరంలో మద్రాసు రాష్ట్ర చేనేత సహకారసంఘం నెలకొల్పబడినది దానికి అనుబంధంగా వివిధ చేనేత కేంద్రములలో ప్రాథమిక చేనేత సహకారసంఘములు వెలసినవి ఇండియా గవర్నమెంటు ఇచ్చిన గ్రాంటులో కొంతభాగం, రాష్ట్ర ప్రాథమిక చేనేత సహకారసంఘముల సిబ్బంది ఖర్చులకు వినియోగించబడినది

తొలిదొల్త, ప్రాథమిక చేనేత సహకార సంఘములకు కావలసిన నూలు ఇండెంటు పద్ధతిపై, మధురమిల్లు వగైరాలనుండి సరఫరా చేయబడుచుండెడిది ఇండెంటు చేసే నాటికి నూలు సరఫరా జరిగేనాటికి ధరలలో చాలా హెచ్చుతగ్గులు సంభవిస్తుండటంచేత ప్రాథమిక సంఘాలు నూలు కొనుగోలు వలన విశేషంగా నష్టాలకు గురికావటం జరిగేది ఇందుచేత నూలును సరాసరి మిల్లులనుండి కొంటే సరసమైన ధరలకు లభ్యము కాగలదన్న వాదము ఆచరణలో ప్రయోజనకారి కాలేదు తర్వాత, రాష్ట్ర చేనేత సహకారసంఘమే సరాసరి మిల్లులనుంచి నూలు కొనుగోలుచేసి వివిధ కేంద్రములలో నూలు డిపోలను పెట్టి కనీసం మార్కెటు రేట్ల ప్రకారము ప్రాథమిక సంఘాలకు సరఫరా చేయవలెనని సూచించబడినది కాని ఈ సూచనను అమలు పరచినందున ఒక్కొక్కప్పుడు రాష్ట్ర సంఘము విపరీతముగా నష్టాలకు గురికాగల ప్రమాదము వున్నందున ఈ పనికి రాష్ట్ర సంఘము పూనుకొనలేదు అయితే ఇందుకొక ఆంతరంగిక కారణము కూడ లేకపోలేదు అప్పటిలో రాష్ట్ర చేనేత సహకార సంఘము పెత్తనము మిల్లు యజమానుల, పెట్టుబడిదారుల చేతులలో చిక్కుకొని వున్నది కావుననే ప్రాథమిక సంఘాలకు లాభదాయకమైన సూచనలు అంగీకరించబడినా ఆచరణకోనికి వచ్చేవికావు

ప్రాథమిక సంఘాలు తయారుచేసిన బట్టలను కూడా ధరలు నిర్ణయించికొనడానికి రాష్ట్రసంఘము పూనుకోలేదు కమిషను పద్ధతిపై అమ్మటానికి మాత్రమే రాష్ట్రములో అక్కడక్కడ కొన్ని వస్త్ర విక్రయశాలలు ఏర్పాటుచేయబడినవి ఈ విధానమువలన అమ్మిన అమ్మకాలు కమీషనుపోను ప్రాథమిక సంఘాలకు చేరుతూ వుండేవి అనుగా మిగిలిన నలిగిపోయిన బట్టలన్నీ వాపసు చేయబడేవి అందువలన కూడా ప్రాథమిక సంఘాలకు చాల నష్టము వస్తుండేది ఇందువలన ప్రాథమిక సంఘాలకు అట్టే ప్రయోజనము లేకపోయింది

ఇంతలో ద్వితీయ ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది దీనితో చేనేత సహకారోద్యమములో చాలా మార్పులు వచ్చినవి

యుద్ధావసరాలకు కావలసిన బట్టలు ఎగుమతి అయ్యేబట్టలు ఎక్కువ లాభసాటిగా వుండటంచేత అట్టి రకాల ఉత్పత్తికి మిల్లులు అధికోత్సాహముతో పూనుకొన్నవి ఇందుకు కావలసిన నూలునంతా ఉపయోగించుకొని మిగిలిన దానినే చేనేత తదితర పరిశ్రమలకు అందిస్తుండేవి దీనికితోడు నూలుధరలుకూడ అపరిమితముగా పెరిగిపోయినవి మద్రాసు రాష్ట్రంలో అంతకుముందు 3 రూపాయలకు అమ్మిన 20 నంబరునూలు కట్ట (10 పౌనులు) అప్పుడు 30 రూపాయలైంది 5 రూపాయలకు అమ్మిన 40 నంబరు కట్ట ధర 40 మొదలు 50 రూపాయల వరకు పెరిగింది ఒకవంక నూలు చాలినంత దొరకకపోగా, లభించిన స్వల్పమైనా విపరీతమైన ధరలకు కొనవలసి వచ్చుటచేత చేనేత పరిశ్రమ అతిసంకట పరిస్థితిలో పడిపోయింది ప్రత్తి ధరల నాధారము చేసికొని నూలు ధరలు నిర్ణయించవలెనని చేనేత పారిశ్రామికులు ఆందోళన సాగించారు మధురలో నూలు కొట్ల లూటీజరిగినది ఆ కాలములోనే ఈ సందర్భములో పోలీసు కాల్పులు జరగటం, కొందరు మరణించటం కూడ జరిగింది ఈ సంక్షోభమంతటి ఫలితముగా మద్రాసు ప్రభుత్వము కళ్ళు తెరచి, ప్రత్యేక ఆర్డినెన్సు ద్వారా మిల్లులలో నిల్వవున్న నూలును స్వాధీనము చేసికోవటానికి ప్రయత్నించింది దీనికి వెరచి దక్షిణదేశ మిల్లు యజమానులు తాము యుద్ధావసరాలకు సరఫరా చేస్తున్న రేట్లకే నూలు చేనేత సహకార సంఘాలకు సరఫరా చేయటానికి అంగీకరించారు అందువలన అప్పుడు సహకార సంఘాలలో పనిచేస్తున్నవారికి సరసమైన రేట్లకు నూలు లభించింది సహకార సంఘాల వెలుపలవున్న వారికి మాత్రం నూలు విపరీతమైన ధరలుపెట్టి మార్కెటులో కొనవలసి వచ్చేది ఈ అదనులో ప్రభుత్వము చేనేత సహకార సంఘాల వ్యాప్తికి పూనుకొనివుంటే చేనేత వారందరు అప్పట్లో సహకార సంఘాలలో చేరివుండేవారే కాని ప్రభుత్వము క్రొత్త చేనేత సహకార సంఘాల నిర్మాణానికి అంగీకరించలేదు అందు చేత చేనేత పరిశ్రమను యావత్తు సహకార సంఘాలపరం చేయగల ఒక మహాదవకాశము చేయిజారిపోయింది

ఈవిధంగా సహకారసంఘాల విస్తరణకు గల మార్గం మూసివేయబడుటవల్ల సహకార సంఘాల వెలుపలవున్న చేనేత పారిశ్రామికులకు న్యాయమైనధరలకు నూలు అందకపోవడంతో వారిలో వ్యాపించిన అసంతృప్తి మిన్నంటేస్థితి వచ్చింది అందుచేత భారత ప్రభుత్వం 1943 జూన్ మాసంలో నూలు ధరలు కంట్రోలు చేయక తప్పినదికాదు అయినప్పటికిని సహకారసంఘాల విస్తరణకు చేనేత పారిశ్రామికులు ఆందోళన సాగిస్తూనే వచ్చారు తత్ఫలితంగా, 1946లో శ్రీ ప్రకాశంగారి నాయకత్వాన ఏర్పడిన కాంగ్రెసు ప్రభుత్వం క్రొత్త చేనేత సహకారసంఘాల స్థాపనకు అనుమతియిచ్చింది ఇది అవకాశంగా తీసికొని రాష్ట్రంలో దాదాపు 11 వందలవరకు ప్రాథమిక చేనేత సహకారసంఘముల సంఖ్య పెరిగినది 2 లక్షల 30 వేలవరకు మగ్గాల సంఖ్య పెరిగింది

ఈ కంట్రోళ్ళకాలములో రాష్ట్ర సంఘ వ్యాపారనిర్వహణలో కొన్ని ప్రధానమైన మార్పులు వచ్చినవి.—నూలు సరాసరి రాష్ట్ర సంఘము వారే కొని, కొంతలాభము వేసుకొని తమ డిపోల ద్వారా ప్రాథమిక సంఘాలకు విక్రయించ నారంభించారు బట్టల విడుదల విషయములో కూడా, మంచి గిరాకి వుండుట చేత ప్రాథమిక సంఘాలనుండి నగదు ఇచ్చి బట్టలు కొని తమ విక్రయశాలల ద్వారా అమ్మనారంభించారు ఇప్పటి వరకు ఈ పద్ధతియే అమలులో వున్నది

1948 వ సంవత్సరంలో చేనేత పరిశ్రమను క్రమంగా మాంద్యం ఆవరించవారంభించి, గడచిన రెండు సంవత్సరాలలో తీవ్రరూపం దాల్చింది ప్రాథమిక చేనేత సహకార సంఘాలన్నీ విపరీతంగా నష్టాల పాలైనవి

ఆంధ్రరాష్ట్రావతరణతో పాటు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘము కూడా ఏర్పడి పని చేస్తున్నది దీనికి అనుబంధముగా 625 ప్రాథమిక సంఘాలు పని చేస్తున్నవి ఈ సంఘాలన్నిటిలో సుమారు 1 10,000 మగ్గాలు పనిచేస్తున్నవి

నేత పరిశ్రమకు సహకార సంస్థల సహాయం

శ్రీ

దామర్ల రమాకాంతరావు

(అధ్యక్షుడు, రాష్ట్ర చేనేత సహకార సంఘం)

భారత దేశంలో సహకారోద్యమమునకు ఏభై యేండ్లు నిండినవి ఈ శుభ సమయంలో మనం దీని స్వర్ణోత్సవం జరుపుచుండుట మిక్కిలి సమంజసం సహకారోద్యమమును నిర్మించి నేటి ఉచ్ఛస్థితికి తీసికొని వచ్చిన సహకారోద్యమ నాయకులకు మనము బద్ధాంజలులము కావలసి వున్నది

గ్రామ ప్రజలకు పరపతి సౌకర్యం కల్పించుటకే తొలుదొల్త సహకారోద్యమ ముద్దేశించబడినది చేనేత పరిశ్రమను తత్పారిశ్రామికులను సహకార ప్రాతిపదికపై నిర్మాణం చేయుట అనునది ఆ పిమ్మట వచ్చిన అభిప్రాయం చేనేత సహకార సంఘం 1905 లో ప్రారంభించబడినప్పటికిని 1935లో వీటి సంఖ్యలో చెప్పుతగిన అభివృద్ధి జరగలేదు ఆదిలో ఈ సొసైటీలు చేనేత వారికి ప్రధానంగా పరపతి సౌకర్యములు కల్పిస్తూ వుండేవి ఈ సొసైటీలలో చాలా భాగం ఎదుగు బొదుగులు లేకయుండినవి ప్రభుత్వ పరంగా కూడా వీటి కెట్టి ప్రోత్సాహం లభించలేదు

1935 లో భారత ప్రభుత్వం అఖిల భారత పరిశ్రమల మహాసభ సిఫారసుపై ఈ పరిశ్రమకు ఆర్థిక సహాయము చేయుట కొక ప్రణాళిక తయారుచేసినది దీని ప్రకారము సంవత్సరమునకు 5 లక్షల రూపాయల చొప్పున 5 సంవత్సరముల కాలము ఇవ్వటానికి, ఈ మొత్తాన్ని వివిధ రాష్ట్రాలకు పంచటానికి ఏర్పాటు జరిగింది ఈ ప్రణాళిక క్రింద 1935 లో మద్రాసు ప్రభుత్వం "రాష్ట్ర చేనేత సహకార సంఘము" అనే పేరుతో ఒక కేంద్ర సహకార సంస్థను నెలకొల్పింది ఈ సంస్థయొక్క ప్రధానోద్దేశ్యములు ఈ క్రిందివిధంగా వున్నాయి (1) అనుబంధ సంఘాలకు కావలసిన ముడివస్తువులు, పరికరములు కొనుగోలుచేసి, వాటిని న్యాయమైన ధరలకు విక్రయించుట (2) అనుబంధ సంఘములు తయారుచేసిన బట్టల విక్రయానికి తోడ్పడుట (3) ప్రాథమిక చేనేత సహకార సంఘములకు ఆర్థికంగాను, తదితరంగాను సహాయము చేయుట

డిపార్ట్‌మెంటు తాలూకు కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారుగారు అప్పటిలో రాష్ట్ర సంఘానికి కార్యదర్శిగా నియమించబడినారు రాష్ట్ర సంఘముయొక్క జనరల్ బాడీచేత ఎన్నుకొనబడిన అధికారేతర డైరెక్టర్లతోపాటు కో ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు పరిశ్రమల డైరెక్టరు, టెక్స్‌టైలు ఇన్‌స్టిట్యూటు యొక్క ప్రిన్సిపాలుగారలు అధికార డైరెక్టర్లుగ నియమించబడిరి

రాష్ట్ర సంఘ మేర్పడిన పిమ్మట కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు తీవ్ర శ్రద్ధ తీసికొని రాష్ట్రములో ఉన్న చేనేత ఉత్పత్తి—విక్రయ సహకారసంఘములను నెలకొల్పటానికి కృషి చేసింది మొదటి మూడేండ్ల కాలములో 141 సహకార సంఘములు నెలకొల్పబడి పని చేయ నారంభించినవి క్రమముగా వీటిసంఖ్య పెరుగుచు వచ్చినది ప్రస్తుతము ఒక్క ఆంధ్రరాష్ట్రములోనే 625 చేనేత సహకార సంఘము లున్నవి

ఇంచుమించు అన్ని చేనేతకేంద్రములలోను నేడు చేనేత సహకార సంఘములు పనిచేయుచున్నవి, ఆంధ్ర దేశంలోని మగ్గములలో నూటికి 60 వంతులు చేనేత సహకార సంఘములలో చేరి వున్నవి, ఇది యంతయు చూచినప్పుడు సహకారోద్యమం పొందిన విజయం అల్పం కాదని బోధపడక మానదు మగ్గములన్నిటిని చేనేత సహకార సంఘములలో చేర్చి మాస్టరు వీవర్లను షావుకార్లను తొలగించి, చేనేత పరిశ్రమను యావత్తు సహకారపరంగా నడుపుట యనునది సహకారోద్యమ నాయకుల లక్ష్యముగా నున్నది

రాష్ట్ర చేనేత సహకార సంఘ మేర్పడినప్పుడు, దాని లక్ష్యములలో నూలును న్యాయమైన ధరలకు సరఫరా చేయుట యనునది ఒకటిగా చెప్పబడియున్నది చేనేత పారిశ్రామికుని మజూరీ నిర్ణయంలో నూలు ధరలు ప్రధాన పాత్ర వహిస్తున్నవి నూలు ధరలు పెరిగినప్పుడు పారిశ్రామికునకు తక్కువ మజూరీ వస్తున్నది నూలు ధరలు తగ్గినప్పుడు ఎక్కువ మజూరీ గిట్టుబాటగుచున్నది మరొకవంక చేనేత వస్త్రాలకు మిల్లుబట్టల పోటీ ఎల్లప్పుడు వుండనేవున్నది మిల్లుబట్టల ధరలను బట్టియే ఎక్కువగా చేనేత బట్టల ధరలు నిర్ణయమౌతుంటాయి మిల్లులకు ప్రధానమైన ఒక సౌలభ్యము వున్నది ఎకాయెకి కదురుమీదినుండియే మిల్లులకు నూలు లభిస్తున్నది నూలుపై మధ్య వర్తకులు లాభాలు, రవాణా ఖర్చులు వాటికిలేవు ఈ బాపతు ఖర్చులే నూలు ధరలో నూటికి 15 వంతులు ఔతున్నది చేనేత పారిశ్రామికుడు నూలు కొనవలసివచ్చినప్పుడు ఈ అదనపు ఖర్చులను భరించవలసి వస్తున్నది.

నూలు సప్లయి సమస్య

కంట్రోళ్ళు అమలులోవున్న కాలములో నూలు సరఫరా చాలా తక్కువవున్నది మిల్లు బట్టలు చాల గిరాకీగా వుండటంచేత ఆకాలములో బట్టల మిల్లులు చాలా భాగము నూలును తమ వస్త్రోత్పత్తికే వినియోగించుకొనుచుండెడివి వాటి అవసరాలకు పోగా మిగిలిన నూలే చేనేతవారికి సరఫరా చేయబడుచుండెడిది కంట్రోలు లేని మామూలు రోజులలో చేనేత పరిశ్రమకు నెలకు 85వేల బేళ్ళకు తక్కువ కాకుండ నూలుసరఫరా చేయబడుచుండెడిది కంట్రోల్ కాలములో ఈ మొత్తము 25వేల బేళ్ళకు తగ్గినది ఇందువల్ల చేనేతపరిశ్రమకు బాగా దెబ్బ తగిలింది ఈ సమయంలో కొంతకాలముపాటు నూలుపంపకము రాష్ట్ర చేనేత సహకార సంఘమునకు ఒప్పగించబడినది అప్పుడు రాష్ట్రసంఘము నూలు పంపకము విషయములో ముఖ్యపాత్ర నిర్వహించియున్నది చేనేత మగ్గములు నూలు సరఫరాకయి పూర్తిగా మిల్లులపై ఆధారపడియుండుట చాలాప్రమాదకరమని ఆకాలములో గుర్తించబడినది కొంత మొత్తము నూలును చేనేత పరిశ్రమకు కేటాయించవలెనని నూలు మిల్లులను ప్రభుత్వమే ఆజ్ఞాపించినది అంతేకాక నూలుధరలనుకూడ కంట్రోలు చేసినది మిల్లులలో క్రొత్త పవరు మగ్గాలను నెలకొల్పరాదని ప్రభుత్వము నిషేధించినది కూడ చేనేత పరిశ్రమకు సక్రమంగా నూలు సరఫరాచేయు నుద్దేశ్యముతోనే ఈ చర్యలన్నీ తీసుకొనబడినవి ఇన్నిచర్యలు తీసుకొన్నప్పటికిని చేనేతవారికి కావలసిన నూలు లభించలేదు చేనేత పారిశ్రామికులలో చాలామంది నూలులేక నెలలో 20 రోజులు నిరుద్యోగులుగా వుండిపోవటము జరిగినది అప్పుడే సహకార ప్రాతిపదికపై నూలు మిల్లులు నేర్పాటుచేయుట అనే ప్రతిపాదన వచ్చింది ఈ విషయంలో మద్రాసుప్రభుత్వం ముమ్మందుగా కార్యాచరణకు పూనుకొన్నది ఒకటి ఉత్తర జిల్లాలలోను, రెండవది దక్షిణ జిల్లాలలోను రెండు నూలుమిల్లులు నెలకొల్పుటకు నిర్ణయించబడినది ఈ నిర్ణయానుసారం గుంతకల్లులో ఒకమిల్లు నిర్మించబడి ప్రత్యేక సహకార సంఘముగా రిజిస్టర్ చేయబడినది

మదరాసు రాష్ట్ర విభజనతోపాటు మద్రాస్ రాష్ట్ర చేనేత సహకారసంఘ విభజనకూడ జరిగినప్పుడు గుంతకల్లులోని సహకారనూలు మిల్లు ఆంధ్రదేశ చేనేత సహకారసంఘం వాటాకువచ్చినవి 20 నంబరునూలును ఈ మిల్లు ఉత్పత్తిచేయ నారంభించినది ప్రత్తి ఉత్పత్తి ప్రాంతంలో వుండటంచేత ఈ మిల్లు తక్కువ సౌలభ్యముచేకూరినది దక్షిణభారతదేశములలోని మొదటిరకము మిల్లులలో తయారయ్యే నూలుకు ఈ మిల్లు నూలుఎంత మాత్రం తీసిపోదు ఇతర మిల్లులనూలుకంటే తక్కువ ధరకు ఈమిల్లు నూలు సరఫరాచేయటం ప్రస్తుతం సాధ్యపడేవిషయం కాకపోయినా ఈ మిల్లులో పూర్తి ఉత్పత్తి కార్యక్రమం అమలులోనికి వచ్చిన పిమ్మట సాధ్యపడవచ్చును

క్రయ-విక్రయాలు

చేనేత వస్త్రముల విడుదల అనేది నేటికిని సమస్యగానే వున్నది చేనేత వస్త్ర విక్రయము కొరకు మద్రాసు చేనేత సహకారసంఘము, ఆంధ్ర చేనేత సహకారసంఘముకూడ చాల డిపోలను, ఎంపోరియములను నిర్వహించుచున్నవి వస్త్ర సేకరణకు, విక్రయానికి చాలమంది ఉద్యోగులుకూడ నియమించబడినారు ఒక్క ఆంధ్ర రాష్ట్రములోనే 85 విక్రయశాలలు ఉన్నవి వీటిని అజమాయిషీగల మానేజర్లు సేల్సుమెన్‌లు, అసిస్టెంట్ సేల్సుమెన్‌లు నిర్వహిస్తున్నారు వస్త్ర సేకరణ విక్రయ పర్యవేక్షణలకొరకు ఐదుగురు రీజినల్ మార్కెటింగ్ ఆఫీసర్లు వున్నారు ఈ ఆఫీసర్లేకాక, వస్త్రోత్పత్తి పర్యవేక్షణకొరకు "డిస్ట్రిక్టు టెక్స్‌టైల్ ఆఫీసర్లు" అనబడే సాంకేతికోద్యోగులు కూడ వున్నారు ప్రత్యేకరకముల వస్త్రాల ఉత్పత్తికొరకు ఆంధ్రదేశ చేనేత సహకారసంఘం కొన్ని చేనేత ఫ్యాక్టరీలను నెలకొల్పుచున్నది ప్రస్తుతం నూలు అద్దకం కార్ఖానాలు మూడు నడుపబడుచున్నవి అధునాతనమైన డిజైనులకు, ఫ్యాషనులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలను తయారు చేయటానికి, వాటిని వీలైనంత తక్కువ ధరలకు విక్రయించటానికి అత్యంత శ్రద్ధతీసుకొనబడుచున్నది సెస్ ఫండు స్కీముక్రింద చేనేతవస్త్ర విక్రయానికి ప్రోత్సాహ మివ్వబడుచున్నది ఈ స్కీముక్రింద, చేనేతసహకార విక్రయశాలలనుండి వస్త్రములు కొనే వినియోగదారులకు రూపాయకి అణాన్నర చొప్పున రిబేటు ఈయబడుచున్నది

చేనేతవస్త్ర విక్రయమును పెంపొందించుటకు వీలైన అన్నిరకాల చర్యలు తీసికొనబడుచున్నప్పటికిని, చేనేతకు మిల్లుపోటీనుండి శాసనమూలంగా రక్షణ కల్పించుటం చాలా అవసరం చీరెల, ధోవతుల ఉత్పత్తియావత్తు ప్రత్యేకించుటద్వారా చేనేత పరిశ్రమ కిట్టిరక్షణ కల్పించవలెనని సూచించబడినది దాదాపు అన్నిరాష్ట్ర ప్రభుత్వాలు ఈ సూచననే చేనేత మిల్లుల ఉత్పత్తి విభాగమును యుంచ వలసినదిగా భారత ప్రభుత్వమును కోరినవి ఈ కోర్కెను భారత ప్రభుత్వం కొంతవరకు అంగీకరించిన మాట వాస్తవమే కొన్నిరకాల మిల్లువస్త్రాలమీద భారత ప్రభుత్వము ఎక్సయిజు పన్నువిధించి తద్వారా వచ్చిన సొమ్మును చేనేత పరిశ్రమాభివృద్ధికి వినియోగించుచున్నది, వస్తుతము 'కనుంగో టెక్స్‌టయిల్‌కమిటీ' నివేదికకొరకు భారత ప్రభుత్వం యెదురుచూస్తున్నది ఈ నివేదిక అందినపిమ్మట చేనేతకు రకాల కేటాయింపును గూర్చి తుదినిర్ణయము చేయవచ్చును

గత ప్రపంచ యుద్ధమునకు పూర్వకాలములో చేనేతవస్త్రములు సిలోను, బర్మా, ఇండోనేషియా, పశ్చిమాఫ్రికా వగైరా దేశములకు ఎగుమతి చేయబడుచుండెడివి ఈ దేశాలలో పెక్కింట చేనేత వస్త్రాలపై దిగుమతి నిర్బంధాలు ప్రయోగించబడినవి. మధ్యప్రాచ్యదేశాలలోను ఆగ్నేయాసియాదేశాలలోను చేనేత విక్రయానికి అవకాశాలను పరిశీలించుటకొరకు ఇటీవల భారతప్రభుత్వం రంగూన్, సింగపూరు కొలంబో, ఈదేశములలో మార్కెటింగ్ ఆఫీసర్లను నియమించింది ఈ ఆఫీసర్లు ఈ దేశాలలో చేనేతవస్త్రముపై ఆసక్తి కలుగజేసినట్లయితే, తద్వారా విరివిగా చేనేతవస్త్రాల ఎగుమతులు జరిగి, చేనేతవారికి ఎక్కువపనికల్పించబడగలదు

సెస్సునిధి : పెట్టుబడి

బట్టలవిడుదల సమస్య తరువాత, పెట్టుబడి అనేది చేనేతసహకారసంఘముల నెదుర్కొంటున్న మరొక జటిలసమస్య చేనేత పారిశ్రామికుడు నిరుపేదవాడు కావటముచేత చేనేత సహకారసంఘాలలో చేరుటకు చెల్లించవలసిన స్వల్పవాటా ధనమునైతము కట్టలేకున్నాడు చేనేతపారిశ్రామికుల కివ్వబడిన పని నిమిత్తం ముందుగానే మజూరీఇచ్చుట చేనేత పరిశ్రమలో సామాన్య ఆచారంగా వున్నది అందుచేత చేనేతవారిని సహకార సంఘాలలో చేర్చుట చాల కష్ట సాధమౌతున్నది ఇప్పుడు సెస్ ఫండు స్కీము క్రింద, సహకార సంఘాలలో చేరే ప్రతి చేనేత పారిశ్రామికునకు 25 రూపాయలు వాటా ధనము అప్పుగా యివ్వటానికి ఏర్పాటు జరిగింది. ఈ విధంగా సభ్యులుచేరినా చేనేత సహకారసంఘములు పని చేయటానికి కావలసిన పెట్టుబడి విషయము మరొక సమస్య ఔతున్నది కో-ఆపరేటివు సెంట్రలు బ్యాంకులు ఉదారంగా చేనేత సహకార సంఘాలకు అప్పులిస్తున్న మాట నిజమే చేనేత వస్త్ర వ్యాపారము ధారాళంగా జరిగినంత కాలము ఈ ఋణాలసహాయముతో సహకార సంఘాలు పని చేయగలుగుతున్నాయి. కాని, వ్యాపారంలో మందం ఏర్పడినప్పుడు బ్యాంకు లిచ్చిన అప్పులు అమ్ముడుపోని సరకులలో ఇరుకిపోయి, ఆ పైన పెట్టుబడిలేక సొసైటీలు ఆగిపోతున్నవి మందపుకాలంలో సొసైటీలు పెద్ద నష్టాలకు గురికావటమే కాక స్వంత పెట్టుబడులను, ఇచ్చిన అప్పులను సైతము కోల్పోతున్నవి ఈ విధంగా చాలా చేనేత సహకార సంఘాలు కష్టాల పాలౌతున్నవి ఈ విపత్తు తప్పించే మార్గం ఒకటే చేనేత వస్త్రాల ధరలు విలువపరించి వుంచటానికి చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి సమకూర్చటానికి రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం ఒక సంస్థను నెలకొల్ప వలెనని సూచన చేయబడినది ఇలాటి సంస్థ నిజంగా చాలా అవసరము ఆయాకాలాలలో ధరలలో వచ్చే తారుమారువల్ల నష్టపడకుండ, పెట్టుబడులు లేక అప్పుడప్పుడు ఉత్పత్తి ఆగిపోకుండ చేనేత పరిశ్రమను ఇట్టి సంస్థ కాపాడగలదు ప్రాథమిక చేనేత సహకార సంఘములు పని చేయుటకు కావలసిన పెట్టుబడులు అప్పు ఇవ్వటానికి సెస్ నిధి ప్రణాళికలో ఏర్పాటు చేసినారు. ఈ విధముగ కేటాయించబడిన మొత్తాలన్నిటిని చేర్చి పై సంస్థవంటి దాని నొకటి నెలకొల్పుట కవకాశమున్నది

చేనేత పరిశ్రమకు సహాయపడవలసిన ఆవశ్యకతను భారత ప్రభుత్వము గుర్తించియున్నది సెస్‌ఫండు స్కీముల, చేనేత పరిశ్రమను వివిధ రీతులుగా అభివృద్ధిపరచుటకు భారత ప్రభుత్వము డబ్బు కేటాయించుచున్నది. చేనేతవారు ఎక్కువగా సహకార సంఘాలలో సభ్యులుగా చేర్చటానికి, కేంద్ర ప్రాథమిక చేనేత సహకార సంఘముల పెట్టుబడులకు

(మిగతా 5 వ పేజీలో)

ఆలమూరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లిమిటెడ్.,

ఆలమూరు (తూర్పు గోదావరి జిల్లా)

12 గ్రామాలకు సహాయము

ఆలమూరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ లిమిటెడ్, ఆలమూరు అనేక ఇతర కో-ఆపరేటివులకంటె చాల పురోగమించింది

పరిమితమైన బాధ్యతల ప్రాతిపదిక మీద 12 గ్రామాలకు బహువిధ ప్రయోజనాలు చేకూర్చేనిమిత్తం ఏర్పడిన కో-ఆపరేటివ్ సొసైటీ దీనిలో 5,000 మంది సభ్యులు ఉన్నారు

ఇది వ్యవసాయదారుల ఉత్పత్తికి "సరుకుల కొట్టు గాను, మార్కెటింగ్ ఏజన్సీగాను పనిచేస్తూ, సభ్యుల సౌకర్యం నిమిత్తం ఒయ్యారం, గుడ్డలడిపో లను నిర్వహిస్తున్నది

రు 10,000 ల ఖరీదు గల లైబ్రరీ, రీడింగ్ రూము, రేడియో సెట్టుతో నిర్వహింప బడుతున్నది

ప్రెసిడెంట్

శ్రీ నరసింహదేవర సత్యనారాయణ

అంకెలు

వ్యాపార మూలధనం	రు. 10 00,000
చెల్లించిన షేరు మూలధనం	రు 1,35 000
లోకల్ డిపాజిట్లు	రు 8,00 000
రిజర్వు ఫండ్	రు 7,50,00

సభ్యులనుండి, సభ్యులు కాని వారి నుండి డిపాజిట్లు తీసుకొనబడును.

1 సం కు	3%
2 ,,	3½%
3 ,,	4%

"(త్రిఫ్టు లేబిల్సు)"-మెంబర్ల నిలవలను సేకరించేందుకు అపూర్వమైన పద్ధతి

సొసైటీ స్వంత బిల్డింగుల అంచనా విలువ రు. 50,000

హరిజనోద్ధరణ హరిజనుల ఉద్ధరణకు లంకభూములలో సహకార వ్యవసాయ పద్ధతిని సొసైటీ అవలంబించింది

మద్రాసు స్టేటులో ఇది ఏకైక ప్రయోజనములుగల సుప్రసిద్ధ కో-ఆపరేటివ్ సొసైటీలలో ఒకటి యని జ్ఞాపకం ఉంచుకొనండి

బ్యాంకింగ్ * వ్యవసాయం * సప్లైమార్కెటింగ్ * విద్య

ఈ వివిధ కార్యకలాపాలలో వైవిధ్యం ఉన్నప్పటికీ

ఇవన్నీ సమష్టిగాను, ప్రత్యేకంగాను, శాస్త్రీయంగా సంఘటిత పరిచి

గ్రామాలలోను, గృహములలోను ప్రజల సౌఖ్యమునకు సంతుష్టికి తోడ్పడునట్లు నిర్వహింప బడు తున్నవి

దానికి మార్గం ఉన్నది — అదే బహుళ ప్రయోజనములు గల సొసైటీ, సహకార రంగంలో అగ్రస్థానం అందుకొన్నది

నిరక్షరాస్యత నిర్మూలన సొసైటీ కృషిలో ఒక భాగంగా ఆలమూరు ప్రౌఢ వయోజన పాఠశాల ఒకటి నిర్వహించబడుచున్నది

వ్యవసాయ రంగంలో సహకార సంస్థలు

-ఆంధ్రలో భూమి తనఖా బ్యాంకీల అభివృద్ధి

వ్యవసాయానికి కూడా ఇతర పరిశ్రమలన్నింటికి వలెనే ఉత్పత్తి, మార్కెటింగ్ సదుపాయాలకు, పెట్టుబడికి తగిన సరపతి అవసరం కాగలదు. సంవత్సరాల కిందట దేశంలో సహకారోద్యమం ప్రారంభమైనప్పుడు తాత్కాలిక అప్పులు పెట్టే సహకారపరపతిసంఘాలు ప్రారంభించబడి, ఏ సంవత్సరాని కా సంవత్సరం పంటలమీద వచ్చే ఆదాయంలో అప్పుల తీర్మానం జరుగుతూ వుండేవి ఈ విధంగా రైతు తాత్కాలిక పరపతిగా తీసుకుంటున్న అప్పులతో బాకీలు వగైరాలు తీర్చుకొనే దీర్ఘకాల సదుపాయాలకు సరిపెట్టుకుంటున్నారు. కొన్ని సంవత్సరాలు గడిచిన తరువాత క్రమంగాను బడింది ఈ పరిస్థితులను చక్కబరచడానికి రైతు దీర్ఘకాల అవసరాలను తీర్చడానికిగాను (1) ఋణభారం తీర్చుకొనడానికి (2) భూముల మరమ్మతుకు గాను 15 లో

శ్రీ యం. దత్తాత్రేయులు
(ఆంధ్ర కో-ఆపరేటివ్ సెంట్రల్ భూమి తనఖా బ్యాంకి కార్యదర్శి)

మద్రాసు రాష్ట్రంలో సహకార భూమి తనఖా బ్యాంకీలు ప్రారంభించబడినవి.

ఆంధ్రరాష్ట్రంలో ప్రప్రథమంగా 1925లో కిత్తవల్లేరు భూమి తనఖా బ్యాంకి కృష్ణాజిల్లాలో ప్రారంభమైనది ఆ తరువాత తూర్పుగోదావరి జిల్లాలో ఆలమూరు భూమి తనఖా బ్యాంకి, కృష్ణా జిల్లాలో వడ్లమన్నాడ భూమి తనఖా బ్యాంకి నెలకొల్పబడిన

ఆరంభ దశలో ఈ ప్రాథమిక భూమి తనఖా బ్యాంకీలు నిధులు సేకరించడానికి డిబెంచర్లు జారీచేసే అధికారాన్ని పొందివున్నవి ప్రతి బ్యాంకీ ఎంత మొత్తాని వసూలుచేసుకుంటే అంత మొత్తాన్ని వేల వరకు ... కూడా ఈ డిబెంచర్లకు ఇచ్చేది చిన్న బ్యాంకీలు రకరకాలవడ్డీలతో ఈ విధంగా డిబెంచర్లు జారీ చేయడం మంచిది కాదని, అనవసరమైన పోటీలు జరిగి, బ్యాంకీలు దెబ్బ తినగలవని తలంచి, అన్ని ప్రాథమిక బ్యాంకీలకు డబ్బు సమకూర్చడానికి, అన్నింటి తరపున డిబెంచర్లు జారీచేయడానికి గాను మద్రాసు కో-ఆపరేటివ్ సెంట్రల్ భూమి తనఖా బ్యాంకీ స్థాపింపబడింది 1929 డిసెంబరులో రిజిస్టరు చేయబడిన ఈ బ్యాంకీ కింద నాటినుంచి నేటివరకు ఆంధ్ర, మద్రాసు ప్రాంతాలలో భూమి తనఖా బ్యాంకీల అభివృద్ధి జరుగుతూ వచ్చింది.

తాలూకా కేంద్రాలలో భూమి తనఖా బ్యాంకీలు నెలకొల్పబడి మద్రాసు బ్యాంకికి అనుబంధం చేయబడినవి అప్పుల అర్జీలను పరిశీలించి మంజూరుచేసి డబ్బు ఇస్తున్నవి 1953 అక్టోబరులో ఆంధ్రరాష్ట్రం ఏర్పడు నాటికి ఆంధ్ర జిల్లాలలో 55 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకీ లున్నవి 1954 మే నెలాఖరుకు దాదాపు అయిదు కోట్ల రూపాయిలను తన సభ్యులకు అడ్వాన్సుగా ఇచ్చినవి ఇంకా రెండు కోట్ల 71 లక్షల మొత్తం నిలిచివుంది వివరాలను కింది పట్టికలో చూడవచ్చు —

జిల్లా పేరు	అడ్వాన్సు చేసినది	నిలిచివున్నది
శ్రీకాకుళం	20,83,470	15,46,213
విశాఖపట్నం	31,72,115	18,99,971
తూర్పు గోదావరి	,,23,54 171	66,35,432
పశ్చిమ గోదావరి	97,34 256	43,91,616
కృష్ణ	80,42,465	40,04,666
గుంటూరు	50 17,254	27,77,005
నెల్లూరు	26,47,438	14 37,380
చిత్తూరు	17,68 016	11,38,943
కడప	14,95,245	10,25,882
కర్నూలు	15,50,770	11,07 542
అనంతపురం	15,29,585	11,72,885
	4,93,94,785	2,71,37,535

ఈ పట్టికను బట్టి చూస్తె సారవంతమైన డెల్టా జిల్లాలు కృష్ణ, గోదావరులలో ఎక్కువ మొత్తాలుగా అప్పుగా తీసుకున్నట్లు తెలుస్తుంది అక్కడ ఇంకా ఎక్కువగా అప్పు తీసుకొనడం జరుగుతున్నది భూముల తనఖామీద వచ్చే అప్పు మెట్ట జిల్లా ప్రాంతాలలో కంటె ఇక్కడ ఎక్కువగా ఇవ్వడానికి అవకాశం వుండడమే దీనికి కారణం అంతేకాదు నిలకడలేని వర్షాలపై ఆధారపడి సాగుచేసే ప్రాంతాలలో కంటె డెల్టా ప్రాంతాలలో మరమ్మతులకు హెచ్చు సొమ్ము అవసరం కాగలదు కూడా

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో కొద్ది ప్రాంతాలకు మాత్రమే నీటివసతి సదుపాయాలు వున్నందున చాలా తక్కువ మొత్తాలను అప్పుగా తీసుకున్నవి అదీకాక ఈ జిల్లాలలో చాలాభాగం సర్వేకాని జమీందారీ ప్రాంతాలుగా వున్నవి జమీందారీలు రద్దు చేయబడి, ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకున్నప్పటికీ గ్రామాల సర్వే సెటిల్మెంటులు ఇంకా పూర్తి కాలేదు సర్వేకాని మాములపై తనఖా బ్యాంకీలు అప్పులను ఇవ్వవు కనక ఈ జిల్లాల రైతులు చౌకవడ్డీకి పరపతి పొందే అవకాశాలు సన్నగిల్లినవి

గుంటూరు, నెల్లూరుజిల్లాలలో చాలా భాగం కూడా వర్షాధారంమీద సాగుచేసే మెట్టగా వున్నందున ఆ జిల్లాలు కూడా తక్కువగానే అప్పులు తీసుకున్నవి రాయలసీమ జిల్లాలలో కూడా ఈ మధ్యవరకు చెరువు కాల్వల కింద, బావులు వగైరాలకింద సాగుచేయబడే భూములకు మాత్రమే అప్పు ఇవ్వడం జరిగేది 1950 నుంచి మాత్రమే కనీసం వరసగా అయిదు సంవత్సరాల నుంచి సాగుచేస్తున్న వర్షాధారపు భూములపైన కూడా అప్పులు ఇవ్వడంజరుగుతున్నదిఅందువల్ల రాయలసీమ జిల్లాలలో కూడా ఈ బ్యాంకుల అభివృద్ధి పరిమితంగా వుంది

కేవలం పాత అప్పులను తీర్చుకొనడానికి మాత్రమే కాక అధికోత్పత్తికి ఉపయోగించే టట్టు అప్పులు మంజూరుచేసే విధానాన్ని అనుసరించాలని 1946-47 నుంచి కూడా మద్రాసు బ్యాంకి డైరెక్టర్ల బోర్డువారు ఆలోచిస్తూ వచ్చారు అప్పులు తీర్చుకొనడానికి ఇచ్చే అడ్వాన్సుకాక ఆదాయం తీయడానికి వినియోగించే రెండవ అడ్వాన్సు అర్జీలను కూడా దాఖలు చేసుకోవాలని 1947 లో నిర్ణయించారు

భూమి తనఖా బ్యాంకీలు తమ విధానాలను మార్పు చేసుకోవాలని, అధికోత్పత్తి, భూములు మరమ్మతుచేసి అదనపు ఆదాయం తీయడానికి అనువుగా అప్పులు ఇవ్వాలని పంచవర్ష ప్రణాళికలో కూడా పేర్కొనబడినది

ఆంధ్ర కో-ఆపరేటివ్ సెంట్రల్ భూమి తనఖా బ్యాంకిని స్థాపించిన వెంటనే అధికోత్పత్తికి అప్పులు మంజూరు చేసే సమస్య ఆలోచనలోకి వచ్చింది భూముల మరమ్మతుకు సంబంధించిన అర్జీలను పరిశీలించడంలోను, అడ్వాన్సులు మంజూరు చేయడంలోను కూడా తొలి ప్రాధాన్యతను ఇవ్వాలని నిర్ణయించింది అధికోత్పత్తికి మరమ్మతులుగా పరిగణించే పనులలో 'చేలలో కలిసే' భూఖండాలు కొనడం, నివాస గృహాలు, పశువుల కొట్టాలు, పొగాకు బ్యాంకులు వగైరాల కట్టడం, చెరకువాడకానికి, బెల్లం తయారీకి వినియోగించే పరికరాలు కొనడాన్ని కూడా చేర్చాలని ఇండియా రిజర్వు బాంకీవారిని కోరడం జరిగింది

అయిదువేలకు మించిన అప్పు అభివృద్ధి కార్యక్రమాలకు ఉద్దేశించినదైతేనే మంజూరు చేయాలని నిర్ణయించడం జరిగింది ఈ విధంగా అప్పుల మంజూరుకు సంబంధించిన ఈ కొత్త విధానం 1954 మార్చి నెలాఖరులోనే ఆమోదింపబడింది ఈ విధానం కింద ఆంధ్ర దేశంలోని సహకారవాదుల సహాయంతో అభివృద్ధి కార్యక్రమాలకు హెచ్చు మొత్తాలను మంజూరు చేయవచ్చునని ఆశించబడుతున్నది.

సహకార బ్యాంకీలు

ఆంధ్రదేశంలో అయిదు లక్షలు, అంతకు మించిన పెట్టుబడికల సహకార బ్యాంకీలు 14 వున్నవి వీటిలో పెట్టుబడి మూలధనం, ఇతర నిధులు కలిసి (1951-52) 1,38,67,000 రూపాయలు. డిపాజిట్లు 6,35,06,000 రూపాయలు

లక్ష రూపాయలు అయిదు లక్షల రూపాయలకు మధ్య పెట్టుబడికల సహకార బ్యాంకీలు 10 వున్నవి.వీటిలో పెట్టుబడి మూలధనం ఇతర నిధులు చేరి 25,62,000 రూ డిపాజిట్లు 1,09,60,000 రూ

ఇండియాలోని సహకార బ్యాంకీల మొత్తం పెట్టుబడిలో ఆంధ్ర బ్యాంకీల పెట్టుబడి నూటికి 7 9 వంతులు డిపాజిట్లధనం నూటికి 7 వంతులుగానువుంది ఒక స్టేట్ బ్యాంకి, 13 సెంట్రల్ బ్యాంకీలు (ఎ తరగతి), 9 ఇతర బ్యాంకీలు (బి తరగతి) కలిసి మొత్తం 24 బ్యాంకీలు 1 64,29,000 రూ పెట్టుబడితో, 7,44,66,000 రూ డిపాజిట్లతో ఆంధ్ర దేశంలో సహకార బ్యాంకీలు పని చేస్తున్నవి

వయోజన విద్యా ప్రచారం

మద్రాసు, జూన్ 10 — శ్రీమతి మేరీక్లబ్ వాలా జడ్ హేవ్, దక్షిణభారత వయోజన విద్యా ప్రచారసంఘం చెయిర్మన్ శ్రీ బి హరిసర్వోత్తమరావుగార్లు నేటి మధ్యాహ్నం శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ గారిని ఆమె గృహంలో కలుసుకొని సమాలోచనలు జరిపారు

(4 వ పేజీ తరువాయి)

ఇట్టల విక్రయానికి ఎక్కువ విక్రయశాలలను నెలకొల్పుటకు, సంచార విక్రయశాలలు (మోటారువానులు) కొరకు, నమూనా తయారుచేయు ఫ్యాక్టరీలకు, చేనేత వస్త్రాల విక్రయముపై రిబేటు కొరకు, అప్పులు ఎన్నేలు ఉచితముగా సరఫరా చేయుటకు, ఆటోమాటిక్ మగ్గాలు తదితర పరికరములకు సబ్సిడీ ఇచ్చుటకు, క్రొత్త అద్దకము కార్ఖానలకు సబ్సిడీ ఇచ్చుటకు భారత ప్రభుత్వము ధనము ప్రత్యేకించినది ఈ సెస్ స్కీములన్నియు అమలు జరిగినట్లయితే చేనేత పరిశ్రమ అభివృద్ధి చెంది, పటిష్ఠము కాగలదని భారత ప్రభుత్వము ఆశిస్తున్నది. ఈ సెస్ స్కీములు దాదాపు 5 ఏండ్ల వరకు కొనసాగవచ్చును

చేతి కందిన ప్రతి అవకాశమును వినియోగించుకొనుట అనునది, చేనేత సహకార సంఘముల అభివృద్ధి కొరకు పనిచేస్తున్న వారందరి ధర్మము సెస్ స్కీముల అమలు కొరకు చాలా పనిచేయవలసియున్నది చేనేత వారిని విరివిగా సహకార సంఘములలో చేర్చుటకు ఎక్కువగా కృషిచేయవలసి యున్నది చేనేతవారు నిరక్షరాస్యులు, అమాయకులు కావడముచేత వారికి దీనివలన ప్రయోజనము తెలియకపోవచ్చును చేనేత సహకార సంఘములలో చేరితే కలిగే ప్రయోజనమును, గూర్చి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములు చేస్తున్న సహాయమును గూర్చి విరివిగా ప్రచారము చేయుట చాల అవసరము

సహకార విద్యాబోధన

-ఉద్యమ వ్యాప్తికి కొన్ని ముఖ్యమైన సూచనలు

విద్యా విధానంలో సహకారమునకు రెండు రకముల స్థానమున్నది సహకారమునకు సంబంధించిన సిద్ధాంతములు, సహకారోద్యమమునకును తక్కిన సాంఘికోద్యమములకును గల భేదములు, సహకారోద్యమ చరిత్ర మొదలగు విషయాలను గురించి అన్ని తరగతుల విద్యాలయాలలో బోధ జరగవలసి యున్నది ఇట్టి బోధ మొదటి రకపు స్థానము ఇదిగాక, సహకార సిద్ధాంతముల ననుసరించి విద్యాలయాలలో కొన్ని సంస్థలను స్థాపించి వాటిని చక్కగా నడుపుట రెండవ రకపు స్థానము మొదటి రకపు స్థానము ఆదర్శమునకు, సిద్ధాంతమునకు సంబంధించినది రెండవ రకపు స్థానము ఆచరణకు సంబంధించినది ఆదర్శము — ఆచరణ — అనునవి విద్యా విధానమున కంతకు ప్రధానాంగములు ఈ రెండును మిళితమైనప్పుడే విద్యా విధానమునకు సంపూర్ణత్వం సౌష్ఠవం లభించగలవు

సహకార సిద్ధాంతము, దాని చరిత్ర మొదలగు విషయములను విద్యార్థులకు బోధించుటలో ప్రాథమిక పాఠశాలలకు, ఉన్నత పాఠశాలలకు, కళాశాలలకు గల భేదమును

ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య

గమనించవలసి యున్నది ప్రాథమిక పాఠశాలలలో చదువు విద్యార్థులు 6 మొదలు 11 సంవత్సరముల వయస్సులోని వారుగా నుందురు సిద్ధాంతములకు సంబంధించిన తత్వము గాని, వాదోపవాదములు గాని వీరు అర్థం చేసుకొనజాలరు అందుచేత సహకార సంస్థలు చేయు పనులను గురించియు, వాటి మూలమున వృద్ధికి వచ్చిన గ్రామముల గురించియు, వాటిద్వారా లాభము సంపాదించిన వర్గముల వారి గురించియు, బాలబాలికలకు నేర్పుట ఉత్తమము సహకార సంస్థలకు వారిని తీసుకొని పోయి, స్వయముగా వాటిని చూచి, అవి చేయు పనులను పరిశీలించుట, ఈ వయస్సులోని బాలబాలికలు చేయతగ్గ పనులు ముఖ్యంగా, గ్రామములలోని పరపతి సంఘములు, స్టోర్సు సంఘములు, గృహ నిర్మాణ సంఘములు వీరు చూడతగినవిగ నున్నవి. ఇదిగాక వీరు చదువు పుస్తకములలో సహకారోద్యమమునకు సంబంధించిన పాఠములు కొన్ని చేర్చుట అవసరము ప్రధానముగా వీరి వాచక పుస్తకములలోను వీరు చదువు పౌరశాస్త్ర పుస్తకములలోను ఇట్టి పాఠము లుండవలెను. సహకార సంస్థల గురించి, సహకారోద్యమాభివృద్ధికై పాటుబడిన స్త్రీ, పురుషుల చరిత్రల గురించి బొమ్మలతో సహా ఈ గ్రంథములలో కొన్ని పాఠములను చేర్చి, వాటిని రసవత్తరమైన శైలితో వ్రాసినయెడల విద్యార్థులు చిన్నవయసులోనే ఈ ఉద్యమమందు గౌరవాభిమానములు కలవారగుదురు. సంభాషణ రూపముగను, నాటక శైలియందును ఈ విషయముల వివరించుట మరింత ప్రయోజనకారి కాగలదు ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు కావలసిన పుస్తకములు ఇతర పరికరములు విక్రయించుటకై ఒక సహకార సంస్థను స్థాపించుట కూడ మంచిదే కాని దీనిని ఉపాధ్యాయులే నడపవలసి యుండును వాటిని నడుపుటకు కావలసిన అనుభవము శక్తిసామర్థ్యములు ప్రాథమిక పాఠశాలల లోని పసిబాలురకు వుండదు కాని, సంస్థకు సంబంధించిన కొన్ని పనులలో వీరిని ఉపయోగించ వచ్చును.

ఉన్నత పాఠశాలలలో సహకార సిద్ధాంతముల గురించి, సూత్రముల గురించి విపులముగ నేర్పవలెను ఇందు 11 మొదలు 16 సంవత్సరముల వయస్సుగల వారుందురు వీరిలో అనేకులు ఈ విద్య పూర్తి చేసుకొని ఏదియో ఒక వృత్తిలో ప్రవేశించువారు కొందరు వ్యవసాయము ననుసరించు వారగుదురు వీరే భావి పౌరులు. గ్రామాదులలో వీరు నాయకులై వ్యవహారముల సరిదిద్దు వారగుదురు. గనుక ఇట్టివారికి సహకారోద్యమము గురించి సమగ్రమైన జ్ఞానముండుట అత్యవసరము ఈ జ్ఞానమును వారు వాచక పుస్తకములలోని పాఠముల మూలముననే గాక వారు చదువు సాంఘిక శాస్త్ర గ్రంథముల నుంచి కూడ సంపాదించవలసి యున్నది సాంఘిక శాస్త్రములలో సహకారోద్యమ వివరణమునకు విమర్శకు ప్రధాన స్థానముండవలెను ఆధునిక కాలమందు సాంఘిక జీవితము వన్నెగాంచుటకు ఇతర దేశములందును, మన దేశమందును సహకారోద్యమము ఎంత ఎక్కువగ తోడ్పడెనో సాంఘిక శాస్త్రము వివరించవలెను

దీనితోపాటు ఇట్టి పాఠశాలలలో ఒక్కొక్క దానియందు ఒక సహకార సంస్థ స్థాపింపబడవలెను నందు విద్యార్థులు సభ్యులుగ నుండవలెను వారి ప్రతినిధులు కొందరు కార్యనిర్వాహకవర్గమం దుండవలెను సంస్థ యొక్క వ్యవహారములను నడుపుటలోను, లెక్కల పుస్తకములను వ్రాయుటలోను వారు సహాయపడవలెను ఈ విధముగ సహకారోద్యమమును గురించి వారు స్వానుభవము కలవారైన యెడల, దానిలోని గుణములను వారు చక్కగ గ్రహించి, లోపము లేవైన ఉన్నయెడల వాటిని సవరించుటకు సమర్థులు కాగలరు ఉన్నత విద్యావిధానములో ఈ విధముగ సహకారమునకు తగిన స్థాన మిచ్చుట అవసరము

కళాశాలలలోని విద్యార్థులు ఇంతకంటె ఎక్కువ వయస్సు, ఎక్కువ పరిజ్ఞానము కలవారగుట చేత సహకారోద్యమ తత్వమును వారు సంపూర్ణముగ గ్రహించగల స్థితిలో నున్నారు గనుక వారు ఈ తత్వమునంతను విమర్శనాపూర్వముగ పరిశీలించి ఇతర తత్వములకును — అనగా పెట్టుబడిదారీ తత్వము, సామాజిక తత్వము, కమ్యూనిజం తత్వము మొదలైనవి — దీనికిని గల భేదము దీని యొక్కయు వాటియొక్కయు గుణదోషములు మొదలగు వాటిని విపులముగ చర్చించవలయును ఇట్టి చర్యలు ఆర్థిక శాస్త్రమును రాజ్యాంగ శాస్త్రమును ప్రత్యేకముగ చదువు వారు తప్పక చేయవలసియున్నది కాని ఇతర శాస్త్రముల పరించువారుకూడ ఆధునిక ప్రపంచము ఎట్టిమార్గముల ననుసరించి నడుచుకొనుచున్నదో తెలిసికొనినగాని, వారి విద్య పూర్తికాజాలదు ఈ రహస్యమును వారు గుర్తించి, ప్రధాన మార్గములలో నొకటియగు సహకార మార్గముయొక్క లక్షణములను వారు అవగాహన చేసుకొనవలెను

కళాశాలలకు అనుబంధములుగ సహకార సంస్థలు తప్పక పనిచేయవలెను విద్యార్థులకు కావలసిన వస్తుసామగ్రినంతను ఇట్టి సంస్థలే సప్లయిచేయవలెను ఇదిగాక వాటిని నడుపు బాధ్యత ఎక్కువగ విద్యార్థులయందే ఉండవలెను కార్యవర్గములో ఒకటి, రెండు పదవులను ఉపాధ్యాయులు అధిష్ఠించినను తక్కిన పదవులన్నిటియందును విద్యార్థులై ఉండవలెను దీనిని వహించుటకు వారికి అనుభవము సామర్థ్యము తెలివితేటలు — అన్ని ఉన్నవి విద్యావిధానములో సహకారమునకుండవలసిన ప్రధానస్థాన మిదియే

ఆఖరున మరియొక్కమాట చెప్పవలసి ఉన్నది పనిచేయువారికిని దాని ఫలితము ననుభవించువారికిని మధ్య మరెవరు ఉండరాదనియు పనిచేయువాడే దాని మూలమున కలుగు ఫలితమును సంపూర్ణముగ అనుభవించవలెననియు, చెప్పుసిద్ధాంతము సహకారోద్యమమున కంతకు మూలసూత్రము ప్రస్తుతకాలమున విద్యాలయములలో పని చేయు ఉపాధ్యాయులకు విద్యాలయములను నడుపు యజమానులనుండి తగిన వేతనములు గాని, గౌరవముగాని లభింపని కారణమున, వారిలో అసంతృప్తి ఎక్కువగ వ్యాపించియున్నది ఉపాధ్యాయుల స్థితిగతులు చక్కబడుటకు సహకారము కొంతవరకు సాధనము కాగలదని చెప్పవచ్చును ఉపాధ్యాయులందరు ఒక సహకార సంఘముగ ఏర్పడి, కొంత మూలధనము సంపాదించి, విద్యాలయములను స్థాపించి నడిపించే పక్షమున కొంతవరకు వారికిని వారి యజమానులకును మధ్య ఏర్పడిన మనస్పర్థలు తగ్గుటకు అవకాశముండును ఇట్టి సహకార విద్యాలయములను కొన్నిటినైన స్థాపించి ఉపాధ్యాయుల నడపగలిగిన యెడల వారు అనేక విషయములలో దేశమునకు మార్గదర్శులు కాగలరు ఈ సూచన ఆచరణ యోగ్యమనుటలో సత్యమున్నది సహకారోద్యమాభిమాను లందరు దీనిని ఆచరణలో పెట్టుటకు ప్రయత్నించుట మంచిది.

సహకార సంస్థల ద్వారా సాంఘిక సంక్షేమ సాధన

పంచవర్ష ప్రణాళికలోగల అవకాశాల పరిశీలన

పంచవర్ష ప్రణాళికలో సహకార సంస్థలకు చాల ప్రాధాన్య మీయబడినది. పంచవర్ష ప్రణాళికలోని గ్రామమునకు సంబంధించిన కార్య ప్రణాళికలను సహకార సంస్థల ద్వారా అమలులో పెట్టవలెననిదిగా పంచవర్ష ప్రణాళిక నిర్మాతల యొక్క నిశ్చితాభిప్రాయము ప్రస్తుత మున్న వివిధ సహకార సంస్థలు గ్రామ సాముదాయ పురోభివృద్ధికి ఎక్కువగా ఉపకరించుట లేదని, రైతుల సర్వతోముఖాభివృద్ధికి, అధికాహారోత్పత్తికి గ్రామ సహకార సంస్థలు పునర్నిర్మాణం కావలయునని వీరు పంచవర్ష ప్రణాళికలో పేర్కొన్నారు.

రైతుల వివిధ ప్రయోజనముల కొరకు నేటి సహకార సంఘములు తోడ్పాటు కావించవలసి యున్నది ప్రస్తుతమున సహకార సంఘములు అప్పు లిచ్చుటకు మాత్రమే ప్రయోజనకరంగా నున్నవి. ఈ అప్పులు కూడా రైతులకు సకాలంలో అందవు. దరఖాస్తు పెట్టిన రెండు మూడు నెలలకు గాని ఇవ్వరు కావు ఇంతలో ఆ ప్రయోజనం గడచిపోవును మంజూరైన అప్పు మరొక విధంగా వినియోగపడును

శ్రీ నరసింహదేవర సత్యనారాయణ

గ్రామ సహకార పరపతి సంఘములు వ్యవసాయ పురోభివృద్ధికి రైతులకు సకాలములో అందుబాటులో నుంచుటకు ప్రస్తుతము పనిచేయుచున్న సహకార పరపతి సంఘములు సకలార్థసహకారసంఘములుగా మారవలెను ఈ సంఘములు తగిన ధనస్తోమతు స్థానికముగ సంపాదించుకొని విరివిగా వ్యవసాయ వ్యాపారమునకు పెట్టుబడులు యీయవలెను కేవలము అప్పులిచ్చెడి సంఘములు మాత్రమే కాకుండా గ్రామ సీమలలో ధనాఢ్యులగు వ్యాపారస్తులనుంచి, ధనస్తోమతు కలవారి నుంచి స్వల్పఆదాయము సమకూర్చువారివద్ద నుంచి విరివిగా డిపాజిట్లను సంపాదించి ఈ సంఘములు ఆర్థికస్తోమతు వృద్ధిచేసుకొనవలసి యున్నదీ

మందమషాకత్తులకు, యితర వ్యవసాయ ఆక్కరలకు రైతునకు సకాలములో అప్పులిచ్చుటేకాక రైతులకు విత్తనములు, ఎరువులు, వ్యవసాయ పరికరములు, పనిముట్లు సరఫరా చేయవలసియున్నది సాధారణముగా గ్రామములో నివశించుషావుకారు రైతునకు పెట్టుబడి పెట్టుటయేకాక వీనికి కావలసిన సమస్త వస్తువులు సరఫరాచేయును బట్టలు సరఫరాచేయును పంచదార, కిరసనాయిలు, సిమెంటు, కాగితములు అవియువి అననేల రైతు గృహకృత్యమునకు కావలసిన సర్వ పదార్థములను తన కొట్టు మీద వాడకముగనిచ్చును సంవత్సరాంతమున రైతు పండించిన పంటను స్వాధీనము చేసుకొని అమ్మిపెట్టి తన వాడకము కాతాకు జమకట్టుకొనును మిగిలినదేమైన యుండిన తన అప్పు కాతాకు జమకట్టుకొనును గ్రామములోని షావుకారు రైతులకు పెట్టుబడిదారు రైతులకు కావలసిన వస్తువులకు సరఫరాదారు ఆఖరున రైతు సరకుల నమ్మిపెట్టే కమీషనుదారు అప్పులిచ్చుటలో హెచ్చు వడ్డీలు కట్టి రైతు ఆదాయమును హరించును సరకు సరఫరాచేసి యెక్కువ లాభమును గడించును పంట సరకుల నమ్మిపెట్టి హెచ్చు కమీషను గడించుకొనును పై మూడు విధముల రైతు ఆదాయము హరించి పోవుచున్నది షావుకారు ఆదాయము వృద్ధియగుచున్నది రైతు యెప్పుడూ యెంతపంట పండించినా ఆదాయము తీసినా అప్పులతో మూలగానాం, తేలానాం అగుచునే యుండును రైతు యొక్క ఆర్థిక పరిస్థితులు చక్కచేయవలెనన్న పై మూడు విధముల మహా ప్రవాహముతో పోవుచున్న రైతు ఆదాయమును అరికట్టవలెను అప్పుడే రైతును ఆర్థికముగ లేవనెత్తుటకు సావకాశముండును లేనిచో రైతు అప్పులలోనే పుట్టి అప్పులలోనే పెరిగి అప్పులలోనే అంత్యమయినదను తన సంతానమునకు అప్పు నంక్రమింప జేయును ఈ దుర్గతి నుండి రైతును లేవనెత్తుటకు గ్రామ సహకార పరపతి సంఘము సకలార్థ సహకార సంఘముగ మారి రైతు అన్ని అక్కరలకు తోడ్పడుటకు సమర్థముగ నుండవలెను సకాలములో రైతులకు తక్కువ వడ్డీకి అప్పుల నీయవలెను రైతునకు కావలసిన సరకుల నన్నిటిని సంవత్సరము పొడుగునను, సరఫరా చేయవలయును రైతు పండించిన పంటను స్వంత గిడ్డంగిలలో నిల్వచేసి సరియైన ధర వచ్చినపుడు అమ్మిపెట్టి రైతునకు హెచ్చు ఆదాయము చేకూర్చుటకు తోడ్పడవలెను తక్కువ వడ్డీకి అప్పులిచ్చి, విశేష లాభము లేకుండ సరకులిచ్చి, స్వల్ప కమీషన్ తో పంటసరకులనమ్మి పై మూడు విధముల రైతునకు తోడ్పడినచో అతని ఆదాయము వృద్ధియగును అప్పులు తీరును, సంపద యభివృద్ధి యగును రైతు నభివృద్ధి పరచుటకు సహకార మార్గము తప్ప వేరు శరణ్యము లేదు రైతు అభివృద్ధితో వ్యవసాయ మభివృద్ధి యగును

పంచవర్ష ప్రణాళికలో సహకార సంస్థల ద్వారా రైతునకు అప్పులిచ్చుటకు నూరు కోట్ల

(మిగతా 6 వ పేజీలో)

THE FAMOUS BENNETT COLLEGE
SHEFFIELD, ENGLAND

can help to success
through personal postal tuition

THOUSANDS OF MEN in important positions today were once students of this famous English College. They owe their success to Personal Postal Tuition — The Bennett College way. Now you are offered the same chance to qualify for a career, higher pay and social standing. The Bennett College Agency in Delhi will tell you all about the College but when you enrol you will be taught direct from England

One of these courses will lead to your advancement

Accountancy Exams, Auditing, Book keeping, Commercial Arithmetic, Costing, Modern Business Methods, Shorthand, English, General Education, Geography, Journalism, Languages, Mathematics, Public Speaking, Police Subjects, Salesmanship, Secretarial Exams., Short Story Writing, Agriculture, Architecture, Aircraft Maintenance, Boiler Engineering, Building, Carpentry, Chemistry, Civil Engineering, Clerk of Works, Commercial Art, Diesel Engines, Draughtsmanship, Electrical Engineering, Electrical Instruments, Electric Wiring, Engineering Drawings, I C Engines, Machine Design, Mechanical Engineering, Motor Engineering, Plumbing, Power Station Engineering, Press Tool Work, Pumping Machinery, Quantity Surveying, Radio Engineering, Road Making, Sanitation, Sheet Metal Work, Steam Engineering, Surveying, Telecommunications, Television, Textiles, Wireless Telegraphy, Works Management, Workshop Practice

GENERAL CERTIFICATE OF EDUCATION
OVERSEAS SCHOOL CERTIFICATE

SEND TODAY for a free prospectus on your subject / Just choose your course, fill in the coupon and post it

TO THE BENNETT COLLEGE AGENCY, DEPT. 23), ALIPUR ROAD, DELHI

Please send me free your prospectus ... subject
NAME
ADDRESS
AGE (if under 21)
PLEASE WRITE IN BLOCK LETTERS IF 4C

చేనేత పరిశ్రమకు నూతనశకం

ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు లిమిటెడ్
గుంతకల్లు

సహకార పద్ధతిలో కేవలం చేనేతపనివారి ప్రయోజనార్థం తూర్పుదేశా లన్నిటిలోకి స్థాపింపబడిన మొట్టమొదటి స్పిన్నింగ్ మిల్లు ఇది యొక్కటే అని తెలుప సంతసిస్తున్నాము.

ఈ మిల్లులో మిక్కిలి ఆధునికమైన మెషినరీ అమర్చబడి పూర్తిగా "హ్యూమిడిఫై" చేయబడింది.

20 నంబరు నూలు ఉత్పత్తిలో ప్రత్యేకత సాధించబడింది. ఇంతవరకు తయారైన నూలు నాణ్యతకు—గట్టిదనానికి—పురికి అనేకమందిచే శ్లాఘింపబడింది.

సి. జోసెఫ్ రెడ్డి,
1-6-54 జనరల్ మేనేజర్.

స్థాపితము: 1910 పోస్టుబాక్సు నెం. 6 ఫోను నెం: 70

నెం. 530 ది గుంటూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్, తెనాలి.

హెడ్ ఆఫీసు — తెనాలి — బ్రాంచి ఆఫీసులు,- గుంటూరు, ఒంగోలు.

అధ్యక్షులు: ఆలపాటి వెంకట్రామయ్య ఎమ్ ఎల్. ఏ

శాంక్షను అయిన మూలధనము	—	రు.	10,00,000
చందావేయబడిన మూలధనము	—	రు	10,89,200
రిజర్వులు	—	రు	4,76 213
డిపాజిట్లు	—	రు	64,89,518
వర్కింగు కాపిటల్	—	రు	73,15,719

డిపాజిట్లు ఈ క్రింద ఉదహరించిన రేట్లకు తీసుకొనబడును

1 కరెంటు డిపాజిట్లు (రు 10,000 నిల్వలవరకు)	¼% పి ఏ	3 నెలలు, అంతకుపైన	2¾% పి ఏ
2 సేవింగ్సు డిపాజిట్లు	2%	6 ,, ,,	3% పి ఏ
3 రికరింగు డిపాజిట్లు	3%	12 ,, ,,	3½% పి ఏ
4 ఫిక్సెడ్ డిపాజిట్లు		24 ,, ,,	3¾% పి ఏ
		36 ,, ,,	4% పి ఏ

(6 నెలలకు పైబడిన డిపాజిట్లకు వడ్డీ ఆరు నెలల కొకపర్యాయము ఇవ్వబడును)

వివరములు సెక్రటరీ, ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకు లిమిటెడ్, తెనాలికిగాని, లేదా బ్రాంచి మేనేజరు-(1) బ్రాడీపేట, గుంటూరుకు గాని, (2) ఒంగోలుకు గాని వ్రాసి తెలుసుకొన వచ్చును

ది కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్.

నం 59, చిత్తూరు

స్థాపితము: 1907 — 47 సం॥ల పైగా సర్వీస్

ఆంధ్రదేశంలో గొప్పది.

వ్యాపార మూలధనం రు 22 లక్షలపైగా
లెక్కలు గవర్నమెంటుచే ఆడిట్ చేయబడును

ఫిక్సెడ్ డిపాజిట్లు తీసుకొనబడి వడ్డీ సాలుకు 4½% వరకు అర్ధ సం.ర వారీగాని అంతకు తక్కువకాలమునకుగాని చెల్లింపబడుచుండును

కరెంట్ — సేవింగ్సు — రికరింగ్ మొదలైన డిపాజిట్లు తీసుకొనబడును
సభ్యులకు, డిపాజిటర్లకు, ఋణములు నగదు క్రెడిట్లు ఇవ్వబడును

అధ్యక్షులు
శ్రీ రావుబహదూర్ జి గురువప్ప నాయుడు, లాండ్ లార్డు, చిత్తూరు

డైరెక్టర్లు, శ్రీ సి ఆర్ పార్థసారథి అయ్యంగార్, బి ఏ బి ఎల్ అడ్వకేట్ చిత్తూరు
శ్రీ వి వెంకటసుబ్బయ్య బి ఏ, బి ఎల్. అడ్వకేటు, చిత్తూరు
శ్రీ సి కే రెడ్డి, మర్చంటు కట్టమంచి, చిత్తూరు
శ్రీ కే రాజు మొదలియార్, మర్చంటు సంతపేట చిత్తూరు
శ్రీ జి సత్యనారాయణమూర్తి మర్చంట్, చిత్తూరు
శ్రీ వి ఎతిరాజులునాయుడు, బి కాం, మర్చంటు, చిత్తూరు

కార్యదర్శి, శ్రీ వి కాశీ విశ్వనాథం

ఆంధ్ర కో-ఆపరేటివ్ సెంట్రల్ లాండ్ మార్టిగేజి బ్యాంక్ లిమిటెడ్

Tel { Grams: ANMORBAIK
Phone. 2624

పోస్టు బాగ్ నం 5051
110/111, అర్మీనియన్ వీధి, మద్రాసు-1

డైరెక్టర్ల బోర్డు: శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం, బి ఏ., బి. ఎల్., ఎం. ఎల్ సి., ప్రెసిడెంట్, వి. కోదండరామరెడ్డి. వైస్-ప్రెసిడెంట్, వి. భగరాజు, ట్రెజరర్; పి. బ్రహ్మయ్య, చార్టర్డు అకౌంటెంట్; ఎస్. సత్యనారాయణ, పి సత్యనారాయణరావు, కే సుబ్రహ్మణ్యం నాయుడు, ఎం ఏ, రిజిస్ట్రార్, కో-ఆపరేటివ్ సొసైటీస్, ఆంధ్ర స్టేట్.

బ్యాంకు: వాయిదాలమీద వ్యవసాయక ఋణాలు ఇవ్వడానికి, ప్రైమరీ లాండ్ మార్టిగేజి బ్యాంకులచేత ట్రాన్సుఫరు చేయబడిన మొదటి తనఖాల సెక్యూరిటీమీదను, దాని ఆస్తులమీదను, డిబెంచర్లు జారీచేయడానికి పనిచేస్తున్న అపెక్సు కో-ఆపరేటివ్ బ్యాంకు

ఈ డిబెంచర్లు అసలుకు వడ్డీకి గవర్నమెంటువారిచే గ్యారంటీ యివ్వబడును. అవి ట్రస్టు సెక్యూరిటీలు 1938 భీమాచట్టం, 1949 బ్యాంకింగ్ కంపెనీల చట్టంక్రింద అప్రూవ్డ్ సెక్యూరిటీలుగూడ. డిబెంచర్లు మెచ్యూరిటీ అయినతరువాత తీర్చేనిమిత్తం ఒక రిడెంప్షన్ ఫండ్ (సింకింగ్ ఫండ్) ఏర్పాటు చేయబడింది.

31-5-1954 నాటికి బ్యాంక్ ఆర్థికస్థితి

	రు
1 చెల్లించిన మూలధనం	12,47,800
2 స్టాచ్యుటరీ ఇతర రిజర్వులు	15,95,248
3. చలామణిలో వున్న డిబెంచర్లు	3,26,86,600
4 ఇతర చిల్లర బాధ్యతలు	28,84,153
	రు 3,82,13,801

ఆస్తులు	రు
1 ప్రైమరీ బ్యాంకులకు ఋణములు	2,72,61,339
2 సెంట్రల్, స్టేట్ ఋణములలో పెట్టుబడిపెట్టిన సింకింగ్ ఫండ్	71,12,512
3 రిజర్వులు, జనరల్ పెట్టుబడుల ఖాతాలో సెంట్రల్, స్టేట్ గవర్నమెంటు సెక్యూరిటీలలో పెట్టుబడులు	29 05,001
4 ఇతర చిల్లర ఆస్తులు	9 34 949
	రు 3,82,13,801

ఎం. దత్తాత్రేయులు, బి ఏ, సి ఏ ఐ ఐ బి,
సెక్రటరి

చీకాకోల్, సోంపేట, పాతపట్నం, పాలకొండ, చీపురుపల్లి, విజయనగరం, విశాఖపట్టణం, చోడవరం, ఎలమంచిలి, నరసపట్నం, ఆలమూరు, అమలాపురం, కాకినాడ, పిఠాపురం, రాజమండ్రి, రామచంద్రపురం, రాజోలు, భీమవరం, ఏలూరు, కొవ్వూరు, నరసాపూర్, పెనుగొండ, కొత్త తాడేపల్లిగూడెం, బెజవాడ, దివి, గన్నవరం, గుడ్లవల్లేరు, వడ్లమన్నాడు, కైకలూరు, వుయ్యూరు, నందిగామ, దుగ్గిరాల, బాపట్ల, గుంటూరు, ఒంగోలు, పొన్నూరు, రేపల్లె, నరసారావుపేట, గూడూరు, కావలి, నాయుడుపేట, నెల్లూరు, ఆత్మకూరు, చంద్రగిరి, చిత్తూరు, మదనపల్లి, కడప, ప్రొద్దుటూరు, రాజంపేట, కర్నూలు, నంద్యాల, ఆదోని, ధర్మవరం, హిందూపూర్, తాడిపత్రి, మార్కాపురం.

గ్రహస్థితి: సూర్యుడు 14 వ తేదీరాత్రి 1 గంట వరకు వృషభంలో, అటు పిమ్మట మిథునంలో, మిథునంతో బుధ, గురు, కేతువులు; కర్కాటకంలో శుక్రుడు, తులలో శని ధనస్సులో కుజ, రాహువులు-చంద్రుడు తులా వృశ్చిక, ధనుర్మకరాలలో.

బంగారం ధర 15, 16 తేదీలలో తగ్గి 17, 18 తేదీలలో పెరిగే అవకాశా లున్నవి వేడుకనగవచ్చు, నూనెధరలు 16 వ తేదీ తరువాత కొద్దిగా పెరుగుతుంది.

తారాబలం-చంద్రబలం

1954 జూన్ 13 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 19 వ తేదీ శనివారంవరకు

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా]

గతవారంకన్నా ఉత్సాహవంతంగా వుంటుంది ఇంతవరకు మిమ్ములను ఆవరించి వున్న మందకొడితనం వదలిపోయి, చురుకుదనం ఏర్పడుతుంది. ఇంతవరకు మొండిగా, ఏమీ తేలకుండా వుంటున్న స్థిరాస్తి సంబంధమైన వ్యవహారాలు ఈ వారం ఒక పరిష్కారానికి వస్తవి ఈ సంబంధంలో లాభకరంగా వుంటుంది పెద్ద మొత్తం డబ్బు పెట్టుబడి పెట్టి వృత్తి వ్యాపారాలు సాగిస్తారు ఈ విషయంలో స్వజనంలోని వారొకరు మొదట కొంత వ్యతిరేకంగావున్నా, చివరకు మీదారికే వస్తారు శుభకార్య ప్రయత్నాలు అనుకూలమవుతవి, అయితే, ఈ సహాయంలో డబ్బు ఖర్చు అమితం. యంత్రశాలలు స్థాపించడానికి యిది మంచికాలం 16, 17, 18 తేదీలలో అనారోగ్యం, డబ్బు యిబ్బందులు

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా రోహిణి, మృగశిర 1, 2, పా]

వృత్తి, వ్యాపారాలలో చిన్న చిక్కులు తలయెత్తినా, వీటియినంత శీఘ్రంగానే ఆ చిక్కులు తొలగిపోయి లోగడ వున్న దానికన్నా కొంత వృద్ధి వస్తుంది వ్యవహార విషయాలలో ఈ



వారం ఎంతో జయప్రదంగా వుంటుంది డబ్బు ఇబ్బందులు తగ్గుతవి. స్థిరాస్తి. వస్తు వాహనాలు సంపాదించగలుగుతారు ఈ రాశి శిల్పకళాకారులకు, ఉపాధ్యాయులకు మంచి మార్పులు వస్తవి. దూరప్రయాణాలు నెరవేరి, కార్యానుకూలత కలుగుతుంది వారం చివర రోజులలో అనారోగ్యం చేసే సూచన వున్నవి కొంచెం జాగ్రత్త కలిగి వుండండి 16, 17, 18 తేదీలలో గాయాలు, ఉష్ణ పీడ, త్రిప్పట

మిథునం: [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా]

కుటుంబ విషయాలలో అశాంతి ఎక్కువ ఖర్చులు ఎక్కువ కావడంవల్లను, వాటిని సర్దుబాటు చేయడానికి అవసరమైన డబ్బు చేతికి రాకపోవడంవల్లను, అందరూ అసంతృప్తి కనబరుస్తారు ఈ కారణం వల్లనే పిల్లల శుభ కార్య, విద్యావృద్ధి ప్రయత్నాలకు కూడా యిబ్బంది ఏర్పడుతోంది. వారం రెండవ భాగంలో ఒక మిత్రుని సహాయంతో ఈ చిక్కులు కొంత వరకు తగ్గుతవి వృత్తి, వ్యాపారాలలో తృప్తికరమైన మార్పులు కనబడుతవి కోర్టు వ్యవహారాలలో కూడా కొంచెం అనుకూలతకు దారి ఏర్పడుతుంది. ప్రయాణ సందర్భాలలో దొంగల భయం కలిగే అవకాశా లున్నవి కాబట్టి జాగ్రత్తగా వుండండి 13, 14, 15 తేదీలలో కలహాలు, డబ్బుచిక్కులు, తొందర పాటు పనులు.

కర్కాటకం: [పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష]

ఈ వారం వృత్తి, డబ్బు-ఈ రెండు విషయాలలో చాలా యోగదాయకంగా వుంటుంది



అప్రయత్నంగా కొందరు హోదా, ధనం గల పెద్ద మనుష్యుల సహాయం లభిస్తుంది ఈ సంబంధంలోనే సుఖవంతమైన దూరప్రయాణాలు చేస్తారు స్థిరాస్తి క్రయ, విక్రయ కార్యకలాపాలు వివాహం మార్పులు మొదలయినవి నిరాటంకంగా నెరవేరుతవి. పిల్లల ఆరోగ్యం, క్షేమం, విద్యావృద్ధి విషయమై ఈ వారమంతా చాలా జాగ్రత్తగలిగి చూచుకోవాలి కోర్టు వ్యవహారాలలో ఈ వారం అంతగా అనుకూలతగా వుండదు త్రిప్పట, డబ్బు ఖర్చులు ఎక్కువ 17, 18, 19 తేదీలలో విషప్రాణులవల్లభయం, కలహాలు.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా]

వృత్తిలో ఈ వారం ప్రారంభంలో కొన్ని చిక్కులు ఏర్పడుతవి కాని, వారం రెండవ భాగంలో



చిక్కులన్నీ తొలగిపోతవి. డబ్బు రాబడి విషయంలో దూరప్రదేశాలనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి పెద్ద హోదాలలో వున్న కొందరి తోడ్పాటుతో స్థిరాస్తి, వాహనాలు కొంటారు బుద్ధిబలంవల్ల వ్యవహారాలలో విజయం సాధిస్తారు జూదంవలె కనబడే సాహస కార్యాలలో దిగరాదు ఏమీ ఉపయోగం వుండదు కుటుంబ పురోభివృద్ధి ప్రయత్నాలు, పిల్లల శుభకార్యపు ఆలోచనలు అనుకూల నిర్ణయానికి వస్తవి ఈ వారమంతా పెద్దపెద్ద ఆలోచనలతో మనశ్శాంతి తక్కువ వారం రెండవ భాగంలో మీ ఆరోగ్యంగురించి జాగ్రత్తగా వుండండి 13, 14, 15 తేదీలలో వృత్తిలో అనుకూల సూచనలు, శుభ కార్యాలతో కాలక్షేపం.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా హస్తచిత్త, 1, 2 పా.]

లోగడ ఏర్పడిన వ్యవహారపు చిక్కులు డబ్బు చిక్కులు ఈ వారం తొలగిపోతవి.



జీవితంలో సంతోష, సౌఖ్యాలు లభిస్తవి ఇతరులవద్ద నుంచి స్థిరాస్తి మొదలైన విలువ గల భాగ్యం లభించే అవకాశా లున్నవి. దూరదేశ ప్రయాణాలు సాగుతవి, ఈ వారం డబ్బుఖర్చు ఎక్కువ. వారం ఆరంభంలో పిల్లల క్షేమారోగ్యాల విషయంలో కొద్ది చిక్కు ఏర్పడి తొలగిపోతుంది మాట నేర్పరితనంవల్ల విజయం, ధనం లభిస్తవి. మీరు అగ్ని ఆయుధాలవంటి తీక్ష్ణ వస్తువుల జోలికి పోరాదు. కుటుంబంలో సంతోషకార్యాలు నెరవేరుతవి. 17, 18 తేదీలలో అనారోగ్యం; పెద్ద ఖర్చులు; కలహాలు;

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

గతవారం కన్నా ఈ వారం డబ్బు విషయంలో కొంత ప్రోత్సాహదాయకంగా



వుంటుంది లోగడ కొన్ని వాతాలలో మీరు వృత్తి, వ్యాపారాల విషయంలో చేసిన ప్రయత్నాలు ఈ వారంలో అనుకూలమైన ఫలితాన్ని యిస్తవి స్థిరాస్తి లావాదేవీలలో ఈ వారం కొన్ని చిక్కులు తలయెత్తుతవి ఈ సంబంధంలో మీరు కొద్ది సహనస్వభావం చూపించినట్లయితే, చిక్కులు లేవదీసినవారే, తిరిగి ఆ చిక్కులను పరిష్కారం చేస్తారు అధికారులవల్ల అనుకూలత ఏర్పడడంవల్ల వ్యవహారాలలో విజయం లభిస్తుంది సంఘంలో గౌరవం పెరుగుతుంది. 18, 19 తేదీలలో వృత్తిలో గౌరవ, ధనవృద్ధి, ప్రయాణాలు

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ]

గ్రహబలం ఇదివరకున్న దానికన్నా కొంత బాగానే వుంది ఇందువల్ల వృత్తి, వుద్యోగ విషయాలలో



ఇదివరకు వున్న యిబ్బందులు తొలగిపోయి, సరి అయిన దారి ఏర్పడే అవకాశాలు కలుగుతవి ఇంకా కొంతకాలం దాకా కొంత అసౌఖ్యాన్ని భరించడం తప్పదు. కొందరితో విరోధాలు వస్తూనే వుంటవి అయినా, విజయం, లాభం కనబడుతూ వుండడంవల్ల మనస్సులో అంత బాధగా కనబడదు కుటుంబంలో పిల్లల శుభ కార్యాలు నెరవేరే దారి ఏర్పడుతుంది కోర్టు వ్యవహారాలలో అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. జీవితం పురోభివృద్ధికిఆరంభం జరుగుతుంది 13, 14 తేదీలలో కుటుంబంలో అశాంతి, నౌకరుల వంటి వారి వల్ల అసౌఖ్యం ధనహాని

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1వ పా]

దేహ సౌఖ్యం తక్కువ ఇతరులకోసం శ్రమ, ఖర్చులు భరించడం జరుగుతుంది. ఈ



వారం ప్రయాణాలు కూడా ఎక్కువే బంధువులు మీకు అవసర సమయాలలో తగినట్లు సాయం చేయరు. మీ వద్దనుంచి సహాయం ఎదురు చూస్తారు ఈ సంబంధంలో విరోధాలు కూడా రాగల అవకాశా లున్నవి వృత్తి, వుద్యోగాలలో శ్రమ ఎక్కువ గౌరవ హోదాలలో పెరుగుదల వస్తుంది కాని, డబ్బు రాబడిలో చెప్పదగిన అభివృద్ధి వుండదు పిల్లల ఆరోగ్య, క్షేమాల విషయమై ఎక్కువ శ్రద్ధ, జాగ్రత్త అవసరం కోర్టు వ్యవహారాలలో అనుకూలంగా వుంటుంది 14 15, 16 తేదీలలో డబ్బుఖర్చు త్రిప్పట, మోసపోవుట.

మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం [శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా]

ఈ వారం పరిస్థితులు అశాంతికరంగా కనబడుతవి, ముఖ్యంగా డబ్బు యిబ్బంది లోగడకన్నా ఎక్కువ అవుతుంది ఇతరుల



వద్దనుంచి రావలసిన డబ్బు చేతికి రాదు సహాయంచేస్తామన్న వారు చేయలేరు స్థిరాస్తి మొదలయిన వాటి నిమిత్తమై కోర్టు వ్యవహారాలు వచ్చిపడే అవకాశా లున్నవి బంధువర్గంవల్ల శ్రమ ఖర్చులు ఎక్కువ విలువగల వస్తువాహనాలు చేతి నుంచి తొలగిపోగల సూచనలున్నవి ఈ వారమంతా లక్ష్మీసహస్రనామం పారాయణ చేసుకోవడం మంచిది ఇందువల్ల ఇబ్బందులు తగ్గుతవి కుటుంబంలో అశాంతికూడా తగ్గుతుంది 13, 14, 15 తేదీలలో శుభవార్తలు, పుణ్యకార్యాలు, ఆకస్మాత్తుగా అనారోగ్యం.

కుంభం: [ధనిష్ఠ 1, 2 పా శతభిషం పూర్వాభాద్ర 3 వ పా]

మీ ఆలోచనలకూ ఆలోచనలతో రూపొందిన పనులకూ ఏమి సంబంధం కనబడదు



స్థిమితంగా నడుస్తూ వున్న జీవితాన్ని, తిరిగి చిక్కులలోకి తోస్తున్నామా అనే అనుమానం అనుభవంలో మీకే వస్తుంది డబ్బుబాధ్యతలుపెరుగుతవి తొందరపడి ముందాలోచన లేకుండా, పెద్ద వ్యవహారాలలో దిగవద్దు వృత్తి, వుద్యోగాలలో సాహస చర్యలకు దిగడానికి, యిది సమయం కాదు. కనబడిన ఆశలన్నీ ఫలించడం కష్టం కుటుంబంలోని ఆప్తుల ఆరోగ్యం విషయమై ఈవారం ఎక్కువ జాగ్రత్తగా వుండండి కోర్టు వ్యవహారాలలో గెలుపు కలుగుతుంది. 18, 19 తేదీలలో బంధువులతో చికాకులు, దండగ ఖర్చులు

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

గత వారంకన్నా ఈ వారం కొంతవరకు తృప్తికరంగా వుంటుంది కుటుంబంలోని



అశాంతి తగ్గుతుంది స్థిరాస్తి సంబంధమై ఏర్పడిన చిక్కులు యిక పరిష్కారానికి వస్తవి ఇళ్లుకట్టటం, తోటలు వేయడం మొదలయిన పనులకోసం డబ్బు ఖర్చు చేస్తారు వృత్తి, వుద్యోగాలలో హోదా, పలుకుబడి లభిస్తవి అప్పుడప్పుడు కొద్ది అనారోగ్యాలుచేస్తూ దేహ సౌఖ్యం భంగం అవుతూ వుంటుంది. ఏ సందర్భంలోను డబ్బు యిబ్బంది రాకుండా గడిచిపోతుంది పిల్లల శుభ, సంతోష కార్యాలకోసం, పుణ్యయాత్రలకోసం శ్రమ, ఖర్చులు భరిస్తారు వ్యవహారాలలో జయం లభిస్తుంది 13, 14 లలో ప్రయాణాలు, పెద్ద ఖర్చులు, 16, 17 లలో శుభవార్తలు, వ్యవహార జయం

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి
147 మింట్ స్ట్రీట్, మద్రాస్ 1

వ్యాసపీఠం

శతపత్ర సుందరి ★ ★

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారి గేయాలు వినని గానప్రియు లుండరు. మంద్ర స్థాయిలో ఆయన పాడే జానపద గేయాలు ఒకసారి విన్నశ్రోతలిక ఆకాశీని, పట్టును, పక్కినీ మరువరు ఆయన దాదాపు 17 సంవత్సరాలుగా వ్రాసి పాడుతూ వస్తున్న వివిధ గేయాలలో 280 గేయాలు సంపుటీకరించి 'శతపత్ర సుందరి'' అనే రూపంలో శ్రోతలకు, పఠితలకు శ్రీ వావిళ్ళ కంపెనీవారు ఇటీవల అందజేశారు

ఇంతకూ ఆల్ ఇండియా రేడియో సంగీత కార్యక్రమాలతో పరిచయం వున్నవారందరికీ శ్రీ రజనీకాంతరావుగారి గొంతుక పసందు బాగా పరిచితమైనట్టిదే, ఆయన గేయాలు రుచి తెలిసినట్టిదే ఇప్పుడు ఎవరూ, ఎవరికీ కొత్తగా చెప్పవలసిందేమీ లేదు

ఆపాత మధురమైన సంగీతాన్ని ఆలంబనగా తీసుకొని, శ్రోతృ జనహృదయాలను చూరగొన్న రజనీ కాంతరావుగారు నిజంగా ప్రశంసనీయులు.

ఈ సంపుటిలో వసంత, గ్రీష్మ, వర్ష, శరత్, హేమంత, శిశిర, నవవసంత పత్రావళిగా ఈ శతపత్ర సుందరి శతాధిక పత్ర సుందరంగా తీర్చికూర్చబడింది.

దేశభక్తి ప్రబోధానికి, దేశమాతృ సంస్తవానికి, దేశనాయక ప్రశస్తికి సంబంధించిన గేయాలు ఇందులో చాలవున్నప్పటికీ, ప్రణయ గేయాలు అధిక సంఖ్యలో వున్నాయి ఈ గేయాలలో 20 మాత్రం ఇతర భాషా కవుల రచనలకు భావాను వాదాలు, తక్కినవన్నీ స్వతంత్రాలు

ఇవి సంగీత ప్రాధాన్యంగల గేయాలు కావడంవల్ల వీటిని పాడుకోవలసే వుంటుంది అందుకు వీలుగా ప్రతిగేయానికి రాగతాళ సూచన చేసివుంటే బాగుండివుండేది. మలి ముద్రణలోనైనా ఈ లోపం తీర్చబడవలసి వుంది

జగమెరిగిన జంటకవులైన శ్రీ వెంకట పార్వతీశ్వర కవులకు ఈ గేయ సంపుటి అంకితం శ్రీ రజనీ కాంతరావుగారికి వారిలో మొదటివారు నాన్న, రెండవవారు మామయ్య "నాన్నా! మామయ్యా!" అన్న గేయంలో తొణికిసలాడుతున్న రంజిత రజనీ కాంతరావుగారి హృదయం ఎంత మధురమో స్పష్టపరుస్తున్నది

శ్రీయుతులు విశ్వాత్ముల నరసింహమూర్తి దళక రామలింగేశ్వరరావుగార్లు వ్రాసిన త్రివర్ణ ముఖచిత్రంతో శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారి ఆశీస్సుతో, అందమైన ముద్రణతో ఈ సంపుటి ముద్దులు మూటగట్టుతున్నది

1952-53 సంవత్సరానికి తెలుగుభాషా సమితివారి బహుమానం పొందిన గ్రంథం ఇది

నిత్యం అందరూ వింటున్నదే ఈ చిన్న గేయం

"చల్లగాలిలో యమునాతటిపై
శ్యామ సుందరుని మురళి;
ఉల్లము కొల్లగొనే మధుగీతులు
మెల్ల మెల్ల చెవి సోకునవే;
తూలిరాలు వటపత్రమ్ముల వలు
కలి తెలివడు నడుగులవే;
పూలతీవ పొదరిండ్లు మాటుగా
పొంచిచూచు శిఖి పింఛమదే;
తరుపు తరుపుకడ దాగి దాగి న
న్నరయు కన్నుగవ ఘరుపులవే;
మురిసి మురిసినా వెనుక దరిసి కను
మూయ చివురు కెంగేల లివే;

ప్రాప్తిస్థానం: ప్రకాశకులు — వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, 490 తిరువత్తియూర్ హైరోడ్డు, చాకలపేట, మద్రాసు-21 క్రౌను సైజు 381 పేజీలు, మూల్యం మూడు రూపాయలు

—భీమన్న.

పూప పిండెలు

(పిల్లల గేయాలు)

రచన:-లవణం. పిల్లల వినోదానికి, విజ్ఞానానికి దోహదమిచ్చే చక్కని పాటలున్నవి మొత్తంలోనూ పూప పిండెలు, బాలలరాజ్యం అన్నపాటలు చాలా బాగున్నవి. కొన్ని పాటలలోని భాషా, భావచిత్రణం పిల్లలకు అందుబాటులో వున్నవని అనుకోడానికి అవకాశం యివ్వడంలేదు ఖరీదు 0-4-0. ప్రతులకు నాస్తిక ప్రచురణాలయం, పటమట, కృష్ణాజిల్లా అని వ్రాయండి

రోగ నిర్ణయము

గ్రంథకర్త -వైద్యవిద్వాన్ శ్రీ దూబగుంట సుబ్రహ్మణ్యంగారు.

ఈ గ్రంథంలో మల ధాతువులు, నాడి, మూత్రం మొదలయిన వాటిని పరీక్షించి రోగ నిర్ణయం చేసే పద్ధతిని వివరించారు గ్రంథకర్తగారు క్రౌన్ సైజులో 60 పేజీ లున్నవి. వెల రు. 1-8-0 ప్రాప్తిస్థానం. ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2

ఇంజక్షను విధానము

గ్రంథకర్త -వైద్యవిద్వాన్ శ్రీ దూబగుంట సుబ్రహ్మణ్యంగారు.

ఆయుర్వేద ఔషధాల సంబంధమైన ఇంజక్షనులను, మందులను గురించిన భోగట్టా విపులంగావున్న గ్రంథం. క్రౌను సైజులో 80 పేజీలున్నవి వెల 1-0-0 ప్రాప్తిస్థానం ఇండియన్ మెడిసన్ హౌస్ విజయవాడ-2.

మాధవలీలా విహారి

రచయిత. విద్వాన్ వేమూరి వేంకట సుబ్రహ్మణ్యంగారు (బి ఎ., ఎల్ టి), మళ్లగ్రామం. తిరుత్తణి పుటలు 22, వెల 0-4-0 ప్రాప్తిస్థానం: గ్రంథకర్త 'మాధవ' అనే మకుటంతో భక్తిరస ప్రధానమైన మధుర పద్యాలు 108 దీనిలో వున్నాయి శతకాల శైలిని తలపించే చక్కని శయ్యలో పద్యాలు నడిచాయి.

సహకార సంస్థలద్వారా సాంఘిక సంక్షేమ సాధన

(5 వ పేజీతరువాయి)

రూపాయలు కేటాయింప బడినవి ఈ నూరు కోట్ల రూపాయలు రిజర్వు బ్యాంకువారు వివిధ రాష్ట్రములలోని రాష్ట్రీయ సహకార బ్యాంకుల సహకార సంఘములకు అప్పులిచ్చెదరు ఈ ఆర్థిక సహాయము రైతులు పొందుటకు గ్రామ సహకార సంఘాలు, కేంద్ర సహకార బ్యాంకులు, రాష్ట్రీయ బ్యాంకులు చక్కగా పనిచేసిన యీ ధన ప్రవాహము రైతుల వ్యవసాయ అక్కరులకు చేరును ఈ నూరుకోట్ల రూపాయలు రైతులకు స్వల్పవాయిదా అప్పుల మూలముగా నీయబడును. రైతులకు విత్తనములు, ఎరువులు కొనుటకు, మందమషాకత్తులకు, ఎన్నులు చెల్లింయుటకు, తదితర చిన్న పెట్టుబడులకు యీ స్వల్ప వాయిదా అప్పులు మంజూరు చేయబడును.

ఈ స్వల్ప వాయిదా అప్పులే కాకుండగ మధ్య వాయిదా అప్పులకుకూడ—అనగా రైతులు బండ్లు చేయించుకొనుటకు, యెద్దు కొనుక్కొనుటకు, నూతులు త్రవ్వించుకొనుటకు, పాటిమన్ను వగైరాకొని భూమి మరమ్మత్తు చేసుకొనుటకు మూడు సంవత్సరముల వాయిదాపై మధ్య వాయిదా అప్పులిచ్చుటకు 5 కోట్ల రూపాయలు పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడినవి

రైతులు నీటివసర్లు యేర్పాటు చేసుకొనుటకు, పాతఋణములు తీర్చుకొనుటకు, భూములకు గట్లువేసుకొని దీర్ఘకాలపు మరమ్మత్తులు చేసుకొనుటకు, రైతునకు దీర్ఘకాలపు అప్పులిచ్చుటకు మరి 5 కోట్ల రూపాయలు పంచవర్ష ప్రణాళికలో కేటాయింపబడినవి స్వల్ప వాయిదా అప్పులు, మధ్య వాయిదా అప్పులు రైతులకు అందుబాటులో నుండుటకు సకలార్థ సహకార సంఘములు బాగుగ తోడ్పడవచ్చును 10, 15, 20 సంవత్సరాల దీర్ఘ వాయిదా అప్పులు భూమి తనఖా బ్యాంకుల ద్వారా రైతులకు సరఫరా చేయబడును పై విధముగా రైతులకు సకాలములో అప్పులిచ్చిన రైతు తడివిట్లు ఎడకుండగ రైతు వ్యవసాయ పురోభివృద్ధికి యితోధికముగ కృషి సలుపగలడు మంచి యెరువువేసి పంట అభివృద్ధిచేయగలడు ట్రాక్టర్లు కొని బంజరు భూములు సాగుచేయగలడు ఫిల్టరు పాయింట్లు పెట్టి, భూగర్భ జలమును పైకి తీసి కొత్త నీటి సౌకర్యముతో అధికపంట పండించగలడు ఈ సహకారసంఘముల తోడ్పాటు వలన చిన్నచిన్న భూఖండములను యేకము చేసుకొనవచ్చును ఏటేట అధిక పంట పండించుటవలన నిస్సారమైన భూములను యీ సహకార సంస్థ లిచ్చు ధన సహాయముతో మరమ్మత్తు చేసుకొనవచ్చును. పంటలకు పట్టు తెగుళ్ళను నివారించుకొనవచ్చును. పశువులకు వచ్చెడి జాడ్యముల నివారించుటకు తగు సదుపాయములను సంఘముద్వారా చేసుకొనవచ్చును నాడాలు రైతులే యేకమై పదిమంది సమిష్టి వ్యవసాయమునకు కమతములు కట్టి అధికాహారోత్పత్తి చేయవచ్చును

ఉద్యోగుల తర్ఫీదు

పై విధముల గ్రామసౌభాగ్యమునకు, రైతు సర్వతోముఖాభివృద్ధికి కృషిసలుపుటకు, గ్రామ సహకారసంఘ వ్యాపారము విస్తరింపజేయుటకు, అర్హులగు నుద్యోగులకు తర్ఫీదు నిచ్చుటకు పంచవర్ష ప్రణాళికలో పదికోట్ల రూపాయలు కేటాయించబడినవి నేడు వివిధ సహకార సంఘములలో పనిచేయు ఉద్యోగులకు ఉద్యోగేతర సహకారులు ఉద్యమంలో చేరిన సామాన్యులకు ఉద్యమతత్వముబోధించి [illegible]వ్యాప్తి కావింపవలసియున్నది

నేడు సహకారసంస్థల నిర్వహణములో చాల లోటుపాట్లున్నవి ఈ సంఘములు సమర్థతతో పనిచేయుటకు విద్యావంతులు ఉద్యమములో చేరవలసియున్నది. ప్రచార ప్రబోధములు కావింపవలసియున్నది. వీరలకు తర్ఫీదు నిచ్చుటకు బోధనాలయములు స్థాపించవలయును. భారతదేశములో ఇట్టి 5 బోధనాలయముల నిర్మాణమునకు 10 లక్షలు కేటాయింపబడినవి

సహకారోద్యమము గ్రామ సీమలలో మాత్రమే వృద్ధిపొందక రైతుల వ్యవసాయ సంపత్తికి మాత్రమే నియమితము కాకుండగ పట్టణములలో కూడ పట్టణ సహకారసంఘములు వృద్ధికావలెనని పంచవర్ష ప్రణాళికలో సూచించిరి పట్టణములో నివసించు జనులలో చాలమంది పారిశ్రామికులుగలరు కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు సహకార పట్టణ బ్యాంకులలోని ఆర్థిక స్తోమతతో వృద్ధిపొందింపవచ్చును పట్టణములలో విద్యుచ్ఛక్తివలన నెన్నియో చేతిపరిశ్రమలను యేర్పాటు చేసి అభివృద్ధిపరచి వీ రుత్పత్తి చేయు సరకులకు తగు మార్కెట్టుల నేర్పాటుచేసి యెన్ని విధములతో తోడ్పడవచ్చును. ఇట్టి వుత్పత్తి సహకార సంఘములను పట్టణములలోను, ఎల్లెలలోను నెలకొల్పి వ్యవసాయ పరికరణలను, గృహోపకరణములు, వస్తువులనుత్పత్తిచేసి వాటిని విక్రయపరచుటకు పారిశ్రామిక సహకార సంఘములు, మార్కెటింగు కో-ఆపరేటివ్ సంఘములు యెన్నియో విధముల వృద్ధిపరచవచ్చును ఇట్టి వివిధ ప్రయోజనముల కొరకు పట్టణములలో పారిశ్రామికుల ఆదాయ పురోభివృద్ధికి సహకార సంఘములు తోడ్పడవచ్చును ఈ పారిశ్రామిక సహకార సంఘముల పురోభివృద్ధికి పంచవర్షప్రణాళికలో 15కోట్లరూపాయలు కేటాయించిరి ఈ ప్రద్యమును సక్రమముగ పారిశ్రామిక సహకార సంఘములు స్థాపించి వినియోగించి కుటీర పరిశ్రమలు అభివృద్ధిపరచవలసి యున్నది

పంచవర్ష ప్రణాళికలో సహకారోద్యమము ఆర్థిక స్తోమతు పురోభివృద్ధికి కలుగ జేయబడియున్నను యింతవరకు నిది గ్రంథస్థమై యున్నదే కాని ఆచరణలోనికి రాలేదు.

పంచవర్ష ప్రణాళికలో గ్రామసీమలలోను, పట్టణములలోను జన సామాన్యము నివసించుటకు యిండ్లు కట్టుటకు సహకార సంఘముల స్థాపించవలసినదిగా సలహానిచ్చిరి ఇండ్ల సహకార సంఘములు స్థాపించి గృహవసతి ప్రజా సామాన్యమునకు కలుగజేయవలసిన అవసరం, ఎంతేని కలదు జనాభా యేటేట పెరిగి పల్లెలు, పట్టణములు జనసమూహముగుచున్నది ఎందరో నిర్భాగ్యజనులు తలదాచుటకు ఇండ్లులేక చెట్లక్రిందను, వంతెల క్రిందను నివసించిదుర్భర దైన్యజీవనము నీడుచున్నారు పెద్ద పట్టణములలో రోడ్ల మీదను బ్రిడ్జీల క్రిందను,చూరుల క్రిందను అసంఖ్యాకములగు కుటుంబములు నివసించుట మన కండ్లార చూచుచున్నాము ఈ జనాభాకు ఆశ్రయం కలుగజేయవలెనన్న వీరికి పని కల్పింపవలెను వృత్తుల నీయవలెను. పల్లెలలో వ్యవసాయ పురోభివృద్ధితోపాటు పట్టణములలో పరిశ్రమలను వృద్ధి పరచి అందరికి తలదాచుకొనుటకు కుటీరములను సహకార సంఘముల ద్వారా నిర్మాణం కావించవలసి యున్నది సహకారోద్యమము రైతులకు పరపతి నిచ్చుటకేగాక కుటీర పరిశ్రమల నభివృద్ధి పరచుటకు ఇండ్లనధిక సంఖ్యాకముగ నిర్మాణం చేసి నిరాశ్రయులకు ఆశ్రయములు కలుగజేయుటకు తోడ్పడవలసి యున్నది.

నేడు దేశములో యెంతమందియో నిర్వ్యాపారులు గలరు పంచవర్ష ప్రణాళిక ప్రకారం వీరికి వృత్తి కల్పించవలయును. ఈ నిర్వ్యాపారులు పట్టణములలోనే కాకుండ పల్లెలలో కూడ కలరు వ్యవసాయము, కుటీర పరిశ్రమలు కొందరికి సహకార సంఘముల ద్వారా పని కల్పించవచ్చును గృహ నిర్మాణము ద్వారా మరికొందరికి పని కల్పింపవచ్చును. సామాజిక పురోభివృద్ధి ప్రణాళికలమలులో పెట్టినప్పుడు యెందరికో పనులు కల్పింపబడగలవు

ఈ ప్రణాళిక అమలుపరచునపుడు యెన్నియో రోడ్లు, కాలువలు, మార్గములు వేయవలెని యుండును బ్రిడ్జీలు కట్టవలసియుండును చెరువులు త్రవ్వవలసియుండును పీ డబ్లు డీ రహదార్లవారు యెందరికో పనులు కల్పింపవలసియుండును ఇదివరకలో ధనాఢ్యులగు కంట్రాక్టరులకు యీ పనులు నిర్వర్తించుటకు నప్పగించ బడుచున్నవి ఇట్లు కాకుండ కూలి జనమునకు లేబర్ కో-ఆపరేటివ్ సంఘములను స్థాపించి ఆ సంఘములకు కంట్రాక్టులు యీయవలసినదిగా పంచవర్ష ప్రణాళికలో సలహా యీయబడినది నేడు లేబరు కోఆపరేటివ్ కాంట్రాక్టు సంఘము లక్కడక్కడ గలవు ఇవి కూడ తగు ప్రభుత్వ సహాయం లేక నీళ్ళు కారుచున్నవి ప్రభుత్వ వివిధ శాఖల వారికి పంచవర్ష ప్రణాళికలో యిట్టివాటికి పనుల నిచ్చి ప్రోత్సహించవలసిందిగా పంచవర్ష ప్రణాళికలో స్పష్టీకరించబడినది ప్రజల ఆర్థిక, నైతిక, సాంఘిక పురోభివృద్ధికి యేయే కార్యకలాపములు తలపెట్టినను సహకార భావమును తత్వమును దృష్టిలో నుంచుకొని ఆయా ప్రభుత్వశాఖలవారు సహకారోద్యమమునకు దోహదమిచ్చి ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుటకు వివిధ సహకారసంఘములను వినియోగించుకొనవలసినదిగా పంచవర్ష ప్రణాళిక ఆదినేతల యుద్దేశం. అయితే వీరియుద్దేశములో భావములు గ్రంథస్తమేకాని అమలులో లేవు ఆచరణలో నివి మృగ్యము లగుచున్నవి ఇందుకు కారణము ప్రభుత్వోద్యోగులలో దృక్పథము మారలేదు వ్యక్తిలాభము, వ్యక్తి సదుపాయము, వ్యక్తికాంక్ష నేడు పరిపాటైపోయినది ఈ లక్ష్యము సంఘ సముదాయ ప్రయోజనము కొరకు మారవలయును సాంఘిక పరివర్తనము కలుగజేయవలయును సామాజికపురోభివృద్ధి నిరంతరము వ్యక్తుల హృదయములో పురికొల్ప బడవలయును ఇది పంచవర్ష ప్రణాళిక నిర్మాతల ఆకాంక్ష అందుకొరకే వ్యక్తిస్వాతంత్ర్యం నశింపజేయకుండగ సామాజిక పురోభివృద్ధి కాంక్షించుచే సహకారోద్యమం తత్వం. ఈ తత్వము సన్నివ్యాపారములలో ప్రవేశపెట్టుటకు పంచవర్షప్రణాళిక అధినేతలు అడుగడుగునకు హెచ్చరించుచున్నారు

నేడు భారతదేశములో వివిధ రాష్ట్రములలో రెండు లక్షల సహకార సంఘములున్నవి. రెండు కోట్లమంది సభ్యులు యీ సంఘములలో చేరియున్నారు వివిధ సహకార సంఘములలో 3 కోట్ల రూపాయల వ్యాపార ధనము చలామణి యగుచున్నది ఈ అర్థబలము, అంగబలము భారతదేశమున సహకార సంఘములు అర్ధశతాబ్దములో సంపాదించగలిగినవి సహకార పరపతి సంఘములు పని చేయుచున్నవి సహకార పరపతేతర వ్యాపార సంఘములు పని చేయుచున్నవి ఉత్పత్తి సహకార సంఘములు పనిచేయుచున్నవి. క్రయ విక్రయ సహకార సంఘములు పనిచేయుచున్నవి వ్యవసాయ సహకార సంఘములు పనిచేయుచున్నవి కుటీర పరిశ్రమల పురోభివృద్ధికి సహకార సంఘములు పనిచేయుచున్నవి నీటిసరఫరా సంఘములు పనిచేయుచున్నవి చిన్న చిన్న భూఖండములను కలుపుకొనుటకు పని చేయుచున్నవి. గ్రామ సకలార్థ సహకార సంఘములు పనిచేయుచున్నవి సహకార పట్టణ బ్యాంకులు పనిచేయుచున్నవి కూలీల సహకార సంఘములు పనిచేయుచున్నవి. ఇండ్ల సహకార సంఘములు పని చేయుచున్నవి పరి పరి విధములైన సహకార సంఘములు వివిధ ప్రయోజనముల కొరకు పనిచేయుచున్నను విటి లక్ష్యము, ఆదర్శము, ఉద్దేశము ఒకటే వ్యక్తి క్షేమము సంఘ సమష్టి క్షేమము లక్ష్యముగనుంచుకొని సభ్యుల ఆర్థిక నైతిక, సాంఘిక, రాజకీయ పురోభివృద్ధికి తోడ్పడి, పోటీ, స్పర్థ లేని సామాజికములను సృష్టించి సేవ, త్యాగశీలతలతో సంఘ పునర్ని

(మిగతా 8 వ పేజీలో)



మీరు కోరినపుడు, ఎక్కడ పడితే అక్కడ పుష్కలంగా నీరు సప్లయి కావాలంటే ఒక మేయర్సు ఆటోమటిక్ పంపు అమర్చుకొనండి అది మేయర్సుదే అనే విషయం రూఢీపరచుకొనండి ఎందువల్లనంటే అమ్మకముల తరువాత మేయర్సు సర్విసు సాటిలేనిదిగా ఉండును.
MYERS AUTOMATIC ELECTRIC PUMPS
వాటర్ సప్లయి స్పెషలిస్ట్స్ లిమిటెడ్,
45, తంబుచెట్టి వీధి, మద్రాసు
EVEREST WSS. 54. 9

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ తైలము
ఆయుర్వేద ఔషధం (రిజిస్టర్డు)

బట్టతల పోగొట్టును. జ్ఞాపక శక్తి హెచ్చించును. కంటి చూపు బాగుపరచును. సుఖ నిద్ర పట్టించును.
నెరసిన వెంట్రుకలు నల్లబడును. వెంట్రుకలు రాలుట ఆపును.
అన్ని ఋతువులలోను స్త్రీ పురుషులందరికిని ఉపయోగించును.
రు. 3-8 పెద్దసీసా. రు 2/- చిన్నసీసా. ఎక్కడ అమ్మబడును. పోస్టేజి మరియు ప్యాకింగు కలుపుకొని పెద్దసీసాకు రు 5-14, చిన్నసీసాకు రు 3-13.
వివిధ యోగాసనములు చూపు పటమును -12-0 మనియార్డరు చేసినవారికి పంపబడును.
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్, బొంబాయి-14, సెంట్రల్ రైల్వే టెలిఫోన్: 62800



3¾" కొల్ల రేడియం డయల్ క్రోమ్ నికెల్ ప్లేట్ కేసు.
వెల రు. 23/
అమ్మకం పన్ను అదనం.
మిగిలిన వివరములకు మీ డీలర్ను అడగండి.
L. BHAGAT & CO.
82-84, ABDUL REHMAN STREET BOMBAY 3.
400, KALBADEVI ROAD, BOMBAY 2.
LB-ST 4 J BROS.

వేడగానున్నప్పటికీ ఆనందము మరియు ఉత్సాహము!

వేడి వాతావరణమువల్ల జీర్ణకోశము మందముగా ఉండవచ్చును. అప్పుడు శరీరములో విషమాలిన్యములు కూడుకొని మీకు భారంగా అలుపుగా, నిరుత్సాహంగా ఉంటుంది. తళతళ మెరయుచు పొంగే ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"ను పుచ్చుకోండి. అది మీకు ఎంతో ఉత్సాహమునిస్తుంది. దాని సౌమ్య విరేచన గుణము మీలోని అపాయకరమగు మాలిన్యములన్నిటిని తొలగించుటలో సహకరించి మిమ్ములను హాయిగా, ఉత్సాహంగా ఉంచును.
ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'
మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును


తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును
"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డు ట్రేడ్ మార్కులు

N. C. Z
స్ప్రే ప్రోసెస
స్కిమ్ మిల్క్ పౌడర్
శ్రేష్ఠతకు, మంచి ప్యాకింగుకు మిక్కిలి ప్రసిద్ధి, ప్రజాదరణ గాంచిన పాలగుండ. అందరు దిగుమతిదారుల ద్వారా ధారాళంగా, సక్రమంగా లభిస్తుంది అతి సరసమైన ధరలకు అమ్మబడుతున్నది
ఉత్పత్తి చేసేవారు:
నేషనలు కో ఆపరేటివ్ జువెల్వర్ కూప్ సెంట్రల్ ఆమ్స్టర్డామ్ (హాలెండ్)
80 ఫ్యాక్టరీలను కంట్రోలు చేస్తూ పాల నుండి తయారయ్యే వస్తువులను సంవత్సరమునకు 88,840 టన్నుల కొవ్వున ఉత్పత్తి చేసే బ్రహ్మాండమైన సహకార సంస్థ.
ఇండియాలో సోల్ ఏజెంట్లు:
టి. టి. కృష్ణమాచారి అండ్ కో.,
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ.

DAYAL INK (REGD)
సర్వజన ప్రియమైన
దయాల్ ఇంక్
ఎల్లప్పుడు ఉపయోగించుడు
DAYALBAGH INK FACTORY
KAKINADA

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది మేహము, నిశ్శక్తి, విస్మృతి, శుక్లనష్టం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును. 20తు॥ డబ్బీ రు. 3-4-0 పోస్టేజి ఆ 15.
పి. వి. పి. అండ్ కో., "ఆయుర్వేదభవనం"
పేరిదేపి :- నెల్లూరుజిల్లా

కుష్ఠు ★ బొల్లి
తగ్గైరా మేహవచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స ; క్యాటలాగు ఉచితం సలహాకు
జి వి రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)
"భావ్నరాశ్రమము" గోపాలపురం
తూర్పు గోదావరి జిల్లా.

కృష్ణా నదీలోయ అభివృద్ధి

వివిధ సమయాలలో సూచించబడిన ప్రణాళికల విపుల సమీక్ష

కృష్ణానదీలోయ వ్యాసావళిలో నాల్గవది

కృష్ణా నదీ లోయ అభివృద్ధికి తగు మార్గాలు సూచిస్తూ రిటైర్డు పి. డబ్లియు డి. ఇంజనీరు శ్రీ జి. గోపాల ఆచార్యగారు వ్రాసిన వ్యాసాలను వరుసగా ఆదివారం సంచికలో ప్రచురిస్తున్నాము. వివిధ సందర్భాలలో కృష్ణానదిపై ప్రాజెక్టుల నిర్మాణానికి జరిగిన విచారణలు, ఆ సంఘాలు ప్రచురించిన నివేదికలలోని వివరాలు గల నాల్గవ వ్యాసాన్ని నేడు ప్రచురిస్తున్నాము. —ఎడిటర్

ఇదివరకే మనవి చేసినట్లు నందికొండ కుడి కాలువ త్రవ్వడానికి ఖోస్లా కమిటీ అత్యుత్తమమైనదారిని సూచించియున్నది. పశ్చిమాన ఒక (హైలెవెల్) మెట్ట (బ్రాంచి) కాలువ వలన ఇతర మెట్ట ప్రాంతాలలో వుండే పంట భూములన్నీ సాగులో రాగలవు. నందికొండ రిజర్వాయర్ సమీపమునవుండే నాగులావరము 101 వ మైలుకు ఎదురుగా గురుజేపల్లి, మార్కాపురం, పొట్లపేడు, మర్రిపాలెం, వగైరా గ్రామాలలో కాలువ నీటి మట్టానికి పైగా వున్న పంట భూములకు, ఆనకట్టవల్ల ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి సాయంతో చౌకగా, ఎలక్ట్రిక్ పంపుల సాయంతో నీటిని అందజేయవచ్చు. కాని ఈ గ్రామాలకు మద్రాసు ఇంజనీర్లు సూచించిన ప్రణాళిక ప్రకారం, విద్యుచ్ఛక్తి సాయంతో కూడా నీటిని అందజెయ్యడానికి వీలులేదు. ఇందుకు కారణం వీరి కాలువ చాలా పల్లములో సూచింపబడ్డమే.

ఖోస్లా కమిటీ ప్రణాళికలో చేర్చబడి, మద్రాసు ఇంజనీర్లచే వదిలి పెట్టబడిన గ్రామాల జాబితా ఇది:—

పశువాముల కారెంపూడి, అగ్నిగుండాల, కాశీపురం, చందవరం, చంద్రలూరు, మంగాపురం, పెద్ద అరికట్ల, కాశీపురం, వెలిగండ్ల, చిర్లదిన్నె, పామూరు, కోటిపల్లి, వరికుంటపాడు, బ్రహ్మేశ్వరం, బొమ్మవరం, చుంచులూరు, మాచెర్ల, జులకల్లు, ఇసుకత్రిపుర

రచన
జి. గోపాల ఆచార్య
ఏ. ఎం ఐ ఇ టి, ఎం. యస్ ఇ.
(రిటైర్డు ఇంజనీరు) పి. పి. డబ్ల్యు.

వరప్పి, దూపాడు, నాయుడుపాలెం, దరిశి, ...పురం, ఎడవల్లి, మాధవరం, బూడిదకల్లిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, రావిపాడు, నాగరజూపాడు, ఇర్లపాడు, ...ం, అడిగొప్పుల, పూడుకెర్ల, గనపా..., రాఘవపురం, కురిచేడు, వాగిమడుగు అరికట్ల, కనిగిరి, హాజీపురం, మొగరావిగుంటపల్లి, వెంపాడు, వింజమూరు, యెరుకొల్లు, చిన్న మాచనూరు, ఇరిపాడు, చిలకత్రమర్రి మొ॥

మద్రాసు ఇంజనీర్ల ప్రణాళికలో ముఖ్య పట్టణాలు మాచెర్ల, ... కోశి, కనిగిరి, పామూరు చేర్చబడలేదు. ఖోస్లా కమిటీవారు ఈ పై గ్రామాలన్నిటినీ, ... చుట్టూవున్న ఇతర గ్రామాలనూ కూడా చేర్చారు.

పులిచింతల ప్రాజెక్టు ప్రాంతం

పులిచింతల ప్రాజెక్టు ఆయకట్టు నంతనీ నందికొండ ప్రణాళికలో ప్రస్తుతం చేర్చి పులిచింతల ఆనకట్టను 3వ దశలో కట్టి, కృష్ణాజిల్లాలో రెండవ పంట విస్తీర్ణాన్ని ఎక్కువ చెయ్యాలని ఖోస్లా కమిటీ శిఫార్సు చేసింది. కాని మద్రాసు ఇంజనీర్లు ఈ ప్రాంతం అంతనూ తమ నందికొండ ప్రణాళికనుంచి మినహాయించి పులిచింతల ప్రాజెక్టుకు వేరే ప్రణాళికను తయారు చేశారు. ఈ సందర్భములో వీరు తయారుచేసిన ప్రణాళిక 1910లో కల్నల్ ఎల్లిస్ తయారు చేసిన ప్రణాళికకు నకలుగానే వుంది. దీని ప్రకారం ఆనకట్టకు 11 60 కోట్లు, కాలువలకు 12 62 కోట్లు, మొత్తము 24 22 కోట్లు రూ॥ ఖర్చు కాగలదనీ, 3 లక్ష 90 వేల 910 ఎకరాలలో పూర్తిగా మాగాణి పండగలదని అంచనా వేయబడింది. అంటే, ఎకరానికి రు. 606 లు ఖర్చు అవుతున్నమాట.

కొండ, గుట్టలూ, సాగుకులాయకులు కాని ప్రాంతాలూ మినహాయిస్తే 7,82,000 ఎకరాలకు ఇదువల్ల ప్రయోజనం వుంటుంది. ఇందుకు సంబంధించిన తాలూకా ఇతర వివరాలు క్రిందట్యాబ్లలో పొందుపరచాము. ఈ ప్రాంతములో ప్రజలంతా పొగాకు, మిర్చి, ప్రత్తి, వగైరా మెట్ట పంటలు పండించడానికే ఎక్కువగా ఇష్టపడగలరనే అనే సాకుతో ఇందులో సగము ఆయకట్టు మాత్రమే మద్రాసు ఇంజనీర్లు చేర్చారు. కాని వీరి వాదన సరియైనది కాదు. కావలసినంత నీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు పుష్కలంగా దొరికే స్థలంలో ఏ రైతు అయినా ధాన్యం పండించాలనో, లేక చెరుకు పండించుకోవాలనో చూస్తాడుగాని, ఎప్పుడూ మెట్టపంటలే వేయాలని చూడడు. ఎందుకంటే మెరకపంటకు ఎంత ధర పలికినా మాగాణి పంటలకు ఎప్పుడూ లాభం హెచ్చుగానే వుంటుంది. అందువలన కల్నల్ ఎల్లిస్ తన నివేదికలో 75% భూమిని ఆయకట్టులో చేర్చారు.

పులిచింతల కాలువక్రింద భూమి అంతా మాగాణి సాగుకు అనుకూలమైంది. ఈ ప్రణాళిక క్రింద మొత్తం భూమిలో నూటికి 70 వంతులు ఆయకట్టులో చేర్చడానికి అవకాశం వుంది. అంటే 5,47 400 ఎకరాలకు ఇది ఉపకరిస్తుంది — అంటే ఎకరానికి ఖర్చు (కాలువలు, అదనంగా సెక్షనులు, పిల్ల కాలువలు త్రవ్వటానికయ్యే వ్యయం 2 కోట్లు రూపాయిలు కలిపినప్పటికి) 480 రు లకు తగ్గుతున్నది.

పులిచింతల ఆయకట్టును, నందికొండ ప్రణాళికలో చేర్చే విషయమై క్రింది విషయాలను మనస్సులో వుంచుకొని మరింత విపులముగా దర్యాప్తుచేసి తగు నిర్ణయం చెయ్యాలి

(1) అనేక కోట్ల రూపాయల అదనపు వ్యయంతో కూడుకొనివున్న ఈ సమష్టి ప్రణాళికను అమలుజరపడానికి ఆంధ్ర ప్రభుత్వానికి గల ఆర్థికస్తోమతు చూచుకోవాలి. ఈ సమష్టి ప్రణాళికకు 95 కోట్లు రూపాయలు ఖర్చవుతుంది. అయితే పులిచింతల ఆయకట్టు మినహాయిస్తే 80 కోట్ల రూపాయలుమాత్రమే ఖర్చవుతుంది. 15 కోట్ల రూపాయల అదనపు వ్యయంతో 5½ లక్షల ఎకరాలు అదనపు ఆయకట్టును నందికొండ ప్రణాళికలో చేర్చవచ్చు. పులిచింతల ప్రాజెక్టును విడిగా కట్టవలెనంటే 24 కోట్ల రూపాయలు అవుతుంది.

(2) పులిచింతల ప్రాజెక్టును విడిగా కట్టిన యెడల నందికొండ ఆనకట్ట దిగువ కృష్ణలో ... నందికొండ రిజర్వాయర్‌లో నుంచి వచ్చే నీటిని ఉపయోగించుకొనడానికి వీలు అవుతుంది. నందికొండ ఆనకట్టకు దిగువ పులిచింతల వరకు కృష్ణలో సంవత్సరమునకు 1,070 కోట్ల ఘన అడుగుల నీరు లభించగలదని అంచనా వేయబడింది. ఈ నీటితో 5 1/2 లక్షల ఎకరాలలో మాగాణి పంటలు పండించవచ్చు.

(3) నందికొండ ఆనకట్టవద్ద విద్యుదుత్పత్తి ప్రణాళికలవల్ల బోలెడంత నీటిని ఎల్లప్పుడూ విడుదల చెయ్యవలసి వుంటుంది. ఈ నీటినంతనీ పులిచింతల ఆయకట్టుకున్ను కృష్ణా డెల్టాలో రెండవపంటకున్ను వినియోగించవచ్చు. పులిచింతల ఆయకట్టు సంతనీ నందికొండ ప్రణాళికలో చేర్చడం వల్ల దాదాపు 8,000 క్యూసెక్కులనీరు నందికొండ కాలువ, ద్వారా పులిచింతల ఆయకట్టుకు అందవలసి వున్నందున, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యటానికి నందికొండ ఆనకట్ట దగ్గర నీరే మిగులక పోవచ్చును. అందుచేత నందికొండ ఆనకట్ట నిర్మాణవ్యయం అంతనీ ఇరిగేషన్ పద్దులోనే ఖర్చు రాయవలసి వుంటుంది. కాగా సమష్టి ప్రణాళిక నిర్వహణంవల్ల ఆర్థికంగా ఏదైనా కలిసి వొస్తుందనుకుంటే ఆ కాస్తా చాలావరకు తగ్గిపోతుంది.

నందికొండ రిజర్వాయరు వివరాలు

తమ వైపు భూములను మాత్రమే సాగులోకి తీసుకురావలెనంటే నందిగొండ ఆనకట్ట ఎత్తు 540 అడుగులుంటే చాలని హైదరాబాదీ ఇంజనీర్లు అభిప్రాయపడ్డారు. అలా కాకుండా కుడివైపు కాలువద్వారా ఆంధ్ర దేశంలో సాగు చెయ్యాలెనంటే రిజర్వాయరు ఇంకా ఎత్తుగా కట్టాలి. ఆందుకోసం ఆనకట్ట ఎత్తు 590 అడుగులు వుండాలెనని ఖోస్లా కమిటీ సిఫార్సు చేసింది.

ఆనకట్టకు ఇరువైపులా భూముల అడుగు మట్టం 490 అడుగుల ఎత్తున వుండాలెనని నిర్ణయించబడింది. ఈ మట్టానికి దిగువన 1,720 కోట్ల ఘన అడుగుల నీరు ఎందుకూ పనికిరాకుండా నిలవ వుండిపోతుంది. ఈ భూముల మట్టానికీ, ఆనకట్ట పై మట్టం 590 అడుగుల మధ్య 2,280 కోట్ల ఘన అడుగుల నీరు మన అవసరాలకు పనికి వొచ్చేటట్లుగా నిలువలో వుంటుంది. ఈ ఆనకట్ట ఎత్తును మరొక 10 అడుగులు పెంచితే 490—600 మట్టాల మధ్య 2 590 కోట్ల ఘన అడుగులు (అనగా 100కి 13 వంతులు) నీరు అదనంగా నిలువ వుంటుంది. 620 దగ్గర 3,290 కోట్ల ఘన అడుగుల నికరం నీరు నిలువ వుంటుంది. 490 మట్టం మీద 100కి 44 వంతులు అదనంగా నిలువ వుంటుంది.

నందికొండ వద్ద కృష్ణా నదిలో 14,960 కోట్ల ఘన అడుగుల నీరు లభిస్తుంది. 620 అడుగుల ఎత్తున కూడా, ఇందులో స్వల్ప మొత్తము మాత్రమే రిజర్వాయరువల్ల వినియోగమవుతుంది. సంవత్సరము మొత్తము మీద నదిలో లభించే నీటివల్ల యీ రిజర్వాయరు 4, 5 సార్లైనా నిండవలసి వుంటుంది. ఆనకట్ట ఎత్తును పెంచి రిజర్వాయరు స్తోమతును పెంచ్చెయ్యటంవల్ల వ్యవసాయ ప్రయోజనాలకూ, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికీ ఈ ప్రాజెక్టు ఉపయోగం చాలా పెరుగుతుంది. ఇందువల్ల అయ్యే అదనపు వ్యయంమాత్రము చాలా తక్కువ.

అందుచేత ఆనకట్ట ప్రణాళికను తయారు చేసేవారు ఈ సంగతి మనస్సులో పెట్టుకొని 590 అడుగులకంటే ఎక్కువ ఎత్తుగా వుండేటట్టుగానే ఆనకట్ట నిర్మాణానికి పూనుకోవలసి వున్నది.

590 అడుగుల ఆనకట్ట కట్టితే 110 చ మైళ్ళ నేల మునుగుతుంది. 600 అడుగుల ఎత్తున కట్టితే 117 చ మైళ్ళ నేల మునుగుతుంది. ఈ మునిగిపోయేదంతా అడవులూ కొండలూను. పైగా హైదరాబాద్ రాష్ట్రంలో, 30,000 ఎకరాలూ, ఆంధ్రరాష్ట్రంలో 1,600 ఎకరాలూ ఈ ప్రాజెక్టుక్రింద మునిగిపోతవి. ఈ రిజర్వాయరు ప్రాంతములో హైదరాబాద్ గ్రామాలు 18, ఆంధ్రలో 2 గ్రామాలూ మునిగిపోతవి. ఆనకట్ట ఎత్తును 620 అడుగులకు పెంచినా, ఇదే పరిస్థితి. నిరుపయోగముగా నిలవవుండే నీటిమట్టం 1,720 కోట్ల ఘన అడుగులే గనుక 2, 3 శతాబ్దాల వరకూ నదిలో పొండ్రును నిలువ చెయ్యడానికి అవకాశముంది.

మెట్టప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సాయంతో నీటి సరఫరా

ఈ ప్రాజెక్టుక్రింద విద్యుచ్ఛక్తి యంత్రాలతో నీటిని తోడించి మెట్టప్రాంతాలలో సాగుకు దోహదం చెయ్యడానికి అవకాశం కలదు. ఎడమ కాలువ (హైదరాబాదు) 58 వ మైలు దగ్గిర ఇట్టి యేర్పాట్లు చెయ్యడంద్వారా 70 వేల ఎకరాల మెరక భూమికి నీరు సరఫరా చెయ్యవచ్చు. ఇక్కడ నీటిని 75 అడుగులు పైకి పంపుచేయవలసి వుంటుంది. ఇదే గాకుండా రిజర్వాయరునుంచే సరాసరిగా నీరు 100 అడుగుల పైకి తోడించి పంపి, 30,000 ఎకరాలలో సాగుచెయ్యడానికి నీటి వనరును కల్పించాలి. ఈ విధంగా లక్ష ఎకరాల భూమిని తోడునిరుతో (పంపింగ్ స్కీమ్) సాగులోకితీసుకరావచ్చు (దిగువకృష్ణా ప్రాజెక్టుపై హైదరాబాదీ నివేదిక 16వ పేజీ) ఆంధ్రరాష్ట్రం వైపున కూడా ఈ విధంగా తోడు నీటితో దాదాపు లక్ష ఎకరాలు సేద్యం చెయ్యడానికి అవకాశం వుంది. రిజర్వాయరు నుంచి నీటిని పంపుచేసి నాగులవరం, పరిసర గ్రామాలలోని భూములకూ, కాలువనుంచి నీటిని తోడించి మార్కాపురం, పొట్లపాడు, మర్రిపాలెం వగైరా గ్రామాల భూములకు సేద్యపు సౌకర్యాలు కలిపించవచ్చును. ఇక్కడ నీటిని 50 నుండి 150 అడుగుల ఎత్తు వరకు తోడించవలసి వుంటుంది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రణాళికలను అమలు జరిపిన తరువాతనే నీటిని సాగులోకి తేవచ్చును

కృష్ణా డెల్టాలో ఇవ్వుడున్న పంట భూములకు ఆంధ్రరాష్ట్రంలో కొత్తగా సాగులోకి రావలసిన భూములకు కావలసిన నీరంతా నందికొండ ఆనకట్ట ద్వారానే వెళ్ళవలసి వున్నది. ఇప్పుడు కృష్ణా డెల్టాలో 10 లక్షల ఎకరాలలో మొదటి పంట, 30 వేల ఎకరాలలో రెండవ పంట క్రింద (ప్రతి సంవత్సరం జూన్‌నుంచి నవంబరు వరకు 1,670 కోట్ల ఘన అడుగులు, డిసెంబరు నుంచి మేనెల వరకు 330 కోట్ల ఘన అడుగులు నీరు వినియోగం అవుతున్నది. అనగా మొదటి కారులో 10 వేల క్యూసెక్కులు, 2 వ కారుకు 2 వేల క్యూసెక్కులు నీరు సగటున వినియోగమవుతున్నదన్నమాట. మద్రాసు ప్రభుత్వం తయారుచేసిన కృష్ణా—పెన్నారు ప్రాజెక్టు ప్రణాళికను అనుసరించి, కృష్ణాడెల్టాలో 2 వ పంట సాగుబడి విస్తీర్ణాన్ని కనీసం 4½ లక్షల ఎకరాలనుంచి 7 లక్షల ఎకరాలకు పెంచాలెనని సూచించబడినది. పైగా విద్యుచ్ఛక్తికి పడవల రహదారికి కూడా అవకాశం కల్పించాలెనని సూచించినది. అందుచేత డిసెంబరునుంచి మేనెల వరకూ, దిగువనుండే పంట పొలాలకు అందచేసే నిమిత్తం నందికొండ ఆనకట్ట దగ్గర 8,000 క్యూసెక్కుల నీరు చివరకు లభించగలదని అంచనా వెయ్యబడింది. 1951 జులైలో వివిధరాష్ట్రాల ప్రతినిధుల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం నందికొండ రిజర్వాయరు ద్వారా ప్రవహించే నీటిని ఆంధ్రప్రభుత్వం విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి గానికి వినియోగించుకోవచ్చును. నిరంతరం లభించే 6000 క్యూసెక్కుల నీటి ప్రవాహం నుంచి, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకొనే నిమిత్తం 35 వేలు కె వి ఎ సామర్థ్యంకల 7 యూనిట్లు యంత్రాలను నెలకొల్పబడాలెనని సూచించబడింది. పైగా యీ సందర్భములో ఎవరీ హౌసు, పెన్‌స్టాకులు వగైరా పూర్తి సామర్థ్యము గలవి నిర్మించడానికి నిర్ణయించబడింది. మొదటిదశలో 84 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయ గల 4 యంత్రాలను, అదనంగా మరొక యంత్రమును నిర్మించాలెనని సూచించబడినది. (దిగువ కృష్ణా ప్రాజెక్టుపై హైదరాబాదీ ప్రణాళిక పు 16)

ఈవిధముగా ఉత్పత్తిఅయిన విద్యుచ్ఛక్తిని విజయవాడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరులకు, ఆంధ్ర రాష్ట్రములో నెల్లూరు, కృష్ణాజిల్లాలలోని ఇతర ప్రాంతాలకు హైదరాబాద్ రాష్ట్రములో హైదరాబాదీ, ఖమ్మం, దేవరకొండ, మిర్యాలగూడెములకు అందచెయ్యవచ్చు. అందుచేత ప్రాజెక్టు నిర్మాణ వ్యయములో సగం విద్యుచ్ఛక్తి ఖాతాకు, మిగతా సగం సేద్యం ఇరిగేషన్ ఖాతాకు ఖర్చు వ్రాయవచ్చును.

సిఫార్సులు—

మొదటిదశ, నందికొండ ప్రణాళిక

(1) హైదరాబాద్ ఇంజనీర్లు సూచించిన ప్రకారము ఎడమగట్టు కాలువ, (2) కొన్ని మార్పులతో ఖోస్లాకమిటీ సూచించిన ప్రకారం కుడిగట్టు కాలువ.

(1) మద్రాస్ ఇంజనీర్లు సూచించిన ప్రకారం పులిచింతల ఆయకట్టును వదిలిపెట్టాలి. రెండవదశలో యీ ప్రాజెక్టును విడిగా నిర్మించాలి.

(2) ఆత్మకూరు, ఉదయగిరి, కనిగిరి తాలూకాలలో మెట్టభూములకు నీరందటానికి ఒక హైలెవెల్ కాలువను చేర్చాలి.

(3) పెద్దకాలువ స్థానికంగా వాగులను దాటేటప్పుడు మధ్య మధ్య సమతూకం రిజర్వాయర్లను అనుకూలమైన తావులలో ఏర్పరచాలి.

(4) నైసర్గికమైన పరిస్థితుల ఆనుకూల్యాన్ని పట్టి విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి జలపాతాలను ఏర్పాటు చెయ్యాలి. ఈ కాలువ త్రవ్వటానికయ్యే ఖర్చులో కొంతభాగాన్ని విద్యుచ్ఛక్తి ఖాతాలో చేర్చాలి.

(5) ఎక్కువ నీటిని నిలవచేసి, ఎక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యటానికి వీలుగా రిజర్వాయరు మట్టాన్ని 590 అడుగులకు బదులుగా 620 అడుగుల వరకు కట్టాలి. కృష్ణా డెల్టాలో 7 లక్షల ఎకరాలకు పైగా రెండవ పంటకు నీటిని సరఫరా చెయ్యాలి.

రెండవదశ పులిచింతల ప్రణాళిక-కల్నల్ ఎల్లిస్ తయారుచేసిన ప్రణాళికను మద్రాస్ ఇంజనీర్ల సవరణలతోసహా అమలుజరపాలి. అయితే మొత్తం విస్తీర్ణంలో 100 కి 70 వంతులయినా అనగా 5 5 లక్షల ఎకరాలైనా పూర్తిగా మాగాణి క్రిందకు వచ్చేటట్లూ, విద్యుచ్ఛక్తి ఉత్పత్తితోపాటు కృష్ణాడెల్టాలో పంటభూములకూ, పడవల రాకపోకలకూ ఉపయోగించేటట్లు నియమించబడాలి.

ఉభయ రాష్ట్రాల మధ్య ఖర్చు పంపకం

నీటి సరఫరాకు సంబంధించినంత వరకు ఒక ఎకరము మాగాణి, 3 ఎకరాల మెట్ట భూమికి సమానము కనుక ఉభయ రాష్ట్రాలలోను ఈ ప్రాజెక్టు వల్ల క్రింద వివరించిన విస్తీర్ణము గల మాగాణి భూములు సాగులోకి రాగలవని లెక్క కట్టబడినవి.

హైదరాబాద్ రాష్ట్రము —
$4,65,000 + 1/3 \times 2,25,000 = 5,40,000$ ఎకరాలు
లేక మొత్తములో 27¼%

ఆంధ్రరాష్ట్రము —
$9,00,000 + 1/3 \times 16,30,000 = 14,43,000$ ఎకరాలు
అనగా మొత్తములో 72¾% మొత్తం మాగాణి భూమి = 19,83,000 ఎకరాలు

ఈ ఆనకట్ట నిర్మాణ వ్యయములో సగం విద్యుచ్ఛక్తి ఖాతాకు ఖర్చు వ్రాయబడడంతో సేద్యం పద్దు క్రింద ఖర్చును ఉభయ రాష్ట్రాలు తమకు అందే నీటి విస్తృతిలో భరించవలసి వుంటుంది. అనగా హైదరాబాద్ రాష్ట్రము నూటికి 27 25 వంతులూ ఆంధ్రరాష్ట్రం నూటికి 72.75 వంతులూ భరించవలసి వుంటుంది.

ఎడమ ప్రక్క కాలువ త్రవ్వడానికి అయ్యే ఖర్చు, ఉభయ రాష్ట్రాల మధ్య క్రింది విస్తృతిలో పంచబడాలి:—

హైదరాబాద్ రాష్ట్రంలో సాగులోకిరాగల మాగాణి విస్తీర్ణం $= 4,65,000 + 1/3 \times 2\ 25,000 = 5,40,000$ ఎకరాలు అనగా 78 1%,

ఆంధ్రరాష్ట్రంలో $= 1,25,000 + 1/3 \times 80,000 = 1,51,667$ ఎకరాలు లేక 21 9% ఇది మొత్తము సాగు కాగల 6,91,667 ఎకరాలలో ఆయా నిష్పత్తిని బట్టి ఖర్చును పంచుకోవలసి వుంటుంది.

నందికొండ ప్రణాళిక వ్యయము అంచనా

వివరాలు.—	ఆంధ్రరాష్ట్రం	హైదరాబాదీ రాష్ట్రం	రిమార్కులు
	కోట్ల రు.	కోట్ల రు	
1 డామ్ ఖర్చు సుమారు రు 36 కోట్లు (620 ఎఫ్ ఆర్. ఎల్.)—	13 1	4 9	18 కోట్లు, అనగా సగం ఖర్చు విద్యుచ్ఛక్తి ఖాతాకు కేటాయించాలి.
2 ఎడమ గట్టు కాలువ రు. 26 2 కోట్లు—	5 7	20 5	
3 కుడిగట్టు కాలువ రు 45 కోట్లు హైలెవెల్ కాలువకు రిజర్వాయరులకూ, జలపాతాలకు రు 5 కోట్లు —	45 0		నూటికి 10 వంతున, అనగా రు. 5 కోట్లు జలపాతాలనుండి ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తి ఖాతాకు ఖర్చు వ్రాయాలి.
మొత్తం	63 8 లేక 64 కోట్ల రూ.	25 4 లేక 25 1/2 కోట్ల రూ.	

అనగా ఆంధ్రరాష్ట్రములో ఎకరానికి రు 253 లు వ్యయం వంతున 25 3 లక్షల భూమి. హైదరాబాదు రాష్ట్రంలో ఎకరానికి రు 370లు వంతున 6 9 లక్షల ఎకరాలభూమి సాగులోకి వస్తుంది. మొదటి దశలో విద్యుచ్ఛక్తి ఖాతాను ఏమీ ఖర్చువ్రాయకపోతే ప్రతి రాష్ట్రం క్రింది విధంగా ఖర్చును భరించవలసి వుంటుంది.

ఆంధ్రరాష్ట్రం — 82 కోట్లు, అనగా ఎకరానికి రు 324 లు,

హైదరాబాద్ — 30 1/2 కోట్లు, అనగా ఎకరానికి రు. 448 లు.

నందికొండ ప్రణాళికప్రకారం సాగయే ప్రదేశము

వివరాలు —	మెట్ట ఎకరాలు	మాగాణి ఎకరాలు	మొత్తం ఎకరాలు
హైదరాబాద్ రాష్ట్రం ఎడమవైపు కాలువ	2,25,000	4,65,000	6,90,000
ఆంధ్రరాష్ట్రం: ఎడమవైపు కాలువ-నందిగామ తాలూకా—(కృష్ణాజిల్లా)	80,000	1,25 000	2,05,000
కుడివైపు కాలువ—గుంటూరు జిల్లా—పల్నాడు తాలూకా	1,43,320	71,660	2,14,980
సత్తెనపల్లి ,,	1 26,960	63,480	1,90,440
గుంటూరు ,,	1,600	800	2,400
నరసారావుపేట ,,	1,38,240	69,120	2,07 360
వినుకొండ ,,	1,22,520	61,260	1,83,780
ఒంగోలు ,,	1,00,000	50,000	1,50,000
గుంటూరు జిల్లాలో మొత్తం	6,32,640	3,16,320	9,48,960
నెల్లూరు జిల్లా —			
కందుకూరు తాలూకా	1,93,360	96,680	2,90,040
కావలి ,,	1,35,413	67,707	2,03,120
ఆత్మకూరు ,,	98,600	49,300	1,47,900
కోవూరు ,,	36,200	18,100	54,300
ఉదయగిరి ,,	98,320	49,160	1,47,480
కనిగిరి ,,	1 24 760	62 380	1,87,140
పొదిలి ,,	83,040	41,520	1,24 560
దరిశి ,,	1,16,360	58,180	1,74,540
నెల్లూరు జిల్లాలో మొత్తం	8,86,053	4,43,027	13,29,080
ఆంధ్రలో మొత్తం—	16 30,773	9,00 387	25,31,160
లేక	16,30,000	9,00,000	25 30,000
మొత్తం ప్రాజెక్టు క్రింద— రెండు రాష్ట్రములలో—	18,55,000	13,65,000	32,20,000

గత సంవత్సరం జొన్న పంటలో పెరుగుదల

న్యూఢిల్లీ జూన్ 10— ఇండియా మొత్తంమీద ఈ ఏడాది 4,29,90,000 ఎకరాల భూమిలో 76 91,000 టన్నుల జొన్న పండగలదని ఇండియా ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖలోని "ఎకనామిక్స్అండ్ స్టాటిస్టిక్స్" డైరెక్టర్ కార్యాలయం 1953-54 వ సంవత్సరానికి సిద్ధం చేసిన తుది అంచనాలలో పేర్కొనబడింది. 1952-53 లో 4 33,39000 ఎకరాలలో 72,60 000 టన్నులు పంట పండిందని అంచనా వేయబడింది. దీనిని బట్టి విస్తీర్ణంలో 3 49,000 ఎకరాలు అనగా నూటికి 0 8 వంతులు తగ్గగా పంటలో 1952-53 లో కన్న 4,31,000 టన్నులు అనగా నూటికి 5.9 వంతులు పెరిగినట్లు స్పష్టమగుతున్నది.

విత్తనాలు జల్లేకాలంలో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం చేతనే ఆంధ్ర, ఉత్తరప్రదేశ్, మద్రాసు, మైసూరు, సౌరాష్ట్రములలో విస్తీర్ణం తగ్గింది. ఆంధ్రదేశంలో లోగడ జొన్న పండించే కొంత భూమిలో ఇప్పుడు లాభసాటిగా ఉండే ఇతర పంటలు పండించ బడుతున్నాయి. అయితే బొంబాయి, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్, కచ్, మధ్యభారత్, పెప్సు, వింధ్యప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాలలో విత్తులు చల్లే సమయంలో సకాలంలో వానలు పడడం వల్ల విస్తీర్ణం పెరిగింది.

మొత్తంమీద పంటభూమి విస్తీర్ణం తగ్గినప్పటికి నిరుటితోపోల్చిచూచిన పంటమొత్తం పెరిగింది. దీనికి కారణం బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, మధ్యభారత్, సౌరాష్ట్ర, మైసూరు, రాజస్థాన్, భోపాల్, వింధ్యప్రదేశ్‌లలో విస్తీర్ణం పెరగడం అనుకూల వాతావరణం అని చెప్పాలి. పంటభూమి విస్తీర్ణం తగ్గడం వల్ల అనుకూల వాతావరణం లేకపోవడంవల్ల హైదరాబాదు, ఉత్తరప్రదేశ్, ఆంధ్రరాష్ట్రాలలో పంట కొంతవరకు తగ్గింది. బొంబాయి రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో పురుగులవల్ల, వ్యాధులవల్ల కొంతవరకు పంట తగ్గింది.

బొంబాయి, మధ్య ప్రదేశ్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, హైదరాబాద్, మైసూరు, రాజస్థాన్, భోపాల్, వింధ్యప్రదేశ్ రాష్ట్రాలలో 1952-53, 1953-54లో పంట అంచనాలు, ఆశ్మీర్ రాష్ట్రానికి 1953-54 పంట అంచనాలు స్థాలీపులాకంగా జరిపిన పంట సర్వేఫలితాలు ఆధారంగా సిద్ధం చేయబడినవి

యల్. ఐ. యం. డాక్టర్లకు ప్రత్యేకంగా రిజిస్టర్

మద్రాసు, జూన్ 10—మద్రాసు ఆరోగ్య మంత్రి శ్రీ ఏ బి. షెట్టిగారు నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, జి సి ఐ యం, యల్. ఐ యం డాక్టర్లను విడిగా రిజిస్టర్ చేయడానికి వీలు కల్పించే నిమిత్తం వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఒక బిల్లు ప్రవేశ పెట్టబడుతుందని తెలిపారు.

నవ్య వైద్య విధానంలో డిగ్రీలు పొందిన డాక్టర్లు యల్ ఐ యం, జి సి ఐ యం డాక్టర్లను కూడా "మోడరన్ మెడికల్ ప్రాక్టిషనర్ల"తో పాటు రిజిస్టర్ చేయడం పట్ల ఆక్షేపణ తెలిపారు.

నవ్యవైద్యంతో సహా దేశీయ వైద్యంలో శిక్షణ పొందినట్టుగా సూచింపబడే నిమిత్తం జి సి ఐ. యం, యల్. ఐ యం డాక్టర్లకు ఇచ్చే సర్టిఫికెట్లలోను, డిప్లోమాలలోను తగు మార్పులు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని కూడా మంత్రి చెప్పారు.

సింహాచలానికి మంత్రి శ్రీ సంజీవయ్యరాక

సింహాచలం జూన్ 7—ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు సతీసమేతంగా ఇక్కడికి వచ్చి స్వామిదర్శనం చేసుకున్నారు. దేవాలయం పైప్రాకారం లోపల ప్రాకారం, గర్భ ప్రాకారాలు తిలకించి శిల్ప సౌందర్యానికి ఆనందించారు. దేవస్థానం ఇన్‌స్పెక్టర్ యన్ నటరాజయ్యరుగారు మంత్రికి స్వాగత మిచ్చారు. శ్రీ బి సి హెచ్. అప్పలాచారిగారు మంత్రికి తేనీటివిందు చేశారు

దేవస్థానం పండితులవద్ద ఆశీర్వాదాలు అందుకొని 11 గంటలకు మంత్రి కారులో విశాఖపట్నం వెళ్ళారు

న్యూయార్క్, జూన్ 9—పాకిస్తాన్‌లోని ప్రసిద్ధ చిత్రకారుడు చుఘ్‌తై లిఖించిన 'ఇన్షయం' జహంగీర్, నూర్జహాన్", సుల్తాను, సన్యాసి అనే మూడు చిత్రాలను పాకిస్తాన్ ప్రభుత్వం మిత్రరాజ్యసమితికి బహూకరించింది.

రేడియో

(జూన్ 14, సోమవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం, 7-0 (తె వా); 7-15 మద్రాసు బి వలె, 7-30 మద్రాసు వలె 8-0 (ఆం వా), మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె, 1-30 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె వా), 2-0 మద్రాసు బి వలె, 2-15 పడోసీ ఖాప్ హిందీ-ప్రసంగం (హిం) ఎస్ మహాలింగం, 4-0 (రి). సాయంత్రం 5-30 వల్లపల్లి రామచంద్రశాస్త్రి (గా). 6-0 సంగీత శిక్షణ; 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం — విష్ణు ఈశ్వరుడు (బుర్ర, పాట, విశేషాలేమిటి; దైవపూజ (త్రిమూర్త్యారాధన, ప్రసంగం — ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—గోష్ఠిగానం; 7-30 (రి); 7-45 కాశ్మీరముకో క్రీడావినోదములు—ప్రసంగం, జె ఎస్ శర్మ, 8-0 అపురూప కీర్తనలు; నిలయ విద్వాంసులు; 8-15 రాగం, తానం, పల్లవి-డాక్టర్ శ్రీరామమూర్తి (గా), టి కేశవులు (వ). కే. హనుమంతరావు (మృ). 9-0 (ఆం వా). 9-15 ప్రసంగం (ఆం). 9.30 ప్రసార సమాప్తి

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం, 7-30 లక్ష్మీ సూర్యనారాయణన్ (గా). 8-0 (ఆం వా). మధ్యాహ్నం 12-30 కె గోపినాథ్ (గా); 1-30 (రి). 1-40 (హిం వా); 1-50 (రి); 2-15 పడోసీఖాప్-(ప్ర) (హిం), ఎస్ మహాలింగం, 4-30 (రి). సాయంత్రం 5-30 ఎ ఆండాళ్ (గా). 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 పి ఎస్ కౌసల్య, కె. వి. కె మణి (గా). 7-0 (స్టూ రి), 7-45 (రి). 8-30 మధుర వెంకటేశన్ (గా). 9-0 (ఆం వా), 9-15 (హిం. సా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270 3 మీటర్లలో ఉదయం 7-0 (తె వా)-వాతావరణ సూచన, 7-15 మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం, 1-0 (రి); 1-30 (ఆం వా), 1-40 (రి). 1-50 (తె వా); 2-0 నిలయ విద్వాంసుడు (క్లా); 4-0 ఎస్ ఆర్ జానకిరామన్ (మైసూర్ వాసుదేవాచార్ కృతులు), సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా), 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జంత్రసమ్మేళనం, 8-0 ఎమ్ పి పెరియస్వామి థూరన్ కృతులు, ఎన్. ముత్తుమీనాక్షి, 9-15 వెయ్యేళ్ళఆయుష్షు హాస్య నాటిక — రచన పాలంకి వెంకటరామచంద్రమూర్తి, 9-30 రావు, జయలక్ష్మి (గా), ఆర్. ఎన్ గోపాలకృష్ణన్ (వ). కల్పాతి ఎ రామనాధన్ (మృ). 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 ఎమ్. సీతారామానుజాచారి; 7-45 అహమ్మద్ రఫీక్ (పు), 8-0 (ఆం హిం వా); 8-30 శంకర్‌లాల్ (ఖయాల్ భైరవ్); 8-45 అహమ్మద్ రఫీక్ (పు); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 హెచ్ ఎస్ గురురాజాచార్ (గా); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ—కీదకవత్: హరికథా కాలక్షేపం; 7-0 (తె వా); 7-15 గ్రామసీమ-కీదకవత్; 8-0 ప్రసంగం (ఉ). 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-20 అహమ్మద్ రఫీక్ (పు). 8-30 శంకర్‌లాల్ (ఖయాల్ ధూప్); 8-45 శంకర్రావ్ (సి); 9-0 (ఆం ఉ వా). 9-30 ఎమ్ సీతారామానుజాచారి, 10-15 (రి), 10-30 ప్రసార సమాప్తి.

ఇండియాలో ఎలెక్ట్రిక్ రైలు మార్గం

వచ్చే మూడు సంవత్సరాలలో 103 మైళ్ళ వేయడానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 10—ఇండియాలో ఎలెక్ట్రిక్ రైళ్లనడిచే రైలు మార్గాన్ని వచ్చేమూడు సంవత్సరాలలో నూటికి 40 వంతులు హెచ్చు చేయడానికి కృషి జరుగుతున్నది.

దక్షిణ రైల్వేలో ఎగ్మూరు- తాంబరం (మద్రాసు)మధ్య గల 15 మైళ్ళ రైలు మార్గానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి పదిలక్షల రూపాయలు మంజూరు చేయబడినట్లు నేడు అధికార రీత్యా ప్రకటన జరిగింది. మద్రాసు పరిసరాలలో రైళ్ళలో రాకపోకల రద్దీని తగ్గించడానికి ఉద్దేశించిన ఈ పథకం ఈ ఏడాదే అమలు జరుగుతుంది

బెంగాల్‌లో హౌరా-బర్దవాన్ మధ్యగల 66 మైళ్ళను, షియోరీఫూలీ తారకేశ్వర్ మధ్యగల 22 మైళ్ళకు కూడా విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి 12 కోట్ల రూపాయలు కేటాయింపు జరిగినట్టు ఈ వారం ప్రారంభంలోనే ఇండియా ప్రభుత్వంవారు ప్రకటించారు. ఈ కార్యక్రమం మూడు సంవత్సరాలలో పూర్తి అవుతుంది.

మొత్తం ఈ మూడు పథకాలు అమలు జరగడంతో ఇప్పుడున్న 577 మైళ్ళ ఎలెక్ట్రిక్ రైలుమార్గానికి మరి 103 మైళ్ళ మార్గం కలుస్తుంది. 1925 లో ఇండియాలో ఎలెక్ట్రిక్ రైళ్ళు ప్రవేశపెట్టబడినవి. 70 ఎలెక్ట్రిక్ రైలు ఇంజన్లు, 171 మోటారు కోచీలు, 373 ప్రయాణీకుల కోచీలు ఇండియాలో వున్నవి. మరి కొన్నింటిని సప్లయి చేయడానికి ఆర్డర్లు ఇవ్వబడినవి కూడా

బెంగాల్-బీహారు పారిశ్రామిక ప్రాంతంలో పెద్దఎత్తున ఎలెక్ట్రిక్ రైళ్ళను ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం పరిశీలనలు సాగుతున్నవి. కలకత్తా ప్రాంతంతోపాటు ఇక్కడ కూడా ప్రస్తుతం పరిశీలనలు కొనసాగింపబడుతున్నవి

విజయవాడ, మద్రాసు పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రసంద ప్రసిద్ధిగాంచిన నవరత్నకల్ప
కనిపెట్టినవారు
వీరు ఇండియాలో ముఖ్యనగరములలో ప్రతినెల పర్యటించెదరు
వారిని దిగువ చోట్ల చూడండి
వెల్‌కమ్ హోటల్: సుమతి బిల్డింగ్, గాంధినగర్, విజయవాడ-2, ఫోన్: 286
ప్రతినెల 12, 13 తేదీలలో
ఆంబాసడర్ హోటల్- 151, మౌంట్‌రోడ్, మద్రాసు ఫోన్. 86923
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి
పై షెడ్యూలు గమనించి ఆరితేరిన వారి వైద్య సలహాను తీసుకోండి
నవరత్న కల్ప వాడండి.
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము.
దిగువ జబ్బులకు అమోఘ నివారిణి: గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విషమెక్కుట, ఉన్మాదము, అతి మూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము.
ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది మొక్కటే ప్రసిద్ధమైనది
ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కాలికట్, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం అడ్రెసులకు కరపత్రములకు వ్రాయండి
Manager, NAVRATNA KALPA PHARMACY, Jullundur City, (India)
Grams Navratna — Phone: 404.

DEAFNESS CURE
No matter who has failed, Guaranteed cure permanently with complete restoration of auditory power by "RAPID AURAL DROP & EMERALD PILL". Rs 37|13|- chronic and perforated drum Rs 151|4|- Dr Sherman, FCS (USA), 28, Ramdhone Mitra Lane, Calcutta-4

PHILIPS
ఫిలిప్స్ రేడియోలు వాయిదాలమీదగూడ యివ్వుటకు ఏర్పాటు గలదు. అపూర్వమైన అవకాశము,
నేడే కొని ఆనందించండి
హింద్ ట్రేడర్సు, గుంటూరు.

కేశసంపదను వృద్ధిపరచు
కాస్టోరోల్
శుద్ధిచేయబడిన ఆముదం నుండి తయారింపబడినది
ఆహ్లాదకరమైన వాసన కలది
5, 10 ఔన్సుల అందమైన సీసాలలో దొరకును

కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా 29
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు - 1

లావణ్యము, లాలిత్యము, కోమలశోభ కొరకు
ఆఫ్గన్ స్నో
ప్రాగ్దేశములలో అగ్రగణ్యమైన సౌందర్య క్రీమ్

ESP Patanwala
for PERFUMES AND COSMETICS
E.S.4A/44 TELEGU

దంతవ్యాధులను
కోతిమార్కు
నల్లపండ్లపొడి
వలన
నిర్మూలించండి.
ఇదేమాసువాల్
ప్రతిచోట దొరకును
నోగి అండ్ కో బొంబాయి-4
మద్రాసు బ్రాంచి: 87, వైనాబజార్ రోడ్డు, మద్రాసు-1

రక్తక్షీణతమునకు
జండు
హెపోఫెర్రమ్.
(HEPO FERRUM
రక్తనాళములకు బలము కలుగ జేయుటలోను, జీర్ణశక్తిని పెంపొందించుటలోను, రక్తక్షయమును నిర్మూలించుటలోను, పురాణజ్వరములను పోగొట్టుటలోను అద్వితీయమైనది ఇంతియేగాక నూతన రక్తమును, బలమును వృద్ధిచేయును.
వెల 2 ఔ. 2-0-0, 4 ఔ. 3-14-0, 6 ఔ. 5-12-0.
ఆంధ్రదేశమునందలి జండు ఏజంట్ల వద్దనున్ను, ఇతర మందుల షాపులలోను దొరకును
దామోదర్ అండ్ కో.
113, నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3.
(బ్రాంచి:-
10/94, మెయిన్ బజారు రోడ్డు, విజయవాడ.
ZANDU

కుష్టారి
భావాజీగారి వరప్రసాదం
SHRI YATOGI AYURVEDASRAMAM
సమస్త చర్మవ్యాధులకు బ్రహ్మాస్త్రము గుణము లేదని ఋజువు చేయువారికి రు 1,116/- బహుమానము
— పథ్యము లేని గొప్ప మందు —
కుష్టు, బొల్లి, రాగివర్ణ మేహ భాడలు లేకి మచ్చలు, సవామేహ నల్లభాడలు, కరిమేహము, దురద, బొక్కు, చిమ్మముద్దబారితిమ్మెరి, చుురుకు- మొదలగునవి సంజీవిగా కుదిర్చి బలమిచ్చును.
నెల మందు సీసా రు 5-0-0
శ్రీ రామజోగి ఆయుర్వేద నిలయం పిఠాపురం, తూ॥గో॥ జిల్లా.

చిత్రజగతి

బి ఏ సుబ్బారావు ప్రొడక్షన్స్‌వారి 'రాజు పేద' చిత్రం విడుదలకు సిద్ధంగావుంది ఈ చిత్రం బహుశా యీనెల మూడవవారంలో విడుదల కావచ్చు ననుకొంటున్నారు

• • •

వాహినీవారి 'బంగారుపాప' చిత్రం షూటింగ్ జరుగుతూవుంది

• • •

పక్షిరాజావారి 'అగ్గిరాముడు' చిత్రం (తమిళంలో మలైకాలన్) చిత్రనిర్మాణం పూర్తి కావచ్చింది ఇటీవలనే నిర్మాత శ్రీ శ్రీరాములు నాయుడుగారు అన్నామలై కొండలలో 15 రోజులపాటు నటీనటులను గొవిపోయి షూటింగ్ సాగించారు శ్రీ ఎన్ టి రామారావు, ముక్కామల, రేలంగి, నాగేశ్వరరావు, భానుమతి ఋష్యేంద్రమణి, సురభి బాలసరస్వతి మున్నగువారు నటిస్తున్నారు

పక్షిరాజావారే శ్రీమతి జి వరలక్ష్మి-ఎన్ టి రామారావు, ఎస్ వి రంగారావులతో "సావిత్రి" చిత్ర నిర్మాణానికి తమిళంలో "మరకతం" చిత్రా నిర్మాణానికి అప్పుడే సన్నాహాలు జరుపుతున్నారు సావిత్రి చిత్రంలో నారద భూమికను ప్రసిద్ధ సోదరీ త్రయంలోని ఒక అమ్మాయి నిర్వహింస్తుందట.

ఫిలిం పరిశ్రమపై గోష్ఠి

సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన

బొంబాయి, జూన్ 9—సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యాన 1955 ఫిబ్రవరిలో ఢిల్లీలో ఫిలిం పరిశ్రమపై ఒక వారంరోజుల పాటు గోష్ఠి జరగగలదని నేడు అకాడమీ కార్యాలయం ప్రకటించింది

ఫిలిం పరిశ్రమకు చెందిన విషయాల గురించి ఈ సమావేశంలో వ్యాసాలు చదడబడగలవు, వాటిపై చర్చలు సాగించబడగలవు ప్రముఖ ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు, సినేరియో రచయితలు, నటులు, సాంకేతిక నిపుణులు సుమారు ఒక 25 మంది వరకు ఈ గోష్ఠిలో పాల్గొన గలరట

ఈ గోష్ఠి నిర్వహణ కార్యభారాన్ని శ్రీమతి దేవికారాణీ రోయిరిచ్, శ్రీ పృథ్వీ రాజ్ కపూర్ గార్లకు అకాడమీ అప్పగించింది

సంగీతం, లలిత కళలలో డిగ్రీ కోర్సులు

కలకత్తా, జూన్ 9—

సంగీతం, లలితకళలలో ప్రత్యేకంగా రెండు డిగ్రీ కోర్సులను ప్రారంభించాలని కలకత్తా యూనివర్సిటీ అధికారులు నిశ్చయించినట్లు తెలుస్తున్నది ఆ డిగ్రీ కోర్సులు బి-మ్యూజిక్ బి-యఫ్ ఏ అని పిలువబడుతాయి

ఇంటర్, బి ఏ కోర్సు విద్యార్థులకు సంగీతం, లలితకళలలో శిక్షణ గరపే నిమిత్తం ఒకకళాశాలను స్థాపించాలని కూడా యూనివర్సిటీ అధికారులు నిశ్చయించారట

సంగీతం, లలిత కళలలో తరగతులను ప్రారంభించడానికి ఆ యూనివర్సిటీకి కానుకగా కలకత్తాలో ఒక అనువైన భవనానికి గ్రాంటుగా నాలుగు లక్షల రూపాయలనుఇండియా ప్రభుత్వం ఇవ్వబోతున్నట్లు కూడా తెలియ వచ్చింది



గుంతకల్లు నూలుమిల్లులో ఒక భాగం

గుంతకల్లు నూలు మిల్లు -ఆదర్శ సహకార సంస్థ

భారత చేనేత పరిశ్రమలో, ప్రథమంగా వేలకొలది చేనేతవారి సమష్టి కృషితో సహకారపద్ధతిపై గుంతకల్లులో ది ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు నెలకొల్పబడింది, నిదివారై నప్పటికి సమష్టిగా కృషిచేస్తే ఎలాంటి ఫలితాలను సాధించవచ్చునో దీనినిబట్టి స్పష్టంగా చెప్పవచ్చు ఈ మిల్లుకు సంబంధించిన సహకార సంఘాన్ని 1951 మార్చి 14 వ తేదీన రిజిస్టర్ చేశారు 1551 డిసెంబరు 26 వ తేదీన ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు 1954 ఫిబ్రవరి 8 వ తేదీన ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారి అధ్యక్షతను జరిగిన సభలో కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు మిల్లుకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ మిల్లు దాని భవనాలు 60 ఎకరాల స్థలంలో సర్వ సౌకర్యాలతో ఏర్పాటు చేయబడింది కార్మికులకు తగినన్ని వసతులు సమకూర్చడానికి కృషి జరుగుతున్నది ఈ మిల్లుకు అనుమతి పొందిన వాటా ధనం 45 లక్షలు దీనిని వంద రూపాయల చొప్పున 45 000 వాటాలుగా విడగొట్టారు దానిలో 22 లక్షలు ప్రాథమిక సహకార సంఘాలు మూడు నెలలలో చెల్లించినవి రాష్ట్ర సంఘం 15½ లక్షలు ఇచ్చింది పత్తి సప్లయి, రవాణా సదుపాయాలు, నీటివసతులు తగినంతగా వున్నందున గుంతకల్లులో ఈ మిల్లును నెలకొల్పడం జరిగింది

ఈ మిల్లులో 11 వేల మరకదురు వున్నవి రోజు 18 బేళ్లు నెలకు 475 బేళ్ళ నూలు ఉత్పత్తి జరుగుతున్నది. ప్రస్తుతానికి 20 నెంబరు నూలు మాత్రమే తయారు అవుతున్నది. మరకదుర్లను పెంచి, ఉత్పత్తి ఖర్చును తగ్గించడానికి కృషి జరుగుతున్నది ఈ మిల్లు ఉత్పత్తి చేసిన నూలు యావత్తు ఆంధ్రరాష్ట్ర చేనేత సహకార సంఘం ఆధీనం చేయబడుతున్నది అది దాని ప్రాథమిక సంఘాలకు పంపిణీ చేస్తున్నది ఇప్పటికి 3 79,000 రూపాయల ఖరీదు చేసే 540 బేళ్ళ నూలు సప్లయి చేయడం జరిగింది ఈ మిల్లులో ప్రస్తుతం 500 నుంచి 600 మంది వరకు పని చూపబడుతున్నది మరకదుళ్ళ సంఖ్య పెంచినప్పుడు 800 మంది వరకు పని చూపించవచ్చు కూడా మిల్లు అభివృద్ధికిగాను ఇండియా ప్రభుత్వంనుంచి దాదాపు 15 లక్షల రూపాయల ఆర్థికసహాయం కోరబడుతున్నది

శ్రీ
సి. జోసెఫ్ రెడ్డి
(జనరల్ మేనేజర్)

బియ్యం నిల్వలపై వడ్డీ చెల్లింపు

ప్రభుత్వానికి మిల్లర్ల విజ్ఞాపన

కర్నూలు, జూన్ 11—ప్రభుత్వానికి ప్రొక్యూరింగ్ ఏజెంట్లచే సమకూర్చబడిన ఆహారపదార్థాల నిల్వలకు వాటి విలువనుబట్టి వడ్డీ చెల్లించాలని ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరుతూ బందరుతాలూకా రైస్‌మిల్లర్లసంఘం తరఫున శ్రీ ఎన్ భక్తవత్సలంగారు ఒక మెమొరాండం సమర్పించారు.

బియ్యం ధరలు పడిపోవడంతోను, దేశంలోని వివిధ భాగాలలో నిర్బంధాలు తొలగించబడడంతోను ఆంధ్రలోని బియ్యం ఫ్యాక్టరీల యజమానులు తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినదని కూడా మెమొరాండంలో పేర్కొన్నారు.

ప్రభుత్వపు పర్మిట్లతో ప్రయివేట్ వ్యాపారులచే ఎగుమతి చేయబడిన నిల్వలను వెంటనే రవాణా చేయడానికి తగు ఏర్పాట్లను చేయాలని కూడా మెమొరాండంలో కోరారు.

టెక్స్ట్ బుక్ కమిటీ

ఆంధ్రప్రభుత్వం నిబంధనలు

కర్నూలు, జూన్ 11—ఆంధ్ర ప్రభుత్వం టెక్స్ట్‌బుక్ కమిటీ నిబంధనలను సిద్ధం చేసింది ఈ కమిటీ కేవలం పాఠశాల పుస్తకాలనిర్ణయం విషయంలో ప్రభుత్వానికి సలహా యిచ్చేదిగా మాత్రం వుంటుంది.

విద్యాశాఖ డైరెక్టర్ కమిటీ అధ్యక్షుడుగాను, ప్రభుత్వ పరీక్షల డిప్యూటీ కమిషనర్ ఉపాధ్యక్షుడుగాను వుంటారు 25 మందికి మించకుండా విద్యాశాఖ డైరెక్టరుచే నియమింపబడే సభ్యులువుంటారు. వారిలో రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్లు, లేక డైరెక్టరును సంప్రతించి వారిచే నియమింపబడిన ఒక్కొక సభ్యుడు వుంటారు.

సభ్యులను నియమించడంలో అన్ని పార్శ్వ విషయాలను, భాషలను గుర్తింపబడిన సంస్థలలోని ఉపాధ్యాయులను దృష్టిలో వుంచుకోవాలని నిబంధనలలో పేర్కొనబడింది సభ్యులు మూడేళ్ళకాలం పదవిలో వుంటారు వారినే తిరిగి నామినేట్ చేయవచ్చును కూడా

ఎలిమెంటరీ, సెకండరీ విద్యాస్థలకు సంబంధించిన వివిధ పాఠ్య విషయాలలో నిపుణులైన సమీక్షకులతో ఉపసంఘాలను కమిటీ నియమించవచ్చు.

సెకటరీ అందజేసిన పుస్తకాలు పాఠశాలల్లో పెట్టడానికి ఎంతవరకు తగివుండేది కమిటీ డైరెక్టరుకు సలహాయిస్తుంది పీరు అందజేసే పుస్తకాలజాబితా ప్రతిక్లాసుకు, ప్రతి విషయంలోను సాధ్యమైనంత విస్తృతంగా వుండి, ఆయా పాఠశాలల మేనేజిమెంట్లు తమ విచక్షణాధికారాన్ని స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి అవకాశమిచ్చేదిగా వుండాలి.

అవసరమైనపుడు పాఠ్యపుస్తకాలను సిద్ధంచేసి ప్రకటించడానికి విద్యాశాఖకు కమిటీ సలహాయిస్తుంది. గత అయిదేళ్లలో కమిటీచే అంగీకరింపబడి డైరెక్టరు ఆమోదం పొందిన పాఠ్యపుస్తకాల లైబ్రరీని డైరెక్టరు అధికారంక్రింద ఏర్పాటుచేయడానికి సహాయం చేస్తుంది ప్రస్తుతం అమలులోవున్నవి మినహా అంతకు పూర్వం ఆమోదించబడిన పాఠ్యపుస్తకాలను తనకు తోచినవిధంగా డైరెక్టరు పరిష్కరిస్తారు పాఠ్యపుస్తకాల ప్రమాణాభివృద్ధికితోడ్పడే నిమిత్తం ఈ రచయితలకు ప్రచురణ కర్తలకు అప్పుగా యివ్వడానికి బొమ్మలబ్లాకుల లైబ్రరీనికూడా కమిటీ నిర్వహిస్తుంది

కమిటీ ఏడాదికొకసారి జనవరి నెలలో సమావేశమవుతుంది

(1) విషయం (2) భావప్రకటన (3) ముద్రణ అందం ఈ మూడుకారణాలపై ఏ పాఠ్య పుస్తకంగాని అనుమైనదిగా నిర్ణయించవచ్చు మొదటి విషయం క్రింద ఇండియాలో పాఠశాలలకు అవసరంలేనట్టిని, ఏ మతం వారికిగాని నొప్పి కలిగించే అంశాలుంటే పుస్తకాలను నిరాకరించవచ్చు రెండవ దానిక్రింద దక్షిణభారత దేశానికి అపరిచితమైన హిందీభాషలో రచింపబడిన పుస్తకాలు అనర్హంగా ప్రకటించవచ్చు మూడవదాని క్రింద బైడింగ్ వగైరా సంతృప్తికరంగా లేకపోయిన, దర విపరీతంగాఉన్నా ఆ పుస్తకాలను పాఠశాలలకు అనర్హంగా ప్రకటించవచ్చు

ప్రచురణ కర్తలు ప్రథమంగా ఒక్కొక్కరు రు 400 ల ఫీజుకట్టి పేరు రిజిస్టరు చేయించుకోవాలి ఆ తరువాత కమిటీ ఆమోదానికి పంపే ప్రతిపుస్తకానికి కట్టవలసిన ఫీజులస్కేలు నిర్ణయించబడింది.



అస్సాం రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమింపబడిన ఆంధ్రప్రముఖులు శ్రీ కె. వారణాశి (యం. ఎ. బి. కాం, యఫ్. యఫ్. బి., సి. ఏ. ఐ. ఐ బి) గారు

అనంతపురం బోర్డు ఉపాధ్యాయులకు జీతాలు

ఏప్రిల్ నెలకు కూడా యింకా యివ్వలేదట

అనంతపురం, జూన్ 11—అనంతపురం జిల్లాబోర్డు ఉపాధ్యాయుల కింతవరకు ఏప్రిల్ నెల జీతాలు యివ్వలేదు

బోర్డుకు ఆర్థికంగా సహాయంచేసి బోర్డు మేనేజిమెంటు కింద వున్న ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయులకు ఏప్రిల్, మే నెలల జీతాలు యిచ్చేటట్టు చూడవలసిందిగా ప్రభుత్వానికి అధికారులు, అనధికారులు విజ్ఞప్తి చేశారు

బోర్డు కింద పని చేస్తున్న సుమారు 11,000 మంది ఉపాధ్యాయులకు ఒక నెలకు జీతాలు యివ్వడానికి 1,75,000 రూపాయలు కావలసి వున్నదట

జిల్లా సంక్షేమ శాఖాధికారుల పదవులు

నిలిపివుంచడానికి నిర్ణయం

కర్నూలు, జూన్ 11—జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ల ఏర్పాటుదృష్ట్యా అదివరకు వున్న జిల్లా సంక్షేమ శాఖాధికారుల పదవులను రద్దు చేయాలని చేసిన ఆదేశాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకుని ఆ పదవులను నిలిపివుంచడానికి నిశ్చయించింది.

జిల్లా ప్లానింగు అధికారులకు జాతీయ విస్తరణ స్కీములకు, కమ్యూనిటీ ప్రాజెక్టులకు సంబంధించిన పనులు చేతనిండావుండగలవనీ, ప్రత్యేకంగా హరిజన సంక్షేమానికి సంబంధించిన కార్యకలాపాల నిర్వహణలకు జిల్లా సంక్షేమ ఆఫీసర్లు వుండాలనీ ప్రభుత్వానికి అనేక విజ్ఞాపనలు చేరాయి వాటిని శ్రద్ధగా పరిశీలించిన పిమ్మట జిల్లా ప్లానింగ్ ఆఫీసర్లతో పాటు జిల్లా వెల్‌ఫేర్ ఆఫీసర్లు కూడా వుండాలని నిర్ణయించబడినట్లు ప్రభుత్వం ప్రకటించింది

ఈ నిర్ణయం దృష్ట్యా 11 జిల్లాలలోను జిల్లాకు ఒకరు చొప్పున శాశ్వతంగా హోదాగల జిల్లా సంక్షేమశాఖాధికారుల పదవుల ఏర్పాటును ప్రభుత్వం మంజూరు చేసింది వీరు నేరుగా కలెక్టరు క్రింద పనిచేస్తూ హరిజన సంక్షేమ కార్యకలాపాలను అందుకు సంబంధించిన యితర పనులను నిర్వహిస్తారు

ఆంధ్రలో మలేరియా నిరోధక చర్యలు

జాతీయ కార్యక్రమం కింద రెండు దళాల నియామకం

కర్నూలు, జూన్ 11-జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమం కింద ఆంధ్రకు రెండు మలేరియానిరోధకదళాలుఏర్పాటుచేయబడ్డాయి వాటిలో ఒకదళం రాయలసీమ ప్రాంతంలోను రెండవదళం కోస్తా ఆంధ్రదేశంలోను పని చేస్తాయి

మలేరియా బాగా ఉధృతంగా వున్న ప్రాంతాలలోని 10 లక్షలమంది ప్రజలకు ఒక్కొకదళం సేవ చేస్తుంది

ఈ దళాలు నేరుగా ఇండియా మలేరియా నిరోధకసంస్థ అజమాయిషీ కింద పని చేస్తాయి రాష్ట్రప్రభుత్వం వీటికయ్యే ఖర్చులో కొంత భాగాన్ని భరిస్తుంది

కేరళ యూనియన్‌లో కోస్తా పక్కని గ్రామాలు వర్షంవల్ల సముద్రం పొంగి చాల దెబ్బతిన్నాయని తిరువేంద్రం వార్త.

(6 వ పేజీ తరువాయి)

త్రాణము కావించి లోక కల్యాణము కొరకు కాంతి సుఖ సంపదలు ప్రపంచములో వ్యాప్తి యుటయే యీ ఉద్యమ తత్వము. ఆదము, లక్ష్యము, గమ్యస్థానము పంచవర్ష నాటకలో భారతదేశ సౌభాగ్యము కొరకు ఆహారోద్యమమునకు అగ్రస్థాన మొసంగుట ముదావహము.

తిరుపతి యూనివర్సిటీ ఛాన్సలర్ నియామకం

న్యాయశాస్త్రరీత్యా గల చిక్కులపై ఆలోచన

కర్నూలు జూన్ 11—శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం జిల్లాలోని నిబంధనల మేరకు రాయలసీమలోని కళాశాలల అధికారులు తమ కళాశాలలు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా చేయబడుతాయనే ప్రాతిపదికమీదే కార్యక్రమానికి పూనుకున్నదని తెలుస్తున్నది

ఈ సంవత్సరంనుంచి కోర్సులన్నీ ఆంధ్ర విశ్వ విద్యాలయం పాఠ్యక్రమం ప్రకారమే వుంటాయని సీట్లకు దరఖాస్తులు పెట్టుకున్న వారికి కాలేజీ అధికారులు తెలిపారు

కాని, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ బిల్లు ఇండియా ప్రెసిడెంట్ ఆమోదం పొందవలసి వుంది గనుక దీనిని సెక్రటేరియట్ అధికారు లింకా ఈ బిల్లుప్రకారం చర్య తీసుకోనడం విషయమై ఆలోచిస్తున్నారు.

ఈ యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించడానికి ప్రెసిడెంట్ మంజూరీ అవసరమా లేక ప్రభుత్వం అనుమతి చాలునా అనే విషయంకూడ ఆలోచన జరుగుతున్నది చట్టం ప్రవేశపెట్టడానికి ముందుగా న్యాయశాస్త్రరీత్యా అనుమతి పొందడంలోనే ప్రెసిడెంట్ అంగీకారం గర్భితమైవుంది మద్యనిషేధం రద్దు పరిశీలనకోసం నియమించబడిన రామమూర్తి కమిటీలో జస్టిస్ శ్రీ సత్యనారాయణగారిని సభ్యుడుగా నియమించినందుకే భారత ప్రభుత్వం అభ్యంతరం తెలిపినప్పుడు చీఫ్ జస్టిస్ ఈ యూనివర్సిటీకి ఛాన్సలర్‌గా వుండడానికి ప్రెసిడెంట్ అనుమతిస్తారా అన్నది మరొక అనుమానం యూనివర్సిటీకి సంబంధించిన దావాలు హైకోర్టులో విచారణకు వచ్చినప్పుడు చీఫ్‌జస్టిస్ ప్రతిపత్తి ఏమిటనే విషయమై యూనివర్సిటీ బిల్లులో స్పష్టమైన నిబంధనలేదు కాని, ఈ ముఖ్యమైన తప్పును ప్రస్తుతం ఒక ఆర్డినెన్సుద్వారా సవరించవచ్చునని, వచ్చే అసెంబ్లీ సమావేశంలో బిల్లును సవరణ ప్రతిపాదించవచ్చునని న్యాయశాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ బిలు ఆంధ్ర, మద్రాసు, అణ్ణామలై యూనివర్సిటీ చట్టాల పద్ధతినే రచించబడింది గనుక మొత్తంమీద చిక్కులేవీ వుండవని ఈ వర్గాలవారు అంటున్నారు

ఛాన్సలర్ నియామకానికి సంబంధించిన క్లాజు మాత్రం ఆంధ్ర ప్రభుత్వం న్యాయశాఖా మంత్రి వచ్చేవారం ఢిల్లీకి వెళ్ళినప్పుడు పరిష్కారం కాగలదని అంటున్నారు

తిరువేంద్రం, జూన్ 11—ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్ ఆయన ధర్మపత్ని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ నేటి సాయంత్రంవిమానంలో యిక్కడకు వచ్చారు కేరళరాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పి ఎస్ నటరాజపిళ్లె పెక్కుమంది ఉద్యోగులు వారికి స్వాగతం చెప్పారు

ప్రభుత్వ అతిథిగృహంలో వారు బస చేస్తున్నారు అయిదురోజులపాటు యిక్కడ వుంటారు

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 12—

అమ్మకం వస్తు	రు	అ.	పై.
సవరం చిల్లరధర	59	4	0
పాట్లా బంగారం	85	12	0
మూసా బంగారం	84	12	0
వెండి వందతులాలు	155	9	0
వెండి తులం 1-కి	1	10	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	136	140-0-0
వేరుసెనగనూనె బజారు ధర :—		
3 గ ఎస్ ఎస్. ఎ రెడీ		266-0-0
ఆముదం 500 తిరువత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) దబ్బాతో సహా		16-0-9
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0-9
ఆరోన్స్ బ్రేండ్		29-12-9
ఎవరెస్టు బ్రేండ్		29-12-9
పంచదార (224 పౌనుల బస్తా)		
ఫార్మోసాన్		86-0-9
స్పానిష్ (133 పౌనులు)		49-2-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 12—

అమ్మకం వస్తు	రు	అ.	పై
పాట్లా బంగారం రెడీ ..	84	5	0
వెండి 100 తులాలు ...	158	6	0
సవరను	58	8	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 12—

వేరుసెనగ వస్తు రెడీ 135, 136-0-0, —జులై —వేరుసెనగనూనె రెడీ 12-10-9 జులై 13-14 6; ఆగస్టు 12-14-0; వేరుసెనగపిండి రెడీ 194-0-0, జులై 197-0-0, ఆగస్టు 200-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-6-0; కోరమండల్ 5-6-0.

దూది: లక్ష్మి—360, 336, ఫారం 325, 332— ప్రత్తి లక్ష్మి 138-0-0, ముంగారి 114-0-0, ఫారం 116-0-0, ప్రత్తిగింజలు రెడీ లక్ష్మి 13 ఫారం 10/4.

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 11—

నేటి ఓపెనింగ్	—	34 15
నేటి క్లోజింగ్	—	34 08

1954 జూన్ 13, ఆదివారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠశుద్ధ ద్వాదశి
ద్వాదశి పg 11-50 గంటలవరకు
స్వాతి ఉ॥ 7-20 గంటలవరకు
వర్జ్యం: ప॥ 1-31 నుంచి 3-17 గం॥వరకు

మంత్రులు కోర్టులకు స్వయంగా హాజరు కానక్కరలేదని గవర్నర్ ఉత్తరువు

కర్నూలు, జూన్ 11—ఆంధ్ర ముఖ్యమంత్రి, యితర మంత్రులు, అసెంబ్లీస్పీకర్, ప్రభుత్వపు చీఫ్‌సెక్రటరీ స్వయంగా కోర్టులకు హాజరు కానక్కరలేదని, గవర్నర్ ఉత్తర్వు చేశారు సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం తనకు సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని ఆయన జారీచేసిన ఈ ఉత్తరువు ఆ పదవులలో వున్నంతవరకు వారికి వర్తిస్తుంది.

ఆనందంకొరకు
సూర్యహాన్ సెంటు
నెల్లూరు
పరిమళమునిలయము

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
(స్థాపితము: 1907)
హెడ్డాఫీసు నార్తుబీచ్ రోడ్డు, మద్రాసు-1
లోకల్ ఆఫీసులు
ఎస్‌ప్లనేడ్, సౌకార్‌పేట, ఎగ్మూరు, చెట్‌పట్, తిరువళ్ళిక్కేణి, మౌంట్‌రోడ్డు, రాయపేట, మైలాపూరు, గాంధీనగర్, త్యాగరాయనగర్, పురశవాకం, పెరియమెట్టు, రాయపురం, ఆళ్వార్‌పేట, తేనాంపేట అండ్ తాంబరం (సబర్బన్) దక్షిణఇండియా యందంతటను, బొంబాయి, న్యూఢిల్లీలోను బ్రాంచీలు, సబ్-ఆఫీసులు గలవు.
మూలధనము

అనుమతి పొందినది	రు	1,00,00,000
చందా వేసినది	రు	72,00,000
చెల్లించినది	రు.	57,80,000
రిజర్వు & ఇతర ఫండ్సు	రు	76 00,000
డిపాజిట్లు(31-12-53 న)	రు.	21.85 కోట్లు

అన్నిరకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును
ఎస్ గోపాల అయ్యర్,
No-1 సెక్రటరీ

వేసంగిలో చల్లగ పోవుటకు

మరియు సురక్షితముగ
నుండుటకు
గుడ్ఇయర్ వారి
GOODYEAR
రేయాన్
టైర్లు, ట్యూబ్లు, బెల్టులు
నుపయోగించుడు

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు లిమిటెడ్
(బ్రాంచిలు: జగ్గయ్యపేట, నూజివీడు)
ఫోన్ నెం. 262, విజయవాడ - 2. సి బి నెం. 78
దిగువ రేట్లకు ఫిక్సెడ్ డిపాజిట్లు అంగీకరింపబడును
రు. 5,000 అంతకుపై మొత్తములకు

3 నెలలకు	సం కు	3%
6 ,,	,,	3¼%
12 ,,	,,	3½%
24 ,,	,,	3¾%
36 ,,	,,	4%

రు 10 000 అంతకుపై మొత్తములకు:

1 సం. లేదా అంతకు పైగా	సం కు	3¾%
2 సం లేదా అంతకు పైగా	,,	4%

6 నుండి 9 నెలల నిలవ డిపాజిట్లకు సం కు 3¼%
కరెంట్, సేవింగ్స్, రికరింగ్ డిపాజిట్లుగూడ తీసుకొనబడును అనుకూలమైన రేట్లలో చెక్కులు, డ్రాఫ్టులు జారీచేయబడును.
వివరములు కార్యదర్శినుండి పొందవచ్చును.
ఐ బాల వీరరాఘవయ్య, బి ఏ, అధ్యక్షులు.

DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA
రిఇన్‌ఫోర్స్‌డు సిమెంట్ కాంక్రీట్ పైపులు
మన్నికగలవి-నమ్మకమైనవి!
(డాల్మియా ఉత్పత్తి)
డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ
డాల్మియాపురం (తిరుచిరాపల్లి)
ఇండియన్‌స్టోన్సు డిపోలు మెంటు, కవర్ను మెంటు, స్లైస్లేటు, యిని, పాలిటీలు వగైరాల సప్లయిలు అపూర్వము జాబితాలోనున్న సంస్థ
Misc. 130
DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA • DALMIA

వసంతకుసుమాకరము.
మధుమేహము.(DIABETES)
అతిమూత్రము మొదలగు వ్యాధులను
పోగొట్టి బలము నిచ్చును.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
ఆలమూరు పోస్టు. చింతలూరు. తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందలి ముఖ్య పట్టణములలో మా బ్రాంచీలు కలవు

లేఖలు

ఉరవకొండకు వృత్తి

అర్యా,

ఉరవకొండ చుట్టుపట్ల మైళ్ళలోగా సుమారు 200 బావులుగల బావుల క్రింద రైతులు కపిలము నేద్యము చేయాలంటే 5 ఎకరాలకు రెండు మూడు జతల ఎద్దులు అవి వీటికిరిదు రు 3000 లు అవుతుంది దారిద్ర్యంచే బాధపడుచున్న రాయలసీమకిది సాధ్యం కాదు. ఈ జూన్, జూలైకు పురవకొండ విద్యుచ్ఛక్తిస్కీమ్ యనున్నది గనుక ఎరిపర పల్లెప్రా విద్యుచ్ఛక్తి సరపరాచేసి రైతుల కష్టాలు తొలగించవలసినదిగా విజ్ఞప్తి చేస్తు

ఉరవకొండ చుట్టు లోపల నుండు పల్లెలకు విద్యుత్ సరఫరా చేయగలనని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు పురవకొండ తాలూకా ఏరైతు వ్యవసాయకూలీల మహాసభ వచ్చినప్పుడు వాగ్దానం కూడా చేశారు. వెంటనే ప్రభుత్వం ఈ విషయం త్వర చర్యను తీసికొని రైతుల కష్టాలు తొలగించవలసినదిగా కోరుచున్నాను

— బంగ్లామిరెడ్డి

(ప్రధానకార్యదర్శి, అనంతపురం జిల్లా రైతు సంఘం (గెనుక మిటీ)

మార్కాపురం జిల్లా

అర్యా,

బళ్ళారి జిల్లానుండి ఆరు తాలూకాను విడదీసి కర్నూలు జిల్లాలో కలుపుటతో జిల్లా వైశాల్యము ఎక్కువ అయినది ఈ సందర్భమున జిల్లా చివరనుండి హెచ్చుముగా నల్లమల కనుమలచే వేరుపడి రాకపోకలకు చాలా ప్రయాసగా నున్నది. మార్కాపురం తాలూకాలు యున్నది విడదీయుటం అవసరం మార్కాపురంనుండి కర్నూలు 120 మైళ్ళు, 120 మైళ్ళు, నెల్లూరు 120 మైళ్ళు, దూర 110 మైళ్ళ దూరంలో వున్నవి ఈ జిల్లాకు చెందిన పొదిలి దర్శి, కనిగిరి తాలూకాలు మార్కాపురంకు చాలా సమీపంలో వున్నవి గుంటూరుజిల్లాలోని వినుకొండ తాలూకా మార్కాపురం దరిహ

నెల్లూరుజిల్లా తాలూకాలైన పొదిలి కనిగిరి దర్శి తాలూకాలకుజిల్లా కేంద్రకు గాని మరియేయితర ఆఫీసులకు సంబంధించిన పనులకు గాని నెల్లూరు పోవలెనన్న కష్టములకు అంతులేదు. రైల్వే సౌకర్యము ఎంతమాత్రం లేదు బస్సులలో దాదాపు 100 మైళ్ళు ప్రయాణము చేయవలెను, లేదా కురిచేడు బస్సుమీద వచ్చి అక్కడనుండి రైలులో బెజవాడ మీదుగా నెల్లూరు చేరుకోవాలి, సామాన్య పేదజనులు ఖర్చులు భరించలేరు. కాన క్కి పొదిలి, కనిగిరి, వినుకొండ తాలూకాలతో మార్కాపురం,

రంజిల్లాగా ఏర్పడితే ప్రజలు కష్టములు

తీరగలవు. కడప జిల్లాలో చెందిన చెన్నూరు తాలూకాను గూడ మార్కాపురం జిల్లాలో చేర్చవచ్చును. ఆ తాలూకాలు కడప జిల్లా చాల దూరమున, రైలుమార్గములేదు. అన్నదమ్ముల కుండును చెన్నూరు దగ్గర పెన్నానది వరదలు 4, 5 రోజుల వరకు దాటుటకు వీలుండదు ఆరెండుతాలూకావాళ్ళ మార్కాపురంకు సమీపమున్న కంభం స్టేషను నుండి రావచ్చును

మార్కాపురం (అక్కడగా గుండ్లకమ జీవనది ప్రవహించుచున్నది నీరు పుష్కలంగా నది పుణ్యక్షేత్రం పలకల పరిశ్రమకు ఆధారం ఇచ్చట మళ్లు విదేశాలకు కూడా సమతి అవుతున్నది, విశాలమైన ప్రభుత్వ భవనాలకు బస్సు మార్గాలకు కూడలి

కాబట్టి ప్రభుత్వంవారు తగు పరిశీలన జరిపించి మార్కాపురం కేంద్రముగా పైతాలూకాలతో జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను

— ఎం. ఎ. బేగ్,

(కర్నూలుజిల్లా, కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు)

మున్సిపల్ అధ్యక్షుల మండలి సమావేశం

ఆహ్వాన సంఘం ఏర్పాటు

నెల్లూరు జూన్ 9—ఆంధ్రరాష్ట్ర మున్సిపల్ అధ్యక్షుల మండలి ఈ నెల 13, 14 తేదీలలో ఇచ్చట సమావేశం కాగలదు. కన్వీనర్ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు ప్రకటిస్తూ స్థానిక సంస్థల మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు సభను ప్రారంభిస్తారు.

ఈ సభ ఏర్పాట్ల నిమిత్తం మున్సిపల్ కౌన్సిలర్లందరు సభ్యులుగా ఒక ఆహ్వానసంఘం ఏర్పాటు చేయాలని నిన్న శ్రీ వి. వెంకటప్పయ్యగారి అధ్యక్షతను సమావేశమైన నెల్లూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది

ఈ సందర్భంలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ వల్లభాయి పటేల్ విగ్రహాలను ఆవిష్కరించడానికిగాను ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్లానింగ్ మంత్రి శ్రీ బి. సంజీవయ్యగార్లను ఆహ్వానించాలని కూడా తీర్మానించారు

ప్రభాకర మిత్ర మండలి సమావేశం

తిరుపతి జూన్ 10—మే 29 వ తేదీన శ్రీ ప్రభాకర మిత్ర మండలి సమావేశం సీతారామ విలాసంలో శ్రీ ఎం మాల్యాద్రి రాధాపతి గారి అధ్యక్షతన జరిగింది శ్రీ చెలికాని అన్నారావుగారు మండలి అధ్యక్షులుగా వుండాలని కోరుతూ తీర్మానించారు శ్రీ రాధాపతిగారు ఉపాధ్యక్షులుగా వుండాలని తీర్మానించబడింది కూడా

ఆగస్టు 16 వ తేదీన శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి వర్ధంతిని తిరుపతిలో జరపాలని నిర్ణయించబడింది.

నిర్మాణ కార్యక్రమంలో యువతీ యువకులకు శిక్షణ

ఆంధ్రదేశంలో ఏర్పాట్లు

ఆలమూరు జూన్ 10—భారత సేవక సమాజ కన్వీనర్ నరసింహదేవర సత్యనారాయణగారు ఇలా వ్రాస్తున్నారు:

"భారత సేవా సమాజము ప్రజలలో పంచవర్ష ప్రణాళిక అమలులో పెట్టించుట కేర్పాటైనది ఇందుకోసం నిర్మాణ కార్యక్రమాలలో యువతీయువకులకు శిక్షణ యిచ్చే నిమిత్తం ప్లానింగ్ కమిటీవారు కోటిరూపాయలు కేటాయించారు ఇందుకోసం భారత ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి ఒక ఉపసంఘం యేర్పాటు చేశారు మేనెల 6 వ తేదీని యీ ఉపసంఘం సమావేశమై దేశమంతటిలోను యువకులకు, విద్యార్థి సంఘాలలోని యువతీ యువకులకు తర్ఫీదు నిచ్చుటకు శిక్షణ కేంద్రము లేర్పాటుచేయుటకు నిర్ణయించారు

"పదిహేను ఏండ్లకు తక్కువ గాకుండా ఇరవైయైదేండ్లు మించకుండా గ్రామాలలో నివసించే యువకులకు ఈ శిక్షణ కేంద్రాలలో తర్ఫీదు యిస్తారు ఆలకు ప్రత్యేకంగా శిక్షణ కేంద్రము లేర్పాటు చేయబడుతాయి గ్రామాలలో నివసించు యువకులకు సంవత్సరంలో తీరికగావుండే కాలంలో ఎప్పుడైనా శిక్షణ యివ్వవచ్చు. విద్యార్థులకు మాత్రం శిక్షణా కేంద్రాలు ఏప్రిల్, మే, జూన్ నెలలలో ఏర్పాటు చేయబడుతాయి యువకులకు నాలుగు వారాలు మొదలు ఆరు వారాలవరకు శిక్షణా విద్యాలయము నిర్వహింపబడుతుంది

"ఈవిద్యాలయంలోనిర్మాణకార్యక్రమాన్ని గురించి, గ్రామ పారిశుద్ధ్యం, సాంఘిక సేవ కాయకష్టం చేయుట మొదలగు విషయాలలో తర్ఫీదు యిస్తారు. ఈ శిక్షణాలయంలో తర్ఫీదు యిచ్చే ప్రతి విద్యార్థికి రోజుకు రు 1-8-0 లు భోజనము యేర్పాట్లకు విద్యాలయం వారే యిస్తారు రోజుకు రు 0-8-0 లు శిబిరంలో దీపాలు, మంచినీళ్ల మొదలగునవి సరఫరా చేయుటకు యిస్తారు విద్యార్థులకు మూడవక్లాసు రైల్వే ఖర్చులు రోడ్డు ప్రయాణమునకు బస్సు చార్జీలు యిస్తారు ఒక్కొక్క శిక్షణ కేంద్రంలో 50 మొదలు 100 మంది విద్యార్థులు వుండవచ్చును. విద్యార్థులకు భోజనాది వసతులు, బసలుపై ధనములో నుంచి యేర్పాటు చేయబడుతాయి ఈ సంవత్సరం విద్యార్థులు పాల్గొనుటకు కాలవ్యవధి లేనందున విద్యార్థులకు ప్రత్యేకంగా రాబోవు డిసెంబరు నెలలోను ఏప్రియల్, మే, జూన్ నెలలలోను శిక్షణ కేంద్రాలు యేర్పాటు చేయబడతాయి జూన్, జూలై నెలలలో వ్యవసాయపు పనులు ఎక్కువగా వుంటవి కనుక ఆగస్టు 15 వ తేదీ నుంచి, సెప్టెంబరు నెలాఖరు వరకు ఆంధ్రదేశంలో తూర్పు జిల్లా గుంతకల్లులోను, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలోను నడపడానికి నిశ్చయింపబడింది

"ఈ శిక్షణాలయాలలో తర్ఫీదు కాగోరువారు క్రింది చిరునామాలకు వెంటనే దరఖాస్తులు పంపించాలి

"(1) ఆలమూరు కేంద్రం "శ్రీ పుప్పెల్ల లక్ష్మీనారాయణగారు, (పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు) శిబిర విద్యాపకులు, ఆలమూరు తూర్పు గోదావరి జిల్లా".

"(2) గుంతకల్లుకేంద్రానికి 'ఆర్ సుల్తాన్ కన్వీనర్, భారత సేవకసమాజ్ గుంతకల్లు అనంతపురం జిల్లా'

"(3) తాడేపల్లిగూడెం కేంద్రానికి "తుమ్మలపల్లి సత్యనారాయణగారు పిప్పర (వయా) పెంటపాడు పశ్చిమ గోదావరి జిల్లా"

"ఈ మూడు శిక్షణ కేంద్రములు ఆగస్టు నెలలోను మరి మూడు కేంద్రాలు సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 15 వరకు విశాఖపట్టణం విజయవాడ, కడపజిల్లాలోను నిర్వహింపబడుతాయి 1955 ఏప్రిల్ నెలలో రాజమహేంద్రవరమునందు ప్రత్యేకంగా యువతులకు శిక్షణ కేంద్రం నిర్వహింపబడుతుంది 1955 ఏప్రిల్ నెలలో కాకినాడలో విద్యార్థులకు శిక్షణ కేంద్రం నిర్వహింపబడుతుంది ఈ విషయమై వివరాలు తెలియగోరువారు యీ క్రింది చిరునామాకు వ్రాయ ప్రార్థితులు 'నరసింహదేవర సత్యనారాయణ, కన్వీనర్, భారత సేవక సమాజ్, ఆలమూరు, తూర్పుగోదావరి జిల్లా'

"విద్యార్థుల సంఘాలు వివిధ కాలేజీలలో ఏర్పాటై వున్నవిగాన ఈ శిక్షణాలయాలలో తర్ఫీదు పొందగోరేవారు ముందుగా వారివారి సంఘాధ్యక్షులద్వారా తెలియజేసిన యెడల, శిక్షణ కేంద్రాలు అవసరమైన ప్రదేశములలో విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహింపబడుతాయి"

పెద్ద పసుపల గ్రామంలో అగ్నిప్రమాదం

జమ్మలమడుగు, జూన్ 7—ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు పెద్ద పసుపల గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించగా 8 గడ్డివాములు 7 కొట్టాలు పూర్తిగా కాలిపోయినవి దాదాపు ఆరువేల రూపాయల వరకు నష్టం కలిగినట్లు అంచనా వేయబడింది ప్రొద్దుటూరు నుండి అగ్నిమాపక దళం వచ్చి మంటలు ఆర్పివేసింది ఏటా పెద్ద పసుపల మొదలగు గ్రామాలలో అగ్ని ప్రమాదాలు జరుగుతున్నవి

అగ్నిప్రమాదంలో పదివేలు నష్టం

మంగళగిరి, జూన్ 10—ఈ పూరిలో ఎడిమిడి బజారులో మార్కెట్టు సమీపంలో అగ్నిప్రమాదం సంభవించగా అయిదు ఇళ్ళు తగులబడి పోయినవి సుమారు పది వేలు నష్టం కలిగినట్టు అంచనా వేయబడింది

తెలుగునాడు

చీరాల 10 వ తేదీని యిక్కడికి రానున్న ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి పౌరసన్మానం చేసే విషయమై చర్చించడానికి 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక మునిసిపల్ కౌన్సిల్ సమావేశం చెయిర్మన్ శ్రీ పూటుకూరి సుబ్బారావుగారి అధ్యక్షతను ఏర్పాటుచెయ్యబడింది 4-45 గంటల వరకు కోరం ఏర్పడనందున సమావేశం రద్దు చెయ్యబడింది

• • •

గుంటూరు జిల్లా హెల్తాఫీసర్ కెప్టెన్ జి. సుదర్శననాయుడుగారు అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ హెల్తు ఆఫీసరుగా నియమింపబడ్డ సందర్భంలో ఆయన గౌరవార్థం చీరాల మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ ఊటుకూరి ఉపేంద్ర గుప్తగారు తమయింట అల్పాహార విందు చేశారు విందులో అధికార, అనధికార ప్రముఖులు పాల్గొన్నారు

• • •

గత నెల 31 వ తేదీన పోస్టాఫీసు సమీపంలో జరిగిన కారుప్రమాద సందర్భంలో ఆ కారు నడిపిన లైసెన్సులేని యువకుడు బాలకృష్ణనాయర్‌ని చీరాల పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ ఏ యస్ వుడ్‌గారు ఐ పి సి 304 ఎ సెక్షన్ క్రింద అరెస్టుచేసి బాపట్ల సబ్-జెయిలుకు రిమాండుకై పంపారు గుంటూరుజిల్లా బ్రేక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి భీమరాజుగారు గత బుధవారం యిక్కడికి వచ్చి ప్రమాదానికి గురియైన కారును పరీక్షచేసి కారు సరిగా వున్నదని సర్టిఫై చేశారని తెలుస్తున్నది

• • •

వేటపాలెం వాస్తవ్యులు మెసర్స్ కోట లక్ష్మయ్య నాయుడు సన్స్ 7 వ తేదీని పొగాకు రీడ్రైయింగ్ ఫ్యాక్టరీ స్థాపన దినోత్సవం జరిపారు ఈ సందర్భంలో ఫ్యాక్టరీ ఆవరణలో 1,500 మంది పేదలకు సంతర్పణ చేశారు

నిడదవోలు పశ్చిమ గోదావరిజిల్లా పోస్టుమెన్ అండ్ లోయర్ గ్రేడ్ అండ్ ఆర్ ఎమ్ ఎస్ స్టాఫ్ యూనియన్ మహాసభ 5 వ తేదీని సంఘాధ్యక్షులు జనాబ్ అబ్దుస్ సలాం అధ్యక్షతను ఇక్కడ జరిగింది సభకు పోస్టల్ సూపరింటెండెంటు, జిల్లాలోని పలువురు ప్రతినిధులు వచ్చారు నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగినవి తాడేపల్లిగూడెం బ్రాంచి పోస్టుమెన్ యూనియన్‌ను గుర్తించవలసిందని రాష్ట్ర సంఘాన్ని కోరుతూ తీర్మానం చేశారు, జిల్లాలోని పోస్టుమెన్‌లకు ఎక్కువ పని ఉండటంవల్ల అదనపు సిబ్బందిని వేయవలసిందని సూపరింటెండెంటును కోరడమైనది.

• • •

నిడదవోలు విజ్ఞానకళాశాల 13 వ వార్షికోత్సవ సందర్భంలో ఈ నెల 6 వ తేదీ రాత్రి విజ్ఞాన కళాశాల విద్యార్థి నాట్యమండలి వారిచే కళాశాల ఆవరణలో 'భూకైలాసం' నాటకం ప్రదర్శించారు. డాక్టర్ మునుసూరి రామకృష్ణయ్యగారు నారదపాత్ర వేసిన బాలికకు అయిదు రూపాయలు బహూకరించారు

గుంటూరు గుంటూరు రామచంద్రపురం అగ్రహారంలో ఫ్రెండ్స్ యూనియన్ సొసైటీ లైబ్రరీ యాజమాన్యాన ఇటీవల శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి దేవాలయంలో మధ్య శ్రీ కాశీకృష్ణాచార్యులుగారి అధ్యక్షతన ద్వైత, విశిష్టాద్వైత, మత తత్వాలనుగూర్చి మధ్య శ్రీ పళ్ళెపూర్ణ ప్రజ్ఞాచార్యులు, బ్రహ్మశ్రీ జొన్నలగడ్డ వీరభద్రశాస్త్రి, శ్రీమాన్ బెల్లంకొండ రామనాచార్యులుగార్లు ఉపన్యసించారు ఆఖరిరోజున సభాధ్యక్షులు త్రిమతాలను సమీక్షించారు.

రాజమండ్రి నేషనల్ మలేరియా కంట్రోల్ వారోత్సవాన్ని 7 వ తేదీని మలేరియా నివారణ స్కీమ్ ఇన్‌చార్జి హెల్తాఫీసర్ డాక్టర్ యన్. యమ్ మాదేశయ్యగారు ప్రారంభించారు మలేరియా నివారణ కార్యాలయం లేబరేటరీలో ఎంటొమొలాజికల్ అసిస్టెంటు శ్రీ జి కె నాయుడుగారు ప్రదర్శనం ఏర్పాటుచేశారు ఈ సందర్భంలో కంబాలపేటలో బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది సభలో డాక్టర్ యన్ యమ్ మాదేశయ్య, డాక్టర్ రాజారావు, శ్రీ ఎ బి కామేశ్వరరావు, శ్రీ పి వెంకటస్వామిగార్లు ఉపన్యసించారు.

కొవ్వూరు కొవ్వూరు తాలూకా ప్రజా-సోషలిస్టు పార్టీ వర్కర్ల సానుభూతిపరుల సమావేశం 6 వ తేదీని డాక్టర్ నాదెళ్ళ వేణుగోపాలంగారి అధ్యక్షతను జరిగింది ప్రస్తుతం కొవ్వూరు తాలూకాలో జరుగుతున్న భూదాన యజ్ఞయాత్రను బలపరచవలసిందని కోరుతూ తీర్మానించారు శ్రీయుతులు కుంటముక్కల బుచ్చిరాయుడు (కార్యదర్శి), వారణాసి సుబ్బారావు (సహాయకార్యదర్శి) కె యస్ సుదర్శనం (సహాయకార్యదర్శి); కోసూరి పుల్లయ్య, మందరపు అప్పారావు, కందికొండ భానుమూర్తి కొడవంటి బులిరాజు ఎలమాటి సత్యనారాయణ, కస్సే అమ్మారావు, కనుమూరి జానకిరామరాజు, సూరి పూర్ణానందరావు (సభ్యులు) గార్లతో తాలూకా కార్యవర్గం ఎన్నుకొనబడింది,

మంగళగిరి కృష్ణా సిమెంటు వర్కర్ల యూనియన్‌వారు సమ్మె చేస్తున్న సందర్భంలో సమ్మెదార్ల కోర్కెలు న్యాయమైనవని ప్రజలకు తెలుపుటకు గాంధి చౌకులో రాయప్పగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది శ్రీ నూతక్కి రంగారావు, శ్రీ పంగులూరి కోటేశ్వరావుగార్లు సమ్మెదార్ల కోర్కెలకు ప్రభుత్వం, మేనేజిమెంటు సమ్మతించవలసిందిగా కోరారు

పెదనందిపాడు ఎగువకాలువ స్కీము

మూడవ వంతు ఖర్చు భరించడానికి రైతుల సంసిద్ధత

గుంటూరు, జూన్ 5—1953 వ సంవత్సరం జనవరిలో తక్కెళ్లపాడు గ్రామంలో జరిగిన పెదనందిపాడు ఎగువ కాలువ స్కీముకు ప్రాంతీయ రైతు మహాసభలో రైతులు తాము ఈ స్కీముకు కాగల ఖర్చులో మూడవ వంతు యకరాల వారిగా మూడు సమాన వంవత్సర వాయిదాలలో చెల్లించడానికి తీర్మానించుకొని, వెంటనే ఈస్కీమును అమలు ఎరపవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు అప్పటినుంచి రాయబారాల ద్వారా, విజ్ఞప్తుల ద్వారా, ప్రభుత్వాన్ని అర్థిస్తున్న ఫలితంగా ఈ స్కీముకు కాగల ఖర్చులో మూడువంతును ప్రభుత్వానికి చెల్లించడానికిసంసిద్ధంగావున్నారా అని ఇటీవల ప్రభుత్వం గుంటూరు రెవిన్యూ శాఖ వారిని అడిగింది.

అందుపై, గుంటూరు తహశీల్దార్ శ్రీ జగన్మోహన రావుగారు పెదనందిపాడు ఎగువ కాలువ సంఘం చెయిర్మన్ శ్రీ బి వి శివయ్యగారు వారంరోజులుగా ఈ స్కీము వలన ప్రయోజనము పొందే తక్కెళ్ళపాడు, వుప్పలపాడు, వేమండ్ల, సుద్దపల్లి నారాకోడూరు గొడవర్రు, అనంతవరప్పాడు, లేమల్లిపాడు, చమళ్లమూడి- మొదలగు గ్రామాలకు వెళ్ళి రైతులకు స్కీము వివరాలు తెలుపగా, అన్ని గ్రామాలలోని రైతులు తాము యివ్వదలచిన మూడవ వంతు-అనగా యకరం ఒకటికి సుమారు రు 70/-లు—తక్కెళ్ళపాడు సభలో నిర్ణయించుకొన్న విధంగా మూడు సమాన సంవత్సర వాయిదాలలో చెల్లించడానికి సంసిద్ధతను తెలియజేస్తూ తహశీల్దార్‌కు వ్రాతపూర్వకంగా తెలియజేశారు

శ్రీ బి వి శివయ్యగారు పతి గ్రామంలోను జరిగిన రైతుల సభలో స్కీము వివరములను గురించి క్రింది విధంగా తెలియజేశారు

"కృష్ణానదికి వుండవల్లి వాగు సమీపాన ప్రత్యేక హెడ్‌స్లూయిస్‌ను నిర్మించి, అచటినుంచి మంగళగిరికి తూర్పుగాను, చినకాకాని, పెదకాకాని, తక్కెళ్ళపాడులకు తూర్పుగాను బుడంపాడుకుదక్షిణంగాను వచ్చి, అచట రోడ్డునకు దక్షిణాన రెండు పాయలుగా చీలి, ఒక పాయ కోవెలమూడివరకు, రెండవ పాయ యామర్రు వాగువరకూ వెళ్లను కృష్ణ వద్ద ఆనకట్టనుంచి అదనంగా 26,000 యెకరాలకు నీటి సప్లయి చేయుటకు వీలున్నది పెదనందిపాడునకు 9 మైళ్ళ దూరాన వున్న యామర్రువరకే 26,000 యెకరములు ఆయకట్టులోనికి రాగలవని అందువలన అచటికే ఈ కాలువను ఆపివేశారు అందువలన ఈ కాలువ స్కీమునకు "గుంటూరు ఛానల్" స్కీము-అని యిటీవల ఇంజినీరింగ్ శాఖవారు పేరు మార్చారు కృష్ణా వెస్టరన్ హైలెవెల్ చానల్ ప్రాంతంలో 22 400 ఎకరాలకు సకాలంలో నీరు పుష్కలంగా అందుటకుగాను గుంటూరు చానల్ 4-1-550 మైలు వద్దనుంచి ఒక బ్రాంచి కాలువను తవ్వి, కృష్ణా వెస్టరన్ హైలెవెల్ ఛానల్‌కు కలుపుటకు వుద్దేశించారు

"కృష్ణ ఆనకట్టవద్ద నుండి యామర్రు వరకు ఈ స్కీమునకగు రు 63,19 000 లలో కృష్ణా వెస్టరన్ హైలెవెల్ ఛానల్ భూములకు వుద్దేశించిన బ్రాంచి కాలువకు రు 9,15 000 లు అగునని, రు 54,04,000 లు కొత్తగా గుంటూరు తాలూకాలో 26 180 యకరములను ఆయకట్టులోనికి తేగల గుంటూరు ఛానల్‌కు ఖర్చు ఆగునని ఎస్టిమేటు వేసివుంచారు అనగా క్రొత్తగా ఆయకట్టులోనికి రాగల భూములకు యకరం ఒకటికి రు206/-లు అగునని అందు మూడవ వంతు సుమారు రు 69 లనే ఆయకట్టు రైతులు మూడు సమాన సంవత్సర వాయిదాలలో చెల్లించడానికి సంసిద్ధతను వెలిబుచ్చుతున్నారు ఈ విధముగా రైతులు సహకార మిచ్చుచున్న ఈ స్కీము వలన ప్రభుత్వమునకు 3 68% లాభముండునని, యిది మిక్కిలి ఉపయోగకరమైన స్కీము అని, వెంటనే ఈ స్కీమును అమలుజరుప వచ్చునని, ఇంజినీరింగ్ శాఖవారు ప్రభుత్వానికి నివేదిక పంపారు"

గ్రామీణ ప్రజల జీవనాన్ని అభివృద్ధి చేయగల స్కీములకు రైతులు సహకరిస్తున్నందులకు శ్రీ బి వి శివయ్యగారు అభినందించారు రైతుల ఈ సహకారాన్ని అందుకొని, ఈ స్కీమును వెంటనే అమలు జరుప వలసినదిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

తిరువూరులో గృహపరిశ్రమల శిక్షణ కేంద్రం

విజయవాడ జూన్ 10—శ్రీమతి ఎర్నేని దమయంతిగారు ఇలా వ్రాస్తున్నారు.—

"ఈ సంవత్సరం తిరువూరు(కృష్ణా)నందలి ఆంధ్రమహిళా బేసిక్ శిక్షణ కేంద్రానికి అనుబంధంగా స్త్రీలకును, 'శ్రీనికేతన్'లో పురుషులకునుగృహపరిశ్రమలశిక్షణ కేంద్రాలు రెంటిని నడపడానికి నిశ్చయింపబడింది ఈనెల 25 వ తేదీని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గారు వాటికి ప్రారంభోత్సవం చేస్తారు

"వృత్తి విద్యలతోపాటు ఉద్యోగార్హతలకు తగినట్లు సామాన్యవిద్య నేర్పబడుతుంది 8 వ తరగతినుంచి ఇంటర్మీడియట్ పరీక్ష వరకు హాజరగుటకు వీలుగా విద్యాశిక్షణ యివ్వబడుతుంది అర్హతలననుసరించి ప్రవేశమివ్వబడుతుంది

బీదలకు, నిరాధారులకు మాత్రం, నెలకు 20/-రూపాయల వేతనమివ్వబడుతుంది చేరదలచినవారు ఈనెల 20 వ తేదీన నెలెక్షన్ నిమిత్తం ఆంధ్రమహిళా బేసిక్ శిక్షణ కేంద్రంలో హాజరు కావాలి

"వివరాలకు ప్రధానోపాధ్యాయినికి వ్రాయవచ్చును"

'రామమూర్తి కమిటీ సూచనలను అమలుపరచాలి'

రాష్ట్ర గౌడ మహాజన సంఘాధ్యక్షుని హితవు

మద్రాసు, జూన్ 9—ఆంధ్రరాష్ట్ర గౌడ మహాజన సంఘాధ్యక్షులు శ్రీ బత్తెన మార్కండేయులుగారు 5 వ తేదీని గుంటూరులో శ్రీ గౌతు లచ్చన్న (యం యల్ ఎ.) గారి అధ్యక్షతను జరిగిన మాజీ గీతపనివారల జిల్లా సభకు హాజరై మదరాసు వచ్చి దిగువ ప్రకటన చేస్తున్నారు —

"మద్య నిషేధ చట్టం అమలులోనికి వచ్చి ఏడు సంవత్సరాలు గడచిపోయినవి ఆంధ్రదేశంలో అనాదినుంచి కల్లుగీత ముఖ్య జీవనాధారంగా గల 30 లక్షల గీత పనివారలు వృత్తి పోయినందున, కడు దీనలై అనేక యిక్కట్లు పడుతున్నారు ప్రభుత్వం వీరికి యితర వృత్తులు కల్పించలేకపోయింది

"వాల్తేరులో శాసనసభ రామమూర్తి కమిటీ నివేదికలోని సిఫార్సులను అమలు వరచవలసిందిగా తీర్మానించింది ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు కనుపించడం లేదు గత్యంతరం లేక గీత పనివారలు మే 15 వ తేదీనుంచి కృష్ణాజిల్లాలో సత్యాగ్రహం ప్రారంభించారు ఇప్పటికే రాజమండ్రిజైలులో సుమారు 200 మంది ఒక సంవత్సరం కఠినశిక్ష ననుభవిస్తున్నారు మే 27 వ తేదీని రామమూర్తికమిటీ నివేదిక చర్చకు వచ్చునని, తమకు మేలు కలుగునని ఆశతో తాత్కాలికంగా సత్యాగ్రహం నిలిపివేయబడింది మరల ఈ సత్యాగ్రహం జూన్ 10 వ తేదీనుంచి ప్రారంభించడానికి నిశ్చయించారు. ఈ సారి ఈ సత్యాగ్రహం రాష్ట్ర వ్యాప్తంగా జరుగగలదు

"వందలకొలది గీత పనివారలు సత్యాగ్రహం చేసి చావో, బ్రతుకో తేల్చుకొనవలెనన్న దృఢసంకల్పంతో ముందుకు వస్తున్నారు ఈ సత్యాగ్రహం తీవ్రరూపం దాల్చే టట్లు కనబడుతున్నది. గీత పనివారల ఉద్యమంపట్ల సానుభూతి చూపుటకై ప్రజా-సోషలిస్టు పార్టీవారు కూడా జూన్ 20 వ తేదీ నుంచి కోర్టులవద్ద పికెటింగ్ చేయడానికి నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. కృషికార్ లోక్‌పార్టీ శాసనసభ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్నగారిని ప్రభుత్వం అరెస్టు చేసినచో, గీత పనివారల సత్యాగ్రహం యెడల సానుభూతి చూపుటకై తానుకూడా జైలుకు వెళ్లుటకు సిద్ధంగా వున్నామని సుప్రసిద్ధ న్యాయవాదులు, ప్రజా-సోషలిస్టు పార్టీ ముఖ్యసభ్యులు, శాసనసభ్యులు శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు పంతులుగారు ,5 వ తేదీని గుంటూరు పుర గాంధీ పార్కులో జరిగిన బహిరంగ సభలో పదివేల మందిజనుల యెదుట ప్రకటన చేశారు గుంటూరు జిల్లా రేపల్లె వాస్తవ్యులు శ్రీ ఆవగాని భగవంతరావు (అడ్వకేట్) గారు, గుంటూరు వాస్తవ్యులు శ్రీ వడ్డింగుంట వెంకటేశ్వర్లుగారు గుంటూరు జిల్లాలో వివిధ ప్రాంతములందు సత్యాగ్రహం నడుపుటకు పూనుకున్నారు

"ఉత్తర సర్కారులు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలోను, రాయలసీమలోని యితర జిల్లాలలోను సత్యాగ్రహం చేయుటకు తగిన ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నవి.

"ఇప్పుడచే మలమలమాడి పోతున్న త్రీలు కూడా, పురుషులతోపాటు ఈ సత్యాగ్రహోద్యమంలో పాల్గొని జెయిలుకు వెళ్లుటకు ముందడుగు వేస్తున్నారు ఇతర కులస్థులు కూడా గీత పనివారల పట్ల సానుభూతి చూపుటకై సత్యాగ్రహం చేయుటకు పేర్లిచ్చి ముందుకు వస్తున్నారు

కమ్యూనిస్టు పార్టీవారు "కార్మిక గీత పనివారల సంఘం" అను పేరుతో వారికి సహాయం చేయుటకై తీవ్రంగా ఆలోచిస్తున్నారు 1950 నుంచి గీత పని వారలకు బంజరు భూముల నిప్పించుటకు సకల ప్రయత్నములు చేసి విఫలుడనైనాను ఎచ్చటను ఒక సెంటు భూమి కూడా వారికి యిచ్చి వుండలేదు

"ముఖ్య మంత్రి శ్రీ టి ప్రకాశం పంతులు గారిని, డిప్యూటీ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని, మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ యస్ బి పట్టాభి రామారావుగారిని ఆర్థికమంత్రి శ్రీ టి విశ్వనాధం గారిని, జెయిలులోవున్న గీత పనివారి నందరిని వెంటనే విడుదలచేసి, కనీసం రామమూర్తి కమిటీ నివేదికలోని సిఫార్సులను వెంటనే అమలు జరిపి గీత పనివారల సమస్యను పరిష్కరించవమని వినయ విధేయతలతో ప్రార్థిస్తున్నాను"

శ్రీ నోముల వాసుదేవుగారి మృతి

ఖమ్మంమెట్టు, జూన్ 8—నిన్న ఉదయం స్థానిక వర్తకసంఘం ఉపాధ్యక్షులు శ్రీ నోముల వాసుదేవుగారు, గుండెజబ్బుక్రిందపడి మరణించారు శ్రీ వాసుగారు నిరాడంబరులు గత 15 సంవత్సరాలనుంచి వర్తకసంఘానికి చేసిన సేవ అపారం వీరు పెక్కు ప్రజాహిత కార్యములను ప్రోత్సహించి నడిపించినారు వీరి మరణవార్త వినినతోడనే మార్కెట్టు మూసి వేయబడినది వర్తక వ్యాపారాలు నిలిపివేయబడినవి మిల్లులు కట్టివేయబడినవి జగ్గయ్యపేట, విజయవాడనుండి వారి బంధువులు రాగానే 2 గంటలకు ఆబాలగోపాలం శవం వెంట ఊరేగింపుగా బయలుదేరి దహన సంస్కారం జరిపారు

ఈయన వయస్సు 55 సంవత్సరాలు వృద్ధ జనని సోదరులు, భార్యాపిల్లలు దుఃఖంలో వున్నారు

ఈ రోజు సాయంకాలం వర్తకసంఘం నూతన భవనమునందు రాయపూడి రంగయ్యగారి అధ్యక్షతన సంతాప సభ జరిగింది మిల్లు, కమిషను బట్టలు మొదలగు వ్యాపారస్థులు సమావేశంలో పాల్గొన్నారు కొందరు వారినిగురించి గేయాలు రచించి చదివారు వర్తకసంఘ కార్యదర్శి శ్రీ గెల్లా కేశవరావుగారు, ముక్తి పిచ్చయ్య ప్రభృతులు కీర్తిశేషులను గురించి మాట్లాడినారు వారి కుటుంబమునకు అధ్యక్షులు వర్తకసంఘపక్షమున సంతాప తీర్మానం చేశారు.

ఇంకొల్లులో వ్యభిచార నిర్మూలన చట్టం

వెంటనే అమలుపరచాలని డిప్యూటీ తహసీల్దార్ సిఫారసు

చీరాల, జూన్ 6—ఇంకొల్లు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద కారణాలను చీరాల డిప్యూటీ తహశీల్దార్ శ్రీ జె వి ఆంజనేయులుగారు విచారించి అందుకు కారణం వ్యభిచార కలహాలని తెలుసుకొని ఇంకొల్లులో వ్యభిచార నిర్మూలన చట్టం వెంటనే అమలు జరపాలని, లేనిచో ఇంకొల్లులో శాంతి వుండదని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు నేడు తెలిసింది.

ఒకని అరెస్టు

చీరాల, జూన్ 6— ఇటీవల ఇంకొల్లులో జరిగిన అగ్నిప్రమాదం విషయమై ఇంకొల్లు పోలీసువారు చేసిన దర్యాప్తుల ఫలితంగా యింకొల్లు కాపురస్థుడు ముస్లిం యువకుడు ఖాన్ అహమ్మది (20 సంవత్సరాలు) అనే అతనిని అరెస్టుచేసి, చీరాల సబ్-మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరచారు

ముద్దాయి తరపున బాపట్ల న్యాయవాది యన్ రామచంద్రరావుగారు బెయిల్ అప్లికేషను దాఖలుచేశారు, కాని సబ్-మేజిస్ట్రేటు బెయిల్ దరఖాస్తును నిరాకరించి ముద్దాయిని బాపట్ల సబ్-జయిలుకు రిమాండు చేశారు, ఇంకొల్లు పోలీసు సబిన్‌స్పెక్టర్ శ్రీ యం నరసింహదాసుగారు ఐ పి సి 436 వ సెక్షన్‌క్రింద కేసు రిజిస్టరుచేసి, యింకను దర్యాప్తు గావిస్తున్నారు ఈ సందర్భంలో మరికొందరిని త్వరలో అరెస్టు చేయగలరని తెలుస్తున్నది.

బెంగుళూరు తెలుగు సాహితీ సమితి

శ్రీ కె. రామకోటీశ్వరరావుగారి గౌరవార్థం సభ

బెంగుళూరు, జూన్ 8—బెంగుళూరు తెలుగు సాహితీ సమితి ఆధ్వర్యాన "త్రివేణి" సంపాదకులు శ్రీ కోలవెన్ను రామకోటీశ్వరరావుగారి గౌరవార్థం ఒక సభ జరుపబడింది సభకు సుప్రసిద్ధ కన్నడ రచయిత, విద్వాంసులు అయిన శ్రీ మాస్తి వెంకటేశయ్యంగార్ అధ్యక్షత వహించారు నగరంలోని ప్రముఖాంధ్ర కన్నడ విద్వత్కవులు మహిళలూ చాలామంది సభకు హాజరైనారు సమితి స్థాపన, ఆశయాలు, కార్యక్రమాన్ని గురించి, సమితి ఉపాధ్యక్షులు శ్రీ వి టి కుమార్‌గారు వివరించి సభికులను పరస్పరం పరిచయం చేయించి స్వాగత వాక్యాలు పలికారు అధ్యక్షులు మాట్లాడుతూ తెలుగు, కన్నడ భాషల్ని కవలపిల్లలవలె పోషిస్తూ ఆదరిస్తున్న సాహితీసమితి సోదర సంస్థలకు మార్గదర్శకంగా ఉండగలదన్నారు.

తర్వాత శ్రీ రామకోటీశ్వర రావుగారు ఇలా చెప్పారు

"ఏ ఆశయాలతో "త్రివేణి" స్థాపించబడిందో ఆ ఆశయాల్నే పురస్కరించుకొని కృషి చేస్తున్న మీ సమితిని చూచి ఎంతో ఆనందిస్తున్నాను 'త్రివేణి' మూలంగా నాకీ ఊళ్ళోని విద్వాంసులూ, కవులూ, పండితులూ ఎందరో పరిచయమైనారు ఈ కారణాన నాకు ఆప్తమిత్రులు బెంగుళూరు వచ్చినప్పుడల్లా ఇది మా ఇండరే అనే భావన కలుగుతుంది ఇక్కడివారి ఆత్మీయత, ప్రేమ దానికికారణం ఆంధ్రనుంచీ ఇక్కడికి రాగల విద్వత్కవులందరును ఇక్కడి విద్వాంసుల్నీ, పండితుల్నీ కలుసుకోవాలి కన్నడ వాఙ్మయనిధిని తరచి మాస్తే వజ్రవైడూర్యాలలాంటి ఆ మూల్య రత్నాల్ని చూడగలుగుతాము".

అతిథులతరపున శ్రీ కె సంపద్గిరిరావుగారు (ప్రిన్సిపాల్ నేషనల్ కాలేజీ) సమితి కార్యవర్గాన్ని అభినందించారు తర్వాత శ్రీ మాస్త్రి "త్రివేణి" పత్రికా రజతోత్సవాన్ని జరుప వలెనని సూచించారు, ఈ సందర్భంలో ఆధ్వర్యం వహించి ఉచితరీతి దీన్ని నెరవేర్చటానికి సాహితీ సమితి అన్ని విధాలా తగినదని వారన్నారు సమితి ఉపాధ్యక్షులు శ్రీ వి టి కుమార్‌గారు దీనికిసమితి ఆధ్వర్యం వహించడానికి సర్వదా సిద్ధంగా ఉన్నదని ప్రకటించారు హర్షధ్వానాలతోనూ, కార్యదర్శి శ్రీ బి కృష్ణమూర్తిగారి ధన్యవాదాలతోను సభ ముగిసింది

చీరాల వర్తక ప్రముఖుని కాలధర్మం

చీరాల, జూన్ 5—ఈ పూరి వర్తక ప్రముఖులు, గుప్తదాత, "వైశ్య పితామహ" శ్రీ కొత్తమాసు రంగనాయకులు గుప్తగారు గత నాలుగు రోజులనుంచి సుస్తిగా వుండి నిన్న మధ్యాహ్నం 12-40 గంటలకు స్వర్గస్థులైనారు. బంధుమిత్ర జన సమక్షంలో తనువు చాలించారు శ్రీ గుప్తగారి వయస్సు 68 సంవత్సరాలు ఆయనకు భార్య, కుమారుడు, మనుమలు మనుమరాండ్రు కలరు

శ్రీ గుప్తగారి మృతికి సంతాప సూచకంగా పట్టణంలోని నూలు, రంగులు, పత్తిముల దుకాణములన్నీ మూసివేశారు

శ్రీ గుప్తగారి శవాన్ని పుష్పా పూలతో అలంకరించి మేళతాళాలతో చీరాల ముఖ్య వీధులలో పూరేగించి శ్మశానానికి తీసుకొనిపెళ్లారు ఊరేగింపులో పురప్రముఖు లెల్లరు పాల్గొన్నారు శ్రీ గుప్తగారి శవానికి ఆయన కుమారుడు శ్రీ సుబ్బారావుగారు దహన సంస్కారం చేశారు.

Gevaert 1894 60 1954

ఫోటోగ్రఫీకి 60 ఏండ్ల సర్వీసు





గెవాపాన్ 33

పగటి వెలుతురుకు, రాత్రి వెలుతురుకు హైస్పీడ్ పాన్‌క్రోమటిక్ ఫిలిం–

గెవాక్రోమ్ 30

పగటి వెలుతురుకు ఆదర్శమైన ఆర్తో క్రోమటిక్ ఫిలిం

ఉచిత కరపత్రమునకు, గెవార్ట ఎక్సుపోజరు కాల్క్యులేటరుకు వ్రాయండి:

Allied Photographics Limited

అలయిడ్ ఫొటోగ్రాఫిక్సు లిమిటెడ్,

(మెయిలింగ్ డిపార్టుమెంటు) కస్తూరి బిల్డింగ్, జంషెడ్జీ టాటా రోడ్డు, బొంబాయి-1

బ్రాంచి ఆఫీసులు: బొంబాయి – కలకత్తా – మద్రాసు – న్యూఢిల్లీ

ఫ్లిట్‌లో మేము ఆరు కీటక నాశినులను చేర్చుటకు కారణము

ఏ ఒక్క కీటకనాశిని అన్ని కీటకములకు సమానముగ ప్రాణాంతకము కాదు ఉదాహరణకు కీటకనాశిని 'ఎ' అది జల్లినచోటగల ఈగలన్నిటిని చంపవచ్చును కాని బొద్దింకలను కొన్నిటిని మాత్రమే నాశనముచేసి దోమలను వేటిని నాశనము చేయకపోవచ్చును





మరో విధముగ కీటకనాశిని 'బి' అన్ని బొద్దింకలను చంపవచ్చును. దోమలను కొన్నిటినే నాశనముచేసి ఈగలను వేటిని నాశనము చేయకపోవచ్చును.

నిజానికి అన్ని కీటకములను నాశనముచేయుటకు ఫ్లిట్‌లో వలె వివిధ కీటక నాశినులను కేర్పడమే ఏకైక నిశ్చయ మార్గము ఫ్లిట్‌లో ఆరు ప్రాణాంతక వస్తువులు జాగ్రత్తగా అత్యధిక మూపకమునకు సరిపడునట్లు చేర్చబడియున్నవి ఫ్లిట్ మీరు కొనగల ఏ యితర కీటకనాశినులకంటె అధిక శక్తివంతముగ పనిచేయుటకు కారణము యీ సమకూర్పు ఫలితమే '



స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెని

(కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)

సరాసరి రు. 15,000 గెలుపు

నం 6 ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డులో సిపాయిభార్య గెలుపు

(మా ప్రత్యేక ప్రతినిధి నుండి)

నం 6 ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డులో గెలుపబడిన మొదటి బహుమతి రు 15,000 లు ఆమె ఒక ఇలు కొనుక్కోడానికి తన ఇద్దరు బిడ్డలకు చదువు చెప్పించడానికి తోడ్పడుతుంది

ఆల్ కరెక్టు ఎంట్రీ పంపిన శ్రీమతి ఆర్ రాజాంబాళ్, తిరుచిరాపల్లి సిగ్నల్ రెజిమెంటులో (టి/పి) హవల్దారుగా వున్న శ్రీ ఎస్ రామదాసు భార్య ఈమె ఒకతే ఆల్ కరెక్టు ఎంట్రీ పంపి సరాసరి మొదటి బహుమతి రు 15,000 లు గెలిచింది

ఈమె క్రమం తప్పకుండ పోటీ చేస్తూనే వున్నది అనేక స్వల్ప బహుమతులను ఇదివరకు గెల్చుకున్నది తన ఎంట్రీ ఆల్‌కరెక్టుగా వున్నదన్న విషయం ఆమెకు ఆశ్చర్యం కలుగజేసింది ఆమెకు ఈ శుభవార్త తెలిసేవరకు ఆమె తన ఎంట్రీ సంగతే మరచిపోయింది తన ఎంట్రీకి కాపీని గూడ పెట్టుకోలేదు

ఆమె వయస్సు 26 సం॥లు ఇద్దరు బిడ్డల తల్లి 4½ సం ల పిల్లవాడు, 2½ సం ల ఆడపిల్ల వున్నారు

"ఎక్కువ విద్యా సంస్కారంలేని నాబోటి వ్యక్తి యింత ఘనవిజయం పొందితే ఇది స్క్వేర్ వర్డ్సులో పాల్గొనడానికి అనేకమందికి ప్రోత్సాహం తప్పక కలిగిస్తుంది నేను యింకా స్క్వేర్‌వర్డ్సులో పాల్గొంటూనే వుంటాను" అని ఆమె తెలియజేసింది.

ఆంధ్రప్రభ ప్రకటన

నెల్లూరుజిల్లా, కందుకూరులో 12 6 54 నుండి శ్రీ పి వరదయ్యకు బదులు, కందుకూరు, నందవారి వీధిలో న్యూస్ ఏజంటు, శ్రీ ఎన్ మార్కండేయశర్మ, తన బాధ్యత మీద "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు ఏజంటుగా నియమింపబడెను

మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు-2

కొరియా ఎన్నికలు:

సమితి పర్యవేక్షణను కమ్యూనిస్టులు కాదంటే చర్చలు విఫలమైనట్టే

—కాదనే చౌ ఎన్-లై పునరుద్ఘాటన

జెనీవా, జూన్ 11—

కొరియాలో ఎన్నికలపై మిత్రరాజ్యసమితి పర్యవేక్షణకు కమ్యూనిస్టులు అంగీకరించని పక్షంలో 19 రాజ్యాల సమావేశం విఫలం కావడం తథ్యమని పాశ్చాత్య రాజ్యాలు నేడు ప్రకటించాయి

సమితి పర్యవేక్షణ ప్రతిపాదనను చైనీస్ ప్రధాని తిరస్కరిస్తూ నిజమైన తటస్థరాజ్యాలేవో తెలుసుకొనడం అవసర మన్నాడు

కొరియా సమస్యపై చెప్పవలసిందంతా చెప్పబడిందని ఫ్రెంచి విదేశాంగ మంత్రి ముష్యూర్ బిదో అన్నాడు

బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా, న్యూజిలెండ్, బెల్జియం, థాయిలెండ్‌లు మిత్రరాజ్యసమితికే ప్రపంచ సంస్థగా అధికారం కలదనిఅన్నాయి

ఉత్తరకొరియా చైనీస్ వాదాన్ని సమర్థించింది,

ఒక సోవియెట్ ప్రతినిధి ఆ తర్వాత వ్యాఖ్యానిస్తూ మిత్రరాజ్యసమితి ఎజెన నేడు చెయ్యబడిన ప్రసంగాలన్నీ ఒడంబడికకు అవరోధకరంగానే వున్నాయని అన్నాడు.

సమితి పర్యవేక్షణపైన స్వేచ్ఛగా ఎన్నికలు జరిపించడంపైన ఏర్పడ్డ విభేదాలను తొలగించడానికి కొనసాగిన చర్చలు ఫలించలేదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ అన్నాడు

సమావేశం విఫలమైతే, ఆ సంగతిని మిత్రరాజ్యసమితికి తెలియ జేయవలసి వుంటుందనీ, అది జరిగినపుడే రాజకీయ పరిష్కారానికి తగు కృషి పునఃప్రారంభం కావడానికి వీలుండగలదనీ మిస్టర్ ఈడెన్ అన్నాడు

ఉత్తర కొరియాకు వీటో అధికారంతో మొత్తం కొరియన్ సభ్యులతోనే ఎన్నికల నిర్వహణకు ఒక కమిషన్‌ను ఏర్పాటు చెయ్యాలంటూ గత శనివారంనాడు సోవియెట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మొలటావ్ ప్రతిపాదించిన తీర్మానంపై ఒడంబడిక కుదిరే అవకాశాలు తనకు కనిపించడం లేదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి అన్నాడు.

ఎన్నికల నిర్వహణ భారాన్ని సక్రమంగా నిర్వహించనేరని ఒక మిశ్రమ సంఘానికి దానిని యివ్వవలసివస్తే ఆ ఎన్నికలు అసలు జరగక పోవచ్చునని, జరిగితే నిర్నిబంధంగా వుండక పోవచ్చుననీ భావించవలసి వుంటుందని కూడా మిస్టర్ ఈడెన్ అన్నాడు

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో ఇండో-చైనాపై చర్చలలో పాల్గొని తిరిగివచ్చిన కొన్నిగంటలకే ఈ సమావేశానికి హాజరైన ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిదో మిత్రరాజ్యసమితి అధికారంపై కమ్యూనిస్టులు వెలిబుచ్చిన కుశంక లన్నిటిని తిరస్కరించాడు

ఉభయపక్షాల మధ్యగల తీవ్రవిభేదాలను ప్రజలు గుర్తించడానికి వీలు కుండా కప్పిపుచ్చడానికే సోవియెట్ విదేశాంగమంత్రి ప్రతిపాదనలు లక్షించబడినట్లు తనకు స్పష్టపడి వుండకపోతే, వాటిలో పెక్కు ప్రతిపాదనలను తాను సమర్థించి వుండే వాడినని ఆయన అన్నాడు

మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంలోనే మొత్తం కొరియాలో నిర్నిబంధంగా ఎన్నికలు జరగలని థాయ్‌లెండ్ విదేశాంగమంత్రి ప్రిన్స్‌వాన్ వైదయకోన్ అన్నాడు

మొలటావ్ పథకం పరిష్కారానికి తోడ్పడేది కాదని తిరస్కరిస్తూ ఎన్నికల నిర్వహణకు నియమించబడె సభ్యుల మాట చెల్లకుండా కమీషన్ల నియామకానికి అంగీకరించలేకపోవడం తనకు ఎమ్మితంకాదని కూడా ఆయన అన్నాడు

చైనా వైఖరిలో మార్పులేదు

కొరియాలో మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంలోనే ఎన్నికలను జరపాలన్న సూచన తమకు అంగీకారం కాదని పునరుద్ఘాటిస్తూ మొలటావ్ పంచసూత్ర ప్రణాళిక ప్రాతిపదికగా చర్చను కొనసాగించవచ్చుగదా అని చైనీస్ ప్రధాని మిస్టర్ చౌఎన్-లై అన్నాడు

మొత్తం కొరియాలో ఆరుమాసాలలోపుగా ఎన్నికలు జరగాలని, ఉత్తర, దక్షిణ కొరియన్ పార్లమెంటులు ఎన్నికల ఏర్పాట్లు చెయ్యడానికి ఒక కమిషన్‌ను నియమించాలని ఈ ఏర్పాట్లపై పర్యవేక్షణకు ఒక అంతర్జాతీయ కమిషన్‌ను నియమించాలని, ఆ కమిషన్‌లో కొరియా యుద్ధపరమణ సంఘంలోని రాజ్యాలకే సభ్యత్వం వుండాలని సోవియెట్ ప్రతిపాదిన సూచిస్తున్నది

ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య విభేదాలకు కారణమైన అంశాలను ప్రపంచాభిప్రాయానికి వదిలి పెట్టడానికి తాను సిద్ధమని జూన్ ఆయిదవ తేదీని అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడిల్‌స్మిత్ చేసిన ప్రకటన సింగ్మన్ రీ వర్గంవాదానికి అనుగుణంగా సమావేశం అనగత్యమనే అభిప్రాయంతోనే చేసినట్లు ... కొరియాపై తిరిగి సమావేశానికి తేదీ నిర్ణయించబడలేదు.

అమెరికా రక్షణ కార్యక్రమాలు

2,90,000 లక్షల డాలర్లు కేటాయింపు

వాషింగ్టన్ జూన్ 11—వచ్చే ఆర్థిక సంవత్సరానికి రక్షణ కార్యక్రమాలకు 2,90,000 లక్షల డాలర్లకుపైగా ఖర్చు చేయడానికి సమ్మతిస్తున్న బిల్లును అమెరికా సెనేట్ కేటాయింపుల సంఘం ఆమోదించింది.

ఆంగ్లో-చైనీస్ వాణిజ్యాభివృద్ధి

బ్రిటన్‌కు త్వరలో చైనా రాయబారవర్గం

జెనీవా జూన్ 11—ఆంగ్లో-చైనీస్ వాణిజ్యాభివృద్ధికిగల అవకాశాల పరిశీలనకై చైనానుంచి బ్రిటన్‌కు తొలిసారిగా ఒక రాయబారవర్గం వచ్చే మంగళవారం తర్వాత లండన్ చేరగలదని ఇక్కడి చైనీస్ రాయబారవర్గ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు

"జెనీవా చర్చలు విఫలమైతే ఆగ్నేయ ఆసియాకు రక్షణ వ్యవస్థ తప్పనిసరి కాగలదు"

—ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి హెచ్చరిక

కరాచీ, జూన్ 11—

జెనీవా సంభాషణలు విఫలమైపోతే సమాధానానికి రావడం కమ్యూనిస్టులకు ఇష్టం లేదనీ, వారు యుద్ధాన్నే కోరుతున్నారనీ అనుకోవలసి వుంటుందని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ నేడు ఢిల్లీ నుంచి ఇక్కడకు రావడంతోనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నాడు

"జెనీవా సమావేశం విఫలమైతే ఆగ్నేయ ఆసియాకు ఒక రక్షణ వ్యవస్థ నిర్మాణాన్ని గురించి మనం గట్టిగా ఆలోచించవలసి వుంటుం"దని ఆయన స్పష్టం చేశాడు కూడా

ఆగ్నేయ ఆసియాలో శాంతి స్థాపన మో లేక యుద్ధం కొనసాగడమో ఏదో ఒకటి వచ్చే రెండు మూడువారాలలోగాని, అంతకంటె ఇంకా ముందుగానే గాని జెనీవాలో తేల్చివేయబడగలదనే సూచనతో మిస్టర్ కేసీ తాను ఏకీభవిస్తున్నానన్నాడు

మానవ ప్రయత్నానికి సాధ్యమైనంతవరకు ఇండో-చైనా సమస్య సంప్రతింపుల ద్వారా పరిష్కారం కావాలనే మన మందరం కోరుతున్నా"మని ఆయన అన్నాడు

నిన్న న్యూఢిల్లీలో తాను ప్రధాని నెహ్రూతో జరిపిన సంభాషణల ప్రసక్తి తెచ్చి, "నిన్న ప్రధాని నెహ్రూతో సుదీర్ఘంగా చర్చలు జరిపాను అత్యంత సుహృద్భావ పూర్వకంగా, ప్రయోజనకరంగా మా చర్చలు కొనసాగా"యని మిస్టర్ కేసీ వివరం చేశాడు

అయితే ఆ సంభాషణల వివరాలను తెల్పడానికి మాత్రం ఆయన నిరాకరించాడు ఈ విషయంలో ఇండియా తరఫున మాట్లాడే దానిని ఇరుకున పెట్టడం తనకు యిష్టం లేదని తెలియజేశాడు

వ్యవసాయాభివృద్ధికి అణుశక్తి వినియోగం

-ఢిల్లీలో త్వరలో పరిశోధనల ప్రారంభం

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి) న్యూఢిల్లీ, జూన్ 10—

వ్యవసాయాభివృద్ధికి పరమాణుశక్తిని వినియోగించడంపై త్వరలో ఇండియాలో తొలిసారిగా పరిశోధనలు జరగగలవని తెలుస్తున్నది

భాస్వరపు ఎరువులు ఈ దేశపు భూముల దానికి కూడా ఈ పరిశోధనలు ఉపకరించగలవు సారాన్ని ఎంతవరకు పెంచగలవో నిర్ధరించడంకోసం రేడియో ధార్మిక శక్తి కల భాస్వరపు ఐసొటోప్స్ వినియోగించబడుతవని, అవి అమెరికానుంచి తెప్పించబడుతవని తెలుస్తున్నది

ఇండియా ప్రభుత్వం భాస్వరపు ఎరువుల ఎర్పాటానికి పూనుకోవచ్చునో లేదో ఈ పరిశోధనలవల్ల చాలావరకు తెలగలదట

న్యూఢిల్లీలోని భారత వ్యవసాయ పరిశోధక సంస్థ ఈ పరిశోధనలను నిర్వహిస్తుంది ఇదివరకు ఈ సంస్థ బిహార్ రాష్ట్రంలోని పూసాలో వుండేది అక్కడనుంచి తరలించబడినప్పటి నుంచి "పూసా ఇన్‌స్టిట్యూట్"గా అది వ్యవహరించబడుతున్నది

సంస్థ రసాయనిక శాఖాధినేత డాక్టర్ ఎస్ పి రాయ్ చౌదరి, భూసార పరిశోధన ప్రవీణుడు డాక్టర్ ఎన్. పి దత్తా పర్యవేక్షణలో పై పరిశోధనలు జరుగుతవి డాక్టర్ దత్తా అమెరికాలో వ్యవసాయాభివృద్ధికి పరమాణుశక్తిని వినియోగించే పద్ధతులను స్వయంగా పరిశీలించివచ్చారు. "పూసా సంస్థ "రేడియోధార్మికశక్తికల భాస్వరపు ఐసొటోప్‌ల కోసమే ఎదురు చూస్తున్నదని, అమెరికానుంచి అవిరాగానే పరిశోధనలు ప్రారంభిస్తుందని తెలుస్తున్నది. భూసార పరిశోధనలకు ఇండియా, అమెరికాలకు జరిగిన సాంకేతిక సహకార ఒడంబడిక ననుసరించి అమెరికా భాస్వరపు ఐసొటోప్స్‌ను సంపిస్తున్నది జీగర్ కౌంటర్ సాధనాలు ఈవరకే చాలా తెప్పించబడినవి

సింద్రి ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ ఇండియాకు అవసరమైన నత్రజని ఎరువులను తయారు చేయగలదు అయితే, మొక్కల పెరుగుదలకు ఒక్క నత్రజని చాలదు భాస్వరం, పొటాషియం కూడా చాలా అవసరం అందువల్ల భాస్వరం వినియోగ పరిశోధనలు చాలా ఉపకరించగలవని భావించబడుతున్నది

గత 50 సంవత్సరాలుగా ఇండియాలో జరిగిన పరిశోధనలవల్ల దేశంలోని ఏ భూములకైనా (నీటి సౌకర్యం బొత్తిగా లేని ప్రాంతాలు తప్ప తక్కిన వేటికైనా) ఏ పంటలకైనా నత్రజని ఎరువులు బాగా పనిచేస్తవనేవిషయం రూఢి అయింది భాస్వరపు ఎరువులు కొన్నింటిపై బొత్తిగా పని చేయక పోవడం మరికు శాస్త్రజ్ఞులకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది పైపైనే ఎరువులు వాడటంలోనా, లేక భాస్వరం నేల అంతటిలోనో మిళితం కాకపోవడంలోనా లోపమున్నదనే విషయాన్ని ఇంకా నిర్ధారించలేకపోతున్నారు

రేడియో ధార్మికశక్తిగల భాస్వరపు ఐసొటోప్‌లు వినియోగించడంవల్ల ఏయేరకపు నేలలలో మొక్కలు భాస్వరాన్ని సేకరించ కలుగుతున్నదీ సువిదితం కాగలదని యెంచబడుతున్నది నేలలో సహజంగా వుండే భాస్వరం మొక్కలకు సరిపోతుందా లేక అదనంగా ఎంత భాస్వరం వినియోగిస్తే ఏయే ఫలితాలు కలుగగలవో ఈ పరిశోధనల వల్ల నిర్ధారించవచ్చు

అమెరికాలో యిట్టి పరిశోధనలవల్ల భాస్వరపు ఎరువులను అతిగా వినియోగించరాదని బెట్టవీరైనట్లుతేలింది ఇండియాలో భాస్వరం లభించే ప్రాంతాలు కొద్దివి కాబట్టి, ఉన్న భాస్వరాన్ని వివేక పూర్వకంగా వినియోగించ

ప్రాయంతోనే చేసివుంటే దానికి తాము సమ్మతించమని, ప్రపంచ ప్రజాభిమతం కూడా తదనుగుణంగా వుండదనే తాము భావిస్తున్నామని మిస్టర్ చౌఎన్-లై అన్నాడు

చర్చలు విఫలంకాకతీరని పరిస్థితి తమకు ఆందోళన కలిగిస్తున్నదని న్యూజిలెండ్ ప్రతినిధి మిస్టర్ ఏ డి, మెకెన్‌టోష్ అన్నాడు

మొలటావ్ తీర్మానం చర్చలకు ప్రాతిపదికకాజాలదనె తనకు అనిపిసదని కెనెడియన్ ప్రతినిధి మిస్టర్ చెస్టర్ రూనింగ్ అన్నాడు

కొరియాపై తిరిగి సమావేశానికి తేదీ నిర్ణయించబడ లేదు.

"పాకిస్తాన్ అమెరికా వలస కాగలదు"

ఆయుధ సంధిపై పాక్ జమైత్ ఇస్లామీ హెచ్చరిక

లాహోర్, జూన్ 10—గడచిన నెలసంతకాలు జరిగిన అమెరికా - పాకిస్తాన్ మిలిటరీ సహాయ సంధి పాకిస్తాన్‌ను అమెరికాకు మడినరుకులు తయారుచేసే వలసరాజ్యంగా మార్చివేస్తుందని పాకిస్తాన్ జమైత్ ఇస్లామీ సెంట్రల్ కౌన్సిల్ నేడు తీర్మానించింది.

ఈ సంధి పాకిస్తాన్ స్వాతంత్ర్యానికి భంగకరం మాత్రమేకాక పాకిస్తాన్ సిద్ధాంతాలకు సంస్కృతికి భంగకరం కాగలదని కూడా తీర్మానంలో తెలుపబడింది

ఈ సంధి పాకిస్తాన్‌ను అమెరికా రక్షణ సాధనంగా చేయడం మాత్రమేకాక పాకిస్తాన్ ఇతర దేశాలతో స్వేచ్ఛగాజరిపే వ్యాపారం పైనకూడా అమెరికా తలచుకున్నపుడెల్లా నిర్బంధాలు విధించడానికి అవకాశం కలిగిస్తుందని తీర్మానంలో వివరించబడింది

"అమెరికా సైనికశిక్షణ, అమెరికా ఆయుధ వినియోగం పరిశీలన అనే సాకుతో అమెరికా పాకిస్తాన్ అంతరంగ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనడానికి అవకాశమివ్వబడింది ఏవో కొన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రికోసం ఈ జోక్యాన్ని పాకిస్తాన్ సహించదు" అని తీర్మానంలో హెచ్చరించబడింది

దేశంలో జరుగుతున్న అరెస్టుల వల్ల విరసన తెలుపుతూ మరొకతీర్మానం చేయబడింది అలాటిదమన విధానం పాకిస్తాన్ సమైక్యానికి ప్రమాదం కలిగించగలదని వివరించబడింది

ఇండో-పాక్ పునరావాస సంధి

కరాచీ ఇక ఉల్లంఘించగలదట

లాహోర్, జూన్ 10—భారత ప్రభుత్వం ఇటీవల నిర్వాసుల ఆస్తిపాస్తులను అమ్మివేయడానికి నిశ్చయించడం కారణంగా, ఇండియా-పాకిస్తాన్ పునరావాససంధిప్రకారం పాకిస్తాన్ నిర్వర్తించవలసిన వివిధ బాధ్యతల నుంచీ తప్పుకోవచ్చునని పశ్చిమ పాకిస్తాన్ పునరావాస శాఖా మంత్రి ముజఫర్ అలీ ఖజిల్‌బాష్ నేడిక్కడ రోటరీ క్లబ్బులో ప్రసంగించినప్పు డన్నాడు

తన దేశానికి వచ్చిన నిర్వాసుల శాశ్వత పునరావాసానికి పాకిస్తాన్ ఇక స్వేచ్ఛగా తనకు తోచిన విధానాన్ని అనుసరించవచ్చునని అన్నాడు

ఇకముందు సంవత్సరాలలోగా గ్రామీణ, పట్టణ నిర్వాసుల పునరావాసం పూర్తి కాగలదన్నాడు

ఆగ్నేయ ఆసియా: వాషింగ్టన్ సైనిక సమావేశం సమాప్తి

నిర్ణయాలు ఆయా ప్రభుత్వాలకు నివేదించ బడగలవట

వాషింగ్టన్ జూన్ 11—ఆగ్నేయ ఆసియా రక్షణ సమస్యపై ఇక్కడ జూన్ 3 వ తేదీ నుంచి జరుగుతున్న అయిదు రాజ్యాల (బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, ఆస్ట్రేలియా న్యూజిలెండ్‌లు) సైనిక నాయకుల సమావేశం నేటి రాత్రితో పరిసమాప్తమైంది

ఈ నాయకులు తమ నిర్ణయాలను తమ తమ ప్రభుత్వాలకు సమర్పించగలరని నేటి రాత్రి కడపటి సమావేశా నంతరం ప్రకటించబడింది వేరెట్టి వివరాలు ఈ ప్రకటనలో తెల్ప బడలేదు

ఇండియా ఆహారశాఖా మంత్రి మిస్టర్ కిద్వాయ్ అతి ధైర్యంగా అమలు జరిపిన కొత్త విధానంవల్లనే నేడు దేశం క్లిష్ట పరిస్థితులను దాటగలిగిందని మైసూరు ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్పగారు అన్నారు

ఈజిప్టు, సాదీ అరేబియాల సైన్యాలు

సంయుక్త నాయకత్వం విషయమై సలీం ప్రకటన

కెయిరో జూన్ 11— అరబ్ రాజ్యాల పరస్పర సమష్టి రక్షణసంధికి అనుగుణంగా తమ సైన్యాలను సంయుక్త నాయకత్వం క్రింద ఉంచి పనిచేయించడానికి ఈజిప్టు, సాదీఅరేబియాలు నిర్ణయించుకున్నట్టు ఈజిప్షియన్ దేశీయ శ్రేయాభివృద్ధి శాఖా మంత్రి మేజర్ సలీం నేటి రాత్రి ఇక్కడ ప్రకటించాడు

సాదీ అరేబియా రాజు సాద్‌తో అయిదు రోజుల పాటు సంప్రతింపులు జరిపి ఇక్కడకు తిరిగిరాగానే పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, అపరిష్కృతంగా నిలిచివున్న సూయజ్‌మండలం భవితవ్యం, పాలస్తీనా మున్నగు అరబ్ సమస్యలు పూర్తిగా పరిష్కారమయేవరకు మధ్యప్రాచ్య రక్షణకై పాశ్చాత్య రాజ్యాలు రూపొందించిన మధ్యప్రాచ్యరక్షణ ప్రణాళికలో చేరడానికి నిరాకరించడానికి ఈజిప్టు, సాదీ అరేబియాలు నిశ్చయించుకున్నవని కూడా మేజర్ సలీం వివరించ చేశాడు

టర్కీ పాకిస్తాన్ మిత్రత్వసంధిలో చేరవలసిందిగా అరబ్ రాజ్యాలపై చేయబడే ఒత్తిడిని ఈజిప్టు సాదీ అరేబియా తీవ్రంగా ప్రతిఘటించగలవనీ, ఈ యేడు మెక్కాలో యాత్ర పూర్తి అయిన పిమ్మట ఇస్లాం నాయకుల మహాసభ జరపబడగలదనీ, ఇండొనీసియా రూపొందించిన ఆసియా ఆఫ్రికా రాజ్యాల సమావేశంలో ఈజిప్టు కూడా పాల్గొనగలదనీ ఆయన తెలియజేశాడు

తమ విధానాలను పరస్పరం సమన్వయించుకొని ఒక సంయుక్త విధానాన్ని అనుసరించడానికి ఈజిప్టు, సాదీ అరేబియాలు నిర్ణయించుకున్నట్టు నిన్నరాత్రి ఇచ్చటి సాదీ అరేబియన్ రాయబారి కార్యాలయం కూడా ప్రకటించింది

ధనబాదులోవున్న భూగర్భ పరిశోధన శాలల (ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ అండ్ అప్లయిడ్ జియాలజీ) బీహార్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా చేయబడిందని జంషెడ్‌పూర్ వార్త

క్రీడాలోకం

కృష్ణన్ ఓటమి

డేవిస్‌కప్ పోటీలలో

పారిస్, జూన్ 11—యూరోపియన్ మండలం డేవిస్‌కప్ టెన్నిస్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనలులో సింగిల్స్ ప్రారంభ పోటీలలో ఫ్రాన్సుకు ఇండియా ఓడించబడింది.

రాబర్ట్ హైలెట్ (ఫ్రాన్సు) శ్రీ రామనాథన్ కృష్ణన్‌ను ఇండియా) 6 4, 6 4, 8-6 గేములతో ఓడించాడు

పాల్ రెమీ (ఫ్రాన్సు) శ్రీ నరేష్‌కుమార్‌పై (ఇండియా) 6 4, 3-4, 6-1 గేములతో విజయ మొందాడు

అంటే ఫ్రాన్సు ఇండియాపై 2-0 మ్యాచీలతో ముందడుగు వేసివున్నదన్నమాట

టెస్టు పోటీ తిరిగి వాయిదా

లండన్, జూన్ 11—ఇంగ్లండు, పాకిస్తాన్‌ల మొదటి క్రికెట్ టెస్టుపోటీ నేడు కూడా (రెండవ రోజున) వర్షం మూలాన వాయిదా వేయబడింది

వేమూరులో చెడుగుడు పోటీలు

తెనాలి, జూన్ 11—మే 27 వ తేదీనుంచి జూన్ ఏడవతేదీవరకు ఇక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర చెడుగుడు పోటీలలో కానుమూరు సత్యం టీముకు తుదివిజయం సమకూరింది ఫైనలులో ఈ జట్టు అప్పుగుంట వేముల జట్టును ఓడించింది

తూర్పుపంజాబులో పఠాన్‌కోట్ సమీపంలోని మాధాపూర్ వద్ద ఎగువ బెరి దోఅబ్ కాలువకు కొత్త హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి పంజాబ్ అభివృద్ధి శాఖామంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ ఖైరాన్ జూన్ 8వ తేదీన శంకుస్థాపన చేశారు

ఓవర్‌సీర్ డిప్లమో కోర్సు

మద్రాస్ ఆంధ్ర స్టేట్స్ సివిల్ ఇంజనీరింగ్ పరీక్షలో స్పెషల్ సర్టిఫికెట్‌కు విద్యార్థులకు విద్య గరపబడును ఇది గిండి, ఇంజనీరింగ్ కాలేజి, యితర వివిధ పోలిటెక్నిక్‌ల ఓవర్‌సీర్ డిప్లమాకు సమానమైనదిగా గవర్నమెంటువే, రిగ్‌నైజు చేయబడింది ఎస్ ఎస్ ఎల్ సి ప్యాసైనా, తప్పినా దినిలో చేరవచ్చును మంచి పురోభివృద్ధికి అవకాశ మున్నది

ఆటో మోబైల్ ఇంజనీరింగ్ కోర్సు

సిటీ అండ్ గిల్డ్సు ఆఫ్ లండన్ ఇన్‌స్టిట్యూట్ మోటార్ వెహికిల్ మెకానిక్సు కోర్సులో విద్యార్థులకు విద్య గరపబడును. కోర్సు ఒక సంవత్సరం. ఎస్. ఎస్ ఎల్ సి ప్యాసైనా, తప్పినా దీనిలో చేరవచ్చును, ఇందులో ప్యాసైన వారికి గవర్నమెంటు ట్రాన్సుపోర్టులో నెలకు రు 105 మొ రు 250 వరకు తప్పక ఉద్యోగం దొరుకుతుంది

ప్రాస్పెక్టస్, అడ్మిషన్‌ఫారం, రు 1/- మనీ ఆర్డర్ ద్వారా పంపి, ప్రిన్సిపాల్, సి. టి కాలేజి, మద్రాసు-21, నుండి పొందవచ్చును



Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUBHOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUG[redacted]LY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 139
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
14-6-1954

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు ౭౦౦౮౯౬

భూ వసతి వివరాలు

కర్నూలు, జూన్ 13—ప్రతి రాష్ట్రంలోను ఎవరికి ఎంత భూమి వున్నదీ వివరాలను సేకరించవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం అడిగినట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

మొత్తం దేశానికంతటికీ ఒకేవిధమైన భూమి సంస్కరణ విధానాన్ని రూపొందించడంలో కేంద్రానికిసహాయపడేనిమిత్తం ఈ వివరాలు సేకరించ బడుతున్నాయి.

ఆంధ్రరాష్ట్రంలో ఎవరి కెంత భూమి వున్నదో వివరాలు సేకరించే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రారంభించగలదట.

ఉచితంగా బంజరు భూముల పంపిణీకి ఆంధ్రప్రభుత్వ పథకం

పేదలకు $2\frac{1}{2}$ ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట చొప్పున $13\frac{1}{2}$ లక్షల ఎకరాలు పంచిపెట్టాలని నిర్ణయం

సాగు చేసుకుంటూ, వంశ పారంపర్యంగా అనుభవించాలే కాని అమ్ముకొనరాదని షరతు

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, జూన్ 13—

ఆంధ్ర ప్రభుత్వానికి అందుబాటులోవున్న $13\frac{1}{2}$ లక్షల ఎకరాల బంజరు భూములను, భూ వసతిలేని నిరుపేదలకు రెండున్నర ఎకరాల మాగాణి లేదా అయిదు ఎకరాల మెట్ట చొప్పున (నూటికి 10 వంతులు మార్జిన్‌తో) మార్కెట్ విలువను వసూలు చేయకుండా ఉచితంగా పంచిపెట్టడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రెండున్నర ఎకరాల మాగాణి, లేదా అయిదు ఎకరాల మెట్టకుతోవు భూవసతి గల పేదవారు కూడా ఈమేరకు బంజరు భూములను పొందవచ్చు.

ఇలా పొందిన భూములకు వంశపారంపర్య హక్కు వుంటుందేకాని అమ్ముకొనే హక్కు మాత్రం శాశ్వతంగా వుండదు. ఈ భూములను తాము స్వయంగా గాని, లేదా తమ తమ అజ్మాయిషీలోగాని సాగుచేయించుకుంటూవుండి తీరాలి.

బంజరు భూములలో కేటాయించడానికి వీలులేనివాటిని (అన్‌ఎసైనబుల్) మాత్రం పేదలకు పంచిపెట్టరు. నివాసం లేకుండా వదిలివేయబడిన గ్రామాలను (పాటిగెడ్డలు) కూడా కేటాయించడానికి వీలులేని భూములుగా పరిగణిస్తారు. సహకార సంఘాలకు కేటాయించి చేయడానికి ఇదివరకు రిజర్వు చేసిన భూఖండాలను, సొసైటీలు లేనిచోట వ్యక్తులకు విడగొడతారు కూడా.

ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వున్న పేదవారు "కొంతకాలంనుంచి" వారిస్వాధీనంలో వుంచుకొన్న భూములను తొలగించడము జరగదు.

ఈ విధంగా బంజరు భూముల పంపిణీకి త్వరలోనే తగిన ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది ఆరు నెలలలో ఈ భూముల పంపిణీ కార్యక్రమం పూర్తికాగలదని తలంచబడుతున్నది.

ఆంధ్ర మంత్రివర్గం గత రాత్రి సమావేశమై బంజరుల పంపిణీకిసంబంధించిన ఈ నిర్ణయాలను చేసింది. రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేటి ఉదయం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ నిర్ణయాలను వివరించారు.

రెవిన్యూమంత్రి వివరణ

బంజరు భూముల కేటాయింపులో నూటికి పదివంతుల మార్జిన్ ఇవ్వడాన్ని గురించి వివరిస్తూ రెవిన్యూ మంత్రి ఇలా అన్నారు:

"ఒక భూఖండం రెండున్నర ఎకరాల మాగాణి, లేదా అయిదు ఎకరాల మెట్టకు మించి కొన్ని సెంట్లు అదనంగా వున్నప్పుడు ఆ కొన్ని సెంట్లను మరొకరికి రిజర్వు చేయకుండా మొత్తం ఆ భూఖండాన్ని ఒకరికే ఇవ్వడానికి వీలుగా ఈ మార్జిన్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా నిర్ణీతమైన భూఖండాన్ని కేటాయించడం ఇదివరకే ఆయా పేదవారికి గల స్వల్పమైన ఆస్తితో కూడా చేర్చి లెక్కగట్టి ఇవ్వడం జరుగుతుంది.

బంజరు భూముల కేటాయింపు కార్యక్రమం ఆరు నెలలలో పూర్తి కాగలదని రెవిన్యూ మంత్రి భావిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రెవిన్యూశాఖ వారు అమలు జరపగలరని అంటూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు ఇలా అన్నారు:

"మామూలు సిబ్బంది ఈ కార్యక్రమానికి సరిపోక పోవచ్చు. దీనికిగాను అదనపు సిబ్బంది ఎంతవరకు అవసరమనేది మేము ఆలోచించవలసి వుంది."

"పేదలకు బంజరులు కేటాయించడంలో నేటివరకు రెండు చిక్కులు వుంటూ వుండేవి. కో-ఆపరేటివ్ సొసైటీలకు కొన్ని భూములను రిజర్వుచేసి వుంచడం ఒక చిక్కు. విలువగల భూములను మార్కెట్ విలువకు అమ్మడం లేదా వేలంపాటకు పెట్టాలన్న నిబంధన రెండవ చిక్కుగా వుండేది. కో-ఆపరేటివ్ సొసైటీలకు రిజర్వుచేసిన భూములను వ్యక్తులకు కేటాయించే అధికారం ఇంతవరకు జిల్లా కలెక్టర్లకు లేదు. ఇప్పటి నిబంధనల ప్రకారం ఎకరా నూరు రూపాయలకు మించిన ఖరీదుచేసే భూములన్నీ విలువగలిగిన భూములుగా పరిగణించి, మార్కెట్ ధర వసూలుచేయవలసివుండేది ఇప్పుడు ఈ రెండు నిబంధనలను తొలగించివేయడం జరిగింది. పేదవారికి మాత్రమే భూములను కేటాయిస్తున్నందున మార్కెట్ ధరలను మేము వసూలుచేయబోము.

"ఇలా కేటాయించిన భూమిని అమ్ముకొనరాదని" ట్రాన్స్‌ఫర్ చేయరాదని నిబంధన వున్నప్పటికీ, ఇతరత్రా ఆస్తులవలెనే ఈ భూములనుకూడా వంశపారంపర్యంగా అనుభవించవచ్చు; కాని అమ్ముకొనరాదన్న షరతును మాత్రమే పెడుతున్నారు. ప్రస్తుతం అమలులో వున్న నిబంధనల ప్రకారం ఈ విధంగా కేటాయించిన భూములను పది సంవత్సరాల వరకు మాత్రమే అమ్ముకొనరాదు ట్రాన్స్‌ఫర్లు జరగరాదు కాని ఇప్పు డిస్తున్న భూములను అమ్ముకొనడం ఎన్నటికీ శాశ్వతంగా జరగరాదన్న నిబంధన పెడుతున్నాము."

ఇలా తీసుకొన్న భూములను సాగుచేసుకొనడంలో కూలీలను పెట్టుకొనడానికి అభ్యంతరాలు వుండగలవా? అన్న ప్రశ్నకు రెవిన్యూమంత్రి సమాధానం చెబుతూ, భూములు తీసుకున్నవారందరూ స్వయంతంగా సాగు చేసుకొన గలరని తలంచడం లేదని, కాకపోతే తమ అజ్మాయిషీ కింద కూలీలను పెట్టుకొని వారి సహాయంతో సాగు చేసుకొనవచ్చునని అన్నారు.

"ఇలా భూములు కేటాయించడమే కాక

(మిగతా 2 వ పేజీలో)

పాకిస్తాన్‌కు కొత్త వాణిజ్యమంత్రి

ఇప్పటి మంత్రిని గవర్నర్‌గా నియమించడం సంభవం

కరాచీ, జూన్ 12—పాకిస్తాన్ వాణిజ్యశాఖామంత్రి తపజ్జుల్ అలీ స్థానంలో మరొకరు నియమించబడుతారని తెలుస్తున్నది.

వాణిజ్యశాఖా మంత్రిగా ఢాకా నవాబును నియమించడం సంభవమని కొందరు అంటున్నారు.

తపజ్జుల్ అలీ రాజ్యాంగపరిషత్తు సభ్యుడుకారు. నిర్దిష్టమైన గడువులోగా ఎన్నుకోబడితేనేగాని మంత్రిగా వుండడానికి అవకాశం లేదు. ఇప్పటి పరిస్థితులనుబట్టి తూర్పు బెంగాల్ అసెంబ్లీ ఈయనను రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా ఎన్నుకొనే అవకాశం లేదు.

కాని, ఢాకా నవాబుకు అంతలో అవకాశం వుండదని ముస్లింలీగ్ వర్గాలవారు అంటున్నారు. [illegible] ఇటీవల ఎన్నికలలో ఓడిపోయినందున ఆయనను మంత్రిగా నియమించడం సాధ్యంకాదట.

తపజ్జుల్ అలీని సరిహద్దు రాష్ట్రం గవర్నర్‌గానో విదేశాలలో రాయబారిగానో నియమించడం సంభవమని అంటున్నారు. (మ. వి.)

ధాన్యసేకరణకు నిర్బంధ లెవీపద్ధతి రద్దు

—ఆంధ్రప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, జూన్ 12—

ఆహార ధాన్యాలను రైతులు, వ్యాపారుల (డీలర్లు) నుంచి నిర్బంధ లెవీ పద్ధతిని వసూలు చేయడాన్ని విరమించాలని, ఇందుకు సంబంధించిన అనేక కంట్రోలు ఉత్తరువులను ఉపసంహరించుకోవాలని ఆంధ్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

ఆంధ్రమంత్రివర్గం నేటి సాయంకాలం సమావేశమై రాష్ట్ర ఆహారపరిస్థితిని పర్యాలోచనచేసిన పిమ్మట ఈ నిర్ణయానికి వచ్చింది.

అయితే అయిదు మిగులుజిల్లాలు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు నెల్లూరుజిల్లాలలో స్వచ్ఛందపద్ధతి, ధాన్య సేకరణ కొనసాగించాలని కూడా ఆంధ్ర ప్రభుత్వం తీర్మానించింది.

ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం ధాన్యసేకరణ ఏజెంట్లు తాము నియమింపబడిన నాటినుంచి ప్రభుత్వంకొరకు సేకరించిన ప్రతిరెండు టన్నులకు ఒకటన్ను చొప్పున ప్రయివేటు కాతాను ఎగుమతిచేసుకొనవచ్చు కూడా ఇది వరలో ప్రతిమూడుటన్నులకు ఒకటన్ను చొప్పున ఎగుమతి చేయడానికి మాత్రమే అవకాశంవుండేది.

31 మంది జాపనీస్ పార్లమెంట్ సభ్యులపై కేసులు

ఇటీవల జరిగిన పోరాటం సందర్భంలో

టోకియో, జూన్ 12—జూన్ 3 వ తేదీని జాపనీస్ పార్లమెంటు దిగువ శాసనసభలో సభ్యుల మధ్య పెద్దపెట్టున చెలరేగిన పోరాటం సందర్భంలో జాపనీస్ ప్రభుత్వ పక్షం(లిబరల్ పార్టీ) పార్లమెంటులోని వామ, దక్షిణ పక్షాల సోషలిస్టు సభ్యులు మొత్తం 31 మందిపైన, ముగ్గురు కార్యదర్శుల పైన కేసులు పెట్టింది.

ఆనాటి పోరాటంలో పోలీసులు, పార్లమెంటు సభ్యులు 50 మందికిపైగా గాయపడిన సంగతి పాఠకులకు విదితమే.

పై సోషలిస్టు సభ్యులపై దౌర్జన్యచర్యలకు ఒడిగట్టారనీ, ఉద్యోగులు వారి విధులను నిర్వర్తించడానికి వీలులేకుండా అవరోధం కల్పించారనీ కేసు పెట్టబడింది.

మొరాకోలో మరొక హత్యాయత్నం

రాబట్ (మొరాకో), జూన్ 12—హై షెరిఫియన్ ట్రిబ్యునల్ ఉపాధ్యక్షుడు సర్ బెంజిలాన్‌పై నేడు హత్యా ప్రయత్నం జరిగింది.

ఆయనపై గురిపెట్టి మూడుసార్లు హంతకులు పిస్తోలు కాల్చారు. కాని ఒకటిమాత్రమే ఆయనకు తగిలింది. రాబట్ నర్సింగ్ హోమ్‌లో ఆయనను చేర్పగా ప్రాణభయమేమీ లేదని వైద్యులు చెప్పారు.

సొసైటీలకు లంక భూములకౌల్లు

మూడేసి సంవత్సరాలకు ఇవ్వాలని నిర్ణయం

కర్నూలు, జూన్ 12

లంక భూములను మూడేసి సంవత్సరాల చొప్పున కో-ఆపరేటివ్ సొసైటీలకు కౌలుకు ఇవ్వాలని ఆంధ్రప్రభుత్వం నేడు నిర్ణయించింది. రిజిస్టర్డు కో-ఆపరేటివ్ సొసైటీలు లేనిచోట ఏక్‌సాలీ వేలంపాటలు జరగాలని కూడా నిశ్చయించింది.

రెండు రోజులలో ఒక మంత్రివర్గం అంటూ లేకుండా వున్న సిరియాలో ప్రతిష్టంభన పరిష్కారానికి ఇంకా మార్గం కనుపించలేదని శనివారంనాడు డమాస్కస్ లో అధికారులు అన్నారు.

కెసీతో శ్రీ మీనన్ సమావేశం

చర్చలలో ప్రతిష్టంభనపై ఈడెన్‌తో కూడా చర్చ

జెనీవా, జూన్ 12—మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడు యిక్కడికు వచ్చిన ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీని కలుసుకున్నారు

మిస్టర్ కేసీ జెనీవాకు వస్తూ దారిలో న్యూఢిల్లీలో ఆ౧ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో సంభాషణలు జరిపారు.

ఇతఃపూర్వం నిర్ణయించుకొన్న విధంగా మిస్టర్ మీనన్ నేటిరాత్రి సోవియెట్ విదేశాంగమంత్రి మోలటావ్‌ను గాని, వియత్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్‌వాన్ డాంగ్‌ను గాని కలుసుకొనడం లేదు

మున్యూర్ మోలటావ్‌తో బహుశా నేటి సాయంత్రం ఆయన సమావేశం జరగవచ్చు చైనీస్ ప్రధానితోను, వియత్‌మిన్ ఉపప్రధానితోను ఆయన రేపే సమావేశాలు జరపుతారు,

మంగళవారంనాడు విమానంలో లండన్‌కు వెళ్ళి, అనాడే శ్రీ మీనన్ గ్లాస్గోకు వెడతారు. గ్లాస్గో విశ్వవిద్యాలయం వారు ఆయనపట్ల గౌరవ సూచనగా యిస్తున్న డిగ్రీ స్వీకరించి, గురువారంనాడు మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో పాల్గొంటారు.

ఈడెన్‌తో సమావేశం

ఇండో చైనా కొరియా సమస్యలపై ఏర్పడివున్న ప్రతిష్టంభనను గురించి శ్రీ వి. కె. కృష్ణమీనన్ బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్‌ను కలుసుకొన్నారు.

లానియల్ ప్రభుత్వం వోటమీ ప్రభావం ఇండో-చైనా చర్చలపై ఏ విధంగా ప్రసరించగలదనే సంగతిని గురించి కూడా వీరు చర్చించి వుండాలనుకొంటున్నారు.

నేటి ఉదయం మిస్టర్ ఈడెన్ జెనీవా చర్చలలో ఏర్పడ్డ ప్రతిష్టంభనను గురించి సోవియెట్ విదేశాంగ మంత్రితో చర్చించారు

ఈ చర్చలు పూర్తి కానందున మరొక సమావేశం జరగవచ్చు ననుకొంటున్నారు. అయితే ఆసమావేశం నేడు జరగకపోవచ్చునని భావించబడుతున్నది.

సోవియెట్ విదేశాంగ మంత్రితో సంభాషించిన పిదప మిస్టర్ ఈడెన్ అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్‌ను కలుసుకొన్నారు.

ముందు జరగవలసిన కార్యక్రమాన్ని గురించే వీరు చర్చించారని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నారు.

మిస్టర్ ఈడెన్ అతర్వాత దక్షిణ కొరియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ ప్యాంగ్ యంగ్‌టాయ్‌తో కలిసి విందారగించారు.

యుద్ధవిరమణ సంధికంట్రోల్ సంఘానికి వీటో అధికారం వుండాలని, మొత్తంమీదనే ఇండో-చైనా సమస్యను పరిష్కరించాలని కమ్యూనిస్టులు పట్టుపట్టడం మూలంగానే చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడ్డది. లావోస్ కంబోడియాలనుంచి వియత్‌మిన్ బలాలు ఉపసంహరించుకొంటే చాలనే పాశ్చాత్యరాజ్యాల వాదం.

కొరియా, ఇండో-చైనాలపై కొత్త సమావేశాలకు తిరిగి ఏర్పాట్లేవీ జరగలేదు,

'జెనీవాలో చర్చలు ఆశావహంగా లేవు'

అట్లీ ప్రకటన

బ్రాడ్‌ఫర్డ్ (యార్క్‌షైర్) జూన్ 12—జెనీవా సమాలోచనలు అంత ఆశావహంగా కనిపించడంలేదని బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ క్లెమెంట్ అట్లీ నేడు అన్నారు.

"ఇటువంటి సమావేశాల సందర్భంగా సమాధానపడే అభిలాషకూడా వుండాలి. అటువంటి అభిలాష సోవియెట్ ప్రతినిధివర్గంలో కానరాదు" అని ఆయన అన్నాడు.

"చైనీస్ నాయకులను కలుసుకొనడం కోసమే ఆగస్టులో నేను మిస్టర్ అనూరిన్ బెవాన్, మరి అరుగురు పార్లమెంటులోని లేబర్ పార్టీ సభ్యులు అక్కడకు వెళ్ళడానికి సంకల్పించాము. ఆసియాలో ఉక్కుతెర విస్తరించకుండా వారించదగు పరిస్థితులను కల్పించడం కూడా మా ప్రయాణంలో ఒక లక్ష్యం. ఇక జర్మనీమాట. ఇతర రాజ్యాల కూటమిలోనికి దానిని తిరిగి గొనిరావడమే మా అంతర్యం'' అని కూడా మిస్టర్ అట్లీ అన్నాడు.

బాలనేరస్థులకు ప్రత్యేకంగా జైలు— విజయవాడలో రేపే ప్రారంభం

మూడవ సెంట్రల్ జైలు నిర్మాణానికి యోచన

కర్నూలు, జూన్ 13—

బాల నేరస్థులకోసం ఒక రిమాండు గృహం 15 వ తేదీని విజయవాడలో ప్రారంభించబడగలదని నేడు జెయిళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఏ. అయ్యంగార్ వెల్లడించారు.

ఆంధ్రరాష్ట్రంలో ఇటువంటి చెరసాల ఏర్పాటు కావడానికి ఇదే ప్రథమం అని "ఆంధ్రప్రభ" విలేకరికి శ్రీ అయ్యంగార్ తెలియజేశారు.

ప్రస్తుతం మామూలు జెయిళ్ళలో, మామూలు నేరస్థులతోపాటు వుంటున్న బాల నేరస్థులకు ఈ రిమాండు గృహంలో వసతి కల్పించబడగలదు. ప్రస్తుతం 25 మందికి ఈ గృహంలో వసతి కల్పించబడగలదు నేరంవిచారణలో గల వ్వారే ఇందులో వుంచబడతారు. వారికి విద్యాభ్యాసానికి, ఆటపాటలకు ఈ గృహంలో సౌకర్యాలు కలుగజేయబడగలవు.

ఈ రిమాండు గృహాన్ని నెలకొల్పడానికి విజయవాడే ఎందుకు ఎంచుకోబడిందో చెబుతూ, చిన్న పిల్లలు నేరాలు చెయ్యడం విజయవాడలో ఎక్కువగా వున్నట్టు కనుగొనబడిందని శ్రీ అయ్యంగార్ అన్నారు.

మామూలు జెయిళ్ళలో, పెద్ద నేరస్థులలో బాల నేరస్థులను కలిపి వుంచడం మంచిదిగాదని శ్రీ అయ్యంగార్ అన్నారు.

ఇటువంటి గృహాలు మద్రాసు రాష్ట్రంలో వున్నాయని అవి చక్కగా పనిచేస్తున్నాయని ఆయన అన్నారు.

ఇటువంటి రిమాండు గృహాలను స్థాపించడానికి ప్రైవేటు సంస్థలు ముందుకు వస్తే వాటిని గ్రాంటులు, సబ్సిడీలు ఇవ్వడంద్వారా ప్రభుత్వం ప్రోత్సహించగలదని శ్రీ అయ్యంగార్ అన్నారు. మద్రాసురాష్ట్రంలో మధురలోను, కోయంబత్తూరులోను ప్రైవేటుసంస్థలచే నడుపబడుతున్న ఇటువంటి గృహాలు రెండు కలవని, అవి సంతృప్తికరంగా నిర్వహించబడుతున్నాయని ఆయన అన్నారు.

విజయవాడలో శిశు సహాయక సంఘం బాలల విషయంలో మంచి శ్రద్ధ తీసుకొంటున్నదని అంటూ, ఈ రిమాండు గృహంలోని బాలనేరస్థులకు ఆటపాటల సౌకర్యాలను కలిగించడంలో ఈ సంఘం సహకారం గ్రైకొనబడగలదని ఆయన వెల్లడించారు. ఈ రిమాండు గృహమే "బాలనేరస్థుల రిసెప్షన్ హోం" అనికూడ పిలువబడగలదు. ఈ విషయంలో సంఘసేవకుల, ఉపాధ్యాయుల సహకారం ఎంతో కావలసివున్నదన్నారు.

బాల నేరస్థుల కోర్టులు

రాష్ట్రం వివిధ ప్రాంతాలలో బాల నేరస్థులకోసం ప్రత్యేక న్యాయస్థానాలు నెలకొల్పడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, మొట్టమొదటి న్యాయస్థానం త్వరలోనే విజయవాడలో నెలకొల్పబడగలదని శ్రీ అయ్యంగారి వెల్లడించారు.

ఈ బాల నేరస్థుల న్యాయస్థానాలలో గౌరవ మేజిస్ట్రేటులుగా స్త్రీలు నియమించబడగలరని ఆయన ప్రకటించారు. ఈవిధంగా నియమించబడేవారి పేర్లుకూడ ఆంధ్ర ప్రభుత్వానికి సిఫారసుచెయ్యబడ్డాయన్నారు.

మూడవ సెంట్రల్ జెయిలు

ఆంధ్ర రాష్ట్రంలో మూడవ సెంట్రల్ జెయిలును నెలకొల్పడానికి ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ అయ్యంగార్ ప్రకటించారు అందుకోసం గుంటూరు, కర్నూలు జిల్లాలలో అనువైన స్థలంకోసం దర్యాప్తు జరుగుతున్నదన్నారు. స్థల నిర్ణయం త్వరలోనే జరగగలదన్నారు.

ప్రస్తుతం విశాఖపట్నంలోను, రాజమండ్రిలోను గల సెంట్రల్ జెయిళ్లు రెండూ రాష్ట్రంలోని ఖైదీలందరికీ చాలడం లేదని అంటూ, ఇప్పుడు కొత్తగా నెలకొల్పబడే మూడవ జెయిల్‌లో 800 నుంచి 1,000 మంది వరకు ఖైదీలకు వసతి కల్పించబడగలదని ఆయన అన్నారు.

స్త్రీలకు ప్రత్యేక జెయిలు

ఆడ ఖైదీలకోసం ప్రత్యేకంగా ఒక జెయిలు నిర్మించబడేటంతవరకు, రాజమండ్రి సెంట్రల్ జెయిల్‌లో ఒక బ్లాకును పూర్తిగా ఆడ ఖైదీలకోసం ప్రత్యేకించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రానికిచెందిన150మంది ఆడఖైదీలు వెల్లూరుజెయిలులో వుంటున్నారు

రాజమండ్రిలో ఆడ ఖైదీలకోసం ప్రత్యేకమైన ఏర్పాట్లుచెయ్యబడుతున్నాయి ప్రత్యేకంగా వైద్యశాల, ప్రత్యేకంగా ఆడడాక్టరు ఏర్పాటు చెయ్యబడుతున్నారు ఈ ఏర్పాట్లు జులై నెలనాటికి పూర్తికావచ్చునని, అప్పుడు వెల్లూరు జెయిలులోని ఆడఖైదీలు రాజమండ్రికి మార్చబడగలరని శ్రీ అయ్యంగార్ తెలియజేశారు.

బోర్‌స్టల్ స్కూలు

ఆంధ్రలో బాల నేరస్థులకోసం ఒక బోర్‌స్టల్ స్కూలును నిర్మించడానికి ప్రభుత్వం తలపోస్తున్నదని, అందులో 150 మందికి సరిపోయే సౌకర్యాలు కలిగించబడగలవని, ఈ స్కూలు ఎక్కడ నెలకొల్పాలి అనే విషయంలో ఒక నిర్ణయం జరిగిన తర్వాత, ప్రస్తుతం బళ్లారిలో వుంటున్న బాల నేరస్థులు ఈ కొత్త స్కూలుకు మార్చబడగలరని ఆయన పేర్కొన్నారు.

విశాఖపట్నంలోని ప్రాచ్యసైనిక భవనాల కోసం సైనికాధికారులతో సంప్రతింపులు జరుపుతున్నామని. ఆ భవనాలలో ఒక జూనియర్ సర్టిఫైడ్‌స్కూలు నెలకొల్పబడగలదని ఆయన అన్నారు.

ఖైదీల సంఖ్య

నూతన రాష్ట్రావతరణోత్సవ సందర్భంలో ఆంధ్ర ప్రభుత్వం ఖైదీలను విడిచిపెట్టిన కొద్ది కాలంనుంచే తిరిగి జెయిళ్ళలో ఖైదీల సంఖ్య ఎక్కువ కాజొచ్చినట్టు నేడిక్కడ అధికారరీత్యా తెలియవచ్చింది.

ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జెయిలులో సుమారు 1,000 మంది, విశాఖపట్నం సెంట్రల్ జెయిల్‌లో సుమారు 400 మంది ఖైదీలున్నారట. జిల్లా జెయిళ్ళలోను, సబ్‌జెయిళ్ళలోను కల ఖైదీల సంఖ్య పై లెక్కలలో చేరలేదు.

తిరుపతి యూనివర్సిటీ ప్రారంభానికి ఏర్పాట్లు

$7\frac{1}{2}$ లక్షలు అడ్వాన్సుగా ఇవ్వడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, జూన్ 12

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వచ్చే జులై నెల నుంచి పని చేయడానికి అనువుగా దానికి ఏడున్నర లక్షల రూపాయలను అడ్వాన్సుగా ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

గ్రాంటుగా ఇవ్వడానికి ప్రభుత్వం ఇదివరలో సమ్మతించిన $3\frac{1}{2}$ లక్షల రూపాయలు కూడా ఈ మొత్తంలో చేరివున్నవి. కొత్త యూనివర్సిటీ ప్రారంభానికి, పనిచేయడానికి ప్రభుత్వం ఇతరత్రా చేసే సహాయాలు కాక ఈ మొత్తం అదనంగా ఇవ్వబడుతున్నది.

కొత్త యూనివర్సిటీలో వివిధకోర్సులను ప్రారంభించడానికి మొత్తం 10 లక్షలు ఖర్చు కాగలదు. ప్రభుత్వం ఇస్తున్న మొత్తం కాక మిగిలిన రెండున్నర లక్షల రూపాయలను తిరుపతి దేవస్థానంవారు ఇస్తున్నారు.

బళ్లారి విద్యార్థులు

ఆంధ్రరాష్ట్రంలోని వృత్తి కళాశాలలో చేరదలుస్తున్న ఆంధ్ర విద్యార్థుల అర్జీలను ఆంధ్రప్రాంతంనుంచి వచ్చిన అర్జీలన్నిటితోపాటు అర్హతలనుబట్టి పరిశీలించాలని ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది.

యూనివర్సిటీ ప్రారంభోత్సవం

ప్రెసిడెంట్ ఆమోదం వచ్చేవరకు ఏర్పాట్లు జరగవట

కర్నూలు, జూన్ 13—శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రారంభోత్సవం వివరాలు, ఆ యూనివర్సిటీ చట్టానికి ప్రెసిడెంట్ ఆమోదం వచ్చిన తరువాతనే నిర్ణయించడం జరుగుతుందని విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేడిచ్చట చెప్పారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ప్రారంభానికిగాను $7\frac{1}{2}$ లక్షల రూపాయలను అడ్వాన్సుగా ఇవ్వాలని ఆంధ్ర మంత్రివర్గం గత రాత్రి నిర్ణయించింది. కాని, యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి తేదీని మాత్రం నిర్ణయించలేదు.

మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేటి రాత్రి విజయవాడకు వెడుతున్నారు. 15, 16 తేదీలలో దుగ్గిరాలలో పర్యటన చేసి 17 వ తేదీకి కర్నూలు తిరిగి వస్తారు.

తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టు

వచ్చే మార్చిలోగా నిర్ణయం పూర్తికాగలదట

కర్నూలు, జూన్ 13—కర్నూలు జిల్లాలో తుంగభద్ర దిగువకాలువ కింద అలూరు, ఆదోని, పత్తికొండ, కర్నూలు తాలూకాలలో 1,56,000 యకరాల ఆయకట్టును నిర్ణయించడం వచ్చే మార్చినెలతో పూర్తి కాగలదని డెవలప్‌మెంట్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ పైడిపిచ్చిరెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ" ప్రతినిధితో అన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో తుంగభద్ర ప్రాజెక్టుకింద ఆయకట్టు మొత్తం 2,50,000 యకరాలు. తక్కిన ఆయకట్టంతా హైదరాబాద్, మైసూరు రాష్ట్రాలకు చెందింది.

ఇంతవరకు స్పెషల్ ఆఫీసర్ 26 యకరాల ఆయకట్టును నిర్ణయించారు. ప్రస్తుతం అలూరు, ఆదోని తాలూకాలలో ఈ కార్యక్రమం సాగుతున్నది. ఇక రెండునెలలలో పత్తికొండ తాలూకాలోను, ఈ సంవత్సరం ఆఖరులో కర్నూలు తాలూకాలోను ఆయకట్టు నిర్ణయం ప్రారంభం కాగలదు. వచ్చే మార్చికి ఆయకట్టు నిర్ణయం కార్యక్రమం పూర్తికాగలదు.

దిగువ కాలువకింది ఆయకట్టు నిర్ణయానికి చదును చేయడానికి 40 లక్షలరూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది. రైతులు ఎడ్లనుకొనడానికి మరి 40 లక్షల రూపాయలు కేటాయించబడుతాయట. భూమిని చదునుచేయడానికి కూడా రైతులకు యకరానికి వందరూపాయల ప్రకారం అప్పివ్వబడుతుంది. ఈ అప్పులు ఐదవ ఏడు మొదలు 20 సంవత్సరాల వాయిదాతో తీర్చుకోవచ్చు.

తుంగభద్ర దిగువ కాలువకింద నాగయ్యో గ్రామాల తాలూకావారీ వివరాలివి:—ఆదోని 120 గ్రామాలు. అలూరు 20 గ్రామాలు. పత్తికొండ 18 గ్రామాలు, కర్నూలు 55 గ్రామాలు.

భూమిని సాగుకు సిద్ధంచేయడంలో అగ్రికల్చరల్ ఇంజనీరింగ్‌శాఖ సిబ్బంది తోడ్పడుతుంది.

ఈ కార్యక్రమంకోసం గడచిన ఫిబ్రవరి. మార్చి నెలలలో రెండు లక్షలు ఖర్చయింది, ఈ ఆర్థిక సంవత్సరంలో 2,80,000 రూపాయలు ఖర్చుచేయబడుతాయి.

ఈ కార్యక్రమంలో ఇద్దరు కాంట్రాక్టర్లు తనకు తోడ్పడుతున్నారని శ్రీ పిచ్చిరెడ్డిగారన్నారు రైతులు తగిన ఎడ్లను కొనడానికి వీలుగా ప్రత్యేక సంఘం నెలకొల్పాలని తాను సూచించానని ఆయన అన్నారు

శ్రీ పిచ్చిరెడ్డిగారు కర్నూలులో వున్నప్పుడు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారితోను, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారితోను సంప్రతించారు.

హైదరాబాద్ రాజధానిగా ఒకే ఒక తెలుగు రాష్ట్రం

విశాలాంధ్ర సదస్సు అధ్యక్షస్థానంనుంచి శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారి అభిభాషణ

"విశాలాంధ్రస్థాపనే ఆంధ్రోద్యమానికి సాఫల్యం"

హైదరాబాద్, జూన్ 13—

నేడిక్కడ ప్రారంభమైన విశాలాంధ్ర సంసద్‌కు అధ్యక్షత వహించిన మహాకవి శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారు (మద్రాస్ లెజిస్లేటివ్-కౌన్సిల్ సభ్యులు) ప్రసంగిస్తూ, హైదరాబాద్ నగరం రాజధానిగా ఏకైక ఆంధ్రరాష్ట్రం నెలకొనాలని ఉద్ఘాటించారు.

విశాలాంధ్ర నిర్మాణంకోసం 1909 లో ప్రారంభించబడిన ఉద్యమం, మూడునాలుగు రాష్ట్రాలలో చెదరిపోయివున్న మూడున్నర కోట్ల మంది తెనుగువారిని ఒక రాష్ట్రంకిందికి తెచ్చినప్పుడే సఫలం కాగలదని, అప్పుడే వారు తమ భాషను, సంస్కృతిని వృద్ధిపరచుకో గలుగుతారని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"1,25,000 చదరపుమైళ్ళ విస్తీర్ణంలిగి, అపార సహజ సంపదలున్న విశాలాంధ్ర రాష్ట్రం దేశానికి పెట్టనికోటగా వుండగలదు. కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టులు నిర్మిస్తే విశాలాంధ్ర దేశానికే ధాన్యాగారం కాగలదు "భాషాప్రయుక్త రాష్ట్రాలు దేశసమైక్యాన్ని బలపరుస్తుంది వివిధ రాష్ట్రాల సరిహద్దులు నామమాత్రంతో పరిష్కరించుకో బడగలవు.

"వివిధ రాష్ట్రాలలో చేరిపోయివున్న ఆంధ్రులు తమ విభేదాలు విస్మరించి ఏకైక తెలుగు రాష్ట్ర నిర్మాణ వాంఛను బలపరచాలని అభ్యర్థిస్తున్నాను. విశాలాంధ్రకు రాజధాని కాదగింది హైదరాబాద్‌నగరం. ఆంధ్ర ప్రజల ఆశలన్నీ హైదరాబాద్ నగరవాసులమీదే వున్నాయి."

ఆంధ్ర సదస్సును తెలంగాణా ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసింది, ఇది నేడు రేపు రెండు రోజులపాటు జరుగుతుంది.

ఉగాండాలోని బుగాండా రాష్ట్రంలో గల కాంబో నగరంలో వస్తు బహిష్కరణోద్యమాన్ని ప్రారంభించినవారిని పదిమందిని పోలీసులు అరెస్టు చేశారు.

రామమూర్తి కమిటీ నివేదిక

మంత్రివర్గం చర్చకు రాలేదట

కర్నూలు, జూన్ 13—నిన్న సాయంకాలం జరిగిన ఆంధ్ర మంత్రివర్గ సమావేశంలో రామమూర్తి కమిటీ నివేదికపై లోగడ అనుకున్నట్టుగ చర్చజరుగలేదు. తిరిగి అసెంబ్లీ సెప్టెంబర్ నెలలో ప్రారంభంకాగలదు గనుక ఈ విషయంపై జులై 2 వ తేదీన తిరిగి మంత్రివర్గం చర్చిస్తుందని తెలుస్తున్నది.

మద్యనిషేధం రద్దు విషయమై ప్రజల దృష్టిని కేంద్రీకరించ డానికి ఆంధ్ర దేశంలో జరుగుతున్న మాజీ గీత పనివారి సత్యాగ్రహం పట్ల ప్రజలలో హెచ్చు ఆసక్తి గలుగలేదని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి. కాగా, మద్యనిషేధం విషయమై ఇదూరుగా నిర్ణయం జరుగవలసిన అవసరం వున్నట్టు ఇక్కడ భావించబడడం లేదు.

మద్రాసు పిలుపు

కవిరాజ్ పండిట్
మురారిదత్ శర్మ
వైద్య వాచస్పతి
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన
నవరత్నకల్ప
కనిపెట్టినవారు

ఢిల్లీ, హైద్రాబాద్, బెంగుళూరు, కోయంబత్తూరు, శేలం, కాలికట్, కొట్టాయం, క్విలన్, ఎర్నాకులం సందర్శిస్తారు.
వారిని దిగువ చోట చూడండి
అంబాసడర్ హోటల్ 151, మౌంట్‌రోడ్
మద్రాసు ఫోన్: 86623
ప్రతినెల 14, 15 తేదీలలో
వారు వేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణంచేస్తారు
ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు, సా॥ 4 నుండి రా॥ 7-30 గం॥వరకు సంప్రదించండి
నవరత్నకల్ప వాడండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నముల మిశ్రమము
దిగువ జబ్బులకు అమోఘ నివారిణి:
గుండె జబ్బులు, నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, రక్తం విష మెక్కుట, ఉన్మాదము, అతిమూత్రము, మూర్ఛ, మూలవ్యాధి, ఉబ్బసము
ఇది తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదరణీయమైన ఔషధం ఇటువంటి ఔషధములలో ఇది యొక్కటే ప్రసిద్ధమైనది
క్యాంపుల అడ్రెసుకు కరపత్రాలకు వ్రాయండి
Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams Navratna. — Phone. 401.

స్నానానికి
షెర్ బ్రాండు శీకాయపొడి వాడండి
భవాని ఫ్లోర్ మిల్సు
8 వ మెయిన్ రోడ్డు,
మల్లేశ్వరం, బెంగుళూరు— 3.

RADIO

COILED COIL LAMPS
FOR BETTER BRIGHTER LIGHTING

ఆంధ్రప్రభ ప్రకటన

చిత్తూరుజిల్లా, పాకాలలో 12-6-54 నుండి శ్రీ వి. ఎం. ధర్మలింగం బదులు పాకాలలోని న్యూస్ ఏజంటు శ్రీ జే. చంద్రభాన్ సింగ్, తన బాధ్యతమీద "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు ఏజంటుగా నియమింపబడెను.

నెల్లూరుజిల్లా, కందుకూరులో 12-6-54 నుండి శ్రీ. పి. వరదయ్యకు బదులు, కందుకూరు, నందవారి వీధిలో న్యూస్ ఏజంటు శ్రీ ఎన్ మార్కండేయశర్మ, తన బాధ్యతమీద "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "ఆంధ్రప్రభ", "ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక"లను అమ్ముటకు ఏజంటుగా నియమింపబడెను.

మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు-2

గవర్నర్ పట్టాభిగారి పదవీకాలం

మరి ఆరునెలలు పొడిగింపు

పచ్‌మరి జూన్ 11— మధ్యప్రదేశ్ గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారి పదవీకాలం మరి ఆరునెలలు పొడిగించబడినది తెలుస్తున్నది

డాక్టర్ పట్టాభిగారు 1954 జులై 1 వ తేదీన పదవినుంచి విరమించవలసివున్నది కాని ఈ సంవత్సరం ఆఖరువరకు గవర్నరుగా వుంటారు.

శ్రీ కళా వెంకటరావుగారికి రాచకురుపు

నాగపూర్, జూన్ 12— కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారికి రాచకురుపు లేవగా నేటి ఉదయం మేయో ఆసుపత్రిలో చేర్చబడినారు

శ్రీ వెంకటరావుగారు గవర్నర్ పట్టాభి సీతారామయ్యగారికి అతిథిగా వుంటున్నారు శ్రీ వెంకటరావుగారికి సుస్తీ చేసినందున పేసంగి విశ్రాంతి కేంద్రం నుంచి నేడే గవర్నర్ ఇక్కడికి వచ్చి శ్రీ వెంకట్రావు గారిని ఆస్పత్రిలో చేర్పించారు ఆయన పరిస్థితి ఇప్పుడు సంతృప్తికరంగానే వుంది

గోధుమ ధర తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 13— పిండి మరలకు మం ఎట్టేందుకుగాను విదేశాలనుండి దిగుమతి చేయబడిన గోధుమ ఇంతవరకు మణుగు 18 1-0 లకు అమ్ముతున్నది 15-8-0 లకు తగ్గించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది ఈ నిర్ణయం రేపటినుంచి అమలులోనికి వస్తుంది

'బెంగాల్ లాగ ఆంధ్రను ముక్కలు కానివ్వకండి'

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి హెచ్చరిక

తెలంగాణాకాంగ్రెస్ మెమొరాండంపట్ల విచారం

హైదరాబాద్ జూన్ 12—

రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొల్పబడాలని హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ తెలంగాణా ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు చేసిన నిర్ణయంపట్ల విచారం తెలుపుతూ విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడొక ప్రకటన చేశారు.

లోగడ లార్డ్ కర్జన్ బెంగాల్ రాష్ట్రాన్ని విభజించినట్లు నేడు ఆంధ్ర దేశాన్ని రెండు ముక్కలు చేయడాన్ని యావదాంధ్ర ప్రజలు ప్రతిఘటిస్తారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ రావుగారు ప్రకటనలో ఇలా అన్నారు

"తెలంగాణా కాంగ్రెస్ డెలిగేట్లలో 31 మంది డాక్టర్ చెన్నారెడ్డి వర్గంవారు రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొనాలనే తీర్మానాన్ని బలపరచడం విచారకరం ఈ తీర్మానాన్ని ప్రతిఘటించి, విశాలాంధ్ర నిర్మాణం అత్యవసరమని ఎలుగెత్తిచాటిన శ్రీయుతులు వల్లూరి బసవరాజు, పాగ పుల్లారెడ్డి, మీర్ అహమద్ ఆలీఖాన్, కొత్తూరు సీతయ్యగుప్త, బొమ్మకంటి సత్యనారాయణ వేములపల్లి భాస్కరరావు మున్నగు 13 మందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను హైదరాబాదు రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి, దానిలోని తెలంగాణా మరాఠ్వాడా, కన్నడ ప్రాంతాలను పసిసర భాషా ప్రాంతాలతో లీనంచేసి, విశాలాంధ్ర, సంయుక్త కర్నాటక, సంయుక్త మహారాష్ట్రాలు నెలకొనడానికి దోహదం చేయాలని 1953 జూన్ 3 వ తేదీన హైదరాబాది ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానం ఇంకా రద్దుకాలేదు గనుక అమలులో వున్నట్లే భావిస్తున్నాను కాని, స్వామి రామానంద తీర్థ రాజీనామా తర్వాత అధ్యక్షులైన శ్రీ కె వి రంగారెడ్డిగారు నియమించిన ప్రదేశ్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఆ తీర్మానంలోని మొదటి భాగాన్ని మాత్రం ఆమోదించి, రెండవభాగాన్ని నిరాకరించడమనే క్రమవిరుద్ధమైన వింత పద్ధతిని అనుసరించింది కార్యవర్గం వుపసంఘం సిద్ధపరచిన నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించి, ఫజల్‌ఆలీ కమిషన్‌కు అంపజేయవలసింది కాని, అలాకాక కార్యవర్గం మొదటిభాగాన్ని మాత్రం ఆమోదించి, రెండవ భాగాన్ని తెలంగాణా, మరాఠ్వాడా కన్నడ ప్రాంతాల ప్రతినిధుల పరిశీలనకు వదలింది కాగా, 31 మంది తెలంగాణా కాంగ్రెస్ ప్రతినిధులు రెండు తెనుగురాష్ట్రాల నిర్మాణం జరగాలని కోరుతూ చేసిన తీర్మానం వారి వ్యక్తిగత అభిప్రాయ ప్రకటనమేకాని, కాంగ్రెస్ నియమావళిబద్ధం మాత్రం కాదు. కాంగ్రెస్ సంఘాలు, కాంగ్రెస్‌వారు ఫజల్‌ఆలీ కమిషన్‌కు తమ అభిప్రాయాలు స్వేచ్ఛగా ప్రకటించడానికి గడచిన ఏప్రిల్ నెల 4 వ తేదీనాటి అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ తీర్మానం అవకాశమిస్తున్నది ఏ కమిటీలో నన్నా అభిప్రాయ భేదాలు వుండే పక్షంలో, మైనారిటీవర్గం తన అభిప్రాయం ఫజల్‌ఆలీ కమీషన్‌కు తెలుపవచ్చు కాగా 31 మందితో ఏకీభవించని 13 మంది డెలిగేట్లేకాక, సమావేశానికి కారణాంతరాలవల్ల హాజరుకాని తక్కినవారుకూడా హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్రను సమర్థిస్తూ వంతకాలంతో ఫజల్‌ఆలీ కమిషన్‌కు మెమొరాండం పంపడం విధ్యుక్త ధర్మం ఏ కారణాలవల్లనైతేనేమి, ఇద్దరు సీనియర్ ఆంధ్ర మంత్రులు— శ్రీ బూర్గుల రామకృష్ణరావు, శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగార్లు ఆ డెలిగేట్ల సమావేశానికి రాకపోవడం గమనార్హం.

"వీరిద్దరు రెండు మహారాష్ట్ర రాష్ట్రాల కోసం ప్రచారం చేస్తున్న మధ్యప్రదేశ్ మంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ బియానీకి సన్నిహితుడుగా వున్న డాక్టర్ చెన్నారెడ్డిగారి అభిప్రాయంతో ఏకీభవించడం లేదనడం స్పష్టం డాక్టర్ చెన్నారెడ్డిగారు మంత్రి హోదాలో 107 మంది డెలిగేట్లలో మూడోవంతువారినన్నా కూడ గట్టుకోలేక పోయారనడంకూడా స్పష్టం.

"ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం స్వయంపోషకంగా వుండదు గనుక పొరుగునవున్న ఆంధ్ర రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను తెలంగాణాకు చేర్చాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు డెలిగేట్ల సమావేశంలో అన్నట్టు తెలుస్తున్నది. ఏ జిల్లాలను తెలంగాణాకు చేర్చాలనేది ఆయన స్పష్టపరచలేదు ఆంధ్రరాష్ట్రంలోని ఏ జిల్లా కూడా రెండవరాష్ట్రం కావడానికి తెలంగాణాలో చేరదనుకుంటాను. డాక్టర్ చెన్నారెడ్డిగారి ప్రతిపాదన— తక్కిన లోపాలు మాట అలా వుండగా, ఆంధ్రరాష్ట్రంలోని జిల్లాలు చేర్చాలనే కారణంగా నన్నా విఫలంకాక మానదు. ఆంధ్రరాష్ట్రం, మధ్యప్రదేశ్, ఒరిస్సా, శేషించిన మద్రాసు, మైసూరు రాష్ట్రాలలోని తెలుగువారు విశాలాంధ్ర నిర్మాణాన్ని సమర్థిస్తూ, ఫజల్ ఆలీ కమిషన్‌కు మెమొరాండంలు పంపారు తెలంగాణా కూడా హృదయపూర్వకంగా విశాలాంధ్ర నిర్మాణాన్ని బలపరచింది 21 మంది తెలంగాణా కాంగ్రెస్ శాసనసభ్యులు తెలంగాణాలోని ఇతర పక్షాల అసెంబ్లీ సభ్యులు విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూలంగా నివేదికలు పంపడం తెలంగాణా ప్రజాభిప్రాయానికి నిదర్శనం. హైదరాబాద్ కార్పొరేషన్ విశాలాంధ్ర తీర్మానాన్ని చేయడం ఆ నగర ప్రజల అనుకూల భావానికి నిదర్శనం తెలంగాణాలోని ఇతర రాజకీయ పక్షాలు ప్రజాసంఘాలు విశాలాంధ్రను బలపరుస్తూ నివేదికలు అందజేశాయి తెలంగాణా ప్రజల ఈ ముక్తకంఠంతో 31 మంది కాంగ్రెస్ డెలిగేట్ల మాట వినిపించడం కష్టం రెండు తెలుగు రాష్ట్రాలలో ఏభాగాలు చేరాలనేది డాక్టర్ చెన్నారెడ్డిగారు స్పష్టపరచిన తర్వాత దానిని వివరంగా విమర్శిస్తాము నాలుగు హిందీరాష్ట్రాలున్నాయనే వాదం బెంగాలీ, తమిళ, ఆంధ్ర, మహారాష్ట్ర, కన్నడ, గుజరాతీలవంటి ప్రాంతీయ భాషల ప్రాంతాల విషయంలో వర్తించదు హిందీ దేశానికి జాతీయభాష. కొన్ని కోట్ల మంది మాతృభాష కూడా విశాలాంధ్ర కన్న చాల విశాలమైన బెంగాలీను లార్డ్ కర్జన్ విభజించినప్పుడు విభజించడాన్ని బెంగాలీలు ప్రతిఘటించి ఆ రాష్ట్ర సమైక్యం సాధించడం మనకు తెలిసిన సంగతే బెంగాల్ తూర్పు పాకిస్తాన్, పశ్చిమ బెంగాల్ అని అనివార్యంగా విభజించబడడం తర్వాత జరిగిన దుష్పరిణామన ఆలాటి ప్రమాదం విశాలాంధ్రకుగాని ఇతర భాషాప్రయుక్త రాష్ట్రాలకు గాని సంభవించదు మూడు కోట్లకు పైగా జనాభాగల తమిళనాడును రెండు రాష్ట్రాలు చేయాలనే వాదమేమీలేదు

"ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో సహజ సంపదలతో విలసిల్లే ఏకైక విశాలాంధ్ర రాష్ట్రం నెలకొనడం అత్యవసరం విశాలాంధ్రరాష్ట్రం సుస్థిరంగా వుండి, భారత సమైక్య,రక్షణసాధనకు అండగా వుండడమేకాక కేంద్ర ప్రభుత్వంతో ఎలుకుబడి కలిగి వుంటుంది లార్డ్ కర్జన్ బెంగాల్‌ను రెండురాష్ట్రాలుగా చీల్చదమనే దుర్గతి ఆంధ్ర దేశానికి పట్టకుండా యావదాంధ్ర ప్రజ జాగ్రత వహించగలదని విభజనను ప్రతిఘటించగలదని ఆశిస్తున్నాను"

మునిసిపాలిటీలకు అమ్మకం పన్నులో భాగస్వామ్యం

నెల్లూరు సభలో సూచన

నెల్లూరు, జూన్ 13— ఆంధ్రదేశంలోని మునిసిపల్ చెయిర్మన్‌లు, కమీషనర్ల సమావేశం నేడు ఇక్కడ వెంకటేశ్వర టాకీసు హాలులో ప్రారంభమైంది ఈ సభకు అధ్యక్షత వహించవలసివున్న ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు సభకు హాజరుకాలేకపోయినందున స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు అధ్యక్షత వహించారు

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ వి సుబ్బారెడ్డిగారు ఉపన్యసిస్తూ ప్రస్తుతం మునిసిపాలిటీల నెదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించి, మునిసిపాలిటీలపై నిర్వహణకై అనేక శాఖలకు అజమాయిషీ వున్నందున, వాటి కృషి సవ్యంగా సాగడానికి అవరోధాలు ఏర్పడుతున్నవని అన్నారు

అమ్మకం పన్నులో మునిసిపాలిటీలకు భాగం ఇవ్వాలని కూడా ఆయన సలహా నిచ్చారు మునిసిపాలిటీల ఆదాయం పెరగడానికి ఇది ఒక మార్గం కాగలదని కూడా ఆయన సూచించారు

సభాధ్యక్షులు మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు ఉపన్యసిస్తూ, మునిసిపాలిటీల నిర్వహణలో సంస్కరణలు అవసరమని ఆమోదిస్తూ, ఈ సభకు హాజరైనవారందరు వాస్తవిక పరిస్థితులను గురించి తగు మార్గాలను సూచించవలసిందిగా కోరారు వారు చేయగల సూచనలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని హామీనిచ్చారు

21 మంది చెయిర్మన్‌లు, 25 మంది కమిషనర్లు ఈ సమావేశానికి హాజరైనారు లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టర్ శ్రీ రాఘవరెడ్డిగారు, నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ మాథవన్, సెటిల్‌మెంట్ ఆఫీసర్ శ్రీ చంద్రశేఖరరావుగార్లు కూడా సమావేశానికి హాజరైనారు

ఆంధ్ర మెడికల్ కాలేజీలలో సీట్లు

110 నుండి 135 కు పెంపుదల

కర్నూలు, జూన్ 13— విశాఖపట్నం, గుంటూరు మెడికల్ కాలేజీలలోని సీటులు ఈ యేడాది 110 నుంచి 135 కు పెంచబడినట్టు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు నేడిచ్చట వెల్లడించేశారు

విశాఖపట్నం మెడికల్ కాలేజీలో ప్రస్తుతం 60 సీటులు మాత్రమే కలవనీ అవి యిప్పుడు 85 కు పెంచబడ్డాయని, గుంటూరు మెడికల్ కాలేజీలో సీటుల సంఖ్యలో మార్పులేదని ఆయన వివరించారు గుంటూరు కాలేజీలో ప్రస్తుతం 50 సీటులు మాత్రమే కలవు

మద్రాసు జూన్ 13— మధురలో మెడికల్ కాలేజీని ప్రారంభించడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది జులై మాసంలో ఇది ప్రారంభించబడుతుందని, ప్రారంభంలో 50 మంది విద్యార్థులు చేర్చుకొనబడగలరని వివరిస్తూ నేడొక ప్రకటన వెలువడింది.

బంజర్ల పంపకం

(1 వ పేజీ తరువాయి)

వాటిని సాగుచేయడానికి ఇతర సహాయాలను కూడా ప్రభుత్వం చేస్తుందా" అన్న ప్రశ్నకు శ్రీ కోటిరెడ్డిగారు సమాధానం చెబుతూ, మామూలు నిబంధనల ప్రకారం అప్పులు అడ్వాన్సులు వగైరాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు

చేతికి అందిన వివరాలను బట్టి 13 43,853 03 ఎకరాలు సాగుకు లాయకు అయిన బంజరుభూమి కలదని, దీనిలో ఎంతభాగం పేదలకు కేటాయించడం జరుగుతుందో అప్పుడే చెప్పడానికి సాధ్యపడదని అంటూ రెవిన్యూమంత్రి ఇలా అన్నారు.-

"ఎవరికి వారు తమ స్వస్థలాలకు, లేదా జన్మస్థలాలకు దగ్గరగా వున్న భూములను పొందాలని చూస్తారు అందువల్ల బంజర్ల కేటాయింపు ఆలస్యం కావచ్చు"

ప్రశ్న —ఒక చోట వున్న భూఖండాన్ని ఎక్కువమంది కోరితే ఎలా కేటాయింపు జరగాలో వరసక్రమాన్ని నిర్ణయించారా?

సమాధానం - నిర్ణయించలేదు, మామూలుగా అందరూ దగ్గర భూములనే కోరతారు స్వంత జిల్లాలో కాక ఇతర జిల్లాలలో వున్న భూములను కూడా తీసుకొనడ మనేది అర్జీదారుల అభిమతంపై ఆధారపడి వుంటుంది.

ప్రశ్న: ఇదివరకే ప్రభుత్వం భూములను ఆక్రమించుకొనివున్న పేదలను ఏమి చేస్తారు?

సమాధానం ఆ భూమి "కొంతకాలంగా" వారి స్వాధీనంలో వుంటే వారిని కదిలించేది లేదు రెండున్నర ఎకరాలు మాగాణీ, లేదా అయిదు ఎకరాల మెట్టకు లోపు భూవసతిని కలిగివున్న వారికి ఆ లోటును భర్తీచేసే మేరకు భూమిని ప్రభుత్వంనుంచి పొందవచ్చు దీనికిగాను రెండు ఎకరాల మెట్టను ఒక ఎకరా మాగాణికి సమానంగా పరిగణించడం జరుగుతుంది.

ప్రజోపయోగానికి రిజర్వు చేసిన "అభ్యంతరాలువున్న భూములు"ను కేటాయింపు చేయడానికి ముందు అందుకు సంబంధించిన నోటీసులను జారీచేయవలసి వుంటుందనికూడా రెవిన్యూ మంత్రి అన్నారు

పేదవారిలోకల భూతృష్ణను తీర్చడంమాట అలావుంచి, ఈ పంపిణీవల్ల సిద్ధించగల అదనపు ప్రయోజనాలు ఏమిటన్న ప్రశ్నకు రెవిన్యూమంత్రి సమాధానం చెబుతూ, ఇది కౌలుదార్లకు వెసులుబాటు కలిగిస్తుందని, చక్కగా వ్యవసాయం చేసుకొనడాన్ని ప్రోత్సహించి అధికోత్పత్తిని సాధించిపెట్టగలదని అన్నారు

జిల్లాలవారీగా అందుబాటులో వున్న బంజరు భూముల వివరాలు ఇవి

(అంకెలు ఎకరాలలో)

శ్రీకాకుళం	2 320,9 18
విశాఖపట్నం	24 221 73
తూర్పు గోదావరి	2,58338 90
పశ్చిమ గోదావరి	30 360 26
కృష్ణ	37 665 00
గుంటూరు	486320 19
నెల్లూరు	2 04873 46
కడప	44998 17
కర్నూలు	2 77,256 00
అనంతపురం	2 45,325 00
చిత్తూరు	88 973 14
మొత్తం	13,43,853 03

ఈ భూములు కింది రకాలుగా వున్నవి.- శివాయి జమాదార్ల ఆక్రమణలో వుండి, నిరభ్యంతరంగా కేటాయించడానికి సిద్ధంగా వున్నది 4,06,802 79 ఎకరాలు

ఆక్రమణదారుల కింద వున్న గవర్నమెంటు భూమి 2,41,471,86 ఎకరాలు

ఖాళీగా వున్న గవర్నమెంటు భూమి 6,95,518 38 ఎకరాలు

రాజకీయ బాధితులకు భూములకేటాయింపు

బంజర్ల పంపిణీ పథకంతో చేర్పరట

కర్నూలు, జూన్ 13— ఆంధ్ర రాష్ట్రంలో పరిష్కారం కాకుండావున్న రాజకీయ బాధితుల అర్జీలన్నింటిని ప్రత్యేక తరగతిగా పరిగణించడం జరుగుతుందే కాని పేదలకు బంజరులు కేటాయింపుచేసే పథకంతో వీటిని కలిపివేయడం జరగదని నేడిచ్చట తెలియవచ్చింది

రాజకీయ బాధితులుగా అయిదు ఎకరాలు మాగాణీ లేదా పది ఎకరాలు మెట్టను పొందడానికి అవకాశం వున్న సంగతి పాఠకులకు విదితమే

రాజకీయ బాధితులనుంచి కొత్త అర్జీలు రాలేదని, వచ్చినా స్వీకరించడం జరగదని అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది భూములు పొందనిరాజకీయ బాధితులు ఇంకా కొన్ని వందలమంది కలరట కూడా.

రాజకీయ బాధితులకు భూములు కేటాయించడంలో గవర్నమెంటు భూమిని సాగుచేస్తున్న శివాయి జమాదార్లను ప్రభుత్వం తొలగించరాదన్న నిబంధమాత్రమే ప్రస్తుతం అమలులో వున్నది (మ. వి.)

మొగల్ చక్రవర్తుల బంగారు నాణేలు

జోధ్‌పూర్ జూన్ 12— చంపా ఆనకట్ట ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా కోట సమీపంలో జరిగిన త్రవ్వకాలలో మూడు లక్షల రూపాయల విలువగల మొగల్ చక్రవర్తుల నాటి బంగారు నాణేలు దొరికాయి.

ఆయుధ విసర్జన

లండన్, జూన్ 12— ప్రస్తుతం లండన్‌లో ఆయుధ విసర్జన సమస్యపై రహస్యంగా పాశ్చాత్య దేశాలమధ్య జరుగుతున్న సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడింది.

వాల్మీకి రామాయణం శుద్ధప్రతి

బరోడా, జూన్ 12— బరోడా విశ్వవిద్యాలయం ప్రాచ్య పరిశోధనాలయం వారు వాల్మీకి రామాయణం శుద్ధప్రతిని సిద్ధపరుస్తున్నారు పూనాలోని భండార్కర్ ఓరియంటల్ రీసర్చి ఇన్‌స్టిట్యూట్ వారు ప్రకటించిన మహాభారతం శుద్ధప్రతిలాగే ఈ రామాయణ ప్రతికూడా ప్రచురించబడుతుంది దీనికి 8 25,000 రూపాయలు ఖర్చు కాగలదు 1951 మార్చి నుండి ఇది సిద్ధపరచబడుతున్నది తొమ్మిది సంవత్సరాలలో పూర్తి కాగలదు దీనిని తయారుచేస్తున్న ప్రాచ్య, పాశ్చాత్య సంపాదకవర్గానికి బరోడా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీమతి హన్సామెహతా అధ్యక్షురాలు. దేశ విదేశ ప్రాచ్య పరిశోధకులు సంపాదకవర్గంలో సభ్యులు

తొలి పంచవర్ష ప్రణాళిక గడువులోపలనే నందికొండ ప్రాజెక్టు పని ప్రారంభం

—శ్రీ రఘురామయ్యగారి హెచ్చరిక

విజయవాడ, జూన్ 12—

రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికంటె పరిశ్రమలకే అత్యధిక ప్రాధాన్యం వుండగలదు కనుక తొలి పంచవర్ష ప్రణాళిక గడువులో ఇంకా మిగిలివున్న రెండేళ్ళలోనే నందికొండ, తుంగభద్ర ఎగువకాల్వ స్కీములపని ప్రారంభమయ్యేటట్టు చూడాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ కొత్త రఘురామయ్యగారు బ్రాడ్‌కాస్ట్ ప్రసంగంలో హెచ్చరించారు.

ఆయన బ్రాడ్‌కాస్టు ప్రసంగం పూర్తిపాఠ మిది

"ప్రపంచంలోని జన బాహుళ్యంగల దేశాలలో అన్నిటికంటె మన దేశం సౌభాగ్యం పాడి పంటలమీద ప్రధానంగా ఆధారపడివుంది మన దేశస్థులలో సుమారు నూటికి 75 మందికి వ్యవసాయమే జీవనోపాధి. మనం ఇతర దేశాలకు ఎక్కువగా ఎగుమతి చేసేదికూడా మనము పండించే ముడి పదార్థాలే వరిపంటలో ప్రపంచంలోకల్లా చైనా తరువాత మనకే స్థానం తేయాకు విషయంలో కూడ అంతే చెరుకు పండించే భూమి విస్తరణంచూస్తే మనదే అగ్రతాంబూలం వేరుశనగలో మిగతా దేశాలన్నీ మన తరువాతే. పత్తిపంటలో అమెరికా తరువాత మనమే గోగునారలో కూడ మనది రెండవస్థానం ప్రపంచంలో పొగాకు పండించే ముఖ్యమైన దేశాలలో మనదొకటి అందులో వర్జీనియా పొగాకు వుత్పత్తిలో మనదేశం అంతటిలోకి ఆంధ్ర దేశానికే అగ్రస్థానం.

"అయితే, ఇంత వ్యావసాయ సంపత్తి వుండికూడా, ఈ మధ్య మన దేశంలో ఆహార పదార్థాల కొరత సంభవించిందంటే దానికి కారణాలు లేకపోలేదు ఆ కారణాలలో ముఖ్యమైనది దేశవిభజన ఈ విభజనలో సుమారు నూటికి 20 మంది జనం మాత్రమే పాకిస్తాన్ వాటాలోకిపోయినా నీటి వసతిగల భూమిమాత్రమే సుమారు నూటికి 30 వంతున ఆ దేశానికి లభించింది అంటే విభజనలో జనాభా లెక్కబట్టి చూస్తే వ్యవసాయ సదుపాయాలు కలిగిన భూములు పాకిస్తాన్ కంటె మనకు తక్కువ వచ్చాయన్న మాట మన దేశంలో జనాభాలెక్కకూడా ప్రతి సంవత్సరం పెరిగిపోతుంది 1941 సంవత్సరంలో 35 కోట్ల 70 లక్షల మంది వుంటే 1951 కి 40 కోట్లు అయ్యాం అంటే పది సంవత్సరాలలో 4 కోట్ల 25 లక్షల జనాభి వృద్ధి అన్నమాట వీటన్నిటికి తోడుగా 4, 5 సంవత్సరాలు వరుసగా కొన్ని చోట్ల వర్షాలు లేకపోవడం ఇన్ని కారణాలుండడం చేతనే విభజన తరువాత పాకిస్తాన్‌లో ఆహార పదార్థాల కొరత లేకపోయినా మనం మాత్రం కరువు కాటకాలకు గురి కావలసి వచ్చింది మన వ్యవసాయ పద్ధతులలో కూడ కొన్ని కొన్ని విషయాలలో మార్పుకు అవకాశమున్నదని ఇతర దేశాల పంటలతో పోల్చి చూస్తే తెలుస్తుంది. గోధుమలు ఎకరానికి ఈజిప్టు దేశంలో సుమారు 2000 పౌనులు, జపానులో 1700 పౌనులు; చైనాలో 900 పౌనులు పండితే, మనదేశంలో పండించేది ఎకరానికి 700 పౌనులే చెరుకు జావా దేశం పండించే దాంట్లో 4 వ వంతే మనం పండించేది — ఒక ఎకరం పంట అక్కడా ఇక్కడ లెక్కవేస్తే దేశంలోని పంటలు అభివృద్ధిచేసి, ముఖ్యంగా ఆహారపదార్థాలలో కొరత లేకుండా చేయడమే ప్రస్తుతం అమలుజరుపబడుతున్న ప్రథమ పంచవర్ష ప్రణాళిక మూలలక్ష్యం. అంచేతనే ఈ ప్రణాళిక క్రింద ఖర్చు పెట్టదలచుకొన్న సుమారు 2000 కోట్ల రూపాయలలో, వ్యవసాయం, జాతీయ విస్తరణ కార్యక్రమం క్రింద 380 కోట్లు, విద్యుచ్ఛక్తి. నీటి సదుపాయాలు పెంపొందించే ప్రాజెక్టుల క్రింద 650 కోట్లు మొత్తం సగానికి పైనే ఏరుపేరాగాని వ్యవసాయాభివృద్ధికి కేటాయింపబడింది ఇదివరలో సాగుబడిలో లేని భూములను అనుకూల పరిస్థితులు ఏర్పాటుచేసి సాగుబడిలోకి తీసుకురావడం, సాగుబడిలో వున్న భూములలోగూడా ఇదివరకు పండేపంటకంటె ఎక్కువ పంట పండేటట్టు చేయడం, దీనికంతా అవసరమైన, నదీలోయ ప్రాజెక్టులు కట్టడం, చెరువులు బావులు త్రవ్వడం, పాతవాటిని మరమ్మతు చేయడం భూమికి సత్తువనిచ్చే ఎరువులను రైతుకి అందించడం ఇవన్నీకూడా పంచవర్ష ప్రణాళికలోని ముఖ్యాంశాలే ఈ ప్రణాళిక అమలులోకి వచ్చింది 1951 వ సంవత్సరం ఏప్రియల్ మాసం. జరిగిపోయిన దిమూడు సంవత్సరాలే అయినా ఈ ప్రణాళిక ఫలితంగా ఇప్పటికే ఆహార పరిస్థితులలో ఎంతమార్పు వచ్చిందో అందరికి తెలిసిన విషయమే 1951-52 కన్నా 1952-53 లో అనగా ఒక్క సంవత్సరంలోనే ఆహార పదార్థాలలో సుమారు 5 టన్నుల పంట పెరిగింది ఇతర దేశాల నుంచి మనం, 1951 లో 47 లక్షల 1952 లో 39 లక్షల టన్నులు ఆహార పదార్థాలు కొనవలసివస్తే 1953 లో మనం అలా కొనవలసివచ్చింది. 20 లక్షల టన్నులు మాత్రమే ఒక్క బియ్యం లెక్క విడిగా చూస్తే, 1952 లో మనం ఇతర దేశాలనుండి 7 లక్షల టన్నులు కొనవలసివస్తే, 1953 లో మనం అలా 2 లక్షల టన్నులు కొంటేనే సరిపోయింది బియ్యం విషయంలోనే కాకుండా తక్కిన్నా ఆహార పదార్థా లన్నింటిలో కూడా మన జనాభాకు కావలసిన యావత్తు మొత్తం, ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకొనే అవసరం లేకుండా, ఈ దేశంలోనే మనం పండించగల పరిస్థితులు అతి శీఘ్రకాలంలోనే ఏర్పడనున్నవని ఇండియా ఆహార మంత్రిగారు ఈ మధ్యనే సూచించారు.

"అయితే, ఇంతటితోనే మనం సంతృప్తి పడటానికి వీలులేదు ఇతర దేశాలకు కూడా ఆహారపదార్థాలను, తదితర ముడిపదార్థాలను విరివిగా ఎగుమతి చేసే పరిస్థితిలో మనం వుండాలి అలావుండే మన పరిశ్రమాభివృద్ధికి అవసరమైన యంత్రాలు, తదితర పరికరాలు మనం ఇతర దేశాలనుండి దిగుమతి చేసుకోగలం వ్యవసాయ అభివృద్ధిలోకూడ ఆంధ్రదేశంలో చేయవలసిన పనులు చాలా వున్నాయి అందులో ముఖ్యమైనవి నందికొండ, సిద్దేశ్వరం ప్రాజెక్టులు, తుంగభద్ర హైలెవెలుకాలువ ఇప్పటికే ఈ విషయంలో ఇంతవరకు మనం ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో వుండి పోవడంవల్లగాని, మరి ఇంకే కారణాలవల్లగాని, చాలా జాగు జరిగిందన్నమాట ప్రస్తుత పంచవర్ష ప్రణాళికల కాలవరిమితిలో మిగిలియున్న 2 సంవత్సరాలుకూడ ఇలాగే జరిగిపోతే ఈ ప్రాజెక్టులు పూర్తిగా వెనుకబడి పోగలవనడంలో సందేహ మేమీలేదు వచ్చే రెండవ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికన్నా పారిశ్రామికాభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని ఆర్థికవేత్తల అంచనా అందుచేత నందికొండ, తుంగభద్ర హైలెవెలు కాలువలు స్కీములు ఇకనైనా ఆలస్యంలేకుండా ప్లానింగు కమిషన్ ఆమోదించేటట్లు చేయడం ఆ స్కీములక్రింద పని ప్రారంభించడం, ఈ భారం అంతా ఆంధ్రప్రభుత్వంమీదవుంది.

"నీటిసదుపాయాలు కల్పించడమేకాకుండా భూమికి కావలసిన ఎరువును రైతుకు అందుబాటులో వుంచటం కూడా పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలలో ఒకటి అని ఇంతకు ముందే చెప్పియున్నాను ఇతర దేశాలతో పోల్చి చూస్తే మనము ఉపయోగించే ఎరువు చాలా తక్కువ రష్యాదేశం అలా వదిలిపెడితే, ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తంమీద ఖర్చయ్యే 138 లక్షల మెట్రికు టన్నుల మొత్తంలో యూరపుఖండ మొక్కటి సుమారు 69 లక్షల టన్నులు ఉపయోగిస్తుంది అంటే సగం అమెరికాదేశం ఒకటే మొత్తంలో 3 వ వంతు ఉపయోగిస్తుంది 1950 లెక్కలు చూస్తే, అప్పటికి మనము ఉపయోగిస్తున్న మొత్తం ఒకటిన్నర లక్షల టన్నులు మాత్రం 1951 నుండి మనదేశంలో కూడ ఎరువుల ఉపయోగం పెరుగుతూ వున్న మాట వాస్తవం. మనకు కావలసిన ఎరువు నంతా మన దేశంలోనే తయారుచేయటానికి ప్రభుత్వంవారు సింద్రీ ఫ్యాక్టరీని స్థాపించారు.

"అయితే రసాయనఎరువులలో, ఏ రకం భూమికి ఏ రకం ఎరువు ఎంత సరిపోతుందో అనే పరిశోధనలో మనం చాలా వెనకబడ్డాం. భూమికి సరిపడని ఎరువు వుపయోగించిగాని, కావలసిన దానికంటె ఎక్కువ మొత్తం ఎరువు ఉపయోగించిగాని దెబ్బతిన్న రైతులు లేకపోలేదు ఈ విషయంలో ప్రభుత్వ వ్యవసాయశాఖవారు పరిశోధన రూపకంగా రైతులకు చేయదగిన సహాయం చాలావుంది.

"వరిపంట విషయం ఇంతకు ముందే చెప్పాను జరిగిపోయిన మూడు సంవత్సరాలలో దేశం మొత్తంమీద గోధుమ, చెరుకు పంటలలో [illegible] కనబడుతూంది చెరుకు [illegible] 1952-53 లో కన్నా 1953- [illegible] 27 వేల ఎకరాలు [illegible] తకు [illegible] చేయబడినా పంటలో [illegible] టన్నులు ఎక్కువ రాగల [illegible] త్రిపంట విభజనకాలం కన్నా [illegible] లక్షల టన్నులు ఎక్కువ [illegible] కు మనదేశంమొత్తంమీద 54 కోట్ల పంట పండుతుంది ఇందులో ఇతర [illegible] ప్రతి సంవత్సరం సుమారు 115 [illegible] రూపాయల విలువగల మొత్తం ఎగుమతి చేస్తున్నాం అందులో 7 కోట్ల పౌనుల తూకంగల మేలురకం వర్జీనియా పొగాకు గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలలో పండిస్తున్నారు. అయితే, ఈ పొగాకుకు ఈ మధ్య మార్కెట్టు పడిపోయి వేలాది రైతులకు ఆందోళన పరిస్థితి ఏర్పడింది ఇతర దేశాలు మనదేశంనుండి ఈ రకం పొగాకు కొనడం ఈ మధ్య తగ్గిపోవడమే దీనికి ప్రధానకారణ మంటున్నారు అందుచేత ఇతర దేశాలకు మన పొగాకు ఎగుమతి ఎలా పెంపొందించాలనే విషయం ప్రస్తుతం ఆంధ్ర ప్రభుత్వం భారత ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నారు కొద్దిరోజులలో భారత ప్రభుత్వం ఒక కమిటీని ఈ విషయంలో పరిశోధించుటకుగాను చైనా, జపాను మొదలుగాగల దేశాలకు పంపించవచ్చునని తెలుస్తుంది ఈ పొగాకు పంటలో చాలామంది రైతులు నష్టపడ్డారని గుర్తించే ఈ మధ్య భారత ప్రభుత్వం దీనికి సంబంధించిన ఎక్సైజు పన్నును కొంత తగ్గించింది.

పంచవర్ష ప్రణాళికలో పంటలకే కాకుండా పాడికికూడా తగు ప్రాధాన్యం ఇవ్వబడివుంది మనదేశంలో పాలుఇచ్చేటి పశువుల సంఖ్య తక్కువేమీలేదు ఇచ్చే పాలుమాత్రం సగటునచూస్తే ఇతరదేశాలకంటె చాలాతక్కువ ఇతర దేశాలలో సగటున ఒక్కొ ఆవుకు సంవత్సరానికి 2 వేలనుండి 7 వేల పౌనుల పాలు లెక్కవస్తే, మనదేశంలో ఒక ఆవుకు సంవత్సరానికి 413 పౌనులపాలు మాత్రమే లెక్కవస్తుంది ఆవులలో బాగా పాలిచ్చే ఆవులు బొత్తిగా మనదేశంలో లేకపోలేదు కాని మొత్తంమీద వాటిసంఖ్య తక్కువ దీనికి ప్రధాన కారణం సరియైన రకానికి చెందిన బలిష్ఠమైన కోడెలు సమయానికి దేశమంతటా రైతుల అందుబాటులో లేకపోవడమే, మేలురకం కోడెలలో ప్రఖ్యాతిగాంచినవి ఆంధ్రలోని ఒంగోలు కోడెలు, పంజాబులోని హిస్సారుహన్సా కోడెలు, మైసూరులోని అమృత మహలు కోడెలు, గుజరాతులోని కాంక్రె కోడెలు మేలురకం కోడెలను తరుణంలో రైతుల అందుబాటులో ఉండేటట్లు చేయడానికి గాను ఈ 3 సంవత్సరాలలో ప్రభుత్వం 323 సెంటర్లు ఏర్పాటు చేసింది ఇదికాక 117 ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ సెంటర్లు అనగా ఇంజక్షను పద్ధతిలో దూడలను పుట్టించే సెంటర్లు ప్రారంభించబడినవి ఇలాంటి సెంటర్లను ఎక్కువ చేయడం పశువుల ఆహారం విరివిగా లభించే ఏర్పాటు చేయడం ప్రస్తుత ప్రణాళిక ఆదర్శాలలో ఒకటి

"మొత్తంమీద మొదట్లో చెప్పినట్టు ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలో పాడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వబడివుంది ఈ ప్రణాళికను జయప్రదంగా ఎంతవరకు అమలు పర్చగలమో దానిపైననే మన భావి సౌభాగ్యం అంతా ఆధారపడి వుంటుందనడంలో అతిశయోక్తి యేమిలేదు"

గ్రామీణులకు పరపతి సౌకర్యాలు

సంచార బ్యాంకీలను నడపాలని సూచన

మద్రాసు జూన్ 12— మైసూరు బ్యాంకి చెయిర్మన్ శ్రీ పి, సుబ్బరామచెట్టిగారు నిన్న సాయంత్రం ఒక విందు సందర్భంలో మాట్లాడుతూ మద్రాసు నగరంలోని ప్రముఖ వాణిజ్య పారిశ్రామిక వేత్తల కృషిని ప్రశంసించారు.

డైరెక్టర్లు, కార్య నిర్వాహక వర్గంవారు సంపూర్ణమైన పరస్పర సహకారంతో కృషిచేయడం వల్లనే మైసూరు బ్యాంకి అభివృద్ధి పొందినదని ఆయన అన్నారు నిన్న సాయంత్రం ఇలియట్స్ రోడ్డులోని 'వుడ్‌ల్యాండ్స్' హోటల్‌లో రాజసేవా సక్త సుబ్బరామ చెట్టి, మైసూరు బ్యాంకి జనరల్-మేనేజర్ శ్రీ బి వి నారాయణరెడ్డి గార్ల గౌరవార్థం ఒకవిందు ఏర్పాటు చేయబడింది

సభకు అధ్యక్షత వహించిన మద్రాసు మాజీ మేయర్ శ్రీ టి చెంగల్వరాయన్ గారు మాట్లాడుతూ, దేశంలోని నిర్మాణ కార్యక్రమంలోను, ప్రజలకు పరపతి సౌకర్యాలు కల్పించడంలోను మైసూరు బ్యాంకి వహించిన పాత్రను ప్రశంసించారు

అతిథులకు స్వాగతమిస్తూ, దక్షిణ దేశంలో మైసూరు బ్యాంకి ఒక ప్రముఖమైన బ్యాంకిగా రూపొందినదని శ్రీ ఎస్. నారాయణస్వామిగారు చెప్పారు, శ్రీ వి ఎస్ కృష్ణస్వామిగారు శ్రీ రెడ్డిగారి ప్రతిభా విశేషాలను కొనియాడారు దేశాన్ని ఆర్థికంగా పునరుద్ధరించడంలో బ్యాంకులు ప్రముఖ పాత్రను వహించవలసివుందని తెలిపారు

శ్రీ చెట్టిగారు సమాధానమిస్తూ, ఇంకా బ్రాంచీలను ప్రారంభించడమే తమ అభిమతమని, బళ్ళారిలో ఒక బ్రాంచిని ప్రారంభించాలని తామిదివరకే నిశ్చయించామని తెలిపారు

తనను ప్రశంసిస్తూ ప్రసంగించిన సభ్యులకు కృతజ్ఞత తెలుపుతూ, బ్రాంచీలను ఇతోధికంగా ప్రారంభించడానికి "బ్యాంకి అవార్డు" ప్రతిబంధకంగా వుందని చెప్పారు

ప్రముఖ బ్యాంకీల తరపున సంచార బ్యాంకీలు నడపబడాలని శ్రీ కృష్ణస్వామిగారు సూచించారు, గ్రామీణులకు పరపతి సౌకర్యాలను కలుగజేయడానికి సహకార సంఘాలే అనువైన సంస్థలైనా కూడా గ్రామ ప్రాంతాల అభివృద్ధికి జాయింటు స్టాక్ కంపెనీలు తోడ్పడగలవనే తాను ఆశిస్తున్నానని కూడా ఆయన అన్నారు

నేపాల్‌రాజు అనారోగ్యం

ఖట్మండూ, జూన్ 12— గుండెజబ్బుతో బాధపడుతున్న నేపాల్‌రాజు త్రిభువన్ నిన్న రాత్రి ఎలాంటి ఆందోళన లేకుండా గడిపాడని, కాని పరిస్థితిలో మాత్రం మార్పు లేదని, రాజభవనంనుంచి నేడు వైద్యులు చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది. ఈ ప్రకటనలో ఆయనకు చికిత్సచేస్తున్న డాక్టర్ ఎడ్‌మండ్, రోలెండ్ డాక్టర్ అమర్‌రాయ్ చౌధరీగార్ల సంతకాలున్నాయి డాక్టర్ రాయ్ కలకత్తానుంచి ఈవారం ఇక్కడికి వచ్చారు

ఉద్యోగులు

కర్నూలు, జూన్ 11— మాచ్‌ఖండ్ వద్ద డెప్యుటేషన్‌పైవున్న ఎలక్ట్రికల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ సి వి సుబ్రహ్మణ్యంకు జులై 4 వ తేదీనుంచి 30 రోజులపాటు సెలవు మంజూరుచేయబడింది.

ఏలూరు, ట్రాన్స్‌మిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ యు పి. నాయక్‌కు 60 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది

తాడేపల్లిగూడెం ఎలక్ట్రికల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి, ఎస్ గణపతిరామ్‌కు 37 రోజులపాటు సెలవు మంజూరుచేయబడింది సెలవు అనంతరం ఆదే పదవిలో పనిచేస్తారు.

ఆంధ్రఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీరు ఆఫీసులో డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరుగా వున్న శ్రీ సి ఎస్ అవధాని ప్లాంట్ ఎరక్షన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పనిచేస్తారు.

ఆంధ్ర ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆఫీసులో అసిస్టెంటు ఇంజనీరుగా వున్న శ్రీ బి. వి. దీక్షిత్ మాచ్‌ఖండ్‌లోని ప్లాంట్ ఎరక్షన్ సెక్షన్‌కు అసిస్టెంటు ఇంజనీరుగా బదిలీ చేయబడ్డారు

ఆంధ్రపవర్ సిస్టమ్, బెజవాడ, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ టి కనకరాజు మాచ్‌ఖండ్, అసిస్టెంటు ఇంజనీరుగా బదిలీ చేయబడ్డారు.

సింహాచలం, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ ఏ శేషావతారం ఏలూరు, ట్రాన్స్‌మిషన్‌లైన్ కన్‌స్ట్రక్షన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పదవిని ఫుల్ అడిషనల్ ఛార్జీగా స్వీకరిస్తారు.

ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్ శ్రీ కె. సోమేశ్వరరావు తాడేపల్లిగూడెం, అసిస్టెంటు ఇంజనీరు పదవిని ఫుల్ అడిషనల్ ఛార్జీగా స్వీకరిస్తారు

కర్నూలు ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసర్ శ్రీ కె వెంకటరామన్ కర్నూలు అడిషనల్ ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ పదవిని అడిషనల్ ఛార్జీగా స్వీకరిస్తారు

ఆ స్థానంలో వున్న శ్రీ యం జంగయ్య, విజయవాడ, సెకండ్ అడిషనల్ ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసర్‌గా బదిలీచేయబడ్డారు ఈయన విజయవాడ, స్పెషల్ సర్వే సర్కిల్ ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్ పదవిని కూడా అడిషనల్ ఛార్జీగా స్వీకరిస్తారు

ఆ స్థానంలో వున్న శ్రీ కె జగన్నాధరాజు మచిలీపట్నం ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసర్‌గా నియమించబడ్డారు

రేడియా లజిస్టు డాక్టర్ సి. భద్రయ్య సెలవు అనంతరం నెల్లూరులోని హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో నియమించబడ్డారు. ఈ స్థానంలోవున్న డాక్టర్ పి ఆనందరావుకు సెలవు మంజూరు చేయబడింది

శ్రీ కృష్ణమోహనరావు పార్వతీపురం, సబ్-డివిజనల్ మేజిస్ట్రేట్‌గా, నియమించబడ్డారు. ఈ స్థానంలోవున్న శ్రీ యం నరసింహ నారాయణకు సెలవు మంజూరు చేయబడింది

శ్రీ వి వెంకటరమణగుప్త, ఏలూరు అడిషనల్ సబ్-జడ్జిగా నియమించబడ్డారు.

ఆ స్థానంలోవున్న శ్రీ పి. మోహన నాయుడు, ఏలూరు, ప్రిన్సిపాల్ సబ్-జడ్జిగా నియమించబడ్డారు

నర్సాపురం, సబ్-జడ్జి మిస్టర్ మహమ్మ ఘౌస్ కడప, సబ్-జడ్జిగా బదిలీ చేయబడ్డారు

శ్రీ కె అప్పల నరసయ్య, నర్సారావుపేట సబ్-జడ్జిగా నియమించబడ్డారు స్థానంలోవున్న శ్రీ బి ఆర్. చలపతి బదిలీ చేయబడ్డారు.

అమలాపురం, సబ్-జడ్జి శ్రీ బి రామయ్య చౌదరి శ్రీకాకుళం, అడిషనల్ సబ్‌జడ్జిగా బదిలీ చేయబడ్డారు.

ఫస్టు అడిషనల్ సబ్-జడ్జి, నెల్లూరు, శ్రీ యం రామమూర్తి, నెల్లూరు, ప్రిన్సిపల్ సబ్-జడ్జిగా నియమించబడ్డారు శ్రీ ఆర్ భాస్కరరాజు, నెల్లూరు, అడిషనల్ సబ్‌జడ్జిగా పనిచేస్తారు.

జూనియర్ ఇంజనీరు శ్రీ ఎస్. బాలకృష్ణమూర్తి టెంపరరీ అసిస్టెంటు ఇంజనీరుగా ప్రమోట్ చేయబడ్డారు. ఆ తర్వాత అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు డివిజన్‌లో పనిచేస్తారు ఈ స్థానంలోవున్న శ్రీ కె గణపతి ఆదోని, లోకలైజేషన్ డివిజన్‌కు బదిలీ చేయబడ్డారు

కర్నూలు, స్పెషల్ డివిజన్, సూపర్‌వైజర్ శ్రీ పి లక్ష్మీనారాయణ 7 వ సబ్ డివిజనుకు బదిలీ చేయబడ్డారు

జూనియర్ ఇంజనీరు శ్రీ పి బాపన్న, 9 వ స్పెషల్ సబ్-డివిజన్‌కు బదిలీ చేయబడ్డారు ఈ స్థానంలోవున్న శ్రీ యం శేషమాధవరావు విజయవాడకు బదిలీ చేయబడ్డారు

ఆఫీషియేటింగ్ అసిస్టెంటు ఇంజనీర్లు శ్రీ సి సంజీవరావు కృష్ణా బ్యారేజి డివిజన్‌కు బదిలీ చేయబడ్డారు ఈ స్థానంలోవున్న శ్రీ ఏ వి రాఘవులు కృష్ణా సెంట్రల్ డివిజన్‌కు బదిలీ చేయబడ్డారు

శ్రీ ఏ సత్యనారాయణ పశ్చిమ గోదావరి డివిజన్‌లోని ఉండి డెల్టా సబ్-డివిజన్‌లో టెంపరరీ అసిస్టెంటు ఇంజనీరుగా నియమించబడ్డారు.

శ్రీ ఆర్. సత్యనారాయణ మూర్తి గోదావరి ఈస్టరన్ డివిజన్‌లోని కోటిపల్లి డెల్టా సబ్-డివిజన్‌లో టెంపరరీ అసిస్టెంటు ఇంజనీరుగా నియమించబడ్డారు

శ్రీ కె ఏ. నరసింహరాజు కరివెన సబ్-డివిజన్‌లో టెంపరరీ అసిస్టెంటు ఇంజనీరుగా నియమించబడ్డారు

1954 జూన్ 14, సోమవారం
జయ నామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి
త్రయోదశి ఉ॥ 1-40 గంటలవరకు
విశాఖ ప॥ 9-52 గంటలవరకు
వర్జ్యం ప॥ 2-13 నుండి 3-58 గం॥వరకు

రు. 3349 లతో పరారీ

కావద్ద గొల్లకావరి వెంకన్న అనే వెంకటు మేనెల 21 న వాయింటిల్లో రు 3349-0-0లు దొంగిలించి పారిపోయినాడు జగ్గయ్యపేట ప్రాంత్యంవాడు, వయసు 35, ఛామనఛాయ, ఎడమ ముంజేతిపై మచ్చ, క్రాపు తల, మీసాలు సరిగారాలేదు ఈ విషయం పోలీసు రిపోర్టు చేసియున్నాను

సదరు వెంకన్న ఆచూకి తెలిపినవారికి రు. 116 బహుమానం.

ఇట్లు,
ఉప్పలపాటి రంగరాజు,
ముత్యాలంపాడు,
విజయవాడ-2.

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసెర్చి కెమికల్ లేబొరేటరీస్,
మద్రాసు-4 — బెంగుళూరు-3

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఆర్. ఆర్ బిహెచ్ ఆర్. హైస్కూలు, శిశాపురముకు ముగ్గురు తెలుగు పండితులు (లోయర్ ఫారములలో బోధించుటకు), ఇద్దరు మాథమాటిక్సు బి ఇ డి లు. ఒక సైన్సు బి ఇడీ కావలెను బి ఏ బి ఎస్ సి వారు కూడ దరఖాస్తు చేయవచ్చును. దరఖాస్తులు 26-6-54 లోగా పంపుతూ ఒక కాపి డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, తూర్పు గోదావరి, కాకినాడకు పంపవలెను

టెండరు నోటీసు

విజయనగరం మునిసిపాలిటి

దిగువ పనులకు నిర్ణీతఫారములో సీలు వేసిన టెండర్లు 24-6-54 సా॥ 4 గంటల వరకు తీసుకొనబడును టెండరు ఫారములు ఒక్కొక్కదానికి రు 1/- చెల్లించి పొందవచ్చును

1 అరకాల వీధిలో మరుగుదొడ్డి రీ మాడలింగ్ డిపాజిట్టు రు 140/-
2. హుకుంపేటలో మరుగుదొడ్డికి అభివృద్ధి డిపాజిట్టు రు 160/-
3 సర్విస్ రిజర్వాయరుకు, కాంపౌండుకు ప్రత్యేక మరమ్మతులు డిపాజిట్టు రు 125/-

కమీషనరు

కాకినాడ మునిసిపాలిటి

అల్యూమినా సల్ఫేటు, మైలుతుత్తం సప్లై చేయుటకు సీలుచేయబడిన టెండర్లు 25-6-54 [illegible] గంటలు వరకు కమిషనరుగారిచే [illegible] ఆఫీసులో తీసుకోబడును మునిసి[illegible] డాక్యుమెంటు 1-కి రు 1-0-3 [illegible] టెండరు డాక్యుమెంట్లు సప్లయి చేయబడును.

కమీషనరు,
కాకినాడ మునిసిపాలిటి

పూళ్ల పంచాయతీ, పశ్చిమగోదావరి జిల్లా.

1954-55 సం॥ రోడ్లు మరమ్మతు పనులు సుమారు రు 3460-0-0 కు పూళ్లపంచాయతీ బోర్డు యెగ్జిక్యూటివ్ ఆఫీసరుచే 26-6-1954 తేదీ సాయంకాలము 4 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(సం) కోట పాండురంగారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
పూళ్ల పంచాయతీ, 11-6-1954

ప్రకటన

మహారాజావారి సంగీత కళాశాల,
విజయనగరం.

ఆంధ్ర విశ్వవిద్యాలయముచే నామోదించబడిన సంగీత డిప్లొమాకోర్సు (2 సంవత్సరములు) వీణ, వైలిన్, గాత్రములలో నభ్యసింప దలచు విద్యార్థులు 20-6-54 తేదీ లోపున సదరు కళాశాల ప్రిన్సిపాల్ గారికి దరఖాస్తులు పంపుకొనవలెను

ఇందుకు ఎస్ ఎస్ ఎల్ సి (సంగీత) పరీక్షయందుగాని, మద్రాస్ గవర్నమెంటు టెక్నికల్ హయ్యర్‌గ్రేడు (సంగీత) పరీక్షయందుగాని ఉత్తీర్ణులైనవారు, లేదా ప్రిన్సిపాల్‌గారి పరీక్షవల్ల అందుకు సమాన ప్రవీణత ఉన్నదన్నవారుగాని దరఖాస్తు చేయుటకు అర్హులు

ప్రైవేటు కోర్సు

పై తెల్పిన డిప్లొమాకోర్సుగాక సదరు కళాశాలయందు వీణ, వైలిన్, గాత్రం, మృదంగం, భరతనాట్యములలో ప్రారంభము నుండియు శిక్షణ యివ్వబడును ఇందు మొదటి మూడింటికి 5 సంవత్సరములు, వాయించడానికి (మృదంగమునందు) 4 సంవత్సరములు, ఆడడానికి (భరతనాట్యం) 3 సంవత్సరములు కోర్సు ఉండును ఆఖరి పరీక్ష నంతరం ఉత్తీర్ణులైనవారికి కళాశాల సర్టిఫికేటు యివ్వబడును పైన వివరించిన మొదటి మూడింటియందును కోర్సు గవర్నమెంటు టెక్నికల్ పరీక్ష (హయ్యర్ గ్రేడ్) కోర్సు కంటె కొంత అధికముగా నుండును

ఈ కోర్సులందు చేరదలచు విద్యార్థులు సదరు కళాశాల ప్రిన్సిపాల్ గారిచే పరీక్షింపబడిన తరువాత వారి అర్హతలనుబట్టి చేర్చుకొనబడుదురు ఇందుకు దరఖాస్తులు సదరు కళాశాల ప్రిన్సిపాల్‌గారికి 20-6-54 తేదీ లోపున పంపుకొనవలెను

పై కళాశాల 1-7-54 తేదీనుండి తెరువబడును

ద్వారం వెంకటస్వామి,
ప్రిన్సిపాల్.

ఆస్ట్రేలియాలోని గూఢచారులకు మాస్కో సంకేతనామాలు

పెట్రోవ్ కేసు దరియాప్తు వివరాలు

సిడ్నీ, జూన్ 11—ఆస్ట్రేలియాలో చట్ట విరుద్ధమైన ఆక్రమ చర్యలలో పాల్గొంటున్నట్టు ఆరోపించబడుతున్న 30 మంది వ్యక్తులకు మాస్కో సంకేతనామాలను యిచ్చినట్టు సీనియర్ కామన్‌వెల్త్ న్యాయవాది నేడిక్కడ గూఢచారి చర్యల దరియాప్తు సంఘంలో సాక్ష్యమిస్తూ విశదం చేశాడు

ఆస్ట్రేలియాలో సోవియెట్ రష్యా తరఫున గూఢచారి చర్యలలో కనీసం 70 మంది వ్యక్తులు పాల్గొంటున్నట్టు తేలిందనీ, ఆస్ట్రేలియాలో రాజకీయ ఆశ్రయం పొందిన సోవియెట్ రాయబారి కార్యాలయ కార్యదర్శి మిస్టర్ పెట్రోవ్ సమర్పించిన పత్రాలను బట్టి వారిలో ఎనమండుగురిని విశ్వాస పాత్రులు కారేమో అని మాస్కో సందేహించినట్టు తెలుస్తున్నదనీ ఆయన తెలియజేశాడు.

ఆస్ట్రేలియా ప్రభుత్వంచే రాజకీయ ఆశ్రయం యివ్వబడిన మిస్టర్ పెట్రోవ్, ఆయన భార్య కూడా ఈ రాయల్ కమిషన్ (దరియాప్తు సంఘం) జూన్ 20 వ తేదీని మెల్బోర్న్‌లో సమావేశమైనప్పుడు సాక్ష్యమివ్వగలరని కూడా ఆయన పేర్కొన్నాడు.

నేటి విచారణలో, యుద్ధకాలంలో మార్షల్ స్టాలిన్‌తో సమావేశాలలో బ్రిటిష్ ప్రధాని చర్చిల్‌కు దుబాసిగా పని చేసిన మిస్టర్ హెర్బర్ట్ బిర్సే కూడా సాక్ష్య మిచ్చాడు.

విదేశాలలోవున్న రష్యన్‌లు చేసిన తప్పులకు రష్యాలోవున్న వారి బంధువులు హింసించబడుతున్నారనీ, మిస్టర్ పెట్రోవ్ భార్యకూడా రష్యాలోని తన బంధువుల గతి ఏమౌతుందోనని భయపడుతున్నదనీ ఈయన తెలియజేశాడు.

మిత్రరాజ్యసమితికి టెన్‌సింగ్ బహూకృతి

న్యూఢిల్లీ, జూన్ 9—ఎవరెస్ట్ విజేత టెన్‌సింగ్ నార్కే మిత్రరాజ్యసమితికి పర్వతారోహకులు పర్వతారోహణలోవాడే గొడ్డలిని బహూకరించాడు

ఈ గొడ్డలి మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్‌కు న్యూయార్క్‌లో అందజేయబడింది దీనిని నార్కే అఖిలభారత గూర్ఖా మాజీసైనికుల సహాయసంఘంద్వారా పంపించాడు



జపాన్ నుంచి వచ్చిన బౌద్ధుల ప్రతినిధి వర్గం వారికి గురువారం సాయంత్రం మహాబోధి సంఘంవారు, ఇండో జాపనీస్ సంఘం వారు స్వాగత మిచ్చిన సందర్భంలో తీసిన ఫోటో. శ్రీమతి రుక్మిణీదేవి (యం. పి.) గారిని కూడా ఇందు చూడవచ్చు

లానియల్ ప్రభుత్వ పతనం

కొత్త మంత్రివర్గం ఏర్పాటుకై పార్టీల నాయకులతో ఫ్రెంచి ప్రెసిడెంట్ చర్చ

జెనీవా సంభాషణలు నిలిచిపోవచ్చునట

పారిస్, జూన్ 12—

ఇండో-చైనా పట్ల అనుసరిస్తున్న విధానంపరంగా ప్రభుత్వంపై విశ్వాసం ప్రకటించవలసినదిగా కోరుతూ చేసిన ప్రతిపాదన ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో నేడు ఓడిపోవడంతో ప్రధాని ముష్యూర్ జోసెఫ్ లానియల్ ప్రభుత్వం రాజీనామా యిచ్చింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ఫ్రాన్సులో అధికారానికి వచ్చిన ప్రభుత్వాలలో లానియల్ ప్రభుత్వం ఇరువదవది

లానియల్ ప్రభుత్వం రాజీనామాను అంగీకరించేదీ, లేనిదీ వచ్చే 48 గంటలలోను నిర్ణయిస్తానని ప్రెసిడెంట్ రెనె కోటీ నేటి రాత్రి ప్రకటించాడు

రాజీనామాలేఖపై ముష్యూర్ లానియల్‌కు ఆయన యింకా జవాబీయలేదు కాని జెనీవా చర్చలలోను, ఇండో-చైనాలోను నాయకత్వం లేకుండా, పోయే పరిస్థితి నుంచి దేశాన్ని తప్పించడం కోసం కొత్త మంత్రివర్గాన్ని వెంటనే ఏర్పాటుచేసే వుద్దేశంతో వేర్వేరు పార్లమెంటరీ నాయకులతో ఆయన రాత్రి 10-30 గంటలవరకు సంప్రతిస్తూ నేవున్నాడు

11 మాసాలపాటు అధికారం నెరపిన లానియల్ మిశ్రమ ప్రభుత్వాలలోని పాప్యులర్ రిపబ్లికన్‌పార్టీ నాయకుడు ముష్యూర్ రాబర్ట్ లెకోర్ట్ ప్రెసిడెంట్ కోటీతో నేటిరాత్రి 90 నిమిషాలు సంప్రతించాడు

ముష్యూర్ లానియల్ రాజీనామాను ప్రెసిడెంట్‌కోటీ ఆమోదించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు రాజీనామాను ఆయన ఆమోదిస్తే ఫ్రెంచి విదేశాంగమంత్రి ముష్యూర్ బిడో పారిస్‌కు తిరిగి రావలసి వుంటుంది కనుక జెనీవాలో ఫ్రెంచి ప్రతినిధివర్గానికి నాయకుడు లేనిపరిస్థితి ఏర్పడుతుంది.

ప్రభుత్వం ఇండో-చైనా విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించే మూడు ప్రతిపాదనలపైన ముందుగా చర్చించాలని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నిర్ణయించింది.

ఈ నిర్ణయానికి అనుకూలంగా 306 వోట్లు వ్యతిరేకంగా 218 వోట్లు వచ్చాయి.

ప్రభుత్వం రాజీనామా యివ్వకతీరని పరిస్థితి ఏర్పడడానికి అవసరమైన వోట్ల మెజారిటీకి ఎనిమిది వోట్లు తక్కువగా వచ్చినందున ప్రధాని ముష్యూర్ లానియల్, ప్రెసిడెంట్ కోటీతో మూడు గంటలపాటు సంభాషించిన వెనుకనే రాజీనామా అందజేశాడు

ఎనిమిది వోట్లు తక్కువగా వచ్చినప్పటికీ ఆర్థిక మంత్రి ఎడ్గార్ ఫారే నాయకత్వంలోని రాడికల్ సభ్యులు లానియల్ ప్రభుత్వం అధికారంలో వుండరాదని పట్టు పట్టడంవల్ల మంత్రివర్గం పతనం తథ్యమని లాబీ వర్గాలలోనే తోచింది.

ఒకవేళ ప్రెసిడెంట్ కోటీ లానియల్ రాజీనామాను న్యాయతః అవసరంలేదు కనక అంగీకరించకపోయినా ఎనమండుగురు రాడికల్ మంత్రులు, నలుగురు డిగోల్‌పార్టీ మంత్రులు, రాజీనామా లివ్వడానికి సిద్ధంగా వుండడంవల్ల మంత్రివర్గం పతనం అనివార్యమౌతున్నది.

లానియల్ వోటమి ప్రకటించబడగానే కొందరు సభ్యులు "రాజీనామా యివ్వాలి" అన్నారు తాను, మంత్రులు ప్రెసిడెంట్‌తో సంప్రతించేవరకు సమావేశాన్ని నిలుపవలసిందని ప్రధాని కోరాడు రాజీనామా నిర్ణయం ప్రకటించబడగానే అసెంబ్లీ తిరిగి చర్చ ప్రారంభించి, సమావేశాన్ని గడువులేకుండా వాయిదావేసింది

దీనినిబట్టి కొత్త మంత్రివర్గం ఏర్పడిన పిదపనే జెనీవాలో తిరిగి చర్చలు ప్రారంభం కావాలి అయితే ప్రాక్ పశ్చిమ ప్రతినిధివర్గాల మధ్య అభిప్రాయభేదాలు మరీ తీవ్రంగా వున్నందున ప్రతిష్టంభన తొలగడానికి దారితీసే కొత్త పరిణామాలు ఏర్పడితే తప్ప సంభాషణలను పునఃప్రారంభించి ప్రయోజనం లేదని కూడా కొందరనుకొంటున్నారు

టర్కీ-పాకిస్తాన్ రక్షణ సంధిలో చేరమని ఇతర రాజ్యాలకు ఆహ్వానం

—మహమ్మద్ ఆలీ ప్రకటన

అంకారా, జూన్ 12—టర్కీ, పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య ఒడంబడికకై ఇటీవల జరిగిన సంప్రతింపులలో ఆర్థిక, సాంస్కృతిక రంగాలలోనే కాక ప్రాంతీయ రక్షణ విషయంలో కూడా ఉభయ దేశాలమధ్య ఇతోధిక సన్నిహిత సంబంధ బాంధవ్యాలు పెంపొందడానికి అనువైన విధానం రూపొందించబడిందని పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్‌అలీ నేటి రాత్రి ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

ఈ ప్రకటనను ఇంతకు మించి వివరించడానికి ఆయన నిరాకరించాడు

పాకిస్తాన్ ప్రధానమంత్రి ఇంకా క్రింది విధంగా తెలియజేశాడు:

"టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక ఈ ఉభయ దేశాలమధ్య శతాబ్దాల తరబడి నెలకొనివున్న స్నేహ సౌభ్రాత్ర సంబంధ బాంధవ్యాలను ధ్రువపరిచింది. ఇతోధిక సన్నిహిత సహకారంతో మానవజాతి శాంతి అభ్యుదయాలను ఇనుమడింప జేయడానికి అనువుగా ఈ రెండు దేశాలమధ్య ఇంకా యిట్టి ఒడంబడికలుజరగడానికి ప్రస్తుతపు ఒడంబడిక దారితీయ గలదని ఆశిస్తున్నాను

"ఇతర దేశాలుకూడా కోరితే ఈ ఒడంబడికలో చేరడానికి అవకాశం వున్నది"

ఈ ఒడంబడికలో ఏయే దేశాలు చేరవచ్చునో ఊహాగానంచేసి చెప్పడానికి మిస్టర్ ఆలీ నిరాకరించాడు

లోగడ ఇరాక్ రాజు ఫీజల్ కరాచీకి వచ్చినప్పుడు టర్కీ-పాకిస్తాన్ ఒడంబడికను గురించి ఆయనతో కూడా చర్చించానని ఒక ప్రశ్నకు సమాధానంగా పాక్ ప్రధాని విశదం చేశాడు

ఈ ఒడంబడికలో చేరే ఇతర దేశాలు ముస్లిం దేశాలే అయివుండాలా? అని ప్రశ్నించగా, అవసరంలేదని ఆయన అన్నాడు.

ఈ ఒడంబడికలో కొన్ని రాజ్యాలు ప్రత్యేకంగా చేరవలసి వున్నదనీ, మధ్యప్రాచ్య రాజ్యాలు దీనిలో చేరడం కొన్ని దేశాలలో కొన్ని వర్గాలకు యిష్టంలేక పోవచ్చుననీ, అయితే ఆ అభిప్రాయాన్ని కూడా గౌరవించాలనీ, ఈ ఒడంబడిక ఇతర రాజ్యాలపై దండెత్తడానికి కాక కేవలం ఆత్మరక్షణకోసం మాత్రమే ఉద్దేశించబడిందని ఆయన వక్కాణించాడు

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతూ, అఖిల ముస్లిం రాజ్యాల సమావేశం ఏర్పాటు చేయబడాలనే సూచనను పాకిస్తాన్ బలపరుస్తున్నదనీ, స్థానిక వివాదాలను పరిష్కరించి మధ్యప్రాచ్యరాజ్యాలు సమష్టి రక్షణ ఏర్పాటులలో పరస్పర సహకారంతో పాల్గొనడానికి చక్కని అవకాశం కల్పించడానికి ఆసమావేశం ప్రధానంగా ఉద్దేశించబడిందనీ తెలియజేశాడు

పఖ్తూనిస్తాన్ సమస్య దృష్ట్యా ఈ ఒడంబడికలో ఆఫ్ఘనిస్తాన్ చేరే అవకాశం వున్నదా? అని ప్రశ్నించగా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య విభేదాలు ఇలాగ ఇక ఆట్టే కాలం కొనసాగబోవని తాను ఆశిస్తున్నాననీ, ఆఫ్ఘన్ నాయకులు అనవసరమైన ఆ ఆందోళనను విడనాడగలరనే తాను విశ్వసిస్తున్నాననీ ఆయన విశదం చేశాడు

టర్కీ - పాకిస్తాన్ ఒడంబడిక స్వభావాన్ని గురించి ఈజిప్టుకు కలిగిన అపోహలను తొలగించే నిమిత్తమే తమ విదేశాంగ మంత్రి మిస్టర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఇటీవల కెయిరోకు వెళ్లాడనీ, తమ ఒడంబడిక మధ్యప్రాచ్య దేశాల అభివృద్ధికి విశేషంగా తోడ్పడగలదనీ, కొన్ని మధ్యప్రాచ్య దేశాలతో అరబ్ రాజ్యాలకు ఏర్పడిన వివాదాలకు సంబంధించినంత వరకు పాకిస్తాన్ అరబ్ రాజ్యాలనే ఇప్పటికీ బలపరుస్తున్నదనీ, టర్కీ-పాకిస్తాన్ ఒడంబడిక మధ్యప్రాచ్య దేశాల ఆశయాలను ముఖ్యంగా తనభూభాగంనుంచి విదేశీయులను పారద్రోలాలనే ఈజిప్టు ఆశయాన్ని పాకిస్తాన్ యథాప్రకారం బలపరచడానికి ఏ విధంగానూ ప్రతిబంధకం కాబోదనీ వేరొక కొన్ని ప్రశ్నలకు జవాబు చెబుతూ ఆయన స్పష్టం చేశాడు

మిస్టర్ మహమ్మద్ ఆలీ ఇంకా యిలా వివరించాడు.

"బ్రిటన్, ఈజిప్టుల మధ్య విభేదాలు చాలవరకు తొలగినట్టే నేను భావిస్తున్నాను ఇక సూయజ్ మండలం నుంచి బ్రిటిష్‌వారు వైదొలగిపోవడానికి గడువు మున్నగు వివరాలపై మాత్రమే సమాధానం కుదరవలసి వున్నది

"ప్రాచీ తమఆర్థిక, రాజకీయ, సాంస్కృతికసంబంధ బాంధవ్యాల పరిశీలనకు జాతీయ సంఘాలను నియమించడానికి టర్కీ, పాకిస్తాన్‌లు నిర్ణయించుకున్నవి వివిధ సమస్యలపై టర్కీ ప్రభుత్వనాయకుల అభిప్రాయాలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను

"కాగా, ఇజ్రాయిల్‌ను గురించి మేము ప్రత్యేకంగా ఏమీ చర్చించలేదు. ఉత్తర ఆఫ్రికా సమస్యను గురించి పాలస్తీనాపై అఖిల ముస్లిం రాజ్యాల సమావేశం ఏర్పాటు చేయబడాలనే సూచనను గురించి కూడా మేము చర్చించలేదు

మిస్టర్ మహమ్మద్ ఆలీ నేటి రాత్రి ఇక్కడనుంచి ఇస్తాంబూల్‌కు బయలుదేరి వెళుతున్నాడు.

అట్లాంటిక్ సైన్యం

ఇతోధికంగా సేనలు కావాలని గ్రూయెంథర్ విజ్ఞప్తి

అట్టావా, జూన్ 11—ఇతోధికంగా సేనలను పంపవలసిందిగా అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో సభ్యత్వంగల రాజ్యాలను తాను కోరుతున్నట్టు యూరప్‌లోని మిత్రరాజ్యాల సర్వసైన్యాధిపతి జనరల్ గ్రూయెంథర్ నిన్న లండన్ నుంచి ఇక్కడకు రాగానే పత్రికా విలేకరులకు విశదం చేశాడు

యూరప్‌పై రష్యా దండయాత్ర జరపగల పక్షంలో దానిని ప్రతిఘటించడానికి చాలినన్ని సైనికదళాలు ప్రస్తుతం యూరప్‌లో వున్న పాశ్చాత్యరాజ్యాల సమష్టి సైన్యంలో లేవని ఆయన వివరించాడు.

అంతర్జాతీయ కార్మికసంస్థ ఉపసంఘాలు

కొందరు సోవియెట్ సభ్యులకు వోటింగ్ హక్కు నిరాకరణ

జెనీవా, జూన్ 11-అంతర్జాతీయ కార్మికసంస్థ కమిటీలలో ఏడు కమ్యూనిస్టు రాజ్యాల యజమానుల ప్రతినిధులకు వోటింగ్‌హక్కులేని డిప్యూటీ సభ్యత్వం ఇవ్వడానికై అంతర్జాతీయ కార్మికసంస్థ మహాసభ నేడు ఇక్కడ తీర్మానించింది.

తీర్మానానికి అనుకూలంగా 109 వోట్లు, వ్యతిరేకంగా 68 వోట్లు వచ్చినవి. 21 మంది సభ్యులు సభకు హాజరుకాలేదు

ఇంతకుముందు సోవియెట్ ప్రతిపాదించిన సవరణ ఒకటి ఓడించబడింది కమ్యూనిస్టు రాజ్యాల యజమాని ప్రతినిధులకు పూర్తి సభ్యత్వం ఇవ్వవలెనని రష్యా ప్రతిపాదించగా తీర్మానానికి ప్రతికూలంగా 146 వోట్లు, అనుకూలంగా 30 వోట్లు వచ్చినవి 25 మంది సభకు హాజరుకాలేదు,

బ్రిటిష్ యజమానుల ప్రతినిధి సర్ రిఛర్డ్ స్నెడెన్ మహాసభలో ప్రసంగిస్తూ ఎనిమిది కమ్యూనిస్టు రాజ్యాలకు సభ్యత్వం వున్నందువల్ల అంతర్జాతీయ కార్మికసంస్థకు ప్రమాదం వాటిల్లి పతనావస్థలో పడిందనే విషయాన్ని గుర్తించాలన్నాడు.

నీగ్రోల కళాశాలల్లో శ్వేతజాతీయుల ప్రవేశం

అనుమతి నిరాకరణ

నాష్‌విల్లీ, (టెన్నెసీ) జూన్ 11—నీగ్రోలకు ప్రత్యేకించబడిన ఒక విద్యాలయంలో తమ ముగ్గురు బిడ్డలను చేర్చుకోడానికై శ్వేతజాతీయులైన ఇద్దరు ప్రొఫెసర్లు చేసిన అభ్యర్థనను సిటీ స్కూలుబోర్డు త్రోసివేసింది.

జగన్ సతికి దేశ బహిష్కరణ?

ప్రభుత్వం యోచిస్తున్నదట

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా), జూన్ 10—బ్రిటిష్ గయానా మాజీ ప్రధాని డాక్టర్ చెడ్డీ జగన్ భార్య జేనెట్ జగన్‌ను, తక్కిన పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ నాయకులను దేశం నుంచి బహిష్కరించవలసిన అగత్యాన్ని గురించి బ్రిటిష్ గయానా ప్రభుత్వం, బ్రిటిష్ ప్రభుత్వపు న్యాయశాఖ సలహాదారులు ఇప్పుడు గట్టిగా ఆలోచిస్తున్నట్టు ఒక ప్రభుత్వ ఉన్నతాధికారి నేడిక్కడ విశదంచేశాడు.

ప్రభుత్వ వ్యతిరేక చర్యలలో పాల్గొన్నట్టు నిరూపించబడితేనే మిసెస్ జగన్‌ను దేశం నుంచి బహిష్కరించడానికి అవకాశం వుంటుందనీ, ఆమెను బహిష్కరిస్తే ఆమెను స్వీకరించడానికి ఇప్పుడింక అమెరికా కూడా అంగీకరించక పోవచ్చుననీ, కనుక ఆమెను, తక్కిన ప్రోగ్రెసివ్ పార్టీ నాయకులను నిర్బంధంలో వుంచడమో, బ్రిటన్‌కు పంపించడమో ప్రభుత్వం చేయవలసి వుంటుందనీ ఒక పోలీసు అధికారి వివరించాడు,

మిసెస్ జగన్ అమెరికాలో జన్మించింది

కర్ణఫూలీ పేపరు మిల్లు

మూడునెలల తర్వాత తిరిగి పని ప్రారంభం

కరాచీ జూన్ 12—గడచిన మార్చి 2 వ తేదీనుంచి మూడు నెలలపైగా మూసివేయబడిన కర్ణఫూలీ పేపర్ మిల్లు నేడు తిరిగి పని ప్రారంభించింది

బెంగాలీ, నాన్-బెంగాలీ భేదాలు సమసిపోవడంకోసం మిల్లులోని పశ్చిమ పాకిస్తాన్ నిపుణుల స్థానంలో బ్రిటిషువారు నియమించబడ్డారు

మైసూరులోని మల్నాడు ప్రాంతంలో విపరీతంగా వర్షాలు కురుస్తున్నవి గతవారంలో నాల్గురోజులలో 85 దుక్కులవర్షం కురిసింది.

దక్షిణ కొరియా అధ్యక్షుని బెదరింపు: ఉత్తర కొరియాపై దాడి చేయగలనని

సోల్, జూన్ 12—

కొరియా సమైక్య సాధనకు బలప్రయోగమొక్కటే మార్గమని దక్షిణ కొరియా అధ్యక్షుడు డాక్టర్ సింగ్మన్‌రీ నేడు పేర్కొన్నాడు.

సమయం రాగానే జనరల్ సన్‌యూప్ పాయక్ నాయకత్వంలో మొదటి దక్షిణ కొరియన్ సైన్యం ఉత్తర కొరియాపైకి పురోగమించగలదని ప్రెసిడెంట్ రీ అన్నాడు.

38 వ అక్షాంశరేఖకు, యుద్ధ విరమణ శ్రేణికి మధ్య పునరావాస సౌకర్యం సమకూర్చబడిన వెయ్యిమంది రైతుల నుద్దేశించి ప్రసంగిస్తూ 'ఎప్పుడు ఉత్తరువు జరిగితే అప్పుడు తాను ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్‌ను ఆక్రమించుకొనగల'నని జనరల్ సన్‌యూప్‌పాయక్ వాగ్దానంచేశాడని ప్రెసిడెంట్ రీ అన్నాడు.

అయితే తాను ఎప్పుడు ఉత్తరువు చేసేదీ ఆయన వివరించలేదు

జాతీయ ప్రణాళిక ఋణం

ప్రతిఒక్కరు తృణమో, పణమో ఇచ్చేటట్టుచూడాలని ప్రధాని సూచన

న్యూఢిల్లీ, జూన్ 12—జాతీయ ప్రణాళిక ఋణానికి దేశంలోని ప్రతివారూ తృణమో, పణమో చెల్లించేటట్టు చూడడం అతి ముఖ్యమని భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రులకు వ్రాసిన లేఖలో తెలిపారు

ఈ ఋణం ఆర్థికదృష్టితో మాత్రమేకాక, ప్రజలలో ఆసక్తి ఎక్కువగా కలిగించడం ముఖ్యమన్నారు చిన్నమొత్తాలు విరాళిచ్చేటట్టు చూడడం ముఖ్యం గనుక రాష్ట్ర ప్రభుత్వాలు అలాటి సహకారానికి తగుశ్రద్ధచూపాలని ప్రధానికోరారు

దక్షిణ కొరియన్ ప్రధాని రాజీనామా

సోల్, జూన్ 11—దక్షిణ కొరియన్ ప్రధాని మిస్టర్ పాయిక్ తూచిన్ నేడు తన రాజీనామాను ప్రెసిడెంట్ సింగ్మన్ రీకి అందజేశాడని ఒక విశ్వసనీయవర్గంవారు అన్నారు

కొత్తగా ఎన్నుకొనబడ్డ నేషనల్ అసెంబ్లీ తన పోర్ట్‌ఫోలియోలను పునఃవ్యవస్థీకరణ చెయ్యడానికి మూడు రోజులు ముందుగానే మిస్టర్ పాయిక్ ఈ చర్య తీసుకున్నాడు.

ప్రెసిడెంట్ రీ ప్రధాని రాజీనామాను అంగీకరిస్తాడో లేదో తెలియదు.

దక్షిణ కొరియా రాజ్యాంగ చట్టాన్నిబట్టి ప్రధాని రాజీనామా చేస్తే యితర మంత్రులను అది బాధించదు.

కొరియాలో కెనడా సైనిక దళాలు

పియర్సన్ ప్రకటన

అట్టావా, జూన్ 11—శాంతియుత మార్గాల ద్వారా కొరియా సమైక్య సాధనకు మిత్రరాజ్యసమితి చేసే ప్రయత్నాలు ఫలించని పక్షంలో తన పదాతిదళాన్ని కొరియాలో యింకా అట్టే పెట్టడం అవసరమో కాదో పునర్విమర్శించుకోవలసి వుంటుందని కెనెడియన్ విదేశాంగమంత్రి మిస్టర్ లెస్టర్ పియర్సన్ నేడు కెనెడియన్ పార్లమెంటులో పేర్కొన్నాడు.

జెనీవా చర్చలు వైఫల్యం పొందితే, బలప్రయోగంతో కొరియా సమైక్యాన్ని సాధించే బాధ్యత కెనడాకు వుండబోదు అని కూడా ఆయన అన్నాడు.

శాంతియుత మార్గాల ద్వారానే కొరియా సమైక్య సాధనకు సమితి యత్నించ గలదనే తాను భావిస్తున్నానని కూడా ఆయన అన్నాడు

మెడికల్ పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు

త్వరలో ప్రారంభంకాగలదని శ్రీమతి అమృతకౌర్ వివరణ

లండన్, జూన్ 11—ఇండియాలో మెడిసిన్‌లో 'ఆల్ ఇండియా పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ త్వరలోనే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నదని లండన్‌లో వైద్యవిద్య నభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులకు ఇండియా ఆరోగ్యశాఖా మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ చెప్పారు

ఇలాంటి ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించడానికి ధనాభావం ఇంతవరకు అడ్డుగా నిలిచిందనీ, ఇప్పుడు భవనాల నిర్మాణం పూర్తిఅవుతున్నదనీ, ఇక త్వరలోనే సంస్థలో పని ప్రారంభం కాగలదని కూడా ఆమె వివరించింది.

లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ తన గౌరవార్థమై చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ పై విధంగా చెప్పారు

ప్రస్తుతం ఇంగ్లండులో 700 మంది భారతీయ విద్యార్థులు పోస్టు గ్రాడ్యుయేట్ వర్క్సు చేస్తున్నారు వీరిలో 300 మంది ఒక్క లండన్‌లోనే వున్నారు

యువక డాక్టర్లు ఇండియాలో గ్రామసీమలకు వెళ్ళి గ్రామీణులకు సేవచేయాలని శ్రీమతి అమృతకౌర్ హితవు చెప్పుతూ ఇండియాలో కుటీర చికిత్సాలయాలను నెలకొల్పాలని, అక్కడి పరిస్థితులకు ఆ విధానం తగినదని కూడా ఆమె వివరించింది.





అవును, ఈ ప్రణాళిక నా కొరకే!

వేలాది గ్రామములలో విద్యుద్దీపములు నెలకొల్పబడును చేనేత మగ్గాలు, లేత్‌లు ఝుంకారముతో పనిచేయ నారంభించును. ప్రతి చిన్న శిల్పి సంఘముపై గ్రామ పరిశ్రమాభివృద్ధి ఆధారపడియుండును ప్రతియొక్కనికి ఉపాధి లభించును. మన శక్తి సంపదల నభివృద్ధిచేసి యినుమడింపచేయుటకై పంచవర్ష ప్రణాళికలో 127 కోట్ల రూపాయలు కేటాయించబడినవి వివిధోపయోగకరములగు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములద్వారా పరిశ్రమలకు చౌకగా విద్యుచ్ఛక్తి లభించగలదు. ప్రపంచములోని ప్రముఖ రాజ్యములలో నొకటిగా పరిగణింపబడుటయే మన దేశపు దృఢ సంకల్పమనుట కిదే తార్కాణము.

ఎన్నో వేల టన్నుల ఉక్కు ఈ ప్రణాళికనందలి వివిధ కార్యక్రమములను అమలుపరచుట కవసరము. ఇటులనే పలువిధములుగా ఉక్కు మనదేశము, ప్రజల భావిసౌభాగ్యత, ఐశ్వర్యములకు పునాది వేయుచున్నది.

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్‌లో కుంభకారుల ప్రదర్శనం

ఉంకమన్ను దొరికే చెక్కను కోర్ట్ ఆఫ్ వార్డ్స్ మరొకరికి కౌలుకివ్వగా

హైదరాబాద్, జూన్ 11—దాదాపు 500 మంది కుమ్మరివారు నేడు గాంధీభవనంలోని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం ముందు ప్రదర్శనాలు జరిపి, ప్రధాన కార్యదర్శి శ్రీ పుల్లప్ప కొల్లూరుగారికి మెమోరాండం అందజేశారు.

వేయి కుమ్మరి కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా మామూలుగా బంకమన్ను తెచ్చుకొనే హైదరాబాద్ నగరం శివార్లలోని 10 ఎకరాల చెక్కను కోర్టు ఆఫ్ వార్డ్స్‌వారు ఒకరికి సాగుకోసం కౌలుకిచ్చారని దీనివల్ల తమ న్యాయమైన జీవనాధారానికి భంగం కలిగిందని వారు మెమోరాండంలో తెలిపారు. ఆ చెక్కలో దొరికే బంకమన్ను దాలమేలైనదని వారు అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఈ విషయమై ప్రభుత్వానికి తెలియజేస్తుందని శ్రీ పుల్లప్ప గారు హామీ యివ్వగా వారు ప్రశాంతంగా వెళ్ళిపోయారు.

ఏ. ఐ. సి. సి. మహిళా శాఖ మండలాలు

ఏ ఐ సి. సి. మహిళా సలహా సంఘం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల మహిళా శాఖలకు సాధ్యమైనంత ఎక్కువ సహాయం చేయడం కోసం దేశాన్ని ఆరుమండలాలుగా విభజించిందని తెలుస్తున్నది.

హైదరాబాద్, ఆంధ్ర రాష్ట్రాలు ఆరవ మండలంలో చేర్చబడ్డాయి. దీనికి యూనియన్ పరిశ్రమ శాఖా మంత్రి శ్రీ కె సి రెడ్డిగారి సతీమణి శ్రీమతి సరోజమ్మగారు అధ్యక్షురాలు.

విశాలాంధ్రలో ఉర్దూ భాష హక్కులు

ఉర్దూ అభివృద్ధిసంఘ కార్యదర్శి హెచ్చరిక

హైదరాబాద్, జూన్ 8— ఉస్మానియా యూనివర్సిటీని కేంద్రానికి బదిలీ చెయ్యడం, విశాలాంధ్రను నిర్మించడం విషయాలలో నిర్లక్ష్యం చేసేటప్పుడు హైదరాబాదులోని ఉర్దూ భాష మాట్లాడే ప్రజల హక్కులను, శతాబ్దాలుగా యిక్కడ వుంటున్న ఇతర ప్రజల హక్కులను ఉపేక్షించగూడదని నేడు ఉర్దూ అభివృద్ధి సంఘం కార్యదర్శి మిస్టర్ హబీబుర్ రహమాన్ ఒక ప్రకటన చేశారు.

విశాలాంధ్ర నిర్మించబడాలని, ఉస్మానియా యూనివర్సిటీ విశాలాంధ్రలోని 3 కోట్ల ఆంధ్రులకు చెందాలని విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ కాశేశ్వరరావుగారు చేసిన ప్రకటనను విమర్శిస్తూ, ఇక్కడ ఉర్దూ భాష అంటూ ఒకటి వున్నదన్న విషయాన్నే శ్రీ కాశేశ్వరరావుగారు మరిచి నట్టున్నారని మిస్టర్ రహమాన్ అన్నారు. విశాలాంధ్రలో ఉరుదూ మాట్లాడే జనాభా నూటికి 13 వంతుల వరకు వుంటుందని అంటూ, ఇంతమంది ప్రజలు తమ ఉన్నత విద్యను తెలుగు మీడియం ద్వారా అభ్యసించవలసిందేనా అని ఆయన అడిగారు. విశాలాంధ్ర ఉద్యమం సఫలీకృతమయ్యే పరిస్థితిలో తమ భవిష్యత్తు ఏమిటి అనే విషయం గురించి ఉర్దూ భాషా వర్గం ప్రజలు ఆలోచించుకోవలసి వున్నదన్నారు.

రాష్ట్రద్వయ ప్రతిపాదన విమర్శ

రెండు తెలుగు భాషారాష్ట్రాలు కావాలంటూ హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్‌లోని తెలుగు ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు కోరడాన్ని నేడు తెలంగాణా ఆంధ్ర మహాసభ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బద్దం యెల్లా రెడ్డి, రావి నారాయణరెడ్డిగార్లు విమర్శించారు. హైదరాబాద్ స్టేట్‌ను విభజించి విశాలాంధ్ర, సంయుక్త మహారాష్ట్ర ఐక్య కర్నాటకరాష్ట్రాలు ఏర్పరచడాన్ని వారి తీర్మానం ఆటంకపరచగలదన్నారు. రెండు తెలుగురాష్ట్రాలు ఏర్పడాలన్న కోరిక ప్రజాస్వామికానికి, జాతీయతకు వ్యతిరేకమన్నారు.

జూన్, జులై నెలలలో ఇండియాకు మిడుతల దండులు ఎక్కువగా వచ్చే ప్రమాదమున్నదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన మొక్కల రక్షణ డైరెక్టరు కార్యాలయంవారు ప్రకటించారు.

నిజాంలో నిమ్నజాతి సముద్ధరణ

నిరుడు 25 లక్షలు వినియోగించమని మంత్రి ఎక్‌బోటే వివరణ

హైదరాబాద్, జూన్ 11—నిమ్నజాతుల సముద్ధరణ నిమిత్తం నిరుడు హైదరాబాద్ ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఖర్చు పెట్టిందని విద్యాశాఖామంత్రి శ్రీ గోపాల్‌రావ్ ఎక్‌బోటే నేడిక్కడ తెలిపారు.

నిమ్నజాతుల అభివృద్ధిపట్ల ఇతోధికంగా శ్రద్ధవహించవలసిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కిచెబుతూ, పాఠశాలలలోను, కళాశాలలలోను నిమ్నజాతుల వారిని ఎలాటి అభ్యంతరంలేకుండా చేర్చుకోవాలని ప్రభుత్వం పుత్తరువు చేసిందన్నారు.

స్కాలర్‌షిప్పులలో నూటికి పది వంతులు నిమ్నజాతులకు, ఆదిజాతులకు ప్రత్యేకించబడ్డాయని, సరాసరిగా నియామకం జరిగే ఉద్యోగాలలో నూటికి 18 వంతులు నిమ్నజాతులకు కేటాయించబడ్డాయని కూడా ఆయన వివరించారు.

ప్రభుత్వ సంఘసేవా శాఖ సంఘసేవా కార్యక్రమం జరపడంకోసం నాలుగు లక్షలకు పైగా కేటాయించబడిందని అన్నారు.

సమీక్షాకారుని అర్హతలు

ఇల్లెందు సభలో శ్రీ దాశరథి ప్రసంగం

సింగరేణి కాలరీస్, జూన్ 8—తెలంగాణా రచయితల సంఘ కేంద్రశాఖకుచెందిన శ్రీ దాశరథి, శ్రీ ఉరుపుటూరి రాఘవాచార్యులు గారలు యిల్లెందులో రచయితల సంఘశాఖను స్థాపించారు. ఈ సందర్భాన సీతారామాంజనేయ గ్రంథాలయంలో సభ జరిగింది.

సభలో శ్రీ దాశరథి ఉపన్యసిస్తూ "ఈనాడు ప్రతివారు విమర్శకులమనిపించుకోవాలనుకుంటున్నారు రచయిత చాలా శ్రమపడి వ్రాస్తే ఈవిమర్శకులురెండుపంక్తులలో అతన్ని వట్టి పనికిమాలినవానిగా చిత్రిస్తారు అసలు విమర్శ సులభసాధ్యమైన పనికాదు. విమర్శకుడు సమాజశాస్త్రం, మనోవిజ్ఞానం, చరిత్ర, భాషాశాస్త్రం, దర్శనం ఇత్యాది అనేక విషయాలలో చక్కనిపరిజ్ఞానం కలిగివుండాలి సమీక్షాత్వం వీటన్నిటికి కూడలి" అన్నారు తరువాత వేదంలోని కొన్ని ఋక్కులను తీసుకుని వానిలో ఆ నాటి సామాజికస్థితి ఎలా గర్భితమై వుందో వ్యక్తంచేశారు.

"కథంవాతం నేలయతి కథం నదమతే మనః" అన్న అధర్వణవేద పంక్తుల్ని ఉదహరిస్తూ మానవమనస్సు ఎప్పుడూ ఒకేవస్తువులో రమించదని, రచయిత ఆదిగమించి వివిన్న రీతుల్ని సృష్టించాలని అన్నారు తమ 'మంజీర' కావ్యంలోని పద్యాలు గానంచేశారు

శ్రీ రాఘవాచార్యులుగారు వరదాచార్య సహాయనిధికి విరివిగా విరాళమివ్వవలసిందిగా సభ్యుల్నికోరారు "ప్రవంతి" మాసపత్రిక చందాలసేకరణ కార్యక్రమానికి కూడా ప్రాతిపదిక వేయాలన్నారు.

సభకు స్థానిక రాజకీయపక్షాల ప్రముఖులు ముఖ్యంగా తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వర్మా దుర్గాప్రసాదరావు, శ్రీ లంక విశ్వనాథం తహసీలుదారు డాక్టర్ మోహనరావు (యం బి బి ఎస్.) మున్నగు ప్రముఖులు పాల్గొన్నారు శ్రీ రాఘవాచార్యులుగారు అధ్యక్షత వహిస్తూ తాత్కాలిక సంఘాన్ని ప్రకటించారు ఇల్లెందు తాలూకా రచయితల సంఘశాఖ ఈ క్రింద పేర్కొనబడిన వారితో ఏర్పరచబడింది:

ఇల్లెందుశాఖ కార్యవర్గం అధ్యక్షుడు శ్రీ వర్మా దుర్గాప్రసాదరావు, ఉపాధ్యక్షుడు శ్రీ కొండపల్లి గోపాలరావు, కార్యదర్శి శ్రీ ఖండిక సాంబశివశాస్త్రి కార్యవర్గ సభ్యులు శ్రీ లంకా విశ్వనాథం, డాక్టర్ డి. ఎ. మోహనరావు, శ్రీమతి పింగళి దుర్గాదేవి, శ్రీ మాచేటి శ్రీనివాసరావు. శ్రీ దుర్గాలాల్ గుప్తగార్లు.

"అభినవ పోతన" శ్రీ వరదాచార్య సహాయ నిధికిగాను అయిదు వందల రూపాయలు వాగ్దానం చేయబడింది స్థానిక ప్రముఖుల కృషివలన నూరు రూపాయలు వెంటనే వసూలు చేయబడినవి. వరదాచార్య సహాయ నిధి కరపత్రాలు, సీళ్ళు పంచబడినవి.

వాషింగ్టన్, జూన్ 11—విదేశాలతో వాణిజ్య ఒడంబడికలు చేసుకోడానికి అమెరికా ప్రెసిడెంటుకుగల అధికారాలను ఒక ఏడాది వరకు పెంచడానికి అమెరికా ప్రతినిధుల సభ సమ్మతించింది.



న్యూయార్క్‌లో లిస్టరిన్ వస్తువుల ఉత్పత్తిదారులైన లాంబర్ట్ కంపెనీ విదేశ వాణిజ్యశాఖ డైరెక్టర్ మిస్టర్ ఎలిసన్ బి. హర్ట్ ఇటీవల ప్రపంచ పర్యటనానంతరం న్యూయార్క్‌కు తిరిగి వెళుతూ, బొంబాయిలో దిగినపుడు నేషనల్ అడ్వర్‌టైజింగ్ సర్వీస్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ హరీష్ సి. జైన్ ఆయనకు విమానాశ్రయంలో స్వాగత మిచ్చారు

"అధ్యాపకులు పదవీ వ్యామోహం విడనాడాలి"

వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృష్ణన్ హెచ్చరిక

నైనిటాల్, జూన్ 11—

యూనివర్శిటీలు అధ్యాపకులకు, విద్యార్థులకు సాన్నిహిత్యం పొసగింపజేసే నిలయాలని, అధ్యాపకులు తమ విధులను ఘనంగా నిర్వహిస్తే విద్యార్థులకు గౌరవపాత్రులౌతారని ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు నేడిక్కడ వక్కాణించారు.

యు. పి. లోని యూనివర్శిటీల వైస్-ఛాన్సలర్ల, డీన్‌ల సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తూ యిలా అన్నారు:—

"మన యూనివర్శిటీలలోని నేటి పరిస్థితులు సంతాపం కలిగిస్తున్నవి. అధ్యాపకులు పదవులకోసం, అధికారంకోసం అర్రులు చాచడం ఎక్కువ అవుతున్నది. అధ్యాపకులు చేసే వ్యయంకృషి వల్లను, విద్యార్థుల పట్ల చూపే ప్రేమాదరాలవల్లను, సామాజిక వ్యవస్థలో పరివర్తనం కలిగించడానికి ప్రయత్నించడంవల్లను ఈ పదవులు వాటంతట అవే వారికి లభిస్తాయి కాని, వాటినే మనంలక్ష్యంగా పెట్టుకొని ప్రవర్తిస్తే మాత్రం అవి మనకు దక్కవు సరికదా, విద్యార్థుల ప్రేమ గౌరవాలను కూడా కోల్పోతాము అందువల్ల అధ్యాపలోకానికి నేను చేసే ముఖ్యమైన విజ్ఞప్తి ఇదే తాము బోధించే విద్యపట్ల ముందు అధ్యాపకులకు గాఢమైన అభిమానం వుండాలి, అప్పుడుకాని వారు విద్యార్థులకు ఉత్సాహం కలిగించలేరు అటువంటి అధ్యాపకులున్నప్పుడే గొప్పయూనివర్శిటీ యేర్పడుతుంది ఉత్తమోత్తములైన అధ్యాపకు లనేక మంది ప్రభుత్వోద్యోగాలలో నియమించబడడం ఇటీవలనే మనం గమనించాము. అధ్యాపకులకు సరైన ప్రతిపత్తి, తగినంత జీత భత్యాలు లభించేటట్లు చెయ్యడానికి సాధ్యమైన ప్రతిచోట నేను ప్రయత్నిస్తూనే వచ్చాను. ఎక్కువ జీత భత్యాలు లభిస్తవనే మోజుతో వారు యితర పదవులకు పోకూడదు

"ఇండియా వంటి విశాల దేశంలో ఆ యా శాస్త్రాలలో ఐచ్ఛికంగా అధ్యాపకులు పరిశోధనలు జరపాలి కాని, యూనివర్శిటీలలోని ఇటీవలి పరిణామాలు చాలా శోచనీయంగా వున్నాయి ఎన్నిక ద్వారా లభించే పదవుల కోసం అధ్యాపకులు పెంపరలాడకూడదు రాజకీయ రంగంలో చేసిన సేవకు ప్రతిఫలంగా వైస్-ఛాన్సలర్ పదవిని ఎవరికీ కట్టబెట్టకూడదు. విద్యారంగంలోకల అనుభవాన్ని బట్టి, ప్రావీణ్యాన్నిబట్టిమాత్రమే ఈ నియామకాలు జరగాలి అధ్యాపకులు ఇటువంటి పదవుల వ్యామోహంలో పడకుండా చెయ్యడానికి శాసనాలలో తగుమార్పులు చెయ్యబోతున్నాము:

"ఇక విద్యార్థులవిషయంలో—యూనివర్శిటీ విద్యకు అర్హులైనవారినిమాత్రమే అక్కడ చేర్చుకోవాలి అనర్హులైనవారందరు చేరుతున్నందువల్లనే యూనివర్శిటీలలో విద్యా ప్రమాణం తగ్గిపోతున్నది.

"యూనివర్శిటీలు సరస్వతీ నికేతనాలు—అధ్యాపకులు అక్కడ అర్చకులు. అంతే మామూలు లౌకికరంగంలో వేసేఎత్తులు, అవలంబించే పద్ధతులు అక్కడ పనికిరావన్న మాట విద్యార్థులుకూడా ఉపాధ్యాయులను హేళనచెయ్యడంవంటి కార్యకలాపాలతో వ్యర్థపుచ్చక, విద్యాభ్యాసంపట్ల శ్రద్ధ వహించాలి"

యు పి గవర్నర్ శ్రీ మున్షీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

"సంస్కృతం జాతీయభాషగా తగదు"

పరిషత్తు కార్యదర్శి ప్రకటన

లక్నో, జూన్ 10—అఖిల భారత సంస్కృత పరిషత్తు కార్యదర్శి శ్రీ కష్ణపాటి మిశ్రా నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సంస్కృతాన్ని జాతీయ భాషగా చెయ్యాలనే వాదాన్ని వ్యతిరేకించారు

ఈ పరిషత్తు సభ్యులలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, పండిట్ నెహ్రూ, డాక్టర్ రాధాకృష్ణన్, పండిట్ పంత్, శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ ప్రభృతులు వున్నారు.

"ఉపాధ్యాయులకు రాజకీయాలు తగవు"

వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్‌గారి హెచ్చరిక

నైనిటాల్, జూన్ 10—ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు నిన్న సాయంత్రం యిక్కడ బిర్లా విద్యామందిర్ సంస్థాపన దినోత్సవానికి అధ్యక్షత వహిస్తూ సరైన విద్యాసంస్థలు దేశానికి నేడు చాలా అవసరమని, విద్యార్థులను శారీరకంగాను, మానసికంగాను యోగ్యులను చెయ్యడానికి, శీలం, క్రమశిక్షణ మున్నగువాటిని అలవరచడానికి విద్య ఉద్దేశించబడిందని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత కలదని, ఉపాధ్యాయులు ఆచార్యులవలె వ్యవహరించాలని, వారు రాజకీయనేతలుగా మారితే వారి హోదా తగ్గిపోతుందని ఆయన అన్నారు.

ఆంధ్రదేశ పంచాయతీల సంఘ మహాసభ

రాజమండ్రి, జూన్ 10—ఆంధ్రదేశ పంచాయతీలసంఘం అధ్యక్షులు శ్రీ నిరసింహదేవర సత్యనారాయణగారు, ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ మూర్తిగారు దిగువ సంయుక్తప్రకటన చేస్తున్నారు:

"ఆంధ్రదేశ పంచాయతీల సంఘ మహాసభ 27 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు వీరేశలింగం హైస్కూలు భవనంలో జరుగుతుంది.

"1954-55 సంవత్సరానికి ఈ సంఘం అనుబంధరుసుము చెల్లించడానికిగడువు జూన్ 10 వ తేదీ అని లోగడ ప్రకటించబడింది దేశంలోని వివిధ పంచాయతీలు ఈ పంచాయతీల సంఘానికి అనుబంధ సంస్థలు రుసుము చెల్లించి సభ్యులుగా చేరడానికి అవకాశం కలుగజేసేనిమిత్తం 18 వ తేదీవరకు గడువు పొడిగించబడింది. పంచాయతీలన్నీ అనుబంధ రుసుము చెల్లించి సదరు మహాజనసభ కార్యక్రమమునందు పాల్గొనవచ్చును."

ప్రజల కృషితో పంట కాలువలకు ఆనకట్టలు

నిజాం ఉపమంత్రి పరిశీలన

వరంగల్లు జూన్ 8—హైదరాబాద్ ప్రభుత్వ కార్మిక, పబ్లిక్ వర్క్సు శాఖల ఉపమంత్రి శ్రీ యం. యస్ రాజలింగంగారు వరంగల్లు తాలూకా ఇల్లెందు గ్రామానికి అకస్మాత్తుగా వచ్చి ఆ గ్రామీణులు తాలూకా భారత సేవక సమాజం ఆధ్వర్యాన ఆరంభించి కొనసాగిస్తున్న పంటకాలువల ఆనకట్టల నిర్మాణాన్ని తనిఖీ చేశారు.

ఆ గ్రామస్థులు ఈ ఆనకట్ట, కాలువల నిర్మాణానికి అయ్యే మొత్తంనుంచి మూడు వంతులు నిధి సేకరించి, ప్రభుత్వ సాంకేతిక, యంత్ర సహాయంతో స్వయంగా ఈ కార్యక్రమాన్ని ఆరంభించిన విషయమూ, ఈ నిర్మాణంవలన దాదాపు 1000 ఎకరాల భూమి సాగుకు రాగలదన్న విషయమూ "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఈ విధంగా ప్రజలే శ్రమించి నిర్మాణాన్ని కొనసాగించటాన్ని పి. డబ్ల్యు. శాఖలో కొందరు ఉద్యోగస్థులకు కంటగింపుగా ఉన్నందున ప్రభుత్వ విధాన ప్రకారం అనుకూల పద్ధతిని యాంత్రిక సహకారం లభించటం లేదని. ఆ గ్రామప్రజలు చెప్పుకొనడం వలన ఉపమంత్రి శ్రీ రాజలింగంగారు అకస్మాత్తుగా తనిఖీ చేసినట్లు చెప్పబడుతున్నది.

ఈ వర్షాకాలంలోగా ఈ ఆనకట్ట నిర్మాణం పూర్తి కావాలనే పట్టుదలతో భారత సేవక సమాజం, ప్రజలు పని కొనసాగిస్తున్నారని తెలుస్తున్నది.

బరోడా సమీపంలో యురేనియం: ప్రభుత్వ నిపుణుని పరిశీలన

బరోడా, జూన్ 12—ఇక్కడకు సుమారు 65 మైళ్ళ దూరంలోని ఛోటా-ఉదయపూర్ సమీపంలో వున్న తెల్లరాళ్ళ క్వారీలలో యురేనియం గుట్టలు బయటపడినట్లు నేడిక్కడకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

ఈ క్వారీలనుంచి త్రవ్వితీయబడిన కొన్ని రాళ్ల రేడియో ధార్మికశక్తితో కూడివున్నవనీ, వాటిలో యురేనియం వున్నట్లు అనుమానించబడుతున్నదనీ క్వారీ కంట్రాక్టర్ సమాచారం పంపడంతోనే, ఆ రాళ్ళను పరీక్షించడానికి ఇండియా ప్రభుత్వం న్యూఢిల్లీలోని జాతీయ భౌతికశాస్త్ర పరిశోధనాగారానికి చెందిన ఒక పరమాణుశక్తి శాస్త్ర నిపుణుని అక్కడకు పంపించింది.

ఈ నిపుణుడు క్రిందటి వారంలో ఆ ప్రదేశానికి వెళ్ళి అక్కడే కొన్ని రాళ్ళతో ప్రాథమిక పరీక్షలు జరిపి, ఇంకా జాగ్రత్తగా పరీక్షించడానికి కొన్ని నమూనా తెల్లరాళ్ళను తనతో ఢిల్లీలోని జాతీయ భౌతికశాస్త్ర పరిశోధనాగారానికి తీసుకువెళ్లాడు.

వాషింగ్టన్, జూన్ 12—విదేశాలలో అమెరికా ఇంకా ఎక్కువగా పారిశ్రామిక వస్తువులను కొనుగోలు చేస్తేనేగాని ఇతర దేశాలవారు అమెరికావద్ద వ్యవసాయ పరికరాలను ఖరీదు చేయలేరని యూరప్, ఆసియా, దక్షిణ అమెరికాలలో పర్యటించి వచ్చిన అమెరికన్ వ్యవసాయదారుల శాఖ బారవర్గం ఒక ప్రకటన చేసింది.

పెళ్లి విందులో ప్రమాదం

నలుగురి దుర్మరణం; 120 మందికి రుగ్మత

బెంగుళూరు, జూన్ 11—ఇక్కడికి సమీపంలో జరిగిన ఒక హరిజనుల వివాహం విందులో చిలుము పట్టిన ఆహారపదార్థాలు తినడంవల్ల నలుగురు మరణించారని, 120 మంది చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చబడ్డారని తెలుస్తున్నది. సరిగా కళాయిలేని ఒక రాగి పాత్రలో వండిన మాంసం తినడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది.

ఈ వివాహానికి పిలువబడిన హరిజనులందరు ఈ ప్రమాదానికి గురిఅయారు. ఒక హరిజన స్త్రీ నిన్నరాత్రి తన యింటిలో మరణించింది. తక్కిన ముగ్గురు నేడు వుదయం ఆస్పత్రిలో మరణించారు.

జూన్ 8 వ తేదీన ఈ పెళ్లివిందు జరిగింది విందు జరిగిన పన్నెండుగంటల తర్వాత పెళ్లికూతురు, పెళ్లికొడుకుతో సహా అందరూ కడుపునొప్పి అని అనడం ప్రారంభించారు వెంటనే వాంతులు బేదులు ప్రారంభమాయి. ఒకరు మరణించగానే ఈ విషయం మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారులకు ఫిర్యాదు చేయబడింది. చికిత్సనిమిత్తం అంతా పరిసరాలలోని ఆస్పత్రులలో చేర్చారు.

సివిల్ స్టేషన్ ఐసలేషన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారు— పెళ్లికూతురు శ్రీమతి మురుగమ్మ (15). పెళ్లికొడుకు శ్రీ ముత్తు (25) లతో సహా అందరూ కోలుకుంటున్నారని సూపరింటెండెంటు డాక్టర్ ఎఫ్. రోజారియో పత్రికా ప్రతినిధులతో అన్నారు.

పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరణించిన వారి కడుపులోని పదార్థాలు పరీక్ష నిమిత్తం పంపబడ్డాయి.

జీప్‌కార్ల ఉత్పత్తి కార్యక్రమం

ఇండియా ప్రభుత్వం ఆమోదం

న్యూఢిల్లీ, 11—ఇండియాలో జీప్ కార్ల ఉత్పత్తిని సాగించడానికి విల్లీ ఓవర్‌ల్యాండ్ కార్పొరేషన్ వారితో కలిసి మహీంద్ర అండ్ మహీంద్ర లిమిటెడ్ కంపెనీవారు అందజేసిన కార్యక్రమాన్ని ఇండియా ప్రభుత్వం ఆమోదించింది. జీపు కారు నిర్మాణానికి కాగల ఖర్చులో నూటికి 69 వంతుల ఖర్చు కాగల విడి భాగాలను మూడేళ్ళలోగా ఇండియాలోనే తయారుచేయడానికి ఈ కంపెనీ అంగీకరించింది.

ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగా ఇదే శక్తి గలిగి చెందిన జీప్ కార్ల దిగుమతికి ఇక ముందు ఇండియా ప్రభుత్వం అనుమతించదు.

రు. 20,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 15,000
రన్నర్స్-అప్ రు. 5,000
(మూడు, అంతకంటె తక్కువ తప్పులకు)

	ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 9	జవాబులు 1	2
1	మనం ఆచరించటంలో ___ విషయమై ప్రశ్నించబడి నప్పుడు మనం సాధారణంగా సాకులు చెపుతాము.	లక్ష్యముంచని	పాటించని
2	తన అపజయాన్ని ___ భావించినప్పుడు అది, ప్రత్యర్థి యెడల మనం ఎక్కువ సానుభూతి చూపునట్లు చేయుట సంభవం.	ప్రయోజనకారిగా	సవ్యటాలుగా
3	సర్వసామాన్యంగా, వాదం కోసమే వాదించే వ్యక్తులలో ఆత్మాదికులు తమ తప్పును అంగీకరించుటకు	ఇష్టపడరు	ఒప్పుకోవాలి
4	ఎదిరి ___ ఉంటాడని తలంచటంలో మనం పొరపడినట్లు తెలిసికొన్నప్పుడు మనం సాధారణంగా సంతోష విభ్రమాన్వితుల మవుతాము.	జాగరూకుడుగా	పలాకులై
5	యజమాని తమ మీద ___ చూపించునప్పుడు అది సాధారణంగా, న్యాయబుద్ధిగల పనివాళ్లను మఱింత న్యాయబుద్ధి కలవాళ్ళను చేస్తుంది.	అవిశ్వాసం	అధిక విశ్వాసం
6	___ అంటే లక్ష్యంలేని వ్యక్తుల మీద మనకు అంతర్గతంగా మెప్పు ఉండటం సంభవం	దాంభికులు	చిదరింపులు
7	పురుషులతో మైత్రి ___ నప్పుడు కూడ స్త్రీలు వాళ్ళమీద తఱచు చాలా విమర్శలు చేస్తుంటారు.	సంపాదింపగోర్తు	ఉన్నట్లు కనిపించ
8	స్త్రీ మీద పురుషుడు ఎంత ఎక్కువ లక్ష్యముంచితే అంత ఎక్కువ ___ తెలిసికొనవచ్చును.	ఆమెను బాగా	ఆమె మనస్సును
9	తప్పు చేసినందులకు ఒక వ్యక్తిని నిందించటంవల్ల అతడు దానికి ___ అని అనుకుంటే నిందించటానికి మనం వెనుకముందులు ఆలోచించటం సంభవం.	సందిగ్ధముగా ఉంటాడు	చివాటు పెడతాడు
10	తమ పిల్లలు తమకు ___ చేసినప్పుడు తలిదండ్రులు తామే తఱచు నిందార్హులు.	కిట్టులేనివారిని	నిరాశాపరులను
11	నిందలు మోపేవాడే మఱియొక నిందలు మోపేవాని ___ నిజంగా మెచ్చుకోగల్గుతాడు!	ఉద్దేశాలను	ఉత్సాహాలను
12	యజమాని ఎంత ఎక్కువ పూర్వపద్ధతివాడైతే తన వ్యాపారంలో ___ అతడు అంత ఎక్కువ ఖండించవచ్చును.	తొందరపాటును	దుబారాను
13	యువకుడు ఎంత ఎక్కువ బాపుకుడైతే తన భావిని గూర్చి అతడు అంత ఎక్కువ ___	భయపడును	కలలుగనును
14	___ ఉన్నదని దేనినైనా మనం తలచినప్పుడు సాధారణంగా మన మాలాగే చెప్పేస్తాము.	అవివేకంగా	ఉల్లాసకరంగా
15	ఏదీ పట్టించుకోని వ్యక్తులు ___ తఱచు ఎక్కువ ప్రాముఖ్య మిచ్చేరు.	కలహాలకు	ప్రతిజ్ఞలకు
16	తన పని చేయుటానికి ___ బడవలసినవాడు ఎప్పటికీని మంచి పనివాడు కాడు.	తిట్టి	బుజ్జగింప
17	ఇతరుల ___ విషయంలో విసుగు చెందటమనేది తఱచు ఎంత సులభం!	విడియుట	తంత్రం
18	___ పద్ధతిలో హెచ్చింపు కొరకు విజ్ఞప్తి చేయబడి నప్పుడు, దానిని యజమాని త్రోసిపుచ్చునట్లు చేయుట కవకాశముంటును.	దేవరించె	కృత్రిమమైన

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానములు జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. అనుమానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల వరుసకు ఎదురు చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నుబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగావ్రాసి పంపవచ్చును.

ముగింపు తేది 6-7-54 శనివారము సా. 4 గం.లు లోకల్ ఎంట్రీపెట్టెల్లో వేయడానికి సా. 6 గం.లు పోస్టులోపంపే ఎంట్రీలకు

పోస్టులో పంపే ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 9. ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు మద్రాసు-2" అడ్రసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు: ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్‌వర్డ్సునగదు రశీదులు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ 16-7-54 ఆంధ్రప్రభ దినపత్రికలోను. 16-7-54 జనశక్తి లోను ప్రకటించబడును. ఇవి మరియు జాబితా ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో 4-8-54 తేదీ నాటిసంచికలో, జనవాణి వార పత్రికలో 1-8-54 తేదీ నాటిసంచికలో, దినమణి కదిర్ లో 8-8-54 నాటిసంచికలో ప్రకటించబడును.

నెం. 9

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర తీర్పు న్యాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ____

ఇంటిపేరు ____

చిరునామా ____

నేను దీనితో పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డ్సు నగదు రశీదులు నెం. ____ రు. ____ అ. ____ విలువగలవి జతపరచి పంపుచున్నాను

పై ముద్రించిన 'క్లూస్' ఇంగ్లిషు స్క్వేర్ వర్డు నుండి తర్జుమా చేయబడినవి, ఇంగ్లిషు క్లూసులో వున్న భావాన్ని భాషాంతరీకరణంలో వ్యక్తీకరించడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నించడం జరిగింది.

ఏలూరులో గీతపనివారి సత్యాగ్రహం

ముగ్గురికి రెండేసి నెలల శిక్ష

ఏలూరు, జూన్ 12—ఆంధ్రరాష్ట్ర గీత పనివారి కార్యాచరణ సంఘం ఆదేశానుసారం సత్యాగ్రహులు శ్రీయుతులు జున్ను కృష్ణారావు, మురాల తిరుపతిరావు, మాదు వెంకటస్వామిగార్లు జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు ఒక రోజు ముందుగా నోటీసు యిచ్చారు సత్యాగ్రహులకు స్త్రీలు ముఖమున కుంకుమబొట్టు పెట్టి, మెడలలో దండలువేసి దీవించారు వారిని పడమర వీధినుంచి నినాదాలుచేస్తూ మేళ తాళాలతో ఊరేగించారు. ఊరేగింపులో నాలుగు వందల మంది పాల్గొన్నారు.

మధ్యాహ్నం 3 గంటలకు సత్యాగ్రహులు ఈతచెట్టు దగ్గరకువెళ్ళి కల్లుగీశారు అంతట పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, టౌన్ ఇన్‌స్పెక్టర్ వచ్చి వారిని అరెస్టుచేసి పోలీసు వ్యాన్ పైన తీసుకువెళ్లారు తరువాత వారికి మేజిస్ట్రేటు రెండు నెలల శిక్ష విధించారు.

భీమవరంలో ఒకని అరెస్టు

భీమవరం, జూన్ 12—నిన్న రాష్ట్ర గీతపనివారి సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ బేతిన రంగనాయకులుగారు మద్యనిషేధ చట్టాన్ని ఉల్లఘించియినమదుర్రు డెయిన్‌వద్ద ఈతచెట్టుకు కల్లు గీశారు

సత్యాగ్రహం జరిగిన చోటుకు సుమారు రెండు వందల గజాల దూరంలో 200 మంది గీతపనివారు నినాదాలు చేశారు:

నర్సాపురం డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ పోలీసులు ఇన్‌స్పెక్టర్ మిస్టర్ షేక్ మస్తాన్ సహాయంతో శ్రీరంగనాయకులుగారిని అరెస్టు చేశారు

పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

గీత పనివారి సత్యాగ్రహం

మొత్తం 9 మంది అరెస్టు

కర్నూలు, జూన్ 12—మాజీగీతపనివారు ప్రారంభించిన సత్యాగ్రహం సందర్భంగా గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఇంతవరకు 9 మంది సత్యాగ్రహులు అరెస్టు చేయబడినారని ఇక్కడి అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది. వీరిలో ఇద్దరు కల్లూరు కోటేశ్వరరావు, వి. నాగేశ్వరరావుగారలు, గుంటూరు జిల్లా కొండూరు గ్రామస్థులు పదవ తేదీన గుంటూరు మునిసిపల్ సరిహద్దుల అవల గీత గీస్తూ వుండగా అరెస్టు చేయబడినారు. తదనంతరం వీరికి రెండేసి నెలల కఠినశిక్ష విధించబడింది.

తెనాలి తాలూకా మోదుకూరు గ్రామం వద్ద 10వ తేదీనే మరొక నలుగురు మాజీ గీత కార్మికులను మందూరు పోలీసులు అరెస్టు చేశారు

అదే రోజున ఏలూరులో చెన్నకృష్ణారావు, మరిద్దరిని అరెస్టుచేసి వారికి తలా రెండుమాసాల శిక్ష విధించారు

సత్యాగ్రహోద్యమనాయకుడు శ్రీ లచ్చన్న గుంటూరు జిల్లాలో పర్యటిస్తున్నారని తెలుస్తున్నది.

కల్లుగీత సత్యాగ్రహులు

విడుదలను కోరుతూ క్షమాపణ పత్రాలు

కర్నూలు, జూన్ 12—కృష్ణాజిల్లాలో మాజీ కల్లుగీతవారి సత్యాగ్రహంలో పాల్గొని మద్యనిషేధచట్టం ప్రకారం నేరంచేసి అరెస్టు చేయబడినవారిలో 38 మందిని విడుదలచేయడానిగురించి ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తున్నది. వీరు ప్రభుత్వానికి క్షమాపణ పత్రాలు వ్రాసి ఇచ్చి, నేరంచేసినందుకు క్షమించమని కోరుతూ విడుదలకు విజ్ఞప్తిచేశారని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇంతవరకు కృష్ణాజిల్లాలో 141 మంది కల్లుగీత సత్యాగ్రహులు అరెస్టు చేయబడి రకరకాలుగా శిక్షలను అనుభవిస్తున్నారు.

వివాహ మహోత్సవాలు

మద్రాసు, జూన్ 10—న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, శ్రీమతి చంద్రారెడ్డిగార్ల తమ కుమార్తె కుమారి ప్రమీలా కుమారి వివాహం నేడు ఉదయం మైలాపూరులో శ్రీ పి. సుబ్బరామిరెడ్డి (నెల్లూరు)గారి పుత్రుడు, ప్యారీ కంపెనీ అసిస్టెంటు మేనేజర్ చిరంజీవి లచ్చారెడ్డితో వైభవోపేతంగా జరిపారు ఉదయం జరిగిన ముహూర్తానికి, సాయంత్రం జరిగిన విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు విందుసమయంలో తిరువాన్కూరు సోదరీమణులు నృత్య ప్రదర్శనం ఇచ్చారు

ఇండియా ఫిలిం ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసన్‌గారి పుత్రుడు, ఆంధ్ర అసిస్టెంటు అక్కౌంటెంటు జనరల్ చిరంజీవి రామచంద్రన్ వివాహం కులిటలై ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ ఎన్ అయ్యస్వామి అయ్యర్‌గారి పుత్రిక సౌభాగ్యవతి సరోజతో తేనాంపేటలో నేడు ఉదయం వైభవంగా జరుపబడింది. ముహూర్తానికి, సాయంత్రం జరిగిన విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

హైదరాబాద్, జూన్ 9—హైదరాబాద్ ప్రచురణ, సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారు తమ కుమార్తె చి|| సౌ|| … మెదకుజిల్లా మంగంపేట వాస్తవ్యులు శ్రీ కె రామారావుగారి కుమారుడు శ్రీ కె రఘు…రావుగారికి ఇచ్చి … వివాహం జరిపారు పలువురు అధికారులు, … వధూవరులను ఆశీర్వదించారు.

'అసెంబ్లీ నిర్ణయాన్ని మన్నించకపోతే రాజీనామా యివ్వాలి'

మంత్రివర్గానికి శ్రీ లచ్చన్నగారి హెచ్చరిక

భీమవరం, జూన్ 10—ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు నిన్న సాయంత్రం పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటన చేస్తూ భీమవరంకు వచ్చారు ఆయన వెంట రాష్ట్ర కల్లుగీత పనివారల కార్యాచరణ సంఘం అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతి, శ్రీ కట్టా సుబ్బారావు, శ్రీ యార్లగడ్డ గంగయ్య, శ్రీ గుబ్బల మీరయ్యగార్లు వున్నారు

రాత్రి 7 గంటలకు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారి అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది చుట్టుపట్ల గ్రామాలనుంచి దాదాపు 200 మంది కల్లుగీత పనివారు హాజరైనారు శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారు సభికులకు నాయకులను పరిచయం చేస్తూ, శ్రీ గౌతు లచ్చన్నగారు స్వాతంత్ర్య పోరాటంలో పెక్కుసార్లు జైలుకు వెళ్లిన స్వాతంత్ర్య సమరయోధుడని, మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం కొన్నినాళ్ళు పాటు నిలబడుటకు తోడ్పడిన వారని, ఆంధ్రరాజధానీ నిర్ణయ సందర్భంలో ప్రజాభిప్రాయాన్ని మన్నించి, కడకు మంత్రిపదవికి కూడా రాజీనామా యిచ్చిన నిస్వార్థ ప్రజాసేవకుడని, ఆయన నాయకత్వాన కల్లుగీత పనివారలు సత్యాగ్రహోద్యమం నడుపుటకు పూనుకోవడం సంతోషదాయకమని, ఈ ఉద్యమానికి ప్రజాసోషలిస్టుపార్టీ సహకారం సంపూర్తిగా వుండగలదని హామీ నిచ్చారు.

శ్రీ అంకెం వెంకటపతిగారు మాట్లాడుతూ, కల్లుగీత పనివారు సాగిస్తున్న ఈ సత్యాగ్రహానికి అన్ని పార్టీల ప్రజల సానుభూతి వున్నదని, ఈ వుద్యమం రాష్ట్రవ్యాప్తంగా జరుగగలదని చెప్పారు తాలూకా కె. యల్. పి అధ్యక్షులు శ్రీ గుబ్బల మీరయ్యగారు మాట్లాడిన అనంతరం శ్రీ గౌతు లచ్చన్నగారు ప్రసంగిస్తూ, ఆంధ్ర ప్రభుత్వం మద్యనిషేధ సమస్యపట్ల అనుసరిస్తున్న విధానం పూర్తిగా ప్రజాస్వామిక వ్యతిరేకమైనదని, మద్యనిషేధ సమస్యను సంపూర్తిగా పరిశీలన జరిపిన పిమ్మట రామమూర్తికమిటీవారు అందజేసిన రిపోర్టు అసెంబ్లీలో ఆమోదం పొందినప్పటికీ దానిని అమలుజరుపుటకు వీలుకాదని ఆంధ్ర ప్రభుత్వంలోని బాధ్యతగలిగినవారు ప్రకటించటం కేవలం నియంతృత్వమే కాగలదని, రామమూర్తి కమిటీ సిఫార్సులను అమలు జరుపుటకో లేక మంత్రి పదవులకు రాజీనామా యిచ్చుటకో మంత్రివర్గం నిశ్చయించుకోవాలని, ఈ విషయం తాడో పేడో తేలేవరకు సత్యాగ్రహం కొనసాగగలదని ఈ వుద్యమానికి అందరూ తోడ్పడి సహకరించవలసిందని విజ్ఞప్తి చేశారు

దిగువ పేర్కొన్నవారితో పశ్చిమగోదావరి జిల్లా సత్యాగ్రహ కార్యాచరణసంఘం ఏర్పాటు అయింది: శ్రీ గుబ్బల మీరయ్యగారు (అధ్యక్షులు); శ్రీకట్టా సుబ్బారావుగారు(కార్యదర్శి), శ్రీ పరసా మాణియ్య, శ్రీ మరీదురామయ్య, శ్రీ దాసరి కిష్టమ్మ, శ్రీ తాళం మస్తాన్‌రావు, శ్రీ బత్తైన రంగనాయకులుగార్లు (సభ్యులు)

క్రింది సభ్యులతో భీమవరం తాలూకా కార్యాచరణసంఘం ఏర్పాటు చెయ్యబడింది. శ్రీమాణ్యం వెంకన్న, (అధ్యక్షులు,) శ్రీ మిద్దె నరసింహమూర్తి, కార్యదర్శి, శ్రీ ఉడతల పుల్లయ్య, శ్రీ కాగిత జోగన్న, శ్రీ మైనెం గరటయ్య, శ్రీ ఈదె ఈరయ్య, శ్రీ కొండేటి బాపనయ్య, శ్రీ గుత్తులరెడ్డి, శ్రీ బొల్లా చిన నరసింహులు శ్రీ రాజులపాటి నారాయణ, శ్రీ చిట్టిబొమ్మ నరసింహులు) శ్రీ యార్లగడ్డ సోములుగార్లు సభ్యులు

తెనాలి పశువైద్య కళాశాల పరిగణన

నిర్వాహకులకు ప్రభుత్వం సూచన

కర్నూలు జూన్ 12—తెనాలిలో వున్న ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాలను ప్రభుత్వం గుర్తించాలని రాయబారం వచ్చిన కారణంగా, ఆంధ్ర ప్రభుత్వం కొన్ని విషయాలపై కళాశాల నిర్వాహకవర్గం అభిప్రాయాలను కోరింది.

కళాశాలలో ప్రవేశానికి కనీసపు అర్హత మూడో ఫారంకాక, నాలుగో ఫారంగా వుండాలని, శిక్షణకాలం ఆరునెలలనుంచి తొమ్మిది నెలలకు పొడిగించాలని, పశువైద్య ప్రథమ చికిత్స కాంపౌండింగు మాత్రమే ప్రారంభంలో నేర్పాలని ప్రభుత్వం సూచించిందట

పశువుల చికిత్స విషయంలో శిక్షణ నిమిత్తం కళాశాలకొక ఆయుర్వేద డిస్పెన్సరీ కూడా అనుబంధంగా వుండాలని, ఉత్తీర్ణులైన విద్యార్థులకు "గ్రామసేవక్"ల మాదిరిగా "పశుసేవక్" అనే యోగ్యతాపత్రాలు ఇవ్వాలని, సూచిస్తూ, ఈ యోగ్యతాపత్రాలు వున్నంత మాత్రాన ప్రభుత్వం వెటెరినెరీ శాఖలో ఎలాటి ఉద్యోగాలకూ అర్హత కలిగినట్టు భావించరాదని స్పష్టపరచింది

ప్రభుత్వం సూచనలను తను అంగీకరించానని కళాశాల (పెన్నిపాలు శ్రీ యేలేశ్వ) శ్రీరాములు చౌదరిగారు తెలిపారు శ్రీ చౌదరిగారు వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిని కలుసుకుని దాదాపు 100 మంది ఆయుర్వేద పశువైద్యులను గ్రామ పంచాయతీలలో నియమించవలసిందని కోరారు.

ఆంధ్ర సమాచారశాఖ అసిస్టెంటు డైరెక్టర్

కర్నూలు జూన్ 11—ఆంధ్ర సమాచార శాఖ అసిస్టెంటు డైరెక్టర్‌గా నియమింపబడిన శ్రీ మానికొండ సత్యనారాయణగారు నేడు … బాధ్యతలను స్వీకరించారు.

ఏ. ఆర్. ప్రభుత్వ కళాశాల (కాకినాడ) సంఘ సేవాసమితికి ఇటీవల ద్రాక్షారామంలో వీడ్కోలు ఇచ్చిన సందర్భంలో తీసిన ఫొటో. ఇందులో శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శ్రీ పి. బి. ఆర్. మూర్తి (ఆంధ్ర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్), సమితి ఉపాధ్యక్షులు శ్రీ వై. వి. రమణ, శ్రీ వై. వి. రత్నం (విద్యార్థి లీడర్) గార్లను చూడవచ్చు

రొంపేరు బంజర్లలో మాగాణి సాగు: సహాయానికి అభ్యర్థన

పంపకం ప్రారంభోత్సవ సభలో ప్రసంగాలు

చీరాల, జూన్ 11—రొంపేరు ఇరిగేషన్ డెవలప్‌మెంటు బోర్డు యాజమాన్యాన జరిగిన బంజర్ల పంపకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిన్న మొన్న "ఆంధ్రప్రభ" కొంత ప్రకటించింది

ఈ సభలో ఆహ్వాన సంఘాధ్యక్షుని సభాధ్యక్షుని ప్రసంగాలు వివరంగా ఇక్కడ ప్రచురిస్తున్నాము. —ఎడిటర్]

శ్రీ అక్కల కోటయ్యగారు స్వాగతం చెబుతూ, ఈ ప్రాంత ప్రజల కీనాడు సుదినమని, సుమారు 7, 8 వేల కుటుంబాల పేద ప్రజలకు విలువైన బంజరులు ఉచితంగా లభిస్తున్నాయని. కాని ఈ బంజరుల పంపకమునకు ఆక్రమణదారులు సర్వ విధాలా తోడ్పడవలసి ఉందని ఈ భూములకు పంటనీరు తెచ్చుకొని, పంటలు పండించి సుఖపడేవరకు పేదప్రజలు నిద్రపోరాదని, ఆంధ్ర ప్రభుత్వం ఇరిగేషన్ సదుపాయాలు కలిగించుటకు సత్వరచర్యలు తీసుకోవాలని బంజరుల సమస్యా పరిష్కారములో రొంపేరు బంజరుల పంపకం నాందీ ప్రస్తావనలాంటిదని ఈ కార్యక్రమమును విజయవంతం చేయుటకు ప్రజలు ప్రభుత్వం తోడ్పడాలని కోరారు

మహాసభను ప్రారంభిస్తూ ఆర్థికమంత్రి తెన్నేటి విశ్వనాథంగారిలా ఉపన్యసించారు "వారి సొంత భూములతోకలుపుకుని ఒక్కొక్కరికి 2½ యకరాలకు మించకుండగా మాత్రమే రొంపేరు బంజరులు అర్హులైన ఆక్రమణదారులకు నాలుగు మాసాలలోపుగా పంపకం చేయబడతాయి, ఆక్రమణదారుల వివరాలన్నీ పరిశీలించి అర్హులైన ఆక్రమణదారులజాబితాను రొంపేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు తయారు చేస్తారు, ఆ జాబితా ప్రకారం పట్టా లివ్వబడుతాయి, ఆ భూములపై సేద్యం చేసుకుని బ్రతకవలసిందే తప్ప అమ్ముకోడానికి అధికారం వుండదు పంటనీరు వెంటనే సరఫరా చేయుటకు పూనుకొంటాం. మొత్తం సేద్యమునకు అనువైన 5, 6 లక్షల యెకరాల బంజరుభూమిని పంచుటకు ఏర్పాట్లు చేస్తున్నాం. అందుకు ఈ నెల 30 వ తేదీ లోపల ఉత్తరువులు చేయబడుతాయి రొంపేరు బంజర్లపంపకములో వచ్చే అనుభవమును బట్టి ప్రభుత్వపు ఉత్తరువులో అవసరమైన సవరణలు చేయడానికి సంసిద్ధంగావున్నాము రాజకీయబాధితులకివ్వబడిన భూములలో వివాదాలు లేకుండావుంటే 5 ఎకరాలమేరకు రాజకీయ బాధితులకు పట్టాలివ్వబడుతాయి సహకార సంఘాల అధీనములోనున్న భూములు 2½ యెకరాల గరిష్ట ప్రమాణమునకు లోబడి ఆ సంఘాలకివ్వబడుతాయి ఈ బంజరు పంపకము జయప్రదముగా నిర్వహించబడగలదని విశ్వసిస్తున్నాను అధికారులు ఈ సందర్భంలో శక్తి సామర్థ్యములతో గడువులోపల ఈ కార్యక్రమమును పూర్తి చేయగలరని ఆశిస్తున్నాను ప్రజల తోడ్పాటు ఉన్నప్పుడు ఇంకా యెన్నో ప్రజోపయోగ కార్యాలను ప్రభుత్వం నిర్వహిస్తుంది ప్రభుత్వానికి సర్వవిధాల సహకారం ఇవ్వాలని అర్థిస్తున్నాను. దేశం మొత్తంమీద బంజరుల పంపకంలో మన రాష్ట్రమే ముందంజ వేసినందుకు మనందరం సంతోషించాలి ఇందుకు తోడ్పడిన వారందరికి నా ధన్యవాదాలు"

సభకు అధ్యక్షతవహించిన శ్రీ ప్రగడ కోటయ్యగారుయిలా ఉపన్యసించారు "రెండు సంవత్సరాలకృషి ఫలితంగా రొంపేరు బంజరుల పంపకానికి ఉత్తరువులు చేయబడినవి ఈ కృషిలో తోడ్పడిన వారందరికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను. ఈ సమస్యా పరిష్కారమునకు తోడ్పడిన మద్రాసుముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి, ఆంధ్ర మంత్రివర్గమునకు మా ధన్యవాదాలు ప్రజల సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వం యెంతటి ఆతురత చూపినప్పటికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయక పోతే ప్రయోజనం వుండదు. ఈ బంజరుల పంపకము చాల చికాకుతో కూడుకొన్నది ఎన్నియెన్నో తగాదాలు, వివాదాలు ఉన్నాయి ఈ చిక్కులన్నీ విడదీయుటకు అధికారులు సహనంతో పనిచేసి, ప్రజలకు సహాయపడాలి ప్రజలు కూడా కొంత త్యాగబుద్ధితో ఆక్రమణకు సంబంధమైన వివాదాలను పరిష్కరించుకోవాలి ప్రభుత్వం ఉత్తరువులు చేయడంతో సంతృప్తిపడక, ఈ భూములన్ని మాగాణీ సేద్యం క్రిందకు తీసుకురావాలి ఈమహత్తర కార్యక్రమానికి పూనుకొన్న ఆంధ్రప్రభుత్వ చర్యను హర్షిస్తున్నాను"

తర్వాత ప్లానింగు మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు యిలాచెప్పారు "రొంపేరు బంజరుల పంపకమునకు ఉత్తరువులు చేయడంలో కొంత ఆలస్యం జరిగింది ఇందుకు కారణము ప్రభుత్వం ఎప్పుడెప్పుడు ఎన్నోచిక్కులను ఎదొర్కొనవలసి రావడమే అట్లని ప్రధాన సమస్యలను వెనక్కు నెట్టడంలేదు ఒకదాని వెంట, ఒకదాన్ని పరిష్కరించుటలో కొంత ఆలస్యం జరుగుతున్నది మంత్రులు కూడా మామూలు మనుష్యులే ఎప్పుడైనా తప్పులు జరగడం సహజం అట్లానే మంత్రులు చేసే పనులలో కొంతతప్పు దొర్లవచ్చు అట్లని మంత్రులను తిట్టి ప్రయోజనంలేదు వాటిని సవరింపజేయుటకు ప్రజలు కృషి చేయాలి మేము పట్టినకుందేటికి మూడేకాళ్ళని మొండి పట్టుపట్టడం మా విధానముకాదు, జరిగిన లోపం ఉంటే ప్రజోపయోగమునకు వాటిని సవరించుకుంటాము. రొంపేరు భూముల పంపకములోమేమనుసరిస్తున్న విధానములలో లోపాలు ఉంటే తప్పక సవరిస్తాము రొంపేరు బంజరులవల్ల అశేష జనానికి విశేష ప్రయోజనం జరగక పోవచ్చును గాని, కొన్నివేల కుటుంబాలకు నికరమైన వృత్తి లభిస్తుంది ఈ ప్రాంత పేదప్రజలు ఆమేరకు సుఖజీవనం చేస్తారు రొంపేరు భూములకు వరదనీరు తగలకుండాగా ఒక కోటి 50 లక్షల రూపాయలను ఖర్చుపెట్టాము ఈ భూములకు పంటనీరు సరఫరా చేస్తే, యకరాకు 20 బస్తాల ధాన్యం పండుతుంది ఆ అంచనా ప్రకారం ఈ భూముల విలువ 3 కోట్ల రూపాయలు వుంటుంది కాని పేదలనుంచి ఒక కానీ రాబట్టుటకు కూడా ప్రభుత్వం ఇష్టపడలేదు ఈ భూములన్నీ ఉచితంగానే పంచుతున్నాము ప్రభుత్వం ఈ నిర్ణయాలను యింత త్వరలో చేయుటకు తోడ్పడిన శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య, వారి అనుయాయులకు నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను

"ప్రభుత్వం ప్రజల దృష్టితో సమస్యలను పరిష్కరించుచున్నప్పటికి, ప్రభుత్వం ఏమీ చేయటం లేదని కేకలు వేస్తున్నవారున్నారు వీరు రాజకీయాలనుతప్ప, ప్రజల సమస్యల పరిష్కారమును కోరడం లేదని తెలుసుకోవాలి ఆక్రమణదారులు అన్ని విధాలా అధికారులకు సహకారంయిచ్చి, ఈ భూములు మేము ఆశిస్తున్నట్లు 4 నెలలలో పంపకం అగునట్లు చూడవలసిందని కోరుచున్నాను"

రొంపేరు యిరిగేషన్ డెవలప్‌మెంటు కమిటీ ఆఫీసు కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగారి అభివందనాలతో సభ జయప్రదంగా ముగిసింది

రాత్రి 8 గం. లకు శ్రీరావుల హరిప్రసాద్ రావు పంతులుగారి యింటిలో మంత్రులకు, అధికారులకు, అనధికారులకు, గొప్ప విందు జరిగింది పిమ్మట శ్రీ విశ్వనాథంగారు నర్సారావుపేట మీదుగా కర్నూలుకు, సంజీవయ్యగారు గుంటూరుకు వెళ్ళారు

గుత్తి అడ్వొకేటుహత్య

వివరాలు

అనంతపురం, జూన్ 11—గుత్తిలో అడ్వొకేట్ శ్రీ … నాగిరెడ్డిగారు హత్యచెయ్యబడ్డ వార్త "ఆంధ్రప్రభ" 11 వ తేదీ సంచికలో ప్రచురించింది. సంఘటనను గురించి క్రింది విషయాలు తెలుస్తున్నవి.

కత్తిదెబ్బలు అనేకం తగలడంవల్ల మరణం సంభవించినట్టు శవ పంచాయితీలో తీర్పు చెప్పబడింది పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మిస్టర్ సయ్యద్ హుషియా పంచాయితీ జరిపించారు దేహంమీద 25 గాయాలు తగిలినట్టు ఆయన రికార్డు చేశారు.

గాయాలు చాలావరకు రొమ్ముమీద, పొత్తికడుపుపైన, వీపున కలుగచెయ్యబడినవి గాయాలు లోతుగా వున్నవి. రెండు చోట్ల ప్రేగులు బయటికి వచ్చినవి

డాక్టర్ పి. కృష్ణమూర్తిగారు శవ పరీక్ష జరిపారు

జిల్లా పోలీసు సూపరింటెండెంటు మిస్టర్ సాథూర్ సంఘటన జరిగిన చోటుచూచి ఇరుగు పొరుగువారిని కలుసుకొని దర్యాప్తు చేశారు

హత్యచెయ్యబడ్డ శ్రీ నాగిరెడ్డిగారు బుధవారంనాడు ఉరవకొండలోని సబ్ మేజిస్ట్రేట్ కోర్టుకు హాజరైనారని, బస్సులో యింటికి వెళ్ళారని, రాత్రి 9 గంటలకు బస్సు గుత్తిచేరిందని, బస్సు దిగి ఆయన యింటికి ఇరుకైన సందుగుండా వెళుతుండగా నలుగురైదుగురు అమాంతంగా వచ్చి ఆయన నోరు మూసి బాకులతో పొడిచారని తెలుస్తున్నది

గాయాలు ఎక్కువగా రొమ్ముమీద, పొత్తికడుపుమీద, వీపుమీద తగిలినవి ఆయన అక్కడే చనిపోయినారట

నాగిరెడ్డిగారిగుమాస్తా హుస్సేనప్పగారు మేజిస్ట్రేటు సమక్షంలో పిర్యాదు చేశారు సత్వరమే చర్య తీసుకొనవలసిందని ఆయన కోర్టువారిని కోరారు కోర్టువారు పిర్యాదును రిజిష్టర్‌చేసి హంతకుల ఆచోకీ తీయవలసిందిగా ఉత్తరువుచేశారు

దుండగులు హత్యచేసిన తరువాత ఇరుగు పొరుగువారిని, దారినిపోయేవారిని కేకలు పెడితే చంపుతామని భయపెట్టి పారిపోయినారట

నేరస్థులెవరో యింతవరకు ఆచోకీ చిక్కలేదు దర్యాప్తు తీవ్రంగా జరుగుతున్నది.

దుగ్గిరాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి ప్రయాణం

బై-ఎలెక్షన్ సందర్భంలో

కర్నూలు, జూన్ 11—డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు తన వ్యక్తిగతమైన హోదాలో దుగ్గిరాల నియోజకవర్గంలో అసెంబ్లీ-బై ఎలెక్షన్ సందర్భంలో మూడు రోజులపాటు పర్యటన చేస్తారు

ఎన్నిక ఈ నెల 20 వ తేదీని జరుగుతుంది

శ్రీ సంజీవరెడ్డిగారు దుగ్గిరాల నియోజకవర్గంలో ఈ నెల 16, 17, 18 తేదీలలో వుంటారు ఆయన 14 వ తేదీని కర్నూలు నుంచి బయలుదేరి నెల్లూరుకు వెడతారు అక్కడనుంచి చీరాలకు, తెనాలికి వెడతారు

తిరుగుప్రయాణంలో 19 వ తేదీని ఆయన గుంటూరుకు వెడతారు.

"కాంగ్రెస్ అభ్యర్థినే బలపరచండి"

విద్యామంత్రి ప్రబోధం

తెనాలి, జూన్ 9—విద్యామంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు సోమవారం సాయంకాలం యిక్కడికి వచ్చారు ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, పార్లమెంటు సభ్యులు మిస్టర్ షేక్‌గాలిబ్ సాహెబ్, శాసన సభ్యులు శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారు, శ్రీయుతులు యం వెంకటరాజు వి శ్రీరాములుగార్లు మరికొందరు కాంగ్రెస్ నాయకులు మంత్రికి స్వాగత మిచ్చారు.

మంగళవారం సాయంకాలం పెదపాలెంలో బహిరంగ సభ ఏర్పాటు చెయ్యబడింది మంత్రి ఉపన్యసిస్తూ దేశక్షేమం దృష్ట్యా నెహ్రూ ప్రభుత్వాన్ని బలపరచడం అవసరమని వక్కాణించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన ఘనకార్యాలను మంత్రి పేర్కొన్నారు. చేనేతవారి దుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలియజేశారు. రైతుల క్షేమం కొరకు ప్రవేశపెట్టబడిన భూసంస్కరణలను గురించి చెప్పారు. విద్యారంగంలో యన్. జి వోలకు కలుగజేసిన సౌకర్యాల సంగతిచెప్పారు హరిజనాభ్యుదయం నిమిత్తం ఆంధ్ర ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించిందని ఆ సొమ్ము హరిజనోద్ధరణ శాఖామంత్రి ఆధీనంలోవున్నదని అన్నారు

ప్రభుత్వం బంజరు భూముల పంపకానికి ఏర్పాట్లుచేస్తున్నదని,త్వరలో భూమి సమస్యా పరిష్కారానికి సమగ్రమైన శాసన చెయ్యదలచుకున్నదని మంత్రి చెప్పారు అసెంబ్లీలోని ప్రతిపక్షం అడుగడుగునా ప్రతిఘటిస్తున్నందువల్ల ప్రభుత్వం తన విధానాలను ధారాళంగా అమలు పరచడం సాధ్యం కావడం లేదని మంత్రి చెప్పారు. అందరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచాలని,దుగ్గిరాల బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచవలసిందని విజ్ఞప్తి చేశారు

శ్రీ చంద్రమౌళిగారు ప్రసంగిస్తూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి యింతవరకు కాంగ్రెస్ చేసిన మేళ్ళను పేర్కొన్నారు కాంగ్రెస్‌వల్ల విశ్వాసంకలిగి దుగ్గిరాల నియోజకవర్గంనుంచి జరుగనున్న అసెంబ్లీ బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచవలసిందని కోరారు.

మంత్రికి స్వాగతమిచ్చిన శ్రీ పి శ్రీరాములుగారు కమ్యూనిస్టుల వాగ్దానాలు నమ్మి మోసపోవలదని చెప్పారు

ఉదయం కఠేవరం, ఈమని గ్రామాలలో ఏర్పాటుచెయ్యబడిన బహిరంగసభలో మంత్రి మాట్లాడారు.

మహిళాసభ కార్యవర్గ సమావేశం

మద్రాసు, జూన్ 11—అఖిలభారత మహిళాసభ కార్యవర్గ సభ్యుల సమావేశం ఈ నెల 26 వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీమతి కడప రామసుబ్బమ్మగారి అధ్యక్షతన సంగంజాగర్లమూడి (తెనాలికి ఆరు మైళ్ల దూరంలో నున్న గ్రామం)లో శ్రీమతి కె లక్ష్మీరఘురామ్‌గారి భవనంలో జరుగుతుంది సాయంకాలం శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గారికి స్వాగతమివ్వబడగలదు

రేడియో

(జూన్ 15, మంగళవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం, 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు ఎ వలె; 1-40 (హిం తె వా); 2-0 మద్రాసు బి వలె, 2-15 వకోసీథాప్-ప్రసంగం(హిం). అవధనందన్; 4-0 (రి); సాయంత్రం 5-30 చేంబోలు వెంకటశాస్త్రి (వీ): 6-0 సంగీత శిక్షణ; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థులకార్యక్రమం—తనకోతాను.విశేషాలేమిటి; వ్యవసాయగోష్ఠి — ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—గీతావళి: కొచ్చెర్లకోట సూర్యప్రకాశరావు; 7-30 వాద్యబృందం; 7-45(రి); 8-0 చేంబోలు వెంకటశాస్త్రి (వీ); 8-30 ఈమని వెంకటరమణమ్మ (గా); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం, 7-30 టి. కె. రామస్వామి (గా); 8-0 (ఆం. వా), మధ్యాహ్నం 12-30 టి. ఎన్ కళ్యాణం (గా): 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా). 1-50 (రి); 2-15 వకోసీథాప్-ప్రసంగం (హిం), అవధనందన్; 4-30 (రి); సాయంత్రం 5-30 టి. ఎస్. వీరరాఘవన్ (వ), 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 టి వి. సుందరరాజన్ (గా); 7-0 (స్టూ. రి); 7-45 తిరుచ్చిపలె-మన్నార్‌గుడి రాజగోపాల పిళ్లై (గా), తంజావూర్ ఆర్. నటరాజన్ (వ) కారైక్కుడి నటేశయ్యర్ (మృ); 9-0 (ఆం. వా); 9-30 గంధర్వకోట్లయి ఎస్. కృష్ణమూర్తి; 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె వా); 2-0 విలయ విద్వాంసుడు (సా); 4-0 సరస్వతి శంకరన్ (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయవార్తలు. 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 బసుకోష్ఠి భారతీయులు; భవిష్యత్ ప్రసంగం; 9-30 తిరుచ్చిపలె-తిరుకోయిలూర్ ఎస్. అలమేలు (వాద్య బృందం సహా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 వి కుప్పుస్వామి (వ); 7-45 రఘువీర్‌సింగ్ (భ); 8-0 (ఆం హిం వా); 8-30 గులాం మహమ్మదిఖాన్ (ఖయాల్ దేవగాంధార్); 8-45 రఘువీర్‌సింగ్ (భ); మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 మహిళాసమాజం కార్యక్రమం; 1-45 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 గులాం మహమ్మద్‌ఖాన్ (సా); 5-45 రఘువీర్‌సింగ్ (భ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ—వర్షాగమం: స్వీయ కవితాపఠనం; 7-0 (తె.వా); 7-15 గ్రామసీమ — నవవర్ష: రూపక కార్యక్రమం; విశేషాలు, ధరలు, వాతావరణం. రేపటి కార్యక్రమం; 8-0 తెలుగు నాటకములలో కవిత్వము, ప్రసంగం; 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 కె వరలక్ష్మి (గీ); 8-30 సంగీత సమస్య: సంగీత ప్రశ్నోత్తర కార్యక్రమం; 9-0 (ఆం.ఉ వా); 9-30 హిందీ నాటిక; 10-0 గులాం మహమ్మదిఖాన్ (ఖయాల్ కేదార్); 10-30 ప్రసార సమాప్తి.

బేతపూడి లేబర్ కాలనీ నిర్మాణం

మంగళగిరి, జూన్ 10—బేతపూడి లేబర్ కాలనీ పని చురుకుగాసాగుతున్నది, ఇప్పటికి దాదాపు 32 ఇళ్లు పూర్తి అయినవి మొత్తం 102 ఇండ్లు కట్టుటకు నిర్ణయించారు శ్రీ యస్. రామేశం (జిల్లా కలెక్టర్) శ్రీ యల్ సుబ్బయ్య (డిప్యూటీ కలెక్టర్)గార్లు శ్రద్ధతో ఈ పని సాగించుటకు ఏర్పాటు చేశారు మంగళగిరి డిప్యూటీ తహసీల్దార్ ప్రతిరోజు వెళ్ళి పని ఏర్పాట్లుచేసి చూచివస్తున్నారు ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖామాత్యులు శ్రీ చింతామణి దేశముఖ్ సతీసమేతంగా ఈ నెల 26 వ తేదీని కాలనీకి వచ్చునప్పటికి దాదాపు 50 ఇళ్లు అయినా పూర్తిచేయించుటకు అధికారులు శ్రద్ధవహించి పనిచేస్తున్నారు.

సైకలు మీ బజారు ఖర్చులను తగ్గించును

మీకు ఒక సొంత సైకలుండిన, మీరు బజారు నిమిత్తం బండ్లకు వ్యయంచేసే డబ్బు, బండ్లకై వేచియుండి వృధా పుచ్చకాలాన్ని మిగిల్చవచ్చును. హెర్క్యులిస్-ఇండియా సైకలు మీకు అనేక సంవత్సరములు పనిచేయుటేకాక, సున్నితంగా పరిగిడు ఉత్తమమగు సవారి.

మీ సొంత సవారికి ఒక బండిని ఉంచుకొండి.

హెర్క్యులిస్-ఇండియా

ఒకటి కొనండి

ఇండియాలో తయారు చేయువారు :— టి.ఐ. సైకల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాస్:

వ్యాపారులందరివద్దను దొరకును

బదరీ - ఉత్తరదేశ యాత్రలు

7-7-54 శుభముహూర్తమున రాజమండ్రి నుండి లక్ష్మీయాత్రా స్పెషలు వారి రిజర్వుడు కేరేజీలు బయలుదేరును



50 క్షేత్రములు 5000 మైళ్ళు భూప్రదక్షిణము 66 రోజుల ప్రయాణము తక్కువ డబ్బుతో ఎక్కువ యాత్రలు చేయండి.

బదరీలో జరుగబోవు మహాక్రతువులో పాల్గొనండి

ఉత్తరదేశ యాత్రతో బదరీ యాత్రకు రు. 350/-

ఈ మహాక్రతువులో పాల్గొనుటకు చాలామంది యాత్రికులు ఎక్కువ ఉత్సాహము చూపుచున్నారు కాబట్టి అర్జంటుగా యాత్రికుని 1 కి రు 50-0-0 చొప్పున అడ్వాన్సులు పంపి కావలసిన సీట్లు రిజర్వు చేసుకొనవలెను.

తంతి : లక్ష్మీప్రెస్, రాజమండ్రి. పూర్తి వివరములకు వ్రాయండి: మేనేజరు, లక్ష్మీప్రెస్, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

FS. 8707 (Rev)

501 ఉతుకు సబ్బులు ఇంటివద్ద ఉతుకు పనిని తేలిక చేయును

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది



మర్ఫీ రేడియో

డిస్ట్రిబ్యూటర్లు :—

ఏడిసన్ అండ్ కంపెని లిమిటెడ్, 158, మౌంటు రోడ్డు, మద్రాసు

మర్ఫీ రేడియో ఆఫ్ ఇండియా లిమిటెడ్, బొంబే 12

EVEREST. 54. 10. TL.

ఆంధ్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు

ఇప్పటి కార్యక్రమం పూర్తి చేయడానికి 13 కోట్లు కావాలట

కర్నూలు, జూన్ 12—ఆంధ్రరాష్ట్రంలో అమలుజరుగుతున్న ప్రణాళికలు పూర్తి చేయడానికి తొలి పంచవర్ష ప్రణాళిక గడువులోగా మరి 13 కోట్ల రూపాయలు అవసరం కాగలదని ఆర్థిక మంత్రి శ్రీ టి. విశ్వనాథంగారు నేడిక్కడ ప్రకటించారు.

గత ఆరు నెలలలోను ప్రాజెక్టుల కింద ఇలుగైదు కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసినదని ఈ ఏడాదిబడ్జెట్టులో పెట్టుబడి ప్రణాళికల ఖర్చుకు 10 కోట్లు కేటాయించబడిన దన్నారు అంటే పంచవర్ష ప్రణాళిక గడువులో—అనగా 1955-56నాటికి ఇప్పటి ప్రాజెక్టుల కిందనే మరి మూడు కోట్ల రూపాయలను కేటాయించవలసి వుంటుందని స్పష్టపరచారు.

పెట్టుబడి ప్రణాళికలకు సొమ్మును పన్నులు పెంచడం ద్వారాను, అప్పులు చేయడం ద్వారాను, కేంద్రంనుంచి ఆర్థిక సహాయాన్ని పొందడం ద్వారాను సమకూర్చవలసి వుంటుందనిఅంటూ, కొత్త పన్నులద్వారా కోటి రూపాయలను సేకరించవచ్చునన్నారు. పోతే అప్పులను కేంద్రమే సేకరిస్తున్నందున రాష్ట్రాలు తమ ప్రాజెక్టులకు అవసరం కాగల సొమ్ముకు పూర్తిగా కేంద్రంపైనే ఆధారపడవలసి వుంటుందని వివరించారు అందువల్లనే జాతీయ ప్రణాళిక ఋణానికి విరివిగా అప్పులు ఇవ్వాలని, అదనపు పన్నులను చెల్లించాలని మంత్రులు పర్యటనలలో ప్రబోధం చేస్తూ వున్నారు కూడా. జాతీయ ప్రణాళిక ఋణానికి సొమ్ము సమకూర్చడంలో ధనికవర్గాలు, పలుకుబడి కలిగినవారి వైపు చూచి ప్రయోజనం లేదని, అలా జరిగితే ధనికులే ప్రణాళిక ప్రయోజనాన్ని పొందగలర్తని అన్నారు. అందువల్లనే ధనికులు, బీదలు అనే భేదం లేకుండా అందరూ తమ శక్తికొలది అప్పులు ఇవ్వాలన్నారు కూడా

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ఏర్పాట్లు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ఆంధ్ర రాష్ట్రంలో జిల్లాలలోను, గ్రామాలవారీగాను పథకాల తయ్యారీ కార్యక్రమం కొనసాగుతున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది వివిధ శాఖల అధికారులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు ప్రస్తుతం ఈ కృషిలో నిమగ్నులైవున్నారు. ప్లానింగు కమిషన్ ఆదేశాల ప్రకారం తయారు చెయ్యబడుతున్న ఈ పథకాలు, మేలురకం విత్తనాలు, వనిముట్లు, భూములు కోతబడకుండా కాపాడ్డం, బంజరుల సాగు, కొత్త పంటలు కాయగూరలు పండించడం, పశుగణాభివృద్ధి, గ్రామాలలో రహదార్ల అభివృద్ధి, పల్లెలలో పాఠశాలలు పెద్దరాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు

వ్యాతమాలన్నీ స్థానిక ప్రజల పూనిక, ప్రోత్సాహం మీద జరుగుతవి

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రణాళికలను గురించి కూడా పరిశీలనలు సాగుతున్నవి విద్యుచ్ఛక్తి నష్టయిచేసి హెచ్చుమందికి పని చూపడానికి ఆలోచిస్తున్నారు కూడా.

ఈ ప్రణాళికలు అమలు జరపడంలో సహాయంగా వుండడానికిగాను జిల్లాప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీలను, ప్రాంతీయ అభివృద్ధి సంఘాలను రాష్ట్ర ప్రభుత్వం నియమించి వున్నది కూడా.

తుంగభద్ర ఎగువ కాల్వను గురించి అనధికార తీర్మానం

ప్రతిపాదించబడక పోవడానికి కారణం

కర్నూలు, జూన్ 12—తుంగభద్ర ఎగువ కాల్వకు ప్రాధాన్య మివ్వాలని కోరుతూ కిందటి వార్తెరు అసెంబ్లీ సమావేశంలో అనధికార తీర్మానం ప్రతిపాదించబడక పోవడానికి కారణం, ప్రతిపక్షంవారు దానిని సమర్థించక పోవచ్చునని అనే అనుమానాలు కలగడమేనని యిప్పుడు తెలియవచ్చింది ఒక్కొక్క ప్రాజెక్టును గురించి ఒక్కొక్కరు పట్టుబడితే చివరకు అన్ని ప్రాజెక్టుల జాబితాను తయారు చెయ్యడం తప్ప వేరే ఫలితం వుండబోదని ఈ ప్రయత్నం సంక్షేపించుకొన్నారట.

"కన్న కడుపు!"

తెనాలి, జూన్ 11—రెండు మాసాల బిడ్డతో సెకండ్ క్లాసులో ప్రయాణం చేస్తున్న దంపతు లిద్దరు నిన్న సాయంత్రం బెజవాడనుంచి ఇక్కడికి వచ్చే పూరీ ప్యాసెంజరునుంచి చిలువూరు స్టేషన్‌లో దిగబోతూ ప్రమాదానికి లోనైనట్లు ఇచ్చటకి వార్త వచ్చింది.

భర్త బండి దిగిన పిమ్మట భార్య కూడా దిగబోతూ బిడ్డను క్రింద వున్న దానికి అందించింది ఇంతలో బండి కదలింది బిడ్డ ప్లాటుఫారానికి, బండికి మధ్య పడిపోయినట్లు తోచినందున తల్లి బండికోనే స్పృహ తప్పిపడిపోయింది తోటి ప్రయాణీకులు బండిని నిలపడానికి అలారం గొలుసును ఎంత లాగినా ప్రయోజనం లేకపోయింది. తిన్నగా దుగ్గిరాల స్టేషన్‌కు వచ్చి బండి నిలిచింది, అప్పుడీ సంగతి స్టేషన్‌మాస్టర్‌కు, గార్డుకు తెలియజేయగా వారు ఆమెకు ప్రథమ చికిత్స చేసి డాక్టరుకు కబురుచేశారు తర్వాతకంట్రోల్ అధికారుల అనుమతిపొంది అక్కడ వున్న ఒక కంకర తోలే రైలుబండిలో ఆమెను చిలువూరుకు తీసుకు వెళ్లారు.

అచ్చటకు పోయిన పిమ్మట బిడ్డను పదిలంగా దాని అంది పుచ్చుకున్నట్లు తెలిసి ఆమె స్పృహలోకి వచ్చింది.

ఈ సందర్భంలో దుగ్గిరాల స్టేషన్ మాస్టర్, చీఫ్‌గార్డ్. అండర్‌గార్డ్ తగు చర్య తీసుకుని ఆమె ప్రాణాలను కాపాడినందుకు అందరు ప్రశంసించారు

ఇండియా ప్రభుత్వం ఆహార శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్, ఆ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యం వి కృష్ణప్పగారలు కలిసి శనివారంనాడు మైసూరులోని మండ్య వెళ్ళారు.

పారిస్ సంప్రతింపులు విఫలమైన విధం

—శ్రీ ఆర్. కె. నెహ్రూ విశదీకరణ

న్యూఢిల్లీ, జూన్ 12—ఫ్రెంచి ఇండియా భవిష్యత్తును గురించిన పారిస్ సంప్రదింపుల సందర్భంలో మూడు విషయాలపై ఇండియా, ఫ్రెంచి ప్రతినిధుల మధ్య ఏకీభావం కుదిరిందని నేడు పత్రికా విలేకరులకు ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి, పారిస్‌కు వెళ్ళివచ్చిన ఇండియా ప్రతినిధివర్గనాయకుడు అయిన శ్రీ ఆర్. కె నెహ్రూ చెప్పారు. (ఈ విషయానికి సంబంధించిన ప్రధాన వార్తను నిన్ననే "ఆంధ్రపత్రిక" ప్రకటించింది. —ఎడిటర్)

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలపై సర్వాధికారాలను చివరకు ఇండియా ప్రభుత్వానికి అప్పగించడానికి దోహదం చెయ్యగల విధానం విషయంలో ఉభయుల మధ్య చాలవరకు అంగీకారం కుదిరిందని శ్రీ నెహ్రూ అన్నారు

ఈ స్థావరాలలో స్థానికధికారులచే రద్దు చెయ్యబడివున్న ప్రజాప్రతినిధి సంస్థలను పునరుద్ధరించాలన్న విషయంలో కూడ ఏకాభిప్రాయం కుదిరిందని, ఇండియా ప్రతినిధి వర్గం సాధించిన విజయాలలో ఇది ముఖ్యమైనట్టిదని ఆయన అన్నారు.

రెఫరెండం జరపాలన్న ప్రతిపాదనను ఫ్రెంచి ప్రభుత్వం వదులుకొన్నదని, అయితే ఈ స్థావరాలను పూర్తిగా ఇండియాకు అప్పగించే ముందు ఏదో ఒక పద్ధతిలో ప్రజలతో సంప్రతించాలనే కొత్త ప్రతిపాదనను ఫ్రాన్సు చేసిందని ఆయన అన్నారు.

ఈ కొత్త ప్రతిపాదనను అమలుపరచాలంటే— ఈ స్థావరాలు పూర్తిగా ఇండియా యూనియన్‌లో లీనమయ్యేముందు ఏదో ఒక పద్ధతిలో ప్రజాభిప్రాయాన్ని కనుక్కోవడం జరగాలంటే- అధికారం బదిలీ జరిగే మధ్య కాలంలో సక్రమమైన పరిపాలనకు ఏర్పాట్లు జరగడం అవసరమవుతుందని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ పరిపాలన ఏర్పాటు ఎలా వుండాలన్న విషయంలోనే ఉభయ పక్షాల మధ్య ఏకీభావం కుదరలేదన్నారు.

ఫ్రెంచివారికి గల రాజ్యాంగ సంబంధమైన కష్టాలను గుర్తించే, రాజీ ప్రతిపాదనలను ఇండియా చేసిందని ఆయన అన్నారు సంప్రదింపుల సందర్భంలో ఫ్రెంచి రాజ్యాంగ సూత్రాలను గౌరవించేనిమిత్తం తమ రాజీ ప్రతిపాదనలను ఇండియా ప్రతినిధివర్గం మరికొంత సడలించిందన్నారు

ఈ సమస్యాపరిష్కారం రెండు దశలలో జరగాలని ఇండియా సూచించింది తొలిదశలో ఈ స్థావరాల వాస్తవ పరిపాలన ఇండియాకు అప్పగించబడాలి. వాస్తవ పరిపాలన ఇండియాచేతిలో వున్నప్పటికీ, ఈ దశలో చట్టసంబంధమైన అధికారం ఫ్రాన్సుకే వుంటుంది. ఈ దశ కొద్దికాలంపాటు మాత్రమే కొనసాగాలి. ఈ దశలో సంపూర్ణాధికారం బదిలీకోసం సంప్రదింపులు కొనసాగాలి. సంపూర్ణాధికారం బదిలీ జరగడంతో రెండో దశ పూర్తి కావాలి.

మొదటి దశకు, రెండో దశకు మధ్య కాలంలో ఈ స్థావరాలలో పోలీసు, న్యాయ, ఆర్థిక శాఖలపైని, ఇతర ముఖ్య శాఖలపైని ఇండియాకు సంపూర్ణమైన అధికారం వుండాలి. ఈ అధికారం ఆంతరంగికంగా ఫ్రెంచి సర్వాధిపత్యానికి లోబడే వుంటుంది.

ఇండియా చేసిన ఈ ప్రతిపాదనలో-మధ్యకాలంలో ఈ స్థావరాలలోని న్యాయపద్ధతి మార్పు చెయ్యబడదని స్పష్టపరచబడింది. ఇతర సమస్యలు ఎలా వున్నప్పటికీ పోలీసు శాఖ విషయంలో మాత్రం ఇంతకన్న తగ్గడం ఇండియా ప్రతినిధివర్గానికి సాధ్యంకాలేదని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ఈ స్థావరాలలో శాంతిభద్రతలను నెలకొల్పవలసివున్నదని, ఈ స్థావరాల పూర్తి బదిలీని సాధించడానికి పోలీసువంటి ముఖ్యశాఖలను ఇండియాకు వెంటనే అప్పగించాలని ఇండియా ప్రతినిధివర్గం స్పష్టపరిచిందన్నారు.

కొన్ని తక్కువ ప్రాధాన్యంగల స్థానాలలో, మధ్యకాలంలో, కొందరు ఇండియా ఉద్యోగులను నియమించాలని ఫ్రాన్సు మొదట సూచించిందని ఆయన అన్నారు. ఈ సూచనను ఇండియా ప్రతినిధివర్గం తిరస్కరించింది. ఆ తరువాత కొన్ని అప్రధాన శాఖలను ఇండియాకు ఇస్తానని ఫ్రాన్సు అన్నది. ఈ ప్రతిపాదన కూడ తిరస్కరించబడింది. పోలీసు, న్యాయ, ఆర్థికశాఖలపై పూర్తి అధికారాన్ని ఇండియాకు ఇవ్వడానికి ఫ్రాన్సు అంగీకరించలేదు.

ఈ సమస్యకు పరిష్కారం సాధ్యం కాలేదని, అందువల్ల సంప్రతింపులు ఆపివేయబడ్డాయని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. సంప్రతింపులను ఆపివేసి, తర్వాత ఢిల్లీలో వీటిని కొనసాగించవచ్చునని ఫ్రెంచి ప్రతినిధివర్గం సూచించిందన్నారు. ఈ సంప్రదింపులు విఫలమైనట్టుగా ఇండియా ప్రతినిధివర్గం భావిస్తుందని, సంప్రతింపులు తిరిగి ప్రారంభమైతే అది ప్రత్యేకంగా మరొక ప్రయత్నంగా వుంటుందని, శాంతియుత పరిష్కారానికి ఇండియా ప్రభుత్వం సర్వదా సిద్ధంగానే వున్నదని ఇండియా ప్రతినిధివర్గం స్పష్టపరిచిందన్నారు. ఈ సమస్య ప్రజల దృష్టిని బాగా ఆకర్షించిందని, ప్రజలను, ముఖ్యంగా ఫ్రెంచి స్థావరాలలోని ప్రజలను సందిగ్ధావస్థలో వుంచడం మంచిదికాదని కూడ స్పష్టపరచబడిందన్నారు.

ఇకముందు జరగవలసిందేమిటి అని ప్రశ్నించగా, ఇండియా ప్రజల ప్రయోజనాలను సంరక్షించడానికి, దొంగ వ్యాపారాన్ని, దాని ఫలితంగా వృద్ధిపొందిన దుర్వర్తనులను అదుపు చెయ్యడానికి ఇక తగిన చర్యలు తీసుకోవలసి వుంటుందని శ్రీ నెహ్రూ అన్నారు

ఫ్రెంచి ప్రజలంతా ఈ విషయంలో ఒక పరిష్కారం సాధించబడాలనే కోరుతున్నట్లు తాము పారిస్‌లోవున్న సమయంలో గుర్తించామని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఫ్రెంచి స్థావరాలలో నూటికి 40 మంది ప్రజలు, 50 వంతుల భూభాగంగల లంకలు ఫ్రెంచి అధికారంనుంచి విమోచన చెయ్యబడి వున్నాయి. వీటి భవిష్యత్తు ఏమిటి అని ప్రశ్నించగా, వీటివిషయంలో ఫ్రాన్సుతో సంప్రతింపులు కొనసాగించడంద్వారా ఏదో ఒక పరిష్కారం సాధ్యంకావచ్చునని భావిస్తున్నామని శ్రీ నెహ్రూ అన్నారు.

అధికారం బదిలీ మధ్యకాలం మూడు, నాలుగు నెలలకంటె ఎక్కువగా వుండగూడదన్న ఇండియా ప్రతిపాదనకు ఫ్రాన్సు అంగీకరించిందని, ఈ కాలంలో ఏదో రూపంలో ప్రజల అభిప్రాయం తీసుకోబడాలని ఫ్రెంచి ప్రతినిధి వర్గం స్పష్టపరిచిందని ఆయన అన్నారు

మార్పుకాలం మూడు మాసాలే అయినప్పుడు పోలీసు, తదితర శాఖలు కావాలని ఇండియా ఎందుకుపట్టిందని ప్రశ్నించగా ఏదో రకంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని ఫ్రెంచి ప్రభుత్వం పట్టుపడుతున్నది కాబట్టి అందుకుఅనుకూలమైన పరిస్థితిని ఆ స్థావరాలలో కలిగించడంకోసం పోలీసువంటి శాఖలు కోరామని శ్రీ నెహ్రూ అన్నారు, ఈ స్థావరాలలోని ఫ్రెంచి అధికారాన్ని ప్రజలు నిరసిస్తున్నారు కాబట్టి సర్వాధిపత్యాన్ని బదిలీ చేసేముందు ప్రజాభిప్రాయం తీసుకోవాలని ఫ్రాన్సు కోరుతున్నది కాబట్టి అందుకు అనుకూల వాతావరణాన్ని అక్కడ కలిగించడానికి ఇండియా ప్రతినిధివర్గం ఈ శాఖలను కోరిందన్నారు

ఈ విషయంలో అంగీకారం కుదరగలదనే ఆశతోనే ఇండియా ప్రతినిధివర్గం కొద్దికాలంపాటు వేచివున్నదని, పరిష్కారావకాశం కనిపించనందున సంప్రతింపులు ఆపివేయడానికి ఉభయపక్షాలు నిశ్చయించాయని ఆయన పేర్కొన్నారు సంప్రతింపులు స్నేహ వాతావరణంలో, సుహృద్భావపూరితంగా జరిగాయన్నారు

సంప్రతింపులకు "కండోమినియం" ప్రాతిపదిక కారాదని విజ్ఞప్తి

పుదుచ్చేరి, జూన్ 8—ఫ్రెంచి స్థావరాల సమస్యా పరిష్కార సంప్రతింపులకు "కండొమినియం"ను ఫ్రాన్సు ప్రతిపాదించగా దానికి ఇండియా అంగీకరించడం విపరీతము, విచారకరమూనని నేడుకోయంబత్తూరునుంచి ఒకప్రకటన చేస్తూ ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వి. సుబ్బయ్య అన్నారు.

ఉమ్మడి పరిపాలన సిద్ధాంతానికి అంగీకరిస్తే భారతీయులపై ఫ్రెంచి సార్వభౌమత్వాన్ని అంగీకరించినట్టే అవుతుందని ఆయన హెచ్చరించారు.

ఇంతవరకు ఫ్రెంచి అధికారంనుంచి విమోచన పొందింపబడ్డ భూభాగాలను ఇండియా యూనియన్‌లో కలుపుకోవాలని ఆయన ఇండియా ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు.

"ఆందోళనను తీవ్రతరం చెయ్యాలి"

బొంబాయి, జూన్ 8—ఫ్రెంచి స్థావరాలు ఇండియాలో కలిసిపోవాలన్న తీవ్రవాంఛ అక్కడి ప్రజలలో స్పష్టంగా కనిపిస్తున్నదని నేడు విదేశీస్థావరాల వ్యతిరేకప్రంట్ అధ్యక్షుడు శ్రీ పి జీ. సాగి పేర్కొన్నారు. ఈ స్థావరాలలో ప్రజాందోళన తీవ్రతరం కావాలన్నారు అదొక్కటే ఇక జరగవలసిన పని అన్నారు.

ఇప్పుడు కూడా మించిపోయిం దేమీ లేదని ఇండియా స్నేహయుత పరిష్కారాన్నే కోరుతున్నదని అంటూ, అయితే, తన జాతీయ గౌరవాన్ని, ప్రతిష్ఠను మాత్రం ఇండియా వదులుకోజాల దన్నారు

ఫ్రెంచి ప్రధానికి తంతి

పారిస్ సంప్రతింపుల వైఫల్యం పట్ల విచారాన్ని తెలియజేస్తూ, దీని ఫలితంగా ఫ్రెంచి ఇండియాలో తీవ్రమైన దుష్ఫలితాలు కలగగలవని హెచ్చరిస్తూ ఫ్రెంచి ప్రధానికి, ఫ్రెంచి జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడికి, ఫ్రెంచి విదేశాంగ మంత్రికి, ఫ్రెంచి సోషలిస్టు పార్టీ కార్యదర్శికి, ఫ్రెంచి ఇండియా జాతీయ వర్కర్ల కాంగ్రెస్. భారత్ యువక్ సంఘం తంతివార్తలను పంపించాయి. ఈ తంతివార్త కాపీ ఒకటి ప్రధాని నెహ్రూకు కూడా పంపించబడింది

ఈ స్థావరాలలో ఫ్రెంచి అధికారుల అవలంబిస్తున్నదమననీతిని తీవ్రంగాఖండిస్తూ, వీటిని ఇండియాకు వెంటనే బదిలీ చెయ్యాలని ఆ తంతిలో కోరబడింది.

బ్రిటిష్ ప్రతినిధి కారుపై దాడి

పుదుచ్చేరి, జూన్ 11— ఇక్కడి బ్రిటిష్ తాత్కాలిక వైస్ కాన్సల్ మిస్టర్ బార్లో జూన్ ఎనిమిదవ తేదీన కడలూరు నుంచి పుదుచ్చేరికి కారులో వస్తుండగా ఇక్కడికు ఏడు మైళ్ళ దూరంలో వున్న ప్రాంతంలో ఆయన కారుపై కొందరు రాళ్లు రువ్వినట్లు ఫ్రెంచి-ఇండియా పోలీసుఅధికారులు ప్రకటిస్తున్నారు.

మిస్టర్ బార్లో ఫ్రెంచి-ఇండియా లోని ముదలియార్పేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాడట

మాహేలో రాకపోకలకు ఆటంకం

తెల్లిచెర్రి, జూన్ 11— కొజికోడ్-కననూర్ ట్రంకురోడ్డులోని మాహే భాగంలో మాహే అధికారులు నిన్న సాయంకాలం రెండు గంటలసేపు టోల్‌గేట్లను మూసివేశారు. అందువల్ల రాకపోకలకు తీవ్రమైన ఆటంకం కలిగింది.

పర్మిట్ బస్సులు, లారీలు ఆగిపోయినవి.

నూనెగింజల పరిశోధన కేంద్రం ఏర్పాట్ల తనిఖీ

వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ కాంతిరాజ్‌గారిచే

అనంతపురం, జూన్ 12— మేలురకం నూనెగింజలను తయారు చెయ్యడానికి ఇక్కడ ఆంధ్ర ప్రభుత్వం స్థాపించదలచిన పరిశోధన కేంద్రం ఏర్పాట్లను తుదిసారిగా పరిచూచే నిమిత్తం వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ కాంతిరాజ్‌గారు నిన్న వచ్చారు

ఈ ప్రణాళికకు భారతీయ నూనెగింజల కేంద్ర సంఘం ఆర్థిక సహాయం చేస్తుంది ఆంధ్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంటు ఉద్యోగులు అమలు జరుపుతారు.

రెండేళ్ళకు 88,992 రూపాయలు మంజూరు చెయ్యబడినవి, ప్రణాళిక నిర్వహణకు ప్రభుత్వం ఒక నూనెగింజల అసిస్టెంటు స్పెషలిస్టును, ముగ్గురు అసిస్టెంటులను, ముగ్గురు ఫీల్డుమెన్‌ను, ఇద్దరు గుమాస్తాలను నియమించింది ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులు ఏటా 12,500రూపాయలు యవుతవి.

ఫీల్డు లేబరేటరీ, పరికరాలు, పశువులకు, భవనానికి ఒకేసారిగా 48,000 రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది ప్రణాళిక నిర్వహణకు కాగల యావత్తు ఖర్చు భారతీయ నూనెగింజల కేంద్రసభయే భరిస్తుంది.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఏ. బి ఆది సీతారెడ్డి, నూనెగింజల నిపుణుడు శ్రీ సి జగన్నాథరావుగార్లతో కలిసి వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ కాంతిరాజుగారు పరిశోధన కేంద్రం స్థాపించబడనున్న స్థలాన్ని పరిశీలించారు ఆ ప్రాంతం ఇక్కడికి నాలుగు మైళ్ళ దూరంలో ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా వుంది. అక్కడ డైరెక్టర్ ప్రభృతులకు మాజీ రీజినల్ ఎక్స్ఛేంజి ఎంప్లాయిమెంటు ఆఫీసర్ శ్రీ ఆత్మయ్యగారు, శ్రీ బాలయ్యగారు స్వాగతమిచ్చారు.

పరిశోధన కేంద్రం స్థాపనకు 30 యకరాల సుక్షేత్రం సిద్ధం చెయ్యగలమని వారు చెప్పారు. వెంటనే అధికారులు మేలురకం విత్తనాలను చల్లించే కార్యక్రమం ప్రారంభించవచ్చునని కూడా వారన్నారు ప్రయివేటు ఏర్పాట్ల ధరల నిర్ణయం చేసుకొనవచ్చునని వారు చెప్పారు. ఈ పద్ధతి వ్యవసాయదారులకు లాభకరంగా వుంటుందని అన్నారు. పరిశోధక కేంద్రం జయప్రదంగా నిర్వహించడానికి సర్వవిధాల సహకరించగలమని రైతులు మాట యిచ్చారు.

శ్రీ కాంతిరాజ్‌గారు రైతుల వాగ్దానానికి వారిని అభినందించారు. పరిశోధన కేంద్రం స్థాపనకు ఉద్దేశించబడిన భూములు చాలా బాగున్నవన్నారు.

పరిశోధన కేంద్రస్థాపన కార్యకలాపాలను విలంబన చెయ్యక చురుకుగా సాగించవలసిందిగా ఆయన జిల్లా వ్యవసాయ శాఖాధికారిని, నూనెగింజల నిపుణుని ఆదేశించారు

అక్కడనుంచి శ్రీ కాంతిరాజ్ జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయాన్ని చూచారు అయిదు కేంద్రాలలో ఫిల్టర్ పాయింట్ బావులు నిర్మించడానికి ప్రయత్నాలు జరిగినవని, కాని యింతవరకు కెక్కడా ప్రయత్నాలు ఫలించలేదని శ్రీ ఆదిశేషారెడ్డిగారు వ్యవసాయశాఖ డైరెక్టర్‌కు చెప్పారు. ఇంతవరకు "పైరీ పర్షేజ్" పద్ధతిని ఆయిల్ ఇంజన్‌లను నష్టయి చెయ్యడానికి ప్రయత్నాలు జరిగినవని తెలియజేశారు. ఇంతవరకు ఇంజన్‌లు పంపకం చెయ్యబడిన వన్నారు. 17 ఎలెక్ట్రిక్ మోటార్లు 2 ట్రాక్టర్లు నష్టయి చెయ్యబడినవని చెప్పారు. వ్యవసాయ వనులు ప్రారంభించడానికి వర్షంపడ్డం అవసరమన్నారు.

కాశీ విశ్వవిద్యాలయం

మద్రాసు, జూన్ 13—కాశీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ పదవిని స్వీకరించడానికి డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్‌గారు ఆమోదించినారని, జులైలో ఇండియా ప్రభుత్వం గజెట్‌లో ఆయన నియామకాన్ని ప్రకటించగలదని తెలుస్తున్నది.

శ్రీ రామస్వామి అయ్యర్‌గారు ఇప్పుడు అన్నామలై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవిని నిర్వహిస్తున్నారు. కాశీ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ పదవిని స్వీకరించేవరకు ఇది నిర్వహిస్తూ వుంటారు.

జూన్ తొమ్మిదవ తేదీన 'వీసా' లేనిదే ఇండియా భూభాగాన్ని దాటి పోనివ్వమని మాహే అడ్మినిస్ట్రేటరును ఇండియన్ అధికారులు అడ్డగించినందుకు ప్రతీకారంగా ఈ చర్య తీసుకొన్నట్లు ఫ్రెంచి-ఇండియా పోలీసు అధికారులు తెలియజేశారు.

పుదుచ్చేరికి చిదంబరం వలంటీర్లు

చిదంబరం, జూన్ 11—పుదుచ్చేరిలో సత్యాగ్రహోద్యమంలో పాల్గొనడానికై శ్రీ టి. ఆర్. విశ్వనాథన్ నాయకత్వాన 23 మంది వలంటీర్లు నిన్న ఇక్కడినుంచి బయలుదేరి వెళ్ళారు.

తూర్పుగోదావరిజిల్లా ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యవర్గం విజ్ఞప్తి

రాజమండ్రి, జూన్ 9—9వ తేదీన తూర్పుగోదావరిజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీకార్యవర్గ సమావేశం శ్రీ జి. యస్. కృష్ణగారి అధ్యక్షతను ఇక్కడ జరిగింది.

సమావేశంలో ఫ్రెంచి ఇండియా ప్రజలు జరుపుతున్న పోరాటమునకు వారిని అభినందిస్తూ, ఫ్రెంచి ఇండియా ప్రజల ధనప్రాణమానాలను, స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడానికి భారత ప్రభుత్వంతక్షణమే పోలీసుచర్యతీసుకోవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిటీ ప్రాజెక్టు ఏరియా రైతుమహాసభ జరిపించడానికి తీర్మానించారు. మహాసభ కార్యక్రమాలను చూడడానికి శ్రీయుతులు ఏలేటి శేషగిరిరావు, తేతలి లక్ష్మీనారాయణరెడ్డి, మానం కూర్మనాథరావు గార్లతో కమిటీని నియమించారు.

హిందీ ప్రచారానికి కేంద్రప్రభుత్వం విరాళం

—మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచన

కలకత్తా, జూన్ 12—భారత ప్రభుత్వం రహదార్ల శాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నేడు కొత్త ఆటోమాటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి భవనంలో హిందీ తరగతికి ప్రారంభోత్సవం జరుపుతూ, దేశంలోని వివిధ ప్రాంతాలలో హిందీ ప్రచారానికి కేంద్రప్రభుత్వ బడ్జెటునుంచి సబ్సిడీలు కేటాయించడం విషయమై ఆర్థిక శాఖ ఆలోచిస్తున్న దన్నారు.

హిందీ తరగతులు భారతీయ హిందీ శిక్షా పరిషద్ యాజమాన్యాన జరుపబడుతాయి.

హిందీని బలవంతంగా రుద్దడం ప్రభుత్వ విధానం కాదని, యావద్భారతానికి ఒక జాతీయ భాష అవసరమని అందరూ గుర్తించారని, హిందీకి, దేశంలోని ఇతర భాషలకు సంస్కృతం ప్రాతిపదికగా వుండడంవల్ల హిందీని నేర్చుకొనడం సులభమౌతున్నదని మంత్రి అన్నారు బెంగాలీకి, హిందీకి నూటికి 97 పాళ్ళ పదాలు సమానమేనని, హిందీకి ఇతర భాషలతోను సామ్యం చాలవరకు ఇదే విధంగా వుంటుందని ఆయన అన్నారు.

దేశంలోని భాష లన్నిటికీ దేవనాగర లిపినే వాడేపక్షంలో హిందీబోధన మరింత సులువు కాగల దన్నారు.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సమితి

ఆంధ్రశాఖ తొలి సమావేశం

విజయవాడ, జూన్ 11—ఇండియా, రష్యా ప్రజల మధ్య సద్భావం పెంపొందడానికి వ్యక్తిగతంగా సంబంధబాంధవ్యాలు పెట్టుకొనడం అవసరమని, ప్రతినిధివర్గాల రాకపోకలవల్ల అట్టి సంబంధ బాంధవ్యాలు దృఢతరమవుతవని, ఇండియాలోని సోవియెట్ రాయబారి కార్యాలయం తాలూకు సాంస్కృతిక శాఖకు చెందిన మిస్టర్ యస్. షండెంకో నేడిక్కడ వక్కాణించారు.

ఇండో-సోవియెట్ సాంస్కృతిక సమితి తాలూకు ఆంధ్రశాఖ తొలి సమావేశానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ ఉభయదేశాల మధ్య సాన్నిహిత్యం సాధించడానికి ఈ ఆంధ్రశాఖ దోహదమివ్వగలదన్న ఆశాభావం ప్రకటించారు,

గత పదేళ్లలో సోవియెట్ రష్యా సాధించిన అభివృద్ధిని వ్యక్తీకరించే చిత్రాల ప్రదర్శనానికి గుంటూరు హిందూ కాలేజీ ఫిలాసఫీ ప్రొఫెసర్ శ్రీ హనుమయ్యగారు ప్రారంభోత్సవం చేశారు

కేరళలో పి. ఎస్. పి. ప్రభుత్వం

ప్రజాబలంతోనే పరిపాలన సాగిస్తున్నదని కృపలానీ ప్రకటన

ఇండోర్, జూన్ 8—ప్రజా-సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ నేడిక్కడ ప్రసంగిస్తూ, కేరళలో ప్రజా-సోషలిస్టుపార్టీ ప్రభుత్వానికి ప్రజల సమర్థనలేకపోతే, అది పైదొలగగలదని వక్కాణించారు.

భూస్వామ్య సంస్కరణలు, విద్య మున్నగు విషయాలలో తమ ప్రతిపాదనలను అమలుపరచకపోతే ప్రభుత్వాన్ని తాము బలపరచజాలమని కాంగ్రెస్‌వారు నిర్ణయించుకొన్నారన్న వార్తనుగురించి ప్రస్తావిస్తూ ఆయన యిలా అన్నారు:

"కేరళలో ప్రజా-సోషలిస్టు పార్టీ ప్రభుత్వం కాంగ్రెస్ సమర్థనపైకాక, ప్రజాబలంపైనే ఆధారపడుతున్నది." ప్రజాబలం లేకపోతే మాత్రం ప్రభుత్వం రాజీనామా యిచ్చి పైదొలగుతుంది.

"వార్తా పత్రికలలోని వార్తను పురస్కరించుకొని, నే నింతకంటె యిప్పుడేమీ చెప్పలేను. కొన్నాళ్లపాటు కమ్యూనిస్టు పార్టీకూడా యిదే పద్ధతిని అవలంబించింది.

"అతి ముఖ్యమైన విషయాలలో శీఘ్రమే సంస్కరణలను అమలు జరపాలని ఆ చిన్న రాష్ట్రంలో ప్రజా-సోషలిస్టు ప్రభుత్వాన్ని కాంగ్రెస్‌వారు ఏల వొత్తిడి చెయ్యాలో నాకు అర్థం కావడంలేదు తాము అధికారంలో వున్న యితర రాష్ట్రాలలో కాంగ్రెస్ తమ సంస్కరణలను శీఘ్రమే అమలుపరచి తక్కినవారికి ఏల మార్గదర్శకం కారాదు?"

శ్రీ అశోకమెహతా విమర్శ

ఇండోర్, జూన్ 8—ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ నిన్న రాత్రి యిక్కడి జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, కేరళలో ప్రజా-సోషలిస్టుపార్టీ ప్రభుత్వం వెంటనే భూస్వామ్య సంస్కరణలు అమలు జరపాలని, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ చేసిన ప్రకటనగురించి ప్రస్తావించి యిలా అన్నారు:—

"ఆ రాష్ట్రంలో ప్రజా సోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చి రెండు నెలలు మాత్రమే అయింది. రాష్ట్రాన్ని యెదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి అప్పుడే అది పెక్కు చర్యలు తీసికొన్నది. ఇక ముందు కూడా అలాగే తీసికొంటుంది గడచిన ఏడు సంవత్సరాల పాలనలోను భూస్వామ్య సంస్కరణల విషయమై కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో ఏమిచేసింది? ఇక కుటీర పరిశ్రమలకు సంబంధించినంతవరకు పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడ్డ 20 కోట్ల రూపాయలలోను. కాంగ్రెస్ ప్రభుత్వాలు గత మూడు సంవత్సరాలలో మూడుకోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు పెట్టినాయి. ఇది నిర్లక్ష్యంకన్న మరొకటి కాదు."

పి. ఎస్. పి.-నిమ్నజాతి సమాఖ్య పొత్తు

స్వస్తిచెప్పడం విషయమై త్వరలో నిర్ణయం

బొంబాయి, జూన్ 2—నిమ్నజాతి సమాఖ్య ఇకమీదకూడా ప్రజా-సోషలిస్టు పార్టీతో పొత్తును దేశం మొత్తంమీద కొనసాగించవలసిందేనా అనే విషయమై త్వరలో జరిగే నిమ్నజాతి సమాఖ్య మహాసభలో నిర్ణయించబడుతుంది.

బొంబాయి కార్పొరేషన్‌లోని ఫెడరేషన్ సభ్యులు ఐదుగురు ప్రజా-సోషలిస్టుపార్టీతో తెగతెంపులు చేసుకున్నట్టు ప్రకటించారు ఇటీవల జరిగిన ఉమర్‌ఖాదీ బై-ఎలక్షన్‌లో ఫెడరేషన్ తన సభ్యులు వోటు చేయవద్దని ఆదేశించింది. పి ఎస్ పి. సభ్యుడు వోడిపోవడానికి ఇదొక కారణమట.

బొంబాయి కార్పొరేషన్‌లో 124 మంది సభ్యులున్నారు. దానిలో కాంగ్రెస్ వారి సంఖ్య 64 కొత్త పరిస్థితి కాంగ్రెస్‌కు తోడ్పడుతుందని భావించబడుతుంది.

1951 జనరల్ ఎన్నికలలో నిమ్నజాతి సమాఖ్యకు, ప్రజా-సోషలిస్టు పార్టీకి పొత్తు ఏర్పడడం పాఠకులకు విదితమే.

జాతీయ ప్రణాళిక ఋణం: రైల్వే పనివారికి మంత్రి వినతి

న్యూఢిల్లీ, జూన్ 11— పంచవర్ష ప్రణాళిక అమలు నిమిత్తం జాతీయ ప్రణాళిక ఋణానికి విరాళా లివ్వవలసిందని ఇండియా రైల్వే మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడు తిరిగి రైల్వే పనివారికి విజ్ఞప్తి చేశారు.

రైల్వే మంత్రి, ఆయన కుమార్తె లిరువురు నేడు సెంట్రల్ సెక్రటేరియట్ నార్త్ బ్లాక్ పోస్టు ఆఫీసువద్ద జాతీయ ప్రణాళిక సర్టిఫికెట్లు కొన్నారు రైల్వే బోర్డు సభ్యులు, రైల్వే, రవాణాశాఖలలోని యితర ఉద్యోగులు కూడా నేడు ఈ సర్టిఫికెట్లను కొన్నారు.

జర్నలిస్టుల హక్కుల రక్షణ

పోరాటానికి సిద్ధము కావాలని హెచ్చరిక

క్విలన్, జూన్ 13—తిరువాన్కూర్-కొచ్చిన్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల వార్షిక సమావేశానికి అధ్యక్షతవహించిన "ట్రిబ్యూన్", "టైమ్స్ ఆఫ్ ఇండియా"పత్రికల మాజీ సంపాదకుడు రాజా జంగ్ బహదుర్ సింగ్ (యం. యల్. ఎ.) తన అధ్యక్షోపన్యాసంలో ప్రెస్ కమిషన్ విచారణపై ఆశలు పెట్టుకున్నప్పటికీ, నిస్పృహ చెందడానికి, ఆమీదట పోరాటాన్ని మరింత తీవ్రంగా సాగించడానికి సిద్ధపడి వుండాలని కూడా హెచ్చరించారు.

జర్నలిస్టులకు ఏనాటికైనా పూర్తిగా సహాయపడగల ట్రేడ్ యూనియ నిజమును స్వీకరించవలసిందిగా వినతి చేస్తూ కార్మికులకు దాస్యవిమోచన కలిగేవరకు జర్నలిస్టులు వేచివుండక తప్పదని అందుచేత పోరాటానికి సిద్ధంగా వుండాలని హెచ్చరించారు.

మేధకు సంబంధించినవని అయినా, కాయకష్టమైనా వస్తుతహా వాటి స్వరూపం ఒకటేనని రెంటికి భేదంలేదని వివరిస్తూ దక్షిణ భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ వైఖరిని తీవ్రంగా నిరసించారు. అఖిల భారత సంస్థకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నందుకు విశదంగా ఖండించారు.

అజ్మీర్‌లో ఎ. ఐ. సి. సి. సమావేశ సన్నాహాలు

చురుకుగా సాగుతున్నవట

అజ్మీర్, జూన్ 11—జులై నెలాఖరున యిక్కడ జరగనున్న ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశానికి సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి; 50,000 రూపాయల వరకు విరాళా లివ్వబడినాయి. మేయో కాలేజీ ఆవరణలో ప్రస్తుతం నిర్మించబడుతున్న పెద్ద పందిరిలో 10,000 మంది వరకు పట్టవచ్చు.

పందిరికి అలంకారాలు సమకూర్చే కార్యక్రమం రాజస్థాన్‌లోని ప్రముఖ శిల్పులకు అప్పగించబడింది, సభాస్థలికి వెళ్ళడానికి యేర్పాటు చెయ్యబడ్డ వివిధ ద్వారాల వద్ద రాజస్థాన్‌లోని ప్రముఖుల పేర్లు, భారతీయ ప్రముఖుల పేర్లు పెట్టబడుతాయి.

సమావేశం జరిగే చోటనే రాష్ట్రప్రభుత్వ వైద్యశాఖవారు అన్ని హంగులతోను ఒక వైద్యశాఖను ఏర్పాటు చేస్తారు రాష్ట్రంలో ప్రముఖులైన డాక్టర్లు ఇక్కడ వైద్య సహాయం చేస్తారు. వివిధ రాష్ట్రాలలోని అభివృద్ధి ప్రణాళికల ననుసరించి, కుటీర పరిశ్రమలలో జరుగుతున్న ఉత్పత్తిని గుర్తింపజేసే చిత్రాల ప్రదర్శన మొకటి ఏర్పాటు చెయ్యబడుతున్నది.



అమ్మా! మీయొక్క పిల్లవానికి డ్యూమెక్స్ బేబీ ఫుడ్ ఇష్టముగా నుండును

తల్లిపాలకు సమానమైనటువంటి డ్యూమెక్స్ బేబీ ఫుడ్, హిందూ దేశపు పరిస్థితులకు ప్రత్యేకముగా తగినట్లు తయారుచేయబడి, ఇప్పుడు హిందూ దేశములో అమ్మకమునకు ఉంచబడినది. మీ పిల్లవానికి అది ఇష్టముగా నుండును. అది అతిసునాయాసముగా జీర్ణమగును, అది పిల్లలను ఎల్ల వేళలయందు సుఖముగను, హాయిగాను ఉంచును.

డ్యూమెక్స్ బేబీ ఫుడ్ నీటిలో సరాసరి కలసి పోవును. త్వరగా రుచికరమగు ఆహారముగా తయారగును. ఇది చాలా సులభమైనది.

డ్యూమెక్స్ బేబీ ఫుడ్, ప్రత్యేకముగా శయవ్యాధి లేనటువంటి ఆవులయొక్క విటమినులతో కూడిన శ్రేష్ఠమైన పాల నుండి తయారుచేయబడినది.

మీ పిల్లలకు ఈ శిశు ఆహారము శ్రేయస్కరమైనది. ఇది అదనపు ఖర్చులేకుండా దొరకును.

అందువలన డ్యూమెక్స్ నేడే కొనండి. ఇది ప్రతి చోటను సులభముగా దొరకును.

డ్యూమెక్స్ బేబి ఫుడ్

డ్యూమెక్స్ - ఫీడ్ సీసాను మీరు సంపాదించుట ఎట్లనగా మీరు మూడు డ్యూమెక్స్ బేబీ ఫుడ్ డబ్బాలనుంచి కూపన్లను ప్రోగుచేయండి. వాటిని డ్యూమెక్స్ లిమిటెడ్, బేబీ ఫుడ్ డిపార్టుమెంటు, పి. ఓ. బాక్సు 639, బొంబాయి — 1. కి పంపండి. మీరు వెంటనే ఒక డ్యూమెక్స్ ఫీడ్ సీసాను అందుకుంటారు — అది భద్రమైనది: అది ఆరోగ్యకరమైనది.



వారికి డ్యూమెక్స్‌ను ఇవ్వండి - వాళ్లు ఎట్లాగున పెరుగుతారో చూడండి.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press. Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 140
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
15-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800897
ASAFIYAH STATE LIBRARY HYDERABAD

పోలీసు ట్రెయినింగ్ కాలేజీ
—అనంతపురంలో స్థాపనకు సంకల్పం

కర్నూలు, జూన్ 14—అనంతపురంలో త్వరలోనే ఒక పోలీసు ట్రెయినింగ్ కాలేజీని నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రస్తుతం మద్రాసు రెడ్ హిల్స్‌లో వుంచబడ్డ ఆంధ్ర స్పెషల్ సాయుధ పోలీసు దళాన్ని హిందుపురానికి తరలించాలని కూడా సంకల్పించబడింది. సైన్యం తాలూకు కొన్ని భవనాలు అక్కడ ఖాళీగా వున్నవట.

ఫ్రెంచి పరిపాలననుంచి యానాంకు విమోచనం- భారత పతాక ప్రతిష్ఠ

లీనీకరణోద్యమ నాయకులచే తాత్కాలిక ప్రభుత్వ సంస్థాపన

ఇండియా యూనియన్‌లో తక్షణ లీనీకరణను కోరుతూ ఢిల్లీకి వినతి

కాకినాడ, జూన్ 13—

యానాం నేటి ఉదయం ఫ్రెంచి అధికారం నుంచి విమోచనం పొందింది. స్థానిక ప్రజలు ఇక్కడ ఫ్రెంచి పరిపాలనకు స్వస్తి చెప్పి, భారత పతాకాన్ని ప్రతిష్ఠాపన చేశారు.

తెలుగుకోస్తాలోని ఈ ఫ్రెంచి స్థావరం ప్రభుత్వ కార్యాలయాలు ప్రజల స్వాధీనం కాగానే, దైనందిన పరిపాలనా కార్యక్రమాన్ని నిర్వహించే నిమిత్తం ప్రజా ప్రతినిధులతో ఒక పరిపాలకసంఘం ఏర్పాటు చెయ్యబడింది.

ఫ్రెంచి ప్రభుత్వంచే లోగడ సస్పెండు చేయబడ్డ మేయర్ శ్రీ సత్యానందంగారు యానాం ప్రజల కోరికపై డిప్యూటీ మేయర్‌తోను, ఫ్రెంచి ఇండియా అసెంబ్లీ సభ్యులతోను, మరి 200 మంది ఫ్రెంచి ఇండియా శరణార్థులతో నేటి ఉదయం యానాం మీదకు వెళ్ళి, ప్రభుత్వ కార్యాలయాలను, పరిశాంతంగా స్వాధీనం చేసుకొన్నారు

ప్రభుత్వ కార్యాలయాలమీద జాతీయ పతాక ఎగురవెయ్యబడింది ఫ్రెంచి దాస్యంనుంచి విమోచన ప్రకటించబడింది.

పరిపాలననుంచి విమోచన స్వతంత్ర యానాంను ఇండియా యూనియన్‌లో ... ని ఇండియా ప్రభుత్వాన్ని ...తూ ఒక తీర్మానం చెయ్యబడింది.

ఫ్రెంచి ఇండియా లీనీకరణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ దడాల రమణయ్య గారు అడ్మినిస్ట్రేటర్ హోదాను స్వీకరించారు

శ్రీ సత్యానందంగారు అధ్యక్షులుగాను, శ్రీ కనకాల తాతయ్యగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీయుతులు పరశురాం, వై. సత్యనారాయణ మూర్తి, కోన నరసయ్య, దావులూరి రాజారావు గార్లు సభ్యులుగాను పరిపాలక సంఘం ఏర్పాటు చేయబడింది.

శ్రీ సత్యానందంగారు న్యాయశాఖా మంత్రిగాను, శ్రీ తాతయ్యగారు ఆర్థికశాఖా మంత్రిగాను, శ్రీ పరశురాంగారు పర్సనల్, విద్యాశాఖల మంత్రిగాను, శ్రీ సత్యనారాయణ మూర్తిగారు రెవిన్యూ, ఆరోగ్యశాఖల మంత్రిగాను ప్రమాణం స్వీకరించారు.

విమోచన జరిగిన విధం

గతరాత్రి యానాంలో శాంతి భద్రతలు పూర్తిగా తల్లక్రిందులైపోయాయి ఫ్రెంచి అధికారులచే నియమించబడ్డ గూండాలు, ఫ్రెంచి పోలీసుల సహాయంతో విచ్చలవిడిగా దుండగాలకు పూనుకొన్నారు.

యానాంలో తమ యిళ్లు వాకిళ్లు విడిచిపెట్టి, ఇండియా యూనియన్‌లో తలదాచుకొంటున్న లీనీకరణ వాదుల యిండ్లపై—ముఖ్యంగా మేయరుకు, ఆయన బంధుకోటికి చెందిన ఇండ్లపై గూండాలు దాడిచేసి గృహస్థులను హింసించడం ప్రారంభించారు ఈ విధంగా యానాం పట్టణాన్ని కల్లోలపరుస్తూ, అంతటితో ఆగక, గూండాలు, ఫ్రెంచి పోలీసులు కనిని ఇండియా భూభాగంలో గల సీలపల్లిలోని శరణార్థుల మకాంపై తుపాకులు కాల్చారు సుమారు 20 రౌండ్లు అయినా కాల్చబడి వుంటాయి ఈ కాల్పుల ఫలితంగా గంగరాజు, వరప్రసాద్ అనే ఇద్దరు ఫ్రెంచి ఇండియా శరణార్థులు, ఆ మకాం సమీపంలో గస్తీపనిలో వున్న దేవిడ్, సుబ్బయ్య అనే ఇద్దరు ప్రత్యేక సాయుధ పోలీసు జవానులు గాయపడ్డారు. ఆత్మరక్షణకోసం ఇండియా పోలీసులు తిరిగి కాల్పులు జరపవలసివచ్చింది

రాత్రి అంతా ఈ గూండాల దౌర్జన్య చర్యలకు విసిగిపోయిన యానాం పౌరులు అనేక మంది నేటి ఉదయం శరణార్థుల మకాం దగ్గరికు వచ్చి, పోలీసు అధికారుల మద్దత్తుతో తమను పీడిస్తున్న గూండాలను ఎదుర్కోవడంలో తమకు సహాయపడవలసిందిగా ఈ శరణార్థుల నాయకులను కోరారు.

ప్రజల కోరికను మన్నించి యానాం శరణార్థుల నాయకులు, శ్రీయుతులు సత్యానందం, కనకాల తాతయ్య, కామిసెట్టి వేణుగోపాలరావు, ఎం. ఏ. పరశురాం ప్రభృతులు సుమారు 200 మంది శరణార్థులతో యానాంలో ప్రవేశించి, పరిపాలనను స్వాధీనం చేసుకున్నారు

తమ నాయకులు తిరిగి యానాంలో ప్రవేశించగానే వారికి ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతాన్ని ఇచ్చారు. పట్నంలోగల ఫ్రెంచి జెండాలన్నీ తీసివెయ్యబడ్డాయి యానాం అంతటికీ వయోవృద్ధుడైన శ్రీ కామిసెట్టి వేణుగోపాలరావుగారు ఇండియా జాతీయపతాకను ఎగురవేశారు.

నేటి ఉదయం ఒక బ్రహ్మాండమైన ప్రజా సమావేశం జరిగింది ఆ సమావేశంలో ఇండియా జాతీయపతాక ఎగురవేయ బడింది ఫ్రెంచి అధికారంనుంచి యానాం విమోచన పొందినట్లుగా ప్రకటించబడింది రెఫరెండం అక్కర లేకుండా యానాంను లీనం చేసుకోవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చెయ్యబడింది ఈ విషయం పారిస్‌లోని ఫ్రెంచి ప్రభుత్వానికి, పుదుచ్చేరిలోని ఫ్రెంచి ఇండియా ప్రభుత్వానికి, ఇండియా ప్రభుత్వానికి, ఆంధ్ర ప్రభుత్వానికి తంతిద్వారా తెలియజేయబడింది

యానాం అడ్మినిస్ట్రేటర్ హోదాను స్వీకరించిన శ్రీ దడాల రమణయ్యగారు ప్రజలు శాంతంగాను, సమైక్యంగాను వుండాలని ఉద్బోధించారు.

ఇండియాయూనియన్ పౌరులైన శ్రీ పైడా వెంకటనారాయణ (పార్లమెంటు సభ్యులు, యానాం లీనీకరణ కార్యాచరణ సంఘం అధ్యక్షులు), శ్రీ కె. సుబ్బారావు, శ్రీ పి. వి. భయంకరాచారి, శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు, శ్రీ ఎమ్ పళ్ళంరాజు, శ్రీ ఎస్ కామరాజు గార్లు ఈ మహత్కార్యాన్ని సాధించి, తమకే గాక, తమ ఆంధ్రజాతికి, ఆంధ్రరాష్ట్రానికి గౌరవ ప్రతిష్ఠలను సంపాదించిన యానాం ప్రజలకు జోహారులర్పించారు కొత్త పరిపాలనను బలపరచవలసిందిగాను, తక్కిన ఫ్రెంచి స్థావరాలను మూటిని విమోచన గావించడానికి మార్గదర్శకులు కావలసిందిగాను ప్రజలను వారు ఉద్బోధించారు.

మరికొన్ని వివరాలు

కర్నూలు, జూన్ 14—ఫ్రెంచి అధికారం నుంచి యానాంను విమోచనచేసిన యానాం ప్రజలు నిన్న ఉదయం సమావేశంలో ఆమోదించిన లీనీకరణ తీర్మానం ఆంధ్ర ప్రభుత్వానికి అందినట్లు తెలుస్తున్నది ఈ తీర్మానం ప్రతులు ఇండియా ప్రభుత్వానికి, ఫ్రెంచి ప్రభుత్వానికి కూడ పంపించబడ్డాయట.

ఆంధ్రప్రభుత్వానికి అందిన వివరాలనుబట్టి మొన్న శనివారం (12 వ తేదీ) రాత్రి యానాంలోని గూండాలు బాగా త్రాగి దౌర్జన్య చర్యలకు, దోపిడీలకు పాల్పడ్డారని, సరిహద్దుకు ఇవతల ఇండియా భూభాగంలో గల శరణార్థుల మకాంమీద కాల్పులు చేశారని, దానిపై ఆ మకాంలోని వలంటీర్లు కొందరు ప్రతి కాల్పులు చేశారని తెలుస్తున్నది. ఆ కాల్పుల ఫలితాలు తెలియరాలేదు

గూండాలు ఆ విధంగా తమపై దాడిచేసినందుకు ఆగ్రహావేశంతో కాబోలు యానాం శరణార్థులు, కొందరు వలంటీర్లతో నిన్న ఉదయం యానాంలో ప్రవేశించినట్లు కనిపిస్తున్నది. యానాంలో ప్రవేశించగానే ఈ శరణార్థుల దండు మీదికి కాల్పులు చేయబడ్డాయట. కాని వాటిని సునాయాసంగానే తప్పించుకొని, ప్రభుత్వ కార్యాలయాలను వారు స్వాధీనం చేసుకొన్నారట. ఆ కార్యాలయాలపై భారత జాతీయపతాక ఎగురవేయబడింది ఆ తర్వాత ప్రజలు విమోచన పొందిన యానాం పరిపాలన కోసం తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పినట్టు కూడ ఈ వార్తలవల్ల తెలియవస్తున్నది

యానాం పరిస్థితిని ఎప్పటికప్పుడు పుదుచ్చేరిలోని ఇండియా కాన్సల్-జనరల్ ఢిల్లీకి తెలియపరుస్తూ వున్నాడట.

యానాం గోదావరి ఒడ్డున, గౌతమీ సాగర సంగమం చేరువలో వుంది. దీని వైశాల్యం 5 చదరపు మైళ్లు, జనాభా సుమారు 6,000.

శ్రీ సంజీవరెడ్డిగారి వ్యాఖ్య

ఆంధ్రరాష్ట్రంలోని ఫ్రెంచి స్థావరమైన

పరిస్థితి ప్రశాంతమని ఆంధ్ర ప్రభుత్వానికి వర్తమానం

కర్నూలు, జూన్ 13—తూర్పుగోదావరి జిల్లాలోని ఫ్రెంచి స్థావరమైన యానాంను నేడు యానాం శరణార్థులు, వలంటీర్లు స్వాధీనం చేసుకొన్నారని, అక్కడ తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించారని ఆంధ్రప్రభుత్వానికి చేరిన వార్తనుబట్టి తెలుస్తున్నది.

శరణార్థులు, వలంటీర్లు పరిస్థితిని పూర్తిగా తమ అదుపులోకి తెచ్చుకొన్నారని, యానాం పరిపాలనను సంపూర్ణంగా హస్తగతం చేసుకొన్నారని ఈ వార్త తెలియజేస్తున్నది.

ఈ సంఘటన పూర్తి వివరాలకోసం, తదుపరి పరిస్థితిని గురించిన వార్తకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

యానాంలో కొంతకాలంగా పరిస్థితి అధ్వాన్నం అవుతుంటూ వస్తున్నదని, చివరికి యానాం శరణార్థులు, వలంటీర్లు దానిని విమోచన చేసుకోవడం జరిగిందని నేడు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు

ఈ విమోచన కార్యక్రమంలో యానాం నాయకులు, ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రతినిధులు, ప్రజలు పాల్గొనడాన్ని బట్టి చూస్తే, ఇండియాలో యానాం లీనం కావాలని ప్రజలు గాఢంగా వాంఛిస్తున్నట్లు స్పష్టమవుతున్నదని శ్రీ సంజీవరెడ్డిగారన్నారు యానాం అంతరంగిక వ్యవహారాలు అక్కడి ప్రజలకు సంబంధించినట్టివేనని అంటూ, పరిస్థితిని ఆంధ్రప్రభుత్వం కనిపెట్టి చూస్తున్నదని, ఈ స్థావరం సరిహద్దులలోని ఇండియా యూనియన్ భూభాగం రక్షణకు తగు కట్టుబాటు చేసిందని ఆయన పేర్కొన్నారు

ఫ్రెంచివారి కాలయాపన విధానాల ఖండన

మద్రాసు, జూన్ 13—ఫ్రెంచి ఇండియా సమస్యా పరిష్కారానికి శ్రీ పకీర్‌స్వామి పిళ్లై ద్వారా ఫ్రెంచి ప్రభుత్వం చేసిన రాజీ ప్రతిపాదన మొదటినుంచీ ఫ్రెంచివారు అవలంబిస్తూ వస్తున్న కాలయాపన విధానంలో ఒక భాగం మాత్రమేనని నేడు ఫ్రెంచి ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ గూబేర్ విమర్శించారు.

కాగా రెఫరెండం ప్రమేయం లేకుండా ప్రజాభిప్రాయాన్ని కనుక్కోడానికి కొత్త ప్రతిపాదనలను, లేక పద్ధతులను సూచించవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వం కోరిందంటే దానికి తాను ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వజాలనన్నారు ఫ్రెంచివారి యెత్తుగడలు తనకు పూర్తిగా తెలుసునన్నారు

ఫ్రెంచివారి యీ యెత్తుగడలను బలంగా ఎదుర్కోకపోతే లీనీకరణ ముఖంగా మనం పురోగమించజాలమని శ్రీ గూబేర్ ప్రకటించారు తమ లీనీకరణోద్యమాన్ని నూటికి 75 మంది ప్రజలు బలపరుస్తున్నారని, ఫ్రెంచి ప్రభుత్వం, ఇండియా ప్రభుత్వం ఏమనుకొన్నా సరే, తమ పోరాటాన్ని కొనసాగించడానికే తాను నిర్ణయించుకొన్నానని శ్రీ గూబేర్ అన్నారు.

ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టులు ఈ ఉద్యమాన్ని హృదయపూర్వకంగా బలపరచడం లేదని, తమ పార్టీని బలపరచుకోడానికి దీని నొక సాధనంగా మాత్రమే ఉపయోగించుకో జూస్తున్నారని ఆయన విమర్శించారు.

పారిస్‌నుంచి నేడు తిరిగివచ్చిన శ్రీ పకీర్ స్వామి పిళ్లైతోకలిసి శ్రీ గూబేర్ నేడిక్కడ విమానాశ్రయందగ్గర ఇండియా కాన్సల్-జనరల్ శ్రీ కేవల్ సింగ్‌తో సంప్రతించారు.

తరువాత శ్రీ పకీర్‌స్వామిపిళ్లై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఫ్రెంచిఇండియా స్థావరాలలోని ప్రజోద్యమాల పట్ల ఫ్రెంచి ప్రభుత్వం ఆందోళన వ్యక్తపరుస్తున్నదని తెలియజేశారు. ఈ ఉద్యమాలు తీవ్రతరమైతే ఇండియాతో స్నేహ సంబంధాలకు భంగం వాటిల్లగలదేమోనని ఫ్రెంచి ప్రభుత్వం భయపడుతున్నదన్నారు.

ఫ్రెంచి ప్రభుత్వం పూర్తిగా తన రాజ్యాంగానికి కట్టుబడి వున్నదని సెలవిస్తూ, రిఫరెండం అక్కరలేకుండా అధికారాన్ని బదిలీ చేసే ప్రతిపాదనను, లేక పద్ధతిని సూచించవలసిందిగా ఫ్రెంచి ఇండియా అసెంబ్లీ అధ్యక్షులైన శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారిని (ఫ్రాన్సు) అడిగిందని, అట్టి సూచన త్వరలోనే పారిసుకు పంపబడగలదని, దానిని పరిశీలించిన మీదట ఫ్రెంచి ప్రభుత్వం సంప్రతింపుల కోసం ఒక రాయబారవర్గాన్ని ఢిల్లీకి పంపగలదని శ్రీ పకీర్‌స్వామిపిళ్లై వివరించారు.

ఈనాం రైతుల రక్షణకు ఆర్డినెన్స్ సంభవమట

చిన్న ఈనాందార్లపట్ల ప్రభుత్వవైఖరిని వివరిస్తూ రెవిన్యూ మంత్రి ప్రకటన

కర్నూలు, జూన్ 14—

ఈనాం రైతులను, కౌలుదార్లను ఈనాందార్లు లేవగొట్టకుండా తగు రక్షణ చేకూర్చగల ఒక ఆర్డినెన్స్‌ను ఆంధ్ర ప్రభుత్వం జారీ చేయడానికి అవకాశం లేకపోలేదు.

ఆర్డినెన్స్ జారీ చేయడమా లేదా అన్నది వుండే వాస్తవ పరిస్థితినిబట్టి వుంటుందని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు.

వర్షాకాల సమావేశంలోనే అసెంబ్లీలో ఈనాం రైతుల, కౌలుదార్ల రక్షణ బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించదలచింది కాని, దానిని ప్రతిపాదించడానికి ప్రెసిడెంట్ అనుమతి రానందున అప్పుడది సాధ్యపడలేదు.

అప్పుడు అసెంబ్లీలో న్యాయశాఖామంత్రి శ్రీ విశ్వనాథంగారు మాట్లాడుతూ, ప్రెసిడెంట్ ఆమోదం రావడానికి ఆలస్యం జరుగగల పక్షంలో ఈనాం రైతుల రక్షణకు మరొక మార్గాన్ని ప్రభుత్వం ఆలోచించగలదని హామీనిచ్చారు.

ఇప్పటి పరిస్థితులలో మరొక మార్గం ఆర్డినెన్సును జారీ చేయడమేనని, భూస్వాములు లేవగొట్టకుండా వారికి వెంటనే రక్షణ చేకూర్చడం అత్యవసరమని అందరికి తెలిసిందే.

రెవిన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు నేడు "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ, తంజావూరు పన్నయాల్ రైతుల రక్షణ చట్టం వంటి దానిని ఆంధ్రలో అమలుజరిపితే లాభం లేదని, ఆంధ్రలో రైత్వారీ ప్రాంతాలలోగాక జమీందారీ, ఈనాందారీ ప్రాంతాలలోని రైతులే ఆందోళన చేస్తూ వుండడం గమనించడం అవసరమని అన్నారు.

ఈనాం ఎస్టేట్లలోని రైతులకు ఒక రకమైన ఆక్రమణ హక్కు కలదని, దానిని భగ్నపరచడానికే యత్నాలు జరుగుతున్నందున రైతులకు రక్షణ చేకూర్చడం అవసరమని, అందుచేత ఈనాం రైతుల, కౌలుదార్ల రక్షణకు అనుగుణమైన చట్టాన్ని తయారు చేయవలసి వున్నదని అన్నారు

దురదృష్టవశాత్తు అనేక ఈనాం ఎస్టేట్లు 1908 నాటి చట్టంకింద ఈనాం ఎస్టేట్లుగా పరిగణించబడ్డంలేదని, అందుచేత ఎస్టేట్ల రద్దుచట్టంగాని, లేదా జమీందారీలలో శిస్తు తగ్గింపు చట్టంగాని అలాంటి ఈనామ్ ఎస్టేట్లకు వర్తించకుండా పోతున్నవని, ఇవి "హోల్ ఈనామ్ ఎస్టేట్"గా పరిగణించబడ్డంలేదని, ఇవే చిక్కులుగా వున్నవని అన్నారు

ఈ ఎస్టేట్లను కూడా రద్దుచేసే లోపున అక్కడి రైతులకు రక్షణకు అనుగుణమైన బిల్లును తయారుచేసే ఆలోచన కలదన్నారు

రైతులు, కౌలుదార్లవలెనే రక్షణ అవసరమైన ఈనాందార్లుకూడా కొందరు కలరని, అలాంటి వారికి రక్షణ చేకూరేవిధంగాని బిల్లును తయారుచేయడం అసెంబ్లీలోని ప్రతిపక్షాలకు సమ్మతమేనని కూడా అన్నారు.

కాగా, ఈనాంరైతులకు, కౌలుదార్లకు రక్షణనిస్తూనే మామూలు కౌలు ఈనాందార్లకు రైతులు చెల్లించాలని కూడా బిల్లులో వివరించబడవచ్చు.

ఆరుగురు జడ్జీలతో హైకోర్టు ప్రారంభం

ముఖ్యమంత్రి ప్రకటన

కర్నూలు, జూన్ 14—ఆంధ్ర హైకోర్టు ముందు ఆరుగురు జడ్జీలతో ప్రారంభమౌతుందని, వారిలో ముగ్గురు జడ్జీలు యిదివరకే ఎన్నుకోబడ్డారని, తక్కిన ముగ్గురు ఎవరో హైకోర్టు నెలకొనేవరకు తెలియబోదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ఎన్నుకోబడ్డ ముగ్గురు జడ్జీలెవరని ప్రశ్నించగా, "మీ కిదివరకే తెలుసు" అని ఆయన జవాబు చెప్పారు.

రాజకీయ బాధితులకు కేటాయించిన భూములు

పట్టాల మంజూరుకు ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 13—రాజకీయ బాధితులకు యిదివరకే కేటాయించబడ్డ భూములకు పట్టాలను మంజూరుచెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడిక్కడ తెలియవచ్చింది 1952 ఏప్రిల్‌లో అవిభక్త చెన్నరాష్ట్ర ప్రభుత్వం రాజకీయ బాధితులకు భూముల కేటాయింపును నిలిపివేసినందువల్ల అప్పటినుంచీ పెండింగులో వుండిపోయిన రాజకీయ బాధితుల దరఖాస్తులను పునఃపరిశీలించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. అయితే భూముల నిమిత్తం రాజకీయ బాధితులుకొత్తగా పెట్టిన దరఖాస్తులనుమాత్రం ప్రభుత్వం స్వీకరించదు.

ఎవరి ఆక్రమణకిందను లేని భూములకు పట్టాలను మంజూరుచెయ్యాలని కూడా ప్రభుత్వం సంకల్పిస్తున్నది. 1952 ఏప్రిల్ నుంచీ పెండింగులో వుండిపోయిన దరఖాస్తుల తాలూకు రాజకీయ బాధితులకు, వారు కోరిన భూములకు పట్టాలు యివ్వబడుతాయి. కాని, దరఖాస్తు పెట్టిననాటికి అవి ఎవరి ఆక్రమణ కిందను వుండకపోతే మాత్రమే ఈ పట్టాలు యివ్వబడుతాయి.



రైల్వేలలో అవినీతి విచారణ సంఘం సభ్యులు పెరంబూర్‌లోని రైల్వే పెట్టెల కర్మాగారాన్ని ఆదివారంనాడు సందర్శించారు

తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు

పునర్నిర్మాణం జరగాలని ఆంధ్ర ప్రభుత్వం సూచించినట్టు ప్రకాశంగారి ప్రకటన

కర్నూలు, జూన్ 14—తుంగభద్రా బోర్డు పునర్నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రతిపాదనలను సమర్పించిందని నేడు ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ఈ ప్రాజెక్టు దైనందిన కార్యక్రమంలో కొన్ని కష్టాలను ఎదుర్కోవలసి వస్తున్నదని ఒక ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు. ఈ కష్టాలు మొదటినుంచి వున్నాయని, అందువల్లనే అజమాయిషీ యేర్పాట్లలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులను సూచించిందని ఆయన వివరించారు.

ఋణగ్రస్తులైన రైతుల రక్షణ

ఋణబాధితులైన రైతులకు సహాయంచేసే కార్యక్రమంపట్టంతయారుకాగానే ప్రారంభించబడగలదని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు అన్నారు.

కిందటి బడ్జెటు ప్రసంగంలో ఆర్థిక మంత్రి సూచించినట్టు భూస్వామ్య సంస్కరణల పరిశీలన కమిటీ నియామకం విషయమై ప్రస్తావించి అందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సంగతి కూడా గత శనివారం నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో చర్చకు రావలసివున్నదిగాని అది కూడా చర్చకు రాలేదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో బోర్డు హైస్కూళ్లు

రాష్ట్రంలోని జిల్లా బోర్డులచే నడుపబడుతున్న హైస్కూళ్లలో ఏ ఒక్కటీ కూడా మూసివేయబడే ప్రమాదంలేదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఈ సమస్యను రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల పరిశీలించిందని, స్కూళ్లు మూసివేయబడకుండా యథాతథంగా కొనసాగిపోతాయని తాను విశ్వసిస్తున్నానని ఆయన సూచించారు

మద్రాసులోని ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు

"మరొకచోట వసతిలభించిన మరుక్షణమే మద్రాసులోని ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు అక్కడ నుంచి తరలించబడగలవని" ముఖ్యమంత్రి తెలియజేశారు

కర్నూలులో కొత్త సెక్రటేరియట్ భవనాల నిర్మాణం సగంవరకు జరిగిందని, యిది పూర్తి అయినవెంటనే కొంత వసతి లభించగలదు కనక మద్రాసు ఆంధ్ర ప్రభుత్వ కార్యాలయాలు కర్నూలుకు తరలించబడగలవని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్రప్రభుత్వం విశాలాంధ్ర వాంఛ

రెండు తెలుగురాష్ట్రాలు కావాలని, తెలంగాణా కాంగ్రెస్ డెలిగేట్లు నిర్ణయించడంతో, త్వరలో విశాలాంధ్రను నెలకొల్పాలనే ఆంధ్రప్రభుత్వం వాంఛను మార్చుకోలేదని ముఖ్యమంత్రి అన్నారు.

"ఎవరి అభిప్రాయాలు వారివి. రెండు తెలుగు రాష్ట్రాలు కావాలని కొందరు, విశాలాంధ్ర కావాలని మరికొందరు కోరుతున్నారు; కనుక తెలంగాణా కాంగ్రెస్ వారు చేసిన

(మిగతా 2 వ పేజీలో)

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశం

జూన్ 25 వ తేదీని విజయవాడలో

తెనాలి, జూన్ 12—ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జూన్ 25 వ తేదీని విజయవాడలో జరుగుతుంది.

అనేక విషయాలతోపాటు రామమూర్తి కమిటీ సిఫారసులపై అసెంబ్లీ చేసిన తీర్మానం కూడా చర్చించబడగలదని తెలుస్తున్నది.

ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖామాత్యులు శ్రీ సి. డి. దేశముఖ్, ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయ్ (కేంద్రసాంఘిక సంక్షేమ సంఘం చెయిర్మన్) గారు సమావేశంలో మాట్లాడుతారు.

తాత్కాలికంగా జెనీవా చర్చల వాయిదా-ఈడెన్ సూచన

జెనీవా, జూన్ 14—ఫ్రెంచి మంత్రివర్గం పతనమైనందున ఇక్కడ దూరప్రాచ్య సమస్యలపై జరుగుతున్న సమావేశాలు తాత్కాలికంగా నిలిపివేయబడాలని నేడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ సోవియట్ విదేశాంగ మంత్రి మోలటాఫ్‌ను కలుసుకొని తెలియజేసినట్టు తెలుస్తున్నది

ఇండో-చైనాలో శాంతి పునస్థాపనకై తొమ్మిది రాజ్యాలు జరుపుతున్న చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించే వుద్దేశంతో మిస్టర్ ఈడెన్ నేడు మిస్టర్ మోలటాఫ్‌ను కలుసుకున్నారు ఈ సమావేశం మిస్టర్ ఈడెన్ బసలో జరిగింది.

కమ్యూనిస్టులు తమ పట్టును కొంత సడలించగలరని సూచించవచ్చునని వారు ఆశిస్తున్నారు.

(తొలివార్తలు 3-వ పేజీలో)

ఈడెన్-మోలటాఫ్ సమావేశం

రాజీసాధనకు తుది ప్రయత్నంగా

జెనీవా, జూన్ 14—ఇండో-చైనా సమస్యపై ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య సమాధానం కుదిరేదీ, లేనిదీ తేల్చివేసే నిమిత్తం తుది ప్రయత్నంగా బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ నేడు సోవియట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటాఫ్‌ను కలుసుకొంటున్నాడు.

ఈ సమావేశంవల్ల ఉభయపక్షాల మధ్య విభేదాలు కొంతవరకైనా తొలగకపోతే ఈ వారంలో ఇండో-చైనాపై సంభాషణలు బహుశా నిలిపివేసే అవకాశమున్నదని పరిశీలక వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

కిందటి వారాంతంలో చైనీస్, వియట్‌మిన్ ప్రతినిధులతో సంప్రతింపులు జరిపిన మిస్టర్ మోలటాఫ్ నేటి సమావేశంలో

మలయాలో ఎన్నికలు

వాయిదా వెయ్యబడవని లిటిల్టన్ వివరణ

లండన్, జూన్ 12—మలయా ఫెడరేషన్‌లో జనరల్ ఎన్నికలు వాయిదా వేయడం వల్లనెట్టి ప్రయోజనం వుండబోదని బ్రిటిష్ ప్రభుత్వంలో వలసరాజ్య వ్యవహారాల శాఖా మంత్రి మిస్టర్ ఆలివర్ లిటిల్టన్ నేడుయిక్కడ ప్రకటించాడు.

మలయా రాజ్యాంగ సంస్కరణలపై నివేదిక సమర్పించడానికి ఒక స్వతంత్ర సంఘాన్ని మలయాకు పంపి, వారి కృషి పూర్తి అయ్యేవరకు జనరల్ ఎన్నికలు నిలిపివేయాలని యునైటెడ్ మలయా నేషనల్ ఆర్గనైజేషన్, మలయన్ చైనీస్ అసోసియేషన్ ఎలయెన్సు చేసిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ ఆయన పైవిధంగా పేర్కొన్నాడు.

ఈ తీర్మానంపై తొమ్మిది సంస్థానాల పరిపాలకులతోను చర్చించవలసిందిగా మలయాలోని బ్రిటిష్ హైకమిషనర్‌ను తానుకోరినట్టు మిస్టర్ లిటిల్టన్ వెల్లడించాడు.

బాల్కన్ రాజ్యాల సంప్రతింపుల సంఘ స్థాపనకు సంబంధించిన వివరాలను గురించి గ్రీస్, టర్కీల అభిప్రాయాలను తెలుసుకోడానికి యుగోస్లావియా పార్లమెంటు జూన్ 11 వ తేదీని నిర్ణయించినట్లు ఒక అంకారా వార్త తెల్పుతున్న

"కాళీ బ్రాండ్"
స్టెయిన్‌లెస్ ఉక్కు సామానులు
ఆస్పత్రులకు, గృహములకు, కాంటీనులకు తగినవి. ఉత్తమమైన తయారు.
గ్యారంటీ చేయబడును
తయారు చేసినది
శ్రీ ఎం. వి. ఎం. స్టోర్సు
కుంభేశ్వరర్ సన్నిధి కుంభకోణం, ఎస్. ఐ.
ఆంధ్ర జిల్లాలకు స్టాకిస్టులు కావలెను. జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

ఓవర్‌సీర్ కోర్సు
ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసైనా, ఫెయిలైనా) ఈ కోర్సుకు స్వయంగాగాని, పోస్టు ద్వారాగాని మద్రాసు-ఆంధ్ర గవర్నమెంట్ పరీక్షకు చదవ వచ్చు పోస్టల్ విద్యార్థులకుగూడ ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును. హాస్టలు వసతికలదు తగిన ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం విద్యార్థులకు ఈ సంస్థ గ్యారంటీ ఇస్తుంది. ప్రాస్పెక్టసుకు మనిఆర్డరు ద్వారా ఎనిమిది అణాలు ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజీ, 97, స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 కు పంపండి. మీ పేరు అడ్రెసు విడి అక్షరాలలో మనిఆర్డరు కూపను మీద వ్రాయవలెను. కాలేజీ 21-6-54 తేది తెరవబడును.
సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్‌సి
బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా)
ప్రిన్సిపాల్.

నవభారతి గురుకుల్
రెసిడెన్షియల్ హైస్కూలు, రాజమండ్రి

I, II, III, IV, V ఫారములు, 5 వ తరగతి రికగ్నైజు కాబడినవి 14-6-54 తేదిన తెరువబడినది.

ప్రవేశములు జరుగుచున్నవి. బయటి విద్యార్థులుకూడ చేర్చుకొనబడుదురు.

పూర్తి వివరములు గల ఉచిత నియమావళికి వెంటనే వ్రాయండి. త. బుల్లెయ్య, కరస్పాండెంటు.

సంగ్రహ ప్రకటనలు

ఆటోమొబైల్ ఇంజనీరింగ్

నేషనల్ మోటార్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్, 6-ఏ, పొన్ కూపం రోడ్డు, పుదుపేట, మద్రాసులో ఒక సంవత్సరపు డిప్లమా కోర్సులకు అడ్మిషనులు తీసుకొనబడుతున్నవి. ప్రాస్పెక్టసుకు 4 అణాల బిళ్ళలు ప్రిన్సిపాలుకు పంపవలెను.

అమ్మకము

వాల్తేరు మెట్టప్రాంతంలో, ఆంధ్ర యూనివర్శిటీకి సమీపమున ఒక్కొక్కటి సుమారు 3½ యకరముల భూమిగల 2 ప్లాట్లు అమ్మబడును. ఒక్కొక్క ప్లాటు మెయిన్‌రోడ్డుకు కలిసివున్నది, మునిసిపల్ వాటర్ సప్లయికి, ఎలెక్ట్రిక్ సప్లయికి అందుబాటులో వున్నది మంచి హౌసింగ్ ఎస్టేటుగా ఉపకరింపగలదు

విశాఖపట్టణం దక్షిణమైపు, వ్యాపార స్థలాల ప్రాంతంలో, నివాసమునకుగాని, ఆఫీసు పనులకుగాని అక్కరకు వచ్చే 3 ఇండ్లుగూడ అమ్మకానికి ఉన్నవి. మిగిలిన వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును బాక్సు నెం. 119 కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు-2

కావలెను

మద్రాస్ వెటెరినరీ కాలేజి
వేపేరి, మద్రాసు.

ఆంధ్ర అభ్యర్థులకు ప్రవేశము 1954-55

బి వి ఎస్ సి. డిగ్రీకి అర్హత సంపాదించుటకు కోర్సు.

బి. వి ఎస్‌సి. డిగ్రీ కోర్సులో అడ్మిషనుకు నిర్ణీత ఫారములో ఆంధ్ర స్టేటులోని అభ్యర్థులనుండి దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ అనిమల్/ హస్‌బండరీ, ఆంధ్ర స్టేట్, ఎగ్మూరు, మద్రాసు-8 అడ్రసుకు, 25-6-54 తేదీ మించకుండ చేరేట్లు పంపాలి.

బి. వి. ఎస్ సి డిగ్రీ కోర్సులో అడ్మిషనుకు కనీస విద్యార్హత, కెమిస్ట్రీ లేదా నాచురల్ సైన్సు, ఆప్షనల్ సబ్జెక్టులలో ఒకటిగా తీసుకొని, ఆంధ్ర లేదా మద్రాసు యూనివర్శిటీ కాలేజు అర్హత, సైన్సులో ఇంటర్ ప్యాస్ కావలెను లేదా మద్రాసు లేదా ఆంధ్ర యూనివర్సిటీ సిండికేటు, దానికి సమానమైనదని అంగీకరించిన పరీక్ష ప్యాసు కావలెను

షరా:-1. సెట్టు 1 కి ఎనిమిది అణాల ఖరీదున మణిఆర్డరు ద్వారాగాని, కాలేజి ఆఫీసువద్ద, పని రోజున నగదుగాగాని చెల్లించి ప్రిన్సిపాల్ మద్రాస్ వెటెరినరీ కాలేజి, వేపేరి, మద్రాసు-7 నుండి దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

2. బి. ఎ ఎస్‌సి డిగ్రీకోర్సులో అడ్మిషనుకు దరఖాస్తులు, డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్‌బండరీ, ఆంధ్రస్టేట్ అడ్రెసుకు, పంపవలెను ట్రెజరీలోగాని, బ్యాంకులోగాని రెజిస్ట్రేషన్ రుసుము క్రింద, "XXX వెటెరినరీ-వసూళ్లు (ఏ) వెటెరినరీ కాలేజి రుసుములు "(ఆంధ్ర స్టేట్) ఎట్టు క్రింద రు 5/- (అయిదు రూపాయలు) జమకట్టి సదరు రశీదును దరఖాస్తుతో కలిపి పంపవలెను.

పొంచిన అఖరు తేదీ తరువాత చేరు వివారించబడదు

డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్‌బండరీ
ఆంధ్రస్టేట్, మద్రాసు.

అగ్ని ప్రమాదంలో 40 వేలు నష్టం

నిడుబ్రోలువద్ద దుస్సంఘటన

నిడుబ్రోలు, జూన్ 14—గతరాత్రి ఇక్కడికి సమీపంలోవున్న బైరెడ్డిపాలెంలో జరిగిన అగ్నిప్రమాదం వల్ల దాదాపు పది కుటుంబాలవారు నిర్వాసులైనారు.

[illegible] పూరిళ్లు అగ్ని ప్రమాదంవల్ల [illegible] అయిపోయినవి. రమారమి 40 [illegible] ధాన్యం, రొక్కం, నగలు, బట్టలు మైపోయినవి. ప్రాణనష్టం కలిగినట్టు [illegible]లేదు, సుమారు 40 వేల రూపాయల నష్టం సంభవించినట్టు అంచనా వేయబడింది

ప్రమాదం జరిగినచోటికి చుట్టుపట్లవారు చ్చిముంతలను అర్పివేశారు.

[illegible]రి, జూన్ 11- నగిరి పంచాయతీబోర్డు [illegible]తీయ ప్రణాళిక ఋణానికి రు 200 లు [illegible]నానికి నేడు తీర్మానించారు శ్రీ పి [illegible] శ్రీనివాసులు నాయుడుగారి అధ్యక్షతన [illegible]బి వుదయం బోర్డు కార్యాలయంలో అత్యవసర సమావేశంలో ఈ తీర్మానం

Edited P[illegible] Madras

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

1954 జూన్ 15, మంగళవారం

జోహారులు!

క్షణంలో ఫ్రెంచి సంకెళ్ళను తెంచుకొన్న యానాం పౌరులకు మా జోహారులు. ఆ మహత్కార్యాన్ని దౌర్జన్య రహితంగా సాధించినందుకు వారికి మా ధన్యవాదాలు. దాస్య విమోచనంలో పుదుచ్చేరి, కారైక్కాల్ మాహే ప్రజలకు మార్గదర్శకులైనందుకు వారికి మా అభినందనలు.

పుదుచ్చేరి మొదలైన తక్కిన ఫ్రెంచి స్థావరాలకంటె యానాంలో స్వాతంత్ర్యోద్యమం కొంచెం వెనుకగా ప్రారంభమైనా పటుతరంగామాత్రం కొనసాగింది. ఫ్రెంచి అధికారుల జులుం, వారి కనుసన్నల మెలిగే గూండాల దౌష్ట్యం ప్రజల ధైర్య, స్థైర్య, త్యాగ, సహనాలకు పదును పెట్టినవి.

యానాం మేయర్, డిప్యూటీ మేయర్, ఫ్రెంచి ఇండియా శాసన సభ్యులు మొదలైన ప్రముఖ లీనీకరణవాదులంతా ఆస్తి పాస్తులను, ఆలుబిడ్డలను వదిలివేసి ఇండియా సరిహద్దులలో తలదాచుకోవలసివచ్చింది.

ఫ్రెంచి పోలీసులేమి, వారి అండ జూచుకొని రౌడీమూకలేమి లీనీకరణకు సుముఖులైన ప్రజలను, వారిని బలపరచిన భారత పౌరులను సహా పలువిధాల హింసించారు; అనేక అవమానాలపాలు జేశారు.

చివరకు యానాం దాస్య విమోచనం జరిగిన లోగటిరోజు రాత్రి సయితం పోలీసులు, గూండాలు ఏకమై లీనీకరణవాదుల ఇళ్ళను దోచుకొనడమే గాక, ఇండియా సరిహద్దులలోగల శరణార్థులపై తుపాకులు పేల్చడం, అందువల్ల కొందరు ఫ్రెంచి ఇండియా పౌరులు, ఇద్దరు ఇండియన్ పోలీసు భటులు గాయపడడంకూడా తటస్థించింది.

ఇంతటి ఉద్రిక్త పరిస్థితిలో కూడా శాంతిని, సహనాన్ని కోలుపోక పౌరనాయకులు శరణార్థి ప్రజల సహాయంతో యానాం ప్రవేశించి, ప్రభుత్వాన్ని వశపరచుకొని ప్రజానుమోదంగల ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నెలకొల్పడం ముదావహం.

ప్యారిస్ సంప్రదింపులు విఫలమైన వెంటనే యానాం విమోచన జరగడంలోకూడా విశేషం లేకపోలేదు. ఫ్రెంచి, భారత ప్రభుత్వాల సంభాషణల ఫలితంగా తమ దాస్యవిమోచనం త్వరలో సిద్ధించవచ్చునని ఫ్రెంచిస్థావరాల ప్రజలు ఎదురుచూచారు. రాయబారాల వైఫల్యంవల్ల ఫ్రెంచి ప్రభుత్వం వైఖరి స్పష్టం కావడంతో, ఇక లాభం లేదనుకొని తమ లక్ష్యసిద్ధికి సిద్ధపడ్డారు.

ఫ్రెంచి స్థావరాల లీనీకరణ విషయంలో రెఫరెండం షరతును ఫ్రెంచి ప్రభుత్వం ఉపసంహరించుకొన్నదనీ, మూడు నాలుగు నెలలలో అధికారాన్ని ఇండియా పరం చెయ్యడానికి అంగీకరించిందనీ ఇండియా రాయబార వర్గ నాయకులు శ్రీ ఆర్. కె. నెహ్రూ న్యూఢిల్లీలో పత్రికా విలేకరుల సమావేశంలో తెలియచేశారు. ఇది కొంతవరకు మేలే.

కాని, ఆ మూడు నాలుగు నెలల భాగ్యానికి ఉమ్మడి పెత్తనం చలాయించాలనడమే అవిచారితం కాగా పోలీస్, ఆర్థిక, ఖజానా, న్యాయశాఖలు తన చేతుల్లోనే ఉండాలని ఫ్రాన్సు పట్టుపట్టడం మరింత అవివేకం.

నాలుగు నెలలలో ఏమయినా సరే తాను కలవు పుచ్చుకోడం తథ్యమైనప్పుడు ఈలోపుగా శాంతి భద్రతలకు, ఆర్థిక విషయాలకు సంబంధించిన ప్రధాన శాఖలను ఇండియా పరం చెయ్యడానికి ఫ్రాన్సుకు అభ్యంతరం ఎందుకుండాలి? ఫ్రెంచి ప్రభుత్వం సూచించిన ఏర్పాటు ఇండియా ప్రతిష్ఠకు భంగకరమన్న ఆక్షేపణ అలావుంచి, పై షరతువల్ల ఫ్రెంచి స్థావరాల ప్రజల స్వాతంత్ర్యం విషయంలో ఫ్రాన్సు చిత్తశుద్ధిని అనుమానించవలసిరాదా?

అంతేకాదు; ఇండియా, ఫ్రాన్సులమధ్య రాయబారాలు ప్రారంభించేముందు ఉభయ దేశాలలో సౌమనస్యాన్ని, అనుకూల వాతావరణాన్ని సృష్టించడానికై భారత ప్రభుత్వం ఇండియా, ఫ్రెంచి స్థావరాల రాకపోకలకు సంబంధించిన నిబంధనల కాఠిన్యాన్ని సడలించింది. ఇందుకు ఫ్రెంచి ప్రభుత్వం వల్ల కలిగిన ప్రత్యుపకృతి ఫ్రెంచి స్థావరాలలో నిర్బంధవిధానం మరింత కఠినంగా అమలు జరగడం.

ఈ చర్యలన్నిటినిబట్టి ఇండియానుంచి కాలుకదపడానికి ఫ్రెంచి ప్రభుత్వం ఎంతమాత్రం ఇష్టపడడం లేదని స్పష్టం. అందుచేత రాకపోకల విషయంలో ఇదివరకు సడలించిన నిబంధనలను ఇండియా ప్రభుత్వం తిరిగి కఠినంగా అమలు జరపడం అనివార్యమైంది.

ఇంచుమించు 8 కోట్ల రూపాయల విలువగల విలాస వస్తు సామగ్రి ఏటేట పుదుచ్చేరికి దిగుమతి అవుతున్నది. ఇందులో నూటికి నాలుగవ వంతైనా ఫ్రెంచి స్థావరాల ప్రజలకు వినియోగం కావడంలేదట.

దీనినిబట్టి అక్రమవ్యాపారం ఎంత విస్తారంగా నడుస్తున్నదో, చాటుమాటుగా జరుగుతున్న వ్యాపారంవల్ల ఇండియా ప్రభుత్వం ఎంత నష్టపడుతున్నదో గ్రహించవచ్చు.

ఇంతటనైనా ఫ్రెంచి ప్రభుత్వం వివేకం కలిగి ఫ్రెంచి స్థావరాల విషయమై ఇండియాతో సమాధానపడడంవల్ల తన ప్రతిష్ఠను దక్కించుకోడానికి వీలున్నది. అలా కానిపక్షంలో పుదుచ్చేరి వగైరా ఫ్రెంచి స్థావరాలవారు త్వరలోనే యానాంప్రజల అడుగుజాడల్లో నడిస్తే ఆశ్చర్యపడ నవసరం లేదు.

కొరియా చర్చల నిలుపుదల

16 రాజ్యాల సంయుక్త ప్రకటన సంభవమట

జెనీవా, జూన్ 13—కొరియాపై జెనీవా సంభాషణలు నిలిపివేయబడాలని సూచిస్తూ ఒక సంయుక్త ప్రకటనను రూపొందించే నిమిత్తం కొరియాకు సమితి తరఫున సేనలను పంపిన 16 మిత్రరాజ్యాలు సోమవారం నాడు ఉదయం ఇక్కడ సమావేశమౌతున్నట్టు నేడిచ్చటి అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఈ సంభాషణ లింక నిలిపి వేయబడాలని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ సూచించాడనీ, జెనీవా చర్చల వైఫల్యాన్ని తిరిగి యుద్ధాన్ని ప్రారంభించడానికి దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ సాకుగా వినియోగించుకొనకుండా నివారించడానికి కొరియాలో ప్రస్తుత పరిస్థితిలో ఎట్టిమార్పు రాకుండా తగు కట్టుదిట్టం చేయాలని ఆయన కోరుతున్నాడనీ తెలుస్తున్నది

ఈ 16 రాజ్యాల సంయుక్త ప్రకటన వచ్చే సర్వసభ్య సమావేశంలో చదవబడ గలదనీ, తద్వారా కొరియాపై జెనీవా సమావేశం నిలిపివేయబడ గలదనీ విశ్వసించబడుతున్నది

మరి యిద్దరు దక్షిణ కొరియన్ మంత్రుల రాజీనామా

సోల్, జూన్, 13—దక్షిణ కొరియన్ మంత్రివర్గానికి చెందిన మరియిద్దరు సభ్యులు నేడు తమ పదవులకు రాజీనామాను ప్రెసిడెంట్ రీకి సమర్పించినట్లు ఇచ్చట విశ్వాసపాత్ర వర్గాలద్వారా తెలుస్తున్నది.

దక్షిణ కొరియా ప్రధాని మిస్టర్ పైక్ చిన్ [illegible] తన [illegible] రాజీనామా చేసిన సంగతి వారకులకు విదితమే [illegible] మంత్రి మిస్టర్ పైక్ హాంగ్‌సుంగ్ పోస్టు ఫోలియోలేని మంత్రి మిసెస్ పాక్ హ్యాన్ సుక్ నేడు రాజీనామా చేశారు



"నేటి మంత్రివర్గ సమావేశంలో రామమూర్తి కమిటీ నివేదికపై చర్చ తప్పక జరగగలదని ముందు అనుకున్నారు గాని అది చర్చకు రానేలేదు"—కర్నూలునుంచి వార్త

పత్రికా విలేకరులతో ముఖ్యమంత్రి గోష్ఠి

(1 వ పేజీ తరువాయి)

తీర్మానం మా అభిప్రాయాన్ని మార్చబోదు" అని ఆయన నొక్కి వక్కాణించారు.

తిరుపతి దేవస్థానం బోర్డు

తిరుపతి దేవస్థానంబోర్డు కాలపరిమితి యిదివరకే సమాప్తమైనదని, కొత్తబోర్డు తిరిగి ఏర్పాటు చెయ్యబడలేదని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు చెప్పిన సమాధానంలో తెలియజేశారు

తిరుపతి దేవస్థానంబోర్డు త్వరలోనే పునర్నిర్మాణం చెయ్యబడగలదని ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు యిటీవల అసెంబ్లీ సమావేశంలో చెప్పిన సంగతిముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా ఆ విషయమై వివరించడానికి ఆయన నిరాకరించారు

గీతపని సత్యాగ్రహుల క్షమార్పణలు

కృష్ణాజిల్లాలో మాజీ గీత పనివారి సత్యాగ్రహం సందర్భంలో మద్య నిషేధ చట్టం క్రింద శిక్ష విధించబడిన 38 మంది క్షమార్పణలు సమర్పించారనీ, ప్రభుత్వం వాటిని గురించి ఆలోచిస్తున్నదనీ ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశంపంతులుగారు నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో విశదం జేశారు

ఆయన ఇంకా యిలా వివరించారు.

"వారు ఎట్టి క్షమార్పణలను సమర్పించారో, వాటిని ఏ పరిస్థితులలో సమర్పించారో ప్రభుత్వం ఆలోచించవలసివున్నది.

"ఈ విషయా లన్నింటిని గురించి సాకల్యంగా ఆలోచించిన పిమ్మటగాని తుది నిర్ణయం చేయడానికి సాధ్యపడదు

"గీత పనివారి సత్యాగ్రహంలో పాల్గొన్నవారికి, ప్రభుత్వానికి మధ్య రాజీకి ఎట్టి ప్రయత్నాలు జరగలేదు

"మాజీ గీత పనివారికి ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు చెప్పబడుతున్న కార్యాచరణ సంఘం ఎక్కడ వున్నదీ? దానిని గురించి నేను పత్రికలలో మాత్రమే చూస్తున్నాను "

నీరా ఎడల ప్రభుత్వ విధానం గురించి చెపుతూ, ఇదొక పెద్ద సమస్య అని, దీనిని వివరంగాను, చాల జాగ్రత్తగాను పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు

రామమూర్తి కమిటీ సిఫారసులను అమలు జరపాలని అసెంబ్లీ చేసిన తీర్మానం గురించి ప్రభుత్వం ఇంకా ఎట్టి నిర్ణయమూ చెయ్యలేదని ఆయన అన్నారు ఇది చాల ప్రధానమైన విషయమని, దీనిని తేలిక దృష్టితోను, తొందరపాటుతోను పరిష్కరించి వెయ్యడానికి వీలులేదని ఆయన పేర్కొన్నారు.

అసలు ఆ తీర్మానాన్ని ప్రభుత్వం అమలు పరుస్తుందా అని ప్రశ్నించగా, ముందుగానే ఎలా చెప్పగలను అని ఆయన అన్నారు

నీరా ఉపయోగాలను గురించి నిపుణులు పరిశీలిస్తున్నారని, వారి నిర్ణయాలు తెలిసిన తర్వాత ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదని అన్నారు.

రాజకీయ బాధితులకు భూములు

"రాజకీయ బాధితులు ఇతరులవలె భూములు పొందడానికి అర్హులై వున్నారు వారి వాంఛితాలను కూడా ప్రభుత్వం మన్నిస్తుంది" అని ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రకటించారు

రాజకీయ బాధితులకు భూముల మంజూరు విషయంలో సమష్టి చెన్నరాష్ట్ర ముఖ్యమంత్రి రాజాజీ చేసిన నిర్ణయాలు ఏమౌతవని ప్రశ్నించగా "ఇందుకు ముందు జరిగిన నిర్ణయాలు ఇకముందు కూడా కొనసాగాలనే నియమం ఏమీ లేదని" జవాబిచ్చారు

ధనికులైన రాజకీయ బాధితులకు భూములు యివ్వడంపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అర్హులైన వారికి మాత్రమే యివ్వబడుతవని, అర్హులు కానివారు ఈ సౌకర్యాన్ని దుర్వినియోగం చేస్తే విచారణ జరిపి భూములను తిరిగి తీసుకొనగలమని నొక్కివక్కాణించారు

భూముల మంజూరు విషయంలో ఇతరులంటె రాజకీయ బాధితులకు ప్రాధాన్యం వుంటుందా అని అడగగా "వారిదివరకే అట్టి అర్హతను పొందివుంటే ఇకముందు కూడా వాటిని వుంచుకొనగలరని ప్రభుత్వం వాటిని తొలగించదని" వివరించారు.

ఆంధ్రరాష్ట్రానికి 68 ట్రాక్టర్లు ఢిల్లీ పంపనున్నదట

తుంగభద్ర దిగువ కాలవకింద ఆయకట్టును సాగులోకి తీసికొని వచ్చే నిమిత్తం

కర్నూలు, జూన్ 13—తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టులోని భూములను సేద్య యోగ్యం చేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ వద్దనుంచి ఆంధ్రరాష్ట్రానికి త్వరలోనే 68 ట్రాక్టర్లు రానున్నవి

ఆంధ్రప్రభుత్వం తనవద్దగల 97 ట్రాక్టర్లలోను 17 ట్రాక్టర్లను ఇందు "నిమిత్తమే అప్పగించింది కాని, వీటిలో ఏడు మాత్రమే పనిచేస్తున్నాయని తెలుస్తున్నది తక్కిన పదింటికి మరమ్మత్తు చెయ్యడానికి చర్య తీసుకోబడుతున్నది.

కేంద్ర ప్రభుత్వం పంపనున్న ట్రాక్టర్లవల్ల ఆలూరు, ఆదోని, పత్తికొండ కర్నూలు తాలూకాలలో శీఘ్రమే పని సాగించడానికి వీలవుతుంది.

వచ్చే సంవత్సరం అసలు సాగు ప్రారంభమైనప్పుడు రైతులకు సహాయం చెయ్యడానికి ఈ ట్రాక్టర్లు తర్వాత వినియోగించబడుతాయి

తుంగభద్ర దిగువకాల్వకు రెండుచోట్ల వద్ద గండ్లు పూడ్చబడ్డాయని తెలుస్తున్నది అయినా భూములను సేద్యయోగ్యం చెయ్యడంలో విలంబన వల్లనే లభించిన నీరు ఈ ఏడు వినియోగించబడలేదు ఈ కాల్వకింద 1,56,000 ఎకరాల ఆయకట్టు సాగులోకి తీసికొని రాబడవలసి వుండగా, 75,000 ఎకరాలు మాత్రమే యింతవరకు యిప్పటివరకు సాగులోకి వచ్చింది.

భాష ప్రాతిపదికగా రాష్ట్రాల విభజన

25 ఏండ్లు ఆగాలని శ్రీ పాటిల్ వాదం

బొంబాయి, జూన్ 14—కేవలం భాషయే ప్రాతిపదికగా రాష్ట్రాల పునర్నిర్మాణం జరగాలనే సమస్య మరొక 25 ఏండ్లు దాకా ఆగవచ్చునని బొంబాయి కాంగ్రెసు కమిటీ తయారుచేసిన మెమొరాండంలోని విశేషాలను వెల్లడిస్తూ బొంబాయి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్ కె పాటిల్ అన్నారు

మరొక 25 ఏండ్లుపోతే అప్పటికి మన రాజ్యాంగంలో పూర్తి అనుభవం రాగలదని, అప్పుడు దేశాన్ని విభజించినా పర్వాలేదుగాని ఇప్పుడే అందుకు తలపెడితే అనైక్యతకు దారితీయగలదని కూడా ఈ మెమొరాండంలో పేర్కొనబడింది

ఇప్పుడు ఏవిధంగానూ పెద్దఎత్తున ఇప్పటి రాష్ట్రాల సరిహద్దులను మార్చడానికి యత్నం జరగరాదని కూడా ఇందులో వివరించబడింది

గవర్నరు శ్రీ త్రివేది

కర్నూలు, జూన్ 13—ఆంధ్ర గవర్నరు శ్రీ సి యం త్రివేది జులై మొదటి వారాంతంలో వాల్తేరునుంచి కర్నూలుకు వస్తారని తెలుస్తున్నది అయన కర్నూలు వస్తూ మధ్యలో జులై 5 వ తేదీని గుంటూరులో ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవంలో పాల్గొంటారని ప్రకటించబడింది

దుగ్గిరాల నియోజక వర్గంలో శ్రీ లచ్చన్నగారి పర్యటన

తెనాలి, జూన్ 14—కృషికార్ లోక్‌పార్టీ నాయకులు, శాసన సభ్యులు శ్రీ గౌతు లచ్చన్నగారు ఈ నెల 15 వ తేదీనుంచి 18 వ తేదీ వరకు దుగ్గిరాల నియోజక వర్గంలో పర్యటన చేస్తారు

మే 28 వ తేదీన నేపాల్ రాజధాని ఖట్మాండులో ఇండియా రాయబారకార్యాలయానికి [illegible] జరిగిన [illegible] సంఘర్షణలో [illegible] ఇంతవరకు ఏదీయింది [illegible] నాడు.

నేపాల్‌లో అమెరికన్ జోక్యం

ఎంతమాత్రమూ లేదని రాయబారి ఎల్లెన్ వివరణ

ఖట్మండూ, జూన్ 12—ఇండియా, నేపాల్‌లలో అమెరికా రాయబారి మిస్టర్ జార్జి ఎలెన్ రెండు రోజులపాటు యిక్కడ వుండి భారత దేశానికి తిరిగి వెళ్లేముందు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తను యిక్కడ వున్న రెండు రోజులలోను అమెరికా వారి జోక్యాన్ని గురించి దర్యాప్తు చేశానని, నేపాల్ రాజకీయ వ్యవహారాలలో అమెరికావారి జోక్యమేమీ లేదని తనకిప్పుడు స్పష్టమైందని అన్నాడు నేపాల్‌లోని రాజకీయ వర్గానికి గాని, పక్షంవారికిగాని అమెరికా ఒత్తాసు పొందనడం పూర్తిగా అనుచితమని, సత్యదూరమని ఆయన అన్నాడు.

అమెరికా సైన్యానికి చెందిన వైర్‌లెస్ సెట్లను నేపాల్ అధికారులు స్వాధీనపరుచుకొన్నారనే విషయంలో తను నేపాల్ అధికారులను వివరాలు కోరానని, దీనివల్ల అవి ఎక్కడినుంచి వచ్చాయో తెలుసుకొనడం సులభమౌతుందని అన్నాడు ఈ వైర్‌లెస్ సెట్ల దిగుమతితో అమెరికా అధికార్ల కేమీ సంబంధం లేదన్నాడు అమెరికా పౌరులకుకూడా సంబంధం లేదన్నాడు మిగిలిపోయిన సైన్యం డిపో సరుకులతోబాటు ఇవి కూడా వేలం వేయబడి వుంటాయని, నేపాల్ ప్రభుత్వం ఈ విషయమై తనకేమీ నిరసనపంపలేదని అన్నాడు

నేపాల్‌కు అమెరికా సాంకేతిక సహాయం పట్ల భారతప్రభుత్వానికి ప్రతికూలభావం వుండదని తాను అభిప్రాయపడుతున్నానన్నాడు నేపాల్ పునర్నిర్మాణంలోను, ప్రజల జీవనస్థాయిని అభివృద్ధి పరచడంలోను తోడ్పడడమే అమెరికా అధికారుల ఉద్దేశమన్నాడు.

వలస రాజ్యాలకు స్వాతంత్ర్యం

ఇవ్వవలెనని గైట్‌స్కెల్ హెచ్చరిక

లండన్, జూన్ 13—బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం ఇండియా, పాకిస్తాన్, బర్మాలకు స్వాతంత్ర్య మిచ్చినట్లే ఇతర అగ్రరాజ్యాలు తమ వలస దేశాలకు స్వాతంత్ర్యం ప్రకటించి వుంటే నేడు ఆగ్నేయ ఆసియాలో "స్వాతంత్ర్య ప్రియ దేశా"లను ఎదుర్కొంటున్న సమస్యలు చిక్కులు చాలావరకు, దాదాపు పూర్తిగా తొలగిపోయేవని బ్రిటిష్ లేబర్ ప్రభుత్వంలో కోశాంగశాఖామంత్రిగా పనిచేసిన మిస్టర్ గైట్‌స్కెల్ నేటి రాత్రి వెల్లింగ్‌బరో (నార్తాంప్)లో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు

ఈయన ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన కామన్‌వెల్త్ సంబంధాల మహాసభకు హాజరై వచ్చాడు

జెనీవా మహాసభ ఇండో-చైనా సమస్యను పరిష్కరించగలదనే ఆశాభావం తనకు లేదని, పశ్చిమ ప్రజాస్వామిక రాజ్యాలవారు బెర్లిన్ మహాసభలో చూపిన సహకారం యిప్పుడు ప్రదర్శించడం లేదని తనకు తోస్తున్నదని ఆయన వెల్లడించాడు

ఆసియావాసులను తమవైపుకు త్రిప్పుకొనడిదే చైనీస్ కమ్యూనిస్టులను నిరోధించడానికి సాధ్యంకాదని కూడా ఆయన అన్నాడు.

అటుకులు, మురమురాల ఎగుమతి

కర్నూలు, జూన్ 13—రాష్ట్రంలో ఆహార పరిస్థితి అభివృద్ధి పొందడంవల్ల రాష్ట్రంనుంచి ఇతర ప్రాంతాలకు అటుకులు, మురమురాల ఎగుమతులపైగల నిర్బంధాలను తొలగించడానికి ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది

ఇంతవరకు [illegible] 100 టన్నుల [illegible] జిల్లా [illegible]నుంచి 50 టన్నుల [illegible] మాత్రం ఈ [illegible] ఎగుమతి చెయ్యడానికి ప్రభుత్వం అనుమతించి వున్నది.

"గ్రామాభ్యుదయానికి పాటుపడాలి"

పండిట్ నెహ్రూ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 13—గ్రామాల అభివృద్ధిపైనే ఇండియా పురోగతి, భావి సంతతుల వారి అభ్యుదయం చాలావరకు ఆధారపడుతవని ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

భారతీయులలో అధిక సంఖ్యాకులు గ్రామ ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, గ్రామాల నుంచి అజ్ఞానాన్ని, దారిద్ర్యాన్ని పారద్రోలడానికి అన్నివిధాల కృషి చెయ్యాలని, గ్రామాలు నిర్లక్ష్యం చెయ్యబడితే మొత్తం దేశమే వెనకబడిపోగలదని ఆయన అన్నారు

ఇక్కడకు 12 మైళ్ళ దూరంలోగల ముఖ్‌మల్‌పూర్‌లో ఒక బ్రహ్మాండమైన సభలో ఆయన ప్రసంగిస్తూ యిలా అన్నారు:—

"దారిద్ర్యాన్ని నిర్మూలించడం, ప్రజల ఆర్థిక ప్రమాణాన్ని పెంచడం సామాన్య విషయాలు కావు. మనం సమైక్యంగా, సముత్సాహంగాకృషిచెయ్యాలి ప్రజలసహకారంబుద్ధితో కృషిచేస్తూ, వ్యక్తిగత శ్రేయస్సు కంటె దేశశ్రేయస్సుకే ప్రాధాన్య మిస్తే భారతదేశాన్ని ఎటిష్టం చెయ్యవచ్చు.

"గ్రామాలనుపరిశుభ్రంగాను, ఆకర్షణీయంగాను చెయ్యవలసి వున్నది కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ కార్యక్రమాలు ఇందుకే ఉద్దిష్టమైనాయి ఇది జయప్రదంగా అమలు జరిగేటట్లు చెయ్యడంలో గ్రామీణులు సహకరించాలి.

"గ్రామీణులు తమ పంచాయతీలను సునంఘటితం చేసికొని, వాటికి ఇతోధికారాలను కల్పించుకోవాలి ఈ విషయంలో ప్రభుత్వం కూడా సహాయపడుతుంది గ్రామీణులు పరస్పరం సంప్రతింపుల ద్వారా తమ వివాదాలను తీర్చుకోవాలి

"నేడు కూడా కొన్ని వర్గాలవారి పట్ల ముఖ్యంగా హరిజనుల పట్ల విచక్షణ చూపబడడం శోచనీయం ఈ విచక్షణను రద్దు చెయ్యాలి హరిజనులకు సమానమైన గౌరవ ప్రతిపత్తి కల్పించాలి. ధనికులకు, పేదలకు మధ్యగల అంతరాన్ని కూడా పరిహరించాలి."

పట్టింపులతో ప్రధానికి విరాళమివ్వని గ్రామీణులు

న్యూఢిల్లీ, జూన్ 13—ప్రధాని నెహ్రూకు రెండువేల రూపాయలు విరాళమిస్తామని కొందరుపెద్దలు వాగ్దానంచేసికూడా యెవరు దానిని ఆయనకు అందజేయాలనేవిషయమై పేచీ వచ్చినందున అసలు విరాళ మివ్వడమే మానేశారు.

ఢిల్లీ కమ్యూనిటీ ప్రాజెక్టుప్రాంతంలో పర్యటిస్తూ ప్రధాని నెహ్రూ నరేల గ్రామం వచ్చినపుడు ఈ సంఘటన జరిగింది. ప్రధాని నెహ్రూ యిక్కడకురాగానే గ్రామీణులు ఆయనకు విరాళమివ్వడానికి తీర్మానించుకొన్నట్టు రాష్ట్ర అభివృద్ధిశాఖామంత్రి తెలియజేశారు ప్రధాని నెహ్రూ కొంతసేపునిరీక్షించి విరాళ మేదని అడిగారు చివరకు, ఎవరు అందజెయ్యాలనేవిషయమై పట్టింపులు తెగనందున విరాళమివ్వలేదని తెలియవచ్చింది.

రష్యాపై అట్లీ విమర్శ

బ్రాడ్‌ఫర్డ్ (యార్క్‌షైర్), జూన్ 12—జెనీవా సమావేశంవల్ల ప్రయోజనం చేకూరవచ్చుననే ఆశ ఇప్పుడు బొత్తిగా సన్నగిల్లిపోయిందని బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు మిస్టర్ క్లెమెంట్ అట్లీ నేడిక్కడ జరిగిన మహిళా సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు

ఆయన ఇంకా యిలా వివరించాడు:

"వివాదాన్ని చంపుకోవాలంటే ఉభయపక్షాలకు కూడా పట్టు విడుపువుండాలి. ఇంతవరకు సోవియెట్ రష్యా తన పట్టుదలను అణుమాత్రం కూడా సడలించలేదు "

సిమ్లా, జూన్ 12— ఇండియాలో [illegible] రాయబారిగా నియమించబడిన [illegible] ఇక్కడ [illegible] నివాస్‌లో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో ప్రెసిడెంట్‌కు తన నియామకపత్రాలను సమర్పించారు.

తిరుపతి బిల్లుకు ప్రెసిడెంటు ఆమోదం సమస్య

కొన్ని చిక్కులగురించి న్యాయశాఖ పరిశీలన

కర్నూలు, జూన్ 13—శ్రీ వెంకటేశ్వరం యూనివర్శిటీ బిల్లులో పేర్కొనబడిన విధంగా ఆ ప్రాంతంలోని కళాశాలలు ఆంధ్ర యూనివర్శిటీకి అనుబంధం చేయబడుతాయనే దృష్టితో రాయలసీమ ప్రాంతంలోని కాలేజీల అధికారులు వచ్చే ఏడాదికి తమ కార్యక్రమాలను రూపొందించుకొంటున్నారు.

కాలేజీలలో సీట్లకోసం దరఖాస్తులు పెట్టుకొనేవారికి తమతమ కోర్సులు ఆంధ్ర యూనివర్శిటీ వారిచే నిర్ణయించబడిన విధంగా వుంటాయని అధికారులు తెలియజేశారు

ప్రెసిడెంటు ఆమోదం కోరవలసిన అవసరం ఏర్పడే విధంగా ఈ యూనివర్శిటీ బిల్లు "రిజర్వుడు" బిల్లుగా పరిగణించబడాలో లేదో అన్న విషయంపై సెక్రటేరియట్ ఉద్యోగులు ఇంకా నిశ్చితాభిప్రాయానికి రాలేదు

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీకి [illegible]లర్‌గా ప్రధాన న్యాయమూర్తిని నియమించడానికి ప్రెసిడెంటు నుంచి చట్టరీత్యా అనుమతి (లీగల్ శాంక్షన్) పొందాలో, లేక కేవలం పరిపాలనారీత్యాఅనుమతి (అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్) పొందాలో అన్న సమస్యను న్యాయశాఖవారు ఇంకా ఇక్కడ పరిశీలిస్తున్నారు

అటువంటి నియామకానికి ఒకవేళ చట్టరీత్యా అనుమతి పొందడం అవసరమయ్యే పక్షంలో అటువంటి దట్టాన్ని ప్రవేశపెట్టడానికే ముందుగానే దానిపై ప్రెసిడెంటు ఆమోదం అవసరం

రామమూర్తి కమిటీలో ఒక సభ్యునిగా, న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరావుగారిని నియమించడంపట్ల ఇండియా ప్రభుత్వం చాల తీవ్రమైన ఆక్షేపణ ప్రకటించిన దృష్ట్యాఛాన్సలర్‌గా ప్రధాన న్యాయమూర్తిని నియమించడానికి ప్రెసిడెంటు ఆమోదిస్తారో లేదో అనే సందేహం కూడా కొంత వుంది.

ఛాన్సలర్‌గా ప్రధాన న్యాయమూర్తిని నియమించాలనే నిబంధన కూడా అస్పష్టంగా వుంది. ఆ ప్రధాన న్యాయమూర్తి ఏ కోర్టుకు చెందివుండాలో అనే విషయం స్పష్టీకరించబడకుండా వదలివేయబడింది.

అయినా, ఇది "ప్రధానమైన" లోపంగా పరిగణించబడే పక్షంలో ఆర్డినెన్సు ద్వారా అది వెంటనే సరిదిద్దబడగలదని, ఆ తర్వాత అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు ఆ మేరకు సవరణను ప్రతిపాదించవచ్చుననీ న్యాయ వర్గాలవారు అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ చట్టం కూడా ఆంధ్ర, మద్రాసు, అన్నామలై యూనివర్శిటీల చట్టాలు ఏ పద్ధతిప్రకారం రూపొందించబడినవో దాదాపు అదేపద్ధతి ననుసరించి రూపొందించబడిన దృష్ట్యా మొత్తం చట్టానికి సంబంధించినంతవరకు ఎటువంటి చిక్కులు ఏర్పడవని ఆశిస్తున్నారు.

ఛాన్సలర్ నియామకానికి సంబంధించి ఒకే ఒక నిబంధనవల్ల ఏర్పడినచిక్కులు పవారంలో న్యాయశాఖా మంత్రి ఢిల్లీ సందర్శన సమయంలో విడిపోగలవని భావిస్తున్నారు

పంచవర్ష ప్రణాళికపై విమర్శల

ఆర్థిక మంత్రి సమాధానం

కోయిలోన్, జూన్ 13—పంచవర్ష ప్రణాళిక జయాపజయాలను నిర్ణయించడంలో వరకు ఏ దేశంలోను వినియోగించబడని పద్ధతను యిక్కడ వినియోగించడం అనవసరమని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి. దేశ్‌ముఖ్ నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు. ప్రజా-సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు ఆచార్య కృపలానీ యిటీవల చేసిన విమర్శలనుగురించి ప్రస్తావిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

అయితే కేరళ రాష్ట్రంలోని ప్రజా-సోషలిస్టు మంత్రివర్గంమాత్రం పంచవర్ష ప్రణాళికను గురించి ఎటువంటి అభిప్రాయం కలిగివున్నా, దాని అమలులో మాత్రం సహకరిస్తూనే వున్నారని ఆయన పేర్కొన్నారు.

జాతీయ ప్రణాళిక ఋణంగురించి ప్రస్తావిస్తూ, జనసామాన్యపు తోడ్పాటును రాబట్టాలని కోరుతున్నామని, ఇదిపెట్టుబడిపెట్టే సంస్థలు ఆధారపడవలసిన మామూలు ఋణం వంటిది కాదని ఆయన అన్నారు.

దేశ్‌ముఖ్ దంపతులు నేడు నిర్విరామ కార్యక్రమంలో పాల్గొనవలసివచ్చింది. రిక్కడ నాలుగు గంటలు గడిపి ఎర్నాకుళం వెళ్లారు

వీరు తిరువేండ్రంలో వుండగా, కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళే, రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ పి ఎస్. నటరాజపిళ్ళే యితర మంత్రులు శ్రీ దేశ్‌ముఖ్‌ను కలిసికొన్నారు రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితి గురించి, పంచవర్ష ప్రణాళిక రాష్ట్రంలో ఎంతవరకు అమలు జరిగిందనే విషయం గురించి వారు ఆర్థిక మంత్రికి వివరించారు.

కృష్ణా సిమెంటు వర్కర్ల సమ్మె విరమణ

మంగళగిరి, జూన్ 13—కృష్ణా సిమెంటు కంపెనీ వర్కర్ల యూనియన్‌వారికి ఆంధ్ర సహకార శాఖామాత్యులు శ్రీ [illegible] సంజీవయ్యగారు యిచ్చిన హామీ పురస్కరించుకొని యూనియన్‌వారు సమ్మె విరమించి 14 వ తేదీనుంచి పనిలోకి వెళుతున్నారు [illegible] యూనియన్‌వారు కోరిన కోర్కెలలో కొన్ని మేనేజ్‌మెంటువారిచేత ఒప్పించడానికి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

కేశములు సౌందర్యాభి వృద్ధికి
కాశ్మీర్-కుసుం
ఇష్టమైన నూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సౌంటలక్స
దురద, గజ్జిలు కాట్లు పుటిపలకు
ప్రేమ్‌లీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజన్‌గూడు-సంధ్లపాడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు
యునైటెడ్ కన్సరన్, మద్రాస్-1
బ్రాంచి :— బెజవాడ

ఇన్‌డస్‌కో


హోరిజంటల్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
హో ప 6/7, 8/9, 11/12
ఆర్ పి ఎం 500, 500, 425
సోల్ ఏజంట్లు
ఇండస్ట్రియల్ స్టోర్సు కంపెనీ,
2 ఎర్రబాలుచెట్టి వీధి, జి టి మద్రాసు-1
Gram: ONAN Phone 55598

కావలెను
విస్తార ప్రచారంలో ఉన్న "స్క్రీన్" ఫిలిం వారపత్రికకు హైదరాబాద్ స్టేట్‌లో దిగువచోట్ల సెల్లింగ్ ఏజంట్లు కావలెను
1 ఖమ్మంమెట్టు
2 జనగాం
3 తండూర్
4 పూర్ణా
5 జగతియాల్
వివరములకు : సర్క్యులేషన్ మేనేజరు,
"స్క్రీన్"
న్యూస్ పేపర్ హౌస్,
పాసూన్‌డాక్, కొలాబా, బొంబాయి - 5.



లాకాలమువచ్చును

ఫ్రాన్సులో నూతన మంత్రి వర్గ స్థాపన సమస్య

మెండీస్-ఫ్రాన్సుకు ప్రెసిడెంట్ ఆహ్వానం

పారిస్ జూన్ 14—

ఫ్రెంచి ప్రెసిడెంట్ రెనీ కోటీ నిన్నరాత్రి ప్రధాని జోసఫ్ లానియల్ రాజీనామాను ఆమోదించి, కొత్త మంత్రివర్గాన్ని స్థాపించవలసిందిగా రాడికల్‌పార్టీ నాయకుడు పియర్ మెండీస్-ఫ్రాన్సును కోరాడు.

ముష్యూర్ మెండీస్-ఫ్రాన్సు "తరుణం మించిపోకుండా వియత్‌మిన్ నాయకుడు డాక్టర్ హోచి-మిన్‌తో ఫ్రాన్సు ముఖాముఖి సంప్రతింపులు జరపా''లని కొన్ని సంవత్సరాలుగా వాదిస్తున్నాడు.

ముష్యూర్ జోసఫ్ లానియల్ ఇండో-చైనా విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ మొన్న ఫ్రెంచి పార్లమెంటు అభిశంసన తీర్మానాన్ని ఆమోదించిన ఫలితంగా ఆయన మంత్రివర్గం పతనమైన సంగతి పాఠకులకు విదితమే.

అయితే, రాడికల్ నాయకుడు ముష్యూర్ మెండీస్-ఫ్రాన్సు తాను ప్రధాని కావడానికి అవసరమైన 314 వోట్లను పార్లమెంటులో సంపాదించు కొనలేక పోవచ్చునని భావింపబడుతున్నది.

ముష్యూర్ మెండీస్-ఫ్రాన్సు కొత్త ప్రభుత్వాన్ని స్థాపించడానికి నేడు అంగీకరించాడు ఇది 1944 తరవాత ఫ్రాన్సులో నెలకొల్పబడిన మంత్రివర్గాలలో 21 వది కాగలదన్నమాట

పార్లమెంటులో డీగోల్ పార్టీ నాయకుడు చార్లెస్ డీగోల్ ప్రధానిగా కొత్త ప్రభుత్వం ఏర్పడాలని విన్నరాత్రి వాదించారు అయితే, ప్రస్తుత ఘట్టంలో జనరల్ డీగోల్‌ను తిరిగి రంగంలోనికి తీసుకురావడం సాధ్యపడదు గనక, ఇప్పుడు కేవలం ఇండో-చైనా, ఉత్తర ఆఫ్రికా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తూ త్వరలోనే కొత్త జనరల్ ఎన్నికలకు ఏర్పాటులు చేయగల మంత్రివర్గం నెలకొల్పబడవలసి వుంటుందని వీరు ప్రత్యామ్నాయ మార్గంగా సూచించారు కూడా.

ముష్యూర్ బిదో నాయకత్వం క్రింద పనిచేస్తున్న పాప్యులర్ రిపబ్లికన్‌ల వోట్లు కూడా వుంటే తప్ప ప్రధాని కాగోరే నాయకునకు పార్లమెంటులో మెజారిటీ వోట్లు రాబోవు

ఇండో-చైనాలో శాంతి స్థాపనకు గల సమస్త మార్గాలు అన్వేషించబడాలని పార్లమెంటులోని వివిధ పార్టీ నాయకులందరు కూడా కోరుతున్నారు. అయితే, వీరిలో చాలామంది ఇండో-చైనానుంచి ఫ్రెంచి సేనలను తక్షణం ఉపసంహరించుకోబూనడం ఆత్మహత్యాసదృశమే కాగలదని హెచ్చరిస్తున్నారు

కొత్త ప్రభుత్వం యూరోపియన్ రక్షణ వ్యవస్థ సంగతి ఎటూ తేల్చకుండా కాలవిలంబన జరగవలసి వుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు

ముష్యూర్ మెండీస్-ఫ్రాన్సు నిన్నరాత్రి ప్రెసిడెంట్ కోటీని కలుసుకొని ఆయనతో రెండు గంటలసేపు సంభాషించాడు. ఈ సంభాషణలలోనే కొత్త మంత్రివర్గాన్ని స్థాపించవలసిందిగా ప్రెసిడెంట్ ఆయనను కోరాడు.

అటుపిమ్మట మాజీప్రధాని ముష్యూర్ లానియల్ ప్రెసిడెంటిను కలుసుకున్నాడు ఈ సమావేశానంతరం ముష్యూర్ లానియల్ ప్రెసిడెంట్ తన రాజీనామాను ఆమోదించినట్టు ప్రకటించాడు.

మాంచెస్టర్ హోటల్‌లో వర్ణవిచక్షణ

మాంచెస్టర్, జూన్ 13—సిమన్ ఒలనార్వాజా అనే నైజీరియన్ తన కేఫ్‌లో వర్ణజాతులకు ప్రవేశం నిరాకరించాడు

మీరు కేఫ్‌లో అల్లరులు రెచ్చగొడుతున్నందున ఈ చర్యకు దిగినానని ఆయన అన్నాడు. ప్రశాంతంగా ఉండమని కోరితే, నేను శ్వేత జాతీయుల పక్షం వహిస్తున్నానని అంటున్నారు. నా కేఫ్‌లో అల్లరులు లేకుండా ప్రశాంతి కాపాడడంకోసం నల్లవారిని రానివ్వదలచలేదని" కూడా ఆయన పేర్కొన్నాడు

"వర్ణజాతులవారు లోనికి రాకూడదు" అనె బోర్డును కేఫ్ వాకిట తగిలించాడు

రెడ్‌షర్ట్ నాయకుల సహకారంకోసం పాక్-గవర్నర్-జనరల్ కృషి

ఖాన్ సాహెబ్‌తో తిరిగి మంతనాలు

కరాచీ, జూన్ 13—

పాకిస్తాన్ గవర్నర్-జనరల్ మిస్టర్ ఘులాం మహమ్మద్ సరిహద్దు రాష్ట్రం మాజీ ప్రధాని డాక్టర్ ఖాన్‌సాహెబ్‌తో తిరిగి సంప్రతింపులు ప్రారంభించాడు. గవర్నర్-జనరల్ వేసంగి మకాం అబొట్టాబాద్‌లో ఈ సంప్రతింపులు జరిగాయి.

ఈ సంప్రతింపుల ఫలితంగా డాక్టర్ ఖాన్‌సాహెబ్ సరిహద్దు గాంధి ఖాన్ అబ్దుల్ గప్పార్‌ఖాన్‌తో చర్చలు జరపడంకోసం ఆయన ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్న ముర్రే కొండలకు వెళ్లాడు.

మహాసభ జరపడం నిమిత్తం రెడ్‌షర్ట్ అగ్ర నాయకులందరినీ ఖాన్ అబ్దుల్ గప్పార్ ఖాన్ ఆహ్వానిస్తాడని తెలుస్తున్నది.

డాక్టర్ ఖాన్ సాహెబ్ విడుదలైన వెంటనే కరాచీకివచ్చి పాకిస్తాన్ ప్రభుత్వం దేశీయ శాఖా మంత్రి ముస్తాక్ అహమదీ గుర్మానీకి పెక్కు వారాలపాటు అతిథిగా వుండడం, ఖాన్ అబ్దుల్ గప్పార్ ఖాన్ ఇస్లామాబాద్‌లో అద్దె ఇంట్లో వుండడం ''ఆంధ్రపత్రిక'' పాఠకులకు విదితమే.

అప్పుడు ఖాన్ సోదరులకు ప్రభుత్వానికి జరిగిన సంప్రతింపులు ఫలితం పొందలేదు. అప్పుడు అపరిష్కృతంగా వదలిన విషయాలను తుదిసారిగా నిర్ణయించాలనే దృష్టితోనే గవర్నర్‌జనరల్ మరల ప్రస్తావన తెచ్చారు.

సరిహద్దురాష్ట్రాన్ని రాజ్యాంగరీత్యా, పాకిస్తాన్ ప్రభుత్వం ప్రణాళికలో ఖాన్ సోదరుల సహకారంతోను పునర్నిర్మాణం చేయడం విషయమై చర్చలు జరుగుతున్నాయని తెలుస్తున్నది.

రెడ్ షర్ట్ సంస్థపై ఇంకా నిషేధంవున్నది గప్పార్‌ఖాన్‌కు స్వరాష్ట్రానికి వెళ్లడానికి పాక్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడం పాఠకులకు విదితమే ప్రస్తుతం జరుగుతున్న చర్చల పర్యవసానాన్నిబట్టిపైన పేర్కొన్నరెండు విషయాలపై పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయం ఆధారపడి వుంటాయి.

పరిస్థితులు మారాయి గనుక రెడ్ షర్ట్ విధానంకూడా మారాలని ఖాన్ అబ్దుల్ గపార్ ఖాన్ ఆయనఅనుయాయులు కొందరు మినహా అత్యధిక సంఖ్యాకులైన రెడ్‌షర్ట్ నాయకులందరు అభిప్రాయపడుతున్నారు విధానం మార్పువల్ల దేశానికి, ఉద్యమానికి ప్రయోజనం వుండగలదని వారి అభిప్రాయం గప్పార్‌ఖాన్ ముగ్గురు కుమారులు ఈ అభిప్రాయంతో వున్నారని, డాక్టర్ ఖాన్ సాహెబ్‌ను సమర్థిస్తున్నారని తెలుస్తున్నది

గవర్నర్ పరిపాలనకు ఢాకా విద్యార్థుల నిరసన

ఢాకా, జూన్ 3—వేసవి సెలవుల తర్వాత నిన్న తెరువబడిన ఢాకా, జగన్నాథ్ కాలేజీల విద్యార్థులు గవర్నర్ పరిపాలనకు నిరసనగా కళాశాలలను మూసివేశారు పార్లమెంటరీ ప్రభుత్వం నెలకొనాలని కోరుతూ, ప్రజల వాంఛలపట్ల నైతికంగా సానుభూతి తెలుపుతూ బెంగాలీలో కరపత్రాలు పంచిపెట్టారు.

విద్యార్థుల సమ్మెను గురించి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నేడు చేసిన ప్రకటనలో సమ్మెకు గల కారణాలను తెలుపలేదు కళాశాలకు గైర్ హాజరు కావద్దని అధికారులు చేసిన అభ్యర్థనలు, బతిమాలాడాలు ఫలించలేదని, నేడు వుదయం 20 మంది విద్యార్థి ముఠా నాయకులు అరెస్టు చేయబడ్డారని తెలుపబడింది

తమ ప్రవర్తనకు పశ్చాత్తాపం తెలిపి, ఇకమీద కాలేజీ అధికారుల ఆజ్ఞలను వుల్లంఘించబోమని వ్రాతమూలంగా హామీ యిచ్చిన మీదట వారు సాయంకాలం విడుదలచేయబడ్డారని ప్రకటనలో తెలుపబడింది.

నేడు వుదయం ప్రారంభమైన యూనివర్శిటీ పరీక్షకు మామూలుగానే అందరూ హాజరయ్యారని ప్రభుత్వప్రకటనలో తెలుపబడింది

సమ్మెచేసిన విద్యార్థులు ప్రజలపట్ల నైతికంగా సానుభూతి చూపుతూ బెంగాలీలో కరపత్రాలు పంచిపెట్టారని కరాచీ పత్రికలు ప్రకటించాయి

సరిహద్దు రాష్ట్రం అవామీ నాయకుని డిటెన్షన్

లాహోర్, జూన్ 13—సరిహద్దు రాష్ట్రం అవామీ లీగ్ నాయకుడు అఖిల పాకిస్తాన్ అవామీ లీగ్ కార్యవర్గ సభ్యుడు ఆరబ్ అబ్దుల్ గఫ్ఫూర్ నిన్న ఫ్రాంటియర్ క్రైమ్స్ రెగ్యులేషన్స్ 406 వ సెక్షన్ కింద పెషావర్‌లో అరెస్టు చేయబడ్డాడు.

రషీదీ ప్రభుత్వం ఖైదీలందరినీ విడుదలకు వుత్తరువు చేసినప్పుడు విడుదల చేయబడిన రాజకీయపు డిటెన్యూలలో ఈయన ఒక్కడు ఈయన లోగడ ఇదే సెక్షన్ కింద నాలుగున్నర సంవత్సరాలపాటు డిటెన్యూగా వున్నాడు.

ఢాకా, జూన్ 11—తూర్పు బెంగాల్‌లో అమలులోవున్న సెన్సార్‌షిప్ నిబంధనలను ప్రభుత్వం నిన్న రాత్రి నుంచి రద్దు చేసింది.

మే 30 వ తేదీని యునైటెడ్ ఫ్రంట్ మంత్రి వర్గం బర్తరఫ్ చేయబడి గవర్నర్ పరిపాలన నెలకొన్నది మొదలు ప్రెస్ సెన్సార్‌షిప్ విధించబడింది.

లంబాడీ కన్య జ్ఞాన తృష్ణ

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేకరి)

తిరువత్తూరు, జూన్ 13—మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజ నాడార్ గారు ఈ ప్రాంతంలో పర్యటిస్తున్న సందర్భంలో ముత్రాలి అనే ఒక లంబాడీ కన్య ముఖ్యమంత్రిని చూచి, తనకు గుడియాత్తం ట్రెయినింగ్ స్కూలులో ట్రెయినింగ్ పొందడానికి ప్రవేశం ఇప్పించవలసిందని కోరుతూ, స్వంత దస్తూరీతో వ్రాసిన దరఖాస్తును అందజేసింది తన తెగవారిలో తనే తొలి వుపాధ్యాయిని కావడానికి అవకాశం కలిగించాలని, తన తెగవారిలో విద్యావ్యాప్తికి తోడ్పడగలనని ఆమె అభ్యర్థించింది

ముత్రాలి వెంట ఆమె తల్లి కూడా వచ్చింది తన తెగకు మామూలైన రంగురంగుల దుస్తులతో ఆమె ఎంతో విజయగర్వంతో ముఖ్యమంత్రితో ముచ్చటిస్తూ ఇలా అన్నది: "నేనే మా తెగవారిలో ఇ ఎస్ ఎల్ సి పరీక్షలో వుత్తీర్ణత పొందిన మొదటి వ్యక్తిని ఉపాధ్యాయిని అయి, అజ్ఞానం, అవిద్య కరుడుగట్టిన మా తెగవారిలో జ్ఞానప్రకాశం ప్రసరింపచేయడం నా జీవితలక్ష్యం చూచారా నా దస్తూరీ ఒక్క మగవానికైనా విద్యాగంధంలేని మా తెగవారిలోనేను థర్డ్ ఫారంవరకు చదివినమేకాక, ఇంతటి మంచి దస్తూరీ వ్రాయడం విశేషంకాదూ ? ఉపాధ్యాయిని కావడం నా లక్ష్యం. ఈ లక్ష్యసాధనకు తోడ్పడండి "

ముఖ్యమంత్రి ముత్రాలికి తగు సహాయం చేస్తానని హామీయిచ్చి, వెంటనే ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందని తన ప్రైవేటు సెక్రటరీని ఆదేశించారు

ఆసియాలో శాంతిసాధన

అమెరికా వైస్ ప్రెసిడెంట్ నిక్సన్ ప్రతిపాదన

విట్టైర్ (కాలిఫోర్నియా), జూన్ 12—ఇండో-చైనాలోవలె దురాక్రమణకు కమ్యూనిస్టులు అనుసరిస్తున్న కొత్తవిధానాలను విఫలం చెయ్యడానికి అమెరికా ఆసియన్ శక్తులను సమర్థించాలని అమెరికా వైస్-ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ నేడు యిక్కడి విట్టైర్ కళాశాలలో పట్టపరీక్షకు చదువుతున్న విద్యార్థుల సమావేశంలో అన్నాడు

ఒక విదేశం స్వయంగా ఆదేశిస్తూ కంట్రోల్ చేసే విప్లవాన్ని లేవదీయడం ఒక విధానమని, అయితే ఆ విధానాన్ని రూపుమాపడంవరకే విదేశాల సహాయం పరిమితమై వుండరాదని, అది ప్రపంచమంతట అనేక ఇండో-చైనాలను సృష్టింపగలదనీ ఆయన అన్నాడు.

ఎవరికి లొంగిపోనవసరం లేకుండా శాంతిని సాధించాలి దానికి ఆత్మరక్షణ స్తోమతను పెంపొందించుకొనడమే ప్రాతిపదికగా వుండాలి కమ్యూనిస్టు ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో అమెరికా ఈ విధానాన్నే అవలంబించాలి"అనికూడా మిస్టర్ నిక్సన్ అన్నాడు.

లావోస్, కంబోడియాలపై వియత్‌మిన్ దండయాత్ర

సమితికి ఫిర్యాదు చేయడం సముచితం కాగలదని మిస్టర్ రిచర్డ్ కేసీ ప్రకటన

జెనివా, జూన్ 14—

లావోస్, కంబోడియాలపై వియత్‌మిన్ "దండయాత్ర" సమస్యను మిత్రరాజ్య సమితికి ప్రతిపాదించడం "అత్యంత సముచితం, సమర్థనీయం'' కాగలదని ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ నిన్న రాత్రి ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

ఈ ప్రతిపాదనను ప్రస్తుతం జెనీవా సమావేశంలో పాల్గొంటున్న నాన్-కమ్యూనిస్టు రాజ్యాలన్నీ కూడా పూర్తిగా బలపరచగలవా అని ప్రశ్నించగా, "అందుకు ప్రాతికూల్యమేమీ వుండబోదనే భావిస్తున్నా"నని మిస్టర్ కేసీ జవాబు చెప్పాడు.

ప్రస్తుతసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం కేవలం కొరియా సమస్యకు మాత్రమే పరిమితం చేయబడిన దృష్ట్యా ఈ ప్రతిపాదనపై వెంటనే చర్యతీసుకొనబడగల అవకాశం వున్నదా ? అని ప్రశ్నించగా, "ఎప్పుడుకోరితే అప్పుడు జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని జరపడానికి అవకాశం వుందనే వున్న"దని ఆయన సమాధాన మిచ్చాడు.

అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు మిస్టర్ బెడెల్‌స్మిత్‌తో, అరగంటసేపు సంప్రతించి వచ్చిన పిమ్మట ఈ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మిస్టర్ కేసీ ఇంకా క్రింది విధంగా వివరించాడు:

"లావోస్, కంబోడియాల ప్రజలకు, వియత్‌నామ్ ప్రజలకు జాతి సామ్యం ఏ మాత్రం కూడాలేదు. అయినప్పుడు ఆ రెండు రాష్ట్రాలపైన తమ దండయాత్రను వియత్‌మిన్ కమ్యూనిస్టులు ఏ విధంగా సమర్థించుకొనగలరో నాకు బోధపడడం లేదు.

"ఆ రాష్ట్రాలలో వియత్‌మిన్ సేనల ఉనికి ఎంతమాత్రం సమర్థనీయం కాదు

''జెనీవాలో కమ్యూనిస్టులు ప్రదర్శిస్తున్న వైఖరి నాన్-కమ్యూనిస్టు రాజ్యాలమధ్య సహకారభావం మరింత బలపడడానికి ఉపకరించింది

"జెనీవా సమావేశం విఫలమైతే, ఆగ్నేయ ఆసియాకు కట్టుదిట్టమైన రక్షణ సన్నాహాలను గురించి చర్చించవలసిన తరుణం వచ్చిందన్న మాటే

"ఈ సన్నాహాల ఫలితంగా కమ్యూనిస్టులు అతిక్రమించరాని ఒక రక్షణ రేఖను మనం గీసి అక్కడ సర్వసన్నద్ధంగా నిలువవలసి వుంటుంది ఇదే జరిగితే దానికి బాధ్యత యావత్తు కమ్యూనిస్టులదే కాగలదు

"కాగా జెనీవాలో కమ్యూనిస్టులు కొంతేం రాజీకివస్తే, మనం ఇట్టి కఠిన చర్యలను తీసుకోవలసిన అవసరమే వుండబోదు.

"పోతే, జెనీవా సమావేశంలో కమ్యూనిస్టులు అనుసరిస్తున్న మొండివైఖరి ఫలితంగా నాన్-కమ్యూనిస్టు రాజ్యాలు తమ అభిప్రాయభేదాలను తొలగించుకొని మరింత సమైక్యభావాన్ని ప్రదర్శిస్తున్నవి ఇది మిక్కిలి శుభదాయకం

"ఇక కమ్యూనిస్టులతో సంప్రతింపులు జరపడంవల్ల కలుగగల ప్రయోజన మేమీ నాకు కానరావడం లేదు "

మెనన్, ఈడెన్, స్మిత్‌లతో కేసీ చర్చలు

జెనీవా, జూన్ 13—ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ ఆర్ జి కేసీ నిన్న రాత్రి ఇక్కడకు రావడంతోనే బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌ను కలుసుకొని ఇండో-చైనాపై చర్చలలో ఏర్పడిన ప్రతిష్టంభన నివారణకు తాను తీసుకువచ్చిన క్రొత్త ప్రతిపాదనలను గురించి ఆయనతో చర్చించాడు

మిస్టర్ కేసీ నేడు అమెరికన్ ప్రతినిధి వర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్‌ను కూడా కలుసుకొని చర్చలు జరిపాడు.

పిమ్మట, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి ఇక్కడ ఇండో-చైనా, కొరియా సమస్యలపై జరుగుతున్న సంప్రతింపులలో అనధికార ''మధ్యవర్తి''గా వ్యవహరిస్తున్న శ్రీ వి. కె కృష్ణమీనన్‌ను కలుసుకున్నాడు

ఫ్రెంచి ప్రతినిధి వర్గానికిచెందిన సీనియర్ సభ్యులు ఒక్కరు కూడా ప్రస్తుతం ఇక్కడ లేనందున నేటికి ఏర్పాటుచేయబడిన ఈడెన్-మొలటావ్ సమావేశం వాయిదా వేయబడింది

ఇండో-చైనాలోని రెండు చిన్న రాష్ట్రాలు-లావోస్, కంబోడియాల భవితవ్యం ఒక పెద్ద క్లిష్ట సమస్యగా పరిణమించకుండా నివారించే నిమిత్తం, ఆ విషయమై ఉభయపక్షాల మధ్య ఒక సమాధాన మార్గాన్ని రూపొందించడానికి ఈ ఈడెన్-మొలటావ్ సమావేశం ఉద్దేశించబడింది

ఈ రెండు రాష్ట్రాలకు సర్వస్వతంత్ర ప్రతిపత్తి విషయమై పాశ్చాత్య రాజ్యాల మధ్య ఏర్పడిన వివాదం ఒక పెద్ద విషమ సమస్యగా పరిణమించి, రాజీ కుదరకపోతే అది సాయుధ సంఘర్షణకు సయితం దారి తీయవచ్చునని ఇచ్చటి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

చౌ ఎన్-లైతో కృష్ణమీనన్ సంభాషణలు

మిత్రరాజ్య సమితిలో ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె కృష్ణమీనన్ నేడు చైనీస్ రిపబ్లిక్ ప్రధాని మిస్టర్ చౌఎన్-లైని కలుసుకొని ఆయనతో 135 నిమిషాల సేపు చర్చలు జరిపారు

ఇంతకు ముందు శ్రీ మీనన్ వియత్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్ వాన్ డాంగ్‌ను కలుసుకున్నారు నేటిరాత్రి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌ను కలుసుకొన వచ్చునని తెలుస్తున్నది

గడచిన మూడు వారాలుగా ఇండో-చైనా సమస్యపై ఉభయపక్షాల మధ్య సమాధానాన్ని కుదర్చడానికి మొత్తం తొమ్మిదిరాజ్యాల ప్రతినిధి వర్గాల నాయకులను కూడా ప్రయివేటుగా కలుసుకొని సంభాషణలు జరుపుతున్న శ్రీ మీనన్ రేపురాత్రే ఇక్కడనుంచి లండన్‌కు తిరిగి వెళ్లిపోతున్నారు ఆదిలో ఈయన మంగళవారం ఉదయం బయలు దేరడానికి ప్రయాణం పెట్టుకున్నారు.

రేపు ఉదయం ఈయన మిస్టర్ బెడెల్ స్మిత్‌ను, మిస్టర్ మొలటావ్‌ను కడసారి కలుసుకొనగలరని తెలుస్తున్నది

ఈయన ఇంతవరకు మిస్టర్ చౌ ఎన్-లైని మొత్తం తొమ్మిది సార్లు కలుసుకొని సుదీర్ఘముగా చర్చలు జరిపారు.

బ్రిటిష్ కార్మిక మంత్రి సర్ వాల్టర్ మాంక్టన్, ఆయన భార్య నేటి మధ్యాహ్నం ఇక్కడ శ్రీ మీనన్‌ను కలుసుకున్నారు.

శ్రీ కృష్ణమీనన్‌కు వచ్చే బుధవారం నాడు గ్లాస్గో విశ్వవిద్యాలయం 'డాక్టర్ ఆఫ్ లా' గౌరవ బిరుదాన్ని ప్రసాదిస్తున్నది

ఈయన గురువారం నాటికి న్యూయార్క్‌కు వెళ్ళి మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంలో ఇండియా ప్రతినిధిగా పాల్గొనగలరని తెలుస్తున్నది

శ్రీ మీనన్ ఇక్కడ కమ్యూనిస్టు, నాన్-కమ్యూనిస్టు ప్రతినిధివర్గాల నాయకులతో తాను జరుపుతున్న సంప్రతింపుల ఫలితాలను గురించి ప్రధాని జవాహర్‌లాల్ నెహరూకు ఎప్పటికప్పుడు తెలియపరుస్తున్నారు

రష్యాలో "అమెరికన్ గూఢచారులకు" శిక్ష

బానిసశిబిరంలో 25 ఏళ్ల జైలులో వుండాలని సుప్రీంకోర్టు తీర్పు

మాస్కో, జూన్ 14—సోవియెట్ యూనియన్ సుప్రీంకోర్టు ఇద్దరు "అమెరికన్ గూఢచారులను" విచారించి, వారు 25 ఏళ్లు నిర్బంధ కార్మిక శిబిరాలలో జైలు శిక్షను అనుభవించాలని తీర్పుచెప్పినట్లు నేడు సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక "ప్రావ్దా" ప్రకటించింది

వ్లాడిమిర్ కాన్‌స్టాంటి నోవిచ్ గాలై, యూరీ అలెగ్జాండ్రోవిచ్ ఖామ్‌ట్జోవ్ అనే ఈ ఇద్దరు నేరస్తులకు పశ్చిమ జర్మనీలో అమెరికన్ రహస్య పోలీసు శాఖ ఏజెంట్లచే తర్ఫీదు యివ్వబడినట్టు కూడా ఈ పత్రిక వివరించింది.

వీరిద్దరు ఏ జాతికి, దేశానికి చెందినవారో తెల్పబడలేదు అయితే వారి పేర్లనుబట్టి వారు రష్యన్‌లో, యూక్రెయినియన్‌లో అయివుండవచ్చునని భావించబడుతున్నది

ఈ యిద్దరు వ్యక్తులు ఒక నార్వేజియన్ విమానంలో నార్వే-సోవియెట్ సరిహద్దుకు గా[illegible] అక్కడ నార్వేజియన్ సరిహద్దు అ[illegible] సహాయంతో మర్‌మన్‌స్క్ [illegible] రహస్యంగా ప్రవేశ పెట్టబడి [illegible] పేర్కొన్నది.

జెనీవా చర్చలను ముగించాలి

సెనెటర్ నోలెండ్ సూచన

వాషింగ్టన్, జూన్ 12—జెనీవా సమావేశాన్ని కమ్యూనిస్టులు ప్రచార సాధనంగా వినియోగించుకొంటున్నందున ఆ చర్చలను ముగించివేయవలసిందేనని అమెరికన్ రిపబ్లికన్‌పార్టీ నాయకుడు, విదేశ వ్యవహారాల సంఘ సభ్యుడు అయిన సెనెటర్ విలియం నోలెండ్ నేడు అన్నాడు

GOOD NEWS!
SQUAREWORD D-29
HAND DELIVERY BOXES
are now situated as shown below

MADRAS
Squareword Offices Express Estates, Mount Road
N. G Raju Bros 8|12, Thyagaraya Road, T Nagar
Sardayal, 45 Rattan Bazar
My Coffee Bar, 1|11 B, Mount Road
P S Rajan, News Mart, 52, Mannady Street
R S Vasan 10 Singarachari Street, Triplicane
Triplex 1|B, Hunters Road, Vepery
G C V Naidu 89, Mannady Street
Abdullah Cutlery Stores, Room No 4, Y M C.A Buildings, Esplanade.
Chakravarthy Bros 35 Main Road Perambur
K S Syed, Star News Agency Broadway
Kasim News Agency 5, Mannady Harbour Area
K Sankaran Nair, 96, M S Koil Street, Royapuram
BOMBAY
Sunday Standard Office, Sassoon Dock, Colaba
Sunday Standard Offices, 1st Floor Bharat House, Apollo St, Fort, Bombay
Psycho Press Podar Chambers 15 Store Lane Parsi Bazar St Fort Bombay
Rajaram Paper Stall, Dhobi Talao
Current Book Stall Opp Palace Talkies, Byculla,
B P Dhuri Newspaper Agent Shivaji Park, Dadar
Napoleon Book Stall Empire Building Boribunder Bombay
Circle Book Stall, Opp Broadway Cinema, Dadar Tram Terminus
BOMBAY—(Continued)
Liberty News Agency, Near Matunga Post Office, Matunga C R.
Khetsi P Shah, Harifal Agent, Prarthana Samaj, Vithalbhai Patel Road, Bombay-4
DELHI
Indian Express Offices, Mori Gate
New Book Depot, Connaught Place
Janta News Agency Arya Samaj Road, Karol Bagh
BANGALORE
Express Newspapers Ltd, 7, Kempe Gowda Road, (opposite Asiatic Building)
CALCUTTA
Makhu Ram & Co, 81, Harrison Road
COIMBATORE
Express Newspapers Ltd, No 12|17, Variety Hall Rd
HYDERABAD
Express Newspapers Ltd, 68 Kingsway, Secunderabad,
MADURAI
Express Newspapers Ltd, 165, West Masi St
SALEM
Express Newspapers Ltd, Town Railway Station Rd
TRICHINOPOLY
T S Rangachari, Agent Indian Express, No 6, China Bazaar Road, Teppakulam
TRIVANDRUM
Bhaskar's Book Shop, Opposite G P O
VIJAYAWADA
Express Newspapers Ltd, Gandhinagar

Extra Entry Forms (Free) and Cash Entry Receipts available at all the above addresses
Hand Delivery Boxes will be closed at 4 pm on Tuesday July 6
Closing Date for poster entries (including posted entries from Madras) is 6 pm on Tuesday July 6 Posted entries should be addressed to Squareword D-29 Express Estates, Madras-2

తేలు మంత్రము
ఎవరైనా తేలుకుట్టి బాధపడుచుంటే, మళయాల మంత్రవాది చేతితో తడిమినంతలో ఆ బాధ మాయం అవుతుంది మంత్రాలలో అంత గొప్ప శక్తి వుంది మంత్రశక్తి అనే పుస్తకంలో తేలు మంత్రము, పాము మంత్రము, పిశాచ, తాంత్రిక మొదలయిన అనేక రకాల మంత్రాలు, వాటి అద్భుత రహస్యాలు అన్నీవున్నాయి దీనిలో చెప్పిన ప్రకారము రోజుకి గంట ప్రయత్నిస్తే ఎలాంటి మంత్రాన్నయినా నేర్చుకోవచ్చు. మీకు ఎంతో వుపయోగమైన పుస్తకము దీని వెల పోస్టు ఖర్చులతోసహా రూ. 2/8/0 మాత్రమే ప్రతాప్ బుక్ డిపో మైలాపూరు, మద్రాసు-4 అనే ఎడ్రస్సుకు వ్రాసినచో ఒక పుస్తకము వి. పి. పోస్టుద్వారా మీకుకూడ పంపబడును.

కల్పనకంటె యదార్థమే విచిత్రమైనది

ఈ ముద్ర ఒరిజినల్ నాణ్యతను రూఢిపరచును.
దయా
వెజిటబుల్ హెయిరాయిల్
దయా కాస్మెటిక్సు (ఇండియా) లిమిటెడ్,
38, వెల్లాల వీధి, అమింజికరై, మద్రాసు-10

బి. ఐ. యస్. యన్. కంపెనీ లిమిటెడ్

S. S "RAJULA" (యస్. యస్. "రజూలా")
మద్రాసు – నాగపట్నం – పెనాంగ్ – సింగపూరు.
మద్రాసు నుండి 6-7-54 తేదీ నాగపట్టణం నుండి 7-7-54 తేదీ ప్రాంతాలలో పై స్టీమరు, మార్పుకు లోబడి, బయలుదేరును
సెలూన్ వసతి పూర్తిగా బుకింగ్ అయినది. బర్తులులేని ప్యాసేజి టిక్కెట్లు, భోజనంతోగాని, లేకుండగాని, కంపెనీ ఏజంట్లనుండి నరాసరి తీసుకోవచ్చును
దిగువ తెలిపిన ప్రయాణ, ఆరోగ్య డాక్యుమెంట్లు కలిగివుండవలెను
1 మలయాలోగాని, సింగపూరులోగాని ఇమిగ్రేషన్ అధికారులచే ఎండార్సు చేయబడిన ఎంట్రీ పర్మిటుతో సక్రమమైన ప్యాస్‌పోర్టు ప్యాస్‌పోర్టుమీద ఎండార్సుమెంటు చేయబడక పోయినపక్షంలో, ఇమిగ్రేషన్ అధికారులచే జారీచేయబడిన ప్రత్యేక ఎంట్రీ పర్మిటుగాని, విజిటర్ ప్యాసుగాని ప్యాసుపోర్టుతో కలిపి చూపవలెను. లేదా మలయా, సింగపూరులోని ఇమిగ్రేషన్ అధికారుల రీ-ఎంట్రీ పర్మిటువుండాలి. (ఫారం 1-డి 64 లేదా 65)
2 సెలూన్, బర్తులులేని ప్రయాణీకులందరు సదరు ఏరియా జూరిస్‌డిక్షన్ గల ఇన్‌కంటాక్సు ఆఫీసరునుండి 'ఏ' ఫారం పొందినతరువాత, ఇన్‌కంటాక్సు ఆఫీసర్లలో(విదేశాంగశాఖ)ఒకరినుండి క్లియరెన్సు లేదా ఎగ్జెంప్షన్ సర్టిఫికెట్లుపొందవలెను,
3 కలరాకు ఇనాక్యులేషన్ సర్టిఫికెట్లు, స్ఫోటకమునకు వాక్సినేషన్ సర్టిఫికెట్లు.
పెనాంగు, పోర్టుస్వెటెన్‌హాం, సింగపూరుకు సరాసరియున్ను, సింగపూరు వద్ద ట్రాన్‌షిప్‌మెంటుతో బాంగ్‌కాక్‌కున్ను సరుకులు అంగీకరింపబడును
ప్రయాణీకుల, సరుకుల బుకింగుల గురించి పూర్తి వివరములకు వ్రాయండి
బిన్నీ అండ్ కో (మద్రాసు) లి॥ 7, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
మధుర కంపెనీ లిమిటెడ్, ఫస్టులైన్ బీచ్ రోడ్డు, నాగపట్నం

ఉన్నతపదవికి ఉత్తీర్ణత పొందినవాడు

సవన్ ఒక్లాక్ బ్లేడ్ మీకు ఏలాటు అనుకులాలనిచ్చును
డబ్బును మిగిలించును - ముఖతేజస్సు - హా
ముఖక్షౌరం మరియు పరిశుభ్రత-విజయము
ప్రతిరోజు సవన్ ఒక్లాక్ బ్లేడ్‌తో క్షౌరం చేసుకోండి
7o'clock BLADES


క్లాన్ లైన్

ఎస్. ఎస్. "క్లాన్ మెకినాన్"
చేరు స్థలములు, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
21-6-54 23-6-54 26-6-54
డైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, లండన్, లివర్‌పూల్.

ఎస్. ఎస్. "క్లాన్ స్టువార్టు"
చేరు స్థలములు, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
1-7-54 3-7-54 6-7-54
డైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, లండన్, ఆంట్‌వర్ప్, రాటర్‌డాం, అవన్‌మౌత్, లివర్‌పూల్, గ్లాస్గో.

అటు తరువాత ప్రతి 10 దినములకొక సారి ప్రయాణము చేయుచుండును.

ఈ స్టీమర్లలో ట్రాన్‌షిప్‌మెంటులోను, బిల్లు ఆఫ్ లేడింగ్ మీదను, పశ్చిమ ఆఫ్రికా, కాంటినెంట్, యు యస్ ఏ పోర్టులకు సరుకులు అంగీకరింపబడును.

ఆర్డర్లు ఎక్కువగా వున్నచో స్టీమరు అలెగ్జాండ్రియా లేదా యే యితర నిర్దిష్టమైన యు కే లేదా కాంటినెంటల్ పోర్టుకు సరాసరి ప్రయాణము చేయును

షిప్పింగ్ ఆర్డర్లకు వ్రాయండి
గార్డన్ వుడ్‌రాఫ్ అండ్ కంపెనీ, (మద్రాసు) లిమిటెడ్.
పో. బా నెం 42 :: మద్రాసు - 1



"విశాలాంధ్ర సాధన భారం నిజాం ప్రజల భుజస్కంధాలమీదే కలదు"

హైదరాబాద్ సదస్సులో అధ్యక్షుని హెచ్చరిక

రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం

సికిందరాబాద్, జూన్ 14—నిన్న ఇక్కడ శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారి అధ్యక్షతన ప్రారంభమైన విశాలాంధ్ర సదస్సులో సత్వర విశాలాంధ్ర సాధనకు కార్యక్రమం నిర్ణయించబడింది.

సదస్సులో యావదాంధ్రదేశంనుంచి నాలుగువందల మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతినిధులలో పార్లమెంటు, అసెంబ్లీల ఆంధ్ర సభ్యులు కూడా కలరు.

హైదరాబాద్‌ను విచ్ఛిన్నంచేసి, వెంటనే విశాలాంధ్రను నెలకొల్పాలని భారత ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ రావి నారాయణరెడ్డి (ఎం పి) గారు ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడింది

సదస్సు అధ్యక్షుడు శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారి విన్నటి ప్రసంగంలో నిన్న ప్రచురించగా మిగిలిపోయిన భాగా లివి.

శ్రీశ్రీగారు నలభై సంవత్సరాల ఆంధ్రోద్యమాన్ని సమీక్షించినమీదట ఇలా అన్నారు —

విశాలాంధ్ర ఆవశ్యకత

"నలభై సంవత్సరాలు అవ్యాహతంగా సాగిన ఆంధ్రోద్యమ చరిత్ర ఇది ఇంతటితో ఆగిపోలేదు, ఆగిపోబోదు. ఆంధ్రరాష్ట్ర మొకటి ఏర్పడిందన్న మాటేగాని ముక్కచెక్కగా చెదరిపోయిన ముక్కోటి ఆంధ్రులు ఏకీభవించి తమ ఇల్లు తాము చక్కదిద్దుకొనగలిగేదాకా ఆంధ్రోద్యమానికి సార్థకత లేదు. విశాలాంధ్ర స్థాపనమే ఆంధ్ర జాతికి తక్షణ లక్ష్యం

"అయితే, కొందరడగవచ్చును "తమకు ప్రస్తుతానికి లభించిన రాష్ట్రంలో తృప్తిపడి, ఆంధ్రులు దానినే అభివృద్ధి చేసుకోకూడదా? ఇంతట్లో ఈ విశాలాంధ్ర ఆవశ్యకత ఏమి వచ్చింది?" అని: విశాలాంధ్ర నినాదం ఇంతటితో ఆగిపోదనీ, తెలుగువారిని చూచి కన్నడులు, మహారాష్ట్రులు తదితర భాషా ప్రాంతాలవారు ఐక్య కర్ణాటక, సంయుక్త మహారాష్ట్రాది ప్రత్యేక రాష్ట్రాలుకోరి, సరిహద్దు తగాదాలలో దేశాన్ని అల్లకల్లోలం చేస్తారనీ కూడా వీరనవచ్చును. ఈ రెండవ సందేహానికి మొదట సమాధానం చెబుతాను స్వాతంత్ర్యం అనేది ఏ ప్రజలకైనా ఉండాలా అక్కరలేదా అనేది సిద్ధాంతరీత్యా మొదట తేల్చుకుంటే వలసరాజ్యాల స్వాతంత్ర్య సమస్య ఎలా పరిష్కరించవలసి ఉంటుందో వేరే చెప్పనక్కరలేదు భారతదేశానికి స్వాతంత్ర్యోద్యమాలు బలపడి పోతాయని విన్న మొన్నటిదాకా బ్రిటిష్ కన్సర్వేటివులు వాదించడం మనం వింటూనే ఉన్నాము సరిగా ఈ వాదాన్నే భాషా రాష్ట్రాల విరోధులుకూడా ఈ నాడు తీసుకొస్తున్నారు: కేరళులు, కర్ణాటకులు, మహారాష్ట్రులు ఒక్కొక్కజాతిగా బలపడితే అంతకంటె అభిలషించవలసిం దేముంటుంది: ఎవరి సంస్కృతిని, ఎవరి విజ్ఞానాన్ని, ఎవరి జీవన ప్రమాణాన్ని వారు అభివృద్ధి చేసుకోగలిగిన అవకాశాలు కలిగించడంలో తప్పేముంది: తప్పకుండా ఆంధ్రరాష్ట్ర స్థాపనవల్ల ఇతర భాషా రాష్ట్రవాదుల పరిస్థితి మరింత బలపడింది, ఇండియా స్వతంత్రం కాగానే ఇతర వలసరాజ్యాల స్వాతంత్ర్యదీక్ష ఇనుమడించినట్లు: అందుచేత అసలు స్వాతంత్ర్యానికే ఈ రాజ్యాలు అనర్హమనే వాదాన్ని లేవదీయాలి మానవ మనస్సు ఏలాంటిదంటే ఎటువంటి పిచ్చి సిద్ధాంతాలకైనా సహేతుకంగా ఉన్నట్లు కనవడే కారణాలను వెదకగలదు ఈ మధ్య వర్గరహిత ధనస్వామ్యం అనే ఒక విచిత్రమైన విధానంగురించి మనం విన్నాము అందులో చాలా యధార్థం ఉందని కొంతమంది మిత్రులు నాకా విధానాన్ని సిఫారసు చేశారు కూడా. తెల్లకాకిని చూసినవారు కొందరుంటె ఉండవచ్చు. ఓపికతో పరిశోధన సాగిస్తే దానిచేత మధురంగా పాడించవచ్చునని కూడ కొందరు నమ్మవచ్చు. నా మట్టుకు నేనుమాత్రం ఆ సిద్ధాంతాని కొక నమస్కారం పెట్టి జారుకున్నాను అలాగే మానవుని కీనాడు ఎంత స్వాతంత్ర్యం కావాలి అనే విషయంమీద కొందరు బుద్ధిమంతులు పరిశోధనలు చేస్తున్నారు వీరిలో కొందరప్పుడే నల్లజాతులు స్వాతంత్ర్యాని కనర్హం అని తేల్చివేశారు భాషారాష్ట్ర వ్యతిరేకులు కూడా ఈ కోవకు చెందినవారే అని నేను నిస్సందేహంగా చెప్పవలసి ఉంది. ఇద్దరి రంగూ ఒకటే స్వాతంత్ర్య సమస్యకు మరో రూపమే భాషా సమస్య: భాషారాష్ట్ర సిద్ధాంతాన్ని ఎదిరించుచున్నవారు అంతరాంతరంలో ఇతరుల స్వాతంత్ర్యాన్ని ఎదిరించడానికి పూనుకుంటున్నా రన్నమాట.

సరిహద్దు సమస్య

"ఇక సరిహద్దు సమస్య ఉంది: భాషా సిద్ధాంతాన్ని అంగీకరించనివారికి అదే పెద్ద సమస్యగా కనబడి అందువల్ల అల్లకల్లోలాలు చెలరేగే అవకాశాలను వారు ఎనికడతారే కాని ఒకసారి సిద్ధాంతరీత్యా భాషారాష్ట్ర నిర్మాణాన్ని అంగీకరించగలిగితే సమాధానపూర్వకమైన పరిష్కార పద్ధతులు ప్రజాస్వామ్య విధానంలో కావలసినన్ని ఉన్నవని గమనించవచ్చు ఇంత మాత్రం లోనే దేశీయైకమత్యానికి మహా విఘాతమేదో వచ్చిపడుతుం దనుకో నక్కరలేదు. దేశంలోని వివిధ ప్రజలమధ్య ఐకమత్యమూ సామరస్యమూ ఏర్పడితే అది దేశ భద్రతకు ఏవిధంగా హానికరమవుతుందో నాకు బోధపడదు

"మొదటి సందేహానికి సమాధానం ఇప్పుడు సులభంగా చెప్పుకోవచ్చును మొత్తం దేశాన్ని పటిష్ఠం చెయ్యడానికే ఆంధ్రులంతా కలిసి విశాలాంధ్ర స్థాపన జరిగి తీరాలని కోరుతున్నారు. తమజాతి చెల్లాచెదరైపోయి ఉండడమే తమలోని అనైకమత్యానికి కారణమని వారు ఉద్ఘోషిస్తున్నారు దేశాభ్యుదయానికి కావలసిన ఎన్నెన్నో ప్రణాళికలను సక్రమంగా నిర్వహించాలంటే విశాలాంధ్ర రూపొందాలంటున్నారు ఒకే ఒక్క ఉదాహరణను ఈ సందర్భంలో మీ దృష్టికి తీసుకు రాదలచుకున్నాను విశాలాంధ్ర నిర్మాణం జరిగిన ఏడాది లోపుగా భారతదేశం అంతటికి సరిపోయే ఆహారాన్ని ఈ నూతనరాష్ట్రం పండించుతుంది ఆహారం అంటె ఒక్క వరీ మొక్కజొన్న గింజలూ మాత్రమే కాదు పళ్లు, కాయలతోసహా షడ్రసోపేతమైన భోజన సామగ్రి అందించుతుంది మానవుని ప్రాథమికావసరాలలో ఒకటి కాబట్టి ఆహార విషయాన్ని ఉదాహరించాను కాని దేశాన్ని సాధించడానికి ఇంకా ఎన్నెన్నో రీతులుగా విశాలాంధ్రరాష్ట్రం, వినియోగమవుతుంది. 700 మైళ్ళ పొడుగున వ్యాపించిన తీరంగల ఆంధ్ర సముద్రాన్ని ఒక్కసారి స్మరించండి, హైద్రాబాదులో, కర్నూలులో, విజయవాడలో, విశాఖపట్టణంలో అభివృద్ధి కాగల విమానాశ్రయాలను మీ మనఃఫలకాల మీద ఒక్కసారి చిత్రించుకొండి క్షీరోదకాలనిచ్చే మన జీవనదులలో ఎంత విద్యుచ్ఛక్తి గర్భితమైఉందో ఆలోచించండి. 124 వేల చదరపుమైళ్ల వైశాల్యంగల ఈ భూమిమీదను, కిందనూ ఎంత నైసర్గిక సంపద లభిస్తోందో పరిశీలించండి అన్నిటికన్నా మిన్నగా అత్యంత ప్రాచీనమైన చరిత్రా, సంస్కృతి కలిగి, భారతీయ సాహిత్యాలలో దేనికీ తీసిపోని జిగిబిగీ పరువమూ, ప్రయోజనమూ సమృద్ధిగా ఉన్నపురాణ, నవీన సారస్వత సంపత్తికలిగి, ఇండియా మొత్తంమీద భాషా ప్రాతిపదికమీద రెండోస్థానం ఆక్రమిస్తూన్న మూడున్నరకోట్ల మంది ఆంధ్ర జనానీకం ఐక్యకంఠంగా దేనిని వాంఛిస్తే అది సంసిద్ధిస్తుందని నిశ్చయంగా విశ్వసించండి ఏది ఉంటేనేం,ఏదిలేకపోతేనేం మనప్రజానివహమే మన సంపద. మనఐకమత్యమే మనబలం:

ఐకమత్య సాధన

"ఈ ఐకమత్యం సాధించడానికే ఇక్కడ మనం సమావేశమైనాము. నూటికి నూరు పాళ్ళు ఏకాభిప్రాయం ఎక్కడా వుండదని ఇదివరకే మనవిచేశాను విభిన్నాభిప్రాయాలను ప్రకటించేవారిని మన శత్రువులుగా పరిగణించ నక్కరలేదు. వారి వుద్దేశాలను మనం శంకించ నక్కరలేదు వారిపై స్వార్థపరత్వాన్ని ఆరోపించ నక్కరలేదు నిజమైన ప్రజాశత్రువు లెవరో ప్రజాకంటకు లెవరో మనకు తెలుసును పతనోన్ముఖమైన వ్యవస్థను అంటిపెట్టుకోవడంవల్ల ఇదివరకే వారిస్థితి బలహీన మయింది అలాగని ఇంకా మిగిలి వున్నవారి జవసత్వాలను తక్కువ అంచనా వెయ్యడానికి వీలులేదు దాన్ని ఎదుర్కొనడానికి సుసంఘటితంగా ప్రజాబలాన్ని సమీకరించాలి.

"ఆంధ్రులలో ఐకమత్యసాధన అసాధ్యమనే నిరాశా వాదాన్ని నేనంగీకరించలేను మనలో మనకేవైనా అభిప్రాయ భేదాలుంటే వాటిని చిన్న చిన్న గృహచ్ఛిద్రాలుగానే ఎంచి పరిష్కరించుకోవాలి భారతదేశం పారతంత్ర్య స్థితిలో ఉన్నప్పుడు, బానిసలకింద బానిసలమై మనం క్రుంగుతున్నప్పుడు మనలో మనం ప్రతీ చిన్న విషయానికి కీచులాటలు పెట్టుకున్న మాట వాస్తవమే అదే అన్యతంత్రుల ముఖ్యలక్షణం: ఆ అధ్యాయం శాశ్వతంగా ముగిసిపోయిందని ఇకమీద ఒక స్వతంత్రజాతిగా, ఏకాభిప్రాయంతో ప్రగతి పథంలో పురోగమించడానికి మనం దృఢసంకల్పుల మైనామని నేను విశ్వసిస్తున్నాను.

"విభజించి పాలించు—అనే సూత్రాన్నే అనాదినుంచి అధికార స్థానాల్లో ఉన్నవారు ఆచరణలో పెడుతూ వచ్చారు ఏ చిన్న లోపాన్నైనా ఏరితీసుకొని, దాన్నే భూతద్దంకింద చూపించి, గోరంతలు కొండంతలుగా అతిశయోక్తులు కల్పించి సమయానుకూలంగా సామదాన భేద దండోపాయాలు ప్రయోగించి, ఒకప్పు డొకరినీ, ఇంకొకప్పు డింకొకరినీ చేరదీసి తమ పదవులను పదిలంగా నిల్పుకోవడానికి చూశారు. పాలితులలో అంతఃకలహాలు రాజు కున్నంతకాలం పాలకుల అధికారం నిరాఘాటంగా సాగడం, ప్రజలలో ఐకమత్యం ఏర్పడినప్పుడు పాలకులు పదభ్రష్టులు కావడం అన్ని దేశాల చరిత్రలూ నిదర్శిస్తూన్న అసందిగ్ధ సత్యం.

ఆంధ్రుల ప్రత్యేకత

"మీరు ఆంధ్రులన్న సంగతి మరిచిపోండి అందరము భారతీయులమే అనుకొని వ్యవహరించండి" అని కొందరు పెద్దలే మనల్ని ఉద్బోధించడ వింటున్నాము నిజంగా ఈ సలహా చాలా అమూల్యమైనదే దీనిని తేలికగా కొట్టి పారెయ్యడానికి వీలులేదు పెద్దలకి నేను సలహా ఇవ్వవలసి నంతటివాణ్ణి కానుగాని మాటమీద మాట వచ్చింది కాబట్టి వారిచ్చిన సదుపదేశంలో నే అంతర్లీనమై ఉన్న తర్కాన్ని పురస్కరించుకొని 'మనమంతా భారతీయులమన్న సంగతి మరచి పోదాం: సమస్త మానవజాతికీ చెందిన వాళ్ళం అనుకొని వ్యవహరిద్దాం" అని నేనన్నాననుకొండి: ఆచరణలోకి తీసుకురావడానికి ఇంతకన్న గొప్ప ఆశయం ఏముంటుంది చెప్పండి: కాబట్టి ఎంత గొప్ప ఆదర్శాలైనా ఆచరణలో పెడుతున్నప్పుడు సహజంగా కొన్ని పరిమితులూ, అవరణలూ ఏర్పడక తప్పదు భారత ప్రతినిధులు, అంతర్జాతీయ రంగంలో మేము భారతీయులమని సగర్వంగా చెప్పుకోగలిగినప్పుడు, జాతీయ రంగంలో ఆంధ్రుడనన్న ప్రతివ్యక్తి నేను తెలుగువాడనని ఎందుకు శిరసెత్తి ఎలుగెత్తి చాటకూడదు? ఆంధ్ర సంస్కృతి అంటూ ప్రత్యేకంగా ఏముంది? అంతా భారతీయ సంప్రదాయమే కదా? అనే వారిని కూడా "ఈ విశాల దృక్పథాన్నే ఇంకా కొంతదూరం సాధించి అంతా మానవ సంప్రదాయమే అని గుర్తించకూడదా?" అని నే నడుగుతూ వుంటాను మానవ సంప్రదాయంలో భారత దృక్పధాని కేవిధంగా అయితే ఒక విస్పష్టమైన పద్ధతివుందో అదేవిధంగా భారత సంస్కృతిలో ఆంధ్ర సంప్రదాయాని కొక నిరాక్షేపణీయమైన ప్రత్యేకస్థానంవుంది తిక్కనమహాభారతం తెలుగుతనం వుట్టిపడే రచన పోతన భాగవతం భక్తిరసంలో తెలుగు హృదయం అందుకున్న ప్రత్యేక శిఖరం ఆటవెలది ఛందస్సు నాలుగుపాదాలలో "విశ్వదాభిరామ వినురవేమ" అనే ఆఖరిపాదంపోగా శేషించిన మూడు పాదాలలో సిద్ధాంత, పూర్వపక్ష, సమన్వయాలనే మూడు విశేషాలతో గతితార్కిక వాద నైపుణ్యాన్ని ప్రదర్శించిన వేమన మహాకవి ప్రపంచకవులలో ఆంధ్రులందరి తరపునా ప్రతినిధి వాస్తవికతను మరింత స్పష్టంగాచూపించిన గురజాడ, జీవితాన్ని మరింత సుఖవంతం చేసుకుందామన్న వీరేశలింగం, "మనసులోని సంగతులను దాపరికం లేకుండా మాటాడుకొండ్రా" అని ఉపదేశించిన గిడుగు పండితుడు వీరంతా ఆధునికాంధ్ర పరబ్రహ్మాలు, ఇతర కళల విషయం ఇక్కడ ప్రత్యేకించి చెప్పనక్కరలేదు అజంతా, అమరావతీ శిల్పాలను, ఆదిభట్ల నారాయణదాసు హరికథా విధానాలను, మన వీణా, వాయులీన, మృదంగాది విద్వాంసులను కూచిపూడి భరతనాట్య విన్యాసులను జ్ఞాపకం చేస్తే చాలు ననుకుంటాను, తెలుగు వాడు పద్యం చదివేతీరు ప్రపంచం మొత్తంమీద ప్రత్యేక స్థానం అలంకరించి తీరుతుందంటే నాతో ఏకీభవించనివా రుండ రనుకుంటాను

మన మహాసంకల్పం

"ఇదీ ఆంధ్రుల సంస్కృతి: ఇది ఆంధ్రుల సంప్రదాయం—దీన్ని నిలబెట్టుకొని దానికి విస్తరింప జేయడానికి విశాలాంధ్ర నిర్మాణం తప్పనిసరిగా జరిగి తీరాలంటున్నాము మన చరిత్ర మహోత్తుంగమైనది కాబట్టి, మన సంస్కృతి మహోత్కృష్టమైనది కాబట్టి మన ప్రజల నిర్మాణశక్తులు సృజనాత్మక శక్తులు మహోజ్వలమైనవి కాబట్టి అవి చరితార్థం కావడానికి విశాలాంధ్ర కావాలంటున్నాము మూడున్నర కోట్ల తెలుగుజనం భౌతికంగా సిరిసంపదలతో తులతూగడానికి ఆధ్యాత్మికంగా ఇతరప్రాంతాలవారికి ఆదర్శప్రాయులు కావడానికి ఇప్పుడే విశాలాంధ్ర ఏర్పడాలని వాంఛిస్తున్నాము మనకి ఇకశత్రువు లెవరూలేరని మరోమారు మనవిచేస్తున్నాను అంతర్గత స్వల్ప విభేదాలను సర్దిపుచ్చుకుంటే, మన సంకల్పబలాని కెదురుండదని విన్నవిస్తున్నాను మన దుర్బలత్వమే మన శత్రువు మన విభేదాలే మన వినాశానికి దారితీస్తాయి అందుకే ఐకమత్యం, ఐకమత్యం అని అభ్యర్థిస్తున్నాను ఇప్పటికే మనతో మనం ఒక మాటమీద నిలవలేకపోవడం వల్ల మద్రాసు, బళ్ళారి వంటి పెద్ద పట్టణాలను వదులుకోవలసి వచ్చింది ఇకమీద కూడా మనం అవివేకంగా ప్రవర్తిస్తే మన అవకాశాలు చేయి జారిపోతాయి: కాని అటువంటి అలాంటి వేవీ రావని, కలిసి కట్టుగా మన మంతా పనిచేసి చాలాకాలం నుంచి కలలు కంటున్న విశాలాంధ్ర గమ్యాన్ని అచిరకాలంలోనే చేరుకుంటామనీ, విషమ పరీక్ష సమయంలో ఆంధ్రులు విజయవంతంగా నెగ్గగలిగి రన్న కీర్తి ప్రతిష్ఠలు సాధించగలుగుతామనీ నేను త్రికరణశుద్ధిగా విశ్వసిస్తున్నాను.

"ఈ సందర్భంలో హైద్రాబాదు నగరంలోని ఆంధ్రసోదరులందరికీ ఒక ప్రత్యేక విజ్ఞాపన చెయ్యడం అప్రస్తుతం కాదనుకుంటాను, నిస్సందేహంగా ఆకృతి ధరించబోతున్న విశాలాంధ్ర రాష్ట్రానికి హైదరాబాదు నగరమే రాజధాని అందుచేత ఈ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించవలసిన బాధ్యత ఎక్కువగా ఈ నగర పౌరుల భుజస్కంధాలమీదనే పడుతూంది. ఆంధ్ర దేశం దృష్టి అంతా హైదరాబాదు నగరాంధ్రుల మీదనే కేంద్రీకృతమై యున్నది ఈ సదస్సును ప్రారంభించడంలో ఏచొరవ తీసుకున్నారో ఆదే విధంగా మన అందరి ధ్యేయం అనతికాలంలో సిద్ధించడానికి అధిక కృషి కూడా ఇప్పటి ప్రజలే సాధించాలి ప్రబలమైన ఈ బాధ్యత నిర్వహించటంలో వీరికి నిఖిలాంధ్ర ప్రజానీకం తమ సహకార సానుభూతులతో తోడ్పడి తీరుతుంది.

"ఇక్కడ మరణిస్తే నే నెంతో సంతోషిస్తాను. విశాలాంధ్ర రాజధాని అయిన తరువాత ఇక్కడ మరణించగలిగితే మరీ సంతోషిస్తాను విశాలాంధ్ర రాజధానియైన భాగ్యనగరంలో జీవించగలిగితే ఇంకా ఎక్కువ సంతోషం

ముస్లింలకు జయసూర్య హామీ

పీపుల్సు డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు డాక్టర్ జయసూర్య,కార్యదర్శి శ్రీ ఎన్ సత్యనారాయణగార్లు నేడు సమష్టిగా చేసిన ప్రకటనలో హైదరాబాద్ రాష్ట్రంలోని ముస్లిములు మెజారిటీ, మైనారిటీ అనే కల్పితమైన బిభీషికలతో విద్వేషాలు పురి కొల్పవద్దని హెచ్చరించారు

విశాలాంధ్రలో తెనుగుకు ప్రాధాన్యం ఏర్పడి, ముస్లిములకు జీవనోపాధికి అవకాశం వుండదనే మాట నిరాధారమని, మైనారిటీ భాషలకు పూర్తిగా అవకాశం ఇవ్వబడుతుందని, రాష్ట్రప్రభుత్వ భాషా పరిజ్ఞానానికి తగినంత వ్యవధి ఇవ్వబడుతుందని వారు హామీ యిచ్చారు

దేశం మొత్తంమీద 500 'సకలార్థ సాధక' పాఠశాలలు

250 కోట్ల వ్యయంతో నెలకొల్పడానికి ఢిల్లీ ఆలోచిస్తున్నదని కబీర్ సూచన

బికనీర్, జూన్ 13—భారత ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ నిన్న రాత్రి బికనీర్ శివారులోని గంగాసాగర్‌లో విద్యానికేతనానికి, వృత్తి విద్యా మార్గదర్శక కేంద్రానికి (వొకేషన్, ఎడ్యుకేషనల్ గైడెన్సు బీరో) ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో ప్రసంగిస్తూ, దేశం మొత్తంమీద 500 "సకలార్థ సాధక" పాఠశాలలను 250 కోట్ల రూపాయల ఖర్చుతో నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఇలాటి పాఠశాల జిల్లా కొక్కటి వుండగలదని తెలిపారు.

ఈ పాఠశాలలు విద్యను, వృత్తి శిక్షణను గరపుతూ దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించగలదని కూడా ఆయన తెలిపారు

భారత స్వాతంత్ర్య సంసిద్ధి తర్వాత విద్యారంగంలో ప్రభుత్వం సాధించిన కృషిని గురించి ఆయన వివరిస్తూ, 1947వ సంవత్సరంలో నూటికి 30 వంతులున్న విద్యార్థుల సంఖ్య 1952 లో నూటికి 40 కి పెరిగిందని, కాని, ఈ అభివృద్ధి సంతృప్తికరమైందికాదని, నవభారత రాజ్యాంగం అమలుకు వచ్చిన 10 సంవత్సరాలలోగా దేశంలో ప్రతివారూ అక్షరాస్యులుకావడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు

విద్యావ్యాప్తిలో ప్రభుత్వ వ్యయం కొన్ని సంవత్సరాలుగా చాలవరకు హెచ్చిపోతున్నప్పటికీ, ప్రైవేటు సంస్థలుమాత్రం తగినంత హెచ్చుగా వ్యయం చేయడంలేదని, 1947 లో ప్రభుత్వం విద్యావ్యాప్తికోసం 80 కోట్ల రూపాయలు వెచ్చించగా, అది 1952 లో 130 కోట్లవరకు పెరిగిందని, కాని ప్రైవేటు సంస్థల విరాళం మాత్రం చాల కొద్దిగా పెరిగిందని, 1947 లో ప్రైవేటు సంస్థల విరాళం 27 కోట్లు కాగా 1952 లో 30 కోట్లేనని ఆయన వివరించారు.

కాగా, దేశంలోని ధర్మనిష్ఠులు విద్యావ్యాప్తి విషయంలో తగు శ్రద్ధవహించి, వుదారంగా విరాళా లివ్వాలని హుమాయూన్ కబీర్ అభ్యర్థించారు.

ఉత్తరప్రదేశ్ కొత్త పాఠ్య నియమావళి

అలహాబాద్, జూన్ 12—హైస్కూలు తరగతులకు, ఇంటర్మీడియెట్‌కు ఇంగ్లీషును ఆప్షనల్ సబ్జెక్టుగా నిర్ణయిస్తూ కొత్త పాఠ్య నియమావళి రూపొందించబడింది సెకండరీ విద్యావిధాన సంస్కరణకు ఆచార్య నరేంద్రదేవ్ కమిటీ చేసిన సూచనలు దీనికి ప్రాతిపదిక

జనరల్ నాలెడ్జ్ పరీక్ష అసలు ఎత్తివేయబడింది ఇప్పటివలె మెయిన్ సబ్జెక్టు సబ్సిడరీ సబ్జెక్టులు అన్న విభాగం కూడా పోతుంది ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఆప్షనల్ సబ్జెక్టులలో మిలిటరీ సైన్సు కూడా ఒకటి చేర్చబడింది. ఇది 1956 నాటికి అమలులోనికి వస్తుంది.

ఆసియా రాజ్యాలకు పరస్పర సహాయ కార్యక్రమం

డాక్టర్ లోహియా సూచన

మద్రాసు, జూన్ 12—మొత్తం ఆసియా ఖండం పటిష్ఠతరం కావడంపైన ఇండియా భవిష్యం ఆధారపడి వున్నదని ప్రజా-సోషలిస్టు పార్టీ నాయకుడు డాక్టర్ రామమనోహర లోహియా నేడిక్కడ స్పష్టంచేశారు.

ఇండియా విదేశాంగ విధానం ముఖ్యంగా ఆసియా ప్రాబల్యం ఇనుమడించడానికి దోహదకరంగా వుండాలని ఆయన వివరించారు.

నేడు బొంబాయినుంచి విమానంలో ఇక్కడకు రాగానే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అట్లాంటిక్, సోవియెట్ రాజ్య కూటాలకు చెందని రాజ్యాలన్నీ ఒక పరస్పర సహాయ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకోవాలని ఆయన సూచించారు.

ఇండియా విదేశాంగ విధానాన్ని విమర్శిస్తూ అది బ్రిటన్ అడుగుజాడలలో నడుస్తున్నదన్నారు

కార్యదర్శి పదవికి రాజీనామా ఇవ్వలేదట

తాను ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్టు బయలుదేరిన వదంతి పూర్తిగా నిరాధారమైనదని డాక్టర్ లోహియా ఖండించారు.

బ్రహ్మపుత్రానదికి వరద

డిబ్రూగర్ (అస్సాం), జూన్ 13 ఇక్కడ పర్వత ప్రాంతాలలో విశేష వర్షాలు కురుస్తూవున్నందున బ్రహ్మపుత్ర నదికి, దాని ఉపనదులకు వరదలు తగిలిన బ్రహ్మపుత్రానది గత మూడురోజులలలో మూడడుగులదాకా పెరిగి డిబ్రూగర్ పట్టణానికి పడమరగా వున్న పల్లపుప్రాంతమంతా వరదనీటిలో మునిగిపోయింది. నదికి ఉత్తరంవైపు వొడ్డునున్న ప్రాంతాలకు నదిమీదుగా ప్రయాణం చేయడానికి వీలులేకుండా వుంది.



SQUAREWORD D-29

CLUES ACROSS

4. We usually make excuses when questioned about something we haven't —ARED to do (C or D)
10 It's apt to make us more sympathetic towards rival when he makes —EST of his defeat (B or J)
11. As a rule, it's mostly people who argue for argument's sake who HA—E to admit they're wrong (T or V)
12. We're usually pleasantly surprised when we find we were wrong in thinking that opponent would be W—RY (A or I)
13 It usually makes conscientious workers more so when boss shows LO—S of confidence in them (S or T)
14 We're apt to have sneaking admiration for people who are indifferent to SN—BS (O or U)
16. Even when they SEE— to be friendly with men, women are often very critical of them (K or M)
17 The more a man cares for a woman the more likely he is to know her W—LL (E or I)
18. We're apt to think twice about accusing man of doing wrong if we think he's going to be SHI—TY about it (F or R)

CLOSING DATE
(Subject to Rules and Conditions)
Tuesday, July 6.
4 p.m. for Hand Delivery Boxes
6 p.m. for Posted Entries
which must be posted to SQUAREWORD D-29, EXPRESS ESTATES, MADRAS-2.

YOU WANTED IT
We have put into effect two suggestions made by competitors —
(1) Runners-up prize-money has been increased
(2) The Local Closing Date and the Final Closing Date are now the same The only difference is that Hand Delivery Boxes will be closed at 4 p m and Posted Entries must be received by 6 p m.

CLUES DOWN

1. Parents themselves are often to blame when their children —ET them down (G or L)
2. Only a scandal-monger can really appreciate another scandal-monger's IN—ENTIONS! (T or V)
3 The more old-fashioned a boss the more likely he is to condemn —ASTE in his business (H or W)
5 The more imaginative a youth the more DREA—S he has about his future (D or M)
6 When we think something is —OLLY we usually say so (F or J)
7 Easy-going people don't often regard —OWS very seriously (R or V)
8 He's seldom a good worker who has to be —URSED to do his work (C or N)
9 How easy it often is to get impatient of S—YNESS in others! (H or L)
15. It tends to make boss refuse request for rise when it's made in —ILY manner (O or W)

........CUT HERE........ ENTRY FORM FOR SQUAREWORD D-29 ....CUT HERE........

ENTRY No 1 (Re. 1/-) ON THIS SQUARE



D-29

This Entry Form must be submitted complete and in the name of only one person Pencil entries are not allowed Every two Re 1/- entries entered by you entitle you to one Half-Fee entry If you enter only one Re 1/- entry, you are not entitled to a Half-Fee entry Free Entries are allowed as follows:

For your first six entries .. TWO FREE entries
For your next three entries .. ONE FREE entry,
And for EACH additional lot of three entries .. TWO FREE entries.

INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS

LEAVE THIS BLANK (a) (b) (c) (d)

ENTRY Nos	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY	1/-	/8/	1/-	1/-	/8/	FREE	FREE	1/-	1/-	/8/	FREE	1/-	1/-	/8/	FREE	FREE
CLUES ACROSS 4																
10																
11																
12																
13																
14																
16																
17																
18																
CLUES DOWN 1																
2																
3																
5																
6																
7																
8																
9																
15																

D-29

I ENCLOSE HEREWITH
Money Order Receipts / Squareword Cash Receipts / Postal Orders, } Nos.

D-29 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding

SURNAME in ink and Block Letters Mr / Mrs / Miss } .... INITIALS ....

VALUE — Rs.......... As. ......

ADDRESS ....

CUT ALONG THIS DOTTED LINE

భారతదేశమున మొట్ట మొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్నిరకముల పౌంటెన్ కలములకు నచ్చినరంగులలో దొరకును
2½ జౌన్సుల బాటిలు అణాలు 8

బ్రిటిష్ ఇండియా సీమ్ నావిగేషన్ కంపెని లిమిటెడ్,
(అప్కార్ లైన్)
ఈ క్రింద సుదహరింపబడిన స్టీమర్లు కలకత్తా రేవునుండి ఆయా తేదీలలో బయలు దేర్చి ప్రయాణీకులను, సరకులను రంగూన్, మలయా, హాంకాంగ్, జపాను రేవులకు నియామకంగా తీసుకొనిపోవును.
మలయా పోర్టులకు పరిమిత సంఖ్యలో మాత్రమే ప్రయాణీకులు బుకింగ్ చేసు కొన వలుదురు
ఎం. ఎస్. సర్హానా 7-7-1954
ఎస్. ఎస్. శాంతియా 21-8-1954
ఇతర వివరములకు యీ క్రింది చిరునామకు వ్రాసి తెలిసుకొనవచ్చును.
ది కోరమండల్ కంపెనీ లిమిటెడ్, విశాఖపట్నం-1.

పుట్ఆనందంకొరకు సూర్యహాన్ సెంటు వాడండి ఎక్కువకాలము పరిమళము నిలచును

లకీ
గాజు సామానులు
మేలురకపు తెల్లని గాజు టంబ్లరులు, జాడీలు, చిమ్నీలు మరియు "ఆర్గన్" పాలబుడ్లు వగైరా, దయచేసి మాకు వ్రాయండి ప్రసిద్ధికెక్కిన మా రకములు: లైట్‌హౌస్ & "ఈగిల్"
LUCKY GLASS WORKS,
Prop. KHIMJEE HANSRAJ,
165, Lower Chitpore Road,
CALCUTTA

ONLY FOR Rs. 14/6
Beautiful Wrist Watch, Gtd. 3 years.
Size 10½ No. 5

2 Jewels Chrome 14/6 Rolled gold 18/-
10 Jewels Chrome 30/- Rolled gold 32/8
15 „ Waterproof 35/- 17 Jewels 40/-
Pocket Watch 12/- Time Piece 15/-
N.B.—Only one watch can be sent to one man. Catalogue Free.
FREE INDIA WATCH CO.
POST BAG NO 6724, CALCUTTA-7

గ్లిమా గజ్జి
7 నిమిషాల్లో అంతరించును
మీ చర్మంమీద 5 కోట్ల సన్నని సందులు, సీహూవములు కలవు. క్రిములు వీటిలో గజ్జి, పగుళ్లు, ఎగ్జిమా, మంట, దురద, ఎర, మొటిమలు, పాదముల గజ్జి, తదితర చర్మవ్యాధులను కలిగించును. సాధారణ చికిత్స తాత్కాలికముగా ఉపశమనము కలిగించును. ఎందువల్లననగా, ఆవి క్రిముల కారణమును రూపుమాపవు క్రొత్తగా కనిపెట్టిన నిక్సోడెర్మ్ (NIXODERM) 7 నిమిషాల్లో క్రిములను సంహరించి ఒక వారములో మీ చర్మమును మృదులపరచును ఇది పనిచేయకపోతే కాళీప్యాకేజి వాపసుచేసిన వెంటనే డబ్బు తిరిగి యిచ్చివేయబడును నేడే మీ మందుల షాపుల వద్దనుండి గ్యారంటీ నిక్సోడెర్మ్ (NIXODERM) తెచ్చుకొని చర్మవ్యాధుల మూలకారణము ను నిర్మూలించండి.
Nixoderm
నిక్సోడెర్మ్
చర్మవ్యాధులకు

థాయ్‌లెండ్ వాణిజ్య ప్రతినిధివర్గానికి ఆంధ్ర వాణిజ్యమండలివారు గత శనివారంనాడు విందు చేసిన సందర్భంలో మండలి అధ్యక్షులు శ్రీ జె. వి. సోమయాజులుగారు ప్రసంగించారు

పొగాకు కొనుగోలుకు థాయ్‌లెండ్ శ్రద్ధ

వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుని వివరణ

మద్రాసు, జూన్ 12—థాయ్‌లెండ్ ప్రభుత్వం పంపించిన 8 మంది సభ్యులతో కూడిన వాణిజ్య ప్రతినిధివర్గంవారికి ఆంధ్ర వాణిజ్య మండలివారు నేటి సాయంకాలం సన్మానం చేశారు. వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ జె వి సోమయాజులుగారు ప్రతినిధి వర్గానికి ఆహ్వానం చెబుతూ, ఇండియా, థాయ్‌లెండ్‌లకు మధ్య గల సంబంధాలను గుర్తుచేశారు. ఇండియా నుంచి, ముఖ్యంగా దక్షిణాదినుంచి పొగాకు చేనేత వస్త్రాలు, మిల్లు వస్త్రాలను విరివిగా థాయ్‌లెండ్‌కు ఎగుమతి కాగల అవకాశం కలదని. వీటి విషయంలో ప్రతినిధి వర్గంవారు శ్రద్ధ చూపాలని అన్నారు. ఇండియానుంచి థాయ్‌లెండ్‌కు విరివిరిగా ఎగుమతులు జరగకపోవడానికి నౌకా రవాణా ఇబ్బందులు కారణంగా వున్నవన్నారు. బ్యాంగ్‌కాక్ పట్టణానికి 80 మైళ్ళ దూరంలో రేవు పట్టణం వున్నందున, అది కూడా చిన్న నౌకల ప్రయాణాలకు ఉపయోగపడేదిగా వున్నందున రవాణా చార్జీలు ఎక్కువ అవుతున్నవన్నారు కలకత్తా, బ్యాంగ్‌కాక్‌ల మధ్య కంటె జపాన్, బ్యాంగ్‌కాక్‌ల మధ్య నౌకా రవాణా చార్జీలు తక్కువగా వున్నవని వివరించారు కలకత్తా, మద్రాసు, విశాఖపట్నం రేవులనుంచి బ్యాంగ్‌కాక్‌కు నౌకా రవాణా ఏర్పాట్లు జరిగితే థాయ్‌లెండ్ ఇండియాల మధ్య వర్తక వాణిజ్యాలు అభివృద్ధి చెందగలవని సూచించారు.

ప్రతినిధివర్గం నాయకుడు కర్నల్ సి. సోంగ్రాం సమాధానం చెబుతూ, ఇండియా, థాయ్‌లెండ్‌ల మధ్య వర్తక వాణిజ్యాలు అభివృద్ధి చేయడానికి సుహృద్భావసంఘంగా తాము వచ్చామని అన్నారు. ఇండియానుంచి అనేక వరుకులను దిగుమతి చేసుకొన దలుస్తున్నామని, తమది పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశం కాదనికూడా తెలియజేశారు.

పొగాకు కొనుగోలును గురించి ప్రస్తావిస్తూ, తాము కొన్ని రకాల పొగాకును ఇండియానుంచి కొనగలమని ఢిల్లీలో సంప్రదింపులు జరిగినవని, కొన్ని శాంపిల్సు థాయ్‌లెండ్‌కు పంపించడానికి అంగీకరించారని కూడా వివరించారు దక్షిణ భారతదేశంలో తమ బియ్యాన్ని అమ్మజూపుతున్నామన్నారు.

ఇండియన్ సెంట్రల్ టొబాకో కమిటీ కార్యదర్శి డాక్టర్ యం ఎస్ పటేల్ కూడా ఈ సన్మాన సభలో పాల్గొని, థాయ్ ప్రతినిధి వర్గంతో పొగాకు కొనుగోలుకు గల అవకాశాలను గురించి ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరిపారు

శ్రీ గుంటూరు నరసింహారావుగారు ప్రతినిధి వర్గానికి అభివందనాలు చెబుతూ, థాయ్‌లెండ్ వాణిజ్య ప్రతినిధి ఆఫీసును మద్రాసులో ఏర్పాటు చేయాలని సూచించారు

ఇంతకుముందు దక్షిణ భారత వాణిజ్య మండలివారిని కూడా కలుసుకొని థాయ్‌లెండ్ ప్రతినిధివర్గంవారు సంప్రతింపులు కొనసాగించారు.

బొంబాయిలోని పశ్చిమ జర్మనీ కాన్సల్ జనరల్ యం పోచ్‌మర్ మూడువారాలపాటు జర్మనీలో పర్యటనకు వెళ్ళుతున్న భారతీయ పత్రికారచయితల రాయబారవర్గానికి శనివారంనాడు విందుచేశారు

సింగిడివద్ద రిజర్వాయర్ నిర్మాణానికి సమ్మతిస్తే....

ఒరిస్సాలో 12 వేల ఎకరాల సాగుకు నీరు సరఫరా చెయ్యగలమని ఆంధ్రప్రభుత్వం లేఖ

కర్నూలు, జూన్ 14—

వంశధార ప్రాజెక్టుకు సింగిడివద్ద రిజర్వాయరు నిర్మించడానికి ఒరిస్సా ప్రభుత్వం అంగీకరిస్తే ఒరిస్సాలో 12,000 ఎకరాల సాగుకు నీటిని సరఫరా చెయ్యగలమని తెలియజేస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసింది.

సింగిడివద్ద రిజర్వాయరు నిర్మిస్తే ఒరిస్సాలో దాదాపు 1000 ఎకరాల నేల నీట మునిగిపోతుంది కనుక, యిందుకు ఒరిస్సా ప్రభుత్వం ఆమోదం అవసరమని తెలుస్తున్నది. ఒరిస్సాలో 12,000 ఎకరాలకు నీటి సరఫరా చెయ్యడం ఇందుకు అవసరమైన దానికంటె ఎక్కువ పరిహారమనే చెప్పవచ్చు

గొట్టవద్ద కాని, మదనాపురం వద్ద కాని రిజర్వాయరునిర్మించా లనుకొన్నప్పటికీ,సింగడి వద్ద ఒక చిన్నరిజర్వాయరునైనా కట్టక తప్పదని చెప్పబడుతున్నది ఇది దాదాపు 18,000 ఎకరాలను సాగు చెయ్యడానికి ఉపకరిస్తుంది

ఇక, గొట్టను నిర్ణయించుకొంటే ఒరిస్సాలో ప్రస్తుతం సాగులోవున్న కొన్ని భూములు నీట మునుగుతవి మదనాపురాన్ని ఎన్నుకొంటే, శ్రీకాకుళంజిల్లాలోని సారవంతమైన ప్రాంతం నీట మునుగుతుంది

మదనాపురంవద్ద రిజర్వాయర్ కట్టినా గొట్టవద్ద రెగ్యులేటర్ నిర్మించడం కూడా అవసరమనే చెప్పాలి. మదనాపురంలోని నీరు గొట్టకింద ఆయకట్టను సాగుచెయ్యడానికి చాలకపోవడమే దీనికి కారణం.

మొత్తానికి స్థలనిర్ణయం ఈ వారంలోనే జరగవచ్చునని తెలుస్తున్నది

వంశధార ప్రాజెక్టుకు తొమ్మిదికోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడింది. ఆంధ్ర ప్రాంతంలో ఇందువల్ల మూడులక్షల ఎకరాలవరకు సాగు కావచ్చు

కొన్నింటిని ప్రభుత్వం సమర్పిస్తుందని ఆయన సూచించారు

నాలుగుకోట్ల వ్యయంతో కూడిన కడప-కర్నూలు కాలువ అభివృద్ధి పథకం కూడా త్వరలో అమలుకోసం తీసుకొనబడుతుందని, రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంకింద కేటాయించబడిన ఇతర 16 ప్రాజెక్టులతోసహా ఆ పథకం అమలును కూడా ఇండియా ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన చెప్పారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో 5 ప్రాజెక్టులకు ఇటీవల శంకుస్థాపన జరుపబడిందని, చిత్తూరు, నెల్లూరు, తదితర జిల్లాలలో స్కీములు యథాతథంగా అమలుకు తీసుకొనబడుతాయని శ్రీ అయ్యర్ తెలిపారు

ఆంధ్రలో ఇరిగేషన్ స్కీములు

చీఫ్ ఇంజనీరు వివరణ

కర్నూలు, జూన్ 13—తుంగభద్ర ఎగువ కాలువ, నందికొండ, వంశధార ప్రాజెక్టులు తొలి పంచవర్ష ప్రణాళిక కాలంలో అమలుకోసం తీసుకొనబడుతాయని భావింపబడుతున్నది

వంశధార ప్రాజెక్టును నిర్మించవలసిన స్థలాన్ని త్వరలో ప్రభుత్వం నిర్ణయిస్తుందని నేటి ఉదయం ఢిల్లీనుంచి కర్నూలుకు తిరిగి వచ్చిన ఆంధ్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ యల్ వెంకటకృష్ణ అయ్యర్ చెప్పారు

ప్లానింగ్ కమిషన్‌కు పది ప్రాజెక్టులతో కూడిన ఒక జాబితాను ప్రభుత్వం సమర్పించిందని, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో పరిశీలించబడే నిమిత్తం అవసరమైతే ఇంకా

తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణం

180 మైళ్ళ పొడవులో 80 మైళ్ళకు అంచనాలు సిద్ధంగా వున్నాయట

కర్నూలు, జూన్ 14—180 మైళ్ళ పొడవున త్రవ్వదలచిన తుంగభద్ర ఎగువ కాల్వ విషయంలో 80 మైళ్ళకు అంచనాలు సిద్ధంగా వున్నాయని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యర్‌గారు "ఆంధ్రప్రభ" విలేకరికి చెప్పారు.

మిగతా వందమైళ్ళకు సంబంధించిన అంచనాలు వచ్చే పన్నెండు మాసాలలో తయారు చేయబడుతాయని ఆయన అన్నారు

ఆ కాల్వ నిర్మాణం కూడా తుంగభద్ర ప్రాజెక్టులో ఒక భాగమేనని, పంచవర్ష ప్రణాళికలో కూడా అది చేర్చబడిందని, ఆ కాల్వ నిర్మాణానికి 10½ కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడిందని శ్రీ అయ్యర్‌గారు తెలిపారు.

ధవళేశ్వరం ఆనకట్ట

నర్సాపురం, జూన్ 12—ధవళేశ్వరం సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీ కె ఎస్. విశ్వేశ్వరగారు ఒక ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు

ప్రస్తుతం దుమ్ముగూడెం ఆనకట్టపై నీటిమట్టం 7-5 అడుగులు వుంది. ఏ నిమిషంలోనైనా ధవళేశ్వరం ఆనకట్టపై నీరు పొంగి పొర్లిపోవచ్చు ముందుగా తెలియపరచబడకుండానే రాకపోకలకు ఆటంకం ఏర్పడవచ్చు

పొలాలకు నీరు పుష్కలంగా సప్లయి చేయబడుతున్నది. ఊడ్పులు ముందుగానే ప్రారంభించబడుతాయని ఆశించబడుతున్నది. పశ్చిమ డెల్టాలోని కాల్వలు తిరిగి వదలబడ్డాయి సూపరింటెండింగ్ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకూడా నిన్న గండ్లలో పూడికలు తనిఖీ చేశారు.

ఆదివాసుల అభివృద్ధికి 4 లక్షలు మంజూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే

మదనపల్లె, జూన్ 12—ఆంధ్రరాష్ట్రంలో ఆదివాసుల, మాజీనేరస్థజాతుల సముద్ధరణకు సంబంధించిన కార్యక్రమాలను అమలుపరచే నిమిత్తం కేంద్రప్రభుత్వం రెండులక్షల రూపాయలు రాష్ట్రప్రభుత్వం అధీనంలో వుంచిందని చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ యస్ యాగంటిగారు యిక్కడ ఒక సభలో తెలియజేశారు

ఆదివాసుల, మాజీనేరస్థజాతుల అభివృద్ధికి ప్రణాళికలను అమలుజరిపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండులక్షలు కేటాయించిందట.

వేతపూడిలో సత్యాగ్రహం

ఇద్దరికి సంవత్సరం చొప్పున కఠినశిక్ష

రేపల్లె, జూన్ 10—రేపల్లె తాలూకా కృషికార్ లోక్‌పార్టీ ఆధ్వర్యాన నిన్న వేతపూడిలో గీతపనివారి సత్యాగ్రహం జరిగింది సత్యాగ్రహాలు తాలూకా అధికారులకు ముందుగా తెలియపరచారు. సత్యాగ్రహం చేసిన తాలూకా కృషికార్ లోక్‌పార్టీ కార్యదర్శి శ్రీ పరుచూరు వెంకటరత్నం, శ్రీ పరుచూరు సుబ్బారావుగార్లు నిన్న సాయంత్రం అరెస్టు చెయ్యబడ్డారు ఈ రోజు ఉదయం సత్యాగ్రహాలను తెనాలికి తీసుకు వెళ్లారు.

తెనాలి అడిషనల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటు శ్రీ జి అంకయ్యనాయుడుగారు వారికి సంవత్సరం చొప్పున కఠినశిక్ష విధించారు

ఇద్దరు సత్యాగ్రహులకు ఆరేసి నెలలు కఠినశిక్ష

భీమవరం, జూన్ 13—కల్లుగీత పనివారి సత్యాగ్రహ సందర్భంలో అరెస్టు చెయ్యబడిన శ్రీ బత్తిన రంగనాయకులుగారు నిన్న విడుదల చేయబడ్డారు

నిన్న తిరిగి భీమవరం కాపురస్థులు కట్టా ఎల్లారి, కనికెళ్ళ శేషారావుగార్లు సత్యాగ్రహం చేసి అరెస్టు చెయ్యబడినారు వీరు ఎనమదుర్రు మురుగు కాలువవద్దనున్న ఈతచెట్లకు కుండలు కట్టుటకు ప్రయత్నించిన సందర్భంలో అరెస్టు చెయ్యబడ్డారు తరువాత వారికి సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు చెరి ఆరు మాసాలు కఠినశిక్ష విధించారు.

బారువలో 10 మంది సత్యాగ్రహుల అరెస్టు

బారువ, జూన్ 14—నిన్న నేడు రెండు జట్లుల సత్యాగ్రహులు (మొత్తం పదిమంది) సముద్రతీరాన వున్న రోడ్డుప్రక్క ఈతచెట్ల నుంచి కల్లు గీశారు

మొదటి జట్టు సత్యాగ్రహులు: శ్రీయుతులు తడక వీరాస్వామి (నాయకులు), తడక యండయ్య, అనంగి యర్రన్న, అనంగి లచ్చన్న, లొట్ల యర్రయ్య గార్లు రెండవ జట్టు సత్యాగ్రహులు శ్రీయుతులు సిందిరి నారాయణస్వామి (నాయకులు), టి సాంబమూర్తి. టి రాజయ్య, ఎ వీరాస్వామి, లొట్ల కనకయ్య గార్లు.

రెండురోజులు నినాదాలతో పెద్ద ఊరేగింపు జరిగింది. తరువాత బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది రామమూర్తి కమిటీ సిఫారసులను అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

శ్రీకాకుళం జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్, డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ కాశీబుగ్గ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సోంపేట సబిన్‌స్పెక్టర్ సిబ్బందితో వచ్చి రెండు జట్ల సత్యాగ్రహులను అరెస్టుచేసి, సోంపేట తీసుకువెళ్లారు విచారణ నిమిత్తం వారిని సోంపేట అడిషనల్ ఫస్ట్‌క్లాసు మేజిస్ట్రేటువద్ద హాజరు పెట్టారు.

మంగళగిరిలో 12 మంది గీతపనివారి అరెస్టు

మంగళగిరి, జూన్ 13—ఆంధ్రరాష్ట్ర మాజీ గీతపనివారికి సంఘ ఆదేశానుసారం ఈ 12 వ తేదీని గీత సత్యాగ్రహులు 12 మంది తాటిచెట్టు చిత్రించిన జెండాలు పూని పట్టణమంతా వూరేగింపుతో వెళ్ళి తాటిచెట్లు గీశారు

ఈ సమాచారం అధికారులకు ముందుగా తెలియపర్చినందున గుంటూరు డిప్యూటీ-కలెక్టర్ శ్రీ యల్. సుబ్బయ్య, సబ్-మేజిస్ట్రేటు యం. వి. సుబ్బారావుగార్లు, డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ రాఘవేంద్రరావుగారు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వు బందోబస్తుతో వెళ్ళి సత్యాగ్రహులను అరెస్టుచేసి గుంటూరు తీసుకొని వెళ్లారు.

14 వ తేదీ యర్రబాలెం, 16వ తేదీ పెదవడ్లపూడిలలో సత్యాగ్రహం చేయబడునని సత్యాగ్రహ కమిటీవారు తెలియజేశారు.

మోటారు కార్మికుల సత్యాగ్రహం

ఈ నెల 15 వ తేదీనుంచి ప్రారంభం కాగలదట

సాలూరు, జూన్ 13—సాలూరు, మోటారు ట్రాన్స్‌పోర్టు అండ్ జనరల్ వర్కర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ కె యస్. శాస్త్రిగారు ఇలా వ్రాస్తున్నారు —

"సాలూరులో సుమారు 1100 మంది మోటారు ట్రాన్స్‌పోర్టు కార్మికులున్నారు చాలీచాలని జీతభత్యాలతో సర్వీసు హామీ కూడా లేకుండా కార్మికులు బాధపడుతున్నారు కార్మికుల ఆందోళనను నిర్దాక్షిణ్యంగా అణచివేస్తూ అనేకమంది కార్మికులను అకారణంగా ఉద్యోగాలనుండి బర్తరఫ్ చేశారు ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు తాత్కాలికంగా కార్మికులతో జరిగిన అగ్రిమెంటు షరతులను కూడా యజమానులు, అమలుచేయ నిరాకరించారు ఎన్నిమార్లు మంత్రి శ్రీ సంజీవయ్యగారికి మనవి చేసుకున్నా దారి కనబడలేదు. ఈ పరిస్థితులలో 15 వ తేదీ నుంచి సాలూరులో సత్యాగ్రహం నడిపించుటకు నిర్ణయించబడింది. ఇప్పటికైనా మంత్రివర్యులు కలుగజేసుకొని కార్మికులకు న్యాయం యిప్పించాలని కోరుతున్నాను"

నగరి, జూన్ 12—ఇక్కడ నిన్న సాయంత్రం రెండు దుక్కుల వర్షం కురియడంతో రైతులు నేరు తమ పొలాలనుదున్నడం ప్రారంభించారు.

రేడియో

(జూన్ 16, బుధవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం, 7-0 (తె. వా); 7-15 మద్రాసు వి వలె, 7-30 మద్రాసు వలె: 8-0 (ఆం వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు ఎ వలె, 1-40 (హిం తె వా); 2-0 మద్రాసు వి వలె; 2-15 పఠోసీభావ్-ప్రసంగం(హిం). కె జి హరిదాస్: 4-0 (రి): సాయంత్రం 5-30 ద్విభాష్యం నారాయణశర్మ (వ); 6-0 సంగీత శిక్షణ, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం—నోమి నోముల విశేషాలేమిటి? అటవిక జీవరక్షణ-(ప్రభుత్వ అటవీశాఖ ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—ఉపనిషద్వాక్యం: ఆరుణేయోపనిషత్, 7-30(రి), 7-45 పుస్తక సమీక్ష కె సుదర్శన వేణుగోపాలమూర్తి,8-0 తుంగభద్ర రూపకం—దర్శకత్వం "జ్ఞాని" 8-30 నిరుద్యోగ సమస్య: గుల్జారిలాల్ నందా—ప్రసంగం (ఆం) (ఢిల్లీనుంచి రిలే). 8-50 ద్విభాష్యం నారాయణశర్మ (వ), 9-0 (ఆం వా); 9-15 (రి), 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం. 7-30 కాళహస్తి పీరయ్య (వీ): 8-0 (ఆం వా); మధ్యాహ్నం 12-30 కె. వి మహాదేవన్ (వ); 1-30 (రి); 1-40 (హిం. వా). 1-50 (రి); 2-15 పఠోసీభావ్-ప్రసంగం (హిం). కె జి. హరిదాస్; 4-30 (రి); సాయంత్రం 5-30 భూమా కృష్ణస్వామి (గా); 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 శ్రీరంగం ఆర్ కణ్ణన్, (గా); 7-0 (స్టూరి); 8-0 మణి కృష్ణమూర్తి (వ); 9-0 (ఆం వా); 9-15 సి ఆర్ రంగనాథన్ (వే); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె వా)—వాతావరణ సూచన; 7-15 (స్టూ రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి), 1-50 (తె వా); 2-0 నిలయ విద్వాంసుడు (గో): 4-0 పాలఘాట్ కె ఆర్. ఎస్ మణిఅయ్యర్ (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయవార్తలు; 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 గృహోద్యానం ప్రసంగం బి. ఎ రామారావు, 8-0 తుంగభద్ర రూపకం-దర్శకత్వం. 'జ్ఞాని' (విజయవాడనుండి రిలే); 8-30 వి ఆర్ చంద్ర (గా): 9-45 (స్టూ. రి), 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 టి జి పద్మనాభన్ (గా), 7-45 అమీర్ సుల్తాన్ ఖిజీ(వు); 8-0(ఆం హిం వా),8-30 ముస్సీ రజీయుద్దీన్ ఖయాల్ రామ్‌కలీ, 8-45 అమీర్ సుల్తాన్ ఖిజీ (షు గీ). మధ్యాహ్నం: 12-30 (రి). 1-0 (రి). 1-10 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 షేక్ మహబూబ్(గీ); 5-45 సంగీత సాధన-సంగీత పాఠములు; 6-0 సాహితీవాహిని: కవిత్రయం—పద్య రూపకం 6-30 (రి): 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ—షేక్ మహబూబ్. గీతావళి; 7-0 (తె వా); 7-15 గ్రామసీమ-బొమ్మలకొలువు-రూపకం రచన: బొడ్డు బాపిరాజు, విశేషాలు, ధరలు,వాతావరణం, రేపటి కార్యక్రమం; 8-0 ముస్సీ రజీయుద్దీన్, ఖయాల్ క్యామికల్యాణ్, 8-15 ఎల్ రాయన్న(క్లా); నిరుద్యోగసమస్య గుల్జారిలాల్ నందా-ప్రసంగం (ఆం). (ఢిల్లీ నుంచి రిలే); 8-50 అమీర్ సుల్తాన్ ఖిజీ (షు), 9-0 (ఆం ఉ వా): 9-30 టి జి పద్మనాభన్ (గా), 10-15 (రి), 10-30 ప్రసార సమాప్తి.

రైల్వేలలో అవినీతి నిర్మూలన

దర్యాప్తు సంఘానికి ఆంధ్రవాణిజ్యమండలి సూచనలు

మద్రాసు, జూన్ 13—రైల్వేలలో అవినీతి దర్యాప్తు సంఘంవారు నిన్న ఇక్కడ మూడవ రోజు సమావేశమైనప్పుడు అనేక సంస్థలవారు దాఖలు చేసిన మెమోరాండాలలో రైల్వే షెడ్లులలో నిల్వవుంచిన సరుకును, రైళ్ళలోనికి ఎక్కించిన సరుకును చాటుగా దొంగిలించడాన్ని నివారించాలని, మామూళ్ల వసూలుకు స్వస్తి చెప్పించాలని కోరడం జరిగింది నేటి సమావేశానికి ఆచార్య కృపలానీ అధ్యక్షత వహించారు రైల్వే మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి షానవాజ్‌ఖాన్ మినహా మిగిలిన సభ్యులందరూ నిన్న సమావేశానికి హాజరైనారు

ఆంధ్రవాణిజ్య మండలి తరపున అధ్యక్షుడు శ్రీ జె వి సోమయాజులు, ఉపాధ్యక్షుడు శ్రీ వి వేణుగోపాల్, సహాయ కార్యదర్శి శ్రీ యం. ఎన్. సాంబశివంగార్లు ఒక మెమొరాండాన్ని అందజేస్తూ రైల్వే వేగనుల కొరతను తొలగించడంతో రైల్వేలలో అవినీతిని కొంతవరకు తొలగించవచ్చునన్నారు. సరుకుల బుక్కింగ్‌కుగల నిబంధనలను సడలించాలని, అందుకు సంబంధించిన పూర్తి వివరాలు అందరికీ అందుబాటు చేయాలని, కింది సిబ్బందిపై ఆఫీసర్లకు పూర్తి అధికారాలు వుండి వెంటనే శిక్షణ చర్యలు తీసుకొనే ఏర్పాట్లు జరగాలని సూచించారు రవాణాలో సరుకుల నష్టానికి రైల్వేవారే పూర్తి బాధ్యత వహించాలని కోరారు కూడా

దక్షిణ భారత వాణిజ్యమండలి, తమిళ వాణిజ్యమండలి, హిందూస్థాన్ వాణిజ్యమండలి వారు కిరాణా వర్తక సంఘం, నూలు వర్తక సంఘం, దక్షిణభారత ప్రయాణీకుల సంఘం వారు కూడా కమిటీ వారిని కలుసుకున్నారు

ఈ దర్యాప్తు సంఘం ఇక్కడ తన కార్యక్రమాన్ని నేటితో ముగించింది.



డవ్‌టెక్స్
అనగ
సర్వీసు – సంతృప్తి
చాలకాలం మనేట్లు అతి శ్రద్ధతో తయారు చేయబడినవి.
డవ్ టెక్స్
చేనేత
దుప్పట్లు
గుడ్డ చాయలకు గ్యారంటీ యివ్వబడును.
మీకు సంతృప్తి కలిగించే ఆకర్షణీయమైన డిజైనులు
అందరికీ అందుబాటులో వుండే చౌకరేట్లు.
మా ఉత్పత్తులు: దుప్పట్లు, తువాళ్లు, చే గుడ్డలు, తెర గుడ్డలు కాన్వాసు వగైరా.
పూర్తి వివరములకు:
INNASIMUTHU MUDALIAR SONS,
Manufacturers & Exporters. 142, South Masi Street.
MADURAI — S INDIA

న్యూస్ ప్రింట్ అమ్మకం
డి.సువ సైజులలో న్యూస్ ప్రింట్ అమ్మబడును.
డబుల్ డెమ్మీ, డబుల్ క్రౌన్, డబుల్ పుల్సుకేప్, సింగిల్ క్రౌన్, సింగిల్ పుల్సుకేప్. పౌ. 1 కి రు 0—6—6 లు.
వివరములకు బాక్సు నెం 120 కేరాఫ్ "ఆంధ్ర ప్రభ" మద్రాసు.

పాత్రుడుగారి బాల సంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టరు పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడ వీధి, మైలాపూరు, మదరాసు 4
ఫోను నెం 85254
బ్రాంచి:—1, సారంగపాణి కోవెల, తూర్పు వీధి, కుంభకోణము
అన్ని మందుల షాపులలోను దొరకును

ప్రకాశించే కేశ సంపదకి
అశోక్ కుమార్ ఎంచుకొనేది
బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

ఎలనంటే బ్రిల్‌క్రీమ్ బిడ్డతల, నెరసిన వెండ్రుకలు మరియు చుండ్రురాకుండా ఆపుటకై శాస్త్రపద్ధతులలో తయారైనది . . . వెండ్రుకలకు, తలపైచర్మమునకు అనువైన ప్రత్యేక పోషక పదార్థములు దీనిలోవున్నవి.
ఎలనంటే బ్రిల్‌క్రీమ్ కేశములకు సహజంగా, తేజోవంతమగు మెరుపుతో, రోజంతయు వుంచుతుంది.
ఎలనంటే బ్రిల్‌క్రీమ్ శిరస్సునకు చల్లదనమునిచ్చు క్రీమ్: దీనిలో జిగటు పదార్థమేమియు లేదు . . . తలపై చర్మమునకు జిగటుగా అంటుకోదు, మడ్డికూడా విప్పదు.
• బ్రిల్‌క్రీమ్ అసలుసరకునే గమనించి కొనుడు.
ఎక్కువ కుటుంబములు ఏయితర కేశశృంగార సాధనముకన్నా బ్రిల్‌క్రీమ్‌నే వాడుతున్నారు

ఈ అద్భుతమైన క్రొత్త రేడియో బ్యాటరీని మీ సెట్టుకు వాడిచూడండి
శక్తి ఇమిడియున్నది
కొనుటకు చవుక అయినదీ నమ్మకము గలిగినదీ దీర్ఘకాలము పనిచేయునదీ
ఇతర రేడియో బ్యాటరీలవలెగాక ఈ "ఎవరెడి" "మినిమాక్సు" రేడియో బ్యాటరీలలో అధికశక్తినిచ్చు పదార్థములు ఎక్కువగా ప్రతి ఘనాంగుళమునందు యిమిడ్చబడినవి ఈ సెల్లు చదునుగాను, ఫలుచగాను నిర్మింపబడి తక్కువ సైజు బరువును గలిగియున్నను, పూర్తిశక్తినిచ్చి దీర్ఘకాలము పనిచేయును
EVEREADY MINI-MAX


మీరిచ్చు డబ్బు దాని నాణ్యమైన పనితనమునకు గాని, ప్యాకింగుకు గాదు.
నేషనల్ కార్బన్ తయారు
NCM 3903

క్రీడా లోకం

ప్రథమ భారత చదరంగం పోటీలు

హైదరాబాద్‌లో జరుపబడుతవట

హైదరాబాద్, జూన్ 12—అఖిలభారత చదరంగం పోటీలను జరుపవలసిందిగా హైదరాబాద్ చెస్ అసోసియేషన్‌ను ఆలిండియా చెస్ ఫెడరేషన్ కోరింది

ఆంధ్రా స్టేట్ చెస్ అసోసియేషన్‌ను తాము గుర్తించినట్లు కూడా ఫెడరేషన్ ప్రకటించింది.

చదరంగం పావుల బహూకృతి

లండన్, జూన్ 13—మాస్కోలో 11 వ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు వచ్చిన ఇండియన్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు మహాసభ నిర్వాహకులకు దంతపు చదరంగం పావులను బహూకరించినట్లు మాస్కో రేడియో ప్రకటించింది.

ఆసియా లాన్ టెన్నిస్ పోటీలు

పునరుద్ధరణకు నిర్ణయం

కలకత్తా, జూన్ 13—ఆసియా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు తిరిగి నిర్వహించబడుతవని, ఈ సారి బహుశా కలకత్తాలో అవి జరుపబడుతవని ఆలిండియా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ తెలియజేశారు

ప్రథమ ఆసియాలాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు 1949 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగినవి. దిలీప్ బోస్ సింగిల్స్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్నాడు. మరుసటి సంవత్సరం కరాచీలోను, తర్వాత రెండేళ్ళకు మనిలాలోను అవి నిర్వహించబడినవి

డేవిస్ కప్పు పోటీలలో ఇండియా ఓటమి

పారిస్, జూన్ 13—యూరోపియన్ మండలం డేవిస్ కప్పు పోటీల క్వార్టర్ ఫైనలులో ఇండియా ఫ్రాన్సుచే ఏరివేయబడింది మొత్తం మ్యాచీలలో ఇప్పటికి ఫ్రాన్సు మూడు గెలవగా ఇండియా ఒక్కటే తెచ్చుకొన్నది రామనాథన్ కృష్ణన్ ఈ ఒక్క విజయాన్ని సాధించిపెట్టాడు ఈయన జీన్‌క్లాజే మొలినారీ (ఫ్రాను) 6-4, 6-4, 6-2 గేములతో ఓడించారు.

* * *

లండన్, జూన్ 14—

ఇంగ్లండు, పాకిస్తాన్‌ల మొదటి టెస్టు క్రికెట్ పోటీ వర్షం మూలాన గత శనివారం నాడు కూడా వాయిదా వేయబడింది. వరసగా మూడురోజులు పోటీ సాధ్యమేకాలేదు సోమవారం కూడా పోటీ ప్రారంభించబడే అవకాశాలు కన్పించడం లేదు

రాజ్యాంగానికి కాంగ్రెస్ తలపెట్టిన సవరణలు

ప్రజల ప్రాథమిక స్వత్వాలకు భంగకరమని పండిట్ హృదయనాథ్ కుంజ్రూ విమర్శ

పూనా, జూన్ 13—రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలను సవరించే నిమిత్తం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తాలూకు సబ్-కమిటీ చేసిన సిఫారసులను పార్లమెంట్ సభ్యుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ నేడు నిశితంగా విమర్శించారు

నిన్నరాత్రి యిక్కడ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ 49 వ వార్షికోత్సవంలో మాట్లాడుతూ ఆయన యిలా అన్నారు:—

"ఈ సబ్-కమిటీ సిఫారసులను అమలు జరిపితే ప్రజల హక్కులకు, స్వాతంత్ర్యాలకు భంగం కలుగుతుంది ఈ సూచనలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ సిఫారసులలోని ముఖ్యమైనవి రాజ్యాంగంలోని 19(2)వ సూత్రాన్ని, 3 వ సూత్రాన్ని సవరించడానికి ఉద్దేశించబడినాయి నిజానికి ఈ సూత్రాలను సవరించవలసిన అవసరం లేదు అభ్యంతరకరమైన అసత్య రచనలను నిషేధించడానికి ప్రెస్ చట్టం వుండనే వున్నది.

"31వ సూత్రం ప్రకారం, ప్రభుత్వం స్వాధీనం చేసికొనే ఆస్తిపాస్తులకు నష్టపరిహార మివ్వవలసి వుంటుంది. ఈ విషయమై విచారణ జరిపే అధికారం హైకోర్టులకు లేకుండా చెయ్యాలని సబ్-కమిటీ సూచించింది అంటే, 31వ సూత్రాన్నే దాదాపు రద్దు చేసినట్టవుతుందన్న మాట

"పౌరుల ప్రాథమిక స్వత్వాలు అమలు జరిగేటట్టు చెయ్యడంలో "రిట్"లు జారీచేసే హైకోర్టు అధికారాలను సంకుచితం చెయ్యాలని కూడా సబ్-కమిటీ సూచించింది దీనిని బట్టి, తన చర్యలను కోర్టులు విమర్శిస్తున్నాయి. కనక వాటి అధికారాలను తగ్గించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు స్పష్టపడుతున్నది"

"ప్రభుత్వోద్యోగులకు మానసష్టం కలిగించే రచనల విషయంలో పోలీసులే చర్య తీసికోవాలని నిర్దేశిస్తూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను సవరిస్తున్నందువల్ల ప్రజావిమర్శల నుంచి ప్రభుత్వోద్యోగులకు రక్షణ కల్పించినట్టయింది బ్రిటిష్ ప్రభుత్వం కూడా తన ఉద్యోగుల కిట్టి రక్షణ యివ్వలేదు.

సికింద్రాబాద్, జూన్ 12—హైదరాబాద్ ప్రభుత్వం వాణిజ్య, పరిశ్రమ శాఖల కార్యదర్శి మిస్టర్ నగీ బిల్‌గ్రామీ ఇండియా ప్రభుత్వపు దిగుమతుల చీఫ్ కంట్రోలర్‌గా నియమించబడగలరని తెలుస్తున్నది.

బిల్‌గ్రామీ జులై మొదటి వారంలో ఢిల్లీకి వెళ్లతారని. ఆయన స్థానంలో కార్యదర్శిగా ప్రస్తుతం ఆబ్కారీ కమిషనర్‌గా వున్న మిస్టర్ ఆబిద్ ఆలీ నియమించబడుతారని తెలుస్తున్నది.

'భార్య బ్రతికి వుండగా పునర్వివాహం తగదు'

ప్రభుత్వోద్యోగుల విషయంలో త్వరలోనే కొత్త నిబంధన

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి)

న్యూఢిల్లీ, జూన్ 13—ప్రభుత్వోద్యోగులెవరూ, భార్య జీవించి వుండగానే మరొకరిని వివాహమాడకూడదని, అలా వివాహమాడ కోరితే ముందుగా ప్రభుత్వం అనుమతి పొందవలసివుంటుందని నిర్దేశించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం త్వరలో ఒక కొత్త నిబంధనను అమలుపరచనున్నదని తెలుస్తున్నది "పర్సనల్ లా" ప్రకారం ఈ విషయంలో అందరికీ స్వేచ్ఛవున్నా, ఈ నిబంధన మూలంగా ప్రభుత్వోద్యోగులు దానిని వినియోగించుకోడానికి వీలుండదు.

ఈ ప్రతిపాదనను మద్రాసు, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ప్రభుత్వాలు ప్రతికూలిస్తున్నట్టు తెలుస్తున్నది

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనకు సంబంధించిన నిబంధనావళిలో (కాండక్టు రూల్స్) యిట్టి నిబంధనలకు తావులేదని, ఇది ముఖ్యమైన సంఘసంస్కరణ అని మద్రాసు ప్రభుత్వం అభిప్రాయపడినట్టు తోస్తున్నది

"పర్సనల్ లా" విషయంలో ప్రభుత్వోద్యోగులపట్ల యిట్టి వివక్షణ చూపడం అపేక్షణీయం కాదని మధ్యప్రదేశ్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదట ఈ నిషేధం అవసరం లేదని రాజస్థాన్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

తక్కిన రాష్ట్రప్రభుత్వాలు మాత్రం యిందుకు సుముఖత్వం చూపినాయట.

ఆలీపూర్ బాంబు కేసు రికార్డులు

కలకత్తాలో ప్రదర్శనం

కలకత్తా, జూన్ 12— శ్రీ అరవిందో ముద్దాయిగా వున్న ఆలీపూర్ బాంబు కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల ప్రదర్శనం నేడిక్కడ పశ్చిమబెంగాల్ రాష్ట్రం రాంజీ స్టేడియంలో ప్రారంభించబడింది.

కేసు సందర్భంలో శ్రీ దారవాడీ వ్రాసిన, శ్రీ అరవిందోకు వచ్చిన ఉత్తరాల మాత్రం కలు, ఫొటోలు ప్రదర్శించబడుతాయి హైకోర్టు ప్రత్యేక అనుమతితో కోర్టు డాక్యుమెంట్లు ప్రదర్శించబడ్డాయి.

"పాకిస్తాన్ మనుగడకే ప్రమాదకర పరిస్థితి"

టర్కీతో సంధికి మహమ్మద్ ఆలీ సమర్థన

లండన్, జూన్ 12—దేశ వ్యవహారాల నిర్వహణలో పాకిస్తాన్ టర్కీ విధానాలను ఒరవడిగా స్వీకరిస్తున్నదని పాక్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ ఆలీ నిన్నరాత్రి పేర్కొన్నట్టు అంకారా రేడియో ప్రకటించింది.

నిన్నరాత్రి టర్కీ ప్రెసిడెంట్ మిస్టర్ సెలాల్ బయార్ తన గౌరవార్థం చేసిన విందులో ప్రసంగిస్తూ పాక్ ప్రధాని ఇంకా క్రింది విధంగా పేర్కొన్నాడు.

"ఒకప్పుడు యూరప్‌లోని రాజ్యాలన్నింటిలోనికి మిక్కిలి దుర్బల రాజ్యంగా పరిగణించబడిన టర్కీ ఇప్పుడు ప్రబలతర రాజ్యంగా రూపొందినందుకు నేను ఎంతో సంతసిస్తున్నాను

"అంతర్జాతీయ రంగంలో ఏ దేశం కూడా తక్కిన దేశాలతో సంబంధం లేకుండా ఏకాకిగా, తటస్థంగా మనగల్గడం అసాధ్యమని మేమిప్పుడు గ్రహించాము. ప్రపంచంలో ఎక్కడైనా ఒక చోట సంఘర్షణ రగుల్కొంటే దాని ప్రభావానికి మొత్తం ప్రపంచ రాజ్యాలన్నీ కూడా నేను గురి కాక తప్పదు.

"ఇప్పుడు పాకిస్తాన్ మనుగడకే ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది దానికి రక్షణోపాయం స్వీయబలాన్ని ఇనుమడింప జేసుకోవడం ఒక్కటే, అందుకనే మనం ఇప్పుడు విదేశాల దండయాత్రా ప్రమాదాన్ని నివారించుకోడానికి సమష్టి రక్షణ సన్నాహాలకు పూనుకొనడం మిక్కిలి అవసరమౌతున్నది. ప్రజాస్వామ్య పరిరక్షణలో సమర్థంగా ప్రముఖ పాత్రను నిర్వహించడానికి అనువుగా పాకిస్తాన్, టర్కీలు మిత్రత్వ సంధిని చేసుకొన్నవి"

ఆఫ్ఘనిస్తాన్‌కు పాకిస్తాన్ వస్త్రాలు

అమ్మకంకోసం కాబూలుకు కరాచీనుంచి రాయబారం

కరాచీ, జూన్ 11—ఆఫ్ఘనిస్తాన్‌లో పాకిస్తాన్ వస్త్రాల అమ్మకం విరివిగా జరపడం విషయమై సంప్రతింపులు సాగించడంకోసం పాకిస్తాన్ బట్టలమిల్లు యజమానులు వచ్చే 15 వ తేదీన కాబూలుకు రాయబారం వెళ్ళుతున్నారు వీరు 10 రోజులపాటు ఆఫ్ఘనిస్తాన్‌లో వుండి కాబూల్, కాందహార్, జహలాబాద్, హీరత్ నగరాలకు వెళ్లతారు.

ఈలాటి రాయబారం ఆఫ్ఘనిస్తాన్‌కు రావడం ఇదే తొలిసారి.

లండన్‌కు పాక్ రాయబారవర్గం

పాకిస్తాన్ పత్తి వ్యాపారుల రాయబారి వర్గం సభ్యులు లాంక్‌షైర్ పాకిస్తాన్ కాటన్ కమిటీ ఆహ్వానంపై నేడు విమానంలో లండన్ వెళ్లారు ఈ రాయబారవర్గంలో అధికారులు, అనధికారులు వున్నారు. వీరు ఇంగ్లండులో పాకిస్తాన్ మేలురకం పత్తి అమ్మకానికి గల అవకాశాలను పరిశీలిస్తారు

గురు-శిష్యుల సంబంధాలు

శ్రీ కుమారస్వామి రాజా ఉద్బోధ

పూరీ, జూన్ 11—ఒరిస్సా గవర్నర్ శ్రీ పి యస్ కుమారస్వామి రాజాగారు ప్లానింగ్—హ్యూమన్ రిలేషన్స్ శాఖవారు నిర్వహించిన వేసవి పాఠశాల సమాప్తి సందర్భంగా జరిగినసభలో ఉపన్యసిస్తూ విద్యార్థికి, ఉపాధ్యాయునికి మధ్యగల సంబంధ బాంధవ్యాలు చెడిపోతున్న సంగతి ప్రస్తావించి, ఇది చాలా ఆందోళనకరంగా కలదన్నారు.

విద్యా ప్రమాణం తగ్గుదల సంగతి కూడా ప్రస్తావించి ప్రజా సమస్యలజోక్యం కలిగించుకొనడానికి పూర్వం విద్యార్థులు విజ్ఞాన సముపార్జనకు దీక్షతో కృషి చేయాలన్నారు పురాతనకాలంనాటి గురు-శిష్య సంబంధాలను నెలకొల్పడానికి ప్రయత్నించాలని ఈ సందర్భంలో హెచ్చరించారు

తపాలా ఆఫీసులో బంగీల చోరీ

ఒక లక్షకుపైగా విలువగల కరెన్సీ నోట్లు గల్లంతు

కాన్పూరు, జూన్ 13-సుమారు 1,25 000 రూపాయల విలువగల కరెన్సీనోట్లున్న రెండు ఇన్‌స్యూర్ చేయబడిన బంగీలు స్థానిక హెడ్ పోస్టు ఆఫీస్‌నుంచి దొంగిలించబడ్డాయి. ఆ బంగీలు సెంట్రల్ బ్యాంకి అఫ్‌ఇండియా, కాన్పూర్ బ్రాంచీకి పంపబడుతున్నాయి.

ఈ సందర్భంలో ఒక పోస్టు బంట్రోతు పరారీలోవున్నట్టు ప్రకటించబడింది పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ ఆరోగ్యాభివృద్ధి

సిమ్లా, జూన్ 13—ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ వచ్చే మంగళవారం సాయంత్రం సిమ్లానుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళగలరని, అందుకు తగు ఏర్పాట్లు జరిగినవని ప్రెసిడెంట్ మిలిటరీ కార్యదర్శి మేజర్ జనరల్ చటర్జీ నేడు ఇక్కడ ప్రకటించారు

ప్రెసిడెంట్ ఆరోగ్యాన్ని గురించి వివరిస్తూ ఆయనకు జ్వరం రాలేదని, ఆయన ఆరోగ్యం చక్కబడిందని చెబుతూ అయితే ఇంకా బలహీనంగా వున్నాడని కూడా పేర్కొన్నారు.

దూరప్రాచ్య దేశాలకు కొత్త విమాన సర్వీసులు

ప్రారంభానికి జరుగుతున్న కృషి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14—

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ త్వరలో సింగపూర్‌కు, అటుపిమ్మట జపాన్‌కు విమానాల సర్వీసు నడపడానికి తలపెట్టింది.

1953 వ సంవత్సరం రెండవభాగంలో ఇండియాలో పౌరవిమానయానంపై ఇండియా ప్రభుత్వం ప్రకటించిన ఒక నివేదికలో పై విషయం వెల్లడించబడింది.

దూరదేశాలకు విమాన సర్వీసులు నిర్వహించే ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ కార్పొరేషన్ కొత్తరకం సూపర్‌కన్‌స్టెలేషన్ విమానాలు ఐదింటిని కొనడానికై 'ఆర్డర్'లు యిచ్చివున్నదని, వీటిలో రెండు వెంటనే రానున్నవని ప్రభుత్వ నివేదికలో పేర్కొనబడింది

నివేదికలోని మరికొన్ని ముఖ్యాంశాలివి

1953 రెండవ అర్ధ సంవత్సరంలో 1953 ఎయిర్ కార్పొరేషన్స్ చట్టంకింద ఇండియాలోని విమానపరిశ్రమను జాతీయం చేయడంతో, తత్ఫలితంగా ఇండియన్ ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థలు అవతరించడంతో ఇండియా పౌర విమానయాన చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. ఢిల్లీ, కాబూల్‌ల మధ్య కొత్తగా విమానాలు నడపడం కూడా ఒక ముఖ్యఘట్టంగా చెప్పవచ్చు.

1953 రెండవ అర్ధ సంవత్సరంలో విమానంలో ప్రయాణాలు సరిగ్గా ఆ క్రిందటేడు ఆదేకాలంలోకంటె కొద్దిగా తగ్గింది విమానాల ద్వారా చేరవేయబడిన సరుకుల మొత్తం బరువు కూడా స్వల్పంగా తగ్గినవి. టపాల బరువు మాత్రం కొద్దిగా హెచ్చింది.

1953 జులై నుంచి డిసెంబర్ వరకు ఇండియన్ ఎయిర్ లైన్స్, ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థలు నిర్వహించిన విమాన సర్వీసుల దూరం (రాకపోకలు కాక ఒక్క దిశగా లెక్కవేస్తే) 27,046 మైళ్ళువుంటుంది. అన్ని విమాన సర్వీసుల రాకపోకల మొత్తం దూరం దాదాపు 96,00 000 మైళ్ళు ప్రయాణాలు చేసినవారు 1 90,315 మంది విమానాలలో చేరవేయబడిన సరుకుల మొత్తం బరువు 4,00 70,000 పౌనులు. తపాలాల బరువు 45,00,000 పౌనులు.

రాత్రి విమాన సర్వీసులు పూర్వంవలెనే సంతృప్తికరంగా నిర్వహించ బడుతున్నవి. 1953 రెండవ అర్ధసంవత్సరంలో రాత్రివేళల నడుపబడే విమానాలలో వెళ్ళిన ప్రయాణికుల మొత్తం సంఖ్య 11,610, చేరవేయబడిన సరకుల మొత్తం బరువు 6,03,379 పౌనులు. తపాలాల మొత్తం బరువు 16,42,310 పౌనులు—అంటే సగటున రోజుకు 63 మంది ప్రయాణికులు ప్రయాణించినా రన్నమాట.

పాకిస్తాన్‌తో చేసుకొన్న ఒక ఒడంబడిక ద్వారా, పశ్చిమ పాకిస్తాన్‌మీదుగా ఆఫ్ఘనిస్తాన్‌కు విమాన సర్వీసు నిర్వహించ వీలైనది. ఢిల్లీనుంచి అమృతసర్, లాహోర్‌ల మీదుగా కాబూల్‌కు ఈ సర్వీసు ఏర్పాటు చేయబడింది. లాహోర్‌లో విమానాలు ఆగి పెట్రోల్ వగైరా అనుకోడానికి మాత్రమే ఈ ఒడంబడిక వీలు కలుగజేసింది లాహోర్‌లో ప్రయాణికులు దిగడానికిగాని, ఎక్కడానికి గాని అవకాశం లేదన్నమాట.

1953 డిసెంబర్ 10 వ తేదీనుంచి కొత్త విమాన సర్వీసు—సాయంకాలం ఢిల్లీ-కలకత్తాలకు—ప్రారంభించబడింది రాత్రి వేళ బొంబాయి, ఢిల్లీలకు సరాసరి నడుపబడే విమానాలు డిసెంబర్ 17 వ తేదీనుంచి సాయంవేళల నడుపబడుతున్నవి. ఈ రెండు మార్గాలలోను వైకింగ్ విమానాలు నడుపబడుతున్నవి.

విమాన సర్వీసుల జాతీయకరణకు ముందు వున్న ఎనిమిది విమాన కంపెనీల కార్యక్రమాలను సమన్వయం చెయ్యడానికి ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ కృషి చేసింది. నార్త్ లఖింపూర్, బెలోనియా, ఖోవై, కైలాసహార్, కమలాపూర్‌లలోని విమానాశ్రయాలలో విమానదర్శక సౌకర్యాలను కొద్దిగా సమకూర్చింది. కూచ్-బీహార్, బాలూర్ఘాట్‌లలోని విమానాశ్రయాల నిర్వహణ బాధ్యతను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుంచి పౌరవిమానయానశాఖ 1953 జులై 10 వ తేదీనుంచి తీసుకొన్నది.

1953 డిసెంబర్ మాసాంతానికి పౌర విమానయానశాఖ ఆధ్వర్యంలోవున్న విమానాశ్రయాలు 78.

పఠాన్‌కోట్‌లో ఏరోనాటికల్ టెలి కమ్యూనికేషన్ కేంద్రం ఒకటి, చంద్రనగర్‌లో కాంతి, వార్తా ప్రసారక కేంద్రం ఒకటి నెలకొల్పబడినవి.

గ్లయిడింగ్‌లో శిక్షణనిచ్చే సంస్థ—పూనాలోనిది సరిగా నిర్వహించబడడం లేదు అందువల్ల గ్లయిడింగ్ శిక్షణ సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నది

అలహాబాద్‌లో విమాన చోదనలో ఇతర సాంకేతిక విషయాలలో శిక్షణనిచ్చే "సివిల్ ఏవియేషన్ ట్రెయినింగ్ సెంటర్"లో పైలెట్లకు సహాయం చేసే నేవిగేటర్లకు ఒక కొత్త కోర్సు ప్రారంభించబడింది కోర్సు కాలం నాలుగు మొదలు ఆరునెలలు ఈ కేంద్రంలో 14 మంది నేపాలీయులు రేడియో ఆపరేటర్లుగాను, టెక్నీషియనులుగాను శిక్షణ పొందుతున్నారు. కొలంబో ప్రణాళిక ననుసరించి వీరికి శిక్షణ యివ్వబడుతున్నది

1953 రెండవ అర్ధ సంవత్సరంలో నే ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్, ఇండియన్ ఎయిర్ లైన్స్ వైమానికులు 38 మంది ప్రావీణ్యం తిరిగి పరిశీలించబడింది

ఈ అర్ధ సంవత్సరంలోనే ఇండియాలో రిజిష్టర్ చేయబడిన 11 విమానాలు ప్రమాదాలకు గురి అయినవి, వీటిలో ఏడు ఫ్లయింగ్ క్లబ్బులకు చెందినవి.

ఈ ప్రమాదాలలో మరణాలు సంభవించినవి మూడు; మరణించినవారు 15 మంది ఒక్కరికి చాలా బలమైన గాయాలు తగిలినవి

ఇండియా ప్లానింగ్ విధానం

ఇండొనేసియా ప్రతినిధుల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 12—ఇండొనేసియా ప్లానింగ్ బ్యూరో డైరెక్టర్ డాక్టర్ జెండా, ఇండొనేసియా ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాలశాఖ సీనియర్ ఉద్యోగి మిస్టర్ సుతాతో ప్రస్తుతం ఇండియాలో పరిస్థితులు పరిశీలించడానికి ఇక్కడకు వచ్చారు. నేడు ఇండియా ప్లానింగ్‌శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, ఇతర ప్లానింగ్ కమిషన్ అధికారులను కలుసుకొని ఇండియా పంచవర్ష ప్రణాళికను గురించి చర్చించారు,

ఇండొనేసియాలో జరుగుతున్న కృషిని డాక్టర్ జెండా వివరించారు.

ఇండొనేసియా పంచవర్ష ప్రణాళిక 1955 సంవత్సరంనుంచి అమలులోనికి రానున్నది ఇప్పుడు ప్రాతిపదికలన్నీ తయారు చేయబడుతున్నవి.

స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి పారిశ్రామికాభ్యున్నతికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలు అమలు జరుపబడుతున్నవని, ఇప్పుడు 70 కోట్ల దాకా పెట్టుబడిగలదని, ఇండియావలె ఇండొనేసియాలో నిరుద్యోగ సమస్యలేదని కూడా ఆయన వివరించారు

జనసంఖ్య విస్తారంగా వున్న జావాద్వీపం నుంచి తక్కువ సమర్థం వున్న దీవులకు ముఖ్యంగా బోర్నియోకు ప్రజలను తరలించడం కూడా ఇండొనేసియా ప్రణాళికలో ఒక భాగం.

కొలంబో ప్రణాళికకింద ఫోర్డు ఫౌండేషన్, బ్రిటన్, అమెరికాలు ఇండొనేసియాకు ఆర్థికంగా సహాయం చేస్తున్నవి. డాక్టర్ జెండా, సుతాతోలు రాగానే ప్రధాని నెహ్రూతో ఒకసారి సంభాషించారు

పాడుపెట్టబడిన పర్డీ భూములు

కూలీలకు పంపకం

సూరత్, జూన్ 14—గత వారంలో పర్డీ తాలూకాలో జమీందారీలకు చెందిన 133 ఎకరాల భూమిని బొంబాయి ప్రభుత్వం వశపరుచుకొని భూమిలేని వ్యవసాయ కూలీలు 45 మందికి దానిని పంచి పెట్టింది సాగుకు లాయికీ అయినప్పటికీ సాగుచేయకుండా బంజర్లుగా భూస్వాములు వదలివేసిన వానిని ప్రభుత్వం వశపరచుకోడానికి బొంబాయి జిరాయితీదారుల చట్టంలోని 75 వ సెక్షన్ అధికారమిస్తున్నది. దీని ప్రకారమే ఈ చర్య గైకొనబడింది.

పచ్చిక మొలచివున్న భూము లన్నింటినీ సాగు చేయించాలని, భూముల నుంచి కౌలుదార్లను భూస్వాములు లేవగొట్టకుండా తగు చర్యలు గైకొనాలని కోరుతూ లోగడ పర్డీ తాలూకాలో ప్రజా-సోషలిస్టుపార్టీ సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించిన సంగతి పాఠకులకు విదితమే. ఇప్పుడు వశపరచుకొనబడిన భూములు తలకు 200 ఎకరాలకు పైగా మాగాణివున్న భూస్వాములకు చెందినవేనని కలెక్టర్ అన్నాడు

రష్యన్ ఇంజనీరు ఆత్మహత్య

కోయంబుత్తూరులో

కోయంబుత్తూరు, జూన్ 12—56 సంవత్సరాల రష్యన్ ఇంజనీరు మిస్టర్ వి నెలి పోంకోపీలమేడు, సింగనల్లూరు రైలుస్టేషనుల మధ్య రైలుపట్టాల సమీపంలో చచ్చి పడివున్నట్టు తెలుస్తున్నది

ఈయన నడుస్తున్న రైలుకింద పడి ఆత్మహత్య చేసికొని వుంటాడని అనుమానించబడుతున్నది.

ఐదు సంవత్సరాలుగా ఇక్కడి ఒక కార్ఖానాలో ఇంజనీరుగా వున్న ఈ రష్యన్ కొంతకాలంగా నిరుద్యోగిగా వుంటున్నాడట. డబ్బు కూడ లేకపోయిందట ఈయన ఇక్కడ ఒక భారతీయ క్రైస్తవ స్త్రీతోపాటు వుంటున్నాడు. ఉత్తరక్రియలకోసం నేటి సాయంకాలం ఈయన భౌతికదేహాన్ని పోలీసులు ఆమెకు అప్పగించారు

కర్నూలు, జూన్ 13—ఆంధ్రరాష్ట్రంలోని ఏజన్సీప్రాంతాలలో ప్రబలంగావున్న "యాస్" అనే చర్మవ్యాధిని నిరోధించేనిమిత్తం ఒక వైద్యదళం నియమించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

దీని ప్రధాన కార్యస్థానం భద్రాచలంలో వుంటుంది ప్రపంచ ఆరోగ్యసంస్థ ఎంపే వైద్యప్రవీణుడు యిక్కడకు రాగానే పని ప్రారంభించబడుతుంది విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలలోని కోయలకు, కొండజాతులవారికి ఈ ప్రణాళిక మేలు కూర్చగలదట.

"ప్రజల విజ్ఞాన పిపాస దేశాభ్యుదయానికి శుభ సూచన"

శ్రీ నాడార్ అభిభాషణ

తిరువన్నామలై, జూన్ 12—మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ తిరువన్నామలై రాజకీయ సభకు ప్రారంభోత్సవంచేస్తూ, కాంగ్రెసు సౌష్ఠవం కలిగిన శక్తి వంతమైన సంస్థగా కొనసాగుతూ వున్నప్పుడే దేశభద్రత, సమైక్యత సుస్థిరంగా వుండగలవన్న తన విశ్వాసాన్ని నొక్కి వక్కాణించారు. మిగిలిన పార్టీలు, సంస్థలు ఇంకా ఏవైనావుంటే వాటికి బాధ్యతలు నిర్వహించగల శక్తి ఇంకా రాలేదని అన్నారు.

జాతీయ ప్రణాళిక ఋణానికి మద్రాసు రాష్ట్రంలో ఏడుకోట్ల రూపాయలు వసూలు కావడాన్నిబట్టి ప్రజలు ప్రభుత్వంనుంచి సౌకర్యాలను కోరుతూనే ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తున్నారని స్పష్టపడుతున్నదని కూడా అన్నారు.

శ్రీ కామరాజనాడార్ ఉత్తర ఆర్కాటు జిల్లాలో అయిదురోజుల పర్యటనను ప్రారంభించారు నేడు తిరువన్నామలై తాలూకాలో పర్యటనచేస్తూ, చదువు సంధ్యలు, కనీస సౌకర్యాలపట్ల ప్రజల ఆసక్తి హెచ్చుగా కనిపిస్తున్నదని, దేశాభ్యుదయానికి ఇది శుభసూచన యని అన్నారు. ఈ సౌకర్యాలను కలిగించడంలో ఆలస్యం కావడాన్ని ఇతరులు వినియోగించుకొని ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్నారని, దానికి ప్రజలు లొంగరాదని కూడా విజ్ఞప్తి చేశారు.

ఖర్గపూర్‌లో 1954 మార్చి నెలలో కార్మికుల జీవన వ్యయ ప్రమాణం ఒక పాయింటు పెరిగినదని కార్మిక సమాచార డైరెక్టర్ కార్యాలయం వారు ప్రకటించారు. గత 7 మాసాలనుంచి తగ్గుముఖం పడుతున్నది ఇప్పుడు ఒక పాయింటు పెరిగింది.

(8 వ కాలం తరువాయి)

సెనగలు 30/0, సెనగపప్పు 37/0, పచ్చ పెసలు 30/0, చింతపండు 24 పౌనులు—

ఎగుమతిరేట్లు: 164పౌనుల బస్తానంచితో అక్కుళ్ల వడ్లు 35/, పచ్చి బియ్యం 33/0, ఉప్పుడు 32/8, గరిక సన్నం వడ్లు 23, పచ్చి బియ్యం 28/12, ఉప్పుడు బియ్యం 32/8, నల్లాడు వడ్లు —, ఎర్ర బియ్యం పచ్చివి —, ఉప్పుడు— కృష్ణకాటుకలు వడ్లు 23/0, పచ్చిబియ్యం (కొత్తవి) 35/8 బంగారుతీగెలు వడ్లు 7/2, పచ్చిబియ్యం 37/8, కిచ్చిలిసంబా వడ్లు —, పచ్చిబియ్యం (కొత్తవి) 36/8.

పచ్చజొన్నలు 205 పౌనులు 23/0, రాగులు 17/8, సజ్జలు 18/8, ఉలవలు 26/, కందులు 225 పౌనులు 23/0, కుంకుళ్లు 112 పౌనులు 15/8—16/0, వైరు నువ్వులు 164 పౌనులు 65/0, పునాస నువ్వులు—, ధనియాలు 82 పౌనులు 24/0, కాటిబెల్ల 500 పౌనులు పుట్టి 50/0.

1954 జూన్ 15, మంగళవారం
జయ నామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి
చతుర్దశి సా॥ 3-14 గంటలవరకు
అనూరాధ ప॥ 12-8 గంటలవరకు
వర్జ్యం. సా॥ 6-11 నుంచి 7-55 గం॥వరకు

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 14—

అమ్మకం వస్తువు	రు	అ	పై
సవరం చిల్లరధర	59	0	0
పాట్లా బంగారం	85	14	0
మూసా బంగారం	84	10	0
వెండి వందతులాలు	151	8	0
వెండి తులం 1-5	1	10	6

వెరుసెనగ గింజలు

531 పౌనులు)	140	145-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎన్. ఎన్. ఎ. రెడీ		272-0-0
ఆముదం 500 తిరుపత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		16-0-0
కొబ్బరినూనె కాలంలో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0-0
ఆరోన్స్ బ్రేండ్		29-12-0
ఎవరెస్టు బ్రేండ్		29-12-0
పంచదార (224 పౌనుల బస్తా)		
పార్మోసా		36-0-0
స్పానిష్ (133 పౌనులు)		49-2-0

ఆదోని వెరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 14—

వేరుసెనగ పప్పు రెడీ 135, 139-0-0; —జులై—వేరుసెనగనూనె రెడీ 13-0-0 జులై 14-0-0; ఆగస్టు 13-2-0; వేరుసెనగపిండి రెడీ 198-0-0; జులై 200-0-0, ఆగస్టు 202-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-10-0; కోరమండల్ 5-8-0.

దూది: లక్ష్మి—380, 336; ఫారం 330, — ప్రత్తి లక్ష్మి 141-8-0; ముంగారి 118-0-0; ఫారం 116-0-0, ప్రత్తిగింజలు రెడీ లక్ష్మి 13 ఫారం 10/4.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 14

అమ్మకం వస్తువు	రు	అ	పై
పాట్లా బంగారం రెడీ....	84	10	0
వెండి 100 తులాలు	158	8	0
సవరను	58	10	0

తాడేపల్లిగూడెం బియ్యం, అపరాల మార్కెట్

తాడేపల్లిగూడెం, జూన్ 14-ధాన్యం (166 పౌ॥ అక్కుళ్ల రు 20/4, నల్లాడు 16/4 గరిక సన్నం 18/0. కొత్త కృష్ణ కాటుకలు 21/, సన్న కృష్ణ కాటుకలు కొత్తవి 21/4-21/8, బంగారు తీగెలు 22/-22/4, కిచ్చిలిసంబా 22/0.

పచ్చిబియ్యం 164 పౌనుల బస్తా సంచికాక అక్కుళ్లు 30/8, గరికసన్నం 28/, కృష్ణకాటుకలు కొత్తవి 33/0, సన్న కృష్ణకాటుకలు కొత్తవి 33/4. కిచ్చిలిసంబా 34/0

పచ్చ జొన్నలు 200 తుంబాలనెట్టి 170/, రాగులు 145/0, సజ్జలు 140/, కందులు 190/0—కుంకుళ్లు 145/0, ఉలవలు 245/ 250/0, ధనియాలు 220/0.

వేరుసెనగకాయ 96పౌనులు 16/8-17/0 పప్పు 177 పౌనులు 48/-49—నూనె 24 పౌనులు 12/8, పిండి 160 పౌనులు 16/ నువ్వులపిండి (చెక్క) 500 పౌ॥ 50/0, బెల్లం 500 పౌ॥ 120/-, మిర్చి 28/-, మినుములు 24 కుంచాలు 40/—41/0,

(మిగతా 7 వ కాలంలో)





Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUBHOUSE Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938
ANDHRA PRABHA, MADRAS.
★ ★ ★ ★
సంపుటి: 17 సంచిక: 141
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: బుధవారం
16-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800898

నిజాం కాంగ్రెస్ సందిగ్ధ వైఖరి

సికిందరాబాద్, జూన్ 15—హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై, హైదరాబాద్ విచ్ఛిత్తి తర్వాత మూడు భాషాప్రాంతాల భవిష్యత్తును గురించి ఫజల్ ఆలీ కమిషన్‌కు సప్లిమెంటరీ నివేదికను పంపడానికి నిర్ణయించింది. తెలంగాణా భవిష్యత్తును గురించి తెలంగాణా కాంగ్రెస్ డెలిగేట్ల చర్చలలో ఏకాభిప్రాయం కుదరనందున రెండు తెలుగు రాష్ట్రాలను, విశాలాంధ్రనుకూడా సమర్థిస్తూ, రెండు మెమోరాండాలు అందజేయడానికి నిర్ణయించింది. మరాఠ్వాడా, కర్నాటక ప్రతినిధులు సంయుక్త మహారాష్ట్ర, ఐక్య కర్నాటకలలో చేరాలని లోగడ నిర్ణయించడం పాఠకులకు విదితమే

ఇండియా అధ్యక్షతను యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘం

ఇండో-చైనా శాంతి చర్చలలో రష్యా విదేశాంగమంత్రి కొత్త ప్రతిపాదన

నిపుణుల చర్చ ముగిసిన పిదపనే తిరిగి సమావేశం కానగునని ఈడెన్ సూచన

జెనీవా, జూన్ 14—

ఇండో-చైనాలో యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘానికి ఇండియా అధ్యక్షత వహించవచ్చుననీ, పర్యవేక్షక సంఘంతోపాటు యుద్ధ విరమణ శ్రేణుల పరిరక్షణకు ఉభయపక్షాల ప్రతినిధులుగల సంయుక్త సంఘాలను నియమించవచ్చుననీ సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ మొలటాఫ్ నేటి సమావేశంలో ప్రతిపాదించగా, సైనిక నిపుణుల చర్చ ముగిసి నివేదిక అందేవరకు సంభాషణలను నిలిపివేయవచ్చునని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ సూచించాడు.

తొమ్మిది రాజ్యాల రహస్య సమావేశాలలో నేడు జరిగినది పదమూడవది.

పరిష్కారం కాని సమస్యలపై చర్చను కొనసాగించడంవల్ల ఫలితం కలగడం సందేహాస్పదమేనని మిస్టర్ ఈడెన్ అన్నారు.

తన ప్రతిపాదనకు బుధవారంనాటి సమావేశంలో సమాధానమీయవలసిందని మిస్టర్ ఈడెన్ ఇతర ప్రతినిధి వర్గాల నాయకులను కోరాడని సమావేశ వర్గాలవారు అన్నారు

ఇండో-చైనాలోని చిన్న రాజ్యాలు—లావోస్, కంబోడియాల భావిని గురించి చర్చించే నిమిత్తం మరొక సమావేశం జరపాలని అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్ ప్రతిపాదించిన విమ్మట బుధవారంనాడు సమావేశం జరిపించడానికి నిర్ణయించబడింది.

ఇండో-చైనాపై చర్చ జరుపుతున్న సైనిక [illegible] అనవసర పట్టుదలకు [illegible] అవకాశం లేకుండా [illegible] సంభాషణలను విరమించే పక్షంలో వాని అసలు పునఃప్రారంభం కావడమే సందేహాస్పదం, కావచ్చునని నేటి సమావేశానంతరం సమావేశ వర్గాలవారు అన్నారు

మిస్టర్ ఈడెన్ ప్రతిపాదనకు కమ్యూనిస్టులు నేడు జవాబివ్వలేదు.

నేటి సమావేశంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి తన ప్రతిపాదనచేస్తూ గత గురువారం నాటి తన సూచనను పునరుద్ఘాటించాడు

ఉభయ పక్షాలవాదంలోను గల భేదాలను వివరిస్తూ సమావేశం ఆ విభేదాలను పరిష్కరించుకోవడమో, లేక సమావేశం విఫలమైనట్లుగా అంగీకరించడమో జరగాలని మిస్టర్ ఈడెన్ ఆ సమావేశంలో అన్నాడు.

సైనిక నిపుణులు తమ సంభాషణలను ముగించి, నివేదించేవరకు తొమ్మిదిరాజ్యాలు తమ చర్చలు విరమించి, ఆ తర్వాత నిపుణుల సిఫారసులను గురించి చర్చించడానికి పునస్సమావేశం కానగునని అయన అన్నాడని, లావోస్, కంబోడియాపై చర్చకు అంగీకరిస్తూ "వాటిపైనయినా ఫలితం సాధించలేకపోయినట్లయితే అసలు చర్చలు కొనసాగించడంవల్ల ఏ సమస్యలను కూడా తాము పరిష్కరించగలగడం సందేహాస్పదమే'' నన్నాడనీ సమావేశవర్గాలవారు పేర్కొన్నారు.

మొలటాఫ్ కొత్త ప్రతిపాదన

నేటి సమావేశానికి సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ అధ్యక్షత వహిస్తూ యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘానికి ఇండియా అధ్యక్షతవహించి ప్రతిష్టంభన ఏర్పడ్డ సందర్భాలలో వోటుపేసే అధికారం వినియోగించుకొంటూ వుండవచ్చునని ప్రతిపాదించాడు

తాను యింతకుముందు సూచించినట్లు ఇండియా, పాకిస్తాన్, పోలెండ్, చెకోస్లోవాకియాలకే ఆ సంఘంలో సభ్యత్వమివ్వడం వుచితమని తాను తలపోస్తున్నానన్నాడు

యుద్ధ విరమణ సంధి అతిక్రమించబడిన సందర్భాలలో పర్యవేక్షణ సంఘం ఏకగ్రీవ నిర్ణయాలు చేస్తూవుండాలనీ, అలా జరగకపోతే యుద్ధ పునఃప్రజ్వలన ప్రమాదం ఏర్పడవచ్చుననీ మిస్టర్ మొలటాఫ్ అన్నాడు

ఒడంబడిక సవరణల విషయంలో కూడా ఏకగ్రీవ నిర్ణయాలు జరగాలన్నాడు.

ఉభయపక్షాల యుద్ధవిరమణ శ్రేణుల పర్యవేక్షణకు నియమించే సంయుక్తసంఘాలతో పాటే సర్వేక్షణసంఘం వ్యవహరిస్తూ వుండాలనీ పర్యవేక్షణ సంఘాల నిర్ణయాలను [illegible]కరించే అధికారం సంయుక్తసంఘాలగలవని, సంయుక్త సంఘాలకు పర్యవేక్షణ సంఘానికి మధ్య కలిగే విభేదాలను [illegible] రాజ్యాలు ఏకగ్రీవ నిర్ణయం ద్వారా [illegible] స్తూ వుండాలనీ మొలటాఫ్ [illegible]

మెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు వాల్టర్ బెడెల్‌స్మిత్ సోవియెట్ విదేశ మంత్రి ప్రతిపాదనను తీవ్రంగా విమర్శిస్తూ ఏకగ్రీవ నిర్ణయం సూత్రం పర్యవేక్షణ సంఘం సౌకర్యం కానేరదన్నాడు

[illegible] నిర్ణయం చెయ్యవలసి వచ్చినా అది యుద్ధ ప్రజ్వలనకు దారితీయగలదనే సాకుతో కమ్యూనిస్టు సభ్యులు వీటో చెయ్యడానికే సోవియెట్ ప్రతిపాదన దారితీయగలదని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధి నేటి రాత్రి అన్నాడు.

లానియల్ రాజీనామాను ఫ్రాన్సు అధ్యక్షుడు అంగీకరించడం యిక్కడి సమావేశ వర్గాలలో అగమ్య స్థితిని కలిగించింది.

మిస్టర్ మెండెస్-ఫ్రాన్సు సౌష్ఠవమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యలేక పోవచ్చునని వీరు భావిస్తున్నారు.

ఒకవేళ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసినా, పరిష్కార మార్గానికై వియత్‌మిన్‌తో ముఖాముఖీ రాయబారాలు జరపాలని ఆయన వాదిస్తున్నందున జెనీవా చర్చలు మరొక పంథ త్రొక్కవచ్చు కాగా మిస్టర్ మెండిస్-ఫ్రాన్సు మంత్రివర్గం ఏర్పాటు చేస్తే సంభాషణలు మరొకచోట జరగవచ్చు.

లండన్‌కు శ్రీ మీనన్ ఆగమనం

లండన్, జూన్ 14—

ఇండో-చైనా సమస్యపై గత మూడు వారాలుగా వేర్వేరు ప్రతినిధివర్గాల నాయకులతో సంభాషణలు జరిపిన పిదప మిత్రరాజ్య సమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేటిరాత్రి జెనీవానుంచి యిక్కడకు వచ్చారు

శ్రీ మీనన్ రేపు గ్లాస్గో విశ్వవిద్యాలయంనుంచి డాక్టరీ బిరుద స్వీకరణకై గ్లాస్గో వెడతారు అక్కడనుంచి బుధవారం నాడు మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు.

జెనీవానుంచి బయలుదేరడానికి ముందు శ్రీ మీనన్ ఇలా అన్నారు:

"తొమ్మిది రాజ్యాల ప్రతినిధివర్గాల నాయకులను కలుసుకొనడానికి నాకు అవకాశం కలిగింది. 19 రాజ్యాల కొరియాసమావేశంలో పాల్గొంటున్న నాయకులలో కూడ కొందరిని కలుసుకొన్నాను అందరూ ఇంతకుముందువలె స్నేహభావాన్నే వెలిబుచ్చారు జెనీవా సమావేశంలో ఇండియా పాల్గొనని పరిస్థితిలో ఆ సమావేశాన్ని గురించి వ్యాఖ్యానించడం సబబుకాదు సమావేశాన్ని సఫలం చెయ్యడానికి ప్రతినిధులంతా కృషి చేస్తున్నారు"

లండన్‌కు బయలుదేరడానికి ముందు శ్రీ మీనన్ మిస్టర్ ఈడెన్, రీడింగ్ ప్రభువు, మిస్టర్ మొలటాఫ్ మిస్టర్ రిచర్డ్ కేసీ మిస్టర్ బెడెల్-స్మిత్ మున్నగు వారితో ఆయన సమావేశాలు జరిపారు.

యుద్ధ విరమణకు వియత్‌మిన్ ప్రణాళిక

ఫ్రెంచి సైనిక నిపుణుల పరిశీలన

జెనీవా, జూన్ 13—ఇండో-చైనాలో హైఫాంగ్, హాంకే రేవులు, బహుళా కీలక నగరమైన హనోయ్ మినహా ఉత్తర వియత్నామ్ నంతను ఫ్రెంచి వారి ఆధీనం చేయడానికి అనువుగా రూపొందించి వియత్‌మిన్ సైనిక నాయకులు క్రిందటి శుక్రవారం నాడు సమర్పించిన ఒక ప్రణాళికను ప్రస్తుతం ఫ్రెంచి సైనిక నిపుణులు శ్రద్ధగా పరిశీలిస్తున్నట్లు నేడిచ్చటి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

ఫ్రెంచివారు ఈ ప్రణాళికను ఆమోదిస్తే వారు అత్యంత ప్రాణప్రదమైన ఎర్రనది డెల్టాను విడిచిపెట్టుతున్నట్లే కాగలదనీ కనుక ఫ్రెంచిసైనిక నాయకులు ఇందుకు ప్రత్యామ్నాయంగా కొన్ని యోచనలను చేయవచ్చుననీ ఈ వర్గాలవారు సూచిస్తున్నారు

ఇక్కడి ఇండో-చైనా సమస్యాపరిష్కారానికై చర్చలు జరుపుతున్న తొమ్మిది రాజ్యాల సభ ఆ దేశంపై యుద్ధ విరమణ ఏర్పాటులను గురించి. సైన్యాల పునస్స్వీకరణాన్ని గురించి ఇక్కడ ఫ్రెంచి, వియత్‌మిన్ సైనిక ప్రతినిధులు జూన్ 2వ తేదీనుంచి చర్చలు జరుపుతున్న సంగతి పాఠకులకు విదితమే

ఇండో-చైనాకు ఫ్రెంచి సైన్యాలు

పయనంలో విలంబన సంభవం

సైగాన్, జూన్ 14—ఫ్రెంచి ప్రభుత్వంలో ఏర్పడ్డ విషమస్థితి ఫలితంగా ఇండో-చైనాకు కొత్త ఫ్రెంచి సైన్యాల పయనంలో విలంబన ఏర్పడవచ్చునని యిక్కడి అభిజ్ఞవర్గాలవారు నేడు అన్నారు.

సెప్టెంబర్ నెలలో వర్షాలు నిలిచిపోగానే ఎర్రనది డెల్టాపై వియత్‌మిన్‌లు పెద్దపెట్టున ముట్టడి జరపవచ్చు అయితే సెప్టెంబర్‌నాటికి కొత్త సైన్యాలను హనోయ్‌కి చేర్చాలంటే ఫ్రాన్సు ఇప్పుడే యత్నించాలి సైన్యాలను ఇప్పుడున్న చోట్లనుంచి ఉపసంహరించి ఇండో-చైనాకు ప్రయాణం చేయించాలి

ఫ్రెంచి ప్రభుత్వంలో ఏర్పడ్డ విషమస్థితి తొలగక, వచ్చే పక్షం రోజులలోను కొత్త సైన్యాల పయనం విషయమై ఏ నిర్ణయం జరగకపోతే ఫ్రెంచి సైన్యాలు సమయానికి ఎర్రనది డెల్టాను చేరుకోలేవు

ఫ్రెంచి సైన్యాధికారులు నేటిరాత్రి ఒక ప్రకటన చేస్తూ చైనీస్ రిపబ్లిక్ నుంచి ఉత్తర ఇండో-చైనాలోని వియత్‌మిన్‌లకు ఈ మధ్య సరఫరాలు హెచ్చినట్లు కనిపిస్తున్నదన్నారు.

వియత్‌నామ్, కంబోడియా, లావోస్‌లలోని తన బలాలను తొందరగా పర్యవేక్షించిన పిమ్మట ఇండో-చైనాలోని కొత్త ఫ్రెంచి సర్వసేనాని జనరల్ ఎలై నేడు సైగాన్‌కు తిరిగి వచ్చాడు

ఉత్తర అట్లాంటిక్ రక్షణసంస్థ కంటే పటుతరమైనది

పసిఫిక్‌లో కావాలని సింగ్మన్ రీ వాదం

చినాకి (దక్షిణ కొరియా) జూన్ 15—ఉత్తర అట్లాంటిక్ రక్షణసంస్థ నామమాత్రపు సంస్థ అయినదని, పసిఫిక్‌లో సంస్థాపించబడవలసింది అట్టిదికాదని నేడిక్కడ ఉపన్యసిస్తూ దక్షిణ కొరియా ప్రెసిడెంటు సింగ్మన్ రీ అన్నాడు

దూరప్రాచ్య కమ్యూనిస్టు వ్యతిరేక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ, అట్లాంటిక్ రాజ్యాలకే గాక పైరాజ్యాలకు దానిలో ప్రాధాన్యం వున్నందునే అట్లాంటిక్ రక్షణ సంస్థ నామమాత్రపు దైనదని సింగ్మన్ రీ అన్నాడు.

ఈ సమావేశం లక్ష్యం కమ్యూనిస్టు వ్యతిరేకోద్యమాన్ని ప్రారంభించడమే

గట్టిగా కమ్యూనిజమ్‌ను ప్రతిఘటిస్తున్న వారని తేలినవారికి మాత్రమే దీనిలో ప్రాతినిధ్యం వుంటుంది అనుమానాస్పదులైనవారికి ప్రాతినిధ్యం వుండదు.

థాయ్‌లెండ్‌లో భారీ పరిశ్రమలు

విదేశ పెట్టుబడులకు ఆహ్వానం

బ్యాంకాక్, జూన్ 15—థాయ్‌లెండ్‌కు తర్ఫీదు పొందిన నిపుణులు, కావలసిన పెట్టుబడి కొరతగా వున్నందున భారీ పరిశ్రమల అభివృద్ధికి విదేశ పెట్టుబడులను కోరుతున్నది థాయ్ ప్రభుత్వం కాన్చురీలో కొత్తగా ప్రారంభించిన ఉక్కు పరిశ్రమలో విదేశ పెట్టుబడిని కోరుతున్నదని పరిశ్రమల మంత్రి పార్లమెంటరీ సెక్రటరీ లెఫ్టినెంట్ కర్నల్ ప్రయాంగ్ నేడిచ్చట ప్రకటించారు. బ్యాంకాక్‌కు 85 మైళ్ళ దూరంలోవున్న కాన్చురీలో ఇనుప గనులు కలపట కూడా విదేశీయులు హెచ్చా కొత్త పరిశ్రమలను ప్రారంభించవచ్చునని కేవలం సరుకుల ఉత్పత్తి నాణ్యంపైన మాత్రమే ప్రభుత్వం కంట్రోలు వుండగలదని అన్నారు సిమెంటు, మద్యం సిగరెట్లు, ఉప్పు పరిశ్రమలు ప్రభుత్వం యాజమాన్యాన నడుపబడుతున్నవి

పేదసాదల సహాయానికి 5 కోట్ల నిధి: నిజాం నవాబుచే ఏర్పాటు

హైదరాబాదు జూన్ 14—హైదరాబాద్ రాష్ట్రంలోను, ఇతరత్రాను పేదసాదల సహాయంకోసం నిజాం నవాబు నేడు ఐదుకోట్ల రూపాయల నిధిని నెలకొల్పారు

ఎలాంటి వివక్షణ లేక రాష్ట్రంలోని ప్రజల విద్యాభివృద్ధికి వైద్య సహాయానికి ప్రజాశ్రేయస్సుకు ఈ నిధి వినియోగించబడుతుందని నిజాం నవాబు ఆర్థిక సలహాదారు ఖాన్ బహదూర్ తారాపోర్‌వాలా నేడు పత్రికా ప్రతినిధులతో అన్నారు

ఈ నిధి సాలుసరి రాబడి ప్రారంభంలో 25 లక్షలు

ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖ మాజీ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్‌ను, హైదరాబాద్ ప్రభుత్వం మాజీ మంత్రి నవాబ్ జయిన్‌యార్ జంగ్ గారిని నిజాం నవాబు ఈ నిధికి అదనపు ట్రస్టీలుగా నియమించారు

ఇంత పెద్ద ధర్మనిధి ఇదివర కెక్కడా నెలకొల్పబడలేదని శ్రీ మీనన్ అన్నారు

జెనీవాలో ఇండో-చైనాపై పరిష్కారం సంభవమనే కొత్త ఫ్రెంచి ప్రధాని విశ్వాసం

పారిస్, జూన్ 15

కొత్త ఫ్రెంచి మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలసినదిగా ఆదేశించబడిన మిస్టర్ పియరీమెండెస్‌ఫ్రాన్సు నిన్నరాత్రి పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఇండో-చైనాయే ప్రభుత్వం ప్రథమసమస్యగా తాను భావిస్తున్నాననీ, జెనీవా చర్చలలో తత్పరిష్కారమార్గం లభించగలదనే విశ్వసిస్తున్నాననీ పేర్కొన్నాడు.

ఇండో-చైనాపై 'లొంగిపోయే మాటే' లేదని, ఫ్రెంచిప్రజల లక్ష్యాలకు అనుగుణంగా జెనీవా చర్చలలో పరిష్కారమార్గం కనుగొనడం సంభవమనే తాను అభిప్రాయపడుతున్నాననీ మిస్టర్ మెండెస్ ఫ్రాన్సు అన్నాడు.

జనరల్ అగస్టైన్ గుయిలామీతోమ, యితర సాయుధబలాల నాయకులతోను తాను సంప్రతించి, కొన్ని సంగతులు తెలుసుకొన్నాననీ, ఇండో-చైనా వ్యవహారాల మంత్రిగా నియమించబడవలసిన మిస్టర్ ఎడువార్డ్ డ్యూపాంట్‌ను కూడా కలుసుకొంటున్నాననీ ఆయన అన్నాడు

ప్రస్తుత పరిస్థితులలో ఇండో-చైనా యుద్ధాన్ని తుదముట్టించే నిమిత్తం ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ కొత్త ప్రభుత్వానికి అధికారమివ్వాలనితాను తలపోస్తున్నానన్నాడు

ఈ యుద్ధవిరమణ సమాప్తిని ఏవిధంగా తాను సాధించదలచుకొన్నదీ అసెంబ్లీకి వివరిస్తాననీ, ఫ్రాన్సు రాజకీయావసరాలను, ఇండో-చైనా విషయంలో చేసుకొన్న ఒప్పందాలను దృష్టిలో పెట్టుకొనే ఒక పరిష్కార మార్గాన్ని నిర్ణయించాలనీ అయన అన్నాడు.

అసెంబ్లీలో కమ్యూనిస్టుల వోట్లను స్వీకరిస్తారా అని ప్రశ్నించగా ఇచ్చి పుచ్చుకోవడమనేది ప్రతీ కాంట్రాక్టుకు వున్నట్టిదేకదా అని ఆయన అన్నాడు,

వామపక్ష రాడికల్ నాయకుడు మిస్టర్ పియరీ మెండెస్-ఫ్రాన్సు యీ వారంలో ప్రధాన మంత్రిగా ఎన్నుకొనబడే పక్షంలో ఇండో-చైనా సమస్యపై జెనీవాలో చర్చలను జయప్రదంగా ముగించగలవన్న ఆశాభావంతో ఫ్రాన్సు వాటిని పునః ప్రారంభించగలదని తెలుస్తున్నది.

ప్రధానమంత్రిత్వం స్వీకరించబోయే వారు మామూలుగా అనుసరించేపద్ధతికి భిన్నంగా మిస్టర్ మెండెస్-ఫ్రాన్సు తన ప్రధాన విధానాన్ని పార్లమెంటులో వివరించడానికి ముందుగానే పత్రికాప్రతినిధులకు నేడు వివరించాడు

ఇండో-చైనానుగాని, అసోసియేట్ రాజ్యాలనుగాని వదిలివేసే ప్రస్తావనేరాదని అయితే వాస్తవిక పరిస్థితులను గుర్తించకతీరదని ఆయన అన్నాడు

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో తాను చెయ్యదలచిన ప్రసంగాన్ని నేడు సిద్ధం చేసుకొని, ఎప్పుడు తన విధానాన్ని అసెంబ్లీలో వివరించేదీ ప్రకటిస్తానని ఆయన అన్నాడు

'లొంగుబాటుకు పూర్తిగా వ్యతిరేకమైనదే నా విధానం'' అని ఆయన అన్నాడు

ఇండో-చైనాలో అమెరికా నాయుధ జోక్యానికి అమెరికన్ ప్రజలు సుముఖంగా లేరని ఫ్రెంచి పార్లమెంటులోని కన్సర్వేటివ్ సభ్యులు భావిస్తున్నందువల్లనే మిస్టర్ మెండెస్-ఫ్రాన్సుకు ప్రధానిగా ఎన్నుకొనబడడానికి అవకాశం కలదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు ఈ అభిప్రాయంతోనే ఇండో-చైనా యుద్ధాన్ని అంతర్జాతీయం చెయ్యరాదనే విధానాన్ని అనుసరించే గోరేవారినే ప్రధాని పదవికి వారు ఆమోదించవచ్చుననికూడా భావించబడుతున్నది.

సామర్లకోట వ్యవసాయ కేంద్రం

అభివృద్ధికి కేంద్రపరిశోధక సంస్థ విరాళం

కర్నూలు, జూన్ 15—సామర్లకోట ట్రెయినింగ్ సెంటర్‌లో కమ్మరం, వడ్రంగం, ఇండ్లనమూనాలు, నిర్మాణాలకు వినియోగించే వర్కుషాపును ఏర్పాటుచేయడానికిగాను అఖిలభారత వ్యవసాయ పరిశోధక సంస్థవారు ఆంధ్రప్రభుత్వానికి 1,22,270 రూపాయలను ఇవ్వదలుస్తున్నారు త్వరలోనే ఈ వర్కుషాపు ప్రారంభానికి ఆంధ్రప్రభుత్వం తగినచర్యలు తీసుకుంటున్నది.

"డైలీ టెలిగ్రాఫ్" యజమాని మృతి

లండన్, జూన్ 15—కన్సర్వేటివ్ దినపత్రిక "డైలీ టెలిగ్రాఫ్" ప్రొప్రయిటరు, ఎడిటరు అయిన లార్డ్ కామ్రోజ్ సౌతాంప్టన్‌లోని ఒక ఆసుపత్రిలో గత రాత్రి మరణించాడు.

ఫజల్ ఆలీ కమిషన్‌కు మెమొరాండాలు ఇవ్వడానికి కాంగ్రెస్‌వారికి పూర్తి స్వేచ్ఛ

—కార్యదర్శి శ్రీ అగర్వాల్ ప్రకటన

బొంబాయి, జూన్ 15—ఫజల్ ఆలీ కమిషన్‌కు వ్యక్తిగతంగాకాని, సమష్టిగాకాని తమ అభిప్రాయాలను తెలియజేసికోడానికి కాంగ్రెస్ వాదులందరికి వర్కింగ్ కమిటీ పూర్తి స్వేచ్ఛ నిచ్చిందని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ నేడిక్కడ వక్కాణించారు

పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన యింకా యిలా అన్నారు —

"ప్రదేశ్ కాంగ్రెస్ సంఘంలోనైనా అధిక సంఖ్యాకుల అభిప్రాయంతో ఏకీభవించని మైనారిటీ వర్గ మేదేనివుంటే దాని తరపున వారు ఫజల్ ఆలీ కమిషన్‌కు వేరుగా ఒక మెమొరాండం సమర్పించుకోవచ్చు కాని, ఈ విషయాలపై ప్రజలకు ఆవేశం కలిగించడానికి, పరస్పర విద్వేషాలు రేకెత్తించడానికి ఎట్టి ఆందోళన జరపకూడదని మాత్రం వర్కింగ్ కమిటీ స్పష్టపరచింది

"ఆయా సంఖ్యా వివరాలతో పత్రికలలో వ్యాసాలు వ్రాయడం ద్వారా కాంగ్రెస్ వాదులు ప్రజలకు విషయబోధ చెయ్యవచ్చు రాష్ట్రాల పునర్నిర్మాణానికి సంబంధించిన వివిధ విషయాలపై ప్రశాంత వాతావరణంలో చర్చించడానికి ప్రయివేటుగా కాంగ్రెస్ వాదుల సమావేశాలు కూడా ఏర్పాటు చెయ్యవచ్చు. అయితే ఒక ప్రత్యేక వాదం గురించి ఎట్టు బట్టే నిమిత్తం ఆందోళన చేసే నిమిత్తం బహిరంగ సభలు, ఊరేగింపులు మాత్రం జరపకూడదు

"నా మటుకు నేను, ఇప్పటి రాష్ట్రాల పునర్నిర్మాణం నిమిత్తం శాశ్వితంగా జరపడం సంభవమని భావించడంలేదు కనక, యిందునిమిత్తం బహిరంగ సభలు జరపడం అనవసరం

"ఇండియా ప్రభుత్వం ఫజల్ ఆలీ కమిషన్ను నియమించిందనే విషయాన్ని విస్మరించకూడదు భాషా రాష్ట్రాల పునర్నిర్మాణమనేది ఒక లక్ష్యాన్ని సాధించడానికి విధానమే కాని, అదే లక్ష్యం కాదు ఆర్థిక సాంఘిక రంగాలలో అభ్యుదయాన్ని సాధించడమే ప్రధాన లక్ష్యం "

భాషా సమస్యను గురించి ప్రస్తావించి శ్రీ అగర్వాల్ యిలా అన్నారు —

(మిగతా 2 వ పేజీలో)

బెల్లం ఎగుమతి కోటాకు కేంద్రప్రభుత్వం నిరాకరణ

సహకార సంఘాలద్వారానే ఉల్లి ఎగుమతి

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 15—

ఇండియన్ యూనియన్ మొత్తంమీద బెల్లం సప్లయి తక్కువగా వున్నందున ఆంధ్రరాష్ట్రంనుంచి విదేశాలకు బెల్లం ఎగుమతికి కోటాను కేంద్ర ప్రభుత్వం నిరాకరించినట్లు నేడిచ్చట తెలియవచ్చింది.

ఢిల్లీనుంచి మిర్చి ఎగుమతిని గురించిన వర్తమానం కోసం ఆంధ్ర ప్రభుత్వం ఎదురు చూస్తున్నది కూడా

ఆంధ్ర రాష్ట్రంనుంచి 1400 టన్నుల ఉల్లిపాయల ఎగుమతికి కోటాలను సహకార సంఘాలకు ఇండియా ప్రభుత్వం కేటాయించినట్లు తెలుస్తున్నది ఆదిలో ఆంధ్రరాష్ట్రానికి నిర్ణయించిన కోటా 400 టన్నులు మాత్రమే నట ఆంధ్ర రాష్ట్రంలోని ఉత్పత్తి దారుల వద్ద సరుకు హెచ్చుగా నిల్వ వున్నదని ఆంధ్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయగా మరొక వెయ్యి టన్నులకు కోటాను కేంద్రం పెంచినదట పోతే ప్రయివేటు ఖాతాను ఎగుమతులకు ఎంత కోటాను నిర్ణయించినదీ ఆంధ్ర ప్రభుత్వానికి ఢిల్లీనుంచి వర్తమానం లేదట

హాంగ్‌కాంగ్, జూన్ 15—ఫ్రెంచి యూనియన్ సైన్యాలను, అమెరికా నుంచి సరఫరా అయిన ఆయుధాలను గొనిపోతున్న ఒక రైలు వియత్‌మిన్‌లు నాటిన మందుగుండు మూలంగా పేలిపోయిందని వియత్‌మిన్ రేడియో నేడు ప్రకటించింది

మే నెల ఏడవ తేదీన డీయన్ బియన్ ఫూ పతనమైన తర్వాత వియత్‌మిన్‌లచే పేల్చివేయబడిన రైళ్ళలో యిది ఏడవది.

ఈ పేలుడు హనోయ్-హైఫాంగ్ రైలు మార్గంలో జరిగింది.

సవరించబడ్డ ప్రాథమిక విద్యావిధానం రద్దు

ప్రభుత్వం ఉత్తరువులు

కర్నూలు, జూన్ 15—సవరించబడ్డ ప్రాథమిక విద్యా విధానం కిందటి సంవత్సరం ప్రవేశపెట్టబడ్డ పాఠశాలలన్నిటిలోను దానిని ఈ సంవత్సరం ఉపసంహరించాలని ప్రభుత్వం రాష్ట్రంలోని స్థానిక సంస్థలన్నిటికీ ఉత్తరువు పంపింది

సవరించబడ్డ ప్రాథమిక విద్యా విధానానికి మారుగా అంతకు పూర్వం అమలులో వున్న విద్యా విధానాన్నే అమలు జరపాలని ఈ ఉత్తరువులో పేర్కొనబడింది రాష్ట్రంలోని విద్యార్థులందరికి ఈ విషయమై వెంటనే తగు ఉత్తరువు లివ్వవలసిందని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్‌కు తెలియజెయ్యబడింది

కర్నూలు, జూన్ 15—ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు ప్రయివేటు కార్యదర్శి శ్రీ టి. హనుమంతరావుగారితో కలిసి నేటి ఉదయం ఇక్కడనుంచి బయలుదేరి బెంగుళూరు వెళ్ళారు ఆయన బెంగుళూరులో 15 రోజులు వుండి కంటికి ఆపరేషన్ చేయించుకుంటారు

యానాం పరిపాలన

రిటైరైన ఇండియా ఉద్యోగుల నియామకానికి తాత్కాలిక ప్రభుత్వం యోచన

కర్నూలు, జూన్ 15—

రెండు రోజులక్రితం ఫ్రెంచి అధికారాన్ని తొలగించి యానాంలో ఏర్పడ్డ తాత్కాలిక ప్రభుత్వం దైనందిన పరిపాలనా వ్యవహారాలలో తమకు తోడ్పడే నిమిత్తం రిటైరైన అయిన అలిండియా సర్వీస్ ఉద్యోగులను నియమించడానికి యోచిస్తున్నదని నేడిక్కడికి వచ్చిన వార్తల ద్వారా తెలుస్తున్నది

ఫ్రెంచి యానాం ఉద్యోగులు ఎవరైనా పుదుచ్చేరికి వెళ్ళిపోదలిస్తే, అట్టివారికి స్వేచ్ఛగా ప్రయాణ సౌకర్యాలను కలిగించడానికి కూడ తాత్కాలిక ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది

మొన్నటివరకు ఫ్రెంచి అధికారుల దమననీతి క్రింద, గూండాల భయంకర ప్రవర్తనవల్ల అల్లకల్లోలమై వున్న యానాంలో తిరిగి శాంతి భద్రతలను నెలకొల్పే కార్యక్రమంలో తాత్కాలిక ప్రభుత్వం మునిగి వున్నది

పారిస్‌కు వార్త

పారిస్, జూన్ 14—తెలుగు కోస్తాలోని ఫ్రెంచి యానాం స్థానిక ప్రజలచే విమోచన గావించబడిందన్న వార్త పారిస్‌లోని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయానికి చేరినట్లు సదరు కార్యాలయ ప్రముఖ దొరొకరు చెప్పారని. ఆ వార్తపై వ్యాఖ్యానించడానికేమీ లేదని ఆయన అన్నారని ఒక పారిస్ వార్త తెలియజేస్తున్నది.

ఇండియా యూనియన్‌లో ఫ్రెంచి గూండాల ప్రవేశం

నాగపట్నం, జూన్ 14—ఫ్రెంచి ఇండియా నుంచి ఒక 20 మంది ఫ్రెంచి గూండాలు వెలంగుడి దగ్గర ఇండియా యూనియన్ గ్రామంలో ప్రవేశించి ఒక లీగీకరణవాదిపై దాడిచేసినట్లు తెలుస్తున్నది. ఇండియా సాయుధ రిజర్వు పోలీసులు అక్కడికి రావడంలో ఆ గూండాలు తిరిగి ఫ్రెంచి సరిహద్దులోకి పారిపోయారట.

ఈ సంఘటన జరిగినచోట పోలీసు బందోబస్తు కట్టుదిట్టం చెయ్యబడింది

200 సంవత్సరాల ఫ్రెంచి పరిపాలన ఫలితంగా, ఈ స్థావరాలలో విద్యా, సంస్కృతులు యాపు మాసిపోయాయని నేడు కారైక్కాల్ సమష్టి లీగీకరణ ఫ్రంట్ కార్యదర్శి థియాన్, సెంట్ జీన్ పేర్కొన్నారు

అహింసావాదులపైకి గూండాలను పుసికొల్పుతున్న ఫ్రెంచి అధికారుల దుశ్చర్యను ఖండిస్తూ, లీగీకరణోద్యమాన్ని బలపరచవలసిందిగా ప్రజలను ఆయన కోరారు

ప్రభుత్వోద్యోగుల బర్తరఫు

తెలిచేరి, జూన్ 14—స్వతంత్ర నబుదరా ప్రభుత్వోద్యోగులు 13 మంది ఫ్రెంచిఅనుకూల భావాలు కలిగివున్న కారణంగా ఉద్యోగాలనుంచి బర్తరఫు చెయ్యబడ్డారు.

ఫ్రెంచి అధికారంనుంచి లోగడనే నబుదరా విమోచన గావించబడింది. ప్రస్తుతం దాన్ని పరిపాలిస్తున్న ప్రజాప్రభుత్వం ఫ్రెంచి అనుకూల భావాలు ప్రదర్శించిన ఈ ఉద్యోగులను వెళ్ళగొట్టింది వారు మాహే వెళ్ళిపోయారు ఈ సందర్భంలోనే క్షమాపణ కోరుకొన్న మరి ముగ్గురు ఉద్యోగులు క్షమించబడ్డారు

నబుదరా ప్రభుత్వంచే కొత్తగా నియమించబడ్డ పోలీస్ పలంటీరు దొంగ నరుకు కోసం 10 ఇళ్ళను సన్న సోదాచేశారు.

మాహేలో సహాయ నిరాకరణ

కారైక్కాల్ నుంచి మాహేకు వచ్చిన ఎనిమిది వాగన్ల బియ్యం ఇండియన్ లారీ యజమానుల సహాయ నిరాకరణ కారణంగా జూన్ 12వ తేదీ నుంచి మాహే రైల్వే స్టేషన్‌లో పడివున్నాయి మాహే మహాజన సభ అధ్యక్షుడు శ్రీ కుమారన్ విజ్ఞప్తి ఈ లారీ యజమానులు ఫ్రెంచి అధికారులతో సహాయ నిరాకరణకు పూనుకొన్నారు

బర్మాలో రష్యా బాయబారి

మాస్కో, జూన్ 15—ఎలెక్సిస్ పీకోరిన్ బర్మాలో రష్యా రాయబారిగా నిన్న నియమించబడినాడు

SCREEN

(The most popular Film Weekly)

ప్రాతినిధ్యంలేని ఏరియాలలో సోల్ ఏజన్సికి న్యూస్ ఏజంట్ల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ పత్రిక ప్రతి శుక్రవారం ప్రచురింపబడుతుంది — బహుళంగా స్టుడియో, ఫిలిం వార్తలు, అనేక వినోద విషయాలు, ఆకర్షణీయమైన ఫిలిం తారల చిత్రాలు ప్రకటింపబడతాయి.

ఖరీదు ఒక్కొక్క ప్రతి 4 అణాలు

వివరములకు

సర్క్యులేషన్ మానేజర్

స్క్రీన్

న్యూస్ పేపర్‌హౌస్, సాసూన్‌డాక్ కొలాబా బొంబాయి - 5.

భారతదేశమున మొట్ట మొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్ని రకముల ఫౌంటెన్ కలములకు పచ్చివరంగులలో దొరకును
2½ జౌన్సుల బాటిలు అణాలు 8

టెండరు నోటీసు

ఇండియా గవర్నమెంటు
అహార, వ్యవసాయ శాఖ
టెండర్ నం 19670/54/ఇ1.2
తేది 12-6-54

16-7-54 నుండిగాని, నిర్ణయింపబడే దరిమిలా తేదినుండిగాని, 12 నెలలవరకు గుంతకల్లు బొబ్బిలి, మచిలీపట్టణం సెంట్రల్ స్టోరేజి గిడ్డంగులవద్ద, అహారధాన్యములు, పిండి, తదితర వస్తువులు వగైరాలు నిర్వహించే నిమిత్తం, ట్రాన్సుపోర్టు లేదా లేబర్ కంట్రాక్టర్లను నియమించడానికి, విడివిడిగా టెండర్లు కోరబడుతున్నవి టెండర్లు రీజనల్ డైరెక్టర్ (అహారశాఖ) సదరన్ రీజియన్, మద్రాసుకు 1-7-54 సా॥ 4 గం॥ల లోగా చేరులాగున పంపవలెను ఈ టెండరు నోటీసు రిఫరెన్సు ఉదహరిస్తూ, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని, "87-కాపిటల్ ఔట్ లే— అన్‌క్లాసిఫైడ్ వసూళ్లు— అయిటములు డిపాజిట్ అకౌంటెంట్ జనరల్ (అహారము, రీ హాబిలిటేషన్) న్యూఢిల్లీ గారిచే వర్తుబాటు చేయవలసిన కాతా" క్రింద ఒక్కొక్కదానికి రు 5/- లు (వాపసు చేయబడవు) చెల్లించి సదరు (టెండరు చలానాతో) తరవాత్తుమీద, నం 41, వైట్సురోడ్డు, రాయపేట, మద్రాసు-14 లోని వారి ఆఫీసునుండి టెండరు ఫారములు (ట్రాన్సుఫరు చేసుకోగూడదు) పొంది సదరు ఫారములమీద టెండరు పంపవలెను టెండర్లు తెరిచే సమయమున టెండరుదార్లు ప్రతినిధులు హాజరవుటకు అనుమతింపబడుదురు

రీజనల్ డైరెక్టర్ (అహారశాఖ),
సదరన్ రీజియన్, మద్రాసు-14

కావలెను

విస్తార ప్రచారంలో వున్న "స్క్రీన్" ఫిలిం వారపత్రికకు దిగువచోట్ల సెల్లింగ్ ఏజంట్లు కావలెను

1 సూళ్లూరుపేట (నెల్లూరు జిల్లా)
2 తాడిపత్రి (అనంతపురం జిల్లా)
3 మదనపల్లి (చిత్తూరు జిల్లా)
4 పాకాల ,,
5 పొన్నూరు (గుంటూరు జిల్లా)

వివరములకు :
సర్క్యులేషన్ మేనేజరు,
"స్క్రీన్"
న్యూస్ పేపర్ హౌస్, పాసూన్‌డాక్,
కొలాబా, బొంబాయి-5.

సంగ్రహ ప్రకటనలు

హెచ్చరిక

అసలు ఒంగోలు జాతి పశువులను కొని బ్రెజిల్ దేశమునకు రవాణా చేయుటకై ఇండియా గవర్నమెంటు అనుమతి పొందిన బ్రెజిల్ దేశస్థులు మన దేశమునకు వచ్చియున్నారు వారు ఆబోతు దూడల విక్రయ విషయమై తెలియపర్చవలెననియు, ఇతరులు ఎవరైనప్పటికిన్ని విక్రయమున సహాయపడిన వారికి ప్రతిఒక్క ఆబోతు దూడకు రు 100/- బహుమతి యిచ్చుటకు నిశ్చయించినారనియు గత 6 వ తేదీన "ఆంధ్రప్రభ"లో ప్రకటించియున్నారు.

ఇందుమూలమున తెలియజేయడ మేమనగా ఒంగోలు గ్రామమున ఒంగోలు పశుగణాభివృద్ధి సంఘము యేర్పాటు చేయబడియున్నది బ్రెజిల్ గ్రామస్థులకు పశువులను విక్రయము చేయదలచుకొన్నవారు పైసంఘపు కార్యదర్శి ద్వారా విక్రయించిన ఎడల మంచి ధర లభించుటకు గవర్నమెంటువారు ప్రయత్నించెదరు కొనుగోలు విషయమునగాని, తత్సంబంధపు మరి యే విషయమునను గాని కావలసిన సలహాలను పై కార్యదర్శిగారివద్ద తెలుసుకొనిన లభించగలదు

ఒంగోలు పశుగణాభివృద్ధి సంఘము,
ఒంగోలు

ప్రకటన

ఆంధ్ర గవర్నమెంటు
పరిశ్రమలు, వాణిజ్య శాఖ

గాజులు, పూసలు అభివృద్ధి పద్ధతిలో తయారు చేయడానికి ట్రెయినింగు పొందే నిమిత్తం, గూడూరులో గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ అండ్ బీడ్ ట్రెయినింగు సెంటరులో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ట్రెయినింగు కాలపరిమితి 1 సంవత్సరం గాజులు. పూసలు తయారుచేసే పనివారికి ప్రాముఖ్యమివ్వబడును వయస్సు 18 నుండి 25 సంవత్సరాల వరకు ఉండవలెను దీనికి ట్యూషన్ రుసుము లేదు ఎదకొండు నెలల వరకు తర్ఫీదు పొందే ఒక్కొక్కరికి నెలకు రు 25/- లు స్టయిపెండు ఇవ్వబడును

సూపరింటెండెంట్, గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ అండ్ బీడ్స్ ట్రెయినింగు సెంటర్, గూడూరు, నెల్లూరు జిల్లాకు స్వంత అడ్రెసు వ్రాసి బిళ్లలు అంటించిన కవరు పంపుతూ దరఖాస్తుమీద 'అప్లికేషన్ ఫారం" పొందవచ్చును

అప్లికేషన్ తీసుకోడానికి ఆఖరు తేది:
30-6-54,

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, ఆంధ్ర స్టేట్, మద్రాసు

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు
1954 జూన్ 16 బుధవారం

బంజరు భూములు

ఆంధ్ర దేశంలోగల బంజరు భూములను భూవసతిలేని పేదవారికి పంచిపెట్టడానికి ఆంధ్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సముచితం.

రెండున్నర ఎకరాల మాగాణి, లేదా అయిదు ఎకరాల మెట్ట చొప్పున రాష్ట్రంలో ఉండే మొత్తం 13¼ లక్షల ఎకరాల బంజరులను పేదలకు పంచియివ్వడానికి నిర్ణయిస్తూ, ఏదైనా ఒక భూఖండం 2½ ఎకరాల మాగాణి, లేదా అయిదు ఎకరాల మెట్టకు కొన్ని సెంట్లు అదనంగా ఉండే పక్షంలో (నూటికి పది వంతులు మార్జిన్‌కు మించకుండా) ఆ కొద్ది భూమిని కూడా చేర్చి ఒక్కరికే ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఇదివరకు అమలులోవున్న నిబంధనల ప్రకారం పది సంవత్సరాల అనంతరం భూములను అమ్ముకోడానికిగాని, ట్రాన్స్‌ఫర్ చేయడానికిగానీ అభ్యంతరంలేదు.

కాని, ఇకముందు కేటాయింపు జరగబొయ్యే భూముల విషయంలో భూస్వాములకు వంశ పారంపర్య హక్కులున్నా, అమ్ముకునే హక్కులు ఎన్నటికీ లేకుండా చెయ్యడం కూడా మంచి పనే.

అంతేకాదు. భూములను పొందినవారు తాము స్వయంగా గానీ, తమ అజమాయిషీకింద కూలీలచేగానీ తప్పనిసరిగా సాగు చేయించాలని షరతు పెట్టడం కూడా సబబే.

ప్రభుత్వ నిర్ణయంవల్ల కొంతవరకు దారిద్ర్య నివారణమే గాక, అధికోత్పత్తికి కూడా ప్రోత్సాహం ఏర్పడగలదు.

అయితే, పేదలకు ఉచితంగా భూములను పంచిపెట్టినంత మాత్రాన పై రెండు సమస్యలు పూర్తిగా పరిష్కారం కావు.

పైవిధంగా భూములు పొందగలవారంతా బీదవారే కాబట్టి ఎరువులకు, పశువులకు, భూమి మరమ్మతులకు, వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు వగైరాకు కూడా ధనరూపంగా, లేదా వస్తురూపంగా ప్రభుత్వం సాయపడాలి.

రాజకీయ బాధితుల విషయంలో అయిదు ఎకరాల మాగాణి లేక పది ఎకరాల మెట్ట చొప్పున అర్హతగల వారందరికి భూములు మంజూరు చేయబడగలవని ముఖ్యమంత్రి నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో తెలియచేశారు.

దేశంకోసం పాటుబడి దారిద్ర్యం అనుభవిస్తున్న దేశభక్తులకు, దేశసేవలో ఆస్తిపాస్తులు కోల్పోయి కష్టపడుతున్నవారికి అయిదు ఎకరాలే కాదు మరి కొంత అధికంగా ఇచ్చినప్పటికీ ఆక్షేపణ లేదు.

కాని, తినడానికి పెట్టడానికి కూడా ఇంత ఉంది బహుమాన రూపంగా ప్రభుత్వంనుంచి భూములు పొందడం ఎంతటి "దేశభక్తుల"కైనా తగనిపని.

ఒక పూట తిండికి లేనివారనేకు లుండగా రాజకీయోద్యమంలో పాల్గొన్నంత మాత్రాన స్థితిపరులైనవారు తాము చేసిన "సేవలకు" పరిహారం కోరడం వారి కెంత అగౌరవమో, అట్టివారికి ప్రభుత్వం భూములు కట్టబెట్టడం అంత కంటె అనుచితం ఈ సందర్భంలో వెనుకటికీ ఇప్పటికీ మా అభిప్రాయంలో ఎంత మాత్రం మార్పులేదు.

జిల్లా ప్లానింగ్ కమిటీల ఏర్పాటు

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 15 — జిల్లా ప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీ నియామకానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది ఇప్పుడున్న ప్లానింగ్ బోర్డులు ప్రాజెక్టు సలహాసంఘాలు మద్య నిషేధ సలహా సంఘాలు, గ్రామీణ సంఘాల స్థానే ఈ కమిటీ పనిచేసి, వాటన్నింటి బాధ్యతలను నిర్వహిస్తుంది

జిల్లా ప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీకి జిల్లా కలక్టరు చెయిర్మన్ కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం అమలు జరుగుతున్న జిల్లాలలో ఆ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వైస్ చెయిర్మన్‌గా వుంటారు ఆ జిల్లాలోని పార్లమెంటు, అసెంబ్లీ సభ్యులు, మునిసిపల్ చెయిర్మన్‌లు, జాతీయ విస్తరణ ప్రణాళిక కమిటీ చెయిర్మన్‌లు. జిల్లా అధికారులు సభ్యులుగా వుంటారు జిల్లా ప్లానింగ్ ఆఫీసర్లు కార్యదర్శులుగా వుంటారు జిల్లాలోని వివిధ వర్గాలకు, సాంఘిక సేవా సంస్థలకు ప్రాతినిధ్యం వహించే వారిని 12 మందిని కో-ఆప్టు చేసుకొనడానికి ఈ కమిటీలకు అధికారమిచ్చారు

ఈ కమిటీవారు ఆయా జిల్లాల అభివృద్ధికి సంబంధించిన సమగ్రమైన జిల్లా ప్రణాళికలను తయారుచేస్తారు సంవత్సరానికి కనీసం మూడు దఫాలు సమావేశమై ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారు ఇందుకుగాను అనేక ఉపసంఘాలుగా వీరు ఏర్పడగలరు కూడా.

ఈ కమిటీలు కాక ప్రతిజిల్లాకు ప్రత్యేకంగా హరిజన సంక్షేమంకూడా వుంటుంది

జిల్లాలలోని హైస్కూళ్లు

వాగ్దానాలప్రకారం విరాళాలు చాలావరకు చెల్లించారట

కర్నూలు, జూన్ 15 — ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో విరాళాల వాగ్దానంపై జిల్లా బోర్డులు ప్రారంభించిన నూటికి పైగా వున్న పాఠశాలలోను నూటికి 75 పాఠశాలలకు చెందిన మొత్తాలు జమ కట్టడం జరిగిందని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది మిగిలిన వాటిలో చాలావరకు కొంత భాగాన్ని జమ కట్టారని, కొన్నింటికి మాత్రమే సొమ్ము రావడం లేదని చెప్పబడుతున్నది

పాఠశాలల విరాళాలకు చేసిన వాగ్దానం ప్రకారం జూన్ 10 వ తేదీలోగా సొమ్ము చెల్లించాలని ప్రభుత్వం నోటీసులు జారీ చేసిన సంగతి పాఠకులకు విదితమే,

న్యాయమైన కారణం లేకుండా విరాళం చెల్లింపు నిరాకరించిన సందర్భాలలోను, పాఠశాలను నడపడం ఆర్థికంగా సాధ్యం కానప్పుడు మినహా, ఏ పాఠశాలను మూసి వేయరాదని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనికూడా ఈ అధికారి చెప్పారు తగు కారణాలు వున్న సందర్భాలలో, పాఠశాలను సాగింపజేయడానికి ప్రభుత్వం శ్రద్ధ చూపగలదన్నారు కూడా

ఉస్మానియా బదిలీకి ఆంధ్ర సదస్సు నిరసన

కాలేజీలలోను ప్రాంతీయభాషలలోనే బోధనజరగాలని అభ్యర్థన

సికిందరాబాద్, జూన్ 14 — తెలంగాణా ఆంధ్రమహాసభ అధ్వర్యాన మహాకవి శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారి అధ్యక్షతన నిన్న ఇక్కడ ప్రారంభమైన విశాలాంధ్ర సదస్సు నేడు సాయంకాలం సమాప్తమైంది,

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం స్వాధీనపరచుకొని, హిందీ విశ్వవిద్యాలయంగా మార్చదలచుకొనడాన్ని ప్రతిఘటిస్తూ సదస్సు తీర్మానించింది ఉస్మానియా విశ్వవిద్యాలయంలోను ప్రాంతీయ భాషలలోనే బోధన జరపడానికి హైదరాబాద్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ తీర్మానించబడింది

ఉరుదూ మాతృభాషగాగల మైనారిటీలకు ఉరుదూలోనే వున్నత విద్యాబోధన జరగడానికి అన్ని సౌకర్యాలు కలిగించాలని తీర్మానంలో స్పష్టపరచబడింది ఈ తీర్మానాన్ని శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు (ఎం. ఎల్ ఎ) ప్రతిపాదించగా, డాక్టర్ రాజ్‌బహదూర్ గౌర్ (ఎం. పి.) బలపరచారు.

ఖాదీ హుండీలు

అమ్మకానికి కేంద్ర ఖాదీ బోర్డు ఏర్పాటు

కర్నూలు, జూన్ 15 — అఖిల భారత ఖాదీ, కుటీర పరిశ్రమల బోర్డువారు అక్టోబరు 2 వ తేదీనుండి ఖాదీ హుండీలు లేదా బిళ్లలను జారీ చేస్తున్నారు. వీటితో ఇంతే విలువగల వత్తి, వున్ని, నిల్కు, ఖాదీ వగైరాలను తీసుకొనడానికి అవకాశం వుంటుందని తెలుస్తున్నది రెండు, నాలుగు అయిదు, పది పావలా, ఏటైనా, వందరూపాయల విలువలో వుండే హుండీలను 1955 మార్చి 31 వ తేదీలోగా మార్చు చేసుకొనవలసి వుంటుంది ఈ విధంగా దాదాపు కోటి రూపాయల ఖాదీ హుండీలు అమ్మడానికి కృషి జరుగుతున్నది. ఈ అమ్మకాల ద్వారా వచ్చిన సొమ్ము ఖాదీ ఉత్పత్తి కేంద్రాలకు పెట్టబడిగా వినియోగిస్తారు ఈ విధంగా అదనంగా అయిదు కోట్ల రూపాయల ఖాదీని ఉత్పత్తి చేయడానికి బోర్డువారు సంకల్పించారు. ఇండియా ప్రభుత్వం దీనికి ఆమోదించి హుండీలను తానే జారీ చేస్తున్నది కూడా.



"భారతీయ పౌరులందరికీ, స్త్రీ, పురుష విభేదం లేకుండా, తుపాకి పట్టడాన్ని నేర్పాలి"—ఆంధ్ర ముఖ్యమంత్రి.

భాషారాష్ట్రాల సమస్య - బొంబాయి నగరం విషయమై వివాదాలు

(1 వ పేజీ తరువాయి)

"ఇంగ్లీషుకు బదులు దేశభాషలలో విద్యాబోధ సాగించడమే మన అందరి లక్ష్యం అయితే ఇంగ్లీషునుకూడా ఒక భాషగా నేర్చుకొంటూ వుండవలసిందే ఇంగ్లీషునుంచి దేశభాషలకు జరిగే ఈ మార్పు క్రమబద్ధంగా ఒక పథకం ప్రకారం జరగాలి ఏమైనా, ప్రాథమిక విద్యాబోధ, సెకండరీ విద్యాబోధ మాతృభాషలోనో, ప్రాంతీయభాషలలోనో జరగవలసిందేనని విద్యావేత్తలందరు అంగీకరించిన విషయమే

"యూనివర్శిటీ విద్యనుకూడా దేశభాషలలో గరపాలని రాధాకృష్ణన్ కమిటీ వ్యక్తపరచిన అభిప్రాయాన్ని ఆమోదిస్తూవర్కింగ్ కమిటీ ఏప్రిల్‌లో ఒకతీర్మానంచేసింది అయితే విద్యార్థులు అన్ని సబ్జెక్టులను పొందీలోకూడా నేర్చుకోడానికి అవకాశముండాలి

"హిందీ మాతృభాషకాని విద్యార్థులకు నిర్బంధంగా హిందీలో విద్యాబోధ చెయ్యకూడదు కాని, హైస్కూలులోను, కాలేజీలలోను విద్యార్థులు జాతీయభాష అయిన హిందీని విధాయకంగా నేర్చుకోవాలి

ఆలిండియా పబ్లిక్ సర్వీస్ పరీక్షలను ఇంగ్లీషులోనే కాక హిందీలోను, ప్రాంతీయ భాషలలోను కూడా జరపాలని వర్కింగ్ కమిటీ ఇండియా ప్రభుత్వానికి గట్టిగా సిఫారసు చేసింది, పబ్లిక్ సర్వీస్ పరీక్షలు ఇంగ్లీషులో జరుగుతున్నంతవరకు, స్కూళ్లలోను కాలేజీలలోను ప్రాంతీయ భాషలలో విద్యాబోధకు విద్యార్థులు, వారి తలిదండ్రులు సమ్మతింపరు ఈ విషయమై హోంమంత్రి డాక్టర్ కట్జూతో నేను సంప్రతించాను త్వరలోనే ప్రభుత్వ విధానం ప్రకటించబడగలదని ఆశిస్తున్నాను.

"ఇక, బొంబాయిలోని ఆంగ్లో-ఇండియన్ స్కూల్సు విషయమై సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు విషయమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నియమించిన రాజ్యాంగ పరిశీలక ఉపసంఘం పరిశీలిస్తుంది అవసరమైతే, రాజ్యాంగరీత్యా కలిగిన ఈ చిక్కును అధిగమించడానికి రాజ్యాంగానికే ఒక సవరణ చెయ్యాలని మేము సూచించవచ్చుకూడా ఇంగ్లీషుకు మారుగా దేశభాషలలో విద్యాబోధ గరపడమనే అతి ముఖ్యమైన సంస్కరణ అమలుకు సుప్రీంకోర్టు తీర్పు అడ్డురావడం విషాదకరమే.

"రాజ్యాంగ నిబంధనలను చీటికిమాటికి సవరించడం కాంగ్రెస్ అభిమతంకాదు అంత మాత్రాన రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలు అడ్డు తగులుతున్నవి కనక, తీవ్రమైన ఆర్థిక సాంఘిక సంస్కరణలను అమలులో విలంబన జరగడంకూడా తగదు"

చివరకు మైసూరు కాంగ్రెసువాదులమధ్యగల విభేదాలను గురించి ప్రస్తావించి ఈ విషయమై తానిదివరకే కాంగ్రెస్ అధ్యక్షునికి ఒకలేఖ అందజేశానని ఆయన పేర్కొన్నారు

అందువల్ల కేంద్రప్రభుత్వం నష్టపడగలదని ఆయన పేర్కొన్నారు

బొంబాయి రాష్ట్రాన్ని విభజించే పరిస్థితిలో బొంబాయి నగరవాసుల అభిప్రాయం తెలుసుకోవలసి వుంటుందని ఆయన అన్నారు ఒక్క కలం పోటుతో 30 లక్షలమంది ప్రజల భవిష్యత్తును నిర్ణయించి వెయ్యడానికి వీలు లేదన్నారు పూర్తిగా భాషా ప్రాతిపదికపై ఏర్పడే రాష్ట్రంలో లీనంకావడానికి బొంబాయి నగర పౌరులలో అధిక సంఖ్యాకులు అంగీకరించరని తాము విశ్వసిస్తున్నామన్నారు ప్లెబిసైట్ పద్ధతిని నిర్ణయించవలసింది కమిషనేనన్నారు

తమ నివేదిక మూడుభాగాలుగా వున్నదని, రాష్ట్ర పునర్నిర్మాణ సమస్యను 25 సంవత్సరాలపాటు వాయిదా వెయ్యాలని మొదటి భాగంలో కోరబడిందని శ్రీ పాటిల్ అన్నారు (ఈ విషయాన్ని నిన్ననే ఆంధ్రప్రభ ప్రకటించింది —ఎడిటర్)

అలా వాయిదా వెయ్యడం సాధ్యం కాకపోతే, బొంబాయి రాష్ట్రాన్ని మాత్రం వున్నదున్నట్టుగానే వుంచాలని రెండవ భాగంలో కోరబడిందన్నారు ఈ రాష్ట్రంలో నూటికి 80 మంది ప్రజలు మహారాష్ట్ర భాషనో, గుజరాతీ భాషనో మాట్లాడేవారుగా వున్నారు ఈ రెండు భాషలవారు 150 సంవత్సరాలనుంచి కలిసి వుంటూ, అన్యోన్యతను సంపాదించుకొని వున్నారని శ్రీ పాటిల్ అన్నారు రాష్ట్రములో నూటికి 50 వంతుల మంది మహారాష్ట్ర భాష మాట్లాడేవారు, 25 వంతులు గుజరాతీ భాష మాట్లాడేవారు వున్నారని, కాగా ఈ రాష్ట్రాన్ని తమ సొంత రాష్ట్రంగానే భావించి, రాష్ట్ర వ్యవహారాలను ఆదర్శప్రాయంగా నడుపుకునే అవకాశం మహారాష్ట్రులకు కలదని ఆయన అన్నారు ఈ ఆదరాన్నివారు తక్కిన వేదానికి ఎందుకు చూపగూడదు అని ఆయన అడిగారు

ఇది కూడ సాధ్యం కాకపోయి, ప్రస్తుత రాష్ట్రాన్ని భాషా ప్రాతిపదికపై విభజించడం తప్పకపోతే బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా నిర్మించాలని తమ నివేదిక మూడవ భాగంలో కోరబడిందన్నారు

గుజరాతీ ప్రజలే ప్రత్యేకరాష్ట్రం కావాలని కోరి వున్నట్టయితే బొంబాయి నగరం శేషించిన బొంబాయి రాష్ట్రానికే చెందాలని తాను కోరివుండే వాడినని ఒక ప్రశ్నకు శ్రీ పాటిల్ జవాబిచ్చారు

శ్రీ శంకర్రావుదేవ్, శ్రీ పురుషోత్తందాస్ ఠాకూర్‌దాస్, తాను వచ్చేవారం ఈ విషయంలో చర్చలనిమిత్తం బొంబాయిలో కలుసుకొంటున్నామని శ్రీ పాటిల్ వెల్లడించారు.

సంయుక్త మహారాష్ట్రం కోసం బహిరంగంగా ఆందోళన చేస్తున్న సుమారు 20 మంది ప్రముఖ కాంగ్రెస్ వాదులకు తమ ప్రవర్తనకు సంజాయిషీ చెప్ప వలసిందిగా కోరుతూ తాను లేఖలు వ్రాసినట్లు శ్రీ పాటిల్ చెప్పారు వారిజవాబులు కాంగ్రెస్ అధ్యక్షునికి పంపించగలనన్నారు,

తమ ప్రవర్తన కాంగ్రెస్ క్రమశిక్షణకు భిన్నమని భావించబడేటట్టయితే, తాము కాంగ్రెస్‌నుంచి తప్పుకోడానికి అభ్యంతరం లేదని ఆ 20 మందిలోను ముగ్గురు ప్రముఖులు ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

కీయంగా పొందుతున్న చిక్కులను గురించి మెమొరాండం కింది విధంగా వివరించింది :

"ఈ హిందీ, మరాఠీ ఉమ్మడి రాష్ట్రంలో హిందీవారిదే అత్యధిక సంఖ్య కావడంవల్ల అసెంబ్లీలో నాయకత్వం మరాఠీవారికి ఎప్పుడూ దక్కలేదు రాజకీయంగా నూతన రాజ్యాంగంతో ఏర్పడిన ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీ క్రమశిక్షణ కారణంగా, మరాఠీ ప్రజలకు రాష్ట్రపరిపాలనలో మాటచెల్లే అవకాశమేలేదు

"మరాఠీ నాయకులు మరాఠీప్రజల వాంఛలను గురించి ఏ మాత్రం సమర్థించడం జరిగినా, వారు భాషావాదోన్మత్తులని, పక్షపాత బుద్ధిగల అభివృద్ధి నిరోధకులనీ విమర్శలకు గురిఅవుతున్నారు ఈలాటిపరిస్థితిని తొలగించడానికి ఆనేక భాషాప్రాంతాలను ఏకభాషా రాష్ట్రాలుగా పునర్నిర్మాణంచేయడంతప్ప గత్యంతరం లేదు.

"ఎనిమిది జిల్లాలతో, దాదాపు 20 లక్షల కొద్దిపాటి జనాభాతో మహావిదర్భ రాష్ట్రం స్వయంపోషకం కాజాలదు ఇంతకూ ఆ ప్రాంతం ఎంతో వెనుకబడి వుంది కూడా నూతన రాష్ట్రాల నిర్మాణంలో కనీసం రెండు కోట్ల జనాభా, ఎక్కువపక్షం నాలుగు కోట్ల జనాభా వుండాలని మాఅభిప్రాయం జనాభా విషయంలో ఈలాంటి నిర్ణయం లేకపోతే ప్రత్యేక రాష్ట్రవాంఛకు మితివుండదు"

క్రమశిక్షణ చర్యకు నోటీసు

బొంబాయి, జూన్ 14 — బొంబాయి నగరం రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నెలకొల్పబడాలనే ఉద్యమం ఇక్కడ ప్రస్తుతం విపరీతంగా పరిణమించి, కాంగ్రెస్ వారిలో అభిప్రాయ భేదానికి కారణమై, వారి సమైక్యానికి, క్రమశిక్షణకు భంగకరమౌతున్నది

బొంబాయి నగరం రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నెలకొల్పాలనే ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేసిన తీర్మానంతో సంతృప్తి పొందని నగర కాంగ్రెస్‌వారు సంయుక్త మహారాష్ట్ర అనుకూల కాంగ్రెస్‌వాదుల సమావేశం ఏర్పాటుచేశారు

ఈ సభను ఏర్పాటుచేసిన ఇద్దరు కాంగ్రెస్ పార్లమెంటుసభ్యులు, 12 మంది శాసనసభ్యులు 18 మంది మునిసిపల్ కౌన్సిలర్లు మున్నగు వారిపై ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్ కె పాటిల్ ఆగ్రహించి, వారిపై క్రమశిక్షణ చర్యతీసుకొనేవరకు వెళ్ళింది ఈ మేరకు వారికి నోటీసు జారీచేయబడినది

బొంబాయి నగరం రాజధానిగా సంయుక్త మహారాష్ట్రం నెలకొల్పడంకోసం ఆందోళన జరపడం నిమిత్తం వారు ప్రత్యేక సభను ఏర్పాటుచేయడం, భాషాప్రయుక్త రాష్ట్రాలను గురించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని ప్రతిఘటించడం వంటిదని, కాంగ్రెస్‌వారు భాషాప్రయుక్త రాష్ట్రనిర్మాణం గురించి జరిగే బహిరంగోద్యమాలలో పాల్గొనరాదని ఆ తీర్మానం ఆదేశించిందని, కాగా ఈ సభ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆదేశాన్ని ధిక్కరించడం వంటిదని ఆ నోటీసులో హెచ్చరించబడింది.

మద్యనిషేధశాఖ ఉపమంత్రి డాక్టర్ టి ఆర్. నరవనే అధ్యక్షత వహించనున్న ఈ ప్రత్యేకసభ కోసం ఏర్పాట్లు మహోత్సాహంతో చురుకుగా జరుగుతున్నాయి

ఈ సమావేశాన్ని డాక్టర్ వి ఎ గాంధీ శ్రీ ఎస్ ఎస్ కజ్రోళ్కర్ (ఎం పి) మున్నగు ప్రముఖ నగర కాంగ్రెస్ వాదులు సమర్థిస్తున్నారు.

ఇలాటి ప్రత్యేక సమావేశం జరపడానికి వీల్లేదని ముందుగానే అభ్యంతరం తెలిపిన శ్రీ ఎస్ కె పాటిల్ చేసిన అభ్యర్థన విఫలమైంది

బొంబాయి నగరానికి ప్రత్యేక ప్రతిపత్తి

ఫజల్ ఆలీకమిషన్‌కు బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సిఫారసు

బొంబాయి, జూన్ 14 — బొంబాయి నగరం ప్రాధాన్యతకు వివిధ మతాలు, వివిధ భాషలకు చెందిన అనేకమంది ప్రజల తీవ్ర కృషే కారణమని, ఈ నగరం ఏదో ఒక భాషా రాష్ట్రానికి అంకితం చెయ్యబడకూడదని నేను ఫజల్ ఆలీ కమిషన్‌కు సమర్పించిన తన నివేదికలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం స్పష్టంగా పేర్కొన్నది.

ఈ నివేదికను గురించి పత్రికా ప్రతినిధుల సమావేశంలో వివరిస్తూ, బొంబాయి నగరం ఏ వొక్క భాషకు చెందింది కాదని, సంయుక్త మహారాష్ట్రవాదులు కోరుతున్నట్టుగా ఏ వొక్క భాషా ఈ నగరాన్ని ప్రత్యేకంగా కోరడానికి వీలులేదని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్. కె పాటిల్ పేర్కొన్నారు

పరిపాలనా సంబంధమైన పెద్ద మార్పులు తలపెట్టబడ్డప్పుడు భూగోళానికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరగదని ఆయన అన్నారు ఈనగరానికిజాతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యత వున్నదని, ఏ వొక్క భాషా రాష్ట్రానికో ఇది ముఖ్యపట్టణం అయితే

మరాఠీ ప్రాంతాలతో ఏకైక రాష్ట్రం

మహావిదర్భ స్వయంపోషకం కాదని స్పష్టీకరణ

నాగపూర్, జూన్ 13 — మధ్యప్రదేశ్ సంయుక్త మహారాష్ట్ర సమితి ఫజల్ ఆలీ కమిషన్‌కు నేడు అందజేసిన నివేదికలో బొంబాయి నగరం రాజధానిగా బొంబాయి మధ్యప్రదేశ్, హైదరాబాద్, రాష్ట్రాలలోని మహారాష్ట్ర ప్రాంతాలతో ఏకైక మరాఠీ రాష్ట్రం నెలకొల్పాలని కోరబడింది

మధ్యప్రదేశ్‌లోని మరాఠీ ప్రాంతాలను హిందీ ప్రాంతాలనుంచి వేరు చేసి నూతనంగా ఏర్పడే మరాఠీ రాష్ట్రంలో చేర్చవలసిన అవసరాన్ని స్పష్టపరచడంకోసం ఈ నివేదికలో మరాఠీ ప్రాంతాల సమస్యలు మాత్రమే చర్చించబడ్డాయి.

మధ్యప్రదేశ్‌లోని మహారాష్ట్రులు రాజ

హైకోర్టు ఉద్యోగాలకు దరఖాస్తులు

స్పెషల్ ఆఫీసర్‌తో 450 మంది ఇంటర్వ్యూ

గుంటూరు జూన్ 13 — ఆంధ్ర హైకోర్టులో వివిధ ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకున్న 450 మందికి స్పెషల్ ఆఫీసర్ జస్టిస్ కె సుబ్బారావుగారు నిన్న సాయంత్రం ఇంటర్వ్యూ యిచ్చారు

ఇప్పుడు 60 మంది అభ్యర్థులను తీసుకొంటారని, మరి కొందిమందికి శిక్షణ యిచ్చి తర్వాత వారికి ఉద్యోగా లిస్తారని చెప్పబడుతున్నది,

సెలెక్ట్ చేసిన అభ్యర్థుల పేర్లు ఈ నెల 20-వ తేదీని ప్రకటించబడగలవని కూడా చెప్పబడుతున్నది

మద్రాసునుంచి హైకోర్టు తరలింపు కార్యక్రమం ఈ నెల 15 వ తేదీన ప్రారంభమై నెలాఖరుకు పూర్తి కాగలదని స్పెషల్ ఆఫీసర్ జస్టిస్ కె సుబ్బారావుగారు తెలియజేశారు

హైకోర్టు భవనాలకు సమీపంలో వున్న ప్రభుత్వ సెకండరీ ట్రెయినింగ్ స్కూలు కూడా ఖాళీచెయ్యబడ్డం నిశ్చయమని యిప్పటికి స్పష్టమైంది నిర్మాణంలో వున్న భవనానికి మంగుళూరు పెంకు కప్పు వేయడమా, డాబా వేయడమా అన్నవిషయం యింకా తేలలేదు

జస్టిస్ కె. సుబ్బారావుగారు నిన్నరాత్రి రాజమహేంద్రవరం వెళ్లారు అక్కడనుంచి ఆయన వాల్తేర్ వెళ్ళి, మంగళవారంనాటికి మద్రాసు చేరుకుంటారు

హైకోర్టు ప్రారంభోత్సవంనాటికి (జూలై 5 వ తేదీ) అన్ని ఏర్పాట్లు అనుకున్న ప్రకారం పూర్తి కాగలవని ఆయన ఆశిస్తున్నారు

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, మద్రాసు

31-12-1953 తేదీతో అంతమైన సంవత్సరానికి తయారుచేయబడిన లెక్కలనుబట్టి ఈ సంవత్సరంలో కంపెనీ సంపాదించిన నూతన వ్యాపారం రు 3,79,25,695 ల విలువగల 13,266 పాలిసీలు వీటిమీద సాలుసరి ప్రీమియం రాబడి రు 21,47,758 లు

పై నూతన వ్యాపారంలో సగటున ఒక్కొక్క పాలిసీకి భీమా మొత్తం రు 2,858 లు ఇదే పద్ధున క్రిందటి సంవత్సరం రు 2,757 లు ఉండెను

31-12-53 నాటికి అమలులో ఉన్న మొత్తం వ్యాపారం రు 26 96,57 855 ల విలువగల 1,16 923 పాలిసీలు అనగా రు. 2,04,68,897 ల విలువగల 3,583 పాలిసీలు హెచ్చినవి.

ఈ సంవత్సరానికి కంపెనీ రెన్యూయల్ ప్రీమియం రాబడి రు. 1,01,43,600 లు అనగా నిరుటికంటె రు 4,93,491 హెచ్చినది వడ్డీ. డివిడెంట్లు, అద్దెలనుండి ఆదాయంను మినహా చేరిన ఆదాయం రు. 28,73,169 ఈ మొత్తం నిరుడు రు. 23,57,992 ఉండెను ఈ సంవత్సరంలో మీన్ లైఫ్ అస్యూరెన్సు ఫండ్ మీది ప్రతి ఫలం 4.32% (వెరశి) 3.82% (నికరం). నిరుడు ఇవి 4.27% (వెరశి) 3.25% (నికరం) ఉండెను

స్టాండర్డ్ మోటార్ కంపెనీ

మద్రాసు జూన్ 15 — స్టాండర్డ్ మోటార్ కంపెనీ డైరెక్టర్ల బోర్డులో లార్డ్ పెట్టర్, జి బి ఇ: జూన్ 4 వ తేదీని నియమింపబడ్డారని, కంపెనీ చెయిర్మన్ పదవిని స్వీకరించాలని డైరెక్టర్లు పంపిన ఆహ్వానాన్ని ఆయన ఆమోదించారని ఆ కంపెనీ డైరెక్టర్ల బోర్డువారు ప్రకటిస్తున్నారు.

మద్రాసు, జూన్ 15 — మద్రాసు వెటరినరీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి మహమ్మద్ అలీజుద్దీన్ నేటి ఉదయం ఇక్కడ మరణించారు ఆయనకు ముగ్గురు పిల్లలు, భార్య వున్నారు.

వింధ్యప్రదేశ్ జాగీర్ల రద్దు సంపూర్తి

రేవా, జూన్ 15 — జూలై ఒకటవ తేదీన సాలీనా వెయ్యి రూపాయలు అంతకు తక్కువ ఆదాయం వచ్చే 21,200 జాగీరులను వింధ్యప్రదేశ్ ప్రభుత్వం వశపరుచుకుంటుంది. దీనితో వింధ్యప్రదేశ్‌లో జాగీర్ల రద్దు కార్యక్రమం పూర్తి కాగలదు. ఇందువల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా 16 లక్షల రూపాయల ఆదాయం రాగలదు.

తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ విభేదాలు

వాస్తవమైనవేనని బ్రిటిష్ ఆర్థిక శాస్త్రజ్ఞుని వివరణ

లండన్, జూన్ 14 — "తూర్పు బెంగాల్‌కు తక్కిన పాకిస్తాన్‌కు మధ్య ఏర్పడిన విభేదాలు తీవ్రమైనవి కాదనలేము" అని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయపు వ్యవసాయార్థిక శోధన సంస్థ డైరెక్టర్ మిస్టర్ కోలిన్ క్లార్క్ పాకిస్తాన్ ఆర్థిక సమస్యలను గురించి "ఫైనాన్షియల్ టైమ్స్" పత్రికలో వ్రాసిన వ్యాసంలో వివరించారు.

మిస్టర్ క్లార్క్ 1952 లో కొలంబో ప్రణాళిక కింద ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతినిధి బృందాలద్వారా పాకిస్తాన్‌లో ఆర్థిక పరిస్థితి పరిశీలన కొనసాగించారు

"తూర్పు, పశ్చిమ పాకిస్తాన్‌లకు ఏర్పడిన విభేదాలు సాధ్యమైనంత త్వరలో సమసిపోవడం ప్రపంచ శాంతికి, పాకిస్తాన్ ప్రజల శాంతికి లాభకారకం అని క్లార్క్ ఉద్ఘాటిస్తూ ఇంకా ఇలా అన్నారు.

'తూర్పు పాకిస్తాన్ పశ్చిమ పాకిస్తాన్ లాగ ఆర్థికంగా మంచి స్థితిలో వుంటే, వారి (తూర్పు బెంగాల్) కష్టనిష్ఠురాలు పశ్చిమ పాకిస్తాన్ కష్టనిష్ఠురాలతో పోల్చిచూస్తే కొంచెపాటివని భావించవచ్చు కాని, తూర్పు పాకిస్తాన్ పరిస్థితుల భోగట్టాను పరిశీలించగా ఇలా భావించడానికి అవకాశం లేదని తెలుస్తున్నది పశ్చిమ పాకిస్తాన్‌లోనే పరిశ్రమలు ఎక్కువవాణిజ్య సంస్థలలో ఎక్కువ మందికి వుద్యోగాలు వున్నాయి

"ఈవిధంగా తూర్పు పశ్చిమ పాకిస్తాన్ మధ్య తారతమ్యం హెచ్చిపోయే సూచనలు కనిపిస్తున్నాయి పాకిస్తాన్ ప్రభుత్వం కొత్తగా చేసే పరిశ్రమాభివృద్ధి పశ్చిమ పాకిస్తాన్‌లో కన్నా, తూర్పు పాకిస్తాన్‌లో జరపడం అవసరం. కాని, పరిశ్రమలలో ఎక్కువ వాటా పశ్చిమ పాకిస్తాన్‌కే చెందుతున్నదనే పలువురు అభిప్రాయపడుతున్నారు

"తూర్పు పాకిస్తాన్‌ను అభివృద్ధిపరచడం పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసినమాట వాస్తవమే ఈ కొత్త రాష్ట్రానికి తగిన ఓడరేవు వుండలేదు వ్యాపారమంతా కలకత్తా రేవుగుండానే జరుగుతుండడంవల్ల చిట్టగాంగులో కొత్త హార్బరు తొందరగానే నెలకొల్పబడింది. హైడ్రో-ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల పని కూడా జరుగుతున్నది పేపరుమిల్లు వున్నది పెక్కు బ్రిటిష్ షిప్పుల్లోనే రేవియంత్రసామగ్రిగల ఆదంజీ మిల్లు ఢాకా సమీపంలోవుంది ఇది యంత్రసామగ్రిగల ప్రపంచపు పెద్ద మిల్లులలోనే ఒక్కటి

భాషా సమస్య

ఇలాటి పరిశ్రమ,వాణిజ్యాభివృద్ధే పాకిస్తాన్ ప్రజలందరు కోరేది పరిశ్రమ హెచ్చుమందికి పని కల్పించడానికి ఆకాంక్ష కాని, ఇవన్నీ పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చినవి కాబట్టి వీటికి ప్రతికూలంగా ఉద్యమాలు తలయెత్తాయి

"ఇంతకూ ఈ ఆర్థిక క్లేశాలన్నీ జాతరలో ఏర్పడిన అభిప్రాయ భేదాలకు దోహదకరమే మాత్రమే ఇవి అక్కడి క్లిష్ట పరిస్థితి మూలకారణమని కాని, ప్రధాన కారణమనిగాని పరిగణించరాదు ఈ చిక్కులకన్నిటికీ హెచ్చుగా కారణం భాషాసమస్య తూర్పు బెంగాల్ అంతట వాడుకలోవుండే భాష బెంగాలీ, కాగా, బెంగాలీ మాతృభాషగా గలవారి సంఖ్య, పాకిస్తాన్‌లోని తక్కిన భాషలను మాతృ భాషగాగల వారందరికన్న ఎక్కువ అయినా, ఉరుదూయే—బెంగాలీని రాజీపడకపోయినప్పటికీ—పాకిస్తాన్ జాతీయ భాషగా ప్రకటించబడింది

"బెంగాలీలు తమ భాష, సంస్కృతి అణచివేయబడుతాయని అనుమానిస్తున్నారు

"తూర్పు బెంగాల్‌కు తక్కిన పాకిస్తాన్‌కు మధ్య ఏర్పడిన వివాదాలలోని ఆర్థిక తదితర విషయాలను గుర్తించినప్పుడే మనం ఈ విషయాలపై కచ్చితమైన తీర్పు ఇవ్వగలం"

కరాచీ పత్రికా రచయిత విడుదల

కరాచీ, జూన్ 13 — ఈ నెల 1 వ తేదీన పాకిస్తాన్ రక్షణ చట్టంకింద డిటెయిన్ చేయబడిన "డాన్" పత్రిక సబ్-ఎడిటర్ మిస్టర్ అహమదీ హస్సన్, చీఫ్ కమిషనర్ వుత్తరువుపై నేడు విడుదల చేయబడ్డారు

ప్రజా శాంతికి భంగకరంగా పరిణమించే చర్యలు జరిపినారనే ఆరోపణతో హస్సన్‌తో పాటు మరి 14 మంది అరెస్టు చేయబడ్డారు

ఇకమీద తనపై ఫిర్యాదులు చేసే అవకాశం కలిగించనని, చిత్తశుద్ధిగల పాకిస్తాన్ పౌరుడుగా వ్యవహరిస్తానని, హస్సన్ హామీ యిచ్చినట్టు చీఫ్ కమిషనర్ చేసిన ప్రకటన నుంచి తెలుస్తున్నది.

ఫజల్ ఆలీ కమిషన్

కర్నూలుకు ఇప్పుడు రాదట

కర్నూలు, జూన్ 15 — రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్యలను పరిశీలిస్తున్న ఫజల్ ఆలీ కమిషన్‌వారు ఇదివరలో ప్రకటించబడినట్లు ఈ నెల ఆఖరునాటికో గాని, వచ్చే నెల మొదటివారంలో గాని ఇక్కడకు రావడం పొసగదని నేడిక్కడ తెలియవచ్చింది. జూలై 5 వ తేదీకి గుంటూరులో ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం హడావిడిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమై వుంటుంది కనకనే వీరి రాక వాయిదాపడవచ్చునని అంటున్నారు బహుశా ఆగస్టులో రావచ్చునని భావించబడుతున్నది కూడా

బొంబాయి, జూన్ 15 — కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి వాణిజ్యశాఖా కార్యదర్శి శ్రీ హెచ్ వి ఆర్. అయ్యంగారులతో కలిసి ఢిల్లీనుంచి నేడిక్కడకు వచ్చారు రెండు రోజులపాటు ఇక్కడ వుంటారు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

రిడీస్టాకు నుండి దొరకును. రస్టన్ ...డ్ హారిజంటల్ ఆయిల్ ఇంజన్లు 11 ... మరియు 14 హా. వ. స్టాకునుండిగాని, ...లో ఫార్వార్డు డెలివరీ నుండిగాని. 28 ...వ. పైగా ఇతర హా. వ. గలవి గూడ ...కును. స్టాకునుండి రస్టన్ సెంట్రిఫ్యూగల్ ... 3"×4" వరకు దొరకును. వివర ...: గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ లిమి..., 19, సెకండ్ లైన్ బీచి, మద్రాసు-1

ప్రకటన

...ంగోలు పురపాలక సంఘము యొక్క ...కరీ స్కూళ్లలో పనిచేయుటకు యీ ... మదహరించిన ఉద్యోగములకు అర్హత ...రి దరఖాస్తులు 21-6-54 మధ్యాహ్నము ... వరకు తీసుకొనబడును ఒక దర ...కాపీ, గుంటూరు దక్షిణము విద్యాశాఖ ..., వాపట్లకు పంపవలెను

సెక్కండరీ బి. ఇడీ. (మూడు) 85-5-10-175.

... సైన్సు బి. ఇడీ. (రెండు) 85-5-125-75.

లోయర్ గ్రేడు తెలుగు పండితుడు (1) 45-3-60-2-90.

ఫిజికల్ ట్రయినింగు ఇన్‌స్ట్రక్టరు (1) (వై. ఎం. సి. ఎ. గాని, ఆంధ్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రయినింగు గాని) 75.

ఎస్. వి. జగ్గారావు, బి. ఏ., కమీషనరు

ఆంధ్ర మహిళాసభ

...ముజానిటీ ప్రాజెక్టులలో పని చేయడాని ...కి 30 మంది నర్సు - మంత్రసానులకు మహిళా సభలో శిక్షణ ఈయబడును. 17 వ తేదీని యీ శిక్షణ ప్రారంభ...

...పారమ్, లేక అంతకు మించిన ...క కలిగి, 18 ఏండ్ల వయస్సు దాటిన ...యువతులు ఇందు చేర్చుకొనబడుదురు. గోరువారు జూలై 1 వ తేదీలోగా, సెక్రెటరీ, ఆంధ్ర మహిళాసభ హోమ్, అడయారు, మద్రాసుకు ...పెట్టుకొనవలెను.

టెండరు నోటీసు

...పన పనికి సీలువేసిన టెండర్లు ...వారు 15-7-54, 2 వ గంటకు ...సా 5 గం. వరకు దిగువ సంతకం ...తీసుకొనబడును. టెండరు మీద ...కీ పనుపేరు (వాయు...) ... ...నిర్మాణ గృహాముల నిర్మా... ...సంగ్రహ "హెచ్. ఇమ్మకం" అని ...టెండరుదారు పేరుతో ...ను.

...1: తి. సి. 18 అనంతపురం ...షన్ షెడ్యూలు ఖరీదు రు. 6-1-6. ...ఖరీదు రు. 10-2-6

...సి 17 రాయదుర్గం ...షన్ షెడ్యూలు ఖరీదు రు. 5-1-3. ...గుల ఖరీదు రు. 10-2-6

...2: తి. సి. 18 బంగనపల్లి ...షన్ షెడ్యూలు ఖరీదు రు. 5-1-3. ...గుల ఖరీదు రు. 10-2-6

...సి. 19 ఎమ్మిగనూరు ...షన్ షెడ్యూలు ఖరీదు రు. 5-1-3. ...గుల ఖరీదు రు. 10-2-6

...సి. 20 నంద్యాల ...షన్ షెడ్యూలు ఖరీదు రు. 5-2-0 (డ్రాయింగులతో కంప్లీటు)

...గ్రూపుకు 16-7-54 తేదీ, 2 వ గ్రూ... 13-7-54 తేదీ సా. 3 గం. కు అదట ...యే టెండరుదార్ల సమక్షమున టెండర్లు ...డును.

...డ్యూల్సు, స్థలం ప్లానులతో స్పెసిఫికే... ...కాపీలు విడివిడిగా ఒక్కొక్క స్పెష... పైన తెలిపిన సొమ్ము చెల్లించి పొంద...ను. ఒక్కొక్క స్పెషనుకు వివరములు ...డ్రాయింగులు గూడ పైన తెలిపిన ఖరీ... పొందవచ్చును.

పైన తెలిపిన మొత్తము అమ్మకం ...తో చేరినవి. వదరు సొమ్ము వాపసు ...బడదు.

...ఈ సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగాని ...ర్వ బ్యాంక్ అఫ్ ఇండియా బ్రాంచీలో ..., "పి డబ్ల్యు III-ఇతర రెమిటెన్సులు- ...వరింటెండింగ్ ఇంజినీర్, జనరల్ కన్‌స్ట్ర... సర్కిల్, విశాఖపట్టణం—4 కాతాలో ...లు—మిస్‌లేనియస్-ఆంధ్రస్టేట్—స్పెసిఫి...న్ అమ్మకము" హెడ్ క్రింద జమ కట్ట...ను.

...ఒక్కొక్క గ్రూపులో అన్ని పనిస్పెషను ...కంట్రాక్టు ఒక్కరికే ఇచ్చే పక్షంలో, ...దరుచేసిన మొత్తం విలువలో ఎంత ...ంబేటి తగ్గించుకొనడానికి సిద్ధంగా ఉన్నా... టెండరుదార్లు తెలియపరచ వలసినదిగా ...బడుతున్నారు.

(1) డిపార్టుమెంటల్ ఫారములోకాకుండా ... అసంపూర్తిగా (3) టెండరు గడవు ...వాత పంపబడు ఏ టెండరైనను నిరాకరిం...డును.

...పోస్టు ఐట్వారా ఆలస్యంవల్ల చేరే టెండర్లు ...ధారణంగా పరిశీలనకు రావు

...ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని ...కారణములు తెలుపకుండనే నిరాకరించు ... దిగువ సంతకందారుకు అధికారము ...డు. టి కృష్ణస్వామి, సూపరింటెండింగ్ ఇంజనీర్, జనరల్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్

పరిశ్రమలకు పరమాణుశక్తి వినియోగం

న్యూయార్క్ మహాసభకు ఇండియాకు ఆహ్వానం

న్యూయార్క్, జూన్ 13—అక్టోబర్‌లో జరుగనున్న మహాసభలో శాంతి కాలంలో నిర్మాణ కార్యక్రమాలకు పరమాణు శక్తిని వినియోగించడంపై ఉపన్యాసాలివ్వ వలసిందిగా 17 విదేశాల పరమాణుశక్తి సంఘం అధ్యక్షులకు ఆహ్వానాలు పంపినా మని జాతీయ పారిశ్రామిక పరిశోధక సంస్థ నేడు ఇక్కడ ప్రకటించింది.

పరమాణుశక్తి వినియోగంలో అంతర్జాతీయ సహకారం సాధించవలెనని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ చేసిన ప్రకటన ననుసరించి కామీచర్య తీసుకొన్నట్లు కూడా వెల్లడించింది

మహాసభకు ఆహ్వానించబడిన దేశాల పేర్లివి:

ఇండియా, అర్జెంటినా, ఆస్ట్రేలియా బెల్జియం, బ్రెజిల్, కెనడా, డెన్మార్క్, ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీ, మెక్సికో, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా.

హైడ్రోజన్ బాంబు విధ్వంసక శక్తి

రష్యన్లకు చూపనవసరంలేదని మిస్టర్ కోల్ వివరణ

వాషింగ్టన్, జూన్ 13—అమెరికనులు తమ కొత్త హైడ్రోజన్‌బాంబు విధ్వంసక శక్తిని సోవియెట్ నాయకులకు చూపవలెననే సూచనను కాంగ్రెస్ నియమించిన సమష్టి పరమాణుశక్తి సంఘం అధ్యక్షుడు మిస్టర్ కోల్ నేడు త్రోసిపుచ్చారు.

టెలివిజన్‌లో ఆయన మాట్లాడుతూ హైడ్రోజన్ బాంబు విధ్వంసకశక్తి తెలుసుకోడానికి పసిఫిక్ వరకు తరలిపోనవసరం లేదన్నారు. బాగా ఊహిస్తే బాంబుశక్తి సువిదితం కాగలదన్నారు

కొత్త హైడ్రోజన్ బాంబు విధ్వంసక శక్తిని ప్రపంచ నాయకులకు ప్రదర్శించినట్లయితే అట్టి ఆయుధాల వినియోగాన్ని, తుదకు యుద్ధాన్నే వారు నిషేధించగలరని పరమాణుశక్తి సంఘం సభ్యుడు మిస్టర్ థామస్ ముర్రే ఇటీవల సూచించిన విషయం పాఠకులకు విదితమే.

శాంతి మహాసభ భారతీయ ప్రతినిధివర్గం

లండన్, జూన్ 13—తూర్పు బెర్లిన్‌లో ఇటీవల జరిగిన ప్రపంచ శాంతిసమితి సభకు హాజరైన భారతీయ ప్రతినిధివర్గం నేడు సోవియెట్ ఉక్రేనుకు వచ్చినట్లు సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించింది పండిట్ సుందరలాల్ ఈ ప్రతినిధివర్గం నాయకుడు.

జపాన్ తేయాకు తోటలకు రేడియో ధార్మికశక్తి

కొన్ని పక్షులకుకూడా తగిలిందట

టోకియో, జూన్ 12—జపాన్‌లో పండిన కొత్త టీ తోటలలో రేడియో ధార్మికశక్తి కని బడిందని తెలుస్తున్నది.

రేడియో ధార్మికశక్తిగల వర్షాలు ఇటీవల పంటలను ధ్వంసం చేశాయి. తేయాకులో రేడియో ధార్మిక శక్తి కనిపెట్టడం దాని ఎగుమతికి అభ్యంతరం కావచ్చునని వ్యాపార వర్గాలవారు అనుమానిస్తున్నారు

ఇటీవల వేరొక ప్రాంతంనుంచి వలస వచ్చిన కొన్ని పక్షులలో ఈ రేడియో ధార్మిక శక్తి కనిపిస్తున్నదని నిగటా విశ్వవిద్యాలయం పరిశోధించి తెలుసుకుంది.

టికిసీ వాతావరణంలో రేడియో ధార్మిక శక్తి కలదని జాపనీస్ పరమాణు పరిశోధక వరం తెలుపుతున్నది.

కాశ్మీర్‌లో కజక్‌ల అఖరిజట్టు

టర్కీకి ప్రయాణం

శ్రీనగర్, జూన్ 13—లడఖ్‌ను ఆనుకొని వున్న చైనీస్ టర్కీస్తాన్‌లో కమ్యూనిస్టులతో పోరాడి జయించలేక 1951 లో పారిపోయి వచ్చి శ్రీనగర్‌లో తలదాచుకున్న 350 మధ్య ఆసియా కజక్‌పౌరులలో తరలిపోగా మిగిలిన 50 మంది నేడు టర్కీకి బయలుదేరారు శ్రీనగర్ డిప్యూటీ కమిషనర్ వారిని సాగనంపారు

తాము శ్రీనగర్‌లోవున్న రోజులలో ఎంతో సౌకర్యాలు కలిగించినందుకు కజక్‌దళం నాయకుడు కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్‌కు, భారత ప్రధాని నెహ్రూకు ధన్యవాదాలు అర్పించారు

వీరు శ్రీనగర్‌నుంచి బొంబాయి వెళ్ళడానికి కాశ్మీర్, భారత ప్రభుత్వాలు ఏర్పాట్లు చేశాయి అక్కడినుంచి అమెరికన్ వరల్డ్ చర్చి సొసైటీ వారు ఓడలో టర్కీకి ప్రయాణం చేయడానికి ఏర్పాట్లు చేస్తారు కజక్‌లు అక్కడనే స్థిరనివాసం ఏర్పాటు చేసుకోదలచారట

కాన్పూర్‌నుంచి ప్రచురించబడుతున్న దినపత్రిక 'సియాసత్' కాశ్మీర్‌కు వ్యతిరేకంగా ప్రచారంచేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టుతున్నందున దానిని కాశ్మీర్ స్టేట్‌లోనికి రానివ్వకుండా కాశ్మీర్ అధికారులు నిషేధాజ్ఞను జారీచేశారు.

వర్ణజాతుల వోటర్ల బిల్లు విషయంలో తిరిగి మలాన్ వైఫల్యం

కేప్‌టౌన్, జూన్ 14—

కేప్‌టౌన్‌లోని వర్ణజాతుల వోటర్లకు దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రత్యేక ప్రాతినిధ్య మివ్వడానికై రాజ్యాంగాన్ని సవరించడం నిమిత్తం ప్రధాని డాక్టర్ మలాన్ ప్రతిపాదించిన బిల్లు నేడు సెనేట్, అసెంబ్లీల సమష్టి సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ రానందువల్ల వీగిపోయింది ఇట్టి మెజారిటీకి పదివోట్లు తక్కువైనవట.

యునైటెడ్‌పార్టీ, లేబర్‌పార్టీ, ఆఫ్రికన్ ప్రతినిధులు మలాన్ బిల్లును ప్రతిఘటించారు యునైటెడ్‌పార్టీ నుంచి విడిపోయిన అరుగురు మాత్రం మలాన్ అండను చేరారు.

క్రిందటి గురువారంనాడు జరిగిన సెనెట్, అసెంబ్లీల సమష్టి సభలో ప్రతిపక్ష నాయకుడూ, యునైటెడ్‌పార్టీ నాయకుడూ అయిన మిస్టర్ స్ట్రాస్ ప్రభుత్వపు బిల్లును తీవ్రంగా విమర్శిస్తూ 'ఇంతటి గర్హ్యమైన, సిగ్గుమాలిన ప్రతిపాదనలను నేను విననైనా వినలేదు'ని వక్కాణించారు.

పార్లమెంటులో రంగు జాతులవారికి విడి ప్రాతినిధ్యమివ్వడం ఇటు వర్ణజాతుల వారికి కాని, అటు శ్వేతజాతీయులకు కాని శ్రేయస్కరం కాదని ఆయన హెచ్చరించారు కూడా.

కేప్‌టౌన్‌వర్ణ జాతులకు విడి వోటర్ల జాబితా ఏర్పాటుచేయడానికై డాక్టర్ మలాన్ శాసన రీత్యా తలపెట్టిన కార్యక్రమం వీగిపోవడం గత మూడేండ్లలోనూ ఇది నాల్గవ సారి.

బిల్లు ఓడించబడిన తర్వాత డాక్టర్ మలాన్ ప్రసంగిస్తూ వచ్చే ఆగస్టులో జరిగే రాష్ట్రశాసనసభల ఎన్నికలలో ప్రజాభిప్రాయం తిరిగి వెల్లడవుతుందని అన్నాడు. ఎన్నికల అనంతరం కానెట్టి చర్య తీసుకోదలచిందీ ఆయన సూచించలేదు

ఇప్పుడు కేప్‌టౌన్ వోటర్ల జాబితా శ్వేత జాతీయులకు, వర్ణజాతులకు కలిపి వుంది రంగుజాతులవారు కూడా తొలగించబడితే ఒక్క శ్వేతజాతీయులే మిగులుతారన్నమాట 1930 లో కేప్ రాష్ట్రంలోని ఆఫ్రికను వోటర్లపేర్లు సమష్టివోటర్ల జాబితానుంచి వేరుచేయబడినవి. అసెంబ్లీలో మూడు స్థానాలు, సెనెట్‌లో నాలుగు స్థానాలు ఆఫ్రికనులకు ప్రత్యేకించబడినవి.

ఇప్పుడు ఓడించబడిన ప్రభుత్వపు బిల్లు లక్ష్యం సమష్టి వోటర్ల జాబితానుంచి రంగు జాతుల వోటర్లను వేరుచేసి, వారికి అసెంబ్లీలో నాలుగుస్థానాలు, సెనెట్‌లో ఒకస్థానం ప్రత్యేకించడం.

బిల్లును వోటుకు పెట్టక ముందు డాక్టర్ మలాన్ మాట్లాడుతూ, దక్షిణాఫ్రికాలో యూరోపియన్ జనాభాను రక్షించాలి అంటే ఇప్పుడే తప్ప మరెప్పుడూ అది సాధ్యంకాదని నొక్కి వక్కాణించారు.

తదుపరి ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ స్ట్రాస్ ఉపన్యసిస్తూ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మలాన్ గర్హ్యనీయంగా ప్రసంగించాడని వ్యాఖ్యానించాడు.

దక్షిణాఫ్రికా పార్లమెంటు సమావేశం మరి 15 రోజులలో ముగియ నున్నది. ప్రస్తుత సమావేశంలోనే పార్లమెంటు జాతివిచక్షణ శాసనాలు తీవ్రమైన వాటిని పెక్కింటిని ఆమోదించింది.

వీటిలో ఒకబిల్లు—మొట్టమొదట ఆమోదించబడింది—ఆఫ్రికన్ నిరసన ప్రదర్శకులను తొలగించి, వేరే ప్రాంతాలకు తీసుకుపోవడానికి ప్రభుత్వానికి అధికార మిచ్చింది

రెండవది జోహాన్స్‌బర్గ్ పశ్చిమ ప్రాంతాంనుంచి 58,000 మంది ఆఫ్రికన్,ఇండియన్, చైనీయులను, వర్ణజాతుల వారిని జోహాన్స్‌బర్గ్‌కు చాలా మైళ్ళదూరంలోని ఒకచేటుకు తరలించడానికి ఉద్దేశించబడింది. అక్కడ స్కూళ్ళు గాని, దుకాణాలు, ఆసుపత్రులు, ఇప్పుడు కాని బొత్తిగా లేవు.

ఇంకా రెండు బిల్లులు పార్లమెంటులో ప్రతిపాదించడానికి సిద్ధంగా వున్నవి. కుస్తీ, ముష్టి యుద్ధం ఛాంపియన్ షిప్ బిరుదు ప్రదానంలో వర్ణ విచక్షణ పాటించడానికి ఇందులో ఒకటి ఉద్దేశించబడగా, మరొకటి ట్రాలీబస్, ట్రామ్ సర్వీసులలో వర్ణవిచక్షణ అమలు పరచడానికి ప్రభుత్వానికి అధికార మిస్తున్నది.

అంతర్జాతీయ ఆటబొమ్మల ప్రదర్శనం

న్యూఢిల్లీ, జూన్ 12—వచ్చే సంవత్సరారంభంలో ఇండియాలో శంకర్స్ వీక్లీ పిల్లల కళా ప్రదర్శన కమిటీ తరఫున అంతర్జాతీయ ఆటబొమ్మల ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది.

వివిధ దేశాల సంస్కృతిని, సంప్రదాయాలను పిల్లలు బాగా తెలుసుకొనడానికి ఉపకరించే సులువైన మార్గంగా ఈ ప్రదర్శనను నిర్వహించడానికి ఆ కమిటీ చెయిర్మన్ డాక్టర్ రాధాకృష్ణన్ నిర్ణయించారు

వివిధ దేశాల సంప్రదాయాలను ప్రతిబింబించే ఆటబొమ్మలు ఇండియాలో వివిధ ప్రాంతాలలో ప్రదర్శించబడుతాయి. అటు తర్వాత ఢిల్లీలో శాశ్వతంగా వుంచబడుతాయి

మాస్కో, జూన్ 12—రష్యాతో ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను పెట్టుకొనడానికి పశ్చిమ జర్మనీ కోరితే, ఆ కోరికను అనుకూలంగానే పరిశీలించగలమని సోవియెట్ ప్రధాని ముహ్యార్ మాలెంకోవ్ అన్నట్లు రష్యన్ పత్రికలు నేడు ప్రకటించినవి

తూర్పు జర్మనీ ప్రధాని ఓటో గ్రోట్వోతో గత శుక్రవారం జరిపిన ఇంటర్వ్యూ సందర్భంగా ముహ్యార్ మాలెంకోవ్ యీ వాగ్దానం చేశాడని 'ప్రావ్దా' పేర్కొన్నది.

కాబూల్ కరాచీల మధ్య మిత్రత్వసంధి

అవకాశాలపై పాక్ ప్రధాని ప్రకటన

అంకారా, జూన్ 14—పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మద్ అలీ నిన్న ఇక్కడి ఆఫ్ఘన్ రాయబారిని కలుసుకున్నారు.

పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య సరిహద్దుపై ఏర్పడిన వివాదం అంత ముఖ్యమైనది కాదనీ, అది త్వరలోనే పరిష్కారం కావడంతో ఈ రెండు దేశాలమధ్య మిత్రత్వసంధి జరగడానికి మార్గం నిష్కంటకం కాగలదనీ ఈ సమావేశానంతరం మిస్టర్ మహమ్మద్ అలీ ప్రకటించారు.

పాక్‌ప్రధాని నేడు ఇక్కడ నుండి ఇస్తాంబూల్‌కు బయలుదేరి వెళ్ళారు.

సింహళంలో ఉద్యోగాలు

సింహళీయుల పరంచేసే కార్యక్రమం కొలంబోలో అమలు నిమిత్తం సన్నాహాలు

కొలంబో, జూన్ 14—

కొలంబో వాణిజ్య సంస్థలలో ఉద్యోగాలు సింహళీయుల పరం చెయ్యడానికి సింహళ ప్రభుత్వం ప్రణాళికలు పూర్తి చేస్తున్నది.

ఏ యే ప్రాథమిక సూత్రాలపై ఈ కార్యక్రమం ప్రారంభించవలసిందీ ఇండో-సిలన్ ఒడంబడిక అమలుకై నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘం ఇప్పుడు ఆలోచిస్తున్నట్లు ఈ ఉపసంఘం సభ్యుడు వాణిజ్యశాఖ మంత్రి అయిన మిస్టర్ ఆర్.జి. సేనానాయకే నేడు ఇక్కడ వెల్లడించారు.

"ఎక్కడో అక్కడ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించక తప్పదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

వాణిజ్యసంస్థలలో ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యం సింహళ జాతీయులకు, రెండవ ప్రాధాన్యం ఇండియా ప్యాస్‌పోర్టులు కలవారికి ఇవ్వబడుతుందని తెలుస్తున్నది. ఏ పౌరసత్వం లేనివారికి ఉద్యోగాలివ్వడం నివారించబడుతుందట.

భారతీయ పనివారల స్థానే సింహళీయులను తీసుకొనడంవల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినదు కాబట్టి ఈ మార్పు వెంటనే అమలుపరచబడుతుందని తాత్కాలిక కార్మికశాఖామంత్రి మిస్టర్ టి. ఫ్. జయవర్ధనే ఒక గోష్ఠిలో తెలియజేశారు.

తోట కార్మికులలో భారతీయులను రెండేండ్లలో తొలగించి సింహళీయులను నియమించినట్లయితే ఆర్థిక వ్యవస్థ కారుమారు కాదని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ విషయమై ఒక నిర్ణయానికి రావడానికై ప్రభుత్వం తోటల యజమానులతో సంప్రతింపులు జరుపుతున్నట్లు తెలుస్తున్నది.

మద్రాసు ప్రభుత్వంతో సంభాషణలు

ఇండియా ప్రభుత్వం కామన్‌వెల్తు వ్యవహారాలశాఖ సెక్రటరీ శ్రీ ఎన్. దత్తు, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాడారు లంక భారతీయులపై లంక ప్రభుత్వం తలపెట్టిన చర్యలు గురించి చెన్నపురిలో సంభాషణలు జరుపనున్నారు. వీటిలో పాల్గొనడం నిమిత్తం లంకలోని ఇండియా హైకమిషనర్ ఫస్ట్ సెక్రటరీ శ్రీ వి. సిద్ధార్థాచారి బుధవారంనాడు కొలంబో నుంచి మద్రాసుకు బయలుదేరి వెడుతున్నారు.

సర్ జాన్ హంట్‌కు సోవియెట్ పతకం

ఎవరెస్ట్ దళం నాయకుడు

మాస్కో, జూన్ 11—ఎవరెస్ట్‌ను జయించిన బ్రిటిష్ పర్వతారోహకుల జట్టు నాయకుడు సర్ జాన్ హంట్‌కు సోవియెట్ క్లైంబింగ్ అసోసియేషన్ సోవియెట్ పర్వతారోహకుల సంఘం మొదటి తరగతి పతకాన్ని బహూకరించింది సోవియెట్ యూనియన్ అల్పైనిస్ట్ సంఘం గౌరవ సభ్యుడుగా కూడా పరిగణించబడ్డాడు

అంతకుముందు సర్‌జాన్ హంట్ బ్రిటిష్ రాయబార కార్యాలయంలో ఎవరెస్ట్ విషయాన్ని గురించి వివిధ దేశాల రాయబారుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ద్వితీయ ప్రపంచ యుద్ధానికి ముందున్నట్లు వివిధ దేశాలవారు తమ తమ దేశాలలోని పర్వతాలను అధిరోహించడానికి విదేశీయుల అనుమతి యివ్వాలని బ్రిటన్‌లోని రష్యావారికి, రష్యాలోని కాకేషస్ పర్వతాల అధిరోహణలో బ్రిటిష్ వారికి అవకాశా లుండాలన్నారు.

టర్కీ-పాకిస్తాన్ రక్షణ ప్రణాళిక

త్వరలో మిలిటరీ నిపుణుల చర్చ ప్రారంభం

అంకారా, జూన్ 14—గడచినవారం జరిగిన టర్కీ పాకిస్తాన్ ప్రధానుల సమావేశాన్ని గురించి నిన్న రాత్రి వెలువడిన ప్రభుత్వప్రకటనలో టర్కీ, పాకిస్తాన్ సైన్యానికి చెందిన మిలిటరీ నిపుణులు వెంటనే చర్చలు ప్రారంభిస్తారని తెలుపబడింది

ఈ నిపుణులు అవసరమైన రక్షణ ప్రణాళికలను సిద్ధపరుస్తారని. ఈ రెండు దేశాల మిలిటరీ జట్లు పరస్పరం పర్యటన జరుపుతాయని. ఇటీవల ఉభయదేశాల మధ్య జరిగిన ఒడంబడికను అమలుపరచడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్న ప్రధానులిద్దరూ ఒడంబడికకు రావడంలో అపూర్వంగా ఏకీభవిస్తున్నారని ప్రకటనలో తెలుపబడింది

టర్కీ, పాకిస్తాన్ దేశాల లక్ష్యంతో సమానమైన లక్ష్యాలుగల మధ్యప్రాచ్య దేశాలు తమ శ్రేయస్సుకోసం ఈ ఒడంబడికలో చేరడం ఉచితమని భావించగలవని టర్కీ, పాకిస్తాన్ ప్రధానులు భావిస్తున్నారు

పాకిస్తాన్‌కు రావలసిందని ప్రధాని మహమ్మద్ అలీ ఆహ్వానాన్ని టర్కీ ప్రెసిడెంట్ సెలాల్‌బయార్, టర్కీ ప్రధాని మెండెరెస్ అంగీకరించారట.

హిమగిరి శిఖరారోహణలో జపాన్ జట్టు వైఫల్యం

ఖట్మండూ, జూన్ 12—మనస్లూ పర్వత శిఖరాన్ని అధిరోహించ లేక తిరిగి వచ్చిన జపాన్ పర్వతారోహకులజట్టు హిమల్ చూలి శిఖరానికి దారితెలియక, దాని అధిరోహణ యత్నం కూడా మాని ఇక్కడికి చేరింది.

రాజకీయాలతో మతానికి ముడి

పాక్ వైఖరికి టర్కీ నాయకుల వైముఖ్యం

అంకారా, జూన్ 12—పాకిస్తాన్ రాజకీయాలతో మతాన్ని ముడిపెట్టడం మాని, ఇస్లాం రాజ్యాల అనుబంధాన్ని గురించి ఎంత తక్కువగా మాట్లాడితే, అంత ఎక్కువగా టర్కీ, పాకిస్తాన్‌ల మధ్య సహకారం పెంపొందగలదని పాక్ ప్రధాని మహమ్మదలీతో వచ్చిన పాకిస్తానీ ఉద్యోగులకు టర్కిష్ నాయకులు స్పష్టం చేసినట్టు నే డిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

విన్న టర్కిష్ పార్లమెంటు సమావేశంలో టర్కీ-పాకిస్తాన్ సంధి ధ్రువపరచబడిన సందర్భంలో కొందరు సభ్యులు ఇస్లామిక్ రాజ్యాల సౌభ్రాత్రానుబంధాన్నిగురించి మాట్లాడినప్పుడు తక్కిన సభ్యులు హర్షధ్వానాలు చేశారు. అయితే, బాధ్యతగల టర్కిష్ నాయకులుమాత్రం విన్న తమ ప్రసంగాలలో కావాలని ఎక్కడా ఇస్లాం ప్రసక్తిని రానివ్వలేదు.

నేడు ఈ ఒడంబడిక ధ్రువీకరణ పత్రాలను టర్కీ, పాకిస్తాన్‌లు పరస్పరం అందజేసుకున్న సందర్భంలో పాక్ ప్రధాని మహమ్మద్ అలీ తన ప్రసంగంలో టర్కీ, పాకిస్తాన్‌ల మధ్య శతాబ్దాలు తరబడి కొనసాగుతున్న సౌభ్రాత్రం అంటూ ఇస్లాం అనుబంధాన్ని సూచించినమాట నిజమే అయినప్పటికీ టర్కిష్ నాయకులు టర్కీ-పాకిస్తాన్ ఒడంబడికవల్ల చేకూరగల భౌతిక ప్రయోజనాలను గురించి మాత్రమే ఉగ్గడించారు.

మలయా పార్టీలచే ప్రభుత్వ బహిష్కరణ

సభ్యులు ఉద్యోగాలకు రాజీనామా నివ్వాలని ఆదేశం

కౌలాలంపూర్, జూన్ 13—రాజకీయంగా సమైక్యమైన యునైటెడ్ మలయా నేషనల్ ఆర్గనైజేషన్, మలయన్ చైనీస్ అసోసియేషన్ తమ సభ్యులనందరిని ప్రభుత్వ పదవులనుంచి విరమించడానికి తీర్మానించినవి మలయాలో కెల్లా శక్తివంతమైనవిగా పరిగణించబడుతున్న ఈ పార్టీలలో 3,00,000 మంది మలయా, చైనా జాతీయులు కలరట

రాజ్యాంగ సంస్కరణల పరిశీలనకు ప్రత్యేక స్వతంత్ర సంఘం ఒకదానిని పంపవలసిందిగా తాము చేసిన అభ్యర్థనను బ్రిటిష్ ప్రభుత్వంలో వలస రాజ్యాల శాఖామంత్రి మిస్టర్ లిటిల్టన్ త్రోసిపుచ్చి నందువల్లనే ఈ చర్యకు పూనుకున్నామని పార్టీ నాయకులు ప్రకటించారు.

మలయా శాసనసభకు ఎన్నుకొనబడే సభ్యుల సంఖ్యను 52 నుంచి (కొత్త రాజ్యాంగంప్రకారం) 59 కు పెంచవలసిందని కోరడానికై ఈ పార్టీలవారు గతమాసంలో లండన్‌కు రాయబారం నడిపారుకాని అది ఫలించలేదు.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని తమ పార్టీల సభ్యులు 16 మంది రాజీనామా నివ్వాలని ఈ పార్టీల అధినేతలు రేపు ఉత్తరువు జారీ చేయబోతున్నారట

గయానాలో బ్రిటిష్ సేనలు

గవర్నర్‌కూ, యుద్ధ తంత్ర కార్యాలయాధినేతలకూ అభిప్రాయ భేదం

జార్జిటౌన్, జూన్ 14—బ్రిటిష్ గయానాలో బ్రిటిష్ పటాలాలు వుంచడంపై బ్రిటిష్ గయానా గవర్నర్ సర్ ఆల్ఫ్రెడ్ సావేజ్‌కూ, లండన్‌లోని బ్రిటిష్ యుద్ధ తంత్ర కార్యాలయం వారికి అభిప్రాయ భేదాలు పొడసూపినట్లు స్థానిక పత్రికలు నేడు ప్రకటించినవి.

బ్రిటిష్ గయానాలో సేనలు వుంచడం, పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తుందని, అత్యవసర పరిస్థితులను ఎదొర్కొనడానికై ఉద్దేశించబడిన సేనలు జార్జిటౌన్‌కు 400 మైళ్ళలోవు—అంటే ట్రినిడాడ్ సమీపంలో వుంచవలెనని సర్ సావేజ్ సూచించినట్లు పత్రికలవార్తలద్వారా తెలుస్తున్నది

ప్రభుత్వాన్ని ఆదుకోడానికి పూర్తిగా ఒక బెటాలియన్ అవసరమని బ్రిటిష్ యుద్ధ తంత్ర కార్యాలయం భావిస్తున్నదట.

బ్రిటిష్ గయానా నాయకుల నిర్బంధం

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా), జూన్ 13—పీపుల్స్ ప్రొగెసివ్ పార్టీ ప్రముఖ సభ్యులు అరుగురు తమ నివాసాలను దాటరాకూడదని గవర్నర్ సర్ ఆల్ఫ్రెడ్ సావేజ్ విన్న ఉత్తరువులు జారీచేసినట్లు నేడు ఇక్కడ తెలియవచ్చింది.

ఈ అరుగురూ రోజూ స్థానిక పోలీసు స్టేషన్‌లో హాజరు కావాలని. చిరునామాలు, వృత్తులు మారితే వెంటనే తెలియ పరచాలని ఆ ఉత్తరువులలో కలదట.

గృహనిర్బంధంలో వుంచబడిన వారిలో ముఖ్యుల పేర్లివి

మిస్టర్ ఫ్రెడ్ బేమన్, పండిట్ మిషీర్, మిస్టర్ బ్రెండ్ స్లైబెన్,

బ్రిటిషగయానా మాజీప్రధాని డాక్టర్ చెడ్డిజగన్ సతి జానెట్‌జగన్, బర్న్‌హామ్‌లతో సహా మొత్తం 18 మందిపై ఇంతవరకు నిర్బంధాజ్ఞలు జారీ చేయబడిన వన్నమాట.

ప్రభుత్వ వ్యతిరేక గ్రంథాలు పొందివున్నారనే ఆరోపణపై కేసు పెట్టబడినవారిలో ఒకడైన మిస్టర్ పాట్ ఫిలిప్స్ గవర్నర్ సావేజ్‌ని సాక్షిగా రప్పించాలని ఒక అర్జీ దాఖలుచేసినట్లు తెలుస్తున్నది.

లక్నో, ఆగ్రాలలోని మెడికల్ కాలేజీలలో రెండవ పంచవర్ష ప్రణాళికకింద ఫిజియో-థెరపీ యూనిట్లు ప్రారంభించడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇదిగో! ఒక్కసారి తోముకోటంతోనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ దంతక్షయాన్నీ, దుర్వాసనను కలిగించే క్రిములను 85% తీసివేస్తుంది

డాల్డా ధరలు తగ్గింపబడినవి!

ఈ సంవత్సరం ఆరంభమున డాల్డాను తయారుచేయుటలో వాడబడు పదార్థముల ధరలు విడువకుండ పెరుగుటచే మేము ఏప్రిల్ నెలలో డాల్డా వనస్పతియొక్క ధరను హెచ్చింపవలసివచ్చింది.

ఈ పదార్థముల ధరలు మరల తగ్గుదలకు వచ్చుటకు మొదలుపెట్టినవని చెప్పుటకు మేము సంతసించుచున్నాము. వ్యాయ ధరలకు అమ్ముట మా పద్ధతి కావున డాల్డా వనస్పతి ధరలో తగిన తగ్గుదలను చేయుచున్నాము:—

10 వౌనుల డబ్బామీద 10 అణాలు తగ్గుదల
5 వౌనుల డబ్బామీద 5 అణాలు తగ్గుదల
2 వౌనుల డబ్బామీద 2 అణాలు తగ్గుదల
1 వౌను డబ్బామీద 1 అణా తగ్గుదల

డాల్డా వనస్పతి
వంటకు దివ్యమైనది—ఖర్చు తక్కువ

డాల్డా వనస్పతిని తయారుచేయువారైన
దిహిందూస్తాన్ వనస్పతి మేన్యుఫేక్చరింగ్ కంపెని లిమిటెడ్, బొంబాయి వారిచే ప్రకటించబడినది

HVM. 289-X30 TL

PERRY DAVIS

పెయిన్ కిల్లర్



'రోజాదలన్నియు పెయిన్ కిల్లర్ వేదింపగనే వింటిపోవును. కొన్ని సమయాలలో ఒకవూటకంటె అధికంగా పెయిన్ కిల్లర్‌ను సేవించిన అది అప్పటికికూడ వని చేయగలదు—బెణుకును ... కూడ పోగొట్టును

మరియు బెణుకు, బెదులు, కడుపులోని నొప్పి, పండ్ల నొప్పి మొదలగు వాటికై

PERRY DAVIS PAINKILLER

ఒక బాటలు ఏ మంచి దుకాణంలోనైన కొనండి

నేను గ్లాక్సో సిఫారసు చేసెదను



అది మిక్కిలి శుద్ధమైన పాల ఆహారము. ఆరోగ్య పశువులన్నిటియొక్క ఉత్తమమైన పాల నుంచే కల్తీ తయారు చేయబడినది. మరియు ఉష్ణదేశములలోనుండు బిడ్డలకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. ఇనుము మరియు విటమిను 'డి' లో అవసరమైన శాతమున అవుపాలలో అది తయారుచేయబడుటచే సాంక్రామిక రోగములు మరియు ఎముక రోగములనుండి అది కాపాడును. అది తల్లి పాల సంతరించుకే, దానితో పెంపబడిన బిడ్డలు బలవంతముగను, మంచి పెరుగుదలతోను, ఆరోగ్యకరముగను ఉండును.

Glaxo

గ్లాక్సో దివ్యమైన బిడ్డ ఆహారము



తల్లులకు శ్రద్ధను పుట్టించు సమాచారము బిడ్డయొక్క మొట్టమొదటి గట్టిఆహారము ఇండి ఫేరెక్స్ యారో మరల అమ్మబడుచున్నది

గ్లాక్సో లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్ బొంబాయి, కలకత్తా, మద్రాసు

క్రీడాలోకం

హైదరాబాద్‌లో పోటీ హాకీ సంఘ స్థాపన

శ్రీ పి. ఎమ్. రెడ్డిగారి అధ్యక్షతన

హైదరాబాద్, జూన్ 14—ఇప్పటి హైదరాబాద్ స్టేట్ హాకీ అసోసియేషన్‌పై కొన్ని ఆరోపణలు చేస్తూ, ఆ సంఘానికి పరిగణన రద్దుచేయవలసిందని కోరుతూ హైదరాబాద్‌లో ప్రముఖ హాకీ ఆటగాండ్రు ఇండియా హాకీ ఫెడరేషన్‌కు ఒక లేఖ వ్రాశారు.

జూన్ ఏడవతేదీన రాష్ట్రంలోని ప్రముఖ హాకీక్లబ్బుల ప్రతినిధులు, ఆటగాండ్రు సమావేశమై కొత్తగా హైదరాబాదు హాకీ అసోసియేషన్ స్థాపించి, తమ సంస్థను గుర్తించవలసిందిగా ఫెడరేషన్‌కు అర్జీకూడా పంపారు ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ శాఖకు శ్రీ పి. ఎమ్. రెడ్డిగారు ఈ సంఘానికి అధ్యక్షులుగాను, పునరావాసశాఖ డైరెక్టర్ శ్రీ ఎన్. కె. గురుస్వామిగారు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శివము మూర్లార్ ఉపాధ్యక్షులుగాను ఎన్నుకోబడినారు ఎనిమిది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

బాడ్మింటన్ టోర్నమెంట్సు

హైదరాబాద్ జట్టు విజయం

హైదరాబాద్, జూన్ 13— కే యా న్ రిక్రియేషన్ క్లబ్బువారు జూనియర్‌లకు నిర్వహించిన బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్సులో ఇద్దరేసి పాల్గొనే వాటిలో అంతిమపోటీ నిన్న సికిందరాబాద్‌లో జరిగింది.

అందులో శేష్మాన్ రిక్రియేషన్ క్లబ్బు 'ఏ' జంట (చంద్రశేఖర్, మల్లేష్) షహీన్ క్లబ్బును (షఫి, గులాం జీలాని) 29-11, 29-11 పాయింట్లతో ఓడించారు

ఇండియాపై ఫ్రాన్సుకు తుది విజయం

దేవిస్ కప్పు టెన్నిస్ పోటీలలో

పారిస్, జూన్ 13—దేవిస్‌కప్పు టెన్నిస్ టోర్నమెంట్సులో ఫ్రాన్సు ఇండియాలమధ్య పోటీ నేడు పూర్తి అయింది. ఫ్రాన్సు 4-1 మ్యాచీలతో విజయమొందింది. మొదటి మూడుమ్యాచీలను ఫ్రాన్సు గెలుచుకొన్నప్పుడే ఫ్రాన్సు విజయమొందినట్లే పరిగణించబడింది నిన్న ఒకమ్యాచీలోకృష్ణన్ గెలుచుకొనడంతో ఫ్రాన్సు, ఇండియాల స్కోరు 3-1 మ్యాచీలైనవి. నేడు ఫ్రెంచి ఆటగాడు రాబర్ట్ హైలెట్, శ్రీ నరేష్ కుమార్‌ను 3-6, 9-11, 6-4, 8-6 6-0 గేములతో ఓడించడంతో స్కోరు 4-1 మ్యాచీలయింది. విజయం ఫ్రాన్సుదేనని రూఢి అయింది

పాక్‌చే 3 వికెట్లకు 50 పరుగులు

ఇంగ్లండుతో మొదటి టెస్టు పోటీ ప్రారంభం

లండన్, జూన్ 14—ఇంగ్లాండు, పాకిస్తాన్‌లకు మొదటి టెస్టు క్రికెట్ పోటీ నేడు-వరుసగా మూడు రోజులు వర్షం మూలాన వాయిదా వేయబడిన పిమ్మట-ప్రారంభమైంది. నేడైనా లంచ్‌కు ముందు పోటీ సాధ్యం కాలేదు.

మొదట పాకిస్తాన్ బ్యాటింగ్ ప్రారంభించి, ఆట ఆపు చేసేవరకు మూడు వికెట్లు పోగొట్టుకొని 50 పరుగులు గావించింది.

బాపట్లలో క్రీడోత్సవం

బాపట్ల, జూన్ 12—బాపట్ల పట్టణ కమ్యూనిస్టు కమిటీ యాజమాన్యాన శ్రీ దివ్యకుల శేషశాస్త్రి స్మారక ఆటల పోటీలు యీ నెల 6 వ తేదీనుంచి 9 వ తేదీవరకు జరిగినవి బాడ్మింటన్ డబుల్సు ఫైనల్సులో ఉద్దు అండ్ పార్ట్‌నర్, రైల్వే రిక్రియేషన్‌క్లబ్‌ను ఓడించారు. చెడుగుడు ఫైనల్సులో వెంకటేశ్వర మెమోరియల్ టీమ్ (సత్యనారాయణపుర అగ్రహారం) రైలుపేట హనుమాన్ టీముపై గెలిచారు. ఆరు మైళ్ళ సైకిల్ రేసులో శ్రీ లింగినేనినారాయణ, (పెదవడ్లపూడి). ప్రథములుగాను, కారంచేటి శివానందశాస్త్రి (మర్రిపూడి) రెండవవారుగాను వచ్చారు.

ఈ సందర్భంలో 9 వ తేదీ సాయంకాలం శేషశాస్త్రి మైదానంలో శేషశాస్త్రి తృతీయ స్మారకసభ జరిగింది సభకు పూర్వం ప్రభలతో ఊరేగింపు ఉత్సవము జరుపబడింది. స్మారకసభకు బాపట్ల తాలూకా కమ్యూనిస్టు కమిటీ అధ్యక్షులు శ్రీ పి శ్రీరాములుగారు అధ్యక్షత వహించారు. మునిసిపల్ వర్కర్ల సంఘం అధ్యక్షులు శ్రీ యస్. రాధాకృష్ణమూర్తిగారు సంఘం తరపున శ్రద్ధాంజలి ఘటించారు. బెజవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తమ్మన పోతరాజుగారు ఉపన్యసించారు దివి తాలూకా ప్రజా నాట్యమండలి వారు "రాజకీయ గయోపాఖ్యానము" అను నాటకం ప్రదర్శించారు నాజరు దళంవారు 'కష్టజీవి' బుర్రకథ చెప్పారు.

ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు పంచిపెట్టబడినవి ప్రథములుగా గెలిచినవారికి రజిత పాత్రలను రన్నర్సు అప్‌కు వెండి మెడల్సు యివ్వబడెను పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ చల్లా కోటేశ్వరరావుగారి వందనములతో సభ ముగిసింది. (మ వి)

చెన్నపురిలో జరగనున్న నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్పు టోర్నమెంట్స్‌లో పాల్గొనబోయే ఆంధ్రాటీము కెప్టెన్, శ్రీ యస్. హనుమంతరావు గారు.

గురుకుల విద్యావనం

జులై నెలనుండి మాధ్యమిక పాఠశాల ప్రారంభం

గుంటూరు, జూన్ 12—శ్రీ గురుకుల విద్యావనం ప్రధానకార్యదర్శి శ్రీ జి వి. పున్నయ్యశాస్త్రిగా రిలా వ్రాస్తున్నారు:

"గుంటూరుతాలూకా పేరేచర్ల గ్రామం సమీపంలో గురుకుల విద్యాలయమును నెలకొల్పుటకై గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న కృషిఫలితంగా 1954 జులై మాసం నుంచి మాధ్యమిక పాఠశాల(మిడిల్ స్కూల్) ప్రారంభించబడుచున్నది. ఇది నూతన విద్యా విధానాన్ని బోధించే సంస్థ. విద్యాలయంలోనే వుండి చదువుకొనగోరే విద్యార్థులకు మాత్రమే ఈ పాఠశాలలో ప్రవేశం వుంటుంది.

"అయితే ప్రథమ సంవత్సరమయినందున ఈ యేటికి మాత్రం విద్యాలయానికి అతి సమీపంలోగల గ్రామాలవిద్యార్థులకు తమ ఇండ్లవద్దనుండి వచ్చిచదువుకొనే ఏర్పాటు వుంటుంది. వచ్చే సంవత్సరంనుండి విద్యాలయంలోనే వుండి చదువుకొనగోరే వారికి మాత్రమే ప్రవేశంవుంటుంది.

"కనుక ఈ సంవత్సరంపాఠశాలలో చేరగోరు విద్యార్థుల తల్లిదండ్రులు "శ్రీ జి. వి పున్నయ్యశాస్త్రి, ప్రధానకార్యదర్శి, శ్రీ గురుకుల విద్యావనం, పాత గుంటూరు గుంటూరు" చిరునామాకు వ్రాసి పూర్తి వివరాలు తెలుసుకొనవచ్చును"

మద్రాసు ఇన్స్యూరెన్సు క్లబ్

మద్రాసు, జూన్ 12— జూన్ 12 వ తేదీని ది నేషనల్ ఇన్స్యూరెన్సు కంపెనీ భవనంలో జరిగిన "ఇన్స్యూరెన్సు క్లబ్బు" సర్వసభ్య సమావేశంలో ఈ క్రిందివారు 1954-55 సంవత్సరమునకు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడ్డారు

అధ్యక్షులు: శ్రీ ఆర్. పార్థసారధి (నేషనల్). ఉపాధ్యక్షులు - శ్రీ టి యస్ ముత్తుస్వామి(స్టాండర్డు జనరల్). శ్రీ యస్. రామాచార్ (హిందుస్థాన్ ఐడియల్): గౌరవ కార్యదర్శి: శ్రీ యస్ వెంకటకృష్ణన్(పిట్స్‌). కోశాధికారి:- శ్రీ యం. వెంకటేశ్వర్లు, (నేషనల్).

స్కూల్ ఫైనల్ సప్లిమెంటరీ పరీక్షలు

మద్రాసు, జూన్ 12—ఆంధ్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖ కమిషనర్ కార్యదర్శి శ్రీ ఎన్. వేణుగోపాలనాయుడుగారు ఇలా ప్రకటిస్తున్నారు.

స్కూల్‌ఫైనల్ సప్లిమెంటరీ పరీక్షలు 1954 అక్టోబరు 15 వ తేదీని, ఆ తర్వాత కొన్నిరోజులలోను జరుపబడుతాయి. ఆంధ్ర ప్రభుత్వం సెకండరీ ఎడ్యుకేషన్‌బోర్డు కార్యదర్శికి అభ్యర్థులు తమ దరఖాస్తులను పంపుకొనడానికి ఆఖరురోజుగా 1954 జులై 31 వ తేదీ నిర్ణయించబడింది. ఆ తర్వాత దరఖాస్తులు తీసుకొనబడవు ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు జూన్ 24 వ తేదీతో వెలువడే ఆంధ్ర గెజెట్టులో ప్రకటించబడుతాయి.

న్యూస్ ప్రింట్ అమ్మకం

దిగువ సైజులలో న్యూస్ ప్రింట్ అమ్మబడును.

డబుల్ డెమ్మీ, డబుల్ క్రౌన్, డబుల్ ఫుల్సుకేప్, సింగిల్ క్రౌన్, సింగిల్ ఫుల్సుకేప్. పౌ. 1 కి రు 0—6—6 లు.

వివరములకు : బాక్సు నెం 120 కేరాఫ్ "ఆంధ్రప్రభ" మద్రాసు.

శాసన సభ్యుల హక్కులపై స్పీకర్ల సభలో చర్చ

శ్రీనగర్‌లో సమావేశం ప్రారంభం

శ్రీనగర్, జూన్ 14—

ఇండియాలోని శాసనసభల అధ్యక్షుల సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది. ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద శాసన సభ్యులను అసెంబ్లీ ఆవరణలో అరెస్టు చెయ్యవచ్చునా, లేదా అనే విషయం చర్చకు వచ్చినప్పుడు, చట్టాల అమలు యథాప్రకారం జరిగి తీరవలసిందేనని వారు నిర్ణయించారు.

అసెంబ్లీ సమావేశం సాగుతుండగా శాసన సభ్యులను అరెస్టు చెయ్యకూడదనీ, అయితే, సమావేశం ముగిసిన తర్వాత స్పీకర్ అనుమతితో అసెంబ్లీ ఆవరణలో అరెస్టు చెయ్యవచ్చునని ప్రకటించబడింది

అసెంబ్లీ ఆవరణకు వెలుపల ఏ శాసన సభ్యుడినైనా అరెస్టు చేస్తే ఆ విషయం స్పీకర్‌కు తెలియజెయ్యవలసి వుంటుంది.

ప్రెసిడెంట్, గవర్నర్లు శాసనసభలలో ప్రసంగాలు చేసేటప్పుడు జరిగే వాకౌట్‌లను గురించి సమావేశంలో ద్వివిధాభిప్రాయాలు ప్రకటించబడినాయి సభ్యులు యిటువంటి కృత్యాలకు పూనుకొంటే శిక్షించడానికి వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని లేదా కొన్ని నిబంధనలను రూపొందించాలని ఒక వర్గం వారు అభిప్రాయపడగా అది సభ్యుల సద్భావానికే వదిలెయ్యాలని మరొక వర్గంవారు అభిప్రాయపడ్డారు.

ఒక సభలో (అసెంబ్లీలోకాని, కౌన్సిల్‌లో కాని) సభ్యత్వం వహించిన మంత్రి రెండవ సభ హక్కులకు ఏదైనా భంగం కలిగించినపుడు అతడిపై క్రమశిక్షణ చర్య తీసుకోవచ్చునా అనే విషయంలోను, అట్టి సందర్భంలో క్రమశిక్షణ చర్య తీసికోవలసిందేనని ఆ సభ తాలూకు "హక్కులసంఘం" సిఫారసు చెయ్యవచ్చునా అనే విషయంలోను సమావేశం కిందివిధంగా అభిప్రాయపడింది.-

"మంత్రి తాను సభ్యత్వం వహించని సభలో ప్రసంగించవచ్చు మంత్రులకు కొన్ని హక్కులున్నాయి దాంతోపాటు కొన్ని బాధ్యతలు కూడా వున్నాయి"

శ్రీ ఎన్. వి ఛటర్జీ ప్రసంగం సందర్భంగా ఇటీవలనే పార్లమెంట్‌లో ఈ సమస్య ఉత్పత్తిల్లింది కనక, పార్లమెంట్ తాలూకు సంయుక్త హక్కుల సంఘం నివేదిక వచ్చేవరకు వేచివుండవచ్చునని సమావేశం అభిప్రాయపడింది అటుపిమ్మటనే ఈ విషయమై ఎట్టి చర్య తీసికోవచ్చునో నిర్ణయించబడుతుంది వచ్చే ఏడు దీనిపై చర్చ జరుగుతుంది

లోక్ సభ స్పీకర్ శ్రీ జి. వి మౌలంకర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు దేశంలో అసెంబ్లీల స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, కౌన్సిల్స్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు 50 మంది, 45 మంది కార్యదర్శులతో కలిసి హాజరైన ఈ సమావేశం మూడు రోజుల పాటు జరగగలదని తెలుస్తున్నది.

డెలిగేట్లకు స్వాగతం చెబుతూ జమ్మూ-కాశ్మీర్ అసెంబ్లీ స్పీకర్ మిస్టర్ జి. ఆర్. రంజూ యిలా అన్నారు.—

"కాశ్మీర్ ప్రజలకు ఇండియా ప్రజలు మార్గదర్శకత్వం వహిస్తే, మా పోరాటాన్ని తుదివరకు సాగించి, మా ఉద్యమ్యాన్ని విచ్ఛిన్నం చెయ్యాలని చూస్తున్నవారి తంత్రాలను భగ్నం చేస్తాం. గడచిన 23 సంవత్సరాలలోను కాశ్మీర్ బలమైన ప్రజాస్వామికోద్యమాన్ని నిర్మించింది పరస్పర సహనంలోను, మత సామరస్యంలోను మేము తక్కిన దేశానికంతకు మార్గదర్శకత్వం వహించాం

మౌలంకర్ ప్రసంగం

శ్రీ మౌలంకర్ తన అధ్యక్షోపన్యాసంలో యిలా పేర్కొన్నారు.—

"కాశ్మీర్ జాతీయంగానూ, అంతర్జాతీయంగాను కూడా ఒక విచిత్రమైన ప్రతిపత్తిలో వున్నది భారత రాజ్యాంగం ప్రకారం ఇండియాతో దానికి గల సంబంధం కూడా విచిత్రమైనదే. కాశ్మీర్‌కు ప్రత్యేకంగా ఒక రాజ్యాంగ పరిషత్తు వున్నది; కాశ్మీర్ రాజ్యాంగాన్ని అది రూపొందిస్తున్నది అయినా అది ఇండియన్ యూనియన్‌లో విలీనమైవున్నది. ముఖ్యమైన విషయాలలో భారత రాజ్యాంగం కాశ్మీర్‌కు వర్తిస్తుంది అంటే కార్యాచరణకు సంబంధించినసకల విషయాలలోను కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగంగా మారిపోయింది కాశ్మీర్ సోదరులు అలాగే భావిస్తున్నారు ఈనాటి పరిస్థితులనుబట్టి, ఈ సమావేశాన్ని యిక్కడ జరపవలసిందని వారు పంపిన ఆహ్వానానికి చాలా ప్రాధాన్యమున్నది."

నెహ్రూ లేఖ

తర్వాత కిందటి సమావేశంలో చెయ్యబడ్డ నిర్ణయాల అమలుకు తీసికొన్న చర్యలను శ్రీ మౌలంకర్ వివరించారు వివిధ శాసనసభల సెక్రటేరియెట్‌లను ప్రభుత్వపు అజమాయిషీ కిందగాక, స్వతంత్రంగా వుండాలని కిందటి సమావేశంచేసిన తీర్మానంపై పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖను ఆయన చదివి వినిపించారు అటువంటి సెక్రటేరియెట్‌లవల్ల కొంత మేలు కలిగినప్పటికీ, పార్ట్ "సి" రాష్ట్రాలపై అదనపుభారం వెయ్యడమనే చిక్కుకూడా వున్నదని ఆ లేఖలో పండిట్ నెహ్రూ పేర్కొన్నారు ఆ విషయం అక్కడ ఆగిపోయిందని శ్రీ మౌలాంకర్ తెలియజేశారు

శాసనసభలు యిప్పటికంటె కట్టుదిట్టంగా సమర్థంగా పనిచెయ్యాలంటే పరిష్కరించవలసిన కొన్ని సమస్యలను గురించి శ్రీ మౌలంకర్ తర్వాత చర్చించారు ముఖ్యంగా ఈ నాడు ప్రభుత్వాల కార్యకలాపాలు ఎంతో విస్తరిల్లినాయి కనుకను దానివిబట్టి శాసన నిర్మాణంకూడా ఎక్కువైపోతున్నది కనుక శాసనసభ సంవత్సరంలో ఎంతకాలం సమావేశమై వుండాలనేది ముఖ్యమైన సమస్యగా యేర్పడింది.

శ్రీ మౌలంకర్ యిలా అన్నారు:

"ఇదివరకు వున్న పోలీసు రాజ్యంస్థానే యిప్పుడు శ్రేయోరాజ్యం యేర్పడింది అందువల్ల శాసననిర్మాణ లక్ష్యం ప్రభుత్వం విధానాల స్వభావం మారిపోయినవి ప్రభుత్వంపై శాసనసభకు గల తనిఖీలోను, అజమాయిషీలోను మార్పువచ్చింది. ప్రభుత్వంపై కంట్రోలు వుండడం చాలా అవసరమే కావి, అది మించితే మాత్రం శాసనసభ లక్ష్యమే వితథమౌతుంది. అందువల్ల అటు యిటూ కాకుండా, జాగ్రత్తగా సమరస స్థితిని సాధించాలి"

పంజాబ్ అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ సత్యపాల్ మృతికి మైసూరు అసెంబ్లీ స్పీకర్ శ్రీ సిద్దయ్య మృతికి సమావేశం సంతాపం ప్రకటించింది

ఆంధ్రలో జాతీయ విస్తరణ ప్రణాళికలు

ఆగస్టులో మరి 25 బ్లాకులకు ప్రారంభోత్సవం

కర్నూలు, జూన్ 15—జాతీయ విస్తరణ పథకంకింద ఆంధ్రరాష్ట్రంలో మరి 25 బ్లాకులకు ఈ ఏడాది ఆగస్టు 15 వ తేదీన ప్రారంభోత్సవం జరగగలదని తెలుస్తున్నది ఇప్పటికి ఇలాంటివి 22 బ్లాకులలో పని జరుగుతున్నది ఒక్కొక్క బ్లాకుకు సాంఘిక విద్యాప్రచారకులుగా ఒక ఆడ ఆర్గనైజర్, ఒక మొగ ఆర్గనైజర్ వున్నారు కొత్తగా ప్రారంభించే బ్లాకులను గురించి జులైలో తుది నిర్ణయాలు జరగగలవట

ఈ 25 బ్లాకులకు మొత్తం 50 మంది సాంఘిక విద్యాప్రచారకులు అవసరమని, పట్టభద్రులుగా వుండడమే కాకసాంఘిక సేవా కార్యక్రమంలో శ్రద్ధయిదు సంవత్సరాల అనుభవం కలవారిని మాత్రమే ఈ బ్లాకులకు అర్గనైజర్లుగా నియమిస్తారు జులై 15 వ తేదీన గాంధీగ్రాంలో తర్ఫీదుకు 50 మంది అర్గనైజర్లను ఆంధ్ర ప్రభుత్వంపంపిస్తున్నది కూడా.

గిద్దలూరు, జూన్ 12—

కంభం తాలూకా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ మొన్నను గిద్దలూరులో సమావేశమై రామమూర్తి కమిటీ నివేదికలో మధ్య నిషేధం పూర్తిగా జయప్రదం చేయగల సూచనలను అమలుజరపాలని ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు మాజీ గల్లుగీతవారికి పూర్తి పని చూపించడమే కాక ప్రభుత్వానికి ఆదాయాన్ని కూడా సమకూర్చే విధంగా ప్రభుత్వం ఆధ్వర్యాన నీరాతీతను సమర్థిస్తూ, తీర్మానించారు కూడా.

మునిసిపాలిటీల హెల్త్ సిబ్బందిని తగ్గించవచ్చు

ఛెయిర్మెన్, కమిషనర్ల సమావేశంలో స్థానిక స్వపరిపాలన మంత్రి సూచన

నెల్లూరు, జూన్ 14—నిన్న ఉదయం ఇచ్చట ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ చెయిర్మన్ల కమిషనర్ల సభకు స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ వి తిమ్మారెడ్డిగారు ప్రారంభోత్సవం జరుపుతూ, స్థానిక సంస్థలు అవసరమైనప్పటికీ, వాటి నిర్వహణ సంతృప్తికరంగా లేదన్నారు. ఎలుచోట్ల మునిసిపాలిటీలు ప్రజలకు అత్యవసరమైన మంచినీటిని కూడా సంతృప్తికరంగా సరఫరా చేయలేక పోతున్నవని ప్రజలనేటి రోడ్ల విషయం వేరుగా చెప్పనక్కరలేదని అన్నారు [ఈ సభ వార్తను సంగ్రహంగా ఆదివారంనాడే ఆంధ్రప్రభ ప్రచురించింది. ఇప్పుడు వివరాలు ప్రచురిస్తున్నాము-ఎడిటర్]

ఈ స్థానిక సంస్థల నిర్వహణలో సంస్కరణలు అవసరమని తాము కూడా అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు నేటి విధానంలో లోపాలేవి? ఎక్కడ వున్నవి? ఎవరు బాధ్యులు? అవి కూడా విచారించి, నిర్ణయించవలసి వున్నదని, ఈ పరిస్థితుల్లో ఇట్టి సమావేశం తమ సమష్టి సమస్యలను చర్చించి ఒక నిర్ణయానికి రావడానికి అవకాశం కలదని చెప్పారు

ఒక్కొక్క మునిసిపాలిటీ తమంతట తాము ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంకంటే పురపాలక సంఘాధ్యక్ష మండలి తరపున సామాన్య సమస్యలను గురించి ప్రభుత్వానికి నివేదించడం, వాటి పరిష్కారానికి ప్రయత్నించడం మేలని సూచించారు ప్రభుత్వం కూడా అట్టి నివేదికలను, అభ్యర్థనలను ఇతోధిక శ్రద్ధగా విచారించడానికి అవకాశం కలదని చెప్పారు ఈ సమావేశంలో చేయబడే నిర్ణయాలు కేవలం చెయిర్మన్‌ల దృష్టితోగాక విశాల దృక్పథంతో చేయవలెనని, మీరు మిక్కిలి అట్టి తీర్మానాలు అవరణ సాధ్యమైనవిగా వుండవలెనని సలహాయిచ్చారు

మునిసిపల్ చెయిర్మన్‌లు జీత భత్యాలు లేని ప్రజా ప్రతినిధులు కాబట్టి వారి సలహాలు, సూచనలకు ప్రభుత్వం విలువ ఇవ్వవలసి వున్నదని మంత్రి అన్నారు మునిసిపాలిటీలలో నిర్మాణాత్మక కృషికి గల అవకాశాలను గురించి ప్రస్తావిస్తూ, పాడి, పంటల క్షేత్రాలను నెలకొల్పి లాభసాటిగా నిర్వహించవచ్చునని, విశాఖపట్నంలో ఆవిధంగా జరుగుతున్నదని అన్నారు.

మునిసిపల్ కౌన్సిల్‌కు, అధికారులకు మధ్యగల సంబంధములను ప్రస్తావిస్తూ, ఉద్యోగులు పౌరజీవితాభివృద్ధికి జరిగేకృషికి సద్దు తగలరాదని, పురపాలక సంఘాలతో సహకరించవలెనని అన్నారు. లోగడ ప్రభుత్వోద్యోగులు ప్రజలపై అధికారం చలాయించుటకు నియమింపబడినవారమని భావించినప్పటికీ, నేడు ఆ పరిస్థితులు మార్పుచెందాయని, ప్రజాసేవకే వారు నియమించబడినట్లు గ్రహించాలని వక్కాణించారు చట్టాలు లెక్కకు మిక్కుటంగా వున్నమాట నిజమేనని, వీటిలో కొన్ని పరస్పర విరుద్ధంగాకూడా వున్నవని,అంతమాత్రాన చట్టప్రకారమే నడచుకొనే పక్షంలో పరిపాలన కుంటుపడి, అభ్యుదయం స్తంభించిపోగలదు కనుక,ఏ చట్టమైనా ప్రజల క్షేమంకోసం ఉద్దేశించబడిందే కనుక దానిని ఆ విధంగా నే గ్రహించి అమలు జరపాలని సలహాయిచ్చారు ఇందుకు విభిన్నంగా వ్యవహరించే ఉద్యోగస్థుల విషయం తమ దృష్టికి తేబడినప్పుడు వారిపై చర్య తీసుకొనుటకు వెనుకాడనని హెచ్చరించారు

ఆహ్వాన సంఘాధ్యక్షులు తమ ఉపన్యాసములో పేర్కొన్న యిబ్బందులు, చిక్కులు తాము గుర్తించామని మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అన్నారు. వాటిని ఏ విధంగా సంస్కరించవలెనా అనే ప్రశ్నను గురించి ఆలోచించవలసి వున్నదన్నారు. మునిసిపాలిటీలలోని పబ్లిక్ హెల్త్‌శాఖ సిబ్బంది, ఇతర పల్లె ప్రాంతంలతో పోల్చిచూచి సపుకు అనవసరమని, ఆ శాఖపై వ్యయభారం తగ్గించడానికి అవకాశం కలదని తాము భావిస్తున్నట్లు సూచించారు

ఈ విషయాలను గురించి సమగ్రంగా పరిశీలించి, నిర్ణయాలు చేసినయెడల వాటిని రాష్ట్ర ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని, తర్వాత ప్లానింగ్ కమీషన్‌వారి పరిశీలనకు కూడా అందజేయబడగలవని చెప్పారు.

ముఖ్యంగా స్థానిక సంస్థలు ప్రభుత్వంలో అంతర్భాగమని గుర్తించాలని, వీటి రెండింటి మధ్య సామరస్యపూరిత సంబంధాలు యేర్పడవలెనని తాము ఆశిస్తున్నట్లు ప్రకటించారు మునిసిపాలిటీలలోని ఉద్యోగుల సర్వీసు నిబంధనలు, ఇతర విషయాలలో మార్పులను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, మునిసిపాలిటీలలోని వివిధ శాఖలను ఒక ఉద్యోగి అధికారం క్రిందకు తెచ్చుటకు ప్రయత్నాలు జరుగుతున్నవని కూడా తెలియజేశారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఎ వి సుబ్బారెడ్డిగారు తమ ఉపన్యాస ప్రారంభంలో, కవి తిక్కన, యోధాగ్రేసరుడు ఖడ్గ తిక్కన, ప్రసిద్ధిగన్న పాలకుడు మనుమసిద్ధి రాజులకు నిలయమైన నెల్లూరు ప్రాశస్త్యాన్ని గురించి ముచ్చటించారు.

శ్రీ సుబ్బారెడ్డిగారు తమ ఉపన్యాసం కొనసాగిస్తూ ఈ విధంగా చెప్పారు. "నేటి మునిసిపాలిటీల నిర్వహణలో వివిధశాఖలపై వివిధ ఉద్యోగులకు అధికారం, వారిమధ్య సహకారం లేనందున అభివృద్ధి ప్రణాళికలు అమలు జరపడంలో విలంబనజరుగుతున్నది. అట్టి పరిస్థితులను సమీక్షచేసి ప్రజాస్వామిక ప్రభుత్వంలో భాగస్వాములుగా స్వతంత్ర ప్రతిపత్తితో ఈ స్థానిక సంస్థలు వర్ధిల్లుటకు వీలుగా నేటి విధానం సంస్కరింపబడుటకు సూచనలు చేయడం ఈ సమావేశం లక్ష్యం, మునిసిపాలిటీల నిర్వహణలో అనుభవం గడించిన మనం ఇచ్చట జరిపే చర్చలు సంస్కరణలకు సహాయంగా, ఆదరణ సాధ్యమైనవిగా వుండగలవని ఆశిస్తున్నాను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నేటి స్థానిక సంస్థల పరిస్థితులు బాగులేవని గుర్తించినవి. పంచవర్ష ప్రణాళిక రచయితలు కూడా యీ స్థానిక స్వపరిపాలన విధానంలో తీవ్ర మార్పులు అవసరమని భావిస్తున్నారు.

"ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకం, వారు కౌన్సిళ్ళవల్ల కన్పరుస్తున్న వైఖరిని గురించి ఆలోచించవలసివున్నది. ఈ ఆఫీసర్లు అన్ని మునిసిపాలిటీలకు అవసరమా? అయితే, వారి అధికారము ఎంతవరకు?—అను విషయాలు కూడా గమనార్హాలు వీరిలో కొందరు తాము స్వతంత్రులు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే బాధ్యులమన్నధోరణిలోవ్యవహరిస్తున్నారు వీరుగాక, ఇతర ఆఫీసర్ల ధోరణి కూడా సహాయకారిగా లేదు ఎగ్జిక్యూటివ్ అధికారులకు, ఇతర ఆఫీసర్ల మధ్య— ఇతర ఆఫీసర్లు, కౌన్సిల్‌మధ్య సహాయ, సహకారాలు లేవు పబ్లిక్ హెల్తు ఆఫీసర్లు, ఇంజనీర్లు ఎగ్జిక్యూటివ్ అధికారులకేగాక, ఎన్నుకోబడిన చెయిర్మన్ కన్నా ఎక్కువవార మని భావించి వ్యవహరిస్తున్నారు ఈ పబ్లిక్ హెల్తు ఆఫీసర్లు అవసరమా అని నా సందేహం వీరివల్ల ప్రజాసామాన్యానికి యెక్కువ లాభం లేదు

"ఇట్టి చిక్కులు చాలవరకు తొలగింపబడుటకు వీలుగా ఈ అందరు ఆఫీసర్లపై ఏ ఒక్కరికైనా అధికార మివ్వాలి అందుకు చెయిర్మన్‌కాని, లోకల్ బోర్డ్సు ఇన్‌స్పెక్టర్ కాని నిర్ణయింపబడవచ్చు టౌన్ ప్లానింగ్ డిపార్టుమెంటు ధోరణి కూడా చిక్కులకు అవకాశమిస్తున్నది. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల నియామకం, రూల్సుమండి మినహాయింపు విషయాలపై అధికారం కౌన్సిల్‌వారికి సంక్రమింపజేయడం శ్రేయస్కరమని తోస్తున్నది.

"ఒకేవిధమైన యోగ్యతలు కలవారికి ప్రభుత్వోద్యోగుల వలె స్థానిక సంస్థలలో కూడా జీత భత్యాలు ఇవ్వడం సమంజసం కనీసం ఆర్థిక వసతి కల మునిసిపాలిటీలలో యీ విధానం అనుసరించబడుటకు ప్రభుత్వం అనుమతి నివ్వాలి

"నేటి మునిసిపాలిటీల ఆర్థిక స్థితిగతులు సంతృప్తికరంగా లేవు. బోటుగేట్లు, మోటారు బండ్లపై పన్ను రద్దుమూలంగా రాబడి తగ్గిపోయిన విషయం అందరికీ తెలిసిందే ఒకవైపు రాబడి తగ్గిపోగా, మరొకవైపు ప్రజావసరాల బాధ్యత హెచ్చుతున్నది. ఇందుకు పట్టణాలకు ప్రాథమికావసరాలైన డ్రెయినేజీ, మంచినీటి సప్లయి, విద్య, ఆరోగ్యం వసతులు కల్పించ లేకపోతున్నవి. మునిసిపాలిటీలు వీటన్నిటిని కల్పించే స్థితిలో లేవు రాష్ట్ర ప్రభుత్వం ద్రవ్యాభావంచేత సహాయపడలేకున్నది ఇట్టి పరిస్థితిలో మునిసిపాలిటీలలో వసూలు చేయబడే అమ్మకం పన్ను, లైబ్రరీ సెస్సులనుండి ఈ స్థానిక సంస్థలకు కొంతభాగం కోరడం అనుచితం కాదని భావిస్తున్నాను కేంద్ర ప్రభుత్వం కూడా విరివిగా ధనసహాయం చేయవలసి వున్నది.

"విద్యావిషయంలోకూడా కొన్ని మార్పులు అవసరం భవనాల నిమిత్తం గ్రాంట్లు పాత పద్ధతి ప్రకారం మునిసిపాలిటీలలో వసూలు చేయబడే విద్యపన్నుకు సమానమైన మొత్తం గ్రాంటుగా మంజూరు చేయవలెనని కోరుతున్నాను"

సాయంత్రం చెయిర్మన్‌లు, కమిషనర్లు ప్రత్యేక ప్రత్యేకంగా సమావేశమైనారు చెయిర్మన్‌ల సమావేశం బాపట్ల మున్సిపాలిటీ చెయిర్మన్ శ్రీ వి సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది పురపాలక సంఘాధ్యక్షుల మండలి నిబంధనావళి ఆమోదించబడింది తర్వాత కొన్ని తీర్మానాలు చేశారు కమిషనర్ల సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ రాఘవరెడ్డిగారు ప్రసంగించారు

తర్వాత నెల్లూరు మునిసిపాలిటీ ఉపాధ్యక్షులు జనాబ్ మహబూబ్ ఖాన్ గారు పురపాలక సంఘ భవనం ఆవరణలో ఆహ్వానితులకు తేనీటివిందు చేశారు రాత్రి శ్రీ ఎ వి సుబ్బారెడ్డిగారు, జనాబ్ మహబూబ్ ఖాన్ గారు విందుచేశారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 15—

	రు.	అ.	పై
అమ్మకం సన్ను			
సవరం చిల్లరధర	59	0	0
పొట్లా బంగారం	85	12	0
మూసా బంగారం	84	12	0
వెండి వందతులాలు	150	8	0
వెండి తులం 1-8	1	11	6

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	146	147-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎస్. ఎస్. ఎ. రెడీ		284-0-0
ఆముదం 500 తుడువక్కాడు		200-0-0
సేలం లోటస్, స్వాన్ బ్రాండ్ (కీళ్ళ పౌనుల) దస్తాలో సహి		17-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0-9
ఆరోన్స్ బ్రేండ్		29-12-9
ఎవరెస్టు బ్రేండ్		29-12-9
పంచదార (224 పౌనుల బస్తా)		
పార్కోసాన్		86-0-9
స్పానిష్(133 పౌనులు)	49-0-9	49-2-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 15—

	రు.	అ.	పై
అమ్మకం సన్ను			
పొట్లా బంగారం రెడీ ...	84	9	0
వెండి 100 తులాలు	155	1	0
సవరను	58	4	0

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 14—

నేటి ఓపెనింగ్	—	34 07
నేటి క్లోజింగ్	—	34 07

1954 జూన్ 16, బుధవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ శుద్ధ పూర్ణిమ
పూర్ణిమ సా॥ 4-23 గంటలవరకు
జ్యేష్ఠ స॥ 2-2 గంటలవరకు
వర్జ్యం: — —

లారీ ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మద్రాసు, జూన్ 14—పల్లావరం నుంచి మద్రాసుకు వస్తున్న ఒక లారీ దానిఎదురుగా నడచి వస్తున్న ఒక వ్యక్తిని ప్రమాదం నుంచి తప్పించడానికి ప్రయత్నించగా అకస్మాత్తుగా అది కుడివైపుకుపోయి రోడ్డు ప్రక్కన వున్న ఒక గోడకు ఢీకొన్నట్లు తెలుస్తున్నది

ఆ లారీ డ్రైవర్ అదృష్టవశాత్తు గాయాలు తగులకుండా తప్పించుకొనగల్గాడు ఆ లారీలో వున్న ఇద్దరు కూలీలకు మాత్రం వారు బయటకు దుముకడానికి ప్రయత్నించగా గాయాలు తగిలాయి లారీముందు భాగం దెబ్బతింది పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

బ్యాంగ్‌కాక్, జూన్ 14—ఉత్తర ఇండో చైనాలోని కమ్యూనిస్టులకు ఆయుధసహాయం చేస్తున్నారనే నేరారోపణతో ముగ్గురు మాజీ పార్లమెంటు సభ్యులను నేడు థాయ్‌లెండ్ పోలీసులు అరెస్టు చేశారు

కంపెనీ సమావేశము:

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కం. లి. మద్రాస్.

4-6-54-వతేదీ శుక్రవారం నాడు జరిగిన కంపెనీ షేర్ హోల్డర్ల నలభై ఎనిమిదవ వార్షిక సర్వసభ్య సమావేశమునందు డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు శ్రీ ఎన్. రామారావు ఇచ్చిన ఉపన్యాసము సంగ్రహ భాగాలు దిగువ ఇవ్వబడినవి.

మహాశయులారా!

ఈ సంవత్సరం మార్చి 13 వ తేదీన సింగపూరువద్ద విమాన ప్రమాదంలో మన లోగడ అధ్యక్షులు శ్రీ ఎం. సి టి. ఎం చిదంబరం చెట్టియార్ అసువులను కోల్పోయిన విషాద సంఘటన గురించే ఈ సమయమున మన మనస్సులు లగ్నమై ఉండడం సహజమే. ఈ విషాద సంఘటనవల్ల మనలను దైన్యం మావరించింది. ఆయన ఆకస్మిక మరణం, ఆయన కుటుంబానికి, ఈ కంపెనీకి, ఆయనకు సంబంధమున్న వివిధ సంస్థలకు, అసంఖ్యాకులైన మిత్రులకు కలిగించిన నష్టం అపారమైనది. 1931 లో ఈ కంపెనీ అధ్యక్షుడుగా ఎన్నుకొనబడి నప్పుడు ఆయన లేత ప్రాయంలో ఉండేవారు. ఆ పదవిని ఆయన మరణించేవరకు అలంకరించారు ఆయన దూరదృష్టి, అపూర్వ వ్యక్తిత్వం, వివేకవంతమైన ఆదర్శకత్వం మున్నగు వాటివల్లనే ఈ కంపెనీ ఇంత మహోన్నతదశకు రాగలిగిందని, ఇన్ని సంవత్సరాలుగా ఈ కంపెనీ మేనేజిమెంటు బోర్డులో ఆయన సహచరునిగా పని చేసిన నేను నిస్సందేహంగా చెప్పగలను శ్రీ చిదంబరం చెట్టియార్‌గారి మరణానికి మన సంతాపం తెలియజేస్తూ కంపెనీకి ఆయన చేసిన సేవకు మన ప్రశంసను రికార్డు చేయాలని మీరు వెల్లడించిన వాంఛ నాకు సంతృప్తి కలిగించింది

మన మాజీ అధ్యక్షులు శ్రీ చిదంబరం చెట్టియార్ స్మారకార్థం గౌరవ పురస్సరంగా అందరు నిలబడి రెండు నిమిషాలు మౌనంగా వుండాలని మిమ్ము కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామారావు

ఇక ఇప్పుడు, 31—12—1953 తేదీతో అంతమైన సంవత్సరానికి కంపెనీ లెక్కలను, డైరెక్టర్లబోర్డు నివేదికను మీకు సంతోషపూర్వకంగా సమర్పిస్తున్నాను కొంతకాలం నుంచి నివేదికయున్నూ, లెక్కలున్నూ మీ వద్దనే ఉన్నవి. కాబట్టి, అవి చదవబడినట్లుగా పరిగణించ వచ్చుననియే మీ అభిమతమని భావిస్తూ, వాటిని అందుకొని ఆమోదించవలసినదిగా మిమ్ము కోరుతున్నాను.

ఈ సంవత్సరంలో మనం సంపాదించిన నూతన వ్యాపారం రు. 3,79,25,695 ల విలువగల 13,266 పాలిసీలు వీటిమీద సాలుసరి ప్రీమియం రాబడి రు 21,47,758 లు.

పై నూతన వ్యాపారంలో సగటున ఒక్కొక్క పాలిసీకి భీమామొత్తం రు 2,858 లు ఇదే పద్దున క్రిందటి సంవత్సరం రు. 2,757 లు ఉండెను

31-12-53 నాటికి అమలులో ఉన్న మొత్తం వ్యాపారం రు 26,96,57,855 ల విలువగల 1,16,923 పాలిసీలు. అనగా రు. 2,04,88,897 ల విలువగల 3,583 పాలిసీలు హెచ్చినవి

ఈ సంవత్సరానికి కంపెనీ రెన్యూయల్ ప్రీమియం రాబడి రు 1,01,43,600 లు అనగా వెనుకటికంటె రు 4,93,491 హెచ్చినది వడ్డీ, డివిడెండ్లు, అద్దెలనుండి ఆదాయంపన్ను మినహా చేరిన ఆదాయం రు 28,73,169 ఈ మొత్తం నిరుడు రు 23,57,992 ఉండెను ఈ సంవత్సరంలో మీన్ లైఫ్ అస్యూరెన్సు ఫండ్ మీద ప్రతి ఫలం 4 32% (వెరశి) 3 82% (నికరం) నిరుడు ఇవి 4 27% (వెరశి) 3 25% (నికరం) ఉండెను

తనఖాల ఋణముల క్రింద రు. 40,657 ల ప్రత్యేక రిజర్వు ఏర్పాటు చేయబడింది. పుస్తకాల ప్రకారం, కంపెనీ మొత్తం పెట్టుబడులు రు 24,08,166 లు. వసూలు చేయదగిన లేదా మార్కెటు విలువలకంటె అధికంగా ఉన్నవి. వీటికిగాను రు 26,50,000 ల మన పెట్టుబడి రిజర్వులు అవసరమైన దానికంటె ఎక్కువగానే ఉన్నవి

ఈ సంవత్సరంలో జీవిత భీమానిధి రు. 63,17,545 లు పెరిగింది క్రిందటి సంవత్సరం ఈ మొత్తం రు 43,90 819, ఇపుడు మొత్తం అంతా రు 7,43,98,593

ఈ ఏడు పాలిసీ హోల్డర్లకు కంపెనీ చెల్లించిన నికరం మొత్తం రు 48,12,741 దీనిలో పాలిసీలు పరిపక్వమైనందువల్ల చెల్లించబడినమొత్తం రు 28,88,766 మరణముల వల చెల్లించిన మొత్తం రు 10 11 490 లు ఆన్యుయిటీలు సరెండరుకలిసి రు 8,12 480 లు కంపెనీ ప్రారంభంనుండి పాలిసీహోల్డర్లకు చెల్లింపబడిన మొత్తం రు. 3,43,07,415 లు

జీవిత భీమాకు మహోజ్వల భవిష్యత్తు

గత ముప్పదేండ్లలో జీవిత భీమా [illegible] ఇతోధికంగా పురోగమించడం ముదా[illegible] నప్పటికీ, 1952 అంతమున అమలులో[illegible] పాలిసీల సంఖ్య, మొత్తం జన[illegible] 1% కంటె తక్కువగా ఉండడం, [illegible] మనిషికి భీమా రక్షణ రు 25/-ల [illegible] కంటె తక్కువగా ఉండడం ఏమంత సం[illegible] దగ్గ విషయం కాదు అయినా ఇం[illegible] జీవిత భీమాకు మహోజ్వలమైన [illegible] కలదని నేను గట్టిగా నమ్ముతున్నా[illegible] ముందు ముందు జీవిత భీమా వ్యాపారం శీఘ్రంగా అభివృద్ధి పొందడానికి రెండు ముఖ్య[illegible] యాలు తోడ్పడగలవని భావిస్తున్నాను. [illegible] వనగా ఒకటి, ఇప్పుడు పరిశ్రమలు, [illegible] సాయము విస్తరింపడానికి బ్రహ్మాండమైన కృషి జరుగుతున్నది ఈ ప్రయత్నాలు జీవన ప్రమాణం పెంచడానికి, దేశ సౌభాగ్యం పెంపొందించడానికి తప్పక సత్ఫలితాలనివ్వగలవు రెండవది, మన సాంఘిక జీవితంలో అనేక మార్పులు జరుగుతున్నవి. హిందూ అవిభక్తకుటుంబ పద్ధతులు క్రమేణ విచ్ఛిన్నమవుతున్నవి ఆర్థిక రంగంలో, మొత్తంగా ఏక కుటుంబ దృష్ట్యా కాకుండ, వ్యక్తి గతంగా, స్వాతంత్ర్యం, స్వయం సమృద్ధి పొందడానికి ప్రాముఖ్యం ఇవ్వబడుతున్నది కుటుంబంలో నుంచి వ్యక్తులు విడదీయబడిన తరువాత, వారు జీవిత భీమా[illegible] లభించే రక్షణమీద ఎక్కువగా ఆధారపడ వలసి వస్తుంది

మన ప్రీమియం రేట్లు ఇటీవల చాలవరకు తగ్గించ[illegible]న్నామన్న విషయం మీకు సంతోషదాయకంగా ఉంటుందని భావిస్తున్నాను మృత్యు[illegible] సంఖ్యలో క్రమేణ ఏర్పడిన అనుకూల పరిస్థితులవల్లను, మన పెట్టుబడులపై ఎక్కువ ప్రతిఫలం చేకూరడంవల్లను నిర్వాహ ఖర్చులను సాధ్యమైనంతవరకు తగ్గించ[illegible] చేస్తుండడంవల్లను, ఈ ప్రీమియం రేట్లను తగ్గించడానికి సాధ్యమైనది క్రమేణ జీవిత భీమా ప్రతి సామాన్య మానవుని జీవిత విధానంలోను ఒక ముఖ్యాంశంగా ఉండగలదని ఆశిస్తున్నాను.

పాలిసీ హోల్డర్ల క్షేమాన్ని [illegible] దృష్ట్యంతో, కంపెనీల స్వాధీనంలో వున్న నిధుల నిర్వహణ గురించి, పెట్టుబడి గురించి, 1950 భీమాచట్టం క్రింద అనేక నిబంధనలు చేయబడ్డాయి అట్టి నిధులలో అధిక భాగం గవర్నమెంటు సెక్యూరిటీలలోను, అప్రూవ్డు సెక్యూరిటీలలోను పెట్టుబడి పెట్టాలనే నిబంధన విధించబడడంవల్ల, ఈ నిబంధనలు తీవ్రవిమర్శలకు గురియైనప్పటికీ, నిజానికి పెట్టుబడులను అదుపులో పెట్టవలసిన అగత్యం బాగా కనపడింది. అందువల్ల ఈ నిబంధనలు సకాలంలోనే ప్రవేశ పెట్టబడినవనడానికి సందేహం లేదు. భీమా చట్టంలో ఉద్దేశించిన పద్ధతుల మార్గంలోనే, పెట్టుబడుల మీద కట్టుదిట్టంగా నిర్బంధములు విధించవలసిన అవసరమును, వివేకతను, ఇరవై అయిదు సంవత్సరాల క్రితమే "యునైటెడ్ ఇండియా" గుర్తించి ఉండడం మనం సంతోషించదగ్గ విషయం. 1928 లో అమలులో పెట్టబడిన "ట్రస్టుడీడ్" కంపెనీకి చాల ఉపకరించింది. అయినా, ఈ విషయంలో భీమా చట్టం విధించిన బహుళ నిబంధనల దృష్ట్యా, ట్రస్టుడీడ్ ఆవశ్యకతగాని, ప్రయోజనంగాని ఇకముందు ఉండబోదనే నా అభిప్రాయం.

పెట్టుబడుల విషయం ముగించే ముందు బిల్డింగుల మీద మనం పెట్టిన పెట్టుబడుల గురించి కొంత చెప్పవలసి ఉన్నది మద్రాసు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ తదితర ప్రదేశాలలోని కంపెనీ భవనాలు కంపెనీకి మిక్కిలి అమూల్యమైన ఆస్తులుగా ఉన్నవి ఈ భవనాలు నిర్మింపబడిన నాటికంటె, నేడు వాటి మార్కెట్ విలువలు చాల హెచ్చుగా ఉన్నవి అయితే, మన లెక్కలలో మాత్రం ఈ మార్కెటు విలువల వ్యత్యాసమును ఇంకను మనం జమ కట్టుకోలేదు అందువల్ల, బిల్డింగుల విషయంలో కంపెనీ పుస్తకాలలోని విలువలకున్నూ, వాటి యథార్థమైన మార్కెట్ విలువలకున్నూ మధ్యనున్న పెద్ద వ్యత్యాసం, కంపెనీ స్థితి బలపరచడానికి, పాలిసీ హోల్డర్ల రక్షణ అధిక పరచడానికి. ఒక విధంగా దాచి పెట్టుకొన్న రిజర్వుగా ఉపకరించగలదు.

విదేశాలలో మన వ్యాపారాభివృద్ధి సందర్భంలో, మలయా, సిలోనులందు ఇటీవల లోకల్ బోర్డులను స్థాపించినాము త్వరలోనే ఈ బోర్డులు కంపెనీకి లాభదాయకంగా పనిచేసి, ఆదేశాలలో కంపెనీ వ్యాపారమును అభివృద్ధి పరచగలవని ఆశిస్తున్నాము కంపెనీ వ్యవహారాలలో అత్యంత శ్రద్ధతీసుకొని పాటుపడుతూ అప్పుడప్పుడు అమూల్యమైన సలహాలను ఇస్తున్న లోకల్ అడ్వయిజరీ బోర్డులకు, మీ తరపున కృతజ్ఞతను తెలియపరుస్తున్నాను,

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ప్రశంసాపాత్రంగా పనిచేస్తున్న మన సిబ్బందికి, డాక్టర్లకు, ఫీల్డు వర్కర్లకు, ఏజంట్లకు ఈ అవకాశం పురస్కరించుకొని మన[illegible] తను తెలియపరచుచున్నాను

10—6—1954.

బ్రహ్మసముద్రం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పై దౌర్జన్యం

కంబదూరు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్‌పై ఫిర్యాదు

అనంతపురం, జూన్ 9—కల్యాణదుర్గం తాలూకా కంబదూరు పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ రామయ్య, స్టేషన్ రైటరు అంజనేయులు కానిస్టేబిల్ హలావుద్దీన్‌గార్లు ఐ. ఓబయ్య అనే కాంగ్రెసువాది కలసి కల్యాణదుర్గం తాలూకా బ్రహ్మసముద్రం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. హనుమంతరావుగారిని బస్సు నుంచి క్రిందికి లాగి కొట్టి ఆయనవద్ద గల రెవిన్యూ వసూళ్ళ సొమ్ము రు 376 లు తీసుకొని పోలీసుస్టేషన్‌కు తీసుకుపోయి అచ్చట తిరిగి తీవ్రంగా కొట్టి జూన్ వ తేదీన చీకటిపడేవరకు పోలీసు లాకప్‌లో వుంచారనీ. ఆ తర్వాత స్వంత పూచీపై విడుదలచేశారనీ పేర్కొంటూ అనంతపురం సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టులో గత సోమవారంనాడు శ్రీ హనుమంతరావుగారి తరపున అడ్వకేటు శ్రీ యం రామప్పగారు ఒక ఫిర్యాదు దాఖలు చేశారు

సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ వై. పంపనగౌడగారు ఫిర్యాదు దాఖలు చేసు పిటిషనర్ స్టేటుమెంటు రికార్డు చేసుని ముద్దాయిలకు సమ్మన్లు జారీ చేస్తూ కేసు దారణ వాయిదావేశారు.

ఫిర్యాదులో క్రిందివిధంగా పేర్కొనబడింది:—

శ్రీ కె. హనుమంతరావుగారు బ్రహ్మసముద్రం రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. కంబదూరు ఫిర్కా రాళ్ళ అనంతపురం గ్రామంలో రెవిన్యూ బకాయిల వసూలుకు ఆయనను తహసీల్దారు పంపించారు 1 వ తేదీన కొంత భూమివన్ను వసూలుచేసి రెండవ తేదీన కల్యాణదుర్గం వెళ్ళి ట్రెజరీలో డబ్బు జమకట్టే నిమిత్తం కంబదూరుకు వచ్చి కండక్టరు అనుమతితో బస్సులో ఎక్కి కూర్చున్నారు. టిక్కెట్టు తర్వాత యిస్తానని కండక్టరు చెప్పాడు. కొంచెం సేపటికి శ్రీ ఓబయ్య ఒక పోలీసు కానిస్టేబిల్‌తో అచ్చటికి వచ్చి తనకు, సబ్-ఇన్‌స్పెక్టరుకు రెండు సీట్లు రిజర్వు చేయమని చెప్పాడు. వారికి చోటు యిచ్చే నిమిత్తం కండక్టరు శ్రీ హనుమంతరావుగారిని దిగిపొమ్మనగా ఆయన నిరాకరించారు. అంతట పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ రెవిన్యూ ఇన్‌స్పెక్టరును బస్సునుంచి క్రిందికిలాగి కొట్టి స్టేషన్‌కు తీసుకుపొమ్మని ఆజ్ఞాపించారు. అక్కడ కూడా తిరిగి సబ్-ఇన్‌స్పెక్టర్, కానిస్టేబిల్సు రెవిన్యూ ఇన్‌స్పెక్టరును కొట్టి ఆయనవద్ద గల రెవిన్యూ వసూళ్ళ బాపతు డబ్బును తీసుకుని పోలీసు లాకప్‌లో వుంచారు. సాయంత్రం సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ హనుమంతరావుగారిని పూచీకత్తుపై వదిలివేస్తూ డబ్బు తిరిగి

జరిగిన ఫిర్యాదు కల్యాణదుర్గంవెళ్ళి జరిగిన తహసీల్దారుకు రిపోర్టుచేసి తన గాయాలకు మెడికల్ సర్టిఫికెట్టు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ సెలవుమీద వున్నందున రెవిన్యూ-అధికారి హోదాతో ఫిర్యాదులు చేయడానికి అనుమతించడం ఆలస్యం కాగలదనే వుద్దేశంతో వ్యక్తిగత హోదాలో ఇప్పుడు ఫిర్యాదు దాఖలు చేయడమైనది.

పెద్దపప్పూరు దొమ్మీకేసు

పెద్దపప్పూరు గ్రామంలో ఇటీవల జరిగిన దొమ్మీసందర్భంలో ముద్దాయిగా వున్నవారిలో చాలామంది ముఖ్యులు ఇంకా పరారీలోనే వున్నట్లు తెలుస్తున్నది దాగల్లు, పెద్దపప్పూరు గ్రామాలలో శాంతిభద్రతల రక్షణకు రెండు రిజర్వు పోలీసుదళాలు మకాంచేస్తున్నవి ఈ సందర్భంలో కల్లోలానికి గురిఅయిన గ్రామాలలో "ప్యూనిటివ్" పోలీసులను నియమించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది

తెలంగాణా రచయితల సంఘం వేములవాడ శాఖ

వేములవాడ జూన్ 9—ఈ నెల 5 వ తేదీన తెలంగాణ రచయితలసంఘం వేములవాడ శాఖ పక్షాన రాజరాజేశ్వరీ దేవాలయ కళ్యాణ మంటపంలో సాహిత్యసభ జరిగింది పలువురు పండితులు, ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్న ఈ సభకు శ్రీ జి. శంకరశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. తెలంగాణ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి నారాయణ రెడ్డిగారు సభను ప్రారంభిస్తూ సర్వతోముఖ చైతన్యానికి సంస్థల ఆవశ్యకతను వివరించారు రచయితల సంఘం కార్యక్రమాలు సర్వవ్యాప్తం కావడంలో శాఖలపాత్ర ప్రశంసనీయమైనదని అన్నారు

తర్వాత స్థానిక సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వేదాంత శిరోమణి శ్రీ వఝల చంద్రమౌళి శాస్త్రి, శ్రీ జి. సురమౌళిగారు ప్రసంగించారు.

వేములవాడశాఖ కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షుడు: శ్రీ జి. శంకర శాస్త్రి, ఉపాధ్యక్షుడు: మునుగోటి కృష్ణమూర్తి, కార్యదర్శి: శ్రీ ప్రతాపమృత్యుంజయం. సహాయ కార్యదర్శులు: శ్రీ అప్పాల మనోహరం, శ్రీ గింగా రెడ్డి, కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు మామిడిపెల్లి సాంబశివ శర్మ, వఝల సాంబశివ శర్మ, బేటి సాంబశివ శర్మ, శంకర్రామ్, యం. గుండయ్య, గోపీనాథంగార్లు.

High Fluidity
LIBERTY INK
అత్యావశ్యము
16. BROADWAY-MADRAS-1

గుంటూరులో లా కాలెజి స్థాపనకు విజ్ఞాపన

నర్సరావుపేట తాలూకా విద్యార్థుల తీర్మానం

నర్సరావుపేట జూన్ 14—గత 6 వ తేదీ ఆదివారం నర్సరావుపేట తాలూకా డెమొక్రాటిక్ విద్యార్థి యూనియన్ ప్రథమ మహాసభ మురికిపూడిలో శ్రీ కె నారాయణరావు (జిల్లాశాఖ కార్యదర్శి)గారి అధ్యక్షతన జరిగింది మహాసభకు తాలూకాలోని వివిధ హైస్కూళ్ళనుంచి 45 మంది ప్రతినిధులు హాజరైనారు

ప్రతినిధుల సమావేశానికి శ్రీ కె నారాయణరావు అధ్యక్షత వహించారు ప్రతినిధులు తాలూకాలోని హైస్కూల్సు సమస్యలను గురించి, వాటి పరిష్కారమార్గాలను గురించి దర్చించారు. శ్రీ కె నారాయణరావుగారు యూనియన్ ఆశయాలను వివరించారు

తదుపరి గుంటూరులో 'లా' కాలేజీని ఏర్పాటు చేయాలని సెప్టెంబరు, అక్టోబరులలో ప్యాస్ అయిన విద్యార్థుల కుపయోగకరంగా కొన్ని కాలేజీలను స్థాపించాలని, నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని రద్దుచేసి, కుప్పుస్వామి కమిటీ సిఫార్సులను వెంటనే అమలు పరచాలని తీర్మానించారు

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ స్థాపనకు ఆంధ్రప్రభుత్వాన్ని అభినందిస్తూ, హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం స్వాధీనం చేసికొనకూడదని హెచ్చరిస్తూ, వివిధ తెలుగు ప్రాంతాలతో వెంటనే విశాలాంధ్రను నిర్మించాలనికూడా మరికొన్ని తీర్మానాలు చేశారు.

ఈ క్రిందివారిని నూతన సంవత్సరానికి తాలూకా కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.—

శ్రీ బి. హనుమంతరావు (అధ్యక్షుడు), ఆర్ ఆర్. చాగంటి (ఉపాధ్యక్షుడు), ఎస్. వి రమణయ్య (కార్యదర్శి)

సభ్యులు: డి ఆంజయ్య (చిలకలూరిపేట) అబ్దుల్లా (పురుషోత్తపట్నం), ఆర్ లక్ష్మీనారాయణ (ఎద్దనపూడి), డి రాఘవరావు (మురికిపూడి).

మద్యనిషేధం రద్దు అవశ్యకత

నిడదవోలులో శ్రీ లచ్చన్నగారి వివరణ

నిడదవోలు, జూన్ 9-కల్లుగీత పనివారి సత్యాగ్రహోద్యమ ప్రచారం సందర్భంలో ఈ జిల్లాలో సంచారం చేస్తున్న శ్రీ గౌతులచ్చన్నగారు నిన్న సాయంత్రం యిక్కడికి వచ్చారు స్థానిక ప్రముఖులు ఆయనను సభాస్థలివద్దకు ఊరేగింపుతో తీసుకొని వచ్చారు. గాంధీ చౌకులో శ్రీ పత్తిన రంగనాయకులుగారి అధ్యక్షతకు బహిరంగసభ జరిగింది.

ఆంధ్రరాష్ట్ర కల్లుగీత పనివారల కార్యాచరణ సంఘాధ్యక్షులు శ్రీ పి వెంకటపతిగారు ప్రసంగిస్తూ, సత్యాగ్రహానికి అన్నివర్గాలవారు చేయూత నివ్వాలని కోరారు.

పిమ్మట శ్రీ గౌతు లచ్చన్నగారు తమ ప్రసంగంలో ఇలా చెప్పారు

ఇంతవరకు అమలులోవున్న మద్యనిషేధంవల్ల విషమ ఫలితాలు వచ్చాయి కాబట్టి ప్రమాదంగావున్న రోగిని బ్రతికించాలని ప్రయత్నించినా ప్రయోజనం లేదు నైతికంగాను, ఆర్థికంగాను ప్రజలు అభివృద్ధి చెందడానికి గాంధీజీ మద్యనిషేధం కావాలన్నారు. కాని, ఇప్పుడు ఈ అయిదారు సంవత్సరాల మద్యనిషేధదట్ట ఫలితాలనుబట్టి చూస్తే, ప్రజలనైతిక స్థాయి, ఆర్థికస్థాయి కూడా తగ్గిపోయాయి, త్రాగేవారిసంఖ్య తగ్గటానికి బదులు ఈ చట్టంద్వారా పెరిగింది

"1952 లో మహా మేధావి అయిన రాజగోపాలాచారిగారు అధికారానికివచ్చిన శాసనసభ్యులను సంబోధిస్తూ, మద్యనిషేధచట్టాన్ని జయప్రదం చేయటానికి ఆరునెలలు వ్యవధి కావాలన్నారు 2½ సంవత్సరాలు రాజాజీ అధికారంలో వున్నా త్రాగుడు సమస్యను పరిష్కారం చేయలేక బోదవమేగాక 30 లక్షల మంది గీత పనివారల జీవితాలకు ఒక దారి చూపించలేకపోయారు

నేటి ఆంధ్ర కాంగ్రెసు నాయకులు మద్యనిషేధమును అమలులో పెట్టి తీరాలని కేకలు పెడుతున్నారు వారు ఈ నిషేధాన్ని మరింత గట్టిగాఅమలులోపెట్టాలనేమాట, మరొకొత్త అంచానికేదారి తీసింది పోనీ, ఇది సిద్ధాంతానికి రాజ్యాంగ సూత్రానికి సంబంధించిన విషయమందామా అంటే రామమూర్తి కమిటీలోని సభ్యులు రాజ్యాంగ సూత్రాలు తెలియనివారు ఏమీకారు వారు అన్ని రకాలుగాను పరిశీలనచేసి తమ నివేదికను తయారుచేశారు

"కల్లు గీత పనివారల సత్యాగ్రహం శాంతియుతంగాను, బహిరంగంగాను జరుగుతుంది. ముందుగా దగ్గరలోవున్న అధికారులకు తెలియచేసే ఈ సత్యాగ్రహం చేస్తాము. ఈ సమస్య ఒక్క గీతపనివారలదే కాదు. వారితో సంబంధమున్న ప్రజలందరిదీని కాపున మీ సహాయ సానుభూతులు మా సత్యాగ్రహాలకు ఇవ్వవలసిందని కోరుతున్నాను."

పిమ్మట సభ ముగిసింది.

మహబూబునగరం జూన్ 12—ఇటీవల హిందీప్రేమీమండలి అధ్యక్షుడు శ్రీ కొత్త కేశవులుగారి అధ్యక్షతన జడ్చర్లలో జరిగిన హిందీ అభిమానుల సమావేశంలో మహబూబునగరం జిల్లా హిందీప్రచారసమ్మేళనం దేవరకద్ర పట్టణంలో ఈ నెల 26, 27 తేదీలలో జరుపడానికి నిశ్చయించబడింది ఈ సందర్భంలో ... సమ్మేళనం, బహుభాషాకవి సమ్మేళనం జరుపటానికి కూడా నిశ్చయించ బడింది.

పంటలకు గిట్టుబాటు ధర

రైతులకు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి హామీ

అవసరమైతే, వ్యాపార సంస్థలను ప్రభుత్వం జాతీయం చేయగలదని కూడా వివరణ

పులివెందుల, జూన్ 13—మధ్యదళారీలవల్ల రైతాంగానికి ఎక్కువగా నష్టం సంభవించే ఎడంలో వ్యాపార సంస్థలను జాతీయం చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొనగలదని వ్యవసాయ అటవీశాఖామాత్యులు శ్రీ పి తిమ్మారెడ్డిగారు 9 వ తేదీని యిక్కడ బహిరంగ సభలో చెప్పారు

రైతులు పండించే ప్రతిపంటకు గిట్టుబాటు ధర లభించేటట్టు చూస్తానని కూడా మంత్రి హామీ యిచ్చారు

సభకు ఆంధ్ర శాసనసభ్యులు శ్రీ వై ఆదినారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించారు

మంత్రికి చవ్వా బాలిరెడ్డిగారు స్వాగతపత్రం సమర్పించారు దానిలో క్రింది విషయాలు పేర్కొన్నారు:

"నాలుగైదు సంవత్సరాలుగా ఈ ప్రాంతం కరువు కాటకాలకు గురిఅయింది. ఈ బాధ నివారణకు ప్రభుత్వం గంజికేంద్రాల రూపేణ, కరువు అప్పుల రూపేణ ప్రజానీకానికి తోడ్పడినందుకు ఎంతో సంతోషిస్తున్నాము ఈ కరువు కాటకాలవల్ల రాయలసీమ కోలుకోలేని హీనపరిస్థితికి వచ్చింది. ఇట్టి క్లిష్టపరిస్థితిలో ఇదివరకు ప్రభుత్వమిచ్చిన తక్కావి మొదలగు అప్పులు ఇప్పుడే ప్రజలు తీర్చలేరు. అందుచేత అప్పుల వసూళ్ళను వాయిదా వేయవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాము

"శాశ్వత కరువు నివారణకు జలాశయాల మరమ్మత్తులద్వారా, ఆనకట్టులనిర్మాణం ద్వారా తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము ముఖ్యంగా వెనుకబడిన ఈ ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాము"

తర్వాత రైతుల కష్ట నిష్ఠురాలను శ్రీ బాలిరెడ్డిగారు మంత్రికి వన్నవించారు విపరీతమైన ధరలలో విత్తనాలు కొని, శ్రమపడి పండించిన వేరుసెనగ మొదలగు పంటలకు ధరలు విపరీతంగా పడిపోయినందుకు రైతులు చాల దెబ్బ తిన్నారన్నారు, అతిముఖ్యమైన రాబడిపైరుకు ధరలు పడిపోవడంతో రైతులు నిరుత్సాహపడుతున్నారన్నారు. అందుచే రైతులకు గిట్టుబాటు ధరను నిర్ణయించాలని ప్రభుత్వాన్ని కోరారు

అనంతరం సభాధ్యక్షులు శ్రీ వై. ఆదినారాయణ రెడ్డిగారు మాట్లాడుతూ ప్రభుత్వం తన శాయశక్తుల ప్రజల కోర్కెలు తీర్చడానికి నిరంతరం కృషి సాగిస్తున్నదన్నారు ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన రాయలసీమ వట్ల ప్రభుత్వం వహిస్తున్న వైఖరి ఎక్కువ ప్రశంసనీయమైనదని చెప్పారు కరువు శాశ్వత నివారణకు, ఎక్కువ ఆహారపదార్థాల వుత్పత్తికి ప్రభుత్వం ఈ జిల్లాలోని రాయచోటి బద్వేలు తాలూకాలలో దాదాపు 70 లక్షల వ్యయంతో రెండు ఆనకట్టలు నిర్మిస్తున్నది ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ అభివృద్ధి కార్యక్రమాలన్ని ప్రజా శ్రేయస్సుకే అనేది ప్రజలు గ్రహించాలన్నారు

అనంతరం మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు శ్రీబాలిరెడ్డిగారిస్వాగతపత్రంలోని అంశాలకు క్రింది విధంగా సమాధాన మిచ్చారు :

"ఇప్పటి ప్రభుత్వం చెప్పేది తక్కువ, చేసేది ఎక్కువ అన్న సంగతి ప్రజలు గ్రహించాలి ప్రభుత్వంచేస్తున్న ప్రతిపనిని అమలులో పెట్టదలచిన ప్రతి కార్యక్రమాన్ని, 'మేము చేస్తున్నాము మా బలవంతంపైన అమలులో పెడుతున్నారు. మేము లేకపోతే ఈ పని సాగివుండేది కాదు' అని చెబుతూ కొన్ని పార్టీలు ప్రభుత్వం ప్రజలకుచేస్తున్న సదుపాయాలను తమ పార్టీ ప్రాబల్యంకోసం దుర్వినియోగం చేస్తున్నాయి ఈ విధంగా అక్రమ ప్రచారాన్ని సాగించే ఈ పార్టీల ప్రాబల్యానికి లోనుకావద్దని ప్రజానీకాన్ని హెచ్చరిస్తున్నాను"

తదనంతరం మంత్రి కరువు నివారణను గురించి మాట్లాడుతూ ప్రభుత్వం కొంతవరకు పంచవర్షప్రణాళికద్వారా క్షామ నివారణకు తోడ్పడగలదన్నారు వెనుకబడిన తాలూకాలకు విద్యుచ్ఛక్తి సరఫరానుగురించి ప్రస్తావిస్తూ ఇలా చెప్పారు

తుంగభద్రఆనకట్టనుంచి సరఫరాకాబోయే విద్యుచ్ఛక్తి కడప పట్టణంవుండా పోతుంది నీటి పారుదలకు గృహ సౌకర్యాలకు మీ తాలూకా రైతులకు విద్యుచ్ఛక్తి అవసరమైన తద్వారా అధికోత్పత్తి సాధించే అవకాశంగల పక్షంలో, ఏదు ర్తును కడపనుంచి వేంపల్లి, పులివెందుల మొదలగు వాటిగుండా సరఫరా చేయవలసిందిగా ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించుకొన్న యెడల వాటిని ప్రభుత్వం అతి శ్రద్ధతో పరిశీలిస్తుంది"

తర్వాత స్వాగత పత్రంలోని మరొక అంశానికి సమాధానమిస్తూ రైతులు పడుతున్న యమయాతనలకు త్వరలో విముక్తి కల్గుతుందన్నారు. ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ప్రభుత్వం శరవిధాల ప్రోత్సహిస్తున్నదని, చౌక ధరలకుగాని, లేదా కంతులవారిగా గాని మరనాగళ్ళు, నీటి పంపుసెట్లు సరఫరా చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని రైతులు పండిస్తున్న ప్రతి సరుకుకు గూడ గిట్టుబాటు ధరలు వుండేటట్లు చూస్తామని, గిట్టుబాటు ధరలు లేకపోతే ఈ ప్రాంతంలో వేరుసెనగ మొదలగు పంటలు పండించే అవకాశాలే క్షీణించి పోయేటట్టున్నాయి. అవి ప్రభుత్వం నిర్ణయించేధరలు ప్రజలకు నేరుగా ముట్టాలంటే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వుండే దళారీలు, పెట్టుబడిదారులు, గొప్ప వ్యాపారస్థులు, మిల్లు యజమానులు-ఇలాంటి వారికి స్వస్తి చెప్పాలి ఈ మధ్య వ్యక్తులను తొలగించటానికి శాయశక్తులా కృషి చేస్తానని కూడ మంత్రి హామీ యిచ్చారు. ఈ మధ్య వ్యక్తులవల్ల రైతాంగానికి ఎక్కువగా నష్టం కలిగే ఎడంలో ఈ వ్యాపారసంస్థలను జాతీయం చెయ్యటానికి కూడా ప్రభుత్వం ముందంజ వేస్తుందన్నారు

"గిట్టుబాటు ధరలు కావాలని రైతులు ఎక్కువగ మహజర్లద్వారా ప్రభుత్వాన్ని కోరాలి లేకపోతే మీ చిక్కులు ప్రభుత్వానికి తెలిసే అవకాశాలు తక్కువ" అని కూడా మంత్రి చెప్పారు

తర్వాత అడవులు, బంజరు భూములు మొదలగు వాటిని గురించి మంత్రి ప్రస్తావించారు ప్రస్తుతం అడవులలో రైతులకు జరిగే అన్యాయాన్ని నివారిస్తానని గట్టిగా చెప్పారు, అడవులలో ఎక్కువగ పచ్చికగల ప్రదేశాలలో రోజుల తరబడిపశువుల నుంచుకొనటానికి అనువుగ జలాశయాలవద్ద దొడ్లు నిర్మించబడుతున్నాయన్నారు. అడవులలో ప్రస్తుతం అగ్నికి ఆహుతి అయిపోతున్న ఎండుటాకులు చెత్త మొదలగు వాటిని సురక్షితము చేసి విలువైన యెరువులుగ తయారుచేసి తక్కువ ధరలకు రైతులకు ప్రభుత్వం విక్రయించగలదన్నారు ఎక్కువ ఆదాయాన్ని కలిగించే అడవులను నరికి సాగు చేయడం ప్రభుత్వం అంగీకరించ దన్నారు. విశాలమైన బంజరుభూము లెచ్చటనున్ననూ ప్రభుత్వం దృష్టిలోకి తెచ్చిన యెడల వాటిని తప్పకుండా ప్రభుత్వం ప్రజలకు పంచి యివ్వగలదన్నారు.

అనంతరం శ్రీ బాలిరెడ్డిగారి అభివందనలతో సమావేశం సమాప్తమైనది.

సోడాయాష్ ఫ్యాక్టరీ

"చిన్నగంజాంలో సహకార పద్ధతులపై నిర్మించాలి"

శ్రీ ప్రగడ కొటయ్యగారి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 13—ఆంధ్రలో సోడా యాష్ ఫ్యాక్టరీ నిర్మాణానికై తగు సహాయం చేయుటకు ఆంధ్ర ప్రభుత్వం సంసిద్ధంగా వుందన్న వార్తపై హర్షాన్ని ప్రకటిస్తూ శ్రీ ప్రగడ కోటయ్యగారిలా తెలియజేస్తున్నారు:

"ఆంధ్రలో ముఖ్యంగా గుంటూరుజిల్లాలో చలవ, అద్దకం పరిశ్రమలకు "సోడా యాష్" విశేషంగా వినియోగించబడుతున్నది కాని, దురదృష్టవశాత్తు యీ "సోడా యాష్"ను విదేశాలనుంచి తెచ్చుకొంటున్నాము. ఈ 'సోడా యాష్' ఉత్పత్తికి ప్రధానమైన ముడి వస్తువు ఉప్పు. ఉప్పు పంటపై నిషేధం తొలగించి, తమ అవసరాలకు అందరూ ఉప్పు పండించుకోవచ్చని భారత ప్రభుత్వం చెప్పడంతో యింతవరకు ఉప్పును పండిస్తున్న ప్రదేశాలలో ఉప్పును పండిస్తున్న రైతులు వేలకొలది నిరుద్యోగు లయ్యారు. ఉప్పును పండించే భూములు పనరులు నిలిచి వున్నవి. ఉప్పు పంటపై ఆధారపడివున్న రైతులకు, మరొక మార్గము లేక, ఉప్పును పండించి నెత్తి మాటల ద్వారా అమ్మకంచేసి, చాలా నికృష్ట జీవనం గడుపుతున్నారు ఈ విధంగా నికృష్ట జీవనం చేస్తున్న రైతులు వేలసంఖ్యలో చిన్న గంజాంలోని భారత ప్రభుత్వపు ఉప్పు కొఠారు ప్రాంతంలో వున్నారు.

"ఇట్టి పేద ప్రజలకు నికరమైన వృత్తి కల్పించడానికి 'సోడా యాష్' దిగుమతులను అరికట్టి, జాతీయ సంపదను పెంచుటకు వీలుగా ఉప్పుపంట పుష్కలంగా పండే చిన్న గంజాం ప్రాంతంలో సహకార పద్ధతిపై 'సోడా యాష్' ఫ్యాక్టరీని నిర్మించవలసిందని ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వానికి లోగడ ఒక విజ్ఞప్తి అందజేశాను

"కాని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి కోట్ల రూపాయల పెట్టుబడి కావలసి వున్నందున మామూలు సహకార సంఘాల ఏర్పాటువల్ల ప్రయోజనం వుండదని అధికారులు అప్పట్లో చెప్పారు

"పరిశ్రమలను క్రమంగా పెట్టుబడిదారుల చేతులనుంచి తప్పించి ప్రభుత్వ సహాయంతో ప్రజలు నిర్వహించాలని అందరూ ఆలోచిస్తున్న ఈసమయంలో సోడాయాష్ ఫ్యాక్టరీకి ప్రయివేటు వ్యక్తులకు ప్రోత్సాహ మివ్వడంకంటే, పెట్టుబడి అవసరాలను క్రమంగా అందనా రట్టి ప్రజలు సగం, ప్రభుత్వం సగం, పెట్టుబడిని సమకూర్చే పద్ధతిపై సహకార సంఘం ద్వారా "సోడా యాష్"ని ఉత్పత్తి చేయడానికి పూనుకోవడం ఉత్తమం.

"పంచదార ఉత్పత్తికి, వత్తి ఉత్పత్తికి, సహకార సంఘాల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం "సోడా యాష్" విషయంలో కూడా ప్రయివేట్ సంస్థకు బదులు సహకారసంస్థ నిర్మాణాన్నే ప్రోత్సహించాలి. అట్టి సంఘ నిర్మాణానికి అనువైన ప్రదేశం గుంటూరుజిల్లా, చిన్న గంజాం ఇక్కడ కావలసినంతమంది కూలీలు దొరుకుతారు. ముడివస్తువయిన ఉప్పు తక్కువ ఖర్చుతో పుష్కలంగా లభిస్తుంది. ప్రదేశం సముద్ర ప్రాంతం అయినందున శీతోష్ణ పరిస్థితులు అనుకూలంగా వుండగలవు. ఆ ప్రదేశములో భవనాల నిర్మాణం చాల సులువు. భవనాల నిర్మాణాని కవసరమైన స్థలాలు ఖాళీగా వున్న ప్రభుత్వపు బంజరులనుండి ఉచితంగా తీసికోవచ్చు ఈ పరిస్థితుల దృష్ట్యా "సోడా యాష్" ఫ్యాక్టరీని సహకార పద్ధతిపై చిన్న గంజాంలో నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాను ప్రజల సహకారం సంపూర్ణంగా వుండగలదని హామీ విస్తున్నాను.

జాతీయ విస్తరణ కార్యక్రమాలకు సహకారం

అనంతపురం సభలో విజ్ఞప్తి

అనంతపురం జూన్ 12—జాతీయ విస్తరణ కార్యక్రమాల బాకుల నిమిత్తం, ఇతర ప్రాంతాల నిమిత్తం తీవ్రమైన, అవసరయోగ్యమైన ప్రణాళికలను రూపొందించడంలో జిల్లా ప్లానింగ్ ఆఫీసర్‌తో సహకరించవలసిందిగా డెవలప్‌మెంట్ కమిషనర్ డాక్టర్ బి నటరాజన్ గత శుక్రవారంనాడు అనంతపురం జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు మిస్టర్ హబీబుల్లా సాహెబ్ అధ్యక్షతను జరిగిన జిల్లా అధికారుల సమావేశంలో విజ్ఞప్తి చేశారు

డాక్టర్ నటరాజన్ ముచ్చటిస్తూ ఒకశాఖ కింద జరిగిన పనులే మరొక శాఖకింద జరగడం తగదని, పనుల నిర్వహణకు విలంబన జరగకుండా, పాటు పోకుండా మార్గం అత్యవసరమని సూచించారు. పిమ్మట ఆయన పంచవర్ష ప్రణాళికను గురించి, జాతీయ విస్తరణ కార్యక్రమాలను గురించి ఈ రెంటికీ గల వ్యత్యాసాన్ని గురించి చెప్పారు

సమావేశానికి ముందు డాక్టర్ నటరాజన్ మడకశిరలో జాతీయ విస్తరణ కార్యక్రమాలు అమలు జరుపబడుతున్న గ్రామాలను చూచారు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్న విధానాన్ని గురించి ఆయన అక్కడి అధికార, అనధికారులతో చర్చించారు కార్యక్రమాలు ఫలప్రదం కావడానికి వస్తురూపేణ, ధనరూపేణ, కాయకష్ట రూపేణ మనఃపూర్వకంగా సహకరించవలసిందిగా గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.

బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ డి సూర్యనారాయణ రావుగారు కార్యక్రమాల నిర్వహణలో యింతవరకు జరిగిన కృషిని తెలియజేశారు,

హిందూపురంలో యన్. జి. వో.ల క్లబ్ సభ్యుడు శ్రీ కె సీతాపతి రావుగారు క్లబ్ కార్యవర్గ సభ్యులను డాక్టర్ నటరాజన్‌కు పరిచయం చేశారు. క్లబ్‌కు భవనం నిర్మించే నిమిత్తం నగం ఖర్చు రు 3,750/-లు ప్రభుత్వం చేత మంజూరు చేయించవలసిందిగా ఆయన కోరారు.

యన్ జి వో. ల సంఘ సేవకు పూనుకున్నందున వారు గ్రామస్థులకు అనేక విషయాలను తెలియజెప్పడం కోసం గ్రామాలకు తరచు రావలసిన అవసరం కలదని, వారి అభివృద్ధికి జరిగే కార్యక్రమాలలో వీరికి సహాయపడవలసి వుందని అన్నారు

డాక్టర్ నటరాజన్ కొత్తగా నిర్మించిన యన్. జి వో. ల క్లబ్ భవనాన్ని చూచారు రు 7,500 ల ఖర్చుతో ముఖ్య స్థలంలో అది నిర్మించబడింది ఈ భవనంలో యన్ జి వో లలో సంఘసేవకులకు శిక్షణ గరపబడుతున్నది

రాజమండ్రిలో దుండగుల చర్యలు

అరికట్టడానికి వెంటనే శ్రద్ధవహించాలని అభ్యర్థన

రాజమండ్రి, జూన్ 9—"నేడు గాని, గతంలోగాని మన పట్టణంలో కొందరు గూండాలు దారుణ కృత్యాలు చెయ్యడం మవుతున్నందే వారివెనుక 'పెద్ద మనుష్యుల' ప్రోత్సాహం బలంగా వున్నదన్నమాట ఇకనైనా యిటువంటి దారుణ హత్యలు జరుగకుండా ప్రభుత్వం సరైన కట్టుదిట్టం చేయడానికి పట్టణంలోని వర్తకులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా కృషి చేయాలి" అంటూ శ్రద్ధానందఘాట్‌లో ఇటీవల హత్య చెయ్యబడ్డ ముప్పా దాను పట్ల సంతాపం ప్రకటించే నిమిత్తం జట్లబండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యాన నిన్న శ్రద్ధానందఘాట్‌లో బహిరంగ సభకు అధ్యక్షత వహించిన శ్రీ చిట్టూరి ప్రభాకర్ చౌదరి (యం ఎల్ ఎ) గారు హెచ్చరించారు

సభకు సుమారు పదివేలమంది వచ్చారు సభలో జట్ల కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ జి యస్ బాలాజీదాసుగారు ప్రసంగిస్తూ నేడు ఒక బండ్ల కార్మికుడు హత్య చెయ్యబడి, జట్ల కార్మికుడు తీవ్రంగా గాయపర్చబడ్డం పట్టణ కార్మికులలో విశేషమైన ఆందోళన కలిగించిందనీ, కొందరిని గురించి రాజమండ్రిలో చాలకాలంగా ఆందోళనగా వున్నదని చట వ్యతిరేక చర్యలు నిర్భయంగా సాగిస్తున్న దుండగుల ఆటలు యిప్పటినా కట్టించడానికి చర్య తీసుకోవాలని, హత్య సందర్భంలో సరైన సాక్ష్యాలు సేకరించడానికి కేసును బలంగా నడిపించడానికి పురప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ప్రత్యేకంగా పోలీసు శాఖవారు ఈ విషయంలో చురుకుగా పనిచేసేటట్లు ప్రజలందరూ ఆందోళన చేయాలని కోరారు

అనంతరం హత్య చెయ్యబడ్డ యువకుడు ముప్పా దాను కుటుంబానికి, తీవ్రంగా గాయపర్చబడ్డ కొత్తపల్లి నరసింహులు కుటుంబానికి సభలో సానుభూతి తెలియజేశారు. ఈ దుస్సంఘటనకు కారకులైన వారిని ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి, శిక్షించడానికి తగుచర్య తీసుకోవాలని కోరారు. చనిపోయిన వాని కుటుంబానికి, గాయపడ్డ వాని కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహార మివ్వాలని కోరుతూ తీర్మానం సభలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

మొన్నరాత్రి పారిపోయిన వారిలో ముగ్గురు నిన్న అరెస్టు చెయ్యబడ్డారు. దారుణంగా జరిగిన ఈ హత్యను గురించి పట్టణ ప్రజలలో మిక్కిలి అలజడిగావుంది.

మేనెల 31 వ తేదీతో అంతమైన వారంలో తరుగు రాష్ట్రాలకు 47,400 టన్నుల ఆహార పదార్థాలను కేంద్రం వ్యవసాయ శాఖ తేటాయించింది.

రేడియో

(జూన్ 17, గురువారం)

విజయవాడ 357 1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం, 7-0 (తె వా), 7.10 మద్రాసు బి వలె, 7-30 మద్రాసు ఎ వలె 8-0 (ఆం వా), మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె, 1-30 మద్రాసు ఎ వలె, 1-40 (హిం తె వా), 2-0 మద్రాసు బి వలె, 2.15 పదోసీఖావ్-ప్రసంగం (హిం), మహేంద్ర కుమార్ జైన్ 4-0 (రి), సాయంత్రం 5-30 టి ఎల్ ప్రసూనాంబ (గా), 6-0 సంగీత శిక్షణ, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం — లలిత లావణ్యలత; పాట. విశేషాలేమిటి? వ్యవసాయగోష్ఠి, ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం —గీతావళి వై పణిభూషణచారి, 7-30(రి), 7-45 చర్చనీయాంశము, కళారంగంలో వ్యక్తిత్వ ప్రకర్ష, పాండిత్యము-చర్చ. పి వి హనుమంతరావు, జె పావయ్యశాస్త్రి, 8-0 చేబ్రోలు జోగయ్యశాస్త్రి(వీ), 8-30 టి ఎల్ ప్రసూనాంబ (గా), 9-0 (ఆం వా); 9-15 గీతావళి వై. పణిభూషణచారి, 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 కె ఎస్. కృష్ణమూర్తి (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 కడైయనల్లూర్ కె ఎమ్ అబ్దుల్ మజీద్, 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 పదోసీఖావ్–ప్రసంగం (హిం), మహేంద్ర కుమార్ జైన్ 4-30 (రి); సాయంత్రం 5-30 ఎన్. కె ఏకుమలై (నా); 6-0 (ఆం వా)–స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 ఎన్. రాజం (గా); 7-0 నిలయ విద్వాంసుడు(క్లా), 8-15 తిరుచ్చి వరి-రాగం, వల్లవి-పల్లవం సంజీవరావు(వే). కోయంబత్తూర్ పి ఆర్. రామచంద్రరావు (వ), తిరుగోకర్ణం ఎ. మీనాక్షిసుందరం(మృ). 9-0 (ఆం వా); 9-15 ప్రసంగం (ఆం). 9-30 (స్టూ. రి), 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)–వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం: 1-0 (రి); 1-30 (ఆం. వా). 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (రి); 4-0 వి శీల (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సంస్కృత భాషా ప్రథమము: విద్యాభ్యాస పద్ధతులలో—ప్రసంగం, ప్రొ: జి వి సుబ్బరామయ్య; 7-45 (రి). 9-45 (స్టూ. రి), 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె వా); 7-15 వాగీశ్వరి నారాయణ్ (గా), 7-45 మహబూబ్‌బక్ష్, బృందం (ఖ), 8-0 (ఆం హిం వా), 8-30 బాలకృష్ణరావుతుల్సీ (ఖయాల్ దేశ్‌కర్). 8-45 మహబూబ్‌బక్ష్, బృందం (ఖ). మధ్యాహ్నం. 12-30(రి), 1-0 తీనసార్, 1-40 (రి), 1-50 (తె వా); సాయంత్రం 5-30 బాలకృష్ణరావుతుల్సీ (ఖయాల్ శ్రీ), 5-45 మహబూబ్‌బక్ష్, బృందం (ఖ), 6-0 సాహిత్య కార్యక్రమం (ఉ), 6-30 (రి), 6-40 స్థానిక ప్రకటనలు, 6-45 గ్రామసీమ కార్యక్రమం 7-0 (తె వా); 7-15 గ్రామసీమ కార్యక్రమం 8-0 కాశ్మీర్ ప్రసంగం (ఉ). 8-15 బాలకృష్ణరావుతుల్సీ (ఖయాల్ మలుహాకేదార్); 8-30 (స్టూ రి) 9-0 (ఆం ఉ వా), 9-30 ధర్మచక్రం నాటిక–రచన. ప్రయాగ కోదండరామశాస్త్రి, 10-0 జె నటరాజన్, 10-30 ప్రసార సమాప్తి

రామచంద్రపురం తాలూకాలో ఆర్టీజాన్ బావి

కర్నూలు, జూన్ 14—తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా ద్వారపూడిలో ఆర్టీజాన్ వూటదొరికింది దీనిలో నిముషానికి 150 గ్యాలనుల నీరు వస్తున్నది నాలుగు అంగుళాల బోరింగ్‌పంపును వేయగా ఈ వూట తగిలిందని, దీనితో 15 ఎకరాల భూమిని సాగుచేయవచ్చునని తలంచబడుతున్నది

BRITISH ANZANI
ఔట్ బోర్డు మోటార్లు
3/4 హెచ్ పి. నుండి 15 హెచ్ పి వరకు

AFCO LTD.
అన్నిసైపుల బోట్లు నిర్మించేవారు: బ్రిటిష్ అంజాని ఔట్ బోర్డు మోటార్లకు ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు.
16, SLEATER ROAD, BOMBAY, 7

బేట్స్ డన్‌లప్
సైకిల్ ట్రాక్కు
ప్రతి వారు
కోరునది

DCTX 4TG

GOOD NEWS!
SQUAREWORD D-29
HAND DELIVERY BOXES
are now situated as shown below

MADRAS
Squareword Offices, Express Estates, Mount Road.
N G Raju Bros, 8|12, Thyagaraya Road, T.Nagar.
Hardayal, 45. Rattan Bazar.
My Coffee Bar, 1|11 B, Mount Road
P S. Rajan, News Mart, 52, Mannady Street,
R S Vasan, 10, Singarachari Street, Triplicane.
Triplex, 1|B, Hunters Road, Vepery.
G O V Naidu, 89. Mannady Street
Abdullah Cutlery Stores, Room No 4, Y.M.C A Buildings, Esplanade.
Chakravarthy Bros, 35, Main Road, Perambur
K S Syed, Star News Agency, Broadway
Kasim News Agency, 5, Mannady Harbour Area
K Sankaran Nair, 96, M S Koil Street. Royapuram

BOMBAY
Sunday Standard Office, Sassoon Dock, Colaba
Sunday Standard Offices 1st Floor, Bharat House, Apollo St, Fort, Bombay
Psycho Press, Podar Chambers 15, Store Lane Parsi Bazar St, Fort, Bombay
Rajaram Paper Stall, Dhobi Talao
Current Book Stall Opp Palace Talkies, Byculla
B P Dhuri, Newspaper Agent Shivaji Park, Dadar
Napoleon Book Stall, Empire Building, Boribunder Bombay
Circle Book Stall, Opp Broadway Cinema Dadar Tram Terminus

BOMBAY—(Continued)
Liberty News Agency, Near Matunga Post Office, Matunga C. R.
Khetsi P Shah, Harifal Agent, Prarthana Samaj, Vithalbhai Patel Road. Bombay-4.

DELHI
Indian Express Offices, Mori Gate.
New Book Depot, Connaught Place.
Janta News Agency, Arya Samaj Road, Karol Bagh.

BANGALORE
Express Newspapers Ltd., 7, Kempe Gowda Road, (opposite Asiatic Building).

CALCUTTA
Makhu Ram & Co., 81, Harrison Road.

COIMBATORE
Express Newspapers Ltd., No 12|17, Variety Hall Rd

HYDERABAD
Express Newspapers Ltd, 68, Kingsway, Secunderabad

MADURAI
Express Newspapers Ltd, 165, West Masi St

SALEM
Express Newspapers Ltd, Town Railway Station Rd

TRICHINOPOLY
T S Rangachari, Agent, Indian Express, No 6, China Bazaar Road, Teppakkulam

TRIVANDRUM
Bhaskar's Book Shop, Opposite G P O

VIJAYAWADA
Express Newspapers Ltd, Gandhinagar

Extra Entry Forms (Free) and Cash Entry Receipts available at all the above addresses
Hand Delivery Boxes will be closed at 4 p m on Tuesday, July 6
Closing Date for posted entries (including posted entries from Madras) is 6 p m, on Tuesday, July 6 Posted entries should be addressed to Squareword D-29 Express Estates, Madras-2

పెన్సిల్సు

MERCURY-Black lead
IMPERIAL-Copying
CHECKING-Coloured
ది మద్రాస్ పెన్సిల్ ఫ్యాక్టరీ.
3. స్ప్రింగర్ వీధి మదరాసు

నేపాల్ పౌరసత్వ చట్టం సవరణ

దేశంనుంచి పెట్టుబడి తరలకుండా చేయడంకోసం జరగాలని సూచన

ఖట్మండూ, జూన్ 13—నేడు నేపాల్ అడ్వైజరీ అసెంబ్లీలో రాజు త్రిభువన్ ప్రసంగానికి ధన్యవాదాలు సమర్పించడానికి ఉద్దేశించిన తీర్మానంపై చర్చలు జరిగినప్పుడు, దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొన్న తర్వాత స్వార్థపరుల వలన కారణంగా తరలిపోయిన దాదాపు 70 కోట్ల రూపాయలను తిరిగి నేపాలుకు చేర్చడానికి వీలుగా నేపాల్ పౌరసత్వ చట్టాన్ని సవరించాలని శ్రీ కృష్ణ బహదూర్ (స్వతంత్ర) సూచించారు.

నేపాల్ నుంచి విదేశాలకు డబ్బు పంపిన నేపాల్ పౌరులు తిరిగి తమ డబ్బును తప్పనిసరిగా మాతృదేశానికి చేరవేయాలని ఆదేశించే రీతిగా ఈ చట్టంలో సవరణ జరుగాలని ఆయన అన్నారు. దీనివల్ల నేపాల్‌కు అవసరమైన పెట్టుబడి లభించడమే కాక, ఇతర దేశాలకు పెట్టుబడి తరలింపును అరికట్టడం కూడా జరగగలదన్నారు.

కేరళ హైకోర్టు

తిరువేంద్రం బెంచీకి ప్రారంభోత్సవం

తిరువేంద్రం, జూన్ 14—తిరువాన్కూర్-కొచ్చిన్ తిరువేంద్రం బెంచీకి ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. కె కోషె నేడు ప్రారంభోత్సవం చేయడంతో తిరువాన్కూర్-కొచ్చిన్ న్యాయపాలనలో నూతన అధ్యాయం ప్రారంభమైనది, న్యాయస్థానాలను ప్రజలకు అందుబాటులో వుంచి స్వల్ప వ్యయంతో కోర్టుతీర్పులు పొందడానికి ప్రభుత్వం చేస్తున్న సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి ఈ సందర్భంలో చెప్పారు. తిరువేంద్రం బెంచికి జస్టిస్ కె ఎస్ గోవిందపిళ్లై, జస్టిస్ టి కె. జోసెఫ్ గార్లు నియమించ బడినారు

ఇండియాలో అధికోత్పత్తి సాధన

1953 లో స్థితిగతులపై మిత్రరాజ్య సమితి నివేదికలో వివరణ

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జూన్ 14—మిత్రరాజ్య సమితివారు సాలీనా తయారుచేసే ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నివేదికలో 1953 లో ఇండియాలో జరిగిన మొత్తం ఉత్పత్తిలో నూటికి నాలుగైదు వంతుల పెరుగుదల కనిపించినప్పటికీ 1952 ఉత్పత్తితో పోల్చి చూచినప్పుడు అది చాలా హెచ్చుగానే వున్నదని చెప్పవలసివుంటుందని, దీనికి కారణం 1952 ఉత్పత్తిలో నూటికి పదివంతులుపైగా ఆహారధాన్యాల అధికోత్పత్తి జరిగివుండడమేనని పేర్కొన్నారు.

అయితే 1953 లో ఆహారధాన్యాల ఉత్పత్తిలో కానవచ్చిన పెరుగుదల మొత్తం వ్యవసాయోత్పత్తిలో కానరావడంలేదు ఇక పారిశ్రామిక ఉత్పత్తి పెరిగినప్పటికీ 1952 లో వున్నంతగా అధికోత్పత్తి లేదు 1953 లో టెక్స్‌టైల్సు, జనపనార అధికోత్పత్తిలో కొంత తగ్గుదల కనిపిస్తున్నది చిన్న పరిశ్రమల ఉత్పత్తి కూడా మందగించింది.

1952 లో పారిశ్రామిక రంగంలో అధికోత్పత్తి కనిపించినా మొత్తం జాతీయోత్పత్తిలో పెరుగుదల అట్టే కనిపించలేదు. ఇక 1953లో ఇందుకు తలకిందులు జరిగింది జాతీయ ఉత్పత్తిలో కానవస్తున్న ఈ ఒడుదుడుకులను బట్టి ఆర్థికంగా ఇండియాకు వ్యవసాయం ప్రధానమని, వ్యవసాయక ఉత్పత్తిలోనే విపరీతంగా మార్పులు వస్తున్నవని స్పష్టపడుతున్నది.

1953లో పెట్టుబడులుకూడా తక్కువగానే వున్నవి 1951, 1952లలో పెట్టుబడుల ధోరణిలో ఎలాంటి మార్పు కనిపించలేదు అయితే ప్రభుత్వం పెట్టుబడులుమాత్రం పెరుగుతూ, ప్రయివేటు పెట్టుబడులలో తరుగుతూ వుంటున్నవి పెట్టుబడులు తరుగుదలతో పాటు విదేశాలనుంచి యంత్రపరికరాల దిగుమతి కూడా తగ్గింది. దీనితోపాటు దేశంలో ఆహార ధాన్యాల అధికోత్పత్తివల్ల విదేశ ధాన్యాల దిగుమతి కూడా విరమించబడడంతో ఇండియా ఎగుమతి వ్యాపారంలో మిగులు కనిపిస్తున్నది

జాతీయోత్పత్తి పెరుగుదలతో సమానంగా దేశంలో సరుకుల వాడకం పెరగలేదు దీనిలో కూడా ఆహార ధాన్యాలకు సబ్సిడీలు నిలుపుదల అన్నది ప్రధానంగా వున్నది ధరల పెరుగుదలవల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతున్న దేకాని, ఆహారధాన్యాలఅధికోత్పత్తి వల్ల ధరలు తగ్గుముఖం పట్టలేదు సన్నకారు రైతులు, వ్యవసాయకూలీలు ఇప్పుడు ఆహార ధాన్యాలను నిల్వ చేసుకొని వాడు కుంటున్నారని, కంట్రోలు తొలగించినందున ప్రయివేటు వ్యాపారస్తులు సరుకును నిల్వ చేస్తున్నారని, దీనికి తోడు దిగుమతులు కూడా తగ్గినవని, అందువల్లనే అధికోత్పత్తితోపాటు ధాన్యం ధరలు తగ్గలేదని వివరణ జరిగింది కూడా.

'దూరప్రాచ్య దేశాలలో ప్రధానమైన ఆర్థిక మార్పులు' అన్న శీర్షిక క్రింద ఇండియాకు సంబంధించిన భాగంలో ఈ వివరణ జరిగింది. దేశాలను మూడు వర్గాలుగా విభజించారు మొదటి వర్గంలో లంక ఇండొనీసియా, మలయా, పాకిస్తాన్, ఫిలిప్పీన్ దేశాలు వున్నవి ఇవి ప్రధానంగా ముడి పదార్థాలను ఎగుమతిచేసే దేశాలు బర్మా, సయాం రెండవవర్గంలో వున్నవి ఇవి కేవలం బియ్యాన్ని ఎగుమతిచేస్తవి ఈ రెండు వర్గాలలోని దేశాల ఆర్థిక పరిస్థితి విదేశ వ్యాపారంపైనే అధికంగా ఆధారపడి వుంటుంది పోతే మూడవ వర్గంగా వున్న చైనా, ఇండియా, జపాన్ దేశాలు కేవలం ముడిపదార్థాలను ఎగుమతి చేసేవీకాదు, ముఖ్యంగా విదేశ వ్యాపారంపైన ఆధారపడి వుండేవికూడా కాదు.

1953 లో ప్రపంచ దేశాలన్నింటి ఆర్థిక వ్యవస్థ చాలా సంతృప్తికరంగా వున్నదని అంటూ ఈ ఆర్థికాభివృద్ధి తాత్కాలికమైనది కావచ్చునని, బడుగు దేశాలలో ఆర్థిక ఉపసత్తి, పెట్టుబడులు సరిగాలేవని హెచ్చరిక చేశారు. గత కొన్ని సంవత్సరాలలోను ముడి పదార్థాల ధరలలో వచ్చిన విపరీతమైన మార్పులను తట్టుకొనడానికి అంతర్జాతీయ ప్రణాళిక ఒక్కటి కూడా తయారుకాలేదని, కాగా పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలు ఇలాంటి ప్రణాళికకు తీవ్ర వ్యతిరేకను ప్రకటిస్తున్నవని ఈ నివేదికలో వివరించారు కూడా.

రైఫిల్ శిక్షణ

స్త్రీ, పురుషులందరికీ అవసరమని శ్రీ ప్రకాశంగారి అభిభాషణ

కర్నూలు, జూన్ 14—దేశంలోని స్త్రీ పురుషులందరు రైఫిల్ శిక్షణనుపొంది దేశాన్ని రక్షించుకొనేస్థితిలో వుండాలని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంపంతులుగారు నేడు పత్రికావిలేకరులతో చెప్పారు. పార్లమెంటు చేసిన నిర్ణయంప్రకారం రైఫిల్ శిక్షణ పొందడానికి రాష్ట్రప్రభుత్వం చేసిన యేర్పాట్లను గురించి ప్రశ్నించగా ముఖ్యమంత్రి పైసమాధానాన్ని చెప్పారు ఈ విషయమై ఢిల్లీనుంచి తమకు ఎలాంటి వర్తమానం రాలేదన్నారు కూడా

కేరళ జర్నలిస్టుల స్థితిగతులు

విచారణ సంఘం నియమించబడుతుందట

క్విలాన్, జూన్ 13—జర్నలిస్టుల స్థితిగతులను పరిశీలించి పారిశ్రామిక తగాదాల నివారణ చట్టంకిందకు వారినికూడా తేవడానికి గల అవకాశాల గురించి విచారించే నిమిత్తం ఒక కోర్టును నియమించడానికి తిరువాన్కూరు-కొచ్చిన్ ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటున్నదని కార్మిక మంత్రి మిస్టర్ పి. కె కుంజూ నేడిక్కడ వెల్లడించారు.

తిరువాన్కూరు-కొచ్చిన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మూడవ వార్షిక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ, దేశంలోని వర్కింగ్ జర్నలిస్టుల స్థితిగతుల అభివృద్ధి సాధనకు తోడ్పడగల ప్రతిపాదనలు త్వరలో ప్రకటించబడబోయే ప్రెస్ కమిషన్‌వారి నివేదికలో పేర్కొనబడగలవని తాను ఆశిస్తున్నానని మంత్రి తెలిపారు

ఆంధ్రరాష్ట్రంలో స్థానిక సంస్థలు

కొత్త ఏర్పాట్లను గురించి ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తున్నదట

కర్నూలు, జూన్ 14—ఆంధ్రరాష్ట్రంలో రద్దుచేయబడిన జిల్లాబోర్డుల స్థానే జరగవలసిన ఏర్పాట్లను గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఆలోచిస్తున్నదని, ఇంత ప్రధాన సమస్యపై అతి త్వరలో నిర్ణయం జరుగుతుందని తలంచరాదని ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు నేడు పత్రికా విలేకరులతో చెప్పారు ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"జిల్లాబోర్డుల స్థానే కొత్త సంస్థల ఏర్పాటుకు ఎంత వ్యవధి అవసరం కాగలదో కూడా మీరు ఆలోచించాలి ఇది ఒకటి రెండు రోజులలో నిర్ణయం చేసేటటువంటి స్వల్ప విషయం కాదు పరిస్థితుల నన్నింటినీ సాకల్యంగా ఆలోచించి దూరదృష్టితో తగు నిర్ణయాన్ని చేయాలి ఇందుకు సంబంధించిన విషయాలన్నింటిని ప్రభుత్వం సమగ్రంగా పరిశీలిస్తున్నది."

ప్లానింగ్ బోర్డు ఏర్పాటు

ఆంధ్ర రాష్ట్రానికి ప్లానింగ్ బోర్డును ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రాథమిక వ్యవహారాలన్నీ ముగింపు చేయడినవని, త్వరలోనే తుదినిర్ణయం జరుగుతుందని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు వచ్చే మంత్రివర్గ సమావేశంలోనే తగిన ఏర్పాట్లు జరగ గలవన్నారు.

ఆస్తి, అప్పుల విభజన

ఆంధ్ర, మద్రాసు, మైసూరు ప్రభుత్వాల మధ్య ఆస్తి-అప్పుల విభజన ఎప్పుడు, ఏ విధంగా ప్రారంభింప బడుతుందో తనకు తెలియదన్నారు

శ్రీ సంజీవరెడ్డిగారితో కలిసి జపాన్ వెళ్ళే ప్రతిపాదన విరమించ బడినదన్నారు కూడా

విదేశ ఆర్థిక సహాయం అవసరంలేకుండా వ్యవహరించడానికి ఇండియా ప్రభుత్వం, ఆంధ్రప్రభుత్వం ప్రయత్నించడం సమంజసంగానే వున్నదని, ఆంధ్ర ముఖ్యమంత్రి అభిప్రాయపడుతున్నారు ఆంధ్రరాష్ట్రంలోని ఖనిజసంపదల అభివృద్ధికి విదేశ ఆర్థిక సహాయాన్ని పొందగలరా అన్న ప్రశ్నకు సమాధానంగా ఆంధ్ర ముఖ్యమంత్రిపై అభిప్రాయాన్ని ప్రకటించారు.

విజయవాడ, జూన్ 13—ప్రపంచ శాంతి స్థాపనకు కొనసాగించబడుతున్న ఉద్యమాన్ని బలపరచవలసిందిగా భారతీయు లందరికి విజ్ఞప్తి చేస్తూ యిచ్చట జరిగిన ఇండో-సోవియెట్ సాంస్కృతిక సమితి తాలూకు ఆంధ్రశాఖ తొలి సమావేశంలో గత రాత్రి తీర్మానించారు సమావేశానికి శ్రీ ఖండవల్లి కృష్ణరావు (ఎం. ఎల్. ఏ) గారు అధ్యక్షత వహించారు

భూమి పంపకంలో వాల్మీకులకు అగ్రస్థానం

కర్నూలు జిల్లా సభ అభ్యర్థన

కర్నూలు, జూన్ 13—గత 3వ తేదీ గురువారం సాయంత్రం కర్నూలు ఉస్మానియా కాలేజీ లైబ్రరీ హాలులో కర్నూలు జిల్లా వాల్మీకి సంఘ 4వ వార్షిక మహాసభ జిల్లా సంఘాధ్యక్షుడు శ్రీ యం నారప్పనాయుడు గారి అధ్యక్షతన జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ వాల్మీకి సంఘాధ్యక్షుడు శ్రీ యం శేషన్న గారు సభకు ప్రారంభోత్సవం జరిపారు, సహాయ కార్యదర్శులు శ్రీ జోళాపురము అక్కయ్య. శ్రీ వై వి. సుబ్బయ్యనాయుడు గార్లు వార్షిక నివేదిక చదివారు తర్వాత దిగువ పేర్కొన్నవారు నూతన సంవత్సరానికి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనబడినారు

శ్రీ దూదెకొండ యం. నారప్ప నాయుడు గారు (అధ్యక్షులు), శ్రీ చి పి తిరుమల నాయుడు, శ్రీ పి రంగయ్య, వీరప్పరెడ్డిగార్లు (ఉపాధ్యక్షులు). శ్రీ యం. శేషన్న (ప్రధాన కార్యదర్శి), శ్రీ వై. వి. సుబ్బయ్యనాయుడు (వాల్మీకి విజయ), శ్రీ జోళాపురము నాగప్ప గార్లు (సహాయ కార్యదర్శులు), శ్రీ బి. బాలయ్యగారు (గోశాధికారి) మరి 46 మంది కార్యవర్గ సభ్యులు. పిమ్మట క్రింది తీర్మానములు మహాసభలో ఏకగ్రీవముగా ఆమోదించబడినవి:

ఆంధ్రరాష్ట్రంలో బోయ, యల్లాపి, కఠరులు, నిషాదులు, కిరాతకులు, పెద్దబోయ దొంగబోయ మొదలగు నామాంతరాలచే వ్యవహరింపబడుతున్న వారినందరని వాల్మీకులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు.

బోయలు వాల్మీకులే వీరు షెడ్యూల్డు జాతి వారు కనుక ప్రభుత్వం వెనుకబడిన జాతుల జాబితానుండి బోయ అనుపదాన్ని తొలగించాలని అర్థించారు.

బోయ వాల్మీకివర్గంవారు హరిజనులకంటె కూడ నిరుపేదలు, సాంఘిక విద్యా, నైతిక రంగాలలో అధమంగా వున్నారు వీరికి నికరమైన వృత్తి అంటూ ఏదిలేదు, కాన ప్రభుత్వంవారు వీరి ఆర్థికాభివృద్ధికి సహాయపడవలెనని, భూపంపక విధానంలో ప్రథమ స్థానం యివ్వవలెననీ ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు

మహాసభవారు కర్నూలు పట్టణంలో ఒక కార్యాలయం వుండవలెనని అందుకై సంబంధించిన ఉద్యోగస్థులకు దరఖాస్తులను పంపవలసినదిగా కార్యవర్తలకు అధికార మివ్వబడింది.

అహమ్మదాబాద్‌లోని కాలికోమిల్స్ యజమానులు నలుగురు కార్మిక నాయకులను పనినుంచి తొలగించినందుకు నిరసన తెలుపుతూ అహమ్మదాబాద్‌లోని మిల్లు కార్మికుల యూనియన్ ఆదివారంనాడు ప్రదర్శనం జరిపింది.

ఫిలిప్స్ రేడియోలు వాయిదాలమీదగూడ యిచ్చుటకు ఏర్పాటు గలదు అపూర్వమైన అవకాశము, నేడే క్లాసు ఆనందించండి.
PHILIPS
హింద్ ట్రేడర్సు, గుంటూరు.

దృఢమైనవి నమ్మకమైనవి
పోడిమితో సమర్థంగా పనిచేయును





మెషినరీలకు విడి భాగాలకు
మాకు వ్రాయండి
కే. ఎస్. శివ్‌జి & కో
178/79, బ్రాడ్వే, మద్రాసు-1.
దిగువ వాటికి సోల్ ఏజంట్లు





ఆయిల్ యింజన్లకు
అన్ని వేళలలో సర్వీసు సౌకర్యాలు,
విడి భాగాలు లభించును.

DAYAL INK (REGD)
సర్వజన ప్రియమైన
దయాల్ ఇంక్
ఎల్లప్పుడు ఉపయోగించుడు
DAYALBAGH INK FACTORY
KAKINADA

విదేశాల సహాయంపట్ల ఇండియా వైఖరి

సమంజసమని తోచినంతవరకు స్వీకరిస్తామని అమెరికా రాయబారికి నెహ్రూ వివరణ

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 14—విదేశాలనుంచి ఆర్థిక సహాయాన్ని "సమంజసమని తోచినంతవరకు" ఇండియా స్వీకరించగలదని ప్రధాని పండిట్ నెహ్రూ తనకు తెలియజేసినట్టు ఇండియాలోని అమెరికా రాయబారి మిస్టర్ జార్జి ఎల్లెన్ పేర్కొన్నాడు.

"యు ఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్" అనే పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలన్నీ పేర్కొన్నాడు "ఇండియా సమస్య" అనే శీర్షిక కింద మొదటి పేజీలో ఈ ఇంటర్వ్యూ ప్రకటించబడింది

1954-55 వ సంవత్సరంలో ఇండియాకు సహాయంగా 10,40,00,000 డాలర్లను అమెరికా యివ్వడం అవసరమని నిరూపించే నిమిత్తం వాషింగ్టన్ వెళ్ళడానికి ముందు మిస్టర్ ఎల్లెన్ పండిట్ నెహ్రూను కలిసికొని, అమెరికా సహాయం కావాలో అక్కరలేదో తెలియజెయ్యమని విస్పష్టంగా అడిగాడట "అమెరికా ఆర్థిక సహాయాన్ని ఇండియా యికముందుకూడా స్వీకరిస్తుందనే నమ్మకంతో నేను వాషింగ్టన్‌కు వెళ్తున్నాను మీ దృక్పథంలో ఏదైనా మార్పువుంటే, నేను వాషింగ్టన్ వెళ్ళేముందే నాకు తెలియజేస్తే చాలా సంతోషిస్తాను." అని ఆయన అడిగాడు.

సమంజసమని తోచినంతవరకు విదేశాల ఆర్థిక సహాయాన్ని ఇండియా స్వీకరిస్తుందవి పండిట్ నెహ్రూ బదులు చెప్పారట

"మీ అభిప్రాయాన్ని వివరించవలసిందని మిస్టర్ ఎల్లెన్ కోరగా పండిట్ నెహ్రూ యిలా బదులు చెప్పారు:—

విదేశాల సహాయంపైనే మనుగడ సాగించడం అలవాటుగా మారిపోయేటంతగా ఏ విదేశంనుంచీ ఆర్థిక సహాయం పొందడం నా కిష్టంలేదు తన కాళ్ళపై తాను నిలబడాలని ఇండియా కోరుతున్నది, వెనకబడ్డ దేశాలన్నీ యితర దేశాల పెట్టుబడులతోనే అభివృద్ధి పొందినవనే విషయం నాకు తెలును కాని స్వయం సహాయంతో సాధ్యమైనంత త్వరగా స్వయంసమృద్ధిని సాధించాలని ఇండియా అభిలషిస్తున్నది విదేశాలసహాయం వుంటే తప్ప మనుగడ సాగించడం సాధ్యం కాదనే స్థితికి ఇండియా దిగజారడం నా కిష్టం లేదు"

ఇండియా తన కాళ్ళపైనే తాను నిలబడాలని పండిట్ నెహ్రూ పలుమార్లు నొక్కి వక్కాణిస్తున్నందువల్లను, ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ ఇటీవలి ప్రసంగాలలో ఏయేదేశాలనుంచి తమకు ఆర్థికసహాయం లభించగలదో చెబుతూ, అందులో అమెరికాపేరును ఉల్లేఖించనందువల్లను, అమెరికా సహాయంపట్ల ఇండియా అవలంబిస్తున్న వైఖరిని గురించి ఇటీవల అనేకమందికి సందేహాలు కలిగినందువల్ల ఈ యింటర్వ్యూ చాలా ఆసక్తి రేకెత్తించింది పార్లమెంట్‌లోను, పార్లమెంట్‌కు వెలుపలకూడా శ్రీ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ, ప్రపంచ బ్యాంకివద్దనుంచి, అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి, కామన్‌వెల్త్ దేశాలనుంచి నిర్నిబంధమైన సహాయాన్ని ఇండియా పొందగలదని పేర్కొంటూ వచ్చారే కాని, అమెరికా పేరుమాత్రం ఆయన ఉల్లేఖించడంలేదు.

అమెరికన్ "గ్లోబ్‌మాస్టర్" విమానాలు ఇండియామీదుగా వెళ్ళడానికి అనుమతించవలసిందిగా కోరుతూ పండిట్ నెహ్రూతో తాను జరిపిన "అత్యంత రహస్య సంభాషణలను" గురించికూడా మిస్టర్ ఎల్లెన్ ఈ ఇంటర్వ్యూలో బయటపెట్టాడు.

'రష్యా కూడా హైడ్రోజన్‌బాంబులను ప్రేల్చిచూసిందికదా? అందులో నూ మనం ప్రేల్చినచోటుకంటె ఇండియాకు మరింత దగ్గరలో పేల్చిందికదా? అయినా, మాస్కోను వదలిపెట్టి ఒక్క అమెరికానుమాత్రమే పండిట్ నెహ్రూ ఏల విమర్శిస్తూ వుంటాడు? అన్న ప్రశ్నకు మిస్టర్ ఎల్లెన్ యిలా బదులు చెప్పాడు:

'పండిట్ నెహ్రూను సమర్థించేవని నేను పెట్టుకోను అది ఆయన చేసికొంటారు కాని, యాటంబాంబులను ప్రేల్చిచూసే ప్రయోగాల విషయంలో ఆయన చేసిన ప్రకటనలుమాత్రం అందరినీ ఉద్దేశించి చేసినవే ఈ ప్రయోగాలను నిలిపివెయ్యాలని ఆయన అందరినీ కోరారు.

"పండిట్ నెహ్రూ ఇటీవల వియత్‌మిన్‌ను కూడా విమర్శించారు మా విమానాలను ఇండియామీదుగా ఇండో-చైనాకు వెళ్ళడానికి అనుమతించవలసిందిగా కోరడానికి ఆయన వద్దకు నేను వెళ్ళినప్పుడు, గడచిన ఫిబ్రవరి 22 వ తేదీన పార్లమెంట్‌లో ఆయనచేసిన ప్రసంగాన్ని ఆయనకు జ్ఞాపకం చేశాను జెనీవా సమావేశం జరగడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించే నిమిత్తం ఇండో-చైనాలో యుద్ధవిరమణ జరగాలని ఆయన ఆ ప్రసంగంలో ఉభయపక్షాల వారికీ విజ్ఞప్తి చేశారు

"ఆయన ఆ విజ్ఞప్తి చేసిన రెండువారాలకే డియన్ బియన్‌ఫూపై వియత్‌మిన్ పెద్దఎత్తున

(మిగతా 2-వ కాలంలో)

ఆహారధాన్యాల నిలువ

గిడ్డంగి సౌకర్యాల విస్తరణకు అమెరికాతో ఇండియా ఒడంబడిక

న్యూఢిల్లీ, జూన్ 14—ఆహారధాన్యాలను ఎక్కువగా నిలువజేసే గిడ్డంగి సౌకర్యాల ఏర్పాటు కోసం నేడు ఇండియా ప్రభుత్వం అమెరికాతో ఒక ఒడంబడికను చేసుకొన్నది.

ఈ ఒడంబడికపై ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు నేడు సంతకాలు పెట్టారు

దీని ప్రకారం, ఇండియాలో గిడ్డంగి సౌకర్యాలను విస్తరింప జెయ్యడానికి అయ్యే ఖర్చులో 15,39,000 డాలర్లను అమెరికా భరిస్తుంది 15,00,000 రూపాయలను ఇండియా పెట్టుకొంటుంది.

గిడ్డంగులను విస్తరింప జెయ్యడానికి విదేశాలనుంచి సేకరించబడవలసిన యంత్రాది సామగ్రి కోసం, వాటిని ఇండియాకు చేరవెయ్యడం కోసం డాలర్లు ఖర్చు చెయ్యబడగలవు. ఇండియాలో స్థల సేకరణ, రవాణా నిర్మాణం మొదలైన పనులకోసం అయ్యే ఖర్చుకు రూపాయలు ఉపయోగించబడగలవు.

లోగడ దేశంలోని ఆహార ధాన్యాల పరిస్థితి సమీక్షించబడ్డ ఫలితంగా, దేశంలో ఎల్లప్పుడు 10 లక్షల టన్నుల ఆహారధాన్యాలను నిలువ వుంచాలని ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది. అంత ధాన్యాన్ని నిలువ చెయ్యాలంటే ప్రస్తుతం వున్న గిడ్డంగులు చాలవు గిడ్డంగులను విస్తరింప జెయ్యవలసిన అవసరము వుంది ఈ సందర్భంలోనే రకరకాల నిలువ పద్ధతులను పరిశీలించి చూడడం, నిలువకు సంబంధించిన వివిధ సమస్యలను పరీక్షించడం ముఖ్యమని ఇండియా ప్రభుత్వం భావించింది.

ఈ గిడ్డంగుల విస్తరణ కార్యక్రమం క్రింద ప్రత్యేకంగా రెండు కొత్త (సిలో-ఎలివేటర్) గిడ్డంగులు నిర్మించబడతాయి వీటిలో ఒక్కొక్క దానిలో 10,000 టన్నుల ధాన్యాలను నిలువ చెయ్యడానికి స్థలం వుంటుంది ఈ సిలో గిడ్డంగులు రెంటిలోను ఒకటి ఏదో ఒకపెద్ద రేవు ప్రాంతంలో నిర్మించబడుతుంది రెండోది దేశం లోపల ఏదో ఒక కేంద్రంలో నెలకొల్పబడుతుంది

లోహ పువిడి భాగాలతో గిడ్డంగి సౌకర్యాలను ఏర్పాటుచేసే పద్ధతిలో కూడా ప్రభుత్వం పరిశోధన చెయ్యదలిచింది ఈ లోహపు గిడ్డంగులు స్వల్పకాల వ్యవధిలోనే నిర్మించడానికీ, అవసరాన్ని బట్టి ఒక చోటినుంచి మరొక చోటికి మార్చడానికి వీలుగా వుంటాయి,

50,000 టన్నుల ధాన్యాలను నిలువచేసే మేరకు ఇటువంటి గిడ్డంగులను నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించింది ఈ గిడ్డంగులు దేశంలో-రవాణా నిమిత్తం సరుకు నిలువ వుంచవలసిన అవసరం ఎక్కువ గాగల ప్రాంతాలలో నెలకొల్ప బడతాయి.

ఇండియాకు అమెరికా గోధుమ, ప్రత్తి

అమెరికా ఆర్థికసహాయ కార్యక్రమంలో ఒక భాగంగా, మొదటిసారిగా అమెరికా వ్యవసాయోత్పత్తులు ఇండియాకు రావచ్చునని, ఈ సరుకులలో గోధుమ, ప్రత్తికూడి వుండవచ్చునని నేడు ఇక్కడ అమెరికా రాయబారి మిస్టర్ ఎలెన్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు

అమెరికా చెయ్యదలచిన 10 4 కోట్ల డాలర్ల సహాయం ఏరూపంలో వుండగలదు అని ప్రశ్నించగా, అందులో 4 కోట్ల డాలర్లు అదనపు వ్యవసాయోత్పత్తులను పంపడానికి ప్రత్యేకించబడ వచ్చునని మిస్టర్ ఎలెన్ అన్నారు ఈ ఉత్పత్తులలో గోధుమ, ప్రత్తి ఎక్కువగా వుండవచ్చునని, వెన్నకూడ వుండవచ్చునని తెలియజేశారు.

1954-55 సంవత్సరంలో ఇండియాకు వచ్చేసంవత్సరంలో 8 5 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయానికి, 1 9 కోట్ల డాలర్ల సాంకేతిక సహాయానికి సమ్మతించవలసిందిగా అమెరికా ప్రభుత్వం కాంగ్రెస్‌ను కోరివుంది

ఖాదీ బోర్డుకు ఇతోధికంగా గ్రాంటులు

న్యూఢిల్లీ, జూన్ 13—ఖాదీ, గ్రామ పరిశ్రమలు, చిన్నపరిశ్రమలు, చేనేతపరిశ్రమల అభివృద్ధికి ఇండియాప్రభుత్వం అఖిల భారత ఖాదీ, గ్రామపరిశ్రమల సంఘానికి 25 లక్షల రూపాయలు ఋణమివ్వబడింది ఖాదీ, ప్రత్తి, ఉన్ని, పట్టుదారం మున్నగువాటి క్రయవిక్రయాలు సాగించడానికి యితరఖర్చులకు ఈ మొత్తం వినియోగించబడుతుంది

బియ్యం దంపుడు ప్రణాళికను అమలు పరచే నిమిత్తం ఈ సంఘానికి 4,83,750 రూపాయలు గ్రాంటు కూడా ఇవ్వబడుతుంది. చేతి కాగితం పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం ఈ సంఘానికి 1,70,000 రూపాయలు ఋణం గాను, 1,47,000 రూపాయలు గ్రాంటుగాను ఇవ్వబడ్డాయి.

నూనె పరిశ్రమ నిమిత్తం 2,31,750 రూపాయలు గ్రాంటుగాను, 50,000 రూపాయలు, ఋణంగాను యివ్వబడ్డాయి

(5వ కాలం తరువాయి)

దాడి ప్రారంభించింది రాజకీయంగాకూడా విజయం సాధించడానికి భారీ పనికి పూనుకొన్నారు. యుద్ధవిరమణ జరగాలనే విజ్ఞప్తి చేసినతర్వాత, పోరాటాన్ని తీవ్రతరం చేసింది కమ్యూనిస్టులు.

"నా వాదాన్ని గ్రహించానని ఆయన చెప్పారు ఇండియా మీదుగా సాయుధ బలాలను కాని, యుద్ధ సామగ్రిని కాని పంపడానికి ఎవరికీ అనుమతించకూడదనే విధానాన్ని ఇండియా ఆరేళ్లగా అవలంబిస్తూ వచ్చిందని, ఎవరు కోరినప్పటికీ అందుకు మినహాయింపు నివ్వడం తన కిష్టంలేదని, మొట్టమొదటగా తమ సైనికులను ఇండొనీసియాకు పంపే విషయంలో డచ్‌వారు అనుమతిని కోరినప్పుడు ఇండియా ఈ విధానాన్ని అవలంబించిందని, అప్పటినుంచి, బ్రిటిష్‌వారి విషయంలోను, ఫ్రెంచివారి విషయంలోను కూడా ఇండియా ఈ విధానాన్ని అవలంబిస్తూనే వచ్చిందని, పార్లమెంట్ సమ్మతి లేనిదే ఈ విధానాన్ని తాను మార్చనని బాహాటంగా పెక్కుసార్లు ప్రకటించానని ఆయన తెలియజేశారు నేనీ విషయాన్ని అతి రహస్యంగా ఆయనతో ప్రస్తావించాను."

ఆహార మండలాల రద్దు

మద్రాసు ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం ఆమోదం

మద్రాసు, జూన్ 14—ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడివున్న ఆహార మండలాలను రద్దుపరచి జులై 1వ తేదీనుంచి రాష్ట్రం నలుమూలలకు బియ్యం రవాణా స్వేచ్ఛగా జరుపబడడానికి అనుమతి ఇవ్వాలనే మద్రాసు ప్రభుత్వ ప్రతిపాదనను ఇండియా ప్రభుత్వం ఆమోదించిందని ఆహార మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యంగారు నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

రాష్ట్రం మొత్తంలో, ప్రత్యేకంగా మలబారులో కూడా ఆహార పరిస్థితి ప్రస్తుతం చాల సంతృప్తికరంగా వుందని ఆయన అన్నారు

దక్షిణ కెనరాలోని హోస్‌దుర్గ్ తాలూకాలోను, మలబారు, నీలగిరి జిల్లాలలోను బియ్యం రేషన్ పరిమితిని 12 ఔన్సుల దాకా పెంచుతూ మద్రాసు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు నిన్నటినుంచి అమలులో పెట్టబడుతున్నదని ఆయన తెలిపారు

సంపత్తి దానయజ్ఞం విశిష్టత

శ్రీ జయప్రకాశ్ ప్రబోధం

బొంబాయి, జూన్ 13—వ్యాపారస్థులు ధనాఢ్యులు తమ జీవిత దృక్పథం మార్చుకొని, తమకంటె హీనస్థితిలో వున్న వారి విషయమై శ్రద్ధ వహించాలని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నేడిక్కడ ఉద్బోధించారు

బొంబాయి ధాన్యపు వర్తకుల సమావేశంలో "సంపత్తి దానయజ్ఞం" గురించి ఆయన ప్రసంగిస్తూ యిలా అన్నారు:—

"శాంతియుతంగా సామాజిక వ్యవస్థలో పరివర్తనం కలిగించే ఈ ప్రయత్నం ఇక్కడ ఫలప్రదమైతే భారతదేశం మొత్తం ప్రపంచానికే మార్గదర్శకమౌతుంది సాంఘిక వ్యవస్థను మార్చడానికి కమ్యూనిస్టులు అవలంబించే పద్ధతులు అనుచితమైనవి. ప్రతివ్యక్తి సంఘం విషయంలోను, సంఘం ప్రతివ్యక్తి విషయంలోను శ్రద్ధచూపడంవిధాయకం అలా జరిగినప్పుడే సంఘంలో నిజమైన పరివర్తనం కలుగుతుంది

"సంఘంలోని నేటి హెచ్చుతగ్గులను శాసన నిర్మాణంద్వారా పరిహరించడం సాధ్యంకాదు శాసనోల్లంఘనం చేసే ప్రవృత్తి ప్రజలలో వుండడమే దానికి కారణం ప్రజలలో హృదయ పరివర్తనం తేసికొని రావడమే దీనికి మార్గం"

నెదర్లాండ్స్ యువరాజు బెరెన్ హెర్ట్ సెప్టెంబర్‌లో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆహ్వానంపై ఆ దేశంలో పర్యటించనున్నాడు

4 ఔషధములు చేరినట్టిది

అనాసిన్ శాస్త్రయుక్తంగా నాలుగు ఔషధముల కలయికతో తయారింప బడినది. త్వరితంగ బాధనివారణకై హామీయిచ్చుటకు కారణం, ఇందులో కలసియుండు ఈ ఔషధములే.

1. క్వైనైన్: అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వర నివారణియని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటిలేనిది.

2. కఫీన్: బలహీనానిక మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.

3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధ నివారణి మరియు జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.

4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: ఇది తలనొప్పి, మరియు ఆలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగబడుచున్నది.

వైద్యశాస్త్ర రీత్యా శేక సమ్మేళన శక్తిచేత అనాసిన మాత్రం, త్వరితంగాను, నిరపాయంగాను, దృఢంగాను బాధనుండి, తలనొప్పి, జలుబు జ్వరం, దంతపు పోట్లు, కండరముల పోట్లు, వాయువు నొప్పులు మొదలగు బాధలను నివారించును.

ఎల్లప్పుడును అనాసిన్ బిళ్ళలే కావలేననికోరండి
2 మాత్రలుగల పాకెటులందును మరియు 32 మాత్రలు గల అపహరించలేని డబ్బాలందును దొరకును

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
★ ★ ★ ★
సంపుటి: 17 సంచిక: 142
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: గురువారం
17-6-1954

ASAFIYA STATE LIBRARY HYDERABAD DN.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు ౮౦౦౮౯౯

తుంగభద్ర బోర్డు పనిచేస్తున్న తీరు

కర్నూలు, జూన్ 16—తుంగభద్ర బోర్డు పనిచేస్తున్న తీరును గురించి, అందుకు సంబంధించిన సమస్యలను గురించి మైసూరు, ఆంధ్ర ప్రభుత్వాల సెక్రటేరియట్ అధికారులు ఈ నెల 19, 20 తేదీలలో బెంగుళూరులో చర్చ జరపనున్నారని తెలుస్తున్నది.

పూర్వం అవిభక్త మద్రాసు రాష్ట్రంలో కల బళ్లారిజిల్లాలోని కొన్ని తాలూకాలకు సంబంధించిన విషయాలపైకూడా ఈ సమావేశంలో చర్చ జరగవచ్చునట

పుదుచ్చేరికి ఫ్రెంచి యూరోపియన్ సైనిక దళాల రాక

ఆయుధాలు, మందుగుండు మున్నగు యుద్ధ సామగ్రి తరలింపు కూడా

సమస్యా శాంతియుత పరిష్కారానికి వీలుగా సేనలను తక్షణం ఉపసంహరించుకోవాలని ఫ్రాన్సుకు ఇండియా హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 16—

నేటి ఉదయం ఫ్రెంచి సైనిక దళాలు విశేషంగా మందుగుండు సామగ్రితోను, ఆయుధాలతోను పుదుచ్చేరిలో దిగినందుకు ఫ్రాన్సుకు ఇండియా ప్రభుత్వం తన తీవ్ర ఆక్షేపణను అందజేసింది.

ఫ్రెంచి ఇండియా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి వీలుగా ఈ సైన్యాలు తక్షణం ఉపసంహరించబడాలని తన ఆక్షేపణ లేఖలో ఇండియా ప్రభుత్వం హెచ్చరించింది.

ఫ్రెంచి అధికారుల నాయకత్వం క్రింద ఫ్రెంచి యూరోపియన్ సైనిక దళాలు మందుగుండు సామగ్రితోను, ఆయుధాలతోను కూడిన మిలిటరీ స్టోర్సుతో నేటి ఉదయం పుదుచ్చేరిలో దిగాయి.

ఇది చాల తీవ్రమైన విషయంగా ఇండియా ప్రభుత్వం భావిస్తున్నదని, తక్షణం వీటిని ఉపసంహరించాలని ఇండియా ప్రభుత్వం హెచ్చరించింది

ఇండియాలోని ఫ్రెంచి రాయబారి పుదుచ్చేరికి వెళ్ళివుండడంవల్ల ఈ హెచ్చరికలేఖను ఢిల్లీలోని ఆయన కార్యాలయం కౌన్సిలరుకు ఇండియా విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ అందజేశారు.

పుదుచ్చేరిలో సైనికదళాలను దింపడానికి బహుశా పారిస్ సంప్రదింపులు జరుగుతున్న కాలంలోనే ఫ్రెంచిప్రభుత్వం నిశ్చయించుకొని అందుకు ఏర్పాట్లు చేసి వుంటుందని ఇక్కడ భావించబడుతున్నది ఈ స్థావరాలలోని ప్రజలను కేవలం బెదరగొట్టడానికే ఈ సైన్యాలు దింపబడినట్లు విశ్వసించబడుతున్నది.

గత నాలుగు వారాలలోను పుదుచ్చేరిలో తమ పోలీసుబలాన్ని ఫ్రెంచి అధికారులు బాగా బలపరచుకొన్నారు కొగా, ఈ సైన్యాలు పోలీసు బందోబస్తు నిమిత్తం మాత్రమేనని చెప్పడానికి వీలులేదు.

అందువల్ల పోలీసు కార్యకలాపాలకు తప్ప, ఇండియాలోని తమ స్థావరాలలో సైన్యాన్ని దింపబోము అని ఫ్రెంచివారు అంగీకరించిన 1814 ఒడంబడికకు నేటి యీ చర్య పూర్తిగా విరుద్ధమని భావించబడుతున్నది.

పారిస్ సంప్రతింపులు విఫలమైనప్పటికీ, శాంతియుతంగా ఈ సమస్య పరిష్కారం కాగలదనే ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నది రాకపోకల నిర్బంధాలను బిగించి నప్పటికీ, ఈ స్థావరాల వల్ల ఇండియా ఆర్థిక విధానములో ఏమీ మార్పు తేబడలేదు ఈ స్థావరాలకు అవసర వరవరాలు అందజేయబడుతూనే వున్నాయి. నేటి ఈ కొత్త సంఘటనవల్ల ఇండియా ప్రభుత్వం తన ఆత్మశ్రేయం కోసం కొన్ని అవసర చర్యలను తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు.

సైనికాధి కారుల ఓడరాక

పుదుచ్చేరి, జూన్ 16—నేటి ఉదయం ఇండో-చైనానుంచి "వియట్‌నాం" నౌకలో 56 మంది ఫ్రెంచి మిలిటరీ సిబ్బంది వచ్చి ఇక్కడ దిగారు. వీరిలో 10 మంది మిలిటరీ ఆఫీసరులు కలరు.

ఈ ఓడలోనే విశేషంగా మందు గుండు సామగ్రి ఆయుధాలు వచ్చినట్లు తెలుస్తున్నది

ఈ ఓడ రాక గురించిన విషయం ఇంతవరకు ఇక్కడి ఫ్రెంచి అధికారులచే అతి రహస్యంగా వుంచబడింది. ఇప్పుడు వచ్చిన తెల్ల మిలిటరీ సిబ్బంది ఈ స్థావరాలలోని పోలీసు కార్యక్రమాన్ని యావత్తూ తమ చేతులలోకి తీసుకోగలరని చెప్పబడుతున్నది

"ఇండియాపై చర్యకు మొదలు"

నెల్లిపాకం, జూన్ 16— పుదుచ్చేరిలో నేటి ఉదయం ఇండో-చైనా నుంచి తెల్లసైనిక దళాలు దిగడం గురించి ఫ్రెంచి ఇండియా విమోచన ప్రభుత్వపు సభ్యులు శ్రీయుతులు యు. జి. పిళ్ళై, కె. ముత్తుపిళ్ళై, బి. ముత్తుకుమరప్ప రెడ్డియార్‌గార్లు ఒక ప్రకటనచేస్తూ ఇది ఇండియాకు విరుద్ధంగా ఫ్రెంచివారు చర్య తీసుకోడానికి ప్రారంభదశ మాత్రమేనని అన్నారు.

కుత్సిత రాజనీతి ప్రకటనలచే ఇండియా ప్రభుత్వాన్ని మోసగిస్తూ, ఈ స్థావరాలలో తమ బలాన్ని కూడదీసుకోడానికి ఫ్రాన్సు తలపెట్టిందని, ఈ విషయాన్ని ఇండియా ప్రభుత్వం గుర్తించాలని వీరు హెచ్చరిక చేశారు.

ఇండియాలోని ఈ స్థావరాల విషయంలో ఫ్రెంచి ప్రభుత్వపు వుద్దేశాలేమిటో ఈ సంఘటన స్పష్టపరిచిందని, ఇండియాలోని అన్ని పార్టీల వారికీ ఇది కనువిప్పు కావలసివున్నదని వారు పేర్కొన్నారు

ఫ్రెంచి అధికారుల వ్యాఖ్య

పారిస్, జూన్ 16— పుదుచ్చేరిలో ఫ్రెంచి సైనికదళాలు దింపబడ్డాయన్న వార్తలో సత్యం లేదని నేడు ఇక్కడి ఫ్రెంచివిదేశాంగ కార్యాలయోద్యోగులు పేర్కొన్నారు.

ఆ స్థావరాలలో శాంతిభద్రతల రక్షణ కోసం పుదుచ్చేరికి 50మంది పోలీసులు పంపబడ్డారని, బహుశా ఈ వార్త దానికి సంబంధించినదై వుండవచ్చునని వారు అన్నారు.

హక్‌తోపాటు భషానీ విచారణ

పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయం

కరాచీ, జూన్ 16—తూర్పు బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి ఫజ్లుల్‌హక్‌తోపాటు తూర్పు బెంగాల్ అవామీలీగ్ అధ్యక్షుడు మౌలానాభషానీని కూడా విచారణ చేయడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిర్ణయించిందని కరాచీ నుంచి వెలువడే ఉరుదూ పత్రిక 'జంగ్' నేడు ప్రకటించింది

మౌలానాభషానీని ఏ ఆరోపణతో విచారణ చేసేదీ ఈ పత్రిక తెలుపలేదు

యానాం విమోచనంపై ప్రధాని నెహ్రూకు నివేదన

వెంటనే లీనీకరణకు ఏర్పాట్లు చెయ్యించవలసిందిగా మేయరు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 15—

యానాం ఫ్రెంచి అధికారంనుంచి విమోచన చెయ్యబడిందని తెలుపుతూ, ఈ స్థావరాన్ని రెఫరెండం అక్కరలేకుండా ఇండియా యూనియన్‌లో లీనం చేసుకోవలసిందిగా కోరుతూ, యానాం మేయరు, ఫ్రెంచి ఇండియా అసెంబ్లీ సభ్యుడు అయిన శ్రీ మద్దిమిసెట్టి ఇచ్చిన తంతి ఇక్కడ ప్రధాని నెహ్రూకు చేరింది.

ఏ పరిస్థితులలో యానాం ప్రజలు ఈ విమోచన చర్యకు పూనుకోవలసి వచ్చిందో వివరిస్తూ, వెంటనే యానాం పరిపాలనను హస్తగతం చేసుకొని, యానాం ప్రజల ఆశయాన్ని నెరవేర్చ వలసిందిగా శ్రీ మద్దిమిసెట్టి ఇండియా ప్రభుత్వాన్ని కోరారు.

ఈ తంతివార్తలో శ్రీ మద్దిమిసెట్టి ఇలా పేర్కొన్నారు.

"యానాంలో శాంతిభద్రతలను నెలకొల్పవలసినదిగా పారిస్‌లోని ఫ్రెంచిప్రభుత్వానికి, పుదుచ్చేరిలోని ఫ్రెంచి ఇండియా అధికారులకూ ఎన్ని విజ్ఞప్తులు పంపినా వారు పెడచెవిని పెట్టారు. జూన్ 12 వ తేదీ రాత్రి యానాం అధికారులచే డబ్బిచ్చి తీసుకురాబడిన, బాగా తప్ప త్రాగిన అనేకమంది గూండాలు యానాం విలీనీకరణను బలపరిచే వారి కుటుంబాలపై దౌర్జన్యాలు సాగించారు. గస్తీ తిరుగుతున్న ఇద్దరు ఇండియన్ పోలీసులను గాయపరిచారు ఈ దౌర్జన్య చర్యలతో ప్రజలు విసుగెత్తిపోయి, ఆగ్రహావేశులైనారు ఇటీవల పారిస్‌లో జరిగిన సంప్రతింపులు కూడ భగ్నంకావడంవల్ల, ఈ గూండా పెత్తనంనుంచి, వలస పరిపాలన నుంచి ముక్తిలేదనే నిరాశానిస్పృహలకు ప్రజలు లోనైనారు ఆందువల్ల గత్యంతరం లేక శాంతి భద్రతలను నెలకొల్పడం కోసం పరిపాలనను మా చేతులలోకి తీసుకోవలసివచ్చింది ప్రజలకు ప్రాణరక్షణ ఆస్తిపాస్తుల రక్షణ కలిగించడానికి ఇది అవసరమైంది

"యానాం ప్రజలు అనేక వేలమంది ఈ ఉదయం సమావేశమై పరిపాలనయంత్రాన్ని వశపరచుకొని, ఫ్రెంచి పాలననుంచి యానాం విముక్తి పొంది స్వతంత్రమైనదని ప్రకటించాము. యానాం పరిపాలన యంత్రాన్ని వెంటనే స్వాధీన పరుచుకొని, యానాంను రెఫరెండం లేకుండా ఇండియా యూనియన్‌లో విలీనం చేయాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఆ విధంగా మా జాతీయ ఆశయాన్ని సఫలం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము"

ఈ తంతివార్త కాపీలు పారిస్‌లోని ఫ్రెంచి ప్రధాన మంత్రికి, ఫ్రెంచి వలస శాఖ మంత్రికి, పుదుచ్చేరి గవర్నరుకు పంపబడ్డాయని కూడా శ్రీ మద్దిమిసెట్టి తెలియజేశారు.

ఫ్రెంచి ఆరోపణల ఖండన

యానాం విమోచన సాధనలో ఇండియా ప్రభుత్వానికి భాగం వున్నదని పారిస్‌లోని ఫ్రెంచి అధికారులు ప్రకటించిన అభిప్రాయాలు పూర్తిగా నిరాధారమైనటివని, సత్యదూరమైనటివని నేడు ఇక్కడి ఢిల్లీ అధికార వర్గాలవారు ఖండించారు.

గూండాల భయంకర హింసాకాండనుంచి తమ్ముతాము విముక్తి నొందించుకో దానికి యానాంప్రజలు చేసిన యీ పని ఏ పరిస్థితిలో జరిగిందో, ఈ ఫలితానికి దారి తీసిన కారణాలేమిటో ఫ్రెంచి అధికారులు గుర్తించక పోవడం విచారకరమని ఈ వర్గాలవారు అంటున్నారు. యథార్థాన్ని లెక్కలోకి తీసుకోకుండా తమకు అనుకూలమైన వ్యాఖ్యానాన్ని ఫ్రెంచి అధికారులు చేసుకోవడం శోచనీయమంటున్నారు.

యానాంలో ఫ్రెంచి అధికారులు సాగిస్తున్న పోలీసు రాజ్యం నుంచి విముక్తి పొందడంలో అక్కడి ప్రజలకు ఇండియా ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వంగాని, అధికారులు గాని ఏ విధంగానూ తోడ్పడనూ లేదు; ప్రోత్సహించనూ లేదు. ఈ విషయం ఫ్రెంచి అధికారులు అప్పుడే మరవవలసింది కాదు కూడా.

ఎందువల్లనంటే యానాంలోని పోలీసు జులుం సాగుతున్నదని ఫిర్యాదులు రాగా, స్వయంగా విచారణ జరపడానికి పుదుచ్చేరి అధికారులు ఫ్రెంచి ఇండియా వలస ప్రధాన కార్యదర్శి యమ్ ఎస్కార్ గెల్‌ను యానాంకు పంపి పక్షంరోజులు మాత్రమే అయింది.

రెఫరెండం లేకుండా యానాంను ఇండియాలో చేర్చాలని మార్చి నెలలో యానాం మేయరు, ఇతర ప్రజాప్రతినిధులు తీర్మానం చేసినప్పటినుంచీ యానాంలోని ఫ్రెంచి అధికారులు గూండాల తోడ్పాటుతో లీనీకరణోద్యమంతో సంబంధం గలవారిపై దౌర్జన్య చర్యలు ప్రారంభించారు అందువల్లనే యానాం మేయరు, మరొక 200 మంది పౌరులు ప్రాణరక్షణకు ఇండియన్ యూనియన్ ప్రాంతంలోకి వెళ్ళవలసి వచ్చింది యానాం పోలీసులు గూండాలతోడ్పాటుతో వారిని తిట్టడం, కొట్టడం, అవమానపరచడం ఎక్కువగా సాగుతున్నది ఇళ్ళను పగులగొట్టడం, ఆస్తులను దోచుకోడం సాగుతోంది. మే 25 న ఇండియా ప్రభుత్వం ఈ విషయాలను ఫ్రాన్సులోని ఫ్రెంచి ప్రభుత్వం దృష్టికి తెచ్చి, తీవ్ర నిరసన తెలియచేసిందికూడ. అయినా దౌర్జన్య విధానానికి స్వస్తి చెప్పబడలేదు.

జూన్ 12 రాత్రి ఈ గూండాల చర్యలు మితిమీరడంతో, ప్రజలు భరించలేక యానాం మేయరు, డిప్యూటీ మేయరు, మరో 200 మంది యానాం శరణార్థులతో యానాంలోకి ప్రవేశించవలసి వచ్చింది.

"తక్కిన స్థావరాలకు మార్గదర్శకం"

నెల్లిపాకం, జూన్ 15—యానాం విమోచనపై ఫ్రెంచి ఇండియా విమోచన ప్రభుత్వం సభ్యులు నేడు ఈ క్రింది ప్రకటన చేశారు:

"ఫ్రెంచి సామ్రాజ్య దాస్యంనుంచి విముక్తి పొందిన యానాం స్వాతంత్ర్యానికి మేము జోహారు లర్పిస్తున్నాం ఈ స్థావరంలో ప్రజా పోరాటం ఖచ్చితంగా అహింసా విధానాన్ని అనుసరించి కొనసాగించబడి విజయవంతం అయింది ఈ పద్ధతిని మేము హృదయపూర్వకంగా ప్రశంసిస్తున్నాం

"ఇంకా ఫ్రెంచి దాస్యం క్రింద క్రుంగిపోయి వున్న తక్కిన స్థావరాలు అన్ని విషయాలలోను యానాంను మార్గదర్శకంగా స్వీకరించవలసి వుంది."

ఫ్రెంచి రాయబారి పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 16—ఇండియాలోని ఫ్రెంచి రాయబారి ముస్యూర్ ఆస్ట్రోర్గ్ నేటి ఉదయం పుదుచ్చేరికి బైలుదేరి వెళ్లారు. రెండు రోజులలో తిరిగి ఢిల్లీకి రాగలరట.

పారిస్ సంప్రతింపుల వైఫల్యం, ఇండియాచే రాకపోకల నిర్బంధాల బిగింపు మొదలైన సంఘటనల ఫలితాలను గురించి ఆయన పుదుచ్చేరి అధికారులతో చర్చించ గలడని తెలుస్తున్నది.

కారులపై రాళ్ల వర్షం

పుదుచ్చేరి, జూన్ 15—కారైక్కాల్ నుంచి పుదుచ్చేరికి వస్తున్న ఫ్రెంచి ఇండియా ప్రభుత్వపు కారుపై దివలాయ్‌కుప్పందగ్గర ఎవరో ఒక గుంపు రాళ్లవర్షం కురిపించిన కారణంగా కారు పాడయింది.

శివాయి జమాదార్ల భూములకు పట్టాలు

కొన్ని షరతులతో మంజూరు చేయడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయం

(ఆంధ్రప్రభ కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 16—

శివాయి జమాదార్లు ఆక్రమించివున్న నాలుగులక్షల ఎకరాల భూములను వారికే ఖుక్తంచేసి, కొన్ని షరతులకు లోబడి పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

భూవసతి లేకుండా పేదవారుగావున్న శివాయి జమాదార్లకుమాత్రమే ఈ విధంగా పట్టాలు యివ్వగలరట.

ఆంధ్ర ప్రభుత్వంవారు పేదలకు ఉచితంగా పంచిపెట్టడానికి ఉద్దేశించిన 13½ లక్షల ఎకరాల బంజరుభూములలోను దాదాపు మూడో వంతు భూమి శివాయి జమాదార్ల ఆక్రమణలో వుంది. గుంటూరు జిల్లాలోని రొంపేరు ప్రాంతంలో పంచిపెట్ట దలచిన తొమ్మిదివేల యెకరాలతో కూడా చేరివున్న దాదాపు ఈ 4½ లక్షల ఎకరాల భూమి చాలా విలువగలిగినవని తలంచబడుతున్నది. అది మాగాణికాని మెట్టకాని ఎకరం నూరు రూపాయలకు మించిన విలువను కలిగి వున్నప్పుడు "విలువగల భూమిగా" ప్రభుత్వం పరిగణిస్తుంది. ఈ నిర్వచనం ప్రకారం చూస్తే ప్రభుత్వం పంచిపెట్టదలచిన భూమిలో నూటికి 90 వంతుల భూమి విలువగలిగిన భూమిగా వుంది.

ఇరిగేషన్ వసతులదృష్ట్యా చూస్తే, ప్రభుత్వం పంచిపెట్టదలచిన భూమిలో అధిక భాగం క్షామపీడితమైన రాయలసీమ ప్రాంతాలలో వుంది ఇరిగేషన్ వసతులు సరిగాలేని భూములను తీసుకొనడానికి పేదలు ఎంతవరకు సిద్ధపడగలరో ఇంకా తెలియదు

శివాయి జమాదార్ల ఆక్రమణలోవున్న విలువగల భూములు దాదాపు పదికోట్ల రూపాయల ఖరీదు చేయగలవని అధికారవర్గాలు అంచనా వేస్తున్నవి. ఒక్క రొంపేరు ప్రాంతంలోని తొమ్మిదివేల ఎకరాల భూమి విలువ రెండుకోట్లు వుంటుందని భావిస్తున్నారు

రొంపేరు ఆయకట్టులోని 15 వేల ఎకరాల భూమికి రొంపేరు ప్రణాళికను అమలు జరిపి గత రెండు సంవత్సరాలుగా దాదాపు కోటి రూపాలను రాష్ట్రప్రభుత్వం ఖర్చు చేసింది ఈ భూములను ఆక్రమించివున్నవారు కూడా మార్కెట్ విలువను చెల్లించడానికి అయిష్టత చూపలేదని, అలా కనక వారి నుంచి సొమ్మును వసూలు చేసివుంటే, తక్కువ విలువకలిగిన భూములకు ఆ సొమ్ముతో ప్రభుత్వం తగిన సహాయం చేయడానికి అవకాశం వుండేదని అనధికార వర్గాలు భావిస్తున్నవి అయితే అందుబాటులో వున్న బంజరు భూములన్నింటిని ఉచితంగా పంచిపెట్టాలని అసెంబ్లీ అనధికార తీర్మానంద్వారా చేసిన సూచనను అమలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించు కున్నదని కూడా అంటున్నారు అంతేకాదు ప్రభుత్వం కేవలం పేదలకే అందులోను సాగు చేసుకొనగల వారికే భూములను కేటాయిస్తున్నందున ప్రభుత్వ నిర్ణయమే సముచితమైనదని భావిస్తున్నారు కూడా.

పొగాకు నిల్వల విడుదల

ఆంధ్ర ప్రభుత్వం ఆలోచన

కర్నూలు, జూన్ 16—పొగాకు ఉత్పత్తిదారులు తమ పొగాకు నిలవలను అమ్మివేయడానికి తగు చర్యలను ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది

రాష్ట్రంలో పొగాకుపండే ప్రాంతాలలో వేలంపద్ధతిని పొడిగించడం, అమ్మకానికి ముందుగానే పొగాకు రకాలను నిర్ణయించడం కనీసపుధరలను నిర్ణయించడం—మున్నగునవి ప్రభుత్వం ఆలోచిస్తున్న చర్యలు.

గుంటూరు ప్రాంతంలోని గుంటూరు మంగళగిరి, తాడికొండ కేంద్రాలలో అమలులోవున్న వేలంపద్ధతిని ఇటీవల ప్రభుత్వం రద్దుచేయడం పాఠకులకు విదితమే

జిల్లా బోర్డుల ఆర్థిక స్థితిగతుల పరిశీలన

స్పెషల్ ఆఫీసర్ నియామకం

కర్నూలు, జూన్ 16—జిల్లా బోర్డుల ఆర్థిక స్థితి గతులను గురించి, వాటి అవసరాలను గురించి వాటి ఖర్చులనుగురించి పరిశీలించడంలో మునిసిపల్ కౌన్సిల్సు, జిల్లా బోర్డుల ఇన్‌స్పెక్టరుకు సహాయపడే నిమిత్తం ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించింది

జిల్లాబోర్డులను యిప్పుడవి చిక్కుకొన్న ఆర్థిక దుస్థితినుంచి తప్పించి, వాటికి ఆర్థిక సౌష్ఠవం కల్పించాలని ప్రభుత్వం ఆతృత పడుతున్నది

ఇందు నిమిత్తం తలపెట్టగల ఏ పథకానికైనా నాలుగు సంవత్సరాల కాలపరిమితి వుంటుందని, ఆ గడువు ముగిసే సరికి వీటికి సౌష్ఠవం చేకూరగలదని భావించబడుతున్నది.

జిల్లాబోర్డులు ఒకవేళ రద్దు చెయ్యబడినప్పటికీ యిటువంటి పథకం అవసరమేనని చెప్పబడుతున్నది. జిల్లా బోర్డులను రద్దుచేసినా అవి తలపెట్టిన రోడ్లు, వంతెనలు, విద్యాసంస్థలు, వైద్యసంస్థలు మున్నగువాటి నిర్మాణాన్ని పూర్తి చెయ్యడానికేమి, వాటిని నిర్వహించడానికేమి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఎలాగూ అవసరమౌతుంది జిల్లాబోర్డులకు ప్రత్యామ్నాయంగా ఎటువంటి సంస్థలు యేర్పడినప్పటికీ ఈ ప్రణాళికవల్ల ప్రయోజనం వుండనే వుంటుంది

జిల్లాబోర్డులు తమ రాబడిని మించిన వ్యయంతో అనేక ప్రణాళికలు తలపెట్టినందువల్లనే యిట్టి దుస్థితిలో పడ్డవని చెప్పబడు

(మిగతా 6-వ కాలంలో)

మద్యనిషేధం ఫలితాలు

వివరాలు తెలుపాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ ఆదేశం

కర్నూలు, జూన్ 16—

గడచిన రెండు సంవత్సరాలలోను అమలు జరిగిన మద్యనిషేధ కార్యక్రమం ఫలితాల వివరాలను తెలుపవలసిందని ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందని తెలుస్తున్నది.

మద్యనిషేధాన్ని గురించి తమ భావి విధానాన్ని సూచించవలసిందని కూడా రాష్ట్రప్రభుత్వాలను ప్లానింగ్ కమిషన్ కోరింది.

ఆంధ్రప్రభుత్వం త్వరలో ప్లానింగ్ కమిషన్‌కు తన నివేదికను పంపుతుంది.

నవభారత రాజ్యాంగంలోని ప్రభుత్వ వైఖరీ నిర్దేశక సూత్రాల ప్రకారం మద్యనిషేధ విధానాన్ని సమీక్షించాలని కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ ఇటీవల తీర్మానించడం పాఠకులకు విదితమే మద్యనిషేధ సమస్యను ప్లానింగ్ కమిషన్ నియమించే ప్రత్యేకసంఘం పరిశీలనకు పంపాలనికూడా వర్కింగ్ కమిటీ నిశ్చయించింది

లెవీ ధాన్యసేకరణ పద్ధతి రద్దు

అసాధారణ గెజెట్ ప్రకటన

కర్నూలు, జూన్ 16—నిర్బంధ లెవీ ధాన్యసేకరణ పద్ధతిని ప్రభుత్వం రద్దు చేసినట్టు అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది. గత శనివారం మంత్రివర్గం చేసిన నిర్ణయానుసారమే ఈ చర్య తీసికోబడింది.

మిగులు జిల్లాలైన తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో రైతులు వర్తకులకు విక్రయించే ధాన్యం యథాప్రకారం యికముందు కూడా సేకరించబడుతుంది. ప్రభుత్వపు ఖాతాన సేకరించబడ్డ ప్రతి రెండు టన్నులకు ఒక టన్ను చొప్పున ప్రయివేటుగా ఎగుమతి చేసికోడానికి అనుమతించబడుతుంది కూడా.

ఖట్మండూ, జూన్ 16—నేపాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ రిషికేశ్ షా నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, కాంగ్రెస్ షట్‌మాత్ర ప్రణాళికను అమలుపరచడం కోసం త్వరలో సత్యాగ్రహం ప్రారంభిస్తుందన్నాడు.

ఈ ఉద్యమం శాంతియుతంగాను, అహింసాత్మకంగాను జరుగగలదని ఆయన అన్నాడు.

నిజాం కాంగ్రెస్ అధ్యక్షపదవి

శ్రీ రంగారెడ్డిగారి రాజీనామా

శ్రీ మల్లప్ప కొల్లూరు ఎన్నికకు ప్రయత్నం

హైదరాబాద్, జూన్ 16—హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తమ రాజీనామాను నేడు కార్యవర్గానికి అందజేశారు. హైదరాబాద్ రాష్ట్రంలోని కర్ణాటక ప్రాంతానికి అవకాశం కలుగడంకోసం కర్ణాటకునే అధ్యక్షునిగా ఎన్నుకోవాలని సూచించారు కూడా

మంత్రిగా వున్నవారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని నిర్వహించకూడదనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం మేరకు శ్రీ రెడ్డిగారు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా యిచ్చారు.

ప్రస్తుతం ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగావున్న శ్రీ మల్లప్ప కొల్లూరు గారిని అధ్యక్షునిగా ఎన్నుకోవాలని ఆయన సూచించారు కూడా.

అధ్యక్షపదవి పోటీకి నామినేషన్ల గడువు ఈ నెల 24 వ తేదీన, నామినేషన్ల పరిశీలన 25 వ తేదీన జరగడానికి నిర్ణయించబడింది. జులై 2 వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు నిర్ణయించబడింది. జులై 10 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

న్యూయార్క్, జూన్ 14—థాయ్‌లెండ్ ఇండో-చైనా సరిహద్దుకు శాంతి పర్యవేక్షక సంఘాన్ని పంపించవలసినదిగా కోరుతూ థాయ్‌లెండ్ చేసిన విజ్ఞాపనను చర్చించడానికి భద్రతాసంఘం బుధవారంనాడు సమావేశమౌతుందని నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది

ఇండో-చైనా సంభాషణలు

విరమించ పనిలేదని ఫ్రెంచి ప్రతినిధి ప్రకటన

జెనీవా, జూన్ 15—కొరియా సమస్యపై సమావేశాల ప్రసక్తి యిక లేనందున ఇండో చైనాపై తొమ్మిది రాజ్యాల సమావేశాన్ని నూతన ఫ్రెంచి ప్రభుత్వం ఏర్పడేలోపుగా ముగించివేయ పనిలేదని ఫ్రెంచి ప్రతినిధులకు చెందిన ఒక వర్గంవారు నేడు అన్నారు

ఇండో-చైనాపై చర్చలను ముగించి వేయడానికి బ్రిటన్ గాని, అమెరికా గాని ప్రయత్నిస్తే, ఏడేళ్ళుగా యుద్ధం సాగిస్తున్న ఫ్రాన్సు ప్రజలు తప్పక అపోహపడగలరని ఈ వర్గంవారు అన్నారు.

ఇండో-చైనాపై చర్చలు ఈ వారంలో గాని, వచ్చేవారంలో గాని ముగిసే పరిణామం ఏదీ ఏర్పడలేదనే తమ ప్రతినిధివర్గం భావిస్తున్నదని ఒక చైనీస్ ప్రతినిధి నేడు అన్నాడు.

"ప్రస్తుతానికి మౌనమే సర్వోత్తమం"

శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటన

లండన్, జూన్ 15—జెనీవాలో కొనసాగుతున్న ఇండో-చైనా శాంతి చర్చల విషయమై ప్రస్తుత ఘట్టంలో వ్యాఖ్యానించడంవల్ల ప్రయోజనం ఏదీ వుండబోదనే తాను తలపోస్తున్నానని మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు అన్నారు.

ఇండో-చైనా విషయంలో ఇండియా వైఖరిపై ప్రధాని పండిట్ నెహ్రూ పదే పదే తన అభిప్రాయాన్ని వెలువరించి వున్నందున తాను కొత్తగా చెప్పవలసినదేమీలేదని ఆయన అన్నారు.

సోవియట్ విదేశాంగమంత్రి ముస్యూర్ మొలోటావ్ విన్న ఇండియా అధ్యక్షతన పర్యవేక్షక సంఘం ఏర్పాటును గురించి చేసిన ప్రతిపాదనవల్ల ఇండియా అభిప్రాయం ఏ విధంగా వుండగలదన్న ప్రశ్నకు జవాబుగానే శ్రీ మీనన్ పైన పేర్కొన్న విధంగా అన్నారు.

శ్రీ మీనన్ నేడు బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ సెల్విన్ లాయడ్‌ను కలుసుకున్నారు.

వియత్‌నామ్ ప్రభుత్వం రాజీనామా

కొత్త ప్రధానిగా నుగ్యూ డిన్‌డీన్ నియమించబడవచ్చు

పారిస్, జూన్ 16—వియత్‌నామ్ ప్రధాని ప్రిన్స్ బులోక్, తన ప్రభుత్వం రాజీనామాను బావోడైకి అందజేసినట్లు నేడు యిక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

మంగళవారంనాడు మంత్రివర్గం సమావేశానికి పిమ్మటనే ఈ నిర్ణయం జరిగిందట.

కొత్త మంత్రివర్గం ఏర్పాటు చెయ్యవలసిదిగా నేషనలిస్టు నాయకుడు నుగ్యూ డిన్‌డీన్‌ను బావోడై కోరారని అధికార వర్గాలవారు అన్నారు.

గత యుద్ధకాలంలో ఇండో-చైనా జపాన్ ఆక్రమణలో వున్నపుడు ఈయన ప్రధానిగా వున్నారట.

లండన్‌లో చైనా రాయబారి

త్వరలోనే నియామకం

లండన్, జూన్ 15—లండన్‌లో త్వరలోనే చైనీస్ రిపబ్లిక్ రాయబారుల నియామకం జరగగలదని యిక్కడి అధికార వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

1950 నుంచీ పెకింగ్‌లో బ్రిటిష్ ప్రతినిధి వున్నా యింతవరకు లండన్‌లో చైనీస్ రిపబ్లిక్ ప్రతినిధులు లేరు. ఈ విషయమై కామన్సు సభలో అడిగిన ప్రశ్నకు మిస్టర్ చర్చిల్ జవాబీయ నిరాకరిస్తూ, ఈసందర్భాన త్వరలోనే ఒక ప్రకటన జరగవచ్చునని ఆయన అన్నారు.

ఢిల్లీకి ప్రెసిడెంట్ ప్రసాద్ పునరాగమనం

న్యూఢిల్లీ, జూన్ 16—ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ సిమ్లా నుంచి ఇక్కడికి తిరిగివచ్చారు. స్టేషన్‌లో ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వాగతమిచ్చారు.

డాక్టర్ ప్రసాద్ మునుపటికన్న ఆరోగ్యంగా వున్నారని, ప్రయాణం సుఖంగా జరిగిందని ప్రెసిడెంట్ మిలిటరీ కార్యదర్శి మేజర్ జనరల్ బి కె. చటర్జీ తెలిపారు. కాని యింకా నీరసం వుందని, కార్యక్రమాలలో హెచ్చుగా పాల్గొనరని అన్నారు.

(6 వ కాలం తరువాయి)

తున్నది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగిన తర్వాత మొదటి ఆరు నెలలలోను ప్రభుత్వం జిల్లాబోర్డులకు 75 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెయ్యవలసివచ్చింది.

రాయలసీమ కాలేజీల ఎఫిలియేషన్ సమస్య

తిరుపతి యూనివర్సిటీ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం ఆలస్యమైతే ఆర్డినెన్సు సంభవం

కర్నూలు, జూన్ 16—

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం సకాలంలో లభించకపోతే, రాయలసీమ కాలేజీలను మద్రాసు యూనివర్సిటీనుంచి విడగొట్టి ఆంధ్ర యూనివర్సిటీకి ఎఫిలియేట్ చేసే నిమిత్తం గవర్నర్ ఒక ఆర్డినెన్సు జారీ చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

అసెంబ్లీ సమావేశాలు సమాప్తమైనట్టు (ప్రొరోగ్) గవర్నర్ శ్రీ త్రివేది ప్రకటించినట్టు నేడు అసాధారణ గెజెట్‌లో ప్రచురించబడింది ఇందువల్ల పైన చెప్పిన ఆర్డినెన్సును, మరికొన్ని ముఖ్య విషయాలకు సంబంధించిన ఆర్డినెన్సులను గవర్నర్ జారీచెయ్యడానికి అవకాశం కలుగుతున్నది.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం జరిగిన తర్వాత అసెంబ్లీ సమావేశాలు సమాప్తమైనట్టు గవర్నర్ ప్రకటించడం యిదే తొలిసారి జూన్ 15 వ తేదీనుంచి ఈ ఉత్తరువు అమలులోకి వస్తుంది.

తొలి అసెంబ్లీ సమావేశం 1953 నవంబర్ 23 న ప్రారంభమయింది. మొత్తంమీద యిప్పటివరకు నాలుగుసార్లు సమావేశమయింది ఈ సమావేశాలలో రెండు బడ్జెట్లు ఆమోదించబడినాయి.

అసెంబ్లీ సమావేశాలు యిప్పుడు సమాప్తమైనవి కనక, రాష్ట్ర ప్రభుత్వం యెదుర్కొంటున్న కొన్ని చిక్కులను అధిగమించే నిమిత్తం గవర్నర్ ఆర్డినెన్సులు జారీ చెయ్యవచ్చునని భావించబడుతున్నది.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లు సోమవారంనాడు గవర్నర్‌కు (వాల్తేరు మకాం) పంపబడింది దానిని గవర్నర్ ప్రెసిడెంట్ ఆమోదానికి పంపవలసి వుంటుంది.

ఈ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం యివ్వడానికి ఎన్ని రోజులు పడుతుందో తెలియదు కనీసం రాయలసీమ కాలేజీలను మద్రాసు యూనివర్సిటీ నుంచి విడగొట్టి, ఆంధ్ర యూనివర్సిటీకి ఎఫిలియేట్ చెయ్యడానికి సంబంధించిన నిబంధనలైనా జులై నెల ప్రారంభం కాక ముందే అమలుజరగవలసి వుంటుంది. ఈ నెలాఖరు లోపల ప్రెసిడెంట్ ఆమోదం లభించకపోతే యిందునిమిత్తం ఆర్డినెన్సు జారీ చెయ్యవలసి వుంటుంది.

తిరుపతి యూనివర్సిటీకి చీఫ్ జస్టిస్ ఛాన్సలర్‌గా వుండాలని బిల్లులో పేర్కొనబడింది. కాని, ఏ హైకోర్టు చీఫ్ జస్టిస్ వుండాలో పేర్కొనబడలేదు. ఆంధ్రహైకోర్టు చీఫ్ జస్టిస్ ఈ పదవిని నిర్వహించాలని స్పష్టంగా నిర్దేశించే నిమిత్తం ఒక ఆర్డినెన్సు అవసరం కావచ్చునని భావించబడుతున్నది కూడా.

వాల్తేరు సమావేశంలో ఆమోదింపబడని సాధారణ బిల్లులు ఒకటి, రెండు బిల్లులు కూడ ఆర్డినెన్సుల రూపంలో అమలుపరచబడవచ్చునని తెలుస్తున్నది.

ఇదికాక, ఈనాం రైతుల రక్షణ నిమిత్తం ఆర్డినెన్సు ఒకటి జారీ చెయ్యాలనే సంకల్పం కూడ వున్నది.

రైల్వే సర్వీస్ కమిషన్, మద్రాసు

ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ నం. 12/54

నకు సవరణ

ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ నం 12 / 54 — దరఖాస్తు తీసుకొనడానికి ముగింపు తేది పొడిగింపు.

ఎంప్లాయ్‌మెంట్ నోటీస్ నం. 12/54 లో ఆఫీసు గుమాస్తాల ఉద్యోగముల కొరకు ప్రచురింపబడిన ప్రకటన సందర్భమున, నిర్ణీత ఫారములో దరఖాస్తులు తీసుకొనుటకు ముగింపు తేది 5—7—54 వరకు పొడిగింప బడినది.

మద్రాస్ కార్పొరేషన్ రివిన్యూ (సెన్‌సస్) శాఖ 14-6-1954

నోటీసు

విషయం—ఎలెక్టొరల్—ఎం ఎల్ ఏ. మరియు ప్రజా ప్రతినిధుల సభ— మద్రాస్ సిటీ—ఆన్యుయల్ రివిజన్ — 1954—ప్రిలిమినరీ పబ్లికేషన్.

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీకి, ప్రజా ప్రతినిధుల సభకు, మద్రాసు సిటీలోని ఎలెక్టర్ల డ్రాఫ్టు లిస్టు, ప్రజలకు తెలియగలందులకై, రిప్పన్ బిల్డింగ్సులోను, సిటీలోని అన్ని పోలీసు స్టేషన్లవద్దను, రిజిస్ట్రేషన్ ఆఫీసులలోను, ఇందను దిగువ తెలిపినచోట్లను ప్రకటింప బడినవి.

డివిజన్లు:
1 సి జి ఎస్ తండయార్పేట ఐ డి హాస్పిటల్ ఎదుట.
2 సి బి ఎస్ అరథూన్‌రోడ్డు
3 సి. బి ఎస్ సూర్యనారాయణ చెట్టి స్ట్రీటు.
4 సి. బి ఎస్. సిమెట్రీ రోడ్డు,
5 సి. జి ఎస్. నం. 149/151, తిరువత్తూర్ హైరోడ్డు
6 సి జి ఎస్ మాధవరం హైరోడ్డు
7 సి. బి. ఎస్. కాక్‌రేన్ బేసిన్ రోడ్డు.
8 సి. బి ఎస్ 101, అమ్మన్ కోయిల్ స్ట్రీటు
9. సి బి. ఎస్. మలయప్పన్ స్ట్రీటు.
10 సి బి. ఎస్. వాసమోడ్
11 సి బి. ఎస్. శాలై వినాయగర్ కోయిల్ స్ట్రీటు.
12. సి. ఎం. బి ఎస్ 2 & 5/147 అంగప్ప నాయకన్ స్ట్రీటు.
13. సి. బి. ఎస్. 20, కంథుదాస్ స్ట్రీటు.
14 సి. బి. ఎస్. డేవిడ్సన్ వీధి.
15. సి. జి. ఎస్. 74, నాట్టు పిళ్ల యార్ కోయిల్ స్ట్రీటు.
16. సి. బి. ఎస్. 74, అణ్ణాపిళ్ళై స్ట్రీటు.
17. సి. బి. ఎస్. అంగాళమ్మన్ కోయిల్ స్ట్రీటు
18. సి. బి. ఎస్. పులియాంతోపు.
19. సి.బి.ఎస్. స్ట్రాన్‌హాన్స్ రోడ్డు
20 సి. జి. ఎస్. పెరమ్బూరు.
21. సి. జి. ఎస్. చిన్నచెంబరం బాకం.
22. సి. బి. ఎస్. 7, కిల్పాక్ గార్డన్ రోడ్డు.
23. సి. బి. ఎస్ సుందరఫ్ పిళ్ళై స్ట్రీటు.
24. సి.బి.ఎస్. వైక్కాకారన్ వీధి,
25. సి. బి. ఎస్. గంగాధరేశ్వరర్ కోయిల్ స్ట్రీటు.
26 సి. ఎం బి ఎస్. నం. 1-ఏ, నావల్ హాస్పిటల్ రోడ్డు
27 సి. జి. ఎస్. మెడపాలయం
28. సి. బి. ఎస్. గుజరాతి బాయిస్ స్కూలు.
29 సి. ఎం. బి ఎస్. స్వామి నాయకన్ స్ట్రీటు, చింతాద్రిపేట
30 సి. బి ఎస్ 43/1, అరుణాచల నాయకన్ స్ట్రీటు
31 సి ఎం బి. ఎస్. పుదుప్పేట
32. సి బి ఎస్ నం 22, వీరాస్వామి పిళ్ళై స్ట్రీటు
33 సి. బి. ఎస్. మోడల్ స్కూల్ రోడ్డు.
34 సి బి. ఎస్. అప్పాస్వామి మొదలి స్ట్రీటు.
35 సి. బి. ఎస్. చూళైమేడు.
36. సి బి ఎస్. గోపతి నారాయణ స్వామి చెట్టి రోడ్డు
37 సి. జి. ఎస్ నం 116, మౌబ్రేస్ రోడ్డు
38 సి బి. ఎస్. పైక్రాఫ్ట్సు రోడ్డు వస్తు స్ట్రీటు
39 సి బి ఎస్. వల్లభ అగ్రహారం
40 సి బి ఎస్. బెల్సు రోడ్డు.
41. కార్పొరేషన్ డిస్పెన్సరీ, నం 25, పైక్రాఫ్ట్సురోడ్డు
42. సి బి ఎస్ ట్రిప్లికేన్ హైరోడ్డు
43 సి బి ఎస్ లాయడ్సు రోడ్డు.
44 సి బి ఎస్, బజార్ రోడ్డు రామకృష్ణాపురం బ్రాంచి.
45 కార్పొరేషన్ డిస్పెన్సరీ, 101, కచ్చేరి రోడ్డు.
46 సి బి. ఎస్ ఎల్లియమ్మ రోడ్డు
47 కార్పొరేషన్ డిస్పెన్సరి, శివజ్ఞానం రోడ్డు.
48. సి. బి. ఎస్. జోన్స్ రోడ్డు, సైదాపేట వెస్టు.
49. సి బి. ఎస్. మధువంకరై.
50. సి జి. ఎస్. బ్రాడీస్ రోడ్డు

ఈ పట్టికలో తమపేర్లు చేర్చదలచుకొన్నవారుగాని, ఇందులో ఉన్న పేర్లకు ఏవైనా ఆక్షేపణ తెలియపరచుకొన్నవారుగాని, రివైజింగ్ అథారిటీఅయిన మద్రాసు కార్పొరేషన్ కమిషనర్‌కు 7-7-54 మించకుండ చేరునట్లు వ్రాసుకొనవలెను.

వి. ఎస్. సుబ్బరాయన్,
రివైజింగ్ అథారిటీ అండ్ కమిషనర్

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు

1954 జూన్ 17, గురువారం

కొరియా చర్చల వైఫల్యం

సింగ్మన్‌రీ నిన్న బహుశా పెద్ద పండుగ చేసుకునే వుండవచ్చు. కొరియా భవితవ్య నిర్ణయానికి జెనీవాలో చర్చలు ప్రారంభం కావడమే అతడికి మనస్కరించలేదు. ఒకసారి ప్రారంభమైన తర్వాత అవి ఎప్పుడు విఫలం కాగలవా అని ఎదురు చూచాడు. అతడు కోరుకున్నట్టే జెనీవా చర్చలు భగ్నమైపోయాయి. 57 రోజులపాటు కొనసాగిన ఈ పరిష్కార యత్నవైఫల్యం తర్వాత భావి కర్తవ్యం ఇతరులకు చర్చనీయాంశం కావచ్చునేమో కాని, సింగ్మన్‌రీకి మాత్రం కాదు. మొన్న ఆదివారంనాడు కూడా కొరియా సమైక్య సాధనకు ఒక్కటే మార్గం కలదని, అది సైనిక బలప్రయోగమని అతడు పునరుద్ఘాటించాడు. సమయం రాగానే తమ సైన్యాలు ఉత్తర దిశగా దండయాత్ర ప్రారంభించగలవని కూడా ప్రకటించాడు. కొరియా సమస్యా పరిష్కారానికి యుద్ధంతప్ప మార్గమే లేదని ఇంతగా విశ్వసిస్తున్న ఈ యుద్ధోన్మాది నిజంగానే నిన్న పెద్దపండుగ చేసుకొని వుండాలి.

అయితే, మరొక యుద్ధోన్మాది చాంగ్‌కై-షేక్‌ను మినహాయిస్తే, ప్రముఖులైనవారు మరెవ్వరు నిన్నటి వైఫల్యవార్తకు సంతోషించి వుండరు. వివరాలు పెక్కింటి విషయంలో సమాధానం పొసగినందున చివరికి ఏదో ఒక విధంగా కొరియా చర్చలు ఫలించవచ్చునని లోకం ఆశించింది. అయితే, మొత్తం కొరియాలో ఎన్నికలపై పర్యవేక్షణ నిమిత్తం నియమించవలసిన తటస్థసంఘం స్వరూపానికి సంబంధించిన సమస్య "కొరకరాని కొయ్య"గా పరిణమించింది. మిత్రరాజ్యసమితి పర్యవేక్షణ కిందనే ఎన్నికలు జరగాలని పాశ్చాత్యరాజ్యాలు పట్టుపట్టగా, కొరియా యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంగా పనిచేస్తున్న రాజ్యాలకే—స్వీడన్, స్విట్జర్లెండ్, పోలెండ్, చెకొస్లోవాకియాలకే— ఈ బాధ్యత అప్పగించాలని కమ్యూనిస్టు రాజ్యాలు పట్టుదలకు పోయినవి. తనకు ప్రాతినిధ్యాన్ని నిరాకరిస్తున్న మిత్రరాజ్యసమితి తాటస్థ్యాన్ని గురించి చైనాకు కొన్ని సందేహా లుండడం సహజమే. కాని, ఒకవైపున సమితిలో సభ్యత్వాన్ని కోరుతూనే దాని అంతర్జాతీయ ప్రతిపత్తిని చైనా శంకించడం సమర్థనీయంగా తోచదు. ఏమైనా, కొరియా సమైక్య సాధనకు ఎన్నికలే శరణ్యమన్న సముచిత నిర్ణయం పిదప వాటి పర్యవేక్షక సంఘ స్వరూపాన్ని గురించి సమాధానపడలేక పోవడం శోచనీయం.

కాని, కొరియాలో తిరిగి యుద్ధప్రారంభం అనివార్యమని పాశ్చాత్య రాజ్యాల నాయకులు— సింగ్మన్‌రీవలె—భావించడం లేదు. ఇది నిస్సందేహంగా ఒక శుభసూచన. జెనీవా సాధించలేక పోయిన పరిష్కారం కోసం తిరిగి మిత్రరాజ్యసమితి ప్రయత్నించాలని పాశ్చాత్యరాజ్యాలు సూచించాయి. కమ్యూనిస్టు రాజ్యాల తరఫున మిస్టర్ మొలటాఫ్ సమస్యా పరిష్కారానికి అన్యవిధాల కృషి సాగుతుండగా కొరియాలో శాంతికి విఘాతం కలిగించగల చర్య లేవీ జరగరాదని కోరాడు. దీన్నిబట్టి రాయబారాలద్వారా వివాద పరిష్కారమే ఇప్పటికీ ఉభయపక్షాల అభిమతమని స్పష్టం. ఇట్టి అభిమతం వున్నంతవరకు నేడు కాకపోతే మరొకనాటికైనా కొరియా సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగలదనే ఆశ మిగిలి వుంటుంది.

విశాల బలూచ్ రాష్ట్ర నిర్మాణానికి పాక్ ప్రణాళిక

కలాత్ నవాబ్ ప్రతిఘటన

కరాచీ, జూన్ 15—బలూచిస్తాన్ యూనియన్‌లో మూడు సంస్థానాలు - లాస్‌బెల్లా మహరన్, మక్రన్—పాకిస్తాన్ పునర్నిర్మాణం చేయనున్న విశాల బలూచిస్తాన్ రాష్ట్రంలో రాష్ట్రీయ స్వయం నిర్ణయాధికారాలతో లీనం కావడానికి అంగీకరించాయని తెలుస్తున్నది

కాని, అధికారరీత్యా ఖాన్-ఇ-ఆజం—(పెద్ద ఖాన్) అని వ్యవహరించబడుతున్న కలాత్ సంస్థానం ఖాన్ (సంస్థానాధిపతి) మాత్రం ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తున్నాడు.

బలూచిస్తాన్‌లోని నాలుగు సంస్థానాలను, పూర్వం బ్రిటిష్ బలుచిస్తాన్ అని వ్యవహరించబడుతున్న ప్రాంతంలో కలిపివేసి, నూతన రాజ్యాంగం ప్రకారంగాని, నూతన రాజ్యాంగం అమలు జరుగడానికి ముందుగాగాని గవర్నర్‌తో, స్వయంనిర్ణయాధికారంతో ఒకే రాష్ట్రంగా నెలకొల్పాలని పాకిస్తాన్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది

బలూచ్ తెగవారికి స్వరాష్ట్రం ఏర్పాటు చెయ్యడమే ఈ ప్రణాళిక లక్ష్యం. ప్రణాళిక అమలు జరిగితే పుష్తూ భాష మాట్లాడే రెండు మూడు బలూచిస్తాన్ జిల్లాలు సరిహద్దు రాష్ట్రంలో చేర్చివేయబడతాయి

ఏథెన్స్‌లో ఆలీ చర్చలు

ఏథెన్స్, జూన్ 15—పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ మహమ్మదీ ఆలీ నవరివారంగా నేడిక్కడికివచ్చారు. ఈయన ఒకరోజు ఇక్కడ వుంటారు ఆలీ స్వంతపనిమీద ఇక్కడికి వచ్చాడని తెలుస్తున్నది.

ఈయన రేపు డెమాస్కస్‌కు వెళ్ళి తొమ్మిది గంటలపాటు స్వంతపనిమీద అక్కడ గడుపుతాడని తెలుస్తున్నది.

సిరియా ప్రధాని పాక్‌ప్రధాని గౌరవార్థం అల్పాహారవిందు చేస్తాడట కాని, పాక్ ప్రధాని కేవలం స్వంతపనిమీదే వెళ్లుతున్నందున సిరియా అధికారులతో ఎలాటి ప్రభుత్వ వ్యవహారాల చర్చలూ ప్రారంభించడట.

రాష్ట్రాలకు స్వయం నిర్ణయాధికారం

సరిహద్దు గాంధీ పునరుద్ఘాటన

లాహోర్, జూన్ 16—రెడ్ షర్టు నాయకుడు ఖాన్ అబ్దుల్ గప్ఫార్‌ఖాన్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో రాష్ట్రాలకు సాధ్యమైనంత ఎక్కువ స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని అన్నట్టు తెలుస్తున్నది

రావల్పిండినుంచి కరాచీకి వెళ్లుతూ ఇక్కడ ఆగిన సరిహద్దు గాంధి ఇంటర్వ్యూలో ఇంకా ఇలా అన్నాడట:

"రాష్ట్ర స్వయం నిర్ణయాధికారంలో జోక్యం కలిగించుకునే అధికారం కేంద్రానికి వుండడం కాని, ప్రజాదరంలేని నాయకత్వం బలవంతగా రుద్దడంకాని మా అభిమతం కాదు."

అసెంబ్లీ ఆవరణలో శాసన సభ్యుని అరెస్టు

స్పీకర్ల నిర్ణయం

శ్రీనగర్, జూన్ 15—ఇండియాలోని శాసనసభల అధ్యక్షుల సమావేశం నేడు కూడా కొనసాగింది అసెంబ్లీ సమావేశం సాగుతుండగా శాసన సభ్యులెవరినీ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంకింద కాని క్రిమినల్ నేరాలకు కాని శాసనసభ ఆవరణలో అరెస్టు చెయ్యకూడదని నేటి సమావేశం నిర్ణయించింది.

శాసనసభ ఆవరణ అంటే ఏదో, ఆయా శాసనసభల పరిస్థితులను బట్టి స్పీకర్లు నిర్ణయించవలసి వుంటుంది

కేంద్ర నిధినుంచి ఖర్చులు చెయ్యడానికి సంబంధించిన బిల్లును పరిశీలించవలసిందిగా గవర్నర్ ముందు సిఫారసు చేస్తేకాని ఆ బిల్లును అసెంబ్లీ ఆమోదించకూడదని రాజ్యాంగంలోని 207 (3) వ నిబంధన నిర్దేశిస్తున్నది గవర్నర్ సిఫారసు రాకముందు కూడ బిల్లుపై పరిశీలన, చర్చ ముగియవచ్చునని, బిల్లును ఆమోదించడం మాత్రం గవర్నర్ సిఫారసు వచ్చిన తర్వాత చెయ్యవచ్చునని సమావేశం అభిప్రాయపడింది

అప్రొప్రియేషన్ బిల్లుకో ఎగువ శాసనసభ పదప్రయోగంలోని మార్పులను మాత్రమే చెయ్యాలని సమావేశం అభిప్రాయపడింది.

సభ్యుల ప్రశ్నలకు మంత్రులిచ్చే సమాధానాలు సరిగ్గా వున్నవో, లేవో నిర్ణయించే అధికారం స్పీకరుకు లేదని, మంత్రి యిచ్చిన సమాధానంతో సభ్యుడు తృప్తిపడకపోతే అతడు మంత్రివర్గంపై అవిశ్వాసం ప్రకటిస్తూ తీర్మానం ప్రతిపాదింపవచ్చునని కూడా సమావేశం అభిప్రాయపడింది

బరోడా, జూన్ 14—కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి టి. కృష్ణమాచారిగారు నేడిక్కడికి వచ్చి సారాభాయ్ కెమికల్స్ ఫ్యాక్టరీని పరిశీలించారు ఆ తరువాత అలెంబిక్ కెమికల్స్, జ్యోతీ మోటార్సు, గుజరాత్ రబ్బర్ ఫ్యాక్టరీని కూడా సందర్శించారు.



ఫ్రెంచి పరిపాలనకు యానాం పౌరులు స్వస్తి చెప్పారు

ఆగ్నేయ ఆసియా రక్షణ సమస్య

బ్రిటిష్ నాయకులతో ఐసెన్‌హోవర్ చర్చించవచ్చునని డల్లెస్ సూచన

వాషింగ్టన్, జూన్ 15—బ్రిటిష్ ప్రధాని చర్చిల్, విదేశాంగమంత్రి ఈడెన్ అమెరికాకు జూన్ 25 వ తేదీకి రావడానికి పెట్టుకున్న ప్రయాణం అత్యవసర పరిస్థితుల కారణంగా పెట్టుకున్న దేమీ కాదనీ, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో ఇష్టాగోష్ఠిగా వారు జరప గల చర్చలలో నిర్ణయా లేమీ చేయబడవని అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ నేడిక్కడ పత్రికావిలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

అయితే, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ అవకాశాన్ని పురస్కరించుకొని బ్రిటిష్ నాయకులతో అమెరికా ప్రతిపాదించిన ఆగ్నేయ ఆసియా రక్షణ సంధిని గురించి విపులంగా చర్చించవచ్చునని ఆయన పేర్కొన్నాడు.

యూరోపియన్ రక్షణ వ్యవస్థ స్థాపనకు ప్రత్యామ్నాయ మార్గాలను గురించి కూడా వారు చర్చించవచ్చునని తెలియజేశాడు

జెనీవా సమావేశం నిలిపివేయబడడమో, వాయిదా వేయబడడమో జరగగలదని తోచినందున బ్రిటిష్, అమెరికన్ నాయకులు కలుసుకొని తమకు సంబంధించిన సమస్యలపై ఒకరి అభిప్రాయాలను ఒకరికి విశదం చేసుకోడానికి ఇప్పుడు మంచి తరుణమని భావించబడిందని ఆయన వివరించాడు.

వాషింగ్టన్‌లో బ్రిటిష్, అమెరికన్ నాయకుల మధ్య జరనున్న ఈ సంప్రతింపులలో ఫ్రెంచి ప్రతినిధులు పాల్గొనగల అవకాశం వున్నట్టు తాను భావించడంలేదనీ, ఇది లోగడ బెర్ముడాలో జరిగిన అగ్రరాజ్యత్రయ నాయక సమావేశంవంటిది కాదనీ మిస్టర్ డల్లెస్ విశదం చేశాడు

నేరం: శిక్ష

రంగూన్, జూన్ 14—కో పూ అనే కమ్యూనిస్టు విప్లవకారుడు ఒకడు మాండెలె సమీపంలో ఒక వంతెనను ప్రేల్చబోతుండుగా ఒక పాము కరచి తన యత్నంలో విఫలుడైనాడు.

క్యుసేక్-జిల్లాలో ఆ వంతెన వున్నది వంతెనకు కావలాకాస్తున్నవారు పాముకాటుకు ఆతడు మరణిస్తుండడం చూచారు అతని అనుచరులు పరారీ అయినారు

కో పూ పొదలో ప్రాకుతూ వెళ్ళుతుండగా పాము కాటు వేసిందట

పోలీసు ఠాణాపై సాయుధుల దాడి

అస్సాం సరిహద్దులో

కరీమ్‌గంజ్, జూన్ 14—ఇక్కడికి 30 మైళ్ళలోని పురా అనే గ్రామంలోని పోలీసు ఠాణాపై గడచినవారం లారీలు, ఆయుధాలు మున్నగువాటితో ఒక ముఠాదాడిచేసి, పోలీసులను ఎదుర్కొందని తెలుస్తున్నది

ఈ సంఘర్షణ సందర్భంలో కేకలు విని పరిసర గ్రామాలవారు రాగా దాడిచేసిన ముఠావారు కాలికి బుద్ధి చెప్పారు

సిల్చార్ నుంచి ఒక పోలీసుదళం పురా గ్రామానికి పంపబడింది ఒక గ్రామీణుడు అరెస్టు చేయబడ్డాడు దాడి పుట్టుపూర్వోత్తరాలు ఇంకా తెలియలేదు.

పశ్చిమ జర్మనీలో ఇండియా జర్నలిస్టులు

డ్యుసెల్‌డోర్ఫ్, జూన్ 15—ఇండియాలోని ప్రముఖ పత్రికా రచయితలు ఏడుగురు పశ్చిమ జర్మనీలో పర్యటించడానికై ఇండియా నుంచి నేడిక్కడికి వచ్చారు. వీరిలో "దిన మణి" తమిళ పత్రిక సంపాదకుడు శ్రీ ఏ. ఎన్. శివరామన్, "హిందూ" ప్రతినిధి శ్రీ జి. పార్థసారథిగారలు వున్నారు

వీరు పశ్చిమ జర్మనీ ప్రెసిడెంటును కలుసుకుంటారు.

మిత్రరాజ్యసమితిలో చైనాకు స్థానం

ఇచ్చితీరవలెనని శ్రీమతి విజయలక్ష్మి వివరణ

బెల్‌గ్రేడ్, జూన్ 15—ఇండియా, యూగోస్లావియాల మధ్య సుహృద్భావవృద్ధికై త్వరలో యూగోస్లావియా వెళ్ళనున్న మిత్రరాజ్య సమితి అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి న్యూఢిల్లీలోని "టాన్‌జుంగ్" వార్తాసంస్థ విలేకరితో ముచ్చటిస్తూ మిత్రరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వ మివ్వడం అవసరమని వక్కాణించింది.

నవ యూగోస్లావియా నిర్మాణానికి యూగోస్లావియా ప్రజలు అనుసరిస్తున్న విధానాన్ని ఇండియనులు సంతోషంతో అనుసరించగలరని ఆమె అన్నది.

ఇండో-చైనా సమస్యను మిత్రరాజ్యసమితి ఆవల పరిష్కరించడానికి ఒక ముఖ్యకారణం మిత్రరాజ్యసమితిలో చైనాకు స్థానం లేకపోవడమేనని ఆమె వ్యాఖ్యానించింది

జెనీవామహాసభగురించి ప్రస్తావించి,ఇండో-చైనాపై ఒక ఒడంబడిక సాధ్యంకాదని పత్రికల వార్తలు సూచిస్తున్నవని, ఇది శోచనీయమని పేర్కొన్నది.

"యుద్ధ విరమణ ఒడంబడికకూడా సాధ్యం కాకపోవడం రెండు రాజ్యకూటములు అంగీకరించే అంశాలు లేవని సూచిస్తున్నది. ఇది నిజమని అంగీకరిస్తే మిత్రరాజ్యసమితిలో మన మేలవ్వెలకోసమైతే కృషిచేస్తున్నామో అవి విఫలమైనట్లే కాగలదు అందువల్ల యిప్పటి పరిస్థితులలో మార్పు కలిగి, జెనీవాలో కాని, మిత్రరాజ్యసమితిలో కాని తిరిగి ఈ సమస్య చర్చకు రాగలదని ఆశిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నది.

పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 16—యూగోస్లావియా, బ్రిటిష్ ప్రభుత్వాల ఆహ్వానంపై ఆ దేశాలు సందర్శించనున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ జూన్ 17వ తేదీన ఇక్కడనుంచి విమానంలో బొంబాయికి బయలుదేరి వెడుతుంది. 19వ తేదీ అక్కడనుంచి బయలుదేరి జెనీవా మీదుగా బెల్‌గ్రేడ్ వెడుతుంది 21వ తేదీ బెల్‌గ్రేడ్ చేరుకొంటుంది తొమ్మిది రోజులు యూగోస్లావియాలో పర్యటిస్తుంది జూన్ 29వ తేదీనుంచి ఐదవతేదీ వరకు బెర్నె, లాసెనేలలో వుంటుంది. జూలై ఐదున లండన్ చేరుకుంటుంది జూలై 20 వరకు ఇంగ్లండులో వుంటుంది. 21వ తేదీన ఢిల్లీకి తిరిగి రావచ్చునని తెలుస్తున్నది.

మలయా ప్రభుత్వం ఆహ్వానం

సింగపూర్, జూన్ 16— ఆగస్టు 12, 13, 14 తేదీలలో మలయాకు వచ్చినప్పుడు తమకు అతిథిగా వుండవలసిందని మిత్రరాజ్య సమితి జనరల్‌అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు మలయా ప్రభుత్వం అధికారరీత్యా ఆహ్వానం పంపింది.

సింగరేణి బొగ్గు గనులలో విధ్వంసక చర్య

యూనియన్ కార్యదర్శికి మేనేజ్‌మెంట్ లేఖ

హైదరాబాద్, జూన్ 15—ఇటీవల కొన్నిరోజులుగా సింగరేణి బొగ్గుగనులలో ఉత్పత్తి జరుగకుండా విధ్వంసక చర్యలు జరుపబడుతున్నాయని, గనుల మేనేజ్‌మెంటువారు బొగ్గుగనుల కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శికి వ్రాసిన లేఖలో వివరించారట.

బొగ్గుగనుల పక్షాన ప్రకటించబడే సైక్లోస్టైల్ వార పత్రిక "సింగరేణి గాసిప్"లో ఈ లేఖ ప్రకటించబడింది ఏప్రిల్ 24 వ తేదీన షాప్ సమ్మె ప్రారంభమైంది. ఏప్రిల్ 25 వ తేదీన మెయిల్‌బెల్టును కత్తిరించడం, సిగ్నల్ ఏర్పాట్లను విచ్ఛిన్నం చేయడం మున్నగు విధ్వంసక చర్యలు జరిగాయని, లేఖలో పేర్కొంటూ కార్మికులు అటువంటి చర్యలను అరికట్టడంలో సహకరించాలని యూనియన్ కార్యదర్శి కోరబడ్డాడు.

విజయవాడలో బాలనేరస్థులకు రిమాండు గృహం

జెయిళ్ళ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ చే ప్రారంభోత్సవం

విజయవాడ, జూన్ 16—నేరాలు చేసిన బాలబాలికలను సంస్కరించే నిమిత్తం నిన్న సాయంత్రం యిక్కడ రిమాండు గృహానికి (రిమెండ్‌హోమ్) జెయిళ్ళ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యస్. ఎ అయ్యంగార్ ప్రారంభోత్సవం చేశారు.

ఇట్టి సంస్థ స్థాపించబడ్డం యిదే మొదలు నేరాలు చేసే చిన్నవారిని సంస్కరించడం పట్ల అభిలాషగల సంఘ సేవకులు సభకు హాజరైనారు.

వారిలో శ్రీమతి సుభద్రా శ్రీనివాసన్, శ్రీ జె. వి రమణమూర్తి, జజేంద్రకుమారి, మాల్‌హోత్ర, డాక్టర్ కె. అచ్చమాంబ, శ్రీమతి ఇందిరరామారావు, శ్రీమతి మిల్లి షోలింగర్ కూడా వున్నారు.

సబ్ కలెక్టర్ శ్రీ యం వి నారాయణరావు గంగోపాధ్యాయ, ప్రొహిబిషన్ ఆఫీసర్ జనులాబుద్దీన్ యింకా అనేకమంది అధికారులు, అనధికార ప్రముఖులు ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

విజయవాడ బాలబాలికల సహాయక సంఘం అధ్యక్షుడు శ్రీ యం రాఘవాచారిగారు సదస్యులకు స్వాగతం చెబుతూ భారతీయ సంఘ సేవకుల మహాసభ కృష్ణా జిల్లా శాఖకు కృతజ్ఞత తెలియజేశారు ఈ కరణాలయం స్థాపనకు కృష్ణా జిల్లాశాఖ మూడు వేల రూపాయలు విరాళమిచ్చింది. ఈశాఖ కార్యక్రమాలకు కలుగుతున్న అవరోధాలను ఆయన పేర్కొన్నారు. రిమాండు గృహం స్థాపనకు అనుకూలమైన భవనం దొరకడమే కష్టమైపోయిందన్నారు ఇప్పుడు ఆంధ్ర ప్రభుత్వమే ఈ రిమాండు గృహాన్ని స్థాపిస్తున్నందువల్ల ఆరంభంలో చిక్కులు అంతగా వుండవని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. శ్రీ యం యస్. మూర్తిగారు తన ఇల్లు ఖాళీచేసి రిమాండు గృహ స్థాపనకు యిచ్చినందుకు ఆయనను అభినందించారు. భవనానికి చేరివున్న వాసుదేవరావుగారి ఖాళీ స్థలాన్ని ఆటస్థలానికి సంపాదించే నిమిత్తం కమిటీ కృషి చేస్తున్నదని చెప్పారు

ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ యస్. ఎ అయ్యంగార్ రిమాండుగృహానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇంగ్లండులోను, యితర పాశ్చాత్య దేశాలలోను నేరాలు చేసిన పిల్లలను సంస్కరించడంలో యిట్టి సంస్థలు సాధించిన అభివృద్ధిని ఆయన తెలియజేశారు.

విశాఖపట్టణంలోని ప్రేమ సమాజం కూడా యిట్టి సంస్థను స్థాపించడానికి ప్రయత్నాలు చేస్తున్నదని ఆయన చెప్పారు. కేవలం నడవడిని సరిదిద్దడమే కాక చదువు చెప్పడం, వినోదాలు కల్పించడం-మున్నగు పనులుకూడా ఈ సంస్థలు చేస్తుండాలని శ్రీ అయ్యంగార్ సూచించారు. బాల నేరస్థులను విచారించే కోర్టులు పిల్లలు బెదిరిపోయేటట్టు వ్యవహరించరాదని హితవు చెప్పారు కోర్టు గౌరవానికి లోపం లేకుండా చూడ్డం కూడా అవసరమన్నారు ఈ సంస్థ ప్రయోజనం పూర్తిగా నెరవేరడానికి అందరుతోడ్పడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు

స్థానిక ప్రొబేషన్ ఆఫీసర్ శ్రీ యం యస్. మూర్తిగారు వందన సమర్పణ చేశారు

ఈ రిమాండు గృహ విచారణలో వున్న 25 మంది బాల నేరస్థులను చేర్చుకొనడానికి ఉద్దేశించబడింది. బాల నేరస్థులను విచారించే కోర్టును ప్రారంభదిశలో అనధికార శ్రీ మేజిస్ట్రేటు సహాయుడే నిమిత్తం ఒక మేజిస్ట్రేటు నియమించబడగలరు.

శ్రీ అయ్యంగార్ పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

బ్యాంగ్‌కాక్, జూన్ 15—కమ్యూనిస్టుల దాడులు జరపడానికి సిద్ధపడుతున్నట్లు వార్తలు రావడంతో దక్షిణ లావోస్‌లోని థాకెక్ పట్టణంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించబడింది

థాకెక్‌ను స్వతంత్ర లావోస్ మిన్ బలాలు గత సంవత్సరంలో కొన్నాళ్లు ఆక్రమించుకొన్నవి.

సిద్ధేశ్వరం ప్రాజెక్టు సాధన

శ్రీ పెండేకంటి సుబ్బయ్యగారి విజ్ఞాపన

కర్నూలు, జూన్ 14—కర్నూలు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు యీ విధంగా ప్రకటిస్తున్నారు —

"కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్‌గారు కర్నూలు వచ్చినపుడు జిల్లా కాంగ్రెసు సంఘం సిద్ధేశ్వరం, గండికోట, తుంగభద్ర ఎగువకాలువ నిర్మాణాన్ని ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన ఆవశ్యకతను గురించి ఒక నివేదికను సమర్పించింది సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం రాజకీయ ప్రాబల్యంవల్ల వెనుకకు నెట్టివేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నవని, ఆంధ్ర ప్రభుత్వం ఈ వత్తడికి లొంగిపోయినందున, న్యాయం జరుగునన్న ఆశలేదని, కేంద్ర ప్రభుత్వంవారైనా ఈ సమస్యను నిష్పాక్షికంగా విచారించి కృష్ణా నదిపైన కట్టబోయే ప్రాజెక్టును గురించి అంతిమనిర్ణయం చేయవలసినదని అభ్యర్థించాము శ్రీ దేశముఖ్‌గారు మా వాదనలోని న్యాయాన్ని అంగీకరించారు. సిద్ధేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రయోజనం పొందే ప్రాంతం కృష్ణానదికి ఎగువ భాగమున వుండుటయే గాక, నిరంతర క్షామపీడిత ప్రాంతానికి శాశ్వత ప్రయోజనం కలుగుతుంది. అదీగాక, ఆంధ్ర దేశం ఆహారోత్పత్తి విషయంలో స్వయంపోషకమే గాక మిగులు ప్రాంతం కాబట్టి, ఆంధ్రదేశంలో నిర్మించబోయే ఏ ప్రాజెక్టు గాని, ఆహారోత్పత్తి దృష్టితో గాక, క్షామ నివారణకు ఉపయోగపడేటట్లు చూడవలసిన ధర్మం ప్రభుత్వానికి గలదు. సిద్ధేశ్వరం ప్రాజెక్టువల్ల లాభించే ప్రాంతం నిరంతర క్షామానికి గురి అవుతున్న ప్రదేశమని అందరికి తెలిసిన విషయమే. ఈ ప్రాంతం రెండు సంవత్సరాల క్రితం కరువుకు గురియైనపుడు ప్రధాని నెహ్రూ స్వయంగా పర్యటించి, ఇచ్చటి దుర్భర పరిస్థితులు చూచిన వ్యవసాయంగా కేంద్ర ప్రభుత్వం 5 కోట్ల రూపాయలు కరువు నివారణకు ఖర్చుచేసింది. తరచుగా సంభవించే ఈ క్షామాలను నివారించడానికి అనవసరంగా ప్రతిసారి కోట్లకొలది ద్రవ్యాన్ని వ్యయం చేయ నక్కరలేకుండా ఒక్కసారి ఈ ప్రాజెక్టును నిర్మించితే రాయలసీమకు శాశ్వత ప్రయోజనం కలుగుతుంది దురదృష్టవశాత్తు నేడు ఆంధ్రదేశంలో ఏర్పడిన రాజకీయ వ్యవస్థలో రాయలసీమకు న్యాయం కలుగునన్న నమ్మకం లేదు, కృష్ణానదికి ఎగువభాగంలో వుండి, తరచు క్షామాలకు గురి అవుతున్న ఈ ప్రాంతానికి ఉపకరించే సిద్ధేశ్వరం ప్రాజెక్టును త్రోసివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్న ఈ సమయంలో రాయలసీమవాసులు ఉదాసీనులై వుండిన ఇంతకంటె ఘోరాపచారం మరొకటి వుండదు పత్రికాందోళన ద్వారా, ఇతర కార్యాల ద్వారా నేడు మనకు శాశ్వతమైన నష్టం కలుగజేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి సిద్ధేశ్వరం ప్రాజెక్టు విషయమై శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన ప్రకటనవల్ల చాలా ఆశాభంగం కలుగడమేగాక, న్యాయం కలుగజేయడానికి ఆంధ్ర ప్రభుత్వం నిస్సహాయ స్థితిలో వున్నదని స్పష్టమగుతున్నది. కేంద్ర ప్రభుత్వం యథార్థ పరిస్థితులు తెలియక, తెలియచేసేవారు లేక మనకు అన్యాయం చేయబోతున్నది కాబట్టి రాయలసీమ ప్రముఖు లందరూ కార్యరంగంలో ప్రవేశించి, ఈ అన్యాయాన్ని తీవ్రంగా ఎదుర్కొనవలెనని ప్రార్థిస్తున్నాను ఈ కార్యం ఏ రాజకీయపార్టీకి చెందిందికాదు. రాజకీయ విభేదాలు లేకుండా సిద్ధేశ్వరం ప్రాజెక్టు నిర్మాణాన్ని కోరేవారందరు ఈ నెల 23 వ తేదీన కర్నూలులో శాసనసభ్యుల హాల్‌లో సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయించవలెనని కోరుతున్నాను. ఎక్కడివా రక్కడ ఒక నిర్ణీత విధానం లేకుండా ఆందోళన చేస్తే దానివల్ల ప్రయోజనం లేదు సంయుక్తంగా ఆందోళన చేయవలసిన అవసరం గలదు కాబట్టి కార్యాచరణను పూనుకొనవలెనని మనవి చేస్తున్నాను."

మైసూరుకు 15 మైళ్ళ దూరంలో గల బెలగోలలో శనివారం జీపుకారు ప్రమాదం సంభవించగా ఒకరు మరణించారు; ముగ్గురికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

కేంద్రానికి ఆంధ్రలో బియ్యం నిల్వలు

ఏజెంట్లుగా మిల్లర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచన

మద్రాసు, జూన్ 16-ఇండియా ప్రభుత్వం తరఫున బియ్యం నిల్వచేయడానికి ఆంధ్ర రాష్ట్రంలో మిల్లర్లను "కమిషన్" ఏజెంట్లుగా నియమించాలని ఆంధ్రప్రభుత్వం కేంద్రానికి సూచించినట్టు తెలుస్తున్నది

ఆంధ్రలో గిడ్డంగుల కొదువవల్ల ఏర్పడిన చిక్కులను తొలగించుకొనడానికి అది ఉద్దేశించబడిందని, ఆ సూచన గురించి వివరిస్తూ ఆంధ్ర ప్రభుత్వోద్యోగి ఒకరు చెప్పారు.

ఇండియా, ప్రభుత్వం తరఫున ఆంధ్ర ప్రభుత్వం సేకరించిన బియ్యం నిల్వలు ప్రస్తుతం మిల్లర్ల చేతులలో వున్నాయనీ, అవి ఇంకా విడుదల చేయబడలేదని ఆయన అన్నారు.

ఆంధ్ర ప్రభుత్వోద్యోగి ఇంకా ఇలా చెప్పారు:—

తాము చేసిన నిల్వలకు అవి పూర్తిగా విడుదల చేయబడే దాకా తమకు ఇండియా ప్రభుత్వం డబ్బు చెల్లించడం లేదని, నిల్వల విడుదలలో విలంబన వల్ల తమకు నష్టాలు వాటిల్లాయని మిల్లర్లు ఫిర్యాదు చేశారు. మిల్లర్లకు నష్టం కలుగకుండా చేసే నిమిత్తం ఆంధ్రప్రభుత్వం మిల్లర్లనే కమిషన్ ఏజెంట్లుగా నియమించాలని కేంద్రానికి సూచించింది

ఆంధ్ర నుంచి ప్రభుత్వం కాతాపై కేటాయించబడిన ఒక లక్ష టన్నుల బియ్యంలో తిరువాన్కూరు-కొచ్చిన్ ప్రభుత్వం ఇప్పటివరకు 65,000 టన్నుల బియ్యాన్ని స్వీకరించింది మిగతా బియ్యాన్ని తీసుకొనిడానికి వారు అనిష్టాన్ని వెల్లడించారు

అందుకు కారణం బర్మా బియ్యం కొనడం మంచిదని వారు భావించడమేనని తెలుస్తున్నది.

మామిడికాయల కాలంలో వ్యాగన్లకోసం ఒత్తిడి ఏర్పడడంవల్ల మద్రాసు రాష్ట్రానికి జరిగే బియ్యం రవాణా ఈ మధ్య కొంచెం తగ్గింది తిరిగి మళ్ళీ రోజుకు 1,000 టన్నుల బియ్యందాకా త్వరలో రవాణా హెచ్చుతుంది. నెలాఖరులోగా ఆంధ్రనుంచి మద్రాసుకు ఇంకా రవాణా చేయవలసిన బియ్యం అంతా రవాణా చేయబడవచ్చు"

ఎగుమతి నిమిత్తం సన్నబియ్యం

ఆంధ్రలో 5,000 టన్నులవరకే కలవట

కర్నూలు, జూన్ 16—విదేశాలకు ఆంధ్ర ప్రభుత్వం ఎగుమతి చెయ్యకోరిన బియ్యం సన్నని "టేబుల్" బియ్యమని (జీబి 24), బెంగాల్‌లోను, యు. పి లోను లభించే "పులావ్" బియ్యంవలె ఇవి వుంటవని తెలియవచ్చింది.

ఎగుమతి నిమిత్తం ఈ బియ్యం 5 00 టన్నులవరకు వున్నవి. మేలురకం బియ్యం కావాలని కోరిన విదేశాలకు పంపే నిమిత్త ఆంధ్ర ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి వీటి మచ్చులు పంపింది.

ఆంధ్రలో జపాన్ వరిసాగు పద్ధతి

ఈ ఏడాది లక్ష ఎకరాలలో

కర్నూలు, జూన్ 16—ఆంధ్రరాష్ట్రంలో ఈ ఏడాది లక్ష ఎకరాలలో జపాన్ వరిసాగు పద్ధతి ప్రవేశపెట్టబడగలదని వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు నేడిచ్చట "ఆంధ్రప్రభ" విలేకరితో చెప్పారు జపాన్ వరిసాగు పద్ధతిపట్ల రైతులు చాలా ఉత్సాహం చూపుతున్నారనికూడా అన్నారు. ఈ వద్ధతి కింద వ్యవసాయ ఖర్చులు తగ్గి ప్రతి ఎకరాలుకు రాబడి ఎక్కువగా కనిపిస్తున్నదనికూడా అన్నారు

రాష్ట్రం మొత్తంమీద మాగాణి పంటలను గురించి ప్రస్తావిస్తూ కృష్ణా గోదావరి డెల్టాలలో నీరు పుష్కలంగా సప్లయి అవుతున్నదని, మైనర్ ఇరిగేషన్ సదుపాయాలు కూడా సంతృప్తికరంగానేవున్నవన్నారు. వ్యవసాయ శాఖవారు ఎరువులను, తదితర సప్లయిలను రైతులకు చేస్తున్నారని అంటూ జపాన్ వరిసాగుపద్ధతిలో ఆంధ్ర రైతులుఈ ఏడాది అన్ని రాష్ట్రాల రైతులకు అగ్రగాములుగా వుండగలరని తాను నమ్ముతున్నట్టు మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు చెప్పారు కూడా

ఆంధ్ర హైకోర్టు రికార్డులు

గుంటూరుకు తరలింపు

మద్రాసు, జూన్ 16—మద్రాసునుంచి గుంటూరుకు ఆంధ్ర హైకోర్టు రికార్డులు నేడు తరలించబడుతున్నాయి. ఇందుకోసం ప్రస్తుతానికి రెండు రైల్వే వ్యాగన్లు ఏర్పాటు చేయబడ్డాయి వ్యాగన్లలోనికి ఎక్కించడానికి రికార్డులను ఎక్కించడం నేటి ఉదయం ప్రారంభమైంది ఆ వ్యాగన్లు గూడ్సు బండికి తగిలించబడి గూడ్సుబండి మద్రాసు నుంచి నేడే బయలుదేరుతుంది.

ఆంధ్ర హైకోర్టు సిబ్బందికి సంబంధించిన రెండవ జట్టు మద్రాసు నుంచి గుంటూరుకు జూన్ 18 వ తేదీని బయలుదేరుతుంది.

...ంచి అవకాశము
జగత్ప్రసిద్ధిగాంచిన ఫిలిప్స్ రేడియోలు అమ్ముటకు పల్నాడు, సత్తెనపల్లి, నర్సరావుపేట, చిలకలూరి ...ఒంగోలు, కందుకూరు, కావలి, ...తాలూకాలలో వలుకుబడి కలిగిన ...కావలెను.
...వరములకు నేడే వ్రాయండి.
...డ్ ట్రేడర్స్, గుంటూరు.

నవభారతి గురుకుల్
...యల్ హైస్కూలు, రాజమండ్రి
... III, IV, V ఫారములు, 6 వ తర...గ్రేడు కాబడినవి. 14–6–54 తేదిన ...డినది.
...శములు జరుగుచున్నవి. బయటి ...బకూడ చేర్చుకొనబడుదురు
...ర్తి వివరములు గల ఉచిత నియమా...టనే వ్రాయండి. త. బుల్లెయ్యా, కరస్పాండెంటు,

...నా మతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)
...వెంట్రుకలను పోగొట్టును
...ను చూచి మోసపోవద్దు అది తాత్కా...మా సువాసన గల "మన్ మోహిని ఆయిల్" అనేక వనమూలికలతో ...ద పద్ధతిలో తయారై 60 సం॥ ల...వరకు వెంట్రుకలను నల్లగావుంచును. ...మెదడుకు చలవ నిచ్చును. "ఉన్మా...తలనొప్పి" వగైరా జబ్బుల రానీయదు ...శక్తి"ని, కంటిచూపును వృద్ధిచేయును ...నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 ...రు. 9-0-0. సగము నెరసివుంటే ...రు. 5-0-0, 3 సీసాలు రు 12/- ...వెర్రసివుంటే ఒక సీసా రు. 7/-లు ...రు. 18/-లు. ఇది పనిచేయదని ...చిన రు. 500/-
INDRA LABORATORIES,
P.O. Katri, Sarai (Patna).

టెండరు నోటీసు
ఇండియా గవర్నమెంటు
ఆహార, వ్యవసాయ శాఖ
టెండర్ నం. 19870/54/ఇ1-2
తేది 12-6-54.
...7-54 నుండిగాని, నిర్ణయింపబడే దరి ...తేదినుండిగాని, 12 నెలలవరకు ...ట్లు, బొబ్బిలి, మచిలీపట్టణం సెంట్రల్ గిడ్డంగులవద్ద, ఆహారధాన్యములు, తదితర వరుకులు వగైరాలు నిర్వ...నిమిత్తం, ట్రాన్సుపోర్టు లేదా లేబర్ ...ర్లను నియమించడానికి, విడివిడిగా ...కోరబడుతున్నవి. టెండర్లు రీజనల్ (ఆహారశాఖ) సదరన్ రీజియన్, ...1-7-54 సా॥ 4 గం॥ల లోగా ...కు పంపవలెను. ఈ టెండరు ...వివరాన్ని ఉదహరిస్తూ, రిజర్వు ...ఆఫ్ ఇండియాలోగాని, గవర్న...ట్రెజరీలోగాని, "87-కాపిటల్ ...క్లాసిఫైడ్ వసూళ్లు— అయిట...డ్యూటీ అకౌంటెంట్ జనరల్ (ఆహార కోఆర్డినేషన్) న్యూఢిల్లీ గారిచే ...చేయవలసిన కాతా" క్రింద ...టడానికి రు 5/- లు (వాపసు చేయ...) చెల్లించి సదరు ట్రెజరీ చలానాతో ...స్టుమీద, నం. 41, వైట్సురోడ్డు, రాయ...మద్రాసు-14 లోని వారి ఆఫీసునుండి ...రు ఫారములు (ట్రాన్సుపరు చేసుకో...దు) పొంది సదరు ఫారములమీద ...రు పంపవలెను. టెండర్లు తెరిచే సమ...న టెండరుదార్ల ప్రతినిధులు హాజ...డుటకు అనుమతింపబడుదురు.
జనల్ డైరెక్టర్ (ఆహారశాఖ),
సదరన్ రీజియన్, మద్రాసు-14.

కొరియాపై జెనీవా సమావేశం వైఫల్యం

సమస్యను తిరిగి సమితికి పంపాలని నాన్-కమ్యూనిస్టు రాజ్యాల నిర్ణయం

జెనీవా, జూన్ 15— కొరియా ఏకీకరణ సమస్యపై ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య ఏకాభిప్రాయం కుదరనందున ఇక్కడ సుమారు ఏడు వారాలనుంచి కొరియా సమస్యా పరిష్కారానికై జరుగుతున్న 19 రాజ్యాల సమావేశం విఫలమై పోయినట్టు నేటిరాత్రి ప్రకటించబడింది.

కొరియా సమస్య తిరిగి మిత్రరాజ్య సమితికి పంపబడాలని సమితి తరఫున కొరియాకు సేనలను పంపిన 16 మిత్రరాజ్యాలు కలిసి నేడు ప్రకటించాయి.

కొరియా సమావేశం ఎట్టి ఫలితం సాధించకుండానే నేడు పరిసమాప్తమైందని పాశ్చాత్య రాజ్యాలకు చెందిన ఒక సీనియర్ ప్రతినిధి నేటి సర్వసభ్య సమావేశానంతరం తెలియజేశాడు.

నేడు జరిగిన కడపటి సమావేశం (15 వ సమావేశం)లో ఆరు గంటలసేపు చర్చలు జరిగాయి.

తాము ప్రతిపాదించిన రెండు ప్రాథమిక సూత్రాలను కమ్యూనిస్టు ప్రతినిధివర్గాలు తిరస్కరించినంతకాలం కొరియా సమస్యను గురించి చర్చించి ఎట్టి ప్రయోజనం పొందబోదని నేటి సమావేశంలో చదువబడిన 16 రాజ్యాల ప్రకటనలో పేర్కొనబడింది.

కొరియా సమస్య అంతిమ పరిష్కారం జరిగే వరకు కొరియాలో శాంతికి భంగకరం కాగల ఎట్టి చర్య తీసుకొన బడరాదని స్పష్టం చేస్తూ ఒక ప్రకటనను చేయవలసిందిగా నేడు సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ 19 రాజ్యాల కడపటి సమావేశంలో సూచించాడు

రేపు ఇండో-చైనాపై తొమ్మిది రాజ్యాల సర్వసభ్య సమావేశం జరగవలసి వున్నది. దీనిలో కూడా ప్రతిష్టంభన ఏర్పడింది.

కొరియా సమావేశంలో పాల్గొన్న 16 నాన్-కమ్యూనిస్టు రాజ్యాలు రేపు ప్రత్యేకంగా సమావేశమౌతున్నవి. అయితే, ఈ సమావేశం ఎందుకు ఏర్పాటు చేయబడిందో తెల్పబడలేదు.

నేటి సమావేశానికి అధ్యక్షత వహించిన బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంథొనీ ఈడెన్ ఆరు గంటలసేపు తీవ్రవాదోపవాదాలు జరిగిన పిమ్మట "ఇక ఈ సమావేశం పూర్తి అయింది" అని ప్రకటించినట్లు ఒక ప్రతినిధి విశదం చేశాడు.

ఈ సమావేశం పరిసమాప్తమైనట్టు మిస్టర్ ఈడెన్ స్పష్టంగా చెప్పక పోయినప్పటికి ఇక ఈ సమావేశం తిరిగి జరగబోదన్న సంగతి అందరకు స్పష్టమేననీ, ఇంతకంటె ఆశాపూరిత వాతావరణంలో కొరియా సమస్య తిరిగి పరిశీలించబడగలదని తాను ఆశిస్తున్నట్టు మిస్టర్ ఈడెన్ తెలియజేశాడనీ, నేటి సమావేశం చివరి భాగంలో బెల్జియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ పాల్ హెన్రీ స్పాక్కు, కమ్యూనిస్టు ప్రతినిధులకు మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయనీ ఇతడు పేర్కొన్నాడు కూడా.

కొరియా సమస్యపై ఇంకా సమావేశాలు జరగగలవా? అని ప్రశ్నించగా, ఇక జరగబోవని ఒక అమెరికన్ ప్రతినిధి స్పష్టంగా తెలియజేశాడు

కొరియా సమావేశం విఫలమైనట్టు రష్యా, చైనీస్ రిపబ్లిక్, ఉత్తర కొరియాలు కూడా అంగీకరించాయి.

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ నేడు అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్ను కలుసుకొని ఆయనతో కొరియా, ఇండో-చైనా సమస్యలను గురించి చర్చించాడు.

సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ నేటి ఉదయం బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ను ఆకస్మికంగా కలుసుకొని సంప్రతింపులు జరిపాడు.

ఉత్తర కొరియాచే ఆరు అంశాల ప్రణాళిక సమర్పణ

కొరియా సమస్యా పరిష్కారానికి ఉత్తర కొరియా నేడు ఆరు అంశాలు గల ఒక కొత్త ప్రణాళికను సమర్పించింది ఈ ప్రణాళికను ఉత్తర కొరియన్ విదేశాంగ మంత్రి జనరల్ నామ్ ఇల్ నేటి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించాడు

సర్వ స్వతంత్ర సమైక్య ప్రజాస్వామిక కొరియా స్థాపన ప్రాతిపదికగా కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించే నిమిత్తం తమ చర్చలను జెనీవా సమావేశంలో పాల్గొంటున్న 19 రాజ్యాలు కొనసాగించాలని ఈ ప్రణాళికలో విజ్ఞప్తి చేయబడింది.

కొత్త ఉత్తర కొరియన్ ప్రణాళికలోని ఆరు అంశాలు ఇవి: (1) కొరియా భూభాగం నుంచి విదేశీయ సైన్యాలన్నీ ఉపసంహరించుకోబడాలని ఈ 19 రాజ్యాలు కొరియాలో సేనలు గల విదేశాలకు సిఫారసు చేయాలి విదేశీయ సైన్యాల ఉపసంహరణకు గడువును జెనీవా సభ నిర్ణయించాలి. (2) ఒక ఏడాది లోపుగా ఉత్తర, దక్షిణ కొరియాలు తమ సైన్యాలను తగ్గించి వేసుకోవాలి ఆ రెండు దేశాలకు ఒక్కొక్కదానికి ఒక లక్షమంది సైనికుల కంటె ఎక్కువ వుండకూడదు. (3) కొరియాలో యుద్ధ పరిస్థితికి క్రమంగా స్వస్తి చెప్పి, ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య ఒక ఒడంబడిక జరగడానికి తగు సూచనలను చేసే నిమిత్తం ఉభయ దేశాల ప్రతినిధులతోను ఒక సంఘం నియమించబడాలి (4) ఉత్తర కొరియా గాని, దక్షిణ కొరియా గాని ఇతర దేశాలతో చేసుకున్న పరస్పర రక్షణ సంధులు కొరియా సమైక్య సాధనకు పూర్తిగా ప్రతిబంధకములనే విషయం గుర్తించబడాలి. (5) ఉభయ కొరియాలమధ్య సామరస్య సాధనకై వాటిమధ్య ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్యాది సంబంధ బాంధవ్యాలను పెంపొందించడానికి రెండు దేశాల ప్రతినిధులతోను ఒక సంఘాన్ని స్థాపించాలి, (6) శాంతియుతంగా కొరియా ఏకీకరణ, దాని అభివృద్ధి సాధించబడగలవని తాము హామీ యివ్వవలసిన అగత్యాన్ని జెనీవా సభలో పాల్గొంటున్న 19 రాజ్యాలు గుర్తించాలి.

ఈ ఆరు అంశాల ప్రణాళికలో మొత్తం కొరియాలో జరపబడవలసిన జనరల్ ఎన్నికల ప్రసక్తి ఎక్కడా లేదు.

ఈ ప్రణాళిక నాన్-కమ్యూనిస్టు రాజ్యాలు తిరస్కరించగలవని పాశ్చాత్య రాజ్యాలకు చెందిన ఒక సీనియర్ ప్రతినిధి నేటి రాత్రి విశదం చేశాడు.

అణ్వస్త్రాల తగ్గింపు చర్చలు

ఏడవ సమావేశం

లండన్, జూన్ 15—అణ్వస్త్రాలను, ఇతర ఆయుధాలను తగ్గించడంపై మిత్రరాజ్యసమితి ఆయుధ విసర్జన సాధక ఉపసంఘం నిన్నకూడా ఇక్కడ చర్చ జరిపింది ఇది ఏడవ సమావేశం మంగళవారం మధ్యాహ్నం తిరిగి సమావేశం కానున్నదట ఇంతవరకు చెప్పుకోదగిన ఫలితాలేమీ సమకూరనట్లే తోస్తున్నది

జూన్ 25 వ తేదీని అమెరికాకు చర్చిల్, ఈడెన్ల ప్రయాణం

వాషింగ్టన్, జూన్ 15— జూన్ 25 వ తేదీని ఒకసారి వాషింగ్టన్కు రావలసిందిగా కోరుతూ ప్రెసిడెంట్ ఐసెన్హోవర్ పంపిన ఆహ్వానాన్ని బ్రిటిష్ ప్రధాని సర్ విన్స్టన్ చర్చిల్, విదేశాంగమంత్రి మిస్టర్ ఆంథోనీ ఈడెన్ ఆమోదించినట్టు నేడిక్కడ వైట్హౌస్కు చెందిన ఒక ప్రతినిధి ప్రకటించాడు.

ఒక వారాంతం తనతో గడపవలసిందిగా కోరుతూ కొన్ని వారాల క్రిందట ప్రెసిడెంట్ పంపిన ఆహ్వానాన్ని ఈ బ్రిటిష్ నాయకులిద్దరు ఆమోదించారనీ, అంతట జూన్ 25 వ తేదీతో ప్రారంభమయ్యే వారంలో వారి రాకకు ఏర్పాట్లన్నీ చేయబడ్డాయనీ, వారు అనధికార రీత్యా వస్తున్నారనీ, ప్రెసిడెంట్తో వారు జరపగల సంభాషణలకు ఎజెండా ఏమీ ఏర్పాటు చేయబడలేదనీ వైట్హౌస్ ప్రతినిధి మిస్టర్ జేమ్స్ హాగెర్టీ వివరించాడు,

మిస్టర్ అట్లీ హర్షం

లండన్, జూన్ 15—తాను, మిస్టర్ ఈడెన్ జూన్ 25 వ తేదీకి వాషింగ్టన్ వెడుతున్నామని ప్రధాని చర్చిల్ నేడు కామన్సు సభలో ప్రకటించినప్పుడు సభ్యులు మిన్నుముట్టేలాగ హర్షధ్వానాలు చేశారు.

ఈ వార్తను తాను మిక్కిలి హర్షిస్తున్నానని ప్రతికూలపక్ష నాయకుడు మిస్టర్ అట్లీ ప్రకటించాడు.

కామన్సు సభలో కోరుతున్నట్టు అమెరికన్ నాయకులతో అనేక సమస్యలపై ఇతోధికంగా చర్చలు జరపడానికి ప్రధాని చర్చిల్ అమెరికా ప్రయాణం చక్కగా ఉపకరించగలదని తాను ఆశిస్తున్నానని ఆయన తెలియజేశాడు కూడా.

ప్రధాని చర్చిల్కు ఆహ్వానం కొన్ని వారాల క్రిందటే పంపబడినప్పటికీ ఆయన వాషింగ్టన్ ప్రయాణానికి తేదీ అంతర్జాతీయ పరిస్థితుల ప్రస్తుత ధోరణి దృష్ట్యా ఆకస్మికంగా నిర్ణయించబడినట్టు ఇచ్చటి రాజకీయ వర్గాలవారు విశ్వసిస్తున్నారు,

మిస్టర్ ఈడెన్ వచ్చే మంగళవారంనాడు జెనీవా సమావేశంపై కామన్సు సభలో ఒక ప్రకటన చేయగలడని ప్రధాని చర్చిల్ ఇంతకు ముందు విశదం చేశాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, వాషింగ్టన్లో ఇటీవల జరిగిన అయిదు రాజ్యాల సైనిక నాయకుల సమావేశం ఫలితాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, వాటి వివరాలు రహస్యంగా వుంచబడుతున్నవని మిస్టర్ చర్చిల్ తెలియజేశాడు.

ఆగ్నేయ ఆసియా సైనిక అవసరాలతోపాటు అచ్చటి రాజకీయ పరిస్థితికి సంబంధించిన సాధకబాధకాలను గురించి కూడా ఆలోచిస్తున్నారా? అనీ, ఈ రాజకీయ సాధకబాధకాలను గురించి పరిశీలించడానికి ఒక రాజకీయ పరిశీలకసంఘాన్ని నియమించడం అవసరం కాదా? అనీ లేబర్పార్టీ సభ్యుడు మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ ప్రశ్నించగా తాను ఇంతకు ముందు చేసిన ప్రకటనకు మించి వేరేమీ చెప్ప నవసరం లేదనీ, ఒక విధంగా ఆగ్నేయ ఆసియా రాజ్యాల ప్రధానులు, విదేశాంగ మంత్రులు కలిసి ఆ సమస్యలను గురించి పరిశీలించే రాజకీయ పరిశీలక సంఘముగా వ్యవహరిస్తున్నారని తాను భావిస్తున్నాననీ ప్రధాని చర్చిల్ సమాధానం చెప్పాడు.

ఇండియా సహకారం

నిజమైన ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడిక జరగాలంటె అందుకు కామన్వెల్త్ రాజ్యాల సహకారం- ముఖ్యంగా ఇండియా హృదయ పూర్వక సహకారం- అత్యవసరమనే విషయంతో మీరు ఏకీభవిస్తున్నారా? అని మిస్టర్ హెరాల్డ్ డేవీస్ (లేబర్) ప్రశ్నించగా, మిస్టర్ చర్చిల్ ఇలా జవాబు చెప్పాడు:

"ఇండో-చైనాపై జెనీవా చర్చలలో ఇండియా ప్రసక్తిని, కొలంబో రాజ్యాల ప్రసక్తిని తీసుకురావడంలో మన విదేశాంగమంత్రి అసాధారణమైన రాజనీతిని ప్రదర్శించాడు.

"జెనీవా సంభాషణలలో ఇప్పటికీ ప్రధానమైన సమస్యలు అపరిష్కృతంగా విచ్చిపోయి వుండడం మిక్కిలి శోచనీయం, ఇంతకుమించి ఇప్పుడు నేనెట్టి వ్యాఖ్యానం చేయదల్చుకోలేదు."

ఫ్రాన్సులో లానియల్ మంత్రివర్గపతనమై కొత్త ప్రభుత్వం ఇంకా ఏర్పడనందున ఇండో-చైనాపై జెనీవా సమావేశాన్ని పూర్తిగా నిలిపివేయకుండా చర్చలను తాత్కాలికంగా మాత్రమే ఆపు చేయించాలని కొందరు లేబర్పార్టీ సభ్యులు సూచించగా. ఈ విషయాన్ని గురించి విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ శ్రద్ధగా ఆలోచిస్తున్నాడని మిస్టర్ చర్చిల్ సమాధాన మిచ్చాడు.

జనరల్ నోగ్వెస్ లొంగుబాటు

మాజీ ఫ్రెంచి సేనాని

పారిస్, జూన్ 14—విచీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు మొరాకోలో ఫ్రెంచి రెసిడెంట్-జనరల్గా వుంటూ, జర్మనులతో సహకరించినాడనే ఆరోపణపై పరోక్షంలోనే 20 ఏళ్ళ కఠినఖైదు విధించబడిన జనరల్ అగస్టైన్ నోగ్వెస్ 1943 నుంచీ పోర్చుగల్లో తలదాచుకొంటూ నేడు సరిహద్దు దాటివచ్చి ఫ్రెంచి అధికారులకు లొంగిపోయాడు పారిస్కు రాగానే ఆయన భార్య, లాయరు స్టేషన్లోకలుసుకొన్నారు అనారోగ్యంగా వున్నందున ఆయన హైకోర్టుకి వెళ్ళి అధికారులకు లొంగిపోగానే ఆసుపత్రికి పంపబడ్డారు ఈ లొంగుబాటు ఫలితంగా ఆయన ఉద్యోగంనుంచి విశ్రాంతి తీసుకొన్నట్లు భావించబడగలరు.

టాంకుల నిర్మాణంపై త్వరలో ఢిల్లీ నిర్ణయం

జర్మన్, బ్రిటిష్ కంపెనీల ప్రతిపాదనలు

[నార్మన్ క్లిఫ్] న్యూఢిల్లీ, జూన్ 15— ఇండియా త్వరలోనే మిలిటరీ టాంకుల ఉత్పత్తికి పూనుకోవచ్చునని తెలుస్తున్నది. ఇండియాకు కావలసిన టాంకులను యిక్కడే ఉత్పత్తి చేసుకొనడం శ్రేయస్కరమా, కాదా అనే విషయం గురించి, ఇక్కడనే తయారు చేసికొంటే అవి బ్రిటిష్ డిజైను ప్రకారం వుండాలా, జర్మన్ డిజైను ప్రకారం వుండాలా అనే విషయం గురించి త్వరలోనే ఒక నిర్ణయం జరగగలదట.

ఈ నిర్ణయంపైనే పెక్కు ముఖ్యమైన జాతీయ, అంతర్జాతీయ విషయాల పరిశీలన ఆధారపడుతుంది.

ఇటువంటి సాధనసామగ్రి నిమిత్తం విదేశాలపై ఆధారపడితే యుద్ధంవచ్చినప్పుడువాటిని విదేశాలనుంచి దిగుమతిచేసుకోడం సాధ్యం కాకపోవచ్చు లేక ఆయాదేశాలు ఉత్పత్తిచేసే సామగ్రి వాటికిమాత్రమే సరిపోవచ్చు. ఈ ప్రమాదం నివారించుకోడానికి విశేషవ్యయంతో ఒక టాంకుఫ్యాక్టరీ నెలకొల్పితే, యుద్ధం ప్రారంభం కాగల అవకాశాలు లేనప్పుడు ఈ ఫ్యాక్టరీలకు పనిలేక మూలపడిపోవచ్చు. అయినప్పటికీ, ఫ్యాక్టరీలో పనిచేసే ప్రవీణులను పంపించి వెయ్యడం అవివేకమౌతుందనే చెప్పాలి. అలా చేస్తే అసలు ఫ్యాక్టరీ దిగ నానిల్లిపోతుంది.

మిలిటరీ ప్రయోజనాల నిమిత్తం ఉత్పత్తి చేసే సాధనసామగ్రి తక్కిన ప్రయోజనాల నిమిత్తం వినియోగించబడేటట్టు మార్చడం సులభంకాదు. టాంకుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి కాగల ఇంజన్లు ఒక్కటే భారీ ట్రాక్టర్లకు తప్ప తక్కిన వాటికి వినియోగపడవు పైన, మిలిటరీ సాధనలన్నింటి విషయంలోనే టాంకుల విషయంలో కూడా ఈనాడు ఉత్పత్తిచేసినవి కొన్నేళ్లకే "పాతకాలపువి"గా మారవచ్చు. సమీప భవిష్యత్తులో నిర్మించబడగల టాంకులకు యిప్పటివలె మరఫిరంగులు కాక, అణ్వస్త్రాలను అమర్చవచ్చు. అంటే అప్పుడు పూర్తిగా కొత్త విధమైన సాయుధ శకటాల నిర్మాణం అవసరమౌతుందన్నమాట.

అందువల్ల టాంకుల నిర్మాణం గురించి తేలికగా ఒక నిర్ణయం చెయ్యడం సాధ్యం కాదు. ఇందుకు పూనుకోవాలని నిర్ణయం జరిగితేమాత్రం యిటీవలనే రోల్స్ రాయిస్ యింజన్స్ ఉత్పత్తికి యిటీవల అనుమతి యివ్వబడిందికనక, అది ఈ ప్రణాళికకు చాలా దోహదం కలిగించవచ్చు.

ఇండియాలో టాంకుల ఉత్పత్తికి బ్రిటిష్ సాంకేతిక నిపుణుల సహాయంపై ఆధారపడాలా లేక జర్మన్ సాంకేతిక నిపుణుల సహాయంపై ఆధారపడాలా అనే విషయం కూడా నిర్ణయించబడవలసివున్నది.

పూర్తిగా "ఎసెంబుల్" చెయ్యబడ్డ మోటారు కార్లను అమ్మకం నిమిత్తం విదేశాలనుంచి దిగుమతి చెయ్యడం కొన్నేళ్లగా నిలిపివెయ్యబడింది.

టాంకులకు డిజైనులు తయారు చెయ్యడంలోను, ఉత్పత్తి చెయ్యడంలోను తాను సహాయపడగలనని ఒక జర్మన్ కంపెనీ ఇండియా ప్రభుత్వానికి సూచించింది బ్రిటిష్ ప్రభుత్వానికి టాంకులు నిర్మించే మరొక కంపెనీ కూడా ఇండియా ప్రభుత్వానికి యిట్టి సూచన చేసింది. "సెంచరియన్" టాంకు నిర్మాణ క్రమంలో ఈ కంపెనీ కృషి చాలా వున్నది మిలిటరీ ప్రవీణుల అభిప్రాయం ప్రకారం ఈ టాంకుకు సాటిరాగలది మరొకటి లేదు.

దాదాపు 50 టన్నుల బరువు వున్నప్పటికీ సగటున గంటకు 45 మైళ్ళ వేగంతో ఇది వెళ్తుంది. ఇంత బరువైన టాంకు భద్రంగా ప్రయాణం చెయ్యడానికి ఇండియాలోని కొన్ని రోడ్డువంతెనలను యింకా పటిష్ఠంచెయ్యవలసి రావచ్చు.

కిందటి యుద్ధం ముగిసిన తర్వాత జర్మన్లు టాంకుల నేవీ నిర్మించలేదు. మిత్రరాజ్యాలవారి కట్టడిమూలంగా వారు అందుకు పూనుకోడానికి వీలులేకపోయింది పశ్చిమ జర్మనీని తిరిగి సాయుధం చెయ్యడమా, మానడమా అనే విషయం ప్రస్తుతం ప్రాశ్చాత్యరాజ్యాల మధ్య వివాదాస్పదంగా పరిణమించింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత కూడా ఇటువంటి నిషేధం వున్నందువల్లనే, జర్మన్లు తమ ప్రయోగాలను రష్యాలో సాగించారు

ఇప్పుడు వీ రిటువంటి ప్రయోగాలను ఇండియా ఖర్చుతో సాగిస్తే, అది వారికి ప్రయోజనకరంగా వుంటుంది.

"సెంచరియన్" టాంకును ప్రయోగించి చూడడం జరిగింది కనక, యికముందు జర్మన్లు కొత్త డిజైనులను, కొత్త నమూనాలను తయారు చెయ్యవలసి వుంటుంది. తక్కువ బరువుకల టాంకులవల్ల వారు నేడు సుముఖత్వం చూపుతున్నారు అయితే దీనిని గురించి మిలిటరీ నిపుణులలో ద్వివిధాభిప్రాయా లున్నాయి. తక్కువ బరువు కల టాంకులు చౌకగాను తయారు అవుతాయి; ఎక్కువ వేగంగాను ప్రయాణం చేస్తాయి ఇప్పటి వంతెనలపై ఎక్కువ భారం పడదు కూడా కాని అవతల పెద్ద టాంకు ఏదైనా వచ్చినప్పుడు మాత్రం ఇది నిరుపయోగమౌతుందని చెప్పవచ్చు.

కనక ఈ విషయాన్ని నిర్ణయించవలసిందని నిపుణులు తమ ప్రతిపాదనలకు ఇండియా ప్రభుత్వం సమ్మతించకపోతే, జర్మన్లు బహుశా ఈజిప్టులో తమ ప్రయోగాలను కొనసాగించవచ్చునని తెలుస్తున్నది.

ఏమైనప్పటికీ టాంకులను పూర్తిగా ఇండియాలోనే నిర్మించడమనేది సాధ్యం కాదు. కొన్ని భాగాలను విదేశాలనుంచి దిగుమతి చేసికోక తప్పదు.

అమెరికా హాస్య నటునికి విజయలక్ష్మి పండిట్ విందు

న్యూఢిల్లీ, జూన్ 14—మిత్రరాజ్యసమితి అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు తన ఇంటిలో సుప్రసిద్ధ అమెరికా హాస్య నటుడు డెన్నీ కాయ్కి గొప్ప విందు చేసింది ప్రధాని నెహ్రూ, కేంద్ర ప్రభుత్వం ఇతర మంత్రులు, అమెరికా, ఈజిప్ట్, ఇరాక్ రాయబారులు, బ్రిటిష్ యాక్టింగ్ హైకమిషనర్ మిస్టర్ మిడిల్టన్, లంక హైకమీషనర్, ఇతర రాయబారులు, సెక్రటేరియట్ ఉన్నతాధికారులు విందులో పాల్గొన్నారు

తూర్పు బెంగాల్లో అరెస్టులు

ఇంతవరకు 910 మంది

ఢాకా, జూన్ 15—తూర్పు బెంగాల్లో గవర్నర్ పరిపాలన అమలు జరిగినప్పటినుంచి ఇంతవరకు అరెస్టు చేయబడినవారు 910 మంది అని అధికారవర్గాల వార్తల నుంచి తెలుస్తున్నది.

గడచిన శనివారం ఇక్కడ అరెస్టు చేయబడిన 20 మంది విద్యార్థులు వీరిలో వున్నారు

ఆయుధసంధిపై అవామి నాయకుని విమర్శ

లాహోర్, జూన్ 16—సరిహద్దు రాష్ట్రం అవామీ లీగ్ నాయకుడు మిస్టర్ రఫీక్ నేడు చేసిన ప్రకటనలో అమెరికా, పాకిస్తాన్ ఆయుధ సంధి దేశ స్వాతంత్ర్యాన్ని ధ్వంసం చేయగలదని విమర్శించాడు.

ప్రజల ఆదరాభిమానాలను కోల్పోయిన ముస్లింలీగ్ నిర్లక్ష్యంగా ఎనిమిదికోట్లమంది పాకిస్తాన్ ప్రజల స్వాతంత్ర్యానికి ప్రమాదం కలిగించిందన్నాడు.

పాకిస్తాన్ ప్రజలు మేల్కొని, విదేశ సామ్రాజ్యవాదుల ఉచ్చులలో దేశం పడిపోకుండా కాపాడాలని ఆయన అభ్యర్థించాడు

ప్రాక్పశ్చిమ ప్రపంచాల వైరుధ్యం

మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ హెచ్చరిక

అమ్హెర్స్ట్ (మసాచుసెట్స్), జూన్ 14. "ప్రాక్పశ్చిమ ప్రపంచ రాజ్యాలమధ్య యెన్నటికీ పొత్తు కుదరనే కుదరదని, అవి ఎప్పటికీ రెండు కూటములుగా చీలిపోయే వుండగలవని మనం భావించేటంతగా ఈ ప్రపంచాలు గురించి వార్తలు వింటున్నాము ఇది కేవలం అపోహమాత్రమే వివిధదేశాల మధ్య అభిప్రాయ భేదాలు శాశ్వతమని భావించరాదు" అని మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ డాగ్ హామర్ షెల్డ్ నేడు ఇక్కడి కాలేజీలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

"మనవంటి భావాలే, తయాలే ఎదిరి పక్షం వారికి కూడా వుంటవని, మనం మన ప్రయోజనాలను ఎలా రక్షించుకోవాలనుకొంటామో వారు ఆ విధంగానే ప్రయత్నిస్తారని మనం మొదట తెలుసుకోవాలి.

"మనమే సర్వజ్ఞుల మనుకోడంతోటే చిక్కులు ప్రారంభమౌతవి ఈ భావాన్ని విధనాడనంతకాలం మనం మన లక్ష్యాలను సాధించే అవకాశాలు క్షీణిస్తవ"ని ఆయన హెచ్చరించాడు.

Firestone
తిరిగి ఫయర్‌స్టోన్ టైరులే గెలిచినవి!!
ఇండియానాపోలిస్‌లో వరుసగా 31 సార్లు విజయం!!



ఫయర్‌స్టోన్ టైర్లమీద
బిల్ వుకోవిచ్
గంటకు 130.84
మైళ్లవంతున
1954 పందెం గెలిచాడు:

చాంపియన్ల టైరునే కోరుకొనండి

Firestone



తయారైన టైర్లలో మిక్కిలి క్షేమమైన టైరునే చాంపియన్ పందెం డ్రయివర్లు, అడిగి, కొని, వాడుతారు: అందువల్లనే, ఇప్పటికి వరుసగా 31 పందెములలో ఇండియానాపోలిస్ వద్ద జరిగిన గెలుపుకార్లకు ఫయర్‌స్టోన్ టైర్లు అమర్చబడ్డాయి. ప్రపంచ ప్రసిద్ధమైన ఈ పందెంలో 500 మైళ్ళ డ్రయివుచేయడం, సాధారణపు డ్రయివింగులో 50,000 మైళ్లకు సమానమనీ—5 సం॥ ముల సగటు సర్వీసు దాదాపు 4 గంటలలో ఇమడడం అని నిపుణులు తెలియజేశారు. క్షేమంకోసం, రేస్ డ్రయివర్లు ఫయర్‌స్టోన్ టైర్లను కొంటారు. మీరుగూడ క్షేమకరమైన, దీర్ఘకాలం మనగల టైర్లను అమర్చుకొనవచ్చును—నేడే ఫయర్‌స్టోన్స్ కొనండి.

ప్రతి సంవత్సరమున్నూ, చాంపియన్లు ఫయర్‌స్టోన్ టైరులనే కోరుకొంటారు — రహదారిమీద స్పీడ్‌వేలో మీ సంరక్షణకొరకు క్షేమకరమైనవని రుజువుచేయబడిన టైర్లు ఇవిమాత్రమే అయిఉన్నవి.

వారు వారి దారుఢ్యమును పదిలపరచే కొందురు

ఎదుగుతున్న పిల్లలు, పాఠశాలలోకాని, ఆటస్థలములోకాని, మామూలుకంటె త్వరగా దారుఢ్యమును పొందెదరు సాఠే బిస్కట్లు కోకో రూపములో వుండే పుష్కలమైన పోషణ పదార్థము, ధృఢత్వము, ఆరోగ్యము మొదలైన నటువంటి అన్ని విషయములు అభివృద్ధికి కావలసిన పదార్థములన్నింటిని చేకూర్చును

సాఠే
బిస్కట్లు మరియు కోకో
సాఠే బిస్కట్లు మరియు చాకొలేట్ కం లిమిటెడ్, పూనా-2.
HERO'S-No.2& TL

భారతదేశమున మొట్ట మొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్నిరకముల ఫౌంటెన్ కలములకు నచ్చినరంగులలో దొరకును
2½ జౌన్సుల బాటిలు అణాలు 8



అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్
పో బా 664, కలకత్తా-1.
ARPX-276

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ స్థాపనకు సన్నాహాలు

తిరుపతి, జూన్ 14—శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె. రంగధామారావుగారు ఈ సంవత్సరం యూనివర్సిటీ స్థాపనకు సంబంధించిన విషయాలను గురించి ఆంధ్ర ప్రభుత్వంతో సంప్రతించ నే డిక్కడికి కర్నూలునుంచి వచ్చారు.

స్థానిక కళాశాలలు ఆంధ్రా యూనివర్సిటీకి ఎఫీలియేట్ చెయ్యబడగలవని చెప్పబడుతున్నది. తిరుపతిలోని కళాశాలలను వేంకటేశ్వర యూనివర్సిటీలో భాగంగా తీసుకొనడానికి యూనివర్సిటీ చట్టంలో అవకాశం కల్పించబడుతుంది. అయితే, యూనివర్సిటీ ఆ పని ముందెప్పుడయినా చేస్తుందో లేదో తెలియదు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ చట్టానికి ఆమోదం ఈ నెలాఖరులోగా తెలియ జెయ్యబడకపోతే ఆంధ్రా యూనివర్సిటీకి ఎఫీలియేట్ చెయ్యబడవలసిన కాలేజీలకు యిబ్బంది కలుగుతుంది. జూనియర్ తరగతులకు పాఠ్య పుస్తకాలు-ముఖ్యంగా ఇంగ్లీషు, పార్ట్ 2 పుస్తకాలు నిర్ణయించబడవలసివున్నది, యూనివర్సిటీ చట్టం అమలులోకి వచ్చిన రోజునుంచీ కాలేజీలు ఆంధ్ర యూనివర్సిటీకి ఎఫీలియేట్ చెయ్యబడ్డానికి చట్టంలో అవకాశం కల్పించబడింది.

కొత్త యూనివర్సిటీ ఆనర్సుకోర్సుల విషయంలో విలంబన జరగడం వల్ల విద్యార్థులకు నష్టం కలగదు విద్యార్థులు కొలదిమందే వుంటారు. అది రెసిడెన్షల్ యూనివర్సిటీ ఎరీక్షలు జరిపేది ఆ యూనివర్సిటీయే కనుక

ఈ సంవత్సరమే యూనివర్సిటీని ప్రారంభించడానికి కావలసిన ఏర్పాట్లు చెయ్యవలసిందిగా స్పెషల్ ఆఫీసర్‌కు ఉత్తరువు చెయ్యబడ్డట్టు చెప్పబడు తున్నది యూనివర్సిటీ అధ్యాపకులుగా ప్రముఖులైన వారిని నియమించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. యూనివర్సిటీకి ఉత్తమ సంప్రదాయాలు ఏర్పాటు చెయ్యబడవలసి వుండడంచేత అత్యంత సమర్థులైన అధ్యాపకులను నియమించడం అవసరమని అధికారులు పట్టుదలగా వున్నారు.

ప్రజారోగ్యశాఖ డిప్యూటి చీఫ్ ఇంజనీర్ యిటీవల తిరుపతికి వచ్చినప్పుడు నీరు సరఫరా నిమిత్తం నీరు ఎక్కడ దొరుకుతుందో తెలుసుకొనడానికి యిక్కడ చుట్టుప్రక్కల కొన్ని ప్రాంతాలను పరిశీలించారని తెలుస్తున్నది. ఈ విషయమై మరికొంత పరిశీలన చెయ్యవలసిందిగా ఆయన సబార్డినేట్ ఇంజినీర్లకు ఉత్తరువు చేశారట నీటి సప్లయికి తిరుపతి దేవస్థానంవారు కూడా తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

ఈ సంవత్సరమే యూనివర్సిటీని ప్రారంభించితీరాలని ప్రభుత్వం పట్టుపడుతున్నందున యిప్పుడున్న అవరోధా లన్నిటిని అధిగమించడానికి తగిన చర్యలు వెంటనే తీసుకొనబడగలవని భావించబడుతున్నది. ఇప్పుడు ఢిల్లీలోవున్న ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు యిప్పుడున్న చిక్కులను ఇండియా ప్రభుత్వానికి తెలియజేసి, బిల్లుకు ప్రెసిడెంటు ఆమోదం త్వరలో పొందడానికి ప్రయత్నించగలరట.

వాల్తేర్ సమావేశంలో ఆంధ్రా అసెంబ్లీ ఆమోదించిన హిందూదేవాదాయ ధర్మాదాయ (సవరణ) బిల్లు కూడా ప్రెసిడెంటు ఆమోదం పొందవలసివుంది.

తిరుపతి దేవస్థానం బోర్డు ట్రస్టీల పేర్లు ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించడం ఆలస్యమైతే దేవస్థానం బోర్డు పరిపాలనలో కొంత యిబ్బంది కలుగగలదని చెప్పబడుతున్నది పాతబోర్డు గత ఏప్రిల్ 20 వ తేదీతో రద్దు అయింది. కొత్త బోర్డు యింతవరకు ఏర్పాటు కాలేదు. బోర్డు ట్రస్టీలనుగా ప్రముఖులైన వారిని నియమించే తలంపుతో ప్రభుత్వం కొందరితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని, అదే ఆలస్యానికి కారణమని తెలుస్తున్నది.

31 ఇళ్లు నష్టం

ముమ్మిడివరప్పాడు హరిజనపేటలో జరిగిన అగ్ని ప్రమాదంలో

మార్టేరు, జూన్ 13—గోపాలపురం (తూర్పుగోదావరిజిల్లా) పంచాయతీకి చెందిన ముమ్మిడివరప్పాడు హరిజనపేటలో 31 ఇళ్లు ఈనెల 10 వ తేదీ మిట్టమధ్యాహ్నం అగ్నికి ఆహుతి అయిపోయినవి

సదరు పేట హరిజను లంతా పొట్టపోసుకునేందుకు పొరుగూరికిపోయారు, అది మిట్ట మధ్యాహ్నమైనందున మంటల నార్పడానికి శక్యం కాలేదు.

సుమారు 4 వేల రూపాయలు నష్టం కలిగిందని అంచనా వేయబడింది,

పెదకూరపాడులో అగ్ని ప్రమాదం

గుంటూరు, జూన్ 14—సత్తెనపల్లి తాలూకా పెదకూరపాడులో 12 వ తేదీన ఉదయం 10 గంటలకు 70 మంది హరిజనుల ఇండ్లు తగులబడినవి. ఆ రాత్రి గుంటూరు నుంచి ఫైర్ ఇంజన్‌లు వెళ్ళి మంటలను ఆర్పినవి. మిర్చి పొగాకు బేళ్లకూడా తగలబడినవి తాలూకా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ నాదెళ్ల అప్పయ్యగారు, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ వెలకుదిటి వెంకటరామారావుగారు ప్రమాదం జరిగిన ప్రాంతం చూచి, బాధితులకు భోజన వసతి 13 వ తేదీన ఏర్పాటు చేశారు. (మ వి)

ట్యునిస్‌లో విప్లవకారుల దాడులు మ్మురం కాగా టాక్సీలను, అద్దె కార్లను [illegible] సరిహద్దులను దాటి వెళ్ళరాదని హెచ్చరిస్తూ ఒక విశేషాజ్ఞను ప్రభుత్వం జారీచేసింది.

'రాజప్రముఖ్‌లను వెంటనే తొలగించాలి'

బళ్లారి బహిరంగసభలో ఏకగ్రీవ తీర్మానం

బళ్లారి, జూన్ 15—రాజప్రముఖ్ లందరిని త్వరలోనే తొలగించాలని, ముఖ్యంగా మైసూరు రాజప్రముఖ్‌ను వెంటనే తొలగించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ నిన్న సాంబమూర్తి మైదానంలో బళ్లారి జిల్లా ఆంధ్ర సమితి యాజమాన్యాన జరుపబడిన బహిరంగ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు

సభకు శ్రీ టి జి, సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు

సభకు అయిదు వేలకుపైగా హాజరైనారు

ప్రముఖమైన పార్ట్ "ఏ" రాష్ట్రానికి చెందిన ప్రజలు పార్ట్ "బి"రాష్ట్ర ప్రభుత్వంచే పరిపాలింపబడ్డానికి సమ్మతించబోరని హెచ్చరిస్తూ మరొక తీర్మానం చేశారు,

ఫజల్ ఆలీ కమిషన్‌కు స్వాగత మివ్వడానికి, రాయచూరు వెళ్లడానికి, తగు ఏర్పాట్లు చెయ్యడానికిగాను వచ్చే ఆదివారం మరొక బహిరంగ సభ జరగగలదని సభలో ప్రకటించబడింది

రాజప్రముఖ్‌ను తొలగించాలనే అభిప్రాయం యిక్కడివారిలో తీవ్రంగా వుంది ఈ అభిప్రాయం కేంద్రప్రభుత్వానికి తంతి ద్వారా తెలియజెయ్యబడింది.

సభలో శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు ప్రసంగించారు.

మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు

కర్నూలు, జూన్ 15—రెవిన్యూ మంత్రి శ్రీ కె కోటిరెడ్డిగారు జూన్ 20 వ తేదీ ఉదయం కర్నూలు నుంచి కారులో బయలుదేరి ఉరవకొండ వెడతారు ఆ దేరోజున సాయంత్రం కొత్తకోటలో ఇరిగేషన్ మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతారు.

కొత్త కోటనుంచి జూన్ 20 వ తేదీ రాత్రికి శ్రీ కోటిరెడ్డిగారు కడప వెడతారు కడపజిల్లాలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ ఆయన కడపలో జూన్ 23 వ తేదీదాకా వుంటారు

ముల్కా, జూన్ 12— శ్రీ ఎస్. వి గాడ్గిల్ (ఎం పి) నిన్న గడగ్‌లో 'నాగరిక్' అనే కన్నడ దినపత్రికకు ప్రారంభోత్సవం జరిపారు దేశసౌభాగ్యానికి, సర్వతోముఖాభివృద్ధికి వార్తాపత్రికలు అత్యవసరమన్నారు

ఆంధ్రరాష్ట్రానికి కొత్త పంచదార ఫ్యాక్టరీలు

రెండు మూడింటిని నెలకొల్పాలని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సూచన

కర్నూలు, జూన్ 15—

ఆంధ్రరాష్ట్రంలో చెరుకు పంట విరివిగా పండించబడుతున్నందున, ఆ పంటను పూర్తిగా వినియోగింప జేయడానికిగాను కొత్తగా రెండు, మూడు పంచదార ఫ్యాక్టరీలు ప్రారంభించడానికి అనుమతించాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్టు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నే డిచ్చట "ఆంధ్ర ప్రభ" విలేకరితో చెప్పారు.

సహకార పద్ధతిపై ఫ్యాక్టరీలను నిర్వహించి పూర్తి ప్రయోజనాలను తామే పొందడానికి చెరుకు ఉత్పత్తిదారులు సిద్ధపడితే అందుకు ప్రభుత్వం సంతోషంతో స్వాగతం చెప్పగలదని కూడా అన్నారు

చెరుకు ఉత్పత్తిదారులు తగినన్ని పంచదార మిల్లులు లేనందున తమ పంటతో తప్పనిసరిగా బెల్లం ఉత్పత్తి చేసుకొనవలసి వస్తున్నదని, బెల్లం ధర కూడా నానాటికి పడిపోతున్నదని వ్యవసాయమంత్రి ఉదాహరించారు రాష్ట్రంలో పంచదార వాడకం నానాటికి పెరుగుతున్నదని, రెండు మూడు పంచదార ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు కావలసిన పంచదారను సప్లయి చేయడమే కాక చెరుకు ఉత్పత్తి దారులకు కూడా సరసమైన ధర గిట్టేటట్టు చేయవచ్చునని అన్నారు

పంచదార ఫ్యాక్టరీలకు అవసరమైన యంత్రాలను విదేశాలనుంచి దిగుమతి చేయవలసిన అవసరంలేదని, పనిలేకుండా వున్న పంచదార ఫ్యాక్టరీలు దాదాపు దక్షిణదేశంలో కలవని, వాటిని చెరుకు పండించే ప్రాంతాలకు తరలిస్తే సరిపోతుందని కూడా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు వివరించారు

మద్రాసు, జూన్ 15:—అఖిల భారత వ్యవసాయ కూలీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి ఎ. కేశవరావుగారు ఈ నెల 17,18 19 తేదీలలో దుగ్గరాల నియోజకవర్గంలో అసెంబ్లీ బై-ఎలెక్షన్ సందర్భంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మేదూరి నాగేశ్వరరావుగారిని బలపరచే నిమిత్తం పర్యటన చేస్తారు

తెలంగాణా భావిపై ప్రదేశ్ కాంగ్రెస్ మెమోరాండం

కార్యవర్గం చర్చల వివరాలు

సికిందరాబాద్, జూన్ 16—హైదరాబాద్ విచ్ఛిత్తి తర్వాత మూడు భాషాప్రాంతాల భవిష్యత్తును గురించి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సప్లిమెంటరీ నివేదికను అందజేయడానికి నిన్న నిర్ణయించడం 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే. కార్యవర్గం చర్చల వివరాలు నేడు తెలుస్తున్నవి.

మరాఠ్వాడా, కర్నాటక ప్రాంత కాంగ్రెస్ డెలిగేట్లు, సంయుక్త మహారాష్ట్ర, ఐక్య కర్నాటక రాష్ట్రాలలో చేరడానికి ఇదివరకే నిర్ణయించినందున, తెలంగాణా ప్రతినిధులు మాత్రమే రెండు తెనుగు రాష్ట్రాలు నెలకొనాలని తీర్మానించినందున తెలంగాణా సమస్యను గురించి మాత్రమే చర్చలు జరుపబడ్డాయి.

ఈ సప్లిమెంటరీ మెమోరాండంలో మూడు తెలుగుప్రాంతాల కాంగ్రెస్ ప్రతినిధుల అభిప్రాయాలు యథాతథంగా పొందుపరచబడుతాయి కాంగ్రెస్ కార్యవర్గం ఈ అభిప్రాయాలపై వ్యాఖ్యలు చేయదు, తన భావాలను ప్రకటించదు.

కార్యవర్గం తెలంగాణా భవిష్యత్తును గురించి సుదీర్ఘంగా చర్చించింది. తెలంగాణా డెలిగేట్ల సమావేశంలో చేసిన నిర్ణయం సమావేశంలో పాల్గొన్నవారిలో అత్యధికులచే సమర్థించబడింది. గనుక దానినే మెమోరాండంలో పొందుపరచాలని రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొనాలని వాదించేవారు పట్టుబట్టారు విశాలాంధ్ర వాదులు దీనికి సమాధానం చెబుతూ, 107 మంది డెలిగేట్లలో 44 మంది మాత్రమే సమావేశమై వారిలో 31 మంది మాత్రమే చేసిన నిర్ణయం ప్రతినిధులందరి నిర్ణయంగా భావించడానికి అవకాశంలేదని వాదించారు కనుక సప్లిమెంటరీ నివేదికలో తమ భావాలను కూడా పొందుపరచాలని వారు కోరారు.

వాదోపవాదాలు తీవ్రతరంకాగా అధ్యక్షులు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు జోక్యం కలిగించుకుని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఏ వాదాన్ని తన అభిప్రాయంగా తెలుపదని, తెలంగాణా భవిష్యత్తును నిర్ణయించేది ఫజల్ ఆలీ కమిషనే గనుక తెలంగాణా భవిష్యత్తుకు సంబంధించిన రెండు పక్షాల అభిప్రాయాలు మెమోరాండంలో పొందుపరచడం ఉచితమని భావిస్తున్నానని అన్నారు. దీనికి ఉభయవాదాలవారు అంగీకరించారు. సప్లిమెంటరీ నివేదికను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సిద్ధపరుస్తున్నది.

నూతనాధ్యక్షుని ఎన్నిక

కాంగ్రెస్ సంస్థకు సంబంధించిన విషయాల చర్చకోసం కార్యవర్గం నిన్నరాత్రి కూడా సమావేశమైంది. శ్రీ రంగారెడ్డిగారి అధ్యక్ష పదవీకాలం జులై 16 వ తేదీతో పూర్తవుతుంది. కనుక, శ్రీ రెడ్డిగారు లాంఛనంగా తమ రాజీనామాను కార్యవర్గానికి దాఖలు చేస్తారు. తన స్థానంలో మరొకరు ఏకగ్రీవంగా ఎన్నుకోబడడానికి ప్రయత్నిస్తారు మంత్రిగా వున్నవారు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా వుండరాదని కాంగ్రెస్ కార్యవర్గం ఆదేశించడం పాఠకులకు విదితమే. శ్రీ రంగారెడ్డిగారు, స్వామి రామానంద రాజీనామా తర్వాత జనవరి 17 వ తేదీన అధ్యక్ష పదవికి వచ్చారు.

సర్దార్ జమలాపురం లేబరు కాలనీ

ఉపమంత్రి శ్రీ రాజలింగంగారిచే ప్రారంభోత్సవం

మధిర, జూన్ 11—హైదరాబాద్ ప్రభుత్వం కార్మికశాఖ డిప్యూటీమంత్రి శ్రీ యం. యస్. రాజలింగంగారు మధిర హరిజనవాడలో లేబర్ కాంగ్రెస్ వారిచే స్థాపించబడిన గాంధీజీ విగ్రహం ఆవిష్కరించారు

ఈ సందర్భంలో ఉపమంత్రి ప్రసంగిస్తూ, ఇక్కడ గాంధీజీ విగ్రహావిష్కరణ యిదే ప్రథమ పర్యాయమని తెలుపుతూ, హరిజనవాడలో గాంధీజీ విగ్రహం నిర్మించినంత మాత్రాన గాంధీజీ సిద్ధాంతాలు సాధించినట్టు కాదని, గాంధిజీ విగ్రహంకోసం వ్యయపరిచిన ధనం హరిజనోద్ధరణ నిమిత్తం నిర్మాణాత్మక కార్యక్రమంకోసం వెచ్చించి వుంటే గాంధీజీ ఆత్మ శాంతించి వుండేదని నుడివారు.

తదుపరి ఆయన యర్రుపాలెంలో పంచాయతీ కమిటీవారు కీర్తిశేషులు సర్దారు కేశవరావుగారి స్మారక చిహ్నంగా ఏర్పాటు చేసిన లేబరు కాలనీకి ప్రారంభోత్సవం జరిపారు

తర్వాత యర్రుపాలెంనుంచి యూనియన్ సరిహద్దుకు వేసిన రోడ్డును తనిఖీ చేశారు ఈ రోడ్డు నిర్మాణం వల్ల ఆంధ్ర ప్రాంతంలో ఏ కృష్ణా జిల్లాకు మధిర తాలూకా దారి ఏర్పడడమే గాక ఈ తాలూకా ఆర్థికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి పొందుటకు అవకాశం కలదు. ఈ సందర్భంలో స్థానిక పంచాయతి కమిటీ ఈ రోడ్డును పంచవర్ష ప్రణాళిక కింద యర్రుపాలెంనుంచి మధిరకు పొడిగించాలని కోరింది. పిదప ఉపమంత్రి భారత సేవాసమాజంవారు ఎర్రుపాలెంనుంచి బనిగెండ్లపాడుకు వేసిన మట్టి రోడ్డు చూచారు. గోపారం, హనుమంతుబండం, మీనవోలు, పూరచెరువు, చొప్పకట్ల పాలెం ఆనకట్ట స్థలాన్ని మామునూరుపేట చెరువు, వింధ్యాద్రమ్మ చెరువుల నిర్మాణం కోసము తనిఖీ చేశారు. ఈ ప్రదేశములో గోపవరం, చొప్పకట్ల పాలెంలలో ఆనకట్ట నిర్మాణము నిమిత్తం అగు ఖర్చులో 8 వ వంతు భరించుటకు ప్రజలు ఒప్పుకొన్నారు

ఆ సాయంత్రం బనిగెండ్లపాడు గ్రామంలో సీలం సిద్దారెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

సకలార్థ సాధక పాఠశాలల ప్రారంభానికి ప్లానింగ్‌కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, జూన్ 15—

ఇండియన్ యూనియన్ అంతటా 500 హైస్కూళ్ళలో వృత్తి విద్యా శిక్షణ పద్ధతిని ప్రవేశపెట్టి సెకండరీ విద్యలో మార్పు తీసుకొని రావడానికి ఉద్దేశించిన పథకం ప్లానింగ్ కమిషన్ ఆమోదం పొందినట్టు నే డిచ్చట తెలియవచ్చింది.

అన్ని రాష్ట్రాలలోను జిల్లా కొకటిగా వుండే ఈ పాఠశాలలకు పంచవర్ష ప్రణాళిక గడువులో మిగిలివున్న రెండు సంవత్సరాలలోను కాగల ఖర్చులకు అంచనాలను తయారు చేస్తున్నారు కూడా ద్వితీయపంచవర్ష ప్రణాళిక గడువులోగా మిగిలిన అన్ని స్కూళ్ళను సకలార్థసాధక పాఠశాలలుగా మార్చుచేయాలని తలంచబడుతున్నది కూడా.

డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ అధ్యక్షతను నియమింపబడిన సెకండరీ విద్యావిధాన పరిశీలక సంఘంవారు గత ఏడాది ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో ఇది ప్రధానమైన సూచనగావుంది పరిశీలనలు కూడా జరిగిన ఈ సూచనలను కేంద్ర విద్యా సలహాసంఘంవారు గత ఫిబ్రవరిలో ఇక్కడ సమావేశమై ఆమోదించారు కూడా.

నేటి విద్యావిధానం కింద సాలీనా విద్యావంతులైన నిరుద్యోగుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నందున అతి త్వరితంగా సెకండరీ విద్యావిధానం సంస్కరణకు పూనిక చూపడం జరిగింది. జాతీయ విస్తరణ కార్యక్రమాలకు, రెండవ పంచవర్ష ప్రణాళిక కింద పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికలు అమలుజరపడానికి వ్యవసాయంలోను, పరిశ్రమలలోను కూడా సాంకేతిక నిపుణుల అవసరం హెచ్చుగా వున్నందున సకలార్థ సాధక పాఠశాలల ఏర్పాటుకు త్వరపడడం జరిగింది కూడా.

ఈ పాఠశాలల ప్రారంభానికి కేంద్ర విద్యాశాఖవారు కృషిచేస్తున్నప్పటికీ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి డి దేశముఖ్ ప్రప్రథమంగా గతవారంలో వీటి విషయాన్ని బహిరంగం చేశారు.

సకలార్థ సాధక పాఠశాలల నిర్వహణకు రాష్ట్రాలకు కేంద్రం ఆర్థికసహాయాన్ని చేయగలదని అభిజ్ఞవర్గాలలో విచారించగా తెలియవచ్చింది. ప్రారంభ ఖర్చులో నూటికి 75 వంతులు, సాలుసరి ఖర్చులలో నూటికి 24 వంతులు కేంద్రం భరించగలదట ఒక్కొక్క పాఠశాలలో అదనంగా రెండేసి కోర్సులను ప్రారంభించగలరనే అంచనాతో ఖర్చుల వివరాలను తయారుచేస్తున్నది. ఈ విధంగా దేశం మొత్తంమీద 500 పాఠశాలలలో ప్రారంభించగల 1,000 కొత్త కోర్సులలో 200 సైన్సు కోర్సులు. 200 టెక్నికల్ కోర్సులు, 300 వ్యవసాయ - సంబంధమైన కోర్సులు 150 వాణిజ్య సంబంధమైన కోర్సులు, 100 గృహ నిర్వహణ శాస్త్ర సంబంధమైన కోర్సులు, 50 లలిత కళలకు సంబంధించిన కోర్సులుగా వుండగలవట.

ఈ కోర్సులను ప్రారంభించే పాఠశాలలుకాక మరికొన్ని ఇతర పాఠశాలలకు కూడా పుస్తకాలు, పరికరాలు వగైరాలు సమకూర్చుకొనడానికి కేంద్రప్రభుత్వం తగిన సహాయాన్ని చేయగలదు కూడా.

ఉన్నత విద్యాబోధనకు సంబంధించిన పాఠశాలలను మాత్రమే కేంద్రం స్వాధీనం చేసుకొని నడపాలని రాజ్యాంగంలో పేర్కొనడంవల్ల సకలార్థ సాధక పాఠశాలలను సరాసరిని కేంద్రమే నిర్వహించడానికి వీలులేకుండా వున్నదని తెలుస్తున్నది అందువల్లనే రాష్ట్రాలకు గ్రాంటులు ఇచ్చి కొత్త పథకాలను అమలు జరిపించే పద్ధతివల్ల ఆశించిన ఫలితాలు కనిపించనప్పటికీ, ఇప్పుడు కూడా. ఆదే పద్ధతిని కేంద్రం అనుసరించక తప్పని పరిస్థితి ఏర్పడింది.

బేసిక్ విద్యావ్యాప్తికిగాను బేసిక్ ట్రెయినింగ్ సంస్థల ప్రారంభానికి, ప్రాథమిక పాఠశాలలను బేసిక్ విద్యాలయాలుగా మార్చు చేయడానికి కూడా 1952-53 లో అన్ని రాష్ట్రాలకు గ్రాంటులను ఇండియా ప్రభుత్వం ఇచ్చింది కూడా. ఈ గ్రాంటును బీహారు, బొంబాయి, మద్రాసు, తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రాలు మాత్రమే వినియోగించుకున్నవి. 15 రాష్ట్రాలు ఒక దమ్మిడీని కూడా వినియోగించుకొనలేదని, నాలుగు 'ఏ' తరగతి రాష్ట్రాలనుంచి ఎలాంటి సమాచారం చేరలేదని తెలుస్తున్నది.

కేంద్రం విరాళాలపై ఆధారపడిన రాష్ట్రాలు కూడా కొంత ఖర్చుతో కొత్త ప్రణాళికలను అమలుజరపడంలో అనుభవం ఇలా వున్నప్పటికీ, సెకండరీ విద్యావిధాన సంస్కరణకు సంబంధించిన పథకం సంతృప్తికరంగానే అమలుజరగగలదని అధికారవర్గాలు విశ్వసిస్తున్నవి.

ప్రజా-సోషలిస్టుపార్టీ సభ్యుని నిరశనదీక్ష

చిలకలూరిపేట, జూన్ 15—చిలకలూరిపేట బయల్ టి. డి. కంపెనీ వైఖరిపట్ల నిరసనగా నిరాహారదీక్ష సాగిస్తున్న ప్రజా-సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ వి యల్ సుందరరావు గారు ఇలా తెలియజేస్తున్నారు.

"నా నిరశనదీక్ష కంపెనీ వారికి, పొగాకు ఉత్పత్తిదారులకు మధ్యగల సమస్యలకు సంబంధించినది 9 వ తేదీన నిరాహారదీక్ష ప్రారంభించాను, నా దీక్ష 21 రోజులవరకు జరుగుతుంది"

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 16—

అమ్మకం వన్ను	రు	అ	పై
సవరం చిల్లరధర	58	12	0
పాట్లా బంగారం	84	12	0
మూసా బంగారం	83	12	0
వెండి వందతులాలు	153	8	0
వెండి తులం 1-8	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	141	145-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎన్ ఎన్ ఎ రెడీ		280-0-0
ఆముదం 500 తిరుపత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		17-0-9
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0-9
ఆరోన్స్ బ్రేండ్		29-12-9
ఎవరెస్టు బ్రేండ్		29-12-0
పంచదార (224 పౌనుల బస్తా)		
ఫారోసాన్		35-8-9
స్పానిష్(133 పౌనులు)		49-0-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 16—

అమ్మకం వన్ను	రు.	అ.	పై
పాట్లా బంగారం రెడీ ...	83	8	0
వెండి 100 తులాలు	151	0	0
	151	2	0
సవరను	58	0	0

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 15—

నేటి ఓపెనింగ్	—	34 09
నేటి క్లోజింగ్	—	34.16

1954 జూన్ 17, గురువారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పాడ్యమి
పాడ్యమి సా॥ 5-4 గంటలవరకు
మూల సా॥ 3-30 గంటలవరకు
వర్జ్యం: ప॥ 1-48 నుండి 3-30 వరకు
తిరిగి రా॥ 1-32 నుండి 3-12 వరకు

థాయ్‌లెండు వాణిజ్య ప్రతినిధివర్గం

మద్రాసు జూన్ 15—థాయ్‌లెండు వాణిజ్య ప్రతినిధివర్గంవారి గౌరవార్థం గత ఆదివారంనాడు 'ఓషియానిక్' హోటల్‌లో ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకి జనరల్ మేనేజర్ శ్రీ సి. పి దొరైకణ్ణుగారు విందుచేశారు. పలుపురు ప్రముఖులు విందుకు హాజరయ్యారు.

థాయ్‌లెండునుంచి ఇండియాకు రబ్బరు, కలప, రేకు మున్నగువాటిని ఎగుమతిచేయడానికి, ఇండియా నుంచి పోగాకు, సిమెంటు, పత్తి మున్నగువని దిగుమతి చేసుకొనడానికి గల అవకాశాలను గురించి థాయ్‌లెండు వాణిజ్య ప్రతినిధివర్గం వారు పరిశీలిస్తున్నారని శ్రీ దొరైకన్నుగారు తెలిపారు. ఇండియా, థాయ్‌లెండు దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి తగు అవకాశాలు కలవని థాయ్‌లెండు ప్రతినిధివర్గం నాయకుడు చెప్పారు.

న్యూఢిల్లీ, జూన్ 14—న్యూఢిల్లీ నుంచి పని చేస్తున్న ఇండియన్ యూనియన్ ఫైనాన్సు కార్పొరేషన్‌ను ఇండియా ప్రభుత్వం గుర్తించలేదని నేడు ఆర్థిక శాఖవారు అధికార ప్రకటన చేశారు. ఆ కంపెనీని కంపెనీల చట్టం, బ్యాంకిల చట్టంకింద కూడా రిజిస్టరు చేయలేదని, కేంద్ర ఆర్థికశాఖకు, దానికి ఎలాంటి సంబంధం లేదని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది.

మాజీ సైనికులకు పునరావాసం

నిజాం మంత్రుల సూచన

హైదరాబాద్, జూన్, 14—హైదరాబాద్ హోంశాఖ మంత్రి శ్రీ డి జి బిందూ, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ వినాయక్‌రావ్ విద్యాలంకార్ గార్లు తమవద్దకు ఈ నెల 11 వ తేదీన రాయచూరు వచ్చిన అఖిలభారత మాజీ సైనికుల సంఘం హైదరాబాద్ శాఖ వారితో ముచ్చటిస్తూ, మాజీ సైనికుల పునరావాసం కోసం చెరి 50 మందికల ఆరు సేత కేంద్రాలను స్థాపించాలని సూచించారు

ఈ కేంద్రాలకు అవసరమైన సామగ్రిని ప్రభుత్వం సరఫరా చేస్తుందని, అవి తయారు చేసే సరుకును ప్రభుత్వం ఖరీదు చేస్తుందని మంత్రులిద్దరూ తెలిపారు.



ట్రేడ్ మార్క్ నోటీసు

ట్రేడ్‌మార్క్ ఆక్టు 1940

ట్రేడ్ మార్కు

రిజిస్టర్డు నెం. 113227

ఇందుకు సంబంధించిన వారందరికి తెలియపరచున దేమనగా, "రోజ్" అనె మాట గలిగి, పైన చూపిన లేబిలు డిజైను గల ట్రేడ్‌మార్కు అఖిల భారత పద్ధతి మీద, 1940 ట్రేడ్ మార్కుల ఆక్టు క్రింద, నిప్పు పెట్టెల విషయంలో 113227 నెంబరున మాక్లయింట్లు మెసర్సు పోప్ ది కింగ్ మాచ్ ఫ్యాక్టరి. ప్రొప్రయిటరు ఎస్ రామయ్యా కోనార్, కలుగుమలై - తిరునల్వేలి జిల్లా, దక్షిణ ఇండియా పేరున రిజిస్టరు చేయబడినది.

పైన తెలిపిన సరుకు విషయంలో ప్రైవేటుతో సహా ఇండియన్ యూనియన్‌లో ఎక్కడైనను 1940 ట్రేడ్ మార్కుల ఆక్టు క్రింద ఇండియా గవర్నమెంటు వారితో చేసుకొన్న ఏర్పాటు ప్రకారం, పై ట్రేడ్ మార్కుగాని, దానిని పోలిన అనుకరణంగాని ఎవరైనను ఉపయోగించిన పక్షంలో సదరు ట్రేడ్‌మార్కును వాడుటకు మాక్లయింటులకు మాత్రమే గల ఏకైక హక్కును ఉల్లంఘించిన వారవుదురు అట్టివారిమీద చట్టం ప్రకారం తగిన చర్య తీసుకొనబడుతుంది.

కాబట్టి ఈ నోటీసు ప్రకారం హెచ్చరిక కలిగియుండవలెనని [illegible] కోరడమైనది.

ఎల్. ఆర్. స్వామి
గవర్నమెంట్ రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు ఏజంటు

తెప్పకులం పోస్టు, పో. బా. 333, ట్రిచ్చి.	పురుషోత్తం బిల్డింగ్, 193, మౌంట్ రోడ్డు, మద్రాసు-2.

వ్యక్తి సహకారంతో సంఘ క్షేమానికి కృషి

సహకారోద్యమ స్వర్ణోత్సవాల సందర్భాన తెనాలిలో గోపాలరెడ్డిగారి ఉద్ఘాటన

తెనాలి, జూన్ 14—

సహకారోద్యమం స్వార్థపిపాసులకు చోటు లేదనీ, ప్రతివ్యక్తి సహకారంతో సర్వమానవ శ్రేయస్సు కోసమే అది కృషి చేయాలనీ నేటి సాయంత్రం ఇక్కడ భారత సహకారోద్యమ స్వర్ణోత్సవానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. గోపాలరెడ్డిగారు ఉద్ఘాటించారు.

గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఆవరణలో ప్రత్యేకంగా వేయబడిన పందిరిలో ఈ ఉత్సవం జరుపబడింది

మాజీ సహకార శాఖామంత్రి శ్రీ కె చంద్రమౌళిగారు సభకు అధ్యక్షత వహించారు జిల్లా అంతటి నుంచి పెక్కుమంది సహకారోద్యమ కార్యకర్తలు సభకు హాజరయ్యారు

తెనాలి సీనియర్ కో-ఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె నరసింహారావుగారి ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

తెనాలి మునిసిపల్ కౌన్సిల్ మాజీ చెయిర్మన్ శ్రీ వి లక్ష్మీనారాయణ పంతులుగారు సహకారోద్యమ జెండాను ఎగురవేస్తూ, సాధనా విషయాలలో సహకారోద్యమ చరిత్రను కూడా ఒక్క విషయంగా ప్రవేశపెట్టవలసిన అగత్యాన్ని గురించి తెలిపారు శ్రీ బి. గోపాలరెడ్డిగారు ఇంకా ఇలా చెప్పారు —

"సహకార విధానానికి శీలమే ప్రధానము. సహకారోద్యమ విజయం దాని కార్యకర్తలు తమవల్ల ప్రజలలో సృష్టించుకొన్న విశ్వాసము మీదనే ఆధారపడి వుంది."

"ప్రతి ఇతర ఉద్యమంలో గుంటూరుజిల్లా అగ్రగామిగా పురోగమిస్తున్నందుకు సంతోషము. సహకారోద్యమ రంగంలో కూడా విశేషంగా అభివృద్ధిని సాధిస్తారనే నా ఆశ."

సహకారోద్యమం సంపూర్ణంగా అభివృద్ధి పొందిన స్వీడన్, డెన్మార్క్ వంటి దేశాల గురించి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రస్తావించారు ఆ దేశాలలో ప్రజలు సహకారోద్యమ ఫలితాలను సంపూర్ణంగా అనుభవిస్తూ సుఖవంతమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు.

మన ప్రజలు స్వాతంత్ర్యాన్ని, స్వరాష్ట్రాన్ని కూడా సాధించుకొన్న ఈతరుణంలో సహకారోద్యమ స్వర్ణోత్సవం జరుపబడడం ఎంతో సమంజసంగావుందని కూడా ఆయన అన్నారు. ప్రస్తుతం మన నాయకులు దేశాభివృద్ధికి పథకాలు రూపొందించుతున్నారని, సూచించారు. ప్రణాళిక కింద వివిధ అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుపబడుతున్నాయి. ఇందుకోసం కోట్లాది ధనం అవసరమని, ఆంధ్ర దేశంలో తలపెట్టబడిన పథకాలను అమలుపరచడానికే సుమారు 8 కోట్ల రూపాయలవరకు అవసరమని శ్రీ గోపాలరెడ్డిగారు చెప్పారు.

ఈ సందర్భంలో మన దేశ ఆర్థికాభ్యుదయానికి వినియోగించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం జాతీయ ప్రణాళిక ఋణాన్ని సేకరిస్తున్నదని, ఆ మొత్తం ఇరిగేషన్ ప్రాజెక్టులను, తదితర ప్రజావసర కార్యక్రమాలను అమలుపరచడానికి వినియోగించబడుతుందని శ్రీ రెడ్డిగారు చెప్పారు.

ఆ ఋణ సేకరణ, ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రంలో సంపూర్ణంగా విజయవంతం కావడానికి కృషి చేయవలసిన అగత్యాన్ని గురించి ఆయన నొక్కి వక్కాణించారు.

జిల్లాలో సహకారోద్యమం అభివృద్ధి పొందిన రీతిని గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ ఏ. వెంకట్రామయ్యగారు వివరించారు స్వర్ణోత్సవాల ప్రాధాన్యాన్ని గురించి వివరిస్తూ సహకారోద్యమ వ్యాప్తికి జిల్లాలోని సహకారోద్యమ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జీవితానికి సంబంధించిన అన్ని రంగాలలో సహకార విధానం ఎంతో ప్రముఖపాత్ర కలిగివుందని, అది లేకుండా కుటుంబ సంస్థ కూడా మన లేదనీ శ్రీ చంద్రమౌళిగారు తమ ప్రసంగంలో తెలిపారు.

సహకారోద్యమం తరఫున జరుపవలసిన ఉత్పత్తి కార్యక్రమాన్ని ఆయన నొక్కి వక్కాణించారు.

సహకార సంఘం ఉన్న ప్రతిచోటాను సరసనే కుటీర పరిశ్రమలను కూడా అభివృద్ధి పరచాలని, సహకారోద్యమంలో వ్యాపార దృక్పథంతో వ్యవహరించే దానికి బదులు ఇతరులకు సేవ చేయాలనే లక్ష్యంతో కృషి చెయ్యాలని శ్రీ చంద్రమౌళిగారు ఉద్ఘాటించారు

ప్రస్తుతపు సహకార చట్టాన్ని గురించి ప్రస్తావిస్తూ దానిని సవరించవలసిన అవసరం వుందనీ, అనధికార సంస్థల వ్యవహారాలలో అధికారుల జోక్యాన్ని తగిన పరిమితికి నిర్ణయిస్తూ ఒక కొత్త చట్టాన్ని తీసుకొని రావాలనీ, సహకార సంఘాలలో స్త్రీలకు ఎక్కువ ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన సూచించారు

బ్యాంకి గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ ఏ వెంకట్రామయ్యగారి చిత్ర పటాన్ని శ్రీ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు.

నిర్ణీతకాలంలో బాకీలను బాగా వసూలు చేసినందుకు ఉప్పలపాడు, వెల్లటూరు, గుత్తికొండ సహకార సంఘాలకు శ్రీ చంద్రమౌళిగారు వెండి కప్పులను పంచిపెట్టారు.

శ్రీ సి హెచ్ జగన్నాథరావుగారు కూడా మాట్లాడారు గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి డైరెక్టర్ శ్రీ సి కోటయ్య నాయుడుగారు వందన సమర్పణ చేశారు తర్వాత గాయక సార్వభౌమ శ్రీ సి హెచ్ సుబ్బారావుగారు (ఒంగోలు) సంగీత ప్రదర్శనము ఇచ్చారు.

చీపురుపల్లిలో

చీపురుపల్లిలో జూన్ 13 వ తేదీని సహకారోద్యమ స్వర్ణోత్సవం జరుపబడింది ప్రభాత్ భేరీ కార్యక్రమంలో సహకారోద్యమ కార్యకర్తలందరు పాల్గొన్నారు అప్పుడు సహకార ఉద్యమ శపథం అందరిచే తీసుకొనబడింది

సాయంత్రం 4 గంటలకు బహిరంగసభ జరుపబడింది. ప్రార్థనానంతరం సహకారోద్యమ జెండాను సబ్-మేజిస్ట్రేట్ శ్రీ సత్యనారాయణగారు ఎగురవేశారు. బాట్మెంటన్‌లో గెలుపొందిన విన్నర్సుకు రన్నర్సుకు బహుమతులు పంచిపెట్టబడ్డాయి

స్థానిక అధికారులతో సహా సభకు పెక్కుమంది హాజరయ్యారు బ్యాంకి కార్యదర్శి శ్రీ సత్యనారాయణమూర్తిగారు మాట్లాడుతూ 1904 లో సహకారోద్యమం ప్రారంభమైన దగ్గరనుంచి నేటివరకు గల దాని చరిత్రను సమీక్షించారు శ్రీ సత్యనారాయణ మూర్తిగారు వందన సమర్పణ చేశారు. అర్బన్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ వి సత్యనారాయణగారు తేనీటి విందు చేశారు.

యలమంచిలిలో

యలమంచిలి తాలూకా సహకార స్వర్ణోత్సవ కమిటీవారు శ్రీ నేమాని సత్యనారాయణగారి ఆధ్వర్యమున "సహకార స్వర్ణోత్సవములు" జూన్ 13 వ తేదీని కడువైభవముగా జరిపారు.

సాయంత్రం 5 గంటలకు తాలూకా సహకారపితామహులు శ్రీ గుంటూరు వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతను క్లబ్బు ఆవరణలో బహిరంగసభ జరుపబడింది. సభకు తాలూకాలోని వివిధ సహకార సంస్థల పంచాయితీదార్లు, పలువురు ప్రముఖులు హాజరయ్యారు ప్రార్థనలలో సభ ప్రారంభింపబడింది. శ్రీ బాపునాయుడుగారు సహకార జెండా ప్రతిష్ఠగావించారు. అర్బన్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ శెట్టి సూర్యారావు నాయుడుగారు తన ప్రారంభోపన్యాసములో సభికులకు స్వాగతం చెప్పి "స్వర్ణోత్సవ" ఆవశ్యకతను గురించి ముచ్చటించారు.

అధ్యక్షులు తమ ప్రసంగంలో సహకార పంచాయితీదార్ల సంఘసేవయే తమ లక్ష్యంగా ఎంచుకొని పార్టీ కక్షలతో సంబంధం లేకుండా వ్యవహరించే పక్షంలో సహకారోద్యమం పటిష్ఠం కాగలదని ఉద్బోధించారు

అర్బన్‌బ్యాంకి ప్రెసిడెంటు తాలూకాలోని వివిధ సహకార సంఘాల గురించి వివరంగా తెలియజేస్తూ ఒక నివేదిక పఠించారు.

శ్రీ ఎ వి. సుబ్బారావుగారు మాట్లాడుతూ రైతులు సహకార సంఘాలిచ్చే ఋణాలను సక్రమంగా వినియోగించుకోవడం లేదని, అందువల్ల సహకార సంఘాలవల్ల రైతులకు లాభం చేకూరడంలేదని, ఈపరిస్థితులు మారాలని హెచ్చరించారు స్థానిక పత్రికా విలేకరి శ్రీ అప్పల్ల వీరభద్రంగారు ఉపన్యసించారు అర్బన్ బ్యాంకి మేనేజరు శ్రీ శిష్లా విశ్వనాథంగారు సహకార పంచరత్నములు చదివారు

తర్వాత చిత్రవస్తు ప్రదర్శనం, సంగీతం, నూలువడకు పోటీలు నిర్వహించబడ్డాయి.

శ్రీ వీరభద్రంగారు వందన సమర్పణ కావించారు రాత్రి 9 గంటలకు హైస్కూల్ హాస్టల్‌లో సహకార వాదులకు పురప్రముఖుల విందు జరిపారు.

'సహకారోద్యమం అభివృద్ధికి దీక్ష వహించాలి'

కడప సభలో ప్రబోధం

కడప, జూన్ 13—సహకారోద్యమం వల్ల ఎన్నో సత్ఫలితాలు కలుగగలవని యిక్కడ సహకార స్వర్ణోత్సవ సంఘం చెయిర్మన్ శ్రీ టి ఎం శేషాద్రిగారు నేరు స్వర్ణోత్సవం ప్రారంభమైన సందర్భంలో జరిగిన సభలో చెప్పారు.

శ్రీ శేషాద్రిగారు సహకారోద్యమ చరిత్రను సమీక్షించారు ఈ సందర్భంలో ఆయన తన ప్రసంగంలో క్రింది విధంగా ప్రబోధం చేశారు :

"సహకారోద్యమాభివృద్ధికి శక్తి యుక్తులన్నిటిని వినియోగించి కృషిచెయ్యగలమని సహకారవాదులు ప్రతినబూనడానికి ఈ స్వర్ణోత్సవం అనువైన సమయం.

"అనేక దేశాలలో పెక్కు సమస్యలను అందరికి సంతృప్తికరంగా పరిష్కరించడానికి సహకారవిధానం రాజమార్గంగా అనుసరించ బడుతున్నది మన దేశంలో మొదట వ్యవసాయ దారులను ఋణబాధల నుంచి తప్పించడానికి ఈ విధానం ప్రవేశపెట్టబడింది

"దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో సహకారోద్యమానికి ప్రాధాన్యం హెచ్చింది. కడపజిల్లాలో ఈ ఉద్యమం కొంతవెనుకబడింది గ్రామాలలోను ఇతర సొసైటీలలోను సెంట్రల్‌బ్యాంకి డబ్బు బిగిసి పోవడయే ఈ జిల్లాలో ఉద్యమం వెనుకబడ్డానికి కారణం ఇందుకు క్షామ పరిస్థితులు తోడ్పడినవి "

సభకు కలెక్టర్ శ్రీ కృష్ణస్వామిగారు అధ్యక్షత వహించారు.

శాసన సభ్యులు శ్రీ పి, వెంకట సుబ్బయ్యగారు శ్రీ యన్. రంగారెడ్డి (మద్రాసుమాజీ మంత్రి)గారు, అధ్యక్షులు శ్రీ కె లక్ష్మణరావుగారు ప్రసంగించారు

సహకార లక్ష్యాలపట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ ఎదో తీర్మానం చేశారు

సభ జరగడానికి ముందు ఊరేగింపు, పతాకోత్సవం జరిగినవి.

తిరుపతి మునిసిపల్ హైస్కూలు

మరికొంత కాలం నడపడానికి కౌన్సిల్ నిర్ణయం

తిరుపతి, జూన్ 12—నిన్న జరిగిన తిరుపతి మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ తిరుపతి మునిసిపల్ పరిపాలనపై చేసిన వ్యాఖ్యను గురించి చర్చించారు,

సమావేశానికి చెయిర్మన్ శ్రీ గురవారెడ్డిగారు అధ్యక్షత వహించారు

మునిసిపల్ హైస్కూలును అభివృద్ధి పరచాలి, లేదా మూసి వేయాలి- అన్న సూచనను గురించి చర్చించి, యిందుకు అర్థికంగా గల సాధక బాధకాలను పరిశీలించిన మీదట మరికొన్ని సంవత్సరాలు సంస్థను నడపడానికి నిర్ణయించారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు, ఆరోగ్య శాఖ సిబ్బందికి యూనిఫారాలకు అలవెన్సు యివ్వదగునని శ్రీ సి యస్ రామయ్యగారు చేసిన ప్రతిపాదనను కౌన్సిల్‌వారు ఆమోదించలేదు

కంపోస్టు తయారు చెయ్యడానికి, సంపకం చేసేనిమిత్తం ఒకలారీ కొనడానికి,బావి త్రవ్వడానికి 18,000 రూపాయలు ఋణం ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరడానికి తీర్మానించారు.

స్థానిక వర్తకులు సరుకులను హెచ్చు ధరలకు విక్రయిస్తున్నారని, వారాని కొకరోజు సంత ఏర్పాటు చేయించవలసిందని కొందరు పౌరులు అందజేసిన మెమోరాండంను పరిశీలించి, సంత ఏర్పాటుకు ఆమోదించి, అందుకనువైన స్థలం నిర్ణయించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించారు.

ఆంధ్ర విద్యాశాఖ డైరెక్టర్ 1954—55 సంవత్సరం బడ్జెటు ఎస్టిమేట్లపై చేసిన వ్యాఖ్యలో మునిసిపల్ హైస్కూలులో వసతి సౌకర్యాలు మిక్కిలి కొరతగా వున్నవని, కుర్చీలు, బల్లలు వగైరా ఫర్నిచర్ కూడా చాలినంతగా లేదని పేర్కొన్నారు

టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ తన నివేదికలో మునిసిపాలిటీకి టౌన్‌ప్లానింగ్ స్కీములు అయిదు వున్నప్పటికీ, అభివృద్ధి పన్నులను విధించ లేదని, ఈ స్కీములకు జనరల్ నిధులపై ఆధారపడ తగదని సూచించారు

ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆరోగ్యశాఖ కార్యాలయంలో అటెండర్ ఉద్యోగానికి ఏర్పాటు జరగాలని, కంపోస్టు తయారీకి ఒక మేస్త్రీ నియామకానికి అవకాశం కల్పించాలని సూచించారు.

ఆంధ్ర ప్రభుత్వం తిరుపతి మునిసిపాలిటీకి వ్రాసిన ఒక లేఖలో తమిళ పత్రికలు తెప్పించడమనే విషయంలో తిరుపతిలోవున్న తమిళులు కొద్దిమందే అయినా వారి అవసరాలను గమనించడం, వారికి కష్టం కలగకుండా చూడ్డం అవసరమని సలహా యిచ్చింది.

గత సంవత్సరం మునిసిపల్ రీడింగ్ రూములకు తమిళ దిన పత్రికలు తెప్పించడం మానుకోవాలని తీర్మానించారు.

• • •

శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యకళాశాలలో తెలుగు, తమిళం విద్వాన్ కోర్సులకు చదివే విద్యార్థులకు భోజనాది సౌకర్యాలు విరమించ బడ్డం కొత్త విద్యార్థుల విషయంలోనే నని తెలుస్తున్నది.

బస్సు స్టాండులకు ఫీజు వసూలు

మునిసిపాలిటీలకు, పంచాయతీలకు సర్క్యులర్

తిరుపతి, జూన్ 12—స్థానిక సంస్థల మునిసిపాలిటీల ఇన్‌స్పెక్టర్ ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలకు, పంచాయతీ బోర్డులకు జారీచేసిన ఒక సర్క్యులర్‌లో ఇలా తెలియజేశారు.-

"మునిసిపాలిటీలు, పంచాయతీలు బస్సు స్టాండులకు కంట్రాక్టర్ల ద్వారా ఫీజు వసూలు చేస్తున్న సంగతి గమనించబడింది. అనేక సందర్భాలలో వేలంపాటలో పాల్గొనేవారు కుమ్మక్కు కావడంచేత పాట సొమ్ము చాలా తక్కువగా వుంటున్నది. ఇలా కాకుండా నెలవారీగా బస్సు కింత చొప్పున అనే పద్ధతిని ఫీజు వసూలు చేస్తే స్థానిక సంస్థలకు ఎక్కువ ఆదాయం రావడానికి వీలున్నది

"మునిసిపాలిటీల, పంచాయతీ బోర్డుల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు తమ తమ ఏరియాలలో ఎన్నెన్ని బస్సులు నడుస్తున్నవో లెక్కలు తయారు చేసి, వాటికి నెలవారీగా ఫీజు యజమానుల వద్దనుంచి వసూలు చెయ్యడానికి చర్యతీసుకొనవలసిందిగా కోరబడుతున్నారు ఎప్పుడైనా తమ ప్రాంతాలలో ప్రయాణించేసే బస్సులకు డిపార్టుమెంటు ద్వారాగాని, కంట్రాక్టర్ల ద్వారాగాని ఏది లాభకరమైతే ఆ విధంగా రోజువారీగా ఫీజు వసూలు చెయ్యవచ్చు.

"మునిసిపాలిటీల, పంచాయతీ బోర్డుల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఈ పద్ధతి అమలుపరచి చూడవలసిందిగా కోరబడుతున్నారు."

తెలుగునాడు

బరంపురం ఆంధ్రభాషాభివర్ధనీ సమాజ మందిరంలో స్థానిక ఆంధ్ర సంస్కృతి సమితి యాజమాన్యాన గొప్ప బహిరంగ సభ జరిగింది ఆంధ్రదేశ విఖ్యాత రచయిత్రి, శ్రీమతి కె కృష్ణకుమారి (హైదరాబాదు) గారు "ఆంధ్రుల చరిత్రను" గురించి ఉపన్యసించారు పురప్రముఖులు చాలామంది పాల్గొన్నారు. ఆంధ్ర సంస్కృతికి సంబంధించినంతవరకు పై ప్రాంతాలనుంచి విజ్ఞానవంతులను పిలిపించి ప్రబోధకర ఉపన్యాసములు ఇప్పించడం సంస్కృతి సమితి ఆశయమని, అందుకుగాను ఆర్థిక సహాయం అవసరమని కార్యదర్శి చెప్పారు.

• • •

స్థానిక ప్రఖ్యాత డాక్టర్ శ్రీ బోడపాటి వేంకట నరసింహంగారి ద్వితీయ పుత్రుడు చిరంజీవి వెంకట రామారావు ఆలిండియా కాంపిటీటివ్ ఇంజనీరింగ్ పరీక్షలో (ఐ ఆర్ ఎస్. ఇ) 5 వ వారుగా ఉత్తీర్ణులైనారు. ఇంత ఘనంగా యిదివరలో ఆంధ్రులు వచ్చుట అరుదు ఒరిస్సా ఆంధ్రులలో ఈ విజయము వీరి ఒక్కరికే యింతవరకు వచ్చింది.

• • •

9 వ తేదీన అర్బన్ బ్యాంకి స్థాపన దినోత్సవం జరిగింది బ్యాంకి సెలవుదినంగా పరిగణించబడుటయేగాక బ్యాంకి డైరెక్టరులు, కొంతమంది పురప్రముఖులతో కలిసి వారికి అల్పాహార విందు చేశారు.

మంగళగిరి ఇక్కడ వున్న పశువుల ఆస్పత్రి డాక్టర్ శ్రీ జి వి. నగరాజారావుగారు యిచ్చటినుంచి వంగోలు ప్రాంతములకు బదిలీ చేయబడిన సందర్భంలో 10 వ తేదీన శ్రీ కారుమంచి వేంకట సుబ్బయ్య చౌదరిగారి ఇంట అల్పాహార విందు చెయ్యబడింది. అనంతరం శ్రీయస్.వీరాస్వామినాయుడుగారి అధ్యక్షతక్రింద వీడ్కోలు సభ జరిగినది పలువురు ప్రముఖులు డాక్టర్ గారి రైతుసేవ వారి శాంత ప్రవృత్తిని గూర్చి ప్రశంసించుచు ఉపన్యసించిరి. శ్రీ కె వి సుబ్బయ్య చౌదరిగారు అతిథులకు, డాక్టర్ గారికి అభివందనలు సమర్పించారు.

• • •

రైల్వేవారు 8లక్షల రూపాయల వ్యయంతో కట్టించుచున్న మంగళగిరి రైల్వే స్టేషన్ పని పూర్తికావచ్చుచున్నది ప్లాట్‌ఫారం అంతా ఆ చివరనుంచి యీ చివరవరకు ప్యాసింజర్ల విశ్రాంతికి పెద్ద షెడ్డు నిర్మిస్తున్నారు జులై 1 వ తేదీ నాడు స్టేషన్ ప్రారంభోత్సవము జరుగుతుంది.

• • •

ఈ ప్రాంతాలలో యింతవరకు వర్షాలు పడలేదు, వడగాడ్పులు, ఎండలు తీవ్రంగా వున్నవి. నీటి ఎద్దడి ప్రబలంగా వుంది, ప్రజలు నీటి నిమిత్తం చాలా అవస్థలు పడుతున్నారు పట్టణానికి చుట్టువున్న బావులనుంచి దూరముగా వున్న బావులలో నుంచినీరు తెచ్చుటకు చాలా శ్రమపడుతున్నారు, పాత మంగళగిరి, కొండమీద ధ్వజస్తంభములు లేకపోవుట వల్ల కల్యాణి పుష్కరిణి బాగు కానందువల్ల పుష్కరిణి చుట్టువున్న ప్రదేశం పాడుగా వుంది.

తాడిపత్రి తాడిపత్రి మునిసిపల్ కమిషనర్ శ్రీ వి. చంద్రారెడ్డిగారిని ఈ వూరినుంచి హిందూపురానికి బదిలీ చేసిన సందర్భంలో శ్రీ కన్యకాపరమేశ్వరి సత్రంలో పాల సరఫరా సంఘం అధ్యక్షులు శ్రీ కర్ణాటి రంగయ్యశ్రేష్ఠిగారు అల్పాహార విందు చేశారు విందులో రెవిన్యూ తహసీల్దార్, సబ్ మేజిస్ట్రేటు, స్థానిక శాసనసభ్యులు శ్రీ చల్లా సుబ్బారాయుడుగారు, హైస్కూలు హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, పురప్రముఖులు పాల్గొన్నారు పిమ్మట తహసీల్దార్ శ్రీ యం వెంకటరమణప్పగారి అధ్యక్షతను సభ జరిగింది. పలువురు కమిషనర్ గుణగణాలను ప్రశంసిస్తూ మాట్లాడారు.

బాపట్ల ఒంగోలు సబ్ కలెక్టర్ శ్రీ వి సుందరేశన్‌గారు 3 వ తేదీనుంచి ఇక్కడ మకాం చేశారు. కేంద్రప్రభుత్వంచే లోకల్ డెవలప్‌మెంటువర్క్సు స్కీముక్రింద మంజూరు చెయ్యబడి, జరుపబడుతున్న పనులను పరిశీలించారు బాపట్ల సరస్వతీ మెమోరియల్ గరల్స్ హైస్కూలువారు కడుతున్న క్రొత్త భవన నిర్మాణాన్నికూడా చూచారు. రేటూరు గ్రామంలో ఎలిమెంటరీస్కూలు కట్టుటకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. సంస్థలన్నిటికి కేంద్రప్రభుత్వం ఒక్కొక్క సంస్థకు పదివేలరూపాయలగ్రాంటు యిచ్చారు. కేంద్ర ఆర్థికమంత్రి దేశముఖ్ గుంటూరు మండలమునకు జూన్ ఆఖరువారంలో వచ్చునపుడు ఇక్కడ డెవలప్‌మెంటు వర్క్సును పరీక్షించవచ్చునని అనుకొంటున్నారు.

ఇచ్చటకరిచెంకటేశ్వర్లు అనునతనిని 1953 అక్టోబర్ 2 వ తేదీన శీలం వెంకటేశ్వర్లురెడ్డి అనునతడు స్త్రీ సంబంధమైన ఈర్ష్యతో పేరలి (బాపట్ల తాలూకా) అడవిలో చంపెనను నేరం మోపబడి బాపట్ల సబ్-ఇన్‌స్పెక్టర్ (పోలీసు) శ్రీ పి పిచ్చిరెడ్డిగారు కేసును కూపీ తీసి చార్జిషీటు దాఖలు చేశారు గుంటూరు అడిషనల్ సెషన్సు కోర్టువారు కేసును విచారించి ముద్దాయికి ఉరిశిక్షను వేశారు హైకోర్టులో అప్పీలు విచారణ జరిగి తీర్పు 10 వ తేదీన బాపట్ల పోలీసువారికి తెలియజేయబడినది హైకోర్టువారు ముద్దాయి దోషియనితీర్పుచెప్పుచూ,ఉరిశిక్షను యావజ్జీవ ఖైదీగా మార్చుతూ తీర్పు చెప్పారు. ఆంధ్రాస్టేటు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ డి మునికన్నయ్య (బి. ఏ బి యల్) గారు ప్రభుత్వం తరపున వాదించారు.

లంకపల్లి అగ్రహారం 7వ తేదీనుంచి 9 వ తేదీవరకు వినాయోగిరాల గ్రామ కాపురస్థులు శ్రీ జంధ్యాల సుబ్బశాస్త్రిగారు తటాక ప్రతిష్ఠ వైభవంగా చేయించారు పరిసర గ్రామాలనుంచి పెక్కుమంది వచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు. హరికథా కాలక్షేపాలు, వేద పఠనం జరిగినవి. అష్టాదశ వర్ణములకు అన్న ప్రదానం చెయ్యబడింది.

శ్రీకాకుళం జాతీయ ప్రణాళిక ఋణాన్ని సేకరించడానికి తీవ్రమైన కృషిని ఏవిధంగా జరిపించదమన్న విషయాన్ని గురించి చర్చించడానికిగాను శ్రీ కాకుళం కలెక్టర్ ఆఫీసులో ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. జిల్లా కలెక్టర్ శ్రీ ఎం పి కారియప్ప అధ్యక్షత వహించారు జిల్లా ఆఫీసర్లు, వివిధ శాఖాధికార్లు, తహసీల్దార్లు, శ్రీకాకుళం పట్టణ ప్రముఖులు ఈ సమావేశానికి హాజరయినారు జాతీయ ప్రణాళిక ఋణం వైశిష్ట్యం ప్రజలకు సరిగా తెలియనందున జిల్లాలో చాలాతక్కువ ఋణం సేకరింపబడిందని వక్తలు మాట్లాడారు. శ్రీకాకుళం పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ యిప్పిలి లక్ష్మీనారాయణగారు రు 10,000 ల విలువగల ఋణపత్రాలు తీసుకొనుటకు కలెక్టర్ కారియప్ప రు. 2,000 ల విలువగల ఋణపత్రాలు తీసుకొనుటకు వారి నిశ్చయాన్ని తెలిపారు. ఆఫీసర్లంతా ముందుకువచ్చి తమకు తామే ఋణపత్రాలు తీసుకొని మిగతావారికి మార్గదర్శకులయినందుకు కలెక్టర్‌ను అభినందించారు.

ఆకివీడు 8 వ తేదీని ఇక్కడ ఫిరమండి రావికి ప్రారంభోత్సవం జరుపబడింది. భీమవరం కాలేజి ప్రిన్సిపాల్, భీమవరం సబ్-మేజిస్ట్రేట్, భీమవరం గవర్నమెంటు డాక్టర్ గార్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు ఆకివీడు పంచాయతి బోర్డు అధ్యక్షులు శ్రీ పాపోలు వెంకటాజుగారు, మరికొందరు ప్రసంగించారు ఈ సందర్భంలో వినోద ప్రదర్శనాలు జరిగినవి.

గుంటూరు 10వ తేదీ రాత్రి శ్రీనేతి వెంకటాచలపతిరావుగారు వారి కుమారుని వివాహ సందర్భంలో వారింట హరిజనకవుల గోష్ఠి జరిపారు. శ్రీయుతులు వేముల కూర్మయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జాషువాకవి, జొన్నలగడ్డ జోసఫ్ ప్రభృతులు, ఇంకా అనేకమంది కవులుపాల్గొన్నారు. మంత్రి సంజీవయ్యగారు, శ్రీమతి అమ్మన రాజా గార్లు కూడా ఆ సమయానికి అచ్చటికి వచ్చారు సభానంతరం శ్రీ నేతి చలపతిరావుగారు కవులకు, మంత్రికి ఖద్దరు శాల్వలతో సన్మానం చేశారు. అతిథులు వధూవరులను ఆశీర్వదించారు.

స్కూలు జీతాల హెచ్చింపు

కర్నూలు జిల్లాబోర్డు చర్యపై విమర్శ

బాగలమర్రి, జూన్ 12—ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు శ్రీ ఆర్. వి శేషాద్రి ఇలా వ్రాస్తున్నారు:—

"జూన్ 2 వ తేదీన కర్నూలు జిల్లాబోర్డు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశమై హైస్కూళ్లలో చదివే విద్యార్థుల జీతాలు 6 రూపాయలను 7 రూపాయలవరకు పెంచారు ఇలా 10 మాసాలు కట్టాలి జిల్లాబోర్డుకు ఆదాయం తక్కువ అని విద్యార్థుల జీతాలు ఒక రూపాయి ఎక్కువ చేయడం శోచనీయం ఆంధ్రరాష్ట్రం వచ్చిన తర్వాత విద్యార్థులకు అన్ని సౌకర్యాలు వుంటాయని అనుకుంటే, చదువు ఎలాగున్నా సరే జీతాలు మాత్రం పెంచారు నేడు యస్. యస్ యల్. సి లో ఆంధ్ర యూనివర్శిటీలో నూటికి 30 వంతు వచ్చినదంటే కేవలం విద్యార్థుల తెలివి, పట్టుదల లోపంగాక ఉపాధ్యాయుల బాధ్యతకూడా వున్నదని గుర్తించుకోవాలి అలాంటప్పుడు ఒక రూపాయి ఎక్కువ వేస్తే బీద విద్యార్థులు చదువుపై ఆసక్తి వుండేవారు చదువుకోవడం మానవలసి వస్తుంది.

"ఒకవేళ ఈ పూర్తిజీతం బ్రాహ్మణులకు, వైశ్యులకు, రైతులకే (కాపు, కమ్మ కులాల వారికి) వుంటుందని, వెనుకబడిన జాతులవారికి అర్ధజీతం వుంటుందని అన్నారు. కాని, రాయలసీమ కరువుతో కటకటా అని బాధపడుతూవుంటే అర్ధగాదు పావుజీతం కూడా కట్టేందుకు శక్తిలేదు. నేడు ప్రతిపిల్లవానికి పయోజనులకు విద్యకావాలని ఒక ప్రక్క కేంద్రంవారు కోరుతూ వుంటే కర్నూలు జిల్లా బోర్డువారు ఒకరూపాయ జీతం ఎక్కువ చేయడం సమంజసం కాదు.

"జిల్లాబోర్డు అధ్యక్షులు ఉప్పుడు సరిపోయిన ఆదాయం, యిప్పుడు తగ్గడానికి కారణమేమి? ప్రజలకు మేలు చేయబోయి, మరోవిధంగా కీడుచేయడం అన్యాయం కాన కర్నూలు జిల్లాబోర్డువారు అలాంటి కష్టాలు విద్యార్థుల తల్లిదండ్రులకు గలిగించకుండా ఎక్కువమంది విద్యార్థులను హైస్కూళ్లల్లో చేరేటట్లు వసతులు కల్పించినచో విద్యార్థులు ఎక్కువై కొద్ది ఆదాయం కూడ ఎక్కువవుంటుంది. ఆంధ్రప్రభుత్వం తగుశ్రద్ధ చూపిస్తుందని నానమ్మకం."

ఆంధ్ర వ్యాయామ కళాశాల

ప్రభుత్వానికి అప్పగించే విషయమై 20 వ తేదీన చర్చ

కర్నూలు, జూన్ 15—విజయవాడలోని ఆంధ్ర వ్యాయామ కళాశాలను ప్రభుత్వానికి అప్పగించే విషయమై జూన్ 20 వ తేదీన విజయవాడలో జరుగగల కాలేజి జనరల్‌బాడీ సమావేశంలో చర్చ జరుగగలదు

సాలీనా కళాశాలలో చేర్చుకొనే విద్యార్థుల సంఖ్యను, ప్రభుత్వం సూచించినట్టు 100 కు తగ్గించే విషయమై కూడా ఈ సమావేశంలో పరిశీలన జరుగుతుంది,

కళాశాల మేనేజింగ్ బోర్డులో ప్రభుత్వ విద్యాశాఖ ప్రతినిధి నొకరిని చేర్చుకొనేటట్టు యిప్పటి బోర్డు నిబంధనావళిని సవరించే విషయమై కూడా చర్చించబడుతుంది.

రేడియో

(జూన్ 18, శుక్రవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 మద్రాసు బి వలె; 1-40 (హిం తె వా), 2-0 మద్రాసు బి వలె; 2-15 వడోసీఖావ్-ప్రసంగం (హిం). ఎమ్. సత్యనారాయణ, 4-0 (రి), సాయంత్రం 5-30 అలుగోలు చిన్న ఆంజనేయులు (నా); 6-0 సంగీత శిక్షణ, 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం – సుభాషితములు, నీలాటిరేవు(స్త్రీలకు):శ్రీగిరి మల్లయ్య: పాట: ముచ్చటలు:ప్రాచీన సాహితి-మహిళల స్థితి: బసవపురాణము-ప్రసంగం; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థులకార్యక్రమం—కొత్తసాగు:కథానిక—రచన: -వి డి ప్రసాదరావు, 7-30 కాపఫలం: నాటిక—రచన: 'అమరేంద్ర'; 7-45 స్వీయ కవిత: పెనుమత్స సత్యనారాయణరాజు; 8-0 వి శ్రీనివాసన్ (గా) 8-30 త్రిపురారిభొట్ల శ్రీరామమూర్తి(వ); 9-0 (ఆం వా); 9-15 వాద్యబృందం. 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 ఎల్ శారద (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 నీడమంగళం జి. కృష్ణమూర్తి అయ్యర్ (వే). 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 వడోసీఖావ్ -ప్రసంగం (హిం). ఎమ్ సత్యనారాయణ; 4-30 (రి), సాయంత్రం 5-30 జానకీ బాలసుబ్రహ్మణ్యం (గా), 6-0 (ఆం వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 ఆర్. పద్మ (వీ); 7-0 (స్టూ. రి); 7-30 (రి); 7-45 మునిరి సుబ్రహ్మణ్యయ్యర్ (గా). ఆర్. కె వెంకట్రామశాస్త్రి (వ), కోయంబత్తూర్ ఎస్ రామస్వామి (మృ), 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా);

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

1-40 (రి); 1-50 (తె వా); 2-0 విలయ విద్వాంసుడు (వ); 4-0 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి చెట్టియార్ (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 (స్టూ రి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె వా). 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-30 పళని ఆర్ భాగీరథి-(ఎ. ఐ ఆర్. వాద్యగోష్ఠి సహా); 9-50 (స్టూ. రి). 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411 0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 టి వి సుబ్రహ్మణ్యశాస్త్రి(గా); 7-45 జానకీ ప్రసాద్ బృందం (భ); 8-0 (ఆం. హిం వా); 8-30 గాత్రసంగీతం; మధ్యాహ్నం: 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 ఏ ఎమ్ గాడ్పోలే (బన్సూరి). 5-45 జానకీ ప్రసాద్, బృందం (భ), 6-30 (రి), 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ -జానపదసాహిత్యంలో జీవితం: పనిపాటలు-ప్రసంగం;పల్లెపాట,7-0(తె.వా);7-15 గ్రామసీమ-గ్రామ వినోదాలు: వాక్చిత్రం, కె ఎల్ నరసింహారావు; పల్లెపాటలు. విశేషాలు, వాతావరణం, రేవటి కార్యక్రమం, ధరలు; 8-0 (స్టూ రి); 8-15 గీతావళి; 8-30 ఎస్ పద్మ, ఎస్. రాజకుమారి (గా); 9-0 (ఆం. ఉ. వా); 9-30 ఏ ఎమ్ గాడ్పోలే(బన్సూరి), 9-45 (గాత్రసంగీతం); 10-30 ప్రసార సమాప్తి.

నాట్యము ముగిసినతరువాత కోలాహలం వినగానే ఆనందపరవశురాలనయ్యాను. చప్పట్లు, హర్షధ్వనులుగా మారినపుడు నేను రాత్రంతా నాట్యంచేస్తూయుండి యుండవచ్చును. పరిశీలకులు నాకు ప్రథమ బహుమతిని నిర్ణయించినపుడు పరమానందం కలిగింది. బంగారు పతకాన్ని తీసుకోడానికి మళ్లీ స్టేజిమీద కొచ్చాను. ముందుగా నన్నభినందించినవారు నా గురువుగారు. సగర్వంగా మా అమ్మతో ఇలా అన్నారు: "రెండేళ్ల క్రితం నేను నాట్యం నేర్పుట ప్రారంభించినపుడు బక్కగావున్న అమ్మాయే ఈమె అని యెవరు గుర్తించగలరు." మా అమ్మకు మాట రాలేదు, ఉప్పొంగిపోయింది.



మా గురువుగారన్నది వాస్తవమే. రెండేళ్ల క్రితం నాకు అలసిపోకుండా పావుగంట నాట్యంచేసే శక్తి వుండేదికాదు. మా అమ్మ డాక్టరును సహితం అడిగింది. బాగా పరీక్షించి యేమి చింతించ నక్కర్లేదన్నారాయన. "ఈమెకు సరియైన నియమిత భోజనం కావాలి. అంటే, విటమిన్లు, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, లోహాదులు, మరీ ముఖ్యమైన క్రొవ్వుపదార్థములు కలిసిన ఆహారము శుద్ధమైన తాజా క్రొవ్వుపదార్థము మన ఆహారంలో ముఖ్యభాగము. ఎందుకంటే రోజూ మనకు కావలసిన శక్తిని ఇచ్చుటకు అది ఉపకరిస్తుంది," అని ఆయన చెప్పారు.

మర్నాడే మా అమ్మ మా కాతా దుకాణదారుని వద్దకు వెళ్లి 'అసలైన మంచి వంట క్రొవ్వుపదార్థము కావాలి' అని అన్నది. ఆకడు తక్షణం ఒక డాల్డా వనస్పతి డబ్బాను తీసి 'దీనికంటె మంచిది మరేదియు లేదు' అని అన్నాడు.

మా అమ్మ డాల్డాతో వండిన ఆహారమును వడ్డించినప్పటినుండి నాకు ఎప్పటి ఆకలి కలిగింది. ఎందుకంటే డాల్డా వనస్పతి ప్రతి పదార్థము నుండి సహజ రుచిని కలిగిస్తుంది. త్వరలోనే నాకు అలసట పోయింది. కొద్దికాలంలోనే మూడుగంటలసేపు సాధకం చేస్తుండేదాన్ని.



శక్తినిచ్చుటకు డాల్డా వనస్పతిని మించింది లేదు. ఇప్పుడు డాల్డాలో విటమినులు ఏ, డి యున్నవి. గాలి చొరబడకుండ సీలుచేయబడిన డబ్బాలో అది యెల్లప్పుడు క్రొత్తగాను, శుద్ధముగాను, ఆరోగ్యకరముగాను నుండునని మీరు దృఢంగా నమ్మవచ్చును. దీనివలన ఖర్చు తక్కువకూడా. మీ కుటుంబానికి డాల్డా వనస్పతిని వాడుటకు యెందుకు మొదలుపెట్టగూడదు ? ఇవ్వాళే ఒక డబ్బాను తీసుకొనండి :

శరీరమును నిర్మించే ఆహారముల ప్రాముఖ్యత

ఉచిత సలహాకు ఇవ్వాళే క్రింది అడ్రసుకు వ్రాయండి :

ది డాల్డా అడ్వైజరీ సర్వీస్
పోస్ట్ బాక్సు నంబరు 353, బొంబాయి 1

10 పౌనులు, 5 పౌనులు, 2 పౌనులు మరియు 1 పౌను డబ్బాలలో దొరకుచున్నది

డాల్డా వనస్పతి

వంటకు దివ్యమైనది — ఖర్చు తక్కువ



చెట్టుతో వున్న డబ్బాకై చూడండి

HVM. 210 A78 TL

ముఖానందంకొరకు
సూర్యహాస్ సెంటు
వాడండి
కళ్ళు పరిమళములు

కావలెను

విస్తార ప్రచారంలో ఉన్న "స్క్రీన్" ఫిలిం వారపత్రికకు హైదరాబాద్ స్టేట్‌లో దిగువచోట్ల సెల్లింగ్ ఏజంట్లు కావలెను.

1. ఖమ్మంమెట్టు
2. జనగాం
3. తండూర్
4. పూణా
5. జగతియాల్

వివరములకు: సర్క్యులేషన్ మేనేజరు.

"స్క్రీన్"
న్యూస్ పేపర్ హౌస్,
సాసూన్‌డాక్, కొలాబా, బొంబాయి - 5.


దేహ పుష్ఠతకు దాదాపు


ఏ సబ్బయినా చాలును -

కాని హమాం మీకు ఎంతో
ఉత్సాహము
నిచ్చును!



(మరియు ఆదాయకరము కూడ... ప్రతి బిళ్ల ఎంతో కాలము వచ్చును!)
అది మంచి సబ్బు అని మీకు నిశ్చయముగ తెలుసు. ఎందుకంటె అది టాటా తయారు.

A TATA PRODUCT

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణ క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది

శ్రీ ఎ ఎఫ్ ఎస్ తలియార్‌ఖాన్ గారి టాటా స్పోర్ట్స్ రెవ్యూ ప్రతి మంగళవారము, లక్ష్మీవారము, శనివారముల రాత్రి 9 గంటలకు రేడియో సిలోన్‌లో వినండి

TS 9773

సంగ్రహ ప్రకటనలు

కావలెను

మద్రాస్ వెటెరినరీ కాలేజి
వేపేరి, మద్రాసు.

ఆంధ్ర అభ్యర్థులకు ప్రవేశము 1954-55.

బి. వి. ఎస్ సి. డిగ్రీకి అర్హత సంపాదించడానికి కోర్సు.

బి. వి. ఎస్ సి. డిగ్రీ కోర్సులో అడ్మిషనుకు నిర్ణీత ఫారములో ఆంధ్ర స్టేటులోని అభ్యర్థులనుండి దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్‌బండరీ, ఆంధ్ర స్టేట్, ఎగ్మూరు, మద్రాసు-8 అడ్రసుకు, 25-6-54 తేదీ మించకుండ చేరేట్లు పంపాలి.

బి. వి. ఎస్ సి డిగ్రీ కోర్సులో అడ్మిషనుకు కనీస విద్యార్హత, కెమిస్ట్రీ లేదా నాచురల్ సైన్సు, ఆప్షనల్ సబ్జెక్టులలో ఒకటిగా తీసుకొని, ఆంధ్ర లేదా మద్రాసు యూనివర్శిటీ తాలూకు ఆర్ట్సు, సైన్సులో ఇంటర్ ప్యాస్ కావలెను. లేదా మద్రాసు లేదా ఆంధ్ర యూనివర్శిటీ సిండికేటు, దానికి సమానమైనదని అంగీకరించిన పరీక్ష ప్యాసు కావలెను

షరా:-1. పెట్టు 1కి ఎనిమిది అణాల వంతున మనీఆర్డరు ద్వారాగాని, కాలేజి ఆఫీసువద్ద, పని రోజున నగదుగాగాని చెల్లించి, ప్రిన్సిపాల్ మద్రాస్ వెటెరినరీ కాలేజి, వేపేరి, మద్రాసు-7 నుండి దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

2 బి. ఎ ఎస్‌సి డిగ్రీకోర్సులో అడ్మిషనుకు దరఖాస్తులు, డైరెక్టర్ ఆఫ్ అనిమల్‌హస్‌బండరీ, ఆంధ్రస్టేట్ అడ్రెసుకు, పంపవలెను ట్రెజరీలోగాని, బ్యాంకులోగాని రెజిస్ట్రేషన్ రుసుము క్రింద, "XXX వెటెరినరీ-వసూళ్లు (ఏ) వెటెరినరీ కాలేజి రుసుములు" (ఆంధ్ర స్టేట్) పద్దు క్రింద రు 5/- (అయిదు రూపాయలు) జమకట్టి సదరు రశీదును దరఖాస్తుతో జతపరిచి పంపవలెను.

నిర్ణయించిన ఆఖరు తేదీ తరువాత చేరు దరఖాస్తు విచారించబడదు.

డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్‌బండరీ,
ఆంధ్రస్టేట్, మద్రాసు,

కావలెను

యస్ వి వి హైస్కూలు, తాడికొండ
(గుంటూరు జిల్లా)
పర్మనెంటు హెడ్మాస్టరు

దరఖాస్తులు 25-6-54 తేదీ లోపున కార్యదర్శిగారికి పంపవలెను కాపీలు గుంటూరు నార్తు డి ఇ ఓ గార్కి పంపవలయును.

గోగినేని కనకయ్య, కార్యదర్శి

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌పద్దు నం. 8 అఫిషియల్ సొల్యూషన్

నం. 8 ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ పద్దు క్లూస్ చర్చించే నిమిత్తం జూన్ 16 వ తేదీ అడ్జుడికేషన్ కమిటీ సమావేశమైనది క్లూస్‌కు సరియైన సమాధానాలు దిగువ తెలుపబడినవే యని కమిటీ అంగీకరించింది అందువల్ల ఇదే అఫిషియల్ సొల్యూషను

'క్లూ' నం,		'సొల్యూషన్'
1.	—	1
2.	—	2
3	—	2
4	—	2
5.	—	1
6.	—	2
7.	—	1
8	—	1
9.	—	1
10.	—	2
11.	—	1
12.	—	2
13	—	2
14.	—	2
15.	—	1
16.	—	1
17.	—	2
18	—	1

బహుమతుల జాబితా సంగ్రహం "ఆంధ్రప్రభ" సచిత్ర వార పత్రికలో జూలై 7 తేదీగాని, సాధ్యమైనచో ఈ లోపుగాని ప్రకటింపబడును.

సహకార సంస్థలద్వారా చేనేత పరిశ్రమ సముద్ధరణ

కొన్ని రకాల నేతను రిజర్వు చేయడం శాశ్వత పరిష్కార మార్గం కాదని మంత్రి శ్రీ కృష్ణమాచారి స్పష్టీకరణ

బొంబాయి, జూన్ 16—

పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు అఖిలభారత చేనేత బోర్డు మూడవ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ, చేనేతపరిశ్రమ అభివృద్ధికి సహకారకృషి మాత్రమే మార్గం కాగలదని నొక్కి వక్కాణించారు. చేనేత పరిశ్రమను ఎదుర్కొన్న చిక్కుల శాశ్వత పరిష్కారానికిగాను కొన్నిరకాల నేతను రిజర్వు చేయించుకొని, దానిమీదనే అధికంగా ఆధారపడడానికి ప్రయత్నించడం మంచిదికాదని స్పష్టం చేశారు కూడా.

సరైన పద్ధతులలో సహకార సంస్థలను ఏర్పాటు చేసుకొనడంపైనే చేనేత పరిశ్రమ భవితవ్యం ఆధారపడి వున్నదని అంటూ, చేనేత వారిని కేపిటలిస్టులు, మాస్టర్ వీవర్ల దోపిడీ నుంచి తప్పించడానికి గల మార్గాలనుగురించి బోర్డువారు శ్రద్ధగా ఆలోచించాలని సూచించారు

దేశంలో సహకార సంస్థల అభివృద్ధికిగాను ప్రభుత్వ ఆమోదం పొందిన పథకాలకు సహాయ పడడానికి రిజర్వు బ్యాంకివారు సుముఖంగా వున్నారని అంటూ, సహకార సంఘాలకుగల పరపతి సదుపాయాలను బోర్డువారు సమగ్రంగా పరిశీలించి, రిజర్వు బ్యాంకీ గవర్నరుకు పూర్తి వివరాలను అందజేయాలని కోరారు సహకార సంఘాలకు పరపతి సదుపాయం చూపడమనేది పరిష్కార సాధ్యం కాని సమస్య కాదన్నారు కూడా

మగ్గాలకు సంబంధించిన వివరాలను సేకరించడానికిగాను అప్పుడప్పుడూ సర్వే జరిపించాలని కూడా సూచిస్తూ, దీనికిగాను యూనివర్శిటీల సహాయాన్ని కూడా బోర్డువారు పొందదలిస్తే, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సౌజన్యంతో ప్రభుత్వం పరిశీలించగల దన్నారు.

చేనేతపరిశ్రమలో చేరుతున్న వారిని గురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు.—

"ఇంకా ఎక్కువమంది చేనేత పరిశ్రమలో చేరడానికి మనం అంగీకరించవచ్చునో లేదో ఆలోచించాలి చేనేత పారిశ్రామికునికి మంచి మజూరీ గిట్టేటట్టు మనం చేస్తే, అనేకమంది ఈ వృత్తి వైపుకు ఆకర్షింపబడతారు ఈ విధంగా కొత్తవారు చేరడానికి మనం సమ్మతించనప్పుడు ఏదో ఒకరకమైన రిజిస్ట్రేషన్ పద్ధతిని ప్రవేశపెట్టవలసివుంటుంది. అందులో కూడా సాలీనా కొంతమందికి అవకాశమిచ్చేటట్టు చూడవలసిన అవసరమవుతుంది."

చేనేత పరిశ్రమను ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి బట్టలమిల్లులను మూసివేయడమనేది ఆచరణ సాధ్యమైన పద్ధతి కాదని చెబుతూ మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు ఇలా అన్నారు.—

"అదనంగా నూలు మిల్లులను స్థాపించి చేనేత పరిశ్రమ సమస్యలను పరిష్కరించవచ్చు అయితే, అప్పుడు ఈ మిల్లులన్నింటికీ దేశీయ ఎత్తిని సప్లయి చేయగలిగాలి దేశంలో పత్తి పంట పెరగనిదే అదనంగా నూలు మిల్లుల స్థాపన సాధ్యంకాదు. ఈ విధంగా ఒక దానితో ఒకటి ముడిపడి వున్న సమస్యలు అనేకం వున్నవి. కనక చేనేత పరిశ్రమను ఎదుర్కొన్న సమస్యలను పనిజరిగే దృక్పథంతో ఆలోచించాలే కాని తాత్వికదృక్పథంతో ఆలోచించరాదు"

చేనేతపరిశ్రమ అభివృద్ధికి తోడ్పడగల ఇతర సంస్థలకు సహాయపడే ప్రతిపాదనలను గురించి కూడా బోర్డువారు ఆలోచించాలని అంటూ ఇలా అన్నారు:

"చేనేత పరిశ్రమ సమస్యలు దేశం అంతటా ఒకే విధంగా లేవు ప్రాంతాలవారిగా సమస్యలు కూడా మారుతున్నవి కొన్ని రాష్ట్రాలలో ఉత్పత్తి చేస్తున్న సంఘాలు మార్కెటింగ్ సంఘాల ఒత్తిడికి తట్టుకొనలేకుండా వున్నవి ఇలాంటి సందర్భంలో ఇతర ఏజెన్సీల సహాయం అవసరమౌతుంది. కొన్ని రాష్ట్రాలలోని మార్కెటింగ్ సొసైటీలు తమ సరుకులను విడుదల చేసుకొనలేకుండా వున్నవి అప్పుడు ఇతరత్రా వ్యాపార సంస్థల సహాయం పొందవలసి వస్తున్నది కొన్ని రాష్ట్రాలలో సహకార సంస్థలు సరిగా పనిచేయనందున వర్తక వాణిజ్యవర్గాల సహాయం తీసుకోవలసి వస్తున్నది కూడా. సహకార సంస్థలకు సంబంధించిన ఇలాంటి సమస్యలన్నింటినీ మీరు పరిశీలించి, ప్రభుత్వానికి తగు ప్రతిపాదనలు పంపించాలని కోరుతున్నాను."

దేశంలో చేనేత పరిశ్రమ సముద్ధరణకు చక్కని పునాదులు పడినవని, సహకార సంఘాల ద్వారానే ఆ పరిశ్రమ అభివృద్ధి చెందగలదని కూడా ఆయన అన్నారు.

చేనేత బోర్డు అధ్యక్షుడు శ్రీ టి స్వామినాథన్ అస్వస్థతగా వున్నందున ఆయన ఉపన్యాసాన్ని జాయింట్ టెక్స్‌టైల్ కమిషనర్ మిస్టర్ యం. ఆర్. కజీమీ చదివి వినిపించారు.

శ్రీ స్వామినాథన్ తన అధ్యక్షోపన్యాసంలో చేనేత పరిశ్రమ సముద్ధరణ కార్యక్రమం ఈ ఏడాదినుంచి చురుకుగా సాగగలదని వివరించారు కేంద్రం ఇస్తున్న సహాయాన్ని వినియోగించుకొనే పద్ధతిలో రాష్ట్రాలు ఇంతవరకు ఎదుర్కొంటూ వచ్చిన చిక్కులన్నీ పరిష్కారమైనవని 1954-55 లో అయిదుకోట్ల రూపాయలను మాత్రమేకాక 1953-54 లో మిగిలినసొమ్ము కూడా కేటాయించగలదని, ఇదంతా చేరి దాదాపు ఆరు లేక ఏడు కోట్ల రూపాయలు ఈ ఏడాది చేనేత పరిశ్రమకు ఖర్చు కాగలదని వివరించారు.

చేనేత వస్త్రాల ఎగుమతులు కూడా పెరిగినవని, 1953 లో 650 లక్షల గజాల ఎగుమతి అయినవని బర్మాదు, కొలంబో, రంగూను, సింగపూర్ మార్కెటింగ్ సంస్థలకు ఇంకా ఎక్కువ సరుకు సప్లయి చేయగలమని తలంచబడుతున్నదన్నారు.

చేనేత పరిశ్రమకు ఈనాడు మార్కెటింగ్ సదుపాయాల సమస్య మాత్రమే ఎదుర్కొన్నదని, దానిని ప్రత్యేకంగా బోర్డువారు పరిగణించాలని, పల్లెలలోను, బస్తీలలోను కూడా ఎక్కువగా అమ్మకం డిపోలు ప్రారంభించవలసి వుంటుందన్నారు.

చేనేతవారి అనేక సమస్యల పరిష్కారానికి సహకార సంఘాల ఏర్పాటు అత్యవసరమని అంటూ 1953-54 లో 35,200 మంది చేనేత వారు అదనంగా సహకార సంఘాలలో చేరారని, ఇదివరలో 7,27,000 మంది మాత్రమే కలరని 1954-55 సంవత్సరాంతానికి దాదాపు రెండు లక్షల మందిని సహకార సంఘాలలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నవని వివరించారుకూడా.

చేనేత పరిశ్రమ అభివృద్ధి

రాష్ట్రాలలో జరిగిన కృషిసమీక్ష

బొంబాయి, జూన్ 15—ఇండియా పారిశ్రామిక వాణిజ్యశాఖల మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులను కలిసికొని ఆయా రాష్ట్రాలలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి సంబంధించిన విషయాలను గురించి చర్చించారు.

కేంద్ర ప్రభుత్వం సహాయ ప్రణాళిక అమలు ప్రారంభమైనప్పటినుంచీ చేనేత పరిశ్రమ తమ తమ రాష్ట్రాలలో ఎంతవరకు అభివృద్ధిచెందిందో వారు వివరించారు

సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమాచారి యిలా అన్నారు:—

"అఖిల భారత చేనేత సంఘం సూచించిన ధోరణిలో కృషిజరిగితే సమస్య పరిష్కారమౌతుందా? లేక ఈ సూచనలలో ఏదైనా మార్పు అవసరమా? ఈ విషయాన్ని మీరు నిష్కర్షగా చెప్పవలసి వుంటుంది ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, చేనేత పరిశ్రమను సహకార సంస్థల రూపంలో సుసంఘటితం చెయ్యడం, వాటికి ఆర్థిక సహాయం చెయ్యడం ఒక్కటే సమస్యా పరిష్కారానికి తగిన మార్గమని తెలుస్తున్నది.

"వివిధ రాష్ట్రాలలోని ప్రత్యేక పరిస్థితులను బట్టి, యితర విధములైన ప్రణాళికలను అమలు జరిపే విషయంకూడా పరిశీలిస్తాం అయితే అవి చేనేత కార్మికులకు హానికరం కాకూడదు సహకార సంఘాలలోకి చేనేత కార్మికులను చేర్పించాలనే సూత్రానికి ఈ ప్రణాళికలు విరుద్ధం కాకూడదు ఆయా రాష్ట్రాలలో అమలు పరచబడుతున్న చేనేత పరిశ్రమాభివృద్ధి ప్రణాళికలనుబట్టి, ఆయా రాష్ట్రాల ప్రత్యేకావసరాలనుబట్టి వివిధరాష్ట్రాలకు ఎక్కువ మొత్తాలు కేటాయించే విషయం కూడా యోచిస్తాం."

శ్రీ కృష్ణమాచారి చేనేత సంఘం సమావేశంలో రేపు ప్రసంగిస్తారు

లండన్, జూన్ 14—రేడియో తరంగ చోదితమైన ఆయుధాల నిర్మాణానికి బ్రిటన్, అమెరికాలమధ్య వాషింగ్టన్‌లో జరిగిన సంప్రతింపులు ముగిసినవి.

సమష్టి రక్షణకుగాను ఈ తరగతి ఆయుధాల నిర్మాణాన్ని శరవేగంపై వృద్ధిచెయ్యనున్నామని బ్రిటన్, అమెరికాలు తమ సంప్రతింపుల పిమ్మట సమష్టిగా ఒక ప్రకటన చేసినవి

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound. CLUB HOUSE, Mount Road, Madras.

క్రీడా లోకం

పాక్, ఇంగ్లండు మొదటి టెస్టు 'డ్రా'

లండన్, జూన్ 15—లార్డ్సులో ఇంగ్లండు, పాకిస్తాన్ క్రికెట్ జట్లుకు జరిగిన మొదటి టెస్టు క్రికెట్ పోటీ నేడు 'డ్రా'గా అంతమైంది.

పోటీ ఐదు రోజులలోను 1½ రోజులలో మాత్రమే ఆట సాధ్యమైంది మొదటి మూడు రోజులు వర్షంమూలాన పోటీ సాధ్యంకాలేదు. నిన్న మధ్యాహ్నం లంచ్ అనంతరం పోటీ ప్రారంభంకాగా పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించి మూడు వికెట్లకు 50 పరుగులు చేసింది. నేడు చివరిరోజున 19 వికెట్లు పడినవి

స్కోరు వివరా లివి.

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్—87 (హనిఫ్ మహమ్మద్ 20; స్టాదామ్, వార్డిల్ చెరి నాలుగు వికెట్లు నష్టపరిచారు.)

ఇంగ్లండు: మొదటి ఇన్నింగ్స్—తొమ్మిది వికెట్లకు డిక్లేర్ చేయగా 117 (హట్టన్ 40), ఫజల్ మహమ్మద్ నాలుగు, ఖాన్ మహమ్మద్ ఐదువికెట్లు నష్టపరిచారు)

పాకిస్తాన్: రెండవ ఇన్నింగ్స్—మూడు వికెట్లకు 121 పరుగులు (వాకర్ హుస్సేన్ 53, బెయిలీ, లేకర్ చెరి ఒక వికెట్టు నష్టపరిచారు)

వింబుల్డన్ లాన్ టెన్నిస్ పోటీలు

అగ్ర ఆటగాండ్రకు స్థానాల నిర్ణయం

లండన్, జూన్ 15—జూన్ 21 వ తేదీ నుంచి ఇక్కడ ప్రారంభంకానున్న వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అగ్ర ఆటగాండ్రను వారి శక్తిసామర్థ్యాలు బట్టి క్రింది క్రమంలో నిర్ణయించారు. అంటే ఈ 'సీడెడ్' ఆటగాండ్రు తొలి పోటీలలో పాల్గొనక దాదాపు చివరివాటిలో పాల్గొంటారన్నమాట

ఆటగాండ్ర పేర్లు, వరుస క్రమం దిగువ పేర్కొనబడినవి.

సింగిల్స్ పోటీలలో పాల్గొనే ఆటగాండ్రు: (1) టానీట్రాబర్ట్ (అమెరికా), (2) లూయిస్ హోడ్ (ఆస్ట్రేలియా), (3) కెన్ రోజ్‌వాల్ (ఆస్ట్రేలియా), (4) విక్ సీక్సాస్ (అమెరికా), (5) మెర్విన్‌రోజ్ (ఆస్ట్రేలియా), (6) ఆర్ట్ లార్సెన్ (అమెరికా), (7) బడ్జ్‌పాటే (అమెరికా), (8) రెక్స్‌హార్ట్ విగ్ (ఆస్ట్రేలియా) (9) స్వెన్ డేవిడ్సన్ (స్వీడన్), (10) కర్ట్ నీల్సన్ (డెన్మార్కు), (11) జారోస్లోవ్ డ్రాబ్ని (ఈజిప్టు), (12) గార్డెనర్ ముల్లాయ్ (అమెరికా).

ఇ. యస్. యల్. సి సర్టిఫికేట్లు తారుమారు

మోరి, జూన్ 14—ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్షకు చెందిన సర్టిఫికేటులు ఒక చోటికి చేరవలసినవి మరొక ప్రాంతానికి పోయినట్లు తెలిసి అనేక కేంద్రాల ప్రధానోపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు

మోరి బోర్డు ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు 16 మంది ఉత్తీర్ణులైనట్టు తెలుపబడింది కాని, సర్టిఫికేట్లు తారుమారుగా పంపబడినవట.

మరొక కేంద్రానికి చెందిన కొన్ని సర్టిఫికేటులు మోరి కేంద్రానికి పంపబడినవి. మోరి కేంద్రానికి చెందిన సర్టిఫికేటులు కొన్ని మరెక్కడికో పంపివేయబడినవట.

ఎక్కడి సర్టిఫికేట్లు అక్కడికి చేర్పు అక్రమాలు జరుగకుండ చర్య తీసికొనవలసిందని పరీక్ష కేంద్రాలతో సంబంధమున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

ఉద్యోగులు

కర్నూలు, జూన్ 14— విజయవాడ, హైవేస్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. నారాయణరావు కర్నూలు, స్పెషల్ డివిజన్, హైవేస్ డివిజనల్ ఇంజనీరుగా తాత్కాలికంగా పనిచేస్తారు.

తూర్పు గోదావరిజిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఆర్. రామమూర్తి బందరు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా పనిచేస్తారు ఈస్థానంలో వున్న శ్రీ ఎస్. వెంకన్న బదిలీ చేయబడ్డారు.

విశాఖపట్నం, ట్రెజరీ డిప్యూటీ కలెక్టరు శ్రీ కె సన్యాసిరావు పట్నాయక్ శ్రీకాకుళం ట్రెజరీ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తారు.

గుంటూరు తహసీల్దార్ శ్రీ ని వెంకటామయ్య రాజమండ్రి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ వి శ్రీనివాసాచారికి సెలవు మంజూరు చేయబడింది.

కురుక్షేత్రంలో సూర్య గ్రహణం మేలా

ఏర్పాట్లు పూర్తి అయినవట

చండీఘర్, జూన్ 16—ఈ నెల 30 వ తేదీన సంభవించే సూర్యగ్రహణం సందర్భంగా కురుక్షేత్రంలో ఈ నెల 20 వ తేదీ నుంచి 30 వ తేదీవరకు జరిగే మేలా(జాతర) ఏర్పాట్లు పూర్తి కానున్నవి.

ఐదులక్షలకు పైగా యాత్రికులు కురుక్షేత్రంలోని సరోవరాలలో పుణ్యస్నానాలు చేస్తారని తెలుస్తున్నది,

మేలాజరిగే ప్రాంతంలో ఈగలు, దోమలు, క్రిమికీటకాలు తొలగిపోవడం కోసం డి డి టి చల్లబడింది

30 జనతా ఎక్స్‌ప్రెస్‌లతోపాటు 36 స్పెషల్ ట్రెయిన్స్ ఏర్పాటు చేయబడ్డాయని, కురుక్షేత్ర రైల్వేస్టేషన్‌లో విద్యుద్దీపాలు, ఫ్యానులు వేయబడ్డాయని ఏడు బుక్కింగ్ ఆఫీసులు ఏర్పాటు చేయబడ్డాయని రైల్వే అధికారులు తెలిపారు.

సన్యాహిత్ సరోవరం సమీపంలోని పాటియాలా హౌస్‌లో 70 మంచాల ఆస్పత్రి ఏర్పాటు చేయబడింది పెక్కు ప్రథమ చికిత్సా కేంద్రాలు, నాలుగు వడదెబ్బ చికిత్స కేంద్రాలు నెలకొల్పబడ్డాయి

2,000 మంది పోలీసులు పంపబడుతారు మేలా పరిసరాలలోని పోలీసు స్టేషనులకు రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంతో సరాసరి టెలిఫోన్ సంబంధం ఏర్పాటు చేయబడింది.

కర్నూలు, జూన్ 14—మదనపల్లి పవర్ హౌస్‌నుంచి చిత్తూరు జిల్లాలోని ఆరోగ్యవరానికి విద్యుచ్ఛక్తి సప్లయికి భంగం కలిగినట్టు ఆంధ్ర ముఖ్యమంత్రి పత్రికా విలేకరుల సమావేశానికి జారీచేసిన పత్రికా సమాచార ప్రకటనలో వుంది.

మీరు విధిగా చూడాలి

1. దేశీయనాయకులు:—మనకోసం, మన దేశంకోసం సర్వం త్యాగంచేసిన మహాపురుషుల ఫొటోల పుస్తకం, మీలో ఏమాత్రం దేశాభిమానంవున్నా దీన్ని విధిగా చూడాలి. 2. సినిమాతారలు:— సినిమాలలో పేరుపొందిన ఆకర్షణీయ ఫొటోల పుస్తకం, ఇందులో రూపవతులైన ఎందరో సినిమాతారలను చూడవచ్చు. 3. అందమైన అమ్మాయిలు:—తెల్ల దేశాలలోవుండే చక్కని యువతుల ఫొటోల పుస్తకము, మనస్సుకు హాయినిచ్చే రకరకాల అందాల స్త్రీలను ఇందులో చూడవచ్చు జన్మలో చూచితీరవలసిన పుస్తకము. ఈ పై 3 పుస్తకాలు పోస్టుకర్చులతో సహా రు. 2-0-0 మాత్రమే. ప్రజాస్థాన్ బుక్ డిపో, మైలాపూరు, మద్రాసుకు వ్రాస్తే అవి మీకు వి పి పోస్టుద్వారా పంపబడును. వీటితో తెలుగు హిందీ స్వబోధిని ఉచితంగా పంపబడును.

న్యూస్ ప్రింట్ అమ్మకం

దిగువ సైజులలో న్యూస్ ప్రింట్ అమ్మబడును.

డబుల్ డెమ్మీ, డబుల్ క్రౌన్, డబుల్ పుల్సుకేప్, సింగిల్ క్రౌన్, సింగిల్ పుల్సుకేప్. పౌ. 1 కి రు 0—6—6 లు.

వివరములకు: బాక్సు నెం 120 కేరాఫ్ "ఆంధ్రప్రభ" మద్రాసు.

1953లో మా ఆర్థిక వ్యవహార వివరములు!

పాలసీ హోల్డర్ల సంఖ్య		1,16,923
అమలులోనున్న జీవితభీమా	రూ	26,96,57,000 లకు పైగా
మొత్తం ఆస్తులు	రూ	8,37,53,000 „
మొత్తపు ఆదాయము	రూ	1,48,69,000 „
జీవిత భీమానిధి	రూ	7,48,98,593
1953 లో చెల్లింపబడిన మొత్తం క్లెయిములు	రూ	40,00,256

పాలసీ హోల్డర్లనిధి రూ 8 కోట్లకు పైగా మద్రాసు అఫీషియల్ ట్రస్టీ స్వాధీనములో యున్నది.

★

అసామర్థ్య రక్షణ పుచ్చతము. ప్రమాద భీమాకు వెయ్యికి రూ 1/8 అదనము.

మా ఎస్టేట్ డ్యూటీ పాలసీ వివరములను అడగండి.

ది యునైటెడ్ ఇండియా లైఫ్ అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్,
(స్థాపితము: 1906) హెడ్ఆఫీస్: మద్రాస్-1

UI 4173

25 వ తేది విడుదల

విశాలాంధ్రలో
మనోహర్ పిక్చర్స్‌వారి
3 వ వారం
మనోహర
తెలుగు
డైరెక్షన్: ప్రసాద్
పూర్ణా రిలీజ్
RIGHTS CONTROLLED BY
RADHAKRISHNA FILMS LTD ALLEPPEY
BALAN

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు ఫోం 872

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 143
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
18-6-1954

120 లక్షల మంది బానిసలు

లండన్, జూన్ 17—ప్రపంచంలో నేటి కింకా 120 లక్షల మంది బానిసలు వున్నారని బానిసత్వ నిర్మూలన సంఘం కార్యదర్శి మిస్టర్ సి. డబ్ల్యు. గ్రీనిడ్జి నేడిక్కడ ప్రకటించాడు.

వివాహార్థంకొని, 'చరాస్తి'గా పరిగణించబడే దాదాపు ఆరులక్షల మంది ఆఫ్రికన్ వనితలు ఈ లెక్కలో చేర్చబడలేదని ఆయన అన్నాడు. యెమెన్, సౌదీ అరేబియా, ఓమన్‌లలో మరి ఐదులక్షలమంది బానిసలుకలరని, వారి 'ఖరీదు' తలకు పది పౌనులవరకు వుంటుందని కూడా ఆయన వెల్లడించాడు.

రెండవ పంచవర్ష ప్రణాళికకు 10 ఇరిగేషన్ ప్రాజెక్టులు

ప్లానింగ్ కమిషన్‌కు ఆంధ్రప్రభుత్వం సిఫారసు

నందికొండలో కొంతభాగం, సోమశిల, సిద్ధేశ్వరం, పులిచింతల వగైరాలు

కర్నూలు, జూన్ 17—ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికిగాను 10 ఇరిగేషన్ ప్రాజెక్టుల పేర్లను ఆంధ్రప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేసింది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చదగిన ప్రాజెక్టుల పేర్లను సూచించడమేకాక అంచెల ప్రకారం ఆ ప్రాజెక్టులవని, వాటిఖర్చుల వివరాలనుకూడా అందజేయాలని రాష్ట్రప్రభుత్వాలను ప్లానింగ్‌కమిషన్ కోరిందికూడా.

ఆంధ్రప్రభుత్వం సిఫారసుచేసిన ప్రాజెక్టులలో 284 లక్షలు ఖర్చుకాగల కృష్ణారెగ్యులేటరు, 102 లక్షలు ఖర్చుకాగల హైదరవానిటిప్ప ప్రాజెక్టులు కూడా కలవు. ఈ రెండు ప్రాజెక్టులు ప్రస్తుతంనిర్మాణంలో వున్నవి. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గడువులో పీటి నిర్మాణం పూర్తి కాగలదు.

మిగిలిన ఎనిమిది ప్రాజెక్టుల లోను తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చడం జరిగితే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గడువులో కూడా పని జరగవలసిన ప్రాజెక్టులు నాలుగు నందికొండ (8928 లక్షలు) తుంగభద్ర ఎగువ కాల్వ, గండికోట (1896 లక్షలు) వంశధార (1250 లక్షలు) సిద్ధేశ్వరం (3480 లక్షలు)

తొలి పంచవర్ష ప్రణాళిక గడువు పూర్తి కాక పూర్వమే నందికొండ, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధార ప్రాజెక్టుల పనిని ప్రారంభించవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి ఇదివరలోను, ఇప్పుడు కూడా సూచించబడిన ప్రాజెక్టులలో పులిచింతల (3220 లక్షలు), సోమశిల (3647 లక్షలు) గోదావరి ప్రాజెక్టులు కూడా కలవు. (మ. వి.)

శ్రీ వి. కె. కె. మీనన్‌కు సన్మానం

గ్లాస్గో విశ్వవిద్యాలయంచే 'డాక్టర్ ఆఫ్ లా' బిరుదు

గ్లాస్గో, (స్కాట్లెండు) జూన్ 18—మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ గ్లాస్గో విశ్వ విద్యాలయంనుంచి 'డాక్టర్ ఆఫ్‌లా' గౌరవ బిరుదం స్వీకరించారు.

ప్రాక్పశ్చిమరాజ్యాలమధ్య సామరస్యానికి ఆయన మనఃపూర్వకంగా కృషిచేశారని, పశ్చిమ అభిప్రాయాలనే గాక ప్రాశ్చాత్య రాజ్యాల దృక్పథాన్నికూడా విశేషంగా పరిశీలించారని, ప్రపంచ శాంతిస్థాపన కృషిలో ఆయన యింకా తక్కువ కృషిచేసే అవకాశం కలదనీ ఈ బిరుద ప్రదాన సందర్భంగా వక్కాణించబడ్డది.

బొంబాయి, జూన్ 17—యూగోస్లావియాకు జూన్ 19 వ తేదీని ప్రయాణమై వెళుతున్న శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ఢిల్లీ నుంచి బొంబాయికి విమానంలో వచ్చారు. ఆమె యూగోస్లావియానుంచి బ్రిటన్‌కు వెళ్ళి ఇండియాకు జులై 17 వ తేదీని తిరిగి వస్తుందట.

తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన

పాక్ పార్లమెంట్‌లో చర్చకు ప్రధాని హామీ

కరాచీ, జూన్ 17—గత మే 30 వ తేదీన తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలన ప్రారంభించబడిన విషయమై ఒక రోజు పూర్తిగా పార్లమెంట్‌లో చర్చించడానికి తగు ఏర్పాట్లు జరుగగలవని నేడు పార్లమెంట్‌లో పాకిస్తాన్ ప్రధాని మహమ్మదు అలీ హామీ నిచ్చాడు.

గవర్నర్ పరిపాలన విషయమై చర్చించడానికి ప్రతిపక్ష సభ్యులు అడ్జర్న్‌మెంట్ తీర్మానాలను ప్రతిపాదించిన మీదట పై విధంగా ఆయన హామీ నిచ్చాడు.

ఆ పిమ్మట ప్రతిపక్ష సభ్యులు తమ అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదనల విషయమై వత్తిడి పెట్టలేదు.

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దులో కాల్పులు

ఉభయ ప్రభుత్వాల కాపలా పోలీసుల చర్య

అమృతసర్, జూన్ 18—ఇండియా పాకిస్తాన్ సరిహద్దులో, పాల్‌కంజ్రీ గ్రామం వద్ద 72 గంటలుగా ఉభయ ప్రభుత్వగస్తీ దళాలమధ్య జరుగుతున్న కాల్పులు నేడు అధికార సంప్రతింపుల ఫలితంగా విరమించబడ్డాయి.

ఈ కాల్పుల కారణాలుగాని, ఫలితాలుగాని ఏమీ తెలియరాలేదు. ఉభయగస్తీ దళాల మకాంలు ఒక దానికొకటి చేరువగా వుండడం వల్లను, కాల్పులు తీవ్రంగా జరగడంవల్లను పీటివల్ల కొందరు మరణించడం, గాయపడడం జరిగి వుండవచ్చునని భావించబడుతున్నది.

జపాన్ ప్రధాని యోషిదా శరదృతువు వరకు ప్రపంచ పర్యటనను వాయిదా వేసుకొన్నట్లు జపాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు జూన్ 14 వ తేదీన టోకియోలో ప్రకటించారు.

ఇండో-చైనా చర్చలుకూడా విఫలం కాగల ముప్పు

నివారించడానికి బిడో తీవ్ర యత్నం

జెనీవా, జూన్ 16—అయిదువారాలుగా ఇండో-చైనా సమస్యపై కొనసాగుతున్న సంభాషణలు విఫలమై పోకుండా కాపాడడానికై రాజీనామా యిచ్చిన ఫ్రెంచి ప్రభుత్వ విదేశాంగమంత్రి ముష్యూర్ బిడో నేడు తుదిక్షణంలో పారిస్ నుంచి జెనీవాకు తిరిగి వచ్చాడు.

ఇండో-చైనాపై 14 వ రహస్య సమావేశంలో చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై ప్రసంగిస్తున్న సమయంలోనే ముష్యూర్ బిడో వచ్చాడు.

చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై ప్రసంగం ధోరణి సమాధాన పూర్వకంగా వుందని సమావేశవర్గాలవారు అన్నారు.

తాను యింతకుముందు ప్రతిపాదించిన షట్సూత్ర ప్రణాళికను ఆమోదించవలసినదని చైనీస్ ప్రధాని అన్నాడు.

ఇండో-చైనాలోని మూడు అసోసియేట్ రాజ్యాలలోను ఒకేసారిగా యుద్ధం విరమించబడాలని, కొత్త సైన్యాల రాకను నిషేధించాలని, ఉభయ సైన్యాల ప్రతినిధులతోను ఒక సంఘాన్ని, ఒక తటస్థ రాజ్యాల పర్యవేక్షక సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని, యుద్ధ ఖైదీలను, సివిలియన్ నిర్బంధితులను విడుదల చెయ్యాలనీ చైనీస్ ప్రధాని ప్రతిపాదించాడు

జెనీవాలో తాను అనుసరిస్తున్న విధానాన్ని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో సమర్థించుకొనడానికై పారిస్ వెళ్ళి, ఇండో-చైనాపై సంభాషణలు తొందరగా ముగించివేయబడకుండా వారించడం కోసమే ముష్యూర్ బిడో తిరిగి వచ్చాడు

51 రోజులపాటు కొనసాగిన కొరియా సంభాషణలు విఫలమై 24 గంటలైనా కాకుండానే ఇండో-చైనా చర్చలుకూడా విఫలమైపోగల ప్రమాదం ఏర్పడ్డది.

సోమవారంనాటి రహస్య సమావేశంలో ఇండో-చైనా సంభాషణలను విరిచివేయనగునన్న మిస్టర్ ఈడెన్ సూచనకు జవాబీయడం కోసమే ప్రతినిధులు నేడు సమావేశానికి హాజరైనారు.

నేటి సమావేశం కొంత ఫలితాన్ని సాధించలేక పోయిన పక్షంలో కొత్తగా సమావేశాలు జరపడం నిష్ప్రయోజకమే కాగలదని పెక్కు నాన్—కమ్యూనిస్టు ప్రతినిధివర్గాల వారు మిస్టర్ ఈడెన్‌తో ఏకీభవించారు.

అయితే, కొత్త మంత్రివర్గం ఏర్పడి కొత్త విదేశాంగ మంత్రి కూడా అంగీకరించే వరకు ఈవర్గాల నిబంధనలవిషయంలోఏనిర్ణయాలూ తీసుకొనరాదనే ఫ్రెంచి ప్రతినిధివర్గం అభిప్రాయపడుతున్నది.

కమ్యూనిస్టులు వియట్‌మిన్‌లను పూర్తిగా ఉపసంహరించుకొనే పక్షంలో లావోస్‌లో ఫ్రెంచి బలాలు కొన్నిస్థావరాలలో వుండడానికి తాము అంగీకరిస్తామని లావోషియన్ ప్రతినిధివర్గం అన్నట్లు సమావేశ వర్గాలవారు అన్నారు.

లావోస్ వియట్‌నామ్ సమస్యతోపాటు చర్చించాలని కూడా లా ... టించారు. ... ప్రతినిధివర్గ నాయకుడు కూడా ... సదంగా అన్నారు. నేటి సమావేశం ... గంటలపాటు జరిగిందని తరువాత సమావేశం శుక్రవారంనాడు జరుగుతుంది.

[మరికొన్ని వార్తలు 3 వ పేజీలో]

అరకులోయలో భూముల అమ్మకం

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయాలు

కర్నూలు, జూన్ 17—అరకు లోయలోని గిరిజనులనుంచి కింది షరతులకు లోబడి ఇతర ప్రాంతాలవారు భూములు సంపాదించుకొనడానికి కింది షరతులకు లోబడి పర్మిట్లు ఇవ్వడానికి విశాఖపట్నంలోని గవర్నమెంటు ఏజెంటుకు ఆంధ్ర ప్రభుత్వం అధికారమిచ్చింది. (1) ఇతర ప్రాంతాలవారి అర్జీపైన పర్మిట్టును విశాఖపట్నంలోని గవర్నమెంటు ఏజెంట్ మంజూరుచేయాలి. (2) ఒక్కొక్క కుటుంబానికి అయిదు ఎకరాలకు మించి తీసుకొనకూడదు (3) సంవత్సరానికి 50కి మించి పర్మిట్లు ఇవ్వరాదు. (4) 5ఎకరాల మాగాణి 10 ఎకరాలకు మించిన భూమి వున్నప్పుడే గిరిజనులు అమ్ముకోవాలి. (5) తనకు గల ఆస్తిలో సగానికి మించి గిరిజనులు అమ్ముకొనడానికి సమ్మతించడం జరగదు. (6) న్యాయమైన ధర వస్తున్నదని నమ్మకం కలిగినప్పుడు మాత్రమే పర్మిట్టును ఏజెంటు మంజూరుచేయాలి. (7) ఇలా కొన్నభూమిని కౌలుకు ఇవ్వక స్వంతంగా వాడుకోవాలి. ఏజెంట్ అనుమతి లేకుండా మరొకరికి ఇవ్వరాదు.

శ్రీ సంజీవరెడ్డిగారు

కర్నూలు, జూన్ 17—డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు 19 వ తేదీన గుంటూరు వెళుతున్నారు. గుంటూరులో హైకోర్టు ఏర్పాట్లను పరిశీలించడానికిగాను ఆయన వెళుతున్నారు.

ఫ్రెంచి ఇండియాలో పోలీసు కేంద్రీకరణ

నిన్న దిగిన దళాలు కాక, 1,200 మంది పోలీసులు, 28 మంది ఆఫీసర్లు

ఢిల్లీ హెచ్చరికకు ఇంకా జవాబు రాలేదట

న్యూఢిల్లీ, జూన్ 17—పుదుచ్చేరిలో ఫ్రెంచిసైన్యం దిగినందుకు నిరసనగా నిన్న ఢిల్లీ అందజేసిన హెచ్చరికకు ఇంతవరకు పారిస్‌నుంచి ఎట్టి జవాబు రాలేదని ఇండియా విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూకు ఫ్రెంచి నిలరు చెప్పినట్టు తెలుస్తున్నది.

(ఫ్రెంచి కౌన్సిలర్ ఈ వార్తను స్వయంగా శ్రీ నెహ్రూకు అందజేశాడట.)

పుదుచ్చేరిలో దిగిన వాళ్ళు మామూలు పోలీసులేగాని, మిలిటరీ సిబ్బంది కాదని పారిస్‌నుంచి వచ్చిన వార్తకు ఇక్కడి అభిజ్ఞ వర్గాలలో ప్రాధాన్యత ఇవ్వబడడం లేదు.

ఫ్రెంచి స్థావరాలలో ఇప్పుడు 1,200 మంది ఫ్రెంచి ఇండియా పోలీసులు, 28 మంది యూరోపియన్ అధికారులు వున్నారని, ఫ్రెంచి స్థావరాలలో వున్న మొత్తం ప్రజలు 1 80,000 మంది మాత్రమని, చిన్న బిడ్డలను మినహాయించగా ఈ స్థావరాలలో ప్రతి 35 మందికి ఒక పోలీసు చొప్పున నియమించబడి వున్నారని, శాంతి సమయంలో ప్రపంచంలో ఎక్కడా ఇంత తీవ్రమైన పోలీసు సమీకరణ లేదని ఇక్కడి అభిజ్ఞవర్గాలలో పేర్కొనబడుతున్నది ఇప్పుడు ఈ పోలీసు దళాలుగాక, మరి 10 మంది తెల్ల అధికారులు, 50 మంది సిబ్బంది అదనంగా పుదుచ్చేరిలో దింపబడ్డారు.

ఈ కొత్తగా దింపబడ్డవాళ్ల పోలీసుసిబ్బంది కాదని, సైనిక దళాలేనని ఇక్కడకు వస్తున్న విశ్వసనీయమైన వార్తలద్వారా తెలుస్తున్నది. ఇక్కడి అభిజ్ఞులంతా అలానే నమ్ముతున్నారు ఈ దళాలతో విశేషంగా ఆయుధాలు, మందుగుండు సామగ్రికూడ పుదుచ్చేరిలో దింపబడిందంటున్నారు.

ఇండియాతో చేరిపోవడానికి ఆందోళన చేస్తున్న ప్రజలను అణచివెయ్యడంకోసమే ఈ దళాలు తీసుకురాబడ్డాయన్నమాట నిజమంటున్నారు

ఫ్రెంచి ఇండియా సోషలిస్టుపార్టీ దీక్ష

నెల్లిపాకం, జూన్ 17—"ఏది ఏమైనా సరే, మా లక్ష్యాన్ని చేరుకొనేవరకు మేము అహింసా పూర్వక పోరాటాన్ని ఆపజాలము వాస్తవ పరిస్థితుల్ని గుర్తించి మేము పోరాటాన్ని సాగిస్తాము ఫ్రెంచివారి రాజకీయపు ఎత్తులకు మోసపోము" అని నేడు ఒక ఇంటర్వ్యూలో ఫ్రెంచి ఇండియా సోషలిస్టు నాయకుడు శ్రీ ముత్తుకుమరప్పరెడ్డియార్ ప్రకటించారు.

(తొలి వార్తలు 2-వ పేజీలో)

ఐసెన్ హోవర్-చర్చిల్ చర్చ

ఆంగ్లో-అమెరికన్ మైత్రి బలపరచడానికే నట

వాషింగ్‌టన్, జూన్ 16—బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ ఈ మాసంలో వాషింగ్టన్‌కు వచ్చినపుడు ఆంగ్లో-అమెరికన్ మైత్రిని బలపరచడానికే తాను యత్నిస్తానని ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు.

తాను బ్రిటిష్ ప్రధాని ప్రధాన నిర్ణయాలను పేటినీ చెయ్యబోవడం లేదని, ఉభయ దేశాలకు అంతర్జాతీయంగా ముఖ్యమైన సమస్య లన్నిటిని గురించి తాము చర్చిస్తామనీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

ఉభయదేశాలమధ్య ఏవో విభేదాలున్నట్లుగా తోచే పరిస్థితి స్వయంగా ఉభయుల సమావేశం కావడంవల్ల తొలగగలదని సర్ విన్‌స్టన్ చర్చిల్ యిటీవల ఒక లేఖలో తెలియజేశాడని, బ్రిటిష్ ప్రధాని విదేశాంగ మంత్రి కూడా వైట్‌హౌస్‌లో బసచేస్తారనే తాను అనుకొంటున్నాననీ ఆయన అన్నాడు.

బ్రిటిష్ ప్రధాని వచ్చినప్పుడు ఒక సంయుక్త పత్రికా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేస్తారా అని ఒక విలేకరి ప్రశ్నించగా తాను ఆ విషయమై యిప్పుడేమీ చెప్పజాలనన్నాడు. ఒక బ్రిటిష్ మిత్రుడు సూచించినట్లు సర్ విన్‌స్టన్ వాషింగ్టన్‌కు ఎప్పుడు వచ్చినా నేషనల్ ప్రెస్ క్లబ్ విందు చేస్తూ వుంటుందని సూచిస్తూ సమావేశావశ్యకతను అది తీర్చగలదా అని ఆయన ప్రశ్నించాడు.

మిలిటరీ నాయకులతో చర్చిల్ చర్చ

లండన్, జూన్ 18—ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్‌తో తాను వచ్చే వారంలో సమావేశం జరిపినపుడు చర్చించదగు సంగతులను బ్రిటిష్ సాయుధబలాల నాయకులతోను, ఆయా శాఖల మంత్రులతోను సర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు సంప్రతించాడు.

జెనీవా సభ వైఫల్యం దృష్ట్యా పాశ్చాత్య రాజ్యాలు ఒక సమష్టి విధానాన్ని రూపొందించుకొనడానికే వాషింగ్టన్ సమాలోచనలు ఉద్దేశింపబడ్డాయి.

ప్రాశ్చాత్య రాజ్యాల నాయకులమధ్య సమావేశం జరగాలని బ్రిటిష్ ప్రధాని తిరిగి ప్రతిపాదించే సూచన ఏదీ కానరా లేదు అయితే చర్చిల్-ఐసెనోవర్, మాలెంకోవ్ సమావేశం సముచితం కాగలదంటూ కామన్స్ సభ ఏప్రిల్ అయిదవ తేదీన ఆమోదించిన తీర్మానంమాత్రం ప్రధాని దృష్టిలో వుండకపోదు.

పంచాయతీలకు అసిస్టెంట్ ఇంజనీర్లు

—స్థానిక సంస్థలశాఖ ఏర్పాట్లు

కర్నూలు, జూన్ 17—స్థానిక స్వపరిపాలన కింద అమలు జరుగుతున్న వివిధ ప్రణాళికలను చురుకుగా పూర్తి చేయించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయడాన్ని గురించి ఆంధ్రప్రభుత్వం స్థానిక స్వపరిపాలన శాఖవారు ఆలోచిస్తున్నారు. ఇందుకుగాను పబ్లిక్ వర్క్స్, ప్రజారోగ్యం, విద్యాశాఖలనుంచి కొందరు ఉద్యోగులను స్థానిక సంస్థలు, మునిసిపల్ కౌన్సిల్స్ ఇన్‌స్పెక్టర్ కంట్రోలుకింద వుంచాలన్న ఆలోచన కలదట

స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడీ విషయాన్ని 'ఆంధ్రప్రభ' విలేకరికి తెలియజేస్తూ స్థానిక సంస్థలలో పబ్లిక్‌వర్క్స్, ప్రజారోగ్యం, విద్యాశాఖలకు సంబంధించిన ప్రణాళికలు అమలు జరుగుతున్నవని, ఇతర శాఖల అధికారులపై స్థానిక సంస్థల శాఖకు తగిన అధికారం లేనందున పనులు, ప్రణాళికలు చురుకుగా సాగడంలేదు కనకనే ఇప్పుడీ ఏర్పాటును గురించి ఆలోచిస్తున్నామని అన్నారు.

ఈ ఏర్పాటు ప్రకారం ముందుగా పబ్లిక్ వర్క్స్ శాఖనుంచి సూపర్‌వైజర్లను తీసుకొని పంచాయతీల కార్యక్రమాలు అమలు జరపడంలో సహాయపడడానికి నియమిస్తారు కృష్ణ, గుంటూరు, గోదావరివంటి పెద్ద జిల్లాలకు అసిస్టెంటు ఇంజనీర్లను పంచాయతీల పనులకు నియమిస్తారు; పనిజరిగే ప్రణాళికనుబట్టి పబ్లిక్ వర్క్స్ చీఫ్ ఇంజనీర్‌వారికి అవసరమైన సిబ్బందిని అందజేసి, జిల్లాలో పంపిణీ చేస్తారు కూడా.

సిమ్లాలో స్థానిక స్వపరిపాలన మంత్రుల సమావేశం

పంచాయతీల సమస్యలపై చర్చలు జరపగలరట

కర్నూలు, జూన్ 17—పంచాయతీల పాలన మరింత సమర్థంగా సాగేటట్టు చేయడానికి తీసికోదగు చర్యలను గురించి పరిశీలించే నిమిత్తం వివిధ రాష్ట్రాల స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు జూన్ 25, 26 తేదీలలో సిమ్లాలో సమావేశం కానున్నారు.

ఇండియా ఆరోగ్య శాఖా మంత్రిణి రాజకుమారి అమృతకౌర్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పంచాయతీలకు, స్థానిక సంస్థలకు వుండగల ప్రాధాన్యం గురించి నీటి సరఫరా, డ్రెయినేజీ మున్నగు సదుపాయాలకు నిధులు సమకూర్చే విషయం గురించి, దేశం మొత్తానికి వర్తించేటట్టు కేంద్రప్రభుత్వమే పంచాయతీ శాసనమొకటి నిర్మించాలా అనే విషయంగురించి ఈ సమావేశం చర్చిస్తుంది.

వివిధరాష్ట్రాలలోని పంచాయతీలకు సంబంధించిన లెక్కలను సేకరించేనిమిత్తం కేంద్రములో ఒక శాశ్వతసంస్థను నెలకొల్పే విషయమై కూడా పరిశీలన జరుగుతుంది.

ఆంధ్రనుంచి బెల్లం రవాణా

వ్యాగన్ సౌకర్యాలు కల్పించబడుతాయని కేంద్రం హామీ

కర్నూలు, జూన్ 17—దేశంలోని ఇతర ప్రాంతాలకు రాష్ట్రంనుంచి బెల్లం రవాణాకు వ్యాగన్ సౌకర్యాలు కల్పించబడుతాయని కేంద్రం ఆంధ్ర ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

దేశంలో మొత్తంమీద వున్న కొరత దృష్ట్యా ఇతర దేశాలకు బెల్లాన్ని ఎగుమతి చేయడానికి అనుమతి కోరుతూ ఆంధ్రప్రభుత్వం చేసిన విజ్ఞాపనను కేంద్రం త్రోసిపుచ్చిన సంగతి పాఠకులకు విదితమే. అయితే దేశంలో ఆంధ్రనుంచి ఇతర ప్రాంతాలకు బెల్లం ఎగుమతి చేయబడడానికి తగు సౌకర్యాలు కల్పించబడుతాయని కేంద్రం ఇప్పుడు ఆంధ్ర ప్రభుత్వానికి తెలియజేసినట్టు తెలుస్తున్నది.

ఆంధ్రలో బెల్లం బాగా ఉత్పత్తి చేయబడే కేంద్రాలివి: అనకాపల్లి, రాజమండ్రి, చిత్తూరు, అనంతపురం జిల్లాలోకూడా కొంతవరకు బెల్లం తయారుచేయబడుతున్నది.

పెకింగ్‌లో భారతీయ లలితకళల ప్రదర్శనం

హాంగ్ కాంగ్, జూన్ 18—నిన్న పెకింగ్‌లో భారతీయ లలితకళల, చేతి పరిశ్రమల ప్రదర్శనం ప్రారంభమైంది.

చైనా—ఇండియా సౌభ్రాతృత్వ సంఘం ఈ ప్రదర్శనాన్ని ఏర్పాటు చేస్తుంది.

ఇందులో 800 వరకు కళాఖండాలు, కుటీరపరిశ్రమలలో తయారైన వస్తువులు వున్నవి. ప్రముఖ భారతీయ చిత్రకారుల చిత్రాల ఫోటోలు కూడా కలవు.

చైనా-ఇండియా సౌభ్రాతృత్వ సంఘానికి ఇండియా ప్రభుత్వం, అనేక ఇతర సంస్థలు సమర్పించిన బహుమతులుకూడా ఈ ప్రదర్శనలో కలవు.

యుద్ధ విరమణ సంధిని ఇక దక్షిణ కొరియా పాటించ పనిలేదట

—విదేశాంగమంత్రి ప్రకటన

జెనీవా, జూన్ 16—దక్షిణ కొరియా విదేశాంగమంత్రి, మిస్టర్ పియన్ యంగ్‌తాయ్ నేడిక్కడ ప్రసంగిస్తూ కొరియా యుద్ధవిరమణ సంధిని ఇక పాటించవలసిన అవసరం తమ దేశానికిలేదని తన అభిప్రాయంగా చెప్పాడు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ కొరియా సమస్యపై 19 రాజ్యాల ప్రతినిధుల మధ్య జరుగుతున్న చర్చలు విఫలమైనందున ఇక తన ఇష్టం వచ్చిన చర్యను గైకొనడానికి దక్షిణ కొరియాకు పూర్తిగా స్వేచ్ఛకలదని కూడా మిస్టర్ తాయ్ అన్నాడు.

ఒక ప్రశ్నకు జవాబు చెప్తూ దక్షిణ కొరియా తీసికొనగల ఏ మిలిటరీ చర్యయైనా ఆత్మరక్షణకు తీసికొన్నదే గాని దురాక్రమణ చర్య కాజాలదని కూడా అన్నాడు.

ఉత్తరకొరియాలోని చైనీస్ కమ్యూనిస్టులు వాళ్ళంతటవారు లేచిఅయినా పోవాలి లేదా వారిని తరిమివేయాలని వివరిస్తూ మాతృదేశంపై దండయాత్ర జరిపిన చైనీస్ కమ్యూనిస్టులకు తన దేశాన్ని కట్టపెట్టడానికి దక్షిణ కొరియా ఎన్నటికీ అంగీకరించదన్నాడు.

కొరియా యుద్ధ విరమణ సంధికి రాజకీయంగా కొరియా సమైక్యతకు ప్రాతిపదిక కావడంచేత, ఈ సంధికి గడవు వుండడంచేత రాజకీయ సమావేశం విఫలమై గడువు దాటిపోవడం సంభవించినందున ఇక ఆ సంధిని తన దేశం గుర్తించవలసిన అవసరం పోయిందని చెప్పారు.

మిలిటరీ చర్యకు తన ఇష్టం వచ్చినపుడు దక్షిణకొరియా గడంగగలదా అని ప్రశ్నించగా తన ఇష్టం వచ్చినపుడు ఇష్టంవచ్చిన చర్య గైకొనడానికి దక్షిణకొరియాకు స్వేచ్ఛగలదని ఆయన అన్నారు.

సింగ్మన్ రీ హర్షం

కొరియా సమస్యపై జెనీవా చర్చల వైఫల్యాన్ని కమ్యూనిజంపై సాధించబడిన విజయంగా దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ పేర్కొనాడు.

మిత్రరాజ్యసమితి తరఫున చర్చలలో పాల్గొన్న ప్రతినిధివర్గాన్ని ప్రశంసిస్తూ మూడవ ప్రపంచయుద్ధాన్ని నివారించేందుకై కమ్యూనిస్టులతో ఎలాగైనా సంధిచేసుకొనడానికి స్వతంత్ర రాజ్యాలు తొందరపడగలవన్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చివేసి, తమ నిర్ణయాన్ని వెల్లడించినందుకు తాను చాలా సంతోషిస్తున్నానని అన్నాడు.

అమెరికా ప్రెసిడెంట్ సమాలోచనలు

కొరియా సమస్యపై జెనీవా సభ విఫలమైనందున తదనంతర పరిస్థితులను గురించి చర్చించేందుకై కాంగ్రెసులోని ఉభయపక్షాల నాయకులతో వచ్చేవారంలో సమావేశమౌతున్నానని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ అన్నాడు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ జెనీవా సభలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు బెడెల్ స్మిత్ వచ్చేవారం వాషింగ్టన్‌కు రాగలడని అనుకుంటున్నానని కూడా అన్నాడు.

కొరియా చర్చల వైఫల్యంచే కొరియా సమైక్యతాసాధన యత్నం విఫలమై అమెరికన్ సేనలు అక్కడ నిలిచివుండడం ఖాయమైనట్లేనా అని ఒక విలేకరి ప్రశ్నించగా కొరియా సమావేశంలో ఏమి జరిగిందీ వివరంగా తను తెలుసుకొనవలసి వున్నదని అమెరికా ప్రెసిడెంట్ అన్నాడు.

నేటాల్ ఎన్నికలలో మలాన్ ప్రతిపక్షం విజయం

పీటర్ మారిట్స్‌బర్గ్ (నేటాల్), జూన్-17 నేటాల్ రాష్ట్రీయ శాసనసభ ఎన్నికలలో ప్రభుత్వ ప్రతికూలపక్షమైన యునైటెడ్ పార్టీకి ఘనవిజయం సిద్ధించింది. మొత్తం 25 స్థానాలు ఈ శాసనసభలో కలవు. ఇప్పటికి పదమూడింటిని యునైటెడ్ పార్టీ గెలుచుకొన్నది.

ఈ పార్టీకి మలాన్‌పార్టీ అయిన నేషనలిస్ట్ పార్టీ పెద్ద పోటీ కానేలేదు. యునైటెడ్ పార్టీనుంచి విడిపోయినవారు ఏర్పరచుకొన్న యూనియన్ ఫెడరల్‌పార్టీ పెద్ద పోటి అయింది

తీపికల్లునుంచి పంచదార ఉత్పత్తి

ఒక పథకం ప్రభుత్వం పరిశీలనలో కలదట

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 17—తీపికల్లునుంచి పంచదార తయారు చేయడానికి లోక్‌పార్టీ శాసనసభ్యుడు శ్రీ ఎన్. వెంకటయ్యగారు అందజేసిన ఒక పథకాన్ని ఆంధ్రప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు నేడీ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలియజేస్తూ, ఈ పథకం కనక ఆచరణ సాధ్యమైతే రాష్ట్రంలో లాభదాయకమైన పరిశ్రమ నెలకొనడమే కాక మాజీ-కల్లుగీత వారికి తగిన పని కూడా చూపగలదని అన్నారు.

తీపికల్లు నుంచి పంచదార తయారు చేయడానికి అవసరమైన యంత్ర పరికరాలను జపాన్‌నుంచి దిగుమతి చేయవలసివున్నదని, తనకు తెలిసిన సమాచారాన్నిబట్టి అది ప్రభుత్వానికి అందుబాటులోనే కలదని అన్నారు.

ఈ పథకంలో సూచించబడిన పద్ధతిని రెవెన్యూ శాఖవారు, రెవెన్యూబోర్డు పరిశీలించిన తరువాత దానిని ప్రయోగం చేసిచూడ గలరని తెలియజేశారు కూడా.

కావలెను

విస్తారవ్యాప్తిలోనున్న "స్క్రీన్" ఫిలిం వారపత్రికకు దిగువపోట్ల సెల్లింగ్ ఏజంట్లు కావలెను.

1 గుడివాడ (కృష్ణాజిల్లా)
2. తుంధి — (పశ్చిమగోదావరి)
3. పిఠాపురం (తూర్పుగోదావరి)

వివరములకు:
సర్క్యులేషన్ మానేజరు
"స్క్రీన్"
స్యాన్ ఫేవర్ హౌస్, సాసూన్ డాక్, కొలాబా, బొంబాయి - 5.

సెంట్రల్ కాలేజి
ఆఫ్ కర్నాటిక్ మ్యూజిక్,
'గ్రాడీ కాజిల్',
అడయార్, మద్రాసు-28

1954-55 లో 4-వ సంవత్సరపు కోర్సు అడ్మిషనుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1 అర్హతలు:-

(ఏ) దరఖాస్తుదార్లు ఈ క్రింద పేర్కొనబడిన వాటిలో ఏ ఒక డిగ్రీగాని, డిప్లొమాగాని పొందియుండవలయునుగా:—

(I) అణ్ణామలై యూనివర్శిటీలోని మ్యూజిక్ కాలేజీవారి "సంగీత భూషణం"

(II) కలాక్షేత్ర, అడయారు, మద్రాసు వారి "సంగీత శిరోమణి"

(III) తిరువనంతపురంలోని స్వాతి తిరునాళ్ అకెడమీ ఆఫ్ మ్యూజిక్ వారి "గాయక"

(IV) మద్రాసు యూనివర్శిటీలో సంగీత పట్టభద్రులు

(V) మద్రాసు, ఆంధ్ర యూనివర్శిటీల వారి సంగీతములో డిప్లొమా

(బి) కర్నాట సంగీతములో ప్రత్యేక ప్రావీణ్యత గలిగి నేరు పరీక్షలచే గుర్తింపబడినవారు

బి క్లాజుకు చెందిన అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి. ప్రమాణమునకు తగినట్టిగాని లేక హైస్కూలు సాధారణ విద్యార్హతలు కలిగియుండవలెను. కాని ఈ నిబంధన ప్రత్యేక పరిస్థితులలో, సంగీతములో అభ్యర్థియొక్క ప్రావీణ్యత, పరిజ్ఞానమునుబట్టి సడలింపబడును.

2. వయస్సు పరిమితి:

4-వ సంవత్సరము అడ్మిషనుకోరే అభ్యర్థులు 18 మండి 35 సంవత్సరాల లోపల యుండవలయును.

3. ఫారాలు:-

ప్రిన్సిపాలువద్దనుండి తదితర వివరములు, ప్రాస్పెక్టసు, దరఖాస్తు ఫారములు పొందవచ్చును.

1-7-1954 తేదీలోగా దరఖాస్తులు కాలేజీకి చేరవలయును.

ప్రిన్సిపాల్.

సంగ్రహంలో అమ్మకానికి

జగన్మోహన
ఏలూరు
అమ్మకము

వాల్తేరు మెట్లప్రాంతంలో ఆంధ్ర యూనివర్శిటీకి సమీపమున ఒక్కొక్కటి సుమారు 3 ఎకరముల భూమిగల 2 ప్లాట్లు అమ్మబడును. ఒక్కొక్క ప్లాటు మెయిన్ రోడ్డుకు కలిసివున్నది. మునిసిపల్ వాటర్ సప్లయికి, ఎలెక్ట్రిక్ వసతులు అందుబాటులో వున్నది. మంచి హౌసింగ్ ఎస్టేటుగా ఉపకరింపగలదు. విశాఖపట్టణం దక్షిణపైపు, వ్యాపార స్థలాల ప్రాంతంలో, నివాసమునకుగాని, ఆఫీసు పనులకుగాని అక్కరకు వచ్చే 3 ఇండ్లుగూడ అమ్మకానికి ఉన్నవి. మిగిలిన వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును. బాక్సు నెం. 119 కేరాఫ్ "ఆంధ్రపత్రిక", మద్రాసు-2.

భద్రాచలానికి ఆర్థిక మంత్రి రాక

జూన్ 21 వ తేదీని

భద్రాచలం, జూన్ 15—విదుపేదల సహాయార్థం గవర్నర్ యిచ్చిన విరాళంతో ఏజెన్సీ ప్రాంతంలో నిర్మించబడ్డ కాలనీలకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ నెల 21 వ తేదీకి యిక్కడికి వస్తారు. ఆయన 28 వ తేదీవరకు ఏజెన్సీలో పర్యటిస్తారు.

త్రిపుర పెన్లపీడు, అదియేబుల, గ్రురంపేట, పసురు, కొంగల, నురపీడు, పాలూరు

ఆంధ్రపత్రిక

1954 జూన్ 18. శుక్రవారం

అసలు రంగు

నిన్న ఉదయం ఇండో - చైనా నుంచి "వియత్‌నామ్" అనే నావలో 56 మంది ఫ్రెంచి సైనికులు పుదుచ్చేరిలో వచ్చి దిగారట. వారిలో పదిమంది ఆఫీసరులట. ఆ ఓడలోనే అక్కడికి ఆయుధసామగ్రి కూడా విశేషంగా చేరవేయ బడిందట.

నమ్మడానికి వీలులేనంత వింతగా తోచబట్టి "అట, అట" అంటున్నామే గాని ఈ వార్తను గురించి అనుమానం ఎంత మాత్రం లేదు.

ఫ్రెంచివర్గాలు సయితం దీనిని కాదనడం లేదు. పారిస్‌లోని ఫ్రెంచి విదేశాంగ కార్యాలయోద్యోగులు కాదన్నదల్లా పుదుచ్చేరికి పంపబడ్డవారు "సైనికులు కారు, పోలీసులు" ని మాత్రమే.

1814 లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వంతో తాము చేసుకున్న ఒడంబడిక ప్రకారం ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలలో ఎక్కడ గాని తమ సైన్యాన్ని దింపబోమని ఫ్రెంచివారు కట్టుబడి వుండడంచేత, పైపరతుకు భంగం కలగజేశారన్న అపవాదు నుంచి తప్పించుకోడానికి "అశ్వత్థామ హతః కుంజరః" అన్న చందంగా ఫ్రెంచి అధికారులు చిన్న అబద్ధం ఆడివుండవచ్చు.

కాకపోతే మాత్రం, రెండో కంటివాడికి తెలియకుండా ఈ "ఫ్రెంచి పోలీసుల"ను ఇంత గోప్యంగా పుదుచ్చేరికి ఇప్పుడే చేరవెయ్యవలసిన అవసరం ఎందుకు కలిగింది?

ఇప్పటికి దాదాపు 20 రోజుల నుంచి పుదుచ్చేరి లోని ఫ్రెంచి అధికారులు రోజుకు 50 మంది చొప్పున కొత్తవారిని పోలీసు దళంలో చేర్చుకుని కత్తులు, కటారులిచ్చి అట్టహాసంగా వారిని జీప్ కార్లలో వీధులవెంట తిప్పుతున్నారటగా.

ఎంత పోలీసులైనా "నల్ల చర్మం" కాబట్టి ఇండియన్‌లను నమ్మకూడదనుకున్నారేమో! అందుచేత ఇండో-చైనా యుద్ధ రంగంనుంచి నికాల్సయిన తెల్ల సరుకు దిగుమతి చేస్తేనేగాని తమ అక్కర గడవదనుకున్నారేమో!

పైగా, పైదేశాలనుంచి ఈ తెల్ల సైనికులను తెప్పించడానికి గానీ, కొత్తవారిని చేర్చుకోడం ద్వారా స్థానిక పోలీసు దళాన్ని బలపరచుకోడానికిగానీ ఫ్రెంచివారు పెట్టుకున్న ముహూర్తం ఎలాంటిదో యోచించండి.

ఒకవైపున ప్యారిస్‌లో ఉభయదేశాల మధ్య సంభాషణలూ, రాయబారాలూ సాగుతూనే వున్నాయి. ఇంటితాళం ముగియాలని నిర్ణయిస్తే పుదుచ్చేరిలో పోలీసు బలాన్ని నాలుగు రెట్లు పెంచడంలో, రహస్యంగా ఓడలపై సైన్యాన్ని రప్పించడంలో భావమేమిటి?

ఇండియాను ప్యారిస్ కు రాయబారాలకు పిలవడంలో ఫ్రెంచి ప్రభుత్వం సదుద్దేశంతో ప్రవర్తించలేదనీ, ఇంతవరకు ఫ్రెంచివారు ఆడిందంతా నాటకమేనని ఇందువల్ల రూఢికావడం లేదా?

సైనిక, పోలీస్‌దళాల ప్రదర్శనంచేత ఫ్రెంచి స్థావరాలలోని ప్రజలను భయపెట్టి లోబరచుకోజూచినా, వారి స్వాతంత్ర్య తృష్ణను అణచివేయ ప్రయత్నించినా ఫ్రాన్సుకు అలాంటి భ్రమ తొలగడానికి ఎంతోకాలం పట్టదు.

వాస్తవిక పరిజ్ఞానం లేని ఫ్రెంచి మూర్ఖతవల్ల ఇండియా సహనం ఇప్పటికే కొంత తరిగింది. ఫ్రెంచి ప్రభుత్వం పుచ్చుకొన్న ఈ సరిక్రొత్త చర్యవల్ల ఇండియా ఫ్రాన్సుల సంబంధం మరింత విషమించక తప్పదు.

ఇండియా ఎందుకు ఇంత సహనాన్ని చూపుతున్నదో మాజీ బ్రిటిష్ మంత్రి మిస్టర్ అనూరిన్ బెవాన్ నేడొక వ్యాసంలో ఈ కిందివిధంగా వివరించారు:

"ఇండియా తలుచుకుంటే రేపే ఫ్రాన్సు చేతుల్లోనించి పుదుచ్చేరిని లాగుకోగలదు. ఇండియా నుంచి ఫ్రాన్సు ఇంకా కలవు చిత్తగించలేదంటే ఇండియా సభ్యత అందుకు కారణం గాని, ఫ్రాన్సుకుగల బలం ఎంతమాత్రం కాదు.

"ఇండియా సంకల్పిస్తే శెసీవాలో వీట్‌మిన్‌వల్ల ఫ్రాన్సుకు ఏస్థితి పట్టిందో అదే స్థితి ఫ్రెంచివారికి సంభవిస్తుంది. ఫ్రెంచివారికి కలిగే పరాభవం వారు చేతులారా కొనితెచ్చుకునేదేగానీ ఇతరులు కలగజేసేది కాదు...."

ఇండియా-ఫ్రాన్సు వైఖరులను ఇంతకంటె చక్కగా ఇతరులు వర్ణించలేరు. అందుచేతనే ఎంతో ఆగ్రహ కారణ మున్నప్పటికీ ఇండియా నిగ్రహం అవలంబించి భారత భూభాగం నుంచి సైన్యాలను ఉపసంహరించవలసిందని ఫ్రెంచి అధికారులను మర్యాదగా మందలించింది.

ఇండియా సభ్యతను, ఇండియా సలహాను ఫ్రాన్సు గమనించని పక్షంలో యానాం చరిత్రే తక్కిన ఫ్రెంచి స్థావరాలలో కూడా పునరావృత్తం కాకతప్పదు.

బంజర్ల కేటాయింపు

మాజీ - కల్లుగీతవారికి, చేనేతవారికి కూడా

కర్నూలు, జూన్ 17—పేదలకు బంజరు భూములు పంపిణీ పథకంలో చేనేతవారిని, మాజీ-కల్లుగీత వారినికూడా ఆంధ్రప్రభుత్వం చేర్చింది. జీవనోపాధిని కోల్పోయిన చేనేత వారికి, మాజీకల్లుగీత వారికి సహాయపడడానికి గాను ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని చేసింది.

మునిసిపల్ సహా...

ర్
ప్రధాని
మంత్రి
జన
కోరి
కరానికి
యిచ్చి
ంతో నే
అంద
గా వరి
విరా
మహ
మాలకు
ప్రధాని
ర్ జన

మాటలు: చేతలు

"ఇండియాలోని తన స్థావరాల విషయమై ఒక వైపున రాయబారాలు జరుపుతూనే మరొక వైపున పుదుచ్చేరిలో కొత్తగా సైనిక దళాలను దింపినందుకు ఫ్రాన్సుకు ఢిల్లీ తన ఆక్షేపణను తెలియజేసింది"—వార్త

కుప్పుస్వామి కమిటీ సిఫారసులు

సాధ్యమైనవాటిని వెంటనే అమలుపరచ గలరట

కర్నూలు, జూన్ 17—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు నేడు "ఆంధ్రపత్రిక" విలేకరితో మాట్లాడుతూ, ప్రస్తుతానికి పాత ప్రాథమిక విద్యావిధానమే అమలు జరుగుతుందని, కుప్పుస్వామి కమిటీ సిఫారసులలో వెంటనే అమలు పరచగలిగిన వాటిని వీలైతే ఈ సంవత్సరమే అమలు పరచగలమని పేర్కొన్నారు.

ఒకపూట విద్యాబోధ, మరొకపూట పిల్లల కార్యకలాపాల నిర్వహించాలనే సిఫారసును వెంటనే అమలు పరచవచ్చునని ఆయన అన్నారు.

పిల్లల కార్యకలాపాల నిర్వహణ విషయంలో ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా వుండే పుస్తకాలు అవసరమనీ, కమిటీ సిఫారసు చేసిందని, వాటిని సాధ్యమైనంత త్వరలో ప్రవేశపెట్టవచ్చునని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వమే పాఠ్యగ్రంథాలను ప్రచురించాలని, ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసికోవాలని ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని కమిటీ చేసిన సిఫారసులను వివరంగా పరిశీలించి తగు నిర్ణయాలు చెయ్యగలమనికూడా మంత్రి తెలియజేశారు.

అమెరికన్ పరిశీలకుల ప్రయాణం

ఎయిర్‌లైన్స్‌తో సంప్రతింపులు

("ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయం నుంచి")

న్యూఢిల్లీ, జూన్ 15—కాశ్మీర్‌నుంచి అయిదుగురు వైమానికులతో సహా మిత్రరాజ్యసమితి విమానం ఉపసంహరించబడడంతో సమితి పరిశీలకుల ప్రయాణాలకు ఒక ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ విమానాన్ని తాము అద్దెకు తీసుకొనడం విషయమై సమితి పరిశీలకుల ప్రధాన కార్యాలయం కార్పొరేషన్‌తో రాయబారాలు జరుపుతున్నదని తెలుస్తున్నది.

ఇదే సమయంలో కాశ్మీర్‌లో యుద్ధ విరమణ శ్రేణికి అటుగాని యిటుగాని అమెరికన్ పరిశీలకులు వుండరాదన్న ఇండియా ప్రతిపాదన దృష్ట్యా సమితి సెక్రటరీ జనరల్ సూచించినట్లు అమెరికన్ పరిశీలకుల ఉపసంహరణ జరుగుతూవుంది.

పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం చెయ్యడం దృష్ట్యా కాశ్మీర్‌లో అమెరికన్ పరిశీలకులను తటస్థులుగా భావించడానికి వలనుపడదని ఇండియా సూచించింది.

కాశ్మీర్‌లోని 44 మంది పరిశీలకులలోను 13 గురు అమెరికన్ పరిశీలకులు పనిచేస్తున్నారు. వీరిలో ఏడుగురు పాకిస్తాన్ వైపున, ఆరుగురు ఇండియా వైపున వున్నారు. వీరి గడువు ఏడాది పూర్తి కాగానే నెలకు ఇద్దరు, ముగ్గురుగా వెళ్ళి పోతూవుంటారు వచ్చే పిబ్రవరి మాసాంతానికి ఎవరూవుండరు.

గోల్డ్‌కోస్ట్ ఎన్నికలు

పీపుల్స్ పార్టీ విజయం

అక్రా, జూన్ 16—104 స్థానాలుకల గోల్డ్‌కోస్ట్ అసెంబ్లీకి తొలిసారిగా "డైరెక్టు వోటింగ్" పద్ధతిపై జరుగుతున్న ఎన్నికలలో ప్రథమ ఆఫ్రికన్ ప్రధాని "డాక్టర్ ఎన్కుమా పార్టీకి (కన్వెన్షన్ పీపుల్స్ పార్టీ) ఇప్పటికే 52 స్థానాలు లభించినవి. ఇంకా 28 స్థానాల ఫలితాలు మాత్రమే వెల్లడికావలసి వుంది. మిగిలినవి స్వతంత్రులకు, నార్దరన్ పీపుల్స్ పార్టీ, టాటా గ్రాండ్ కాంగ్రెస్, మాస్లెమ్ అసోసియేషన్, ఘన్నా కాంగ్రెస్ పార్టీలకు వచ్చినవి.

డాక్టర్ ఎన్కుమా తన [redacted] నియోజక వర్గంలో ఘన విజయం సాధించారు. ప్రత్యర్థికంటె 10,000 వోట్లు ఎక్కువ వచ్చినవి.

వేరుసెనగ పంట నిల్వల పెరుగుదల

కేంద్రానికి ఆంధ్ర వాణిజ్యమండలి విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 17—వేరుసెనగపప్పు, వేరుసెనగనూనె ఎగుమతికి తగిన కోటాను వెంటనే ప్రకటించడం ద్వారా రైతులు, నూనె మిల్లు యజమానులు, వ్యాపారుల ఆందోళనను తగ్గించాలని కేంద్రప్రభుత్వం పరిశ్రమల శాఖవారికి ఒక విజ్ఞప్తి లేఖను ఆంధ్రవాణిజ్య మండలివారు వ్రాశారు. కోటాల నిర్ణయంవల్ల రైతులకు మంచిధర రావడమే కాక వ్యాపారస్థుల నిల్వసరుకుమీద నిలిచిపోయిన పెట్టుబడి విడుదల కాగలదని కూడా వీరు తమ లేఖలో వివరించారు.

గత మూడు నాలుగు వారాలుగా వేరుసెనగ పప్పు, వేరుసెనగనూనె ధరలు పడిపోయిన వని ఈ ఏడాది ప్రారంభంలో మార్కెట్‌కు చేరిన పంట అమ్ముడుపోకుండా రైతుల కిందను, మిల్లు యజమానుల కిందను వుండిపోయినదని తెలియజేశారు. వనస్పతి ఫ్యాక్టరీలుగాక, ఇతరత్రా దేశంలో వాడకం చాలా తక్కువగా వున్నదని, దీనికితోడు ఎగుమతులను కూడా బంది చేయడంవల్ల వేరుసెనగనూనె వ్యాపారం తీవ్రమైన దుస్థితిని ఎదుర్కొనవలసి వచ్చిందని, దీనికితోడు వేసవిపంట కూడా మార్కెట్‌కు వస్తున్నదని పేర్కొన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో ఈ నెలలో 60,000 టన్నుల వేరుసెనగపప్పు మార్కెట్‌కు చేరుతుంది. ఆగస్టులోగా మద్రాసు రాష్ట్రం నుంచి 70,000 టన్నులు వస్తుంది. ఈ వస్తున్న లక్ష 30 వేల టన్నుల సరుకునకు ఏదో ఒక మార్కెట్‌ను చూపనప్పుడు పరిస్థితి విషమించగలదని హెచ్చరించారు. కనుకనే వెంటనే ఎగుమతి కోటాను ప్రకటించాలని కోరారు.

ఢిల్లీ పేరుప్రతిష్ఠలు

నిలబెట్టాలని ప్రజలకు ప్రధాని నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 18—గత రెండు వారాలుగా ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలను గురించి దర్యాప్తు జరుపుతున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నెహ్రూ నేడు ఒక ప్రకటన చేస్తూ, రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గం శ్రీ జి. పి. చంద్రాపై తీసుకొన్న క్రమశిక్షణచర్య న్యాయమైనదేనని, అది అమలు జరగాలని పేర్కొన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలలోను, పార్టీ సమావేశాలలోను తరచు ప్రదర్శించబడే అనైక్యత తనకు చాల బాధ కలిగిస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా ఈ అనైక్యత కోచనీయమేనని అయితే సంస్కృతికి, మర్యాదకు, నాగరికతకు ప్రాచీనకాలంనుంచీ ప్రఖ్యాతమైవున్న ఢిల్లీ నగరంలో ఇటువంటి అనైక్యత మరీ కోచనీయమని శ్రీ నెహ్రూ వక్కాణించారు. పూర్వం ఢిల్లీ నగరవాసులు ప్రతి ఒక్కరు మర్యాదకు, మృదుభాషణకు పేరుపొందినవారై వున్నారు.

ఇప్పుడు ఈ పరిస్థితి ఇంత అధ్వాన్నం కావడానికి కారణం ఆధునిక జీవితశైలిలో. ప్రజాస్వామికంలోని నీడలో, ఎన్నికల విధానమో, లేక ఢిల్లీ సత్సంప్రదాయాలతో పరిచయంలేని అనేకమంది క్రొత్తవారు ఈ నగరానికి రావడమో కావచ్చునని, కారణం ఏదైనా, భారత చరిత్రతో సమన్వితమైన చరిత్రగల ఢిల్లీనగరం కీర్తికళంకితం కావడాన్ని సహించగూడదని ఆయన అన్నారు.

"ఆదిగాక, మన ప్రజాస్వామికపు శాసనసభలలో ఉత్తమ సంప్రదాయాలను ఉన్నత ప్రమాణంలో అమలుజరపవలసివుంది ఉత్తమమైన క్రమశిక్షణను ప్రదర్శించవలసివుంది" అని ఆయన అన్నారు. మన పార్లమెంటులోను, అసెంబ్లీలలోను ప్రసంగాలు చేసేటప్పుడు పాత సంప్రదాయాలన్నిటినీ పాటిస్తామని, అందులో చాల అనవసరమే అయినప్పటికీ, వాటివల్ల ప్రసంగాలి కొంతపద్ధతి, ఒక క్రమం ఏర్పడగలవని, క్రమం క్రమశిక్షణ లేనినాడు మన భావాలు ఎంతమంచివైనా, మంచి ఫలితాలను అవి సాధించజాలవని ఆయన ఉద్ఘాటించారు.

జులై ఒకటి నుంచి హైకోర్టు కార్యాలయ ప్రారంభం

మద్రాసు, జూన్ 17—జులై అయిదవ తేదీన జరగగల ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవానికి కార్యక్రమం సిద్ధమయిందట స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె. సుబ్బారావుగారు యిటీవల గుంటూరు వెళ్ళినప్పుడు దీనిని రూపొందించి ప్రభుత్వం ఆమోదానికి పంపించారు.

కొద్ది రోజులలోనే ఈ కార్యక్రమం కర్నూలునుంచి ప్రకటించబడుతుంది.

హైకోర్టు ప్రారంభోత్సవానికి సుముహూర్తం నిర్ణయించబడింది. కోర్టులో సమావేశం కావడానికి నిర్ణయించబడ్డ సమయం ఆసన్నమయ్యే ముందే ఈ కార్యక్రమ మంతా పూర్తి కాగలదు.

గుంటూరులో హైకోర్టు స్థాపనకు భవనాలు సిద్ధమైనవని తెలుస్తున్నది. జులై 1 వ తేదీనుంచి హైకోర్టు కార్యాలయం పని చెయ్యడం ప్రారంభమౌతుంది. అప్పటికి రికార్డులు ఆఫీసర్లు సిద్ధంగా వుంటారు. కేసులు ఫైలు చెయ్యడంకూడా ఆ తేదీనుంచే ప్రారంభం మౌతుంది.

స్పెషల్ ఆఫీసర్ శ్రీ సుబ్బారావుగారు జూన్ 26 వ తేదీకి గుంటూరులో వుండగలరని తెలుస్తున్నది.

గుంటూరులో ప్రస్తుతం ఎండవేడిమి ఎక్కువగా వున్నప్పటికీ ఉక్కపోత మాత్రం పొయ్యడం లేదని యిటీవలనే గుంటూరు వెళ్ళివచ్చిన ఒక ఉద్యోగి పేర్కొన్నారు.

ఆంధ్ర హైకోర్టు చక్కని పరిసరాలలో నెలకొల్పబడిందని ఆయన పేర్కొన్నారు.

ఆంధ్ర హైకోర్టుకు కింది ఉద్యోగులు నియమించబడ్డారని తెలుస్తున్నది.

శ్రీ కె. గణపతిగారు రిజిస్ట్రార్; శ్రీ టి. టి. కృష్ణస్వామిగారు డిప్యూటీ రిజిస్ట్రార్; శ్రీ వి. రామానుజాచారిగారు అసిస్టెంట్ రిజిస్ట్రార్; శ్రీ పి. వెంకట రామమూర్తిగారు సబ్-అసిస్టెంట్ రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేటివ్ సెక్షన్) శ్రీ జె. వెంకటరావుగారు సబ్-అసిస్టెంట్ రిజిస్ట్రార్ (న్యాయశాఖ). కిందివారు ఆయా సెక్షన్లకు మేనేజర్లుగా పనిచేస్తారు

శ్రీ టి సుబ్రహ్మణ్యంగారు (తర్జుమా, ముద్రణ సెక్షన్) శ్రీ పి. కృష్ణమూర్తిగారు (బెంచి గుమాస్తాల సెక్షన్), శ్రీ హెచ్. రామచంద్రరావుగారు (అప్పీల్ ఎగ్జామినర్ల సెక్షన్)

జస్టిస్ సుబ్బారావు గారు

మద్రాసు, జూన్ 17—ఆంధ్ర హైకోర్టు స్పెషల్ ఆఫీసర్ జస్టిస్ శ్రీ కె. సుబ్బారావుగారు వాల్తేరు నుంచి మద్రాసుకు నేడు తిరిగి వచ్చారు.

నిరసన 'కార్డులు'

రేషనలైజేషన్ వద్దనడానికి కార్మికుల కొత్త పద్ధతి

అహమ్మదాబాద్, జూన్ 15—బట్టల మిల్లులలో కార్మికులను తగ్గించి, యంత్రాలలోనే పనులు సాగించుకొనే రేషనలైజేషన్ పద్ధతికి నిరసన తెలుపడానికి అహమ్మదాబాద్ మిల్ కామ్‌గర్ యూనియన్ (ఎర్రజెండా యూనియన్) కొత్త పద్ధతిని అవలంబించింది. ఈ యూనియన్ కార్మికులు ఇంతవరకు 5 000 నిరసన కార్డులను ప్లానింగ్ కమిషనుకు పంపారు.

బట్టల దిగుమతిని నిషేధించాలని, మరమగ్గాలను తక్కినయంత్రసామగ్రిని తయారు చేసి వాడాలని కార్మికులు ఈ కార్డులలో కోరారు బట్టల మిల్లు పరిశ్రమలలో నియమించబడిన కార్మికులను తగ్గించడం విషేధిస్తూ చట్టం చేయాలని వారు కోరారు.

15,000 నిరసన కార్డులను పంపాలని యూనియన్ నిర్ణయించుకుంది

స్థానిక సంస్థలకు సహాయం

పంచవర్ష ప్రణాళికలో 13 కోట్లు కేటాయించబడిందట

కోయంబత్తూరు, జూన్ 16—మురికిపేటల అభివృద్ధికి, నీటి సరఫరా, డ్రెయినేజీ పథకాలను అమలు జరపడానికి కూడా వినియోగించేనిమిత్తం కార్పొరేషన్, మునిసిపాలిటీ సంస్థలకు అప్పుల రూపంలో సహాయంచేయడానికి ప్రస్తుతపు పంచవర్ష ప్రణాళికలో 13 కోట్ల రూపాయలసొమ్ము కేటాయించ బడిందని యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నేడిక్కడ చెప్పారు.

ఆ మొత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయబడుతుందని, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు అందులోనుంచి అప్పులు మంజూరు చేస్తాయని ఆయన వివరించారు

ఒక కోటి వ్యయంతో కూడిన నీటి సరఫరా అభివృద్ధి పథకాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని అభ్యర్థిస్తూ కోయంబత్తూరు మునిసిపాలిటీవారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానమిస్తూ, తనకు తెలిసినంతవరకు అటువంటి సహాయంకోసం విశాఖపట్నం మునిసిపాలిటీవారు- పెట్టుకొన్న ఒకేఒక దరఖాస్తుమాత్రమే ఇప్పటికి ప్లానింగ్ కమిషన్ ముందుకలదని, కోయంబత్తూరు మునిసిపాలిటీవారు కూడా దరఖాస్తు పెట్టుకొన్న పక్షంలో ఆయా పథకాం ప్రాధాన్యాన్నిబట్టి అది కూడా పరిశీలించబడుతుందని శ్రీ దేశముఖ్ తెలిపారు.

అగ్నిప్రమాదంలో 50 వేలు నష్టం

మందడం గ్రామంలో

మంగళగిరి, జూన్ 14—ఇక్కడికి సమీపంలో 8 మైళ్ళ దూరంలో వున్న మందడం గ్రామంలో పేదల ఇళ్లు 50, గడ్డివాములు 50 ఈ రోజు తెల్లవారు ఝామున అగ్ని ప్రమాదం సంభవించగా తగులబడిపోయినట్లు అధికారులకు వార్త అందినది.

గుంటూరు నుంచి ఫైర్ ఇంజన్లు అగ్నిమాపక దళంవారు వెళ్లి మంటలు అదుపులోకి తెచ్చారు. గడ్డి వాముల మార్పులు ఆర్పడానికి శక్యం కాలేదు. సుమారు 50 వేల రూపాయల ఆస్తి, పశుగ్రాసం నష్టమైనట్లు అంచనా వేశారు

మార్టేరు హరిజనవాడలో 16 ఇళ్లకు అగ్నిప్రమాదం

మార్టేరు, జూన్ 15—నిన్నరాత్రి సుమారు ఒంటిగంటకు స్థానిక చినహరిజనవాడలో 16 ఇళ్లు పరశురామప్రీతి అయినవి.

ధాన్యం, బట్టలు, నగదు, కోళ్లు వగైరాలు దగ్ధమైనవి. అయిదువేల రూపాయల నష్టం సంభవించినట్లు అంచనావేయబడింది

పాలకొల్లునుంచి అగ్నిమాపకదళాలు ఆలస్యంగా వచ్చినప్పటికి మంటలను పూర్తిగా ఆర్పివేసినవి. సకాలంలో ఫైర్-ఇంజన్లు వచ్చేటట్లు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తే కొంత నష్టాన్ని అరికట్టవచ్చు.

రామిరెడ్డి రైస్ మిల్లు వారు అగ్నిబాధితులకు అన్నదానం చేశారు.

గవర్నర్ శ్రీ త్రివేది

కర్నూలు, జూన్ 17—ఆంధ్రగవర్నర్ శ్రీ సి. యం. త్రివేది గారు వాల్తేరు నుంచి జులై 6 వ తేదీని కర్నూలు వస్తారు. ఆయన జులై 5 వ తేదీని గుంటూరులో ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు.

నగరిలో రెండు దుక్కుల వర్షం

నగరి, జూన్ 16—నేటి పుదయం యిక్కడ తీవ్రమైన ఎండ కాచింది. కాని, మధ్యాహ్నం రెండు గంటలకు ఉరుములు మెరుపులతో సుమారు 2 దుక్కుల వర్షం కురిసింది. ఇక్కడ చల్లబడింది.

యానాం విమోచన

పారిస్ ఆందోళన

పారిస్, జూన్ 16—యానాంలో ఫ్రెంచి అధికారం పతనం కావడంపై ఫ్రెంచి పార్లమెంటు వలసల కమిటీ ఉపాధ్యక్షుడు ముష్యూర్ కాస్టెల్లనీ నేడొక ప్రకటన చేస్తూ ఫ్రాన్సు తన వలసల సార్వభౌమత్వాన్ని సంరక్షించుకోడానికి అవసరమైతే మిత్రరాజ్యసమితినుంచి విడిపోవడానికి తటపటాయింపగూడదని అన్నారు.

"ఇండియాలోని ఫ్రెంచి భూభాగం రోజురోజూ పరాధీనమై పోతూవుంటే, ఎట్టి చర్య తీసుకోకుండా ఫ్రాన్సు కదలకుండా కూర్చుంటుందా?" అని ఈ మెడగాస్కర్ సెనేటర్ ప్రశ్నించాడు.

ప్రస్తుతం మిత్రరాజ్య సమితి అధ్యక్ష స్థానంలోవున్న ఫ్రాన్సు తనకు ఇటువంటి దురవస్థ కలగడాన్ని ఎంతమాత్రం సహించగూడదని ఆయన హెచ్చరించాడు. ఫ్రాన్సు తన అధికారాన్ని ప్రదర్శించవలసిన సమయం వచ్చిందన్నాడు.

ఫ్రెంచి రాయబారి మూగనోము

మద్రాసు, జూన్ 16—ఢిల్లీనుంచి స్థితి పరిశీలన కోసమని పుదుచ్చేరికి పోతు ఫ్రెంచి రాయబారి కౌంట్ ఆస్ట్రోరాగ్ ను ఇక్కడ మీనంబాకం విమానాశ్రయంలో పత్రికా విలేకరులు కలుసుకొని యానాంలో పరిస్థితిని గురించి, తక్కిన స్థావరాలలో పరిస్థితినిగురించి ప్రశ్నించగా ఆయన జవాబు చెప్పడానికి నిరాకరించారు."

"రాయబారులు మాట్లాడగూడదు" ఆయన అన్నాడు.

పారిస్ సంప్రదింపుల సమయంలో అక్కడే వున్నానని, కాని సంప్రతింపులో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నాడు.

ఇండియాతో మధ్యేమార్గ పరిష్కారానికి ఫ్రాన్సు సిద్ధంగానే వున్నదని, ఆ సంప్రతింపులు విఫలం కావడం విచారకరమని అన్నారు. ఇండియా ప్రభుత్వ వైఖరి ఫ్రెంచి ప్రభుత్వానికి నచ్చలేదని సూచించారు

ఆయన ఫ్రెంచి ఇండియా ప్రభుత్వ కార్యదర్శి ముష్యూర్ ఎస్ట్రాగ్వీల్‌తో కలిసి కారులో పుదుచ్చేరికి బయలు దేరారు.

యానాం అడ్మినిస్ట్రేటర్ పుదుచ్చేరి ప్రయాణం

కర్నూలు, జూన్ 16—మొన్నటివరకు ఫ్రెంచి యానాం అడ్మినిస్ట్రేటర్‌గా వున్న ముష్యూర్ శివ పుదుచ్చేరికి పోవడంతో యానాం తాత్కాలిక ప్రభుత్వం అనుమతించినట్లు తెలియవచ్చింది.

ముష్యూర్ శివ నేడే పుదుచ్చేరి బయలుదేరాడట.

ఫ్రెంచి అధికారం క్రింద పనిచేసిన మంది పోలీసు ఉద్యోగులు క్రొత్త ప్రభుత్వానికి సహకరించడానికి నిరాకరించడంవల్ల యిన్ చెయ్యబడ్డట్టు కూడా తెలియవచ్చింది.

ఇండియా హెచ్చరిక పారిస్‌కు అందిందట

పుదుచ్చేరి, జూన్ 16—ఫ్రెంచి యూరోపియన్ సైనిక దళాలు ఇక్కడ దిగిన తర్వాత ఇండియా ప్రభుత్వం ఢిల్లీలోని ఫ్రెంచి రాయబార కార్యాలయానికి అందజేసిన హెచ్చరిక వివరాలు పారిస్‌లోని ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియజేయబడ్డట్టు నేడిక్కడ నమ్మకంగా తెలియవచ్చింది.

ఇండో-చైనా నుంచి తెల్ల సైన్యాలను పుదుచ్చేరిలో దింపినందుకు ఫ్రెంచి ఇండియా భారత్ యువక్ సంఘం తీవ్ర నిరసనను తెలియజేసింది.

ఈ స్థావరాల విలీనీకరణోద్యమాన్ని క్రూరంగా అణచివేసే వుద్దేశంతోనే ఫ్రెంచి అధికారులు ఈ చర్యను తీసుకొన్నారని చెపుతూ, ఫ్రెంచి ఇండియా ప్రజల ప్రాణరక్షణకు వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా ఈ సంఘం ఇండియా ప్రభుత్వాన్ని కోరింది.

విశేషంగా మందుగుండు సామగ్రితోను, ఆయుధాలతోను తెల్లసైన్యాలను పుదుచ్చేరికి తేవడంలో ఫ్రెంచి అధికారుల లక్ష్యం విలీనీకరణోద్యమాన్ని అణచివెయ్యడమేనని ఫ్రెంచి పార్లమెంటు మాజీ డిప్యూటీ, జాతీయ నాయకుడు శ్రీ జీవరత్నం ప్రకటించారు.

స్థానిక ఫ్రెంచి ఇండియా పోలీసుల మీద నమ్మకంలేకనే తెల్లసైన్యాన్ని ఫ్రెంచిప్రభుత్వం తెచ్చుకొన్నదని ఆయన అన్నారు. గత 20 రోజులుగా రోజుకు 50 మంది చొప్పున స్థానిక పోలీసు దళంలో కొత్తవారు చేర్చుకోబడుతున్నారన్నారు. ఈ పోలీసులు మరతుపాకులతో, వైర్‌లెస్ యంత్రాలు అమర్చబడ్డ జీపు కారులలో వీధుల వెంట నిత్యం గస్తీ తిరుగుతూ ప్రజలను భయభ్రాంతుల్ని చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితిలో అవసరంగా తెల్ల సైన్యం నేరు దింపబడిందని, ఈ సంఘటనను ఇండియా ప్రభుత్వం తేలికగా చూడగూడదని ఆయన హెచ్చరించారు.

ఇటువంటి ప్రకటనలనే ఫ్రెంచి ఇండియా కేంద్ర లీనీకరణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. పెరుమాళ్, కారైక్కాల్ జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎ. ఎమ్. జంబుకేశన్, కారైక్కాల్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎమ్. సుబ్రహ్మణ్యం మొదలైన వారు చేశారు.

ఛత్రపూర్, జూన్ 17—ఇండియా అడిటర్-జనరల్ శ్రీ వి. నరహరి రావుగారు జూన్ 23 వ తేదీని ఒరిస్సా అకౌంటెంటు జనరల్ కార్యాలయానికి శంకుస్థాపన జరుపుతారు. కార్యాలయ భవనం, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి మొత్తం 56 లక్షలరూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

ఈ ఖర్చును కేంద్రమే భరిస్తుందట.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

దిగువ తెలిపిన పనికి సీలువేసిన టెండర్లు 1 వ గ్రూపుకు 15-7-54, 2 వ గ్రూపుకు 22-7-54 సా. 5 గం. వరకు దిగువ సంతకం దారుచే తీసుకొనబడును. టెండరు మీద —— (స్టేషనుపేరు (వ్రాయవలెను) సబ్ స్టేషన్ వద్ద సిబ్బంది నివాస గృహముల నిర్మాణము-తుంగభద్రా హెచ్. ఇ. స్కీం" అని సూపరిన్టెండెంట్ వ్రాయబడిన, టెండరుదారు పేరుతో పంపవలెను.

గ్రూప్ 1: జి. సి. 16 అనంతపురం స్పెసిఫికేషన్ షెడ్యూలు ఖరీదు రు. 6-1-6, డ్రాయింగుల ఖరీదు రు. 10-2-6

జి. సి. 17 రాయదుర్గం స్పెసిఫికేషన్ షెడ్యూలు ఖరీదు రు. 5-1-3, డ్రాయింగుల ఖరీదు రు. 10-2-6

గ్రూప్ 2: జి. సి. 18 బంగనపల్లి స్పెసిఫికేషన్ షెడ్యూలు ఖరీదు రు. 5-1-3, డ్రాయింగుల ఖరీదు రు. 10-2-6

జి. సి. 19 ఎమ్మిగనూరు స్పెసిఫికేషన్ షెడ్యూలు ఖరీదు రు. 5-1-3, డ్రాయింగుల ఖరీదు రు. 10-2-6

జి. సి. 20 నంద్యాల స్పెసిఫికేషన్ షెడ్యూలు ఖరీదు రు. 8-2-0 (డ్రాయింగులతో కంప్లీటు)

1 వ గ్రూపుకు 16-7-54 తేదీ, 2 వ గ్రూపుకు 23-7-54 తేదీ సా. 3 గం: కు అవటపు హాజరయే టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరవబడును.

షెడ్యూల్సు, స్థలం ప్లానులతో స్పెసిఫికేషనుల కాపీలు విడివిడిగా ఒక్కొక్క స్టేషనుకు పైన తెలిపిన సొమ్ము చెల్లించి పొందవచ్చును. ఒక్కొక్క స్టేషనుకు వివరములు గల డ్రాయింగులు గూడ పైన తెలిపిన ఖరీదుకు పొందవచ్చును.

పైన తెలిపిన మొత్తములు అమ్మకం పన్నుతో చేరినవి. వదరు సొమ్ము వాపసు చేయబడదు.

ఈ సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలోగాని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలోగాని, "పి. డబ్ల్యు. III-ఇతర రెమిటెన్సులు-పూవరింటెండింగ్ ఇంజనీర్, జనరల్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్, విశాఖపట్టణం—4 కాలాల జమలు—మిస్‌లేనియస్—ఆంధ్రస్టేట్—స్పెసిఫికేషన్ అమ్మకము" హెడ్ క్రింద జమ కట్టవలెను.

ఒక్కొక్క గ్రూపులో అన్ని సబ్‌స్టేషనుల కట్టడాలు ఒక్కరికే ఇచ్చే పక్షంలో, టెండరుచేసిన మొత్తం విలువలో ఎంత తగ్గించుకొనడానికి సిద్ధంగా ఉన్నారో టెండరుదార్లు తెలియపరచ వలసినదిగా కోరబడుతున్నారు.

(1) డిపార్టుమెంటల్ ఫారములోకాకుండా అసంపూర్తిగా (2) టెండరు గడువు తర్వాత పంపబడు ఏ టెండరైనను నిరాకరింపబడును.

టెలిగ్రాఫు ద్వారా అందవలసిన టెండర్లు సాధారణంగా పరిశీలనకు రావు.

ఏ టెండరునుగాని అన్ని టెండర్లనుగాని ఏ కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు దిగువ సంతకందారుకు అధికారము కలదు.

టి. కృష్ణస్వామి,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
జనరల్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్

ప్రకటన

ఆంధ్ర గవర్నమెంటు
పరిశ్రమలు, వాణిజ్య శాఖ

గాజులు, పూసలు అభివృద్ధి వద్ధతిలో తయారు చేయడానికి ట్రెయినింగు పొందే నిమిత్తం, గూడూరులో గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ అండ్ బీడ్ ట్రెయినింగు సెంటరులో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

ట్రెయినింగు కాలపరిమితి 1 సంవత్సరం. గాజులు, పూసలు తయారుచేసే పనివారికి ప్రాముఖ్య మివ్వబడును. వయస్సు 18 నుండి 25 సంవత్సరాల వరకు ఉండవలెను. దీనికి ట్యూషన్ రుసుము లేదు. పదకొండు నెలల వరకు తర్ఫీదు పొందే ఒక్కొక్కరికి నెలకు రు. 25/- లు స్టయిపెండ్సు ఇవ్వబడును.

సూపరింటెండెంట్, గవర్నమెంటు గ్లాస్ బాంగిల్ అండ్ బీడ్స్ ట్రెయినింగు సెంటర్, గూడూరు, నెల్లూరు జిల్లాకు స్వంత అడ్రెసు వ్రాసి టిక్కెట్లు అంటించిన కవరు పంపుతూ, దరఖాస్తుమీద "అప్లికేషన్ ఫారం" పొందవచ్చును.

అప్లికేషన్ తీసుకోడానికి ఆఖరు తేదీ: 30-6-54.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, ఆంధ్ర స్టేట్, మద్రాసు.

కోర్టు నోటీసు

చిత్తూరు జిల్లా మునసబు కోర్టులో
ఓ. పి. 17/54

ఆదిలక్ష్మమ్మ: పిటిషనర్
టి. యం. కృష్ణస్వామి చెట్టి
చరాస్తి సందర్భంలో

పై నెంబరులో మనువుదారు అయిన ఆదిలక్ష్మమ్మ తన భర్త అయిన కృష్ణస్వామి చెట్టి ఇంపీరియల్ బ్యాంకిలో 1040/- రూపాయలకు కుదువబెట్టి యుండు నగలను విడిపించుకొనుటకు వారసు సర్టిఫికేటు గా మనువు చేసివేసికొని వున్నది. సదరి మనువు 24-6-54 తేదికి వాయిదా వేయబడియున్నది. ఎవ్వరికైనా అపేక్షణ వుండువారు సదరు తేదికో కోర్టుకు హాజరై అపేక్షణ తెలుసుకోవచ్చును. లేనియెడల మీ పరోక్షములో తీర్మానించబడును.

ఎం. రాజశేఖర రెడ్డి,
అడ్వొకేటు, చిత్తూరు

టెండరు నోటీసు

గ్రామ పంచాయతీ ఆఫీసు, యాజలి

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా, యాజలి పంచాయతీకి యీ దిగువ పేర్కొనబడిన సామానులు సప్లయి చేయుటకుగాను సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరు గారిచే ది 26-6-54 సాయంత్రము 4 గంటల వరకు సీలు వేసిన టెండర్లు తీసికొనబడును. అదే రోజు 4-30 గంటలకు సదరు టెండర్లు, టెండరు దార్లుగాని, లేక వారి ఏజెంట్ల యొక్క సమక్షములో గాని తెరువబడును టెండరు కండిషన్లు పంచాయతీ ఆఫీసులో రు. 1/- చెల్లించి పొందవచ్చును.

డిపాజిట్టు:
1. ఇనుప బీరువా (గోద్రెజ్) రు. 10/-
2. పెట్రోమాక్సు లైటు (సోలెక్స్) 500 సి. పి. రు. 5/-
3. యాజలి పంచాయతీ ఏరియాలో 4 చోట్ల సుమారు 20 అ. లోతు వరకు మంచినీటి పంపులకు కావలసిన సామానులు సప్లయి చేసి దింపుట. రు. 25/-

షరా:—3 వ అయిటమునకు పంపులు దించుటకు విడిగా రేటు టెండరులో సుదహరించవలయును. (సం) వి. పున్నయ్య

ఎగ్జిక్యూటివు ఆఫీసరు, యాజలి పంచాయతీ

GOVERNMENT OF INDIA
MINISTRY OF LABOUR

Training Scheme for Craftsmen—Admissions

Applications are invited for training in the different trades in the following Training Centres/Institutes under the Training Scheme for Craftsmen, commencing in August 1954.

MADRAS

1. **Industrial Training Institute, Madras.**
1. Blacksmith. 2. Carpenter. 3. Electrician. 4. Fitter. 5. Mechanic (Instrument), 6. Mechanic (Motor), 7. Mechanic (Radio), 8. Turner.

2. **Industrial Training Centre, Strathie Co-operative Workshop, Madras.**
1. Machinist. 2. Moulder. 3. Pattern Maker. 4. Welder (Gas & Elec.)

3. **Industrial Training Centre, Central Polytechnic, Madras.**
1. Draughtsman (Civil) 2. Draughtsman (Mech.)

4. **Industrial Training Centre, Tamilnad Polytechnic, Madurai.**
1. Fitter. 2. Linemen and wiremen.

5. **Industrial Training Centre, Karnataka Polytechnic, Mangalore.**
1. Draughtsman (Mech.), 2. Fitter, 3. Mechanic (Motor).

6. **Industrial Training Centre, Sir Arthur Hope Polytechnic, Coimbatore.**
1. Fitter, 2. Mechanic (Motor).

7. **Industrial Training Centre for Women, Andhra Mahila Sabha, Trust, Mylapore, Madras.**

(Vocational)
1. Bleaching, Dyeing and Printing. 2. Handweaving of fancy and furnishing fabrics with cotton, wool and silk. 3. Knitting with hand and machine. 4. Book Binding. 5. Cutting and Tailoring. 6. Embroidery and needle work in Salma.

ANDHRA

8. **Industrial Training Institute, Kakinada.**
(Technical)
1. Draughtsman (Civil), 2. Electrician, 3. Mechanic (Instrument), 4. Mechanic (Motor), 5. Mechanic (Radio).
(Vocational)
1. Handweaving of fancy and furnishing fabrics with cotton, wool and silk. 2. Manufacture of footwear. 3. Cutting and Tailoring.

9. Industrial Training Institute, Anantapur.
1. Blacksmith. 2. Electrician. 3. Fitter. 4. Machinist. 5. Mechanic (Motor). 6. Turner, 7. Welder (Gas and Electric).

10. **Industrial Training Centre, Polytechnic, Vuyyuru.**
1. Carpenter. 2. Fitter. 3. Turner.

The training in the different technical trades is for a period of 2 years including compulsory training for the last six months in factories under workshop conditions and for 12 months in Vocational trades. Candidates for training should ordinarily be between the ages of 16 and 25. They should have studied upto a standard two years below Matriculation or its equivalent. The upper age limit and educational qualifications may be relaxed in deserving cases, provided the applicants are otherwise suitable. Applicants for training as D.M. Civil, D.M. (Mech.), Electrician, Mechanics (Instrument) and Mechanic (Radio) must have passed at least matriculation. Both men and women are eligible for admission. After the successful completion of training a certificate of craftsmanship will be awarded. A scholarship of Rs. 25/- p.m. each to about 33.1/3% of the trainees will be granted.

"In addition to these scholarships, the Ministry of Defence have made provision for the grant of scholarships at Rs. 25/- p.m. to each ex-servicemen who undergoes vocational/technical training during 1954-55."

Application forms and other particulars can be had direct from the Principals of the Training Centres/Institutes concerned on requisition with a stamped and self addressed envelope. Further particulars can be had also from the nearest Employment Exchange.

Last date for the receipt by the Principals of the training centres/institutes concerned of applications duly filled in by the applicants is 5—7—1954. Candidates called for interview will have to attend at their own expense.

P. K. PUSHPARAJ.
Regional Director,
Resettlement & Employment,
Madras-6.

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు 6/-, ఎలెక్ట్రికల్ భాగము రు. 6/-, స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు 5/-, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 5/-, మెకానిక్స్ గైడ్ రు 5/-. పుస్తకం 1-కి అడ్వాన్సు రు 1/- పంపుచు ఆర్డరివ్వగోరెద. కోట యజ్ఞరామశర్మ, ఎం. ఇ., చింతగుంటపాలెం, బందరు పోస్టు, (కృష్ణాజిల్లా).

ఇండో-చైనా శాంతి పర్యవేక్షక సంఘంలో ఆసియా రాజ్యాలు

ఉభయ పక్షాలు ఆహ్వానిస్తేనే పాల్గొనగలవని నెహ్రూ స్పష్టీకరణ

కొలంబో, జూన్ 18—

జెనీవాలో సంభాషణలు జరుపుతున్న ఉభయపక్షాలు ఆహ్వానించే పక్షంలోనే కొలంబో సభలో పాల్గొన్న రాజ్యాలు యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలో పాల్గొనాలని ఇండియా భావిస్తున్నట్లు ప్రధాని పండిట్ నెహ్రూ లంక ప్రభుత్వానికి తెలియజేశాడని ఇక్కడి అధికారవర్గాలవారు నేడు అన్నారు.

ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం జరిగే ముందు యుద్ధవిరమణ పర్యవేక్షకసంఘంలో పాల్గొనే రాజ్యాల విధులు, బాధ్యతలు వివరించబడాలనికూడా ఇండియా భావిస్తున్నదట.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ జెనీవాలో జరిపిన సంభాషణలదృష్ట్యా అక్కడి సమావేశాల పరిణామాలను దక్షిణ ఆసియారాజ్యాల ప్రధానమంత్రులకు తాను తెలియజేస్తూ వుండగలనని లోగడ చేసిన వాగ్దానానికి అనుగుణంగానే లంకకు పండిట్ నెహ్రూ ఈ సంగతి లేఖద్వారా తెలియజేశా డనుకొంటున్నారు.

జెనీవాలో చర్చలు జరుపుతున్న వేర్వేరు రాజ్యాల మధ్య సామరస్యం పంపటించడానికే ఇండియా కృషి నిర్దేశించబడినట్లు పండిట్ నెహ్రూ తెలియజేసి వుంటాడను కొంటున్నారు.

కొలంబో సభలో పాల్గొన్న రాజ్యాలు మూడింటిని యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలో ఎన్నుకొనవచ్చునని బ్రిటన్ ప్రతిపాదించిన సంగతి లంకకు తెలుసునా అని ప్రశ్నించగా లంక ప్రభుత్వ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి జవాబిస్తూ లంక ప్రభుత్వానికి యింతవరకు అధికార పూర్వకంగా ఎట్టి లోగట్టా అందలేదనీ, ప్రభుత్వమే మిస్టర్ ఈడెన్ నుంచి యిది ఎంతవరకు నిజమో తెలుసుకోవచ్చుననీ అన్నారు.

సుమారు ఆరురోజులక్రితం కొలంబో సభలో పాల్గొన్న రాజ్యాలు ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలో పాల్గొనగల వేమో తెలియ జేయవలసిందని కోరుతూ మిస్టర్ ఈడెన్ నుంచి ఒక లేఖ రాగా తన మటుకు సంసిద్ధతను తెలుపుతూ లంకజవాబు వ్రాసిందని, సభలోపాల్గొన్న ఇతర రాజ్యాలకు కూడా లంక యీ సంగతి తెలుపగా, బర్మా కూడా తన సంసిద్ధతను సూచించిందని, ఇండియా, ఇండొనీసియా, పాకిస్తాన్‌ల నుంచి మాత్రం జవాబు రాలేదని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

"శ్రీ మీనన్ కృషికి అడ్డు పడలేదు"

సోవియెట్ ప్రతినిధి ప్రకటన

జెనీవా, జూన్ 15—తన మధ్యవర్తిత్వ కృషికి కమ్యూనిస్టులు అవరోధాలు కలిగించినట్లు మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటించడానికి ఏ విధమైన అవకాశం లేదని ఒక సోవియెట్ ప్రతినిధి నేటిరాత్రి అన్నాడు.

తన మధ్యవర్తిత్వ కృషిని కమ్యూనిస్టులు విఫలం చేసినట్లు శ్రీ మీనన్ అన్నారన్న పత్రికావార్తపై (రాయటర్సుది కాదు) వ్యాఖ్యానించవలసినదని ఒక పత్రికా విలేకరి సోవియెట్ ప్రతినిధిని కోరాడు.

ఇండో-చైనా యుద్ధవిరమణ సంధి కంట్రోలుపై కమ్యూనిస్టులు తమ పట్టుదలను సడలించి సౌకర్యాలను సమకూర్చడానికి గల అవకాశాలపై సోవియెట్, చైనీస్ విదేశాంగమంత్రులు తన్ను పెడదారిలో పెట్టారని శ్రీ మీనన్ అన్నట్లు వార్తలు వెలువడ్డాయి.

ఈ వార్తలు ప్రజాభిప్రాయాన్ని కలుషితం చెయ్యడమే ప్రధాన లక్ష్యంగాగల అమెరికన్ వర్గాలనుంచేవచ్చాయని ఈ ప్రతినిధి అన్నాడు.

ఈ ప్రకటనకు అవకాశాలేమీ లేనందువ అసలు అది జరిగివుంటుందా అనే సోవియెట్ అధికారులు అపోహపడుతున్నారు.

అణుశక్తితో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

ఈస్ట్‌బేర్న్, (ససెక్స్), జూన్ 15—బ్రిటన్‌లోని సెల్లాఫీల్డ్‌లో నిర్మించబడుతున్న ఎటామిక్ (పరమాణుశక్తిచే నడుపబడే) విద్యుచ్ఛక్తి కేంద్రం 1956 వ సంవత్సరాంతానికి బ్రిటన్ అంతటికీ విద్యుచ్ఛక్తి సరఫరా చేయగలుగుతుందని ఇంగ్లీషు ఎలక్ట్రిక్ కంపెనీ అధినేత సర్‌జార్జి నెల్సన్ ఇక్కడ ఒక మహాసభకు వ్రాసి పంపిన ఒక ప్రసంగంలో పేర్కొన్నారు.

అణుశక్తి వినియోగవిధానాలు ఒక క్రమంలో పడడానికి చాలా యేళ్ళు పట్టవచ్చునని ఆయన అన్నారు. అణుశక్తి వినియోగం వల్ల బొగ్గు, నూనె పరిశ్రమలు దెబ్బతినక పోగా మానవాళికి అవి మరింతగా ఉపయోగపడే అవకాశాలను కలుగజేస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు.

సెల్లాఫీల్డ్ కేంద్రం, పరిశ్రమలకు, పరమాణుశక్తి వినియోగించడంలో శిక్షణ నిచ్చే కేంద్రం కాగలదనికూడా ఆయన అన్నారు.

జార్జిటౌన్, జూన్ 15—జార్జిటౌన్‌నగరం దాటిపోరాదని ఉత్తరువుచేయబడిన మిసెస్ జానెట్ జగన్ ఒక కారులో వెళ్లుతున్నట్లు అనుమానించి ఆ కారును నేడు పోలీసులు ఆపుచేసి డ్రైవర్‌తోసహా, 'డిక్కీ' లేదా తీరాచూస్తే అందులో ఆమె లేదు. ఒక భారతీయ సంఘ సేవకురాలు, ఒక ఉపాధ్యాయిని అందులో వున్నారు.

రష్యా ఉపగ్రహాలపట్ల మిత్రరాజ్యాల విధానం

అమెరికా ప్రెసిడెంట్ హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 16—సోవియెట్ రష్యా ఉపగ్రహ రాజ్యాలకు సైతం ఆకర్షించేటట్టుగా మిత్రరాజ్యాల వాణిజ్య వర్తక విధానాలు వుండాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ హెచ్చరించాడు.

చెకొస్లోవాకియా, బల్గేరియా, చైనా మొదలుగాగల రష్యా ఉపగ్రహరాజ్యాలు ఇతర ప్రపంచం సహాయానికి ఆకర్షించబడేటట్టు చూడ్డం యూరోపియన్ రాజ్యాల కర్తవ్యమని నేడిచ్చట జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అన్నాడు.

కమ్యూనిస్టు రాజ్యాలతో వర్తక వాణిజ్యాలను మిత్రరాజ్యాలు నిలిపివేస్తే అప్పుడు కమ్యూనిస్టు రాజ్యాలు అన్నీ రష్యాపైనే ఆధారపడవలసి వస్తుంది. కనుక అట్టి పరిస్థితి కల్పించరాదని కూడా హెచ్చరించాడు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో సాగుకు లాయకైన భూమిని వివరాలు ఈ సంవత్సరం సేకరించగలదని తెలుస్తున్నది.

జపాన్ శిబిరంపై 'మంచు మనిషి' దాడి

ఖట్మండూ, జూన్ 5—గణేష్ హిమల్ హిమాలయశిఖరాన్ని అధిరోహించడానికి ప్రయత్నించిన జపాన్ జట్టు 14 వేల అడుగుల ఎత్తున పోఖరీ అనే ప్రాంతంలో స్థాపించిన శిబిరంపై ఒక రిద్దరు మంచు మనుష్యులు (యేటీలు) మే 14 వ తేదీన దాడి చేసినట్టు తెలుస్తున్నది.

మే 14 వ తేదీ రాత్రి శిబిరంలో అందరూ నిద్రపోతుండగా, శిబిరం చుట్టూ బరువైన అడుగుల చప్పుడు వినబడిందని, దానినవ్వడిని మేల్కొన్న ఇద్దరు షేర్పాలు తెలిపారు. ఈ విచిత్ర ప్రాణి గుడారంలో తొంగి చూచి, "కూ: కూ: కూ:" అని అరచిందట. షేర్పాలిద్దరూ భయంతో కేకలు వేయగా తక్కినవారు మేల్కొన్నారు. ఇంతలో యేటి మంచుకురిసే దిక్కులోకి మాయమై పోయిందట. తక్కినవారు "మంచుమనిషి" అడుగు జాడల కోసం వెదికారు. కాని, మంచుపడడం వల్ల గుర్తులేవీ కనిపించలేదు.

కాని రెండురోజుల తర్వాత 18 వేల అడుగుల ఎత్తున "మంచుమనిషి" అడుగుజాడలు కనిపించాయట.

లంకలో భారతీయ ప్రతికూల ప్రచారం

—వాణిజ్య బహిష్కరణ కూడా

("ఆంధ్రపత్రిక" విలేకరి) కొలంబో, జూన్ 18—

సింహళంలోని త్రి సింహళపార్టీ లంక అంతటా భారతీయ ప్రతికూల ప్రచారం ప్రారంభించింది.

లంక భారతీయులపట్ల విద్వేషం రెచ్చగొట్టడం, వారి వృత్తి వ్యాపారాలను బహిష్కరించవలసిందని హెచ్చరించడం ఈ పార్టీ బహిరంగంగా సాగిస్తున్న కార్యక్రమాలలో ప్రధానమైనవి.

త్రి సింహళపార్టీ వారంరోజులనుండి ఇట్టి ప్రచారం ప్రారంభించింది. బహిరంగ సభలలో భారతీయులను దుయ్యబట్టడం, భారతీయుల దుకాణాలను, ఇతర సంస్థలను బహిష్కరించవలసిందిగా కరపత్రాలు పంచిపెట్టడం మున్నగు కార్యక్రమాలు వీరు సాగిస్తున్నారు.

కాండీలో కొద్ది నెలల క్రితం స్థాపించబడిన ఈ పార్టీ పూర్తిపేరు "త్రిసింహళ జాతిక పెరుమాణ" మిస్టర్ డి. ఎల్. సిమన్ సింగో దీని అధ్యక్షుడు. ఇండియన్‌లను లంక నుంచి తరిమివేయడం ఈ పార్టీ లక్ష్యం.

కొలంబో శివారు పెల్లవాటైలో త్రి సింహళ పార్టీ అధ్యక్షాన ఈ మధ్య జరిగిన బహిరంగసభలో మెండిస్ అనే బౌద్ధభిక్షువు మాట్లాడుతూ తమ ఉద్యమం జాఫ్నా తమిళులపైకాని, జాఫ్నా ముస్లిములపైకాని గురిపెట్టలేదని, అక్రమంగా లంకకు వలసవచ్చి సింహళీయుల రక్తం పీల్చివేసిన సింహళీయేతరులను ప్రతిఘటించడానికే ఉద్దేశించబడిందని అన్నాడు. లంకకు పీడగా పరిణమించిన భారతీయులను ప్రభుత్వం ఎందుకు వెళ్ళగొట్టడం లేదో తెలియకుండా వున్నదన్నాడు.

భారతీయులు దీపావళి పెళ్ళేవరకు వారి దుకాణాలను బహిష్కరించవలెనని శ్రీమతి గుణశేఖర్ నొక్కి వక్కాణించింది.

కొలంబో లోని వివిధ ప్రదేశాలలో కూడా ఇటువంటి విద్వేషపూరితమైన ఉపన్యాసాలు ఇవ్వబడుతున్నవి. కొన్నిచోట్ల భారతీయుల వ్యాపారసంస్థలను బహిష్కరిస్తున్నారు. శాంతిభద్రతలకు ప్రమాదం వాటిల్లేటట్లుకూడా వుంది.

లంకలో తమిళుల ఆధ్వర్యంలో వున్న రాజకీయ పార్టీ లన్నింటిని ఒక్క పార్టీగా రూపొందించడంపై లంక పార్లమెంటులోని తమిళసభ్యులు జులై మొదటివారంలో సభ జరుపబోతున్నారు.

చెన్నపురిలో చర్చలు

మద్రాసు, జూన్ 17—లంక భారతీయుల సమస్యపై ఇండియా, మద్రాసు, ప్రభుత్వాల ఉన్నతాధికారుల మధ్య నేడు ఇక్కడ చర్చలు ప్రారంభమౌతవి.

ఇండియా ప్రభుత్వం విదేశ వ్యవహారాల కామన్‌వెల్తు శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. దత్తు, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాడార్, లంకలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయంలో ఫస్ట్ సెక్రటరీ శ్రీ వి. సిద్ధార్థాచారి ఈ చర్చలలో పాల్గొంటారు.

శ్రీ దత్తు, శ్రీ సిద్ధార్థాచారి నిన్ననే మద్రాసు చేరుకొన్నారు.

ఏ పౌరసత్వం లేని మరొక వ్యక్తి సమస్య

("ఆంధ్రపత్రిక" విలేకరి)

కొలంబో, జూన్ 16—రంగూన్ వెళుతూ కొలంబోలో ఆగిన ఎస్. ఎస్. ఇంచేకెధర్ అనే వరకుల నౌకలో ఏ పౌరసత్వంలేని ఒక వ్యక్తి రేవు అధికారులకు ఆశ్చర్యం కలిగించాడు.

విదేశ నౌక ఏదైన కొలంబో వచ్చినట్లయితే వెంటనే నావికుల పేర్లను, జాబితా రేవు అధికారులకు అందజేయాలి. "ఇంచ్‌కేధర్" మాస్టర్ అందజేసిన జాబితాలో నౌక చీఫ్ ఆఫీసర్‌కు ఏ పౌరసత్వం లేనట్లు పేర్కొనబడింది. అయన అసలు పోలెండు జాతీయుడు. హాంగ్‌కాంగ్‌లో రిజిస్టరు చేయబడిన ఈ బ్రిటిష్ కంపెనీ నౌకలో ఉద్యోగానికి అతడు వచ్చినప్పుడు. ఏ పౌరసత్వం లేనివాడుగా పరిగణించబడినాడు, ఏదైన రేవులో ఆయన కాలు పెట్టాలీ అంటే ముందు పోలీసుల అనుమతి పొందాలన్నమాట. ఏ పౌరసత్వం లేని వ్యక్తులను పోలీసులు వెంటాడుతూ వుంటారు.

కొరియా సభ వైఫల్యం

భావికర్తవ్యంపై వాషింగ్టన్ వర్గాల చర్చలు

వాషింగ్టన్, జూన్ 15—జెనీవాలో కొరియాపై జరుగుతున్న చర్చలు నిలిపివేయబడి, ఆ సమస్య పరిష్కారార్థం తిరిగి మిత్రరాజ్యసమితికి పంపబడాలని సమితితరపున కొరియాకు సేనలను పంపిన 16 మిత్ర రాజ్యాలు నేడు చేసిన సూచన వాషింగ్టన్ వర్గాలవారికేమీ ఆశ్చర్యం కలిగించలేదు.

అయితే, ఈ విషయమై భావి కర్తవ్యం ఏమిటని ఇప్పుడు వారు తర్జనభర్జనలు చేస్తున్నారు.

కొరియా ఏకీకరణ సమస్య. మిత్రరాజ్యసమితిలో శాంతియుతంగా పరిష్కరించబడగలదనే విషయమై ఆశలు ఇదివరలో కంటె ఇప్పుడు మరింత సన్నగిలాయని చెప్పవచ్చు.

కొరియా యుద్ధ విరమణ ఒడంబడికలోని 60 వ ఆర్టికిల్‌లో సూచించబడిన రాజకీయ సమావేశంగా జెనీవా సమావేశాన్ని అమెరికన్ నాయకులు పరిగణించారు. కనుక, ఇప్పుడు కొరియాసమస్య తిరిగి సమితికి పంపబడాలని నిర్ణయించబడిడంతో ఆ రాజకీయ సమావేశం విఫలమైందనీ, 1950లో కొరియా యుద్ధం ప్రారంభమైననాటి వ... ఏర్పడిందనీ అమెరికా వి... యోద్యోగులు భావిస్తున్నా...

ఈ విధంగా ప్రా... ప్రతిష్టంభన కొనసా... సమస్యల పట్ల... కూడా చేర్చబడి సమావేశం అక్కడ చర్చలుకూడా దానికి ఎంతకా...న్నారు.

"హైడ్రోజన్ బాంబును మొదట తయారు చేసింది రష్యా"

కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీ వివరణ

లండన్, జూన్ 15—"రష్యా తన శత్రువులకంటె ముందుగా హైడ్రోజన్ బాంబును నిర్మించిం"దని సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి మిస్టర్ నికిటా క్రుశ్చెవ్ ప్రాగ్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ వెల్లడించాడు. రష్యను భాషలో ఆయన చేసిన ప్రసంగాన్ని ప్రాగ్ రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

కమ్యూనిస్టుపార్టీ అగ్రశ్రేణిలో ఒకడుగా పరిగణించబడుతున్న మిస్టర్ క్రుశ్చెవ్ తన ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"శాంతిని ఒకరు సాధించాలేకాని అదంతట అది రాదు. శాంతికోసం మన పరిశ్రమలను వృద్ధి చెయ్యాలి. పారిశ్రామికోత్పత్తిని, వ్యవసాయాన్ని అభివృద్ధి పరచాలి. సాయుధ సేనలను ఇంకా బలవత్తరమైనవిగా చేయాలి.

మనం చేయకలిగినదంతా చేశాము. పరమాణుశక్తిని ఉత్పత్తి చేయకలిగాము. యాటంబాంబును కనిపెట్టాము. కాపిటలిస్టులకంటె ముందే హైడ్రోజన్ బాంబును తయారుచేసి వుంచాము. ఇక మనం వారిని చూసి బెదర నవసరంలేదు."

హైడ్రొజన్ బాంబు తెచ్చిన సమస్యలు

చర్చిల్ వివరణ

లండన్, జూన్ 15—హైడ్రొజన్‌బాంబు నిర్మాణం వల్ల ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలుగాని, రష్యాగాని యింతవరకు పరిష్కరించలేకపోయిన సమస్యలు పెక్కు ఉత్పన్నమైనవని నేడు కామన్సు సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ పేర్కొన్నారు.

ఏదైనా మిత్రరాజ్యం యాటం లేక హైడ్రొజన్ బాంబు ప్రయోగానికి గురైతే అక్కడి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా ఎట్టి పరిపాలనా సంస్థను ఏర్పాటుచేయడానికి ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలు ఆలోచించినవని లేబర్ సభ్యుడు మిస్టర్ థామస్ రీడ్ ప్రశ్నించగా చర్చిల్‌పై సమాధానం చెప్పి ఆ విషయం జాతీయ ప్రభుత్వాలే ఆలోచించవలసి వుంటుందని, అంతమాత్రంచేత ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల బాధ్యత తీరిపోయిందని భావించ నవసరం లేదని కూడా అన్నారు.

అమెరికా నివేదిక

లండన్, జూన్ 16—పసిఫిక్ ప్రాంతంలో ఇటీవల జరిపిన హైడ్రొజన్ బాంబు ప్రయోగ పరిశోధనలవల్ల మార్షల్ దీవుల వాసుల ఆరోగ్యంలో కలిగిన పరిణామాలపై మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘానికి ఒక నివేదికను అమెరికా సమర్పించదలచిందని వార్తలు వచ్చినవి.

బుగాండారాజు (కబాకా) ప్రవాసానికి పంపబడినందుకు నిరసనగా కాంపాలాలో (ఉగండా) దౌర్జన్యకారుల చర్యలు మితిమీరిపోతున్నవి. గత ఆదివారంరాత్రి కాంపాలాలో ఒక భారతీయ వర్తకుని దుకాణంలో పదుగురు కొన్ని వారిపై దౌర్జన్యాలు జరిపినారని, భారతీయ వర్తకులవద్ద ఏమీ కొనవద్దని హెచ్చరికలు చేసినారని కాంపాలా వార్త.

అజంతా

సంప్రదాయకమైన నాణ్యత

ఈ ముచ్చటగా శోభించే నిగ అజంతా రోజులది. ఇప్పుడు నేర్పుగామార్చి నేడు వాడుకలో వుంది. విశేష నాణ్యతవలన టామ్‌కో సువాసన కొబ్బరి నూనె 20 ఏళ్లకు పైగా భారతీయ సంసారాలలో ఒక సాంప్రదాయమైంది.

టామ్‌కో సువాసన కొబ్బరినూనె, మరియు తలరుద్దు లోషన్

నాణ్యత, పొదుపు మరియు ఉపయోగములకు గుర్తు.

A TATA PRODUCT

టాటా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్.

ఇండియా పెట్టుబడితో-ఇండియా నిర్వహణక్రింద-ఇండియాలోనే తయారవుతున్నది.

సింధియా

మద్రాసు – రంగూన్ సర్వీస్
ఎస్. ఎస్. "జలదుర్గ"



పై స్టీమరు ప్రయాణీకులతో మద్రాసు నుండి రంగూనుకు 3-7-54 న బయలుదేరనున్నది. డెక్కు ప్రయాణీకులకు ఈ స్టీమరులో పరిమితమైన నంబర్లో బంకులు అమర్చబడినవి. మిగతవివరాలకు దిగువవారిని కలుసుకొనండి

ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 టెలిఫోన్: నెం. 4972/3 Telegram: "JALANATH"
డెక్ ప్యాసింజర్ బ్రోకర్లు:
ఓ. ఎస్. సతక్ తంబి మారికార్ అండ్ కో.,
25, ఎర్రబాలుచెట్టి వీధి, జి. టి. మద్రాసు
Telegrams: "PEACE" Telephone: No 4728

"ఎంతో తెల్లనిది—ఎంతో శుద్ధమైనది—లక్స్ టాయ్‌లెట్ సబ్బుయొక్క నురగ ఎంతో మెత్తగాను, సువాసనగాను ఉంటుంది"

అని ఎం. వి. రాజమ్మ చెప్పుచున్నది

బొంబాయి నగర భవితవ్యం

మహారాష్ట్రంలోనే చేర్చి తీరాలని శ్రీ గాడ్గిల్ అభిభాషణ

అహమ్మద్‌నగర్, జూన్ 16—సంయుక్త మహారాష్ట్రం ఏర్పడితే బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా నిర్మించాలనే ఆందోళన కేవలం పెట్టుబడిదార్ల, స్వప్రయోజనపరుల తంత్రాంగమేనని, తమ ఆర్థిక, రాజకీయ ప్రాబల్యాన్ని కాపాడుకోడానికి వారీ చర్యకు పూనుకొంటున్నారని పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నిన్న రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభలో వక్కాణించారు.

అహమ్మద్‌నగర్ పట్టణ కాంగ్రెస్ సంఘం వారిచే ఈ సభ ఏర్పాటు చెయ్యబడింది.

సంయుక్త మహారాష్ట్రంలో బొంబాయి చేరడం అపేక్షణీయమేకాక, అనివార్యం కూడానని, ఇలాచేస్తే వాణిజ్య పారిశ్రామిక రంగాలలో బొంబాయికి గల ప్రాధాన్యం తగ్గిపోతుందనే ఆందోళన అర్థం లేనిదని చెబుతూ మద్రాసు, కలకత్తా బెంగళూరులవంటి పెద్ద బహు భాషా నగరాల విషయంలో అమలు జరచని సూత్రాన్ని ఒక్క బొంబాయి విషయంలో మాత్రం ఏల అమలుపరచాలని ఆయన అడిగారు.

భాషారాష్ట్రాల పునర్నిర్మాణం జరిగే టప్పుడు బొంబాయిని మహారాష్ట్రంలో చేర్చటం, హైదరాబాద్‌ను విచ్ఛిన్నం చెయ్యటం అపేక్షణీయమేకాక, అనివార్యం కూడానని ఆయన పేర్కొన్నారు.

బొంబాయి పౌరసభ ప్రతిపాదన

బొంబాయి, జూన్ 14—ఇండియాలో రాష్ట్ర పునర్నిర్మాణం పట్ల అభిప్రాయం ఇచ్చే నిమిత్తం 1918 లో ఏర్పరచబడ్డ బొంబాయి పౌరసమితి ఫజల్ ఆలీ కమిషన్‌కు ఒక నివేదికను సమర్పిస్తూ, భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలను నిర్మించే విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించి, బొంబాయినగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చాలన్న సంయుక్త మహారాష్ట్ర సభ తీర్మానాన్ని ఈ సమితి తీవ్రంగా ఖండించింది.

ఒకవేళ బొంబాయిరాష్ట్రాన్ని దురదృష్టవశాత్తు భాషాప్రాతిపదికపై విభజించడమే సంభవిస్తే అప్పుడు బొంబాయినగరానికి ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వబడాలని ఈ సమితి కోరింది.

న్యూఢిల్లీ, జూన్ 15—అంతర్జాతీయ గోధుమ ఒడంబడిక ఫలంగా నిర్ణయించబడ్డ గోధుమ కనీసపు ధరను తగ్గించవలసినదిగా రేపు లండన్‌లో జరగనున్న సమావేశంలో ఇండియా కోరగలదని తెలుస్తున్నది.

ఇంక్స్ లేబొరేటరీస్, బెంగుళూరు-3



జామా ఆయిల్ & రబ్
...లము మొదలగు వ్యాధులకు
జామా ఇన్‌హేలర్ జలుబుకు...
AMARCHAND SOBACHAND POST BOX 518, MADRAS-3.

అతిమూత్ర వ్యాధి వారం రోజులలో నెమ్మదించును.

మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే. దీని పాం...

బ్యాంకి ఉద్యోగుల అవార్డులో సవరణలు

వెంటనే జరగాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 16—అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘం కార్యదర్శి నేడొక ప్రకటన చేస్తూ బ్యాంకి ఉద్యోగుల కోర్కెలను అంగీకరించనప్పుడు, ఉద్యోగులను సంప్రతించకుండా ప్రభుత్వం వ్యవహరించినప్పుడు దేశవ్యాపితంగా సమ్మె సాగగలదని హెచ్చరిక చేశారు. దేశంలోని 65,000 మంది బ్యాంకి ఉద్యోగులలోను 60,000 మందికి ఈ సంస్థ ప్రాతినిధ్యం వహిస్తున్నది.

లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ అవార్డును అమలు జరుపుతూనే ఇప్పుడున్న సౌకర్యాలను వారు అనుభవించేటట్లు చూడాలని వీరు కోరుతున్నారు. ఆ వార్డును కూడా తగు రీతిని ప్రభుత్వం సవరించగలదని తాను భావిస్తున్నట్లు చెబుతూ మూడు వారాలలో తమ సంస్థ వారు తమ వాదన వివరాలను ప్రభుత్వానికి అందజేయగలరని అన్నారు. ట్రిబ్యునల్ అవార్డు వల్ల నూటికి 48 మంది వేతనాలను రూపాయి మొదలు 100 రూ. వరకు తగ్గించి, మొత్తంమీద 50 రూ లకు మించని పెరుగుదలను ఖాయం చేసిన దన్నారు. 20 సంవత్సరాలకు పైగా సర్వీసు చేసిన వారి జీతంలో 80 రూ. వరకు కోత జరిగినదని అన్నారు. కేవలం బ్యాంకి సిబ్బంది ఖర్చుమాత్రమే పెరగలేదని, బ్యాంకిల లాభాలు కూడా పెరిగినవని అన్నారు.

ఈ అవార్డు వల్ల కొత్తగా ఉద్యోగంలో చేరినవారికి లాభం కలదనిఅంటూ నిర్ణీతమైన గడువు 120 రోజులలోగానే అవార్డును కేంద్రం సవరించాలని విజ్ఞప్తిచేశారు. తాము ప్రశాంతంగానే వ్యవహరించదలచామని చివరి ఆయుధంగానే సమ్మెను ప్రయోగించగలమని కూడా అంటూ తాను కింది వివరించిన మూడు కోర్కెలను కోరుతున్నా మన్నారు.

"(1) అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంస్థను, దాని అనుబంధ సంఘాలను గుర్తించాలి (2) ఉద్యోగులు ఇప్పుడు పొందుతున్న జీతాలు, సౌకర్యాలు తగ్గించకుండా ట్రిబ్యునల్ అవార్డు అమలు (3) ఇప్పుడు ఉద్యోగులకు గల హక్కులు, అవకాశాలు యథాతథంగా కొనసాగాలి."

ఇండియాలో ప్రైవేటు పరిశ్రమలకు అమెరికా సాంకేతిక సహాయం

—ఢిల్లీలో ఒడంబడికపై సంతకాల సంపూర్తి

న్యూఢిల్లీ, జూన్ 16—

భారతీయ పరిశ్రమల అభివృద్ధికి—ముఖ్యంగా ప్రైవేటు విభాగానికి చెందినవాటి అభివృద్ధికి—సాంకేతిక సహాయాన్ని సమకూర్చే నిమిత్తం అమెరికా ప్రభుత్వంతో నేడు ఇండియా ఒక ఒడంబడిక చేసుకొన్నది.

ఇండియాలోని పరిశ్రమల ఉత్పత్తిని పెంచడానికి, నిర్వహణను సమర్థం, శక్తివంతం చెయ్యడానికి ఈ ఒడంబడిక క్రింద అమెరికా సాంకేతిక సహాయం లభిస్తుంది.

ఈ సహాయం 8,05,000 డాలర్లుగా వుంటుంది. ఇది ఉత్పత్తి దళాలు, ఆయా పరిశ్రమలలో నిపుణులు, అవసరమైన పరికరాలు, యంత్రాది సామగ్రి, సాహిత్యం రూపంలో అందజేయబడుతుంది.

ఇండియాలోని లోహ పరిశ్రమ అభివృద్ధికి అనగా-ఉత్పత్తిని, నాణ్యాన్ని, కార్యనిర్వహణ సాంకేతిక ప్రమాణాలను పెంచడానికి చేయబడే కృషికి తోడ్పడడంకోసం అమెరికానుంచి నాలుగు ఉత్పత్తిదళాలు, ఒకఉత్పత్తి ఇంజనీరు పంపబడగలరు.

న్యూస్ ప్రింటు పరిశ్రమకు, ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లోని నేషనల్ న్యూస్ ప్రింటు పేపరు మిల్లులు కంపెనీకి (నేపా మిల్లులకు) తోడ్పడే నిమిత్తం ఒక ఉత్పత్తి, నిర్వహణ దళం, ఐదుగురు ఇంజనీర్లు పంపబడగలరు

సాంకేతికసహాయం, దానితోపాటు వ్యాపార, సాంకేతిక విషయాలకు చెందిన సాహిత్యం అమెరికానుంచి ఇండియాకు లభించగలదు.

ఈ ఒడంబడికపై అమెరికా ప్రభుత్వం తరపున ఇండియాలోని అమెరికా సహకార మిషన్ ఆక్టింగు డైరక్టరు మిస్టర్ ఎల్ వాడేల్త్రాం, ఇండియా ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహం గార్లు సంతకాలు పెట్టారు.

'ఇండియన్ యూనియన్ ఫైనాన్సు కార్పొరేషన్'

ప్రభుత్వ సంస్థ కాదని ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 15—ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖ క్రింది విధంగా నేడొక ప్రకటన చేసింది:

"ఇండియన్ యూనియన్ ఫైనాన్సు కార్పొరేషన్" అనే పేరుతో న్యూఢిల్లీలో వడ్డీ వ్యాపారం చేస్తున్నవారిని గురించి వివరాలు తెలియజేయవలసిందిగా అనేకమంది ఇండియా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆ సంస్థ ఇండియన్ కంపెనీల చట్టం క్రింద గాని బ్యాంకింగు కంపెనీల చట్టంక్రిందగాని రిజిష్టరు చేయబడలేదని ఇండియా ప్రభుత్వానికిగాని, ప్రభుత్వంలోని ఏ శాఖకు—శాఖకుగాని ఆ సంస్థతో సంబంధంలేదని ఎల్లరు గ్రహించాలి."

చేతివృత్తులలో తయారైన వస్తువులు

ఎగుమతిని ప్రోత్సహించడానికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు

రాంచీ, జూన్ 14—ఇండియాలో చేతివసులలో తయారైన వస్తువులు విదేశాలకు ఎగుమతి చేయుండడానికిగాను "ఎగుమతుల ప్రోత్సాహసంస్థ" నొకదానిని ప్రారంభించాలని నేడిచ్చట సమావేశమైన అఖిలభారత చేతివృత్తుల బోర్డువారు నిర్ణయించారు. రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి బోర్డు చెయిర్మన్ శ్రీమతి కమలాదేవి అధ్యక్షత వహించారు. ఎగుమతులను పోత్సాహించడానికిగాను సెప్టెంబరు నెలలో మాస్కోలోను, హెల్సింకీలోను ఇండియా చేతివృత్తుల ప్రదర్శనాలను ఏర్పాటు చేయాలని కూడా బోర్డువారు తీర్మానించారు. ఈ నెలలోనే శ్రీనగర్‌లో కూడా ఒక ప్రదర్శనాన్ని, మార్కెటింగ్ కేంద్రాన్ని ప్రారంభించ దలచారు కూడా

వీరు స్థాపించదలచిన ఎగుమతుల ప్రోత్సాహసంఘం రిజిష్టర్డుసంస్థగా వుంటుంది. అన్ని రాష్ట్రాలకు కార్పొరేషనులు, సహకార సంస్థలు వగైరా అన్నిటికి వీటిలో సభ్యత్వం వుంటుంది ఈ సంస్థ డైరెక్టర్లబోర్డులో 15 మంది సభ్యులు వుంటారు. అందులో అఖిల భారత చేతివృత్తుల బోర్డునుంచి 5, అనధికార సంస్థలు ఎన్నికచేసినవారు 5, కేంద్రం నామినేట్ చేసేవారు 2, రాష్ట్రాల ప్రతినిధులుగా 3 వుంటారు.

వచ్చేఏడాది ఇండియాలో చేతివృత్తుల ప్రదర్శనం ఏర్పాటు చేయడానికిగాను శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీమతి ఆర్. కె. నెహ్రూ, కేంద్రవాణిజ్య శాఖకు చెందిన శ్రీ పణిక్కర్, బీహారు, యు. పి. కాశ్మీర్ ప్రతినిధులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు.

బోర్డు సమావేశం జరిగిన తరువాత అఖిల భారత చేతి వృత్తులబోర్డువారు ఏర్పాటుచేసిన రెండవ అఖిలభారత మార్కెటింగ్ సమావేశానికి శ్రీమతి కమలాదేవి ప్రారంభోత్సవం చేశారు. అన్ని రాష్ట్రాల ప్రతినిధులు, వాణిజ్య మండలులు, సహకార సంఘాలు, మార్కెటింగ్ సంస్థలు వగైరాల సభ్యులు ఈ సమావేశానికి హాజరైనారు.

శ్రీమతి కమలాదేవి ఈ సమావేశంలో మాట్లాడుతూ ఇండియా చేతివృత్తులను గురించి సర్వే చేసిన నిపుణుల నివేదికను బోర్డువారు పరిశీలిస్తున్నారన్నారు. కెనడాకు ఎగుమతులను గురించి ప్రస్తావిస్తూ ఇండియాలో చేతివృత్తులలో తయారైన 15 లక్షల రూపాయల విలువగల సరుకులను కొలదికాలంలోనే కెనడా దిగుమతి చేసుకొనగలదన్నారు. ఎగుమతుల ప్రోత్సాహ సంఘంవారు అన్ని సంస్థలతోను సన్నిహిత సంబంధాలను కలిగించుకొని తగినసహాయంచేయగలరన్నారు.

చేతితో తయారుచేసే వస్తువుల డిజైనులను ...ని ప్రస్తావిస్తూ సాంప్రదాయంగా వస్తున్న ...పాడాలని ప్రతినాన్నం వాటిని ...విజ్ఞప్తి చేశారు. డిజైనులకు ...అనేది స్థాపించవలసిన ...కానికి దానివల్ల చేతి ...సం ఏదీ వుండదని

...ను పరిశీలించి ...ప్రోత్సహించ ...బీని నియ... ...వతి సౌక... ...ను సభ్యులు

లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీలలో క్రమశిక్షణ

—జవాహర్‌లాల్ నెహ్రూ సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 16—

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీల సభ్యులలో క్రమశిక్షణ అత్యావశ్యకమని, ప్రధానిని కాని, రాష్ట్ర ముఖ్యమంత్రిని కాని వారు తమ నాయకునిగా భావించి, గౌరవించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నొక్కి వక్కాణించారు.

ఢిల్లీ కాంగ్రెస్ వ్యవహారాలపై సుదీర్ఘంగా వ్యాఖ్యచేస్తూ, దేశంలోని శాసనసభ్యులందరు సత్ప్రవర్తన విషయంలో పాటించదగు కొన్ని సూత్రాలను పండిట్ నెహ్రూ నిర్దేశించారు: అవి:

(1) పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం సమష్టి బాధ్యతతో వ్యవహరించవలసి వుంటుంది. ప్రతి మంత్రి ప్రభుత్వంలో వున్నంతవరకు యితర మంత్రులను సమర్థించవలసి వుంటుంది. అలాగే ముఖ్యమంత్రి తక్కినమంత్రులను సమర్థించవలసివుంటుంది. మంత్రివర్గ సమావేశాలలో ఎవరి అభిప్రాయాలను వారు ప్రకటించినా, బయటమాత్రం ప్రభుత్వం ఒక్క బాటిపై నడుస్తున్నట్లు వ్యవహరించాలి. ఒక మంత్రి మరొక మంత్రిని ప్రతికూలించడం కాని, కనీసం ప్రతికూలిస్తున్నట్లు అభిప్రాయం కలిగించడం కాని తగదు. ప్రభుత్వానికి సంబంధించిన వివాదాస్పద విషయాలలో మంత్రు లెవరూ తటస్థంగా వుండిడమనే ప్రసక్తి లేదు.

(2) ముఖ్య మంత్రి కాని, ప్రధాని కాని ప్రభుత్వానికి మూలస్తంభం వంటివాడు. అతడే పార్టీ నాయకుడు ఒక వర్గానికి మాత్రం కాక, మొత్తం పార్టీకి అతడు నాయకుడుగా వుండాలి, పార్టీ సభ్యులందరు అతణ్ణి తమ నాయకునిగా భావించి, గౌరవించాలి.

(3) చర్చలకు, సంప్రతింపులకు పూర్తిగా అవకాశ ముండాలి మంత్రులు పార్టీతో సాన్నిహిత్యం కలిగి వుండడం అవసరం. ఇందు నిమిత్తం అవసరమైతే పార్టీ సమావేశాలు తరచు జరుపుతూ వుండాలి. పార్టీ సమావేశం నెలకొకసారి జరగడం అవసరమా కాదా అనే విషయమై వాదోపవాదాలు జరగడం

తెలియజెయ్యాలి ప్రభుత్వం ఏదో దాచిపెడుతున్నదనే అభిప్రాయం ఎవరికీ కలగకూడదు

(6) ప్రజలకు శ్రద్ధాశక్తులుకల ఏ విషయంలో నైనా తీవ్రమైన ఆరోపణలు జరిగితే వెంటనే వాటినిగురించి విచారణజరిపి అవసరమైతే చర్య తీసుకోవాలి.

(7) పార్టీ నాయకుడు, పార్టీ విషయంలోనే కాక, మొత్తం అసెంబ్లీ విషయంలోనే నిర్వర్తించవలసిన కొన్ని విధులున్నాయి అలాగే పార్టీ సభ్యులు, అసెంబ్లీ సభ్యులుకూడా నాయకుని విషయంలో నిర్వర్తించవలసిన బాధ్యతలు, విధులు కొన్ని వున్నాయి. వీటిని ఎల్లరు జ్ఞాపకముంచుకోవాలి

తిరుపతిలోని ఫైర్‌స్టేషన్ భవనం శిథిలం

తిరుపతి, జూన్ 15—తిరుపతిలో ఆంధ్ర ఫైర్ స్టేషన్‌వున్న పెంకుటిల్లు నేటి వుదయం సుమారు 9-30 గంటలకు కూలిపోయింది ఈ సందర్భంలో ఫైర్ ఇంజనులు, ఇతర పరికరాలు పాడయినవి.

అదృష్టవశాత్తు భవనంలో వున్నవారెవ్వరికీ దెబ్బలు తగలలేదు. భవనం కూలిపోతున్న చప్పుడు వినగానే వారు అక్కడనుంచి సురక్షిత ప్రాంతానికి పరుగెత్తారు.

ఎలెక్ట్రికల్, టెలిఫోన్ పరికరాలు పాడయిపోయినవి. ఇదివరకే భవనంలోని దూలాలు, వాసాలు, తలుపులు, కర్ర సామగ్రి చెదలుతినివేసినవి.

ఆంధ్ర, మద్రాసు సరిహద్దు తగాదాలకు పరిష్కార మార్గం

"సత్యాగ్రహం" ప్రారంభించాలనే బెదరింపు పట్ల శ్రీ నాడార్ తీవ్ర నిరసన

రాణిపేట, జూన్ 16—ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలమధ్య సరిహద్దు తగాదాల పరిష్కారానికి "సత్యాగ్రహం" గాని, లేదా ప్రత్యక్ష చర్యలు గాని ప్రారంభించాలని బాధ్యతారహితంగా మాట్లాడడాన్ని తీవ్రంగా విరసిస్తూ, ఆ విధంగా మాట్లాడడంవల్ల వివాదాస్పదమైన ప్రాంతాలలోని తమిళులకు చెప్పనలవికాని హాని కలుగుతుందని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాడార్‌గారు నేడిక్కడ గట్టిగా హెచ్చరించారు.

ఈ విషయంలో సరిహద్దు నిర్ణాయక సంఘాన్ని నియమించవలసిన ఆగత్యాన్ని గురించి కేంద్రానికి మద్రాసు ప్రభుత్వం ఇదివరకే గట్టిగా తెలియజేసిన సంగతిని ముఖ్యమంత్రి ప్రజలకు జ్ఞప్తికి తెచ్చారు.

ఈ సమస్యను ఫజల్‌ఆలీ కమిషన్‌వారు కూడా పరిశీలించి తగు సూచనలు చేస్తారని ఆయన చెప్పారు.

ఈ సమస్యను తగు రీతిగా పరిష్కరించగలదనే విశ్వాసాన్ని ప్రజలు ప్రభుత్వంపై కలిగివుండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం ఆవేశాలను రెచ్చగొట్టవలసిన అవసరంలేదని శ్రీ నాడార్ తెలిపారు.

కేంద్రంలో శ్రీ నెహ్రూ, ఆంధ్ర ప్రభుత్వానికి శ్రీ ప్రకాశంగారు నాయకత్వం వహించి వుండగా ఈ సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించు కొనడంలో ఎట్టి చిక్కు వుండబోదని శ్రీ కామరాజ నాడార్‌గారు తెలిపారు.

శ్రీ మాడపాటి హనుమంతరావుగారిపై క్రమశిక్షణ చర్య?

సికిందరాబాద్, జూన్ 16—ఇటీవల హైదరాబాద్ నగరంలో కమ్యూనిస్టులు ఏర్పాటు చేసిన విశాలాంధ్ర మహాసభలో పాల్గొన్నందుకు సంజాయిషీ ఇవ్వాలని హైదరాబాద్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వాసుదేవ నాయక్ ప్రముఖకాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, సర్దారుల్లా ఖాన్‌లకు తాఖీదు పంపాడని తెలుస్తున్నది.

రాష్ట్ర పునర్నిర్మాణం విషయంలో కాంగ్రెస్‌వారు వ్యక్తిగత అభిప్రాయాలు ప్రకటించడానికి అనుమతిస్తూ, యితర రాజకీయ పక్షాలతో చేరి తమ అభిప్రాయాలు ప్రకటింపరాదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆదేశించడం పాఠకులకు విదితమే.

జిల్లా ప్లానింగ్ కమిటీలు

జులై నాటికి ఏర్పాటు కావాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశం

కర్నూలు, జూన్ 15—జాతీయ విస్తరణ కార్యక్రమం అమలు జరుగుతున్న ప్రతి బ్లాకుకు ప్రత్యేకంగా బ్లాక్ ప్లానింగ్, డెవలప్‌మెంట్ కమిటీ ఏర్పాటు కావాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు చెయిర్మన్‌గా వుంటారు. పంచాయతీల ప్రతినిధులు నలుగురు, సకలార్థ సాధక సహకార సంఘాల ప్రతినిధులు ఇద్దరు, వ్యవసాయదారుల ప్రతినిధులు ఇద్దరు, హరిజన ప్రతినిధులు, హరిజన సంక్షేమ కార్యక్రమాలలోను, మద్యనిషేధ కృషిలోను పాల్గొనే వారి ప్రతినిధులు ఆరుగురికి మించకుండాను సభ్యులుగా వుంటారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు ఎక్స్ఆఫీషియో కార్యదర్శిగా పని చేస్తారు. ఇలా మొత్తం ఈ కమిటీ సభ్యుల సంఖ్య 25 మందికి మించకుండా వుండాలని నిర్ణయం జరిగింది.

జిల్లా ప్లానింగ్ కమిటీలు, వాటి ఉపసంఘాలు, జాతీయ విస్తరణ కార్యక్రమం అమలు జరిగే చోట బ్లాక్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి 1954 జులై ఒకటవ తేదీనుంచి వాటిని పని చేయించాలని జిల్లా కలెక్టర్లను ఆంధ్ర ప్రభుత్వం కోరినది కూడా.

రేడియో

(జూన్ 19, శనివారం)

విజయవాడ 367.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు రిలే; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు రిలే; 1-30 మద్రాసు రిలే; 1-40 (హిం. తె. వా); 4-0 వనితావాణి కార్యక్రమం; సాయంత్రం 5-30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ (గా); 6-0 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-తొలకరి: పాట; విశేషా లేమిటి; జంతువుల నేర్పగల పాఠాలు: విశ్వాసము-ప్రసంగం: బి. వి. రామానుజులు-ప్రకటనలు; ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 (రి); 8-0 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ (గా); 8-30 శకుంతలా ఆనందరావు; 9-0 (ఆం. వా); 9-15 శహన రాగప్రస్తారము — వయొలా: నిలయవిద్వాంసుడు (వాద్యబృందంతోసహా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే) సాత్తూర్ ఎ.జి.సుబ్రహ్మణ్యం; 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 ఎ. సుందరేశన్; 8-0 (ఆం. వా); 1-0 మధ్యాహ్నం మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 ఎన్. డి. గోమతి (గా); 2-45 (రి); సాయంత్రం 5-30 లాల్‌గుడి అలమేలు మహాలింగం (వ); 6-0 (ఆం.వా)-స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 పి. జయమణి (గా); 7-0 (స్థా. రి); 7-30 పుస్తక విమర్శనం: పుస్తకసమీక్ష-వి. ఎస్. చెంగల్వరాయపిళ్లై; 7-45 జంత్రసమ్మేళనం; 8-0 (రి); 8-15 మన్నార్‌గుడి ఆర్. సాంబశివన్ (గా); 9-0 (ఆం. వా); 9-15 వి. ఆర్. గజలక్ష్మి (గా); 10-0 (స్థా. రి); 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రి); 7-30 బాలానందం — నిర్వహణ: న్యాపతి కామేశ్వరి; మధ్యాహ్నం 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (వీ); 4-30 (రి); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్థా. రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-30 పుస్తక సమీక్ష-పి.ఆర్. పి. ఫ్రాన్సిస్; 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 ఎమ్. వి. సంపత్కుమార్; 7-45 జీనత్ బేగమ్ (పు); 8-0 (ఆం. హిం. వా); 8-30 మహమ్మద్ యాకూబ్ (తు. దా); 8-45 జీనత్ బేగమ్ (పు. గీ); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 సరోజావామన్ (గా); 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 యు కృష్ణమూర్తి (గీ); 5-45 భజనగోష్ఠి; 6-30 (రి). 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ—ఆముక్తమాల్యద: కావ్యపఠనం; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ — పల్లెపదుచు: వాక్చిత్రము; భజనగోష్ఠి; విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు; 8-15 జీనత్ బేగమ్ (పు); 8-30 మహమ్మద్ యాకూబ్ (తు); 8-45 జీనత్ బేగమ్ (పు); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

జులైలో వ్యవసాయ శాఖామంత్రుల మహాసభ

న్యూఢిల్లీ, జూన్ 15—రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రుల ద్వితీయ మహాసభ జులై 14, 15 తేదీలలో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన జరుగుతుంది.

అఖిల భారత కర్షక సంస్థను నెలకొల్పడం కోసం చర్చలు జరుపడానికి మంత్రులు తమ వెంట కొందరు రైతులను పిలుచుకొని రావాలని డాక్టర్ దేశ్‌ముఖ్ ఆదేశించాడట.

రాబిన్ హుడ్



దాని ధరకు సర్వోత్తమమైన ఇండియాలో తయారైన సైకిల్
శ్రేష్ఠతకు తార్కాణం
రాలే
సెన-రాలే
డిస్ట్రిబ్యూటర్లు: సెన్ అండ్ పండిట్ లిమిటెడ్.

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగు ఏజెంట్లు:
ది సింధియా స్టీం నావిగేషన్ కం॥ లి॥
మద్రాసు-నాగపట్టణం-మలయా
S. S. "జలగోపాల్"
మద్రాసు నుండి 24-6-54 నాగపట్టణం నుండి 25-6-1954 బయలుదేరును.
కేబిను వసతి పూర్తిగా బుకింగ్ అయినది సరాసరి కంపెనీ ఏజంట్లవద్ద బర్తులులేని ప్యాసేజి టిక్కెట్లు తీసుకొనవచ్చును.



బర్తులులేని ప్రయాణీకులకు ఈ స్టీమరులో పరిమితమైన సంఖ్యలో బంకులు అమర్చబడినవి. చార్జీల వివరాలు వగైరా ఏజంట్లనుండి తెలిసికొనవచ్చును.
పెనాంగు, పోర్టు స్వెట్టెన్‌హామ్, సింగపూరులకు సరుకులు అంగీకరించబడును.
మిగిలిన వివరములకు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 టెలిఫోన్ నెం. 4972/3. Telegrams: "EASTSHIPCO"
పండగ శాలై, నాగపట్టణం. టెలిఫోన్: నెం. 72. Telegrams: "EASTSHIPCO"



జీవించుట చాలా హాయి
ఇపుడు ఆ భయంకరమగు వీపునొప్పి తొలగిపోయింది

నేను ముఖ్యంగా మీకు చెప్పవలసిందేమంటే, ప్రతిరోజు పూట తప్పకుండా క్రూశ్చన్ సేవించడంచేత నాకు బాధనుండి నింపైన విముక్తి కలిగింది. నేను చాలాకాలం నుండి వీపు నొప్పితో బాధపడుచూ అనేకమార్లు నాకు యిష్టం లేకపోయినా, జబ్బు-రజాలో కాలం గడిపాను. ఇందుకై అనేకమైన విద్యుచ్ఛక్తి వైద్యం, విముక్తి వ్యాయామాలతో ప్రయత్నించాను. కాని క్రూశ్చన్ సేవించువరకు బాధ అలాగే యుండినది. ఇప్పుడు పూర్తిగా మారాను.—W.R

ముదిరిన వీపునొప్పికి మూలకారణం దేహఅంతర్భాగం. మూత్రకోశం చెడు పదార్థములను బయటికి నెట్టకుండిన, అట్టి రసం విషమై రక్తనాళముల మూలంగా లోనికి చొరబడి వీపునొప్పి కలిగించును. క్రూశ్చన్ ఆరు విధములగు ముఖ్యమైన ఉప్పు. మృదువుగా క్రమం తప్పిన మూత్రకోశాన్ని క్రమచర్యలోనికి తెచ్చి, దానికి పటుత్వమును శక్తినిచ్చి రక్తనాళములను శీఘ్రంగా శుభ్రం చేసి, అశుద్ధాన్ని పోగొట్టును. ప్రతిరోజు క్రూశ్చన్ పూటతప్పక సేవించిన మీ వీపునొప్పి మాయమగును.

క్రూశ్చన్ మిమ్ములను ఆరోగ్యంగాను, హాయిగాను నుంచుటకై సహాయపడును
K. S. A. 2

అయ్యో, ఖర్మమా-మళ్లీ కోసుకున్నాను!
త్వరగా — 'డెట్టాల్' తీసుకురా



...ని చుట్టూయున్న అసంఖ్యాకమగు క్రిములలో ఎన్నోవ్యాధిని పుట్టించునవని మీకు తెలిసిన, సూక్ష్మమైన గాయములేక రక్కులనైనా మీరు ఎంతమాత్రము వుపేక్షచేయరు. ఈ కానరాని క్రిములే సూదిపోటు గాయమునైననూ క్రిమిదోషమునకు గురిచేయగలవు. 'డెట్టాల్' వుపయోగించి మిమ్ములను, మీ కుటుంబమును క్రిమిదోషమునుండి సంరక్షించుకొనండి. ప్రసవమపుడు గర్భాశయద్వారము ఏమాత్రము గాయపడినా ప్రసూతి జ్వరమువచ్చి పిమ్మట గొప్పచారితనము కలుగగలదని డాక్టర్లు నిరపాయమైన 'డెట్టాల్'ను వాడమని సిఫార్సు చేయుదురు.

'డెట్టాల్'ను అందరికి అందుబాటుగా మీ యింట వుంచుకొనండి. మీ శరీర, గృహపరిశుభ్రతకు 'డెట్టాల్' వాడండి (రోగిగది నలువైపుల 'డెట్టాల్' చల్లండి). అశుభ్రతను, క్రిమిదోషమును సూచించు దుర్వాసనలు, మురికి కాలువలు, తదితర ప్రదేశములనుండి వెలువడినపుడు 'డెట్టాల్' వాడండి.

పిల్లలు ఆటపాటలలో నిత్యము దెబ్బలుతగిలి గాయపడుదురు. ఆ గాయములను 'డెట్టాల్'తో శుభ్రము చేయండి. అదిపూర్తిగా నిరపాయమైన, సువాసనగల క్రిమిసంహారిణి. 'డెట్టాల్' వుపయోగము మీపిల్లలకుచెప్పి 'డెట్టాల్'వాడి వారిఆరోగ్యము పరిరక్షించు కొనునట్లు అలవాటుచేయండి.



గడ్డము చేసుకొనుటకై వుపయోగించు నీటిలో 'డెట్టాల్' కలపండి. సూక్ష్మముగా తెగినా, రక్కులుపడినా దాని క్రిమివిధ్వంసక గుణము మిమ్ము ను క్రిమిదోషమునుండి రక్షించును. 'డెట్టాల్' గొంతునొప్పికి, గొంతుకడుగు కొనుటకు మిక్కిలి శ్రేష్ఠమైనది.



వ్యాధి నిరోధమే నివారణకంటె చాలవుత్తమము —
ఆధునిక క్రిమిసంహారిణి
'DETTOL' Regd.
వాడండి

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్, డిపార్టుమెంట్ ఎఫ్. బి-2, పోస్ట్‌బాక్స్ 664, కలకత్తా-1 కు వ్రాసి "Modern hygiene for women" (స్త్రీలు ఆధునిక ఆరోగ్య విధానము) అను చిన్న పుస్తకమును ఉచితముగా పొందండి.
AEL 4074

గీత పనివారి సత్యాగ్రహం

పిఠాపురం సభలో కమ్యూనిస్టు శాసనసభ్యుల సమర్థన

పిఠాపురం, జూన్ 10 — ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీనాయకులు శ్రీ గౌతు లచ్చన్న (ఎం. యల్. ఏ)గారు తూర్పుగోదావరిజిల్లా పర్యటన సందర్భంగా నేటి పుదయం తునికి వచ్చారు. వీరితోకూడా శ్రీ కాకరాల కామేశ్వరరావు, శ్రీ సూర్యనారాయణగార్లు వున్నారు. శ్రీ వాడపల్లి కృష్ణరాజు, తదితరప్రముఖులు శ్రీ లచ్చన్న ప్రభృతులకు స్వాగత మిచ్చారు.

తుని దహాదారీ బంగళాలో జరిగిన కల్లుగీత పనివారల సమావేశంలో శ్రీ గౌతు లచ్చన్నగారు ఉపన్యసించారు. శ్రీ కాకరాల కామేశ్వరరావుగారు నాయకులను పరిచయం చేస్తూ మాట్లాడినారు. వృత్తులుపోయి జీవనాధారం లేక అనేకవిధముల కష్టనష్టములకు గురియగుచున్న లక్షలాది కల్లుగీత పనివారలకు తిరిగి వృత్తులు కల్పించుటకు లచ్చన్నగారి నాయకత్వాన జరుగుతున్న ఉద్యమానికి అందరు చేయూత నివ్వాలని విజ్ఞప్తి చేశారు

సాయంత్రం 5గంటలకు శ్రీ గౌతు లచ్చన్నగారు కారులో పిఠాపురం జేరుకున్నారు. స్థానిక శాసన సభ్యులు శ్రీ సి. వి. కె. రావుగారు, శ్రీ రావు జగ్గారావుగారు తదితర కల్లుగీత కార్యాచరణ సంఘ సభ్యులు ఆహ్వానించి పూలమాలలు వేసినారు. తర్వాత పార్కులో గౌతు లచ్చన్నగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభజరిగింది. దాదాపు 2000మంది మహాసభలో పాల్గొన్నారు. శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్య(ఎం. ఎల్. ఏ.), శ్రీ రావు జగ్గారావు (యం. యల్. ఏ), శ్రీ కాకరాల కామేశ్వరరావుగారలు వేదికపై ఆసీనులయ్యారు.

సభను ప్రారంభిస్తూ శాసనసభ్యులు శ్రీ రావు జగ్గారావుగారు "కల్లుగీతపని వారలు జరుపుచున్న సత్యాగ్రహం న్యాయసమ్మతమైనది. ఈ ఉద్యమంతో పార్టీ ప్రమేయంతో సంబంధం లేకుండా అన్ని పార్టీలవారు సహకరించా" లన్నారు.

తరువాత శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్య (యం. యల్. ఏ) గారు మాట్లాడుతూ, మద్య నిషేధ సమస్యపట్ల ఆంధ్ర ప్రభుత్వం అవలంబించుతున్న విధానాన్ని నిశితంగా విమర్శించారు. రామమూర్తి కమిటీ సిఫార్సులు సంపూర్తిగాఅమలుజరిపించుకోవలసినబాధ్యత ఇక ఆంధ్ర ప్రజానీకంపై వున్న దన్నారు.

కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు ప్రసంగిస్తూ, మద్యనిషేధ సమస్యను సాకల్యంగా పరిశీలన జరిపిన పిమ్మట రామమూర్తి కమిటీవారు నివేదికను తయారు చేశారనీ, మద్యనిషేధచట్టం ఎలా విఫలమైపోయిందోనివేదికలో స్పష్టపరచారనీ, త్రాగుడు పూర్వంకన్నా యిప్పుడు చాలా హెచ్చుగా వున్నదనీ ఈ దుర్వ్యసనం స్త్రీలలోను, పిల్లల [illegible] కూడా వ్యాపించినదనీ అన్నారు. అంతే [illegible] ప్రజాసామాన్యంలోను, ప్రభుత్వ ఉద్యోగస్థులలోను అవినీతి, లంచగొండితనం మితిమీరిపోయిందని, అట్టి ఈ మద్యనిషేధాన్ని యింకా కొనసాగిస్తామని, కాంగ్రెసువారు చెప్పటం చాలా ఘోరమనీ అన్నారు.

తాలూకా కల్లుగీత పనివారల తరఫున శ్రీ సిల్లి నారాయణమూర్తిగారు సన్మానపత్రం సమర్పించినారు. దానికి శ్రీ లచ్చన్నగారు ధీటైన సమాధాన మిచ్చినారు

"సత్యాగ్రహాన్ని కడవరకు కొనసాగించగలరు"

నిడదవోలు, జూన్ 9 — ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు, రాష్ట్ర కల్లుగీత పనివారల కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతిగారలు నిన్న పుదయం తాడేపల్లిగూడెం వచ్చారు. అక్కడ వారు గీతపనివారలతో సంప్రతించిన పిమ్మట అత్తిలి గ్రామానికి వచ్చారు.

అత్తిలిలో జిల్లా కృషీకార్ లోక్ పార్టీ అధ్యక్షులు శ్రీ గుబ్బల వీరయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. చుట్టుపట్ల అనేక గ్రామాలనుంచి గీతపనివారలు హాజరైనారు రాష్ట్ర కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీ అంకెం వెంకటపతిగారు కల్లుగీత పనివారలు సత్యాగ్రహ ఉద్యమానికి ఎందుకు పూనుకోవలసి వచ్చినదో తెలియజేశారు లక్షలాది కల్లుగీత పనివారలకు కాంగ్రెసు ప్రభుత్వం ఎలాంటి జీవనభృతిని కల్పించలేకపోయిందని, ప్రజలను అనేకవిధాల పీడిస్తున్న మద్యనిషేధ చట్టాన్ని రద్దు చేయించడానికి పూనుకోవలసిందని ఉద్బోధించినారు.

శ్రీ గౌతు లచ్చన్నగారు మాట్లాడుతూ, రామమూర్తి కమిటీ సిఫార్సుల విషయమై అసెంబ్లీ చేసిన నిర్ణయాన్ని అమలుజరుపుటకో లేక మంత్రి పదవులకు రాజీనామా యిచ్చుటకో ప్రస్తుత మంత్రివర్గం నిశ్చయించుకోవలసి వున్నదని. కల్లు గీతపనివారు తమ వృత్తిని తిరిగి పొందువరకు సత్యాగ్రహాన్ని కొనసాగించగలరని అన్నారు.

సభలో కొందరు వేసిన ప్రశ్నలకు శ్రీ లచ్చన్నగారు సమాధానా లిచ్చారు.

శ్రీ లచ్చన్నగారి పర్యటనలో జిల్లా కె. యల్. పి. కార్యదర్శి శ్రీ కోడూరు రామారాయ వర్మ, శ్రీ యార్లగడ్డ గంగయ్య, శ్రీ కట్టా సుబ్బారావు గార్లు పాల్గొన్నారు స్థానిక ప్రముఖులు శ్రీ బండి విశ్వేశ్వరరావు శ్రీ లచ్చన్నగారి గౌరవార్థం విందుజేశారు. శ్రీ బి. వి. గౌడ్‌గారు మద్యనిషేధ చట్టంపై కొన్ని పద్యాలు చదివారు.

తణుకు తాలూకా కె. యల్. పి. కార్యకర్తల సమావేశం

తణుకు, జూన్ 9 — తణుకు తాలూకా కృషీకార్ లోక్ పార్టీ కార్యకర్తల సమావేశం నిన్న సాయంత్రం తణుకు పార్టీ కార్యాలయంలో జరిగింది. రాష్ట్ర కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు

సమావేశంలో శ్రీ గుబ్బల వీరయ్య, శ్రీ కె. రామారాయవర్మ ప్రభృతులు పాల్గొ[illegible]న్నారు. తరువాత శ్రీ లచ్చన్న ప్రభృతులు కారులో నిడదవోలుకు వెళ్ళారు.



హిందూ మతబోధకు ఇటీవల తిరుపతిలో నిర్వహింపబడిన పాఠశాల ముగింపు రోజున శిక్షితులకు సర్టిఫికేట్లు పంచిపెట్టబడినప్పుడు తీయబడిన ఫొటో. డైరెక్టర్ శ్రీ పి. వి. రామానుజస్వామి, డాక్టర్ కె. సి. వరదాచారి, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ చెలికాని అన్నారావుగార్లను ఇందు చూడవచ్చు

రామమూర్తి కమిటీ సిఫారసుల అమలుకు ప్రజాందోళన

శ్రీ ప్రభాకరచౌదరి సూచన

రాజమండ్రి, జూన్ 9 — "మంత్రివర్గం రామమూర్తికమిటీ నివేదికను శాసనసభ నిర్ణయాన్ని అనుసరించి అమలుపరచాలి. లేదా, రాజీనామా చేయాలి. ఈ రెంటిలో ఏ పని చెయ్యకపోతే శాసనసభ ఆ నిర్ణయాన్ని అమలు పరచేట్లు చేయవలసిన బాధ్యత ప్రజలమీద వుంది. అలా జరగని నాడు రాజ్యాంగం, శాసనసభలు, ప్రజాస్వామికం అంతా బూటకం మాత్రమే కాగలవు" అంటూ నిన్న ఇక్కడ శ్రద్ధానందఘాట్ లోజరిగిన బహిరంగసభలో స్థానికశాసనసభ్యుడు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరిగారు అన్నారు.

మద్యనిషేధంవలెనే తిరుపతి యూనివర్శిటీ బిల్లు విషయంలో కూడా ప్రభుత్వం పరాజయం పొందేదనీ, కాని, విపరీత మార్గాలను సూచించే ప్రజాసోషలిస్టుల ధోరణి వల్ల రెండేళ్ళ తరువాత అనుబంధ విశ్వవిద్యాలయమనే సూచన నెగ్గినదనీ, అయినప్పటికీ రెండేండ్లలోపున మొత్తం ఆంధ్రదేశంలోని అన్ని కాలేజీలు ఆంధ్ర విశ్వవిద్యాలయానికే అనుబంధం చెయ్యాలిద్దం ప్రతిపక్షానికే విజయమనీ, రెండేళ్ళ తరువాతనైనా తిరుపతి యూనివర్శిటీ ఎఫిలియేటింగ్ సంస్థ కావడానికి తాము వ్యతిరేకిస్తామనీ చెప్పారు.

రాజమండ్రి ఇళ్ళపన్నుల రివిజన్ విషయంలో తాను మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిని కలుసుకొనగా పట్టణంలో వరదకు గురిఅయిన వార్డులలోనే రెవిజన్ ఒక సంవత్సరానికి వాయిదా వేస్తున్నామని చెప్పారనీ, వరదకు గురికాని వార్డులలోనివారు కూడా విపరీతంగా రెవిజన్ పెరిగినందున డబ్బు కట్టకుండా అప్పీలు చేసుకునే సౌకర్యం కలిగించవలసిందనీ ప్రభుత్వాన్ని కోరారు.

గోదావరిగట్లు బలపర్చడం విషయంలో ప్రభుత్వం యిటోధికంగా శ్రద్ధ వహించాలనీ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీకి తగుసూచనలందచేసి సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అవుకు హైస్కూలుకు రు 3,500 విరాళం

శ్రీమతి లక్ష్మీరాజ్యంగారిచే

అవుకు, జూన్ 15 — సినిమాతార శ్రీమతి పి. లక్ష్మీరాజ్యంగారు గత 21, 25, 30 తేదీలలో అవుకు, ప్రొద్దుటూరు, కర్నూలు పట్టణాలలో నాటకాలు ప్రదర్శించి, తన్మూలంగా వచ్చిన సొమ్ముకు తన సొంత డబ్బు కొంత చేర్చి మొత్తం రు 3,500/-లు అవుకు బోర్డు హైస్కూలుకు విరాళ మిచ్చారు.

శ్రీమతి లక్ష్మీరాజ్యంగారు ఈ సమయంలో యింత సహాయం చేసి వుండకపోతే స్కూలు మూసివేయవలసి వచ్చేదేనట.

స్కూలు కమిటీవారు బిల్డింగ్ నిధి కింద జిల్లాబోర్డుకు రు 3,500 లు యివ్వవలసివున్న

(మిగతా 5-వ కాలంలో)

రేపల్లెలో ఊరేగింపు

రేపల్లె, జూన్ 10 — రేపల్లెతాలూకా గీత కార్మికులు సుమారు 50 మంది మద్యనిషేధం రద్దుగావించాలని నినాదాలు చేస్తూ ఎర్రజెండాలతో శ్రీ మోటూరు హనుమంతరావుగారి (యం. యల్. ఎ) నాయకత్వన తాలూకా తహసిల్దార్ వద్దకు వెళ్ళి మెమొరాండం యిచ్చారు. తహసీల్దార్ ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేస్తానని చెప్పారు.

ఇసుకపల్లిలో గీత కార్మికుల సభ

నిన్న మధ్యాహ్నం ఇసుకపల్లిలో తాలూకా గీత కార్మికుల సభ శ్రీ కేసాని వెంకటేశ్వర్లు (ఆంధ్రరాష్ట్ర కల్లు గీత కార్మికుల సంఘ కార్యదర్శి) గారి అధ్యక్షతను జరిగింది. శ్రీ మోటూరు హనుమంతరావు (ఎం. ఎల్. ఎ) గారు సభను ప్రారంభించారు. మే 27 వ తేదీన ఆంధ్ర శాసనసభ చేసిన తీర్మానాన్ని అమలు జరపమని, గత్యంతరం లేక సత్యాగ్రహం చేస్తున్న కృష్ణాజిల్లా గీత కార్మికులను [illegible] చేయాలని వృత్తులు పోయిన గీత కార్మికులకు బంజరు భూము లివ్వాలని తీర్మానం జేశారు.

యువజన కాంగ్రెసు మహాసభల ఏర్పాటు

కార్యవర్గం చర్చలు

రాజమండ్రి, జూన్ 10 — ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిన్న సాయంత్రం 6 గంటలకు ఇచ్చట వీరభద్రపురంలో శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ ముట్నూరి వెంకటసోమసుందరం, శ్రీ కమ్ముల సుబ్బయ్య, శ్రీ సువ్వారి సన్యాసి అప్పారావు, శ్రీ. పాలాటి అప్పారావు గార్లు కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరైనారు.

శ్రీ నరసింహదేవర సత్యనారాయణ(కన్వీనర్ - భారత్ సేవక్ సమాజ్ - ఆంధ్రశాఖ), శ్రీ నలుమూరి పోతరాజు (అధ్యక్షుడు-పట్టణ కాంగ్రెస్ రాజమండ్రి), డాక్టర్ సి. జె. భూపతి (వుపాధ్యక్షుడు- జిల్లా యువజన కాంగ్రెస్), శ్రీ వనమా వెంకటనారాయణ, శ్రీ చందక అప్పారావు మున్నగు ప్రముఖులు, శ్రీ గాలి దేవర కొండలరావు, శ్రీ చామకూర శ్రీనివాసరావు, గొల్ల సదాశివరావు, బొడంపూడి వెంకటశాస్త్రి ప్రభృతి రాకార్యకర్తలు ప్రత్యేకాహ్వానంపై హాజరైనారు.

జూలై నెలలో గుంటూరులో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ యువజనకాంగ్రెస్ మహాసభల ఏర్పాట్లను గురించి భారత్ సేవక్ సమాజ్ గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాల ప్రాతిపదికపై గ్రామ పునర్నిర్మాణానికి, గ్రామసంక్షేమానికి అనుసరించనున్న కార్యక్రమాన్ని గురించి అధ్యక్షులు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిగారు విపులంగా తెలియజేశారు.

భారత్ సేవక్ సమాజ్ ఆంధ్రశాఖ కన్వీనర్ శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు. సమాజ్ ఆశయాలను వివరిస్తూ గ్రామాల పునర్నిర్మాణానికి, గ్రామీణుల అభ్యున్నతికి తలపెట్టబడిన కార్యక్రమాన్ని యువకులచే నిర్వహింప చేయడానికిగాను భారత్ సేవకసమాజ్ ఆంధ్రశాఖ ఆధ్వర్యాన ఈ సంవత్సరం ఆగస్టు నెలలో ప్రారంభం కానున్న యువజనశిక్షణశిబిరాలలో కార్యకర్తలుగాచేరి కార్యక్రమ నిర్వహణలో తోడ్పడవలసిందిగా యువజన కాంగ్రెస్ వర్కర్లకు విజ్ఞప్తిచేశారు.

యువజన కాంగ్రెస్‌ను పటిష్ఠంగా పునర్నిర్మాణం చేయవలసిన ఆవశ్యకతను వివరిస్తూ శ్రీ కమ్ముల సుబ్బయ్య, శ్రీ సువ్వారి సన్యాసి అప్పారావు, శ్రీ పాలాటి అప్పారావు, శ్రీ చందక అప్పారావుగార్లు ఉపన్యసించారు.

1954 జూలై మొదటివారంలో గుంటూరులో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ మహాసభలకు ప్రతి జిల్లానుంచి 20 మొదలు 40 వరకూ ప్రతినిధులను ఆయా జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలు జూన్ 20 వ తేదీలోగా జరిపి, నిర్ణయించిన ప్రతినిధుల జాబితా ఈ నెల 25 వ తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపవలసిందిగా ఆయాజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులను కోరాతూ తీర్మానించారు.

ఈ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీ పిమ్మట భారత్ సేవక్ సమాజ్ ఆంధ్ర శాఖ నిర్వహించనున్న "జిల్లా యువజన శిక్షణ శిబిరాలకు" ఉత్సాహవంతులైన యువకులను సమీకరించి. శిక్షణ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించడానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సంపూర్ణ సహకారం నెరపవలసిందిగాను, భారత సేవకసమాజ్ వారు కల్పించిన ఈ అవకాశాన్ని గ్రామ పునర్నిర్మాణానికి, సమాజ వికాసానికి సద్వినియోగ మగునట్లు కృషి చేయవలసిందిగాను కోరారు.

ఢిల్లీలో 'ఆంధ్ర రత్న' జయంతి

న్యూఢిల్లీ, జూన్ 8 — ఢిల్లీ ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన 'ఆంధ్ర రత్న' జయంతి నిన్న తారీఖున క్రొత్త ఢిల్లీలో జరుపబడింది సభకు శ్రీ చావలి వెంకట హనుమంతరావు గారు అధ్యక్షత వహించారు. "ఆంధ్రరత్న" శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి జీవితమునుగురించి, ఆయన ఆంధ్రులలో కలిగించి రాజకీయ చైతన్యమును గురించి శ్రీ కె రామశాస్త్రిగారు పుపన్యసించారు. శ్రీ మాచిరాజు సీతాపతిరావుగారు రామదండు, చీరాల సత్యాగ్రహములను గూర్చి ముచ్చటించి, దుగ్గిరాల వారి అసమాన ప్రతిభకు శ్రద్ధాంజలి సమర్పించారు. శ్రీ అయ్యగారి లక్ష్మీనరసింహంగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

'ఆంధ్ర సంసత్'కు భవన సదుపాయం

గుంటూరు కలెక్టర్‌కు విజ్ఞాపన

గుంటూరు, జూన్ 7 — ఆంధ్ర సంసత్ అనుబంధ సంస్థ అయిన బాల విహార్ బృందం వారు శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు గారి దర్శకత్వాన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఆనువదించిన 'శాకుంతల' నాటకాన్ని సనాతన ధర్మమండలిలో ప్రదర్శించారు.

గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ యస్. రామేశన్ గారు సమావేశానికి అధ్యక్షత వహించారు,

ఆంధ్ర సంసత్ తరఫున శ్రీ వారణాసి రామమూర్తిగారు జిల్లా కలెక్టర్ కొక విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర సంసత్‌కు తమ కార్యకలాపాలను నిర్విఘ్నంగా జరుపుకోడానికి ఒక స్వంత భవనం అవసరమని, అందులకు గాను ఒక కూడలి ప్రదేశంలో స్థలంమంజూరు చేయవలసిందని కోరారు.

కలెక్టర్ సమాధానమిస్తూ గుంటూరుకు హైకోర్టు రాకవలన ఇండ్లకొంత ఏర్పడినదనీ, చివరకు ప్రజాహిత కార్యాలకు వినియోగించుటకు నిర్మించబడిన టౌనుహాలు సహితం ప్రభుత్వం తీసికొని టి. డి. సి. ఆఫీసు క్రింద వుపయోగించబడు చున్నదని, కలెక్టరీ- ఆఫీసు భవన నిర్మాణం పూర్తి అయిన వెంటనే టి. డి. సి ఆఫీసు అచ్చటికి మార్చబడిన, తోడనే టౌనుహాలు ఆంధ్ర సంసత్ వంటి సంస్థల వుపయోగార్థం వినియోగింప బడగలదని తెలియచేశారు.

ఆంధ్ర సంసత్ అధ్యక్షులు శ్రీ ఏకా ఆంజనేయులుగారు శకుంతలపాత్రధారిణి అయిన గుడిపల్లి రత్నావళికి బహుమతి యిచ్చారు. ఇంకా కొంతమంది పాత్రధారులకు కూడా బహుమతు లివ్వబడ్డాయి. అభివందనములతో సభ ముగిసినది.

నిరుద్యోగ నివారణ

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రాధాన్యం వుండగలదట

మధిర, జూన్ 10 హైదరాబాద్ ప్రభుత్వ కార్మిక శాఖ డిప్యూటీమంత్రి శ్రీ యస్. రాజలింగంగారు మధిరకు వచ్చిన సందర్భంలో మధిర టౌన్‌కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పుల్లఖండం పురుషోత్తంగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది.

తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొలిపాక రామచంద్రరావుగారు, పట్టణ కాంగ్రెస్ తరఫున శ్రీ సి ఆంజనేయశర్మ, వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ కోనా విశ్వనాథం గుప్తగార్లు, భారత సేవాసమాజం, విద్యార్థి సంఘం, కార్మికసంఘం, హరిజనహాస్టలు వారు సన్మానపత్రాలు సమర్పించారు.

డిప్యూటీమంత్రి తమ ఉపన్యాసంలో ఇలా అన్నారు:

"ఇప్పుడు మీవద్దకు ఉపమంత్రిగా వచ్చినాను. నేను వార్ధా ఆశ్రమంలో నిర్మాణ కార్యక్రమంలో కొద్దిపాటి శిక్షణ పొంది నా అభిలాషను అనుసరించి పనిచేస్తున్నాను. దీనికి తోడు నాకు పి. డబ్ల్యు. డి. కార్మిక శాఖలు యిచ్చినందున నా బాధ్యతలు అధికమైనవి ముఖ్యంగా పి. డబ్ల్యు శాఖలో లంచగొండితనం నిర్మూలించడం అవసరమైంది.

"ప్రస్తుతం రాష్ట్రంలో మైనర్ ఇరిగేషన్ అభివృద్ధిపై 5 లక్షల రూపాయలు కేటాయించబడినవి. ఈ డబ్బు కొద్దిపాటిది చెరువుల మరమ్మతుకు ప్రజలు 1/3 వంతు డబ్బు రొఖ్ఖంగా లేక వస్తు, కాయకష్టం రూపేణా భరిస్తే మిగతాధనం ప్రభుత్వం భరించగలదు వరంగల్ తాలూకాలో యిల్లెందు గ్రామస్థులు తమ చెరువుకు 30 వేల రూపాయలు నిధి యిచ్చారు. ప్రభుత్వంవారు దానికి ప్రత్యామ్నాయంగా 70 వేల రూపాయలు యిచ్చారు. ఈమాదిరిగా చాలా గ్రామాలలో ప్రజలు ముందుకువచ్చి తమ వాటా ఖర్చు భరించడం ఎంతో శ్లాఘనీయం.

"ఇప్పుడు ఈ తాలూకాలో నాకు అందజేసిన సన్మాన పత్రాలలో పేర్కొన్నపనులకు కొన్ని వందల లక్షల రూపాయలు కావాలి. దేశంలో కార్మికుల నిరుద్యోగ సమస్యనుగురించి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది. దీనికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఈ విషయము ప్రముఖస్థానం యివ్వబడగలదు"

తరువాత హరిజన హాస్టల్ విద్యార్థులచే "దీక్షాకంకణం" అనే సాంఘిక నాటకం ప్రదర్శింపబడింది.

తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర వాంఛ

అసమంజసమని

డాక్టర్ రంగాచార్యుల విమర్శ

హైదరాబాద్, జూన్ 15 — హైదరాబాద్ నగర ప్రముఖ వైద్యులు డాక్టర్ కే. రంగాచార్యులుగారు యావదాంధ్ర భవిష్యత్తును నిర్ణయించడానికి (ఎం బి , బి.ఎస్.) యావదాంధ్ర ప్రతినిధులను సమావేశపరచాలని హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారిని కోరుతూ నేదొక ప్రకటన చేశారు. ఆ ప్రకటన వివరాలివి:

"హైదరాబాదు రాజ్యంలోని తెలంగాణం భవిష్యత్తు సుమారు 127 లక్షల ప్రజలకు సంబంధించిన ముఖ్య విషయం. హైదరాబాదు రాష్ట్రం భాషా ప్రయుక్తంగా తెలంగాణా, కన్నడం, మహారాష్ట్రం అని విభజించబడాలని పలుపురు తమ అభిప్రాయాలు వెల్లడించారు రాష్ట్రంలోని పెక్కు సంస్థలు కూడా యీ రాష్ట్ర విచ్ఛిత్తినే ప్రతిపాదించినవి ప్రాంతీయ మహారాష్ట్రులు, కన్నడులు సంయుక్త మహారాష్ట్ర, ఐక్య కర్ణాటక రాష్ట్రాలలో కలిసి పోవాలనే ఏకగ్రీవనిర్ణయం ప్రకటించారు. తెలంగాణా వాస్తవ్యులుగూడ విశాలాంధ్రలో చేరుతామని వెల్లడి- చేసి వున్నారు. ఆయా ప్రాంతీయ ప్రజ లిట్టి నిర్ణయానికి రావడం విడ్డూరం కాదు. అది వారిలోని నైసర్గిక భావం తెలుపుతున్నది.

"కాని, యిటీవల కొందరు వ్యక్తులు తెలంగాణం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడవలెనని ఒక నూతన సమస్యను లేవదీశారు. ఇది కేవలం కొందరు స్వార్థపరుల అభిలాషగా గోచరిస్తున్నది. సుమారు పదకొండు కోట్ల రూపాయలు ఆదాయం గల తెలంగాణంలో గవర్నరు మొదలు పటేలు పట్వారీలకు పరిపాలన కయ్యే ఖర్చుల నెట్లు భరింపనగును? మన అభివృద్ధి ప్రణాళికలు, విద్య, సంస్కృతి, వాణిజ్యం మొదలగు విషయాలలన్ని ఆర్థిక దుర్దశ వలన వెనుక బడునసుట స్పష్టం, పరిపాలనకు కావలసిన అదనపు ఖర్చులన్నీ పన్నులు చెల్లించే సామాన్య మానవుని నెత్తిపై రుద్దబడుతా యనడం తేటతెల్లం. తెలంగాణం, విశాలాంధ్రలో చేరినపక్షంలో పరిపాలన కయ్యే అదనపు ఖర్చులు తగ్గటమేగాక ప్రజలు అన్ని విషయాలలో ను సర్వతో ముఖాభివృద్ధి పొందుతారు.

"భాషాప్రయుక్త రాష్ట్రాలు నిర్మిస్తే ప్రస్తుతం మనదేశంలోని రాష్ట్రాల సంఖ్య తగ్గుతుంది అటుగాక తెలంగాణ, మహా విదర్భ మొదలైన చిన్న చిన్న రాష్ట్రాలు రూపొందితే బాల్కన్ రాజ్యాల దౌర్భాగ్యం మన దేశానికి మనమే కలిగించిన వారమవుతాము. కాబట్టి, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కోరడం అసమంజసం.

"ఇటీవల హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ లోని తెలంగాణా ప్రతినిధుల సమావేశం జరిగింది. అచ్చట డాక్టర్ చెన్నారెడ్డిగారు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావలెనని ప్రతిపాదించారు. ఆ తీర్మానం సభలో ఆమోదించబడింది. కాని, నూట యేడుగురు ప్రతినిధులు రావలసిన సభలో నలుబదినలుగురు మాత్రమే హాజరైనారు. అందును ముప్పది ఒక్కరు మాత్రం తీర్మానం ఆమోదించారు కోటిపైగా ప్రజల భావిజీవితాన్ని వారి ప్రతినిధులలో మూడవభాగానికంటె తక్కువమంది ఇలా నిర్ణయించడం చాల శోచనీయం. ఇట్టి క్లిష్ట సమస్యల అంతిమదర్శలలో కనీసం నూటికి డెబ్బదియేడుమంది పాల్గొనుట న్యాయం గౌరవనీయులైన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు యీ విషయాలను గమనించి, అధిక సంఖ్యాకులైన ప్రతినిధులువేరొక సభలో తెలంగాణం భవిష్యత్తునుగూర్చి పునరాలోచన చేయాలని ప్రార్థిస్తున్నాను."

(2 వ కాలం తరువాయి)

నట. జూన్ 10 వ తేదీలోగా ఈ మొత్తం చెల్లించని పక్షంలో స్కూలు మూసివేయవలసిందిగా బోర్డువారు ఆదేశించారు. కాని కమిటీవద్ద సొమ్ము లేదు. సరిగా ఈ తరుణంలో శ్రీమతి లక్ష్మీరాజ్యంగారు ప్రదర్శన లిచ్చి విరాళం సేకరించి యిచ్చారు. ప్రదర్శనలకు విశేషంగా సొమ్ము వసూలు కాకపోయినప్పటికీ, ఖర్చులకింద చాలావరకు వ్యయమైనప్పటికీ ఆమె తన చేతి డబ్బు కూడా విశేషంగా చేర్చి మొత్తం రు 3,500/లు యిచ్చారు.

అవుకు శ్రీమతి లక్ష్మీరాజ్యంగారి జన్మస్థలం. ఆమె చేసిన సహాయానికి అవుకు ఫిర్కా ప్రజలు కృతజ్ఞత తెలుపుతున్నారు.

అహింసా విధానంతో ఆర్థిక సమత్వ సాధన

శ్రీ ఓంప్రకాశ గుప్త అభిభాషణ

బందరు, జూన్ 7 — "ఆంధ్ర దేశం కమ్యూనిస్టుల పుట్ట అని ఉత్తరాదివి అనుకుంటూ వుంటారు. లోగడ నేను రేపల్లె ప్రాంతానికి వచ్చినప్పుడు, కమ్యూనిస్టులను అణచడానికి నాటి ప్రభుత్వం అవలంబించిన దమన నీతి విధానంగురించి చెప్పిన చిత్ర విచిత్రమైన కథలు విన్నాను. నాటి ప్రభుత్వదమన నీతి నేటి కమ్యూనిజం ఉధృతానికి కారణం" అని నిన్న యిక్కడ పురమందిరంలో జరిగిన బహిరంగ సభలో శ్రీ ఓం ప్రకాశ గుప్త గారు పలికారు.

శ్రీ దుర్గ చిన పట్టాభిరామయ్యగారి కుమార్తె విద్యాదేవికి, వినోభాజీ అనుచరులుగా భూదానయజ్ఞం ఉద్యమంలో పని చేస్తున్న ఓంప్రకాశగుప్తకు గత వారంలో వివాహం జరిగింది.

నిన్న సాయంకాల శ్రీ గుప్తగారు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి యింట జరిగిన సంఘ సేవకుల సభలో ముచ్చటించారు.

అనంతరం పురమందిరంలో జరిగిన సభకు శ్రీ లక్ష్మీపతిశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. ఓం ప్రకాశ్ గారు ఇలా చెప్పారు:

"సర్వోదయ సిద్ధాంతంలో వ్యక్తులు ఆస్తిపాస్తులు సంపాదించవచ్చును. కాని, వాటిని వారు ధర్మకర్తలుగా మాత్రమేవుంటూ జను లందరికి ఉపయోగించే విధంగా వినియోగించాలి. ఈ ధర్మ ప్రచురణ నిమిత్తమే భూదాన యజ్ఞోద్యమం సాగించబడుతున్నది. భూదానం, సంపత్తిదానం, శ్రమదానం, బుద్ధిదానం ఈ నిక్షేపాలు ఎక్కడకూడుకున్నా అవి నీరు, గాలి వలెనే సర్వులకూ ఉపయోగపడాలి ప్రజాభిప్రాయాన్ని హింసా మార్గంనుంచి మరల్చి హృదయపరివర్తనం ద్వారా సంపత్తిసర్వులకు సమానభజన మగునట్లు పరివర్తనంద్వారా సుగమము చేయుటకు మేము పూనుకున్నాము.

"ఈ హృదయపరివర్తనం ఆస్తిపాస్తులను పుంజీభూతం చేసుకొన్న పెత్తనదారులలోను. లేమితో సతమతమగుచున్న ప్రజాసామాన్యంలోను, ప్రభుత్వంలోనూ కూడ కలగాలి అంతవరకు పంచవర్ష ప్రణాళికలవల్ల, కమ్యూనిటీ ప్రాజెక్టులవల్ల సరైన ఫలితాలు కలుగవు.

"దేశ పరిస్థితులను చక్కజేయవలసిన విధి ప్రతి ఒక్కరిమీదా వున్నది. ఒక్కరు కూర్చుని ఆలోచించడంవల్ల లాభంలేదు మీరు నమ్మిన మార్గాన కార్యరంగంలోకి దిగండి."

శ్రీ లంకపల్లి వెంకట్రామయ్యగారు వందన మర్పించారు.

బెంగుళూరు, జూన్ 14 — మైసూరు వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ యం కె అప్పయ్యప్ప నేడిచ్చట మాట్లాడుతూ, మైసూరు రాష్ట్రానికి కేంద్రం అధికాహారోత్పత్తి ప్రణాళికల కింద గ్రాంటుగా 3,96,330 రూపాయలు, అప్పుగా 96,35,000 రూపాయలు ఇచ్చిందని తెలియజేశారు.

కేశాలను కేశ సౌందర్యాన్ని కాపాడు ఔషధము

కేశవర్ధని

ఉదయాన్నే ఉపయోగించుటచే చుండును పోగొట్టి దినమంతా ప్రకాశవంతముగా ఉంచును. పసితనం నుంచి వాడి జీవితమంతా కేశ సౌందర్యం పొందండి. యిక తలలో దురద పుట్టదు, కేశాలురాలదు అకాలంలో నెరియుట మాన్పి, కేశములకు ఆరోగ్యం చేకూర్చండి.

కేశవర్ధనితో కేశములను వృద్ధి చెయ్యండి కేశ శుభ్రతకు, సువాసనకు షాంపూ వాడండి.

కేశవర్ధని రు 14. షాంపూ రు 14, పోస్టేజి అదనం, అన్నిచోట్లా లభించును. కేశవర్ధని ప్రొడక్ట్సు, కోయంబత్తూరు,

కొలనులో వున్నట్లు చల్లని సుఖమునకు



ఫోనిక్సు పంకాలు

RM.S. & CO. LTD., 16, BROADWAY, MADRAS-1

బ్రాంచీలు: 10/75, పార్కు రోడ్డు, విజయవాడ-1.

న్యూస్ ప్రింట్ అమ్మకం

దిగువ సైజులలో న్యూస్ ప్రింట్ అమ్మబడును.

డబుల్ డెమ్మీ, డబుల్ క్రౌన్, డబుల్ ఫుల్సుకేప్, సింగిల్ క్రౌన్, సింగిల్ ఫుల్సుకేప్. పౌ. 1-కి రు 0-6-6 లు.

వివరములకు: బాక్సు నెం 120 కేరాఫ్ "ఆంధ్రప్రభ" మద్రాసు.

తక్కువఖర్చుతో మనోహరమై శాశ్వతముగానుండు కాంక్రీటు ఇల్లు





ఇందులో చూపబడిన ఇల్లు ఢిల్లీలో అయిన ఇంటర్‌నేషనల్ ఎగ్జిబిషన్ ఆఫ్ లోకాస్టు హౌసింగ్‌లో చూపబడినది. ఈ ఇల్లు అన్ని శీతోష్ణములకు తగినట్లు ముందుగా తయారైన కాంక్రీటు బ్లాకులతో కట్టబడినది. దీనిని అతి త్వరితముగా కట్టవచ్చును. ఇది హౌసింగ్ స్కీములకు విడికట్టడములకూ కూడా ఉపయోగించవచ్చును. కాంక్రీటుతో కట్టిన ఇండ్లు ఏమరమ్మత్తు లేకుండా అగ్నిప్రమాదముగాని భోరభయముగాని లేకుండా యుండి శాశ్వతమై నివసించువారికి సౌఖ్యము విశ్రాంతి కలుగచేయును.

వివరములకు:

ది కాంక్రీటు ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా

మౌంటురోడ్, మద్రాసుకు వ్రాయుడు

ఎసిసి

సోల్ మేనేజర్లు:

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా. లి.

క్రీడా లోకం

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు

ఇండియా ఆటగాండ్రు మొదటిరౌండ్‌లో పోటీ చేస్తారట

లండన్, జూన్ 16— వచ్చే సోమవారం నుంచి యిక్కడ ప్రారంభం కానున్న వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నేడు వేసిన "డా"బట్టి ఇండియా ఆటగాండ్రు నరేంద్రనాథ్, నరేష్ కుమార్‌లు మొదటి రౌండ్‌లో అగ్ర ఆటగాండ్రుగా పరిగణించబడని (అన్‌ర్యాంక్‌డి) వారితో పోటీ చేయవలసి వుంటుంది.

నరేంద్రనాథ్ సౌత్‌వేల్స్ ఆటగాడు బాబ్‌హోవేతో మొదటి పోటీ చేయవలసి వుంటుంది. ఇండియాను ఇందులో గెలిచినట్లయితే అగ్ర ఆటగాండ్రలో అరవస్థాన మివ్వబడిన ఆర్ట్ లార్సెన్‌తో (అమెరికా) పోటీ చేయవలసి వుంటుంది.

నరేష్ కుమార్ బి. జి రాబిన్‌సన్‌తోను, రామనాథన్ కృష్ణన్, జెనీ గారెట్ (అమెరికాలో 25 వ ఆటగాడు) తోను పోటీ చేయవలసి వుంటుంది.

డేవిస్ కప్పు పోటీలు

హంగరీపై డెన్మార్క్ విజయం

కోపెన్‌హాగన్, జూన్ 15—యూరోపియన్ మండలం డేవిస్ కప్పు టెన్నిస్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనలులో నేడు డెన్మార్క్ హంగరీని 4-1 మ్యాచీలతో ఓడించింది. నేడు జరిగిన చివరి మ్యాచీలో వింబుల్డన్ పోటీలలో సిరుదు ద్వితీయుడుగా వచ్చిన కర్ట్ నీల్సన్ హంగరీ ఆటగాడు ఆడమ్‌ను 4-6, 6-2, 6-3, 6-4 మ్యాచీలతో ఓడించారు.

పాక్, స్కాట్లెండ్ క్రికెట్ పోటీ

ఎడిన్‌బరో, జూన్ 16—పాకిస్తాన్, స్కాట్లెండ్‌ల కు నేడు ఇక్కడ ప్రారంభమైన క్రికెట్ పోటీలో స్కాట్లెండ్ మొదట బ్యాటింగ్ ప్రారంభించి ఐదు వికెట్ల నష్టానికి 284 పరుగులు గావించింది. ఈ జట్టుకు డబ్ల్యు ఎడ్వర్డ్ నాయకత్వం వహిస్తున్నారు.

వేలం నోటీసు

ఏలూరు సబ్‌కోర్టు వయిలు ఒ. ఎస్ 0/1954 నెంబరులో అప్పాయింటు కాబడిన ప్రదు శ్రీ కోకా జగన్మోహనరావు బి. ఏ. అడ్వొకేటు, ఏలూరు గారిచే యీ [illegible] వివరములు గల అస్తులు ఏకు సాలుకు అనగా 1954-1955 సం॥ను ఏకు lease-hold right తే 28-6-1954 ది ఉదయము 11 గంటలకు నిడదవోలు గ్రామములో శ్రీ కాశీ విశ్వేశ్వర కోటీశ్వర రైసు మిల్లు యొద్ద వేలం వేయబడును గాన యావన్మంది వచ్చి పాడుకొనవచ్చును. వేలం షరతులు రిశీవరు గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

నిడదవోలు గ్రామ తాలూకు అస్తులు

సర్వే నెంబరు.	ఎ. సెంట్లు.	
286/1 లో	0—19	(పార్టు)
286/3 లో	0—06	,,
286/2 & 286/3 లో	0—04	,,
286/3 లో	8—37	,,
286/2 లో	0—92	,,
285/1 లో	1—22	,,
285/4 లో	0—01	,,

మొత్తం ఎ 10-81 సెంట్లు భూమిన్నీ, యిందులో యున్న ఒక ఉప్పుడు బియ్యము మిల్లు, ఒక పచ్చి బియ్యము మిల్లు, ఒక ఆయిలు మిల్లు, ఒక "డికార్టీ కేటరు" వాటికి సంబంధించిన కట్టడములు, గొడవున్ను మరియు మెషినరీ వగైరా.

కోకా జగన్మోహనరావు
అడ్వొకేటు & రిశీవరు, ఏలూరు 15-6-'54

డి సోటో ట్రక్కులు
(DE SOTO TRUCKS)

192" అండ్ 171" చేసిస్, డీసెల్ ఇంజన్లతో వెంటనే దొరకును.

వివరములకు :
రాణి (మద్రాసు) లిమిటెడ్
5 పటుల్లోస్ రోడ్డు, మద్రాసు 2.
ఫోన్: 86848 అండ్ 85742 Gram: "AUTOWORKS"

నూతనత్వము, ఐక్యము, బలిష్ఠము, సౌభాగ్యముతో కూడిన
ఇండియాను నిర్మించుటకు
జాతీయ పథక బుజువుసకు
ఉదారముగా చందాలు వేయండి.



పొగాకు నిల్వల అమ్మకం ఏర్పాట్లకై ఆగ్నేయ ఆసియా దేశాలకు వెళ్లుతున్న భారతీయ ప్రతినిధివర్గనాయకుడు శ్రీ కొత్త రఘురామయ్యగారి గౌరవార్థం ఆంధ్ర వాణిజ్య మండలివారు విందు చేసిన సందర్భపు ఫొటో

ఆగ్నేయ ఆసియాలో ఇండియా పొగాకు అమ్మకం

అవకాశాలన్నింటిని పరిశీలించగలమని ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ కొత్త రఘురామయ్యగారి వాగ్దానం

మద్రాసు, జూన్ 17—

ఆగ్నేయ ఆసియా దేశాలలో ఇండియా పొగాకు అమ్మకానికిగల అవకాశాలను పరిశీలించడానికిగాను ఆ దేశాలలో పర్యటనకు వెళుతున్న ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కొత్త రఘురామయ్యగారు నేటి సాయంకాలం ఆంధ్ర వాణిజ్యమండలివారు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, ఆగ్నేయ ఆసియాలో ఇండియా పొగాకుకుగల మార్కెటింగ్ సౌకర్యాల నన్నింటిని పరిశీలించగలమని వాగ్దానం చేశారు.

జార్జిటౌన్‌లోని మండలి భవనంలో జరిగిన ఈ సన్మాన సభకు ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ జె. వి. సోమయాజులుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రఘురామయ్యగారు ప్రతినిధివర్గం లక్ష్యాలను వివరిస్తూ వ్యక్తిగతంగా వ్యాపారం చేసే వారిని కలుసుకోవాలని కాక, ఇండియాలో ఉత్పత్తి అవుతున్న పొగాకుకు శాశ్వతమైన మార్కెటింగ్ సదుపాయాలను కల్పించి, పొగాకు వ్యాపారస్తులు, ఉత్పత్తిదారుల చిక్కులు తొలగించడానికి తాము ప్రయత్నించ గలమని అన్నారు. తాము పూనికగా, దేశభక్తితో పరిశీలనలు, ప్రయత్నాలు చేయగలమని, దానిపై ఫలితాలు తమ చేతులలో లేవనికూడా అన్నారు.

మండలి అధ్యక్షుడు శ్రీ సోమయాజులుగారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తంమీద అమెరికా, చైనాల తరువాత ఇండియాలో పొగాకు ఉత్పత్తి హెచ్చుగా కలదని, ఇండియా ఉత్పత్తిలో నూటికి 33 వంతులు ఆంధ్రరాష్ట్రంలో పండింపబడుతున్నదన్నారు కొంత కాలంగా పొగాకు వ్యాపారం పడిపోయిందని, పొగాకు పంటను కంట్రోలు చేసి, భూసార పరిశీలనలోను, మేలు రకం విత్తనాలు, తెగుళ్ళ నిర్మూలనం, ఆకు కోత, సరుకు నిల్వ వగైరాలలోను రైతుకు తగిన సహాయం చేయాలని మండలివారు సూచిస్తూ వస్తున్నారని, దేశంలో అవసరమైన అన్ని రకాల పొగాకును పండించాలని కూడా కోరుతున్నా రన్నారు.

కేవలం పొగాకును కాక సిగరెట్లు, చుట్టలు పైపు పొగాకు, ముక్కుపొడుం వగైరాలను ఎగుమతి చేయాలన్నది తమలక్ష్యంగా కలదని, పొగాకునుంచి నికోటిన్ సల్ఫేట్, నికోటిన్ యాసిడ్ వగైరాలు తయారు చేయడానికి ఫాక్టరీని నెలకొల్పే అవకాశాలను ప్రభుత్వం పరిశీలించి తెలుసుకోవాలని కోరారు. దీనిలో దేశంలో ఉత్పత్తి అవుతున్న తక్కువగ్రేడు పొగాకును, వృధాపోతున్న పొగాకు దుక్కును కూడా వినియోగంలోనికి తీసుకొని రావచ్చు నన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సన్నిధిలో వెంటనే ఈ పరిశ్రమను నెలకొల్పి పొగాకు ఉత్పత్తిదార్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పొగాకు ఎగుమతులలో నూటికి 59 వంతులు యునైటెడ్ కింగ్‌డమ్ జరుగుతున్నవని, నూటికి 9 వంతులు మాత్రమే యూరపు ఖండానికిపోగా, మిగిలిన 24 వంతులు ఆగ్నేయ ఆసియా దేశాలకు పోతున్నదన్నారు యూరప్, యునైటెడ్ కింగ్‌డంలతో హెచ్చు వ్యాపారం సాగుతున్నందున, వాటికే ఎక్కువగా ఎగుమతులకుగల అవకాశాలను పరిశీలించాలని కూడా కోరారు.

ఇండియా పొగాకుకు శాశ్వతమైన మార్కెట్ సదుపాయం వుంటే నాలీనా ఆరు కోట్ల పొగాకు విడుదల జరిగి దానికిగల సమస్యలన్నీ పరిష్కారమై పోగలవన్నారు ఆగ్నేయ ఆసియా దేశాలలో పొగాకుగల గిరాకీని తెలుసుకొని సన్నిహితమైన శాశ్వత ఏర్పాట్లు జరిపించాలని, ఆ దేశాలలో దిగుమతుల కంట్రోలు నిబంధనలు, దిగుమతి సుంకాలు, ఆయా దేశాల ఉత్పత్తి, వాడకం వగైరా లన్నిటినీ సేకరించాలని విజ్ఞప్తిచేశారు

ఇండియా పొగాకు వ్యాపారం ఎక్సైజ్ సుంకం కింద 34 కోట్ల రూపాయలను కేంద్రానికి ఇస్తున్నదని, 18 సిగరెట్టు ఫ్యాక్టరీలు 20 కోట్ల రూపాయల పెట్టుబడితో పనిచేస్తూ దేశం అవసరాలను నూటికి 95 వంతుల వరకు తీరుస్తున్నవన్నారు. ఎగుమతులను పెంచడానికి సరుకునాణ్యాన్ని కంట్రోలు చేసి, అధికోత్పత్తి చేయడం ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గేటట్టు చూడాలని అంటూ శ్రీ రఘురామయ్యగారు, వారి ప్రతినిధివర్గ సభ్యులు సుఖంగా విదేశాలలో పర్యటన చేసి క్షేమంగా తిరిగి రావాలని కోరుతున్నా మన్నారు.

ఆ తరువాత శ్రీ రఘురామయ్యగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో పొగాకు ఉత్పత్తిదారుల చిక్కులు తొలగించడానికి శ్రద్ధ చూపుతున్న పరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమూర్తిగారికి అభివందనాలు తెలియజేశారు. పొగాకు ఎగుమతులు తగ్గినందునే చిక్కులు ఏర్పడినందున ఎగుమతులను పెంచి పొగాకుఉత్పత్తిదారులకు కొంత వెసులుబాటు కలిగించడానికి కృషిచేయవలసివున్నదని, అందుకే తమ ప్రతినిధివర్గం వెళుతున్నదనికూడా స్పష్టపరచారు

డాలర్ పరిస్థితి సర్దుబాటు కావడంతో అమెరికా పొగాకు విశేషంగా మార్కెట్‌కు చేరిందని, అమెరికా సహాయ ప్రణాళికల ద్వారా అనేక దేశాలలో తన పొగాకును అమ్ముకొనగలిగినదని అన్నారు అంతేకాకుండా యునైటెడ్ కింగ్‌డం కూడా పొగాకు కొనడానికి రొడీషియాతో ఒక ఒడంబడిక చేసుకున్నదని వివరించారు.

ఇండియాలో తయారైన సిగరెట్టు కాంపెనీలు కూడా ప్రతినిధివర్గంవారు తమ వెంట తీసుకొని వెళుతున్నారని వివరించారు. మేలు రకం సిగరెట్లు తయారుచేయడానికి వాడుతున్న పొగాకులో నూటికి 95 వంతులు ఇండియాలో తయారైనదేనని, అది ప్రపంచంలోని మంచి రకాలన్నింటితోను పోటీ చేయగలదని కూడా తెలియజేశారు దూరప్రాచ్యంలో ఇండియా పొగాకు అమ్మకానికి గల అవకాశాలను తాము పూర్తిగా పరిశీలించగలమని వాగ్దానం చేశారు.

ప్రతినిధివర్గం సభ్యులు, కార్యదర్శి డాక్టరు యం. యస్. పటేల్, మహాస బ్రసాద్ శ్రీ జి సరహతి మద్రాసులోని ఎగుమతి, దిగుమతి డిప్యూటీ చీఫ్ కంట్రోలర్ శ్రీ కె రంగస్వామి, ఢిల్లీలోని ఇండియా కమిషనర్ పున్నర్జీయుత కార్యదర్శి శ్రీ హెచ్ ఎస్. విఠాకరీగార్లు కూడా ఈ సన్మానంలో పాల్గొన్నారు.

పెళ్లిళ్ల గిరాకీ

తిరుపతి, జూన్ 16—అలమేలు మంగాపురంలో ఈ సంవత్సరం జరిగినన్ని పెళ్లిళ్ల ఇదివరకెన్నడూ జరగలేదు. పురోహితులకు, బాజాభజంత్రీల వారికి ఊపిరి సలపడానికి కూడా తీరిక లేనంత గిరాకీ ఏర్పడింది. కొనకు ఎన్నో పెళ్లిళ్ల పురోహితులు భజంత్రీలు లేకనే జరిగాయి. ఒక పెళ్లిలో పెళ్లి కూతురును, పెళ్లి కొడుకు, బాజాను గిర్ర గుడి చుట్టూ ప్రదక్షిణం చేయించి, తాళి బొట్టు కట్టేంతవరకు వచ్చింది.

నిజాం పి. డి. ఎఫ్. విచ్ఛిన్నం?

—కమ్యూనిస్టు ప్రతిపాదనల నిరాకృతి

హైదరాబాద్, జూన్ 17—ప్రంటు కార్యక్రమం గురించి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ యం. రామమూర్తిగారు ప్రవేశ పెట్టిన ప్రతిపాదనలను పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంటు కేంద్ర సంఘం తిరస్కరించిందని చెయిర్మన్ డాక్టర్ ఎన్. యం. జయసూర్య నేడిక్కడ పి. టి ఐ విలేకరితో చెప్పారు.

కేంద్రసంఘం రెండు రోజుల సమావేశం నిన్నటితో సమాప్తమైంది.

డాక్టర్ జయసూర్య ఇంకా ఇలా తెలిపారు :—

"ఫ్రంటు గత సాధారణ ఎన్నికలకు ముందే నిర్మింపబడింది. అందులో కమ్యూనిస్టులు, ఇంకా కొన్ని ఇతర వామ పక్షాలు చేరాయి. అన్ని పక్షాలు ఆమోదించిన ఒక కనీస కార్యక్రమంపై ఫ్రంటు ఎన్నికలలో పోటీ చేసింది. రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసు తర్వాత రెండవ పెద్దపార్టీగా ఫ్రంటు ఎన్నికలలో గెలుపొందింది. ఆ తర్వాత కమ్యూనిస్టులకు, కమ్యూనిస్టేతరులకు మధ్య అభిప్రాయ భేదాలు పొడసూపాయి. శాసనసభకు బయట ఫ్రంటు ఎలావ్యవహరించాలన్న సమస్యపైననే విభిన్నాభిప్రాయాలు వ్యక్తపరచబడ్డాయి.

"విభిన్నాభిప్రాయాలను వ్యక్తపరచే పక్షాల మధ్య సమన్వయం సమకూర్చడానికి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ యం రామమూర్తి గత ఏడాదిలో ఇక్కడికి వచ్చారు. తన పార్టీ తరఫున ఫ్రంటు ఎలా వ్యవహరించాలోఅన్న అంశంపై కొన్ని ప్రతిపాదనలను కూడా ఆయన సమర్పించారు శాసనసభ బయట స్వేచ్ఛగా వ్యవహరించడానికి తమకు అనుమతి ఇవ్వాలని కమ్యూనిస్టులు పట్టుపట్టారు రెండవపైపున శాసనసభ బయట, లోపల కూడా కమ్యూనిస్టు పార్టీ ఫ్రంటులో లీనమై ఒకే పార్టీగా పనిచెయ్యాలని కమ్యూనిస్టేతరులు వాదించారు.

పార్లమెంటులో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు కమ్యూనిస్టుపార్టీ తరఫున కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను కౌన్సిల్ ఎదుట పెట్టారు కాని, కౌన్సిల్ వాటిని కూడా సరైనవిగా లేకపోవడంవల్ల ఆమోదించలేదు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ప్రవేశపెట్టడానికి కమ్యూనిస్టు పార్టీకి కౌన్సిల్ ఒక నెల వ్యవధి ఇచ్చింది. అవి కూడా ఆమోదయోగ్యకరమైనవి కాకపోతే కమ్యూనిస్టేతరులు ఫ్రంటునుంచి వైదొలగవచ్చు

కార్యదర్శి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు

కాగితపు మిల్లులు వున్న ప్రాంతంనుంచి యూనియన్ కార్యనిర్వాహక సభ్యులైన మరొక అయిదుగురు బహిష్కరించబడ్డారని 144 వ సెక్షన్ జారీ చేయబడిందని, స్థానిక పోలీసులకు అండగా వుండడానికి అదనంగా 300 మంది తీసుకొని రాబడ్డారని ఆయన తెలిపారు.

తమ కోరికలు నెరవేర్చబడకపోతే జూన్ 15 వ తేదీనుంచి ప్రతిరోజూ ఒని గంటల తర్వాత "బైఠాయింపు సత్యాగ్రహం" ప్రారంభిస్తామని మేనేజిమెంటుకు యూనియన్ తెలియపరచడం మూలంగా ఈ అరెస్టులు సాగించబడ్డాయని శ్రీ రెడ్డిగారు అన్నారు.

గత కొన్ని మాసాల లోపుగా ఎట్టి ఫలితం లేకుండా యూనియన్ మేనేజిమెంటుకు సమర్పించిన విజ్ఞాపన పత్రాలలో ఇది ఆరవదని ఆయన అన్నారు.

సిర్‌పూర్ కార్మిక నాయకుల అరెస్టు

సికిందరాబాద్, జూన్ 16—సిర్ పూర్ పేపర్‌మిల్స్ యూనియన్‌కు చెందిన అయిదుగురు కార్యవర్గ సభ్యులు నిన్న అరెస్టు చేయబడ్డారని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హైదరాబాద్ సంఘం, ...

న్నారు. శ్రీ సి. ఆదిశేషుగారు అభివందనాలు చెప్పారు.

ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాట్లు

ఆంధ్రరాష్ట్రంలో పొగాకు పండించబడే గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలన్నింటిలోను వేలం పద్ధతిని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పూనికతో ఆలోచిస్తున్నది. దానికిగాను తగినన్ని గిడ్డంగులు, మార్కెటింగ్ బోర్డు, సూపర్‌విజన్ సిబ్బంది అవసరం కాగలదు. వాటన్నింటి ఖర్చుల కింద కేంద్రం తాను వసూలుచేస్తున్న ఎక్సైజు సుంకంనుంచి కొంత సొమ్ము ను ఇస్తే పొగాకు ఉత్పత్తిదారుల చిక్కులు చాలవరకు తగ్గిపోగలవని భావించబడుతున్నది పొగాకు కింద ఆంధ్రలో 15 కోట్ల రూపాయలను కేంద్రం వసూలుచేస్తున్నది.

"వినోబాజీని కార్మికులు బలపరచాలి"

శ్రీ జయప్రకాశ్ ప్రబోధం

బొంబాయి, జూన్ 16-శాంతియుతంగాను, అహింసాత్మక పద్ధతులలోను మానవ సమాజంలో పరివర్తనం కలిగించడానికి కృషి చేస్తున్న ఆచార్య వినోబా భావేకు సహాయపడవలసిందని భారతీయ కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి టెక్‌స్టైల్ మిల్లు కార్మికుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, నేటి పెట్టుబడిదారీ వ్యవస్థలో అందరికంటె తక్కువ హీనస్థితిలో వున్నది కార్మికులు కనక, సమాజంలో పరివర్తనం కలిగించడానికి తక్కిన వారికంటె వారే ఎక్కువ ప్రయత్నించాలని, వినోబాజీ చూపిన మార్గము ఒక్కటే దేశానికి తరుణోపాయమని అన్నారు.

అంతకు పూర్వం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మహిళల సమావేశంలో భూదాన యజ్ఞం గురించి మాట్లాడుతూ, స్త్రీలు తమ హక్కులకోసం పోరాడడమే కాక, ప్రజలలో సామాజిక ధర్మజ్ఞానాన్ని కలిగించడానికి కూడా పూనుకోవాలని ఉద్బోధించారు.

హైదరాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్తు పరీక్షలు

వినుకొండ, జూన్ 14—హైదరాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్తు వారి తెలుగు ప్రాథమిక, మధ్యమ ప్రవేశ పరీక్షలు వినుకొండలో నూతనంగా నెలకొల్పబడిన ఆంధ్ర భారతి విద్యానిలయం వారిచే 19, 20 21 తేదీలలో జరుపబడగలవని అధ్యక్షుడు శ్రీ కట్టా చిన శేషయ్యగారు తెలియజేస్తున్నారు.

మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు

కర్నూలు, జూన్ 17—కొత్తగా రూపొందించబడిన పర్యటన కార్యక్రమం ప్రకారం రెవిన్యూమంత్రి శ్రీ కె కోటిరెడ్డిగారు కర్నూలు జిల్లాలోని కొత్త కోటను జూన్ 20 వ తేదీ నాయంత్రం సందర్శిస్తారు అక్కడ ఇరిగేషన్ మహాసభకు ప్రారంభోత్సవం జరిపిన తర్వాత ఆయన కర్నూలుకు తిరిగి వస్తారు కడప జిల్లాలో ఆయన పర్యటన కార్యక్రమం రద్దు చేయబడింది.

అనంతపురం జిల్లా బోర్డుకు అడ్వాన్సు గ్రాంటు

ప్రాథమికోపాధ్యాయుల కరువు భత్యాలకై రెండు లక్షలు

కర్నూలు, జూన్ 16—ప్రాథమికోపాధ్యాయులకు కరువు భత్యం చెల్లించే నిమిత్తం అనంతపురం జిల్లాబోర్డుకు ప్రభుత్వం 1954-55 వ సంవత్సరానికి రెండు లక్షల రూపాయలను అడ్వాన్సు గ్రాంటు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన సర్దుబాట్లు తర్వాత జరుగుతాయి.

ప్రాథమికోపాధ్యాయుల కరువు భత్యానికి సంబంధించిన ఖర్చులనిమిత్తం సామాన్యంగా ప్రభుత్వం యిటువంటి గ్రాంటులను సంవత్సరాంతాన చేస్తూవుంటుంది. కాని, అనంతపురం జిల్లాబోర్డు యెదుర్కొంటున్న ప్రత్యేకమైన చిక్కుల దృష్ట్యా ప్రభుత్వం ఈ అడ్వాన్సు గ్రాంటును మంజూరు చేసింది.

గోధుమ మండలంలో మైసూరును చేర్చడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 14—గోధుమ సాగు యథేచ్ఛగా కొనసాగించడానికి బొంబాయి (బొంబాయి నగరం మినహాగా), మధ్యప్రదేశ్, మధ్యభారత్, రాజస్థాన్, భోపాల్ లను చేర్చి ఒక గోధుమ మండలం ఏర్పాటు చేయబడింది. మైసూరు రాష్ట్రాన్ని కూడా ఆ మండలంలో చేర్చడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది ఇందు కవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడ్డాయి.

డమాస్కస్, జూన్ 16—జాతిసమైక్యత ప్రాతిపదికగా మంత్రివర్గ నిర్మాణానికి సిరియా అధ్యక్షుడు చేసిన యత్నాలన్నీ విఫలమైనట్టు నిన్నరాత్రి ప్రకటించబడింది.

విపణివీధి

నవరను రేటు

మద్రాసు, జూన్ 17—

అమ్మకం వన్ను	రు.	అ	పై.
నవరం చిల్లలధర	58	8	0
పొట్లా బంగారం	84	12	0
మూసా బంగారం	83	12	0
వెండి వందతులాలు	153	4	0
వెండి తులం 1-కి	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	137	140-0-0

వేరుసెనగనూనె బజారు ధర :—

3 ½ ఎన్. ఎన్. ఎ. రెడీ	262-0-0
ఆముదం 500 తిరుపత్తూరు	200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా	17-0-0

కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్

రాజా బ్రేండ్	29-0-0
ఆరోన్స్ బ్రేండ్	29-12-0
ఎవరెస్టు బ్రేండ్	29-12-0

పంచదార (224 పౌనుల బస్తా)

ఫార్మోసాన్	85-4-0
స్పానిష్(188 పౌనులు)	49-0-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 17—

అమ్మకం వన్ను	రు.	అ.	పై
పొట్లా బంగారం రెడీ....	83	12	0
వెండి 100 తులాలు	150	1	0
	151	2	0
నవరను	57	14	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 17—

వేరుసెనగ వప్పు రెడీ 144-0-0; —జూలై —వేరుసెనగనూనె రెడీ 12-12-0 జూలై 13-14-0; ఆగస్టు 12-12-0; వేరుసెనగపిండి రెడీ 193-0-0; జూలై 196-0-0, ఆగస్టు 199-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-10-0; కోరమండల్ 5-8-0.

దూది : లక్ష్మి—330, 336; పారం 330, — ప్రత్తి లక్ష్మి 141-8-0; ముంగారి 118-0-0; పారం 121-0-0, ప్రత్తిగింజలు రెడీ లక్ష్మి 13 పారం 12-0-6

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 16—

నేటి ఓపెనింగ్	—	34 16
నేటి క్లోజింగ్	—	34 20

1954 జూన్ 18, శుక్రవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ విదియ
విదియ సా॥ 5-14 గంటలవరకు
పూర్వాషాఢ సా॥ 4-29 గంటలవరకు
వర్జ్యం రా॥ 12-38 నుంచి 2-16 గం॥వరకు

సెకండరీ విద్యా విధాన లక్ష్యం

యు. పి. కమిటీ నివేదిక

అలహాబాద్, జూన్ 16—సెకండరీ విద్యా విధానానికి సంబంధించిన ప్రణాళికలో నైనా సమష్టి వినోద కార్యక్రమాలకు, విద్యార్థులలో గర్భితంగావున్న శక్తి సామర్థ్యాలను బహిర్గతం చెయ్యగల విధానాలకు ప్రాధాన్యమివ్వాలని యు. పి. ప్రభుత్వం నియమించిన ముఖర్జీ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

విద్యాబోధ వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వుండి, సార్థకం కావాలంటే సాంఘికాదర్శాలను స్పష్టంగా రూపొందించాలని, భావిపౌరులైన విద్యార్థులు వాటిని మలభంగా అర్థం చేసుకొని అనుసరించేటట్టు వుండాలని ఈ నివేదికలో పేర్కొనబడింది.

శ్రీ డి పి ముఖర్జీ (లక్నో యూనివర్సిటీ) ఈ కమిటీకి అధ్యక్షుడు.

ప్రాథమిక విద్యాబోధ

జిల్లా బోర్డులకు గ్రాంటులు

కర్నూలు, జూన్ 16— 1953-54 సంవత్సరంలో రాష్ట్రంలోని 11 జిల్లాబోర్డులకు ప్రాథమిక విద్యాబోధ నిమిత్తం ప్రభుత్వం 19,75,657-14-0 రూపాయలను సప్లిమెంటరీగా మంజూరు చేసినట్టు తెలుస్తున్నది.

ఈ మొత్తాన్ని జిల్లాబోర్డులకు అప్పగించవలసిందిగా ఆంధ్ర అక్కౌంటెంట్-జనరల్‌కు ఆదేశమివ్వబడింది.

గ్రాంటుల వివరా లివి:—అనంతపురం రు 87.140-6-2; కడప రు 73,500; చిత్తూరు రు 79,720; గుంటూరు రు 1,71,734-13-2; తూర్పుగోదావరి రు 3,41,396-90; పశ్చిమ గోదావరి రు 2,93,924; కర్నూలు రు 2,00,569; కృష్ణా జిల్లా రు 2,98,043; నెల్లూరు రు 82,122; శ్రీకాకుళం రు 1,84,158-3-0; విశాఖపట్నం రు 1,63,249.

మద్రాసు, జూన్ 12—ఆంధ్ర ప్రభుత్వం సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారు ఇలా ప్రకటిస్తున్నారు.

చిత్తూరు స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ జి. నరసింహులు అనంతపురం సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించబడ్డారు.

ఆస్థానంలోవున్న శ్రీ ఏ వేణుగోపాలరావుగారు కడప డిప్యూటీ రిజిస్ట్రార్‌గా నియమించబడ్డారు.

ఆస్థానంలోవున్న శ్రీ యం. సుదర్శన రావు చిత్తూరు స్పెషల్ డెవలప్ మెంటు ఆఫీసర్‌గా నియమించబడ్డారు.

7 వ కంబైండ్ వారం

బసంత్ పిక్చర్సు
అలీబాబా అండ్ 40 మంది దొంగలు
(రెండు గేవాకలర్ నృత్యములతో)

నటించినది : * షకీలా, * మహీపాల్, * బి. ఎం. వ్యాస్ మున్నగువారు.
డైరెక్షన్ : హోమి వాడియా
దిల్‌షాద్ మరియు స్టేట్ టాకీస్, హైదరాబాద్
25—6—1954 నుండి

మారుతి సినిమా ... బెజవాడ	సరస్వతీ పిక్చర్ పాలెస్ ... విశాఖపట్టణం
పూర్ణ థియేటర్ ... కాకినాడ	
కృష్ణాపిక్చర్ పాలెస్...రాజమండ్రి	సరస్వతి పిక్చర్‌పాలెస్ గుంటూరు

రాబోవు మార్చు :
హిమాలయా మరియు న్యూ ఎంపైర్ — బెంగుళూరు
వుడ్‌లాండ్స్ పిక్చర్ హౌస్ — మైసూరు

సుప్రసిద్ధ సౌందర్య పోషకములు

MOUSON

స్థాపితం 1798

టాల్కం పౌడర్ లవెండర్

మీ ముస్తాబు మేజామీదికి

వానిషింగ్ క్రీమ్

Mouson's Lilac Talc-Powder

టాల్కం పౌడర్ లిలాక్

కోల్డు క్రీం

జర్మనీలో టాయిలెట్ వస్తువులను తయారుచేయు అతి ప్రాచీనమైన, ప్రఖ్యాతి చెందిన కంపెనీవారి తయారీ.

మంచి స్టోరు లన్నిటిలో దొరకును.
(వ్యాపార లోగట్టుకు)

కొఠారి అండ్ సన్స్,
నోబెల్ ఛేంబర్సు, పార్శిబజార్ వీధి, బొంబాయి-1.

SISTA'S KOTIS

నోటిఫికేషన్

తూర్పు గోదావరి జిల్లాలో యీ క్రింద తెలియచేయబడిన స్థలముల యందు ఇతర జిల్లాలనుండి ఈ జిల్లాకు దిగుమతి కాబడి సర్కారు లెక్కలమీద యున్న పాత బియ్యము నిలువ స్టాకు యున్నది.

నెం.	బస్తాలు.	మణుగులు.	శేర్లు.	ఏ జిల్లానుండి దిగుమతి అయినది మొదటి రకము	ఏ జిల్లానుండి దిగుమతి అయినది రెండవ రకము	సరకు నిలవ ఉన్న స్థలము.
1.	508	1070	30	పడమటి గోదావరి		రామచంద్రపురం తాలూకాలోని వల్లూరు
2.	673	1319	36	గుంటూరు		రామచంద్రపురం
3.	396	982	31	విశాఖపట్నం		ద్రాక్షారామం
4.	10628	21980	17	విశాఖపట్నం		రాజమండ్రి
	7601	19478	35	కృష్ణా		రాజమండ్రి
	5492	11687	31	గుంటూరు		రాజమండ్రి
	772	1528	36		గుంటూరు	రాజమండ్రి
5.	293	678	18	గుంటూరు		పెద్దాపురం
6.	482	1048	25	గుంటూరు		తుని

షరతులు:—

(1) సదరు సరకును కొనుక్కొనుటకు ఇష్టము కలవారు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరువారి చిరునామాకు సీలుచేసిన టెండర్లు మణుగునకు రేటువేసి 1954 సం॥ జూన్ 30 వ తేదీలోగా పంపుకోవచ్చును. సదరు కవరుపై "గవర్నమెంటు లెక్కలమీద నిలువ యున్న పాత బియ్యము కొనుక్కొనుటకు పంపిన టెండర్లు" అని వ్రాయవలయును. వాటి యొక్క పూర్తి విలాసము కూడా వ్రాయవలెను. పైన ఉదహరింపబడిన అన్ని అయిటములకు గాని, లేదా విడివిడిగా గాని టెండర్లు పెట్టుకోవచ్చును.

(2) ప్రతి టెండరరున్ను ప్రారంభ డిపాజిట్టుగా తూర్పు గోదావరి జిల్లాలోని సబ్ ట్రెజరీలలో రు. 100/- రెవిన్యూ డిపాజిట్టు క్రింద జమకట్టి, టెండరుతో సదరు చలానా కూడా పంపవలయును. సదరు సొమ్ముకి వడ్డీ ఇవ్వబడదు.

(3) టెండరు అంగీకరించు అధికారము ఆంధ్ర రెవిన్యూ బోర్డువారికే కలదు.

(4) అందరికంటె హెచ్చుగా టెండరు పంపిన ఆసామీ పరంగా టెండరు ఖాయపడినట్లుగా ఆర్డరు జారీచేసిన 10 దినములలోగా పూర్తి సొమ్ము ట్రెజరీలో కట్టి, సరకు విడుదల పొందవచ్చును.

(5) టెండర్లు పర్యవసాన అనంతరము మిగిలిన టెండరు దార్ల వారి వారి డిపాజిట్టుకు రిఫండుకు దరఖాస్తు చేసికోవచ్చును.

(6) ఆయా బియ్యము నాంపిల్సు తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు కచ్చేరీలో యున్నవి.

(7) ఇదివరలో దాఖలు చేసిన టెండరుదార్లు కూడా తిరిగి టెండర్లు పంపించుకోవచ్చును.

షరా:—హెచ్చు సొమ్మునకు సరకు కొన్నవారికి అవసరమైతే మద్రాసు రాష్ట్రమునకు ఈ బియ్యము ఎగుమతి చేసికొనుటకు అనుమతి కూడా ఆంధ్ర రెవిన్యూ బోర్డువారు యిచ్చెదరు.

(సం.) హెచ్ సాంబమూర్తి, కలెక్టరు, తూర్పు గోదావరిజిల్లా

నూటికి పది కమిషన్

స్క్వేర్‌వర్డ్సు నగదు రశీదులు స్టాకుచేసి జారీ చేస్తుండడానికి మాత్రమే ఏజంట్లు కావలెను

అమ్ముడుపోని నగదు రశీదులను తిరిగి వాపసు చేయవచ్చును.

కనీసం ఆర్డరు రు. 50/- లు సొమ్ము ముందుగా చెల్లించాలి.

వివరములకు

డిపార్టుమెంట్ సి. ఆర్. స్క్వేర్‌వర్డ్సు, మద్రాసు - 2.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి 17 సంచిక: 144
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శనివారం
19-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు ఫోను 8873

మద్యనిషేధం అమలు పరిశీలన

న్యూ ఢిల్లీ, జూన్ 17—మద్యనిషేధం అమలులోకలిగిన అనుభవాలను గురించి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజెయ్యాలని ఆదేశించబడిందట. మద్యనిషేధం అమలుకు తీసికొన్న చర్యలను, అమలులో కలుగుతున్న చిక్కులను ఆర్థికంగా కలిగిన సాధక బాధకాలను అవి తెలియజెయ్యవలసి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వాల సమాధానాలను చూచిన పిమ్మట, ఈ అన్ని నివేదికల పరిశీలనకు ప్లానింగ్ కమిషన్ ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించ వచ్చునట.

ఫ్రాన్సు కొత్త ప్రధాన మంత్రిగా మెండే-ఫ్రాన్స్ ఎన్నిక

జులై 20 లోగా ఇండో-చైనాలో శాంతి సాధన: లేకపోతే రాజీనామా చేస్తానని ప్రధాని వాగ్దానం

పారిస్, జూన్ 17—

ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ నేడు కొత్త ప్రధానిగా వామపక్ష రాడికల్ నాయకుడు ముష్యూర్ మెండె-ఫ్రాన్సును ఎన్నుకొన్నది. కమ్యూనిస్టు వోట్లతో నిమిత్తం లేకుండానే ఆయనకు పూర్తి మెజారిటీ లభించింది.

ఇండో-చైనా శాంతి చర్చలలో సత్ఫలితం సాధించడానికి తనకు జులై 20 వరకు గడువియవలసిందనీ, అప్పటికి తాను ఫలితం సాధించలేకపోతే రాజీనామా యిస్తాననీ ఆయన ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో పేర్కొన్నాడు.

కమ్యూనిస్టు వోట్లతో సహా ఆయనకు 415 వోట్లు వచ్చినట్లు తొలి లెక్కింపులో తేలింది.

కమ్యూనిస్టు వోట్లు, నాలుగు ప్రోగెసివు పార్టీ వోట్లుగాక ఆయనకు 320 వోట్లు వచ్చాయి. అంటే అవసరమైన మెజారిటీ కంటె ఆరు వోట్లు ఎక్కువగా వచ్చాయి.

ముష్యూర్ మెండె-ఫ్రాన్సు ప్రసంగంపై సాగిన చర్చలో పాప్యులర్ రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి ఆయనను తీవ్రంగా విమర్శించాడు. అయితే రెండు ప్రసంగాలలోను కూడా ఆయన సభ్యులకు తన విధానాన్ని బాగా నచ్చచెప్పడం వోటింగ్‌లో అనుకూల ఫలితాన్నిచ్చింది.

ఎంతమంది సభ్యులు వోటు వెయ్యలేదో ప్రకటించబడలేదు. కాని 154 మంది వోటు వేసి వుండకపోవచ్చు ననుకుంటున్నారు.

క్రిందటి సంవత్సరంలో కూడా ప్రధాని పదవికి మెండె-ఫ్రాన్సు యత్నించాడు. మెజారిటీ వోటుకు 13 వోట్లు తక్కువగా వచ్చినవి.

పాప్యులర్ రిపబ్లికనులు ఆయనకు వోటు వెయ్యలేదు.

105 మంది సోషలిస్టులు, డీగోల్ పార్టీకి చెందిన 81 మంది సభ్యులలో చాలమంది ముష్యూర్ మెండెస్-ఫ్రాన్సుకు వోటువేశారు. కాని డీగోల్ పార్టీనుంచి విడిపోయిన 32 మంది సభ్యులు వ్యతిరేకంగానే వున్నారు.

కొత్త మంత్రివర్గంలో ముష్యూర్ బిదో వుండకపోవడం తథ్యంగా భావించబడుతున్నది. విదేశాంగ మంత్రిపదవిని కూడా ప్రధానే వహించవచ్చు ననుకొంటున్నారు.

వోటింగుకు పిమ్మట కొత్త ప్రభుత్వంలో తాము పాల్గొనమని పాప్యులర్ రిపబ్లికనులు అన్నారు.

జులై 20 లోగా శాంతిసాధనకు మెండె-ఫ్రాన్సు హామీ

తాను ప్రధానిగా అనుసరించదలచిన విధానాన్ని వివరిస్తూ ఇండో-చైనాలో అవసరమైన సైనిక చర్యలన్నిటిని తానుతీసుకొంటూ నేపుండగలనని ముష్యూర్ మెండె-ఫ్రాన్సుఅన్నాడు.

ఆయన ఇంకా క్రింది విధంగా అన్నాడు: "తనకు అత్యంత ముఖ్యమైన ప్రయోజనాలకు అనుగుణం కాని పరిష్కారపు షరతులకు ఫ్రాన్సు అంగీకరించబోదు.

"ఇండో-చైనా యుద్ధ సమస్య సత్వరంగా పరిష్కారంకానిపక్షంలో అది అంతర్జాతీయ యుద్ధంగా, బహుశా యాటం అస్త్రాల యుద్ధంగా పరిణమించే ప్రమాదాన్ని మనం ఎదుర్కొనవలసి వుంటుంది.

"సైనిక నిపుణులతోను, రాజకీయ నాయకులతోను సంభాషించినపిదప ఇండో-చైనా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం సంభవమనే విశ్వాసం నాకు కలిగింది.

"ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి పెట్టిన గడువు జులై 20వ తేదీకి పిమ్మట కొత్త ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెడతాను. అవసరమైతే ఆ ఆర్థిక కార్యక్రమ నిర్వహణకోసం ప్రత్యేకాధికారాలను కోరుతాను.

"ఇక యూరోపియన్ సైన్యం సమస్య, యూరప్ రక్షణ ఒడంబడికకు అనుకూలురను, ప్రతికూలురను కూడా 'రాజీ'కి సుముఖత్వం వహించవలసినదిగా కోరుతున్నాను. ఉభయవర్గాల మధ్య సమాధానం కుదరకపోతే వేసవి లోపుగా నేను కొత్త రాజీ ప్రతిపాదనలను చేస్తాను.

"టునిస్, మొరాకోలలో దౌర్జన్యాలను నేను సహించబోను అయితే ఉత్తర ఆఫ్రికా ప్రజలకు ఫ్రాన్సు చేసిన వాగ్దానాల పాలనలో వెనుకంజ వేయరాదు.

"విస్తృత జాతీయప్రభుత్వం స్థాపించాలనే నేను అభిలషిస్తున్నాను. ప్రధానిగా నన్ను ఎన్నుకొనడానికి వ్యతిరేకంగా వోటుచేసే సభ్యులనుకూడా కొందరని నేను నియమించవచ్చు."

రాడికల్, సోషలిస్, డీగోల్ పార్టీ సభ్యులు ఆయన ప్రసంగానంతరం హర్షధ్వానాలు చేశారు.

లానియర్ ప్రభుత్వ పతనానికి పిమ్మట కొత్త మంత్రివర్గం నిర్మించవలసినదిగా ప్రెసిడెంట్ కోటీచే ఆహ్వానించబడిన మొదటి అభ్యర్థి ఈయన.

తన ప్రసంగం ముగిస్తూ ఇండో-చైనాలో జులై 20 వ తేదీ లోపుగా శాంతిని సాధించలేకపోతే రాజీనామా యిస్తానని, అతర్వాత తన ఆర్థిక కార్యక్రమం విఫలమైనా రాజీనామా ఇస్తాననీ, యూరోపియన్ సైన్యం సమస్యపై పరిష్కారమార్గం కుదరని పక్షంలోకూడా తాను రాజీనామా ఇవ్వగలనని ముష్యూర్ మెండె-ఫ్రాన్స్ పునరుద్ఘాటించాడు.

నేషనల్ అసెంబ్లీ విరామానంతరం పునః సమావేశంకాగానే ఏడేళ్ళ కితం ప్రభుత్వం నుంచి తప్పుకొన్నపిదప కమ్యూనిస్టులు తొలిసారిగా ముష్యూర్ మెండె-ఫ్రాన్స్‌కు తమ 95 వోట్లు ఇస్తామని అన్నారు.

నాలుగు వారాలలో ఇండో-చైనాలో యుద్ధవిరమణ సాధించగలనని, లేకపోతే రాజీనామా ఇస్తాననీ ముష్యూర్ మెండె ఫ్రాన్స్ చెప్పడమే తమ నిర్ణయానికి కారణమన్నారు.

ఈ 95 వోట్లు ఆయనకు అవసరమైన మెజారిటీ నిస్తాయి. కాని తనకు అనుకూలంగా లభించే వోట్లతో మూడవవంతు కమ్యూనిస్టు వోట్లే అయ్యే పక్షంలో ప్రధాని పదవిని స్వీకరించనని ముష్యూర్ మెండె ఫ్రాన్స్ అన్నాడు.

తనకు అనుకూలంగా వచ్చే వోట్లలో నాలుగింట మూడు వంతులు నాన్—కమ్యూనిస్టు వోట్లు కాకుంటే ప్రధాని పదవిని నిరాకరిస్తానని ఆయన నిన్ననే తన పార్టీ సమావేశంలో అన్నాడు.

కమ్యూనిస్టు ప్రతినిధి ముష్యూర్ ఫ్రాంకో యిస్‌ఓలో నేటిరాత్రి ప్రసంగిస్తూ ఇండో-చైనా యుద్ధ సమాప్తిని సాధించడంలో ఆయనకు తోడ్పడే వుద్దేశంతోనే తమ వోట్లు ఆయనకు వేస్తున్నామని అన్నాడు.

నలుగురు ప్రోగెసివ్‌పార్టీ సభ్యులుకూడా ముష్యూర్ మెండె-ఫ్రాన్స్‌కే తమ వోటు నిస్తామన్నారు.

దీనికిముందు కొందరు సభ్యులు ముష్యూర్ మెండె-ఫ్రాన్స్‌పై 'రాయబారాలను ఏ విధంగా కొనసాగిస్తారని—'విఫలమైతే ఏం చేస్తారని. 'శాంతిసాధనకు ఎట్టి చర్యలు తీసుకోదలచారని ప్రశ్నల వర్షం కురిపించారు.

ఫ్రెంచి ప్రధాను లందరిలోను పిన్న వయస్కుడు

పారిస్, జూన్ 18—ఫ్రాన్సులో అధికారానికి వచ్చిన ఫ్రెంచి ప్రధాను లందరిలోను ముష్యూర్ మెండె-ఫ్రాన్సు పిన్న వయస్కుడు ఆయన వయస్సు 47 సంవత్సరాలు.

గత యుద్ధకాలంలో జనరల్ డీగోల్

(మిగతా 2 వ పేజీలో)

నేటాల్ ఎన్నికలలో మలాన్ పార్టీ ఓటమి

25 లో ఇప్పటికి నాలుగు స్థానాలే లభ్యం

పీటర్‌మారిట్స్‌బర్గ్, (నేటాల్), జూన్ 17— నేటాల్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ప్రధాని డాక్టర్ మలాన్ పక్షం నేషనలిస్ట్‌పార్టీకి ఘోర పరాజయం, ప్రతిపక్షం యునైటెడ్ పార్టీకి ఘన విజయం సమకూరినవి.

శాసనసభలో మొత్తం 25 స్థానాలు కలవు దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రతిపక్షమైన యునైటెడ్ పార్టీకి 21 స్థానాలు లభించినవి. దీనికి పెద్దపోటీగా నిలబడింది మలాన్‌పార్టీ కానేకాదు. యునైటెడ్ పార్టీనుంచి విడిపోయిన కొందరు స్థాపించిన యూనియన్ ఫెడరల్‌పార్టీయే పెద్దపోటీగా పరిణమిల్లింది ఇదైనా ఒక్కస్థానం కూడా గెలుచుకోలేదు.

మిగిలిన నాలుగు స్థానాలను నేషనలిస్ట్ పార్టీ గెలుచుకొన్నది. ఇందులో మూడింటిలో నిరుడుకూడా మలాన్‌పార్టీ గెలుచుకొన్నది. ఈ యేడు కొత్తగా ఒకటి సాధించుకొన్నదన్నమాట.

భారతీయ నాయకునిపై ఉత్తరువు

ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్, దక్షిణాఫ్రికా ఇండియన్ కాంగ్రెస్ మరి మూడు సంస్థలలో సభ్యత్వానికి 30 రోజులలోగా రాజీనామా నివ్వవలసిందని ట్రాన్స్‌వాల్ ఇండియన్ కాంగ్రెస్ కార్యదర్శి మిస్టర్ ఇస్మాయిల్ అహ్మద్ కచాలియాకు ప్రభుత్వం నోటీసు జారీ చేసింది. కమ్యూనిజం నిరోధ చట్టం కింద ఈ ఉత్తరువు వేయబడిందట.

గ్వాటిమాలాకు ఆయుధాలు

బ్రిటిష్, డేనిష్‌నౌకల తనిఖీకి అమెరికా సన్నాహాలు

లండన్, జూన్ 17-కమ్యూనిస్టురాజ్యాల నుంచి గ్వాటిమాలాకు ఆయుధాలు తీసుకొనిపోతున్నట్లుగా అనుమానించబడే బ్రిటిష్ నౌకలను తనిఖీచేయడానికి అనుమతించవలసిందిగా అమెరికా చేసిన అభ్యర్థనను బ్రిటిష్ ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు యిక్కడ ప్రకటించాడు.

అమెరికా కోరిన హక్కులు యివ్వడం చాలా ముఖ్య సమస్యలు తెస్తుందని ఆయన అన్నాడు సముద్రయానంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వుండవలెనని బ్రిటన్ ఎన్నేళ్ళుగానో వాదిస్తున్న విషయం ఆయన ఈ సందర్భంలో జ్ఞాపకపరిచాడు.

బ్రిటన్‌నుంచిగాని, బ్రిటిష్ రేవులనుంచిగాని గ్వాటిమాలకు ఆయుధాలు ఎగుమతి చేయడంపై విధి నిషేధాలు కొలది సంవత్సరాలుగా అమలులో వున్నవి బ్రిటిష్ హోండురాస్‌ను ఆక్రమించుకోగలమని గ్వాటిమాలా బెదరించడంవల్లనే పై చర్యలు తీసుకోబడినవి వాస్తవానికి హోండురాస్ తమకు చెందవలసిన భూభాగమని గ్వాటిమాలా వాదిస్తున్నది

బ్రిటిష్ ప్రభుత్వం విధించిన విధి నిషేధాలకు, అమెరికా కోరుతున్న హక్కులకు వ్యత్యాసం వున్నదని రాజకీయ వర్గాలవారు అంటున్నారు. అమెరికా హక్కులు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా పరిణమిల్లవచ్చు నంటున్నారు.

జీవనవ్యయ ప్రమాణం పెరిగిన కారణంగా బ్రిటన్‌లోని స్పిన్నింగ్, వీవింగ్ మిల్లుల కార్మికులకు నూటికి 10 రూపాయల వంతున వేతనాలు పెంచవలెనని కోరుతూ 3,00,000 మంది కార్మికుల తరపున వారి నాయకులు కాటన్ ఎంప్లాయర్స్ అసోసియేషన్‌కు ఒక మెమొరాండం సమర్పించారు.

నాజరెత్‌లో కమ్యూనిస్టు కార్యాలయంపై దాడి

టెల్‌అవీవ్, జూన్ 17—ఇజ్రాయ్‌లీ పట్టణం నాజరెత్‌లో నేడు కమ్యూనిస్టు వ్యతిరేకులు స్థానిక కమ్యూనిస్టు పార్టీ యువజన సంస్థ ప్రధాన కార్యాలయంపై ఒక్కపెట్టున దాడి జరిపి దానిలో గల కుర్చీలు, బల్లలు మున్నగు సామానులకు, ఇతర వస్తువులకు నిప్పు పెట్టారు.

కొత్త మేయరు ఎన్నికలో పాల్గొనడానికి వెడుతున్న కమ్యూనిస్టు కౌన్సిలర్లను దారిలో అటకాయించి, వారిని కొట్టారుకూడా

ఈ పట్టణంలో అరబ్బుల జనాభా ఎక్కువ.

చీరాల మునిసిపాలిటీ నూతనభవనం ప్రారంభోత్సవాన్ని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇటీవల జరిపినప్పటి ఫోటో

ప్రాథమికోపాధ్యాయుల జీతాల స్కేళ్ల హెచ్చింపు

విద్యామంత్రి సుముఖత్వం తెలియజేశారని, వివరాలను మంత్రివర్గం నిర్ణయిస్తుందని విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటన

కర్నూలు, జూన్ 17—విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డాక్టర్ డి. సదాశివ రెడ్డిగారు మూడు గంటలపాటు జరిపిన సంభాషణలలో ప్రాథమికోపాధ్యాయుల జీతం హెచ్చింపు గురించి కుప్పుస్వామి కమిటీ చేసిన సిఫారసులు ప్రధానంగా చర్చించబడినాయట

డాక్టర్ సదాశివ రెడ్డిగారు నేటిసాయంత్రం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అతిత్వరలోనే ఉపాధ్యాయుల జీతాల స్కేళ్ళను హెచ్చించడానికి విద్యామంత్రి మొత్తంమీద సుముఖత్వం చూపారని, అయితే ఎంత హెచ్చింపు జరగవలసి వుంటుందనే విషయాన్ని మంత్రివర్గం నిర్ణయించవలసి వుంటుందని అన్నారు.

హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు 35-1-50 రూపాయల స్కేలు వుండాలని, లోయర్ గ్రేడ్ టీచర్లకు 25 రూపాయలు జీతముండాలని కుప్పుస్వామి కమిటీ సిఫారసు చేసింది.

జీతాల హెచ్చింపువల్ల కలిగే సాధక బాధకాలను గురించి ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథం గారు ఢిల్లీనుంచి వచ్చిన తర్వాత ఆయనతో చర్చ జరగగలదని కూడా ఆయన అన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలోని ఉపాధ్యాయుల స్థితిగతులను చక్కబరచడానికి ఏదో ఒకటి చెయ్యాలని ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని చెన్నరాష్ట్ర ప్రభుత్వం యిదివరకే ప్రాథమికోపాధ్యాయులకు కొంత యింక్రిమెంటు యిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

కుప్పుస్వామి కమిటీ చేసిన తక్కిన సిఫారసులను శ్రద్ధగాను, జాగ్రత్తగాను పరిశీలిస్తే [illegible] ఎక్కువ ఖర్చు అక్కర్లేని సిఫారసులు శాసనాలలో పెద్ద మార్పులు అవసరంలేని సిఫారసులు, త్వరలోనే అమలు పరచబడగలవని ఆయన పేర్కొన్నారు.

సవరించబడిన విధానమనే కొత్త పద్ధతి పాతపద్ధతికి పూర్తిగా విరుద్ధం కావని, పాత పద్ధతిలో విద్యాబోధను, పిల్లల కార్యకలాపాలను కలిపి నిర్వహించేవారని, కొత్త పద్ధతిలో రెండూ వేరువెయ్యబడ్డవని ఆయన అన్నారు. ఇప్పుడున్న ఉపాధ్యాయులతోనే ఎక్కువమంది పిల్లలకు చదువు చెప్పడానికి కొత్త పద్ధతి ప్రకారం వీలపడుతుందని, తగినంతమంది ఉపాధ్యాయులు లభించినంతనే వెనుకటి పద్ధతినే అవలంబించవచ్చునని ఆయన వివరించారు.

ఇండో-చైనాలో వైమానిక నిపుణుల గల్లంతు

అమెరికన్ రాయబారి కార్యాలయం ప్రకటన

సైగాన్, జూన్ 18—ఇండో-చైనాలోని అయిదుగురు అమెరికన్ వైమానిక నిపుణులను వియత్‌మిన్ సైనికులు ఎత్తుకొనిపోయినట్లు భావించబడుతున్నదని యిక్కడి అమెరికన్ రాయబారి కార్యాలయం నేడు ప్రకటించింది.

వీరి అపహరణ వార్తను గురించి దర్యాప్తు చెయ్యడం కోసం ఇండో-చైనా లోని అమెరికన్ సహాయ వ్యవహర్త జనరల్ ఓ. జాన్ డానియల్స్ నేడు మధ్య వియత్‌నామ్‌లోని టూరేన్‌కు వెళ్ళాడని కూడా యీ ప్రకటన తెలుపుతున్నది.

ఇండియా, హంగరీ వాణిజ్య ఒడంబడిక

న్యూఢిల్లీ, జూన్ 17—న్యూఢిల్లీలో ఇండియా ప్రభుత్వానికి హంగరీ రాయబార వర్గానికి జరుగుతున్న వాణిజ్య రాయబారాలు నేడు పూర్తి అయినవి. ఇండియా ప్రభుత్వం తరపున ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్, హంగరీ తరఫున హంగరీ రాయబారవర్గ నాయకుడు పీటర్‌కాస్ వాణిజ్య ఒడంబడికపై సంతకాలు చేశారు. వెంటనే అమలులోనికి వచ్చి, 1955 డిసెంబరు 31 వ తేదీవరకు అమలులో వుంటుంది.

కలకత్తా, జూన్ 18—పశ్చిమబెంగాల్‌లో జమీందారీల రద్దుచట్టాన్ని తయారు చేయడానికై అవసరమైన భోగట్టాను స్వీకరించడానికి ముర్షీదబాద్ జిల్లాలోని పాత రికార్డులను తిరగవేస్తుండగా వెనుక వారన్ హేస్టింగ్స్ మహారాజానందకుమార్‌కు వ్రాసినలేఖ, మహారాజా వాడిన చిన్నకత్తి దొరికినవి. వీటినికూడా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రక వస్తువులతోపాటు భద్రపరచగలదు.

గుంటూరు నీటిసరఫరా స్కీము

హెడ్ వర్క్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం

కర్నూలు, జూన్ 18—గుంటూరు నీటి సరఫరా స్కీములో హెడ్‌వర్క్స్ నిర్మాణానికి ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించింది.

గుంటూరులో ఆంధ్ర హైకోర్టు సంస్థాపనతో నీటి సరఫరా ఎక్కువగా జరగవలసి వున్నందున వెంటనే హెడ్‌వర్క్స్ నిర్మాణం ఆమోదించబడింది

గుంటూరు తాలూకా నేకూరు గ్రామంలో ఈ హెడ్‌వర్క్స్ నిర్మించ బడగలదు.

పసిఫిక్ రక్షణ ఒడంబడిక

స్లెస్సర్ హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 18—ఆసియా లో స్వాతంత్ర్య రక్షణ భారాన్ని ముఖ్యంగా ఆసియనులే వహించాలని ఇండియా, పాకిస్తాన్‌ల వంటి కొత్త ఆసియన్‌రాజ్యాలు ఆసియాలో సుస్థిరతకు ప్రబల శక్తులుగా ఉపకరించగలవనీ రాయల్ వైమానిక దళాధిపతి సర్ జాన్ స్లెస్సర్ నేడు అమెరికన్‌ఏవియేషన్ పత్రికతో జరిపిన ఇంటర్వ్యూ సందర్భంగా పేర్కొన్నాడు.

ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడిక నిర్మాణం సందర్భంగా బహుజాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన మిత్రరాజ్యాలను హెచ్చరించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఆసియాలో ప్రాబల్యానికై పాశ్చాత్య రాజ్యాలు యత్నిస్తున్నవనే అభిప్రాయం కలగడానికి అవకాశమీయరాదు. ఉత్తర అట్లాంటిక్ ఒడంబడిక పద్ధతిలో పసిఫిక్ రక్షణ ఒడంబడికను రూపొందించడం అభిలషణీయమేకాని ఆసియాలో స్వాతంత్ర్య సంరక్షణ భారాన్ని ముఖ్యంగా ఆసియా రాజ్యాలే వహించాలి. మనం నైతికంగానేమి, ఇతర విధాలనేమి సాయపడాలి. కాని వారి నాయకత్వాన్నే ప్రోత్సహించాలి. అంటే మనం బహు యుక్తియుక్తంగా వ్యవహరించాలన్నమాట.

"పసిఫిక్, దూరప్రాచ్య ప్రాంతాలకు రెండు రక్షణ ఒడంబడికలుండడం మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. పసిఫిక్ రక్షణ ఒడంబడికలో బ్రిటన్, ఫ్రాన్సులను ఇష్టపడే కొన్ని ఆసియా రాజ్యాలను చేర్చుకోవడం ద్వారా దానిని విస్తరించవచ్చు. ఆ తర్వాత వెన్నుదిమీద హిందూమహాసముద్రం. ఆగ్నేయ ఆసియా ప్రాంతస్థమైన ఆసియా దేశాలతోనే ఒక రక్షణ ఒడంబడికను రూపొందించవచ్చు. అయితే ఈవిషయంలో తొందరపాటు మనకు నష్టదాయకమే కాగలదు."

కర్నూలు, జూన్ 18—ఆ 8 వ తారీఖు [illegible] నైనిటాల్ కలెక్టర్ శ్రీ బి. యస్. రామన్ ట్రెయినింగ్ పూర్తయినతర్వాత వర్ధాపూర్ ఏల్ కలెక్టర్‌గా పనిచేస్తారు.

మాజీ ఫ్రంట్ మంత్రిపై కేసు: ఢాకా జెయిల్ అల్లర్లతో సంబంధం కలదని ఆరోపణ

ఢాకా, జూన్ 18—ఫజ్‌లుల్ హక్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న షేక్ ముజీబుర్ రహమాన్‌పై పోలీసులు నేడు కేసుపెట్టారు. మే 6 వ తేదీన ఢాకా జెయిలు ముందు జరిగిన అల్లర్లలో ముజీబుర్ రహమానుకు సంబంధం వుందని ఈ ఆరోపణలవల్ల తెలుస్తున్నది. మే 6 వ తేదీన ఢాకా జైలు ముందు జనం మూగగా, జెయిలు వార్డర్లు కాల్పులు సాగించారు.

ముజీబుర్ రహమాన్‌తోపాటు మరి తొమ్మిదిమంది పైన కేసులు పెట్టబడ్డాయి. వీరు తొమ్మిదిమంది పోలీసుల కనుమరగి తిరుగుతున్నారు. ముజీబుర్ రహమాన్ కేసు విచారణ ఈ నెల 28 వ తేదీన జరుగుతుంది.

ప్రధాని మహమ్మద్ ఆలీ మే 31 వ తేదీన హక్ మంత్రివర్గం బర్తరఫ్ సందర్భంలో ఢాకా జెయిలు దుర్ఘటనను ప్రస్తావించి, ఢాకా జెయిలు సిబ్బందికి ప్రతికూలంగా అల్లర్లుజరిపి, దుండగాలకు నాయకత్వం వహించి అరెస్టు చేయబడిన ఒక వ్యక్తి యునైటెడ్ ఫ్రంట్ పార్టీతో తనకు గల పలుకుబడితో విడుదలై తర్వాత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడని విమర్శించడం ఈ మాజీ మంత్రిని గురించే నట.

ఢాకాలో 30 మంది విద్యార్థుల అరెస్టు

ఢాకా, జగన్నాథ్ కాలేజీల అధికారుల హెచ్చరిక కారణంగా నేడు మరి కొందరు విద్యార్థులు పరీక్షలకు వెళ్లారు పరీక్షలకు రాని వారిపేర్లు హాజరు పట్టీనుంచి తీసివేస్తామని అధికారులు బెదిరించారు.

గవర్నర్ పరిపాలనకు నిరసనగా పరీక్షలకు హాజరు కానందుకు నేడు దాదాపు 30 మంది విద్యార్థులు అరెస్టు చేయబడ్డారు

గడచిన సోమవారం జగన్నాథ్ కాలేజీ ప్రొఫెసర్లు శ్రీ అజిత్ కుమార్‌గుహా, సుధీర్ చౌదరి అరెస్టు చేయబడ్డారు.

ముందుగా నాలుగుజిల్లాలలో బంజరుల [illegible]యింపు

గుంటూరు, పశ్చిమ[illegible], చిత్తూరు, అనంతపురం కలెక్టర్లతో [illegible]మంత్రి చర్చ

కర్నూలు, జూన్ 18— గుంటూరు, పశ్చిమ గోదావరి, [illegible] అనంతపురం జిల్లాలలో ముందుగా బంజరు భూముల[illegible] ప్రారంభించాలని ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది.

భూమిలేని పేదలకు ప్రభుత్వం భూములను పంచి పెట్టాలని నిర్ణయించబడిన సంగతి పాఠకులకు విదితమే. ఈ కార్యక్రమం ఇప్పుడు ముందుగా పైన వివరించబడిన నాలుగు జిల్లాలలోను అమలు జరుగగలదన్న మాట.

[illegible] నవలసిన చర్యలను [illegible] గురించి [illegible] నాలుగు జిల్లా [illegible] సలహా చేయడానికి [illegible] రెవిన్యూ మంత్రి శ్రీ [illegible] గారు ఇక్కడికి పిలిపిస్తున్నారు.

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
23-6-54 64 పేజీలు వెల. 4 అ.
ఇందులో
ఉత్తర ప్రేమ —కథ: శ్రీ చెరుకువాడ శ్రీరామమూర్తి.
అతిథి —కథ: శ్రీమతి జె. కామేశ్వరీదేవి.
ఖండగతి —గల్పిక: "శ్రీ విరించి"
మీ సౌఖ్యం —సాముద్రికం.
భూమి —సీరియల్.
బహుముఖాలు —కథ: శ్రీ మధుమూర్తి.
క్రాస్‌స్టిచింగ్ —(ప్రమదావనం)
సంయుక్త —(బొమ్మల కథ)
భువన సుందరి —(బాలప్రభ)
చిన్న పట్టణాలూ పల్లెలలోనూ కూడా సినిమాలు నెలకొల్పాలి —(చిత్రప్రభ)
యింకా
తెలుపు-నలుపు, గొలుసుకట్టు, పల్లె పాటలు, బాలప్రభ గేయం, పిల్లల నవల, పొడుపు కథలు, చిత్రాలు, ఫొటోలు వగైరా—

SCREEN
(The most popular Film Weekly)
ఈ వారం సంచికలో:
కుమారి కమల వ్యంగ్య చిత్రకారుని వివాహ మాడడం—మా మద్రాసు విలేకరినుండి.
చిత్రములు - సుచిత్ర సేన్ చిత్రం (ముఖ చిత్రం) వేషాం కృతువైన సురేశ్—గరీబ్‌గా నటించిన భారత్ భూషన్.
బొంబాయిలో దానికేయి—ఢిల్లీ ఆగమనం—రిపోర్టు, ఫోటోలు.
లావుపాటి ఫిలింలో కొంతమంది ప్రొడ్యూసర్లు చిత్రాలను ఎందుకు తియరు?—హిందీ స్క్రీన్‌లో స్థూలకాయి ఉమాదేవి, ఒక ఇంటర్వ్యూలో తన కష్టాలను గురించి వివరించిన గాథ.
పూర్వం భారతీయ మూగ చిత్రాలలో రాజులు, రాణులు—సిలోన్‌లోని శ్రీ డి. వి. సెనెవి రాట్నె సచిత్రమైన ప్రత్యేక వ్యాసంలో గీతాన్ని గురించి వ్రాసినది.
ఖరీదు ప్రతి 1 కి నాలుగు అణాలు.
పాఠకులు తమ కాపీలకు లోకల్ ఏజంట్లవద్ద ఆర్డరు యివ్వండి. లేదా మాకు వ్రాయండి.
సర్క్యులేషన్ మేనేజరు,
"స్క్రీన్"
న్యూస్ పేపర్ హౌస్, సాసూన్ డాక్, కొలాబా బొంబాయి-5.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లాబోర్డు యాజమాన్యం క్రింద ఉన్న గుంటూరు సెంట్రల్ ఆయుర్వేదిక్ ఫార్మసీకి 1954-55 లో కావలసిన సీసాలు, బిరడాలు సప్లయి చేసే నిమిత్తం సీలు వేసిన టెండర్లు 28-6-54 తేదీ సా. 4 గం. వరకు గుంటూరు డిస్ట్రిక్టు బోర్డు స్పెషల్ ఆఫీసరు గారిచే తీసుకొనబడును. టెండరు షరతులు, కావలసిన సీసాలు, బిరడాల జాబితా, ఎవిమిది అణాల పోస్టు బిళ్ళలు పంపి దరఖాస్తు మీద డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం.) జే రామకోటయ్య
For స్పెషల్ ఆఫీసరు,
డిస్ట్రిక్టు బోర్డు గుంటూరు.

టెండరు నోటీసు

గుంటూరు తాలూకా, గొరిజవోలుగుంట పాలెం శివారు అచ్చినేనిగుంట్లపాలెంలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల, ఆంజనేయ స్వామివార్ల దేవస్థాన విమానమునకు సిమెంటు పని, రాయి పరుచుట, తలుపులు పెట్టుట వగైరాల పనులకుగాను రు. 2,500/- ఎస్టిమేటు తయారు కాబడి మంజూరు కాబడినది. సదరు పనిని కాంట్రాక్టుతీసుకోదలచినవారు 25-6-54 సాయంత్రం 4 గం. ల లోపల రు. 125/- లు మేనేజింగ్ ట్రస్టీవారివద్ద డిపాజిటు చేసి, డిపాజిటు రశీదుతో సదరు దేవస్థానం మేనేజింగు ట్రస్టీవారికి సీలు టెండరు దరఖాస్తులు పంపుకోవలయును. డిపాజిటు లేని టెండరు చెల్లబడదు. మిగతా వివరములకు దేవస్థాన మేనేజింగు ట్రస్టీవారివల్ల తెలుసుకొనవలెను. సోమేపల్లి వెంకట సుబ్బయ్య,
మేనేజింగు ట్రస్టీ,
అచ్చినేనిగుంట్లపాలెం పోస్టు, 15-6-54.

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ

సవరణ

13-6-54 దీ "ఆంధ్రప్రభ" 8 వ పేజీలో ప్రచురింపబడిన పై ప్రకటనలో దిగువ విధముగా సవరించి చదువుకొనవలెను.

ఫిక్సెడ్ డిపాజిట్లు దిగువ రేట్లకు తీసుకొనబడును.

3 నెలలకు సం. కు 3%; 6 నెలలకు సం. కు 3¼%; 12 నెలలకు సం. కు 3½%; 24 నెలలకు సం. కు 3¾%; 36 నెలలకు సం. కు 4%.

రు. 5,000 అంతకు పై మొత్తములకు 1 సం. లేదా అంతకు పైగా సం. కు 3¾%

2 " " 4%

రు. 10,000 అంతకు పై మొత్తములకు 9 నెలల నిలవ డిపాజిట్లకు సం. కు 3½%.

★ కుష్ఠు
★ తెల్లబొల్లి

వగైరాలకు సలహానిమిత్తం మాకువ్రాయండి.
PAHARPUR OUSHADHALAYA,
Motijhel, Dum-Dum, Cal.-28.

మీ పేనాకు
లోవోనా
సిరా నే
తప్పక అడగండి.
నాణ్యతలో అద్వితీయమైనది.
వివరములకు :
లక్ష్మి ఏజన్సీస్,
కొత్తపేట గుంటూరు

తెలుగు జాతి విశాలాంధ్ర వాంఛ

శ్రీ కాశేశ్వరరావుగారి వివరణ

కర్నూలు, జూన్ 17—విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడిక్కడ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ, ఫజల్ ఆలీ కమిషన్‌కు విశాలాంధ్ర మహాసభ అందజేసిన మెమొరాండంలో ఆంధ్ర రాష్ట్రంలోని తెలుగు ప్రాంతం, హైదరాబాదు రాష్ట్రంలోని తెలంగాణా, మైసూరు రాష్ట్రంలో కోలారు జిల్లా, తదితర ప్రాంతాలు, ఒరిస్సా రాష్ట్రంలో గంజాం, కోరాపుట్టి జిల్లాలు, మధ్యప్రదేశ్ లోని బస్తర్, చాందాజిల్లాలు కలిపి ఏకైక ఆంధ్రరాష్ట్రం హైదరాబాదు రాజధాని నెలకొల్పాలని కోరిందన్నారు.

అవసరమైతే సప్లిమెంటరీ మెమొరాండం ఇవ్వడానికి ఫజల్ఆలీ కమిషన్ విశాలాంధ్ర మహాసభకు అనుమతి యిచ్చిందని, వివిధ రాష్ట్రాలలో చెదరిపోయిన తెలుగువారు విశాలాంధ్ర నిర్మాణాన్ని ఐక్యకంఠంతో కోరుతున్నారని, తాము విశాలాంధ్రను సమర్థిస్తున్నామని తెలంగాణాలోని వివిధ రాజకీయ సాంస్కృతిక సంస్థలవారు, నాయకులు సంతకం చేశారని శ్రీ రావుగారు అన్నారు.

శ్రీ ప్రకాశంగారి ఆపరేషన్ వాయిదా

కర్నూలు, జూన్ 18—కంటికి ఆపరేషన్ చేయించుకోడానికి, కొంతకాలం విశ్రాంతి పొందడానికి బెంగుళూరు వెళ్ళిన ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశంగారు ఆదివారం అనుకున్నట్లు గాక వెంటనే తిరిగి వచ్చేస్తున్నారని, ఆపరేషన్‌కు మరికొన్నాళ్ళు ఆగవలసి వుంటుందని వైద్యులు చెప్పుడమే కారణమని తెలుస్తున్నది.

శ్రీ ప్రకాశంగారు తిరిగి జూలై మొదటి వారంలో బెంగుళూరు వెళ్ళి కంటికి ఆపరేషన్ చేయించుకొని తిరిగి వస్తారు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

1954 జూన్ 19, శనివారం

సమాధానావకాశం

కొరియా, ఇండో-చైనా సమస్యలు రెండింటిపై సమాధానం అసంభవమనీ, జెనీవా సంప్రతింపులు ఇంచుమించు విఫలమైనట్లేననీ నిన్న మొన్నటివరకు వచ్చిన వార్తలేమి, ఇటీవల బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోని ఈడెన్ చేసిన ప్రకటనలేమి సూచించాయి.

కాని, మొన్న బుధవారంనాటి సమావేశంలో చైనా ప్రధాని చౌ ఎన్-లే కావించిన రాజీ ప్రతిపాదనలు జెనీవా మహాసభకు తిరిగి కొంచెం జీవం పోశాయి.

చైనా ప్రధాని చేసిన కొత్త ప్రతిపాదనలవల్లనే, అంతకు క్రితం నిలిపివేయదలచిన ఇండో-చైనా సంభాషణలను మరి కొంతకాలం కొనసాగించడానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు సమ్మతించాయి.

అంతేకాదు, అమెరికా, ఫ్రాన్సు దేశాల ప్రతినిధులు కూడా చౌ ఎన్-లే ప్రతిపాదనలు సహేతుకంగా ఉన్నవనీ, శ్రద్ధగా ఆలోచించదగినవనీ వాటిపట్ల సంతృప్తి వెల్లడించారు.

ఇండో-చైనా సమస్యపై సమాధానానికి అడ్డుపడిన ప్రధాన విషయాలలో మొదటిది, యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘ నిర్మాణానికి సంబంధించింది; రెండవది, ఇండో-చైనాకు చెందిన లావోస్, కంబోడియా రాష్ట్రాల నుంచి విట్-మీన్ సైన్యాల ఉపసంహరణ విషయం.

యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘానికి "కొలంబో రాజ్యాల"ని వ్యవహరించబడుతున్న ఇండియా, పాకిస్తాన్, ఇండొనీసియా, బర్మా, సింహళదేశాల పేర్లను బ్రిటన్, అమెరికాలు సూచించగా, ఇండియా, పాకిస్తాన్, పోలెండ్, చకొస్లొవెకియాలను సోవియట్ రష్యా ప్రతిపాదించింది.

అధికసంఖ్యాక పద్ధతిలో నిర్ణయాలు జరగాలని మొదటివారు వాదించగా "లేదు, అందరి అంగీకారంతోనే నిర్ణయించాల"ని రెండవవారు పట్టుపట్టారు.

పై రెండు ప్రతిపాదనలకు పరస్పరం లంగరందకపోవడం సహజమే. అందుచేత రష్యా విదేశాంగమంత్రి మోలటాఫ్ మరొక మెట్టు దిగివచ్చి తాము పేర్కొన్న నాలుగు దేశాలలో ఇండియాకు "కాస్టింగ్ వోటు" ఉండవచ్చునని రాజీ సూచించారు.

బుధవారంనాటి సమావేశంలో మిస్టర్ మోలటాఫ్ మరొక మెట్టుకూడా దిగి తాను సూచించిన పై నాలుగు దేశాలకు తోడు ఇండొనేసియాను కూడా చేర్చడానికి సమ్మతించినట్టు తెలుస్తున్నది.

లావోస్, కంబోడియా రాష్ట్రాలలోని వీట్‌మీన్ సేనల ఉపసంహరణ వెంటనే జరగాలని కమ్యూనిస్టేతర రాజ్యాల వాదం. పై రాష్ట్రాలలో "విప్లవమూకలే" గాని వీట్-మీన్ సైన్యాలు లేనే లేవని కమ్యూనిస్టుల సమాధానం.

కాని, పై రెండు రాష్ట్రాలలో గల వీట్-మీన్ సైన్యాల ఉపసంహరణకు కూడా మొన్నటి సమావేశంలో చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లే ఒడంబడినట్లూ, వియత్‌నామ్, లావోస్ కంబోడియాలు ప్రత్యేక రాష్ట్రాలైనా మూడింటికీ కొంత సంబంధం లేకపోలేదని అంగీకరించినట్లూ తెలుస్తున్నది.

ఏ టన్నిటివల్ల ఒక్క విషయం స్పష్టపడుతున్నది. బేరం ఆడడంలో ఇరుపక్షాలవారిలో ఒకరి కొకరు ఎంతమాత్రం తీసిపోకపోయినా రష్యా—చైనావర్గం మనసారా సమాధానాన్ని వాంఛిస్తున్నదనీ, ఇండో-చైనా సమస్య అంతర్జాతీయ వ్యవహారంగా, ప్రపంచ యుద్ధంగా పరిణమించడాన్ని అరికట్ట దలచిందనీ ఊహించవచ్చు.

ముష్యూర్ లానియల్ నిర్గమనం తరువాత ఫ్రెంచి ప్రధానిగా వచ్చిన ముష్యూర్ పియర్ మెండె-ఫ్రాన్స్ సయితం ఇండో-చైనా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడం సంభవమేనని, నాలుగు వారాలలో యుద్ధ విరమణ సాధించగలనని, అలా జరగని పక్షంలో తమ పదవికి రాజీనామా పెట్టుతాననీ నిన్ననే వెల్లడించారు.

ముష్యూర్ మెండె-ఫ్రాన్సు ఇదివరలో అనేకమారులు ఇండో-చైనా యుద్ధాన్ని గురించి ఇదేవిధమైన అభిప్రాయం ప్రకటించి వుండడంచేత దీనిని కేవలం అవకాశవాదం కింద తోసివెయ్యడానికి వీలు లేదు.

ఇదే సందర్భంలో వీట్‌మీన్ నాయకులు కూడా సమాధాన వైఖరిని ప్రదర్శించడం మరొక విశేషం. ఇంతవరకు ఫ్రెంచి వారిని "అమెరికన్ సామ్రాజ్యవాదుల తొత్తులు" గా చిత్రించుతూ వచ్చిన వీట్‌మీన్ రేడియో తన ధోరణి కొంత మార్చి ఫ్రాన్సు, ఇండో-చైనాల చిరకాల సంబంధాన్ని పేర్కొనడంచేత ఫ్రాన్సుతో నేరుగా రాజీ సంప్రదింపులు జరపడానికి వీట్‌మీన్ నాయకులు సంసిద్ధతను కనపరుస్తున్నారనుకోవచ్చు.

వాస్తవంలో విట్‌మీన్ నాయకుడు డాక్టర్ హోచిమిన్ ఫ్రాన్సు విద్వేషికాడని చెప్పడానికి వారి జీవిత చరిత్రలో ఎన్నో నిదర్శనాలను ఎత్తి చూపించవచ్చు. అమెరికా సంబంధం లేకుండా ఫ్రాన్సుతో రాజీ పడడానికి డాక్టర్ హోచిమిన్‌కు అభ్యంతరం వుండదు.

ఇంతకూ ఏడున్నర సంవత్సరాలుగా జరుగుతున్న ఇండో-చైనా యుద్ధంవల్ల అపరిమితంగా నష్టపడుతున్నది ఫ్రాన్సే గాని అమెరికా కాదు. ఫ్రాన్సుకు అమెరికా ధనాన్ని, ఆయుధాలను సరఫరాచేస్తూ ఉండవచ్చు. కాని తన దేశంలోని మెరికలవంటి యువకులను, నిపుణులైన సైనికోద్యోగులను వేలాదిగా ఫ్రాన్సు ఇండో-చైనా యుద్ధరంగానికి బలి ఇచ్చింది.

అందుచేతనే, అమెరికా ఎంత మద్దతు ఇస్తున్నా ఇండో-చైనా యుద్ధంపట్ల ఫ్రెంచిప్రజ లెవ్వరూ ఉత్సాహం కనపరచక పోవడమే గాక ఎప్పటి కప్పుడు యుద్ధం అంతం కావాలని ఆతురత చూపుతున్నారు.

ఇరుపైపుల ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొంటున్న ఫ్రెంచి, వీట్‌మీన్‌లు ఉభయులూ సమాధానానికే సిద్ధపడుతున్నప్పుడు అటు రష్యా, చైనాలుగాని, ఇటు అమెరికా, బ్రిటనులుగాని పైనుంచి తమాషా చూచే వైఖరిని అవలంబించకూడదు.

జెనీవా సంభాషణలలో సోవియట్ రష్యా, చైనాలు కొంత సమరస మార్గాన్ని కనబరచడంచేత బ్రిటన్, అమెరికాలు సమయోచితంగా వర్తించి సమాధానానికి తోడ్పడాలి.



అంకారా (టర్కీ) నుంచి పాక్ ప్రధాని కరాచీకి నిన్న తిరిగి వచ్చాడు—వార్త

దక్షిణ కొరియాకు "సెక్రటరీ ఆఫ్ స్టేట్"

రాజ్యాంగసవరణ యత్నంపై ప్రెసిడెంట్ రీ వివరణ

సోల్, జూన్ 18—దక్షిణ కొరియా ప్రధానిపైక్ టూచిన్ జూన్ 12 వ తేదీని సమర్పించిన రాజీనామాను తాను ఆమోదించినట్టు ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ నేడు ప్రకటించాడు.

అయితే, మిస్టర్ పైక్ స్థానే కొత్తప్రధాని ఎవరు కాగలరో మాత్రం ఆయన సూచించలేదు.

ప్రధానిపదవిని రద్దుచేసి దానిస్థానే అమెరికాలోవున్నట్టు క్రొత్తగా "సెక్రటరీఆఫ్ స్టేట్" పదవిని ఏర్పాటు చేయబడాలని తాను రాజ్యాంగానికి సూచించిన సవరణను పార్లమెంటు ఆమోదించగలదనే తాను ఆశిస్తున్నానని ప్రెసిడెంట్‌రీ పేర్కొన్నాడు. ఇందుకు సంబంధించి పార్లమెంటులో ప్రవేశపెట్టగల బిల్లు ఫలితంగా కార్యనిర్వాహక అధికారాలన్నీ ప్రెసిడెంట్‌కు సంక్రమిస్తాయి.

ఈ ఏర్పాటు జరిగేవరకు విదేశాంగ మంత్రి మిస్టర్ ప్యున్‌యంగ్ టాయ్ ప్రధానిగా కూడా పనిచేయగలడని తెలుస్తున్నది.

'ఇండియా అడుగు జాడలలో గోల్డ్‌కోస్ట్'

ప్రధాని న్క్రుమా ప్రకటన

అక్రా, జూన్ 17—ప్రపంచ సమస్యలలో గోల్డ్‌కోస్ట్ ఇండియావలె స్వతంత్ర విధానం అవలంబిస్తుందని గోల్డ్‌కోస్ట్ ప్రధాని డాక్టర్ న్క్రుమా నేడు ఇక్కడ ప్రకటించాడు.

నేడు ప్రపంచంలో ఏర్పడివున్న రెండు ప్రత్యర్థి రాజ్యకూటములమధ్య శాంతి సాధించడానికి తృతీయ శక్తి అవసరమని భావించేవారిలో తానొకణ్ణని ఆయన అన్నాడు.

గోల్డ్‌కోస్ట్ ఎన్నికలలో న్క్రుమా పార్టీకి ఘనవిజయం సిద్ధించింది మొత్తం 104 స్థానాలలో 68 టిని కన్వెన్షన్ పీపుల్స్ పార్టీ గెలుచుకొన్నది.

కొత్త ప్రభుత్వం ఏర్పాటుచేయవలసిందిగా న్క్రుమాను గవర్నర్ సర్ ఛార్లెస్ ఆర్డెన్ క్లార్క్ కోరాడు.

ప్యూర్టోరికన్‌లకు శిక్ష

వాషింగ్టన్, జూన్ 17—మార్చి 1 వ తేదీని అమెరికా ప్రతినిధుల సభలో కాల్పులు జరిపి అయిదుగురు కాంగ్రెస్ సభ్యులను గాయపరచిన నేరానికి నేడు నలుగురు ప్యూర్టోరికన్‌లకు శిక్ష విధించబడింది.

ఇట్టి నేరంచేసిన వారికి విధించబడే గరిష్ఠ శిక్ష 50 సంవత్సరాల కారాగారవాసం.

వీరిపై ఆరోపించబడిన మరి అయిదు నేరాల విషయంలో కోర్టు ఇంకా తీర్పు చెప్పవలసి వున్నది.

బ్రిటిష్ కాలనీల పరిపాలన

లండన్, జూన్ 17—ప్రపంచం మొత్తంపై బ్రిటన్‌కు కల 42 వలసరాజ్యాల పరిపాలనలో తోడ్పడ్డం నిమిత్తం "ఓవర్ సీస్ సివిల్ సర్వీస్"ను ప్రారంభించినట్లు ప్రభుత్వం నేడు ప్రకటించింది. ఈ కాలనీలలోని ఆరుకోట్ల ప్రజలు క్రమక్రమంగా స్వపరిపాలన బాధ్యత వహించడంలో తోడ్పడ్డమే దీని లక్ష్యమని కూడా వెల్లడించింది.

స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ ఉపసంహరణ

తెనాలి, జూన్ 17—దుగ్గిరాల నియోజకవర్గం నుంచి జరుగుతున్న అసెంబ్లీ బై-ఎలెక్షన్‌లో స్వతంత్ర అభ్యర్థి శ్రీ ఎం రామకోటేశ్వరరావుగారు తన నామినేషన్‌ను ఉపసంహరించుకొన్నారు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారికి అవకాశం కల్పించే నిమిత్తం ఆయన తన నామినేషన్‌ను ఉపసంహరించు కున్నారు.

వోటర్లు అందరూ కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించ వలసిందిగా ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

మరి 25 ఏళ్ల వరకు ఇంగ్లీష్ భాషాబోధ

పంటిట్ కుంజ్రూ సూచన

పూనా, జూన్ 17—సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి అధ్యక్షుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ నేడిక్కడ మహారాష్ట్ర మహామండలి సమావేశంలో ప్రసంగిస్తూ, మాతృభాషలో విద్యాబోధ గరపినా, ఇంగ్లీష్ భాషను సనాన్ని కూడా మరి 25 సంవత్సరాలపాటు విధాయకం చెయ్యాలని పేర్కొన్నారు. ఉన్నత విద్య కోసం అనేక మంది విద్యార్థులు విదేశాలకు వెళ్ళవలసి వస్తుందని, వారందరికీ ఇంగ్లీష్ తెలిసి వుండడం అవసరమని, ఆయన పేర్కొన్నారు.

నిర్బంధంగా వ్యవసాయంలో శిక్షణ

ఉత్తర ప్రదేశ్ కొత్త విద్యావిధానం

లక్నో, జూన్ 17—జులై 8 వ తేదీ నుంచి ఉత్తర ప్రదేశ్‌లో జూనియర్ హైస్కూలు విద్యార్థులు నిర్బంధంగా వ్యవసాయంలో శిక్షణ పొందవలసి వుంటుంది ఆ రోజునుంచి అమలు జరుపబడుతున్న నూతన విద్యావిధానంలో ఇది ముఖ్యాంశం.

సెంట్రల్ సెక్రటేరియట్

ఇండియా ప్రభుత్వం ప్రతిపాదనకు నిరసన

న్యూఢిల్లీ, జూన్ 17—సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసులో మొదటిగ్రేడు ఉద్యోగులలో అనగా అండర్ సెక్రటరీ ఉద్యోగాలలో రాష్ట్రాల సివిల్ సర్వీసుకుచెందిన ఉద్యోగులలో అనుభవం గలవారిని నియమించవచ్చునని నిబంధనను సవరించడానికి ఇండియా ప్రభుత్వం ప్రతిపాదించినందుకు సెంట్రల్ సెక్రటేరియట్ అసోసియేషన్ అసాధారణ సమావేశంలో నిరసన తెలుపబడింది. ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని ఇండియాప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయబడింది.

మంచినీటి సరఫరా అభివృద్ధికై అప్పు

బందరు మునిసిపాలిటీ విజ్ఞప్తిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

కర్నూలు, జూన్ 18—మంచి నీటి సరఫరాను అభివృద్ధి పరచే నిమిత్తం స్థానికంగా 50,000 రూపాయల ఋణం తీసికోడానికి అనుమతించ వలసిందిగా కోరుతూ బందరు మునిసిపల్ కౌన్సిల్ పంపిన దరఖాస్తును ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రభుత్వం అనుమతి వచ్చిన నెల రోజులలో ఈ సొమ్మునంతను బందరులోని ఆంధ్ర ఇన్‌సూరెన్స్ కంపెనీనుంచి బదులు తీసుకోవాలని 20 సాంవత్సరిక వాయిదాలలో దానిని వడ్డీతో తీర్చాలని సంకల్పించబడింది.

ఆంధ్ర వైద్యశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బంది నియామకం

కర్నూలు, జూన్ 18—ఆంధ్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సిబ్బంది నియామకాన్ని ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసింది 1953 లో రాష్ట్రంలోని ఆసుపత్రుల నిర్వహణకు సంబంధించిన నివేదికలను ప్రకటించడానికి ఈ అవసరపు సిబ్బంది నియమించబడుతున్నది

ఆ కార్యక్రమం మూడు మాసాలలో పూర్తవుతుందని భావించబడుతున్నది.

"బాల్యానికి బాట"

ఉన్మత్తుల పాలిటి సంజీవని

లండన్, జూన్ 17—పెద్దవారిని చిన్ననాటి మనస్తత్వానికి తీసుకునివెళ్ళే అద్భుతమైన ఒక మందును బ్రిటిష్ పిచ్చాసుపత్రిలో వాడగా అపూర్వమైన ఫలితాలు కనిపించాయని "మెంటల్ సైన్స్ జర్నల్"లో నేడు ప్రకటించబడింది.

పంటల తెగులువంటి బూజునుంచి సిద్ధపరచిన ఈ మందు తీసుకున్న పెద్దవారు మంత్రముగ్ధులవలె చిన్ననాటి సంఘటనలను స్పష్టంగా, ఏకరువుపెట్టడంచూస్తే, మనకది ఇంద్రజాల మనిపిస్తుంది.

మతిభ్రమణకు నిదానం కనుగొనడానికి ఈ మందు చాల తోడ్పడుతుందని వైద్యు లంటున్నారు.

ఒక వివాహితకు ఈ మందు ఒక చిన్న మోతాదు ఇవ్వగానే నిండుప్రాయంలోవున్న ఆమె ఒక్కసారిగ చిన్ననాటి చేష్టలు జ్ఞాపకం తెచ్చుకొన్నది. తాను ఏదో చిన్నపిల్లలాగ మారిపోయినట్టు అనుకోసాగింది.

"నా చేతులూ, అరచేతులూ కుంచించుకొనిపోయి ఏడెనిమిదేళ్ళ పిల్లల చేతులంత చిన్నవై పోయినట్టనిపించి ఆశ్చర్యం కలిగింది. నేను మా అమ్మతో పాటు బెర్న్ మౌత్‌లోని ఒక దుకాణంలో సరకులు బేరం చేస్తున్నట్టు అనిపించింది. అమె నాకు తెలీకనేముందు నడిచింది. ఆమెతో మాట్లాడుదామని పక్కకు తిరిగాను. ఎవరూలేరు. ఒక్కర్తెనే, అని ఈ మందు పుచ్చుకున్న ఆమె అన్నది.

ఈ మందుపేరు "ఎల్. ఎస్. డి 25." దీనిని మొదట 1938 లో స్టోల్, హాఫ్‌మన్ అనే ఇద్దరు విజ్ఞానశాస్త్రజ్ఞులు కనిపెట్టారు, తర్వాత దీనిని వార్‌సెస్టర్‌లోని పోలిక్ మెంటల్ ఆస్పత్రి డిప్యూటీమెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. ఎ. శాండిసన్ వాడాడు.

కాని, దీనిని జాగ్రతగా వాడాలని డాక్టర్లు నొక్కిచెబుతున్నారు అనుభవజ్ఞులైన మనస్తత్వవేత్తలే వాడాలని వీరు పదేపదే అంటున్నారు.

కృత్రిమ వర్షాలు

పరిశోధనలు పూర్తిగా ఇప్పటికీ ఫలించలేదట

లండన్, జూన్ 16—విపరీతమైన ఖర్చు చేయకుండా కృత్రిమ పద్ధతులద్వారా కుంభవర్షాన్ని కురిపించడం సాధ్యమేనని నమ్మడానికి తగు ఆధారాలు కనబడవని బ్రిటిష్ ప్రభుత్వపు పరిశోధక సంఘ మొకటి ఇటీవల నివేదికను సమర్పించింది.

ఇండియాతో కాశ్మీర్ అనుబంధం

బక్షీ గులాం పునరుద్ఘాటన

శ్రీనగర్, జూన్ 17—ఇండియాతో కలిసి సమైక్యంగా వుండాలని లోగడ తాము చేసుకున్న నిర్ణయాన్ని మార్చుకొనడంకంటే, తాము ముక్కలుముక్కలుగా నరకబడినా కాశ్మీరీలు ఆమోదించగలరని, అంతేగాని తమ నిర్ణయాన్ని ఎన్నటికీ మార్చుకొనబోరని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ నేడిక్కడ ప్రకటించాడు.

పెప్సూ మంత్రి ఇంటిలో మూడవసారి దొంగతనం

పాటియాలా, జూన్ 16—పెప్సూ ఆర్థిక మంత్రి శ్రీ బ్రిష్‌భాన్ ఇంటిలో నేటి రాత్రి దొంగలు పడ్డారు. దొంగలు పడడం ఇది మూడవసారి

కపూర్తలాకు ప్రభుత్వ కార్యంపై వెళ్ళి రాత్రి పొద్దుపోయి తిరిగి వచ్చిన తర్వాత శ్రీ బ్రిష్‌భాన్‌కు ఈ సంగతి తెలిసింది.

ఈ సిబ్బందికి సంబంధించిన ఐస్తుపెట్టెలు పోయాయని, సివిల్ లైన్ పోలీసులకు ఫిర్యాదు చేయబడిందని ముందు వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

మెండే-ఫ్రాన్స్

(1 వ పేజీ తరువాయి)

నాయకత్వంలో బాంబర్ విమానాలను నడిపిన సాహసికుడు.

22 వ ఏటనే న్యాయవాదిగా పట్టా తీసుకొన్నాడు. 25 వ ఏటనే రాడికల్ సభ్యుడై ఫ్రెంచి పార్లమెంటుకు ఎన్నుకోబడ్డాడు. 31 వ ఏటనే కోశాంగ ఉపమంత్రి అయినాడు.

1907 లో పారిస్‌లో, ఒక మధ్య తరగతి యూదు కుటుంబంలో జన్మించాడు.

18 వ ఏట మితవాద విద్యార్థుల సంఘానికి అధ్యక్షుడు.

1930 మార్చిలో వియోన్‌బ్లమ్ ప్రభుత్వంలో కోశాంగ శాఖ ఉపమంత్రిగా నియమించబడ్డాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే విమానదళంలోచేర్చుకోబడి సిరియాకు వెళ్ళి, నాజీలు ఫ్రాన్సులో చొరబడ్డపుడు తిరిగి వచ్చాడు.

1940లో సైన్యాన్ని వదలి ఉత్తరాఫ్రికా వెళ్ళినందుకుకాసాబ్లాంకాలో అరెస్టయి ఆరేళ్ళ జైలు శిక్ష విధించబడ్డాడు.

లాయన్‌లో నిర్బంధంనుంచి పారిపోయి మారువేషంలో లండన్‌కు చేరుకొని స్వతంత్ర ఫ్రెంచి వైమానిక దళాధిపతిగా తిరిగి ఫ్రాన్సు చేరుకొన్నాడు.

1943 లో ఆల్జీరియాలో ఏర్పడ్డ తాత్కాలిక ఫ్రెంచి ప్రభుత్వంలో ఆర్థిక కమిషనర్‌గా నియమించబడ్డాడు.

1944 లో ఫ్రాన్సు-బ్రిటన్ ఆర్థిక ఒడంబడికపై సంతకాలు చేశాడు.

పారిస్ విమోచనానికి పిదప వ్యవసాయ పునర్నిర్మాణ శాఖామంత్రిగా నియమించబడ్డాడు. 1943 ఏప్రిల్‌లో మంత్రిపదవికి రాజీనామా ఇచ్చారు,

ఆ తర్వాత అంతర్జాతీయ ద్రవ్య నిధికి ఫ్రెంచి వ్యవహర్తగా, 1947 లో మిత్రరాజ్య సమితి సాంఘిక, ఆర్థిక సంఘంలో ఫ్రాన్సు ప్రతినిధిగా వున్నాడు.

1946 లోను 1951 లోను కూడా ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీకి ఎన్నుకొనబడ్డాడు.

1953 లో కూడా ఆయన ప్రధాని పదవికి యత్నించాడు కాని ఓడిపోయాడు.

ఆయనకు ఈజిప్షియన్ వంశీకురాలైన సతి, యిద్దరు పిల్లలు కలరు. ఇద్దరు మగ బిడ్డలు. వారు విద్యార్థులు. ఆయన పొగత్రాగడు. పాలు టీ మాత్రమే ఆయన అభిమాన పానీయాలు.

కొత్త మంత్రివర్గం ఏర్పాటు

ముష్యూర్ మెండె-ఫ్రాన్స్ కొత్త మంత్రివర్గంలో ఆయనను సమర్థించిన సోషలిస్టులు, కమ్యూనిస్టులు వుండగోరడం లేనందున రాడికల్స్ - రాడికల్ పక్షాభిమానులు, డీగోల్ పార్టీ సభ్యులు మితవాది కన్సర్వేటివులు వుంటారు. ఆయన మంత్రివర్గాన్ని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ మంగళవారంనాడు ఆమోదించవచ్చు.

బెడెల్ స్మిత్‌తో కేసీ సంప్రతింపులు

జెనీవా, జూన్ 17—ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ ఇక్కడ అయిదు రోజులుగా వివిధ రాజ్యాల ప్రతినిధులతో ప్రయివేటుగా జరుపుతున్న సంభాషణలను నేటితో ముగించాడు.

ఈయన ఇండో—చైనాపై తొమ్మిది రాజ్యాలు జరుపుతున్న చర్చల ప్రస్తుత పరిస్థితిని గురించి నేడు అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్ స్మిత్‌తో చర్చించాడు. ఇంతకుముందు లావోస్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఫోయ్ సేనాని కోనేతోను, బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌తోను సంప్రతింపులు జరిపాడు.

మిస్టర్ కేసీ రేపు ఇక్కడనుంచి పారిస్‌కు వెళ్ళి, రేపు రాత్రి అక్కడ వుండి ఎల్లుండి విమానంలో లండన్ వెడుతున్నాడు. అక్కడ ఈయన బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్‌తోను, విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌తోను సంభాషణలు జరపగలడని తెలుస్తున్నది.

మిస్టర్ కేసీ వచ్చే వారంలో వాషింగ్టన్ వెళ్ళి మిస్టర్ డల్లెస్ మున్నగు అమెరికన్ ప్రభుత్వ నాయకులతో సంప్రతిస్తాడు. ఈయన ప్రధాని చర్చిల్, మిస్టర్ ఈడెన్ వాషింగ్టన్ చేరేసరికి అక్కడ వుంటాడు.

"హైడ్రొజన్‌బాంబు లేకపోతేనే మానవాళికి శాంతి"

"దెయ్యంబాంబు" నిర్మాణాన్ని తాను ప్రతిఘటించడంపై ఆపెన్‌హైమర్ వివరణ

వాషింగ్టన్, జూన్ 16—హైడ్రొజన్ బాంబు నిర్మాణానికి నిర్ణయం జరిగిన నిమ్మట, బాంబు నిర్మాణంపట్ల తన వైఖరి అసమ్మతిపూర్వకమైనదిగా వర్ణించడం అక్రమమని దరియాప్తు సంఘంయెదుట సాక్ష్యమిస్తూ డాక్టర్ రాబర్ట్ ఆపెన్ హైమర్ నేడు పేర్కొన్నాడు.

"పోనీ, బాంబు నిర్మాణాన్ని మీరు ఉత్సాహంతో బలపరచారని చెప్పవచ్చునా?" అని దరియాప్తు సంఘం ప్రశ్నించగా ఆ పుత్సాహం బాంబునిర్మాణానికి ఉపక్రమించడంలో కంటె పరమాణు శక్తి పరిశోధక సంఘానికి సలహాదారుగా సర్వసలహా సంఘ సభ్యునిగా పని చేయడంలో వున్నదని డాక్టర్ ఆపెన్‌హైమర్ జవాబిచ్చాడట.

ఈయనపై మొదట విచారణ జరిపి, ఈయన విశ్వాస పంతుడైన పౌరుడైనప్పటికీ యాటం రహస్యాలు తెల్పరాదని తీరుయిచ్చిన దరియాప్తు సంఘం నివేదిక ప్రకటించబడింది. అందులో డాక్టర్ ఆపెన్ హైమర్ సలహా సంఘంలోని మరి ఐదుగురు సభ్యులు "ఈ ఘోర విధ్వంసక బాంబును ఎప్పుడూ తయారు చేయరాద"ని సిఫారసు చేసినట్టు పేర్కొనబడింది.

"ప్రస్తుత ప్రపంచాభిప్రాయం మారేవరకు ఇట్టి బాంబు సాధ్యాసాధ్యాలు ప్రయోగాత్మకంగా చూడకపోతేనే మానవాళికి శాంతి సౌభాగ్యాలుండగలవ"ని సలహాసంఘంలోని అధిక సభ్యులు తమ నివేదికలో పేర్కొన్నారు.

అమెరికా ఈ సూత్రాన్ని అంగీకరించి వుండిన పక్షంలో ఇప్పటికీ అమెరికా హైడ్రొజన్ బాంబు పొందివుండేదికాదని డాక్టర్ ఆపెన్ హైమర్ ఒప్పుకొన్నాడు. అమెరికా నిజంగా హైడ్రొజన్ బాంబులను కోరి వుండే 1947, 1948 ప్రాంతాలకే అవి సాధ్యమై వుండవచ్చునని పేర్కొన్నాడు. ఈ నాటికవి సాధ్యం కావడానికి కారణం బాంబు కనుగొనడంలో కల విలంబన అని ఆయన సూచించాడు.

హైడ్రొజన్ బాంబును కనుగొన్నవారిలో ప్రముఖుడు డాక్టర్ ఎడ్వర్డ్ టెల్లర్ అని, ఇతరుల కృషి కూడా ఆయనకు చాలా ఉపకరించిందని చెప్పాడు.

జార్జి ఎల్టెన్టన్ అనే ఆయన సోవియట్ శాస్త్రజ్ఞులకు సాంకేతిక విషయాలు చేరవేసే ఏర్పాట్లు పొందివున్నట్లుగా తన (ఆపెన్‌హైమర్) సహచరుడు మిస్టర్ హాకొన్ షెవలియర్ ఒకసారి చెప్పినట్లు డాక్టర్ ఆపెన్‌హైమర్ వెల్లడించాడు.

ఆపెన్ హైమర్ రష్యా గూఢచారి అట

దరియాప్తు సంఘంచే నివేదిక ప్రచురణ

వాషింగ్టన్, జూన్ 16—డాక్టర్ రాబర్ట్ ఆపెన్‌హైమర్ సోవియెట్ గూఢచారులతో తరుచు సంబంధాలు పెట్టుకొంటూ వుండేవాడని, బహుశా ఆయనే ఒక ఏజంటై వుండవచ్చునని అమెరికా పరమాణుశక్తి పరిశీలక సంఘానికి చెందిన దర్యాప్తు సంఘం నేడు నిర్ణయించింది.

యుద్ధకాలంలో యాటంబాంబుల నిర్మాణ కార్యక్రమానికి నాయకత్వం వహించిన డాక్టర్ ఆపెన్ హైమర్ కార్యకలాపాలకు సంబంధించిన దర్యాప్తు 992 పేజీలు నేడు ప్రకటించబడింది.

విశ్వాసవంతుడైన పౌరుడే అయినప్పటికీ నమ్మడానికి వీలులేనివాడని నిర్ణయించడం అక్రమమని మిస్టర్ ఆపెన్ హైమర్ అప్పీలు చేశాడు.

ఆయన విశ్వాసం అచంచలమైనదని ఆయన లాయర్లు కూడా అన్నారు.

ఇదివరలో కాంగ్రెస్ యాటం కమిటీ కార్యదర్శి మిస్టర్ విలియం బోర్డెన్ నివేదికను కూడా దర్యాప్తు సంఘం పేర్కొన్నది.

"డాక్టర్ ఆపెన్‌హైమర్ సోవియెట్ యూనియన్ ఏజంటు ఆయనకు కమ్యూనిస్టు తప్ప మరేస్నేహితులు లేరు. సోవియెట్ గూఢచారులతోను, సంస్థలతోను ఆయనకు విశేషంగా సంబంధాలు కలవు" అని మిస్టర్ బోర్డెన్ అన్నాడు.

పరమాణుశక్తి పరిశీలక సంఘానికి యిదివరలో అధ్యక్షుడుగావున్న మిస్టర్ గార్డన్‌డీ, డాక్టర్ ఆపెన్ హైమర్ నిష్కపటి అని విజ్ఞాని అనీ, దేశభక్తి పరాయణుడనీ ఉద్ఘాటించాడు.

చీరాలలో 800 మందికి అన్నదానం:

డిప్యూటీ ముఖ్యమంత్రి వడ్డన

చీరాల, జూన్ 16—నిన్న పుదయం ... గిన చీరాల మునిసిపల్ నూతనభవన ప్రవేశ మహోత్సవాన్ని పురస్కరించుకొని బిల్డింగ్ కంట్రాక్టర్ శ్రీ ముత్యాల వెంకటేశ నాయుడుగారు భవనం ఆవరణలో సుమారు 800 మందికి అన్నదానం చేశారు అన్నదాన సమయంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు స్వయముగా మొదటి విస్తరివేసి వడ్డన చేశారు. కంట్రాక్టర్ దాతృత్వాన్ని, ఉపముఖ్యమంత్రి నిరాడంబరతను పలువురు ప్రశంసించారు.

దొంగాయిలో మహమహోజులు సోలీసు ఓనాలయాలను, ప్రభుత్వ సంస్థ సోదాచేసి అసభ్యకరమైన గ్రంథాలను, కరపత్రాలు ముద్రించడంలో ఉపయోగించబడిన బ్లాకులను, వార్తాపత్రికలను విశేషంగా పట్టుకున్నారు.

ఇండో-చైనా చర్చల వైఫల్యో నివారణకు చైనా గట్టి యత్నం

—మోలటాఫ్, చౌలతో బిడో సమావేశం

జెనీవా, జూన్ 17—

ఇండో-చైనా సమస్యపై చైనీస్ రిపబ్లిక్ చేసిన కొత్త ప్రతిపాదనలను-అది ప్రపంచ సమస్యగా పరిణమించకుండా వారిస్తూ, చర్చకొనసాగించడానికై చెయ్యబడిన గట్టి ప్రయత్నంగా భావించవచ్చునని నాన్-కమ్యూనిస్టు రాజ్యాలు నేడు అత్యవసర సమాలోచనలు జరిపిన పిమ్మట నిర్ణయించాయి.

చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై, సోవియెట్ విదేశాంగ మంత్రి మోలటాఫ్‌లతో ముష్యూర్ బిడో సంభాషణలకు పిమ్మటనే నాన్ కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధులు ఈ అభిప్రాయానికి వచ్చారని సమావేశవర్గాలవారు అన్నారు.

ముష్యూర్ బిడో ఈ సంభాషణలకుపిమ్మట విమానంలో పారిస్‌కు తిరిగి వెళ్లారు.

యుద్ధవిరమణ సంధి కంట్రోల్ సమస్యల పరిష్కారానికి ప్రయత్నించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని సూచిస్తూ ఫ్రెంచి ప్రతినిధివర్గం మిగిలిన ఎనిమిది ప్రతినిధి వర్గాలకు నేడు ఒక ప్రతిపాదన నందజేసింది.

ప్రధాన సమావేశం-సైనిక నిపుణుల సమావేశాలతోపాటు ఈ కమిటీ కూడా సమాలోచనలను సాగిస్తూ వుంటుంది.

విన్నటి రహస్య సమావేశంలో చైనీస్ ప్రధాని మిస్టర్ చౌఎన్-లై చేసిన ప్రతిపాదనలు నిర్దిష్టమైన సౌకర్యాలను సూచించకపోయినప్పటికీ వియత్‌నామ్, లావోస్, కంబోడియాలను మొత్తంమీద ఒక సమస్యగాగాక ప్రత్యేక సమస్యలుగా భావించాలన్న పాశ్చాత్య రాజ్యాల వాదాన్ని ఆమోదించడానికి చైనా సుముఖంగా వున్నదనే సూచిందాయని సమావేశ వర్గాలవారు అన్నారు.

లావోస్, కంబోడియాల నుంచి విదేశ సైన్యాల ఉపసంహరణకు చేసిన ప్రతిపాదనలో వియత్‌మిన్ సైన్యాలు కూడా వున్నట్లైనా అవి రేపు జరగనున్న 15వ సమావేశంలో పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు తెలుసుకొనగోరుతున్నారనికూడా ఈవర్గాలవారు అన్నారు

లావోస్, కంబోడియాలలో వియత్‌మిన్ బలాలు లేవనే కమ్యూనిస్టులు యింతవరకు వాదిస్తున్నారు.

లావోస్, కంబోడియాల సమస్యపై తీర్పులు ఫలించనందున విదేశాంగ మంత్రుల సమాలోచనలు నిలిచిపోవాలనే చైనీస్ ప్రతిపాదనలు సూచించాయి.

నాన్-కమ్యూనిస్టు ప్రతినిధి వర్గాలు విమానాలపై తమ రాజధానులకు తిరిగి వెళ్ళిపోవడానికి చేసుకొన్న ఏర్పాట్లను రద్దు చేసుకొన్నారు.

కామన్సు సభలో బుధవారంనాడు చెయ్యవలసివున్న ప్రకటన ముసాయిదా సిద్ధం చేసుకొనడానికి, సర్ విన్‌స్టన్ చర్చిల్‌తో వాషింగ్టన్ ప్రయాణ సన్నాహాలు చేసుకొనడానికి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ ఈ వారాంతాన లండన్‌కు తిరిగివెడతా డనుకొంటున్నారు.

చైనీస్ కమ్యూనిస్టుల కొత్త ప్రతిపాదనల మూలంగా కామన్సు సభలో ఆయన చెయ్యవలసిన ప్రకటన కొంతవరకు పరిమితం కావచ్చు.

విన్నటి సూచనలకు అనుగుణంగా కమ్యూనిస్టులు నిర్దిష్ట చర్యలను ప్రతిపాదిస్తే ప్రకటనకు పట్టుపట్టవలదని మిస్టర్ ఈడెన్ కామన్సు సభను కోరవచ్చు.

ఇండో-చైనా యుద్ధవిరమణ సంస్థ పర్యవేక్షణకు ఇండియా, పోలెండ్, ఇండొనేసియాలతో త్రైరాజ్యసంఘాన్ని నియమించదగునని సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మోలటాఫ్ విన్నటి సమావేశంలో ప్రతిపాదించాడు.

ఇండొనేసియాకు కమ్యూనిజం అంటేనే కొంత మొగ్గు అనే పాశ్చాత్యరాజ్యాలు అభిప్రాయపడుతున్నందున, అవి ప్రధాన సమస్యలపై వీటో అధికారం వుండాలనే పట్టుదలను రష్యా వదులుకొంటే ఒక కమ్యూనిస్టు రాజ్యాన్నే ఎన్నుకొనడానికి అవి బహుశా సిద్ధపడవచ్చు.

ముష్యూర్ బిడోపారిస్‌కు తిరిగి వెళ్లడానికి ముందు "జెనీవాలో నార్థంకాలం వ్యర్థకాలేదు. ఉపయుక్తమైన కృషే జరిగింది" అని అన్నాడు.

ముష్యూర్ బిడో, ఈడెన్, బెడెల్ స్మిత్‌లతో నేడు విందారగించాడు.

సర్ విన్‌స్టన్ చర్చిల్, మిస్టర్ ఈడెన్‌లు వాషింగ్టన్‌కు రావడానికిముందే మిస్టర్ బెడెల్ స్మిత్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు నివేదిక నందజేయడం కోసం త్వరలోనే వాషింగ్టన్‌కు తిరిగి వెడతాడని అమెరికన్ వర్గాలవారు నేటి రాత్రి అన్నారు.

ఈడెన్‌తో మోలటాఫ్ సమావేశం

సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ మోలటాఫ్ మిస్టర్ ఈడెన్‌ను నేటి మధ్యాహ్నం కలుసుకున్నాడు. వీరు ఉభయులు సమావేశం భావిని గురించే చర్చించి వుంటారనుకొంటున్నారు.

పాశ్చాత్య ప్రతినిధుల హర్షం

జెనీవా, జూన్ 17—

కమ్యూనిస్టువోట్లపై ఆధారపడ నగత్యం లేదనే ముష్యూర్ మెండెస్-ఫ్రాన్స్‌కొత్తగా ఫ్రెంచి ప్రధానిగా ఎన్నుకొనబడటం యిక్కడి పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధివర్గాలకు తృప్తి కలిగించింది.

యుద్ధరంగంలో సాధించవలచిన రాజకీయ ఫలాలను వియత్‌మిన్‌లు జెనీవా చర్చలలో పిలుకొనిపోయేనే సత్యాన్ని దృష్టిలో పెట్టుకొనే కొత్త ప్రధాని వ్యవహరించగలడని వీరు భావిస్తున్నారు.

400 మంది లావోషియనుల అరెస్టు

లావోస్ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్ర పన్నారనే ఆరోపణపై వియాంటియేన్‌లో 400 మంది లావోషియనులు—సైనిక, రాజకీయ నాయకులతో సహా నిర్బంధించబడ్డారని అక్కడి పోలీసు వర్గాలవారు అన్నారు.

ఎగుమతి, దిగుమతి సుంకాల ఆదాయం

న్యూఢిల్లీ, జూన్ 17-ఇండియాలో 1954 మార్చి నెలలో సముద్ర, భూమార్గాలద్వారా జరిగిన వాణిజ్యంపై విధించబడిన దిగుమతి సుంకాలవల్ల 1455 లక్షల రూపాయలు వసూలైనదని కమర్షియల్ ఇంటెల్లిజెన్స్ అండ్ స్టాటిస్టిక్స్ కార్యాలయంవారికి చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది. గత సంవత్సరం అదే నెలకు 1302 లక్షల రూపాయలు వసూలైంది.

"అవసూలైన మొత్తంలో దిగుమతి సుంకాల క్రింద 1188 లక్షల రూపాయలు, ఎగుమతి సుంకాలక్రింద 249 లక్షల రూపాయలు వచ్చాయి. భూమార్గ వాణిజ్య సుంకాలవల్ల 181 లక్షల రూపాయలు వచ్చాయి.

ఎక్సైజు సుంకాల మొత్తం 889 లక్షల రూపాయలు గత సంవత్సరం 766 లక్షల రూపాయలు.

సర్‌జాన్ హంట్‌కు రష్యా ఘనస్వాగతం

ఎవరెస్ట్ విజయం పరిగణన

లండన్, జూన్ 16— మూడురోజులపాటు మాస్కోలో వుండివచ్చిన ఎవరెస్ట్ విజేతృదళం నాయకుడు సర్‌జాన్ హంట్ నేడిక్కడికి తిరిగివచ్చిన సందర్భంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ఎవరెస్టును బ్రిటిష్ జట్టు అధిరోహించినట్టు రష్యావారు అంగీకరించారని, తనకు హృదయపూర్వకంగా స్వాగతమిచ్చారని అన్నాడు.

కాకేషస్ పర్వతాలను ఆంగ్లో-రష్యా జట్టు అధిరోహించే అవకాశం వున్నదా?—అని ప్రశ్నించగా, రాజకీయపు అనుమతి లభిస్తే అలాటి అధిరోహణ యాత్ర జరగడానికి అభ్యంతరం లేదని తను చూచి ముచ్చటించిన సోవియెట్ ప్రజలు అన్నారని సర్‌జాన్ హంట్ తెలిపాడు.

లండన్‌కు చైనా తొలి ప్రతినిధి

లండన్, జూన్ 17—లండన్‌కు తన ఛార్జి డీ ఎఫెయిర్స్‌ను పంపడానికి చైనీస్ రిపబ్లిక్ ప్రభుత్వం బ్రిటన్ ఆమోదంతో నిర్ణయించినట్టు న్యూ చైనాన్యూస్ ఏజెన్సీ, నేడు ప్రకటించింది

కొత్త చైనీస్ ఛార్జిడీ ఎఫెయిర్స్‌కు పెకింగ్‌లోని బ్రిటిష్ ఛార్జి డీ ఎఫెర్స్‌కుగల హోదా, విధులే యివ్వబడగలవు.

పెకింగ్‌లో ఇదివరకునుంచి బ్రిటిష్ ఛార్జి డీ ఎఫెయిర్స్ వుంటున్నాడు. కాని చైనా లండన్‌లో తన రాజకీయ ప్రతినిధిని నియమించడం ఇదే ప్రథమం.

న్యూయార్క్‌కు శ్రీ కృష్ణమీనన్ రాక

న్యూయార్క్, జూన్ 17— మిత్రరాజ్య సమితిలో ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ధర్మకర్తృత్వ సంఘ సమావేశంలో పాల్గొనడానికి నేడిక్కడకు వచ్చారు

తాను జెనీవాలో అధికారరీత్యాకాక, ప్రయివేటు వ్యక్తిగా మూడు వారాలపాటు గడిపి వచ్చానని ఆయన విశదం చేశారు.

ఢిల్లీలోని స్కూళ్ళకుచెందిన 150 మంది విద్యార్థులు, ఒక వెయ్యిమంది గ్రామీణులు నేడు ఢిల్లీకి సమీపంలో ఒక 8 మైళ్ళ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు.

త్వరలోనే టర్కీ-పాక్ మిలిటరీ ఒడంబడిక చర్చలు

—ప్రధాని మహమ్మద్ ఆలీ ప్రకటన

కరాచీ, జూన్ 17—

టర్కీలో వారంరోజు లుండి నేడు వుదయమే ఇక్కడికి తిరిగి వచ్చిన పాక్ ప్రధాని మహమ్మద్ ఆలీ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, సాధ్యమైనంత త్వరలో టర్కీ, పాకిస్తాన్ పరస్పర సైనికసహాయసంధి చర్చలు ప్రారంభం కాగలవని అన్నాడు

తన టర్కీ పర్యటన ఫలితాలను గురించి తనకు చాల సంతృప్తి కలిగిందని ఆయన తెలియజేశాడు.

ఉభయ దేశాల సైనికాధికారుల చర్చలను ఆయన ప్రస్తావించి, కరాచీలో ఒక వారం, అంకారాలో మరొకవారం జరిగే ఈ చర్చలు కొనసాగడానికి ఉభయదేశాలు ఇదివరకే చర్యలు తీసుకొన్నవని అన్నాడు

టర్కీతో పాకిస్తాన్ సంధి చేసుకున్నంత మాత్రాన టర్కీకి సభ్యత్వంగల ఉత్తరఅట్లాంటిక్ రక్షణవ్యవస్థలో చేరినట్టు కాదని ఆయన స్పష్టపరిచాడు.

దురాక్రమణ జరిగితే మాత్రం పరస్పరం ఆదుకొనడం టర్కీ—పాకిస్తాన్ సంధిలో పేర్కొనబడింది.

మహమ్మద్ ఆలీ అంకారానుంచి కరాచీకి తిరిగి వచ్చేటప్పుడు డెమాస్కస్‌లో దిగాడు. పాకిస్తాన్ టర్కీ సంధిలో చేరవలసిందని తను సిరియాను కోరలేదని ఆయన తెలిపాడు.

ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థను గురించి అమెరికావారి ప్రతిపాదనను గురించి ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా, ఆలీ మౌనంగా వున్నాడు.

(ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థ ఏర్పడితే పాకిస్తాన్ దానిలో చేరుతుందని ఇక్కడి సమర్థులైన పరిశీలకులు అంటున్నారు.)

టర్కీ అధ్యక్షుడు, ప్రధాని వచ్చే శీతాకాలంలో పాకిస్తానుకు రానున్నారని పాక్ ప్రధాని అన్నాడు.

పాకిస్తాన్ అంతరంగ విషయాలను గురించి ఆయన ప్రస్తావించి, అవసరమైతే తను ఢాకాకు వెళ్లగలనన్నాడు.

వచ్చే లీగ్ సమావేశంలోగాని, అంతకు ముందుగాని తను ముస్లింలీగ్ అధ్యక్ష పదవికి రాజీనామా యిస్తానన్నాడు.

గఫ్ఫార్‌ఖాన్ అభిప్రాయం

తూర్పు బెంగాల్ గవర్నర్ పరిపాలన విషయమై పాక్ ప్రధాని ఇచ్చిన హామీకి సరిహద్దు గాంధీఖాన్ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ ప్రశంసిస్తూ, తూర్పు బెంగాల్ పరిస్థితేకాక, పాకిస్తాన్‌లోని ఇతర రాష్ట్రాల పరిస్థితికూడా చర్చకు రావాలని నేడు పార్లమెంటులో తెలిపాడు. తక్కిన రాష్ట్రాలలోకూడా తూర్పు పాకిస్తాన్ గవర్నర్ పరిపాలనకు ముందున్న స్థితే కలిగించబడుతున్నదన్నాడు.

తర్వాత ఆయన పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, పశ్చిమ పాకిస్తాన్‌లో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టబడుతున్నాయని పంజాబీలలో పఠాన్‌లపట్ల విద్వేషం కలిగించబడుతున్న దన్నాడు.

తాను ఇటీవల పంజాబులో పర్యటన జరిపినప్పుడు గవర్నర్-జనరల్‌తోగాని, రెడ్‌షర్ట్ నాయకులతోగాని చర్చలు జరుపలేదని, కాని, పలువురు రెడ్‌షర్ట్ నాయకులు తనతో ముర్రేకొండలపైన, రావల్పిండిలోను సంభాషించడం మాత్రం వాస్తవమని, సరిహద్దు రాష్ట్రంలో తను ప్రవేశించరాదనే నిషేధం వుంది గనుక వారు తనను అక్కడ కలుసుకుని సంభాషించారని సరిహద్దు గాంధీ వివరించాడు.

గడచిన కొన్ని నెలలుగా తన సోదరుడు డాక్టర్ ఖాన్‌సాహెబ్ పెక్కుసార్లు గవర్నర్-జనరల్‌ను కలుసుకున్న మాట వాస్తవమన్నాడు.

రెడ్‌షర్ట్ నాయకులకు ప్రభుత్వానికి మధ్య తిరిగి సంప్రతింపులు ప్రారంభమైనవా?—అని ప్రశ్నించగా ఆయనఇలా సమాధానమిచ్చాడు

"ఆ ప్రశ్న ప్రభుత్వాన్ని అడగండి. నా వైఖరి ఎప్పటికీఒక్కటే, పాకిస్తాన్ శ్రేయస్సు కోసం కృషి చేసేవారందరితోనూ నేను సహకరిస్తాను. నేను ఐదునెలల క్రితం విడుదలైనప్పుడు గవర్నర్ జనరల్, కేంద్రమంత్రులు నన్ను కలుసుకుని, నా గౌరవార్థం విందులు చేశారు ప్రభుత్వ అనుకూల పత్రికలు కూడా నన్ను పొగిడాయి. నేడు అకస్మాత్తుగా కూనా ప్రభుత్వానికి చాలా దూరమైపోయింది. ఆ పత్రికలే నన్ను విమర్శిస్తున్నాయి. ఈ మార్పు కలగడానికి నేను చేసిన నేరమేమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను."

బలూచిస్తాన్ లీనీకరణకు ప్రాతికూల్యం

బలూచిస్తాన్ సంస్థానాలను తక్కిన భాగాలతో లీనం చేయడానికి ముందు ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని కలాత్ నవాబు చేసిన ప్రకటనను సరిహద్దు గాంధీ సమర్థించాడు.

ఈ సమ్మేళనానికి ప్రజలు ఇష్టపడడం లేదని తనకు వార్తలు వచ్చాయని, కనుక ప్రజాభిప్రాయం మొదట తెలుసుకుని నిర్ణయాన్ని అమలుపరచాలని ఆయన తెలిపాడు.

సోవియట్ రాయబారులపై నిర్బంధాలు

పాకిస్తాన్‌లోని సోవియెట్ రాయబారి కార్యాలయోద్యోగులపై పాకిస్తాన్ ప్రభుత్వం కొన్ని నిబంధనలు విధించిందని, ఇవి రష్యాలో వున్న పాకిస్తాన్ ప్రతినిధులపై రష్యా విధించిన నిబంధనలవంటివేనని మహమ్మద్ ఆలీ నేడు పార్లమెంటులో అన్నాడు.

బలూచిస్తాన్ స్టేట్స్ యూనియన్ భవితవ్య నిర్ణయం

కరాచీ, జూన్ 16—బలూచిస్తాన్ స్టేట్స్ యూనియన్ను బెలూచిస్తాన్‌లో (లోగడ యిది బ్రిటిష్ బలూచిస్తాన్ అని వ్యవహరించబడేది) లీనంచెయ్యడానికి నిర్ణయించబడినట్టు పాకిస్తాన్ స్టేట్స్‌శాఖ మంత్రి మిస్టర్ ఎమ్. ఎ. గుర్మానీ నేడు క్వెట్టాలో ప్రకటించాడు. ఇందుకు తగు చర్యలు తీసికోబడుతున్నవని కూడా ఆయన పేర్కొన్నాడు.

బలూచిస్తాన్ స్టేట్స్ యూనియన్‌లో నాలుగు సంస్థానా లున్నాయి. ఈ యూనియన్ అధ్యక్షుడు కలాత్ నవాబు నిన్నరాత్రి క్వెట్టాలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ, ఈ యూనియన్ భవితవ్యం గురించి చేసిన ఏ నిర్ణయమైనా ప్రజాభిమతం తెలిసికొన్న పిమ్మటనే చెయ్యాలని పేర్కొన్నారు.

బస్సులలో వర్ణ విచక్షణ

ప్రతిఘటనకు దక్షిణాఫ్రికా వర్ణజాతుల నిర్ణయం

కేప్‌టౌన్, జూన్ 16—కేప్‌టౌన్ బస్సు, ట్రాము తదితర సర్వీసులలో వర్ణ విచక్షణను ప్రభుత్వం అమలుపరచే పక్షంలో వాటిని (ఆ సర్వీసులను)బహిష్కరించడానికి దక్షిణాఫ్రికా వర్ణజాతుల సంస్థ సమాయత్తమౌతున్నది.

తెల్లవారికి వేరుగాను, నల్లవారికి వేరుగాను బస్సులు, ట్రాములు నడపడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

పార్లమెంటు సమావేశ సమాప్తి

కేప్‌టౌన్, జూన్ 16—కేప్‌టౌన్ వర్ణజాతుల వోటర్ల బిల్లు సెనేట్, అసెంబ్లీల సమష్టి సభలో నెగ్గనందువల్ల ఇప్పటి పార్లమెంటు సమావేశం 1955 జనవరి 21వ తేదీవరకు 'ప్రొరూగ్' చేయబడింది.

'టైమ్స్' వ్యాఖ్య

లండన్, జూన్ 16—దక్షిణాఫ్రికా పార్లమెంటులో వర్ణజాతుల వోటర్ల బిల్లు ఓడిపోవడం యూరోపియనుల నాయకత్వంపై వర్ణజాతుల విశ్వాసం సన్నగిల్లుతున్నదని సూచిస్తున్నట్లు "టైమ్స్" పత్రిక నేడు వ్యాఖ్యానించింది.

జైలులో సంఘర్షణ

పీటర్‌మారిట్జ్‌బర్గ్, జూన్ 16—ఇక్కడి ఒక జైలులో ముగ్గురు ఆఫ్రికన్ శిక్షితులూ, 80 మంది పోలీసులు, వార్డర్‌లూ పరస్పరం తుపాకులు పేల్చుకొన్న కారణంగా ఒక పోలీసు హెడ్ కాన్‌స్టేబిల్ మరణించాడు; ముగ్గురికి బలమైనగాయాలు తగిలినవి.

శిక్షితులు పారిపోతుండగా పోలీసులు అడ్డగించినందువల్ల ఘర్షణ ప్రారంభమైనట్లు చెప్పబడుతున్నది.

కార్మిక, యజమానుల సంబంధాలు

ప్రభుత్వం జోక్యంపై శ్రీ తాతా విమర్శ

జెనీవా, జూన్ 16—కార్మికులకు, పరిశ్రమల అధిపతులకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వం అనవసరంగా జోక్యం కల్పించుకోవడంవల్ల కార్మికుల, అధిపతుల సామరస్యం చెడిపోతున్నదని మొన్న ఇక్కడ అంతర్జాతీయ కార్మికమహాసభ సమావేశంలో ఇండియా యజమానుల ప్రతినిధి శ్రీ ఎన్. హెచ్. తాతా నొక్కి వక్కాణించాడు.

కేవలం ప్రభుత్వ చట్టాలవల్ల, నిర్బంధాలు నిబంధనలవల్ల పరిశ్రమలలో శాంతి సామరస్యాలు సాధించలేమని కూడా ఆయననొక్కి పలికాడు.

యజమాని, కార్మికులు పరస్పరం అర్థం చేసుకొని, తమ సమస్యలపై ఒక సమాధానానికి రావడంలోనే అన్ని సమస్యలకు పరిష్కారావకాశం వున్నదని ఆయన తెలియజేశాడు.

బడుగు దేశాలకు అభ్యుదయ దేశాలు ఆర్థికంగాను, సాంకేతిక విషయాల లోను సహాయం చేయడం ఆయన ప్రశంసించాడు.

ప్రపంచ కార్మికసంస్థ కార్యవర్గం

60 దేశాల సభ్యత్వంకల అంతర్జాతీయ కార్మికసంస్థలో ప్రభుత్వ, కార్మిక, యజమాని ప్రతినిధులు నేడు కొత్త కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ ప్రతినిధులు క్రింది పది దేశాలకు కార్యవర్గంలో స్థానమివ్వడానికి నిర్ణయించారు:

కెనడా, చైనా, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇండియా, ఇటలీ, జపాన్, ఇంగ్లాండు, అమెరికా, రష్యా.

యజమాని ప్రతినిధులు కార్యవర్గానికి 10 మందిని ఎన్నుకొన్నారు. వీరిలో ఇద్దరు—శ్రీ తాతా, మిస్టర్ అప్తబ్‌ఆలీ వ్యక్తిహోదాలో వ్యవహరిస్తారు.

బొంబాయి రేవులలో సరుకుల ఎగుమతి, దిగుమతులు నిర్వహించే ఒక పెద్ద కంపెనీకి చెందిన వెయ్యిమంది గుమాస్తాలు, ఇతర ఉద్యోగులు శుక్రవారంనాడు సమ్మె చేశారు.

భారతదేశమున మొట్టమొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి సిరా
అన్ని రకముల ఫౌంటెన్ కలములకు నచ్చిన రంగులలో దొరకును
2½ జౌన్సుల బాటులు అణాలు 8

కావలెను
విస్తారవ్యాప్తిలోనున్న "స్క్రీన్" ఫిలిం వారపత్రికకు దిగువచోట్ల సెల్లింగ్ ఏజంట్లు కావలెను.
1. గుడివాడ (కృష్ణాజిల్లా)
2. ఉండి—(పశ్చిమగోదావరి)
3. పిఠాపురం (తూర్పుగోదావరి)
వివరములకు: సర్క్యులేషన్ మానేజరు
"స్క్రీన్"
న్యూస్‌పేపర్ హౌస్, సాసూన్‌డాక్, కొలాబా, బొంబాయి - 5.

ఋఆనందంకొరకు మార్ధహాన్ సెంటు వాడండి ...పరిమళమునిలచును

కుష్టు-బొల్లి
చికిత్స గ్యారంటీ ✱ కేట్లాగుఉచితం
రు1000లబహుమానం
గుణములేదని ఋజువుచేయువారికి
జయరాం&కో. పసలపూడి.
రామచంద్రపురం తాలూకా తూ||గో|| జిల్లా

కొరియా ఏకీకరణకై డాక్టర్ రీ కొత్తవిధానాన్ని రూపొందించగలడట

చిన్లాన్, జూన్ 17—

జెనీవా సమావేశం విఫలమై పోయినందున కొరియా ఏకీకరణ సాధనకు తానొక "కొత్త విధానాన్ని" రూపొందించగలనని దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

అయితే, ఈ కొత్త విధానం స్వరూపం ఏవిధంగా వుంటుందో ఆయన సూచించలేదు గాని, దక్షిణ కొరియాకు సంబంధించి నంతవరకు కమ్యూనిస్టులతో సంప్రతింపుల ప్రసక్తి మరి వుండబోదని మాత్రం స్పష్టం చేశాడు.

ఉత్తర కొరియాపైకి తిరిగి దండెత్తడం తన "కొత్త విధానంలో ఒక భాగమేనా? అని ప్రశ్నించగా ఆయన నవ్వి, "ఉత్తర కొరియాపైకి సేనలను నడవడానికే నేను నిశ్చయించుకుంటే ఆ సంగతి మీ పత్రికల వాళ్ళకి ముందుగా చెబుతాననే మీరు అనుకుంటున్నారా?" అని ప్రతిప్రశ్న వేశాడు.

డాక్టర్ రీ ఇంకా యిలా వివరించాడు:

"జెనీవా సమావేశం విఫలమైతే ఇక కమ్యూనిస్టులతో సంప్రతించరాదని దక్షిణ కొరియా, అమెరికా కలిసి ఇదివరకే నిర్ణయించుకున్నవి. బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా మున్నగు కొన్ని రాజ్యాలు ఇంకా సంప్రతింపులు జరగాలని కోరవచ్చు. అయితే, మిత్రరాజ్యసమితి తరఫున కొరియాకు సైన్యాలను పంపిన 16 మిత్రరాజ్యాలు మాత్రం కమ్యూనిస్టులతో సంప్రతింపులు జరపడానికి జెనీవా సమావేశమే కడపటి సమావేశమని స్పష్టంగా ప్రకటించాయి.

"కమ్యూనిస్టులతో ఇంకా సంభాషణలు జరపడానికి అమెరికా ప్రభుత్వం, ప్రజలు కూడా ఎంతమాత్రం ఆమోదించబోరని నా విశ్వాసం. ఇక మేము సంభాషణలలో కాలం వృథా చేయబోము."

"కొత్త విధానాన్ని" రూపొందించడంలో తుదివరకు మిత్ర రాజ్యాలతో సంప్రతించదల్చుకున్నారా? అని ప్రశ్నించగా, డాక్టర్ రీ జవాబు చెప్పడానికి నిరాకరించాడు.

బ్రిటిష్ ప్రధాని జూన్ 25వ తేదీకి అమెరికాకు వెళుతున్నట్టు వెలువడిన వార్తపై వ్యాఖ్యానించ వలసిందిగా కోరగా, ఆయన ఇలా అన్నాడు:

"బ్రిటిష్ ప్రధాని చర్చిల్, విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ వాషింగ్టన్‌లో కొరియా సమస్యా పరిష్కారానికి ఏవైనా సూచనలు చేస్తే చేయవచ్చు. అయితే, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వారి మాటలను వినకోడనే నేను ఆశిస్తున్నాను.

"ఆదరణయోగ్యం కాని సూచనలను వేటినీ మేము ఆమోదించబోము.

"ముందు చైనీస్ కమ్యూనిస్టులను పారద్రోలితే తప్ప కొరియాలో శాంతి నెలకొనజాలదు

"దక్షిణ కొరియా రక్షణకై దక్షిణ కొరియన్ సైనికులే ఎక్కువగా వినియోగించబడాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ అభిప్రాయం అందుచేత మా సైన్యం విశేషంగా అభివృద్ధి పరచబడగలదని నేను ఆశిస్తున్నాను."

జెనీవాలో కొరియాపై జరిగిన సమావేశం విఫలమై పోయినందున, తమ ఉభయ దేశాల మధ్య ఉన్నత స్థాయిని సంభాషణలు జరగాలని ప్రెసిడెంట్ రీ యిప్పుడు అమెరికాకు సూచించవచ్చునని ఒక దక్షిణ కొరియన్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ఒక ఉన్నతాధికారి నేడు విశదం చేశాడు.

చైనాలో బ్రిటిష్ నావికుల నిర్బంధం

లండన్, జూన్ 16—"ఎలినార్" అనే నౌకకు చెందిన తొమ్మిదిమంది బ్రిటిష్ నౌకాదళ సభ్యులు చైనాలో నిర్బంధించబడిన వార్తను నవచైనా వార్తాసంస్థ నేడు ధ్రువపరచింది. వీరు కొన్నాళ్ళుగా కనిపించడం లేదని లోగడ వార్తలు వెలువడినవి. వీరు చైనాతీరంలో ఒడ్డును పట్టుకొని వుండగా రక్షణదళంవారు చూచి నిర్బంధంలో వుంచినారట.ఇప్పుడువారిపై దర్యాప్తు జరుపబడుతున్నట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

చైనాలోని అమెరికన్ పౌరుల సమస్య

చైనాలో నివసిస్తున్న అమెరికన్‌లు-వారు చట్టాలను శిరసావహించేవారై, మాతృదేశానికి తిరిగి వెళ్ళదలచుకొంటే అందుకు ఎట్టి అభ్యంతరం వుండదని చైనీస్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే, అమెరికాలోని చైనీస్ విద్యార్థులకు కూడా ఇట్టి సౌకర్యం ఇవ్వబడితేనే తామూ ఈ సదుపాయం చూపగలమని ప్రభుత్వం ఈ సందర్భంలోనే విస్పష్టం చేసింది.

చైనాలో 93 మంది అమెరికన్ పౌరులున్నారు వీరిలో 32 మంది నిర్బంధంలో వున్నారు. 19 మందికి చైనా వదలి వెళ్ళడానికి అనుమతి యివ్వబడలేదు.

అమెరికాలో 5000 మంది చైనీయులు నిర్బంధించబడినట్లు చైనీస్ ప్రభుత్వం ఆరోపిస్తున్నది.

దక్షిణాఫ్రికా యునైటెడ్ పార్టీలోని స్వతంత్రవర్గం నాయకుడు మిస్టర్ పేటర్ వెకీకీ "కన్సర్వేటివ్ పార్టీ" అనే కొత్త పార్టీని నెలకొల్పదలచినట్లు జూన్ 15వ తేదీన కేప్‌టౌన్ వార్త.

ఫ్రాన్సు, ఇటలీ దేశాలకు అమెరికా ఆయుధ సహాయం

యూరప్ రక్షణ సంధిని ధ్రువపరచకపోతే నిలిపివేయాలని కాంగ్రెస్ సంఘం సిఫారసు

వాషింగ్టన్, జూన్ 17—

ఫ్రాన్సు, ఇటలీలు యూరోపియన్ సమష్టి రక్షణ సంధిని ధ్రువపరిస్తే తప్ప వాటికి ఆయుధ సహాయం నిరాకరించబడాలనే సూచనను నేడు అమెరికా ప్రతినిధులసభకు చెందిన విదేశాంగ వ్యవహారాల సంఘం ఆమోదించింది.

యూరప్ రక్షణకు కొత్త రకం వ్యవస్థను నిర్మింపజేయడానికి అమెరికా ఆయుధ సహాయ కార్యక్రమం ఉద్దేశించబడింది. యూరోపియన్ రక్షణ సంధిని ఆమోదించిన దేశాలకు ఈ సహాయం అందజేయబడవలసి వున్నది.

అయితే, యూరప్ సమష్టి రక్షణ సంధిలో చేరిన దేశాలకు, ప్రెసిడెంట్ అభిప్రాయాలకు అనుగుణంగా పరస్పర రక్షణ సంధులను చేసుకొనగల యూరోపియన్ దేశాలకు మాత్రమే ఈ ఆయుధ సహాయం అందజేయబడాలని ప్రతినిధులసభ విదేశాంగ వ్యవహారాల ఉపసంఘాధ్యక్షుడు మిస్టర్ రాబర్ట్ చిపర్‌ఫీల్డు (రిపబ్లికన్) నేడు సూచించాడు.

యూరోపియన్ రక్షణ సంధిలో చేరిన ఆరు దేశాలలోను నాలుగు (పశ్చిమ జర్మనీ, నెదర్లాండ్స్, బెల్జియం, లక్జెంబర్గ్) మాత్రమే ఇప్పటికి దానిని ధ్రువపరచాయి. ఫ్రాన్సు, ఇటలీలు ఇంకా దానిని ధ్రువపరచ వలసి వున్నది.

వచ్చేయేడు విదేశాలకు సహాయం బిల్లులో తన కొత్త షరతును పొందు పరచడానికి విదేశాంగ కార్యాలయం అంగీకరించిదని మిస్టర్ చిపర్‌ఫీల్డ్ నేడు ప్రకటించాడు.

ఫ్రాన్సు, ఇటలీలకు ఆయుధ సహాయాన్ని నిలిపివేయడానికి విదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ ఇదివరకే సమ్మతించాడు అయితే, తక్కిన నాలుగురాజ్యాలను ఆయుధ సమన్వితంగా చేయడానికి తనకు అశేషాధికారాలు కావాలని ఆయన కోరాడు.

ప్రస్తుతం అమలులోవున్న చట్టంప్రకారం, ఈ ఏటికి కేటాయించబడిన మొత్తంలో యూరోపియన్ రక్షణసంధి దేశాలకోసం ఖరీదుచేయబడిన ఆయుధాలు యూరోపియన్ సమష్టి సైన్యం నిర్మించబడేవరకు వాటికి అందజేయడానికి వీలులేదు ఈ విధంగా ఖరీదు చేయబడిన కొన్ని ఆయుధాలు వేరే ఒక చోట భద్రపరచబడుతున్నవి కూడా.

కనుక-ఫ్రాన్సు, ఇటలీలు యూరోపియన్ రక్షణ సంధిని ధ్రువపరిచే వరకు వాటికి ఈ యేటికీ వచ్చేయేటికీ కేటాయించబడిన మొత్తాలలో కొనబడే ఆయుధాలు సప్లయి చేయబడవని మిస్టర్ చిపర్‌ఫీల్డ్ స్పష్టం చేశాడు.

అయితే, ఇండో-చైనా యుద్ధం దృష్ట్యా ఫ్రాన్సుకు అందజేయబడుతున్న సహాయం మాత్రం యథాప్రకారం కొనసాగగలదని కూడా ఆయన విశదం చేశాడు.

రక్షణ వ్యయం తగ్గింపుకు అమెరికా సెనేట్ నిర్ణయం

వాషింగ్టన్, జూన్ 17-అమెరికా రక్షణకై 2,92,170 లక్షల డాలర్లు కేటాయించబడాలని నేడు సెనేట్ నిర్ణయించింది.

రక్షణకు మరొక 35 కోట్ల డాలర్లు అధికంగా కేటాయించబడాలని డెమొక్రాటిక్ పార్టీసభ్యులు చేసిన సూచన వీగిపోయింది.

అమెరికా సైన్యంలో రెండు డివిజన్‌లు తగ్గించివేయబడాలనే ప్రతిపాదనను డెమొక్రాటిక్ సెనేటర్లు ప్రతిఘటించారు.

ఇప్పుడు నిర్ణయించబడిన మొత్తం ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఆదిలో సిఫారసు చేసినదానికంటె కొన్ని కోట్లడాలర్లు తక్కువగా వున్నది ఇది క్రిందటి సంవత్సరం కాంగ్రెస్ ఆమోదించిన దానికంటె కూడా సుమారు 50 లక్షల డాలర్లు తక్కువగా వున్నది.

సెనేట్ నేడు చేసిన నిర్ణయం పునరాలోచనకై ఇప్పుడు ప్రతినిధుల సభకు పంపబడుతుంది.

కమ్యూనిస్టులపై పశ్చిమ బెర్లినర్ల దాడి

బెర్లిన్, జూన్ 17—తూర్పు జర్మనీ పరిపాలనకు వ్యతిరేకంగా నియమ జరిగిన తిరుగుబాటు తిరిగి ప్రజలకు గుర్తుకుతెచ్చే నిమిత్తం నేడు పశ్చిమ బెర్లిన్ సిటీహాలు వెలుపల పెద్ద పెట్టున ఏర్పాటు చేయబడిన ప్రదర్శనానికి ఆటంకం కలిగించడానికి ప్రయత్నించిన కొందరు కమ్యూనిస్టులను ఆగ్రహావేశ పరవశులైన పశ్చిమ బెర్లినర్‌లు చితుక కొట్టారు.

దెబ్బలతో రక్తాలు కారుతున్న ఆ కమ్యూనిస్టులను ఆ జనం గుంపులోనుంచి రక్షించడానికి పోలీసులకు 40 నిమిషాలసేపు పట్టింది. ఈ సందర్భంలో అనేకమంది పోలీసులు కూడా గాయపడ్డారు.

పిమ్మట జరిగిన ఈ తిరుగుబాటు వార్షికోత్సవ మహాసభలో జెండాలు ఎగురవేయబడ్డాయి. వక్తలు ఉపన్యాసాలు చేశారు.

మకార్తీపై కేసు విచారణ

వాషింగ్టన్, జూన్ 16 సెనేటర్ మెకార్తీపై అమెరికన్ సైనికశాఖ ఫిర్యాదుల విచారణ సందర్భంలో నేడు సెనేటర్ మెకార్తీ సాక్ష్యమిస్తూ తాను ఇదివరకెన్నడూ చూచివుండలేదని బుకాయించిన ఒక పత్రం పై తానే సంతకంపెట్టినట్టు అంగీకరించాడు.

ఆ పత్రం యింతకుముందు మెకార్తీకి అసిస్టెంట్‌గా పనిచేసిన ప్రయివేట్ డేవిడ్ షైన్ తనకు కమిషన్‌ను యివ్వవలసిందిగా కోరుతూ పెట్టుకున్న దరఖాస్తు.

సెనేటర్ మెకార్తీ ప్రభుత్వ కార్యకలాపాలలో జోక్యం కలుగజేసుకుంటూ తనకు కావలసిన వారిపనులు చేయించుకోడానికి ఒత్తిడిని ప్రయోగించి, బెదరిస్తున్నాడని అమెరికా సైనికశాఖ కార్యదర్శి రాబర్ట్‌స్టీవెన్స్ ఫిర్యాదు చేయడానికి కారణభూతములైన ప్రధాన విషయాలలో కమిషన్ కోసం షైన్ పెట్టుకున్న దరఖాస్తు ఒకటి.

రోమ్, జూన్ 15—నిర్మాణ కార్యక్రమాలకు అణుశక్తి వినియోగించడంపై అమెరికా సమాచార శాఖవారు ఇక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌కు నేటి రాత్రి ప్రారంభోత్సవం జరుపబడింది. ఇట్టి ఎగ్జిబిషన్ నిర్వహించడం ఇదే తొలిసారి. ప్రదర్శన ప్రారంభోత్సవం సందర్భంలో అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఒక సందేశం పంపుతూ అణుశక్తిని శాంతి, స్వాతంత్ర్య, అభ్యుదయ సాధనలకు ఉపయోగించవలసిన ఆగత్యాన్ని వివరించాడు.

సిటీ టెక్నికల్ కాలేజీ
23/127 ఏలూరు రోడ్డు — విజయవాడ—2.
ఈ సంవత్సరము 25—6—54 నుండి తిరిగి ప్రారంభము.
ఓవర్సీర్ (డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు: 10 మాసములు. ఎస్. ఎస్. ఎల్. సి. గాని మెట్రిక్ గాని చదివితప్పినను చదువ నర్హులు. మా కాలేజీనుండి క్రిందటి మూడు సంవత్సరములలో చదివినవారు సుమారు 90% ఉద్యోగములలో ఉన్నారు
ఎ. ఎమ్. ఐ. ఇ. కోర్సు 3 సం॥లు: ఫస్టు గ్రూపు ఎమ్. పి. సి. తో యింటరు ప్యాసయినవారు చదువ నర్హులు. ప్యాసయినవారు బి. ఇ., లేక బి. ఎస్‌సి. ప్యాసయినవారితో ఉద్యోగములకు సమానార్హులు. ప్రాస్పెక్టసుకు అడ్మిషన్ ఫారంకు ఒక రూపాయి ఎం. ఓ. ద్వారా పంపవలెను.
ప్రిన్సిపాలు.



ఇపుడు ఆధునికమైన ప్యాకింగులో
సపత్ లోషన్
గాలికి ఆవిరికాదు
తామర, గజ్జి, ఎగ్జిమా
ఒక్కసారికే పోగొట్టును. ప్రతిచోటను స్టాకిస్టులు కావలెను
SAPAT & Co., Cavel Street, Bombay-2
లోకల్ ఏజంటు:
హర్షద ట్రేడింగ్ కంపెనీ,
39 పొన్నప్పచెట్టి వీధి, మద్రాసు పి. టి.
జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

దృఢమై బలిష్ఠమైన ట్రాక్టరువలె

Hercules
హెర్క్యులిస్
ఒక్కటే
శక్తియుతమైనది

ఇప్పటి బైసికిళ్లలో నిర్దుష్టమైనది
THE HERCULES CYCLE & MOTOR CO. LTD., BIRMINGHAM, ENGLAND
ప్రధానమైన డీలర్లచే విక్రయించబడుతున్నది.
EAS/121P/4

"బ్రిటిష్ వారినుంచి గుణపాఠం నేర్చుకోండి"

ధనికులకు వినోబాజీ హెచ్చరిక

బెటియా, జూన్ 17—ఇక్కడకు చేరువలో గల ఒక గ్రామంలో గడచిన మంగళవారంనాడు ఆచార్య వినోబాభావే ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ, రక్తపాతం లేకుండా ఇండియానుంచి వైదొలగిన బ్రిటిష్ వారివద్దనుంచి ధనికులు పాఠం నేర్చుకోవాలని ఉద్బోధించారు. ఘోషా పద్ధతికి స్వస్తి చెప్పాలని, యువతీయువకులు వివాహం చేసికోడానికి స్వేచ్ఛవున్నప్పుడు కాని కట్నాల పద్ధతి రద్దుకాదని, ప్రజల దృక్పథంమారనిదే ఇందు నిమిత్తం శాసననిర్మాణంచేసి లాభం లేదని ఆయన అన్నాడు కూడా.

శ్రీమతి విజయలక్ష్మి

బొంబాయి, జూన్ 17—మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికి వచ్చింది.

యూగోస్లావియా ఇంగ్లండులలో సుహృద్భావ పూర్వకంగా పర్యటించి రావడానికై ఇక్కడినుంచి శనివారంనాడు ఎయిర్ ఇండియా కంపెనీవారికి చెందిన సూపర్ కాన్‌స్టలేషన్ విమానంలో బయలుదేరి ఆమె జెనీవా వెళ్లతుంది.

సంగ్రహ ప్రకటనలు

నోటీసు

కడపజిల్లా జంబులమడుగు తాలూకా పాలూరు గ్రామంలో వుండి, గతించిన పెద్ది సాంబిరెడ్డి 1-12-1941 తేదీన వ్రాయించిన క్రమమైన వీలునామా ప్రకారం సదరు తాలూకా, సారెవారిపల్లెపాడు గ్రామంలో డి॥నె 138-139-137/1-140 పైలో 12 యకరములు 46 సెంట్ల విస్తీర్ణముగల భూమి నాకు రాబడి నాతరువున సదరు సాంబిరెడ్డికి రెండవ కుమారుడున్ను నాకు చిన్న మనలి అబ్బాయున్ను అయిన చిన్నరామలింగారెడ్డి విచారణ అనుభవము చేస్తూ వచ్చి యిటీవల అతను గతించినందున అతని కొమారుడు అయిన సాంబశివారెడ్డి సదరు ఆస్తిని పరాధీనం చేయవలయునని ప్రయత్నం చేస్తూవున్నారు. అట్లు చేయుటకు అతనికి అధికారం లేదు, అతని వల్ల విక్రయం పొందు ఉద్దేశము గల వారికి యిందుమూలముగా హెచ్చరిక ఇవ్వడమైనది.

పెద్ది పరమేశ్వరరెడ్డి,
పాలూరు, 16-6-54

ప్రకటన

శ్రీ రామమోహనాయుర్వేదకళాశాల, గుంటూరు

జూన్ 21 వ తేదీన ఈ కళాశాల తెరువబడును. విద్యార్థులు జులై 15 తేది వరకు చేర్చుకొనబడుదురు. వివరములకు, దరఖాస్తులకు ప్రిన్సిపాల్‌గారికి నాలుగు అణాల పోస్టు బిళ్ళలు పంపవలెను.

(సం) దివి రంగాచార్యులు, ప్రిన్సిపాల్

అమ్మకము

ఒక 1945 మోడల్ 30.00 హా. వ. 158" వీల్‌బేస్ ఫోర్డు ఓపెన్ లారి రిజిస్టర్డు నంబరు ఏ డి జ 769 అమ్మకానికున్నది. అవసరులు క్రిందివ అడ్రెసుకు వంపండి: యిండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ అనపర్తి పోస్టు, తూ॥గో॥ జిల్లా.

టెండరు నోటీసు

నంద్యాల మునిసిపాలిటీ టెండరు నోటీసు

దిగువతెలిపిన పనులకు, సప్లయిలకు సీలు వేసిన టెండర్లు తే 29-6-54 ది సా॥ 4 గం వరకు నంద్యాల మునిసిపల్ కమిషనరుగారిచే తీసుకొనబడి అదేరోజు వారి ఆఫీసులో సా॥ 4-30 గం.లకు తెరవబడును. 1, 2 అయిటములకు టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్లనుండి మాత్రమే తీసుకొనబడును. ఒక్కొక్క సెట్టుకు రు. 1/- వంతున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు నోటీసులు, ఫారములు పొందవచ్చును. సకాలంలో నిర్ణీత ఫారములో పంపని టెండర్లుగాని, ధరావత్తు సొమ్ము కట్టినట్టు చలానా జతపరచి పంపని టెండర్లుగాని తిరస్కరించబడును. టెండరు అంగీకరించుటకు అధికారము గలవారు, ఏ టెండరును గాని అన్ని టెండర్లనుగాని ఎట్టి కారణములు తెలుపకుండనే నిరాకరించుటకు హక్కు కలిగి యున్నారు.

1. హిందూ శ్మశాన భూమిలో ఒక ఆఛ్ఛాదనం నిర్మించుట.
ఎస్టిమేటు రు. 1,325/-
ధరావతు సొమ్ము రు. 65/-

2. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ గది తాలూకు ఎంక్లోజరును గచ్చుచేసి, తలుపులు, కిటికీలు ఏర్పాటు చేయుట.
ఎస్టిమేటు రు. 1,000/-
ధరావతు రు. 50/-

3. ఒక క్రౌన్, 26 రోజ్‌వుడ్ కుషన్ కుర్చీలు అందంగా పాలిష్ చేసినవి సప్లయి చేయుట.
ఎస్టిమేటు రు. 2,200/-
ధరావతు రు. 110/-

4. 8 క్రాంప్టన్ ఎలెక్ట్రిక్ పంకాలు లైటింగుకు ఎలెక్ట్రిక్ సామానులు సప్లయి చేయుట.
ఎస్టిమేటు రు. 1,800/-
ధరావతు రు. 90/-

నోటు: నం 3 అయిటముకు ఒక్కొక్క రకంలో ఒక్క కాపీవంతున టెండర్లతోపాటు టెండరుదారుల ఖర్చుమీద దాఖలు చేయవలెను.

(సం) ఎం. సత్యనారాయణమూర్తి,
కమిషనర్ - డెలిగేట్.

చెన్నపురి వైద్య విద్యా సంస్థలలో ఆంధ్ర విద్యార్థులకు సీట్లు

మద్రాసు ప్రభుత్వంచే కేటాయింపు

కర్నూలు, జూన్ 16— మద్రాసు లోని గవర్నమెంటు వైద్య విద్యా బోధనా సంస్థలలోను, కళాశాలల్లోను వివిధ రకాలకు చెందిన అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో విద్య నభ్యసించడానికి, శిక్షణ పొందడానికి మద్రాసు ప్రభుత్వం ఆంధ్ర విద్యార్థులకు కొన్ని సీట్లను రిజర్వు చేసింది.

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు చెందిన అప్‌గ్రేడెడ్ శాఖలలో ఆంధ్ర విద్యార్థులకు రెండుసీట్లు ప్రత్యేకించబడ్డాయి.

గవర్నమెంటు స్త్రీల, పిల్లల ఆసుపత్రిలో యం డి. కోర్సు అభ్యసించడానికి ఒక సీటు కేటాయించబడింది. జనరల్ ఆసుపత్రిలో సుఖవ్యాధుల నివారణలో శిక్షణ పొందడానికి ఒక సీటు ప్రత్యేకించబడింది. స్టాన్లీ మెడికల్ కాలేజీలో ఎనాటమికల్ శాఖలో విద్య నభ్యసించడానికి ప్రతి రెండేండ్లకు ఆంధ్ర విద్యార్థులకు ఒక సీటు ఇవ్వబడుతుంది.

ఇంకా కొన్ని ఇతర కోర్సులలో ఆంధ్ర విద్యార్థులకు దిగువ విధంగా సీట్లు ప్రత్యేకించబడ్డాయి:

డి. యం. ఆర్. కోర్సు 3, బి యస్. యస్. వి 3, బి డి యస్. 5, నర్సింగ్ డిప్లొమా కోర్సులో 6, వి ఆర్.ఎ. 5, హెల్త్ విజిటర్స్ ట్రెయినింగ్ కోర్సులో 12, మెడికల్ ఆఫీసర్లకు ప్రసూతి, శిశు ఆరోగ్య సంబంధమైన డిప్లొమా కోర్సులో 3, నర్సులకు ట్రెయినింగ్ కోర్సులో 6, యల్. పి హెచ్ కోర్సులో 3.

మద్రాసులోని విద్యాసంస్థలలో ఆయిదేండ్లపాటు ఆంధ్ర విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి తగు సౌకర్యాలు కల్పించబడాలని ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు చేసుకొన్న ఒక ఒడంబడిక ప్రకారం ఈ కేటాయింపు జరుపబడింది.

ఆంధ్రలో ఫ్యాక్టరీల చట్టం నిర్వహణ

ప్రభుత్వానికి సమర్పించబడిన నివేదికలో కొన్ని వివరాలు

కర్నూలు, జూన్ 17—ఆంధ్ర రాష్ట్రంలోని ఫ్యాక్టరీల యజమానులకు, కార్మికులకు శిక్షణ గరపడానికి లైటింగ్, వెంటిలేషన్, డస్టు మున్నగు సెక్షన్లలో ఆచరణ యోగ్యమైన నవీన పద్ధతులతో కూడిన ఒక 'సురక్షిత ప్రదర్శన శాల'ను ఆంధ్ర ప్రభుత్వం తయారు చేసింది

ఫ్యాక్టరీల చట్టం (1948), దీనికి సంబంధించిన ఇతర చట్టాలు రాష్ట్రంలో ఏ విధంగా అమలు జరుపబడుతున్నవో అన్న అంశంపై రాష్ట్ర నిర్మాణానంతరం సమర్పించబడిన తొలినివేదికలో పై విధంగా పేర్కొనబడింది

ఆ నివేదికలో దిగువ వివరాలు కూడా వున్నాయి:—

ఆంధ్రరాష్ట్రంలో 1948 చివర 2,723 ఫ్యాక్టరీలు వుంటే 1952 చివరకు ఆ సంఖ్య 2,982 దాకా పెరిగింది.

కార్మికుల బాగోగుల విషయంలో ఫ్యాక్టరీల యజమానులు మంచి శ్రద్ధ చూపారు. వారు కార్మికులకు గృహవసతులు కల్పించారు. రెండు ఫ్యాక్టరీలలో కార్మికుల బిడ్డల కోసం స్కూళ్లు ఏర్పాటు చేయబడ్డాయి. 8 ఫ్యాక్టరీలలో దైనందిన నావసర వస్తువులను కార్మికులు కొనుగోలు చేయడానికి తగు సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఫ్యాక్టరీలలో కో-ఆపరేటివ్ స్టోర్స్, ఇతర సహకార సంఘాలు సంతృప్తికరంగా పనిచేశాయి కొన్ని ఫ్యాక్టరీలలో కార్మికులు విశ్రాంతి తీసుకొనడానికి తగు ఏర్పాట్లు చేయబడ్డాయి.

నివేదికలో ఈ దిగువ అంశాలపై వివరాలు పేర్కొనబడ్డాయి. ఆరోగ్యం, వేతనాలు, అగ్ని ప్రమాదాలు, ఫ్యాక్టరీలలో ప్రమాదాలు, కార్మికులకు శిక్షలు, ప్రసూతి వైద్య సౌకర్యాలు.

నుంగంబాకమ్‌లోని కార్పొరేషన్ హైస్కూల్‌లో తెలుగు తరగతుల సమస్య

మద్రాసు, జూన్ 17—నుంగంబాకమ్‌లోని కార్పొరేషన్ హైస్కూల్‌లో మొదటి ఫారమ్‌లో తెలుగు సెక్షన్ ఎత్తివేయబడడం గురించి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, అది ఒక విధానాన్ని దృష్టిలో పెట్టుకొని చేయబడలేదని. తెలుగు సెక్షన్ ప్రారంభించడానికి కనీసంగా అవసరమైన విద్యార్థులు లేకపోవడంవల్లనే ఆ సెక్షన్ ఎత్తివేయబడిందని కమిషనర్ నేడు చెప్పారు.

నుంగంబాకమ్ హైస్కూలులో 1,4 ఫారాలలో తెలుగు సెక్షన్లను ప్రారంభించడానికి కనీసంగా అవసరమైన విద్యార్థులు చేరకపోవడంవల్ల ఆ రెండు సెక్షన్లను ఎత్తివెయ్యాలని హెడ్మాస్టరు సూచించారని పత్రికా విలేకరులతో జరిపిన ఒక ఇష్టాగోష్ఠిలో కార్పొరేషన్ కమిషనర్ తెలిపారు.

కనీసం 25 మంది విద్యార్థులైనా చేరగలరనే దృష్టిలో 4 వ ఫారమ్‌లో తెలుగు సెక్షన్ కొనసాగించడానికి తాను అనుమతించానని, 1 వ ఫారమ్‌లో కూడా కనీసం 25 మంది తెలుగు విద్యార్థులు చేరే పక్షంలో ఆఫారమ్‌లో కూడా తెలుగు సెక్షన్ తిరిగి ప్రారంభించడానికి తాను సిద్ధంగానే వున్నట్లు కమిషనర్ హామీ ఇచ్చారు.

నేపాల్ అభ్యర్థన మీదే ఇండియా ఆర్థిక సహాయం

ఢిల్లీకి దురుద్దేశాలేమీ లేవని స్పష్టీకరణ

ఖట్మండూ, జూన్ 16— నేపాల్‌లో ఇండియా రాయబారి శ్రీ బి. కె. గోఖలే నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, భారత ప్రభుత్వం నేపాల్‌కు ఏడుకోట్ల రూపాయలమేర ఆర్థిక సహాయం చేయగలదని, ఈ ఆర్థిక సహాయానికి షరతులుగాని, ఇతర ఉద్దేశాలుగాని లేవని అన్నారు.

"ఇండియా నేపాల్‌కు బలవంతంగా ఆర్థిక సహాయం ఎన్నడూ చేయలేదు. కాని, నేపాల్ ప్రభుత్వం కోరినప్పుడల్లా తోడ్పడుతూ వచ్చింది. ఫలానా సహాయమైనా అవసరం లేకపోయినా, నేపాలుకు ఆ సహాయం ఇష్టపడక పోయినా, దానిని భారతదేశం వెంటనే ఉపసంహరించుకొనడానికి జంకదు ఇండియా ఆర్థిక సహాయ కార్యక్రమం పౌర్వాపర్య నిర్ణయం పూర్తిగా నేపాల్ ప్రభుత్వందే నని పూర్తిగా గుర్తించబడింది." అని ఆయన అంటూ ఇంకా ఇలా వివరించారు:—

"ఖట్మండూను నేపాల్ తరాయీ ప్రాంతంతో కలిపే త్రిభువన్ రాజ్‌పథ్, నేపాల్ భౌగోళిక పరిస్థితి సర్వే, స్కాలర్‌షిప్పులు, గౌచార్ విమానాశ్రయం, మైనర్ ఇరిగేషన్ పనులు, త్రిశూల్ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు, ఉచితంగా 500 మంచాల ఆస్పత్రి సామగ్రి, అధికోత్పత్తి ప్రణాళికకు లక్ష రూపాయల విలువగల అమోనియం సల్ఫేటు, ఇండియన్ మిలిటరీ మిషన్ సహాయం మున్నగునవి నేపాలుకు భారతదేశం చేసే సహాయకార్యక్రమంలో ముఖ్యమైనవి.

"భారతదేశంలో నిరుడు 90మంది నేపాలీలకు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడ్డాయి. ఈ సంవత్సరం 115 ఇవ్వబడుతాయి. వీటికి ఐదు లక్షల రూపాయలు అవుతుందని అంచనా వేయబడింది. గౌచార్ విమానాశ్రయాన్ని భారత ప్రభుత్వం నిర్మించి నేపాలీ ప్రభుత్వం అభ్యర్థనపై నిర్వహించబడుతున్నది. మైనర్ ఇరిగేషన్ కార్యక్రమం కోసం భారత నాలుగేళ్లకు 50 లక్షల రూపాయల గ్రాంటుకు సిద్ధంగావుంది. త్రిశూల ప్రాజెక్టుకు భారత ప్రభుత్వం మూడుకోట్లు ఉచితంగా ఇస్తుంది."

సౌహార్ద్ర సంబంధాలు

నేపాల్-ఇండియా మైత్రి పూర్వక సంబంధాలకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషిని గురించి శ్రీ గోఖలే వివరిస్తూ భారతదేశం స్వతంత్రం రాగానే, భారత ప్రభుత్వం నేపాల్ సర్వ స్వతంత్రతను గుర్తించి శాంతి, స్నేహాల ఒడంబడిక చేసుకుని తర్వాత మిత్రరాజ్య సమితిలో నేపాలుకు సభ్యత్వం ప్రతిపాదనను ఇండియా సమర్థించిందని, ఇతర అంతర్జాతీయ సంస్థలలో నేపాలుకు సభ్యత్వం లభించడానికి కృషిచేసిందని, నేపాలీ అభివృద్ధి కార్యక్రమాలలో న్యాయంగా తోడ్పడడానికి పూనుకొనడమేకాక, ఇతర దేశాల సహాయం లభించేట్టు చేసిందని అన్నారు.

'ప్రస్తుతం సలహాదార్లెవరూ లేరు'

లోగడ నేపాల్‌కు పంపబడిన సలహాదార్లనబడే ఇండియా ఉద్యోగులలో నేడు ఒక్కడుకూడా నేపాల్ ప్రభుత్వోద్యోగులలో లేడని, కొయిరాలా ప్రభుత్వం కోరికపై నేపాల్ సైనికులకు శిక్షణ ఇవ్వడానికి కొద్దిమంది సభ్యులతో మిలిటరీ మిషన్ మాత్రం పంపబడిందని, దీని జీతంభత్యం భారత దేశమే భరించిందని, ఇది తిరిగి భారతదేశానికి వెళ్ళడం దానిపని పూర్తికావడంపైనా నేపాల్ ప్రభుత్వం ఇష్టంపైన ఆధారపడి వుంటుందని ఆయన అన్నారు.

(ఇండియా సలహాదార్లు, మిలిటరీ మిషన్ సభ్యులు నేపాల్‌లో చాలా కాలంగా వుంటున్నారని ప్రతిపక్షాలవారు విమర్శించడం పాఠకులకు విదితమే.)

శ్రీ గోఖలే ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశం చేసే సహాయం సమన్వితంగా నేపాలీ అధికారు సహకారంతో జరగడానికి వీలుగా వుండాలనే నేపాల్ ప్రభుత్వం అభ్యర్థనపై మూడునెలల క్రితం ఇండియా సహాయ కార్యక్రమం డైరెక్టరేట్ స్థాపించబడింది. ఈ డైరెక్టరేట్ పని పూర్తి కాగానే దీని డైరెక్టరు, నలుగురు ఆఫీసర్లు భారత దేశానికి తిరిగి వెళ్లుతారు, వీరి జీతం బత్తెం కూడా ఢిల్లీయే భరిస్తున్నది.

"నేపాల్‌లోని ఏభారత ప్రభుత్వాధికారికీ కార్యనిర్వాహకాధికారాలు లేవు. వారి పని కేవలం సలహా లివ్వడం మాత్రమే ఈ సలహాలను నేపాల్ ప్రభుత్వం త్రోసిపుచ్చవచ్చు, లేక తీసుకోవచ్చు దాని ఇష్టం.

కోసీ ప్రాజెక్టు

"ఇకకోసీ ప్రాజెక్టు ఒడంబడిక సంగతి ఈ ఒడంబడికవల్లనే పాక్‌కు న్యాయం జరగడం మాత్రమేకాక, దానివల్ల ఔదార్యం చూపబడిందనవచ్చు. (దీని విషయమై నేపాల్ ప్రతిపక్షాలు తీవ్రంగా విమర్శించడం పాఠకులకు విదితమే) భారతప్రభుత్వం దీనికోసం 37 కోట్లు ఖర్చు పెడుతుండగా, నేపాల్ ఒక్క చిల్లిగవ్వ కూడా చెల్లించనక్కరలేదు. ఈ ప్రాజెక్టువల్ల నేపాల్‌కు ఎంతో ప్రయోజనముంది. ఈ ప్రాజెక్టుకోసం స్వాధీనపరచుకున్న భూములకు నేపాల్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ధరచెల్లించబడుతుంది. ఈ భూమిని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం నేపాల్ సర్వ స్వతంత్రానికి భంగకరమని ఇటీవల కొందరు విమర్శించారు భారత దేశంలో ఆస్తిపాస్తులను నేపాల్ ప్రభుత్వంగాని, నేపాలీలుగాని స్వాధీనం చేసుకొనడం భారత స్వాతంత్ర్యానికి భంగంకాదు. అలాంటిదే నేపాల్‌లో ఆస్తిని భారతదేశం స్వాధీనం చేసుకొనడం కూడా."

భారతదేశం నేపాల్‌కు చేసే ఆర్థిక సహాయానికి ఎలాటి నిబంధనలూ లేవని అయన మరొకమారు స్పష్టపరచాడు.

చర్చిల్‌కు మరొక బిరుదు ప్రదానం

విండ్సర్, జూన్ 14—బ్రిటిష్ రాణి ఎలిజబెత్ నేడు బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు "నైట్ ఆఫ్ ది మోస్ట్ నోబుల్ ఆర్డర్ ఆఫ్ ది గార్టర్" చిహ్నం సమర్పించింది. సాహస ప్రదర్శనానికి ఇవ్వబడే బిరుదులలో యూరప్‌లోకెల్ల ఇది ప్రాచీనమైనది.

విండ్సర్ కేజిల్‌లో సింహాసనంకల గదిలో చిహ్న ప్రదానోత్సవం జరిగింది. ఈచిహ్నాన్ని ఈ వరకే పొందిన ఎడిన్‌బరో డ్యూక్, ఎలిజబెత్ తల్లి ఈ ఉత్సవానికి హాజరైనారు.

ఆంధ్రలో విద్యుచ్ఛక్తి సరఫరా అభివృద్ధి

ప్లానింగ్ కమిషన్‌కు 11 స్కీములు సమర్పించబడినవట

కర్నూలు, జూన్ 17—ఆంధ్రలో విద్యుచ్ఛక్తి సరఫరా అభివృద్ధికి తోడ్పడగల 11 పథకాలను ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించింది. ఆపథకాలను అమలు పరచడానికి 1-64 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది.

ఇటువంటి పథకాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ప్లానింగ్ కమిషన్ కోరినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

1954-55 లో ఇండియా మొత్తానికి అటువంటి స్కీములను మంజూరు చేయడానికి ప్లానింగ్ కమిషన్ 11 కోట్ల రూపాయలను కేటాయించింది.

ఆంధ్ర ప్రభుత్వం సమర్పించిన 11 పథకాలలో 7 డీజెల్ విద్యుచ్ఛక్తి స్కీములని మిగతా నాలుగు ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ స్కీములని తెలుస్తున్నది. చివరి నాలుగు స్కీములు కమ్యూనిటీ ప్రాజెక్టులు, గ్రామాభివృద్ధి పథకాలు అమలు జరుపబడుతున్న ప్రాంతాలకు చెందినవని తెలుస్తున్నది

న్యూయార్క్, జూన్ 14—1960 డిసెంబర్ నాటికి సోమాలీ ల్యాండ్‌కు స్వపరిపాలనాధికారం యివ్వడానికి దోహదమిచ్చే చర్యలను ఇటలీ త్వరితగతిని తీసికొనక పోవడంవల్ల ఇండియా ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ నేడు యిక్కడ జరిగిన మిత్రరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘ సభలో ఆందోళన ప్రకటించారు.

సింహళం భారతీయుల సమస్య - మద్రాసు, ఢిల్లీల ఏకాభిప్రాయం

మద్రాసు, జూన్ 17—

"ఏ పౌరసత్వం లేని లంక భారతీయుల సమస్యపై ఇండియా, మద్రాసు ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం కల"దని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాడార్ నే డిక్కడ ఇండియా ప్రభుత్వం కామన్‌వెల్తు వ్యవహారాల శాఖ సెక్రటరీ శ్రీ ఎమ్. ఎస్. దత్తు, సింహళంలో ఇండియా హైకమిషనర్ ఫస్ట్ సెక్రటరీ శ్రీ వి. సిద్ధార్థాచారి గారలతో చర్చలు జరిపిన పిమ్మట పత్రికా ప్రతినిధులతో జరిపిన గోష్ఠిలో ప్రకటించారు.

వీరి చర్చలు నేడు సమాప్తమైనవి. శ్రీ దత్తు రేపు (శుక్రవారంనాడు) న్యూఢిల్లీ వెళ్ళి ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు చర్చ వివరాలను నివేదిస్తారు.

సింహళ పలస చట్టానికి సింహళ మంత్రివర్గ ఉపసంఘం సూచించిన సవరణలపై ఇండియా ప్రభుత్వం తమ అభిప్రాయాలను తెలియజేసే సందర్భంలో ఈ చర్చలు ఏర్పాటు చేయబడినవి. వీటి సరళినిబట్టి, ఇండో-సిలన్ ఒడంబడిక బట్టి ఇండియా ప్రభుత్వం తమ తుది అభిప్రాయాలను రూపొందిస్తుంది.

సింహళ మంత్రివర్గ ఉపసంఘం అనవసరంగా పలస సమస్యను, లంకలోనే స్థిరపడిన భారతీయుల పౌరసత్వ సమస్య వంటి పెద్ద సమస్యతో ముడిపెట్టి పరిస్థితిని కష్టతరం చేసిందని ఇండియా, మద్రాసు ప్రభుత్వాలు రెండూ భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ దత్తు ఇప్పుడు మద్రాసు ప్రభుత్వం అభిప్రాయాలను రూఢిగా తెలుసుకొన్నందువల్ల ఇండియా ప్రభుత్వానికి వాటిని నివేదిస్తారు అందుమీదట ఇండియా ప్రభుత్వం తమ తుది అభిప్రాయాలను రూపొందించి త్వరలోనే సింహళ ప్రభుత్వానికి పంపుతుంది.

నేటి సమావేశంలో మద్రాసు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం, చీఫ్ సెక్రటరీ శ్రీ డబ్ల్యు. ఆర్. ఎస్. సత్యనాధన్, కమ్యూనిటీ ప్రాజెక్టుల డైరెక్టర్ శ్రీ ఎన్. ఇ. ఎస్. రాఘవాచారి, పబ్లిక్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ శ్రీ టి. ఎన్. లక్ష్మీనారాయణన్ గారలు కూడా పాల్గొన్నారు.

సమావేశానంతరం శ్రీ కామరాజ నాడార్ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ లంక భారతీయుల న్యాయమైన హక్కులు పరిరక్షించబడడానికి ఇండియా ప్రభుత్వం సహకారంతో మద్రాసు ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషి చేస్తుందనే హామీ నిచ్చారు. సింహళ ప్రభుత్వం న్యాయంగా వ్యవహరించడానికి ఒత్తిడి తేగలమని కూడా అన్నారు.

శ్రీ దత్తుకూడా శ్రీ నాడార్ అభిప్రాయాలనే బలపరిచారు. ముందు ఇండియా ప్రభుత్వానికి చర్చ వివరాలు నివేదించవలసివున్నందువల్ల వాటి నిప్పుడు వెల్లడి చేయవలనలేదని కూడా పేర్కొన్నారు.

స్పీకర్ల సమావేశం సమాప్తి

శ్రీనగర్, జూన్ 16—లోక్ సభ స్పీకర్ శ్రీ జి. వి. మావలంకర్ అధ్యక్షతకింద మూడు రోజులు యిక్కడ జరిగిన శాసనసభల అధ్యక్షుల సమావేశం నేటితో సమాప్తమయింది. మొత్తం 14 అంశాలు కల ఈ ఎజెండా ఈ మూడు రోజులలోను పరిశీలించబడింది.

అసెంబ్లీల, కౌన్సిల్స్ కార్యదర్శులు ఈ నెల 31 వ తేదీన సమావేశమై ఇండియన్ పార్లమెంటరీ సర్వీస్ నొకదానిని ఏర్పాటు చేసే విషయమై పరిశీలిస్తారు అటు పిమ్మట వీరు తమ నివేదికను శాసనసభ్యుల అధ్యక్షుల సమర్పిస్తారు.

ప్రతి పక్షంలో పెక్కు పార్టీలు, కల్లా వున్నప్పుడు ఎక్కువమంది సభ్యులుకల పార్టీ నాయకుడినే ప్రతిపక్ష నాయకునిగా గుర్తించవచ్చునా అనే విషయమై చర్చ జరిగింది.

ప్రతిపక్షీయులలో ఎక్కువమంది సభ్యులు కల పార్టీనాయకుడిని ప్రతిపక్ష నాయకునిగా గుర్తించాలని, అయితే అధికారంలో వున్న ప్రభుత్వం పరాజయం పొందినప్పుడు అతడు ప్రభుత్వ నిర్మాణం చెయ్యగలిగివుండాలని సమావేశం నిర్ణయించింది.

రు. 20,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 15,000
రన్నర్స్-అప్ రు. 5,000
(మూడు, అంతకంటె తక్కువ తప్పులకు)

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 9

		1 జవాబులు	2
1	మనం ఆచరించటంలో ____ విషయమై ప్రశ్నింపబడి నప్పుడు మనం సాధారణంగా సాకులు చెపుతాము.	లక్ష్యముంచని	సాహసించని
2	తన అపజయాన్ని ____ భావించినప్పుడు అది, ప్రత్యర్థి యెడల మనం ఎక్కువ సానుభూతి చూపునట్లు చేయుట సంభవం.	ప్రయోజనకారిగా	నవ్వులాటలుగా
3	సర్వసామాన్యంగా, వాదం కోసమే వాదించే వ్యక్తులలో ఆత్మాధికులు తమ తప్పును అంగీకరించుటకు ____	ఇష్టపడరు	ఒప్పుకోవాలి
4	ఎదిరి ____ ఉంటాడని తలంచటంలో మనం పొరపడినట్లు తెలిసికొన్నప్పుడు మనం సాధారణంగా సంతోష విభ్రమాన్వితుల మవుతాము	జాగరూకుడుగా	సరళవలె
5	యజమాని తమ మీద ____ చూపించునప్పుడు అది సాధారణంగా, న్యాయబుద్ధిగల పనివాళ్లను మరింత న్యాయబుద్ధి కలవాళ్ళను చేస్తుంది.	అవిశ్వాసం	అధిక విశ్వాసం
6	____ అంటే లక్ష్యంలేని వ్యక్తుల మీద మనకు అంతర్గతంగా మెప్పు ఉండటం సంభవం.	డాంబికులు	చీదరింపులు
7	పురుషులతో మైత్రి ____ నప్పుడు కూడ స్త్రీలు వాళ్ళమీద తఱచు చాలా విమర్శలు చేస్తుంటారు.	సంపాదించగోరు	ఉన్నట్లు కనిపించు
8	స్త్రీ మీద పురుషుడు ఎంత ఎక్కువ లక్ష్యముంచితే అంత ఎక్కువ ____ తెలిసికొనవచ్చును.	ఆమెను బాగా	ఆమె మనస్సును
9	తప్పు చేసినందులకు ఒక వ్యక్తిని నిందించటంవల్ల ఆతడు దానికి ____ అని అనుకుంటే నిందించటానికి మనం వెనుకముందులు ఆలోచించటం సంభవం.	సందిగ్ధముగా ఉంటాడు	చికాకు పడతాడు
10	తమ పిల్లలు తమకు ____ చేసినప్పుడు తలిదండ్రులు తామే తఱచు నిందార్హులు.	ఓర్పులేనివారిని	నిరాశాపరులను
11	నిందలు మోపేవాడే మఱియొక నిందలు మోపేవాని ____ నిజంగా మెచ్చుకోగల్గుతాడు!	ఉద్దేశాలను	కల్పనలను
12	యజమాని ఎంత ఎక్కువ పూర్వపద్ధతివాడైతే తన వ్యాపారంలో ____ ఆతడు అంత ఎక్కువ ఖండించవచ్చును	తొందరపాటును	దుబారాను
13	యువకుడు ఎంత ఎక్కువ భావుకుడైతే తన భావిని గూర్చి ఆతడు అంత ఎక్కువ ____	భయపడును	కలలుగనును
14	____ ఉన్నదని దేనినైనా మనం తలచినప్పుడు సాధారణంగా మన మాలాగే చెప్పేస్తాము.	అవివేకంగా	ఉల్లాసకరంగా
15	ఏదీ పట్టించుకోని వ్యక్తులు ____ తఱచు ఎక్కువ ప్రాముఖ్య మివ్వరు.	కలహాలకు	ప్రతిజ్ఞలకు
16	తన పని చేయటానికి ____ బడవలసినవాడు ఎప్పటికాని మంచి పనివాడు కాడు.	తిట్ట	బుజ్జగింప
17	ఇతరుల ____ విషయంలో విసుగు చెందటమనేది తఱచు ఎంత సులభం!	బిడియం	తంత్రం
18	____ పద్ధతిలో హెచ్చింపు కొరకు విజ్ఞప్తి చేయబడి నప్పుడు, దానిని యజమాని త్రోసిపుచ్చునట్లు చేయుట కవకాశముండును.	దేవురించే	కృత్రిమమైన

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రస్తుత వరుసకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగావ్రాసి పంపవచ్చును

ముగింపు తేది 6-7-54 శనివారము
సా. 4 గం.లు లోకల్ ఎంట్రీపెట్టెల్లో వేయడానికి
సా. 6 గం.లు పోస్టులోపంపే ఎంట్రీలకు

పోస్టులో పంపే ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 9. ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు మద్రాసు-2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు: ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్ వర్డుకు గడువుతీరదు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

ఆఫిషియల్ సొల్యూషన్ 16-7-54 ఆంధ్రప్రభ-దినపత్రికలోను, 16-7-54 జనవాణి లోను ప్రకటింపబడును. బహుమతుల జాబితా ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో 4-8-54 తేదీ నాటున్నూ, జనసత్త వారి పత్రిక లో 1-8-54 తేదీ నాటున్నూ, దినమణి కదిర్ లో 8-8-54 నాటున్నూ ప్రకటింపబడును.

నెం. 9

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పేరు: శ్రీ / శ్రీమతి / మిస్ ....
ఇంటిపేరు
చిరునామా ____

నేను దీనితో
పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డు గడువు రశీదులు .... రు........ ఎంట్రీలు జతపరచి పంపుచున్నాను

ముద్రించిన 'క్లూస్' ఇంగ్లిషు స్క్వేర్ పద్ధునుండి అనువాదం చేయబడినవి. ఇంగ్లిషు క్లూసులో వున్న భావాన్ని భాషాంతరీకరణంలో వ్యక్తీకరించడానికి శక్తివంచనలేకుండా ప్రయత్నించబడింది.

"సహకార చట్టాన్ని సవరించడం అవసరం"

—రాజమహేంద్రవరం సభలో సూచన

రాజమండ్రి, జూన్ 15—"ఎవరో కొందరు వ్యక్తులు ఏవో కొద్ది సంస్థలలో అవినీతికి పాల్పడినంతమాత్రాన కేవలం సహకారోద్యమమే విఫల మయితుం దనుకొనడం పొరపాటు. మహోన్నత లక్ష్యంతో ఈ ఉద్యమం ముందుముందు అత్యున్నత స్థాయిని చేరగలదనే నా విశ్వాసం" అంటూ నిన్న ఇక్కడ సహకారోద్యమ స్వర్ణోత్సవ మహాసభను ప్రారంభిస్తూ రావుబహద్దూర్ శ్రీ అవసాల రామారావు పంతులుగారు ప్రసంగించారు. ఆయన తన ఉపన్యాసంలో ఇంకా తెలియజేశారు:

"1904 వ సంవత్సరంలో 'వందేమాతరం' ఉద్యమం ఉధృతంగా సాగుతున్న రోజులలో నాటి వైస్రాయి లార్డ్ కర్జన్ సహకారోద్యమ ప్రతిపాదన చేసినప్పుడు అసలు జాతీయోద్యమాన్ని పెడదారి పట్టించే సూచనగా భావించాము. అయితే దేశంలో అన్ని విధాల దుర్గతిలో నున్న రైతులు పరస్పర సహకారంతో పురోగమించగలరనే సత్యాన్ని కాదనలేక పోయాం. తరువాత 1919 లో ఈ ఉద్యమం రాష్ట్రాలకు అప్పజెప్పబడింది. 1932 లో మద్రాసు రాష్ట్రానికి చట్టం చేయబడింది. ఆధార వ్యవహారాలలో నేమి, సమస్యలలో నేమి, న్యాయ సూత్రాలలో విచ్చిన్న పద్ధతులు కలిగిన మన విశాల దేశంలో ఈ ఉద్యమం కూడా వేరు రీతుల అభివృద్ధి చెందింది. ఇది స్వభావాదు. ఆంధ్రదేశంలో రామమూర్తి పంతులుగారు, దేశికాచారిగారు సహకారోద్యమానికి ప్రాణప్రదాతలు. వారికి మనం ఈ జోహార్లర్పించవలసి వుంది"

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ...ండ వెంకటరామారావు (యం. యల్. ఏ.) గారు తమ అధ్యక్షోపన్యాసంలో ఈ విధంగా పేర్కొన్నారు:

"మనదేశంలో సహకారోద్యమం శాసనరూపంలో అవతరించి నేటికి సరిగా యాభై సంవత్సరాలయింది. ఏ దేశచరిత్రలో గాని, ఉద్యమచరిత్రలో గాని, మానవజీవితంలో 50 సంవత్సరాల ప్రాయం గణ్యమైన పరిమితి. మొదటి యాభై సంవత్సరాలు రెండవ యాభై సంవత్సరాలు వేరొక ఏబది సంవత్సరాలు దాటిన పిమ్మట నూతన పరిణామానికి అంకురం అవుతుంది.

సహకారోద్యమం మనకు కపరిచితమైన సంకాదు. అన్యోన్య సహకారం ...మైన కదలజాలదు కదా! గత సంవత్సరాల కాలబద్ధతో ఈ ఉద్యమ ...యాన్ని ఏల కొలవ వచ్చునని ఉద్యమంతో సంబంధం లేని కొందరి ... అనవచ్చు. కాని, దీనికి సమాధానం కోసం ఎంతో దూరం పోనక్కరలేదు. మానవునిలో రానురాను సహకార తత్వం సన్నగిల్లుతున్నది. స్వార్థం పెరుగుతున్నది. ...ం, పరవంచన హెచ్చుటతో ఎన్నో అనాచారాలు, అకార్యాలు పెచ్చుపెరుగుతున్నవి. ఏ విధంగా ధనము నార్జించినా సరే ధనవంతుడైన వాడు పెద్ద మనిషిగా ఈనాడు లోకంలో చలామణి అగుచున్నాడు.

"ఇరవైయవ శతాబ్దంలో హెచ్చు వడ్డీలు గుంజుకొనే పెట్టుబడిదారుల చేతులలో సామాన్య ప్రజానీకం చిక్కుకొని అనేక పాట్లు పడుతూ, ఆ చిక్కులనుంచి బయటపడే దారి దొరకని పరిస్థితి ఏర్పడింది. అట్టి స్థితిని తొలగించుటే సహకారోద్యమ ప్రధాన ధ్యేయం. 1904 లో వచ్చిన ఈ చట్టానికి వ్రాయబడిన ఉపక్రమణికలో "పొదుపరి తనాన్ని పెంపుచేస్తూ, స్వయం సహాయం, పరస్పర సహాయం వ్యవసాయదారులలోను, తదితర వృత్తులవల్ల జీవించేవారిలోను, సామాన్య కుటుంబీకులలోను ప్రేరేపించుటే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యం" అని పేర్కొనబడింది. ఈ లక్ష్యం ఎంతవరకు ఈ 50 సంవత్సరాలలో సిద్ధించినదీ పరిశీలించుటే నేటి మన ప్రథమ కర్తవ్యం.

"గత 50 సంవత్సరాలలో ఉద్యమం కొంతవరకు దురన్యాయాల నరికట్టిందని అంగీకరించక తప్పదు. 1949-50 సంవత్సరాంతమునకు దేశం మొత్తంమీద 233 కోట్ల రూపాయల వ్యాపారం సహకారోద్యమం ద్వారా జరిగింది. సుమారు రెండు కోట్ల మంది ప్రజానీకం సభ్యులున్నారు. అయితే, 700 కోట్ల రూపాయల వ్యవసాయ ఋణ మెక్కడ? 250 కోట్ల వ్యాపార ధన మెక్కడ? 28 కోట్ల 90 లక్షల మంది రైతాంగ మెక్కడ? రెండు కోట్ల మంది సహకార సభ్యు లెక్కడ? ఇది 50 సంవత్సరాల ఉద్యమ ఫలితమని చెప్పుకొని గర్వించదగినదేనా? ఇంకా ఎందరో పేద రైతాంగం పెట్టుబడిదారుల చేతిలో నలిగిపోతున్నారు. అందువల్లనే అధికాహారోత్పత్తి కూడా సన్నగిల్లుతున్నది. నేడు అమలులోనున్న సహకార చట్టంలో చాల లోట్లున్నట్లు సహకారవాదు లెల్లరు అంగీకరిస్తూనే వున్నారు. చట్టంలో తగు మార్పులు చేసినగాని అది సహకారోద్యమ పురోభివృద్ధికి తోడ్పడజాలదు.

"స్వపరిపాలన సాధించబడిన ఈ యేడు సంవత్సరాలలోనూ సహకార శాసన స్వరూపం ఏ విధంగా వుండవలెనో దిద్దబడలేదు. అనుకూలమైన మార్పులతో కొత్త శాసనం చేసుకొనవలసివున్నది. జీవితంలో అడుగడుగునా సహకార దృక్పథం అనుసరించబడుతుండాలి. పల్లె, పట్టణ, నగర జీవితాలలో సహకారమే సర్వశరణ్యం కావాలి. రాజకీయ, ఆర్థిక, సాంఘిక జీవితాలు బంధింపబడినప్పుడే సహకారోద్యమం జాతి జీవనాన్ని ప్రసరింపజేసి, రాజిల్లజేస్తుంది. అందుచేతనే ... కొత్తచట్టమును తయారు చేసి అమలులో పెట్టుటకు ద్విగుణీకృతోత్సాహంతో పని చేయవలసివున్నది. అప్పుడే మహాత్ము డాశించిన రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యంతో కూడిన సంపూర్ణస్వాతంత్ర్యం, రామరాజ్యం సిద్ధించగలదు. అందుకు మనం అభ్యుదయపథంలో ముందుకు సాగి రత్నోత్సవంనాటికి గమ్యస్థానమును చేరగలమని విశ్వసించుచున్నాను"

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సహకారోద్యమ స్థితిగతులను వివరిస్తూ, భవిష్యజ్జాతి జీవనమునకు ఈ ఉద్యమమే ప్రధానాధార మన్నారు.

ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ ఆర్. జి. సరయా (అఖిల భారత సహకార యూనియన్ అధ్యక్షులు), శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ కె సుబ్రహ్మణ్యంనాయుడు (కో-ఆపరేటివ్ రిజిస్ట్రారు), శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్, శ్రీ వి. పార్థసారథిగార్ల శుభసందేశాలను శ్రీ వాడ్రేవు జగ్గరాజుగారు చదివారు. శ్రీ కె. బసవరాజుగారు మాట్లాడారు.

రాత్రికి అనకాపల్లి సహకార ప్రచారక నాట్య సమితివారు 'నవజీవనం' అనే నాటకాన్ని చక్కగా ప్రదర్శించారు. శ్రీ వరాహమూర్తిగారు బుర్రకథ చెప్పారు. శ్రీ అవసాల రామారావుగారు గ్రంథకర్త శ్రీ అయ్యల సోమయాజులుగారిని, నటకులు అన్నపూర్ణయ్యగారిని, వరాహమూర్తిగారిని, నాట్య సమితిని ప్రశంసిస్తూ రజత పాత్రలను బహూకరించారు.

నిన్న వుదయం పట్టణంలోని సహకార సంస్థలన్నిటి ఊరేగింపు సప్తవర్ణపతాకాలతో బ్రహ్మాండంగా జరిగింది.

స్వర్ణోత్సవ మహాసభలు జరుగుతున్న సెంట్రల్ కో ఆపరేటివ్ బ్యాంకి ఆవరణలో శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సప్తవర్ణ పతాకావిష్కరణ గావించి పతాక విశిష్టతను విపులీకరించారు.

రెండవనాటి ఉత్సవ కార్యక్రమం

రెండవరోజు కార్యక్రమం సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకి ఆవరణలో జరిగిన బహిరంగసభతో సమాప్తంది.

సహకార బ్యాంకి అధ్యక్షులు శ్రీ కాండ్రు వీరన్నగారు శ్రీ పైడా వెంకటనారాయణ (యం పి) గారిని సభకు అధ్యక్షతవహించవలసిందిగా ఆహ్వానించారు.

శ్రీ వెంకటనారాయణగారు తమ ప్రసంగంలో ప్రజలకు సేవచేసే ఉద్యమాలలో సహకారోద్యమం ఉత్కృష్టమైనదీ, విశిష్టమైనదనీ ఈ ఉద్యమం యితోధికంగా అభివృద్ధి చెంది ప్రజల అభ్యుదయానికి కృషి చేయగలదని ఆశిస్తున్నామన్నారు.

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణగారు తమ గంభీరోపన్యాసంలో రవీంద్రనాథ్ టాగూర్ శాంతినికేతనం ఆశయాలు చాలావరకు సహకారోద్యమంలో ప్రస్ఫుటమవుతున్నాయన్నారు మానవజీవితాన్ని ఉన్నతస్థాయిని తీసుకువెళ్ళడానికి ఈఉద్యమం ఎంతో ఉపకరిస్తుందన్నారు

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు సహకారోద్యమం ఫలప్రదం కావడానికి ప్రజలు యితోధికంగా తమ బాధ్యత గుర్తెరిగి ఉద్యమం తమదిగా పరిగణించడం నేర్చుకోవాలన్నారు ఇంతవరకు సహకార సంస్థలు ప్రజలకు ఎంతగానో సేవచేశాయని భవిష్యత్తులో గూడా ప్రజాక్షేమానికి సహకార సంస్థల బాధ్యత ఎంతో ఉన్నదని విశదం చేశారు.

శ్రీయుతులు వాడ్రేవు జగ్గరాజు, దామెర్ల వెంకట్రావుగారు సహకారోద్యమం విశిష్ట లక్ష్యాలను వివరిస్తూ విభిన్న పద్ధతులలో ప్రజానీకమునకు ఎంతగానో ఉపకరిస్తున్న సహకార సంస్థలఅభివృద్ధికిఅందరూ కృషిచేయాలన్నారు

నేడుకూడ ప్రముఖులవద్ద నుంచివచ్చిన శుభ సందేశాలు సభలో చదువబడ్డాయి. ఆంధ్ర కో ఆపరేటివ్ రిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారు తమ సందేశంలో పరిశిష్ట చెన్నరాష్ట్రంలో సమానంగా అభివృద్ధి చెందిన ఆంధ్ర సహకారోద్యమానికి యిప్పుడు రాష్ట్ర విభజనవల్ల బాధ్యతలు హెచ్చినప్పటికీ కార్యకర్తలు ద్విగుణీకృతోత్సాహంతో కొత్త సమస్యలు పరిష్కరించుకొని ముందుకు సాగిపోవాలని కోరారు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీ సి అన్నారావు (తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివుఆఫీసరు), శ్రీ బిక్కిన వెంకటరత్నంగార్లుకూడా సందేశాలుపంపారు.

రాజమండ్రి కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి ఉపాధ్యక్షులు శ్రీ తవ్వల వీరాస్వామిగారి వందన సమర్పణతో స్వర్ణోత్సవ మహాసభల కార్యక్రమం ముగిసింది

తిరుపతిలో

తిరుపతి, జూన్ 14—సహకారోద్యమ స్వర్ణోత్సవం నిన్న యిక్కడ కో-ఆపరేటివ్ బ్యాంకి ఆవరణలో జరిగింది. ఉదయం ఊరేగింపు, పిమ్మట బహిరంగసభ జరుపబడినవి.

మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ వి. యస్ వెంకట నారాయణగారు ఆంధ్ర దేశంలోని సహకారోద్యమ చరిత్రలో సమీక్షిస్తూ ముందుముందు సహకార విధానానికి ప్రాధాన్యం ఎక్కువ కాగలదన్నారు

స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ పి రాధాపతిగారు స్వర్గీయ శ్రీ వేమవరపు రామదాసుపంతులుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఆయన సహకారోద్యమానికి చేసిన సేవను తెలియజేశారు

సహకారాన్ని గురించి రచింపబడిన కొన్ని గేయాలు పాడబడినవి.

మదనపల్లెలో

మదనపల్లె, జూన్ 14—ఇక్కడ సహకారోద్యమ స్వర్ణోత్సవాన్ని నేడు శ్రీ టి. యం విశ్వనాథరెడ్డి (యం. పి) గారు ప్రారంభించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వి రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు

శ్రీ విశ్వనాథరెడ్డిగారు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన గ్రామాల అభివృద్ధికి సహకారోద్యమం వల్ల విశేష ప్రయోజనం కలిగిందని చెప్పారు.

శ్రీయుతులు యం. వి పావన్న గుప్త, (జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు). డి. మునుస్వామిగార్లు. మరి కొందరు సహకార విధానాన్ని గురించి ప్రసంగించారు శ్రీయుతులు యస్. వి. వరదాచారి, బి రామయ్య నాయుడు (బ్యాంకి డైరెక్టర్లు) గార్లు కూడా సభకు వచ్చారు.

కార్యదర్శి శ్రీ యస్. వెంకోబాచారి గారు వందన సమర్పణ చేశారు.

చిత్తూరులో

చిత్తూరు, జూన్ 14—చిత్తూరు జిల్లా కలెక్టర్ శ్రీ యన్. యాగంటిగారి అధ్యక్షతను ఇక్కడ సహకారోద్యమ స్వర్ణోత్సవం జరుపబడింది. శ్రీయుతులు ని. వెంకటరమణ అయ్యరి, జి. రామమూర్తి, చంద్రశేఖరన్, జి నరసింహులుగార్లు ఉద్యమాన్ని సమీక్షిస్తూ ప్రసంగించారు. శ్రీ గురప్ప నాయుడుగారు వందన సమర్పణ చేశారు

శ్రీకాకుళంలో

శ్రీకాకుళం, జూన్ 14—శ్రీకాకుళం కో-ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి యాజమాన్యాన సహకారోద్యమ స్వర్ణోత్సవం నిన్న బ్రహ్మాండంగా జరుపబడింది విద్యుద్దీపాలతో అలంకరింపబడిన సెంట్రల్ బ్యాంకి ఆవరణలో బ్యాంకి అధ్యక్షులు శ్రీ కిల్లి అప్పలనాయుడు (ఎం. ఎల్. ఎ.) గారు జాతీయ పతాకోత్సవం జరిపారు ఏడు రంగుల సహకార పతాకాన్ని ఎగురవేశారు. తర్వాత బ్యాండు మేళాలతో, సాము గరిడీలతో, నినాదాలు వ్రాసిన అట్టలతో, సహకారోద్యమ నినాదం చేస్తూ పెద్ద ఊరేగింపు జరుపబడింది.

సాయంత్రం స్థానిక మునిసిపల్ హైస్కూలులో బహిరంగసభ జరుపబడింది. ఈ సభకు సహకార వేత్తలు శ్రీ వెంట్రాప్రగడ సూర్యారావుపంతులుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కిల్లి అప్పలనాయుడుగారు సభను ప్రారంభించారు.

అధ్యక్షులు సూర్యారావుగారు మాట్లాడుతూ నేడు సహకారోద్యమ స్వర్ణోత్సవం ఆంధ్రదేశమంతటా జరుపుతూండడం ముదావహం, సహకారమనే ఈ చిన్నవిత్తనం పెంచగల పెద్ద వృక్షమై శాఖోపశాఖలుగా వ్యాపించి, ప్రజానీకానికి ఫలాలుఅందించగలమహోజ్వల సంస్థఅనీ, ప్రజలకు ప్రబోధదాయకంగా ఉండదానికే ఈ స్వర్ణోత్సవం జరుపుకుంటున్నామనీ అన్నారు

సభ ప్రారంభకులు శ్రీ కిల్లి అప్పలనాయుడు గారు మాట్లాడుతూ సహకారోద్యమం పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకొని యిది ప్రజానీకంలో ఏ విధంగా పరిణామం చెందిందో విచారిస్తే దేశానికి ఈ ఉద్యమం ఎంత అవసరమో ప్రతి ఒక్కరూ తెలుసుకొన గలరని చెప్పారు ఆర్థికంగా దేశం బలపడాలంటే సహకారోద్యమం పరిపూర్ణత్వం చెందాలని, ఈ సెంట్రల్ బ్యాంకి మూడు లక్షల పెట్టుబడితో ప్రారంభింపబడి నేడు 60 లక్షల రూపాయలతో వ్యవహారం సాగిస్తున్నదని, పెట్టుబడిదారీ దోపిడి విధానంలో అణిగిన అభాగ్యులకు ఆశాజ్యోతిని చూపించేది సహకారోద్యమేనని, ఈ సహకారోద్యమం కొంత లోపభూయిష్టంగా ఉన్నప్పటికి అశేషజన కోటికి మేలుచేయగలదు కాబట్టి ప్రతిఒక్కరు సహకారోత్పత్తిలై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత హైస్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ వర్ఘుల నరసింహం, జంధ్యాల శివరామశాస్త్రి, మొర్రి చంద్రశేఖరంగార్లు సహకారం గురించి మాట్లాడారు.

డిప్యూటీ రిజిస్ట్రారు బి. నరసింహ పట్నాయక్‌గారు సహకార చరిత్ర ఆదర్శములను గురించి ముచ్చటించారు.

సెంట్రల్ బ్యాంకి కార్యదర్శి శ్రీ పల్లె సిమ్మన్నగారు బ్యాంకి ''నాడు నేడు రేపు'' అనే విషయం గురించి మాట్లాడారు.

శ్రీమతి సుభమ్మ గారి గానసభతో పరిసమాప్తమైనది శ్రీమతి సుభద్రమ్మగారికి బ్యాంకి మేనేజిమెంటువారు రు. 116 యిచ్చి సత్కరించారు

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, జూన్ 16—నిన్న సాయంకాలం ప్రొద్దుటూరు లోన్ అండ్ సేల్ గొడౌన్‌లో సహకారోద్యమ స్వర్ణోత్సవం జరిగింది. స్థానిక శాసనసభ్యులు శ్రీ కె. బాలనారాయణరెడ్డిగారు అధ్యక్షత వహించారు

శ్రీ రాజశేఖర శతావధానిగారు సప్తవర్ణ పతాకోత్సవం చేశారు

స్వర్ణోత్సవం కెప్టెన్సర్ శ్రీ బి రామారెడ్డి గారు సదస్యులకు స్వాగతం చెప్పారు. సహకార సంస్థలలో కార్యనిర్వాహకులు నీతి, నిజాయితీ గలవారై, సంస్థల డబ్బును ప్రజలకు సక్రమంగా వినియోగించాలని హితవు చెప్పారు

సహకార భూమి తనఖాబ్యాంకి, 1938 సంవత్సరంలో స్థాపింపబడిందని, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తాలూకాలు కమలాపురం తాలూకాలో కొంతభాగం ఈ సంస్థ జూరిస్‌డిక్షన్‌లోవేనీ, ఈ సంవత్సరం బద్వేలు తాలూకా కూడ చేర్చబడిందని, యింతవరకు 3 లక్షల రూపాయలు పైబడి బీద రైతులకు అప్పులుగాయిచ్చి, సక్రమ వినియోగం చేశామని కూడ రామారెడ్డిగారు చెప్పారు.

మార్కెటింగ్ సొసైటి ఆర్థికంగా హీన పరిస్థితులలో వుందని, ప్రభుత్వం సహాయపడవలెనని, యిందు మూలంగా అధిక వ్యాపారం జరగడమేగాక, బీదరైతుల అవసరవస్తువులు చౌకగా సేకరించవచ్చుననికూడ చెప్పారు

సహకారసంస్థల నిర్వహణలో ఎన్నో కష్టాలున్నవని, ప్రభుత్వానికి నివేదించి, నివారణోపాయము చూడవలయునని శ్రీ బాలనారాయణరెడ్డిగారిని కోరారు.

అధ్యక్షులు శ్రీ బాలనారాయణరెడ్డిగారు సహకారసంస్థల నిర్వహణకు నిజాయితీపరులు ఎన్నుకోబడకపోతే పతనమగుట తథ్యమన్నారు.

అనంతరం పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

పార్వతీపురంలో

పార్వతీపురం, జూన్ 13—పార్వతీపురం కోఆపరేటివ్ బ్యాంకివారు 13 వ తేదీని బ్యాంకి ఆవరణలో సహకారోద్యమ స్వర్ణోత్సవం సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ యస్ కృష్ణమోహనరావు అధ్యక్షతను వైభవోపేతంగా జరుపబడింది.

ఉదయం బ్యాండు వాయిద్యముతో ఊరేగింపు జరిగింది. సాయంకాలం 5 గంటలకు బహిరంగసభ జరుపబడింది. సభకు పౌరులు అనేకమంది హాజరైనారు. సభికుల హర్షధ్వానాలమధ్య సహకార పతాకం ప్రతిష్ఠింపబడింది. సహకారోద్యమం ఏబది సంవత్సరాల చరిత్రనుగూర్చి పార్వతీపురం కోఆపరేటివ్ బ్యాంకి చరిత్రనుగూర్చి బ్యాంకి కార్యదర్శి శ్రీ పండితారాధ్యుల వీరరాజు పంతులుగారు చెప్పారు.

"ఫిక్సెడ్ డిపోజిట్ల"లో పెద్ద మొత్తములు యిచ్చిన వారిలో ప్రథమ బహుమతి డాక్టర్ శ్రీ వెంకోబారావుగారికి, ద్వితీయ బహుమతి శ్రీ మండవేముల వెంకటశాస్త్రిగారికి, తృతీయ బహుమతి శ్రీ వల్లమూని రామసుబ్రహ్మణ్యం పంతులుగారికి యివ్వబడినవి. వాయిదాల ప్రకారం గడువులోపున బాకీలు తీర్చినవారిలో బహుమతులు శ్రీ వోడపాటి శివరామకృష్ణమ్మ గారికి శ్రీ పోతాబత్తుల నారాయణగారికి శ్రీ సుంకుపంచెయ్యగారికి, శ్రీ యన్. వి రమణమూర్తిగారికి యివ్వబడినవి. అధ్యక్షులకు, సభికులకు వందన సమర్పణముతో సభ ముగిసింది.



ఏటికొప్పాక అటవస్తువుల ఫ్యాక్టరీల కార్మికుల యూనియన్‌సభలో ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు ఉపన్యసించినప్పటి ఫొటో

చింతపర్తిలో సేవా శిబిరం

జూన్ 20 నుంచి 27 వరకు

చిత్తూరు, జూన్ 14—చిత్తూరు జిల్లాలోని స్కౌటు సంఘాల ప్రతినిధుల, కమ్యూనిటీ ప్రాజెక్టులకు, జాతీయ విస్తరణ కార్యక్రమాలకు సంబంధించిన అధికారుల సమావేశం నిన్న చింతపర్తిలో జరిగింది.

జూన్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఆ గ్రామంలో సేవాశిబిరాన్ని నడపడానికి సమావేశంలో తీర్మానించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కమిషనర్ శ్రీ వి. కె. రాజగోపాల అయ్యంగార్ శిబిరంలో జరిగే పనినిగురించి తెలియజేశారు, పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ జి. శ్రీరామిరెడ్డిగారు శిబిరంకార్యక్రమానికి సహాయపడ్డానికి వాగ్దానంచేశారు

శ్రీయుతులు ఆర్. మోహనరామరెడ్డి, యన్. కె. వీరరాఘవన్, యం జి. సాంబయ్య. డి. ఆర్. నాయుడుగార్లు, శ్రీయుతులు పి. వి రత్నం (జిల్లా ప్లానింగ్ ఆఫీసర్). నారాయణరాజు (బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్, వాయల్పాడు) జి. ఇ గోవిందరాజు (తహసీల్దార్)గార్లు మున్నగువారు సభలో పాల్గొన్నారు.

చిత్తూరుజిల్లా బోర్డు యాజమాన్యాన నిర్వహించబడుతున్న స్కూళ్ళు అన్నిటిలో ఒకే పరీక్ష జరిపే పద్ధతి ఈయేటి నుంచి రద్దు చెయ్యబడినట్లు నేడిక్కడ తెలుస్తున్నది.

గురువారంనాడు రాత్రి తిరుపతిలో దాదాపు 3 దుక్కుల వర్షం కురిసింది. శనివారం రాత్రి కూడా కొద్దిగా వర్షం పడ్డది. తిరుమలలో కూడా రెండు దుక్కుల వాన కురిసింది.

ఉల్లిపాయలఎగుమతి లైసెన్సు నిబంధనల సడలింపు

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారికి మెమోరాండం

నెల్లూరు, జూన్ 15—ఆంధ్ర రాష్ట్రంలోని ఉల్లిపాయల ఉత్పత్తిదారుల, వ్యాపారస్థుల సంఘం (నెల్లూరు) తరపున నిన్న వ్యవసాయశాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారికి ఒక మెమోరాండం సమర్పించారు.

మెమోరాండంలో క్రింది విధంగా తెలియజేశారు:

"సమష్టి మద్రాసు రాష్ట్రంలో సాలీనా 1,10,000 టన్నులు ఉల్లిపాయలు పండించబడేవి వాటిలో 60,000 టన్నులు ఆంధ్ర జిల్లాలకు చెందిన పంట. సమష్టి మద్రాసు రాష్ట్రంలో 500 మంది ఉల్లిపాయల ఎగుమతికి లైసెన్సు పొందిన వ్యాపారస్థులు వుండగా, రాష్ట్ర విభజనతో ఆంధ్రలో అట్టివారి సంఖ్య 150 కి తగ్గింది.

"చాలినన్ని ఎగుమతి లైసెన్సులు లేకపోవడంవల్ల ఆంధ్ర దేశంలోని ఉత్పత్తిదారులు కష్టనష్టాలకు గురిఅవుతున్నారు. అమలులో వున్న నిబంధనల ప్రకారం చిరకాలంగా ఎగుమతి వ్యాపారంలో అనుభవంవున్నవారికే లైసెన్సు లివ్వబడుతున్నవి. ఆంధ్రదేశంలోని ఉత్పత్తిదారుల. మద్రాసులోని ఎగుమతి దారులకో లేక ఆంధ్రలోని కొద్దిమంది ఎగుమతి వ్యాపారస్థులకో తమ సాకీలు అమ్ముకొనవలసి వస్తున్నందున ధర-గిట్టుబాటు కావడంలేదు. పోగా, మద్రాసు వర్తకులకు విక్రయించడానికి రవాణాచార్జీలుకూడా భరించవలసి వస్తున్నది ఈపద్ధతివల్ల ఉత్పత్తిదారుల మాట అటుంచి, నూతన ఆంధ్ర ప్రభుత్వం ఎంతో ఆదాయం పోగొట్టుకొనవలసి వస్తున్నది కాబట్టి ఎగుమతి లైసెన్సుల నిబంధనలు సడలించి పాత, కొత్త అనుభవము మొదలగు విచక్షణను తొలగించి ఉత్పత్తి దార్లకు, వ్యాపారస్థులకు విరివిగా లైసెన్సులు మంజూరు చేయవలెనని కోరుతున్నాము. లేనిచో ధరలు గిట్టుబాటుగాక నష్టపడడమేగాకుండా ఉత్పత్తి క్షీణించగలదు.

"సహకార సంఘాలకు కూడా ఉల్లిపాయల ఎగుమతికి లైసెన్సు లివ్వవచ్చు. కాని, గత సంవత్సరం వీటిలో అనేక సంస్థలు ఎగుమతి చేయలేకపోయినందున పర్మిట్లు రద్దయిపోయినవి. కాబట్టి మా సంఘ సభ్యులకు కనీసం 200 టన్నులు ఒక్కొక్కరు ఎగుమతిచేయుటకు వీలుగా త్వరగా పర్మిట్లు యివ్వాలని కోరుతున్నాము. ఆంధ్రదేశంలో ఎక్కువగా ఉల్లిపాయలు ఉత్పత్తిచేసే జిల్లాలు కడప, అనంతపురం, కర్నూలు కాబట్టి ఆ ప్రదేశాలనుంచి రవాణా సౌకర్యాలు సులభంగా లభించే నెల్లూరు పట్టణంలో ఈసంఘం నెలకొల్పబడింది దీనిని ప్రభుత్వం రికగ్నైజు చేయాలని కూడా కోరుతున్నాము"

మంత్రి వద్దకు వెళ్ళిన రాయబారవర్గంలో శ్రీయుతులు పాలడుగు నారాయణ (ప్రెసిడెంటు) దొంతంశెట్టి కన్నయ్య (ఉపాధ్యక్షుడు) యన్. నారాయణరెడ్డి (కార్యదర్శి) గాదంశెట్టి చెంచుసుబ్బయ్య శెట్టి (సహాయ కార్యదర్శి) మాడపూరి ఓబయ్యశెట్టిగార్లు ఉన్నారు.

విశాఖ జిల్లాలో కాంగ్రెసు ప్రచారం

విజయనగరం, జూన్ 14—విశాఖజిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ జి. వి అప్పారావుగారు డాక్టర్ యం. వి. కృష్ణారావు (మాజీ విద్యాశాఖ మంత్రి) గారు, శ్రీ పి యల్ యన్. రాజుగారు విశాఖజిల్లా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తిగారు, శ్రీ పెమ్మరాజు వెంకటరావుగారు, శ్రీ పి మాధవవర్మగారు, శ్రీ యన్. వి. చలమాజీగారు 7 వ తేదీన విజినిగిరి, జామి గ్రామంలోను, 8 వ తేదీన జొన్నవలస, గజపతి నగరం గ్రామాలలోను కాంగ్రెసు ప్రచారం చేశారు. సభలలో వారు వుపన్యసించి కాంగ్రెసు చేస్తున్న ప్రజోపయోగ కార్యాలు తెలియజేసి, ప్రభుత్వాన్ని బలపరచమని కోరారు.

సత్తెనపల్లి జూన్ 17—సత్తెనపల్లిలోని శరభయ్య హైస్కూలు నిర్ణీతమైన తేదీకి తెరువబడలేదు. ఇందువల్ల పౌరులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాన్ని వెంటనే కలుగచేసుకొనవలసిందిగా కోరుతున్నారు.

డ్రెయినేజి, నీటిసప్లయి స్కీములకుసహాయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మునిసిపల్ చెయిర్మన్ల విజ్ఞప్తి

నెల్లూరు, జూన్ 15—ఆంధ్రరాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల రెండవ రోజు సమావేశంలో పట్టణాలలో ప్రజారోగ్య వసతులను త్వరితంగా సమకూర్చవలసిన ఆవశ్యకతను సూచిస్తూ, డ్రెయినేజి, మంచినీటి సరఫరా, మాతా శిశుసంరక్షణ కేంద్రాలు, మురికిపేటల అభివృద్ధి మొదలగు సమస్యలు కేవలం మునిసిపాలిటీలకు సంబంధించిన స్థానిక సమస్యలు కావని, జాతీయ సమస్యలలో భాగమని పేర్కొంటూ, ఈ పనులు శీఘ్రంగా పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాంటులు మంజూరు చేయవలెనని కోరుతూ తీర్మానించారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ పౌరకార్యముల నిమిత్తం తగిన ద్రవ్యం కేటాయించవలెనని ప్లానింగ్ కమిషన్ వారిని కూడాకోరారు.

సమావేశంలో దాదాపు 20 తీర్మానాలు చేయబడినవి. వాటిలో ముఖ్యమైనవివి:

మున్సిపల్ సరిహద్దులలోని ఖాళీ స్థలాలను సర్వహక్కులతో మునిసిపాలిటీల పరం చేయాలి. స్థానిక సంస్థల ఆధ్వర్యాన నిర్వహింపబడుతున్న విద్యుచ్ఛక్తి సంస్థలను ప్రభుత్వం వశపర్చుకొనే ప్రయత్నాలు విరమించుకోవాలి. టర్మినల్ టాక్సులు విధించి తద్వారా మునిసిపాలిటీల ఆర్థిక స్తోమతను అభివృద్ధిపరచాలి అన్ని మునిసిపాలిటీలలోని ఉద్యోగులకు ప్రభుత్వోద్యోగుల స్కేళ్ల ప్రకారం వేతనములు యివ్వాలి. మునిసిపల్ కౌన్సిళ్ళ కాలపరిమితి మూడేళ్ళనుంచి అయిదేళ్ళకు పెంచాలి. సమష్టి రాష్ట్రపురపాలక సంఘాధ్యక్షుల మండలి ఆస్తులను ఉభయ రాష్ట్రాల మధ్య పంపిణీ చేయడంలో ఆంధ్ర మండలి తరపున పాల్గొనడానికి నూతన అధ్యక్ష, కార్యదర్శులకు అధికారమివ్వబడింది

ఈ సమావేశం జయప్రదంగా జరుగుటకు కృషిచేసిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారిని, కౌన్సిలర్‌లను, మునిసిపల్ ఉద్యోగులను అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు.

పిమ్మట క్రింది కార్యకర్తలు ఎన్నుకోబడ్డారు. అధ్యక్షుడు: శ్రీ ఎ సి సుబ్బారెడ్డిగారు (నెల్లూరు), ఉపాధ్యక్షుడు: శ్రీ సి. వి. కె. రావుగారు (కాకినాడ), కార్యదర్శి: శ్రీ కె నరసింహారావుగారు (మచిలీపట్నం), కోశాధికారి: శ్రీ పి. యస్ గురవారెడ్డిగారు (తిరుపతి); సభ్యులు: శ్రీయుతులు ఎ. బి. నాగేశ్వరరావు (రాజమహేంద్రవరం), డి వెంకటస్వామి (ఏలూరు), బి లక్ష్మీనారాయణ (శ్రీకాకుళం), హెచ్. సీతారామిరెడ్డి (ఆదోని), వి సుబ్బారావు (బాపట్ల), మహ్మద్ రహంతుల్లా (కడప). పి. రంగారెడ్డి (తాడిపత్రి) గారలు.

దిగువ తీర్మానాలు కూడా చేశారు: ఆంధ్ర రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లకు రు 500—50/2—850, 300—25—500 200—10—300 లు గ్రేడులు ఏర్పరచవలసినదిగా కోరడ మైనది.

మునిసిపాలిటీలలోని వివిధ శాఖలను ఒకరి అధికారం క్రిందకు చేర్చాలని సూచించారు రూ 10,000 ఖర్చుకు మించని పనులు మునిసిపాలిటీలోని ఆయాశాఖల ప్రధానోద్యోగులతో సంప్రతించి మంజూరు చేయుటకు కౌన్సిల్‌కు అధికార మిచ్చారు.

సోమవారం సాయంత్రం నవాబుపేటలో ప్రారంభించబడనున్న బచ్చు వెంకటసుబ్బయ్యశెట్టి మునిసిపల్ బాలికల హైస్కూలు ఆవరణలో డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, స్థానిక స్వపరిపాలనమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారలు ప్రధాని నెహ్రూ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌గార్ల చిత్రపటాలను ఆవిష్కరించడంతో చెయిర్మన్‌ల, కమీషనర్ల సమావేశం ముగిసింది.

శ్రీ తిమ్మారెడ్డిగారు యూనియన్ అధ్యక్షుని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ దేశమంతటా ప్రతియింటిలోను, సంస్థలోను అధ్యక్షుల చిత్రపటాలు నెలకొల్పి, వారి ఆయురారోగ్యములకు దేశ పురోభివృద్ధికి పౌరులు ప్రతిరోజు ప్రార్థనలు జరపాలని సలహాయిచ్చారు. గ్రామగ్రామాన మన అధ్యక్షులవారి ఆదర్శ జీవిత విశేషాలను ప్రచారంచేయాలనికూడా సూచించారు అట్టి చిత్రపటాలను ప్రతిరోజు చూచుటవల్ల బాలబాలికలలో నవ్యోత్సాహం, సేవా త్యాగములపట్ల ఆసక్తి కలుగగలవని చెప్పారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు భారత ప్రధాని నెహ్రూగారి చిత్రపటమును ఆవిష్కరిస్తూ గాంధీజీ తర్వాత యావత్ప్రపంచ ప్రశంసల నందుకొన్న నాయకుడు నెహ్రూజీ ఒక్కరేనన్నారు.

గత 30 ఏండ్ల నెహ్రూజీ చరిత్రే దేశచరిత్ర అని కూడా ఆయన చెప్పారు అచిరకాలంలో భారతదేశానికి అంతర్జాతీయ రంగంలో ప్రముఖ స్థానమును కల్పించిన నెహ్రూ విదేశాంగ నీతిని ప్రశంసిస్తూ, అగ్రరాజ్యాలవలె సైనిక సంపదలో సరితూగలేనప్పటికి భారతదేశం నైతిక ప్రాబల్యము ప్రపంచ అగ్రరాజ్యాలకు కనువిప్పుగా పనిచేస్తున్నదన్నారు. అట్టి మహనీయ వ్యక్తికి మనము సమకాలికులమైనందుకు గర్వించవలసివున్నదని చెప్పారు.

హెడ్‌మిస్ట్రెస్ కుమారి సీతారామమ్మగారు స్కూలు నివేదిక చదివారు. కుమారి మేరీ నాయుడు వందన సమర్పణ చేశారు.

సమావేశం మొదటిరోజు రాత్రి స్థానిక బాలానందం సంఘసభ్యులు నృత్యప్రదర్శనలు చేశారు స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, బర్మాషెల్ ఏజెంటు శ్రీ చెరుకుమూడి సదాశివరావుగారు బహూకరించిన రెండు వెండి కప్పులను మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు బేబీ నిర్మలకు, కుమారి లలితకు యిచ్చారు.

రాయలసీమ నాటక ప్రదర్శనాల పోటీ

చాగలమర్రిలో ఏర్పాటుకు నిర్ణయం

చాగలమర్రి, జూన్ 12—శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డిగారి అధ్యక్షతన లలితకళా సమితి సభ్యులు సమావేశమై తిరిగి దిగువ పేర్కొన్నవారితో కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు. శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి; ఉపాధ్యక్షులు: శ్రీ డి రంగన్న శ్రీ వి సి. సుబ్బారెడ్డిగార్లు, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఆర్. వి శేషాద్రి. సహాయ కార్యదర్శులు. శ్రీ యం పయాజుద్దీన్, కుమారి బి. సుగుణగార్లు. కార్యవర్గ సభ్యులు శ్రీ డి వాసుదేవరెడ్డి, వి దస్తగిరి, శ్రీమతి బి. సుశీలరాణి, మిస్టర్ రవివర్మగార్లు.

అక్టోబరు మాసంలో రాయలసీమవారికి మాత్రమే నాటక ప్రదర్శన పోటీలు జరపడానికి కార్యవర్గం తీర్మానించి, ఆ మహాసభకు శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ బి. నాగిరెడ్డిగార్లను రాయలసీమ నటన టీమణులు చిత్తూరు వి నాగయ్య, శ్రీమతి సి. లక్ష్మీరాజ్యం, కమలా కొట్నీస్, యస్. వరలక్ష్మి, పి. కన్నాంబగార్లను తదితరులను ఆహ్వానించడానికి తీర్మానించారు ఈ నాటకాలు రాయలసీమలోని కళాకారులకు, నాట్యకళను అభివృద్ధిపరిచేందుకు గాని, ప్రాంతీయాభిమానాలు రెకెత్తించేదుకుకాదని కార్యదర్శి శ్రీ ఆర్. వి. శేషాద్రిగారు తెలుపుతున్నారు.

రాయలసీమ నాటకకళోత్సవాలలో పాల్గొనడానికి ఉత్సహించే నాటక సంఘాల వారు తమ తమ చిరునామతో శ్రీ ఆర్. వి. శేషాద్రి, ప్రధాన కార్యదర్శి, రాయలసీమ నాటక సంఘం, చాగలమర్రి. కర్నూలుజిల్లా అని వ్రాసి వివరాలు తెలుసుకోవచ్చునట.

శ్రీమతి గంటి జోగమాంబగారి కాలధర్మం

విజయవాడ, జూన్ 15—శ్రీమతి గంటి జోగమాంబగారు జూన్ 10వ తేదీన మైలవరంలో 70 వ ఏట కాలధర్మం చెందారు. ఈమెకు ఇరువురు కుమారులు, ఒక కుమార్తె గలరు. పెద్ద కుమారుడు శ్రీ కామేశ్వరరావు, కుమార్తె శ్రీమతి కామేశ్వరమ్మ చివరి క్షణాల్లో ఆమె దగ్గర వున్నారు

ఈమె శ్రీకాకుళం మునిసిపల్ కౌన్సిల్ సభ్యురాలుగా పనిచేశారు.

రేడియో

(జూన్ 20, ఆదివారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు ఎ వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు వలె; 1-30 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె. వా); 4-0 బొమ్మరిల్లు-నిర్వహణ: ఏడిద కామేశ్వరరావు; సాయంత్రం 5-30 చిప్పాడ చిట్టి (క్లా); 6-0 జి. బాబురావు (గి); 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-కణ్ణప్పనయనార్: హరికథా కాలక్షేపం-ప్రయాగ నరసింహశాస్త్రి; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-కణ్ణప్ప నయనార్ (రెండవభాగం); 7-30 (స్థా. రి); 7-45 జి. బాబురావు (గి); 8-0 (స్థా. రి); 9-0 (ఆం. వా); 9-15 రసమయి: సాహిత్య కార్యక్రమం; కృత్యాద్యవస్థ: చిత్రోద్భవము-చిత్రలేఖకునితో పరిచయము జి రామశాస్త్రి, ఎమ్ జి. గోఖలే; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 (రి); 8-0 (ఆం. వా); 8-15 సి. జి. నిత్యానందం, సి. జి. సదానందం (గా), మధ్యాహ్నం 1-0 ఎ ఐ ఆర్. వాద్యగోష్ఠి; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-10 (రి); 3-0 సుశీలా అచ్యుతరామన్ (గా), టి. ఆర్. పాప (వ), తంజావూర్ ఆర్. నారాయణస్వామిపిళ్లె (మ); 4-30 (రి); సాయంత్రం 5-30 మన్నార్‌గుడి ఎస్. నాగరాజన్ (గా); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, (ఆం); 6-25 ఎన్. సి. పార్థసారథి (వీ); 7-30 (రి); 7.45 వి. రంగనాయకి (గా); 9-0 (ఆం. వా); 9-15 ఆర్. గురుమూర్తి (గా); 6-45 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రి); 7-30 (స్థా. రి); మధ్యాహ్నం 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయవిద్వాంసులు (వే); 2-15 ఆటవిడుపు—నిర్వహణ: న్యాపతి రాఘవరావు; 4-0 (స్థా. రి); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్థా. రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-30 ని. లక్ష్మీనారాయణన్ (వ); 9-15 రసమయి సాహిత్య కార్యక్రమం; 9-45 (స్థా. రి); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 డి పార్వతి (గా); 7-30 ఎన్. కృష్ణమూర్తి (గి); 7-45 వసంత్‌రావ్ తుల్జాపూర్కార్ (గీత్); 8-0 (ఆం. హిం. వా); 8-30 ప్రభాఅత్రే (ఖయాల్ విలంబిత్, ద్రుత్); 9.0 పిల్లల కార్యక్రమం; 9-45 బాలవినోదంకార్యక్రమం; మధ్యాహ్నం

(మిగతా 7 వ కాలంలో)

(8 వ కాలం తరువాయి)

12-30 (రి); 1-0 మాధవరావ్ (ఖయాల్ శుద్ధసారంగ్; 1-30 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 జగజిత్ లతీఫ్ (సి); 5-45 వసంతరావ్ తుల్జాపూర్కార్ (ఖ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-గీతావళి: ఎస్. కృష్ణమూర్తి; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-ఒక గ్రామంనుంచి కార్యక్రమం. విశేషాలు, వాతావరణం, రేవటి కార్యక్రమం, 8-0 డి. పార్వతి (గా); 9-0 (ఆం. ఉ. వా); 9-30 జవీద్ లతీఫ్ (సి); 9-45 ప్రభా అత్రే (ఖయాల్ విలంబిత్, ద్రుత్); 10-30 ప్రసార సమాప్తి.





ఫ్రెంచి ఇండియాకు అమెరికా ఆయుధాలు

పుదుచ్చేరికి చేర్చబడిన వాటిలో చేతిబాంబులు, స్టెన్‌తుపాకులు వగైరా కలవట

మద్రాసు, జూన్ 17—నిన్న పుదుచ్చేరికి ఫ్రెంచి సైనిక దళాలను తెచ్చిన "వియన్ బామ్" నౌకలోనే 31 పెట్టెల మందుగుండు సామగ్రి కూడా తేబడ్డట్లు నేడు తెలియవచ్చింది.

ఈ మిలిటరీ స్టోర్సు పెట్టెలపై "ఇండో-చైనాలో యుద్ధ చర్యల కోసం ఫ్రాన్సుకు ఇవ్వబడ్డ అమెరికా పరస్పర రక్షణ స్టోర్సు" అని వ్రాయబడ్డ కాగితాలు (లేబిలు) అంటించబడి వున్నాయట.

ఇందులో మూడు పెట్టెల నిండా చేతి బాంబులు కలవని కూడా తెలుస్తున్నది.

ప్రపంచంలో ఎక్కడా పోలీసువరికరాలలో చేతిబాంబులు పేర్కొనబడి వుండలేదు దీనిని బట్టి కూడా నిన్న పుదుచ్చేరిలో దిగివట్టిది సైన్యమే గాని పోలీసులు కారని స్పష్టపడుతున్నది.

ఈ పెట్టెలలో 4 పెట్టెలనిండా రైఫిల్సు, స్టెన్ తుపాకులు, 9 పెట్టెలనిండా మందు గుండు సామగ్రి, 9 పెట్టెల నిండా ఇతర ఆయుధాలు కలవట.

వెంటనే పార్లమెంటును సమావేశ పరచాలని విజ్ఞప్తి

భోపాల్, జూన్ 17—పుదుచ్చేరిలో ఫ్రెంచి సైన్యాలు దింపబడినందువల్ల ఏర్పడిన ప్రత్యేక పరిస్థితిని పరిశీలించే నిమిత్తం పార్లమెంటు ఉభయ సభలు అత్యవసరంగా సమావేశ పరచబడాలని నేడు పార్లమెంటు సభ్యుడు శ్రీ చతుర్ నారాయణ్ మాలవ్యా విజ్ఞప్తి చేశారు. విశేషంగా ఆయుధ సామగ్రితో ఫ్రెంచి యూరోపియన్ దళాలు ఇక్కడ దిగడం చాల తీవ్రమైన విషయ మన్నారు.

ఈ సమావేశానికి అయ్యే ఖర్చు తగ్గడం కోసం పార్లమెంటు సభ్యులు తమ ప్రయాణ భత్యాలను రోజువారీ భత్యాలలో సగం భాగాన్ని వదులుకోవాలని సభ్యు లందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

యానాం విమోచన

ఫ్రెంచి వార్తా సంస్థ ఆరోపణ

పారిస్, జూన్ 17—ఫ్రెంచి యానాంను భారతీయ వలంటీర్లు వశపరచుకొన్న సందర్భంలో జరిగిన ఘర్షణలో ఇద్దరు ఫ్రెంచి పోలీసులు మరణించారని, తక్కిన వారు గాయపడ్డారని నేడు "ఏజెన్సీ ఫ్రాన్స్ ప్రెస్" ప్రకటించింది.

యానాం నుంచి పుదుచ్చేరికి వచ్చినవారు కొందరు తామీ విషయాన్ని కళ్లారా చూశామని చెపుతున్నారని ఆ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఆక్టింగ్ మేయర్ శ్రీ ఎస్. కృష్ణయ్య ఆత్మహత్య చేసుకొన్నట్లు కొన్ని భారతీయ పత్రికలు ప్రకటించాయని, ఆయన చంపబడ్డారని, ఆయన ఇల్లు నాశనం చెయ్యబడిందని మరికొన్ని వార్తలు తెలుపుతున్నాయని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

ఈ "స్వయంగా చూసినవారి" కథనం ప్రకారం 500 మంది భారతీయులు ఆరుగురు సాయుధ పోలీసుల నాయకత్వం క్రింద జూన్ 13 వ తేదీని యానాంలో ప్రవేశించారని, ఫ్రెంచి పోలీసులతో తుపాకీ యుద్ధానికి తలపడ్డారని ఈ వార్తా సంస్థ పేర్కొన్నది. చాలమంది ఫ్రెంచి పోలీసులు ఇండియా యూనియన్ భూభాగంలోకి ఈడ్చుకు పోబడ్డారని, ఇద్దరు గాయపడ్డ ఫ్రెంచి పోలీసులు చేర్చబడ్డ ఆసుపత్రిపై కాల్పులు జరపబడ్డాయని, ఆ ఆసుపత్రి దోచుకోబడిందని ఆ "ప్రత్యక్ష సాక్షులు" చెప్పారట.

వలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాలను స్వాధీనం చేసుకొని, ఫ్రెంచి అనుకూల వాదులనుకొన్నవారందర్నీ ఖైదుచేసి, వారి దుకాణాలను దోచుకొన్నారని కూడా ఆ సాక్షులు చెప్పారని సదరు వార్తాసంస్థ పేర్కొన్నది.

ఫ్రెంచి అధికారి ఆందోళన ప్రకటన

పారిస్‌లోని ఇండియా రాయబారి సర్దార్ హెచ్. ఎస్. మాలిక్ గతరాత్రి ఫ్రెంచి విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి మస్యూర్ పరోడీని కలుసుకొన్నట్లు తెలుస్తున్నది.

ఒక అసత్యవార్తను పురస్కరించుకొని, పుదుచ్చేరి పరిస్థితి విషయంలో ఇండియా అవలంబించిన వైఖరి తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని మస్యూర్ పరోడీ పేర్కొన్నాడట. ఆయన ఇండియా ప్రభుత్వ వైఖరిపట్ల చాలా ఆందోళనను కూడా వ్యక్తం చేశాడట.

సరిహద్దులలో బందోబస్తు చర్యలు

మద్రాసు, జూన్ 17—పుదుచ్చేరిలో ఫ్రెంచి సైన్యాలు దిగాయన్న వార్తకు ఎవరూ కంగారు పడవలసిన అవసరం లేదని నేడు పత్రికా విలేకరులకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ తెలియజేశారు.

సరిహద్దులలో గస్తీ కోసం నిలపబడ్డ ఇండియా సాయుధదళాలు ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోడానికి చాలునని, అందువల్ల సరిహద్దులలోని ఇండియా యూనియన్ ప్రజలు భయపడవలసిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు.

ఇండియాలో ఫ్రెంచి స్థావరాల విలీనకరణ సమస్యపై మాట్లాడుతూ, ఈ విషయంలో ఫ్రెంచి అధికారులు ప్రదర్శిస్తున్న రాజనీతి లేమికి తాను విచారపడుతున్నానని శ్రీ నాడార్ అన్నారు. ఇప్పుడైనా మించిపోయిందేమీ లేదని, వైదొలగడానికి ఫ్రెంచివారు నిశ్చయించుకోవాలని అన్నారు. పరిస్థితులకు ఎదురీదడం అవివేక మన్నారు.

భారతీయ గ్రామం దిగ్బంధం

పుదుచ్చేరి, జూన్ 17—పుదుచ్చేరికి దక్షిణంగా 4 మైళ్ళలో ఫ్రెంచి భూభాగం మధ్య గల ఇండియా ప్రభుత్వపు లంక అయిన ఇరుసంపకయం గ్రామాన్ని ఫ్రెంచి పోలీసులు దిగ్బంధం గావించినట్లు తెలియవచ్చింది.

ఈ గ్రామం చుట్టూ ఫ్రెంచి సాయుధ పోలీసులు కావలావుండి, గ్రామం లోపలికి, వెలుపలికి రాకపోకలను నిరోధిస్తున్నారట.

ఇండియా యూనియన్‌కు చెందిన ఈ గ్రామ ప్రజలను హింసించడానికే ఫ్రెంచి అధికారులు ఈ చర్యకు పాల్పడ్డారని ఈ వార్త తెలియగానే ఇక్కడ ఒక ప్రముఖ జాతీయ నాయకు డన్నారు.

యానాం ప్రజల మార్గదర్శకత్వం

తక్కిన స్థావరాల ప్రజలు అనుసరించాలని యువజన కాంగ్రెస్ నాయకుని విజ్ఞప్తి

యానాం, జూన్ 14—ఫ్రెంచి ఇండియా యువజన కాంగ్రెస్ యానాం ప్రతినిధి శ్రీ బి. వి. బొర్గోజిగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

"నేడు యానాం చరిత్రలోనే కాదు. యావదాంధ్ర చరిత్రలోనే ఒక సువర్ణాధ్యాయం ప్రారంభమైంది. నేడు యానాం ప్రజలూ, ప్రజా నాయకులూ ఒక మరపురాని మహత్కార్యాన్ని నిర్వహించారు. ఎప్పుడెప్పుడా అని స్వపరిపాలనకు ఎదురుచూస్తున్న యానాం నేటితో ఫ్రెంచి దాస్యంనుంచివిముక్తమైంది. రాజకీయంగా, సాంఘికంగా ఆధ్యాత్మిక చైతన్యవంతమైన ఆంధ్ర రాష్ట్రంలో అంతర్భాగమై యానాంతన జాతి గౌరవాన్ని నిలబెట్టుకొంది.

"ఈ సమయంలో ఫ్రెంచి వారి వైఖరి విమర్శనీయం ఒక వైపున పారిస్ చర్చలు సద్భావసామరస్యపూర్వక వాతావరణంలో జరగాలని ఇండియా తన విధి నిషేధాలు నడిలించగా-ఫ్రెంచి ఇండియాప్రభుత్వం విలీనోద్యమానికి ప్రతికూలంగా, తనగూండా సిబ్బందిని వృద్ధిచేసుకొంటూ విలీనీకరణవాదులపై అత్యాచారాలు చేయించింది. అయినప్పటికీ, ఆ చర్చల పర్యవసానం అధికారపూర్వకంగా అభివ్యక్తం చేయబడేవరకూ మావిలీనోద్యమాన్ని ఆపుకోవలసి వచ్చింది. ఈ మా వైఖరిని ఫ్రెంచి ప్రభుత్వం మా బలహీనతగా గుర్తించి మాపై అనేక అత్యాచారాలు జరిపించింది. అయినా మేము శాంతివాదుల మైనందువల్ల—ఇంతకు ముందే యానాంకు విమోచన సాధించాలని ఉద్దేశకులైపోయిన ప్రజానీకాన్ని అదుపాజ్ఞల్లో పెట్టుకొంటూ, అహింసా పద్ధతిలోనే ఈ ఉద్యమాన్ని నడిపించాం.

"ఈ విలీనోద్యమాన్ని జయప్రదం కావించిన ప్రజానాయకులను, ప్రజలను అభినందిస్తున్నాం. విమోచిత యానాం తరపున, మా యువజన కాంగ్రెస్ తరపున—ఇంకా ఫ్రెంచి పాలనలోనే వున్న పుదుచ్చేరి, కారైక్కాల్, మాహె ప్రజలకు విలీనోద్యమాన్ని మరింత తీవ్రవంచేసి, ఈ ఫ్రెంచి పారతంత్ర్యానికి స్వస్తివాచకం పలికించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. విమోచిత ప్రాంతాల్ని వెంటనే ఇండియా భూభాగంలో చేర్చుకోవలసిందిగా భారత ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాం."

యానాం ప్రజలకు జోహార్లు

కాకినాడ, జూన్ 14—యానాంను ఫ్రెంచి దాస్యంనుంచి విముక్తంచేసినందుకు యానాం ప్రజలకు జోహార్లర్పిస్తూ, యానాం లీనీకరణ కార్యాచరణసంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ పైడా వెంకట నారాయణ గారు ప్రకటించారు.

ఫ్రెంచి ఇండియా సమస్య విషయంలో కంపోమిసియం ప్రశ్నే లేదని, వెంటనే వాస్తవాధికారాలు బదిలీచెయ్యాలన్న పట్టుమీదనే ఇండియా నిలబడాలని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ త్వరలో తిరువాన్కూర్-కొచ్చిన్ కాంగ్రెసు వ్యవహారాల గురించి శ్రీ నెహ్రూకు ఒక నివేదిక సమర్పిస్తారని ఢిల్లీ వార్త తెలుపుతున్నది.

నలుధరాలోని మాహె ఉద్యోగులు

వెంటనే తొలగి పోవాలని స్వతంత్ర ప్రభుత్వం వుత్తర్వు

మాహె, జూన్ 17-నలుధరాలో కాపురం వున్న ఫ్రెంచి మాహెలో ఉద్యోగాలు చేయువారు నలుధరానుంచి లేచిపోవాలని నేడు నలుధరా పరిపాలక సంఘం ఉత్తర్వు చేసింది.

ఈ ఉత్తర్వు ప్రకారం ఉపాధ్యాయులు, గుమాస్తాలు, కాంపౌండర్లు, బంట్రోతులు, ఒక లాయరు మొత్తం 20 మంది నలుధరాను వీడిపోవలసి వస్తుంది.

ఇంతవరకు వీరంతా నలుధరాలో వుంటూ, మాహెలో వుద్యోగాలు చేస్తున్నారు. ఏ రోజుకారోజు స్వేచ్ఛగా మాహెకువెళ్లి వస్తున్నారు.

ఫ్రెంచి అధికారంనుంచి విముక్తి పొందిన నలుధరా ఫ్రెంచి గూఢచారుల బాధలకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవడం కోసమే ఇప్పుడు స్వతంత్ర నలుధరా ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నదట.

ఇంతవరకు ఫ్రెంచి పక్షపాతం ప్రదర్శిస్తున్నందుకు 10 మంది నలుధరా ప్రభుత్వోద్యోగులు తొలగించబడ్డారు ఇప్పుడు మరి యిద్దరు బర్తరఫ్ చెయ్యబడ్డారు కొత్త ప్రభుత్వానికి విధేయతను ప్రకటించి కూడా ఈ యిద్దరు ఉద్యోగులు ఫ్రెంచి అనుకూల వైఖరినే ప్రదర్శిస్తున్నందుకు ఈ చర్య తీసుకోబడింది

ఫ్రెంచి అధికారాన్ని కూలద్రోసి స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్న యానాం ప్రజలకు నలుధరా పరిపాలక సంఘం అభినందనలు అందజేస్తూ తీర్మానించింది.

కారైక్కాల్ నుంచి మాహె కోసం పంపబడ్డ 8 వాగనుల బియ్యం మాహె రైల్వేస్టేషన్‌లో పడివున్నాయి. మాహె మహాజనసభ వలంటీర్ల ప్రచారంవల్ల ఇండియన్ లారీ యజమానులు ఎవరూ ఈ బియ్యాన్ని మాహెకు చేరవేయడానికి అంగీకరించడం లేదు.

పోరాటానికే నిర్ణయం

పుదుచ్చేరి, జూన్ 17—"ప్రపంచంలో ఎక్కడా ప్రజల విమోచనోద్యమం ఏదీ మిలిటరీ బలంతో అణచబడివుండలేదు" అని నేడు ఫ్రెంచి ఇండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఏ. అరుళ్‌రాజ్ ప్రకటించారు.

పుదుచ్చేరికి ఫ్రెంచి యూరోపియన్ సైన్యాల రాకవల్ల ఈ సమస్య విషయంలో ఫ్రెంచివారి వైఖరి స్పష్టపడిపోయిందని చెపుతూ, తమ విమోచనోద్యమం తీవ్రతరం చేయబడగలదని ఆయన పేర్కొన్నారు.

ఫ్రెంచి ఇండియా సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ముత్తుకుమరప్పరెడ్డియార్ ఒక ప్రకటన చేస్తూ, ఫ్రెంచివారి ప్రతిపాదనలు వట్టి రాజకీయపు ఎత్తులని తేలిపోయిందని, కాగా వాటికి ప్రాముఖ్యంయివ్వడంవల్ల లాభం లేదని అంటూ, ఇక విమోచనోద్యమాన్ని తీవ్రతరం చెయ్యటం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమార్గమని అన్నారు.

పంచవర్ష ప్రణాళికలో కొత్త పథకాలకు అవకాశం

ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ వివరణ

మురికిపేటల సముద్ధరణకు ప్రాధాన్యం

మద్రాసు, జూన్ 18—

తొలి పంచవర్ష ప్రణాళికలో కొత్త పథకాలను చేర్చే అవకాశం యింకా వున్నదని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నేడిక్కడ వక్కాణించారు. మురికి పేటల సముద్ధరణ కార్యక్రమానికి ప్లానింగ్ కమిషన్ తొలి పంచవర్ష ప్రణాళికలోనే ప్రాధాన్య మివ్వగలదని, సాంకేతికంగా ఆచరణ సాధ్యమైన పథకాలను అందజేస్తే వాటి అమలుకు డబ్బు సమకూర్చగలదని ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ దేశ్‌ముఖ్, ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌కు నిన్న సాయంత్రం మద్రాసు కార్పొరేషన్ పౌరసన్మానం చేసిన సందర్భంలో ఆయన పై విధంగా వక్కాణించారు.

మేయరు, డిప్యూటీ మేయరు, కమిషనరు వారికి స్వాగతం చెప్పారు. ఈ పౌరసన్మానానికి మంత్రులు, హైకోర్టు జడ్జీలు మున్నగు పెక్కుమంది ప్రముఖులు హాజరైనారు.

మేయరు శ్రీ వి మునిస్వామి దేశ్‌ముఖ్ దంపతులకు స్వాగతం చెబుతూ కార్పొరేషన్‌లోని మురికిపేటల సముద్ధరణకు తాము పంపిన ప్రణాళికను ఇండియాప్రభుత్వం త్వరగా మంజూరుచేసేటట్లు తోడ్పడవలసిందని అర్థించారు. మురికిపేటల సముద్ధరణఅనేది ప్లానింగ్ కమిషన్ పారిశ్రామిక కార్మికుల నిమిత్తం తలపెట్టిన గృహనిర్మాణప్రణాళికకిందకురాదనే సాంకేతిక కారణంవల్ల యింతవరకు మంజూరుకానట్టు తెలుస్తున్నదని, ఇది ప్రధానంగా హరిజనులనిమిత్తం ఉద్దిష్టమైన ప్రణాళిక కనక యిది మంజూరు అయ్యేటట్లు ఆర్థికమంత్రి తోడ్పడితే మద్రాసుపౌరులు ఆయనకు కృతజ్ఞులైవుండగలరని ఆయన పేర్కొన్నారు.

తమకు పౌరసన్మానం చేసినందుకు కృతజ్ఞత తెల్పుతూ శ్రీ దేశ్‌ముఖ్ ఇలా అన్నారు:

"మొదటి పంచవర్ష ప్రణాళిక ఎలా అమలుజరుగుతున్నదో, ద్వితీయ పంచవర్ష ప్రణాళికకుగల అవకాశాలేమిటో పరిశీలించే నిమిత్తం నేను దేశమంతటా పర్యటిస్తున్నాను. ఈ సందర్భంలో స్థానిక సంస్థల ప్రతినిధులనుకూడా కలిసికొని వారి సాధకబాధకాలను గురించికూడా తెలిసికొంటున్నాను.

"మద్రాసు నగరమంతా చాలా పరిశుభ్రంగానే వున్నది కాని, ఈ ఒక్క సూచన మాత్రం చెయ్యాలని వున్నది- ఇక్కడి ఉద్యానాలు, పబ్లిక్ పార్కులు తక్కిన ప్రాంతాలలోని వాటివలె రమణీయంగా లేవు. ప్రధాన నగరాలలో అయినా పబ్లిక్ పార్కులు కొంత విశిష్టత కలిగి వుండడం అవసరం.

"తొలి పంచవర్ష ప్రణాళికలో మొత్తం 2,244 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని నిర్ణయించబడింది. ఈ సొమ్ము అంతా వినియోగించబడుతుందో లేదో నేను చెప్ప లేను. ఇందులోని కొన్ని పథకాలు సిదానంగా అమలు జరగవచ్చు. ఏమైనా వీటన్న పథంలో కొత్త అవసరాలనుబట్టి, కొత్త పథకాలను గురించి కూడా మనం యోచించవచ్చునని నా అభిప్రాయం.

"గ్రామ ప్రాంతాలనుంచి అనేక మంది యిక్కడకు చేరుకోడంవల్లనే చెన్నపురిలో జనాభా ఎక్కువ అయినట్టు నేనుచేసిన దర్యాప్తులవల్ల తెలియవచ్చింది. గ్రామప్రాంతాలలో తగిన పనిపాటలు లేనందువల్లను, సౌకర్యాలు లేనందువల్లను అనేకమంది పేదవాదలు పొట్ట పోసుకోడానికై పట్టణాలకు చేరుకొంటున్నారు. చెన్నపురిలో మీరు చెప్పినట్టు 240 మురికిపేట లుండడానికి యిదే కారణం.

"వీటి విషయంలో మీరు చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయమైనదే. వీటి పునరుద్ధరణకు మీరు చేస్తున్న కృషి కూడా సమంజసంగానే వున్నది.

"మురికిపేటల సముద్ధరణలో స్థానిక సంస్థలకు సహాయపడాలని కేంద్ర ప్రభుత్వంలో అందరు అంగీకరిస్తున్నారు. పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామిక కార్మికుల గృహవసతి నిమిత్తం కేటాయించబడ్డ డబ్బు నుంచి కొంతతీసి దీనికి వినియోగించడంలో చిక్కు కలిగివుండవచ్చు. పారిశ్రామిక కార్మికుల గృహవసతికై మేము కొంత డబ్బు ఖర్చు పెట్టగలగడానికి ఒక కారణమున్నది. యజమానులు, పనివారలుకూడా ప్రావిడెంట్ ఫండ్ విరాళాలద్వారా కొంత సొమ్మును ఇందు నిమిత్తం సమకూర్చడం జరుగుతుంది. అందువల్లనే మాకది సాధ్యమయింది.

"ఇంతమాత్రాన మీరు నిరాశపడ నక్కరలేదు. ప్రణాళిక అమలు జరిగేటప్పుడు కొత్త పథకాలు వేటికైనా ప్రాధాన్య మివ్వవలసి వుంటుంది అనే విషయం విచారించబడుతూనే వుంటుంది.

"మురికిపేటల సముద్ధరణకు సాంకేతికంగా ఆచరణ సాధ్యమైన పథకాలు పంపితే వాటికి అవసరమయ్యే ద్రవ్యాదికాన్ని సమకూర్చడానికి ప్రయత్నిస్తాం. నేను ఢిల్లీ వెళ్ళిన వెంటనే యిందుకు సంబంధించిన కాగితాలను పరిశీలించి, మీకు చెయ్యగలిగిన సహాయమంతా చేస్తాను.

"మంచినీటి సరఫరా ప్రణాళిక విషయంలో కూడా మీరు సహాయం అర్థించారు. నాకు ప్రతిపట్టణంలోను ప్రతి మునిసిపాలిటీకూడా యిట్టి అభ్యర్థనే చేసింది. ఈ విషయంలోను, విద్యుచ్ఛక్తి విషయంలోనుకూడా నేను చెయ్యగలిగినదంతా చేస్తాను.

"మొదటి పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేసరికి మన స్టర్లింగ్ నిల్వలు దాదాపు అయిపోతాయని చెప్పవచ్చు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు డబ్బు సమకూర్చడ మనే ప్రశ్న ఒకటి వున్నది. దేశంలోకల నిరుద్యోగులందరిచేత పని పాటలు చేయించుకోడంద్వారా దేశాభివృద్ధిని సాధించడానికి పూనుకోవాలి. దీనికి సరైన నాయకత్వం అవసరం. ప్రజలు ఐచ్ఛికంగా ఎంతవరకు విరామమిస్తారో తెలియదు.

"అందువల్ల ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏవేవి చేర్చబడగలవో యిపుడే చెప్పలేం. అయినా, మీరు ఆశాభావంతోనే వుండి, మీకు అవసరమైన పథకాలను సమగ్రమైన అంచనాలతో పంపండి."

శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ పౌరసన్మానానికి బదులుచెబుతూ, సంఘసేవకు ప్లానింగ్ కమిషన్ యిచ్చిన ప్రాధాన్యం గురించి, కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం లక్ష్యాలను గురించి వివరించారు.

శ్రీ కామరాజ్‌నాడార్ తేనీటి విందు

దేశ్‌ముఖ్ దంపతుల గౌరవార్థం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌నాడార్ నేటి సాయంత్రం సెక్రటేరియెట్‌లో తేనేటివిందు చేశారు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి, యితర మంత్రులు, కార్యదర్శులు హాజరైనారు.

300 సాంఘిక సంక్షేమ కేంద్రాలు

వచ్చే రెండేళ్లలో దేశం మొత్తంమీద నిర్వహించబడుతాయట

మద్రాసు, జూన్ 17—మద్రాసు రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘం తొలి సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ, వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో 17 సాంఘిక సంక్షేమ కేంద్రాలు నిర్వహింపబడుతాయని, ఆ స్కీముకు ఆగస్టు 15 వ తేదీని ప్రారంభోత్సవం జరుపబడుతుందని కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం చెయిర్మన్ శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గారు నేడిక్కడ చెప్పారు ఆ సంఘం చెయిర్మన్ డాక్టర్ ముత్తులక్ష్మి రెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు.

ప్రతి కేంద్రం నిర్వహణకు 50 వేల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడిందని, అందులో సగంవరకు కేంద్రసంఘం సహాయం చేస్తుందని, మిగతా భాగాన్ని ఆ కేంద్రాల నిర్వహణకు ఎంచుకొనబడిన సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంనుంచిగాని, స్థానిక సంస్థలనుంచిగాని, లేదా విరాళాల ద్వారాగాని పొందవలసి వుంటుందనీ, శ్రీమతి దుర్గాబాయి గారు చెప్పారు.

వచ్చే రెండేళ్ళలో దేశంలో కేంద్రసంఘం 300 కేంద్రాలను నిర్వహిస్తుందని, ప్రతి కేంద్రంలో సుమారు 20 వేల జనాభాగల 15 గ్రామాలు చేర్చబడుతాయని ఆమె వివరించారు.

స్వర్ణగ్రామంలో 22 ఇళ్లు నష్టం

అగ్ని ప్రమాదం సంభవించగా

చీరాల, జూన్ 16—ఈ నెల 13 వ తేదీ సాయంకాలం 6 గంటలకు ఇక్కడికి 8 మైళ్ళ దూరంలోగల స్వర్ణగ్రామంలో అకస్మాత్తుగా గొప్ప అగ్నిప్రమాదం సంభవించింది. తత్ఫలితంగా 22 పూరిళ్లు భస్మీపటలమైనవి.

మంటలు కనబడగానే గ్రామస్థులందరుచేరి మంటలను ఆర్పివేశారు. చీరాల డిప్యూటీ తహసీల్దార్ ఇక్కడవున్న అసిస్టెంట్ కలెక్టరుతో స్వర్ణగ్రామం వెళ్ళి అగ్నిప్రమాద కారణాలను, కలిగిన నష్టం తెలుసుకున్నారు అగ్నిబాధితుల సహాయార్థం ఒక రిలీఫ్ కమిటీని 11 మంది గ్రామస్థులతో యేర్పాటు చేశారు బట్టలు, ధాన్యం పొగాకు కలిసి మొత్తం రు 20,000/-ల వరకు నష్టం కలిగిందని అధికారులు అంచనా వేశారు సుమారు వందమంది కట్టుబట్టలతో వున్నారు

ఒక యింటి అల్లుని రాకను పురస్కరించుకొని ఇల్లాలు గారెలు వండినదట పిమ్మట కాగుతున్న నూనెలో నీరు చల్లిందట. అంతటితో మంటలు పైకెగసి చూరు అంటుకొన్నదట. ఆ తరువాత మంటలు ప్రక్కఇళ్ళకుప్రాకి 22ఇళ్లు కాలిపోయినవట.

అమెరికా, కెనడాలలోని ఆసుపత్రులలో ఒక ఏడాదిపాటు పనిచేసే నిమిత్తం ఇండియా మొత్తంనుంచి ఎంచుకొనబడిన 33 మంది భారతీయ డాక్టర్లతోకూడిన ఒక బృందం జూన్ 16 వ తేదీని బొంబాయినుంచి అమెరికాకు చార్టర్ విమానంలో బయలుదేరి వెళ్ళింది.

నిరుద్యోగ నిర్మూలనం

పంచవర్ష ప్రణాళిక కింద జరుగుతున్న కృషిపై ప్లానింగ్ మంత్రి శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, జూన్ 18—

ప్లానింగ్‌మంత్రి శ్రీ నందా నేడు ఆలిండియా రేడియో ఢిల్లీ కేంద్రం నుంచి బ్రాడ్‌కాస్ట్ చేస్తూ, ఇండియాలో నిరుద్యోగ సమస్యను యెదుర్కోడానికి, సాధ్యమైనంత హెచ్చుమందికి పనిపాటలు చూపడానికి దోహదమివ్వని ఎట్టి ప్రణాళిక అయినా దేశంలోని ఆర్థిక, సాంఘిక పరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా వున్నట్లు భావించ కూడదని నొక్కి వక్కాణించారు.

ఎక్కువమందికి పని కల్పించడంతో పాటు సుఖజీవనానికి అవకాశం కల్పించే విధానాలతో సముచిత ప్రణాళికను తయారు చేసినప్పుడు ప్రయోజనం పొందగలదని, అందుకు తొలి ప్రయత్నమే మొదటి పంచవర్ష ప్రణాళిక అని కూడా ఆయన అన్నారు.

పంచవర్ష ప్రణాళిక, నిరుద్యోగ సమస్య అనే విషయంపై శ్రీ నందా ఉపన్యసిస్తూ ఇండియాలో 10 కోట్ల మంది కాయకష్టం చేయగలరని, వీరందరికీ పూర్తి పని లభించడం లేదని, వీరు కాక పాలీనా 50 లక్షలు చొప్పున జనాభా పెరుగుతున్నదని, వీరికికూడా అదనంగా పని చూపవలసివుంటుందని అన్నారు. ప్రతి మనిషిని ఏదో ఒక పనిలో వుంచడం కష్టం కాదని, కాకపోతే పని చూపించడంతోపాటు జీవన ప్రమాణం కూడా పెరగవలసి వున్నందున కొన్ని సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నదని అన్నారు. నిరుద్యోగ సమస్యను సమగ్రంగా పరిష్కరించాలంటే పెక్కు మందికి పనిచేసే అవకాశాలు పెంచడంతోపాటు తలసరి ఉత్పత్తి. దేశం మొత్తంమీద ఉత్పత్తి కూడా పెరగవలసి వుంటుం దన్నారు.

ఆర్థిక రంగంలో అభివృద్ధిని బట్టి దేశంలో పెక్కుమందికి పని లభించే మాట నిజమే అయినప్పటికీ, అభివృద్ధి కార్యక్రమాల తీరునుబట్టి కూడా పని దొరుకుతూ వుండగలదని, అధికోత్పత్తితోపాటు అధిక సంఖ్యాకులకు ఎంత త్వరగా పని చూపగం మన్నది నిర్ణయించుకొనడంలోనే నిరుద్యోగ సమస్య పరిష్కారం కాగలదని స్పష్టపరచారు. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాక సాంఘిక సంబంధమైన సమస్యలు కూడా అనేకం కలవని, వేలకొలది కుటుంబాల శాంతి భద్రతలు దీనితో ముడిపడివున్నవని అన్నారు.

ఈనాడు అనుసరించబడుతున్న సాంఘిక, ఆర్థిక విధానాల కింద శక్తివంతుడైన ప్రతి వయోజనునికి పని చూపడమనేది లక్ష్యంగా కలదని, దానిని దృష్టిలో వుంచుకొనే ప్లానింగ్ కమిషన్‌వారు పనిలేకుండా వున్నవారికి పని చూపించే పథకాలను తయారు చేసినారని వివరించారు ప్లానింగ్ కమిషన్‌చేసిన నిర్ణయాల ఫలితాలను సమగ్రంగా పరిశీలించడం ఇంతవరకు సాధ్యపడలేదని, కొన్ని ప్రాజెక్టులలో మాత్రమే చిత్తు అంచనాలు తయారైనవని అన్నారు.

కుటీర పరిశ్రమలు చిన్న పరిశ్రమలలో ఎక్కువమందికి పని చూపవచ్చునని తలంచబడినదని, ఇరిగేషన్ సదుపాయాలు, బంజరుల సాగు కార్యక్రమాలకిందకూడా పెక్కుమందికి పల్లెలలో పని దొరికివుంటుందని, దానిని అంకెలలో స్పష్టంగా చెప్పడానికి సాధ్యపడదని అన్నారు. పెద్ద ప్రాజెక్టులలో ఎంతమందికి పని చూపింది సుళువుగా అంచనావేయవచ్చునని అంటూ భక్రానాంగల్, హీరాకుడ్, దామోదర్‌లోయ ప్రాజెక్టులలో 160 వేల మందికి పని దొరికినదని తెలియజేశారు. ఇక పారిశ్రామిక రంగంలో సింద్రీ ఫ్యాక్టరీలో 3,600 మందికి శాశ్వతంగా పని దొరికిందని. ఇలాగే మిగిలిన పరిశ్రమలు, ఇతర ప్రణాళికలలోకూడా పని లభించి వుండవచ్చునని అన్నారు ఒక సంవత్సరం కిందట దేశంలోని కొన్ని ప్రాంతాలలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థితికి వచ్చిన మాట నిజమేనని, నిరుద్యోగంతోపాటు ఉద్యోగాలు కూడా పెరిగిన సంగతిని గుర్తించాలని అన్నారు నిరుద్యోగ సమస్యను నివారించడానికిగాను పంచవర్ష ప్రణాళికను పునఃపరిశీలనచేసి 175 కోట్లు అదనంగా ఖర్చు చేయడానికి, తద్వారా ఎక్కువ మందికి పని చూపడానికి ఏర్పాట్లు చేశామని అన్నారు కూడా.

ఆయన యింకా యిలా అన్నారు:

"దేశంలోని వివిధ రంగాలలో ప్రస్తుతం నిరుద్యోగులుగా వున్న వారి సంఖ్య వివరాలు సరిగాను, పూర్తిగాను తెలియడంలేదు. అందువల్ల పల్లె పట్టణ ప్రాంతాలలో గల నిరుద్యోగులసంఖ్యను తెలిసికోడానికి పెక్కుదర్యాప్తులు జరిగినాయి. వీటి ఫలితంగా, నిరుద్యోగ సమస్యను కట్టుదిట్టంగా యెదుర్కోడం సాధ్యం కావచ్చు.

"తొలి పంచవర్ష ప్రణాళిక వల్లనే ప్రజల ఆశయాలు తీరుతవని, వారి జీవన ప్రమాణం పెరుగుతుందని ఎవరూ భావించకూడదు. అదొక తొలి చర్య మాత్రమే. మిగిలిన గడువులో మనం చెయ్యవలసిన కృషి యావత్తు చేసే, సత్ఫలితాలే కలుగుతాయి ద్వితీయ పంచవర్ష ప్రణాళిక యింతకంటె బృహత్తరంగా వుండాలి. దాని అమలు కూడా ప్రజల సహకారంపైనే ఆధారపడుతుంది. ఇందుకోసమే జాతీయ ప్రణాళిక బుణానికి విరివిగా పెరాశమివ్వాలి."

విజయవాడలో పారిశ్రామిక తగాదా

కర్నూలు, జూన్ 18—విజయవాడలోని శ్రీ వేణుగోపాల రాధాకృష్ణ రైస్‌మిల్లు కంట్రాక్టర్సు కంపెనీ మేనేజిమెంటుకు కార్మికులకు మధ్య ఏర్పడిన తగాదాను విచారించాలని విశాఖపట్నం ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌ను ఆంధ్ర ప్రభుత్వం కోరింది కొత్త యజమానులచే మిల్లులు తిరిగి తెరవబడినతర్వాత తీసివేయబడిన ఆరుగురు కార్మికులకు పాత జీతాలను చెల్లించే విషయమై ఈ తగాదా ఉభయులమధ్య ఏర్పడిందట.

క్రీడాలోకం

మార్సియానోకే తిరిగి ఛాంపియన్‌షిప్

ప్రపంచ ముష్టి యుద్ధం పోటీలో ఛార్లెస్ ఓటమి

న్యూయార్క్, జూన్ 17—నేడిక్కడ యాంకీ స్టేడియమ్‌లో హెవీ వెయిట్ తరగతిలో ప్రపంచ ముష్టియుద్ధం ఛాంపియన్‌షిప్‌కై జరిగిన పోటీని రాకీ మార్సియానో తిరిగి గెలుచుకొన్నారు. ఈయనే ఇప్పటి ప్రపంచ ఛాంపియన్. ఈయనను సవాలు చేసిన నీగ్రో, మాజీ ప్రపంచ ఛాంపియన్ ఎజార్డ్ ఛార్లెస్ పాయింట్లపై ఓడిపోయినాడు.

పోటీ 15 రౌండ్లు సాగింది. ఎటూ 'నాక్ ఔట్' లేదు. అమెరికాలో స్థిరపడిన ఇటాలియన్ మార్సియానో ఎక్కువ పాయింట్లు సంపాదించినందున ఛాంపియన్‌షిప్‌ను తిరిగి నిలబెట్టుకున్న వారైనారు.

40,000 మంది ప్రేక్షకులు ఈ పోటీని తిలకించి వుంటారని 5,00,000 డాలర్లు (దాదాపు 20 లక్షల రూపాయలు) వసూలై వుంటవని అంచనా వేయబడింది.

టిక్కెట్లపై ఆదాయం, రేడియో, టెలివిజన్ల ఆదాయం కలపగా వచ్చిన మొత్తంలో మార్సియానోకు పదింట నాలుగు వంతులు, ఛార్లెస్‌కు పదింట రెండు వంతులు రాగలవట.

అమెరికాపై రష్యా ముందడుగు

చదరంగం పోటీలలో

న్యూయార్క్, జూన్ 17—సోవియెట్ రష్యా, అమెరికా చదరంగం ప్రవీణులకు పోటీ నేడు యిక్కడ ప్రారంభమైంది మొదటి రోజున రష్యాకు ఐదు పాయింట్లు రాగా అమెరికాకు ఒక్కపాయింటే వచ్చింది

మొత్తం ఏడు గేములలో నాల్గింటిని రష్యన్లు గెలుచుకొన్నారు; ఒకటి అమెరికా గెలుచుకొన్నది; రెండు 'డ్రా' అయినవి మరి రెండు మర్నాటికి వాయిదా వేయబడినవి.

పాక్, స్కాట్లెండ్ క్రికెట్ పోటీ

ఎడిన్‌బరో, జూన్ 17—పాకిస్తాన్, స్కాట్లెండ్‌ల మూడు రోజుల క్రికెట్ పోటీలో రెండవ రోజున స్కోర్లు యిలా వుంది:

స్కాట్లెండ్: మొదటి ఇన్నింగ్స్-ఏడు వికెట్లకు "డిక్లేర్" చేయగా 353. (ఆకార్ 93 మహమ్మద్ హుస్సేన్ మూడు వికెట్లు పడగొట్టినారు.)

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్-ఐదు వికెట్లకు 179 పరుగులు (వకర్ హస్సన్ 72; బెకార్, ఎడ్వర్డ్ చెరి రెండు వికెట్లు పడగొట్టినారు)

చెన్నరాష్ట్ర స్నూకర్ ఛాంపియన్

మద్రాసు, జూన్ 18— చెన్నపురి ఆంధ్ర మహాసభవారు నిర్వహించిన దక్షిణ భారత స్నూకర్ (ప్రొఫెషనల్) ఛాంపియన్ షిప్ పోటీలలో నేడు శ్రీ ఆర్. రంగనాథన్ (కోయంబత్తూర్) మిస్టర్ ఆర్టిన్‌ను (కొలంబో) 4-0 ఫ్రేములతో 60-42, 91-6, 47-41, 62-25 పాయింట్ల ప్రకారం ఓడించి రాష్ట్ర ఛాంపియన్ అయినారు.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 18—

అమ్మకం వస్తు	రు.	అ.	పై.
నవరసం చిల్లరధర	58	8	0
పొట్లా బంగారం	85	4	0
మూసా బంగారం	84	4	0
వెండి వందతులాలు	158	4	0
వెండి తులం 1-8	1	9	[illegible]

వేరుసెనగ గింజలు

(581 పౌనులు)	132	185-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎస్. ఎస్. ఎ. రెడీ		255-0
ఆముదం 500 తిరుపత్తూరు		200-0
సేలమ్ కోటన్, స్వేన్ బ్రాండ్ (37½ పౌనుల) దశ్కాలో సహి		17-[illegible]
కొబ్బరినూనె కాలంతో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0
ఆకోన్సు బ్రేండ్		29-12
ఎకరస్సు బ్రేండ్		29-12
పంచదార (224 పౌనుల బస్తా)		
పార్మోసాన్		84-[illegible]
వ్యాసిష్(133 పౌనులు)		49-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 18—

అమ్మకం వస్తు	రు.	అ.	పై.
పొట్లా బంగారం రెడీ....	84	4	0
వెండి 100 తులాలు	151	0	0
నవరసు	58	0	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 18

వేరుసెనగ వప్పు రెడీ 185-0 వేరుసెనగనూనె రెడీ 12-12-0; 13-3-0; ఆగస్టు 12-8-3; వేరుసెనగ రెడీ 190-0-0; జూలై 194-0-0, ఆ 198-0-0; గుత్తి వేరుసెనగకాయ 5- కోరమండల్ 5-15-0.

దూది: లక్ష్మి—355, 338; పా 328, — ప్రత్తి లక్ష్మి 145. ముంగారి 119-0-0; పారం 117. పత్తిగింజలు రెడీ లక్ష్మి 13 పారం 12.

1954 జూన్ 19, శనివారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ తదియ
తదియ సా॥ 4-52 గంటలవరకు
ఉత్తరాషాఢ సా॥ 4-58 గంటలవరకు
వర్జ్యం: రా॥ 8-58 నుంచి 10-34 గంటలవరకు

నెల్లూరు మార్కెటు

నెల్లూరు, జూన్ 18—ఈవారం ధాన్యం ధరలు కొద్దిగా పెరిగినవి. నేటి బజారు ధరలు ఇవి:—

మొలకొలుకులు (కొత్తవి) పుట్టి 260 నుండి 265 వరకు, జి బి. 24 పుట్టి 290, గరికెలు పుట్టి 180, ఎర్రకేసరి పుట్టి 190, మొలకొలుకులు బియ్యపు బస్తా (160 పౌనులు) 33 నుంచి 35 వరకు, జి. బి. 24 బియ్యపు బస్తా 30-8-0, ఎర్రకేసరి 25-8-0

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 17—

నేటి ఓపెనింగ్	—	34 20
నేటి క్లోజింగ్	—	34 20

GRAND REDUCTION SALE At so cheap prices.
High class watches Each Guaranteed 5 Years.



No 316 Size 8½ / No 315 Size 8½
5 Jewels Chrome 22/- R/gold 25/-
15 Jewels R/Gold 34/- Superior 38/-
17 Jewels R/Gold 10 microns 60/-
15 Jewels Waterproof 40/-
17 Jewels Waterproof 48/-
17 Jewels R/gold 10 microns 65/-
No 311 Size 6½ / Size 7½ No 317
5 Jewels Chrome 28/- R/Gold 30/-
15 Jewels R/Gold 38/- Superior 40/-
5 Jewels Chrome 30/- R/G 32/-
15 „ R/Gold 40/- Superior 48/-
Alarm Time Piece 18/- Superior 20/- Germany 16/- German Pocket Watch 38/-
PIONEER WATCH CO. POST BOX NO. 11428, CALCUTTA-6.



అనిక్షాలు గల కాలికి
కార్న్‌నొసాల్
అత్యద్భుత నివారిణి
1. మందుపూయుటకు పూర్వం వున్న పాదము
2. అదే పాదాలు కార్న్‌నొసాల్ ఉపయోగించిన పిమ్మట కలిగిన సుగుణము వల్ల.



1 1/4 ఔన్సు బుడ్డి రు. 1-14-0, వి. పి. ఛార్జి ప్రత్యేకం. 2
వ్యాపార విచారణలకు రిసర్చి రెమిడీస్- కొచ్చిన్-2. మద్రాసుకు సప్లయిదార్లు
ఆమర్‌చంద్ శోభాచంద్ 95, నైనియప్ప నాయకన్‌వీధి, మద్రాసు.1

గట్టి నమ్మకం ....
ఎంత మోటుగా, బేపర్వాగా వాడినా



బ్రిటిష్ నౌకా, వైమానిక, పదాతిదళాలకు చేతి గడియారాల సరఫరాకు 1952లో తిరిగి ఒమేగా ఎన్నుకొనబడింది. ఎందుచేత? ఉష్ణ మండలాలలోని అరణ్యాలలోను....ఆర్కిటిక్ తీరపు మంచు గడ్డకట్టుకొనిపోయే చలికి....ఎడారులలో కొట్టే దుమ్ము దుమారాలకు అగకలిగినటువంటి మేలిరకం గడియారం కావలెనని బ్రిటిష్ ప్రభుత్వం అనుకొనడమే కారణం. అదే ఒమేగా....

OMEGA Ω
Seamaster

ఏదో ఒకనాడు మీరు ఒకటి కొంటారు
ఇండియాలో సోల్ ఏజెంట్, చ. అగ్రెట్
8-5 క్లైవ్ బిల్డింగ్స్, కలకత్తా మరియు 268 హోరన్‌బే రోడ్డు, బొంబాయి
ఒమేగాను విశ్వసించడం ప్రపంచం నేర్చుకున

Edited Printed and ... NARLA VENKATESWARA RAO ... the "Indian Express" ... Madras Club Comm... HOUSE, Mount Road, ...

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
★ ★ ★ ★
సంపుటి: [illegible]6 సంచిక: 25
10 పేజీలు: వెల రెండణాలు
మద్రాసు: ఆదివారం
20-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

8008-74

మకాలూ శిఖరంపై షేర్పాల ఫుట్ బాల్ ఆట

కలకత్తా, జూన్ 18—మకాలూ హిమగిరి శిఖరంపై బరున్ లోయలో పరిశీలన జరపడానికి వెళ్ళిన న్యూజిలెండ్ జట్టులోని షేర్పాలు లోయలోని మంచు మైదానాలలో ఫుట్‌బాల్ ఆట ఆడారని జట్టు నాయకుడు, ఎవరెస్ట్ విజేత సర్ ఎడ్మండ్ హిల్లరీ తెలిపారు. షేర్పాల ధైర్యస్థయిర్యాలను ప్రశంసించారు. 'మంచుమనిషి' సంగతి అడుగగా, అలాటిది వున్నట్టు తనకు తెలీదని, కాని, అలాటి జంతువుల జాడలు ఎవరెస్ట్ అధిరోహణలో చూచా నన్నారు.

1364 వ ఫసలీనుంచి నీటి తీరువ హెచ్చింపు-రూపాయికి పావలా చొప్పున

అదనంగా 60 లక్షలు అదనపు ఆదాయం రానున్నదట

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 19—1364 వ ఫసలీనుంచి (1954 నవంబరునుంచి) నీటి తీరువ రేటును రూపాయికి పావలా (నూటికి 25 వంతులు) చొప్పున పెంచాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఇలా నీటితీరువ రేటును పెంచినందువల్ల రాష్ట్రప్రభుత్వానికి 60 లక్షల రూపాయల అదనపు ఆదాయం రాగలదని తలంచబడుతున్నది.

నీటితీరువ రేటు పెంచాలన్న ప్రతిపాదనను ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు తమ బడ్జెటు ప్రసంగంలో తెలియజేశారు. అయితే 1364 వ ఫసలీ నుంచి నీటితీరువ రేటును పెంచాలని ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయించింది.

నీటితీరువ రేట్లు పెంచడానికి శాసనం చేయవలసిన అవసరంలేదని, ప్రభుత్వం ఉత్తరువు ద్వారానే రేటును పెంచవచ్చునని మంత్రివర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

చిన్నపరిశ్రమల అభివృద్ధి

ప్రాంతీయ సాంకేతిక సంస్థల ఏర్పాటుకు నిర్ణయం

కర్నూలు, జూన్ 18— ఆదివారం ప్రారంభంలో కేంద్ర పరిశ్రమలశాఖ కార్యదర్శి పరిశ్రమల శాఖల కార్యదర్శులు [illegible] టౌన్‌హాలులో సమావేశమై చేసిన నిర్ణయాలను అమలుజరపడంతో ఇండియాలోని చిన్న పరిశ్రమలకు పూర్తి ప్రోత్సాహం అభివృద్ధి కలుగుతుందని తలంచబడుతున్నది.

చిన్న పరిశ్రమల అభివృద్ధి బోర్డు సంస్థ [illegible] ఈ మధ్యను చేసిన సూచనలను పరిశీలించడానికి ఏర్పాటైన ఈ సమావేశంలో కేంద్ర పరిశ్రమల మంత్రి కూడా ఉపన్య[illegible]. ఆంధ్ర ప్రభుత్వం డెవలప్ మెంట్ కార్యదర్శి శ్రీ ఆర్ ప్రసాద్ కూడా [illegible] సమావేశంలో పాల్గొనే నేడిచ్చటికి తిరిగి [illegible] పత్రికా విలేకరులతో మాట్లాడుతూ [illegible]కంలో నివివిధ ప్రాంతాలలో నాలుగు ప్రాంతీయ సాంకేతిక సంస్థలను ఏర్పాటుచేయడానికి సభవారు నిర్ణయించారని [illegible]. చిన్నపరిశ్రమల అభివృద్ధికి వివిధ [illegible] తయారుచేసిన పథకాలను కూడా పరిశీలించారు.

[illegible] చేనేత పరిశ్రమకు [illegible] నెలకొల్పాలని [illegible] ప్రణాళికలలో సూచించి[illegible] కూడా వివరించారు చిన్న పరిశ్రమలలోని సహకారసంఘాలకు అప్పులు ఇచ్చే విషయంకూడా చర్చించి సొసైటీల వాటాధనం [illegible]లో అప్పులు మంజూరు చేయాలని ఈ సభవారు సూచించారని, వడ్డీరేటు తగ్గింపును గురించికూడా ఆలోచన జరిగినట్టు చెప్పారు. [illegible] సమస్యలన్నింటినీ పరిశీలించి, సలహా చెప్పడానికి రిజర్వుబ్యాంకువారికి పంపించారు కూడా.

పంచాయతీ రాజ్యం

ఆంధ్రప్రభుత్వం ఆలోచనలు

కర్నూలు, జూన్ 18— ఆంధ్ర ప్రభుత్వం రద్దు చెయ్యాలని నిర్ణయించిన జిల్లాబోర్డుల స్థానే ప్రత్యామ్నాయమైన ఏర్పాట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు నేడిచ్చట తెలియవచ్చింది. జిల్లాబోర్డుల బాధ్యతలలో కొన్నింటిని స్వీకరించడానికి అనువుగా పంచాయతీ బోర్డుల అధికారాలు, విధులు, ఆదాయాలను పెంచాలన్న ప్రతిపాదన ఒకటి ఆలోచనలో కలదట కూడా.

పంచాయతీ బోర్డులను [illegible] గురించి చర్చలు జరపడానికి జూన్ 25, 26 తేదీలలో వివిధ రాష్ట్రాల స్థానిక స్వపరిపాలన శాఖామంత్రులు సిమ్లాలో సమావేశ మౌతున్నందున ఆంధ్రప్రభుత్వం ఆలోచనలకు మరింత ప్రోత్సాహం రాగలదని తలంచబడుతున్నది.

శ్రీనగర్, జూన్ 18— విద్యా మంత్రి మౌలానా ఆజాద్ నేడిచ్చట సెకండరీ విద్యా గోష్ఠికి అధ్యక్షత వహించారు. సెకండరీ విద్యకు సంబంధించిన సమస్యలపై గత రెండు వారాలుగా ఇక్కడ ఈ గోష్ఠి జరుగుతున్నది.



అడయార్‌లో అఖిల భారత మహిళా సభ చెన్నపురి శాఖవారు నిర్మించిన కేన్సర్ కేంద్రానికి ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ శుక్రవారంనాడు ప్రారంభోత్సవం జరిపారు

నందికొండ ప్రాజెక్టు నిర్మాణ సమస్యను కొత్త దృక్పథంతో ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నదట: ప్రథమ ఘట్టంనుంచీ స్వయంపోషకం కావాలట

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 18—
కృష్ణానదిపై నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికి కొన్ని కొత్త చిక్కులు తలెత్తినట్టు తెలుస్తున్నది. ఈ ప్రాజెక్టును గురించి ప్లానింగ్ కమిషన్‌వారు ప్రస్తుతం కొత్త దృక్పథంతో పరిశీలించనున్నారట కూడా.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామిక అభివృద్ధికి హెచ్చు శ్రద్ధచూపడం జరుగుతుందని, నిర్ణీతమైన మొత్తాన్ని మించిన ఖర్చు జరిగే (ఉదాహరణకు 50 కోట్ల రూపాయలు) పెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి తల పెట్టరని ఎటుపేరినుంచి వదేవదే విన వస్తున్నది.

తొలి పంచవర్ష ప్రణాళిక కింద కృష్ణా ప్రాజెక్టు ఖర్చుఅంచనా 40 కోట్లరూపాయలు. కాని ఆ ప్రాజెక్టులో వివిధభాగాల నిర్మాణానికి దాదాపు నూరుకోట్లు కాగలదని ఇప్పుడు అంచనావేస్తున్నారు. అందువల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అంచెలు అంచెలుగా పథకాలు తయారుచేసి, ఆరంభదశనుంచి కూడా ఈ ప్రాజెక్టు ఫలితాన్ని చూపేదిగా రూపొందించడం ద్వారా నిర్ణీతమైన మొత్తాన్ని మించిన ఖర్చుకు సంబంధించిన పెద్దప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించరాదనే సూత్రానికి విరుద్ధం కాకుండా పని జరిపించి, ఈ ప్రాజెక్టు నిర్మాణ సమస్యను పరిష్కరించడం సాధ్యపడుతుందని కూడా భావిస్తున్నారు.

కోస్లాకమిటీ నివేదిక తరువాత నందికొండ ప్రాజెక్టును గురించి ప్లానింగ్ కమిషన్ కోరినప్రకారం ఆంధ్రప్రభుత్వం పంపించిన నివేదిక ప్రస్తుతం పరిశీలనలో కలదని, పైన చెప్పిన కొత్త దృక్పథంతో దీనిని గురించిన ఆలోచన జరగగలదని తెలుస్తున్నది కూడా.

ఈరోజు, ఆంధ్ర ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు, పార్లమెంటు సభ్యుడు శ్రీ కొత్త రఘురామయ్యగారు ప్లానింగ్‌మంత్రి శ్రీ నందాను నేడు కలుసుకున్నారు. నందికొండ ప్రాజెక్టు వ్యవహారమై వీరు ప్లానింగ్ మంత్రితో సంప్రతింపులు జరిపినట్టు తెలుస్తున్నది. ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు ఆంధ్ర హైకోర్టుకు కొత్త జడ్జీల నియామకం సందర్భంలో ఇక్కడికి వచ్చినట్టు చెప్పుతుంటున్నారు. ఆగ్నేయ ఆసియా దేశాలలో ఇండియా పొగాకు అమ్ముడు పోగల అవకాశాలు పరిశీలనకు వెడుతున్న ప్రతినిధివర్గంనాయకుడు శ్రీ రఘురామయ్యగారు అందుకు తగు ఏర్పాట్లకై ఇక్కడికి వచ్చారు.

ఆంధ్రలో ఇరిగేషన్, పవర్ స్కీములు

కమిషన్‌కు ఇంకా ఇచ్చ బడలేదట

[illegible], 18—ప్లానింగ్ కమి[illegible] 11 విద్యుచ్ఛక్తి[illegible]న్నారు [illegible] స్కీములను సమర్పించిందనే వార్త నిజం కాదని ఆంధ్ర పబ్లిక్ వర్క్సుశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ విషయమై కొన్ని పత్రికలలో ప్రకటించబడిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ ఆయన ఇలా చెప్పారు.

"పెక్కు స్కీములు పరిశీలించబడుతున్నాయి. ఇంకా దర్యాప్తు పూర్తి కాలేదు వాటిలో చాల స్కీములను ఇంకా ప్రభుత్వం ఆమోదించలేదు. ఈ పరిస్థితులలో ప్లానింగ్ కమిషన్‌కు 11 స్కీములు సమర్పించబడ్డాయని ప్రకటించడం చాలా తప్పు".

"ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలోకూడా అంతే జరిగింది. ఒకేఒక స్కీముకు సంబంధించిన పూర్తి అంచనాలు సమర్పించబడ్డాయి అదే నందికొండ ప్రాజెక్టు. రెండు స్కీములు అప్పుడే అమలుజరుపబడుతున్నవికూడా.

మిగతా స్కీములు అంతిమంగా ఇంకా ఆమోదించ బడవలసివుంది. కాబట్టి, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి ప్రాజెక్టుల జాబితాలను సమర్పించాలనే సమస్య ఏర్పడనే లేదు."

ప్రధాని నెహ్రూ

హిమాచల్ ప్రదేశ్‌లో 10 రోజుల పర్యటన

సిమ్లా, జూన్ 18—ప్రధాని నెహ్రూ ఈ నెల 22 వ తేదీనుంచి 10 రోజులపాటు హిమాచల్ ప్రదేశ్‌లో వుంటారు ఢిల్లీనుంచి అంబాలాకు విమానంమీద వచ్చి అక్కడనుంచి కారుమీద సిమ్లా చేరతారు. 24 వ తేదీన ఇక్కడకు వందమైళ్ళ దూరంలో ఇండియా టిబెట్ రోడ్డు మీద వున్న గౌరాకు వెళ్లి 26 వ తేదీకి సిమ్లా చేరి జులై ఒకటవ తేదీకి ఢిల్లీ చేరుకుంటారు.

గ్వాటిమాలాలో యుద్ధం

కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రారంభించి ఒక నగరం ఆక్రమించుకొన్నారట

[illegible]లాన్, జూన్ 18—
గ్వాటిమాలా కోసం యుద్ధ మారంభమైనట్లు విదేశాంగ మంత్రి గ్విల్లెర్మో టోరియెల్లో నేటి రాత్రి ఇక్కడ పత్రికా ప్రతినిధులతో జరిపిన గోష్ఠిలో ప్రకటించారు.

నేటి మధ్యాహ్నం గుర్తు తెలియని విమానాలు గ్వాటిమాలాపై దండెత్తి పెట్రోలు నిల్వ చేయబడిన టాంకులపై బాంబులు వేసినట్లు ఆయన తెలి[illegible]రు కూడా.

ఆయ[illegible] ఇలా [illegible] గ్వాటిమా[illegible] చెప్పిన విమా[illegible] ఓడవేయడమేకా[illegible]ంచినవి.

గ్వాటిమాలాకో[illegible] ప్రభుత్వంతోను [illegible] కాని, ప్రజలు కాని తమ [illegible] మంచి ఒక్క అంగుళైనా వెనుక[illegible].

నికరాగ్వా ప్రెసిడెంట్ సొమోజా[illegible] దాడికి మద్దత్తు ఇచ్చినదని [illegible] విశ్వసిస్తున్నాము.

ఒక నగరం పతనం

న్యూయార్క్, జూన్ 18—గ్వాటిమాలాలోని ప్యూర్టో బరియోస్ నగరం గ్వాటిమాలాపై దాడి వెడలిన సైన్యం వశమైనట్లు [illegible]కు చేరిన్న రేడియో వార్తలద్వారా [illegible]న్నది.

గ్వాటిమాలా సైనికులు కొందరు ప్యూర్టో[illegible] పెన్నారట. అక్కడ ఇటీవల [illegible] రాకపోకలకు అవరోధం [illegible] సమ్మతులకోసం వారక్కడకు [illegible]న్నది.

[illegible] వ్యతిరేకులకు చెందిన ఒక [illegible] అనుయాయుల హెచ్చ[illegible] [illegible]పడం నిమిత్తం గ్వాటి[illegible] [illegible]హరించి విమోచన [illegible] సైన్యంలో చేరవలసిందిగా విమానదళాలను లౌడ్‌స్పీకరం ద్వారా కోరినట్టు కూడా వార్తలు వచ్చినవి.

ఆ తరువాత ప్రభుత్వపు రేడియో ఒక విజ్ఞప్తిని బ్రాడ్‌కాస్టుచేసింది. విప్లవకారుల విజ్ఞప్తులను వినవలదని సైనికదళాలవారిని అర్థించింది. హెగుసిగాల్పా, హోండురాస్‌లలో రేడియో విజ్ఞప్తి వినిపించింది.

మూడుచోట్ల విప్లవం

గ్వాటిమాలాలో మూడుచోట్ల విప్లవం ముమ్మరం సాగినట్లు తమకు వార్తలు వచ్చినవని వాషింగ్టన్‌లో విదేశాంగశాఖ ప్రతినిధి [illegible] నేడు ప్రకటించారు ఆ నగరాల పేర్లు [illegible] [illegible] అమెరికా రాయబారి [illegible] [illegible] విదేశాంగశాఖ [illegible]

కరాచీలోని రష్యా[illegible] లయాలలో పని చేసే ఆయా[illegible] పౌరులు పాకిస్తాన్ ప్రభుత్వం [illegible] కితం కమ్యూనిస్టులనుఅరెస్టుచేయ[illegible] [illegible] మొదలు పనికి హాజరు కావ[illegible] తెలుస్తున్నది.

తమ వుద్యోగాలను బట్టి పోలీసులు పోవి రికార్డులు మార్చకుండా హామీ యివ్వాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు.

లావోస్, కంబోడియాలలోని వియత్‌మిన్ సైనికులు

ఉపసంహరణకు జెనీవాసభలో వాగ్దానం

చైనీస్ ప్రతిపాదనలపై చౌ ఎన్-లై వివరణ

జెనీవా, జూన్ 18—
లావోస్, కంబోడియాలలో ఇంకా మిగిలివున్న తమ సైనికులను ఉపసంహరించుకోగలమని వియత్‌మిన్‌లు నేటి ఇండో-చైనా శాంతి చర్చలలో సూచించగా, లావోస్, కంబోడియాల లోని సైనిక ప్రతినిధుల మధ్య జెనీవాలోను ఆయా దేశాలలోను కూడా చర్చలు జరగాలని వాటి ప్రతినిధులు ప్రతిపాదించారు.

ఇండో-చైనా నుంచి విదేశ బలాలన్నీ ఒకేసారి ఉపసంహరించబడాలని, రాజకీయ చర్చలకు కూడా ఏర్పాటు జరగాలని చైనీస్ ప్రధాని సూచించారు.

లావోస్, కంబోడియాలలో వియత్‌మిన్ బలాలు ఈ వరకే ఉపసంహరించబడ్డాయనీ, ఇంకా ఏమైనా మిగిలివుంటే వాటిని ఉపసంహరించుకొన గలమని వియత్‌మిన్ ప్రతినిధులు ఇండో-చైనాపై నేడు జరిగిన రహస్య సమావేశంలో అన్నట్టు సమావేశ వర్గాలవారు అన్నారు.

ఇండో-చైనాలో శాంతిసాధన మార్గాన్వేషణపై నేడు జరిగిన 15 వ సమావేశం శాంతి పరిష్కార కృషిలో ఒక ముఖ్య ఘట్టానికి నాంది కావచ్చు ననుకొంటున్నారు

లావోస్, కంబోడియాలలోని ప్రజా ప్రభుత్వాల ఉనికిని దృష్టిలో పెట్టుకోవాలని, యుద్ధ సందర్భంగా ఉభయ పక్షాలు విదేశ సైన్యాలను ప్రవేశపెట్టడాన్ని సంగతిని గ్రహించాలని. ఈ రెండు అంశాల దృష్ట్యానే ఏ సమాలోచన ఐనా జరగాలని మిస్టర్ చౌ ఎన్-లై అన్నారని వారు అన్నారు

మిత్రరాజ్యసమితి పర్యవేక్షణకు చైనా అంగీకరించదనీ, మూడు అసోసియేటెడ్ రాజ్యాలలోను కూడా యుద్ధ తిరిగి ప్రజ్వరిల్లకుండా ఒకే సమయంలో నిలిచిపోవడం విదేశ సైన్యాలన్ని లావోస్, కంబోడియాలనుంచి మాత్రమే గాక, మూడు రాజ్యాలనుంచీ కూడా ఉపసంహరించ బడాలని ఆయన అన్నట్టు సమావేశ వర్గాలవారు అన్నారు.

ఫ్రాన్సుకు వామపక్ష రాడికల్ నాయకుడు ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ ప్రధానిగా ఎన్నుకొనబడిన పిదప జరిగిన తొలి సమావేశం యిది.

చైనా, రష్యా, వియత్‌మిన్‌ల ప్రతినిధులు గత బుధవారంనాడు చేసిన ప్రతిపాదనలపై ఆరు నాన్-కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధులు నేడు తమ అభిప్రాయాన్ని తెలుపగల రనుకొంటున్నారు.

లావోస్, కంబోడియాలలో వియత్‌మిన్ "వాలంటీర్లు" కలరని వియత్‌మిన్ ఉప ప్రధాని మిస్టర్ ఫామ్ వాన్‌డాంగ్ నేడు అంగీకరించారు.

ఇండో-చైనా యుద్ధం సందర్భంగా ఉభయ పక్షాలుకూడా లావోస్, కంబోడియాలలో విదేశ సైన్యాలను ప్రవేశ పెట్టినట్లు చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ-ఎన్-లై నేటి సమావేశంలో అన్నాడని సమావేశ వర్గాలవారు అన్నారు.

లావోస్ కంబోడియాలలో ఫ్రెంచి యూనియన్ బలాలకు, ప్రతిఘటనోద్యమ సైన్యాలకు మధ్య మాత్రమే యుద్ధం జరుగుతున్నదని కమ్యూనిస్టులు యింతవరకు వాదిస్తూ వచ్చారు.

అమెరికన్ ప్రతినిధివర్గానికి ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్న మిస్టర్ వాల్టర్ రాబర్ట్‌సన్‌తో జరిగిన వాగ్వాదం సందర్భంగానే మిస్టర్ చౌ ఎన్-లై యీ సంగతి వెల్లడించారు. కమ్యూనిస్టు ప్రతిపాదన న్యాయసమ్మతంగా వున్నప్పటికీ మిస్టర్ రాబర్ట్‌సన్ న్యాయసమ్మతంగా లేవనడం వైరుధ్యాన్ని సూచిస్తుందని ఆయన అన్నారు.

"మమ్మల్ని మీరు సవాల్ చేస్తే మిమ్మల్ని మేము సవాల్ చేస్తాము. ఇక చర్చలు ఎప్పటికీ తెగనే తెగవు" అని ఆయన మిస్టర్ రాబర్ట్‌సన్‌ను వుద్దేశించి అన్నారు.

లావోస్, కంబోడియాల సైన్యాల ప్రతినిధులకు, వియత్‌మిన్ సైన్యాల ప్రతినిధులకు మధ్య సంప్రతింపులు జరగాలని కంబోడియన్, లావోషియన్ ప్రతినిధులు నేడు ప్రతిపాదించారు.

ఈ సమాలోచనలు రెండు దేశాలలోను జరగాలని, ఆ ప్రతినిధులు జెనీవా సభకు నివేదికల నందజేయాలని కంబోడియా విదేశాంగ మంత్రి టెప్‌ఫాన్ ప్రతిపాదించగా అక్కడ, జెనీవాలోను కూడా సంప్రతింపులు జరగాలని లావోస్ ఉప ప్రధాని సనైకోన్ అన్నారు.

నేటి సమావేశానికి సోవియట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మొలటాఫ్ అధ్యక్షత వహించారు.

ఈ వారారంభంలోనే సైనిక చర్చలతో పాటు రాజకీయ చర్చలు కూడా జరగాలన్న వియత్‌మిన్ ఉప ప్రధాని ప్రతిపాదనను చౌ-ఎన్-లై సమర్థించారు.

నాలుగు గంటలపాటు చర్చలుసాగిన నేటి సమావేశం నిర్మాణాత్మకంగానే వున్నదని, లావోస్, కంబోడియాల దృక్పథాలను సమన్వయించే అవకాశాలు కూడా కనిపిస్తున్నవని అధికార సమావేశ వర్గాలవారు అన్నారు.

చౌ ఎన్-లైతో కేసీ సంభాషణ

జెనీవా, జూన్ 18—ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ చైనీస్ ప్రధాని చౌఎన్-లైతో నేడు 45 నిముషాలు సంభాషించారు రాజకీయ సంబంధాలు లేని ఆస్ట్రేలియా, చైనాల మధ్య ఉన్నత స్థాయిని సంభాషణలు జరగడానికి యిదే మొదలు.

ఉభయ మిత్రులు ఆసియాలోని తమ తమ సమష్టి సమస్యలనుగురించి, ఇండో-చైనాపై పరిణామాన్నిగురించి సంభాషించి వుంటా రనుకొంటున్నారు.

మిస్టర్ కేసీ నేడే పారిస్‌కు వెడుతున్నారు.

లావోస్ కంబోడియాలలోకూడా వియత్నాంలోవలెనే సైనిక నిపుణుల మధ్య సమాలోచనలకు, తనూలంగా యుద్ధవిరమణ సాధనకు అవసరమైన చర్చలపై రేపటి సమావేశంలో చర్చ జరపడానికి అంగీకరించబడ్డది.

నేతాజీ హత్య గావించ బడినాడా?

దేవనాథ్‌దాస్ ఆరోపణ

కలకత్తా, జూన్ 19—నేతాజీ సుభాస్ చంద్రబోసు విమానప్రమాదంలో మరణించలేదని, ఆయన వధించబడినాడని భారత స్వాతంత్ర్య సమితి కార్యదర్శి శ్రీ దేవనాథ్ నేడు ఆరోపించారు. ఈ సమితికి నేతాజీ అధ్యక్షుడు. 1945 ఆగస్టు 18 వ తేదీన సంభవించిన విమాన ప్రమాదంలో నేతాజీకి స్వల్పంగా గాయాలు మాత్రమే తగిలినవని, ఆగాయాలతో తైపేలోని ఆసుపత్రిలో ఆయన చేర్చబడినాడని ఆ తర్వాత ఆయన, విషమిచ్చి చంపివేసినారని కొందరు, పిస్తోలుతో కాల్చి చంపబడినారని మరికొందరు ఆ ఆసుపత్రి ఉద్యోగులే తనకు చెప్పినారని శ్రీ దేవనాథ్‌దాస్ నేడు పత్రికా విలేకరులతో అన్నారు. దీనికి బాధ్యులు జపాన్ వారేనని, తమ శరణాగతి అనంతరం నేతాజీని బ్రిటిష్ వారికి అప్పగించవలసి రాగలదు కనుక, అప్పుడు భారతీయులు మరింత బాధపడగలరు కనుకనే ఆయనను చంపివేయడం జరిగిందని చెబుతున్నారట.

శ్రీ దాస్ తను జరిపిన విచారణ ఫలితంగా తయారుచేసిన నివేదికను పత్రికలకుఇచ్చారు.

ఆజాద్-హింద్ ప్రభుత్వం నిధుల విషయమై

(మిగతా 2 వ పేజీలో)

జెనీవాలో కమ్యూనిస్టుల కొత్త సూచనలు

గొప్ప రాజకీయపుఎత్తు అని వాషింగ్టన్ వర్గాల వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 18—ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ (పార్లమెంటు) ముష్యూర్ మెండే-ఫ్రాన్సును ప్రధానమంత్రిగా ఎన్నుకొనడానికి సిద్ధంగా వున్న సమయంలో జెనీవాలో ఇండో-చైనాపై చర్చలలో కమ్యూనిస్టులు తమ పట్టును కొంత సడలించినట్టు కనబడడం మిత్రరాజ్యాల సమైక్యాన్ని భగ్నంచేసి వాటిని చీలదీయడానికి వేసిన గొప్ప రాజకీయపుఎత్తు అని ఇచ్చటి అధికారవర్గాలవారు పరిగణిస్తున్నారు.

కొత్త ఫ్రెంచి ప్రధాని ఎన్నిక ప్రభావం, కమ్యూనిస్టుల ఎత్తుల ప్రభావం జెనీవా సంభాషణల పైన, వచ్చేవారంలో వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో బ్రిటిష్ ప్రధాని చర్చిల్ ఆగ్నేయఆసియా సమస్యలపై జరపగల చర్చల పైన ఏ విధంగా వుండగలదనే విషయమై ఇప్పుడు వాషింగ్టన్ వర్గాలవారు తర్జన భర్జనలు చేస్తున్నారు.

కొత్త ఫ్రెంచి ప్రధానిగా మెండే-ఫ్రాన్స్ ఎన్నికపై అమెరికా విదేశాంగ కార్యాలయోద్యోగులు బహిరంగంగా ఎట్టి వ్యాఖ్యానం చేయకపోయినా, సంప్రతింపులద్వారా ఇండో-చైనా సమస్య పరిష్కారం విషయంలో ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ అనుసరించగల విధానంపై వారికి గల భయసందేహాల సంగతి అందరకు తెలిసినదే.

జెనీవాలో కమ్యూనిస్టులు తుదిక్షణంలో తమ వైఖరిని మార్చుకొని కొత్త సూచనలను చేయడం జెనీవా సమావేశం విఫలమయే ప్రమాదం తప్పించబడి. ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీ ముష్యూర్ మెండే-ఫ్రాన్సును ప్రధానిగా ఎన్నుకోడానికి విశేషంగా దోహదం చేసిందని ఈ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

ప్రస్తుతం వున్న ఒత్తిడి దృష్ట్యా కొత్త ఫ్రెంచిప్రధాని అమెరికా అనుకున్నదానికంటె ఎక్కువగా జెనీవాలో కమ్యూనిస్టుల సూచనలకు సమ్మతించవచ్చుననీ, తద్వారా పాశ్చాత్య రాజ్యాలమధ్య చీలికలు బయలుదేర వచ్చుననీ వీరు ఆందోళన చెందుతున్నారు.

అయితే, తన శాంతి సాధనయత్నంలో ఫ్రాన్సు లొంగిపోయేటట్టు చేయబోననీ, ఫ్రాన్సు దూరప్రాచ్యంనుంచి వైదొలగ బోదనీ ఆయన చేసిన ప్రకటన గమనార్హమైనదని వీరు భావిస్తున్నారు.

ఫ్రాన్సుకు ఐసెన్‌హోవర్ హామీ

వాషింగ్టన్, జూన్ 19—ఇంతకుముందు వలెనే ఇటుపైనికూడా ఫ్రెంచి ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి తాను ఉవ్విళ్ళూరుతున్నానని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్న ఫ్రెంచి ప్రెసిడెంట్ రెనె కోటీకి పంపిన ఒక సందేశంలో విశదంచేశారు.

ఫ్రాన్సువల్ల అమెరికాకు పూర్తి సానుభూతి కలదనీ, ఫ్రాన్సు మైత్రిని అది ఎన్నడూ విడనాడజాలదనీ, ఫ్రాన్సుకు సహాయం చేస్తానని ఫ్రెంచి మాజీ ప్రధాని జోసఫ్ లానియల్‌కు తాను చేసిన వాగ్దానం కొత్త ఫ్రెంచి ప్రధాని మెండే-ఫ్రాన్స్ విషయంలో కూడా వర్తిస్తుందనీ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ సందేశంలో పక్కాణించారు.

మంత్రి శ్రీ కె. సి. రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 18— ఇండియా ప్రభుత్వం ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు. విశాఖపట్నం వెళ్ళడానికిగాను నేడిచ్చటనుంచి బయలుదేరి కలకత్తా వెళ్ళారు. 21 వ తేదీకి విశాఖపట్నం చేరి మరునాడు మద్రాసు మీదుగా బెంగుళూరు వెడతారు.

పది కోట్ల పెట్టుబడితో గ్రామీణుల పరపతి సంస్థ

నెలకొల్పడానికి ప్రభుత్వం యోచిస్తున్నదట

కర్నూలు, జూన్ 18—
గ్రామీణుల పరపతి సంస్థ నొకదానిని నెలకొల్పడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను పరిశీలిస్తున్నది. ప్రారంభంలో దీని పెట్టుబడి పది కోట్ల రూపాయలు వుండగలదట.

ఈ ప్రణాళికను వివరంగా పరిశీలించే నిమిత్తం ఆర్థిక శాఖకు పంపించారు.

ఇటువంటి సంస్థను ఏర్పాటు చెయ్యడంవల్ల గ్రామీణులకు ఋణసహాయం కల్పించే సంస్థ లేని కొరత తీరుతుంది.

వ్యవసాయదారులకు మారిటోరియం ప్రకటించడం కంటె ఇదే ఉత్తమమైన పద్ధతి అని. మారిటోరియం ప్రకటించడంవల్ల రైతులకు తక్షణం కొంత మేలు జరిగినా, ఇకముందు మాత్రం వారికి ఋణాలు పుట్టవని, అందువల్ల వారు నష్టపోతారని ఈ సందర్భంలో చెప్పబడుతున్నది

విత్తులు జల్లే కాలం కావడంవల్ల యిప్పుడు మారిటోరియం ప్రకటిస్తే రైతులకు అప్పు దొరక్క చాలా చిక్కు పడుతారని ప్రభుత్వం భావిస్తున్నది.

నేడు గ్రామ ప్రాంతాలలో [illegible] వర్తకులపై తక్షణమే విశేషంగా ఋణ సహాయం చెయ్యడం అత్యవసరమని, గ్రామీణుల పరపతి సంస్థ ఆ అవసరాన్ని తీరుస్తుందని రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు తెలియజేశారు

ఒక రైతుకు ఎద్దులు పోయినట్లైతే,

(మిగతా 4 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

కొత్తఋణాలను కొనుక్కోడానికి వెంటనే ఋణం అవసరమౌతుందని. ప్రస్తుతం ఎంతో కష్టం మీద, ఏన్నాళ్ళకోకాని అప్పు పుట్టడం లేదని, యిందువల్ల వ్యవసాయపుపనులు ఆగిపోతున్నవని, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిమిత్తం అనేక కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న దేశంలో పదికోట్ల రూపాయల పెట్టుబడితో ఇటువంటి సంస్థను ప్రారంభించడం కష్టంకాదని ఆయన పేర్కొన్నారు.

ఇటువంటి సంస్థ యేర్పడినపుడు ప్రయివేటు ఋణదాతలు కూడా తమ [illegible] ప్రభుత్వానికి అందజేస్తారని ఆయన పేర్కొన్నారు

ఈ రెండూ జ్ఞాపకం వుంచుకోండి!

కవిరాజ్ ఎస్. ఎన్. సేన్
"సిద్ధమకరధ్వజ"
దీనికిదే సాటియైన ఔషధరాజము అనుపాన భేదములతో అన్నివిధములైన జబ్బులన్నూ అమోఘంగా కుదురును. తులములలోను, భాగములలోను [illegible] సర్వ మెడికల్ హాలులలోను అమ్మబడును

కవిరాజ్ ఎస్. ఎన్. సేన్
"వసంత కుసుమాకర రసం"
అతిమూత్రం, మూత్ర సంబంధమైన వ్యాధులకు, శాస్త్రీయంగా తయారు చేయబడిన ఔషధం. రామబాణంవలె పనిచేయును.

కవిరాజ్ ఎస్. ఎన్. సేన్ అండ్ కో లిమిటెడ్,
18/1, 19 లోయర్ చిత్పూర్‌రోడ్డు, కలకత్తా.

"విజయ"
సంక్షిప్త వార్తా వార పత్రిక
ఈ నెల 28 నుండి వెలువడుతుంది.
విలేఖరులు, ఏజంట్లు కావాలి. నేడే వ్రాయండి.
విజయ, విశాఖపట్నం.

వంశపారంపర్యంగా
హోమియోపతి ఆయుర్వేద వైద్యులకు
రిజిస్ట్రేషన్ యివ్వబడును.
ఇండియన్ మెడికల్ కాలేజి,
(Govt., Reged.) బెజవాడ, N. A. Dt,

కుష్టు ★ బొల్లి
భగంధరా మేహమచ్చలు, తెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. సలహాకు
జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ఒక 1945 మోడల్ 30.60 హా. వ. 158" వీల్‌బేస్ ఫోర్డు ఓపెన్ లారి రిజిస్టర్డు నం. ఎం డి జి 769 అమ్మకానికున్నది. ఆఫరులు దిగువ అడ్రెసుకు పంపండి: యిండియన్ లీఫ్ టుబాకో డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ అనపర్తి పోస్టు, తూ॥గో॥ జిల్లా.

ప్రకటన

ట్యుటోరియల్ టెక్నికల్ స్కూలు
నరసింహారావుపేట, ఏలూరు.
ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు వెళ్ళినవారు ఈ కోర్సు చదువవచ్చును. కాంపోజిట్ మాథమాటిక్స్ అవుసరం లేదు
1955 ఏప్రిల్‌లో జరుగు మద్రాసు, ఆంధ్ర గవర్నమెంటు, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగు టెక్నికల్ పరీక్షలకు తర్ఫీదు ఇవ్వబడును. ఓవర్‌సీర్లుగా, డ్రాఫ్టుమెన్‌లుగా, సర్వేయర్లుగా, మెకానికల్ సూపర్‌వైజర్లుగా సుమారు రు. 100/- నుండి రు. 230/- వరకు పొందవచ్చును. కోర్సు 10 నెలలు మాత్రమే. స్కూలు ప్రారంభం 1-7-54. వివరములకు:—ప్రిన్సిపాల్.

బహిష్టు ఏ కారణం వలన యెంత కాలంగా నిలిచి పోయినా "చంద్రకళావటి" ఉపయోగిస్తే 24 గంటలలో నిరపాయంగా, సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పనిచేస్తుంది. కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్నమెంట్ రిజిస్టర్డు. గ్యారెంటెడ్ రు. 6-0-0.
"దంపతి-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పనిచేస్తుంది. నిరపాయమైనది. శాశ్వత గుణమిచ్చేది. రు. 6-0-0 లు. తాత్కాలిక గుణమిచ్చేది. రు. 3-0-0 లు. వి. పి. ఖర్చు రు. 1/- ప్రత్యేకం.
శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్య నష్టత, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలును. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0.
ఇంగ్లీషులోనే ఉత్తరాలు వ్రాయుడు:
Kaviraj C. KABYATIRTHA,
70, Cornwallis Street, Calcutta-6.
Stockists:- Milton & Miller,
157, Broadway, Madras.

కల్లుగీతవారి సత్యాగ్రహం

పెద్దగా ఉత్సాహంలేదని అధికార వర్గాల భావన

కర్నూలు, జూన్ 18—మాజీ-కల్లు గీత కవివారి సత్యాగ్రహానికి కృషీకార్ లోక్‌పార్టీ వారిచ్చిన పిలుపు ప్రకారం ఉద్యమం ప్రారంభమైన జిల్లాలో చాలా తక్కువమంది సత్యాగ్రహంలో పాల్గొంటున్నారని అధికార ప్రతినిధిద్వారా నేడిచ్చట తెలియవచ్చింది. సత్యాగ్రహంలో పాల్గొని, శిక్షలు విధించబడిన వారిలో చాలామంది తమ చర్యకు సంతాపం తెలుపుతూ క్షమాపణ అర్జీలు పంపుకుంటున్నారట కూడా. (పి. టి. ఐ.)

ఢిల్లీ నుంచి శ్రీ విశ్వనాధంగారి రాక

సికిందరాబాద్, జూన్ 19—ఢిల్లీ నుండి కర్నూలుకు వెళ్లుతూ ఇక్కడ బేగంపేట విమానాశ్రయంలో దిగిన ఆంధ్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాధంగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ తను ఆంధ్ర హైకోర్టు జడ్జీల నిర్ణయంకోసం ఢిల్లీకి వెళ్ళాననే వ్యతికల వార్తలు నిజం కావన్నారు.

శ్రీ విశ్వనాధంగారు ఢిల్లీలో వున్నప్పుడు ప్రెసిడెంటు డాక్టర్ ప్రసాద్, ప్రధాని పండిట్ నెహ్రూ, హోంశాఖా మంత్రి డాక్టర్ కట్జూ, ప్లానింగ్ శాఖా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందాగార్లతో సంభాషించారు. కొన్ని బిల్లులకు ప్రెసిడెంట్ ఆమోదం పొందడానికి, పరిష్కారం కాని కొన్ని సమస్యలలో నిర్ణయాలు పొందడానికి తాను ఢిల్లీ వెళ్ళానని అన్నారు.

ఆంధ్రప్రభ
1954 జూన్ 20, ఆదివారం

వేరుసెనగ నిల్వలు

ఇండియా మొత్తంమీద వేరుసెనగ ఉత్పత్తిలో అన్ని రాష్ట్రాలలోకి ఆంధ్ర దేశానిదే అగ్రస్థానం.

ఆంధ్రరాష్ట్రంలో పొగాకు, మిర్చి, పత్తి, చెరుకు, నువ్వులు, ఆముదం, ఉల్లిగడ్డలు, వేరుసెనగ మొదలైన వాణిజ్య పైరులన్నిటికి చేరి దాదాపు 44 లక్షల ఎకరాల భూమి సాగుచేయబడుతుండగా, ఒక్క వేరుసెనగకు మాత్రమే అందులో సగానికి కొంచెం అధికంగా వినియోగించబడుతున్నది.

ఇంచుమించు ఎనిమిదిన్నర లక్షల టన్నుల ఉత్పత్తితో వేరుసెనగ పంటవల్ల ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే ఆదాయం సాలుకు 50 కోట్ల రూపాయలకు పైమాట.

61 కోటి, 84 లక్షల రూపాయల ఆదాయం వచ్చే వరిపంటను మినహాయిస్తే ఆంధ్ర ప్రాంతమంతట్లో ఇంత ఆదాయంగల పంట ఇంకొక్కటి లేదు.

ఆహార పంటలలో నేమి, వాణిజ్య పైరులలో నేమి ఇంతటి ప్రాముఖ్యంగల వస్తువు కాబట్టే వేరుసెనగ పంటను గురించి, దాని మంచి చెడ్డలను గురించి ప్రజలు, ప్రభుత్వం కూడా శ్రద్ధ వహించడం అవసరం.

ఈ సంవత్సరం ఆరంభంలో వచ్చిన పంట అమ్ముడు పోకుండా రైతులవద్ద లేదా మిల్లు యజమానులవద్ద ఉండిపోవడం చేతనూ, గడచిన నాలుగు వారాల నుంచి వేరుసెనగ ధరలు విపరీతంగా పడిపోవడం వల్లనూ రైతులు, వ్యాపారస్థులు కూడా ఆందోళన పాలౌతున్నారు.

వనస్పతి ఫ్యాక్టరీలకు చేసే సరఫరా లుపోగా ఇతరత్రా దేశంలో వాడకం చాలా పరిమితం కావడంచేత విదేశాలకు ఎగుమతి చేయడంవల్లనే ఈ సరుకు యావత్తు విడుదల కావలసి వుంది.

కాని, ఇండియా ప్రభుత్వం వేరుసెనగపప్పు, వేరుసెనగ నూనె ఎగుమతులను నిలిపివేయడం మూలంగా సరుకు నిలవదేరి, ధరలు పడిపోయి రైతులకు, వ్యాపారస్థులకు ప్రస్తుత పరిస్థితి భయావహంగా తోస్తున్నది,

దీనికి తోడు మరొక నెలలోపల ఆంధ్ర రాష్ట్రంనుంచిగానీ, ఆగస్టు లోపుగా మద్రాసురాష్ట్రం నుంచిగానీ మరొక లక్ష ముప్ఫయి వేల టన్నుల కొత్త సరుకు అమ్మకానికి సిద్ధంగా ఉండవచ్చు నంటున్నారు.

ఈ పరిస్థితులలో రైతుకు న్యాయమైన ధర కిట్టుబాటు కావడానికి, సరుకుపై నిలిచిపోయిన వ్యాపారస్తుల పెట్టుబడి విడుదల కావడానికి విదేశాలకు ఎగుమతులు అనుమతించడం తప్ప మరొక మార్గం లేదు.

విపరీతమైన ధరలకు విత్తనాలు కొని, రెండు మూడు రెట్లు అధికంగా పెరిగిపోయిన వ్యవసాయపు ఖర్చులను భరించి, ఎంతో శ్రమతో పండించుకున్న పంటకు అసలుధర కూడా కిట్టుబడి కానప్పుడు రైతు చితికిపోవడం తప్పనిసరి కాదా?

రైతు పండించిన ప్రతి సరుకుకు న్యాయమైన ధర ఏర్పాటు చేస్తామనీ, దళారీ వ్యాపారులు, మిల్లు యజమానులు, పెట్టుబడిదారులు మొదలైనవారి వల్ల రైతాంగానికి నష్టం కలిగే పక్షంలో వ్యాపార సంస్థలను ప్రభుత్వ పరం చెయ్యడానికైనా వెనుదియ్యమనీ ఇటీవలనే ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఒక బహిరంగ సభలో ప్రకటించారు.

కష్టస్థితిలో రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం ఎంతకైనా సిద్ధమేనని వ్యవసాయమంత్రి వెల్లడించినందుకు సంతోషం. కాని, ప్రస్తుతం ఉదయించిన చిక్కు తొలగడానికి వేరుసెనగపప్పు, వేరుసెనగ నూనె ఎగుమతులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే చాలు.

దేశంలో ప్రజావసరాలకు కావలసిన దానికంటె ఎక్కువగా సరుకు నిలవవుండడం చేత ఆంధ్ర వాణిజ్య మండలి సూచించిన విధంగా ఎగుమతి కోటాలు నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వానికి ఆటంకం వుండదని నమ్ముతున్నాము.

కేంద్ర వాణిజ్య శాఖ ఈ విషయమై సత్వర చర్య పుచ్చుకునేట్టుగా ఆంధ్ర ప్రభుత్వం తగు శ్రద్ధ వహించాలి.

కర్నూలు పట్టణానికి జోగ్ విద్యుచ్ఛక్తి

ఆగస్టు 15 నుంచి సప్లయి ప్రారంభం

కర్నూలు, జూన్ 19—ఈ ఏడాది ఆగస్టు 15 వ తేదీనుంచి ఇక్కడకు 42 మైళ్ళ దూరంలో వున్న ఎమ్మిగనూరు మీదుగా మైసూరులోను జోగ్ జలపాతం విద్యుచ్ఛక్తి ఆంధ్ర రాజధాని కర్నూలు పట్టణానికి సప్లయి కానున్నది.

ఇందుకుగాను కర్నూలు-ఎమ్మిగనూరు మధ్య విద్యుత్ స్తంభాలను పాతడం పూర్తి అయినది. కర్నూలు వైపునుంచి స్తంభాలకు తీగెలు వేయడం ప్రారంభించి, రెండు మైళ్ళ వరకు పని పూర్తిచేశారు. త్వరలోనే ఎమ్మిగనూరు వైపునుంచి కూడా తీగెలువేయడం ప్రారంభిస్తారు.

జోగ్ జలపాతంనుంచి 400 కి లో వాట్ల విద్యుచ్ఛక్తి కర్నూలుపట్టణానికి లభిస్తుంది రాజధాని ఏర్పాటుదృష్ట్యా కనీసం 1200 కిలో వాట్ల విద్యుచ్ఛక్తిఅయినా తమకు అవసరం కాగలదని ఆంధ్ర ప్రభుత్వంవారు మైసూరు ప్రభుత్వానికి వ్రాసినట్టు తెలుస్తున్నది.

కదిరి ధర్మల్ స్టేషన్

అనంతపురంజిల్లా కదిరిలో డీజిల్ ధర్మల్ స్టేషన్ ఏర్పాటు సంబంధించిన పని త్వరలోనే ప్రారంభంకాగలదని విద్యుచ్ఛక్తిశాఖ ప్రతినిధి నేడు తెలియజేశారు దీనికి 5 లక్షల 25 వేలు ఖర్చుకాగలదని 1955 మార్చి నాటికి పని పూర్తికాగలదని తలంచబడుతున్నది. ఇరిగేషన్ సదుపాయాలకు కూడా సరిపోయేటట్టు 500 కిలో వాట్ల విద్యుచ్ఛక్తి ఈ స్టేషన్‌లో ఉత్పత్తి కాగలదట. ఈ స్టేషన్ ఏర్పాటుకుగాను కదిరి అనంతపురం రోడ్డుమీద ట్రావెలర్స్ బంగళాకు సమీపంలోగల స్థలాన్ని నిర్ణయించారు. కొత్త సిబ్బందిని, అవసరమైన పరికరాలను మంజూరు చేశారు కూడా.

గుంటూరులో ప్రభుత్వపు ప్రెస్ స్థాపన

ఏర్పాట్లు పూర్తి కావచ్చినవట

కర్నూలు, జూన్ 19—ఆంధ్రహైకోర్టు 'కాజ్‌లిస్టుల'ను ముద్రించడానికి గుంటూరులో గవర్నమెంటు ముద్రణాలయం స్థాపనకు చేయబడుతున్న ఏర్పాట్లన్నీ పూర్తికావస్తున్నాయి.

ముద్రణాలయం పూర్తిగా స్థాపించబడేటప్పటికి 75,000 రూపాయలు ఖర్చవుతుందని భావిస్తున్నారు.

ఆ ముద్రణాలయంలో రెండు అచ్చు యంత్రాలు, ఒక కటింగ్ యంత్రం ఉంటాయి. అవి మద్రాసులోని గవర్నమెంటు ముద్రణాలయంనుంచి తీసుకొని రాబడ్తాయి.

మద్రాసు హైకోర్టు 'కాజ్ లిస్టుల'ను ముద్రించడానికి ఉపయోగించబడుతున్న ముద్రణాలయం వంటిదే గుంటూరులో స్థాపించబడుతున్నది.

ఆంధ్ర హైకోర్టు కాజ్‌లిస్టులకు సంబంధించిన 60 నుండి 70 పేజీలదాకా ముద్రించడానికి వీలయ్యే యంత్రసామగ్రి అమర్చబడుతుంది. ఈ నెలాఖరుకు ముందుగానే ముద్రణాలయం స్థాపన కార్యక్రమం పూర్తవుతుందని భావిస్తున్నారు

అది పాత అసిస్టెంటు కలెక్టర్ బంగాళాలో స్థాపించబడుతున్నది, అందులో సుమారు 35 మంది కార్మికులు నియమించబడుతారు.

కర్నూలులోని ఆంధ్ర గవర్నమెంటు ప్రెస్, ఆఫీసర్-ఇన్-చార్జి శ్రీ ఎస్. కృష్ణన్ గారు ముద్రణాలయ స్థాపనకు జరుగుతున్న ఏర్పాట్లలో పాల్గొనడానికి నేడు కర్నూలు నుంచి బయలుదేరి గుంటూరు వెళ్లారు.

బొంబాయి నగరంనుంచి తప్ప బొంబాయి రాష్ట్రంలోని ఏ ప్రాంతంనుంచి అయినా మైసూరుకు ఆహారపదార్థాల ఎగుమతికి అనుమతిస్తూ బొంబాయి ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీ చేసింది.

"కొండను త్రవ్వి నెత్తికి ఎత్తడం"

ఏ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఇకముందు 50 కోట్లకు మించి ఖర్చు పెట్టరాదని ప్లానింగ్ కమిషన్ నిర్ణయించినందున నందికొండ విషయమై కొత్త చిక్కు ఏర్పడినట్టు ఢిల్లీ నుంచి వార్త.

ఇండో-చైనాలో శాంతి స్థాపన సంభవమే

చైనీస్ ప్రతినిధి సూచన

జెనీవా, జూన్ 18—ఇండో-చైనాలోని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా: (ఫ్రాన్సు-ఇండో-చైనా ప్రజల యోగక్షేమాల దృష్ట్యా గౌరవప్రదమైన శాంతిని జులై 20 వ తేదీలోగా సాధించాలని కొత్త ప్రధాని నిజంగా కోరేపక్షంలో అది సంభవమే కాగలదని చైనీస్ ప్రతినిధి మిస్టర్ హువాంగ్ హువా నేడు అన్నారు.

ఇండో-చైనాలో యుద్ధవిరమణ సాధనను వారించడానికి అమెరికన్ ప్రతినిధివర్గం మధ్యవర్తిత్వం వహించడానికి మూడుగా ఏరి ప్కారానికి ప్రతిబంధకం కలిగించి యుద్ధాన్ని పొడిగించడం ఒక కారణమని, ఫ్రెంచి ప్రతినిధులు అమెరికా ప్రాబల్యానికి లొంగిపోయి అనిశ్చిత పరిస్థితిలో వుండడం ఒక కారణమనీ ఈ ప్రతినిధి అన్నాడు.

ఇండో-చైనాలోని మూడు రాజ్యాల స్వాతంత్ర్యం సమైక్యతలు ప్రాతిపదికగానే వియత్‌మిన్‌లు తమ ప్రతిపాదనలను చేశారనీ యుద్ధవిరమణకు పిమ్మట ఫ్రాన్సుతో స్నేహపూర్వక సంబంధాలకు యివి పూచీ నిస్తున్నవనీ హువాంగ్ హువా అన్నారు.

ఫ్రెంచి ప్రతినిధివర్గంకూడా యిటువంటి విధానాన్నే అనుసరిస్తే పరిష్కారం సత్వరంగా సాధ్యపడగలదని కూడా ఈయన అన్నాడు

జెనీవా సభకు మెండె-ఫ్రాన్స్

వచ్చేవారంలో వెళ్ళవచ్చునట

పారిస్, జూన్ 18—కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తున్న ఫ్రెంచి ప్రధాని మిస్యూర్ మెండె-ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి పదవిని కూడా తానే స్వీకరిస్తున్నందున వచ్చే వారం మధ్యలో జెనీవాకు స్వయంగా వెళ్ళవచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

"కొత్త మంత్రివర్గం సభ్యులలో పెక్కుమంది పిన్నవయస్కులు. కొత్తవారు వుండగలరు, మంత్రివర్గం పద్ధతే అంతా కొత్తగా వుంటుంది" అని ప్రధాని అన్నారు.

కొత్త ఫ్రెంచి మంత్రివర్గ నిర్మాణం

మండె-ఫ్రాన్స్ చిక్కులు

పారిస్, జూన్ 19— డీగోల్ పార్టీ సభ్యులు పూర్తిగా సమర్థించ నిరాకరించడంతో కొత్త మంత్రివర్గ నిర్మాణంలో మస్యూర్ మెండ్-ఫ్రాన్స్ చిక్కుల నెదుర్కొంటున్నారని తెలుస్తున్నది.

కొత్త ప్రధాని ప్రెసిడెంట్ కోటీకి మంత్రివర్గం జాబితాను నేడు అందజేయవలసివుంది. పాప్యులర్ రిపబ్లికనులు, సోషలిస్టులు నిన్ననే ఆయన మంత్రివర్గంలో చేరడానికి నిరాకరించారు.

జనరల్ డీగోల్ నిన్న పారిస్‌కు తిరిగి వచ్చిన పిదప డీగోల్ పార్టీలోని అయిదుగురు సీనియర్ సభ్యులకు బదులు ఇద్దరు జూనియర్ సభ్యుల సహా ముగ్గురుమాత్రమే చేరగలరని తెలుపబడ్డది. మస్యూర్ మెండె ఫ్రాన్సు లక్ష్యాలను మొత్తంమీద ఆమోదిస్తునే వాటిని సాధించేవరకు నేషనల్ అసెంబ్లీ ఆయనను అధికారంలో ఉప్పే పెట్టకపోవచ్చుననే తాను భావిస్తున్నానని జనరల్ డీగోల్ తన అనుచరులతో అన్నాడు.

ఏడెన్, ఎరిట్రియా, ఇథియోపియా, సూడాన్, ఈజిప్టులలో పర్యటనకై బొంబాయి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పాటిల్ 28 వ తేదీన బయలుదేరివెళ్ళుతున్నాడు.

1958 లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ స్వర్ణోత్సవాన్ని జరపాలని శుక్రవారంనాడు పూనాలో సమావేశమైన 49 వ వార్షిక సమావేశంలో తీర్మానించబడింది.

థాయ్‌లెండ్‌లో సమితి పరిశీలకుల నియోగం

భద్రతాసంఘంలో రష్యాచే వీటో ప్రయోగం

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జూన్ 18—

ఇండో-చైనాతో తన సరిహద్దులో పరిస్థితిని కనిపెట్టిచూడడానికి మిత్రరాజ్యసమితి ఒక పరిశీలకుల జట్టును పంపాలని కోరుతూ థాయ్‌లెండ్ భద్రతా సంఘంలో ప్రవేశపెట్టిన తీర్మానంపై నేడు రష్యా వీటోను ప్రయోగించింది,

సోవియెట్ వీటో ప్రయోగం ఫలితంగా భద్రతాసంఘం థాయ్ తీర్మానాన్ని త్రోసి పుచ్చింది.

అమెరికా ప్రతినిధి మిస్టర్ కాబట్‌లాడ్జి సోవియెట్ వీటోను తీవ్రంగా ప్రతిఘటించారు.

ఒక శాంతి పరిశీలకుల సంఘాన్ని పంపవలసిందిగా ఈ సారి తన ప్రభుత్వం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి విజ్ఞప్తి చేయగలదని థాయ్‌లెండ్ విదేశాంగమంత్రి ప్రిన్స్ వాన్ వైతాయకన్ నేటిరాత్రి జెనీవాలో ప్రకటించారు.

నేడు భద్రతా సంఘంలో తమ ప్రతినిధి తీర్మానంపై రష్యా వీటో ప్రయోగంపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

మిస్టర్ డల్లెస్ విమర్శ

వాషింగ్టన్, జూన్ 18—తమ్యూని స్టు కక్షలు ఆగ్నేయ ఆసియాలో తమ చేతలు పైకి తెలియరాకుండా కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తున్నవనే అమెరికా భయ సందేహాలను నేడు భద్రతా సంఘంలో థాయ్‌లెండ్ తీర్మానంపై రష్యా వీటోను ప్రయోగించడం మరింత ధ్రువపరుస్తున్నదని అమెరికావిదేశాంగమంత్రి మిస్టర్ డల్లెస్ నేడిక్కడ ప్రకటించారు.

మిస్టర్ డల్లెస్ తన ప్రకటనలో ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు:

"థాయ్‌లెండ్‌కు సమితి శాంతి పరిశీలకులను పంపడానికి వీలులేకుండా భద్రతా సంఘంలో నేడు రష్యా వీటోను ప్రయోగించడం మిక్కిలి శోచనీయం.

"శాంతి పరిశీలకుల సంఘానికి నిర్ణయాలను చేసే అధికారం వుండదు. ఆ సంఘం తానుపంపబడిన ఉద్రిక్త ప్రాంతంలో వాస్తవ పరిస్థితులు ఏవిధంగా వున్నవో పరిశీలించి సమితికి, ప్రపంచానికి తెలియచెపుతూ వుంటుంది. అంతే.

"శాంతి ప్రియమైన ఒక చిన్న సత్యరాజ్యానికి ఈ మాత్రపు చిన్న రక్షణను నిరాకరించడం, సుస్థిర శాంతిరక్షణే తన లక్ష్యమని సోవియెట్ యూనియన్ చేసే ప్రకటన లన్నీ అర్థరహితములైన పైపై మాటలు తప్ప వేరేమీ కాదనడానికి మరొక ప్రబల కారణమని వేరే చెప్పనవసరంలేదు."

రైల్వే సర్వీసు కమిషన్

మద్రాసు, జూన్ 18—రైల్వే సర్వీసు కమిషన్‌వారు ఇలా ప్రకటిస్తున్నారు.

"క్యాష్ కౌంటర్స్ పదవులకు అభ్యర్థులు ఎన్నుకొన బడ్డారు. ఎన్నుకొనబడిన అభ్యర్థులకు ఈ విషయం తెలియజేయబడింది ఎన్నుకొనబడిన అభ్యర్థుల జాబితా ఒకటి కార్యాలయంలో వున్న నోటీసు బోర్డులో ఉంచబడింది. ఆఫీసు పని చేసే గంటలలో దానిని చూడవచ్చు."

(1 వ పేజీ తరువాయి)

ఇండియా ప్రభుత్వం విచారణ జరపాలని కూడా ఆయన అన్నారు. నేతాజీ ప్రయాణం చేస్తున్న విమానంలో ఒక కోటి రూపాయలకు పైగా విలువచేయగల నగలు, నాణ్యాలు వున్నవని, ఇందులో ఇంతవరకు లెక్కతేలింది 90,000 రూపాయలేనని ఆయన అన్నారు. తర్వాత శత్రువుకు చెందిన ఆస్తిగా తనకు 10,00,000 చిక్కినట్టు మలయా ప్రభుత్వం ప్రకటించిందని, వాటిని గురించి విచారణ జరపాలనికూడా ఆయన అన్నారు

సింగపూర్‌లో ప్రపంచ యువజన మహాసభ

ఆగస్టు 16 న ప్రారంభం

లండన్, జూన్ 18—ప్రపంచ యువజన సమస్యలను గురించి చర్చించి, పరిష్కార మార్గాలను కనుగొనే నిమిత్తం సుమారు 70 దేశాల విద్యార్థులు వచ్చేనెలలో సింగపూర్‌లో సమావేశం కానున్నారు.

30 సంవత్సరాల వయస్సులోపు యువజనులు ఆగస్టు 16 నుండి 27 వ తేదీలోపుగా సింగపూర్‌లోని ఆంగ్లో-చైనీస్ ఉన్నత పాఠశాలా భవనంలో జరగనున్న ప్రపంచ యువజన మహాసభ ద్వితీయ సమావేశంలో వీరు పాల్గొంటారు.

ప్రజాలపసతి, వలస, విద్యాభ్యాసాది విషయాలలో ఎదురౌతున్న చిక్కుల పరిష్కారానికి యువజన సంస్థలు ఏ విధంగా తోడ్పడేదీ వీరు చర్చిస్తారు.

ఈ యువజన మహాసభ 1948 లో లండన్‌లో 25 రాజ్యాల యువజనోద్యమాలతో ప్రారంభమైంది. ఇప్పుడు దీనిలో 42 దేశాలకు సభ్యత్వం వుంది.

జపాన్, పశ్చిమ జర్మనీ, మరి 20 యితర రాజ్యాలు కూడా సింగపూర్ సభలో పాల్గొనే నిమిత్తం సభ్యత్వానికి దరఖాస్తు చేశాయి.

మలయా, సింగపూర్, ఇండియా, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్, వియత్‌నామ్‌లు ఈ సమావేశానికి తమ ప్రతినిధులను పంపుతున్నాయి లంకనుంచి 26 మంది యువక నాయకులు వెడుతున్నారట.

ఉత్తమోత్తమమైన జెట్ బాంబర్లు

తనకే కలవని మాస్కో ప్రకటన

లండన్, జూన్ 17—ఆధునిక పద్ధతులపై నిర్మించబడిన, అమిత వేగంగా ప్రయాణం చేయగల జెట్ బాంబర్ విమానాలు, జెట్ ఫైటర్ విమానాలు, హెలికాప్టర్‌లు మొత్తం ప్రపంచంలోని కంతటికి సోవియెట్ వైమానిక బలంలోనే ఉత్తమోత్తమమైనవి కలవని మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

సోవియెట్ హెలికాప్టర్‌లు బహుళ ప్రయోజనాలకై వినియోగించబడుతున్నవని, రష్యన్ వైన్యానికి చెందిన ఉద్యోగి ఏ. ఎఫ్. మొజైస్కీ ప్రపంచ చరిత్రలో తొలిసారిగా 1882 లో పెయింట్ పేటర్స్‌బర్గ్ సమీపంలో తొలిసారిగా ఆకాశంలో ఎగిరాడనీ, విమానాలకు తొలిసారిగా జెట్ ఇంజన్‌లను నిర్మించినది రష్యాయే అనీ, ఇప్పుడు సోవియెట్ విమానాలు గంటకు 1,000 కిలో మీటర్ల కంటె ఎక్కువ వేగంతో ప్రయాణం చేస్తున్నవనీ, ఈ ప్రకటనలో వివరించబడింది కూడా.

ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం ఇటీవల నైనిటాల్‌లో జరిపిన సమావేశంలో రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార కాంగ్రెస్ అభ్యర్థులతో పోటీ చేసిన ఎనిమిదిమంది కాంగ్రెస్ వాదులు నాలుగు సంవత్సరాలవరకు కాంగ్రెస్‌నుండి బహిష్కరించబడ్డారు.

ప్రభుత్వానికి బియ్యం సప్లయి

రకం, నాణ్యంపై నిబంధనలు

కర్నూలు, జూన్ 18— ప్రభుత్వానికి సప్లయిచేసే మరబియ్యానికి, దంపుడు బియ్యానికి నాణ్యాన్ని, రకాలను నిర్ణయిస్తూ ఆంధ్ర సివిల్ సప్లయిల కమిషనర్ నేడొక ప్రకటన చేశారు. నిర్ణీతమైన నాణ్యానికి తక్కువగా వున్న బియ్యానికి తక్కువధర చెల్లింపబడుతుంది కూడా. ఈ నిర్ణయం ప్రకారం బియ్యం (1) మంచిరకంగా వుండి, బాగా ఆరివుండాలి (2) గింజరంగులోను, రకంలోను సాధ్యమైనంతవరకు ఒకేరకంగా వుండాలి (3) అట్టే హెచ్చుకాకుండా తగినంతగా పాలిష్ చేసివుండాలి బియ్యానికి మామూలుగా రెండు పాలిష్‌లు పట్టడం అవసరం కాగలదని దీనిలో పేర్కొనబడింది. మిగిలిన వివరాలు ఇలా వున్నవి:—

పెప్పుడు బియ్యం, ముడిబియ్యం, దంపుడు బియ్యంలో నూటికి 10 నుండి 15 వంతుల వరకు నూకలను, గింజ ముక్కపోవడాన్ని అంగీకరించడం జరుగుతుంది. ఆ పైన నూకను బట్టి మణుగుకు అరుపైసలు చొప్పున కోత వుంటుంది.

పచ్చ గింజలు, రాళ్లు, పూక వగైరాలు నూటికి ఒకటి రెండు వంతులు అనుమతించబడుతుంది. అపైన ప్రతి మణుగుకు అణా అరుపైసలు చొప్పున వుంటుంది.

రంగు పోయిన, దెబ్బతిన్న గింజలను నూటికి రెండున్నర వంతుల నుండి అయిదు వంతులవరకు ఆమోదిస్తారు. ఆ తరువాత ప్రతి మణుగుకు అణాకోత వుంటుంది.

తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా, గుంటూరు జిల్లాలలో బియ్యాన్ని మొదటిరకం, రెండవరకంగా విభజించి పైన వివరించిన దానికి విరుద్ధంగా బియ్యం వున్నప్పుడు పై మినహాయింపులుకాక మణుగుకు పావలా చొప్పున ప్రత్యేకంగా తగ్గింపు వుంటుంది,

కృష్ణాజిల్లా మొదటిరకం బియ్యంలో ఎర్ర బియ్యం, తదితరరకాల కలగలపు (అది పొలంలో జరిగినా సరే) నూటికి ఆరువంతులకు మించినప్పుడు, ఈ కలగలపు నూటికి 12 వంతులకు మించినప్పుడు మాత్రమే మణుగుకు నాలుగు అణాలచొప్పున ప్రత్యేకమైన కోతవుంటుంది. నూటికి ఆరు వంతులకు మించిన కలగలపు వున్నప్పుడు మామూలుగా జరిగే మణుగుకు అరుపైసల కోతవుంటుంది.

కుటీరపరిశ్రమలకు ప్రోత్సాహం

అప్పులు, సబ్సిడీలు ఇవ్వడానికి ఆంధ్రప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, జూన్ 19—రాష్ట్రంలో అర్హమైన కుటీరపరిశ్రమలకు అప్పులు, సబ్సిడీలు ఇవ్వడానికి ఆంధ్రప్రభుత్వం పరిశ్రమల శాఖవారు నిర్ణయించారు. హెచ్చుమంది పని చూపించడానికేకాక అధికోత్పత్తిని పెంచడానికి కూడా అప్పులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తయారుచేసింది. దానిప్రకారం ప్రతి పరిశ్రమకు ఏకమొత్తంపై 500 రూ. వరకు ఇస్తారు. [illegible] సబ్సిడీలు కూడా ఇవ్వగలరట.

డమ్‌డమ్‌లో ఆపబడిన ఫ్రెంచి విమానం

న్యూఢిల్లీ, జూన్ 19—నిన్న డమ్‌డమ్ విమానాశ్రయంలో నిలిపివేయబడిన ఫ్రెంచి విమానంలోని ప్రయాణీకులకు ఇండో-చైనాకు వెళ్ళడానికి నేడు అనుమతి యివ్వబడగలదనీ, ఆ విమానంలోని కొన్ని సామానులు మాత్రం తనిఖీ చేయడానికి అక్కడ వుంచి వేయబడగలవనీ నేడిచ్చటి అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

రైతులలో విజ్ఞాన ప్రచారం

అధికోత్పత్తి సాధ్యమని డాక్టర్ దేశముఖ్ వివరణ

సిమ్లా, జూన్ 18—నేటి పాయంత్రం ఇక్కడ గోదుమవిత్తనాల పరిశోధక కేంద్రం కొత్త భవనాలకు ఇండియా ప్రభుత్వం వ్యవసాయ శాఖామంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశముఖ్ ప్రారంభోత్సవం జరిపారు.

భారతీయ రైతు సంప్రదాయాలను, పద్ధతులను కొంచెం మార్చి, సరిఅయిన ఎరువులు వేయాలని, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన విత్తులను ఎన్నుకోవాలని సత్వ చెప్పి, ఆ పద్ధతులను అనుసరింప చేయిస్తే భారతీయ వ్యవసాయ రంగం గుర్తుపట్టడానికి వీలులేని విధంగా మారిపోయి ఇప్పుడు దండుగమారి వ్యవహారంగా వున్న దల్లా లాభకారి కాగలదని డాక్టర్ దేశముఖ్ అన్నారు. మేలురకం విత్తులను తయారుచేసి, వాటినే ఎక్కువగా ఉపయోగించేటట్లు చూడ్డం వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తున్నవా రందరికీ ముఖ్యమని, మేలురకం విత్తులను చల్లడంవల్ల దాదాపు పదినుంచి పదిహేను వంతులవరకు అదనపు పంట పండగలదని అన్నారు.

సిమ్లా పరిశోధన కేంద్రంలో గోధుమ తెగుళ్ళ నివారణ గురించి జరుగుతున్న శోధనలకు హర్షం వెల్లడించారు.

కాంగ్రెస్ మహాసభ

ఆహ్వాన సంఘం నిర్మాణం

మద్రాసు, జూన్ 18—నేడు జరిగిన తమిళనాడు కాంగ్రెస్ కమిటీ సమావేశంలో కాంగ్రెస్ మహాసభకు ఏర్పాటుచేసే నిమిత్తం తాత్కాలిక ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడింది.

ఆహ్వానసంఘం సభ్యత్వ రుసుము రూపాయలుగా నిర్ణయించబడింది. [illegible] నుంచి విరాళాలు సేకరించడానికి కమిటీకి అధికారమివ్వబడింది. మహాసభ ఎక్కడ జరిగేది మాత్రం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగిన తర్వాతనే నిర్ణయించబడగలదు. నేటి సమావేశానికి మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ కామరాజ నాడార్ కూడా హాజరైనారు.

గుడియాత్తం బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ కామరాజ నాడార్ పోటీ చేసే సంగతి కూడా చర్చించబడింది. ఈ విషయమై త్వరలోనే నిర్ణయం జరుగుతుంది అయితే ఇక్కడ శ్రీ నాడార్ పోటీ చేయడం కమిటీ సభ్యులలో ఎక్కువ మందికి ఇష్టమైనట్లుగావుంది.

బంజరుల పంపిణీ సమస్యపై అధికారుల చర్చలు

కర్నూలు, జూన్ 18—[illegible]పురం, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలోని బంజరు భూములను పేదలకు పంచి [illegible] అక్కడ పొందిన అనుభవాన్నిబట్టి ఇతర జిల్లాలలో కూడా భూముల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరిపించగలదని చెప్పబడుతున్నది.

ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు, రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఓ పుల్లారెడ్డి ఇక్కడకు వచ్చినప్పుడు డిప్యూటీ ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు కూడా వీరితో సంప్రతింపులు జరపగలరని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

అమ్మకంపన్ను చెల్లింపునుంచి మినహాయింపు

కర్నూలు, జూన్ 18—ఆహార వస్తు సేకరణ ఉత్తరువు (1952) క్రింద రైతు పొందిన పత్రకులు ప్రభుత్వానికి అమ్మకం పన్ను చెల్లించడాన్ని మినహాయిస్తూ ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది. అవే బియ్యం, ధాన్యాదుల విషయంలో ఈ అన్ని అమ్మకాలకు ఇదివర్తిస్తుంది.

పారిశ్రామిక తగాదాలో తీర్పు

కర్నూలు, జూన్ 18—విజయవాడ శ్రీ కన్యకా పరమేశ్వరి వేరుసెనగ మిల్లుల కంపెనీ మేనేజిమెంటుకు, కార్మికుల మధ్య ఏర్పడిన తగాదాలను విశాఖపట్నం ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ విచారించి తీర్పు చెప్పింది. ఏ కార్మికునికి కూడా ఎటువంటి నష్టపరిహారమైనా చెల్లించ నవసరం లేదని ఆ తీర్పులో పేర్కొనబడింది.

వస్త్రాలపై కంట్రోల్ రద్దు విషయమై [illegible]నాడు బొంబాయిలో జరిగిన టెక్స్[illegible] కమిటీ సమావేశంలో చర్చించబడింది.

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్ 1953 సం. 54 వార్షికనివేదిక చూస్తే ఆకంపెనీ చరిత్రలో నూతన అధ్యాయం ప్రారంభమైనట్లు తెలుస్తుంది. ఈ ఏడాది దాదాపు 2 1/2 కోట్ల రూపాయల వ్యాపారాన్ని నడిపారు. ఇంత హెచ్చువ్యాపారం ఈ కంపెనీ చరిత్రలో నేటి వరకు జరగలేదు. అందులో సరావరి అమ్మకాలు 163 లక్షల నుంచి 192 లక్షలవరకు పెరిగినవి. మధ్యప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలనుంచి పెద్ద పెద్ద ఆర్డర్లువచ్చినవికూడా. ఈ ఏడాదిలో పండదార మెషినరీ, యంత్రాలకు డంకన్ స్టూవర్టు అండ్ కంపెనీ లిమిటెడ్ ఎక్స్‌రే పరికరాలకు పికర్ ఇంటర్నేషనల్ కార్పొరేషన్ (యు. ఎస్. ఏ) వెల్డింగ్ ఆలాయ్స్‌కు యూటిక్ ఇంటర్నేషనల్ ఎస్. ఏ. పనామావారి స్వీంలు కూడా వీరు ఈ ఏడాది పంపిణీదారు.

ASAFIYAH ... HYDERABAD

ఆంధ్రప్రభ వివిధ వ్యాసానుబంధం

అయిదువేల ఏళ్లనాటి "సూర్యనౌక"

ఈజిప్టు రాజు చెవోప్స్ స్వర్లోక యాత్రకోసం తన సమాధిలో భద్రపరచుకొన్నదాని వివరాలు

ఆది మానవుని మృత్యుభయం, అమరత్వ వాంఛ వెర్రితలలు వేశాయని "విజ్ఞానం" వెన్నుతన్నిన నేటి బుద్ధిజీవులు కొందరు విడ్డూరాలు పలుకవచ్చు. కాని, ఈ భయం, ఈ వాంఛ నేలనాలుగు చెరగులా సంస్కృతీ వైవిధ్యానికి నారులు పోయడం మరువరాని మాట.

ఆది మానవజాతి తన పరిసరాల స్వరూప స్వభావాలేమిటో తెలియక చీమచిటుక్కుమన్నా చెల్లా చెదరై పారిపోయే స్థితినుంచి, తెంతు తెలియనిదేదో తనను ఆడిస్తున్నదనే నమ్మకం కలిగిన తర్వాత, తనేకాదు. "భీషాస్మాద్వాతః పవతే, భీషోదేతి సూర్యః" (దీని భయంవల్లనే గాలి వీస్తున్నది, దీని భయం వల్లనే సూర్యుడు ఉదయిస్తున్నాడు) అని తన భయాన్ని తన పరిసరాలకుకూడా ఆపాదించే దశకువచ్చి, "అస్మిన్‌లోకే ప్రతిష్ఠానీతి, అస్మిన్నేవలోకే ప్రతిష్ఠతి" (ఇక ఎక్కడికి కదలను, దేనికి భయపడను. ఈ లోకంలోని శాశ్వతంగా ఉండతలచాను. ఈ లోకంలోనే శాశ్వతంగా వుంటాడు) అనే పరిణామానికి, నిశ్చయానికి వచ్చినపుటి అవాంతర దశలు సంప్రదాయంగా, సంస్కృతిగా, శాస్త్రంగా, కళలుగా, సాహిత్యంగా శాఖోపశాఖలై సాక్షాత్కరించాయి. భయం, అమృతం మేళవించిన భావుకతలో ఈ విశ్వమంతా అవాఙ్మానస గోచరుడైన విరాణ్మూర్తి స్వరూపంగా భావించడం, మనః పదార్థాన్ని మదింపు వేసిన తర్వాత దానిని ఆకసంలో తేలాడే చలువల రాజుతో పోల్చి 'చంద్రమా మనసోజాతః' అని కవితలల్లడం ఎంతటి భావనాపటిమ? నశ్వరంగా శాశ్వతత్వం సంభవంకాదని విరాళపడినా ఏదోరీతిగా- సప్త సంతానాలతోనన్నా- తనను నిలదీపుండదలచడం ఎంతటి సంకల్పసిద్ధి? ఇదే అమరత్వవాంఛ, జిజీవిష అత్యంత ప్రాచీనకాలంనుంచి సంస్కృతీ సౌరభాలు, విజ్ఞాన దీధితులు విరజిమ్మిన ఈజిప్టు ప్రాచీన వాస్తుశిల్పావశేషాలలోను ప్రస్ఫుటమౌతున్నది

ఈ శాశ్వతత్వవాంఛ ఈజిప్టులోవున్నట్టు [illegible]నికి ఆధారాలు సమాధులు. సమాధులలోపడిన పెక్కు విచిత్రవస్తువులు [illegible] చరిత్ర పరిజ్ఞానానికే మేలుబంతు లయాయి

ఈజిప్టులో మరణించినవారికి ఖనన సంస్కారము చేయడం ప్రాచీనాచారం. శవాన్ని తోటలోగాని, చాపలోగాని చుట్టి గొయ్యితవ్వి శవాన్ని వుంచి, మరణించినవ్యక్తికి సంబంధించిన అన్నివస్తువులు ప్రక్కనపెట్టి ఇసుక కప్పివేసేవారు. ఈ సమాధులలో అమూల్య వస్తువులుకూడ వుంచేవారు. ఈజిప్టు వాతావరణం తడిలేక పొడిగా వుండడంవల్ల ఎడారులలో ఎండిన ఎడారుల ఇసుక తగిలి శవాలుగాని, ఇతర వస్తువులుగాని సహజంగా చెడేవికావు. సమాధుల దోపిడీగాండ్రు వాటిని తవ్వితీసి, వస్తువులను దొంగిలించినప్పుడు శవాలను బైటికి పారేసేవారు. దానితో శవాలను పెక్కు చెదరకుండా వుంచడానికి వీలున్నదనే భావం ప్రజలకు కలిగింది. ఈ భావం "మమ్మీల" సంప్రదాయానికి దారితీసింది.

ఈ సంప్రదాయం క్రీస్తుకు పూర్వం నాలుగు సహస్రాబ్దాలనాడు ఈజిప్టును పాలించిన మొదటి రాజవంశం కాలానికే పాతుకుంది. దీని వుద్దేశాలు రెండు: (1) భౌతిక దేహాన్ని రక్షించడం, (2) మరణించిన వారి పోలికలను, వారి ఆత్మీయ వస్తువులను భద్రపరచడం. తాము పవిత్రంగా భావించిన మృగాల శవాలను కూడా "మమ్మీలు" చేయడంకద్దు. ఇలా దేహాన్ని రక్షించడం మరణించిన వారి పారలౌకిక యాత్రకు తోడ్పడుతుందనే విశ్వాసం దీనికి మూలకారణం.

మమ్మీ అనే పదానికి మూలం "ముమియాయి" అనే పార్శీపదం, దీని మూలార్థం మైనం అని. తర్వాత దీనికి తారు, బంక అనే అర్థాలు రూఢమయాయి. శవాన్ని భద్రపరచడానికి మొదటి రోజులలో తేనెమైనం పూసేవారు. జ్ఞానం పెరిగిన కొద్దీ రసాయన ద్రవ్యాలు వాడినా, మమ్మీలను ప్రాచీనపదమే ఈ పద్ధతికి రూఢమైపోయింది.

ఈ మమ్మీల సమాధులు క్రమంగా 'పిరమిడ్' అనే మహోన్నతంగా, కూచిగావుండే స్తూపనిర్మాణానికి కారణమయాయి. మొదట సమాధి పొడుగాటి మామూలు గొయ్యి. ఇది క్రమంగా చతురస్రాకారమైన నేలమాళిగ అయింది. ఈ నేలమాళిగలో శవాన్ని— మమ్మీని— దానికి సంబంధించిన వస్తువులను వుంచి పైన కర్రలు పరచి మట్టి ఇసుక కప్పేవారు. క్రీస్తుకు ముందు నాలుగువేలేళ్ళనాడు పాలించిన మొదటి రాజవంశంకాలంలో కర్ర చౌకట్లు దించడం దానిపై మట్టిగుట్టపోయడం. తర్వాత పిట్టగోడ కట్టి, వాటిని రాళ్ళతో కప్పడం, గోడలు ఎత్తయి పిరమిడ్ రూపం పొందడం సమాధి క్రమపరిణామం. పిరమిడ్లు గుంభనంగా వుండే మట్టివి, చతురస్రాకారంగా వున్నవి రాతిబిట్టలాలు. మొదటి పిరమిడ్ ఫా-ఘ్-రా వంశంలో నిర్మించబడింది.

జోసర్ అనే రాజుకాలంలో ప్రారంభమైన [illegible] ఆయన మరణించిన 100 సంవత్సరాలలో గొప్ప అభివృద్ధి చెందింది. నాల్గవ వంశపు రాజైన ఖుఫూ (చెవోప్స్) గిజా అనేచోట పెద్ద పిరమిడ్ కట్టించాడు. దీనిఎత్తు దాదాపు 450 అడుగులు ఇది పెద్ద పిరమిడ్‌లలో రెండవది. ఇది వాస్తుగణిత శాస్త్ర పాండిత్యానికి పరకాష్ఠ.

ఈ సమాధులలో మరణించినవారి పరిసరాల నిత్యజీవిత సంఘటన చిత్రాలు చెక్కడం, చిత్రించడం మామూలు. మరణించిన వారి విగ్రహాలూ నిర్మించేవారు. ఖా-ఫ్-రా, మెన్‌కావుల్ రాజుల విగ్రహాలు దీనికి తార్కాణం. సహజ దృష్టి వున్నట్టు కనిపించడంకోసం కంటికి గాజు, స్ఫటికం, అద్దం వాడేవారు. 5 వ 6 వ రాజవంశాలలో పిరమిడ్లపై ఆధ్యాత్మిక విషయాలు చెక్కడం ప్రారంభమైంది. 6 వ రాజవంశపు పేపే 1 వ హిరకొక్ పోటిస్ రాజు, ఆయన కుమారుని రాగి విగ్రహాలు కైరోలో వున్నాయి.

నైల్‌నది లోయలో దొరికిన రాతి యుగం నాటి వస్తువులలో చెకుముకి రాతి ఆయుధాలు, చేతి గొడ్డళ్లు వున్నాయి. తర్వాత దొరికిన మట్టిపాత్రలమీద లేత ఎరుపు రంగుపై తెల్ల చిత్రాలు వున్నాయి. ఓడతెడ్ల చిత్రాలు, రకరకాల మృగాల, మనుష్యుల చిత్రాలున్నాయి.

తర్వాత వాడకానికి వచ్చినవి రాగి వస్తువులు. ఇవి ఎప్పుడు వచ్చాయో స్పష్టంగా చెప్పడం కష్టం. క్రీస్తుపూర్వం నాలుగువేల సంవత్సరాలనుంచి క్రీస్తుపూర్వం 4 వ శతాబ్దిలో అలెగ్జాండరు దాడి చేసినప్పటివరకు 26 రాజవంశాలు ఈజిప్టును పాలించాయి. వీటిలో 12 వ రాజవంశం వరకు రాగి వస్తువులు వాడకంలో వున్నాయి. సిరియనులు తరచు దాడి చేయడంవల్ల ఈజిప్టువారు రాగి ఆయుధాలు అభివృద్ధి పరచుకున్నారు. మొదటి ఆయుధం ముక్కోణపు బాకు.

రాజవంశాల ముందునాటి—క్రీస్తుపూర్వం 5వేలముందు-సమాధుల్లో చేతులెత్తి ఏడుస్తున్న స్త్రీల చిత్రాలు, కనిపించాయి—చేతులకు పద్మ బొట్లున్నాయి. గడ్డాల మనుష్యుల చిత్రాలున్న ఏనుగు దంతాలు దొరికాయి. దువ్వెనలు దొరికాయి.

ఈజిప్టులో గాడిద, ఒంటె ఎక్కడబడితే అక్కడ కనిపించే జంతువులు. కాని ఒంటె



ఈజిప్టును 5000 సంవత్సరాలక్రితం పాలించిన నాల్గవ రాజవంశపు రాజు ఫరావా చెవోప్స్ గిజాలో నిర్మించిన పిరమిడ్‌కు దక్షిణంగా భద్రపరచిన "సూర్యనౌక" ఊహాచిత్ర మిది. దీనిని గిజా పురాతత్వ శాఖ డైరెక్టర్ కమాల్ ఎల్-మలఖ్ గడచిన నెల 26 వ తేదీన అకస్మాత్తుగా కనుగొన్నాడు. ఈ దృశ్యం దక్షిణ భాగంనుంచి రచించబడింది. వెనక కనిపించేవి నౌకను భద్రపరచిన స్థలం నడికప్పుగావాడిన సున్నపు రాతిబండలు. ఓడపైభాగం మధ్యన నల్లగా కనిపించేది మలఖ్ వూహించిన చెవోప్స్ విగ్రహం.

("న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో)

ప్రాచీనచిత్రాలలోగాని, శిల్పాలలో గాని లేదు దున్నపోతుకూడా పాత బొమ్మలలోలేదు ఎద్దు, మేక, గొర్రె పంది, కుక్క, పిల్లి, బాతు, కనిపిస్తున్నాయి. వింతగొర్రెకు ఉదాహరణం ఖునుందేవత. దీవితల గొర్రెపోతులు తల. గుర్రం, కోడి పవిత్ర జంతువులుగా భావించబడలేదు. 18 వ రాజవంశంలో- క్రీస్తు పూర్వం 1700-గుర్రం వాడకానికి వచ్చింది, సివంగి, తోడేలు నక్క పాతవి. తోడేలు, నక్క పవిత్ర మృగాలుగా భావించబడ్డాయి. సమాధులను నక్క తవ్వివేయకుండా పూజిస్తున్నట్టు చిత్రాలు, శిల్పాలు వున్నాయి.

మన ప్రాచీనులు తేనెను గురించి వివరించి గానంచేశారు. "మధువాతాఋతాయతే. మధుక్షరంతి సింధవః. మధుమాన్నో వనస్పతిః మధుమాగుం అస్తుసూర్యః మధునక్తముతోషసి, మాధ్వీర్గావో భవంతునః" అని. కృత్తికా నక్షత్రం తేనెతెట్టులాగ వుందని వర్ణించారు కూడా. (తస్యమధ్యే మధ్య ఉత్సః) ఈజిప్టులోను తేనె పరిశ్రమ అతిప్రాచీనమైంది ఒకరాజు బిరుదు "బియాటి" అని. తేనెటీగ కాపాడేవాడని దీనిఅర్థం.

ఓడలు

ఈజిప్టులో నౌకాయానం రాజవంశాల పరిపాలనకుముందే—క్రీస్తు పూర్వం ఐదువేలేండ్లనాడే-వుంది తెడ్లతో నడిపే నౌకలు తెరచాపలుకలవి, లేనివి, చాపు తెరచాపలు గలవి-రకరకాలు వుండేవి. ఇవి ఫొనీషియా (లెబనాన్)నుంచి ఈజిప్టుకు కలప తెచ్చేవట ఎర్రసముద్రంలో ఒకసారి ఓడ తగిలి. లెబనాన్‌కు, గెబెల్‌కు యాత్రికులు వచ్చారట. కాని ఈ ఓడలు బాబిలోనియాకు, ఇండియాకు వెళ్ళేవో లేవో తెలీదు. బాబిలోనియా నావలు మాత్రం రాళ్ళకోసం ఎర్రసముద్రంవరకు వచ్చేవి. మూడవ రాజవంశంలో పెద్దనావ మధ్యధరాసముద్రంలో ప్రయాణం చేసేది. నావలకు 'సూర్యమండలకాంతి', 'కాంతినౌక' "నయాన్ మహానౌక" వంటి పేర్లుకూడా వుండేవి. 18 వ రాజవంశపు హట్‌షిప్‌సూత్ కాలంలో నౌకాయానం విశేషంగా సాగింది.

సూర్యనౌక

సమాధులలో ఇతర వస్తువులతోపాటు నౌకల మట్టి నమూనాలు కూడా దొరికాయి. వీటి అంతర్యం మొదట పురాతత్వ వేత్తలు గ్రహించలేకపోయారు. ప్రాచీన ఈజిప్టు ప్రజల కర్మకాండలో ఈ సమాధులకు, నావల నమూనాలకు సంబంధం వుంది. ఈ రెండింటిదీ ఒకే ఉద్దేశం.

మహాపురుషుల మరణానంతరం వారి ఆత్మ సూర్యమండలాన్ని భేదించుకుని వెళ్ళుతుందని మన ప్రాచీనులు నమ్మినట్టే, ఈజిప్టు ప్రాచీనులు కూడా మరణానంతరం తాము కూడా సూర్యునితోపాటు ప్రయాణం చేసే దివ్య శరీరులకు తోడ్పడవచ్చునని భావించేవారు. ఔర్ధ్వదైహిక యాత్రకు వుపయోగపడే నావల ప్రతికృతి ఈ సమాధులలోని నౌకల నమూనాలు.

ఈజిప్టులో ఎక్కడ చూచినా ఎడారులు. రాకపోకలకు నైలునది తప్ప గత్యంతరం లేదు. కనుక ఇహజీవితంలోను, పరలోక జీవితానికి ఓడే ఏకైక ప్రయాణ సాధనమని ప్రాచీనులు భావించడం సమంజసమే. నైలునది ఈజిప్టు ప్రజల జీవితంలో భాగం. వారి జీవిత సమైక్యానికి, సంస్కృతీ సమన్వయానికి కారణమైంది. ప్రాచీనులు నైలునది బంకమట్టితోను, దాని తీరంలోని రెల్లుతోను ఇళ్లు కట్టుకునేవారు. తర్వాత వచ్చిన రాతి కట్టడాలకు వాడిన రాయి కూడా ఈనైలునది మీద రవాణా అయినవే.

తుంగ, రెల్లు మునిగేవి కావు గనుక ప్రాచీనులు వాటిని మహాద్భుత వస్తువులుగా చూచేవారు. దాన్ని మోపులు కట్టి నావలుగా వాడేవారు. అవే తర్వాత రకరకాల నావలకు వరవడి అయాయి. కనుకనే నావకు ఈజిప్టు జాతి జీవితంలో ప్రాధాన్యం.

మెనేస్ అనే రాజు ఎగువ, దిగువ ఈజిప్టుల సమైక్యం సాధించిన తర్వాత రాజవంశీయుల సమాధులలో రెండు జతల నావలు కనిపించేవి రెండు ప్రాంతాలలోను వేరేవేరే దేవతలుంటారు గనుక ఎగువ రాజుకొక్క జత నావలు. దిగువ రాజుకొకటి మరొకటి. వీటికి పగటి నావలు, రాత్రి నావలు అని సంకేతం. "రా" (రవి) దేవత. ఉదయం జన్మించి రాత్రి పాతాళలోక ద్వారంలో మరణించే వరకు ప్రయాణం చేయడానికి పగటి నావలు. రాత్రి నావలు అమరజీవులందరూ అక్కడ రాత్రి నావలకు మారి భయంకర పాతాళ రాత్రి ప్రయాణం చేస్తారు. ఈ నావలు 24 గంటలకు సంకేతమైన 24 ద్వారాలు దాటాలి. ఓసిరిస్ (అనే మృత్యు దేవత) వున్న అబిడోస్‌కు వెళ్ళడానికి 5 వ నావ. "ఖెంట్" "ఖేదీ"అనేవి స్వర్గ, మర్త్యలోక ప్రయాణాలకు వాడే ప్రాచీన పదాలు. ఖెంట్ అంటే నైలునదిలో ఎదురు ప్రయాణం. ఖేదీ అనేది ఖెంట్ అనుకూలపం. నైలునది వెంబడిని దిగువకు ప్రయాణం. ఈ ఎగువ, దిగువ ప్రయాణపు వ్యవహారాలు స్వర్గ మర్త్యలోక ప్రయాణానికి కలిగాయి క్రమంగా. 6 వ రాజవంశం కాలంలో విప్లవం వచ్చి ప్రాచీన రాజ్యవ్యవస్థ భగ్నమైంది. దొంగలు సమాధులను ధ్వంసంచేసి వాటిలోని వస్తువులను దోపిడీ చేశారు. కనుక తర్వాతివారు ఈ సూర్యనావలు పిరమిడ్లకు వెలుపల భద్రపరచడానికి మారు పిరమిడ్లలోపలనే పాతిపెట్టబడ్డాయి కాని ఒక్కటిమాత్ర చెక్కుచెదరని నావ దొరకలేదు.

ప్రాచీన ఈజిప్టుల జీవితం ఆముష్మిక ప్రధానం. ప్రతిరాజా తనకియుండు రాజు చేసిన ఏర్పాట్లు ధ్వంసంకావడం, సమాధులు కొల్లపోవడంచూచి తన ఆముష్మిక యాత్రకు ఎంతో శ్రద్ధ తీసుకొనేవాడు.

మధ్యకాల రాజ్యంలో రెండవ విప్లవం జరిగింది. పిరమిడ్లంటే ధనాగారాలనేభావం దొంగలకు ఏర్పడి, సమాధులు దోపిడీకి గురి కావడంవల్ల తర్వాతివారు సమాధులను కొండచరియలలో దాచేవారు. అక్కడే సూర్యనౌక బొమ్మనో, శిల్పాన్నో చెక్కి సంతృప్తిపడేవారు అలెగ్జాండర్ దాడి-క్రీస్తు పూర్వం 332-తర్వాత సూర్యనౌకల సంప్రదాయంపోయింది.

ఖుఫూ రాజు 'సూర్యనౌక'

ఈ సంప్రదాయం సంగతి ఎలావున్నా దీనితో నౌకా నిర్మాణం 4 వ రాజవంశంలోని ఖుఫూ (చెవోప్స్) కాలంలో (క్రీస్తుపూర్వం 2900-2750), పరకాష్ఠ చెందింది. కనుకనే సమాధులనుంచి వాటిని దొంగలు అపహరించేవారు.

ఖుఫూరాజు కట్టించిన గిజాలోని పిరమిడ్ పరిసరాలలో దొరికిన ఖుఫూ సూర్యనౌక ఆనాటి నౌకానిర్మాణకళ ఎంత పరకాష్ఠచెందిందో తెలుపుతుంది. ఆయనకు సంబంధించిన విగ్రహాలు, ఈజిప్టువారు పవిత్రంగా భావించి మంత్రాలు వ్రాసిపెట్టుకునే రెల్లుగుజ్జు, నిత్యజీవిత వస్తువులు ఏమీ దొరకలేదు ఈ ఒక్క నావ తప్ప. ఈ నావగూడా అత్యాశ్చర్యంగా లభించింది. ఈ నౌకను కనుగొనడం ఈజిప్టు చరిత్రలోనే విప్లవం వంటిదని ఈజిప్టు పురాతత్వ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

దీనిని మే 26 వ తేదీన గిజాలోని పురాతత్వ శాఖ డైరెక్టరీ మిస్టర్ కమాల్-ఎల్ మలఖ్ కనిపెట్టారు. దాదాపు 450 అడుగుల ఎత్తున ఖుఫూ కట్టించిన పిరమిడ్ చుట్టూ యాత్రికుల సౌకర్యంకోసం రోడ్డు వేయించడానికి ఇసుక నులిమివేస్తుండగా కింద ఖంగు ఖంగుమంది. పరిశీలించగా 150 గజాల సున్నపురాళ్ళ కప్పు కనిపించింది. ఈ సున్నపురాయి బరువు 15 మొదలు 19 టన్నులవరకు వుంటుంది. ఇక్కడ ఖుఫూ సూర్యనౌక వున్నట్టు రెండు సంవత్సరాల క్రితం ఒక రాతిపై కనిపించిన జంతులిపి మూలంగా శాస్త్రజ్ఞులు వూహించారు. కాని, దాని ఉనికి ఇక్కడేనని తెలీలేదు. మలఖ్‌కు ఆనౌక ఇక్కడే వుందని స్ఫురించింది.

ఈ సున్నపురాతి వసారా ఖుఫూ పిరమిడుకు దక్షిణాన 25 అడుగుల దూరంలో పూర్వ పశ్చిమంగా వుంది. మలఖ్ దానిపై పేరుకుని వున్న ఇసుక మట్టి తీయించగా నడపకప్పు ఉత్తరపు కొన కనిపించింది. ఈ నడపమధ్యకు సరిగా ఒకగోడ వున్నట్టుంది. నడపకు పిరమిడుకు మధ్యన దక్షిణోత్తరంగా ఒక రాయి వేయబడడంవల్ల నడప వేరైపోయింది. నడపటూర్పు భాగం మధ్యకు మెట్లు రాతిలో తొలచబడి వున్నాయి. మెట్లు ఇంకా పూడిపోయివున్నాయి కనుక వసారా తూర్పు పడమర భాగాలలో రెండు నౌకలు వుంటాయని పరిశోధకులు ఊహిస్తున్నారు రాతినితొలచి రెండు నావలు వాటిలో భద్రపరచినట్టు స్పష్టమైనది. మలఖ్ ఈ రాతికప్పులో ఒక రాయిని తొలిపించి తలమాత్రం దూరదగినంత సందుచేసి, మొదట అద్దం తెప్పించి వెలుతురు ప్రతిఫలింపజేసి తొంగి చూచాడు. మలఖ్ సంతోషానికి మేరలేదు. "ఐదువేల సంవత్సరాలనాటి ఖుఫూరాజు పరలోకయాత్రకు భద్రపరచిన సూర్యనౌకలలో ఒకదానిని మే 26 వ తేదీన చూచేభాగ్యం తొలిసారిగా నాకు కలిగింది."అని సంతోషం చాటు.

"తొంగిచూడగానే మాకుసుగంధం-బహుశా ధూపధూమ-ఐదువేల సంవత్సరాల ధూపధూమం. మానాసాపుటాలకు సోకి ఆనందపరవశులయ్యాము. ఈజిప్టు ప్రాచీనులు పవిత్రంగా భావించే ఉమందర, దేవదారు చెక్కల కమ్మని వాసన వచ్చింది"అన్న మలఖ్ మాటల లోనే ఓడ సంగతి వినండి

"మొదట సూర్యోదయానికి ముందున్న ఆకాశం లాగ అంతా తెల్లగా కనిపించింది. తర్వాత ఏదో గోధుమ రంగు వస్తువు సరిగ్గా అడ్డుముగున కనిపించింది. కళ్ళు మరింత నిచ్చి చూచాను, బోంలపిమైనా కనిపిస్తుందా అని. కింద కనిపించిన గోధుమ రంగు భాగం నుంచి కోలగావున్న ఆకారం కనిపించింది. ఆ ఆకారం ఇంకా నాకు కనిపించని చీకటి లోకి చొచ్చుకుపోయి వుంది. కోలగా వుండే వస్తువు ఓడ తెడ్డని తోచింది. "ఓడ, ఓడ" ఎందుకలా నిలుచుకుని వున్నారు. ఫ్లాష్ లైట్ తీసుకురండి. లేకపోతే అద్దమవ్వా తెండి"అని కేకలు వేశాను. ఆ అద్దపు కాంతిలో మొదట నాకు కనిపించింది. మూడుగజాల దూరంలో ఎదుట ఒక ఎర్రటి గుర్తు. ఇది జంతులిపికాదు. నాముందు కనిపిస్తున్న కలప పైభాగంలో దెక్కు దాండినీ, దానికి కట్టిన పగ్గాలు, మరి నాలుగు తెడ్లనంటివి కనిపించాయి. "పూర్తిగా నౌక, ఎవరూ తాకలేదు" అని కేకవేశాను. మొత్తం ఆరు దెక్కులు కనిపించాయి."

ఓడ పొడువు దాదాపు 150 అడుగులు. (40 మీటర్లు) చెవోప్స్ (ఖుఫు)కు సంబంధించిన అన్ని వస్తువులు అపహరించబడ్డాయి. ఇదొకటే మిగిలింది కనుక ఇది అతి ముఖ్యమని పరిశోధకులంటున్నారు. ఇదివరకు దొరికిన జంతులిపిలో ఇవన్నీ ఎక్కడోవున్నాయని ఊహించడం మాత్రమే. కనుక ఈ ఓడలో ఈ నాలుగవ వంశం రాజుకాలపు మంత్రాలు వ్రాసిన రెల్లుగుజ్జు కాయితాలు వుండవచ్చని పరిశోధకులు ఊహిస్తున్నారు. ఆసిరిస్, తక్కిన దేవతలు మరణించిన వారికి కాంతి, ఆహారం, ఐశ్వర్యం వినోదం ఇవ్వాలని కోరే మంత్రాలు ఈగుజ్జుపై చెక్కబడి వుంటాయని అనుమానం. 5 వ రాజవంశం వరకు సమాధుల గోడలపైగాని, మమ్మీలపైగాని శాసనాలు చెక్కడం మాన వునికి మించిన విలాసమనే భావం వుండేది.

చెవోప్స్ ఓడమీద కూలిపోయినట్టు అగపడే చాందినీపైన కనిపించే నాలుగడుగుల పొడుగాటి తెడ్డు. నౌకను భద్రపరచిన వసారాపై రాతి కప్పును తొలిచివేసిన రంధ్రంలో కెమెరాను పెట్టి ఈ ఫోటో తీయబడింది. మలఖ్‌కు మొదట కప్పు సందుగుండ కనిపించిన గోధుమ రంగు వస్తువు ఈ ఓడ తెడ్డే

("న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో)

ఓడవున్న, వసారాకప్పుపై నీలి రంగు "క్రాసు" గుర్తులున్నాయి. ఇవి నక్షత్రాలకు ప్రాచీనుల చిహ్నాలు.

ఈ నావ నిర్మాణానికి దేవదారు కలప లెబనాన్‌నుంచి తెప్పించబడి వుంటుందని మేడి (ఉదుంబరం) ఈజిప్టు లోనిదేనని పరిశోధకులు ఊహిస్తున్నారు. చెవోప్స్ కాలపు కలప ఇంతవరకు దొరకలేదు. ఇదే మొదటిది. మొదటి రాజవంశపు హెల్‌వాన్ రాజు సమాధిలోని సూర్య నౌక శిథిలాలలో కలప మిగులలేదు కొన్ని ముక్కలు మాత్రం కనిపించాయి. దీనినిబట్టి సూర్యనౌకలు ఆత్మ ప్రయాణానికి ఉద్దేశించబడినవి గనుక వీటి ఇతర వస్తువులు వుండవని, వీటిని సమాధిలో వుంచడం, లేదా సమాధిమీద సంకేతాలతో తెలుపడం ఆచారమై వుంటుందని హెల్‌వాన్ తవ్వకాల డైరెక్టర్ డాక్టర్ జాక్‌సాడ్ అభిప్రాయం. కాని, మరణించిన వారు పరలోకయాత్రకు ఇహలోక ప్రతికృతులు, సాధనాలు కాగలవనే నమ్మకం వుండడంవల్ల ఖుఫూ, ఆయన పరివారం-దర్బారు యావత్తూ- ప్రతిమలు, తక్కిన రూపాలు దెక్కులపైన చెక్కబడివుంటాయని మలఖ్ విశ్వాసం.

ఈ ఓడ రూపాన్ని ఫ్లాష్‌లైటు ద్వారా ఫోటోలు తీసిన తర్వాత ఎడారి చల్లగాలి లోపల ప్రవేశించి ఓడ చెడిపోకుండా వసారా కప్పు రంధ్రాన్ని మలఖ్ తిరిగి జిప్సం కలిపిన సిమెంటుతో కప్పివేశాడు.

ఈ నావ పక్కనేవున్న మరొక సూర్య నౌకను త్వరలో కనుగొంటానని మలఖ్ తెలిపాడు.

భారత నౌకా చరిత్రకూడా అతి ప్రాచీనమైనదే. ఋగ్వేదంలో"ఓఅగ్నీ! మమ్మల్ని నావ నదిని దాటించినట్టు నీవు మహార్ణవాలు దాటిస్తున్నావు.(ససః పర్షదతిదుర్గాణి విశ్వా నావేవ సింధుం దురితా త్యగ్నిః) అనే అగ్ని సంస్తవాలున్నాయి. కాని ప్రాచీనమైన నౌకలు లభించలేదు. ఈజిప్టులో ఐదువేల సంవత్సరాల నాటి నావ చెక్కుచెదరక, అప్పటిరంగుతో, వాసనతో, రూపంతో-కనిపించడం. ప్రపంచ నాగరికతా చరిత్రకే నూతనాధ్యాయం. ప్రతి భావుకుడూ, సహృదయుడూ—విశేషించి ప్రాచ్యదేశవాసులమైన భారతీయులం-అందులోను మున్నీరును మోకాలిబంటిగా భావించి విచ్చలవిడిగా ఓడలను పారాడించిన తెనుగువారం గర్వించదగింది.

క్రమంగా కనుమరుగౌతున్న కొండపల్లి శిల్ప సంప్రదాయం

—పునరుద్ధరణకై ప్రభుత్వం తీసికోతగు చర్యలు

రచన

శ్రీ కామఋషి సత్యనారాయణ వర్మ

ఆంధ్రదేశంలో కొయ్యతో పలు విధములైన బొమ్మలు తయారు చేయడంలో కొండపల్లి శిల్పులు సుప్రసిద్ధులు. కొండపల్లి గ్రామం విజయవాడకు చేరువుగా వున్నది. ఇచ్చట చరిత్ర ప్రసిద్ధమైన ఖిల్లా కలదు. ఈ ఖిల్లా ప్రాంతమందలి అడవులలో పొణికి కర్ర విస్తారంగా లభ్యమవుతుంది. ఈ కర్ర బాడిద కర్రవలె తేలికగాను, అంతకన్నా బిగిగాను వుంటుంది. ఈ కర్ర మాను ఎండించి వాటిని చిన్న చిన్న ముక్కలుగా కోసి బొమ్మలు చెక్కుతారు. తయారైన బొమ్మలకు సుద్ద పూత పూసి ఆపైన ఆ బొమ్మలకు తగిన రంగులు వేస్తారు. చేతితో స్వయంగా కట్టుకొనే కొన్ని కలములతో (కుంచె) బొమ్మల రూపురేఖలను బహు సున్నితంగా తీర్చి దిద్దుతారు. ఈ బొమ్మలలో జంతువులు, పురాణ పురుషుల విగ్రహాలు సామాజిక దృశ్యములు, గ్రామీణ వృత్తులు, భవనములుమున్నగువాటిని ముఖ్యంగా పేర్కొనవచ్చు. పల్లె జీవితమునందలి వివిధవృత్తులకు సంబంధించిన బొమ్మలు అతి సహజంగా వుంటాయి. రామ పంచాయతనము, దశావతారములు, రాసక్రీడలు మున్నగు పౌరాణిక విగ్రహములలో హైందవ కళయందు ఉండదగిన ఆదర్శ భావములు స్ఫురిస్తూ వుంటవి. ఏనుగంబారీ బొమ్మలు పూర్వకాలపురాజుల వైభవమును జ్ఞాపకం చేస్తవి. తాడిచెట్టు కల్లుగీయుట మున్నగునవి మిక్కిలి ఆకర్షణీయంగా వుంటాయి. గుడులు గోపురములు, పాఠశాలలు, రచ్చ చావడులు మున్నగునవి బహు రమణీయముగా తయారుచేస్తారు ఈ బొమ్మలను తయారుచేయు విధానములను, రంగులు వేయు పద్ధతులను పరిశీలించిన కళా విమర్శకులనేక మంది వీరి సంప్రదాయము విశిష్టమైనదని, స్వతంత్రమైనదని, పర్యాశయ మెరుగనిదని వక్కాణించారు. ఇంగిలీకము, నీలిమందు, జేగురు మున్నగు ఖనిజ పదార్థముల నుండి సుద్ద కలిపి కావలసిన రంగులను వారే స్వయముగా తయారుచేసి కొందురు అందువలననే ఈబొమ్మల రంగుల కాంతి ఎన్నాళ్ళకూ చెడకుండా వుంటుంది.

ఇవిగాక చిత్రకళకు ఉపవిద్యలుగా వీరిలో అనేక కళలు వర్ధిల్లినవి. పూర్వకాలము రాజుల భోజనములపై పరచెడి బహు సున్నితమైన "కుందనపు రేకు" గృహ పరిశ్రమగా తయారుచేసెడి వారు. ఈనాడు ఈ కుందనపురేకులు లూధియానా నుండి మనకు దిగుమతి యగుచున్నాయి. మన తెనుగు నాట చతురంగముతో పాటు ఒకఅర్ధ శతాబ్దము క్రితము వరకు రాజదర్బారులలోను, శ్రీమంతుల ఇండ్లలోను ప్రచారములోనున్న 'దశావతారీపేక' తయారు చేయుటలో వీరికి ప్రత్యేక నైపుణ్యముగలదు. ఆంధ్ర దేశము నందలి పెక్కు దేవాలయములందలి వాహనములు ఈ శిల్పుల హస్త కౌశలమును చాటునవే. ఇన్ని విధముల శిల్పరచనమును, చిత్రకళను కులవిద్యగా నభ్యసించిన వీరిలో తగిన పోషణ, ఆర్థికస్తోమత, ప్రోత్సాహము లేక ఈ విద్యలు వీరిలో నశించిపోవుతున్నాయి. 20 వ శతాబ్దారంభమునుండి చిన్న చిన్న కుటీరపరిశ్రమలలో వచ్చిన ఆర్థిక చిక్కులవల్ల వీరి పరిశ్రమకు చాల దెబ్బ తగిలింది. విదేశములనుంచి దిగుమతియగుచున్న బొమ్మలు, ఆటవస్తువులతాకిడికి వీరి పరిశ్రమ క్షీణదశయము లేకుండ పోయినది. జీవనోపాధులు గడపక ఈ వర్ణస్థులు ఆంధ్ర దేశమందలి వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయి ఒకరి కొకరు సంబంధ బాంధవ్యములను గూడా కోల్పోయి ప్రత్యేక తెగలుగా కూడా చీలిపోయారు వీరివర్ణ చరిత్ర బ్రహ్మాండ పురాణాంతర్గతమైన వర్ణవైభవ ఖండమందలి మౌక్తికోపాఖ్యానము వివరించుచున్నది. వీరు ఆదిలో ఈశ్వర బాహు సంజనితులైనందున అందరును శైవులై వేదోక్తమగు షోడశ కర్మలు. యజ్ఞోపవీతములు గలిగియున్నారు, ఇటీవల వైష్ణవమత ప్రవిష్టులైన వారు కూడ గలరు. నిముషాంబ యను దైవతమును వీరు కులదేవతగా నారాధింతురు. ఈ విషయములను ధ్రువపరచు మూ దక్షిణ భారత దేశమందలి జాతులను గురించి వ్రాయబడిన గ్రంథమునందు కూడ పేర్కొనబడింది. తంజావూరు మాన్యుయల్సులో గల చారిత్రకాధారముల బట్టి వీరు విజయనగర నాయక రాజులతో పాటు 16 వ శతాబ్దమున తెనుగు దేశము నుండి కొందరు వలసపోయి ఆయా ప్రాంతములలో స్థిరపడి పోయినట్లుగా తెలుస్తున్నది. ఇంకా వీరి వర్ణచరిత్రను తెల్పు తామ్ర శాసనములు కంచి ఏకామ్రేశ్వరుని గుడిలోగలవు. మొత్తంమీద ఒకే జాతి, ఒకే వృత్తి, ఒకే ఆచార వ్యవహారములు గలిగిన వారైనప్పటికిని వీరు వివిధ ప్రాంతములలో వేర్వేరు పేర్లతో మాత్రము పిలువబడుచున్నారు. కొండపల్లిలో వీరిని ఆర్యక్షత్రియులని పిలుస్తారు. ఆ ప్రాంతము మహమదీయుల ప్రాభవమున కొంతకాల ముండుటచేత గాబోలు ఈ నాటికి అచ్చట చిత్రకారులని అర్థమునిచ్చు 'నక్షా' అను హిందుస్తానీ పదముచేకూడ వీరు పిలవబడుతున్నారు. ఉభయ గోదావరి, విశాఖ జిల్లాలలో ముచ్చివారని, జీనిగర్లని వ్యవహరిస్తారు. ఆంధ్రప్రాంతమంతయు ముచ్చివని యనగా చిత్రరచనము, రంగులు వేయడమనే వాడుకలో వున్నది. వీరి మూలపురుషుడైన ముక్తాముని నామము ననుసరించి వచ్చిన మౌక్తిక శబ్దమే ముచ్చి, ముచ్చుగా మారి యుండవచ్చును రాయలసీమ యందలి నంద్యాల, కడప, కర్నూలు, అనంతపురం ప్రాంతములలో వీరిని 'చిత్తారీ' అని వ్యవహరిస్తున్నారు ఇచ్చట వీరిలో కొందరు బంగారు పనియందు కుశలులైనవారు గలరు. చిత్రకార శబ్దమే చిత్తరువువారు, చిత్తారీలుగా మార్పు చెందియుండవచ్చును ఎవరు ఏ ప్రాంతములో, ఏ పేరుతో వ్యవహరింపబడుచున్నప్పటికీ, వంశ చరిత్రలు, కులగోత్రములు, ఆచార సంప్రదాయములు వృత్తులు అన్నీ ఒక్కటిగానే వుంటున్నాయి. వీరిలో చాలమందికి విద్యాభినివేశము తక్కువ. ఆర్థికంగా నిత్య జీవయాత్రలనే గడపుకొనజాలనిస్థితిలోనున్నా వీరు తమ వృత్తులకు తగిన పెట్టుబడులు లేక స్వవృత్తికిదూరులౌతున్నారు కనుకఇందుదహరించిన "ముచ్చి, జీనిగర్, నక్‌షాస్, చిత్రారి" మున్నగు పేర్లనన్నింటిని ఒకే తరగతిలో గుర్తించి వెనుకబడిన తరగతుల జాబితాలో ఆర్యక్షత్రియ చిత్రకారులను పేరున నమోదు చేసిన ఉచితమగు విద్యా సౌకర్యలబ్ధి పొందగలుగుతారు.

1936 లో శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారి ప్రోత్సాహమున ఒక సహకార సంఘమును కొండపల్లిలో స్థాపించి విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి నుండి పెట్టుబడి నిమిత్తమై కొంత ధన సహాయమును సంపాదించారు. ప్రస్తుతం 16 కుటుంబాలవారు మాత్రం ఈ వృత్తిని వదలజాలక కొనసాగిస్తున్నారు. ఏనుగంబారీ మొదలగు జంతువులను చేయడంలోను, దశావతారములు, గ్రామీణ వృత్తులను ప్రదర్శించు చిన్న సెట్లను తయారుచేయుటలోను కుందనపుపని చేయడంలోను నేర్పుగల శిల్పులు వృద్ధులై ఒక్కొక్కరుగా మాత్రం మిగిలియున్నారు. ఆయా ప్రత్యేక కళవారితో సంతమగునను భీతిగలదు. ఈ వర్ణస్థులలోని యువకులు ఈ వృత్తివల్ల జీవనోపాధి గడుపక ఈ విద్యల యందు అనురక్తులు కాకున్నారు. ఇతర ప్రాంతములలో గల వీరు ప్రత్యేకంగా కొండపల్లి వచ్చి కొన్నాళ్లుండి కళ నభ్యసించుటకు గాని, లేదా కొండపల్లిలోనివారు వారి నాదరించి పోషించి విద్యనేర్పుటకుగాని అశక్తులై యున్నారు. ఇట్లు చరమదశయం దున్న ఈ కళను పునరుజ్జీవింపజేసి సంరక్షించుకోవలసిన బాధ్యత ఆంధ్రులైన వారందరిపైన వున్నది. ముఖ్యంగా ఆంధ్ర ప్రభుత్వంవారు జీర్ణకళోద్ధరణకు పూనుకొని ఉపకార వేతనము లిచ్చు పద్ధతిని ఒక ట్రైనింగు స్కూలు (స్కూల్ అఫ్ ఆర్ట్స్)ను స్థాపించి సంరక్షించుట అత్యంత ఆవశ్యక మనిపిస్తున్నది విజయవాడ కో-ఆపరేటివ్ రిజిస్ట్రారు మద్రాసు ప్రభుత్వమునకు (అవిభక్త రాష్ట్రమునకు) ఇదివరలో ఈ పరిశ్రమాభివృద్ధికై ఈ క్రింది ముఖ్య సూచనలను చేశారు:

(1) పరిశ్రమ పెట్టుబడి మూలధనముగా 10 వేల రూ వడ్డీలేకుండా అప్పు మంజూరు చేయాలి.

(2) ఈ కళ ఈ వర్ణస్థులలో నశించి పోకుండా యువకులను ఆకర్షించుటకై ఉపకార వేతనము లిచ్చు పద్ధతిని ఒక ట్రైనింగు స్కూలు (స్కూల్ అఫ్ ఆర్ట్స్) స్థాపించాలి.

(3) వ్యాపార సౌకర్యముల నిర్వహణకగు కనీస నిల్వంది ఇతర ఖర్చులు మున్నగు వాటి కొఱకు సాలుకు ఒక వెయ్యి రూపాయల చొప్పున 10 సంవత్సరములవరకు సబ్సిడీ మంజూరు చెయ్యాలి.

(4) ఈ పరిశ్రమ కవసరమగు కర్ర, రంగులు, పనిముట్లు సరసమైన ధరలకు లభించునట్లుగా చేయాలి. ఈ సూచనల నాధారముగా ఆంధ్ర ప్రభుత్వంవారు పరిశీలించి ఆదరణ యోగ్యమగు రీతిని ఈ జీర్ణకళను పునరుద్ధరించి సంప్రదాయము నశించిపోకుండా కాపాడాలని ప్రార్థించుచున్నాను. ఇదివరలో కేంద్రప్రభుత్వ పర్యవేక్షణలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఆర్ట్స్ ఇన్ ఇండస్ట్రీస్ తరఫున శ్రీ సుధాంసు కుమారరాయ్‌గారు, ఇటీవల అఖిలభారత చేతిపనుల సంఘంవారి తరఫున డి. వి దాతార్‌గారు కొండపల్లి వచ్చి ఈ పరిశ్రమ వివరములను సేకరించి తగు సూచనలు గావించి యున్నారు. కేంద్ర ప్రభుత్వము వారి పంచవర్ష ప్రణాళికలో కుటీర పరిశ్రమ పునరుద్ధరణ ప్రణాళికలలో ఈ కొండపల్లి పరిశ్రమకు గూడా స్థానము కల్పించుటకు పూనుకొందురని ఆశిస్తున్నాను. కొండపల్లిలో స్థానికులైన కళాకారులు వారి పనులు చూపుకొనుటయేగాని వారికి ఈ విధముగా ప్రభుత్వ సహాయ సంపదలనందు సందర్భముల తెలియవు. తెలియుటకు దగిన విద్యాగంధమూ లేదు. ఈ కళా సంప్రదాయముల సంరక్షణము ఏదో ఒక తెగనో, కులాన్నో సమర్థించున్నట్లు గాక ప్రసిద్ధమైన ఆంధ్ర జాతీయ కళా సంప్రదాయ సంరక్షణగా నెంచి పలువురు యువకులనీ పరిశ్రమకు ఆకర్షించవలసియున్నది మిగిలియున్న వృద్ధ శిల్పులకు పరమేశ్వరుడు ఆయురారోగ్యము నిచ్చి రక్షించులోపున కొందరైనను ఆ సత్సంప్రదాయమున కుశలులుగా జేసిన కళ నశించిపోకుండా కాపాడుటకు ప్రభుత్వం, కళాప్రియులు పూనుకొందురు గాక యని విన్నవించుచున్నాను. త్వరలోనే రానున్న వెనుకబడిన జాతుల పరిశీలక సంఘమువారికి (కలేల్కర్ కమిషను) తత్సంబంధమైన ఉద్యమ కార్యకర్తలు వారు సమర్పించనున్న నివేదికలలో ఈ పారిశ్రామికుల పేరును గూడ చేర్చి వారికి తగు విద్యాసౌకర్యములు గూడ కలుగజేసి సంఘోన్నతికి తద్వారా కళోద్ధరణమునకు పూనుకొందురు గాక.



కొండపల్లి శిల్పుల కర్మకౌశలానికి మచ్చుతునక

హైస్కూలు విద్యార్థులకు మిలిటరీ శిక్షణ

యు. పి. ప్రభుత్వం నిర్ణయం

లక్నో, జూన్ 19—యు. పి. లోని 51 జిల్లా హెడ్‌క్వార్టర్ పట్టణాలలోని హైస్కూల్ సెకండరీ పాఠశాలలోని విద్యార్థు లందరికీ మిలిటరీ ట్రెయినింగ్ ప్రణాళికను అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. జాతీయ యువజన దళాలను కూడా సాధ్యమైనన్ని ఎక్కువ పాఠశాలలలో ఈ ఏడాదినుంచి ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించినదట. ప్రస్తుతం ఈ దళాలలో 4,700 మంది వున్నారు

తారాబలం-చంద్రబలం

1954 జూన్ 20 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 26 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి: మిథునంలో సూర్య, బుధ గురు, కేతువులు; కర్కాటకంలో శుక్రుడు; తులలో శని; ధనుస్సులో కుజ రాహువులు. చంద్రుడు మకర, కుంభ, మీన, మేషాలలో.

బంగారు ధర 23, 24, 25 తేదీలలో పెరుగుతుంది.

వేరుసెనగపప్పు నూనె ధరలు 21 తరువాత కొద్దిగా పెరుగుతవి.

మేషం: [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]



డబ్బు, హోదా విషయాలలో యీ వారం కొంత ఆందోళన యేర్పడుతుంది. కొందరు పట్టుదలతో మీకు చిక్కులు కలిగించడానికి పూనుకొంటారు. భగవంతుని దయవల్ల మీ వృత్తి, గౌరవాలకు ఇబ్బందిరాదు. గాని ఈ వారంలో మొదటి మూడు నాలుగు రోజులలో దూర ప్రయాణాలుచేసి, శ్రమపడడమే కాకుండా, డబ్బు కూడా యెక్కువగా ఖర్చు పెట్టుతారు. కుటుంబంలో పిల్లల శుభకార్య ప్రయత్నాలలో అనుకూలత కనబడుతుంది. స్థిరాస్తి, వస్తు వాహనాలు మొదలైనవాటిని సంపాదించుకోగలుగుతారు. వారం రెండవ భాగంలో దూర ప్రదేశాలనుంచి అనుకూల వార్తలు తెలుస్తవి. 23, 24 తేదీలలో బంధువుల విషయమై చింతాకరవార్తలు; డబ్బు ఇబ్బందులు

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]



ఎవరు యెన్ని కుతంత్రాలు పన్నినా చివరకు విజయంలో బయటపడ గలుగుతారు. మీ జీవితాభివృద్ధికి ఆటంకం గలిగించాలని ప్రయత్నించినవారే పరాజయం పొందుతారు. వ్యవహారపు పేచీలు తీరిపోతవి. అధికారులు మొదలైన హోదాగల మనుష్యులు తగిన సమయములో అవసరమైన సహాయం చేస్తారు. మీరు మీ ఆరోగ్యం విషయమై ఈ వారం పొడుగునా జాగ్రత్తగా వుండడం మంచిది. వృత్తి, వ్యాపారాలలో లాభకరమైన స్థానం మార్పులు వస్తవి. స్థిరాస్తి, విలువగల వస్త్రాలు సంపాదించుకొనగలరు. కుటుంబంలో కొన్ని చిక్కు సమస్యలు యేర్పడుతవిగాని, ఆ సమస్యలు వారాంతంలో తొలగిపోతవి. డబ్బు విషయం కూడా తృప్తికరంగా వుంటుంది. 22, 23 తేదీలలో దొంగలవల్ల యిబ్బందులు, అగ్ని, ఆయుధాలవల్ల బాధలు.

మిథునం: [మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3. పా]



ఈ వారం అన్నివిధాలా యోగదాయకంగాను, సుఖపూరితంగాను వుంటుంది. మీకన్నా హెచ్చు స్థితులలో వుండే మనుష్యులు మీరు కోరకుండానే, మీ స్నేహ సహాయాలకోసం మీ వద్దకు వస్తారు. ఈ అవకాశాన్ని మీరు జాగ్రత్తగా ఉపయోగించుకొంటే, చాలా లాభకరంగా వుంటుంది. పిల్లల శుభ, క్షేమ ప్రయత్నాలు అనుకూలంగా నెరవేరుతవి. బంధుమిత్రుల రాకపోకలు కూడా యెక్కువ స్థిరాస్తి వృద్ధిప్రయత్నాలు నెరవేరే అవకాశాలున్నై. ఇతరులవద్ద నుంచి రావలసిన డబ్బు కొంత చికాకు పడినమీదట చేతికి వస్తుంది. ఉద్యోగ, వృత్తులలో మంచి మార్పు వస్తుంది వంచన చేయడానికి వేచివుంటున్న అషాఢభూతుల విషయమై హుషారుగా వుండండి 24, 25 తేదీలలో సంఘ గౌరవం; వృత్తిలో వృద్ధి.

కర్కాటకం: [పునర్వసు 4 పా పుష్యమి, ఆశ్లేష]

పైకి సుఖంగా వున్నట్లే కనబడుతుంది గాని, అశాంతి యెక్కువ ఏ వ్యవహారంలో చేయిపెట్టినా, నష్టాలను, తగాదాలను మోయవలసివస్తుంది ప్రయాణాలు యెక్కువ. కుటుంబంలో మీకు అంతుతెలియని ఖర్చులు కొన్ని వచ్చి పడుతవి. ఇందువల్ల డబ్బుబాధ యెక్కువ అవుతుంది. ఆరోగ్యం సరిగా వుండదు దైవికమైన అనుకూలత కొంత వుండడంవల్ల వృత్తి, వుద్యోగాలలో కొంచెం అభివృద్ధి కనబడుతుంది కాని, అపకార పరాయణులైన యిద్దరు ముగ్గురు మనుష్యులు సదా అశాంతి కలిగిస్తూనే వుంటారు. సుఖంగా కాలం గడవనీయరు. పిల్లలమూలంగాకూడా యీ వారం చికాకు యేర్పడుతుంది. 21, 22 తేదీలలో అనారోగ్యం, యత్నకార్య ఆటంకం, విశేష శ్రమ.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా]

ప్రస్తుతం కాలం అంతగా అనుకూలంగా లేదు అట్లాగని, నిరాశ చేసుకొని పూరుకోడానికి అవకాశం లేదు. ఉద్యోగ, వ్యాపారాలకు యిబ్బందులు వచ్చేటట్లు కనబడుతుంది. కొందరు ఈ చిక్కులను సవరించేటట్లు మీకు కనబడుతూ వుంటుంది కాని, ఈ వారంలో అటువంటి సహాయమేమీ జరగదు. చెవులతో వినడమే గాని, కార్యరూపంలో యేమీ ఫలితం కనబడదు కొన్ని సమయాలలో మనోనిబ్బరం పోతుంది ప్రస్తుతపు చిక్కుల పరిష్కారానికి ఉపయోగపడని పెద్ద ఆలోచనలు లెక్కలేనన్ని మీ మనస్సులో నిండివుంటై. రావలసిన డబ్బు చేతికిరాదు వ్యవహార రంగంలో యే నిర్ణయమూ తేలదు. కుటుంబంలో ప్రశాంతత తక్కువ. 25, 26 తేదీలలో శుభ, సంతోష కార్యాలకై ఖర్చులు; ప్రయాణాలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త, 1, 2 పా.]



ఈ వారం సంసారంలో కొన్ని చికాకులు యేర్పడుతవి. కొద్దిరోజులలోనే ఈ చికాకులు వాటంతట అవే తొలగిపోతవి. కాస్త ఓపిక పట్టండి వృత్తి వుద్యోగాలలో ప్రస్తుతం వున్న పరిస్థితులు, మీ మనస్సుకు భయం కలిగించవచ్చు. కాని, కొద్దికాలం తరువాత, మీకు ఆశ్చర్యం కలిగేటట్లుగా, ఆర్థిక, గౌరవాలలో అభివృద్ధిగల మంచి మార్పులు వస్తవి. విలువగల వస్తువులు, స్థిరాస్తి సంపాదించుకొనగలరు ఈ వారం రెండవభాగంలో అనారోగ్యం చేసే సూచనలున్నవి. అందువల్ల కొంచెం జాగ్రత్తగా వుండండి. ఇతరులను భాగస్థులనుగా చేర్చుకొని ధనార్జన ప్రయత్నాలు చేస్తే కలహాలు; నష్టాలు వస్తవి కోర్టు వ్యవహారాలలో అనుకూలంగా వుంటుంది 22, 23 తేదీలలో గాయాలు, బంధువిరోధం, ధనహాని.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]



గడచిన రెండు, మూడు వారాలకన్నా ఈ వారం కొంతవరకు తృప్తికరంగా వుంటుంది. కుటుంబ పరిస్థితులు తృప్తికరంగా వుంటవి డబ్బు యిబ్బంది తగ్గుతుంది. పిల్లల శుభ, సంతోషకార్యాలు నెరవేరి విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది. ఈ వారమంతా మీరు దేహారోగ్యం విషయమై జాగ్రత్త కలిగి వుండడం అవసరం. వృత్తి, జీవనమార్గాలలో యీ వారంలో కొత్తగా వృద్ధికరమైన మార్పులు వస్తవి. నౌకర్లు మొదలైన పరిజనం పెరుగుతారు స్థిరాస్తి కొనడం యంత్రశాలలు మొదలైన వాటివల్ల రాబడి పెరిగేటట్లు చేయడం; పిల్లల శుభకార్య ప్రయత్నాలను ఒక నిర్ణయానికి తీసుకురావడం జరుగుతుంది. దూరపు ప్రయాణాలు నెరవేరవు 20, 21 తేదీలలో అధికారులవల్ల శుభవార్త; అనారోగ్యం.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]



కొన్ని విషయాలలో గతవారమే మేలనిపిస్తుంది. ఇంతవరకు యెవరు, మీ యిబ్బంది సమయాలలో సహాయము చేస్తూవున్నారో, అటువంటి వారితో తగాదాలు వస్తవి. చిక్కులు యెక్కువ అయిన సమయం ఎవరిలో సహాయం కోరదగునో తెలియదు. వృత్తి, వ్యాపారాలలో గతవారంలో లేని, కొత్త యిబ్బందులు యేర్పడుతవి. హోదాగల అధికారుల ప్రతికూలత, త్రిప్పట యీ వారపు విశేషాలు. దీనికి తగినట్లు, కుటుంబంలో వివాదాలు. తప్పనిసరి పెద్ద ఖర్చులు వచ్చిపడుతవి. మీరు మంచి మాట్లాడినా, అవి యితరులకు తప్పుగా కనుపిస్తుంది. డబ్బు యిబ్బందికూడా యెక్కువే. అందువల్ల యీ వారం చాలా హుషారుగా గడుపవలసి వుంటుంది 20, 21 తేదీలలో విరుద్ధాహారం వల్ల దేహపీడ; పుణ్యకార్యాలలో యిబ్బందులు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ, 1వ పా.]



ఈ వారం గ్రహబలం అనుకూలంగా వుంటుంది. కుటుంబంలో మనశ్శాంతి యేర్పడుతుంది. లోగడ వున్న డబ్బు యిబ్బందులు తగ్గుతవి వృత్తి ఉద్యోగ విషయాలలో ఒక చోటినుంచి మరొకచోటికి మార్పులు వస్తవి. ఈ సంబంధంలో డబ్బు రాబడికూడా పెరుగుతుంది. ఈ వారంలో బంధువర్గంలోని కొందరితో విరోధాలు వచ్చేసూచనలున్నవి. ఈ సంబంధంలో మీరు కొంత ఓర్పు వహించడం మంచిది స్థిరాస్తి అభివృద్ధి ప్రయత్నాలలో యీ వారం కొంత ఆలస్యం జరుగుతుంది. కోర్టు కచేరీ వ్యవహారాలలో విజయసూచనలు కనబడుతవి; కాని, కొంత డబ్బుఖర్చును భరించి, శ్రమకోర్చి తిరగాలి. 23, 24 తేదీలలో బంధువుల వద్దనుంచి అసంతృప్తికర వార్తలు; త్రిప్పట; అసౌఖ్యం.

మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం, [శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

ఈ వారం కూడా అంత బాగాలేదు డబ్బు చిక్కులు యెక్కువ అవుతవి. ఎంతో జాగ్రత్తగా ఆలోచించి ప్రవేశించిన ప్రయత్నం కూడా ప్రతికూలంగా మారుతుంది. వృత్తి వ్యాపారాలలో యీవారం యేమీ అనుకూలం లేదు. డబ్బు యిచ్చి, పుచ్చుకొన్న చోట్ల వ్యవహారాలు పెరుగుతవి. అనారోగ్యంచేస్తుంది గౌరవానికి పెనుగులాటవల్లశ్రమయెక్కువ అవుతుంది. హోదాలోవున్న పెద్దమనుష్యులతో విరోధాలు వస్తవి ఖర్చులుపెరిగి పోతవి. తెలియకుండా యితరుల మోసాలలో తగుల్కొనే సూచనలున్నవి. హుషారుగా వుండండి. 24, 25 తేదీలలో దూరదేశంనుంచి శుభవార్తలు; కొత్త వారి పరిచయం; త్రిప్పట.

కుంభం: [ధనిష్ఠ 1, 2 పా. శతభిషం, పూ. భా. 3 వ పా.]

ప్రతిపనీ, అయ్యేటట్లే కనబడుతుంది కాని, యే పనీ ఒక ఒడ్డుకు చేరదు కలిగేటట్లు కనబడే మేలుకు ఆటంకాలు యెక్కువ ఈ వారం డబ్బు శ్రమ గడచిన వారంకన్నా యెక్కువ కావచ్చు గౌరవానికి లోపంలేదు. వృత్తి వ్యాపారాలలో పైకి కనబడేటంత లాభం వుండదు వ్యవహార సందర్భాలలో అశాంతి, తిరని పేచీలు యేర్పడుతవి అయితే యీ వారం రెండవభాగంలో యీ చిక్కుల కన్నిటికీ కొంత విముక్తి కనబడుతుంది, విలాస, సుఖానుభవాలకై మితిమీరి ఖర్చు చేయవలసివస్తుంది. స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు అనుకూలంకావు మొత్తం మీద అంతగా అనుకూలకాలం కాదు, 22, 23 తేదీలలో తగాదాలు; అనారోగ్యం; గాయాలు.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]



ఆశలతో కాలం గడుస్తుంది. శ్రమ అశాంతి తగ్గవు 'తిన వారికెంత కలిగిన తన కలిమియే తనకు' అన్నమాట మరచిపోవద్దు. ఈ వారం డబ్బు చిక్కులెక్కువ అవుతుంది. బంధువులు, స్నేహితులు రావడంకూడా యీ వారం యెక్కువ వారం రెండవ భాగంలో వస్తువాహనాలవంటి విలువగల వస్తువు మూలంగా నష్టం రావడం, గాయాలు తగలడం, అతియులుగా వుండేవారితో చికాకులు యేర్పడడం జరుగుతుంది కుటుంబంలో కూడా. కొంత చికాకుగానే వుంటుంది. స్థిరాస్తి లావాదేవీలలో యేర్పడిన వ్యవహారాలు ఎటూ తేలక బాధిస్తవి. 21, 22 తేదీలలో పొరపాట్లు చేసి, నష్టం తెచ్చుకొనడం; త్రిప్పట; గౌరవభంగభయం.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి
147. మింట్ స్ట్రీట్, మద్రాసు 1.

ఇండియా దేశమంతటా దొరకును

రక్తక్షీణతముననకు
జండు హెపోఫెర్రమ్.

(HEPO FERRUM

రక్తనాళములకు బలము కలుగ జేయుటలోను, జీర్ణశక్తిని పెంపొందించుటలోను, రక్తక్షయమును నిర్మూలించుటలోను, పురాణజ్వరములను పోగొట్టుటలోను అద్వితీయమైనది. ఇంతియేగాక నూతన రక్తమును, బలమును వృద్ధి చేయును.

ధర 2 ఔ. 2-0-0, 4 ఔ. 3-14-0, 6 ఔ. 5-12-0.

ఆంధ్రదేశమునందలి జండు ఏజంట్లవద్దనున్ను, ఇతర మందుల షాపులలోను దొరకును.

దామోదర్ అండ్ కో.
113, నైనియప్ప నాయకన్ వీధి, మద్రాసు-3.

బ్రాంచి:
10/94, మెయిన్ బజారు రోడ్డు, విజయవాడ.

ZANDU

రూపవాణి

ఫిల్ములతో ప్రపంచ ప్రజల మధ్య సామరస్య వ్యాప్తికి కృషి

"ప్రపంచంలోని వేర్వేరు దేశాలమధ్య సౌభ్రాతృత్వ సాన్నిహిత్యాలను పెంపొందించడానికి చలనచిత్రాలే మహోత్తమ సాధనమని నా విశ్వాసం" అని 30 సంవత్సరాలుగా హాలీవుడ్ బ్రిటన్ లలో చలనచిత్రనిర్మాతగా, నటుడుగా ప్రసిద్ధిపొందిన మిస్టర్ ల్యూ ఐర్స్ మద్రాసువచ్చిన సందర్భంలో అన్నాడు.

ఫిల్ములు జాతి సామరస్య సాధనకు అత్యుత్తమ సాధనాలన్న సంగతి జగద్విదితమైనది. వివిధమత సంప్రదాయ పూజానుష్ఠాన కార్యకలాపాలను నిరూపించదగు చిత్రాలమూలంగా కూడా యీ సామరస్యం సుసాధ్యమని నొక్కి చెప్పవచ్చు.

—రాధాకృష్ణ

తన విశ్వాసాన్ని చలనచిత్రాల ద్వారా నిరూపించడానికే ఆయన పూనుకొని ప్రపంచ పర్యటన సాగిస్తున్నాడు.

ఆగ్నేయ ఆసియా దేశాల ప్రజలు అనుష్ఠిస్తున్న వివిధమతాలను, ఆచార సంప్రదాయ విధానాలను నిరూపించే 'షార్ట్' చిత్రాల నిర్మాణం ఆయన చాలమట్టుకు పూర్తి చేశాడు.

ఈ షార్టు చిత్రాలన్నిటిని ఆ తరువాత ఒకే చిత్రంగా రూపొందించి, ప్రపంచ ప్రజలకు ప్రదర్శించాలని ఆయన సంకల్పం.

"వేర్వేరుదేశాల ప్రజలమధ్య విభేదాలకు, సామరస్య సహకారాల పిలుపుకి మతవిశ్వాసాలే మూలకారణం కనక, ప్రజలు ఒకరినొకరు ఎక్కువగా అర్థం చేసుకోగలగడానికి యివి తోడ్పడుతవనే నా భావం" అని మిస్టర్ ఐర్స్ అన్నాడు.

భౌతిక వాదాన్ని సమర్థించే శాస్త్రజ్ఞుడే అయినప్పటికీ ప్రపంచంలో జరుగుతున్న సంఘటనల అంతర్యాన్ని, ప్రాముఖ్యాన్ని ఆయన గ్రహించ పోలేదు.

సయాం, బర్మా, ఇండోనేసియాలను, ఇండియా వెలుపల గల యితర దేశాలను, ఉత్తర హిందూస్థానంలోని కొన్ని దివ్య స్థలాలను, మద్రాసు వచ్చిన పిదప మహాబలిపురం, కాంచీపురంలను ఆయన దర్శించాడు.

శిక్షు బౌద్ధ, జైన, ఇస్లాం మతాలను తాను పరిశీలించానని, హిందూమత సంప్రదాయాల పరిశీలనలో తాను పెక్కు అవాంతరాల నెదుర్కొనవలసి వచ్చిందని, కొన్ని చోట్ల దేవాలయాల సందర్శనకు అవకాశం లేకపోగా తాను ఆ క్షేత్రాలను గురించి కొంచెం గానే చిత్రీకరించ గలిగానని మిస్టర్ ఐర్స్ అన్నాడు.

అయితే హిందూమత సంప్రదాయాలను తాను గ్రహించ గలగడానికి ఆర్యసమాజం, రామకృష్ణ మిషన్ల వారు విశేషంగా తోడ్పడ్డారని తాను బెంగుళూరు, మైసూర్లను దర్శించ బోతున్నానని మిస్టర్ ఐర్స్ అన్నాడు.

మిస్టర్ ఐర్స్ ప్రయత్నం నిజంగా ప్రశంసించదగ్గది. దక్షిణాత్యులపూజావిధానం-ఆలయ శిల్పం వేరు. ఉత్తరహిందూస్థానంలో అది మరొకవిధం. వంగరాష్ట్రంలో తన్త్రీ విధానం. ఉత్కళంలో మరొకపద్ధతి-ఆయా ప్రాంతాలను దర్శించినపుడుగాని ఆ క్కడి భాషలు కొంతవరకు తెలిసినపుడుగాని అక్కడి ప్రజల ఆచారవ్యవహారాలను మనంగ్రహించ జాలము.

నూ థియేటర్ వారి 'యూతిక్' కిశోర్ సాహూ 'మయూర్ పంఖ్' వంటి చిత్రాలలో మన దేశంలోని యింటివి ప్రదేశాలను దివ్యస్థలాలను మనం తెరపైనైనా చూడగలిగాము.

చిత్రజగతి

విజయావారి "మిస్సమ్మ" చిత్రం షూటింగ్ కొనసాగుతూవుంది ఈ చిత్రంలో శ్రీమతి భానుమతి, శ్రీ దొరస్వామి మున్నగువారు నటిస్తున్నారు.

శ్రీ బి. ఏ. సుబ్బారావు ప్రొడక్షన్స్ వారి "రాజు-పేద" చిత్రం ఈ నెల 25 వ తేదీని విడుదల చెయ్యబడుతూ వుంది.

అంజలి పిక్చర్స్ వారి "అనార్కలి" షూటింగ్ నిర్విరామంగా కొనసాగుతూవుంది శ్రీమతి అంజలీదేవి, సురభి బాలసరస్వతి శ్రీమతి కన్నాంబ, శ్రీ నాగేశ్వరరావు, నాగయ్య, ఎస్. వి. రంగారావు మున్నగువారు నటిస్తున్న చిత్ర మిది. సంగీత దర్శకుడు శ్రీ ఆదినారాయణ రావుగారు.

"కథాంజలి" వార్షిక సంచిక

"కథాంజలి"కథల మాస పత్రిక 16 వ వార్షిక సంచిక మా కార్యాలయం చేరింది.

కథలద్వారా సంఘంలోని దురాచారాల్ని వెల్లడించి సేవచెయ్యాలనే ఆశయంతో 1938 నుంచి శ్రీ ఏ ఎన్. రాఘవాచారి నిర్వహిస్తున్న యీ పత్రిక 16 వ వార్షిక సంచికలో 'ఆయనే మీఅల్లుడు', 'ఆకలి', 'అంతుదొరకని రహస్యం', మున్నగు చక్కనికథలు, వ్యాసాలు, చిత్రాలు వున్నాయి. క్రౌన్ సైజు 52 పుటలు వెల అర్ధరూపాయి. ప్రాప్తిస్థానం: కథాంజలి కార్యాలయం-32 క్రిష్ణప్పనాయకన్ టాంక్ స్ట్రీట్-మద్రాసు-1

టి. యస్. యల్. సి. తొలి సప్లిమెంటల్ పరీక్షలు

మద్రాసు, జూన్ 14—ఆంధ్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖ కమిషనర్ కు కార్యదర్శి శ్రీ ఎన్. వేణుగోపాల నాయుడుగారు ఇలా ప్రకటిస్తున్నారు:

"ఆంధ్ర రాష్ట్రంలో తొలిసారిగా టి. ఎస్. ఎల్. సి. సప్లిమెంటరీ పరీక్షలు సాధారణ, బేసిక్ స్కీముల కింద 1954 సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో జరుపబడుతాయి. సప్లిమెంటల్ పరీక్షలకు కూడా 1954 మార్చి మాసంలో జరిగిన పబ్లిక్ పరీక్షలకు నిర్ణయించబడిన గ్రంథాలనే చదువవలసివుంది. ఈ పరీక్షలకు సంబంధించిన వివరాలను త్వరలో ప్రకటించబడబోయే ఆంధ్ర గెజెట్టులో మాత్రమే, దరఖాస్తులు పంపుకొనడానికి ఆఖరు రోజుగా జులై 15 వ తేదీ నిర్ణయించ బడింది.

వ్యవసాయ సంస్కరణలు: రైతు స్వామ్యం విశిష్టత

శ్రీ
కె. వి. సుబ్బయ్య

వ్యవసాయ సంస్కరణల విషయంపై యీనాడు హెచ్చుమంది తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నారు "దున్నే వాడిదే భూమి" అనే ప్రాథమికసూత్రం యీనాడు ప్రతిచోటా వినబడుతున్నది దీన్నే అభివృద్ధి కరసూత్రంగా అత్యధికులు పరిగణిస్తున్నారు. అయితే ఇందుకు ప్రత్యామ్నాయమైన విధానాలుగూడా కొన్ని దేశాలలో కనుగొనబడ్డాయి.

విప్లవానంతరం సోవియెట్ రష్యాలో భూమి అంతా ప్రభుత్వపరం చేయబడింది. కాని ఆవిధానం ఫలించలేదు. సమష్టి క్షేత్రాలలో రైతులు పని చేయలేదు తత్కారణంగా దుర్భిక్షాల నెదుర్కొనవలసి వచ్చినది. ఆ తదనంతరం కొద్ది కొద్దిగా భూవసతులను రైతులకు స్వంతంగా యిచ్చి వేయడం జరిగింది "సమష్టి క్షేత్రాలలో గడ్డి హెచ్చు పుత్పత్తి యగుచున్నది. స్వంత క్షేత్రాలలో ధాన్యం హెచ్చు పుత్పత్తి యగుచున్నది" అని యిటీవల "ప్రావ్దా" పత్రిక ప్రకటించింది. అంటే సమష్టి వ్యవసాయం లాభదాయకం కాదని కమ్యూనిస్టు ప్రభుత్వం గూడా అంగీకరిస్తున్నది.

భారత దేశంలో భూసమస్య చాలా గొప్పది. అత్యధికులు వ్యవసాయంపై జీవిస్తున్నారు. జీవించవలసి వస్తున్నది. ఎంతో మంది వ్యవసాయానికి చెందిన వుపాంగి వృత్తులపై జీవిస్తున్నారు మొత్తం జనాభాలో సుమారు 25 కోట్ల జనాభా అంటే నూరింట 70 మంది భూఖామందుల రూపంలోనూ వ్యవసాయ కూలీల రూపేణా-కౌలుదార్ల గానూ, పాలికాపులుగానూ వున్నారు, ఈ సమస్యను పరిష్కరించుటకు ప్లానింగ్ కమిషన్ ఒక పథకాన్ని సూచించింది, సహకార విధానంద్వారా వ్యవసాయాన్ని పెంపొందింపజేయాలని ప్లానింగ్ కమిషన్ సూచిస్తున్నది. కమిషన్కు రైతు దృక్పథం లేక పోవడమే యిందుకు ప్రధాన కారణం కావచ్చు. సహకార విధానం అన్ని దేశాలలోనూ అపజయ మొందినట్లు చరిత్ర చెప్పుచున్నది. ఈ దేశంలోనే వుమ్మడిచేల విషయం పరిశీలిస్తే సహకార విధానం యెలా ఆచరణసాధ్యం కాదో స్పష్టమౌతుంది. "వుమ్మడి సేద్యంవలన యింటికి వచ్చేది గడ్డే కాని గింజలు కాదు" అనే విషయం ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు.

వ్యవసాయ జనాభాలో నూరింట 64.5 మంది భూఖామందులు, 21 మంది వ్యవసాయ కూలీలు, 12.50 కౌలుదార్లు, 2.0 పాలికాపులు వున్న పురాతనమైన, పటిష్టమైన, అభివృద్ధిదాయకమైన యీ రైతు స్వామ్య వ్యవస్థను రద్దుచేయుటవలన కలిగే ప్రయోజనాలకంటే రాబోయే ప్రమాదాలు జాస్తి. 65 మందికి భూస్వామ్య హక్కులను తీసివేయడంకంటె 35 మందికి భూస్వామ్య హక్కులను కలిగించడమే అతి సులువు. గ్రామీణ ఆర్థికశాస్త్రకోవిదులు ఆచార్య రంగా రైతు స్వామ్య రక్షణయొక్క అవశ్యకతను గురించి పదే పదే పార్లమెంటులోనూ-వెలుపలా హెచ్చరికలు చేయుచున్నారు.

ఇటీవల బొంబాయి ప్రభుత్వం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చి అసోసియేషన్ సహకారంతో బరోడాజిల్లాలో ఒక ప్రయోగాన్ని చేసింది. రైతుస్వామ్య విధానం, కౌలుదారీ విధానం, సమష్టి విధానం, సహకార విధానం మొదలైన నాలుగు వ్యవసాయ విధానాలతో ఆ ప్రయోగాన్ని సాగించింది. రైతుస్వామ్య విధానమే అత్యధిక ఫలితాన్నిచ్చినట్లు ఆ ప్రయోగంద్వారా రుజువైనది. రెండవ శ్రేణిలో కౌలుదారీ విధానం వచ్చినది మూడవది సమష్టి విధానం చిట్టచివరిదిగా సహకార విధానం వచ్చినది. పై ఫలితాల దృష్ట్యా దేశంమొత్తంమీద సహకార విధానాన్ని అమలుపరచాలనే ప్లానింగ్ కమిషన్ పథకం ఆలోచనా రహితమైనదని స్పష్టమగుచున్నది

ఈ దేశంలో భూఖామందులు అల్పసంఖ్యాకులనీ-వ్యవసాయకూలీలు, కౌలుదార్లు-మొదలగు భూమిపై స్వంతహక్కులు లేని వ్యవసాయ జనాభా హెచ్చుమందియున్నారనీ కాబట్టి అందరికీ భూస్వామ్య హక్కులను లాగివేసి, భూమినంతా సంఘపరం చేయాలనీ కొందరు వాదిస్తున్నారు. కానీ 1951 జనాభా లెక్కల రిపోర్టును పరికిస్తే పై వాదన సరైనదికాదని రుజువు కాగలదు. ఆ రిపోర్టులోని యీ క్రింది పట్టికను పరిశీలిద్దాం.

లక్షలలో	స్వయం పోషకత్వం కలవారు	ఆధారపడియుండే వారు: ఆర్జన లేనివారు	ఆధారపడియుండే వారు: ఆర్జన చేయువారు	మొత్తం	మొత్తం జనాభాలో విస్తృతి
భూఖామందులు	457	1001	215	1673	46.9%
కౌలుదార్లు	88	189	39	316	8.8%
వ్యవసాయ కూలీలు	149	237	52	448	12.6%
పాలికాపులు	16	33	4	53	1.5%
	710	1,470	310	2490	69.8%

ఈ పట్టిక ప్రకారం భూఖామందులు అత్యధికులని తేలుచున్నది. అంతే కాకుండా వ్యవసాయ కూలీలలోనూ కౌలుదారులలోనూ గూడా కొద్దికొద్ది భూవసతులు కలిగినవారు కూడా కలరని ఆ దే రిపోర్టు తెలియజేస్తున్నది

అయితే వ్యవసాయ సంస్కరణల విషయాని కొస్తే యీనాడు కొన్ని, గొప్పగానో వ్యవసాయరంగంలో దోపిడికి గురియౌతున్న వ్యవసాయకూలీ, కౌలుదార్ల సమస్యను ప్రధానంగా దృష్టిలో వుంచుకొనక తప్పదు. మా భూమందులు యెప్పుడోటకప్పుడు ఏదో ఒక రూపంలో వ్యవసాయ కూలీలను, కౌలుదార్లను దోపిడీ చేస్తున్న విషయాన్ని యెవ్వరూ కాదనలేరు. అలాంటి స్వల్పమైన దోపిడీలను అరికట్టేందుకు బదులు భారతీయ ఆర్థిక వ్యవస్థకు మూలకందమైన రైతు స్వామ్య విధానాన్నే నరికివేయడ మనేది తెలివిహీనత అనిపించుకొంటుంది.

అయితే, యీ నాడు మన ఆర్థికవ్యవస్థలో జీవన భృతికి గ్యారంటీ లేకుండా పరాధీన జీవితాన్ని గడుపుచున్న సుమారు 4½ కోట్ల మంది వ్యవసాయకూలీలు, 3 కోట్లమంది కౌలుదారులు, 50 లక్షల పాలికాపుల అత్యవసర సమస్యలను తీర్చుటకు మార్గాల నన్వేషించవలసియున్నది. అందుకు అనేక మార్గాలు సూచించబడియున్నవి.

మొదటిది:-భూవసతికి గరిష్ఠ, కనిష్ఠ పరిమితులు నిర్ణయించడం.

రెండవది:-పరోక్ష భూస్వామ్యాలను రద్దు చేయడం.

మూడవది:-ప్రభుత్వం బంజరులను భూమిలేనిరైతులకప్పగించడం. ఆభూముల్ని సాగుకు లాయకీగా మార్చుటకు దీర్ఘకాల పరపతులు కలిగించడం.

నాల్గవది- భూదానోద్యమం.

ఐదవది:- కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేయడం.

ఈ నాడు సాగుకు లాయకు అయిన బంజరు సుమారు 12 కోట్ల ఎకరాలు వున్నవి ఆ బంజరుల నన్నింటినీ వ్యవసాయకూలీలకు పంచినచో తలకు 2 ఎకరాల చిల్లర వస్తుంది. ఆ కొద్ది భూవసతులతో కొంతవరకు తమ జీవన భృతులను సాగిస్తూ అనవసరమైన సీజనులలో యథాప్రకారం తమ కూలివృత్తిని సాగించుకొనవచ్చు. అసలు యీ దేశం 20 యెకరాలకు లోపు భూవసతులు కలిగిన రైతులు అత్యధికులు కాబట్టి వారికి యేతలు, కోతలు వంటి కొన్ని ప్రత్యేకమైన సీజనులలోనే విడి కూలీలతో అవసర ముంటుందన్న విషయం ప్రత్యేకించి చెప్పవలసిన పనిలేదు ఈ సందర్భాలలో వేతనాలకు సంబంధించిన కొన్ని కట్టుడులను శాసనరీత్యా ప్రవేశ పెట్టినచో సమస్య సులువుగా పరిష్కారం కాగలదు. అందునుగురించిన కనీసవేతనాలబిల్లు ప్రభుత్వ ఆలోచనలో వుండడం ముదావహం.

ఆంధ్రదేశంలో బంజరుల సమస్య

ఆంధ్రదేశానికి సంబంధించి నంతవరకు గత ఐదారు యేండ్లుగా ప్రభుత్వానికి బంజరుల విషయం ఒక గడ్డు సమస్యగా పరిణమిల్లినది. యుద్ధకాలంలో అధికోత్పత్తి పథక క్రింద యెన్నెన్నో సారవంతమైన బంజరు భూములు ధనిక రైతుల స్వాధీన మయ్యాయి. అక్కడక్కడ ఒకటి, రెండు యెకరాలు పేదలు స్వాధీనం చేసికొని సాగు చేసుకొంటున్నా గ్రామాలలోని బలమైన రైతులు-స్థానికాధికారులను వశపరచుకొని తద్వారా సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు తొలగింపు నోటీసులు యిప్పించడం, పెనాల్టీలు వేయించడం, మామూళ్ళు ఇచ్చిన సంవత్సరం సాగుబడి వ్రాయడం, ఇవ్వలేని సంవత్సరం తొలగించడం మొదలగు అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ విధంగా యీ నాడు అనేక మంది పెద్ద పెద్ద భూఖామందులే బంజరులను సాగుచేసికొంటున్నారు ఈ నాటి శాసనం ప్రకారం అట్టి భూస్వాములను గెంటివేయడం గూడా దుస్సాధ్యమే కాబట్టి సరిపడే భూవసతులు కలిగిన భూఖామందులు సాగుచేసికొంటున్న బంజరు భూములను వారినుండి విడుదలచేయుటకు ఒక అత్యవసరమైన ఆర్డినెన్సును ప్రభుత్వం జారీ చేయవలసిన అవసరమెంతైనా కలదు. అంతే కాకుండా బంజరు భూములను భూమిలేని రైతులు సాగు చేసుకొనేవిషయంలో స్థానికాధికారుల అధికారాలను వీలైనంతవరకు నపరించడం గూడా అవసరమే. ముఖ్యంగా ఈ విషయంలో గ్రామాలలో కరణాలు చేస్తున్న అక్రమాలు వర్ణనాతీతం

పోతే రాజకీయ బాధితుల భూముల మంజూరు విషయంలో ప్రభుత్వం యింకా యేమేమో ఆలోచిస్తున్నట్లు వినవచ్చుచున్నది. రాజకీయ బాధితుల భూముల మంజూరును రాజాజీ ప్రభుత్వం నిలిపివేస్తూ చేసిన జి. ఓ. అమలులో నున్నది. ఆ జి. ఓ. ను రద్దుచేసే ఆలోచన అర్థరహితమైనది. రాజకీయ బాధితుల భూముల విషయంలో దేశంలో వాలినంత దుమారంలేచింది. తద్వారా అటు ప్రభుత్వం వైపునుండి, యిటు ప్రభుత్వోద్యోగుల వైపునుండి అవాంఛనీయమైన వ్యవహారాలు జరిగాయి. ఈ విధమైన భూదానం అపజయ మొందినదనీ, తత్ఫలితంగా కొన్ని రంగాలలో అవినీతిగూడా పెరిగినదనీ అనేకమందిపెద్దలు, పత్రికలద్వారా ఆందోళన లేవదీయబడింది. అట్టి విద్యాజనకమైన ఆందోళన కూడా సంతృప్తికరమైన ఫలితాల నిచ్చిందనేచెప్పాలి తిరిగి ఆ పాత సమస్యను తిరగదోడడం అపహాస్య మనిపించుకుంటుంది.

రాంపేరు భూములు

రాంపేరు స్కీముక్రింద వున్న సుమారు 12 వేల యెకరాల బంజరులో యిప్పటికే సుమారు నాలుగైదువేల యెకరాలు సాగులోకి తీసుకు రాబడినది కొన్ని వేలమంది భూమిలేని రైతులు ఈభూములపై ఆశపెట్టుకొనివున్నారు కొందరు ఒక్కొక్క ఎకరానికి నాలుగైదు వందలు రూపాయలదాకా పెచ్చించినారు. ఈ భూములను మంజూరు చేసే విషయం ప్రభుత్వం అనేక ఆలోచనలు చేసినది. మొదట్లో భూములను వేలం వేయాలనే ఆలోచనకు వచ్చినది. ఆ తర్వాత సమష్టిక్షేత్రంగా ఏర్పాటు చేసి ఆక్రమణదారులచే వేతన కూలీలుగా పని చేయిస్తూ, కూలీవ్యవసాయఖర్చులుపోనుపైనా మిగిలితే వారికి పంచిపెట్టాలనే ఆలోచనకు కూడావచ్చినట్లుతెలుస్తున్నది. అయితే కొందరు పెద్దలసలహాకారణంగానూ, అప్పటి ఆక్రమణదారులైన రైతుల ఆందోళన కారణంగానూ, పై ప్రయత్నాలు ఆచరణ సాధ్యములు కావని వాటిని విరమించుకొని-భూములను ఆక్రమణ దారులకే శాశ్వత పట్టాలతో మంజూరు చేయుటకు నిర్ణయించడం యెంతో ముదావహం.

భూమిపై తన హక్కు గుర్తింపబడినప్పుడే రైతు తన సర్వస్వాన్ని అవసరమైతే భార్య మెడలోని నల్లపూసతో సహా అమ్మి పెట్టుబడిపెట్టి శక్తివంచన లేకుండా సాధ్యమైనంతవరకు హెచ్చుగా పండించేందుకు ప్రయత్నిస్తాడు ఇదే రైతు స్వామ్యంలోని రహస్యం. ఈ రహస్యాన్ని ఆంధ్ర ప్రభుత్వం గుర్తించ గలిగినందుకు సంతోషం. ఈ స్కీమును ప్రభుత్వ దృష్టికి తెచ్చి, ఆచరణ సాధ్యమైన సలహాలనిచ్చి, అవసరమైన ఆందోళన చేసి సఫలీకృతులైన పెద్దలను అభినందించవలసి యున్నది.

మొత్తంమీద ఆంధ్రరాష్ట్రావతరణానంతరం ఆంధ్ర ప్రభుత్వం ద్వారా వ్యవసాయ సంస్కరణల రంగంలో ప్రజలకు జరిగిన మహోపకారాలలో యిదే మొట్టమొదటిదని చెప్పాలి.

దీనితర్వాత కృష్ణాపక్కనేవున్న యెలమేరు స్కీము క్రింద సుమారు 3 వేల యెకరాల బంజరువున్నది. అదంతా సాగు క్రిందికు రావాలంటే చినగంజాముకు దక్షిణంగా ప్రస్తుతం త్రవ్వబడుచున్న పంట కాల్వ పూర్తి కావాలి. ఆ పంట కాల్వ గూడా త్వరలో పూర్తి చేయబడి దీని క్రిందవున్న బంజరు భూములకు గూడా రాంపేరు భూములకు వర్తింప జేసిన విధానాన్నే అమలు పరుస్తారని ఆశిస్తాను.

ఇదే విధంగా రాష్ట్రంలోని బంజరునంతా సాగులోనికి తెచ్చి- పేద ప్రజలకు భూవసతులు కల్పించినపుడు, వ్యవసాయ రంగంలో శాంతి నెలకొల్పడం యెంతో సులభం. వ్యవసాయ సంస్కరణలు వాటంతటవే అమలులోనికి రాగలవు.

కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు కొత్త సభ్యుడు

న్యూఢిల్లీ, జూన్ 18—ప్రఖ్యాత కళా విమర్శకుడు, బొంబాయి సిటీ సివిల్ కోర్టు మాజీ న్యాయమూర్తి అయిన శ్రీ కార్ల్ జె ఖండలవాలా కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు సభ్యుడుగా నియమించబడ్డారు. ఆయన అనేక గ్రంథాలను వ్రాశారు. ఇండియా ప్రభుత్వ కళా సంపద కొనుగోలు సంఘం సభ్యుడు. బొంబాయిలోని ప్రిన్సు ఆఫ్ వేల్స్ మ్యూజియంకు ధర్మకర్త కూడా.

బ్రిటిష్ గయానా రాజధాని జార్జిటౌన్ 14 మైళ్ళ దూరంలో గల స్టూవర్ట్ విల్లీ పోలీసు స్టేషన్ కు చెందిన మందు గుండ్ల గిడ్డంగినుంచి ఒక ఆటోమేటిక్ పిస్తోలు, 30 బారులకు సరిపడే మందు గల సామగ్రి దొంగిలించ బడినవి.

నోపెయిన్ బాం
NO PAIN
ANALGESIC BALM
The Sportsman's Stand-by
PRODUCT OF THE CALCUTTA CHEMICAL CO. LTD.
దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149 బ్రాడ్వే, మద్రాసు-1.

శానిటరీ సామానులు
ఎక్కువ మన్నిక గలవి—ఆకర్షణీయంగా తీర్చినవి
నమ్మకమైన శేషముగు సామానులు
డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్
డాల్మియాపురం (తిరుచిరాపల్లి)
ఇండియన్ స్టోర్సు డిపార్టుమెంటు, కవర్న మెంట్లు, రైల్వేలు, మున్సిపాలిటీలు వగైరాల సప్లయర్లు అప్పుడు జాబితాలోనున్న సంస్థ
Misc. 131

SCREEN
(The most popular Film Weekly)

ఈ వారం సంచికలో:

కుమారి కమలా వ్యంగ్య చిత్రకారుని వివాహ మాడడం—మా మద్రాసు విలేకరినుండి.

చిత్రములు - సుచిత్ర సేన్ చిత్రం (ముఖ పత్రం) వేషాలం కృతుడైన సురేశ్—గరీబ్ గా నటించిన భరత్ భూషన్.

బొంబాయిలో దానికేయి—ఢిల్లీ ఆగమనం—రిపోర్టు, ఫోటోలు.

లాపుపాటి తిలతో కొంతమంది ప్రొడ్యూసర్లు చిత్రాలను ఎందుకు తియరు?—హిందీ స్క్రీన్ లో స్థూలకాయి ఉమాదేవి, ఒక ఇంటర్వ్యూలో తన కష్టాలను గురించి వివరించిన గాథ.

పూర్వం భారతీయ మూకీ చిత్రాలలో రాజులు, రాణులు—సిలోన్ లోని శ్రీ డి. వి. సెనెవి రాత్నె సచిత్రమైన ప్రత్యేక వ్యాసంలో గతాన్ని గురించి వ్రాసినది.

ఖరీదు ప్రతి 1 కి నాలుగు అణాలు.
పాఠకులు తమ కాపీలకు లోకల్ ఏజంట్లవద్ద ఆర్డరు యివ్వండి. లేదా మాకు వ్రాయండి.
సర్క్యులేషన్ మేనేజరు:
"స్క్రీన్"
న్యూస్ పేపర్ హౌస్, సామాన్ లాక్, కొలాబా బొంబాయి-5.

STATE LIBRARY HYDERABAD

సంగ్రహ ప్రకటనలు

భక్తులకు మనవి

...తూర్పుగోదావరిజిల్లా, పెద్దాపురం తాలూకా ...పుర గ్రామంలో వేంచేసియున్న శ్రీ మరి... అమ్మవారి జాతర మహోత్సవములు ...రకములైన రంగుపనులు, వివిధాలంకారములతో అమర్చబడిన విద్యుద్దీపములతో ...వైభవోపేతముగా 30-6-54 మొదలు 29-7-1954 తేదీ వరకు జరుప...గాన భక్తులెల్లరు విచ్చేసి తమయొక్క కామ్యార్థసిద్ధి పొందవలసిందిగా గోరుచున్నాను.

ఇట్లు,
కొట్టే రామ సత్యనారాయణరావు,
...క్యూటివ్ ఆఫీసరు, పెద్దాపురం, 7-6-54

కావలెను

...బాల్ బేరింగులు, హార్డువేర్ సామా...వగైరాలు అమ్మేందుకు ఆంధ్ర అంతటా ...జెంట్లు కావలెను. వరతులకు వ్రాయండి.
R P Rao.
Smart Brothers & Company,
Post Box No. 2197, Calcutta-1.

ప్రకటన

...తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తాలూకా ...కాకినాడలో రేష్మంవారి వీధిని నివసి...న్న దాగంటి దమయంతి యిందుమూలముగా ఎల్లరకూ తెలియజేయునది:- కాకినాడ తాలూకా అరట్లకట్ట గ్రామ కాపురస్థులయిన ...ప్రగడ అప్పారావుగారి జనక కుమారు...న్ను, కైకవోలు గ్రామ కాపురస్థులు లేటు ...సూర్యయ్యగారి దత్తత కుమారుడున్ను అయిన శ్రీ దాగంటి రామారావు (B Com)గారు నన్ను ప్రేమించి 24-2-53 తేదీని ...శాఖపట్టణము రిజిస్ట్రారువారి యెదుట ...విధిగా వివాహ మాడియున్నారు. మాకు ...రావు అను ఒక కుమారుడు కూడా ... ఇట్లు వుండగా నా భర్తగారైన సదరు ...రావుగారు కొందరి దుర్బోధవలన మరి... వివాహము చేసికొనే తలంపుతో ...నాకు తెలియవచ్చినది. అట్లు వారు ...హము చేసికొన్నచో వారిపైనను అట్టి ...ప్రవర్తనలో వారికి తోడ్పడుచున్న ...పైనను నేను సివిలు క్రిమినలు చర్యలు ...యున్నాను. లాప్రకారం భార్యను ...వుండగా, వారు యిపుడు చేసికొనబోవు ...వివాహము యెంతమాత్రము చెల్లనేరదు. ...వివరములు తెలియగోరువారు నా... తెలిసికొనవచ్చును.

దాగంటి దమయంతి వ్రాలు.

వేలం నోటీసు

...ఆయిల్స్ & రిఫైనరీస్ లిమి... (Liquidation) ప్రొద్దుటూరు ... ప్రొద్దుటూరు ఆయిల్స్ అండ్ ...రీస్ లిమిటెడ్ కంపెనీ తాలూకు చర ...స్తులు అనగా ఇందులో వివరించిన ...ను సదరు కంపెనీ జాయింటు లిక్విడే...అయిన ఈ క్రింద సంతకము చేసినవారు ...అనగా 1954 సంవత్సరం జూలై 18, 19, 20 తేదీల యందు సాయంకా 3 గం॥ నుండి ఈ క్రింద వివరించిన షరత్తులకు లోబడి వేలం వేయబడును

ఆస్తుల వివరం:
...తాలూకు ఆయిల్‌ఫ్యాక్టరిన్ని సుమారు ...రముల లోపల బిల్డింగులున్ను దాగా ...

...ఎక్స్‌పెల్లరు హాల్, (2) రిఫైనరి (3) డికార్టికేటింగ్ హాల్, (4) ...ను రూము, (5) బాయిలర్ రూము, ...ఆఫీసు రూము, (7) గోడవునులు, 10 ...దువారిగ, (8) కాపురం వుండుటకు ..., (9) బావులు వగైరా, (10) చెక్క చేయు రూము.

9 నెంబర్లకు తప్ప మిగత బిల్డింగులకు ఎలక్ట్రిక్ వైరింగ్ చేయడమైనది.

(...) మిషనరి
(1) 150 బి. హెచ్. పి. ఆయిల్ ...న్ (బ్లాక్ స్టోన్). (2) నాలుగు రెన...యు నూనె ఎక్స్‌పెల్లర్లు, (3) పిల్టరి ..., (4) డికార్టికేటర్, (5) స్టీం బాయి... 12 ఎన్. హెచ్. పి (6) 6 ట్యాంకీలు, ...షాఫ్టింగులు, (8) పుల్లీలు వగైరా, (9) ...ల్లపంపు, (10) 2" ఆయిల్ పంపు, ...పప్పు రాటం, (12) ఏ. సి. జనరేటర్ ...వి. ఏ.

ఫ్యాక్టరి నడిపించుటకు మంచి స్థితిలో వున్నది. పై ఫ్యాక్టరి, బిల్డింగులు, మిషనరి పైన నమోదు చేసిన ఆస్తులు ఒకే లాటుగా సవాలు వేయ...

ఇతర మిగతా సామానులు యావ ప్రత్యేకముగను, విడివిడిగాను వేలం ...బడును.

...రా:— పై కంపెనీ తాలూకు వేలం ...దాఖలాయావత్తు చరస్థిరాస్తులయొక్క ...ములు తప్శీలున్ను వేలంషరత్తులు తెలుపు ...లున్ను యావత్తున్ను పై కంపెని ...లు లిక్విడేటర్లు అనగా వేలందార్ల ...ంచి కంపెనీ రిజిష్టరు ఆఫీసుకు వ్రాసు... తెప్పించుకొనవచ్చును. వేలం దాఖలా (Title Deeds) హక్కులు తెలుపు ...ములున్ను ఇతరత్రకు సంబంధించిన ...ను రిజిష్టరు ఆఫీసులో ఆఫీసు కాల... చూచుకొనవచ్చును.

1. సోమిశెట్టి క్రిష్ణమూర్తిశెట్టి.
2. శింగంశెట్టి చిన్నరామయ్యశెట్టి
3. పిల్లం పుల్లన్న గుప్త.
4. కొప్పుర్తి రామలింగయ్యశెట్టి.
5. కొప్పారపు సుబ్బారావు.
6. సోమల బసిరెడ్డి.

లిక్విడేటర్లు మరిన్ని వేలందార్లు.
ప్రొద్దుటూరు. 11-6-54.

మెషినరి

బాగుగా పనిచేస్తున్న అయిదు ఇంజన్లు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి.
1. రస్టన్ ఇంజన్: 6 × హెచ్ ఆర్
2. రస్టన్ ఇంజన్: 6 హెచ్
3. క్రాస్లీ బ్రదర్స్: హెచ్ హెచ్ 9

పూర్తి వివరములకు వెంటనే యీ క్రింది అడ్రసులలో ఎవరినైనా సంప్రదించండి.
మెసర్సు అబ్దుల్ అజీజ్,
నెం. 3, కంబుదాస్ స్ట్రీట్, మద్రాసు-1.
లేక
శ్రీ పకుపులేటి శిద్ధయ్యానాయుడు,
మైకా మైన్ ఓనరు,
గూడూరు (నెల్లూరు జిల్లా)

నోటీసు

బెంగుళూరు స్మాల్ కాజెస్ కోర్టులో ఎస్. సి. 487 ఆఫ్ 1954.

వాది: డి ఆర్. జగన్నాధం చెట్టి అండ్ సన్సు, తరపున ప్రొప్రయిటరు—డి. ఆర్. జగన్నాధం చెట్టి, వక్కల వ్యాపారం, కమిషన్ ఏజంటు, పాత తరుగుపేట, బెంగుళూరు-2.

ప్రతివాదులు: గూడూరు వెంకటరామయ్య అండ్ సన్స్, తరపున (1) వెంకటరామయ్య, సుమారు 60 సం ల వయస్సు (2) వెంకటాచలపతి, సుమారు 35 సం. వయస్సు, 1 వ ప్రతివాది కుమారుడు (3) వెంకటరత్తయ్య, సుమారు 25 సం॥ల వయస్సు, 1 వ ప్రతివాది కుమారుడు.

అందరు హిందువులు, వర్తకులు, నివాసం పాలసముద్రం, హిందూపూర్ తాలూకా.

పై ప్రతివాదులకు తెలియజేయున దేమనగా, కాతా బాపతు బాకీ రు. 240-8-0 లు, కోర్టు ఖర్చులతోను, ఇప్పటివరకు వడ్డీతోను రాబట్టుకొనే నిమిత్తం వాది తెచ్చిన పై దావా 2-7-54 తేదీకి వాయిదా వేయబడింది. విచారణ తేదీకి ప్రతివాదులు స్వయంగా గాని కౌన్సెల్ ద్వారా గాని కోర్టుకు హాజరు కాకపోతే, దావా వారి పరోక్షమున డిక్రీ యివ్వబడును.

(సం.) డి. ఆర్. జగన్నాధం చెట్టి, వాది
బెంగుళూరు, 15-6-54.

జ్యోతిషం

ధనవంతులకు, బీదలకు సరియైన సలహా లిచ్చి 30 సంవత్సరాల నుంచి సేవచేస్తున్న జ్యోతిష్కుడు ఇపుడు ఉచితంగా సలహా యిచ్చును ఆరూఢ ప్రశ్నలు, గాయత్రి మహలక్ష్మి పూజా విధానంవల్ల చెప్పబడుతాయి. మీ భవిష్యత్తు గురించి ఏవైనా 5 ప్రశ్నలు వ్రాసి ఒక పుష్పం పేరు, మీ జనన తేది తెలపండి. వెంటనే సరైన సమాధానాలు పంపబడుతాయి. పూజకు పోస్టేజికి 14 అణా బిళ్లలు పంపండి జాబులు యింగ్లీషులోనే వ్రాయాలి. మీ అడ్రెసు విడి అక్షరాలలో వ్రాయండి.

Prof R Swaminatha Iyer
Astrologer
9, Philip's Street, Madras-1

టెండరు నోటీసు

వేమూరు పంచాయతి బోర్డుకు చెందిన ఈ దిగువ మట్టి పనులకు సీలువేసిన టెండర్లు 22-6-54 తేదీ సాయంత్రం 4 గం॥ కు లోపల తీసుకొనబడును. వివరములకు ఆఫీసులో తెలుసుకొనేది.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిట్టు మొత్తం
1. మూలపల్లి చెర్వు మరమ్మతు	510/-	30/-
2. శ్మశానం మరమ్మతు	875/-	45/-
3. మాలపల్లి డొంక బజారు	340/-	20/-
4. మాదిగపల్లి బజారు	640/-	35/-
5. రామమందిరం విలువు బజారు	275/-	15/-
6. అర్థ బజారు	305/-	20/-
7. సిద్ధా సాహెబ్ బజారు	330/-	20/-

లంక వెంకయ్య, ప్రెసిడెంటు,
పంచాయతి ఆఫీసు, వేమూరు.

విజయవాడ మునిసిపాలిటి

దిగువ పనులకు, విక్రీత ఫారములలో, సీలు వేయబడిన కవర్లలో టెండర్లు దిగువ సంతకం దారుచే 3-7-1954 సా. 4 గం ల వరకు తీసుకొనబడు. ఆ దేరోజు మునిసిపలు ఆఫీసులో సా 4-30 గం. కు తెరవబడును. టెండరు అంగీకరించడానికి, ఎట్టి కారణములు తెలుపకుండనే ఏ టెండరుగాని అన్ని టెండర్లు గాని నిరాకరించడానికి కౌన్సిలుకు అధికారము కలదు. టెండరు ఫారములు ఒక్కొక్క దానికి మునిసిపల్ ట్రెజరీలో రు 2/- చెల్లించి పొందవచ్చును. కంట్రాక్టు డాక్యుమెంట్లు మునిసిపల్ యింజనీర్ ఆఫీసులో ఆఫీసు వేళలలో ఎప్పుడైనను చూచుకోవచ్చును.

(1) గాంధీజీ మునిసిపల్ హైస్కూలును పాదర్తి సుందరమ్మ మిడిల్ స్కూలును వేరుపరుస్తూ మధ్య ఒక గోడ కట్టుట.
ఎస్టిమేట్ రు. 3,500/-
ధరావతు రు. 175/-

(2) మెటర్నిటి సెంటరు ఆవరణలో రెండు సింగిల్ సీట్ల సెప్టిక్ టాంకు మరుగు దొడ్లు నిర్మించుట.
ఎస్టిమేటు రు. 1540/-
ధరావతు రు. 770/-

(3) 1954-55 లో టౌన్‌లోని బ్లాక్‌టాప్డు సిమెంట్ కాంక్రీట్ రోడ్ల మెయింటెనెన్సుకు కావలసిన సామాగ్రి సప్లయి చేయుట.
ఎస్టిమేటు రు. 7200/-
ధరావతు రు. 360/-

(సం) పి. పిచ్చిరెడ్డి, కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, విజయవాడ 16-6-54.

భారత్ స్కౌట్సు అండ్ గైడ్సు ఫీల్డు స్టాఫ్ ట్రయినింగు, కమ్యూనిటీ ప్రాజెక్టు ఆధ్వర్యాన ఇటీవల అనపర్తిలో జరిగినప్పటి ఫొటో

వ్యాసపీఠం

భారతీయ సంస్కృతి ప్రాతిపదికలు

ధీమంతుడైన విలియం ఆర్చర్ భారతీయ సంస్కృతి విషయంలో "ప్రమాద" పడ్డాడు. గడచిన తరానికి చెందిన బ్రిటిష్ విమర్శకులలో ఆయనది ఆచార్య పీఠం. ప్రత్యేకించి ఆయన నాటక విమర్శలను— ఇవి లండన్ "టైమ్స్"లో వెలువడుతుండేవి— అందరు కళ్లకు అద్దుకునే వారు విస్పారమైనదిగా, విస్తేజమైనదిగా పరిణమించిన ఇంగ్లీషు నాటక రచన ఇరవయ్యో శతాబ్దంలో తిరిగి చిగురించి, కొత్త పూవులు, పూచిందంటే, అందుకు ఆర్చర్ కల్పించిన దోహదం స్వల్పమైంది కాదు. ప్రపంచ నాటక సాహిత్యంలో ఆధునిక యుగకర్త ఇబ్సెన్ విప్లవాత్మక రచనలను తన అనువాదాలద్వారా ఇంగ్లీషు వారికి ఎరుకపరచడమే కాక, ఆ నార్వీజియన్ మహాకవి ప్రతిభను ప్రపంచం గుర్తించడంకోసం ఆర్చర్ తన సర్వశక్తులను ధారపోశాడు. బెర్నార్డ్ షా— అన్ని సందర్భాలలో ఆయన ఏకీభవించలేకపోయినా— ఇంకా అజ్ఞాతంగా వుండగానే ఆయన సామాన్య వ్యక్తి కాదని గుర్తించాడు. ఆర్చర్, షా ల ప్రథమ పరిచయం, కలిసి నాటకం వ్రాయడానికి వారు చేసిన విఫలయత్నం— అదొక మనోహరమైన గాథ. ఆర్చర్ తాను స్వయంగా వ్రాసిన నాటకంలో వస తక్కువైనా, "ప్లే-మేకింగ్" అనే పేరుతో నాటక శిల్పాన్ని గురించి ఆయన ప్రచురించిన గ్రంథం ఈనాటికీ బహు ఉపయుక్తమైందే. ఇంతగా ధీమంతుడైనా కూడా భారతీయ సంస్కృతి పరిశీలన వద్దకు వచ్చే సరికి ఆర్చర్ తన అజ్ఞానాన్నే కాకుండా అహంకారాన్ని కూడా బయట పెట్టుకొన్నాడు.

భారతీయ సాహిత్యాన్ని, శిల్పాన్ని, ఇతర కళలను, దార్శనిక గ్రంథాలను— ఒక్కమాటలో— భారతీయ సంస్కృతిని ప్రశంసిస్తూ మాక్స్‌ముల్లర్, అనిబిసెంట్, ఇ. బి. హావెల్, ఆనందకుమారస్వామి ప్రభృతులు వ్రాసిన పుస్తకాలను చూడగా ఆర్చర్‌కు శివమెత్తింది. "దాస్యంలో, దారిద్ర్యంలో మ్రగ్గిపోతున్న ఒక ప్రాచ్యదేశానికి, ప్రపంచాన్నే జేగీయమానంగా పరిశీలిస్తున్న పాశ్చాత్య ఖండానికి లేని ఉత్తమ సంస్కృతి కలదని ఎన్ని గుండెలతో వీరు అనగలుగుతున్నారు!" అనే వెర్రి కోపం కొద్దీ భారతీయులు అసలు సభ్యజాతివారే కారని వ్రాశాడు. ఇందుకు జవాబుగా భారతీయ తాంత్రిక శాస్త్రాలలో ప్రత్యేకించి కృషి చేసిన సర్ జాన్ వుడ్‌రాఫ్ "ఈజ్ ఇండియా సివిలైజ్డ్" అనే పుస్తకాన్ని రచించాడు. ఆర్చర్ విమర్శను, వుడ్‌రాఫ్ సమర్థనను లోకం ఇప్పటికి దాదాపు విస్మరించిందనే చెప్పవచ్చు. కాని, సర్ జాన్ గ్రంథం సమీక్ష పేరుతో శ్రీ అరవిందయోగి వ్రాసిన వ్యాసావళిమాత్రం కేవలం భారతీయులకే కాక, సమస్త ప్రపంచానికీ పెన్నిధివలె నేటికీ మిగిలింది. ఈ వ్యాసాలన్నింటినీ "ది ఫౌండేషన్స్ ఆఫ్ ఇండియన్ కల్చర్" అనే పేరుతో ఒకే సంపుటిగా న్యూయార్క్ నగరంలోని "శ్రీ అరవిందో లైబ్రరీ" వారు ప్రచురించారు. (442 పుటలు; వెల: పది రూపాయలు; ప్రతులకు చిరునామా, శ్రీ అరవిందాశ్రమం, పుదుచ్చేరి; లేదా: శ్రీ అరవిందో బుక్సు డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీ, 36-బి, మౌంట్‌రోడ్డు, మద్రాసు-2.)

పదేపదే ప్రయోగించడంవల్ల "యుగసంధ్య" అనే సమాసం దాని పటుత్వాన్ని కొంతవరకు కోల్పోయినా, నిశ్చయంగా ఇది ప్రాచ్య, పాశ్చాత్య దేశాలకు సమానంగా యుగసంధ్య. ప్రకృతి శాస్త్రాలకే, ప్రకృతి శక్తులపై విజయానికే అధికతర ప్రాధాన్యమిస్తూ, దుర్నిరీక్ష్యంగా పురోగమించిన పాశ్చాత్య దేశాలు మానవ సభ్యతే నామమాత్ర రహితమై పోగల మహాప్రమాదం గర్భితమై వున్న అణ్వస్త్రాల మజిలీని చేరుకున్నాయి. ఇక, ప్రాచ్య దేశాలు ఇప్పుడిప్పుడే పారతంత్ర్యంనుంచి బయటపడి— లేదా, బయటపడుతూ— మధ్యలో కొన్ని శతాబ్దాలపాటు స్తబ్దంగా నిలిచిపోయిన తమ సంస్కృతీ వాహిని— కొత్త వెల్లువలతో తిరిగి ప్రవహించాలంటే ఏమి చేయాలని మథనపడుతున్నాయి. పాశ్చాత్య సభ్యత సంపదను పెంపొందించిన మాట నిజం కాని, శాంతిని దూరం చేసింది; సంక్షోభాన్ని తెచ్చిపెట్టింది. ప్రాచ్య సభ్యత సంపదభివృద్ధితోపాటు శాంతిని సయితం పనంగా సాధించి కూడా, ఏడెనిమిది శతాబ్దాలకితం తన సృజనాత్మకశక్తిని కోల్పోయింది ఈ పరిస్థితులలో అణ్వస్త్రాలమృత్యుఆలింగనంనుంచి తప్పించుకొని, బహిరంతర శాంతులను సాధించడానికి పాశ్చాత్య రాజ్యాలకు మార్గమేమి? దాస్య, దారిద్ర్యాల బాధనుంచి తప్పించుకుంటూ, అదే సమయంలో పాశ్చాత్య ప్రపంచాన్ని నేడు సంక్షోభ పెడుతున్న అసంతృప్తి, అశాంతులకు లోనుగాకుండా, ప్రగతి సాధనకు ప్రాచ్య దేశాలకు మార్గమేది? ఇవి రెండూ నేడు వేనోళ్లతో సమాధానాలను కోరుతున్న ప్రశ్నలు కాబట్టే ఇది సమస్త ప్రపంచానికే యుగసంధ్య.

ఈ యుగ సంధ్యలో కర్తవ్యాన్ని నిర్దేశించగల మహోత్తమ గ్రంథం ఇప్పుడు మేము సమీక్షిస్తున్నట్టిది భారతీయ సంస్కృతికి ఇది వివక్షణారహితమైన సమర్థన కాదు; పాశ్చాత్య సభ్యతపై అనవసర విమర్శకూడా కాదు— "కొత్త పాతల మేలు కలయిక"కు ఇది మార్గాలను సూచిస్తున్నది. ప్రాచ్య పాశ్చాత్య సభ్యతల రెండింటి సమన్వయం ద్వారా, ఆ రెండింటి కంటె ఉత్తమమైన— ఉన్నతమైన— నవజీవన విధానాన్ని రూపొందించాలని ప్రబోధిస్తున్నది స్వధర్మానికీ, యుగధర్మానికీ వైరుధ్యం లేకుండా చేసుకుంటేనే తప్ప మానవజాతికి అభ్యున్నతి లేదని శ్రీ అరవింద యోగి విశ్వాసం. ఏ విధంగా ఈ వైరుధ్యాన్ని తొలగించ నగునో అనన్య సామాన్యమైన ప్రతిభా విశేషాలతో ద్రష్టవలె ఆయన వివరించారు జిజ్ఞాసువులందరికీ కరదీపిక కావలసిన గ్రంథమిది.

—ఎస్.

తెలుగు నాన్-డీటైల్డు టెక్స్టులకు నోట్సు

(దక్షిణ భారతి, జయభారతి)

మద్రాసు చాకలిపేటలోని సర్ త్యాగరాయ కాలేజీ స్కూలు ప్రధాన తెలుగు పండితులు విద్వాన్ శ్రీ చిట్టా భావనారాయణగారు యస్. యస్. యల్. సి. తెలుగు విద్యార్థుల ఉపయోగార్థం ఈ నోట్సు వ్రాశారు. క్రౌను సైజున 42 పేజీలు ఖరీదు రు. 0-8-0, ప్రతులకు రచయిత పేర, నెం 11 ఇన్స్పెక్టరు సుబ్బరాయుడునాయుడు వీధి, మద్రాసు—21 అని వ్రాయాలి.

ఏమి పేరు?

ఒక వ్యక్తికీ, మరొక వ్యక్తికీ వ్యవహారంలో భేదం తెలిపేది పేరు ఇందుకోసమే వేదబోధితమైన పదహారు సంస్కారాలలో నామకరణం ఒక సంస్కారం. పేరు పెట్టే విషయంలో శిశువులకు ఏలాటి పేరులు పెట్టాలో, పురుషులకు ఏలాటి పేరులు పెట్టాలో మన పూర్వులు చాలా వివేచన పూర్వకమైన కట్టుబాట్లు చేసి వున్నారు. అయితే, ఈనాడు ఆ కట్టుబాట్లను ఆలోచించకుండా, తోచినట్లు ఒక సంప్రదాయ మంటూ లేకుండా పేర్లు పెట్టడం జరుగుతున్నది.

"ద్వ్యక్షరం, చతురక్షరంవా, నామకృతం కుర్యాత్, నత్రిద్ధిత మితి" అనే మహాభాష్య వాక్యానికి, త్రిభాషా ప్రవీణ అన్నె శేశవార్య శాస్త్రిగారు విపులమైన వ్యాఖ్యానం వ్రాశారు ఈ చిన్న పుస్తకంలో. స్త్రీ, పురుషులకు పెట్టబడిన పేరుల పట్టిలు ఇవ్వబడివున్నవి. ప్రతి తల్లిదండ్రి చదువవదగిన పుస్తకం. క్రౌను సైజున 22 పుటలు వున్నవి. "శ్రీ జె. బాలకృష్ణయ్యగారు, ఉపప్రధానులు ఆర్యసమాజం, సికింద్రాబాద్" అనే అడ్రసుకు ఒక అణా పోస్టుబిళ్ళ పంపితే పుస్తకం లభిస్తుంది.

రాజరాజేశ్వర శతకము

మధుర శ్రీ శ్రీ చింతలపాటి నరసింహ దీక్షిత కవిగారు రచించిన యీ శతకం కవితా విషయంలో, భావాలలో ఉన్నత స్థాయికి చేరగలిగి వుంది. పూర్వపు శతక జాలంలో చేరదగినదే. క్రౌను సైజున 21 పేజీలు, 103 పద్యాలున్నై. వెల తెలియదు. ప్రతులకు కవిగారి పేర, కోగంటిపాలెం అగ్రహారం, అద్దమ్మపేట పోస్టు, గుంటూరుజిల్లా అని వ్రాయాలి.

శ్రీ శారదా అస్ట్రాలాజికల్ మాగజీన్

శ్రీ ఇ. ఎస్. జోషిగారి సంపాదకత్వం క్రింద నడుపబడుతున్న జ్యోతిష మాసపత్రిక ఏప్రిల్, మే, జూన్ నెలల సంచికలు మా కార్యాలయం చేరినవి. ఇంగ్లీషు, తెలుగు హిందీ భాషలలో జ్యోతిష, సాముద్రిక శాస్త్ర సంబంధమైన వ్యాసాలు, ఫలితాలు-మొదలైన విషయాలు ప్రచురిస్తున్నారు కాలక్రమేణా, జ్యోతిషశాస్త్ర విశేషాలను యింకా విస్తారంగా ప్రచురిస్తూ, యీ పత్రిక సర్వజనాదరం పొందగల అవకాశాలు బాగా కనబడుతున్నవి సంపాదకులు పత్రికా వ్యాప్తికి కేవలం మార్కెట్టు హెచ్చుతగ్గులు, మాస ఫలితాలను మాత్రమే ఆధారంగా భావించక, భారతీయ జ్యోతిషశాస్త్ర ప్రచారాన్ని ప్రధానాశయంగా పెట్టుకొన గలరని ఆశిస్తున్నాం. చందా మొదలైన వివరాలకు "ది మార్స్ అస్ట్రాలాజికల్ బ్యూరో, ఎ-18-525, చిక్కడపల్లి, హైదరాబాద్, (దక్కన్)" అని వ్రాయాలి.

విద్యా సంస్థలకు కలవారి సహాయం

తాడేపల్లిలో విద్యామంత్రి విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 15— విద్యాశాఖ మాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావుగారు నిన్న వుదయం తాడేపల్లి గ్రామములో నిర్మించబడిన శ్రీ ఆలిగినేని పెదముత్తయ్య బోర్డు హైస్కూలు నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు

జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్ అయిన జనాబ్ ఖాదర్ సభకు అధ్యక్షత వహించారు.

గ్రామం వెలుపలనుంచి మంత్రిని పాఠశాలా ప్రాంతంవరకు పూరేగింపుతో తీసుకొని వెళ్లారు. మంత్రి పతాక ప్రతిష్ఠ చేసిన తర్వాత ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. హెడ్మాస్టర్ శ్రీ పి. వి రామమూర్తిగారు హైస్కూలుకమిటీ తరపున మంత్రికి సన్మానపత్రం సమర్పించారు.

అనంతరం జిల్లా బోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు సంవత్సరంలో నాలుగు నెలలపాటు బుడమేరు యితర వాగులు పొంగుటతో అన్ని విధాల యితర ప్రాంతాలతో సంబంధం తెగిపోయే తాడేపల్లి పరిసర గ్రామాల ప్రజలకు ఈ స్కూలు విశేషంగా ఉపకరించగల దన్నారు. తనకు అక్షరజ్ఞానం లేకపోయినా, శ్రీ ఆలిగినేని పెదముత్తయ్యగారు తరతరాలవారికి విద్యాదానం జరిపే పాఠశాల భవనంనిర్మించి యివ్వడంలో వారికిగల జ్ఞానతృష్ణ వెల్లడి కాగలదన్నారు. స్కూలు భవనానికి అయిన 35 వేల రూపాయల ఖర్చుభరించుటకు వారిలో గల వదాన్యతే కారణం అన్నారు.

శ్రీ ఆలిగినేని పెదముత్తయ్య బోర్డు హైస్కూలు భవనానికి ప్రారంభోత్సవం-చేసి మంత్రి ముత్తయ్యగారి వదాన్యతను ప్రశంసించారు. గ్రామంలో గల స్థితిపరులైన యితరులు భవన నిర్మాణానికి వాగ్దానాలు చేసి, తోడ్పాటుకు రాకపోవడం శోచనీయమన్నారు. కాగితాలపై విరాళాలు వేసి హైస్కూలుకు అనుమతి పొందిన తర్వాత అసలు వాగ్దానాలనే మరిచిపోయిన హైస్కూలు కమిటీలనుగూర్చి ప్రస్తావించి, ప్రభుత్వం యిటువంటిపరిస్థితులలో అవలంబిస్తున్న విధానాన్ని తెలియజేశారు.

వెనుకబడిన ప్రాంతాలలోగల పాఠశాలలకు అవసరమయితే భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చేయూత నిస్తుందని, కాని, భాగ్యవంతమైన ప్రాంతాలలో తమ వాగ్దానాలను గ్రామస్థులు పాటించి, పాఠశాలాభవనాలు నిర్మించి యివ్వనిపక్షంలో, ఆ పాఠశాలలను మూసివేయడానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని హెచ్చరించారు.

ఇంతేగాక ప్రభుత్వం పూనుకొనే ప్రజా ప్రయోగ కార్యాలకు ప్రజలు సహకరించాలని కూడా అన్నారు. తాడేపల్లినుంచి వెలుగలూరుకు పోయే రోడ్డు వేయుటకు అడ్డు తగులుతూ కొందరు దావాలు వేయడాన్ని గూర్చి ప్రస్తావించి మంత్రిగారు పై విజ్ఞప్తి చేశారు

పిమ్మట ఆయన శ్రీ పేట బావయ్య, శ్రీ పెద ముత్తయ్య, శ్రీ ఆదెమ్మ (దంపతులు) గార్ల తైలచిత్ర పటాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో అత్యధిక బాలబాలికలు చదువుకోవడమేగాక శేముషీవంతులై ఉన్నత విద్య నభ్యసించి అభ్యున్నతి పొందుటే ఆ దంపతుల త్యాగానికి ఫలితం కాగల దన్నారు శ్రీ అక్కినేని భాస్కరరావుగారు హైస్కూలు తోపాటు వృత్తి విద్యా కేంద్రాలను నెలకొల్పబడడం అభిలషణీయమన్నారు. వందన వాచకంతో సభ ముగిసింది

విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ గంగోపాధ్యాయ, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కల్లూరి వెంకట్రామయ్యగారు, జిల్లా బోర్డు సెక్రటరీ శ్రీ వెంకట్రామయ్య గారు కూడా సభలో పాల్గొన్నారు.

నిరాడంబరుడు, వయోవృద్ధు, భవన నిర్మాతఅయిన శ్రీ ఆలిగినేని పెదముత్తయ్య గారిని మంత్రిగారికి శ్రీ కాకాని వెంకటరత్నంగారు పరిచయంచేశారు.

హైస్కూలు కమిటీతరపున శ్రీ రామయ్యగారు మంత్రిగారికి, యితర ఆహూతులకు విందుచేశారు.

అధ్యక్షులు జనాబ్ ఖాదిర్‌గారు స్కూలు భవననిర్మాణానికి కావలసిన యితర అవసరాలు బోర్డు భరించగలదని హామీనిచ్చారు. వెనుకబడిన ప్రాంతమైనప్పటికి శ్రీ పెదముత్తయ్య గారి వంటి వదాన్యునివలన భవనం నిర్మించబడినదని, ఇతర గ్రామస్థులు యికమీదటనైన పూనుకొని స్కూలుకు యింకా కావలసిన యితర అవసరాలకు తోడ్పడి, భవన నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. బోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ వెంకటరత్నంగారు పాఠశాలల స్థాపన నిర్మాణంపట్ల చూపిన ఆసక్తిని ప్రశంసించారు.

తూర్పు ఆఫ్రికా లోని దక్షిణ ఆఫ్రికన్ సొసైటీ వారు నైరోబీలో చేసిన ఒక విందులో ఒక శ్వేతజాతీయుడు బ్రిటిష్ ప్రభుత్వం మావ్ మావ్ ఉద్యమ విద్రోహులపట్ల కఠిన విధానం అవలంబించనందునే తూర్పు ఆఫ్రికా ఇప్పుడు ఇట్టి స్థితిలోవున్నదని విమర్శించేసరికి విందుకు అతిథిగా వచ్చిన తూర్పు ఆఫ్రికా సర్వసేనాని జనరల్ సర్ జార్జి ఎర్స్కైన్ నిరసన సూచనగా విందునుంచి వెళ్ళిపోయాడు.

కర్నూలులో విద్యా సౌకర్యాలు

హైస్కూలు, కాలేజీలలో అదనంగా 500 మంది విద్యార్థులకు ఏర్పాట్లు

కర్నూలు, జూన్ 18— కర్నూలు పురపాలక సంఘంవారు నేటి సాయంకాలం ఇక్కడ సమావేశమై లోకల్ మునిసిపల్ హైస్కూలులో చేరడానికి వస్తున్న విద్యార్థుల సందడిని చేర్చుకొని, అవసరమైతే షిప్టు పద్ధతిని ప్రవేశ పెట్టడానికి హెడ్మాస్టరు అనుమతిస్తూ తీర్మానం చేశారు, కొత్తగా వస్తున్న విద్యార్థులకు ప్రతి తరగతికి రెండుకుమించి అదనపు సెక్షన్లు ప్రారంభించరాదని కూడా ఆదేశించారు. కొత్తగా ప్రారంభించిన సెక్షన్లు, అదనంగా కావలసిన సిబ్బంది వివరాలను వెంటనే తెలియజేయవలసిందిగా హెడ్మాస్టర్‌ను కోరినారు కూడా.

కర్నూలులో రాజధాని ఏర్పాటువల్ల జనం విరివిగా పట్టణానికి చేరడంతో ప్రజలనుంచి, పిల్లల తల్లిదండ్రులనుంచి వచ్చిన ఆందోళన ఫలితంగా హైస్కూలులో ఈ అదనపు ఏర్పాట్లు చేయడానికి పురపాలక సంఘంవారు తీర్మానించారు.

ప్రస్తుతం హైస్కూలులో 1500 మంది విద్యార్థులు వున్నారు. ఈ ఏడాది కొత్తగా చేరిన 200 మంది విద్యార్థులు కూడా వీరిలో వున్నారు. మరి 170 మంది కొత్తగా చేరడానికి అర్జీలుపెట్టుకున్నారని, అన్ని తరగతులలోను మొత్తం 34 సెక్షన్లు కలవని తెలుస్తున్నది.

ఇంగ్లీషు, తమిళభాషలలో విద్యాబోధనకు నాల్గవ ఫారంనుంచి ఆరవఫారంవరకు తరగతులు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులు చేసిన సూచనను గురించి చర్చించి, ఇందుకు సిబ్బందికి, వసతులకు, సామగ్రులకు కాగల అదనపు ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించాలని కోరడానికి నిశ్చయించారు.

లోకల్ మునిసిపల్ మిడిల్ స్కూలులో మూడవఫారంలో రెండు సెక్షన్లు మాత్రమే ఏర్పాటు చేసి, మిగిలిన విద్యార్థులను మునిసిపల్ హైస్కూలుకు పంపించాలని కూడా కోరారు. మిడిల్ స్కూలులో భవనాల వసతి తగినంతగా లేనందున ఈ నిర్ణయం జరిగినట్లు చెప్పబడుతున్నది.

ఈ ఉరుదాది ఉస్మానియా కాలేజీలో 40 మంది విద్యార్థినులకు సదుపాయాలు చూపుతున్నారు. ఈ జిల్లా మొత్తం మీద వున్న ఈ ఒకే ఒక కాలేజీలో ఈ విధంగా విద్యార్థినులను చేర్చుకొనడం ఇదే ప్రథమం. విద్యార్థినులకు సదుపాయాలు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం 5,000 రూ. గ్రాంటును ఇచ్చింది. మేనేజిమెంటువారు కూడా ఇంతే మొత్తాన్ని కేటాయించగలరు కూడా.

ఉస్మానియా కాలేజీలో ఈ ఏడాది అదనంగా మరొక వందమందిని చేర్చుకొనడానికి నిర్ణయం జరిగింది. దీనివల్ల కాలేజీ విద్యార్థుల సంఖ్య 700 నుంచి 800 వరకు పెరగవచ్చునని భావిస్తున్నారు.

కోయలగూడెంలో హైస్కూలు నూతన భవనానికి ప్రారంభోత్సవం

కోయలగూడెం, జూన్ 13— నిన్న వుదయం యిచ్చట, శ్రీ గెడా గెరటయ్య హైస్కూలు భవనానికి ఆంధ్ర విద్యాశాఖ మాత్యులు శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు ప్రారంభోత్సవం చేశారు. పోలవరం తాలూకా పలు ప్రాంతాలనుంచి పెక్కుమంది వచ్చి ఉత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవంలో జిల్లా కలెక్టర్ శ్రీ జి సింహాద్రి, విద్యాశాఖాధికారులు శ్రీ పెండ్యాల రంగారావుగార్లు పాల్గొన్నారు.

సభలో తాలూకా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. బి. రంగాచార్యులుగారు మాట్లాడుతూ మంత్రి ఏజెన్సీ ప్రాంతములకు చిరపరిచితులని, వారు లోగడ ఏజెన్సీశాఖ మాత్యులుగా వుండగా ప్రజలతరపున తాలూకా కాంగ్రెస్ మంత్రిగారికి నివేదించిన వినతి పత్రంలో కోరిన బందకట్టు అభివృద్ధి స్కీము, కోయలగూడెంలో హైస్కూలు స్థాపన వగైరా పనులువారివల్ల సిద్ధించినవని చెప్పారు.

కోయలగూడెం హైస్కూలులో ఈ సంవత్సరం 1, 2, 3, 4 ఫారాలు ప్రారంభించవలసిందని కోరగా, మంత్రి, జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ (జిల్లా కలెక్టర్)ను 4 వ ఫారంకు సిఫార్సు చేయవలసినదని, తరువాత ప్రభుత్వం చేయవలసిన పని తాను చేస్తానని తెలియజేశారు.

తరువాత మంత్రిభవన నిర్మాణానికి అయిదువేలరూపాయలు విరాళమిచ్చిన శ్రీ పెండ్యాల రంగారావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించి, భవనం తెరచారు. ఈ ఉన్నత పాఠశాల దాని అభివృద్ధికి రాగలదన్న ఆశాభావం ప్రకటించారు.

తాలూకా కాంగ్రెస్‌వారు యిచ్చిన మెమొరాండంలో చెప్పబడిన అంశాలకు తమ అంగీకారమును తెల్పుచు భవన నిర్మాణానికి స్థలం దానంచేసిన శ్రీ కొల్లూరి విశ్వేశ్వరరావుగారిని 15 వేల రూపాయలు విరాళ మిచ్చిన శ్రీమతి కానుమిల్లి వెంకట నరసమ్మగారిని, శ్రీ పెండ్యాలరంగారావుగారిని తదితర వదాన్యులను ప్రశంసించారు మంత్రిమిక్కిలి శ్రద్ధతో రాత్రింబవళ్లు కష్టపడి భవన నిర్మాణం చేయించిన శ్రీ బొన్నులగడ్డ వీరన్నగారిని, శ్రీ బండి శ్రీహరిరావుగారిని ప్రశంసించారు అనంతరం తాలూకా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ వడ్డూరి అమృతరామారావుగారు మంత్రిని గురించి దాతలను గురించి ప్రశంసా పద్యాలు చదివారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లికేషన్ 1955
అన్ని వేళలలో అన్ని అవసరాలకు
సులభంగా ఉపకరించే
EVEREST ENGLISH GUIDE
By
N. Paramasiva Iyer, B. A. L. T.,
ఖరీదు రు. 2—12—0.
నాన్‌డిటైల్డు నోట్సు ఒక్కొక్కటి 8 అణాలు.
PALANIAPPA BROTHERS,
Trichinopoly Publishers, Madras - 5.

ఏ. యస్. ప్రొడక్షన్సు వారి
ద్వితీయ చిత్రం!
మహాకవి కాళ్ళకూరి నారాయణరావుగారిచే
రచింపబడిన
చింతామణి
ప్రొడ్యూసర్: అరిగె నరసయ్య

ప్రకటన

పశ్చిమ గోదావరిజిల్లా అఫిషియల్ రిశీవరు వారి కోర్టులో

యీ దిగువ కనపర్చిన యిన్‌సాల్వెంట్లకు రావలసిన బాకీలు 14-7-1954 సం॥రం తేదీని వుదయం 11 గంటలకు సదరు అఫిషియల్ రిశీవరు వారి కోర్టులో వేలం వేయబడును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును.

I P No	యిన్‌సాల్వెంట్ల పేర్లు.	సాకిను గ్రామం.	రావలసిన బాకీల మొత్తం.
1. IP 30/53 Or / IP 24/52 Esc	1. పోలంశెట్టి సత్తెయ్య 2. యీ మావాళ్లు 3. అంబటి రామమూర్తి 4. యీ సుబ్బారావు 5. మోకా వెంకట్రావు	తూర్పు విప్పర్రు, తణుకు తాలూకా,	రు. 26,498-11-6
2. IP 20/53 Esc	1. అంబటి సత్యనారాయణ 2. యీ శేషారావు 3. పలవల నర్సన్న 4. సైపురెడ్డిసత్యనారాయణ	డిటో	రు. 29,954-15-10
3. IP 13/53 Dc / IP 6/54 Or	బూరగడ్డ వెంకట రత్నం	ఏలూరు	రు. 1,336-0-0

అఫిషియల్ రిశీవరు ఆఫీసు, పశ్చిమ గోదావరి, ఏలూరు. 15-6-54.
పి. రామారావు, అఫిషియల్ రిశీవరు.

కిర్లోస్కర్
"కల్యాణ్"
పవర్ డెకార్టికేటర్



5 నుండి 8 బి. హెచ్. పి.
ఇంజన్‌తో పనిచేయించవచ్చును.
ఒక గంటకు 75 మొదలు 80 బస్తాల వరకు వేరుశనగ పొట్టు తీయును.
వివరములకు వ్రాయండి:
కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్, కిర్లోస్కర్‌వాడి, దక్షిణ సతారా.

రామతీర్థ బ్రాహ్మీ స్పెషల్ నెం. 1 తైలము



ఆయుర్వేద ఔషధం (రిజిష్టర్డు)
జుట్టు రాల పోగొట్టును. జ్ఞాపక శక్తి హెచ్చించును. కంటి చూపు బాగుపరచును. సుఖ నిద్ర పట్టించును.
నెరిసిన వెంట్రుకలు నల్లబడును. వెంట్రుకలు రాలుట ఆగును.
అన్ని వయసువాళ్లలోను, స్త్రీ పురుషులందరికిని ఉపయోగించును.
రు. 3-8 పెద్దసీసా, రు. 2/- చిన్నసీసా. ఎల్లచోట్ల అమ్మబడును. పోస్టేజి, మరియు ప్యాకింగు కలుపుకొని పెద్దసీసాకు రు. 5-13, చిన్నసీసాకు రు. 3-13.
వివిధ యోగాసనములు చూపు పటము రు. 1-12-0 మనియార్డరు చేసినవారికి పంపబడును.
శ్రీ రామతీర్థ యోగాశ్రమం
దాదర్, బొంబాయి-14, సెంట్రల్ రైల్వే, టెలిఫోన్: 62899.

పూరీలో రథయాత్ర

యాత్రీకుల ప్రయాణానికి అదనపు సౌకర్యాలు

ప్రధానమైన ఉత్సవ దినం — 2—7—1954.
రథపునరాగమన యాత్ర — 10—7—1954.

* తగ్గింపు చార్జీలు: ఈస్టరన్ రైల్వేమీద 300 అంతకు మించిన మైళ్ళ దూరంలోవున్న అన్ని స్టేషన్లనుండి పూరీకి, ఇంటర్, మూడవ తరగతులలో ఒకటిన్నర ప్రయాణపు చార్జీలకు, చౌక రిటరన్ టిక్కెట్లు జారీచేయబడును. ఆయా సందర్భానుసారంగా మెయిల్ / ఎక్స్‌ప్రెస్ చార్జీలుగాని, కంబైండ్ మెయిల్ / ఎక్స్‌ప్రెస్ - కం - ఆర్డినరి, బండ్ల చార్జీలుగాని, కేవలం ఆర్డినరి బండ్ల చార్జీలుగాని వసూలు చేయబడును.

కొంతదూరం వరకు వాడిన టిక్కెట్లమీదగాని, తిరుగు ప్రయాణంలో మిగతా సగం టిక్కెట్లమీదగాని, సొమ్ము వాపసు యివ్వబడదు. గమ్యస్థానానికి ఇవతలనే ప్రయాణీకులు తమ ప్రయాణం పూర్తిచేసిన సందర్భంలో, వారు టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసిన వారుగా పరిగణింపబడి, వారివద్దనుండి ఆ విధంగా చార్జీలు వసూలు చేయబడును.

* టిక్కెట్లు జారీచేసే, అమలులో వుండే కాలపరిమితి: రిటరన్ చౌక టిక్కెట్లు 1954 జూన్ 24 వ తేదీ నుండి జూలై 1 వ తేదీ వరకు, రెండు రోజులు సహా జారీచేయబడును. టిక్కెట్లలో తిరుగు ప్రయాణపు మిగతా అర్ధభాగం, టిక్కెట్లు మొదట జారీచేయబడిన తేదీ అర్ధరాత్రి నుండిగాని, ఎగువ ప్రయాణం ప్రారంభించి నప్పుడు టిక్కెట్టు మీద ఎండార్సు చేయబడిన తేదీ అర్ధరాత్రి నుండిగాని, 21 రోజులవరకు పనికివచ్చును.

* ప్రయాణం మధ్య ఆగుట: ఎగువ ప్రయాణంలోగాని, తిరుగు ప్రయాణంలోగాని మధ్య భువనేశ్వర్ (అది దారిలోవున్న పక్షంలో) వద్దగాని సఖిగోపాల్‌వద్దగాని ఒకసారి ఆగవచ్చును. ఆగినచోట 2 రోజులు మాత్రమే వుండవలెను.

పూరీ స్టేషనులో 1954 జూన్ 28 వ తేదీ నుండి జూలై 14 వ తేదీ వరకు రెండు రోజులు సహా, ప్లాట్‌ఫారం టిక్కెట్లు అమ్మబడవు.

* అదనపు పెట్టెలు: ట్రాఫిక్ అవసరమునుబట్టి వివిధ స్టేషన్లనుండి పూరీకివెళ్ళే మామూలు రైళ్ళ సర్వీసులకులోను, అదనంగా పెట్టెలు వేయబడును

పూర్తి వివరములు సిటీ బుకింగ్ ఆఫీసులలోను స్టేషన్ మాస్టర్ల నుండియు తెలిసికొనవచ్చును.

ఈస్టరన్ రైల్వే

కృష్ణా నదీలోయ అభివృద్ధి

కృష్ణా నదీ లోయ అభివృద్ధికి తగు మార్గాలు సూచిస్తూ రిటైర్డు పి. డబ్లియు. డి. ఇంజనీరు శ్రీ జి. గోపాల ఆచార్యగారు వ్రాసిన వ్యాసాలను వరుసగా ఆదివారం సంచికలలో ప్రచురించాము. ఈ వ్యాసావళికి అనుబంధంగా ఆయన సిద్ధపరచిన కొన్ని పట్టికలను ఈ వారం ముద్రిస్తున్నాము. —ఎడిటర్.

సేద్యంనిమిత్తం ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలలో కావలసిన నీటి గరిష్ఠ పరిమాణం.

పంట	ఆయకట్టు ఎకరాలు వేలలో.	1,000 ఎ. కు కావలసిన నీరు. కోట్ల ఘన అ. లు	కావలసిన నీటి మొత్తము కోట్ల ఘన అ. లు
ఆంధ్రరాష్ట్రము			
1. వ మాగాణి పంట 5 నెలలు (60 డ్యూటీ చొప్పున)	900	2.160	,944.0
2 వ మాగాణి పంట 3 నెలలు (60 డ్యూటీ చొప్పున)	200	1.298	259 2
1. వ మెట్ట పంట 5 నెలలు (180 డ్యూటీ చొప్పున)	1,730	0 720	,,173.6
2 వ మెట్ట పంట 3 నెలలు (180 డ్యూటీ చొప్పున)	400	0 432	172 8
మొత్తము			3,549.6

పంట	ఆయకట్టు ఎకరాలు వేలలో	1000 ఎకరాకు కావలసిన నీరు కోట్ల ఘన అ.	కావలసిన నీటి మొత్తం కోట్ల ఘన అడుగులు
హైదరాబాద్ రాష్ట్రము			
1 వ పంట మాగాణి పంట 5 నెలలు (60 డ్యూటీ చొప్పున)	465	2 160	1,004 5
2 వ పంట మాగాణి పంట 3 నెలలు (60 డ్యూటీ చొప్పున)	120	1,298	158,5
1 వ మెట్ట పంట 5 నెలలు (180 డ్యూటీ చొప్పున)	225	0 720	162.0
2 వ మెట్ట పంట 3 నెలలు (180 డ్యూటీ చొప్పున)	15	0 432	6 5
		మొత్తము	1329 4

అనుబంధము 1

కృష్ణానది :—ఉపనదులు, వాటి జలగ్రహణ ప్రదేశము

అవి కృష్ణలో కలియుచోటు, విజయవాడనుంచి దూరము

ఉపనది పేరు	జలగ్రహణ విస్తీర్ణము చ మైళ్ళలో	సంగమ స్థానంనుంచి విజయవాడకు గల దూరం మైళ్ళలో
కొయినా	800	604
యెర్ల	1.172	584
పంచగంగ	877	498
వార్న	940	520
దూధ్‌గంగ	995	487
ఘటప్రభ	3 628	421
మలప్రభ	4,580	398
భీమా	26,864	297
తుంగభద్ర	27,259	219
దిండి	1 580	132
పెద్దవాగు	780	119
హాలియా	1 540	101
మూసి	3,330	88
పాలేరు	1,310	45
మున్నేరు	2,110	20
కృష్ణ కలిసినది చిన్న ఉపనదులు	18 635	
మొత్తం	97,050 చ మైళ్ళు.	

కృష్ణానదిలో యేటా తప్పకుండా లభించగల నీటినుంచి ఆంధ్ర రాష్ట్రానికి 4,700 కోట్ల ఘన అడుగుల నీరు, హైదరాబాద్ రాష్ట్రానికి 2,800 కోట్ల ఘన అడుగుల నీరు కేటాయించబడ్డాయి. అందు చేత పులిచింతల ప్రాజెక్టు నిమిత్తం కృష్ణా డెల్టాలో అదనంగా రెండవ పంట నిమిత్తం 1,150 కోట్ల ఘన అడుగుల నీరు ఆంధ్ర రాష్ట్రానికి లభిస్తున్నది. ఇది కాకుండా ఎగువ కృష్ణా, భీమా ప్రాజెక్టు వద్దగా కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి హైదరాబాద్ రాష్ట్రానికి 1,470 కోట్ల ఘన అడుగుల నీరు అదనంగా మిగులుతున్నది.

అనుబంధము 2

ఒక్కొక్క రాష్ట్రములో కృష్ణానది పొడవు, ఆరగాణి

రాష్ట్రము	ఆరగాణి విస్తీర్ణము చ. మైళ్ళలో	పొడుగు మైళ్ళు
మైసూరు	11,100	...
బొంబాయి	38.000	305
హైదరాబాద్	34,450	(175 + 180)
ఆంధ్ర	12,500	(180 + 115)
మొత్తము చ మైళ్ళు	97,050	775 మైళ్ళు



రాధా బోరింగ్ మెషిన్లు

నేల పై భాగం ఎంత గట్టిగా, రాళ్ళ మయంగా వున్నను, రాధా బోరింగ్ యంత్రము మీకు సమృద్ధిగా జలము తెచ్చును. ఆయిల్ యంజన్లతోను, ఎలెక్ట్రిసిటీతోను రోజుకు 4 నుండి 15 అ. ల వరకు బోరింగ్ జరుగును. 150 అ. ల లోతువరకు గూడ 3½" నుండి 6" డయామీటరులో త్రవ్వను. మా రాధా బోరింగ్ మెషిన్లతో యిప్పటి మీ బావులను గూడ లోతు చేయవచ్చును. వాయిదాల పద్ధతికి, అమ్మకానికి రాధా బోరింగు మెషిన్లు లభించును. వివరములకు:

RADHA FOUNDRY

టెలిగ్రాం: 'Driller' టెలిఫోన్: 351

Trichy Road, Coimbatore.

అనుబంధము 3

విజయవాడ వద్దను, ఇతర ఆనకట్ట సమీపాలలోను కృష్ణలో సంవత్సరమునకు నమ్మకంగా లభించగల జలపరిమాణము.

ప్రదేశము	జల పరిమాణము టి. ఎం. సి. అడుగులు	ఎం. ఏ. అడుగులు
1. సిద్ధేశ్వరం	1,458	33 47
2. నందికొండ	1,496	34 34
3. పులిచింతల	1,603	36 80
4. విజయవాడ	1,715	39.37

(ఒక టి.ఎం.సి. = 10 కోట్ల ఘనఅడుగులు ఒక ఎం.ఏఫ్ = 10 లక్షల ఎకరపు అడుగులు)

అనుబంధము 4

ఆనకట్టల సమీపంలో ఆరగాణి	విస్తీర్ణము (చ మైళ్ళలో)	
1. సిద్ధేశ్వరము వరకు	78,463	చ. మై
2. ,, నుంచి నందికొండ వరకు	4,674	,,
3 నందికొండ నుంచి పులిచింతలవరకు	7,563	,,
4. పులిచింతల నుంచి విజయవాడ వరకు	6,350	,,
విజయవాడ వద్ద కృష్ణా మొత్తం	97,050	,,

అనుబంధము 5

నందికొండ రిజర్వాయరు (1) పరిమాణము (2) జలవిస్తరణ విస్తీర్ణము

లెవెల్ (మట్టం)	జల విస్తీర్ణము 10 లక్షల చ. అడుగులు	మొత్తము పరిమాణము 10 లక్షల ఘన అడుగులు	వరా
250	—	—	నదీ గర్భ మట్టం
300	179	2,979	
350	684	23 188	
400	838	81 140	
450	1 267	113 452	
455	1,314	119,805	
460	1.382	126,593	
465	1,410	133,522	
470	1.461	140,695	
475	1 511	148 122	
480	1 562	155 754	
485	1 614	163,693	
490	1 669	171 986	తూముల అడుగు మట్టం
495	1,722	180 464	
500	1 777	189,213	
505	1 832	198 231	
510	1 887	207 525	
515	1,942	217,095	
520	1,998	226 943	
525	2 055	237,075	
530	2 113	247,504	
535	2 172	258 215	
540	2,231	269,228	యుస్ ఆర్ యల్ హైద్రాబాదు [illegible]
545	2 292	280,532	
550	2 353	292,152	
555	2,456	304 195	
560	2,523	316 524	
565	2,611	328,7[illegible]	
570	2,698	342 027	
575	2,787	355,740	
580	2 880	369 908	
585	2 973	384 532	
590	3,065	399,626	ఎస్ ఆర్. ఎల్. కోస్తా ఒకటే సిఫారసు
600	3 280	431 256	
605	3 361	447,908	
610	3,464	465,008	
615	3 560	482,600	
620	3,676	500,700	ఎస్. ఆర్. ఎల్. ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలచే సమిష్టిగా నిర్వహించుటకు తగిన సమగ్ర ప్రణాళిక.

"విద్యాభివృద్ధి పథకాలకై మరి 45 కోట్లు కావాలి"

ప్లానింగ్ కమిషన్‌కు విద్యాశాఖ అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 18— విద్యాభివృద్ధి పథకాల నిమిత్తం పంచవర్ష ప్రణాళికలో కేటాయించబడ్డ సొమ్ము కాక, మరి 45 కోట్ల రూపాయలను ఏర్పాటు చెయ్యవలసిందని కేంద్ర ప్రభుత్వం విద్యా శాఖ ప్లానింగ్ కమిషన్‌వారిని అర్థించింది.

పంచవర్ష ప్రణాళికలో వివిధ విద్యాభివృద్ధి పథకాల నిమిత్తం 35 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి.

విద్యా శాఖ అదనంగా కోరిన 45 కోట్లలోను ఏడు కోట్ల రూపాయలు యూనివర్సిటీ విద్యకుముందు అమలు జరిగేవిద్యా ప్రణాళికల నిమిత్తం వినియోగించబడుతాయి. సాంకేతిక విద్యా ప్రణాళికల నిమిత్తం ఆరు కోట్ల రూపాయలు, యూనివర్సిటీ విద్యా ప్రణాళికల నిమిత్తం అయిదు కోట్ల రూపాయలు వినియోగించబడుతాయి.

"విద్యపై ప్రభుత్వపు అజమాయిషీ తొలగాలి"

వినోబాజీ హెచ్చరిక

కటియా, జూన్ 18—ఆచార్య వినోబా భావే నిన్న యిక్కడ జరిగిన ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ, విద్యపై ప్రభుత్వపు అజమాయిషీ వుండకూడదని హెచ్చరించారు. అలా వుంటే విద్య అనేది కేవలం ప్రభుత్వ ప్రచార సాధనంగా మారిపోయి ఆ పార్టీని అధికారంలో వుండడానికి మాత్రమే తోడ్పడుతుంది తప్ప ప్రజల శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికి దోహదమివ్వదని ఆయన నొక్కిచెప్పారు.

వినోబాజీ యింకా యిలా అన్నారు:—

"అమెరికా లోని విద్యా సంస్థలలో హైస్కూల్ దాకా [illegible] బోధిస్తున్నారు. ఇండియాలో పంచవర్ష ప్రణాళిక ఒక్కటే దేశాభిషేకాలన్నిటికీ దివ్యౌషధమని చెబుతున్నారు.

"ఇట్టి పరిస్థితులు తొలగనంతవరకు ప్రభుత్వం నిజమైన ప్రజాప్రభుత్వం కాలేదు: కొద్దిమందికి సంబంధించిన వ్యవహారంగానే అది మారిపోతుంది. ఆక్కడ అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు అందరు కూడా తమ బుర్రలను ఉపయోగించకుండానే క్రమశిక్షణకు లోబడి చేతులెత్తుతూవుంటారు."

బొంబాయి ప్రొఫెసర్లు పదవీ విరమణ చెయ్యతగు వయస్సు

బొంబాయి, జూన్ 18—బొంబాయి యూనివర్సిటీ సెనేట్ నిన్న సమావేశమై ప్రొఫెసర్లు పదవీ విరమణ చెయ్యతగు వయస్సు పరిమితిని 60 కి హెచ్చించింది. చిరకాలం పరిశోధనలు నడిపిన ప్రొఫెసర్ల అనుభవాన్ని కోల్పోకూడదని, ఆరోగ్యం సరిగా వుంటే, మరి అయిదు సంవత్సరాలు "ఎక్స్‌టెన్షన్" కూడా యివ్వవచ్చునని సెనేట్ నిర్ణయించింది.

ఆంధ్రోద్యమ ప్రారంభకులలో ఒకరైన శ్రీ చట్టి నరసింహారావుగారు (గుంటూరు) ఇటీవల హృద్రోగం వల్ల మరణించారు

భారతీయ భావనా పరిణామం

"ఆధార గ్రంథం" రచనకు కొలంబియా విశ్వవిద్యాలయం కృషి

సికిందరాబాద్, జూన్ 14-భారతీయభావనా పరిణామానికి సంబంధించిన 'ఆధార గ్రంథాన్ని' సిద్ధపరచడంకోసం భారతదేశంలో పర్యటిస్తూ ఇక్కడికి వచ్చిన కొలంబియా యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. హెచ్. యరో నేడిక్కడ ముచ్చటిస్తూ, కార్నెజీ కార్పొరేషన్ ఆధ్వర్యాన కొలంబియా విశ్వవిద్యాలయం ప్రాచ్య నాగరికతాధ్యయనాన్ని అభివృద్ధి పరచడానికి పూనుకుందని తెలిపాడు.

చైనా, జపాన్ నాగరికతను గురించి సిద్ధపరచబడిన గ్రంథాల లాగే ఇండియాను గురించిన ఆధార గ్రంథం కూడా వుండగలదని ఆయన అన్నాడు.

పాశ్చాత్యులు ఇండియా, చైనా, జపాన్ దేశాల ప్రాచీన గ్రంథాలను చదివి, ఆ దేశాల నాగరికతను, ముఖ్యంగా ఆ దేశాల భావనా పరిణామాన్ని అవగతం చేసుకొనడానికి అవకాశం కల్పించడమే ఈ ప్రాచ్యనాగరికతా అధ్యయనం ఉద్దేశమన్నాడు. ఈ అధ్యయనంలో నేటివరకు జరిగిన, జ్ఞాన, దర్శన, చరిత్రల పరిణామం వివరించబడుతుంది. ఈ సందర్భంలో మత విషయాలు తెలుసుకొనడం తప్పనిసరి అయినప్పటికీ ఆధునిక భారతీయ భావనలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలపట్ల ప్రత్యేక శ్రద్ధవహించబడుతుందని ఆయన తెలిపాడు.

హైదరాబాద్‌లో ఆయన భారతీయ భావనా ప్రవాహం, ముస్లిం జాతీయం-ఈ రెండింటికీ సంబంధించిన వివరాలు తెలుసుకొనడానికి ప్రయత్నిస్తాడు. ఈ విషయాలకోసం ఆయన ఇదివరకే ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ మిస్టర్ హెచ్ ఆర్ షేర్వానీగారిని కలుసుకున్నాడు.

భారత దేశంలోని శాంతిభద్రతలు, సుస్థిర పరిపాలన తనకు చాల సంతోషం కలిగించాయని, భారత ప్రజలకు తమ భవిష్యత్తుపట్ల సుస్థిర విశ్వాస మున్నట్టు తనకు తోచిందని డాక్టర్ యరో అన్నాడు. మత ద్వేషాన్ని రూపుమాపి భారత సమైక్యాన్ని సాగించినందుకు ఆయన భారత ప్రధాని పండిట్ నెహ్రూను ప్రశంసించాడు. నెహ్రూ ప్రభుత్వం ఎన్నికల దృష్టితో అల్పకాలిక ప్రణాళికలను పూనుకుని, దీర్ఘకాలిక ప్రణాళికలతో పంచవర్ష ప్రణాళికను సిద్ధపరచడం చాలా సాహస కృత్యమన్నాడు.

అత్యవసరమైన పునర్నిర్మాణంకోసం యావచ్ఛక్తిని కేంద్రీకరించవలసిన ఈ సమయంలో భారతదేశానికి ప్రాచ్య, పాశ్చాత్య దేశాల సంఘర్షణలో పాల్గొని శక్తిని వ్యర్థం చేసే సమయం కాదు గనుక దాని (భారతదేశం) తటస్థ విధానాన్ని గ్రహించగలిగానని అన్నాడు. కమ్యూనిజాన్ని అరికట్టడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నంలో భారతదేశం అంగబలంతోను, ఆయుధబలంతోను సహకరించాలని అమెరికా పౌరులు కోరడం లేదని అన్నాడు.

శ్రీ అజయ్ కుమార్ ఘోష్ అస్వస్థత

న్యూఢిల్లీ, జూన్ 18—ఇండియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ కుమార్ ఘోష్ చాలా అస్వస్థులుగా వున్నారని కమ్యూనిస్టుపార్టీ పాలిట్ బ్యూరో నేడు చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ఈ కారణంగా ఆయన కార్యక్రమం రద్దు చేయబడింది.

శ్రీ ఘోష్‌ను రేపు బొంబాయికి తీసుకొనిపెళ్లతారని, సుప్రసిద్ధ సర్జన్ డాక్టర్ ఎ. వి. బాలిగ ఆయనకు చికిత్స చేస్తారని తెలుస్తున్నది.

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ స్మృతి చిహ్నంగా కలకత్తా యూనివర్శిటీ ఏకనామిక్స్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పదలచింది. యూనివర్శిటీ సెనేట్ చే నియమించబడిన మెమోరియల్ కమిటీ త్వరలోనే అయిదు లక్షల నిధికి విజ్ఞాపన చేయగలదు.

గుజరాత్ యూనివర్శిటీలో విద్యా బోధ

అహమ్మదాబాద్, జూన్ 17—గుజరాత్ యూనివర్శిటీలో విద్యా బోధ గుజరాతీలోనే జరుగ తగునని సెనేట్ చేసిన నిర్ణయాన్ని మార్చడానికి యూనివర్శిటీ సిండికేట్ విముఖత్వం ప్రకటించింది.

రైతుకు, రచయితకు మధ్యవర్తుల బెడద

తొలగినప్పుడే దేశాభ్యుదయమని శ్రీ కాళోజీ అభిభాషణ

హైదరాబాద్, జూన్ 14—విశాలాంధ్ర రచనకు అధ్యక్షత వహించడానికి హైదరాబాద్‌కు వచ్చిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావుగారికి స్వాగత మివ్వడానికై తెలంగాణా రచయితల సంఘం ఆధ్వర్యాన నేటి సాయంకాలం రెసిడెన్సీ రోడ్డులోని సంఘ కార్యాలయంలో రచయితల సమావేశం ఏర్పాటు చేయబడింది. పలువురు రచయితలు సమావేశానికి హాజరైనారు. రచయితల సంఘం అధ్యక్షుడు శ్రీ కాళోజీ నారాయణరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ దాశరథి సభికులకు శ్రీనివాసరావుగారిని పరిచయం చేస్తూ సామయిక సమస్యలను ముందుగానే గ్రహించి సమాజాన్ని హెచ్చరించిన కవి శ్రీ శ్రీయేనని, ఆయన ప్రాచ్య పాశ్చాత్య సాహిత్యాలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొన్న పరిపూర్ణకవి అని అన్నారు.

తర్వాత శ్రీనివాసరావుగారు ఇలా ప్రసంగించారు:

"గడచిన డిసెంబర్ నెలలోనే తెలంగాణా రచయితల సంఘం వార్షికోత్సవాలకు నేనిక్కడికి వచ్చాను. తిరిగి ఆరు నెలలకే ఇక్కడికి మళ్లీరాగలగడం నామహాభాగ్యమనితలుస్తాను. మీ సంఘంలో అన్ని దృక్పథాలు గల రచయితలుండడం ఒక విశేషం. ఈ సంఘాన్ని చూస్తూ ఉంటే విశాఖపట్నం కవితా సమితి నాకు జ్ఞాపకం వస్తున్నది. ఆ కవితా సమితిని కొందరు ఆమోమయ సమితి అని వేళాకోళం చేసినప్పటికీ, దానికి ఒక విశిష్టత ఉన్నది. ఆ సమితిలో ఉండే సుహృద్భావసౌమనస్యాలు ఇక్కడకూడా నాకు కన్పిస్తున్నవి. రచయితల సంఘం కృషిని గూర్చి దాశరథి చెప్పిన విషయాలు బాగా ఉన్నవి. సారస్వత సంస్థలు వ్యక్తులను ప్రచురణలను వెలువరించడమే కాక, రచయితల ఆర్థిక స్థాయిని కూడా పెంపొందిస్తే బాగుంటుంది. ఆ పని వ్యాపారపరిధిలో జరగాలి కాని, ఏదో చేస్తే తీరేది కాదు. రచయితే పబ్లిషరు కావలసిన దురవస్థ పట్టడం బాగా లేదు. ఈ విషయాన్ని ఎన్నడో గురజాడవారు కన్యాశుల్కం పీఠికలో వ్రాశారు. రచయిత కలంతోనే జీవించే పరిస్థితి మన దేశంలో ఇంకా కలుగలేదు. ఆ స్థితి కలిగినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు. ఇంతవరకు మన దృష్టి పాశ్చాత్య కవిత్వంవరకే పరిమితమై ఉన్నది కాని, ఇతర కళారూపాలను కూడా మనం సాకల్యంగా పరిశీలించాలి. ఆయా సాహిత్యాల రీతులలో వస్తున్న మార్పులను గమనించాలి. నవలా సాహిత్యం కొరత మనలో ఉన్నది. బెంగాల్, మహారాష్ట్ర మున్నగు భాషలలో నవలా వాఙ్మయం ఎక్కువగా ఉన్నది. వారి నవలలు వేలకొలది అమ్ముడుపోతున్నవి. సామాజిక సమస్యలను అందరూ సులభంగా అర్థం చేసుకొనేటట్టు చేసే సాధనం నవల. మంచి నవలలు వస్తే మన సినిమా రంగంకూడా బాగుపడుతుంది. తెలుగు జీవితాన్ని సంపూర్ణంగా ప్రతిబింబించే సినిమా ఒక్కటి ఇంతవరకు రాలేదు. కనుక, ప్రజలలో నుంచి వచ్చిన రచయితలే సినిమా రంగంపై ప్రభావం వేయగలరు. ఈనాడు బెంగాల్ సినిమాలు విజయవంతంగా నడుస్తున్నాయంటే అందుకు కారణం శరత్‌బాబు వంటి నవలా కర్తలు అక్కడ వుండడమే. తెలంగాణా రచయితల సంఘం నవలా రచనకు ఎక్కువ శ్రద్ధ చూపుతుందని ఆశిస్తాను."

తరువాత ఆయన "కవితా, ఓ కవితా" అను తన రచన ఆంగ్లానువాదాన్ని సభ్యులకు చదివి వినిపించారు.

శ్రీ సుంకర సత్యనారాయణగారు ప్రసంగిస్తూ కేవలం పాండిత్యం వల్లనే ఉత్తమ రచనలు రావన్నారు. రచయిత నేటి సమాజంలోకి చొచ్చుకొనిపోయి చూస్తేనే గాని కృతకృత్యుడు కాలేడని, తనవరకు తను పాండిత్యం లేకుండా సమాజాన్ని-చూసి మాత్రమే రచనలు చేశానని, అభ్యుదయ రచన విషయంలో దాశరథిగారి అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని, రచయితల ఆర్థిక పరిస్థితి బాగుపడడానికి సంస్థలు కృషిచేస్తే రచనా వ్యాసంగం అభివృద్ధి చెందుతుందని చెప్పి "పంటచేను కాదు" అనే తమ గేయాన్ని వినిపించారు.

అధ్యక్షుడు శ్రీ కాళోజీ ప్రసంగిస్తూ రైతుకు, రచయితకు మధ్యవర్తుల బాధ తప్పినప్పుడే దేశం బాగుపడి సాహిత్యవికాసం కలుగుతుందని చెప్పి, శ్రీనివాస రావుగారికి స్వాగతమిచ్చే అవకాశం కలగడం ఆనందకరమైన విషయమన్నారు.

రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నారాయణరెడ్డిగారు వందనాలర్పించారు.

సంవత్సరాంతంలోగా పది కొత్త విమాన మార్గాలు

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ సన్నాహాలు

("ఆంధ్రపత్రిక" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 18— దేశంలోని మరికొన్ని పట్టణాలకు విమానయాన సౌకర్యాలను కల్పించే నిమిత్తం కొత్తగా పది విమాన మార్గాలను ఏర్పాటు చెయ్యడానికి, యిప్పుడున్న వాటిలో నాలుగు మార్గాలను పొడిగించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

ఈ సంవత్సరాంతం లోపునే యివి ప్రారంభించబడగలవని తెలుస్తున్నది.

రేపు బొంబాయిలో జరుగనున్న ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ సమావేశం హెరన్ విమానాలను కొనడానికి మంజూరు చెయ్యగలదని తెలుస్తున్నది. బికనీర్, కాన్పూర్, జమ్‌షెడ్‌పూర్, రాంచీ, ఇండోర్, భోపాల్, గ్వాలియర్ మున్నగు 14 కొత్త స్టేషన్‌లను కలపగల సర్వీసులలో యివి వినియోగించబడుతాయి.

బ్రిటన్ ఉత్పత్తి చేస్తున్న ఈ కొత్త విమానాలు దాదాపు నాలుగు నెలలలో రావచ్చు. ఆటుపిమ్మట కొత్త మార్గాలలో సర్వీసు ప్రారంభమౌతుంది. ఈ హెరన్ విమానంలో 14 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. 200 మొదలు 300 మైళ్ళవరకు ప్రయాణాలైతే ఈ విమానంద్వారా లాభసాటిగా నిర్వహించవచ్చు. కార్పొరేషన్ కొత్తగా తలపెడుతున్న వివిధ పట్టణాల మధ్యదూరం సామాన్యంగా యింతే వుంటుందని చెప్పవచ్చు. ఒక్కొక్క హెరన్ విమానం ఖరీదు ఏడు లక్షలు వుంటుంది.

బొంబాయి, కలకత్తాల మధ్య నడపదగిన స్కై-మాస్టర్ విమానాల సర్వీసును ప్రారంభించే విషయమై కూడా కార్పొరేషన్ రేపు నిర్ణయం చేస్తుంది.

ప్రస్తుతం బొంబాయి, కలకత్తాల మధ్య నడుపబడుతున్న 'వికింగ్' విమానాలు యికముందు కలకత్తా-మద్రాసు-కొలంబో మార్గాలపై నడుపబడుతాయి.

కార్పొరేషన్ నిర్వహిస్తున్న వివిధ సర్వీసులు సమర్థంగా సాగడానికి ఢిల్లీ కలకత్తా బొంబాయి, నాగపూరు, మద్రాసు, హైదరాబాద్, బెంగుళూరుల మధ్య టెలిప్రింటర్ ద్వారా వార్తాప్రసార సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలని కూడా సంకల్పించబడింది. ఇప్పటి వలె టెలిగ్రాఫ్ ద్వారాను, టెలిఫోన్ ద్వారా వర్తమానాలు పంపడంవల్ల పనులు త్వరితంగా కావడంలేదని తెలుస్తున్నది.

ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ సమీకరణ యావత్తు ఈ నెలాఖరులో పూర్తికాగలదని తెలుస్తున్నది. కార్పొరేషన్ స్వాధీనం చేసుకొన్న వివిధ కంపెనీలకు పరిహారమిచ్చే విషయం సంవత్సరాంతంలోగా నిర్ణయించబడుతుంది. కార్పొరేషన్ నిర్ణయించగల పరిహారం ఆయా కంపెనీలకు ఆమోదయోగ్యం కాకపోతే ఇందునిమిత్తం స్పెషల్ ట్రిబ్యునల్ నియమించబడుతుంది. ఈ పరిహారం బాండ్ల రూపంలో యివ్వబడుతుంది.

ఇందుకు సంబంధించిన పనిని సాధ్యమైనంత త్వరగా ముగించడానికి రవాణా మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ స్వయంగా శ్రద్ధ వహిస్తున్నారట.

రైల్వే కాలనీలో గోడ కూలిపడగా ముగ్గురి మరణం

గోరక్‌పూర్, జూన్ 18-ఇక్కడి కాలనీ కూలిపోగా ముగ్గురు మృతి, ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవి. మెకానికల్ ఇంజనీరు కార్యాలయ తోటుగా మురుగుకాలువను కూలీలు త్రవ్వుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. గాయపడినవా రిద్దరూ ఆసుపత్రిలో చేరినారు.

క్రిప్స్ స్మారక నిధి

న్యూఢిల్లీ, జూన్ 18—మిస్టర్ క్లెమెంట్ అట్లీ అధ్యక్షతను ఇంగ్లండులో "స్టాఫర్డ్ క్రిప్స్ స్మారక నిధి" ఒకటి ఏర్పాటు చేయబడింది.

విద్యాలయాలలో స్కాలర్‌షిప్పులు, పారిశ్రామిక సమస్యలలో పరిశోధనలు జరపడం, క్రిప్స్ స్మారకార్థం ఉపన్యాసాలు, మహానగరాలు విశ్వవిద్యాలయంలోకాని, కళాశాలలోకాని ఏర్పాటు చేయడం మున్నగు కార్యక్రమాలకు ఈ నిధి వినియోగించబడుతుందట.

ఇండియాలో కూడా నిధికి విరాళాలు సేకరించబడుతున్నవి. విరాళాలు క్రింది చిరునామాకు పంపవచ్చు:

"మిస్టర్ ఎమ్. ఓ. మత్తాయ్, స్పెషల్ అసిస్టెంట్ టు ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్స్ హౌస్, న్యూఢిల్లీ."

'జెనీవాసభ విఫలమైతే ఆగ్నేయ ఆసియా బాధ్యతలు గురుతరంకాగలవు'

—ఇతోధిక సన్నిహిత సహకారానికై నెహ్రూ విజ్ఞప్తి

కొలంబో, జూన్ 18 — ఇండో-చైనా సమస్యా పరిష్కారానికై జెనీవాలో జరుగుతున్న సంప్రతింపుల సరళిని గురించి ప్రధాని నెహ్రూ వ్రాసిన మరొక లేఖ లంక ప్రభుత్వానికి చేరినట్టు నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

దురదృష్టవశాత్తు జెనీవా సమావేశం విఫలం కావడమే సంభవిస్తే తత్ఫలితంగా ఆగ్నేయ ఆసియాప్రాంత దేశాల బాధ్యతలు అధికతరం కాగలవనీ, అప్పుడు శాంతిరక్షణకై ఆ దేశాలు తమలో తాము మరింత సన్నిహితంగా సంప్రతించుకోవలసి వుంటుందనీ పండిట్ నెహ్రూ తన లేఖలో లంకకు స్పష్టం చేశారట.

ఇండో-చైనాలో జరగగల యుద్ధ విరమణపై పర్యవేక్షణ వహించే బాధ్యతను జెనీవా సంభాషణలలో పాల్గొంటున్న ఉభయ పక్షంవారు కూడా ఆహ్వానిస్తే తప్ప స్వీకరించ రాదని ఇండియా విశ్వసిస్తున్నదని ప్రధాని నెహ్రూ ఇంతకుముందు లంకకు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

ఈలోగా, ఇండో-చైనా యుద్ధ విరమణ పర్యవేక్షణ సంఘంలో కొలంబో రాజ్యాలు అయిదింటికీ సభ్యత్వం వుండాలని తాను చేసిన సూచనలో ఎట్టి మార్పును [illegible] వుండలేదనీ, ఆ అయిదు రాజ్యాల పేర్ల[illegible]కనుంచి లంక, బర్మాల పేర్లు తొలగించ[illegible]లని తాను ఇప్పుడు అభిప్రాయపడు[illegible]న్నట్టు వెలువడిన వార్త పూర్తిగా నిరాధారమైనదనీ బ్రిటన్ లంక ప్రభుత్వానికి స్పష్టీకరించింది.

లంక, బర్మాల పేర్లను తగ్గిస్తూ బ్రిటన్ ప్రత్యామ్నాయ సూచన చేసినట్లు వెలువడిన వార్తలో ఎంతవరకు నిజం కలదో తెల్పవలసిందిగా లంక కోరిన మీదట బ్రిటన్ పై విధంగా సమాధానం పంపినట్టు ఒక ప్రభుత్వ ప్రతినిధి వివరించారు. ఈ విషయమై బ్రిటన్ ఇదివరలో చేసిన సూచనలో ఎట్టి మార్పు రాలేదని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ [illegible]యపరచాడట.

రష్యాలో అమెరికాకు పనిచేసే రష్యను గూఢచారులు

ఇద్దరు ప్రభుత్వ వశమైనారట

మాస్కో, జూన్ 15-రష్యాలో అమెరికా తరఫున చర్యలు సాగించడానికై దిగిన ఇద్దరు రష్యనులు తమంత తాముగా ప్రభుత్వ వశమైనట్లు సోవియెట్ ప్రభుత్వపత్రిక "ఇజ్వెస్తియా" నేడు ప్రకటించింది. ఇట్టి వారు ఎట్టి దాపరికంలేకుండా వాఙ్మూలాలు యివ్వడం, రష్యాలో నవజీవనం సాగించడానికి మార్గమేర్పరచుకోడమే కాగల ఉత్తమ నీతియని "ఇజ్వెస్తియా" సూచించింది.

రష్యను సైన్యం వదలివెళ్ళిన యిద్దరిని అమెరికన్ అపరాధ పరిశోధకశాఖవారు తిరిగి రష్యాలో పారాష్యూట్లద్వారా వదలివెళ్ళినారని, వీరుభయులు అమెరికాకు ఎట్టి రహస్యాలు చేరవేయకుండా తమ సాధనసామగ్రి మూటతోటి రష్యా దేశరక్షణశాఖాధికారులకు తమంతతాముగా వశమైనట్లు "ఇజ్వెస్తియా" వెల్లడించింది.

రష్యను పత్రికలలో గూఢచారి చర్యలు గురించి వింత వార్తలు, గాథలు పడడం ఇది మూడవసారి రెండు రోజులక్రితం ఇద్దరు రష్యను గూఢచారులకు 25 సంవత్సరాల శిక్ష విధించబడినట్లు వార్తలు వెలువడినవి. వీరు మొదట రష్యా వదలి వెళ్ళినవారని, వీరిని రష్యాలో గూఢచారులుగా పనిచేయడానికై పంపినారని ఆ వార్తలు సూచించాయి. మరొక గూఢచారిని రివాల్వర్ పేల్చి చంపినారట.

ఇప్పుడు కొత్తగా ప్రభుత్వ వశమైన గూఢచారులు ఎక్కడ వున్నదీ "ఇజ్వెస్తియా" బైటపెట్టలేదు రష్యాలోనే స్వేచ్ఛగా జీవించడానికి సమస్త సదుపాయాలు చూపబడినవని మాత్రం తెలియజేసింది.

"సోవియెట్ ప్రభుత్వానికి మీ అంతమీరుగా వశమైనా రివాల్వర్ పేల్చి చంపుతా"మని వీరిద్దరిని అమెరికనులు భయపెట్టినట్లు, విషపుబిళ్ళలుకూడా వారికిచ్చినట్లు 'ఇజ్వెస్తియా' ప్రకటించింది. వీరికి పశ్చిమ జర్మనీలోని ఒక శిక్షణాలయంలో గూఢచారి చర్యలలో శిక్షణ నిచ్చినారట. ఆటుపిమ్మట ఏ దేశానిదో గుర్తు పట్ట వీలులేని ఒక బాంబరు ద్వారా వారిని రష్యాలో దిగవిడచినారట.

వీరు తమ కివ్వబడిన రేడియోసెట్లు, పరిభాషల పత్రాలు, రహస్య చిరునామాలు, రహస్యాయుధాలు మున్నగువాటన్నింటితో సహా రష్యను అధికారులకు స్వయంగా పట్టుబడినట్లు "ఇజ్వెస్తియా" ప్రకటించింది. ఏకాంతాన్ని భరించలేక, రష్యను ప్రజలను సోదర భావంతో ఇక చూడలేమనే నిరాశతోవారు ప్రభుత్వ వశమైనట్లు కూడా సోవియెట్ పత్రిక వెల్లడించింది.

లంకకు ప్రపంచం బ్యాంకి ఋణం

కొలంబో, జూన్ 18—లంకలో హైడెల్ ప్రాజెక్టు నిర్మాణానికై లంక ప్రభుత్వానికి 190 లక్షల డాలర్లు ఋణమివ్వడానికి ప్రపంచం బ్యాంకి అంగీకరించినట్టు నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఈ అప్పు మంజూరుకై వాషింగ్టన్‌లో కొంతకాలంగా లంక ప్రతినిధులకు బ్యాంకి ఉద్యోగులకు మధ్య సంప్రతింపులు జరుగుతున్నవి.

అట్లీ, బెవాన్‌లు

మాస్కోలో రెండుగంటలు ఆగగలరట

లండన్, జూన్ 17—ఆగస్టులో అట్లీ, బెవాన్‌ల నాయకత్వాన చైనా వెళ్ళుతున్న బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రతినిధివర్గం మాస్కోలో రెండుగంటల పాటు ఆగగలదని నేడు ప్రకటించబడింది.

నవచైనా రాజ్యాంగంలో పెట్టుబడిదారుల హక్కులు

నిరంకుశులు కానివారి రక్షణకు ఏర్పాటు

హాంగ్‌కాంగ్, జూన్ 17— నిరంకుశులుగా పరిగణించబడని పెట్టుబడిదార్ల హక్కుల రక్షణకు అవసరమైన క్లాజులను కమ్యూనిస్టు చైనా తన రాజ్యాంగం ముసాయిదాలో పొందుపరచినట్లు నేడు "న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ" ప్రకటించింది.

ఈ వార్తాసంస్థ నేడు రాజ్యాంగం, ముసాయిదా పాఠాన్ని కూడా ప్రకటించింది. దీనిపై దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయం తెలుసుకున్న మీదట ఈ ముసాయిదా ఈ సంవత్సరాంతంలోగా జరగనున్న చైనీస్ జాతీయ ప్రజా మహాసభ (పార్లమెంటు)లో ఆమోదం కొరకు ప్రవేశపెట్టబడుతుంది.

ఈ రాజ్యాంగం ముసాయిదాలో గల నూరు ఆర్టికిల్స్‌లోను చాలాభాగం సోవియెట్ రాజ్యాంగం లోని ఆర్టికిల్స్‌ను పోలివున్నవి అయితే, కొన్ని ముఖ్యమైన భేదాలు కూడా వున్నవి.

"పెట్టుబడిదార్ల హక్కులకు చైనీస్ ప్రభుత్వం చట్టరీత్యా రక్షణ చేకూర్చగలదు" దనే క్లాజు ఈ ముఖ్య భేదాలలో ఒకటి

అయితే, ఈ రాజ్యాంగం ముసాయిదాలో పై క్లాజుకు తరువాత వాక్యం ఇలా వున్నది: 'అయితే, పెట్టుబడిదార్ల చట్ట విరుద్ధ చర్యలద్వారా ప్రజా ప్రయోజనాలకు, సాంఘిక ఆర్థిక వ్యవస్థకు, జాతీయ ఆర్థికాభివృద్ధి ప్రణాళికకు ఏ విధంగాను భంగం కలిగించరాదని ప్రభుత్వం నిషేధిస్తున్నది ఫ్యూడల్ భూస్వాముల హక్కులు, బూర్జువా పెట్టుబడిదార్ల హక్కులు నిరాకరింపబడగలవు అయితే, ప్రభుత్వం అట్టివారికి ఏదోఒక జీవనోపాధిని కల్పించే కృషి ద్వారా వారు సత్ప్రవర్తనను అలవరచుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.'

ఇక వ్యవసాయానికి సంబంధించి, సొంత భూములు, ఇతర ఆస్తిపాస్తులు కలిగివుండడానికి రైతులకు గల హక్కుకు రక్షణ యివ్వబడుతుంది. అయితే, ధనిక భూస్వామ్యాన్ని అరికట్టడానికి, ఆ స్వభావాన్ని క్రమంగా రూపుమాపడానికి కొన్ని నిర్బంధాలు విధించబడగలవు.

వ్యక్తులు న్యాయసమ్మతంగా సంపాదించుకున్న ఆస్తిపాస్తులకు, ఆదాయాలకు, ప్రయివేటు ఆస్తులు వంశపారంపర్యంగా సంక్రమించే హక్కుకు ప్రభుత్వం రక్షణ చేకూర్చగలదని కూడా ముసాయిదాలో పేర్కొనబడింది.

చైనా రక్షణ వ్యయం

కొత్త బడ్జెటులో నూటికి 21 వంతులు కేటాయింపు

హాంగ్‌కాంగ్, జూన్ 18—చైనీస్ రిపబ్లిక్ ప్రభుత్వం నిన్న 1954వ సంవత్సరానికి ఆమోదించిన బడ్జెటులో మొత్తం వ్యయంలో నూటికి 21వంతులు రక్షణశాఖకు, 60 వంతులు ప్రాజెక్టులు మున్నగువాటి నిర్మాణానికి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు, చిన్న పెద్ద పరిశ్రమల అభివృద్ధికి తక్కిన 19 వంతులు పరిపాలన నిర్వహణ మున్నగువాటికి కేటాయించబడినట్టు "న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ" నేడు ప్రకటించింది.

భూటాన్ రాజ్యాంగం

భూటాన్ మహారాజా శ్రీ జిగ్మే వాంగ్‌చుక్ తోర్జీ ప్రజల పరిస్థితిని తెలుసుకొనడం కోసం స్వదేశ పర్యటన చేస్తున్నారు.

భూటాన్ స్టేట్ కాంగ్రెసు రెండవ సత్యాగ్రహం జరుపడానికి నిర్ణయించడం కారణంగా విదేశీయులు దేశంలోకి రాకుండా కట్టుదిట్టం చేసింది

భూటాన్ రాజ్యాంగ సలహాదారు సర్దార్ డి కె సేన్ భూటాన్ రాజ్యాంగం ముసాయిదాను పూర్తిచేశారు దీనిని మహారాజా అంగీకరించినమీదట భూటాన్ అసెంబ్లీలో ప్రతిపాదించబడుతుంది వచ్చే సంవత్సరం ప్రారంభంలో రాజ్యాంగం అమలుకు రాగలదట.

కలకత్తా జూన్ 18—మకాలూ హిమగిరి శిఖరాన్ని అధిరోహించడానికి వచ్చిన న్యూజిలెండ్ జట్టు సర్ ఎడ్మండ్ హిల్లరీ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, తూర్పు హిమాలయాలలోని కొన్ని శిఖరాలను తాము పూర్తిగా సర్వే చేశామన్నారు.

లంక ప్రభుత్వానికి ఢిల్లీ సమాధానం

త్వరలో పంపబడుతుందట

మద్రాసు, జూన్ 18—సింహళం వలస చట్టానికి సింహళ ప్రభుత్వం తలపెట్టిన సవరణలపై ఇండియా ప్రభుత్వం మద్రాసు ప్రభుత్వంతో సంప్రతింపులు ముగించినందున, ఇక తమ అభిప్రాయాలను కొలంబోకు త్వరలో పంపనున్నదని నేడిక్కడ తెలియవచ్చింది.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ నాదార్‌తో సంప్రతింపులు జరపడానికై వచ్చిన ఇండియా ప్రభుత్వం కామన్వెల్తు వ్యవహారాల శాఖ సెక్రటరీ శ్రీ దత్తు, లంకలో ఇండియా హైకమిషనర్ పర్సనల్ సెక్రటరీ శ్రీ సిద్ధారాచారి తమ పని పూర్తయినవెంటనే ఢిల్లీ, కొలంబో లకు హుటాహుటిగా తిరిగి వెళ్ళారు.

లంక భారతీయులు తమ సమస్యలను తామే ఎదుర్కొనవలసి వుంటుందని మద్రాసు, ఇండియా ప్రభుత్వాలు రెండూ భావిస్తున్నట్లు తెలుస్తున్నది భారతీయుల వాణిజ్యసంస్థలను బహిష్కరించడానికి కూడా ప్రయత్నాలు జరుగుతుండడం వల్ల పరిస్థితి ఎంత దారుణంగా వున్నదో ఉభయప్రభుత్వాలు గ్రహించినవి. సింహళంలోని వామపక్షీయులు మాత్రము ఈ బహిష్కరణను బలపరచడం లేదని తెలుపబడింది.

జాతీయ ప్రణాళికా ఋణానికి పెప్సూమంత్రుల జీతాలు

పాటియాలా, జూన్ 19-పెప్సూమంత్రులు, డిప్యూటీ మంత్రులు అందరూ ఒక్కొక్క నెల జీతం జాతీయ ప్రణాళికా ఋణానికి ఇచ్చినారని ముఖ్యమంత్రి కర్నల్ రఘువీరసింగ్ నేడు ఇక్కడికి మూడుమైళ్ళదూరంలో గల సానూర్ గ్రామంలో జరిగిన సభలో వెల్లడించారు.

మెకార్తీ అడుగు జాడలలో ఢాకా

ఢాకా, జూన్ 18—తూర్పుబెంగాలులోని ఫ్యాక్టరీ కార్మికుల రెండు లక్షల మందిలోను కమ్యూనిస్టులను ఏరి పారవేయడంకోసం ప్రభుత్వం ఒక స్క్రీనింగ్ బోర్డును (రక్షక సంఘం) నెలకొల్పింది.

ఆదంజీ జూట్‌మిల్లులోను, కర్ణపూర్ పేపరుమిల్లులోను కార్మికుల పరిశీలనకోసం చెరి ఒక స్క్రీనింగ్ బోర్డులు నియమించబడ్డాయి. ఇంతేకాక, 5,000 కాని, అంతకుమించి కాని కార్మికులను నియమించే ఫ్యాక్టరీల మేనేజర్లకు కూడా కార్మికులపై నిగా పెట్టడానికి అధికారం ఇవ్వబడింది.

టిబెట్‌లో క్షామ నివారణకు కృషి

చైనా సైనికులచే బంజర్ల సాగు

కాలింపాంగ్, జూన్ 17—టిబెట్‌లో వ్యాపించిన కరువును నివారించడం కోసం టిబెట్‌లో మకాంచేసిన చైనా సైనికులు అధికాహారోత్పత్తి కార్యక్రమానికి పూనుకున్నారు.

బంజరు భూములను సాగుకు తెస్తున్నారు. బంజర్లన్నీ సాగయితే టిబెట్ కరువునుంచి బయటపడుతుందని టిబెట్ నుంచి వచ్చిన ప్రయాణికులు తెలుపుతున్నారు.

కాని, దేశ వాతావరణం సాగుకు అనుకూలంగా లేనందున చైనా సైనికుల ప్రయత్నం ఫలించడం విషయమై టిబెట్ వారికి అనుమానంగానే వుంది.

ఇటీవల బౌద్ధవిహారంగా గుర్తించబడిన దలైలామా భవనం "పోతలా"కు టిబెట్ రాజధాని అయిన లాసాలోని చైనీస్ ప్రధాన కార్యాలయానికి ఫోన్ ఏర్పాట్లు చేయబడింది.

దలైలామాతో చైనీస్ సేనాని ఎప్పటికప్పుడు సంప్రతింపులు జరపడానికి ఈ ఏర్పాటు జరిగిందని అంటున్నారు. "పోతలా"కు పర్వకాలం తర్వాత మరమ్మత్తు చేస్తారని, భవనంలోనే సినిమాహాలు నెలకొల్పబడుతుందట. దలైలామాకు సినిమాలంటే చాలా ఇష్టం. ఈయనకు స్వంతంగా ఒక మూవీ సినిమా వుంది.

చైనా-టిబెట్ ఒడంబడికను దలైలామా, పంచన్‌లామా యిద్దరు ఆమోదించారని, ఒడంబడికను ఆమోదించిన వార్త చేరగానే దలైలామా విందు చేశారని తెలుస్తున్నది.

చైనా విమోచన సైన్యం సాంస్కృతిక శాఖకు చెందినవారు ఈ ఒడంబడిక పాఠం అర్థాన్ని లాసా వీధులలో ఇంటింటికి తెలుపుతూ తిరుగుతున్నారు

ఖట్మండూనుంచి పారిపోయిన నేపాలీ విప్లవ నాయకుడు డాక్టర్ కె ఐ సింగ్ నేపాలీ సమీపంలో టిబెట్ సరిహద్దులోని చైనీస్ సైన్యం బారకాసులలో తన సహచరులతోపాటు వున్నాడని ఇక్కడికి చేరినవార్తలు తెలుపుతున్నాయి.

లాసామీదుగా వెలుపలి రష్యావారు ఎవరెస్ట్ అధిరోహణకు యత్నించారని, కాని, విజయం పొందలేకపోయారని ఇక్కడికి చేరిన యాత్రికులు తెలిపారు.

సిక్కింలో వనమహోత్సవం

గడచినవారం సిక్కిం రాజధాని అయిన గాంగ్‌టోక్‌లో సిక్కిం మహారాజా వనమహోత్సవం జరిపారు. సిక్కింలో అటవీ సంపద రక్షణకోసం మహారాజా ఈ చర్య తీసుకొన్నారు. డేరాడూన్ కాలేజీలో ఫారెస్ట్ రేంజర్ శిక్షణ నిమిత్తం ఈ సంవత్సరం సిక్కిం ప్రభుత్వం పెక్కుమంది సిక్కిం పౌరులను పంపుతున్నది.

డమ్‌డమ్ ఆశ్రయంలో ఫ్రెంచి విమానం నిలిపివేత

—గుప్త ఆయుధాలకై సోదా

కలకత్తా జూన్ 18— ఫ్రాన్సునుంచి సైగాన్‌కు వెళుతూ దారిలో నేడిక్కడి డమ్‌డమ్ విమానాశ్రయంలో ఆగిన ఒక ఫ్రెంచి విమానం కస్టమ్స్ ఉద్యోగుల తనిఖీ నిమిత్తం నిలిపివేయబడింది. ఈ విమానంలో ఎనమండుగురు స్త్రీలతో సహా మొత్తం 84 మంది ప్రయాణం చేస్తున్నారు.

కస్టమ్స్ ఉద్యోగులు నేటి ఉదయం 8 గంటలకు ఈ ఫ్రెంచి విమానంలో సోదాలు ప్రారంభించారు. మూడు రివాల్వర్లు, రెడ్ క్రాస్ గుర్తులు గల గోనెసంచులతో కట్టబడిన 12 పెట్టెలు, సైనికులు ధరించే ఉక్కు టోపీలు, మిలిటరీ కిట్‌లు పట్టుబడ్డాయి. నేటి రాత్రి 8 గంటల వరకు కూడా సోదాలు కొనసాగుతూనే వున్నవి. ఇంకా కొన్ని సామానులను తనిఖీ చేయవలసి వున్నది. వీటి సోదా రేపు ఉదయం జరగగలదు.

ఈలోగా రాత్రి కలకత్తాలో గడపడానికి విమానంలోని ప్రయాణీకులకు, వైమానికులకు తాత్కాలికపు ఏర్పాట్లు యివ్వబడ్డాయి.

ఈ సోదాలు జరుగుతున్నప్పుడు కూడా వున్న స్థానిక ఫ్రెంచి కాన్సలేట్ ఉద్యోగి ఈ ప్రయాణీకులు సివిల్ ప్రభుత్వోద్యోగులుగా ఫ్రాన్సు నుంచి ఇండో-చైనాకు వెళుతున్నారనీ, ఆ విషయం వారి ప్యాస్‌పోర్టులలో స్పష్టంగా కలదనీ నేటి మధ్యాహ్నం ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ తెలియజేశారు

ఆయన యింకా యిలా అన్నారు:

"ఇండో-చైనాలో కొన్ని ప్రాంతాలలో మిలిటరీ ఆస్పత్రులు, కస్టమ్స్ తనిఖీ కేంద్రాలు, ఇతర కార్యాలయాలు కలవు. ఇవి ఫ్రెంచి సైనికాధికారుల ఆధిపత్యం క్రింద వున్నవి అందుచేతనే ఈ ప్రయాణీకులలో కొందరు మిలిటరీ యూనిఫారమ్‌ల వంటి దుస్తులను ధరించి వున్నారు."

అయితే, విమానంలో రివాల్వర్లు ఎందుకు వున్నాయని ప్రశ్నించగా వాటి సంగతి తనకేమీ తెలియదని ఆయన అన్నారు.

పాలం విమానాశ్రయంలో సోదా

న్యూఢిల్లీ, జూన్ 18— సివిలియన్ దుస్తులలో వున్న సైనికులు ప్రయాణం చేస్తున్నట్లు అనుమానించబడిన ఒక ఫ్రెంచి విమానం నేటి ఉదయం ఇక్కడి పాలం విమానాశ్రయంలో సోదా చేయడానికి ఆపివేయబడింది.

ఫ్రాన్సునుంచి సైగాన్‌కు బయలుదేరి వెడుతున్న ఈ ఫ్రెంచి విమానం నేటి ఉదయం పాలం విమానాశ్రయంలో దిగగానే, కస్టమ్స్ ఉద్యోగులు, విమానాశ్రయం ఉద్యోగులు విమానంలో ఎక్కి గుప్తంగా దాచబడిన ఆయుధాలు మందుగుండు మున్నగు యుద్ధ సామగ్రి కోసం జాగ్రత్తగా సోదా చేశారు.

విమానంలోని ప్రయాణీకులు సివిలియన్ దుస్తులు వేసుకొని వున్నారు. సోదా పూర్తి అయిన పిమ్మట విమానం సైగాన్‌కు వెళ్ళడానికి అనుమతి యివ్వబడింది.

ఇండియా, ఫ్రాన్సుల మధ్య జరిగిన విమాన యానం ఒడంబడిక ప్రకారం ఇండియా భూభాగంపై ఫ్రెంచి విమానాలు ప్రయాణం చేయవచ్చు. అయితే, ఆ విమానాలు సైనికులను, సైనిక సామగ్రిని తరలించేవై మాత్రం వుండరాదు.

లండన్‌లోని బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌లో చైనీస్ ప్రోగాముల ప్రధాన నిర్వహణాధికారి పీటర్ నూట్‌కోంబ్ హ్యూమ్ ఒక మురికి గొట్టం ఎక్కి తన మేడ గదిలోకి ప్రాకుతుండగా కాలుజారి క్రింద పడి మరణించాడు. తాళం చెవి గదిలోనే మరచి, గదికి తాళం నొక్కినందువల్ల వెనుకనుంచి గదిలోకి పోవలసివచ్చిందట

ఇండియా గ్రామంపై ఫ్రెంచి పోలీసుల దిగ్బంధం విరమణ

పుదుచ్చేరి, జూన్ 17—పుదుచ్చేరికి దక్షిణంగా నాలుగు మైళ్ళ దూరంలోవున్న ఇండియన్ యూనియన్ లంక ఇరుసం పళయం చుట్టూ విన్న ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం కాపలా పెట్టిన సాయుధ పోలీసు దళాలను నేటి ఉదయం ఉపసంహరించుకొన్నది. అక్కడ పరిస్థితులు తిరిగి మామూలు స్థితికి వచ్చినవి. ఈ పహరామూలంగా గ్రామంలోపలికి, వెలుపలికి రాకపోకలు నిలిచిపోయినవట

పోలీసు దళాలను కాపలా పెట్టడానికిగాని, ఉపసంహరించుకోడానికిగాని ఎట్టి కారణం చెప్పబడలేదు.

లంకనుంచి నేటి సాయంకాలం యిక్కడకు వచ్చిన గ్రామస్థులు ఫ్రెంచి ఇండియా అధికారులతో ముచ్చటిస్తూ ఫ్రెంచి ఇండియా పోలీసులు ఇండియా సరిహద్దులను దాటి రాకుండా నిరోధించినారన్నారు.

ఫ్రెంచి భూభాగంలో వున్న ఆర్యన్‌కుప్పం మార్కెట్టుకు జూన్ 18వ తేదీన వెళ్ళిన ఇండియన్ యూనియన్ పౌరులను ఆడ, మగ విచక్షణ లేకుండా గూండాలు కర్రలతో బాదినట్లు తెలుస్తున్నది. వీరికి ఫ్రెంచి ఇండియా పోలీసులు సహాయపడినట్లుకూడా తెలుస్తున్నది.

ఫ్రెంచి ఇండియా కాంగ్రెసు సభ్యుల నిర్బంధం

ఫ్రెంచి ఇండియా కాంగ్రెసు సభ్యులు శ్రీ పాండురంగం, శ్రీ కృష్ణస్వామిగార్లను పరీక్షార్థం ఫ్రెంచి ఇండియా పోలీసులు విన్న ఆర్యకుప్పం పోలీసు స్టేషన్‌లో ఉదయం నుంచి రాత్రివరకు డిటెయిన్ చేశారు. కాంగ్రెస్‌లో సభ్యులను చేర్పించడానికై వారు వచ్చినట్లు తెలుస్తున్నది

అధికారుల ప్రశ్నలకు జవాబివ్వ నిరాకరించినందుకు తనను బాదినారని శ్రీ కృష్ణస్వామి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశారు.

ఫ్రెంచి సేనల రాక పట్ల నిరసన

కడలూరు, జూన్ 17—పుదుచ్చేరికి ఫ్రెంచిసేనలు రప్పించడం 1814లో ఫ్రెంచి ప్రభుత్వం చేసుకొన్న సంధికి విరుద్ధమని ఫ్రెంచి ఇండియా విలీనీకరణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సెల్లనే నాయకర్ నేడు యిక్కడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేడు 50 దళాలు రప్పించినవారు రేపు 1000 దళాలు అంతకుమించి కూడా దళాలు పిలిపించే ప్రమాదం కలదని ఆయన హెచ్చరించారు.

ఫ్రెంచి ప్రభుత్వం రహస్య కార్యక్రమం ననుసరించి సాయుధ సేనలు రప్పించబడినవనికూడా శ్రీ నాయకర్ పేర్కొన్నారు. వీటిని వెంటనే ఉపసంహరించవలసిందిగా ఇండియా ప్రభుత్వం కోరడం ఎంతైనా అవసరమనికూడా ఆయన అన్నారు.

శాంతి సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 18—ఇండియాలో చేరిపోవడానికి విదేశ స్థావరాలలోని ప్రజలు జరుపుతున్న పోరాటానికి మద్దత్తుగా శాంతి సంఘాలన్నీ తీవ్రమైన ఉద్యమాన్ని లేవదీయాలని నేడు అఖిల భారత శాంతి సంఘం ఒక విజ్ఞప్తి చేసింది.

ఇండియా భూభాగం నుంచి సైన్యాలను వెంటనే ఉపసంహరించవలసిందిగా ఈ సంఘం ఫ్రెంచి ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది. ఫ్రెంచి సైన్యాలు వెంటనే ఉపసంహరించబడాలని కోరుతూ తీర్మానాలు పంపవలసిందిగా అన్ని శాంతి సంఘాలను కేంద్ర సంఘం కోరింది.

ఫ్రెంచి ఇండియా ప్రభుత్వ కార్యదర్శి ప్రకటన

పుదుచ్చేరి, జూన్ 18—ఇండో-చైనా నుంచి ఫ్రెంచి సైన్యాలు పుదుచ్చేరిలో దిగాయన్న వార్త అబద్ధమని, ఫ్రాన్సునుంచి నేరుగా కొన్ని ఫ్రెంచి పోలీసు దళాలు మాత్రమే పుదుచ్చేరికి వచ్చాయని నేడు ఒక ఇంటర్వ్యూ సందర్భంలో ఫ్రెంచి ఇండియా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బెర్‌ట్రెండ్ ప్రకటించారు.

నిన్న సాయంత్రం కట్టుపాళయం దగ్గర ఫ్రెంచి ఇండియా ప్రభుత్వపు కారుపై కొందరు దుండగులు రాళ్లు విసిరారని, కారు పాడైపోయిందని అధికారరీత్యా తెలియవచ్చింది. ఇటువంటి సంఘటనలు జరగడం ఈ మధ్య ఎక్కువయింది.

పుదుచ్చేరిలో కరువు భత్యం పెంపు

కారైక్కాల్, జూన్ 19—ఫ్రెంచి ఇండియా జీవనవ్యయ సూచిక 169.75 పాయింట్లకు పెరిగినందున పుదుచ్చేరి టెక్స్‌టైల్ మిల్లు పనివారలకు, కార్మికులకు రోజూ కరవుభత్యం కింద ఒక రూపాయి 12 అణాలు యివ్వవలసిందిగా ఉత్తరువులు జారీ చేయబడినట్లు వార్తలు వచ్చినవి.

అబ్దుల్లా అనుచర వర్గం కేంద్రంపై పోలీసుల దాడి

నలుగురి అరెస్టు

శ్రీనగర్, జూన్ 18—కాశ్మీర్ మాజీ ప్రధాని షేక్ అబ్దుల్లా చుట్టాలలో ఒకరి ఇంటిపై పోలీసులు ఇటీవల ఒకరోజు అకస్మాత్తుగా దాడిచేసి, ఒక సైక్లోస్టైల్ మిషన్‌ను పెక్కు పోస్టర్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంలో నలుగురు అరెస్టు చేయబడ్డారు.

ఈ దాడితో అబ్దుల్లా అనుకూలోద్యమం పూర్తిగా అణచివేయబడింది.

అబ్దుల్లా అనుకూలవర్గంవారి ఉద్దేశాలను గురించి పెక్కు వింత విషయాలు తెలిపే ముఖ్యమైన పత్రాలు పోలీసులకు చిక్కాయని తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

సిరియాకు తాత్కాలిక మంత్రివర్గం

డమాస్కస్, జూన్ 18—1940, 1947, 1948 సంవత్సరాలలో మార్దమ్‌బే మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన సయ్యద్ గాజీ సిరియా ఎన్నికలను నిర్వహించేందుకై తాత్కాలిక ప్రభుత్వాన్ని నేడు ఏర్పాటు చేశారు.

ప్రెసిడెంట్ శిషాక్లీ ప్రభుత్వాన్ని కూలద్రోసి మార్చి ఒకటవ తేదీన ప్రభుత్వాన్ని స్వీకరించిన సదర్ ఎల్ అసాలిన్ మంత్రివర్గం జూన్ 10వ తేదీన రాజీనామా చేసినప్పటినుంచి నేటివరకు మంత్రివర్గం ఏర్పడనే లేదు కొత్త ప్రధాని సయ్యద్ గాజీ యే దేశరక్షణ శాఖను కూడా నిర్వహిస్తారు.

కర్నూలు, జూన్ 18—నంద్యాల డిప్యూటీ రిజిస్ట్రారు నంద్యాల సర్కిల్‌లోని బనగానపల్లి కో-ఆపరేటివ్ బ్యాంకికి లిక్విడేటర్‌గా నియమించబడినారు.

నరముల బలహీనత
పెద్ద పట్టణాల వేపుపురుగు
ఆధునిక జీవితము భయవిహ్వల పోరాటము
* మరదృష్టము * విచారము
* అధిక శ్రమ * మొండి అజీర్ణము
ఇవి బలహీనతకు సామాన్య కారణములు
* మరుపు; * అధైర్యము;
* భ్రాంతి; * మతివిభ్రమము
దాని భయంకర ఫలితములు
నరముల బలహీనత
పోగొట్టుకొనుటకు ప్రపంచ ఖ్యాతి గాంచిన
నవరత్న కల్ప
సేవించండి
అది వజ్రములు, కెంపులు, ముత్యములు మున్నగు నవరత్నములతో తయారు చేయబడినది.



కనిపెట్టినది
వైరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ, వైద్య వాచస్పతి.
ఉచితముగా పంపబడు వివరములకు వ్రాయండి:
Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams: Navratna. — Phone: 401.

టెండరు నోటీసు

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు

మౌబ్రేస్ రోడ్ ఏరియా ఇంప్రూవ్‌మెంట్ స్కీములో కొన్ని ప్లాట్లకు మన్ను పోసి, పరచి, నేలను గట్టిపరచే నిమిత్తం వేసిన టెండర్లు 29-6-54 సా. 3 గం. వరకు కోరబడుచున్నవి. ఈ పనికి సుమారు ఖర్చు రు. 9,500/-లు.

టెండరు డాక్యుమెంట్ల కాపీలు, మివివరములు సెట్టు 1కి రు. 1/- నగదు చెల్లించి, దిగువ సంతకందారు ఆఫీసునుండి, 22-6 లగాయతు ఉ. 11 గం. సా. 4 గం. వరకు ఆఫీసు రోజులలో పొందవచ్చును.

కెప్టెన్ డి. జ్ఞానోలివు, చేర్మన్
సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు, 33, మౌంట్ రోడ్
సైదాపేట, మద్రాసు-15, 18-6-54.

ఏజంట్లు కావలెను



* మంచి కమిషన్
* దీర్ఘకాలం మను స్విస్ వాచీలు
* 3 నుండి 7 ఏండ్ల వరకు గ్యారంటీ
వివరములకు వ్రాయండి:
GUPTA WATCH CO.,
P. B. No. 6524, Bombay-26.

ఆయుర్వేదాచార్య
శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రి గారి
పంచబాణ రసాయనము
ఇంద్రియ బలమునకు దివ్యమగు ఔషధము
20 రోజులకు 40 మాత్రలు రు. 10/-
సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును. క్యాటలాగు ఉచితము.
ఆంధ్రభక్త ఆయుర్వేద నిలయము,
శాడీపేట, అరండల్ పేట పి. ఓ.
గుంటూరు.

దేశానికి ఆహ్వానం

మహోజ్జ్వలప్రగతి, 1951 ఏప్రిల్‌లో భారతప్రజలు బృహత్ స్వయంకృషి ప్రారంభించారు. మన మొదటి పంచవర్ష ప్రణాళిక అధికాహారోత్పత్తి, అధిక వస్త్రోత్పత్తి, సంఘ సేవా కార్యకలాపాల అభివృద్ధి, అధికంగా ఉద్యోగావకాశాలకల్పన నిమిత్తమే తలపెట్టబడినది.

ఇంతవరకు కనిపించిన అభివృద్ధి ప్రోత్సాహకరంగా ఉన్నది. నవభారతనిర్మాణమనెడి ఘనతరప్రయత్నానికై ఇప్పటికే మనం దాదాపు వెయ్యికోట్ల రూపాయలు వ్యయపరచియున్నాము. ఆహారవిషయమై ఇక మనం బైటిసహాయంపై ఆధారపడనవసరంలేదు. మనం తిలైయావంటి బ్రహ్మాండమైన ఆనకట్టలను నిర్మించుకున్నాము, బొకారోవంటి థర్మల్ పవర్ స్టేషన్లను నెలకొల్పియున్నాము, సింద్రీవంటి ఫ్యాక్టరీలను స్థాపించియున్నాము. చండీగార్ వంటి నగరాలను నిర్మించియున్నాము. మన రైలు ఇంజనులను మనమే తయారుచేసుకుంటున్నాము. మన మోటారు కార్లను, విమానాలను విడిభాగాలుకూర్చి స్వయంగా చేసుకుంటున్నాము. కమ్యూనిటీప్రాజెక్టులు, గ్రామీణ విస్తరణసేవలద్వారా గ్రామైకర్యానికి మనం పునాదులు వేశాము.

సర్వతోముఖకృషి ఆవశ్యకత, అభివృద్ధి ఈవిధంగా ఉన్నప్పటికీ, మనం తలపెట్టిన లక్ష్యాలను సాధించుటకై ఇంకా మిగిలిన రెండు సంవత్సరాలలో సర్వతోముఖకృషి అవసరమైయున్నది. ఈ కృషికి వ్యయం నిమిత్తం ఇండియాకు ఇంకా దాదాపు పదమూడువందల కోట్ల రూపాయలు కావలసియున్నవి.

జాతీయ ప్రణాళికఋణం ఇవ్వడం ఎల్లరూ సమయోచితంగా సహాయపడవలెనని దేశప్రజలను హెచ్చరిస్తున్నది. పంచవర్ష ప్రణాళిక ప్రజల ప్రణాళిక కనుక ఈ దివ్యయసాఫల్యానికై తమవాటాను చెల్లించుట ప్రజల విద్యుక్తధర్మం. ఈ విధిని మీరూ నేనూకూడా తప్పక నిర్వహించాలి.

ప్రణాళిక కనపరుస్తున్న అభివృద్ధులు

		లక్ష్యాలు 1951—56 (ప్రణాళిక కాలానికి)	సాధించినది 1953—54 వరకు
ఆహారం		76.0 లక్షలటన్నులు (ప్రతి సంవత్సరం అదనపు ఉత్పత్తి)	60-70 లక్షలటన్నులు (ప్రతి సంవత్సరం అదనపు ఉత్పత్తి)
ఇరిగేషన్ (మేజర్ ప్రాజెక్టుల ద్వారా)		8.533,000 ఎకరాలు	3,556,000 ఎకరాలు
విద్యుచ్ఛక్తి		10,87,000 కిలోవాట్లు	7,24,000 కిలోవాట్లు
కొత్త రోడ్లు		870 మైళ్ళు	447 మైళ్ళు
నూలుబట్టలు		982 మిలియన్ గజాలు (ప్రతి సంవత్సరం అదనపు ఉత్పత్తి)	1,163 మిలియన్ గజాలు (ప్రతి సంవత్సరం అదనపు ఉత్పత్తి)
కమ్యూనిటీ ప్రాజెక్టులు గ్రామీణవిస్తరణస్కీము		1,20,000 (గ్రామాలు)	48,750 (గ్రామాలు)
కొత్త పాఠశాలలు		49,695	29,722
కొత్త ఆసుపత్రులు		996	609

నేషనల్ ప్లాన్ లోనుకు ధారాళంగా చందావేయండి నేషనల్ ప్లాన్ సర్టిఫికేట్లను కొనండి

(సాలీనా 3.5% వడ్డీ (ప్రతి అర్ధసంవత్సరంలో చెల్లింపు)
ఇతర వివరాలకు వ్రాయండి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఏ శాఖకైనా, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ది హైదరాబాద్ స్టేట్ బ్యాంక్, ది బ్యాంక్ ఆఫ్ మైసూర్ లిమిటెడ్, లేక ప్రభుత్వ ట్రెజరీ, సబ్ ట్రెజరీలలో దేనికైనా

(పరిపక్వమైనప్పటికిసాలీనా 4.5% వడ్డీ)
ఇతర వివరాలు సేవింగ్స్ బ్యాంక్ పనులు గడుపుచుండు పోస్టు ఆఫీసులలో కూడా దొరకును AC566TB

ఇండియా భవిష్యత్తు నిమిత్తం పెట్టుబడిపెట్టండి.

వినుకొండలో గీతపనివారి సత్యాగ్రహం

జూన్ 22 వ తేదీ నుంచి

వినుకొండ, జూన్ 15 — 12 వ తేదీ మధ్యాహ్నం వినుకొండలోని కృషికార్ లోక్ పార్టీ కార్యాలయంలో శ్రీ నలబోలు గోవింద రాజులుగారి అధ్యక్షతన తాలూకాలోని కృషికార్ లోక్ పార్టీ కార్యకర్తలు మాజీ గీత పనివారు వారి సానుభూతిపరులు సమావేశమై 22 వ తేదీనుంచి ఈ తాలూకాలో మాజీ గీత పనివారి సత్యాగ్రహం ప్రారంభించడానికి తీర్మానించారు.

ఇప్పటికప్పుడే 52 మంది పేరుపులు, నలుగురు తీలు ప్రమాణపత్రాలపై సంతకాలు చేశారు. మొదటిజట్టుకు నాయకత్వం వహించుటకు తాలూకా కృషికార్ లోక్ పార్టీ కార్యదర్శి శ్రీ గుల్లపల్లి వెంకటసుబ్బారావుగారిని నిర్ణయించారు. రెండవజట్టుకు శ్రీ నలబోలు గోవింద రాజులు (లోక్ పార్టీ అధ్యక్షులు) నాయకత్వం వహిస్తారు. ఈ లోగా మరికొంతమంది సత్యాగ్రహులను రిక్రూట్ చేయుటకు తాలూకాలో పర్యటించవలసిందిగా శ్రీ దేవినేని మూర్తెయ్య, అమరేశం వెంకటేశ్వర్లు గార్లను నియమించారు. సత్యాగ్రహం, గరికపాడు గ్రామంలో అచ్చటి ఈతచెట్లను గీయాలని నిర్ణయించారు

యర్రబాలెంలో అయిదుగురికి రెండేళ్ల కఠిన శిక్ష

మంగళగిరి, జూన్ 14 — ఈ రోజున ఇక్కడికి సమీపంలో గల యర్రబాలెంలో రాష్ట్ర గీతపనివారి సంఘం నిర్ణయం ప్రకారం గీత పనివారు పాగోలు వెంకటేశ్వర్లు, వంది సూర్యనారాయణ, వలగాని వెంకటరత్నం, వెలగాని అంజయ్య, వంది వెర్ఫలింగం అను సత్యాగ్రహులు నినాదాలుచేస్తూ ఊరేగింపుతో వెళ్ళి తాటిచెట్లు గీశారు.

మంగళగిరి పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టర్ శ్రీ వికోడమన్, సబిన్ స్పెక్టర్ వెంకటేశ్వర రావుగార్లు రిజర్వు బందోబస్తుతో వెళ్ళి సత్యాగ్రహులను అరెస్టుచేసి గుంటూరు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేటు ఎదుట హాజరు పెట్టగా వారికి రెండు సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు.

12 మంది మంగళగిరి సత్యాగ్రహులకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాలు శిక్ష విధించబడింది. రాజమండ్రి సెంట్రల్ జైలుకు తీసుకు వెళ్లారు.

చెరుకువాడలో ముగ్గురి అరెస్టు

చెరుకువాడ, జూన్ 13 — భీమవరం తాలూకా చెరుకువాడ గ్రామంలో చెరుకువాడ గ్రామ కాపురస్తులు గీత పనివారలు పెరిగెల రాముడు, కొండేటి చంద్రయ్య మాస్యం అలుగులు అనుముగ్గురు సత్యాగ్రహులను సుమారు మూడువందలప్రజలు మేళతాళాలతో జిల్లా కార్యాచరణ సంఘకార్యదర్శి కట్టా సుబ్బారావు నాయకత్వాన ఊరేగింపుతో సత్యాగ్రహం జరిగేచోటుకు వెళ్ళారు. సత్యాగ్రహులు ముగ్గురు ఈతచెట్లను గీస్తుండగా పోలీసువారు వెళ్ళి వారిని అరెస్టుచేసి ఆకివీడు పోలీసుస్టేషన్ ను తీసుకొని వెళ్లారు.

మోరికి మద్యనిషేధ శాఖాధికారుల రాక

మోరి, జూన్ 15 — ఈ ప్రాంతంలో కొందరు కల్లుగీసి చట్టాన్ని ఉల్లంఘిస్తున్న విషయమై దర్యాప్తు చేయడానికి తూర్పుగోదావరిజిల్లా మద్యనిషేధ శాఖాధికారి శ్రీ యం. బలభద్రరావుగారు అమలాపురం డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ యస్. అబ్రహాంగారిని వెంటపెట్టుకొని సిబ్బందితో ఈ వేళ యిక్కడికి వచ్చారు.

చట్టం ఉల్లంఘించ బడుతున్నదో లేదో తెలుసుకోడానికి కొందరు గీతకార్మికులు గీస్తున్న చెట్ల కుండలను చెట్లనుంచి దింపించారు. ఆ కుండలలో స్వచ్ఛమైన తెల్లకల్లు వారి కక్కబడింది. ఆ విధంగా గీయబడుతున్న చెట్ల గెలలు పూర్తిగా నరికించివేయబడినవి.

గీతకు లైసెన్సులు తమవద్ద సిద్ధంగా లేనట్టు కొందరు కార్మికులు అధికార్లకు తెలియజేశారు. ఈవేళ పట్టుబడ్డ వారిలో విన్నసే కోర్టులో జుల్మానా పడ్డవార్లు కూడ వున్నారు అమ్మకానికి కుండలో కల్లు తనవద్దవుంచుకొన్న ఒకతను కూడ పట్టుబడింది. కుండలను పట్టించుకొనివిపట్టుబడ్డవారిని జీపులో ఎక్కించుకొని శివకోడు స్టేషన్ కు తీసికొని వెళ్లారు.

ఈ నెల 11 వ తేదీ "ఆంధ్రపత్రిక" లో వార్తను చూచి తాను ప్రాంతానికి వచ్చానని, తగినచర్యతీసికొంటానని శ్రీ ఎం. బలభద్రరావుగారు "ఆంధ్రపత్రిక" విలేకరితో అన్నారు.

ఆది ఆంధ్రుని హత్య

రాజోలు, జూన్ 15 — చింతా సత్తెయ్య (40) అనే ఒక ఆదిఆంధ్రుని 13వ తేదీరాత్రి తన స్వగ్రామమైన రామరాజులంక శివారు పిండిలో ఎవరో తీవ్రంగా బల్లెములతో గాయపరిచారు. వెంటనే అతను యిచటి లోకల్ ఫండ్ ఆసుపత్రికి చేర్చబడ్డాడు. నిన్న పగలు 11 గంటలకు మరణించాడు. అతని వద్దనుంచి మరణవాఙ్మూలం తీసికొనబడింది ఈ సందర్భంలో నలుగురు అరెస్టుచేయబడ్డారు. మల్కిపురం పోలీసు స్టేషన్ సబిన్ స్పెక్టర్ శ్రీ కొండూరి వెంకటేశ్వర రావుగారు దర్యాప్తు చేస్తున్నారు. (మా. వి)

(7 వ కాలం తరువాయి)

పెదవర్రు, తుమ్మలి, వల్లభాపురం గ్రామాలలో జరిగిన సభలలో ఉపన్యసించారు. ప్రతిగ్రామంలోను ఊరేగింపులు జరిగినవి. సన్మానపత్రాలు సమర్పించబడినవి

మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు శ్రీయుతులు వేముల కూర్మయ్య, పెట్టా సుబ్బయ్య, అప్పికట్ల జోసఫ్, యన్. శ్రీనివాసరావు, పెరువెమ్మెదాసు, తె సుదర్శనంగార్లు హరిజనవాడలో జరిగిన సభలలో మాట్లాడారు.

కర్నూలులో 'బాలయ్య సత్రం'

హిందూ దేవాదాయాల చట్టం అమలు పరచడానికి యోచన

కర్నూలు, జూన్ 18 — కర్నూలులోని మాలే బాలయ్య సత్రమునకు హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణ చట్టంలోని నిబంధనలు అమలుపరచే ఉద్దేశం కలదని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది.

ఈ విషయంలో ఏమైనా ఆక్షేపణలువున్న పక్షంలో వాటని తెలియపరచు కొనడానికి ఆగస్టు 5 వ తేదీ దాకా ఆంధ్ర ప్రభుత్వం వ్యవధి ఇవ్వడానికి అంగీకరించింది.

ఆ సంస్థ పరిపాలనలో అవకతవకలు జరిగినట్టు ఫిర్యాదులు చేయబడినందున ఈ చర్య తీసుకొనబడు తున్నదని ప్రకటించబడింది.

నందికొండ ప్రాజెక్టు

ఇక ప్రజలు విలంబన సహించబోరని హెచ్చరిక

మద్రాసు, జూన్ 18 — నందికొండ ప్రాజెక్టు కమిటీ అధ్యక్షులు శ్రీ కోనూరి కన్నయ్యగారు క్రింది ప్రకటన చేస్తున్నారు:-

"కేంద్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీ దేశముఖ్ కర్నూలు ప్రాంతంలో పర్యటన చేసినప్పుడు, మద్రాసు వచ్చినతరువాత రెండు విషయాలు స్పష్టీకరించారు. పంచవర్ష ప్రణాళికలో కృష్ణానదిమీద ఆంధ్ర హైదరాబాద్ రాష్ట్రాలకు ఉపయోగపడేటట్లు ఒక పెద్ద ప్రాజెక్టు మంజూరు చెయ్యబడిందన్నారు. ఆ ప్రాజెక్టుతోపాటు భారతదేశంలో కోసీ, క్రైవా, రీహంద్, చాంబల్ ప్రాజెక్టులు చేర్చబడినవని ఈ అయిదు పెద్ద ప్రాజెక్టులకు మొదటి పంచవర్ష ప్రణాళిక రెండవ భాగంలో 40 కోట్ల రూపాయలు ఖర్చు నిర్ణయింపబడినదని చెప్పారు ఈ ప్రణాళికలో పేర్కొనబడ్డదానికి మార్పేమీ జరగదని, ప్రస్తుతం జరుగుతున్న ప్రణాళిక ఆఖరు రెండు సంవత్సరాలలో కృష్ణమీద నిర్మింపబడే ప్రాజెక్టు నిర్మాణానికి కడంగుదమని చెప్పారు. ఈ స్పష్టీకరణవల్ల ఆంధ్రుల భయ సందేహాలు తొలగినవి. మొదటి పంచవర్ష ప్రణాళికలో నందికొండ ప్రాజెక్టు చేరదనే భయం ఆంధ్ర ప్రజలకు హెచ్చుగా కలిగింది. నూరు కోట్లకు పైగా ఖర్చు చేయుటకు కేంద్రం తయారుగా లేదని కూడా అభిప్రాయ పడ్డారు.

"రెండవ విషయం:— కృష్ణమీద నిర్మింపబడే ప్రాజెక్టు ఎట్టిది అనే విషయం ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించవలసి వుంటుందని శ్రీ దేశముఖ్ స్పష్టీకరించారు. కృష్ణానదిపై నందికొండ, సిద్ధేశ్వరం నిర్మాణానికి ఒకేదఫా ప్రారంభించడం అనేది తన ఊహకు అందని విషయమని వాస్తవిక దృష్టితో చూస్తే యిది అసాధ్యమైనపని అని, అందువల్లనే కృష్ణానదిపై ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ప్లానింగ్ కమిషన్ వారు అంగీకరించారని చెప్పారు. కనుక, ఆంధ్రప్రభుత్వం జాగుచేయక ఖోస్లా కమిటీ పథకం ప్రకారం కృష్ణానదిమీద నందికొండ ప్రాజెక్టును తక్షణం నిర్మాణము చేయవలసిందిగా ప్లానింగ్ కమిషన్ వారిని కోరడం అవసరం.

"అయితే ఆంధ్ర మంత్రివర్గంవారు నందికొండ ప్రాజెక్టు విషయంలో తగినంత ఉత్సాహం యింతవరకు చూపి వుండలేదు నందికొండ ప్రాజెక్టు పరిశీలన జాయింటు రిపోర్టు ప్లానింగ్ కమిషన్ కు పంపుటకు ఆంధ్ర మంత్రివర్గానికి ఆరు మాసాలు పట్టింది ఈ విలంబన జరుగకపున్నచో క్రైవా, చాంబల్ ప్రాజెక్టులతోపాటు నందికొండ ప్రాజెక్టుకు కూడా యీపాటికే శంకుస్థాపన జరిగి, నిర్మాణం ప్రారంభమైవుండేది. ఇట్టి ఘోరమైన అన్యాయం ఆంధ్ర ప్రజలకు జరిగినందుకు విస్మయాయతతో నందికొండప్రాజెక్టు కమిటీవారు చింతిస్తున్నారు.

"ఇప్పుడు శ్రీ దేశముఖ్ ఏ ప్రాజెక్టు కృష్ణమీద నిర్మింపబడునదీ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించుకొనాలని స్పష్టీకరించారు. కనుక, బాధ్యతతో ఆంధ్రమంత్రివర్గం ఖోస్లా కమిటీ సిఫార్సుల ప్రకారం నందికొండ ప్రాజెక్టునిర్మాణానికి కడంగాలని మేము కోరుచున్నాము. అట్లు ఆంధ్రమంత్రివర్గం చేయని యెడల ఆంధ్రప్రజలలో పెద్ద ఎత్తున అసంతృప్తి కలుగగలదని మంత్రివర్గం గుర్తించవలయునని హెచ్చరిస్తున్నాను

"కృష్ణమీద నిర్మింపబడే నందికొండ ప్రాజెక్టు విషయంలో ఆంధ్ర ఇరిగేషన్ మంత్రిగారి నడక ఇట్లుండగా ప్రథమ పంచవర్ష ప్రణాళికలో స్థానంలేని తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణానికి తీవ్ర ప్రయత్నం చేయడ మనం గమనిస్తూనేవున్నాము. ఆంధ్ర శాసనసభచే తుంగభద్ర ఎగువ కాల్వకు ప్రథమ పంచవర్ష ప్రణాళికలో అగ్రస్థాన మివ్వవలయునని ప్లానింగ్ కమిషన్ కు సిఫార్సు చేయించుటకై మంత్రిగారు తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు.

"నందికొండ ప్రాజెక్టు కమిటీవారు 19 కోట్ల రూపాయల ఖర్చుగల తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణమునకు సుముఖులే. అయితే, అట్టి ప్రాజెక్టు నిర్మాణం కృష్ణమీద నిర్మింపబడు ప్రాజెక్టుకు అంతరాయం కలిగించరాదు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కృష్ణానదిమీద నిర్మింపబడు పెద్ద ప్రాజెక్టుకు కేటాయింపబడిన డబ్బునుంచి కాక, ఇతర ధనమునుంచి తుంగభద్ర ఎగువ కాల్వ నిర్మాణము జరిగినచో మేమెంతయు సంతసిస్తాము. ఆంధ్ర ఇరిగేషన్ మంత్రిని అభినందిస్తాము ఈ పరిస్థితులలో ఆంధ్ర మంత్రివర్గమువారు తగురీతిని, విశాలహృదయముతో ఆంధ్రరాష్ట్ర ఆహార అభివృద్ధిని దృష్టియందుంచుకొని ప్రాంతీయాభిమానమును మాని నందికొండ ప్రాజెక్టును వెంటనే ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించుటకై తక్షణ చర్యలు తీసుకొనవలసిందని గట్టిగా కోరుచున్నాము. కేంద్ర ఆర్థిక మంత్రి పై రెండు విషయములను స్పష్టీకరణ చేసినందుకు వారికి మా కృతజ్ఞత ఇందు మూలముగా తెలుపుతున్నాము."



నెల్లూరులో ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ చెయిర్మన్ల, కమిషనర్ల మహాసభకు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు.



నెల్లూరులో 13, 14 తేదీలలో ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ చెయిర్మన్ల, కమిషనర్ల మహాసభ జరిగిన సందర్భంలో తీసిన ఫోటో

ఆంధ్రలో కొత్త పంచదార ఫ్యాక్టరీలు

రెండు దరఖాస్తులను ఆంధ్ర ప్రభుత్వం సిఫారసు చేసిందట

కర్నూలు, జూన్ 18 — రాష్ట్రంలో రెండు పంచదార ఫ్యాక్టరీలను ప్రారంభించడానికి ప్రయివేట్ పారిశ్రామికదారుల నుంచి ఇప్పటికి చేరిన రెండు దరఖాస్తులను ఆంధ్ర ప్రభుత్వం సిఫారసు చేసినట్టు ప్రకటించబడింది

ఈ రెండు దరఖాస్తులను సిఫారసు చేయడం వల్ల ఇందుకోసం ఇక వచ్చే దరఖాస్తులు కూడా పరిశీలించబడకపోవని, ఈ దరఖాస్తులకు అంగీకరించిన తర్వాతనే అవి సిఫారసు చేయబడ్డాయని చెప్పబడింది.

రాష్ట్రంలో ప్రారంభించడానికి కొన్ని ఫ్యాక్టరీలను ఇండియా ప్రభుత్వం కేటాయిస్తుందో లేదోఅన్న విషయం ఇంకా తెలలేదు కాని, దక్షిణదేశంలో పంచదార పరిశ్రమాభివృద్ధికి తోడ్పడాలని కేంద్రం కుతూహల పడుతున్నట్టు ప్రకటించబడింది.

చిత్తూరు జిల్లాలో సహకారపద్ధతిపై ఒక పంచదార ఫ్యాక్టరీని ప్రారంభించడానికి పెట్టుకొనబడిన ఒక దరఖాస్తునుకూడా ఆంధ్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఆ ఫ్యాక్టరీ స్థాపనకు 10 లక్షల రూపాయలను పెట్టుబడిగా ఇవ్వడానికి దరఖాస్తుదారులు అంగీకరించారనీ, ఫ్యాక్టరీ స్థాపనకు మొత్తం 40 లక్షల పెట్టుబడి అవసరమనీ తెలుస్తున్నది.

బంజరు భూముల పంపకం

గీతపనివారికి ప్రాధాన్య మివ్వ గలమని విద్యామంత్రి హామీ

తెనాలి, జూన్ 17 — విద్యా మంత్రి శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, షేక్ గాలిబ్ సాహెబ్, ఎ. బలరామదాసుగార్లతో కలిసి మంగళవారం దుగ్గిరాల నియోజకవర్గంలోని కొలకలూరు, చిలుమూరు, తుమ్మపూడి గ్రామాలలో పర్యటన చేశారు.

దుగ్గిరాలలో శ్రీ జంపల గోపాలరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో మంత్రి ఉపన్యసిస్తూ రొంపేరు భూములను పంపకం చెయ్యటంలో ప్రభుత్వం అవలంబించ దలచిన విధానాన్ని తెలియజేశారు.

బంజరు భూముల పంపకంలో వృత్తులు పోయిన గీతపనివారికి ప్రాధాన్య మివ్వాలని ప్రభుత్వం సంకల్పించిన సంగతి కూడా ఆయన స్పష్టీకరించారు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పేదసాదల సముద్ధరణకు, నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి తగు విధానం అవలంబించబడగలదని కూడా ఆయన వివరించారు కల్లు అమ్ముకొనడంవల్లకాక గౌరవప్రదమైన వృత్తులు కల్పించడంద్వారా గీతపనివారి జీవనోపాధికి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి పట్టాభిరామారావుగారు స్పష్టీకరించారు.

శ్రీ సత్యనారాయణగారు కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి యింతవరకు చేసిన మేళ్ళను పేర్కొన్నారు. కమ్యూనిస్టులు చేసిన దుష్కార్యాలను కూడా తెలియజేసి అందరు బై-ఎలెక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థినే బలపరచవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

సహకార పద్ధతినే ప్రజా సంక్షేమ సాధన

—స్వర్ణోత్సవ సభలలో ప్రబోధం

విశాఖపట్టణం, జూన్ 15 — సహకారోద్యమ స్వర్ణోత్సవం విశాఖపట్టణంలో శ్రీ వి. సత్యనారాయణ (కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్), శ్రీ ఆదినారాయణ గార్ల,44 సహకార సంస్థల ఆధ్వర్యాన జరిగింది నాడు ప్రభాత్ ఫేరీలు, నినాదాలతో ఊరేగింపు జరిగినవి. తరువాత శ్రీ పుల్లిగడ్డ సత్యనారాయణ గారిచే పతాక ప్రతిష్ఠాపన ఎ. వి. ఎన్. కళాశాలలో జరుపబడింది.

సాయంత్రం మిసెస్ ఎ. వి. యన్. కళాశాలలో మాజీ విద్యామంత్రి డాక్టర్ యం. వి. కృష్ణారావు గారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ కృష్ణారావుగారు మాట్లాడుతూ, భారతదేశంలోని ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రంలోని సహకారోద్యమాల చరిత్రను వివరించి మొదట సహకారచట్టం 1904 సంవత్సరంలో చెయ్యబడిందన్నారు. సహకారోద్యమం తొందరగాను, సంతృప్తికరంగాను వ్యాపిస్తున్న కొద్దిజిల్లాలలో విశాఖపట్టణం జిల్లా ఒకటి అని అన్నారు. ఈ సహకారోద్యమం చక్కగా వ్యాపించినట్లయితే మనం వాంఛించే కో-ఆపరేటివ్ కామన్ వెల్త్ (సంక్షేమ రాజ్యం)ఏర్పడటానికి అభ్యంతరం ఉండ దన్నారు ఈనాడు ప్రపంచంలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టి, పెట్టుబడి విధానంలోని లోపాలు సవరించాలంటే ఈ సహకార ఉద్యమాలను ఆశ్రయించవలసిందే అన్నారు. అందువలన ప్రజలు ఈ సహకార సంస్థలలోని అంతరార్థం గ్రహించి దానిని సంఘానికి, తద్వారా దేశ ప్రజలందరికీ ఉపయోగించేటట్లు చేయుటంకోసం ప్రజలను విజ్ఞానవంతులను చేయా లన్నారు ఇంతవరకు సహకార సంస్థల సహాయం లేకుండా ఉన్న వ్యవస్థ ఒక వైద్యుల సంస్థే నని, అది కూడా సహకార పద్ధతిని అనుసరించి ప్రజలకు ఎక్కువ సేవ చెయ్యగలదని అన్నారు.

శ్రీ పూశ) రామారావు (స్వర్ణోత్సవ సంఘం అధ్యక్షులు) గారు విశాఖపట్టణంలోని సహకార సంస్థల చరిత్ర, వాటి పనులు వివరంగా చెప్పారు.

స్వర్ణోత్సవాన్ని ప్రారంభిస్తూ శ్రీ యం పట్టాభిరామరెడ్డిగారు ప్రపంచంలోఉన్న అన్ని ఉద్యమాలలోను దినదినాభివృద్ధి పొందుతున్న ఉద్యమం సహకారోద్యమమే అని చెప్పారు ఈ ఉత్సవాలు సహకార ప్రచారకుల విజయాన్ని తెలుపుతుం దన్నారు జాతీయప్రణాళికా ఋణం గురించి మాట్లాడుతూ ఎక్కడయితే ధనం అప్పు ఇచ్చారో అక్కడే ఆ ధనాన్ని వినియోగించినట్లయితే బాగుంటుం దన్నారు

శ్రీ మదిర సుబ్బారావుగారు మాట్లాడుతూ, ఈ నాడు సహకార వ్యవస్థ ఎక్కువగా పట్టణాలలో ఉంది కాని దానిని పల్లెలలో వ్యాపింపచేసిన నాడే దాని ప్రాధాన్యం ప్రజలకు తెలుస్తుం దన్నారు.

"ఈ నాడు ప్రజలు, సహకారోద్యోగులవల్ల పొందుతున్న ఉపయోగం కన్న ఎక్కువ ఉపకారం ప్రజలు పొందేటట్లు ఉద్యోగులు నడుచుకోవాలనికూడా ఆయనఅన్నారు

శ్రీ వి యన్. సోమయాజులు, శ్రీ దిగుమర్తి రామస్వామి, శ్రీగుమ్మా సత్యనారాయణ, శ్రీ వడ్డాది బాపిరాజు గార్లు ఉపన్యసించారు.

ఆఖరున శ్రీ నటరాజ రామకృష్ణగారి శిష్యురాండ్రు కుమారి మోహన, ఉమ, సుమతి, చంద్రికకళల నృత్య ప్రదర్శనాలు జరిగినవి.

రేపల్లెలో

రేపల్లె, జూన్ 13 — ఈ రోజు పుదయం స్థానిక కో-ఆపరేటివ్ యూనియన్ ఆధ్వర్యాన యూనియన్ స్వంతభవనంలో సహకార స్వర్ణోత్సవం శ్రీ చిట్టి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను జయప్రదముగా జరుపబడింది. ఈ సమావేశానికి పట్టణంలోని అధికార, అనధికార పెద్దలు పలువురు హాజరైనారు.

యూనియన్ ప్రెసిడెంటు శ్రీ వెంగపూడి నాగయ్య చౌదరిగారి సహకారజెండా ఎగురవేశారు. ఈ సందర్భంలో ఆయన ఇలా చెప్పారు:

"మైనారిటీ దాటిన ప్రతివ్యక్తి తన గ్రామంలోవున్న సహకార సంస్థలలో విధిగా సభ్యులై చేర్పాలని, సహకారసంస్థల వల్ల పొంద దగు లాభాలన్నీ పొందా సెంట్రల్ బ్యాంకులకు, సహకార సంఘాలకు యూనియన్ లకు గలసంబంధములను గురించియూనియన్ లకు అఫిలియేటు చేయబడిన సహకార సంఘముల పురోభివృద్ధికిగాను యూనియన్ లు చేయవలసిన సేవను గురించి చెప్పారు యూనియన్ లు తమ సిబ్బందిని, అఫిలియేటు చెయ్యబడిన సహకారసంస్థలను సక్రమంగా నడిపించడానికిగాను యూనియన్ల ఏబందనావళికి సెంట్రల్ బ్యాంకులు పూర్తి సహకారమిచ్చుచు యూనియన్ల, ప్రాథమికసంఘాల పురోభివృద్ధికిగాను సలహాలిస్తుండవలసిందిగా సూచించారు.

సభాధ్యక్షులు ఈ తాలూకా సహకార చరిత్రను విశదీకరించి డిపాజిట్టుమెంటువారు, సెంట్రల్ బ్యాంకులు ఎక్కువ సహకారాన్ని ప్రాథమిక సంఘములకు యివ్వవలసినదిగా కోరారు. తదుపరి యూనియన్ ప్రెసిడెంట్ అభివందనలతో సభ ముగిసింది. పిమ్మట అల్పాహారవిందు జరిగింది.

ఏలూరులో

ఏలూరు, జూన్ 15 — ఏలూరు సహకార సెంట్రల్ బ్యాంకి లిమిటెడ్ యాజమాన్యాన బ్యాంకి ఆవరణలో గత ఆదివారం సహకార స్వర్ణోత్సవం జరుపబడింది.

పశ్చిమ గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి జనాబ్ మహమ్మద్ మహబూబ్ ఆలీ సాహెబు సహకారోద్యమ పతాకను ఎగురవేశారు.

బ్యాంకి జ్యూబిలీ హాలులో బహిరంగసభ జరిగింది. సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్, బ్యాంకి అధ్యక్షులు శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడు, కార్యదర్శి శ్రీ సి హెచ్. శ్రీ రామకృష్ణయ్యగార్లు ఇంకా సహకారోద్యమంలో ఆరితేరిన పెద్దలు గత 50 సంవత్సరాల సహకారోద్యమ చరిత్రను గురించి ఉపన్యసించారు.

బ్యాంకి హాలులో ఏలూరు సహకార చేనేత సంఘం షైర్ కార్ పెట్టునేత సహకార సంఘం, వారల గుడ్డలు, తివాచీలు ప్రదర్శింపబడినవి. శ్రీ యస్. అద్భుత రామయ్యగారి నాయకత్వం క్రింద రాజమండ్రి ట్రూపువారి బుర్రకథా కాలక్షేపం జరుపబడింది. రంగు, రంగుల విద్యుద్దీపాలతో బ్యాంకి భవనం కన్నుల పండువుగా అలంకరింపబడింది.

భీమవరంలో

భీమవరం, జూన్ 17 — భారతదేశ సహకార స్వర్ణోత్సవం,నిన్న మధ్యాహ్నంయిచ్చటి వర్తక సంఘ భవనంలో, భీమవరం తాలూకా సహకారులచే శ్రీ గంధం వెంకయ్యనాయుడు గారి అధ్యక్షతను జరుపబడింది. ఊరేగింపు జరిగిన పిమ్మట అల్పాహార విందు చెయ్యబడింది శ్రీ పాలకోడేటి సత్యనారాయణశర్మ గారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ గంధం వెంకయ్యనాయుడు, డాక్టర్ శర్మగార్లు, తదితరులు మాట్లాడారు.

బందరు, జూన్ 16 — తెలుగు లైబ్రెరీ సెంటర్ కమిటీ సమావేశం జూన్ 29,30 తేదీలలో విశాఖపట్టణంలో జరుగుతుందని కమిటీ అధ్యక్షులు శ్రీ వి. నారాయణమూర్తి గారు తెలియజేస్తున్నారు.

హరిజనోద్ధరణకు కాంగ్రెస్ కృషి

దుగ్గిరాల నియోజకవర్గంలో మంత్రులు, సంజీవయ్య, సంజీవరెడ్డిగార్ల వివరణ

తెనాలి, జూన్ 17 — కోస్తా జిల్లాలలోని లంకభూములన్నిటిని పీడ్లు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు మూడేళ్ళపాటు కౌలుకివ్వడానికి రిజర్వు చెయ్యబడినవని, లోగడమంత్రివర్గం చేసిన నిర్ణయంప్రకారం బంజరు భూములన్నీ భూములులేని నిరుపేదలకు పంచిపెట్టబడగలవని సహకారశాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు నిన్న సాయంత్రం తెనాలి తాలూకా మున్నంగి గ్రామంలో శ్రీ మారెడ్డి గురవారెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

మూడు రోజులుగా తాను పర్యటిస్తున్న దుగ్గిరాల నియోజకవర్గంలో తాను ఎక్కువగా హరిజన వాడలలోనే ఉపన్యసించానని మంత్రి చెప్పారు. హరిజనులు, క్రైస్తవులు తనకిదివరలో చేసిన వాగ్దానం ప్రకారం కాంగ్రెస్ అభ్యర్థికే తమ వోటువేయడం సంతోషదాయకమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వెనుకబడ్డ తరగతులవారికి సహాయం లభించగలదని వక్కాణించారు. పేదసాదలు హరిజనులు, క్రైస్తవులు అసెంబ్లీ బై-ఎలెక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థికే వోటు వేయవలసిందిగా మంత్రి కోరారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు ఆంధ్రప్రభుత్వం చేసిన ప్రజోపయోగకరమైన కార్యాలను పేర్కొన్నారు రెండు కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో కూడిన కృష్ణా బ్యారేజి నిర్మాణం వల్ల కృష్ణా, గుంటూరు జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు 17 ప్రాజెక్టులు ప్రారంభించబడినవని చెప్పారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో పదేళ్ళలోకూడా సాధ్యంకాపోయిన పనులు ఆంధ్ర ప్రభుత్వం ఎనిమిది నెలలలో సాధించడం గర్వించతగ్గ విషయమని మంత్రి చెప్పారు.

మంత్రి మద్యనిషేధ సమస్యను గురించి ప్రస్తావించి మంత్రివర్గం రాజీనామా చెయ్యడానికైనా సమ్మతించగలదుగాని మద్యనిషేధ చట్టాన్ని రద్దు చెయ్యడానికి అంగీకరించజాలదని చెప్పారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య (యం. పి)గారు కమ్యూనిస్టులు ప్రజలవద్దనుంచి కోటి 25 లక్షల రూపాయలు దోచుకున్నారని, అందుకు తాను సిగ్గుపడుతున్నానని బహిరంగసభలో ఒప్పుకొనడం తనకాశ్చర్యం కలిగించిందని మంత్రిఅన్నారు గత చరిత్ర దోపిడీలతో, హత్యలతో కూడినదైవుండగా కాంగ్రెస్ ఉజ్వల చరిత్రను ఏమని వారు విమర్శించ గలరని ప్రశ్నించారు.

అమెరికా, రష్యాలమధ్య సమాధానం కుదర్చడానికి పండిట్ నెహ్రూ పరిష్కర్తగా వరించబడ్డం మనకందరికి గర్వకారణమన్నారు.

బై-ఎలెక్షన్ లో పోటీ చేస్తున్న శ్రీ మేదూరి నాగేశ్వరరావుగారు విజయశీలురని, శాసన సభ్యులుగా ఆరేళ్ళ అనుభవం గలవారని అందుచేత ఆయనను ఎన్నుకొనడం ఎంతయినా సమంజసమని వివరించారు.

సభ ప్రారంభానికి ముందు సూరుజరల ఎద్దులకట్టిన బండిలో మంత్రులను మేళతాళాలతో ఊరేగించారు.

శ్రీ సంజీవరెడ్డిగారు కొల్లిపర, తూములూరు, చివలూరు, అత్తోట బొమ్మువానిపాలెం

(మిగతా 1 వ కాలంలో)

రేడియో

(జూన్ 21, సోమవారం)

విజయవాడ 357.? మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె. వా); 4-0 (రి); సాయంత్రం 5-30 డి. పాండురంగరాజు (గా); 6-0 సంగీత శిక్షణ; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-ఎక్కడే కొండఎక్కడే: పాటకు విశేషాలేమిటి: ప్రాచీనాచార పరిశీలన ముక్కుబడులు, ముడుపులు-ప్రసంగం, దాశరిగుడుగు వెంకటసీతాపతి-ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—గోష్ఠిగానం; 7-30 (రి); 7-45 సంస్కృత భారత ప్రధానము: నాటకాలపై-ప్రసంగం, కాటూరి వెంకటేశ్వరరావు; 8-0 సుందరకాండం-హరికథా కాలక్షేపం, మల్లాది దేవేంద్రుడు; 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 సరోజా రామచంద్రన్ (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 చిత్తూర్ సుబ్బులక్ష్మి (గా); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 (రి) సాయంత్రం 5-30 ఎ ఆర్. అలిరజా(పా); 6-0 (ఆం. వా)-స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 కోట్టయియూర్ అక్షామలై (గా); 7-0 (స్థా రి); 7-45 (రి); 8-30 ఆర్. ఎస్. శ్రీనివాసన్ (గా); 9-0 (ఆం. వా); 9-15 నాటిక (హిం); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (స్థా. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా) 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయ విద్యాంసుడు (క్లా); 2-10 సంస్కరణ్ దాస్ భగవాన్ దాస్; 2-30 (స్థా రి); 4-0 ఎస్. మీనాక్షిసుందరం (వీ); సాయంత్రం 6-1 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్థా. రి); 6-4 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె.వా); 7-1 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జంత్రసమ్మేళనం; 8-0 పార్వతి మహదేవన్; 9- సంకల్పము, పర్యవసానము: నాటికారచన పి. వి. రాజమన్నారు; 9-30 ఎస్. బాలచందర్ (వీ), కోయంబత్తూర్ ఎస్. రామస్వామి (మృ); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 కమల రాఘవన్ (గా); 7-45 బనారీలాల్ 8-0 (ఆం. హిం. వా); 8-30 (ఖయాల్ మూర్ఛనలు); 8-4 (రి); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 1-50 (తె. వా); సాయంత్రం 5-30 శారదా శ్యామయ్యంగార్ (వీ); 6-30 (రి); 6-4 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ ప్రతిమాదేవి: బుర్రకథ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ — ప్రతిమాదేవి (రెండవ భాగం); 8-0 ప్రసంగం (హిం); 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 అమనుల్లాఖాన్ (ఖయాల్ బేహాగ్); 8-35 బన్సీలాల్ (ర); 8-50 శంకర్రావు (వే); 9- (ఆం. ఉ. వా); 9-30 కమలా రాఘవన్ (గా) 9-30 (రి); 10-30 ప్రసార సమాప్తి.

లేఖలు

ఆంధ్ర హైకోర్టు జ్యూరిస్‌డిక్షన్

ఆర్యా,

జులై 5 వ తేదీని ప్రత్యేక ఆంధ్ర హైకోర్టు స్థాపనను మనం చిరకాలంగా ఎదురుచూస్తూ వున్న కేంద్ర ప్రభుత్వం ప్రకటన వచ్చింది. కాని, ఇపుడు మద్రాసులో పనిచేస్తూ వున్న రెవిన్యూబోర్డు, సి ఆర్. టి బి. దేవాలయాల బోర్డు, సేల్సు టాక్సు ట్రిబ్యునల్ మున్నగు ఆంధ్ర ప్రభుత్వపు కార్యాలయాలు మద్రాసులోనే జులై 5 వ తేదీతర్వాత పనిచేసేపక్షంలో పెద్ద చిక్కు వస్తుంది.

మన రాజ్యాంగ చట్టం 226 వ నిబంధన ప్రకారం ఆంధ్ర హైకోర్టుకు తన జ్యూరిస్ డిక్షన్ ఉన్నస్థలంలో వున్న వ్యక్తికిగాని, అధికార సంస్థకుగాని ప్రభుత్వంతోసహా ఉత్తరువులు, రిట్సు (హెబియస్ కార్పస్ మున్నగు రిట్సుతోసహా) జారీచేసే అధికారం జులై 5 వ తేదీనుంచి వున్నది. కాని, మద్రాసులో నెలకొల్పబడి మద్రాసునుంచి వ్యవహరిస్తున్న ఆంధ్ర ప్రభుత్వపు రెవిన్యూ బోర్డు, సి ఆర్. టి. బి. దేవాలయాలబోర్డు సేల్సుటాక్సు ట్రిబ్యునల్ మున్నగునవి తాము జారీచేసి పైన ఎట్టి అప్పీలుగూడ లేనటువంటి ఉత్తరువులమీద ఆంధ్ర హైకోర్టు గుంటూరు నుంచి తన రిట్ అధికారం చలాయించ గలదా? అన్న ప్రశ్న వస్తుంది ఇటీవల సుప్రీం కోర్టు సాకా వెంకట్రావుగారి కేసులో (1953 (1)మద్రాసు లాజర్నల్ పుటలు 702 మొదలు 709) క్రింది విధంగా తీర్పు చెప్పినది.

"ఇంగ్లండులోని కోర్టులకు శీఘ్రంగాను, సులువుగాను కొలది వ్యయంతో ప్రిరోగేటివ్ రిట్సును జారీచేసే అధికారం అచటి పరిస్థితులకు తగివుండుటచేత మన దేశంలోకూడా రాజ్యాంగ చట్టంకింద ప్రజలకు ప్రాథమిక పౌరస్వత్వపు హక్కులు, ప్రాథమిక రక్షణలను సులువుగ ప్రజల అందుబాటులో ఉంచుటకు అవసరమని తలచి దేశములోని అన్ని రాష్ట్రములలోని హైకోర్టులకు ప్రాథమిక పౌరస్వత్వ హక్కులు అమలులో పెట్టుటకు వలసిన అధికార సూచనలు ఉత్తర్వులేకాక ఇంగ్లండులోని కోర్టుల స్థాయిలో ఉంచుటకు ఇతర కారణాలకు కూడ అట్టి ఉత్తర్వులను ఇచ్చు అధికారం కలిగించి వున్నారు."

ఈ విధముగా వారికి (హైకోర్టు) ఇవ్వబడిన అధికారము అతి విస్తృతమైనప్పటికి ఆ అధికారముపైన రెండు రకములైనటువంటి కట్టుబాట్లు పెట్టారు మొదటిది వాటి అధికారము చలాయింపగల్గిన ప్రదేశములకు మాత్రమే కట్టుబడి వుండుట అనగా తమ అధికారం వున్న ప్రదేశం పొలిమేర దాటి రిట్లను జారీచేయ లేకపోవుట, రెండవది ఏ వ్యక్తిపైనగాని లేక ఏ అధికార సంస్థపైగాని రిట్లు జారీచేయవలయునన్నను ఆ వ్యక్తిగాని ఆ అధికార సంస్థగాని హైకోర్టు అధికారం చలాయించ గలిగిన ఆవరణంలో వుండుట, దీనిని బట్టి అట్టి వ్యక్తిగాని అధికార సంస్థగాని తన నివాసంవల్లగాని, స్థావరంవల్లగాని హైకోర్టు అధికారం చలాయించ గలిగిన ప్రదేశములో ఉండి హైకోర్టు అధికారమునకు లోనై వుండవలెను.

ఈ రెండు కట్టుబాట్లు ఇంగ్లండులోని కోర్టులు చలాయించ గల్గిన ప్రిరోగేటివ్‌రిటు అధికారము అంకురము అభివృద్ధుల పరిణామముగా ఉన్నవి. తొలిదొల్త ఇంగ్లండులోని రాజుగారి బెంచి (కింగ్స్ బెంచి) చలాయించ గలిగిన ఒరిజినల్ మరియు అప్పెలేటు అధికారముతో ఇట్టి అధికారమునకు ఎట్టి సంబంధము లేకుండా ఉండినది. ఈ విషయము గురించి ప్రొఫెసరీ హోల్డ్స్‌వర్త్ హిస్టరీ ఆఫ్ ఇంగ్లీషు లా (మొదటి వాల్యూం 212 పేజీ) లో పేర్కొన్నట్టు రాజుగారు తమ క్రింది ఉద్యోగుల న్యాయపీఠాలు చేయు తీర్పులు సరిగా ఉన్నవా అనునది విచారించు అధికారము తో ప్రారంభమై రాజుగారి బెంచి జారీ చేయు ఉత్తర్వులై ఉన్నవి అనగా హెబియస్ కార్పస్ అనునది రాజుగారు తాము పరిపాలించే ప్రజలు నిర్బంధములో ఉంచబడినయెడల అట్టి నిర్బంధము సక్రమమైనదియని తెలిసికొనుటకు; ప్రజలపైన తీసుకోబడిన చర్యలు న్యాయానుగుణముగా ఉన్నవా అని తెలుసుకొనుటకు సెర్షియోరరీ, న్యాయశాఖ ప్రకారము చేయవలసిన పనులు చేసినారా లేదా అని తెలిసికొనుటకు మాండమసు; తమ అధికారములోనే కట్టుబడి వుండుటకు ప్రొహిబిషన్ ఏర్పాటు చేయబడి వున్నవి.

ఈ విషయములో వర్లాకిమిడి కేసులోని తీర్పు సంబంధమైన ఉపోద్ఘాతము కూడ చూడవలసి వున్నది. అందువలన ఏ వ్యక్తి లేక అధికార సంస్థవలన తగు న్యాయము పొందబడవలసియున్నదో అట్టివారి యెడల ఇవి జారీచేయబడి, అట్టి వ్యక్తులుగాని, అధికార సంస్థలుగాని ఈ రిట్లను దిక్కరించిన యెడల అట్టి ధిక్కారమునకు వారిపై చర్య తీసుకొనబడు ఉద్దేశముతో వున్నవి. అందువలన ఇట్టి ప్రత్యేక లక్షణములతో కూడిన ఈ న్యాయపరిరక్షణ అమలులో ఉండుటకు ఇవి ఎవరిపైన జారీ చేయబడినవో అట్టివారు ఆ కోర్టులకు అధికారంవున్న మేరలో ఉండుట అవసరమైనది.

ఈ సందర్భంలో ఆయావ్యక్తులు లేక అధికార సంస్థలు స్థలములలో తాత్కాలికంగా వున్నారా లేక స్థిరంగా ఉన్నారా? అనే ప్రశ్న కూడరాజ్యాంగచట్టం 226వ నిబంధనప్రకారం ఎక్కువ పాటించవలసిన విషయముగాదు. కనుక మున్ముందు రాబోవు ఇట్టి గట్టి చిక్కులను తొలగించుటకు వెంటనే జులై 5 వ తారీఖున ఆంధ్ర హైకోర్టు స్థాపనతో పాటు ఆంధ్రప్రభుత్వపు రెవిన్యూబోర్డు సి. ఆర్. టి. బి., దేవాలయాల బోర్డు, సేల్సు టాక్సు ట్రిబ్యునల్ మున్నగు కార్యాలయములు ఆంధ్రదేశంలో ఏ అనువైన ప్రదేశానికైనా తరలించి ఆంధ్ర హైకోర్టు అధికారం చలాయించగల్గిన ఆవరణములో ఉంచుటకు సముచితమని నా విజ్ఞప్తి.

—శ్రీ వేంకటేశ్వర కొండపి (బి. ఎ బి. ఎల్. అడ్వొకేట్) త్యాగరాయనగర్, మద్రాసు.
14 జూన్ 1954

గోదావరి పశ్చిమ డెల్టాకు నీటి సరఫరా

ఆర్యా!

—గోదావరినది పూడిపోవుటవల్ల ప్రథమ పంట ప్రారంభంలోను, రెండవపంట ఆఖరు రోజులలోను నీటిదెబ్బ తగిలి పంటలు క్షీణిస్తున్నవి. సాధారణంగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో గోదావరికి నీరు తగిలినను సప్లయి మాత్రం వృద్ధికావడం లేదు దీనికి పబ్లిక్ వర్క్సు డిపా... అసమర్థత అని చెప్పక తప్పదు ఈ సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీనుంచి గోదావరి నదిలో నీరు పెరుగుట ప్రారంభమైంది. అయినను రెండవ పంటకు నీటిదెబ్బ తప్పలేదు

కాలువలు వేసవికాలంలో మే నెలలో కట్టివేయడం రివాజు, ఎప్పుడైనా కాలువలు మూసివేయడంలోగాని తెరవడంలోగాని మార్పు చేయవలసిన యెడల నిర్ణయం ముందుగా గ్రామాలలో తెలియపరచి చేసెడివారు. ఈ సంవత్సరం మే 11 వ తేదీని కాలవలు కట్టివేశారు. కాని, ఎప్పుడు కట్టివేసేదీ ఎవరికి తెలియదు. ముందు మే 1 వ తేదీని కడతారని అన్నారు తరువాత మే 5 న అన్నారు తరువాత మే 8 న అన్నారు. చివరకు మే 11 కు కట్టినారన్నారు. కాని మే 1దాటిన తరువాతకాలువలలోమాత్రం నీరులేదు ఇప్పటికి తోటలు, ఆకుమళ్లు నాశనమైనవి ఈ సంవత్సరంవర్షములు లేవు, ఎండల బాధ ఎక్కువగా వున్నది. ఇప్పటికి కాలువలు తిరిగి ఎప్పుడు తెరుస్తారో ఎవరికీ తెలియదు రెండు రోజులక్రితం వరకు ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుకు కూడా తెలియదన్నారు ఇప్పుడు 11వ తేదీని తెరుస్తారని చెప్పుకున్నారు. గోదావరిలో నీరు వున్నది. ఆనకట్టపైన కూడా పొర్లుతున్నదని అంటున్నారు కాని, నీరంతా సముద్రం పాలువేసి రైతులను మాడ్చుటకు ఏల డిపార్టుమెంటు మనస్సు ఒప్పుచున్నదో దేవునికే ఎరుక. కాలువలలో మరమ్మతు, ఆఖరు రోజులలో ప్రారంభించి, అవి పూర్తి కానందున కాలువలు తెరవకుండా నిలుపు చేయుట ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం, ప్రజలు తెలిసికొని సక్రమమైన పద్ధతులు అమలు పర్చవలసివున్నది.

విలువగల నిమ్మగైరాతోటలు పూర్తిగా నాశనమగుతున్నవి.

—శ్రీ బోళ్ళ వెంకటసుబ్బారావు, పాలకొల్లు.

మేడాపురం చెరువు

ఆర్యా!

ఆంధ్ర ప్రభుత్వం అనంతపురం జిల్లాలో మైనర్ ఇరిగేషన్ పనులకుగాను సుమారు రెండు లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు పత్రికలలో చూశాను. ఈ సందర్భంలో ప్రభుత్వానికి క్రింది విషయాన్ని మనవి చేస్తున్నాను.

ధర్మవరం తాలూకాలోని మేడాపురం, బసంపల్లి, కనుముక్కల గ్రామాల చెరువులకు అనాదిగా నీటిని సరఫరా చేస్తూవుండిన కట్టుకాల్వ పూడిపోయి యెన్నోయేండ్లయింది ఇది వరలో ఆందోళన జరిగి సర్వే, ఎస్టిమేట్లు కూడా తయారయినవి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం అంతటితో నిలిపి వేసింది

పూర్వం విజయనగర రాజుల కాలంలో చిత్రావతి, వంగపేరు నదుల సంగమస్థానంలో ఆనకట్ట కట్టి ఈ కాలువ త్రవ్వించారు. పుష్కలంగా వర్షాలుపడి వర్షం నీటితోనే చెర్వులు నిండుతూ వచ్చిన సుభిక్షమైన కాలంలో ఈ కట్టుకాల్వ ప్రమేయం లేకుండా పోయి, దీనికి మరమ్మత్తులు చేయడం మానివేశారు. కాని, యిప్పుడు కాలంమారి పోయింది, చాల చోట్ల ఈ కాలువ పూడిపోయి రూపుమాసిపోయింది. ఇప్పుడు మంజూరైన మొత్తంలో ఈ కాల్వ మరమ్మత్తు పనిని తీసుకుంటే సుమారు 2000 యెకరాల పొలం నిరంతరం సాగవుతుంది. మరమ్మత్తుల విషయంలో ఆయకట్టు దార్లపై కొంత పన్ను విధించినా భరిస్తారు ప్రభుత్వం వెంటనే శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను.

—మల్లెల రామమూర్తి.
మేడాపురం.

బొగ్గు పర్మిట్ల గొడవ

ఆర్యా,

చిత్తూరుజిల్లాలో అక్రమంగా అడవుల నరికివేతను నివారించటానికి ప్రభుత్వం బొగ్గు రవాణా నిషేధాన్ని అమలుపరిచింది ఆద్వారా కొంతవరకు అడవిని కాపాడిందన్న మాట నిజమే. కాని, అడవులకు సంబంధించి సమగ్రమైనట్టి, నేటి పరిస్థితులను దృష్టియందుంచుకొని సరిక్రొత్త శాసనం అమలుపరచందే ఈ అటవీ రక్షణ నామమాత్రం కాగలదేమో.

కొన్ని ప్రైవేటు అడవులలో జమీందార్లు నామమాత్రంగా మంజూరు చేసిన కొన్ని పట్టాలు ఈ అటవీ రక్షణకు ప్రతిబంధకాలుగా నిలిచినవి. దట్టమైనకీకారణ్యంమధ్యలో 'సాగు' పేరుతో జమీందార్లు వందల కొలది యకరాలకు పట్టాలిచ్చారు. ఇప్పుడు ఆలాంటి పట్టాదారులు వాటి నాధారంగా ప్రక్కనున్న అడవినంతా కొట్టి తన సరిహద్దులలో బొగ్గు కాల్చి, పర్మిట్లు పొంది బొగ్గు రవాణా చేస్తున్నారు. ఇలాటి వాటిని ప్రభుత్వం రద్దు చేయక పోవడం కడు విచారకరం వంద యకరాలు సరాసరిగా అడవిగా నున్నపుడు, దానికి పట్టా నిచ్చి వుండి రద్దు చేసే అధికారం యం. పి. సి. యప్ చట్టం ప్రకారం కలెక్టరుకు వుంది కాని, అలా జరగడంలేదు.

ఇక బొగ్గుల రవాణాకు "పర్మిట్లు" అనడంతో బొగ్గు తయారుచేసే విధానం తెలియనివారు సైతం ఎగబడుతున్న ఈ పెద్దలు తాము తమ పట్టాభూములలో బొగ్గు కొట్టినట్లు తప్పుడు అర్జీలు పెట్టి, అట్టి వాటికే పర్మిట్లు పొందుతుండడం చూస్తే ప్రజలు అనుకోవానికి అవకాశం లేదనడాని కెలా సాధ్యపడుతుంది?

బొగ్గు వ్యాపారస్థులకో అలజడి రాకమానదు. ప్రభుత్వం ఈ పర్మిట్ల విధానానికి స్వస్తి చెబుతూ, ప్రభుత్వంనుండి పొత్తర్వు పొందకుండా కాల్చిన బొగ్గంతా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం చాలా మంచిది.

—సి. పి రాజన్, రాయల్‌పేట

నేత బట్టల విడుదలకు శాశ్వత సదుపాయం

శ్రీ ప్రగడ కోటయ్యగారి సూచన

విజయవాడ, జూన్ 16—నేటి మధ్యాహ్నం రెండు గంటలకు కృష్ణా జిల్లా చేనేత సహకార సంఘాల సమావేశం జిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ కె యల్. నరసింహం పంతులుగారి అధ్యక్షత క్రింద జరిగింది.

శ్రీ ప్రగడ కోటయ్య (యం. ఎల్. ఎ) గారు సభను ప్రారంభిస్తూ ఇలా అన్నారు:—

"సహకార సంఘాలవల్లనే చేనేత పరిశ్రమ సమస్యలు పరిష్కారమౌతాయని కేంద్ర పరిశ్రమల మంత్రి అంటున్నాడు అనుభవంలో ఈ ఆశ కనబడ్డం లేదు మాస్టరీ వీవర్ల క్రింద పనిచేయక, స్వంత సంస్థలలో పని చేయటంవల్ల కలిగే స్వేచ్ఛ ఒకటే సహకార సంఘాలవల్ల కలుగుతున్న ప్రయోజనం. ఈ సంఘాలు ప్రజాస్వామిక సిద్ధాంతాల ననుసరించి నడుపబడుచుండుటచేత, ఈ స్వేచ్ఛ దుర్వినియోగ మౌతున్నదేమో ననిపిస్తున్నది. కొన్ని సంఘాలు పని చేయక పోవడానికి, ఇతర లోపాలకు ఇది ఒక్కటే కారణమని పిస్తున్నది చేనేతసహకార సంఘాల సభ్యులపై కొంత కట్టుబాటు వుండాలి. అవసరమైతే నిర్బంధంగా కూడా పనిచేయించాలి.

"డిపార్టుమెంటు అధికారులుకూడాపైనుండి వచ్చే ఉత్తర్వులను గుడ్డిగా అనుసరించటం తప్ప స్వతంత్రాలోచన చూపడం తక్కువ. ఈ పరిస్థితులు కూడా మారాలి

"ఆయినదానికీ, కానిదానికీ మనం సెంట్రల్ బ్యాంకుల మీద, రాష్ట్ర చేనేత సహకార సంఘం మీద ఆధారపడి వుండటం కూడా మంచి పనికాదు. మన కాళ్ళపై మనం నిలవటం మంచిది.

"చేనేత సహకార సంఘాలు తయారుచేసే బట్టల విడుదలకుగాను భారత ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి రిబేటుక్రింద ఇచ్చిన 10లక్షల రూపాయలు, రూపాయికి అణాన్నర చొప్పున కోటి రూపాయలు విలువగల బట్టల అమ్మకంతో ఆయిపోతుంది. ఈ రిబేటు మందం రోజులలో కాకుండా గిరాకీరోజులలోనే యివ్వబడుతున్నది వచ్చేనెలతో రిబేటు సమాప్తమౌతుంది. రిబేటుఅయిపోగానే ప్రజలు చేనేత వస్త్రాలు కొనటం మానవచ్చును ఇంతేకాక రిబేటు వలన చేనేత సహకార సంఘాల వెలుపల వున్న రెండు లక్షల చేనేత పారిశ్రామికులు తమ మజూరీలను కోసుకొని బట్టలు అమ్ముకోవలసి వస్తున్నది. ఎంతకాలం మనం రిబేటులాటి పోతపాలతో చేనేత పరిశ్రమను బ్రతికించగలం? బట్టల విడుదల విషయంలో పరిశ్రమకు శాశ్వతమైన రక్షణ కల్పించినప్పుడే ఈ సమస్య పరిష్కారమౌతుంది.

"మనం నీతితోనూ, పరస్పర సహకారంతోనూ వ్యవహరిస్తేనే ఏ కొంచెం ప్రయోజనమైనా చేనేత సహకారసంఘాలవలన కలుగుతుంది."

అధ్యక్షులు శ్రీ కె. యల్. నరసింహం పంతులుగారు మాట్లాడుతూ చాలా సంఘాలు పనిచేయటం లేదనీ, వాటిని పునరుద్ధరించటానికి ఏని చేయవలెనని, ఇందుకు అవసరమైన సహాయం చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదనీ అన్నారు

"మార్కెటులో బట్టలు విడుదల కొనున్నపుడు ప్రాథమిక చేనేత సహకార సంఘాలు ప్రయివేటు వ్యాపారస్థులకు తాము ఉత్పత్తి చేసిన బట్ట అమ్ముకొంటూ మాంద్యం వచ్చినప్పుడు రాష్ట్ర చేనేత సహకారసంఘం కొనలేదని అంటున్నారు. ప్రాథమిక చేనేత సంఘాలు తయారుచేసే బట్టనంతారాష్ట్రసంఘం కొనటానికి కావలసిన ఆర్థిక బలం లేదు ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసిన 20లక్షల అప్పు నుండి ఐదు లక్షలే రాష్ట్రసంఘం వ్యయపరచింది. ప్రభుత్వం నిర్ణయించిన మజూరీల ప్రమాణాన్ని బట్టి బట్టను ప్రాథమిక సంఘాలు అందించగలిగితే తక్కువ డబ్బుతో కూడా రాష్ట్రసంఘం బట్ట కొనగలుగుతుంది." అని విజయవాడ రీజినల్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ గంటి పున్నయ్యగారు చెప్పారు

మచిలీపట్టణం కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాలకు బకాయిపడివున్న పారిశ్రామికులకు పనిఇవ్వక పోవటంచేత వారు ఇబ్బంది పడుతున్నందున, అట్టివారు సాగుకు కొంత చొప్పున దఫాలవారీగా బాకీ తీర్మానం చేసే పద్ధతులమీద తిరిగి పనియివ్వటం జరిగినట్లయితే, ఈ విధానాన్ని డిపార్టుమెంటు అంగీకరించటానికి సిద్ధంగా వున్నదని ప్రకటించారు.

రాష్ట్ర చేనేత సహకార సంఘం డైరెక్టర్ శ్రీ భట్టా కుమారస్వామిగారు క్రొత్త నమూనాలు తయారు చేయటానికి, ఎగుమతి రకాలు ఉత్పత్తి చేయటానికి కృషి చేయవలెనని ప్రబోధించారు.

కృష్ణాజిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నున్నా యల్లమందయ్యగారు ఉపన్యసిస్తూ సంఘాలలో క్రొత్త మగ్గాలను విరివిగా చేర్పించుటకు తగిన ఆర్థికబలంలేదనీ, డబ్బులేకుండా సభ్యులను చేర్పించడం ఎలాగని ప్రశ్నించారు

విజయవాడ కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు శ్రీ రాజేశ్వర పట్నాయక్ గారు, విజయవాడ సెంట్రల్ గోడౌన్ మేనేజర్ శ్రీ బి భీమనారాయణగారు కూడా సమావేశంలో పాల్గొన్నారు

శ్రీ కె అప్పారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సమ్మేళనం ఆర్గనైజింగ్ సెక్రటరీ పేర్ని అర్జునరావుగారి వివాహ సందర్భంలో వారి స్వగ్రామమైన గోళ్ళమూడిలో బీదలకు అన్నదానం చేసినప్పటి చిత్రం

తెలుగునాడు

పాలకొల్లు "పండిత హరికథ హంస" శ్రీ పాతూరి మధుసూదనరావు గారికి పాలకొల్లు గ్రామస్థుల తరపున జూన్ 6 వ తేదీ శ్రీ క్షీరా రామేశ్వరస్వామి వారి ఆలయంలో సన్మానోత్సవం సాహిత్య పోషక. కవి, అభినవభోజ, శ్రీ భూపతిరాజు రామకృష్ణం రాజుగారి అధ్యక్షతన జరిగింది పాలకొల్లు వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ బొండాడ వెంకటరాజుగుప్తగారు పట్టు వస్త్రాలు, దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి. రాజగోపాలరాజు గారు కాశ్మీర్ శాలువ శ్రీ దాసుగారికి బహూకరించారు. శ్రీ కాదుమూరి నరసింహ మూర్తిగారు (భీమవరం) తదితరులు శ్రీ దాసుగారిని గురించి ప్రసంగించారు.

శేకూరు 8 వ తేదీ పగలు 12 గంటలకు శేకూరు పంచాయతీ బోర్డు సభ్యులు పంచాయతీ ఆఫీసులో అధ్యక్షుడు శ్రీ యన్. పిచ్చయ్యచౌదరిగారి అధ్యక్షతన సమావేశమైనారు. ఈనెల 26 వ తేదీన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖా మాత్యులు శ్రీ దేశముఖ్, ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయిగార్లు సంగం జాగర్లమూడి రైల్వే స్టేషన్‌వద్ద కె. వి చౌదరి మెమోరియల్ బోర్డు హైస్కూలు నూతన భవనానికి ప్రారంభోత్సవం చెయ్యడానికి వచ్చునప్పుడు ఆయనకు శేకూరు పంచాయతీ బోర్డు తరపున ఒక వినతి పత్రం సమర్పించడానికి తీర్మానించారు.

గుంటూరు పురపాలక సంఘంవారి ఆధ్వర్యాన ఇటీవల గుంటూరు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మలేరియా నివారణోత్సవం జరుపబడింది. కొరిటపాడు, కొత్తపేట, బ్రాడీపేట, లాలాపేట అగ్రహారం, కంకరగుంట వార్డులయందు బహిరంగ సభలు పబ్లిక్ హెల్త్‌శాఖవారు ఏర్పాటు చేశారు ఆయా వార్డుల పురపాలక సంఘ సభ్యులు అధ్యక్షత వహించగా మలేరియా నివారణోపాయాలను మాజిక్‌లాంతర్ ప్రదర్శనలద్వారా ప్రజలకు తెలియజేశారు.

విజయనగరం 10 వ తేదీ సాయంకాలం ప్రేమ సమాజ సర్వసభ్య సమావేశం శ్రీ పూసర్ల సన్యాసిశెట్టిగారి అధ్యక్షతను జరిగింది జులై నెలలోపుగా సమాజ వార్షికోత్సవం జరుపుటకు ఫిక్సెడ్ డిపాజిట్టులోవున్న సొమ్మును తిరిగి రెన్యూ చేసి పెంచుటకు తీర్మానించడమైనది

• • •

శ్రీ కన్యకా పరమేశ్వరీ జన్మదిన సందర్భంలో 10 వ తేదీ ఉదయం శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో పూజలు, భజనలు, సాయంకాలం ప్రకార పూజలు, పూరేగింపు పలు వీధులలో జరిగినవి. అనేకమంది వైశ్యులు పూరేగింపులో పాల్గొన్నారు. అన్ని కార్యములు చక్కగా జయప్రదంగా జరిగినవి.

సీతారాంపేట ఏర్పేడు పోలీసుస్టేషన్ సమీపంలోని సీతారాంపేటవద్ద నెల్లూరు వ్యవసాయ శాఖ వారి లారీకింద ఒకఆడపిల్ల పడి వెంటనే చనిపోయింది డ్రైవరును అరెస్టుచేసి, పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

యస్. ఉప్పలపాడు జమ్మలమడుగు తాలూకా యస్. ఉప్పలపాడు గ్రామానికి 11 వ తేదీన కడప జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ సుబ్రహ్మణ్యం నాయుడుగారు, జాతీయ విస్తరణ ప్రణాళిక బ్లాక్ డెవలప్‌మెంటు-ఆఫీసర్ శ్రీ సి. ఆర్. బావాజీగారు వచ్చిన సందర్భంలో గ్రామస్థులు స్కీమువల్ల ఉత్సాహాన్ని కనబరుస్తూ అధికారులకు ఘనస్వాగతమిచ్చారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడినసభలో పంచాయతీ బోర్డు అధ్యక్షుడు శ్రీ యం. దిబ్బారెడ్డిగారు గ్రామంలో కమ్యూనిటి కేంద్రం స్థాపించవలెనని, రీడింగ్ రూమును, పార్కును నెలకొల్పాలని, గ్రామం చెఱువు లోతు చేయించి కట్టుదిట్టం చేయాలని, విద్యార్థులకు, భజనసంఘం వారికి వలసిన పరికరాలు సరఫరా చేయాలని, హరిజన, క్రైస్తవులకు మరుగుదొడ్డి నిర్మించాలని కోరుతూ ఒక నివేదిక సమర్పించారు. అందుకు సమాధానంగా తప్పక ప్రజలు కోరిన కోర్కెలను నెరవేర్చగలమని అధికారులు హామీ నిచ్చారు.

ద్రోణాచలం గత 10 వ తేదీన తాలూకా పంచాయతీ మహాసభ డిప్యూటీ పంచాయతీ ఆఫీసర్ శ్రీ ఆర్. రామమోహన్‌రావుగారి అధ్యక్షత క్రింద ఇక్కడ జరుపబడింది. కర్నూలు జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీకి శ్రీ ప్యాపలి పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ పి వి. తిరుమల నాయుడుగారు పోటీ చెయ్యడానికి పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఏలేటిపాడు తణుకు తాలూకా ఏలేటిపాడు పంచాయతీ ఆధ్వర్యాన శ్రీ వేమన గ్రంథాలయాన్ని 7 వ తేదీన ఏలేటిపాడులో ఏర్పాటు చేశారు. శ్రీ సి ఆర్. రెడ్డి (ఎం.ఎస్.సి.), భావనగర్ ఆయిల్ టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూట్ ప్రొఫెసర్ ప్రారంభోత్సవం చేశారు. పంచాయితీఅధ్యక్షులు శ్రీ సత్తి రామిరెడ్డిగారు సదస్యులకు అల్పాహార విందు చేశారు.

అనకాపల్లి స్టేషన్ అభివృద్ధి

మద్రాసు, జూన్ 17 — రాజ్యసభ సభ్యులు శ్రీ వి. వి రమణగారు దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ మిస్టర్ టి. ఏ. జోసఫ్‌ను కలుసుకొని అనకాపల్లి స్టేషన్ నిర్మాణం గురించి చర్చించారు.

యలమంచిలి, బయ్యావరం స్టేషన్లమధ్య ఒక రైల్వేస్టేషన్ నిర్మాణం గురించి, అనకాపల్లినుంచి బెల్లం, మామిడికాయల రవాణాకు తగు సౌకర్యాలు కల్పించబడడం గురించి కూడా శ్రీ రమణగారు మాట్లాడారు.

ఆ అంశాలు శ్రద్ధగా పరిశీలించబడుతాయని జనరల్ మేనేజర్ హామీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

తిరువల్లిక్కేణిలో సాహిత్య గోష్ఠి

మద్రాసు, జూన్ 18 — గడచిన ఆదివారం తిరువల్లిక్కేణిలో (సి. యన్. కృష్ణస్వామిరోడ్డు నెంబరు 32, ఇల్లు) మద్రాసు విశ్వవిద్యాలయం ఆంధ్ర శాఖాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటరావుగారి అధ్యక్షతన సాహిత్యగోష్ఠిజరిగింది. "ఆంధ్రసాహిత్యంలో శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారి స్థానం" అనే విషయం చర్చించబడింది. శ్రీ ముదిగొండ వీరభద్రశాస్త్రి, శ్రీ నరసింగరావు (ఎం. ఎస్. సి) నిడదవోలు సుందరేశ్వరరావు మున్నగువారు చర్చలో పాల్గొన్నారు.

వేరుసెనగకు గిట్టుబాటు ధర, ఎగుమతి సౌకర్యాలు

కడపజిల్లా రైతు మహాసభలో శ్రీ ఈశ్వరరెడ్డి అభిభాషణ

పాలూరు, జూన్ 10—వేరుసెనగ మున్నగు పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు నిర్ణయించి, ఎగుమతి సౌకర్యాలు కల్పించాలని, యిందుకు రైతులు సమైక్యంగా ఆందోళన చెయ్యడం అవసరమని శ్రీ వై ఈశ్వరరెడ్డి (యం పి) గారు 8, 9 తేదీలలో యిక్కడ జరిగిన కడపజిల్లా రైతు మహాసభకు అధ్యక్షత వహించిన సందర్భంలో చెప్పారు.

ఆయన తన ఉపన్యాసంలో దిగువ విషయాలు పేర్కొన్నారు.

"మన జిల్లాలో ప్రధానమైన వ్యాపార పంటలు వేరుసెనగ, పత్తి. జిల్లాలో మొత్తం సాగయ్యే 11 లక్షల 50 వేల ఎకరాల భూమిలో వేరుసెనగ 2 లక్షల 50 వేల ఎకరాలలో పండింపబడింది పత్తి ఈ ఏడాది దాదాపు 60 వేల ఎకరాలలో పండించబడింది. ఇటీవల పుల్లిగడ్డలు, మిర్చి గూడా విరివిగానే పండించబడుతున్నవి. వీటి ధరల విషయంలో బ్రిటిష్ పాలకుల మాదిరే కాంగ్రెసు ప్రభుత్వం కూడా బ్రిటిష్ వ్యాపారస్థులకు, పెద్ద వ్యాపారస్థులకు లాభదాయకమైన విధానాన్నే అవలంబిస్తూ, రైతును క్రుంగదీస్తున్నది. రైతు చేతికి పంట వచ్చిన దినాలలో ఎగుమతుల నాపి కృత్రిమ మాంద్య పరిస్థితులను కల్పించడం, రైతు తమ దైనందిన అవసరాలకు గత్యంతరం లేక హీన ధరలకే సరుకులు అమ్ముకొనడం, తత్ఫలితంగా సరుకంతా పెద్ద వ్యాపారస్థుల చేతుల్లో చేరిన తర్వాత, ఎగుమతి సౌకర్యాలు కలుగజేసి, వారు అమిత లాభాలుపొందే అవకాశాలు కలుగజేయడం జరుగుతూవుంది.

"ఎగుమతి సౌకర్యాలు లభింపజేసి వేరుసెనగకు న్యాయమైన ధర గిట్టేటట్టు చేసినందుకు మనరాష్ట్ర ప్రభుత్వాధినేతలు ప్రజల కళ్ళనీళ్ళు తుడిచేందుకై అక్కడక్కడా కొన్ని ప్రకటనలు చేయించడం మినహా కేంద్రంపై ఎటువంటి వొత్తిడీ తీసుకరావడంలేదు ప్రజల కొనుగోలు శక్తి కనుగుణంగాను, ఉత్పత్తిదారుకు గిట్టుబాటు అయ్యేటట్టుగాను, ధరను నిర్ణయించి దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎగుమతి సౌకర్యాలు కలుగజేసేటట్లు ప్రభుత్వంపై రైతాంగం తీవ్ర వొత్తిడిచేయడం ప్రధానమైనా అవసరం. ఆలాగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరలు పడిపోయిన సందర్భాల్లో ఆ ధరలమేరకు ప్రభుత్వమే పంటను కొని రైతు దివాలా తీయకుండా కాపాడవలసి వుంటుంది. సరకు హామీపై బ్యాంకులు అప్పులిచ్చేటట్లు చూడాలి. పుల్లిగడ్డలు, మిర్చి విషయంలోగూడా మధ్య దళారీలకే పర్మిట్లుఇస్తుండడంవల్ల పండించేరైతు తమకష్ట ఫలితాన్ని దక్కించుకోలేక పోతున్నాడు. కాని ప్రభుత్వం దేశ అవసరాలదృష్ట్యా ఎగుమతి సౌకర్యాలు కలుగజేసి పండించే వారికే పర్మిట్లు యివ్వాలి. ఈ వ్యాపార పంటల ఎగుమతుల విషయంలో నెహ్రూ ప్రభుత్వం పెద్ద వ్యాపారస్థులకు లాభదాయకమైన మార్గాన్ని అనుసరించడమేగాక అన్నిరాష్ట్రాలను సమానదృష్టితో చూడడంలేదు.

"మొత్తం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకంటే మన ఆంధ్రరాష్ట్రంలో వేరుసెనగ యెక్కువగా పండిస్తున్నప్పటికీ. యు. పి., సి. పి., తమిళనాడులకే ఎక్కువ ఎగుమతి సౌకర్యాలు కలుగజేసింది. తత్ఫలితంగా వేరుసెనగ పుత్పత్తిదారులు మరింత నష్టపడుతున్నారు. మిర్చికూడా ఆంధ్రదేశంలో బీహారు బెంగాలు రాష్ట్రాలతో పాటుపండించబడుతున్నది. మొత్తం రాష్ట్రంలో లక్షటన్నులు పుత్పత్తి అవుతూవుంది. కాని, ప్రభుత్వం అవలంబించే ఈ విధానాలవల్ల ఈ పంటలు పండించే రైతులకు గూడా అనేకమార్లు సరైన ధరలు గిట్టకంలేదు.

"జిల్లాలో చిల్లరగా పండించబడే పసుపు, పొగాకు తదితర వ్యాపార పంటలుగూడా వినకడగా లేనందున పుత్పత్తిదారులు దెబ్బతింటున్నారు. రాజంపేట తాలూకాలో అత్యధిక వ్యయ ప్రయాసలతో పండించబడే నారింజపండ్ల ధరలు విపరీతంగా పడిపోవడంవల్ల, ఆ తాలూకా రైతాంగం ఎంతో నష్టాలకు గురి అయ్యారు. వీటన్నిటికి మార్కెటు సౌకర్యాలు కల్పించి రైతులకు న్యాయమైన ధరలు ముట్టేటట్లు చూడాలి.

బంజరు భూముల సమస్య

"మన జిల్లాలో సాగుకు లాయకైన వివిధ రకాల బంజర్లు 5 లక్షల ఎకరాలకుపైగా వుంది. కడప, ప్రొద్దుటూరు తాలూకాలలో కె. సి. కెనాల్ కిరువైపుల బుగ్గవంక, పక్కిలేరు, సీతాలంక తదితర వంకలలో వాగులలో వున్న వేల కొలది ఎకరాల సారవంతమైన బంజర్లను బద్వేలి తదితర తాలూకాలలోని బంజర్లను 10, 15 సంవత్సరాలుగా అనేక వ్యయప్రయాసలకోర్చి రైతు, కూలీలు సాగు చేసుకుంటున్నారు. వీరికి ప్రభుత్వం న్యాయంగా పట్టాలివ్వవలసి వుండగా అక్రమంగా పెనాల్టీలు విధిస్తున్నారు బుగ్గవంకలో పచ్చని పైర్లను పశువులచేత తొక్కించడంగూడా జరిగింది. జిల్లాలో వివిధ తాలూకాల్లో పనికిమాలిన చెరువు లోతట్టుభూములను సాగు చేసుకుంటున్న వారిపైన పులివెందుల కమలాపురం, రాజంపేట తాలూకాల్లో సాగుకు లాయకుగా వుంటున్న అడవిబంజర్లను అనేక సంవత్సరాలుగా సాగుచేసుకొంటున్న పేదప్రజలపై పెనాల్టీలు విధించి అనేక ఆటంకాలను కలుగజేస్తోంది. బంజరు భూముల సమస్య ఈనాటిది కాదు. ఏండ్లతరబడి ఆందోళన జరుగుతోంది. గత అసెంబ్లీ సమావేశంలో బంజర్లను పేదలకు యివ్వాలని శ్రీ గంజి నాగేశ్వరరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ప్రభుత్వం ఆమోదించింది. కాని దానిని ఈనాటికిగూడా అమలు పర్చుటకు జాగుచేస్తోంది. గడిచిన నెల 31 వ తేదీన అసెంబ్లీలో రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారు, శ్రీ కొల్లా వెంకయ్యగారి ప్రశ్నకు జవాబిస్తూ, బంజరు భూముల మంజూరు విధానం యింకా మంత్రివర్గం నిర్ణయించలేదని ప్రకటించారు. పెనాల్టీలు వసూలు చేయబడతాయని చెప్పారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులందరూ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని గౌరవించి అమలు పరచాలని కోరుతున్నారు.

"పంచవర్ష ప్రణాళికఅవసరాలకు జమీందార్లు మహారాజులు, నవాబులు, కోటీశ్వరుల దగ్గర మూలుగుతున్న ధనాన్ని రాబట్టేందుకై ఏమీ ప్రయత్నించకుండా ప్రజాసీకంపై వివిధ రకాలపన్నులు ప్రభుత్వంవేయ పూనుకున్నది అనేక రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారంతో యిప్పటికే రైతు లేవలేక పోతున్నాడు ఈ భారాన్నే తగ్గించమని రైతాంగం ఘోషిస్తుంటే అదనపు బరువు వేయడం సహించరాని విషయం ఇందులో 47 ఆగస్టు 15 తర్వాత నిర్మించబడిన నీటి వనరులకే రాష్ట్ర ప్రభుత్వ చట్టం వర్తిస్తున్నందున ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ విశాఖ శ్రీకాకుళం జిల్లాల రైతాంగమే ఈ పన్నుల భారం అత్యధికంగా భరించవలసి వుంటుంది. దీని ప్రకారం ఆంధ్రదేశంలో బీదలు, ధనికులు అనే తారతమ్యం లేకుండా దాదాపు రు 5 కోట్లు వసూలుచేయబడుతోంది. ఆంధ్ర ప్రభుత్వం ఈతలతిక్క విధానానికి త్వరలో స్వస్తిచెప్పి వివేకంతో మెలగ గలదని ఆశిస్తున్నాను."

నరసరావుపేట తాలూకాలో చెరువు త్రవ్వకం

ఆంధ్ర ప్రభుత్వంచే ఒకస్కీము ఆమోదం

కర్నూలు, జూన్ 18—గుంటూరు జిల్లాలో నరసరావుపేట తాలూకాలో ఒక చెరువు త్రవ్వడానికి సంబంధించిన ఒక స్కీమును ఆంధ్రప్రభుత్వం ఆమోదించింది. ఇందుకోసం నరసరావుపేట తాలూకాలోని బల్లికురువ, కొణిదెన అను గ్రామాలలో 287 యకరాల భూమి స్వాధీనం చేసుకొనబడుతున్నది.

వివాహ మహోత్సవాలు

తణుకు, జూన్ 13—జయపుర సంస్థాన ఆస్థాన పండితులు తణుకుబోర్డు హైస్కూలు ఆంధ్రోపాధ్యాయులు పండిత పెన్మత్స సత్యనారాయణ రాజుగారి ద్వితీయ పుత్రిక చిరంజీవి సౌభాగ్యవతి ఇందిరా దేవికి, చిరంజీవి ఆదినారాయణ రాజుకు వైభవంగా వివాహం జరిగినది. ఈ సందర్భంలో శ్రీ వెలగపూడి రామకృష్ణ దంపతులు వధూవరులను ఆశీర్వదిస్తూ రూ 2,000 లు బహుమతిగా పంపారు. శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా (ఒరిస్సా గవర్నరు) శుభాశీస్సులు పంపారు. పండితరాజుగారు పలువురు విద్వాంసులను ఉచితరీతిని సత్కరించారు.

• • •

కాళహస్తి, జూన్ 14— "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" సబ్ ఎడిటర్ శ్రీ డి. వి. యస్. తిరుపతిరావుగారికి శ్రీయుతులు జూపల్లి నరసింహారాయణింగారి పుత్రిక శ్రీమతి సరోజినీదేవికి 11 వ తేదీ పుదయం వధువు గృహంలో వైభవంగా వివాహం జరిగింది. అనేకమంది జమీందార్లు అధికారులు, అనధికారులు వివాహ మహోత్సవానికి హాజరైనారు.

• • •

విజయవాడ, జూన్ 16—విజయవాడ సౌత్ ఇండియా రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ పి. శి. షాన్‌బాగ్‌గారికి చిరంజీవి సౌభాగ్యవతి రామాబాయి గారికి అంకోలాలో విన్న మధ్యాహ్నం వైభవంగా వివాహం జరిగింది.

• • •

విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి డైరెక్టర్, ఉపాధ్యాయుడు శ్రీ పెదర్ల వెంకట సుబ్బయ్యగారి కుమార్తె సౌభాగ్యవతి పుష్పవతిదేవికి, శ్రీ పాటిబండ్ల మధుసూదనరావుగారి కుమారుడు వెంకట కృష్ణారావుకు గుంటపల్లిలో వైభవంగా వివాహం జరిగింది.

చక్కని శిరోజములకు ప్రెశిడెంటు వెజిటబుల్ హేర్ ఆయిల్
RATHOD TRADING CO.
SOWCARPET - MADRAS.

N. C. Z
స్ప్రే ప్రాసెస్ స్కిమ్ మిల్క్ పౌడర్
ఇండియాలో సోల్ ఏజెంట్లు:
టి టి కృష్ణమాచారి అండ్ కో,
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

DAYAL INK (REGD)
సర్వజన ప్రియమైన దయాల్ ఇంక్
ఎల్లప్పుడు ఉపయోగించుడు
DAYALBAGH INK FACTORY
KAKINADA

నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, నిక్కాక, విస్ఫోటక, శుక్లనష్టం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును. 20తు డబ్బీ రు. 3-4-0. పోస్టేజి అ 15.
పి. సి. ఎ. అండ్ కో., "ఆయుర్వేదసమాజం"
పేరిదేపి :: నెల్లూరుజిల్లా

PHILIPS
ఫిలిప్స్ రేడియోలు వాయిదాలమీదగూడ యిచ్చుటకు ఏర్పాటు గలదు. అపూర్వమైన అవకాశము, నేడే కొని ఆనందించండి.
హింద్ ట్రేడర్సు, గుంటూరు.

శూలహరిణి
పరిణామశూలలకు లేకకడుపునొప్పులకు దివ్యౌషధము
అనుభవ వైద్యశాల నెల్లూరు
177, గోవిందప్పనాయకన వీధి, మద్రాసు-1
స్టాకిస్టులు: జ్యోతీ మెడికల్ హాలు, గవర్నరుపేట, విజయవాడ. గుడివాడ హనుమంతరావు, తెనాలి. వద్య మెడికల్ స్టోర్సు, గుంటూరు.

దంతవ్యాధులను కోతిమార్కు నల్లపండ్లపొడి వలన నిర్మూలించండి.
ప్రతిచోట దొరకును.
నోగి అండ్ కో
మద్రాసు బ్రాంచి: 87, ప్రైవజార్ రోడ్డు, మద్రాసు-1

కుష్టారి
భావాజీగారి వరప్రసాదం
సమస్త చర్మవ్యాధులను కుష్టుము గుణము లేదని ఋజువు చేయువారికి రు. 1,116 బహుమానము
— పథ్యము లేని గొప్ప మందు —
నెల మందు వెల రు. 5-0-0
శ్రీ రామయోగి ఆయుర్వేద నిలయం
సిరాపురం, తూ||గో|| జిల్లా.

నూతనత్వము, ఐక్యము, బలిష్ఠము,
సౌభాగ్యముతో కూడిన
ఇండియాను నిర్మించుటకు
జాతీయ పథక ఋణమునకు
ఉదారముగా చందాలు వేయండి.

ది
పంజాబ్ నేషనల్ బ్యాంక్ లిమిటెడ్
స్థాపితము 1895
హెడ్డాఫీసు: 8, అండర్‌హిల్ రోడ్డు, ఢిల్లీ.
పూర్తిగా బ్యాంకింగ్, ఎక్స్‌ఛేంజి సర్వీసులు చేయబడును
మొత్తము 300 ఆఫీసులు
మరియు
ప్రపంచ మంతటను కరెస్పాండెంట్లు ఈ బ్యాంకు కలిగియున్నది.
31-12-1953 నాటికి
డిపాజిట్లు: రు. 65 కోట్లుపైగా
ఆస్తులు: రు. 79 కోట్లుపైగా
బి. యన్. పురి. జనరల్ మేనేజరు.

క్రీడా లోకం

పాక్ క్రికెట్ జట్టు విజయం

స్కాట్లెండ్ పై

ఎడిన్‌బరో, జూన్ 18—పాకిస్తాన్, స్కాట్లెండ్ క్రికెట్ జట్టులకు ఇక్కడ మూడు రోజులుగా జరిగిన క్రికెట్ పోటీలో పాకిస్తాన్ 10 వికెట్ల తేడాతో విజయ మొందింది.

నిన్న మొదటి ఇన్నింగ్సులో ఐదు వికెట్లకు 179 పరుగులు చేసిన పాకిస్తాన్, నేడు ఆట కొనసాగించి 295 పరుగులకు పూర్తి చేశారు. తర్వాత స్కాట్లెండును రెండవ ఇన్నింగ్సులో 51 పరుగులకే ఆల్‌ఔట్ చేయించి, మిగిలిన కొద్దివ్యవధిలో విజయానికి అవసరమైన పరుగులు చేశారు.

స్కోరు వివర మిది:

స్కాట్లెండ్ మొదటి ఇన్నింగ్సు ఏడు వికెట్లకు "డిక్లేర్" చేయగా 353.

పాకిస్తాన్ : మొదటి ఇన్నింగ్స్—295 (కర్దార్ 44; నికాల్, ఎడ్వర్డ్ చెరి నాలుగు వికెట్లు నష్టపరిచారు.)

స్కాట్లెండ్ : రెండవ ఇన్నింగ్స్—51 (బ్రౌన్—11; మహమ్మద్ హుసేన్ ఆరు వికెట్లు పడగొట్టాడు.)

పాకిస్తాన్ : రెండవ ఇన్నింగ్స్—ఒక్క వికెట్టు నష్టంకాకుండా 114. (అలిముద్దీన్ 53, మక్సూద్ అహమ్మద్ 55, ఎక్స్‌ట్రాలు ఆరు).

మద్రాసులో రగ్బీ పోటీలు

మద్రాసు, జూన్ 19—అఖిలభారత రగ్బీ టోర్నమెంట్ అక్టోబర్ మొదటి వారంలో చెన్నపురిలో జరుపబడగలవని తెలుస్తున్నది మొత్తం 10 జట్లు పాల్గొంటవట.

ఉద్యోగులు

కర్నూలు, జూన్ 18—రాజమండ్రి మునిసిపల్ ఇంజనీరు శ్రీ సి. మునిస్వామి నాయుడుకు ఆయిదు వారాలపాటు సెలవు మంజూరు చేయబడింది.

డాక్టరు పి. సుబ్బారాయుడు కడపలోని గవర్నమెంటు హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో ఆనరరీ అసిస్టెంటు మెడికల్ ఆఫీసరుగా ఆయిదేళ్ళపాటు పని చేస్తారు.

లోకల్ ఫండు అక్కౌంటు్ు పర్మనెంటు జిల్లా ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. రామయ్య ఆంధ్ర మెడికల్ సర్వీసెస్ (అక్కౌంట్స్) డైరెక్టరుకు అసిస్టెంటుగా తాత్కాలికంగా పనిచేస్తారు.

డాక్టర్ బి. రామచంద్రన్ సెలవు అనంతరం విశాఖపట్నం, రీజియనల్ మలేరియాలోజిస్టుగా పనిచేస్తారు.

తంజావూరుజిల్లాలో ప్రాక్టికల్ ట్రెయినింగ్ పొందుతున్న శ్రీ కె. జి. రెడ్డి (ఐ. పి. యస్.) ట్రెయినింగ్ పూర్తయినర్వాత పెద్దాపూర్ పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటుగా పని చేస్తారు.

శ్రీ జి. వి. యస్. మణి (ఐ.ఏ. యస్.) పదవిని ప్రెసిడెంటు ఖాయపరిచారు.

డిప్యూటీ కలెక్టర్ శ్రీ సి. జి. పీరాస్వామి పిళ్ళెకు ఒక నెలపాటు సెలవు మంజూరు చేయబడింది.

అసిస్టెంటు అగ్రికల్చరల్ ఇంజనీరు శ్రీ యస్. ఇ. అనంతరామన్‌కు 60 రోజులపాటు సెలవు మంజూరు చేయబడింది

బాపట్ల అగ్రి కల్చరల్ కాలేజీలో బోటనీ అసిస్టెంటు లెక్చరర్ శ్రీ బి. అప్పల నాయుడుకు సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ సి. వి. రాజు అగ్రికల్చర్, విస్తరీస్ డైరెక్టర్ కార్యాలయంలో అగ్రికల్చరల్ ఇంజనీరుగా తాత్కాలికంగా పనిచేస్తారు,

జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుకు పర్సనల్ అసిస్టెంటు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ఆంధ్ర రెవిన్యూబోర్డు అసిస్టెంటు కార్యదర్శిగా పని చేస్తారు.

జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసర్ శ్రీ ధి అచ్యుతరామరాజు రెండేండ్లపాటు కృష్ణా మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తారు.

శ్రీ కె. సుబ్బన్న కడపజిల్లా ఫారెస్టు ఆఫీసరుగా పనిచేస్తారు. శ్రీ టి. సి. కేశవరావు నార్త్ విశాఖపట్నంజిల్లా ఫారెస్టు ఆఫీసరుగా వుంటారు.

మిస్టర్ షెరీఫ్ సౌత్ విశాఖపట్నంజిల్లా ఫారెస్టు ఆఫీసరుగా వుంటారు.

శ్రీ ఇ. చినస్వామి గోదావరిలోయర్ డివిజన్, జిల్లాఫారెస్టు ఆఫీసరుగా పనిచేస్తారు.

శ్రీ వి. యస్. జనార్దనరావు నెల్లూరు నార్త్‌డివిజన్ నెల్లూరుజిల్లా ఫారెస్టు ఆఫీసరుగా ఉంటారు.

మిస్టర్ కె. జేమ్సువాల్ నెల్లూరు సౌత్ డివిజన్, నెల్లూరుజిల్లా ఫారెస్టు ఆఫీసరుగా ఉంటారు.

మాచ్‌ఖండ్ హైడ్రోఎలక్ట్రిక్ స్కీములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గావున్న శ్రీ జి. తిరునావుకరసు సెలవు అనంతరం ఆదేపదవిలో నియమించబడ్డారు.

అసిస్టెంటు ఇంజనీరు శ్రీ సత్యనారాయణ విశాఖపట్నం ఎలక్ట్రిక్ సప్లయిస్ కార్పొరేషన్, కలెక్టరుకు ఏజెంటుగా నియమించబడ్డారు. ఈ స్థానంలో వున్న శ్రీ బి. పరబ్రహ్మ శాస్త్రికి సెలవు మంజూరు చేయబడింది.

శ్రీ టి. లక్ష్మణస్వామి సింహాచలం, అసిస్టెంటు ఇంజనీరు పదవిని ఫుల్ అడిషనల్ చార్జీగా స్వీకరిస్తారు.

ఆంధ్ర ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీరు కార్యాలయంలో డిప్యూటీ చీఫ్ అక్కౌంటెంటు శ్రీ ఏ. వెంకట సుబ్రహ్మణ్యంకు జూన్ ఆఖరివరకు సెలవు మంజూరు చేయబడింది. శ్రీ విఠల్‌రావు డిప్యూటీ చీఫ్ అక్కౌంటెంటు పదవిని ఫుల్ అడిషనల్ చార్జీగా స్వీకరిస్తారు.

విజయనగరం డిప్యూటీ చీఫ్ అక్కౌంటెంటు శ్రీ యం. రాజగోపాలాచారికి రెండు మాసాలపాటు సెలవు మంజూరు చేయబడింది. ఈ పదవిని డిప్యూటీ చీఫ్ అక్కౌంటెంటు శ్రీ యం. జగన్నాథశాస్త్రి ఫుల్ అడిషనల్ చార్జీగా స్వీకరిస్తారు.

డివిజనల్ ఇంజనీరు శ్రీ వై. సన్యాసిరావుకు జూన్ ఆఖరివరకు సెలవు మంజూరు చేయబడింది. సెలవు అనంతరం ఆదే పదవిలో పనిచేస్తారు.

ఆ పదవిని అసిస్టెంటు ఇంజనీరు శ్రీ కె. కృష్ణాచార్ ఫుల్ అడిషనల్ చార్జీగా స్వీకరిస్తారు.

శృంగవరపుకోట అసిస్టెంటు సర్జన్ డాక్టరు ఎన్. వెంకటాచారికి రిటైరయ్యే నిమిత్తం 1955 జనవరి 22 వ తేదీదాకా సెలవు మంజూరు చేయబడింది.

కాకినాడలోని హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలో అసిస్టెంటు సర్జన్ డాక్టర్ వై వీరభద్రరావు కాకినాడ మునిసిపల్ డిస్పెన్సరీలో తాత్కాలికంగా నియమించ బడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టర్ ఎస్. పద్మనాభరావు సర్వీసు నుంచి రిటైరయ్యారు.

అసిస్టెంటు సర్జన్ డాక్టరు డి యస్. కృష్ణమూర్తి పార్వతీపురంలోని గవర్నమెంటు ఆసుపత్రిలో నియమించ బడ్డారు. ఈ స్థానంలో వున్న డాక్టరు కె. వెంకటరావు పశ్చిమ గోదావరిజిల్లా అసిస్టెంటు మెడికల్ ఆఫీసరుగా నియమించ బడ్డారు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

అడయార్‌లో కేన్సర్ ఆసుపత్రి

తొలి బ్లాకుకు శ్రీ దేశముఖ్ ప్రారంభోత్సవం

మద్రాసు జూన్ 19— యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ నిన్న అడయార్ కేన్సర్ ఆసుపత్రి తొలి బ్లాకుకు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ ఆసుపత్రి అఖిలభారత మహిళాసంఘం మద్రాసు బ్రాంచివారిచే నడుపబడుతుంది. ఇటువంటి సంస్థ మద్రాసులో స్థాపించబడడం ఇదే ప్రథమం.

యూనియన్ మంత్రి సంస్థ లక్ష్యాల పట్ల సానుభూతి వ్యక్తపరిచారు. ఇటువంటి సంస్థలకున్న ప్రాధాన్యాన్ని యూనియన్ ఆరోగ్య శాఖ బాగా గుర్తించే వుందన్నారు కొన్ని ఇతర కారణాలవల్ల ఇందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించకపోయిన సందర్భంలో భారత మహిళా సంఘం వంటి ప్రజా సంఘాలు అందుకు పూనుకోవడం గమనించదగిన విషయమని మంత్రి చెప్పారు.

కేన్సర్ వ్యాధిపై కల వాఙ్మయాన్ని చదవడం వల్ల మన ప్రాచీన సంస్కృత సారస్వతంలో ఆ వ్యాధిని గురించి పేర్కొనబడినట్టు తెలుస్తున్నదనీ, 2,500 సంవత్సరాల క్రితమే ఆ వ్యాధిని మానవకోటి ఒక పెద్ద మహమ్మారిగా చూసినా గత 200 ఏళ్ళ క్రితం వరకు దాని నివారణ విషయమై తగు శ్రద్ధ వహించబడక పోవడం కొంత విపరీతంగానే వుందని, నిన్న మొన్నటి వరకు ఆ వ్యాధిని నయంకాని వ్యాధిగా చూడడమే దానికి కారణమై వుండవచ్చునని, కాని పరిశోధనల వల్ల ఆశ వున్నట్టు తేలిందని శ్రీ దేశముఖ్ తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ షెట్టిగారు మాట్లాడుతూ, ఆ వ్యాధి సూచనల గురించి ప్రజలకు తెలియపరచడమే దాని నిర్మూలన కార్యక్రమంలో ముఖ్యమైన భాగంగా గుర్తించాలని చెప్పారు డాక్టర్ ముత్తులక్ష్మిరెడ్డిగారు అతిథులకు స్వాగత మిచ్చారు. మిస్టర్ నజీర్ హుస్సేన్ వందన సమర్పణ చేశారు.

ఝాన్సీ రాణీ వర్ధంత్యుత్సవం

స్మృతి చిహ్నాన్ని నెలకొల్పాలని తీర్మానం

గ్వాలియర్, జూన్ 18—మహారాణీ ఝాన్సీ లక్ష్మీబాయ్ 97 వ వర్ధంతి ఇక్కడ భక్తి ప్రపత్తులతో నేడు జరుపబడింది.

1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సమరంలో గ్వాలియర్‌లో జరిగిన ఈ వీరవనిత సమాధిపై నేటి సాయంత్రం ప్రజలు పూలమాలలు వేసి భక్తిపూర్వకంగా ఆమెకు ప్రణమిల్లారు. ఉదయంనుంచి అన్ని వీధులలోను ఊరేగింపులు జరుపబడినవి.

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఝాన్సీ రాణికి తగిన స్మృతిచిహ్నాన్ని నిర్మించాలని తీర్మానించబడింది. ఇప్పుడు ఆమె సమాధివద్ద ఒక్క తులసిమొక్క మాత్రమే వుంది ఈ స్మృతి చిహ్నాన్ని అక్కడే నిర్మించాలని కూడా బహిరంగ సభ తీర్మానంలో పేర్కొనబడింది

హిందూ మహాసభ కమ్యూనిస్టు పార్టీల యాజమాన్యాన సభలు జరుపబడినవి,

దుగ్గిరాల నియోజకవర్గంవోటర్లకు పంచాయతీ అధ్యక్షుల విజ్ఞప్తి

తెనాలి, జూన్ 18—"దుగ్గిరాల నియోజక వర్గంలోని 28 పంచాయతీ బోర్డులలో 22 బోర్డుల అధ్యక్షులు 20 వ తేదీని జరుగనున్న అసెంబ్లీ బై-ఎలెక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారినే బలపరచవలసిందిగా వోటర్లకు విజ్ఞప్తిచేశారు. వారందరికి నా కృతజ్ఞత తెలియజేస్తున్నాను"అని ప్రదేశ్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి శ్రీ పి. పార్థసారథిగారు వ్రాస్తున్నారు.



ఇటీవల రాజమహేంద్రవరంలో భారతీయ సహకారోద్యమ స్వర్ణోత్సవాలు జరిపినప్పటి ఫొటో

టైప్‌రైటింగ్ పరీక్షా ఫలితాలు

ఆంధ్రదేశంలో ఉత్తీర్ణులు

మద్రాసు, జూన్ 18—గత ఏ.పిల్‌లో జరిగిన టైప్‌రైటింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి నెంబర్లు కింద ప్రచురిస్తున్నాము వీరందరూ జులై 6 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న ఓరల్ అండ్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావలసివున్నది. అభ్యర్థులు ముందు జాగ్రత్తకై త్వరలో ఆంధ్రా గజెట్‌లో ప్రచురించబడనున్న ఓరల్ అండ్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ స్కీమును పరిశీలించడం మంచిది

—LOWER GRADE

NELLORE

3608 11 12 16 to 21 25 to 31 33 to 36 56 64 65 70 72 73 75 78 83 84 85 87 90 92 93 95 97 3701 04 20 25 26 28 29 30 32 33 35 41 64 66 72 76 3777.

CHITTOOR

4603 04 16 17 21 22 23 26 28 29 30 31 33 34 35 37 39 41 42 44 46 to 51 53 55 57 to 62 96 99 4706 to 11 15 16 18 20 to 29 34 36 to 39 41 43 60 61 66 67 75 77 81. 4793.

BERHAMPUR

22 24 27 30 42 45 48 50 52 54 55 60 68 70 77 90 91 97 105 06 and 112.

SRIKAKULAM

122 23 24 25 27 48 49 62 64 66 71 76 to 79 89 and 192.

VISAKHAPATNAM

273 74 76 99 307 10 12 to 16 19 23 25 to 27 35 36 38 58 59 62 63 70 72 91 92 93 94 95 400 01 03 04 05 06 07 10 11 12 22 to 26 29 31 35 to 39 52 63 to 65 67 to 69 72 to 76 82 to 85 87 88 90 99 505 07 08 10 to 12 14 18 19 21 to 23 25 26 36 37 38 40 42 to 44 605 07 10 11 17 19 20 23 and 625.

KAKINADA

679 82 87 91 95 97 to 99 700 02 07 09 11 to 13 15 17 18 21 23 24 27 39 53 54 56 58 60 78 79 85 93 800 01 03 04 05 07 08 10 11 24 27 28 29 31 35 36 39 40 42 43 47 50 51 71 76 77 79 80 81 82 83 84 87 88 89 90 92 93 901 02 04 05 07 09 12 13 18 27 28 29 38 39 41 43 55 56 60 62 66 72 80 82 84 87 88 1002 04 06 07 10 11 17 18 20 23 33 34 37 38 41 42 43 46 52 53 55 61 77 86 to 89 92 94 to 96 and 1098.

Rajahmundry

1202 02-A 03 04 07 08 10 12 14 to 16 18 28 48 51 53 54 72 73 75 77 78 82 83 96 97 99 1307 19 24 26 32 40 41 47 60 62 63 65 71 80 82 84 89 90 93 1426 27 37 57 to 60 62 73 81 88 94 96 98 99 1505 06 07 10 15 to 17 20 24 and 1527.

Eluru

1634 40 41 43 53 54-A 56 57 59 61 66 67 70 71 73 to 76 78 79 82 1708 13 to 15 17 to 20 36 to 38 45 47 51 62 66 67 70 71 76 85 88 91 96 99 1803 16 22 24 50 52 54 61 63 to 66 71 77 82 83 and 1886.

Masulipatnam

1918 19 20 23 28 30 31 34 35 58 61 70 73 74 79 84 86 89 94 95 99 2013 15 to 18 24 26 28 to 30 35 40 to 42 63 64 69 71 79 81 82 83 2103 04 06 09 12 13 20 21 24 28 30 32 39 49 51 to 53 56 58 to 60 62 to 65 74 79 80 81 86 88 97 to 99 2218.

Vijayawada

2298 99 2301 17 18 22 23 25 30 35 to 40 44 46 47 54 58 59 80 90 to 92 95 2401 04 to 07 09 to 12 14 15 17 22 25 28 to 30 51 52 61 to 64 70 to 72 78 88 90 92 2516 17 18 20 22 25 27 28 39 43 44 48 49 79 81 82 85 2601 11 14 20 22 28 to 30 32 to 39 42 46 47 48 50 56 57 59 62 64 to 67 73 to 77 79 90 91 93 2725 56 58-A and 2759.

Bapatla

2973 74 76 85 90 3000 02 05 06 12 13 16 17 35 36 38 39 40 to 42 59 60 63 69 to 72 97 98 3100 and 3101.

Guntur

3120 to 24 30 31 33 to 35 39 to 43 47 50 to 61 84 88 90 95 99 3216 18 22 26 27 29 35 42 68 71 73 74 76 77 78 81 82 83 85 89 90 91 93 96 97 98 3323 25 40 44 47 to 50 63 76 84 91 93 3404 50 and 3455.

Kurnool

3830 35 37 38 45 46 48 56 57 59 60 94 98 3900 04 05 08 10 12 13 17 21 28 29 60 75 79 99 4004 08 to 10 12 13 31 44 52 85 91 92 4101 and 4103.

Anantapur

4235 37 39 40 44 49 52 54 59 62 67 86 90 92 93 4300 29 36 37 38 40 58 63 65 73 4406 09 12 and 4420.

Cuddapah

4451 53 to 55 59 60 62 to 64 66 67 69 71 to 74 77 to 79 81 83 to 88 4509 11 12 15 21 49 and 4550.

HIGHER GRADE

NELLORE

3641 42 43 49 50 51 53 58 60 66 3706 13 79 80 82.

CHITTOOR

4606 11 12 64 65 69 71 72 75 90 94 4747 55 56 57.

BERHAMPORE

107 only.

Srikakulam

157 73 93 94 only.

Visakhapatnam

278 80 83 85 86 87 89 91 95 96 97 340 41 42 43 46 49 50 51 52 53 55 56 80 81 442 44 45 46 47 48 50 51 55 56 57 59 61 93 94 95 96 527 28 29 30 49 and 627.

Kakinada

681 83 86 89 729 31 32 34 35 36 42 51 62 63 64 70 70-A 73 75 87 812 13 14 16 17 18 19 20 22 55 57 63 65 66 98 99 989 90 94 95 1001 21 49 50 1100 02 and 03.

Rajahmundry

1230 31 32 34 41 42 65 84 85 86 87 89 1310 12 36 53 54 1422 46 47 48 1529 33 36 and 39.

Eluru

1648 49 51 87 1725 29 79 1809 10 12 14 20 56 91 92 and 93.

Masulipatam

1938 39 41 42 46 2002 03 04 06 43 44 51 52 54 56 57 87 90 91 92 93 2168 95 2213 and '20.

Vijayawada

2308 11 65 67 85 89 2431 34 35 36 37 38 43 47 2501 04 05 08 10 2588 89 2613 25 58 68 71 72 81 84 85 and 2768.

Bapatla

2967 92 93 95 98 99 3023 24 25 29 46 49 62 and 67.

Guntur

3126 28 68 70 81 82 83 3253 3300 3301 03 04 10 12 13 27 59 60 62 86 3467 and 71.

Kurnool

3873 74 78 83 87 88 3931 33 34 36 37 38 39 40 44 46 49 50 57 83 89 93 94 4016 4105 07 and 09.

Anantapur

4230 70 73 75 77 78 80 4313 15 24 68 4416 and 24.

Cuddapah

4523 58 60 and 61.

TYPEWRITING (TELUGU)

—LOWER GRADE

NELLORE

3784.

CHITTOOR

4688 91.
KAKINADA: 686 87 88 852 and 54.
ELURU: 1635 96 97 99 1701 40 41 42 44 45 58 61 and 62.
MASULIPATAM: 1949 50 52 67 2105 46 and 70.
VIJAYAWADA: 2371 72 74 to 77 80 81 83 to 85 and 2770-B.
GUNTUR: 3258 and 3473.
ANANTAPUR: 4317 only.

HIGHER GRADE

NELLORE

3785.

KAKINADA: 689 and 870.
RAJAHMUNDRY: 1528 only.
ELURU: 1705 25 1731 54 55 77 and 1857.
MASULIPATAM: 1907 08 48 54 55 2139 2221 23 and 24.
VIJAYAWADA: 2386 2769-A and 70.
GUNTUR: 3260 and 61 only.

PANDITS TRAINING EXAM: ANDHRA STATE

MADRAS, June 18

Candidates with the following Register Numbers who appeared from the Government Training College Rajahmundry, for the Pandits Training Examination held in May 1954, have been declared to have passed:
FIRST CLASS: 2 5.
SECOND CLASS: 1 3 4 8 to 13.

M.Ed. DEGREE EXAM. RESULTS

MADRAS, June 18.

The results of the M.Ed. Degree Examination of the Madras University held in April 1954, will be published in the local dailies on June 21 and at 2 p.m. at the University Buildings, Chepauk, the same day, says a communication from the University Registrar.

పండితుల ట్రెయినింగ్ పరీక్షా ఫలితాలు

మద్రాసు, జూన్ 17— 1954 మే లో జరిగిన పండితుల ట్రెయినింగ్ పరీక్షలకు రాజమండ్రిలోని గవర్నమెంటు ట్రెయినింగ్ కాలేజీనుంచిహాజరైన అభ్యర్థులలో ఈ దిగువ నంబర్లు కలవారు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. ఎస్. చామా నాయర్ ప్రకటిస్తున్నారు. ప్రథమశ్రేణి 2,5. ద్వితీయ శ్రేణి 1,3,4,6 నుంచి 13 వరకు.

బొంబాయి నగర భవితవ్యం

సామరస్యపూర్వక సమాధానానికి కృషి

బొంబాయి, జూన్ 18—బొంబాయి నగర భవిష్యత్తును గురించి ఏర్పడిన వివాదంపై సామరస్య పూర్వకమైన సమాధానం ఏర్పడడంకోసం ప్రయత్నాలు జరుగుతున్నవి.

సంయుక్త మహారాష్ట్ర పరిషదధ్యక్షుడు శ్రీ శంకర్‌రావుదేవ్ నేడు బొంబాయిని ప్రత్యేకరాష్ట్రం చేయాలని వాదిస్తున్న బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్‌ను కలుసుకుని అరగంటసేపు సంభాషించారు.

బొంబాయి వేరే రాష్ట్రంగా వుండి మహారాష్ట్రంతో సామరస్యపూర్వకమైన సంబంధం కలిగివుండే అవకాశం, బొంబాయినగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో లీనంచేసినా, బొంబాయినగరం విశిష్టత, అన్ని తెగలవారి సామరస్యం-చెడకుండా చూచే అవకాశాలూ చర్చించబడ్డాయట.

శ్రీ పాటిల్ మరల రేపు శ్రీ శంకర్‌రావ్ దేవ్‌తో చర్చిస్తాడు.

అట్టావా, జూన్ 17—బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్, విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ ఈ నెలాఖరుకు అమెరికా నుంచి అట్టావాకు రాగలరని కెనడా ప్రధాని మిస్టర్ లూయీ సెయింట్ లారెంట్ నేడు కెనెడియన్ కామన్సు సభలో విశదం చేశాడు.

అలనా పాలనా లేని ప్రజల కష్టనిష్ఠురాలు

ప్రభుత్వానికి విష్వగ్వణ సదృశాలని దేశముఖ్ వివరణ

మద్రాసు, జూన్ 19— అలనా పాలనా లేని ప్రజల కష్టనిష్ఠురాలు ప్రభుత్వానికి విషవ్రణ సదృశాలని ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి. డి దేశముఖ్ నిన్న సాయంత్రం అడయారీలో కాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం చేస్తూ పక్కాణించారు.

కాన్సర్ వ్యాధినిగురించి తాను యిటీవలనే నేర్చుకొన్న విషయాలపై కొంత మీమాంసచేస్తూ శ్రీ దేశముఖ్ యిలా అన్నారు :—

"ఏదైనా పుండు లేచినప్పుడు అది మానకుండా అప్పుడప్పుడు నెలలువేస్తు వచ్చినందునే కాన్సర్ వ్యాధి కలుగుతున్నది. అప్పుడు శరీరంలోని జీవకణుల స్థాయిని తప్పి, ఆ పుండు చుట్టూ వ్యాపించి అద్భుతగిలిన ప్రతిదానినీ స్వాహాచేస్తూ వుంటాయి. ఇవి రక్తంలో కూడా కలిసినాయంటే ఎంతగందరగోళం జరుగుతుందో చెప్పనక్కరలేదు.

"శరీరానికి సంబంధించినంతవరకు ఈ వ్యాధి ఎటువంటిదో ప్రభుత్వానికి సంబంధించినంతవరకు అలనాపాలనా లేని ప్రజల కష్టనిష్ఠురాలు అటువంటువేనని నాకు తోస్తున్నది

"దేశపరిపాలనలో ప్రజల కష్టనిష్ఠురాలను వెనువెంటనే గుర్తించి, అప్పటికప్పుడు చర్య తీసికోవాలి అయితే యిక్కడకూడా ప్రజలు నెరపవలసిన సహకారం వున్నది. పుండు కనబడగానే చికిత్సచేసినట్టు, తమకు ఏదైనా చిక్కు కలగగానే ప్రజలు ప్రభుత్వానికి తెలియజెప్పాలి. వాటిని అణచివేసేకోకూడదు. ఈ విషయంలో వారికి సహాయపడడానికి రాజకీయ నాయకులనే వైద్యులున్నారు ప్రభుత్వానికి ఈ కేసును గురించి తెలియజెప్పే బాధ్యత వారిపైనే వున్నది."

చేనేత వస్త్రాల కొనుగోలు

రూపాయకు అణన్నర ముజరా ఇవ్వడానికి బొంబాయి నిర్ణయం

బొంబాయి, జూన్ 18—కొన్ని సంస్థలలో ఐదు రూపాయలకు తక్కువ కాని చేనేత వస్త్రాలను కొన్నప్పుడు రూపాయకు అణన్నర ముజరా ఇవ్వడానికి బొంబాయి ప్రభుత్వం నిర్ణయించింది. కాని, ఒకరు రోజుకు నూరు రూపాయలకు పైగా ఖరీదు చేస్తేమాత్రం ఈ ముజరా వుండదు.

ముజరా ఇచ్చే చేనేత వస్త్ర విక్రయ సంస్థలను కూడా ప్రభుత్వం పేర్కొన్నది. కొను గోలుదార్ల సహకార సంఘాలకు కూడా ముజరా ఇవ్వబడుతుంది.

11,000 వాగన్‌ల, 480 రైల్వే పెట్టెల కొనుగోలు

న్యూఢిల్లీ, జూన్ 18—ఈ సంవత్సరానికి రైల్వే యంత్ర సామాగ్రి కొనుగోలుకు కేటాయించబడిన మొత్తం కింద 11,000 వాగన్‌లను 480 రైల్వే పెట్టెలను ఖరీదు చేయడానికి రైల్వే బోర్డు ఆర్డర్లు ఇచ్చింది దీనిలో చాలా భాగం ఈ ఏడాదిలోనే దిగుమతి కాగలవు. మిగిలినవి వచ్చేఏడు ప్రారంభంలో రాగలవు.

వాగన్‌లలో 8,500 బ్రాడ్‌గేజ్‌వి, 2,750 మీటర్ గేజ్‌వి, ఈ మొత్తంలో 500 మాత్రం ఇండియాలోని ఉత్పత్తిదారులు 12 కోట్లకు సరఫరా చేస్తారు. మిగతావి బెల్జియం, ఫ్రాన్స్‌లలోని కంపెనీల వారు 2,74, 800 పౌనులకు సరఫరా చేస్తారు. వివ్వ ఖరీదు చేసినవి 10,500 మాత్రమే ఆర్డర్లు ఇవ్వబడిన 480 రైల్వే పెట్టెలలోను 180 బ్రాడ్‌గేజ్‌వి. ఇవి పూర్తిగా అన్ని వసతులతోను తయారైనవే మిగతా వాటిలో 250 మీటర్‌గేజ్ పెట్టెల ఖరీదు మాత్రమే. వాటిని రెండుకోట్ల 80 లక్షలకు ఇండియన్ కంపెనీలు సరఫరా చేస్తవి. మిగతా 50 పెట్టెలు ఎలెక్ట్రిక్ రైల్వపెట్టెలు. వీటిని 99,75,000 పౌనులకు ఇటలీ సరఫరా చేస్తుంది.

అహమ్మదీయ వ్యతిరేక ప్రదర్శనాల సందర్భంగా లాహోర్‌లో మార్షల్‌లా అమలు జరిగినప్పుడు అరెస్టు గావించబడి తదనంతరం ఏడేండ్ల శిక్షను అనుభవిస్తున్న జమైత్ ఉలేమా నాయకుడు మౌలానా ఖలీల్ అహమ్మద్ క్వాదీ శుక్రవారంనాడు జైలునుంచి విడుదల గావించబడినాడు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 19—

అమ్మకం వస్తు	రు	అ	పై
సవరం చిల్లరధర	58	10	0
పాట్లా బంగారం	85	4	0
మూసా బంగారం	84	4	0
వెండి పందితులాలు	153	0	0
వెండి తులం 1-కి	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	135	140-0-0

వేరుసెనగనూనె బజారు ధర :—

3½ ఎస్ ఎస్ ఎ. రెడీ	255-0-0
ఆముదం 500 తిరుపత్తూరు	200-0-0
సేలమ్ లోటస్, స్వేన్ బ్రాండ్ 37½ పౌనుల) డబ్బాతో సహా	17-0-9

కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్

రాజా బ్రాండ్	29-0-9
ఆరోస్ బ్రాండ్	29-12-9
ఎవరెస్టు బ్రాండ్	29-12-0

పంచదార (224 పౌనుల బస్తా)

పార్మోసాన్	84-0-9
స్పానిష్(133 పౌనులు)	49-0-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 19—

అమ్మకం వస్తు	రు.	అ.	పై
పాట్లా బంగారం రెడీ....	83	3	0
వెండి 100 తులాలు	149	1	0
సవరను	57	12	0

న్యూయార్క్ ప్రత్తి (జులై)

న్యూయార్క్, జూన్ 18—

నేటి ఓపెనింగ్	—	34 16
నేటి క్లోజింగ్	—	34 10

1954 జూన్ 20, ఆదివారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ చవితి
చవితి సా॥ 4-3 గంటలవరకు
శ్రవణ సా॥ 4-59 గంటలవరకు
వర్జ్యం: రా॥ 8-45 నుంచి 10-20 గం॥వరకు

రెండు బిల్లులకు ఆంధ్ర గవర్నరు ఆమోదముద్ర

కర్నూలు, జూన్ 18—ఆంధ్ర అసెంబ్లీ ఆమోదం పొందిన "స్థానికాధికార ప్రాంతాలలో ఆయిల్ ఇంజనులు ఏర్పాటు నిబంధనల చట్టం; గ్రామపంచాయతీల చట్టం" ఆంధ్ర గవర్నరు ఆమోదాన్ని కూడా పొందినవి.

దీనిలో మొదటి చట్టం ప్రకారం ఆయిల్ ఇంజనులు ఏర్పాటు చేసుకొనడానికి ఒక సంవత్సరంపాటు అనుమతిఇచ్చే అధికారం మునిసిపల్ కౌన్సిల్సుకు, జిల్లాబోర్డులకు పంచాయతీలకు లభించింది రెండవ చట్టం ప్రకారం రెండవతరగతి పంచాయతీలు బంజర్ల పన్ను వసూలు చేయడానికి వీలులేదు.

పుల్లేరు వలసచెరువు మరమ్మతు

కర్నూలు, జూన్ 18—శ్రీకాకుళం జిల్లాలోని పుల్లేరు వలసలోవున్న గొత్తిబండ చెరువు మరమ్మతు ప్రణాళికను ఆంధ్ర ప్రభుత్వం ఆమోదించింది వెంటనే ప్రారంభంకాగల ఈ కార్యక్రమానికి 11,000 రూపాయలు ఖర్చు కాగలదని అంచనావేశారు.

కర్నూలు, జూన్ 18—కలకత్తాలో వి హైజీన్, పబ్లిక్ హెల్తు ఇన్‌స్టిట్యూట్‌లో మెడికల్ గ్రాడ్యుయేట్సుకు, లైసెన్సియేట్సుకు ప్రారంభించిన స్వల్ప వ్యవధి కోర్సులను రాష్ట్రాలు పూర్తిగా వినియోగించుకోవాలని ప్లానింగ్ కమిషన్‌వారు కోరారు. ఈ మూడు నెలల కోర్సు పార్టుటైము డాక్టర్లు, పారిశ్రామిక సంస్థలలోని మెడికల్ ఇన్‌స్పెక్టర్లకు బాగా ఉపయోగ పడుతుంది.

21—6—54 సోమవారం గొప్ప ప్రారంభం.

వ్యాపారస్థులు! యాత్రికులు!! ఉద్యోగస్థులు!!!



గొప్ప అవకాశము. దీనిని మీ డైరీలో వ్రాసి పెట్టుకొనండి.

"ఎవరెస్టు"

(బోర్డింగ్ అండ్ లాడ్జింగ్)

'జయా మాన్షన్స్', మద్రాసు - 3.

Phone: 2894 Grams: 'Everest'

కేవలము సరికొత్త మేనేజిమెంటు. మేనేజింగు పార్టనర్లు స్వయంగా యజమాయిషీ చేస్తారు. మంచి గాలి వచ్చు 135 గదులు, బాగా ఫర్నిష్‌చేసినవి. అందరి తాహతుకు అందుబాటులోవున్న చార్జీలు, గొప్ప తరగతి భోజనం. రుచికరమైన ఫలహారములు.

ఉద్యోగస్థులకు, కాలేజి విద్యార్థులకు, నెలసరి పద్ధతుల మీద తగ్గింపు చార్జీలలో ప్రత్యేకంగా వసతులు ఏర్పాటుచేయబడును.

Raman ink

రామన్ సిరా; ఫౌంటెన్ పెన్ సిరాలలో మంచి పేరుప్రఖ్యాతులు గాంచినది 16 సం.లనుండి విస్తార వ్యాప్తిలోనున్నది

REGAL PRODUCTS LTD., MADRAS-14.

As. 7

ఫ్యాక్టరి, యంత్రములు అమ్మకం

5 లక్షల విలువగల ఫ్యాక్టరీ పలువిధములైన యంత్రములతో సహా, ఫ్యాక్టరీ కట్టడములు 5 ఎకరముల విలువ 15,000 వేలుకాని, యంత్రములు 35,000 విలువగలవి కాని అమ్మబడును.

పిల్లర్ టైప్ "ప్రోగ్రెస్" 1½" కెపాసిటి. మోటార్ తో.

12 హా. వ. 1410 ఆర్. పి. ఎం మోటారుతో గియర్‌హాబింగ్ మెషిన్.

ఒక ½ హా. వ. 1425 ఆర్. పి. ఎం. మోటారుతో డబుల్ హెడెడ్ స్లాటింగ్ మెషిన్.

ఒక 5 హా. వ. 1,500 ఆర్. పి. ఎం. మోటారుతో వర్టికల్ బోరింగ్ మెషిన్ టర్రెట్ హెడెడ్.

హారిజంటల్ బోరింగ్ మెషిన్.

షేపింగ్ మెషిన్ 24" స్ట్రోక్.

కాంక్రీట్ మిక్సరు (1)

ట్రాన్సు ఫార్మర్ వెల్డింగ్ సెట్లు (2)

ఆయిల్ ఇంజన్ కపుల్డు వెల్డింగ్ సెట్లు (2)

వివిధ సైజులలో 10 లేతులు.

5 డ్రిల్లింగ్ మెషిన్లు.

ఒక ½ హా. వ. 2,850 ఆర్. పి. ఎం. మోటారుతో 12" ప్లేనింగ్ మెషిన్.

—8" స్లాటింగ్ మెషిన్, హైడ్రాలిక్ డ్రాయింగ్ టేబిల్.

½ హా. వ. 940 ఆర్. పి. ఎం. మోటారుతో గ్రైండింగ్ మెషిన్ (2)

½ హా వ. 940 ఆర్. పి. ఎం. మోటారుతో గ్రైండింగ్ మెషిన్.

ఎక్విప్‌మెంటుతోను, స్ట్రక్చరల్ స్టీలు వగైరాతోను, పాండ్రికి క్యుపోలా.

షీట్ బెండింగ్ మెషిన్ (2)

"కారోనా" రేడియల్ డ్రిల్లింగ్ మెషిన్, "ఇన్‌గర్ సోల్" రాండ్ రివెటింగ్ హామర్లు-2-7/8" రివెట్ స్నాపులతో కంప్లీట్ (1) రివర్సిబుల్ ముల్టి వనమ్యుమాటిక్ డ్రిల్ 1 'ఇన్‌గర్ సోల్' రాండ్ వర్టికల్ 2 స్టేజ్ ఎయిర్ కూల్డు సింగిల్ ఆక్టింగ్ ఎయిర్ కంప్రెసర్-వర్టికల్ రిసీవరుతో కంప్లీట్-25 హా. వ. 'బ్రష్' ఇన్‌డక్షన్ మోటారుతో కపుల్ చేయబడినది. (2)

వలయువారు క్రింద చిరునామాకు వివరములకు వ్రాయుడు.

బాక్సు నం. 121 కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు - 2.



Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 145
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
21-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800875

'సినిమా బెడదను అరికట్టండి'

—నెహ్రూకు ఢిల్లీ మహిళల అభ్యర్థన

న్యూ ఢిల్లీ, జూన్ 19—"సినిమా బెడదను అరికట్టండి" అని కోరుతూ 13 వేల మంది ఢిల్లీ గృహిణులు, మాతలు సంతకంచేసి పంపిన ఒక అభ్యర్థన నేడు ప్రధాని నెహ్రూకు చేరింది. ఈ బెడదను అరికట్టడానికి ప్రభుత్వానికి అధికారంలేకపోతే అలాటి అధికారాలను సంపాదించుకోవాలని వారు కోరారు. నేటిసినిమాలు పసిపిల్లలనుపెడదారి బట్టించి, వారు దుర్మార్గాలు చేయడానికి దోహద మిస్తున్నదని వారు వివరించారు.

'తొలి పంచవర్ష ప్రణాళికలోనే నందికొండప్రాజెక్టుకు తప్పక స్థానం'

ఢిల్లీనుంచి వచ్చిన ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారి ప్రకటన

ద్వితీయ ప్రణాళికలో చేర్చడానికి చిన్నవి, పెద్దవి మొత్తం 600 ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆంధ్ర ప్రభుత్వం పంపిస్తున్నదట

సికింద్రాబాద్, జూన్ 19—

నందికొండ ప్రాజెక్టును తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయమై తన కేలాంటి సందేహం లేదని ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నే డిచ్చట నొక్కి వక్కాణించారు.

నందికొండ ప్రాజెక్టు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టు కనక దానికి అత్యధిక ప్రాధాన్యత వుండి తీరుతుందని కూడా అన్నారు. ఈ ప్రాజెక్టు ఇదివరకే ప్రారంభం కావలసిందని, దురదృష్టవశాత్తు హైదరాబాద్ ప్రభుత్వం ఆదిలో ఈ ప్రాజెక్టును గురించి శ్రద్ధ చేయలేదని, ఆంధ్ర ప్రభుత్వం ఈ మధ్యనే "రంగం"లోనికి వచ్చినదని కూడా అన్నారు ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పథకాన్ని పరిశీలిస్తున్న టెక్నికల్ కమిటీవారు ఇంకా తమ నివేదికను ప్లానింగ్ కమిషన్‌కు అందజేయలేదని కూడా అన్నారు.

నందికొండ ప్రాజెక్టు తరువాత పులిచింతల ప్రాజెక్టు ప్రారంభం కాగలదని సూచించారు కూడా.

ప్లానింగ్ కమిషన్‌కు 600 పథకాలు అందజేస్తున్నారట

కర్నూలు, జూన్ 20—ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి పరిశీలించ దగినవిగా చిన్న, పెద్ద, మధ్యరకం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన 600 ప్రణాళికలను ఆంధ్రప్రభుత్వం త్వరలోనే ప్లానింగ్ కమిషన్‌కు అందజేస్తున్నది. వీటన్నింటికి దాదాపు 500 కోట్లరూపాయలు ఖర్చు కాగలదని అంచనావేస్తున్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చదగిన ప్రణాళికలను ఈ నెలాఖరులోగా తనకు అందజేయాలని ప్లానింగ్ కమిషన్ వారు రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారట.

ఆంధ్ర ప్రభుత్వం పంపించదలచిన 600 ప్రణాళికలలోను అయిదువేల మొదలు అనేకోట్ల రూపాయలు ఖర్చు కాగల ప్రాజెక్టులు కలవట. కృష్ణా- పెన్నా నదీ జలాలను పూర్తిగా వినియోగించుకొనడానికిగాను 20 సంవత్సరాల మీద అమలు జరపడానికి ఆంధ్ర ఇంజనీరింగ్ శాఖవారు తయారు చేసిన ప్రాజెక్టులన్నీ కూడా ఈ 600 ప్రణాళికలలోను చేరివున్నవట ఈ 20 సంవత్సరాల ప్రణాళికకు మొత్తం 150 కోట్లు కాగలదని అంచనావేశారు. దీనిలో అనుప్రాజెక్టులు సిద్ధేశ్వరం (కర్నూలు) సోమశిల (నెల్లూరు), గంటికోట (కడప) పులిచింతల (కృష్ణ) గుండ్లకమ్మ (గుంటూరు). కుంకేశల ఆనకట్ట మరమ్మతు (కర్నూలు) ప్రణాళికలు చేరివున్నవి

అధికాహారోత్పత్తి ప్రణాళికల కింద కుదాగల ఒక్కొక్కదానికి అయిదువేల రూపాయలు ఖర్చు కాగల మైనర్ ఇరిగేషన్ ప్రణాళికలు కూడా దీనిలో చేరివున్నవి. అంతే కాదు. 120 కోట్లు ఖర్చు కాగల నందికొండ ప్రాజెక్టు కూడా ఈ 600 పథకాలలోను వున్నది.

ఈ ప్రణాళికలకు రాష్ట్రప్రభుత్వం చేయగల ఖర్చులు కేంద్రంనుంచి సాలీనా 10 కోట్ల రూపాయలు సహాయం రావడంపై ఆధారపడి వుండగలదని తెలుస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చదగిన ప్రణాళికలను ఇప్పుడే పంపించమని రాష్ట్రాలను కోరడం ద్వారా వాటిని వివరంగా పరిశీలించి ఆమోదించబడిన వాటిని సకాలంలో పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి ప్లానింగ్ కమిషన్ ప్రయత్నిస్తున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నే డిచ్చట చెప్పారు. అందువల్ల అన్ని ప్రాజెక్టులని వెంటనే ప్రారంభం కాగలదని తలంచడం లేదని అన్నారు. పోతే మేజర్ ప్రాజెక్టుల పనిని అంచెలు అంచెలుగా విడగొట్టడం జరుగుతుందని, అంతమాత్రాన ఆ ప్రాజెక్టుల వరస క్రమంలో మార్పురాదని కూడా సూచించారు.

కృష్ణానది ప్రాజెక్టులలో ఒకదానిని తొలి పంచవర్ష ప్రణాళికలోనే చేర్చి ఆ ప్రణాళిక గడువులో మిగిలిన గడువులో పని ప్రారంభించడం సాధ్యం కాగలదన్న సూచనలు నే డిచ్చట కానవచ్చినవి కూడా.

ఆంధ్ర ప్రభుత్వం ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ మొన్నను బెంగుళూరులో ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ వి టి. కృష్ణమాచారిగారిని కలుసుకున్నారు ఆంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులను గురించి వీరు సంప్రతింపులు జరుపుకున్నట్లు తెలుస్తున్నది.

మహిళల మార్గ దర్శకత్వం

మథుర, జూన్ 19—పనుమలకు చెందిన శ్రీమతి దేవీబాయ్, ఆమె కోడలు శ్రీమతి పుష్పాబాయ్‌గార్లు ఇద్దరూ తమ నగలను పంజాబ్ నేషనల్ బ్యాంకి ద్వారా అమ్మివేసి 1,39,000 రూపాయలను జాతీయాభివృద్ధి ఋణానికి పెట్టుబడి పెట్టారు.

ఈ విషయాన్ని మథుర తాలూకా తాసిల్దారు శ్రీ ఎమ్. రామసుబ్బు ప్రకటించారు.

మహిళలు తమ నగలను అమ్మివేసి జాతీయాభివృద్ధి ఋణానికి పెట్టుబడి పెట్టడానికి ఇదే మొదటిసారి.

సీతానగరం ఇంజనీరింగ్ వర్కుషాపు

స్పెషల్ డివిజన్ ఏర్పాటుకు ఉత్తరువులు

కర్నూలు, జూన్ 20—విజయవాడకు సమీపంలో సీతానగరం దగ్గర ఇంజనీరింగ్ వర్కుషాపు ఏర్పాటుకు అవసరమైన స్పెషల్ డివిజన్ ఏర్పాటును ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ వర్కుషాపుకు అమెరికా సాంకేతిక సహాయనిధి కింద 25 లక్షల రూపాయల విలువగల యంత్రాలు రాగలవు. పది పన్నెండు నెలలలోనే దీనికి సంబంధించిన యంత్రాలు, వగైరాలు దిగుమతి కాగలవు కూడా.

ఈ వర్కుషాపులో ఇతర సామగ్రులతో పాటు కృష్ణా రెగ్యులేటర్‌కు అవసరమైన షట్టర్లను కూడా తయారుచేస్తారు.

ఆంధ్రఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ దీని విషయమై నేడు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఈ వర్కుషాపు పనిచేయడానికి, రెగ్యులేటర్ నిర్మాణ కార్యక్రమానికి సంబంధం లేదన్నారు రెగ్యులేటర్ నిర్మాణం పూర్తి కావడానికి ముందే 1957 వరదల కాలానికి ముందే షట్టర్లు తయారై, రెగ్యులేటర్‌కు బిగించడానికి సిద్ధం కాగలవన్నారు కూడా.

ఆంధ్ర హైకోర్టుకు ఆరుగురు జడ్జీలు

—త్వరలో అధికార ప్రకటన

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 19—

జులై 5 వ తేదీన హోం మంత్రి డాక్టర్ కట్జూ ప్రారంభోత్సవం చేయనున్న ఆంధ్ర హైకోర్టుకు ప్రారంభంలో ఆరుగురు జడ్జీలు వుండగలరని తెలుస్తున్నది.

మద్రాసు హైకోర్టులోని నలుగురు జడ్జీలు ఆంధ్ర హైకోర్టుకు రాగలరని, ఆంధ్రా బార్‌నుంచి మరి ఇద్దరిని నియమించగలరని వినవస్తున్నది కూడా.

ఆంధ్ర హైకోర్టుకు ఆమోదింపబడిన జడ్జీల సంఖ్య పది.

మద్రాసు హైకోర్టునుంచి రాగల నలుగురు జడ్జీలుగా క్రిందివారి పేర్లు సూచించబడుతున్నవి.

జస్టిస్ కె సుబ్బా[illegible] (చీఫ్ జస్టిస్) జస్టిస్ చంద్రారెడ్డి, జస్టిస్ పి. వి బాలకృష్ణయ్యర్, జస్టిస్ కె ఉమామహేశ్వరం.

ఆంధ్ర హైకోర్టుకు జడ్జీల నియామకానికి సంబంధించిన అధికార ప్రకటన త్వరలోనే వెలువడగలదని చెప్పబడుతున్నది.

మద్రాసు హైకోర్టులో ప్రస్తుతం 16 మంది జడ్జీలు వున్నారు వీరిలో జస్టిస్ పి సత్యనారాయణరావుగారు జులై ప్రారంభంనుంచి రిటైర్ కాగలరని, కనక చీఫ్ జస్టిస్‌తో మొత్తం 10 మంది జడ్జీలు మద్రాసు హైకోర్టుకు వుండగలరని తెలుస్తున్నది. ఆంధ్రహైకోర్టుకు చీఫ్ జస్టిస్‌తోసహా బహుశా ఆరుగురు జడ్జీలు వుండివచ్చు.

ఆంధ్ర హైకోర్టు వ్యవహారాలపై సంప్రతింపులకు ఇక్కడికి వచ్చిన ఆంధ్ర న్యాయశాఖ మంత్రి శ్రీ విశ్వనాథంగారు నేడిచ్చట నుంచి కర్నూలుకు బయలుదేరి వెళ్ళారు.

విశాలాంధ్రకు గవర్నరుగా నిజాం నవాబు

ఫజల్ అలీ కమిషన్‌కు ఆంధ్ర ప్రభుత్వం సూచించిందని శ్రీ విశ్వనాథంగారి అభిభాషణ

రెండు తెలుగు రాష్ట్రాల ప్రతిపాదనను ఢిల్లీ కూడా ఇష్టపడడం లేదని వివరణ

హైదరాబాద్, జూన్ 19—

ఆంధ్రప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ విశ్వనాథంగారు నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ఆంధ్ర ప్రభుత్వం ఫజల్ అలీ కమిషన్‌కు అందజేసిన మెమొరాండంలో నిజాం నవాబు విశాలాంధ్రకు గవర్నర్‌గా వుండాలని సూచించిందన్నారు.

"రెండు తెలుగు రాష్ట్రాలు నిర్మించబడాలనే ప్రతిపాదన నాకు అర్థం కావడం లేదు. దేశంలోని తెలుగు ప్రాంతాలన్నిటినీ హైదరాబాద్ నగరం రాజధానిగా ఆంధ్రరాష్ట్రం నెలకొల్పాలని ఫజల్ అలీ కమిషన్‌కు ఆంధ్రప్రభుత్వం తెలిపింది. ఈ రాష్ట్రం గవర్నర్, పరిపాలకుడుగా గల "ఏ" తరగతి రాష్ట్రంగా వుండాలి. మేము నిజాం నవాబును గవర్నర్‌గా పెట్టుకుంటాము" అని శ్రీ విశ్వనాథంగారన్నారు.

శ్రీ విశ్వనాథంగారింకా ఇలా అన్నారు—"విశాలాంధ్ర మన దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒక్కటౌతుంది. రెండు రాష్ట్రాలు వుండడం కన్న ఒకే తెలుగు రాష్ట్రం వుండడంవల్ల దేశంలో ఎక్కువ పలుకుబడి వుంటుంది. రెండు రాష్ట్రాలు కావాలని వాదించేవారు ఒకే రాష్ట్రం వుండడమే ఉత్తమమని త్వరలో గ్రహిస్తారు. రెండు తెలుగు రాష్ట్రాలుండాలనే సిద్ధాంతం కేంద్రప్రభుత్వానికి నచ్చడంలేదు హైదరాబాద్ విచ్ఛిత్తి జరిగి తీరాలనే భావం నానాటికి బలపడి పోతున్నది.

"1765 కు ముందు సర్కార్లు, తెలంగాణ చేరే వుండేవి. ఈస్టిండియా కంపెనీ ఒత్తిడితో అప్పటి నిజాం నవాబు సర్కార్లను బ్రిటిష్ వారికిచ్చారు. నేడు బ్రిటిషువారు వైదొలగారు గనుక ముందులాగే, సర్కార్లు, తెలంగాణ ఏకం కావడం మంచిది."

మహావిదర్భకు మాజీ గవర్నర్ అనే సమర్థన

పూనా, జూన్ 18—బీహార్ మాజీ గవర్నర్ శ్రీ ఎం ఎస్. అనే ఫజల్ అలీ కమిషన్‌కు అందజేసిన నివేదికలో ప్రత్యేక మహా విదర్భ ప్రాంతాన్ని సంయుక్త మహారాష్ట్రానికి చేర్చడాన్ని ప్రతిఘటించారు.

74 పుటల ఈ నివేదికలో కేవలం భాషా దృష్టితో నిర్వహణ సాధ్యంకాని విశాల రాష్ట్రాలను నెలకొల్పరాదని, యు. పి మధ్య ప్రదేశ్ బొంబాయివంటి పాత రాష్ట్రాల విస్తీర్ణాన్ని పరిశీలించి, పరిపాలన సమర్థంగా నడవడానికి వాటి విస్తీర్ణాన్ని తగ్గించడానికి అవకాశముందేమో చూడాలని ఆయన అన్నాడు.

రాష్ట్రాలు చిన్నవిగాను, ఏక భాషా ప్రాంతాలుగానువుంటే ప్రభుత్వ వ్యవహారాలు సులువుగా నడుస్తాయన్నారు. రాష్ట్రంలో రాజధానికి ఏ ప్రాంతం తలా 300 మైళ్ళకు మించకూడదనీ జనాభా 40 లక్షలు మొదలు 160 లక్షల వరకు వుండాలని అన్నారు.

కన్నడ ప్రాంతాలను మైసూరులో చేర్చాలని సూచన

వాల్తేరు, జూన్ 18—ఇతర రాష్ట్రాలలోని కన్నడ ప్రాంతాలన్నిటిని మైసూరు రాష్ట్రంలో చేర్చి సంయుక్త కర్నాటక రాష్ట్రం నెలకొల్పాలని కర్నాటక వాణిజ్యమండలి వారు ఫజల్ అలీ కమిషన్‌కు అందజేసిన మెమొరాండంలో తెలిపారు. తక్కిన కన్నడ ప్రాంతాలను మైసూరు చేర్చడంవల్ల మైసూరు ఆర్థిక పరిస్థితులకు దెబ్బ తగలదు సరిగదా. అవి అభివృద్ధి చెందుతాయని, ప్రస్తుతం ఆహార ధాన్యాల విషయంలో ఏటా మూడు లక్షల 20 వేల టన్నుల లోటున్న మైసూరు, ఇతర కన్నడ ప్రాంతాల విలీనీకరణ తర్వాత

(మిగతా 2 వ పేజీలో)

కరాచీ కార్పొరేషన్ కౌన్సిలర్ మౌనం

కరాచీ, జూన్ 18—కరాచీ మునిసిపల్ కార్పొరేషన్‌లో నేడు ఒక కౌన్సిలర్ తాను ప్రతిపాదించదలచిన తీర్మానం పాఠాన్ని చదవలేక పోయినప్పుడు అందరూ ఆశ్చర్యపడ్డారు.

ఈ తీర్మానం ఇంగ్లీషులో వ్రాయబడింది. కౌన్సిలర్‌కు ఇంగ్లీషు రాదు. కార్పొరేషన్ నియమావళి ప్రకారం కౌన్సిలర్ తాను ప్రతిపాదించదలచిన తీర్మానాన్ని చదవాలని డిప్యూటీ మేయర్ ఖాన్ బహదూర్ హబీబుల్లా చెబుతూ ఉరుదులో నన్నా తీర్మాన పాఠం చదవమన్నారు. కాని, ఆ కౌన్సిలర్‌కు ఉరుదు కూడా చదవడం తెలీదు. కనుక, ఆఖరుకు ఆయన ఆ తీర్మానం సారాంశం మూజవాణిగా వివరించారు.

లావోస్, కంబోడియాలలో యుద్ధ విరమణ సాధన

సైనిక ప్రతినిధుల చర్చలు తక్షణమే ప్రారంభంకావాలని జెనీవాసభ నిర్ణయం

కొత్త ఫ్రెంచి ప్రభుత్వం సూచనకు సమ్మతి

జెనీవా, జూన్ 19—

లావోస్, కంబోడియాల సైనికప్రతినిధులు జెనీవాలోగాని, ఆ రాజ్యాలలోనే గాని సమావేశమై యుద్ధవిరమణను గురించి చర్చించాలని ఇండో-చైనా సమస్యపై సమాలోచనలు సాగిస్తున్న తొమ్మిది రాజ్యాలు నేడు నిర్ణయించాయని సమావేశ వర్గాలవారు అన్నారు.

నేటి 16 వ రహస్య సమావేశంలో ఫ్రాన్సు ప్రతిపాదన సంగీకరించిన పిమ్మటనే సమావేశంపైన పేర్కొన్న విధంగా నిర్ణయించింది మూడు ప్రధాన ప్రతినిధివర్గాల నాయకులు నేటి రాత్రి తమ స్వదేశాలకు వెళ్ళిపోవడానికి ముందు తొమ్మిదిరాజ్యాల సమావేశం ముఖ్య నిర్ణయాలు చేసింది.

ఫ్రెంచి, వియత్‌మిన్ కమ్యూనిస్టు సైనిక ప్రతినిధులు లావోస్, కంబోడియాలలో యుద్ధవిరమణపై చర్చలు ప్రారంభించాలని సమావేశం అంగీకరించింది

వియత్‌నామ్‌లో యుద్ధవిరమణకు సంబంధించిన సైనిక ప్రతినిధుల సంభాషణలు అప్పుడే కొనసాగుతున్నవి. ఏడున్నర సంవత్సరాలకు పిమ్మట ప్రధాన యుద్ధరంగమైన వియత్‌నామ్‌లో యుద్ధం విరమింపేయడానికి యిప్పుడు ఏర్పాటు జరుగుతూవుంది.

రోజంతా అంతరంగిక చర్చలు సాగిన పిదప రెండు చిన్న ఆగ్నేయాసియా రాజ్యాలకు సంబంధించిన సైనిక సంభాషణలు జెనీవాలోనే గాని, ఆయా రాజ్యాలలో గాని జరగడానికి సభ అంగీకరించింది.

సమావేశం ప్రారంభం కావడానికే నాలుగు గంటలు ఆలస్యమైంది. చర్చ రెండుంపావు గంటలు కొనసాగింది.

సమావేశానంతరం వెలువడిన ప్రకటన ఈ క్రింది అంశాలపై ఒడంబడిక కుదిరిందని అన్నది:

"ఉభయ సైన్యాల ప్రతినిధులు జెనీవాలో గాని, ఆ రాజ్యాలలోనేగాని తక్షణమే సమావేశం కావాలి.

"ఆ ప్రతినిధులు కంబోడియా, లావోస్‌లలోని విదేశ బలాలన్నిటి ఉపసంహరణను గురించి, జెనీవాలో చేరివున్న ప్రతినిధివర్గాల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొనే చర్చిస్తారు

"తమ సిఫారసులను, నిర్ణయాలను సాధ్యమైనంత త్వరలో సమావేశానికి తెలియ చేస్తారు

(మిగతా 2 వ పేజీలో)

మాస్కోకు మొలటాఫ్ ప్రయాణం

జెనీవా, జూన్ 19—

సోవియట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ మొలటాఫ్ నేటి వుదయం విమానంలో మాస్కోకు వెళ్ళిపోయారు.

ఆయన వెళ్ళడానికి కొన్ని గంటలు ముందుగానే స్విస్ సైనిక, పోలీస్ దళాలు విమానాశ్రయంవద్ద తీవ్రమైన బందోబస్తు చేసినవి.

ఆయనకు వీడ్కోలివ్వడానికి సోవియట్ ఉప విదేశాంగమంత్రి ముష్యూర్ ఆండ్రీ గ్రోమికో విమానాశ్రయానికి వచ్చారు. తాను వెళ్ళిపోవడానికి ముందు ముష్యూర్ మొలటాఫ్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌ను కలుసుకొనే వెడతాడని ఒక సమావేశ వర్గం వారు దీనికి ముందు అన్నారు.

ఈడెన్, బెడెల్‌స్మిత్‌ల పయనం

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్, అమెరికన్ ఉపవిదేశాంగ మంత్రి మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్‌లో రేపు ఉదయం బయలుదేరి వెడతారనుకొంటున్నారు.

సర్ విన్‌స్టన్ చర్చిల్‌తో వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళవలసిన మిస్టర్ ఈడెన్ రేపు ఫ్రాన్సుకు వెళ్ళి, కొత్త ఫ్రెంచి ప్రధాని ముష్యూర్ మెండే-ఫ్రాన్స్‌తో జెనీవా చర్చల పరిణామాన్నిగురించి వివరిస్తాడనికూడా అనుకొంటున్నారు.

చౌ ఎన్-లై ప్రయాణం

చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై విమానంలో పెకింగ్‌కు త్వరలోనే బయలుదేరి వెడతాడని ఒక అధికారవర్గంవారు నేటి రాత్రి రాయిటర్ విలేకరితో అన్నారు అయితే, ఏ తేదీని ఆయన బయలుదేరి వెడతాడో ఈ వర్గంవారు చెప్పలేదు.

భద్రతాసంఘానికి గ్వాటిమాలా ఫిర్యాదు

—పరిశీలనకై వెంటనే సమావేశం

న్యూయార్క్, జూన్ 20—

తమ భూభాగంపై ప్రస్తుతం జరుగుతున్న దురాక్రమణకు స్వస్తి చెప్పే నిమిత్తం ఈ వారాంతంలో ప్రత్యేక సమావేశం జరపవలసిందిగా గ్వాటిమాలా ప్రభుత్వం నిన్న మిత్రరాజ్య సమితి భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేసింది.

గ్వాటిమాలాలోని పరిస్థితిని గురించి చర్చించడానికి భద్రతా సంఘం నేటి సాయంకాలం 7 గంటలకు (గ్రీన్విచ్ కాలమానం) సమావేశమౌతున్నది.

గ్వాటిమాలా విదేశాంగ మంత్రి డాక్టర్ గిల్లెర్మో టోరియెల్లో నిన్న ఒక కేబుల్ ద్వారా భద్రతా సంఘానికి ఈ మాసానికి అధ్యక్షుడైన మిస్టర్ హెన్రీ కాబట్ లాడ్జికి (అమెరికా) పై విధంగా విజ్ఞప్తి చేశారు.

వెంటనే మిస్టర్ కాబట్ లాడ్జి సోమవారం నాటి సాయంకాలానికి భద్రతా సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయించారు. అయితే, ఆ సమావేశం అనుకొన్నదానికంటె ఒకరోజు ముందుగా నేడే జరగాలని గ్వాటిమాలా కోరికపై ఆయన తరవాత నిశ్చయించారు

కొన్ని విదేశీయ గుత్త వ్యాపార సంస్థల ప్రేరేపణపై హోండూరాస్, నికరాగ్వాల ప్రభుత్వాలు ఈ దురాక్రమణకు ఒడిగట్టినవని గ్వాటిమాలా విదేశాంగమంత్రి తన కేబుల్‌లో పేర్కొన్నారు.

విదేశీయ గుత్త వ్యాపార సంస్థలు అనడంలో గ్వాటిమాలాలో విపరీతంగా ఆస్తిపాస్తులు గల అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ మున్నగునవి అనే ఆయన అభిప్రాయమని ఇక్కడ భావించబడుతున్నది.

మధ్య అమెరికాలో ఏర్పడిన శాంతిభంగకర పరిస్థితిని నివారించడానికి వెంటనే సమావేశమై చర్య జరిపి తగుచర్య తీసుకోవలసిందిగా గ్వాటిమాలా ప్రపంచ ప్రణాళికలోని 34, 35, 39 ఆర్టికల్సును పురస్కరించుకొని భద్రతా సంఘానికి ఈ విజ్ఞప్తి చేసింది.

తనకు ప్రమాదం సంభవించి నప్పుడు భద్రతా సంఘాన్ని తక్షణం సమావేశం కావలసిందిగా కోరడానికి ప్రతి దేశానికి హక్కు కలదని సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ నిన్న మిస్టర్ కాబట్ లాడ్జి అన్నారు.

1950 తరవాత భద్రతాసంఘం ఆదివారం నాడు సమావేశం కావడం ఇదే ప్రథమం ఆ యేడు కొరియాయుద్ధం ప్రారంభమైన కొద్దిగంటలకు ఒక ఆదివారంనాడు భద్రతా సంఘం సమావేశమైంది.

గ్వాటిమాలాపై దురాక్రమణ

అమెరికా మద్దతుతో జరుగుతున్నట్టు "టాస్" ఆరోపణ

మాస్కో, జూన్ 19-అమెరికా ధనంతో సమీకరింపబడి, ఆయుధ సమన్వితంగా చేయబడిన సేనలు గ్వాటిమాలాపైదురాక్రమణ జరుపుతున్నట్టు నేటిప్రాత సోవియట్ వార్తా సంస్థ "టాస్" ప్రకటించిన వ్యాఖ్యను నేడు రష్యన్ పత్రికలన్నీ గ్వాటిమాలాలో పరిస్థితికి సంబంధించినవార్తలతో కలిపి ప్రముఖంగా ప్రచురించాయి.

గ్వాటిమాలా ప్రజల స్వాతంత్ర్యాన్ని భగ్నం చేయడానికి దురాక్రమణ వర్గాలు ఇంతకు ముందే చక్కగా ఆలోచించి దానిపై దండయాత్రకు సన్నాహాలను చేసినట్టు నిరూపించడానికి "టాస్" అమెరికన్ పత్రికలలో ప్రచురింపబడిన వార్తలను ఉల్లేఖించింది.

అమెరికన్ అభివృద్ధినిరోధక వర్గాలు గ్వాటిమాలా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున కొనసాగించిన ప్రచారమే ఇందుకు ప్రబల తార్కాణమని పేర్కొన్నదికూడా.

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్య

లండన్, జూన్ 19—గ్వాటిమాలాలో ఆకస్మికంగా వచ్చిన పరిణామాల వార్తలను నేడు బ్రిటిష్ పత్రికలన్నీ అమిత ప్రాముఖ్యమిచ్చి ప్రచురించాయి.

గ్వాటిమాలా నుంచి వస్తున్నవార్తలు అస్పష్టంగాను, అసహ్యాకరంగాను వున్నవని, ఇంకా వివరాలు రావాలని "అబ్జర్వర్" పత్రిక వ్రాసింది.

ఈ పత్రిక ఇంకా క్రింది విధంగా పేర్కొన్నది:

"గ్వాటిమాలాలో వస్తున్న పరిణామాలవల్ల అమెరికా వైఖరిని అర్థం చేసుకోవడం కష్టం. పనామాకాలువకు గ్వాటిమాలా సమీపంలో వున్నందున అమెరికా భయపడుతున్నది

"మాయాజ్ కాలువపై దాడి జరపడానికి

(మిగతా 2 వ పేజీలో)

తీపికల్లు కొనడానికి పంచాయితీల ఆధ్వర్యాన సహకార సంఘాల స్థాపన

—మంత్రి శ్రీ విశ్వనాధంగారి సూచన

సికింద్రాబాద్, జూన్ 19—మద్యనిషేధ సమస్యపై అన్ని దృక్పథాలను సమన్వయం చేయగల ప్రత్యేకవిధానాన్ని ఆంధ్ర ప్రభుత్వం అనుసరించ గలదని ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు నే డిచ్చట చెప్పారు.

మద్యనిషేధ సమస్యపై అసెంబ్లీ చేసిన ప్రతిపక్ష తీర్మానం అసెంబ్లీ చేయగల ఇతర అన్ని తీర్మానాలకు వుండే విలువను కలిగి వుంటుందని కూడా అన్నారు.

కల్లుగీతవారికి పనిచూపించడ మనేది నేడు ప్రధాన సమస్యగా తలదని అంటూ, కల్లుగీతవారినుంచి నీరాను కొని బెల్లం తయారు చేయడానికి సహకార సంఘాలను ప్రభుత్వం నెలకొల్పగలదని, ఈ సొసైటీలు పంచాయతీల ఆధ్వర్యాన పని చేయగలవని కూడా ఆర్థిక మంత్రి సూచించారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు ఇక్కడ మకాంను పొడిగించుకున్నారు. రేపు సాయంకాలం కర్నూలుకు బయలుదేరడానికి ముందు హైదరాబాద్ మంత్రులను ఆయన కలుసుకొనదలచారట.

క్షతగాత్రులైన వియత్‌మిన్[illegible]

హాంగ్‌కాంగ్, జూన్ 20—వియత్‌నామ్ యుద్ధంలో గాయ[illegible] మిన్ సైనికుల తొలి బృందం [illegible] చేరుకొందని ఒక వియత్‌మిన్ [illegible] వార్తను ఉదహరిస్తూ న్యూ చైనా ఏజన్సీ నేడు ప్రకటించింది.

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణం

మైసూరు సుముఖత్వం

కర్నూలు, జూన్ 20—తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణానికి మైసూరు ప్రభుత్వం సుముఖంగా వున్నదని బెంగుళూరు నుంచి నే డిచ్చటికి తిరిగివచ్చిన ఆంధ్ర ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎల్, వెంకటకృష్ణయ్యర్ గారు పత్రికా విలేకరులకు చెప్పారు.

తుంగభద్ర దిగువకాల్వ కింద 75 వేల ఎకరాలకు ఆయకట్టు నిర్ణయం జరిగిందని, ఈ ఏడాది 50 వేల ఎకరాలు సాగులోకి రాగలదని తలంచబడుతున్నట్లుగా కూడా శ్రీ వెంకటకృష్ణయ్యర్ చెప్పారు.

తుంగభద్ర బోర్డు

బెంగుళూరులో జరగవలసిన తుంగభద్ర బోర్డు సమావేశం తేదీ నిర్ణయం లేకుండా వాయిదా పడిందని కూడా చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్ తెలియజేశారు. పోతే తాను, మైసూరు చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా వున్న ఇరిగేషన్ ఉప సంఘం జూన్ 28 వ తేదీన సమావేశమై బోర్డు దైనందిన వ్యవహారాలను గురించి పరిశీలించ గలదని అన్నారు.

[illegible] ప్రాంతంలోని బ్లాక్‌స్టోన్ రేవుకు ఒక [illegible] సముద్రంలో 9 మంది [illegible]తో ఒక విమానం పడిపోయింది.

మహారాష్ట్ర ఉపసమాఖ్య

బొంబాయి ప్రత్యేక రాష్ట్రవాదుల సంతృప్తికి సంయుక్త మహారాష్ట్ర వాదుల ప్రతిపాదన

బొంబాయి, జూన్ 19—

బొంబాయి నగరాన్ని ప్రత్యేక రాష్ట్రంగా చేయాలని వాదిస్తున్న వారిని సంతోష పెట్టడంకోసం సంయుక్త మహారాష్ట్రవాదులు బొంబాయి నగరంతోసహా మహారాష్ట్ర సబ్-ఫెడరేషన్‌ను నెలకొల్పాలనే నూతన ప్రతిపాదన చేశారు.

ఈ ప్రతిపాదన ప్రకారం బొంబాయి నగరం సంయుక్త మహారాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని అధికారాలు అప్పగించడానికి అంగీకరించాలి. ఈ సబ్-ఫెడరేషన్‌లో చేరిన ప్రాంతాలకు ప్రత్యేక రాష్ట్రాల వంటి స్వాతంత్ర్యముంటుంది.

ఈ ప్రతిపాదన కూడా విశాల బొంబాయి నాయకులను సంతృప్తిపరచడం లేదు. ఏ విధంగాను బొంబాయి నగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చడానికి వీరు అంగీకరించడంలేదు.

Iris Inks
ఐరిస్ ఇంక్స్
రిసర్చి కెమికల్ లేబొరేటరీస్,
మద్రాసు-4 — బెంగుళూరు-3

మూర్ధహాస్ సెంటు వాడండి

RADIO

COILED COIL LAMPS
FOR BETTER BRIGHTER LIGHTING

టెండరు నోటీసు

1954-55 లో గుంటూరు జిల్లాబోర్డు శాలూకు అచ్చు, బైండింగ్ పనులు చేసే నిమిత్తం సీలు వేసిన టెండర్లు గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుకు 25-6-54 మ॥ 1 గం॥ లోగా చేరులాగున కోరబడుతున్నవి. ఆరు అణాల పోస్టు బిళ్లలు పంపి దరఖాస్తుమీద టెండరు ఫారాలు, షరతులు పొందవచ్చును.

(సం.) జే. రామకోటయ్య,
For స్పెషల్ ఆఫీసరు,
గుంటూరు జిల్లా బోర్డు ఆఫీసు, 16-6-54.

సంగ్రహ ప్రకటనలు

వేలం అమ్మకము

డి. డి. ఎస్ అండ్ డి మద్రాసు ఇన్ స్ట్రక్షన్సు క్రింద, ప్రతిరోజు ఉ॥ 10 గం॥లకు ప్రారంభించి (1) 23-6-54 తేదీ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ స్కూలు, కాకినాడవద్ద కాస్టిక్ సోడా, మల్లు, నూలు. (2) 25-6-54 తేదీ 9, ఐ. ఆర్. ఎస్. డి. వాల్తేరువద్ద ఎయిర్ కంప్రెసర్, ఉనిట్ ఫానులు. (3) 26-6-54 తేదీ సివిల్ ఏరోడ్రోం, విశాఖపట్టణంవద్ద క్రాష్లీ వెహికిల్, ఆస్టిన్ కారు. (4) 28-6-54 తేదీ టి. ఎస్. మేటలవద్ద రెఫ్రిజిరేషన్ ప్లాంటు. (5) 29-6-54 తేదీ గోవెలు, రావర్లు తే. రామబ్రహ్మం అండ్ సన్సువద్ద, గ్యారీ అండ్ కో, మద్రాసు-2 వారిచే అమ్మబడును.

ప్రకటన

నెలకు రు. 150/-ల మీద ప్రఖ్యాతిగాంచిన యంత్రశాల తరఫున ఆంధ్రరాష్ట్ర మంతటి నుండి ప్రతినిధులుగానియేయుటకు దరఖాస్తులు వెంటనే ఈ దిగువఅడ్రసుకు కోరబడుచున్నవి రీజినల్ మేనేజర్, (ఆంధ్ర), గ్లోబ్ టైప్ ఫౌండ్రి లిమిటెడ్, (కలకత్తా), కన్నవారితోట, గుంటూరు.

కర్నూలు సబ్ జడ్జి కోర్టు

ఒ. పి. 8/54
గోలే చిన్నపాపయ్య—అర్జీదారు.
గోలే ఆదెమ్మ—రెస్పాండెంటు.

ఈ నెంబరు లోని అర్జీదారు, రెస్పాండెంటు అయిన తన భార్య వివాహమును రద్దు చేయవలసినదిగా కోరుతూ పై అర్జీ దాఖలు చేసివుంటున్నాడు. రెస్పాండెంటుకు ఆక్షేపణ వున్నయెడల 24-6-54 తేదిన హాజరయి తెలుపుకోవలయును. లేనియెడల కోర్టువారి తీర్మానింపబడుదురు.

కె. సుబ్రమన్యం,
అర్జీదారు అడ్వొకేటు.

టెండరు నోటీసు

శేకూరు పంచాయతి

గుంటూరు తాలూకా, శేకూరు పంచాయతీలో చేరిన కలపాడు గ్రామములో పెద్ద బజారు, రామమందిరం నుండి టి సుబ్బయ్య యింటివరకు మెటల్ రోడ్ వేయుటకు సీలు టెండర్లు 25-6-54 తేదీ సాయంత్రం 4 గంటల వరకు పంచాయతి ఆఫీసులో తీసుకోబడును. సదరు రోడ్ యొక్క ఎస్టిమేటు వగైరాలున్నూ, రూల్సున్నూ ప్రెసిడెంటు గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

ఎస్టిమేటు మొత్తం రు. 1,700/- లు
డిపాజిట్ రు 85/- లు.
ఎన్. పిచ్చయ్య చౌదరి,
ప్రెసిడెంటు, శేకూరు, 17-6-54

1954 జూన్ 21, సోమవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ పంచమి
పంచమి సా॥ 3-47 గంటలవరకు
ధనిష్ఠ సా॥ 4-32 గంటలవరకు
వర్జ్యం: రా॥ 11-32 నుంచి 1-5 గం॥వరకు

ఇండియా ప్రభుత్వం కార్మిక సంబంధాల [illegible] ల్లోనే ప్రకటించగలదని రైల్వే మెన్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ గురుస్వామి ప్రకటించారు.

చేనేతకు కొన్ని రకాల కేటాయింపు

మంత్రి కృష్ణమాచారిగారి ప్రకటనపై విమర్శ

విజయవాడ, జూన్ 18—ఆంధ్రదేశ చేనేత సహకార సంఘాధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు ఎం. ఏ. గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:—

"భారత పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి కృష్ణమాచారిగారు ఇటీవల అఖిలభారత చేనేత బోర్డు సమావేశంలో ఉపన్యసిస్తూ చేనేత పరిశ్రమాభివృద్ధి నిమిత్తం రకాల కేటాయింపు సూత్రాన్ని పట్టుకొని అదేపనిగా వ్రేలాడడం మంచిది కాదన్నారు. ఒకవైపున టెక్స్ టైల్ ఎంక్వయిరీ కమిటీవారు చేనేతకు రకాల కేటాయింపును గురించి విచారణ చేస్తున్నారు: కొద్దికాలంలో వారు నివేదిక భారత ప్రభుత్వానికి సమర్పింపనున్నారు. ఇట్టి సమయంలో కేంద్ర మంత్రి ఈ విధంగా తన అభిప్రాయాన్ని వెలిబుచ్చడం కేవలం దురదృష్టమనే చెప్పాలి. ఈ అభిప్రాయం వల్ల టెక్స్ టైల్ విచారణ సంఘం నిర్ణయాలు మారవని ఆశిస్తున్నాను.

"సెస్సునిధి ప్రణాళికల క్రింద చేనేత పారిశ్రామికులు హెచ్చుగా సహకార సంఘాలలో చేరుతున్నారు. చేనేతవస్త్ర విషయాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాల కృషి జరుగుతున్నది ఇది సంతోషించదగిన పరిణామాలే. అయినప్పటికీ సెస్సు నిధిప్రణాళికలు కొద్ది సంవత్సరాలపాటే అమలులో వుంటాయనే సంగతి మరువరాదు. ఈ స్కీము లైపోయిన పిమ్మట చేనేత పారిశ్రామికుల పరిస్థితి మరల యథాస్థితికే వస్తుంది. ఈ స్వల్పకాలంలో జరిగే ఉపకారం నైతం చేనేత సహకార సంఘాలలో వేరుపడవున్నవారికి అందడంలేదు. ఇలాటి తాత్కాలికోపశమనాల వల్ల సమస్య పరిష్కారం కాదు. ఆసత్యం స్పష్టంగా ప్రభుత్వ దృష్టికి తేబడినప్పటికీ, ఏవో అరకొర పనులతో బ్రహ్మాండమైన ఈ సమస్యను పరిష్కరించగలమని ప్రభుత్వం భావిస్తూ వుండడం ఆశ్చర్యకరంగా వుంది.

"ఆర్థికంగా, తదితర విధాలుగా సహాయంతో పాటు చేనేత రాష్ట్రాలకు పోటీలేని, సురక్షితమైన విడుదల సౌకర్యము ఏర్పాటు చెయ్యాలి ఇంతకుపూర్వం ఈ ఉద్దేశంతోనే కేంద్రప్రభుత్వం కొన్ని రకాల ఉత్పత్తిని చేనేత పరిశ్రమకు కేటాయించివున్నది. దీని వల్ల తగినంతమేలు చేకూరలేదు.

"చేనేత పరిశ్రమను గూర్చి తామనుసరిస్తున్న విధానాన్ని భారతప్రభుత్వం తిరుగ తోడదని భావిస్తున్నాను."

చేనేత వస్త్రాల అమ్మకం

విజయవాడ, జూన్ 18—ఆంధ్రదేశ చేనేత సహకారసంఘం విజయవాడ ప్రాంతంలోని డిపోలు, ఎంపోరియాల మేనేజరులు, డి. యస్. ఒలసంయుక్త సమావేశం విజయవాడ రీజనల్ మార్కెటింగ్ ఆఫీసర్ కార్యాలయంలో ఆంధ్రదేశ చేనేత సహకార సంఘాధ్యక్షులు శ్రీ దామర్ల రమాకాంతరావు (యం. ఏ.) గారి అధ్యక్షతక్రింద నిన్న జరిగింది.

సమావేశాధ్యక్షులు శ్రీ రమాకాంతరావు గారు ఉపన్యసిస్తూ చేనేత వస్త్రాలు అమ్మకాన్ని పెంపొందించవలసిన అవసరాన్ని గురించి వివరించారు. సెస్ స్కీముల క్రింద క్రొత్త డిపోలు నెలకొల్పబడుతున్నవని, రిబేటు యివ్వబడుతున్నదని వీటివల్ల పూర్తి ప్రయోజనం లభించేట్లు చూడవలెనని అన్నారు. కొనుగోలుదారుల పట్ల గౌరవ మర్యాదలతోను, ఆదరాభిమానాలతోను వర్తించవలెనని ఓర్పుతో వారికి కావలసిన విషయాలన్నీ చెప్తూ, చేనేత వస్త్రాల ప్రాశస్త్యాన్ని తెలియజేయవలెనని, విక్రయశాలలలో చేనేత వస్త్రాలు ఆకర్షవంతంగా ప్రదర్శించవలెనని హెచ్చరించారు.

ఆంధ్రదేశంలో తరుగుగా వున్న రకాల చేనేత వస్త్రోత్పత్తికి పూనుకొనునట్లు ప్రాథమిక చేనేత సహకార సంఘాలను ప్రోత్సహిస్తూ, కావలసిన అన్నిరకాల వస్త్రాలను డిపోలకు సకాలంలో అందించవలెనని ఆర్. యం. ఓ. లకు, టెక్నికల్ సూపర్ వైజర్లకు సలహానిచ్చారు.

రానున్న మూడుమాసాలలో విజయవాడ రీజియన్ లో చేనేతవస్త్రాల ఉత్పత్తి సేకరణలను గురించి తాము తయారుచేసిన ఒక పథకాన్ని విజయవాడ రీజినల్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ జి. పున్నయ్యగారు వివరించి చెప్పారు. ఈ పథకం ప్రకారం 8 లక్షల రూపాయలు విలువగల వస్త్రాలు విజయవాడ ప్రాంతానికి కావలసివున్నది. దీనిని విజయవంతం చేయడానికి, అమ్మకాలను అభివృద్ధి చేయడానికి శక్తివంచనలేకుండా కృషి చేయవలసిందిగా మేనేజరులను శ్రీ పున్నయ్యగారు కోరారు

ఆంధ్ర చేనేత సహకార సంఘం డైరెక్టర్ శ్రీ భట్టా కుమారస్వామిగారు కూడా, చేనేత వస్త్ర విక్రయ విషయమై పడవలసిన జాగ్రతలను గురించి ఉపన్యసించారు

విజయవాడ, హైదరాబాద్, గుంటూరు, అవనిగడ్డ విక్రయశాలల మేనేజరులు మాట్లాడుతూ, విక్రయశాలలలో కావలసినంత మేరకు అన్ని రకాల వస్త్రాలు నిలువ చేయాలని, ప్రచారం విశేషంగా చేయవలసివుంటుందని, విక్రయశాలలను ఆకర్షణీయంగా తయారు చేయవలెనని సూచించారు.

చేనేత వస్త్ర విక్రయాన్ని గూర్చిన వివిధ విషయాలపై తీర్మానాలు చేయబడినవి.

ఆహారం పోషణ గురించి, గృహ నిర్మాణ గురించి నిపుణులైన మహిళలు గ్రామ ప్రాంతాలకు వెళ్లి మహిళలకు తగు సలహా ఇవ్వడానికి ఒక సంఘాన్ని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి నియమించారు.

మద్యనిషేధాన్ని అమలు జరిపితే

ప్రభుత్వం రాజీనామా చేయాలని హెచ్చరిక

నరసన్నపేట, జూన్ 16—నరసన్నపేట తాలూకా మాజీ కల్లుగీత పనివారల మహాసభ శామరాపల్లి గ్రామంలో జరిగింది. సభకు వెయ్యిమంది గీత కార్మికులు హాజరైనారు. సభారంభంలో చినుకులు పడుతున్నప్పటికీ ఉత్సాహంతో సభ పూర్తియైనంతవరకు ఓపికతో పాల్గొన్నారు మహాసభకు శ్రీ కిల్లి అప్పలనాయుడు (ఎం. ఎల్. ఏ.) గారు అధ్యక్షత వహించారు

మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ జి. ఎల్. నాయుడుగారు ప్రజాప్రతినిధులైన శాసనసభ్యుల తీర్మానాన్ని అమలుపరచవలసిన నైతికబాధ్యత మంత్రివర్గానికి కలదన్నారు. దీన్ని కాదని బాపూజీపేరిట మద్యనిషేధాన్ని కొనసాగించే దృఢనిశ్చయమే ఈ ప్రభుత్వానికి వుంటే రాజీనామాచేసి ఎన్నికలకు సిద్ధమై ప్రజాభిప్రాయాన్ని తన వైపుకు మళ్లించుకోవడం భావ్యమన్నారు అంతేకాని శాసనసభ తీర్మానాన్ని ఏడు సంవత్సరాలలో మద్యనిషేధంవల్ల కలిగిన ఫలితాల పరిశీలనకు ప్రభుత్వమే నియమించిన కమిటీ సూచనను త్రోసిరాజనడం ప్రజాస్వామిక ప్రభుత్వానికి తగనిపని. అట్టి ప్రభుత్వానికి ప్రజలను పాలించే అధికారంలేదని అన్నారు.

తరువాత జిల్లా కృషికార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ బెవర అప్పలస్వామిదేవ్, శ్రీ నంద కృష్ణమూర్తి, శ్రీ కరిమి లక్ష్మీనారాయణనాయుడుగార్లు మద్యనిషేధం ఏవిధంగా విఫలమైనదీ వివరించారు.

తరువాత శ్రీ కిల్లి అప్పలనాయుడు (ఎం. ఎల్. ఎ)గారు ఉపన్యసించారు.

శ్రీ జి. ఎల్. నాయుడుగారు ప్రవేశపెట్టిన తీర్మానాలు మహాసభ ఆమోదించబడినవి.

సత్యాగ్రహులపై అమలుపరుస్తున్న శిక్షల తీరును ఈ సభవారు తీవ్రంగా నిరసిస్తూ రామమూర్తి కమిటీ రిపోర్టును వెంటనే అమలుజరిపి సత్యాగ్రహులను వెంటనే విడుదల చేయాలని తీర్మానించబడింది.

ధైర్య సాహసాలతో వృత్తికోసం కల్లుగీత కార్మికులు సాగిస్తున్న సత్యాగ్రహ ఉద్యమంపట్ల సానుభూతి ప్రకటిస్తూ సత్యాగ్రహం చేసి జైళ్ళ శిక్షకు గురియైన వారిని అభినందిస్తూ తీర్మానించారు.

ఇచ్ఛాపురం తాలూకాలో ఇద్దరి అరెస్టు

ప్రగడపుట్టుగ, జూన్ 15—ఆంధ్రరాష్ట్ర మాజీ గీతపనివారల సత్యాగ్రహ కార్యాచరణ సంఘం ఆదేశానుసారం. రాజపురం గ్రామ కాపురస్థులు శ్రీ మరిడి చెంచయ్య, శ్రీ ఇంటెనక కర్రెయ్యగార్లు నిన్నను నోటీసు ఇచ్చి, నేడు ఊరేగింపులో వెళ్ళి మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించారు ప్రొహిబిషన్ స్టేషన్ పోలీసులు ముందుగానే హాజరై సత్యాగ్రహులను అరెస్టు చేశారు.

తాలూకాలోని, వివిధ కేంద్రాలలో జట్లు జట్లుగా ప్రతిదినం సత్యాగ్రహం జరుపుటకు 40 మంది సంసిద్ధతను తెలియపరుస్తూ స్థానిక కార్యాచరణ సంఘానికి తెలియపర్చారు.

నెలవంకలో ముగ్గురి అరెస్టు

ప్రగడపుట్టుగ, జూన్ 20—ఆంధ్రరాష్ట్ర మాజీ కల్లుగీత పనివారి సత్యాగ్రహ కార్యాచరణ సంఘంవారి ఆదేశానుసారం నెలవంక గ్రామంలో ఈ దినం తోట మునలయ్య బైరెడ్ల తోగయ్య, తోట నీలయ్యగార్లు మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించి ఈతచెట్లను కోస్తూవుండగా—ముందుగా సత్యాగ్రహులు నోటీసు యిచ్చివుండడంవల్ల ప్రొహిబిషన్ పోలీసులు అరెస్టు చేసి తీసుకొనిపోయారు.

నెల్లూరుజిల్లా కార్యకర్తల సభ

నెల్లూరుజిల్లా కల్లుగీత కార్యకర్తల సభ జూన్ 22 వ తేదీ పుదయం-జిల్లా కృషికార్ లోక్ పార్టీ ఆఫీసు (జమీన్ రైతు ఆఫీసు) నెల్లూరులో జరుగుతుంది. రాష్ట్ర కార్యాచరణ సంఘం నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు పాల్గొంటారు.

గీతపనివారికి విరాళాల వసూళ్లు

భీమవరం, జూన్ 18—పశ్చిమగోదావరిజిల్లా కల్లుగీతపనివారల కార్యాచరణ సంఘంవారి రసీదులేకుండా చందాలు యివ్వవలదని కార్యదర్శి శ్రీ కట్టా సుబ్బారావుగారు తెలియజేస్తున్నారు.

• • •

శ్రీ బత్తిన రంగనాయకులుగారికి మూడు మాసముల కఠినశిక్ష విధించబడెను.

• • •

నగరి, జూన్ 18—చిత్తూరుజిల్లా గౌడ మహాజన సంఘం ఆధ్వర్యాన ఈ నెల 23 వ తేదీ బుధవారం సాయంత్రం 3 గంటలకు నగరి కుశస్థలీ నదిప్రక్కన వున్న శ్రీ వెంకటేశ్వర సినిమా ఆవరణలో ఆంధ్రరాష్ట్ర కృషికార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఏ)గారి అధ్యక్షతను చిత్తూరుజిల్లా మాజీ కల్లుగీత పనివార్ల మహాసభ జరుగుతుంది.

బొంబాయిలో 8 దుక్కుల వర్షం

బొంబాయి, జూన్ 19—నేడు బొంబాయిలో 8 దుక్కుల వర్షం కురిసి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై పోవడమే గాక కాంటాకజ్ సమీపంలోని 200 టెలిఫోన్ లైన్లు చెడిపోయినవి. రైళ్ళు అన్నీ ఆలస్యంగా నడుస్తున్నవి. హార్బర్ వద్ద ప్రమాద సూచన చేయబడింది.

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రూమన్ ఎపెండిసైటిస్ కు ఆపరేషన్ చేయించుకున్నాడు ఆయన వయస్సు 70 సంవత్సరాలు. గత వారాంతంలో అజీర్తివల్ల బాలా బాధపడుతున్న ఆపరేషన్ చేయించుకున్నాడు.

స్కూల్ ఫైనల్ ఫలితాలు

మద్రాసు యూనివర్సిటీ కిందగల రాయలసీమ ప్రాంతానికి రెండవ జాబితా

తిరుపతి యూనివర్సిటీ స్థాపన నిర్ణయం దృష్ట్యా చర్య

కర్నూలు, జూన్ 20—ఈ సంవత్సరం యూనివర్సిటీ విద్యకు అర్హులుగా ప్రకటించబడ్డ విద్యార్థుల జాబితాను సవరించడానికి ఆంధ్ర యూనివర్సిటీ అంగీకరించిందని నేడు విద్యాశాఖా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు ప్రకటించారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ బిల్లుకు ప్రెసిడెంట్ అనుమతి లభిస్తే, అప్పుడు రాయలసీమ కాలేజీలు ఆంధ్ర యూనివర్సిటీకి అఫీలియేట్ కావలసివుంటుంది. కనుక ఈ సవరణ అవసరమవుతున్నది.

ఆంధ్ర, మద్రాసు యూనివర్సిటీల మోడరేషన్ సూత్రాల ప్రాతిపదికపై ఈ జాబితా సవరణ జరుగుతుంది.

రాయలసీమ కాలేజీలు ఆంధ్ర యూనివర్సిటీకి అఫీలియేట్ కాబడ్డ తర్వాత అక్కడి విద్యార్థుల ఎలిజిబిలిటీ జాబితా ఆంధ్ర యూనివర్సిటీ మోడరేషన్ నిబంధనలనుబట్టి సవరింపబడగలదని శ్రీ పట్టాభి రామారావుగారన్నారు.

ఈ సవరణ ఫలితంగా ఉభయ ప్రాంతాల విద్యార్థులలో చాలమందికి లాభం చేకూరగలదన్నారు.

రాయలసీమలోని కాలేజీలలో ఇంటర్మీడియట్ తరగతిలో విద్యార్థులను చేర్చుకోవడానికి ఆంధ్ర, మద్రాసు యూనివర్సిటీల మోడరేషన్ నిబంధనలు వర్తింపజేయబడగలవు.

మద్రాసు యూనివర్సిటీలో భాషలకు, ఆంధ్ర యూనివర్సిటీలో తక్కిన విషయాలకు ప్రాధాన్యత ఇవ్వబడి ఆ ప్రకారం ఈ రెండు ప్రాంతాలలోను కాలేజీ విద్యకు అర్హుల జాబితాలు ప్రకటించబడివున్నాయి.

మొత్తంమీద ఈ సవరణ వల్ల రాయలసీమలో ఎక్కువమందికి కాలేజీ విద్యార్హత లభించగలదు.

ఆంధ్ర ప్రాంతంలో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలో ఉత్తీర్ణులైనవారి సంఖ్య ఇంత తక్కువగా వుండడానికి కారణం బహుశా డిటెన్షన్ పద్ధతిని రద్దు చెయ్యడం అయివుంటుందని "ఆంధ్రప్రభ" విలేకరితో మాట్లాడుతూ శ్రీ పట్టాభి రామారావుగారు అన్నారు.

ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం నూటికి 36 మంది మాత్రమే ఉత్తీర్ణులైనారు.

డిటెన్షన్ పద్ధతి రద్దు కావడంవల్ల ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షకు చాలమంది విద్యార్థులు పంపబడి వుంటారని, అందువల్ల ఉత్తీర్ణుల శాతం గత సంవత్సరం కంటె పడిపోయిందని ఆయన అన్నారు.

ఈ పరీక్షకు చాలమందిని పంపడంవల్ల, దీనిని పూర్తిచేసుకునే అవకాశం కొందరికి తగ్గిపోతుందని, మూడు దఫాలలోనే ఈ పరీక్షను పూర్తిచెయ్యవలసి వున్నది కాబట్టి, ఆ మేరకు కొందరు విద్యార్థులైనా నష్టం పొందవచ్చునని ఆయన అన్నారు.

ఈ పరిస్థితిలో ఉత్తీర్ణుల శాతాన్ని పెంచే అవకాశం తక్కువ అన్నారు.

తిరుపతి యూనివర్సిటీ

డాక్టర్ జకీర్ హుసేన్ ప్రశంస

కర్నూలు, జూన్ 20—శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్-ఛాన్సలరుగా రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి వుండాలని ఆంధ్ర శాసన సభ చేసిన నిర్ణయాన్ని సుప్రసిద్ధ భారతీయ విద్యావేత్త డాక్టర్ జకీర్ హుసేన్ ప్రశంసించారు.

ఈ మార్పు మంచి ఫలితాలను ఇవ్వగలదని, దీనివల్ల ఇతర యూనివర్సిటీల కంటె ఈ యూనివర్సిటీ ఎక్కువ స్వపరిపాలనతో కూడినటువంటి కాగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

అఫీలియేటింగ్ యూనివర్సిటీల కంటె టీచింగ్ యూనివర్సిటీయే మంచిదని ఆయన పేర్కొన్నారు. అఫీలియేటింగ్ యూనివర్సిటీలు పరీక్షలను నిర్వహించడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయని, బోధనకే ప్రాధాన్యత ఇవ్వడంద్వారా టీచింగ్ యూనివర్సిటీలు ప్రజోపయోగకరంగా పని చేయగలవని ఆయన అన్నారు.

ఢిల్లీలో సంస్కృత పరిశోధనాలయం

స్థాపనకు సన్యాసిని యత్నం

బొంబాయి, జూన్ 19—శ్రీమతి శారదా మాత అనే సన్యాసిని నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, భారతీయులు, విదేశీయులు సంస్కృతంలోను, తత్వశాస్త్రంలోను పరిశోధన జరపడానికి వీలుగా ఢిల్లీలో సంస్కృత, తత్త్వశాస్త్ర పరిశోధనాలయాన్ని నెలకొల్పుతానని తెలిపారు.

ఈ పరిశోధనాలయ భవనానికి, ఇతర సామగ్రికి 15 లక్షల రూపాయ లవుతుందని అంచనా వేయబడిందని. ఐదు లక్షల రూపాయలు తన శిష్యుల నుంచి ఇదివరకే సేకరించానని, ఇటీవల తను యూరోప్ లో పర్యటన జరిపినప్పుడు భారత దేశం నుంచి సంస్కృత పుస్తకాలు సంపాదించడంలోగల చిక్కులను తెలుసుకొనడంవల్ల ఈ సంస్థను ప్రారంభిస్తున్నానని ఆమె అన్నారు.

గ్రామాలకు నీటి సప్లయి

ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు

కర్నూలు, జూన్ 20—పంచవర్ష ప్రణాళిక కింద స్థానిక ప్రణాళికలకు ప్రత్యేకించబడిన 34 లక్షల రూపాయలలోను సగం మొత్తాన్ని ఈ ఏడాది వినియోగించుకొనాలని జరిగిన నిర్ణయానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాలలో అవసరమైనచోట్ల నీటి సప్లయి ప్రణాళికలు అమలు జరపడానికి ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేస్తున్నది. ప్రతి గ్రామానికి ఒక బావి వుండేటట్టు చూడా లన్నది ఈ ప్రణాళిక లక్ష్యంగా వుంది.

దీని ప్రకారం అనంతపురంజిల్లా హిందూపురం తాలూకాలోని ఉత్కూరులోను, విశాఖపట్నం జిల్లా సర్వసిద్ధి తాలూకాలోని వెల్పేరులోను, తూర్పుగోదావరి జిల్లా కాకినాడ తాలూకాలోని దుగ్గుదూరులోను బావుల త్రవ్వకానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లి తాలూకాలోని బుదమూరు గ్రామంలోను, కడపజిల్లా సిద్ధవటం తాలూకాలోని బోడిచెర్లగ్రామంలోను హరిజనులకు ఇండ్లస్థలాలు కేటాయించడానికి కూడా ఆంధ్రప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ఉస్మానియా భవితవ్యం

ప్రత్యేక సంఘం తొలిసమావేశం

కర్నూలు, జూన్ 19—ఉస్మానియా విశ్వవిద్యాలయం భవిష్యత్తును గురించి నిర్ణయించడానికి అలీఘర్ విశ్వవిద్యాలయపు వైస్ ఛాన్సెలర్ డాక్టర్ జకీర్ హుసేన్ అధ్యక్షతన భారత ప్రభుత్వం నియమించిన ప్రత్యేకసంఘం జులై మూడవ తేదీన సమావేశం కాగలదు

డాక్టర్ జకీర్ హుసేన్ నేడు మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. ఈ ప్రత్యేక సంఘం సంవత్సరం కిందనే నియమించబడినా, ఇంతవరకు సమావేశం కాలేదని ఆయన తెలిపారు

ఈ సంఘం కార్యదర్శి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సెలర్ డాక్టర్ ఎస్. భగవంతంగారు.

ఢాకా, జూన్ 20—తూర్పు బెంగాల్ లో నిన్నటివరకు అరెస్టు చేయబడిన 105 మందిలోను 48 మంది విడుదల చేయబడ్డారు.

అరెస్టు చేయబడిన వారిలో 33 మంది ఎం. ఎల్. ఎ లు. ఇద్దరు కాలేజి ప్రొఫెసర్లు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలరు.

గ్వాటిమాలా ఫిర్యాదు

(1 వ పేజీ తరువాయి)

సమీపంగా వున్న మధ్యప్రాచ్య దేశంలో దేనిలోనైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడితే బ్రిటన్ తప్పక విశేషంగా ఆందోళన చెందుతుంది. అయితే, గ్వాటిమాలా పెనామా కాలువకు అంత సమీపంలో లేదు. పైగా గ్వాటిమాలాలో ఇప్పుడు అధికారంలో వున్నది, కమ్యూనిస్టు ప్రభుత్వమని గట్టిగా చెప్పడానికి వీలులేదు. కాగా, గ్వాటిమాలా పెనామా కాలువకు 700 మైళ్ళదూరంలో వున్నది ఆ కాలువకు, గ్వాటిమాలాకు మధ్య అమెరికాకు మిత్రరాజ్యాలు వున్నవి. గ్వాటిమాలా జనాభా 30 లక్షలుకాగా, దాని పొరుగు రాజ్యమైన మెక్సికో జనాభా 250 లక్షలు.

"ఈ విషయంలో మిస్టర్ డల్లెస్ తీసుకున్న చర్య రాజనీతి దృష్ట్యా పెద్ద పొరపాటని చెప్పకతప్పదు. ఇది అమెరికన్ రాజ్యాల సమైక్యానికి భంగకరంగా పరిణమించగల దనడానికెట్టి సందేహం లేదు."

దురాక్రమణ కాదట

వాషింగ్టన్, జూన్ 19—గ్వాటిమాలా విదేశీయ దురాక్రమణకు గురి అయినట్టు చెప్పడానికి ఎట్టి ఆధారం కానరాదని అమెరికా విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది.

తన భూభాగంపై జరుగుతున్న దురాక్రమణకు స్వస్తి చెప్పడానికి వెంటనే సమావేశం కావలసిందిగా కోరుతూ భద్రతా సంఘానికి గ్వాటిమాలా చేసిన విజ్ఞప్తిపై వ్యాఖ్యానిస్తూ ఈ కార్యాలయం పైవిధంగా ప్రకటన చేసింది

గ్వాటిమాలలో ప్రస్తుతం జరుగుతున్న విప్లవం అచ్చటి ప్రస్తుత ప్రభుత్వంపట్ల ప్రజల తిరుగుబాటు తప్ప వేరేమీ కాదని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

గ్వాటిమాలా నగరంపై విమానాలు బాంబులను వేయడం గాని, శతఘ్నులను ప్రయోగించడం గాని ఏమీ జరగలేదని అచ్చటి అమెరికన్ రాయబారి ధ్రువపరిచారని, గ్వాటిమాలాలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఫలితమే ప్రస్తుతం అక్కడ కొనసాగుతున్న తిరుగుబాటనడానికేమి సందేహం లేదని ఈ ప్రకటనలో వివరించబడింది.

సంయుక్త కర్నాటకం

(1 వ పేజీ తరువాయి)

మిగులురాష్ట్రం కాగలదని మెమొరాండంలో వివరించబడింది.

పరిశ్రమల విషయంలో బొంబాయి రాష్ట్రంలోని కన్నడ ప్రాంతాలు సహజ సంపద వున్నప్పటికీ బొంబాయి ప్రభుత్వం నుంచి న్యాయం జరుగనందున అభివృద్ధి చెందక వెనుకబడి వున్నవని, బొంబాయి ప్రభుత్వం కార్వార్ ఓడరేవును అభివృద్ధి పరచివుంటే మైసూరుకు, హైదరాబాద్, మద్రాసు రాష్ట్రాలకు లాభించి వుండేదని వివరించబడింది.

నూతన కర్నాటక రాష్ట్రం ఆర్థికంగా స్వయం పోషకం గాను, భాషా, సంస్కృతుల దృష్టితో ఏక ప్రాంతంగాను వుంటుందని, ఈ గుణాలనుబట్టి కర్నాటక రాష్ట్ర నిర్మాణానికి తొలి ప్రాధాన్య మివ్వాలని, కర్నాటక రాష్ట్ర నిర్మాణం కోసం వెంటనే ఇంటెరిం నివేదికను ప్రకటించాలని కమిషన్ అభ్యర్థించబడింది.

కర్నాటక సరిహద్దు ప్రాంతం ప్రతినిధులు

ఫజల్ ఆలీ వద్దకు రాయబారం

నేడు మధ్యాహ్నం ఇక్కడికి వచ్చిన రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం అధ్యక్షుడు ఫజల్ ఆలీని, సభ్యుడు సర్దార్ పణిక్కర్ ను కలుసుకొని కర్నాటక సరిహద్దు జిల్లాల ప్రతినిధులు మెమొరాండం అందజేశారు.

మిస్టర్ ఫజల్ ఆలీ, సర్దార్ పణిక్కర్ ఇక్కడికి రాగానే పౌరులు "కర్నాటక మాతాకీ జై" "ఇంటెరిం నివేదిక ప్రకటించండి." "ఇంటెరిం నివేదిక" అనే నినాదాలు చేశారు. ధార్వార్ కలెక్టర్ డాక్టర్ డి డి సాఠే

కర్నాటక కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, ప్రధానకార్యదర్శి శ్రీ జి. వి హళ్ళికెరె మున్నగువారు స్వాగతమిచ్చారు.

కమిషన్ రేపు ధార్వార్ నుంచి బెల్గాం బయలుదేరివెళ్ళి, సాయంకాలానికి ఇక్కడికి తిరిగివచ్చి సోమవారం తా యిక్కడనే వుంటుంది. పండిట్ కుంజ్రూ పూనా నుంచి వస్తారు.

మరాటీ, కనడ రాయబారవర్గాలు కమిషన్ ను నేడు కలుసుకున్నాయి. మహారాష్ట్ర ఏకీకరణ సమితి, 14 ఇతర మహారాష్ట్ర రాయబారవర్గాలు కమిషన్ కు నివేదిక అందజేస్తాయి.

"షోలాపూర్ నగరం కర్నాటకం లోదే"

నిన్న ఇక్కడ శ్రీ టి. ఆర్. నేస్వీ (ఎం. ఏ.) అధ్యక్షతన సమావేశమైన కన్నడ సరిహద్దు ప్రాంతాల ప్రతినిధులు మైసూరుతో సహా సంయుక్త కర్నాటక్ రాష్ట్రాన్ని నెలకొల్పాలని తీర్మానించారు.

కర్నాటక ప్రదేశ్ కమిటీ ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో షోలాపూర్, జాథ్, అక్కల్ కోట్, గడ్డిగ్లాజ్, ఆదోని, ఆలూర్, రాయదుర్గం, బెల్గాం, కార్వార్ మున్నగు సరిహద్దు ప్రాంతాల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధివర్గాలలో షోలాపూర్ ప్రతినిధివర్గం చాల పెద్దది. దీనిలో 24 మంది సభ్యులు-షోలాపూర్ మునిసిపల్ ప్రెసిడెంట్, మాజీ ఎం. ఎల్. ఏలు, ముస్లిం, హరిజన్ ప్రతినిధులు వున్నారు.

కర్నాటక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. హళ్ళికెరె తన ప్రసంగంలో సరిహద్దు కన్నడ ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో సమావేశంలో పాల్గొన్నందుకు సంతృప్తి ప్రకటించారు. కన్నడ ప్రాంతాలలోని అన్ని సంస్థలు ఫజల్ ఆలీ కమిషన్ కు మెమొరాండంలు అందజేశాయని, కర్నాటక రాష్ట్ర నిర్మాణంపట్ల కర్నాటక ప్రజలకెంత ఆతురత వున్నదని కమిషన్ కు తెలుపడానికి ప్రయత్నించాలనీ అన్నాడు.

అధ్యక్షుడు శ్రీ నేస్వీ ప్రసంగిస్తూ ఫజల్ ఆలీ కమిషన్ కు మెమొరాండం అందజేయడంతోనే సరిహద్దు కర్నాటకుల పని పూర్తి కాలేదని, సరిహద్దు సమస్యల పరిష్కారానికి తగు సూచనలు చేయా లన్నారు.

షోలాపూర్ ప్రతినిధులు తమ ప్రసంగంలో షోలాపూర్ నగరంతో పాటు షోలాపూర్ జిల్లాలోని దక్షిణ ప్రాంతాన్ని కర్నాటక్ లో చేర్చాలని సూచించారు.

ఈ ప్రాంతాలకు, ఇతర కన్నడ ప్రాంతాలకు పారిశ్రామికం గాను, చారిత్రకంగాను, సాంస్కృతికంగాను ఇతర కన్నడ ప్రాంతాలతో సంబంధం కలదన్నారు. షోలాపూర్ నగరంలోనే మనదిగులు (కన్నడులలో ఒక తెగ) అత్యధిక సంఖ్యలో వున్నారని, లింగాయతుల సిద్ధేశ్వరాలయం వున్న షోలాపూర్ కన్నడులకు యాత్రాస్థలమని, షోలాపూర్ లోని ముస్లింలు కన్నడులనే ఎక్కువగా విశ్వసిస్తున్నారని వారు అన్నారు.

కొరియా చర్చల వైఫల్యం బాధ్యత

పాశ్చాత్య రాజ్యాలదే నని నామ్ ఇర్ ప్రకటన

జెనీవా, జూన్ 19—తూర్పు బెర్లిన్, మాస్కోల మీదుగా స్వదేశానికి నేడు విమానంలో బయలుదేరి వెడుతూ సమావేశం విఫలం కావడానికి పూర్తిగా పాశ్చాత్య రాజ్యాలదే బాధ్యత అని ఉత్తర కొరియన్ విదేశాంగ మంత్రి జనరల్ నామ్ ఇర్ అన్నాడు

"చర్చలు ఫలించడానికి ఉత్తర కొరియా పెక్కు నిర్మాణాత్మక ప్రతిపాదనలను చేసింది రష్యా, చైనాలు వాటిని సమర్థించినవి కూడా" అని ఆయన అన్నాడు.

కలకత్తాలో మరి రెండు ఫ్రెంచి విమానాల తనిఖీ

కలకత్తా, జూన్ 19—సైగాన్ కు వెళ్ళనున్న మరి రెండు ఫ్రెంచి విమానాలు నేడు డండం విమానాశ్రమంలోదిగాయి. ఇవి తనిఖీ తర్వాత నిన్న యిక్కడికిచేరిన ఫ్రెంచి సగెటా ఎయిర్ లైన్స్ కు చెందిన 'ఆర్మాగ్నాక్' తోపాటు సైగాన్ కు వెళ్ళడానికి అనుమతించబడింది. వైమానికులు, ప్రయాణికులుకూడా కలకత్తానుంచి వెళ్ళడానికి అనుమతిస్తూ ఉత్తరువులు చేయబడ్డాయి.

ఫ్రాన్సునుండి ఇండో-చైనాకు వెళ్ళనున్న ఒక స్కైమాస్టర్ విమానం ఇండియాలో దిగకనే వెళ్ళదలచింది. కాని ఇంజను చెడిపోవడం కారణంగా డండం విమానాశ్రయంలో దిగవలసి వచ్చింది. దిగిన వెంటనే ఈ విమానాన్ని కస్టమ్స్ శాఖ ఉన్నతాధికార్లు, కలకత్తా పోలీసు, డండం విమానాశ్రయం పోలీసు సిబ్బందికి చెందిన ప్రేలుడు పదార్థాల నిపుణులు తనిఖీ చేశారు. నేడు మరొక స్కైమాస్టర్ విమానం కూడా డండం విమానాశ్రయంలో దిగింది. రెండు స్కైమాస్టర్ విమానాలలోను అభ్యంతరకరమైన వస్తువులు లేదనే నమ్మకంతో మరొకమారు తనిఖీ అక్కరలేదని నిర్ణయించబడింది,

'ఆర్మాగ్నాక్' విమానంలోని రెండుపెద్దబుట్టలు కస్టమ్స్ కలెక్టర్ సమక్షంలో తెరువబడ్డాయి.

ఈ బుట్టలు రెండూ విమానంలోని సరకుల జాబితాలో పేర్కొనబడ్డవే. మొదటి బుట్టలో యంత్ర సామగ్రి, రెండవదానిలో విమానం నుంచి ఫొటో తీసే కెమెరా ఫిలిములు గల గొట్టాలు వున్నాయి. జాబితాలో పేర్కొనబడని 20 బంగీలు సోమవారంనాడు తనిఖీ చేయబడుతాయి.

ఒక వైమానికుడు కనిపించడం లేదట

'ఆర్మాగ్నాక్' విమానంలోని ఒక వైమానికుడు కనిపించడం లేదని డండం విమానాశ్రయం అధికారులు అంటున్నారు. విమానంలోని వైమానికుల జాబితాలో ఆయన పేరు పేర్కొనబడినా, ఆయనకాని, ఆయన ప్యాస్ పోర్టుకాని కనిపించడంలేదు. విమానం కదిలేలోపుగా ఆ వైమానికుని హాజరు చేయాలని కెప్టెన్ ఆ వైమానికుని సంగతి తెలుపుతూ వాఙ్మూల మివ్వాలని, విమానం కంపెనీ ఆయన బాధ్యతంతా తీసుకోవాలని పోలీసులు అంటున్నారు. ఈ విమానం రేపు పుదయం డండం విమానాశ్రయంనుంచి సైగాన్ కు వెళ్ళనున్నది.

థాయ్ లెండ్ విమానంలోని ప్రయాణీకులలో ఒకరివద్ద ఆయనపేరు సార్జెంటు పీరీలాబీ అని, ఆయన సైగాన్ లో నియమించబడినట్టు ఒక పుత్తరువు కనిపించింది మిలిటరీ దుస్తులు, బూట్లు, ఇతర వస్తువులు ప్రయాణీకుల వద్ద వున్నాయి. కొందరు ప్రయాణీకులు ముదురు గోధుమ రంగు మిలిటరీ సంచుల్లలో వీటిని కట్టుకున్నారు.

కలకత్తా విమానాశ్రయంనుంచి పూర్తి నివేదిక వచ్చినపిదప ఈ వస్తువులను జప్తు చేసుకోవాలా, వద్దా అనే విషయం భారత ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఇండియా మీదుగా మిలిటరీ సరకును రవాణా చేయడం నిషిద్ధం గనుక ఈ వస్తువులు మిలిటరీ సరకుగా నిర్ణయించబడినప్పుడే ఈ చర్య తీసుకోబడుతుందని తెలుస్తున్నది. కొన్ని రివాల్వర్లు స్వంత సరకు కింద పరిగణించబడుతుంది.

మిలిటరీ దుస్తులు

"ఆర్మగ్నాక్" విమానంలో ప్రయాణం చేస్తున్న మొత్తం 84 మంది ప్రయాణీకులలో కొందరివద్ద అసలైన మిలిటరీ దుస్తులే వున్నవని, కొందరివద్ద సైగాన్ లోని మిలిటరీ కేంద్రాలలో నియమించబడినట్టు పుత్తరువులున్నాయని, కాని వారు సివిలియన్ దుస్తులే ధరించి వున్నారని అధికారులు తెలిపారు. పెక్కు బంగీలలో మారణాయుధాలు కనిపించాయని, జాబితాలో లేని వస్తువులు చాలా కనిపించాయని వారు తెలిపారు.

కొలంబో ప్రణాళిక కమిటీ సమావేశం

ఇండియా ప్రతినిధివర్గానికి దేశ్ ముఖ్ నాయకత్వం

న్యూఢిల్లీ, జూన్ 19—వచ్చే సెప్టెంబర్ మాసంలో ఒట్టావాలో జరుగనున్న కొలంబో ప్రణాళిక కమిటీ సమావేశానికి హాజరయ్యే ఇండియా ప్రతినిధివర్గానికి ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ నాయకత్వం వహించగలరని తెలుస్తున్నది.

రిజర్వు బ్యాంకి గవర్నర్, ఆర్థికశాఖకు చెందిన ఇతర అధికారులుగాక డిప్యూటీ మంత్రులు ఒకరు కూడా ప్రతినిధివర్గంలో వుండగలరట.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికకుగాను దేశంలోగల సాధన సంపత్తిని స్వయంగా పరిశీలించడానికి పర్యటనచేస్తు ఆర్థిక మంత్రి జులై ఒకటవ తేదీకి ఢిల్లీకి తిరిగి రాగలరు.

సిర్పూర్ మిల్లు కార్మికుల విడుదల

హైదరాబాద్, జూన్ 19—లోగడ అరెస్టు చేయబడిన సిర్పూర్ పేపర్ మిల్స్, సర్ సిల్క్ పర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు 13 మంది నిన్న విడుదలచేయబడ్డారని ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ టి అంజయ్యగారు తెలుపుతున్నారు

మరి ఐదుగురు కార్యవర్గ సభ్యులపై విధించబడిన బహిష్కరణాజ్ఞలు మాత్రం ఉపసంహరించబడలేదని ఆయన అన్నారు.

దుగ్గిరాల బై-ఎలక్షన్

కాంగ్రెసు అభ్యర్థి విజయ సూచన

తెనాలి, జూన్ 20—దుగ్గిరాల అసెంబ్లీ నియోజక వర్గం బై-ఎలక్షన్ నేటి ఉదయం ప్రారంభమైనది. ప్రశాంతంగాను, త్వరితంగాను పోలింగ్ జరిగింది. తెనాలిలోని కాంగ్రెసు ఆఫీసుకు వచ్చిన వార్తలను బట్టి ప్రతి పోలింగ్ సెంటరులోను కాంగ్రెసు పార్టీ ముందు వున్నదని, కాంగ్రెసు అభ్యర్థికి విజయం తథ్యమని భావించబడుతున్నది.

బంజర్ల పంపిణీ

శ్రీ ప్రగడ కోటయ్యగారి సూచనలు

నిడుబ్రోలు, జూన్ 16—"భూవసతిలేని బీద ప్రజానీకానికి భూములు పంచియిచ్చే విషయంలో ముందుగా అన్ని స్వతంత్ర అధికారాలు యిచ్చి స్పెషల్ రెవిన్యూ సిబ్బందిని నియమించి, ఆక్రమణదారుల వివరాలు సేకరించి అర్హులైన వారికే భూములను యివ్వడం మంచిదిగాని, వివరాలు తెలియకుండా భూములను పంపిణీ చేయ నిర్ణయించడం మంచిదిగాదు" అని శాసనసభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నేడిచ్చట చెప్పారు.

భూముల పంపిణీ విధానాన్ని అమలు పర్చడానికి ప్రతిజిల్లాలోను తగు సిబ్బందితో ఒక డిప్యూటీ కలెక్టరును నియమించడం చాలా అవసరమని అన్నారు.

పెద్ద మొత్తాలుగా ఒక్కొక్కరికి కౌళ్ళకివ్వబడిన భూములను ప్రభుత్వంవారు తిరిగి వారి వద్దనుండి వెంటనే తీసుకుని ఆ ప్రాంతం బీద ప్రజానీకానికి ఆ భూములను పంపిణీ చేయాలని శ్రీ కోటయ్యగారు అన్నారు. ఆ భూములకు అవసరమైనప్పుడు నీటివసతి కూడా చేయాలని అన్నారు.

నిడుబ్రోలు, జూన్ 18-స్థానిక హరిజన క్రైస్తవ సంఘ సమావేశం అధ్యక్షులు శ్రీ మంద్రు గోపాలరావు అధ్యక్షతన చినకోటయ్య యింటివద్ద యిటీవల జరిగినది.

శ్రీయుతులు మంద్రు గోపాలరావు అధ్యక్షుడుగాను, గుమ్మడి రాజారావు ఉపాధ్యక్షుడుగాను, గోళ్ళమూడి శేషయ్య కార్యదర్శిగాను, యాతాటి ఆశీర్వాదం కోశాధికారిగాను, యింకా ముగ్గురు సభ్యులలోను కార్యవర్గం యెన్నుకోబడింది.

వయోజనులకు రాత్రి పాఠశాల పెట్టి నడుపుటకు యేకగ్రీవ తీర్మానం చేయబడినది.

(మ. వి.)

మైనర్ పంచాయతీలకు ఇతోధిక ప్రాతినిధ్యం

శ్రీకాకుళం, జూన్ 13—[illegible] కోటబొమ్మాళి పంచాయతీబోర్డు సమావేశం శ్రీ సువ్వారి సన్యాసి అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ నెల 27 వ తేదీ రాజమండ్రిలో జరుగబోయే స్టేట్ పంచాయతి యూనియన్ మహాజన సభను పురస్కరించుకొని ఈ దిగువ తీర్మానాలు ఏకగ్రీవ తీర్మానింపబడినవి.

రాష్ట్ర పంచాయతీ పరిపాలక వర్గంలో కార్యవర్గంలోను 2/3 వ భాగం మైనర్ పంచాయతీలకు ప్రాతినిధ్యం వుండవలెనని నిర్ణయించబడింది.

స్టేట్ యూనియన్ కార్యాలయం 2/3వ వంతు మెజారిటీతో పరిపాలకవర్గంను మార్చుటకు అధికారం వుండవలెనని తీర్మానించబడింది.

(మ. వి.)

సైగాన్ కు రెండు ఫ్రెంచి యుద్ధ నౌకల రాక

సైగాన్, జూన్ 20—మారాట్ నామ్, గ్లోమి అనే రెండు యుద్ధనౌకలు వియత్ మిన్ లతో సాగే యుద్ధంలో ఫ్రెంచి బలాలకు తోడ్పడే నిమిత్తం నేడు సైగాన్ కు వచ్చాయి.

జెనీవా సభ

(1 వ పేజీ తరువాయి)

"జెనీవాలో జూన్ 22 వ తేదీ మంగళవారంనాడు కూడా సమావేశం జరుగుతుంది."

ఫ్రెంచి ప్రతినిధివర్గం ప్రతిపాదనలోకూడా ఈ ప్రకటనలో చేర్చబడినవి.

ఈ ప్రతిపాదనల విదేశబలాలతోపాటు, విదేశ సైనికోద్యోగులుకూడా ఉపసంహరించబడాలనే ఒక సవరణ చేర్చబడింది.

లావోస్, కంబోడియాలలో ఫ్రెంచి శిక్షకులను వుండనివ్వాలన్న ఫ్రెంచి ప్రతిపాదనకు సోవియట్ విదేశాంగమంత్రి మొలటోఫ్ ఆక్షేపణ తెలుపుతూ ఉభయ సైన్యాల ప్రతినిధులు చర్చించవలసిన అంశమిది అని అన్నాడు,

తొమ్మిదిరాజ్యాల సమావేశం యిప్పుడు యుద్ధవిరమణ సంధి పర్యవేక్షక సంఘం సమస్యపై చర్చను పునః ప్రారంభిస్తుంది.

స్విట్జర్లెండ్ లోని ఫ్రెంచి రాయబారి మొస్యూర్ జీన్ చావెలే నేటి సమావేశంలో ప్రతిపాదనలు చేశాడు

ఫ్రాన్సు ప్రతిపాదనలను సమావేశంలో ప్రతిపాదించడానికి పూర్వం ఫ్రెంచి ప్రతినిధివర్గ నాయకుడు వాటిని చైనీస్ ప్రధానికి చూపించాడు.

శిక్షకులుగావున్న ఫ్రెంచి సైనికోద్యోగుల సమస్యను కూడా సైనిక ప్రతినిధులే చర్చించాలన్న మొలటాఫ్ సూచనను అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ వాల్టర్ బెడెల్-స్మిత్ అంగీకరించాడు.

లావోస్ విషయంలో ఫ్రెంచి లావోషియన్ సైనిక ప్రతినిధులకు మధ్యను, కంబోడియా విషయంలో కంబోడియన్; వియత్ మిన్ ప్రతినిధుల మధ్యను సంభాషణలు జరగగలవని కొందరు సమావేశవర్గాలవారు అన్నారు.

అమెరికాలో కమ్యూనిస్టుల ఏరివేత

మెకార్తీ కొత్త విధానాన్ని అనుసరించ గలడట

వాషింగ్టన్, జూన్ 17—అమెరికన్ సెనేటర్ జోసఫ్ మెకార్తీకి, సైనిక శాఖకు మధ్య ఏర్పడిన వివాదం విచారణ నేడు పూర్తి అయింది. ఉభయపక్షాలలోను ఒక్కరు కూడా తాము ఎదిరిపక్షంపై చేసిన ఆరోపణలను ఉపసంహరించుకో లేదు.

ఈ విచారణ ఏప్రిల్ 22 వ తేదీని ప్రారంభమైన సంగతి పాఠకులకు విదితమే.

కట్టకడపట విచారించబడిన సాక్షి సెనేటర్ మెకార్తీ, ఈసారి సెంట్రల్ రహస్య పోలీసు శాఖ, యాటం, హైడ్రోజన్ బాంబు నిర్మాణ కర్మాగారాలు, అమెరికా ప్రచురణ శాఖలతో సహా ప్రభుత్వ శాఖలన్నింటిలోను "కమ్యూనిస్టుల వేట"ను కొనసాగించడానికి తాను విస్తృతతరమైన కొత్త మార్గాన్ని అనుసరించగలనని నేడు దరియాప్తు సంఘంలో సెనేటర్ మెకార్తీ ప్రకటించాడు.

ప్రభుత్వ చర్యల సంఘం అధ్యక్ష పదవి నుంచి, దరియాప్తుల సంఘం అధ్యక్షపదవి నుంచి సెనేటర్ మెకార్తీని తొలగించవలసిందిగా కోరుతూ సెనేటర్ హెర్బర్ట్ లేమన్ (లిబరల్ డెమోక్రాట్) నిన్న సెనేట్‌లో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

ఈ రెండు పదవులలోను సెనేటర్ మెకార్తీ తన అధికారాలను మీరి ప్రవర్తించాడని ఆయన ఆరోపించాడు కూడా.

ప్రపంచ విద్యార్థులగోష్ఠి

ఇండియాకు "న్యూయార్క్-హెరాల్డు ట్రిబ్యూన్" ఆహ్వానం

న్యూఢిల్లీ, జూన్ 18—న్యూయార్క్-హెరాల్డ్ ట్రిబ్యూన్ పత్రికా నిర్వాహకులు ప్రతిసంవత్సరమూ నిర్వహించే హైస్కూలు విద్యార్థుల గోష్ఠిలో పాల్గొనడానికి ఒక విద్యార్థిని (బాలుడుగాని, బాలికగాని) పంపవలసిందిగా ఈ సంవత్సరంకూడా ఇండియా ప్రభుత్వాన్ని కోరారు. ఈ గోష్ఠి 1955 మార్చి నెలలో న్యూయార్క్‌లో జరుగుతుంది. ఇండియానుంచి ఒక విద్యార్థిని ఈ సంవత్సరం చివరలో అమెరికాకు పంపుతారు ఆ విద్యార్థి అక్కడ మూడు నెలలపాటు వుండి ఆ గోష్ఠిలో ఇండియాప్రతినిధిగాపాల్గొంటాడు. ఆ గోష్ఠిలో అనేక దేశాల విద్యార్థులు పాల్గొంటారు. ఆ విద్యార్థికి రాకపోకల ఖర్చులు ఇవ్వబడతాయి. ఆ విద్యార్థి అమెరికాలో వున్న మూడు మాసాలు (1955 జనవరి నుంచి మార్చివరకూ) న్యూయార్క్ నగరంలోని హైస్కూలు విద్యార్థుల గృహాలలో అతిథిగా వుంటాడు. ఆయన కూడా వారితోబాటు క్లాసులకు హాజరై స్కూలు కార్యక్రమంలోను, సాంఘిక కార్యక్రమంలోను పాల్గొంటాడు.

ఇండియా ప్రభుత్వం ఈ ఆహ్వానాన్ని స్వీకరించి ఒక విద్యార్థి ప్రతినిధిని ఎన్నుకోడానికి నిర్ణయించింది. ఒక విద్యార్థి ఎన్నిక చేయడానికి 1954 ఆగస్టు 7 వతేదీన ఇండియా అంతటా ఆంగ్లంలో ఒక వ్యాస రచన పోటీ జరుపబడుతుంది. వ్యాసరచన పోటీనిబంధనలు ఇవి:—

(1) 1954 సెప్టెంబర్ 1 వ తేదీనాటికి 16 సంవత్సరాలపైన 18 సంవత్సరాలు లోపు వయస్సుగల విద్యార్థులు (బాలురుగానీ, బాలికలుగాని) మాత్రమే ఈ పోటీలో పాల్గొనవచ్చును. (2) 1954 ఆగస్టు 7 వ తేదీన ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకూ ఈ పోటీ జరుగుతుంది. (3) ఏ విషయాన్ని గురించి వ్యాసం వ్రాయవలసి వున్నదీ, పోటీ ప్రారంభించే సమయంలో వెల్లడిస్తారు. (4) ఇండియాపౌరసత్వం జన్మతః సిద్ధించినవారే ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు. (5) ప్రాథమిక ఎన్నిక రాష్ట్రప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు చేస్తాయి. అంతిమ నిర్ణయం ఇండియా ప్రభుత్వంచే చేయబడుతుంది.

'న్యూయార్క్-హెరాల్డుట్రిబ్యూన్'పత్రిక పంపిన ఆహ్వానాన్ని గురించి రాష్ట్రప్రభుత్వాలకు, విశ్వవిద్యాలయాలకు, హైస్కూళ్ళకు తెలియచేయబడింది. అన్ని కేంద్రాలలోను పైన పేర్కొనబడిన సమయంలో వ్యాసరచన పోటీని నిర్వహించడానికి ఏర్పాట్లు చేయవలసినదిగా వారిని కోరడం జరిగింది. ఈ పోటీలో పాల్గొనదలచినవారు తమ ప్రాంతాలలోని జిల్లా స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్లనుగాని, విశ్వవిద్యాలయాల వైస్-ఛాన్సలర్లనుగాని కలుసుకొని వివరాలు తెలుసుకోవచ్చు.

కరాచీ, జూన్ 19—పాకిస్థాన్ నూతన రాజ్యాంగం ప్రకారం పాకిస్థాన్ పార్లమెంట్ ఎగువ సభ సెనేట్ అని, దాని అధ్యక్షుడు ఛాన్సెలర్ అని వ్యవహరించబడాలని పాకిస్థాన్ రాజ్యాంగం నిర్మాణ సభ నేడు తీర్మానించింది.

దిగువసభ ప్రతినిధుల సభ అని వ్యవహరించబడుతుంది.

లంక పౌరసత్వం లేని భారతీయులకు ఉచిత విద్యా సౌకర్యం రద్దు

కోటెల్‌వాలా కొత్త చర్య

కొలంబో, జూన్ 19—

లంక పౌరసత్వం లేనివారు ఎంతమంది ప్రభుత్వపు ఉచిత విద్యా ప్రణాళిక క్రింద సౌకర్యం పొందుతున్నదీ కనుగొనవలసినదిగా లంక ప్రభుత్వం విద్యా శాఖాధికారులకు ఆదేశించినట్లు తెలుస్తున్నది.

ఉచితవిద్యా సౌకర్యాన్ని లంక పౌరులకు మాత్రమే పరిమితం చెయ్యడంవల్ల ప్రభుత్వానికి ఎంత లాభం కలుగగలదో అంచనా వేసుకొనడానికే ఈ చర్య తలపెట్టబడ్డదట.

ప్రస్తుతం విశ్వవిద్యాలయ తరగతులవరకు లంకలో విద్య ఉచితంగా చెప్పబడుతున్నది. ఈ సౌకర్యం జాతివిచక్షణ లేకుండా బడికి పోయే పిల్లలందరికీ వర్తిస్తున్నది. విద్యాశాఖ వ్యయం తగ్గించాలంటే ఈ సౌకర్యాలన్నీ లంకపౌరులకు మాత్రమే పరిమితంచెయ్యడం అవసరమని లంక ప్రభుత్వం భావిస్తున్నది.

ఈ సౌకర్యాన్ని పరిమితం చేసే నిర్ణయం మూలంగా పాఠశాలలో ప్రవేశం పట్ల విచక్షణ చూపబడదనీ, లంక పౌరులు కాని వారు కూడా చదువుకోవచ్చుననీ, అయితే అది ఉచితంగా మాత్రంగాక రుసుము చెల్లించవలసివుంటుందనీ ఒక అధికారవర్గం వారు అన్నారు.

లంక ప్రభుత్వం బడ్జెట్ నూరుకోట్ల రూపాయలలో యీ సంవత్సరం విద్యాశాఖకు 14,10,00,000 రూపాయలు కేటాయించబడింది.

భారతీయులకు ప్రభుత్వం హామీ

జాతి విచక్షణపరంగా అల్లరులు జరగనీయమని

కొలంబో, జూన్ 19—"లంక ప్రజల ఆస్తిపాస్తులకు ఎట్టి ముప్పు సంభవించకుండా కాపాడడానికి మేము ఆత్రంగా వున్నాము. ఒక్క అల్లరినైనా దేశంలో జరగనీయము" అని లంక ప్రభుత్వ విదేశాంగ రక్షణశాఖా కార్యదర్శి మిస్టర్ గుణసేన డి సోయా నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో అన్నారు. తీవ్ర కులమత తత్వవాదులు స్థానిక ఎన్నికల సందర్భంగా భారతీయ వ్యతిరేక నినాదాలతో ప్రచారంచేస్తూ విద్వేషాన్ని రేపుతున్నట్లు వ్యాపిస్తున్న వార్తలపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే మిస్టర్ గుణసేన పై విధంగా అన్నారు.

ఈ సందర్భంలో ఇండియా హైకమిషనర్‌నుంచి ఒకటి రెండు ఫిర్యాదులు రాగా పోలీసు అధికారులకు తెలిపి పూర్తి దర్యాప్తు చేసి వివరాలు నివేదించవలసినదిగా ఆదేశించామని ఆయన అన్నారు.

సింహళీయుల ఆధిక్యత పునరుద్ధరణకు కంకణం కట్టుకున్న త్రిసింహళజాతిక్ అనే సంఘం భారతీయులకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నదనే ఇండియా హైకమీషనర్ తెలియజేశాడట.

లంక డెమొక్రాటిక్ కాంగ్రెస్ చర్చ

పార్లమెంటులోని స్థానాలపై

కొలంబో, జూన్ 19—వచ్చే ఆదివారం నాడు అత్యవసర సమావేశం జరపడానికి లంక డెమొక్రాటిక్ కాంగ్రెస్ కార్యవర్గం నేడు నిర్ణయించింది.

పౌరసత్వం పొందిన భారతీయులకు లంక పార్లమెంటులో ప్రాతినిధ్యంసమకూర్చడానికి వీలుగా రాజ్యాంగ చట్టాన్ని సవరణ చెయ్యడానికై లంక ప్రభుత్వం యిటీవల చేసిన ప్రతిపాదనలను గురించి చర్చించడం కోసమే ఈ సమావేశం నిర్దేశించబడింది.

ఈ సమావేశంలో పాల్గొనడానికి వీలుగా తిరిగి రావలసిందని జెనీవాలో అంతర్జాతీయ కార్మిక మహాసభలో పాల్గొనడానికై వెళ్ళిన కాంగ్రెస్ అధ్యక్షుడు మిస్టర్ ఎస్. తొండమన్‌కు కాంగ్రెస్‌కార్యాలయం తంతి నిచ్చింది.

కాంగ్రెస్‌కు ఇదివరలో అధ్యక్షుడుగావున్న మిస్టర్ ఏ. అజీజ్ రాజ్యాంగ ప్రతిపాదనలలో భారతీయుల యోగక్షేమాలకు వ్యతిరేకమైన అంశాలు పెక్కు కలవని అన్నాడు.

1945లోసోల్‌బరీకమిషన్ లంకలోని భారతీయుల సంఖ్యనుబట్టి పార్లమెంటులో 14 స్థానా లివ్వాలని సూచించగా, 1948 లో ఏడు స్థానాలకే ప్రాతినిధ్యం ఇవ్వబడ్డదనీ—ఇప్పుడు ఆ ప్రాతినిధ్యాన్ని నాలుగుస్థానాలకే తగ్గించబూనడం అక్రమమనీ, నమోదుచెయ్యబడిన పౌరులకు కేటాయించబడ్డ స్థానాలకు జన్మతః పౌరసత్వం పొందిన భారతీయులు గాని, జన్మతః పౌరులైన వారి స్థానాలకు నమోదు పొందినవారు గాని అభ్యర్థులుగా నిలవరాదన్న నిబంధన, భారతీయులకు స్థానిక రాజకీయ పక్షాలతో సంబంధం లేకుండా 'అంటరాని వారు'గా వెలివేయబడడానికి నిర్దేశించబడ్డదనీ ఆయన అన్నారు.

భారతీయులకు 10 ఏళ్ళపాటు ప్రత్యేక వోటరుల జాబితా ఉండాలన్నది. 18 ఏళ్ళ వరకు అని మార్చమనడం, లంక పౌరులుగా నమోదు పొందినవారు సెనేట్‌కు ఎన్నుకొనబడరాదనడం-నమోదు పొందినవారికి-జన్మతః పౌరులైన వారికి మధ్య అగాధం కల్పించి, చివరకు రెండు తరగతులలో ఎవరికి ఏ సౌకర్యాలు లేకుండా చెయ్యడానికే దారితీయవచ్చుననీ కూడా మిస్టర్ అజీజ్ అన్నారు.

లంకలో కులతత్వ ప్రజ్వలన

అణచివేయడానికి ప్రధాని కోటెల్‌వాలా హామీ

కొలంబో, జూన్ 18—లంకలో కుల మత తత్వాలు తిరిగి ప్రకోపించడం తనకు ఎంతమాత్రం కిట్టదని ప్రధాని సర్ జాన్ కోటెల్‌వాలా అన్నట్లు తెలుస్తున్నది.

కుల మత తత్వాలు ఏ రూపంలోను ప్రకోపించకుండా అణచివేసి అన్ని తరగతుల ప్రజలలో ధైర్య విశ్వాసాలను కలిగించడమే తన ప్రభుత్వవిధానమని ప్రధాని సర్ కోటెల్‌వాలా జూనియర్ న్యాయశాఖ మంత్రి శ్రీ వి. కుమారస్వామితో అన్నారట.

ఇండియా వస్తు బహిష్కారానికై నినాదాలతో ఇటీవల నగరంలో కొనసాగుతున్న ప్రచారం మూలంగా అశాంతి రేగవచ్చుననే ఆ మంత్రి ప్రధానికి తెలియజేశారట.

దక్షిణాఫ్రికాలో ఇండియా హైకమిషన్

మూసివేయడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 18—దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషన్ కార్యాలయం వచ్చే నెలలో మూసివేయబడగలదని తెలుస్తున్నది.

హైకమిషన్‌ను ఉపసంహరించుకోవలసినదిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వం చేసిన సూచనను ఇండియా ప్రభుత్వ విదేశాంగ శాఖా మంత్రి వర్గం ఒక నెలరోజులుగా పరిశీలిస్తున్నది.

ఉభయ దేశాల మధ్య చాలరోజులుగా వాణిజ్యం నిలిచిపోయి, భారతీయుల సమస్యపై మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు జరగడంతో హైకమిషనర్ కార్యాలయానికి అంత పని లేకుండా పోయింది.

1946నుంచి దక్షిణాఫ్రికాలో ఇండియా హైకమిషనర్ లేకపోవడమే దీనికి ఒక తార్కాణం. అప్పట్లో అక్కడ ఇండియా హైకమీషనర్‌గా వున్న శ్రీ ఆర్. ఎం. దేశముఖ్ మాలవల్లెల చట్టంవల్ల ఆక్షేపణగా ఇండియాకు పిలిపించివేయబడ్డారు. అప్పటినుంచి 1952 వరకు హైకమిషనర్ బాధ్యతలను ప్రథమ కార్యదర్శి నిర్వహిస్తూ వచ్చారు. ఆయన కూడా ఇండియాకు తిరిగి రావడంతో సహాయ కార్యదర్శే అక్కడి పనులు చూస్తున్నారు.

నైరుతి ఆఫ్రికా పరిపాలన

దక్షిణాఫ్రికా ప్రభుత్వ వైఖరిపట్ల నిరసన

న్యూయార్క్, జూన్ 17—పరిపాలనా సౌలభ్యంకోసం నైరుతి ఆఫ్రికాలో కొంత భాగాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం వేరుపరచడాన్ని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘం నేడు తీవ్రంగా విమర్శించింది.

ఇందువల్ల నైరుతి ఆఫ్రికా స్వాతంత్ర్యం సాధించు కొనడంలో అడ్డంకులు ఏర్పడగలవని మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి ఫిర్యాదు చేయడానికి కూడా నిర్ణయించింది.

దక్షిణాఫ్రికా పార్లమెంటులోని నైరుతి ఆఫ్రికా స్థానాలకు యూరోపియన్ సంతతివారినే ఎన్నుకొనడం నైరుతి ఆఫ్రికా విమోచనకు ప్రతిబంధకం కాగలదని తాము భావిస్తున్నట్లుకూడా ధర్మకర్తృత్వాధికార సంఘం నేడు వెల్లడించింది.

జార్జిటౌన్ (బ్రిటిష్ గయానా), జూన్ 18-గవర్నర్ ఉత్తరువు ద్వారా నిషేధించబడిన ప్రభుత్వ వ్యతిరేక కరపత్రాలు తమవద్ద కలవనే నేరారోపణపై నేడిక్కడ కోర్టులో జరిగిన విచారణలో పీపుల్స్ ప్రొగ్రెసివ్ పార్టీ కార్యదర్శి మిసెస్ జేనెట్ జగన్, మరి 11 మంది పార్టీ నాయకులు తాము నేరం చేయలేదని వాదించారు. విచారణ జులై 21 వ తేదీకి వాయిదా వేయబడింది.

ఆగ్నేయ ఆసియా రక్షణ

—ఫ్రాన్సుకు ఐసెన్‌హోవర్ హామీ

వాషింగ్టన్, జూన్ 18—

ఆగ్నేయ ఆసియా సమష్టి రక్షణ ఒడంబడికను సాధించడానికి అమెరికా యిప్పటికీ ఆత్రంగానే వున్నదని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడు కొత్త ఫ్రెంచి ప్రభుత్వానికి హామీ యిచ్చాడు.

ప్రెసిడెంట్ రెనీ కోటీకి వ్రాసిన లేఖలోనే ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ఈ హామీ నిచ్చాడు.

యూరప్ సైన్య నిర్మాణానికి వీలుగా యూరప్ రక్షణ-ఒడంబడికపై త్వరలో ధ్రువపరచవలసిందని కూడా ఆయన కోరాడు.

ఓడిపోయిన లానియల్ ప్రభుత్వానికి ఆసియా రక్షణఒడంబడికకు అమెరికా చేసిన ప్రతిపాదనలను అతి ముఖ్యమైన నిర్ణయంగా భావించవచ్చునని ఆయన అన్నాడు.

మిస్టర్ ఐసెన్‌హోవర్ తన లేఖలో ఇంకా ఈ విధంగా పేర్కొన్నాడు:

"లానియల్ ప్రభుత్వానికి అమెరికా వైఖరి విశదీకరించబడిన తర్వాత సంభవించిన సంఘటనల పరంగా కొత్త పరిస్థితి ఏర్పడినప్పటికీ ఆ వైఖరి మారలేదు.

"కొత్తచర్చలకు ఫ్రెంచిప్రభుత్వంఎప్పుడు సిద్ధపడినప్పటికీ మేము సంసిద్ధంగావున్నాము.

"జర్మనీ సహా యూరప్‌లో అమెరికన్ సైన్యం అట్టే పెట్టబడగలదని, యూరప్ సైన్యానికి, అమెరికన్, ఉత్తర అట్లాంటిక్ బలాలకు మధ్య సాధ్యమైనంత ఎక్కువ సాన్నిహిత్యం పొసగడాన్ని అమెరికా ప్రోత్సహించగలదని నేను ఏప్రిల్ 16 వ తేదీనే చెప్పి వున్నాను. కనుకనే యూరప్ సైన్య నిర్మాణానికి అవకాశమిచ్చే యూరప్ రక్షణ ఒడంబడికను ఆమోదించవలసినదిగా కోరుతున్నాను.

"యూరపియన్ సైన్య నిర్మాణానికి, ఆసియా రక్షణ ఒడంబడికకు గల అవసరం పరంగా ఉత్పన్నమౌతున్న సమస్యలు ప్రభుత్వ నాయకులు శ్రద్ధగా యోచించవలసి నట్టివని నిశ్చయంగా చెప్పవచ్చు"

బ్రహ్మపుత్రా నదికి వరదలు

డిబ్రూగర్, జూన్ 19—కొన్ని రోజులుగా విశేషంగా వర్షాలు కురుస్తూ వున్నందున బ్రహ్మపుత్రా, డిబ్రూ, సొవనసిరి, లోహిత, జైదల్, లఖింపూర్ జిల్లాలోని నదులు అన్నీ కూడా పొంగిపోతున్నవి.

గత నెల 27 వ తేదీన బ్రహ్మపుత్రా నది పొంగినప్పుడే డిబ్రూగర్ పట్టణంలో కొంత మునిగిపోయింది అనేక ప్రభుత్వ భవనాలు, ప్రసూతి చికిత్సాలయం, వాగళేలా గ్రామంలో నగ భాగం నీటిలో మునిగి వున్నవి. మొత్తం మీద బ్రహ్మపుత్రా నది దాని ఉపనదులు పొంగినందున మొత్తం 25 గ్రామాల దాకా నీటిలో మునిగి వున్నవి.

భూమికి కృత్రిమ ఉపగ్రహ నిర్మాణం

విశ్వాంతరాళంలో పయనించే విమానాల ద్వారా కల్పించడానికి రష్యన్ శాస్త్రజ్ఞుల కృషి

మాస్కో, జూన్ 12—సోవియట్ యూనియన్ సెంట్రల్ ఏయిర్ క్లబ్‌వారు కొత్తగా నెలకొల్పిన జ్యోతిర్మండల పరిశోధన శాఖకు చెందిన విజ్ఞానవేత్తలు 'భూమి కొత్త కృత్రిమ ఉపగ్రహా'న్ని సృష్టించడం విషయమై గల సాధక బాధకాలను చర్చించడానికి వచ్చే శరదృతువులో సమావేశమౌతున్నారని సోవియట్ పత్రిక "లిటెరరీ గెజెట్" నేడు ప్రకటించింది.

విశ్వాంతరాళ పరిశీలన నిమిత్తం రేడియో పరికరాలతో రాకెట్టులను పంపడం ఇదివరకే సాధ్యమైంది.

విశ్వాంతరాళంలో ప్రయాణం చేయగల విమానాన్ని మనుష్యులతో సహా పంపడంలో సాధ్యాసాధ్యాలను గురించి సోవియెట్ యూనియన్‌లో ఇదివరకే పరిశోధనలు జరిగాయి ఇలాగ ప్రయాణం చేయగల ఒక విమానాన్ని శాస్త్రజ్ఞులు తయారుచేశారు

విశ్వాంతరాళంలో ప్రయాణం చేసేటప్పుడు ఆ విమానంలోని వారిపై కలిగే పరిణామాలను గురించి జీవశాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు. ఈ విమానంలో ప్రయాణం చేసేవారు ఎంతకాలం మనగలరో ఇంకా తెలియదు ఈ సమస్యలన్నిటికీ పరిష్కారం వెదికేలోగా విశ్వాంతరాళంలోకి రాకెట్లను తెరపిలేకుండా పంపవచ్చు. ఈ రాకెట్లలో వాటంతటవే పరిసరాలను పరిశీలించి రికార్డుచేసే భూమండలానికి ప్రసారం చేసే రేడియో, బహుశా టెలివిజన్ మున్నగు యంత్రసామగ్రి అమర్చబడి వుంటుంది.

విశ్వాంతరాళంలో ప్రయాణం చేసే విమానంలోని ప్రయాణికుల తిండి తిప్పల విషయం కూడా పరిశోధకులు ఆలోచిస్తున్నారు ఈ విమానాన్ని నడిపే యంత్రాన్ని గురించి "లిటెరరీ గెజెట్" చర్చిస్తూ, 'లిక్విడ్ జెట్ ఇంజనులు' ఎంత ఎత్తుకైనా, ఎంత వేగంతో నన్నా ప్రయాణం చేయగలవని వ్రాసింది

నేడు అతి వేగంగా వెళ్ళే రాకెట్ల వేగం భూమ్యాకర్షణ శక్తిని దాటిపోవడానికి అవసరమైన వేగంలో నాలుగో వంతు మాత్రమే కాని, క్రమంగా విశ్వాంతరాళంలో ప్రయాణం చేయడానికి అవసరమైన వేగం కూడా సాధించబడుతుందని — అయితే, ఇది కొంత కష్టసాధ్యంమాత్రమేనని ఈ పత్రిక తెలిపింది.

గ్వాటిమాలాలో మూడోవంతు "విమోచన సైన్యం" స్వాధీనం

హోండూరాస్‌నుంచి జరిగిన దండయాత్రలో ఒక రేవుతోసహా సరిహద్దు పట్టణాల ఆక్రమణ

న్యూయార్క్, జూన్ 19—

కమ్యూనిస్టు వ్యతిరేక "విమోచన సైన్యం" దండయాత్రను ప్రారంభించిన 24 గంటల లోపున మధ్య అమెరికాలోని రిపబ్లిక్ గ్వాటిమాలాలో అప్పుడే సుమారు మూడవవంతు భూభాగాన్ని ఆక్రమించుకున్నట్టు నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ విలేకరి నేటి రాత్రి ప్రకటించాడు.

గ్వాటిమాలాపై దాని పొరుగు రాజ్యమైన హోండూరాస్ నుంచి ఈ దండయాత్ర నడపబడింది.

కరిబియన్ సముద్ర తీరంలోని రేవు పట్టణం ప్యూర్టో బారియోస్, ఇంకా సరిహద్దులోని అనేక పట్టణాలు "విమోచన సైన్యానికి" కైవసమైనట్టు తెలుస్తున్నది. ఈ సైన్యానికి దేశబహిష్కృతుడైన కర్నల్ కాస్టిలియో ఆర్మాస్ నాయకత్వం వహిస్తున్నాడు.

పశ్చిమ తీరంలోని రేవు పట్టణం శాన్ జోన్‌పై సముద్రం వైపునుంచి యుద్ధనౌకలు ఫిరంగులతో అగ్నివర్షం కురిపించిన ఫలితంగా ఆ పట్టణ రక్షణ సేనల ప్రతిఘటనకు కూడా స్వస్తి చెప్పబడినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం ప్రెసిడెంట్ జాకోబో ఆర్బెంజ్ (వయస్సు 41 ఏళ్లు) పరిపాలనలో వామపక్ష ప్రాబల్యం క్రింద వున్న గ్వాటిమాలాపై దండయాత్ర జరుపుతున్న అయిదువేల మంది సైనికులతోను అచ్చటి కమ్యూనిస్టు వ్యతిరేకులందరు చేతులు కలుపుతున్నారు.

గ్వాటిమాలానుంచి వచ్చే వార్తలపై సెన్సార్‌షిప్ విధించబడింది. బయటి ప్రపంచంతో టెలిఫోన్ సంభాషణలు నిషేధించబడ్డాయి.

గ్వాటిమాలా నగరంలోని రాయిటర్ విలేకరి పంపించిన కట్టకడపటి వార్త "గ్వాటిమాలాకోసం యుద్ధం ప్రారంభమైం"దని గ్వాటిమాలన్ విదేశాంగమంత్రి సీనార్ గల్లియామో టారియెల్లో నిన్నరాత్రి ఆకస్మికంగా ప్రకటించినట్టు తెల్పుతున్నది.

ఈ దండయాత్రపై తన ప్రభుత్వం మిత్రరాజ్య సమితికి ఆక్షేపణ తెల్పినట్టు మిత్రరాజ్య సమితిలోని గ్వాటిమాలన్ ప్రతినిధి నేడు తెలియజేశాడు.

కడు బందోబస్తుగా చేయబడిన పెద్దకుట్ర ఫలితంగా ఈ దండయాత్ర ప్రారంభమైందని వాషింగ్టన్‌లోని గ్వాటిమాలన్ చార్జి డీ ఎఫైర్స్ అన్నాడు.

ఇట్టి దండయాత్రకు హోండూరాస్‌లో జరుగుతున్న సన్నాహాలను గ్వాటిమాలా పదే పదే నిరసిస్తూ వచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

గ్వాటిమాలా నగరంలోని విమానాశ్రయంపై నేటి ఉదయం మరొక విమానం దాడి జరిపిందనీ, దండయాత్ర ప్రారంభమయాక జరిగిన విమానదాడులలో ఇది మూడవదనీ వేరొక వార్తనుబట్టి తెలుస్తున్నది. ఈ దాడి ఫలితంగా ఏడుగురు వ్యక్తులు గాయపడ్డారట.

20 మైళ్ళ వరకు విప్లవ సేనల పురోగమనం

గ్వాటిమాలా రాజధానినుంచి ప్యూర్టో బారియోస్‌కు పోయే ప్రధానమార్గం ఛేదించబడినట్టు గ్వాటిమాలా నగరంనుంచి రాయిటర్ విలేకరి టెలిఫోన్ ద్వారా నేడు న్యూయార్క్‌కు తెలియపరచాడు.

విప్లవ సేనలు రాజధాని గ్వాటిమాలా నగరంపైకి పురోగమించి వెళుతున్నవనీ, మార్గంలో వాటికి చెప్పుకోదగినంత ప్రతిఘటన ఏమీ లేదనీ, హోండూరాస్ సరిహద్దు నుంచి గ్వాటిమాలా భూభాగంలో అప్పుడే అవి 20 మైళ్ళ వరకు పురోగమించినవనీ తాజాగా రేడియో ద్వారా వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

గ్వాటిమాలా ప్రజలు తమ దండయాత్రను బలపరుస్తూ దానికి పూర్తిగా మద్దత్తు నిస్తున్నారని విమోచన సైన్యానికి చెందిన ఒక నాయకుడు తెల్పినట్టు కూడా తెలుస్తున్నది.

విదేశాలకు సహాయ కార్యక్రమం క్రింద నికరాగ్వాకు, హోండూరాస్‌కు అమెరికా సప్లయి చేసిన సైనిక సామగ్రి గ్వాటిమాలాన్ విప్లవ సేనలను ఆయుధ సమన్వితంగా చేయడానికి వినియోగించబడ లేదని వాషింగ్టన్‌లోని అమెరికన్ విదేశాంగ కార్యాలయానికి చెందిన ప్రచురణశాఖ నేడు ప్రకటించింది.

ఆ సామగ్రి ఇట్టి వినియోగానికి ఎంతమాత్రం ఉద్దేశించబడ లేదని అమెరికన్ ఉద్యోగులు వక్కాణించారు.

అమెరికన్ రాజ్యాల సమైక్యాన్ని సాధించి అంతర్జాతీయంగా చర్య తీసుకోవడం ద్వారా గ్వాటిమాలా పరిస్థితిని చక్కబరచడమే అమెరికా విధానమనీ, ఇట్టి విప్లవోద్యమాలను బలపరచడం దాని వుద్దేశం ఎంతమాత్రం కాదనీ వీరు స్పష్టం చేస్తున్నారు.

నిన్న మధ్యాహ్నం, అర్ధరాత్రి వేళ, నేటి ఉదయంకూడా స్పష్టమైన దురాక్రమణచర్యలు జరిగినవని గ్వాటిమాలన్ దేశీయశాఖామంత్రి మిస్టర్ వాన్యాచ్ మెక్‌డోనాల్డ్ ప్రజలకు తెలుపుతూ ప్రభుత్వం తరఫున ఒక ప్రకటన చేసినట్టు రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు.

ఏదేశానివో గుర్తు తెలియని రెండు విమానాలు అంతర్జాతీయ న్యాయశాస్త్ర సూత్రాలకు విరుద్ధంగా గ్వాటిమాలానగరంపై నిన్న ఎగిరి ప్రభుత్వకార్యాలయాలపైన, ప్రయివేటు గృహాలపైన మరఫిరంగులను ప్రయోగించాయనీ, సైనిక కట్టడాలపై అవి బాంబులను వేశాయి కూడాననీ, ఈ చర్యలను ప్రభుత్వం పూర్తిగా నిరసిస్తున్నదనీ ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

గ్వాటిమాలా సర్వస్వాతంత్ర్యానికి భంగకరంగా ఈ దాడులను గ్వాటిమాలా శత్రువులు ప్రబలతరమైన వాటి మిత్రరాజ్యాల మద్దత్తుతో జరుపుతున్నారనీ, ప్రభుత్వం దేశంలో శాంతి భద్రతలను సమర్థంగా రక్షిస్తున్నదనీ, ప్రజలు ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తున్నారనీ వివరించబడింది.

గ్వాటిమాలా నగరంలోని సాల్వడార్ లెగేషన్ భవనంలో సుమారు 40 మంది తలదాచుకున్నట్టు రాయిటర్ విలేకరి తెలియజేశాడు.

శాన్‌జోస్ రేవుపై యుద్ధనౌకల దాడి

బిలైజ్ (బ్రిటిష్ హోండూరాస్), జూన్ 19—గ్వాటిమాలాలో పసిఫిక్ తీరంలోగల శాన్‌జోస్ రేవుపై యుద్ధనౌకలు ఫిరంగి గుండ్లను ప్రయోగించినవనీ, పురోగమించి వస్తున్న శత్రుసేనలు సరిహద్దులోని లాస్లారిదాను ఆక్రమించుకున్నవనీ వాయిస్ ఆఫ్ గ్వాటిమాలా రేడియో నేడు ప్రకటించింది.

ఈ రేడియో తక్కిన సంగీత కార్యక్రమాలను మధ్య మధ్య నిలిపివేస్తూ గ్వాటిమాలా నగరంలోను, క్వెట్జల్‌టెనాంగోలోను, ప్యూర్టో బారియోస్‌లోను తిరుగుబాటులు విజృంభించినట్టు వెలువడిన వార్తలు పూర్తిగా అసత్యమైనవని పదే పదే ప్రకటిస్తున్నది.

శత్రువులు అక్రమంగా జోక్యం కలిగించుకొని ఈ ప్రజాస్వామిక రాజ్యంపై ప్రారంభింపజేసిన దండయాత్ర ప్రజలు ప్రెసిడెంట్ జాకోబో ఆర్బెంజ్‌ను మరింతగా బలపరచడానికి ఉపకరించిందనీ, పైన పేర్కొన బడిన మూడు నగరాలలోను పరిస్థితి ప్రశాంతంగా వున్నదనీ, అచ్చటి ప్రజలు ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరుస్తున్నారని కూడా ఈ రేడియో పేర్కొన్నది.

ప్రభుత్వం తరఫున శత్రువులతో పోరాడవలసిందిగా ప్రెసిడెంట్ నేడు రైతులందరికీ విజ్ఞప్తి చేశాడు.

ఈలోగా గ్వాటిమాలాలోని ప్రభుత్వ వ్యతిరేక రేడియో "వాయిస్ ఆఫ్ లిబరేషన్" విప్లవ దండయాత్రకు నాయకత్వం వహిస్తున్న జనరల్ కాస్టిల్లో ఆర్మాస్‌ను బలపరచవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది.

గత్యంతరం లేని పరిస్థితి కల్పించబడితే తప్ప విప్లవకారులు ప్రయివేటు గృహాలపైన, ఫ్యాక్టరీలపైన బాంబులను వేయబోరనీ, దేశద్రోహులను తరిమివేయవలసిన తరుణం ఇప్పుడు వచ్చిందనీ, విమోచన సైన్యం ప్రెసిడెంట్ అర్బెంజ్ దుష్పరిపాలన నుంచి గ్వాటిమాలాకు విముక్తిని కలిగించగలదనీ పేర్కొన్నది.

పరిస్థితి విషమిస్తే

కొన్ని స్థావరాల ఆక్రమణకు అమెరికా నిర్ణయం

జార్జిటౌన్, జూన్ 19—గ్వాటిమాలాలో పరిస్థితి విషమిస్తే బ్రిటిష్ వెస్ట్ ఇండీస్‌లోని సెయింట్ లూసియాలో గల వీనే స్థావరాన్ని బ్రిటిష్ గయానాలోని అట్కిన్సన్ స్థావరాన్ని అమెరికా ఆక్రమించుకొనగలదని నేడిచ్చటి ప్రభుత్వ వర్గాలవారు తెలియజేశారు

1940 లో సంతకాలు జరిగిన ఆంగ్లో-అమెరికన్ కౌలు ఒడంబడిక క్రింద యుద్ధకాలంనాటి ఈ సైనిక స్థావరాలను తిరిగి ఆక్రమించుకోడానికి అమెరికా ప్రభుత్వానికి హక్కు వున్నది.

పాకిస్తాన్ సంస్థానాల విలీనీకరణ

ఇతర రాష్ట్రాలలో కూడా

కరాచీ, జూన్ 18—సంస్థానాల విలీనీకరణ బలూచిస్తాన్ రాష్ట్రంలో మాత్రమే కాక ఇతర రాష్ట్రాలలోను జరుగుతుందని, నూతన రాజ్యాంగ పరిషత్తు చర్చకు వచ్చేలోగా విలీనీకరణ ప్రణాళిక పూర్తికాగలదని తెలుస్తున్నది.

బలూచిస్తాన్ సంస్థానాల విలీనీకరణను గురించి ప్రకటించిన సంస్థాన, సరిహద్దు ప్రాంతాల శాఖా మంత్రి నవాబ్ ముష్తాక్ అహ్మద్ గుర్మానీ సరిహద్దు రాష్ట్రం సంస్థానాలు చిత్రాల్, దీర్, ముష్తఫ్-మూడింటి పాలకులతో విలీనీకరణ గురించి చర్చించడానికి క్వెట్టానుంచి నదియాగలీకి వెళ్ళుతున్నాడు. సరిహద్దు రాష్ట్రం గవర్నర్ ఖ్వాజా షహాబుద్దీన్, ముఖ్యమంత్రి అబ్దుల్ రషీద్ ఈ చర్చలలో పాల్గొంటున్నారు.

సరిహద్దు సంస్థానాల విలీనీకరణలో ఇబ్బంది లేమీ వుండవని భావించబడుతున్నది.

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ శనివారం రాత్రి బొంబాయి నుంచి బయలుదేరి జెనీవా వెళ్ళింది అక్కడినుంచి ఆమె యూగోస్లావియా, బ్రిటన్‌లకు వెళ్లనుంది.

5 వేల ఏళ్లనాటి ఈజిప్ట్ సమాధి

వచ్చేవారం తెరుస్తారట

కెయిరో, జూన్ 19—గడచిన కమాల్ ఎల్ మలఖ్ అనే పురాతత్వశాస్త్రజ్ఞుడు కనుగొన్న ఐదువేల సంవత్సరాలనాటి ఈజిప్టు రాజు చెవోప్స్ సమాధి వచ్చేవారం తెరవబడుతుందని ఈజిప్షియన్ పురాతత్వశాఖ డైరెక్టర్-జనరల్ నేడు ప్రకటించాడు.

ఈ వుత్సవంలో ఈజిప్టు విజయజ్ఞులైన అమెరికా విద్వాంసులు పాల్గొంటారు.

ఈ సమాధి 5,000 ఏళ్లకు ముందు ఫరావో జోజర్ తర్వాత పాలించిన సనాఖ్ అనే రాజుదై వుంటుందని పరిశోధకులు వూహిస్తున్నారు. కాని సమాధిలో గాని, మరెక్కడగాని శాసనాలు లేనందున ఏదీ నిర్ణయించలేకున్నారు.

దీనిని కనిపెట్టిన కమాల్ ఎల్ మలఖ్ మాత్రం ఇది చెవోప్స్ రాజుదే నంటున్నాడు.

"నేపాల్‌లో విదేశాల జోక్యం లేదు"

ప్రధాని కోయిరాలా పునరుద్ఘాటన

ఖట్మండూ, జూన్ 17—నేపాల్ అడ్వైజరీ అసెంబ్లీలో నేడు ఐదవరోజు రాజప్రముఖ్ అభినందన తీర్మానంపై చర్చలు జరిగినప్పుడు ప్రధాని మాతృకాప్రసాద కోయిరాలా జోక్యం కలిగించుకుని, మనకు మిత్రులుగా వున్న పొరుగుదేశాల సహాయాన్ని గురించి "విదేశాల జోక్యం" అని తరచు నినాదాలు చేసేవారు నిజానికి మరొకరకం విదేశం జోక్యాన్ని కోరుతున్నవారేనని విమర్శించాడు. ఈ వర్గాలవారు ప్రజాస్వామ్యానికి ప్రతికూలంగా చెప్పరానంత చెడ్డదైన నిరంకుశ పరిపాలనను కోరుతున్నవారేనని, నేపాల్ప్రజాస్వామ్యాన్నే అంటిపెట్టుకున్నదని అన్నాడు.

శ్రీ కోయిరాలా రెండు గంటలసేపు ప్రసంగించగా సభ్యులు పదేపదే హర్షధ్వానాలు చేశారు. నేపాల్‌లో ప్రజాస్వామ్యమంటే ప్రజలు సమష్టి బాధ్యతను పంచుకోవాలని, నేపాల్ సాధన సంపత్తి పరిమితం గనుక కేవలం నినాదాలవల్ల దేశం బాగుపడదని స్వచ్ఛందంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున కాయకష్టం చేసినప్పుడే దేశం ముందుకు రాగలదని అన్నాడు. నేపాల్ ఇతర దేశాలనుంచి అందుకున్న ఆర్థిక సహాయమంతా బేషరతుగానే జరిగిందన్నారు.

కోసీ ప్రాజెక్టును గురించి భారతదేశంతో నేపాల్ చేసుకున్న ఒడంబడిక ప్రధాని ప్రస్తావించి, కొన్ని రాజకీయ పక్షాలు దానికి అపార్థాలు కల్పించడాన్ని విమర్శించాడు. ఈ ఒడంబడిక నేపాల్‌కు అన్ని విధాలా లాభదాయకమని, ఈ ప్రాజెక్టు వల్ల విద్యుచ్ఛక్తి, నీటిపారుదల మాత్రమే కాక ఏటేటా అపారనష్టం కలిగిస్తున్న వరదలను అరికట్టడం కూడా జరుగుతున్నదని, ఈ వరదలవల్ల సరిహద్దు ఈవలవారో, ఆవలవారో నష్టపడుతున్నారని అన్నాడు.

శ్రీ కోయిరాలా ప్రసంగం తర్వాత ధన్యవాద సమర్పణ తీర్మానం నెగ్గింది.

పరిశుభ్రం చేసిన మంచినీటి సరఫరా

ప్రపంచ ఆరోగ్యసంస్థచే ఇండియాప్రభుత్వ కృషి ప్రశంస

మిత్రరాజ్యసమితి కార్యాలయం, జూన్ 17- మిత్రరాజ్యసమితి ఆరోగ్యవిషయక సంచికలో (జూన్ నెలది) ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించిన ఒక నివేదికలో ఇండియాలో ఆధునిక పద్ధతులపై పరిశుభ్రం చెయ్యబడ్డ మంచినీరు సరఫరా చెయ్యడానికై ఇండియాప్రభుత్వం సాగిస్తున్న, తలపెట్టిన కార్యక్రమాలు విశేషంగా ప్రశంసించబడినవి.

ప్రాచీనకాలంలో భారతదేశంలో నీరు పరిశుద్ధం చెయ్యబడిన విధానాలను పేర్కొని నేడు ఆధునిక పద్ధతులలో నీటిని పరిశుభ్రం చేసి సరఫరాచేయడానికై ఇండియాప్రభుత్వం సాగిస్తున్నకృషి అందులో కీర్తించబడింది.

న్యూఢిల్లీలో ఇటీవల వాటర్‌వర్క్స్ నిర్వహణపై ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యాన జరిగిన చర్చలు, ఫలితాలు గురించి ఈ నివేదికలో ఎక్కువగా ప్రస్తావించబడింది.

నివేదికలో భారతదేశానికి జోహార్లు అర్పించబడిన అంశాలివి:

భారతదేశంలో 4000 సంవత్సరాల క్రితమే నీటిని పరిశుద్ధం చేసే విధానాలు అమలులో వున్నవి. అవి నేటి కింకా పూర్తిగా అమలులో లేవు.

రాగిపాత్రలలో నీరు వుంచి ఎండలో పెట్టి బొగ్గుద్వారా వడబోస్తే చాలా మంచిదని క్రీస్తుపూర్వం 2000 సంవత్సరాల నాటి సుశ్రుత సంహితలో పేర్కొన బడింది. దుర్గంధ పూరితమైన నీటిని ఎండలో పెట్టి, కాల్చిన రాగి ముక్కను ఏడుసార్లు ముంచి, ఇసుక ద్వారా వడబోసి కుండలలో వుంచితే నీరు ఆరోగ్యప్రదంగా మారగలదని కూడా అందులో వుంది.

5000 సంవత్సరాలక్రితం మొహెంజోదారోలో డ్రెయినేజ్, మంచినీటి సరఫరా సదుపాయాలు వుండేవి. ఈత కోనేరులు, తొట్లుకూడా వుండేవి.

1948లో ఇండియాలోని పట్టణాలలో నూటికి 16కు, గ్రామాలలో నూటికి అరింటికి పరిశుభ్రంచెయ్యబడిన మంచినీరు సరఫరాచేసే సదుపాయాలు వున్నట్లు ఇండియాప్రభుత్వం ప్రకటించింది.

ఇప్పుడు సానిటేషన్‌వృద్ధికి పెద్దపెట్టున ప్రణాళికలు సిద్ధంచెయ్యబడివున్నవి. కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ, పట్టణాలలోను ఆరోగ్యవిధానాల అమలుకు సిబ్బందిని నియమించే సందర్భంలో పెద్దపెట్టున శిక్షణ ప్రారంభించబడబోతున్నది.

నేడు మీరు మెక్లీన్స్‌తో

పండ్లు తోముకొంటిరా?

అవును, అందులోని రహస్య మిదే.... వాస్తవమేమనగా దంతములను సరియైన విధముగా తోముకొనిన యెడల అవి ఎక్కువకాలము ఆరోగ్యవంతముగా నుండును. రోజుకు రెండు సార్లు మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టుతో పరిశుభ్రము చేసినయెడల దంతములు స్వచ్ఛముగానుండి, చిగుళ్లు గట్టిపడి, నోటి దుర్గంధము పోవును. యీ మార్పును మీరు గమనించగలరు. మెక్లీన్స్‌లో చేర్చబడిన ఒక ప్రత్యేక పదార్థము దంతముల మీది గారను తొలగించి, వాటికి సహజమైన తెల్లదనమును, ప్రకాశమును చేకూర్చును.
"... ఇట్టి ఆశ్చర్యకరమైన టూత్ పేస్టును ఇచ్చినందుకు నా అభివందనములు తెలుపుతూ వ్రాయుచున్నాను"


క్లోరోఫిల్ కలిసినదిగూడా లభించును.
MTY-37

ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
విజయవాడ-2
ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచి ఒకటి మద్రాసు, 11/12, సెకండ్‌లైన్ బీచిలో స్థాపింపబడి పని చేస్తున్నది.
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును. ఫిక్సెడ్ డిపాజిట్లమీద ఆకర్షణీయమైన రేట్లు ఇవ్వబడును. హెడ్డాఫీసుకు గాని, మద్రాసు బ్రాంచి ఏజంటుకుగాని వ్రాసి రేట్లు తెలిసికొనవచ్చును.
టి. ఎస్. కృష్ణారావు, కార్యదర్శి.   బి. వెంకటరత్నం, అధ్యక్షులు.

లేఖలు

ఆంధ్రలో స్కూల్ ఫైనల్ ఫలితాలు

అయ్యా,

ఈ ఏడు ఆంధ్రలో స్కూల్ ఫైనల్ ఫలితాలు నూటికి 30; మద్రాసు, రాయలసీమ జిల్లలలో నూటికి 56 అని పత్రికలలో చదువుతున్నాము.

నేను సేకరించిన లెక్కల ప్రకారం ఆంధ్రలో సుమారు 35% ఫలితాలు తేలుతున్నాయి. అందులో ప్రైవేటు విద్యార్థులలో 14%; స్కూలు విద్యార్థులలో 39%.

ఈ తేడాకి కారణం నా లెక్కవిజ్ఞత మొత్తం విద్యార్థుల సంఖ్య 33 వేలు అయితే, పత్రికలలో 43 వేలని ప్రచారం అవుతుంది. ఈ తేడా గురించిన్నీ, అసలు పరీక్షకు వెళ్ళిన వాళ్ళు, ఉత్తీర్ణులైనవారి గురించిన్నీ యదార్థ అంకెలను ప్రచురించవలసిందిగా నేను యూనివర్సిటీ అధికారులను కోరాను. నేడో రేపో తెలుస్తాయని ఆశిస్తున్నాను.

ఈలోగా పత్రికలలో పడిన అంకెలే నిజమైతే దీని విషయమై ఏమనాలో నాకే తోచటం లేదు. నూటికి 30 ఆంధ్ర; 58 మద్రాసు యూనివర్సిటీల ఫలితాలైతే, ఇంత హఠాత్తుగా ఆంధ్ర విద్యార్థుల తెలివితేటలు క్షీణించిపోవటానికి విద్యాశాఖాధికారులు, పరీక్షాధికారులు సమాధానం చెప్పాలి. 1-10-53 తేదీన ఇప్పటు అవతరించిన ఆంధ్రరాష్ట్రం తప్ప నాదృష్టికి ఈ పరిస్థితులలో తేడాయేమీ కనపడడంలేదు. ఆంధ్రరాష్ట్ర స్థాపనకై మన విద్యార్థులు చేసిన కృషికి వీరిని ఈ విధంగా పరీక్షాధికారులు శిక్షింపదలిచారేమో తెలియదు. వెనుక భారత స్వాతంత్ర్యం వచ్చినప్పుడు సర్ రాధాకృష్ణయ్యగారు కాశీ విశ్వవిద్యాలయంలో మొక్కవమందిని ప్యాసు చేయించారట. ఇందుకు మారుగా యిప్పుడు మన విద్యాధికారులు ఆంధ్ర విద్యార్థులను అణగద్రొక్కటకు సంకల్పించినట్టు తోస్తుంది.

ఈ ఫలితాలు యింత తక్కువగా వుండుటకు ముఖ్య కారణమేమిటో మన మెరుగము — హెచ్చుమంది బాలబాలికలు ఇంగ్లీషులో తప్పేరో? మరే యితర సబ్జెక్టులోనో? ఇంగ్లీషులోనే అయితే, మనవాళ్ళ పేపర్లు బహుశా దక్షిణాదికి వెళ్ళివుండవచ్చు. ఆ పక్షంలో ఈ ఫలితం మనకు మన అరవ సోదరు లిచ్చిన వీడ్కోలు కానుకగా భావించవలసియుంటుంది ఆంధ్రరాష్ట్రం విడతీసి, మిశ్రమ స్కూల్ ఫైనల్ బోర్డు యింకా ఉంచడంలోని తెలివితక్కువ యిప్పుడైనా మనవారు గ్రహిస్తారనుకుంటాను ఏమైనా, దీనిగూర్చి యూనివర్సిటీవారు తగు విచారణచేసి సప్లిమెంటరీ జాబితాను ప్రచురించి, మన పిల్లలకు న్యాయం కలుగజేయడం అవసరము.

అమలాపురం ఇట్లు
14-6-54 గుమ్మిడిదల వెంకటసుబ్బారావు.

గుణుపురం ఆంధ్రుల ఇబ్బందులు

అం:

ఇక్కడ ఆంధ్రుల ప్రాబల్యాన్ని అన్ని విధాల ప్రభుత్వోద్యోగులు అణచి వేస్తున్నారు. నెల రోజులనుంచి సబ్ రిజిష్ట్రార్ కచేరీలో రిజిష్టర్ కావలసిన తెలుగు దస్తావేజులకు ఒరియా కాపీలు జత పర్చవలెనని రిజిష్టరు చేయటంలేదు. దస్తావేజులు తెలుగులోనే రిజిష్టర్ చేయటం మామూలు. ఆ లెక్కనుంచి హైస్కూళ్ళలో తెలుగు విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. మే 20 వ తేదీ ఒరియా ఉద్యోగులు ఒరియా నాటక ప్రదర్శనకు ఆంధ్రుల వద్ద నుంచి నిర్బంధంగా విరాళాలు వసూలు చేశారు. ఈ దురవస్థనుంచి తప్పుకొనే ఉపాయం ఆలోచించడానికి త్వరలో ఆంధ్ర కార్యకర్తలంతా సమావేశం కానున్నారు.

—ప్రహరాజు సన్యాసిరాజు,
గుణుపురం,

జాతీయ విస్తరణ కార్యక్రమ సేవకుల సమావేశం

హిందూపురం, జూన్ 17—హిందూపురం జాతీయ విస్తరణ ప్రణాళిక, విస్తరణ ఉద్యోగులు, సేవకుల సమావేశం నిన్న జరుపబడింది. జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఎన్. నారాయణస్వామిగారు ముచ్చటిస్తూ, ప్రణాళిక విస్తరణమందు ఉద్యోగులు, సేవకులు ఎక్కువ ఉత్సాహం, పట్టుదలతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడవలెనని ప్రణాళికలో చేయవలసిన వివిధ పనులనుగూర్చి విపులంగా తెలిపారు.

జిల్లా ప్లానింగు ఆఫీసర్, హిందూపురం బ్లాక్ ఆఫీసర్ శ్రీ కె. శివప్పగారు, ఇతర ఉద్యోగులు మలగూరు, కొట్నూరు గ్రామాలలో జరుగుతున్న పనులను, ప్రణాళిక క్రింద నిర్మింపబడుతున్న పాఠశాల భవనాలను, పెంచబడుతున్న చెట్లతోపులను పరిశీలించారు

ఫిల్టర్ పాయింట్ బావులు

హిందూపురం, జూన్ 17—లేపాక్షి గ్రామం చెరువులో కొత్తగా త్రవ్వబడిన ఫిల్టర్ పాయింట్ బావులను అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. భగవాన్‌దాస్‌గారు, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ ఎన్. నారాయణస్వామిగారు, ఇతర జిల్లా ఉన్నతోద్యోగులు నిన్న వెళ్ళి పరిశీలించారు. ఫిల్టర్ పాయింట్ బావుల నిర్మాణం ఈ జిల్లాలో ఇదే ప్రథమం. ఆ బావులు శ్రీ లేపాక్షి వెంకటనారాయణప్పగారి ప్రోత్సాహంవల్ల జరుపబడినవి. ఆ బావులవల్ల పైరు సమృద్ధిగా వస్తున్నది.

జిల్లా ఉన్నతాధికారులందరు హిందూపురం తాలూకాలో అనేక పల్లెలను సందర్శించి, అప్పట ఈ సంవత్సరం జరుగబోయే వన మహోత్సవసందర్భంలో జరగవలసిన పనులను గురించి పరిశీలించి, ఈ సంవత్సరం చింత, వేప మొక్కలను ఎక్కువగా పెంచుటకు సమ్మతించారు.

“రెండు తెలుగు రాష్ట్రాల వాంఛ సహేతుకం కాదు”

ఖమ్మంజిల్లా కాంగ్రెసు నాయకుల ప్రకటన

ఖమ్మంమెట్టు, జూన్ 18—ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు శ్రీ యం. హీరాలాల్ రాయ్, ఖమ్మంజిల్లా తెలంగాణా రచయితల సంఘ కార్యదర్శి శ్రీ ఈటుకూరు రంగారావుగార్లు ఈ క్రింది సంయుక్త ప్రకటన గావిస్తున్నారు:

“ఇటీవల కొందరు తెలంగాణా కాంగ్రెస్ ప్రతినిధులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కావాలంటూ చేసిన నిర్ణయం, ప్రాంతీయ ప్రజలలో అత్యంతాశ్చర్యాన్ని కలిగించడమే గాక చాలా అభివృద్ధి నిరోధకంగా కనిపిస్తున్నదికూడాను. గతంలో హైదరాబాద్ కాంగ్రెస్ నిజామాబాద్ సమావేశంలో రాష్ట్ర విచ్ఛిత్తిని కోరుతూ ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని ఇది పూర్తిగా నిర్లక్ష్యంచేస్తూ గొడ్డలి పెట్టులా తయారయింది. ప్రస్తుతం కొందరు కాంగ్రెస్ ప్రతినిధుల ఈ నిర్ణయం ఆత్మ వంచన క్రింతను, వారి స్వార్థానికి నిదర్శనమాత్రంగా నే పరిగణింపబడుతుందిగాని ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబింపచేస్తుం దనడంలో అర్థం లేదు. ఇంకా జంటనగరాలు, ఉస్మానియా యూనివర్సిటీ తెలుగువారికి ఏ మాత్రం చెందరావని వాదించే ప్రబుద్ధుల ఆశయాల కిది ఎంతో ఊత నిచ్చేదిగా వుంది.

“ప్రస్తుతం కొందరు నాయకులు విశాలాంధ్రలో తమ నాయకత్వానికి సానాదు ఉండదని భ్రమపడి, వారి నాయకత్వాలకు, మంత్రిత్వాలకు భంగం కలగకుండా వరి రక్షించుకునేందుకు ఈ ప్రత్యేక తెలంగాణా వాదం లేవనెత్తా రనవలసి వస్తుంది. కాకుంటే సోదర మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలవారు తమతమ మాతృభాషా ప్రాంతాల్లో తాము విలీనం కావాలని కోరుకుంటూంటే తెలంగాణా రాజకీయవాదుల ఈ నిర్ణయానికి అర్థం ఏమిటి?

“అసలు హైదరాబాద్ రాష్ట్ర విచ్ఛిత్తి జరగకూడదు అనే దానిలో (అసహజ వాంఛ అయినప్పటికీ) కొంతసబబు గోచరిస్తుందేమో. కాని, హైదరాబాద్ విచ్ఛిత్తి జరిగిన తరువాత తెలంగాణా ప్రత్యేకంగా వుండాలనడంలో సబబు. సందర్భాలు లేవు కేవలం ఆయా వ్యక్తుల సంకుచిత హృదయాలు దోశన ధ్వనిస్తుందంతే.

“కోటి25లక్షల తెలంగాణా ప్రజల ఉజ్జ్వల భవిష్యాన్ని ఏమాత్రం దృష్టిలో వుంచుకోక, ఎవరో కొంతమంది కాంగ్రెస్ వ్యక్తులు, వారి అనుచరుల అభిప్రాయ వ్యక్తీకరణను కూడా గమనించకుండా చేసిన యీ నిర్ణయం ఉపసంహరించుకోవాలని ప్రజల వాంఛ. కాదంటే యీ నిర్ణయాన్ని తెలంగాణా శాసన సభ్యుల సమావేశంలోఉంచి ఆమోదింపజేయవలసిన్నా జరగాలి. అభిప్రాయాలను వెల్లడి చేయడానికి అందరికీ అవకాశం వుంది. లేదనడం లేదు. కాని, ప్రజలకు బాధ్యత వహించామని చెబుతూ, ప్రజాందోళనను అణచివేత, వ్యక్తిగతోద్రేకాలు ప్రజాభిప్రాయంగా నిరూపించ బూనుకోవడంలో విజ్ఞత లేదనివినయవిజ్ఞప్తి.

“విశాలాంధ్ర నిర్మాణం తథ్యమైతే మన అవకాశాలన్నీ కుదించివేయబడతాయని, విద్యార్థులలోనూ, ప్రభుత్వోద్యోగుల్లోనూ, ఎవరో కొందరు యూనియన్ ఆఫీసర్లు ఎప్పుడో ఎక్కడో జరిపిన దౌర్జన్యాలు సాకుగా ప్రజల్లో అసంతృప్తి కలిగించడానికి చేసే ప్రయత్నాలు వృథా అవుతాయని ప్రత్యేక తెలంగాణా వాదులు గమనిస్తే బాగుంటుంది.

“పరిస్థితులను పునః పరిశీలించి, గతంలోగల మన చరిత్రను గమనించి, గతంలో మనం ఏర్పరచుకున్న ఆశయాలను దృష్టిలో వుంచుకుని, బాధ్యతకు తగిన పద్ధతిలో పురోగమించాలని హృదయ పూర్వకంగా అందరినీ కోరుతున్నాము.”

ఖమ్మం జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం

ఖమ్మంమెట్టు, జూన్ 18—“ఖమ్మం జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. కొత్తగా యేర్పడ్డ ఖమ్మంమెట్టు జిల్లాకు ప్రత్యేకంగా ఒక యూనియన్ వుండవలసిన అవసరాన్ని గుర్తించిన మీదట ఏర్పాటుచేయబడిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.

శ్రీ కొమ్మరాజు సత్యనారాయణరావుగారు (హిందూ) అధ్యక్షులుగాను, శ్రీ యం. కె మూర్తి (పి. టి ఐ - కొత్తగూడెం) ఉపాధ్యక్షులుగాను, శ్రీయుతులు యం. హీరాలాల్ రాయ్ (ఎ. ఎన్. ఎస్.) పి. హెచ్. యల్. నరసింహారావు (పి. టి. ఐ ఖమ్మం) గార్లు సంయుక్త కార్యదర్శులుగాను, శ్రీయుతులు ఈటుకూరు రంగారావు (బులెటిన్), యం యల్. నరసింహారావు బి. ఏ., యం. రాజారావు, డి నాగేశ్వరరావు ప్రభృతులు సభ్యులుగా యెన్నుకోబడ్డారు.

జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల స్థితిగతులను గురించి సంపూర్ణంగా చర్చించిన తదుపరి, జర్నలిస్టుల సహాయ నిధిని సేకరించాలనీ, అందు నిమిత్తం ఒక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటుచేయవలసిన అవసరం ఎంతైనా వుందని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.

ఖమ్మంమెట్టు డిస్ట్రిక్టు పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో పనిచేసే ఉపద్రష్ట సుబ్రహ్మణ్యం అనే గుమాస్తాను ఖమ్మంమెట్టు జిల్లా పాపటపల్లి స్టేషన్‌కు చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్ అనేవారు ఆఫీసులోనే పట్టుకుని కొట్టినట్లు తెలుస్తోంది.

సబ్‌ఇన్‌స్పెక్టర్ అడిగిన కొన్ని ఫైలును ఈయడానికి నిరాకరించినందువల్లనే ఈ చర్య జరిగినట్లు చెప్పబడుతున్నది. సుబ్రహ్మణ్యం పెదవులమీద బలమైన గాయం తగిలి, స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో కుట్లు వేయడం జరిగింది. ఖమ్మంలో ప్రథమంగా, ఆఫీసులో పట్టపగలు డ్యూటీలో వుండగా జరిగిన యీ చర్యను గురించి ఇంచార్జి డి. యస్. పి. గారికి నివేదించబడి నట్లు, వారు దీనిని విచారణకు తీసుకున్నట్లు తెలిసింది.

జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ ప్రథమ సమావేశం యీ నెల 20 వ తేదీన ఖమ్మంమెట్టు కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావుగారి అధ్యక్షతన జరుగుతుంది. జిల్లాలో కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన ప్రచారాన్ని గురించి, ఇంకా ఇతర ముఖ్య విషయాల్ని గురించి చర్చలు జరుగుతాయి.

ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌సంఘం

ఖమ్మం జిల్లా హిందీ ప్రచార సంఘానికి కార్యవర్గ సభ్యులుగా కలెక్టర్ శ్రీ జి. వి. భట్‌గారు, గవర్నమెంట్ హైస్కూల్ హెడ్మాస్టర్ శ్రీ వి. సూర్యనారాయణరావుగారు, గరల్స్ హైస్కూల్ హెడ్‌మిస్ట్రెస్ కో-ఆప్ట చేసుకోబడినారు. జిల్లా హిందీప్రచార సంఘ కార్యవర్గ సమావేశం యీనెల 21 వ తేదీన ఏర్పాటు చేయబడింది శ్రీ వేమూరి ఆంజనేయ శర్మగారు ప్రత్యేకాహ్వానం మీద సమావేశంలో పాల్గొంటారు. జిల్లాలో హిందీభాషా వ్యాప్తిని గురించి పరీక్షా కేంద్రాలు, ప్రేమీమండలులు, విద్యాలయాల స్థాపనావశ్యకతను గురించి చర్చలు జరుగుతవి.

ఖమ్మం పట్టణం ఆర్యసమాజం ఎన్నికలు

ఖమ్మం పట్టణ ఆర్యసమాజం ఎన్నికలు పండిత ఋదదేవ్‌గారి ఆధ్వర్యంలో జరిగి యీ క్రింద ఉదహరింపబడిన వారితో కార్యవర్గం యెన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ బదే సత్యనారాయణగారు, ఉపాధ్యక్షులు: శ్రీ అరవపల్లి రామకృష్ణయ్యగారు, కోశాధికారి: శ్రీ గిరిధరలాల్‌గారు, కార్యదర్శులు: శ్రీ చౌడవరపు లక్ష్మీనారాయణ, పరశురాం గార్లు, సభ్యులు: శ్రీయుతులు పిట్టల రాములు, గాదేపల్లి వెంకప్పయ్య, గుర్రాల రామయ్య, ఆకుల నాగభూషణం, మేళ్ళచెరువు వెంకటలక్ష్మీనరసింహారావు, శివప్రసాద్ మోరియా గార్లు.

ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినవి.

కొత్త ముల్కీ నిబంధనల రద్దు

ఇండియాప్రభుత్వం ఆదేశం ఫలితం

హైదరాబాద్, జూన్ 18—ఇండియా అంతటికీ ఒకేవిధమైన డొమిసైల్ (ఉద్యోగ విషయాలలో అర్హత జననం లెక్కలోకి తీసుకొనే) నిబంధనలను ఇండియా ప్రభుత్వం తయారు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇంతవరకు ఈ నిబంధనలు రాష్ట్రానికి ఒకవిధంగా ఉన్నవి. ఉద్యోగాల విషయంలో రాష్ట్రవాసులకు మొదటి ప్రాధాన్యమిస్తున్నారు.

1952 లో హైదరాబాద్‌లో ముల్కీ (డొమిసైల్) ఉద్యమం జరిగిన ఫలితంగా హైదరాబాద్ ప్రభుత్వం మంత్రులతో ఒక ఉపసంఘాన్ని నియమించి భారత రాజ్యాంగం దృష్ట్యా ముల్కీ నిబంధనలలో అవసరమైన మార్పులు సూచించవలసిందిగా కోరింది.

ప్రభుత్వోద్యోగుల ముల్కీ సర్టిఫికేట్లు సరిఆయినదీ, లేనిదీ తనిఖీ చేయడానికి ఒక స్పెషల్ ఆఫీసరను కూడా నియమించింది. ఈయన దరియాప్తు జరిపి 12కు పైగా ముల్కీ సర్టిఫికెట్లను రద్దు గావించాడు “దొంగ” సర్టిఫికెట్లు యిచ్చినారన్న ఆరోపణపై వారిని ఉద్యోగాలనుంచి తొలగించారు

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు ఈ విషయమై పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, ముల్కీ నిబంధనలను కొత్తగా తయారు చేయరాదని ఉన్నవాటిని సవరించరాదని కేంద్రప్రభుత్వం హైదరాబాద్ ప్రభుత్వానికి ఒక తాఖీదుద్వారా తెల్పినట్లు తెలియజేశారు.

ఈ అంశాలు ఇండియా ప్రభుత్వం పార్లమెంటులకు సంబంధించినవని, రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినవి కావని ఢిల్లీ తెలియజేసిందట.

అందువల్ల మంత్రివర్గ ఉపసంఘం సిఫారసుల ననుసరించి కొత్తగా చేయబడిన ముల్కీ నిబంధనలు రద్దు చేయబడినవని, పాతవి మటుకు అమలులో వుంటవని శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు చెప్పారు.

పూర్వపు ముల్కీ నిబంధనల ప్రకారం, సంస్థానంలో 15 సంవత్సరాలు నివసించినవారు ముల్కీలుగా యెంచబడగలరు.

ఇంజను డ్రైవరు అదృష్టం

సికిందరాబాద్, జూన్ 18—సెంట్రల్ రైల్వేస్ సికిందరాబాద్ డివిజన్‌లో పనిచేసే మహమ్మది ఇస్మాయిల్ అనే ఇంజను డ్రైవరుకు ఈనెల 3 వ తేదీన డర్బీస్వీప్‌లో 1,600 పౌనులు (20 వేల రూపాయలు) బహుమతి వచ్చింది.

“నా కష్టాలు తీరాయి. నా ఇద్దరు కుమార్తెల, కుమారుని పెళ్ళికి ఈ డబ్బులో దాం భాగం ఖర్చు పెడతాను” అని ఇస్మాయిల్ సంతోషం పట్టలేక అన్నాడు

“నేను డర్బీస్వీప్ టికెట్ కొనదలచుకోలేదు. కాని ఒక స్నేహితుడు బలవంతం చేశాడు. నా వద్ద టిక్కెట్టుకు డబ్బుకూడా వుండలేదు. ఆ స్నేహితుడే అప్పిచ్చి టిక్కెట్ కొనిపించాడు.” అని ఆయన అన్నాడు.

విశాలాంధ్రకోసం హైదరాబాద్ కార్పొరేషన్ తీర్మానం

రద్దుచేయాలని అభ్యర్థన

సికిందరాబాద్, జూన్ 18—హైదరాబాద్-సికిందరాబాద్ నగరాలురాజధానిగా విశాలాంధ్ర ఏర్పడాలని లోగడ హైదరాబాద్ కార్పొరేషన్ చేసిన తీర్మానాన్ని రద్దు చేయడానికి కార్పొరేషన్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ 20 మంది కౌన్సిలర్లు మేయరుకొక అభ్యర్థన పంపారు.

ఇటీవల తెలంగాణా కాంగ్రెస్ డెలిగేట్లు రెండు తెలుగు రాష్ట్రాలను నెలకొల్పాలని చేసిన తీర్మానం ఈ అభ్యర్థనలో ప్రస్తావించబడింది. కార్పొరేషన్ తీర్మానం హైదరాబాద్ పౌరులకు సంతోషం కలిగించడం లేదని వారు తెలిపారు.

తెలగుడూడ, జూన్ 19—రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిగా స్థానిక ప్రజల సహాయంతోనే నిర్వహించబడవలసి వుంటుందని నేడు మైసూరు ప్రభుత్వోద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ, ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి కృష్ణమాచారి పేర్కొన్నారు.

తెలుగునాడు

గూడూరు మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పనుపులేటి శిద్దయ్యానాయుడుగారు, వైస్-చెయిర్మన్ శ్రీ పూడి వీరరాఘవయ్యగారు లోకల్ బోర్డు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ రాఘవరెడ్డిగారిని మద్రాసులో వారి ఆఫీసులో కలిసికొని, చైటింగు పన్నును ఈ సంవత్సరం విధించకుండా అపుదలచేయవలసిందిగా కోరుతూ, గూడూరుపట్టణప్రజల ఆర్థికస్థితిని సమగ్రంగా వారికి నివేదించారు. ఇన్‌స్పెక్టరు పీరు చెప్పిన విషయాలు విని సానుభూతితో పరిశీలిస్తామన్నారు.

బూరవెల్లి శ్రీ సాహిత్య జ్యోత్స్నా పరిషత్తు కార్యదర్శి శ్రీ అరవెల్లి లక్ష్మీనారాయణాచార్యులుగారికిని, చి॥ సౌ॥ అన్నపూర్ణాంబకును మే నెల 24 వ తేదీన బూరవెల్లిలో అత్యంత వైభవంగా వివాహం జరిగింది. శ్రీమాన్ అరవెల్లి నరసింహాచార్యులుగారు తమ కుమారుని వివాహమహోత్సవ సందర్భంలో మూడు రోజులు సంగీత సాహిత్య సభలను జరిపి కవి పండితులను, కళోపాసకులను తగురీతిని సత్కరించారు.

మార్టేరు ఈ నెల 14 వ తేదీని స్థానిక హరిజనవాడలో అగ్నిప్రమాదానికి గురియై 32 కుటుంబాలు నిర్వాసులయాయి. స్థానిక వర్తకసంఘ సభ్యులైన శ్రీయుతులు మింగి సీతారామయ్య, పూతిరెడ్డి రామమూర్తి, కత్రి గంగిరెడ్డిగార్ల ప్రత్యేక కృషివల్ల 32 చీరలు కొని (సుమారు రు 175/-లు విలువగలవి) పంచిపెట్టారు శ్రీ కోనాల పేర్రెడ్డిగారు అన్నదానం చేశారు.

చీరాల కాంగ్రెసు అభిమాని, కీ॥శే వైశ్య పితామహ, కొత్తమాసు రంగనాయకులు గుప్తగారి మరణానికి విచారిస్తూ, గుప్తగారి ఆత్మకు శాంతిని కోరుతూ, దుఃఖ సముద్రంలో మునిగివున్న ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 16 వ తేదీన జరిగిన చీరాల టౌన్ కాంగ్రెసు కమిటీ తీర్మానించింది.

• • •

మృగశిర కార్తె ప్రవేశించిన తరువాత 16 వ తేదీన యిక్కడ వర్షం కురిసింది.

బందరు స్థానిక గర్ల్స్ అప్‌సర్వీసు కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది జూన్ 27 న బందరు రానున్న శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కు సన్మానం చేయడానికి జిల్లాకలెక్టర్ భార్య శ్రీమతి ఆయేషాగారి అధ్యక్షతను ఆహ్వానసంఘం ఏర్పడింది.

• • •

జాతీయ ప్రణాళిక ఋణానికి విరివిగా ధనం సేకరించే అవకాశాలను దర్యాప్తు చేసే నిమిత్తం జిల్లాకలెక్టర్ ఆఫీసులో సభ జరిగింది. వ్యక్తులు, పార్టీలు ఉత్సాహంగా ఈ ఋణానికి ధనసేకరణ చెయ్యవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను ఉద్బోధించారు.

విజయనగరం ఆర్యవైశ్య పేద విద్యార్థుల సంక్షేమ సంఘ ప్రథమ వార్షికోత్సవం ఆర్యవైశ్య సంఘంలో 16 వ తేదీ సాయంకాలం 5 గంటలకు జరిగింది. రిటైర్డు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ శె. వెంకటరత్నం (బి. ఏ. బి. ఎల్.)గారు అధ్యక్షత వహించారు. శ్రీ పిరాట్ల గవరయ్యగారు వుపన్యసిస్తూ, సంఘం చేసిన కార్యక్రమాన్ని తెలిపారు. పిమ్మట అనకాపల్లి మునిసిపల్ వైస్-చెయిర్మన్ శ్రీమతి రోజా కుమారిగారు బహుమతులు బహూకరించారు.

• • •

16 వ తేదీ వుదయంనుండి యిప్పటివరకు (సాయంకాలం 5 గంటలకు) వర్షం ఎక్కువగా లేకపోయినా ముసురు పట్టినట్లు వుంది. ఈ వర్షం పంటకు లాభదాయకమని రైతులు అనుకుంటున్నారు.

తిరుపతి విద్యార్థుల శ్రీ త్యాగరాజస్వామి 6-వ వార్షికోత్సవం జూన్ నెల 9, 10 తేదులలో శ్రీ వి. యస్. వెంకటనారాయణ (హెడ్ మాస్టర్, మునిసిపల్ హైస్కూలు, తిరుపతి,) అధ్యక్షత క్రింద కోటకొమ్మలవీధిలో నున్న సెట్టివారి తోటలో జరుపబడింది. సంఘానికి శ్రీ జె. వి. శ్రీనివాసరావు అధ్యక్షులుగాను శ్రీ ఎ. వి. దీక్షితులు కవీసరుగాను ఎన్నుకోబడ్డారు.

మద్రాసులో గాంధీ మంటపం

విరాళాలకోసం రాజాజీ విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 18—మద్రాసులో గాంధీ మంటప నిర్మాణంకోసం విరాళాలిస్తున్న ప్రజల ఔదార్యాన్ని ప్రశంసిస్తూ నేడు శ్రీ సి. రాజగోపాలాచారి ఒక ప్రకటన చేశారు.

ఎవరిమట్టుకు వారు తమ విరాళాలను పంపడంతో తమ బాధ్యత తీరిపోయినట్టుగా భావించకూడదని, తమ బంధుమిత్రులను ప్రోత్సహించి, ఈ మంటప నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు పంపబడేటట్లు ప్రతిపౌరుడు శ్రద్ధ తీసుకోవాలని రాజాజీ ఉద్బోధించారు.

జాతి పిత అయిన గాంధీజీ పేర నిర్మింపబడే ఈ మంటపం త్వరలో పూర్తికావడానికి తోడ్పడడం ద్వారా పేదలకు ఆయన పట్లగల భక్తిప్రపత్తులను ప్రదర్శించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బళ్లారి మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

వరుసగా మూడు సమావేశాల హాజరుకాని కౌన్సిలర్ల సభ్యత్వం తొలగింపు

బళ్ళారి, జూన్ 19—మిస్టర్ అబ్దుల్ రజాక్, బళ్ళారి మాజీ చెయిర్మన్, బళ్ళారి మైసూరులో చేరాలనే కన్నడ నాయకులు కౌన్సిల్ సమావేశాలు మూటికి వరుసగా హాజరుకాని కారణాన వారిని కౌన్సిల్‌లోకి తిరిగి తీసుకొనడానికి చెయిర్మన్ శ్రీ దొడ్డబసప్పగారి అధ్యక్షతను సమావేశమైన బళ్లారి మునిసిపల్ కౌన్సిల్ నిరాకరించింది.

మరి ముగ్గురు సభ్యులు తిరిగి కౌన్సిలులోకి తీసుకోబడ్డారు.

ఈ సందర్భంలో శ్రీ రామ రాజగోపాల్ చెట్టిగారు ప్రతిపాదించిన తీర్మానంలో మిస్టర్ రజాక్ కౌన్సిల్‌కు విద్రోహకరమైన [illegible]లో పాల్గొంటున్నారని, బళ్లారి మునిసిపాలిటీని రద్దు చెయ్యవలసిందిగా మైసూరు ప్రభుత్వానికి సిఫారసు చేశారని పేర్కొన్నారు.

15 మంది కౌన్సిలర్లు తీర్మానానికి అనుకూలంగా వోటుచేశారు. అయిదుగురు కన్నడ కౌన్సిలర్లు వ్యతిరేకంగా వోటు చేశారు.

మిస్టర్ రజాక్‌సాహెబ్ చెయిర్మన్‌కు వ్రాసిన లేఖలో నోటీసులు సక్రమంగా జారీచేసిన కౌన్సిల్ సమావేశాలన్నిటికి హాజరైనానని, 1930 వ సంవత్సరం కౌన్సిల్ సభ్యుడుగా వుంటున్నానని, పరకెన్నడు సమావేశాలకు హాజరు కారణాన సభ్యత్వాన్ని కోల్పోలేదని జేశారు.

రు. 20,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 15,000
రన్నర్స్-అప్ రు. 5,000
(మూడు, అంతకంటె తక్కువ తప్పులకు)

	ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు నెం. 9	1 జవాబులు	2
1	మనం ఆచరించటంలో ___ ఎవరయినా ప్రశ్నించినప్పుడు మనం సాధారణంగా సాకులు చెవుతాము.	లక్ష్యముంచని	సాహసించని
2	తన అపజయాన్ని ___ భావించినప్పుడు అది, ప్రత్యర్థి యెడల మనం ఎక్కువ సానుభూతి చూపునట్లు చేయుట సంభవం.	ప్రయోజనకారిగా	నష్టదాయంగా
3	సర్వసామాన్యంగా, వాదం కోసమే వాదించే వ్యక్తులలో అత్యధికులు తమ తప్పును అంగీకరించుటకు ___	ఇష్టపడరు	ఒప్పుకోవాలి
4	ఏదైన ___ ఉంటాడని తలంచటంలో మనం పొరపడినట్లు తెలిసికొన్నప్పుడు మనం సాధారణంగా సంతోష విభ్రమాన్వితుల మవుతాము.	జాగరూకుడుగా	సహాయకి
5	యజమాని తమ మీద ___ చూపించునప్పుడు అది సాధారణంగా, న్యాయబుద్ధిగల పనివాళ్లను మరింత న్యాయబుద్ధి కలవాళ్ళను చేస్తుంది.	అవిశ్వాసం	అధిక విశ్వాసం
6	___ అంటే లక్ష్యంలేని వ్యక్తుల మీద మనకు అంతర్గతంగా మెప్పు ఉండటం సంభవం.	తెంపరులు	చీదరింపులు
7	పురుషులతో మైత్రి ___ నప్పుడు కూడ స్త్రీలు వాళ్ళమీద ఈర్ష్య చాలా విమర్శలు చేస్తుంటారు.	సంపాదించగోరు	ఉన్నట్టు కనిపించు
8	స్త్రీ మీద పురుషుడు ఎంత ఎక్కువ లక్ష్యముంచితే అతడు ఎక్కువ ___ తెలిసికోవచ్చును.	ఆమెను బాగా	తన మనస్సును
9	తప్పు చేసినందుకు ఒక వ్యక్తిని నిందించటంవల్ల అతడు దానిని ___ అని అనుకుంటే నిందించటానికి మనం రెండుసార్లు ఆలోచించటం సంభవం.	సందిగ్ధముగా ఉంటాడు	చాటుకు వదలాడు
10	తమ పిల్లలు తమ్ముళ్ళ ___ చేసినప్పుడు తల్లిదండ్రులు తామే తమను నిందార్హులు.	ఓడ్పుకోలేనివారిని	నిరాశపరుచుటను
11	నిందలు మోపేవాడే మరియొక నిందలు మోపేవాని ___ నిజంగా మెచ్చుకోగల్గుతాడు!	ఉద్దేశాలను	తప్పులను
12	యజమాని ఎంత ఎక్కువ పూర్వపద్ధతివాడైతే తన వ్యాపారంలో ___ అతడు అంత ఎక్కువ ఖండించవచ్చును.	తొందరపాటును	దుబారాను
13	యువకుడు ఎంత ఎక్కువ భావుకుడైతే తన భావిని గూర్చి అతడు అంత ఎక్కువ ___	భయపడును	తలబిగుసును
14	___ ఉన్నదని దేనినైనా మనం తలచినప్పుడు సాధారణంగా మన మాలాగే చెప్పేస్తాము.	అవివేకంగా	ఉల్లాసకరంగా
15	ఏదీ పట్టించుకోని వ్యక్తులు ___ తరుచు ఎక్కువ ప్రాముఖ్య మివ్వరు.	కలహాలకు	ప్రశంసలకు
16	తన పని చేయుటానికి ___ బడవలసినవాడు ఎప్పటికీ మంచి పనివాడు కాడు.	తిట్టు	బుజ్జగింప
17	ఇతరుల ___ విషయంలో విసుగు చెందటమనేది తరుచు ఎంత సులభం!	విధియు	తంత్రం
18	___ పద్ధతిలో హెచ్చింపు కొరకు విజ్ఞప్తి చేయబడి నప్పుడు, దానిని యజమాని త్రోసివుచ్చునట్లు చేయుట అవకాశముండును.	దేవురించే	కృత్రిమమైన

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. అసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల వరుసకు ఎదురు చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగా వ్రాసి పంపవచ్చును.

ముగింపు తేది 6-7-54 శనివారము
సా. 4 గం,లు లోకల్ ఎంట్రీపెట్టెల్లో వేయడానికి
సా. 6 గం,లు పోస్టులోపంపే ఎంట్రీలకు

పోస్టులో పంపే ఎంట్రీలు “ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 9, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు మద్రాసు-2” అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు:
ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు క్రాస్ చేసి పంపవలెను లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ 10-7-54 ఆంధ్రప్రభ దినపత్రికలోను, 10-7-54 జనశక్తి లోను ప్రకటించబడును. బహుమతుల జాబితా ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రికలో 4-8-54 తేదీ నాడున్నూ, జనశక్తి వార పత్రిక లో 1-8-54 తేదీ నాడున్నూ, దినమణి కదిర్ లో 8-8-54 నాడున్నూ ప్రకటించబడును.

నెం. 9 — నేను దినితో

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డు నగదు రశీదులు — నెం. ....
రు. .... అ. .... విలువగలవి జతపరచి పంపుచున్నాను

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ....
ఇంటిపేరు
చిరునామా ________

పై ముద్రించిన “క్లూస్” ఇంగ్లీషు స్క్వేర్‌వర్డునుండి తర్జుమా చేయబడినవి. ఇంగ్లీషు క్లూసులోవున్న భావాన్ని భాషాంతరీకరణంలో వ్యక్తీకరించడానికి శక్తివంచనలేకుండా ప్రయత్నించబడింది.

రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు

శ్రీనగర్ సమావేశ లక్ష్యంపై

శ్రీ తిమ్మారెడ్డి వివరణ

కర్నూలు, జూన్ 19—కేంద్రంలోను, రాష్ట్రాలలోను వ్యవసాయదారుల సంస్థలను నెలకొల్పే విషయం గురించి, వ్యవసాయవస్తువులకు సహకార ప్రాతిపదికపై మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించేనిమిత్తం సమర్థమైన అఖిలభారత సంస్థ నొకదానిని నెలకొల్పేవిషయం గురించి వచ్చేనెల శ్రీనగర్‌లో జరుగగల రాష్ట్ర వ్యవసాయమంత్రుల సమావేశంలో పరిశీలించబడుతుంది.

ఈ సమావేశాన్ని ఇండియా వ్యవసాయశాఖామంత్రి డాక్టర్ పి. యస్. దేశముఖ్ ఏర్పాటుచేశారు రాష్ట్ర వ్యవసాయ మంత్రులు తమతమ రాష్ట్రాలనుంచి కార్యకుశలురైన కొంతమంది వ్యవసాయదారులను ఈ సమావేశానికి తోడ్కొని రావాలని ఆయన సూచించారు. అఖిలభారత వ్యవసాయదారుల సంస్థస్థాపనకిది దోహదమిస్తుందని ఆయన పేర్కొన్నారు.

అఖిలభారత వ్యవసాయదారుల సంస్థను, అఖిలభారత వ్యవసాయదారుల మార్కెటింగ్ సొసైటీని నెలకొల్పడానికి ముందుగా అఖిలభారత వ్యవసాయదారుల సమావేశాన్ని జరిపే నిమిత్తం ఈ సమావేశం ఒక కార్యక్రమాన్ని రూపొందించగలదని తెలుస్తున్నది

రాష్ట్రాలలో భూస్వామ్య సంస్కరణ విధానాల అమలునుగురించి, వ్యవసాయనికి సంబంధించినంతవరకు కమ్యూనిటీ ప్రాజెక్టులనుగురించి, జాతియ విస్తరణకార్యక్రమాలనుగురించి, గోసదనాలలో జరుగుతున్న కృషిని గురించి వ్యవసాయ విషయాలను వ్యవసాయదారులకు తెలియజెప్పే విషయం గురించికూడా శ్రీనగర్ సమావేశంలో చర్చింపబడుతుంది.

వ్యవసాయదారులకు అవసరమయ్యే వస్తువుల క్రయ, విక్రయాలకు, వ్యవసాయ వస్తువుల క్రయ విక్రయాలకు ఒక అఖిలభారత సంస్థను నెలకొల్పడం అత్యావశ్యకమని ఇండియా వ్యవసాయ మంత్రి రాష్ట్ర వ్యవసాయ మంత్రులకు గట్టిగా తెలియజేసినట్టు తెలుస్తున్నది.

తనతోపాటు ఆంధ్రరాష్ట్రం నుంచి కొంతమంది వ్యవసాయదారులను ఈ సమావేశానికి తోడ్కొని వెళ్ళగలనని మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు నేడు తెలియజేశారు.

దేశ వ్యవసాయచరిత్రలో ఈ సమావేశం ఒక ముఖ్యఘట్టం కాగలదని, ఇంతవరకు అసంఘటితులుగా వున్న వ్యవసాయదారులు యికముందు కేంద్రరాష్ట్ర సంస్థలకింద సుసంఘటితులు కానున్నారని, తాము ఉత్పత్తిచేసే సరకులను వారు తమకు ప్రయోజనకరంగా దేటట్టు సహకార సంస్థలద్వారా విక్రయించుకోవచ్చునని, ఇప్పుడు అమలులోవున్న పద్ధతికింద కొనుగోలుదార్లు ఎక్కువ ధరలు చెల్లిస్తున్నా ఆ సొమ్ము వ్యవసాయదారులకు దక్కడంలేదని శ్రీ తిమ్మారెడ్డిగారు పేర్కొన్నారు.

వ్యవసాయ వస్తువుల ధరలు క్రమంగా పడిపోతున్న ఈ తరుణంలో వ్యవసాయదారులు సహకార ప్రాతిపదికపై యిటువంటి మార్కెటింగ్ సొసైటీలను యేర్పాటు చేసుకోవడం అవసరమని ఆయన అన్నారు.

ఇప్పటివరకు ధరలు హెచ్చినప్పుడు మాత్రమే ప్రభుత్వం జోక్యంచేసికొనేదని, డాక్టర్ పి. ఎస్. దేశ్‌ముఖ్ కృషివల్ల ధరల తగ్గింపుజరిగినప్పుడుకూడా వ్యవసాయదారులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యతీసికొంటున్నదని ఆయన అన్నారు.

పాశ్చాత్యదేశాలలో ధరలను వ్యవసాయదారులే నిర్ణయిస్తారని, ఇండియాలో వ్యాపారస్థులు నిర్ణయిస్తున్నారని, ఇందువల్లనే మనదేశంలో ధరలు నిలకడలేకుండా వుంటున్నాయి అని అన్నారు వేరుశెనగ ధర కిందటి సంవత్సరం మణుగుకు పదిరూపాయలుండే ఈ ఏడు నాలుగు రూపాయలు మాత్రమే వున్నదని ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు జిల్లాలో వేరుసెనగ పంట

బాగా పండిందని

శ్రీ తిమ్మారెడ్డిగారి ప్రకటన

కర్నూలు, జూన్ 19—నెల్లూరు జిల్లాలో వేరుసెనగపంట పెట్టిమాస్తే బాగా పండిందని వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు నేడిక్కడ వక్కాణించారు. ప్రస్తుతం వేరుసెనగ ధరచాలా తక్కువగా వున్నందువల్ల రైతులకు నిరుత్సాహం కలుగుతున్నదని, సరసమైనధరలు పలికితే వేరుసెనగ యిప్పటికంటె ఎన్నో రెట్లు ఎక్కువగా పండించబడగలదని ఆయన అన్నారు.

రెండవ పంట కింద వరి పండించడానికి అవకాశమైనంత నీరు వేరుసెనగ పండించ[illegible] అవసరం లేదని, దీంట్లోవున్న సులావుని కూడా ఆయన పేర్కొన్నారు.

కర్నూలులో ఆరోగ్య ప్రదర్శనశాల ఏర్పాటు

కర్నూలు, జూన్ 19—ఆంధ్ర గవర్నరు సూచనపై కర్నూలు పురపాలక సంఘంవారు పట్టణంలో హెల్తు మ్యూజియం ఏర్పాటుగాను నాలుగు వేల రూపాయలను మంజూరు చేశారు పట్టణంలో కేంద్రంగావుండే భవనంలో ఏర్పాటు కాగల ఈ మ్యూజియంలో ఆరోగ్య విషయాలపై ప్రజలకు తగు సూచనలు, సలహాలు చెప్పే ఏర్పాట్లు జరగగలవని, వ్యాధుల నివారణకు సంబంధించిన పటాలు, బొమ్మలు, గ్రాఫులు వగైరాలు ప్రదర్శింపబడగలవని తెలుస్తున్నది. ఆంధ్ర ప్రభుత్వం కూడా ఆర్థిక సహాయమిస్తున్న ఈ మ్యూజియంకు త్వరలోనే ప్రారంభోత్సవం జరిగగలదట కూడా.

నిరుపేదలకు రిజర్వు ఫారెస్టు భూముల పంపకం

గుంటూరుజిల్లా బంజర్ల మహాసభ విజ్ఞప్తి

రేపల్లె, జూన్ 18 — "ఏళ్ల తరబడి పెద్ద భూస్వాముల,ధనవంతుల ఆక్రమణలో వున్న వందలకొలది ఎకరాల బంజరు భూములను ముందుగా స్వాధీనపరుచుకొని, భూమి లేని పేదలకు పంపిణీ చేయనియెడల బంజరు భూముల సమస్యను సక్రమంగా, శాశ్వతంగా పరిష్కరించడం సాధ్యం కాదు." అని శాసన సభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు ఇచ్చట జరిగిన గుంటూరు జిల్లా బంజరు భూముల మహాసభకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో చెప్పారు.

సభకు వివిధ ప్రాంతాల నుంచి సుమారు అయిదువేల ప్రజలు హాజరైనారు. బంజరు భూముల పంపిణీలో ప్రత్యేకంగా కృషిచేస్తున్న స్థానిక న్యాయవాది శ్రీ బలిజేపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సభకు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పి.వి.జి. రాజు (యం. ఎల్. ఎ.), శ్రీ ప్రగడ కోటయ్య (యం. ఎల్. ఎ), శ్రీ యం. వి. సుబ్బారెడ్డి (యమ్ ఎల్. ఎ), శ్రీ కె. యస్. తిలక్ (యమ్. పి.) గార్లు వేదికపై ఆసీనులైనారు. స్థానిక ప్రజా-సోషలిస్టులు ఈ సభను ఏర్పాటు చేశారు.

శ్రీ ప్రగడ కోటయ్యగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"గుంటూరు జిల్లాలో 48 వేల ఎకరాల బంజరు భూమి కలదు. ఇందులో 12 వేలు రొంపేరులో కలదు. ఈ రొంపేరు భూముల సక్రమపంపిణీకి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోనే నేను కృషి ప్రారంభించాను. పార్టీ ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులు అక్కడ చాలా తగాదాలు లేవదీశారు. 12 వేల ఎకరాలను 9 వేల మంది ఆక్రమించారు ఇంతకాలం శ్రమపడి ఎలాగైతేనేమి, బంజరు భూములను పేదలకు ఉచితంగా పంచటానికి ఆంధ్ర ప్రభుత్వం చేత అంగీకరింపచేయ గలిగాము రొంపేరు భూముల పంపిణీకి ఆంధ్రప్రభుత్వం క్రిందటి నెలలోనే అనుమతించింది. కనుక బంజర్ల పంపకం విధానంలో ప్రాథమిక దశను మనం విజయవంతంగా అధిగమించగలిగాము. కాగా, మొత్తం బంజర్లు అన్నిటినీ సక్రమంగా సర్వే చేయించి చురుకుగా సబ్‌డివిజన్లు చేయించి, భూములు లేని నిరుపేదలకు సవ్యంగా పంపిణీ జరిగేటట్లు చేయాలి. ఈ పని అంతా జిల్లా కలెక్టర్లు, వారి తాబేదార్లు చెయ్యాలి. కాని, ఇతర బాధ్యతలలో మునిగి తేలుతున్న జిల్లా కలెక్టర్లకు ఈ బాధ్యత కూడా అప్పగిస్తే, బంజర్ల సమస్యాపరిష్కారం ఇంకా కొన్ని తరాలు వాయిదా పడటం తథ్యం.

"అందువలన ఈ బంజర్ల పంపకానికి, కలెక్టరు అధికారాలు కలిగిన జిల్లాకు ఒక డిప్యూటీ కలెక్టరును నియమించాలి. సర్వేయర్లు వగైరా తగినంత సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాలి. నిరుపేదలు మాత్రమే ఈ బంజర్లను సాగుచేయవలసి వుంటుందనే సంగతి మనం గుర్తు ఉంచుకోవాలి. అందువలన పెద్ద పద్ధ ప్రయోగాలతో ఏర్పాటుచేసే 'కాలనైజేషన్ స్కీము'ల వలన ఆశించినంత ప్రయోజనం ఆచరణలో పొందలేము. కనుక, ముందుగా నీటివసతులు వగైరా వ్యవసాయ సౌకర్యాలు ప్రభుత్వం సమకూర్చాలి. మెజారిటీ నిర్ణయాలు అమలు జరుపవలసిన సహకార సంఘాలవలన మైనారిటీ పేదలకు అపకారం, అన్యాయం జరుగగల అవకాశం వున్నది. కనుక, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వగైరాల సేకరణ, సప్లయిలకు మాత్రమే సహకార సంఘాల అవసరం పరిమితమై వుండాలి.

"ఇన్ని ఏర్పాట్లు చేసినా మరొక గట్టి చిక్కు వున్నది: ఏళ్లతరబడి వందల కొలది ఎకరాల బంజర్లు కొద్ది ధనిక భూస్వాముల ఆక్రమణలో వున్నవి. ఈ ఆక్రమణలు ప్రత్యేక ఆర్డినెన్సు అయినా జారీ చేసి ప్రభుత్వం పూర్తిగా తొలగించాలి; లేనియెడల బంజర్ల సమస్య న్యాయంగా, శాశ్వతంగా పరిష్కరింపబడజాలదు దున్నేవానికే భూమిపై హక్కు ఉండితీరాలి ఇన్నిచేసినా, దరఖాస్తు చేసినంత మాత్రాన అందరికీ చాలినంత బంజరు లభ్యం కావటం అసాధ్యం కనుక ప్రారంభంలోనే అతి ఆశలను పెంచుకొని, తరువాత ఆశించినంత ఫలితం కలుగక నిరాశ చెందటం భావ్యం కాదు

"పెక్కు చిక్కులతో కూడుకున్న ఈ బంజర్ల సమస్యను కమ్యూనిస్టుల వంటి రాజకీయ పార్టీలు తమ పార్టీ ప్రయోజనాలకోసం వినియోగించుకోవటం సంభవం. ఇందువలన అనేక తగాదాలు ప్రారంభం అవుతాయి కనుక ఈ బంజర్ల పంపకం అరిచేతిలో వైకుంఠమని పేరాశ పెట్టుకొనవద్దు ప్రశాంత వాతావరణంలో న్యాయమైన పద్ధతులతో ఈ బంజరు భూముల సమస్య పరిష్కరించటానికి అన్నిపార్టీలు, ప్రజలు సమైక్యంగా పూనుకోవాలి. అప్పుడే దేశం, ముఖ్యంగా ఆంధ్రదేశం సుభిక్షం అవుతుంది."

అనంతరం జయజయ ధ్వానాల మధ్య ప్రజా-సోషలిస్టు కార్యదర్శి శ్రీ పి. వి. జి రాజుగారు ఇలా ఉపన్యసించారు:

"కమ్యూనిస్టులు 5 ఎకరాలు ఇస్తామని ఎన్నికలలో ప్రచారం చేశారు. సోషలిస్టులు 12½ ఎకరాలకు తగ్గకుండా 30 ఎకరాలకు మించకుండా భూమిని అందరికీ పంచాలన్నారు కాంగ్రెసువారు ఇంతవరకు ఒక నిర్ణయానికి రాలేకపోయినారు. ఇప్పుడున్న బంజర్లు దేశంలోని పేదప్రజలు అందరికీ సరిపోవు అందువలన రాజకీయ పార్టీల పక్షపాత ధోరణివలన బంజర్ల పంపకంలో నిరుపేదలకు అన్యాయం జరుగకుండా చూడాలి కనీసం ఈ బంజర్లపంపకంలోనైనా రాజకీయ పార్టీలు తమ పార్టీ ప్రయోజనాలకై పాకులాడక సమైక్యంగా కృషి చెయ్యాలి.

"ఆంధ్రదేశంలో సుమారు 12 లక్షల బంజర్లు ఉన్నాయి. ఈ బంజరుఅంతా సాగుకు లాయకు అయినది కాదు. కనుక ముందుగా నీటివసతులు వగైరాలు కల్పించి ప్రభుత్వం ఈ బంజర్లను వ్యవసాయానికి అనుకూలంగా ఏర్పాటు చెయ్యాలి. కాగా, ప్రస్తుతం అమలులోవున్న భూఖామందు విధానమే చాలా అనర్థదాయకంగా ఉన్నది. పట్టణాలలో ఇతర వృత్తులలో ఆర్జించిన ధనవంతులు, తమ ధనాన్ని పల్లెలలోని భూములను కొనటానికే వెచ్చిస్తున్నారు. ఇందువలన, పల్లెలలో స్వయంగా వ్యవసాయం చేసుకొనే రైతు జీవితం దుర్భరమై, పట్టణాలలోని ధనికులు భూఖామందు లవుతున్నారు.

"కష్టపడేవారికి ఫలితం దక్కని ఈ పాత పద్ధతికి అవసరమైతే, ఆర్డినెన్సు ద్వారానైనా, వెంటనే స్వస్తి చెప్పాలి. అప్పుడే భూమిపంపకం విధానం జయప్రదమౌతుంది పల్లెలలోని భూములు కొనటానికి వీలులేని ధనిక భూస్వాముల ద్రవ్యం, వివిధ ప్రణాళికలకు అప్పుగాను, రాబడి పన్ను రూపంలోను ప్రభుత్వం రాబట్టాలి. ఇది ఉభయ తారకమయిన మార్గం. ఇందుకు ఒక సమగ్ర శాసనం చెయ్యాలి. అప్పుడే దేశం సౌభాగ్యవంతం అవుతుంది."

శ్రీ రాజుగారు- ఇంగ్లీషులో చెప్పిన పై ఉపన్యాసాన్ని పార్లమెంటు సభ్యులు శ్రీ కె యస్. తిలక్‌గారు తెనుగులోనికి తర్జుమా చేశారు,

అనంతరం శ్రీ నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు (ఎమ్. ఎల్ ఏ, గుంటూరు) గారు మాట్లాడుతూ ఈ బంజర్ల సమస్య చాలా పురాతనమైనదని, ఈ మధ్య రాజకీయ వాదితులు ఈ బంజర్లను అనుభవించుటకు ప్రయత్నించి, సమస్యను మరింత అధ్వాన్నం చేశారనీ, ప్రభుత్వమే స్వయంగా అన్ని పనులూ పూర్తిచేసి బంజరు భూముల పట్టాలు తమ చేతిలో పెట్టుతుందని ఎదురు చూడటం వలన ప్రయోజనం లేదనీ, దరఖాస్తుదారులే సమైక్యంగా ముందడుగు వేసి, హద్దులు నిర్ణయించుకొని, సాగు చేయటం ప్రారంభించాలనీ అప్పుడు ప్రభుత్వం సులువుగా ఆర్డర్లు వేయగలదనీ వివరించారు.

తరువాత శ్రీ యమ్ వి సుబ్బారెడ్డిగారు మాట్లాడుతూ, దున్నేవానికే భూమిపై హక్కు ఉండాలనీ, పెద్ద భూస్వాముల ఆధీనంలో ఉన్న వేలకొలది ఎకరాల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఉచితంగా వ్యవసాయ కూలీలకు పంచిపెట్టాలనీ, నిరుపేదల ఋణబాధను నివారించుటకు ప్రభుత్వం వెంటనే ఋణ విమోచనచట్టం అమలు జరపాలనీ, సమష్టి వ్యవసాయ సంఘాల ద్వారా ఎరువులు, వ్యవసాయ పనిముట్లు విరివిగా ప్రభుత్వం సప్లయిచేసి బంజర్లసాగుకు ప్రోత్సహించాలనీ సూచించారు.

శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తమ అధ్యక్షోపన్యాసంలో గుంటూరు జిల్లాలోని బంజర్ల పంపకం విషయమై ఇప్పటివరకూ జరిగిన కృషిని వివరిస్తూ, దరఖాస్తుదారులందరికీ సక్రమంగా బంజర్లు వెంటనే పంపిణీ చేయుటకు అందరూ తమతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇంతకుముందు జరిగిన ప్రతినిధుల సమావేశంలో క్రింది తీర్మానములు ఆమోదింపబడినవి:

"గుంటూరుజిల్లాలోని రిజర్వు ఫారెస్టు ఏరియాలలోని సాగుకు లాయికీ అయిన ప్రదేశాన్ని రెవిన్యూ బంజరులుగా మార్చి భూమిలేని పేదలకు వుచితంగా యివ్వవలెనని కోరారు.

బంజర్లుగా వున్న పెద్దపెద్ద బ్లాకులలో కేంద్ర ప్రభుత్వం కాలనైజేషన్ స్కీమును అమలుపరచి, గ్రామాలు ఏర్పరచి, భూములు బాగుచేయించి, నీటివసతులు కల్పించి పేదవారికి ఆ బ్లాకులు మంజూరు చేయించవలసినదిగా సూచించారు.

ఈ విధంగా ఏర్పరచిన కాలనీలకు ఇచ్చిన భూములను సాగుచేసుకొనుటకు పరపతి సంఘాలద్వారా వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు వగైరా ఇవ్వవలసినదిగా అర్థించారు.

కాలనైజేషన్ స్కీము క్రింద ప్రజలకు ఇచ్చే భూములను స్కీము ఆరంభమైనది మొదలు పదేళ్ళవరకు శిస్తు వసూలు చేయకుండాను, సముద్ర ప్రాంతాలలో ఏర్పాటుచేసే కాలనీలకు సముద్రపుతీరం అడవులలోని గడ్డి, తాటాకు, వంటచెరుకు, గవ్వగుల్ల వగైరాలను వినియోగించుకొనడానికి, అమ్ముకొనడానికి సమంజసమైన మొత్తాలకు కౌలుకు యివ్వవలెనని, భూఖామందులు ఆక్రమించిన భూములను ఆర్డినెన్స్ ద్వారా విడగొట్టి, అట్టి భూములను ఆ ప్రదేశంలో వున్న ఎకరం లోపు బీద ప్రజలకు పంచిపెట్టవలెనని, భూమిలేని గ్రామోద్యోగియులకు గ్రామ నౌకర్లకు వారు నౌకరీ చేసే గ్రామాలలోని బంజరులలో వారికి ప్రాధాన్య మివ్వవలెనని విజ్ఞప్తి చేశారు.

లోగడ సొసైటీలుగా రిజిస్టర్ అయి, భూములు మంజూరు అయిగాని, మంజూరు, గాక గాని పనిజరగని సొసైటీలను రద్దుచేసి ఆ సొసైటీలలోని సభ్యులలో భూమిలేని, వారిని కాలనైజేషన్ స్కీములో చేర్చవలెనని లంక భూములకు రిజిస్టర్ అయిన సొసైటీలకు భూములకు పట్టా లివ్వవలెనని సదరు భూములు నదీపాతము అయినచో అట్టి నష్టమునకు ప్రభుత్వ బాధ్యతలేకుండా పట్టాలు ఇవ్వవలెనని అర్థించారు.

లంకభూములలో సాగుకు లాయికైన భూములను కూడా చేర్చి పట్టాలు యివ్వవలెనని, జిల్లాలో తాలూకాలో వున్న బంజరుభూములు ఆ తాలూకాలోని భూమిలేని పేదలకు పంచిపెట్టగా మిగిలినది పక్క తాలూకా ప్రజలకు ఇవ్వవలెనని సూచించారు

బంజరుభూముల పంపకంలో వెంట

భూమికూడా లేనివారికి ముందుగా ఇవ్వవలెనని, భూమిలేని రాజకీయబాధితులకు బంజర్లు మంజూరు చేయవలెనని కోరారు. ఆంధ్ర ప్రభుత్వం ఉచితంగా బంజరులను భూమిలేని నిరుపేదలకు యిచ్చుటకు నిర్ణయించినందులకు ప్రభుత్వాన్ని అభినందించారు.

వృత్తిలుపోయిన మాజీ గీతపనివారియెడల సానుభూతిని చూపుతూ, జిల్లా బంజరు భూముల పంపకం విషయంలో తగు కృషి చేయుటకు శ్రీ బలిజేపల్లి వెంకటసుబ్రహ్మణ్యం (వకీలు, రేపల్లె), శ్రీ అనగాని భగవంతరావు (వకీలు, రేపల్లె), శ్రీ సింగం బసవపున్నయ్య (వకీలు,రేపల్లె). గార్లను కమిటీగా నియమిస్తూ ప్రతి తాలూకానుంచి ఒక్కొక్క సభ్యుని కమిటీలో కో-ఆప్టు చేసుకొనడానికి ఏ కమిటీకి అధికారమిస్తూ తీర్మానించారు.

అసెంబ్లీ నిర్ణయం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీయగలదని హెచ్చరిక

రేపల్లె, జూన్ 17—మాజీ కల్లు గీత పనివారి సత్యాగ్రహోద్యమం పట్ల సానుభూతిని ప్రకటిస్తూ ఆంధ్రరాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

ఆంధ్రరాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం 15, 16 తేదీలలో రేపల్లెలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (యం. పి) గారి అధ్యక్షతను జరిగింది పార్టీ కార్యదర్శి శ్రీ పి. వి. జి. రాజు (ఎమ్. ఎల్. ఏ.), శ్రీ ఎ. చక్రధర్, శ్రీ బి. రత్నసభాపతి (సహాయ కార్యదర్శులు), నల్లారెడ్డి నాయుడు, (యమ్. పి. శ్రీ యమ్) వెంకటసుబ్బారెడ్డి (యం. యల్. ఏ.), శ్రీ యస్.వి. యల్. నరసింహారావు (యం. యల్. ఏ), శ్రీ నన్నపనేని వెంకటరావు(మునిసిపల్ చెయిర్మన్, తెనాలి), శ్రీ భూపతి కోటేశ్వరరావుగార్లు, ప్రత్యేక ఆహ్వానంపై మరికొందరు కార్యవర్గ సమావేశానికి హాజరైనారు.

పార్టీ సభ్యులు శ్రీ యస్. సాంబశివరావు గారి మరణానికి విచారిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

వ్యక్తిగతమైన హోదాలో దుగ్గిరాల నియోజకవర్గంలోని ప్రజా-సోషలిస్టు సభ్యులు కృషికార్ లోక్‌పార్టీ అభ్యర్థిని బలపరచవచ్చునని తీర్మానించారు.

ఫ్రెంచి సామ్రాజ్యవాదులను తరిమికొట్టి విముక్తి పొందిన యానాం ప్రజల వీరోచిత చర్యను అభినందించారు.

ఆంధ్ర అసెంబ్లీ మద్యనిషేధ సమస్యపై చేసిన నిర్ణయంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలన అసెంబ్లీ సర్వ స్వతంత్ర అధికారాన్ని త్రోసిరాజా చేసే ప్రమాదకరమైన ఆచారం ఏర్పాటు కాగలదని హెచ్చరించారు. కనుక, రామమూర్తి కమిటీ రిపోర్టుపై అసెంబ్లీ నిర్ణయాన్ని తక్షణమే అమలు జరపవలసినదిగా కోరారు.

చిలకలూరిపేట లోని పొగాకు కార్మికుల కోసం 21 రోజులు నిరశనదీక్ష సాగిస్తున్న శ్రీ వి. యల్. సుందరరావుగారి దీక్ష పట్ల ఆందోళనను తెలియజేస్తూ, వారి దీక్ష విరమింప జేయుటకు, కార్మికుల కనీస కోర్కెలు తీర్చుటకు కృషి చేయవలసినదిగా శ్రీ చక్రధర్, శ్రీ యస్. వి. యల్. నరసింహారావు (యమ్. ఎల్. ఎ) గార్లను ఆదేశించారు.

దుగ్గిరాల బై-ఎలెక్షన్

పదివేల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి విజయం తప్పదని

డిప్యూటీముఖ్యమంత్రి ఆశాభావం

తెనాలి, జూన్ 19—దుగ్గిరాల బై-ఎలెక్షన్ సందర్భంలో నిన్న అర్ధరాత్రి కతేవరంలో జరిగిన సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, మూడు రోజులుగా తాను ఈ నియోజక వర్గంలో పర్యటిస్తూ బహిరంగ సభలలో ప్రసంగిస్తున్నానని, ఎక్కడ బట్టినా ప్రజలు తన కిస్తున్న స్వాగతానికి ఆనందభరితుడనైనానని తెలియజేశారు.

పదివేల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి ఈ బై-ఎలెక్షన్‌లో విజయంపొందడం తథ్యమని, వోటర్లందరు కాంగ్రెస్ అభ్యర్థికే తమ వోట్లు చకచక వేయవలసిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు కమ్యూనిస్టుల దుశ్చర్యలను విమర్శిస్తూ ప్రసంగించారు.

రేపల్లె, జూన్ 18—ప్రఖ్యాత వణిక్ప్రముఖులు, దేవాలయాది సత్సంస్థాప్రతిష్ఠాపకులు, దానశీలురు, ఉన్నత పాఠశాలా సంస్థాపకులు రేపల్లె తాలూకా, ధూళిపూడి గ్రామవాస్తవ్యులు శ్రీ తడవర్తి బాపయ్య శ్రేష్ఠిగారు ఈ నెల 7 వ తేదీ రాత్రి విష్ణు సాయుజ్యం పొందారు. ఈయన తన స్వార్జితమైన సుమారు రెండు లక్షల రూపాయలు దానధర్మాలకు వినియోగించారు. ఈయన ధూళిపూడి గ్రామంలో అన్నసత్రం, దేవాలయం, విద్యాలయం, విద్యార్థి భోజనవసతి గృహం, పాంథ గృహములను నిర్మించారు. ఈయన వయస్సు 76 సంవత్సరాలు ఈయన మరణం రేపల్లె తాలూకాకు ఒక తీరని లోటు ఈయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలరు

మద్రాసు, జూన్ 14—మద్రాసు ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఇలా ప్రకటిస్తున్నారు:—

మద్రాసు ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్యశాఖవారి అజమాయిషీ కింద నడుపబడుతున్న సాంకేతిక విద్యాసంస్థలలో విద్యార్థులు ఎట్టి రుసుం చెల్లించకుండా ప్రవేశించవచ్చు. దరఖాస్తులు పంపుకొనడానికి ఆఖరు రోజుగా జూన్ 24 వ తేదీ నిర్ణయించబడింది.

బంజరుల పంపకం

అన్యాయాలు జరగకుండా అధికారులు శ్రద్ధ వహించడం అవసరమని సూచన

గుంటూరు, జూన్ 18—శ్రీ బాచిన సుబ్బారావుగారు ఇలా వ్రాస్తున్నారు:

"రొంపేరు బంజర్ల పంపకానికి నిర్దేశించిన సూత్రాలను రాష్ట్రం అంతటా గల బంజర్లకు వర్తింపజేయడమే ఆంధ్ర మంత్రివర్గం మొన్న చేసిన నిర్ణయానికి ప్రాతిపదిక యని చెప్పవచ్చును. అయితే, ప్రణాళిక ఎంత నిర్దుష్టంగా వున్నప్పటికీ ప్రభుత్వం ఎంత సదుద్దేశ్యంతో నిర్ణయాలు చేసినప్పటికీ సత్ఫలితాలకు బదులు ఆచరణలో దుష్ఫలితాలు కలగగలవన్న సంగతి కంట్రోల్స్, మద్యనిషేధం చట్టాల విషయంలో మనం చూచాము బంజర్ల పంపకం ప్రణాళికవలన ఆశించిన సత్ఫలితాలు సిద్ధించాలంటే, అది అందుకు అనుసరించబడే కార్యవిధానంపైన, నియమించబడే ఉద్యోగులమీద హెచ్చుగా ఆధారపడి వుంటుంది.

"కరణాలు, తదితర రెవిన్యూ ఉద్యోగుల పేచీలకు, లంచాలకు నిలయమైన యిప్పటి నియమ నిబంధనలు పూర్తిగా రద్దుచేసి ఆశయానికి అనువుగా, వివాదాలకు ఆస్కారం లేకుండా కొత్త పద్ధతిని రూపొందించవలసి వున్నది. పీటి నియమాలు పాటిస్తూ, శక్తి సామర్థ్యాలు గల ఉద్యోగులనే యిందుకు నియమించుట గూడా ముఖ్యం.

"బంజరు భూములను ప్రధానంగా రెండు రకాలుగా విభజించవచ్చు. అధికార రహితంగా యిదివరకే ఆక్రమించబడిన బంజరు భూములు ఒకరకం. జనభా వత్తిడి హెచ్చుగావుండి, సారవంతమై ముఖ్యంగా మాగాణి సాగుకు నీటివసతి లభ్యమయే అవకాశాలుగల బంజర్లు యిదివరకే ఆక్రమించబడి వున్నవని తలంచవచ్చు. ఇలాంటి భూములను ఆక్రమణల మూలంగా వారి హక్కు భుక్తాలు స్థిరపరచుకొనుటకు ఆయా ప్రాంతాల పేదప్రజల మధ్యనే వివాదాలు గూడా ఏర్పడియున్నవి.

"యుద్ధకాలంలో ప్రభుత్వం తలపెట్టిన అధికాహారోత్పత్తి విధానం క్రింద ఈ ఆక్రమణలకు అధికారముద్ర గూడా లభించింది అయితే, ఆ నాటి ప్రభుత్వానికి భారీయెత్తున బంజర్లను పేదలకు అమరకం చేయాలనే అభిప్రాయం లేనందున ఎప్పటికప్పుడు పరస్పర విరుద్ధమైన తాత్కాలిక ఉత్తర్వులను జారీ చేశారు ఇందువలన ఈ భూములన్నీ స్థానికాధికారుల అభీష్టాలకు, లంచాలకు వదలి వేయబడినట్లయింది కనుకనే గత 10 ఏళ్ళ నుంచి ఈ బంజరు భూముల ఆక్రమణలకు ఏ క్రమమూ, విధానమూ లేకుండా జరిగింది ఇద్దరు లేక ఎక్కువమంది ఈ పదేళ్ళలో ఒకే భూమిని వేరువేరు సంవత్సరాలలో ఆక్రమించుకుంటూ, ఒకరివలన మరొకరు తరిమివేయబడుతూ, భూమిమీద తమకే హక్కు గలదని ఎవరికివారు వాదించుకుంటున్నారు ఇందులో ఏ ఒక్కరికో హక్కుగలదని చెప్పి మిగతా వారిని రిక్తహస్తాలతో పంపివేస్తే అంతకంటే అన్యాయం మరొకటివుండబోదు ఒక క్రమం, పద్ధతి లేకుండా జరిగిన ఈ ఆక్రమణలను క్రమబద్ధంగా సర్దుబాటుచేసి చట్టసమ్మతం చేయడమే ఇప్పుడు జరుగవలసి వున్నది ఎంతో నైపుణ్యంతో, వివేకంతో ఏ ఒక్కరికి అన్యాయం జరుగరాదన్న ధర్మచింతతో యిలాంటి సమస్యలను పరిశీలించవలసి వున్నది.

"ఇప్పటివరకు ఎవరి ఆక్రమణలలో లేని బంజర్లను మరొక తరగతిగా చూడవచ్చును ఈ తరగతి భూముల పంపకం సులభసాధ్యంగా కనుపించినప్పటికీ ఆక్రమణలలో పోటీ ఏర్పడకముందే ఏ భూములు ఎవరికి కేటాయించాలో నిర్ధారణ జరుగవలసి వున్నది లేనట్లయితే, ఒకే భూమిని ఒకరికంటె ఎక్కువమంది ఆక్రమించుకొని ఏవో రకమైన హక్కును సృష్టించుకొని, తీరని చిక్కులకు దారితీసే ప్రమాదం కలిగించగలరు. రాష్ట్రమంతటా బంజర్ల పంపకం పూర్తియగువరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రత్యేకశాఖను నియమించి, అధికారుల అజమాయిషీ కింద చురుకుగా కార్యక్రమాన్ని జరిపించడం ఎంతైనా అవసరం. ఏదైనా ప్రత్యేక కారణం వుంటే తప్ప ఏ గ్రామంలోని బంజర్లు మొదట ఆ గ్రామస్థులకు, తర్వాత ఆ ప్రక్క గ్రామాలకు మాత్రమే యిప్పించుట అన్ని విధాల ఉత్తమం.

"బంజర్ల పంపకం ఎంత ముఖ్యమో, పంపకమైన భూములకు లాభదాయకంగా సాగు చేయు వసతులు కల్పించుట గూడా అంత ముఖ్యమే. ఈ బంజర్లను పంటలకనువగునట్లు బాగుపరచి, సాగుకు తెచ్చుట ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్నది. ఏ పూట కాపూట భోజనానికి బాధపడే పేదవారికి, ఈ భూములు మంజూరు చేయబడుతున్నందున అవసరమైన పెట్టుబడులు, వస్తుసామగ్రి సమకూర్చుకొనుటకు వారికి ఆర్థిక దార్ఢ్యం లేదు. అందువలన ఈ భూముల పంపకంతో పాటే సేద్యాని కవసరమైన పెట్టుబడి, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు వగైరా సాధనాలు ఆక్రమణదారులకు అందుబాటులో వుండేటట్లు మరొక ప్రణాళికను సిద్ధపరచి ప్రయోజనకరంగా అమలు జరపాలి.

ప్రజా సహకారం

"ప్రభుత్వం తన బాధ్యతలను ఎంత శ్రద్ధగా నెరవేర్చినా లక్షలమంది జీవితాలతో సంబంధించిన యిలాంటి గొప్ప ప్రణాళికల విజయం కేవలం ప్రజా సహకారం మీదనే ఆధారపడి వున్నది. వారి దారిద్ర్య బాధలను, తొందరలో భూములను ఆక్రమించుటకు అమాయక ప్రజలు వక్రమార్గాలు తొక్కినప్పుడు గలిగే గందరగోళాన్ని రాజకీయ ప్రయోజనాలకు, వ్యక్తిగత స్వార్థాలకు ఉపయోగించు కొన్నట్లయితే ఈ ప్రణాళిక భగ్నమగుటే గాక తదితర అభివృద్ధి కార్యక్రమాలకు దెబ్బ తగులుతుంది, కనుక ఈ విషయంలో ప్రజలు, ప్రభుత్వం గూడా జాగరూకత వహించాలి.

"ఈ ప్రణాళిక జయప్రదంగా నెరవేరుటకై ప్రజా సహకారం సమకూర్చుటకు నిర్మాణయుతమైన కార్యక్రమం సిద్ధపరచుకొని ప్రజా సేవకులు కృషిచేయుట అవసరం రాష్ట్ర వ్యాప్తంగా గాని, జిల్లాయంతటికీగాని సభలు, సంఘాలు యిందుకు అంతగా వుపకరించవనే చెప్పవచ్చును. ముఖ్యంగా ఒక్కొక్క గ్రామానికి, ఒకే ఖండంగా బంజరు భూమి విస్తరించివున్న ప్రాంతానికి పంపకం సక్రమంగాను, సత్వరంగాను, సజావుగాను జరుగుటకు నిర్మాణాత్మకమైన కార్యక్రమంతో అనధికార సంఘాలు ఏర్పడవచ్చును.

"రాజకీయ విభేదాలు సోకకుండా ప్రజాస్వామ్యవాదులు అంతా ఇందులో సమష్టిగా కృషిచేయుటకు అభ్యంతరాలేవీ లేకపోవచ్చును. ఈ నాటి కులతత్వాలు, ముఠా రాజకీయాలు, సాధింపులు, వేధింపుల నుండి విముక్తిపొంది ప్రజాస్వామ్య పద్ధతిని ప్రజలను, జాతిని సేవించుటకు ఆంధ్రదేశంలోని ప్రజాసేవకులందరు ఈ బంజర్ల పంపకం, తదితర అభివృద్ధి కార్యక్రమాలను ఉత్తమ సాధనాలుగా స్వీకరించగలరని ఆశిస్తున్నాను."

రజకవాడకు ఉప ముఖ్యమంత్రి రాక

చీరాల, జూన్ 18—ఉప ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిన్న మధ్యాహ్నం ఇక్కడనుంచి నాలుగు మైళ్ళ దూరంలో వున్న రజకవాడకు వచ్చారు ఆయన వెంట జిల్లా పోలీసు సూపరింటెండెంట్, చీరాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్, శాసనసభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య, ఆంధ్రరాష్ట్ర రజకజన సేవాసంఘ ప్రధాన కార్యదర్శి, శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లుగార్లు, ఇంకా అధికారులు, అనధికారులు వచ్చారు.

సొసైటీప్రెసిడెంటు శ్రీ పూటికొండ పుల్లయ్యగారు మంత్రికి, ప్రగడ కోటయ్యగారికి పూలమాలలు వేశారు. అనంతరం, సొసైటీ సమస్యలను గూర్చి, గత సంవత్సరం కమ్యూనిస్టులు సొసైటీ భూములలోకి ప్రవేశించి దొంగతనంగా పైరును కోసుకువెళ్ళిన ఉదంతాన్ని గూర్చి చెబుతూ, సొసైటీ లోని సభ్యులంతా నిరుపేదలని, 30 మంది సభ్యులకు కలిపి 98 యకరాల ఆక్రమణ మాత్రమే కలదని, తమ భూములు తమకు దక్కేటట్లు చేయవలసిందని అర్థిస్తూ ఒక మెమొరాండం మంత్రికి సమర్పించారు

గౌడ సొసైటీ తరఫున కార్యదర్శి శ్రీ తాతా సోమయ్యగారు ఒక విజ్ఞప్తిని అందజేస్తూ, 40 మంది సభ్యులకు 38 యకరాలు మాత్రమే ఉన్నదని, ఈ కాస్త గూడా మాకు దక్కకుండా చేయాలని, వారినుండి తమ్ము కాపాడి భూములలో అక్రమాలు జరగకుండా చేయవలసిందని నివేదించారు,

రొంపేరు ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను, ముఖ్యంగా రజక సొసైటీపై గత రెండు సంవత్సరములలో జరిగిన దుష్కృత్యాలను గూర్చి వివరంగా మంత్రి వేమవరపు వెంకటేశ్వర్లుగారిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం, మంత్రి విజ్ఞప్తులకు సమాధానం చెబుతూ, అన్ని వ్యవహారములు సక్రమంగా జరిగేటట్లు చూస్తానన్నారు. తరువాత ఇచటినుంచి శ్రీ సంజీవరెడ్డిగారు బయలుదేరి తెనాలి వెళ్ళారు.

వివాహం

నగరి, జూన్ 18—నిన్న ఇక్కడికి 5 మైళ్ళలో వున్న కొత్తూరు వెంకటాపురం గ్రామంలో శ్రీ సి. చిరంజీవులు గారికిన్నీ సౌభాగ్యవతి పద్మావతి అమ్మకున్ను వివాహం జరిగింది. వధూవరులను ఆశీర్వదిస్తూ, అఖిలభారత కృషీకార్ లోక్‌పార్టీ అధ్యక్షులు ఆచార్య ఎన్. జి. రంగాగారు, ఆంధ్రరాష్ట్ర కృషికార్ లోక్‌పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు, తదితర రాష్ట్ర నాయకులు ప్రముఖ వర్తకులు, బంధువులు, స్నేహితులు శుభాశీస్సులు పంపారు.

"రోడ్డు రవాణా జాతీయం చెయ్య తగదు"

ఆంధ్రరాష్ట్ర మోటారు యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం సూచన

తిరుపతి, జూన్ 16—రోడ్డు రవాణాను ప్లానింగ్ కమిషన్ సూచించినప్రకారం ప్రయివేటు పరిశ్రమల క్రిందనే అభివృద్ధి చెయ్యాలని, జాతీయం చెయ్యడం తగదని నిన్న తిరుమలలో సమావేశమైన ఆంధ్ర రాష్ట్ర మోటారు యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం సూచించింది.

సమావేశానికి శ్రీ పి. వి. కృష్ణయ్య నాయుడుగారు అధ్యక్షత వహించారు.

అనేక రాష్ట్రాలలో రవాణా సర్వీసులను జాతీయం చెయ్యడంవల్ల ప్రభుత్వ ధనం విశేషంగా వెచ్చింపబడుతూ వచ్చిందని లాభం రాలేదని, నిరుద్యోగం ఎక్కువైందని, ప్రయాణీకులలో అసంతృప్తి కలిగిందని కార్యవర్గం సూచించింది.

మోటారు డీలర్లు, వ్యాపారస్థులు నష్టపడ్డారని కూడా పేర్కొన్నది.

మోటారు ట్రాన్స్‌పోర్టు పెద్ద ఖర్చుతో కూడిన పని అని, దీనిని జాతీయం చెయ్యడం వల్ల లోటు బడ్జెట్టు గల ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడగలదని కార్యవర్గం అభిప్రాయపడింది.

1952 వ సంవత్సరంలో ప్యాస్ చేసిన మోటారు బిల్లుచట్టం 1953 సెప్టెంబర్ 18 వ తేదీనుంచి చెల్లనేరదని సూచిస్తూ కార్యవర్గం తీర్మానించింది. కనుక, 1953 ఫిబ్రవరినుంచి 1954 వరకు స్టేజీక్యారేజి పర్మిట్లు హోల్డర్లవద్ద నుంచి ప్రభుత్వం వసూలుచేసిన పన్ను వాపసి చెయ్యవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేసింది. ప్రభుత్వం ఆ సొమ్ము వాపస్ చెయ్యకపోతే 1953 ఫిబ్రవరినుంచి 1954 మే నెల వరకు వసూలు చేయబడిన పన్ను తిరిగి రాబట్టుకొనడానికి చట్టరీత్యా చర్యతీసుకొనడానికి నిర్ణయించింది.

ఇప్పుడున్న పన్నులే చాలా హెచ్చుగా వున్నందున ఒకేదఫా పన్ను వసూలుతో మద్రాసు, ఆంధ్రప్రభుత్వాలు సంతృప్తి చెందాలని, రాష్ట్రాలమధ్య రవాణా పర్మిట్లు యివ్వడం వల్ల వచ్చే ఆదాయం ఉభయప్రభుత్వాలు సమానంగా పంచుకోవాలని సూచించింది.

లైబీరియాలో భారతీయులుపట్ల సుహృద్భావం

డాక్టర్ డి. ఎస్. రెడ్డి వివరణ

కర్నూలు. జూన్ 18—లైబీరియాలో భారతీయుల పట్ల విశేషమైన ఆదరాభిమానాలు కలవని, అందువల్లనే లైబీరియా ప్రెసిడెంట్ డాక్టర్ టూబ్‌మన్ తమకు డాక్టర్ డి ఎస్. రెడ్డి స్థానే తిరిగి భారతీయ ప్రతినిధినే పంపమని అంతర్జాతీయ విజ్ఞాన సమితి వారిని కోరడం జరిగిందని, ఆ ప్రకారం మైసూరు యూనివర్శిటీకి చెందిన డాక్టర్ యల్. మంజునాథ్ నియమింపబడినారని నేడిచ్చట తెలియవచ్చింది.

కొంతకాలం కిందటివరకు లైబీరియాలో అంతర్జాతీయ విజ్ఞాన సమితికి చెందిన సాంకేతిక సహాయ కార్యక్రమంకింద పనిచేసివచ్చి, ప్రస్తుతం ఆంధ్ర ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టరుగా వున్న డాక్టర్ డి. ఎస్. రెడ్డిగారి గౌరవార్థం నేటి సాయంకాలం ఇక్కడ ఏర్పాటు చేయబడిన విందులో డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ పై విషయాన్ని తెలియజేశారు. తమ వల్ల భారతీయులకు మాత్రమే సుహృద్భావం కలదని, లైబీరియనులు భావిస్తున్నారని కూడా ఆయన అన్నారు: అక్కడ భారతీయ ఉపాధ్యాయులు, లెక్చరర్లకు చాలా గిరాకీ కలదని, ఇప్పుడక్కడ ఏడుగురు భారతీయులు పని చేస్తున్నారని అంటూ ఇతరులు అపార్థం చేసుకొనగలరనే సంకోచంవల్లనే ఇంకా ఎక్కువమంది భారతీయులను అక్కడకు రప్పించ లేదని కూడా డాక్టర్ రెడ్డి అన్నారు.

ప్రజా-సోషలిస్టుపార్టీ సభ్యుని నిరశనదీక్ష

నర్సరావుపేట, జూన్ 18—గుంటూరు జిల్లా చిలకలూరి పేటలోని పొగాకు కంపెనీ వారి విధానంపట్ల నిరసనగా నిరాహారదీక్ష సాగిస్తున్న ప్రజా-సోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ వి. యల్. సుందరరావుగారి తూకం 154 పౌనులనుంచి 135 పౌనులకు తగ్గింది.



సిటీ టెక్నికల్ కాలేజీ

23/127 ఏలూరు రోడ్డు — విజయవాడ—2.

ఈ సంవత్సరము 25—6—54 నుండి తిరిగి ప్రారంభము.

ఓవర్సీర్ (డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు): 10 మాసములు ఎస్. ఎస్. ఎల్. సి గాని మెట్రిక్ గాని చదివితప్పినను చదువ నర్హులు. మా కాలేజీనుండి క్రిందటి మూడు సంవత్సరములలో చదివినవారు సుమారు 90% ఉద్యోగములలో ఉన్నారు.

ఎ. ఎమ్. ఐ. ఇ. కోర్సు 3 సం॥లు: ఫస్టు గ్రూపు ఎమ్. పి. సి. తో యింటరు ప్యాసయినవారు చదువ నర్హులు. ప్యాసయినవారు బి. ఇ., లేక బి. ఎస్‌సి. ప్యాసయినవారితో ఉద్యోగములకు సమానార్హులు ప్రాస్పెక్టసుకు అడ్మిషన్ ఫారంకు ఒక రూపాయి ఎం. ఓ. ద్వారా పంపవలెను.

ప్రిన్సిపాలు.

LIBRARY HYDERABAD

రైల్వే పనివారి కష్టనిష్ఠురాలు

సంప్రతింపులద్వారా తీర్చడానికి ఒప్పందం

బొంబాయి, జూన్ 18—పరస్పరం సంప్రతింపులద్వారా చర్చలద్వారా రైల్వేపనివారి కష్టనిష్ఠురాలను తీర్చే విషయమై రైల్వే పనివారల ఫెడరేషన్‌కు, రైల్వేబోర్డుకు ఇటీవలనే ఒప్పందం కుదిరినట్లు ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వసవాడ నేడు ఇక్కడ ప్రకటించారు. పశ్చిమ రైల్వే మజ్‌దూర్ సంఘంవారు తన గౌరవార్థం విందుచేసిన సందర్భంలో ఆయన మాట్లాడుతూ, ఈ కొత్త యేర్పాటు ముందు "వెస్టరన్ జోన్" లో అమలుపరచబడుతుందని కార్మికులకు యజమానులకుకూడా ఇది లాభదాయకమనే తాను విశ్వసిస్తున్నానని అన్నారు.

రైల్వేపనివారలు తమ నిజమైన కష్టనిష్ఠురాలను మాత్రమే రైల్వేబోర్డుకు తెలియజెయ్యాలనీ, తాము ప్రజాసేవకులమనే విషయాన్ని వారు విస్మరించకూడదని, ప్రజలసానుభూతిపైనే వారిచిక్కుల పరిష్కారం ఆధారపడుతుందని ఆయన పేర్కొన్నారు.

పెరంబూరు రైలుపెట్టెల కర్మాగారం

పార్లమెంటు సభ్యుల సందర్శనం

మద్రాసు, జూన్ 19—దక్షిణ ఇండియాలోని జాతీయ కర్మాగారాలను దర్శించడానికి వచ్చిన 9 మంది పార్లమెంటు సభ్యులు నేడు పెరంబూరులోని రైలుపెట్టెల నిర్మాణ కర్మాగారాన్ని దర్శించారు. శ్రీ రఘువీర్‌సింగ్, బాద్‌షాగుప్త, సోహన్‌లాల్ ధూసియా, ఏ. ఆర్. పేకాల్, అజిత్‌సింగ్, నవాల్ ప్రభాకర్ తేజాసింగ్, డాక్టర్ వి. కె. సత్యవాది శ్రీ పన్నాలాల్ బారుపాల్ పై వారిలో వున్నారు. ఆ కర్మాగారంలోని సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని కూడా వారు దర్శించారు ఆ కర్మాగారంలో సాధించబడిన అభివృద్ధిని వారు ప్రశంసించారు.

ఫిలిప్పీన్స్‌లో చిల్లర వ్యాపారాన్ని జాతీయం చేస్తున్న చట్టంపైన ప్రెసిడెంట్ మెగసెసె సంతకం చేశాడు. దీనితో ఫిలిప్పీన్స్‌లో చిల్లర వ్యాపారంచేసే అవకాశం విదేశాలకుపోయింది అనేక దేశాల రాయబారులు నిరసన తెలిపినా బిల్లును ప్రెసిడెంట్ ఆమోదించి సంతకం చేశాడు.

ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి

అన్నిరాష్ట్రాల కంటె హెచ్చుశ్రద్ధ చూపాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్‌కు ఆంధ్ర వాణిజ్య మండలి విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 20—

ఆంధ్రుల శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే కాక అఖిల భారత సంక్షేమం దృష్ట్యా తొలి పంచవర్ష ప్రణాళిక, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కూడా అన్ని రాష్ట్రాలకంటె ఆంధ్రరాష్ట్రం ఆర్థికాభివృద్ధికి ఇండియా ప్రభుత్వం హెచ్చు శ్రద్ధ చూపాలని కోరుతూ ఆంధ్ర వాణిజ్య మండలివారు నేటి ఉదయం ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్‌కు సమర్పించి మెమొరాండంలో గట్టిగా కోరారు.

ఆంధ్రరాష్ట్రం ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అనేక సమస్యలను గురించి వివరిస్తున్న ఈ మెమొరాండాన్ని ఆంధ్ర వాణిజ్య మండలి కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటరంగం, సహాయ కార్యదర్శి శ్రీ యం. ఎస్ సాంబశివంగార్లు ఇండియా ఆర్థిక మంత్రికి అందజేశారు.

ప్లానింగ్ కమిషన్‌కు ఆంధ్ర ప్రభుత్వం అందజేసిన ప్రాజెక్టుల జాబితాను గురించి ఈ మెమొరాండంలో వీరు ప్రస్తావిస్తూ, నందికొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావడంతో ఆంధ్రరాష్ట్రంలోని 27 లక్షల ఎకరాలతోసహా మొత్తం 37 లక్షల ఎకరాలు సాగుకాగలదని, ప్రపంచం మొత్తంమీద అది పెద్ద ప్రాజెక్టుగా వుండగలదని, అన్నారు. దీనికి 80 కోట్లు ఖర్చు జరిగినప్పటికీ అంచెలుగా పని పూర్తిచేసి ఆంధ్ర హైదరాబాద్ రాష్ట్రాల మధ్య ఆ ఖర్చును పంచవచ్చునన్నారు. 60 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని కూడా సప్లయి చేయగల ఈ ప్రాజెక్టుకు అన్నిటికంటె అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, ఈ ప్రాజెక్టు విద్యుచ్ఛక్తిని వినియోగించి దక్షిణ ఆర్కాటులోని ఎర్రబొగ్గు గనులను కూడా అభివృద్ధి చేయవచ్చును కనుక, ఆంధ్ర హైదరాబాద్, మద్రాసు రాష్ట్రాలకు సహాయపడగల ఈ ప్రాజెక్టు నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. చిన్నరకం ప్రాజెక్టులలో వెంటనే ఫలితాలను ఇచ్చేవాటిని మాత్రమే ప్రారంభించాలనికూడా కోరారు.

చేలమీదవుండే పంటలమీద కాని, రైతు చేతిలో వున్న పంటమీదకాని అప్పులు పొందడంలో అందరికివలెనే ఆంధ్ర రైతులు అనేక చిక్కులను అనుభవిస్తున్నారని, సహకార సంఘాలకు పరపతి సౌకర్యాలు చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం, రిజర్వుబాంకీ కలిసి తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు కూడా.

సాలీనా రెండు కోట్ల రూపాయల విలువగల ఖనిజాలు ఉత్పత్తి అవుతున్న ఆంధ్రదేశ ఖనిజ సంపదలను గురించి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం భూగర్భశాఖ పరిశీలకులు ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా సర్వేచేయడం అవసరమని కోరారు. ముడిమాంగనీసు ఎగుమతులను ప్రోత్సహించడానికిగాను ఎగుమతి సుంకం తొలగించాలని, గనుల నుంచి రేవులకు రవాణాకు తగిన సదుపాయాలు చేయాలని కోరారు కూడా.

ఆంధ్రలో సిమెంటు, పంచదార, సబ్బులు, రసాయనిక ఎరువుల పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరం కలదని, పలుపరిశ్రమ కూడా కలదు కనక పండ్లను డబ్బాలలో నిల్వచేసే పరిశ్రమ కూడా లాభదాయకం కాగలదని వివరిస్తూ బెల్లం తయ్యారీ, కొబ్బరిపీచు నేత, పాత్ర సామగ్రుల తయ్యారీ వగైరాలకు సంబంధించిన కుటీర పరిశ్రమలకు తగిన ఆర్థిక సహాయం జరిపించాలని కోరారు

ఆంధ్రరాష్ట్రానికి విశాలమైన సముద్రతీరం కలదు కనక కోస్తా వ్యాపారం అభివృద్ధి చేయవచ్చునని, స్టీమర్ సర్వీసులను కూడా ప్రారంభించి విశాఖపట్నం, కాకినాడ మొదలగు రేవుల ద్వారా ఆంధ్రరాష్ట్రం ఎగుమతి వ్యాపారాన్ని అభివృద్ధి చేయవచ్చునని, కనక కోరమాండల్ కోస్తాకు నౌకాప్రయాణ ఏర్పాట్లు జరగాలని కోరారు. దీనికి ప్లానింగ్ కమిషన్‌వారు నిర్ణయించినకోటాలో ఆంధ్రకు తగిన వాటా రావాలనిఅంటూ యిలా అన్నారు.

"ఎగుమతి సరకుల రవాణాకు చాలా చిక్కులు కలుగుతున్నవి. వీటి పరిష్కారానికి గూడూరు-మద్రాసు మధ్య డబుల్ ట్రాక్ రైలుమార్గం వేయాలి. విజయవాడ-మద్రాసు మధ్య అదనంగా క్రాసింగ్ పాయింట్లు లూప్ లైనులు ఏర్పాటులు కావాలి. బకింగ్‌హాం కాల్వ అభివృద్ధి ద్వారా విజయవాడ-మద్రాసు మధ్య కాల్వలపై రాకపోకల సదుపాయాలు పెంచాలి. కోస్తా నౌకా వాణిజ్యాన్ని అభివృద్ధి చేయాలి కూడా

"ఆంధ్రలో 14038 మైళ్ల రోడ్లు మాత్రమే కలవు జిల్లాలోని ప్రధాన కేంద్రా లన్నింటిని కలపడానికిగాను ముఖ్యమైన రోడ్లను అభివృద్ధి చేయాలి ఇప్పటిలోని రోడ్లను సిమెంటు, కాంక్రీటు చేయించాలి. పంచవర్ష ప్రణాళిక కింద ఆంధ్రలో రోడ్ల అభివృద్ధికి కేటాయించిన 167 లక్షలు చాలదు కనక హెచ్చు మొత్తాన్ని కేటాయించాలి ఆంధ్రరాష్ట్రంలో ఇరిగేషన్ సదుపాయాలకు ఉపకరిస్తున్న కాల్వలపై పడవల ప్రయాణపు సదుపాయాలు కూడా జరగాలి"

ఇండియా మొత్తంమీద ఉత్పత్తి అగు పొగాకులో నూటికి 33 వంతులు ఆంధ్రలో ఉత్పత్తి అవుతున్నదని, కేంద్రానికి ఎక్‌సైజు సుంకం కింద 12 కోట్లు సమకూరుస్తున్నదని, అందులో ఆంధ్రకు హెచ్చు వాటా యివ్వాలని కోరారు.

ఆంధ్రరాష్ట్రం కొత్త రాష్ట్రం కనుక ఇండియా ప్రభుత్వం అత్యధిక శ్రద్ధ చూపి గ్రాంటులు, సబ్సిడీలు, అప్పులు ఇచ్చి సహాయం చేసి ప్రత్యేకతను చూపాలని కోరారు.

ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ నేటి సాయంకాలం కిల్పాక్‌లోని ఆదాయం పన్నుల ఆఫీసును సందర్శించారు.

గొట్టపు బావుల నిర్మాణ కార్యక్రమం

పంజాబులో అమెరికా పరిశీలన సంఘం పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 18—అమెరికా ప్రభుత్వ విదేశ సహాయ కార్యక్రమ పరిశీలన సంఘంవారు ఇండియాలో ఇండియా-అమెరికా సాంకేతిక సహకార కార్యక్రమం కింద నిర్వహించబడుతున్న ప్రాజెక్టుల పరిస్థితిని చూడడానికి వచ్చారు వారు జూన్ 17 వ తేదీన పంజాబులోని గొట్టపు బావుల నిర్మాణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

ఆ సంఘం నాయకుడు జెర్సన్ బెమిస్, మరొక సభ్యుడు కారల్ హెన్‌మన్, ఇండియా ప్రభుత్వ గొట్టపు బావుల నిర్మాణ కార్యక్రమం డైరెక్టర్ శ్రీ యస్. టి. రాజా, పంజాబ్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ యస్. యల్. మల్‌హోత్ర వెంట రాగా పంజాబు ప్రాంతంలోని కర్నాల్, పిప్రిరాబాద్‌లను దర్శించారు

పంజాబులో గొట్టపు బావుల కార్యక్రమాభివృద్ధి, ప్రజలు ఉద్యోగుల ఉత్సాహోత్సాహాలను వారు ప్రశంసించారు. ఇండియా ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రాజెక్టులలో గొట్టపు బావుల నిర్మాణ కార్యక్రమం అతి ముఖ్యమైనదని, దానిని విస్తృతం చేయడానికి ఎక్కువ అవకాశాలున్నాయని వారు అన్నారు.

నేపాల్‌లో అమెరికన్ సహాయ కార్యక్రమాల నిర్వహణాధికారి మిస్టర్ స్టాన్లీ వాకర్ హృద్రోగంవల్ల జూన్ 17 వ తేదీన మరణించాడు.

చిన్న పరిశ్రమల అభివృద్ధి

ప్రభుత్వ సహాయం హెచ్చింపు

కర్నూలు, జూన్ 18—విద్యుచ్ఛక్తితో నడుపబడుతూ అయిదు లక్షల రూపాయల పెట్టుబడితో 50 మందికి పైగా కార్మికులకు పనిచూపుతున్న పరిశ్రమకు లక్షరూపాయల వరకు ప్రభుత్వం సహాయం చేయాలని బొంబాయిలో సమావేశమైన కేంద్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి, రాష్ట్రాల పరిశ్రమల శాఖల కార్యదర్శులు నిర్ణయించారని నేడిక్కడ తెలియవచ్చింది.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేటి విషయమై ప్రస్తావిస్తూ, చిన్న పరిశ్రమలకు ప్రభుత్వ సహాయానికి సంబంధించిన నిబంధనలను సవరించడంలో కొన్ని చిక్కులు కలవని అంటూ, రాష్ట్ర ప్రభుత్వాల శక్తికి మించిన మొత్తాలను సమకూర్చడానికి, నష్టాలలో కొంత భరించడానికి ఇండియా ప్రభుత్వం ఆమోదించినదని కూడా అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన చిన్న పరిశ్రమల అభివృద్ధి పథకంలో సబ్బుఫ్యాక్టరీలు, మీడియం ఇంజనీరింగ్ పరిశ్రమలు, టెక్స్‌టైల్ పరిశ్రమలు చేరివున్నవి. కుటీర పరిశ్రమలు ఈ పథకం కిందకు రావని, అవన్నీ అఖిలభారత ఖాదీ కుటీర పరిశ్రమల బోర్డుకు సంబంధించిన కార్యక్రమాలకు చెందివుంటవని, చేనేత పరిశ్రమ సమస్యలు అఖిలభారత చేనేతబోర్డు ఆజమాయిషీ కింద వుంటున్నవని కూడా తెలియజేశారు.

పెద్ద పరిశ్రమలకు 50,000 రూ. పైగా అవసరమైన అప్పులను మద్రాసు ఇండస్ట్రియల్ ఇన్‌వెస్టుమెంట్ కార్పొరేషన్ వారు పారిశ్రామిక సహాయ చట్టంకింద మంజూరు చేస్తున్నారని, వీరు ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి 71 లక్షలు అప్పుగా ఇచ్చారని, అందులో 21 లక్షలు ఆంధ్ర ప్రాంతానికి చెందివున్న వనికూడా వివరించారు.

ఫోర్డు సంస్థ సహాయంతో నెలకొల్పనున్న నాలుగు ప్రాంతీయ సాంకేతిక సంస్థలు పూర్తిగా అభివృద్ధి చెందడానికి కొంత వ్యవధి పట్టినప్పటికీ ఈ సంస్థలు రెండు నెలలలోనే ప్రారంభం కావాలని కేంద్ర ప్రభుత్వం కోరుతున్నదనికూడా ఆ ప్రభుత్వ ప్రతినిధి వివరించారు. ఈ సంస్థకు ఒక్కొక్క దానికి ప్రారంభ ఖర్చు 25 లక్షలు, సాలుసరి ఖర్చు 10 నుంచి 15 లక్షలవరకు కాగలదని, చిన్న పరిశ్రమల సాంకేతిక సమస్యలను ఈ సంస్థలు పరిష్కరించగలవనికూడా తెలియజేశారు.

ఇండియాలోని నాలుగు మూలల ఈ నాలుగు సంస్థలను నెలకొల్పుతారు. దక్షిణాదిని నెలకొల్పనున్న సంస్థ ఆంధ్ర, మద్రాసు, మైసూరు, తిరువాన్కూర్-కొచ్చిన్ అవసరాలను తీర్చగలదని తలంచబడుతున్నది. తిరువాన్కూర్-కొచ్చిన్‌లో నిరుద్యోగసమస్య హెచ్చుగా వున్నందున దక్షిణాదిని నెలకొల్పే సాంకేతిక సంస్థను అక్కడ నెలకొల్పడం సంభవం కావచ్చునట కూడా. ఇలా నెలకొల్పే సంస్థలకు ఆయా ప్రాంతాల రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, తదితరులతో సలహాసంస్థలను నెలకొల్పగలరు కూడా.

ఆంధ్ర హైకోర్టు సిబ్బంది

ముందుగానే రెండు నెలల జీతం చెల్లింపు

మద్రాసు, జూన్ 19— మద్రాసు హైకోర్టు సిబ్బందినుంచి ఆంధ్ర హైకోర్టుకు కేటాయించబడిన ఉద్యోగులకు రెండునెలల జీతం ముందుగానే చెల్లించబడింది. ఆ మొత్తం వారినుంచి తిరిగి 18 నెల వాయిదాలలో తీసుకొనబడుతుంది ఈ నెలాఖరులోగా మద్రాసు నుంచి వారు గుంటూరు వెళ్ళవలసివుంది. అందుకోసం ఏర్పడిన అత్యవసరాలను తీర్చుకొనడానికి వారికి ఆ మొత్తం చెల్లించబడింది.

ఆంధ్ర హైకోర్టు రికార్డులు, ఫైళ్లు, డాక్యుమెంట్లు గుంటూరుకు తరలించబడ్డాయి. కొంత సిబ్బందికూడా వెళ్ళింది గుంటూరులో వారు ప్రస్తుతం హైకోర్టు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నారు.

జూన్ 24 వ తేదీనుంచి ఇంకా కొన్ని రికార్డులతోపాటు కొంత సిబ్బంది వెళుతుంది. గుంటూరులో ఆంధ్రహైకోర్టు పనిచేయడానికి జరుగవలసిన ఏర్పాటు జులై 1 వ తేదీకి ముందే పూర్తిచేయబడుతాయని ఆశిస్తున్నారు

ఆంధ్రహైకోర్టు స్పెషల్ ఆఫీసర్ శ్రీ కె సుబ్బారావుగారు జూన్ 26 వ తేదీని మద్రాసు నుంచి గుంటూరు వెడతారని తెలుస్తున్నది.

అనంతపురం జిల్లాలో గవర్నర్ పర్యటన ఏర్పాటు

హిందూపురం, జూన్ 17—ఆంధ్ర గవర్నర్ శ్రీ సి యం. త్రివేదిగారు ఆగస్టు నెల రెండవ వారంలో అనంతపురం జిల్లాలో పర్యటన సలుపునట్లు తెలుస్తున్నది. గవర్నరుగారు తమ పర్యటనలో హిందూపురం, మడకశిర తాలూకాలలో జాతీయ విస్తరణ ప్రణాళిక కింద జరిగిన పనులను సందర్శించి పరిశీలిస్తారు

అనంతపురం జిల్లా కలెక్టర్ శ్రీ యస్. భగవాన్‌దాసుగారు, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ యస్. నారాయణస్వామిగారు, తదితర జిల్లా ఉన్నతోద్యోగులు హిందూపురం, మడకశిర తాలూకాలలోని పల్లెలను సందర్శించి, గవర్నర్ పర్యటన సమయానికి కావలసిన పనులను పరిశీలించారు.

గవర్నర్ తన పర్యటన సందర్భంలో జాతీయ విస్తరణ ప్రణాళికక్రింద కొట్నూరు, ఓసరిమా సేపల్లి, హొలకుంటలలోని పాఠశాలలకు ప్రారంభోత్సవం, పరిగి ఆసుపత్రికి. లేపాక్షిలో రోడ్డుకు ప్రారంభోత్సవాలు జరుపుతారు.

ఆంధ్ర-తమిళ సరిహద్దులు

జులై 4 వ తేదీని ప్రదర్శనం జరపడానికి తమిళ సంఘం నిర్ణయం

మద్రాసు, జూన్ 20—ఆంధ్రరాష్ట్రంతో సరిహద్దు తగాదాల పరిష్కారం కోసం ప్రత్యక్ష చర్య తీసుకోడానికి తమిళరసు కజగం నిశ్చయించిందన్న వార్త నిజంకాదని గత సాయంత్రం తిరువత్తియూర్ తమిళరసు కజగం ప్రథమ వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, సదరు కజగం నాయకుడు శ్రీ ఎమ్. పి. శివజ్ఞాన గ్రామణి పేర్కొన్నారు.

ప్రత్యక్ష చర్య తలంపే అసలు లేనప్పుడు ఈ చర్య ఎవరిపై తీసుకోబడుతుంది అని అడగడంలో అర్థంలేదని అంటూ ప్రత్యక్ష చర్య జరపాలనే ఒకవేళ కజగం నిర్ణయిస్తే అట్టిచర్య ఆంధ్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగానే జరపబడుతుందని ఆయన అన్నారు.

గత సంవత్సరం జులై 4 వ తేదీని, చిత్తూరు జిల్లాలోని తమిళ ప్రాంతాల విషయంలో, ఒక సరిహద్దు కమిషన్ నియమించబడగలదన్న నెహ్రూ వాగ్దానాన్ని పురస్కరించుకొని కజగం ఆందోళన నిలిపివేయబడిందని చెపుతూ, అందువల్ల రేపు జులై 4 వ తేదీని సరిహద్దుకమిషన్ దినోత్సవం జరపబడాలని శ్రీ గ్రామణి ఉద్బోధించారు నెహ్రూ వాగ్దానం ఒక యేడాది అయినా ఇంకా చెల్లించబడకుండానే వుండిపోయిందన్నారు ఏది ఏమైనా సరే, దేవుడడ్డం వచ్చినా సరే, ఈ దినోత్సవం జరిగి తీరుతుందన్నారు కేంద్రప్రభుత్వానికి తమ వాగ్దానాన్ని జ్ఞాపకం చెయ్యడమే ఈ దినోత్సవం వుద్దేశ మన్నారు.

రాష్ట్ర పునర్నిర్మాణ కమిషన్ నియామకం దృష్ట్యా ఈ ఆందోళన అక్కరలేదన్న సూచనను త్రోసిపేస్తూ, ఆ కమిషన్‌కు సరిహద్దు తగాదాలను విచారించే అధికారం లేదని శ్రీ గ్రామణి అన్నారు.

జులై 4 వ తేదీ ప్రదర్శనలలో పాల్గొనవద్దని కాంగ్రెసువాదులను కోరుతూ తమిళనాడు కాంగ్రెసు చేసిన తీర్మానాన్ని ఆయన విమర్శించారు ఆ తీర్మానం పరిస్థితుల్ని అర్థంచేసుకొని చేసినది కాదన్నారు. భాషా రాష్ట్ర ఆందోళనలలో పాల్గొనవద్దనేగాని, సరిహద్దుల విషయంలో తమ వుద్దేశాలను ప్రకటించవద్దని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించి వుండలేదని ఆయన అన్నారు.

తమిళరసు కజగం ఆదర్శమేమిటో తనకు అర్థం గాకుండా వున్నదని శ్రీ కామరాజ నాడార్ ప్రకటించడం ఆశ్చర్యంగా వున్నదని శ్రీ గ్రామణి అన్నారు 1947 లో ఈ కజగానికి శ్రీ నాడారే ప్రారంభోత్సవం చేశారని, ఆ తర్వాత దీని కార్యక్రమాలతో సంబంధం కలిగి వున్నారని అంటూ, ఈనాడు దీని లక్ష్య మేమిటో తెలియదనడం బాగుండలేదన్నారు.

ఈ కజగం రాజకీయ సంస్థకాదని, తమిళ రాష్ట్ర సౌభాగ్యానికి కృషి చెయ్యడమే దీని లక్ష్యమని ఆయన ప్రకటించారు. జులై 4 వ తేదీ ప్రదర్శనలు అహింసాత్మకంగా జరగగలన్నారు.

"సరిహద్దు కమిషన్‌ను నియమించాలి"

తిరుత్తని, జూన్ 18—చిత్తూరు జిల్లాలోని తమిళ ప్రాంతాలను తమిళనాడులో కలపాలని ఏడాది క్రితం లేవదీయబడ్డ ఉద్యమానికి నాయకుడైన శ్రీ కె వినాయకం ఒక ప్రకటన చేస్తూ, ఈ సరిహద్దు తగాదాను పరిష్కరించడంకోసం సరిహద్దు కమిషన్ నియమించబడాలని కోరాడు.

చిత్తూరు జిల్లాలోని తిరుత్తని, పుత్తూరు, చిత్తూరు, కుప్పం, పలమనేరీ, చంద్రగిరి (తిరుపతి) ఈ ఆరుతాలూకాలు న్యాయంగా తమిళనాడుకు చెందాలని, వాటిని శేషించిన మద్రాసు రాష్ట్రంలోనే వుంచి వుండవలసిందని ఆయన పేర్కొన్నారు.

చిత్తూరును తెలుగు జిల్లాగా పరిగణించి ఆంధ్ర రాష్ట్రంలో కలపడం జరిగిందని, అందుకు నిరసనగా తాము సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించామని, అప్పుడు సరిహద్దు నిర్ణయ సంఘాన్ని, లేక సంఘాలను ఉభయ (ఆంధ్ర, మద్రాసు) ప్రభుత్వాలతో సలహా చెయ్యడం ద్వారా నియమించగలమని ప్రభుత్వం ప్రకటించిందని, దానిపై తమ ఉద్యమం నిలిపివేయబడిందని ఆయన పేర్కొన్నారు

అది జరిగి ఏడాది కావస్తున్నా ఇప్పటికింకా ఎట్టిచర్య తీసుకోబడక పోవడాన్ని విమర్శించారు.

చిత్తూరుజిల్లాలోని తమిళుల ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలను ఆంధ్రప్రభుత్వం తీసుకొంటున్నదని విమర్శిస్తూ, తిరుపతి దేవస్థానం చట్టం తమిళులకు ప్రాధాన్యత లేకుండా సవరించబడిందని ఆయన ఆరోపించారు తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీని స్థాపించ దలచడం కూడా తెలుగువారి సౌకర్యార్థమే నన్నారు. తిరుపతి వెంకటేశ్వర కాలేజీలలో తమిళం రద్దు చెయ్యబడిందని అంటూ, ఈ వివాదగ్రస్త ప్రాంతాలను పూర్తి తెలుగు ప్రాంతాలుగానే ఆంధ్ర ప్రభుత్వం పరిగణించి, వ్యవహరిస్తున్నదని శ్రీ వినాయకం విమర్శించారు. ఆ ప్రాంతాలలో తమిళభాషకు స్థానం లేకుండా చెయ్యబడుతున్నదని, ఆంధ్ర భాష, ఆంధ్ర సంస్కృతి అక్కడి తమిళ ప్రజలపై రుద్దబడుతున్నాయని ఆరోపించాడు.

చిత్తూరు జిల్లాలోని తమిళప్రాంతాల విషయంలో ఒక సరిహద్దు సంఘాన్ని నియమించాలని కేంద్రాన్ని కోరుతూ సమిష్టి మద్రాసు అసెంబ్లీలో ఆంధ్రరాష్ట్రం బిల్లు చర్చించబడుతున్నప్పుడు ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆమోదించబడిందని, ఆ తీర్మానాన్ని ఆనాడు తెలుగుశాసన సభ్యులంతా ఆమోదించారని ఆయన పేర్కొన్నాడు.

ఆంధ్రకు ముఖ్యమంత్రి అయిన తర్వాతకూడా శ్రీ టి. ప్రకాశంగారు ఈ విషయాన్ని. ఈ తమిళ ప్రాంతాల భవిష్యత్తు సరిహద్దు కమిషన్‌ద్వారా నిర్ణయించ బడాలన్న విష

యాన్ని స్పష్టపరిచి వున్నారని ఆయన పేర్కొన్నారు. విజ్ఞప్తి ఇలా వుండగా, ఇప్పుడు ఈ సమస్యను సరిహద్దు సంఘం నిర్ణయించడానికి శ్రీ ప్రకాశంగారు ఎందుకు విముఖంగా వున్నారో చిత్రంగా వున్నదన్నాడు.

ఈ పరిస్థితిలో, ఆంధ్రలోని తమిళ ప్రాంతాలు ఇక ఆంధ్రలోనే వుండిపోగలవా అన్న అనుమానం కలుగుతున్నదని శ్రీ వినాయకం అన్నారు. సరిహద్దు కమిషన్ నియామకం గురించిన ఆశ ఇంకా వున్నందువల్ల. దాని నియామకం త్వరగా జరిగేటట్టు చెయ్యడంకోసం జులై 4 వ తేదీని సరిహద్దు కమిషన్ దినోత్సవాన్ని జరపడానికి తమ తమిళనాడు ఉత్తర సరిహద్దు రక్షణ సంఘం నిర్ణయించిందన్నాడు.

యానాం స్వాతంత్ర్య ప్రకటన

ఫ్రెంచి రాయబారి సంతాపం

మద్రాసు, జూన్ 19—పుదుచ్చేరిలోని పరిస్థితిని స్వయంగా పరిశీలించి తిరిగి ఢిల్లీకి పోతూ ఇండియాలోని ఫ్రెంచి రాయబారి ముష్యూర్ ఆస్ట్రోరాగ్ కారులో నేడిక్కడికి వచ్చాడు.

యానాం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకొన్నందుకు ఆయన విచారాన్ని ప్రకటించాడు

పుదుచ్చేరి పరిస్థితి గురించి ప్రకటన చెయ్యడానికి ఆయన నిరాకరించాడు అక్కడ ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ కేవల్‌సింగ్‌తో స్నేహపూర్వకంగా చర్చ జరిపానని ఆయన అన్నాడు.

ఆయన త్వరలోనే ఫ్రెంచి ప్రభుత్వానికి పుదుచ్చేరి పరిస్థితి గురించి ఒక నివేదికను పంపగలడట.

మరొక ఫ్రెంచి ప్రభుత్వం కారుపై దాడి

పుదుచ్చేరి, జూన్ 19-ఇక్కడకు నాలుగు మైళ్ళ దూరంలో కడలూర్-పుదుచ్చేరి రోడ్డు వద్దగల ఫ్రెంచి ఇండియా ప్రాంతంలో తిరిగి ఫ్రెంచి ప్రభుత్వంకారుపై రాళ్ళు రువ్వబడినట్లు వార్తలు వచ్చినవి.

యానాంమాజీ అడ్మినిస్ట్రేటర్ సతి మిసెస్ సాలై కడలూర్ నుంచి ఆ కారులో వస్తున్నదట ఎవ్వరికీ దెబ్బలు తగులకపోయినా కారు ముందుభాగం దెబ్బతిన్నదట.

రాజకీయబాధితుని ప్రాయోపవేశం

భీమవరం, జూన్ 18—పశ్చిమగోదావరి జిల్లా రాజకీయబాధితుల సంఘ అధ్యక్షులు శ్రీ గాదిరాజు విశ్వనాథరాజుగారు ప్రాయోపవేశం ప్రారంభించి యీ వేళకు నాల్గవరోజు. అతని విషయంలో ఇంతవరకు యే విధమైన మార్పులేదు.

తాలూకా ఆఫీసు ఆవరణలో ఈ ప్రాయోపవేశం చేస్తున్నారు. విమ్మరసం మాత్రం తీసుకొంటున్నారు.

ప్రభుత్వం రాజకీయ బాధితులకు భూమిలిచ్చు విషయమై ఒక కమిటీని వేసి వెంటనే తగు చర్య తీసుకొనకపోతే, ప్రాయోపవేశం విరమించనని చెప్పారు.

వీరు చాలకాలం నుంచి కాంగ్రెసులో పని చేస్తున్నారు. పాలకోడేరు గ్రామ కాపరస్తుడు. 1931, 41, 42 సంవత్సరాలలో జైలుకు వెళ్ళారు.

కోయంబత్తూరులోని కమలాలయ బ్యాంక్‌కు బ్యాంకింగ్ వ్యాపారం సాగించడానికి ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖ అనుమతి నిరాకరించింది.

యు. పి. లో ఒక భూస్వామి హత్య

300 మంది ఆయుధాలతో దాడిచేశారట

బెనారెస్. జూన్ 18—బల్లియా జిల్లాలోని పిలియా గ్రామంలో దాదాపు 300 మంది బల్లేలు, లాఠీలతో ఒక భూస్వామిపై దాడిచేసి, చంపివేశారని ఇక్కడికి చేరిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

బల్లియాలో ప్రముఖుడుగా వున్న ఈ భూస్వామి శ్రీ మహేష్‌రాయ్ వివాదగ్రస్తంగా వున్న కొంతభూమిని దగ్గరవుండిదున్నిస్తుండగా ఆకస్మాత్తుగా సాయుధులు కొందరు ఆయనపైన, దున్నుతున్నవారిపైన దాడిచేసి, ముగ్గురిని గాయపరిచారు, శ్రీ రాయ్‌ని తాళ్ళతోకట్టి బల్లేలతో పొడిచి చంపారు. తర్వాత రాయ్ శవాన్ని తీసుకుని వెళ్లుతుండగా పోలీసులు అడ్డగించి శవాన్ని స్వాధనపరచుకున్నారు

పొలంలో పనిచేసే ఒక వ్యక్తి పారిపోయాడని తెలుస్తున్నది. గ్రామంలో పోలీసు బందోబస్తు చేయబడింది. పరిస్థితి అదుపులోవుంది.

ఇంతవరకు 15 మంది అరెస్టుచేయబడ్డారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో టెలివిజన్

న్యూఢిల్లీ, జూన్ 19—ఇండియాలో టెలివిజన్‌ను ప్రవేశ పెట్టడానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాట్లు చెయ్యబడగలవని తెలుస్తున్నది.

ఈ యేర్పాట్లను ఇండియా సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ పరిశీలిస్తున్నదట.

టెలివిజన్ స్టేషన్ బొంబాయిలో నెలకొల్పడానికి తలపెట్టబడు తున్నదని, దీనికి ఏటా 25 లక్షల రూపాయల చొప్పున ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడుతున్నదని తెలుస్తున్నది.

(8 వ కాలం తరువాయి)

12-30 (రి); 1-0 మహిళాసమాజం కార్యక్రమం; 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 మధుసూదన్ భావే (ఖయాల్ మధువంతి); 5-45 రామ్‌కృష్ణశుక్ల (గీ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-విశేషాలు. ధరలు, వాతావరణం. రేపటి కార్యక్రమం: 8-0 (స్టూ. రి): 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 (గీ); 8-30 రాగవిహారం — సంగీతరూపకం; 9-0 (ఆం. ఉ. వా); 9-30 విక్రమ్ ఊర్వశీ: నాటిక-రచన: అయాజ్ అన్సారీ: 10-0 మధుసూదన్ భావే (ఖయాల్ నాయకి కాన్రా); 10-30 ప్రసార సమాప్తి.

రేడియో

(జూన్ 22, మంగళవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు ఏ వలె; 1-40 (హిం. తె. వా); 4-0 (రి); సాయంత్రం 5-30 విన్నకోట రుక్మిణి (వీ); 6-0 సంగీతశిక్షణ; 6-15 ప్రాంతీయవార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-గీతావళి: వి. సరళ (ఎ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి సహా); 7-30 వాద్యబృందం; 7-45 (రి); 8-0 విన్నకోట రుక్మిణి (వీ); 8-30 పి. రమణ కుమారి (గా); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 డీ. నటరాజన్; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 మాయవరం వి. సరస్వతి (గా); 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 (రి); సాయంత్రం 5-30 ఆర్. కృష్ణవేణి రాధాకృష్ణన్ (వీ); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 టి. సుందరి (గా); 7-45 తిరుచ్చివలె-తంజావూర్ కె. పి. శివానందంపిళ్లై (వీ), తంజావూర్ ఆర్. రామమూర్తి (మృ); 9-0 (ఆం. వా); 9-15 (హిం. పా); 9-30 ఎస్. బాలసుబ్రహ్మణ్యం (గా); 10-0 (స్టూ. రి); 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (స్టూ. రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 విలంబ విద్వాంసుడు (సా); 2-15 లక్ష్మణపిళ్ళై కృతులు; 2-30 (స్టూ. రి); 4-0 మద్రాసు బాలకృష్ణయ్యర్ (వ); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ. రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 పంచవర్ష ప్రణాళిక: గ్రామ పరిశ్రమలు ప్రసంగం; 9-30 తిరుచ్చివలె-టి. కె. వేల్లాయా (వాద్య సంగీతము సహా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 యు. కృష్ణమూర్తి; 7-45 రామ్‌కృష్ణశుక్ల (గీ); 8-0 (ఆం. హిం. వా); 8-30 మధుసూదన్ భావే (ఖయాల్ బెంగాల్ భైరవ్); మధ్యాహ్నం

(మిగతా 7 వ కాలంలో)



ప్రభాకర్

హరికన్ లాంతర్లు

ప్రభాకర్ హరికన్ లాంతర్లు అందమైనవి మీకు అందుబాటైన ధరలు కలవి.

చేసినవి: ఓగల్ గ్లాస్ వర్క్సు లిమిటెడ్

ఓగల్ వాడ, డిస్ట్రిక్టు నార్తు సతారా (బొంబాయి స్టేట్)

బదరీ - ఉత్తరదేశ యాత్రలు

7-7-54 శుభముహూర్తమున రాజమండ్రి నుండి లక్ష్మీయాత్రా స్పెషలు వారి రిజర్వుడు కేరేజీలు బయలుదేరును



60 క్షేత్రములు 5000 మైళ్ళు భూప్రదక్షిణము 66 రోజుల ప్రయాణము

తక్కువ డబ్బుతో ఎక్కువ యాత్రలు చేయండి.

బదరీలో జరుగబోవు మహాక్రతువులో పాల్గొనండి

ఉత్తరదేశ యాత్రతో బదరీ యాత్రకు రు. 350/-

ఈ మహాక్రతువులో పాల్గొనుటకు చాలామంది యాత్రికులు ఎక్కువ ఉత్సాహము చూపుచున్నారు కాబట్టి అర్జంటుగా యాత్రికుని 1 కి రు 50-0-0 చొప్పున అడ్వాన్సులు పంపి కావలసిన సీట్లు రిజర్వు చేసుకొనవలెను.

తంతి: లక్ష్మీప్రెస్, రాజమండ్రి. పూర్తి వివరములకు వ్రాయండి: మేనేజరు, లక్ష్మీప్రెస్, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

ప్రకటన

సవరింపబడిన డిస్ట్రిక్టు మునిసిపాలిటీ చట్టము (1920 సం॥పు 5 వ చట్టము) 78(3) సెక్షను ననుసరించి మునిసిపల్ కౌన్సిలువారు నం. 40 తేది 4-5-54 మరియు నం. 76 తేది 10-5-54 తీర్మానములలో సాధారణపు పనులకు పన్ను, నీటి మరియు కాల్వ పన్ను, మరియు విద్యపన్ను ఎక్కువ చేయుటకు తీర్మానించినారు.

1-10-54 నుండి ఆదవాని మునిసిపల్ సరిహద్దులో యీ క్రింద కనుపరచిన పన్నులు విధింపబడునని ఇందువల్ల ప్రకటించబడినది. ఇందు విషయమై ఈ ప్రకటన తేది నుంచి 30 రోజులలో మునిసిపల్ ఆఫీసులో చేరిన ఆక్షేపణలు, వగైరాలను యోచింపబడునని తెలుపడమైనది.

పన్ను వివరము

1 ఆస్తి పన్ను ఇండ్ల పైన, ఇండ్లచే ఆక్రమించబడిన మరియు అందుకు సంబంధం పొందియుండు స్థలము పైన:—

(ఎ) సాధారణపు పనులకు పన్ను	బాడుగ మదింపుపైన 100 కి అర్ధ సం॥నకు		4½%
(బి) నీటి మరియు కాల్వ పన్ను		డిటో	5%
(సి) స్కావ్య వెంజింగు పన్ను		డిటో	1½%
(డి) దీపముల పన్ను		డిటో	1%

2. వ్యవసాయపు భూములపైన:—

(ఎ) సాధారణములకు గాను	భూమిశిస్తుపై అర్ధ సం॥కు		30%
(బి) స్కావ్య వెంజింగు పన్ను		డిటో	15%
(సి) దీపముల పన్ను		డిటో	5%

3. ఆస్తిపన్ను సేద్యమునకు వుపయోగములేని భూములకు:—

(ఎ) సాధారణపు పనులకు	ఆస్తి విలువపై అర్ధ సం॥నకు		¼%
(బి) నీటి మరియు కాల్వల పన్ను		డిటో	¼%
(సి) స్కావ్య వెంజింగు పన్ను		డిటో	1/16%
(డి) దీపము పన్ను		డిటో	1/16%

4 విద్య పన్ను:—10% అర్ధ సం॥నకు గాను ఇంటిపన్ను పైన 1 నుండి 3 పై కనుపరచిన అయిటములకు.

సూచన:— (1) సంవత్సరమునకు రు. 6/- బాడుగ మదింపు హెచ్చని ఇండ్లకు, మరియు భూములకు, మరియు సం॥నకు రు. 12/- అందుకు లోబడిన బాడుగ మదింపుగల గుడిసెలకు, సదరు పై యిండ్లకు, యితర పన్ను విధించుటకు లాయకియైన ఆస్తిని పొందకయుండి, వృత్తిపై విధించడమైనది మరియు ఇన్‌కంటాక్సు చెల్లించను యోగ్యత లేనివాడుగనుండి పొందినటువంటి యిండ్లకు పన్నుమినహాయింపు చేయడమగును (శెక్షన్ నం. 83 5).

(2) నం 84 (1) ననుసరించి రయిల్వే కంపెనీవారియొక్క కొన్ని కట్టడములకు, భూములకు ఆరునెలలకు మొత్తము నూటికి రు. 2/- పన్ను విధింపబడును.

(3) నీటి మరియు కాల్వపన్నుపై 100 కి రు. 88 నీటి వసతులకున్ను, మిగత పైకము కాల్వల పనులకు రిజర్వుచేయను కౌన్సిలువారు తీర్మానించారు.

(సం) జే. మోహనరావు,
కమీషనరు.

వేళలయందును తీవ్రంగా పనిచేస్తుంది



ఇందుకు కారణం

1 అనాసిన్ శాస్త్రీకంగా తయారింప బడినది. ఇందులో నాలుగు ఔషధములు కలసియున్నవి. అవి, క్వినైన్, కఫీన్, ఫినాసిటిన్, మరియు అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్.

2 అనాసిన్ వైద్యశాస్త్రరీత్యా వేదా సమ్మేళన శక్తిచేతను వరాలకేంద్రములలో పనిచేసి మిమ్ములను బాధనుండి త్వరితంగ విడుదలచేయును.

3 అనాసిన్ డాక్టరు యిచ్చిన మందువలె పనిచేయును.

4 అనాసిన్ త్వరితంగాను, నిరపాయంగాను, ఖండితంగాను, బాధనుండి, తలనొప్పి, జలుబు, జ్వరం, దంతపు పోట్లు కండరములనొప్పి, వాయువు నొప్పులు మొదలగు బాధలనుండి తప్పించును



2 మాత్రలుగల పాకెటులందును మరియు 32 మాత్రలుగల అవహరింపబడని డబ్బాలందును దొరకును.

ఎల్లప్పుడును అనాసిన్ బిళ్లలే కావలెననికోరండి

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO. at the "Indian Express" Press. Old Madras Club Compound, CLUB HOUSE. Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
★ ★ ★ ★
సంపుటి: 17 సంచిక: 146
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: మంగళవారం
22-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800876

STATE LIBRARY HYDERABAD

కథా కథన నైపుణి

లక్నో, జూన్ 20—కథలు చెప్పడం జనపదాలలో వివిధ విషయాల వివరణకు తోడ్పడే విధంగా అభివృద్ధి పొందించడంకోసం యు. పి. ముఖ్యమంత్రి పండిట్ గోవిందవల్లభ్ పంత్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ సోషియాలజీ అండ్ హ్యూమన్ రిలేషన్స్‌కు కొంత డబ్బును మంజూరు చేశారు.

పాత కథలు, గాథలు, నాటకాలు, జానపద నృత్యాలు మున్నగు వాటిని ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా రంజకమై, వయోజన విద్యా ప్రచారానికి ఉత్తమ సాధనంగా ఉపయోగపడే విధంగా సంస్కరించడానికి ఈ సంస్థ ప్రయత్నిస్తున్నది.

నందికొండ ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి ఢిల్లీ హామీ యివ్వజాలదట

"12 కోట్ల ఖర్చుతో తొలి దశ నిర్మాణం పూర్తిచేయడానికి మాత్రం అంగీకరించవచ్చు"

ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ సూచన

నెల్లూరు, జూన్ 21—

నందికొండ ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణాన్ని మాత్రం 12 కోట్ల రూపాయల ఖర్చుతో పూర్తి చేయడానికి ఇండియా ప్రభుత్వం యిష్టపడవచ్చుననీ, మొత్తం ప్రాజెక్టు పూర్తిగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం పట్టుపట్టే పక్షంలో అసలు ప్రాజెక్టే లేకుండా పోవచ్చుననీ యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నిన్న యిచ్చట చెప్పారు.

యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ కేంద్ర సంఘ సంక్షేమ బోర్డు అధ్యక్షురాలైన తమ సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌తో కలిసి నిన్న మధ్యాహ్నం గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరుకు వచ్చారు. వారికి స్టేషన్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ కె. సి. మేడప్ప, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బెజవాడ గోపాలరెడ్డి, శ్రీ బి. రామచంద్రారెడ్డి (ఎం.పి.) మునిసిపల్ చెయిర్మన్ శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సేవాసమాజం తరఫున మిస్ మేరీనాయుడు, అఖిల భారత మహిళాసభ తరఫున శ్రీమతి టి. వి. లక్ష్మీరెడ్డి గార్లు, తదితర ప్రముఖులు ఘన స్వాగతమిచ్చి పూలమాలలు వేశారు.

స్టేషన్ వెలుపల అసంఖ్యాకంగా జనులు చేరి, హర్షధ్వానాలతో దేశ్‌ముఖ్ దంపతులకు స్వాగతమిచ్చారు. తర్వాత దేశ్‌ముఖ్ దంపతులు కారులో కస్తూరిదేవి విద్యాలయానికి వెళ్లారు. అచ్చట నూతనంగా స్థాపించబడిన పారిశ్రామిక పాఠశాలకు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ప్రారంభోత్సవం చేశారు.

తర్వాత రాదారి బంగళాలో ఎ. పి. సి. సి. ప్రెసిడెంటు శ్రీ బి. గోపాలరెడ్డిగారినాయకత్వాన జిల్లా కాంగ్రెసు కార్యకర్తలు శ్రీ దేశముఖ్‌ను సందర్శించి, సోమశిల ప్రాజెక్టును నిర్మించాలని కోరుతూ ఒక మెమోరాండం సమర్పించారు. నెల్లూరు జిల్లా మెట్ట ప్రాంతాలగుండా రెండు కొత్త రైలు మార్గాలు నిర్మించాలనీ, మైనర్ రేవులను, మైకా తయారుచేసే విధానాన్ని అభివృద్ధి చేయాలనీకూడా మెమోరాండంలో కోరారు.

దానికి ఆర్థిక మంత్రి జవాబిస్తూ, ప్రథమ పంచవర్ష ప్రణాళిక ముగియవస్తున్నందున, ఆహారం విషయంలో దేశం స్వయం సమృద్ధిని సాధించి నందున ఇకముందు కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించడం వుండక పోవచ్చునని అన్నారు.

కృష్ణానది మీద ఒక ప్రాజెక్టు నిర్మాణానికి కొంత అవకాశం కలదనీ, కాని, ఆ ప్రాజెక్టును పూర్తిగా నిర్మించడానికి ఇండియా ప్రభుత్వం ముందుగా వాగ్దానం చేయజాలదనీ అన్నారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధికే ప్రాధాన్యం యివ్వడం ఇందుకు కారణమన్నారు.

నందికొండ ప్రాజెక్టును గురించి శ్రీ దేశ్‌ముఖ్ ప్రస్తావిస్తూ, ఈ ప్రాజెక్టుకు 120 కోట్ల రూపాయలు కావాలనీ, మొత్తం ప్రాజెక్టును పూర్తి చేయగలనని ప్లానింగ్ కమిషన్ హామీ యిచ్చే అవకాశం లేదనీ పేర్కొన్నారు. అంతగా అయితే పన్నెండు కోట్ల రూపాయల ఖర్చుతో నందికొండ ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణాన్ని మాత్రం పూర్తి చేయడానికి ఇండియా ప్రభుత్వం ఇష్టపడవచ్చుననీ, అలా కాకుండా మొత్తం ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించాలని ఆంధ్రప్రభుత్వం పట్టుబట్టే పక్షంలో అసలు ప్రాజెక్టే లేకుండా పోవచ్చుననీకూడా శ్రీ దేశముఖ్ స్పష్టంచేశారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ఏ ప్రాజెక్టును చేర్చాలో నిర్ణయించే అధికారం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదే కాబట్టి, నెల్లూరు జిల్లావారు తమ కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వానికే నచ్చచెప్పడం మంచిదని ఆయన సలహా యిచ్చారు.

మైనరు రేవుల అభివృద్ధి విషయంలో కూడా డబ్బు కేంద్ర ప్రభుత్వం యిచ్చినప్పటికీ నిర్ణయాలు చేయవలసింది రాష్ట్ర ప్రభుత్వమే నన్నారు.

కొత్త రైలుమార్గాల నిర్మాణం విషయం రైల్వేబోర్డు నిర్ణయించవలెనన్నారు. ... విషయంలో చేయబడిన ... అందుకు సంబంధించిన మంత్రివారి ... గల మన్నారు.

కాకినాడకు దేశముఖ్ దంపతుల రాక

కాకినాడ, జూన్ 21—యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్, సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మధ్యాహ్నం యిచ్చటికి వచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ హెచ్. సాం... గారు, జిల్లా పోలీసు అధికారులు,

పుదుచ్చేరి సరిహద్దులలో మిలిటరీ కందకాలు

పోలీసు స్టేషన్‌లకు మరతుపాకులు, వైర్‌లెస్ సెట్లు అదనంగా సరఫరా

పుదుచ్చేరి, జూన్ 20—

పుదుచ్చేరి సరిహద్దు పొడుగునా ఫ్రెంచివారు కందకాలను త్రవ్వుకొంటున్నారు. ఫ్రెంచి ఇండియా పోలీసు స్టేషను లన్నీ మర తుపాకులతోను, వైర్‌లెస్ సెట్లతోను బలపరచబడుతున్నాయి. సరిహద్దు ప్రాంతాలలో కొత్త పోలీసు కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి.

"అవసరం వస్తే ఇండియాపై మిలిటరీ చర్యలు తీసుకోడానికే ఈ బందోబస్తులన్నీ చెయ్యబడు తున్నాయి" అని ఇక్కడి జాతీయ నాయకులు నేడు పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

మిలిటరీ ఉపయోగంకోసం సరిహద్దులో కందకాలు త్రవ్వడం కొద్దిరోజుల క్రితమే పుదుచ్చేరి-విల్లుపురం రోడ్డులో ఇక్కడికి నైరుతి దిక్కుగా 5 మైళ్ళ దూరంలో గల విల్లెనూరు దగ్గర ప్రారంభమయింది. ఇప్పుడు ఈ కార్యక్రమం సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో కూడా కొనసాగించ బడుతున్నది.

ఈ లోగా, లోగడ ఇక్కడికి తేబడ్డ ఫ్రెంచి యూరోపియన్ మిలిటరీ సిబ్బంది పుదుచ్చేరి స్థావరం నాలుగు మూలలకు పంపబడు తున్నారు. ఈ మిలిటరీ సిబ్బంది లోని కొంత మంది, ఒక అధికారి ... 42 మంది ... అహూర్ కమ్యూన్‌కు పంపబడ్డారు. అహూర్ ఇక్కడికి దక్షిణంగా 19 మైళ్ళ దూరాన సముద్రతీరంలో గల ఒక ఫ్రెంచి లంక. ఈ లంకకు, పుదుచ్చేరికి మధ్య మూడు వైపుల ఇండియా యూనియన్ భూభాగం కలదు. సముద్రం మీదనుంచే పుదుచ్చేరి నుంచి ఫ్రెంచి పోలీసులు ఈ లంకకు వెళ్లవలసి వుంది.

ఈ లంకను ఫ్రెంచి అధికారం నుంచి విమోచనం పొందించడానికి అక్కడి ప్రజలు ప్రయత్నిస్తున్నారన్న వార్తలను పురస్కరించుకొని, గత నాలుగు వారాలలో సు అక్కడ పోలీసు బలాన్ని ఫ్రెంచి అధికారులు ద్విగుణీకృతంగా పెంచారు.

సుప్రసిద్ధ జాతీయ నాయకుడు, లోగడ ఫ్రెంచి పార్లమెంటు డిప్యూటీ అయిన శ్రీ డి. జీవరత్నంగారి గృహంపై నిన్న సాయంత్రం లీనీకరణ వ్యతిరేక ముఠావారు రాళ్లు రువ్వారు. ఆయనను దుర్భాషలాడారు.

ఫ్రెంచి యూరోపియన్ దళాలు పుదుచ్చేరికి రావడానికి విమర్శిస్తూ, తాను ప్రకటన చేసినందుకు కొందరు దుండగులు తనను చుట్టుముట్టి కొట్టడానికి ప్రయత్నించారని అంతకుముందే శ్రీ జీవరత్నంగారు వెల్లడించి వున్నారు.

మాహేకు సైనికులు

మద్రాసు, జూన్ 21—ఒక పాకిస్తాన్ పాయంతో పుదుచ్చేరి నుంచి మాహేకు సైన్యాన్ని పంపడానికి ఫ్రెంచి అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తనకు తెలియ వచ్చిందని గత సాయంత్రం తిరువళ్లిక్కేణి బీచిలో జరిగిన సభలో ప్రసంగిస్తూ, ఫ్రెంచి ఇండియా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య పేర్కొన్నారు. పుదుచ్చేరికి సైన్యాలను దింపాలన్న ప్లాను చిరకాలం నుంచీ ఫ్రెంచి వారి పుర్దేశంలో వున్నట్టిదే నన్నారు.

ఫ్రెంచి అధికారాన్ని పడద్రోసి, స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్న కమ్యూన్‌లను వెంటనే ఇండియా యూనియన్‌లో లీనం చేసుకొంటేనేగాని అక్కడి ప్రజలమాన ప్రాణాలకు రక్షణ లేదని శ్రీ సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు.

మాహేలో ఇండియన్ లారీల అటకాయింపు

తెలిచేరీ, జూన్ 20—ఉత్తర మలబారుకు తినుటకు పోతున్న ఇక ఇండియన్ లారీని మాహేలోని ఫ్రెంచి అధికారులు అటకాయించడం వల్ల ఇప్పుడు రాకపోకలు మరొక క్రొత్త రోడ్డుకు మళ్లించబడ్డాయి. ఇంతవరకు మాహేలో మూడు ఇండియన్ లారీలు అటకాయించి వుంచబడ్డాయి.

శ్రీ ఎన్. సి. ఛటర్జీ విమర్శ

ఇండోర్, జూన్ 20— ఇండియా భూభాగంపైని, ఇండియా పౌరులపైని ఇక ఎట్టి అత్యాచారాలు సహించబడ జాలవని ఫ్రెంచి వారికి ఇండియా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి" అని నేటి సాయంత్రం ఇక్కడ అఖిల భారత హిందూ మహాసభ వర్కింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, సభ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ హెచ్చరించారు. ఫ్రెంచి వారి దివాలాకోరు విధానం, ఉమ్మడి పరిపాలన సూచనలు గాయంపై కారం చల్లడంవంటివే నన్నారు.

ఇండియా భూభాగం, ప్రజల రక్షణ కోసం అవసరమైతే ఈ స్థావరాలపై పోలీసు చర్య జరపడానికి ఇండియా వెనుకాడరాదని ఆయన ఉద్బోధించారు.

"గోవా స్వాతంత్ర్యం పొంది తీరాలి"

పూనా, జూన్ 18—గోవా లీనీకరణ విషయంలో ఇండియా కోరికను పోర్చుగీసు ప్రభుత్వం పెడచెవిని పెడితే, అది ఇండియాలోని స్థావరాలను పోగొట్టుకోవడం, ఇండియా సద్భావాన్ని పోగొట్టుకోవడం మాత్రమేగాక ఆసియాలోని మెకావో లాంటి స్థావరాలను కూడా త్వరలో పోగొట్టుకోగలదని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. వి. గాడ్గిల్ నేడు గోవా విమోచన దినోత్సవం సందర్భంలో మాట్లాడుతూ, పోర్చుగల్‌ను హెచ్చరించారు.

పోర్చుగీసువారు 3 వందల సంవత్సరాలు కాదు, 30 వందల సంవత్సరాలు గోవాలో వున్నప్పటికీ, అది గోవా ప్రజల దాస్యవిమోచన కాంక్షకు ఏ విధంగాను ఆటంకం కాజాలదని ఆయన అన్నారు. ప్రస్తుత కాలంలో భౌగోళిక పరిస్థితులకు ప్రాధాన్యం కలదని చెపుతూ, జిబ్రాల్టరును స్పెయిన్ కోరడానికి ఇదే కారణమని ఆయన అన్నారు. గోవా ఇండియాలో లీనమై తీరుతుందన్నారు.

"ఈ సాలుసరికే స్వాతంత్ర్యం"

బొంబాయి, జూన్ 20—ఇండియాలోని గోవా మొదలైన పోర్చుగీసు స్థావరాలు ఈ సంవత్సరం ముగిసేసరికే దాస్యవిమోచన పొందగలవని గోవా విప్లవ దినోత్సవానికి అధ్యక్షతవహిస్తూ పార్లమెంటు సభ్యుడు, ప్రజాసోషలిస్టు నాయకుడు అయిన శ్రీ అశోకమెహతా ప్రకటించారు.

పోర్చుగీసు, ఫ్రెంచి స్థావరాల విమోచనోద్యమం మంచి పాకంలో పడిందని, ఈ స్థావరాలలో భారత జాతీయపతాక ఎగరడానికి ఇక ఎంతోకాలం పట్టదని ఆయన అన్నారు.

లీనీకరణోద్యమం పునర్విజృంభణ

పుదుచ్చేరి, జూన్ 21—సుమారు ఒక 5 వారాల ప్రశాంతి తర్వాత నేడు పుదుచ్చేరి పట్నంలో తిరిగి లీనీకరణోద్యమం విజృంభించింది.

ఫ్రెంచి ఇండియా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యం క్రింద ఒక అరడజను మంది యువకులు భారత జాతీయ పతాకాలతోను, లీనీకరణ నినాదాలతోను, నేటి ఉదయము పుదుచ్చేరీ వీధులలో ఊరేగింపు తీవదీశారు.

ఊరేగింపు దూస్తే వీధిలోని పోలీసుస్టేషన్ దగ్గరకు రాగానే వాలంటీర్లను పోలీసులు చుట్టుముట్టి లాకప్‌లో పడవేశారు, ఊరేగింపులో పాల్గొన్న ప్రజలు చెల్లాచెదరు చేయబడ్డారు.

ఆంధ్రా పోలీసు బ్యాడ్జీలలో మార్పులు

కర్నూలు, జూన్ 21—ఆంధ్రా పోలీసులు, ఫైర్ సర్వీసువారు ధరించే బ్యాడ్జీలను కొత్త రాష్ట్ర పరిస్థితికి తగిన విధంగా మార్పు చేయబడుతున్నది.

యం. పి. ఎస్. (మద్రాసు పోలీసు సర్వీసు) బ్యాడ్జీని ఎ. పి. ఎస్. (ఆంధ్రా పోలీసు సర్వీసు)గాను; యం. ఎఫ్. ఎస్. (మద్రాసు ఫైర్ సర్వీసు) బ్యాడ్జీని ఎ. ఎఫ్. ఎస్. (ఆంధ్రా ఫైర్ సర్వీసు) గాను; ఎస్. ఎ. పి. (మద్రాసు స్పెషల్ ఆర్మ్‌డ్ పోలీసు) బ్యాడ్జీని ఎ. ఎస్. పి. (ఆంధ్రా స్పెషల్ ఆర్మ్‌డ్ పోలీసు) గాను మార్పు చేస్తారు. ఇందుకు సంబంధించిన ఉత్తరువులను జారీ చేయడం జరిగినది కూడా.

ఆంధ్ర హైకోర్టులో కేసులు దాఖలు

జూలై 1 వ తేదీ నుంచి స్వీకారం

మద్రాసు, జూన్ 21—ఆంధ్ర హైకోర్టుకు కేసుల అర్జీలను అనధికార రీత్యా జులై ఒకటవ తేదీ నుంచి గుంటూరులో దాఖలు చేసుకొనడానికి హైకోర్టు స్పెషల్ ఆఫీసరు జస్టిస్ కె. సుబ్బారావుగారు ఏర్పాటు చేయించారు. ఇలా వచ్చిన అర్జీలపై ఆంధ్ర హైకోర్టు ముద్రను వేసి, ఆంధ్ర హైకోర్టుకు జులై 5 వ తేదీన ప్రారంభోత్సవం జరిగిన తరువాత అధికార రీత్యా ఫైలుకోకి తీసుకొనడం జరుగుతుంది.

కేసులకు సంబంధించిన పార్టీలు ముందుగానే తమ కాగితాలను దాఖలు చేయడానికి, హైకోర్టు పని ప్రారంభం కావడంతోనే కాజ్‌లిస్టులో చేర్చడానికి అనువుగాను అయిదు రోజుల వ్యవధి ఇవ్వడానికి ఈ ఏర్పాట్లు జరిగినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర హైకోర్టుకు ఒరిజినల్ సైడ్ వుండదు కాని కంపెనీ వ్యవహారాలు, వివాహ సంబంధమైన విషయాలలో మాత్రం విశేషాధికారాలతో ఒరిజినల్ జూరిస్‌డిక్షన్ అధికారాలను కలిగి వుంటుంది.

ఆంధ్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ కానున్న జస్టిస్ కె. సుబ్బారావుగారు 28 వ తేదీన గుంటూరుకు బయలుదేరి వెళుతున్నారు.

ఆంధ్ర హైకోర్టుకు కేటాయించబడిన సిబ్బందిలో 40 మంది అప్పుడే గుంటూరుకు చేరారు. మిగిలిన 20 మంది 28 వ తేదీకి అక్కడి చేరుకొనగలరు కూడా.



విశాఖపట్నంలో జరిగిన మెడికల్ కాన్ఫరెన్స్‌కు గవర్నర్ శ్రీ త్రివేది ప్రారంభోత్సవం జరిపారు

కర్నూలువద్ద తుంగభద్రపై రోడ్డు వంతెన నిర్మాణం

ఇండియా ప్రభుత్వం ఆమోదించిందట

కర్నూలు, జూన్ 21—కాశీ—కన్యాకుమారి అగ్రం నేషనల్ హైవేను కర్నూలు గుండా పోవడానికి పురస్కరించుకొని కర్నూలు పట్టణంవద్ద తుంగభద్రపై రోడ్డు వంతెనను నిర్మించడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతించిందని హైవేస్ చీఫ్ ఇంజనీర్ మిస్టర్ జె. ఎమ్. ఫ్రెడరిక్ నేడిక్కడ వక్కాణించారు.

రోడ్డు నిర్మాణానికి తగినంత స్థలం వున్నచోట ఆ వంతెన నిర్మించబడుతుంది. మొత్తం మీద ఇది కర్నూలు పట్టణానికి బహు సమీపంలోనే వుంటుంది.

తూర్పు గోదావరి జిల్లాలో ఆలమూరు వద్ద గౌతమిపై 170 లక్షల రూపాయల ఖర్చుతో వంతెన నిర్మాణ ప్రణాళికకు ఇండియా ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, ఈ సంవత్సరమే ఆ పని ప్రారంభించబడుతుందని ఆయన అన్నారు.

విజయవాడ వద్ద కృష్ణా రోడ్డు-రెగ్యులేటర్ వంతెననుంచి రోడ్లను పక్కకు మళ్లించడానికి పథకాలు, అంచనాలు సిద్ధమైనాయని త్వరలోనే ఆ పని ప్రారంభించ ... అని ఆయన తెలిపారు.

1954-55 లోను 1955-56 లోను ఆంధ్రలో హైవేస్ అభివృద్ధికై కేటాయించబడ్డ 87 లక్షల రూపాయలు కాక ఇండియా ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వానికి హైవేస్‌పనుల నిమిత్తం మరొక కోటి రూపాయలను గ్రాంటుగా మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఏజన్సీ ప్రాంతాలలోని రాజమండ్రి లక్కవరం రోడ్డు మున్నగువాటికి దాదాపు 20 లక్షల రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వం గ్రాంటుగా యిచ్చిందట.

కర్నూలు-శ్రీశైలంలమధ్య రోడ్డు నిర్మాణ ఖర్చులను కూడా భరించడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది. దీనికి మొత్తం 22 లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వెయ్యబడింది.

తిరిగి ఆంధ్రలో చేరడానికి బళ్లారి ప్రజల దీక్ష

వచ్చే ఆదివారం ప్రమాణ స్వీకారం

బళ్లారి, జూన్ 21—నిన్న సాయంత్రం బళ్లారి పౌరులైన 10,000 మంది శ్రీ పుష్పల పాంబమూర్తి మైదానంలో సమావేశమై తిరిగి ఆంధ్రరాష్ట్రంలో చేరడానికిగాను తమ నాయకులు నిర్ణయించిన కార్యక్రమాన్ని విన్నారు.

ఈ కార్యక్రమం మేరకు బళ్లారి పట్టణంలో గల తెలుగు కుటుంబాల వారందరు వచ్చే ఆదివారంనాడు ఒకచోట సమావేశమై ఆంధ్ర రాష్ట్రంలో తిరిగి చేరడానికి దీక్ష వహిస్తూ ప్రమాణాలు స్వీకరిస్తారు. ఈ ప్రమాణ స్వీకరణ ఉత్సవాన్ని గురించి ప్రజలలో ప్రచారం చేయడానికి చక్కని ఏర్పాట్లు చేయబడుతున్నవి.

పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు

మద్రాసు తంతి తపాలా వారికి విజ్ఞప్తి

మద్రాసు, జూన్ 21—మద్రాసు రాష్ట్రంలో నాన్—గెజెటెడ్ ఉద్యోగుల పిల్లలకు వున్న విద్యా సౌకర్యాలను రాష్ట్రంలోని తంతి తపాలా ఉద్యోగుల పిల్లలకు కూడా కలిగించాలని కోరుతూ మద్రాసు తంతి తపాలా యూనియన్ సార్టింగ్ బ్రాంచివారి ఏడవ వార్షికోత్సవ సభలో తీర్మానం జరిగింది అలవెన్సులకు హెచ్చు జీతాలకుగాను మద్రాసును 'ఏ'గ్రేడుగాపరిగణించాలని కూడా మరొక తీర్మానం చేశారు.

నిన్న సాయంకాలం పార్కుటౌన్‌లో జరిగిన వీరి సభలో ఈ తీర్మానం జరిగింది. మద్రాసు పార్టింగ్ ఆఫీసులోని హాలులో జరిగిన వీరి సమావేశానికి మద్రాసు పోస్టుమాస్టర్ జనరల్ సర్దార్ హస్సాన్‌సింగ్ హాజరైనారు. బ్రాంచి అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. రాజన్ అధ్యక్షత వహించారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ నాదార్ ఉపన్యసించారు.

ప్రపంచ విజ్ఞానసమితి కార్యకలాపాలతో తాను సహకరించగలనని పోలెండ్ ప్రకటించింది.

భారత, నేపాల్ సంబంధం

అన్నదమ్ముల బాంధవ్యం వంటిదని రేగ్మి వివరణ

ఖట్మండూ, జూన్ 19—నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ డి. ఆర్. రేగ్మి ఇక్కడికి మూడు మైళ్ళ లోని ఖాళీల గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, నేపాల్ అంతరంగ వ్యవహారాలలో భారత ప్రభుత్వం జోక్యం కలిగించుకుంటున్నదనే ఆరోపణను ఖండించారు. తను నాలుగు సంవత్సరాలుగా మంత్రిగా వున్నానని, ఈ నాలుగు సంవత్సరాలలోను ఒక్కమారన్నా భారత దేశం జోక్యం కలిగించుకున్నట్లు తనకు తెలీదని అన్నారు.

నేపాల్ ఆర్థికంగా భారత దేశంతో సన్నిహిత సంబంధం కలిగివున్నదని, నేపాల్‌కు విదేశాలతో రాజకీయంగా గల సంబంధాలు కూడా భారతదేశ విధానాన్ని అనుసరించే వుంటున్నవని, ఈ రెండు దేశాలకు గల సంబంధం యిద్దరు సోదరులకుగల సంబంధ బాంధవ్యాల వంటిదని అన్నారు.

భారతదేశంలో ఏ సంఘటన జరిగినా దాని పరిణామాలు నేపాల్‌లోను, నేపాల్‌లో జరిగే సంఘటనల పరిణామాలు భారతదేశంలోను కలుగక తప్పదని, భారతదేశంపై ముట్టడి జరిగితే నేపాల్‌ను విడిచిపెట్టడం జరుగదని, భారతదేశంలోని రాజకీయోద్యమాల పరిణామాలే కాక, మత, సాంఘికోద్యమాల పరిణామం కూడా నేపాల్‌లో కలుగుతున్నవని అన్నారు.

నేపాల్, భారతదేశాలు సంయుక్తంగా ప్రారంభించిన కోసీ ప్రాజెక్టును నూయెజ్ కాలువ ప్రాంతంతో పోల్చడం అవివేకమన్నారు. ప్రాజెక్టు విషయంలో భారతదేశానికి నేపాల్ వల్ల మరుసటి మేలు చేకూర్చేదని, పూంచె, బ్రిటిష్‌వారు నూయెజ్‌కాలువ ప్రాంతంలో లక్షసైన్యం మకాం చేయించినట్లు, నేపాల్ సరిహద్దులో తన సైన్యం సమీకరించి వుండేదని ఆయన అన్నారు.

నేపాల్‌రాజు ఆరోగ్యం

ఖట్మండూ, జూన్ 20—నేపాల్ రాజు నిన్నటికన్నా నేడు కులాసాగా వున్నారని రాజభవనంనుంచి వెలువడిన వైద్యుల ప్రకటన వల్ల తెలుస్తున్నది. రాజు ఉబ్బసి వల్లరంతో కొంచెం ఇబ్బంది కలిగిందని ప్రకటనలో తెలుపబడింది. రాజు చికిత్సకోసం పక్షం రోజులక్రితం ఇక్కడికివచ్చిన డాక్టర్ ఎడ్మండ్ రోలాండ్ ఈ ప్రకటనలో సంతకంచేశారు.

పాక్ మంత్రికి సరిహద్దుగాంధీ లేఖ

చేసిన వాగ్దానా లింకా పూరించలేదని

కరాచీ, జూన్ 20—సరిహద్దు గాంధీఖాన్ అబ్దుల్ గఫ్ఫార్‌ఖాన్ నేడు పాకిస్తాన్ రహదారి శాఖామంత్రి సర్దార్ బహదూర్‌ఖాన్‌కు వ్రాసిన లేఖలో తనను జైలునుంచి విడుదల చేసేటప్పుడు ప్రభుత్వం చేసిన వాగ్దానా లింకా పూరించబడలేదని జ్ఞాపకం చేశారని తెలుస్తున్నది.

సరిహద్దు గాంధీ నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ, తను ఈ సంవత్సరం జనవరి నెలలో రావల్పిండి జైలునుంచి విడుదలైనప్పుడు రహదారి శాఖ మంత్రి సర్దార్ బహదూర్ ఖాన్ పాకిస్తాన్ ప్రభుత్వం పక్షాన తన పెద్దకు వచ్చి కొన్ని హామీలు, వాగ్దానాలు చేశారని, ఐదు నెలలు గడిచినా వాటిని పూరించలేదని అన్నారు. ఆ హామీలు, వాగ్దానాలు ఏవో వివరించడానికి ఆయన నిరాకరించారు.

గుంటూరుకు రెండు ఆఫీసులు తరలింపు

ధర్మాదాయాల కమిషనర్ కార్యాలయం; అమ్మకం పన్ను అప్పీలు ట్రిబ్యునల్

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 21—

మద్రాసులో వున్న ఆంధ్ర ప్రభుత్వం ఆఫీసులు రెండింటిని-హిందూ ధర్మాదాయ,దేవాదాయ సంస్థల కమీషనర్ కార్యాలయం,అమ్మకం పన్నుల అప్పీలు ట్రిబ్యునలు-గుంటూరుకు మార్పు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

గుంటూరులో హైకోర్టు ఏర్పాటుతో మద్రాసులోవున్న ఆంధ్ర ఆఫీసులలో న్యాయ సంబంధమైన (జుడీషియల్) కొన్ని ఆఫీసులను గుంటూరుకు మార్పు చేయడం సంభవం కావచ్చునని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈమధ్యనే పత్రికా విలేకరులతో చెప్పిన సంగతి పాఠకులకు విదితమే.

స్పానిష్ నాటక కర్త ప్రమాదస్థితి

మాడ్రిడ్, జూన్ 20—స్పెయిన్‌లో అగ్రకర్త డాన్ జాసింటు బెనవెంటి వాలాయకరస్థితిలో వున్నారు. 87 సంవత్సరాల వృద్ధులైన వీరు కొన్నాళ్ళుగా వ్యాధిగ్రస్తులై వున్నారు. సాహిత్య కృషికిగాను ... లో వీరికి నోబెల్ బహుమానం ఇవ్వబడింది.

బెర్నార్డ్ షా 90 వ జన్మదినోత్సవం జరుపుకున్నప్పుడు తానూ అన్ని సంవత్సరాలు బ్రతకాలనే ఆకాంక్షాన్ని సీనార్ బెనవెంటి వెలిబుచ్చారు.

బెన్. దక్షిణ కృత్యాంగ కిందగల ఒక ... పై 150 మంది ఎమెన్ పౌరులు దాడి ... గా రోజంతా పోరాడి ఆ గ్రామస్థులు ... తిప్పికొట్టారు.

అడవుల అభివృద్ధి

డిసెంబర్ నెలలో రాజస్థాన్‌లో అంతర్రాష్ట్రీయ సమావేశం

జయపూర్, జూన్ 18—అంతర్రాష్ట్రీయ అడవుల అభివృద్ధి పరిశీలక సమావేశం ఈ సంవత్సరం డిసెంబర్‌లో రాజస్థాన్‌లో జరగనున్నది ప్రపంచం మొత్తంపై గల వివిధ ఎడారులు వ్యాపించకుండా నిరోధించే విషయమై ఈ సమావేశంలో చర్చించబడుతుందని నేడిక్కడ తెలియవచ్చింది.

రాజస్థాన్ అటవీ శాఖామంత్రి శ్రీ అమృత్‌లాల్ యాదవ్ రాష్ట్రం లోని అభివృద్ధి శాఖ ఉద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ, పొరుగున వున్న పెప్సూ, పంజాబ్, ఢిల్లీ, యు. పి., సౌరాష్ట్ర, మధ్యభారత్, వింధ్యప్రదేశ్, బొంబాయి రాష్ట్రాల ప్రతినిధుల సమావేశం కూడా ఒకటి త్వరలో సమావేశం కాగలదని, నానాటికీ విస్తరిల్లుతూ పొరుగు రాష్ట్రాలకు ఎడారి సమస్య కారణ మౌతున్న విషయమై ఈ సమావేశం చర్చించగలదని పేర్కొన్నారు.

బొంబాయి కలకత్తాల మధ్య విమానాల సర్వీసు

స్కైమాస్టర్ విమానాలను నడపడానికి నిర్ణయం

బొంబాయి, జూన్ 18—బొంబాయి-కలకత్తాల మధ్య అనుదినం ఉదయం పూట నడుపబడుతున్న విమాన సర్వీసులో వికింగ్ విమానాలకు బదులు నాలుగు ఇంజన్లుగల స్కైమాస్టర్ విమానాలను నడపడానికి ఇంతవరకు ఇక్కడ నడుపబడుతున్న వికింగ్ విమానాలను బొంబాయి-మద్రాసు-కొలంబో సర్వీసుపై నడపడానికి ఇండియన్ ఎయిర్ లైన్స్‌కార్పొరేషన్ నిర్ణయించింది. బొంబాయి-కలకత్తాల మధ్య నాగపూర్ మీదుగా మామూలుగా రాత్రిపూట నిర్వహించబడే డకోటా విమానాల మెయిలు సర్వీసు యథాప్రకారంగానే నడుపబడుతుంది. వికింగ్ విమానంలో 27 మంది ప్రయాణం చెయ్యడానికి వీలుండగా, స్కైమాస్టర్ విమానంలో 53 మంది ప్రయాణం చెయ్యడానికి వీలుంటుంది.

27 ఏండ్లనాటి పోస్టుకార్డు

బ్రోచ్, జూన్ 18—27 ఏండ్ల తరువాత ఒక పోస్టుకార్డు నేడు వ్రాసినవారికే తిరిగి చేరింది.

స్థానిక వర్తకుడు ఒకడు వ్రాసిన ఈ కార్డుపైన 1927 సంవత్సరం మే నెల 12, 14, 15 తేదీల పోస్టు ముద్రలున్నవి. మొన్న 1954 జూన్ 11 వ తేదీన అది తిరిగి ఆ వర్తకుని ఇంటికే చేరింది.

అది ఎవరికి వ్రాయబడిందో ఆ వ్యక్తి వ్రాసిన వ్యక్తికూడా మరణించాడు. తినిపైన మార్కెట్‌లో ఆ రోజున వివిధ రకాల ధాన్యాల ధరలు వున్నవి.

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసైనా, ఫెయిలైనా) ఈ కోర్సుకు స్వయంగా గాని, పోస్టు ద్వారాగాని మద్రాసు-ఆంధ్ర గవర్నమెంట్ పరీక్షకు చదివ వచ్చును. పోస్టల్ విద్యార్థులకుగూడ ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును. హాస్టలు వసతికలదు. తగిన ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం విద్యార్థులకు ఈ సంస్థ గ్యారంటీ ఇస్తుంది. ప్రాస్పెక్టసుకు, మనిఆర్డరు ద్వారా ఎనిమిది అణాలు ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి, 87, స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 కు పంపండి. మీ పేరు అడ్రెసు విడి అక్షరాలలో మణి ఆర్డరు కూపను మీద వ్రాయవలెను. క్లాసులు 21-6-54 తేదీన ప్రారంభమైనది. అడ్మిషనులు 5-7-54 వరకు తీసుకొనబడును.

సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్‌సి.,
బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా)
ప్రిన్సిపాల్.

ASAFIYAH STATE LIBRARY HYDERABAD

ఆంధ్ర వ్యాయామ విద్యా శిక్షణ కళాశాల, విజయవాడ-2.

విద్యార్థుల దరఖాస్తులు తీసుకొను గడువు 21-6-54 నుండి 28-6-54 తేది సాయంత్రం వరకు హెచ్చింపబడినది. విద్యార్థులు యీ మార్పును గమనించెదరు గాక.

మాకాని గోపాలస్వామి, సెక్రటరి

"జనరనో"

గర్భనిరోధక మాత్రలు రోజుకు 2 చొ॥ 18 రోజులు సేవించిన కనీసము 6 నెలల నిరోధము. రు 4 లు. మూర్గన్ & మూర్గన్ లిమిటెడ్, ఆంధ్ర ప్రతినిధులు: అలయిడ్ మెడికల్ ఏజన్సీస్, తాడేపల్లిగూడెం.

కేశముల సౌందర్యాభివృద్ధికి
కాష్మీర్-కుసుమ్
నాణ్యమైన నూనెలో నానపెట్టుడు
మగతర్తి చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
మగత, గజ్జలు, కాళ్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ దూదువత్తులు
సంజీవగూడు-పండ్లపొడి
వ్యాగరీ వారి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు.
యునైటెడ్ కన్సరన్, మద్రాస్-1
బ్రాంచి:— బెజవాడ.

"రావల్ చలవరాళ్లు"
ఇప్పుడు మద్రాసులో దొరకును.
అపూర్వమైన అవకాశము.
రావల్ అండ్ కంపెని
306, లింగిచెట్టి వీధి, మద్రాసు-1.
టెలిఫోన్: 4657



హోరిజంటల్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు
హా. ప. 6/7, 8/9, 11/12
ఆర్ పి ఎం 500, 600, 425
సోల్ ఏజంట్లు
ఇండస్ట్రియల్ స్టోర్సు కంపెనీ,
3 ఎర్రబాలుచెట్టి వీధి, జి. టి. మద్రాసు-1.
Gram: ONAN Phone: 55598

ఆంధ్రప్రభ ప్రకటన

గుంటూరు జిల్లా, చిన్నగంజాం లో 22-6-54 నుండి శ్రీ వి. వెంకటనారాయణకు బదులు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను తన బాధ్యత మీద విక్రయించుటకు చిన్నగంజాం నేషనల్ ఫ్యాన్సీ అండ్ మెడికల్ స్టోర్సులోని శ్రీ ఎం లక్ష్మీనారాయణ గుప్త ఏజంటుగా నియమింపబడెను.

మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు-2

ప్రపంచ సమైక్యతకు ప్రధాన నాయకుల సంభాషణలు

చర్చిల్‌ను వొత్తిడి పెట్టినానని అట్లీ ప్రకటన

లేక్‌ఫీల్డ్ (ఉత్తర ఐర్లెండ్), జూన్ 19— ప్రపంచం అంతా సర్వనాశనమై పోకుండా కాపాడడానికి అతి ముఖ్యులైన వారి మధ్య సంభాషణలు జరగాలని తాను బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్‌ను ఒత్తిడి పెట్టానని ప్రభుత్వ ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ క్లిమెంట్ అట్లీ నేడు యార్క్‌షైర్ గనుల కార్మికుల సమావేశంలో అన్నాడు.

ఈ సమావేశంలో ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"రష్యా వైఖరిలో మార్పున్నది. అది మంచికే దారితీయవచ్చు. ప్రపంచ రాజ్యాల సమైక్యాన్ని సాధించడానికి ఏ అవకాశాన్నీ మనం జారవిడువరాదు."

"హైడ్రోజన్ బాంబువంటి మారణాస్త్రాల మూలంగా ప్రపంచానికి ఎంతటి మహోపద్రవం ఉత్పన్నమైనదీ అంతా గ్రహించారు. హైడ్రోజన్ బాంబు మూలంగా ఈ దేశానికి అమెరికాకు, ప్రతిదేశానికి కూడా ప్రమాదం ఉన్నది. సమైక్య ప్రపంచావతరణనే మనం ఆశిస్తున్నాము ఉక్కు తెర వెనుకగల దేశాల ప్రజల సహకారాన్ని కూడా పొందగోరుతున్నాం."

ఆంధ్రప్రభ
ఎడిటర్ నార్ల వెంకటేశ్వర రావు
1954 జూన్ 22, మంగళవారం

గ్రామాని కొక బావి

నదులు, కాలవలు గల ప్రాంతాలను వదిలివేస్తే తెనుగుదేశంలో ఏటేట నీటి ఎద్దడికి లోనయ్యే మెరక ప్రదేశాలు అనేకం కనిపించుతవి.

తెనుగు ప్రాంతాలలో నీటి కరువు సమస్య నేడు కొత్తగా తలయెత్తలేదు. చిరకాలంగా తెనుగువారిట్టి ఇక్కట్టుల పాలౌతున్న విషయం కవులు సయితం గ్రంథస్థం చేశారు.

అయిదారు శతాబ్దాల క్రితమే కవి సార్వభౌముడు శ్రీనాథుడు అలనాటి పలనాటి పరిస్థితిని వర్ణిస్తూ "నీటికై భంగపడంగ తొడ్పడు కృపాపరులెవ్వరు లేరు...." అని మాటికి పలనాటికి పోదలచిన వారిని మందలించాడు.

బావిగాని చెరువుగాని ఊర లేక కోసులకు కోసులే నడిచి కావళ్ళతో, కడవలతో ఏటినీరు మోసుకరావడం చూచి కాబోలు శ్రీనాథుడే తిరిగి మరొక పద్యంలో "చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు నాగులేటి నీళ్ళు నాపరాళ్ళు" అని తలపోశాడు.

అంతటితో పోనివ్వలేదు. త్రోవలో మంచినీరు దొరకక "సిరిగలవానికి చెల్లును దరుణులు పదియారువేల దగ పెండ్లాడన్, దిరిపెమున కిద్దరాండ్రా పరమేశా: గంగ విడుము పార్వతి చాలున్" అని సాక్షాత్ పరమశివుడి పని పట్టించాడు.

పిన్నలకు పెద్దలకు బుద్ధులు గఱపిన సుమతీశతకకారుడు సయితం "ఎప్పుడు ఎడతెగక పారు ఏరు"గల ఊరిలో కాపరం చెయ్యవలసిందిగా సలహా యిచ్చాడు.

ఆ మహాకవులు నాటి దేశ పరిస్థితులను వర్ణించిన తరువాత అనేక శతాబ్దాలు గడిచిపోయినవి. అనేక రాజ్యాలు మారిపోయినవి. చివరకు తెనుగుదేశం "ఇనుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం"లో అంతర్భాగంగా కూడా కొంతకాలం వెలిసింది.

అయినా, ఈనాటికీ తెనుగు దేశంలో పలు ప్రాంతాల్లో మంచి నీటికై ప్రజలు పడే బాధలను కాంచినప్పుడు "నాగరక యుగమని చెప్పుకునే ఇరవైయ్యో శతాబ్దంలోనేనా మనం నివసించడం?" అని అనుమానించవలసి వస్తుంది.

ఒక్కొక్క గ్రామంలో మనుషులకు గానీ, పశువులకుగానీ తాగడానికి నీరు దొరకక మైళ్లకు మైళ్ళు పరాయి గ్రామాలకు పయనిస్తుంటారు.

మరికొన్ని ఊళ్ళల్లో బావులు, చెరువులు పట్టిపోయిం తరువాత మంచినీరే కాదు, మరే నీరయినా ఒక్క బొట్టుకూడా పుట్టదు.

అందుచేత, ప్రజల యోగ క్షేమాలను పాటించే ప్రభుత్వం మరేమి చేసినా చెయ్యకపోయినా ప్రజలను కనీసం నీటికరువునుంచి తప్పించడం చాలా అవసరం.

ఇండియా మొత్తం మీద వివిధ రాష్ట్రాలకుగాను నీటి సరఫరా, గ్రామ పారిశుద్ధ్యం స్కీములకుగాను కేంద్ర ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేసిన 12 కోట్ల రూపాయలలో ఆంధ్రరాష్ట్రం వాటాకు వచ్చిన రు 34 లక్షలలో సగం మొత్తం ఈ సంవత్సరం ఖర్చు పెట్టడానికీ, ప్రతి గ్రామంలో ఒక బావి వుండేట్టు ప్రణాళికను తయారు చెయ్యడానికీ ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మొత్తం ఆంధ్రరాష్ట్రంలో పట్టణ, గ్రామసీమలన్నిటికీ వర్తించేట్టు నీటి సరఫరా స్కీములను తయారు చేసే పక్షంలో ఇంతకు ఎన్నో వంతులు అధికంగా వెచ్చించవలసి వుటుంది. కాని, కనీసం గ్రామాని కొక బావి చొప్పున వెనా ప్రారంభించడం మంచిదే.

అయితే, ఈ బావులు ప్రజల వల్లగాని, పశువులవల్లగాని కలుషితం కాకుండా పరిశుభ్రంగా వుండవలెనంటే దిగుడు బావులు గాక చేదుడుబావులనే నిర్మించి వాటికి తగిన కాపలా వగైరాలను ఏర్పాటు చేయడం అవసరం.

అనేక గ్రామాలలో దిగుడు బావులలోని నీరు అపరిశుభ్రమై నారికురుపు మొదలైన పెక్కు రోగాలకు అవకాశమివ్వడం అనుభవంలో చూస్తున్నాము.

అందుచేత బావులు నిర్మించడంతోబాటు అవి అనారోగ్యానికి ఆకరం కాకుండా తగిన ఏర్పాట్లు చెయ్యడంకూడా అవసరం.

సూర్యగ్రహణం పరిశీలన

పర్ష్యాకు అమెరికన్ వైజ్ఞానికుల ఆగమనం

టెహరాన్, జూన్ 19— జూన్ 30వ తేదీన యిక్కడ పట్టనున్న సంపూర్ణ సూర్యగ్రహణాన్ని పరిశీలించే నిమిత్తం అమెరికా నుంచి ఎనిమిదిమంది విజ్ఞానవేత్తలు యిక్కడకు వచ్చారు.

ఈ వైజ్ఞానిక పరిశీలన కార్యక్రమంలో పర్ష్యా ప్రభుత్వం కూడా సహకరిస్తున్నది.

ఈ ప్రాంతాలలో ఇటువంటి సంపూర్ణ సూర్యగ్రహణం 2151 జూన్ 14వ తేదీవరకు తిరిగి పట్టదనే కారణాన వైజ్ఞానికులు దీనికి విశేష ప్రాధాన్య మిస్తున్నారు. సూర్యగోళ నిర్మాణాన్ని పరిశీలించే నిమిత్తం వివిధ దేశాల నుంచిదాదాపు రెండు వేలమంది జ్యోతిశ్శాస్త్రవేత్తలు తమ తమ సాధన సామగ్రితో యిక్కడకు చేరుకున్నారు.

పర్షియా పెట్రోల్ వివాదంపై చర్చలు

టెహరాన్‌కు ప్రతినిధివర్గం రాక

టెహరాన్, జూన్ 20— పర్షియాలో పెట్రోల్ పరిశ్రమ పునరుద్ధరించబడే పక్షంలో పెట్రోల్‌ను విదేశాలలో అమ్మడానికై పథకాలు వేసి వుంచుకొన్న అంతర్జాతీయసంఘం ప్రతినిధివర్గం, పర్షియా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడం నిమిత్తం లండన్ నుంచి నేడు యిక్కడకు వచ్చింది. చర్చనీయాంశాలు గురించి అంతర్జాతీయ సంఘం వీరికి కొత్త ఆదేశాలు యిచ్చినట్లు తెలుస్తున్నది.

పర్షియన్ పెట్రోల్ పరిశ్రమపై పర్షియా ప్రభుత్వం చేసిన పెక్కు ప్రతిపాదనలను నివేదించడం నిమిత్తం ఈ ప్రతినిధివర్గం గతవారోనే లండన్ వెళ్ళింది. పెట్రోల్ పరిశ్రమను తమ కంట్రోలులోనే వుంచదలదామని పర్షియా ప్రభుత్వం సూచించిందట.

పర్షియాలో పెట్రోల్ పరిశ్రమ మూడు సంవత్సరాల క్రితం జాతీయం చేయబడిందని, అప్పటి నుంచి ఉత్పత్తి దాదాపు ఆగి పోయిందని పాఠకులకు విదితమే.

మద్రాసులో జిల్లాబోర్డు ఎన్నికలు

దిండివనం, జూన్ 20— వచ్చే జిల్లా బోర్డు ఎన్నికలలో వన్నియాకుల క్షత్రియ సంఘం కాంగ్రెసుతో కలిసి పోటీచేస్తుందని తెలుస్తున్నది. ఆ సంఘం ఆ కులానికి చెందిన ఒక కోటి మందికి ప్రాతినిధ్యం వహిస్తున్నదని చెప్పబడుతున్నది.

కాంగ్రెసుతో ఎన్నికల పొత్తు కుదుర్చుకొనడానికి రాయబారాలు జరపేనిమిత్తం మద్రాసు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీలో అసోసియేట్ సభ్యుడు, ఆ సంఘం ప్రెసిడెంట్ శ్రీ ఎస్. ఎస్. రామస్వామి పడయాచికి అధికారం ఇవ్వబడిందని విచారించగా తెలియవచ్చింది.

బొంబాయికి ఆలస్యంగా రైళ్ళ రాక

బొంబాయి, జూన్ 21— నిన్న రాత్రి కుంభవృష్టి కురిసినందువల్ల పశ్చిమ రైల్వేపై రైళ్ళ రాకపోకలకు కలిగిన అవరోధం నేడు ఉదయాని కింకా తొలగలేదు. నిన్న రాత్రి పది దాటిన పిమ్మట బొంబాయి ఉత్తర ప్రాంతంలో దాదర్ పైన రైళ్ళ రాకపోకలు నిలిచి పోయాయి.

బొంబాయి నగరానికి, శివార్లకు మధ్య రైళ్ళ రాకపోకలు నిలిచి పోయినందున ఆఫీసులకు వెళ్ళేవారు ఎక్కడి వారక్కడే నిలిచి పోయారు.

పశ్చిమ రైల్వేమీదుగా వచ్చే రైళ్ళన్నీ నేటి ఉదయం దాదాపు రెండున్నర గంటల వరకు ఆలస్యంగా వచ్చినాయి.

శాంతాక్రుజ్ విమానాశ్రయంలో విమానాల రాకపోకలుమాత్రం యథాతథంగా నేపున్నాయి

స్టాక్‌హోమ్, జూన్ 20— కమ్యూనిస్టుల ఆధ్వర్యాన నేడిక్కడ ప్రారంభమైన శాంతి మహాసభకు 35 దేశాల ప్రతినిధులు హాజరైనారు. ప్రతినిధుల పేర్లు రహస్యంగా వుంచబడినవి.



జగన్నాథుని రథచక్రం

"పుదుచ్చేరి సరిహద్దులలో ఫ్రెంచివారు కందకాలను త్రవ్వుతున్నారు"—వార్త.

మెండే-ఫ్రాన్స్ మంత్రివర్గం

మొరాకో, టునీసియాలకు ప్రత్యేక శాఖ

పారిస్, జూన్ 19— ప్రధానిగా తన నియామకాన్ని ఫ్రెంచి అసెంబ్లీ ధ్రువపరచిన తర్వాత 38 గంటలకు అయిదు రాజకీయవర్గాల ప్రతినిధులు గల తన మంత్రివర్గం జాబితాను మెండే-ఫ్రాన్స్ నేడు ఫ్రెంచి ప్రెసిడెంట్‌కు సమర్పించాడు.

విదేశాంగశాఖను ప్రధానియే నిర్వహిస్తాడు.

రిపబ్లికన్ పార్టీని దిక్కరించి ఆ పార్టీ సభ్యుడు, ప్రజా నాయకుడు అయిన మ్యూరీ రాబర్ట్ బురాన్ విలాయతీ ప్రాంతాల శాఖ మంత్రిగా చేరాడు.

మాజీ విదేశాంగ మంత్రి బిదో నాయకత్వానగల పాప్యులర్ రిపబ్లికన్లకు ఈ మంత్రివర్గంలో స్థానం లేదు. అసెంబ్లీలో మెండే-ఫ్రాన్స్ నియామకం తీర్మానం చర్చకు వచ్చినపుడు ఈ వర్గంవారు తటస్థంగా వున్నారు.

విశేషంగా ఆందోళనకు ఆలవాలమైన టునీసియా, ఫ్రెంచి మొరాకోలకు ప్రత్యేకంగా ఒక శాఖను నెలకొల్పడం ఈ మంత్రివర్గంలో ప్రత్యేకత ఈ శాఖామంత్రి గాడీగా లే ఆనుదర వర్గానికి చెందిన క్రిష్టియన్ ఫౌషెట్ నియమింపబడినాడు.

మొరాకోలో ఫ్రెంచి సేనాని పై కాల్పులు

విప్లవకారుని చర్య

మరాకెష్, జూన్ 20— మొరాకోలోని మరాకెష్ మండలం సేనాని జనరల్ హాటెవిల్లిపై సైకిలుపై వెడుతున్న ఒక మొరాకన్ రివాల్వర్ పేల్చి గాయపరచాడని ఇక్కడకు వార్తలు వచ్చినవి. ముగ్గురు మొరాకన్లు తనను పట్టుకొననాగా విప్లవకారుడు వారిని కూడా గాయపరచి పరారైనాడు.

ఒక దుకాణదారు సేనాని వద్దకువెళ్ళి హాస్పిటల్‌కు తీసుకొనిపోయాడు. సేనానికి బలమైన గాయాలు తగిలినవని, పరిస్థితి మొత్తంమీద ప్రమాదకరంగా వున్నదని తెలుస్తున్నది.

మొరాకోలో గత కొంది వారాలుగా దౌర్జన్య చర్యలు పెక్కు జరుగుతున్నవి. దుకాణాలపై, భవనాలపై బాంబులు విసరివేయడం, వ్యక్తులపై కాల్పులు సాగించడం విచ్చలవిడిగా సాగుతున్నవి.

జైలులో విప్లవ నాయకుని ఆత్మహత్య

కాసబ్లాంకా, జూన్ 19— మహమ్మద్ బీన్ జెర్డో అనే విప్లవ నాయకుడు నేడిక్కడి జైలులో విషం పుచ్చుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

విప్లవకారుల ముఠాకు నాయకత్వం వహించినానని, స్వయంగా నలుగురిపై రివాల్వర్ ప్రేల్చినానని జెర్డో తనంత తానుగా చెప్పినట్లు పోలీసులు ప్రకటించారు.

25 తెలుగు బస్తీలకు నీటిసప్లయి ఏర్పాట్లు

కేంద్రానికి పథకాలు పంపినారట

కర్నూలు, జూన్ 21— 25 తెలుగు పట్టణాలకు సంబంధించిన మంచినీటి సప్లయి, మురుగు వసతి ప్రణాళికలను ఇండియా ప్రభుత్వం పరిశీలనకు పంపించడం జరిగినదని పబ్లిక్ వర్క్సు ఇంజనీరు మిస్టర్ ఫ్రెడరిక్ నేడిచ్చట చెప్పారు.

నైరుతి ఆఫ్రికాలోని ఆఫ్రికన్లను దక్షిణాఫ్రికా ప్రభుత్వంలోని ఆదివాసుల శాఖ యాజమాన్యం కిందకు తేవడానికి దోహదమిచ్చే బిల్లును పార్లమెంటులో దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రతిపాదించింది.

పసిఫిక్ రక్షణ సమస్యలు

ఆస్ట్రేలియా, న్యూజిలెండ్ ప్రధానుల చర్చలు

వెల్లింగ్టన్, జూన్ 21— ఆస్ట్రేలియా ప్రధాని రాబర్ట్ మెంజీస్, న్యూజిలెండ్ ప్రధాని సిడ్నీహాలెండ్ గత శని, ఆదివారాలలో సమావేశమై పసిఫిక్ సమస్యలను గురించి తమ వైఖరిని ప్రపంచానికి ఏవిధంగా విశదీకరించవచ్చునన్న విషయమై చర్చించారు.

వాషింగ్టన్‌లో చర్చిల్, ఐసెన్‌హోవర్‌ల మధ్య జరుగనున్న సమాలోచనలను గురించి కూడా వారు చర్చించారు.

వారిద్దరి అభిప్రాయాలు చాలావరకు ఒకేరకంగా వున్నవని సన్నిహిత వర్గాలవారు అన్నారు.

ఆస్ట్రేలియా ప్రధాని మెంజీస్ విశ్రాంతికై న్యూజిలెండ్ వచ్చారు.

(6వ పేజీ తరువాయి)

వుండడమే నని, ఆలోచనలలో ఉత్తమమైనదిగా కనిపించే విధానం ఆచరణలో విఫలం కావడానికి "తీరని లోటు" దానిలోనే వున్నదని ఆంధ్రప్రభ విలేకరి ఇంటర్వ్యూ చేయగా ప్రముఖ విద్యావేత్త డాక్టర్ జకిర్ హుస్సేన్ నేడిచ్చట చెప్పారు.

"విభిన్నరాష్ట్రాలు విభిన్న పద్ధతులలో తమ అభిమతాలకు తగినట్లు విద్యాపద్ధతులను అనుసరించిన ఫలితంగా దేశం మొత్తంమీద సమన్వయ పద్ధతిలో విద్యా సంస్కరణలు అమలు జరిపించడం జరగలేదు. తగినన్ని ఫలితాలు కూడా కనిపించ లేదు'' అని డాక్టర్ హుస్సేన్ అన్నారు. కొత్త ప్రణాళికలు బయటనుంచి వస్తున్నట్లు విద్యాశాఖలు భావిస్తున్నవని అంటూ ఇలా చెప్పారు:

"అవి తమ స్వంత ప్రణాళికలుగా వారు భావించక ఏవో కొన్ని మార్పులను, అసలు ప్రణాళిక గుర్తులు కూడా కనిపించని విధంగా మార్పులనుచేస్తూవున్నారు ముందుగాతగినంత వ్యవధిలో ఆలోచించి తగిన ఏర్పాట్లను వారు చేయడంలేదు అవ్యవధిలో సగంసగం అమలు జరిపింది ఏవో కొన్ని నిర్ణయాలకు రావడం జరుగుతున్నది, ఇప్పటి విద్యా ప్రణాళికలో విద్యావ్యాసంగం వృత్తిగాక లనారి అభిప్రాయాలకు విలువ లేకపోవడం విచారకరం అందరూ విద్యా విధానాన్ని గురించి మాట్లాడుతూ, రాజకీయమైన, వ్యక్తిగతమైన, విషయాలను విద్యావిధానంలోను, ఆ విధానాలను అమలు జరిపించడంలోను ప్రవేశపెట్టడం విచారకరం."

రాజాజీ ప్రవేశపెట్టిన కొత్త విద్యా విధానానికి రెండు సంవత్సరాల వ్యవధిని ఇచ్చివుంటే అది జయప్రదం కాగల అవకాశం వుండేదని, రాజాజీ భావించిన దానికంటె హెచ్చుగా విజయం పొందేదని కూడా అన్నారు.

కుప్పుస్వామి కమిటీవారు ఆంధ్రప్రభుత్వానికి సూచించిన కొత్త విద్యావిధానాన్ని గురించి ప్రస్తావిస్తూ, దాని వివరాలను తానింకా పరిశీలించలే దన్నారు. తగిన ఉపాధ్యాయులుండి వర్కుషాపు ఏర్పాటు కూడా వున్నప్పుడు వృత్తి విద్యాబోధనకు సంబంధించిన ఎలాంటి పథకమైనా మంచి ఫలితాలను ఇవ్వగలదని అంటూ, ఇలా అని తలంచడం సులభమే కాని ఆచరణలో అన్నీ చిక్కులుగా వుంటవన్నారు.

విద్యా విధానాలపై రాష్ట్రాలలో జరుగుతున్న మార్పులను కేంద్రం ఒక మార్గాన్ని పట్టించలేకుండా వున్నదని, కేంద్రం సలహాలను రాష్ట్రాలు విస్మరిస్తున్నవని, సలహా సంఘాల నివేదికలు ప్రజలు చదువుకోడానికే నన్న భావం హెచ్చుగా కలదని, ఆ నివేదికల సూచనలు అమలు జరపాలనడంతో కొంత శ్రద్ధ చూపడం జరుగుతున్నదని కూడా అన్నారు.

తిరుపతి యూనివర్సిటీ

రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్‌గా వుండాలని తిరుపతి యూనివర్సిటీ బిల్లులో జరిగిన ఏర్పాటుకు సుముఖత్వాన్ని ప్రకటిస్తూ, కొత్త ఏర్పాటు కింద యూనివర్సిటీ మరింతగా స్వతంత్రత గలిగిన సంస్థలు కాగలవనే అభిప్రాయాన్ని ప్రకటించారు.

అఫిలియేటింగ్ యూనివర్సిటీల కంటె టీచింగ్ యూనివర్సిటీలు వుండడం మంచిదని, అఫిలియేటింగ్ యూనివర్సిటీలలో బోధనకంటె పరీక్షలపై హెచ్చు ప్రాధాన్యత వుంటుందని, టీచింగ్ యూనివర్సిటీలో బోధనపైనే దృష్టిని లగ్నం చేస్తారని కూడా అన్నారు.

బర్మా ప్రధాని పదవికి వారసులు

ఇప్పటి ప్రధానిచే ముగ్గురి పేర్ల సూచన

రంగూన్, జూన్ 20— బర్మా ప్రధాని ఉనూ తన పిమ్మట ప్రధాని పదవిని ఒకరి తర్వాత ఒకరు నిర్వహించడానికై ముగ్గురు మంత్రులపేర్లను సూచించాడు. ఉనూ తన పదవికి రాజీనామా యిచ్చి మత ప్రబోధానికి పూనుకోదలచిన విషయం పాఠకులకు విదితమే. అయితే, ఎప్పుడు తాను రాజీనామా చెయ్యదలచిందీ ఉనూ వెల్లడించలేదు ప్రధాని పదవినుంచి విరమించినా రాజకీయాలనుంచి పూర్తిగా వైదొలగనని నేడు ఆయన అన్నాడు.

తన తదుపరి ప్రధానులుగా ఉనూ క్రింది వారిని క్రింది క్రమంలో సూచించాడు.

ఉబాస్వే (రక్షణ శాఖామంత్రి, ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య సమితి ఉపాధ్యక్షుడు; ఆసియా సోషలిస్టు మహాసభ బ్యూరో అధ్యక్షుడు): ఉక్యాన్‌న్యీన్ (తాత్కాలిక విదేశాంగమంత్రి, ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య సమితి సెక్రటరీ జనరల్ ఆసియా సోషలిస్టు మహాసభ పలన రాజ్యపాలన నిరోధక శాఖ అధ్యక్షుడు); థాకిన్‌టిన్ (భూసంస్కరణల శాఖామంత్రి.)

దేశ పరిపాలనలో మంచి శిక్షణ అనుభవం కలవారు ప్రధాని పదవి వహించడం వల్ల దేశానికి మేలు కలుగగలదనే ఉద్దేశంతో తాను సూచన చేసినట్లు ఉనూ అన్నాడు. పూర్వం బర్మా చక్రవర్తులు స్వీయ ప్రయోజనాలే ప్రధానంగా పెట్టుకొని వారసులకు రాజ్యపాలనలో తర్ఫీదు ఇచ్చేవారు కాదని, కొత్తగా రాజ్య భారం వహించవలసిన వారికి వారి విధులు తెలియనందున ప్రజలు అనేక చిక్కులకు గురి కావలసి వచ్చేదని అన్నాడు.

ఇక తన అనుభవంగురించి ప్రస్తావించి, తన ముందు ప్రధాని ఆంగ్‌శాన్ తనను (ఉనూను) రోజూ ఒక గంటసేపు ఫాసిస్టు వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య సమితి కార్యకలాపాలకై వినియోగించేవాడని, ఆంగ్‌శాన్ మరణానంతరం తాను ప్రధాని కార్యభారాన్ని సులభంగా వహించి విప్లవకారుల దుండగాలను వీలైనంతగా అణచి వేసానని అన్నాడు.

నైతిక పునరుజ్జీవనోద్యమం

బొంబాయి మేయరు జోహార్లు

లండన్, జూన్ 19— నైతిక పునరుజ్జీవనోద్యమం క్రియలో ఎలా వుంటుందో చూపడానికి భారత స్వాతంత్ర్యోద్యమం ఒక గొప్ప తార్కాణమని బొంబాయి మేయర్ శ్రీ దాయాభాయ్‌పటేల్ నేడిక్కడ వక్కాణించారు.

లండన్‌లోని నైతిక పునరుజ్జీవన సంస్థ కేంద్ర కార్యాలయంవారు తన గౌరవార్థం విందుచేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు:—

"గాంధిమహాత్ముని విశిష్ట నాయకత్వంవల్ల, నేడు బ్రిటన్, ఇండియాలమధ్య మున్నెన్నడు లేని సఖ్యం పొసగింది, స్వాతంత్ర్య సమరం మూలంగా ఎట్టి విద్వేషాలు అవశేషంగా మిగలలేదు. నైతిక పునరుజ్జీవనోద్యమ లక్ష్యమిదే

"దక్షిణాఫ్రికాలోని జాతి విచక్షణ విధానాల పట్ల ఇండియా చాలా ఆందోళన చెందుతున్నది అందువల్ల నైతిక పునరుజ్జీవన సంస్థవారు అక్కడ సాగిస్తున్న కృషికి నేను హర్షిస్తున్నాను."

ఫ్రాన్స్ పతనం, చైనా అభ్యుదయం

గమనార్హమైన రెండు ముఖ్య సంఘటనలని సర్దార్ పణిక్కర్ వివరణ

ధార్వార్, జూన్ 20— ఫజల్ అలీ కమిషన్ సభ్యుడు సర్దార్ కె. ఎం. పణిక్కర్ నిన్న యిక్కడ మాట్లాడుతూ, ఫ్రాన్స్, జర్మనీ రాజ్యాల పతనంతో యూరోపియన్ వ్యవస్థ విఫలమైన విషయానికి ఆసియాలో చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ అగ్రరాజ్యంగా ఆవిర్భవించిన విషయానికి గల ప్రాధాన్యాన్ని ప్రపంచం యింకా గుర్తించలేదని వక్కాణించారు.

కర్నాటక యూనివర్సిటీలో విదేశాంగ వ్యవహారాలపై ఉపన్యసిస్తూ ఆయన యిలా అన్నారు:—

"ప్రపంచమంతటా నేడు ప్రజలు భయాందోళనలతో జీవిస్తున్నారు. వివిధ దేశాల మధ్య సంబంధ బాంధవ్యాలను సంతృప్తికరంగా నెలకొల్పడానికి నేడు జరుగుతున్నట్టి ప్రయత్నం మున్నెన్నడు జరగలేదు.

ప్రస్తుతపరిస్థితులలో కమ్యూనిజం ఉద్భృతి. కయ్యానికి కాలుదువ్వే అమెరికా ప్రవృత్తి ప్రముఖంగా కనబడుతున్నాయి. ఆర్థిక, రాజకీయ సమస్యలు కొత్త రూపం దాలుస్తున్నాయి. ఫ్రాన్సు, జర్మనీల ప్రాబల్యంపై యేర్పడ్డ యూరోపియన్ వ్యవస్థ పూర్తిగా భగ్నమయింది. ప్రపంచ వ్యవహారాలలో నేడు వాటికి ప్రాముఖ్యమేలేదు.

ఇనేడు వీటిస్థానంలో రెండు కొత్త కేంద్రాలు-మాస్కో, వాషింగ్టన్ బయలుదేరినాయి. రెండూ కూడా కొత్త సిద్ధాంతాలను ప్రబోధిస్తూ, తమ సిద్ధాంతమే గొప్పదని ప్రచారం చేస్తున్నాయి దీనికితోడు చైనీస్, పీపుల్స్ రిపబ్లిక్ ఆవిర్భవించి, యూరోపియన్ దేశాలుమాత్రమే సైనిక పాటవాన్ని పెంపొందించుకోగలవనే విశ్వాసాన్ని చెదరగొట్టివేసింది.

"ఆసియా సమస్యలు ఆసియా దేశాల ప్రజలకు సంబంధించినవి. అమెరికా కాని, సోవియెట్ యూనియన్ కాని తమ మొండితనంతో వీటిని పరిష్కరించజాలవు ఆసియాలో కొత్త శక్తులు తలెత్తినాయి మావ్‌సే-టుంగ్, హోచి-మిన్‌లు ఈ కొత్త శక్తులను సంఘటితం చేస్తున్నారు ఈ సమస్యలను పరిష్కరించే ముందు పాశ్చాత్య దేశాలు ఈ విషయాన్ని గ్రహించాలి."

సముద్రంలో దిగిన స్విస్ విమానం

ముగ్గురి జాడ తెలియలేదట

ఫోక్‌స్టోన్ (ఇంగ్లండు), జూన్ 20— లండన్ వెడుతున్న ఒక స్విస్ విమానం ఇంగ్లీష్ ఛానల్‌లో గతరాత్రి కూలిపోయింది. ఇద్దరు స్త్రీలను, నలుగురు వైమానికులను రక్షకదళాలవారు వొడ్డుకు చేర్చారు. మరి ముగ్గురు ప్రయాణీకుల జాడ నేటికి తెలియలేదు. వీరిలో ఇద్దరు స్త్రీలు, ఒకరు 12 సంవత్సరాల బాలుడు. వీరికి ఈత రాదట

ఫోక్‌స్టోన్ హార్బర్‌కు ఒకమైలుదూరంలో ఈ ప్రమాదం జరిగిందట.

పెట్రోలు అయిపోయినందువల్ల బీచ్‌కు వీలైనంతదగ్గరగా విమానాన్ని దించడానికి తాను ప్రయత్నించినానని, విమానం కెప్టెన్ జాకబ్ గ్లాసెనాగ్ ఆసుపత్రిలో చేర్చబడే ముందు విలేకరులకు తెలియజేశాడు.

లండన్, జూన్ 20— ఎలిజబెత్‌రాణి పినతండ్రి కుమారుడు కెంట్‌డ్యూక్ (వయసు 18 సంవత్సరాలు) నేడు సన్నింగ్‌డేల్ అనే గ్రామంలో ఒక కారుప్రమాదంలో క్షతగాత్రుడైనందున ఇక్కడి సెంట్ పీటర్స్ హాస్పిటల్‌లో చేర్చబడినాడు. ఈయన పెన్నుతున్న కారు, ఎదురుగా వస్తున్న కారు వాయుగావున్న ఒక ప్రదేశంలో ఢీకొన్నవట ఈయనకు తలకు బలమైనగాయాలు తగిలినవట. ఆసుపత్రిలో చేర్చబడిన చాలా సేపటికిగాని స్పృహ రాలేదు.

వేరుశెనగకు ఎగుమతి కోటా

వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారి వివరణ

కర్నూలు, జూన్ 21— ప్రస్తుతం వేరుశెనగ మార్కెట్‌లో ఏర్పడిన క్లిష్టతను కేంద్రం గుర్తించి ఈ సేడాది 40,000 టన్నుల వేరుశెనగనూనె ఎగుమతికి ఇండియా ప్రభుత్వం ఆమోదించగలదనే ఆశాభావాన్ని వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడిచ్చట ప్రకటించారు.

"ఏడాదికి తగిన ఎగుమతి కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించనప్పుడు వచ్చే ఏడాది వేరుశెనగ పంట తగ్గిపోగలదు. వేరుశెనగనూనె ధరను టన్నుకు వెయ్యిరూపాయల వరకు దింపడానికి ఇప్పుడు ప్రయత్నిస్తే. వచ్చే ఏడాదిలో టన్నుకు 2,000 రూ. ధర చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడగలదు" అని కూడా ఆయన హెచ్చరించారు. అప్పుడే వేరుశెనగ కొత్తపంట వేసేకాలం వచ్చిందని, వచ్చే అయిదు నెలలలోను కొత్తపంట మార్కెట్‌లోనికి రాగలదు కనక వెంటనే న్యాయమైన ఎగుమతి కోటాను ప్రకటించడం అవసరమని కూడా వ్యవసాయమంత్రి చెప్పారు.

మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు సిమ్లాలో జరుగు రాష్ట్రాల స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి వెళ్ళినప్పుడు ఢిల్లీలో వ్యవసాయమంత్రి కిద్వాయ్, పరిశ్రమల మంత్రి కృష్ణమాచారిగార్లను కలుసుకొని వేరుశెనగనూనె, బెల్లం, మిర్చి, ఉల్లిపాయల ఎగుమతికోటాల నిర్ణయాన్ని గురించి సంప్రతింపులు జరుపగలమన్నారు కూడా.

తీపికల్లు అమ్మకం

మైసూరు మంత్రి విమర్శ

మైసూరు, జూన్ 21— మద్యనిషేధం అమలుపరిచే సమస్యపై కేంద్రం నిర్ణయంకోసం రాష్ట్ర ప్రభుత్వాలు ఎదురుచూస్తున్నవని మైసూరు విద్యా మంత్రి శ్రీ ఎ. జి. రామచంద్రరావుగారు చామరాజ్‌నగర్‌లో ఉపన్యసిస్తూ చెప్పారు మద్యనిషేధాన్ని రద్దు చేసి అయినా సరే పంచవర్ష ప్రణాళికను ప్రధానంగా అమలు జరపాలని ప్రధాని నెహ్రూ కోరుతున్నారన్నారు.

మైసూరులో మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దుచేయాలి లేదా రాష్ట్రం అంతటా అమలు జరపాలన్న విజ్ఞప్తికి విద్యామంత్రి సమాధానం చెబుతూ మైసూరులో మద్యనిషేధం అమలు జరుగుతున్న అయిదారు జిల్లాలలో అది జయప్రదమైనట్టు చెప్పడానికి వీలులేదని దొంగసారాయి కాయడం పెరిగినదని కూడా వివరించారు.

ఆంధ్ర, బొంబాయి [illegible] అమ్మకం ప్రతిపాదనను [illegible] దొడ్డి త్రోవను త్రాగుడుకు ప్రవేశపెట్టడం కాగలదన్నారు. కేంద్రంనుంచి రాగల సలహాకోసం కాంగ్రెసువారు వేచివుండాలని కూడా విజ్ఞప్తి చేశారు.

రైళ్లలో సీట్ల రిజర్వేషన్

బోర్డు నిర్ణయాలు

న్యూఢిల్లీ, జూన్ 20— రైళ్లలో సీట్లను ప్రత్యేకించడంలో ఏర్పడిన కొన్ని చిక్కులను తొలగించుకొనాలనే దృష్టితో రైల్వేశాఖవారు దిగువ పత్రికా ప్రకటన చేశారు.

టిక్కెట్లు పంపందే సీట్లు ప్రత్యేకించ కూడదని రైల్వేబోర్డు నిశ్చయించింది.

టిక్కెట్లు పంపబడనిదే అవి కొనబడుతాయనే దృష్టితోకాని, లేదా టెలిఫోన్ ద్వారా చేసిన విజ్ఞాపనను పురస్కరించుకొని కాని సీట్లు ప్రత్యేకించబడవు.

అయితే, సీట్లువున్నవో లేవో అన్న విషయాన్ని టెలిఫోన్‌ద్వారా రిజర్వేషన్ కార్యాలయంనుంచి తెలుసుకొనవచ్చు. అంతమాత్రాన వారికి సీట్లు ప్రత్యేకించబడవు. వారు వెంటనే తమ టిక్కెట్లను పంపితే సీట్లు రిజర్వు చేయబడుతాయి. పంపకపోతే ఆ లోపుగా ఎవరైనా టిక్కెట్లు అందజేస్తే వారికి [illegible] రిజర్వు చేయబడుతాయి.

లండన్‌కు 'యూస్సీ రాణి' విమానం రాక

లండన్, జూన్ 20— ఇండియా మొదటి సూపర్‌కాన్‌స్టిలేషన్ "యూస్సీరాణి" బొంబాయినుంచి నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చింది. ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వారు ప్రారంభించిన సూపర్‌కాన్‌స్టిలేషన్ సర్వీసులో లండన్ చేరిన మొట్టమొదటి విమానమిది. ఇందులో ఎనిమిదిమంది భారత పత్రికా రచయితలు, ప్రయాణీకులు కలరు.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌వారు మరి ఐదు సూపర్‌కాన్‌స్టిలేషన్ విమానాలు నడపనున్నారు.

ఇంగ్లండు-ఇండియా, ఇండియా-జపాన్‌ల మధ్య వాటిని నడపదలచారు.

మరమ్మతులు

బొంబాయి, జూన్ 21— జూన్ 19వ తేదీన ఇక్కడనుంచి లండన్‌కు తొలిసారిగా ప్రయాణించిన ఎయిర్ ఇంటర్నేషనల్ వారి సూపర్ కాన్‌స్టిలేషన్ "యూస్సీరాణి" రేడియో సాధనాలు సరిగా పనిచేయనందు వల్ల ఇక్కడకు తిరిగి రావడంలో ఆలస్యం జరుగుతున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది

ఒక బి ఓ ఏ సి విమానంలో మరమ్మతుల కవసరమైన పరికరాలు పంపబడినవి

'యూస్సీరాణి' రేపు లండన్ నుంచి తిరిగి రావలసివుంది. అయితే మరమ్మతులు ఎలాగ ఎప్పుడు పూర్తయ్యేదీ చెప్పలేకుండా వున్నారట.

ASAFIYAH STATE LIBRARY HYDERABAD

"గ్వాటిమాలాలో రక్తపాతానికి స్వస్తి చెప్పాలి" - ఫ్రెంచి తీర్మానానికి భద్రతాసంఘం ఆమోదం

సమస్యను అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు ప్రతిపాదించాలనే తీర్మానంపై సోవియెట్ రష్యా వీటో

న్యూయార్క్, జూన్ 20—

గ్వాటిమాలాలో రక్తపాతానికి స్వస్తి చెప్పబడాలని కోరుతూ, రక్తపాతానికి దారితీయగల ఎట్టి చర్యలకు తోడ్పడవలదని సమితి సభ్యరాజ్యాలన్నింటికి విజ్ఞప్తి చేస్తున్న ఒక తీర్మానాన్ని భద్రతా సంఘం నేటిరాత్రి ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఇంతకు కొంచెం ముందు, గ్వాటిమాలా సమస్య అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు పంపబడాలని బ్రాజిల్ కొలంబియాలు కలిసి ప్రతిపాదించిన సంయుక్త తీర్మానంపై రష్యా వీటోను ప్రయోగించింది.

ఫ్రెంచి ప్రతినిధి మిస్టర్ హెన్రీ హోప్‌నాట్ తన తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ సోవియెట్ వీటో ప్రయోగం ఫలితంగా భద్రతా సంఘం అసమర్థ సంస్థగా ఏమీ చేయకుండా చూస్తూ వూరుకొనజాలదని స్పష్టం చేశాడు. నేడు ఆమోదించబడిన ఈ ఫ్రెంచి తీర్మానం ఆదిలో బ్రాజిల్-కొలంబియా తీర్మానానికి సవరణగా ఉద్దేశించబడింది.

బ్రాజిల్-కొలంబియా తీర్మానానికి అనుకూలంగా మొత్తం 11 సభ్యరాజ్యాలలోను పది రాజ్యాలు వోటు చేసినప్పటికీ, రష్యా వీటోను ప్రయోగించినందున అది వీగిపోయినట్టు ప్రకటించబడింది.

మిత్రరాజ్య సమితిలోని గ్వాటిమాలా శాశ్వత ప్రతినిధి డాక్టర్ కాస్టిల్లో ఆరియోలా నేటిరాత్రి భద్రతాసంఘంలో, తన ప్రభుత్వం తరఫున పిర్యాదు చేస్తూ హోండూరాస్, నికరాగ్వాలు గ్వాటిమాలా నుంచి బహిష్కరించబడినవారిని, డబ్బుకోసం ఆసించి పని చేసే వారిని జీతాలపై సైనికులుగా సమీకరించి తమ దేశంపై దండయాత్ర జరిపిస్తున్నవని ఆరోపించి, వాటిని గట్టిగా హెచ్చరించాలనికోరాడు. యుద్ధం తక్కిన ప్రాంతాలకు కూడా వ్యాపించకుండా నివారించాలంటే భద్రతాసంఘం శాంతిని రక్షించాలని స్పష్టం చేశాడు.

ప్రాంతీయసంస్థఅయిన అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు గ్వాటిమాలా సమస్యను గురించి చర్చించడానికి అధికారం కలదన్న వాదాన్ని తన ప్రభుత్వం ఎంతమాత్రం ఆమోదించజాలదని ఆయన ఉద్ఘాటించాడు.

గ్వాటిమాలా సమస్యను అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు ప్రతిపాదించాలని సూచిస్తూ బ్రాజిల్, కొలంబియా సంయుక్తంగా ప్రవేశ పెట్టిన తీర్మానంపై వ్యాఖ్యానిస్తూ, భద్రతా [illegible] శకలో విధించబడిన శాసనం తన బాధ్యతను నిర్వహించకుండా తప్పించడానికి ఉద్దేశించబడిన ఆ తీర్మానంపై చర్చ జరపవలసిన అవసరం లేదని వక్కాణించాడు.

తనపై, హోండూరాస్, నికరాగ్వాల వైపునుంచి తనభూభాగంపై దురాక్రమణజరుగుతున్నట్టు తన ప్రభుత్వం చేస్తున్న పిర్యాదును గురించి దర్యాప్తు చేయడానికి మిత్రరాజ్య సమితి అక్కడకు ఒక పరిశీలకుల సంఘాన్ని పంపించాలని సూచించాడు.

తన ప్రభుత్వం నిందారోపణ చేస్తున్నట్టుగా పై దేశాలు దండయాత్రకు మద్దత్తు నిస్తున్నట్టు నిరూపించే నిమిత్తం అవసరమైతే ఇతర దేశాలకు కూడా వెళ్ళి దర్యాప్తు చేయడానికి ఈ పరిశీలకుల సంఘానికి అధికార మివ్వబడాలని గ్వాటిమాలా ప్రతినిధి పేర్కొన్నాడు కూడా.

నేటి ఉదయం గ్వాటిమాలా నగరంపై బాంబులనువేసి, ప్రజలపై పిరంగులను ప్రయోగించిన ఒక విమానం పెట్రోల్ అయిపోయిన కారణంగా మెక్సికోలో దిగిందనీ, దానిలోని ఇద్దరు వైమానికులలోను ఒకడు గాయపడ్డాడనీ తెల్పి, ఆ యిద్దరు వైమానికులు అమెరికన్‌లు అవునో కాదో మెక్సికోను అడిగితే తెలియగలదని అన్నాడు.

నేటి రాత్రి భద్రతాసంఘం అసాధారణ సమావేశం ప్రారంభంకాగానే సభ్యులు ఎట్టి చర్చ జరపనవసరంలేకుండానే గ్వాటిమాలా పిర్యాదును ఎజెండాలో చేర్చడానికి ఏకగ్రీవంగా నిర్ణయించారు.

అంతట, అధ్యక్షుడు మిస్టర్ కాబట్ లాడ్జి (అమెరికా) చర్చలో పాల్గొనడానికి గ్వాటిమాలా, హోండూరాస్, నికరాగ్వాల ప్రతినిధులను ఆహ్వానించారు.

భద్రతాసంఘ సమావేశ భవనంలో ప్రేక్షకుల గ్యాలరీలు, పత్రికా విలేఖరుల గ్యాలరీలు కిటకిట లాడుతున్నవి.

లాటిన్ ప్రతినిధులను అధ్యక్షుడు ఆహ్వానించగానే గ్యాలరీలలోని ప్రేక్షకులు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు. అధ్యక్షుడు మిస్టర్ లాడ్జి వారిని వారించి, మరొకసారి ఈ విధంగా ప్రదర్శనం జరిగితే గ్యాలరీల నుంచి అందరు బయటికి పంపించి వేయబడగలరని హెచ్చరించాడు.

తరువాత, గ్వాటిమాల పిర్యాదును అఖిల అమెరికన్‌రాజ్యాల మహాసభకు ప్రతిపాదించాలని సూచిస్తూ బ్రాజిల్, కొలంబియాలు కలిసి ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నవని ఆయన ప్రకటించి, ముందు గ్వాటిమాలా ప్రతినిధిని తన వాదాన్ని తెల్పవలసిందిగా ఆహ్వానించాడు.

అప్పుడు గ్వాటిమాలా ప్రతినిధి డాక్టర్ కాస్టిల్లో ఆరియోలా లేచి, గ్వాటిమాలాకోసం ఇప్పుడు యుద్ధం ప్రారంభమైందనీ, దేశ బహిష్కృతులనేపేరుతో అంతర్జాతీయ సేనలు గ్వాటిమాలాపై దండయాత్ర ప్రారంభించాయనీ ప్రకటించాడు.

అనంతరం, బ్రాజిల్, కొలంబియాలు కలిసి గ్వాటిమాలా సమస్యను అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు ప్రతిపాదించాలని సూచిస్తూ ఒక సంయుక్త తీర్మానాన్ని అధికార రీత్యా ప్రవేశపెట్టాయి.

ఆ తీర్మానానికి, గ్వాటిమాలాలో రక్తపాతానికి స్వస్తి చెప్పబడాలనీ, అక్కడ యుద్ధంలో పాల్గొంటున్న ఉభయ పక్షాలలోను దేనికి కూడా మిత్రరాజ్య సమితి సభ్యదేశాలేవీ సహాయం చేయరాదని సూచిస్తూ ఫ్రెంచి ప్రతినిధి ఒక సవరణను ప్రతిపాదించగా దానిని బ్రాజిల్ కొలంబియాల ప్రతినిధులు వెంటనే ఆమోదించారు.

ఫ్రెంచి సవరణతో సహా మొత్తం తీర్మానాన్ని తాను బలపరచగలనని బ్రిటన్ ప్రకటించింది.

రష్యా, అమెరికాల వాగ్యుద్ధం

పిమ్మట, అమెరికా ప్రతినిధి, అధ్యక్షుడు అయిన మిస్టర్ కాబట్ లాడ్జికి, సోవియెట్ ప్రతినిధికి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

సోవియెట్ ప్రతినిధి మిస్టర్ ట్సారాప్కిన్ ఆగ్రహావేశంతో గ్వాటిమాలాపై ఈ సాయుధ దురాక్రమణను అమెరికాయే నడిపిస్తున్నదని ఆరోపించి, ఒక వైపున అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభ గ్వాటిమాలా సమస్యను గురించి చర్చ జరుపుతూవుండగా మరొకవైపున దురాక్రమణదారులు గ్వాటిమాలాను కబళించివేయగలరనిస్పష్టంచేశాడు.

అంతట మిస్టర్ లాడ్జి మిస్టర్ ట్సారాప్కిన్‌ను ఉద్దేశించి ఇలాఅన్నాడు:

"మీ రిప్పుడు చేస్తున్నవి అమెరికాను న్యూనత పరచడానికి చేసిన అక్రమారోపణలు తప్ప వేరేమీకాదు. రష్యా మా పశ్చిమార్ధగోళంలో అడుగు పెట్టడానికి వీలులేదు. మీ రిక్కడ కుట్రలు. జిత్తులుపన్నడానికి ప్రయత్నిస్తే మీ ఆటలు సాగబోవని హెచ్చరిస్తున్నాను."

హోండూరాస్, నికరాగ్వాలపై తన ప్రభుత్వం ఎట్టి ఆరోపణలు చేయడం లేదనీ, తన దేశంపై ఏ దేశాల సేనలు దండయాత్ర జరుపుతున్నవో విచారించి తెల్పడానికి మిత్రరాజ్యసమితి అక్కడకు ఒక పరిశీలక సంఘాన్ని పంపాలని సూచిస్తున్నదనీ, ఈ సమస్యను అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు ప్రతిపాదించడానికి వీలులేదనీ, దీనిపై భద్రతాసంఘమే తగు చర్య తీసుకోవాలనీ గ్వాటిమాలా ప్రతినిధి పునరుద్ఘాటించాడు.

తరువాత బ్రాజిల్-కొలంబియా తీర్మానాన్ని వోటింగుకు పెట్టగా మొత్తం 11 రాజ్యాలలోను 10 రాజ్యాలు దానికి అనుకూలంగా వోటు చేశాయి. రష్యా దానిపై వీటోను ప్రయోగించింది.

దీనితో రష్యా భద్రతాసంఘంలో ఇప్పటికి మొత్తం 61 సార్లు తన వీటో అధికారాన్ని ప్రయోగించినదన్నమాట.

అటుపిమ్మట, ఫ్రెంచి ప్రతినిధి తాను బ్రాజిల్-కొలంబియా తీర్మానానికి ఆదిలో ప్రతిపాదించిన సవరణను ప్రత్యేకంగా తీర్మాన రూపంలో ప్రవేశపెట్టగా అది ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

వోటింగ్ పూర్తి అయిన తరువాత, గ్వాటిమాలా సమస్యపై తనకు ఉచితమని తోచిన చర్యలను అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభ తీసుకోడానికి భద్రతాసంఘం నేడు చేసిన నిర్ణయం ప్రతిబంధకం కాబోదని బ్రాజిల్ ప్రతినిధి అన్నాడు.

అసలు ఏ నిర్ణయం చేయకుండా వూరుకోవడం కంటె నేడు ఏదోఒక నిర్ణయంచేయబడడం మంచిదే జరిగిందని లెబనాన్, నేషనలిస్టు చైనాల ప్రతినిధులు పేర్కొన్నారు.

"మనకు ఒక ప్రాంతీయ సంస్థ వున్నప్పుడు ఆ ప్రాంత సమస్యలను పరిష్కరించుకోడానికి ముందు ఆ సంస్థద్వారా ప్రయత్నించాలని మిత్రరాజ్యసమితి ప్రణాళిక విధిస్తున్న"దని హోండూరాస్ ప్రతినిధి తెలియజేశాడు.

తాను వీటోచేసిన తీర్మానం కంటె ఫ్రెంచి తీర్మానం ఎక్కువ ప్రాముఖ్యమైనదనీ, అది అమలుపరచ బడితే మధ్య అమెరికాలో శాంతి పునస్థాపన కృషిలో ప్రముఖపాత్ర నిర్వహించ గలదని సోవియెట్ ప్రతినిధి మిస్టర్ ట్సారాప్కిన్ వక్కాణించాడు.

మిస్టర్ ట్సారాప్కిన్ ఇంకా యిలా అన్నాడు:

"గ్వాటిమాలాపై ఇప్పుడు భూమార్గాన, ఆకాశంనుంచి సముద్రమునుంచికూడా దండయాత్ర కొనసాగుతున్నది. ఈ దురాక్రమణకు స్వస్తి చెప్పడానికి తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం భద్రతా సంఘానికి విధ్యుక్త ధర్మమై వున్నది.

"భద్రతా సంఘం తన ఈ బాధ్యతనుంచి తప్పించుకొనజాలదు.

గ్వాటిమాలా ప్రతినిధి ఇలా అన్నాడు: "భద్రతా సంఘం నిర్ణయాన్ని మా ప్రభుత్వం మిక్కిలి హర్షిస్తున్నది. అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభలో తన విశ్వాసాన్ని అది పునరుద్ఘాటించింది కూడా.

"ప్రస్తుతం ఆమోదించబడిన తీర్మానం ద్వారా మిత్రరాజ్య సమితి గ్వాటిమాలాకు నైతిక బలాన్ని చేకూరుస్తున్నది.

"గ్వాటిమాలాపై అన్యదేశాల విమానాలు ఎగిరి పౌరులపై బాంబులను, పిరంగులను ప్రయోగించరాదని సమితి నిషేధించగలదని ఆశిస్తున్నాను."

గ్వాటిమాలా చరిత్ర

న్యూయార్క్, జూన్ 20—క్రిందటి మార్చిలో కారకాస్ (వెనిజులా)లో జరిగిన అఖిల అమెరికన్ రాజ్యాల సమావేశంలో తమ ప్రాంతంలో కమ్యూనిజం వ్యాప్తి నిరోధక చర్యలతో సమస్త విధాల సహకరించవలసిందిగా కోరుతూ ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని గ్వాటిమాలా రిపబ్లిక్ ఒక్కటే ప్రతిఘటించింది.

క్రిందటి నెలలో కమ్యూనిస్టు పోలెండ్ నుంచి ఒక నౌకలో గ్వాటిమాలాకు ఆయుధాలు సప్లయి చేయబడ్డాయి. దానిలో దాని పొరుగు రాజ్యాలైన హోండూరాస్, నికరాగ్వాలకు, ఆయుధబలంలో గ్వాటిమాలాతో సమాన ఉజ్జీలుగా చేయడానికి అమెరికా విమానాలలో హుటాహుటిని ఆయుధాలను అందజేసింది.

మధ్య అమెరికాలోని రిపబ్లిక్ గ్వాటిమాలా విస్తీర్ణం 45,000 చదరపు మైళ్ళు. దాని జనాభా సుమారు 36,00,000. దానికి ఉత్తర సరిహద్దుగా మెక్సికో, దక్షిణ సరిహద్దుగా హోండూరాస్, సాల్వడార్‌లు కలవు. జనాభాలో సగానికి పైగా ఇండియన్‌లు వున్నారు.

గ్వాటిమాలాకు పశ్చిమంగా బ్రిటిష్ హోండూరాస్ వున్నది. ఈ బ్రిటిష్‌కాలనీ పై సర్వాధిపత్యం తనదే ననీ, దానిని తనకు అప్పగించాలనీ చాలాకాలంనుంచి గ్వాటిమాలా బ్రిటన్‌తో వివాదపడుతున్నది. 1948లో గ్వాటిమాలాలో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనాలు జరగడంతో ఆ దేశానికి ఆయుధాల రవాణాను బ్రిటన్ నిషేధించింది.

గ్వాటిమాలాలో అధికారంలో వున్న వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణల రీత్యా అప్పటి అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీకి చెందిన ఆస్తి పాస్తులలో దాదాపు నాలుగవ వంతును స్వాధీనం చేసుకున్నది.

తనను కమ్యూనిస్టులు బల పరుస్తున్నప్పటికీ తన విధానాలకు కమ్యూనిస్టుల ప్రోద్బలం కలదనే ఆరోపణను ఈ ప్రభుత్వం ఖండిస్తుంది.

1944లో జనరల్ జార్జి ఉబికో నియంతృత్వ ప్రభుత్వాన్ని కూలద్రోసి ప్రస్తుత ప్రభుత్వం అధికారం లోనికి వచ్చింది.

తూర్పు జర్మనీ సరిహద్దు నిర్బంధాలు

కొన్నింటి సడలింపు

బెర్లిన్, జూన్ 21—పశ్చిమ బెర్లిన్ తూర్పు బెర్లిన్‌ల మధ్య సరిహద్దులోని మూడు మైళ్ళ పొడుగున అమలున గల కొన్ని నిర్బంధాలను సడలించవలసినదిగా తూర్పు జర్మన్ ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది.

జూన్ 23వ తేదీనుంచి ఈ మూడు మైళ్ళ ప్రాంతంలో నివసించే ప్రజలు పశ్చిమ జర్మనీకి వెళ్ళి రావడానికి అనుమతించబడగలరని, వారిపేర్ల నమోదు, అవసరమైన అనుమతి పత్రాలు అక్కరలేదని ఈ వుత్తరువు తెలుపుతున్నది.

చైనా జనాభా 60 కోట్ల 10 లక్షలు

లండన్, జూన్ 20—నవ చైనా జనాభా 1953 జూన్ మాసాంతానికి 60,10,00,000 లని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది. దేశ మంతటా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం తయారుచేసిన నివేదికలో పై సంఖ్య పేర్కొనబడింది. ఎన్నికల సందర్భంలోనే జనాభా లెక్కలు కూడా సేకరించబడినవట.

2,10,000 నియోజక వర్గాలలో ఎన్నికలు పూర్తి అయినవని, వాటి జనాభా 57 కోట్లకు పైగా వుండగలదని ప్రభుత్వపు నివేదికలో కలదు, వోటర్లలో నూటికి 86 మందికి పైగా తమ హక్కును వినియోగించారట.

గ్వాటిమాలాలో సుమారు 30 మైళ్ళవరకు కమ్యూనిస్టు వ్యతిరేక సేనల పురోగతి

న్యూయార్క్, జూన్ 20—

కర్నల్ కాస్టిల్లో ఆర్మాస్ నాయకత్వం క్రింద కమ్యూనిస్టు వ్యతిరేక సేనలు గ్వాటిమాలా భూభాగంలోనికి అప్పుడే సుమారు 30 మైళ్ళ దూరంవరకు పురోగమించినవనీ, వాటిని స్థానిక ప్రభుత్వ సేనలు ప్రతిఘటించడం లేదనీ గ్వాటిమాలన్ "విమోచన సైన్యం" నిన్న రాత్రి తన "వాయిస్ ఆఫ్ లిబరేషన్" రేడియో ద్వారా ప్రకటించింది.

ఈ "విమోచన సైన్యాలు" బహుశా గ్వాటిమాలాలోని ప్రధాన రహదారుల కూడలి జకాపాను పట్టుకోడానికి పురోగమించి వెడుతున్నట్టు విశ్వసించబడుతున్నది.

"విమోచన సైన్యాన్ని" బలపరుస్తున్న వర్గాలవారు జకాపాలోని ప్రభుత్వ సైనిక దళాలతో తలపడి పోరాడడం ప్రారంభించారనీ, వాయవ్య గ్వాటిమాలాలోని రైలుమార్గాల కూడలి రేటాల్‌హ్యూలియో వద్ద, మెక్సికో సరిహద్దు పొడుగునా కూడా పోరాటాలు కొనసాగుతున్నవనీ కూడా "వాయిస్ ఆఫ్ లిబరేషన్" రేడియో ప్రకటించింది.

క్వెజాల్టెనాగో వద్ద జరుగుతున్న పోరాటంలో "విమోచన సేనలదే" పై చేయిగా వున్నదనీ, అవి త్వరలోనే విజయాన్ని సాధించి, దానిని ఆక్రమించుకొనగలవనీ వివరించింది.

దండయాత్ర జరుపుతున్న సేనలతో పోరాడడానికి ప్రభుత్వ వైమానికులు యిష్టపడడంలేదని మెక్సికో సిటీలోని సైనిక పరిశీలకులు నేడు పేర్కొన్నారు.

గ్వాటిమాలా నగరంపైన, ప్రభుత్వసైనిక కేంద్రాలపైన, ప్రెసిడెంట్ నివసిస్తున్న భవనం పైన, సివిల్‌గార్డ్‌ల బారకీసులపైన తిరిగి విమానదాడులు జరిగినట్టు గ్వాటిమాలానుంచి వచ్చిన మరికొన్ని వార్తలు తెల్పుతున్నవి.

ప్రెసిడెంట్ ప్రకటన

తన సైన్యం ప్రభుత్వం పట్ల భక్తి విశ్వాసాలతోనే పనిచేస్తున్నదనీ, తమ భూభాగంపై దురాక్రమణ జరుగుతున్నట్టు ప్రపంచానికి నిరూపించడానికే అవి దండయాత్ర జరుపుతున్న సేనలను ప్రతిఘటించకుండా వాటిని పురోగమించనిస్తున్నవనీ గ్వాటిమాలా ప్రెసిడెంట్ జాకోబో ఆర్బెంజ్, విదేశాంగమంత్రి డాక్టర్ టోరిఎల్లో ప్రకటించినట్టు రేడియో వార్తల ద్వారా తెలుస్తున్నది.

దేశ బహిష్కృతుడైన కర్నల్ కాస్టిల్లో ఆర్మాస్ హోండూరాస్‌లో తన ప్రధాన కార్యాలయం నెలకొల్పుకొని క్రిందటి శుక్రవారంనాటి రాత్రి గ్వాటిమాలాపై భూమార్గాన, ఆకాశంనుంచి, సముద్రంనుంచి కూడా దండయాత్ర ప్రారంభించి నప్పటినుంచి కూడా ఆయన సేనలతో స్థానిక ప్రభుత్వ దళాలు ఎక్కడో చెదురు మదురుగా తలపడడం తప్ప పట్టుమని తగు బందోబస్తుతో వచ్చి వాటిని ఎదిరించడం లేదని తెలుస్తున్నది.

తూర్పు తీరానగల ప్రధాన రేవుపట్టణం ప్యూర్టో బారియోస్‌ను తాము ఆక్రమించుకున్నట్టు కర్నల్ ఆర్మాస్ సేనలు ప్రకటించినప్పటికీ ఆ రేవు ఇప్పటికీ తమ అధీనంలోనే వున్నట్టు ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

దండయాత్ర జరుపుతున్న సేనలు గ్వాటిమాలాలో ఇంతవరకు స్పష్టమైన యుద్ధరంగాన్ని స్థాపించలేదనీ, అవి హోండూరాస్ సరిహద్దుకు సుమారు తొమ్మిదిమైళ్ళ దూరంలో వున్న ఎల్ ఫ్లొరిడా పట్టణం చుట్టూవున్న కొంతభాగాన్ని మాత్రమే ఆక్రమించుకున్న వనీ, హోండూరాస్‌లోని గ్వాటిమాలన్ రాయబారి తెల్పినట్టు అక్కడనుంచి రేడియోద్వారా వచ్చిన వార్తలు తెల్పుతున్నవి.

గ్వాటిమాలా ప్రజలు తిరుగుబాటు దార్లకు స్వాగత మిస్తున్నారనే వార్తలు సత్యవిదూరమైనవనికూడా ఆయన అన్నాడట.

గ్వాటిమాలా నగరంలో ఉద్రిక్త పరిస్థితి

గ్వాటిమాలా సిటీ, జూన్ 20—గ్వాటిమాలా నగరంలో పరిస్థితి మహోద్రిక్తంగా వున్నదనీ, ప్రజలు విపరీతంగా ఆందోళన చెందుతున్నారనీ రాయటర్ విలేకరి నేటి రాత్రి ఆ నగరం నుంచి టెలిఫోన్ ద్వారా పంపిన సందేశంలో పేర్కొన్నాడు.

తాను ఈ వార్తను పంపుతూ వుండగా నగరంపై తిరుగుబాటుదార్ల విమానం ఒకటి తిరుగుతున్నందున దీపాలన్నీ ఆర్పివేయబడ్డాయనీ, నగరంలో బ్లాకౌట్ అమలుజరపడం ఇదే ప్రథమమనీ అతడు పేర్కొన్నాడు.

నగరంలో పెట్రోల్ రేషనింగ్ చేయబడినందున వీధులలో మోటారుకార్లు అట్టే కనబడడం లేదు.

అయితే, విప్లవ సేనలను ఎదిరించడానికి తమ సేనలను తరలించే నిమిత్తం నగరంలోని కారులన్నింటిని ప్రెసిడెంట్ స్వాధీనం చేసుకున్నట్టు కొన్ని న్యూయార్క్ వార్తలు తెల్పుతున్నవి.

గ్వాటిమాలా నగరంపై విప్లవ విమానాలు పిరంగులనుప్రయోగించినఫలితంగా ఒకబాలిక మరణించిందనీ, మరి కొంతమంది గాయపడ్డారనీ వెలువడిన వార్తలు సత్యదూరమైనవని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, విమాన విధ్వంసక శతఘ్నిగుండుపడి ఆ బాలిక మరణించినమాట మాత్రం వాస్తవమట.

విప్లవసేనలు ప్రస్తుతం రాజధానికి 150 మైళ్ళదూరంలోవున్న బానమెరావరకు పురోగమించినట్టు తెలుస్తున్నది.

ప్యూర్టో బారియోస్‌నుంచి పురోగమించి వస్తున్న తిరుగుబాటు సేనలు పెద్ద సైనిక స్థావరంగల జకాపాను సమీపించడంతోనే వాటిని అక్కడ ప్రభుత్వ సేనలు పెద్ద పెట్టున ప్రతిఘటించగలవని విశ్వసించబడుతున్నది.

జకాపా గ్వాటిమాలా నగరానికి, ప్యూర్టో బారియోస్‌కు దాదాపు మధ్యగా ప్రధాన రైలు మార్గంపై వున్నది.

స్థానిక పత్రికలు ప్రభుత్వ ప్రకటనలను తప్ప తిరుగుబాటుకు సంబంధించిన వార్తలను ప్రకటించడంలేదు.

విప్లవకారుల విమానాలు దాడిచేయడానికి వచ్చినప్పుడు ప్రభుత్వ విమానాలు వాటిని ఎదిరించడం లేదు. నిన్న ఉదయం జరిగిన విమాన దాడిలో విమానాశ్రయంలోవున్న ఒక ప్రభుత్వ రవాణ విమానం బాగా దెబ్బతిన్నది.

నిన్న రాత్రి ప్రెసిడెంట్ ఆర్బెంజ్ రేడియో ద్వారా ప్రకటించిన సందేశం సరిగా వినబడకుండా తిరుగుబాటుదార్లు రేడియో అవరోధాలను కల్పించింది.

ఈ ప్రకటనలో ఆయన ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను, గ్వాటిమాలాలోగల అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీని తీవ్రంగా విమర్శించాడు.

అమెరికాను లక్ష్యపెట్టక జెనీవాలో చైనా సూచనకు బ్రిటన్, ఫ్రాన్స్‌ల ఆమోదం

—దూరప్రాచ్యానికి శుభ సూచన

జెనీవా, జూన్ 20—

లావోస్, కంబోడియాలవిషయంలో నిన్న వ్యవహరించినట్టు అమెరికా వైఖరిని పరిగణనలోనికి తీసికొనకుండా, ఒక్కొక్క సమస్య మంచి చెడుగులను పరిశీలించి, బ్రిటన్, ఫ్రాన్స్‌లు రెండూ స్వతంత్రంగా వ్యవహరించగలిగితే, దూరప్రాచ్యానికి కొద్దివారాలలోనే శాశ్వతంగా శాంతి చేకూరడం తథ్యమని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి వ్రాస్తున్నాడు.

అమెరికా ఎంతగా ప్రతిఘటించినా సరకు చేయకుండా లావోస్, కంబోడియాలను గురించి చైనా విదేశాంగ మంత్రి చౌ ఎన్‌లై ప్రతిపాదించిన షట్సూత్ర ప్రతిపాదనను ఒడంబడికకు ప్రాతిపదికగా స్వీకరించడానికి, బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్, ఫ్రెంచి ప్రతినిధి షావెల్ ఆమోదించారు. అంతేగాక నిన్న జరిగిన ప్రయివేటు చర్చలలో లావోస్, కంబోడియాల ప్రతినిధుల అభిప్రాయాలను కూడా ఈ ప్రతిపాదనలో చేర్చడానికి చౌ ఎన్ లై చేత వారిద్దరూ వప్పించగలిగారు.

బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధులు కోరిన యీకోరికకు ఆమోదించడం ద్వారా ఇంతవరకు ప్రతి విషయాన్ని అనుమానిస్తున్న పాశ్చాత్య రాజ్యాలకు తన చిత్తశుద్ధిని చైనా రుజువు చేయగలిగింది.

ఒడంబడిక చిత్తుపాఠం ఒక ప్రతినిధివర్గం వద్దనుంచిమరొకప్రతినిధివర్గానికి పంపబడుతూ వుండగా అమెరికా ప్రతినిధివర్గనాయకుడు బెడెల్‌స్మిత్ ఒక్కడు మాత్రం విడివిడిగా ఒక్కడూ తప్పించుకు తిరుగుతూవుంది, రహస్యసమావేశంలో ఇందునుగురించిమాట్లాడుతూ సమావేశం ప్రారంభం కావడానికి పది నిమిషాలు ముందువరకు తాను దానినిచూడనేలేదని అన్నాడట.

ఆంగ్లో-అమెరికన్‌రాజ్యాలమధ్య ఏర్పడిన విభేదాభిప్రాయం ఈ విధంగా ధ్రువపడ్డందేత, వచ్చే వారాంతంలో వాషింగ్టన్‌లో జరుగనున్న చర్చలలో ఈ విషయమే ప్రధానంగా చర్చించబడగలదని భావించవచ్చు.

బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా, రష్యా ప్రతినిధివర్గాల నాయకులు తమ తమ రాజధానీ నగరాలకు తిరిగి వెళ్ళినప్పటికీ ఇండో-చైనా సమావేశం ఇంకా సాగుతూనే వుంటుంది. యుద్ధవిరమణ సంధి జరగడానికి పూర్వం ప్రాథమిక రాజకీయ సమస్యలపై ఒడంబడిక కుదరడం అవసరమని చైనా స్పష్టపరిచింది కాగా, ఈ రాజకీయ సమస్యలపై ఒడంబడికలను సాధించడానికి ఈ ఇండో-చైనా సమావేశంలో చర్చలు సాగుతూనే వుండగలవు.

చైనా ప్రతినిధి చౌ ఎన్-లై స్వదేశానికి తిరిగి వెళ్ళకుండా నిలిచిపోతున్నాడు.

కొత్త ఫ్రెంచి ప్రధాని 21వ తేదీన ఇక్కడికి రాగలడని, ఆయనతో స్వయంగా మాట్లాడ్డానికే ఆయన నిలిచిపోయినాడని అభిజ్ఞ వర్గాలవారు అంటున్నారు.

ఈడెన్ సంతృప్తి

లండన్, జూన్ 20—బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ ప్రధాని చర్చిల్‌తో ముఖ్యమైన చర్చలు జరపడానికి నేటి రాత్రి విమానంలో ఇక్కడికి వచ్చారు.

వచ్చే వారంలో అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో చర్చలకై బ్రిటిష్ ప్రధాని చర్చిల్ వాషింగ్టన్‌కు వెళ్ళనున్నందున విదేశాంగమంత్రి ఈడెన్‌తో సమాలోచనలు జరపదలిచాడు.

విమానాశ్రయంలో దిగగానే పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ జెనీవాలో ఇంతవరకు సాధించబడిన ఫలితాలు అత్యుత్తమమైనవని, ఇప్పటి పరిస్థితులలో ఇంతకంటె సత్ఫలితాలను సాధించలేమని కూడా అన్నాడు.

"అయితే ఇవి తుదకు ఎలా పరిణమించగలవో నేను జోస్యం చెప్పలేను. కాని, ఉభయ పక్షాల తరఫున యుద్ధం చేస్తున్న సేనాధిపతుల సమావేశం జరగాలని సమాధానం కుదిరింది. ఇండో-చైనాలో యుద్ధ విరమణ జరగడానికి ఇది అత్యవసరం.

ఫ్రెంచి ప్రధానితో చర్చ

ఫ్రెంచి ప్రధాని మెండే-ఫ్రాన్స్‌తో తాను జరిపిన సంభాషణలు లాభప్రదమైనవని అంతర్జాతీయ పరిస్థితిని గురించి దాదాపు అన్ని విషయాలను గురించి మేము మాట్లాడాము.

"ఈ గడ్డు రోజులలో మనము, ఫ్రెంచి వారు సన్నిహితంగా వ్యవహరించగలగడం మరింత ముఖ్యం.

జెనీవానుంచి లండన్‌కు తిరిగి వస్తూ పారిస్‌లో ఫ్రెంచి కొత్త ప్రధానితో ఈడెన్ మాట్లాడాడు. రేపు ఉదయం ప్రధాని చర్చిల్‌తో ఈడెన్ మాట్లాడగలడని, తదనంతరం మంత్రివర్గ సమావేశం జరగగలదని ప్రకటించబడింది.

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగు ఏజెంట్లు:
ది సింధియా స్టీం నావిగేషన్ కంపెనీ లిమిటెడ్
మద్రాసు-నాగపట్టణం-మలయా
S. S. "జలగోపాల్"
మద్రాస్ నుండి 24-6-54 నాగపట్టణం నుండి 25-6-1954 బయలుదేరును.

మద్రాసులో 24-6-54 మ॥ 2 గం॥లకు నం. 1 సౌత్ క్వే వద్ద పీమరులో ఎక్కవలెను.
ఏజంట్లు:
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 | పండగ శాలై, నాగపట్టణం.
టెలిఫోన్ నెం. 4972/3. | టెలిఫోన్: నెం. 72.
Telegrams: "EASTSHIPCO" Telegrams: "EASTSHIPCO"

పూరీలో రథయాత్ర
యాత్రికుల ప్రయాణానికి అదనపు సౌకర్యాలు
ప్రధానమైన ఉత్సవ దినం — 2—7—1954.
రథపునరాగమన యాత్ర — 10—7—1954.
* తగ్గింపు చార్జీలు: ఈస్టరన్ రైల్వేమీద 300 అంతకు మించిన మైళ్ళ దూరంలోవున్న అన్ని స్టేషన్లనుండి పూరికి, ఇంటర్, మూడవ తరగతులలో ఒకటిన్నర ప్రయాణపు చార్జీలకు, చౌక రిటరన్ టిక్కెట్లు జారీచేయబడును. ఆయా సందర్భానుసారంగా మెయిల్ / ఎక్స్‌ప్రెస్ చార్జీలుగాని, కంబైండ్ మెయిల్ / ఎక్స్‌ప్రెస్ - కం - ఆర్డినరి, బండ్ల చార్జీలుగాని, కేవలం ఆర్డినరి బండ్ల చార్జీలుగాని వసూలు చేయబడును.
కొంతదూరం వరకు వాడిన టిక్కెట్లమీదగాని, తిరుగు ప్రయాణంలో మిగతా భాగం టిక్కెట్లమీదగాని, సొమ్ము వాపసు యివ్వబడదు. గమ్యస్థానానికి ఇవతలనే ప్రయాణీకులు తమ ప్రయాణం పూర్తిచేసిన సందర్భంలో, వారు టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసిన వారుగా పరిగణింపబడి, వారివద్దనుండి ఆ విధంగా చార్జీలు వసూలు చేయబడును.
* టిక్కెట్లు జారిచేసె, అమలులో వుండే కాలపరిమితి: రిటరన్ చౌక టిక్కెట్లు 1954 జూన్ 24 వ తేది నుండి జులై 1 వ తేది వరకు, రెండు రోజులు సహా జారీచేయబడును. టిక్కెట్లలో తిరుగు ప్రయాణపు మిగతా అర్ధభాగం, టిక్కెట్లు మొదట జారీచేయబడిన తేదీ అర్ధరాత్రి నుండిగాని, ఎగువ ప్రయాణం ప్రారంభించి నప్పుడు టిక్కెటు మీద ఎండార్సు చేయబడిన తేదీ అర్ధరాత్రి నుండిగాని, 21 రోజులవరకు పనికివచ్చును.
* ప్రయాణం మధ్య ఆగుట: ఎగువ ప్రయాణంలోగాని, తిరుగు ప్రయాణంలోగాని మధ్య భువనేశ్వర్ (అది దారిలోవున్న పక్షంలో) వద్దగాని నలిగోపాల్‌వద్దగాని ఒక సారి ఆగవచ్చును. ఆగినచోట 2 రోజులు మాత్రమే వుండవలెను.
పూరీ స్టేషనులో 1954 జూన్ 26 వ తేది నుండి జులై 14 వ తేది వరకు రెండు రోజులు సహా, ప్లాట్‌ఫారం టిక్కెట్లు అమ్మబడవు.
* అదనపు పెట్టెలు: ట్రాఫిక్ అవసరమునుబట్టి వివిధ స్టేషన్లనుండి పూరికివెళ్ళే మామూలు రైళ్ళ సర్వీసులకుతోడు, అదనంగా పెట్టెలు వేయబడును.
పూర్తి వివరములు సిటీ బుకింగ్ ఆఫీసులలోను స్టేషన్ మాస్టర్ల నుండియు తెలిసి కొనవచ్చును.
ఈస్టరన్ రైల్వే

దినదినమునకు ఇంక స్వచ్ఛమైనటువంటియు, ఇంకా మనోహరమైనటువంటియునైన చర్మము
కేడిల్‌తోగూడిన రెక్సోనాతో ఈ అద్భుతమైన మార్పును మీరు తెచ్చుకొంటారు
రెక్సోనాయొక్క కేడిల్‌తో నిండుకొన్న నురగను మీ చర్మము మీద మెల్లగా రుద్ది తరువాత కడిగివేయండి. మీ చర్మము దినదినమునకు ఇంక మృదువుగాను, ఇంక మెత్తగాను అగుటను మీరు చూస్తారు. మరియు మీరు క్రొత్త ఆకర్షణను తెచ్చుకొంటారు.

రెక్సోనా
ఇది ఒక్కటే కేడిల్‌తో గూడిన సబ్బు
* చర్మమును పోషించేటటువంటియు, చర్మమును మెత్తగాచేయునటువంటియునైన నూనెల ఒక ప్రత్యేక మిశ్రమమునకు రిజిస్టర్డ్ పేరు.
RP. 118-X32 TL
రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది

తేలుమంత్రము
ఎవరైనా తేలుకుట్టి బాధపడుచుంటే, మళయాల మంత్రవాది చేతితో తడిమినంతలో ఆ బాధ మాయం అవుతుంది. మంత్రాలలో అంత గొప్ప శక్తి వుంది. మంత్రశక్తి అనే పుస్తకంలో తేలు మంత్రము, పాము మంత్రము, పిశాచ, తాంత్రిక మొదలయిన అనేక రకాల మంత్రాలు, వాటి అద్భుత రహస్యాలు అన్నీవున్నాయి. దీనిలో చెప్పిన ప్రకారము రోజుకి గంట ప్రయత్నిస్తే ఎలాంటి మంత్రాన్నయినా నేర్చుకోవచ్చు. మీకు ఎంతో వుపయోగమైన పుస్తకము దీని వెల పోస్టు ఖర్చులతోసహా రూ. 2/8/0 మాత్రమే. ప్రజాస్తాన్ బుక్ డిపో, మైలాపూరు, మద్రాసు-4 అనే ఎడ్రస్సుకు వ్రాసినచో ఒక పుస్తకము వి. పి. పోస్టుద్వారా మీకుకూడ పంపబడును.



ఈ ద్వివేధ పోషణతో
విటమిన్ ఎ & డి గల ఈ స్కాట్స్ ఎమల్షన్ మీ బిడ్డకు అత్యవసరమైన పోషణను రెండు విధములుగా చేకూర్చును: వ్యాధిని ఎదిరించు శక్తిని చేకూర్చి శరీరమును పెంపొందించును. ఇది స్వచ్ఛమైన కాడ్‌లివర్ ఆయిల్. ప్రకృతి సిద్ధమైన పుష్టి నిచ్చు పరిపూర్ణ ఆహారము. సులభముగా జీర్ణమగునట్లు పాంచబడి తయారు చేయబడినది. ప్రతి రోజు మీబిడ్డ సేవించునట్లు చూడండి.


SCOTT'S Emulsion
స్కాట్స్ ఎమల్షన్
ప్రతి చెంచాడు ఆరోగ్యము చేకూర్చును.
డిస్ట్రిబ్యూటర్లు
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
కలకత్తా - బొంబాయి - మద్రాసు - కాన్పూర్ - న్యూఢిల్లీ - అహమదాబాద్ - అమృతసర్ - బెంగుళూరు - కొచ్చిన్
S 3926

తూర్పు బెంగాల్‌కు ఋణ సహాయం

పాకిస్తాన్ ప్రభుత్వానికి ఉన్నతోద్యోగుల సిఫారసు

ఢాకా, జూన్ 17-పాకిస్తాన్ కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతోద్యోగులు, తూర్పు బెంగాల్ ప్రభుత్వంలోని ఉన్నతోద్యోగులు ప్రస్తుతం ఇక్కడ సమావేశ మౌతున్నారు. వచ్చే సీజన్‌లో ధరలనుస్థిరీకరించేనిమిత్తం జనుము కొనడానికి తూర్పు బెంగాల్‌లోని సహకార సంఘాలకు రెండుకోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఋణమివ్వాలని సిఫారసు చెయ్యడానికి నిశ్చయించారు.

సామాన్య ప్రజానీకానికి వస్త్రాల ధరలు అందుబాటులోకి తెచ్చే నిమిత్తం నూలు దిగుమతులకు, వస్త్రాల దిగుమతులకు విరివిగా లైసెన్సు లివ్వాలనికూడా వారు నిర్ణయించారు.

లక్ష టన్నుల బియ్యాన్ని, 10,000 టన్నుల గోధుమను నిల్వచేసే నిమిత్తం తూర్పు బెంగాల్ ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వం మరొక అయిదుకోట్ల రూపాయలు ఋణమివ్వాలనికూడా నిర్ణయించబడింది.

మాజీ మంత్రిపై కేసు

హక్ మంత్రివర్గం బర్తరఫ్ చెయ్యబడి నప్పటినుంచి డిటెన్షన్‌లో వున్న మాజీ మంత్రి షేక్ ముజిబూరర్ రహమాన్‌పై, మే ఆరవ తేదీన ఢాకా జెయిల్ ముందు జరిగిన సంఘటనల సందర్భంలో పోలీసులు ఛార్జిషీటు దాఖలు చేశారు.

మిస్టర్ రహిమాన్‌పైన, పరారీలోవున్న మరి తొమ్మిదిమందిపైన విచారణ జూన్ 26 వ తేదీన ప్రారంభమౌతుంది.

తూర్పు బెంగాల్‌లో మొత్తం 1000 మంది అరెస్టు

ఢాకా, జూన్ 20—రాష్ట్రంలో గవర్నర్ పాలన ప్రారంభమైనప్పటి నుంచీ నిన్నటి వరకు మొత్తం 1051 మంది అరెస్టు చెయ్యబడ్డారు. వారిలో 48 మంది తర్వాత విడుదల చెయ్యబడ్డారు.

అరెస్టు చెయ్యబడ్డ వారిలో 33 మంది శాసన సభ్యులు, ఇద్దరు కాలేజి ప్రొఫెసర్లు, పెక్కు మంది ఉపాధ్యాయులు, విద్యార్థులు వున్నారు.

అలహాబాదులోని నగర సర్వోదయ మండలివారు ఆదివారంనాడు సమావేశమై "పట్టణ పారిశుద్ధ్యం" ఉద్యమాన్ని ప్రారంభించ దలిచారు.

భారతదేశమున మొట్టమొదటిది అత్యుత్తమమైనది

కృష్ణవేణి సిరా

అన్ని రకముల ఫౌంటెన్ కలములకు నచ్చినరంగులలో దొరకును

2½ ఔన్సుల బాటిలు అణాలు 8

చాలవాగా వృద్ధిచేయును

పాలకాలము వచ్చును.



మీ దంతములలోని అన్నిమూలలకు వెళ్లేటట్లుగా ఆర్యన్ టూత్‌బ్రష్ తయారు చేయబడినది.

ప్లాస్టిక్ డబ్బాలలోకూడ దొరకును.

పాదముల గజ్జి

3 రోజుల్లో నయమగును

మీకు వేళ్లమధ్య క్రింతేంతగా మీ పాదములకు గజ్జి, జిల, మంట అధికంగా వున్నదా? చర్మము పగిలి, పొట్టులేచి, నెత్తురు కారుతుంటుందా? ఈ చర్మవ్యాధులకు నిజమైన కారణము సామాన్యంగా పిలవబడే అథ్లెట్ పాదాలు, సింగపూరుగజ్జి, ధోబీగజ్జి మున్నగువాటిని ప్రపంచమంతటా వ్యాపింపజేయు ఒక విధమైన క్రిమిజాతి. ఆ క్రిములను సంహరించినగాని యీ బాధలు తొలగవు. కొత్తగా కనిపెట్టబడిన నిక్సొడెర్మ్ (NIXODERM) అనే మందు 7 నిమిషములలో గజ్జిని ఆపును. 24 గంటలలో క్రిములను చంపును. 3 రోజులలో తిరిగి చర్మమును మామూలుగా బాగుపరచును. నిక్సొడెర్మ్ (NIXODERM) అమోఘంగా పనిచేయును. పాదములమీద గజ్జినేకాక అది శరీరంమీది మొండిరకం ఎగ్జిమా, మొటిమలు, అక్ని, బొబ్బలు, తామర మున్నగువాటినికూడా కుదుర్చును. లేనిచో ఖాళీ ఆట్టపెట్టె పంపిన యెడల డబ్బు వాపసు చేయబడును. నేడు మీ కెమిస్టును నిక్సొడెర్మ్ (NIXODERM) అడగండి.

Nixoderm

నిక్సొడెర్మ్ చర్మవ్యాధులకు. గ్యారంటీ మీకు రక్షణ ఇచ్చును

ఇండియాలో కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం

గమనార్హమైనపద్ధతిలో కృషి జరుగుతున్నదని మిత్రరాజ్యసమితి నిపుణుల నివేదిక

న్యూఢిల్లీ, జూన్ 20—

ఆసియా మొత్తంమీద ఆర్థికాభివృద్ధికి, సాంఘిక పురోభివృద్ధికి ప్రస్తుతం సాగుతున్న కృషిలో ఇండియాలో అమలు జరుగుతున్న కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమం గమనార్హమైనదిగా వున్నదని గత ఏడాది ఇండియాను సందర్శించి వెళ్ళిన మిత్రరాజ్య సమితి ప్రతినిధి వర్గంవారు అభిప్రాయపడ్డారు.

దేశంలో కమ్యూనిటీ ప్రాజెక్టుల విస్తరణను బట్టి, ప్రజలు తమ అభివృద్ధికి తామే కృషి చేసుకోవాలన్న సూత్రంతో పని జరుగుతూ వుండడాన్ని బట్టి వీరీ అభిప్రాయానికి రావడం జరిగింది.

అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక సంస్థవారు చేసిన తీర్మానం ప్రకారం మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ ఈ ప్రతినిధి వర్గాన్ని పంపించాడు. దీనికి డాక్టర్ హోరెన్ బెలిషా అధ్యక్షుడు. అంతర్జాతీయ ఆరోగ్య సమితి ప్రతినిధి డాక్టర్ జాన్ గ్రాంట్, మిత్రరాజ్య సమితి సెక్రటేరియట్‌కు చెందిన హాంగ్-చున్-ఛాంగ్ సభ్యులుగా వున్నారు వీరు 1952 డిసెంబరులో ఢిల్లీలో సమావేశమై ఆరువారాలు ఇండియాలోను, రెండువారాలు లంకలోను, రెండువారాలు ఫిలిప్పీన్స్‌లోను, ఒకవారం థాయ్‌లెండ్‌లోను వున్నారు. ఇండియాలో వుండగా 1953 జనవరిలో హిందూస్తానీ తాలిమీ సంఘంవారు సేవాగ్రాంలో జరిపించిన కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యకర్తల సమావేశంలోను, 1952 డిసెంబరులో మద్రాసులో అంతర్జాతీయ సాంఘిక సేవా సమావేశంలోను పాల్గొన్నారు కూడా.

ఈ ప్రతినిధివర్గంవారు తాము చూచిన దేశాలన్నింటిలోను అమలు జరుగుతున్న కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాల ప్రధానాంశాలన్నింటినీ, అందులోను ఆయా దేశాల ఆర్థిక, సాంఘిక పరిస్థితులు, సాంఘిక సేవా సంస్థలు, నిపుణుల తర్ఫీదు పద్ధతులను గురించి కూడా వివరించారు.

ఇండియాలో కార్యక్రమాలను గురించి ప్రస్తావిస్తూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత జాతీయాభివృద్ధి కృషికి ప్రోత్సాహం, హూనిక పెరిగినదని, ఆర్థిక, సాంఘిక రంగాలలో అభివృద్ధి సాధనకుగాను జాతీయనాయకులు కూడా ప్రజలలో ప్రబోధం చేస్తున్నారని, త్వరితంగా అభ్యుదయాన్ని సాధించవలసిన ఆవశ్యకతను కూడా వారు గుర్తించారని పేర్కొన్నారు. సత్వరం ఆర్థిక, సాంఘిక అభివృద్ధిని సాధించడానికి అనువైన పరిపాలనాయంత్రం లేదు. కాని వున్న ఏర్పాట్లలో గర్భితంగావున్న పటిష్ఠతను, సమర్థతను పూర్తిగా వినియోగించుకోవాలంటే మరికొంత చురుకుదనం, అవసరాలకు అనుగుణంగా సత్వరం మారిపోగల శక్తి కావాలని కూడా స్పష్టపరచారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులను గురించి ఇండియాలో గల ఆలోచనలు, అభిప్రాయాల కోరణినిగురించి కూడా వారు తమ నివేదికలో వ్యాఖ్యానించారు. కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమాన్ని జాతీయాభ్యుదయ ప్రణాళికతో సమన్వయం చేయాలని, అందుకు తొలి పంచవర్ష ప్రణాళికలోనే తగిన ఏర్పాట్లు జరిగినవని, అలాచేయకపోతే వాటి ప్రాధాన్యతను గుర్తించకపోవడం కాగల దన్నారు.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమాన్ని అమలుజరుపుతున్న ప్రజాసంస్థల లక్షణాలను గురించి కూడా వారు పరిశీలించి, గ్రామ పంచాయతీలద్వారా కంటె గ్రామాభివృద్ధి సంఘాలద్వారా ప్రజలను సమీకరించి పని జరిపించడం సులభమనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. పంచాయతీలకు కింది లోపాలు కలవన్నారు :—

(1) పంచాయతీలను రాజకీయ సంస్థలుగా భావించి, ఒక గ్రూప్‌పై మరొక గ్రూప్ విజయాన్ని పొంది పరస్పరం సహకరించుకొనకపోవడం, (2) గ్రామంలోని ధనిక వర్గాలు మాత్రమే పంచాయతీలో పలుకుబడిని కలిగివుండి మొత్తంమీద గ్రామాభివృద్ధిని కోరక తమ స్వప్రయోజనాలకు నష్టం వచ్చేటప్పుడు మరీ వెనకంజవేయడం. (3) గ్రామంలోని కొద్ది మందికిమాత్రమే పంచాయతీతో సంబంధముండి, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులను సేకరించలేకపోవడం.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమ నిర్వహణలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పాత్రనుగురించి ప్రస్తావిస్తూ అధికారవర్గాలతో కలిసి అనేక కార్యక్రమాలను అమలుజరిపే అవకాశం వీటికి వున్నప్పటికీ కేవలం స్వచ్ఛంద కృషివల్లనే దేశం మొత్తంమీద గ్రామీణాభివృద్ధి సాధ్యపడదని హెచ్చరిక చేశారు. కేవలం స్వచ్ఛంద సంస్థల ద్వారానే కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలు అమలు జరగవని, అధికారవర్గాల కృషికి చేదోడు వాదోడుగా అవి కృషి చేయాలని కూడా విశదం చేశారు.

కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలు అమలు జరగవలసిన గడువునుగురించి వివరిస్తూ గ్రామీణులలో తమ అవసరాలు, వరుపాయాలనుగురించిన చైతన్యం హెచ్చుగా వుంది. దీనితోపాటు అసంతృప్తికూడా పెరుగుతున్నందున ప్రజాస్వామ్య వ్యవస్థ జయప్రదం కావాలంటే మరింతచురుకుగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగా లన్నారు. కేవలం మూడు సంవత్సరాలలోనే ఫలితాలు సాధించాలని, చివరకు విఫలంకావడంవల్ల నిరుత్సాహం పెరగగలదని అంటూ ఫలితాలు సాధించవలసిన పని జరగవలసిన గడువు విషయంలో చాలా జాగ్రత్తగా వుండడం అవసరం కాగలదని హెచ్చరిక చేశారు.

కమ్యూనిటీ ప్రాజెక్టు కార్యక్రమాలలో

బొంబాయిలో కుంభవృష్టి

రైళ్ళ రాకపోకలకు అవరోధం

బొంబాయి, జూన్ 20— గడచిన 24 గంటలలోను కుంభవృష్టి కురిసినందువల్ల బొంబాయిలో చాలాచోట్ల రాకపోకలకు అవరోధం కలిగింది. కొలాబాలోను బొంబాయి లోని దక్షిణ ప్రాంతంలోను 150 టెలిఫోన్‌లు చెడిపోయినాయి. మరమ్మతులు యింకా సాగుతున్నాయి.

పశ్చిమరైల్వేలోని రైళ్లు నేటి ఉదయం రెండున్నర గంటలు ఆలస్యంగా చేరుకున్నాయి సాయంత్రంపూట వచ్చే రైళ్ళు కూడా ఆలస్యంగా వచ్చినాయి.

పశ్చిమరైల్వేలో మాహిమ్, దాదర్‌లకు మధ్య రైలుమార్గం పూర్తిగా నీట మునిగిపోయింది బొంబాయి నగరానికి శివార్లకు మధ్యనడిచే రైళ్లఅన్నీ రద్దు చెయ్యబడినాయి.

రాత్రి 10-15 గంటలకు విక్టోరియా టెర్మినస్ నుంచి బయలుదేరవలసిన మద్రాసు మెయిల్ చాలాసేపటివరకు బయలుదేరనేలేదు.

నగరంలోని పల్లపు ప్రాంతాలన్నీ నీటిలో మునిగివున్నాయి. వివిధ ప్రాంతాల లోని రోడ్లపై మోకాటి లోతున నీరు నిండింది.

మధ్యభారత్‌లో దోపిడీలు: దొంగల దౌర్జన్యకృత్యాలు

మూడు రోజులలో 11 మంది హత్య, ముగ్గురు పోలీసుల అపహరణ

ఇండోర్, జూన్ 20—

మధ్యభారత్ ఉత్తర ప్రాంతంలోను, ఉత్తర-ప్రదేశ్ దక్షిణ ప్రాంతంలోను గడచిన మూడు రోజులుగా దోపిడీ దొంగలు జరుపుతున్న దౌర్జన్య చర్యలలో 10 మంది కాల్చి చంపివేయబడ్డారు. తూటా గాయాలు తగిలిన ఐదుగురు ఆస్పత్రిలో చేర్చబడ్డారు. ముగ్గురుపోలీసు చౌకీదార్లు అపహరించబడ్డారు.

మాన్‌సింగ్, లఖన్‌సింగ్, అమృత్‌లాల్ అనే ముగ్గురు దోపిడీదార్లు తమ ముఠాలతో కొన్ని రోజులుగా ఈ ప్రాంతాల ప్రజలను భయపెడుతున్నారని పోలీసులు అంటున్నారు.

ఈ దౌర్జన్యాలలో మొదటిది ఈనెల 16వ తేదీన మధ్యభారత్‌లోని మోరేనాజిల్లా సాబల్‌గర్‌లో జరిగింది. లక్ష్మణ్‌సింగ్ ముఠావారు ఆగ్రామంపై దాడిచేసి ఒక పోలీసును, ఒక పోలీసు చౌకీదారును చంపివేశారు. ముగ్గురు చౌకీదార్లను అపహరించారు.

రెండవ దౌర్జన్యచర్య ఆగ్రా జిల్లాలో జరిగింది. మాన్‌సింగ్ ముఠావారు తమను అడ్డగించడానికి ప్రయత్నించిన ఇద్దరు పోలీసులను కాల్చి చంపారు ఈ సంఘర్షణలో నలుగురు పోలీసులకు గాయాలు తగిలాయి.

మూడవ దౌర్జన్యం ఈ నెల 18 వ తేదీన గ్వాలియరికు 100 మైళ్లలో జరిగింది అమృత్‌లాల్ ముఠావారు, అమృత్‌లాల్ బావమరిదికి ప్రతికూలంగా సాక్ష్యమివ్వడానికి పోలీసు స్టేషనుకు వెళ్తున్న వారిపై దాడిచేసి ఆరుగురిని చంపివేశారు.

కాంగ్రెస్ వారికి పి. సి. సి. హెచ్చరిక

గ్వాలియర్, జూన్ 20—మధ్యభారత్ ప్రభుత్వం దోపిడీ దొంగలను అణచి వేయడానికి తీసుకుంటున్న చర్యలను విమర్శిస్తూ ప్రకటనలు చేయడం మానివేయకపోతే క్రమశిక్షణ చర్య తీసుకోబడుతుందని నిన్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీచేసిన తీర్మానం భిండ్, మోరెనా జిల్లా కాంగ్రెసు కార్యకర్తలకు పంపబడింది. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఒక ఎం. ఎల్. ఏ. తో సహా కొందరు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఈ రెండు జిల్లాలను ప్రజారక్షణ చట్టంకింద కల్లోల ప్రాంతంగా ప్రకటించడాన్ని విమర్శించినందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిరసన తెలిపింది.

1950 ఆగస్టులో గ్వాలియర్ విద్యార్థులపై కాల్పులు సాగించిన శ్రీ వి. వి. శర్మ అనే పోలీసు అధికారిని ఈ రెండు జిల్లాలలోను దోపిడీ చర్యలను అరికట్టే స్పెషల్ డి. ఐ. జి. గా నియమించినందుకు ఆ రెండు జిల్లాల కాంగ్రెసు నాయకులు తీవ్రంగా విమర్శించారు గ్వాలియర్ కాల్పులలో ఇద్దరు విద్యార్థులు మరణించడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఈలాటి ప్రకటనలు కాంగ్రెస్ విధానానికి, రాష్ట్ర శ్రేయస్సుకు ప్రతికూలమైనవని అన్నారు.

ఈ రెండు జిల్లాల కాంగ్రెస్ వారికి దోపిడీ దొంగలతో సంబంధం గలదనే వదంతులను ఖండిస్తూ మధ్యభారత్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తఖత్‌మల్ జైన్ నేడొక ప్రకటన చేశారు అలాటి కాంగ్రెస్‌వారి రికార్డు తయారు చేయాలని పోలీసులకు ప్రభుత్వం ఉత్తరువులిచ్చిందనేవదంతినికూడా శ్రీ తఖత్‌మల్ ఖండించారు. దోపిడీ దొంగలనుఅరెస్టు చేయడంలో ఈ జిల్లాల కాంగ్రెస్‌వారు ప్రభుత్వంతో సహకరించడం లేదనే వార్తలను కూడా ఖండించారు. ఒకటి రెండుసార్లు వారు ప్రభుత్వంతో ఏకీభవించకపోయినంతమాత్రాన ప్రభుత్వంతో సహకరించకపోవడం మాత్రం కాదన్నారు. ఇంతకూ కాంగ్రెస్‌వంటి పెద్ద సంస్థలో చిన్న చిన్న అభిప్రాయభేదాలుండడం సహజమన్నారు.

బికనీర్‌లో మిడతల దండు ప్రమాదం నివారణకు గైకొనదగు చర్యల విషయంలో నాలుగు వారాలపాటు శిక్షణ నివ్వడానికి ఒక కేంద్రం ఏర్పాటు చేయబడింది వివిధ రాష్ట్రాలకు చెందినవారు 20 మంది ఇందులో శిక్షణ పొందుతున్నారు.

పెప్సూ గజదొంగ సుభాన్

పోలీసులతో సంఘర్షణలో మరణం

జైపూర్, జూన్ 18—పెప్సూ గజదొంగను సుభాన్‌ను పోలీసు, సబిన్‌స్పెక్టరు శ్రీ జగ్గూలాల్‌కు కిషన్‌గడ్ సబ్ డివిజన్‌లోని అత్వార్ గ్రామం సమీపంలో జరిగిన సంఘర్షణలో ఇద్దరూ మరణించారని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

సుభాన్ నిరుడు ఒక హెడ్ కానిస్టేబిల్‌ను చంపి వేశాడు. దాదాపు ఎనిమిది దోపిడీలు చేయించాడు.

కన్యాకుమారివద్ద గాంధి స్మారక చిహ్నం

ఆచార్య కృపలానీచే శంకుస్థాపన

తిరువేంద్రం, జూన్ 20—కన్యాకుమారి వద్ద నిర్మింపబడనున్న గాంధి స్మారక ఘట్టానికి ప్రజా సోషలిస్టు పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ నేడు శంకుస్థాపన చేస్తూ దేశోద్ధరణకై గాంధీజీ తలపెట్టిన సంస్కరణలన్నీ రాజకీయ నాయకుల ఆధ్వర్యాన నామమాత్రావశిష్టంగా మారిపోయినందుకు విచారం ప్రకటించారు. ఆయన యింకా యిలా అన్నారు:—

"ఇతర ప్రవక్తలు, సంస్కర్తలు సత్యాహింసలను వ్యక్తిగతమైన ఆధ్యాత్మికాభివృద్ధికి బోధించగా, గాంధి మహాత్ముడు మొత్తం సమాజ వికాసానికే వాటిని బోధించారు. మొత్తం సంఘం నాగరికమైతే తప్ప సామాన్య పౌరుడు కూడా నాగరికుడు కాజాలడని గాంధీజీ నొక్కివక్కాణించారు.

విశాలమైన హాలు, ఒక స్తూపం ఒక స్నానఘట్టం యిక్కడ నిర్మింపబడుతాయి. ఈ నిర్మాణానికి కాగల రెండులక్షల రూపాయలను ముందు ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ప్రజలు కూడా ఈ నిర్మాణానికై తృణమో, పణమో సమర్పించుకోడానికి వీలుగా గాంధీ స్మారకనిధికూడా యేర్పాటు చెయ్యబడింది.

శంకుస్థాపన చెయ్యవలసిందిగా ఆచార్య కృపలానీని కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్లె అభ్యర్థిస్తూ, గాంధీజీ బోధనలను కూడా అనుసరించినప్పుడే ఆయనకు నిజమైన స్మారకచిహ్నం నిర్మించినట్లవుతుందని పేర్కొన్నారు.

ఏలూరులో "అశోక నగర్"

ఏలూరు, జూన్ 14—నిన్న సాయంకాలం కొండా పార్వతీదేవి థియసాఫికల్ హైస్కూలులో స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఈ. సీతారామానుజాచారిగారి అధ్యక్షతను జరిగింది. ఏలూరు కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ సర్వసభ్య సమావేశంలో సొసైటీ కాలనీకి "అశోక నగర్" అని నామకరణం చేయాలని ఏకగ్రీవంగా మరొకసారి తీర్మానించబడింది.

లోగడ ఏప్రిల్ 6వ తేదీని సొసైటీ కాలనీకి "అశోక నగర్" అని నామకరణం చేయవలెనని సర్వసభ్య సమావేశం వారు తీర్మానించి యుండిరని, ఆ తీర్మానం నోటీసు సకాలంలో జారీ చేయబడియుండలేదని, అందువల్ల తిరిగి పై తీర్మానం చేయవలసి వచ్చినదని పాఠకులు గ్రహించాలి.

నిజాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు

ఐదింటిలో మూడు పూర్తయినవట

హైదరాబాద్, జూన్ 18—ప్రథమ పంచవర్ష ప్రణాళికలోని ఐదు మధ్యతరగతి ఇరిగేషన్ ప్రాజెక్టులలోను మూడు పూర్తయాయని హైదరాబాద్ ప్రభుత్వం బులెటిన్ నుంచి తెలుస్తున్నది.

ఇతర 10 ప్రాజెక్టుల పని కొనసాగుతున్నది. దీనికి రాష్ట్రప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు మంజూరుచేసింది.

గుండు దొర్లిపడి ఒకరి మరణం

మార్మగోవా-లోండా రైలులో

మద్రాసు, జూన్ 20-మార్మగోవా-లోండా ప్యాసింజరు నిన్న గోవా ప్రాంతంలో దుద్‌సాగర్-కారన్‌జోల్ స్టేషన్‌ల మధ్య వెళ్తున్నప్పుడు మూడుటన్నుల ఒక రాతి గుండు వక్కనవున్న కొండనుంచి దొర్లివచ్చి ఒక పెట్టెపై పడినందున ఒక ప్రయాణీకుడు మరణించాడు; ఐదుగురికి గాయాలు తగిలినవి.

మొత్తం తొమ్మిదిమందికి గాయాలు తగిలాయని, వీరిని హుబ్లీ రైల్వే ఆస్పత్రిలో చేర్పించగా, అక్కడ ఒకరు మరణించారని మరొక వార్త తెలుపుతున్నది.

కాశ్మీర్ జాతీయ మహాసభ నూతన కార్యవర్గం

శ్రీనగర్, జూన్ 19— కాశ్మీర్ జాతీయ మహాసభ అధ్యక్షుడు బక్షీ ఘులాం మహమ్మది నేడు 14 మంది సభ్యులుగల కార్యవర్గాన్ని నామినేట్ చేశాడు.

దీనిలో నలుగురు కాశ్మీర్ మంత్రులు, ఇద్దరు డిప్యూటీ మంత్రులు సభ్యులు.

బక్షీ అబ్దుల్ రషీద్, మీర్ ఘులాం రసూల్ రాజ్‌పురీ కార్యదర్శులు.

సంయుక్త కర్నాటక నిర్మాణంపై తత్కాలిక నివేదిక

సంభవంకాదని ఆలీ కమిషన్ అభిప్రాయం

హుబ్లీ, జూన్ 20—కర్నాటక ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించడానికి వచ్చిన ఫజల్ ఆలీ కమిషన్ సభ్యులు కన్నడులు కోరుతున్నట్లు కర్నాటక రాష్ట్ర నిర్మాణాన్ని గురించి కమిషన్ తాత్కాలిక నివేదిక ప్రకటించడం సంభవంకాదని చెప్పినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కర్నాటక రాష్ట్ర నిర్మాణం జరగాలనే ప్రతిపాదనను గురించిన వివాద మేమీ లేదని, ఈ రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన వివాదాల పరిష్కారమే ప్రస్తుత సమస్య అని వారు తెలిపారట.

సరిహద్దు వివాదాలన్నీ బౌండరీ కమిషనుల ద్వారా నిర్ణయించబడుతాయని కూడా వారు చెప్పారట.

ఇంతవరకు 19 ప్రతినిధివర్గాలతోను వ్యక్తులతోను సంభాషించిన కమిషన్ సభ్యులు షోలాపూర్, బళ్లారికి కూడా అభిప్రాయ సేకరణ నిమిత్తం తాము వెళ్లవచ్చునని అన్నారట.

ఈ సమావేశం ఎర్నాకుళం కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగింది. మెమోరాండం సిద్ధపరచడానికి ఐదుగురు సభ్యులతో ఒక ప్రత్యేక సంఘం నియమించబడింది.

ఐక్యకేరళ కమిటీ మెమోరాండంలో తిరువాన్‌కూరు-కొచ్చిన్ యూనియన్, మలబార్, గూడలూర్, కూర్గు, దక్షిణ కెనరా, నీలగిరి కలిపి కేరళరాష్ట్రం నెలకొల్పాలని కోరబడింది.

ఐక్య కేరళ రాష్ట్రం నిర్మాణం

ఫజల్ ఆలీ కమిషన్‌కు టి. సి. కాంగ్రెస్ నివేదిక

ఎర్నాకుళం, జూన్ 20—తిరువాన్‌కూరు, కొచ్చిన్ కాంగ్రెస్ కమిటీ నేటి సమావేశంలో లోగడ ఐక్య కేరళ కమిటీ ఫజల్ ఆలీ కమిషన్‌కు అందజేసిన మెమోరాండం ప్రకారం కేరళ రాష్ట్ర నిర్మాణం జరగాలని ఫజల్ ఆలీ కమిషన్‌కు నివేదిక అందజేయాలని నిర్ణయించింది.

బొంబాయికి బర్మా బియ్యం

న్యూఢిల్లీ, జూన్ 20—బొంబాయి రాష్ట్రంలో లైసెన్సులు కల్గివున్న ధాన్యపు వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వపు నిల్వలనుంచి బర్మా బియ్యాన్ని వెంటనే అమ్మడానికి ఇండియాప్రభుత్వం నిశ్చయించింది. ఇండియా ఆహార శాఖవారు నేడిక్కడ చేసిన ప్రకటన బట్టి ఆ బియ్యం బెంగాల్ మణుగు 21-8 రూపాయల చొప్పున అమ్మబడుతుందని తెలుస్తున్నది. బొంబాయి నగరంలో రేపటి నుంచి బియ్యం అమ్మబడుతుంది. అది జిల్లాలలో జులై 1 వ తేదీనుంచి అమ్మబడుతుంది.

విద్యార్థి సమ్మేళనం కార్యాలయం

తెనాలి, జూన్ 18—

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సమ్మేళన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. ఆర్. కె. రెడ్డి ఇలా వ్రాస్తున్నారు:

"ఇంతవరకు తెనాలిలో ఉన్న ఆంధ్ర రాష్ట్ర విద్యార్థి సమ్మేళన్ కార్యాలయం జూన్ 20 వ తేదీనుంచి విజయవాడకు మార్చబడుతుంది. విద్యార్థి సమ్మేళన్ కార్యాలయం పోస్టుబాక్సు నంబర్ 33, విజయవాడ—2. అన్న చిరునామాకు వ్రాయ ప్రార్థిస్తున్నాను."

బొంబాయిలో బడి జీతాల హెచ్చింపు

నిరసన ప్రదర్శనలు జరపాలని ప్రజా-సోషలిస్టు పార్టీ ఆదేశం

పూనా, జూన్ 20—ప్రైమరీ విద్యకు సంబంధించిన ఎగువ తరగతులకు చెందిన విద్యార్థులకు జీతాలను హెచ్చిస్తూ బొంబాయి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువుపట్ల నిరసనగా యాత్రలను, బహిరంగ సభలను నిర్వహించాలని మహారాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ తనకు చెందిన అన్ని సంఘాలకు ఆదేశించింది.

ఆ ఉత్తరువును ఉపసంహరించుకోవాలని కోరడానికి ఆగస్టులో జరుగబోయే రాష్ట్ర అసెంబ్లీ పూనా సమావేశానికి విద్యార్థుల యాత్రను నడపాలని కూడా పార్టీ నిశ్చయించింది.

జాత్యంధుడైన న్యాయ పట్టభద్రుడు

బొంబాయి, జూన్ 19—నిన్న లా పరీక్ష ఫలితాలు ప్రకటించబడినవి. ఉత్తీర్ణులైన వారిలో ఒక జాత్యంధుడు కూడా కలడు. ఈతడు బొంబాయిలోని ఒక డాక్టర్ కుమారుడు. వయస్సు 23 సంవత్సరాలు. ఈతని పేరు రాజేంద్ర, బొంబాయి యూనివర్సిటీ చరిత్రలో అంధుడు లా పట్టభద్రుడు కావడం ఇదే మొదటిసారి.

8 సంవత్సరాల ప్రాయ మప్పుడు ఈతడు గుడ్డి వాడైనాడు. బి. ఎ. ఆనర్స్ ప్యాసై ఇప్పుడు ఎకనామిక్స్ స్కూలులో యం. ఎ. చదువుతున్నాడు.

నేత్రదృష్టి పోయినప్పటి పట్టుదలతో చదువుతూ ఒక్కసారి అయినా తప్పకుండా అన్ని పరీక్షలు ప్యాసవుతూ వస్తున్నాడు.

సాంఘిక సేవా కార్యక్రమాలవల్ల, అనేక్తి ఎక్కువ అంధుల అసోసియేషన్‌కు కార్యదర్శి ఈ సంఘంవారు "దీపక్" అన్న పత్రికను నడుపుతున్నారు. రాజేంద్రకు రేడియో ఇంజనీరింగ్ పట్ల అమితాసక్తి ఆతడు సొంతంగా అనేక సెట్లు తయారుచేసుకున్నాడు.

OVER Rs. 80,000 MUST BE WON

FIRST PRIZE Rs.50,000 FOR ALL-CORRECT OR NEAREST ALL-CORRECT ENTRIES

FREE ENTRIES

RUNNERS-UP Rs.30,000 EXTRA PRIZES FOR ALL ENTRANTS WITH UNDER FIVE ERRORS

SQUAREWORD D-29

CLUES ACROSS

4 We usually make excuses when questioned about something we haven t —ARED to do (C or D)

10 It s apt to make us more sympathe tic towards rival when he makes —ES— of his defeat (B or J)

11 As a rule it s mostly people who argue for argument s sake who HA—E to admit they re wrong (T or V)

12 We re usually pleasantly surprised when we find we were wrong in thinking that opponent would be W—RY (A or I)

13 It usually makes conscientious workers more so when boss shows LO—S of confidence in them (S or T)

14 We re apt to have sneaking admi ration for people who are indiffer ent to SN—BS (O or U)

16 Even when they SEE— to be friendly with men women are often very critical of them (K or M)

17 The more a man cares for a woman the more likely he is to know her W—LL (E or I)

18 We re apt to think twice about accusing man of doing wrong if we think he s going to be SHI—TY about it (F or R)

CLOSING DATE

(Subject to Rules and Conditions)

Tuesday, July 6,

4 p m for Hand Delivery Boxes

6 p m for Posted Entries

which must be posted to SQUAREWORD D 29 EXPRESS ESTATES MADRAS 2

YOU WANTED IT

We have put into effect two suggestions made by competi tors —

(1) Runners-up prize-money has been increased

(2) The Local Closing Date and the Final Closing Date ar now the ame The only diff erence is that Hand Delivery B xes will be closed at 4 p m and P sted Entries must be received by 6 p m

CLUES DOWN

1 Parents themselves are often blame when their children them down (G or L)

2 Only a scandal monger can really appreciate another scandal monger's IN—ENTIONS' (T or V)

3 The more old fashioned a boss the more likely he is to condemn —ASTE in his business (H or W)

5 The more imaginative a youth the more DREA—S he has about his future (D or M)

6 When we think something is —OLLY we usually say so (F or J)

7 Easy going people don't often re- gard —OWS very seriously (R or V)

8 He s seldom a good worker who has to be —URSED to do his work (C or N)

9 How easy it often is to get impatient of S—YNESS in others' (H or L)

5 It tends to make boss refuse re- quest for rise when it's made in —ILY manner (O or W)

.. .. CUT HERE .. .. ENTRY FORM FOR SQUAREWORD D 29 .. CUT HERE

ENTRY No. 1 (Re. 1|-) ON THIS SQUARE



D-29

This Entry Form must be submitted com- plete and in the name of only one person. Pencil entries are not allowed. Every two Re. 1|- entries entered by you entitle you to one Half- Fee entry. If you enter only one Re. 1|- entry, you are not entitled to a Half-Fee entry. Free Entries are allowed as follows :

For your first six entries .. TWO FREE entries;

For your next three entries .. ONE FREE entry;

And for EACH additional lot of three entries .. TWO FREE entries.

ENTRY Nos. →		2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17
FEE PER ENTRY →		1/-	/8/-	1/-	1/-	/8/-	FREE	FREE	1/-	1/-	/8/-	FREE	1/-	1/-	/8/-	FREE	FREE
INSERT THE MISSING LETTERS OF YOUR SELECTIONS AGAINST THE CLUE NUMBERS — CLUES ACROSS	4																
	10																
	11																
	12																
	13																
	14																
	16																
	17																
	18																
LEAVE THIS BLANK (a)___ (b)___ (c)___ (d)___ — CLUES DOWN	1																
	2																
	3																
	5																
	6																
	7																
	8																
	9																
	15																

D-29

I ENCLOSE HEREWITH

Money Order Receipts / Squareword Cash Receipts / Postal Orders. } Nos.

D-29 In entering this Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Editor's decision as final and legally binding.

SURNAME in ink and Block Letters Mr. Mrs. Miss } .... INITIALS ....

VALUE — Rs. .... As. ....

ADDRESS ....

CUT ALONG THIS DOTTED LINE

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

వాల్తేరు మెట్టప్రాంతంలో, ఆంధ్ర యూనివర్సిటీకి సమీపమున్న ఒక్కొక్కటి సుమారు 3½ యకరముల భూమిగల 2 ప్లాట్లు అమ్మబడును. ఒక్కొక్క ప్లాటు మెయిన్‌రోడ్డుకు కలిసివున్నది. మునిసిపల్ వాటర్ సప్లయికి, ఎలెక్ట్రిక్ పవరుకు అందుబాటులో వున్నది మంచి హౌసింగ్ ఎస్టేటుగా ఉపకరింపగలదు

విశాఖపట్టణం దక్షిణవైపు, వ్యాపార స్థలాల ప్రాంతంలో, నివాసమునకుగాని, ఆఫీసు పనులకుగాని అక్కరకు వచ్చే 3 ఇండ్లుగూడ అమ్మకానికి ఉన్నవి. మిగిలిన వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును. బాక్సు నెం. 119 కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు-2.

కావలెను

శ్రీ రామకృష్ణా హిందూ హైస్కూలు, అమరావతి

(గుంటూరు జిల్లా)లో పని చేయుటకు శిక్షకుల బి. ఏ. బి. ఇడి. లేక బి. ఏ. ఉపాధ్యాయుడు, ఏప్రిల్ 1955 వరకు కావలెను. వెంటనే కరెస్పాండెంటుకు 1-7-54 లోగా దరఖాస్తులు పెట్టుకొనుచు, ఒక కాపీని జిల్లా విద్యాశాఖాధికారి గారికి (గుంటూరు నార్తు, గుంటూరు) పంపేది,

నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్, కమ్యూనిటి డెవలప్‌మెంట్ బ్లాకులలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు ఈ పురుషులనుండి 30-6-1954 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగాలు తాత్కాలికములు అయినా కొంతకాలానికి ఖాయం చేయబడవచ్చును.

అర్హతలు: రికగ్నైజ్ కాబడిన యూనివర్సిటీలో బాచలర్ డిగ్రీ కలిగివుండవలెను. సోషల్ మరియు విలేజి రీకన్‌స్ట్రక్షన్ పనులను చేస్తూ రికగ్నైజు కాబడిన సంస్థలో కనీసము 5 సం॥ల సంపాదనానుభవము కలిగియున్న వారి విషయంలో ఈ షరతు సడలించబడును.

వయస్సు: 1-6-54 తేదీనాటికి 21 సం॥ల వయస్సు పూర్తి అయివుండవలెను. 1-6-54 నాటికి 45 సం॥లు దాటివుండ గూడదు. (ఇదివరకు యుద్ధంలోపనిచేసిన వారి విషయంలో, మిలిటరీ సర్వీసు కాల పరిమితివారి వయస్సులో తగ్గింపబడును)

మామూలు అలవెన్సులున్ను, 125-5-200 జీతమున్ను యివ్వ...

...లో ఎక్కువైనను, దరిమిలా తెలియపరుచబడు చోట ఇంటర్వ్యూకు సెలక్షన్ కమిటీ ఎదుట హాజరయ్యే నిమిత్తం రావడానికి అభ్యర్థులు సిద్ధంగా వుండవలెను.

సెలెక్టు అయిన అభ్యర్థులు కొంది కాలంలో ఆరు నెలలపాటు స్పెషల్ కోర్సు ట్రైనింగు పొందవల్సి వుంటుంది. అభ్యర్థులు ఈ ఉద్యో...లం పనిచేయడం, వారి కర్తవ్యములను వారు తృప్తికరంగా నెరవేర్చే విషయంపై ఆధారపడివుంటుంది.

సెలెక్టు అయిన అభ్యర్థులు, అవసరమైనచో 3 సం॥లకు మించకుండా గవర్నమెంటు క్రింద ఉద్యోగం చేసేట్లు ఒక బాండు వ్రాసి యివ్వవలెను.

వయస్సు, విద్య, తదితర యోగ్యతలు, లోగడ అనుభవము మున్నగు పూర్తి వివరాలతో దరఖాస్తులు అభ్యర్థి స్వంత దస్తూరితో పంపవలెను.

నిమ్న తరగతులకు, ఆనాది జాతులకు, వెనుకబడిన కులాలకు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులలో సదరువిషయం స్పష్టంగా తెలుపవలెను.

దరఖాస్తులతో రు. 2/-ల క్రాసు చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతపరిచి డిప్యూటి సెక్రటరి, గవర్నమెంట్, హోం (ప్లానింగ్) డిపార్టుమెంటు, కర్నూలుకు పంపవలెను.

సక్రమంగా ధ్రువపరచబడిన యోగ్యతా పత్రముల నకళ్లు మాత్రమే పంపవలెను. సర్టిఫికెట్లు ఒరిజినల్సు పంపితే అవి తిరిగి వాపసు చేయబడవు. వాటిని తిరిగి వాపసు చేయమని వ్రాసే జాబులు గమనింపబడకపోవచ్చును. దరఖాస్తులు, సెలెక్షన్, ఫలితములు మున్నగు విషయములలో దేనిని గురించి గూడ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపవద్దు. ఏ రూపంలోనైనా కాన్వాసింగ్ జరిగితే, అది అభ్యర్థులను అనర్హులుగా చేయును

బి. నటరాజన్,
డెవలప్‌మెంట్ కమీషనరు, ఎకనమిక్ అడ్వయిజరు, ఎక్సు అఫిషియో, డిప్యూటీ సెక్రటరి, గవర్నమెంటు హోం (ప్లానింగ్) డిపార్టుమెంటు,
కర్నూలు, 16-6-54.

నరసాపూర్ కాలేజి, నరసాపూర్, పశ్చిమ గోదావరి

కాలేజి 18-6-54 పునః ప్రారంభం. ఇంటర్మీడియేట్‌లో దిగువ కోర్సులకు విద్య గరపబడును:-పార్టు I ఇంగ్లీషు, పార్టు II తెలుగు సంస్కృతము, హిందీ, పార్టు III లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రి (2) వ్యవసాయం, ఫిజిక్సు, కెమిస్ట్రి, (3) బయాలజీ, ఫిజిక్సు, కెమిస్ట్రి. (4) బయాలజీ, వ్యవసాయం, కెమిస్ట్రి. (5) బాటని, వ్యవసాయం, కెమిస్ట్రి (6) బాటని, జూఆలజీ, కెమిస్ట్రి (7) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్. (8) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, అడ్వాన్సుడు తెలుగు (9) ఇండియన్ హిస్టరీ, సివిక్సు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్, అడ్వాన్సుడు తెలుగు, (10) ఇండియన్ హిస్టరీ, బ్రిటిష్ హిస్టరీ, ఎకనమిక్సు, బ్యాంకింగ్, (11) ఎకనమిక్ హిస్టరీ, ఎకనమిక్ జాగ్రఫీ, ఎకనమిక్సు, బ్యాంకింగ్, కాంపెన్స్. జనరల్ కమర్షియల్ నాలెడ్జి. జూనియర్ విద్యార్థులకు బోధన 28-6-54 నుండి మొదలు పెట్టబడును. కాలేజి హాస్టలులో సీట్లు పరిమితంగా మాత్రమే వున్నవి

ప్రిన్సిపాల్.

"రామమూర్తి కమిటీ నివేదిక అమలు జరగాలి"

శ్రీ లచ్చన్నగారి హెచ్చరిక

రాజమండ్రి, జూన్ 20—"రామమూర్తి కమిటీ నివేదికను అమలుపరచాలని అసెంబ్లీ చేసిన నిర్ణయాన్ని సిఫారసుగా మాత్రమే స్వీకరిస్తామని, తమ విధానాలకు విరుద్ధం కాని సూచనలు ఆమోదిస్తామని ప్రభుత్వం చెప్పడం ప్రజాస్వామికానికే విరుద్ధమని ఆంధ్ర ప్రజలు ఈ అన్యాయాన్ని ఎంతోకాలం సహించరని నిన్న రాత్రి యిక్కడ శ్యామలాంబ గుడివద్ద రాజమండ్రి తాలూకా గీతపనివారల సంఘం ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ఆంధ్ర లెజిస్లేచర్ కృషికార్ లోక్‌పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు ఉద్ఘాటించారు

గీత పనివారల సత్యాగ్రహం సందర్భంలో తూర్పు గోదావరి జిల్లాలో గత కొద్ది రోజులుగా పర్యటనచేస్తూ శ్రీ లచ్చన్నగారు నిన్న యిక్కడకు వచ్చారు.

బహిరంగ సభలో శ్రీ లచ్చన్నగారు ఇలా చెప్పారు:

తరతరాలుగా శ్రమిస్తున్న గీతపనివారు తమ వృత్తికోసరం ఈ నాడు సత్యాగ్రహం చేస్తున్నారని, వారికి ఆంధ్రులందరు అన్ని విధాల చేయూతనివ్వాలని శ్రీ లచ్చన్నగారు విజ్ఞప్తిచేశారు.

సభకు శ్రీ వనం నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కాకరాల కామేశ్వరరావుగారు మాట్లాడారు. శ్రీ కుదుపూడి ముత్యంగారు శ్రీ లచ్చన్నగారికి స్వాగత పత్రమును సమర్పించారు.

పెద్దాపురానికి శ్రీ లచ్చన్న రాక

పెద్దాపురం, జూన్ 18—ఆంధ్ర కృషీకార్ లోక్‌పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు తూర్పు గోదావరిజిల్లా పర్యటన సందర్భముగా 11 వ తేదీ వుదయం పెద్దాపురంకు వచ్చినారు. ఆయనవెంట శ్రీ కాకరాల కామేశ్వరరావు, శ్రీ పి అప్పలాచారి, శ్రీ పిల్లి సూర్యనారాయణ, శ్రీ పెండ్యాల సత్యంగార్లు వున్నారు.

పెద్దాపురం మునిసిపల్ చెయిర్మన్ శ్రీ చల్లా వెంకట్రావుగారు శ్రీ గోకిన చంద్రరావు, శ్రీ సి. సి. హెచ్. సత్యనారాయణమూర్తి ప్రభృతులు శ్రీ లచ్చన్నగారికి ఘన స్వాగతమిచ్చారు. తరువాత జరిగిన బహిరంగసభకు శ్రీ గోకిన చంద్రరావు గారు అధ్యక్షత వహించినారు, శ్రీ కాకరాల కామేశ్వరరావుగారు నాయకులను పరిచయం చేస్తూ సమావేశ ఉద్దేశ్యాలను విపులీకరించారు.

శ్రీ పి. అప్పలాచారి గారు, శ్రీ గౌతు లచ్చన్నగారు మద్యనిషేధ సమస్యపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని విమర్శించారు.

రామమూర్తి కమిటీవారు ఈ చట్టం విఫలమైందని, అరాజకపరిస్థితులకు దారితీసిందని చెప్పారని, ప్రభుత్వంచే నియమించబడిన రామమూర్తి కమిటీ సిఫార్సులు అసెంబ్లీ ఆమోదించిందని, ఆ సిఫార్సులను ప్రభుత్వం అమలుజరుపకుండా కాలయాపన చేయడం ఆంధ్రప్రజలకు సవాల్ అని చెప్పారు. రామమూర్తి కమిటీ సిఫారసులను అమలు జరిపించుకొనుటకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడాలని హెచ్చరించారు.

మండపేటలో సభ

మండపేట, జూన్ 16—ఆంధ్ర కృషీకార్ లోక్ పార్టీ నాయకులు శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఏ) తూర్పు గోదావరి జిల్లా ప్రజానాయకులు శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్య (ఎం. ఎల్. ఏ) గార్లు ఈ రోజు ఉదయం కారులో మండపేట గ్రామానికి వచ్చారు వీరితోకూడా శ్రీ కాకరాల కామేశ్వరరావు, శ్రీ పిల్లి సూర్యనారాయణగార్లున్నారు.

మండపేట రహదారి బంగళా ఆవరణలో శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీ కాకరాల కామేశ్వరరావుగారు నాయకులను సభికులకు పరిచయం చేశారు.

మద్యనిషేధం పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని విమర్శిస్తూ, గీత పనివారి సత్యాగ్రహానికి అందరు సహకరించవలసిందిగా కోరుతూ ప్రసంగించారు.

ద్రాక్షారామలో

శ్రీ గౌతు లచ్చన్నగారు, శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్యగారు 11వ తేదీ సాయంత్రం ద్రాక్షారామగ్రామం వచ్చారు. చుట్టుపట్ల గ్రామాలనుండి వేలకొలది రైతు కూలీ ప్రజానీకం వచ్చారు.

శ్రీ కొర్రపాటి పట్టాభిరామయ్యగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరిగింది. శ్రీ గౌతు లచ్చన్నగారు ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులు ఐక్యపోరాటమని చేస్తున్న ప్రకటనలను విమర్శించారు. ఒకవైపున అన్ని పార్టీలు గీతపనివారి ఉద్యమములో పాల్గొనవని జేస్తుంటే, యింకా ఐక్యసంఘటన కావాలి అని గుంటూరు కమ్యూనిస్టులు ప్రకటించటం ఆశ్చర్యకరమన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి పనిజేయుటకు యిది చక్కని అవకాశమన్నారు.

అమలాపురంలో

అమలాపురం, జూన్ 14—ఆంధ్ర కృషీకార లోక్‌పార్టీనాయకులు శ్రీ గౌతు లచ్చన్నగారు నిన్న ఉదయం ఇచ్చటకు వచ్చారు. ఆయన వెంట శ్రీ కాకరాల కామేశ్వరరావు శ్రీ పి. అప్పలాచారి, శ్రీ పెండ్యాల సత్యం శ్రీ పిల్లి సూర్యనారాయణగార్లు వున్నారు శ్రీ పెంకె సుందరేశ్వరరావుగారు తదితర ప్రముఖులు స్వాగతమిచ్చారు. బండారులంక గ్రామంలో శ్రీ పెంకె సుందరేశ్వరరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ గౌతు లచ్చన్నగారు తదితరులు ప్రసంగిస్తూ అసెంబ్లీ నిర్ణయాన్ని ప్రభుత్వం మన్నించకపోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని చెప్పారు.

రాత్రి రాజోలులో బహిరంగసభ జరిగించి. శ్రీ పెంకె సుందరేశ్వరరావు గారు సభికులకు నాయకులను పరిచయంచేశారు. శ్రీ గౌతు లచ్చన్నగారు మద్యనిషేధసమస్య విషయమై ఉపన్యసించారు. సత్యాగ్రహమును తీవ్రతర పరచవలసినదిగా విజ్ఞప్తిచేశారు. అనంతరం మోరి గ్రామమునకు ... పరిస్థితులను శ్రీ లచ్చన్నగారు స్వయంగా పరిశీలించారు.

ఉండ్రాజవరం విద్యార్థి కళాపరిషత్తువారు స్థానిక గ్రంథాలయం సహాయార్థమై "సమాధి" నాటకాన్ని ప్రదర్శించి 1000 రూపాయలు సేకరించిన సందర్భంలో తీసిన ఫోటో

ఇద్దరు సత్యాగ్రహులకు ఏడాది కఠిన శిక్ష

ఏలూరులో

ఏలూరు, జూన్ 14—14 వ తేదీ ఉదయము యార్లగడ్డ నాగేశ్వరరావు, రాజులపాటి శ్రీరామమూర్తిగార్లు ఒక రోజు ముందుగా అధికార్లకు నోటీసు యిచ్చి తమ ఇళ్ళవద్ద తీల దీవనలుపొంది బ్యాండ్ మేళంతో ఊరేగుతూ ఈతచెట్లుగీసి లొట్లుకట్టగా ప్రొహిబిషన్ శాఖవారు వారిని అరెస్టుచేసి మధ్యవర్తి చేత రిపోర్టు వ్రాయించి వ్యాన్‌లో తీసుకువెళ్ళి జిల్లా మేజిస్ట్రేటువద్ద కేసుపెట్టారు. మేజిస్ట్రేటు విచారించి వారికి సంవత్సరం కఠిన శిక్ష విధించారు.

లొట్టిపుట్టుగలో ఇద్దరి అరెస్టు

వ్రగడపుట్టుగ, జూన్ 18—ఆంధ్రరాష్ట్ర కల్లు గీత పనివారి కార్యాచరణ సంఘ ఆదేశానుసారం ఈ రోజు లొట్టిపుట్టుగలో ఆనింగి గురయ్య, పత్రి కేశవరావుగార్లు మద్యనిషేధ చట్టం ఉల్లంఘించి, ఈతచెట్లు గీసినందుకుగాను వారిని స్థానిక ప్రొహిబిషన్ పోలీసులు అరెస్టు జేశారు. దోగాన పుట్టుగ కేంద్రంలో రేపటినుంచి ప్రతిదినం వారం రోజులపాటు సత్యాగ్రహం జరుపుటకు ఏర్పాట్లు చేయబడినాయి.

తుంగానపుట్టుగలో ఇద్దరి అరెస్టు

వ్రగడపుట్టుగ, జూన్ 18—ఆంధ్రరాష్ట్ర కల్లుగీత పనివారి కార్యాచరణసంఘం ఆదేశానుసారం 17 వ తేదీని తుంగానపుట్టుగలో తుంగాన పొత్తయ్య, శ్రీ పొందూరు పాపయ్యగార్లు, మద్యనిషేధచట్టం ఉల్లంఘించి ఈతచెట్లు గీసినందుకుగాను వారిని స్థానిక ప్రొహిబిషన్ పోలీసులు అరెస్టుచేశారు. ఈ ప్రాంతంలో ప్రతిదినం సత్యాగ్రహం జరుపుటకు స్థానిక మాజీగీత పనివారు చాలా ఉత్సాహం కనపరుస్తున్నారు. ఇప్పటికి ఇచ్ఛాపురం తాలూకాలోని 3 కేంద్రాలలో సత్యాగ్రహంచేసిన మాజీ గీతపనివారు ఏడుగురు అరెస్టు చెయ్యబడ్డారు.

నాగావళి కుడికాలువ ఇరిగేషన్ సభ

పార్వతీపురం, జూన్ 14—నాగావళి కుడి కాల్వ ఇరిగేషన్‌సభ శ్రీ వి. వరహాలు పంతులుగారి అధ్యక్షతను శ్రీ ఉల్లిభద్ర గ్రామంలో చీకటి పరశురాంనాయుడు (అడ్వకేట్) గారు సభకు ప్రారంభోత్సవం చేశారు. సభకు నాగావళి ప్రాంతవాసులు పార్వతీపురం తాలూకా ప్రజలువిరివిగావచ్చారు. నదీతీరప్రాంతమునకు ఒక్క నీటి చుక్కైనా పారని నాగావళి కుడి కాలువ పాదుదల విధానాన్ని సభవారు విమర్శిస్తూ అనేకులు వుపన్యసించారు. తుదకు ప్రారంభికులు దిగువ పేర్కొనబడిన తీర్మానమును వుపపాదించగా సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు తీర్మానము నమలులోకి తెచ్చుటకుగాను కార్యాచరణ సంఘమును కూడా నియమించారు. శ్రీ వంగపండుపారన్నగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తీర్మానం

"ప్రస్తుతం త్రవ్వబడుతున్న నాగావళి కుడి కాలువ వల్ల పార్వతీపురం తాలూకాకు లాభించడంలేదని, అందుచే నాగావళికి జంఝావతికి మీద భాగానికి రెగ్యులేటరు కట్టించి పార్వతీపురం తాలూకాకు నీటి సరఫరా జరిగేటట్లు చేయవలసిందని పార్వతీపురం తాలూకా జనం ప్రభుత్వంవారిని కోరుతున్నారు."

"ఈ పని జరిగేలోపున ప్రస్తుతం త్రవ్వబడుతున్నకాలువ వునికిని, పోకడను మార్చుట ద్వారా, పిల్లకాలువల ద్వారా నాగావళికి దక్షిణంగా వున్న గురుగుబిల్లిఫిర్కా ప్రాంతమున్నూ, ఆ చుట్టుప్రక్కల ప్రాంతమున్నూ త్రవ్వుటకు అవసర పరిశోధనలు చేసి పని సత్వరంగా జరుపుట అవసరమని ఈ సభవారు ప్రభుత్వం వారిని కోరుతున్నారు"

బొంబాయి, జూన్ 20— భారత వైమానికశాఖ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ ఆఫ్ పర్సనెల్, 'వీరచక్ర' బిరుదాంకితుడు అయిన గ్రూప్ కెప్టెన్ కె. ఎల్. భాటియా అశ్వినిలోని భారత నౌకాదళ వైద్యశాలలో నేటిఉదయం మరణించారు. ఈయనవయస్సు 34 సంవత్సరాలు. సైనికమర్యాదలతో అంత్యక్రియలు జరుపబడినవి.

ప్రెస్ వర్కర్ల కనీస వేతనం

ఏలూరు సభ తీర్మానం

ఏలూరు, జూన్ 14—ఏలూరు జాతీయ ప్రెస్ 'వర్కర్సు యూనియన్ తొమ్మిదవ వార్షికోత్సవం హిందూ యువజన సంఘ భవనంలో నిన్న పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ మాలే వెంకట నారాయణగారి అధ్యక్షతను జరిగింది.

వార్షికోత్సవానికి చాలామంది స్థానిక జాతీయ ప్రెస్ వర్కర్లు, పురప్రముఖులు హాజరయ్యారు.

ఆంధ్ర ప్రెస్ కార్మిక పితామహులు శ్రీ కాకమూరి వెంకయ్యగారు జండా ప్రతిష్ఠాపన చేశారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కదలి బాపిరాజుగారు వార్షిక నివేదికను చదివారు.

నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగినవి. దిగువ పేర్కొన్నవారు ఎన్నుకోబడ్డారు: శ్రీ యల్లాం రామారావుగారు (అధ్యక్షులు); శ్రీ దావూరివెంకటరత్నంగారు (ఉపాధ్యక్షులు): ఉమ్మడిసంగు సత్యనారాయణగారు (కోశాధికారి); శ్రీ కదలి బాపిరాజుగారు (ప్రధాన కార్యదర్శి); శ్రీ వల్లూరి రంగారావుగారు (సహాయ కార్యదర్శి).

ఇంకా 14 మంది కార్యవర్గ సభ్యులుగాను, శ్రీయుతులు కమ్ముల సుబ్బయ్య, అముజాల అప్పలస్వామి, కొప్పుల సత్యనారాయణ, నరవ సత్యం, మాలే వెంకట నారాయణగార్లు గౌరవ సభ్యులుగాను ఎన్నుకొనబడినారు.

సాయంకాలం డాక్టర్ దుగ్గిరాల రాజశేఖరరావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు దుగ్గిరాల బలరామకృష్ణయ్య, కొప్పుల సత్యనారాయణగార్లు జాతీయ ప్రెస్ వర్కర్ల సమస్యలను గూర్చి ముచ్చటించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయుచున్న కనీస వేతనముల చట్టం మొదలగు కార్మిక శాసనములను భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ చేసిన సూచనలను చేర్చి వెంటనే అమలుకు తేవలసినదిగా ఈ సభవారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించారు.

ఆంధ్ర ప్రభుత్వంవారు ఆంధ్ర స్టేట్ లేబర్ అడ్వయిజరీబోర్డును ఏర్పాటుచేయవలసిందిగాను, అందులో జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ (ఆంధ్రశాఖ) ప్రతినిధులను సభ్యులనుగా నియమించవలసినదిగా ఈ సభవారు ఆంధ్ర ప్రభుత్వం వారిని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్‌లో పనిచేయుటకు కావలసిన పనివారలను ఈ జాతీయ ప్రెస్ వర్కర్సు యూనియన్‌ద్వారా తీసుకొని మా ప్రెస్ కార్మికుల నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడగలందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్ర ప్రభుత్వం చేయించే ప్రతి అచ్చుపనిని మా జాతీయ ప్రెస్ వర్కర్సు యూనియన్ కార్మికులు పనిచేయు ప్రెసులలో చేయించి తమకు పనిని కల్పించవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

ప్రెస్ కార్మికుల దినసరి కనీస కోర్కెలను ప్రభుత్వంవారు వెంటనే అమలుచేయించవలసినదిగా తీర్మానించారు.

సర్వీసు గ్యారంటీ చేయటం, కరువుభత్తెం, రు 35/-లు తక్కువ గాకుండా కనీసవేతనం, 3 మాసములు పనిచేసిన వారిని ఖాయపు పనివానిగా గుర్తించాలి. ప్రతి కార్మికునికి సంవత్సరమునకు రెండు నెలల జీతము బోనసుగా నిచ్చుట, ప్రభుత్వ చట్టము ననుసరించి క్యాజువల్, సిక్కు, ప్రివిలేజు లీవులు, సంవత్సరమునకు 4 జతల దుస్తులు ఉచితముగా నిచ్చుట, ఉచిత విద్య, ఉచిత వైద్యము, ఉచిత గృహము, ప్రావిడెంటు ఫండు యితర సౌకర్యాలు కల్పించాలి.

ప్రతి చిన్నపరిశ్రమలో గూడా ప్రావిడెంటు ఫండు అమలుజరిపించాలి.

ఆంధ్రా యూనివర్సిటీ

కెమిస్ట్రి యం. యస్‌సి. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూన్ 18—ఆంధ్ర విశ్వవిద్యాలయం యాజమాన్యాన 1954వ సంవత్సరం మార్చి-ఏప్రిల్ నెలలలో జరిగిన కెమిస్ట్రి యం. యస్‌సి. డిగ్రీ పరీక్ష (మైక్రొస్కోపి. ఫుడ్, డ్రగ్, వాటర్ సహా)లో దిగువ పేర్కొన్న రిజిస్టర్ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:—

ఫస్ట్ క్లాస్: 670 674 675 మరియు 676.

సెకండ్ క్లాస్: 671 మరియు 672.

673 రిజిస్టర్ నెంబరు గల విద్యార్థి పరీక్ష ఫలితం తరువాత ప్రకటించబడగలదు.

పొగాకు కంపెనీల సీజన్ కార్మికులు

అనపర్తి సభ అభ్యర్థన

రాజమండ్రి, జూన్ 15—అనపర్తి యునైటెడ్ ఐ. యల్. టి. డి వర్కర్సు యూనియన్ తృతీయ వార్షిక మహాసభ గత 10 వ తేదీని యూనియన్ ఆఫీసు ఆవరణలో జరిగింది. సభకు శ్రీ సి. ప్రభాకరచౌదరి (యం యల్. ఏ.) గారు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ యం. థామస్ గారు గత రెండు సంవత్సరాలనుండి కార్మిక సంఘం కార్మికుల నెదుర్కొన్న వివిధ సమస్యలను ఏరీతిగా పరిష్కరించగలిగినదీ వివరించారు. ఇటీవల శెలవులు మంజూరు చేయడం ఫ్యాక్టరీలలో పనివారలకు వలయు సదుపాయాలు మున్నగు సమస్యలు కంపెనీ లేబర్ ఆఫీసర్ ద్వారా పరిష్కరించబడినవని పేర్కొన్నారు

అధ్యక్షులు కార్యదర్శి ప్రవేశపెట్టిన కార్యకలాపాల రిపోర్టు, 1953-54 ఆడిట్ అకౌంట్లు, ఆర్థిక రిపోర్టు సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కార్యదర్శి శ్రీ థామస్‌గారు ప్రవేశపెట్టిన క్రింది నిబంధనావళి సవరణలు కూడా ఆమోదించబడినవి. సవరణలు యూనియన్ అనపర్తి ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకే గాక, ఉభయ గోదావరి జిల్లాలలోవున్న అన్ని ఐ. ఎల్. టి. డి. డిపోలలో పనిచేసే పనివారలలో 15 సంవత్సరాల వయస్సుకు తక్కువ కానట్టి ఏపని వారయినా సంఘం సామాన్య సభ్యులగుటకు అర్హతను పొందగలరు.

సంఘ సభ్యత్వం నెలకు రెండణాలు అనిగాక సంవత్సరానికి ఒక రూపాయ సభ్యత్వ రుసుం వసూలు చేయాలి.

ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన కార్మికులకై యూనియన్ పని చేయవలసి వున్నదిగాన, 50 మంది సభ్యులకు ఒక్కరు చొప్పున ఎన్నుకొనబడిన కేంద్ర కౌన్సిల్ సభ్యుల నుండి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నొకదానిని ఏర్పరచాలి. ప్రతి డిపో కార్మికులు బ్రాంచి కమిటీలను ఎన్నుకొనాలి.

అధ్యక్షులు శ్రీ సి. ప్రభాకర చౌదరిగారు అన్ని డిపోలలో పనిచేసే కార్మికులలో ఐకమత్యం అవశ్యకతను గురించి ఉద్బోధించారు. జిల్లా కార్మికనాయకులు శ్రీ జి.యస్. బాలాజీ దాస్‌గారు ఉపన్యసిస్తూ వేలాదిగా పని చేసే సీజనల్ కార్మికులు 15 సంవత్సరాలకు పైగా ఫ్యాక్టరీపై ఆధారపడివున్నా, వారిని "టెంపరరీ" పనివారనే పేరుతో ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుటీ లాంటి సౌకర్యాలు లేక, వారు సర్వీస్ గ్యారంటీ లేక వున్నారని, ప్రభుత్వం రాష్ట్రంలో వివిధ కంపెనీలలో పనిచేసే ఈ కార్మికుల స్థితిగతులను పరిశీలించి రక్షణ కల్పించాలని అన్నారు. గ్రామసీమలనుండి వచ్చిపనిచేయు వేలాది స్త్రీ, పురుష కార్మికులు సీజను లేనప్పుడు తమతమ గ్రామాలలో రైతు, వ్యవసాయకూలి ఉద్యమాలలో పనిచేయాలని, గ్రామసీమల సౌభాగ్యానికై కృషి చేయాలని ఉద్బోధించారు. తర్వాత కొన్ని తీర్మానాలు ఆమోదించబడినవి.

నూతన సంవత్సరానికి - శ్రీ నల్లమిల్లి సూరారెడ్డిగారు అధ్యక్షులుగాను; శ్రీ పోసిన వెంకట్రాయుడు ఉపాధ్యక్షులుగాను; శ్రీ యం. థామస్ కార్యదర్శిగాను; శ్రీ వాసంశెట్టి వీరన్న; శ్రీ కోన సీతారామయ్యగార్లు సహాయ కార్యదర్శులుగాను; శ్రీ మల్లిడి వెంకన్నగారు కోశాధికారిగాను; 23 మంది కార్యనిర్వాహకసభ్యులుగాను ఎన్నుకోబడ్డారు.

చిత్తూరు గౌడ మహాజన సభ అభ్యర్థన

నగరి, జూన్ 15—రామమూర్తి కమిటీ రిపోర్టును వాల్తేరు అసెంబ్లీ సమావేశంలో ఆమోదించిన మేరకు వెంటనే అమలు జరిపించాలని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న ఇచ్చట శ్రీ వెంకటేశ్వర టాకీస్ ఆవరణలో శ్రీ ఎస్. మునిరత్నం నాయుడుగారి అధ్యక్షతను జరిగిన చిత్తూరుజిల్లా గౌడ మహాజన సభ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

"ఆంధ్రరాష్ట్ర మాజీ కల్లు గీత పనివారల కార్యాచరణ సంఘంవారు చేసిన సత్యాగ్రహ తీర్మానాన్ని ఈ సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ గౌతు లచ్చన్న (ఎమ్. ఎల్. ఏ). శ్రీ బత్తెన మార్కండేయులు (బి. ఏ.), శ్రీ అంకెం వెంకటపతి (బి.ఏ. బి. ఎల్.), గార్లను యీ జిల్లాకు ఆహ్వానించడానికి కూడ మరొక తీర్మానం చేశారు.

అఖిల భారత మోమిన్ మహాసభాధ్యక్షుడు అబ్దుల్ కయ్యమ్ అన్సారీ అలహాబాద్‌లో ఒక ప్రకటనచేస్తూ మోమిన్‌లు అందరూ చేనేత వస్త్రాలను మాత్రమే వాడగలమని దీక్ష గైకొనాలన్నారు.

రేడియో

(జూన్ 23, బుధవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు నిలయ; 7-30 మద్రాసు నిలయ 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు నిలయ; 1-40 (హిం. తె. వా); 4-0 (రి): సాయంత్రం 5-30 పువ్వుల వరకోటి (వ); 6-0 సంగీతశిక్షణ; 6-15 ప్రాంతీయవార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం—దర్ మోహన రంగ లొంగని జబ్బులు-చికిత్సా పరిశోధన కృషి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—శతక పారాయణము: వెంకటేశ్వర శతకము కె. దక్షిణామూర్తి; 7-30 (రి); 7-45 రాష్ట్ర పరిపాలనా విషయాలు: ప్రజాస్వామ్యములో విద్య-ప్రసంగం ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు; 8-0 ఈ సంసారము రచన: ఎస్. ఎమ్. వై. శాస్త్రి (మద్రాసునుండి రిలే); 8-30 నేషనల్ ప్రోగ్రామ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రసంగం డాక్టర్ జె. సి. ఘోష్ (ఢిల్లీనుండి రిలే); 8-50 పువ్వుల వరకోట (వ): 9-0 (ఆం. వా); 9-15 (రి); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 ఎస్. ముత్తుకృష్ణన్ (వీ): 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 మధుర ఎస్. వి అచ్యుతన్ (వ); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 (రి); సాయంత్రం 5-30 జయలక్ష్మి రంగన్ (గా); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 మధుర ఆర్. మీనాక్షి సుందరం (గా); 7-15 (స్టూ. రి); 7-30 బంత్రసమ్మేళనం; 8-0 (స్టూ. రి); 9-0 (ఆం. వా); 9-15 ఏలూరు రాయప్ప (క్లా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (గో); 2-15 టి. సుబ్బులక్ష్మి; 4-0 కె. చొక్కలింగం; సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ. రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 రాష్ట్ర పరిపాలనా విషయాలు: ప్రజాస్వామ్యములో విద్య ప్రసంగం ఎస్. బి. పి. పట్టాభి రామారావు; 8-0 ఈ సంసారము రచన: ఎస్. ఎమ్. వై. శాస్త్రి; 8-30 కమల, విమల; 9-15 (స్టూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 టి. టి సీత (గా); 7-45 హబీబుద్దీన్ అహమ్మద్ (వు): 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎస్. ఎస్. బాలముకుంద్: ఖయాల్ దేశ్; 8-45 (వు); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 (రి); 1-10 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 గంధం నరసయ్య (గీ); 5-45 సంగీతసాధన: సంగీతపాఠము; 6-0 'సాహితీ వాహిని' నరకము మూలం: డాంటే, మిల్టన్‌ల నరక చిత్రములు రచన: దాశరథి, డి. వెంకటావధాని; 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ — ప్రాచీన సామ్రాజ్యాలు: కాకతీయులు కావ్యపఠనము (ఆంధ్ర ప్రశస్తి నుంచి); 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—ఓరుగల్లు రచన: వింజమూరి శివరామారావు జాతీయగీతాలు: గంధం నరసయ్య-విశేషాలు. వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు: 8-0 ఎస్. ఎస్. బాలముకుంద్ ఖయాల్ కేదార్; 8-30 నేషనల్ ప్రోగ్రామ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రసంగం డాక్టర్ జె సి. ఘోష్ (ఢిల్లీనుండి రిలే); 8-50 (వు); 9-0 (ఆం. ఉ. వా); 9-30 టి. టి. సీత (గా); 10-30 ప్రసార సమాప్తి.

వివాహ మహోత్సవాలు

మదనపల్లె, జూన్ 14—శ్రీ జి వి. నరసింహులు శ్రేష్ఠి (కమర్షియల్ బెనిఫిట్ కార్పొరేషన్. మేనేజరు) గారి పుత్రుడు శ్రీ జి. వెంకటేశం శెట్టి గారికి చి. సౌ సరస్వతమ్మ (బొంతల రామచంద్రయ్యశ్రేష్ఠి గారి కుమార్తె)కు 5 వ తేదీని ఇక్కడి వాసవీ భవనంలో వైభవంగా వివాహం జరిగింది.

మదనపల్లె, జూన్ 14—శ్రీ పిందుకూరి సుబ్రహ్మణ్యం శెట్టిగారి కుమారుడు శ్రీ పాండురంగయ్యశెట్టికి. చి.సౌ. సుభద్రమ్మ (శ్రీ పి. ఆర్. క్రిష్ణయ్యశెట్టిగారి కుమార్తె)కు వివాహం జరిగింది.







STATE LIBRARY HYDERABAD

క్రీడా లోకం

ప్రపంచం ఫుట్‌బాల్ పోటీలు

స్కాట్లెండ్‌పై ఉరూగ్వే విజయం

బాస్లే, జూన్ 19—ప్రస్తుత ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌లు ఉరూగ్వే ఆటగాండ్రు నేడిక్కడ ప్రపంచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో స్కాట్లెండ్‌పై 7-0 గోలులతో విజయం సాధించి క్వార్టర్ ఫైనలుకు వచ్చారు. మూడవ గ్రూప్‌లో ఈ రెండు దేశాలకు పోటీ జరిగింది.

జూరిచ్‌లో ఇదే గ్రూప్‌లో ఆస్ట్రియా, చెకోస్లోవాకియాలకు పోటీ జరుగగా ఆస్ట్రియా 5-0 గోలులతో గెలుపొందింది.

లాసెన్‌లో మొదటి గ్రూప్‌లో బ్రాజిల్, యుగోస్లావియాలకు పోటీ జరగగా 1—1 గోలులతో అది "డ్రా" అయింది.

జెనీవాలో జరిగిన ఇంకొక పోటీలో ఫ్రాన్సు, మెక్సికోపై 3-2 గోలులతో విజయమొందింది.

బెర్న్‌లో జరిగిన మరికొన్ని పోటీల ఫలితాలివి:

ఇంగ్లండు-స్విట్జర్లాండు 2-0 గోలులు, హంగరీ-జర్మనీ 8-3 గోలులు, టర్కీ-కొరియా 7-0, ఇటలీ-బెల్జియం 4-1.

వింబుల్డన్ లాన్ టెన్నిస్ పోటీలు

35 దేశాలనుంచి 224 మంది ప్రవీణులు పాల్గొంటున్నారట

లండన్, జూన్ 20—అంతర్జాతీయ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రముఖ స్థానం వహిస్తున్న వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ పోటీలు (1954వ సంవత్సరానివి) నేటి మధ్యాహ్నం ఒంటి గంటకు (ఇండియా స్టాండర్డు టైమ్ సాయంకాలం 6-30 గంటలు) ఆల్ ఇంగ్లండ్ క్లబ్ కోర్టులలో ప్రారంభమౌతవి.

16 కోర్టులలో 12 రోజులు సాగనున్న ఈ ఛాంపియన్‌షిప్ పోటీలలో 35 దేశాలనుంచి ప్రముఖ ఆటగాండ్రు 128 మంది, 96 మంది ఆటకత్తెలు సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌కై పోటీ చేయనున్నారు.

ఈ యేడు కూడా ప్రతి సంవత్సరం వలె అమెరికా, ఆస్ట్రేలియాలకు తీవ్రమైన పోటీ వుండగలదని భావించబడుతున్నది.

అమెరికా ఛాంపియన్ 23 సంవత్సరాల యువకుడు అయిన టానీ ట్రాబర్ట్ ఈ యేటి వింబుల్డన్ ఛాంపియన్ షిప్‌ను గెలుచుకొనగలడని అభిజ్ఞులు అంటున్నారు. ఆస్ట్రేలియా ఆటగాండ్రు లూయిస్ హోడ్, కెన్‌రోస్‌వాల్ ఈయనకు పెద్ద పోటీ కాగలరు.

నిరుడు వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్న విక్ సీక్సాస్ (అమెరికా) ఈ యేడు దానిని నిలబెట్టుకొనగలడని కొందరు నిపుణులు ఊహాగానం చేస్తున్నారు.

ఆస్ట్రేలియా ఛాంపియన్, ఎడమచేతి ఆటగాడు అయిన మెర్విన్ రోజ్‌ను పూర్తిగా తోసివేయడానికి కూడా వీలులేదు. ఈయన మొదటి రౌండ్‌లో ఇంగ్లండు ఆటగాడూ, చెన్నపురి టెన్నిస్ అభిమానులకు సుపరిచితుడూ అయిన టానీ మొట్రామ్‌తో పోటీ చేయవలసి వుంది.

ఇక తీల పోటీల సంగతి. మంగళవారం నుంచి కాని ఇవి ఒక దోవను పడవు. గత రెండు సంవత్సరాలలో వలె ఈ యేడు కూడా మారీన్ కన్నోలీయే గెలుపొందడం తథ్యమని భావించబడుతున్నది.

\- * *

మద్రాసు, జూన్ 19—చెన్నపురి ఆంధ్ర మహాసభవారు నిర్వహించిన చెన్నరాష్ట్రీ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలను కూడా కోయంబత్తూర్ ఆటగాడు శ్రీ ఆర్. రంగనాథన్ గెలుచుకొన్నాడు. ఈయన స్నూకర్ ఛాంపియన్‌షిప్‌ను ఇంతవరకే సాధించిన విషయం పాఠకులకు విదితమే.

గుడియాత్తంలోనే పోటీ చేయడానికి శ్రీ నాడార్ నిర్ణయం

మద్రాసు జూన్ 21—గుడియాత్తం ద్విసభ్య నియోజక వర్గంలో జనరల్ స్థానం నుంచి మద్రాసు అసెంబ్లీకి పోటీ చేయదలచుకున్నట్టు మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ కామరాజనాడార్ నేడు ప్రకటించారు. నామినేషన్లకు 24వ తేదీ తుదిగడువు అనీ, ఆలోగా నామినేషన్ దాఖలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయగలనని కూడా ఆయన అన్నారు. రెండవ స్థానంలో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థిపేరు త్వరలోనే తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ప్రకటించగలదని కూడా ఆయన అన్నారు.

వెలగలేరులో మశూచి

మార్టేరు, జూన్ 18—ఇక్కడికి సమీప గ్రామమైన వెలగలేరులో మశూచి వ్యాపిస్తున్నది. ఆరోగ్య శాఖోద్యోగులు వెలగలేరులో మకాంచేసి ప్రజలందరకు టీకాలు వేస్తున్నారు.

వ్యాధిసోకిన వారిలో ఒక్కరు మాత్రమే మరణించినట్టు చెప్పబడుతున్నది.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

ఆంధ్రావళికి ఏకైక రాష్ట్రం

"తెలుగువారంతా సమైక్యమయ్యే సదవకాశం జారవిడువవద్దు"

రాష్ట్రద్వయవాదులకు హృదయ పరివర్తనం కలిగించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అభ్యర్థన

సికిందరాబాద్, జూన్ 20—

ఆంధ్ర ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నేడిక్కడ ప్రతాప్‌గిర్జీ కోఠీలో విశాలాంధ్ర మహాసభ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తెలుగు వారందరు ఏకమయ్యే అవకాశం ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిలో రెండు తెలుగు రాష్ట్రాలు కావాలని ప్రతిపాదించడంజాతికి మహాపకారమని, ఒకే పరిపాలనకింద ఏకమయ్యే అవకాశాన్ని ఆంధ్ర ప్రజలు కోల్పోరాదని, యావదాంధ్ర ప్రజల శాశ్వత శ్రేయస్సుకు, తద్వారా దేశ సౌభాగ్యానికి తోడ్పడాలనే దూరదృష్టితో ఆలోచించాలి గాని, ఏవో తాత్కాలిక రాజకీయ కారణాలతో తప్పు నిర్ణయాలవైపు మొగ్గరాదని హెచ్చరించారు.

బహిరంగ సభకు హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ శ్రీ ధరణీధర్ సంఘి అధ్యక్షత వహించారు.

విశాలాంధ్ర మహాసభవారు ఒకే తెలుగు రాష్ట్రం నెలకొనడంవల్ల కలిగే లాభాలను గురించి ప్రజలకు వివరించాలని కోరుతూ శ్రీ విశ్వనాథంగారిలా అన్నారు:—

"ప్రజలకు ఈ లాభాలు తెలిపే పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు నెలకొనాలనే వాదాన్ని వారెన్నడూ సమర్థించరనడం నిస్సందేహం. ప్రజలకు ఏకైక తెలుగు రాష్ట్రం నెలకొనడం ఉత్తమమనే సంగతి నచ్చితే రెండు రాష్ట్రాలు కావాలనే నాయకులు కూడా తమ మనస్సు మార్చుకుంటారు.

"ఏకైక కాంగ్రెస్ రాష్ట్ర వాదులు ద్విరాష్ట్రవాదులను విమర్శించడంలో కాలక్షేపం చేయక, ప్రజలకు ఏకైక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను వివరంగా తెలపాలి.

"రెండు తెలుగు రాష్ట్రాల నిర్మాణం సమర్థనీయంకాదు. రెండు రాష్ట్రాలు దుర్బలమై, మూడోవారు లాభం పొందవచ్చు. దానితో ఆంధ్రు లందరికీ అపకారం కలుగవచ్చు. కనుక ద్విరాష్ట్రవాదుల హృదయ పరివర్తనానికి విశాలాంధ్ర మహాసభవారు ప్రయత్నించాలి. రెండు రాష్ట్రాలుంటే మనం పరస్పరం భావాలు తెలుసుకొనక పోవడం అలా వుండగా మనకు పలుకుబడి వుండదు. మూడున్నరకోట్ల ప్రజ ఉన్న రాష్ట్రపు ముఖ్యమంత్రి చిన్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు సాధించని దానిని సాధించగలడు.

"హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగువారు, ఆంధ్రరాష్ట్రంలోని తెలుగువారు ఏ విధంగానూ పరాయివారు కారు. నిజానికి 18వ శతాబ్దంలో ఈస్టిండియా కంపెనీ పరిపాలన వరకు రెండు ప్రాంతాలూ ఒకే పరిపాలన కింద వుండేవి. భారత స్వాతంత్ర్య సిద్ధితో మనం మరల ఏకం కావడం ఎంతైనా సహజం."

హైదరాబాద్ మేయర్ శ్రీ ధరణీధర్ సంఘి, విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు తమ ప్రసంగాలలో హైదరాబాద్ విచ్ఛిత్తి, విశాలాంధ్ర నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు.

యాక్టింగ్ ముఖ్యమంత్రితో సంభాషణలు

ఆంధ్ర ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు నేడు హైదరాబాద్ యాక్టింగ్ ముఖ్యమంత్రి శ్రీ దిగంబరరావు బిందూతోను, ఇతరులతోను సంభాషించారు.

తన దగ్గరి బంధువు జబ్బుగా వున్నారనే వార్త రాగా, ఆయన నేటి రాత్రి రైలుమీద వాల్తేరుకు బయలుదేరారు.

విలీనీకరణ ఏ పరిస్థితిలో విఫలమయినదీ వివరించారు.

తరువాత డీలిమిటేషను కమీషను సమావేశమునకు హాజరయ్యే నిమిత్తం మద్రాసు మెయిలులో వాల్తేరుకు వెళ్ళారు.

కోలార్ జిల్లా తెలుగు ప్రాంతాలు

విశాలాంధ్రలో చేర్చాలని కమ్యూనిస్టుల నివేదిక

కోలారు, జూన్ 19—కోలారు జిల్లాను విశాలాంధ్రలో చేర్చాలని కోరుతూ ఇండియా కమ్యూనిస్టు పార్టీ ఫజల్ ఆలీ కమిషన్‌కు అందజేసిన నివేదికను సమర్థిస్తూ, కమ్యూనిస్టు పార్టీ కోలార్ జిల్లా కమిటీ నేడొక నివేదికను ఫజల్ ఆలీ కమిషన్‌కు అందజేసింది. నివేదిక సారాంశ మిది:—

"కోలార్ జిల్లా పూర్తిగా తెలుగు దేశం భాగం. ఇటీవలనే ఇది మైసూరులో చేర్చబడింది. జిల్లా మొత్తంమీద తెలుగువారి జనసంఖ్య నూటికి 60 మందికి పైగా. మొత్తం పదకొండు తాలూకాలలోను కోలారు, మాలూరు తాలూకాలలో తప్ప తక్కిన తొమ్మిది తాలూకాలు గుడిబండ, బాగేపల్లి, చింతామణి, శ్రీనివాసపురం, ముళ్‌బాగల్, బంగారుపేట, సిడ్లఘట్ట, గౌరీబిదనూరు, చిక్కబళ్ళాపూర్ తాలూకాలలో తెలుగువారు అత్యధిక సంఖ్యాకులు. భౌగోళికంగా ఈ ప్రాంతమంతా ఆంధ్రరాష్ట్రానికి ఆనుకునే వుంది.

"ఇటీవలి జనాభా లెక్కలలో తారుమారు జరిగింది గనుక, రాష్ట్ర పునర్నిర్మాణానికి 1941 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా పరిగణించాలి. ఈ జిల్లాలో అధికారభాష కన్నడమైనప్పటికీ పైన పేర్కొన్న తొమ్మిది తాలూకాలలోని తెలుగు వారికి కన్నడ పరిజ్ఞానమే లేదు.

"పరిపాలన రీత్యా దీనిని మైసూరులో చేర్చినప్పటికీ ఈ జిల్లా ప్రజలు ఆంధ్రులకు విశిష్టమైన సంస్కృతిని, భాషను కోల్పోక జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నారు.

"కోలారు జిల్లాలో సహజ సంపద ఎంతో హెచ్చుగా వున్నప్పటికీ, ప్రభుత్వం దీనిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. కోలారు బంగారు గనులు ప్రభుత్వం ఖజానాను నింపుతున్నప్పటికీ, రైతులు నిరుపేదలుగా వున్నారు. వ్యవసాయ విధానం అభివృద్ధి చెందలేదు. రాష్ట్రం మొత్తంమీద జిల్లాలోనే భూమి శిస్తు హెచ్చయినా జిల్లా ప్రజలకు తగినంత సౌకర్యాలు లేవు."

మైసూరు రాజప్రముఖ్‌ను రద్దు చేయాలని మైసూరు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలను మినహాయించి, తక్కిన కన్నడ ప్రాంతాలు కలిపి సంయుక్త కర్ణాటక రాష్ట్రం నెలకొల్పాలని మెమొరాండంలో కోరబడింది. మైసూరును యిప్పటిలాగే వుంచాలని కోరేవారు స్వార్థపరులు, అధికారాన్ని చిక్కబట్టుకోదలచేవారు మాత్రమేనని తెలుపబడింది. ఈ జిల్లాలోని తెలుగు ప్రాంతాలను విశాలాంధ్రలో చేర్చాలనే వాంఛను ఈ జిల్లా ప్రజలందరూ సమర్థిస్తున్నారని మెమొరాండంలో తెలిపింది.

'రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు తగదు'

డాక్టర్ లంక సుందరంగారి అభిభాషణ

బర్హంపురం, జూన్ 17—డాక్టర్ లంక సుందరంగారు ఈస్టరన్ రైల్వే మెన్సు యూనియన్‌కు అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత తొలిసారిగా నేడిచటకు వచ్చారు. రాష్ట్రేతరాంధ్ర మహాసభ కార్యదర్శి శ్రీపాత్రి ఆత్మారామంగారు పట్టణ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. సన్యాసిరావుగారు స్థానిక కార్మిక సంఘంవారు మరికొంతమంది ప్రముఖులు స్టేషను వద్ద డాక్టరు సుందరంగారికి స్వాగతమిచ్చారు.

మధ్యాహ్నం శ్రీపాత్రి ఆత్మారామంగారు శ్రీ సుందరంగార్ని కలుసుకుని గంజాం కోరాపుట్టి జిల్లాలలో ఆంధ్రులు గురిఅవుతున్న కష్టనష్టాలను గురించి, వారియెడల ఒరిస్సా ప్రభుత్వం చూపుతున్న అనాదరణ, నిరంకుశ చర్యలు గురించి వివరించారు.

డాక్టర్ సుందరంగారు బదులు చెబుతూ గంజాం కోరాపుట్టిజిల్లాల్లో ఆంధ్రులు ఎట్టికష్టాలకు గురిఅవుతున్నదీ తనకు తెలుసుననీ, దీని విషయమై అచ్చటి ఆంధ్ర నాయకులవద్ద నుండి కట్టలు కట్టలుగా ఉత్తరాలు వస్తున్నాయనీ, ఆ కష్టాల నివారణకు తాము చేయగలిగినదంతా చేయగలనని హామీయిచ్చారు. విశాలాంధ్ర నిర్మాణంగురించి మాట్లాడుతూ రెండు తెలుగురాష్ట్రాల వాదనను ఖండించారు.

స్థానిక రేల్వేయూనియన్‌వారు ఏర్పాటు చేసిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఈస్టరన్ రైల్వేలో ఉన్న రెండు రైల్వేకార్మికసంఘాల

తెలుగు పండితులకు శిక్షణ

రాజమండ్రి ట్రెయినింగ్ కాలేజీలో

కర్నూలు, జూన్ 20—రాజమండ్రిలోని గవర్నమెంటు ట్రెయినింగు కాలేజీలో తెలుగు పండితులకు కొత్త శిక్షణ తరగతులను ప్రవేశపెట్టడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ తరగతులు జూలై 5వ తేదీనుంచి ప్రారంభం కాగలవని, శిక్షణకాలం 5 మాసాలని తెలుస్తున్నది. సెకండరీస్కూళ్ళలో పండితులుగా నియమించ బడడానికి అర్హత కోరే వారికి ఈ శిక్షణ ఇవ్వబడగలదు.

శిక్షణ పొందే పండితులకు స్టైపెండు ఇవ్వబడదు. సెకండరీ స్కూళ్ళలోను, హైయర్ ఎలిమెంటరీ స్కూళ్ళలోను, సంస్కృత కాలేజీలలోను పనిచేస్తున్న పండితులు, సెకండరీ స్కూళ్ళలో ఉద్యోగాలు కోరే పండితులు స్త్రీ పురుష భేదం లేకుండా ఈ శిక్షణ పొందడానికి అర్హత కలిగి వుంటారు.

చామరాజనగర్-సత్యమంగలం రైల్వే లైన్ నిర్మాణం 1955-56 సంవత్సరంలో ప్రారంభించబడగలదని మైసూరు విద్యా మంత్రి శ్రీ రామచంద్రాపురంగారు ఆదివారం నాడు చామరాజనగర్‌లో ప్రకటించారు.

విశాఖపట్టణంలో మెడికల్ కాన్ఫరెన్స్ సందర్భంలో ఏర్పాటు చేయబడిన సైంటిఫిక్ ప్రదర్శనానికి మంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు



సైంటిఫిక్ ఎగ్జిబిషన్‌లో గవర్నర్ శ్రీ త్రివేది, ఆంధ్ర మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్, తదితరులు

'ముస్లింల అభ్యుదయానికి మహోజ్జ్వల చిహ్నం'

కర్నూలు కాలేజీ భవనాల ప్రారంభోత్సవంలో డాక్టర్ జకీర్ హుస్సేన్ ప్రసంగం

కర్నూలు, జూన్ 20—

ఆలీఘర్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడిచ్చట ఉస్మానియా కాలేజీ అసెంబ్లీ, లైబ్రరీ హాలుకు ప్రారంభోత్సవం చేస్తూ కర్నూలులో ఉస్మానియా కళాశాల స్థాపనవల్లను, దక్షిణ భారతదేశంలోని మరికొన్ని ఇలాంటి సంస్థలవల్లను, స్వతంత్ర భారతదేశంలో ముస్లింలకు భవితవ్యం లేదని చెప్పిన జ్యోతిష్కుల వూహాలన్నీ విఫలమైనట్టు చెప్పకోవలసి వుంటుందని అన్నారు.

నేటి సాయంకాలం జరిగిన ఈ సభకు అనేకమంది పెద్దలు, పురప్రముఖులు వచ్చారు మద్రాసు హైకోర్టు జడ్జి జస్టిస్ బషీర్ అహమ్మద్, ఆంధ్ర విద్యాశాఖ కార్యదర్శి మిస్టర్ కైవార్, విద్యాశాఖా డైరెక్టరు డాక్టర్ డి ఎస్. రెడ్డిగార్లుకూడా సభలో పాల్గొన్నారు.

నాలుగులక్షల విరాళాలతో 1947లో ఉస్మానియా కళాశాల నెలకొల్పబడింది. కాలేజీ లైబ్రరీ, అసెంబ్లీ హాలు నిర్మాణానికి లక్ష 54 వేలు ఖర్చుకాగా ప్రభుత్వం గ్రాంటుగా 70 వేలు ఇచ్చింది.

కాలేజీ ప్రిన్సిపాల్ ఖాన్ బహదూర్ మౌల్వీ మహ్మద్ సభికులకు స్వాగతం చెబుతూ లైబ్రరీ, అసెంబ్లీ హాలు నిర్మాణంతో కాలేజీ భవనాల నిర్మాణ కార్యక్రమం సమాప్తమైనదన్నారు. కాలేజీ ఆరంభదశనుంచి నేటివరకు జరిగిన అభివృద్ధిని వివరించి విరాళాలు ఇచ్చిన దాతలకు అభినందనాలు చెప్పారు. డాక్టర్ జకీర్ హుస్సేన్ విద్యారంగంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు.

ఉస్మానియా కాలేజీ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్‌ఖాన్ సభకు అధ్యక్షత వహిస్తూ స్థానిక విద్యార్థుల అవసరాలను ఈ కాలేజీ తీర్చగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

ఆ తరువాత డాక్టర్ జకీర్ హుస్సేన్ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఇంత చక్కని భవనాలను నిర్మింపజేసిన కాలేజీ కమిటీ వారిని, డాక్టర్ అబ్దుల్ హక్‌ను అభినందించారు. ఈ లైబ్రరీలో చక్కని గ్రంథాలు, అందులోను దక్షిణ భారత చరిత్రను విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవడానికి తగినన్ని కలవని, వీటివల్ల విద్యార్థులు ఎంతో ముందుకు పోగల అవకాశం కలదని అన్నారు. అసెంబ్లీ హాలు కూడా ఒకరు చెప్పింది వినడానికి, తాము ఇతరులకు చెప్పడానికి వినియోగపడగలదన్నారు.

ఇండియాలోని ముస్లింలు తమ సముచిత పాత్రను మహోదాత్తంగా నిర్వహించగలరనడానికి, తమకు గల అవకాశాలను పూర్తిగా వినియోగించుకొని అభివృద్ధి చెందగలరనడానికి ఈ ఉస్మానియా కాలేజీ ఒక చిహ్నమని చెప్పారు కూడా.

శ్రీయుతులు అబ్దుల్ హక్, మౌలానా నజీర్, మౌలానా బొఖారీలు ఉపన్యసిస్తూ కాలేజీకి విరాళాలు యిచ్చిన దాతలను ప్రశంసించి అభినందనాలు తెలియజేశారు.

ఉస్మానియా కాలేజీకి అనుబంధంగా హంద్రీనది గట్టున కొత్తగా ఏర్పాటైన ఓరియంటల్ అరబిక్ హైస్కూలు భవనానికి మద్రాసు షరీఫ్ మౌల్వీ హాజీ నజీర్‌హుస్సేన్ ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుడు డాక్టర్. యం. అబ్దుల్‌హక్ 4000 రూ. అంటూరు మునిసిపల్ చెయిర్మన్ మిస్టర్ జలాల్ 2,000 రూ విరాళాలను ప్రకటించారు. మౌలానా బొఖారీ సాహెబ్ అభివందనాలు చెప్పారు.

దేశంలో అమలుజరుగుతున్న కొత్త విద్యావిధానాలు విఫలం కావడానికి కారణం వాటికి అవసరమైనంత మంది అర్హులు కొరతగా

(మిగతా 2వ పేజీలో)

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 21—

అమ్మకం వస్తు	రు.	అ.	పై.
సవరం చిల్లరధర	58	4	0
పొట్లా బంగారం	84	12	0
మూసా బంగారం	83	12	0
వెండి వందతులాలు	152	0	0
వెండి తులం 1-8	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	140	143-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎన్. ఎన్. ఎ. రెడీ		265-0-0
ఆముదం 500 తిరువత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		17-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0-0
ఆరోన్స్ బ్రేండ్		29-12-0
ఎవరెస్టు బ్రేండ్		29-12-0
పంచదార (224 పౌనుల బస్తా)		
ఫార్మోసాన్		83-8-0
స్పానిష్(133 పౌనులు)		49-0-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 21—

అమ్మకం వస్తు	రు.	అ.	పై
పొట్లా బంగారం రెడీ....	83	9	0
వెండి 100 తులాలు	148	4	0
సవరను	57	12	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 21—

వేరుసెనగ వస్తు రెడీ — —; వేరుసెనగనూనె రెడీ — — జూలై — —; ఆగస్టు — —; వేరు సెనగపిండి రెడీ — —; జూలై — —, ఆగస్టు — —; గుత్తి వేరుసెనగకాయ 5-7-0, 6-2-0; కోరమండల్ 5-5-0, 6-0-0.

దూది: లక్ష్మి—365, 330; ఫారం 328, 334 ప్రత్తి లక్ష్మి 142, 150; ముంగారి 116, 120; ఫారం 119, 122, ఎత్తిగింజలు రెడీ లక్ష్మి 12, 13 ఫారం 10

1954 జూన్ 22, మంగళవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ షష్ఠి
షష్ఠి ప॥ 1-8 గంటలవరకు
శతభిష సా॥ 3-42 గంటలవరకు
వర్జ్యం: రా॥ 9-49 నుంచి 12-21 గం॥వరకు

"పైరెక్స్"
దంతవ్యాధి నిరోధించు ఔషధీకృతమైన పండ్లపొడి

Retail price annas four.
TRIAL PACKET
Pyrex
Pyorrhea Preventive
TOOTH POWDER
& Mouth Cleanser
Formula of Dr. A.R. KHAN Pyorrhea specialist.
A perfect remedy for all dental Pains
Cures Bleeding Gums & preserves Tooth Enamel
Clean tongue also with this powder

ఇది సీమసున్నం, వాసన ద్రవ్యములు కలిగిన సాధారణ దంతచూర్ణంకాదు. వీటిలో దంతవ్యాధి నిరోధించు వనమూలికలు చేరినవి. అవి విలువలో బంగారమునకు తులదూగగలవి. "అశౌధికారికి భిషౌధికారికి" సమానంగా పనికివచ్చే పండ్లపొడి ఇదొక్కటే. మాదిరిసైజు ప్యాకెట్టు 4 అ. లు మాత్రమే. పెద్దసీసా రు. 1-8-0 లు.

"పైరెక్స్" పేస్టు రాత్రిళ్లు పండుకునే ముందు చిగుళ్లకు మర్దించవలెను. ఖరీదు జాడి రు. 2-8-0

నోబుల్ బహుమానంపొందిన
సర్. సి. వి. రామన్
ఇచ్చిన యోగ్యతాపత్రం
"గత 3 సంIIనుంచి నేను "పైరెక్స్" పండ్లపొడి వాడుకున్నాను. అది పయోరియా-క్యూర్ క్లినిక్ ఫోర్టు, బెంగుళూరు సిటీ వారిచే తయారుచేయబడింది. నాకు ఈ పండ్లపొడి తృప్తికరంగా ఉన్నది. దానిని సంతోషపూర్వకంగా శిఫారసు చేయగలను.
(సం) సి. వి. రామన్.



స్టాకిస్టులకు ధారాళమైన ట్రేడ్ డిస్కౌంట్స్
ప్రపంచంలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అసోసియేటెడ్ డెంటల్ & మెడికల్ సప్లయి కంపెనీ
యూసుఫ్ బిల్డింగు, ఫ్లోరా ఫౌంటెన్, ఫోర్టు, బొంబాయి-1.
టెలిఫోన్: 21995 Grams: "SODAWATER" Bombay.
మద్రాస్ రాష్ట్రం, దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డ్ డెంటల్ సప్లయి కంపెనీ,
577, సజ్జన్‌రావు రోడ్డు, విశ్వేశ్వర పురం, బెంగుళూరు-4.





చల్లగా చేయునటువంటియు, సువాసనతో గూడుకొన్నటువంటియునైన
హిమాలయా బుకే పౌడర్లను వాడండి



చర్మ సౌందర్యమునకు హిమాలయా బుకే స్నో
ఇరాస్మిక్ కంపెనీ లిమిటెడ్, లండన్, ఇంగ్లండువారి తరపున ఇండియాలో తయారుచేయబడినది HBP. 11-X30 TL

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 17 సంచిక : 147
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: బుధవారం
23-6-1954

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800877

ఇండో-చైనాకు వెళ్లే విమానాలు

—కట్టుదిట్టంగా తనిఖీకి ఉత్తరువులు

న్యూ ఢిల్లీ, జూన్ 21—ఇండో-చైనాలో యుద్ధం తీవ్రంగా సాగుతున్నందువల్ల ఇండియామీదుగా ఇండో-చైనాకు వెళ్లే విమానాలను వెయ్యికళ్ళతో కనిపెట్టి చూడవలసిందని ఇండియా ప్రభుత్వం కస్టమ్స్ అధికారులకు ఉత్తరువుచేసింది. ఇదివరకు కూడా తనిఖీ వున్నది కాని అంత కట్టుదిట్టంగా సాగడం లేదు. తనిఖీ ముగిసినపిమ్మట విమానాలను వెళ్లనిస్తారు.

నెహ్రూ ఆహ్వానంపై ఢిల్లీకి గురువారంనాడు చౌ ఎన్-లై రాక

ప్రపంచ సమస్యలపై మూడు రోజులపాటు చర్చలు జరగగలవట

చైనా ప్రధాని కోసం జెనీవాకు ప్రత్యేక విమానం పయనం

న్యూఢిల్లీ, జూన్ 22—జెనీవా సమావేశంలో చైనీస్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై పండిట్ నెహ్రూ ఆహ్వానంపై గురువారం నాటి సాయంకాలానికి ఢిల్లీకి వస్తున్నాడు.

ఢిల్లీలో ఆయన మూడు రోజులు వుంటాడు. ముఖ్యంగా ఇండో-చైనా శాంతి సంభాషణలదృష్ట్యా ప్రపంచ సమస్యలను గురించి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో చర్చించడంకోసమే మిస్టర్ చౌ ఎన్-లై ఇక్కడకు వస్తున్నాడని అంటున్నారు.

మిస్టర్ చౌ ఎన్-లై ఇండియాకు రావడానికి కూడా యిదే ప్రథమం.

పండిట్ నెహ్రూ, చౌ ఎన్-లై సమావేశం కావడానికి యిదే మొదటు.

తన తరఫున చైనీస్ ప్రధానిని ఇండియాకు ఆహ్వానించవలసినదిగా యిటీవల జెనీవాకు వెళ్లిన శ్రీ వి. కె. కృష్ణమీనన్‌కు పండిట్ నెహ్రూ ఆదేశించాడనీ, ఈ ఆహ్వానాన్ని ఆయన అంగీకరించాడనీ తెలుస్తున్నది.

మిస్టర్ చౌ ఎన్-లై ఇండియా ప్రభుత్వం అతిథిగా వుంటాడు. మూడు రోజులు రాష్ట్రపతి భవన్‌లోనే ఆయన బస చేస్తాడు.

చౌ ఎన్-లై పరివారంలో సుమారు 30 మంది ఉద్యోగులు, సలహాదారు లున్నారు. అయితే, వీరిలో ఎంతమంది ఢిల్లీలో వుండి ఎంతమంది సరాసరిగా కలకత్తానుంచి పెకింగ్‌కు వెళ్లిపోతున్నారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ చైనీస్ ప్రధానికి విందు చేస్తారు. పండిట్ నెహ్రూ కూడా ప్రభుత్వం తరఫున ఒక విందు చేస్తారు.

చైనీస్ ప్రధాని పండిట్ నెహ్రూతో పెక్కు సమావేశాలు జరుపుతారు.

ఇక్కడి అభిజ్ఞవర్గాలు చెబుతున్న దానినిబట్టి ఉభయ ప్రధానులు కొరియా, ఇండో-చైనా, మిత్రరాజ్య సమితిలో చైనీస్ రిపబ్లిక్ సభ్యత్వం, యింకా యితర అంతర్జాతీయ సమస్యలలో దేనిపైన యిదమిత్థమని ఒక నిర్ణయానికి రాగల నిర్దిష్ట సమస్య ఏదీ లేదనే స్పష్టమౌతున్నది. ఈ సమస్య లన్నిటి పట్ల ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలు జగద్విదితం. వీటిని చైనా ఈ పరకే హర్షించింది.

ఇద్దరు నాయకులు స్వయంగా చర్చించడం ఉభయదేశాల మైత్రి ఇంకా పెంపొందడానికి దోహదమీయగలదని భావించబడుతూ వుంది.

చైనా-ఇండియాల సంబంధాలకు అయిదు సూత్రాలు ప్రాతిపదికగా వున్నవి. ఎవరి దేశంపై వారికి గల సర్వ స్వాతంత్ర్యాధికారాలను ఉభయులు గుర్తించడం, పరస్పర వినాక్రమణ; ఒకరి అంతరంగిక వ్యవహారాలలో ఒకరు జోక్యం కలిగించుకొనకపోవడం; సమత్వం; పరస్పర ప్రయోజనానుగుణంగా ఒకదాని సరసన ఒకటి వర్ధిల్లడం.

చైనాపట్ల సఖ్యాన్ని మరింతగా పెంపొందించుకోవాలనే పండిట్ నెహ్రూ చిరకాలంగా ఉద్ఘాటిస్తున్నారు.

మిస్టర్ చౌ ఎన్-లైని గొని రావడానికై ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ వారి ప్రత్యేక విమానం నేటి ఉదయం 8-30 గంటలకు బొంబాయి శాంతాక్రుజ్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్ళింది.

న్యూఢిల్లీలోని చైనీస్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి రాత్రి విమానంలో ఢిల్లీనుంచి బొంబాయి వెళ్ళి, ఉదయం ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ప్రత్యేక విమానంలో జెనీవాకు వెళ్లాడు.

ఈ విమానం శాంతాక్రుజ్‌వద్ద వాతావరణ ప్రాతికూల్యం వల్ల 75 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరింది.

ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ఆపరేషనల్ మేనేజర్ మిస్టర్ ఏ. పి. గజ్‌దర్ యీ విమానాన్ని స్వయంగా నడుపుతున్నారు. ఆయన నేటి రాత్రి జెనీవా చేరుకొంటారు. బుధవారం ఉదయం చైనీస్ ప్రధానితో ఈ విమానం జెనీవానుంచి తిరిగి బయలుదేరి గురువారం మధ్యాహ్నానికి ఢిల్లీ చేరుతుంది.

మిస్టర్ చౌ ఎన్-లై ఢిల్లీకి యింత ఆకస్మికంగా బయలుదేరి వస్తున్న కారణం తెలియదు. అయితే పండిట్ నెహ్రూ, చౌఎన్-లైల సమావేశం ప్రపంచ సమస్యలపై పరస్పరంగా అభిప్రాయాలను తెలుసుకొనడానికి అవకాశ మీయవచ్చునని భావించబడుతున్నది.

చౌ ఎన్-లై మధ్యవర్తిత్వం

జెనీవా, జూన్ 21—ఇండో-చైనా సంభాషణలను చురుకుగా పూర్తి చేయించడం కోసం ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై నేడు ఉభయ పక్షాల మధ్య మధ్యవర్తిత్వం నెరపాడు.

వియత్‌మిన్, లావోషియన్, కంబోడియన్ ప్రతినిధుల మధ్య ప్రయివేటు సంభాషణలకు ఆయన సమావేశం ఏర్పాటుచేశాడు.

ఉభయపక్షాల ప్రతినిధుల మధ్య తొలిసారిగా ముఖాముఖి చర్చలకు ఈ సమావేశం ఉపకరిస్తుంది

ఈ సమావేశంలో వియత్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్ వాన్‌డాంగ్, కంబోడియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ తెప్‌ఫాన్, లావోషియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఫోవీసనానికోన్‌లు పాల్గొంటారు.

ఇండో-చైనాలో యుద్ధ విరమణ సంధి కంట్రోల్ సమస్యపై రేపు ముఖ్య సమావేశం జరపడానికి వీలుగా కార్యక్రమ నిర్ణయంపై పాశ్చాత్య కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధివర్గాలు నేటి రోజంతా సాగించిన తర్జనభర్జనలకు పిమ్మటనే మిస్టర్ చౌ-ఎన్-లై సాగించిన మధ్యవర్తిత్వకృషి వెల్లడిఅయింది.

బ్రిటిష్ ప్రతినిధి రీడింగ్ ప్రభువు నేడు ఫ్రెంచి, సోవియెట్, అమెరికన్ ప్రతినిధివర్గాలకు తాత్కాలికంగా నాయకత్వం వహిస్తున్న వారితో ప్రత్యేకంగా సంభాషణలు జరిపాడు.

ఇండో-చైనాపై 17 వ రహస్య సమావేశం రేపు జరుగుతుంది.

కీన్యా "విప్లవకారుల" ఉరితీత

నైరోబీ, జూన్ 21—22 మంది "విప్లవకారులను" గతవారం నైరోబీ జైలులో ఉరితీసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

భారతీయ సంపాదకుని నిర్బంధం

భారతీయుల యాజమాన్యంలో వున్న "డెయిలీ క్రానికల్" పత్రిక భారతీయ సంపాదకుడు శ్రీ పి. జి. పింటోను (వయసు 27 సంవత్సరాలు) వారాంతంలో అత్యవసర నిబంధనలకింద డిటెయిన్ చేసినట్లు పోలీసులు నేడు ప్రకటించారు.

డిటెన్షన్‌కు తక్షణ కారణా లేవీ చెప్పకపోయినా ఆయన పత్రికగాని, వ్రాతలుగాని కారణాలు కావని అధికారులు అన్నారు

ఎంతకాలం డిటెన్షన్‌లో వుంచగలరో భద్రతాశాఖ మంత్రి వెల్లడించనందున అత్యవసర నిబంధనలు అమలులో వున్నంతకాలం డిటెన్షన్‌లో వుంచబడగలడని అభిజ్ఞులు అంటున్నారు.

డిటెన్షన్ కారణాలు తెల్పవలసిందని ఇండియన్ శాసన సభ్యులద్వారా తాత్కాలిక గవర్నర్‌ను కోరడానికి నైరోబీ భారతీయ సంఘం నేడు ఇక్కడ జరిపిన రహస్య సమావేశంలో తీర్మానించింది.

ఫ్రెంచి, వియత్‌మిన్ సైనిక నిపుణుల మధ్య ఒడంబడిక

సేనల పునఃకేంద్రీకరణ, యుద్ధ విరమణ శ్రేణుల నిర్ణయం సమస్యలపై

జెనీవా, జూన్ 21—వియత్‌నామ్‌లో యుద్ధ విరమణ శ్రేణులపైన, సేనల పునఃకేంద్రీకరణపైన వియత్‌నామ్, ఫ్రాన్సుల సైనిక ప్రతినిధుల మధ్య ఒక ఒడంబడిక కుదిరిందని నేడు ఇక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సుమారు మూడు వారాలుగా సంప్రతింపులు జరుపుతున్న ఈ సైనిక ప్రతినిధుల మధ్య యుద్ధవిరమణ శ్రేణిని పరిపాలన సౌలభ్యానికై సాధ్యమైనంతవరకు నిదానంగా అట్టేపెట్టే ప్రయత్నంలో చెల్లించవలసి భూభాగం పరిహారంపైన, యుద్ధవిరమణ శ్రేణులకు యిరువైపుల విడువదగు తటస్థ ప్రాంతంపైన తమ తమ మండలాలలో పరిపాలన బాధ్యతను ఆయా పక్షాలే వహించడంపైన కూడా ఒడంబడిక కుదిరింది.

ఫ్రెంచి ప్రతినిధుల కోర్కెలు తీర్చడానికి వియత్‌మిన్‌లు తమ పట్టుదలను చాలమట్టుకు సడలించినప్పటికీ, ఫ్రెంచి ప్రతినిధులు ఏ నిర్ణయాన్ని అయినా కొత్త ప్రధాని మెండే-ఫ్రాన్సుతో సంప్రతించకుండా ఆమోదించడానికి జంకుతున్నారని విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

దీనికోసమే ఫ్రెంచి సైనిక ప్రతినిధి కర్నల్ బ్రెబిసన్ ప్రస్తుతం పారిస్‌కు వెళ్ళి వున్నాడు.

వియత్‌మిన్ లావోస్, కంబోడియాల ప్రధాన ప్రతినిధులు చైనీస్ ప్రధాని మిస్టర్ చౌఎన్-లైతో నేటి రాత్రి విందారగించినపుడు కూడా అంతరంగిక సంభాషణలు కొనసాగగలపనుకొంటున్నారు.

లావోస్, కంబోడియా, చైనా, వియత్‌మిన్ ప్రతినిధివర్గాల మధ్య అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ బెడెల్ స్మిత్ వాషింగ్టన్‌కు బయలుదేరివెళ్ళగానే ముఖాముఖీ చర్చలు ప్రారంభమైనవి. శనివారంనాటి సమావేశంలో అనిశ్చితంగా వుండిపోయిన రెండు అంశాలపైన సమాధానానికి రావడానికి పీరు యత్నించారు

సైనిక ప్రతినిధులు ఎక్కడ సమావేశం జరపాలి; ఆ ప్రతినిధులు ఎవరై వుండాలి-అన్నవే ఆ రెండు అంశాలూను.

స్థానిక ప్రజోద్యమాల నాయకులు ఎవరూ లేనందున వియత్‌మిన్ సైనిక ప్రతినిధులే లావోస్, కంబోడియాల సైనిక ప్రతినిధులను ఆ దేశాలలోనే కలుసుకోనగునని అమెరికా, కంబోడియా, లావోస్‌ల ప్రతినిధులు అన్నారు

అయితే, అక్కడ స్థానిక ప్రతిఘటనోద్యమాలు కలవనీ, వాటి సైనిక ప్రతినిధులతో అక్కడ, జెనీవాలోను కూడా సంభాషణలు జరగాలని వియత్‌మిన్, చైనీస్ ప్రతినిధులు అన్నారు.

ఈ సంభాషణల సరళి పూర్తిగా స్పష్టం కాకున్నప్పటికీ అవి సామరస్య పూర్వకంగానే కొనసాగుతున్నవని అంటున్నారు.

విరివిగా ఎరువుల వినియోగం

రైతులకు కోటిన్నర రూపాయల ఋణమివ్వడానికి ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జూన్ 22—వచ్చే జులై నెలనుంచి డిసెంబర్ వరకు విరివిగా ఎరువులను వినియోగించే ప్రణాళికకింద రైతులకు ఋణాల కింద కోటిన్నర రూపాయలను ఖర్చు పెట్టడానికి ప్రభుత్వం సంకల్పించినట్టు నేడిక్కడ అధికార రీత్యా తెలియవచ్చింది.

సొంత పూచీపై ఈ ఋణాలు యివ్వబడుతవని, 1955 మార్చిలో వీటిని తిరిగి చెల్లించాలని తెలియవచ్చింది.

కేవలం అమ్మోనియం సల్ఫేట్‌ను, యితర రసాయనికపు ఎరువులను కొనడానికి మాత్రమే రైతులు వీటిని వినియోగించవలసి వుంటుంది.

రసాయనికపు ఎరువుల పంపిణీ నిమిత్తం పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో ప్రభుత్వం యిదివరకే ప్రత్యేక సిబ్బందిని నియమించింది.

ఈ ప్రణాళిక కింద ఎకరానికి 35 రూపాయలవరకు యివ్వబడుతుంది. అయితే, ఏ ఒక వ్యక్తికి 500 రూపాయలకు మించి ఎక్కువ యివ్వరు.

కిందటి సంవత్సరం కూడా అమ్మోనియం సల్ఫేట్ మున్నగు వాటిని కొనడానికి యిటువంటి ఋణమే ప్రభుత్వం మంజూరుచేసింది. అయితే, ఈ ఏడు రసాయనికపు ఎరువుల మిశ్రమాలను వినియోగించడం ద్వారా భూమినిమరింత సారవంతం చెయ్యాలని నిర్ణయించబడింది.

అనంతపురం, కర్నూలు జిల్లాలలో సహకార సంఘాల ద్వారానే ఈ ఎరువుల మిశ్రమాలు పంపకం చెయ్యబడుతాయి. తక్కిన జిల్లాలలో నిర్ణీతమైన ప్రయివేటు కంపెనీల ద్వారాను, సహకార సంఘాల ద్వారాను పంపకం జరుగుతుంది. ఈ మిశ్రమం ఖరీదు మొత్తం రాష్ట్రంపై టన్నుకు 345 రూపాయలచొప్పున నిర్ణయించబడింది కిందటి ఏడు సల్ఫేట్ ధరలు ఒక్కొక్క చోట ఒక్కొక్క విధంగా వున్నాయి. ఈ ఏడు రాష్ట్రం మొత్తంపైఒకే ధర నిర్ణయించబడింది.

ప్రభుత్వం మంజూరుచేసిన మొత్తం వచ్చే ఆరు నెలలలోను మొత్తం 11 జిల్లాలలోను వినియోగించబడుతుంది.

ప్రపంచ రచయితల మహాసభ

ఆమ్‌స్టర్‌డామ్, జూన్ 21—26 వ ప్రపంచ రచయితల (పి. ఇ. ఎన్.) మహాసభ నేడిక్కడ ప్రారంభమైంది. ఏ దేశంనుంచైనా ఏ సాహిత్య గ్రంథాలనైనా తెప్పించడానికి ఎట్టి నిషేధాలు వుండకూడదని మహాసభలో ఏకగ్రీవంగా ఒక తీర్మానం చెయ్యబడింది,

దక్షిణాఫ్రికా ప్రతినిధివర్గం వారు దీనిని ప్రతిపాదించారు.

జాతి విద్వేషాలను రెచ్చగొట్టే గ్రంథాల ప్రచురణను నిరసిస్తూ తూర్పు జర్మనీ ప్రతినిధివర్గం చేసిన ఇంకొక తీర్మానం కూడా ఆమోదించబడింది.

గ్వాటిమాలా విప్లవకారుల తిరోగమనం

గ్వాటిమాలాసిటీ, జూన్ 22—గ్వాటిమాలా సేనలకు, విప్లవకారులకు జకాపావద్ద జరిగిన తొలి సంఘర్షణ ఫలితంగా విప్లవకారులు తిరోగమించినారని, ఇపుడు ప్రభుత్వ సేనలు ఎదురు దాడులు ప్రారంభించినవని నేడు ప్రకటించబడింది. ప్యూర్టోబారియోస్ రేవువద్ద కూడా విప్లవకారులను ప్రభుత్వ సేనలు వెనక్కు తరుమగలిగినవట.

"ప్రావ్దా" ఆరోపణ

లండన్, జూన్ 21—అమెరికాయే గ్వాటిమాలాపై దండయాత్రను ప్రేరేపించినట్టు నిందారోపణ చేస్తూ సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" నేడొక వ్యాసాన్ని ప్రకటించింది.

వాస్తవ పరిస్థితులను, అమెరికా, గ్వాటిమాలాల మధ్య ఇటీవల సంబంధ బాంధవ్యాలను పరిశీలిస్తే గ్వాటిమాలాపై ఈ దండయాత్రను అమెరికాయే ప్రేరేపించి, దానికి మద్దత్తు నిస్తున్నదని స్పష్టం కాగలదని, ఈ విషయాన్ని అమెరికన్ పత్రికలలో ఇటీవల ప్రకటించబడుతూ వచ్చిన వార్తలు, ప్రకటనలు ధ్రువపరుస్తున్నవని కూడా "ప్రావ్దా" వ్యాసంలో చేయబడిన వివరణను సోవియెట్ వార్తా సంస్థ "టాస్" నేడు ఉల్లేఖించింది.

(తొలి వార్తలు 3-వ పేజీలో)

ఇండో-చైనాలో ఏ చర్యకైనా సయాం తోడ్పాటు

సోంగ్‌క్రాం వాగ్దానం

బ్యాంగ్‌కాంక్, జూన్ 21—థాయ్‌లెండ్‌లో కమ్యూనిస్టులని, లేదా కమ్యూనిస్టు అభిమానులని పోలీసులచే అనుమానించ బడినవారు 10,000 మంది కలరని థాయ్‌లెండ్ ప్రధాని మార్షల్ పిబుల్ సోంగ్‌క్రాం నేడు అన్నాడు

థాయ్‌లెండ్‌కు పీడ హాని చెయ్యబూనితే వెంటనే అరెస్టు చెయ్యబడగలరని, తనకు సాధ్యపడినన్ని విధాల థాయ్‌లెండ్‌లో కమ్యూనిజాన్ని నిర్మూలించడానికే కృతనిశ్చయుడనై వున్నానని ఆయన అన్నాడు.

కొరియాలోవలె ఇండో-చైనాకు కూడా సేనలను పంపడానికి మిత్రరాజ్యసమితి నిర్ణయిస్తే తనకు చేతనైనంత సహాయం చెయ్యడానికి థాయ్‌లెండ్ సిద్ధంగా వుందని ఆయన పత్రికా విలేకరులతో అన్నాడు

ఒకవేళ ఇండో-చైనాలో పెద్ద పెట్టున యుద్ధమే సంభవిస్తే, సమితి నిర్ణయాలకు థాయ్‌లెండ్ బద్ధమై వుండగలదని కూడా ఆయన అన్నాడు.

గాయపడ్డ ఫ్రెంచి సైనికులు

కలకత్తా, జూన్ 22—ఇండో-చైనా యుద్ధంలో గాయపడిన ఫ్రెంచిసైనికులు 82 మంది ఫ్రాన్సుకు వెళుతూ నేటి ఉదయం యిక్కడ విమానంనుంచి దిగారు. విమానం తిరిగి మధ్యాహ్నం బయలుదేరుతుందట.

నాగపూర్‌లో కుంభవృష్టి

విమానాల రాకపోకలకు అవరోధం

నాగపూర్, జూన్ 22—నిన్న రాత్రినుంచీ ఉరుములతో, పెనుగాలితో కుంభవృష్టి కురిసినందువల్ల నేటి ఉదయం నాగపూర్‌కు చేరవలసిన విమానాలు వెనక్కు తిరిగి వెళ్ళిపోయినాయి.

మద్రాసు-ఢిల్లీ విమానం హైదరాబాద్‌లో ఆగి మళ్ళీ వెనక్కు వెళ్లింది. అలాగే ఢిల్లీ-మద్రాసు విమానం భోపాల్‌లో ఆగి, తిరిగి వెనక్కు వెళ్ళింది కలకత్తానుంచి బయలుదేరిన స్కై-మాస్టర్ విమానం నాగపూర్‌లో ఆగకుండానే బొంబాయికి వెళ్ళిపోయింది.

నాగపూర్‌లో నిన్న రాత్రి 3.3 అంగుళాల వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగినాయి. 100 టెలిఫోన్ లైనులు దెబ్బతిన్నాయి.

కొరియా సమైక్య సాధనకు రీ కృషి

వైట్ హౌస్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 21—ఉత్తర, దక్షిణ కొరియాల సమైక్య సాధనకు దక్షిణకొరియా అధ్యక్షుడు సాగించనున్న ఉద్యమాన్ని బలపరచడానికి ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ వాగ్దానం చేశాడన్న వార్తల సంగతి తనకేమీ తెలియదని, ఒక వైట్ హౌస్ ప్రతినిధి అన్నాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ డాక్టర్ రీకి వారాంతాన వ్రాసిన ఒక లేఖలోనే ఈ వాగ్దానం జరిగినట్లు పత్రికలు ప్రకటించాయి.

ఆరబ్ లీగ్‌కు ఎమెన్ వినతి

బ్రిటన్ దురాక్రమణ చర్యలపై చర్చించాలని

కెయిరో, జూన్ 21—దక్షిణ ఎమెన్‌కు, ఏడెన్ ప్రొటెక్టొరేట్‌కు మధ్య గల కొన్ని సరిహద్దు ప్రాంతాలపై బ్రిటన్ సాగిస్తున్న దురాక్రమణ చర్యలను గురించి చర్చించే నిమిత్తం సాధ్యమైనంత త్వరలో సమావేశం జరిపించవలసిందని కెయిరోలోని ఎమెన్ రాయబారి నేడు ఆరబ్ లీగ్ రాజకీయ సంఘాన్ని కోరాడు.

ఈ సందర్భంలో సర్వ విధాల సాయపడడానికి ఈజిప్టు, సౌదీ అరేబియాలు వాగ్దానం చేశాయి. ఈ వివాదాన్ని ఆరబ్ సమస్యగానే గాక ఆసియా సమస్యగా చేసి సమితిలో ప్రవేశపెట్టడానికి కూడ తన ప్రభుత్వం యత్నించగలదని ఎమెన్ రాయబారి అబ్దుల్ రహమాన్ అబూ తలిబ్ అన్నాడు.

గ్వాటిమాలాకు వెళ్లనున్న జర్మనీనౌకలను అమెరికా పరిశోధించడానికి తనకెట్టి అభ్యంతరం లేదని పశ్చిమ జర్మనీ ప్రకటించింది.

విదేశాల నౌకలకు మరమ్మతు సౌకర్యాలు

డ్రైడాక్ నిర్మాణానంతరం విశాఖపట్నంలో సాధ్యమని ఉత్పత్తి శాఖామంత్రి విశదీకరణ

మద్రాసు, జూన్ 22—విశాఖపట్నంలో డ్రైడాక్స్ (నౌకా మరమ్మతులకు, నిర్మాణానికి ఉపకరించే కేంద్రం) నిర్మింపబడిన తర్వాత అన్ని దేశాలకు చెందిన నౌకలకు పెద్ద ఎత్తున మరమ్మతు సౌకర్యాలు ఇండియాలో కల్పించబడుతాయని విశాఖపట్నం నుంచి నేడిక్కడికి తిరిగి వచ్చిన ఇండియా ప్రభుత్వం ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె సి రెడ్డిగారు విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

"విశాఖపట్నంలో మన డ్రైడాక్స్‌ను నిర్మించాలని మేము నిశ్చయించాము" అని ఆయన అన్నారు.

ఆ కేంద్రం నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందో అన్న విషయాన్ని శ్రీ రెడ్డిగారు ఇదమిత్థంగా చెప్పకపోయినా, కనీసం కొన్ని సంవత్సరాలు పట్టుతుందని ఆయన చెప్పారు.

చీఫ్ ఇంజనీరు శ్రీ కె. ఆర్. రామానుజంగారి ప్రణాళికను అనుసరించి ఆ కేంద్రం నిర్మాణం ప్రారంభించబడుతుందని మంత్రి ప్రకటించారు.

ఇండియాలో తమ నౌకలకు మరమ్మతులు చేయించుకొనడం పట్ల ఇటీవల ఖర్మా నౌకా కంపెనీ వారు చూపిన శ్రద్ధ విషయమై మంత్రి దృష్టికి తేగా, అదింకా తన దృష్టికి రాలేదని శ్రీ రెడ్డిగారు బదులు చెప్పారు.

ఉత్పత్తి విషయంలో ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పేర్కొన బడబోయే అంశాలను గురించి ఆయన వ్యాఖ్య చెయ్యడానికి అనిష్టాన్ని వ్యక్త పరిచారు. శ్రీ రెడ్డిగారు బెంగుళూరు వెడుతున్నారు. మైసూరులో ఆయన భద్రావతి ఇనుము కర్మాగారాన్ని సందర్శిస్తారు.

శ్రీ రెడ్డిగారికి విమానాశ్రయంలో మద్రాసు రేజియన్, ఉత్పత్తిశాఖ డిప్యూటీ సాల్ట్ కమిషనర్ శ్రీ ఎన్. సి. మిశ్రా న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, ఇతర ఉద్యోగులు, ఉద్యోగేతరులు స్వాగత మిచ్చారు.

విశాఖపట్నం, జూన్ 22—ఇండియా ప్రభుత్వం ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె సి రెడ్డిగారు నిన్న ఇక్కడ హిందూస్తాన్ నౌకానిర్మాణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆ కేంద్రాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న తర్వాత సాధించబడిన అభివృద్ధిని తెలుసుకొనే నిమిత్తం ఆయన కేంద్రాన్ని సందర్శించారు.

నిన్న సాయంత్రం ఆంధ్ర గవర్నరు శ్రీ సి. యం. త్రివేది గారిని శ్రీ రెడ్డిగారు కలుసుకొన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధి

శ్రీ చింతామణి దేశముఖ్ వివరణ

కాకినాడ, జూన్ 22—ఇండియా ఆర్థికశాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్, భార్య శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌తోను, జిల్లా కలెక్టర్‌తోనుకలిసి గత సాయంత్రం కాకినాడ రేవు ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడి చీఫ్ పోర్టు ఆఫీసరుతో శ్రీ దేశముఖ్ రేవు విషయాలను గురించి చేర్చించారు.

ఆ తరువాత కాకినాడ మునిసిపాలిటీవారిచే దేశముఖ్ దంపతులకు సౌరసన్మానం చెయ్యబడింది,

కాకినాడ చిన్నరేవును పెద్దరేవుగా మార్చాలని, ప్రధాన రైలుమార్గాన్ని కాకినాడ మీదనుంచి మళ్ళించాలని, ఈ మునిసిపాలిటీ నీటి సరఫరా సౌకర్యాలకోసం ఆర్థిక సహాయం చెయ్యించాలని సన్మానపత్రంలో మునిసిపల్ చెయిర్మన్ శ్రీ సి. వి. కె రావుగారు కోరారు.

సన్మానానికి శ్రీ దేశ్‌ముఖ్ సమాధానం చెపుతూ, రైలు మార్గం మెయిన్‌లైను కాకినాడ మీదుగా మళ్ళించాలన్న విషయాన్ని రైల్వేశాఖ మంత్రికి తెలుపగలనని, కాకినాడ రేవును పెద్దరేవుగా మార్చడం సముద్రం పరిస్థితి, వాణిజ్యం మొదలైన వాటిపై ఆధారపడి వుంటుందని, అందుకు ముందు ఆయా విషయాల దృష్ట్యా పరిశీలన జరగవలసి వున్నదని అన్నారు.

ప్రస్తుతపు కమ్యూనిటీ ప్రాజెక్టుల నిధులను గ్రామ ప్రాంతాలకే గాని, పట్టణ ప్రాంతాలకు ఖర్చు చెయ్యగూడదని అంటూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కార్పొరేషనుల, మునిసిపాలిటీల కార్యక్రమాలకు సహాయం చేసే అవకాశం కలిగించ బడగలదని ఆయన

(మిగతా 2 వ పేజీలో)

పుదుచ్చేరిలో ఇండియన్ కరెన్సీ కరువు: కిరోసిన్‌కూడా దొరకడంలేదట

పుదుచ్చేరి, జూన్ 22—పుదుచ్చేరిలో ఇండియన్ కరెన్సీ కరువు ఏర్పడడంవల్ల నిజమైన చిక్కును ఇప్పుడు ప్రజలు ఎదుర్కొనవలసి వచ్చింది.

దీనికితోడు కిరోసీన్ కరువుకూడా ఏర్పడింది. దీనితో అగ్నికి వాయువు తోడైనట్లుగా ఇప్పుడు పుదుచ్చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ఫ్రెంచి బ్యాంకి నోట్లను ఇండియా డబ్బులోకి మార్చుకోవడం కష్టమైపోయింది. ఇండియా పోస్టాఫీసులలో మనియార్డరు చెయ్యాలంటే 20 రూపాయలకుమించి ఫ్రెంచి ద్రవ్యం తీసుకోబడడంలేదు.

పుదుచ్చేరి ప్రజలకు కావలసిన ఆహార వస్తువులు, వంటచెరకు, వస్త్రాలు, వార్తాపత్రికలు మొదలైన దైనికావసర వస్తువులన్నీ కూడా ఇండియా యూనియన్ నుంచే రావాలి. ఇండియా కరెన్సీలో డబ్బు చెల్లిస్తేనే గాని ఈ వస్తువులు పుదుచ్చేరి పౌరులకు లభించవు. అందుకు కావలసిన ఇండియన్ కరెన్సీ పుదుచ్చేరి ప్రజలకు లభించడంలేదు.

ఇండియన్ యూనియన్ కరెన్సీలోకి తమ ఫ్రెంచి కరెన్సీని మార్చుకోడానికి ప్రజలు నానా అవస్థలూ పడుతున్నారు. పుదుచ్చేరిలోని భారతీయ పోస్టాఫీసుల దగ్గర—మనియార్డరు కౌంటర్‌వద్ద ఈ విషయంలో ప్రజలు తండోపతండాలుగా పడివుంటున్నారు.

పుదుచ్చేరికి ఇండియానుంచి విద్యుచ్ఛక్తి సరఫరా ఈ యేడాది మొదట్లోనే నిలిపివేయబడింది. ఇప్పుడు పుదుచ్చేరిలో కిరోసిన్‌కూడా కరువైపోయింది. దీనితో ప్రజల ఇబ్బంది ఇనుమడించింది. ప్రజల జీవనవ్యయ ప్రమాణం విపరీతంగా పెరిగిపోయింది పుదుచ్చేరి టెక్స్‌టైల్ మిల్లు కార్మికులకు రోజుకు ఆదనంగా 1-12-0 చొప్పున కరువు భత్యం ఇవ్వడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది

ఈ యిబ్బందుల దృష్ట్యా, ఇవి తీరడంకోసం ఏదో విధమైన ఒడంబడికను ఇండియా ప్రభుత్వంతో ఫ్రెంచి ప్రభుత్వం చేసుకోవాలని ఇప్పుడు ప్రజలు పట్టుదలగా వాదిస్తున్నారు

లీనీకరణోద్యమం తీవ్రతర మవుతున్నందువల్ల ఫ్రెంచి అధికారులు మాహేలో బందోబస్తు చర్యలను బలపరుచుకొంటున్నారు.

ఒక వైర్‌లెస్ సెట్టు దొంగతనంగా పుదుచ్చేరీనుంచి మాహేకు చేర్చబడిందట. మాహేలోని సమాచారాన్ని ఎప్పటి కప్పుడు పుదుచ్చేరికి అందజేయడానికి ఈ సెట్టు ఉపయోగించబడగలదు.

మాహేలో గూండాలకు రైఫిల్ శిక్షణ కూడా ఇవ్వబడుతున్నది.

గూబేర్‌కు సతీ వియోగం

మైసూరు, జూన్ 21 ఫ్రెంచి ఇండియా లీనీకరణోద్యమం నాయకుడు శ్రీ గూబేర్ సతీమణి శ్రీమతి గ్లాడిస్ గూబేర్ పక్షవాతంవల్ల నేడిక్కడ మరణించారు. ఈమె గత రెండు మాసాల నుండీ ఇక్కడ బంధువుల యింట వుంటున్నారు. వయస్సు 40 సంవత్సరాలు. అంత్యక్రియలు రేపు ఇక్కడి కాథలిక్ సిమెట్రీలో జరుగుతాయి.

లోక్‌సభ సమావేశాలు

ఆగస్టు 23 నుంచి సెప్టెంబరు 30 వరకు

న్యూఢిల్లీ, జూన్ 21—ఆగస్టు 23 వ తేదీన ప్రారంభమౌతున్న లోక్ సభ సమావేశాలు సెప్టెంబరు 30 వ తేదీ వరకు 23 దఫాలు జరుగుతవి. దీనిలో అయిదురోజులు ప్రయివేటు సభ్యుల బిల్లులకు కేటాయింపారు. లోక్ సభ ముందు చర్చనీయాంశాలుగా వున్న బిల్లులలో కంపెనీల బిల్లు, క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ సవరణ బిల్లు వున్నవి ఇవి ప్రస్తుతం జాయింటు సెలెక్టు కమిటీల పరిశీలనలలో వున్న వి. స్టేట్స్ కౌన్సిల్ ఆమోదం పొందిన ప్రత్యేక వివాహాల బిల్లు, పారిశ్రామిక వివాదాల బిల్లు, పుస్తకాల రిజిస్ట్రేషన్‌బిల్లు కూడా లోక్ సభ ఆమోదాన్ని పొందవలసి వున్నవి.

గంటకు 100 'నాట్ల' వేగంలో అట్లాంటిక్ సముద్రాన్ని 40 గంటలలో దాటిపోగల జెట్ ప్రొపెల్లర్ నౌకా నిర్మాణానికి ఒక జర్మన్ ఇంజనీరు ఏర్పాట్లన్నీ పూర్తి చేశాడని వార్త.

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసైనా, తప్పినా) ఈ కోర్సుకు స్వయంగా గాని, పోస్టు ద్వారాగాని మద్రాసు-ఆంధ్ర గవర్నమెంట్ పరీక్షకు చదవ వచ్చును. పోస్టల్ విద్యార్థులకుగూడ ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును. హాస్టలు వసతికలదు. తగిన ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం విద్యార్థులకు ఈ సంస్థ గ్యారంటీ ఇస్తుంది. ప్రాస్పెక్టసుకు, మణిఆర్డరు ద్వారా ఎనిమిది అణాలు ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి, 97, స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 కు పంపండి. మీ పేరు అడ్రెసు విడి అక్షరాలలో మణి ఆర్డరు కూపను మీద వ్రాయవలెను. కాలేజి 21-6-54 తేదీన తెరవబడింది. అడ్మిషనులు 5-7-54 వరకు తీసుకొనబడును.

సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్‌సి., బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా)
ప్రిన్సిపాల్.



సవరణ
13-6-54 తేది "ఆంధ్రప్రభ" 8 వ పేజీ 6, 7, 8 కాలములలో ప్రచురింపబడిన "సిజర్సు" సిగరెట్ల ప్రకటనలో ఖరీదు "5½ అణాలకు 10" అని పొరపాటుగ అచ్చుపడింది. అది "5 అణాలకు 10" అని పాఠకులు గమనింప గోరెదము. ఈ అచ్చు పొరపాటుకు చింతిల్లుచున్నాము.

వుల్ఫింగ్ అసలైన అర్సను సనటోజన్
సేవించడం చేత మీ దేహబలహీనాన్ని సుస్థిర కలుగనీయక చేయును. సనటోజన్‌ను వాడండి.
original Wulfing

ఆనందంకొరకు మాధవన్ సెంటు వాడండి
రోజులు పరిమళము నిలుచును

DAYAL INK (REGD)
సర్వజన ప్రియమైన దయాల్ ఇంక్
ఎల్లప్పుడు ఉపయోగించుడు
DAYALBAGH INK FACTORY KAKINADA

ఆంధ్రప్రభ ప్రకటన

గుంటూరు జిల్లా, చిన్నగంజాం లో 22-6-54 నుండి శ్రీ వి. వెంకటనారాయణకు బదులు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలను తన బాధ్యత మీద విక్రయించుటకు చిన్నగంజాం నేషనల్ ఫ్యాన్సీ అండ్ మెడికల్ స్టోర్సులోని శ్రీ ఎం. లక్ష్మీనారాయణ గుప్త ఏజంటుగా నియమింపబడెను.

మేనేజరు,
ఆంధ్రప్రభ, మద్రాసు-2.

రొంపేరు తూర్పు వైపు భూముల కేటాయింపు

ప్రభుత్వానికి చీరాల కమిటీ విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 22—రొంపేరు తూర్పు వైపున వున్న బంజరు భూములను కూడా పేదలకు కేటాయింపు చేయవలసిన అవశ్యకతను వివరిస్తూ శ్రీ ప్రగడ కోటయ్య (యం. యల్. ఏ) గారు, శ్రీ బాచిన సుబ్బారావుగారు రొంపేరు ఇరిగేషన్ డెవలప్మెంట్ కమిటీ (చీరాల) తరఫున నేడొక మెమోరాండాన్ని రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారికి సమర్పించారు. రొంపేరు కు ఎడమగ వైపున వున్న భూములను కేటాయింపు చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తరువులలో కొన్ని మార్పులను వీరు తమ మెమోరాండంలో సూచించారు కూడా.

ఖట్మండూలో డాక్టర్ రాయ్

కలకత్తా, జూన్ 1—కాశ్మీర్‌లో విశ్రాంతి తీసుకొనడానికి వెళ్ళిన పశ్చిమ బెంగాలీ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ జబ్బుగా వున్న నేపాల్‌రాజు త్రిభువన్‌ను పరీక్షించడం కోసం నేటి ఉదయం ఖట్మండూ వెళ్లారు.

నేపాల్‌లోని ఇండియా రాయబారి జరూరు పిలుపుపై డాక్టర్ రాయ్ ఖట్మండూకు వెళ్లారు. సాయంకాలం ఖట్మండూనుంచి ఇక్కడికి చేరిన వెంటనే సెక్రెటేరియట్‌కు వెళ్ళి రెండు గంటలసేపు జరూరు కాయితాలను చూశారు.

రాజకీయబాధితుని నిరశన వ్రతం

భీమవరం, జూన్ 21—రాజకీయ బాధితులు శ్రీ గాదిరాజు విశ్వనాథరాజుగారు నిరశన వ్రతం ప్రారంభించి యీ నేటికి 7 వ రోజు. లేవలేని పరిస్థితిలో వున్నారు.

డాక్టర్ కృష్ణంరాజుగారు ప్రతిరోజు వీరిని పరీక్షిస్తున్నారు.

రాయల్ వైమానిక దళానికి చెందిన ఒక విమానం సోమవారం రాత్రి నైరోబీకి పశ్చిమంగా 15 మైళ్ళ దూరంలో వున్న ఒక ప్రాంతంలో నేలకూలి కాలిపోయినందువల్ల ముగ్గురు వైమానికులు, నలుగురు ప్రయాణీకులు మరణించినట్లు నైరోబీనుంచి వార్త వచ్చింది.

ఆంధ్రప్రభ
1954 జూన్ 23, బుధవారం

గ్వాటిమాలా

బలవంతుడి పొరుగున దుర్బలుడు తల యెత్తుకొని స్వతంత్రంగా బతక జూడడం ఎంత దుస్తరమో నిన్న, నేడు పత్రికల కెక్కిన గ్వాటిమాలా ఉదంతం రుజువు చేస్తుంది.

మధ్య అమెరికా రాజ్యాలలో ఒకటైన గ్వాటిమాలా విస్తీర్ణం 45,000 చదరపు మైళ్లు. జనాభా మొత్తం 36 లక్షలు. దేశం చిన్నదైనా అనేక రకాలైన పండ్లకూ, కాఫీ తోటలకు చాలా ప్రసిద్ధి.

పది సంవత్సరాల క్రిందటి వరకు పచ్చి నియంతృత్వమే గ్వాటిమాలాలో రాజ్య మేలింది. నిరంకుశత్వానికి పేరుపోయిన గ్వాటిమాలా అధ్యక్షులలో ఒకరిని గురించి జాన్ గంథర్ "ఇన్ సైడ్ ల్యాటిన్ అమెరికా" అన్న పుస్తకంలో ఈ క్రింది సంఘటనను పేర్కొన్నాడు:

12 మంది వ్యక్తులు అధ్యక్షుని హత్య చేయడానికి కుట్ర పన్నినారనీ, కుట్రదారులలో తానొక్కడననీ, అయినప్పటికీ కుట్రను బయటపెట్టినందుకు తనకుమాత్రం ప్రాణభిక్ష పెట్టవలసిందనీ గ్వాటిమాలా మంత్రులలో ఒకరు అధ్యక్షుని ప్రార్థించినాడట.

కుట్ర విషయం బయటపెట్టిన 12 మందిలో మంత్రి కడపటివాడైన కారణాన, కనికరించడానికి బదులు, అతనినే మొదట కాల్చివేయవలసిందని అధ్యక్షుడు ఉత్తరువు చేసినాడట!

నియంతలలో కడపటివాడు జనరల్ జార్జి ఉబికో పరిపాలనలో, చోరీలు వగైరా చిన్న చిన్న నేరాలు చేసినవారిని పట్టుపడితే చాలు కాల్చి వేయడం చేత గ్వాటిమాలాలో నేరస్థులే కానవచ్చేవారు కారట.

ఈ నియంతలు అధికారం చలాయించుతున్న రోజులలోనే "అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ"కి ప్రభుత్వం ద్వారా అనేక హక్కులు, సౌకర్యాలు సంక్రమించడం, దేశసంపద యావత్తు దానిచే కొల్లగొట్టబడడం సంభవించింది.

1944 లో జనరల్ ఉబికో నియంతృత్వం పతనమైంది. 1951 లో అధికారంలోకి వచ్చిన వామపక్ష ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలను ప్రవేశపెట్టి అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీకి చెందిన ఆస్తులలో ఇంచుమించు నాలుగవ వంతును స్వాధీనపరుచుకుంది.

అది మొదలుకొని గ్వాటిమాలా కమ్యూనిజం వైపు మొగ్గుతున్నదనీ, కమ్యూనిస్ట్ రాజ్యాల సహాయం పొందుతున్నదనీ అమెరికన్ వర్గాలలో ప్రచారం బయలుదేరింది.

దీనికి తోడు క్రిందటి మార్చి నెలలో కారకాస్‌లో జరిగిన అమెరికన్ రాజ్యాల సమావేశంలో తమ తమ ప్రాంతాల్లో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టడానికి సర్వ విధాల సహకరించవలసిందని కోరుతూ ప్రవేశపెట్టబడిన తీర్మానాన్ని గ్వాటిమాలా రిపబ్లిక్ ఒక్కటే ప్రతిఘటించింది.

ఇది ఇలా వుండగా, కమ్యూనిస్ట్ రాజ్యమైన పోలెండ్ నుంచి స్వీడిష్ నావలో కోటి డాలర్ల విలువగల ఆయుధ సామగ్రిని గ్వాటిమాలా చేరవేసుకున్నదని చెప్పి, దాని పొరుగునున్న హోండూరాస్, నికరాగ్వా దేశాలకు అమెరికా పుష్కలంగా ఆయుధాలు సరఫరా చేసింది.

భద్రతా సంఘ సమావేశంలో సోవియట్ రష్యా ప్రతినిధి ఆరోపించినట్లు రెండు రోజుల క్రితం గ్వాటిమాలాలో బయలుదేరిన కమ్యూనిస్ట్ వ్యతిరేక సేనల విప్లవానికి అమెరికా మద్దతు కలదని చెప్పడం కష్టసాధ్యమే. కాని, పై సందర్భాల నన్నిటినీ, దానికి తోడు "అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ"లో అమెరికన్ విదేశాంగ మంత్రి జార్జి ఫాస్టర్ డల్లెస్ ప్రభృతులకు గల భాగస్వామ్యాన్నీ జతచేర్చి ఆలోచించిన పక్షంలో వ్యాపార దృష్ట్యా, రాజకీయ దృష్ట్యా కూడా గ్వాటిమాలా వ్యవహారాలలో అమెరికాకు గల శ్రద్ధ విదితం కాగలదు.

తన దేశంలో చెలరేగుతున్న విప్లవానికి అమెరికా ప్రోద్బలం కలదని గ్వాటిమాలా ప్రతినిధి సయితం భద్రతా సంఘ సమావేశంలో వాదించలేదు. కాని, గ్వాటిమాలాలో విప్లవకారులచే ఉపయోగించబడుతున్న విమానాలు వగైరా అమెరికాకు చెందినవనీ, గ్వాటిమాలాపై దాడి చేసిన విమానంలో ఇద్దరు అమెరికన్ వైమానికులు పట్టుబడినారనీ గ్వాటిమాలా ప్రభుత్వాధికారులు ప్రకటిస్తున్నారు.

ఈ ఆరోపణల నిజానిజాలు ఏమైనప్పటికీ కొరియా, ఇండో-చైనాల వలె గ్వాటిమాలా ఉదంతం కూడా తిరిగి రష్యా, అమెరికా వర్గాలకు సంబంధించిన వివాదంగా పరిణమించకుండా చూడడం చాలా అవసరం.

ఇందుకు గ్వాటిమాలాలో రక్తపాతాన్ని వెంటనే ఆపివేయాలనీ, దానికి దారి తీయగల ఎట్టి చర్యలకు గానీ సమితి సభ్య రాజ్యాలు తోడ్పడకూడదనీ ఫ్రెంచి ప్రతినిధి ప్రతిపాదనపై భద్రతా సంఘంలో తీర్మానం ఆమోదించబడడం కొంత మేలు.

పై తీర్మానం ప్రకారం అమెరికా మాత్రమే గాక గ్వాటిమాలా ఇరుగు పొరుగులనున్న హోండూరాస్, నికరాగ్వా మొదలైన ఇతర రాజ్యాలు కూడా గ్వాటిమాలా వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవనీ, గ్వాటిమాలా విప్లవం త్వరలో అంతమై శాంతి పరిస్థితులు నెలకొనగలవనీ ఆశిస్తున్నాము.

జపాన్ వరిసాగు పద్ధతి

కేంద్రంచే ఆరుగురు ప్రచారకోద్యోగుల నియామకం

న్యూఢిల్లీ, జూన్ 21—దేశంలో జపాన్ పద్ధతి ప్రకారం వరిసాగుచేయడాన్ని ఉధృతపరచడానికి ఆరుగురు కేంద్ర ప్రచారకోద్యోగులను నియమిస్తూ ఇండియా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఈ దిగువ రీజియన్లలో ఆ ఆఫీసర్లు 'ఫీల్డు వర్కు'ను నిర్వహిస్తారని యూనియన్ ఆహార, వ్యవసాయ శాఖవారు చేసిన ఒక పత్రికా ప్రకటన తెలుపుతున్నది. (1) ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ, కాశ్మీర్, పంజాబ్, పెప్సూ, హిమాచల్ ప్రదేశ్, (2) హైదరాబాదు, మధ్యప్రదేశ్, ఆంధ్ర (3) మద్రాసు, మైసూరు, కూర్గ్, తిరువాన్కూర్-కొచ్చిన్; (4) బొంబాయి, సౌరాష్ట్ర, మధ్యభారత్, భోపాల్; (5) బీహార్, ఒరిస్సా; (6) పశ్చిమ బెంగాల్, అస్సాం, మణిపూర్, త్రిపుర.

ఇండియా ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తలపెట్టిన లక్ష్యాలను సాధించగల్గడానికి వారు రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రచారం, ప్రదర్శనలకు సంబంధించిన కార్యక్రమంలో శక్తి కొలది సహాయం చెయ్యాలని కూడా ఆ ప్రకటనలో వుంది.

కర్నూలు, జూన్ 21—జమీందార్ల రద్దు చట్టం ప్రకారం 1954 ఏప్రిల్ ఆఖరుకు వసూలుచేసిన 76,02,857 రూపాయలలోను మినహాయింపులు వగైరాలుపోను 65,91,404 రూపాయలను జమీందార్లకు చెల్లించడం జరిగింది. జిల్లాలవారీగా ఈ చెల్లింపుల వివరాలు ఇవి:—

శ్రీకాకుళం 6,70,188 రూ. విశాఖపట్నం 5,31,261 రూ. తూర్పు గోదావరి 9,00,506 రూ. పశ్చిమ గోదావరి 7,11,795 రూ. కృష్ణ 12,83,643 రూ. గుంటూరు 4,145 రూ. నెల్లూరు 11,25,351 రూ. కర్నూలు 2,043 రూ. అనంతపురం 305 రూ. కడప 4,903 రూ. చిత్తూరు 13,57,311 రూ.

దీనిలో నగదుగా 30,33,059 రూ. చెల్లించారు. మిగిలినది ప్రభుత్వానికి బకాయిలు, వసూలు డాక్టీలతో సహా 35,58,342 రూ. లను ప్రభుత్వం ఖాతాను మినహాయింపు చేశారు.



శిల్పం పూర్తిచేయని స్థపతి

"మొత్తం నందికొండ ప్రాజెక్టు పూర్తి చేయగలననే హామీని ప్లానింగ్ కమిషన్ ఇవ్వగల అవకాశం లేదు"

—ఇండియా ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్

ఆసియా రక్షణ సంధిపై చర్చ

జెనీవాలో ఫలితం తేలేవరకు నిర్ణయాలు కూడదట

లండన్, జూన్ 21—ఆగ్నేయ ఆసియా సమష్టి రక్షణ ఒడంబడికకుగల అవకాశాలను గురించి వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్‌తోను, అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ జాన్‌ఫాస్టర్ డల్లెస్‌తోను సమగ్రంగా దర్శించడానికి బ్రిటిష్ మంత్రివర్గం సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు, మిస్టర్ ఆంథోనీ ఈడెన్‌కు నేటిరాత్రి అధికార మిచ్చింది.

అయితే, జెనీవాలో చర్చల సానుకూల పరిస్థితి దృష్ట్యా పాశ్చాత్య రాజ్యాలు ప్రత్యామ్నాయ నిర్ణయాన్ని దేనినైనా చెయ్యడానికి ముందుగా మరికొంత వ్యవధి నీయడం అవసరమని మంత్రులు అభిప్రాయపడ్డారు.

వియట్‌నామ్, లావోస్, కంబోడియాల సైనిక ప్రతినిధుల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న సమాలోచనల పర్యవసానం జులై 10వ తేదీన తెలిసే వరకు ఆగ్నేయ ఆసియా విషయమై ఏ కొత్త నిర్ణయమైనా తీసుకోరాదని మంత్రివర్గం విశ్వసిస్తున్నది.

ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడిక విషయంలో- అందుకుగల అవకాశాలను గురించి వెంటనే సంభాషణలు జరపడానికి బ్రిటన్ సిద్ధపడుతున్నది. అయితే, జెనీవాలో ఇండో చైనా శాంతి సంభాషణలు ఫలించడానికి గల అవకాశాల దృష్ట్యా, వెంటనే ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడికలో పాల్గొనే దేశాల సమావేశానికి బ్రిటిష్ ప్రధాని మిస్టర్ ఈడెన్ కూడా వ్యతిరేకించవచ్చు.

నేటి సమావేశంలో మిస్టర్ ఈడెన్ జెనీవా సంభాషణలను గురించి సమగ్రంగా వివరించారు.

మిస్టర్ ఈడెన్ నిన్ననే లండన్‌కు తిరిగి వచ్చారు. నేటి ఉదయం ప్రధానిని కలుసుకున్నారు. ఉభయులు వాషింగ్టన్‌లో తాము దర్శించవలసిన సమస్యలను గురించి సంప్రదించుకున్నారు.

గురువారంరాత్రి వీరు వాషింగ్టన్‌కు బయలుదేరి వెడుతూ బుధవారంనాడు కామన్సు సభలో విదేశాంగ సమస్యలపై ఒక రోజు చర్చకు ఏర్పాటు చెయ్యబడింది.

జెనీవా సమావేశాలను గురించి మిస్టర్ ఈడెన్ నివేదిస్తారు.

కామన్వెల్త్ రాజ్యాలపై కమిషనర్ల ప్రపంచ సమస్యలను గురించి చర్చించడానికి నేడు యిక్కడ సమావేశమైనారు. ఈ సమావేశానికి ఆస్ట్రేలియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ, బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి మిస్టర్ సెల్విన్ లాయిడ్ పాల్గొన్నారు.

ఇంకా కొత్త ప్రాథమిక విద్యావిధానం అమలు

రద్దు ఉత్తరువులు రాలేదట

చిట్టగుంట, జూన్ 21—చిట్టగుంటలోను, చుట్టుపున్న గ్రామాలలోను బడులు వేసవి కాలపు సెలవుల తర్వాత తెరువబడినవి. గత సంవత్సరం రాజాజీచే ప్రవేశపెట్టబడిన నూతన విద్యా విధానం ఇంకా అమలులోనే వున్నది. విద్యామంత్రి శాసనసభలోనూ, తదితర చోట్ల పాత పద్ధతి అమలులోనికి వచ్చునని ప్రకటించినప్పటికిని డైరెక్టరుగారి వద్దనుండి ఉత్తర్వులు రానందున పిల్లలకు ఒకపూట మాత్రం, ఉపాధ్యాయులకు రెండు వేళల బడి జరుగుతున్నది. హైయర్ ఎలిమెంటరీ బడులలో 1 నుండి 5 తరగతుల వరకు ఉపాధ్యాయులు వారానికి 6 రోజులను, రోజు ఒకటికి 6 గంటల చొప్పునను, 6, 7, 8 తరగతుల ఉపాధ్యాయులు రోజుకు 5 గంటల చొప్పున వారానికి 6½ రోజులు పనిచేస్తున్నారు.

రెవిన్యూబోర్డు బ్రాంచి ఆఫీసు-కర్నూలులో ఏర్పాటు

కర్నూలు, జూన్ 22—ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పాటుకావడంతో మద్రాసులో వున్న రివెన్యూబోర్డునుంచి రాగల అప్పీళ్ళకు రాగల చిక్కులను తొలగించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇలాంటి ఏర్పాట్లు జరగనిపక్షంలో, ఆంధ్ర హైకోర్టుకు అధికారం లేని మద్రాసులోవున్న ఆంధ్రరివెన్యూ బోర్డునుంచి రాగల అప్పీళ్ల విషయంలో కొన్ని చిక్కులు రాగలవు: ఈ అప్పీళ్ళను ఆంధ్ర హైకోర్టు విచారించాలంటే ఆంధ్రహైకోర్టుకు అధికారం వున్న ప్రాంతాలలో వుండే రివెన్యూ బోర్డునుంచి ఉత్తరువులు జారీ కావలసి వుంటుంది రివెన్యూబోర్డు మద్రాసులోనేవుండి ఉత్తరువులు జారీచేయడం జరిగితే ఆంధ్ర హైకోర్టు/అధికారాలను మద్రాసుకు కూడా వర్తింప జేయడానికి అవకాశంవుండదు.

కనక ఈ చిక్కులు నివారించడానికి ఆంధ్ర ప్రభుత్వానికి రెండేరెండు మార్గాలు కలవని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నవి. అందులో ఒకటి ఆంధ్ర ప్రాంతాలకు ఆంధ్ర రివెన్యూ బోర్డును తరలించడం; రెండు, రివెన్యూబోర్డు ఉత్తరువులు జారీచేసే ఆఫీసును ప్రత్యేకంగా ఆంధ్ర ప్రాంతాలలో ఏర్పాటు చేయడం.

మద్రాసులోని ఆంధ్ర రివెన్యూ బోర్డు ఆఫీసును వెంటనే ఆంధ్ర ప్రాంతాలకు తరలించడం సాధ్యపడదనీ, కేవలం ఆఫీసుకు వసతి మాత్రమే కాక దాదాపు 500 మందికి గృహవసతిని కూడా చూపించవలసి వుంటుందని అంటున్నారు. కనక ఆంధ్ర రివెన్యూ బోర్డు ఉత్తరువులు జారీచేసే ఆఫీసు (ఇష్యూ ఆఫీసు)ను ప్రత్యేకంగా ఆంధ్ర ప్రాంతాలలో, బహుశా కర్నూలులో నెలకొల్పడం సాధ్యం కావచ్చునని అప్పుడు అప్పీళ్ళకు సంబంధించిన చిక్కులు వుండవని తలంచబడుతున్నది.

తుంగభద్ర బోర్డు వ్యవహారాలు

ఈ వారంలో బెంగుళూరులో మంత్రి శ్రీ నందా చర్చలు

కర్నూలు, జూన్ 22— ఇండియా ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా జూన్ 29,30 తేదీకి బెంగుళూరు రాగలరని తలంచబడుతున్నది. తుంగభద్ర బోర్డు వ్యవహారాలను గురించి ఆయన ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల ప్రతినిధులతో సంప్రతింపులు జరపదలచినారట.

ఆంధ్ర డిప్యూటీ ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఆంధ్ర ప్రభుత్వం తరపున ఈ సమాలోచనలలో పాల్గొంటారు. ప్రస్తుతం బెంగుళూరులో వున్న ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు కూడా ఈ సమావేశాలకు హాజరు కాగలరని భావించబడుతున్నది.

తుంగభద్ర బోర్డు ఇంకా దక్షతతో పని చేసేటట్టు చేయడానికి ఈ సమాలోచనలు ఉద్దేశించ బడినట్టు తెలుస్తున్నది. తుంగభద్ర ప్రాజెక్టు వ్యవహారాలు చూస్తున్న తుంగభద్ర బోర్డులో ఆంధ్ర హైదరాబాదు, మైసూరు ప్రభుత్వాల ప్రతినిధులు సభ్యులుగా వున్న సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ మల్లంపల్లి వారికి సన్మానం

నెల్లూరు జూన్ 21—నెల్లూరు వర్ధమాన సమాజంవారి యాజమాన్యాన 27 వ తేదీ ఆదివారం సాయంత్రం 5-30 గంటలకు పురమందిరంలో తిక్కన జయంతి జరుపబడుతుంది. "శివభారతం" గ్రంథకర్త శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రిగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు తిక్కనపై ఉపన్యసిస్తారు. కీర్తిశేషులు లక్ష్మీనారాయణరెడ్డిగారి పేర శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారిచే నొసగబడు కవి సమ్మానమును స్వీకరిస్తారు.

చైనాలో 20 మంది విప్లవ వ్యతిరేకుల ఉరితీత

హాంగ్‌కాంగ్, జూన్ 21—చైనాలోని హోపే రాష్ట్రంలో మూడుసార్లు విచారణ జరిగిన పిమ్మట విప్లవ వ్యతిరేకులు 20 మంది ఉరితీయబడ్డారని, మరి 30 మంది జెయిలు శిక్ష విధించబడ్డారని నేడు పెకింగ్‌లోని కమ్యూనిస్టు అధికార దైనిక వార్తాపత్రిక ప్రకటించింది.

చైనాలో నేషనలిస్టు ప్రభుత్వం అధికారంలో వున్న రోజుల్లో ఈ 20 మంది (ఇప్పుడు ఉరితీయబడ్డవాళ్లు) ఒక హంతక ముఠాగా ఏర్పడి, ప్రజలపై హింసాకాండ జరిపేవారని, ఆ సమయంలోనే వీళ్ల 19 మంది కమ్యూనిస్టుపార్టీ నాయకులను సజీవంగా పాతిపెట్టేవారని ఈ పత్రిక వ్రాసింది.

1950 లో ఈ ముఠా [illegible] యుహూ నాయకత్వంక్రింద పెకింగ్, టీన్‌సీన్ ప్రాంతాలలో చేరి 17 జిల్లాలలో దోపిడీ చర్యలు సాగిస్తున్నారట. జెయిలు శిక్ష విధించబడ్డవారు తిరుగుబాటుకు కుట్ర పన్నిన కమ్యూనిస్టు వ్యతిరేకులని ఆ పత్రిక వ్రాసింది.

ఆగ్రా పాదరక్షల పరిశ్రమకు రక్షణ

రాష్ట్ర కుటీర పరిశ్రమల బోర్డు సూచనలు

లక్నో, జూన్ 20—ఆగ్రాలోని పాదరక్షల పరిశ్రమకు సహాయం చేయడానికిగాను దేశం మొత్తంమీద సత్వరం తగిన చర్యలు తీసుకోవాలని ఉత్తర ప్రదేశ్ కుటీర పరిశ్రమల బోర్డు వారు నియమించిన ఉపసంఘంవారు సూచించారు. చర్మాలు పదును చేయడానికి సంబంధించిన అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ఈ కమిటీవారు చేసిన సూచనలను కుటీర పరిశ్రమల బోర్డువారు ఆమోదించినారు కూడా. ఇక ఈ సూచనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి అమలుజరపవలసి వుంటుంది.

ఇండియన్ యూనియన్ మొత్తంమీద యు. పి. లో చర్మాల తయ్యారీ హెచ్చు. ఆగ్రాలో కుటీర పరిశ్రమగా రోజుకు 17,000 జతల పాదరక్షలు తయారుచేస్తారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆగ్రా పాదరక్షలను కొనేటట్టు చూడాలనీ, మంచి రకాలనుమాత్రమే విదేశాలకెగుమతికి సమ్మతించాలని ఈ కమిటీవారు సూచించారు కూడా.

సంపూర్ణ సూర్యగ్రహణం

పరిశీలనకై ఇండియా ప్రభుత్వంచే ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 21—జోధ్‌పూర్‌కు సమీపంలో ఫాలోడి అనుచోట జూన్ 30 వ తేదీని సంపూర్ణ సూర్యగ్రహణం పరిశీలన కోసం ఇండియా ప్రభుత్వం అంతరిక్ష శాస్త్ర శాఖవారు ప్రత్యేకంగా ఏర్పాట్లు జరుపుతున్నారు.

1898 జనవరి అనంతరం ఇండియాలో సంపూర్ణ సూర్యగ్రహణం పరిశీలించబడడం ఇదే ప్రథమం.

ఢిల్లీలో ఆ రోజున సాయంత్రం 6-30 నుంచి 7-23 గంటల మధ్య సూర్యగ్రహణం కొంతవరకు చూడవచ్చు.

ఫాలోడి వద్ద సూర్యాస్తమయానికి 7 నిమిషాలకు ముందుగా 35 సెకండ్లపాటు సంపూర్ణ సూర్యగ్రహణాన్ని స్పష్టంగా పరిశీలించవచ్చు. క్వెట్టాలో అంతకంటె బాగా పరిశీలించవచ్చునట. ఈ సూర్యగ్రహణం అమెరికా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, నార్వే, రష్యా, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్, ఇండియాలోని నైఋతి భాగంలోను పరిశీలించబడుతుంది.

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం

జులై 5 వ తేదీ ఉదయం 10 గంటలకు

కర్నూలు, జూన్ 22— జులై 5 వ తేదీ ఉదయం పదిగంటలకు వేదమంత్ర పఠనంతో ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం జరుగుతుంది.

ఆంధ్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డిగారు ప్రెసిడెంట్ అధికార ప్రకటనను, హైకోర్టు బెంచీ ఏర్పాటునుగురించిన ఉత్తరువులను చదివినపిమ్మట గవర్నరు శ్రీ సి. యం. త్రివేది చీఫ్ జస్టిస్ చేత, ఇతర జడ్జీల చేత అధికార ప్రమాణాలను స్వీకరింప జేస్తారు.

ఆటుపిమ్మట హోం మంత్రి డాక్టర్ కట్జూ ప్రారంభోత్సవం జరుపుతారు. ఇండియా చీఫ్ జస్టిస్ శ్రీ మెహర్‌చంద్ మహాజన్, మద్రాసు చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి. రాజమన్నారు, ఆంధ్ర చీఫ్ జస్టిస్ శ్రీ కె. సుబ్బారావు, ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగార్లు ప్రత్యేక వేదికనుంచి ఉపన్యాసాలు చేస్తారు. ఆంధ్ర న్యాయశాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అభివందనాలు చెబుతారు.

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవానికి మద్రాసు హైకోర్టు జడ్జీలు, ఆంధ్ర జిల్లాల జడ్జీలు, రాష్ట్ర శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఆహ్వానింప బడినారు.

ప్రారంభోత్సవం ఏర్పాట్లను పరిశీలించడానికిగాను న్యాయశాఖ కార్యదర్శి శ్రీ బి. సి. హెచ్. నారాయణమూర్తి, జాయింటు సెక్రటరీ శ్రీ ఎ. నరసింహంగార్లు కర్నూలు నుంచి 25 వ తేదీన బయలుదేరి గుంటూరు వెడుతున్నారు.

గుంటూరులో అదనంగా తంతి తపాలా సౌకర్యాలు

కర్నూలు, జూన్ 22—గుంటూరులో ఆంధ్ర హైకోర్టుకు జులై 5 వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతున్నందున అక్కడ అదనపు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలను తంతి తపాలా శాఖవారు చేస్తున్నారు.

మద్రాసుతో సరాసరి టెలిప్రింటర్ కనెక్షన్‌తోను, కర్నూలుకు సరాసరి టెలిగ్రాఫ్ ఏర్పాటుతోను ప్రత్యేకంగా డిపార్టుమెంటల్ టెలిగ్రాఫ్ ఆఫీసును వచ్చే నెలారంభంనుంచి గుంటూరులో ఏర్పాటు చేస్తున్నారు. జులై 5వ తేదీలోగానే మద్రాసు-గుంటూరు మధ్య టెలిఫోన్ సౌకర్యాలు అదనంగా ఏర్పాటు చేస్తున్నారు. కర్నూలు-గుంటూరు మధ్య టెలిప్రింటర్ సర్వీసు ఏర్పాటు చేయడానికి ప్రస్తుతం ఎలాంటి ఆలోచనలు జరగడంలేదు.

గుంటూరు టెలిఫోన్ ఎక్స్చేంజిని వంద లైనులనుంచి నాలుగువందల లైనులకు పెంచారు త్వరలోనే రెండువందల లైనులతో కొత్త సబ్-ఎక్స్చేంజికూడా ఏర్పాటుచేశారు. హైకోర్టు ఆవరణలో హైకోర్టులోని వివిధ శాఖలకు, జడ్జీల గదులకు కనెక్షన్‌లతో బ్రాంచి ఎక్స్చేంజికూడా హైకోర్టు భవనంలో ఏర్పాటు చేస్తున్నారు.

కొత్త రష్యను యాటంశతఘ్ని

ఫ్రాంక్‌ఫర్ట్, జూన్ 21—అమెరికా వారి యాటం శతఘ్ని కంటె పెద్దది, విశిష్టమైనదీ అయిన రష్యన్ యాటంశతఘ్ని తూర్పు జర్మన్ రాష్ట్రమైన మెక్లెన్‌బెర్గ్‌కు చేరినట్లు ఇక్కడి ఒక స్వతంత్ర పత్రిక ప్రకటించింది.

మరి ఎనిమిది యాటం శతఘ్నులు తూర్పు జర్మనీలో స్థాపించబడుతవని కూడా ఆ పత్రిక ప్రకటించింది

భూమిలేని రైతు మిగులని గ్రామం

నిజాంలో పొట్లపల్లికి అగ్రస్థానం

సికిందరాబాద్, జూన్ 21—మహబూబ్‌నగర్ జిల్లా పొట్లపల్లి గ్రామంలో వచ్చేవారం జరిగే 50 యకరాల భూమి పంపిణీతో ఆ భూములు లేని రైతు లనే వారే వుండరు.

ఇక్కడికి 60 మైళ్ళ దూరంలో వున్న ఈ గ్రామంలో 50 కుటుంబా లున్నాయి. వీటికి 650 యకరాల భూమి వుంది. ఈ భూమంతా 22 కుటుంబాలది. ఎనిమిది కుటుంబాల వారు రక్షిత కౌలుదారీ హక్కు కలవారు. తక్కిన 20 కుటుంబాల వారు భూములు లేని వారు.

భూస్వాములు చాలవరకు పూజార్లు. వీరు భూదానయజ్ఞ సమితికి 50 ఎకరాల భూమి దానం చేశారు. గ్రామంలో భూమిలేని కుటుంబమేదీ వుండకూడదనే దృష్టితో వచ్చేవారం మరి 50 యకరాల భూమిని దానం చేస్తున్నారని భూదాన యజ్ఞ సమితి కన్వీనరు శ్రీ ఉమ్మెత్తల కేశవరావుగారు అన్నారు.

స్వామీ రామానంద్ అభ్యర్థన

భూదానోద్యమంలో విశ్వాసం కలవారు ఇంతవరకు సేకరించిన భూమి పంపకంలో వలంటీర్లుగా తోడ్పడడంకోసం ముందంజ వేయాలని కోరుతూ ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు స్వామీ రామానంద తీర్థ నేడొక ప్రకటన చేశారు.

ఇంతవరకు సేకరించిన లక్షకుపైగా యకరాల భూమిలో ఇంకా 90 వేల యకరాల భూమి పంపిణీ కావలసి వుందని, ఈ సంవత్సరంలోగా ఈ పంపిణీ జరుగవలసి వుందని, భూమి సమస్యలను గురించి బాగా తెలిసినవారు ఈ మహత్తర కార్యనిర్వహణకు అవసరమని, ఈ వలంటీర్లకు ఈ సంవత్సరం ఆగస్టులో వారం రోజులపాటు శిక్షణ ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు.

జాతీయ ఋణ నిధికి చేతనైనంత చెల్లింపు

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అభ్యర్థన

సికిందరాబాద్, జూన్ 21—ప్రతి కార్మికుడు 'చేతనైనంత' పొదుపుచేసి, జాతీయ ఋణ నిధికి చెల్లించాలని "ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్" హైదరాబాద్ శాఖ కార్యవర్గం నేడు అభ్యర్థించింది.

పంచవర్ష ప్రణాళిక కింద పేర్కొన్న ప్రణాళికల నిర్వహణకు భారత ప్రభుత్వం ఇటీవల జాతీయ ఋణాన్ని ఏర్పాటు చేయడం పాఠకులకు విదితమే.

ప్రణాళికాసూత్రాన్ని కూడగట్టుకుని, దే[illegible] అభివృద్ధికి ప్రణాళికలను విజయవంతంగా కొనసాగించడానికి ఇది మహదవకాశమని తీర్మానంలో తెలుపబడింది.

రాష్ట్రంలోని నిరుద్యోగం ప్రబలిపోతున్నందుకు ఆందోళన తెలుపుతూ మరొక తీర్మానం చేయబడింది.

ఫజల్ ఆలీ కమిషన్

26 న హైదరాబాద్ ఆగమనం

సికిందరాబాద్, జూన్ 21—ఫజల్ అలీ కమిషన్ ఈ నెల 26 వ తేదీన హైదరాబాదుకు రానున్నది.

ఈ కమీషనే రాష్ట్ర పునర్నిర్మాణం విషయమై వ్యక్తులనుంచి, సంస్థలనుంచి నివేదికలు తీసుకొనడంకోసం, చర్చలకోసం ఐదు రోజులపాటు సంస్థానంలో వుంటుంది.

కమిషన్ సభ్యులు జిల్లాలలో-మరాఠ్వాడా, కర్నాటక్, తెలంగాణాలలో కనీసం ఒక జిల్లాలోనైనా పర్యటన జరుపుతారు.

ధరావత్తు కట్టాలని ఉరుదూ పత్రికలకు ఉత్తరువు

హైదరాబాద్ నుంచి వెలువడే రెండు ఉరుదూ దినపత్రికలు "హమారా ఖదం", "అందాజ్" అభ్యంతరకరమైన వ్యాసాలు ప్రకటించినందుకు చెరి 5,000 రూపాయలు ధరావత్తు కట్టాలని సెషన్స్ జడ్జి శ్రీ బల్వంత్‌రాయ్ పూమే జారీతో ఏకీభవించి తీర్పిచ్చారు. ధరావత్తు మొత్తాన్ని 15 వేల రూపాయలకు హెచ్చించాలని ప్రభుత్వం చేసిన అభ్యర్థనను ఆయన తోసివేశారు.

ధరావత్తు 20 రోజులలోగా కట్టాలని కూడా ఆయన ఉత్తరువుచేశారు.

మరొక ఉరుదూదినపత్రిక "శాహియానా" ప్రకటించిన వ్యాసాలు అభ్యంతరకరమైనవనే విషయమై తాను జారీతో ఏకీభవించనందున హైకోర్టు విచారణకు పంపారు.

ఈ మూడు పత్రికలూ, ప్రెస్ అబ్జెక్షనబుల్ మ్యాటర్ యాక్టు ప్రకారం అభ్యంతరకరమైన విషయాలను పెక్కుసమయాలలో ప్రకటించాయని ఆరోపించబడింది.

న్యూఢిల్లీ దక్షిణపు సివారులోని డిఫెన్స్ సర్వీసెస్ కాలేజీలో విద్యార్థులైన సైనికుల పునరావాసంకోసం ఏర్పాటుచేయబడిన ఇళ్ళలో తొలి 12 ఇళ్ళ కట్టడం జూన్ 19 వ తేదీన ప్రారంభమైంది.

(1 వ పేజీ తరువాయి)

అన్నారు. ఈ విషయంలో తాను వీలైనంత సహాయాన్ని చెయ్యగలనన్నారు.

దని తరువాత, తనతరఫున శ్రీ దేశముఖ్ తరఫున కాకినాడ పౌరులకు శ్రీమతి దుర్గాబాయి అభివందనాలర్పించారు. బహు ప్రయోజక సాంకేతిక పాఠశాలను నెలకొల్పబడా లన్నారు.

శ్రీ దేశముఖ్ దంపతులకు శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు విందు చేశారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

అమలాపురం, డెల్టా గన్నవరం
రాజోలు బోట్ – ఏజన్సీలు

రాజమండ్రి రైలు హెడ్‌గా అమలాపురం, డెల్టా గన్నవరం, మరియు నరసాపూర్ రైలు హెడ్‌గా రాజోలు, దక్షిణ రైల్వే బోట్ ఏజన్సీలు పనిచేసే నిమిత్తం టెండర్లు కోరబడుచున్నవి.

ఈ బోట్ ఏజన్సీలలో గుడ్సు, పార్సెల్సు దిగుటకు, రవాణా చేయుటకు సంబంధించిన ట్రాఫిక్ పనులు జరుపబడును.

ఇక్కడ నిర్వర్తింపవలసిన సర్వీసుల వివరములు, నెరవేర్చవలసిన షరతులు, దరఖాస్తు ఫారము, సెట్టు 1 కి రు 10/-లు చెల్లించి (ఈ సొమ్ము ఏ సందర్భములోను వాపసు చేయబడదు) మద్రాను, పార్కుటౌన్, దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసునుండి పొందవచ్చును.

రు 3,000/-లు మద్రాసులో ఈ రైల్వే చీఫ్ కాషియరువద్ద డిపాజిటుచేసి, సదరు రశీదున్ను, అప్లికేషన్ ఫారముతో చేర్చబడిన ఫారములో ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టున్ను దరఖాస్తుతో జతపరిచి పంపవలెను.

గెలుపొందని టెండరుదారుల డిపాజిటు వాపసు చేయబడును. గెలిచిన టెండరుదారుల డిపాజిటు వారు వ్రాసి యిచ్చే అగ్రిమెంటు ప్రకారం షరతుల నెరవేర్చడానికి, హామీ క్రింద అట్టిపెట్టుకొనబడును.

గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టరుగా సెలెక్టు చేసికొనబడిన తేదినుండి 30 రోజులలో బోట్ ఏజన్సీలవద్ద పనిచేయడం ప్రారంభించవలెను.

అమలాపురం, డెల్టా గన్నవరం, రాజోలు బోట్ ఏజన్సీలకు, వాటి తాలూకు రైల్ హెడ్లకు మధ్య సరుకులకు నష్టంగాని, దెబ్బగాని తగులకుండ రవాణా చేయడానికి, సెలెక్టు అయిన కంట్రాక్టరు అన్ని హంగులతో నరిపన్ని పడవలు, బండ్లు సేకరించి వుంచుకొనవలెను.

టెండర్లు నిర్ణీత ఫారములో సీలువేసిన కవర్లలో పంపవలెను. టెండరుమీద "అమలాపురం, డెల్టా గన్నవరం, రాజోలు బోట్ ఏజన్సీలకు టెండరు" అని సూపర్ స్క్రైబ్ చేసి పంపవలెను. టెండర్లు మద్రాసులోని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసులో తీసుకొనుటకు ఆఖరు తేది 15-7-54 సా. 4 గం. లోపు. గడువు తరువాత చేరు టెండర్లుగాని, డిపాజిట్ రశీదు, ఇన్‌కమ్ టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపరచని టెండర్లుగాని విచారింపబడవు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
మద్రాను, 19-6-54.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

పెర్కిన్సు డీసెల్, సింప్సన్ బస్ బాడితో అమర్చి, బాగా పని చేస్తున్న ఒక కామర్ 1950 మోడల్ బస్సు అమ్మబడును. తదితర వివరాలకు వ్రాయండి: రాజీ (మద్రాస్) లిమిటెడ్, మౌంట్‌రోడ్డు, మద్రాను-2.

కావలెను

బళ్ళారి మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీలో దిగువ ఖాళీలకు వయస్సు, అర్హతలు, అనుభవము, నివాస స్థలము తెలుపుతూ కమీషనరుకు 30-6-54 లోగా చేరులాగున దరఖాస్తులు కోరబడుచున్నవి. స్థానిక సంస్థల సిబ్బందికి గవర్నమెంటుచే అనుమతింపబడిన జీతము, డియర్‌నెస్ అలవెన్సు, సర్వీసు షరతులు అమలు జరుపబడును. సెకండరీ స్కూళ్ళకు గవర్నమెంటు స్కేలుు అనుసరింపబడవచ్చును.

బళ్ళారి మునిసిపల్ ముస్లిం హైస్కూలుకు ఉర్దూ తెలిసిన అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకొంటే మంచిది.

మునిసిపల్ హైస్కూలు, బళ్ళారి:—
లెక్కల ఎల్. టి., బి. టి., లేదా బి. ఇడి అసిస్టెంటులు-ముగ్గురు
హిస్టరీ ఎల్. టి. అసిస్టెంటు (సోషల్ స్టడీస్ బోధించుటకు అర్హత కలిగివుండవలెను.)—ఒకరు.
గ్రాడ్యుయేట్లుకూడ దరఖాస్తుచేయవచ్చును.
తెలుగు పండిట్ గ్రేడు 2—ఒకరు.

మునిసిపల్ ముస్లిం హైస్కూలు:
లెక్కల ఎల్. టి. అసిస్టెంటు (బి. టి ఎల్. టి., బి. ఇడి)—ఒకరు.
తెలుగు పండిట్ గ్రేడ్ 2—ఒకరు
మాన్యుయల్ (ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టరు (మాన్యుయల్ ట్రెయినింగ్ సర్టిఫికెటుతో ఎస్. ఎస్. ఎల్. సి. కంప్లీటు చేయవలెను) ఒకరు.
హిందీ పండిట్ గ్రేడు 2—ఒకరు.

మునిసిపల్ ఎలిమెంటరీ ఉర్దూ స్కూల్:
హైయ్యర్ గ్రేడ్ ఉర్దూ ట్రెయిండు-ఒకరు

ఎస్ గోపాలకృష్ణాచార్, కమీషనరు
బళ్ళారి మునిసిపాలిటి, 19-6-54

వ్యవసాయము - ఆంధ్రశాఖ
బి. ఎస్ సి (ఏజి) కోర్సు
బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రవేశము.

బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాలుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 28-6-54 తేదీవరకు పొడిగింపబడింది.

2 బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రవేశము గోరు బళ్ళారి జిల్లాలోని అంధులు కూడ పై తేదీ లోపుగా ప్రవేశమునకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

(సం) ఎం. శాంతిరాజ్,
డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫిషరీస్,
(ఆంధ్ర స్టేట్) మద్రాసు, 21-6-54.

గ్వాటిమాలా సేనల ప్రతిఘటన

"విమోచన సేనలను" తమ బలాలు నిలవరించగలిగినట్టు ప్రభుత్వ ప్రకటన

శత్రు విమానాలను అమెరికన్లు నడుపుతున్నారట

బెలీజ్, (బ్రిటిష్ హోండురాస్), జూన్ 21—బ్రిటిష్ హోండురాస్‌తో తన సరిహద్దులను నేడు బంద్ చేసిన గ్వాటిమాలా ప్రభుత్వం తన సైన్యం పూర్తిగా పరిస్థితిని అదుపులో పెట్టగలిగిందని, వర్తకులు, వాణిజ్యవేత్తలు ఎలాంటి భయం లేకుండా మామూలుగా తమ కార్యకలాపాలను సాగించుకోవచ్చునని విజ్ఞప్తి చేసినట్టు గ్వాటిమాలా రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

జకాపా నగరం సమీపంలో విప్లవకారులను గ్వాటిమాలా సైన్యం ప్రతిఘటించి నిలవరించినట్టు, అన్ని రంగాలలోను ప్రతిఘటిస్తున్నట్టు తదనంతరం ఒక ప్రకటన వెలువడింది.

నేడే దేశంలో సైనిక శాసనాన్ని కూడా ప్రకటించిన గ్వాటిమాలా ప్రభుత్వం గ్వాటిమాలానగరంపై మరతుపాకులను ప్రయోగించిన విమానాలలో ఒక దానిని ఇద్దరు అమెరికన్‌లు నడిపినారని, అందులో ఒకరికి బాగా గాయాలు తగిలిన అనంతరం, విమానం పూర్తిగా దెబ్బతిని చెడిపోయినందున విధిలేక మెక్సికోకు చెందిన పూర్టో మాదర్ రేవు వద్ద బలవంతంగా ఆ విమానం దిగిందని కూడా ప్రకటించింది.

గ్వాటిమాలా వామపక్ష ప్రభుత్వంపట్ల దాని సేనలు భక్తివిశ్వాసాలను కలిగివున్నవని, దాడిచేస్తున్న "విమోచన సైన్యాన్ని" ప్రతిఘటించినవని భావించడానికి ఈ ప్రకటనయే తొలి నిదర్శనం.

గ్వాటిమాలాకు 75 మైళ్ళ దూరంలోగల జకాపావద్ద కమ్యూనిస్టు వ్యతిరేక దళాలను గ్వాటిమాలా సైన్యం ప్రతిఘటించి నిలవరించిందని గ్వాటిమాలా సైనిక కార్యాలయం తదనంతరం ప్రకటించింది.

అన్ని రంగాలలోను 'విమోచన సైన్యాన్ని' గ్వాటిమాలా సేనలు ప్రతిఘటిస్తున్నవని ప్రభుత్వం చేసిన ప్రకటనలో కలదు.

గోలాన్‌వద్ద "విమోచన దళాలను" ప్రభుత్వ దళాలు వెనకకు నెట్టినవని కూడా ప్రకటింపబడింది.

హోండురాస్ పౌరుడుగా రిజిష్టరు చేసుకొనబడివున్న ఒక ఘూనర్ విమానంలో ఆయుధాలను చేరవేస్తూవుండగా పట్టుకొని వైమానికులను గ్వాటిమాలా ప్రభుత్వం వారిని బంధించినట్టు కూడా అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

జకాపా నగరంలో గల మిలిటరీ స్థావరాలపై విప్లవకారుల విమానాలు దాడులుచేసి, స్వల్పంగా నష్టం చేకూర్చినవి. నేడు గ్వాటిమాలాలో అన్ని దుకాణాలు తెరువబడినవని, ప్రజలు మామూలుగా నిత్య కార్యకలాపాలను చేసుకుంటున్నారని పేర్కొనబడింది.

అయిదు గ్రామాల ఆక్రమణ

"విమోచన సైన్యం" ప్రకటన

నేటి రాత్రి "విమోచన సైన్యం" తాలూకు రేడియో బ్రాడ్‌కాస్ట్ చేస్తూ అయిదుగ్రామాలు తమ స్వాధీనమైనట్టు వివరించింది.

గ్వాటిమాలా సేనలు లొంగిపోయినవని చెప్తుతూ, అవి యుద్ధాన్ని విరమించకపోతే పూర్తిగా నష్టపడగలవని కూడా ఈ రేడియో హెచ్చరించింది.

రక్తపాతం తమ కిష్టంలేదనీ, అయినప్పటికీ జాకబ్ ఆర్బెంజ్ విద్రోహి ప్రభుత్వాన్ని సమర్ధించేవారి నందరినీ మట్టుపెట్టేవరకు తాము ఆగమని కూడా 'విమోచన సైన్యం' ప్రకటించింది.

తొలివార్తలలో విప్లవకారులు జకాపా నగరంవరకు వచ్చినారని, అయినప్పటికీ గ్వాటిమాలా నగరంలో ప్రశాంతంగా వున్నదని, అప్పుడప్పుడు బ్లాక్ ఔట్ నిబంధనలను పాటించని కార్లపై పోలీసులు కాల్పులు సాగించడం తప్ప ఇతరత్రా గ్వాటిమాలా రాజధాని ప్రశాంతంగానే వున్నదని పేర్కొనబడింది.

పోరు జరుగుతున్న ప్రాంతానికి పత్రికా విలేకరులను పోనివ్వడంలేదు. గ్వాటిమాలాకు 50 మైళ్ళదూరంలోవున్న కొబాన్ పట్టణంపై విప్లవకారుల విమానాలు దాడులు చేసినవి. గ్వాటిమాలాపైన కూడా విమానదాడులు సాగించగలమని విప్లవకారుల నాయకులు బెదరించారు గ్వాటిమాలా సైన్యం ప్రభుత్వం పట్ల ఇంతవరకు భక్తివిశ్వాసాలను కలిగివున్నదని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు.

ప్యూర్టో బారియోస్‌నుంచి గ్వాటిమాలా సిటీకి గల రైలుమార్గంపైవున్న ఆరు పట్టణాలను విప్లవకారులు పట్టుకున్నారని "చికాగో ట్రిబ్యూన్" విలేకరి వ్రాస్తున్నారు.

దేశంనుంచి బహిష్కరించబడి మియామిలోవున్న కార్లస్ సిమాన్స్ ఒక ప్రకటన చేస్తూ తను కర్నల్ అర్మాస్ కార్యాలయంతో ఎప్పటికప్పుడు సన్నిహిత సంబంధం కలిగివుంటున్నానని చెప్తుతూ, గ్వాటిమాలాలో మూడింట రెండువంతులు విప్లవకారుల వశమైనట్టు తనకు నమ్మకంగా తెలిసిందని కూడా అన్నాడు.

అమెరికన్ శాంతి సంఘానికి గ్వాటిమాలా హెచ్చరిక

వాషింగ్టన్, జూన్ 21—అయిదు అమెరికన్ రాజ్యాల శాంతి సంఘానికి గ్వాటిమాలా నేడొక హెచ్చరికచేస్తూ మధ్య అమెరికన్ రాజ్యంపై విప్లవకారుల దండయాత్ర సంగతి చర్చించవలదని హెచ్చరించింది.

ఈ కమిషన్ సమావేశం ప్రారంభం కానుండగా అమెరికన్ రాజ్యాల సంస్థలోని గ్వాటిమాలా ప్రతినిధి కమిషన్‌కు ఒక లేఖ వ్రాస్తూ భద్రతాసంఘం చేసిన తీర్మానం ఫలితం తేలేవరకు చర్చలను వాయిదా వేయవలసిందని కోరాడు.

గ్వాటిమాలాలోని ఉభయ వర్గాలకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం గల రాజ్యాలు సహాయం చేయరాదని, గ్వాటిమాలాలోని ఉభయవర్గాల వారు యుద్ధాన్ని విరమించాలని నిన్న భద్రతా సంఘం తీర్మానించిన సంగతి పాఠకులకు విదితమే.

గ్వాటిమాలా ప్రతినిధి సీనార్ చెకానో అమెరికన్ రాజ్యాల సంస్థకు వ్రాసిన లేఖలో భద్రతా సంఘం కోరినట్టు గ్వాటిమాలా యుద్ధ విరమణ జరుగకపోతే తగు చర్య తీసికొనవలసిందిగా భద్రతా సంఘాన్ని తన ప్రభుత్వం కోరగలదన్నాడు. అయితే, తన ప్రభుత్వం ఎంతకాలం వరకు వేచివుండేదీ ఆయన వివరించలేదు.

గ్వాటిమాలా అభ్యర్థనను పాటించి అంతకుముందు తన దేశంపై విదేశ దురాక్రమణ జరుగుతున్నదని, దానిని గురించి చర్చించాలని గ్వాటిమాలా ప్రభుత్వం పంపిన సందేశంపై చర్చను తాత్కాలికంగా విలిపివేయడానికి కమిషన్ సమ్మతించింది.

ఇంతకుపూర్వం కమిషన్‌కు గ్వాటిమాలా ప్రభుత్వం పంపిన సందేశంలో గ్వాటిమాలా హోండురాస్, నికరాగ్వాలు సేనలను పంపించి, దురాక్రమణకు పాల్పడుతున్నట్టు ఆరోపించి, దీనిని నిరోధించడానికి అమెరికన్ రాజ్యాల శాంతిసంఘం తగు చర్యలు గైకొనాలని కోరాడు. ఇప్పుడు మళ్ళీ దీనిపై చర్చలు భద్రతా సంఘం తీర్మానం ఫలితం తేలేవరకు విలిపివేయాలని కోరాడు ఇందుకు సమ్మతిని వెల్లడిస్తూ హోండురాస్, నికరాగ్వాలపై గ్వాటిమాలా చేసిన ఆరోపణలను మాత్రం ఎత్తివేయడానికి తా నామోదించబోనని, అంతేగాక ఈ విషయంలో జోక్యం కలిగించుకోడానికి మిత్రరాజ్యసమితికి పూర్తిగా అధికారం వున్నట్టుకూడా తా నామోదించజాలనని కమిషన్ పేర్కొన్నది.

గ్వాటిమాలా ఆరోపణలపై అమెరికా ఖండన

వాషింగ్టన్, జూన్ 21—గ్వాటిమాలాలో విప్లవకారులు ఇటీవల హోండురాస్, నికరాగ్వాలకు అమెరికా పంపిన ఆయుధాలను ఉపయోగిస్తున్నారని గ్వాటిమాలా చేసిన ఆరోపణను అమెరికా ఖండించింది.

వాషింగ్టన్‌లోని గ్వాటిమాలా ప్రతినిధి సీనార్ చెకానో నిన్న చేసిన ఫిర్యాదుపై అమెరికా ఒక ప్రకటనచేస్తూ గ్వాటిమాలాకు పోలెండ్‌నుంచి ఒక కోటి డాలర్ల ఖరీదు చేయగల ఆయుధాలు చేరిన పిమ్మటనే హోండురాస్, నికరాగ్వాలకు ఆయుధాలు పంపినట్టు అమెరికా పేర్కొన్నది.

విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానంచేస్తూ రియో రక్షణసంధి కిందనే ఈ ఆయుధాలను హోండురాస్, నికరాగ్వాలకు అమెరికా పంపిందని సీనార్ చెకానో చెప్పినట్టుగా వాటిని ఆ రాజ్యాలు ఉపయోగించుకొనజాలవని అన్నాడు.

"గ్వాటిమాలాలో జరుగుతున్నది ప్రభుత్వంపై తిరుగుబాటు కాదు"

వాషింగ్టన్, జూన్ 20—ప్రస్తుతం గ్వాటిమాలాలో వస్తున్న దౌర్జన్య పూరిత పరిణామాలు అచ్చటి ప్రభుత్వంపై ప్రజలు జరుపుతున్న తిరుగుబాటు తప్ప వేరేమీకాదని అమెరికా విదేశాంగ కార్యాలయం చేస్తున్న వాదాన్ని నేడు ఇచ్చటి గ్వాటిమాలాన్ ఉద్యోగులు ఖండించారు.

తన భూభాగంపై దండయాత్ర జరుగుతున్నట్టు మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు చేసి వెంటనే తగు చర్య తీసుకోవలసిందిగా గ్వాటిమాలా నిన్న భద్రతాసంఘానికి విజ్ఞప్తి చేసిన పిమ్మట అమెరికా విదేశాంగ కార్యాలయం అక్కడ వాస్తవంగా జరుగుతున్నది వామపక్ష ప్రభుత్వానికి వ్యతిరేకం ప్రజలు తిరుగుబాటని ప్రకటించింది.

తమ పొరుగు దేశమైన హోండూరాస్ నుంచి సుమారు వేయిమంది సైనికులు వచ్చి తమ దేశంపై దండయాత్ర జరుపుతున్నట్టు అక్కడ నుంచి వచ్చిన సమాచారం తెలుపుతున్నదనీ, హోండూరాస్‌లో గ్వాటిమాలా నుంచి బహిష్కరించబడిన వారు అంత మంది ఎన్నడూ చేరలేదనీ, మహా అంటే అట్టి వారు రెండువందల మంది కంటె ఎక్కువ వుండరని ఇచ్చటి గ్వాటిమాలాన్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి స్పష్టం చేశారు

నిన్న గ్వాటిమాలా నగరంపై ఒక ప్రయివేటు విమానం ఫిరంగులను ప్రయోగించిన ఫలితంగా ఒక మూడేండ్ల బిడ్డ మరణించిందని, మరి 11 మంది గాయపడ్డారనీ తన దేశంలో తిరుగుబాటు సేనలతో సహకరించడానికి పంచమాంగదళాలేమీ లేవని ఆయన విశదం చేశారు.

హోండూరాస్‌కు, నికరాగ్వాకు అమెరికా సప్లయి చేసిన ఆయుధాలు గ్వాటిమాలాపై

థాయ్‌లండ్‌లో కమ్యూనిస్టుల భవిష్యత్తు

బ్యాంగ్‌కాక్, జూన్ 21—థాయ్‌లండ్‌లో 10,000 మంది కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు సానుభూతిపరులు వున్నట్టు పోలీసులు తయారుచేసిన జాబితా ద్వారా తెలుస్తున్నదని థాయ్‌లెండ్ ప్రధాని మార్షల్ సంగ్రాం పేర్కొన్నారు.

దేశంలో కమ్యూనిస్టులు ఏదైనా అల్లరి ప్రారంభించగానే వీరందరినీ ఏరిపార వెయ్యగలమని ఆయన ప్రకటించారు.

దండయాత్రలో వినియోగించబడుతున్నవని ఆయన ఆరోపించాడు.

ఈ విషయంలో జోక్యం కలిగించుకొని ఈ దురాక్రమణను నివారించవలసిందిగా అఖిల అమెరికన్ శాంతి సంఘానికి తాను విజ్ఞప్తి చేశానని కూడా ఆయనవిశదంచేశాడు.

ఈ అయిదు రాజ్యాల అఖిల అమెరికన్ శాంతి సంఘాన్ని 140 లో హవానాలో జరిగిన అఖిల అమెరికన్ రిపబ్లిక్ రాజ్యాల మహాసభ నియమించింది దీనిలో అమెరికా, మెక్సికో, ఆర్జెంటీనా, బ్రాజిల్, క్యూబాలకు సభ్యత్వంకలదు

కొన్ని సంవత్సరాల క్రిందట క్యూబా, గ్వాటిమాలా, మున్నగు దేశాలనుంచి విప్లవదళాలు బయలుదేరి వెళ్ళి డొమినికన్ రిపబ్లిక్‌పై దండయాత్ర జరపడానికి ప్రయత్నించినప్పుడు ఈ శాంతిసంఘం తన పలుకుబడిని వినియోగించి కరిబియన్ ప్రాంతంలో శాంతిని పునస్థాపించింది.

"హోండూరాస్‌పై గ్వాటిమాలా యుద్ధం ప్రకటించబోదు"

న్యూయార్క్, జూన్ 20—హోండూరాస్‌పై గ్వాటిమాలా యుద్ధాన్ని ప్రకటించగలదా? అని ప్రశ్నించగా, "లేదు, దానితో స్నేహ పూర్వక సంబంధ బాంధవ్యాలను కొనసాగించడమే మా అభిమతం" మని గ్వాటిమాలా విదేశాంగ మంత్రి సీనార్ గిల్లెర్మో టోరియెల్లో నిన్న రాత్రి గ్వాటిమాలా నగరంలో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించినట్టు రేడియో వార్తలు తెల్పుతున్నవి.

ఆయన ఇంకా యిలా అన్నాడు:

"గ్వాటిమాలాపై ప్రస్తుతం జరుగుతున్న దురాక్రమణలలో నికరాగ్వాకు ప్రత్యక్ష జోక్యం కలదు.

"కాగా, అమెరికా కుత్సితోద్దేశంతో గ్వాటిమాలాపై అసంగతమైన దుష్ప్రచారాన్ని కొనసాగిస్తున్నది. గ్వాటిమాలా పోలెండ్ నుంచి ఆయుధాలను ఖరీదు చేయడమే ఇందుకు కారణం.

"అమెరికన్ ప్రజలు, మొత్తం ప్రపంచం అంతాకూడా తమను బలపరచగలరనే గ్వాటిమాలా ప్రజలు హృదయపూర్వకంగా ఆశిస్తున్నారు."

బ్రిటన్ వైఖరిలో మార్పు లేదట

లండన్, జూన్ 19—కరిబియన్ సముద్రప్రాంతంలో తనకుగల సేనలను, గ్వాటిమాలాపై ప్రస్తుతం జరుగుతున్న దండయాత్ర దృష్ట్యా, ఒకచోట నుంచి మరొకచోటికి తరలించే వుద్దేశం బ్రిటన్‌కు లేదని ఒక బ్రిటిష్ రక్షణశాఖ ఉద్యోగి నేడిక్కడ విశదం చేశాడు.

వాషింగ్టన్, జూన్ 19—గ్వాటిమాలాపై జరుగుతున్న దండయాత్ర వివరాలను అమెరికా విదేశాంగ కార్యాలయం నేడు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు నివేదించింది.

లంక పార్లమెంటులో భారతీయుల స్థానాలు

నాలుగుకాక ఆరింటిని ప్రత్యేకించాలని ఢిల్లీ సూచన

కొలంబో, జూన్ 21—సింహళం ప్రజాప్రతినిధుల సభలో, సింహళ పౌరులుగా రిజిస్టర్ చేయబడిన భారతీయ సంతతివారికి నాలుగుకాక ఆరు స్థానాలు ప్రత్యేకించవలసిందిగా లంక ప్రభుత్వాన్ని ఇండియా ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, లంక ప్రధాని మిస్టర్ డడ్లీ సేనానాయకే నిరుడు లండన్‌లో సంప్రతించుకొన్నప్పుడు భారతీయ సంతతివారికి ఆరు స్థానాలు ప్రత్యేకించాలని అంగీకరించబడిందట. నాటి సంభాషణల దృష్ట్యా నేడు ఇండియా పై సూచన చేసినట్లు తెలుస్తున్నది.

కొత్త పౌరులకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఏర్పాటు పదేండ్లు మాత్రమే అమలులో వుండడానికి ఇప్పుడు పార్లమెంటు చర్చలలో వున్న బిల్లులలో తగు నిబంధనలు చేయవలసిందిగా కూడా ఢిల్లీ సూచించినట్లు తెలియవచ్చింది.

లంక పౌరసత్వం మివ్వబడిన భారతీయులకు పార్లమెంటులో ప్రాతినిధ్య మివ్వడానికై రాజ్యాంగానికి తలపెట్టబడిన సవరణలపై ఇండియా ప్రభుత్వం తమ అభిప్రాయాలను వెల్లడించిన సందర్భంలో పై సూచనలు చేసినది. లంక ప్రభుత్వానికి ఢిల్లీ సూచనలు నేడే చేరినవని అతి విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఇండియా ఇంకా క్రింది సూచనలు చేసినదట.

(1) వంశరీత్యా లంక పౌరులైన వారు కూడా ఇండియన్, పాకిస్తానీ పౌరసత్వం చట్టంకింద లంక పౌరులుగా రిజిస్టర్ చేయబడినవారికి ప్రత్యేకించిన నియోజకవర్గాలలో పోటీచేసే హక్కు పొందివుండాలి.

(2) కొత్త పౌరుల జనాభా 250 కంటె తక్కువవున్న కారణాన సమష్టి వోటర్ల జాబితాలో చేర్చబడిన భారతీయ సంతతివారు ఆ నియోజకవర్గంలో పోటీచేయడానికి అవకాశమివ్వాలి.

(3) కొత్త పౌరులకు ఎన్ని నియోజకవర్గాలు ప్రత్యేకిస్తే సరిగా అన్ని స్థానాలే ప్రజా ప్రతినిధుల సభలో ప్రత్యేకించాలి.

(4) భారతీయ సంతతివారు సెనెట్‌కు ఎన్నుకోబడరాదనే నిబంధన చేయరాదు.

లంక భారతీయుల సమస్యా పరిష్కారం

బాధ్యత కొలంబోదేనని ఢిల్లీ వివరణ

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి)

న్యూఢిల్లీ, జూన్ 21—ఏ పౌరసత్వం ఉండని లంక భారతీయుల విషయంలో లంక ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలపై ఇండియా ప్రభుత్వం మద్రాను ప్రభుత్వంతో సంప్రతించిన మీదట తమ సమాధానాన్ని లంక ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తున్నది. ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలు అధికార రీత్యా సూచన మాత్రంగా నైనా తెలియలేదు.

తరతరాలుగా సింహళంలోనే జీవిస్తున్న భారతీయులు న్యాయంగా సింహళ జాతీయులేనని, అట్టి వారికి లంక ప్రభుత్వం ఇబ్బందులు కలుగజేయడం, ఇండో-సిలన్ ఒడంబడికకు విరుద్ధంగా ఒత్తిడి తేవడం ఇండియా ప్రభుత్వం సహించజాలదని మాత్రం ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

లంకనుంచి వచ్చే భారతీయతోట కార్మికులను తిరిగి లంకకు పంపే ఉద్దేశం ఇండియా ప్రభుత్వానికి లేదనే తోస్తున్నది.

చైనాలో ఆరు రాష్ట్రాల పరిపాలనా బాధ్యత కేంద్రంచే స్వీకరణ

హాంగ్‌కాంగ్ జూన్ 21—చైనాలోని ఆరు పెద్ద రాష్ట్రాల పరిపాలనా బాధ్యతను ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కేంద్ర ప్రభుత్వం తీసుకొన్నట్లు నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

మంచూరియా, ఉత్తర చైనా, వాయవ్య చైనా, తూర్పు చైనా, నైరుతి చైనా, మధ్య చైనా, దక్షిణరాష్ట్రాలు ఇకమీదట పెకింగ్ అజమాయిషీలో వుండగలవని ఆ ప్రకటన వివరించింది.

రాష్ట్రాల పునర్నిర్మాణ కార్యక్రమంలో చైనా రాష్ట్రాలు 30 నుంచి 28 కు తగ్గించబడినవని వీటిలో ఫార్మోజా కూడా నామకః ఉదహరించబడింది.

ఇంతవరకు కేంద్రప్రభుత్వం కంట్రోలులో వున్న 11 మునిసిపాలిటీలు రాష్ట్ర ప్రభుత్వాల జూరిస్‌డిక్షన్‌కు మార్చబడినవి.

టిబెట్‌లో స్వయంనిర్ణయాధికారం కల ఇన్నర్ మంగోలియా పరిపాలనను, పెకింగ్, టీన్‌ట్సిన్, షాంగ్‌హై మునిసిపాలిటీలను కూడా కేంద్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తెచ్చుకొనగలదని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది

చైనా శాంతికాంక్ష

ఇండియా ట్రేడ్ యూనియన్ నాయకుల ప్రశంస

హాంగ్‌కాంగ్, జూన్ 21—మే దినోత్సవాల సందర్భంగా పెకింగ్‌కు వచ్చి, అటు పిమ్మట చైనాలో పర్యటించిన ఇండియన్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు "నవచైనా అకుంఠిత దీక్షతో, సమైక్యతతో శాంతి సౌభాగ్యాల స్థాపనకు తీవ్ర కృషి సాగిస్తున్నట్లుగా ఉద్ఘాటించినా"రని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

"చైనా విదేశాలతో తమకు గల సమస్యలన్నింటిని శాంతియుతంగా పరిష్కరించడానికై కృషి చేస్తున్నదని మేము విశ్వసించాము శాంతి విధానాలలో నే చైనా కు నమ్మకం వున్నదని, నిరంకుశ విధానాలు ఎవరు అవలంబించినా నిరోధించగలదని కూడా మేము నమ్ముతున్నా"మని భారతీయ ప్రముఖులు వక్కాణించినట్లు ఆదే వార్తాసంస్థ వెల్లడించింది.

వీరు పెకింగ్‌లో జరిగిన ఆసియా ట్రేడ్ యూనియన్‌లకు భారతీయ ప్రతినిధులుగా హాజరైనారు వీరి పేర్లివి:

శ్రీయుతులు ఎన్. రాఘవేంద్రరావు (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్ సభ్యుడు), శిబీర్ రాయ్ (ఇండియా యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సభ్యుడు), వి. వి. జోషి (రాజస్థాన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి), బి. రాయ్ (అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు) ఎస్ సక్సేనా (అఖిలభారత రక్షణ ఉద్యోగుల కార్మికుల ఫెడరేషన్ అధ్యక్షుడు), వి. వి. హసీకరణ్ (ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రతినిధి).

ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం తప్పీళ్ళు

న్యూఢిల్లీ, జూన్ 21—వర్తమాన సంవత్సరంలో ఇండియాకు సహాయంగా అమెరికా ఇవ్వగోరిన పదికోట్ల 40 లక్షల డాలర్లలోను నాలుగు కోట్ల 50 లక్షల డాలర్లు ద్రవ్య రూపంలోను, నాలుగుకోట్లు గోధుమ, పత్తి, వెన్న మున్నగువాటి రూపంలోను, తక్కిన మొత్తం సాంకేతిక సహాయం రూపంలోను అందజెయ్యబడగలదని ఇండియాలోని అమెరికా రాయబారి మిస్టర్ జార్జి ఎల్లెన్ వివరించాడు.

"యు. ఎస్. న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్" అనే పత్రికకు ఆయన యిచ్చిన ఇంటర్వ్యూ పూర్తి వివరాలు యిప్పుడు తెలియవచ్చినాయి.

(ఈ ఇంటర్వ్యూ విశేషాలను కొన్నింటిని "ఆంధ్రప్రభ" లోగడనే ప్రకటించింది. —ఎడిటర్.)

"ఇండియాకు అమెరికా యింకా సహాయాన్ని కొనసాగించడం వివేకమేనా?" అన్న ప్రశ్నకు ఆయన యిలా సమాధాన మిచ్చాడు:

"పాకిస్తాన్‌కు సైనిక సహాయం చెయ్యడానికి మనం సమ్మతించినందువల్ల ఇండియాకు ఆర్థిక సహాయం కొనసాగించడం మరింత అవసరం. దీనిని విలిపివేస్తే, ఇండియాలోనే కాక, ఇతర ప్రాంతాలలోని వారు కూడా పెక్కుమందికి మనపై అపోహలు కలుగుతాయి.

"ప్రపంచ సమస్యల పరిష్కారానికి మిలిటరీ విధానాల ద్వారా పని చెయ్యడ మొక్కటే మనకు తెలుసునని వారు భావిస్తారు.

"మనకు సైనిక పాటవం వుండవలసిందే. కాని ప్రపంచంలో పరిష్కరించవలసిన ఆర్థిక, సాంఘిక సమస్యలు కూడా వున్నాయి. వాటిని మిలిటరీ విధానాల ద్వారా పరిష్కరించడం సాధ్యం కాదు."

ఏటా 20 కోట్ల డాలర్ల చొప్పున అయిదేళ్ళపాటు అమెరికా ఇండియాకు సహాయం చెయ్యాలని మాజీ అమెరికా రాయబారి మిస్టర్ ఛెస్టర్ బౌల్స్ చెప్పినమాట నిజమేనని అంగీకరిస్తూ మిస్టర్ ఎల్లెన్ యిలా పేర్కొన్నాడు:—

"భారతీయులు అంత విస్తృత సహాయాన్ని అపేక్షిస్తారని కాని, ఆమోదిస్తారని కాని నేను విశ్వసించడంలేదు. నేను వాషింగ్టన్ వెళ్ళే ముందు ప్రధాని నెహ్రూను కలిసికొని ఈ విషయమై ముచ్చటించాను. సముచితమని తోచినంత వరకు ఇండియా విదేశాల సహాయాన్ని స్వీకరిస్తుందని ఆయన అన్నారు. అంటే మీ అభిప్రాయం ఏమిటని నేను ప్రశ్నించగా, విదేశ సహాయం లేకపోతే ఇండియా మనజాలదనే స్థితికి దిగజారడం తన కిష్టంలేదని, ఇండియా తన కాళ్ళపైనే తాను నిలబడాలని, ఆయన వివరించారు.

"కామన్‌వెల్త్‌లో ఇండియా సభ్యత్వం వహించినందువల్ల బ్రిటిష్ వైదేశికనీతిపై దాని ప్రభావం కలదా?" అన్న ప్రశ్నకు ఆయన యిలా బదులు చెప్పారు:—

"కామన్‌వెల్త్‌లో ఇండియా సభ్యత్వం వహించినందుకు బ్రిటన్ హర్షిస్తున్నదని నా అభిప్రాయం. ప్రాచ్యప్రపంచంతో తనకు కల అతిప్రధానమైన ఈ అనుబంధాన్ని కోల్పోడం మంచిది కాదని అది భావించవచ్చు. ఇండియా కామన్‌వెల్త్ నుంచి వైదొలగితే, తర్వాత పాకిస్తాన్, తర్వాత సింహళం కూడా ఆ మార్గాన్నే అనుసరించవచ్చు"

"నెహ్రూను సంతృప్తి పరచడానికి బ్రిటిష్ వారు ప్రయత్నిస్తారా?" అన్న ప్రశ్నకు ఆయన యిలా అన్నారు:

"ఇది పరస్పరం జరిగే యేర్పాటు. సాధ్యమైనంతవరకు ఇండియాను సంతృప్తి పరచడానికే వారు ప్రయత్నిస్తారు. అవసరమని తోస్తేమాత్రం ఇండియా విధానాన్ని ప్రతికూలించడానికి వెనుదీయరు. మిత్రరాజ్య సమితిలో ఇండియా, బ్రిటన్‌లు అన్ని విషయాలపైన ఒకే విధంగా వోటు చెయ్యలేదు.

"ఇక పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయం అందజేసే విషయంలో బ్రిటన్ కొంత యిరకాటానపడింది ఇండియా, పాకిస్తాన్‌లు రెండూ కామన్‌వెల్త్‌లోనివే. అయినా, ఈ విషయమై ఇండియా యింతగా కలవరపడడం దేనికో తెలియడం లేదని, ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ బాహాటంగా ప్రకటించారు.

"ఇండియా పట్ల సుహృద్భావ పూర్వకమైన విధానాన్ని అమెరికా అవలంబిస్తున్నది. విదేశ వ్యవహారాల విషయంలో ఇండియా, అమెరికాల విధానాలకు వ్యత్యాసం వున్నా ఈ సద్భావంతగ్గలేదు. అభిప్రాయ భేదాలున్నా మనం స్నేహంగా వుండవచ్చు. స్వతంత్ర దేశాలన్నిటి మధ్య విదేశాంగ విధానాలలో అంతో యింతో వ్యత్యాసం వుండనే వున్నది అభిప్రాయభేదాలకు అటువంటి స్వేచ్ఛ లేకపోతే, మనకూ, సోవియెట్ రాజ్యకూటమికీ తేడా ఏ మున్నది"

కమ్యూనిస్టు రేవులలో ఆగగల నౌకలు

ఫార్మోజా, జూన్ 20—కమ్యూనిస్టు రేవులలో ఆగి వచ్చే నౌకలకు ఫార్మోజా రేవుల దేనిలోనూ నీటి సప్లయి, రీ ఫ్యూయలింగ్ సదుపాయా లివ్వబడవని నేషనలిస్టు చైనీస్ ప్రభుత్వం గత రాత్రి ప్రకటించింది.

ఫార్మోజా రేవులలో సరకులు దింపి లేదా సరకులు తీసుకొని వెళ్ళే విదేశ నౌకలు 60 రోజులలో ఏ కమ్యూనిస్టు హార్బర్‌లో నైనా ఆగితే ఇక అవి ఫార్మోజా రేవులలో ఆగే సదుపాయాన్ని ఎల్లకాలానికి పోగొట్టుకొంటవని క్రితం సంవత్సరం మే రెండవ తేదీన నేషనలిస్టు చైనీస్ ప్రభుత్వం విస్పష్టం చేసింది

గత రాత్రి చేసిన ఉత్తరువు విపరీత పరిస్థితులలో కమ్యూనిస్టు రేవులు చేరుకొనే నౌకలకు వర్తించదని ప్రభుత్వం విశదం చేసింది.

సోవియెట్ వైమానిక దినోత్సవం

మాస్కోలో వైమానికదళ ప్రదర్శనం

మాస్కో, జూన్ 20—సోవియెట్ వైమానిక దినోత్సవం సందర్భంగా నేడు యిక్కడి టుషినో విమానాశ్రయంలో సోవియెట్ వైమానికదళ బలప్రదర్శనం జరిగింది.

90 నిమిషాల సేపు జరిగిన ఈ ఉత్సవానికి ప్రధాని మాలెంకోవ్, మాస్కో పౌరులు 2,50 000 మంది, మాస్కోలోని అమెరికా, బ్రిటిష్, తదితర దేశాల రాయబారులు హాజరైనారు.

నేటి ప్రదర్శనంలో ముఖ్యవిశేషం కొత్తరకం గ్లైయిడర్ సాక్షాత్తూ పక్షివలె రెక్కలు రెపరెప లాడిస్తూ గగనపథంలో విహరించడం

మే దినోత్సవంలో తొలిసారి బహిరంగం చెయ్యబడిన నాలుగు ఇంజన్లు కల చాలా పెద్ద జెట్ బాంబర్ విమానం నేటి ప్రదర్శనంలో కూడా పాల్గొన్నది.

థాయ్‌లాండ్ మాజీమంత్రిపై కుట్రచేసినట్టు ఆరోపణ

బ్యాంగ్‌కాక్, జూన్ 21—థాయ్‌లాండ్ ప్రభుత్వం విద్యాశాఖ మాజీ డిప్యూటీమంత్రి నై ఫాంగ్ విప్లవాన్ని రెచ్చగొట్టుతున్నాడని, ఉత్తర ఇండో-చైనాలో కమ్యూనిస్టులకు సహాయంచేస్తున్నాడని ఆరోపణలు జరిగినట్టు ఇక్కడికి వార్తలు వచ్చినవి.

ఉత్తర థాయ్‌లాండ్‌లోని ఉబాల్ రాష్ట్రానికి చెందిన కోర్టులో ఫాంగ్ మీద, మరొక ఇద్దరు పార్లమెంట్ మాజీ సభ్యులపైన దావాలు దాఖలుచేయబడినవి.

లావోటియాన్స్‌లోని కమ్యూనిస్టులతో ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు కుట్రలు చేస్తున్నారని, ప్రభుత్వాన్ని కూలద్రోసి థాయ్‌లెండ్ నుంచి ఉత్తర రాష్ట్రాలను విడదీసి కొత్త రాజ్యానికి ప్రధాని కావడానికి పథకాలు వేసినాడనికూడా ఈ ఆరోపణలలో కలదు

పాలస్తీనా శాంతి పరిశీలక సంఘం

పునర్నిర్మాణానికి బ్రిటన్, అమెరికాల కృషి

జెరూసలెం, జూన్ 20—ఇజ్రాయెల్, జోర్డాన్ సరిహద్దులలో సంఘర్షణలు నివారించడంకోసం మిత్రరాజ్యసమితి యుద్ధ విరమణ సంధి పరిశీలక సంఘాన్ని పునర్నిర్మించడానికై బ్రిటన్, అమెరికాలు ప్రతిపాదనలు చేసినవి.

ఈ సంఘం అధ్యక్షుడు జెనరల్ బెన్నికె (డెన్మార్క్) స్థానే పాలస్తీనా సమస్యలు తెలిసిన ఒక బ్రిటిషర్‌ను నియమించాలనే ఒక ముఖ్య సూచనను బ్రిటన్ చేసినట్లు "జెరూసలెంపోస్టు" ఆంగ్ల పత్రిక ప్రకటించింది.

ఇజ్రాయెల్‌లో అమెరికా ఛార్జిడి ఎఫైర్స్ మిస్టర్ ఫ్రాన్సిస్ రసల్ నేడు ఇజ్రాయెల్ ప్రధాని మిస్టర్ మోషె షరెట్‌ను కలుసుకొని బ్రిటన్ చేసినటువంటి ప్రతిపాదనే చేసినట్లు తెలుస్తున్నది.

పరిశీలక సంఘ పునర్నిర్మాణంపై అమెరికా విదేశాంగ శాఖ గత వారం చర్చించినట్లు అనధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

మిస్టర్ రసెల్ వాషింగ్టన్ నుంచి గత బుధవారమే జెరూసలెంకు తిరిగి వచ్చాడు.

పర్షియా ఆర్థికాభివృద్ధి

బ్రిటన్ సహకారానికి ప్రధాని విజ్ఞప్తి

టెహరాన్, జూన్ 20—పర్షియా భవిష్యత్తు ప్రధానంగా దేశ ఆర్థికాభివృద్ధిపై ఆధారపడివున్నది. దీని సాధనలో బ్రిటన్, ఇతర దేశాలు తోడ్పడగలవని ఆశిస్తున్నానని ప్రధాని జెనరల్ జహేదీ నేడు ఇక్కడ రాయిటర్ విలేకరితో జరిపిన గోష్ఠిలో పేర్కొన్నారు.

బ్రిటన్ పూర్వరంకంటె ఇతోధికంగా సహాయం చెయ్యగలదని, ప్రత్యేకంగా పేర్కొన్నారు కూడా.

పర్షియా పెట్రోల్ వివాద పరిష్కారంపై ఆయన అభిప్రాయాలను వెల్లడించ నిరాకరించారు.

ఒకవేళ వివాదం పరిష్కారమైతే పర్షియా ఏ రాజ్యకూటమిలో చేరక తాటస్థ్యం వహించే విధానంలో మార్పు వుంటుందా? అని ప్రశ్నించగా ఈ రెండింటికీ సంబంధం లేదన్నాడు. తాటస్థ్య విధానం నిర్ణయించేది ప్రజలని ఆయన ఆ సందర్భంలో పేర్కొన్నాడు కూడా

మరొక కీలక స్థానం వియెత్‌మిన్‌ల వశం

హాంగ్‌కాంగ్, జూన్ 21—వియెత్‌మిన్ సేనలు కీలక ప్రాంతమైన వియెత్రాని ఆక్రమించుకొన్నవని నేడు వియెత్‌మిన్ రేడియో ప్రకటించింది. ఇది హనోయికి నైఋతిదిశలో 80 మైళ్ళ దూరంలో వుంది. ఇది 18వ తేదీనే వియెత్‌మిన్ సేనల వశమైందట.

రు. 17,500 సరాసరి గెలుపు

నం. 8 ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డు

నం 8 ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్ వర్డుకు ఒక్కరే ఆల్ కరెక్టు ఎంట్రీ పంపారు. అందువల్ల మొదటి బహుమతి రు 17,500/- ఆయన సరాసరి గెలిచారు.

మొదటి బహుమతిదారుని పేరు
మధుసూదన్ బాలచంద్ర సామంత్
28/4, భగీరథసదన్, శివాజీ పార్కురోడ్డు, మహిం,
బొంబాయి - 16.

ఒక తప్పు పంపిన 11 మంది పోటీదార్లు ఒక్కొక్కరు రు. 174/- ల వంతున,
రెండు తప్పులు పంపిన 66 మంది పోటీదార్లు ఒక్కొక్కరు రు 25/-ల వంతున,
మూడు తప్పులు పంపిన 359 మంది పోటీదార్లు ఒక్కొక్కరు రు 4/- ల వంతున బహుమతులను గెలుచుకొన్నారు.

(పై ఫలితములు స్క్రూటినీకి లోబడి యుండును)

నం. 9 ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డులో రు. 20,000/- గెలవండి

ముగింపు తేదీ 6-7-1954

రెండు సరికొత్త హిమగిరి శిఖరాలు

ఇండియా జట్టు కనుగొన్నదట

అలహాబాద్, జూన్ 21—హిమాలయన్ మౌంటనీరింగ్ క్లబ్ కార్యదర్శి శ్రీ ఎస్. పి. అగర్వాల్ నాయకత్వాన నెలరోజులపాటు హిమాలయ ప్రాంతాలలో అన్వేషణ సాగించిన జట్టు గంగోత్రి ప్రాంతంలో ఇదివరకు వ్యాపితు ఎక్కని మూడు కొత్త శిఖరాలను, రెండు సరోవరాలను, ఒక ఉష్ణకుండాన్ని కనుగొన్నదని తెలుస్తున్నది.

చెరి 20 వేల అడుగుల ఎత్తుగల ఈ శిఖరాలు శివలింగ్ (21,466) పర్వతానికి విరుద్ధీగాను, మేరు (21 850) పర్వతానికి ఈశాన్యంగాను వున్న తెలియని పర్వత శ్రేణిలో వున్నవట.

శ్రీ అగర్వాల్ నాయకత్వంలో వెళ్ళిన జట్టు వారు మే నెల మధ్యన అలహాబాద్ నుంచి బయలుదేరి, రిషీకేశ్ నుంచి మోటారు దారి వున్న ధరసుకు మోటారుమీద చేరి, అక్కడినుంచి 92 మైళ్ళ దూరంలో వున్న గంగానది జన్మస్థలమైన గోముఖ్ అనే స్థలానికి ఐదు రోజులలో నడచి వెళ్ళారు. 20 వేల అడుగుల వరకు ఎక్కగా కానీ వాతావరణం సరిగా లేనందున ఆ మీద ఎక్కలేక పోయారు.

తమ జట్టు గోముఖ్‌కు మైలు దూరంలో డేరా వేసి, నందా శిఖరాన్ని (1,300 అడుగులు), భృగుపతన్ శిఖరాన్ని (12,300), శివలింగ్ (21,466) కేదారీకిష్ (22,770), తూలికలకు పవిత్రమైన నందవన్ (12,300) కనుగొనడం కోసం బయలు దేరానని శ్రీ అగర్వాల్ అన్నారు.

తాము మేరు పర్వతాన్ని అనుకుని దక్షిణంగా, శివలింగ్‌కు పశ్చిమంగా వెళ్లుతుండగా, 17 వేల అడుగుల ఎత్తున రెండు పెద్ద సరోవరాలు కనుగొన్నామని, దానితర్వాత పడమరగా ఇదివరకు గుర్తించని ఉత్తర దక్షిణంగా వున్న పర్వతపంక్తి కనిపించిందని, పర్వత శిఖరాల విపరీతంగా మంచు కప్పివున్నవని, రాత్రిళ్లు చాలా చలిగా వుందని; తిరిగి వచ్చేటప్పుడు తొహరీనాగ్‌కు మైలు కిందుగా ఒక గంధక సరోవరాన్ని (వేడినీళ్ళ గుండాన్ని) చూచామని అన్నారు.

బైహోలీ పర్వతారోహణం విరమణ

ఆగ్రా, జూన్ 21—స్థానిక సెయింట్ జాన్స్ కాలేజి జంతు, కీటక శాస్త్రాచార్యుడు డాక్టర్ ఎం. ఎస్. మణి బైహోలీ శిఖరాన్ని (20602) అధిరోహించడానికి చేసిన ప్రయత్నం మానుకోబడింది. ఈ జట్టువారు 20 వేల అడుగుల ఎత్తువరకు ఎక్కిన మీదట ప్రయత్నం మానుకున్నారు.

విపరీతంగా మంచు కురవడంవల్ల, వాతావరణం సరిగా లేనందున ఈ ప్రయత్నం విఫలమైంది.

మధిరలో లైసెన్సులేని డాక్టర్ అరెస్టు

ఖమ్మంమెట్టు, జూన్ 18-మధిర తాలూకా పెదగోపవరంలో మదార్ బీ అనే ఒక ముస్లిం మహిళకు మత్తు మందిచ్చి, పెద్ద ఆపరేషన్ చేసి, తిరిగి ఆమెకు స్మృహ తెప్పించలేకపోయి. ఆమె మరణానికి కారణమైన ఒక లైసెన్సు లేని డాక్టరును మధిర పోలీసు సబిన్‌స్పెక్టర్ 18 వ తేదీన అరెస్టు చేశారు.

మదార్‌బీ ఆపరేషన్ అయిన తర్వాత త్వరగా స్మృతి తెప్పించ లేకపోయినందున మరణించింది.

నిందితుని రిమాండులో వుంచారు. మధిర మేజిస్ట్రేటు కోర్టులో ఈయనపై కేసు పెట్టారు

చిమ్మపూడిలో అగ్నిప్రమాదం

ఖమ్మంమెట్టుకు 8 మైళ్ళ దూరంలోని చిమ్మపూడి గ్రామంలో ఈ నెల 17 వ తేదీన అగ్నిప్రమాదం ఏర్పడి 60 ఇళ్లు కాలిపోయాయి. రైతుల, వ్యాపారస్తుల ఇళ్ళలోని ధాన్యమంతా కాలిపోయింది 70 వేల రూపాయలు నష్టమై వుంటుందని అందనా వేయబడింది.

మధిర తాలూకాలో రెండు దుక్కుల వర్షం

మధిర తాలూకాలో నిన్న రాత్రి దాదాపు రెండు దుక్కుల వర్షం కురిసింది. రైతులు విత్తులు చల్లడం ప్రారంభించారు.

నల్లగొండ తాలూకా మేరజన మహాసభ కార్యవర్గం

ఈ తాలూకా మేర మహాజనుల (దర్జీలు) ఈ నెల 13 వ తేదీన నల్లగొండ పట్టణంలో శ్రీ ఎద్దు నరసయ్యగారి భవనంలో డాక్టర్ ఎం. వి గుప్తగారి అధ్యక్షతన సమావేశమై తాలూకా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డాక్టర్ ఎన్. కె. రంగాగారు మేర మహాసభ లక్ష్యాలు వివరించారు. కన్వీనర్ శ్రీ గంటి రాములుగారు పలువురు సభ్యుల సందేహాలు పోగొట్టారు కార్యవర్గం కిందపేర్కొన్న విధంగా ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు:—శ్రీ గంటి రాములు; ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎన్. కె. రంగా; కార్యదర్శి: శ్రీ వాడపల్లి చిన్నపిచ్చయ్య, సంయుక్త కార్యదర్శి: శ్రీ తాళ్ళ సోమయ్య; కోశాధ్యక్షుడు: శ్రీ తెనకుంట్ల పిచ్చయ్య గార్లు.

భారత సేవక్ సమాజంలో ఉద్యోగుల సభ్యత్వానికి ప్రభుత్వం ఆమోదం

తిరుపతి, జూన్ 18 – భారత సేవక్ సమాజంలో చేరదలచిన ప్రభుత్వోద్యోగులు తమతమ శాఖాధికారులతో సంప్రతించి, అట్టి సభ్యత్వంవల్ల తమ ఉద్యోగ నియమలను నిర్వర్తించడానికి భంగం కలుగనిపక్షంలో చేరడానికి ఆంధ్రప్రభుత్వం అనుమతి యిచ్చింది.

బంజర్ల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాట్లు

ప్రతిజిల్లాలో సర్వేయర్లకు తర్ఫీదు; స్పెషల్ తాసిల్దార్లతో అదనపు సిబ్బంది ఏర్పాటు

["ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి] కర్నూలు, జూన్ 21— 13½ లక్షల ఎకరాల బంజరులను పేదలకు పంచిపెట్టాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అమలు జరిపించడానికిగాను ప్రతి జిల్లాకు 24 మందితో కూడిన సర్వేయర్ల జట్టుకు ఏడు వారాలలో తగిన తర్ఫీదు యిప్పించడానికి ఆంధ్ర ప్రభుత్వం త్వరలోనే ఉత్తరువులు జారీ చేయగలదని తెలుస్తున్నది.

బంజర్ల కేటాయింపు సమస్యలను గురించి నేటి మధ్యాహ్నం రెవిన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారు చీఫ్ సెక్రటేరియట్‌లో సమావేశపరచిన ఉన్నతాధికారులు చర్చించుకున్నారు. పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, అనంతపురం, చిత్తూరు జిల్లాల కలక్టర్లు రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు శ్రీ కె. యం. ఉన్నితన్, రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజుగార్లు: డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బంజర్లకేటాయించడానికి ప్రభుత్వంచేసిన నిర్ణయాలను అమలుజరపడంలో సర్వేయర్ల కొరత పెద్ద ప్రతిబంధకం కాగలదని ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లాకలక్టర్లు తెలియజేసినారట. దీనిపై ప్రతిజిల్లాలోను 24 మంది సర్వేయర్లకు ఏడు వారాలలో తర్ఫీదు యివ్వాలని, జిల్లాలలోని డిప్యూటీ సర్వేయర్లు ఈ తర్ఫీదును ఇవ్వాలని నిర్ణయం చేశారట ఇలా తర్ఫీదు ఇచ్చిన సర్వేయర్లను భూముల కేటాయింపు పని పూర్తి అయిన తరువాత మామూలుగా డిపార్టుమెంటులోకి తీసుకొనడం జరుగుతుంది.

సర్వేయర్ల కొరతవల్లనే ఎస్టేట్లలో సెటిల్‌మెంట్ వ్యవహారాలు త్వరితంగా పూర్తికావడం లేదని, బంజరుభూముల పంపిణీ కార్యక్రమం పూర్తి అయినతరువాత ఈ సర్వేయర్లను ఎస్టేట్లలో సెటిల్‌మెంట్ వ్యవహారాలకు వినియమించ వచ్చునని తలంచబడినదట కూడా తగినంతమంది సర్వేయర్లు లేనందునే రిటైర్ అయినవారిని, ఇతర ప్రాంతాలవారిని కూడా ప్రభుత్వం ఎస్టేట్లలో సెటిల్‌మెంటుకు నియమిస్తున్నందున, సర్వేయర్ల తర్ఫీదుకు ప్రభుత్వం ఇప్పుడు తలపెట్టిన పథకంఫలితాలు ఉభయతారకంగా వుండగలవని భావించ బడుతున్నది.

పంపిణీ ఆఫీసర్లు

ప్రభుత్వం బంజర్ల పంపిణీకి నియమించవలసిన అధికారులు, వారి మధ్య వుండవలసిన ఏర్పాట్లను గురించి కూడా ఈ సమావేశంలో తాత్కాలికంగా కొన్ని నిర్ణయాలు జరిగినవి.

తాలూకా ఆఫీసర్లందరికి (తాసీల్దార్లు; డిప్యూటీ తాసీల్దార్లు; ఇండిపెండెంట్ తాసీల్దార్లు) భూములు కేటాయించడానికి అధికారాలు ఇవ్వా లనుకున్నారట.

తాలూకా ఆఫీసర్లు చేసిన నిర్ణయాలపై రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లకు అప్పీలు చేసుకోవచ్చు ఆర్. డి ఓ. ల నిర్ణయాలపై జిల్లా కలక్టర్లకు అప్పీలు చేసుకొనే అవకాశంకూడా వుంది.

బంజర్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిచేయించడానికిగాను జిల్లా కలక్టర్లకు ప్రత్యేక సిబ్బందిని సహాయంగా ఇస్తారు కలక్టర్లకు సహాయంగా తగిన సిబ్బందితో స్పెషల్ డిప్యూటీ తాసిల్దార్లను నియమిస్తారని తెలుస్తున్నది. ఈ నియామకాలు కూడా త్వరలో పూర్తిచేస్తారు.

పంపిణీ పద్ధతి

రెండున్నర ఎకరాల మాగాణి, లేక అయిదు ఎకరాల మెట్టకు లోపు భూవసతిని కలిగివుండి, వ్యవసాయంతో బ్రతుకుతూ వుండే వారి నందరినీ "భూవసతి లేని పేదలుగా" పరిగణించాలన్న నిర్ణయం జరిగింది మాజీ- కల్లుగీతవారు, వెనుకబడిన తరగతుల వారు, చేనేతవారు కూడా వీరిలో చేరి వుంటారు.

భూవసతి లేని ప్రతి పేదవ్యక్తికి ఉచితంగా రెండున్నర ఎకరాల మాగాణిలేదా అయిదు ఎకరాల మెట్ట ఇస్తారు. ఇలా భూములు పొందే వారికి ఇతరచోట్ల వున్న భూములను కూడా లెక్కలోకి తీసుకొని, ప్రభుత్వం, నిర్ణయించిన రెండున్నర ఎకరాల మాగాణి, లేక అయిదు ఎకరాల మెట్టకు మించని భూవసతి వుండేటట్టు చూస్తారు. ఇలా భూవసతిని లెక్కగట్టడానికిగాను ఒక ఎకరా మాగాణికి రెండెకరాల మెట్ట సమానంగా పరిగణిస్తారు జాయింట్ కుటుంబంలో వుండే ఆందులో ప్రతి వాటాదారుకు వచ్చే భాగాన్ని జాయింటు కుటుంబంలో అనుభవంలోకి రాగల ఆదాయాన్ని కూడా లెక్కలోకి తీసుకొని ఒక వ్యక్తి భూవసతి లేని పేద అవునా కాదా అని నిర్ణయిస్తారు

ఇలా ప్రభుత్వం ఇస్తున్న భూమిని మూడు సంవత్సరాలలో సాగుకు తీసుకురావాలి. ఈ షరతు అమలు జరగనప్పుడు తిరిగి భూమిని స్వాధీనం చేసుకొనేహక్కు ప్రభుత్వానికి వుంటుంది. మొదటి మూడు సంవత్సరాలకు శిస్తులు వసూలు చేయరు కాని భూమి కేటాయించేనాటికే సాగులోకి వచ్చిన భూమివుంటే ఆలాంటివాటికి ఈ మినహాయింపు వుండదు ప్రభుత్వం సప్లయి చేసే నీటితో సాగు అవుతున్న భూములకు నీటి తీరువను వసూలు చేస్తారు.

ప్రభుత్వం ఇచ్చిన భూములను వంశపారంపర్యంగా అనుభవించవచ్చునే కాని అమ్ముకొనడానికి వీలులేదు. భూములు కేటాయించబడిన వ్యక్తి స్వంతంగా కాని, ఆయన కుటుంబంవారు కాని లేక వారి అజమాయిషీతో కూలీల ద్వారా కాని సాగుచేస్తూ వుండాలి: ఈ షరతులకు విరుద్ధం జరిగితే భూములను తిరిగి తీసుకొనే హక్కు ప్రభుత్వానికి వుంటుంది.

భూములను కేటాయించడానికి ముందు ప్రభుత్వక భూములను ఆక్రమించివున్న వారందరినీ తొలగించాలని తాత్కాలిక నిర్ణయం జరిగింది. ఇలా ఆక్రమణ చేసిన వారిలో భూమి పొందడానికి అర్హులైన పేదలు కూడా వుంటే, వారికి భూమి కేటాయించే విషయం అందరితో పాటు ఆలోచించ బడుతుంది.

ఏ గ్రామంలో వున్న భూములు సాధ్యమైనంతవరకు ఆయా గ్రామాల వారికే కేటాయించడానికి ప్రయత్నం జరుగుతుంది.

బంజర్ల కేటాయింపు కార్యక్రమం కొన్ని జిల్లాలలో ఒక దఫా, మరికొన్ని జిల్లాలలో మరొక దఫాగా కాకుండా అన్ని జిల్లాలలోను ఒకే దఫా ప్రారంభించబడుతుంది.

నేటి సమావేశానంతరం రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశంలో జరిగిన సూచనలతుది రూపాన్ని భూముల కేటాయింపు కార్యక్రమం ప్రారంభమయ్యేలోగానే పూర్తి చేయగలమన్నారు, రాష్ట్రంమొత్తం ఒకేదఫా ఈ కార్యక్రమం ప్రారంభం కాగలదని కూడా స్పష్టం చేశారు.

కొన్ని జిల్లాల కలెక్టర్లను మాత్రమే సమావేశానికి సంప్రతింపులకు పిలవడంలో ప్రత్యేకత ఏదీ లేదని, భూములపంపిణీలో రాగల చిక్కులు ఏవైనా వుంటే తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను పరిశీలించడంలో సలహా, సంప్రతింపులకు మాత్రమే ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశామని అన్నారు.

భూముల పంపిణీ వ్యవహారాలు పూర్తి చేయడానికి తగినంతమంది సర్వేయర్లు లేక పోవచ్చును కాని, అంతమాత్రాన పంపిణీ కార్యక్రమం ఆలస్యం కాదన్నారు. ఆరునెలలలోనే భూముల పంపిణీ పూర్తికాగలదని, అనుకోనకుండా రాగల చిక్కులు వుండే సందర్భాలలో, కొన్ని జిల్లాలలో ఈ గడువును పొడిగింపు చేయగలమని కూడా సూచించారు

కలెక్టర్ల సమావేశంలో జరిగిన సూచనలను జూలై రెండవతేదీన మంత్రివర్గం సమావేశమై పరిశీలించి తుది నిర్ణయాలు చేయగలదని తెలుస్తున్నది.

బంజర్ల పంపకం

ఉప ముఖ్యమంత్రికి విజ్ఞాపన

పొన్నూరు, జూన్ 16—బంజరుల పంపకం మామూలు రెవిన్యూ సిబ్బంది ద్వారా కాక ప్రతి జిల్లాలోను వెంటనే ప్రత్యేక రెవిన్యూ సిబ్బందిని నియమించి జరిపించాలని నిన్న చీరాలలో ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి శ్రీయుతులు ప్రగడకోటయ్య కోనరాజు అమ్మయ్యగారలు సూచించారు.

"లక్షల కొలది ఎకరాల బంజరులను ఆక్రమించి యున్న ఆక్రమణ దారుల వివరాలను సేకరించి, పంచి పట్టాలివ్వడం చాల సాధక బాధకాలతో కూడుకొన్న పని. కాబట్టి ఇందుకై ప్రత్యేకాధికారాలతో ఒక డిప్యూటీ కలెక్టరును, అవసరమగు సిబ్బందితో ప్రతి జిల్లాలో నియమించాలనీ, ఇంతవరకు "లీజు"ల పేరిట వ్యక్తుల స్వాధీనంలో వున్న వేలకొలది యకరాల బంజరులను ప్రభుత్వం స్వాధీనపర్చుకొనుటకు అవసరమైన ఆర్డినెన్సును జారీచేసి, ఆ భూములను కూడా భూవసతిలేని పేదలకు పంచాలని, అవకాశమున్న ప్రతి చోట ఒకొక్క గ్రామమునకు కనీసం 50 లేక 100 యకరాల బంజరు భూమిని పశువులు తిరగడానికి, మేయడానికి వదలివేయాలనీ, సహకార సంఘాలకు భూములను యివ్వడంలో సంఘాలకు సమష్టిగాగాక, సంఘాలలోవున్న సభ్యులకు విడివిడిగా భూములను యివ్వాలనికూడా నివేదించారు

ఈ సూచనలను ప్రభుత్వం తప్పక పరిశీలన చేస్తుందని మంత్రి సంజీవరెడ్డిగారు తెలియజేశారు.

నుంగంబాకమ్ హైస్కూల్‌లో తెలుగుసెక్షన్ రద్దుపట్ల నిరసన

మద్రాసు, జూన్ 21—నుంగంబాకమ్ రేట్‌పేయర్స్ సంఘం కార్యనిర్వాహక వర్గం వారు జూన్ 19 వ తేదీని సమావేశమై కార్పొరేషన్ హైస్కూల్‌లో కొన్ని ఫారాలలో తెలుగుసెక్షన్లు ఎత్తివేయబడినందుకు నిరసన తెలుపుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు

బడి తిరిగి తెరువబడక పూర్వమే ఒకటవ ఫారంలో తెలుగుసెక్షన్ ఎత్తివేయ బడినట్టు నోటీసు జారీచేయబడినందునే ఆ ఫారంలో తక్కువ విద్యార్థులు చేరారని కమిటీ వారు తెలిపారు ఆసెక్షన్‌ను తిరిగి కొనసాగించాలని కమిటీ వారు కమీషనర్‌ను కోరారు

డిప్యూటీ మేయర్ శ్రీ టి. వేణుగోపాలరావుగారు నేడు కమిషనర్‌ను కలుసుకొని ఆస్కూలులో తెలుగు సెక్షన్‌ను కొనసాగించవలసిన అవసరాన్ని గురించి తెలియ జేశారు.

ఆంధ్ర హైకోర్టు భవనాలు

గుంటూరులో శ్రీ సంజీవ రెడ్డిగారిచే పరిశీలన

గుంటూరు, జూన్ 20—ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారు నిన్న ఇక్కడికి వచ్చారు ఆయన గుంటూరులో శ్రీయుతులు పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ పి. కె. మోనప్ప, చీఫ్ ఇంజనీరు (బిల్డింగ్స్) జె. యం. ఫ్రెడరిక్, సూపరింటెండెంటు ఇంజనీరు (బిల్డింగ్స్) జి. వి. నరసింహారావు, జిల్లా-కలెక్టరు ఎస్. రమేశన్, జిల్లాజడ్జి వి. సత్యనారాయణరావు ప్రభృతులతో జూలై 5 వ తేదీని జరుపబడబోయే ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవాన్ని గురించి చర్చలు జరిపారు

శ్రీ సంజీవరెడ్డిగారు హైకోర్టు భవనాలను తనిఖీ చేశారు. తర్వాత ఆయన ఎక్స్‌టెన్షన్ పోలీసు ప్యారేడ్ గ్రౌండ్సును సందర్శించారు. అక్కడే జిల్లా పోలీసు సూపరింటెండెంటు కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం కోసం కొత్తగా భవనం నిర్మించదలిచారు.

పిదప ఒక ఇంటర్వ్యూలో మాజీ కల్లుగీత పనివారి సత్యాగ్రహం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, 'సత్యాగ్రహం' పవిత్రమైన ఆయుధమని, దానిని దుర్వినియోగ పరచకూడదని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

"ఇండియా అంతటినీ దృష్టిలో పెట్టుకుని మేము రామమూర్తి కమిటీ నివేదికను పరిశీలిస్తున్నాము. మద్యనిషేధానికి సంబంధించిన ప్రధాన సూత్రాలకు అనుగుణంగా వున్న కొన్ని సిఫారసులను మేము అమలు పరుస్తాము" అని శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు.

భాక్రా-నంగల్ ప్రాజెక్టులో అమెరికన్ ప్రవీణులు

పది మందిని పంపివెయ్యడానికి నిర్ణయం

న్యూఢిల్లీ జూన్ 21— భాక్రా-నంగల్ ప్రాజెక్టులో పనిచేస్తున్న పదిమంది అమెరికన్ సాంకేతిక నిపుణులను భాక్రా కంట్రోల్ బోర్డు ఉద్యోగాలనుంచి పంపివేసిందని ఇండియా ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ నేడొక ప్రకటన చేసింది.

వీరిలో కొందరి కాంట్రాక్టుల గడువు దాటిపోయింది. వాటిని తిరిగి పొడిగించడం అపేక్షణీయమని భావించలేదు. తక్కినవారిని యితర సమంజస కారణాలవల్లనే పంపివెయ్యడం జరిగింది.

వేరే ఎనిమిదిమంది ప్రవీణులు యిటీవల నియమించబడ్డారని, వీరు త్వరలోనే ఇండియాకు రానున్నారని కూడా ఈ ప్రకటనలో తెలుపబడింది.

102 మంది అమెరికన్ల కాంట్రాక్టులకు స్వస్తి చెప్పబడిందని అమెరికన్ పత్రికలలో ప్రకటించబడ్డ వార్తలను గురించి ఈ ప్రకటనలో యిలా పేర్కొనబడింది :—

"భాక్రా కంట్రోల్‌బోర్డు నిర్ణయించిన ప్రకారం ఒకేసారి 51 మందికంటె ఎక్కువగా విదేశీ సాంకేతిక నిపుణులను నియమించకూడదు.

"ఈ బోర్డు అజమాయిషీ కిందనే ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్నది. అప్పుడప్పుడు అవసరమయ్యే ప్రవీణులను గురించి బోర్డు సమీక్షిస్తూనే వుంటుంది. కేవలం అవసరమైనంత మంది సాంకేతిక నిపుణులను మాత్రమే నియమించడం బోర్డు విధానం."

మద్రాసు, జూన్ 20—నగరంలోని మురికిపేటలలో నివసించేవారిసంఖ్య నానాటికీ హెచ్చుతూనేవుందని, మద్రాసులో జీవనోపాయాన్ని చూసుకునే ఉద్దేశంతో జిల్లాల నుంచి గ్రామీణులు వలసరావడమే దీనికి కారణమని మద్రాసు హరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ వి. పరమేశ్వరన్ చెప్పారు.

నగరంలోవున్న మొత్తం 240 మురికి పేటలలో 40 పేటలలో మాత్రమే వాటిని అభివృద్ధిచేసే కార్యక్రమాన్ని కార్పొరేషన్ కొనసాగించగల్గిందనీ, మిగతా 200 మురికి పేటల అభివృద్ధికి సంబంధించిన స్కీములు ప్రస్తుతం రూపొందించబడుతున్నవనీ శ్రీ పరమేశ్వరన్ తెలిపారు.

ఆసియా రైల్వే పనివారి మహాసభ

ఇండియా కార్మిక నాయకునకు జపాన్ వారి సూచన

తిరుపత్తూరు, జూన్ 20—ఎంతో ప్రచారం చేయబడిన కార్మిక సంబంధ బాంధవ్యాల బిల్లును పూర్తిగా గాని లేదా కొంతభాగం గాని యూనియన్ ప్రభుత్వ కార్మిక శాఖవారు త్వరలో ప్రచురించడానికి నిశ్చయించారని ఇండియా రైల్వే పనివారి జాతీయ సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామి నేడిక్కడ చెప్పారు.

దేశంలోని కార్మికులలో అన్ని గ్రూపుల కంటె పెద్ద గ్రూపుగావున్న రైల్వే పనివారికి కూడా ఆ చట్టాన్ని అమలు పరచడానికి రైల్వే శాఖవారు అంగీకరించినట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు.

భవిష్యత్తులో రైల్వేలలో పారిశ్రామిక శాంతి ఏర్పడడం వచ్చే నెలలో ప్రచురించబడబోయే ఆ బిల్లులో వున్న అభ్యుదయకర సూచనలపై ఆధారపడి వుందని శ్రీ గురుస్వామి తెలిపారు.

దక్షిణ రైల్వే పనివారి యూనియన్ ఓపెన్ లైన్ బ్రాంచి వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ అంతర్జాతీయ ట్రేడ్‌యూనియన్ కేంద్ర సమాఖ్య, ప్రపంచ ట్రేడ్‌యూనియన్ సమాఖ్యల ప్రాబల్యం లేకుండా స్వేచ్ఛగా ఆసియా రైల్వే పనివారి మహాసభను ఏర్పాటు చెయ్యాలని నాల్గు లక్షల ప్రాతినిధ్యం గల జపాన్ రైల్వే పనివారి యూనియన్‌వారు ఇటీవల వ్యక్తిగతంగా తమకు విజ్ఞప్తి చేశారని వెల్లడించారు.

జాతీయ ప్రణాళిక ఋణానికి విరాళాలివ్వాలని కూడా విజ్ఞప్తి చేశారు.

జాతీయ నాటక ప్రదర్శనోత్సవం

తెలుగు నాటక సమాజాల ముందంజ

న్యూఢిల్లీ, జూన్ 21—జాతీయ ప్రదర్శనోత్సవ సంఘం వారు లోగడ యిచ్చిన 13 భాషలలో మాత్రమే ఉరుదు ఇంగ్లీషులలో కూడా నాటకాలు ప్రదర్శించే నాటక సమాజాల వారిని ఆహ్వానించడానికి నిర్ణయించారు. ఈ రెండు భాషల నాటకాలు ప్రదర్శించే సమాజాల పేర్లు అయిదవ తేదీ వరకు నమోదుచేసి తాయి.

ఇప్పటి వరకు 450 సమాజాల పేర్లు నమోదుచేసికోబడ్డాయి. అన్నిటికంటె తెలుగు నాటక ప్రదర్శనలిచ్చే సమాజాలే హెచ్చు వున్నవి. వివరాలివి:—తెలుగు 234, మరాఠీ 32, హిందీ 35, కర్ణాటక గుజరాతీ 20, బెంగాలీ 18, తమిళ ఒరియా 12, కాశ్మీరీ, పంజాబీ, మలయాళ సంస్కృతం భాషలలో నాటక ప్రదర్శన సమాజాలు పది లోపు.

సంగీత నాటక అకాడమీ అధ్వర్యాన ఢిల్లీ నాట్యసంఘంవారిచే ఈ నాటక ప్రదర్శనోత్సవం ఏర్పాటు చెయ్యబడింది.

ఈ నాటకాలన్నీ మూడు తరగతులగా విభజించబడుతాయి అవి:-జానపద నాటకాలు, సంప్రదాయ సిద్ధమైన నాటకాలు; ఆధునిక నాటకాలు.

స్పెయిన్ ప్రభుత్వం దిగుమతులను సడలించిందని ఇండియాలో ట్రేడ్ కమిషనర్ దక్షిణ భారత మండలికి తెలియజేశారు.

రు. 20,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రు. 15,000
రన్నర్స్-అప్ రు. 5,000
(మూడు, అంతకంటె తక్కువ తప్పులకు)

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 9

		జవాబులు 1	2
1	మనం ఆచరించటంలో ___ విషయమై ప్రశ్నించబడి నప్పుడు మనం సాధారణంగా పాటులు చెపుతాము.	లక్ష్యముంచని	సాహసించని
2	తన ఆశయాన్ని ___ భావించినప్పుడు అది, ప్రత్యర్థి యెడల మనం ఎక్కువ సానుభూతి చూపునట్లు చేయుట సంభవం.	ప్రయోజనకారిగా	నవ్వులాటలుగ
3	సర్వసామాన్యంగా, వాదం కోసమే వాదించే వ్యక్తులలో ఆత్మాభిమానులు తమ తప్పును అంగీకరించుటకు ___	ఇష్టపడరు	ఒప్పుకోవాలి
4	"ఏదైన ___ ఉంటాడని తలంచటంలో మనం పొరపడినట్లు తెలిసికొన్నప్పుడు మనం సాధారణంగా సంతోష విభ్రమాన్వితుల మవుతాము.	జాగరూకుడుగా	సలహావలి
5	ఋణమూని తను మీద ___ చూపించునప్పుడు అది సాధారణంగా, న్యాయబుద్ధిగల పనివాళ్లను మరింత న్యాయబుద్ధి కలవాళ్లను చేస్తుంది.	అవిశ్వాసం	అధిక విశ్వాసం
6	___ అంటే లక్ష్యంలేని వ్యక్తుల మీద మనసుకు అంతర్గతంగా మెప్పు ఉండటం సంభవం.	దాంభికులు	చీదరింపులు
7	పురుషులతో మైత్రి ___ నప్పుడు కూడ స్త్రీలు వాళ్ళమీద తఱచు చాలా విమర్శలు చేస్తుంటారు.	సంపాదింపగోరు	ఉన్నట్లు కనిపించు
8	స్త్రీ మీద పురుషుడు ఎంత ఎక్కువ లక్ష్యముంచితే అతడి ఎక్కువ ___ తెలిసికోవచ్చును.	ఆమెను బాగా	తమ మనస్సును
9	తప్పు చేసినందులకు ఒక వ్యక్తిని నిందించటంవల్ల అతడు దానికి ___ అని అనుకుంటే నిందించటానికి మనం వెనకతీయుటకు ఆలోచించటం సంభవం.	సందిగ్ధముగా ఉంటాడు	చికాకు పడతాడు
10	తమ పిల్లలు తమ్ముడు ___ చేసినప్పుడు తలిదండ్రులు తామే తఱచు నిందార్హులు.	[illegible]	నిరాశపరుటను
11	నిందలు మోసేవాడే మరియొక నిందలు మోసేవాని ___ నిజంగా మెచ్చుకోగల్గుతాడు!	ఉద్రేకాలను	కల్పనలను
12	యజమాని ఎంత ఎక్కువ పూర్వపద్ధతివాడైతే తన వ్యాపారంలో ___ ఆతడు అంత ఎక్కువ ఇబ్బందించవచ్చును.	తొందరపాటును	దుబారాను
13	యువకుడు ఎంత ఎక్కువ భావుకుడైతే తన భావిని గూర్చి అతడు అంత ఎక్కువ ___	భయపడును	కలలుగనును
14	___ ఉన్నదని దేనినైనా మనం తలచినప్పుడు సాధారణంగా మన మాలాగే చెప్పెదము.	ఆవేశంగా	ఉల్లాసకరంగా
15	ఏదీ పట్టించుకోని వ్యక్తులు ___ తఱచు ఎక్కువ ప్రాముఖ్య మివ్వరు.	కలహాలకు	ప్రతిజ్ఞలకు
16	తన పని చేయుటానికి ___ బయపలనినవాడు ఎప్పటికాని మంచి పనివాడు కాడు.	తిట్టు	బుజ్జగింపు
17	ఇతరుల ___ విషయంలో విసుగు చెందటమనేది తఱచు ఎంత సులభం!	బిడియం	తంత్రం
18	___ పద్ధతిలో హెచ్చింపు కొరకు విజ్ఞప్తి చేయబడి నప్పుడు, దానిని యజమాని త్రోసిపుచ్చునట్లు చేయుట జరగాముండును.	దేవురించే	కృత్రిమమైన

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రి రుసుము	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం	-/8/-	-/8/-	-/8/-	-/8/-	ఉచితం
1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

ప్రశ్నల నంబర్లు

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆసమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల నడబడుకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2లో వున్నయెడల, ప్రశ్నల నుబడికు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగావ్రాసి పంపవచ్చును

ముగింపు తేది
6-7-54 శనివారము
సా. 4 గం.లు లోకల్ ఎంట్రీపెట్టెల్లో వేయడానికి
సా. 6 గం.లు పోస్టులోపంపే ఎంట్రీలకు

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 9, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు మద్రాసు 2" అడ్రెసుకుపంపవలెను.

ప్రవేశ రుసుములు:
ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు స్క్వేర్‌వర్డ్సునగదురశీదులు,లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ 10-7-54 ఆంధ్రప్రభ- దినమణిలోను, 10-7-54 జనసత్తలోను ప్రకటింపబడును. బహుమతుల జాబితా ఆంధ్రప్రభ పత్రిక-వార పత్రికలో 4-8-54 తేదీ నాడున్నూ, జనసత్త వారి పత్రిక లో 1-8-54 తేదీ నాడున్నూ, దినమణి కదిర్ లో 8-8-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 9

నేను దీనితో

ఈ పోటీలో పాల్గొనడంలో పొటి షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర్ తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను.

పోస్టల్ ఆర్డరు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డ్సు నగదు రశీదులు } నెం——

రు.——విలువగలవి జతపరచి పంపుచున్నాను

పేరు: శ్రీ / శ్రీమతి / మిస్ ......

ఇంటిపేరు

చిరునామా ——

పై ముద్రించిన "క్లూస్" ఇంగ్లీషు స్క్వేర్ పజిలునుండి తర్జుమా చేయబడినవి. ఇంగ్లీషు క్లూసులోవున్న భావాన్ని భాషాంతరీకరణంలో వ్యక్తీకరించడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నించబడింది.

క్రీడా లోకం

వింబుల్డన్ పోటీల ప్రారంభం

ఇండియా ఆటగాండ్ర గెలుపు

వింబుల్డన్, జూన్ 21—68 వ వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు నేడు ఇక్కడ ఆల్ ఇంగ్లండ్ క్లబ్ గ్రౌండ్స్‌లో ప్రారంభమైనవి.

మొదటి రోజు పోటీలలో ఆశ్చర్యకరమైన విజయాలేవీ లేవు.

ఇండియా ఆటగాండ్రు ముగ్గురూ తొలి పట్టపు పోటీలలో విజయమొందారు.

నరేష్‌కుమార్, వి. రాబిన్‌సన్‌ను (ఆస్ట్రేలియా) 6-0, 6-0, 6-3 గేములతో ఓడించగా, ఆర్. కృష్ణన్, జి గారెట్‌పై (అమెరికా) 6-3, 6-3, 6-2 గేములతో విజయం సాధించాడు. నరేంద్రనాథ్, ఆర్. హోవేపై (ఆస్ట్రేలియా) అతి కష్టంపై గెలుపొందాడు. స్కోరు 4-6, 3-6, 6-3, 6-4, 6-2 గేములు.

చెన్నపురి టెన్నిస్ అభిమానులకు పరిచితుడైన జె. ఆర్కిన్‌స్టాల్ (ఆస్ట్రేలియా) ఈజిప్టు ఆటగాడు డ్రాబ్నీచే 3-6, 3-6, 3-6 గేముల ప్రకారం ఓడించబడినాడు.

ఇటీవల మద్రాసు సందర్శించిన స్వీడిష్ ఆటగాడు ఎస్. స్టాకెన్‌బర్గ్ బ్రెజిల్ ప్రతినిధి ఆర్. మోరీరాను 6-1, 6-1, 6-4 గేములలో ఓడించగా, రోజ్ (ఆస్ట్రేలియా) చెన్నపురి పౌరులకు చిరపరిచితుడైన ఏ. మొట్రామ్‌పై (బ్రిటన్) 6-1, 6-2, 6-3 గేములతో విజయం సాధించాడు.

లోగడ మద్రాసు సందర్శించిన అమెరికా ఆటగాడు బి. వార్ పూర్ఫీస్‌ను పోలెండ్ ప్రతినిధి ట్లాజిన్‌స్కీ 6-2, 9-7, 8-6 గేములతో ఓడించాడు.

ఇప్పటి వింబుల్డన్ ఛాంపియన్ విక్ సీక్సాస్ (అమెరికా), జి. కాస్ పై (బ్రిటన్) 6-1, 6-0 6-1 గేములతో విజయమొందగా ఈ యేటి ఛాంపియన్‌షిప్ సాధించగలడని ఆశించబడుతున్న టానీ ట్రాబర్ట్ (అమెరికా) బ్రిటిష్ ఆటగాడు పి. ఫూలర్‌ను 6-0, 6-2 6-2 గేములతో విరమింపజేశాడు.

దక్షిణ భారతీయులకు సుపరిచితుడైన ఎల్. బెర్గిలిన్ (స్వీడెన్), పి. గ్విమరేస్‌పై (బ్రెజిల్) 6-1, 6-2, 6-1 గేములతో గెలుపొందారు.

రేపల్లె బాడ్మింటన్ టోర్నమెంటు

తెనాలి జట్టు విజయం

రేపల్లె, జూన్ 19—రేపల్లె తాలూకా ఆంధ్ర రత్న మెమోరియల్ క్లబ్‌వారి యాజమాన్యాన ఇచ్చట వారంరోజులనుంచి జరుగుచున్న బాడ్‌మింటెన్ పోటీలు నిన్నటితో పూర్తి అయినవి. పోటీలలో గెలుపొందిన వారిని సన్మానించడానికి జరిగిన సభకు శ్రీ పరుచూరు బలరామయ్యగారు అధ్యక్షత వహించారు, క్లబ్ కార్యదర్శి శ్రీ పి. చలపతిరాయ శర్మగారు యీ పోటీలకై జరిగిన కృషిని వివరించారు. పోటీలలో ఫైన్స్‌లో గెలుపొందినఫైవ్ ఫ్రండ్స్ (తెనాలి) రన్నర్సు తాలూకాక్లబ్ ఏ. (రేపల్లె) డబుల్సు విన్నర్సు తాలూకా క్లబ్ జట్లకు అధ్యక్షుని కోరికపై ఆంధ్రదేశ బ్యాడ్‌మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సీతారామశాస్త్రిగారు రజతపాత్రలను విజయులకుబహూకరించారు. (మ. వి).

మైలు పరుగు

బానిస్టర్ రికార్డు అధిగమనం

టుర్కు (ఫిన్లాండ్), జూన్ 21—ఇటీవల లండన్‌లో ఒక మైలును మూడు నిమిషాల 59.4 సెకండులలో పరుగిడి చరిత్ర సృష్టించిన బ్రిటిష్ వ్యాయామ ప్రవీణుడు బానిస్టర్‌ను నేడు జ్యా లాన్‌డీ అనే ఆస్ట్రేలియన్ మించగలిగాడు.

లాన్‌డీ నేడిక్కడ ఒక నిమిషాల క్రీడోత్సవంలో పాల్గొంటూ మైలు దూరాన్ని 3 58 సెకండులలో పరుగిడాడు ఇది కొత్త ప్రపంచ రికార్డు.

నాటింగ్‌హామ్ క్రికెట్ పోటీ

పాకిస్థాన్ పైచేయి

నాటింగ్‌హామ్, జూన్ 21—పాకిస్తాన్, నాటింగ్‌హామ్‌షైర్‌ జట్ల గత శనివారంనాడు ఇక్కడ ప్రారంభమైన మూడురోజుల క్రికెట్ పోటీలో నేటి (ఆట రెండవ రోజున) సాయంకాలానికి స్కోరు యిలా వుంది:

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్—373 (ఇమ్తియాజ్ అహమ్మద్ 81, వాకర్ 91 పరుగులకు నాలుగు వికెట్లు).

నాటింగ్‌హామ్‌షైర్: మొదటి ఇన్నింగ్స్—155 (వాకర్ 61; ఫజల్ మహమ్మద్ 66 పరుగులకు ఎనిమిది వికెట్లు); రెండవ ఇన్నింగ్స్—రెండు వికెట్లకు 40 పరుగులు.

(క్లే—(24) మార్టిన్—(3) బ్యాట్ చేస్తున్నారు)

(8 వ కాలం తరువాయి)

వార్తలు, ఉదితచారి ముచ్చటలు: 8-0 పుస్తక సమీక్ష (హిం). 8-15 ఎస్. ఎ. మహద్కర్ 8-30 (స్టూ రి); 9-0 (ఆం. ఉ. వా), బాల్యవివాహం: నాటిక—రచన: గాత్రం రుక్మిణీనాథశాస్త్రి; 10-0 టి న (వీ); 10-30 ప్రసార సమాప్తి.

దేశముఖ్ దంపతులు నెల్లూరులోని అనాధ శరణాలయాన్ని సందర్శించిన సందర్భంలో తీసిన ఫోటో

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో మునిసిపాలిటీలకు సహాయం

సంభవమని ఇండియా ఆర్థిక మంత్రి సూచన

నెల్లూరు, కావలి పట్టణాలలో దేశముఖ్ దంపతులకు ఘనస్వాగత, సన్మానాలు

నెల్లూరు, జూన్ 21—నిన్న సాయంత్రము స్థానిక మున్సిపల్ కౌన్సిల్‌వారు భారత ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, వారి సతీమణి, కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘాధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌గార్లకు పౌర సన్మానం జరిపారు.

సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ చింతామణి దేశ్‌ముఖ్‌గారు మున్సిపాల్టీలలోని మంచినీటి సరఫరా, డ్రెయినేజీ, ప్రజారోగ్యం సమస్యల పరిష్కారానికిగాను రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ మొత్తం కేటాయించబడగలదని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు.

శ్రీ దేశముఖ్ ఇంకా యిలా అన్నారు:

"పంచవర్ష ప్రణాళిక రూపొందించడంలోనే ప్రజాసంక్షేమ కార్యనిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. అంతేగాక మీరు పేర్కొన్నటువంటి స్థానిక అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం ద్రవ్యసహాయానికి కూడా రాజ్యాంగ రీత్యా తగు యేర్పాట్లు చేయబడినవి. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ ఈ సమస్యలను గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నది ప్రత్యేకంగా కొంత సిబ్బందిని యేర్పాటు చేయవలెనని కూడా సంకల్పించింది"

"కాని మునిసిపాలిటీలకు కేంద్రప్రభుత్వం సరాసరి ద్రవ్యసహాయం చేయడానికి వీలులేదు. మీ సంస్థలు రాష్ట్రప్రభుత్వ ఆజ్ఞాయుక్తి క్రింద వున్నవి. కాబట్టి కేంద్రప్రభుత్వం యివ్వదలచిన ద్రవ్యాన్ని రాష్ట్రప్రభుత్వానికి అందచేస్తుంది వారు మునిసిపాలిటీల అవసరాలనుబట్టి ఆ పైకం మంజూరు చేస్తారు. ప్రథమ పంచవర్షప్రణాళిక కాలంలోనే అన్ని మున్సిపాలిటీల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లేకపోయినప్పటికీ రెండవ ప్రణాళిక క్రింద అట్టి అవకాశాలు హెచ్చుగా వుండగలవని భావిస్తున్నాను."

శ్రీమతి దుర్గాబాయిగారు ప్రసంగిస్తూ, "సాంఘిక సంక్షేమసంస్థల విషయంలో కూడా ఈ మున్సిపాలిటీ శ్రద్ధ వహించినందుకు సంతోషం వెలిబుచ్చారు. కాని, నేటి నిబంధనల ననుసరించి స్థానికసంస్థలు లేక రాష్ట్రప్రభుత్వాలు నిర్వహించే సంస్థలకు ద్రవ్య సహాయం చేయడానికి అవకాశం లేదన్నారు. బాలనేరస్థుల మందిరం నిర్మించడానికి పూనుకొన్నందుకు మున్సిపాలిటీని అభినందించారు. నేటి నిబంధనలను సవరించి, స్థానికసంస్థల యాజమాన్యం క్రింద గల సాంఘిక సంక్షేమ కేంద్రాలకు కూడా ద్రవ్య సహాయం చేయాలని రెండవ పంచవర్ష ప్రణాళికలోనైనా తగు అవకాశం కల్పించబడగలదని ఆశిస్తున్నామని శ్రీమతి దుర్గాబాయ్‌గారన్నారు.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు సన్మానపత్రం సమర్పిస్తూ, దేశముఖ్ దంపతుల సేవలను ప్రశంసించారు, శ్రీమతి దుర్గాబాయ్‌గారిని ఆంధ్రా ఝాన్సీరాణిగా పేర్కొంటూ ఆమె సాంఘిక సేవ అద్వితీయమని చెప్పారు.

మునిసిపాలిటీచే నిర్వహించ బడుతున్న సాంఘిక సంక్షేమ కేంద్రాలు, విద్య, ప్రజారోగ్యం విషయాలు- వారి కృషిని వివరిస్తూ, పట్టణంలో మంచినీటిసరఫరా విస్తృతం చేయవలసివున్నదని, ప్రధాన భాగాలను మరామత్తు చేయవలసి వున్నదని, డ్రెయినేజి వసతులు సమకూర్చవలసి వున్నదని పేర్కొన్నారు ఇవిగాక ప్రజారోగ్య శాఖ సిబ్బంది నిమిత్తం 50 గృహాలు, భిక్షుక నివారణ కేంద్రం, బాల నేరస్థుల మందిరం నిర్మించడానికి సంకల్పించి వున్నారు కాబట్టి, ఈ ప్రణాళికలకు అవసరమైన ద్రవ్య సహాయం రెండవ పంచవర్ష ప్రణాళిక క్రిందనైనా లభించేటట్లు చేయవలసిందిగా కోరారు

కుమారి మేరీనాయుడుగారు వందన సమర్పణచేస్తూ, దేశ్‌ముఖ్ దంపతులను కూతురు, అల్లుడుగా పరిగణిస్తున్నామని అన్నారు. ఇందుకు నిదర్శనంగా పురపాలక సంఘ కార్యాలయంలో ఆహ్వానితులను వందన, పుష్ప, శీతలపానీయాలతో సత్కరించడమే గాక, హైందవ సాంప్రదాయాన్ని అనుసరించి కొత్తగా వివాహం చేసుకొన్న దంపతులను సత్కరించినట్లు శ్రీ దేశ్‌ముఖ్‌గారికి సరిగ అంచుధోవతి, ఉత్తరీయం, శ్రీమతి దుర్గాబాయ్‌గారికి చీరె, రవికె, కుంకుమబరిణె మున్సిపాల్టీ వారు బహూకరించారు,

పౌరసన్మానానికి పూర్వం రహదారీ బంగాలో శ్రీ దేశ్‌ముఖ్‌గారు స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు సమర్పించిన మెమోరాండాలు స్వీకరించారు. తర్వాత జిల్లా ప్లానింగ్ బోర్డు సభ్యులను కలుసుకొన్నారు.

ఆదే సమయంలో శ్రీమతి దుర్గాబాయ్‌గారు స్థానిక సంఘ సేవకుల సమావేశంలో ప్రసంగిస్తూ, దేశంలో జరుగుతున్న సాంఘిక సేవను సమీక్ష చేశారు. తర్వాత పంచవర్ష ప్రణాళిక క్రింద సాంఘిక సంక్షేమ కార్యకలాపములకు 500 కోట్ల రూపాయలు కేటాయించబడడం దేశాభ్యుదయానికి సూచన అన్నారు. త్వరలో కేంద్ర సంఘం రాష్ట్రశాఖలు నెలకొల్పబడగలవని, వాటి ద్వారా ఇకముందు ఈ కార్యక్రమం కొనసాగించబడగలదని చెప్పారు. కేంద్ర సంస్థకు సంబంధించిన ప్రణాళికలన్నీ ప్రజాభ్యుదయానికి ఉద్దేశింపబడినవని, ఆ సంస్థ సహాయం పొందడంలోను, స్థానిక ప్రణాళికలు రూపొందించడంలోను ప్రజలు ముందుకు రావలెనని ఉద్బోధించారు. ఈ విషయముల విపుల ప్రచారమునకు సమాచార కేంద్రములు, పరిశీలనా మందిరములు నెలకొల్పవలెనని సూచిస్తూ, గ్రామాభ్యుదయ ప్రణాళికల నిర్వహణలోకూడా పాల్గొనవలెనని విజ్ఞప్తిచేశారు.

కావలిలో సన్మానం

పిమ్మట దేశ్‌ముఖ్ దంపతులు కావలి వెళ్ళారు. అచ్చట 'విశ్వోదయ' యాజమాన్యాన ప్రారంభింప బడనున్న లలితకళల కేంద్రానికి, బాలికోన్నత పాఠశాలకు శంకుస్థాపన చేశారు. పై రెండు సంస్థలు నేటి కావలి కాలేజీ ఆవరణలో, వదాన్య శేఖరుల భూరి విరాళాలతో నిర్మింపబడనున్నవి.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. సీత, అనసూయ సోదరీమణుల ప్రార్థనతో, "విశ్వోదయ" కార్యదర్శి శ్రీ డి. రామచంద్రారెడ్డిగారి స్వాగత వచనాలతో సభ ప్రారంభించబడింది.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యం. రామానుజరావు నాయుడుగారు "విశ్వోదయ" లక్ష్యాలు విశదీకరించి, కళాశాల పుట్టు పూర్వోత్తరాలు తెలియజేశారు. ఈ శంకుస్థాపన సందర్భంలో మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్‌గారు పంపిన సందేశంలో, రసికోత్తముడైన శ్రీ చింతామణి దేశముఖ్‌గారు పునాది వేయడం శుభ సూచకమని, జ్ఞానోదయం, రసోదయం కలుగగలిది విశ్వోదయము అనంభవమని, నూతన సంస్థ జయప్రదంగా కొనసాగవలెనని శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు కూడా శుభసందేశం పంపారు.

శ్రీ దేశముఖ్‌గారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"ఈ 'విశ్వోదయ' కార్య నిర్వాహకుల నిర్మాణాత్మక కృషి గమనించిన మీదట దేశంలో కన్పడుతున్న అనేక చిక్కులకు ఒక పరిష్కార మార్గం గోచరిస్తున్నది. నాకు ప్రతి చోటా వినేదికలు, విజ్ఞప్తులు సమర్పించారు. వాటిలో పేర్కొన్న సమస్యల తీవ్రత నా మనస్సులో గట్టిగా నాటుకొన్నది కాని, వాటి పరిష్కారం కేవలం ప్రభుత్వం వల్లనే సాధ్యపడదు ప్రభుత్వానికిగల ఆర్థిక వసతులు పరిమితములై వున్నవి. కాబట్టి ప్రజలే పరిష్కార మార్గం ఆలోచించాలి. ఈ విధంగా తమ మిగులు సంపదను ప్రజా బాహుళ్య క్షేమం కొరకు వినియోగించడం ద్వారా మన సమష్టి లక్ష్యాన్ని సులభంగా సాధించగలము.

"ఈ కళాశాల విద్యార్థులు సాంఘిక సేవ పట్ల ఆసక్తి, శ్రద్ధ కలగడం సంతోషకరమైన విషయం. మానవ జీవిత ప్రాథమిక లక్ష్యం పట్ల శ్రద్ధ వహించినందుకువిశ్వోదయ సంస్థాపకులు అభినందనీయులు స్వతంత్ర భారతావనిలోని విద్యార్థుల్లో నానాటికీ సైన్య కోర్సుల పట్ల అభిలాష మెండవుతున్నది ఇది ఒక విధంగా మంచిదేమో కాని, ఉత్తమ పౌరులుగా వర్ధిల్లుటకు అవకాశము సన్నగిల్లుతున్నదని నా అభిప్రాయం. ఏ విద్యా ప్రణాళికలోనైనా సాంఘిక. సమష్టి సంక్షేమ బాధ్యతలు గుర్తింపబడనిచో దానివల్ల ప్రమాదం వాటిల్లగలదు. అందువల్లనే సెకండరీ విద్యా పరిశీలన సంఘంవారు బహుళ ప్రయోజనం గల ఉన్నత పాఠశాలల స్థాపనకు సిఫార్సు చేశారు

"మీ 'విశ్వోదయ'మునకు జ్ఞానోదయం, రసోదయం అవసరమని ప్రధాన న్యాయమూర్తిగారు పేర్కొన్నారు. నేను శీలోదయం కూడా అవసరమని భావిస్తున్నాను. లలితకళల కేంద్రాన్ని స్థాపించ బూనుకొన్నందులకు మిమ్ములను అభినందిస్తున్నాను."

"నిరుద్యోగ సమస్యను గురించి ప్రభుత్వం పట్టుదలతో కృషిచేస్తున్నది. రెండవ పంచవర్ష ప్రణాళికలో దీని పరిష్కార మార్గాలు హెచ్చుగా వుండగలవు. మీ సంస్థ జయప్రదంగా కొనసాగవలెనని ఆశిస్తున్నాను."

శ్రీమతి దుర్గాబాయిగారు మాట్లాడుతూ సత్కార్యములు, సదుద్దేశపూరిత ప్రణాళికలు ధనాభావంచే కుంటుబడవనుటకు ఈ విశ్వోదయ సంస్థ ప్రబల తార్కాణమని అన్నారు

"బాలికలకు హైస్కూలులోనే భావి జీవితానికి ఉపయుక్తమైన విధంగా కొన్ని కళలు నేర్పించడం అవసరం. ఈ క్రొత్త హైస్కూలు అట్టి విధానం అనుసరించగలదని, అచిరకాలంలో యీ విశ్వోదయ సంస్థ విశ్వకళా పరిషత్తుగా మారగలదని ఆశిస్తున్నాను"

తర్వాత దేశముఖ్ దంపతులకు, ఆహ్వానితులకు విందు చేయబడింది.

'జులై 5 వ తేదీని సెలవుగా ప్రకటించాలి'

ఏలూరు న్యాయవాదుల అభ్యర్థన

ఏలూరు, జూన్ 22—ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం జరిగే రోజును సెలవుగా ప్రభుత్వం ప్రకటించి, ఈ ఉత్సవానికి ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి న్యాయవాదులు హాజరుకావడానికి అవకాశం కల్పించాలని ఏలూరు న్యాయవాది సంఘం తీర్మానించింది.

"గీత పనివారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించాలి"

మంగళగిరి, జూన్ 18—మంగళగిరి ఫిర్కా కల్లుగీత పనివారల మహాసభ శ్రీ పి. సుబ్బారావుగారి అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగింది. సభకు సుమారు 250 మంది ప్రతినిధులు హాజరైనారు. సభలో కల్లుగీత పనివారల కష్టనిష్టురాలను గురించి సత్యాగ్రహ వివరాలను గురించి శ్రీ దాసరి పూర్ణచంద్రరావుగారు ఉపన్యసించారు. తదుపరి శ్రీ నంది ప్రకాశరావు, శ్రీ కోనూరు అంజయ్యగార్లు మాట్లాడారు.

సత్యాగ్రహం ఉద్ధృతం గాకముందే రామమూర్తి కమిటీ నివేదికను అమలు జరుపుట ద్వారా గీత పనివారికి వృత్తులు కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

సత్యాగ్రహులను నేరస్థ ఖైదీలుగా కాక రాజకీయ బందీలుగా చూడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

బారువలో అయిదుగురి సత్యాగ్రహుల అరెస్టు

బారువ, జూన్ 17—శ్రీ అనంగి రామన్నగారి నాయకత్వాన టి పాపయ్య, టి. ఆదెయ్య, గొర్లు తాతయ్య, టి. చిన్న కనకయ్యగార్లు 17 వ తేదీని శ్రీకాకుళం జిల్లా బారువలో సత్యాగ్రహంచేసి ఈతచెట్లు గీశారు. సత్యాగ్రహానికి ముందు పెద్ద ఊరేగింపు జరిగింది.

జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్, సోంపేట పోలీసు సబిన్‌స్పెక్టర్ సత్యాగ్రహులను అరెస్టుచేసి వీరిపై కేసు పెట్టారు.

కేసు విచారణ జరుగుతున్నది.

"మరొక మెడికల్ కాలేజీ అవసరం"

విశాఖపట్నం మహాసభ అధ్యక్షులు డాక్టర్ సుందరరామరెడ్డిగారి హెచ్చరిక

విశాఖపట్నం, జూన్ 19—

రాయలసీమలో ఒక మెడికల్ కాలేజీని నెలకొల్పవలసిన అవసరం కలదని నేడు అఖిల భారత వైద్య సంఘం ఆంధ్రశాఖ 20 వ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ డాక్టర్ ఇ. సుందరరామరెడ్డిగారు ఉద్ఘాటించారు.

కనీసం 5,000 మంది ప్రజలకు ఒక డాక్టరు చొప్పున అయినా వుండవలసివున్నదని, ఆ లెక్కన మన గ్రామాలకు 3,000 మంది డాక్టర్లు కావలసివుంటారని, ఇప్పుడు 8, 9 వందలమంది కంటె ఎక్కువమంది డాక్టర్లు మనకు లేరని డాక్టర్ సుందరరామరెడ్డిగారన్నారు. అదనంగా వైద్యకళాశాలలను నెలకొల్పడం ద్వారా ఈ డాక్టర్ల కొరత తీర్చబడవలసి వున్నదన్నారు.

ఆంధ్ర మెడికల్ కాలేజీ ఆవరణలో జరిగిన ఈ సమావేశానికి గవర్నర్ శ్రీ త్రివేదీ ప్రారంభోత్సవం చేశారు.

కొత్త హెల్త్‌అసిస్టెంట్ల శిక్షణప్రతిపాదనను గురించి చెపుతూ, సరియైన పర్యవేక్షణ వుండని, గ్రామసీమలలో అట్టివారిని నియమించడం మంచిది కాదని డాక్టర్ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలోని ఆసుపత్రులలో మంచాల సంఖ్యను రెట్టింపు చెయ్యవలసి వున్నదని ఆయన అన్నారు. ఆసుపత్రులు వుండడం మీద, వాటిలో వీలైనంత ఎక్కువగా మంచాలు వుండడం మీద ఆధునిక వైద్యసహాయం ఆధారపడి వుంటుందని చెబుతూ, మనకు ఆసుపత్రులే తక్కువగా వున్నాయని అవైనా సరిగా నిర్వహించబడడం లేదని ఆయన అన్నారు. ఒకటి, రెండు మినహాయిస్తే, తక్కిన జిల్లా హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రులలో 250 మంచాలు చొప్పున కూడ లేవని ఆయన అన్నారు, ఈ ఆసుపత్రులలో ఒక దానిలోను ప్రత్యేక చికిత్సలు లేవన్నారు ఔషధ, శస్త్ర చికిత్సలు రెంటికీ ఒకే సివిల్ సర్జను వుంటున్నాడన్నారు, ఈ ఆసుపత్రులలో సిబ్బందికూడా చాలినంతమంది లేరు ఆసుపత్రులు క్రిక్కిరిసి వుంటున్నాయి మంచాల సౌకర్యం చాలక రోగులు బాధలు పడుతున్నారన్నారు.

ప్రతి జిల్లా ప్రధాన ఆసుపత్రిలోను-ఔషధ, శస్త్రచికిత్సలకు చెందిన ప్రతి శాఖలోను స్పెషలిస్టులు (ఆయా శాఖలలో ప్రత్యేక పరిశ్రమ చేసినవారు) నియమించబడాలని, ఇలా నియమించడానికి ప్రభుత్వానికి డబ్బు లేకపోతే, గౌరవ వేతనంపై ప్రైవేటు డాక్టర్లు నియమించబడాలని ఆయన సూచించారు. మన రాష్ట్రం మొత్తంమీద అన్ని ఆసుపత్రులలోను కలిపి 4,000 మంచాలకంటె ఎక్కువలేవని, అనగా 5,000 మంది ప్రజలకు ఒక మంచం చొప్పున కలదని, ఇది చాలదని ఆయన పేర్కొన్నారు.

రిఫ్రెషర్‌కోర్సుల ప్రాధాన్యతను గురించి వక్కాణిస్తూ, గ్రామాలలోని డాక్టర్లకు ఆధునిక చికిత్సాపద్ధతులతో నిత్యం పరిచయం కలిగిస్తూ వుండడానికి ఈ పద్ధతి తోడ్పడుతుందని ఆయన అన్నారు,

నర్సింగులో డిగ్రీకోర్సును ప్రవేశపెట్టాలని డాక్టర్ రెడ్డి కోరారు. విద్యాసంస్థలలో వైద్య పరిశీలన నిర్బంధంగా జరిగే పద్ధతి అనుసరించబడాలన్నారు. నీరు, గృహవసతి, ఆహారంవంటి ప్రాథమికావసరాల విషయంలోనే తగినంత శ్రద్ధ చూపబడడం లేదని, ఈ విషయాలలో శ్రద్ధ తీసుకోబడితే ఆరోగ్యం ప్రమాణం పెరగగలదని ఆయన అన్నారు సమాజం ఆరోగ్యవంతంగా వుండాలంటే ప్రజల గృహవసతి పరిశుద్ధంగా వుండేటట్లు జాగ్రత్త తీసుకోవాలన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ ఎమ్. వి కృష్ణారావుగారు, అంతకుముందు గవర్నరుకు, అధ్యక్షునికి, ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, వైద్యంలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సు సౌకర్యాలను విశాఖపట్నం మెడికల్ కాలేజీలోనే ప్రస్తుతానికి కేంద్రీకరించాలని కోరారు. టి. బి. శానిటోరియం, ఒక రేడియాలాజికల్ సంస్థ, ఒక నర్సు కాలేజీ కూడ నెలకొల్పబడాలన్నారు.

వైద్య పరిశోధన ప్రాధాన్యత గురించి వక్కాణిస్తూ, పరిశోధన వాతావరణంలోనే వైద్యవిద్య బోధించడం జరగాలని డాక్టర్ కృష్ణారావుగారు అన్నారు. మన మెడికల్ కాలేజీలలో ఇప్పుడు పరిశోధనకు సౌకర్యాలు లేవనీ, సిబ్బంది తీరికలేకుండా పని చేస్తున్నారని, జీతాలు చాలడంలేదని, ఈ సౌకర్యాలన్నీ కలిగించబడుతూ, ఉపాధ్యాయులైన డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చెయ్యగూడదని నిషేధించడం మంచిదని ఆయన అన్నారు.

విశాఖపట్నం మెడికల్‌కాలేజీలో పేథాలజీ హిస్టరీ ఆఫ్ మెడిసిన్ శాఖలను ఉన్నత స్థాయికిపెంచే ప్రతిపాదనలు కొంతకాలంక్రితం ఇండియాప్రభుత్వ ప్రణాళికక్రింద చేయబడ్డాయని, ఆ ప్రతిపాదనలు తర్వాత ఏమైపోయాయో ఎవరికీ తెలియలేదని ఆయన అన్నారు. ఇప్పుడు ఈ రెండు విషయాలనైనా మన రాష్ట్రప్రభుత్వంచే బట్టాలన్నారు.

గ్రామాలలో వైద్య సౌకర్యాలు కలిగించే విధానం విస్తరింప జెయ్యవలసిన అవసరం చాల కలదని డాక్టర్ కృష్ణారావు అన్నారు అందుకు తగిన పనకులు, అవకాశాలు కలిగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామసేవకు డాక్టర్లు ఆకర్షించబడా లన్నారు రోడ్లను అభివృద్ధి చెయ్యడం, మోటారు బండ్లను సరఫరా చెయ్యడం, ప్రాథమిక ఆరోగ్య, శిశు చికిత్సా కేంద్రాలకు చేరిన గ్రామాలలో హెల్త్ అసిస్టెంట్లను నియమించడం మొదలైన ఏర్పాట్లు చెయ్యడంవల్ల గ్రామాలకు వైద్య సౌకర్యం అందగలదన్నారు,

ఆంధ్రలోని పట్టణాలలోను, పట్టణ పరిసరాలలో నుగల తక్కువ జీతగాళ్ళ ఉపయోగార్థం జనరల్ హెల్తు ఇన్సూరెన్సు స్వచ్ఛంద ప్రణాళికను అమలుపరచడానికి ఇది మంచి తరుణమని ఆయన అన్నారు. ఈ ప్రణాళికకు డాక్టర్ల సహాయం లభించగలదన్నారు.

ఆంధ్ర మెడికల్ కౌన్సిల్ నిర్మాణానికి ప్రభుత్వపు ప్రతిపాదనలకోసం వైద్య వృత్తిలో నున్నవారంతా ఎదురుచూస్తున్నారని అంటూ, ఈ సందర్భంలో సమష్టి మద్రాసు రాష్ట్రపు మద్రాసు మెడికల్ కౌన్సిల్ చట్టాన్ని సవరించవలసిన అవసరం కలదని, ఆయుర్వేద, హోమోపతి వైద్యవిధానాలలో ప్రాక్టీసుచెయ్యడం గురించిన సమస్యలను కూడ త్వరలోనే పరిష్కరించాలని ఆయన కోరారు.

ఆలూరు తాలూకాలో జాతీయ విస్తరణ కార్యక్రమాలు

జిల్లా ప్లానింగ్ ఆఫీసరు పరిశీలన

ఆలూరు, జూన్ 15—కర్నూలు జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ పి. సత్యనారాయణగారు జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద జరుగనున్న పనులను పరిశీలించుటకై నిన్న ఇచ్చటికి వచ్చారు.

75 వేల జనాభా గల 31 గ్రామాలలో 110 పనులకుగాను రు. 3,43,350/- ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. అందు గ్రామస్థులు, పంచాయతీ బోర్డు కలసి రు. 1,99,975/- భరిస్తారు. ఈ అంచనాలను ఆలూరు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు తయారు చేశారు.

ఆలూరులో ఆదనపు భవన నిర్మాణమునకై విరాళములు కోరబడిన హిందీ ప్రేమీ మండలి, హరిజన హాస్టల్స్, ఆఫీసర్సు క్లబ్బులను తాలూకా పంచాయతీ ఆఫీసరుతో కలసి శ్రీ సత్యనారాయణగారు తనిఖీ చేశారు.

రోడ్లు, వైద్యశాలలు, ప్రసూతి గృహాలు, కోళ్ళ పెంపకానికి, పశుగణాభివృద్ధికిని అనువగు కేంద్రాలకు, పురమందిరాలకు తయారు చేయబడిన అంచనాలను పరిశీలించుటకై పెద్దహోతూరు, ఆస్పరి, జొహరాపురం గ్రామాలకు వెళ్ళి చూచారు.

ఆలూరులో గ్రామీణ యువకులకు చేతి పనులలో తరిఫీదు ఇచ్చుటకుగాను ఒక రిక్రియేషన్ కేంద్రం, ఒక పురమందిరం కట్టడానికి ఏర్పాట్లు జరుగుతున్నవి.

జొహరాపురం గ్రామానికి హంద్రీనది నుండి మంచినీటిని సరఫరా చేసే విషయం పరిశీలించేనిమిత్తం పెద్ద హార్తి గ్రామానికి ఆయన వెళ్లారు. నీటి యిబ్బందిని తొలగించుకోవాలన్న పట్టుదలతో జొహరాపురం గ్రామ ప్రజలు రు. 25,000 విరాళంగా వసూలు చేశారు.

శ్రీ ఓ. వెంకటస్వామి నాయుడుగారి మృతి

నర్సాపురం, జూన్ 18—పేదల యెడల ఆదరాభిమానాలు చూపుతూ నిరాడంబర జీవిగా ప్రఖ్యాతిగన్న శ్రీ ఓసూరి వెంకటస్వామి నాయుడుగారు నిన్న ఇచ్చట రాయపేటలో ఉన్న వారి స్వంత భవనంలో గుండెదెబ్బవల్ల స్వర్గస్థులైనారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు.

రేపల్లె, జూన్ 18—గుంటూరు జిల్లా హోమియో సంఘ కార్యాలయం తెనాలినుంచి రేపల్లె రైలు పేటలో డాక్టర్ ఆర్. కె. రంగనాయకులుగారి ఇంట్లోకి మార్చడమైనది. సభ్యులెల్లరు సదరు చిరునామా మార్పును గమనించవలసిందిగా అధ్యక్షులు ఆర్. కె రంగనాయకులుగారు వ్రాస్తున్నారు.

రేడియో

(జూన్ 24, గురువారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె. వా); 4-0 (రి); సాయంత్రం 5-30 డి శ్యామల (గా); 6-0 సంగీతశిక్షణ; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం — తక్కువేది మనకు: పాటలు; విశేషాలేమిటి: వ్యవసాయగోష్ఠి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం — గీతావళి: ఎస్. దత్తప్రసాదరావు; 7-30 (రి); 7-45 ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజ్, ప్రసంగం; 8-0 ఆంధ్రదేశ జానపదగీతాలు — పమురు యర్రోజు మాధవాచార్యులు; 8-15 నిలయ విద్వాంసుడు (వీ); 8-30 డి. శ్యామల (గా); 9-0 (ఆం. వా); 9-15 గీతావళి; ఎస్. దత్తప్రసాదరావు; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 నాగర్‌కోయిల్ ఎస్. గణేశయ్యార్ (గా): 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 యు వి, వెంకటకృష్ణయ్యార్ (గా); 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 (రి); సాయంత్రం 5-30 ఎమ్ గోపాల్‌పిళ్ళే(నా); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (అం); 6-25 ఎస్. సీలాయితాశీ, ఎస్. మీనాక్షి (గా); 7-0 నిలయ విద్వాంసుడు (క్లా); 8-15 రాగం, తానం, పల్లవి—ఈమని శంకరశాస్త్రి (వీ), మద్రాసు ఎ. కణ్ణన్ (మృ); 9-0 (ఆం. వా); 9-35 (స్టూ. రి); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం: 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (రి); 2-15 ఎన్. ఎన్. వల్లి (వీ); 4-0 సీతామణి (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-45 నవ్వండి చూద్దాం: చేబదులు ఇద్ది-ప్రసంగం, డి. వామనరావు; 7-45 (రి); 8-0 ఆంధ్రదేశ జానపదగీతాలు (విజయవాడనుండి రిలే); 9-35గోష్ఠిగానం: నిలయవిద్వాంసులు; 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 డి. సుశీల, డి త్రిపురసుందరి; 7-45 రామ్‌ప్రసాద్ (గీ); 8-0 (అం. హిం. వా); 8-30 ఎస్. ఎ. మహద్కర్ (ఖ); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 తీనంసార్; 1-45 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 ఎస్. ఎ. మహద్కర్ (ఖ); 5-45 రామ్‌ప్రసాద్ (గీ); 6-0 సాహిత్య కార్యక్రమం (ఉ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ — విస్మృతనగరి గాథ: రోమ్ ప్రసంగం; 7-0 (తె.వా); 7-15 గ్రామసీమ—జానపద సాహిత్యములో ఊ శీ వి శ ము: ప్రేయసీదళ-ప్రసంగం; ఊర్మిళానిద్ర: ఉల

(మిగతా 1 వ కాలంలో)



ఇండియాలో తయారుచేయబడినది

సింధుకు కొత్త గవర్నర్‌గా ముమ్దోత్ నియామకం

లీగ్‌లో విభేదాలకు స్వస్తి: మరి ఆరుగురు మంత్రుల ప్రమాణ స్వీకారం కూడా

కరాచీ, జూన్ 21—పశ్చిమ పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి మమ్దోత్ నవాబు ఖాన్ ఇఫ్తికార్ హుసేన్‌ఖాన్ సింధ్ రాష్ట్రం గవర్నర్‌గా నియమించబడ్డాడు. సింధ్ రాష్ట్రం ప్రస్తుత గవర్నర్ హబీబ్ ఇబ్రహీం రహిమతుల్లా పశ్చిమ పంజాబ్ గవర్నర్‌గా నియమించబడ్డాడు.

పశ్చిమ పంజాబ్ గవర్నర్ మియా అమీనుద్దీన్ టర్కీలో పాకిస్తాన్ రాయబారిగా నియమించబడ్డాడు.

మమ్దోత్ నవాబు లియాకత్ అలీ హయాంలో పశ్చిమ పంజాబ్ ముఖ్యమంత్రిగా వున్నాడు. కొన్ని ఆరోపణల కారణంగా ఈయనను లాహోర్ హైకోర్టు విచారణ చేసింది. నిర్దోషి అని తీర్పు చెప్పబడింది. తర్వాత ఈయన ముస్లిం లీగ్ నుంచి విడిపోయి జిన్నా లీగ్ అనేసంస్థను స్థాపించాడు. తర్వాత ఇది సుహ్రవర్దీ అవామీ లీగ్‌లో చేరిపోయింది.

నిరుడు మిస్టర్ మహమ్మద్ అలీ ప్రధాని అయిన తర్వాత పాత లీగర్లందరూ తిరిగి లీగులో చేరాలని అభ్యర్థించడం కారణంగా మమ్దోత్ తిరిగి లీగ్‌లో చేరాడు.

ఈయన ప్రస్తుతం పాకిస్తాన్ ముస్లింలీగ్ పార్లమెంటరీపార్టీ సభ్యుడు. తనకు ఈ పార్లమెంటరీపార్టీ సభ్యత్వం కొనసాగాలనే షరతుపైనే ఈయన గవర్నర్ పదవిని అంగీకరించాడట.

ఈయన పాకిస్తాన్ కేంద్రప్రభుత్వంలో మంత్రి కాదలచుకున్నాడని, మరొకసారి మంత్రివర్గంలో మార్పు కలిగినప్పుడు మంత్రి అవుతాడని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సింధ్‌కు మరి ఆరుగురు మంత్రులు

సింధ్‌లో మరి ఆరుగురు మంత్రులు నియమించబడుతారని తెలుస్తున్నది. మొత్తం 11 మంది మంత్రులుంటారని, వీరిలో యిద్దరు నిర్వాసితులు వుంటారని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి పీర్జాదా అబ్దుస్సత్తార్ ఎదురు తిరిగిన ముగ్గురు మంత్రుల పీడ వదిలించుకున్న తర్వాత ఐదుగురు మంత్రులతోనే పరిపాలన సాగిస్తున్నారు. మహమ్మద్ అయూబ్ ఖుహ్రో, పీర్ సాహెబ్ పగారోల ముఠానుంచి ప్రస్తుతం పైకిపోయిన మాజీ ముఖ్యమంత్రి కాజీ ఫజ్‌ల్లాతో తనకు గల విభేదాలను కూడా పీర్జాదా తొలగించుకున్నాడని, పీర్జాదా, కాజీ ఫజ్‌ల్లా ఏకం కావడంతో పీర్ అలీ మహమ్మద్ రషీద్, కాజీ మహమ్మద్ అక్బర్ అడవిని పడ్డట్టయింది.

ఆరుగురు కొత్త మంత్రుల ప్రమాణ స్వీకరణోత్సవం రేపు వుదయం జరుగుతుంది. ఇద్దరు నిర్వాసిత మంత్రులలో ఒకడు రాజ్‌పుటానానుంచి వచ్చిన నిర్వాసితుడు షైఖ్ మొహమ్మది సందల్ ఒకడు. రెండు ప్రతిపక్షాలకు స్వామరస్యం కుదర్చడంలో స్పీకరు మీర్ గులామలి తాల్పూర్ చాల కృషిచేశారు.

పశ్చిమ పంజాబ్ ఫైనాన్షియల్ కమీషనర్ మిస్టర్ అఖ్తర్‌హుసేన్ పాకిస్తాన్ ప్రభుత్వ రక్షణశాఖ కార్యదర్శిగా నియమించబడ్డాడు. ఈయన తూర్పు బెంగాల్ గవర్నర్‌గా నియమించబడిన మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా స్థానంలో పని చేస్తాడు.

పశ్చిమ పంజాబ్‌లో యునైటెడ్ ఫ్రంట్

పశ్చిమ పంజాబ్‌లోని వివిధ ప్రతిపక్షాల సమ్మేళనంతో యునైటెడ్ ఫ్రంట్ ను స్థాపించే అవకాశాల పరిశీలనకు పశ్చిమ పాకిస్తాన్ జిన్నా అవామీలీగ్ నేతృత్వ ప్రత్యేక సంఘం నియమించింది.

రాష్ట్ర శాసన సభకు ఏడు నియోజకవర్గాలలో జరిగే బై—ఎలెక్షన్‌లో ముస్లింలీగుతో పోటీ చేయడానికే ప్రస్తుతం ఈ ఫ్రంట్ స్థాపన జరుగుతున్నదట

పశ్చిమ పంజాబ్ అవామీలీగ్ కార్యవర్గం తూర్పు బెంగాల్‌లో గవర్నర్ పరిపాలనను ఖండిస్తూ, వెంటనే నూతన మంత్రివర్గం స్థాపించవలసిందిగా కోరాలని తీర్మానించింది దేశంలోని వివిధ ప్రాంతాలలో రాజకీయ కార్యకర్తలను అరెస్టు చేయడంపట్ల నిరసన తెలిపింది.

మద్రాసులో రెవిన్యూశాఖ పునర్నిర్మాణం

మద్రాసు, జూన్ 21— జిల్లాలలో రెవిన్యూశాఖ సమర్థంగా పనిచెయ్యడానికి తీసుకొనవలసిన చర్యలగురించి నివేదించడానికి ఒక కమిటీని నియమించాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. ఆ కమిటీలో రెవిన్యూబోర్డు సభ్యులొకరు, సీనియర్ కలెక్టర్, కార్యదర్శిగా ఐ. ఏ. యస్. జూనియర్ ఆఫీసర్ వుంటారట. ఈ కమిటీవారు జిల్లాలలో పర్యటించిన పిదప నివేదిక సమర్పిస్తారు.

ఇటీవల సెక్రటేరియట్‌వద్ద జరిగిన కలెక్టర్ల మహాసభలో చేయబడిన సూచన ప్రకారమే ఈ చర్య తీసుకొన బడుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ నాడార్ చెప్పారు.

శాసనసభల కార్యక్రమాలు

కార్యదర్శుల సమావేశం నిర్ణయాలు

(మన విలేకరి)

శ్రీనగర్, జూన్ 21—కేంద్ర, రాష్ట్ర శాసన సభల కార్యదర్శులు నేడిచ్చట సమావేశమై ఇండియన్ పార్లమెంటరీ సర్వీసును ప్రారంభించడానికి సంబంధించిన ప్రణాళికను వివరంగా పరిశీలించడానికి ఏడుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని నియమించారు. తిరిగి వీరు సమావేశమగు నాటికి ఈ కమిటీ నివేదిక తయారు కాగలదని తలంచబడుతున్నది.

లోక్ సభ కార్యదర్శి శ్రీ యం. యన్. కౌల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శాసన సభల కార్యదర్శుల బాధ్యతలను నొక్కి వక్కాణించారు. కేవలం శాసన సభల సమావేశాలను ఏర్పాటుచేయడమే కాక కమిటీల ద్వారా జరగవలసిన కృషి కూడా వున్నదని అందుకు అనుభవం కలిగిన పార్లమెంటరీ సిబ్బంది వుండాలని, అది శాసన సభల సెక్రటేరియట్ బాధ్యతగా వుంటుందని తెలియజేశారు.

పార్లమెంటరీ పత్రిక నొకదానిని ప్రారంభించాలని, లోక్ సభ కార్యదర్శి దీనికి ప్రయత్నించాలని ఈ సభవారు నిర్ణయించారుకూడా అన్ని రాష్ట్రాల లెజిస్లేచర్ సెక్రటేరియట్‌లు ఒకే విధానాన్ని అనుసరించడానికి అనువుగా ఈ సమావేశాలు తరచూ జరుగుతూ వుండి ఒకరి అనుభవాలు ఒకరు తెలుసుకుంటూ వుండాలని నిశ్చయించుకున్నారు కూడా.

హజ్ యాత్రికుల సౌకర్యార్థం మదీనతురీ హజ్జజ్ సమీపంలో జెడ్డా నేషనల్ కమర్షియల్ బ్యాంకి శాఖ నెలకొల్పబడిందని, ఈ బ్యాంకి శాఖలో మారక సౌకర్యం వుంటుందని సౌదీ అరేబియా పత్రికలలో ప్రకటించబడింది

కార్మిక సంబంధాల బిల్లును కేంద్ర ప్రభుత్వం విరమించుకోవచ్చునట

["ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి] న్యూఢిల్లీ, జూన్ 21— చిరకాలంనుంచీ ప్రతీక్షించబడుతున్న సమగ్రమైన కార్మిక సంబంధాల బిల్లును చివరకు ప్రభుత్వం సంక్షేపించుకోవచ్చునని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

బిల్లులోని కొన్ని ప్రధాన నిబంధనలను కొన్ని తరగతులకు చెందిన కార్మికులకు వర్తింపజేసే విషయమై కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రులమధ్య కలిగిన అభిప్రాయభేదాలను పరిహరించడం సాధ్యం కాకుండా వున్నదట.

అందువల్ల ఈ బిల్లును తలపెట్టిన శాఖవారు కొన్ని మినహాయింపులకు వొప్పుకోడం కంటె బిల్లు విరమణకే నిశ్చయించవచ్చునని భావించబడుతున్నది

కొన్ని పరిస్థితులలో సమ్మె చెయ్యడానికి పనివారందరికీ హక్కు వుండాలనే ప్రధానమైన నిబంధన వివాదాస్పదంగా పరిణమించింది. ఆర్డ్‌నెన్స్ ఫ్యాక్టరీలలోను, ఆర్డ్‌నెన్స్ డిపోలలోను, యితర రక్షణ సంస్థలలోను పనిచేసేవారికి ఈ హక్కును కల్పించడానికి రక్షణశాఖ పూర్తిగా విముఖత్వం చూపిందట. అలాగే ప్రభుత్వం యాజమాన్యాన గల కొన్ని సంస్థలలో పనిచేసేవారికి ఈ హక్కు నివ్వడానికి ఉత్పత్తిశాఖ సమ్మతించలేదట. ఆర్థికశాఖకూడా తన ప్రాతికూల్యం తెలిపినట్టు తోస్తున్నది.

ఈ ప్రతిష్టంభన కారణంగా యజమానుల, కార్మికుల సంబంధాలు యిప్పటివలెనే మరి కొంతకాలం కొనసాగవచ్చు.

అవిటివారైన కార్మికులకు జీతాలు, అవకాశాలు

తగ్గించడానికి అంతర్జాతీయ కార్మికసంస్థ వ్యతిరేకత

జెనీవా, జూన్ 21—అవిటివారైనకార్మికులకు జీతాలు, అవకాశాలు ఇతరులతో సమానంగా పొందివుండవలెనని నేడిక్కడ అంతర్జాతీయ కార్మికసంస్థ మహాసభలో తీర్మానాలు చేయబడినవి.

అవిటి వారికి వృత్తులలో శిక్షణనిచ్చి జీవనోపాధి చూడడానికై చేయబడిన ప్రాథమిక నిర్ణయాలను మహాసభ ఆమోదించింది వచ్చే సంవత్సరం వీటిపై సమగ్ర చర్చ జరుగుతుంది.

వీలైనప్పుడల్లా అవిటివారైన కార్మికులు కొందరిని తీసుకోడానికై యజమానులపై ఒత్తిడి చెయ్యవలెనని, కొన్ని వృత్తులకు ఈ తరగతి కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వవలెనని నేడామోదించబడిన ప్రాథమిక నిర్ణయాలలో ఒకటి పేర్కొంటున్నది.

బ్రిటన్‌లో 25 లేక అంతకుమించి కార్మికులు వున్న సంస్థల యజమానులు విధిగా కొందరు అవిటివారిని తీసుకోవాలనే నియమం ఈవరకే అమలులో వుంది.

గని కార్మికులలో అవిటివారికి తిరిగి శిక్షణ ఇచ్చినపిమ్మట అదే పనులలో వుంచవలెననే ఇంకొక తీర్మానం నేటి సభలో చెయ్యబడింది

1955 లో అంతర్జాతీయ కార్మిక సంస్థ కార్యక్రమాలకు 69,90,913 డాలర్లు ప్రత్యేకిస్తూ ఆర్థిక సంఘం తయారుచేసిన బడ్జెట్ నేటి సభలో ఆమోదించబడింది. నిరుడు 65,56 287 డాలర్లు ప్రత్యేకించబడిన విషయం పాఠకులకు విదితమే.

ఇండియాలోని విదేశ స్థావరాలు

పాకిస్తాన్‌కు వాటా కావాలట

న్యూఢిల్లీ,జూన్ 21—పాకిస్తాన్ ప్రధాని అభిప్రాయాలు ప్రకటించే 'డాన్' పత్రిక వాతలను పరిగణించే పక్షంలో ప్రస్తుతం భారతదేశంలో ఫ్రెంచి, పోర్చుగీస్ అధికారంలోవున్న స్థావరాలను కూడా పంచుకోదలచిందని తెలుస్తున్నది. భారతదేశంలోని తమ స్థావరాలపట్ల ఫ్రెంచి, పోర్చుగల్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను "డాన్" పత్రిక సమర్థిస్తూ, భారత ఉపఖండంలో వలస రాజ్యాలకు స్వస్తి చెప్పాలని భారతదేశం కోరడం సామ్రాజ్యవాద విధానమని విమర్శిస్తూ, ఈ స్థావరాలు చేతులు మారే పక్షంలో పాకిస్తాన్‌కు కూడా వాటా కావాలని స్పష్టపరిచింది.

విముక్త్యుద్యమాలనేవి "ట్రోజన్‌హార్స్" (వత్సరాజును బంధించి తెచ్చిన మాయా మతంగజం వంటిది)వంటివని.ఈ విషయంలో భద్రతా సంఘంజోక్యంచేసుకోవాలని "డాన్" పత్రిక సూచించింది.

భారత ప్రభుత్వం "దౌర్జన్య విధానాన్ని" ఎంతగా అనుసరిస్తున్నా ఫ్రాన్స్, డాక్టర్ సాలాజార్ ఎంతో మర్యాదగా ప్రవర్తిస్తున్నారని "డాన్" పొగడింది. "ఈ విదేశ స్థావరాలు చేతులు మారే పక్షంలో వాటిపైన భారత్‌కు మాత్రమే పూర్తి అధికారం లేదు పాకిస్తాన్‌కు నిష్పత్తినిబట్టి వాటా ఇవ్వకుండా భారత్ మాత్రమే వీటిని మింగివేయడానికి అవకాశం లేదు." అని పత్రిక వ్రాసింది.

మైసూరు ముఖ్యమంత్రిపై కోర్టు ధిక్కారణ కేసు

హైకోర్టులో ఒక రైతుచే అర్జీ దాఖలు

బెంగుళూరు, జూన్ 21—మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్యగారిపై కోర్టు ధిక్కరణ చట్టంకింద తగు చర్యలు తీసుకొనాలని అభ్యర్థిస్తూ శ్రీ సిద్దయ్యగారు పెట్టుకున్న అర్జీని మైసూరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. మేదప్ప, న్యాయమూర్తి శ్రీ టి. యస్. మల్లప్పగార్లు నేడు దాఖలు చేసుకొన్నారు.

శ్రీ హనుమంతయ్యగారు వ్రాసిన లేఖ ఒకటి 1953 జూన్ 22 వ తేదీని వెలువడిన బొంబాయిలోని "టైమ్స్ ఆఫ్ ఇండియా" పత్రికలో ప్రచురించబడిన సందర్భంలో ఆయనపై ఈ అర్జీ తేబడింది.

మైసూరు హైకోర్టులో పునర్విచారణ జరుపబడుతున్న ఒక క్రిమినల్ కేసుకు సంబంధించిన కొన్ని ప్రకటనలు ఆ లేఖలో పేర్కొనబడ్డాయని అర్జీదారు తెలిపారు.

ఆ అర్జీదారు రామా నగరం తాలూకాలోని మట్టివొడ్డి గ్రామంలో ఒక రైతు.

స్టోర్స్ కొనుగోలు విధానం

దేశీయ పరిశ్రమల విస్తరణకు ప్రోత్సాహకరంగా వుండాలని సిఫారసు

["ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి] న్యూఢిల్లీ, జూన్ 21— స్టోర్స్ కొనుగోలు సంఘం కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన తాత్కాలిక నివేదికలో, దేశీయ పరిశ్రమల విస్తరణను ప్రోత్సహించే నిమిత్తం కొన్ని ముఖ్యమైన సిఫారసులు చేసింది.

కుటీర పరిశ్రమలలో తయారు చెయ్యబడే వస్తువుల ధరలు తక్కిన వాటికంటె నూటికి 25 వంతులవరకు ఎక్కువ వున్నప్పటికీ వాటినే కొనాలని, అలాగే యితర దేశీయ పరిశ్రమలలో తయారు చెయ్యబడే వస్తువుల ధరలు తక్కినవాటికంటె నూటికి 15 మొదలుకొని 25 వంతుల వరకు ఎక్కువ వున్నప్పటికీ వాట్కికే ప్రాధాన్య మిచ్చి కొనాలని ఈ సంఘం సిఫారసు చేసినట్టు తెలుస్తున్నది

ఈ సంఘం కిందటి సంవత్సరం మార్చిలో నియమించబడింది. దేశీయ పరిశ్రమలలో జరిగే ఉత్పత్తిని ప్రోత్సహించే దృష్టితో స్టోర్స్ కొనుగోలు పద్ధతిని పరిశీలించవలసిందిగా ఈ సంఘం కోరబడింది.

దేశంలో తయారయ్యే వస్తువుల ధరలు ఎక్కువగా వున్నప్పటికీ ప్రభుత్వావసరాలకు వీటినే కొనాలని పారిశ్రామికులు చిరకాలం నుంచీ కోరుతున్నారు. ఇండియా పారిశ్రామిక, వాణిజ్య సంస్థల మండలి ఇటీవల "దిగుమతులు—పారిశ్రామికాభివృద్ధి" అనే పేరుతో ప్రకటించిన సంచికలో కూడా ఈ అభ్యర్థన చెయ్యబడింది.

ఎంతో పురోభివృద్ధి చెందిన అమెరికా కూడా "అమెరికన్ వస్తువులనే కొనాలని నిర్దేశించే చట్టం" ద్వారా దేశీయ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నదని ఫెడరేషన్ మండలి ఉల్లేఖించింది ప్రభుత్వ యాజమాన్యం కింద గల పరిశ్రమలు విస్తరిల్లుతున్నందు వల్లను, కేంద్ర కొనుగోలు సంస్థ కొనుగోలు వ్యవహారాలు ఎక్కువ కావడంవల్లను, పెక్కు నదీలోయ ప్రాజెక్టులు తలపెట్టబడినందువల్లను ప్రభుత్వం ఎన్నో సరకులను, వస్తువులను, ఉపకరణాలను కొనవలసి వస్తుంది కనక, ఆ అవకాశాన్ని వినియోగించి అది దేశీయ పరిశ్రమలను ప్రోత్సహించ వచ్చునని వాదించబడుతున్నది.

ప్రభుత్వపు స్టోర్స్ కొనుగోలు విధానం ద్వారా దేశీయ పరిశ్రమలకు సహాయపడ వచ్చునని ఫోర్డు ధర్మసంస్థ ప్రతినిధివర్గం కూడా నొక్కి వక్కాణించింది. చిన్న పరిశ్రమల అభివృద్ధికి ఒక సంఘాన్ని నియమించాలని ఈ ప్రతినిధివర్గం చేసిన సిఫారసును ఇండియా ప్రభుత్వం ఆమోదించింది.

దేశీయ పరిశ్రమల విషయంలోను, ముఖ్యంగా కుటీర పరిశ్రమల విషయంలోను ధరల వ్యత్యాసాన్ని పాటించవలదని మాత్రమే కాక, స్టోర్స్ కొనుగోలు సంఘం మరి కొన్ని ముఖ్యమైన సిఫారసులను కూడా చేసింది.

కేంద్ర కొనుగోలు సంస్థను ఉత్పత్తి శాఖనుంచి వేరుచెయ్యాలని ఒక సూచన చెయ్యబడిందట బహుశా అది పారిశ్రామిక వాణిజ్యశాఖకు చేర్చబడవచ్చు.

ఇండియా ప్రభుత్వం విదేశాలనుంచి దిగుమతి చేసుకొనే వస్తువులను ముఖ్యమైన నగరాలలో ఎల్లప్పుడు ప్రదర్శిస్తూ వుంచడానికి యేర్పాటుచెయ్యాలని కూడా సిఫారసు చెయ్యబడింది. ఇలాచేస్తే దేశంలోని ఉత్పత్తిదారులు ఆ డిజైనులు చూచి, ఆ ప్రమాణాల ప్రకారం తాము కూడా ఉత్పత్తి చేసికోడానికి పూనుకోవచ్చు స్టోర్స్ కొనుగోలుసంఘం అందజేసిన ఈ తాత్కాలిక నివేదికను ప్రభుత్వంలోని వివిధశాఖలు పరిశీలిస్తున్నాయి. ఈ సంఘం తుదినివేదిక, దీనిపై ప్రభుత్వం చెయ్యాల నిర్ణయాలు రెండు మూడు నెలలలో ప్రకటించబడవచ్చు.

లోటు ప్రాంతాలకు కొత్తప్రాజెక్టులు

రెండవ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువగా వుండగలవట

రాజకోట, జూన్ 20—దేశంలోని లోటు ప్రాంతాలలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడగలదని నేడు పత్రికా ప్రతినిధులకు యూనియన్ ఇరిగేషన్, పవర్ శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ జె. ఎల్. హథీ చెప్పారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో భారీ ఇరిగేషన్ ప్రాజెక్టు బహుశా ఏదీవుండదని ఆయన సూచించారు.

అయితే, కోయ్నా, కోసీ, చంబల్, రిహాండ్ నదులపై ప్రాజెక్టులు వచ్చే ప్రణాళిక కాలంలో పూర్తి చేయబడగలవని ఆయన పేర్కొన్నారు.

ప్లానింగ్ కమిషన్ తాలూకు ఇరిగేషన్, పవర్ సాంకేతిక సంఘం రెండవప్రణాళికలో చేర్చబడగల ప్రాజెక్టులను గురించి 1955 మార్చి నాటికి తుది నిర్ణయాలు చేయగలదని ఆయన వివరించారు.

భక్రా-నంగల్ కాలువ ప్రపంచంలోని పెద్ద కాలువలలో ఒకటని చెపుతూ, ఈ 40 మైళ్ల కాలువ పూర్తి అయిందని, రేపు జులై నుంచే ఈ కాలువ నీరు సాగుకు లభించగలదని, మొదటిదపా ఈ కాలువ కింద 15 లక్షల ఎకరాలు సాగు కాగలదని భావించబడుతున్నదని ఆయన పేర్కొన్నారు.

అమెరికా నిపుణులచే పంజాబ్ బావుల పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 18—ఇండియా-అమెరికా సాంకేతిక సహాయ కార్యక్రమం క్రింద ఇండియాలో నిర్వహించ బడుతున్న వివిధ ప్రణాళికలను పరిశీలించడం కోసం వచ్చిన అమెరికా విదేశ కార్యక్రమ నిర్వహణ శాఖకు చెందిన జట్టువారు నిన్న పంజాబులోని గొట్టం బావుల ప్రణాళిక అమలు జరుగుతున్న ప్రాంతాన్ని దర్శించారు.

ఈ ప్రాజెక్టు చాల ప్రధాన మయినట్టిదని, దీనిని విస్తరింప జెయ్యడానికి అనేక అవకాశాలు కలవని వారు భావించారు.

తిరుత్తని బాలానంద సంఘం భవనానికి స్థలం

తిరుపతి, జూన్18—తిరుత్తని బాలానంద సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి క్రీడాస్థలాల నిమిత్తం అయిదు ఎకరాల భూమిని తిరుత్తనిలో చూపవలసిందిగా ప్రభుత్వం వద్దనుంచి తిరుత్తనిలోని తిరుపతి దేవస్థానం ఆఫీసువారికి ఉత్తరువులు వచ్చినట్లు తెలుస్తున్నది.

తిరుత్తని బాలానంద సంఘంశాఖలు తరుకు పేట, నగరి, పుత్తూరు, కార్వేటినగరం, తిరుపతి నగరాలలో స్థాపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని బాలానంద సంఘం కార్యదర్శి శ్రీ జి మునిరత్నం నాయుడుగారు తెలియజేస్తున్నారు.

బొంబాయి నగరం భవిష్యత్తు

పార్సీ ఫెడరల్ కౌన్సిల్ సూచన

బొంబాయి, జూన్ 21— బొంబాయి రాష్ట్రాన్ని భాషాప్రాతిపదికపై విభజించడాన్ని వ్యతిరేకిస్తూ, నేడు బొంబాయి పార్సీ ఫెడరల్ కౌన్సిల్ ప్రకటించింది. బొంబాయిలోని అనేక పార్సీ సంఘాల ఫెడరేషన్ ఇది.

సంయుక్త మహారాష్ట్ర వాదులతోను, వ్యతిరేకులతోను కూడా చర్చించి తామీ నిర్ణయానికి వచ్చామని, సంయుక్త మహారాష్ట్ర నిర్మాణం దేశశ్రేయస్సు దృష్ట్యా మంచిది కాదని ఈ కౌన్సిల్ పేర్కొన్నది. ఏదో ఒక భాషారాష్ట్రానికి చేర్చడంవల్ల బొంబాయి నగరం అంతర్జాతీయ ప్రాధాన్యం దెబ్బతినగలదని చెపుతూ, భాషా ప్రాతిపదికపై బొంబాయి రాష్ట్ర విభజన తప్పకపోతే బొంబాయి నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా నిర్మించాలని ఈ కౌన్సిల్ కోరింది.

మద్రాసులో రవాణా సౌకర్యాలు

మద్రాసు, జూన్ 21—మద్రాసు నగర ప్రజల రవాణా అవసరాలనుతీర్చడానికి సాధ్యమైన అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తీసుకొంటుందని రవాణాశాఖ మంత్రి శ్రీ బి పరమేశ్వరన్ నేడు సెక్రటేరియట్ వద్ద పత్రికా విలేకరులతో చెప్పారు.

కొత్త విద్యా సంవత్సరారంభంలో రోజులో వత్తిడి గంటల సమయంలో ఎక్కువ బస్సులు అవసరమనే దృష్టితో ఆ చర్యలు తీసుకొనబడుతాయన్నారు.

సాధ్యమైనన్ని బస్సులను ఆ సమయంలో నడుపడానికి తగు చర్యలను తీసుకొనడమే కాక పని చేయకుండావుండే బస్సుల కనీస సంఖ్యను తగ్గిస్తూ దాదాపు వున్న బస్సులనన్నిటిని పనిచేయించడానికి కూడా తగు చర్యలు తీసుకొనబడుతాయని మంత్రి వివరించారు

చెడిపోయిన బస్సులను త్వరగా మరమ్మతు చేయడానికి వీలయ్యేవిధంగా అటువంటి బస్సుల సమాచారాన్ని కేంద్ర కార్యాలయానికి అందజేయడానికి ఒక సంచారవశం ఏర్పాటు చెయ్యాలనే స్కీము కూడా అమలులో పెట్టబడవచ్చునని మంత్రి సూచించారు.

కార్మికులకు గృహాలు

మైసూరు ముఖ్యమంత్రిచే శంకుస్థాపనోత్సవం

బెంగుళూరు, జూన్ 21—ఇండియన్ టెలిఫోన్ పరిశ్రమలకు చెందిన గృహనిర్మాణ ప్రణాళికకు నేడు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె హనుమంతయ్యగారు శంకుస్థాపన చేశారు

ఈకాలనీ ఇక్కడికిఎనిమిది మైళ్లదూరంలోని దుర్వాణీనగర్ దగ్గర గలదు. ఇందులో 522 గృహాలు నిర్మించబడగలవు

సుమారు 31,94,200 రూపాయలు ఖర్చుకాగల ఈ కాలనీ నిర్మాణం రెండేళ్లలో పూర్తికాగలదని తలంచబడుతున్నది.

ఫ్యాక్టరీ వర్కర్లకు సౌఖ్యం, సౌకర్యం కలిగించడానికి ఈ కాలనీ ఉద్దేశించబడిందని అంటూ, ఈ ఫ్యాక్టరీలో మైసూరు ప్రభుత్వానికి వాటా వుండడం వల్ల దీనిలో పనిచేస్తున్న వర్కర్ల క్షేమంపట్ల తమ ప్రభుత్వం శ్రద్ధకలిగి వున్నదని శ్రీ హనుమంతయ్యగారు పేర్కొన్నారు.

ఈ ఫ్యాక్టరీలో మైసూరు ప్రభుత్వం వాటా 31,25,000 రూపాయలట.

న్యూఢిల్లీ, జూన్ 17—ఇండియా ఇరిగేషన్, పవర్ శాఖవారి ఇరిగేషన్, పవర్ ప్రాజెక్టుల అభివృద్ధికోసం ప్రకటించబడగల "భగీరథ" మాసపత్రిక ఈ నెలనుంచి ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. ఈ పత్రిక సంవత్సర చందా 3 రూపాయలు సంస్థలకు, విద్యార్థులకు నాలుగో వంతు కన్సెషను ఇవ్వబడగలదట.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 22—

అమ్మకం వస్తు	రు.	అ	పై
సవరం చిల్లరధర	58	4	0
పాట్లా బంగారం	84	12	0
మూసా బంగారం	83	12	0
వెండి వందతులాలు	152	0	0
వెండి తులం 1-3	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	147	180-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎన్. ఎస్. ఎ. రెడీ		270-0-0
ఆముదం 500 తిరువత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాలో పహీ		17-0-0
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రాండ్		29-0-0
ఆరోన్స్ బ్రాండ్		29-12-0
ఎవరెస్టు బ్రాండ్		29-12-0
పంచదార (224 పౌనుల బస్తా)		
ఫారోకొసాన్		33-4-0
స్పానిష్(133 పౌనులు)		49-12-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 22—

అమ్మకం వస్తు	రు.	అ.	పై
పాట్లా బంగారం రెడీ....	83	14	0
వెండి 100 తులాలు	149	0	0
సవరను	57	2	0

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 22—

వేరుసెనగ పప్పు రెడీ 141-0-0; వేరుసెనగనూనె రెడీ 12-13-0 జులై 13-14-0; ఆగస్టు 12-12-0; వేరు సెనగపిండి రెడీ 190-0-0 జులై 194-8-0, ఆగస్టు 198-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-12-0, 5-10-0; కోరమండల్ 5-5-0, 6-0-0.

దూది: లక్ష్మి—345, 355; పారం 328, 334 ప్రత్తి లక్ష్మి 142, 150; ముంగారి 116, 120; పారం 119, 122. పత్తిగింజలు రెడీ లక్ష్మి 12, 13 పారం 10

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 21—

నేటి ఓపెనింగ్	—	33 99
నేటి క్లోజింగ్	—	33 86

1954 జూన్ 23, బుధవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ సప్తమి
సప్తమి ప॥ 11-11 గంటలవరకు
పూర్వాభాద్ర ప॥ 2-33 గంటలవరకు
వర్జ్యం: రా॥ 11-36 నుంచి 1-6 గం॥వరకు

గోవధ నివారణకు తీసికోతగు చర్యలు

పరిశీలనకై కమిటీ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 21—పాడి ఆవుల వధను నివారించడానికి తీసుకోతగు చర్యలను గురించి సిఫారసు చేసే నిమిత్తం ఆరుగురు ప్రవీణులతో ఇండియా ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

ముఖ్యంగా కలకత్తా, బొంబాయి నగరాలలో ఆవులు తాత్కాలికంగా ఎండిపోయినపుడు వాటిని వధించడం జరుగుతున్నది. ఈ విషయా లన్నిటిని గురించి ఈ విషయమై యిదివరకే వున్న శాసనాలను మరింత పటిష్టంగా అమలు జరిగేటట్టు చెయ్యడానికి తీసికోతగు చర్యలను గురించి, అనుకూలమైన కేంద్రాలలో పాలపోడిని తయారు చెయ్యడానికి గల అవకాశాలను గురించి ఆరు నెలలలోగా ఈ సంఘం తన నివేదికను అందజెయ్యవలసి వుంటుంది

ఇండియా పశుపోషణ శాఖ కమిషనర్ శ్రీ పి. కె. నందా ఈ కమిటీకి అధ్యక్షులుగా వుంటారు.

వారు వారి దారుఢ్యమును పదిలపరచు కొందురు

సాథే బిస్కట్సు మరియు కోకో
సాథే బిస్కట్సు మరియు చాకొలేట్ కం. లిమిటెడ్, పూనా-2.
HEROS.No.28.T

చల్లగానున్నా, వేడిగానున్నా ఓవల్‌టిన్ యేకాలములోనైనా చక్కని పానీయము



ఇంట్లో ఒక "ఓవల్‌టిన్" డబ్బా ఉంచే దారు. సంవత్సరములో ఏ కాలములోనైనా రుచికరమైన పానీయము తప్పక సేవించగలరు. చలిగాలి వీచేటప్పుడు ఒక కప్పు ఆవిర్లుకక్కు 'ఓవల్‌టిన్' బలములను దరికి రానీయదు. బొబ్బలెక్కే యెండ వేడిమిలో రుచికరమైన 'ఓవల్‌టిన్' చల్లగా త్రాగితే, సేదతీర్చి ఉత్సాహానిస్తుంది.

'ఓవల్‌టిన్' లో ఆరోగ్యాన్నిచ్చే వస్తువులను ఆలోచించండి—కల్తీలేని ఆవుపాల మీగడ, పండిన బార్లీ మాల్టు, ప్రత్యేకంగా తయారైన కోకో, స్వాభావికమైన ఫాస్ఫరైడ్లు, విటమినులు కలిసియున్నవి. ఇందులో బి, డి విటమినులు చేరి 'ఓవల్‌టిన్'ను మరీ విలువ గలదాన్నిగా చేస్తున్నాయి.



ఈ రుచికరమైన పానీయము సంవత్సరము పొడుగునా ఆరోగ్యాన్ని కాపాడేందు కుపకరించును. మీ స్టోర్సువద్ద 'ఓవల్‌టిన్'కై అడుగుడు.

డిస్ట్రిబ్యూటర్లు:-గ్రహామ్సు ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

ఓవల్‌టిన్

వేడిగా లేక చల్లగా త్రాగవచ్చును

OV.395



పెయిన్ కిల్లర్

మీకు కడుపు నొప్పి వచ్చినప్పుడు పెయిన్ కిల్లర్ సేవించండి. అనంతరం నిర్భయంగా భుజించండి.

మరియు
జలుబు, బేదులు,
కడుపులోని
నొప్పి, పండ్ల
నొప్పి మొదలగు
వాటికై

PERRY DAVIS' PAINKILLER

ఒక బాటలు పై
మంచి దుకాణంలో
నైన కొనండి

క్రొత్త స్విమ్‌ప్రూఫ్ ట్యూడర్ ఆయిస్టర్



నూతనమగు మిక్కిలి కచ్చితమైన నడక

...ఆకర్షణీయమైన నవీన ట్రిమ్‌లైన్ కేస్

పేటెంటు చేయబడి స్విమ్‌ప్రూఫ్ ఆయిస్టర్ కేసులో మూసిపెట్టిన యీ క్రొత్త ట్యూడర్ ఆయిస్టర్ వాచీ చెమ్మ, మలినము, దుమ్ముల నుండి ఎల్లప్పుడూ సంపూర్ణముగ సురక్షితమైనది. ప్రపంచములోకెల్ల మొట్టమొదటి వాటర్ ప్రూఫ్ వాచీ యని ప్రసిద్ధిగాంచిన రోలెక్స్ ఆయిస్టర్‌కు యిది సరిగ్గా జత పడుతుంది.

- పూర్తిగా స్టెయిన్‌లెస్ స్టీల్
- వాటర్‌ప్రూఫ్
- దెబ్బ ముక్కలను భరించగలదు
- సెకండ్ల ముల్లు మధ్యలో ఉన్నది
- 17 జ్యూయలులు

* రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

TUDOR
జెనీవా రోలెక్స్‌వారిచే ప్రవేశపెట్టబడింది.

నడిమి కొలత 28 మి.మీలు మాత్రమే. సొగసైన ఆకారము, చక్కగా చేతికి అమురుతుంది. మరీ చిన్నది కాదు, మరీ పెద్దది కాదు — క్రొత్త ట్యూడర్ ఆయిస్టర్ మీ చేతిమణికట్టుకి సరిగ్గా సరిపోతుంది!

దక్షిణ ఇండియాలో ఏకైక డీలరు:
పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్, మౌంట్ రోడ్, మద్రాసు
రోలెక్స్ వాచీ కంపెనీ (ఈస్ట్రన్) లిమిటెడ్, బొంబాయి

R. 3430

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి : 17 సంచిక : 148
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: గురువారం
24-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

800878

అక్బర్ ఆభరణాల పెటిక

అలహాబాద్, జూన్ 22—బొంబాయి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, కీర్తిశేషుడు అబ్బాస్ తయ్యబ్జీ అల్లుడు మిస్టర్ హమీద్ ఆలీ (పెన్షన్ పుచ్చుకున్న ఐ. సి. ఎస్. ఉద్యోగి) ఆయన భార్య బేగం షరీఫా అలహాబాద్ కొత్త మ్యూజియంకు శాశ్వతంగా ఇచ్చిన అపూర్వ వస్తువులలో పెక్కు ఇస్లాంసంప్రదాయపు కళాఖండాలు, భారతీయ సంప్రదాయానికి చెందిన శిల్ప, చిత్రాలు వున్నాయి. వీటిలో ముఖ్యమైనది అక్బర్ అంతఃపురంలోని రజత భూషణ మంజూష, తాల్పూర్ మీర్ (నవాబు) అధీనంలోవున్న మొఘల్ చక్రవర్తుల కాలపు విషపాత్ర, సిరియా దేశపు ముత్యపు చిప్పలు పొదిగిన చిన్న పేటిలు, జపాన్, డచ్ పింగాణీ, దంతపు బొమ్మలు మున్నగునవి వున్నాయి.

దుగ్గిరాల బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థి విజయం

కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిపై 1,279 వోట్ల మెజారిటీతో

లోక్, స్వతంత్ర అభ్యర్థులకు డిపాజిట్లు పోయినవట

తెనాలి, జూన్ 22—

దుగ్గిరాల నియోజక వర్గంనుంచి ఆంధ్ర అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మేడూరి నాగేశ్వరరావుగారు ఎన్నికైనట్టు నేడు ప్రకటించబడింది.

ఈ బై-ఎలెక్షన్ పోలింగ్ వివరాలు ఇవి:-

మొత్తం పోలైన వోట్లు 48 697. వీటిలో శ్రీ మేడూరి నాగేశ్వరరావు (కాంగ్రెసు) గారికి 21,923, శ్రీ లావు బాలగంగాధరరావు (కమ్యూనిస్టు) గారికి 20,644, శ్రీ అంచా వెంకటేశ్వరరావు (లోక్ పార్టీ) గారికి 5,733 వచ్చినవి.

లోక్‌పార్టీ అభ్యర్థి శ్రీ వెంకటేశ్వరరావుగారు, స్వతంత్ర అభ్యర్థి శ్రీ రామకోటేశ్వరరావుగార్లు డిపాజిట్లు కోల్పోయారు.

శ్రీ ఎ. రామిరెడ్డిగారి మరణంవల్ల ఈ బై-ఎలెక్షన్ జరిగిన సంగతి పాఠకులకు విదితమే.

గత జనరల్ ఎన్నికలలో దుగ్గిరాల నియోజకవర్గంలో మొత్తం ఆరుగురుఅభ్యర్థులుపోటీ చేశారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. రామిరెడ్డి గారికి 19,002 వోట్లు, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె కోటయ్యగారికి 17,367, లోక్ పార్టీ అభ్యర్థి శ్రీ యం నరసింహారావుగారికి 6,120 వోట్లు వచ్చి, కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందినారు. అప్పుడు పోలైన వోట్లు 45,650. అప్పుడు లోక్‌పార్టీ అభ్యర్థి, [illegible] డిపాజిట్లు కోల్పోయినారు.

మైసూరు బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు విజయం

మైసూరు అసెంబ్లీకి మాండ్య నియోజక వర్గంలో జరిగిన బై-ఎలెక్షన్‌లో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి ఎస్. బొమ్మె గౌడ 14,311 వోట్లతో పి. ఎస్. పి. అభ్యర్థి శ్రీ చిక్కలింగయ్యగారిని (10,296) వోడించి ఎన్నికైనారు.

ఇంజనీరింగ్ కాలేజీ సీట్లు

ఆంధ్ర కమిటీ ఇంటర్వ్యూకు 50 మార్కులు ప్రత్యేకింపు

కర్నూలు, జూన్ 23 — ఇంజనీరింగ్ కాలేజీ సీట్లకు విద్యార్థులను ఎన్నిక చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం నియమించిన కమిటీవారు జులై 7 వ తేదీన గుంటూరులోను, 10, 11 వ తేదీలలో అనంతపురంలోను సమావేశమౌతున్నారు ఈ సమావేశాలలో విద్యార్థుల ఎన్నికను పూర్తి చేయగలరని, విద్యార్థుల సౌకర్యం దృష్ట్యా రెండు చోట్ల సమావేశాలను ఏర్పాటు చేశారని తెలుస్తున్నది.

ఈ కమిటీలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ వి. ఎస్. కృష్ణ (చెయిర్మన్), ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటకృష్ణయ్యర్, కాకినాడ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ సభ్యులుగాను, కాకినాడ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ దామోదరం కమిటీ కార్యదర్శి (సభ్యులుకాదు)గాను వున్నారు.

విద్యార్థుల ఇంటర్వ్యూకు మొత్తం 50 మార్కులు కేటాయించినట్టు తెలుస్తున్నది. కష్టపడి పని చేయడానికి తగిన శరీర దార్ఢ్యం, సాహసం, చొరవ వగైరాలను ఈ ఇంటర్వ్యూలో ప్రధానంగా గమనిస్తారట.



20 వ తేదీన విశాఖపట్నం టౌన్‌హాల్‌లో "విశాఖ చిత్రకళా పరిషత్తు"కు ప్రారంభోత్సవం జరిపినపిమ్మట కళాఖండాలను శ్రద్ధతో తిలకిస్తున్న ఆంధ్ర గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది.

చైనీస్ ప్రధాని చౌ ఎన్-లైకి బ్రహ్మాండంగా స్వాగత సన్నాహాలు: ఢిల్లీలో ప్రభుత్వ సమాయత్తత

("ఆంధ్ర ప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి) న్యూఢిల్లీ, జూన్ 22—

జెనీవానుంచి ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ప్రత్యేక విమానంలో గురువారం మధ్యాహ్నానికి యిక్కడకు వస్తున్న చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లైకు బ్రహ్మాండమైన స్వాగత మీయడానికి ఢిల్లీ ఆయత్తమౌతున్నది.

ముఖ్యంగా ఆసియా రక్షణ సంధి, ఇండో-చైనా సమస్యలపైనే ఉభయదేశాల ప్రధానుల మధ్య చర్చ జరగవచ్చు ననుకొంటున్నారు.

ఒకప్రక్క జెనీవాలో మంతనాలుజరుగుతూ వుండగా మరొకప్రక్క కొలంబోలో జరిగిన ఆసియా ప్రధానులసమావేశం ప్రపంచదృష్టిని ఆకర్షించినట్టుగానేరేపు వాషింగ్టన్, న్యూఢిల్లీలు ఏకకాలంలో ప్రపంచదృష్టిని ఆకర్షించడం కాకతాళీయమని చెప్పవచ్చు.

ఆసియా రాజ్యాలకే గాక, యితర రాజ్యాలకు కూడా నెహ్రూ, చౌ ఎన్—లైల సమావేశం అత్యంత ముఖ్యమైనది కాగలదు. తక్షణ సమస్యలైన ఇండో—చైనా, కొరియాలేగాక ఆసియా రాజ్యాల నాయకులకు, పాశ్చాత్య రాజ్యాల నాయకులకు కూడా ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడికవంటి సమష్టి సమస్యలపై చర్చ ఢిల్లీలోను, వాషింగ్టన్ లోను కూడా అనివార్యమౌతున్నది.

చైనీస్ ప్రధాని గురువారంనాడు ఢిల్లీకి వస్తున్నాడన్నవార్త తలవని తలంపుగా పత్రికలో ప్రచురించబడడం ఇండియా రాజధాని నగరం ప్రజలకు అత్యధిక విస్మయం కలిగించింది.

జెనీవాలో చర్చలకు పిమ్మట చైనాకు తిరిగి వెడుతూ ఢిల్లీకి రావలసిందని ఇండియా ప్రభుత్వం చైనీస్ ప్రధానిని నెలరోజుల క్రితమే ఆహ్వానించినట్లు చాలామందికి తెలుసు అయితే ఆయన గురువారంనాటికి వస్తున్నారన్న వార్త నిన్ననో, మొన్ననో ఢిల్లీలో వెల్లడి అయింది.

ఇండియాలో మిస్టర్ చౌ ఎన్-లై కార్యక్రమం ఇంకా నిర్ణయించబడలేదు ఢిల్లీలోని చైనీస్ రాయబారి కార్యాలయం ద్వారా ఈ కార్యక్రమాన్ని తెలుసుకొనడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఢిల్లీకి వెలుపల గల కొన్ని స్థలాలను పండిట్ నెహ్రూతో కలిసి మిస్టర్ చౌ ఎన్-లై సందర్శించవచ్చు. బహుశా వీరు భాక్రా-నాంగల్ ప్రాజెక్టును, మరికొన్ని స్థలాలను దర్శించవచ్చు. ఇండియాలో ఆయన మూడు రోజులు వుంటారనుకొంటున్నారు

గురువారం సాయంకాలం చైనీస్ ప్రధాని రాగానే ఇండియా ప్రభుత్వం విందు చేస్తుంది. ఆయన విమానం కైరోనుంచి సరాసరిగా ఢిల్లీ వస్తుంది. పాలెం విమానాశ్రయంవద్ద ఆయనను పండిట్ నెహ్రూ స్వయంగా కలుసుకొంటారు ఆయనకు స్వాగత మియ్యడానికి విమానాశ్రయానికి ప్రజలు చాలామంది రావచ్చు కనక వారికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి.

చైనీస్ ప్రధాని వచ్చినపుడు వెళ్ళినపుడు కూడా భారత సైనిక, వైమానిక దళాలు సైనిక వందనం సమర్పిస్తాయి. ఆయన రాక సందర్భాన జరిగే సమావేశ సన్నాహాలింకా నిర్ణయం కాలేదు.

పణిక్కర్ రాక

పండిట్ నెహ్రూ, చౌ ఎన్-లైల మధ్య అతి ముఖ్యమైన సంభాషణలు ప్రారంభమయ్యే సమయానికి యిదివరకు చైనాలో ఇండియా రాయబారిగా పనిచేసిన సర్దార్ పణిక్కర్ ఢిల్లీకి చేరుకొంటారని "ఆంధ్రప్రభ" హ్యాల్లీ విలేకరి వ్రాస్తున్నారు.

మరి యిరువురితోపాటు రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం కార్యక్రమంపై పర్యటిస్తున్న సర్దార్ పణిక్కర్ నేటిసాయంకాలం రైలులో బెంగుళూరుకు తిరిగి వెళుతుండగా పత్రికా విలేకరు లీవార్త తెలియజేశారు. ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చి, పండిట్ నెహ్రూకు వెంటనే తంతినిచ్చారు

మిస్టర్ చౌ ఎన్-లై కు పండిట్ నెహ్రూ విందు చేసే సందర్భంలో తాను అక్కడ వుండగోరుతున్నానని ఆయన అన్నారు.

ఆసియాకు ముఖ్యమైన సమావేశం

మిస్టర్ చౌ ఎన్ లై, పండిట్ నెహ్రూల మధ్య ఈవారంలో జరగనున్న సమావేశం ఉభయదేశాల సంబంధాలకేగాక మొత్తం ఆసియా వ్యవహారాలకే అత్యంత ముఖ్యమైనది కావచ్చునని జెనీవానుంచి వచ్చిన ఒక వర్తమానం తెలుపుతున్నది.

ఆసియాలోని రెండురాజ్యాల ప్రతినిధుల మధ్య జరుగుతున్న తొలి సమావేశ మిది.

1949 జనవరిలో పెకింగ్ ప్రభుత్వాన్ని బ్రిటన్, పాకిస్తాన్ లంకలతోపాటు ఇండియా గుర్తించింది. అప్పటినుంచి మిత్రరాజ్య సమితిలో సభ్యత్వానికి చైనా చేస్తున్న ప్రయత్నాలను ఇండియా సమర్థిస్తూ వుంది.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, సర్ విన్‌స్టన్ చర్చిల్, మిస్టర్ ఈడెన్‌ల సమావేశానికి కొన్నిరోజులు ముందుగానే నెహ్రూ-చౌఎన్-లై సమావేశం జరుగుతున్నదని పరిశీలకులు గుర్తించారు.

కొరియా సమస్యపై 19 రాజ్యాల సమావేశం వైఫల్యం, ఇండో-చైనాపై యింకా సంభాషణలు కొనసాగుతూవుండడం దృష్ట్యా నెహ్రూ-చౌ ఎన్-లై సమావేశాలలో కొన్ని సమష్టి సమస్యలపైన చర్చ జరగడం తథ్యమనుకొంటున్నారు.

ఈ సమస్యలలో యివికూడా వుండవచ్చు:

మొదటిది: కొరియా చర్చల వైఫల్యం కొరియా శాంతి చర్చలపై ఇండియాకు విశేషంగా ఆసక్తి కలదు 1953 జులై నాటి యుద్ధవిరమణ సంధి వరంగా ఇండియాయే అధ్యక్షుణ్ణి సమకూర్చింది.

రెండవది: ఇండో—చైనాలో శాంతి స్థాపనావకాశాలు. ఈ మాసారంభంలో శ్రీ వి కె కృష్ణమీనన్ జెనీవాలో మూడు వారాలు మకాంపెట్టి ఇండో—చైనాలో యుద్ధ సమాప్తిని సాధించడానికి తెరవెనుక మంతనాలు సాగించారు. చైనీస్‌ప్రధానితో ఆయనతొమ్మిది సార్లు సమావేశం జరిపారు. తన సంభాషణలపై పండిట్ నెహ్రూకు ఆయన సమగ్ర నివేదికలను పంపారు.

మూడవది: దక్షిణ, ఆగ్నేయ ఆసియాలలోని పరిస్థితి, ఉభయ రాజ్యాలకు కూడా ఈ పరిస్థితి పట్ల శ్రద్ధాసక్తులు కలవు

ఇవే గాక ఉభయ దేశాలకు ప్రత్యేకంగా ముఖ్యమైన టిబెట్ ఒడంబడిక, వాణిజ్య, సాంస్కృతిక సమస్యలు కూడా కలవు

ఇండియా, యితర ఆసియా రాజ్యాలు కూడా జెనీవాకు ఆహ్వానించబడిందని చైనీస్ ప్రధాని జెనీవాలో పేర్కొని వున్నాడు.

ఇండియా, పాకిస్తాన్, చెకోస్లోవేకియా, పోలెండ్‌లతోనే ఇండో-చైనాలో యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘాన్ని నియమించాలని రష్యా ప్రతిపాదించగా చైనా సమర్థించింది.

అయితే, కమ్యూనిస్టు రాజ్యాలను తటస్థ రాజ్యాలుగా పరిగణించ తగదని పాశ్చాత్య రాజ్యాలు అన్నాయి. కమ్యూనిస్టు రాజ్యాలు వీటో అధికారం వుండాలని కూడా పట్టుపట్టాయి. పర్యవేక్షక సంఘానికి రష్యా పెక్కు ప్రతిపాదనలుచేస్తూ ఇండియా కూడా వుండాలనే ప్రతిసారి సూచిస్తూవచ్చింది.

పాశ్చాత్య రాజ్యాల విధా[illegible] అంతర్జాతీయ పరిస్థితిని గురి[illegible] ఇండియా, చైనాల ప్రధానులు చర్చి[illegible]కొంటున్నారు.

మిత్రరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వమివ్వాలని మిస్టర్ చౌ ఎన్-లై జెనీవా సభలో ప్రసంగించిన సందర్భంగా పేర్కొన్నాడు.

తన వాదాన్ని గురించి ఆసియారాజ్యాలకు—ముఖ్యంగా తటస్థ రాజ్యాలకు నచ్చచెప్పడమే ఆయన లక్ష్యమైనట్లు స్పష్టంగా బోధపడ్డది.

ఆసియా శాంతి భద్రతల రక్షణ బాధ్యతను ఆసియా రాజ్యాలే స్వీకరించాలని ఆయన పదేపదే చెబుతూ వచ్చాడు.

ఆసియాలో అమెరికా విధానాన్ని—ముఖ్యంగా ఆసియా రక్షణ ఒడంబడికను ఆయన తీవ్రంగా విమర్శిస్తూ వచ్చాడు.

ఢిల్లీ సందర్శన అర్ధాధికారచర్య

మిస్టర్ చౌ ఎన్-లై ఢిల్లీ సందర్శనను అర్ధాధికార చర్యగా పేర్కొనవచ్చునని జెనీవాలోని చైనీస్ ప్రతినిధి వర్గంవారు అన్నారు.

ఇండొనేసియా హర్షం

కలకత్తా, జూన్ 22-డమ్ డమ్ మీదుగా హేగ్‌కు వెడుతున్న ఇండొనేసియన్ విదేశాంగమంత్రి డాక్టర్ సునార్యో, పండిట్ నెహ్రూ చైనీస్ ప్రధానిని ఆహ్వానించడాన్ని హర్షించాడు. "ఇది అత్యంతోపయోగకరం కాగలదనే నేను విశ్వసిస్తున్నాను" అని ఆయన పత్రికా విలేకరులతో అన్నాడు.

ఆసియా ప్రధానులకు భోగట్టా

పండిట్ నెహ్రూ చర్య

న్యూఢిల్లీ, జూన్ 23—చైనీస్ ప్రధాని చౌ ఎన్-లై రాక సమాచారం పండిట్ నెహ్రూ లంక, బర్మా, ఇండొనేసియాల ప్రధానులకు తెలియజేశాడని నేడు యిక్కడ తెలియవచ్చింది.

కొలంబోలో సభలో పాల్గొన్న యీ దేశాలకు జెనీవాసభ పరిణామాలను, శ్రీ మీనన్ వేర్వేరు ప్రతినిధివర్గాల నాయకులతో జరిపిన సంభాషణలను గురించి ఇండియా తెలియజేస్తూనే వుంది.

చౌ ఎన్-లైతో సమావేశానికి పిమ్మట ఆ చర్చల సంధిని గురించి కూడా ఆయన తెలియజేయగలడట.

గోవాలో అరెస్టులు

బొంబాయి జూన్22—గోవా స్వాతంత్ర్యోద్యమపు 8 వ వార్షికోత్సవం సందర్భంలో గోవాలో 15 మందికి పైగా అరెస్టు చెయ్యబడ్డట్టు నేడిక్కడికి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

గోవాలో పోలీసు బందోబస్తు ఎంతగా చేయబడ్డప్పటికీ, ఈ దినోత్సవాల సందర్భంలో ముఖ్య భవనాలపై జాతీయపతాక ఎగురవేయబడింది. "క్విట్ గోవా" అన్న నినాదాలు వ్రాయబడ్డ పోస్టర్లు ప్రదర్శించబడ్డాయి.

పోలీసులు పంజిమ్, మపాకా, మార్గో, వండా- మొదలైన పట్టణాలలో ప్రతి వీధి గాలించి జెండాలను, పోస్టర్లను లాగివేశారట.

చౌ ఎన్-లైతో ఫ్రెంచి ప్రధాని చర్చ-ఇండో-చైనా సమస్యపై

పారిస్, జూన్ 23—

చైనీస్ విదేశాంగ మంత్రి మిస్టర్ చౌ ఎన్-లైను కలుసుకోవడానికి ఫ్రెంచి ప్రధాని ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ నిన్న రాత్రి పారిస్ నుంచి బెర్నికి బయలుదేరి వెళ్లాడు.

తొలిసారిగా సమావేశమౌతున్న ఉభయదేశాల ప్రధానులు ఇండో-చైనాలో యుద్ధవిరమణకు సంబంధించిన ప్రధాన సమస్యలను గురించి చర్చిస్తారని అనుకొంటున్నారు.

పండిట్ నెహ్రూతో సమావేశానికై మిస్టర్ చౌ ఎన్-లై బయలుదేరడానికి ముందే ఈ సమావేశం జరుగుతుంది.

దీనికోసమే మిస్టర్ చౌ ఎన్-లై తన ఢిల్లీ ప్రయాణాన్ని ఒకరోజు ఆలస్యం చేశాడు.

చైనీస్ ప్రధానితో తాను జరపనున్న సమావేశాన్ని గురించి ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ నిన్న చేసిన ప్రకటన ఫ్రెంచి ప్రభుత్వ వర్గాలలో ఆశాభావం రేపింది ఫ్రెంచి, చైనీస్ ప్రభుత్వాల మధ్య ముఖాముఖి చర్చలకు ఈ సమావేశం అవకాశమిస్తూ వుంది.

ఇద్దరు నాయకులు ఏడేళ్లగా సాగుతున్న ఇండో-చైనా యుద్ధసమాప్తిని సాధించడం కోసమే సమావేశమౌతున్నారు.

వీరి సమావేశం తటస్థ రాజ్యమైన స్విట్జర్లెండ్ రాజధానిలోని ఫ్రెంచి రాయబారి కార్యాలయంలో జరుగుతుంది.

"జెనీవాలో ఫ్రెంచి ప్రతినిధులకు ఆతిథ్యమిచ్చినందుకు నేను స్విస్‌ప్రభుత్వాన్ని అభినందిస్తాను అని కూడా ఆయన అన్నాడు.

ఫ్రాన్స్, చైనాల మధ్య రాజకీయ సంబంధాలు లేవు లావోస్, కంబోడియాలలో యుద్ధ విరమణకు సైనిక ప్రతినిధుల మధ్య చర్చలకు శనివారంనాడు ఏర్పాటు జరిగిన పిదప బ్రిటిష్, అమెరికన్, రష్యన్ ప్రతినిధి వర్గాలనాయకులు జెనీవానుంచి వెళ్ళిపోయారు

సైనిక ప్రతినిధులు మూడు అసోసియేట్ రాజ్యాలలోను యుద్ధ విరమణ చర్చల ఫలితాన్ని 21 రోజులలో తొమ్మిది రాజ్యాల సభకు నివేదించ వలసివున్నారు.

నారూకు స్వయం పాలనాధికారం

ఇండియా సూచన

న్యూయార్క్, జూన్ 22—నేడిక్కడి మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘ సభలో ఇండియా ప్రతినిధి శ్రీ వి కె. కృష్ణమీనన్ మాట్లాడుతూ నారూకు స్వయం పరిపాలనాధికారం యిచ్చే బాధ్యత ఈ సంఘంపై కలదని అన్నాడు.

నారూను పరిపాలిస్తున్న ఆస్ట్రేలియా, నారూ భాస్వరపు నిల్వలను తరలించుకుపోవడం కాక, ఈ నిల్వలు కొల్లగొట్టబడినాక నారూ వాసులు చెరకు, అరటి తోటలపై బ్రతకడానికి వీలుగా ఆస్ట్రేలియా నారూకు మట్టి ఎరువులు మున్నగువాటిని ఇప్పటి నుంచే చేరవేయవలసిన అవసరం ఎంతైనా కలదని ఆయన నొక్కి వక్కాణించాడు.

ఆంధ్ర హైకోర్టుకు సంబంధించినవారి బిడ్డల చదువు

ఆంధ్రదేశం కాలేజీలలో చేరడానికి వీలుగా నిబంధనల సవరణ

వాల్తేరు, జూన్ 21—ఆంధ్ర హైకోర్టు స్థాపన సందర్భంలో మద్రాసునుంచి గుంటూరుకు తరలివెళ్ళిన హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు, లాయరు, తదితర ఉద్యోగుల బిడ్డలు మద్రాసు కాలేజీలలో మొదటి, మూడవ సంవత్సరాల చదువు పూర్తిచేసి రెండు, నాలుగు సంవత్సరాల చదువు సాగించడానికి అర్హులుగా ప్రకటించబడినపుడు వారు ఆంధ్ర యూనివర్సిటీ క్రిందగల కాలేజీలలో చదువు సాగించకోరే పక్షంలో అడ్మిషన్లు, ప్రోగ్రెస్ సర్టిఫికేట్లను అందజేయవలసిన బాధ్యతనుంచి ఈ ఏడాదికి (1954-55) మినహాయింపు యివ్వడానికి వైస్-ఛాన్సలర్‌కు అధికారమిస్తూ ఆంధ్ర యూనివర్సిటీ నిబంధనలు సవరింపబడినవి.

అయితే, అట్టి విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ నిబంధనలను, పాఠ్యక్రమాన్ని, పుస్తకాలను మాత్రమే అనుసరించాలి. మద్రాసులో చదువుతున్న సబ్జెక్టు బోధనకు ఆంధ్ర యూనివర్సిటీ కళాశాలల్లో అవకాశం వున్నపుడే వారికి అవకాశం యివ్వబడుతుంది.

జనరల్ కరియప్ప ప్రసంగంలో వర్ణ విచక్షణ ప్రసక్తి-ఆస్ట్రేలియాలో అలజడి

కాన్‌బెరా, జూన్ 22—ఆస్ట్రేలియాలోని ఇండియా హైకమిషనర్ జనరల్ కె. ఎమ్ కరియప్ప నిన్న క్వీన్స్‌లాండ్‌లో పర్యటన చేస్తూ చేసినప్రకటన పూర్తిపాఠంకోసం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆయనను అడుగుతున్నదని నేడు ఆస్ట్రేలియా విదేశాంగ కార్యాలయోద్యోగులు చెప్పారు.

కాన్‌బెరాలోగల మరిరెండు విదేశ రాయబార కార్యాలయాలుకూడా జనరల్ కరియప్ప ప్రకటన పూర్తిపాఠం కావాలని కోరాయట అవి రెండూ ఏ దేశాలకు సంబంధించినవో మాత్రం తెలియరాలేదు.

జనరల్ కరియప్ప చేసినట్లు బ్రిస్‌బేన్ నుంచి నిన్న ప్రకటించబడ్డ వార్త ఇక్కడి రాజకీయ వర్గాలలో అలజడిని కలుగజేసింది

"ఆస్ట్రేలియాలో తెల్లజాతివారి విధానం భారతీయులను, పాకిస్తానీలను కమ్యూనిస్టుల హస్తాలలోకి తరుముతున్నది" అని ఆవార్త ప్రకారం నిన్న క్వీన్స్‌లాండ్ పర్యటన సందర్భంలో పత్రికావిలేకరులతో తన అనుభవాన్ని చెపుతూ జనరల్ కరియప్ప అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారట:

"ఈ పర్యటనలో అనంతంగా వున్న సారవంతమైన భూమిని, అనేక రకాల సహజ సంపదను నేను చూశాను. అయితే, ఈ సంపదను ఉపయోగంలోకి తెచ్చేటందుకు మాత్రం జనం లేరు.

"ఇక్కడ మీరు (తెల్లవారు) ఒక 90 లక్షల మంది మాత్రమే వున్నారు. ఈ దృష్ట్యా మీ దేశవైశాల్యాన్ని చూచినప్పుడు-ఇక్కడ ఈ దేశాన్ని అభివృద్ధి చెయ్యడానికి భారతీయులకు పాకిస్తానీలకు గల అవకాశం గురించి ఆలోచించకుండా వుండలేక పోతున్నాను

"మీది సంపన్నరాజ్యం అయితే, ప్రపంచంలో కడుపునిండా తిండిలేని ప్రజలు 100 కోట్ల మంది వున్నారు."

ఈ విషయాలను చెపుతూ, తన చేతి వెనుక భాగాన్ని వారికి (పత్రికా విలేకరులకు) చూపి," ఆస్ట్రేలియనులకు ప్రధానం ఇది—చర్మపు రంగు" అని ఆయన అన్నారు.

ఆ తరువాత తన గుండెపై చేయివేసుకొని "ఇక్కడ ఏ మున్నదో అది మీకు ప్రధానం కాదు" అని కూడా ఆయన అన్నారు.

"ఆస్ట్రేలియా ఇతరదేశాలనుంచి లక్షల కొలది ప్రజలను వలస తెచ్చుకొంటున్నది. మేమూ అదే కుటుంబానికి (కామన్‌వెల్త్‌కు) చెందినవాళ్ళం. అయినా, మేము పనికి రావడం లేదు" అని ఆయన ముగించారు.

కలకత్తావద్ద విమాన ప్రమాదం

కలకత్తా, జూన్ 23 — ఈస్టరన్ రైల్వేలో చాందనపూర్ అను స్టేషనకు సమీపంలో ఒక పొలంలో ఒక విమానం మంటలతో నేటి ఉదయం 7-14 గంటలకు కూలి పోయినట్టు పోలీసులు తెలియ జేశారు. ఆ స్టేషన్ కలకత్తాకు రెండు మైళ్ళలో వుంది.

పోలీసులు, సివిల్ ఏవియేషన్ అధికారులు విమానం కూలిపోయిన చోటకు వెంటనే వెళ్లారు.

ఆ విమానం మండి పోవడం చాందనపూర్ స్టేషన్‌కు కూడా కనిపించింది దావులు కూడా వుంటాయని భయపడుతున్నారు.

చాందనపూర్ స్టేషన్ మాస్టర్ కూలిపోయిన విమానాన్ని సందర్శించారు ఎవ్వరూ బతికలేరని ఆయన చెప్పారు ఆ విమానంపై 'హెచ్. జి. 852' అని మార్కు చేయబడి వుంది.

కర్నూలు, జూన్ 23— కర్నూలులో వనమహోత్సవానికి గాను ఇదివరకు కేటాయించిన రూ. 1,000 కాకఅదనంగా రూ.500 లను ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసింది ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టరుకు అందజేస్తారని కూడా నేడు పత్రికా ప్రకటన జరిగింది.

కర్నూలులో గృహ నిర్మాణాలు

త్వరితం చేయడానికి యోచనలు

కర్నూలు, జూన్ 23—కర్నూలులో భవనాల నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితం చేయడానికి తీసుకొనదగు చర్యలను గురించి చర్చించడానికి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నిన్నను అధికారుల సమావేశం ఒకటి ఏర్పాటు చేశారు చీఫ్ సెక్రటరీ శ్రీ పుల్లారెడ్డి, చీఫ్ ఇంజనీర్ మిస్టర్ ఫ్రెడరిక్, పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

'ఎ' 'బి' శిబిరాలలో నివశిస్తున్న సిబ్బందికి చేసిన సౌకర్యాలకు చార్జీలు వసూలు చేయడాన్ని గురించి కూడా ఆలోచించారని తెలుస్తున్నది.

కమ్యూనిజం బారినుంచి జపాన్ రక్షణ బాధ్యత

అమెరికా నిర్వహించడం విధాయకమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రకటన

వాషింగ్టన్, జూన్ 22—

ఆసియాలో విస్తరించుకొంటున్న కమ్యూనిజం ప్రాబల్యంలో జపాన్ పడిపోకుండా జాగరూకత వహించడం స్వీయరక్షణ దృష్ట్యా అమెరికాకు విధాయకమని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేడిక్కడ వక్కాణించాడు.

జాతీయ సంపాదక సంఘ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, జపాన్ స్వతంత్రంగా ప్రవర్తిల్లేటట్టు కాపాడడమే ఆగ్నేయ ఆసియాలో అమెరికా అవలంబించే విధానానికి ప్రధాన సూత్రమని పేర్కొన్నారు.

ఆసియాలోని అపార సాధన సంపద నంతా క్రెమ్లిన్, కమ్యూనిస్టు చైనా పాలకులు తమ గుప్పిటిలో పెట్టుకొని, జపాన్‌కుమాత్రం దానికి వలయు నౌకాబలాన్ని నిర్మించుకొనే బాధ్యతను అప్పగించారంటే మాత్రం పసిఫిక్ సముద్రం యావత్తు "కమ్యూనిస్టు సరోవరం"గా మారిపోతుందని ఆయన పేర్కొన్నారు.

పశ్చిమ పసిఫిక్ రక్షణ యావత్తు జపాన్ పైనే ఆధారపడి వున్నదనీ, అందువల్ల కమ్యూనిస్టుల ప్రాబల్యంలో అది పడిపోకుండా కాపాడుకోడం అమెరికాకు విధాయకమయిందనీ ఆయన తెలిపారు

ఈ సమావేశానికి దాదాపు 5,200 మంది వారపత్రికల సంపాదకులు హాజరైనారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ రేపు జరగవలసివున్న పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని రద్దు చేశారు అమెరికా ఉపవిదేశాంగ మంత్రి మిస్టర్ వాల్టర్ బెడెల్‌స్మిత్ ఆయనను రేపు కలిసికొని జెనీవా సమావేశం గురించి నివేదిస్తారని తెలుస్తున్నది.

SCREEN

(The most popular Film Weekly)

ఈ వారం సంచికలో

భారతీయ చిత్రాలవల్ల బాలబాలికల మానసికములలో కలిగే పరివర్తనము—సర్ క్లిఫోర్డు ఎం. అగర్‌వాలా, ఫిలిం సెన్సారు సెంట్రల్ బోర్డు మాజీ చేయిర్మన్, ఢిల్లీ బిడ్డ తల్లులు ఫిలిములమీద గావించిన ప్రచారము నందించారు.

ఫిలింలలో పనిచేసే వారికి కొత్తగా అంటుకున్న "అనమోర్ఫియా" అనే వ్యాధి—మా లండన్ విలేకరి.

నిర్వాసుల ఆస్తి చట్టం ఫిలిములకు వర్తింప చేయడం—మా పాకిస్తాన్ విలేకరి.

ఢిల్లీకి ఫిలిం తారల ఆహ్వానం—సంగీత నాటక అకడమీకి స్థానము.
చిత్రాలు-ముఖపత్రం మీద మీనాకుమారి చిత్రం—బినారాయ్, శశికళా.

ఖరీదు ప్రతి 1 కి నాలుగు అణాలు.

పాఠకులు తమ కాపీలకు లోకల్ ఏజంట్లవద్ద ఆర్డరు యివ్వండి. లేదా మాకు వ్రాయండి.
సర్క్యులేషన్ మేనేజరు,
"స్క్రీన్"
నూన్ పేపర్ హౌస్, సాసూన్ డాక్, కొలాబా, బొంబాయి-5.

కేమల్ ఇంక్
కామ్లిన్ లిమిటెడ్, బొంబాయి 28.

బహుమతి రు. 500
(గవర్నమెంటు రిజిష్టర్డు)
తెల్ల వెండ్రుకలను పోగొట్టును
రంగులను చూచి మోసపోవద్దు. ఆది శాశ్వతము మా సువాసన గల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 సం॥ ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగాయించును అధికాశ మెదడుకు చలవ నిచ్చును. "ఉన్మాదము, తలనొప్పి"వగైరా జబ్బుల రానీయదు "జ్ఞాపకశక్తి"ని, కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 3-8-0 3 సీసాలు రు. 9-0-0. నగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0, 3 సీసాలు రు 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు. 3 సీసాలు రు. 18/-లు. ఇది పనిచేయదని నిరూపించిన రు. 500/-
INDRA LABORATORIES,
P.O. Katri, Sarai (Patna).

పుదుచ్చేరి సత్యాగ్రహులపై అమానుష చర్య

పుదుచ్చేరి, జూన్ 22—నిన్న పుదుచ్చేరిలో ఫ్రెంచి ఇండియా యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన జరిగిన సత్యాగ్రహం సందర్భంలో అరెస్టు చెయ్యబడ్డ యువకులు నేడు విడిచిపెట్టబడ్డారు

వీరి శరీరాల నిండా గాయాలు కలవు.

లాకప్‌లో వుంచబడ్డ ఈ 22 గంటలకాలంలోను తమకు తిండిగాని, నీరుగాని ఇవ్వబడలేదని ఈ యువకులు పి. టి. ఐ. విలేకరికి చెప్పారు. పోలీసు కేంద్ర కార్యాలయం అంతా ఈ యువకులచే ఊడ్పించబడిందట.

తమ చేతులను వెనక్కు విరిచికట్టి, [illegible] పోలీసు అధికారులు తమను [illegible] వారు చెప్పారు.

విన్నటి ఉద్యమాన్ని నడిపిన శ్రీ వెంకటేశన్ (యువజన కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు) ఈ విధంగా తెల్లపోలీసులచే తన్నబడ్డవారిలో ఒకడట. ఆయన కదలలేకపోతున్నాడని కూడ చెప్పబడుతున్నది ఆయనను ఇంకా పోలీసులు విడుదల చెయ్యలేదు.

ఇటువంటి అమానుష చర్యల ద్వారా ప్రజలను భయపెట్టగలమని ఫ్రెంచివారు అనుకుంటూవుంటే—వారు చాల పొరపాటు పడుతున్నారనడానికి అత్యంతరం లేదని యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్‌రాజ్ ప్రకటించారు. ఫ్రెంచివారి ఈ దుష్టచర్యలను తీవ్రంగా ఖండించారు. వీరి ఈ క్రూర చర్యలు ఆరిపోయే ముందు దీపం చిట చిట కొట్టుకోవడంలాంటి వన్నారు.

మద్రాసు ముఖ్యమంత్రితో శ్రీ కేవల్‌సింగ్ చర్చ

మద్రాసు, జూన్ 22—పుదుచ్చేరిలోని ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ కేవల్‌సింగ్ నేటి సాయంత్రం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడారును సెక్రెటేరియట్‌లో కలుసుకొని, పుదుచ్చేరిలోను, ఇతర ఫ్రెంచి స్థావరాలలోను గల ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి వివరించారు

ఈ సమయంలో తంజావూరు, దక్షిణ ఆర్కాటు జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఇన్‌స్పెక్టర్-జనరల్ కూడా వున్నారు.

పుదుచ్చేరిలోను, ఆ చుట్టుపట్లను గల ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా సరిహద్దుల రక్షణకు, ఇండియా పౌరుల క్షేమానికి సంబంధించిన అనేక విషయాలు ఈ సమావేశంలో చర్చించబడ్డట్టు తెలియవస్తున్నది ఈ సమావేశం ఒక గంటకు పైగా జరిగింది.

కారైక్కాల్ నాయకుల అరెస్టు

కారైక్కాల్, జూన్ 23—కారైక్కాల్ మునిసిపల్ మేయర్ (ఫ్రంట్ సహాయ కార్యదర్శి) శ్రీ పి. ఎమ్. సుందరమూర్తి జవాహర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. సుందరమూర్తి గత సాయంత్రం ఫ్రెంచి పోలీసులచే అరెస్టు చెయ్యబడ్డారు.

జూన్ 21 వ తేదీని ఊరేగింపు సందర్భంలో అరెస్టు చెయ్యబడ్డ జవాహర్ యువజన సంఘం వలంటీర్లు అంతకు ముందే విడిచిపెట్టబడ్డారు.

మాహే సరిహద్దులో ప్రదర్శనాలు

తెలిచేరీ జూన్ 22— "విప్లవం వర్ధిల్లు గాక, [illegible] ఫ్రెంచి సేనలను [illegible] ఇంటి దారి [illegible] మేము [illegible]" అనే నినాదాలతో [illegible] ఫ్రెంచి [illegible] ఈ ప్రదర్శనలు జరుపుతున్నారు [illegible]

ఆంధ్రప్రభ
1954 జూన్ 24, గురువారం

కృష్ణపై ప్రాజెక్టు

ఇండియా మొత్తం వైశాల్యంలో ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల విస్తీర్ణం దాదాపు ఎనిమిదవ వంతు. ఇండియా మొత్తం జనాభాలో ఆంధ్ర, హైదరాబాద్ ప్రజల సంఖ్య కొంచెం హెచ్చు తగ్గుగా తొమ్మిదవ వంతు. ఈ రెండు రాష్ట్రాలగుండా రెండు మహానదులు—కృష్ణా, గోదావరులు—ప్రవహిస్తున్నాయి. వీటి ప్రవాహాలలో నూటికి ఎనభై, తొంభై వంతులు ప్రస్తుతం సముద్రం పాలౌతున్నది. సాగు చేయడానికి భూము లున్నాయి. రెక్కల కష్టం చేయడానికి రైతు లున్నారు. సముద్రానికి నిరంతరాయంగా—నిరవధికంగా—చేరిపోతున్న రెండు మహానదుల ప్రవాహాలను పొలాలకు మళ్ళించడానికి దారి మాత్రమే లేదు.

దేశంలో ఎనిమిదవ వంతు విస్తీర్ణం, తొమ్మిదవ వంతు జనాభా తమ రెండు పెద్ద నదుల నుంచి పూర్తిప్రయోజనాన్ని పొందలేకుండా ఈ నిస్సహాయ స్థితిలో మిగిలిపోవలసిందేనా? కృష్ణ, గోదావరి లోయల అభివృద్ధి ఒకేసారిగా సాధ్యం కాని మాట నిజం. ఒక్క కృష్ణ లోయ అభివృద్ధికైనా ఒకేసారిగా ప్రయత్నించడం శక్తికి మించిన పని కాగలదని కూడా అంగీకరించవచ్చు. కాని, ఇంత విస్తీర్ణంలో గల ఇంత జనాభాకు ఒక్క పెద్ద ప్రాజెక్టునైనా నిర్మించడం కనీస ధర్మం కాదా?

ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాల ప్రజలు సమైక్యంగా కోరుతున్న పెద్ద ప్రాజెక్టు—నందికొండ. దీన్ని గురించి జరగవలసిన పరిశోధనలన్నీ జరిగాయి; తయారు కావలసిన అంచనాలన్నీ తయారైనాయి; ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు దీన్ని గురించి సంయుక్త నివేదికను సమర్పించినవి కూడా. అయినా, నందికొండ ప్రాజెక్టుకు 120 కోట్ల రూపాయలు కావాలని, దాన్ని పూర్తి చేయడం విషయమై ప్లానింగ్ కమిషన్ పూచీ పడలేకపోవచ్చునని ఆ కమిషన్‌లో ఒక సభ్యుడైన ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ మొన్న తమ నెల్లూరు ప్రసంగంలో సూచించారు.

ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కొత్తగా చేర్చవలసిన ప్రాజెక్టుల విషయమై దీర్ఘాలోచన జరిగిన పిమ్మట కోయనా, కోసీ, చంబల్, రిహాండ్‌లతోపాటు కృష్ణానదిపై ఒక మేజర్ ప్రాజెక్టుకూడా అని 1952 లోనిర్ణయం జరిగింది. వీటిలో మొదటి నాల్గింటిని రెండవ పంచవర్ష ప్రణాళిక గడువులోగా పూర్తి చేయనున్నామని ఇరిగేషన్, పవర్ శాఖల డిప్యూటీ మంత్రి శ్రీ జె. ఎల్. హథీ ఈ మధ్యనే రాజకోటలో ప్రకటించివున్నారు. ఆయన ప్రకటనలో కృష్ణపై ప్రాజెక్టు ప్రసక్తి నయితం లేకపోవడం గమనార్హం. 1952 లో ప్లానింగ్ కమిషన్ ప్రచురించిన పత్రకంలో పేర్కొనబడిన అయిదు కొత్త మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో నాల్గింటిని పూర్తిచేస్తామని ఒక వైపున హామీ పడుతూనే, నందికొండను పూర్తిచేయడం విషయమై ప్లానింగ్ కమిషన్ పూచీ పడలేదనడం దేశ విస్తీర్ణంలో ఎనిమిదవ వంతును, దేశం జనాభాలో తొమ్మిదవ వంతును న్యాయం చేయుతమే కాగలదా?

ఆహార సమస్య పరిష్కారమైంది కాబట్టి, మరొక మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో అవసరం లేదని అంటున్నారు. విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతుల అవసరం తగ్గినంత మాత్రాన, లేదా, ప్రస్తుతానికి తీరినంత మాత్రాన ఆహార సమస్య శాశ్వతంగా పరిష్కారమైపోయినట్టు భావించగలమా? రోజుకు తలకు 12 ఔన్సుల చొప్పున ఆహార ధాన్యాలను అంచనాలు వేసుకుంటే, ఆహారం విషయంలో ఇప్పటికి మన దేశం స్వయం సమృద్ధమని ఒకవేళ అనుకోవచ్చునేమో; కాని, పుష్టిగా బ్రతకాలంటే రోజుకు తలకు కనీసం 16 ఔన్సుల ఆహార ధాన్యాలు అవసరమని ఆహారం విషయంలో ప్రవీణులైనవారి అభిప్రాయం కాదా? ఈ 16 ఔన్సుల లెక్క ప్రకారం ఆహారంలో స్వయంసమృద్ధి ఈనాడు మనకు కలదనగలమా?

మరొక విషయం: వానదేవుడు ఒక కంట కనిపెట్టడం వల్ల ఒకటి, రెండేళ్లుగా పంటలు బాగానే పండుతున్నాయనే అనుకోండి. ఎప్పుడు అలుగుతాడో తెలియని ఈ వానదేవుని దయపై ఆధారపడి, ఇరిగేషన్ సౌకర్యాలను వీలైనంతగా వృద్ధి చేసుకొనకపోవడం విజ్ఞత కాగలదా?

ఇంతకంటె ముఖ్య విషయం మరొకటి వున్నది. మన దేశం జనాభా నానాటికి పెరిగిపోతున్నది. ఇప్పటి పద్ధతినే పెరుగుతూపోతే 1961 నాటికి 41 కోట్లు, 71 నాటికి 46 కోట్లు, 81 నాటికి 52 కోట్లు కాగలదని సెన్సస్ కమిషనర్ అంచనా: కుటుంబ నియంత్రణకై ఎంతవరకు ప్రయత్నం జరగగలదో, అది ఎంతవరకు జనాభా పెరుగుదలను అరికట్టగలదో ఎవ్వరికీ తెలియదు. కుటుంబ నియంత్రణ ఒకవేళ జరిగినా, రానున్న సంవత్సరాలలో ఆయుః ప్రమాణం పెరగగలదని తప్పక ఆశించవచ్చు. జనసంఖ్య తగ్గినా, ఆయుః ప్రమాణం పెరగడంవల్ల దేశం జనాభా పెరగడం తథ్యం. ఈ పరిస్థితిలో అధికాహారోత్పత్తి సాధనకు ఇరిగేషన్ ప్రాజెక్టులను సిద్ధం చేసి పెట్టుకొనకపోవడం దూరదృష్టి కాగలదా?

ఇంకొక విషయం: ఇరిగేషన్ సౌకర్యం వుంటే, ఆహార ధాన్యాలనే కాక, ఏ పంటలనైనా పండించవచ్చు. విత్తులు చల్లిన నాటినుంచి వానదేవునికి మ్రొక్కుతూ కూర్చోవలసిన నిస్సహాయ స్థితిని ఇరిగేషన్ సౌకర్యం ద్వారా రైతుకు తప్పించగలిగిన నాడు, ఆహారపు పంటలతో మనకు అవసరం లేకపోతే, వాణిజ్యపు పంటలను వేసుకోవచ్చు. ఇప్పటి అంచనా ప్రకారం నందికొండ ప్రాజెక్టు కింద ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలలో 18,85,000 ఎకరాలకు నీటి వసరు ఏర్పడుతుంది.

ఈ విషయా లన్నింటిని బట్టి ఆహార సమస్య పరిష్కారమైంది కాబట్టి, మరి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో అవసరం లేదనే వాదంలో ఎంతమాత్రం పస లేదని స్పష్టం. పోతే, వెనకబడిన ప్రాంతాలలోనే ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇకమీదట ప్రాధాన్యమంటే, నందికొండ వల్ల ప్రయోజనం పొందగలిగినవి నిస్సందేహంగా వెనుకబడిన ప్రాంతాలే. ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయమై అంతిమ నిర్ణయంలో మరి సంకోచాలు కాని, విలంబన కాని ఎంతమాత్రం తగవు. దశలు, దశలు గానే తప్ప ఏ పెద్ద ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగించలేము కాబట్టి, నందికొండ ప్రథమ దశ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించవచ్చు. ప్లానింగ్ కమిషన్ మంజూరు చేయగలదని శ్రీ దేశముఖ్ సూచించిన 12 కోట్ల రూపాయలతో దాదాపు రెండేళ్ల పని జరుగుతుంది. ఈ లోపున ఆపైన కావలసిన వ్యయం విషయమై తగు జాగ్రత్తలను పడవచ్చు. ఇలాకాక, కృష్ణపై ఏ మేజర్ ప్రాజెక్టు మరి అవసరం లేదన్న తీర్మానానికి వస్తే మాత్రం దేశ విస్తీర్ణంలో ఎనిమిదవ వంతులోను, దేశం జనాభాలో తొమ్మిదవ వంతులోను విపరీతమైన అసంతృప్తి దావానలం ఎలె ప్రజ్వలించగలదు.



ASAFIYAH STATE LIBRARY HYDERABAD

"దుగ్గిరాల నియోజకవర్గం బై-ఎలెక్షన్‌లో కమ్యూనిస్టు అభ్యర్థిపై కాంగ్రెసు ప్రతినిధి 1,279 వోట్ల మెజారిటీతో గెలవగా, లోక్‌పార్టీ తరపున పోటీచేసినవారికి డిపాజిట్ పోయింది"—వార్త.

వైద్య సహాయం

వైద్య సహాయ్యానేమి, వైద్య విద్యకుగల అవకాశాలలోనేమి ఇతర నాగరిక దేశాలతో పోల్చినప్పుడు ఇండియాస్థితే హీనమైతే ఇండియా మొత్తంలో హీనాతి హీనంగా చెప్పదగిన ప్రాంతాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని చేర్చవచ్చు.

స్త్రీ పురుషుల మరణ సంఖ్యలో గాని, శిశుమరణ సంఖ్యలోగాని బాలింతల మరణ సంఖ్యలోగానీ ఎందులోనైనా ఆంధ్ర రాష్ట్రానిదే అగ్రతాంబూలం. 1951 లో ఆరోగ్యశాఖవారి లెక్కల ప్రకారం ఆంధ్రరాష్ట్ర ప్రాంతంలో వివిధ వ్యాధులవల్ల 330 వేల మంది మరణించారట.

పోనీ, చాలినన్ని వైద్య సౌకర్యాలు, విద్యావకాశాలు ఉన్నాయా అంటే అవి కూడా సున్న. సుమారు 64 వేల చదరపు మైళ్ళ వైశాల్యం, 2 కోట్లపైచిలుకు జనాభా గల మన రాష్ట్రంలో 324 అలోపతి వైద్యశాలలు, 403 దేశీయ, గ్రామీణ వైద్యశాలలు ఉన్నాయి.

పై లెక్కను సగటున ప్రతి 87 చదరపు మైళ్ళకు, 28 వేల జనాభాకు ఒక్క వైద్యశాల ఉన్నట్టు తేలుతున్నది.

మొన్న విశాఖపట్టణంలో అఖిల భారత వైద్యసంఘం ఆంధ్రశాఖ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ సుందరామరెడ్డిగారి అభిప్రాయాన్ననుసరించి పట్టణ ప్రాంతాలలోని ఆధునిక ఆస్పత్రుల నిర్వహణే అసంతృప్తికరమైనప్పుడు, అంతకంటె అన్ని విధాల అసమగ్రమైన గ్రామీణ వైద్యశాలల విషయం అడగ పనిలేదు.

ఇప్పుడున్న ఆస్పత్రు లన్నింటిని కలిపి చూచినా మన రాష్ట్రంలోని మొత్తం రెండు కోట్ల మంది ప్రజలలో 5000 మందికి ఒక్క [illegible] చొప్పున [illegible]ను. ఇది చాలా తక్కువని డాక్టర్ రెడ్డిగారు చెప్పారు.

ఇక వైద్యులు, నర్సులు, మంత్రసానుల విషయంలో మన రాష్ట్రం మరీ వెనకబడి వుంది.

ఇంగ్లండులో ప్రతి 700 మంది ప్రజలకు ఒక డాక్టరు చొప్పున ఉన్నాడంటే మన రాష్ట్రంలో ఇంగ్లీషు వైద్యంలో ఉత్తీర్ణులైన డాక్టర్లు ప్రతి 26,000 జనాభాకు ఒక్కరు చొప్పున తేలుతారు.

మన దేశంలోని ప్రస్తుత పరిస్థితులను బట్టి అధమం 5000 మంది ప్రజలకు ఒక డాక్టరు చొప్పున అయినా ఉండడం అవసరమనీ, ఆ లెక్కను మన గ్రామా లన్నిటికీ చేరి 3 వేల మంది డాక్టరులనైనా తయారు చేసుకోవలసి వుంటుందనీ, అందుకుగాను ఆంధ్రరాష్ట్రంలో మరొక వైద్య కళాశాలను నెలకొల్పడం ముఖ్యమనీ అధ్యక్షులు డాక్టర్ రెడ్డిగారు సూచించారు.

పరిశిష్ట మద్రాసు రాష్ట్రంలో మొత్తం నాలుగు వైద్యకళాశాలలుండగా ఆంధ్ర రాష్ట్రం అంతటికీ రెండే రెండు కళాశాలలున్నవి.

ఆ రెండింటిలోనైనా గుంటూరులోని కళాశాల ఎంత అసమగ్రమైనదో అందరికి తెలిసిన విషయమే. అందుచేత ప్రస్తుతమున్న కళాశాలలను సర్వాంగ సంపన్నంగా చేయడం, మరొక కళాశాలను నెలకొల్పడం కూడా అభిలషణీయం.

విశాఖపట్నం కళాశాలలో ఉన్నత విద్యా పరిశోధనలకు తగిన సదుపాయాలు ప్రస్తుతం లేవనీ, అధ్యాపకులు, తదితర ఉద్యోగులు చాలని వేతనాలతో, తీరుబడిలేని పనులతో అనేక ఇబ్బందులకు లోనౌతున్నారని ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ యం. వి. కృష్ణరావుగారు తెలియచేశారు.

ఇండియా ప్రభుత్వ సహాయాన్ని అర్థించి అయినా పై లోపాలను సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్య పుచ్చుకొనడం అవసరం.

నల్లవారైనా, తెల్లవారైనా, మనస్తత్వం ఒక్కటే

కేప్‌టౌన్, జూన్ 22—దక్షిణాఫ్రికాలోని ఆఫ్రికనులు, శ్వేతజాతీయుల మనస్తత్వం ప్రధాన లక్షణాలు ఒకే విధంగా ఉన్నాయని వాటిపై పరిశోధనలు జరిపిన దక్షిణాఫ్రికా శాస్త్ర, పారిశ్రామిక పరిశోధన సమితి నేడు ఇక్కడ ప్రకటించింది.

న్యాయ నిర్వహణ, సహాయాలు, దురాచారాల వల్ల వాళ్ళ [illegible] అభిప్రాయాలపై [illegible] సంస్థ సమగ్రంగా పరిశీలించి [illegible] నిర్ణయానికి వచ్చింది.

ఆంధ్రకు మిర్చి ఎగుమతి కోటా—2,500 టన్నులు మాత్రమే

కర్నూలు, జూన్ 23— ఆంధ్ర రాష్ట్రంనుంచి ఎగుమతికి 2,500 టన్నుల మిర్చి కోటాను ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

ఉల్లిపాయలను ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో చిరకాలంగా వున్న కంపెనీల ద్వారా (ఎస్టాబ్లిష్ షిప్పర్సు) 3,300 టన్నులను మాత్రమేగాక, సహకారసంఘాలద్వారా మరి 1500 టన్నులనుకూడా ఎగుమతి చేయడానికి కోటాగా ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది ఆంధ్రరాష్ట్రంలో 15,000 టన్నుల ఉల్లిపాయలు అదనంగా నిల్వలో వున్నట్టు తెలుస్తున్నది.

ఆంధ్రరాష్ట్రానికి కేటాయించిన ఉల్లిపాయల ఎగుమతి కోటాలో నూటికి 75 వంతులను ఉత్పత్తి దారుల సహకార సంఘాలకు రిజర్వు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించినట్టు నేడిక్కడ అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఇలా చేయడంవల్ల ధరల పెరుగుదలలో ఉత్పత్తిదారులు తగిన లాభం పొందగలరని చెప్పబడుతున్నది.

నందికొండ హైడల్ ప్రాజెక్టు: ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చుతారట

కర్నూలు జూన్ 23— నందికొండ, సీలేరు హైడల్ ప్రాజెక్టులను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ఆంధ్రప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేస్తున్నది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కింద విద్యుచ్ఛక్తి సప్లయిని అభివృద్ధి చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం మొత్తం 32 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టగలదట.

ఈ 32కోట్లరూపాయలలోను నాలుగుకోట్ల రూపాయలను తుంగభద్ర, మాచ్‌ఖండ్ ప్రాజెక్టుల విస్తారానికి కేటాయిస్తారట. మిగిలిన 28 కోట్ల రూపాయలను నందికొండ, సీలేరు హైడల్ ప్రాజెక్టుల తొలిదశకు ఖర్చుచేస్తారట

నందికొండ హైడల్ ప్రాజెక్టుకింద లక్ష 20 వేల కిలోవాట్లు సీలేరు ప్రాజెక్టుకింద లక్ష 75 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికాగలదని అంచనా వేస్తున్నారు ఈ రెండు ప్రాజెక్టుల పనిని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివర దశలో ప్రారంభిస్తారటకూడా. సీలేరు హైడల్ ప్రాజెక్టు నిర్మాణాన్ని మూడు దశలలో పూర్తి చేస్తారని తెలుస్తున్నది.

చిన్‌హోపై వియత్‌మిన్ ముట్టడి వైఫల్యం

300 మంది సైనికుల నష్టం

పారిస్, జూన్ 22—అన్నామ్ కోస్తాలోని చిన్‌హో పట్టణంపై 2,000 మంది వియత్‌మిన్‌లు జరిపిన ముట్టడిని రెండు వియత్‌నామీస్ పటాలాలు చెదరగొట్టినవని సైగాన్‌నుంచి ఫ్రెంచి ప్రెస్ ఏజెన్సీ నేడు ప్రకటించింది.

ఒక వియత్‌మిన్ కమాండో దళం సోమవారం రాత్రి పట్టణం రక్షణశ్రేణుల వరకు చొరబడి మోటారు శతఘ్నులు కేంద్రీకరించబడే స్థానానికి నిప్పు పెట్టింది. కాని వియత్‌నామ్ పటాలాలు వియత్‌మిన్‌లను చెదరగొట్టినవి

300 మంది వియత్‌మిన్‌లు నష్టపడ్డారట.

అమెరికాలో ఆరు నెలలపాటు పర్యటన చేసి తిరిగివచ్చిన బొంబాయి సైన్సు కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. కె. మరంజన్ బొంబాయిలో గత మంగళవారం ప్రసంగిస్తూ, భారతదేశం విద్యావిధానం అమెరికా విద్యావిధానంతో సమానంగా వున్నా, సాంకేతిక విద్యావిధానం మాత్రం సమానంగా లేదన్నారు. [illegible] దీన్ని గురించి చాల కొత్తగా [illegible]న్నారు.

పొగాకు ప్రతినిధివర్గం పర్యటన

ఆగ్నేయ ఆసియా దేశాలలో నెలరోజులు

న్యూఢిల్లీ, జూన్ 23—ఆగ్నేయ ఆసియా దేశాలలో ఇండియా పొగాకు అమ్మకానికిగల అవకాశాలను పరిశీలించడానికి ఇండియా ప్రభుత్వం పంపిస్తున్న ప్రతినిధి వర్గంవారు జూన్ 27 వ తేదీన బయలుదేరి నెలరోజులపాటు చైనా, జపాన్, సయాం, మలయా, సింగపూర్, ఇండోనేషియా దేశాలలో పర్యటన చేస్తారని తెలుస్తున్నది.

ఈ కమిటీకి పార్లమెంటు సభ్యుడు శ్రీ కొత్త రఘురామయ్యగారు నాయకత్వం వహిస్తారు. మిగిలిన సభ్యులపేర్లు ఇవి:—వాణిజ్య వర్గాల ప్రతినిధి మిస్టర్ ఇ. గూజే; ఉత్పత్తిదారుల ప్రతినిధి శ్రీ జి. నరహరి; వర్తక వర్గాల ప్రతినిధి శ్రీ యం. వి యస్ రావు; కేంద్రపొగాకు కమిటీ కార్యదర్శి డాక్టరు యం. ఎస్. ఎకేల్. ఆయనే ఈ ప్రతినిధివర్గం కార్యదర్శి కూడా.

ఈ ప్రతినిధి వర్గంవారు తమ పర్యటనలో ఎక్కువ రోజులు (జూలై 9 నుంచి 21 వరకు) చైనాలో వుంటారు. చైనాకు వెడుతూ బ్యాంగాక్, హాంకాంగ్, జపాన్‌లు వెడతారు తిరిగివస్తూ సయాం, సింగపూర్ వగైరా ప్రాంతాలకు వెడతారు.

ఫజ్‌లుల్ హక్‌చే అభాండాల ఖండన

ఢాకా, జూన్ 23—తూర్పుబెంగాల్ మంత్రివర్గం విషయమై పరిస్థితి రాజ్యాంగ పరిషత్తుకు వివరించడానికి తనకు అనుమతి ఇవ్వాలని తాను కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అర్థించినాననే వార్తను మాజీ ముఖ్యమంత్రి మిస్టర్ ఫజలుల్ హక్ నేడు ఖండించారు.

తన వింకా జబ్బుగానే వున్నానని, ఎక్కడికి కదిలే స్థితిలో లేనని, ఇప్పట్లో రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో పాల్గొనే వుద్దేశం లేదని అన్నారు.

తను యునైటెడ్ ఫ్రంట్ పార్టీ నాయకత్వానికి రాజీనామా ఇవ్వడానికి నిరాకరించానని స్థానిక ఆంగ్ల దినపత్రిక ప్రకటించిన వార్తను కూడా ఆయన ఖండించారు.

జాతీయ ఋణానికి నిజాంలో చెల్లింపులు

గాంధీభవన్ సభలో అక్కడికక్కడే 10 లక్షలకు వాగ్దానాలు

సికిందరాబాద్, జూన్ 21—జాతీయ ఋణానికి ప్రజా సామాన్యం డబ్బు చెల్లించవలసిన అవసరాన్ని వివరించడం కోసం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన గాంధీ భవన్‌లో నేడు జరిగిన సభలో హైదరాబాద్, సికిందరాబాద్ నగరాల వ్యాపారస్థులు అక్కడికక్కడే 10 లక్షల రూపాయలు చెల్లించడానికి వాగ్దానం చేశారు.

జాతీయ ఋణాన్ని విజయవంతంగా కొనసాగించాలని భారత ప్రధాని పండిట్ నెహ్రూ చేసిన అభ్యర్థనపై రాష్ట్రంలోని వివిధ స్థలాలలో ఈలాటి సభలు జరుగుతున్నాయి.

గాంధీభవన్‌లో జరిగిన నేటి సమావేశానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. వి. రంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు, రెండు నగరాల ప్రముఖ వ్యాపారస్థులు, వాణిజ్య సంస్థల అధ్యక్ష కార్యదర్శులు హాజరైనారు.

శ్రీ రంగారెడ్డిగారు సభ ప్రారంభంలో ప్రసంగిస్తూ, పంచవర్ష ప్రణాళిక కింద పేర్కొన్న స్కీముల నిర్వహణకోసం వుద్దేశించిన ఈ ఋణానికి వ్యాపారస్థులు విశేషంగా డబ్బు చెల్లించాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల ప్రసంగిస్తూ, వ్యాపారస్థులు, ఇతరులు దేశానికి సేవచేయడానికి జాతీయ ఋణమొక మహదవకాశాన్ని కల్పించిందని, ప్రజలు తమ దేశాభివృద్ధికి తమ శక్తి సామర్థ్యాలను, సాధన సంపత్తిని కూడగట్టుకోగలరని నిరూపించడానికి ఇదొక పరీక్ష వంటిదని, కాగా వ్యాపారస్థులు ఈ తరుణం ప్రాధాన్యాన్ని గుర్తించి, జాతీయ ఋణానికి యథాశక్తి డబ్బు చెల్లించాలని కోరారు.

సభకు హాజరైన వ్యాపారస్థులు 10 లక్షలు చెల్లిస్తామని అక్కడికక్కడే వాగ్దానాలు చేశారు. తమతోటి వ్యాపారస్థులనుకూడా ప్రోత్సహిస్తామని అన్నారు.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యవర్గ తీర్మానం

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హైదరాబాద్ శాఖ కార్యవర్గం రెండు రోజుల చర్చల తరువాత నిన్నరాత్రి సమాప్తమైంది.

ఆసియా దేశాల మధ్య పరస్పర భావాలు తెలుసుకొనడంకోసం ఆగ్నేయ ఆసియాలోని నేషనల్ డెమొక్రాటిక్ ట్రేడ్ యూనియన్‌లను సమావేశ పరచడానికి కేంద్ర సంస్థను కోరుతూ తీర్మానించబడింది.

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మేల్కోటే, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లన్న కొల్లూరు, రాజా సాహెబ్ సాకెన్‌కర్ మున్నగువారు పాల్గొన్నారు.

పెక్కు పారిశ్రామిక సంస్థలను మూసివేయడం వల్ల, సిబ్బంది తగ్గింపు వల్ల ఆందోళన తెలుపుతూ మరొక తీర్మానం చేయబడింది. మూసివేయబడిన కార్ఖానాలన్నీ మరలా తెరచి తీసివేయబడిన కార్మికుల పునర్నియామకానికి వెంటనే ఆర్డినెన్సు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది. ఇకమీద కార్ఖానాలు మూసివేయకుండా కాపాడచేయాలని కోరబడింది కార్ఖానాల మూసివేతకు గల కారణాల దర్యాప్తుకు కార్మికుల ప్రాతినిధ్యం గల కమిటీని నియమించాలని తీర్మానంలో సూచించబడింది

ప్రతి కార్మికుడు తనకు సాధ్యమైనంత పొదుపుచేసి జాతీయ ఋణానికి చెల్లించాలని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

నిజాం నిధుల నిర్వహణ

నిజాం నవాబు తన కుటుంబం వారికోసం ఏర్పాటుచేసిన నిధుల నిర్వహణ సంఘం సభ్యత్వానికి శ్రీ శివలాల్ (ప్రెసిడెంట్ ప్రసాద్ కార్యదర్శి) రాజీనామా ఇచ్చారు.

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ ఇకమీద ఈ పదవిని నిర్వహిస్తారు.

ఏడుకొండలవాని నగకట్టు విలువ

రు 75,66,906-2-0 లు

తిరుపతి, జూన్ 21—సమష్టి మద్రాసు రాష్ట్ర హిందూమత ధర్మాదాయ బోర్డు కార్యాలయం తయారు చేసిన అంచనాల మేరకు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయానికి చెందిన జవాహరీ విలువ రు 75,66,906-2-0 లు వుంది.

ఈ అంచనాల మేరకు ఇండియా మొత్తంలో ఎక్కువ ఆస్తిగల దేవుడు ఏడుకొండలవాడే. శ్రీరంగంలోని శ్రీరంగనాథస్వామి ఆలయానికి తరువాతి స్థానం వస్తుంది. శ్రీ రంగనాథస్వామి ఆలయం నగకట్టు విలువ రు 38,40,638-8-6లు.

తిరుపతికి గవర్నర్ రాక

తిరుపతి, జూన్ 21— ఆగస్టు రెండవ పక్షంలో చిత్తూరు జిల్లాలో పర్యటించే సందర్భంలో గవర్నర్ శ్రీ సి. యం. త్రివేదీ, ఆయన సతీమణి తిరుపతికి రాగలరని తెలుస్తున్నది

బంగారు కొట్టులో చోరీ

మార్టేరు, జూన్ 21—స్థానిక వర్తకులు శ్రీ [illegible] సోమరాజుగారి బంగారపు కొట్టు తలుపులను నిన్నరాత్రి ఎవరో [illegible] తెరచి 15 [illegible] రు. 250/- [illegible] అపహరించారు.

పెనుగొండ పోలీసులు తనిఖీ చేస్తున్నారు.

"చిత్ర కళాశాల" విజయనగరం
జూలై 1 వ తేదీన తెరువబడును. విద్యార్థులు చేరగోరువారు వివరాలకు అణా స్టాంపు పంపవలెను. ప్రిన్సిపాల్,
స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్సు, స్టేట్ గవర్నమెంటుచే రికగ్నైజు కాబడినది విజయనగరం.

బి.టి. బ్రాండ్ శుద్ధమైన శీకాయపొడి
భవాని ఫ్లోర్ మిల్సు,
8 వ మెయిన్ రోడ్డు.
మల్లేశ్వరం :: బెంగుళూరు-3

సంగ్రహ ప్రకటనలు

కావలెను

వ్యవసాయము - ఆంధ్రశాఖ
బి. ఎస్ సి. (ఏజి) కోర్సు
బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రవేశములు

బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాలుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 28-6-54 తేదీవరకు పొడిగింపబడింది.

2. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రవేశము గోరు బళ్ళారి జిల్లాలోని ఆంధ్రులు గూడ పై తేదీ లోపుగా ప్రవేశమునకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

(సం) ఎం. కాంతిరాజ్,
డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫిషరీస్,
(ఆంధ్ర స్టేట్) మద్రాసు, 21-6-54

దక్షిణ ఇండియాలో ఒక పంచదార ఫ్యాక్టరీకి మొల్లరు కావలెను. అర్హతలు, అనుభవము, కావలసిన కనీస జీతము తెలుపుతూ దరఖాస్తులు పంపుకొనవచ్చును. వివరములకు బాక్సు నం. 122, కేరాఫ్ "ఆంధ్రపత్రిక", మద్రాసు-2.

లెక్కలు, సైన్సు, సోషల్ స్టడీస్‌లో బి ఇడీలు. తెలుగు పండితులు కావలెను. లోకల్ బోర్డు స్కేల్సు ప్రకారం జీతము, డియర్ నెస్ అలవెన్సు యివ్వబడును వెంటనే దరఖాస్తులు పంపుకొనండి దరఖాస్తు నకలు ఒకటి డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ప. గో. ఏలూరుకు పంపవలెను. వివరములకు కరస్పాండెంటు, యు. ఎల్. సి. ఎం. హైస్కూలు, భీమవరం.

వివాహము

దక్షిణ ఇండియాలో, అరవము, తెలుగు, మళయాళం, కన్నడం, మహారాష్ట్రం మాట్లాడే స్మార్తులు, వైష్ణవులు, మధ్వల బ్రాహ్మణ బాలబాలికల జాతకములు మీకు తగినవి కావాలంటే మీ బాలబాలికల జాతకాల పూర్తి వివరాలు తెలియపరుస్తూ మాకు వ్రాయండి.
Horoscope Exchange,
Post Box No 1834, Madras-1

ప్రకటన

ఆంధ్ర క్రిస్టియన్ కాలేజి, గుంటూరు
ఇంటర్మీడియేట్ సీట్లు హెచ్చింపబడ్డవి. మార్కులతో వెంటనే దరఖాస్తులు పంపుకొనండి.
(సం) టి. ఎస్. పాలస్, ప్రిన్సిపాల్.

మద్రాసు వెటరినరీ కాలేజి, వేపేరి, మద్రాసు
ఆంధ్ర అభ్యర్థులకు ప్రవేశము
1954—55
బి. వి. ఎస్‌సి. డిగ్రీ కోర్సుకు బోధన

మద్రాసు, ఎగ్మూరులోని ఆంధ్ర అనిమల్ హస్బెండరీ డైరెక్టర్ గారిచే దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది 28-6-54 వరకు పొడిగించబడింది.

2. మద్రాసు వెటరినరీ కాలేజిలో ప్రవేశింపగోరు బళ్ళారి జిల్లాలోని ఆంధ్రులు గూడ పై నిర్ణయించిన తేదీ లోపుగా అడ్మిషనుకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

డైరెక్టర్ ఆఫ్ అనిమల్ హస్బెండరీ,
ఆంధ్ర స్టేట్, మద్రాసు.

నోటిఫికేషన్

అగ్రికల్చర్ అండ్ ఫిషరీస్ డిపార్టుమెంటు, ఆంధ్ర స్టేట్

[illegible] ఉద్యోగాలకు రు. 25-2/2-87 [illegible] మరియు అలవెన్సులమీద దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. ఈ ఉద్యోగాలకు అభ్యర్థులు దిగువ అర్హతలను కలిగివుండవలెను.
(1) తెలుగు వ్రాయను, చదువను బాగా తెలిసివుండాలి.
(2) రిజిష్టరు కాబడిన ఏ వర్కుషాపులోనైనను, లేదా పేరొందిన యింజినీరింగ్ పరములోనైనను, పిట్టరుగా 3 సంగలకు తక్కువ కాకుండ లోగడ ప్యానుభవము కలిగివుండవలెను.
నోటు: టూల్ రూం అనుభవమున్న అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును.
(3) 1-7-54 నాటికి 25 సంగల వయస్సు దాటి వుండగూడదు.

3. "XXIX అగ్రికల్చర్-అగ్రికల్చరల్ వసూళ్లు - మిస్‌లేనియస్" పద్దు క్రింద రు 5 ట్రెజరీలో కట్టి సదరు చలాను దరఖాస్తులతో జతపరచి పంపవలెను.

4. అభ్యర్థిని స్వయంగా ఎరిగివున్న గౌరవము గల యిద్దరినుండి నడత ప్రవర్తన గురించిన రెండు సర్టిఫికెట్లున్ను, యితర సర్టిఫికెట్లుల కాపీలున్ను దరఖాస్తులతో జతపరచి పంపవలెను.

5. దరఖాస్తులు 1-7-1954 లోగా ప్రిన్సిపాల్, అగ్రికల్చరల్ కాలేజి, బాపట్లకు పంపవలెను. ఆ నేక తరువాత చేరు దరఖాస్తులు అంగీకరింపబడవు. అభ్యర్థులు చెల్లించిన రుసుము వాపసు చేయబడదు.

(సం.) ఎం. కాంతిరాజ్,
డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫిషరీస్.

లంక భారతీయుల పౌరసత్వ సమస్య

కొలంబోకు ఢిల్లీ నివేదిక సమర్పణ

కొలంబో, జూన్ 22—లంక భారతీయులపై లంక ప్రభుత్వం తీసుకోదలచిన చర్యల గురించి ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలు కల నివేదికను ఇక్కడి ఇండియా హైకమిషనర్ శ్రీ సి. సి. దేశాయ్ నేడు లంక ప్రభుత్వానికి సమర్పించారు.

సింహళం పార్లమెంటులో భారతీయులకు స్థానాలు ప్రత్యేకించడంపై ఇండియా ప్రభుత్వం అభిప్రాయాలు కొలది రోజుల క్రితమే లంక ప్రభుత్వానికి అందజేయబడినవి. నేడు సమర్పించిన నివేదికలో ఏ పౌరసత్వం పొందని భారతీయులను ఉద్యోగాలకు, రేషన్‌లకు అనర్హులుగా చేయదలచడంపై ఢిల్లీ అభిప్రాయాలు వివరించబడినవి.

ఇట్టి చర్యలు ఇండో—సిలన్ ఒడంబడికకు విరుద్ధమని ఇండియా ప్రభుత్వం స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ ఒడంబడికలో లంక భారతీయులు భారతీయ పౌరసత్వం తీసుకోడానికై "ప్రోత్సాహ ప్రోద్బలాలి"వ్వడానికి అంగీకరించబడగా, లంక ప్రభుత్వం ఈ హద్దును దాటిభారతీయ సంతతి వారిపై "ఒత్తిడి, నిర్బంధాలు" తెస్తున్నదనే అభిప్రాయాన్ని ఢిల్లీ పునరుద్ఘాటించినట్లు కూడా చెప్పబడుతున్నది.

ఉద్యోగాలు, రేషన్‌లు పోతవనే భీతితో, బాధతో ఇండియా పౌరసత్వం కోరే పక్షంలో వారికది ఇవ్వబడదని ఢిల్లీ గట్టిగా చెప్పినట్లు కూడా తెలుస్తున్నది.

నిపుణులు కాని కార్మికులు తమంత తాముగా భారతీయ పౌరసత్వం తీసుకొనే పక్షంలో వారిని ఇండియాకు తిరిగి పెళ్ళవలసిందిగా కోరదలచామని ఇండియా ప్రభుత్వం వెల్లడించిందట. నిపుణులు కాని కార్మికులు లంకకు వలస వెళ్ళడం 1939లోనే నిషేధించబడింది. అందుచేత ఈ తరగతి కార్మికులు ఇంకా లంకలోనే వుండడానికి ఇండియా అంగీకరించడం లేదట.

లంకకు అక్రమవలస నిరోధించడానికై ఇండియా సింహళ ప్రభుత్వాలు ఇటీవల తీసుకొన్న చర్యల వల్ల అక్రమ వలస పూర్తిగా నిరోధించబడిందని, అందుచేత పాక్ జలసంధిలో అక్రమ వలసదారులను వెంటాడడానికై ఉద్దేశించబడిన సింహళ ప్రభుత్వపు రక్షక నావలను ఉపసంహరించుకోవచ్చునని ఢిల్లీ సూచించిందట.

తాత్కాలిక నివాసానుమతి పత్రాలకు స్వస్తి చెప్పడంపై లంక ప్రభుత్వం, లంకలోని ఇండియా హైకమిషనర్ పరస్పరం సంప్రతించి, ఉభయులకు సంతృప్తికరం కాగల విధానాన్ని రూపొందించడం మంచిదని కూడా సూచించిందట.

వర్తకుల సమస్య

భారతీయ వర్తకులు తమ వ్యాపారాన్ని మూసివేసుకోడానికి తగినంత వ్యవధి యివ్వాలని, వారు తమ మొత్తం పెట్టుబడితో ఇండియాకు తరలిరావడానికి అవకాశ మివ్వాలని ఢిల్లీ స్పష్టం చేసినట్లు కూడా తెలియవచ్చింది

ఇండియా సింహళాల మధ్య రాకపోకలకు కొత్త నిబంధనలు అమలు పరచడంచేత ఇండియాలో లంక ప్రభుత్వపు కార్మిక శాఖ కార్యాలయాల అవసరం తీరిపోయిందని, ఇక వాటిని మూసివేయ వచ్చునని ఢిల్లీ సూచించిందట ఇట్టి సూచన చేయడం ఇదే తొలిసారి

దేశాయ్, కోటెలెవాలా చర్చలు

లంక పౌరసత్వ మివ్వబడిన భారతీయులకు పార్లమెంటులో స్థానాలు ప్రత్యేకించడంపై లంకలో ఇండియా హైకమిషనర్ శ్రీ సి. సి. దేశాయ్ లంక ప్రధాని సర్ జాన్ కోటెలెవాలాతో ఈ వారంలో చర్చలు జరుపనున్నట్లు తెలుస్తున్నది.

ఈజిప్టులో లంక తేయాకు అమ్మకం

కొలంబో, జూన్ 22—ఈజిప్టులో లంక తేయాకు అమ్మకానికి ఏర్పాట్లు చేసుకొనడంలో ఇండియా సహకారం పొందడానికి ప్రభుత్వాధికారులతో సంప్రతింపులు జరపడం కోసం లంక వాణిజ్య శాఖామంత్రి శ్రీ ఆర్. జి. సేనానాయకే త్వరలో ఇండియా సందర్శించనున్నట్లు తెలుస్తున్నది. ఈజిప్టుకు మారకపు సౌలభ్యం తగినంతగా లేకపోవడం వల్లనూ, ఈజిప్టు, ఇండియాల మధ్య వర్తకం సరిసమం చేసే ఉద్దేశంతోను ఈజిప్టు ఈ మధ్యనే లంకనుంచి తేయాకు దిగుమతులను నిలిపివేసింది.

ఇండియా ఈజిప్టునుంచి పత్తి క్రయం చేస్తుంది ఇండియా చెల్లించవలసిన మొత్తంతో ఈజిప్టు ఇండియా నుంచి సరకులను విధిగా తెప్పించుకోవాలనే నిర్బంధం విధించడంవల్ల ఈజిప్టు లంకనుంచి తేయాకు దిగుమతులు నిలిపి, ఇండియా నుంచి తేయాకు దిగుమతి చేసుకోదలచింది ఈజిప్టుపై నిర్బంధం విధించవలదని లంక ప్రభుత్వం ఇండియాను కోరదలచిందట

యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘం అదుపులో సైన్యాలు

వుండరాదని ఇండో-చైనా శాంతి చర్చలలో సోవియెట్ ప్రతినిధి నోవికోవ్ సూచన

సాంకేతిక సంఘం నియామకానికి కూడా రష్యా ప్రాతికూల్యం

జెనీవా, జూన్ 22—

ఇండో-చైనాలో యుద్ధ విరమణ సంధి కంట్రోల్ సమస్యను పూర్తిగా పరిశీలించడానికై ఒక సాంకేతిక ఉప సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలన్న ఫ్రెంచి ప్రతిపాదనను రష్యా నేడు వ్యతిరేకించిందని సమావేశ వర్గాలవారు నేటి రాత్రి అన్నారు.

యుద్ధ విరమణ పర్యవేక్షకసంఘం అదుపులో సైన్యాలు వుండరాదనికూడా రష్యా అన్నదట.

సోవియెట్ ప్రతినిధివర్గం తాత్కాలిక నాయకుడు మిస్టర్ కె. ఎన్. నోవికోవ్ నేటి 17 వ రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ ఇండో-చైనా శాంతి సంభాషణలు కొనసాగగలవనే బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ అన్నాడని, అందుచేత సాంకేతిక సంఘం అవసరం కాదనీ అన్నాడు

బ్రిటిష్, అమెరికన్, సోవియెట్ విదేశాంగ మంత్రులు హాజరు కాని తొలి సమావేశమిది.

చైనీస్ విదేశాంగమంత్రి మిస్టర్ చౌఎన్-లై నేడు జెనీవాలోనే వున్నప్పటికీ సమావేశానికి హాజరు కాలేదు.

ఆయన రేపు బెర్న్‌లో ఫ్రెంచి ప్రధాని మూస్యూర్ మెండే-ఫ్రాన్స్‌తో చర్చలకు, ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూతో యిష్టాగోష్టికై ఢిల్లీకి వెళ్ళడానికి ఆయత్తమౌతున్నాడు.

యుద్ధ విరమణ సంధి కంట్రోల్ సమస్యపై నేడు నాలుగు గంటలపాటు సమగ్రమైన చర్చ జరిగినప్పటికీ ఏ నిర్ణయం జరగలేదు యుద్ధవిరమణ సంధి కంట్రోల్ సంఘం అధీనంలో సేనలను అట్టే పెట్టవలసిన పనిలేదని సమావేశానికి అధ్యక్షత వహించిన మిస్టర్ నోవికోవ్ అన్నాడు.

తిరిగి గురువారంనాడు సమావేశం కావడానికి ప్రతినిధులు అంగీకరించారు

యుద్ధవిరమణ సంధి కంట్రోల్ సమస్యపై పాశ్చాత్య కమ్యూనిస్టు రాజ్యాల ప్రతినిధులు నేడు తమ వైఖరులను పునరుద్ఘాటించారు.

యుద్ధ విరమణ సంధి పర్యవేక్షక సంఘానికి వియత్‌నామ్, లావోస్, కంబోడియాలలో యుద్ధ విరమణను పర్యవేక్షించే నిమిత్తం మూడు ఉపసంఘాలు నియమించబడాలని స్విట్జర్లెండ్‌లోని ఫ్రెంచి రాయబారి మూస్యూర్ జీన్ చావెల్ అన్నాడు.

కంట్రోల్ కమిషనకు యుద్ధ విరమణ శ్రేణులను పర్యవేక్షించే సంయుక్త ప్రతినిధి వర్గాలపై అధికారం వుండాలని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ అలెక్సిస్ జాన్సన్ (ప్రాగ్‌లోని అమెరికన్ రాయబారి) అన్నాడు

బ్రిటిష్ విదేశాంగ ఉప మంత్రి రీడింగ్ ప్రభువు ఈ సూచనను సమర్థించాడు

సేనలు తన అదుపులో లేనిదే యుద్ధ విరమణ పర్యవేక్షక సంఘానికి అధికారం వుండదని, సేనలను నిలుపుకొనడానికి రష్యా వ్యతిరేకిస్తున్నదని సోవియెట్ ప్రతినిధి మూస్యూర్ నోవికోవ్ సమాధాన మిచ్చాడు

కొలంబో పథకంలో పాల్గొన్న అయిదు రాజ్యాలు-ఇండియా, పాకిస్తాన్, సింహళం, బర్మా, ఇండొనీసియాలతోనే పర్యవేక్షక సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న బ్రిటన్ ప్రతిపాదనను రీడింగ్ ప్రభువు పునరుద్ఘాటిస్తూ, ఈ సంఘం మెజారిటీ వోటుతోనే ఏ నిర్ణయాలైనా చెయ్యవచ్చునని అన్నాడు.

మూస్యూర్ నోవికోవ్ యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలో పాల్గొనదగు రాజ్యాల విషయమై కమ్యూనిస్టులు చేసిన సూచనను పునరుద్ఘాటిస్తూ ఇండియా పాకిస్తాన్, పోలెండ్, చెకొస్లొవాకియాలతో ఇండొనీసియాను కూడా చేర్చవచ్చు నన్నాడు.

నహాస్ దంపతుల విడుదల

స్వగృహంలో నిర్బంధం నుంచి

కైరో, జూన్ 22— ఈజిప్టు మాజీ ప్రధాని ముస్తఫా నహాస్ గృహం చుట్టూ కావలా వుంచబడుతున్న మిలిటరీ పోలీసు దళాలు నేడు ప్రభుత్వంచే ఉపసంహరించుకోబడ్డాయి

ఈ సంవత్సరారంభంలో నజీబ్ ప్రభుత్వాన్ని కూలద్రోయ్యడానికి చేయబడిన కుట్ర విఫలంకావడంతోనే ముస్తఫా నహాస్, ఆయన భార్య స్వగృహంలోనే నిర్బంధంలో వుంచబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ దంపతులను వారి గృహంలో నిర్బంధంలో వుంచడానికి అప్పుడు జారీ చేయబడిన మిలిటరీ వుత్తరువు నేడు రద్దు చేయబడింది

గత ఏప్రిల్ 28 వ తేదీని ప్రధాని నజీబ్‌ను పదవి నుంచి తొలగించడానికి ఆకస్మిక సైనిక విప్లవం జరపడానికి కుట్రచేసి పట్టుబడిన 11 మంది సైనికోద్యోగులకు విధించబడిన శిక్షలను నేడు ఈజిప్షియన్ విప్లవ సంఘం ధ్రువపరచింది.

ఈ 11 మందితోపాటు అరెస్టు చేయబడిన మరియిద్దరిపై విధించబడిన శిక్షలు, వారు విచారణలలో ప్రభుత్వం తరపున సాక్ష్యం చెప్పినందుకు రద్దు చేయబడ్డాయి.

ఈ కుట్రకు నాయకత్వం వహించిన కెప్టెన్ అహమ్మద్ ఆలీ హసన్ ఎల్ మస్రీకి 15 ఏళ్ళు కఠినశిక్ష ఖాయం చేయబడింది.

పాకిస్తాన్ భావి రాజ్యాంగం

అతి రహస్యంగా చర్చలు జరుపడానికి ప్రధాని జాగ్రతలు

కరాచీ, జూన్ 22—పాకిస్తాన్ నూతన రాజ్యాంగం ప్రకారం కేంద్రప్రభుత్వానికి, స్వపరిపాలనాధికారం గల రాష్ట్రాలకు, సంస్థలకుగల భావి సంబంధంపై ముస్లిం లీగ్ పార్లమెంటరీ పార్టీ చర్చలు జరుగనున్నప్పుడు, చర్చలు అతి రహస్యంగా వుంచడం కోసం ప్రధాని మహమ్మద్ ఆలీ స్వయంగా లీగ్ సభ్యులతో రహస్యగోపన ప్రమాణ స్వీకారం చేయిస్తున్నాడు

వచ్చేవారం రాజ్యాంగ నిర్మాణ పరిషత్తు ఆమోదించేవరకు అతి రహస్యంగా వుంచడం కోసం లీగ్‌సభ్యులు పత్రికా ప్రతినిధులతో చర్చించరాదని ప్రధాని హెచ్చరించాడట.

ఈలోగా నూతన రాజ్యాంగం ప్రకారం ఈనెల 29 వ తేదీనుంచి కొండజాతి ప్రాంతాల భవిష్యత్తునుగురించి ప్రత్యేక సంఘం పెషావర్‌లో చర్చలు సాగిస్తుంది. ఈ ప్రత్యేక సంఘంలో కేంద్ర పాకిస్తాన్ ప్రభుత్వం సంస్థాన, సరిహద్దుప్రాంతాల శాఖామంత్రి నవాబ్ ముష్తాక్ రహమద్‌గుర్మానీ, సరిహద్దు రాష్ట్రం గవర్నర్ ఖ్వాజీ షహాబుద్దీన్, ముఖ్యమంత్రి సర్దార్ అబ్దుర్ రషీద్, సర్దార్ అబ్దురీ రాబ్‌నిష్టర్, సర్దార్ బహదూర్‌ఖాన్, సర్దార్ అనదుల్లాజాన్ సభ్యులు. ఈ సంఘం సిఫార్సులపై జులై 1 వ వారంలో లీగ్ పార్లమెంటరీ పార్టీ చర్చలు జరుపుతుంది.

అవిభక్త భారతంలో బ్రిటిష్ పరిపాలనలో వున్నప్పుడే మినహాయించబడిన ప్రాంతాలు, నూతన రాజ్యాంగం ప్రకారం కూడా వుండడానికే రాజ్యాంగ నిర్మాణ పరిషత్తు ఆమోదించింది.

ఈ ప్రాంతాలను పరిసర రాష్ట్రాలలో లీనం చేయాలని కొందరు చేసిన ప్రతిపాదన ఓడిపోయింది. కాని పాకిస్తాన్ అధినేత తనకు తోచిన విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలను ఈ ప్రాంతాలలో అమలుపరచవచ్చు ఈ నిర్ణయాలను వచ్చే వారం సమావేశమయ్యే రాజ్యాంగ పరిషత్తు ఆమోదిస్తుంది. బెలూచిస్తాన్ సంస్థానాల లీనీకరణను, ఇతర సంస్థానాల భవిష్యత్తును ఆమోదించడానికి రాజ్యాంగ పరిషత్తు గురువారంనాడు సమావేశం కానున్నది.

భద్రతాసంఘానికి తిరిగి గ్వాటిమాలా విజ్ఞప్తి

యుద్ధానికి స్వస్తి చెప్పడానికి కచ్చితమైన చర్య తీసుకోవాలని అభ్యర్థన

న్యూయార్క్, జూన్ 23—

తన భూభాగంపై జరుగుతున్న దండయాత్రకు స్వస్తి చెప్పడానికి కచ్చితమైన చర్యలను తీసుకోడానికి వెంటనే మరొకసారి సమావేశం కావలసిందిగా నేటి ఉదయం భద్రతాసంఘాన్ని గ్వాటిమాలా కోరింది.

గ్వాటిమాలా తన విజ్ఞప్తిని సమితి సెక్రటరీ-జనరల్ పేర పంపుతూ దానిని భద్రతా సంఘాధ్యక్షుడు మిస్టర్ హెన్రీ కాబట్ లాడ్జికి అందజేయవలసిందిగా ఆయనను కోరింది

తిరుగుబాటుదార్లకు వ్యతిరేకంగా తమ సేనలు ఇప్పుడు ప్రబలమైన రక్షణ చర్యకు పూనుకొన్నవనీ, అవి వారిని అనేక చోట్ల తీవ్రంగా ఎదిరించి పారద్రోలి, ముఖ్య రేవు పట్టణం ప్యూర్టోబారియోస్‌ను తిరిగి స్వాధీనం చేసుకున్నవనీ గ్వాటిమాలా సైనిక ప్రధాన కార్యాలయం నేడు వాషింగ్టన్‌లోని తమ రాయబారికార్యాలయానికి తెలియపరచింది.

హోండూరాస్ ఆరోపణ

ఏ దేశానివో గుర్తుతెలియని విమానాలు కొన్ని నేడు హోండూరాస్‌లోని పట్టణం కాంచెకోత్ డీ కాపాన్‌పైనుంచి బాంబులు వేశాయని హోండూరాస్ విదేశాంగ కార్యాలయం ప్రకటించినట్లు నేడు న్యూయార్క్ రేడియో బ్రాడ్‌కాస్ట్ చేసింది.

ఈ పట్టణం గ్వాటిమాలా-హోండూరాస్ సరిహద్దుకు 21 మైళ్ళ దూరంలో హోండూరాస్ భూభాగంలో వున్నదట

ఈ దాడికి సంబంధించిన వేరెట్టి వివరాలు తెల్పబడలేదు.

దండయాత్ర పట్ల మెక్సికన్ పార్టీల నిరసన

మెక్సికోసిటీ జూన్ 22—గ్వాటిమాలాపై తిరుగుబాటుదార్లు జరుపుతున్న దండయాత్రపట్ల మెక్సికోలోని కొన్ని రాజకీయ పక్షాలు ముఖ్యంగా ట్రేడ్ యూనియన్‌లు, వివిధ వృత్తులకు సంబంధించిన సంస్థలు నిరసన తెలుపుతున్నవి

అయితే, మెక్సికో ప్రభుత్వం మాత్రం ఈ దండయాత్రపై ఎట్టి వ్యాఖ్యానం చేయడం లేదు

మెక్సికోలోని ప్రముఖ కళాకారులు, ఉపాధ్యాయులు, రచయితలు చేరి "గ్వాటిమాలా మిత్రుల సంఘాన్ని" స్థాపించారు ఈ సంఘం జాతీయ శాంతిసంఘంతో సహా తక్కిన వామపక్ష సంస్థలతో కలిసి అమెరికా విధానాలను విమర్శించింది.

అఖిల అమెరికన్ శాంతి సంఘానికి హోండూరాస్ విజ్ఞప్తి

వాషింగ్టన్, జూన్ 22— తనపై దురాక్రమణకు హోండూరాస్ స్థావరంగా వినియోగించు కొనబడుతున్నట్లు చేసిన ఆరోపణను నిరూపించవలసిందిగా గ్వాటిమాలాను కోరాలని హోండూరాస్ నేడు అఖిల అమెరికన్ శాంతి సంఘానికి విజ్ఞప్తి చేసింది.

గ్వాటిమాలా తాను ఈ అమెరికా రాజ్యాల శాంతి సంఘానికి చేసిన ఫిర్యాదును నిన్న రాత్రి ఉపసంహరించుకొని, రక్తపాతానికి స్వస్తి చెప్పడానికి భద్రతా సంఘం చేసిన నిర్ణయంపై తీసుకొనదగిన చర్యకోసం ఎదురు చూడడానికి నిశ్చయించుకొన్న సంగతి పాఠకులకు విదితమే

తన విజ్ఞప్తిని పరిశీలించే నిమిత్తం రేపు మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం కావడానికి శాంతిసంఘం అంగీకరించినట్లు హోండూరాస్ రాయబారి నేడు పత్రికా విలేకరులకు విశదం చేశారు.

తనపై కూడా గ్వాటిమాలా వైవిధంగా ఆరోపణ చేసినందున నికరాగ్వా కూడా శాంతి సంఘంలో రేపు హోండూరాస్ విజ్ఞప్తిని బలపరచవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం తన దేశంపై దండయాత్ర ప్రారంభం కావడానికి బహుశా విదేశీయ పెట్టుబడి సంస్థలు కారణమై వుండవచ్చునన్నట్లు లండన్‌లోని గ్వాటిమాలా ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నట్లు అక్కడనుంచి వచ్చిన ఒకవార్త తెల్పుతున్నది.

తన దేశంలో కమ్యూనిస్టుపార్టీ అనేదిలేదని ఈయన స్పష్టంచేశాడు కూడా.

గ్వాటిమాలాను దిగ్బంధంగావించగలమని అమెరికన్ ప్రముఖులు కొందరు ఇటీవల ప్రకటనలను చేసిన పిమ్మటనే ప్రస్తుత దండయాత్ర ప్రారంభమైనట్లు ఈయన వివరించాడు.

గ్వాటిమాలా నగరంతో టెలిఫోన్‌లో మాట్లాడడానికి సాధ్యం కావడం లేదనీ, ఆ నగరంతో టెలిఫోన్ సౌకర్యాలు ఛేదించబడి వుండవచ్చుననీ లండన్‌లోని గ్వాటిమాలా లెగేషన్‌కు చెందిన ఒక ప్రతినిధి విశదం చేశాడు

"విజయం తథ్యం"

గ్వాటిమాలా ప్రభుత్వం ప్రకటన

న్యూయార్క్, జూన్ 23 — తన సేనలకు త్వరలో విజయం తథ్యమని గ్వాటిమాలా ప్రభుత్వపు రేడియో నేడు ప్రకటించింది

కరిబియన్ రేవు పట్టణం ప్యూర్టో బారియోస్‌తో సహా మూడు పట్టణాలలో తమ సేనలకు విజయం లభించిందనీ, అనేకమంది తిరుగుబాటుదార్లు యుద్ధఖైదీలుగా పట్టుబడ్డారనీ, ఇంకా చాలా ఆయుధాలు యితర యుద్ధ సామగ్రి పట్టుబడ్డాయనీ ఈ ప్రకటనలో వివరించబడింది

హెన్రీ కాబట్ లాడ్జి హెచ్చరిక

పశ్చిమార్ధ గోళ రాజ్యాల వ్యవహారాలలో జోక్యం కలిగించుకోడానికి సోవియెట్ రష్యా గ్వాటిమాలాను ఒక సాధనంగా వినియోగించుకో దలచిందనీ, కనుక ఆ కుట్రకు గురి అయి గ్వాటిమాలా భద్రతా సంఘాన్ని తిరిగి అత్యవసరంగా సమావేశం కావలసిందిగా కోరడం తగదనీ భద్రతా సంఘం అధ్యక్షుడు మిస్టర్ హెన్రీ కాబట్ లాడ్జి (అమెరికా) నిన్న రాత్రి హెచ్చరిక చేశాడు.

గ్వాటిమాలా నగరంలో యుద్ధం?

న్యూయార్క్, జూన్ 22— గ్వాటిమాలా నగరంలో "విమోచన దళాలకు", ప్రభుత్వ దళాలకు మధ్య పోరాటం చెలరేగినట్లు అక్కడనుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

అయితే, మిత్రరాజ్య సమితిలోని గ్వాటిమాలా ప్రతినిధి ఈ వార్త పూర్తిగా నిరాధారమైనదని ఖండించాడు.

నిన్నరాత్రి నగరంలో విమానదాడి హెచ్చరిక చేయబడింది 20 నిమిషాల అనంతరం విమానాలు వెళ్ళిపోయినట్లు ప్రకటించబడింది విమానాలపై ఫిరంగులు ప్రయోగించబడిన ధ్వనులు వినబడినప్పటికీ, ఆ విమానాలు బాంబులను మాత్రం ఎక్కడా వేయలేదు

దండయాత్ర జరుపుతున్న తమ సైనికదళాలు గ్వాటిమాలాలో 25 గ్రామాలను ఆక్రమించుకున్నట్లు విప్లవకారుల "లిబరేషన్ రేడియో" నిన్నరాత్రి ప్రకటించింది

పసిఫిక్ తీరంలో [illegible] సమీపంలోని ఒక పొలంలో చిన్న విమానం ఒకటి దిగిన [illegible]

కొందరు వ్యక్తులు వెంటనే అరెస్టు చేయబడినట్లు గ్వాటిమాలా దేశీయ వ్యవహారాలశాఖ నిన్నరాత్రి ప్రకటించింది. విమానంలో దిగిన ఆ వ్యక్తులవద్ద పెట్రోల్ టాంకులను ప్రేల్చి వేయడానికి ఉద్దేశించబడిన ప్రేలుడు పదార్థాలతో కూడిన ఒక పెట్టె పట్టుబడినదట.

అమెరికా, వెస్ట్ ఇండీస్ తీరాలలో వున్న బ్రిటిష్ రాయల్ నౌకాదళానికి చెందిన యుద్ధ నౌకలను గ్వాటిమాలా ప్రాంతానికి పంపడానికి ఇంతవరకు ఇంకా ఎట్టి ఏర్పాటులు జరిగి వుండలేదని హామిల్టన్‌నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

భద్రతా సంఘానికి గ్వాటిమాలా లేఖ

ఇంతవరకు యుద్ధ విరమణ జరగలేదని వివరణ

న్యూయార్క్, జూన్ 22—క్రిందటి ఆదివారంనాడు భద్రతా సంఘం ఆదేశించినప్పటికీ ఇంతవరకు యుద్ధవిరమణ జరగనే లేదని తెల్పుతూ గ్వాటిమాలా నేడు ఆ సంఘానికి మరొక లేఖ వ్రాసింది.

ఈ లేఖ ప్రస్తుతం సమితి ప్రధాన కార్యాలయంలో వివిధ భాషలలోనికి తర్జుమా చేయబడుతున్నది. వెంటనే భద్రతా సంఘం తిరిగి సమావేశం కావాలని ఈ లేఖలో కోరబడలేదు గాని, యుద్ధవిరమణ జరిగేటట్లు చేయడానికి ఎట్టి చర్య తీసుకొనదలచినదీ తెల్పవలసిందిగా భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేయబడినట్లు ఒక గ్వాటిమాలా ప్రతినిధివర్గ సభ్యుడు విశదం చేశాడు.

యుద్ధానికి ప్రభుత్వసైన్యం సంసిద్ధత

గ్వాటిమాలా విదేశాంగమంత్రి సోమవారం నాడు మిత్రరాజ్య సమితి భద్రతా సంఘానికి ఒక కేబుల్ పంపిస్తూ "విదేశీయ దురాక్రమణ దండయాత్ర"ను ప్రతిఘటించడానికి తమ సైన్యం సంసిద్ధంగా వున్నదని స్పష్టం చేశాడు.

ఆదివారంనాడు గ్వాటిమాలా నగరంపై దాడి జరిపి మెక్సికో భూభాగంలో బలవంతంగా నేలకు దిగిన విమానాన్ని నడిపినవారు ఇద్దరు అమెరికన్ వైమానికులనే తమ ఆరోపణను ఆయన ఈ లేఖలో పునరుద్ఘాటించాడు కూడా.

తమ వైమానిక స్థావరాలనుంచి బయలుదేరి వెళ్ళిన విమానాలు గ్వాటిమాలాపై దాడులు జరుపుతున్నట్లు చేయబడుతున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని హోండూరాస్ విదేశాంగ మంత్రి మిస్టర్ జె. ఇ. క్లాంజుమేలా నిన్న ఖండించాడు

గ్వాటిమాలాలో పరిస్థితిపై పరస్పర విరుద్ధ వార్తలు

బెలైజ్ (బ్రిటిష్ హోండూరాస్), జూన్ 22— "విమోచన సైన్యం" నాయకుడు కర్నల్ కాస్టిల్లో ఆర్మాస్ గ్వాటిమాలా రిపబ్లిక్‌ను ఆక్రమించుకొని, దానికి తానే తాత్కాలిక ప్రెసిడెంట్‌నని ప్రకటించుకొన్నట్లు ఒక రేడియో ప్రసారం చేసిన వార్త ఇక్కడ వినిపించింది ఇది గ్వాటిమాలా రేడియో అని విశ్వసించబడుతున్నది అయితే, మరి కొంతసేపటికి మరొక రేడియో (ఇదికూడా గ్వాటిమాలా రేడియో అని భావించబడుతున్నది) ఇంతకు ముందు బ్రాడ్‌కాస్ట్ చేయబడిన వార్త పూర్తిగా అసత్యమైనదని పేర్కొన్నది.

ఆయుధ విసర్జనపై అగ్రరాజ్య చర్చల వైఫల్యం

లండన్, జూన్ 22—

అణ్వస్త్రాలను, తదితర ఆయుధాలను విసర్జించడంపై ఐదు రాజ్యాల సభ్యత్వం కల మిత్రరాజ్య సమితి ఆయుధ విసర్జన సాధక ఉపసంఘం మే 13 వ తేదీనుంచి ఇక్కడ రహస్యంగా జరుపుతున్న చర్చలు విఫలమైనవి.

నేటితో సంప్రతింపులు ముగిసినవి కూడా.

ఉపసంఘంలో బ్రిటన్, అమెరికా, రష్యా కెనడా, ఫ్రాన్సులకు సభ్యత్వం కలదు.

ఈ మధ్యాహ్నమే ఈ ఉపసంఘం బ్రిటన్‌లో సోవియెట్ రాయబారి మిస్టర్ జాకబ్ మాలిక్ అధ్యక్షతను తుది సమావేశం జరిపింది ఉపసంఘం నిర్వహించిన తుది కార్యక్రమం మిత్రరాజ్యసమితి ఆయుధ విసర్జన సాధక సంఘానికి సమర్పించవలసిన నివేదికను ఆమోదించడం ఆ నివేదికలో సాధారణ, అసాధారణ ఆయుధాల విసర్జనపై ఏకాభిప్రాయం కుదరలేదని విశదం చేశారు గురువారంనాడు ఈ నివేదిక బహిరంగం చేయబడుతుంది

బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్, తన పూర్వ మిత్రుడు, అణుశక్తి సమస్యలపై ప్రధాన సలహాదారు అయిన లార్డ్ చెర్వెల్ సమేతంగా వాషింగ్టన్, ఒట్టావాలకు వెళ్ళనున్నాడని ఇక్కడి రాజకీయ వర్గాలవారు ఈ రాత్రి సూచించారు ఆయుధ విసర్జనపై చర్చల వైఫల్యంపై ఆయా ప్రభుత్వాలతో సంప్రతించడమే ఈ యాత్ర లక్ష్యమని భావించబడింది.

పరమాణుశక్తిని నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించడంపై అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సూచించిన పథకంపై అమెరికా, రష్యా ప్రభుత్వాలు తమ రాయబారుల ద్వారా గత డిసెంబర్‌నుంచి సంప్రతింపులు జరుపుతున్నవి. ఇవికూడా ఫలప్రదం కాలేదు.

పయోరియానుండి వాటికి ప్రమాదమున్నది
పయోరియాను రానివ్వకండి.
ఫోర్‌హాన్స్



250 పౌండ్ల వరకు గరిష్ఠమైన ప్రెషరు వరకు గాని, 580 అడుగులగరిష్ఠమైన హెడ్డు వరకు గాని పని చేయును. విస్పష్టమైనది. ఎల్లప్పుడూ లూబ్రికేటింగు అగుచుండును.
వాటర్ సప్లయి స్పెషలిస్ట్సు లిమిటెడ్,
45, తంబుచెట్టి వీధి, మద్రాసు.
EVEREST WSS. 54. 11

జలుబు?
త్వరితంగ అనాసిన్ తీసుకోండి


2 టాబ్లెట్లుగల ప్యాకెట్ మరియు 32 టాబ్లెట్లుగల ట్యూబు లభ్యమగును.
బాధ, తలనొప్పి, జలుబు మరియు జ్వరంనుండి శీఘ్రం నివారణపొందుటకు

పిల్లలు ఆటపాటచేష్టలచే త్వరగా అలసి నీరసమగుదురు
ఒక తేనీటి చెంచాడు గ్లూకోవిటాలోని
అధికశక్తిని వారికివ్వండి



మీ బిడ్డ పుష్టిగా పెరుగుటకు, పనిచేయునప్పుడు, ఆడునప్పుడు, అతను పోగొట్టుకొను శక్తిని, ఉత్సాహమును, తిరిగిపొందుటకు పాలు లేక పండ్లరసమును వారికిచ్చునప్పుడు ప్రతిసారి వానిలో ఒక తేనీటి చెంచాడు గ్లూకోవిటాను కలిపి ఇవ్వండి. శక్తినిచ్చుటకు మరియు పెరుగుటకు దానిలో డెక్స్‌ట్రోస్, కేల్సియం, ఫాస్ఫరస్, విటమిన్ 'డి' యున్నవి.
గ్లూకోవిటా శక్తినొసంగుటకు మందుటకు ఆహారము
కార్న్ ప్రొడక్ట్సు కంపెనీ (ఇండియా) లిమిటెడ్.

భారతదేశమున మొట్ట మొదటిది అత్యుత్తమమైనది
కృష్ణవేణి ఇంక్
అన్ని రకముల ఫౌంటెన్ కలములకు పదిరంగులలో దొరకును
2½ జౌన్సుల బాటిలు అణాలు 8

పిలిప్స్

ఎంతో తరబడి సాధించిన పటుతరమైన అభివృద్ధిపై ప్రఖ్యాతి గాంచినది.



PHILIPS

PL 221 TE

ఫిలిప్స్ జి యల్ యస్ ల్యాంపులు ఫ్లొరెసెంట్ ట్యూబులు మాత్రమే కోరండి. అవి మీకు లాభసాటివి

ఫిలిప్స్‌తో ఆదా చేసుకోండి

ఫిలిప్స్ ఎలెక్ట్రికల్ కం. (ఇండియా) లి. కలకత్తా-20.

దక్షిణ ఇండియాలో లాంపులకు స్టోర్ డిస్ట్రిబ్యూటర్లు పద్మన్ అండ్ కో లిమిటెడ్. 38, సెకండ్ లైన్ బీచి, మద్రాసు.

ఆంధ్రపత్రిక
ప్రకటన

గుంటూరు జిల్లా, చిన్నగంజాం లో 22-6-54 నుండి శ్రీ వి. వెంకటనారాయణకు బదులు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆం.ప.వార, ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలను తన బాధ్యత మీద విక్రయించుటకు చిన్నగంజాం రేషన్ షాప్స్ అండ్ మెడికల్ స్టోర్సు వారి శ్రీ ఎం లక్ష్మీనారాయణ గుప్త ఏజంటుగా నియమింపబడెను.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, మద్రాసు-2

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

అమలాపురం, డెల్టా గన్నవరం రాజోలు బోట్ - ఏజన్సీలు

రాజమండ్రి రైలు హెడ్ గా అమలాపురం, డెల్టా గన్నవరం, మరియు నరసాపూర్ రైలు హెడ్ గా రాజోలు, దక్షిణ రైల్వే బోటు ఏజన్సీలు పనిచేసే నిమిత్తం టెండర్లు కోరబడుతున్నవి.

ఈ బోట్ ఏజన్సీలలో గుత్తు, పార్శెల్సు దిగుమతి, రవాణా చేయుటకు సంబంధించిన ట్రాఫిక్ పనులు జరుపబడును.

ఇక్కడ నిర్వర్తింపవలసిన పనుల వివరములు, నెరవేర్చవలసిన షరతులు, దరఖాస్తు ఫారము, పెట్టు 1 కి రు 10/-లు చెల్లించి (ఈ సొమ్ము ఏ సందర్భములోను వాపసు చేయబడదు) మద్రాసు, పార్కుటౌన్, దక్షిణ రైల్వే చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసునుండి పొందవచ్చును.

రు 8,000/-లు మద్రాసులో ఈ రైల్వే చీఫ్ కాషియరువద్ద డిపాజిటుచేసి, వరదు రశీదును, అప్లికేషన్ ఫారముతో చేర్చబడిన ఫారములో ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టును దరఖాస్తుతో జతపరిచి పంపవలెను

గెలుపొందని టెండరుదారుల డిపాజిటు వాపసు చేయబడును గెలిచిన టెండరుదారుల డిపాజిటు వారు వ్రాసి యిచ్చే అగ్రిమెంటు ప్రకారం షరతుల నెరవేర్చడానికి హామీక్రింద అట్టిపెట్టుకొనబడును.

గెలుపొందిన టెండరుదారు కంట్రాక్టరుగా సెలక్టు చేయబడిన తేదీనుండి 60 రోజులలో బోట్ ఏజన్సీలవద్ద పనిచేయుట ప్రారంభించవలెను.

అమలాపురం, డెల్టా గన్నవరం, రాజోలు బోట్ ఏజన్సీలకు, వాటి తాలూకు రైల్ హెడ్‌లకు మధ్య సరుకులకు నష్టంగాని, దెబ్బగాని తగులకుండ రవాణా చేయడానికి, సెలెక్టు అయిన కంట్రాక్టరు అన్ని హంగులతో పడవలు, బండ్లు సేకరించి వుంచుకొనవలెను.

టెండర్లు విహిత ఫారములో సీలువేసిన కవర్లలో పంపవలెను టెండరుమీద "అమలాపురం, డెల్టా గన్నవరం, రాజోలు బోట్ ఏజన్సీలకు టెండరు" అని సూపర్ స్క్రైబ్ చేసి పంపవలెను. టెండరు మద్రాసులోని చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసులో తీసుకొనుటకు ఆఖరు తేది 15-7-54 సా 4 గం. లోపు. గడువు తరువాత చేరు టెండర్లుగాని, డిపాజిట్ రశీదు, ఇన్‌కమ్‌టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు జతపరచని టెండర్లుగాని విచారించబడవు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు,
మద్రాసు, 19-6-54

కాశ్మీర్‌లో భూమి సంస్కరణ ఫలితం

నిజాం ముఖ్యమంత్రిచే పరిశీలన

హైదరాబాదు, జూన్ 22—హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు నేడు కాశ్మీర్ నుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఈయన కాశ్మీర్‌లో వున్నప్పుడు అక్కడ భూమి సంస్కరణల ఫలితాలను పరిశీలించారు ఆయన కాశ్మీర్ ప్రభుత్వం రెవిన్యూ శాఖా కార్యదర్శిని, భూమి సంస్కరణల కమిషనర్‌ను కలుసుకుని భూమి సంస్కరణల అమలును, తీరును గురించి తెలుసుకున్నారు.

హైదరాబాద్ అసెంబ్లీ నితరు కౌలుదారీ చట్టం చేయడం. కుటుంబపు, లాభసాటి కమతాల నిర్ణయంకోసం ఏడుగురు సభ్యులతో ల్యాండ్ కమిషన్ నియమించబడడం 'ఆంధ్రపత్ర' పాఠకులకు విదితమే.

పిమ్మట శ్రీ రామకృష్ణరావుగారు ప్రధాని నెహ్రూను కలుసుకున్నారు.

వరంగల్ జిల్లా

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నిక

మానుకోట, జూన్ 19—ఇటీవల వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన మానుకోట తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా చిచ్చారు. ఈ నెల 27 వ తేదీన మానుకోట తాలూకా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షపదవి ఎన్నికలు జరుగుతాయి.

ఫారెస్టు చౌకీదారుపై దౌర్జన్యం

ఇక్కడికి 10 మైళ్ళ దూరంలో నిలేపముద్రం రిజర్వు ఫారెస్టులో వ్యవసాయం చేయరాదని ఆజ్ఞగించిన ఫారెస్టు చౌకీదారును 80 మంది రైతులు కొట్టారని తెలుస్తున్నది చౌకీదారును చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చారు ఫారెస్టు రేంజర్ తన సిబ్బందితో పాటు చౌకీదారును కొట్టిన స్థలానికి వెళ్ళి దర్యాప్తు చేశారు. 15 మందిపైన కేసు పెట్టబడింది రిజర్వు అడవులలో ప్రభుత్వం పుత్తరువులకు ప్రతికూలంగా రైతులు వ్యతిరేకించి వ్యవసాయంచేయకుండా అధికారులు తగు జాగ్రత వహిస్తున్నారు.

మైసూరులో యూనివర్శిటీ విద్య

కొత్తగా నాలుగు కాలేజీలు ప్రారంభం

మైసూరు, జూన్ 22—మైసూరులో నాలుగుచోట్ల ఇంటర్ మీడియేట్ కాలేజీలను కొత్తగా ప్రారంభించడానికి అనుమతించాలని మైసూరు యూనివర్శిటీ కౌన్సిలువారు నేడు జరిగిన సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తున్నది కొత్తగా ప్రయివేటు సంస్థల ద్వారా ఈ కాలేజీలు ప్రారంభించడాన్ని మైసూరు యూనివర్శిటీ కమిటీలవారు పరిశీలించి నివేదికలు అందజేసి వున్నారు కూడా.

ప్రతి బడికి 5 ఎకరాల భూమి

మద్రాసు ప్రభుత్వం యోచన

ఉడుమలపేట, జూన్ 22— గ్రామ ప్రాంతాలలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు సుమారు అయిదు ఎకరాల భూమిని మంజూరు చేయాలనే సమస్యను మద్రాసు ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యామంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యంగారు నేడిక్కడ గాంధీ కళానిలయం హైస్కూల్ సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు.

వ్యవసాయంలో విద్యలకు శిక్షణ గరపడానికి అది తోడ్పడుతుందని మంత్రి చెప్పారు

బెంగుళూరు ఆంధ్ర సంఘం

బెంగుళూరు, జూన్ 18— ఆంధ్ర సారస్వత విజ్ఞాన సంఘం సర్వసభ్య సమావేశం ఈ నెల 13 వ తేదీన రావు బహదూర్ వెంకట్రామా శ్రేష్ఠి తెలుగు పాఠశాలలో జరిగింది. దానిలో 1954-55 సంవత్సరానికి క్రింద పేర్కొన్న వారు అధిష్ఠానవర్గ సభ్యులుగా యెన్నికైనారు. పోషకులు రిటైర్డ శ్రీ ఎం. ఎస్. వీరభద్ర గుప్తగారు రిటర్నింగు ఆఫీసరుగా పనిచేశారు.

శ్రీ పి జి. రామచంద్ర శేష్ఠి (అధ్యక్షులు) శ్రీ కె ఎస్. అరసప్ప (ఉపాధ్యక్షులు,) శ్రీమతి వి. కె. సులోచన (ఉపాధ్యక్షురాలు,) శ్రీ ఎస్. కె నారాయణ (ప్రధాన కార్యదర్శి,) శ్రీ బి. జి. సుబ్బరత్న (సహాయకార్యదర్శి,) శ్రీమతి సి. జి. కమలం (సహాయ కార్యదర్శి,) శ్రీ టి. కె. వాసుదేవ్ (కోశాధికారి,) శ్రీ ఎస్. ఆర్ రామకృష్ణ (గ్రంథాలయ సూచకుడు,) శ్రీ పూర్ణా శ్రీనివాసరావు, (వినోదశాలాపాలు,) శ్రీ పి జి సుందరరాజు (వ్యాయామం,) శ్రీ సి. వి. రామచంద్రన్ (ఆటలపోటీ.) శ్రీ ఎస్. ఆరుముగమ్ (ఆర్కెస్ట్రా ప్రతినిధి,) శ్రీ ఎ. శేషాద్రి (సూచకుడు,) శ్రీ టి. వి. హిమంతరాజు (సూచకుడు.)

నగరి, జూన్ 22—చిత్తూరుజిల్లా గౌడ మహాజన సభ ఆహ్వానం మేరకు ఈ నెల 25 వ తారీఖున నగరిలో జరిగే చిత్తూరు జిల్లా మాజీ పట్లు గీతపనివాళ్ల మహాసభ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించవలసిన శ్రీ గౌతు లచ్చన్న గారికి అస్వస్థత ఏర్పడినందువల్ల ఆ నాటి సమావేశాన్ని నిలుపుదల చేయడమైనదని, మరు సమావేశం తర్వాత ప్రకటిస్తామని చిత్తూరు జిల్లా గౌడ మహాజన సభ అధ్యక్షుడు శ్రీ ఎన్ మునిరత్నం నాయుడుగారు ప్రకటిస్తున్నారు.

రంగూన్, సింగపూర్‌లకు చేనేత వస్త్ర వ్యాపార నిమిత్తం ఇండియా ప్రభుత్వం వారిచే పంపబడుతున్న ఆఫీసర్లు శ్రీ కె. యస్. గోపాలరావు, శ్రీ జి. పున్నయ్య (బి. ఏ.) గార్ల గౌరవార్థం పేరాలలో జరుపబడిన సన్మాన సభ సందర్భపు ఫోటో

ఆసియా దేశాలలో చేనేతవస్త్రాల అమ్మకం

విరివిగా జరిగేటట్లు చూడాలని వినతి

వాణిజ్య రాయబారులకు పేరాల పౌరుల సన్మానం

పేరాల, జూన్ 20—చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారాన్ని వృద్ధిచేసే నిమిత్తం ఇండియా ప్రభుత్వంచే సింగపూర్‌లో నియమించబడిన వ్యాపార ప్రతినిధి శ్రీ గంటి పున్నయ్య, (బి. ఏ. డిప్యూటీ రిజస్ట్రారు) గారికి, గోపాలరావు (అసిస్టెంటు మార్కెటింగ్ ఆఫీసరు) గారికి చిన్న పేరాల మాస్టర్ వీవర్స్ అసోసియేషన్ చేనేత సహకార సంఘ సభ్యులు, పట్టణ చేనేత కాంగ్రెసు వారు గొప్ప సన్మానం చేశారు. తూర్పు దేశాలలో కోల్పోయిన చేనేత మార్కెట్లు తిరిగి పునరుద్ధరించడానికి శక్తివంచనలేకుండా కృషి చేయవలసిందిగా సన్మాన సంఘంవారు పై ఇద్దరు ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

19 వ తేదీ సాయంకాలం 6 గంటలకు పేరాలలోని నేతాజీ రోడ్డులో సుభాష్‌బోసు విగ్రహం వద్ద ప్రత్యేకంగా అలంకరించబడిన పందిరిలో సన్మాన సభ జరుపబడింది. సభకు శ్రీ ప్రగడ కోటయ్య (యం.యల్.ఏ) గారు అధ్యక్షత వహించారు. సన్మాన సంఘం పక్షాన శ్రీ అక్కల కోటయ్యగారు అతిథులను పూలమాలలతో సత్కరించి సభ్యుల కెదుట పరిచారు పేరాల చేనేత సహకార సంఘం అధ్యక్షులు శ్రీ అన్నాబత్తుల నాగేంద్రుడుగారు సన్మాన పత్రాలు చదివారు

అధ్యక్షులు ఇండియా ప్రభుత్వం వారు చేనేత వస్త్ర వ్యాపారంలో అనుభవం గడించిన శ్రీ గంటి పున్నయ్య, శ్రీ గోపాలరావుగార్లను వ్యాపార ప్రతినిధులుగా నియమించినందుకు హర్షాన్ని ప్రకటించారు. వారు తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు:

"30 సంవత్సరాల క్రిందటివరకు పేరాల వంటి పెద్దపెద్ద చేనేత కేంద్రాలలో మేలైన మగ్గాలు ఎగుమతి కవసరమైన వస్త్రాలను తయారు చేస్తూ వుండేవి ప్రభుత్వం చేనేత వస్త్రాల ఎగుమతి వ్యాపారం విషయమై తగిన శ్రద్ధ తీసుకోనందువల్ల యుద్ధకాలంలో చేనేత పరిశ్రమకు చాలినంత నూలు సరఫరా కానందువల్ల, ఎగుమతులను నిషేధించినందువల్ల చేనేత వస్త్రాల ఎగుమతి చాలావరకు పడిపోయింది. వారవారం లక్షల రూపాయల ఖరీదు గల లుంగీలు ఎగుమతి కొండే సింగపూరు, రంగూన్, సింహళాలలో మన చేనేత వస్త్రాల స్థానాన్ని జపాన్ మిల్లు వస్త్రాలు ఆక్రమించుకున్నవి. పోయిన మన వ్యాపారాన్ని తిరిగి పునరుద్ధరించడానికి సమర్థులగు ఉద్యోగులను తగిన సహాయ సంపత్తి సంపి వసే తప్ప ప్రయోజనం వుండదు ప్రస్తుతం మార్కెటు నిమిత్తం ఆఫీసర్లను పంపిస్తున్న సింగపూరు సిలోన్, రంగూన్, ఏడెన్‌లో మాత్రమే గాక చేనేత వస్త్రాల ఎగుమతికి ప్రాధాన్యత గల తూర్పు ఆఫ్రికా, పశ్చిమ ఆఫ్రికాలలో కూడా మన ఆఫీసర్లను నియమించాలి.

"శ్రీ పున్నయ్య, గోపాలరావుల విదేశ ప్రయాణం జయప్రదంకావాలని ఆశిస్తున్నాను"

గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"విదేశాలకు చేనేత వస్త్రాల ఎగుమతిని వృద్ధిచేసే నిమిత్తం ప్రభుత్వం కొందరు ప్రతినిధులను పంపడం సంతోషించదగినదే కాని చేనేత వస్త్రాల విక్రయాలకు ఇది పూర్తిగా పరిష్కారమార్గం కాదు వ్యాపారంలో ఆరితేరిన అమెరికా, ఇంగ్లండు, జపాన్, రష్యా మొదలైన పారిశ్రామిక దేశాలు, మార్కెట్లను స్వాధీనం చేసుకోవడానికి ఒకరితో నొకరు పోటీపడుతున్నది. భారత దేశం నుండి కూడా సాలుకు 100 కోట్ల గజాల మిల్లు బట్ట విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నది ఇంతే గాక పూర్వం వస్త్రాలను దిగుమతి చేసుకొను దేశములన్నీ తమ దేశీయ వస్త్రపరిశ్రమను త్వరత్వరగా వృద్ధిచేసుకొంటున్నవి. ఈ పరిస్థితులలో చేనేతవస్త్రాల ఎగుమతికి ఎక్కువ అవకాశం వుందునని తలంచరాదు. చేనేత పరిశ్రమ వంటి కుటీరపరిశ్రమలలో తయారైన వస్తువుల విక్రయాలకు మనదేశంలోనే అవకాశంవుండాలి. కాని, భారత పరిశ్రమలమంత్రి శ్రీ కృష్ణమాచారిగారు చేనేతపరిశ్రమరక్షణకు ప్రధానమైన రకాల కేటాయింపుకు స్వస్తిచెప్పి విదేశాలకు చేనేతవస్త్రాలు ఎగుమతి చేయడంద్వారాను మిల్లులపైన విధించిన సెస్సుద్వారాను సహాయం చేయదలచినట్లు ప్రకటించారు ఇది కేవలం అనుచితమైనమార్గం దేశంలో దినదినం పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను తీర్చడానికి మిల్లు పరిశ్రమను నియంత్రణచేసి క్రమబద్ధం చేయడం తప్ప వేరుమార్గం లేదు"

శ్రీ అకురాతి రంగనాయకులు, కుమ్మ లక్ష్మరంగయ్య, వేమవరపు వెంకటేశ్వర్లుగార్లు, శ్రీ పున్నయ్య, శ్రీ గోపాలరావుగార్లు విదేశాలలో శక్తివంచన లేకుండా కృషిచేసి చేనేత వస్త్రాలకు మార్కెటు సంపాదించవలెనని కోరుతూ ప్రసంగించారు.

శ్రీ పున్నయ్యగారు పేరాల కేంద్రంలో తనకు జరిగిన యీ గొప్ప సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇలా అన్నారు:

"చాలమంది చేనేత వస్త్రాలు, మిల్లు వస్త్రాలతో పోటీచేయలేవని మిల్లు వస్త్రాలు. చేనేత వస్త్రాలకంటె చౌక యని భ్రమపడుతున్నారు. 5 వేల రూపాయల ఖరీదు గల మిల్లు మగ్గం నిమిషానికి 200 వాళ్లు వేస్తే 50 రూ ఖరీదు గల చేనేత మగ్గం నిమిషానికి 140 వాళ్లు వేయగలుగుతున్నది అయితే, చేతిమగ్గం ప్రతి 2 లేక 3 నిమిషాలకు ఒక పర్యాయం ఆపి పలక వేయడం, కోవె త్రిప్పడం, చేతులు కట్టడం, ఒడ్డు నెట్టడం, కండె మార్చడం మొదలైన పనుల నిమిత్తం ఆలస్యం చేయవలసి వస్తున్నది మిల్లుమగ్గానికట్టి ఇబ్బంది లేదు. చేమగ్గాలకున్న ఈ యిబ్బందిని తొలగించుటకై పరిశోధనలు జరుగుతున్నవి అవి కొంతవరకు ఫలించినవి కూడా కాని, చేమగ్గాలకున్న ముఖ్యమైన లోపం పరిపూర్ణమైన పెట్టుబడి లేకపోవడం ఈ పెట్టుబడి లోటును తీర్చడానికి ప్రభుత్వం సెస్ స్కీమును ఏర్పాటు చేసింది ఈ స్కీముకింద ఈ సంవత్సరంలో అంతగా ప్రయోజనం జరుగలేదు ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కీము వల్ల చేనేత సహకార సంఘంలో వున్న వారికి మాత్రమేగాక మిగతవారికి కూడా ప్రయోజనం జరగాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మేము విదేశాలలో కావలసిన సరుకు అను సహకార సంఘాలనుండి మాత్రమే గాక ప్రైవేటు వ్యక్తుల వద్దనుండి కూడా కొనవచ్చునని ప్రభుత్వం ఆదేశించింది. మా బాధ్యతలు మేము నిర్వర్తించడానికి మేము పంపిన శాంపిల్సు ప్రకారం కావలసిన సరుకు అను పంపుట ద్వారా మీరు కూడా తోడ్పడవలసి వున్నది. మిల్లులకంటె చేనేత వస్త్రాలే వాణిజ్యం గాను, బాజారుగాను, వనితలంగాను వుండవని గనుక విదేశాలలో తప్పు 'అనుకుంటు' మంచి అవకాశం వుందునని ఆశిస్తున్నాము."

రంగూన్‌లో ఆఫీసరుగా నియమించబడిన శ్రీ గోపాలరావుగారు మాట్లాడుతూ రంగూన్‌కు ఇప్పటికీ చిత్తూరు జిల్లానుండి పలాస లుంగీలు ఎగుమతి అవుతున్నవని చెప్పారు. తువాళ్లు, బెడ్‌షీట్లు, సాదాచీరెలు కూడా బర్మాలో బాగా ఖర్చు పడుతున్నవని, చేనేత కుటుంబాలలో పుట్టి, చేనేత వస్త్ర వ్యాపారంతో మొదటినుండి అనుభవమున్నవారు దగుటచేత తగిన రకాలను ఏర్పి పంపడంలో మా, మార్కెటు సంపాదించడంలోను ఎక్కువ కృషి చేయడానికి అవకాశ మున్నదన్నారు.

శ్రీ మునగపాటి నాగయ్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ఇండియాలో పాలపొడి పరిశ్రమలు

ప్రయివేటు సంస్థలకు ప్రోత్సాహం

న్యూఢిల్లీ, జూన్ 22— ఇండియాలో డబ్బాపాలు, వెన్నతీసిన పచ్చిపాలు పెద్దరాశిగా తయారు చేసే ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి ప్రయివేటు పరిశ్రమల వారిని ఇండియా ప్రభుత్వం ఆహ్వానించినట్లు తెలుస్తున్నది

ఈ పరిశ్రమలు దేశంలో లేనందున సాలీనా 21½ వేల టన్నుల పాలపిండి పద్దరాలు ఇండియా దిగుమతి చేసుకొనవలసి వస్తున్నది ఇండియా సైన్యాలకే సాలీనా వెయ్యి టన్నుల పాలపిండి, 1,500 టన్నుల డబ్బాపాలు అవసరమౌతున్నవి మిగిలినది ప్రజల వాడకానికి కావలసివస్తున్నది.

హాంగ్ కాంగ్‌లో భారతీయ చిత్రకళా ప్రదర్శనం

హాంగ్ కాంగ్, జూన్ 21—జూన్ 18 వ తేదీ నుండి ఇక్కడ జరుగుతున్న భారతీయ చిత్రకళా ప్రదర్శనాన్ని ఇంత వరకు 18,000 మందికి పైగా తిలకించినారని నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ ప్రదర్శనంలో బొమ్మ విహారాలు, చిత్రాలు, ఛాయా చిత్రాలు, శిలా విగ్రహాలు కలసి చిన్న వాటి శుకల్‌ల్యాంప్, ఇండియా ప్రధాని బహూకరించిన దంతపు చదరంగం పాళీలు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించినవి.

వ్యవసాయ సంస్కరణలు

వివరాలు పంపమని రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సూచన

కర్నూలు, జూన్ 22—భూసంస్కరణలకు ఇంతవరకు చేసిన శాసనాలను గురించి మెమోరాండాలను అందజేయమని ప్లానింగ్ కమిషన్‌వారు రాష్ట్రప్రభుత్వాలను కోరినారట రాష్ట్రాలలోని భూమి అమరకం పద్ధతులు భూములులేని పేదలకు సంబంధించిన వివరాలు కోరినారట కూడా.

ఈ మెమోరాండాన్ని తయారు చేయడానికి గాను రివెన్యూ బోర్డులో స్పెషల్ డ్యూటీమీద అసిస్టెంటు సెక్రటరీగా పని చేయడానికి ఒక ఆఫీసర్‌ను నియమిస్తారని రివెన్యూమంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేడు ఆంధ్రపత్ర విలేకరికి చెప్పారు

వెల్లూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్‌గా వున్న శ్రీ ఎ. రామచంద్రారెడ్డిగారిని మూడు నెలలపాటు ఇందుకుగాను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించినారు కూడా.

నీటి తీరువ రేట్లు

మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి వివరణ

కర్నూలు, జూన్ 22—నీటి తీరువరేటును తగ్గించే పరిస్థితి లేదని, పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి నిజమేనని రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేడిచ్చట ధ్రువపరిచారు. అయితే ఈ నిర్ణయానికి సంబంధించిన వివరాలు తయారు కావలసి వున్నవని, నీటి తీరువరేటును అన్ని రకాల భూములకు పెంచాలా లేక కొన్ని సందర్భాలలో తక్కువ రేట్లు వసూలు చేయాలా అన్నది ఆలోచనలో వున్నదన్నారు కూడా.

కిస్తుబకాయిల వసూలు, తక్కావి అప్పుల వసూళ్లు, రెవెన్యూ పరిపాలనా వ్యవహారాలను గురించి మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు నేడు తమ భవనంలో రివెన్యూ ఉన్నతాధికారులతో ఇష్టాగోష్ఠి సమాలోచనలు జరిపారు. రివెన్యూబోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఉన్నితన్, రివెన్యూశాఖ కార్యదర్శి శ్రీ యం టి రాజు కర్నూలు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, అనంతపురం, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

విశాఖపట్టణం పోస్టల్ జోనులు

కర్నూలు, జూన్ 21—విశాఖపట్టణం, వాల్తేరులలో ఉత్తరాలు, బంగీలు మొదలైనవి బట్వాడాకు ఆరు జోనులుగా విభజించడం జరిగినదని చిరునామాలలో ఈ జోనుల నంబర్లను కూడా వేయాలని కోరుతూ ఆంధ్ర ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన చేసింది.

పోస్టల్ సిబ్బంది తపాలాను బట్వాడా చేయడానికి జోనల్ సంఖ్యలు చాలా ఉపకరిస్తాయి జోనల్ సంఖ్యలు వుంటే తపాలా త్వరగా బట్వాడా చేయడానికి వీలవుతుంది కాబట్టి విశాఖపట్టణానికి వ్రాసే ఉత్తరాలపైన జోనల్ సంఖ్యలు వ్రాయడంవల్ల ఎక్కువ ఉపయోగం వుంటుందని దానిలో వివరించారు.

జోనుల వివరాలు ఇవి:—

విశాఖపట్టణం హెడ్ పోస్టాఫీసు (విశాఖపట్టణం 1), మహారాణిపేట (2) వాల్తేరు (3) వాల్తేరు ఆర్. ఎస్. (4) గాంధీగ్రామం (5) విమానాశ్రయం (6).

వివాహ మహోత్సవం

కర్నూలు, జూన్ 21—పబ్లిక్ సర్వీసు కమిషన్ సభ్యుడు డాక్టర్ ఎం. అబ్దుల్ హక్ తన పుత్రిక సౌభాగ్యవతి వివాహం కీర్తిశేషులైన మిస్టర్ అబ్దుల్ రవూఫ్ (బళ్లారి) పుత్రుడు చిరంజీవి అబ్దుల్ హక్‌తో కర్నూలులోని ఉస్మానియా కాలేజీలో వైభవంగా జరిపారు. పెండ్లికి ఎందరో పెద్దలు వచ్చారు.

వారిలో డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ పి. తిమ్మారెడ్డి శ్రీ కె కోటిరెడ్డి, శ్రీ ఎన్. బి. పి పట్టాభిరామారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. పుల్లారెడ్డి న్యాయమూర్తి మిస్టర్ బషీర్ అహమ్మద్ సయ్యద్, ప్రముఖ ఉద్యోగులు, ఉద్యోగేతరులు వున్నారు.

బాపూజీ హరిజన సేవాసంఘం

మద్రాసు, జూన్ 22—చెన్నపురి పెరంబూరు బేరక్సు, మోతిలాల్ సెహానాపీది (బొగ్గులమిట్ట-హరిజనవాడ) లోని "గాంధి నిలయం"లో ఇటీవల నూతనంగా నిర్మించిన బాపూజీ హరిజన సేవాసంఘ కార్యాలయానికి ఈ నెల 26వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభోత్సవం జరపబడుతుంది 6 గంటలకు సంఘ నూతన కార్యాలయంలో సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

మద్రాసులో రెండు కొత్త పవర్ స్కీములు

త్వరలో ప్రారంభించబడ వచ్చునట

మద్రాసు జూన్ 23—ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే పెరియార్, కుందా విద్యుచ్ఛక్తి స్కీములు ప్రారంభించబడుతాయని, గ్రామ ప్రాంతాలకు అతిత్వరగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి సాధ్యపడే విధంగా ఆ స్కీములు సాధ్యమైనంతత్వరలో అమలు పరచబడతాయని కూడా తాను ఆశిస్తున్నానని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ గారు నిన్న చెప్పారు.

పెరియార్ స్కీమును గురించి చర్చించడానికి మద్రాసు, తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు జులై 1 వ తేదీని త్రివేండ్రంలో సమావేశం కాబోతున్నారని శ్రీ నాడార్ తెలిపారు.

కుందా పవర్ స్కీమును సాధ్యమైనంత త్వరలో అమలు పరచడానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నదని, ప్రథమ పంచవర్ష ప్రణాళిక క్రిందనే అది ప్రారంభించబడుతుందని తాను భావిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు

పేరేచెర్ల వద్ద గురుకుల విద్యావనం

జులై నుంచి ప్రారంభం

గుంటూరు, జూన్ 18— శ్రీ గురుకుల విద్యావన కార్యదర్శి శ్రీ జి వి. పున్నయ్య శాస్త్రిగారు ఇలా వ్రాస్తున్నారు:

"గుంటూరు పట్టణానికి సమీపంలో పేరేచర్ల గ్రామంవద్ద విద్యార్థులకు, అధ్యాపకులకు నివాసవసతులు కల్పించే ఉన్నత పాఠశాల నొకదానిని స్థాపించుటకు చేసిన ప్రయత్నం ఫలోన్ముఖమై ఈ సంవత్సరం జులై నెల ప్రారంభంనుండి ఒక మాధ్యమిక పాఠశాల ప్రారంభించుటకు ఏర్పాట్లు పూర్తిచేయబడినవి మదనపల్లివద్ద రిషీవాలీలో శ్రీ జిడ్డు కృష్ణమూర్తిగారిచే స్థాపించబడి నడుపబడుతున్న పాఠశాల పద్ధతిలో ఈ విద్యాలయం నడుపబడుతుంది.

"ఇది ప్రథమ సంవత్సరమైనందున కావలసిన వసతులన్నీ పూర్తిగా సాగించడానికి వ్యవధి లేనందున మాధ్యమిక పాఠశాలగా మాత్రమే ప్రారంభించి, పేరేచర్ల సమీప గ్రామాల పిల్లలను హాస్టలులో వుండ నవసరం లేకుండానే పాఠశాలలో చేర్చుకొనుటకు ఈ సంస్థను నడిపే సంఘం నిర్ణయించినది దూరప్రాంతాలనుంచి వచ్చే విద్యార్థులకు మాత్రం హాస్టలు వసతి వుంటుంది

"వచ్చే ఏడాదినుండి వున్నత పాఠశాలగా ప్రారంభమునకు మేగాక, విద్యార్థులకు, అధ్యాపకులకు భోజన నివాసాది వసతులు పూర్తిగా చేయబడునని ఆడపిల్లలకు వచ్చే సంవత్సరమునుండి నివాసాది వసతులు ప్రత్యేకంగా చేసినతరువాత పాఠశాలలో చేర్చుకొన నిశ్చయించితిమి.

"ఈ సంస్థ నెలకొల్పే ప్రదేశం పేరేచర్ల రైల్వేస్టేషనుకు అతి సమీపములో ప్రకృతి సౌందర్యవిలసితమై ప్రశాంత వాతావరణం కల్పించే కొండలలోయలో యేర్పాటు చేస్తున్నాము. బాలుర హాస్టల్ శ్రీ రామకృష్ణమఠం స్వామివారి పర్యవేక్షణక్రింద నడుపబడుతుంది. బాలికల హాస్టలుకూడ ఆవిధంగా అనుభవం కలిగిన సోదరీమణి అజమాయిషీ క్రింద నడుపబడుతుంది. నవీన పద్ధతులపై నడుపబడే యీ విద్యాసంస్థను అందరు పూర్తిగా ఉపయోగించుకొనగలరని ఆశిస్తున్నాము. ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ తెలికచర్ల సూర్యప్రకాశంగారు ఈ సంస్థ ప్రధానోపాధ్యాయులుగా నియమింపబడినారు వివరాలకు: 'శ్రీ జి వి. పున్నయ్యశాస్త్రి, కార్యదర్శి, గురుకుల విద్యావనం, గుంటూరు' అని వ్రాయాలి."

శ్రీ సి. గోవిందస్వామి నాయుడుగారి మరణం

మద్రాసు, జూన్ 22—

శ్రీ సి. గోవిందస్వామి నాయుడుగారు న్యూకాజిల్‌లో ఆకస్మాత్తుగా మరణించిన వార్త ఇక్కడికి వార్తలు చేరాయి.

ఆయన వయస్సు 63 సంవత్సరాలు మద్రాసులో ఆయన లాకోమ్ హైరోడ్డులోని 63 వ నంబరు భవనంలో నివసించారు

మద్రాసులో ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడైన న్యూకాజిల్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో శిక్షణ పొందడానికి వెళ్ళిన తన కుమారుని చూచే నిమిత్తం ప్రధానంగా శ్రీ నాయుడుగారు అక్కడికి వెళ్లారు.

ఆయన న్యూకాజిల్ వెళ్ళి తన కుమారుని చూసిన తర్వాత కొన్ని గంటలలో చనిపోయారు ఆయన భౌతిక శరీరాన్ని మద్రాసు తీసుకుని రావడానికి ఏర్పాట్లు జరుపబడుతున్నాయి శ్రీ నాయుడుగారి సతీమణి కూడా ఆయనతో పాటు న్యూకాజిల్ వెళ్లారు

"ఏ రాష్ట్రం కోసమూ తాత్కాలిక నివేదిక వుండకపోవచ్చు"

సర్దార్ పణిక్కర్ వివరణ

హుబ్లీ, జూన్ 22—"మా కమిషన్ కర్నాటక రాష్ట్ర విభాగం గురించిగాని, ఇతర రాష్ట్రాల విభాగాన్ని గురించిగాని ఇంటెరిం నివేదికను ప్రభుత్వానికి అందజేయకపోవచ్చు" అని ఫజల్ ఆలీ కమిషన్ సభ్యుడు సర్దార్ పణిక్కర్ నేడు సాయంకాలం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

సరిహద్దు నిర్ణయాలకు బౌండరీ కమిషన్ నియమించే అవకాశం వున్నదా?—అని ప్రశ్నించగా, ఇంతవరకు అలాటి ఆలోచనేమీ లేదని, రాష్ట్ర పునర్నిర్మాణ సమస్య పరిష్కరించబడిన తర్వాతగాని. సరిహద్దు నిర్ణయం సంగతి రాదని అన్నారు.

వీరు కారులో బెల్గాంనుంచి ఇక్కడికి వచ్చి, మెయిలులో బెంగుళూరుకు వెళ్ళారు.

బెల్గాంలో చర్చలు

బెల్గాంలో నిన్న ఫజల్ ఆలీ కమిషన్ సభ్యులు 85 ప్రతినిధివర్గాలతోను, 250 మంది వ్యక్తులతోను చర్చలు జరిపింది. ఈ చర్చలు కలెక్టర్ ఆఫీసులో జరిగాయి.

బెల్గాం జిల్లా ముఖ్యంగా బెల్గాం నగరం భవిష్యత్తును గురించి శ్రీ గంగాధరరావు దేశ్‌పాండే ఇంటిలో కమిషన్ సభ్యులు ఆయనతో అరగంటసేపు చర్చలు జరిపారు. బెల్గాంకు సంబంధించిన వివరాలు తమ కమిషన్ సభ్యులకు తెలియజేశానని శ్రీ దేశ్‌పాండే అన్నారు. తర్వాత కమిషన్ సభ్యులు బెల్గాం జిల్లాలోని మరాఠీప్రాంతాల భవిష్యత్తునుగురించి శ్రీ టి. వి. పర్విత్‌తో ఆయన యింటిలో చర్చలు జరిపారు.

బెల్గాంను, దాని పరిసరాలలోని మరాఠీప్రాంతాలను సంయుక్త మహారాష్ట్రలో జిల్లాగాచేయాలని బెల్గాంమహారాష్ట్ర ఏకీకరణ సమితి మునిసిపాలిటీ, మరాఠీపత్రికా రచయితలు, యువకులు కోరారు.

బెల్గాం జిల్లాను కన్నడ ప్రాంతంలో చేర్చి సంయుక్త కర్నాటక రాష్ట్రాన్ని నెలకొల్పాలని కర్నాటక క్రియాసమితి, కాంగ్రెస్ కార్యకర్తలు, క్రైస్తవులు, ముస్లిం ప్రతినిధులు కోరారు.

కార్వార్, బిజాపుర్ ప్రాంతాలను మహారాష్ట్రలో చేర్చాలని ఆ ప్రాంతాల ప్రతినిధులు కోరారు.

శ్రీ పాటిల్ ప్రార్థన

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్ సోమవారంనాడు చేసిన ప్రకటనలో భాషాప్రయుక్త రాష్ట్రాలు కోరేవారు బొంబాయి వూసు ఎత్తకోవద్దని కోరారు.

"భారతదేశంలో అత్యంత సుందరమై, వివిధ సంస్కృతులు, తెగలూ గల ఈ మహానగరాన్ని ఇప్పటిలాగే వుండనివ్వండి" అని ఆయన అర్థించారు.

బొంబాయి కన్నడ నాయకులు

సంయుక్త కర్నాటక రాష్ట్రచర్చకోసం బెంగుళూరుకు పయనం

హుబ్లీ, జూన్ 22-సంయుక్త కర్నాటక రాష్ట్రం విషయమై మైసూరు నాయకులతో చర్చలు జరపడంకోసం ఇక్కడి కర్నాటక నాయకులు నిన్న బెంగుళూరుకు బయలుదేరారు.

వీరు బెంగుళూరులో ఫజల్ ఆలీ కమిషనుతో జరిగే చర్చలను పరిశీలిస్తారు

ఈ చర్చలలో కర్నాటక కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ నిజలింగప్ప, శ్రీ జి. వి హళ్ళికెరేగార్లు త్వరలో బెంగుళూరుకు వెళ్తున్నారు.

ఈ నెల 19 20 తేదీలలో ఇక్కడ వివిధ సంస్థలతోను, వ్యక్తులతోను చర్చలు జరిపిన ఫజల్ ఆలీ కమిషన్ సభ్యులు మూడు వారాలు గడిచినా సంయుక్త కర్నాటకరాష్ట్ర నిర్మాణానికి అనుకూలంగా బాధ్యతగల ప్రతినిధివర్గం గాని, ప్రజా ప్రాతినిధ్యంగల సంస్థ ప్రతినిధులుగాని భావాలు ప్రకటించినట్లు లేదని తెలిపారని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది. కనుకనే మైసూరు నాయకులను ఒప్పించడానికి అనుకూలంగా చేసుకొనుటకే కర్నాటక నాయకులు బెంగుళూరుకు వెళ్ళారని తెలుస్తున్నది.

ఆదాయపు పన్ను విచారణ సంఘం భవితవ్యం

త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 21- ఆదాయపు పన్ను విచారణ సంఘం భవితవ్యం ఇండియా ప్రభుత్వం రెండు మూడు వారాలలో ఒక నిర్ణయం చేయగలదని తెలుస్తున్నది. ఈ సంఘానికి నిర్దేశించబడ్డ విషయాలు కొన్ని రాజ్యాంగ విరుద్ధంగా వున్నవని సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు యింకా పరిశీలించబడుతున్నది. కాని కర్తవ్యమేమిటో యింకా నిర్ణయించబడలేదు. ప్రధాని, ఆర్థిక మంత్రిలతోపాటు ముఖ్యులైన మంత్రులు పర్యటనలో వున్నందునే ప్రభుత్వ నిర్ణయంలో విలంబన కలుగుతున్నట్లు తెలుస్తున్నది. వీరిలో చాలామంది జులై మొదటి వారంలో తిరిగి రాజధానికి చేరుకొంటారు అప్పుడు ఈ విషయమై నిర్ణయం జరుగుతుంది.

ఆదాయపు పన్ను విచారణ సంఘం చట్టంలోని 5 (4) వ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధంగా వున్నదని గడచిన మే నెలలో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది.

కేసుల ప్రధాన విచారణ సాగుతుండగా ఆదాయపు పన్ను ఎగవెయ్యబడిన సందర్భాలను విచారణ సంఘం కనుక్కొన్నట్లయితే తదంత చాటుగా వాటిని గురించి అది విచారించ వచ్చునని ఈ సెక్షన్ నిర్దేశిస్తున్నది విచారణ సంఘానికి అట్టి అధికారం వుండటం రాజ్యాంగానికి విరుద్ధమని సుప్రీం కోర్టు యిచ్చింది.

పశ్చిమ బెంగాల్ ఆదివాసుల పరిస్థితి

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య పరిశీలన

మిద్నపూర్, జూన్ 17—ఈ నెల [illegible] తేదీ నుండి పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఆదివాసుల ప్రాంతాలలో సంచరిస్తూ వారి కష్టసుఖాలను విచారిస్తున్న భారతీయ ఆదిమజాతి సేవాసంఘ కార్యదర్శి శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు బంకూరా, డార్జిలింగు, మిద్నపూర్ జిల్లాలలో అనేక సంస్థలను దర్శించి నేడు మిద్నపూర్ నుండి కలకత్తాకు వెళ్ళారు. వీరితోకూడా బెంగాల్ ప్రభుత్వ [illegible] ఆఫీసర్ శ్రీ దాసు ఇండియా ప్రభుత్వ అసిస్టెంటు కమీషనరు శ్రీ [illegible] డిప్యూటీ మంత్రి వాంగ్‌దీన్‌గార్లు, జిల్లాల స్పెషల్ ఆఫీసర్లు పర్యటనలో వున్నారు కలకత్తాలో ఆదివాసి శాఖామంత్రి శ్రీ రాధా గోవిందరాయిగారితో రాఘవయ్యగారు రెండు గంటలసేపు చర్చించారు.

రైళ్ళ రాకపోకలలో ఆలస్యం

మద్రాసు, జూన్ 22-బొంబాయి మెయిలు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు చేరే టైము 8-50 గంటలకు మూడు గంటలు ఆలస్యంగావచ్చింది. అది బొంబాయి విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌లో నిన్న అనేక గంటలు ఆలస్యంగా బయలుదేరింది. రైలు మార్గం నీటిలో మునిగిపోయి వుండడం వల్ల అది ఆలస్యంగా బయలుదేరింది బొంబాయి-మద్రాసు ఎక్స్‌ప్రెస్ మూడు గంటలు ఆలస్యంగావచ్చింది

ఢిల్లీ-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ కూడా మూడు గంటలు ఆలస్యంగా మద్రాసు సెంట్రల్ స్టేషన్‌కు వచ్చింది.

ప్రపంచ గోధుమ పంట

వాషింగ్టన్, జూన్ 21—ప్రపంచ గోధుమ పంట ఈ ఏడు నిరుటికంటె కొద్దిగా తక్కువని అమెరికా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. 1953 లో ప్రపంచంలో మొత్తం గోధుమ పంట 715 కోట్ల బుషెల్స్ అంచనా వేయబడింది.

ఇండియాలో అన్ని ఆహార ధాన్య పంటలు కలిసి 553,00,000 టన్నులు గలదని కూడా అంచనా వేసింది.

ఆ ఏనుగుగజ్జి
తలమీది చర్మవ్యాధి
లేకచిడుమును
జామ్-బక్‌తో నివారించండి



Zam-Buk



జామ్-బక్ చర్మవ్యాధుల నివారణకు ప్రపంచంలో ప్రసిద్ధమైన మలామా.

జామ్-బక్‌లో అమూల్యమైన ఇతర ఔషధవస్తువులతోపాటు క్లోరోఫిల్ కూడా చేర్చబడ్డది.

జామ్-బక్ మీదగ్గర వుంటే ఎప్పుడూ మేలే!

మందుల షాపులు అన్నిటివద్ద లభిస్తుంది.

హోల్ ఏజంట్లు: టాటా అండ్ కంపెనీ, పి. బి. మద్రాసు.

రొంపేరు భూముల పంపిణీ సమస్యలు

ప్రభుత్వం ఉత్తరువులలోని లోపాల వివరణ

నిడుబ్రోలు, జూన్ 20—రొంపేరు భూముల పంపకమునుగూర్చి ఆంధ్ర ప్రభుత్వము జారీచేసిన ఉత్తరువులపై శ్రీ ప్రగడ కోటయ్య (ఎం ఎల్. ఏ)గారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"రొంపేరు భూములను వాటి ఆక్రమణదారులైన పేదలకు పంపకం చేయటానికు ప్రక్రమించినందుకు ఆంధ్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులలో కొన్ని ప్రధానమైన లోపాలు కన్పిస్తున్నాయి.

"1½, 2 ఫర్లాంగుల హద్దులలోపల ఛీఫ్ ఇంజనీరు (ఇరిగేషన్)కు అభ్యంతరము లేని భూములకే పట్టాలు యివ్వబడునని ప్రభుత్వపు ఉత్తర్వు తెలియజేస్తున్నది. దీనిలో ఏయే పొలాల విషయంలో ఛీఫ్ ఇంజనీరుకు ఆక్షేపణ లేదో వెంటనే హద్దులు నిర్ణయించాలి అలా చేయకపోయినట్లయితే ఈ పొలాలను సర్వేచేసి, సబ్‌డివిజన్‌చేసి, పట్టాలివ్వడం సాధ్యంకాదు అందువల్ల ఛీఫ్ ఇంజనీర్ వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలి"

"రొంపేరుకు తూర్పున మూలపాలెం నుంచి చినగంజాం వరకు పోరంబోకులు, బంజర్లు వున్నాయి. వాటిని కూడా పంపకం చేయవలసిన భూములలో చేర్చి ప్రభుత్వపు ఉత్తర్వుల ననుసరించి పంచాలి.

"రొంపేరు(డ్రెయిను తూర్పు, పడమరల వైపు వున్న పొలాలకు కనీసం 1955 జూలై నుండి అయినా నీటి సరఫరాకు తగిన ఏర్పాట్లు చెయ్యాలి. లేకపోయినట్లయితే ప్రయోజన మేమీ వుండదు. ఈ గడువు లోపల ఈ పని చేయడం ఏమంత కష్టమైన విషయం కాదు. ఇందుకు ఛీఫ్ ఇంజనీరుకు ప్రభుత్వం వెంటనే ఉత్తర్వు లివ్వవలెను.

"స్పెషల్ డిప్యూటీ కలెక్టరు తయారు చేసిన ఆక్రమణదారుల జాబితా ననుసరించి పట్టా లివ్వబడునని ప్రభుత్వ ఉత్తర్వు చెప్పుచున్నది కాని, రొంపేరు భూముల ఆక్రమణదారులకు సంబంధించిన వివిధ వివాదములను దృష్టిలో పెట్టుకొని, అవలంబించ తగు విధానమును ప్రభుత్వము స్పష్టపరచలేదు రొంపేరు భూముల విషయంలో ఆక్రమణదారుల మధ్య వున్న వివాదములు ప్రథమ స్థానం ఆక్రమిస్తున్నాయి. ఈ విషయం విస్మరించినట్లయితే చాలా అసంతృప్తికి కారణమౌతుంది,

"ఒక్కొక్క ఆక్రమణ దారుకు, అతనికి వున్న భూమితో కలుపుకొని రెండు ఎకరాలు మాగాణిలేక 5 ఎకరాలు మెండేట్లుగా రొంపేరు పంచబడుతుందని ప్రభుత్వ ఆర్డరు చెప్పుచున్నది. అయితే, ఈ పరిమితికి నాటికి పరివర్తితులు హెచ్చు తగులతో యీ సందర్భాలనుబట్టి భూమి ఇచ్చుటకు కూడా ఈ ఉత్తర్వు అవకాశం కల్పించింది ఉదాహరణకు ఒకరు 2 య. 85 సెంట్లు మాగాణి ఆక్రమించి వున్నారను కొందము ఆర్డర్ ప్రకారం ఇతనికి రావలసింది 2 య 50 సెంట్లు మాత్రమే. నూటికి 10 పంతులు సర్దుబాటుప్రకారం మరొక ఇరవై అయిదు సెంట్లు యితనికి కేటాయించటానికి వీలున్నది. ఇదికూడ కలుపుకొని అతనికి ఎకరాల 75 సెంట్ల భూమి వస్తుంది. ఇతను ఆక్రమించియున్న భూమిలో యింకా పదిసెంట్లు మిగిలిపోతుంది. ఈ పదిసెంట్ల నేలకు ఆర్డరుప్రకారం యితనికి అర్హతలేదు. పక్కనున్న రైతు, తనకు ఆర్డరుప్రకారం గావలసిన భూమికంటె తక్కువ ఆక్రమించి యున్నప్పుడు యిది అతనికి బదిలీ చేయవచ్చును, కాని: ఈ రైతుకూడ తనకు అర్హతవున్నంతమేరకు భూమిని ఆక్రమించుకున్నట్లయితే, ఆ పదిసెంట్ల భూమి ఎవరికికాకుండా ప్రశంతున్వర్గంగా విలిచిపోయే ప్రమాదం వుంది. ఈ పదిసెంట్లను దూరంగా వున్న మరొక రైతుకు కేటాయిస్తే అతని వ్యవసాయం ఎంత కష్టనష్టాలకు గురిఔతుందో వేరే చెప్పనక్కరలేదు. పంపకం ఆరంభమైనప్పుడు ఉత్తర్వులలోని ఈ లోపం అనుభవం ఎదుర్కొంటుంది. కాబట్టి ఇలాటి సంకట పరిస్థితులలో స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకు, అవసరమైన మార్పులతో పట్టాలివ్వటానికి ప్రభుత్వం అధికారం యివ్వవలసి వుంటుంది.

"కౌలుదార్ల సహకార సంఘాల విషయం ప్రభుత్వపు ఉత్తర్వు ద్వారా పెద్ద సమస్యగా పరిణమిస్తున్నది. ఈ సహకార సంఘాలు సంఘం పేరిట కౌలుగా భూమిని తీసికొని సమష్టిగా వ్యవసాయం చేయాలన్నది ఆశయంగా వున్నప్పటికీ, ఆచరణలో జరిగింది మాత్రం ఇది కాదు. సంఘం పేరిట మంజూరైన భూమిని ఎవరివంతు వారు తీసికొని, ఎవరి వ్యవసాయం వారు చేసికొంటున్నారు. ఎవరి ఫలసాయం వారు తీసికొంటున్నారు ఇప్పుడు ప్రభుత్వపు ఆర్డరు ప్రకారం సహకార సంఘాల పేరట పట్టాలివ్వబడుతాయి. సహకార సంఘాల చట్టాన్ని బట్టి, సూత్రాలను బట్టి మెజారిటీ పార్టీవార్లు మైనారిటీపార్టీ వారును వెళ్ళగొట్టటానికి, పాతసభ్యులు పోయి క్రొత్త సభ్యులు చేరడానికి అవకాశం వుంది కాబట్టి సంఘానికి పట్టా యిచ్చే రోజున వున్న సభ్యులు తాలూకు హక్కు వంశ పారంపర్యంగా వుంటుందని చెప్ప వీలులేదు దీన్ని మార్చవలెనంటే సహకార సంఘాల చట్టాన్నే మార్చాలి ఇందుకు ప్రస్తుతం వున్న సహకార సంస్థ లంగీకరించవు

దీనిలో మరొక తారుమారు కూడా వుంది కౌలుదార్లు సహకారసంఘ సభ్యులుగా కొందరికి ప్రయివేటుగా కూడా భూమి వుంది. అవారికి సహకార సంఘం యిచ్చే 2½ యకరాలలో వారి ప్రయివేటు భూమిని మినహాయించి తక్కినది మాత్రమే వారి వంతుక్రింద సహకారసంఘ భూమికి మంజూరు చేస్తారు పూర్వం ప్రయివేటుగా భూములు లేని సభ్యులకు పూర్తిగా 2½ యకరాలు యివ్వబడుతుంది అందుచేత కొందరి ద్వారా తక్కువభూమి, మరికొందరి ద్వారా ఎక్కువ భూమి సహకార సంఘానికి లభిస్తుంది. ఈ భూమి అంతటినీ కలిపి సమష్టి వ్యవసాయం చేసి ఫలసాయాన్ని సమానంగా పంచుకోవడమంటే ఒకరు పొట్టు తెచ్చి మరొకరు పప్పుతెచ్చి ఊదుకుతిన్న సామెతగా వుంటుంది వ్యక్తిగతంగా ఒక ఆక్రమణ దారుకు ఎంత భూమికి అర్హత వుందో అంత మేరకే సహకార సంఘ సభ్యులకు కూడా ఇవ్వబడుతుందని ప్రభుత్వపు ఉత్తర్వు స్పష్టంగా నిర్దేశిస్తున్నది. అందుచేత సహకార సంఘాలలోవున్న వారికి కూడా ఎవరికి వారికి వేర్వేరుగా పట్టాలివ్వడమే తగిన పని. అప్పుడా సహకార సంఘాలు ఎరువులు వగైరాల సేకరణకు మాత్రం సభ్యులకు ఉపకరించవచ్చు. ఇలా కాక ప్రభుత్వ ఉత్తర్వు ననుసరించి సహకార సంఘాలకే పట్టా లిచ్చిన యెడల ఈ సంఘాలు ఎన్నో వివాదాలకు, విద్వేషాలకు, సంఘర్షణలకు నిలయాలు కావటం తథ్యం.

"రాజకీయ బాధితులకు పట్టాలిచ్చే విషయంలో కొన్ని సవరణలు అవసరంగా కన్పిస్తున్నవి. రాజకీయ బాధితుల కివ్వబడిన పై అంతకు ముందు ఆక్రమించినవా రుంటే ఆట్టి భూములు రాజకీయ బాధితులకు కాక ఆక్రమణదారులకే పట్టా లివ్వబడునని ప్రభుత్వపు ఉత్తర్వు తెలియపరచుచున్నది. కాని, ఆక్రమణదారులకు వేరొక చోట ప్రత్యామ్నాయంగా భూమి చూపబడి వచ్చుడు. లేక, వారు ఐచ్ఛికంగా భూమిని వదలినప్పుడు ఇప్పుడు తమ పూర్వపు ఆక్రమణను గూర్చి ఇప్పుడు వివాదం పెట్టని సందర్భాలలోను తాత్కాలికంగా ఇవ్వబడిన భూములకు పట్టాలు రాజకీయ బాధితుల కివ్వాలి. రాజకీయ బాధితులకు యివ్వబడిన భూమిని గూర్చి ఆదినుండి వివాదం పెట్టుచుండిన ఆక్రమణదారు వున్నప్పుడు, రాజకీయ బాధితున కివ్వబడిన భూమిని మరొక ఆక్రమణదారు ఆక్రమించి సేద్యం చేస్తున్నప్పుడు, ఇరువురి మధ్య రాజీగా భూమిని పంచటమే ఉత్తమ మార్గం. ఉభయ పక్షాలు రాజీ కంగీకరించనప్పుడు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తన యిష్టం వచ్చినరీతిని నిర్ణయం చేయవచ్చును. ఇలానే ఒక సంవత్సరం ఒక ఆక్రమణ దారుని క్రిందను, మరొక సంవత్సరం మరొక ఆక్రమణ దారుని క్రిందను వుండి యిరువురకు హక్కు వున్న భూములను కూడా ఉభయుల మధ్య రాజీగా పంపకం చేయవచ్చును. ఈ విషయంలో ప్రభుత్వం పూర్వం జారీచేసిన ఉత్తర్వుల నన్నిటిని రద్దుచేసి, ఈ క్రొత్త విధానాన్ని అనుసరించవలసి వుంటుంది.

"పట్టా లివ్వడానికి అవసరమైన యావత్తు రికార్డున్నూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తయారుచేసి కలెక్టర్ ఆమోదం కొరకు పంపవలెనని, కలెక్టర్ ఆమోదించి, తహసీల్దారుకు పంపుతారనీ, తహసీల్దారు పట్టాలు జారీ చేయునని ప్రభుత్వ ఉత్తర్వు నిర్దేశిస్తున్నది ఈ విధానంవలన చాలా జాప్యం జరగటానికి వీలున్నది. ప్రభుత్వం పెట్టిన నాలుగు నెలల గడువులో పూర్తికావటం కష్టం. రొంపేరు సమస్య చాలాకాలంగా అపరిష్కృతంగా వున్నందున, ఇంకా కాలవిలంబన జరిగితే ఆక్రమణదారులలో ఎక్కువ అసంతృప్తి కలుగుతుంది. ఈ పనిని వేగంగా ముగించవలెనంటే స్పెషల్ డిప్యూటీ కలెక్టరుకు కలెక్టర్ అధికారా లిచ్చి, అన్నిపనులు అతని కార్యాలయంలోనే నిర్వహించడానికి కూడా అధికారం యివ్వాలి ఇలాచేస్తే పని చురుకుగా సాగి ప్రభుత్వం నిర్ణయించిన గడువు నాటికి పూర్తి అవుతుంది.

"ఈ విషయా లన్నీ ప్రభుత్వం శ్రద్ధగా యోచించి తగిన నిర్ణయాలు చేయగలదని ఆశిస్తున్నాను.

మైసూరులోని తెలుగు ప్రాంతాలు

ఫజల్ఆలీ కమిషన్‌కు హిందూపురం కౌన్సిల్ మహజరు

హిందూపురం, జూన్ 21—మైసూరు రాష్ట్రంలోని తెలుగుప్రాంతాలైన కోలారుజిల్లా, తుముకూరు జిల్లాలోని మదుగిరి, పావగొడ తాలూకాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలెనని, ఫజల్ ఆలీ కమిషన్‌ను కోరుతూ ఒక మహజరును ఇవ్వాలని, హిందూపురం మునిసిపల్ కౌన్సిల్ నేటి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ సమావేశానికి చెయిర్మన్ జనాబ్ బి ఎ వహీద్ అధ్యక్షత వహించారు శ్రీయుతులు వి కె బషీరహమ్మద్ తీర్మానాన్ని ప్రతిపాదించారు. శ్రీ దాసా ఆదికృష్ణయ్యగారు బలపరిచారు శ్రీ కె అనంతరామయ్యగారు అసలు తీర్మాన ప్రతిపాదనకు ఒక సవరణ తెచ్చారు

కౌన్సిల్‌వారు మరొక తీర్మానాన్ని ఆంధ్ర ప్రభుత్వంవారు మైసూరులో తెలుగు ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలో చేర్చుటకు గట్టిగా ప్రయత్నించవలెనని. మైసూరు ప్రాంతం నుంచి వచ్చిన తెలుగు ప్రాంతాలకు తోడు హిందూపురం, మడకశిర, పెనుకొండ, కదిరి తాలూకాలను చేర్చి హిందూపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పరచాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

విజయవాడలో కేంద్ర గ్రంథాలయం స్థాపన

కృష్ణా మండల రచయితల మహాసభ సూచన

బందరు, జూన్ 18—కృష్ణా మండల రచయితల ద్వితీయ మహాసభ బందరు పుర మందిరములో 13 వ తేదీ సాయంకాలం జరిగింది. వివిధ ప్రాంతాలనుంచి పలువురు రచయితలు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆంధ్ర జాతీయ కళాశాల ప్రధానాచార్యులు శ్రీమాన్ యస్. టి. జి. వరదాచార్యులు గారు అధ్యక్షతవహించారు.

ఆహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ ముత్నేవి శ్రీరంగాచార్యులుగారు ప్రతినిధుల నాహ్వానిస్తూ ప్రస్తుతకాలంలో రచయితల కర్తవ్యాన్ని గురించి హెచ్చరించారు.

ముఖ్యంగా రచనకు పూనుకునే ముందు ప్రాచీనాధునాతన రచనలను విస్తారంగా చదివి తమకు తోచిన కాలానుగుణమైన మార్పులతో రచనలకు పూనుకోవాలన్నారు.

రేడియో ప్రసారాన్ని గురించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విజయవాడలో 20 కిలోవాట్ల ప్రసారాన్ని స్థాపించాలన్న నిర్ణయాన్ని వెంటనే అమలుజరపాలన్నారు. రాయలసీమ, సర్కారు జిల్లాలనే ప్రాంతీయ విభేదాలకు చోటీయక ఉత్తమ రచయితలకే అవకాశమిస్తూ, ప్రస్తుత మిచ్చే వరుమానం రెట్టింపు చేయాలనీ అప్పుడుగాని ప్రతిభావంతులగు రచయితలు రేడియో వారికి లభించరనీ అన్నారు.

డాక్టర్ శ్రీ చింతలపాటి శివరామశాస్త్రిగారు ప్రారంభోత్సవంలో రచనా ప్రాశస్త్యాన్ని వివరించారు.

రచయితలు అప్పుడప్పుడు కలుసుకొని వారి వారి భావాలను భాషా సౌందర్యాన్ని సహృదయులై విమర్శించుకోగలిగిననాడే దేశంలో ఉత్తమ రచనలకు తావేకలుగుతుందన్నారు. రచయితలకు ముఖ్యంగా కావలసింది బహుగ్రంథ పరిశీలనయని మనదేశకాల పరిస్థితులను బట్టి బహుగ్రంథ సేకరణ వ్యక్తిగతంగా సాధ్యం కాదు. కనుక ప్రభుత్వం జిల్లాకొక ఉత్తమ గ్రంథాలయాన్ని నెలకొల్పాలని సూచించారు. రాష్ట్రం మొత్తం మీద ఒక కేంద్ర గ్రంథాలయ ముండుటకూడ అవసరం.

శ్రీ వరదాచార్యులుగారు తమ అధ్యక్షోపన్యాసంలో రచనా విషయంలో తాము స్థిరమైన ఆశయాలుగలవాడనని అన్నారు. శబ్ద సంపత్తియే రచన. ఉత్తమ రచనకు ఉత్తమ శబ్దాలుకూర్చాలి అవి, దోషరహితంగావుండడం సగుణ, సాలంకారులై వుండడం రచనలకు అవసరమని వివరిస్తూ ఇలా అన్నారు:

"ఇప్పటి రచనలలో శబ్ద సౌష్ఠవం ముగ్యమగుట యేగాక, వ్యాకరణమూ శూన్యముగా వుంటున్నది. రచయితలు రచన విషయంలో ఎక్కువ జాగరూకులై వుండవలసి వున్నది. భాషా సేవకు పునాది విద్యార్థిదశలోనే ఏర్పడుతుంది. నేటి విద్యాలయాలలో తెలుగు భాషావ్యాసంగం బొత్తిగా బాగుండడం లేదు. నిర్ణయించిన పాఠ్యగ్రంథాలే లోపభూయిష్టంగా వుంటుంటున్నవి విద్యార్థుల శ్రద్ధ కూడా అంతంతమాత్రముగానే వుంటున్నది. ఈ పరిస్థితులు చక్కచేయబడనియెడల మాతృభాషకు తీరని అపచారం జరుగుతుంది. గ్రంథ రచన, పత్రికా రచన ఉన్నతస్థాయిని పొందకపోయిన అవి శాశ్వతత్వం పొందవు ఉత్తమ వ్యక్తుల ఆదరం పొందవు. వ్యర్థము లగును. తెలుగుభాషకు సంస్కృతం జీవగఱ్ఱ. సంస్కృతం ఉపేక్షించబడక సర్వులూ నేర్చుకునే ఏర్పాటుకు బాధ్యత ప్రభుత్వంపైనా, రచయితలపైనా ఎంతైనా గలదు."

కార్యదర్శి శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారు తమ నివేదికనూ, పెద్దలంపిన సందేశాలనూ చదివారు. శ్రీయుతులు రాగంటి శేషాచార్యులు, వర్ణమూడి గోపాలకృష్ణయ్య, తూములూరి లక్ష్మీనారాయణ-విజయవాడ, చిట్టా బాలకృష్ణశాస్త్రిగార్లు ప్రసంగించారు.

వచ్చే సంవత్సరానికి క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షులు: శ్రీమాన్ ఎస్. టి జి. వరదాచార్యులుగారు, ఉపాధ్యక్షులు: శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు, కోశాధికారి: డాక్టర్ ఓరుగంటి శేషాచార్యులుగారు, కార్యదర్శులు: శ్రీ ముత్నేవి శ్రీ రంగాచార్యులుగారు, కోగంటి దుర్గా మల్లికార్జునరావుగారు, సభ్యులు: శ్రీ యుతులు వర్ణమూడి గోపాలకృష్ణయ్యగారు, శ్రీరాం వీరబ్రహ్మంకవిగారు, ఉకుమళ్ళ రామచంద్రరావుగారు, తూములూరి లక్ష్మీనారాయణగారు, గురుజాడ రాఘవశర్మగారు, బుద్ధిరాజు నాగేశ్వరరావుగారు

రాష్ట్రానికంతకూ కేంద్రంగా విజయవాడలో ఒక సెంట్రల్ లైబ్రరీని స్థాపించి ఆంధ్రదేశమున అచ్చయ్యే అన్ని గ్రంథాల కాపీలు సేకరించి ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

విజయవాడ రేడియో కేంద్రమువారు రాయలసీమ,సర్కారుజిల్లాలు అనుప్రాంతీయ విచక్షణలు లేకుండా ఏ ప్రాంతీయులైనా సమర్థులైన వారినే ఉపన్యాసకులుగా ఆహ్వానించాలనీ, వారి పరుమానాన్ని రెట్టింపుకు పెంచాలనీ రేడియోశాఖవారిని కోరారు

ప్రతి సంవత్సరం ఆంధ్ర ప్రభుత్వం ఉత్తమమైన రచనలకు పోటీ పెట్టి, బహుమతులిచ్చి ప్రోత్సహించవలసిందిగా అర్థించారు.

ఆంధ్రరాష్ట్రంలో రెండవభాషగా సంస్కృతాన్ని నేర్పుటకు తగినవసతులు కల్పించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వాన్ని కోరారు

గ్రామ మునసబు అరెస్టు

(మన విలేకరి)

ప్రొద్దుటూరు, జూన్ 20—ప్రొద్దుటూరు తాలూకా కామ్మమాపురం గ్రామ మునసబు శ్రీ అన్నపురెడ్డి వెంకటరెడ్డిగారు మద్యం సేవించినారన్న అభియోగంపై మొన్న జమ్మలమడుగు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసర్‌చే అరెస్టుగావించబడి వెంటనే జామీనుపై విడుదల చేయబడినట్లు తెలుస్తున్నది.

తెలుగునాడు

తిరుత్తని స్థానికబోర్డు ఉన్నత పాఠశాలలో గత 32 ఏళ్లగా ఆంధ్రోపాధ్యాయులుగా పనిచేసిన "భాషా భూషణ" బిరుదాంకితులు శ్రీ బూదూరు రామానుజులురెడ్డిగారు సర్వీసునుంచి రిటైరు అయిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ఉపాధ్యాయ సంఘం వారు 17 వ తేదీని ఆయనకు వీడ్కోలు యిచ్చారు.

సత్తెనపల్లి సాధువమ్మ హాస్టల్ బీద బాలికల సహాయార్థం పల్నాడు తాలూకా మాచవరం గ్రామమునసబు శ్రీ గుడె వెంకట్రామయ్యగారు తన కుమారుడు చిరంజీవి కృష్ణమూర్తి వివాహ సందర్భంలో రు 116/లు విరాళ మిచ్చారు గుంటూరు శ్రీ కోడె గోపాలకృష్ణయ్యగారు తమ జ్యేష్ఠపుత్రుడు. చిరంజీవి ఉమామహేశ్వరరావు వివాహ సందర్భంలో రు 100/-లు యిచ్చారు బాపట్ల తాలూకా పెద్దివారిపాలెం కాపురస్థులు శ్రీ ముత్తారపు రామారావుగారు తన వివాహ సందర్భంలో రు 100 విరాళమిచ్చారు,

టెక్కలి స్థానిక పంచాయితీబోర్డు సమావేశం ఈ నెల 14, 15, 16 తేదీలలో జరిగింది రీడింగ్‌రూము, గ్రంథాలయాలకు భవనాలు కట్టించ డానికి స్థానిక పురమందిరంలో ఏర్పాటు చెయ్యబడిన "భగవాన్‌దాస్ బాలికాబాలికల క్రీడాస్థలాన్ని" నిర్వహించడానికి తీర్మానించారు. పార్కు శాశ్వత విరాళంగా యిప్పించ వలసిందని అర్థిస్తూ కూడా తీర్మానం చేశారు రజకుల బావ్యులకై శ్రీ పట్టు మహాదేవి కోనేటి దరిగల ఎనిమిది సెంట్లు స్థలాన్ని మంజూరు చేయవలసిందిగా జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసరును కోరుతూ మరొకతీర్మానం చేశారు. వైశ్య సహకార సత్రాన్ని పంచాయతి బోర్డు పరం చేయడానికి సత్రపు అధికారిని కోరుతూ వేరొక తీర్మానం చేశారు

ఒంగోలు గత 13 వ తేదీ సాయంకాలం ఒంగోలు సబ్-కలెక్టర్ ఆఫీసులో రెడ్‌క్రాస్ సమావేశం జరిగినది. సబ్-కలెక్టర్ శ్రీ సుందరేశన్ గారు సభకు అధ్యక్షత వహిస్తూ, ఒంగోలులో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్మాణావశ్యకతను గురించి విపులంగా చెప్పారు. తరువాత శ్రీ యుతులు నాయని నరసింహారావు. యస్. సీతారామయ్య నాయుడు, వి. ఎ. కేశవరావుగార్లు ఉపన్యసించారు. క్రింది వారిని అడ్‌హాక్ కమిటీగా ఏర్పాటుచేసి రెడ్‌క్రాస్‌కు సభ్యులను చేర్పించవలసినదిగా కోరడమైంది. అధ్యక్షుడు: శ్రీ సుందరేశన్ (సబ్-కలెక్టరు), కార్యదర్శి: శ్రీ వి ఎ. కేశవరావు, సభ్యులు: శ్రీ నాయని పార్థసారథి, శ్రీ జి. సత్యనారాయణ, శ్రీ ఎవి సుబ్బారావు, శ్రీమతి కమలాదేవి, శ్రీమతి ప్రభావతి, శ్రీమతి డి. దానమ్మ, శ్రీ జగ్గారావు నాయుడు (మునిసిపల్ కమిషనరు) గార్లు.

విశాఖపట్టణం బొంబాయి జీవదయా మండలి గౌరవ కార్యదర్శి రావు బహద్దర్ జె యన్. మాన్కర్ జీ 17 వ తేదీని స్థానిక ప్రేమ సమాజానికి వచ్చిన సందర్భంలో, సమాజావరణలో సన్మానసభ ఏర్పాటు చేయబడింది. వర్తకప్రముఖులు, ప్రసిద్ధ పౌరులు పలువురు సభకు హాజరైనారు శ్రీ మాన్కర్ ముచ్చటిస్తూ ప్రేమ సమాజం ఆశయాలు సిద్ధాంతాలు, నిర్వహించే సేవ శ్రేష్ఠతరమైనదని చెప్పారు. మిషనరీల సంఘసేవకు క్రైస్తవ ప్రజానీకం, క్రైస్తవ ప్రభుత్వాలు యితోధికంగా చేస్తున్న సహాయం ప్రశంసనీయమన్నారు అదేవిధంగా మన ప్రభుత్వం, ప్రజలు కూడా యిటువంటి పవిత్ర సేవాసంస్థలకు సహాయం చెయ్యవలసిందిగా కోరారు శ్రీ యన్. వి. సూర్యనారాయణస్వామిగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

సత్తెనపల్లి శ్రీ శరభయ్య హైందవోన్నత పాఠశాల పరిస్థితులనుగురించి ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చుటకుగాను పూర్వ విద్యార్థి సంఘం ఆధ్వర్యమున 16 వ తేదీ సాయంత్రం శ్రీ కె. రాములుగారి అధ్యక్షతన ఒక పౌర సమావేశం ఏర్పాటు చేయబడింది. విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీయం. లింగారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి స్కూలు మేనేజిమెంటు వారికి, ఉపాధ్యాయులకు ఏర్పడిన మనస్పర్థల కారణంగా అభివృద్ధికరంగా పాఠశాల నడవడం లేదన్నారు లోగడ ప్రకటించిన ప్రకారం ఈ రోజు తెరవవలసిన స్కూలు ప్రభుత్వంవారి రికగ్నిషన్ లేని కారణంగా తెరువకపోవడం జరిగినదని. త్వరలో రికగ్నిషన్ జారీచేసి యథాప్రకారం స్కూలును నడిచేట్లు చేయవలెనని కోరుతూ ప్రభుత్వాన్ని వొత్తిడి చేయాలన్నారు 17 వ తేదీ ఉదయం హైస్కూలుకు వెంటనే రికగ్నిషన్‌పంపి సక్రమంగా స్కూలు నడిచేటట్లు తోడ్పడవలసిందిగా అర్థిస్తూ పూర్వ విద్యార్థి సంఘం, పట్టణ, తాలూకా కాంగ్రెస్ సంఘాలు, పట్టణ తాలూకా పత్రికా రచయితల సంఘాలు, పట్టణ ప్రజా-సోషలిస్టు పార్టీ, వర్తకుల సంఘం, సిటిజన్ ప్రభృతి మొదలగువారు టెలిగ్రాములు పంపారు.

పిడుగురాళ్ళ పల్నాడు తాలూకా ఆర్యవైశ్య బీద విద్యార్థుల హాస్టల్ సంఘంవారు పిడుగురాళ్లలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సత్రంలో తృతీయ సమావేశం జరిపి నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ తాడేపల్లి వెంకు సుబ్బారావుగారిని, కోశాధికారిగా శ్రీ కూరపాటి నమశ్శివయ్యగారిని, కార్యవర్గ సభ్యులుగా శ్రీయుతులు దేవర శెట్టి, పెదసత్యనారాయణ దేవరశెట్టి రామకోటయ్య, రెడ్డి వెష్ణేసుకు, రాచమడుగు వెంకటేశ్వర్లు, జువ్వాది వెంకటేశ్వర్లు ముచ్చర్ల వెంకయ్య, ఉడతా పిచ్చయ్యగార్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గత మూడు సంవత్సరాలనుండి ఆర్య వైశ్య వ్యాపారసంఘంవారిచే దినుసు వసూలు చేయించి 10 మంది బీద వైశ్య విద్యార్థులకు హాస్టల్‌లో భోజన వసతి కల్పించబడుతూ వున్నది

ఏలూరు స్థానిక రైస్‌మిల్లర్లు కలిసి శ్రీ కానం కృష్ణమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ది ఏలూరు రైసు మిల్లర్స్ అసోసియేషన్ ఏర్పాటుగావించుటకు, మిల్లర్లను న్యాయమార్గాన వ్యాపారం జరిపి గవర్నమెంటుకు రావలసిన అమ్మకం పన్ను సక్రమంగా చెల్లించడానికి ప్రజలకు సరియైన ధరలకు బియ్యం వగైరాలు సప్లయి చేయుటకు నిర్ణయించుకొన్నారు దీనికి అధ్యక్షులు శ్రీ కానం కృష్ణమూర్తిగారు ఉపాధ్యక్షులు శ్రీ నాళం రమణయ్యగారు.

కడప శ్రీ కూడ్లి ఆర్య అక్షోభ్యతీర్థ మఠాధీశులైన శ్రీమత్ రఘువీరతీర్థ శ్రీ పాదంగారు 16 వ తేదీన కడప టౌనులోని శ్రీ ఆంజనేయస్వామి దేవళం సతం ఆవరణలో శ్రీ రాఘవేంద్రస్వామివారి బృందావన ప్రతిష్ఠాపన చేశారు ఇప్పటికి మూడు రోజులుగా జపములు, హోమాలు, ఆరాధనలు బహువైభవంగా జరుపబడినవి ప్రతిష్ఠాపన మహోత్సవం చూడడానికి ఇతర జిల్లాలనుంచి అనేకమంది వచ్చి బృందావన ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్నారు సుమారు పదివేలమందికి పైగా ప్రజలు దర్శనం చేసుకొన్నారు.

నగరి నగరి పంచాయతీ బోర్డు అక్కౌంట్స్ ఇటీవల ఆడిట్ చేయగా రు. 1781-11-6 లు మాయమైనట్లు తెలుస్తున్నది. ఈ విషయమై తీవ్రంగా దర్యాప్తు జరుగుతున్నది.

ఇచ్చట పట్టపగలే దొంగతనాలు జరుగుతున్నవి. ఇళ్ల పెరటిలో వుంచిన పాత్ర సామానులను ఎత్తుకు పోతున్నారు.

బిట్రగుంట సదరన్ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యమున బిట్రగుంటలో జూన్ 19, 20 తేదీలలో షెడ్డు మెకానికల్ స్టాఫ్ మహాసభ జరుపబడింది. ఇతర స్థలాల నుంచి ప్రతినిధులు హాజరైనారు. షెడ్డు మెకానికల్ స్టాఫ్‌కు సంబంధించిన పెక్కు తీర్మానాలు ప్రతిపాదింపబడినవి. ఆదివారం సాయంత్రం బహిరంగసభలో పలువురు ఉపన్యసించారు పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎల్. నరసింహం రైల్వేకార్మికుల సంఘాల ఏకీకరణాన్ని తాను సంపూర్ణంగా ఆదరిస్తున్నానని, కార్మికులలో ఐక్యతకొరకు అందరు పాటుపడవలెనని అన్నారు.

జిల్లా బోర్డు హైస్కూలు 21 వ తేదీన తెరువబడింది 6 వ ఫారం తరగతి పెట్టబడుతున్నది. ఈ బడి ఈ సంవత్సరం మూయబడునేమో అని ప్రజలలో అనుమానం కలిగింది. కాని జిల్లా కలెక్టరు జిల్లాలోని బోర్డు పాఠశాలలను ఈసారి మూయుట లేదని హామీనిచ్చి అన్ని బడులను నడిపిస్తున్నారు.

తణుకు ఆర్యవైశ్య సేవాసంఘం తరఫున నూలు వెంకటరత్నంగారి భవనంలో తణుకు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు శ్రీ యం. సత్యానందం (బి ఏ బి.యల్)గారు, పి. డబ్ల్యు. డి ఆఫీసులోని హెడ్‌రైటర్ మానేపల్లి మహావిష్ణుగార్లు ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన సందర్భంలో తేనీటివిందు చేశారు వైశ్యసంఘంలో వీరి సేవనుగూర్చి శ్రీయుతులు నూలు వెంకటరత్నం, కాట్రాలపల్లి సుబ్బారావుగార్లు ప్రసంగించారు.

శ్రీ నవభారతి ఆయుర్వేద విద్యాపీఠ పట్టప్రదానోత్సవం తణుకులో 14 వ తేదీన తణుకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ పోతాప్రగడ శ్రీరామారావుగారి అధ్యక్షతను జరిగింది విద్యాపీఠం వారిచే నడుపబడుచున్న ఆయుర్వేద ప్రపూర్ణ, ఆయుర్వేద శిరోమణి పరీక్షలను ప్రభుత్వం రికగ్నైజు చేయవలసిందిగాను, కావలసిన ధనసహాయం మంజూరు చేయవలసిందిగాను, యిందు శిక్షితులైన వారిని గ్రామ వైద్యులుగా నియమించ వలసిందిగాను కోరుతూ తీర్మానించారు

స్టేట్ ఇన్సూరెన్సు స్కీముకు సంబంధించి నంతవరకు అల్లోపతి డాక్టర్లను, ఆయుర్వేద వైద్యులను సమంగా బొంబాయి ప్రభుత్వం పరిగణించగలదని బొంబాయి ఆరోగ్యశాఖ మంత్రి శాంతిలాల్ షా అన్నారు

"ధనికులు సక్రమంగా పన్నులు చెల్లించాలి"

తెనాలి సభలో శ్రీ సంజీవరెడ్డిగారి విజ్ఞప్తి

తెనాలి, జూన్ 20—ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిగారికి నిన్న సాయంత్రం తెనాలి టౌన్ కలప వర్తకుల సంఘంవారు ఉత్సాహంతో గొప్ప స్వాగతం చెప్పారు.

ప్రత్యేకంగా వేయబడిన పందిట్లోకి మంత్రి ప్రవేశించగానే ఆ సంఘం ప్రెసిడెంట్ శ్రీ ఎస్. గోపాలరావుగారు. స్వాగత మిచ్చి పూలమాలలతో నింపివేశారు. సభకు పెక్కుమంది వచ్చారు. శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీమతి కాకుమాను పుష్పావతి దేవిగారు ప్రార్థన చేశారు. పిదప తెనాలి పట్టణ కలప వర్తకులసంఘం, ఐక్యలాగు పనివారి సంఘాల తరపున మంత్రికి స్వాగతపత్రాలు సమర్పింపబడ్డాయి.

స్వాగతపత్రాలకు సమాధానమిస్తూ మనం రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించామని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇంకా సాధించవలసివుందని శ్రీ సంజీవ రెడ్డిగారు చెప్పారు ఇంకా ఇలా అన్నారు:

"నిరుద్యోగం, దారిద్ర్యం అనునవి మన దేశానికి రెండు గొప్ప శత్రువులు. వాటిని మన మధ్యనుంచి నిర్మూలించడానికి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నది. ప్రజలు కూడా అందుకు బాగా కృషిచెయ్యాలి. ప్రజోపయోగకరమైన వివిధ కార్యక్రమాలను అమలుపరచడంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించాలి. ఇదివరకటివలె కాక ప్రస్తుతం ప్రజలు, ప్రభుత్వం ఒక్కటే"

"భాగ్యవంతులు సక్రమంగా పన్నులు చెల్లించాలి. వారిక్రింద పనిచేసేవారికి తగు సౌకర్యాలు కలుగజెయ్యాలి. ఇదివరకు వివిధ ప్రజా సంస్థలకు భాగ్యవంతులు ఉదారంగా విరాళా లిచ్చే వారు. ఇప్పుడు వారు స్వార్థదృష్టిని అలవరచుకొన్నారు వారు తమ ఆస్తులను వదలివెయ్యాలని నేను అనడంలేదు. కాని,వారు పేదప్రజల యోగక్షేమాలను కూడా దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని కోరుతున్నాను."

సభ జరిగిన కొద్ది సమయంలో నే పెన్సిల్‌తో చిత్రించిన మంత్రి పటాన్ని స్థానిక చిత్రకారుడు శ్రీ జి శేషయ్యగారు మంత్రికి బహూకరించారు.

తర్వాత కలప వర్తకులు విందుచేశారు.

శ్రీకాకుళం కాలేజీలో బి. ఎ. కోర్సు

ప్రారంభించడానికి ప్రభుత్వం ఉత్తరువు

శ్రీకాకుళం, జూన్ 19—స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఈ సంవత్సరం బి. ఎ క్లాసులు పెట్టేందుకు ప్రభుత్వం ఉత్తరువు చేసింది బి. ఎ లో ఎకనామిక్సు, తెలుగు ప్రారంభించేందుకు నిర్ణయించబడింది ఆంధ్ర యూనివర్శిటీవారు డాక్టర్ బి ముత్తుస్వామి, శ్రీ పర్వేశ్వరరావుగార్లు సభ్యులుగా గల కమిషన్‌ను పంపించారు. కమిషను సభ్యులు 18 వ తేదీన శ్రీకాకుళం వచ్చారు. వారిని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి సుబ్రహ్మణ్యం, శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం (యం. యల్. ఎ.). శ్రీ దంగేటి గణపతిరావు, శ్రీ బి. నాగేశ్వరశాస్త్రి గార్లు కలుసుకొన్నారు. మునిసిపాలిటీవారు బి. ఎ పెట్టేందుకుగాను కాలేజీకి యిచ్చిన మహమ్మద్ ఎలిమెంటరీ స్కూలు భవనాన్ని, కాలేజీ భవనాన్ని చూశారు. తర్వాత కాలేజీ కట్టేందుకు నిర్ణయించబడిన స్థలాన్ని కూడా కమిషన్ సభ్యులు సందర్శించారు.

ఎకనామిక్సు, తెలుగు కాక హిస్టరీ కూడా బి ఏ.లో ప్రారంభించాలని కోరుతూ కమిషన్ సభ్యులకు పౌరప్రముఖులు నివేదిక నిచ్చారు.

సంగీత సారస్వతోత్సవాలు

శ్రీ ప్రభాకరశాస్త్రిగారి వర్ధంతి సందర్భంలో

పెదకళ్ళేపల్లి, జూన్ 18—కృష్ణా జిల్లా పెదకళ్ళేపల్లిలో 11, 12, 13, 14 తేదీలలో సంగీత సారస్వతోత్సవాలు (సంగీత సద్గురు సుసర్ల దక్షిణామూర్తిశాస్త్రి, పూజ్యశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారల వర్ధంతులు) జరుపబడినవి. 11, 12 తేదీల సభలకు శ్రీ ఎస్. టి. జి. వరదచారిగారు, 13 వ తేదీ సభకు శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిగారు, 14 తేదీ సభకు శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ యేలేశ్వరపు వెంకటామావధానులు, శ్రీ సుసర్ల కృష్ణబ్రహ్మశాస్త్రి, శ్రీ కొడాలి వెంకటసుబ్బారావు, శ్రీ ముట్నూరి కుటుంబరావు, శ్రీ మైలవరపు వీరాంజనేయశాస్త్రి, శ్రీ కె. చంద్రమౌళిగారలు ఉత్సవ ప్రాశస్త్యమునుగూర్చి ఉపన్యసించారు.

చి॥ సుసర్ల శివరాం, శ్రీ సుసర్ల దక్షిణామూర్తి (సంగీత దర్శకుడు), శ్రీమతి దండిభొట్ల లలితాంబ, శ్రీ పోలవరపు రామచంద్రరావు (వేణుగానము), శ్రీ సుసర్ల వాగీశ్వరశాస్త్రి,కుమారి టి యల్. ప్రసూనాంబ ప్రభృతులచే పాటకచేరీలు, శ్రీ దాలినర్తి సూర్యనారాయణగారి బృందముచే నాదస్వర కచేరి గావించబడినవి శ్రీ ముట్నూరి కుటుంబరావు భాగవతార్, శ్రీ కూచిభొట్ల కోటేశ్వరరావు భాగవతార్‌గార్లచే హరికథాకాలక్షేపము చేయబడినవి. శ్రీ కుప్పా లక్ష్మణావధాన్లుగారిచే వేదార్థము చెప్పబడినది. శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారిచే "గోవత్సము"నుంచి, శ్రీ కొడాలి చంద్రమౌళిగారిచే "హంపీక్షేత్రము" నుంచి కావ్యపఠనము చేయబడినవి.

శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు "చిత్రనళీయ నాటకం"లోని "నక్షత్రమాలా" పద్యపఠనం చేశారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పట్టాభి సీతారామయ్యగారు, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రభృతులు పంపిన సందేశాలు పఠనానంతరం చదువబడినవి. శ్రీ కె. వి. బలరామారావుగారి అభినందనలతో, సంగీత సారస్వతోత్సవ సభలు జయప్రదంగా ముగిసినవి.

బిట్రగుంటలో దేశముఖ్ దంపతులు

బిట్రగుంట జూన్ 21— నిన్నరాత్రి 10½ గంటలకు ఇండియా ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్‌గారును, వారి సతీమణి శ్రీమతి దుర్గాబాయి గారును కావలి నుండి బిట్రగుంటకు చేరారు. బోగోలు కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ జి వి. కృష్ణయ్యగారును, కార్యదర్శి శ్రీ ఆంతోని గారును, తదితర కాంగ్రెసు ప్రముఖులు దేశముఖ్ దంపతులకు పూలమాలలువేసి సన్మానించారు.

శ్రీమతి దుర్గాబాయిగారి మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. వైద్యనాథన్‌గారు హాజరైవున్న ప్రముఖులను దేశముఖ్ దంపతులకు పరిచయం చేశారు.

తర్వాత కలకత్తా మెయిలులో దేశముఖ్ దంపతులు సామర్లకోటకు బయలుదేరి వెళ్లారు.

చిలకమర్తి కవి వర్ధంతి

కొర్రేడు, జూన్ 18—రాజమండ్రి తాలూకా కొర్రేడులో శ్రీ మద్దుకూరి గోపాలరావుగారి ఆధ్వర్యాన నడుపబడుతున్న "శ్రీ కారుణ్యానంద విద్యాలయం"లో జూన్ 17 వ తేదీన, ఆంధ్ర మహాకవి, గయోపాఖ్యానమాది ప్రముఖ నాటకకర్త శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి అష్టమ వర్ధంత్యుత్సవం ఉచితరీతిని జరుపబడింది.

సాయంత్రం విద్యాలయ ఆవరణలో జరిగిన సభలో విద్యాలయ వ్యవస్థాపకులు శ్రీ హితార్థిగారు, శ్రీ లక్ష్మీనరసింహ కవిగారి జీవిత విశేషాలను గురించి ప్రసంగించారు.

రేడియో

(జూన్ 25, శుక్రవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు వి వరి; 7-30 మద్రాసు వర్తలు; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు వి వరి; 1-30 మద్రాసు ఏ వరి; 1-40 (హిం. తె. వా); 4-0 (రి); సాయంత్రం 5-30 నందెపూడి చిన్న అచ్చయ్య (నా); 6-0 సంగీతశిక్షణ; 6-15 ప్రాంతీయవార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-రంగులరాట్నం (పిల్లలకు); 7-30 భరతదీక్ష: నాటక-రచన: వింజమూరి శివరామారావు; 7-45 కూచిపూడి నాట్యసంపద: అభినయము-ప్రవచనం, నటరాజ్ రామకృష్ణ; 8-0 నందుల శ్రీరామమూర్తి (గా); 8-30 వెంకమామిడి వీరరాఘవయ్య (వ); 9-0 (ఆం. వా); 9-15 వాద్యబృందం; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనము; 7-30 ఆర్. లక్ష్మి (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 ఎస్. ఎ శ్రీనివాసరావు (వే); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 (రి); సాయంత్రం 5-30 ఎస్. కాంతిమతి (గా); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (అం); 6-25 ఆర్. పట్టమ్మాళ్ (వీ); 7-0 (స్టూ రి); 7-30 (రి); 7-45 డి కె. పట్టమ్మాళ్ (గా), తిరువయ్యారు సుబ్రహ్మణ్యం (వ), పాలఘాట్ కె. కుంజమణి (మృ); 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15 (రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 విలయ విద్యాంసుడు (వ); 2-15 కె. విజయకుమారి (గా); 4-0 కుంభకోణం వి. చక్రపాణి (గా); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ. రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 9-35 ఎమ్ ఎస్. రామారావు—ఎ బి. ఆర్. వాద్యగోష్ఠి సహా; 9-50 (స్టూ. రి); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 ఎస్. రామకృష్ణయ్యర్ (గా); 7-45 ముంతాజ్ అహమ్మద్ (వ); 8-0 (ఆం. హిం. వా); 8-30 గోవిందరావుదాంతలే (బయార్ ప్రభాత్ భైరవ్); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 (రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 నాగేశ్ దివాన్ (వి); 5-45 ముంతాజ్ అ (వ); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-సామగానం: జి. కాంతయ్య; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—వేదవాఙ్మయపరిచయము-ప్రవచనం: గీతావళి: ఆర్. జానకీదేవి; విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు; 8-0 (స్టూ. రి); 8-15 ఆర్. జానకీదేవి (గా); 8-30 పి. కుప్పుస్వామి (వ); 9-0 (ఆం. ఉ. వా); 9-30 నాగేశ్‌గణేశ్‌దివాన్ (వి); 9-45 గోవింద్‌రావ్ దాంతలే (బయార్ జలధర్ కేదార్); 10-30 ప్రసార సమాప్తి.

గుంటూరుజిల్లా హోమియో సంఘం

రేపల్లె, జూన్ 20—గుంటూరుజిల్లా హోమియోసంఘ కార్యవర్గం ఇటీవల శ్రీ ఆర్. కె. రంగనాయకులుగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఆంధ్ర రాష్ట్రంలోని వివిధ జిల్లాల హోమియోసంఘముల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశమును సంఘ ఆధ్వర్యమున రేపల్లెలో జులై 2 వ తేదీ జరుపుటకు నిర్ణయించారు. సంఘ కార్యాలయమును తెనాలి నుంచి రేపల్లెలో ఆర్. కె రంగనాయకులుగారి ఇంట్లో నెలకొల్పుటకు నిర్ణయిస్తూ తీర్మానించారు.

LIBRARY

క్రీడాలోకం

మిస్ దావర్ ఓటమి

వింబుల్డన్ లాన్ టెన్నిస్ పోటీలలో

వింబ్లన్, జూన్ 22— వింబుల్డన్ లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఫైనల్ పోటీలు నేడు ప్రారంభమైనవి.

అమెరికన్ ఆటకత్తెలు తమ ఆధిపత్యాన్ని నేడు మరొకసారి నిరూపించుకొన్నారు.

రెండేండ్లుగా ఛాంపియన్ మిస్ కొన్నల్లి, జోన్‌స్కాట్‌ను (దక్షిణాఫ్రికా) 6-0, 6-3 గేములతో ఓడించింది. మాజీ ఛాంపియన్ మిస్ డోరిస్ హార్ట్ (అమెరికా) మిస్ వుడ్‌గాట్ (బ్రిటన్)ను 6-1, 6-1 గేములతోను, 1947 లో ఛాంపియన్ మిసెస్ మార్గరెట్ డుపాంట్ (అమెరికా) మిస్ వైట్ (బ్రిటన్)ను 6-1, 6-0 గేములతో ఓడించారు.

ఇండియా ఆటకత్తె మిస్ దావర్ నేడు రెండవ రౌండ్‌లో ఓడించబడింది. బెల్జియంలో ప్రముఖ ఆటకత్తె మిసెస్ మెర్సిలిస్, దావర్‌పై 6-1, 6-0 గేములతో విజయమొందింది.

పురుషులకు జరిగినపోటీలలో ముఖ్యమైన వాటి ఫలితాలివి: సింగిల్స్—

కె. నీల్సన్ (డెన్మార్క్): ఎఫ్. డెనెర్ట్ (నెదర్లాండ్సు) 6-3, 6-4, 6-4

డబుల్స్: ఎల్. బెర్గిలిన్, ఎస్. డేవిడ్సన్ (స్వీడన్), జె. పలడా, వి. పెట్రొవిక్ (యూగోస్లావియా) 6-4, 6-2 7-5; వి సీక్సాస్. టి ట్రాబర్ట్ (అమెరికా); సి హెంప్డ్ (ఇంగ్లెండు), ఎమ్. మొఘ్దాడి (ఇరాన్) 6-0, 6-2, 6-2.

పాక్ క్రికెట్ జట్టు విజయం

నాటింగ్‌హామ్ షైర్‌పై

నాటింగ్‌హామ్, జూన్ 22—పాకిస్తాన్ క్రికెట్ జట్టు నాటింగ్‌హామ్ షైర్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించింది

మూడు రోజులు జరిగిన ఈ పోటీ స్కోరు యిది:

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్ - ఆరు వికెట్లకు డిక్లేర్ చేయగా 373.

నాటింగ్‌హామ్‌షైర్: మొదటి ఇన్నింగ్స్ 155; రెండవ ఇన్నింగ్స్-274 (స్టాక్ 95; మహమ్మూద్ హుస్సేన్ 71 పరుగులకు ఐదు

కిస్తాన్: రెండవ ఇన్నింగ్స్ - రెండు వికెట్లకు 57 పరుగులు.

లేన్‌డీ విజయం

కృష్ణమీనన్ ప్రశంస

న్యూయార్క్, జూన్ 21—మెల్బర్న్ (ఆస్ట్రేలియా) వ్యవసాయ కళాశాల విద్యార్థి జాన్ లేన్‌డీ నేడు టర్కు (ఫిన్లాండు)లో మైలు దూరాన్ని మూడు నిమిషాల 58 సెకండులలో పరుగిడినట్లు ఇక్కడకు వార్త రాగానే ఈ విషయమై మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వాధికార సంఘ సభలో ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రస్తావించి, ఆస్ట్రేలియాను అభినందించారు సరిగా ఆ సమయంలో నారూను ఆస్ట్రేలియా పరిపాలిస్తున్న విధంపై చర్చ జరుగుతున్నది

ఇటీవలనే బానిస్టర్ (ఇంగ్లండు) మైలు దూరాన్ని మూడు నిమిషాల 59.4 సెకండులలో పరిగెత్తి చరిత్ర సృష్టించాడు ఇప్పుడు ఇంగ్లండును ఆస్ట్రేలియా "జయించిం"దని శ్రీ కృష్ణమీనన్ పేర్కొన్నారు.

1954 జూన్ 24, గురువారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ అష్టమి
అష్టమి ఉ॥ 8-55 గంటలవరకు
ఉత్తరాభాద్ర ప॥ 1-9 గంటలవరకు
వర్జ్యం. రా॥ 12-15 నుంచి 1-45 గం॥వరకు

త్వరలోనే ఆహారంలో ఇండియాకు స్వయం సమృద్ధి

బియ్యం ఉత్పత్తికి పంచవర్ష ప్రణాళికలో పెట్టుకొన్న లక్ష్యం సిద్ధించినట్టేనట

న్యూఢిల్లీ, జూన్ 22—

ఆహారం విషయంలో ఇండియా విషమస్థితిని అధిగమించిందని, త్వరలోనే స్వయం సమృద్ధిని సాధించగలదని నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించబడింది.

లోగడ బియ్యం కొరతవల్లనే ఆహార సమస్య తీవ్రంగా వుంటూ వుండేది. ఇప్పుడు ఆహార సమస్య అనేదేమీ లేదని చెప్పవచ్చు. పరిస్థితులన్నీ బాగానే వున్నట్టు పూర్తి సంతృప్తితో వుండకపోయినా, భవిష్యం పట్ల దేశం విశ్వాసం కలిగివుండవచ్చు. ఇకముందు వాతావరణ పరిస్థితుల ప్రాతికూల్యం వల్లగాని, యితర ఈతిబాధల వల్లకాని ఉత్పత్తి కొంత తగ్గినా, ఈ మధ్య నిర్మించబడుతున్న మేజర్, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులవల్లనేమి, రసాయనికపు ఎరువుల అధిక వినియోగం వల్లనేమి, మేలురకం విత్తనాల వినియోగం వల్లనేమి, జపాన్ వరిసాగుపద్ధతికింద ఎక్కువ నేలను సాగులోకితీసికొని వచ్చినందువల్లనేమి అటువంటి తరుగుదలను పూడ్చుకోవచ్చునని భావించబడుతున్నది.

దేశంలో తృణధాన్యాల ఉత్పత్తి అధికమైనందువల్ల దిగుమతులను తగ్గించుకోడానికే కాక, దేశంలోని ఆహారపదార్థాల కంట్రోల్సును క్రమంగా సడలించడానికి ప్రభుత్వానికి సాధ్యమయింది

1951 నుంచీ కూడా ఆహార పదార్థాల దిగుమతులు తగ్గుతూనే వున్నాయి. 1953 లో 20 లక్షల టన్నులు దిగుమతి చేసికోబడ్డాయి. ఈ ఏడు 15 లక్షల టన్నులకంటె దిగుమతులు మించేటట్లు లేదు ఈ ఏడు దిగుమతి చేసికోబడే గింజలు ఈఏటిఅవసరాల నిమిత్తం కాదు. ధరలను నిలకడగా వుంచడానికి తగు కాపుదారీగా ఇవి నిల్వ చెయ్యబడుతాయి.

ఈ ఏడు జనవరి మొదలు ఇప్పటివరకు విదేశాలనుంచి మొత్తం 81,850 టన్నుల తిండిగింజలు మాత్రమే దిగుమతి చేసికోబడ్డాయి వీటిలో 64,000 టన్నుల బియ్యం, 9,250 టన్నుల గోధుమ వున్నాయి.

ప్రజలు రేషన్ షాపులలో తిండి గింజలు కొనుక్కోడం బాగాతగ్గించి, ఓపెన్ మార్కెట్‌లోనే ఎక్కువగా కొనుక్కొంటున్నారు. దేశం మొత్తంపై పట్టణ ప్రాంతాలలో గోధుమ రేషనింగ్, బియ్యం రేషనింగ్ రద్దు చెయ్యబడినాయి. ధరలు పెరిగిపోతాయనే అనుమానమున్న చోట్ల మాత్రం చౌకడిపోలు యింకా అట్టే వుంచారు.

బియ్యం ఉత్పత్తి విషయంలో పంచవర్ష ప్రణాళికలో పెట్టుకొన్న 2,72,00,000 టన్నుల లక్ష్యం 1953-54 లోనే దాదాపు సాధించిందని చెప్పవచ్చు. ఈ ఏటికి వరి పంట విషయంలో వేసిన తుది అంచనాల ప్రకారం 76,46,000 ఎకరాల సాగుకు 2,70,79,000 టన్నులు ఉత్పత్తి ఆయినట్లు తెలుస్తున్నది. 1952-53 సంవత్సరంలో 72,09,000 ఎకరాలు సాగుచెయ్యబడగా, 2,24,95,000 టన్నులు మాత్రమే పండింది.

ఇంతేకాదు. పూర్వంవలె విదేశాలకు తిరిగి బియ్యం ఎగుమతులను సాగించాలని కూడా ఇండియా తలపోస్తున్నది. యుద్ధానికి పూర్వం మేలురకం బియ్యాన్ని ఇండియా విదేశాలకు ఎగుమతి చేసేది. దేశంలోని ఆహారపదార్థాల కొరతవల్లను మామూలుగా జరిగే దిగుమతులు నిలిచిపోయినందువల్లను ఈ ఎగుమతులు నిషేధించబడ్డాయి.

దేశంలో గోధుమ ఉత్పత్తి కూడ నిరుటికంటె ఈ ఏడు బాగానే వున్నది. కొత్తగా వేసిన అంచనాల ప్రకారం 1953-54 లో 2,38,24,000 ఎకరాల సాగుకు 68,93,000 టన్నుల గోధుమ పండింది 1952-53 లో 2,31,15,000 ఎకరాల సాగుకు 63,86,000 టన్నుల గోధుమ పండింది.

గోధుమ పరిస్థితి యిలా సంతృప్తికరంగా వున్నందువల్లనే గోధుమపై కంట్రోల్సు బాగా సడలించబడినాయి.

గోధుమ దిగుమతులను కూడా ప్రభుత్వం నామకః మాత్రమే చేసికొంటున్నది. పిండి మిల్లులవారు దిగుమతి చేసికోడానికి అవకాశమున్నది కాని, అవసరమైతే అలా దిగుమతి చేసికోబడ్డ సరుకును ప్రభుత్వం స్వాధీనం చేసికోవచ్చు. 1953 ఆగస్టు ఒకటవతేదీనుంచి అమలులోకి వచ్చిన అంతర్జాతీయ గోధుమ ఒడంబడికను ఇండియా ధ్రువీకరించినప్పటికీ, ధరలు కనిష్ఠ ప్రమాణానికి దిగితే తప్ప, మూడేళ్ళవరకు ఎక్కువ సరకును ఇండియా కొనకపోవచ్చు.

దేశంలో తగినన్ని నిల్వలను ఏర్పాటు చేసికొనే నిమిత్తమే ప్రధానంగా గోధుమలు దిగుమతి చేసికోబడుతున్నాయి. దేశంలో గోధుమ ధరలు తగ్గితే, ఇక్కడనే ప్రభుత్వం గోధుమను కొంటుంది. ధరలు విపరీతంగా తగ్గిపోయినా ధరలను స్థిరీకరించే నిమిత్తం ప్రభుత్వం గోధుమను కొని, నిల్వ చెయ్యవచ్చు.

జొన్నలు, మొక్కజొన్నలు, బార్లీ మున్నగు ముతకధాన్యాల ఉత్పత్తి విషయంలో పంచవర్ష ప్రణాళికలో పెట్టుకొన్న లక్ష్యం ఇదివరకే సాధించబడింది. 1953-54 లో అంతకంటె ఎక్కువ ఉత్పత్తి జరిగింది.

గోధుమ స్వీకరణకుకాని, ముతక ధాన్యాల సేకరణకుకాని ఈ ఏడు ప్రభుత్వం పూనుకోలేదు. కొరత ప్రాంతాలకు సరఫరా చేసే నిమిత్తం ఒక్క బియ్యం సేకరణ మాత్రమే జరిగింది. దేశంలోని ఆహార పరిస్థితి చాలా చక్కబడిందని, మిగులు రాష్ట్రాలు ధాన్య సేకరణను కొనసాగించడం యింకా అవసరమా అనిపిస్తున్నదని కిందటి మాసారంభంలో ఇండియా ఆహార మంత్రి మిస్టర్ కిద్వాయ్ ప్రకటించారు.

బ్రహ్మపుత్రనదికి వరదలు

అస్సాములో 25 గ్రామాల ముంపు

నౌగాంగ్, జూన్ 22— అస్సాములో ఈశాన్యభాగం తిరిగి వరద ప్రమాదంలో చిక్కుకొంది. బ్రహ్మపుత్ర నది గత నాలుగు రోజులనుంచి పొంగి ప్రవహిస్తున్నది ఆ జిల్లాలో సుమారు 25 గ్రామాలు నీట మునిగిపోయాయి.

పూర్‌బందా ప్రాంతంనుంచి దాదాపు 5000 మంది నివాసులు పడవలలో సురక్షిత ప్రాంతాలకు చేరవేయబడ్డారు. రక్షణ చర్యలు తీసుకొనడంకోసం జిల్లా అధికారులు పడవలను సమకూర్చుతున్నారు. 350 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో వరి, జనుపనార పంటలకు బాగా నష్టం వాటిల్లింది.

ఆ ప్రాంతంలో మొత్తం జనాభా 20 వేలు. వర్షాలు ఇంకా ఎక్కువగా పడుతాయని వాతావరణ శాస్త్రజ్ఞులు సూచించారు. నది మట్టం ఇంకా పెరుగుతుందేమో నని భయపడుతున్నారు.

గత శనివారం నుంచి దింగ్‌నది పొంగి ప్రవహిస్తున్నది. డిబ్రుగర్‌కు పశ్చిమ భాగంలో మూడు గ్రామాలు మునిగిపోయాయి

లఖింపూర్ జిల్లాలో వరదలు బాగా వచ్చినట్టు షిల్లాంగ్‌కు వార్తలు చేరాయి. అస్సాం ప్రభుత్వం నేటి సాయంత్రం దిగువ విధంగా ఒక పత్రికా ప్రకటన చేసింది:—

"సాదియా సైఖోవా ప్రాంతానికి బాగా వరద తగిలింది. అస్సాం ట్రంక్ రోడ్డు కొన్ని ప్రాంతాలలో మునిగిపోయింది. పడవలు నిలిచిపోయాయి.

"సాదియా పట్టణంలో వరద తగిలిన ప్రాంతాలనుంచి ప్రజలు రక్షించబడుతున్నారు

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 23—

వేరుసెనగ వప్పు రెడీ 142-8-0; వేరుసెనగనూనె రెడీ 12-9-0 జూలై 12-7-6; ఆగస్టు 12-12-0; వేరు సెనగపిండి రెడీ: 190-0-0 జూలై 194-8-0, ఆగస్టు 198-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-12-0; 5-10-0; కోరమండల్.

దూది: లక్ష్మి—345, 355; పారం 328, 334 ప్రత్తి లక్ష్మి 140, ముంగారి 114, పారం 116; పత్తిగింజలు రెడీ లక్ష్మి రు 12/12 పారం 10.

పాక్ గూఢచారిగా విచారణలో నున్నవాని జామీను దరఖాస్తు

ఢిల్లీ సెషన్స్‌జడ్జిచే తోసివేత

న్యూఢిల్లీ, జూన్ 21—భారత సైన్యరహస్యాలను సేకరించి పాకిస్తాన్‌కు చేరవేస్తున్నాడని కేసు పెట్టబడిన, రహమత్ మసీహ్ జామీనుపై విడుదల కోసం పెట్టుకున్న దరఖాస్తును ఢిల్లీ అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ గురుదేవ్‌సింగ్ నేడు తోసివేశాడు

రహమత్ మసీహ్ పార్లమెంటు వీధిలోని బైబిల్ సొసైటీలో గుమాస్తా. ఈయన అఫిషియల్ సీక్రెట్స్ చట్టం 3 (సి) సెక్షన్ కింద గడచిన ఏప్రిల్ 7 వ తేదీన న్యూఢిల్లీ సమీప గ్రామం కోట్లా ముబారక్‌పూర్‌లోని తోసన ఇంట అరెస్టు చేయబడ్డాడు. ఈయనతోపాటు న్యూఢిల్లీ ఎయిర్ హెడ్‌క్వార్టర్స్ కార్పొరల్ రంగయ్య, పాకిస్తాన్ సి ఐ డి ఆఫీసర్ జాన్ మాథ్యూజిల్ అరెస్టుచేయబడ్డారు.

విమానదళ రహస్యాలన్నీ తెలుసుకొనడానికి మసీహ్ చేసిన కుట్రనంతా బయటపెట్టిన కార్పొరల్ రంగయ్య ఈ కేసులో అప్రూవర్‌గా పరిగణించబడ్డాడు.

రహమత్ మసీహ్ ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయంలో నియమించబడిన సైన్యాధికారి ప్రోత్సాహంతో పాకిస్తాన్ సి. ఐ. డి. అసిస్టెంట్ సబిన్‌స్పెక్టర్ జాన్ మాథ్యూజిల్ అనే పాకిస్తాన్ పౌరునితోపాటు భారత సైన్యం వివరాలు సేకరిస్తున్నాడనే వార్త ఇండియా గూఢచారి శాఖకు చేరిందని. వీ రిద్దరూ కార్పొరల్ రంగయ్య ద్వారా రహస్యాలు లాగేవారని ప్రాసిక్యూషన్‌వారి వాదం.

ఢిల్లీ సి ఐ డి. లు వేసిన ఎత్తువ్వారా ఈ కుట్రకు సంబంధించిన రహస్యపు ఉత్తరం మాథ్యూవద్ద దొరికిందని, ఆమీదట రెహ్‌మత్ మసీహ్, రంగయ్య మేజిస్ట్రేటు ఎదుట తమ తప్పు ఒప్పుకున్నారని ప్రాసిక్యూషన్‌వారు తెలిపారు

తనను హింసించడంవల్ల, కేసులో అప్రూవరుగా పరిగణిస్తామని బెదిరించడంవల్ల తను తప్పును ఒప్పుకున్నానని మసీహ్ తనజామీను దరఖాస్తులో తెలిపాడు. తన వాఙ్మూలం తప్పు, తనను దోషిగా నిర్ణయించడానికి మరొక నిదర్శనమేమీ లేదని కూడా తెలిపాడు.

కాని, జామీను ఇవ్వడానికి జడ్జీ అంగీకరించలేదు.

పథ్యపానాదులకై కొన్ని ఆసుపత్రులలో పాకశాలల ఏర్పాటు - రాష్ట్రాలకు ఢిల్లీ సూచన

న్యూఢిల్లీ, జూన్ 22—

దేశంలోని కొన్ని ఆస్పత్రులలో రోగులకు, వారివారి వ్యాధులను బట్టి పథ్యపానాదులు కూడా నడపడానికై తగు యేర్పాట్లు చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం కొన్ని సూచనలు చేసింది.

విఖ్యాతమైన కొన్ని "టీచింగ్" ఆసుపత్రులలో మాత్రమే ఈ యేర్పాట్లు జరుగుతాయి ఆసుపత్రులలో యిటువంటి యేర్పాట్లు చెయ్యడానికి తాను కొంత ధనసహాయం చెయ్యగలనని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసిందట అతిమూత్రం. కడుపులో పుండు మున్నగు వ్యాధులలోను, మూత్రపిండం వ్యాధులలో ను ఔషధాలతోపాటు ప్రత్యేక ఆహార పానీయాల నివ్వడం వల్ల కూడా వ్యాధి తగ్గుతుందని ఆరోగ్య విషయిక ప్రవీణు లందరు గుర్తించారు. అయితే, మన దేశంలోని ఆసుపత్రులలో ఈ విషయంలో చర్య తీసికొనబడడంలేదు.

పశ్చిమ బెంగాల్ ఒరిస్సా, బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్, హైదరాబాదు మున్నగు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రణాళికలో చేరడానికి అప్పుడే సమ్మతించినట్టు తెలుస్తున్నది

ఈ పైచెప్పిన పథ్యపానాదుల యేర్పాటు నిమిత్తం అవసరమయ్యే ప్రత్యేక పాకశాలలను నిర్మించడానికి మొదట దాదాపు 6000 రూపాయలు పిమ్మట ప్రతి సంవత్సరం ఎనిమిదివేల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వెయ్యబడింది.

ఇట్టి పాకశాలల యేర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయ లిస్తుంది మొదటి రెండు సంవత్సరాలు మాత్రమే యిలా యిస్తుంది. అటుపిమ్మట రాష్ట్రాలే కేంద్ర ప్రభుత్వం నుంచి ఎటి సహాయం అపేక్షించకుండా నిర్వహించవలసి వుంటుంది.

సవరించబడ్డ పంచవర్ష ప్రణాళికలో యిందు నిమిత్తం మూడు లక్షల రూపాయలు కేటాయించబడింది.

మెడికల్ కాలేజీ, ఆసుపత్రులలో "మెడికల్ సోషల్ వర్కర్ల"ను నియమించడానికి కూడా రెండేళ్ళపాటు ధన సహాయం చెయ్యగలనని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించిందట.

వివాహ చట్టంలో విడాకుల క్లాజు

అఖిలభారత మహిళా మహాసభ హెచ్చరిక

కలకత్తా, జూన్ 22— ప్రస్తుతం పార్లమెంటు చర్చలో వున్న ప్రత్యేక వివాహాల బిల్లులో పరస్పరాంగీకారంపై విడాకులు ఇవ్వవచ్చుననే క్లాజును రాజసభ ప్రతిపాదించినందుకు అఖిల భారత మహిళాసభ స్థాయి సంఘం నిరసన తెలుపుతూ వార్షిక సమావేశంలో తీర్మానించింది.

విడాకుల షరతులు విషమ పరిణామాలకు దారి తీయగలదని వివరించబడింది.

అఖిల భారత మహిళా మహాసభ ప్రతి శాఖలోను యువజన సంఘాలు నెలకొల్పాలని, 14 మొదలు 21 సంవత్సరం వరకు వయసుగల యువతులు ఈ శాఖలలో సభ్యురాండ్రుగా చేర్చుకోబడాలని తీర్మానించబడింది

హిందూ వివాహాల, విడాకుల బిల్లును, ప్రత్యేక వివాహాల బిల్లును, కట్నాల నిషేధం బిల్లును సమర్థిస్తూ పార్లమెంటుకు పంపే పిటిషన్‌లో సంతకాలు సేకరించడానికి జాతీయ భారత మహిళా సమాఖ్య నిర్ణయించింది.

వారసత్వపు ఆస్తిలో స్త్రీలకు కూడా సమానమైన హక్కును కలిగించే శాసనం కూడా ప్రతిపాదించాలని కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

హరిజనులకు ఇండ్ల స్థలాల కేటాయింపు

త్వరితంచేయడానికి ఆంధ్రప్రభుత్వంఏర్పాట్లు

["ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి] కర్నూలు, జూన్ 22—

హరిజనులకు ఉచితంగా ఇండ్ల స్థలాలు కేటాయింపుచేసే కార్యక్రమాన్ని చురుకుగా అమలు జరిపించడానికి తీసుకొనదగు చర్యలను గురించి ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

హరిజనులకు ఉచితంగా ఇండ్లస్థలాలు ఇప్పించడానికి గాను ఈ ఏడాది బడ్జెట్టులో 13 లక్షల 60 వేల రూపాయలు ప్రత్యేకింపబడినవి కూడా

హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు నేడిచ్చట మాట్లాడుతూ హరిజనులకు అందుబాటులో వున్న ఇండ్లస్థలాలను వెంటవెంటనే కేటాయింపు జేయడానికి తగిన చర్యలు తీసుకొనబడుతున్నవని అన్నారు ఇందు కింద బడ్జెట్టులో కేటాయించిన మొత్తం ఈ ఏడాది ఖర్చు జరిగేటట్టు చూడాలని ప్రభుత్వం కోరుతున్న దన్నారు కూడా.

హరిజన విద్యార్థులకు విద్యా సౌకర్యాలు

హరిజన విద్యార్థులు పాఠశాలలలో చేరడంలోను, వారికి స్కాలర్‌షిప్పులు మంజూరు చేయడంలోను ఉంటున్న కష్టనష్టాలను తొలగించడానికి గాను పాఠశాలలో వీరిని చేర్చుకొనడానికి సంబంధించిన నిబంధనలను తగు విధంగా సడలింప జేయడానికి ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది కూడా.

హరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ టి ప్రభాకరరావుగారు నేటి ఉదయం మంత్రి శ్రీ సంజీవయ్యగారిని కలుసుకొని రాష్ట్రంలో సాగుతున్న హరిజన సంక్షేమకృషిని గురించి, వివిధ శాఖల కింద సాగుతున్న కార్యక్రమాలను సమన్వయం చేయడాన్ని గురించి సంప్రతింపులు జరిపారు

మధ్యప్రదేశ్‌లో ఇటీవల మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన అభివృద్ధి శాఖా మాజీ మంత్రి శ్రీ ఆర్. పాటిల్ నేడు నాగపూర్‌లో చేసిన ప్రకటనలో తనింక మంత్రిగా వుండడం వల్ల ప్రయోజనం వుండదని భావించడంవల్లనే రాజీనామా యిచ్చానన్నాడు.

ఇండియా రాజ్యాంగం సవరణ

భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్ వ్యతిరేకత

న్యూఢిల్లీ, జూన్ 22— కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఇండియా ప్రభుత్వం కూడా ఇండియా ఆర్థికాభివృద్ధికి ఉపకరించగల విధానాలను రూపొందించడంలో తమ శక్తి యుక్తులను కేంద్రీకరించక ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని, వర్తమానంలో కాని భవిష్యత్తులో కాని పౌరస్వత్వాలకు భంగం కలిగించే విధంగా రాజ్యాంగ సవరణకు ప్రయత్నించడము తగదని భారత వాణిజ్య మండలుల ఫెడరేషన్‌వారు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతాకు ఒక విజ్ఞప్తి లేఖను వ్రాశారు ఇప్పటి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ప్రయివేటు పరిశ్రమలను ప్రోత్సహించి పనిచేయడానికి, సంపాదించడానికి కూడబెట్టడానికి పౌరులకు పూనిక ఇవ్వడం సముచితం కాగలదు కాని రాజ్యాంగ నిబంధనలను మార్పు చేయవలవడం శ్రేయస్కరం కాదని వీరి లేఖలో వివరించారు. కేవలం పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో వుంచుకొని ప్రజాస్వామ్య సాంప్రదాయాలను పరిగణించకుండా రాజ్యాంగం సవరణకు పూనుకోనడం మంచిది కాదన్నారు కూడా.

ఇది చదువవద్దు

చిన్నపిల్లలు యిది చదువవద్దు. ఈక్రిందిది పెద్దవారికి మాత్రమే పంపబడును ఈమధ్య కొందరు డాక్టర్లు కొన్ని రహస్యాలు తెలుసుకొంటే భార్యతో సంసారం చేసుకొనే వారికి ఇతరులకన్నా ఆరోగ్యం బాగుంటుందని, బలంగా వుంటారని, జబ్బులు తక్కువగా వస్తాయని కనిపెట్టేరు. ఆ విషయాలు తెలియనివారికి పెండ్లి ఆయినా, బలవంతులగుటకు బదులు బలములేనివారయి పాడవుతున్నారు. అలా అవకుండా బాగుపడటానికి తెలుసుకోవలసిన రహస్యాలు "జీవిత రహస్యాలు" అనే పుస్తకంలో మీరు తెలుసుకోవచ్చు. ఒకచుక్క ధాతువుకి 80 చుక్కల రక్తం నష్టం అవుతుందనేది అబద్ధం అని నిరూపించారు. దానికి కారణాలు ఏమిటి? చెడ్డ అలవాట్లవల్ల కలుగు ధాతునష్టము అందరూ అనుకొన్నంత ప్రమాదంలేదని డాక్టర్లు యీమధ్య ఎలా కనిపెట్టేరు అవి మానలేనివారు బాగు పడుటకు గల మంచి మార్గము ఏది? దుస్వప్న రీత్యా కలిగెడు ధాతునష్టం ముదరబెట్టుకొంటే జీవితానికే ప్రమాదం. తగ్గించుకోటానికి అతి సులభమార్గాలున్నాయి అవి ఏమిటి? ఒకరీజను, తత్సంబంధ ప్రమాదాలు ఏమీరాకుండా ప్రతి పురుషుడు ముఖ్యంగా తెలుసుకోవలసిన జాగ్రత్తలు మొదలయిన ఎన్నో విలువైన విషయాలు ఆ పుస్తకంలో ఉన్నాయి ఇంకా ఆపుస్తకంలో వున్నవి యేమనగా, బ్రహ్మచారులు కొన్ని నియమాలు తెలుసుకొని జాగ్రత్తగా ఉంటే తప్ప, లేకపోతే అజీర్ణం, అశాంతి బలహీనత కలుగుతాయి వాటిని తప్పించుకొని బాగుపడుట ఎట్లు? భార్యాభర్తల సంసార జీవితం, భార్యలకన్న భర్తలకే ఎక్కువ లాభకారి అని ఎట్లు నిరూపించారు? సంసారజీవితం ప్రతిదినం వాంఛనీయమా? ధాతువృద్ధి ద్వారా సంసార జీవితాన్ని, పరిపూర్ణ ఆనంద దాయకంగా చేసుకొనుటకు ఎన్నో సులభ మార్గాలున్నాయి. అవన్నీ ఆ పుస్తకంలో వ్రాయబడ్డాయి. సుఖ వ్యాధులతో శరీరం పాడవకుండా, వాటిని సులువుగా నయంచేసుకోటానికి యీ మధ్య కనిపెట్టిన మందుకూడ అందులో వ్రాయబడింది. ఈ మంచి పుస్తకము ఖరీదు రూ 2-10-0 లు మాత్రమే పోస్టు ఖర్చులు 9 అణాలు అదనము ప్రజాస్థాన్ బుక్ డిపో 49/2, లక్ చెర్చిరోడ్డు, మైలాపూరు, మద్రాసు అనే ఎడ్రస్సుకు ఉత్తరం వ్రాస్తే ఒక పుస్తకము వి. పి. పోస్టు ద్వారా మీకు కూడా పంపబడును. త్వరపడుడు.

విపణివీధి

నవరసు రేటు

మద్రాసు, జూన్ 23—

అమ్మకం పన్ను	రు.	అ.	పై.
నవరం చిల్లరధర	58	0	0
పాట్లా బంగారం	85	8	0
మూసా బంగారం	84	8	0
వెండి వందతులాలు	152	4	0
వెండి తులం 1-కి	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	143	145-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎఫ్. ఎఫ్. ఎ. రెడీ		260-0-0
ఆముదం 500 తిరువత్తూరు		200-0-0
సేలమ్ లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		17-0-9
కొబ్బరినూనె కొలంబో 37½ పౌండ్		
రాజా బ్రేండ్		29-0-9
ఆరోన్స్ బ్రేండ్		29-8-9
ఎవరెస్టు బ్రేండ్		29-8-9
పంచదార (224 పౌనుల బస్తా)		
ఫార్బేసాన్		83-8-9
ఉయ్యూర్		88-8-9
న్యానిష్(133 పౌనులు)		49-14-0

తాడేపల్లి గూడెం బియ్యం, అపరాల మార్కెట్

తాడేపల్లిగూడెం, జూన్ 21-ధాన్యం (166 పౌ॥ అక్కుళ్లు రు. 20/, నల్లార్లు 16/4—గరిక సన్నం 18/4, కొత్త కృష్ణ కాటుకలు 20/8, సన్న కృష్ణకాటుకలు కొత్తవి 20/12-బంగారు తీగెలు 22/-, కిచ్చిలిసంబా 21/0.

పచ్చిబియ్యం 164 పౌనుల బస్తా సంచికాక అక్కుళ్లు 30/, గరికసన్నం 26/12, కృష్ణకాటుకలు కొత్తవి — సన్న కృష్ణకాటుకలు కొత్తవి 32/8, కిచ్చిలి సంబా 33/0.

పచ్చ జొన్నలు 200 కుంచాల పుట్టి 180/, రాగులు 145/0, సజ్జలు 140/, కందులు 180/-185 కుంకుళ్లు 150/0, ఉలవలు 225/-ధనియాలు 215/0.

వేరుసెనగకాయ 96 పౌనులు 17/0. వప్పు 177 పౌనులు 49/—నూనె 24 పౌనులు 12/12, పిండి 160 పౌనులు 16/, నువ్వులపిండి (చెక్క) 500 పౌ॥ 65/0, బెల్లం 500 పౌ॥ 110/-, మిర్చి 26/-, మినుములు 24 కుంచాలు 42/0, సెనగలు 30/0, సెనగపప్పు 36/0, పచ్చపెసలు 29/0, చింతపండు 24 పౌనులు 10.

ఎగుమతిరేట్లు: 164పౌనుల బస్తాసంచితో అక్కుళ్లు వడ్లు 24/, పచ్చి బియ్యం 33/0, ఉప్పుడు 31/8, గరికసన్నం వడ్లు 23, పచ్చి బియ్యం 29/0, ఉప్పుడు బియ్యం 31/0, నల్లార్లు వడ్లు 21/0, ఎర్ర బియ్యం పచ్చివి 27/0, ఉప్పుడు 30 కృష్ణకాటుకలు వడ్లు 24/12, పచ్చిబియ్యం (కొత్తవి) 35/0. యవ్. కె, కె వడ్లు 25/ పచ్చిబియ్యం 15/8 బంగారుతీగెలు వడ్లు — పచ్చిబియ్యం 36/12, కిచ్చిలిసంబా వడ్లు 25/, పచ్చిబియ్యం (కొత్తవి) 35/12.

పచ్చజొన్నలు 205 పౌనులు 24/0, రాగులు 18/0, సజ్జలు 18/8, ఉలవలు 24/, కందులు 225 పౌనులు 23/8, కుంకుళ్లు 112 పౌనులు —16/0, పైరు నువ్వులు 164 పౌనులు 72/0, పునాస నువ్వులు 65, ధనియాలు 82 పౌనులు 24/0, తాటిబెల్లం 500 పౌనులు పుట్టి 60/0.

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 22—

నేటి ఓపెనింగ్	—	33 89
నేటి క్లోజింగ్	—	33 80

దక్షిణ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు.

"పైరెక్స్"
దంతవ్యాధి నిరోధించు ఔషధీకృతమైన పండ్లపొడి



ఇది నీమసున్నం, వాసన ద్రవ్యములు కలిగిన సాధారణ దంతచూర్ణంకాదు. వీటిలో దంతవ్యాధి నిరోధించు వనమూలికలు చేరినవి అవి విలువలో బంగారమునకు తులతూగగలవి. "లక్షాధికారికి భిక్షాధికారికి" సమానంగా పనికివచ్చే పండ్లపొడి ఇదొక్కటే. మాదిరిసైజు ప్యాకెట్టు 4 అ. లు మాత్రమే. పెద్దసీసా రు. 1-8-0 లు.

"పైరెక్స్" పేస్టు రాత్రిళ్లు పండుకునే ముందు చిగుళ్లకు మర్దించవలెను ఖరీదు జాడి రు. 2-8-0

నోబుల్ బహుమానంపొందిన సర్. సి. వి. రామన్ ఇచ్చిన యోగ్యతాపత్రం

"గత 3 సం॥నుంచి నేను "పైరెక్స్" పండ్లపొడి వాడుతున్నాను. అది పయోరియా-క్యూర్ క్లినిక్ ఫోర్టు, బెంగుళూరు నిటి వారిచే తయారుచేయబడింది. నాకు ఈ పండ్లపొడి తృప్తికరంగా ఉన్నది. దానిని సంతోషపూర్వకంగా శిఫారసు చేయగలను.

(సం) సి. వి. రామన్.



స్టాకిస్టులకు ధారాళమైన ట్రేడ్ డిస్కౌంట్స్
ప్రపంచంలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అసోసియేటెడ్ డెంటల్ & మెడికల్ సప్లయి కంపెనీ
యూసుఫ్ బిల్డింగు, ఫ్లోరా ఫౌంటెన్, ఫోర్టు, బొంబాయి-1.
టెలిఫోన్: 21995 Grams: "SODAWATER" Bombay.
మద్రాసు రాష్ట్రం, దక్షిణ ఇండియాకు డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డ్ డెంటల్ సప్లయి కంపెనీ,
577, సజ్జన్‌రావు రోడ్డు, విశ్వేశ్వర పురం, బెంగుళూరు-4.

S. 221-X52 TL
ఇండియాలో తయారుచేయబడినది

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 149
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: శుక్రవారం
25-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800879

ఆయుర్వేద విశ్వవిద్యాలయం

కలకత్తా, జూన్ 23—ఇండియాలో ఆయుర్వేద విశ్వవిద్యాలయం స్థాపనకు ఈ వారాంతంలోగా ప్రణాళిక సిద్ధం కాగలదని తెలుస్తున్నది. ఈవిషయమై యిక్కడ సంప్రతింపులు జరపడానికి వచ్చిన అఖిలభారత ఆయుర్వేద కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ శివశర్మ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, అఖిలభారత ప్రాతిపదికపై ఆయుర్వేద కాంగ్రెస్ ఋషీకేశ్ వద్ద (యు.పి.) ఒక రెసిడెన్షల్ యూనివర్సిటీని స్థాపించనున్నదని, ఇండియాప్రభుత్వానికి దీంట్లో ఎంతమాత్రం జోక్యంవుండదని పేర్కొన్నారు.

జులై 3 వ వారంనుంచి తిరుపతి యూనివర్సిటీ ప్రారంభం

బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం వారం రోజులలో రాగలదట

కేంద్రం సహాయం పొందడానికి ఇంకా ప్రయత్నాలు జరగడం లేదట

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 24—

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ జులై మూడవ వారం నుంచి ప్రారంభం కాగలదని వారం రోజులలోనే ఈ యూనివర్సిటీ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం కూడా రాగలదని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నే డిచ్చట తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం పొందడంలో తీవ్రమైన అభ్యంతరాలు వుండగలవని తలంచడం లేదు కూడా.

చీఫ్ జస్టిస్ ఈ యూనివర్సిటీ చాన్సలర్‌గా వుండాలని పేర్కొనడం జరిగినదే కాని, ఆయన ఏ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా వుండాలో బిల్లులో పేర్కొనడం జరగలేదని. బిల్లు సందర్భాన్ని బట్టి ఆంధ్ర హైకోర్టు చీఫ్ జస్టిస్‌అనే భావించవలసి వుంటుందని కూడా ఆ మంత్రివర్గ ప్రతినిధి వివరించారు. అయితే ఈ ఏర్పాటులలో కొన్ని చిక్కులు వున్నమాట నిజమే అయినప్పటికీ, అది అధిగమించడానికి వీలులేని చిక్కు మాత్రం కాదన్నారు.

యూనివర్సిటీకి, ప్రభుత్వానికి సన్నిహితమైన సంబంధాలువుండడం దృష్ట్యా ఆలోచిస్తే చీఫ్ జస్టిస్ యూనివర్సిటీ ఛాన్సలర్‌గా వుండే ఏర్పాటు వాంఛనీయం కాదనే రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అభిప్రాయపడుతూ వుంది. గవర్నర్ కనుక వైస్-ఛాన్సలర్‌గావుంచే ప్రభుత్వానికి, యూనివర్సిటీకి ఆయన "లింకు"గా వుండేవాడని ప్రభుత్వం భావిస్తున్నది. అయినప్పటికీ అసెంబ్లీ నిర్ణయందృష్ట్యా పరిస్థితులను మార్చు చేయడానికి తన నిస్సహాయతను ప్రభుత్వం గుర్తించింది కూడా. అంతేకాదు—అసెంబ్లీలోని పరిస్థితులను బట్టి ప్రస్తుతానికి మార్పు ప్రయత్నాలను కూడా ప్రభుత్వం చేయదని తెలుస్తున్నది.

తిరుపతి యూనివర్సిటీకి కేంద్రం నుంచి ఆర్థికసహాయం పొందడానికిగాను యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్‌వారిని అధికారరీత్యా రాష్ట్రప్రభుత్వం కలుసుకొనలేదని కూడా తెలుస్తున్నది. ఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు ఢిల్లీలో వుండగా కేంద్ర విద్యామంత్రి మౌలానా ఆజాద్‌నుగాని, గ్రాంట్సు కమిషన్ అధ్యక్షుడు డాక్టర్ భట్నగర్‌నుగాని కలుసుకొనలేకపోయారని, వారు పర్యటనలో వున్నారని చెప్పబడుతున్నది.

ఆంధ్ర కాలేజీలు

విద్యార్థులను చేర్చుకొనడంపై వివరణ

కర్నూలు, జూన్ 23—ఆంధ్ర రాష్ట్రంలోని కాలేజీలు చాలవరకు తెరువబడినవి. విద్యార్థులు కాలేజీలలో చేరుతున్నారు. మద్రాసు యూనివర్సిటీ ఎలిజిబిలిటీ జాబితాలను బట్టి రాయలసీమ కళాశాలలలో జూనియర్ ఇంటర్‌మీడియేట్ తరగతులలో విద్యార్థులను చేర్చుకుంటున్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి ప్రెసిడెంట్ ఆమోద ముద్ర ఇంతవరకు రానప్పటికీ, రాయలసీమ కళాశాలలను ఆంధ్ర యూనివర్సిటీకి ఈ ఏడాది అనుబంధం చేయడాన్ని గురించి ఆంధ్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి నిర్ణయం చేయలేదు.

మంత్రివర్గ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ మద్రాసు యూనివర్సిటీకింద వుంటూవచ్చిన రాయలసీమ కళాశాలలలో మద్రాసు యూనివర్సిటీ ఎలిజిబిలిటీ జాబితానుబట్టి, ఆంధ్ర యూనివర్సిటీకింద వున్న కళాశాలలలో ఆంధ్ర యూనివర్సిటీ ఎలిజిబిలిటీలిస్టును బట్టి విద్యార్థులను ప్రస్తుతం చేర్చుకుంటారన్నారు. ఇక శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ బిల్లుకు ప్రెసిడెంట్ ఆమోదం రావడంతో ఆంధ్రరాష్ట్రంలోని అన్ని కాలేజీలలోను కూడా మద్రాసు, ఆంధ్ర యూనివర్సిటీల ఎలిజిబిలిటీ జాబితాలప్రకారం విద్యార్థులను కాలేజీలలో చేర్చుకొనడం జరుగుతుందన్నారు.

చైనాకు రావలసిందిగా నెహ్రూను చౌ ఎన్-లై ఆహ్వానించవచ్చునట

(నార్మన్ క్లిఫ్) న్యూఢిల్లీ, జూన్ 23—

చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై న్యూఢిల్లీలో వుండగా పండిట్ నెహ్రూను పెకింగ్‌కు రావలసినదిగా ఆహ్వానించడం అత్యంత సంభవమని భావించవచ్చు.

బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతినిధివర్గం సభ్యులుగా మిస్టర్ అట్లీ, మిస్టర్ అనూరిన్ బెవాన్‌లు పెకింగ్‌కు వెడుతున్నారు. చైనాకు రావలసినదిగా ఇండియా ప్రధానిని ఆహ్వానించడం, ఆయన దానిని అంగీకరించడం జరిగితే చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు మో సెంటుంగ్‌ను పండిట్ నెహ్రూ తొలిసారిగా కలుసుకొనగలరు. ఇండో-చైనాలోని వియత్‌మిన్ నాయకుడు హోచిమిన్‌తో పండిట్ నెహ్రూ సమావేశానికి చైనీస్ రిపబ్లిక్ వాయకునకు అంత కష్టసాధ్యమైన పని కానేరదు కూడా.

మిస్టర్ చౌ ఎన్-లై కొత్త ఫ్రెంచి ప్రధానిని నేడు బెర్నులో కలుసుకొన్నారు. చైనీస్ ప్రధాని ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నాడనే సంగతి తెలిసిన ఫ్రెంచి ప్రధాని పండిట్ నెహ్రూకు ఆయన ద్వారా ఒక సందేశాన్ని పంపదగు అవకాశాన్ని జారవిడువకపోవచ్చు. ఆ సందేశం కేవలం సుహృద్భావ పూర్వకమైనదే కావచ్చు. కాని, దానిలో పుదుచ్చేరి విషయం కూడా వుండవచ్చు.

ఇండో-చైనా విషయంలో మున్ముందు మెండెస్-ఫ్రాన్స్ చేసిన కొత్త ప్రతిపాదనలు కూడా చౌ ఎన్-లైకు అందజేయబడివుంటే వాటిని ఆయన హోచిమిన్‌కు పంపిస్తారు.

ఈ విషయాలన్నీ ప్రస్తుతానికి ఊహాగానం ఘట్టంలోనే వున్నా, వీటి సాధక బాధకాల

(మిగతా 6 వ పేజీలో)

నందికొండ ప్రాజెక్టు పథకం ప్లానింగ్ కమిషన్ టెక్నికల్ కమిటీ పరిశీలనలో కలదట

—మంత్రి శ్రీ విశ్వనాథంగారి వివరణ

కర్నూలు, జూన్ 24—

ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు సమష్టిగా కృష్ణానదిపై నిర్మించ వలసిన నందికొండ ప్రాజెక్టు పథకం ప్రస్తుతానికి ప్లానింగ్ కమిషన్‌కు చెందిన టెక్నికల్ కమిటీ పరిశీలనలో కలదని ఆర్థిక మంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నే డిచ్చట చెప్పారు.

తాను ఢిల్లీలో వుండగా నందికొండ ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను గురించి అక్కడి అధికార వర్గాలకు నచ్చచెప్ప వచ్చామని కూడా ఆర్థిక మంత్రి అన్నారు. నందికొండ ప్రాజెక్టు తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చడం తథ్యమని తనకు నమ్మకం కలదన్నారు కూడా.

హంద్రీ వంతెన పునర్నిర్మాణం

ప్రభుత్వానికి కర్నూలు పురపాలక సంఘం విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 24—ఆంధ్ర చీఫ్ సెక్రటేరియట్‌కు సమీపంలో గల హంద్రీ నది వంతెనను వెడల్పు చేయడానికి కాగల ఖర్చులో మూడింట రెండువంతులు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, మునిసిపాలిటీకి డబ్బు లేనందున ఆ మూడవవంతు సొమ్మును కూడా ప్రభుత్వం అప్పుగా ఇవ్వాలని కోరుతూ కర్నూలు మునిసిపల్ కౌన్సిల్‌వారు నేడు తీర్మానించారు నూటికి పాతిక వంతు ఖర్చును మునిసిపాలిటీ భరించాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

నేటి సమావేశానికి చెయిర్మన్ శ్రీ ఎన్. నరసింహారెడ్డిగారు అధ్యక్షత వహించారు. మునిసిపాలిటీకి బజార్లలో విద్యుద్దీపాల ఏర్పాటు కింద అదనంగా అవుతున్న ఖర్చును ప్రభుత్వమే భరించాలని కోరుతూ మెమొరాండాన్ని రాష్ట్రప్రభుత్వానికి అందజేయడానికిగాను చెయిర్మన్ శ్రీ నరసింహారెడ్డి, వైస్-చెయిర్మన్ గులాం మహ్మద్ ఖాన్, శ్రీ బి. యల్లయ్యశెట్టి, శ్రీ కె. తుకోజీరావు, డాక్టర్ ఎ. కృష్ణారావుగార్లతో ఒక కమిటీని కూడా నియమించారు. కర్నూలు ఆంధ్ర రాజధాని కాకపూర్వం నెలకు 200 గంటల సేపు బజార్లలోవిద్యుద్దీపాలువుండేవి కాని ప్రభుత్వం సూచనపై ఇప్పుడు 300 గంటలసేపు వుంచుతున్నారు. మునిసిపాలిటీకి డబ్బులేనందున ప్రభుత్వమే ఈ అదనపు ఖర్చును భరించాలని కోరుతున్నారు.

కర్నూలు నీటి సప్లయి ప్రణాళిక ఖర్చును రెండు లక్షల 20 వేలనుంచి రెండులక్షల 40 వేలకు పెంచుతూ ప్రభుత్వం చేసిన మార్పులకు ఆమోదిస్తూ త్వరితంగా ఈ ప్రణాళికను అమలు జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు

కర్నూలు, జూన్ 14—ఆంధ్రఆర్థిక మంత్రి శ్రీ విశ్వనాథంగారు జాతీయ ప్రణాళిక ఋణ సేకరణ సందర్భంలో రాష్ట్రం అంతటా పర్యటన చేయదలిచారు. ఆంధ్ర హైకోర్టుకు ప్రారంభోత్సవం జరిగిన తరువాత కాని వీరి పర్యటన ప్రారంభం కాదట.

ఆస్తి యావత్తు ఆసుపత్రికి విరాళమిచ్చిన దాత

బర్ద్వాన్, జూన్ 23—బర్ద్వాన్ లోని శ్రీ రాధా గోవిందసేన్ అనే దుకాణదారు 20,000 రూపాయలు విలువగల తన ఆస్తి యావత్తు తన అనంతరం బర్ద్వాన్ ఫ్రేజర్ ఆసుపత్రికి చెందాలని నిర్దేశిస్తూ దానపత్రం వ్రాసి, రిజిష్టరు చేశారు.

ఆయనకు భార్య పోయింది. పిల్లలు లేరు. తన ఆస్తితో ఆ ఆసుపత్రిలో 'ఎమర్జన్సీవార్డు' నొకదానిని నిర్మించాలని ఆయన కోరారు.

ఆంధ్ర హైకోర్టు జడ్జీల సంఖ్య 10 అని నిర్ణయం

అయితే అందరినీ ఇప్పుడే నియమించవలసిన అగత్యం వుండదట

కర్నూలు, జూన 24—

ఆంధ్ర హైకోర్టులో అవసరాన్నిబట్టి మొత్తం పదిమంది వరకు జడ్జీలను నియమించడానికి అవకాశం వుండాలని ఇప్పుడు నిశ్చయించబడింది. కాని జులై 5 వ తేదీన నలుగురు జడ్జీలతో మాత్రమే గుంటూరులో హైకోర్టు ప్రారంభించబడుతుంది.

ఈ నలుగురు జడ్జీలు మద్రాసు హైకోర్టు నుంచి ఆంధ్ర హైకోర్టుకు బదిలీ చేయబడతారు. వారిలో న్యాయమూర్తులు శ్రీ కె. సుబ్బారావు, శ్రీ పి. చంద్రారెడ్డి, శ్రీ ఉమామహేశ్వరంగార్లను ఇదివరకేఎంచుకున్నారు నాల్గవ జడ్జీ ఎవరైనదీ ఇంకా తేలలేదు. న్యాయమూర్తి శ్రీ బాలకృష్ణయ్యగారిని ఎంచుకోవాలనే విషయంలో ఇంకా తుది నిర్ణయం జరుగలేదు.

హైకోర్టు గుంటూరులో స్థిరపడిన పిమ్మట సాధ్యమైనంతత్వరలో మరో ఇద్దరు జడ్జీలు ఆంధ్ర హైకోర్టులో నియమించబడతారు. వారిని ప్రధాన న్యాయమూర్తి (శ్రీ కె. సుబ్బారావుగారు) సిఫార్సు చేస్తే ఇండియా చీఫ్ జస్టిస్‌తో సంప్రతించి ప్రెసిడెంటు ఆమోదించవలసివుంటుంది. ఇందుకు సుమారు ఒక నెలరోజులు పడుతుంది.

తర్వాత హైకోర్టులో పని వొత్తిడినిబట్టి అవసరమని భావిస్తే మరొక న్యాయమూర్తిని కూడా నియమిస్తారు. ఆయనతో మొత్తం ఏడుగురు న్యాయమూర్తులవుతారు.

ఆంధ్ర హైకోర్టుకు పదిమంది జడ్జీలను నియమించడానికి ఇప్పుడు చేసిన నిర్ణయం గరిష్ట సంఖ్యను సూచించేది మాత్రమేగాని, అంతమందిని నియమించవలసిన అవసరం కనీసం కొంతకాలం వరకు వుండబోదనే భావింపబడుతున్నది.

హైకోర్టు ప్రారంభోత్సవం దృష్ట్యా ఆంధ్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాకోర్టులకు, హైకోర్టుకు జులై 5 వ తేదీ సెలవుదినంగా ప్రకటించడానికి నిర్ణయించబడింది. ఆ రోజున జిల్లా జడ్జీలు, హైకోర్టు జడ్జీలు ఉత్సవ కార్యక్రమాలలో నిమగ్నమై వుంటారు. కాబట్టి ఈ నిర్ణయం చేయబడింది.

ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు గూడా ఆ రోజు సెలవు ఇవ్వడం అవసరమా అనే విషయం పరిశీలింపబడినట్టు, అన్ని కార్యాలయాలకు సెలవు ఇవ్వడం అనవసరమని భావించినట్టు తెలుస్తున్నది. కాని ఈ విషయంలో ఇంకా తుది నిర్ణయం జరగలేదు.

మంత్రి డాక్టర్ కట్జూ

నాలుగు రోజులు ఆంధ్రలో పర్యటన

కర్నూలు, జూన్ 24—

హోం మంత్రి డాక్టర్ కె. యన్. కట్జూ జులై 5 వ తేదీన ఆంధ్ర హైకోర్టుకు ప్రారంభోత్సవం చేయడానికిగాను జులై 4 వ తేదీ సాయంకాలానికి వాల్తేరునుంచి గుంటూరు చేరగలరని తెలుస్తున్నది.

ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం డాక్టర్ కట్జూ జులై 7 వ తేదీన విజయవాడ, మచిలీపట్టణాలకు వెళ్ళి అక్కడ బార్ అసోసియేషన్ సమావేశాలలో ఉపన్యసిస్తారు. జులై 8 వ తేదీకి ఆంధ్ర రాజధాని కర్నూలుచేరి ఆ రాత్రి హైదరాబాద్ వెడతారు. కర్నూలులో కూడా బార్ అసోసియేషన్ సమావేశంలో ఉపన్యసిస్తారు.

రాష్ట్రాలమధ్య తగాయిదాల పరిష్కారమార్గం

పార్లమెంట్‌లో బిల్లు ప్రతిపాదించబడగలదట

మద్రాసు, జూన్ 24—రాష్ట్రాలమధ్య పొడచూపగల తగాయిదాలను పరిష్కరించడానికి ఒక క్రమబద్ధమైన మార్గాన్ని నిర్ణయించగల బిల్లును వచ్చే పార్లమెంట్ సమావేశంలో ప్రతిపాదించడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

కేంద్రప్రభుత్వం తయారుచేసిన బిల్లు చిత్తుపాఠం ఒకటి. వివిధ రాష్ట్రప్రభుత్వాలకు పంపించబడినట్టు తెలుస్తున్నది.

ఇటీవలనే ఈ చిత్తు బిల్లును మద్రాసు ప్రభుత్వం పరిశీలించి సూత్రాలను ఆమోదిస్తున్నట్టు అది సమాధానం వ్రాసింది.

సింధ్ గవర్నర్

మామ్‌దోత్‌ఖాన్ పదవీ స్వీకారం

కరాచీ, జూన్ 24—మామ్‌దోత్‌ఖాన్ నేడు సింధ్ గవర్నర్‌గా ప్రమాణం స్వీకరించాడు ఈయన లోగడ పాకిస్తాన్ పంజాబు ముఖ్యమంత్రి పదవిని నిర్వహించాడు ఇప్పుడు పాకిస్తాన్ పంజాబు గవర్నర్‌గా నియమించబడిన హబీబ్ రహింతుల్లా స్థానంలో ఈయన సింధు గవర్నర్ పదవిని స్వీకరిస్తున్నాడు.

ఇరాన్ పెట్రోల్ సమస్యపై తిరిగి చర్చలు

టెహరాన్, జూన్ 23—ఇరాన్ పెట్రోల్ పరిశ్రమ పునరుద్ధరణపై ఇరాన్ ప్రభుత్వానికి, విదేశీ కంపెనీల ప్రతినిధులకు నేడు తిరిగి ఇక్కడ చర్చలు ప్రారంభమైనవి. సుహృద్భావ పూర్వకమైన వాతావరణంలో యివి ఆరంభమైనట్లు ఇరాన్ ఆర్థిక శాఖామంత్రి, ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు అలీ అమీనీ ప్రకటించారు.

ఆయుధ సామగ్రితో పుదుచ్చేరికి మరొక పెద్ద ఫ్రెంచి నౌక రాక

పుదుచ్చేరి, జూన్ 24—

మందుగుండు సామగ్రిగా తలంచబడుతున్న సరుకును దండిగా నింపుకొని నేడు మరొక పెద్ద ఫ్రెంచి నౌక పుదుచ్చేరికి వచ్చి చేరింది.

ఈ నౌక రాకకు సంబంధించిన వార్త ఎంత రహస్యంగా వుంచబడిందో, అంత వేగంగాను దీనిలోని సరుకును దింపడం ప్రారంభమయింది.

విచిత్రమైన ఈ సరుకును ఓడనుంచి దింపడానికి ముందు బీచి రోడ్డు పూర్తిగా మూసివెయ్యబడింది ఆ రోడ్డులో రాకపోకలు నిషేధించబడ్డాయి. ఆ ప్రాంతంలో తీవ్రమైన రక్షణ బందోబస్తు చర్యలు తీసుకోబడ్డాయి.

ఒకవారం రోజుల క్రితమే ఇక్కడ దింపబడ్డ ఫ్రెంచి యూరోపియన్ సైనిక సిబ్బందిచే ఈ సరుకు దిగుమతి కార్యక్రమం అజమాయిషీ చెయ్యబడింది. ఈ దిగుమతి కార్యక్రమం పూర్తిగా మూడు గంటలు పట్టింది. దీనిని బట్టే ఈ ఓడనుంచి ఎంత భారీయెత్తున సరుకు దిగుమతి చేయబడిందో విశదమవుతుంది.

ఈ సరుకు దిగుమతి అవుతున్న సమయంలో ఫ్రెంచి ఉన్నతాధికారులు అక్కడికి వెళ్ళి ఓడను, సరుకును తిలకించారు.

ఈ విచిత్రమైన సరుకు దిగుమతి అవుతున్నంతసేపు బీచిరోడ్డులో ఆ ప్రాంతం చుట్టూ పోలీసు కావలా వేయబడింది. ఈ కావలా పోలీసులలో ఒకరు "ఆంధ్రప్రభ" సొంత విలేకరితో మాట్లాడుతూ, ఈ సరుకుకు సంబంధించిన ఎట్టి విషయాన్ని ఎవరికీ వెల్లడించవద్దని తమకు కఠినమైన ఉత్తర్వులు యివ్వబడ్డాయని చెప్పాడు.

ఇండియా భూభాగంలో తమ అధికారాన్ని నిలుపుకోడానికి ఫ్రాన్సు చేస్తున్న తీవ్ర యత్నాలలో ఇదొకభాగం అని యిక్కడ పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఇంతకుముందు శాంతి భద్రతలను కూడా సరిగా కాపాడడంచేతగాని ఫ్రెంచిఅధికారులు ఓడనుంచి సరుకును దిగుమతిచెయ్యడానికే ఇంత పోలీసుబందోబస్తుచేసుకోవడం అపూర్వమని. ఇంతకు ముందెన్నడునూ ఇటువంటిది జరిగి వుండలేదని ఈ పరిశీలకులు అంటున్నారు.

మొన్న మొన్ననే 57 మంది ఫ్రెంచి యూరోపియన్ సైనిక సిబ్బంది ఆయుధ, మందుగుండు సామగ్రితో దిగడం జరిగింది. అప్పటినుంచి పుదుచ్చేరి సరిహద్దులలో మిలిటరీ కందకాలు త్రవ్వబడుతున్నాయి మరతుపాకులు చేతిబాంబులుమొదలైన ఆయుధాలు ధరించిన మిలిటరీ ఉపయోగార్థం ఇసుక బస్తాలతో బారకాసులు నిర్మించబడుతున్నట్లు కూడా చెప్పబడుతున్నది.

ఈ రక్షణ చర్యలను ఇంత హడావుడిగా ఫ్రెంచి అధికారులు తీసుకోడానికి కారణం ఈ స్థావరంలోని ప్రజలు తిరుగబడగలరని. సరిహద్దుల వెలుపలనుంచి ప్రజోద్యమాలు పుదుచ్చేరిపై విరుచుకు పడగలవని ఫ్రెంచివారు భయపడడమేనని పేర్కొనబడుతున్నది.

మీరు 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'లో చదివి ఆనందించిన 'రాజూ-పేద' కథను ఇపుడు చిత్ర రూపంలో ఆనందించుటకు సమర్పిస్తున్నాము

It's only in Squarewords that the photographic (the most foolproof) system is used

రావల్‌గాన్
మిఠాయిలు కొనండి
నెమిచంద్ పారస్‌మల్ అండ్ కో,
128-ఏ, నైనియప్ప నాయకన్ వీధి,
మద్రాసు-3.

జామా ఆయిల్ & రబ్
శూలము మొదలగు వ్యాధులకు
జామా ఇన్‌హేలర్
జలుబుకు...
AMARCHAND SOBACHAND POST BOX 518, MADRAS-3.

COOL BREEZE by HINDUSTAN FAN
Table • Pedestal • Cabin
ఉషా మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,
ఆన్‌టోన్‌హిల్, వడాలా, బొంబాయి.
ఏజంట్లు:
ఘోంరా బ్రదర్సు,
ఘోంరా హౌస్,
మింట్ రోడ్డు, మద్రాసు

అతిమూత్ర వ్యాధి
వారం రోజులలో
నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెర పోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాల బడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు అసన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజక్షన్ మాత్రమే కనిపెట్టారు. దానివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి, ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యు ముఖము నుండి బయట పడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి, అత్యధిక మూత్రం కూడా నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి: ఉచితంగా పంపెదము 50 బిళ్ళల బుడ్డీ ఖరీదు రు. 6-12-0 లు ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రిసెర్చి లేబరేటరీ, (A.H.)
పోస్టుబాక్సు నెం. 587, కలకత్తా.

గోధుమ ధర సవరణకు సూచన

న్యూఢిల్లీ, జూన్ 23—గోధుమ, గోధుమ పిండి ధరల గరిష్ఠ పరిమితిని (సీలింగ్‌ను) తగ్గించాలని ఇండియా ప్రభుత్వం గోధుమ సంఘానికి సూచించినట్లు నేడు ఇండియా ఆహారశాఖామంత్రి మిస్టర్ కిద్వాయ్ పి. టి. ఐ. విలేకరికి చెప్పారు.

ఇండియాలో బియ్యం చాలినంత కలవని, కాబట్టి గోధుమ అక్కర వుండదని ఆయన వెల్లడించారు.

థాయ్‌లెండ్ బియ్యం దిగుమతి గురించి మాట్లాడుతూ, ఇండియాకు ఇక బియ్యం అక్కర లేదని ఆయన అన్నారు. ప్రైవేటు వర్తకులు తమ సొంత బాధ్యతమీద థాయ్‌లెండ్ బియ్యాన్ని దిగుమతి చేసుకోదలిస్తే అందుకు తమ అభ్యంతరం లేదన్నారు. అటువంటివారికి పర్మిషన్ ఇవ్వబడగలదన్నారు.

ఆంధ్రప్రభ
సంపాదకుడు: నార్ల వెంకటేశ్వర రావు
1954 జూన్ 25, శుక్రవారం

ఘనస్వాగతం

పాశ్చాత్య ప్రాబల్యానికి లోనై భౌతికంగా ఎంత దుర్బలమైనా ఆసియా తన ఆత్మను కోల్పోకుండా వుండడం మాత్రం గొప్ప విశేషం.

పాశ్చాత్యులు ఇష్టపడనీ పడకపోనీ ప్రపంచ వ్యవహారాలలో, విశేషించి ఆసియా ఖండానికి సంబంధించిన సమస్యల పరిష్కారంలో పాశ్చాత్యులు ఆసియా ప్రజల అభిప్రాయాన్ని గుర్తించక విధిలేని పరిస్థితులు సంభవించినవి.

చైనీయులను "నల్లమందు భాయీలు"గా, భారతీయులను "ఫకీరులు, బైరాగులు, పాము మంత్రగాళ్ళుగా" పాశ్చాత్యులు పరిగణించేరోజులు ఏనాడో గతించినవి.

ఆసియా ఖండ దేశాలలో అత్యధిక జనసంఖ్య కలిగి, పాశ్చాత్యుల ఆగ్రహానుగ్రహాలను పాటించక, అనుదిన ప్రవర్ధమానమౌతున్న నవచైనా, పరదాస్యాన్ని పూర్తిగా తెంచివేసుకుని సంక్షేమ రాజ్యం వైపు పురోగమిస్తున్న స్వతంత్ర భారతం—తక్కిన ఆసియా దేశాలమాట అటుంచి,— ఈ రెండుదేశాలె చాలు జాగురితమైన ఆసియా ఆధిక్యాన్ని చాటడానికి.

ఇతర బలాబలాలను ఎన్న వలసిన పని కూడా లేదు. రమారమి నూరుకోట్లకు చేరువలో నుండగల చైనా, ఇండియాల జనసంఖ్య ఒక్కటే చాలు ప్రపంచ వ్యవస్థలో ఈ రెండు దేశాల ప్రాముఖ్యాన్ని గమనించడానికి.

మొత్తం ప్రపంచం జనాభాలో నాలుగవవంతు (60 కోట్లు) ప్రజ ఉన్న నవచైనాకు నిఖిల ప్రపంచ సంస్థయైన మిత్రరాజ్య సమితిలో నేడు స్థానం లోపించవచ్చు.

చైనా తరువాత అత్యధిక జనసంఖ్య కలిగిఉండడమే గాక, ప్రపంచ శాంతిసాధనకు అవిరళంగా పాటుబడుతున్న ఇండియాకు జెనీవా సభల ఆహ్వానమే లేకపోయి వుండవచ్చు.

కాని, ఆసియా రాజ్యాలను, వాటిలో ప్రధానంగా చైనా, ఇండియాలను ఉపేక్షించిన పక్షంలో ఆసియా ఖండానికి సంబంధించిన సమస్యలు తృప్తికరంగా పరిష్కరించబడజాలవని జెనీవా సంప్రదింపులే విదితం చేసినవి.

ఇండో-చైనా సమస్యా పరిష్కారాన్ని గురించి నూతన ఫ్రెంచి ప్రధాని మెండే-ఫ్రాన్సు, చైనా ప్రధాని చౌ ఎన్-లైతో ప్రత్యేక సంప్రదింపులు జరపడం గానీ, "ఇండియా, పాకిస్తాన్, సింహళం, బర్మా, ఇండొనేసియా మొదలైన ఆసియా రాజ్యాల సహకార సానుభూతులు లేనిది ఆగ్నేయాసియాలో శాంతి భద్రతలను కాపాడజాలమ"ని బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథొనీ ఈడెన్ నిన్న కామన్సులో ప్రకటించడం గానీ పై సత్యాన్నే స్పష్టపరుస్తున్నవి.

అంతమాత్రమేకాదు; జెనీవా సమావేశం ఫలితంగా బ్రిటిష్-చైనా దేశాల సంబంధాలు వృద్ధిచెంది బ్రిటన్‌కు లాభదాయకంగా పరిణమించినవనీ, (కమ్యూనిస్ట్, కమ్యూనిస్టేతర రాజ్యాలు) ఇరుగు పొరుగుల శాంతియుతంగా వర్ధిల్లవలెనను సిద్ధాంతానికి అవి విశేషంగా ఉపకరించినవనీ, ప్రతి దేశం పట్ల తమ లక్ష్యమిదేనని కూడా మిస్టర్ ఈడెన్ ఆ సందర్భంలో అన్నారు.

సరిగ్గా ఇదే సిద్ధాంతాన్ని ఇండియా తన ఇరుగు పొరుగు దేశాలన్నిటిపట్ల క్రమం తప్పకుండా అవలంబిస్తున్నది. చైనా, ఇండియాల పరిపాలనా విధానాలు భిన్నమైనప్పటికీ 1949లోనే ఇండియా పెకింగ్ ప్రభుత్వాన్ని పరిగణించింది. అది మొదలుకొని మిత్ర సమితిలో నవచైనా సభ్యత్వానికి ఇండియా అనవరతం కృషి చేస్తున్నది.

సాంస్కృతికంగా, మత విషయకంగా చైనా, భారత దేశాల సంబంధం అనేక వేల సంవత్సరాల నాటిది గాని నేటిది కాదు.

టిబెట్టు విషయమై ఇటీవల చైనా,భారతదేశాల మధ్యజరిగిన ఒడంబడిక—కొందరు పాశ్చాత్య రాజ్యాలవారికి అది కన్నెర్ర అయినా—ఉభయదేశాల మైత్రిని దృఢపరచడానికి మరింత తోడ్పడింది.

ఇండియా, చైనాలు ఒకదాని స్వాతంత్ర్యాన్ని రెండవది గుర్తించడానికీ, ఒకదానిపై ఒకటి దురాక్రమణ చేయకుండా వుండడానికీ, ఒకదాని అంతరంగిక వ్యవహారాలలో రెండవది జోక్యం కలగజేసుకోకుండా వర్తించడానికీ, సర్వసమానంగా, అన్యోన్య ప్రయోజనంతో, శాంతియుతంగా ఒకదాని సరసను ఒకటి వర్ధిల్లడానికి అంగీకరించి సభ్య ప్రపంచానికి ఆదర్శాన్ని స్థాపించినవి.

రేపటిదినం భారత దేశానికి చైనా ప్రధాని చౌ ఎన్-లై రాకవల్ల, ఇండియా, చైనా ప్రధానుల చరిత్రాత్మక సమావేశంవల్ల ఉభయదేశాల సంబంధాలు ఇనుమిక్కిలిగా వృద్ధిపొందగలవనడానికి ఎంతమాత్రం సందేహం లేదు.

అంతేకాదు. చౌ ఎన్-లై, నెహ్రూల సంప్రదింపుల ఫలితంగా కొరియా, ఇండో-చైనా సమస్యలకు, మిత్రసమితిలో చైనా సభ్యత్వ సమస్య మొదలైనవాటన్నిటికి కూడా సమరస పరిష్కారం సాధ్యం కావచ్చు.

ఓంప్రథమంగా భారతభూమికి విచ్చేయనున్న చైనా ప్రధానికి స్వతంత్ర భారతం ఘనస్వాగతం చెప్పగలదు.

ఇండియన్ జర్నలిస్టులపై అఘాయిత్యం

పుదుచ్చేరీలో ఫ్రెంచి పోలీసులచే

పుదుచ్చేరీ, జూన్ 23—"ఆంధ్రప్రభ" సొంత విలేకరి శ్రీ ఎస్. వాసుదేవన్ మరొక ప్రత్యేక విలేకరితో మద్రాసు నుంచి నేటి ఉదయం ఇక్కడికి రాగానే వారిని ఫ్రెంచి ఇండియా పోలీసులు అరెస్టు చేశారు.

ఈ యిద్దరు విలేకరుల దగ్గరనుగల పాస్‌పోర్టులను పోలీసులు లాక్కుని, వారిని పోలీసుస్టేషన్‌కు తీసుకుపోయారు.

ఆ తరువాత వారు పోసుస్టేషన్‌లో ఒక అరగంట సేపు విచారణ జరపబడ్డ తర్వాత, తిరిగి పోలీసు కమిషనరు ముందు హాజరు కావాలనే షరతుపై స్టేషన్ నుంచి బైటికి వెళ్లడానికి అనుమతించబడ్డారు

స్టేషన్‌లో విచారణ సందర్భంలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ "నీ వృత్తి ఏమిటి?"అని విలేకరులలో ఒకరిని ప్రశ్నించాడట. దానికి తాను "జర్నలిస్టు"నని ఆ విలేకరి చెప్పాడట. ఆ ఇన్‌స్పెక్టర్ తన రికార్డులో జనరలిస్టు అని వ్రాసుకొన్నాడట.

నలుధరా కౌన్సిల్ నిర్ణయం

తెలిచేరీ, జూన్ 23— మాహే నుంచి గూఢచారి చర్యలు, ఇతర విచ్ఛిన్నకరచర్యలు జరపడం కోసం ఫ్రెంచి అధికారులచే నియమించబడి నలుధరా, చెరుకల్లాయి గ్రామాలలోకి వచ్చేవారిని అరెస్టుచేసి, శిక్షించడానికి నలుధరా పరిపాలక సంఘం (కౌన్సిల్) నిశ్చయించింది.

పుదుచ్చేరీలో ఫ్రెంచిసైన్యాలు దిగడాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, తక్కిన స్థావరాలను కూడ విమోచన చెయ్యడానికి ఆయత్తులు కావలసిందిగా ప్రజలను ఈ సంఘం ఉద్బోధించింది.

మాహే మహాజనసభ వలంటీర్ల ప్రచారం ఫలితంగా మాహేద్వారా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మాహే వీధులు ఇప్పుడు చాలవరకు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.

నేడు సుమారు 20 మంది గూండాలు మాహేలోని శ్రీ ఎ. కె. కుమారన్ ఇంటిపై దాడి చేసినట్లు, అక్కడ వుంటున్న శ్రీ కుమారన్ సోదరుడు ఇండియా యూనియన్‌లోకి పారిపోయినట్లు తెలుస్తున్నది.



"గోడలకు చెవులుంటాయి"

"ఇండో-చైనా సమస్యపై చర్చల నిమిత్తం చైనా, ఫ్రాన్సు ప్రధాన మంత్రుల మధ్య బుధవారంనాడు మరొక సమావేశం జరగనున్నది. అమెరికా పైఖరితో నిమిత్తం లేకుండా ఫ్రాన్సు ఇట్టి చర్చలు జరపడం ఇదే ప్రథమం

అస్సాంలో 80 గ్రామాల ముంపు

బ్రహ్మపుత్ర నదికి వరదల ఫలితంగా

షిల్లాంగ్, జూన్ 23—ఈశాన్య అస్సాంలో బ్రహ్మపుత్ర నది వరదలు నేడు కూడా తగ్గకుండానే నిలిచివున్నాయి. అవి అయిదు రోజుల క్రితం ప్రారంభమయ్యాయి.

ఎడతెగని వర్షాల వల్ల బ్రహ్మపుత్ర, నౌరెంగ్ నదులు ఇంకా పొంగి ప్రవహిస్తున్నవని, సైఖోవా ప్రాంతంలో దాదాపు 80 గ్రామాలు బురిదింగ్ ప్రాంతంలో కొంత భాగం నీట మునిగిపోయాయని తెలుపుతూ నేటి సాయంత్రం అస్సాం ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఆ ప్రాంతాలలో "ఆహూ", "శాలి" అను వరి పంటలు దెబ్బతిన్నాయని, వరద తగిలిన ప్రాంతాలనుంచి నివాసులు సురక్షిత ప్రాంతాలకు చేర్చబడ్డారని ఆ ప్రకటనలో వుంది.

సైఖోవా బజారులో నాలుగు అడుగుల నీరు నిలిచిందనీ, అవసరమైన రక్షణ చర్యలు జరుపబడుతున్నాయని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

నౌగాంగ్, జూన్ 23—గత 24 గంటలలో బ్రహ్మపుత్రనది ఇంకొక మూడు అంగుళాలు పెరిగిందని నేడిక్కడి అధికార వర్గాలవారు తెలియజేశారు బ్రహ్మపుత్రనది మట్టం కొన్ని చోట్ల వరద మట్టానికి 20 అడుగులకు మించివుందట.

వరదలవల్ల ఇదివరకటికంటె అదనంగా 20 గ్రామాలకుపైగా మునిగి పోయాయి. ఆ గ్రామాలలోని జనాభా సుమారు 5 వేలు.

1934 తర్వాత ఇంత పెద్దగా వరదలు ఎప్పుడూ రాలేదని ఆ ప్రాంతాలను సందర్శించి వచ్చిన జిల్లా డిప్యూటీ కమిషనర్ చెప్పారు. బియ్యంపంపకానికి తగు ఏర్పాట్లు చేయబడ్డాయని ఆయన తెలిపారు.

ఢిల్లీలో తెలుగు పాఠశాల

జులై 10 న ప్రారంభం

మద్రాసు, జూన్ 24—ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీవారు న్యూఢిల్లీలో జులై 10 వ తేదీ నుంచి ప్రత్యేకంగా తెలుగు పాఠశాలను ప్రారంభిస్తున్నారు. ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు దానికి ప్రారంభోత్సవం చేస్తారు.

భారత రాజధానిలో తెలుగు వారికోసం ఏడు సంవత్సరాల కిందట ఈ సొసైటీ ప్రారంభించబడి మద్రాసీ హైయ్యర్ సెకండరీ స్కూలులో ఒక తెలుగు సెక్షన్‌ను నడుపుతూ వచ్చారు తెలుగు విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాఠశాలను ప్రారంభించాలన్న నిర్ణయం జరిగింది. దీనికిగాను రాజధానీ నగరం మధ్యలో ఎకరం స్థలాన్ని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం వారు ఇచ్చారు. 1952 సెప్టెంబరులో ప్లానింగ్ మంత్రి శ్రీ నందా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఆంధ్ర ప్రభుత్వం కూడా లక్ష రూపాయలు ఈ స్కూలుకు ఇచ్చింది. ఈ స్కూలులో తెలుగులోను, హిందీలోను కూడా విద్యాబోధన జరుగుతుంది. పాఠశాల భవనాల నిర్మాణం కూడా దాదాపు పూర్తి కావచ్చింది

భారత రాజధానిలో వున్న ఆంధ్రులకు మొదటి రకం విద్యాసంస్థను ఏర్పాటు చేయడమే కాక ఆంధ్ర సంస్కృతికి దీనిని కేంద్రంగా చేయాలని కూడా ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీవారు కృషి చేస్తున్నారు.

కర్నూలు, జూన్ 23—కృష్ణాజిల్లా అంపాపురం మొఖాసా (అండర్ టెన్యూర్ ఎస్టేటు)కు అదనపు అడ్వాన్సు నష్టపరిహారాన్ని విజయనగరం లోని ఎస్టేటు ట్రిబ్యునల్ చెయిర్మన్‌వద్ద డిపాజిట్ చేయడం జరిగిందని ఆంధ్ర ప్రభుత్వం నేడొక పత్రికా ప్రకటన చేసింది.

గ్వాటిమాలాపై దాడి

కేవలం అమెరికన్ ఆస్తిపాస్తుల రక్షణకు పన్నిన తంత్రం మాత్రమే

★ ★ ప్రత్యేక వ్యాసం ★ ★

రచన: అనూరిన్ బెవాన్

గ్వాటిమాలాలోని సంఘటనలు మంచిపాకాన పడుతున్నాయి. ఆ పరిసర ప్రాంతాలలోని ప్రమాణాలనుబట్టి పరిశీలిస్తే, గ్వాటిమాలాలో ప్రజాస్వామిక పద్ధతులపై ప్రజలే ఎన్నుకొన్న ప్రభుత్వం అధికారం చెలాయిస్తున్నదని చెప్పవలసివుంటుంది. తీవ్రమైన వంస్కరణలను—ముఖ్యంగా భూస్వామ్య సంస్కరణలను అమలుపరచడానికి ఈప్రభుత్వం కృతనిశ్చయమై వున్నది.

ఇక్కడగల ఒకవళ్ళకంపెనీలో విదేశీయులు పెట్టుబడిపెట్టిన సొమ్ము—ముఖ్యం గా అమెరికన్‌లసొమ్ము—దాలా వున్నది. పెక్కుతోటలు దీని యాజమాన్యంకిందనే వున్నాయి. ఇదొక గుత్తసంస్థగా వున్నదని చెప్పవచ్చు. ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు సాగాలంటే ఈ కంపెనీ దెబ్బతినక తప్పదు ఇందువల్ల తనకుగల ఆస్తులలో నాల్గవవంతైనా ఈ కంపెనీ కోల్పోవలసి వస్తుందని అంచనా వెయ్యబడింది.

ఈ "యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ"ని అమెరికన్ విదేశాంగ శాఖ బాహాటంగా బలపరచింది గ్వాటిమాలాపై కుట్రలు పొరుగు దేశాలైన హోండూరాస్, నికరాగ్వాలలోనే పన్నబడినట్టు సాక్ష్యాధారాలవల్ల విదితమౌతున్నది.

ఈ పరిణామాలకు గ్వాటిమాలా ప్రభుత్వం కలతచెంది విదేశాలనుంచి ఆయుధాలు తెప్పించుకోడం సహజమే. ఒక్క పోలెండ్‌తో చేసికొన్న యేర్పాటు తప్ప, తక్కిన దాని ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. గ్వాటిమాలాకు ఆయుధాలు చేరకుండా అమెరికా చెయ్యవలసినదంతా చేసింది. గ్వాటిమాలాకు వెళ్ళే ఓడలను తనిఖీ చేయడానికి సమ్మతించవలసిందిగా అది బ్రిటన్‌కు సూచించింది కూడా కాని నౌకా స్వాతంత్ర్యానికి కిది భంజకమనే కారణాన బ్రిటన్ యిందుకు వొప్పుకోలేదు. గ్వాటిమాలా పొరుగు దేశాలకు జరిగే ఆయుధాల సరఫరాపై మాత్రం యిట్టి నిషేధం లేదనే విషయం జ్ఞాపకముంచుకోవాలి.

సన్నాహాలు

గ్వాటిమాలాపై దాడికి సన్నాహాలు హోండురాస్‌లో, గ్వాటిమాలానుంచి పారిపోయివచ్చిన కర్నల్ క్యాసెల్లో ఆర్మాస్ నాయకత్వాన జరిగినాయని శంకించడానికి కారణాలు లేకపోలేదు. ఈ కర్నల్ ఉత్తరువులు హోండురాస్ ప్రాంతంలోని పట్టణాలనుంచే జారీ చెయ్యబడినాయి గ్వాటిమాలాపై జరిగిన దాడికి హోండూరాస్ కూడా బాధ్యతవహించకతప్పదు. తనదేశంలో ఈ సన్నాహాలు జరగడానికి అది అనుమతించింది.

గ్వాటిమాలానుంచి పారిపోయి వచ్చి ప్రవాసంలో వున్నవారే ఈ దాడి సాగిస్తున్నవారిలో ఎక్కువగా కలరని చెప్పడం—ఒకవేళ అది నిజమైనా—సరైన సమాధానం కాబోదు. ఈ పోరాటం అంతర్యుద్ధమని కూడా వర్ణించబడుతున్నది. బ్రిటిష్ "మాంచెస్టర్ గార్డియన్" పేర్కొన్నట్టు, ఈ సంఘటనల పట్ల రాజకీయ వర్గాలలో కొంత చికాకు కనపడ్డా, "ప్రయివేటుగా అందరు సంతృప్తినే ప్రకటిస్తున్నారు." ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసికోడమంటే యిది కాకపోతే మరేదీకాదు.

అమెరికా కుతంత్రాలు

ఈపరిస్థితులలో మిత్రరాజ్యసమితికి విజ్ఞప్తి చెయ్యడమొక్కటే గ్వాటిమాలాకు మిగిలిన దర్య, అదే చేసింది. మిత్రరాజ్యసమితిలోని అమెరికన్ చీఫ్ డెలిగేటు యథాప్రకారంగా భద్రతా సంఘ సమావేశాన్ని వాయిదా వెయ్యడానికి ప్రయత్నించాడు. ఇది ఒక్క రోజు వాయిదా పడినప్పటికీ, ఈ లోపల తిరుగుబాటుదార్లు అంతా చక్కబెట్టగలరని, అప్పుడిక భద్రతా సంఘం సభ్యులు చేసే దేమీలేక "మధ్య అమెరికా దేశాలలో చెలరేగుతున్న కల్లోలాలలో ఇది మరొకటని" చెప్పి వూరుకొంటారని ఆయన ఆశించాడు.

అమెరికన్ దేశాల సంస్థ ఈ పరిస్థితిని గురించి దర్యాప్తు చెయ్యాలని ఒక సూచన చెయ్యబడింది. ఈ సంస్థ అమెరికా ప్రాబల్యంలో వున్నది కనక, ఈ సూచన సోవియెట్ యూనియన్‌కు నచ్చలేదు. కనక అది ఈ సూచనను వీటో చేసింది. అమెరికా దేశాల సంస్థ తిరిగి భద్రతా సంఘానికి ఎలాగూ నివేదించవలసి వుంటుంది కదా అని సమాధానం చెప్పి ప్రయోజనంలేదు.

ఇట్టి ప్రతిపాదనను సోవియెట్‌యూనియన్ వీటో చేస్తుందని మొదటనే స్పష్టపడిపోయింది. అది అలా జరుగుతుందనే వుద్దేశంతోనే ఈ సూచన చేశారని తీర్మానించుకోక తప్పదు సుదీర్ఘంగా దర్యాప్తుజరిపి, చివరకు ఏదో ఒక తుదుపు నివేదికను అందజేసే యేర్పాటుకంటె అసలు దర్యాప్తు జరగకపోవడమే మంచిదని సోవియెట్ యూనియన్ భావించింది.

అసమర్థనీయం

ఇది అమెరికా ప్రాంతానికి సంబంధించిన విషయమని, యితరులు దీనిలో జోక్యం చేసికోకూడదని అమెరికా అభిప్రాయపడవచ్చు. ఆ వాదాన్నే మనం వొప్పుకొంటే, ఇండో-చైనా ఆగ్నేయ ఆసియా సమస్య మాత్రమే కనక, అమెరికా దానినుంచి తప్పుకోవలసివుంటుంది ఇటువంటి సిద్ధాంతంవల్ల చివరకు మిత్రరాజ్యసమితికే స్వస్తి జరుగుతుంది. భద్రతాసంఘం అందుకనే ఈ వాదాన్ని తోసిపుచ్చింది జరుగుతున్న సంఘటనలకు తాను నిర్లక్ష్యం వహించజాలనని స్పష్టపరచింది. దురదృష్టవశాత్తు అగ్రరాజ్యాలమధ్య ఘర్షణవల్ల భద్రతా సంఘం తన అభిప్రాయాలు ప్రకటించడం తప్ప వేరేమీ చెయ్యలేకపోతున్నది.

ఇదంతా జరిగిన సంఘటనకు సంబంధించిన గాథ. ఇదికాక యింకా చెప్పవలసింది చాలా వున్నది. గ్వాటిమాలాపై జరిగిన ఆరోపణ ఏమిటి? కమ్యూనిస్టులపట్ల సానుభూతికల ప్రభుత్వం అక్కడ అధికారంలో వున్నదని, విదేశీ పెట్టుబడిదారులకు నష్టం కలిగేవిధంగా తీవ్రమైన సంస్కరణలను అది అమలుపరుస్తున్నదని ఆరోపిస్తున్నారు.

ఇది చాలా ప్రమాదకరమైన సిద్ధాంతం విదేశీయులకు చెందిన ఆస్తిపాస్తులకు శాసన నిర్మాణం వర్తించకుండా మినహాయించాలా? దేశంలో కల భూములలో చాలా భాగం విదేశీయులకు చెందినవైతే, తక్కిన యజమానులకు వర్తించే శాసనాలు వీటికి వర్తించకూడదా?

ఇట్టి మినహాయింపులు చెయ్యడం అవసరమని చెబుతే, విదేశీ పెట్టుబడులు ఎక్కువగా కల దేశాలలో సంస్కరణలను అమలుపరచడం కాని, అభ్యుదయం సాధించడం కాని సాధ్యం కాదు న్యాయశాస్త్రప్రవీణులు ఏమని చెప్పినప్పటికీ, విదేశాలలో పెట్టే పెట్టుబడులకు కొన్ని ప్రమాదాలు తప్పవని అనుభవంలో రుజువు అవుతున్నది. మామూలుకంటె వీటికి ఎక్కువ లాభాలు గిట్టుబాటు కావడంలోనే ఈ ప్రమాదాలు గర్భితమై వున్నాయి. ఇతోధిక సమానత్వం సాధించే నిమిత్తం నిర్మించే శాసనాలు విదేశీపెట్టుబడులకు వర్తించకూడదంటే అట్టి పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఏ దేశమైనా సందేహిస్తుంది.

విప్లవానికి ఆహ్వానం

యునైటెడ్ ఫ్రూట్ కంపెనీని ముట్టుకోకూడదంటే, యిక గ్వాటిమాలాలోని భూములను రైతులకు పంచిపెట్టడం ఎలా సాధ్యం? బ్రిటన్‌లో మరణసుంకాల మూలంగా ఆస్తిపాస్తులలో నాల్గవవంతుకు పైగా ప్రభుత్వం తీసికొంటున్నది. "స్వాధీనం చేసికొంటున్నా రని"నినాదంచేసి లాభంలేదు. అసలు పన్నులు విధించడంలోనే ఆస్తులను స్వాధీనంచేసికొనే లక్షణం గర్భితంగా వున్నది. విదేశీయుల ఆస్తిపాస్తులవద్దకు వచ్చేసరికి శాసన నిర్మాణం ఆగిపోవాలని చెప్పడం విప్లవాన్ని ఆహ్వానించడం తప్ప మరేమీకాదు అట్టి పరిస్థితులలో విప్లవం ద్వారా తప్ప మరి అభ్యుదయం సాధ్యంకాదు.

అభ్యుదయ సాధన అన్నప్పుడు ఎవరో ఒకరు నష్టపోక తప్పదు. ఆ "ఎవరో ఒకరు" విదేశీయులై వుండి, స్వీయరక్షణకై స్వదేశ సైన్యాలను కూడా వారు రప్పించుకో గలిగితే యిక యుద్ధం, విప్లవం ప్రారంభం కావడం తథ్యమని చెప్పవచ్చు. అమెరికా ఈ వైఖరినే కనక అవలంబిస్తే సోవియెట్ యూనియన్ వాదమే సహేతుకమని నిరూపించబడుతుంది.

కమ్యూనిస్టులవల్ల సానుభూతిక ప్రభుత్వం అంతదగ్గిరలో—పెనామాకాలవ వద్ద వుండడం అమెరికా సహించలేదనే వాదం మరింత ప్రమాదకరమైనది. ఇక్కడ "దగ్గిరగా"అంటే 700 మైళ్ళదూరం! ఈ వాదంతోనే ఆస్తుల రక్షణ, సైనిక రక్షణ సమ్మిళితం చెయ్యబడ్డాయి నిరుపద్రవకరమైన సోషలిస్టు విధానాలను కూడా అమెరికాలో కమ్యూనిస్టు విధానాలకింద జమకట్టడం పరిపాటే.

పరిష్కారం

దీనికి మరొక సమాధానం కూడా వున్నది. ఏదో ఒక కీలక ప్రాంతంతో సంబంధించిన విషయంకదా అని అభ్యుదయాన్ని అరికట్టవలసివస్తే ఆ ప్రాంతాన్ని అంతర్జాతీయ కంట్రోల్ కింద వుంచి అగ్రరాజ్యాలు దానిని వినియోగించకుండా వుండేటట్లు జాగ్రత్త వహించడం ఒక్కటే దీనికి పరిష్కార మార్గం. యుద్ధభయంలేకుండా అప్పుడక్కడ అభ్యుదయంసాధించవచ్చు కాని యుద్ధాన్నినివారించే నిమిత్తం, అవసరమైన దేశాలలో కూడా ఆర్థికంగాను, సాంఘికంగాను అభివృద్ధిని సాధించే ఆశ వదులుకోవాలని అమెరికా అభిమతమా?

ఇట్టి అప్రతిష్ఠాకరపు సిద్ధాంతం చెయ్యడానికి ముందు అమెరికా విదేశాంగశాఖ మరొకసారి ఆలోచించివుంటే బాగుండేది.

(కాపీ రైట్)

గుడియాత్తం బై-ఎలెక్షన్

వెల్లూరు, జూన్ 23—గుడియాత్తం ద్విసభ్య నియోజక వర్గంలో జనరల్ సీటు నుంచి మద్రాసు అసెంబ్లీకి జరుగనున్న బై-ఎలెక్షన్ సందర్భంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజనాడార్‌గారి తరపున నేడు రిటర్నింగ్ ఆఫీసరు ముందు 8 నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడ్డాయి

రిజర్వు సీటుకు కాంగ్రెసు అభ్యర్థిగా ఎతదు కొనబడిన శ్రీ మనవాలన్‌గారి తరఫున రేపు నామినేషన్ పత్రాలు దాఖలు చేయబడుతాయి.

కాశ్మీర్‌లో భూసంస్కరణలు

హైదరాబాద్ ముఖ్యమంత్రి ప్రశంస

సికిందరాబాద్, జూన్ 23—హైదరాబాద్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. రామకృష్ణరావుగారు నేడిక్కడ మాట్లాడుతూ, కాశ్మీర్‌లో ప్రవేశపెట్టబడిన అభ్యుదయకర భూసంస్కరణలను ప్రశంసించారు.

కాశ్మీర్‌లో మూడు వారాలపాటు పర్యటించిన పిదప ముఖ్యమంత్రి నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు. ఆయన పత్రికా విలేకరులతో జరిపిన ఒక ఇంటర్వ్యూలో ఇంకా ఇలా చెప్పారు:—

"కాశ్మీర్‌లో ప్రవేశ పెట్టబడిన భూసంస్కరణలవల్ల ఆ రాష్ట్రంలో రైతు స్వామ్య విధానం స్థాపించబడింది. అందువల్ల సంతృప్తి చెందిన ఒక నూతన వర్గం సృష్టించబడింది కాశ్మీర్ రైతులకు తమ భూమిపై ఆసక్తి హెచ్చింది. రాష్ట్రం సంపదతో వెల్లివిరిసే నిమిత్తం ఉత్పత్తిని పెంచడానికి వారు కృషి చేస్తున్నారు. వారు చెట్లను పెంచుతున్నారు. నవీన వ్యవసాయ పద్ధతులను ఆదరణలో పెట్టుతున్నారు. ఇది వరకటికంటె ఎక్కువగా కష్టించి పనిచేస్తున్నారు."

హైదరాబాద్‌లో ప్రవేశపెట్టబడిన భూసంస్కరణలను కాశ్మీర్‌లో అమలుపరచబడిన వాటితో పోల్చి చెబుతూ, ప్రధాన సూత్రాలలో వాటి రెండింటికి భేదంలేదని, రెండు రాష్ట్రాలలో కౌలుదారుకు భూమిని సాగుచేయడంలో రక్షణ కల్పించబడిందని, కౌలురేటు నిర్ణయించబడిందని, భూమి కమతాలు నిర్ణయించబడ్డాయని, మిగులు భూమి పంచిపెట్టబడిందని శ్రీ రామకృష్ణారావుగారు వివరించారు.

మిగులు భూములను నష్టపరిహారం సల్లించకుండా పంచిపెట్టడమే కాశ్మీర్ భూసంస్కరణల కున్న ప్రత్యేక విశిష్టత అని, ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్ భూసంస్కరణల మంచిచెడ్డలు వాటిని అమలుపరచడం మీద ఆధారపడి వున్నాయని, వాటిని అమలుపరిచేబోయే ముందు అందుకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడం అవసరమనీ హైదరాబాద్ ముఖ్యమంత్రి చెప్పారు.

హైదరాబాద్‌లో కేన్సర్ ఆసుపత్రి

వచ్చే జనవరిలో ఇండియా ప్రధానిచే ప్రారంభోత్సవం

సికిందరాబాద్, జూన్ 23—ఇండియా ప్రధాని శ్రీ నెహ్రూ 1955 జనవరి 26 వ తేదీని హైదరాబాద్‌లో కేన్సర్ రేడియం ఇన్‌స్టిట్యూట్‌కు ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ విషయాన్ని ఆరోగ్య మంత్రి నవాబ్ మెహిదీనవాజ్ జంగ్ నేడిక్కడ వెల్లడించారు.

మాంచెస్టర్‌లోని ఆసుపత్రి భవనం ఏ పద్ధతి ప్రకారం నిర్మించబడిందో అదే పద్ధతి ప్రకారం హైదరాబాద్‌లో కూడా నిర్మించబడుతుందనీ అందుకోసం 5 లక్షలు ఖర్చవుతుందనీ, ఆసుపత్రిలోని పరికరాలు, రేడియం మున్నగువాటిని కొనడానికి 3 లక్షల రూపాయలు అవసరమనీ మంత్రి వివరించారు.

ఆ సంస్థ ప్రభుత్వేతర సంస్థలచే స్థాపించబడుతున్నదనీ, సాలీనా ఖర్చుకింద ప్రతి ఏటా 1½ లక్షల రూపాయలను మాత్రమే మంజూరు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందనీ మంత్రి చెప్పారు.

భారతీయ సాంఘిక సేవా సభ వారు 7 లక్షల రూపాయల నిధిని తమ సంఘం ద్వారా సేకరించగలరని భావించబడుతున్నదని, ప్రజల నుంచి విరాళాల ద్వారా ఇంకొక లక్ష రూపాయలు దాకా వసూలు కాగలదని ఆశించబడుతున్నదని, ఆసుపత్రి భవననిర్మాణం ప్రారంభించబడిందని, 100 మంది రోగులకు సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతాయని మంత్రి తెలిపారు.

ఇంటింటికి వెళ్ళి విరాళాలను వసూలు చేయడానికి వచ్చే ఆగస్టులో ఫ్లవర్ వారోత్సవాన్ని నిర్వహించాలని వారు నిశ్చయించారని, అప్పుడు జెండాల అమ్మకం కూడా జరుపబడుతుందని మంత్రి అన్నారు.

గోవా విద్యార్థులకు పోర్చుగీసువారి ఎర

బొంబాయి, జూన్ 23—గోవా విద్యార్థులు విద్య కోసం ఇండియాలోకి ధారాప్రవాహంగా పోవడాన్ని అరికట్టడంకోసం పోర్చుగీసు ప్రభుత్వం కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టింది.

లిస్బన్‌లో విద్యాశాఖ డైరెక్టర్-జనరల్ ప్రకటించిన ఈ సంస్కరణల ప్రకారం, ఎస్. ఎస్. సి. పరీక్ష ప్యాసైన ఏ గోవావిద్యార్థి అయినాసరే పోర్చుగీసు కాలేజీవిద్య ఏడు తరగతులను 2 సంవత్సరాలలో ముగించడానికి అర్హుడవుతాడు.

పోర్చుగల్‌లో చదవదలచిన గోవా విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడగలవట. ఉచిత రాకపోకల సౌకర్యాలు కలిగించబడగలవట.

గోవా విద్యార్థులను ఇండియా వాతావరణం నుంచి తప్పించి పోర్చుగల్ వైపుకు ఎక్కువగా ఆకర్షించుకోవడమే పోర్చుగీసు వారి యీ కొత్తయెత్తు అని తలంచబడుతున్నది.

చాగలమర్రిలో విద్యార్థుల సమ్మె

కర్నూలు, జూన్ 24—సప్లిమెంటరీ విద్యార్థులను స్కూలులో చేర్చుకొనడానికి హెడ్‌మాస్టర్ నిరాకరించినందుకు నిరసనగా విద్యార్థులు నేడు సమ్మె చేశారు. ఈ సందర్భంలో ఊరేగింపు కూడా జరిగింది. సమ్మె చేస్తున్న విద్యార్థులు కొందరు పికెటింగ్ చేస్తున్నారు.

Squarewords — the best and most foolproof competition

క్లాన్ లైన్

ఎస్. ఎస్. "క్లాన్ స్టువార్టు"
చేరు స్థలములు, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
1-7-54 3-7-54 6-7-54
డైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, అలెగ్జాండ్రియా, లండన్, రాటర్డాం, అవన్‌మౌత్, లివర్‌పూల్, గ్లాస్గో.

ఎస్. ఎస్. "క్లాన్ ఆల్పైన్"
చేరు స్థలములు, తేదీలు:
విశాఖపట్టణం కాకినాడ మద్రాసు
11-7-54 13-7-54 16-7-54
డైరెక్టు డిస్చార్జి పోర్టులు
ఏడెన్, పోర్టుసెడ్, లండన్.
ఆటు తరువాత ప్రతి 10 దినముల కొకసారి ప్రయాణము చేయుచుండును.

ఈ స్టీమర్లలో ట్రాన్‌షిప్‌మెంటుతోను, థ్రూ ఆఫ్ లేడింగ్ మీదను, పశ్చిమ ఆఫ్రికా, కాంటినెంట్, యు యస్. ఏ. పోర్టులకు సరుకులు అంగీకరింపబడును.

ఆర్డర్లు ఎక్కువగా వున్నచో స్టీమర్లు ఆలెగ్జాండ్రియా లేదా యే యితర నిర్దిష్టమైన యు. కే. లేదా కాంటినెంటల్ పోర్టుకు వరావరి ప్రయాణము చేయును.

షిప్పింగ్ ఆర్డర్లకు వ్రాయండి:
గార్డన్ వుడ్‌రాఫ్ అండ్ కంపెనీ, (మద్రాసు) లిమిటెడ్.
పో. బా. నెం. 42 :: మద్రాసు - 1.

సంగ్రహ ప్రకటనలు

ఆటోమొబైల్ ఇంజనీరింగ్

నేషనల్ మోటార్ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్, 6-ఏ, బోస్ కూపం రోడ్డు, పుదుప్పేట, మద్రాసులో ఒక సంవత్సరపు డిప్లమా కోర్సులకు అడ్మిషనులు తీసుకొనబడుచున్నవి. ప్రాస్పెక్టసుకు 4 అణాల బిళ్ళలు ప్రిన్సిపాలుకు పంపవలెను.

కావలెను

వ్యవసాయము - ఆంధ్రరాష్ట్రం
బి. ఎస్ సి. (ఏజి) కోర్సు

బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రవేశములు. బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాలుకు దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది 28-6-54 తేదీవరకు పొడిగింపబడింది.

2. బాపట్ల వ్యవసాయ కళాశాలలో ప్రవేశము గోరు బళ్ళారి జిల్లాలోని ఆంధ్రులు గూడ పై తేదీ లోపుగా ప్రవేశమునకు దరఖాస్తులు పంపుకొనవచ్చును.

(సం) ఎం. కాంతిరాజ్,
డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫిషరీస్,
(ఆంధ్ర స్టేట్) మద్రాసు, 21-6-54

బళ్ళారి మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటీలో దిగువ ఖాళీలకు తేయన్సు, అర్హతలు, అనుభవము, నివాస స్థలము తెలుపుతూ కమీషనరుకు 30-6-54 లోగా చేరులాగున దరఖాస్తులు కోరబడుచున్నవి. స్థానిక సంస్థల సిబ్బందికి గవర్నమెంటుచే అనుమతింపబడిన జీతము, డియర్‌నెస్ అలవెన్సు, సర్వీసు షరతులు అమలు జరుపబడును సెకండరీ స్కూళ్ళకు గవర్నమెంటు స్కేళ్ళు అనుసరింపబడవచ్చును.

బళ్ళారి మునిసిపల్ ముస్లిం హైస్కూలుకు ఉర్దు తెలిసిన అభ్యర్థులు దరఖాస్తు పెట్టుకొంటే మంచిది.

మునిసిపల్ హైస్కూలు, బళ్ళారి:—

లెక్కల ఎల్. టి., బి. టి., లేదా బి. ఇడి అసిస్టెంటులు-ముగ్గురు

హిస్టరీ ఎల్. టి. అసిస్టెంటు (సోషల్ స్టడీస్ బోధించుటకు అర్హత కలిగివుండవలెను.)—ఒకరు.

గ్రాడ్యుయేట్లుకూడ దరఖాస్తుచేయవచ్చును.

తెలుగు పండిట్ గ్రేడు 2—ఒకరు.

మునిసిపల్ ముస్లిం హైస్కూలు:

లెక్కల ఎల్. టి. అసిస్టెంటు (బి. టి ఎల్. టి., బి. ఇడి)—ఒకరు.

తెలుగు పండిట్ గ్రేడ్ 2—ఒకరు

మాన్యుయల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టరు (మాన్యుయల్ ట్రెయినింగు సర్టిఫికెటుతో ఎస్. ఎస్. ఎల్. సి. కంప్లీటు చేయవలెను) ఒకరు.

హిందీ పండిట్ గ్రేడు 2—ఒకరు.

మునిసిపల్ ఎలిమెంటరీ ఉర్దూ స్కూల్:

హైయ్యర్ గ్రేడ్ ఉర్దూ ట్రెయిండు-ఒకరు

ఎస్. గోపాల కృష్ణాచార్, కమీషనరు
బళ్ళారి మునిసిపాలిటీ, 19-6-54

అమ్మకము

బార్బేరు మెట్టప్రాంతంలో, ఆంధ్ర యూనివర్సిటీకి సమీపమున ఒక్కొక్కటి సుమారు 1½ యకరముల భూమిగల 2 ప్లాట్లు, అమ్మబడును. ఒక్కొక్క ప్లాటు మెయిన్‌రోడ్డును కలిసివున్నది, మునిసిపల్ వాటర్ సప్లయికి, ఎలెక్ట్రిక్ సవరకు అందుబాటులో వున్నది బిల్డింగ్ ఎస్టేటుగా ఉపయోగింపగలరు

విశాఖపట్టణం దక్షిణపైపు, వ్యాపార స్థలాల ప్రాంతంలో, నివాసమునకుగాని, ఆఫీసు పనులకుగాని అక్కరిపడు వచ్చే 3 ప్లాట్లున్నవి అమ్మకానికి ఉన్నవి. మిగిలిన వివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును బాక్సు, నెం 119 కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు-2.

ఇండో-చైనాలో శాంతి స్థాపనపట్ల ఫ్రెంచి ప్రధాని ఆశాభావం

-చౌ ఎన్-లైతో రెండు గంటలపాటు చర్చ

బెర్న్, జూన్ 23—

తొమ్మిది రాజ్యాల ఇండో-చైనా శాంతిచర్చలు "తప్పక ఫలించగల"వనే తాను విశ్వసిస్తున్నానని కొత్త ఫ్రెంచి ప్రధాని ముష్యూర్ మెండే-ఫ్రాన్సు చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లైతో సంభాషణలకు పిమ్మట పేర్కొన్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వ ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ బెర్న్‌లోని ఫ్రెంచి రాయబారి కార్యాలయంలో చైనీస్ ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన మిస్టర్ చౌ ఎన్-లైతో స్వేచ్ఛగా సంభాషించిన పిదప, పత్రికా ప్రతినిధులతో ఇలా అన్నాడు:

"చైనీస్ ప్రధాని, నేను రెండు గంటలకుపైగా సమావేశమైనాము. మేము ఇండో-చైనా పరిస్థితిపై స్వేచ్ఛగా సంభాషించినామే కాని చర్చలను జరపలేదు.

"ఒకరి అభిప్రాయాలు ఒకరం పూర్తిగా విర్మొగమాటంతో తెలుసుకొనడంతో జెనీవా సమాలోచనలు తప్పక ఫలించగలవనే విశ్వాసం నాకు కలిగింది.

"మేము ఒక్క ఇండో-చైనా సమస్యను గురించి మాత్రమే సంభాషించాము.

"ఇండో-చైనాయే ప్రధాన సమస్య కదా! మిస్టర్ చౌ ఎన్-లై కోరికపై జరిగిన ఈ సమావేశానికి పిమ్మట నేను ఆశాభావాన్నే వెలిబుచ్చ గోరుతున్నాను. ఈ సమావేశం ఆగ్నేయ ఆసియాలో శాంతిని పునఃస్థాపించడానికి తోడ్పడగలదనే భావిస్తున్నాను."

ఇక్కడకు వచ్చిన అవకాశాన్ని పురస్కరించుకొని తాను స్విస్ ప్రభుత్వోద్యోగులను కలుసుకొన్నానని ఫ్రెంచి ప్రధాని అన్నాడు జెనీవాలో సమావేశాలకు స్విస్ ప్రభుత్వం చేసిన కృషిని ఆయన ప్రశంసించాడు. సమావేశం విజయం పొందితే దానిని స్విస్ ప్రభుత్వం కూడా పంచుకొనగల దన్నాడు.

ఇక్కడి చైనీస్ రాయబారి కార్యాలయం ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ చేసిన ప్రకటన ధోరణిలోనే ఒక ప్రకటన చేస్తూ, ప్రధాని చౌ, ప్రధాని మెండే-ఫ్రాన్సులు ఇండో-చైనాలో శాంతి స్థాపనకు సంబంధించిన సమస్యలపై స్వేచ్ఛగా సంభాషించుకున్నారని, జెనీవా చర్చలు ఫలించగలవనే అభిప్రాయానికి వచ్చారని అన్నది.

ఉభయ ప్రధానుల సమావేశం నేడు మధ్యాహ్నం 2-15 గంటలకు ప్రారంభమయింది.

దౌత్య సంబంధాలు లేని ఫ్రాన్సు, చైనాల ప్రధానుల సమావేశం జరగడానికి ఇదే మొదలు.

పారిస్‌నుండి రాత్రి రైలులో ప్రయాణం చేసి, ముందుగా బెర్న్ చేరుకున్న ఫ్రెంచి ప్రధాని ఇదలిక చెందివున్నట్లు కనిపించాడు.

ఫ్రెంచి, స్విస్ అధికారులు ఆయనను స్టేషన్‌లో కలుసుకొన్నారు.

చైనీస్ ప్రధాని ఆ తర్వాత జ్యూరిక్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక ప్రత్యేక కంపార్ట్‌మెంటులో వచ్చాడు ఆ రైలులోని స్విస్ ప్రయాణీకులలో చాలమందికి తమతోపాటు ఆ రైలులోనే చైనీస్ ప్రధాని వస్తున్నాడని తెలియదు.

జెనీవాలో కట్టుదిట్టమైన రక్షణ ఏర్పాట్లుగల చైనీస్ ప్రధాని యీ విధంగా రావడం పరిశీలకులకు చాలా ఆశ్చర్యం కలిగించింది. స్టేషన్‌లో గుమిగూడిన ఫొటోగ్రాఫర్లనుంచి, ప్రజలనుంచి ఆయనను భద్రంగా వెలుపలకు గొనిపోవడానికి యిద్దరు పోలీసులు మాత్రమే వచ్చారు. చైనీస్ అంగరక్షకు లెవరూ కనిపించలేదు.

మిస్టర్ చౌ ఎన్-లై, ఆయన సహాయకులు కూడా గుంపును చూసి ముందు కొంచెం బిచ్చపడ్డారు. కాని చైనీస్ ప్రధాని వెంటనే బిచ్చపాటునుంచి కోల్కొని జనాన్ని చూసి చిరునవ్వు నవ్వాడు.

ఆయన, సుమారు 12 మంది సంరక్షకులు సోవియెట్ కార్లలో యిక్కడి ఫ్రెంచి రాయబారి కార్యాలయానికి వెళ్ళారు ఆయనను చూడడానికై పెక్కుమంది ప్రజలు అక్కడ వేచివున్నారు.

బెర్న్‌లోని ఫ్రెంచి రాయబారి ముష్యూర్ జీన్ చావెలీ మిస్టర్ చౌ ఎన్-లైని కలుసుకొని, మెట్లపైకి తీసుకువెళ్ళగా ఫ్రెంచి ప్రధాని ముష్యూర్ మెండే-ఫ్రాన్స్ కలుసుకొన్నాడు.

నాలుగు రోజుల క్రితమే అధికారానికి వచ్చిన ముష్యూర్ మెండే-ఫ్రాన్సు మిస్టర్ చౌను కలుసుకొనే నిమిత్తం పారిస్ నుంచి యిక్కడకు రావలసివచ్చింది. ఫ్రాన్సు, చైనాల మధ్య రాజకీయ సంబంధాలు లేకపోవడంవల్ల వీరి సమావేశానికి ఒక ఉపాయాన్ని కనిపెట్టవలసి వచ్చింది. స్విస్ ప్రభుత్వాన్ని తను దర్శిస్తున్నట్లు ఫ్రెంచి ప్రధాని బెర్న్ వెళ్లాలని, చైనీస్ ప్రధాని జెనీవానుండి 90 మైళ్ళు ప్రయాణంచేసి బెర్న్‌కిరావాలని నిర్ణయించబడింది.

ఈడెన్‌కు కబురు

నిన్నరాత్రి పారిస్‌నుంచి బెర్న్‌కి బయలు దేరడానికి పూర్వమే తాను చౌ ఎన్-లైతో జరుపబోతున్న సమావేశాన్ని గురించి బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్‌కు తెలియజేశానని మిస్టర్ మెండే-ఫ్రాన్సు అన్నాడు

ఈ సమావేశంవల్ల చైనాను ఫ్రాన్సు గుర్తించినట్లు కాగలదా అని ప్రశ్నించగా, ఈ అంశం తమ సమావేశం ఎజెండాలో లేదన్నాడు

వియత్‌నామ్‌కు తన ఏర్పాట్లను గురించి తెలిపినాననీ, అయితే వియత్‌మిన్ ప్రతినిధు లను తాను బెర్న్‌లో కలుసుకొనబోవడం లేదనీ ఫ్రెంచి ప్రధాని అన్నాడు.

అధికారానికి రావడానికి ముందు ఏడు వారాలపాటు జెనీవాలో ఏ ఫలితాన్ని సాధించలేక పోయాడని ముష్యూర్ మెండే-ఫ్రాన్సు మష్యూర్ జార్జెస్ బిదోను నిందించాడు

తన ప్రభుత్వ కార్యక్రమంలోని యితర అంశాలను ఆచరణలో పెట్టడానికి కూడా మంత్రివర్గం విన్న నిర్ణయించిందని ఆయన అన్నాడు.

ఒక నిపుణుల సంఘం దేశం ఆర్థిక పరిస్థితి చక్కబడడానికి ఒక పథకాన్ని రూపొందించగలదని ఆయన అన్నాడు. ఈ ప్రణాళికను జులై 20వ తేదీలోపుగా పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి ఆయన ఈవరకే వాగ్దానం చేశాడు.

ఇండో-చైనాలోని ఫ్రెంచి బలాలను బలపరచదగు చర్యలు గైకొనబడగలవని కూడా ఆయన సూచించాడు.

గ్వాటిమాలా ఆర్థికదిగ్బంధానికి అమెరికా యోచన

("ఆంధ్రప్రభ" లండన్ కార్యాలయం నుంచి)

లండన్, జూన్ 23—హోండురాస్, నికరాగ్వాలనుంచి వచ్చి దండయాత్ర జరుపుతున్న "విమోచన సేనలను" గ్వాటిమాలా ప్రభుత్వం ఓడించగలపక్షంలో గ్వాటిమాలాను ఆర్థికంగా దిగ్బంధం గావించడానికి అమెరికా నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది.

తన దిగుమతులన్నింటికి గ్వాటిమాలా అమెరికన్ మార్కెట్లుపై పూర్తిగా ఆధారపడి వున్నందున ఈ ఆర్థిక దిగ్బంధన విధానాన్ని ఎవరి సహాయం అవసరం లేకుండానే అమెరికా ఒంటరిగానే సమర్థంగా అమలు జరపగలదు.

"విప్లవ సేనలు" దండయాత్ర ప్రారంభించడం తోనే అమెరికా గ్వాటిమాలాకు పెట్రోల్ విక్రయాన్ని నిలిపివేసింది. దీనితో గ్వాటిమాలా ప్రయివేటు వ్యక్తులకు, సంస్థలకు పెట్రోల్ విక్రయాన్ని దాదాపు పూర్తిగా నిపేధించవలసి వచ్చింది.

అమెరికన్ డాలర్‌తో సమానమైన విలువగల గ్వాటిమాలానాణెం క్వెట్జార్ విలువ తగ్గించబడగలదని వెలువడిన వదంతులు పూర్తిగా నిరాధారమైనవని నేడు గ్వాటిమాలా బ్యాంకి అధికారరీత్యా ప్రకటించింది.

రాజస్థాన్ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీలో జాగీర్దారులను చేర్చుకొనే విషయం అందరి ఆమోదంతో సామరస్య పూర్వకంగా పరిష్కరించబడినందుకు తను సంతసిస్తున్నానని, ఈ ఒడంబడిక ఫలితంగా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షత రాజీనామాను ఉపసంహరించుకున్నానని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యస్. యస్. అగర్వాలా జైపూర్ నుంచి ఒక ప్రకటన చేశారు.

గ్వాటిమాలాలో అటో యిటో తేల్చివేయడానికి యుద్ధం

తాను ప్రారంభిస్తున్నట్లు విప్లవ సైన్యం ప్రకటన

బెలైజ్ (బ్రిటిష్ హోండురాస్) జూన్ 23—

గ్వాటిమాలాపై దండయాత్ర జరుపుతున్న విప్లవ సైన్యం నేడు అటో యిటో తేల్చివేయడానికి అన్ని రంగాలలోను కూడా విమానాలతోను, పదాతి సేనలతోను మహోద్ధృతంగా యుద్ధం ప్రారంభించ గలదని ఆ సైన్య ప్రధాన కార్యాలయానికి చెందిన "లిబరేషన్ రేడియో" నేటిరాత్రి ప్రకటించింది.

అనేకమంది కమ్యూనిస్టు వ్యతిరేకులను గ్వాటిమాలన్ ప్రభుత్వ సైన్యం చంపివేసినందున ఈ నిర్ణయం చేయబడిందని ఈ రేడియో వివరించింది.

కోపాన్ హోండురాస్‌ను విప్లవ సైన్య నాయకుడు కర్నల్ కాస్టిల్లో ఆర్మాస్ ప్రధాన కార్యాలయం గల కమోటన్ అని గ్వాటిమాలన్ విమానదాడికి చెందిన యూరోపియన్ వైమానికులు భమపడి దానిపై దాడులు జరిపారని ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

హోండూరాస్ సిందుశాఖ తీరంలోని ముఖ్య రేవుపట్టణం ప్యూర్టో బారియోస్ వద్ద ప్రభుత్వ సేనల ప్రతిఘటన ఇంకా కొనసాగుతున్నట్టు విశదం చేయబడింది.

ఇది ఇలాగవుండగా, ప్రభుత్వ సైనికప్రధాన కార్యాలయం తరపున గ్వాటిమాలా రేడియో నేడు అన్ని యుద్ధ రంగాలనుంచి వార్తలు అందిన పిమ్మట ఒక ప్రకటన చేస్తూ ఇలా పేర్కొన్నది:

"తిరుగుబాటుదార్ల విమానాలు నేడు ఒక ప్రయివేటు అమెరికన్ రేడియో స్టేషన్ మీద మరతుపాకులను ప్రయోగించాయి. బ్రిటిష్ షెల్ ఆయిల్ కంపెనీపై అవి జరిపినకాల్పుల ఫలితంగా ఆ కంపెనీకి విపరీతమైన నష్టం సంభవించింది.

"ప్యూర్టో బారియోస్‌వద్ద, గోలాన్‌వద్ద తిరుగుబాటు సైనిక దళాలు ప్రభుత్వ సేనల ధాటికి ఆగలేక వెన్నిచ్చి పారిపోయాయి."

ఈ రెండుచోట్ల తప్ప గ్వాటిమాలాలో మరెక్కడా పెద్దపెట్టున యుద్ధం జరుగుతున్నట్టు వార్తలు లేవు.

గ్వాటిమాలాలో ఇప్పుడు పెట్రోల్ రేషనింగ్ అమలుజరపబడుతున్నది రేషన్ టిక్కెట్లు సైనిక కార్యాలయం ఆధ్వర్యం క్రింద జారీ చేయబడుతున్నవి.

గ్వాటిమాలా విమానాలు హోండురాస్ పట్టణాలపై దాడులు జరిపినట్టు వెలువడిన వార్తలను టెగూసిగల్పా రేడియో ధ్రువపరచిందని హోండురాస్ రేడియోనుంచి ప్రసారమైనదిగా విశ్వసించబడుతున్న ఒక బ్రాడ్‌కాస్ట్ తెల్పుతున్నది.

గ్వాటిమాలాకు వీసాలు

గ్వాటిమాలాకు వెళ్ళడానికి తాను వీసాలను మంజూరు చేయడం తిరిగి ప్రారంభించినట్టు వాషింగ్టన్‌లోని గ్వాటిమాలా రాయబారి కార్యాలయం నేడు ప్రకటించింది.

గ్వాటిమాలాలోపరిస్థితి ప్రశాంతంగా నున్నదని దీని తాత్పర్యమని ఆ కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి పేర్కొన్నారు.

విప్లవ నాయకుడు కర్నల్ కాస్టిల్లో ఆర్మాస్ నాయకత్వం క్రింద విప్లవ సేనలు గ్వాటిమాలా రాజధానిపైకి ఈశాన్య, దక్షిణ దిశలనుంచి పురోగమించి వెళుతున్నట్లు నేటి రాత్రి "లిబరేషన్ రేడియో" ప్రకటించింది.

భద్రతా సంఘానికి గ్వాటిమాలా లేఖ వివరాలు

న్యూయార్క్, జూన్ 23—తన భూభాగంపై దండయాత్ర జరుపుతున్న తిరుగుబాటుదార్లకు తోడ్పడకుండా హోండురాస్, నికరాగ్వాలను తన అధికారాన్ని తాను వినియోగించి నివారించవలసిందిగా నేడు గ్వాటిమాలా భద్రతా సంఘానికి వ్రాసిన లేఖలో కోరింది.

తక్షణం యుద్ధాన్ని విరమించవలసిందిగా క్రిందటి ఆదివారంనాడు భద్రతా సంఘం చేసిన ఆదేశం ఇంతవరకు పాటించబడనందున వెంటనే, మరొకసారి సమావేశమై సమర్థమైన తగు చర్యలను తీసుకోవలసిందిగా ఈ లేఖలో గ్వాటిమాలా సమితి సంఘానికి విజ్ఞప్తి చేసింది.

గత 48 గంటలలోను తిరుగుబాటుదార్లు భూమార్గాన, ఆకాశంనుంచి, సముద్రంనుంచి కూడా తమ భూభాగంపై దురాక్రమణ చర్యలను కొనసాగిస్తూనే వున్నారనీ, వారు తమ దాడులకు గ్వాటిమాలా సరిహద్దులకు ఆవల దేశాలలోని విమాన, సైనికస్థావరాలను వినియోగించుకుంటున్నారనడానికి కెట్టి సందేహంలేదనీ, తమసైన్యం తన చర్యలను తమ దేశ రక్షణకు, దురాక్రమణదార్లను పారద్రోలడానికి మాత్రమే పరిమితం చేసుకున్నదనీ సమితిలోని గ్వాటిమాలా ప్రతినిధి నేటి రాత్రి స్పష్టత చేశారు.

గ్వాటిమాలాకు హవానా విద్యార్థుల సమర్థన

హవానా (క్యూబా), జూన్ 23—నేడు హవానా విశ్వవిద్యాలయం మైదానంలో విద్యార్థులు గ్వాటిమాలాను బలపరచడానికి సమావేశం జరుపుతూవుండగా ఆ ఆవరణ వెలుపల గస్తీ తిరుగుతున్న ఒక పోలీసు గుండుదెబ్బ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు.

విశ్వవిద్యాలయం ఆవరణనుంచే తుపాకి పేల్చబడినట్టు ఆ పోలీసు తెలియజేశాడు. వెంటనే మరికొందరు పోలీసులు ఆవరణలో ప్రవేశించి, కొందరు విద్యార్థులను అరెస్టుచేసి, గ్వాటిమాలాపై దండయాత్రను నిరసిస్తూ ప్రచురించబడిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

సమావేశంలో వక్తలు గ్వాటిమాలా లోని అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీని, అమెరికా విధానాలను తీవ్రంగా నిరసించారు.

అమెరికాచే తన నౌకల సోదాకు పశ్చిమ జర్మనీ సమ్మతి

గ్వాటిమాలాకు బయలుదేరి వెళ్లే జర్మన్ నౌకలను కొన్నింటిని అమెరికన్ యుద్ధ నౌకలు సోదా చేయడానికి పశ్చిమ జర్మనీ సమ్మతించినట్టు నేడు బాన్‌నుంచి ప్రకటించబడింది.

గ్వాటిమాలాకు ఆయుధాలను చేరవేయబోమని వాగ్దానం చేయవలసిందిగా జర్మన్ నౌకా వాణిజ్య సంస్థలను తమ ప్రభుత్వం కోరిందనీ, ఆ విధంగా వాగ్దానం చేయని జర్మన్ కంపెనీల నౌకలు సోదా చేయబడడానికి తమ ప్రభుత్వానికి కెట్టి అభ్యంతరం లేదని ఒక బాన్ ప్రభుత్వ ప్రతినిధి వివరించాడు.

నార్వే తిరస్కృతి

గ్వాటిమాలాకు ఆయుధాలను చేరవేస్తున్నట్టు అనుమానించబడిన నార్వీజియన్ నౌకలను సోదా చేయడానికి సమ్మతించవలసిందిగా అమెరికా చేసిన విజ్ఞప్తిని నేడు నార్వే ప్రభుత్వం తిరస్కరించింది.

మాన్‌సింగ్ నాయకత్వాన దారికోపిడీలు, బందిపోట్లు సాగిస్తున్న దొంగల ముఠాను పట్టుకోడానికి కాన్పూర్ నుంచి 100 మంది పోలీసులు ఆగ్రాకు పంపించబడినారు.

ఆగ్నేయ ఆసియా రక్షణ వ్యవస్థకు కొలంబో రాజ్యాల తోడ్పాటు ఆవశ్యకత

-కామన్స్‌లో మిస్టర్ ఈడెన్ వివరణ

లండన్, జూన్ 23—

ఆగ్నేయ ఆసియా రక్షణకు ఏదో ఒక రూపంలో ఒక శాశ్వత వ్యవస్థను స్థాపించడమంటూ జరిగితే అది కొలంబో రాజ్యాల సహాయ సహకారాలు లేనిదే సమర్థంగా పని చేయజాలదని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఆంథోనీ ఈడెన్ నేడు కామన్సు సభలో స్పష్టం చేశాడు.

నేడు కామన్సులో విదేశాంగ వ్యవహారాలపై చర్చను ప్రారంభిస్తూ, ఆసియాలోని స్వతంత్రరాజ్యాలు, ముఖ్యంగా కొలంబో రాజ్యాల (ఇండియా, పాకిస్తాన్, లంక, బర్మా, ఇండొనీషియాలు) సహకార సద్భావాలు లేనిదే ఆగ్నేయ ఆసియాలో నిజమైన భద్రత నెలకొనజాలదని ఆయన వివరించాడు.

మిస్టర్ ఈడెన్ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"ఇండో-చైనాలో శాంతి పునస్థాపితమైననాడు ఆగ్నేయ ఆసియా ప్రాంత రక్షణ సందిలో తమ పాత్రను నిర్వహించడానికి ఈ దేశాలన్నీ కూడా తమ సుముఖత్వాన్ని వెల్లడించగలవని నేను విశ్వసిస్తున్నాను అప్పుడు ఈ విషయమై సుస్థిరమైన ఏర్పాటు జరగడానికి అవకాశం ఏర్పడుతుంది.

"జెనీవా సమావేశం ఫలితంగా బ్రిటన్, చైనాల మధ్య సంబంధ బాంధవ్యాలు చక్కబడ్డా యనడానికి కెట్టి సందేహంలేదు.

"ఇండో-చైనాలో లోగడ పతనమైన ఫ్రెంచివారి ప్రబల దుర్గం డియన్‌బియన్ ఫూ రక్షణకు సేనలను పంపడానికి బ్రిటన్ ఎన్నడూ యిష్టపడలేదు. అట్టి చర్య జెనీవా సమావేశం విఫలం కావడానికి, మరొక మహా యుద్ధానికి దారితీయడానికి ఉపకరించ గలదు గనకనే బ్రిటన్ అందుకు యిష్టపడలేదు.

"నేను జెనీవాకు తిరిగి వెళ్ళడం శాంతి సాధన కృషికి దోహదకరం కాగల పక్షంలో తప్పకుండా అక్కడకు తిరిగి వెళ్ళగలను.

కామన్‌వెల్త్ సహకారం

"జెనీవాలో కొరియాపై చర్చలు విఫలం కావడం మిక్కిలి శోచనీయమే.

"కాగా, ఇండో-చైనా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని ఫ్రాన్సు కోరుతున్నది. ఆగ్నేయ ఆసియాలో మనం నిర్వర్తించవలసిన బాధ్యతలు కొన్ని వున్నవి. కనక, జెనీవాలో ఇండో-చైనా సమస్యా పరిష్కారానికై సాగుతున్న చర్చలు తప్పక ఫలప్రదంకావాలని మనం కోరుతున్నాము.

"ఇండో-చైనా సమస్య అతి క్లిష్టమైనది, ఈ సమస్యపై మన కామన్‌వెల్త్‌లోని సభ్య రాజ్యాలతో మనం ఎప్పటికప్పుడు సంప్రతింపులు జరుపుతూనే వున్నాము.

"కామన్‌వెల్త్‌లో సభ్యత్వంగల ఆసియా రాజ్యాలకు జెనీవా సమావేశంలో ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ, ప్రతి పట్టంలోను కూడా వాటితో మనం ఎప్పటికప్పుడు సంప్రతిస్తూ వుండడం అనేక విధాల లాభించిందని చెప్పవచ్చు.

"కనుక, ఏ విధంగా చూసినప్పటికీ, స్వతంత్ర ఆసియా రాజ్యాల, ముఖ్యంగా కొలంబో రాజ్యాల సహకార సద్భావాలు లేనిదే ఆగ్నేయ ఆసియాలో సుస్థిరమైన భద్రత నెలకొనజాలదని నేను ఘంటాపథంగా చెప్పగలను (సభ్యుల హర్షధ్వానాలు).

"కాగా, దురాక్రమణ నుంచి రక్షణకు ఆగ్నేయ ఆసియాకు ఏదో ఒక రూపంలో ఒక వ్యవస్థను నిర్మించడం సాధ్యమనే నేను భావిస్తున్నాను. యూరప్‌లో అట్లాంటిక్ రాజ్యాల పరస్పర రక్షణ సంధివంటి సంధిని ఆగ్నేయ ఆసియాలో కూడా రూపొందించడం సాధ్యమనే నేను ఆశిస్తున్నాను.

"ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ ప్రాంతాలకు రక్షణ ఒడంబడికలు రూపొందించబడాలనే విషయం కొత్తదేమీకాదు. దీనినిగురించి చాలా కాలంగా ప్రచారం జరుగుతున్నది. ఈ ఒడంబడికలు ప్రస్తుత సమస్యల పరిష్కారానికి కాక భావిరక్షణకై ఉద్దేశించబడినవనే సంగతిని మనం గుర్తునందుంచుకోవాలి.

"కనక, ఈ విషయమై వెంటనే కొంత ప్రాథమిక పరిశీలన జరగవలసివున్నది ఆగ్నేయ ఆసియాలో మునుముందు రేకెత్తగల సైనిక అవసరాలను గురించి ఇటీవల వాషింగ్టన్‌లో అయిదు రాజ్యాల సైనిక నాయకులు చర్చలు జరిపి కొన్ని నిర్ణయాలను చేశారు కూడా."

రష్యా ప్రధానితో సంభాషణలకు అవకాశంపట్ల అట్లీ ఆశాభావం

ప్రధాని చర్చిల్, విదేశాంగ మంత్రి ఈడెన్ వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో జరపగల చర్చల ఫలితంగా సోవియెట్ ప్రధాని మిస్టర్ మాలెంకోవ్‌తో ముఖాముఖి సంభాషణలకు ఏదోఒకవిధంగా ఏర్పాటుజరగవచ్చునని ఆశిస్తున్నానని ప్రతికూలపక్ష నాయకుడు మిస్టర్ అట్లీ నేడు కామన్సులో విదేశాంగ వ్యవహారాలపై చర్చ సందర్భంలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

సలహాదారులతో ఐసెన్‌హోవర్ చర్చలు

వాషింగ్టన్, జూన్ 23—ఈ వారాంతంలో బ్రిటిష్ ప్రధాని, విదేశాంగమంత్రి ఇక్కడకు రాగలరు కనక, వారితో సంభాషణలు జరపడానికి ముందు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కాంగ్రెస్ ప్రముఖులతోను, తన ముఖ్య సలహాదారులతోను నేడు మంతనాలు ప్రారంభించాడు.

బ్రిటిష్ నాయకులతో చర్చల సందర్భంలో వివిధ సమస్యలపై అమెరికా అనుసరించే వైఖరిని గురించి ప్రెసిడెంట్ సలహాదారులతో వైట్‌హౌస్‌లో రెండుమూడు రోజులు చర్చలు జరపగలడని తెలుస్తున్నది,

మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ సైనిక కార్యాలయం

సూయజ్ నుంచి సైప్రస్‌కు మార్చబడుతుందట

నికోసియా (సైప్రస్), జూన్ 23—మధ్యప్రాచ్యంలోని బ్రిటిష్ సైనిక ప్రధాన కార్యాలయాన్ని సూయజ్ మండలంనుంచి సైప్రస్‌కు మార్చడానికై సైప్రస్‌లో త్వరితగతిని సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

కార్యాలయం మార్చబడే తేదీ రహస్యంగా వుంచబడినప్పటికీ ఆగస్టు నుంచి తరలింపు కార్యక్రమం ప్రారంభం కాగలదని భావించబడుతున్నది.

సూయజ్‌మండలం నుంచి వచ్చే దళాలకు చోటు యివ్వడం నిమిత్తం సైప్రస్ గారిజన్ ప్రధాన కార్యాలయం నికోసియాకు మూడు మైళ్ళదూరంలో గల ఒక ప్రాంతానికి మార్చబడుతున్నది. అక్కడ గుడారాలు, గుడిసెలు త్వరితగతిని నిర్మిస్తున్నారు.

సోవియట్ సైనిక బలం

బ్రిటన్ అంచనా

లండన్, జూన్ 22—యూరప్, పశ్చిమ రష్యాలలో సోవియెట్ రష్యాకు దాదాపు 82 డివిజన్‌ల సైన్యం వున్నట్లు నేడు కామన్సు సభలో రక్షణ శాఖ ఉప మంత్రి మిస్టర్ నైజెల్ బిర్చ్ ప్రకటించాడు.

రష్యాకు మొత్తం 175 డివిజన్‌ల సైన్యం వున్నదని, ప్రభుత్వం సైనిక సమీకరణకు పూనుకొంటే సరిగా ఒక నెలలో ఇంతకు రెట్టింపు సైన్యాన్ని తయారులో వుంచగలదని కూడా ఆయన అన్నాడు.

రష్యాతో బ్రిటన్ సంబంధాలు

అభివృద్ధికి పాటుపడగలమని చర్చిల్ ప్రకటన

లండన్, జూన్ 22—సోవియెట్ ప్రభుత్వంతో తమ సంబంధాలను అభివృద్ధి పరచడానికి బ్రిటన్ ప్రయత్న లోపంచెయ్యదని, అయితే, రష్యా కూడా బ్రిటన్‌వలె సహకారం చూపవలసిన అవసరం కూడా వుంటుందని బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు కామన్సు సభలో ప్రకటించాడు.

కలకత్తాలో ఫ్రెంచి విమానం సోదా

ఒక బంగీలో విమానం విడి భాగాలు దొరికినవట

కలకత్తా, జూన్ 23—ఇటీవల ఇక్కడ సోదా చేయబడిన ఫ్రెంచి విమానంలో, విమానం సరకుల జాబితాలో చేర్చబడనందువల్ల కస్టమ్సు అధికారులు స్వాధీనం చేసుకొన్న 20 బంగీలలో పన్నెండింటిని నేడు పగులగొట్టగా వాటిలో విమానం విడిభాగాలు దొరికినట్లు తెలుస్తున్నది. తక్కిన బంగీలు రేపు విప్పబడుతవి.

84మంది ప్రయాణీకులు కల ఈ విమానం ఫ్రాన్సులోని టౌలౌన్‌నుంచి ఇండో-చైనాకు వెళుతూ మార్గమధ్యంలో కలకత్తా చేరినదని, కస్టమ్సు అధికారులు 36 గంటలసేపు- గత గురు, శనివారాలు విమానాన్ని గట్టిగా సోదా చేసి ఆ మీదనే పోనిచ్చారని ఈ వరకే ప్రకటించబడిన విషయం పాఠకులకు విదితమే.

వైద్య పరిశోధనకు రెండు బహుమతులు

న్యూఢిల్లీ, జూన్ 23—1953 లో ఇండియాలో వైద్యశాఖ పరిశోధకులు ప్రకటించిన వాటిలో ఉత్తమమైన వాటికి రెండింటికి దాదాపు 300 రూపాయలు కిమ్మత్తు చేయగల రెండు బహుమతుల నివ్వడానికి భారతీయ వైద్య పరిశోధక మండలి నిర్ణయించింది. వచ్చేవారం నుంచి బహుమతుల సంఖ్య అరింటివరకు పెంచబడుతుంది.

జపాన్‌లోని అమెరికా సేనలు

అక్టోబర్‌లో కొన్నింటి ఉపసంహరణ

టోకియో, జూన్ 23—జపాన్ ఉత్తర దీవి హక్కాయిడోలోని అమెరికన్ పదాతి సేనలు వచ్చే అక్టోబర్‌నుంచి ఉపసంహరించబడుతవని, జులై ఒకటవతేదీనుంచి వాటిస్థానే జాపనీస్ స్వయం రక్షక దళాలు నియమించబడుతవని అభిజ్ఞవర్గాల ద్వారా నేడు ఇక్కడ తెలియవచ్చింది.

జపాన్‌నుంచి అమెరికన్ భూతల సైన్యాలను క్రమంగా తరలించే కార్యక్రమంలో ఇది మొదటి మెట్టుమని చెప్పబడుతున్నది. జపాన్‌లోని అమెరికా నౌకా వైమానిక స్థావరాలు మరికొంతకాలం యథాతథంగా వుంచబడగలవని కూడా తెలుస్తున్నది.

జపాన్‌లో కుంభవృష్టి

టోకియో, జూన్ 23— మధ్యజపాన్‌లో ఒసాకాకు దక్షిణంగా వున్నప్రాంతంలో కుంభవృష్టి మూలాన అనేక వేల యిళ్ళు కూలిపోయిన కారణంగా 36మంది మరణించారని, ఏడుగురి జాడ తెలియలేదని ఇక్కడకు వార్త వచ్చింది. ఒక్క టోకియో ప్రాంతంలోనే 3000 గృహాలు ధ్వంసమైనవట. చేపలు పట్టడానికై వెళ్ళిన 100చిన్నపడవల జాడ తెలియలేదని కూడా వార్త వచ్చింది.

ఆడ గూండా

లాహోర్, జూన్ 23—లయల్‌పూర్ వాస్తవ్యురాలైన సకినా అనే పేరుగల స్త్రీని పంజాబ్ గూండా చట్టం క్రింద "ప్రమాదకరమైన గూండా" గా ప్రభుత్వం ప్రకటించింది. 10,000 రూపాయల సెక్యూరిటీ కట్టవలసిందిగా కూడా ఆమెను కోరింది.

ప్రమాదకరమైన గూండాగా ప్రకటించబడడానికి ఈ రాష్ట్రంలో స్త్రీలలో ఈమె రెండవది.

"ప్రపంచ 'కుబేర్ల'లో నన్ను జతపరచకండి"

ఆగాఖాన్ ప్రకటన

లండన్, జూన్ 22—ప్రపంచ "కుబేరుల"లో తనకు ఆరవస్థానం కాదు గదా ఆరువందల స్థానం కూడా లేదని, ఆగాఖాన్ నేడు ఇక్కడ తొలిసారిగా టెలివిజన్ గోష్ఠి జరుపుతూ పేర్కొన్నాడు. అంతటి ఐశ్వర్యం కలిగివుండడం చాలా పెద్ద అగౌరవంగా తాను ఎంచుతున్నానని కూడా అన్నాడు.

ఆగాఖాన్ ప్రపంచ అగ్ర ఐశ్వర్యవంతులలో ఆరవవానిగా పరిగణించ బడుతున్న విషయం పాఠకులకు విదితమే.

ఆగాఖాన్ బి బి సి. వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ జాతి విభజనకు తాను తీవ్ర ప్రతికూలుణ్ణని అన్నాడు.

భారతదేశ విభజనను ఆయన సమర్థించి దేశం ఏక ఖండంగా వున్నప్పుడు ముస్లిములు, హిందువులు తమ తమ సిద్ధాంతాలలో కలిసిమెలసి వ్యవహరించలేకపోయినారని, దేశవిభజనా నంతరం అది సాధ్యమైనదని, ఇక ఇప్పుడు ఇండియా, పాకిస్తాన్‌లు పురోగమించగలవని ఆయన అన్నాడు.

బి. బి. సి కి పోటీ

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌కు పోటీగా బ్రిటన్‌లో వ్యాపారవర్ధకపు టెలివిజన్ స్టేషన్‌లు నిర్వహించడానికి ప్రభుత్వంచే ప్రతిపాదించబడిన బిల్లు నేడు కామన్సు సభలో 291-265 వోట్లతో నెగ్గింది. ఈ బిల్లుపై కొంతకాలంగా వాదోపవాదాలుతీవ్రంగా జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

వచ్చే రెండు సంవత్సరాలలోను మధ్యప్రదేశ్‌లోని ప్రసూతి చికిత్సాలయాలకు 6 లక్షల రూపాయలు ఖరీదు చేయగల యంత్ర సామగ్రి ప్రపంచ ఆరోగ్య సంస్థ బాలబాలికల సంరక్షణ నిధి నుంచి లభించబడుతుంది.

ఉబ్బసమా?
దీనిని వాడండి
కురజాల్
ద్రావకంగాగాని, బిళ్లలుగాగాని
అతి శ్రేష్ఠమైన గుణమిచ్చును
కెమిస్టు లందరివద్దను దొరకును
BANGALORE

SCREEN
(The most popular English Film News Paper.)
ఈ వారం సంచికలో
భారతీయ చిత్రాలవల్ల బాలబాలికల మానసికముపై కలిగే పరిణామము—సర్ క్లిఫోర్డు ఎం. అగర్‌వాలా, ఫిలిం సెన్సారు సెంట్రల్ బోర్డు మాజీ చెయిర్మన్, ఢిల్లీ బిడ్డ తల్లులు ఫిలిములమీద గావించిన ప్రచారమును ఖండించారు.
• • •
ఫిలింలలో పనిచేసే వారికి కొత్తగా అంటుకున్న "అనమోర్బియా" అనే వ్యాధి—మా లండన్ విలేకరి.
• • •
విద్యాసుల ఆస్తి దగ్ధం ఫిలిములకు వర్తింప చేయుటం—మా పాకిస్తాన్ విలేకరి.
• • •
ఢిల్లీకి ఫిలిం తారల ఆహ్వానం—సంగీత నాటక అకడమీకి స్థానులు. చిత్రాలు-ముఖపత్రం మీద మీనాకుమారి చిత్రం—వినాయ్, శశికళా.
ఖరీదు ప్రతి 1 కి నాలుగు అణాలు.
పాఠకులు తమ కాపీలకు లోకల్ ఏజంట్లవద్ద ఆర్డరు యివ్వండి. లేదా మాకు వ్రాయండి.
సర్క్యులేషన్ మేనేజరు:
"స్క్రీన్"
న్యూస్ పేపర్ హౌస్, సాసూన్‌డాక్, కొలాబా, బొంబాయి-5.

ఎగబాకుతున్న ఈ వక్రరేఖను ఏ నిగూఢ రహస్యమూ మరుగుపరచడం లేదు

అది కేవలం 6 ముఖ్య హేతువులు గల విషయం
1. సాధారణంగా భారతీయ మరియు బ్రిటిష్ ప్రమాణ పద్ధతులకు అనుగుణమైనవి.
2. పూర్తిగా కప్పబడిన మోటార్లు.
3. ధ్వనిచేయని పంకాలు; రెండు కొనల వద్దను బాల్ బేరింగుల అమర్పుకలవి.
4. పూర్తిగా ఒకదానిస్థానే మరొకటి అమర్చదగిన భాగాలు; శ్రేష్ఠమైన సామగ్రితో తయారైనవి.
5. ఉత్పత్తిలో ప్రతిదశలోను శ్రేష్ఠత విషయమై తీవ్రమైన శోధన.
6. కేంద్ర, రాష్ట్రీయ ప్రభుత్వాలకు సరఫరాదారులు.
కాస్సెల్స్ ఆనంద్, లకి, ఆజాద్ పంకాలు
టూచ్ బెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్. పో. బా. 1430, ఢిల్లీ
దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు:
గార్డన్ వుడ్‌రాఫ్ అండ్ కో. (మద్రాస్) లిమిటెడ్.
పో. ఆ. బాక్సు నెం. 42 - మద్రాసు-1 - ఫోన్: 2978 (3 లైన్లు)

పూర్ణగ్రస్త సూర్యగ్రహణం

కురుక్షేత్రానికి 5 లక్షలమంది యాత్రికులు రానున్నారట

న్యూఢిల్లీ, జూన్ 22 — ఈ నెల 30 వ తేదీన సంభవించే పూర్ణగ్రస్త సూర్యగ్రహణం సందర్భంలో కురుక్షేత్రంలోని సన్యహేత్ సరోవరంలో గ్రస్త మోక్ష స్నానాలకోసం ఐదు లక్షలమంది యాత్రికులు రానున్నారని తెలుస్తున్నది.

రైళ్ళమీద రెండున్నర లక్షలమంది రానున్నారనే అంచనాతో నార్దరన్ రైల్వే అధికారులు రైళ్ల ఏర్పాటు చేశారు

సూర్యగ్రహణ సమయంలో దేశంలోని పుణ్య తీర్థాలన్నీ కురుక్షేత్రంలోని రెండు సరోవరాలను చేరుతాయని పురాణ గాథ.

కురుక్షేత్రం స్టేషన్‌లో తగు సౌకర్యాలు చేయడం కోసం రైల్వే అధికారులు మూడు లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు.

శాస్త్రజ్ఞుల పరిశీలన

జూన్ 30 వ తేదీన జోధ్‌పూర్ ప్రాంతంలో కనిపించే పూర్ణగ్రస్త సూర్యగ్రహణం సందర్భంలో ప్రత్యేక పరిశీలనలు జరపడానికి ఇండియా ప్రభుత్వ వాతావరణ పరిశీలన శాఖ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. 1898 జనవరి తరువాత ఇండియాలో పూర్ణగ్రస్త సూర్యగ్రహణం కన్పించడం ఇదే మొదటిసారి. ఈ గ్రహణాన్ని న్యూఢిల్లీ నుంచి ఆ రోజు సాయంత్రం 6-30 గంటలకు చూడవచ్చును.

రాజస్థాన్ ఎడారి ప్రాంతంలోని ఫాలోడి అనే చిన్న గ్రామంలో తాత్కాలిక పరిశోధన కేంద్రం ఒకటి ఏర్పాటుచేయబడింది. వాయవ్య ఇండియాలోని ఇతర ప్రాంతాలలో కూడా ఈ గ్రహణం కన్పించినప్పటికీ, ఫాలోడీలో సూర్యాస్తమయానికి 7 నిముషాల ముందర సంపూర్ణ సూర్యగ్రహణం 35 సెకండ్ల పాటు పూర్తిగా కన్పిస్తుంది.

ఇండియా ప్రభుత్వ వాతావరణ పరిశోధన శాఖకు చెందిన 14 మంది ప్రవీణులు అప్పుడే ఫాలోడీకి పంపబడ్డారు. అనేక మంది శాస్త్రజ్ఞులు, ఖగోళశాస్త్రజ్ఞులు గ్రహణం సమయానికి అక్కడికి వెడతారు. వారందరూ ఇట్లుగా ఏర్పడి భూమిలోని అయస్కాంత క్షేత్రంలో కలిగే మార్పులనుగురించి, వాయువులోని విద్యుద్వ్యాహకశక్తినిగురించి, వాతావరణంలో కలిగే మార్పులను గురించి, మేఘాల కదలిక, గాలివేగం మొదలైనవాటిని పరిశీలిస్తారు.

ఫాలోడీలోని ప్రభుత్వభవనం (హైస్కూలు భవనం) పైన అతి శక్తిమంతమైన దూరదర్శిని యంత్రాలు, కెమేరా, తదితర అవసర పరికరాలు ఏర్పాటు చేయబడ్డాయి.

మిత్రరాజ్యసమితిలో కాశ్మీర్ సమస్య

ఉపసంహరించుకోనందుకు శ్రీ ఛటర్జీ విమర్శ

ఇండోర్, జూన్ 22—నేడు డాక్టర్ శ్యామప్రసాద ముఖర్జీ స్మారకదినసందర్భంగా జరిగిన బహిరంగసభలో అఖిల భారత హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వం మిత్ర రాజ్యసమితినుంచి కాశ్మీర్ సమస్యను ఉపసంహరించనందుకు విచారం ప్రకటించారు.

జమ్మూ-కాశ్మీర్ రాజ్యాంగనిర్మాణ సభ ఏకగ్రీవంగా ఇండియన్ యూనియన్ ప్రవేశాన్ని ఆమోదించింది గనుక ఇక మిత్రరాజ్యసమితి ప్రసక్తే లేదన్నారు

యూనియన్ ప్రవేశ సమస్య ఇంతటితో ముగిసిందని ప్రధాని ఒకప్పుడు కూడా అన్నాడని, డాక్టర్ ముఖర్జీ వివిధ రంగాలలో చేసిన సేవను శ్రీ ఛటర్జీ వివరించి, ఆయన ఆత్మార్పణం, 10 వేల మంది అరెస్టు జరిగి వుండకపోతే కాశ్మీర్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు 49 వ రాష్ట్రంగాగాని, పాకిస్తాన్‌లో భాగంగా గాని అయివుండేదని అన్నారు.

కలకత్తాలో బహిరంగసభ

కలకత్తా, జూన్ 22—కలకత్తాలో నేడు వివిధ సంస్థలు డాక్టర్ ముఖర్జీ స్మారక సభలు జరిపాయి

ఉదయం శ్మశానంలో ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు వుంచబడ్డాయి. సాయంకాలం అశుతోష్ కాలేజి హాలులో గవర్నర్ డాక్టర్ హెచ్. సి. ముఖర్జీ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

పార్లమెంటరీ సర్వీసు

వివరాల నిర్ణయానికై కమిటీ నియామకం

శ్రీనగర్, జూన్ 21—కేంద్ర, రాష్ట్ర శాసనసభల కార్యదర్శుల సమావేశం నేడు ఏడుగురు సభ్యులతో ఒక కమిటీ నియమించింది. ఇండియన్ పార్లమెంటరీ సర్వీసును యేర్పాటుచేసే ప్రణాళిక వివరాలను ఈ కమిటీ రూపొందిస్తుంది. సమావేశం వచ్చేసారి జరిగే నాటికి ఈ కమిటీ తన నివేదికను అందజేస్తుంది.

లోకసభ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎన్. కౌల్ నేటి సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శాసనసభల కార్యదర్శుల కర్తవ్యం గురించి నొక్కి-వక్కాణించారు.

జాతీయ యువజన సైనిక దళాల శిక్షణ కార్యక్రమం యావత్తు దేశం మొత్తంపై ఒకే ప్రమాణాన్ని అనుసరించి వుండేటట్లు చేయుటకు దానికి సైనిక, నౌకా, విమానశాఖ లన్నింటి లోను యేర్పాటు చెయ్యబడ్డ పునశ్చరణ తరగతులు పూర్తి అయినాయి.

సిగరెట్ పొగాకు పరిశోధన కేంద్రం

మైసూరులో స్థాపనకు వచ్చే నెలలో చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 23— మద్రాసులో జులై 10 వ తారీఖున జరిగే భారతీయ కేంద్రపొగాకు సంఘ సమావేశంలో మైసూరు రాష్ట్రంలో సిగరెట్టు పొగాకు పరిశోధన కేంద్రాన్ని నెలకొల్పడానికి, పొగాకు తుక్కు నుంచి నికోటిన్‌ను విడదీయడానికి యంత్ర పరికరాలను ఏర్పాటు చేయడంకోసం చర్చలు జరుగుతాయి.

కేంద్రప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ అడిషనల్ సెక్రటరీ శ్రీ కె. ఆర్ దామ్లే ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆ సమావేశంలో కార్యక్రమ నిర్వహణ వ్యవహారాలను గురించి కూడా చర్చలు జరుగుతాయి.

పార్లమెంటు సభ్యులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, పొగాకు ఉత్పత్తిదారులు, వ్యాపారులు ఆ సమావేశంలో పాల్గొంటారు జులై 8, 9 తేదీలలో వివిధ ఉప సంఘాల సమావేశాలు జరుగుతాయి.

42½ కోట్ల గజాల బట్ట ఎగుమతి

1954 మొదటి ఆరు మాసాలలో

బొంబాయి, జూన్ 22 — 1954 జనవరి, జూన్ 15 వ తేదీ మధ్య కాలంలో ఇండియా నుంచి 42.4 కోట్ల గజాల బట్ట విదేశాలకు ఎగుమతి చేయబడినట్టు అధికార సంఖ్యలను బట్టి తెలుస్తున్నది.

ఈ ఏడాదిలో 100 కోట్ల గజాల బట్టను ఎగుమతి చెయ్యాలన్న లక్ష్యం సిద్ధించే అవకాశం కనిపించడం లేదని అభిజ్ఞవర్గాలవారంటున్నారు మొదటి ఆరు మాసాలలో నూ ఎగుమతి చెయ్యాలనుకొన్న బట్ట 46 కోట్ల గజాలు కాగా ఎగుమతి చెయ్యబడింది 42.4 కోట్ల గజాలు మాత్రం. 1953 లో జనవరి, జూన్ మధ్య కాలంలో ఎగుమతి చెయ్యబడ్డ బట్ట సుమారు 32 కోట్ల గజాలు.

ఈ సంవత్సరం మొదటి ఆరు మాసాలలోను ముతకబట్ట ఎగుమతి చాల పడిపోయింది ఇందుకు కారణం దీనిపై విధించబడ్డ నూటికి 10 వంతుల ఎగుమతి పన్ను రద్దు చేయబడగలదనే ఆశతో వర్తకులు దానిని ఆపేపెట్టి వుంచడమే నని భావించబడుతున్నది. ప్రభుత్వపు ఎగుమతి పన్నుల విధానం స్థిరంగా లేకపోవడంవల్ల వ్యాపార రంగంలో అస్థిమితం ఏర్పడిందని చెప్పబడుతున్నది.

ఈ అర్ధ సంవత్సరంలో ఎగుమతి అయిన బట్టలో 26.93 కోట్ల గజాలు మీడియం రకం, 9.78 కోట్ల గజాలు ముతకరకం, 4.58 కోట్ల గజాలు ఫైన్, 1.09 కోట్ల గజాలు సూపర్ ఫైన్ రకాలు.

సహకారోద్యోగులకు శిక్షణ కేంద్రం

మద్రాసులో స్థాపనకు నిర్ణయం

మద్రాసు, జూన్ 22 — దక్షిణ ప్రాంతానికి మద్రాసులో రీజియనల్ సహకారశిక్షణ కేంద్రాన్ని స్థాపించాలని నిశ్చయించబడింది. దక్షిణ ప్రాంతంలో ఆంధ్ర, హైదరాబాద్, మద్రాసు, తిరువాన్కూరు-కొచ్చిన్, మైసూరు, కూర్గు రాష్ట్రాలు చేరివున్నాయి జులై 5 వ తేదీన ఆ కేంద్రం ప్రారంభింపబడుతుంది.

సహకార సంస్థలలో సుశిక్షితులైన ఉద్యోగులు లేకపోవడంవల్లనే ముఖ్యంగా సహకారోద్యమాభివృద్ధి కుంటుపడిందని ప్లానింగ్ కమిషన్‌వారు సూచించారు. దీనిని అనుసరించియే శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి.

ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం వారిచే నియమించబడిన కమిటీవారు నాలుగు రీజియనల్ శిక్షణ కేంద్రాలను స్థాపించాలని సూచించారు.

సహకార సంస్థలలోని ఉన్నతోద్యోగులకు పూనాలోని కో-ఆపరేటివ్ కాలేజిలో శిక్షణ ఇవ్వాలని వారు నిర్ణయించారు.

మధ్య తరగతికి చెందిన సహకారోద్యోగులకు శిక్షణ ఇచ్చే నిమిత్తం దేశాన్ని నాలుగు భాగాలుగా విభజించి నాలుగు రీజియనల్ శిక్షణ కేంద్రాలు నెలకొల్పాలని వారు నిశ్చయించారు.

ఆడిటర్లు, సూపర్‌వైజర్లు, గుమస్తాలు మున్నగు సబార్డినేట్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వాలే తగు సౌకర్యాలు కలుగజేయవలసివుంది,

ఉన్నత, మధ్యతరగతులకు చెందిన ఉద్యోగులకు శిక్షణ గరపడానికి నెలకొల్పబడబోయే కేంద్రాల నిర్వహణ విషయంలో ఆర్థిక బాధ్యతలను రిజర్వు బ్యాంకివారు వహిస్తారు.

మద్రాసులోని శిక్షణ కేంద్రం రీజియనల్ కమిటీవారి అజమాయిషీకింద వుంటుంది. ఆ కమిటీలో ఒక విద్యావేత్త, ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాల రిజిస్ట్రార్లు, మద్రాసు రాష్ట్రానికి చెందిన ఒక అనధికార సహకారోద్యమ కార్యకర్త, రిజర్వుబ్యాంకికి చెందిన వ్యవసాయ పరపతి శాఖ ప్రధానోద్యోగి వుంటారు. ప్రిన్సిపాల్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

మద్రాసు సహకారశాఖ డిప్యూటీ రిజిస్ట్రార్ శిక్షణ కేంద్రానికి ప్రిన్సిపాల్‌గా నియమించబడ్డారు.

ప్రముఖ సహకార సంస్థలకు చెందిన అక్కౌంటెంట్లకు, సూపరింటెండెంట్లకు, మేనేజర్లకు కార్యదర్శులకు, అసిస్టెంటు కార్యదర్శులకు ఈ కేంద్రంలో శిక్షణ యివ్వబడుతుంది అంతేగాక, కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్‌కు చెందిన డిపార్టుమెంటల్ ఆఫీసర్లకు కూడా శిక్షణ ఇవ్వబడుతుంది.



20 వ తేదీన విశాఖపట్నంలో విశాఖపట్నం రైఫిల్ క్లబ్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఆంధ్ర గవర్నర్ శ్రీ సి. ఎమ్. త్రివేది

నెల్లూరులో థర్మల్ స్టేషన్ నిర్మాణ పథకం

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ఆంధ్ర ప్రభుత్వం సూచన

("ఆంధ్రప్రభ" కార్యాలయం నుంచి) కర్నూలు, జూన్ 23— నెల్లూరులో థర్మల్ స్టేషన్ నిర్మాణ పథకాన్ని ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సిఫారసు చేస్తున్నది.

తుంగభద్ర, మాచ్‌ఖండ్ ప్రాజెక్టుల విద్యుచ్ఛక్తి సప్లయి ప్రారంభం కావడంతో రాయలసీమ, కోస్తా ఆంధ్రదేశంలో అనేక చిన్న చిన్న డీజిల్ ఇంజను స్టేషనులను మూసివేయడం జరిగినప్పటికీ కూడా నెల్లూరులో కొత్తగా థర్మల్ స్టేషన్ ఏర్పాటు కావడమే కాక ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడలలో వున్న పెద్ద స్టీము స్టేషనులను కూడా యథాతథంగా వుంచడం అవసరమని చెప్పబడుతున్నది దీనికి రెండు కారణాలు చెప్పబడుతున్నవి (1) జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గినప్పుడు థర్మల్ స్టేషన్ల సహాయం తీసుకొనడం అవసరం కాగలదు (2) దూర ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి జరుగుతున్నప్పుడు మధ్యలో కొన్ని స్టేషన్లు అవసరం కాగలవు అయితే, ముందుగా తుంగభద్ర, మాచ్‌ఖండ్ లనుంచి, ఆ తరువాత నందికొండ, సీలేరులనుంచి విద్యుచ్ఛక్తి విరివిగా సప్లయి అయినప్పుడు, పెద్ద థర్మల్ స్టేషన్‌లను కూడా మూసివుంచడం జరుగుతుందని తెలుస్తున్నది.

తుంగభద్ర-మాచ్‌ఖండ్

తుంగభద్ర ప్రాజెక్టునుంచి విద్యుచ్ఛక్తి సప్లయి 1956 జూన్‌నుంచి ప్రారంభం కాగలదని తలంచబడుతున్నది ఒక్కొక్కదానికి తొమ్మిదివేల కిలోవాట్ల శక్తిగల జెనరేటర్లు సొర్గింటిని రెండు జతలుగా ఒకదానిని ఆనకట్ట ప్రాంతంలోను, మరొకదానిని హాస్పేట మీద ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతానికి రెండేసి జెనరేటర్లను రెండుజతలుగామాత్రమే ఏర్పాటు చేస్తున్నారు.

తుంగభద్ర విద్యుచ్ఛక్తిలో నూటికి 80 వంతులు ఆంధ్ర రాష్ట్రానికి వస్తుంది. అంటే దాదాపు 20 కిలోవాట్లు ఆంధ్ర రాష్ట్రానికి చెందుతుంది.

తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతంలో ట్రాన్స్‌మిషన్ తీగల ఏర్పాటు చురుకుగా సాగిపోతున్నది కూడా. అన్ని లింకులలోను పని 1955 మార్చి నాటికి పూర్తి కాగలదని ఇంజనీర్లు భావిస్తున్నారు. గుత్తి-గుంతకలు, గుత్తి-కర్నూలు, ద్రోణాచలం-నంద్యాల, గుత్తి-తాడిపత్రి-కడప, కడప - రాజంపేట-కోడూరు, బళ్ళారి ఆలూరు-ఆదోని-కర్నూలు సెక్షన్లలో పని జరుగుతున్నది. గుత్తి, కర్నూలు, గుంతకల్లు, నంద్యాల, తాడిపత్రి, కడప, రాజంపేట, కోడూరు, ద్రోణాచలం, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, రాయదుర్గం సబ్-స్టేషన్‌లు నెలకొల్పబడుతున్నవి. మెషినరీ ఏర్పాటుతోసహా ఈ పని యావత్తు ఈ ఏడాది డిసెంబరుకు పూర్తి కాగలదని తలంచబడుతున్నది

తుంగభద్ర ప్రాజెక్టుకు ఉద్దేశించబడిన మూడు జెనరేటర్లు వచ్చే ఏడాది ప్రారంభంలో స్విట్జర్లాండునుంచి రాగలవు కూడా.

మాచ్‌ఖండ్‌లో మొదటి జనరేటర్ 1955 జూన్‌నుంచి పనిచేస్తుంది ఒక్కొక్క దానికి 17 వేల కిలోవాట్ల శక్తిగల మూడు జెనరేటర్లను ఏర్పాటు చేస్తున్నారు ఇవి ఉత్పత్తి చేయగల 51 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిలోను నూటికి 75 వంతులు ఆంధ్రకు, మిగిలినది ఒరిస్సాకు చెందుతుంది. 1955 ఆఖరుకు ఆంధ్రరాష్ట్రానికి మాచ్‌ఖండ్ నుంచి మొత్తం 3,500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి లభిస్తుంది.

మాచ్‌ఖండ్ ప్రాజెక్టులో మొత్తం ఆరు జెనరేటర్లు ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు ఇప్పుడు ఏర్పాటు చేస్తున్న మూడు కాక మిగిలిన మూడింటిని జాలాపుట్ ఆనకట్ట పూర్తి అయిన తరువాత 1956 ఆఖరుకు నెలకొల్పుతారు

మాచ్‌ఖండ్ నుంచి విద్యుచ్ఛక్తి సప్లయి తీగెల ఏర్పాటు దాదాపు పూర్తి అయినది మాచ్‌ఖండ్ నుంచి విజయవాడకు 300 మైళ్ల పొడవున తీగెలువేసి, సబ్-స్టేషన్‌లను కూడా ఏర్పాటు చేశారు. పోతే ఒంగోలు-విజయవాడ మధ్య నూరుమైళ్ళలోను తీగెలు వేస్తున్నారు. 1955 జూన్‌నుంచి వీటికి విద్యుచ్ఛక్తిని సప్లయి చేస్తారు.

మద్రాసు, మైసూరులనుంచి సప్లయిలు

రాయలసీమలో వాడకానికిగాను మద్రాసు మైసూరులనుంచి అదనంగా విద్యుచ్ఛక్తి కావాలని ఆంధ్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్టు ఎలక్ట్రికల్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వి ఆర్. సోమయాజులుగారు నేడిక్కడ చెప్పారు జోగ్ స్టేషన్ నుంచి అదనంగా రెండున్నర వేల కిలోవాట్లు కావాలని మైసూరు ప్రభుత్వాన్ని, మెట్టూరు నుంచి మూడువేల కిలోవాట్లు కావాలని మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారట. ఆంధ్రరాష్ట్రానికి ప్రస్తుతం మైసూరు నుంచి రెండు వేల కిలోవాట్లు, మద్రాసు నుంచి నాలుగు వేల కిలోవాట్లు సప్లయి అవుతున్నది. మద్రాసు నుంచి సప్లయి చేస్తున్న విద్యుచ్ఛక్తిని పూర్తిగా చిత్తూరు జిల్లాలో వాడుకుంటున్నారు.

ఈ రాష్ట్రాల ప్రతినిధులు ఈ నెలాఖరుకు బెంగుళూరులో సమావేశమైనప్పుడు అదనపు సప్లయిలను గురించి చర్చించుకొనగలరని తెలుస్తున్నది. ఆంధ్ర విద్యుచ్ఛక్తిశాఖ అధికారులు తాము చేస్తున్న ప్రయత్నాలు ఫలించగలవని నమ్ముతున్నారు కూడా.

కమ్యూనిటీ ప్రాజెక్టులు

ఆంధ్రరాష్ట్రంలోని నాలుగు కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలోను విద్యుచ్ఛక్తి సప్లయి ప్రణాళికలకు కోటి రూపాయలు గ్రాంటు కావాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్టుగా కూడా శ్రీ సోమయాజులుగారు చెప్పారు వ్యవసాయపు పనులకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయడానికి ఈ ప్రణాళికలు ఉద్దేశించబడినవి కూడా.

శ్రీ పి. రామస్వామిచెట్టిగారి మృతిపట్ల సంతాపం

మద్రాసు, జూన్ 23—త్యాగరాయచెట్టి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్రెసిడెంటు శ్రీ పి. రామస్వామిచెట్టిగారి అకాల మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ సర్ త్యాగరాయ కాలేజీ అధ్యాపకవర్గం వారు, విద్యార్థులు నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించారు. నార్త్ మద్రాసులో కాలేజీ విద్యాభివృద్ధికి, ముఖ్యంగా సర్ త్యాగరాయ కాలేజీ అభివృద్ధికి ఆయన సల్పిన కృషిని ప్రశంసించారు కాలేజి నేడు ఆయన మృతి పట్ల సంతాప సూచకంగా మూసివేయబడింది.

(8 వ కాలం తరువాయి)

స్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 జయవైచిత్రి-తాళకల్పన: ప్రసంగం, వింజమూరి వరదరాజయ్యంగార్; 9-15 విజయవాడ వలె, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీనుండి రిలే); 11-0 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 వి ఎస్. లక్ష్మీనారాయణ్ (గా); 7-45 సూర్జహాన్ బేగం (పు); 8-0 (ఆం. హిం. వా); 8-30 మంజూర్ అహమ్మద్‌ఖాన్ (పు); 8-45 సూర్జహాన్ బేగమ్ (గీ); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 ఎ కె కమలమ్మాళ్ (గా); 1-30 (రి); 1-50 (తె వా); సాయంత్రం 5-30 (రి); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-జానపదగేయ గోష్ఠి; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-ఇజ్జత్: కథానిక – యెంకిపాట; విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు; 8-15 సూర్జహాన్ బేగమ్ (పు); 8-30 మంజూర్ అహమ్మద్‌ఖాన్ (పు గీ); 8-45 సూర్జహాన్ బేగమ్ (పు); 9-0 (ఆం. ఉ. వా); 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-0 ప్రసార సమాప్తి.

ఆంధ్రుల కళా సంపదలు

విశాఖ చిత్ర కళా ప్రదర్శనంలో గవర్నర్ త్రివేది ప్రశంస

విశాఖపట్నం, జూన్ 22 — ఆంధ్రరాష్ట్రపు ప్రథమ చిత్రకళా ప్రదర్శనానికి గవర్నర్ శ్రీ సి. యం త్రివేది నేడిచ్చట ప్రారంభోత్సవం చేశారు. టౌనుహాలువద్ద చక్కగా అలంకరించిన పందిరిలో వందలాది స్త్రీ, పురుషులు ఆసీనులైనారు కుమారి మాయి, కామేశ్వరులు ప్రార్థనగీతం పాడిన అనంతరం విశాఖ చిత్రకళాసంస్థ అధ్యక్షుడు శ్రీ పి. హెచ్ గుప్తా (బారిష్టరు) గారు తన ప్రారంభవచనాలు చెప్పారు సంఘం కార్యదర్శి శ్రీ పి. కృష్ణమూర్తి గవర్నర్ త్రివేదికి స్వాగతం చెప్పారు ఆంధ్రదేశంలో దేశం అంతకీ చెందిన మొదటి చిత్రకళా ప్రదర్శనం యిదేనని దీనితరువాత ఆంధ్రజాతికంతకు ఒక చిత్రకళాశాల, చిత్రకళా భాండాగారం స్థాపించనున్నామనీ ఆయన తెలిపారు.

తరువాత గవర్నర్ శ్రీ త్రివేదిగారు మాట్లాడుతూ, చిత్రకళా ప్రదర్శనాలద్వారా మారుమూలలనున్న చిత్రకారులు రచించిన చిత్రాలు బయటకుతెచ్చి వాటిని ప్రజలకు చూపించడం, తద్వారా ప్రజలకు కళలందు అభిరుచి కలిగించడమేకాక చిత్రకారుని ప్రతిభ దేశంలో వ్యాపింపచేసి అతనిని గౌరవించడం జరుగుతుందన్నారు.

ఈ విశాఖ చిత్రకళాపరిషత్ ఒక ఆర్టు గాలరీని, ఆర్టు లైబ్రరీని సాపించగలదని చెప్పినందుకు తనకు చాల సంతోషం అయిందన్నారు. అయితే ఆంధ్రరాష్ట్రంలో ఆర్టు స్కూలు ఏదీ లేనందున ప్రభుత్వంగాని, డబ్బున్న ఔదార్యవంతులుగాని ఆర్టు స్కూలు స్థాపించటానికి ప్రయత్నించటం చాల అవసరం అన్నారు.

అనేక కష్టాలకి గురి అయి రాష్ట్రం రెండు భాగాలుగా చీలిపోయినా పంజాబు రాష్ట్రం ఒక ఆర్టు స్కూలును స్థాపించుకోగలిగిందనీ, తానే దానికి ప్రారంభోత్సవం జరిపాననీ, అది ఈనాడు దినదినాభివృద్ధి చెందుతుందనీ అన్నారు. ఆంధ్రరాష్ట్రం ఈ విషయంలో పంజాబు రాష్ట్రాన్ని అనుసరించగలదని ఆశించారు.

గతాన్ని తలుచుకొని బ్రతకటం అంతమంచిది కాకపోయినా అది కొంతవరకు అవసరమేననీ, ఆంధ్రులు విశ్వామిత్ర మహర్షి సంతతివారనీ, వారిలో పట్టుదల, ధైర్య స్థయిర్యాలు కలవనీ, ముఖ్యంగా ఆంధ్రుల కళాసంపద ప్రపంచ విఖ్యాతిగాంచినదనీ, ఆ కళా నైపుణ్యం విజయనగరం పాలించిన శ్రీ కృష్ణదేవరాయల నాడు ఉన్నత స్థాయికి అందుకొందనీ అన్నారు. తర్వాత పరపరిపాలనలో నశించిన ఈ కళలు భారతదేశానికి స్వతంత్రత వచ్చిన తరువాత మరల జాతీయ ప్రభుత్వం సహాయంతో పైకి వస్తున్నాయన్నారు. వెనక ఈ కళలను రాజులు, రారాజులు, జమీందారులు పోషించేవారనీ, అయితే యీనాడు వారు లేరు కనుక ప్రజలే యీ కళాకారులను, కళలను పోషించవలసిన బాధ్యత కలదన్నారు కనుక, కళాకారుడు ప్రజాసామాన్యానికి అందుబాటులో ఉండేటట్లుగా తన కళా ఖండాలను తయారు చేయాలనీ, ప్రజలు ఆ కళాకారుడు తిండి లేక చావకుండా చూడటమే కాకుండా అతనిలోని ఉత్సాహాన్ని అధికం చేయటం ధర్మంగా భావించాలనీ ప్రబోధించారు.

శ్రీ కొల్లూరి జానకిరామయ్య గారు గవర్నర్‌కు వందనాలు చెప్పారు. ఈ చిత్ర ప్రదర్శనానికి 1,000 పైగా చిత్రాలు కళాకారులు పంపారని వారికి కృతజ్ఞత తెలిపారు. ఈ ప్రదర్శనంలో తమ చిత్రాలు వుంచటమేకాకుండా ఈ ప్రదర్శనం ఏర్పాటు బాధ్యత వహించిన శ్రీ వాడ్రేవు చలమయ్యగారు, శ్రీ పి వి. రామారావు గార్లకు వందనాలు చెప్పారు. తరువాత గవర్నర్ గారు చిత్రప్రదర్శనంతిరిగి సుమారు ఒకగంటసేపుచిత్రాలను పరికించారు.

పారిస్‌లో నగల ప్రదర్శనం

మద్రాసు, జూన్ 23—పారిస్‌లో సెప్టెంబరు 20, 27 తేదీల మధ్య వెండి, బంగారం నగల ప్రదర్శనం నిర్వహించబడుతుంది.

ఈ ప్రదర్శనం 1930 లో ప్రారంభించబడింది. ప్రతి ఏటా ప్రపంచంలోని అన్ని దేశాల వర్తకులు, కొనుగోలుదార్లు ఆ ప్రదర్శనంలో పాల్గొంటూ ఉంటేవారు

సెప్టెంబరులో జరుపబడబోయే ప్రదర్శనంలో 250 మందికి పైగా ఫ్రెంచి నగల పనివారు పాల్గొంటారు.

"మైకా పరిశ్రమను జాతిపరం చేయడం లాభకరం కాదు"

యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ అభిభాషణ

గూడూరు, జూన్ 21—నిన్న గూడూరు రైల్వే స్టేషన్‌లో యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి దేశముఖ్ ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయిగార్లకు అసంఖ్యాకమైన ప్రజలు ఘనమైన స్వాగతం యిచ్చారు.

గాంధి మెమోరియల్ సంస్థల సంస్థాపకుడు మిస్టర్ టి. పి లూథర్ కేంద్రసంఘ సంక్షేమసంస్థ అధ్యక్షురాలైన శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కు ఒక మెమొరాండం సమర్పిస్తూ, దేశంలో అన్ని మతాలకి విద్యాసంస్థలలో హాస్టల్ విద్యా సౌకర్యాలను సమానంగా కల్పించాలని కోరారు.

మద్రాసు, మైకా అసోసియేషన్ సభ్యులు శ్రీ బి. దశరథరామిరెడ్డిగారు తమ విజ్ఞాపనలో మైకాపరిశ్రమను జాతిపరం చేయాలనీ, ఎగుమతులను ప్రోత్సహించాలనీ సూచించారు

మంత్రి సమాధానమిస్తూ మైకా పరిశ్రమను జాతిపరం చేయడం లాభకరంకాదనీ ఆయినా ఈ విషయమై వాణిజ్యమంత్రి శ్రీ కృష్ణమాచారిగారితో సంప్రతించగలమనీ అన్నారు.

గూడూరు పీటిసప్లయి స్కీముకు ధనసహాయం చేయాలని మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. సిద్ధయ్యనాయుడుగారు అభ్యర్థించారు ఈ సందర్భంలో రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వం డబ్బు యివ్వగలదనీ, అందులో నుంచి సొమ్ము కేటాయింపుకు రాష్ట్రప్రభుత్వం వారిని కోరదగుననీ శ్రీ దేశముఖ్ సలహా యిచ్చారు

యు. పి. పి. ఎస్. పి. నాయకుని అరెస్టు

ఆగ్రా, జూన్ 22—ఉత్తర ప్రదేశ్ ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యుడు శ్రీ భూప్‌సింగ్ కిరణ్ నేడు మరొక ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యకర్తతోపాటు అరెస్టు చేయబడ్డారు నీటి తీరువను హెచ్చించినందుకు నిరసనగా వీరు కలెక్టర్ కార్యాలయంముందు ప్రదర్శనాలు జరిపారు.

మద్రాసు రేడియో కేంద్రంలో రెండు కొత్త ట్రాన్స్‌మిటర్లు

త్వరలో నెలకొల్పబడుతాయట

మద్రాసు, జూన్ 23—మద్రాసు రేడియో కేంద్రంలో అచిరకాలంలో రెండు కొత్త రేడియో ట్రాన్స్‌మిటర్లు నెలకొల్పబడుతాయని ఆలిండియా రేడియో డైరెక్టర్-జనరల్ శ్రీ లాల్ నేడిక్కడ చెప్పారు వాటిలో ఒకటి 100 కిలోవాట్ల షార్టువేవ్ ట్రాన్స్‌మిటరనీ, రెండవది 20 కిలోవాట్ల మీడియమ్ వేవ్ ట్రాన్స్‌మిటరని ఆయన వివరించారు

పంచవర్ష ప్రణాళిక కింద బెంగుళూరులో కూడా 50 కిలోవాట్ల మీడియమ్ వేవ్ ట్రాన్స్‌మిటర్ వెంటనే స్థాపించబడుతుందని శ్రీ లాల్ చెప్పారు.

అభివృద్ధి ప్రణాళిక కింద జయపూర్ రాజకోట, ఇండోర్‌లలో కొత్తగా రేడియో కేంద్రాలు ప్రారంభించబడుతాయని కూడా ఆయన తెలిపారు.

జూన్ 27 వ తేదీని మద్రాసు స్టేషన్ ప్రోగ్రామ్ సలహా కమిటీ సమావేశంలో పాల్గొనడానికి ఆయన నేడు ఢిల్లీనుంచి వచ్చారు.

స్టేషన్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎన్. మూర్తి, వింగ్ కమాండర్ శ్రీ సత్యనారాయణ, తదితర ఉద్యోగులు ఆయనకు స్వాగత మిచ్చారు.

ఇండియా, నేపాల్ అవినాభావ సంబంధం

నేపాల్ రాయబారి వివరణ

ఖట్మండూ, జూన్ 22—ఇండియాలో నేపాల్ రాయబారిగా నియమించబడిన మహేంద్ర విక్రమ్ షా నిన్న సాయంకాలం తనకు నేషనల్ డెమోక్రాటిక్ పార్టీవారు వీడ్కోలు ఇచ్చిన సందర్భంలో ప్రసంగిస్తూ, మంచైనా, చెడైనా ఇండియా, నేపాల్ దేశాల సాహచర్యం తొలగిపోదని, ఈ రెండు దేశాలమధ్య పొరపులు పెట్టడానికి చేసే ప్రయత్నం తీవ్రంగా ప్రతిఘటించబడుతుందని అన్నాడు.

కొన్ని వర్గాలవారు చేస్తున్న ఇండియా ప్రతికూల ప్రచారాన్ని అరికట్టాలని ఆయన కోరాడు.

రేడియో

(జూన్ 26, శనివారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వలె; 1-30 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె. వా); 4-0 వనితావాణి కార్యక్రమం; సాయంత్రం 5-30 నూకల చినసత్యనారాయణ (గా); 6-0 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం-కోకిల: పాట: విశేషాలేమిటి: గోష్ఠి: క్రమం; ఆనందగజపతి గోష్ఠి-ప్రసంగం, మల్లంపల్లి సోమశేఖరశర్మ; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం – బుష్పమూతం: రూపకం – రచన: 'ప్రయాగ'; 7-30 (రి); 8-0 నూకల చినసత్యనారాయణ (గా); 8-30 (స్టూ. రి); 9-0 (ఆం వా); 9-15 ప్రసంగం (ఆం); 9-30 అఖిలభారతసంగీతకార్యక్రమం (ఢిల్లీనుండి రిలే)—మన్సూర్‌బర్వే, గోపీనాథ్ గోస్వామి (వ); 11-0 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 ఎ ఆర్. కణ్ణన్ (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 2-15 పుదుకోట్టయ్ ఎన్. శివసుబ్రహ్మణ్యం (గా); 2-55 (రి); సాయంత్రం 5-30 టి ఎస్. మణి (వ); 6-0 (ఆం. వా)-స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 వి. ఎస్. రాజం (గా); 7-0 (స్టూ. రి); 7-30 (రి); 7-45 జంత్రసమ్మేళనం; 8-0 (రి); 8-15 ఎమ్ డి. పార్థసారధి (గా); 9-0 (ఆం. వా); 9-15 సీతాలక్ష్మి నరసింహన్ (గా); 10-0 (రి); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రి); 7-30 బాలానందం — విద్యా: వ్యాపతి కామేశ్వరి; 1-0 (స్టూ రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె వా); 2-0 విలయ విద్యాంసుడు (పి) 4-30 (రి); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ రి); 6-30 గ్రామ

(మిగతా 4 వ కాలంలో)

V. 9240



త్రివిధోపయుక్తమైన మోబిలాయిల్‌తో

3 విధాలుగా మీ కారుకు రక్షణను యివ్వండి!

1 అరుగుదల తగ్గిస్తుంది అన్ని శీతోష్ణస్థితులలోనూ అవసరమైన జిగురుశక్తి (ల్యూబ్రికేషన్) ఇవ్వగలందువలన:

2 మరమ్మత్తులు తగ్గిస్తుంది ఇంజన్‌లో అపాయకరమైన బొగ్గు చేరకుండాచేసి:

3 పెట్రోలు వాడుక తగ్గిస్తుంది లోహాన్ని అరిగిపోకుండా రక్షించి, అవిధంగా ఇంజన్ శక్తి నష్టం కాకుండా చేసి.



మోబిలాయిల్

అవసరమైన త్రివిధోపయుక్తమగు మోబిలాయిల్ పీదు ఎగిరే ఎఱ్ఱని గుఱ్ఱం బొమ్మ తగిలించబడిన ప్రతిచోటా దొరకవచ్చు.

ఖర్చులు ఇంకా తగ్గించుటకు

ఎస్-54 గల మోబిల్‌గ్యాస్ వాడండి

ఏ పంపునుండైనా దొరికే పెట్రోలులలో సర్వోత్తమమైనది

స్టాండర్డ్ - వాక్యూమ్ ఆయిల్ కంపెనీ (కంపెనీ సభ్యుల బాధ్యత పరిమితము)

రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు

అఖిల భారతసంస్థ స్థాపనలో సాధ్యాసాధ్యాల పరిశీలన

మద్రాసు, జూన్ 23—ఇండియా వ్యవసాయ శాఖ ఆహ్వానంపై శ్రీనగరులో జరగనున్న రాష్ట్ర వ్యవసాయ మంత్రుల, ఉద్యోగుల సమావేశంలో వ్యవసాయదారుల మార్కెటింగ్ సంస్థ నొకదానిని నెలకొల్పడానికి గల అవకాశాలను గురించి పరిశీలించబడగలదని తెలుస్తున్నది.

జూలై 11 నుంచి ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

ఇటువంటి సంస్థ స్థాపనపట్ల మొత్తంమీద అందరు సుముఖత్వం చూపుతున్నా దానిని ఏ విధంగా రూపొందించాలనే విషయమై తీవ్ర అభిప్రాయభేదా లున్నట్టు తెలుస్తున్నది

ఇటువంటి అఖిలభారతసంస్థలో వివిధపంటలను ఉత్పత్తిచేసే వ్యవసాయదారు లందరు వుంటారు. కనక, వారివారిప్రయోజనాల మధ్య వైరుధ్యం కలగవచ్చునని చెప్పబడుతున్నది ఇది పైవారి పూనికపై యేర్పాటయ్యే సంస్థగా వుంటుందని, ఇటువంటి సంస్థ వ్యవసాయదారుల పూనికపై నిర్మించబడినప్పుడే ఎక్కువ సార్థకమౌతుందని కూడా చెప్పబడుతున్నది.

ఆయా పంటలకు వేర్వేరుగా వ్యవసాయదారుల సంస్థలను యేర్పాటు చేస్తే, వారు తమతమ ప్రయోజనాలను కాపాడుకోడానికి కలసి కట్టుగా వ్యవహరించగలరని, మార్కెటింగ్ సంస్థ విజయానికి అది అవసరమని కూడా సూచించబడుతున్నది.

అయితే, వ్యవసాయదారుల పూనికపైనే ఇటువంటి సంస్థను నిర్మించాలంటే చాలా కాలం పట్టవచ్చునని, స్వల్ప వ్యవధిలో పెద్ద ఫలితాలు కలుగుతాయో లేదో అనుమానాస్పదమని భావించబడుతున్నది.

కొన్నిరాష్ట్రాలలో యిదివరకే వ్యవసాయ వస్తువుల విక్రయం సహకార ప్రాతిపదికపై నిర్వహించబడుతున్నది కనక, దానిని అవకాశంగా తీసికొని ఏదో కొంత కృషి ప్రారంభించవచ్చునేమో శ్రీనగర్ సమావేశం పరిశీలిస్తుంది. వ్యవసాయదారుల ఆమోద సహకారాలు పొందేటప్పు ఏ యేర్పాటైనా ఫలప్రదం కాదు కనక, వ్యవసాయదారుల అభిప్రాయాలకు ఈ సమావేశంలో ప్రాధాన్య మివ్వబడుతుంది.

రైతులు ఈ విషయమై పరిశీలించేటట్టు శ్రీనగర్ సమావేశం ప్రోత్సహిస్తుంది. అనంతరం నిర్ణీత ప్రాంతాలలో వారిని సంఘటితం చెయ్యడానికి ప్రాంతీయ మార్కెటింగ్ సంస్థలకు సహకార చట్టాల కింద సౌకర్యాలు కల్పించడానికి చర్య తీసికోబడుతుంది. సహకార చట్టాల కింద తలపెట్టబడని సౌకర్యాలను ఆయా సంస్థలకు కల్పించి, వాటిని పటిష్టం చెయ్యడానికి శ్రద్ధ వహించబడుతుంది.

ఈ దేశంలో సన్నకారు వ్యవసాయ దారులే ఎక్కువగా వున్నారు కనక, వారికి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వమే అధిక శ్రద్ధ చూపాలని చెప్పబడుతున్నది.

గుత్తి అడ్వకేటు హత్యకేసులో ఇద్దరి అరెస్టు

అనంతపురం, జూన్ 21—ఇటీవల గుత్తిలో జరిగిన అడ్వకేటు హత్య సందర్భంలో కల్లార మాదినట్టు చెప్పే సాక్షులు తెలిపిన జాడలను పురస్కరించుకుని కొనకండ్ల గ్రామస్థులైన బోయ జయరామప్ప, ఉప్పర పీకన్న అనే యిద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ కేసుకు సంబంధించిన మరో అయిదుగురు పరారీలో వున్నట్టు తెలుస్తున్నది. అనుమానింపబడుతున్నవారి యిండ్లను పోలీసులు సోదా చేశారు.

విశాలాంధ్ర నిర్మాణం

ఇస్లాం సంస్కృతీ సంఘం సమర్థన

కర్నూలు, జూన్ 23—మాజీ-మునిసిపల్ చెయిర్మన్ మహబూబ్ అలీఖాన్ అధ్యక్షతను ఆంధ్ర ఇస్లాం సంస్కృతీసంఘం కార్యవర్గం నేడిచ్చట సమావేశమై ఆంధ్ర తెలంగాణాలలోని ప్రజాస్వామ్య పక్షాలన్నీ హైదరాబాదు రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణాన్ని సమర్థించాలని విజ్ఞప్తి చేస్తూ తీర్మానం చేశారు. హైదరాబాదు రాజప్రముఖ్ విశాలాంధ్ర గవర్నరుగా వుండడానికి ఆంధ్ర ప్రభుత్వం సమ్మతించడంపట్ల వీరు హర్షాన్ని ప్రకటించారు కూడా.

విశాలాంధ్ర ఉద్యమాన్ని బలపరచడానికిగాను ఆంధ్ర శాసన సభ్యులు, ప్రముఖ పార్టీ నాయకులు, పురపాలక సంఘాధ్యక్షుల సమావేశాన్ని జరిపించడానికి ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీ వి. చినానందగారు ప్రయత్నిస్తున్నారు. పజిల్ అలీ కమిషన్‌వారు ఆంధ్ర రాజధానికి వచ్చే సమయానికి ఈ సమావేశాన్ని కూడా కర్నూలులో జరిపించాలన్న ఆలోచన జరుగుతున్నది కూడా.

కొల్లేరు ప్రాంతంలో రివెన్యూ మంత్రి పర్యటన

కర్నూలు, జూన్ 23—రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారు పశ్చిమ గోదావరిజిల్లా కొల్లేరు ప్రాంతంలో 26,27 తేదీలలో పర్యటన చేయడానికిగాను 24వ తేదీన ఇక్కడి నుంచి బయలుదేరి [illegible] వెళుతున్నారు [illegible] కొల్లేరు ప్రాంతాలలో 28, 29 [illegible] తేదీకి కర్నూలుకు తిరిగి వస్తారు.

ఆంధ్రదేశం పారిశ్రామిక అభివృద్ధి

మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారి విజ్ఞప్తి

కర్నూలు, జూన్ 23—మెస్సర్సు యం. జి. బ్రదర్సు ఆటోమొబయిల్ వర్కుషాపు, కొత్త షో రూముకు పరిశ్రమల మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు నేటి ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవంచేస్తూ ప్రయివేటు వ్యాపారస్థులు ముందుకువచ్చి ఆంధ్రరాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక రంగంలో ఆంధ్రరాష్ట్రం సముచిత స్థానాన్ని సంపాదించాలంటే యం. జి. బ్రదర్సు వంటివారు ఇంకా ఎక్కువమంది పరిశ్రమలను ప్రారంభించా లన్నారు.

వర్కుషాపు ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించబడిన మండపంలో జరిగిన ఈ ఉత్సవంలో పలువురు పురప్రముఖులు, ఉన్నతాధికారులు, డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, రివెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి, ఆరోగ్య మంత్రి శ్రీ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు మాట్లాడుతూ ఇంతవరకు పారిశ్రామికంగా ఆంధ్రరాష్ట్రం ఎంతో వెనకబడి వున్నదని, ఇకముందు అలా వుండడానికి వీలు లేదని అన్నారు. పరిశ్రమల అభివృద్ధికి అనేక రకాలుగా ప్రోత్సాహం వుండవలసినమాట నిజమేనని అంటూ ఈనాడు ఈ విధంగా అక్కడా ఇక్కడా ముందుకు వచ్చి పరిశ్రమలను కొత్తగా ప్రారంభిస్తున్న వారందరూ దేశానికి ఎంతో సేవచేస్తున్నా రన్నారు.

తాము వెనకబడివున్నట్టు రాయలసీమవారు తమకు తామేచెప్పుకొనడం తగదని, ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఆంధ్ర రాష్ట్రంఅంతా వెనకబడి వున్నదన్నారు; రాష్ట్రంలో ఖనిజ సంపదలను సర్వేచేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవని, దాని ఫలితంగా రాయలసీమలోను, మరితర ప్రదేశాలలోను వున్న ఖనిజ సంపదలను గురించిన సమాచారం తెలుస్తుందని, అప్పుడు వాటిని రాష్ట్ర శ్రేయస్సుకు వినియోగించడానికి ప్రయివేటు వ్యాపారస్థులు ముందుకు రావాలని కూడా కోరారు.

యం. జి. బ్రదర్సు 30 సంవత్సరాల కిందట ఎమ్మిగనూరులో బస్సు సర్వీసును ప్రారంభించి ప్రజల్లో పేరు పొందారని, బళ్లారిలో కూడా వారి కొక వర్కుషాపు కలదని అంటూ బళ్లారి కూడా ఆంధ్రరాష్ట్రానికి రాగలదని, అక్కడి వర్కుషాపు ఆంధ్ర దేశానికి పూర్తిగా సహాయపడ గలదన్న ఆశ తనకు కలదని కూడా మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు అన్నారు.

అంతకు ముందు శ్రీ యం తామన్నగారు పరిశ్రమల మంత్రికి సన్మానపత్రం సమర్పిస్తూ బళ్లారిలోని తమ వర్కుషాపును ప్రభుత్వం గుర్తించిందని, డిప్లోమాలువున్న అనేకమంది దానిలో శిక్షణ పొందివున్నారని, ఇప్పుడు కొత్తగా ప్రారంభిస్తున్న ఈ వర్కుషాపుకు కూడా ప్రభుత్వం పూర్తి సహాయం చేయాలని కోరారు.

ప్రారంభోత్సవం జయప్రదం కావాలని కోరుతూ మద్రాసు మాజీ పరిశ్రమల మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు, సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడుగారు, ఆంధ్ర మోటారు యూనియన్ (విజయవాడ) తదితర మోటారు యూనియన్‌వారు పంపిన సందేశాలను శ్రీ యం. శివన్నగారు చదివారు. శ్రీ శివన్నగారు అభివందనాలు చెప్పిన తరువాత అతిథులకు విందు చేశారు.

ఈ వర్కుషాపుతో పాటు ఆటోమొబయిల్ అసోసియేషన్, కర్నూలు శాఖకు కూడా ప్రారంభోత్సవం జరిగింది.

సంగీత పరీక్షలలో కృతార్థులైన అంధ విద్యార్థులు

కడప, జూన్ 22—కడపలో ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న అంధుల పాఠశాలలో వి. నరసింహులు, ఆర్. కృష్ణమూర్తి, కె. రంగరాజన్ అనేముగ్గురు విద్యార్థులు ఈసారి ఆంధ్ర ప్రభుత్వం నిర్వహించిన సాంకేతిక పరీక్షలలో ఉత్తీర్ణులైనారు.

నరసింహులు, కృష్ణమూర్తి యిద్దరు పిడేలు వాయిద్యంలోను, రంగరాజన్ గాత్ర సంగీతంలోను ఉత్తీర్ణులైనారు. వారిలో నరసింహులు మొదటి తరగతి కూడా సంపాదించుకున్నారు.

కేసరి హైస్కూలు బాల రచయితల సంఘం

మద్రాసు, జూన్ 23—నిన్న సాయంకాలం మద్రాసు కేసరి హైస్కూలులో ఉపాధ్యాయులు శ్రీ గౌరీనాథశర్మగారి అధ్యక్షతను జరిగిన విద్యార్థుల సభలో బాల రచయితల సంఘం స్థాపించబడింది. ఈ సంఘానికి ముఖ్య కార్యదర్శిగా బాల రచయిత విశ్వనాథ వెంకట రమణమూర్తి, సహాయ కార్యదర్శిగా వి. సూర్యనారాయణరావు ఎన్నుకోబడినారు చిన్నతనం నుంచి బాలురకు తెలుగుభాషలో ఒక విధమైన అభిరుచి,ఆసక్తి ఏర్పడాలని ఈ సంఘం వీటిని సాధించడానికై కృషిచేస్తుందని ముఖ్య కార్యదర్శి తన ప్రసంగంలో చెప్పారు. "నిర్మల"అనే వ్రాత పత్రిక నడుపుతున్నట్లు కూడా వెల్లడించారు ప్రతి హైస్కూలో పాఠశాలలలో యిటువంటి రచయితల సంఘం వుండాలని, బాల రచయితలంతా సంఘాభివృద్ధికి తోడ్పడాలని కూడా ఆయన కోర్కొన్నారు. తరువాత సహాయ కార్యదర్శి, సూర్యనారాయణరావు తాను వ్రాసిన [illegible] వినిపించారు. అధ్యక్షుల ఆశీస్సులతో సభ ముగిసింది.

విశాఖపట్నంలో ఇటీవల జరిగిన ఆంధ్ర వైద్యమహాసభలో క్షయ వ్యాధి నిర్మూలన కుపకరించే నికోటినిక్ "రెపటిల్" మాత్రలు 25,000 గల పెట్టెను ఆంధ్ర గవర్నర్ శ్రీ త్రివేదికి ఆ మందును అమ్ముతున్న మెస్సర్స్ రాన్‌బక్షీ అండ్ కంపెనీవారి మద్రాసుశాఖ కంట్రోలర్ సర్దార్ జస్వంతసింగ్ సమర్పించారు

తుంగభద్ర ఎగువ కాల్వ

తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్పించడానికి ఆంధ్ర ప్రభుత్వం కృషి

గుత్తి తాలూకా వ్యవసాయదారుల సభలో రెవిన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డిగారి ప్రసంగం

కొత్తకోట, జూన్ 21—గుత్తి తాలూకా ఇరిగేషన్ మహాసభ, నిన్న కొత్తకోట గ్రామంలో గ్రామాభ్యుదయ యువజనసంఘం వారి ఆధిపత్యాన జరుపబడినది. సభకు శ్రీ నందా నారాయణప్ప (యం. యల్. ఎ)గారు అధ్యక్షత వహించారు. శ్రీమతి కె. రామసుబ్బమ్మగారు రానందువల్ల రెవిన్యూ మంత్రి శ్రీ కె. కోటిరెడ్డిగారు పతాకోత్సవం జరిపారు. తరువాత శ్రీ బంగారు రామిరెడ్డిగారు మంత్రిగారికి, సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ కె. కోటిరెడ్డిగారు సభను ప్రారంభిస్తూ ఇలా ఉపన్యసించారు:

"రాయలసీమ ఆంధ్రదేశమునందలి అన్ని ప్రాంతాల కన్నను నీటిపారుదల సౌకర్యమున వెనుకబడివున్నదన్న సంగతి సభ్యులకు తెలిసిన విషయమే. ఈ ప్రాంతానికి ఇరిగేషన్ సదుపాయాల నిమిత్తం మేము దాదాపు 20 ఏళ్ళపైగా ఆందోళనచేస్తూ వచ్చాము అయినా, అనుకొన్నంత లాభం చేకూరలేదు. ముఖ్యంగా తుంగభద్ర ఎగువ కాలువ, గండికోట, సిద్ధేశ్వరం ప్రాజెక్టులు యీ ప్రాంతాల కరువు నివారణకు అత్యవసరాలు. గుత్తి తాలూకాకు తుంగభద్ర ఎగువ కాల్వద్వారా తప్ప మరే విధంగాను నీటి పారుదల సౌకర్యం కలిగించలేము. ఈ స్కీమును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించమని ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సిఫార్సు చేసింది తప్పక యీస్కీము ప్రథమ పంచవర్ష ప్రణాళికలోచేర్చెదరని నాకు విశ్వాస మున్నది. ఇది తుంగభద్ర ప్రాజెక్టులో ఒక భాగం గనుక ప్రత్యేకచర్య తీసుకోవలసిన అవసరం లేదు"

విదేశాలలోని ఇరిగేషన్ సదుపాయాలతో పోల్చి చూచిన మన దేశం చాలా వెనుకబడి వున్నదనీ, ఆధునిక పద్ధతుల ద్వారా మన వ్యవసాయ, ఇరిగేషన్ రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించాలని శ్రీ కె. కోటిరెడ్డిగారు చెప్పారు. ప్రస్తుతం, ప్రభుత్వం తలపెట్టిన జాతీయ విస్తరణ ప్రణాళికద్వారా దేశంలో ఎంతో అభివృద్ధి సాధించగల మన్నారు. ప్రజలు ప్రభుత్వంతో సహకరించిన అనతి కాలంలోనే దేశం అన్ని రంగాలలోను అభ్యుదయం పొందగల దన్నారు.

తరువాత శ్రీ నందా నారాయణప్ప (యం యల్. ఏ)గారు మాట్లాడుతూ, శ్రీ కె. కోటిరెడ్డిగారు అనుభవజ్ఞులైన పెద్ద రైతు కుటుంబానికి చెందినవారనీ, వారికి రైతుల కష్టాలను గురించి వేరే చెప్పవలసిన పనిలేదనీ, వారు ఎంతోకాలంనుంచి ప్రాజెక్టుల విషయంలో అపారమైన కృషి సల్పినారనీ చెపుతూ ఇలా ఉపన్యసించారు:

"ఇరిగేషన్ విషయంలో రాయలసీమ మొత్తంలో "గుత్తి తాలూకా పూర్తిగావెనుకబడివుంది. ఈ తాలూకాలో పెన్నానది తప్ప యితర జీవనదులు లేవు. దీనిక్రింద పామిడి ఫిర్కాలో మాత్రం కొద్దిగా సాగు వుంది విజయనగర రాజులకాలంలో యీ తాలూకాలో నిర్మింపబడిన పాత కొత్త చెరువు, ఎఱదిమ్మరాయని చెరువు. గుత్తిచెరువు. జక్కలచెరువు, రామగిరి చెరువు, అప్పేచర్ల చెరువు కింద సుమారు 4,000 ఎకరాల సాగు వుంది. కాని నాటినుండి నేటివరకు ఈ చెరువులను ప్రభుత్వమువారు అభివృద్ధి చేయలేదు. ఉరవకొండ సబ్ తాలూకాలో అక్కడక్కడ చిన్న చెరువులు గలిగి కొద్దిభూమి సాగగుచున్నది గుంతకల్లు పట్టణమునుండి యీ కొత్తకోట వరకు నల్లరేగడి భూములు విరివిగా నున్నవి. ఈ భూములలో నీటి వసతులు లేక వర్షాధారమునే పంటలు పెట్టుకొని జీవనము చేయవలసిన దౌర్భాగ్య పరిస్థితి రైతాంగానికి కలిగింది. రెండు, మూడు సంవత్సరాల కొకసారి [illegible] హార్దవృష్టికి గురియై రైతాంగము,వ్యవసాయ కూలీలు ఆర్థికంగా బక్కచిక్కి వున్నారు క్రిష్టపాడు, ప్యాపిలి గ్రామాలలో స్ప్రింగ్ చానల్స్ వున్నవి కాని వాటి అభివృద్ధి విషయములో ప్రభుత్వం శ్రద్ధచూపుట అవసరం.

"కొన్ని ఎల్లెలలో త్రాగునీటి సౌకర్యము లేక ప్రజలు, పశుగణం చాల బాధపడుచున్న సంగతి ప్రభుత్వమునకు తెలిసియున్నది ముఖ్యముగా నల్లరేగడి ప్రాంతములో నివసించు ప్రజానీకానికి త్రాగు నీటి సౌకర్యము అత్యవసరంగా ఏర్పాటు చేయవలసిన అవసర మున్నదని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావలసిన ప్రమేయము గలిగినది. ఈ నల్లరేగడి ప్రాంతాలలో చిన్న చిన్న గుంటలు కట్టి నీరు నిలువజేసికొని, ఆ నీటిని సంవత్సరం పొడుగున త్రాగుటకు వుపయోగించుచున్నారు. ఆ ప్రాంతంలో నారికురువుల బాధ విశేషంగా వున్నది. ముఖ్యంగా వేల్పుమడుగు, కొట్టాలపల్లి, రామాపురం కొట్టాల, హంచనహాల్, పొట్టిపాడు, హావళిగి, వెలిగొండ, ఛాయాపురం, నింబగల్లు పల్లెలకు వెంటనే త్రాగు నీటి సౌకర్యం కలిగించవలసివుంది పబ్లిక్ హెల్తు శాఖ క్రింద నారికురువులు రాకుండా నిరోధించుటకు యీ గుత్తి తాలూకాలో చేపల పెంపకం స్కీము అమలు జరుపబడియుండెను దానిని ప్రభుత్వము యీ నాడు రద్దుపరచినది. మరల ప్రభుత్వంవారు వెంటనే అమలు జరిపించి యీ రోగవ్యాపక నిరోధమునకు సత్వరచర్య తీసుకొనుట ఎంతయో అవసరంగా వున్నది."

ఉరవకొండ సబ్ తాలూకాను, తాలూకా కేంద్రంగా మార్చాలనీ, గుంతకల్లును ప్రత్యేక జిల్లాగా ఏర్పాటుచేయాలనీ, గుంతకల్లు నుండి తుంకూరు వరకు ఉరవకొండ, కల్యాణదుర్గం మీదుగా ఒక రైలుమార్గం నిర్మించాలనీ, జాతీయ విస్తరణ ప్రణాళికక్రింద ఉరవకొండ ప్రాంతాన్ని అభివృద్ధిచేయాలనీ అధ్యక్షులు సూచించారు.

తుంగభద్ర ఎగువకాలువ కొరకు ఆంధ్ర ప్రభుత్వం చేయుచున్నకృషిని ప్రశంసించారు.

తరువాత శ్రీ బంగారు రామిరెడ్డిగారు, శ్రీ గురప్పగారు గుత్తి తాలూకాకు కావలసిన నీటిపారుదల సౌకర్యాలను గురించి ఉపన్యసించారు.

తుంగభద్ర ఎగువ కాలువ స్కీమును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్పించి గుత్తి తాలూకాలో శాశ్వతకరువు నివారణకు తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో తీర్మానించారు.

ఉరవకొండ చుట్టువట్ల 10, 12 మైళ్ళ వరకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించాలనీ, ఉరవకొండలో ఒక పశువుల ఆస్పత్రిని నెలకొల్పాలనీ, ఉరవకొండ సబ్ తాలూకాను తాలూకా కేంద్రంగాను, గుంతకల్లును ప్రత్యేక జిల్లా కేంద్రంగాను ఏర్పాటుచేయాలనీ, కొత్తకోట గ్రామం నుండి విడపన కల్లుకు పోవు రస్తాను బాగుచేయించి, రోడ్డు వేయించాలనీ, కొత్తకోటలో ఒక ఎలిమెంటరీ పాఠశాలను, పోస్టాఫీసును స్థాపించాలనీ, బళ్లారి, హూవనగుడి, మోక ఫిర్కాలను ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలనీ, ఉరవకొండ నుండి రాయంపల్లి మీదుగా హొన్నూరుకు రోడ్డు వేయించాలనీ కోరుతూ తీర్మానాలు చేయబడినవి.

గ్రామాభ్యుదయ యువజనసంఘంవారు, ఆహ్వానసంఘంవారుమంత్రిగారికివినతిపత్రాలు సమర్పించారు, ఆహ్వాన సంఘ కార్యదర్శి యస్. అంజనేయులుగారి వందన సమర్పణతో సభ ముగిసింది

సభకు ముందు శ్రీ కె. కోటిరెడ్డిగారు కీ॥ శే॥ డి. సంజీవరెడ్డిగారి పఠనాలయమునకు శంకుస్థాపనోత్సవం జరిపారు.

మధ్యభారత్‌పై మిడుతల దాడి ప్రారంభమైనదని గ్వాలియర్ నుండి అధికార ప్రకటన వెలువడింది.

ఎలెక్ట్రిసిటీ రేట్లు

ఆంధ్రరాష్ట్రం అంతటా ఒకే రేటు అమలు

కర్నూలు, జూన్ 23—ఆంధ్రరాష్ట్రం అంతటా ఎలెక్ట్రిసిటీ రేట్లు ఒకేరకంగా వుండేటట్టు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని తలంచబడుతున్నది. ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం ప్రాంతానికొక రకమైన రేట్లు అమలులో వున్నవి. అనేక మునిసిపాలిటీలు, ప్రయివేటు కంపెనీల విద్యుచ్ఛక్తి సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడంతో ఈ తేడా వచ్చినట్టు చెప్పబడుతున్నది.

ప్రస్తుతం హైడల్ పవర్‌కు నాలుగుఅణాలు మొదలు థర్మల్ పవర్‌కు ఏడు అణాలవరకు వసూలుచేస్తున్నారు. ఇకనుంచి రాష్ట్ర మొత్తం మీద గృహవాడకానికి నాలుగున్నర అణాలు మొదలు అయిదు అణాలవరకు ఒకే రేటును వసూలుచేయాలన్న తలంపు కలదట. అంతేకాదు—బొగ్గు, నూనె చార్జీలు మినహా మిగిలిన అన్ని రకాల సర్‌చార్జీలను ప్రభుత్వం రద్దుచేయదలచినదట కూడా.

రాష్ట్రం మొత్తంమీద ఒకే రకమైన రేటును వసూలు చేయడానికిగాను వాడకందార్లను (1) హైటెన్షన్, (2) లోటెన్షన్, (3) గృహవాడకం, (4) పరిశ్రమలకు వాడకం, (5) బజారు దీపాల వాడకం అనే రకాలుగా విడగొడతారట. పోతే గృహవాడకందార్లను (1) లైట్లు, ఫ్యానులు వాడేవారు, (2) ఇతర ఎలెక్ట్రిక్ పరికరాలు వాడేవారు అనే విభాగం కూడా చేస్తారట. ఇలా విభజించిన తరువాత రకంవారీగా రాష్ట్రం అంతటా ఒకే రేటును అమలుజరుపుతారట.

తిరుత్తని కేసులో తీర్పు

ముద్దాయి లందరు నిర్దోషులని మేజిస్ట్రేటు నిర్ణయం

తిరుపతి, జూన్ 22—1953 సెప్టెంబర్ 26వ తేదీన తిరుత్తని సభలో ద్రావిడ మున్నేట్ర కజగం సభ్యులను కొట్టినట్టుగా శ్రీ కె యం. తిరువేంగడం, మరి అయిదుగురు ముద్దాయిలపై పోలీసులు దాఖలు చేసిన కేసును చంద్రగిరి అడిషనల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు శ్రీ కె. వెంకట్రామయ్యగారు కొట్టివేశారు

సభానంతరం గలాటాలో అంతా గందరగోళ పరిస్థితి ఏర్పడినట్టు సాక్ష్యంవల్ల తెలుస్తున్నదనీ, కాని ఈ గలాటాకు ముద్దాయిలే బాధ్యులని సభకు అధ్యక్షత వహించిన ప్రాసిక్యూషన్ మొదటి సాక్షి కూడా చెప్పలేదనీ, ముద్దాయిలపై ఆరోపణలకు రుజువు లేదనీ మేజిస్ట్రేటు తీర్పులో పేర్కొన్నారు.

గుంటూరు జిల్లా ప్రజా-సోషలిస్టు పార్టీ

పొన్నూరు, జూన్ 22—గుంటూరు జిల్లా ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యాలయ కార్యదర్శి శ్రీ టి. యస్. రామమూర్తి యిలా తెలియజేస్తున్నారు:

"ఇప్పటివరకు గుంటూరులో వున్న పార్టీ కార్యాలయం జూన్ 20వ తేదీనుండి పొన్నూరుకు మార్చబడినది ఇకనుండి వుత్తర ప్రత్యుత్తరాలు కార్యదర్శి, గుంటూరు జిల్లా ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యాలయం, పొన్నూరుకు వ్రాయగోరుచున్నాను."

నిడుబ్రోలు కాలేజీకి విరాళం

నిడుబ్రోలు, జూన్ 22— పి. బి. యన్. కాలేజి భవన నిర్మాణానికి కారంచేడు వాస్తవ్యులు శ్రీ యార్లగడ్డ రంగనాయకులు చౌదరిగారు తమ ఛారిటీస్ నుండి పది వేలు రూపాయలు విరాళంగా యిచ్చారు.

శ్రీ కళా వెంకటరావుగారు

నాగపూరు, జూన్ 23— అఖిల భారత కాంగ్రెసు కమిటీ మాజీ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేటి వుదయం ఇచ్చట మేయో ఆసుపత్రిలో రాచపుండుకు ఆపరేషన్ చేయించుకున్నారు.

విపణివీధి

సవరను రేటు

మద్రాసు, జూన్ 24—

అమ్మకం వస్తు	రు.	అ.	పై.
సవరం బిల్లలధర	58	0	0
పాట్లా బంగారం	86	8	0
మూసా బంగారం	85	8	0
వెండి వందతులాలు	152	12	0
వెండి తులం 1-8	1	9	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు)	146	147-0-0
వేరుసెనగనూనె బజారు ధర:—		
3% ఎస్. ఎస్. ఎ. రెడీ		270-0-0
ఆముదం 500 తిరువత్తూరు		200-0-0
సేలం లోటస్, స్వాన్ బ్రాండ్ (37½ పౌనుల) డబ్బాతో సహా		17-0-9
కొబ్బరినూనె కాలంటో 37½ పౌండ్		
రాజా బ్రాండ్		28-8-9
ఆరోన్స్ బ్రాండ్		29-8-9
ఎవరెస్టు బ్రాండ్		29-8-9
పంచదార (224 పౌనుల బస్తా)		
పార్కోసాన్		83-8-9
ఉయ్యూరు		88-8-9
స్పానిష్(133 పౌనులు)		49-14-9

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 24—

అమ్మకం వస్తు	రు.	అ.	పై
పాట్లా బంగారం రెడీ....	85	4	0
వెండి 100 తులాలు	149	12	0
సవరను	57	8	0

న్యూయార్క్-ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 23—

నేటి ఓపెనింగ్	—	33.84
నేటి క్లోజింగ్	—	33.85

1954 జూన్ 25, శుక్రవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ నవమి
నవమి ఉ॥ 6-35 గంటలవరకు
దశమి తె॥ 4-7 గంటలవరకు
రేవతి ప॥ 11-34 గంటలవరకు
వర్జ్యం: — —

గీతపనివారి సత్యాగ్రహం

ఇచ్ఛాపురంలో ఆరుగురి అరెస్టు

పగడపుట్టుగ, జూన్ 20—ఆంధ్రరాష్ట్ర గీత పనివారి కార్యాచరణ సంఘం ఆదేశానుసారం, ఈ దినం ఇచ్ఛాపురంలో యిద్దరుగల ఒక దళం, నెలవంక మధుర బైరెడ్ల పుట్టుగలో శ్రీ బైరెడ్ల తాతయ్య, తోట సింహాద్రిగారలుగల దళం, రాజపురంలో ఇద్దరు గల దళం, మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించినారు ముందుగా నోటీసు యిచ్చివుండడంచేత ప్రొహిబిషన్ ఉద్యోగులు పోలీసులతో సహా పై కేంద్రాలలో హాజరుగావుండి సత్యాగ్రహులను అరెస్టు చేసి, సోంపేట తీసుకపోయినారు.

నిన్నను దోగాన పుట్టుగలో ఇద్దరు మద్యనిషేధ చట్టాన్ని ఉల్లంఘించి అరెస్టు కాబడినారు. మొత్తం 17 గురు యీ తాలూకాలో అరెస్టయినారు.

రాజకీయ బాధితుని నిరశనవ్రతం

భీమవరము, జూన్ 22—శ్రీ గాదిరాజు విశ్వనాథరాజుగారు నిరశనవ్రతం ప్రారంభించి యీ వేళకు 8వ రోజు. ఆయన పరిస్థితి చాల నీరసంగా వున్నది 12 పౌనుల బరువువరకు తగ్గినారు. మాట బొంగురుగా వస్తున్నది తాలూకా ఆఫీసు వరండాలో పడుకొని వుండుటవలన చలిగాలికి మరింత కృశించుచున్నారు.

రాజస్థాన్ క్షత్రియ మహాసభ సభ్యులైన జాగీర్దార్లను అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొన్నందుకు కాంగ్రెస్‌లో తీవ్ర కల్లోలం ఏర్పడుతుందన్న భయం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అగర్వాల్ రాకతో తొలగిందని జైపూరి వార్త.

Squarewords protect you — every entry is photographed

9వ కంబైండ్ వారం
స్టేట్ అండ్ దిల్‌షాద్ — హైదరాబాద్
24-5-54 గురువారం విడుదల
మారుతి సినిమా ... బెజవాడ
పూర్ణ థియేటర్ ... కాకినాడ
సరస్వతి పిక్చర్ పాలెస్ ... విశాఖపట్టణం
సరస్వతి పిక్చర్‌పాలెస్ గుంటూరు
25-5-54 శుక్రవారం కృష్ణాపిక్చర్‌పాలెస్...రాజమండ్రి
బసంత్ పిక్చర్సు
అలీబాబా అండ్ 40 మంది దొంగలు
(రెండు గేవాకర్ నృత్యములతో)
నటించినది: షకీలా, మహీపాల్, బి. ఎం. వ్యాస్ మున్నగువారు.
డైరెక్షన్: హోమి వాడియా
రాబోవు మార్పు:
హిమాలయా అండ్ న్యూ ఎంపైర్ — బెంగుళూరు
వుడ్‌లాండ్స్ పిక్చర్ హౌస్ — మైసూరు
త్వరలో తదితర ముఖ్య కేంద్రాలలో
గుడ్విన్ రిలీజ్

ZENITH STANDARD MORE SHAVES PER ANNA
STANDARD
బ్లూ జెనిత్ బ్లేడ్లు
ఒక అణాకు ఎక్కువ సార్లు క్షవరములు. 6 బ్లేడ్లు / 4 అణాలు.

Rs. 75,000 WON OUTRIGHT

Only one competitor sent in an all-correct entry for Squareword D-28. He thus wins outright the First Prize of Rs. 75,000. The First Prize winner is :—

Mr. A. A. KHAN,
P.O. Sadabad,
Dist. Mathura

The runners-up prize of Rs. 25,000 is share as follows :—

34 competitors with one error win Rs. 206|- each;
200 competitors with two errors win Rs. 35|- each;
1,044 competitors with three errors win Rs. 6|- each;
3,162 competitors with four errors win Rs. 1|8|- each.

(Subject to scrutiny)

Rs. 80,000 must be won in Squareword D-29. Closing Date is July 6th. See Sunday Standard or write to Squarewords Ltd., Madras, for entry forms, etc.

SPECIAL AGARBATHIES स्पेशल अगरबत्तियाँ
ZANKAR जंकार
ZALAJA जलजा
SADHANA साधना
PARAGOVEM परागोवम
WANTED AGENTS & STOCKISTS AT ALL PLACES
FOR TERMS, PRICE LIST & FREE SAMPLES APPLY TO
M/s P. VENKATARAMAIAH SETTY & BROS.
SILVER JUBILEE PARK ROAD CROSS, BANGALORE 2.

HINDUSTHAN 14



మీరు దానిని చూస్తే ...
దాని అందమైన ఆకారానికి, మనోహరమైన లోపలి భాగానికి ఆశ్చర్యపోతారు.

మీరు దానిని నడిపితే ...
సైలెంట్ యింజన్ శక్తి, నిర్దుష్టమైన నడక, కుషనింగ్ సుఖము అనుభవిస్తారు.

మీరు దానిని కొంటే ...
మీరు చెల్లించినకొద్ది ఖరీదుకు సంతోషిస్తారు ఇంతే కాక, ఇండియాలో తయారైన కారును మీరును కొంటున్నారనీ, ఈ విధంగా ఈ దేశ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతున్నారనీ గర్వపడతారు.

మీరు దానిని వాడితే ...
చిరకాలం యిబ్బందిలేకుండా అది చేసే సర్వీసుకు, పొదుపుకి, ఏపేటూ నమ్మకమైన మోటారింగుకు మీరు సంతృప్తి చెందుతారు.

హిందూస్తాన్ మోటార్సు లిమిటెడ్, కలకత్తా

అధికారంపొందిన డీలర్లు:-
మద్రాసు: రాణే (మద్రాస్) లిమిటెడ్, మౌంట్‌రోడ్డు; మధురై: సదరన్ ఆటోమోటివ్ కార్పొరేషన్, 42 కృష్ణారావు టాంక్ పేట; విజయవాడ: ఎస్. ఎం అబ్దుల్ హక్ సాహెబ్ అండ్ బ్రదర్స్; కోయంబత్తూరు: స్టేన్స్ మోటార్స్ (సౌత్ ఇండియా) లిమిటెడ్; తిరువేంద్రం: మారికార్ (మోటార్స్) లిమిటెడ్; సికింద్రాబాద్ (దక్కన్): రిలయన్స్ ఆటో మొబైల్స్, కింగ్సువే; బెంగుళూరు: సదరన్ మోటార్స్, 18 సెయింట్ మార్క్సు రోడ్డు; విజయనగరం: శ్రీ కృష్ణా మోటార్ అండ్ ఇంజనీరింగ్ వర్క్సు.

క్రీడాలోకం

చెన్నరాష్ట్ర చదరంగం పోటీలు

చెన్నపురిలో ఆగస్టులో ప్రారంభం

మద్రాసు, జూన్ 22—చెన్నరాష్ట్రం చదరంగం పోటీలు ఆగస్టు తొమ్మిదవ తేదీ నుంచి చెన్నపురిలో జరుపబడుతవి.

స్విస్ పద్ధతిని నడుపబడనున్న ఈ టోర్నమెంట్సులో పాల్గొన గోరువారు జులై 15 లోగా రాష్ట్ర సంఘానికి దరఖాస్తులు పంపవలెనట.

మూడవ రౌండ్‌కు కృష్ణన్ రాక

వింబుల్డన్ పోటీలలో లంక ఆటగానిపై విజయం

వింబుల్డన్, జూన్ 23—వింబుల్డన్ లాన్ టెన్నిస్ పోటీలలో పాల్గొంటున్న భారతీయ ఆటగాండ్రు ముగ్గురిలోను ఇద్దరు- శ్రీ ఆర్. కృష్ణన్, నరేష్ కుమార్—నేడు రెండవ రౌండ్ పోటీలో కూడా గెలుపొంది, సింగిల్స్ పోటీల మూడవ పట్టం చేరుకొన్నారు మూడవ ఆటగాడు నరేంద్రనాథ్ అమెరికా ప్రముఖ ఆటగాడు ఆర్ట్ లార్సెన్‌చే 5-7, 3-6, 3-6 గేములతో ఓడించబడినాడు కృష్ణన్ మూడవ రౌండ్‌లో ఆస్ట్రేలియా ఎడమచేతి ఆటగాడు మెర్విన్ రోజ్‌తో పోటీ చేస్తాడు.

నేడు తలవని తలంపుగా ఇండియా జంట నంద్‌కుమార్, నరేంద్రనాథ్ డబుల్స్ పోటీలో బ్రిటిష్ జంట ఓక్లే, డేవీస్‌లచే 45 నిమిషాలలో 5-7, 3-6, 6-2, 4-6 గేములప్రకారం ఓడించబడినారు.

నేటి పోటీలలో ముఖ్యమైనవాటి ఫలితాలివి:

పురుషుల సింగిల్స్— నరేష్ కుమార్ (ఇండియా); జె పలాడా (యుగోస్లావియా) 6-4, 6-4. ఆర్. కృష్ణన్ (ఇండియా); డి షరెంగ్విపెల్ (సింహళం) 6-2, 6-3, 6-2; టాబర్ట్ (అమెరికా); ఓ. విలియమ్స్ (దక్షిణాఫ్రికా) 7-5, 6-2, 7-5; ఎల్. బెర్గిలిన్ (స్వీడెన్); సి. స్పయిచూ (పోలెండు) 6-1, 6-2, 6-2.

పురుషుల డబుల్స్:— హోర్, రోక్‌వాల్ (నిరుటి ఛాంపియనులు, ఆస్ట్రేలియనులు); బ్రిచెంట్, వాషర్ (బెల్జియమ్) 7-9, 6-3, 6-4, 6-2.

మిక్స్‌డ్ డబుల్స్ పోటీలు నేడు ప్రారంభం.

తెలుగు పట్టణాలకు టెలిగ్రాఫ్ సౌకర్యాలు

కర్నూలు-విజయవాడ-గుంటూరులకు ఇకమీదట సరాసరి సంబంధాలు

కర్నూలు, జూన్ 23—కర్నూలు జిల్లా ఎమ్మిగనూరును ఆదోని టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీతోను, విశాఖపట్నం జిల్లా చీపురుపల్లిని విజయనగరం టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీతోను, కృష్ణాజిల్లా పెడనను మచిలీపట్నం టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీతోను, చిత్తూరుజిల్లా తిరుమలైను తిరుపతి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజీతోను కలుపుతూ టెలిఫోన్ పబ్లిక్ కాల్ ఆఫీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్ర తంతి తపాలాశాఖ డైరెక్టర్ కార్యాలయం వారు నేడొక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది:—

మద్రాసు-కర్నూలు మధ్య అదనంగా ఆరు ఛానల్ వి. యఫ్. టి. ఏర్పాటు చేయడంతో మద్రాసు-కర్నూలు మధ్య ఛానళ్ళు 12 వరకు పెరిగినవి. దానితో కర్నూలు నుంచి విజయవాడకు, గుంటూరుకు సరాసరి టెలిగ్రాఫ్ సౌకర్యం ఏర్పడింది. పూర్వపు ఏర్పాట్ల ప్రకారం కర్నూలు-సర్కారు జిల్లాల మధ్య వుండే ట్రాఫిక్‌ను ముందు మద్రాసు సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీసుకు అందజేస్తే వారు అక్కడనుంచి కనక్షన్ ఇచ్చేవారు.

కర్నూలు చుట్టుపట్ల కూడా టెలిగ్రాఫ్ సదుపాయాలను పెంచారు, కర్నూలుకు కోయిలకుంట్ల, బనగానపల్లి, నంద్యాల, బిక్కంవర్ల, ద్రోణాచలం, పత్తికొండలను కర్నూలు టెలిగ్రాఫ్ ఆఫీసుకు చేర్చారు. ఇదివరలో ఆ టెలిగ్రాఫ్ ఆఫీసులన్నీ బళ్లారి ఆఫీసు ద్వారా పనిచేసేవి. ఇప్పుడు కొత్తగా చేసిన ఏర్పాట్లవల్ల త్వరితంగా వార్తలు పంపవచ్చు.

ఈ జూనునుంచి తిరుమలైలో టెలిగ్రాఫ్ సౌకర్యాలు కలుగజేస్తున్నారు.

తపాలా సిబ్బందికి గృహాలు

కర్నూలులో తపాలాశాఖ సిబ్బందికి 44 గృహాల నిర్మాణానికి మంజూరు జరిగిందని, త్వరలోనే వీటి నిర్మాణం ప్రారంభం కాగలదని తెలుస్తున్నది. వీటిని త్వరితంగా పూర్తి చేయవలెనని వున్నందున వెంటనే పని ప్రారంభించాలని ఆంధ్రా పబ్లిక్ వర్క్సుశాఖ వారిని కోరినారట కూడా.

తపాలాశాఖ సిబ్బంది రెండు రకాల గృహాలు నిర్మిస్తారు. వీటిలో "ఏ" రకం గృహాలు 4 వ క్లాసు ఆఫీసర్లకు 12 నిర్మిస్తారు. "బి" రకం కట్టడాలు గుమస్తాలకు, తదితరులకు గాను 32 కడతారు.

నావికులకు శిక్షణ తరగతులు

అభ్యర్థుల ఎన్నిక

మద్రాసు, జూన్ 24—విశాఖపట్టణం రేవులో వున్న "మేఘల" నౌకలో నావికుల శిక్షణ పొందడానికి అభ్యర్థులను ఇండియా ప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖకు చెందిన నౌకాశాఖ ప్రధానోద్యోగి ఎన్నుకుంటారు. మద్రాసు నగరంలోని పాత హైకోర్టు భవనంలోని నౌకాశాఖ ప్రధానోద్యోగి కార్యాలయంలో 1954 జులై 2 వ తేదీ శుక్రవారం నాడు ఈ సెలెక్షన్ జరుగుతుంది.

ఎన్నికఅయిన అభ్యర్థులకు డెక్, ఇంజన్ రూము రేటింగుల శిక్షణ మూడు మాసాలపాటు ఇవ్వబడుతుంది. శిక్షణ ఇవ్వబడే కాలానికి భోజన, వసతి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది.

అభ్యర్థులు అంగసౌష్ఠవం కలిగినవారై, 18 నుంచి 22 సంవత్సరాలలోపు వయస్సు కలవారై వుండాలి కాయకష్టంచేసే కుటుంబాలు, సముద్ర విహారం చేసే కుటుంబాలకు చెందిన అభ్యర్థులకు ముందు అవకాశం ఇవ్వబడుతుంది, గత నెలలో పై అధికారిముందు హాజరై ఎన్నిక కాబడనివారి దరఖాస్తులు పరిశీలించబడవు.

కలకత్తా విమానప్రమాదంలో 6 మంది దుర్మరణం

అయిదుగురు వైమానిక దళాధికారులు, ఒక సార్జెంటు

కలకత్తా, జూన్ 23— కలకత్తాకు ఈశాన్యంగా 25 మైళ్ళ దూరంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌వారి డకోటా విమానం కూలిపోగా అయిదుగురు ఐ. ఏ. యఫ్. ఉద్యోగులు, ఒక సార్జెంటు మరణించారు.

హుగ్లీజిల్లాలోని ఒక గ్రామంలో నేటి ఉదయం ఆ విమానం జనుపనార పంట కల ఒక చేలో వర్షం కురుస్తుండగా కూలిపోయింది. దగ్గరలోవున్న ఇంకొక చేలో దుక్కి దున్నుతున్న ఒక రైతు కుడిచేతికి ఇరిగిన రేకు ముక్కవచ్చి తగలడంవల్ల గాయం తగిలింది. ఇంకొక రైతు పడిపోతున్న విమానాన్ని చూచి మూర్ఛపోయాడు.

ఆ విమానం మామూలు ప్రకారం బ్యారక్‌పూర్ స్టేషన్‌నుంచి ఢిల్లీకి సమీపంలో వున్న పాలం విమానాశ్రయానికి వెడుతున్నది బయలుదేరిన తర్వాత 20 నిమిషాలలో ప్రమాదం సంభవించింది.

శరత్ చంద్రబోసు సతి కాలధర్మం

కలకత్తా, జూన్ 23— కీర్తిశేషులైన శరత్ చంద్రబోసు సతీమణి శ్రీమతి వైభవతి నేటి రాత్రి కలకత్తాలోని తమ గృహంలో పరమపదించారు ఆమె చాలాకాలంనుంచి అస్వస్థతతో వున్నారు. వయస్సు 58 సంవత్సరాలు అంత్యక్రియలు రేపు ఉదయం జరుపబడుతాయి.

నెహ్రూకు చైనా ఆహ్వానం

(1 వ పేజీ తరువాయి)

ప్రభావం ఇండో-చైనాలోను, మొత్తం ఆసియాలోను కూడా శాంతిస్థాపన కృషిపై విశేషంగా ప్రసరించక మానదు.

ఢిల్లీలో చౌ ఎన్-లై కార్యక్రమం

జెనీవానుంచి పయనం: శుక్రవారం ఉదయానికి రాక

జెనీవా, జూన్ 24—చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై నేడు విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. నూరుకోట్ల మంది ఆసియా ప్రజల నాయకత్వం వహించే వీరి సమావేశం కాలంలోనే వాషింగ్టన్‌లో ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్, సర్ విన్‌స్టన్ చర్చిల్‌ల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి నేటి రాత్రే బ్రిటిష్ ప్రధాని, విదేశాంగ మంత్రి బయలుదేరి వెడుతున్నారు.

ప్రయాణానికి ముందు జెనీవాలో మన కృషి ఇండో-చైనాలో శాంతిస్థాపనకు దారితీయగలదనే ప్రపంచంలోని శాంతిప్రియులైన ప్రజలంతా ఆశిస్తున్నారని ఆయన అన్నారు.

మిస్టర్ చౌఎన్-లైతో 16 మంది సహాయకులు కూడా వెళ్ళారు.

విమానాన్ని ఎయిర్ ఇండియా ఇంటర్‌నేషనల్ ఆపరేషనల్ మేనేజర్ శ్రీ పి సి. తజ్‌ధర్ నడుపుతున్నారు. విమానం పెట్రోల్ నింపుకొనడానికై కెయిరోకు నేటిమధ్యాహ్నం 3-20 గంటలకు చేరుకొంటుంది న్యూఢిల్లీకి శుక్రవారంఉదయం 7-15 గంటలకు వస్తుంది.

మిస్టర్ చౌ ఎన్—లైని అనుసరిస్తున్నవారిలో జెనీవా సభలో సలహాదారులుగా వున్న చియావో కు వాన్-ఉతా, వాంగ్ చౌ-యూలు కలరు.

రెండు నెలల క్రితం యిక్కడకు వచ్చిన చైనీస్ ప్రధాని పండిట్ నెహ్రూ ఆహ్వానంపైనే ఢిల్లీకి వెడుతున్నాడు. ఢిల్లీలో సంభాషణలకు పిమ్మట ఆయన పెకింగ్‌కు తిరిగి వెళ్ళిపోతారు. వీరి సంభాషణల ప్రభావం ఆసియాలోని సంఘటనలపై విశేషంగా ప్రసరించ వచ్చుననుకొంటున్నారు.

మిస్టర్ చౌ బూడిదరంగు సూట్ ధరించి వున్నాడు. ఆయనకు వీడ్కోలివ్వడానికి చైనీస్, సోవియట్, వియట్‌మిన్ ఉద్యోగులు పెక్కుమంది వచ్చారు వీరిలో సోవియెట్ ఉపవిదేశాంగమంత్రి కౌనెట్సావ్, వియెట్‌మిన్ ఉపప్రధాని మిస్టర్ ఫామ్ వాన్‌డాంగ్, జెనీవాలోని ఇండియా కాన్సల్ జనరల్ శ్రీ ఎస్. సేన్ కలరు. విమానం బయలుదేరడానికి 10 నిమిషాలుముందుగా వచ్చిన మిస్టర్ చౌ ఎన్-లై కమ్యూనిస్టు ఉద్యోగులతో మాట్లాడారు. తన పాటో తీసుకొనిచ్చాడు, వైమానికులతో కరస్పర్శ చేశారు.

కొందరు పోలీసులు, సైనికులు తప్పితే బందోబస్తు ఏమీ చెయ్యబడనేలేదు.

ఢిల్లీలో కార్యక్రమం

శుక్రవారం ఉదయం పాలం విమానాశ్రయంలో దిగిన తర్వాత చైనీస్ ప్రధాని తొమ్మిది గంటలకు గాంధీజీ సమాధిపై పూలదండ వేయడానికి రాజఘాట్‌కు వెడతారు.

తరువాత ప్రధాని పండిట్ నెహ్రూను, ఉపాధ్యక్షులు శ్రీరాధాకృష్ణన్‌గారిని, ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను ప్రత్యేకంగా కలుసుకొంటారు. ఒక్కొక్కరితో అరగంటసేపు సంభాషిస్తారు.

భోజనానికి ముందు ఆయన పండిట్ నెహ్రూను మరొకసారి కలుసుకోవచ్చు.

సాయంత్రం రాష్ట్రపతి భవనంలో ఆయన గౌరవార్థం ప్రెసిడెంట్ ప్రసాద్ విందు చేస్తారు.

రాత్రి పండిట్ నెహ్రూ భవనంలో భోజన సమయంలోనే ఉభయప్రధానులు సంభాషిస్తారు.

శనివారంనాడు ఉదయం చైనీస్ ప్రధాని ప్రెసిడెంట్ ప్రసాద్‌ను రాష్ట్రపతి భవనంలో కలుసుకొంటారు. ఆ రాత్రే పండిట్ నెహ్రూ ప్రభుత్వం తరపున మిస్టర్ చౌకు రాష్ట్రపతి భవనంలో విందుచేస్తారు.

ఆదివారం ఆయన ఆగ్రాకు విమానంలో వెళ్ళి భోజనసమయానికి తిరిగివస్తారు. సోమవారం ఉదయం ఇండియానుంచి వెళ్ళిపోతారు

స్వాగతపు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, జూన్ 23—చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై యింతకుముందు అనుకొన్నట్లు గురువారం సాయంకాలం గాక శుక్రవారం ఉదయానికే ఢిల్లీకి రాగలడనుకొంటున్నారు.

కొత్త ఫ్రెంచి ప్రధానితో నేడు బెర్నిలో జరుపుతున్న సమావేశమే ఈ విలంబనకు కారణమై వుండవచ్చు.

ఇదే సమయంలో న్యూఢిల్లీ జిల్లాకాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ జగదీష్ కోడేసియా ప్రజలకు ఒక విజ్ఞాపన చేస్తూ చైనీస్‌ప్రధానికి స్వాగతమీయడానికై పాలం విమానాశ్రయానికి వెళ్ళవలెనని కోరారు.

ఢిల్లీలోని వేర్వేరు భాగాలనుంచి ప్రజలను పాలం విమానాశ్రయానికి గొనిపోవడానికి 100 బస్సులు ఏర్పాటు చెయ్యబడ్డాయి. విమానాశ్రయం ఆవరణవరకు అందరు వెళ్ళవచ్చు. కాని లోపలికి వెళ్ళేవారికి 'ప్యాసు' లివ్వబడుతాయి. చైనీస్ ప్రధానితో ఎయిర్ ఇండియాప్రత్యేక విమానం యిక గంటన్నరకు వస్తుందనగా, మోటారు శకటాల, బస్సుల రాకపోకలు నిలిచిపోతాయి.

ఢిల్లీ రాష్ట్రం పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. ఎల్. మెహతా నేడు స్వయంగా యీ ఏర్పాట్లు తనిఖీ చేశారు.

జెనీవా సమావేశంపై ఢిల్లీ చర్చల ప్రభావం

న్యూఢిల్లీలో పండిట్ నెహ్రూ, చౌ ఎన్. లైల మధ్య జరగనున్న చర్చల ప్రభావం తొమ్మిది రాజ్యాల ఇండో-చైనా శాంతి సంభాషణలపై విశేషంగా వ్యాపించగలదని ఈ ప్రతినిధివర్గం భావిస్తున్నది.

ఇండో-చైనా శాంతి సంభాషణలలో ఇండియాకు ప్రాతినిధ్యం లేనప్పటికీ బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్, మిత్రరాజ్యసమితిలోని ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పండిట్ నెహ్రూకు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వచ్చారు.

పండిట్ నెహ్రూను కలుసుకొనడంలో చైనా ప్రధాని కామన్వెల్త్ రాజ్యాలకు చెందిన ప్రముఖ రాజనీతిజ్ఞనేగాక మే 2 వ తేదీని కొలంబో సభప్రకటన ప్రధాన నిర్ణేతనుకూడా కలుసుకొంటున్నారు కొలంబో సభప్రకటన ప్రభావం జెనీవాలో వేర్వేరు ప్రతినిధివర్గాల అభిప్రాయాలపై విశేషంగా ప్రసరించిన సంగతి అందరకు తెలిసినదే.

ఇండో-చైనా యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘంలో పాల్గొనడంపట్ల ఇండియా వైఖరిని గురించి చర్చించడానికి కూడా వీరి సమావేశం తోడ్పడవచ్చునని జెనీవాలోని సమావేశ వర్గాలవారు భావిస్తున్నారు.

యుద్ధవిరమణ కంట్రోల్ సంఘం సమస్యపైనే ప్రతిష్టంభన ఏర్పడ్డది.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ హర్షం

న్యూయార్క్, జూన్ 22—ఇండియా-చైనాల సంబంధాలు బలపడడానికే నెహ్రూ, చౌ ఎన్-లైల సమావేశం దారితీయగలదనే తాను విశ్వసిస్తున్నానని మిత్రరాజ్యసమితిలో ఇండియా ప్రతినిధి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు అన్నారు.

క్రిందటి నెలలో జెనీవాలో వున్నప్పుడు ఈ సమావేశాన్ని తాను ఏర్పాటు చెయ్యగలిగినందుకు ఎంతో సంతోషిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రరాష్ట్రంనుంచి కేరళకు బియ్యం సరఫరా

—ఇండియా ప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 23—ఆంధ్రనుంచిగాని, మధ్యప్రదేశ్ నుంచిగాని బియ్యం కొనుక్కొనడానికి కేరళ రాష్ట్రం కేంద్రంచే అనుమతించబడగలదని తెలుస్తున్నది.

కేరళలో ఆహారపరిస్థితి గురించి చర్చించే నిమిత్తం ఇక్కడికి ప్రత్యేకంగా ఆహ్వానించబడ్డ కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థానుపిళ్లై నేడు ఆహార శాఖామంత్రి మిస్టర్ కిద్వాయ్‌తో జరిపిన సుదీర్ఘ చర్చల ఫలితంగా ఈ అనుమతి ఇవ్వడం జరుగుతుందట. ఈ రాష్ట్రం ఆహార పరిస్థితిలోని తీవ్రతను సడలించే నిమిత్తం ఆంధ్రనుంచిగాని, మధ్య ప్రదేశ్ నుంచిగాని 10 లేక 15 వేల టన్నుల బియ్యం వరకు కొనడానికి అనుమతించబడవచ్చునంటున్నారు.

ఆంధ్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో బియ్యం ధర తక్కువ కాబట్టి, అక్కడి బియ్యాన్ని వ్యాపారసరళిలో కొనుక్కోడానికి కేరళకు కేంద్రం అనుమతినిస్తే, అప్పుడు ఈ బియ్యాన్ని కేరళలో ప్రజలకు తక్కువ ధరకు అందజేయడానికి వీలవుతుంది. అందువల్ల మొత్తంమీద కేరళలో బియ్యంధర తగ్గడానికి అవకాశం ఏర్పడుతుంది.

దేశంలో బియ్యంపై యింకా ఒకరకమైన కంట్రోల్‌వున్న రాష్ట్రం కేరళ ఒక్కటే. ఇక్కడ మొన్ననే రేషన్‌లో, బియ్యం భాగం 4 ఔన్సుల నుంచి 6 ఔన్సులకు పెంచబడింది. అయినా ప్రభుత్వం దగ్గరగాని, ప్రైవేటు మార్కెట్‌లోగాని ఎవరైనా, ఎంతైనా బియ్యాన్ని కొనుక్కోవచ్చుననే అవకాశం కల్పించబడింది. అయితే రేషన్ దుకాణాలలోని ధరతో పోలిస్తే ప్రైవేటు మార్కెట్‌లోని ధర చాల హెచ్చుగా వుంది.

ప్రజలలో కొనుగోలు శక్తి లేకపోవడం వల్లను, ప్రైవేటు మార్కెట్‌లో ధర అందుబాటులో లేకపోవడం వల్లను ప్రజలు తమ రేషన్‌కు తోడుగా బియ్యం కొనుక్కోలేకపోతున్నారని కేరళ రాష్ట్ర ప్రభుత్వం వాదించింది ఈ విషయంలో సహాయపడవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది కూడా.

శ్రీ పట్టం థానుపిళ్లై నేడు ప్రధాని నెహ్రూను, డాక్టర్ కట్జూను, శ్రీ నందాను కలుసుకొని మాట్లాడారు. ఆయన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతాను కూడా కలుసుకొని మాట్లాడారు. తన ప్రభుత్వ ప్రణాళికలతో కాంగ్రెసు సహకరించడం గురించిన సమస్యలను ఆయనతో శ్రీ పిళ్లై చర్చించినట్లు భావించబడుతున్నది.

ఇండియాలో మత కలహాలు సాగుతున్నవట

పాక్ పత్రికల దుష్ప్రచారం

కరాచీ, జూన్ 23—ఇండియాలో ఈ మధ్య తరచు మత కలహాలు జరగడం కరాచీలోని రాజకీయ వర్గాలకు ఆందోళన కలిగిస్తున్నదనే వార్తను కరాచీ దిన పత్రికలు నేడు మొదటి పేజీలో ప్రముఖంగా ప్రకటించినాయి

ఈ వార్తను పాకిస్తాన్‌లోని యితర పట్టణాల పత్రికలు కూడా యిలాగే ప్రముఖంగా ప్రకటించి వుంటాయి.

దీనిలో యింకా యిలా వున్నది:—

"1952 ఫిబ్రవరిలో నెహ్రూ- లియాకత్ ఒడంబడిక జరిగినప్పటినుంచీ ఇండియాలో 286 మత కలహాలు జరిగినాయి. వీటిలో పదింటిని గురించి ఇండియన్ పత్రికలలోనే గత మూడు వారాలలోను ప్రకటించబడింది ఈ మతకలహాలు ఎక్కడో చెదరుగా కాక దేశం మొత్తంపై రేకెత్తడం ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నది. దీనికితోడు ఇండియాలోని కొన్ని ప్రాంతాలలో అతివాద మత సంస్థలచే "శుద్ధి" ఉద్యమం సాగించబడుతున్నది."

సింధు ముఖ్యమంత్రిపై ఆరోపణల త్రోసివేత

కరాచీ, జూన్ 23—సింధు ముఖ్యమంత్రి పీర్జాదా అబ్దుస్ సత్తార్ దుష్పరిపాలన సాగిస్తున్నాడని కొందరు సింధు రాజకీయ నాయకులు చేసిన ఆరోపణలను "ప్రాథమిక దర్యాప్తు" చేసిన పిమ్మట తాను త్రోసిపేస్తున్నానని సింధు గవర్నర్ ప్రకటించారు.

హాంగ్‌కాంగ్, జూన్ 22— కమ్యూనిస్టు చైనా ప్రభుత్వంచే విడుదల చేయబడిన 44 మంది నేడు ఇక్కడకు వచ్చారు వీరిలో తొమ్మండుగురు బ్రిటిషర్లు కూడా వున్నారు.

Compare Squarewords to other competitions — and enter for the best!

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO. at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUB HOUSE, Mount Road, Madras.



Regd. No. M. 4475.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 16 సంచిక: 26
10 పేజీలు: వెల రెండణాలు
మద్రాసు: ఆదివారం
27-6-1954

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 8008 81

బల్వంతరాయ్ మెహతా

-కేంద్ర ప్రభుత్వంలో మంత్రి కాగలడా?

బూజ్, జూన్ 26—కాంగ్రెసు కార్యదర్శులలో ఒకరైన శ్రీ బల్వంతరాయ్ మెహతా కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా నియమింపబడగలడని, కచ్ కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు గులాబ్ శంకర్ ధోల్కియా కాంగ్రెసు కార్యదర్శి కాగలడని తెలుస్తున్నది. (మ. వి.)

శనివారంనాడు తిరిగి రెండుసార్లు నెహ్రూ-చౌ ఎన్-లైల సమావేశం

మొత్తం నాలుగు గంటలపాటు వివిధ సమస్యలపై సమాలోచనలు

ఢిల్లీ పర్యటనలో చైనా ప్రధానిచే ప్రాచీన నిర్మాణాల సందర్శనం

న్యూ ఢిల్లీ, జూన్ 26— నేడు తిరిగి చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై భారత ప్రధాని పండిట్ నెహ్రూను ఆయన ఇంటిలో రెండుసార్లు కలుసుకొన్నారు. ఉదయంపూట రెండు గంటలసేపు, సాయంత్రం రెండు గంటలసేపు వారుభయులు మాట్లాడారు.

ఒక్క చైనా దుబాసి తప్ప ఆ సమయంలో అక్కడ మరెవ్వరూ లేరు.

ఇదే సమయంలో చైనా ప్రధాని సలహాదారు, కార్యదర్శులు ఇండియా విదేశాంగ శాఖ సెక్రటరీ జనరల్ శ్రీ ఎన్ ఆర్ పిళ్లె, విదేశాంగ కార్యదర్శి శ్రీ ఆర్. కె నెహ్రూను కలిసికొని సంప్రతింపులు జరిపారు.

మిస్టర్ చౌ ఎన్-లై నేడు ఆలిండియా రేడియో కేంద్రానికి వెళ్తారు. భారతదేశానికి ఆయన ఇచ్చే సందేశం అక్కడ రికార్డు చెయ్యబడుతుంది.

వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారితో ఆయన తేనీరు పుచ్చుకొంటారు. తర్వాత ఢిల్లీలోని చైనా రాయబారి చేసే విందుకు హాజరవుతారు. రాత్రి ప్రభుత్వ పక్షాన ప్రధాని నెహ్రూ విందుచేస్తారు అప్పుడు ప్రధాని నెహ్రూ హిందీలో మాట్లాడగలరని, మిస్టర్ చౌ ఎన్-లై చైనీస్ భాషలో సమాధాన మివ్వగలరని భావించబడుతున్నది. దుబాసీలు ఉపన్యాసాలను అనువాదం చేస్తారు. విదేశాల రాయబారులు, కేంద్రమంత్రులు, ఉన్నతోద్యోగులు ఈ సమావేశానికి హాజరుకాగలరని భావించబడుతున్నది.

చైనాను యింకా గుర్తించని దేశాల రాయబారులకు ఆహ్వానం పంపబడలేదు. ఇలా ఆహ్వానింపబడనివారిలో అమెరికా, జపాన్ రాయబారులు కూడా వున్నారు

ఢిల్లీలో చైనా ప్రధాని పర్యటన

ప్రాచీన నిర్మాణాల సందర్శనం

న్యూఢిల్లీ, జూన్ 26—చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై నేటి ఉదయం ఢిల్లీలోని ప్రాచీన నిర్మాణాలను సందర్శించారు రెండున్నర గంటలపాటు సాగిన ఈ నగర పర్యటనలో "చౌ-నెహ్రూ జిందాబాద్" "ఇండియా, చైనాల మైత్రి వర్ధిల్లాలి"—వినాదాలు మిన్ను ముట్టినాయి. మిస్టర్ చౌ కొన్ని శరణార్థి శిబిరాలను కూడా సందర్శించారు.

పెక్కుచోట్ల మిస్టర్ చౌ ఎన్-లైకు పూలమాలలు వెయ్యబడినాయి. కుతుబ్ మీనార్ ఎక్కడానికి వెళ్ళినప్పుడు ఆయనకు పుష్పాలు సమర్పించబడినాయి. ఒక అంతస్తు వరకు ఎక్కడానికి మాత్రం ఆయనకు వ్యవధి చిక్కింది.

కస్తూర్బా నికేతన్ (శ్రీం కాలనీకి) వెళ్ళినప్పుడు అక్కడి యువతి ఆయన నొసట తిలకం పెట్టారు.

చైనా ప్రధాని వెంట చైనా రాయబారి, ఢిల్లీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మప్రకాశ్, ఢిల్లీ ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలానాయరీ వెళ్లారు. చైనా ప్రధానికి ఎదుట బడి అభినందింప లేకపోయినవారు ఆయన కారుపై పూలు జల్లి సంతృప్తిపడ్డారు.

మిస్టర్ చౌ ఎన్-లై కుతుబ్ మీనార్ వద్దకు వెళ్ళినప్పుడు కుతుబ్ వద్దగల ఇనపస్తంభాన్ని, దానిపై పాళీ భాషలో వ్రాయబడివున్న శాసనాలను చూశారు

ఢిల్లీలో గల మాలవ్య నగర్ అనే శరణార్థుల కాలనీని ఆయన సందర్శించారు. తన గౌరవార్థం అలంకరింపబడ్డ ద్వారంగుండా ఆయన లోనికి వెళ్ళారు.

గాంధీ మహాత్ముని చిత్రరు పొకటి అక్కడ ప్రముఖంగా ప్రదర్శించబడింది. "ఇండియా, చైనాల మైత్రి కలకాలం వర్ధిల్లాలి"—అని వ్రాయబడ్డ అట్టలు కూడా కట్టబడ్డాయి. మిస్టర్ చౌ ఎన్-లైకి అక్కడ సమర్పించబడ్డ స్వాగత పత్రంలో యిలా వున్నది:—

"మీరు మహాపురుషులు-మాలవ్య నగర్‌కు వచ్చినందుకు మీకు స్వాగతం చెబుతున్నాం. విజయమైన విశ్వమానవ సౌభ్రాత్రాన్ని నెలకొల్పడంలో మీ సహకారాన్ని ఆపేక్షిస్తున్నాం.

మిస్టర్ చౌ ఎన్-లై ప్రయాణించిన దారి పొడుగునా అనేక వర్గాల ప్రజలు నిలబడి, హర్షధ్వానాలు చేశారు.

అనంతరం మిస్టర్ చౌ ఎన్-లై జమీయా మిలియ అనే విద్యాసంస్థను సందర్శించారు. ఆక్టింగ్ వైస్-ఛాన్సెలర్ మిస్టర్ సయ్యద్ అన్సారీ ఆయనకు స్వాగతం చెప్పారు. ఉర్దూలో ఆ విద్యాసంస్థ ప్రకటించిన కొన్ని పుస్తకాలు, కొన్ని పూలు చైనా ప్రధానికి బహూకరించబడినాయి. అక్కడ గల ఎనిమిదేళ్ళ బాలునితో మిస్టర్ చౌ కరచాలనంచేసి, దుబాసి ద్వారా మాట్లాడారు.

తర్వాత చైనా ప్రధాని లజపత్ నగర్‌కు వెళ్ళారు. కస్తూర్బా నికేతన్‌కు వెళ్ళినపుడు అక్కడ తీరు చేస్తున్న పనులను చూచి ఆయన చాలా మెచ్చుకొన్నారు. ఒక పడుపు గలేబు, టిపాయ్‌గుడ్డ, తలగడ గలేబు ఆయనకు అక్కడ బహూకరించబడినాయి.

అనంతరం ఆయన హుటాహుటిగా పాత ఢిల్లీ చూసి వచ్చారు. జుమ్మామసీదు, చాందినీ చౌక్, పాత సెక్రటేరియెట్ చూసి వచ్చారు ఆయనను చూసిన కోట్లా వేలాది ప్రజలు హర్షధ్వానాలు చేస్తూ ఆయనపై పుష్పవర్షం కురిపించారు.

(ఇతర వార్తలు 7-వ పేజీలో)

ఢిల్లీ విమానాశ్రయంలో చైనా ప్రధానికి ఇండియా ప్రధాని, ఉన్నతాధికారులు స్వాగతమిచ్చినప్పటి ఫొటో

మోలటాఫ్‌తో భారత ప్రతినిధి చర్చ

మాస్కో, జూన్ 25— మాస్కోలోని ఇండియా రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ఉద్యోగి నేడు ఆకస్మికంగా సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మోలటావ్‌ను కలుసుకున్నారు.

వీరి చర్చల వివరాలు రహస్యంగా వుంచబడుతున్నవి.

ఇండియా రాయబారి శ్రీ కె. పి. ఎస్. మీనన్ ప్రస్తుతం లెనిన్‌గ్రాడ్‌కు వెళ్ళి వున్నందున రాయబారి కార్యాలయంపై ఆయన స్థానే ఇప్పుడు అధ్వర్యం వహిస్తున్న సెకండ్ సెక్రటరీ శ్రీ పి. ఎన్. కౌల్ నేడు మిస్టర్ మోలటావ్‌ను కలుసుకున్నారు.

తాను సోవియెట్ విదేశాంగ మంత్రితో చర్చించిన విషయాలను గురించిగాని, ఈ సమావేశం ఎవరి కోరికపై ఏర్పాటు చేయబడినదీ వైనంగాని తెల్పడానికి శ్రీ కౌల్ నిరాకరించారు.

ఐసెన్‌హోవర్‌తో చర్చిల్ సమాలోచనలు

యూరప్ రక్షణ వ్యవస్థపైన, పరమాణుశక్తి రహస్యాలపైన ప్రధానంగా సంప్రతింపులు

వాషింగ్టన్, జూన్ 25— బ్రిటిష్ ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నేటి ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు సమావేశమై చర్చలు జరిపారు. యూరోపియన్ రక్షణ వ్యవస్థను గురించి, తమకు తెలిసిన పరమాణుశక్తి శాస్త్ర రహస్యాలను పాశ్చాత్య మిత్రరాజ్యాలు పరస్పరం తెలియజేసుకోడానికి గల అవకాశాలను గురించి ఈ నాయకు లిద్దరు నేడు ప్రధానంగా చర్చించినట్లు నేటి సమావేశాల అనంతరం వైట్‌హౌస్ నుంచి ప్రకటించబడింది.

బ్రిటిష్ ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కలిసి నేటి మధ్యాహ్నం భోజనానంతరం ప్రెసిడెంట్ కార్యాలయంలో రెండున్నర గంటలసేపు చర్చలు జరిపారు ఈ సమావేశంలో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంథొనీ ఈడెన్, అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ జాన్ ఫాస్టర్ డల్లెస్ కూడా పాల్గొన్నారు.

ఇది నేడు ఈ నాయకుల మధ్య జరిగిన సమావేశాలలో రెండవది. ఇంతకుముందు వీరు నేటి ఉదయం ఒకసారి సమావేశమై చర్చలు జరిపారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు ప్రెస్ సెక్రటరీగా పనిచేస్తున్న మిస్టర్ జేమ్స్ హాగర్టీ పత్రికా విలేకరులకు పై విషయం మాత్రమే తెలియజేశారు. అంతకు మించి వేరే ఏ విషయాలపై చర్చలు జరిగినదీ ఆయన తెల్పలేదు.

అయితే, పరమాణుశక్తి శాస్త్ర రహస్యాల మార్పిడికి సంబంధించినంతవరకు వారు, ఆ విషయమై బ్రిటన్, అమెరికాల మధ్య పరస్పర సహకారం పెంపొందడానికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించినట్లు ఆయన విశదం చేశారు.

1946వ సంవత్సరపు యాటం రహస్యాల చట్టం అనుమతిస్తున్న దానికంటె ఎక్కువగా బ్రిటన్, అమెరికాలు పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగాల రహస్యాలను పరస్పరం తెలుసుకొనడానికి అంగీకరించవలసిందిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ క్రిందటి జనవరిలో కాంగ్రెస్‌ను కోరిన సంగతిని గుర్తుకు తెచ్చి మిస్టర్ హాగర్టీ, కాంగ్రెస్ ఇందునిమిత్తం మరొక బిల్లును ఆమోదించవలసి వున్నదని పేర్కొన్నారు.

బ్రిటన్, అమెరికా నాయకులు నేడు వివిధ సమస్యలన్నింటిపైన మామూలు ధోరణిలోనే చర్చలు జరిపారని ఆయన అన్నారు.

ఆసియాలోని కమ్యూనిస్టులతో లోకర్నో సంధివంటి నిరాక్రమణ సంధి చేసుకోవడం అవసరమని వాషింగ్టన్‌కు బయలుదేరే ముందు బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఈడెన్ చేసిన సూచనను గురించి నేటి సంభాషణలలో చర్చ ఏమైనా జరిగిందా? అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆ విషయం తనకు తెలియదని మిస్టర్ హాగర్టీ సమాధానం చెప్పారు.

నేటి సంభాషణలలో గ్వాటెమాలా సమస్య ప్రసక్తి వచ్చిందో, లేదో కూడా తాను చెప్పజాలనని ఆయన అన్నారు.

ప్రధాని చర్చిల్‌కు, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు మధ్య తిరిగి రేపు సంభాషణలు జరగగలవని తెలియజేశారు.

ఆగ్నేయ ఆసియా రక్షణ విషయమై బ్రిటన్, అమెరికాల మధ్యగల అభిప్రాయ భేదాలపై నేడు ప్రధానంగా చర్చ జరగగలదని ఇంతకుముందు భావించబడింది. అయితే, ఈ విషయమై అభిప్రాయభేదాలు తొలగిపోగలవనే ఆశ ఏమీలేదని ఇచ్చట ప్రభుత్వ వర్గాలవారు నిస్పృహ వెలిబుచ్చుతున్నారు.

అభిప్రాయ భేదాల తొలగింపు ఆవశ్యకత

ప్రధాని చర్చిల్ వివరణ

వాషింగ్టన్, జూన్ 25—"కొన్ని కుటుంబ వ్యవహారాలను గురించి మాట్లాడడానికి నేను మిస్టర్ ఆంథొనీ ఈడెన్‌తో కలిసి ఇప్పుడు ఇక్కడకు వచ్చాను. బ్రిటన్, అమెరికాల మధ్య అభిప్రాయభేదాలేవైనా వుంటే వాటిని తొలగించి, వాటి మధ్య యథాపూర్వ స్నేహ సామరస్యాలు కలవని నిశ్చితంగా తేల్చుకుని మరీ మేము ఇక్కడనుంచి వెళ్ళగల"మని బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ లండన్ నుంచి నేడిక్కడకు రావడంతోనే ప్రకటించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఆంగ్ల భాషను మాట్లాడే మన కుటుంబం లేక ప్రాచ్యాత్య కూటం చాలా పెద్దది. ఇంత పెద్ద కుటుంబంలో సభ్యుల మధ్య కొన్ని కొన్ని విషయాలపై అభిప్రాయభేదాలు పొడసూపగల అవకాశం లేకపోలేదు. మనం ఒకచోట కలుసుకొని ముఖాముఖి చర్చించుకుంటే ఈ విభేదాలు తొలగిపోవడమే కాక, సోవియెట్ రాజ్యకూటానికి ఉభయ పార్శ్వాల మనకంటె క్లిష్టతర సమస్యల నెదుర్కొంటున్న మన పొరుగు రాజ్యాలకు మనం సమర్థంగా తోడ్పడడానికి పదవకాశం ఏర్పడగలదు కూడా."

వాషింగ్టన్ విమానాశ్రయంలో ప్రధాని చర్చిల్‌కు, విదేశాంగమంత్రి ఈడెన్‌కు అమెరికన్ వైస్-ప్రెసిడెంట్ నిక్సన్, విదేశాంగమంత్రి డల్లెస్, కామన్వెల్తు రాజ్యాల రాయబారులు స్వాగతమిచ్చారు

విమానం దిగి, సర్ విన్‌స్టన్ మిస్టర్ ఈడెన్‌తో

(మిగతా 2 వ పేజీలో)

యూరప్ రక్షణ సంధి చర్చలలో పాల్గొనడానికి ఫ్రాన్సు నిరాకరణ

పారిస్, జూన్ 25— యూరోపియన్ సమష్టి సైన్య నిర్మాణ సమస్యను గురించి ఏర్పాటు చేయబడుతున్న ఆరు రాజ్యాల సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బెల్జియం పంపిన ఆహ్వానాన్ని ఫ్రెంచి ప్రధాని ముస్యూర్ మెండే-ఫ్రాన్సు నేడు తిరస్కరించారు.

తాను ప్రధాని పదవిని స్వీకరించినప్పుడు చేసిన ప్రకటనలోనే ఫ్రాన్సు విధానాన్ని తాను స్పష్టీకరించానని ప్రధాని మెండే-ఫ్రాన్సు నేడు తనకు ఆహ్వానం అందజేసిన బెల్జియన్ రాయబారికి తెలియజేశారు.

యూరోపియన్ సమష్టి రక్షణ సైన్యంలో చేరడమా, మానడమా అనే విషయాన్ని ఫ్రెంచి ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సమైక్యంగా నిర్ణయించవలసివున్నదనీ, ప్రస్తుతం ఫ్రెంచి ప్రజలలో అట్టి సమైక్యత లేక, ఈ సమస్యపై తీవ్రమైన అభిప్రాయ భేదాలు ప్రకటించబడుతున్నవనీ ఆయన స్పష్టం చేశారు.

ఫ్రాన్సులో ఈ సమస్యపై అభిప్రాయ భేదాన్ని వెలిబుచ్చుతున్న ఉభయ పక్షాలమధ్య సమాధానం కుదర్చడానికి తానుగట్టి ప్రయత్నం ప్రారంభించాననీ, ఆ ప్రయత్నంఫలితం తేలే వరకు యూరోపియన్ రక్షణ సంధిపై సంతకాలు పెట్టిన ఆరురాజ్యాల సమావేశమై చర్చలు జరపడంవల్ల ఎట్టి ప్రయోజనం పొందజాలరు గనక అట్టి సమావేశానికి ఇది తరుణం కాదని ఆయన వివరించారు.

యూరోపియన్ రక్షణ సైన్య నిర్మాణ సమస్యపై ఆరు రాజ్యాల (బెల్జియం నెదర్లాండ్, లగ్జెంబర్గ్, ఇటలీ, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలు) సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతూ బెల్జియం, నెదర్లాండ్సు, లగ్జెంబర్గ్‌లు పంపిన ఆహ్వానాన్ని పశ్చిమ జర్మనీ ఆమోదించినట్లు బాన్ నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది

ఈ సమావేశానికి ఇంకా తేదీ నిర్ణయింపబడలేదు గాని, అది వచ్చే వారాంతంలో ప్రారంభం కావచ్చునని ఒక విదేశాంగ కార్యాలయోద్యోగి తెలియజేశారు.

1952 మేలో తాము సంతకాలు చేసిన యూరప్ రక్షణసంధిని ఫ్రాన్సు, ఇటలీలు నిజంగా ధృవపరచవలసి వున్నవో, లేవో

(మిగతా 2 వ పేజీలో)

స్పెయిన్‌లో తిరిగి రాజరికం స్థాపన

జనరల్ ఫ్రాంకో యోచన

మాడ్రిడ్, జూన్ 26—స్పెయిన్‌లో తిరిగి రాజరిక ప్రభుత్వ స్థాపనకు దారితీసే పథకాన్ని గురించి జనరల్ ఫ్రాంకో యోచిస్తున్నారని తెలుస్తున్నది.

13 వ అల్ఫోన్సో మనుమడు 12 ఏళ్ళ జువాన్‌కార్లోస్ రాకుమారుడు ఈ వారంలో జనరల్ ఫ్రాంకోను ముఖ్యంగా లాంఛనంగా కలుసుకున్నాడు.

రెండు సంవత్సరాలు, సైన్యంలోగాని నౌకాదళంలోగాని రాకుమారుడు నే అధికారంలేకుండా కేడెట్‌గా పనిచెయ్యాలని, రెండేళ్ళు మాడ్రిడ్ విశ్వవిద్యాలయంలో చదువుకోవాలని (రెండేళ్లు) సాంకేతిక శిక్షణ పొందాలని, ఇవి జరిగినప్పుడు తనతో సన్నిహితంగా సహకరించవచ్చునని జనరల్ ఫ్రాంకో సూచించాడట.

ఆస్తి-అప్పుల విభజనలో ఆంధ్ర-మద్రాస్ రాష్ట్రాలకు తీవ్ర అభిప్రాయభేదాలు

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 25— ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్య ఆస్తి, అప్పుల విభజనలో సమాధానం కుదరని అభిప్రాయ భేదాలు తలెత్తినట్లు తెలుస్తున్నది.

ఆస్తి-అప్పులను న్యాయంగా పంపిణీ చేసుకొనడానికి మద్రాసు ప్రభుత్వంతో సమంజసమైన సమాధానానికి రావడానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రయత్నించింది. కాని రాష్ట్ర విభజనకు పూర్వం ఆంధ్ర ప్రాంతాలలో నిర్మింపబడిన ప్రాజెక్టుల ఖర్చులను లెక్కగట్టడంలో ప్రధానమైన అభిప్రాయభేదాలు ఏర్పడినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టుల కింద సాగునకిని పెట్టిన పెట్టుబడి ఖర్చులను అంచనాలోకి తీసుకొని, అనేక సంవత్సరాలుగా ఆ ప్రాజెక్టుల నుంచి వచ్చిన ఆదాయాన్ని దానినుంచి మినహాయింపు చేసి మిగిలిన మొత్తాన్ని లెక్కగట్టాలని ఆంధ్ర ప్రభుత్వం సూచించినట్లు తెలుస్తున్నది. ఇలా పరిశీలిస్తే ఆంధ్రరాష్ట్రంలోని ప్రాజెక్టులకు పెట్టుబడిగా పెట్టిన 29 కోట్ల రూపాయలకుగాను, అంతకు మించిన మొత్తం ఇన్ని సంవత్సరాలుగా వాటినుంచి ఆదాయం రూపంలో వచ్చివున్నందున ఇందుకింద ఆంధ్రరాష్ట్రానికి రాగల అప్పు వుండదని చెప్పబడుతున్నది. దీనికి మద్రాసు ప్రభుత్వం అంగీకరింపకపోవ

(మిగతా 2 వ పేజీలో)



కర్నూలులో ఆటో మొబైల్ వర్కుషాప్, సర్వీసింగ్ స్టేషన్ స్థాపన

ఎం. జి. బ్రదర్సువారి ఆటోమొబైల్ వర్కుషాప్, సర్వీస్ స్టేషన్ స్థాపనతో నూతన ఆంధ్రరాష్ట్ర రాజధాని అయిన కర్నూలులో పెద్ద కొరత తీరిపోయింది, దీనికి పరిశ్రమల, విద్యామంత్రి గా॥ శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ప్రారంభోత్సవం జరిపారు. ఈ సమావేశానికి కర్నూలులో అనేకమంది పురప్రముఖులు సమావేశమైనారు.

సభ నలంకరించినవారిలో ఉప ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, సహకారశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య, ల్యాండ్ రివిన్యూశాఖ మంత్రి శ్రీ కే. కోటిరెడ్డి, ఇంకను పెక్కు ప్రభుత్వశాఖల ప్రధానోద్యోగులు కలరు, మద్రాసులోని సుప్రసిద్ధ మోటార్ కంపెనీల ప్రతినిధులుగూడ ఈ సందర్భమున హాజరైనారు.

ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య వర్కుషాపుకు ప్రారంభోత్సవం జరుపుతూ, రాజధానిలో ప్రప్రథమంగా నెలకొల్పబడుతున్న ఈ పారిశ్రామిక సంస్థను మిక్కిలి ప్రశంసించి, నూతన ఆంధ్రరాష్ట్రంలో ఇంకను అనేక పారిశ్రామిక సంస్థలు నెలకొల్పబడడానికి ఇది విఘ్నేశ్వర పూజ అని చెప్పారు.

ఎం. జి. బ్రదర్సువారి ఉత్తమ సాంప్రదాయమునకు అనుగుణంగా ఈ సంస్థ అనేక సంవత్సరాలు ఉపయోగకరంగా సర్వీసు చేయగలదని ఆయన దీవించారు. ఆటో మొబైల్ సర్వీసింగులో అధునాతనమైన మెషినరీతోను, బాగా తర్ఫీదు పొందిన మెకానిక్కులతోను స్థాపించబడిన ఈ వర్కుషాపులు నూతన ఆంధ్రరాష్ట్రంలోని ప్రజోపయోగ పరిశ్రమలలో గౌరవమైన స్థానం అలంకరించగలవు. ఈ రాష్ట్రంలో ఆటో మొబైల్ సర్వీసు ఇదివరకు కంటె ఇప్పుడెంతో అవసరమై వున్నది.

ఇండస్ట్రియల్ అండ్ ప్రూడెన్షియల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

స్థాపితము: 1913 హెడ్డాఫీసు: బొంబాయి.

నూతన విస్తరణ పథకం క్రింద ఆంధ్ర స్టేటులో ఇన్‌స్పెక్టర్లు, ఆర్గనైజర్ల ఉద్యోగాలకు వెంటనే దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ వ్యాపారంలో మంచి అనుభవమున్నవారే వ్యాపార సమర్థతను తెలుపు రికార్డుతోను, యోగ్యతా పత్రములతోను దరఖాస్తులు పంపుకొనవలెను.

ఏజంట్లుగాను, స్పెషల్ ఏజంట్లుగాను పనిచేయదలచిన వారు గూడ దరఖాస్తులను పంపుకోవచ్చును. వివరములకు:

శ్రీ ఎం. గురుమూర్తి, బ్రాంచి మేనేజరు (ఆంధ్ర)
187, మౌంట్‌రోడ్డు, మద్రాసు.

ఓవర్‌సీర్ కోర్సు

ఎల్. ఎస్. ఎల్. పి. అభ్యర్థులు (ప్యాసైనా, తప్పినా) ఈ కోర్సుకు స్వయంగాగాని, పోస్టు ద్వారాగాని మద్రాసు-ఆంధ్ర గవర్నమెంట్ పరీక్షకు చదవ వచ్చును. పోస్టల్ విద్యార్థులకుగూడ ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును. హాస్టలు వసతికలదు. తగిన ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం విద్యార్థులకు ఈ సంస్థ గ్యారంటీ ఇస్తుంది. ప్రాస్పెక్టసుకు, మణిఆర్డరు ద్వారా ఎనిమిది అణాలు ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి, 97, స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 కు పంపండి. మీ పేరు అడ్రెసు విడి అక్షరాలలో మణి ఆర్డరు కూపను మీద వ్రాయవలెను. కాలేజి 21-6-54 తేదీన తెరవబడింది. అడ్మిషనులు 5-7-54 వరకు తీసుకొనబడును.

సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్‌సి.,
బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా)
ప్రిన్సిపాల్.

ఈ రెండూ జ్ఞాపకం వుంచుకోనండి!

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్
"సిద్ధమకరధ్వజ"
దీనికిదే సాటియైన ఔషధరాజము. అనుపాన భేదములతో అన్ని విధములైన జబ్బులను అమోఘంగా కుదుర్చును. శులములలోను, భాగ్యములలోను, వారసరి మోకాడులలోను అమ్మబడును

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్
"వసంత కుసుమాకర రసం"
అతిమూత్రం, మూత్ర సంబంధమైన వ్యాధులకు, శాస్త్రీయంగా తయారు చేయబడిన ఔషధం. రామబాణంవలె పనిచేయును.

కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ అండ్ కో లిమిటెడ్.,
18/1, 19 లోయర్ చిత్‌పూర్‌రోడ్డు, కలకత్తా.

సంగ్రహ ప్రకటనలు

వివాహము

దక్షిణ ఇండియాలో, అరవము, తెలుగు, మళయాళం కన్నడం, మహారాష్ట్రం మాట్లాడే స్మార్తులు, వైష్ణవులు, మధ్వుల బ్రాహ్మణ బాలబాలికల జాతకములు మీకు తగినవి కావాలంటే, మీ బాలబాలికల జాతకాల పూర్తి వివరాలు తెలియపరుస్తూ మాకు వ్రాయండి.

Horoscope Exchange,
Post Box No 1834, Madras-1

కావలెను

మద్రాసు, ఆంధ్ర స్టేట్సులో త్వరగా అమ్ముడుపోయే మా సైకిల్ రిక్షాలను విక్రయించడానికి ఏజంట్లు, స్టాకిస్టులు కావాలి. మద్రాసులో మోడల్సును తనిఖీ చూసుకొనవచ్చును. వివరములకు బాక్సు నం. 123, కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు.

బిషప్ అజరయ్య గరల్సు హైస్కూలు, విజయవాడకు మాథమాటిక్సు అసిస్టెంటు ఉద్యోగానికి దరఖాస్తులు కోరబడుతున్నవి. గవర్నమెంటు రేట్లప్రకారం జీతం యివ్వబడును. కరస్పాండెంటు.

టెండరు నోటీసు

ఆంధ్ర యూనివర్సిటీ, వాల్తేరు

తెలుగులో రంగనాథ రామాయణముపై వ్రాసిన "పంచమి" అనే పరిశోధన గ్రంథమును ముద్రించుటకు సీలువేసిన టెండర్లు వాల్తేరులోని ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు గారికి 26-7-54 సోమవారము మ 1 గం. వరకు తీసుకొనబడును.

మిగిలిన వివరములు రిజిస్ట్రార్ నుండి తెలిసికొనవచ్చును.

(సం.) కే. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు,
ఆంధ్ర యూనివర్సిటీ ఆఫీసు, వాల్తేరు

కారు అమ్మకము

1949 మోడల్ ఫోర్డు కస్టమ్స్ కారు. మంచి కండిషను. వివరములకు; శ్రీ జి. వి. దత్తాత్రేయ శర్మ, అడ్వకేటు, రెండవలైను, అరండల్ పేట, గుంటూరు-2.

జ్యోతిషం

ధనవంతులకు, బీదలకు సరియైన సలహాలిచ్చి 30 సంవత్సరాల నుంచి సేవచేస్తున్న జ్యోతిష్కుడు ఇపుడు ఉచితంగా సలహా యిచ్చును. ఆరూఢ ప్రశ్నలు, గాయత్రీ మహాలక్ష్మీ పూజా విధానంవల్ల చెప్పబడుతాయి. మీ భవిష్యత్తు గురించి ఏమైనా 5 ప్రశ్నలు వ్రాసి ఒక పుష్పం పేరు, మీ జనన తేది తెలపండి. వెంటనే సరైన సమాధానాలు పంపబడుతాయి. పోస్టేజికి 14 అణా బిళ్ళలు పంపండి. జాబులు యింగ్లీషులోనే వ్రాయాలి. మీ అడ్రెసు విడి అక్షరాలలో వ్రాయండి.

Prof R Swaminatha Iyer
Astrologer
9, Philip's Street, Madras-1

Squarewords protect you — every entry is photographed

వాషింగ్టన్ చర్చలు

(1 వ పేజీ తరువాయి)

కలిసి మోటారు కారులో వైటుహౌస్‌కు బయలుదేరి వెళ్లారు.

వైటుహౌస్‌లో ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ కలుసుకొన్నప్పుడు వారిద్దరు కూడా ఎట్టి ప్రకటనలు చేయలేదు. వారు కొంచెం సేపు పోర్టికోలో ప్రయివేటుగా సంభాషించుకున్నారు.

ఉదయం సమావేశం పూర్తి అయిన పిదప మధ్యాహ్నం భోజన సమయం వరకు సర్ విన్‌స్టన్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రెసిడెంట్ కార్యాలయంలోనేకూర్చుని మాట్లాడుకున్నారు. మిస్టర్ డల్లెస్, మిస్టర్ ఈడెన్ మరొక గదిలో కూర్చుని ఒక గంటసేపు చర్చించుకున్నారు.

ఆదిలో ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, మిస్టర్ డల్లెస్, మిస్టర్ ఈడెన్ మాత్రమే కలిసి వైటుహౌస్‌లో భోజనం చేయడానికి ఏర్పాటు చేయబడింది గాని, తుది క్షణాలలో ఈ విందుకు అమెరికన్ యూరోపియన్ వ్యవహారాలశాఖ ఉప విదేశాంగ మంత్రి మిస్టర్ లివింగ్‌స్టన్ మర్చెంట్, బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి చెందిన సర్ హెరాల్డ్ కక్సియా కూడా ఆహ్వానించబడ్డారు.

విందు అనంతరం ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తమ విదేశాంగమంత్రులతో కలిసి పత్రికల ఫొటోగ్రాఫర్ల ఫొటోలు తీసుకోడానికి పోజు లిచ్చారు.

అటుపిమ్మట బ్రిటిష్, అమెరికన్ నాయకులు తిరిగి చర్చలకు ఉపక్రమించారు.

ఫ్రాన్సు వైముఖ్యం

(1 వ పేజీ తరువాయి)

తెలుసుకోడానికే ఈ సమావేశం ఏర్పాటుచేయబడుతున్నదనీ, ఇప్పుడా సమావేశంలో పాల్గొనడానికి ఫ్రాన్సు నిరాకరించినందున, ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రక్షణసంధిలో పశ్చిమ జర్మనీ చేరికను తాము బలపరచదలచినట్లు బెల్జియం, నెదర్లాండ్సు, లగ్జెంబర్గులు ఫ్రాన్సుకు తెల్పగలవనీ ఇతడు పేర్కొన్నాడు కూడా.

ఆంధ్రప్రభ
ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు
1954 జూన్ 27, ఆదివారం

ఢిల్లీ, వాషింగ్టన్‌లు

రెండు పాశ్చాత్య రాజ్యాల మధ్య వాషింగ్టన్ లోను, రెండు ప్రాచ్య దేశాల మధ్య ఢిల్లీలోను ఒకే సమయంలో సమాలోచనలు జరుగుతున్నాయి. ఆయుధ బలమే కాక, ఆర్థిక బలం కూడా అశేషంగా గల రాజ్యాలు కాబట్టి—అగ్రరాజ్యాలుగా చెల్లుతున్నవి కాబట్టి—వాషింగ్టన్‌లో అమెరికా, బ్రిటన్‌ల మధ్య కొనసాగుతున్న చర్చలే నిజానికి ప్రపంచం దృష్టిని ఎక్కువగా ఆకర్షించాలి. కాని, ఢిల్లీలో ఇండియా, చైనాల మధ్య సాగుతున్న సంభాషణలకే ప్రపంచం అధికతర ప్రాధాన్యమిస్తున్నది. నానాటికి పెరుగుతున్న ప్రాచ్య ఖండం ప్రతిష్ఠా ప్రాభవాలకు ఇది తిరుగులేని తార్కాణం. ఇకమీదట ఆసియా భవిష్యత్తును ఏ లండన్ లోనో, పారిస్ లోనో, వాషింగ్టన్ లోనో కూర్చుని పాశ్చాత్య రాజకీయ వేత్తలు నిర్ణయించ లేరనడానికి ఇది కాదనరాని నిదర్శనం.

ఈ తార్కాణం తిరుగులేనిదైనా, ఈ నిదర్శనం కాదనరానిదైనా, వీటిని బ్రిటన్‌వలె అమెరికా గుర్తించలేక పోతున్నది. సాగినంత కాలం ప్రాచ్య దేశాలలో బ్రిటన్ తన పలుకే శాసనంగా సాగించుకున్నది; మరి సాగదని తెలుసుకున్నంతనే చల్లగా సర్దుకున్నది. ప్రాచ్య దేశాలతో ఇంతటి సన్నిహిత సంబంధం ఎన్నడు లేకపోబట్టి కాబోలు, ప్రాచ్య ఖండంలోని నవజాగృతికి తానివ్వవలసినంతటి ప్రాధాన్యాన్ని అమెరికా యివ్వడంలేదు. అంతర్జాతీయ రంగంలో ప్రస్తుతం కానవస్తున్న ఉద్రిక్త పరిస్థితిలో నగానికి ఇదే మూలం.

నేటి ఆసియాలోకూడా కొందరు సింగ్మన్ రీలు, కొందరు చాంగ్ కై-షేక్‌లు, కొందరు బావోడైలు వుండవచ్చు. కాని, వారిని బట్టి నవ ప్రాచ్య స్వభావాన్ని నిర్ణయించడంకంటె పెద్ద పొరపాటు మరి వుండబోదు. కాగా, అమెరికా సరిగా ఈ పొరపాటునే చేస్తున్నట్టు అనుమానించవలసి వస్తున్నది. లేకపోతే "ఆసియన్‌లపై యుద్ధానికి ఆసియన్‌లనే ఉపయోగించాలి" అనే సూత్రాన్ని అది ప్రతిపాదించి వుండదు.

ఆసియా విషయంలో అమెరికా ఇంతగా పొరపడుతున్నా, బ్రిటన్‌మాత్రం మెలకువగానే వ్యవహరిస్తున్నది. అందువల్లనే అది జెనీవా సమావేశం ఫలితాలకు వేచి చూడకుండానే ఆగ్నేయ ఆసియా రక్షణసంస్థ నిర్మాణ ప్రయత్నంతో సహకరించలేదు. "జెనీవా సమావేశం ఎలాగూ నిష్ఫలంకాక తప్పదు" అనే వైఖరిని (అమెరికావలె) అవలంబించక, ఎలాగైనా ఆ సమావేశాన్ని జయప్రదం చేయడానికి శక్తివంచనలేని కృషి చేసింది; చేస్తున్నది. ఇంతే కాదు. ఆసియాలోని స్వతంత్ర రాజ్యాల సహాయ సహకారాలు లభించక పోతే, ఆగ్నేయ ఆసియా రక్షణ సంస్థ నిర్మాణం నిరర్థకమని ఉద్ఘోషిస్తున్నది. నిర్వివాదమైన ఈ విషయాలలో బ్రిటన్‌తో అమెరికా ఏకీభవించడంలేదు కాబట్టే, ఆ రెండు రాజ్యాల మధ్య ఈమధ్య లేనిపోని అపోహలు కొన్ని పొడసూపాయి. వీటిని తొలగించుకొనడమే వాషింగ్టన్‌కు చర్చిల్, ఈడెన్‌ల ప్రయాణంలోని అంతర్యం.

కాని, ఆసియా పట్ల, దాని సమస్యల పట్ల అమెరికా ఇప్పటి తన అభిప్రాయాలను పూర్తిగా మార్చుకొనక పోతే వాషింగ్టన్ చర్చలు ఫలప్రదం కానేరవు. ఇట్టి మార్పును ఆశించడం కష్టమే కాని, అమెరికా తొందరపడి, ఏ తీవ్ర చర్యకు దిగకుండా చేయడం వరకైనా వాషింగ్టన్ చర్చలు సత్ఫలిత మివ్వవచ్చు. ఇండియాను, ఆసియాలోని తక్కిన కామన్‌వెల్త్ రాజ్యాలను సంప్రతించకుండా ఇండో-చైనా విషయంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ ఏ ప్రతిపాదన చెయ్యడం లేదు. ఇండియా కూడా చైనాతో తనకుగల మైత్రిని ఆసియా సమస్యల సామరస్య పరిష్కార సాధన యత్నానికి పూర్తిగా సద్వినియోగం చేస్తున్నది. ఇట్టి యత్నంలో ఒక భాగమే ఇప్పుడు ప్రధాని నెహ్రూ చైనా ప్రధాన మంత్రి చౌ ఎన్-లైతో జరుపుతున్న చర్చలు. కాబట్టి వాషింగ్టన్ మంతనాల సాఫల్యం చాలా వరకు ఢిల్లీ చర్చల ఫలితంపైనే ఆధారపడగలదనడం అతిశయోక్తి కాదేమో! అందువల్లనే ప్రపంచ దృష్టి వాషింగ్టన్‌పైకంటె ఢిల్లీపైనే ఎక్కువగా లగ్నమై వున్నది.

భారత వైమానికులకు చౌ ఎన్-లై జోహార్లు

న్యూఢిల్లీ, జూన్ 25—ఎయిర్-ఇండియా ఇంటర్నేషనల్ కాన్‌స్టలేషన్‌లో జెనీవానుంచి న్యూఢిల్లీకి చేరిన తర్వాత చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై ఇండియా విమానయాన నిర్వాహకులను ప్రశంసించాడు.

కాన్‌స్టలేషన్ కమాండర్ మిస్టర్ ఎ. ని. గజ్దర్‌కు చైనీస్ భాషలో వ్రాసిఇచ్చిన ధన్యవాదాలసందేశంలో, ఈ విమానయానం తనకు చాలా ఆహ్లాదకరంగా వున్నదని, ఈ చక్కని విమానాన్ని తనకోసం జెనీవాకు పంపించినందుకు ఇండియా ప్రభుత్వానికి తాను కృతజ్ఞుడనని, వైమానికులు చూపిన దక్షత చైనీస్ వైమానికులకు ఆదర్శప్రాయంగా వున్నదని మిస్టర్ చౌ ఎన్-లై పేర్కొన్నాడు.

ఇండియన్ పైలట్లలో మిస్టర్ గజ్దర్ అందరికంటె సీనియర్. ఈ సందేశాన్ని చౌ ఎన్-లై పరివారం సభ్యులు మిస్టర్ గజ్దర్‌కు తర్జుమాచేసి యిచ్చారు.

మోటారు బండ్లకు లైసెన్సు అధికారులు

కర్నూలు, జూన్ 25—కృష్ణా, కర్నూలు జిల్లాలలోని ఆయా ప్రాంతాల రీజినల్ ట్రాన్స్‌పోర్టు అధికారులను మద్రాసు మోటారు వెహికిల్సు రూల్సు ప్రకారం లైసెన్సులకోసం వచ్చే అర్జీలను పరిశీలించడానికి లైసెన్సింగ్ అధికారులుగా చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ రెండు జిల్లాలు కాక మిగిలిన జిల్లాలలో అర్జీదారులు నివసిస్తూ వుండే ప్రాంతాల జిల్లా పోలీసు సూపరింటెండెంటులను లైసెన్సింగ్ అధికారులుగా చేయదలచారు. కూడా, ఆ యా జిల్లాలలో మోటారు బండ్ల రిజిస్టరింగ్ అథారిటీల విషయంలో కూడా ఇలాంటి ఏర్పాటునే చేయదలచారు. దీనిపై 1954 జూలై 1 వ తేదీ లోగా రాగల సలహాలను, విమర్శలను ప్రభుత్వం పరిశీలించగలదని కూడా వానికి సంబంధించి నేడు వెలువడిన అధికార ప్రకటనలో వుంది.

కర్నూలు, జూన్ 25—గవర్నమెంట్ ఆఫీసర్లు ధర్మాదాయ సంస్థలకు చేయగల సర్వీసులకు చెల్లించవలసిన మొత్తాలను ప్రతి ఫసలీ సంవత్సరాని కొకదఫా అంచనా వేయాలని, ఆ మొత్తం కూడా ఆయా సంస్థల ఆదాయంలో నూటికి అయిదు వంతులకు మించినదిగా వుండరాదని ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించి, అందుకు సంబంధించిన నిబంధనలను సవరించదలచినది. ఇలా ఆ సంస్థలు చెల్లించవలసిన మొత్తాలను నిర్ణయించడంలో ధర్మాదాయ సంస్థల కమిషనర్ ఉత్తరువు ఆఖరుగా వుంటుంది.

ఆస్తి-అప్పులు

(1-వ పేజీ తరువాయి)

ఆస్తి,అప్పుల సంప్రతింపులలో ప్రతిష్టంభన ఏర్పడింది.

దీనినిగురించి ఆంధ్ర మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడిచ్చట మాట్లాడుతూ ఈ విషయాన్ని ఆంధ్రప్రభుత్వం "చివరివరకూ లాగగలదని" అన్నారు. అంటే ఆంధ్రరాష్ట్ర చట్టంలో పేర్కొనబడిన ప్రకారం ఇండియా ప్రెసిడెంట్ మధ్యవర్తిత్వాన్ని ఆంధ్ర ప్రభుత్వం కోరగల దన్నమాట.

మద్రాసులోని గవర్నమెంట్ ప్రెస్‌లో నూటికి 36 వంతులు ఆంధ్రుల వాటాగా రావలసివున్నప్పటికీ నూటికి నాలుగు వంతులకు మించిన యంత్ర సామాగ్రిని మద్రాసు ప్రభుత్వం ఇవ్వక పోవడంపై ఆంధ్రప్రభుత్వం పూర్తి అసంతృప్తిని చెందివున్నది. ఆంధ్రకు రావలసిన వాటాను భర్తీ చేయడానికి ధనరూపంలోనైనా ఇవ్వడానికి మద్రాసు ప్రభుత్వం ముందుకు రావడంలేదట కూడా



విజయవాడ నీటి సప్లయి, డ్రెయినేజి స్కీములు

ప్లానింగ్ కమిషన్ నుంచి సహాయం లభించగలదని ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ సూచన

సర్వం సిద్ధంగా వున్న ఈ స్కీములను వెంటనే అమలు జరుపదగునని కూడా అభిప్రాయం

విజయవాడ, జూన్ 26—

గ్రామ, పట్టణ ప్రాంతాలలో మంచినీటి సప్లయి, మురుగునీటి వసతులు కల్పించడానికి, ఇతర అభివృద్ధులకు ప్లానింగ్ కమిషన్ కేటాయించిన 13 కోట్ల రూపాయలనుంచి విజయవాడ మునిసిపాలిటీకి కొంత సొమ్ము లభించగలదని తాము విశ్వసిస్తున్నట్టుగా నిన్న ఇచ్చట యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రికి, ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కు గతరాత్రి విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సన్మాన పత్రాలు సమర్పించింది. సన్మానపత్రానికి యూనియన్ ఆర్థిక మంత్రి జవాబిస్తూ, గ్రామ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికిగాను ప్లానింగ్ కమిషన్ కేటాయించిన 13 కోట్ల రూపాయలలో ఏడు కోట్ల రూపాయలు కార్పొరేషన్లలో మంచినీటి సప్లయి, మురుగునీటి వసతులు, మురికిపేటల నిర్మూలన మున్నగు స్కీములకు యిదివరకే కేటాయించారనీ, అయినా ఇంకా ఆరుకోట్ల రూపాయలు మిగిలివున్నాయనీ చెప్పారు. మంచినీటి సప్లయి, డ్రెయినేజి స్కీముల అమలుకు సిద్ధంగా వున్న విజయవాడవంటి నగరానికి ఈ స్కీము అమలు విషయంలో అన్నిటికంటె అగ్రస్థానం యివ్వడానికి అర్హత గలదనీ, ఈ విషయమై ప్లానింగ్ కమిషన్ పరిశీలించవచ్చుననీ ఆయన పేర్కొన్నారు.

దేశంలో స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల అవసరాలను గురించి కొంత అశ్రద్ధ జరిగిన మాట నిజమేననీ, పంచవర్ష ప్రణాళిక ముసాయిదాలో వాటిని మొదట్లో చేర్చలేదనీ, కాని నగరాలలో నీటి సప్లయి సమృద్ధిగా లేకపోతే పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి వీలుపడదనీ, అందువల్ల ఎగుమతి దిగుమతుల వ్యాపారం దెబ్బతినగలదనీ త్వరలోనే గ్రహించి కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు, స్థానిక సంస్థలకు అప్పులు యిచ్చేనిమిత్తం 13 కోట్ల రూపాయల మొత్తం కేటాయించబడిందనీ శ్రీ దేశముఖ్ వివరించారు.

కాని ఈ సంస్థలు పంపిన స్కీముల ఖర్చు మొత్తం ఇంత కంటె చాలా హెచ్చుగా వున్న దన్నారు. అందువల్ల స్కీముల అమలుకు వాటి ప్రాధాన్యాన్ని బట్టి ఒక వరుస నిర్ణయించవలసివున్న దన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపాలిటీల అవసరాలనుగురించి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో శ్రద్ధవహించబడగల దన్నారు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ, దేశం జనాభాలో స్త్రీల సంఖ్య దాదాపు సగం వున్నదనీ, మున్సిపాలిటీలో సభ్యులుగా వున్న మహిళలు మధ్యతరగతి కుటుంబాల యిబ్బందులను పరిశీలించి వాటి పరిష్కారానికి తగు మార్గాలను సూచించాలని ఉద్బోధించారు. అందరికంటె మధ్యతరగతి కుటుంబాలవారు హెచ్చు కష్టాలు పడుతున్నారనీ, తీరిక సమయాలలో ఏదిచేసి కొంత అదనంగా సంపాదించుకోడానికి తగిన కార్యక్రమాన్ని రూపొందించవలసి వుందని అన్నారు.

చెయిర్మన్ డాక్టర్ టి. వి. యస్. చలపతిరావుగారు సన్మాన పత్రాలను చదివి సమర్పించారు ఆంధ్రదేశంలో మొదటగా మంచినీటి సప్లయి, డ్రెయినేజి స్కీములను మంజూరు చేసినది విజయవాడ మున్సిపాలిటీ మాత్రమేనని సన్మాన పత్రంలో పేర్కొన్నారు. ఈ సౌకర్యాలు విజయవాడ పౌరులకు ఎన్నడో లభించవలసి వున్నప్పటికీ యింతవరకు లభించలేదనీ, ఆర్థికమంత్రి రాక ఫలితంగా ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం త్వరలో తగు సహాయం మంజూరు చేయగలదనీ సన్మానపత్రంలో ఆశించబడింది.

అంతకుముందు కృష్ణాజిల్లా చేనేత పనివారిచే తయారు చేయబడిన నాణెమైన చేనేత వస్త్రాలను శ్రీ చలపతిరావుగారు ఆర్థిక మంత్రికి బహూకరించారు.

అంతకుపూర్వంజిల్లాలోని వివిధశాఖల అధికారులు, జాతీయవిస్తరణ బ్లాకు అధికారుల సమావేశంలో శ్రీ దేశముఖ్ దంపతులు పాల్గొన్నారు. నూజివీడు, తిరువూరు జాతీయ విస్తరణ బ్లాకులలో జరిగిన ప్రగతిని గురించి జిల్లా కలెక్టరు మిస్టర్ అబ్దుల్‌ఖాదర్ సమీక్షించారు. జిల్లాలోని ఇతర ప్రాంతాలనుంచి కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులు తోడ్పాటు సంతృప్తికరంగా వున్నదన్నారు.

ఈ రెండు బ్లాకులలోను ఒక్కొక్క దానికి విద్యకోసం సుమారు రు 8,000 లు, ఆరోగ్య పారిశుధ్యాలకోసం మరో రు 8,000 లు కేటాయించబడినవని శ్రీమతి దుర్గాబాయిగారి ప్రశ్నకు డెవలప్‌మెంటు కమిషనర్ డాక్టర్ నటరాజన్ జవాబిచ్చారు. కార్యక్రమంలో ప్రథమభాగం జయప్రదంగా అమలుజరుగుతున్నదని కూడా చెప్పారు.

శ్రీ దేశముఖ్ ప్రసంగిస్తూ, ఈ కార్యక్రమాలకు ప్రజలనుంచి ధన, ధాన్య రూపాలలో విరాళాలు సేకరించి ప్రభుత్వ విరాళం సగం, మొత్తానికి మించకుండా చూడాలనీ, ప్రజల సహకారంకోసం శ్రద్ధగా కృషి చేయాలనీ చెప్పారు. జాతీయ ఋణ ప్రణాళికకు విరివిగా సొమ్ము సేకరించాలని కూడా కోరారు.

జాతీయ విస్తరణ కార్యక్రమాలు, సంఘసేవ కార్యక్రమాలు జయప్రదంగా అమలు జరపడానికి అధికారులందరూ ఉత్సాహంగా పని చేయాలని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఉద్బోధించారు.

సుమారు 40 మంది అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. దీనికి ముందు శ్రీయుతులు బి. సుబ్బరాజు, బి. కె. రాయ్, యన్. వి. యస్. ప్రసాదరావుగార్లకు, పలువురు సంఘ సేవకులకు శ్రీ దేశముఖ్ ఇంటర్వ్యూలు యిచ్చారు. మధ్యాహ్నం శ్రీమతి శ్యామలాదేవిగారు నిర్వహిస్తున్న హరిజన హాస్టల్‌ను శ్రీమతి దుర్గాబాయిగారు సందర్శించారు.

హనోయ్‌లో యుద్ధ మంత్రివర్గం ఏర్పాటు

వియత్‌నామ్ కొత్త ప్రధాని నిర్ణయం

సైగాన్, జూన్ 26—ఎర్రనది డెల్టాకు వియత్‌మిన్‌లవల్ల ఏర్పడుతున్న ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి కేంద్రమైన హనోయ్‌లో శాశ్వతంగా ఒక యుద్ధ మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యడానికి వియత్‌నామ్ కొత్త ప్రధాని మిస్టర్ నుగ్యోడిన్ డీన్ నిర్ణయించుకొన్నాడని యిక్కడి అధికారవర్గాలవారు నేడు అన్నారు.

వియత్‌మిన్ ప్రమాదానికి భయపడి ఉత్తర వియత్‌నామ్ నుంచి ఖాళీ చెయ్యడానికి భయపడ్డవారికి ధైర్యం కలిగించడానికి వీలుగా ముఖ్య మంత్రి వర్గాలను ఉత్తర వియత్‌నామ్ నగరాలకు మార్చడానికే ఆయన నిర్ణయించాడు.

ఈయన నిన్ననే ప్రధాన మంత్రి పదవిని స్వీకరించాడు. రెండు రోజులలో హనోయ్‌కి వెళతాడు. వియత్‌నామ్‌ను విభజించాలనే సూచనను తాను ఆమోదించలేనని ఆయన అన్నాడు.

హనోయ్‌కి తరలించబడే మంత్రివర్గాలలో వియత్‌నామ్ రక్షణ మంత్రివర్గం ఒకటి అట.

న్యూఢిల్లీ, జూన్ 24—ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ జార్జి వి. ఎల్లెన్ స్వంత పనిమీద కాశ్మీర్ వెళ్లాడు.

ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవం

ఇండియా ప్రధాన న్యాయమూర్తి హాజరుకాజాలరట

కర్నూలు, జూన్ 26—ఆంధ్ర హైకోర్టు ప్రారంభోత్సవానికి ఇండియా చీఫ్ జస్టిస్ శ్రీ మెహర్‌చంద్ మహాజన్ హాజరు కాజాలరని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పరిసర రాష్ట్రాల ముఖ్య మంత్రులతోబాటు మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారికి కూడా ప్రారంభోత్సవానికి రావలసిందిగా రాష్ట్రప్రభుత్వం తరఫున ఆహ్వానాలు పంపించబడుతున్నవి.

మునిసిపల్ కౌన్సిలర్ల ఎన్నికల నిబంధనావళి

ఆంధ్ర ప్రభుత్వంచే సవరణ ప్రతిపాదన

కర్నూలు, జూన్ 26—మునిసిపల్ కౌన్సిలర్ల ఎన్నికల నిబంధనావళిని ఆంధ్ర ప్రభుత్వం దిగువ విధంగా సవరించ దలచింది:—

"పోలింగ్ స్టేషన్ మూసివేయబడక పూర్వం దీనిలోనికి హాజరైన ఓటర్లే తమ ఓట్లను రికార్డు చేయడానికి అర్హులు.

"పోలింగ్‌స్టేషన్ మూసివేయబడకపూర్వం ఏ ఓటరైనా హాజరైవున్నాడో లేదో అన్న విషయం ప్రసక్తికి వచ్చిన సందర్భంలో (ఆ విషయం) పోలింగ్ ఆఫీసర్ నిర్ణయానికి వదలి వేయబడుతుంది ఆయన చేసిన నిర్ణయమే అంతిమ నిర్ణయంగా పరిగణించబడుతుంది."

ఈ సవరణ ముసాయిదా ఆరు నెలల తర్వాత తిరిగి పరిశీలించబడుతుంది ఈలోగా దానిపై రాగల ఆక్షేపణలదృష్ట్యా ఆ పరిశీలన జరుపబడుతుంది.

కొండజాతులకు ఋణ సహాయ సంస్థ

వచ్చే ఏడు ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాటు చెయ్యనున్నదట

కర్నూలు, జూన్ 26—కొండ జాతులవారికి ఋణ సహాయం చేసే నిమిత్తం వచ్చే ఏడు ఆంధ్ర ప్రభుత్వం ఒక సంస్థను నెలకొల్పనున్నదని ఆర్థిక శాఖా మంత్రి తెన్నేటి విశ్వనాథంగారు నేడిక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. ఆంధ్ర దేశంలో కొండజాతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 15 లక్షల రూపాయలతో రెండు లక్షలు పెట్టి ఈ సంస్థను ఏర్పాటు చెయ్యాలని సంకల్పించబడింది. కాని, ఆ డబ్బును ఆ విధంగా వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వం సమ్మతించలేదు. ఆంధ్ర ప్రభుత్వమే ఈ ఖర్చు పెట్టుకోవాలి వచ్చే ఏడు ఈ సంస్థను నెలకొల్పాలని నిర్ణయించింది.

ఆముదం ఎగుమతి

క్రొత్త ఢిల్లీ, జూన్ 25—1953 లో ఎగుమతి చేయడానికి అనుమతి ఇచ్చిన కోటాకు ఒకటిన్నర రెట్లు ఎక్కువగా కాని 490 టన్నులకు మించకుండా ఆముదం ఎగుమతి చేయడానికి ప్రతి వ్యాపారస్థునికి అనుమతి ఇవ్వబడుతుందని పత్రికా ప్రకటన తెలుపుతున్నది. అక్టోబరు మాసాంతం వరకు ఈ ఉత్తర్వు అమలులో వుంటుంది. 1951 1952 వ సంవత్సరాలలో వ్యాపారం చేసినవారికి కూడా ఆ సంవత్సరాలలో నేడు ఎగుమతి చేసిన సరుకునుబట్టి ఈ సంవత్సరానికి కోటా నిర్ణయించబడుతుంది.

కర్నూలు, జూన్ 25—1954 జూన్ 30 వ తేదీన సూర్యగ్రహణం సందర్భంలో పంజాబు రాష్ట్రంలోని కర్నాల్ జిల్లాలోవున్న కురుక్షేత్రంలో జరిగే ఉత్సవానికి ఆంధ్ర రాష్ట్రంనుంచి వెళ్ళేవారు ముందుగా కలరా ఇంజక్షన్‌లు తీసుకొని అధికారులనుంచి సర్టిఫికెట్లు తీసుకొని వెళ్లాలని, వాటిని రైల్వే బుకింగ్ స్టేషన్‌లో చూపి టిక్కట్లు తీసుకోవాలని నేడొక అధికార ప్రకటన జరిగింది.

ఇరిగేషన్ ప్రాజెక్టులద్వారా పారిశ్రామిక అభివృద్ధి సాధన

ఆంధ్రరాష్ట్రం ప్రత్యేక పరిస్థితులపై కేంద్ర ఆర్థికమంత్రికి శ్రీ మద్ది సుదర్శనంగారి వివరణ

(మన విలేకరి)

గుంటూరు. జూన్ 26—ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నేడిచ్చట ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్సు నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. 1941 లో స్థాపించబడిన ఈ సంస్థలో ప్రస్తుతం 297 మంది సభ్యులువున్నారు. దాదాపు 75,000 రు. ఖర్చుతో ఈ భవన నిర్మాణం జరిగింది.

ఈ భవన ప్రారంభోత్సవ సమయంలో ఛాంబర్ అధ్యక్షుడు శ్రీ మద్ది సుదర్శనంగారు దేశముఖ్ దంపతులకు స్వాగతం చెబుతూ ఆంధ్రరాష్ట్రం అవసరాలను గురించి ప్రస్తావించి ఇలా అన్నారు.

"ఆంధ్ర రాష్ట్రం విస్తీర్ణం 405 లక్షల ఎకరాలు. జనాభా 205 లక్షలు. వ్యవసాయ సంపద, ఖనిజ సంపద, అటవీ సంపద పుష్కలంగావుంది. వ్యవసాయం ప్రధానంగా వుంది. రాష్ట్ర విస్తీర్ణంలో సగభాగం సాగులో వుంది. కాని నూటికి 22 వంతులకు మాత్రమే ఇరిగేషన్ సదుపాయాలు కలవు. 109 లక్షల ఎకరాలలో వరి, జొన్న, అపరాలు పండింపబడుతుండగా 44 లక్షల ఎకరాలలో చెరుకు, వేరుసెనగ, ప్రత్తి, పొగాకు, పసుపు, మిర్చి పండించబడుతున్నది. సాగుకు లాయకీ అయిన బంజర్లు మొత్తం విస్తీర్ణంలో నూటికి తొమ్మిది వంతులు వున్నవి ఆంధ్రరాష్ట్రంలో నదులు కూడా విరివిగా వున్నవి. కృష్ణా, గోదావరి వంటి జీవనదులు మాత్రమే కాక, మూడు మధ్యరకం నదులు, 29 చిన్న నదులు కూడా వున్నవి. ఇలా వున్న నదులలోను, కాల్వలలోను అందుబాటు అవుతున్న నీటిలో అయిదవ వంతు మాత్రమే ఇప్పటి ఆయకట్టులకు, మైనర్ ఇరిగేషన్‌లకు ఉపయోగంలో వుంది. ఆంధ్రరాష్ట్రంలోని నదీజలాల సన్నింటినీ సద్వినియోగం చేసుకుంటే 80 లక్ష కోటి ఎకరాల వరకు సాగులోనికి తీసుకొని రావచ్చు. దీనికిగాను అనేక చిన్న పెద్ద ప్రాజెక్టులు ఆలోచనలోను అమలులోను వున్నవి. మా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోనికి రావడంతోటే ఇరిగేషన్ సదుపాయాల అభివృద్ధికి పూనుకున్నది కూడా. అనేక చిన్న ప్రాజెక్టుల నిర్మాణానికి కృష్ణానదిపై ఒక పెద్ద ప్రాజెక్టును తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి సమ్మతించిన కేంద్ర ప్రభుత్వానికి మా అభివందనాలు తెలియజేస్తున్నాము."

"కృష్ణానదిపై నందికొండ ప్రాజెక్టు నిర్మాణానికిగాను ఈ మధ్యనే ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు సమష్టిగా సూచించినవని తెలుసుకొని మేమెంతో సంతోషించాము. వచ్చే కొన్ని సంవత్సరాలలో చిన్న పెద్ద ప్రాజెక్టుల కింద దాదాపు 200 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టడంతో దాదాపు కోటి ఎకరాలు అదనంగా సాగులోకి రావడమే కాక అరలక్ష కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కూడా ఆంధ్రరాష్ట్రానికి అందుబాటు కాగలదు. దీనితో రాష్ట్ర రూపమే మారిపోగలదు. కేవలం సంకుచితమైన దృక్పథంతోకాక దేశాభ్యుదయం దృష్ట్యా మా నదీలోయ ప్రాంతాన్ని అభివృద్ధిచేయాలని కేంద్రాన్ని కోరుతున్నాము.

"మావి సారవంతమైన భూములుమాత్రమే కాదు అన్నిరకాల పంటలు పండించడానికి అనువైన భూములుకూడా. దానికితగినట్టు వ్యవసాయమంటే ఎంతో అభిమానంకల రైతులు కూడా వున్నారు దానికి తోడు సాగు ఖర్చులు ఇండియాలోని అన్నిరాష్ట్రాలలోకంటె తక్కువకూడా. కనక ఆంధ్రరాష్ట్రంలో ఇరిగేషన్ సదుపాయాల అభివృద్ధికిసాధ్యమైనంత త్వరగా కేంద్రం తగు ఏర్పాట్లుచేస్తే, తద్వారా మనదేశం ఆహారధాన్యాలలో స్వయంపోషకం కావడమే కాక అనేక పరిశ్రమల అభివృద్ధికి కూడా అది దోహదమివ్వగలదు కనక మా రాష్ట్రం నదీలోయ ప్రాంతాల అభివృద్ధి విషయంలో శ్రద్ధవహించమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము."

"ఖనిజ సంపదలలో ఇండియన్ యూనియన్ రాష్ట్రాలలో ఆంధ్రరాష్ట్రానికి రెండవ స్థానం వుంది. ఆంధ్రరాష్ట్రంలోని ఖనిజ సంపదలలో మైకా, మాంగనీసు, యాజ్‌బెస్టస్, బెరైటస్ ముఖ్యమైనవి. గృహ నిర్మాణానికి అవసరమైన రాళ్ళు, గాజు సామగ్రులు తయారు చేయడానికి అవసరమైన ఇసుక వగైరాలు, తగినన్ని రాగి, సీసం నిల్వలు కూడా మనకు కలవు. రాష్ట్రంలోని 63 వేల చదరపు మైళ్ళలోను 20 వేల చదరపు మైళ్ళను మాత్రమే భూగర్భ పరిశోధనల శాఖవారు సర్వే చేశారు. కనుక రాష్ట్రం అంతటినీ సర్వే చేయించి, ఖనిజ సంపదల వివరాలను, వాటికి సంబంధించిన పరిశ్రమలన్నింటితో సహా ప్రకటించాలని కోరుతున్నాము. గోదావరి లోయలోని బొగ్గు గనులను గురించిన దర్యాప్తును వెంటనే పూర్తి చేయించాలని, దీనివల్ల పారిశ్రామిక పురోభివృద్ధికి ఎంతో సహాయం జరగగలదని విజ్ఞప్తి చేస్తున్నాము.

"ఆంధ్రరాష్ట్రానికి 600 మైళ్ళ సముద్ర తీరం వుంది. విశాఖపట్నంలో మేజర్ రేవు, కాకినాడ, మచిలీపట్నం, కళింగపట్నం, నర్సాపూర్ వగైరా మైనర్ రేవులు వున్నవి. ప్రయాణానికి అనువైన వెయ్యిమైళ్ళ పొడవుగల కాల్వలు కూడా వున్నవి. మా రాష్ట్రంలోని రేవుల అభివృద్ధికి, కేంద్రం శ్రద్ధవహిస్తే కోస్తా వాణిజ్యానికి, రైలురోడ్లపై వాణిజ్యానికి సన్నిహితమైన సంబంధం వుంటుంది. దీనివల్ల ఈ ప్రాంతంలోని రైళ్ళలో రద్దీకూడా తగ్గుతుంది. చిరకాలంగా ఆంధ్రులు సముద్రాంతర వ్యాపారంలో ప్రసిద్ధిపొంది వున్నారు కూడా. విశాఖపట్నంలోని నౌకానిర్మాణకేంద్రం అభివృద్ధికావడంతోను, తూర్పు కోస్తాలోని మైనర్ రేవుల పునర్నిర్మాణంతోను కోస్తా వ్యాపారం సముద్రాంతర వాణిజ్యం అభివృద్ధికాగల సూచనలు వున్నవి

"పంచదార, సిమెంటులలో మినహా మిగిలిన పరిశ్రమలు మా రాష్ట్రంలో పెద్దగా అభివృద్ధి చెందలేదు వచ్చే కొన్ని సంవత్సరాలలోను జల విద్యుచ్ఛక్తి అందుబాటు కావడంతో ఖనిజ సంపదలు పూర్తిగా వినియోగింపబడినప్పుడు మా రాష్ట్రంలో భారీ పరిశ్రమలను ప్రారంభించవచ్చునని విశ్వసిస్తున్నాము"

"తొలి పంచవర్ష ప్రణాళికను రూపొందించడంలో దేశముఖ్ దంపతులు నిర్వహించిన పాత్రను ప్రశంసించి, ఆ ప్రణాళిక కింద దేశం పారిశ్రామికాభివృద్ధి సాధ్యమని కూడా శ్రీ సుదర్శనంగారు అన్నారు. ఆంధ్రరాష్ట్రంలోని పొగాకు పరిశ్రమ దుస్థితిని గురించి ప్రస్తావించి, చిన్న ఉత్పత్తిదారుల సహాయార్థం ఎక్సైజు సుంకాన్ని తగ్గించాలని, లైసెన్సింగ్ నిబంధనలను సడలించి, నిల్వలు చేసుకొనే సదుపాయాలు చూపి, నిల్వ సరుకుమీద అప్పులు తీసుకొనే అవకాశాన్ని కలిగించాలని కోరారు.

"ఆదాయం పన్ను, తదితర పన్నులను గురించి ప్రస్తావిస్తూ, పన్నులను సులభంగ వసూలుచేసే పద్ధతులను ప్రవేశపెట్టాలని పన్నులు వసూలుచేసే వారికి, పన్నులు చెల్లించే వారికి మధ్య సన్నిహిత సంబంధం వుండాలని, ఈ దృష్ట్యా ఆదాయం పన్నుల శాఖలో తగు మార్పులు రావాలని కోరారు. ఆంధ్ర హైకోర్టు గుంటూరులో ఏర్పాటు అవుతున్నందున ఆదాయం పన్ను అప్పీళ్ళ ట్రిబ్యునల్‌ను కూడా గుంటూరుకు మార్చాలని, లేదా ఇక్కడ సమావేశం కాగల ఏర్పాట్లు చేయాలని కోరారు. రాష్ట్రాల మధ్య వ్యాపారంలో అమ్మకం పన్నులవల్ల వస్తున్న చిక్కులను తొలగించడానికి వెంటనే శాసనం చేయాలని, పన్ను రేట్లు, పరిమితుల భారం విషయంలో దేశం అంతటా ఒకే విధానం అమలుజరిగేట్టు చూడడమేకాక జీవితావసరవస్తువుల సన్నింటికీ అమ్మకంపన్ను మినహాయింపు జరిగేటట్లు చూడాలని శ్రీ మద్ది సుదర్శనంగారు కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేసినారు కూడా."

ఆంధ్రప్రభ వివిధవ్యాసానుబంధం

కేంద్ర గ్రంథాలయం స్థాపనావశ్యకత

-ఆంధ్ర ప్రభుత్వానికి కొన్ని సూచనలు

శ్రీ
బుద్ధవరపు సత్యనారాయణ

భాషా ప్రాతిపదికమీద మొట్టమొదటగా ఏర్పడింది మన ఆంధ్రరాష్ట్రం. నలభై సుదీర్ఘ సమర ఫలితం కానివ్వండి, చిరజీవి శ్రీ పొట్టి శ్రీరాములుగారి అపూర్వ త్యాగ పరిణామం అనండి, దేశంలో ప్రథమంగా మనకు స్వరాష్ట్రం వచ్చింది. ఈ భాగ్యం ఇతర భాషా ప్రాంతాలవారికి ఇంకా దొరకలేదు. నేడో రేపో భాషా ప్రాంతాల ప్రజల వాంఛితం సిద్ధించక తప్పదు. ప్రజా నాయకులు ఆఖరికి అంగీకరించక తప్పదు. ముమ్ముందుగా ఒక రూపం దాల్చిన మన ఆంధ్రరాష్ట్రం అన్ని రంగాలలోనూ, సర్వతోముఖంగా అభివృద్ధి చెందవలసి ఉంది చిరజీవి మనకు త్వరితంగా కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని నిర్దిష్ట కార్యక్రమాలతో అభ్యుదయంవైపు శరవేగంతో పురోగమించవలసిన అవసరం ఏర్పడింది. నూతనంగా ఒక పెద్ద సిద్ధాంతబలంతో ఏర్పడిన ఈ ఆంధ్ర రాష్ట్రం ఇతర భాషా ప్రాంతాలవారికి ఆదర్శ జ్యోతిగా వెలిగించాలి. అప్పుడుగాని, మనం ఆశించిన రాష్ట్రానికి గాని మనం పోరాడిన భాషా రాష్ట్ర సిద్ధాంతానికి గాని గౌరవం కలుగదు.

భారతదేశంలో అంతర్భాగమైనా సంస్కృతికంగా తెలుగుదేశం అంతా ఒకటి. దానికో ప్రత్యేక భాషవుంది. ఇతర దేశాల వారి మన్ననలను కూడా పొందగలిగిన ఒక ప్రత్యేక విశిష్ట సారస్వతం ఉంది. అనేక శతాబ్దాలపాటు పరమత దురహంకారుల పాలనలోనూ, పరదేశీయుల పాలనలోనూ, ఆఖరికి పరభాషా ప్రాంతాల పాశవిక, నిరంకుశ నిర్దాక్షిణ్య వ్యక్తుల పాలనలోనూ పడి తెలుగుదేశం అంతా దెబ్బతిన్నమాట వాస్తవం. తత్ఫలితంగా మన ప్రత్యేకతను మనం కోల్పోయాము. ముఖ్యంగా వైజ్ఞానిక రంగంలో వెనుకబడిపోయాము. మన సారస్వతప్రగతి ప్రోత్సాహాన్ని కోల్పోయింది. ఇటుకేలకు ఇప్పుడు మనం మన రాష్ట్రాన్ని సాధించుకున్నాం కాబట్టి మన భాషను అన్ని విధాలా అభివృద్ధి చేసుకోవాలి. మన సారస్వతాన్ని పెంపొందింప చేసుకోవాలి.

ఒక ప్రాంతపు గత సంస్కృతికిగాని, నాగరికతకుగాని ఆధార చిహ్నాలు లిఖిత గ్రంథాలు. మన తెలుగుభాషలో వేనకువేలు గ్రంథాలున్నాయి. మన సారస్వతం ఒక రూపం దాల్చిన పుటి నుంచీ, గడచిన తొమ్మిది వందల సంవత్సరాలలోనూ వ్రాయబడ్డ ఉద్గ్రంథాలన్నీ అదృష్టవశాత్తూ ప్రస్తుతం మనకు మిగిలి ఉన్నాయి. శ్రద్ధతో, దీక్షతో ప్రయత్నించి ఊళ్ళూరా, ఇల్లిల్లూ గాలిస్తే మన "అలభ్యాలు" అనుకొంటున్న గ్రంథాలు ఎక్కువ భాగం దొరుకుతాయి.

అయితే, తెలుగులో వ్రాయబడిన ఈ గ్రంథాలన్నీ ఎక్కడ ఉన్నాయి? సమగ్రంగా ఒక్క ప్రదేశంలోనూ ఇంతవరకూ భద్రపరచబడలేదు. అనేక చిన్నచిన్న గ్రంథాలయాలలో అక్కడ ఒకటి, అక్కడ ఒకటి చెదిరిపోయిన పడివున్నాయి. తెలుగులో ఉన్న గ్రంథాలన్నీ ఒక్కచోటగా చదువరులకు అందుబాటులో లేవు. అసలు ఎక్కడ ఏ గ్రంథాలయంలో ఏ గ్రంథం ఉన్నదో కూడా తెలియకుండా పోయింది. కాబట్టి సమగ్రమైన తెలుగు సారస్వతం అంటే ఏదో తెలుసుకోవాలన్నా, మన భాషా ప్రాశస్త్యాన్ని ఇతరులకు వెల్లడి చెయ్యాలన్నా మారుమూల ప్రదేశాల్లో చదివేవారు లేక పడి మూలుగుతూవున్న గ్రంథాలన్నింటిని మనం ఒక ప్రత్యేక కేంద్రానికి చేర్చి భద్రపరచుకోవలసిన అవసరం ఏర్పడింది.

ప్రపంచంలో అనేక భాషల్లో ముఖ్యంగా ఇంగ్లీషు, సంస్కృతం, పెర్షియన్, జర్మన్, ఫ్రెంచి, రష్యన్ భాషల్లో రోజురోజుకూ అద్భుతమైన గ్రంథాలు వెలువడుతున్నాయి. ఈ గ్రంథాలన్నింటినీ కొని తెలుగు చదువరులకు అందుబాటులో తేగలిగే స్తోమత ఈనాడు తెలుగు దేశంలో ఏ గ్రంథాలయానికీ లేదు. ఆంధ్రులు వైజ్ఞానికంగా, సాంస్కృతికంగా సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే ఈ గ్రంథాలన్నీ వారికి అందుబాటులో ఉండితీరాలి.

తాటాకులమీద వ్రాయబడిన "లిఖిత ప్రతులు" కొన్ని మారుమూల గ్రామాలలోనూ, వాటిని క్రిమికీటకాల బారినుండి భద్రపరచగలిగేశక్తికూడా లేని చిన్న చిన్న గ్రంథాలయాలలోనూ ఉన్నాయి. ఒక్కొక్కచోట కేవలం ఒక్క ప్రతిమాత్రమే మిగిలివున్న గ్రంథాలు-ముఖ్యంగా వ్రాతప్రతులు వున్నాయి. వీటినన్నింటినీ సేకరించి మనం కేంద్ర గ్రంథాలయంలో పెట్టుకోవాలి. అత్యధిక వ్యయ ప్రయాసలకు ఓర్చి సి. పి. బ్రౌను, మెకంజీల వంటి మహనీయులు వ్రాయించిన తెలుగు గ్రంథాలను చెన్నపురిలోని ప్రాచ్య లిఖిత పుస్తకభాండాగారంనుంచి ఇప్పటికైనా తెలుగు దేశానికి చేర్చి శ్రద్ధగా భద్రపరచుకోవాలి.

తెలుగు భాషలోవున్న అన్ని గ్రంథాలనూ భద్రపరచి, చదువరులకు అందుబాటులోనికి తేవడానికి ఆంధ్రరాష్ట్రానికి ఒక కేంద్ర గ్రంథాలయం అవసరం. తెలుగువారి వైజ్ఞానికపు అంతస్థును పెంచడానికి, గ్రంథ పరిశోధనలు చెయ్యాలని ఆతురతపడే వారి కోర్కెలు తీర్చడానికి, ఆంధ్రరాష్ట్రంలోని చిన్న చిన్న గ్రంథాలయాలకు ఆదర్శంగా ఉంటూ వాటి సక్రమ నిర్వహణకు నాయకత్వం వహించడానికి ఆంధ్రరాష్ట్రానికి సమర్థత గలిగిన ఒక కేంద్రగ్రంథాలయ సంఘం, కేంద్రగ్రంథాలయ స్థాపన తన ప్రధానోద్దేశంగా మొదటినుంచీ వెల్లడిస్తూనేవుంది.

1948 లో రాష్ట్ర శాసన సభచేత ఆమోదించబడిన "మద్రాసు పౌర గ్రంథాలయ" శాసనంప్రకారం ఉమ్మడి రాష్ట్రానికంతకూ మద్రాసులోని కన్నెమెరా కేంద్ర గ్రంథాలయంగా మార్చబడింది. వేలసంఖ్యలో తెలుగుగ్రంథాలు కన్నెమెరా గ్రంథాలయంలో ఉన్నాయి. ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రంలో అమలులో వున్న గ్రంథాలయ శాసనం వలన ఏర్పడనున్న కేంద్ర గ్రంథాలయానికి ఈ గ్రంథాలన్నింటినీ తరలించుకు రావాలి. పోతే, ఇంగ్లీషు, సంస్కృతం మొదలయిన ప్రముఖ భాషలలోవున్న ఉద్గ్రంథాల పంపిణీ విషయంలో మద్రాసు ప్రభుత్వానికీ, మనకీ పేచీ వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇదివరకటిలాగానే ఈ విషయంలోకూడా మనకు అన్యాయంజరిగే అవకాశాలున్నాయి. మొన్న వాల్తేరు అసెంబ్లీ సమావేశంలో, ఒక సభ్యుని ప్రశ్నకు ఆంధ్ర విద్యామంత్రి జవాబిస్తూ ఆంధ్రేతర భాషల్లోఉన్న అపురూప గ్రంథాలు మనకు వారు ఇవ్వనిపక్షంలో ఖరీదు వసూలు చేయాలనుకుంటున్నామన్నారు. అపురూప గ్రంథము వుండడంచేదానికి వదిరెట్లు ఖరీదు పుచ్చుకున్నా-మనకు ఆ ఖరీదుకు గ్రంథం ఎక్కడ లభ్యమవుతుంది? అందుచేత మనం కోరవలసింది డబ్బు కాదు. గ్రంథం ప్రతి వీటినన్నిటినీ దృష్టిలో పెట్టుకొని ఆంధ్రప్రభుత్వం గ్రంథాల పంపిణీ విషయంలో ఎక్కువ మెలకువతో వ్యవహరించాలి. నిర్లక్ష్యంచేస్తే ఆ గ్రంథాలన్నింటినీ తిరిగి ఆంధ్ర రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి కొనడం ఆర్థికంగా కూడా అసాధ్యమయిన పని.

ఈ సమస్యను పరిష్కరించడానికి ఆంధ్ర మద్రాసు రాష్ట్రాల విద్యావేత్తలు, అధికారులు సమావేశమై నిర్ణయాలు చెయ్యాలి ప్రాంతీయ తత్వాలకు అతీతులుగావున్న విశిష్టులైన న్యాయమూర్తులను ఈ విషయంలో రెండు ప్రాంతాలవారికీ హాని కలుగని తీర్పు చెప్పమనాలి. ఇటువంటి పరిష్కార సంఘాన్ని నియమించడం ఆంధ్రప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

ప్రస్తుతం అమలులో వున్న గ్రంథాలయ చట్టంప్రకారం ఆంధ్రరాష్ట్రంలో ఏర్పడనున్న కేంద్ర గ్రంథాలయ ప్రధాన కర్తవ్యాలివి:

1. తెలుగులో ఇంతవరకూ ముద్రితమైన ప్రతిగ్రంథాన్ని సేకరించాలి. ఇప్పటి నుంచి వెలువడుతున్న గ్రంథాలప్రతులను (నిర్బంధంగా పంపాలని ముద్రాపకులకు శాసనం ఆదేశం) సక్రమంగా భద్రపరచాలి.

2. అముద్రితాలుగా ఉన్న తాళపత్రాలమీద కాగితాలమీద వ్రాయబడిన అపురూప గ్రంథాలను సేకరించి భద్రపరచి సత్వర ప్రచురణకు పూనుకోవాలి. తంజావూరు సరస్వతీ మహలులోను, చెన్నపురి ప్రాచ్య పుస్తక భాండాగారంలో ఉన్న తెలుగు గ్రంథాలను వెంటనే తరలించుకురావాలి. అమూల్యమైన ఇతర భాషా గ్రంథాలకోసం తీవ్రకృషి చేయాలి.

3. ప్రపంచంలోని ప్రముఖభాషల్లోనూ, మన దేశంలోని ఇతర భాషల్లోనూ వెలువడే సారస్వతాన్ని తెలుగువారికి అందుబాటులోఉంచాలి

4. రాష్ట్రంలోని యితర గ్రంథాలయాలకు ఈ కేంద్ర గ్రంథాలయం గ్రంథాలను ఎరువు పద్ధతిపై సరఫరాచేస్తూ వుండాలి.

5. సాంకేతికంగా వున్న మార్గంలో నిర్వహించబడుతూ, వందలాదిగా దేశం నలుమూలలా వ్యాపించియున్న గ్రంథాలయాలకు మార్గదర్శకత్వం కావాలి, ఆదర్శం కావాలి. సాంకేతిక విషయాల్లో చిన్న గ్రంథాలయాలకు ఉచిత సలహాలను యిస్తూవుండాలి.

6. ప్రతినెలా, తెలుగులో వెలువడే గ్రంథాల జాబితాను ప్రచురిస్తూవుండాలి.

7. తెలుగులో ముద్రణ ప్రారంభమైనది మొదలు యింతవరకూ వెలువడిన వివిధపత్రికలను దొరికినంతవరకైనా సేకరించి భద్రపరచాలి మనకొక చెప్పుకోతగ్గ గ్రంథాలయం లేకపోవడంవల్ల పత్రికల భద్రతవిషయంలోను చాలా నష్టపడిపోయాం. మన సంఘం ఉనికికి ప్రతిబింబాలయిన పత్రికలను మనం కనీసం చూడడానికైనా అలభ్యమయ్యాయి. ఇప్పటినుంచైనా అర్హమయిన పత్రికలను బైండు చేయించి సంపుటాలుగా భద్రపరచి చిరకాలంగా వున్న ఈ కొరతను తీర్చడానికి కేంద్ర గ్రంథాలయం పూనుకోవాలి.

8. తెలుగువారిలో గ్రంథ పరిశోధనకు తగిన అవకాశాలను కల్పించి ప్రోత్సహించాలి.

రాష్ట్రం ఏర్పడి 10 నెలలు దాటినా, కేంద్ర గ్రంథాలయ స్థాపన విషయంలో గాని, పౌర గ్రంథాలయ చట్ట సవరణ విషయంలో గాని తగిన కదలిక లేకపోవడం విచారకరం.

త్వరలో ఏర్పడనున్న ఆంధ్రరాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని ఏ పట్టణంలో నెలకొల్పాలో రాజకీయ ప్రయోజనాలు కాంక్షించి ఆంధ్ర ప్రభుత్వం రాజధాని విషయంలో జరిపిన రగడ, ఈ కేంద్ర గ్రంథాలయ స్థాపన విషయంలో జరపక దూరదృష్టితో ప్రజాక్షేమాన్ని కాంక్షించి స్థల నిర్ణయం చెయ్యగలరని నమ్ముదాం.

ఆంధ్రరాష్ట్ర కేంద్ర గ్రంథాలయం రాష్ట్రానికి నడిబొడ్డులో వుండాలి. కేంద్ర గ్రంథాలయానికి గుంటూరు, విజయవాడల ప్రాంతం అన్నివిధాలా తగివుంది. గుంటూరు, విజయవాడ ప్రాంతంలోనే రాష్ట్ర కేంద్ర గ్రంథాలయాన్ని ఎందువల్ల నెలకొల్పాలో యోచిద్దాం.

1. ఈ ప్రాంతం ఆంధ్రలో అన్నిప్రాంతాల వారికి కూడలి. రాష్ట్రానికి నడిబొడ్డులో వుంది రాష్ట్రం నలుమూలలనుంచి చదువరులు సులువుగా, సునాయాసంగా గ్రంథాలయానికి చేరి పరిశోధనలు చదువులూ సాగించడానికి అన్ని విధాలా అందుబాటులో వుంటుంది,

2. ఈ ప్రాంతంలో సాంస్కృతిక, రాజకీయ చైతన్యం ఎక్కువగా వుంది. ఇటువంటి వాతావరణం వున్నచోట కేంద్ర గ్రంథాలయం ఎక్కువగా రాణిస్తుంది.

3. ఈ ప్రాంతంలో ఉన్నన్ని కళాశాలలు, విద్యాలయాలు, తదితర విద్యావిషయక సంస్థలు-సంఘాలూ తెలుగుదేశంలోని మరే ప్రాంతంలోనూ లేవు. ఈ ప్రాంతంలో అసంఖ్యాకంగా ఉన్న అవసరాలను ఈ కేంద్ర గ్రంథాలయం సంతృప్తిపరచగలుగుతుంది.

4. గుంటూరు కృష్ణా జిల్లాలలో ఉన్న జనాభా తెలుగుదేశంలోని మరే రెండు జిల్లాలలోనూ లేదు. అంటే ఎక్కువగా గుమిగూడి ఉన్న ప్రజానీకానికి దగ్గరగా కేంద్ర గ్రంథాలయం ఉంటుంది.

5. రాష్ట్ర మధ్యభాగంలో ఉండి చక్కటి యాన సౌకర్యాలు ఈ ప్రాంతం కలిగి ఉండడంవల్ల ఇక్కడ స్థాపించబడే కేంద్ర గ్రంథాలయం అన్నివైపులా ఉన్న గ్రామ గ్రంథాలయాలకు గ్రంథాలను తక్కువ ఖర్చుతో, తక్కువ కాలంలో సరఫరా చేయగలుగుతుంది.

కాబట్టి మనరాష్ట్ర కేంద్ర గ్రంథాలయ స్థాపనకు గుంటూరుకు, విజయవాడకంటె యోగ్యమైన ప్రదేశం తెలుగుదేశంలో మరొక్కటి లేదు.

ఆంధ్రరాష్ట్ర కేంద్ర గ్రంథాలయ స్థాపనవిషయంలో ప్రభుత్వం ఈ పేర్కొన్న చర్యలు వెంటనే తీసుకోవాలి. ఏ మాత్రం ఆలస్యం చేసిన ప్రజల వైజ్ఞానిక అవసరాలను నిర్లక్ష్యం చేసినట్టే అవుతుంది,

కలుషిత ప్రాంతీయ రాజకీయాలకు అతీతులుగా వున్న నిష్పాక్షిక విద్యావేత్తలతో ఒక సంఘాన్ని నియమించి రాష్ట్ర కేంద్ర గ్రంథాలయం ఉనికికి ఏ పట్టణం సర్వవిధాల ఉత్తమ మయిందో నిర్ణయించి తక్షణం ఆ కేంద్రంలో కేంద్ర గ్రంథాలయాన్ని ప్రారంభించాలి. కన్నెమెరా గ్రంథాలయంలోనూ, ప్రాచ్యలిఖిత పుస్తకాలయంలోను, తంజావూరు సరస్వతీ మహలులోనూ ఉన్న గ్రంథాల పంపిణీ విషయంలో మద్రాసు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి ఆంధ్రుల న్యాయయుత హక్కులకు హాని కలుగకుండా చూడాలి. మన వాటా గ్రంథాలను మన కేంద్ర గ్రంథాలయానికి తరలించుకు రావాలి. లోప భూయిష్ఠంగా ఉన్న ప్రస్తుత గ్రంథాలయ చట్టాన్ని వెంటనే సవరించాలి. కేంద్ర గ్రంథాలయ సక్రమనిర్వహణకు అర్హులైన సాంకేతిక సిబ్బందిని సమకూర్చుకోవాలి. నిరుపయోగంగా లండన్‌లోని ఇండియా ఆఫీసులో పడివున్న అపురూప తెలుగు గ్రంథాల సేకరణకు భారత ప్రభుత్వంద్వారా కృషి చెయ్యాలి

ఈ సూచనలు ప్రభుత్వం అమలుపెట్టగలిగితే మనకు సమగ్రమైన కేంద్రగ్రంథాలయం ఏర్పడుతుంది కొందరుతలపోస్తున్నట్లు శాశ్వత రాజధాని నిర్ణయానికే కేంద్ర గ్రంథాలయ స్థాపనకూ ముడి పెట్టడం అవివేకమనీ, ఆంధ్ర ప్రజల అభ్యుదయానికి నిరోధకమనీ విద్యావేత్తలూ, అధికారవర్గంవారూ గుర్తించాలి శాశ్వతరాజధాని ఎక్కడ ఉన్నా రాష్ట్రకేంద్ర గ్రంథాలయానికి మాత్రం విజయవాడ గాని, గుంటూరుగాని అన్ని విధాలా తగి ఉన్నది. కాబట్టి, వెంటనే ఈ ప్రాంతంలో కేంద్రగ్రంథాలయ స్థాపనకు ఆంధ్రప్రభుత్వం పూనుకొని తన ప్రధాన బాధ్యతలలో ఒకదానిని నిర్వర్తించాలి. ఆ శుభసమయంకోసం వెయ్యికళ్లతో ఎదురుచూద్దాం.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి శాఖామంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు విశాఖపట్నంనుంచి మద్రాసుకు వచ్చినపుడు జస్టిస్ శ్రీ చంద్రారెడ్డి ప్రభృతులు స్వాగత మిచ్చారు

ఆంధ్ర ప్రభుత్వ విద్యా విధానం

విద్యా మంత్రి
శ్రీ యస్. బి. పి.
పట్టాభి రామారావు

మానవత్వం, దుఃఖం సమకాలికులు. యుగ యుగాలు గడచి పోతున్నాయి మహాత్ముల అడుగులు కాలవీధిలో కాంతిని వెదజల్లు తున్నాయి. కాని, వ్యక్తి జీవితంలోనూ, సమాజ జీవితంలోనూ ఘర్షణ, దాని ఫలితం దుఃఖం తప్పలేదు. అనేక ఉద్యమాలను, సంస్కరణలను సాగిస్తున్నాం. త్యాగాలు చేస్తున్నాం. ప్రార్థనలు, పూజలు సల్పుతున్నాం. కాని మనుష్యుని కన్ను ఇంకా చెమ్మగిలే ఉంటోంది గదా!

చూస్తూ ఉండగానే మొదటి ప్రపంచ యుద్ధంలో బాల్యం గడిపాం. రెండవప్రపంచ సంగ్రామంలో నడివయస్సు చేరుకున్నాం. ఇక చిన్న చిన్న యుద్ధాలు, విప్లవాలు, కల్లోలాలు, వీటిని గురించి, విస్తరించ నక్కర్లేదు. ఇద్దరు వ్యక్తుల మధ్యనే కాదు, అనేకమంది మధ్యనే కాదు, ఎటుచూచినా, ఏ వ్యక్తిలోనూ శాంతి కనుపించదు. స్థిమితం లేదు. తనలో, ఇతరులతో సంఘర్షణ పడుతూనే ఉంటాడు జీవితంలో ఏస్థితి మనిషికి సుఖాన్ని, నిజమైన సుఖాన్ని చేకూర్చలేదు కేవలం చెమటోడిస్తే గాని, ఆకలి చిచ్చును చల్లార్చుకోలేనివాడే కాదు సుఖం లేకుండా ఉన్నది. ఏ వృత్తి, ఏ ధ్యాస కూడా ఆనందాన్ని, నిజమైన ఆనందాన్ని అలవరచ లేకపోతోంది. మనుష్యుని లోంచి ఉదయిస్తున్న విస్తార చైతన్య వాహినులన్నీ విషాద సముద్రంలోకే ప్రవహిస్తున్నాయి. ఈ కోటానుకోట్ల జీవిత హృదయాలే విశ్వ సంగ్రామ రంగంగా పరిణమిస్తున్నాయి. మన దైనందిన సంఘర్షణలే శతఘ్నుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. ప్రతివాని అడుగు యుద్ధ రంగానికే తీసుకుపోతోంది.

సంఘర్షణ, దుఃఖం మనుష్యుని నొసటన వ్రాసి పెట్టి ఉన్నవా? ఇవి తప్పని సరేనా? ఏదో ఒక క్రూర విధిచేతిలో మనిషి కేవలం, ఇతర జీవరాశిలాగా కీలుబొమ్మేనా? ఏదో విచిత్ర నాటకంలో వివిధ రసాల అభినయానికై సృష్టించబడిన నటుడేనా మనుష్యుడు?

ఇతర జీవరాశికి లేని జీవనశక్తి, తన బ్రతుకును తాను స్వతంత్రంగా తీర్చి దిద్దుకో గలిగిన సృజనశక్తి మానవునికి ఉంది. ప్రకృతి పరిణామంలోని మహా రహస్యం, సత్యం ఇదే. ఇతర జీవరాశి కేవలం చావు పుట్టుకలకు, అనుభవ పరంపరలకు ఖైదీలు. తమ గతిని మార్చుకొనటానికి అవసరమైన స్పృహ వాటికి లేదు - శక్తి సంగతి ఏమైనా. మనుష్యుని సందర్భం వేరు. ఇతను స్వతంత్రుడు. ఇతనికి స్పృహ ఉన్నది. తనను గురించి, ప్రకృతి గురించి తర్కించుకుంటాడు. సత్యాంతై పరిశోధిస్తాడు. ఈ సత్యసిద్ధికోసమే అతని జీవితయాత్ర. కాబట్టే మనుష్యుని జీవితయాత్ర జ్ఞానయాత్ర. బాల్యంనుంచే మనిషి సత్యమార్గంలో బాటసారి. ఇదేమిటి, అదేమిటి అని అడిగే వివిధ ప్రశ్నల్లోంచే జ్ఞానమూ, దాని అనేక రూపాలు రూపొందుతున్నాయి. ప్రశ్నించే ఈ స్పృహ ఉండబట్టే, మానవ జీవితానికి ఆశ అనేది ఉంది.

తన దుఃఖానికి మూలమేమో తెలుసుకుంటాడు. అలా దుఃఖంనుండి విముక్తి పొందటానికి ప్రయత్నిస్తాడు. తను అనుకొనే సుఖం ఎలా క్రమేపీ, ముందు ఇతరులకూ, తర్వాత తనకూ దుఃఖంగా మారుతోందీ పరిశీలించుకుంటాడు. సత్యమనే దాని స్పృహ పొందుతాడు. ఆ దీపం వెలిగించుకొని. అనుభవాల అంధకారంలోంచి బైటపడతాడు ఇదే మనుష్యుని ప్రత్యేక పరిణతి.

ఈ సందర్భంలో విద్య కున్న పరమ ప్రాముఖ్యతను మనం అర్థం చేసుకోగలుగుతాము మానవుని జీవితయాత్రకు విద్య సాధనం. ఇతర జీవరాశికి లేనటి స్వాతంత్ర్యాన్ని, జీవితగతిని తాను నిర్దేశించుకునే బుద్ధిని, స్వాతంత్ర్యాన్ని సిద్ధింపజేయుటానికి తోడ్పడుతుంది.

కాబట్టి అయిదేళ్లు రాగానే అక్షరాభ్యాసం చేయటమే మహా భాగ్యంగా ఎంచుకుంటారు-భాగ్యవంతులు, అభాగ్యవంతులు కూడా. పలక, బలపం పుచ్చుకొని బడినుంచి తిరిగి వస్తున్న సంతానాన్ని చూస్తూంటే కలిగే ఆనందం ఆ తల్లి తండ్రులకు ఐశ్వర్యం. చదువుకొన్న చోటే మరేమీ లేకపోయినా చేతులెత్తి నమస్కరిస్తాం. చదువుకొనని చోట మరేమీ వున్నా రాణింపుకు రాదు.

అయితే ఇంతకూ మానవ సంక్షోభం అంతమొంద లేదంటే, మన పాత విద్యా విధానాలు విఫలమైనట్టే గ్రహించాలి విద్యా విధానాలు కేవలం పాండిత్యానికి, ప్రత్యేక నైపుణ్యానికి, జీవికకు మాత్రమే ఉపయోగపడుతున్నవి. జీవితంలోని అగాధ సత్యాలను తెలుసుకొనేట్టు మనిషికి తోడ్పడుట లేదు. కాబట్టే పాండిత్యమూ, ప్రత్యేక నైపుణ్యత జీవిక వృత్తులు ఇంకెక్కువ ఘర్షణలను, పోటీలను, దైన్యాన్ని, తారతమ్యాలను తెచ్చిపెట్టుతున్నాయి. కాబట్టే ప్రపంచ మంతట కూడా బుద్ధిమంతులు విద్యా విధానాల గురించి మళ్ళీ మళ్ళీ ఆలోచిస్తున్నారు, తర్కిస్తున్నారు, పరిశీలనలు జరుపుతున్నారు. అందరి దృష్టి ఇలా విద్యారంగంపై మొగ్గటం శుభ సూచకం. స్వతంత్ర, అస్వతంత్ర దేశాల్లోనూ, ధనిక నిర్ధనిక దేశాల్లోనూ విద్యను గురించిన పునరాలోచన విస్తారంగా వుంది. ఎందుకంటే మానవునికి ఎప్పటికైనా విముక్తి ఒక్క మార్గం వల్లనే సిద్ధించగలదు. అది తన్ను, ఇతరులను అర్థం చేసుకొనడం. అర్థం చేసుకొనడానికి విద్యే సహాయం.

మనకు స్వరాజ్యం వచ్చాక, మన పెద్దలు కూడా విద్యారంగంలో సరైన మార్పులు తేవటానికి తీవ్ర కృషి చేస్తున్నారు. విశ్వ విద్యాలయం నుంచి ప్రాథమిక పాఠశాలల వరకు విద్యాగమనాన్ని సర్వంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారు. ఏర్పడి ఇంకా తొమ్మిది నెలలు కాకపోయినా, ఆంధ్ర ప్రభుత్వం విద్య కున్న ప్రాముఖ్యతను గుర్తించి, తగిన మార్పులు తీసుకురావటానికి ప్రయత్నిస్తోంది తీవ్రంగా.

ప్రస్తుతం అమలులో నున్న ప్రాథమిక విద్యా విధానం చాలా అసంతృప్తికరంగా వున్నది. మన బాలబాలికలలో చాలా మందికి చదువు లభించడం లేదు. 1951 లెక్కల ప్రకారం 6-12 ఏళ్ళ మధ్య నున్నవారిలో 100 కి 41 మంది మాత్రమే బడికి వెళ్ళటానికి వీలైంది. ఈ రెండేళ్ళలో కొంత అభివృద్ధివుండి వుంటుంది. ఏమైనా, చదువుకు యీడువచ్చినవారిలో సగం మందికి పైగా విద్యా విహీనులుగానే వుండిపోవలసి వస్తోంది ఒక విధంగా చూస్తే, ప్రతి కుటుంబంలో సగం మందికే విద్య వెలుతురు సోకుతుంది మిగతా సగం మందికి చీకటి. ప్రస్తుతం ప్రాథమిక విద్యపై ప్రభుత్వం మొత్తం సుమారు రూ. 2 కోట్ల 43 లక్షలకు కొంచెం పైగా ఖర్చు పెడుతోంది మొత్తం విద్యపై ఖర్చులో ప్రాథమిక విద్య వంతు 100 కి 56 పాళ్ళ పైన వుంది. ఈ పద్ధతిని ఈడువచ్చిన అందరికీ చదువు చేకూర్చాలంటే ప్రాథమిక విద్యకే సుమారు రూ. 6 కోట్లు కావాలి ఏడేళ్ళలో ప్రాథమిక విద్యను ఉచితంగా నిర్బంధంగా అమలు జరపాలని మన రాజ్యాంగం ఆశిస్తుంది.

పిల్లవాడు చిన్నవాడుగా వుంటాడు. పాఠాలు కూడా చిన్నదిగా, నిరాడంబరంగా వుంటుంది. కాని పిల్లవాడి జీవిత సార్థకత యావత్తూ అప్పటి విద్యపైనే చాలావరకు ఆధారపడి వుంటుందని అంటే ఆశ్చర్య పడ నక్కర్లేదు. జీవితంతో తొలిసారి పరిచయం కలిగే ఆ సమయం చాలాముఖ్యం. అప్పుడు ఏర్పడేదృష్టే పిల్లవాడికి యావజ్జీవితం కళ్ళకు కాటుకగా ఉండిపోతుంది. పిల్లవాడి దృష్ట్యానే కాదు. సమాజం దృష్ట్యా కూడా ఈ ప్రాథమిక స్థాయి చాలాముఖ్యం. ఎందుకంటే వ్యక్తులకు జీవితంపట్ల నున్న దృక్పథమే సమాజ స్వభావాన్ని నిర్దేశిస్తుంది గనుక?

మన ప్రాథమిక విద్యా విధానంలో ఉన్న లోపాలను సవరించి, సవ్యమైన నూతన విధానాన్ని సృజించాలని ఆంధ్ర ప్రభుత్వం ఒక ప్రాథమిక విద్యా సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి మైసూరు విశ్వ విద్యాలయపు ఆచార్యులు డాక్టర్ బి. కుప్పుస్వామిగారు అధ్యక్షులుగా ఉన్నారు. ఈ సంఘం ఏకగ్రీవంగా ఒక నివేదికను సమర్పించింది. నివేదికలోని సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తోంది. వీటిలో ముఖ్యమైన దేమిటంటే, ప్రాథమిక విద్య సమగ్రంగా ఉండా లనటం. 'బోధన', 'కృషి' ఈ రెండూ మొదటి నాలుగు తరగతులలోనే వుండాలి. అయిదవ తరగతిలో యీ రెంటి సమగ్ర శిక్షణ అయిదు గంటలు అలవరచాలి. ఆర్థికంగా చిక్కులున్నవి కాబట్టి, ఈ సూచనలను పరిశీలించి, అమలు జరుపడానికి కొంచెం వ్యవధి అవసరం అవుతుంది. ఇది జరిగేవరకు పూర్వపు సవరింపబడిన స్కీము నిలుపుదల జేయబడింది దీన్ని గురించిన వాద వివాదాలు ఇందువలన సమసి పోగలవు. కొత్త విధానం అమలులోకి వచ్చేదాకా, సవరింపబడిన స్కీముకు పూర్వమున్న విధానమే ఆచరణలో ఉంటుంది. భవిష్యత్తు కెంతో సంబంధించియున్న విషయం కాబట్టి, కొత్త స్కీము గురించి విదానంగా నిష్పాక్షికంగా ఆలోచించటానికి ఇందువలన అవకాశం చిక్కుతుంది. సరైన విద్యకు పార్టీ రాజకీయాల ప్రమేయం ఏమాత్రమూ పనికిరాదు. ఆరేడేళ్ళ పిల్లలను మన సంకుచిత తత్వాలకు, అహంకారాలకు, స్వార్థాలకు గురిచేయడంకన్న ద్రోహం మరొకటి లేదు. అంతకన్న ఘోరం ఒకటి వుంది అది పిల్లలను మన సిద్ధాంతాలను కర్మాగారాల్లో మరపీలలగా తయారు చేయటం.

కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యాప్తికిగాను రాష్ట్ర ప్రభుత్వాలకు 20 కోట్ల రూపాయలను సహాయం చేస్తోంది. ఆంధ్ర ప్రభుత్వం ఈ విధమైన కేంద్ర సహాయంలో కొన్ని స్కీములను అమలు జరుపాలని ప్రయత్నిస్తోంది.

రామేశ్వరంవద్ద, కోట ఉరట్లవద్ద రెండు బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ళను స్థాపించడం, అడవిపాలెం, వినయాశ్రమం, హిందూపురంలోని ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ళలో కొత్త శాఖలను ఏర్పరచడం, ప్రభుత్వ సహాయంతో రెండు బేసిక్ ట్రైనింగ్ స్కూళ్ళను ప్రారంభించటం వగైరా స్కీము లివి. వీటికి నిత్య ఖర్చుకు రూ. 1 లక్ష 14 వేలు, ఒకేసారి ఖర్చుకు రూ. 3 లక్షల 97 వేలు కేంద్ర ప్రభుత్వం సహాయంచేస్తుందని ఆశిస్తున్నాము

సాంఘిక వయోజన విద్య స్కీముకింద, కార్యకర్తల శిక్షణకు, సామాజిక విద్యా కాల ప్రారంభానికి, నిర్వహణకు, వయోజన విద్యా సంచారక దళాలకు, కేంద్ర ప్రభుత్వంనుంచి 2 లక్షల 24 వేల రూపాయల సహాయం లభించవచ్చు. గ్రంథాలయాలకు, ఇత్యాదులకు సంబంధించిన మరికొన్ని స్కీముల గురించి కూడా కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని కోరుతున్నాం.

కేంద్ర ప్రభుత్వ సహాయం 3 ఏళ్లకుగా సర్దుపాటుచేయబడుతుంది. మొదటిసంవత్సరం 100 కి 75 పాళ్లు, రెండవ సంవత్సరం 50 పాళ్లు, మూడవ సంవత్సరం 25 పాళ్లు వుంటుంది. నాల్గవ ఏటినుంచి ప్రభుత్వమే నిర్వహించుకోవాలి. అయితే కేవలం కేంద్ర ప్రభుత్వం సహాయంతోనే పనులు జరగవు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఖర్చుచేయక తప్పదు

ఒక విషయం ఈ నెలారంభం నుంచి చాలామందిని కలతపెట్టుతోంది గత సంవత్సరాల్లో జిల్లాబోర్డులు చాలా సెకండరీ స్కూళ్ళను ప్రారంభించినవి. స్థానిక ప్రజల్లో అప్పట్లో ఉత్సాహం మిన్నుముట్టింది. చందాలు, విరాళాలు వాగ్దానాలు చేసి ప్రజలు ఉత్సాహాన్ని వెలిబుచ్చారు. కాని, క్రమేపీ ఈ ఉత్సాహం ఉడిగింది అసలే ఆర్థికంగా కృశిస్తున్న జిల్లా బోర్డుల భుజాలపై ఈ స్కూళ్ళ భారం పడింది. పౌరుల వాగ్దానాలు చాలా సందర్భాల్లో క్రియారూపం ధరించలేదు. ఈ సందర్భంలో అట్టి స్కూళ్ళను మూయవలసి వస్తుందని తెలియజేయగా, మళ్ళీ విరాళాలు కొంతవరకూ సమకూడుతున్నవి. తత్ఫలితంగా, ఈ ఏడాది ఏ స్కూలునూ మూయటానికి వీలు లేదని తీర్మానించాము. 1955 ఏప్రిల్ లోపుకు తగినంతగా విరాళాలు రాకపోతేనూ, జిల్లా బోర్డుల ఆర్థిక శక్తి తగినంతగా లేకపోతేనూ, ఈ స్కూళ్ళను మూసివేయక తప్పదు. ప్రజాస్వామ్యంలో ప్రజల హృదయపూర్వక సహాయం లేనిదే, ఏ పనీ నెగ్గదు. స్థానిక ప్రజలు ముందుకువచ్చి, తమ పిల్లల విద్యపట్ల తమ కున్న ధర్మాన్ని నిర్వర్తిస్తా రనుకుంటా.

సెకండరీ విద్యా విధానం యావత్తూ పరిశీలనకింద వున్నది. కేంద్ర ప్రభుత్వం నియమించిన సెకండరీ విద్యాసంఘం ఇటీవలనే నివేదిక సమర్పించింది. సిఫార్సుల గురించి ఆలోచనలు జరుగుతున్నవి. ఈ సందర్భంలో ఇంకా కొంతకాలం పట్టుతుంది, నిర్ణయాలకు రావడానికి కేవలం డిగ్రీకోసమే యూనివర్సిటీ విద్య సాగించే ధోరణిని మార్చాలి. సెకండరీ విద్య జీవిక నిర్ణయానికి తోడ్పడాలి.

విద్యారంగంలో ఫిల్ములకు చాలా ప్రాధాన్యత ఉన్నది. 90 స్కూళ్ళకు 16 మిల్లిమీటర్ల ప్రొజెక్టరు లున్నవి. 320 స్కూళ్ళకు రేడియో రిసీవర్లు ఉన్నాయి. రాష్ట్రంలో కేంద్ర ఫిల్ము గ్రంథాలయానికిగాను ఫిల్ములు, వగైరాలను కొనటానికై ప్రభుత్వం రు 35,000 లను మంజూరు చేసింది.

నేషనల్ కేడెట్ కోర్ దళాలను విస్తరించాలని కూడా ఆలోచిస్తున్నాము. దీని ముఖ్యలక్ష్యాలు మన యువకులకు శారీరశక్తిని, మానసిక స్థైర్యాన్ని సమకూర్చి, పెంపొందించడం, క్రమశిక్షణను అలవరచడం, దేశభక్తిని, సంఘీభావాన్ని వృద్ధిపరచటం, కాయకష్టంలోని ఉత్కృష్టతను బోధించటం, సామాజిక సేవను అలవరచడం. ఈ సందర్భంలో సగం ఖర్చును కేంద్రప్రభుత్వం భరిస్తుంది. భవిష్యత్తులో బాధ్యత వహించవలసిన మన యువకులకు ఈ విధమైన శిక్షణ చాలా అవసరం. ప్రయోజన పూరితమైన శక్తి, బుద్ధి కార్యదీక్షతకు దారితీస్తాయి.

పాత పరవడులలోంచి కొత్త రీతులకు దారితీసేప్పుడు తొందరపాటు కూడదు. తగమాత్ర అవసరం తప్పనిసరైన పరిశీలన కావాలి. స్కీము మంచిది అయినా, అందుకు తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు ఒప్పుకొనకపోతే లాభంలేదు. వారి సహకారాన్ని చేకూర్చుకోగలిగితే, ఏ స్కీమునైనా సాగించవచ్చు.

బేసిక్ శిక్షణ స్కూళ్ళ పరిసరాల్లోనే బేసిక్ స్కీమును నడపాలి. అప్పుడు అందుకు తగిన వాతావరణం వుంటుంది. ఆర్థిక సమర్థతబట్టి క్రమంగా విస్తరించాలి. కాని, ప్రస్తుతం తల్లి

(మిగతా 5 వ పేజీలో)

Squarewords — the best and most foolproof competition

గుజరాత్‌లో గానకళోపాసన

గుజరాత్ లలితకళలకు, సంగీతానికి పుట్టినిల్లని ప్రాచీన గ్రంథాలలో పేర్కొనబడింది. సంగీత, సాహిత్య, లలితకళలలో గుజరాత్ అనాదే ఒక విశిష్ట స్థానాన్ని అలంకరించినట్లు ఆ గ్రంథాలలో స్పష్టంగా పేర్కొనబడింది. వివిధ కాలాలలో అవి విభిన్న నామాలతో వ్యవహరించబడినదరిత్రకు అందినంత వరకూ గుజరాత్ ఈ రంగాలలో తన విశిష్టతను నిలబెట్టుకొన్నది. అక్కడి ప్రజాజీవితం కవిత్వంతోను, సంగీతంతోను, కళకళ లాడుతూవుంటుంది. పూర్తిగామారుమూల ప్రాంతాలలోని ప్రజలకు సైతం నృత్య సంగీతాది కళలు వెన్నతో బెట్టిన విద్యలుగా కన్పిస్తాయి. కర్షకులు, కార్మికులు, నావికులు పని పాటలు చేసుకొనేటప్పుడు హాయిగా పాటలు పాడుకుంటూ పని చేస్తారు. తీరిక సమయాలలో కమ్మగా సంగీతం పాడుకొంటూ ఆనందంతో కాలాన్ని గడుపుతారు. నిజానికి వారి మాటలు, చేష్టలు చూస్తే సంగీత, నృత్య కళాకోవిదులవలె కనిపిస్తారు.

గుజరాతీ ప్రజలకు సంగీతం, నృత్యం వంశపారం పర్యంగా వస్తున్న సొత్తు నిత్యం వివిధ వేళలలో పాడడానికి వారికి ప్రత్యేకమైన పాటలున్నాయి. వివిధ ఋతువులలోను పాడే గీతాలు ప్రత్యేకంగా వున్నాయి. మత సంబంధమైన పండుగలు, ఇతర వేడుకలు జరిపేటప్పుడు పాడే పాటలు ప్రత్యేకంగా వున్నాయి. ముఖ్యంగా స్త్రీలకు సంగీతం మీద మక్కువ ఎక్కువ. ఇంచుమించుగా నూటికి నూరు మందికి సంగీతం వచ్చునంటే అతిశయోక్తికాదు. స్త్రీలు ఇండ్లలో పాటలు పాడుకుంటూ పనిపాటలు చేసుకొంటారు. నీళ్ళు తెచ్చుకునేటప్పుడు బిందెలు చంకన పెట్టుకొని పాటలు పాడుకుంటూ వస్తారు. ఇవిగాక లాలి పాటలు, పొలం పాటలు వేరేవున్నాయి. వాటికి ప్రత్యేకమైన తాళం, లయవున్నాయి. వాటిలో ప్రత్యేకమైన మాధుర్య మున్నది.

అసలు గుజరాత్‌లోను, కచ్, సౌరాష్ట్రాలలోను సంప్రదాయాలన్నీ ఒకటే అయినా ఒక్కొక్క ప్రాంతానికి చెందిన సంగీత, నృత్య, లలిత కళలలో కొన్ని ప్రత్యేకతలున్నాయి. అచ్చటి స్త్రీ, పురుషులు పాడే పాటలయొక్క వరుసలను రాగాలను జాగ్రత్తగా పరిశీలిస్తే శాస్త్రీయ సంగీతానికి అతి సన్నిహితంగా కన్పిస్తాయి.

చిరకాలంనుంచీ గుజరాత్ స్వతస్సిద్ధమైన నృత్య సంగీత లలిత కళలకు ప్రసిద్ధి వహించినా ముఖ్యంగా గత 5 శతాబ్దాలలోనుశాస్త్రీయ సంగీతం గుజరాత్ ఒక విశిష్టస్థానాన్ని అలంకరించింది. సంగీత శాస్త్రాన్ని గురించి అనేక గ్రంథాలు అక్కడ వెలువడ్డాయి. "రసకౌముది" అనే గ్రంథాన్ని రచించిన శ్రీ కాంత్. "సంగీత ఆదిత్య" అనే గ్రంథాన్ని రచించిన పండిత ఆదిత్ [illegible] గుజరాత్‌కు చెందినవారే. సంగీ [illegible] శ్రీ వదిలాల్ శివరామ్ [illegible] అనే ఉదంతాన్ని రచించారు. ఆయన భావనగర్ ఆస్థాన సంగీత విద్వాంసుడుగా వుండేవారు.

సంగీత శాస్త్రంలోను, సంగీతాన్ని సమకూర్చడంలోను గుజరాత్ 16 వ శతాబ్దం నుంచీ ప్రముఖపాత్రను నిర్వహించింది. మేటి గాయకుడైన బైజూ జన్మించింది గుజరాత్‌లోనే తాన్‌సేన్ గుజరాత్ దేశీయుడనే ఒక వాదంవున్నది. ఆయన కూడా గుజరాత్ సంగీతానికి పుట్టినిల్లని పేర్కొన్నారు. పదహారవ శతాబ్దంలో ఉత్తర భారతదేశంలో సంగీతాన్ని గురించి ఒక మహోద్యమం ప్రారంభమైంది. అప్పుడు దేవాలయాలుసైతం సంగీత కళా క్షేత్రాలైనాయి. గ్వాలియర్‌కు చెందిన రాజా మాన్‌సింగ్ సంగీతం కళాకారులలోని ఇతర గాయకులతోను, మొగలు సంస్థానం, గుజరాత్‌లోని సుల్తానుల సంస్థానాలలోని మేటిగాయకులతోను పాటుబైజూ పేరుకూడ మార్మోగింది. మొగలు సంస్థానం చిత్రకారులనేగాక గుజరాత్‌లోని కొందరు మేటిగాయకులనుకూడా ఆకర్షించింది. మొగలు సంస్థానం గొప్ప సంగీత కేంద్రమైనది. ఇటీవలివరకూ బరోడా, భావనగర్, జామ్‌నగర్, ధర్మపూర్ సంస్థానాలలో మేటి గాయకులు వుండేవారు.

సంస్థానాధీశుల ఆదరణవల్ల సంగీతం బాగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మొగలు సంస్థానానికి చేరువలో వున్న ప్రజా ఆనేచోట వైష్ణవమతంయొక్క ప్రభావంవల్లకూడా సంగీతం అభివృద్ధికాంచడానికి దోహదమిచ్చింది. ఈశ్వరారాధనకు నిర్మలమైన సంగీతంఅత్యవసరమనే వైష్ణవపీఠంవారు పట్టుబట్టినందున సంగీతం అతిత్వరగా అభివృద్ధి చెందడానికి అక్కడ అవకాశం ఏర్పడింది. వైష్ణవ మతావలంబకులైన కొందరు గుజరాతీలు భక్తి ప్రధానమైన సంగీత రచనలు చేశారు. వారిలో శ్రీ కృష్ణదాస్, రామదాస్, విష్ణుదాస్ ప్రభృతులు ప్రముఖులు వైష్ణవమతం గుజరాత్‌లో స్థావరం ఏర్పరచు కొన్నందున గుజరాత్ దేశీయ సంగీతంలో కొన్నిమార్పులు వచ్చాయి. శ్రీ నరసింగ మెహతా రచించిన "వైష్ణవ జనతో" అనే భక్తి గీతం మహాత్మా గాంధిని ఆకర్షించింది. గుజరాత్ వివిధ రకాల సంగీత, నృత్య, లలిత కళలకు పుట్టినిల్లయినది నృత్యం కూడా గుజరాత్‌లో అనాది సిద్ధంగా వున్నది.

గుజరాత్‌లో సంగీతం, నృత్యం, కవిత్వం, లలిత కళలు, సాహిత్యం వంశపారంపర్యంగా వస్తున్నాయి. వాటిని ప్రస్తుత వాతావరణానికి, సాంఘిక వ్యవస్థకు అనుగుణంగా పునరుద్ధరించవలసి వున్నది. ఆధునిక యుగంలో రేడియో విజ్ఞానం, సంగీతం, సంస్కృతుల అభివృద్ధికి ప్రధాన సాధనంగా ఉపకరిస్తుంది. అహమ్మదాబాదులో 50 కిలోవాట్ల ట్రాన్సుమిటరును నెలకొల్పినందున గుజరాత్ ఆరేడియో కేంద్రాన్ని సక్రమంగా వినియోగించుకొని తన సంగీత, సాహిత్యాది కళల పునరుద్ధరణకు తీవ్రంగా కృషి చేయాలి.

బొంబాయి పౌరుడు 'ఆస్ప్రో' మీద



రచించిన నాటకము
దాని సత్వర బాధానివారణాశక్తిని
ప్రపంచానికి నిరూపించుటకే!

'ఆస్ప్రో' పట్ల నాకు
నమ్మకం వుంటంచేత,
కృతజ్ఞతా భావంతో
దీనిని మీకు
సంపుతున్నా
అని, ఆయన
అంటున్నాడు.

బాధను తక్షణము, నిశ్చయముగ నివారించే 'ఆస్ప్రో' సుగుణాలను, బొంబాయి పౌరుడు శ్రీ వినాయ్ స్వానుభవం మీద తెలుసుకొన్నాడు-'ఆస్ప్రో' బాధను వెంటనే ఏ విధంగా దూరం చేస్తుందో ఆయనకు తెలుసు. అంచేత దాని పట్ల తనకుగల సదభిప్రాయానికి సూచకంగా, నాలుగు అంకాల నాటకం ఒకటి రచించాడు, 'ఆస్ప్రో'ను సేవించి ప్రతి ఒక్కరు సుఖంగా వుండేటందుకు, ఈ నాటకంలో, ఆ మందు, ఎంత త్వరగా, ఎంత నిశ్చయంగా, పనిచేస్తుందో అందరికి కళ్లకు గట్టేట్లు చిత్రించాడు. 'ఆస్ప్రో'కు సమర్పించిన ఈ అపూర్వకానుక, బాధితులకు ఆ ఔషదం చేస్తున్న అసమాన సేవను రుజువు చేస్తుంది. అంతేకాక, బాధా చిహ్నాలు కనబడగనే, రెండు 'ఆస్ప్రో' బిళ్లలు సేవించి మీరు బాధనించి విముక్తి పొందవచ్చునని కూడా ఇది మిమ్మల్ని హెచ్చరిస్తుంది.

'ఆస్ప్రో'కు సమర్పించిన ఈ కానుకను, మేము సగర్వంగా ప్రకటిస్తున్నాము



ప్రపంచములో సర్వోత్కృష్టమైన బాధా నివారిణి 'ఆస్ప్రో' వాడినయడల తలనొప్పి, జలుబు, గొంతుపుండు, జ్వరం, నరాల అలసట, పంటి సలుపు, కాళ్లు చేతులు మరియు కీళ్లలో నొప్పులు, ఎండదెబ్బ వలన బాధలు మాయమౌతాయి.



అది చురుకుగా పనిచేస్తుంది. మహత్తరగుణం కలది

నిత్యం 60 లక్షలకు పైగా ASPRO 'ఆస్ప్రో' బిళ్లలు వాడబడుచున్నవి

డిస్ట్రిబ్యూటర్లు:—మిల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లిమిటెడ్, బొంబాయి - కలకత్తా - మద్రాసు - ఢిల్లీ 240 TEL.

తారాబలం - చంద్రబలం

1954 జూన్ 27 వ తేదీ ఆదివారంనుంచి జులై 3 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి: మిథునంలో సూర్య, బుధ, గురు, శేతువులు; కర్కాటకంలో శుక్రుడు; తులలో శని; ధనుస్సులో కుజ, రాహువులు; చంద్రుడు మేష, వృషభ, మిథున, కర్కాటక, సింహాలలో.

బంగారం ధర 29, 30 తేదీలలో తగ్గి 1-వ తేదీ తర్వాత పెరుగుతుంది

వేరుసెనగపప్పు, నూనె ధరలు 1, 2, 3 తేదీలలో పెరుగుతవి.

మేషం : [అశ్విని, భరణి, కృత్తిక 1 వ పా.]

డబ్బు ఎక్కువగా ఖర్చు అవుతుంది. చేతిలోకి అవసరమైనంత డబ్బురాదు. త్రిప్పట. ప్రయాణాలు ఎక్కువ.

పెద్ద ఆశలుఅవకాశమిచ్చిన ప్రయత్నాలలో చివరకు ఫలితం సంతృప్తికరంగా వుండదు. అనారోగ్యం చేసే సూచన లున్నవి వ్యవహార విషయాలలో పైకి ప్రోత్సాహకరంగానే కనబడుతుంది, కాని, విజయం లభించడం కష్టం. వృత్తి వ్యాపారాలలో వారం రెండవభాగంలో కొంతవరకు తృప్తికరమైన మార్పులు వస్తవి. దూరమందున్న ఆప్తుల వద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి పిల్లల ఆరోగ్యం విషయమై ఎక్కువ జాగ్రత్త చూపాలి 28, 29 తేదీలలో బంధువుల రాకపోకలు; శుభప్రసంగాలు; కుటుంబంలో ఆనందం.

వృషభం : [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2, పా.]

కుటుంబపు చిక్కులు ఎక్కువవుతవి, మనశ్శాంతి వుండదు. ఇతరులవద్దనుంచి రావలసిన



డబ్బు రాకపోవడం వల్లను, ఈ వారం పాడుగునా డబ్బుశ్రమ ఎక్కువగా వుంటుంది. వృత్తి, ఉద్యోగాలలో వృద్ధికి అవకాశాలు కనబడుతున్నా, యితర యిబ్బందుల మూలకంగా ఆ అవకాశాలను తగినంతగా ఉపయోగించుకోలేకపోతారు మీ ఆరోగ్యం విషయంలో మీరు ఎక్కువ జాగ్రత్తగా వుండాలి. స్థిరాస్తివల్ల, పశువులవల్ల చిక్కులు, నష్టాలు వస్తవి కోర్టు వ్యవహారాలలో అనుకూలసూచనలు కనబడుతవి. సాహసకార్యాలకు అనుకూలసమయంకాదు. 1, 2, 3 తేదీలలో ప్రయాణాలు; పెద్దఖర్చులు; వృత్తిలో లాభసూచనలు.

మిథునం : [మృగశిర,3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3. పా]

ఉద్యోగ, వ్యాపారాలలో ఈ సమయంలో లాభకరమైన మార్పులు వస్తవి. ఆదాయం, గౌరవం పెరుగుతవి ఈ సందర్భంలో కొంత శ్రమకూడా కలుగుతుంది అయినా, జీవితంలో



ముఖ్యమైన మంచి మార్పువచ్చే సమయమిది. మీ మాటకు విలువ హెచ్చుతుంది. హోదా

కర్కాటకం : [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష]

ఈ సమయంలో మీ జీవితాభివృద్ధిని గురించి, మీరు ఏ ప్రయత్నం తలపెట్టినా,

ఏటికి ఎదురీదవలసివస్తుంది ప్రతి చిన్న విషయానికి శ్రమపడుతూ ఎన్నో చిక్కులను ఎదుర్కొనవలసివస్తుంది. ఈ సమయంలో ఎంత ఓర్పు చూపితే, అంత మంచిది. ఒక ఆప్తుడు ఈ ప్రతికూల సమయంలో కొంతవరకు సహాయం చేయగలుగుతాడు. కుటుంబంలోని ప్రతికూల వాతావరణం ప్రతి అడుగునా మిమ్ములను ఒకసారి వెనకకులాగుతూ వుంటుంది. అందువల్ల, సహనంతో ఈ చిక్కును ప్రక్కకు తొలగించుకొనడానికి ప్రయత్నించాలి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. 28, 29 తేదీలలో గౌరవం: శుభకార్యాలు ; విందులు.

సింహం : [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా]

ఈ వారం కూడా వృత్తి, వుద్యోగాలలో చిక్కుగా వుంటుంది, చేతిలో వున్నదానిని జారవిడుచుకొని కొత్త దానికై ప్రయత్నించవలసి వస్తుంది.



త్రిప్పట ఎక్కువ లోగడ ఇతరుల వద్ద చిక్కుకొని వున్న డబ్బు పోతుందనే భయానికి అవకాశాలు లేకపోయినా, సులభంగా చేతికిరాదు. పుణ్యక్షేత్ర ప్రయాణాలు నెరవేరుతవి అధికారుల చేతిలోని వ్యవహారాలలో అనుకూల వార్తలు తెలుస్తవి పిల్లల శుభకార్య ప్రయత్నాలు అనుకూలమవుతవి, వారి పురోభివృద్ధికై మంచిదారులు ఏర్పడుతవి మీకు సాంఘికంగా, గౌరవ వృద్ధి వుంటుంది. పుణ్యగోష్ఠి, ప్రసంగాలలో కాలక్షేపం అవుతుంది. 29. 30, 1 తేదీలలోడబ్బు రాబడి; అధికారుల అనుకూలత.

కన్య : [ఉత్తర 2, 3, 4 పా హస్త,చిత్ర, 1, 2 పా.]

అశాంతి వాతావరణం మధ్య అనేక పెద్ద బాధ్యతగల పనులను నిర్వహించుతారు. కొద్ది రాబడిని పెట్టుకొని అంతులేని ఖర్చులను సర్దుబాటు చేసుకొనవలసి వస్తుంది. మిత్రులతో, బంధువులతో



విరోధాలు యింకా కొంతకాలంపాటు సాగుతవి. స్థిరాస్తి సంపాదన ప్రయత్నాలు నెరవేరవు. అప్పులు తేవడం, తీర్చడం సందర్భాలలో వ్యవహారాలు ఏర్పడుతవి. కుటుంబంలోని దగ్గర ఆప్తుల అనారోగ్యాలు కూడా ఈ వారం కొంత చికాకు కలిగిస్తవి వారం మొదటి నగంలో పుణ్యకార్యాలు నెరవేరుస్తారు. వృత్తిలో గౌరవాధిక్యమేగాని, ఆదాయం పెరగదు. 27, 28, 29 తేదీలలో శుభవార్తలు; మనశ్శాంతి

తుల : [చిత్ర 3. 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ధైర్యంతో, వివేకంతో మీరు చేసే ప్రయత్నాలకు, యీ సమయంలో వున్న గ్రహ



బలం బాగా సహాయపడుతుంది. వృత్తి, వ్యాపారాలలో శ్రమ అధికంగా వుంద వచ్చు,కాని, గౌరవం, డబ్బు పెరుగుతవి. మీ శ్రమ పది మంది మెప్పులను పొందుతుంది. అకస్మాత్తుగా డబ్బు చేతిలోకి వస్తుంది. వెంటనే శుభ, పుణ్యకార్యాల పేరుతో ఖర్చుఅయిపోతుంది. యంత్రశాలలు, సంపు వ్యాపారాలు ప్రారంభించగలుగుతారు. అధికారుల అనుకూలత కలుగుతుంది. దూర ప్రయాణాలలో కార్యసఫలత లభిస్తుంది. అలంకార వాహనాదికాలు వృద్ధిచేసుకొనగలరు. 28, 29, 30 తేదీలలో త్రిప్పట. అకాల భోజనం, ప్రయత్నాలకు ప్రతికూలత

వృశ్చికం : [విశాఖ 4 వ పాదం అనూరాధ, జ్యేష్ఠ.]

గత వారంకన్నా యీ వారం కుటుంబ విషయాలలో యింకా యెక్కువ అశాంతిగా



వుంటుంది. అసౌఖ్యం, ఖర్చులు, అసంతృప్తి పెరుగుతవి. ఈ కారణాలవల్ల అనేక సందర్భాలలో బ్రతుకుపైన విసుగు, విరక్తి యెక్కువ అవుతవి కాని యీ నాటి యీ చిక్కులు యెంతోకాలం వుండబోవు బహుశా వచ్చే వారంలోనే, క్రొత్త వెలుగు కనబడుతుంది డబ్బు రాబడి వారం చివర రోజులలో కొంత పెరుగుతుంది. డబ్బు బరువుగల యే పనులు యీ వారం పైనపెట్టుకోవద్దు. వ్యవహార సంబంధంలో చేసే దూర ప్రయాణం అనుకూలంగానే కనబడుతుంది శుభకార్య ప్రయత్నాల విషయంలో తొందరపడవద్దు 29. 30, 1 లో చికాకు కలిగించే వ్యవహారాలు; త్రిప్పట; డబ్బు యిబ్బంది.

ధనుస్సు : [మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ. 1వ పా]

ఈ వారం డబ్బు చిక్కు యెక్కువ అవుతుంది. అకస్మాత్తుగా అనేక విధాల కొత్త ఖర్చులు వచ్చి పడుతవి రాబడి తగ్గుతుంది. అందువల్ల యీ వారమంతా

జాగ్రత్తగా గడపవలసి వుంటుంది. ముఖ్యంగా ఆరోగ్యం విషయమై యెక్కువ హుషారుగా వుండాలి జీర్ణశక్తి తగ్గడం, శ్లేష ప్రకోపం యెక్కువ కావడం జరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో కొత్త ప్రోత్సాహం కనబడుతున్నా, ఫలితం తొందరగా చేతిలోకి రాదు అనేకమంది కలిసిచేసే గణవ్యాపారం వంటి మార్గాలలో కొంత ప్రయోజనం వుంటుంది స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు పూర్తి కావు. 29, 30 తేదీలలో తగాదాలు; ప్రయాణాలు.

మకరం : ఉత్తరాషాఢ 2, 3, 4 పాదం, [శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

గడచిన వారంకన్నా కొంత బాగుంటుంది ముళ్ళకంపవలె వున్న కొన్ని చిక్కులలో



నుంచి బయట పడతారు; అయితే, డబ్బు ఇబ్బంది, ఇంకా కొద్దిరోజుల పాటు వుంటుంది; ఖర్చుల విషయంలో హుషారుగా వుండడం అవసరం. అధికారులతో ఏర్పడిన వివాదాలు ఇబ్బంది లేకుండా వుండేటట్లు పరిష్కారానికి వస్తవి స్థిరాస్తి సంబంధమైన పేచీ వ్యవహారాలలో కొద్దిగా ధననష్టం సంభవించినా, వ్యవహారాలు తెగిపోతవి. మీకు అపకారం తలపెడుతూ వున్న బంధువులు, ఇప్పుడు మీతో అనుకూలంగా తిరుగుతారు; హుషారుగా వుండండి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. 1, 2, 3 తేదీలలో లాభకరమైన ప్రయాణాలు; నూతన మిత్రలాభం.

కుంభం : [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 వ పా]

ఈ వారం పొడుగునా దేహ ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వుండాలి. వృత్తి,

వుద్యోగాలలో ప్రోత్సాహకరమైనమార్పులు వస్తవి. హోదా, ఆదాయాలు పెరుగుతవి. ఇతరుల చేతినుంచి రావలసిన ఆస్తి మొదలైన వాటి సంబంధంలో యేర్పడిన వ్యవహారాలు, అనుకూలత కలుగుతుంది. కాని, ఫలితం చేతిలోకి రావడానికి ఆలస్యంజరుగుతుంది. పుణ్యకార్యాలు నిర్వహిస్తారు దూర ప్రయాణాలు సాగుతవి. ఈ వారంలో డబ్బు గత వారంలో కన్నా యెక్కువగా ఖర్చు అవుతుంది. పిల్లల శుభకార్యాల విషయంలో ఆలస్యం; జరుగుతుంది 28, 29 తేదీలలో దేహపీడ దుబారా ఖర్చులు.

మీనం : [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి]

ఒక దరిని వృత్తి, వుద్యోగాలలో హోదా, ఆదాయాలు పెరిగి, స్థిమితం, తృప్తి కనబడుతూ వుంటవి;



మరొకదరిని, యీ మేలుకు భంగం కలిగించడానికి యత్నించి, చేతగాక కొందరు చికాకు పడుతూవుంటారు. సంఘంలో గౌరవ మర్యాదలు, పలుకుబడి పెరుగుతూ వుంటవి. కొన్ని కుటుంబపు చిక్కులు మన శ్శాంతికి భంగం కలిగిస్తూవుంటవి. వారం రెండవభాగంలో అకస్మాత్తుగా దూర ప్రయాణాలు సాగించవలసివస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయాలద్వారా లాభదాయకంగా వుంటుంది అకస్మాత్తుగా పెద్ది లాభాలను కలిగించే గ్రహబలం యీవారం వుంది, 1, 2, 3 తేదీలలో డబ్బు రాబడి; సుఖభోగాలకై పెద్ది ఖర్చులు; ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి

147 మింట్‌స్ట్రీట్, మద్రాస్ 1.

Rs. 31,82,297 have been paid to Squareword winners up to D-28.

కుష్ఠారి

భావాజీగారి వరప్రసాదం



సమస్త చర్మవ్యాధులకు బ్రహ్మాస్త్రము గుణము లేదని బుజువు చేయువారికి రు. 1,116/- బహుమానము

— పథ్యము లేని గొప్ప మందు —

కుష్ఠు, బొల్లి, రాగివర్ణ మేహపొడలు లేక మచ్చలు, సవామేహ నల్లపొడలు, కరిమేహము, దురద, బొక్కు, చర్మము మొద్దుబారి తిమ్మెరి, చురుకు. మొదలగునవి సంజీవిగా కుదిర్చి బలమిచ్చును.

సెల మందు సీసా రు. 5-0-0

శ్రీ రామ జోగి ఆయుర్వేద నిలయం పిఠాపురం, తూ॥గో॥ జిల్లా.



కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స : క్యాటలాగు ఉచితం. సలహాకు

జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "ధన్వంతరి ఆశ్రమము" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

రూపవాణి

ఫిలిం పరిశ్రమాభివృద్ధికి పరిశోధనల ఆవశ్యకత

—టెక్నీషియన్ మధుసిల్ సూచన

పారిశ్రామిక రంగం అభివృద్ధి, విస్తరణ వైజ్ఞానిక శాస్త్రవేత్తల పరిశోధనలపైనే ఆధారపడి వుంటుంది. అంటే పరిశ్రమ, పరిశోధన ఒకదాని వరసను ఒకటి కొనసాగుతూ వుంటాయని చెప్పడం అతిశయోక్తి కానేరదు మన దేశంలోని పారిశ్రామికులు, ప్రభుత్వం కూడా పరిశ్రమాభివృద్ధికి పరిశోధనావశ్యకతను గుర్తించి కృషి చేస్తున్నాయి

విదేశాలలో పారిశ్రామికులు కొత్త యంత్రాలను, విధానాలను కనిపెట్టడం నిమిత్తం స్కాలర్‌షిప్ లిచ్చి విస్తృత పరిశోధనలకు అవకాశమిస్తూ వుంటారు.

మనదేశంలో యీ పరిశోధనలు కొనసాగుతునే వున్నా, అవి చాలా తక్కువే అని చెప్పవచ్చు. 'స్క్రిప్టు గ్రాఫ్' డబ్బింగ్ విధానాన్ని నేను "పేటెంటు" చేయించడానికి యత్నించినపుడు దేశంలో మొత్తం మీద సాలీనా 2,000 దరఖాస్తులు మాత్రమే పారిశ్రామికులనుంచి తమ ఉత్పత్తులను "పేటెంటు"చేయించుకొనే సందర్భంలో పంపబడుతాయని తేటపడ్డది. ఫిలిం పరిశ్రమకు సంబంధించినది నాది ఒక్కటే దరఖాస్తు. ఈ రెండు వేల దరఖాస్తులలోను నూరింట 25 మాత్రమే మనదేశానికి సంబంధించినవి. మిగిలినవన్నీ విదేశ వాణిజ్య పారిశ్రామిక సంస్థలకు చెందినవి.

అమెరికాలో ఈ దరఖాస్తులు సాలుకు రెండు లక్షలను మించి వుంటాయవి, బ్రిటన్‌లో ఒక లక్షకు తక్కువ కాకుండా వుంటాయని తెలుస్తున్నది. ఫిలిం నిర్మాణంలో ప్రపంచం మొత్తంమీద ద్వితీయ స్థానం పొందివున్న మన దేశంలో మనం అన్ని ఉపకరణాలకు విదేశాలపైనే ఆధారపడవలసి వుండడం శోచనీయం. పెక్కు కోట్ల రూపాయలు పరిశ్రమలో పెట్టుబడిగా గల మన దేశం ఈ సందర్భంలో విదేశాలపైనే పూర్తిగా ఆధారపడివుండడం ఎంతో విచారకరం.

అమెరికాలోని మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అకాడమీ పద్ధతిలో మన దేశంలో కూడా ఒక రీసెర్చి కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకొన్నప్పుడే ఫిలిం పరిశ్రమాభివృద్ధికి తగిన కృషి జరగగలదు. కొత్త విధానాలను అమలు జరపడానికి, కొత్త యంత్రోపకరణాలను కనిపెట్టడానికి అవకాశం ఏర్పడగలదు.

ఆలిండియా సినీ టెక్నీషియనుల కౌన్సిల్ అప్పుడే అకాడమీ స్థాపనకు ఒక పథకం రూపొందించింది. ఈ ప్రయత్నం నెరవేరాలంటే చాలా డబ్బు కావలసి వుంది. ఫిలిం నిర్మాతలంతా దీనికి పూనుకొంటే కౌన్సిల్ పరిశోధనల ఫలితాన్ని చివరకు వారే అనుభవించి లాభమందగలరు.

ఇతర పారిశ్రామికరంగాలలో అంగలు వేస్తూ ముందుకుపోతున్న మనదేశంలో ఫిలిం టెక్నీషియనులు ఏ విజయాలను సాధించకుండా వుండిపోవడం దురదృష్టమే కాగలదు.

సినిమా ద్వారా ఖైదీల సంస్కరణ

అహమ్మదాబాద్, జూన్ 23—మద్య నిషేధం ఉల్లఘించినందుకుగాను శబర్‌కాంత్ జిల్లాలోని హిమత్ నగర్ సబ్ - జెయిలులో శిక్ష అనుభవిస్తున్న 30 మంది ఖైదీలు ఇకముందు మద్యాన్ని కాని, నిషా ఎక్కించే యితర పానీయాలనుకాని ముట్టబోమని, దొంగతనంగా సారా కాచబోమని ఐచ్ఛికంగా ప్రతిజ్ఞ చేశారు.

సబ్-జెయిల్‌లో మద్యనిషేధాన్ని ప్రబోధించే ఫిలిమ్‌ను చూచిన తర్వాత, వీరు శబర్ కాంత్ కలెక్టర్ సమక్షంలో యిలా ప్రమాణం చేశారు.

తమ శ్రేయస్సు దృష్ట్యాను, తమ కుటుంబ శ్రేయస్సు దృష్ట్యాను కూడా హానికరమైన ఈ వ్యసనాన్ని మానవలసిందిగా కలెక్టర్ వారిని ఉద్బోధించారు.

బొంబాయి, జూన్ 23—ఎయిర్ లైన్సు కార్పొరేషన్‌కు చెందిన ఉద్యోగుల స్థితిగతుల విచారణసంఘం త్వరలో ఒక నివేదికను సమర్పించనున్నది. ఉద్యోగుల అసలు జీతం 2,250 రూపాయలకు మించకుండాను 50 రూపాయలకు తగ్గకుండాను వుండాలని సలహా నిచ్చింది.

ముఖ్యంగా గుమాస్తాలకు, గ్రౌండ్ ఇంజనీర్లకు జీతం చాలా తక్కువగా వున్నదని కూడా ఈ నివేదికలో పేర్కొనబడినట్లు తెలుస్తున్నది.

ఈ నివేదికను గురించి వదంతులు నేడు శాంతాక్రజ్ విమానాశ్రయంలోని ఉద్యోగులకు ఆందోళన కలిగించినవి. ఉద్యోగుల యూనియన్ వచ్చేనెలలో సమావేశ మవుతుంది.

చిత్రజగతి

శ్రీ అన్నపూర్ణ పిక్చర్స్‌వారి తొలి చిత్రం "దొంగరాముడు" షూటింగ్ జులై 5వ తేదీనుంచి ప్రారంభం కానున్నది. అప్పుడే టిక్కీ పాడిన రెండు పాటలు రికార్డింగ్ కూడా జరిగింది. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ పెండ్యాల మిగిలిన పాటల కూర్పును పూర్తిచేస్తున్నారు. పాటలు శ్రీ సముద్రాల వారు వ్రాశారు డైరెక్టర్ శ్రీ కె. వి. రెడ్డిగారు. కథకులు శ్రీ నరసరాజుగారు స్క్రిప్టుకు తుదిరూపమిస్తున్నారు శ్రీ ఏ. నాగేశ్వరరావు, శ్రీ రేలంగి, శ్రీమతి సావిత్రి, కుమారి జమున మున్నగువారు ఇప్పటికి బుక్ చేయబడ్డారు. మిగిలిన నటీనటులను ఈ వారంలోనే ఎన్నుకొనగలరని తెలుస్తున్నది.

• • •

ఏ. వి. యం. వారి "సంఘం" త్వరలో విడుదల కానుంది. శ్రీమతి అంజలీదేవి, వైజయంతిమాల, శ్రీ ఎస్. వి. రంగారావు మున్నగువారు నటిస్తున్నారు.

• • •

సాహిణీ పిక్చర్స్‌వారి "అమర సందేశం" చిత్రం షూటింగ్ వాహినీలో చకచకా సాగుతూవుంది శ్రీ ఆదుర్తి సుబ్బారావుగారు దర్శకులు శ్రీమతి శ్రీరంజని జూనియర్, అమరనాథ్, రేలంగి మున్నగువారు నటిస్తున్న చిత్ర మిది.



ఖనిజసంపద పరిశోధన, సాధన సమస్యల పరిశీలనకై ఇటీవల శ్రీనగర్‌లో డిప్యూటీ మంత్రి శ్రీ మాళవీయ అధ్యక్షతన వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం జరిగింది

పరాకాష్ఠ ★★

రచన "శార్వరి"

చిన్నకథ

రోజూ సాయంకాలం నలుగురు రచయితలు సమావేశం అవుతుంటారు. అదీ ఆ పార్కులో ఆ మూల. అది పార్కు అనే విషయం అందరికీ తెలుసు కాని ఆ మూల రోజూ జరిగే రచయితల సమావేశాన్ని గురించి ఎవరికీ ఏ విధంగానూ తెలిసివుండదు కనీసం అది ఊహ కందని విషయం కొందరికోణాల్లోంచి. వాళ్ళు రోజూ అక్కడ చర్చించుకునే విషయాలు ఏ. బి. బి. సి నుంచి ప్రసారితం కాతగ్గవిగానో వుంటాయి. విశ్వసాహిత్యాన్ని గురించి, అంతర్జాతీయ రాజకీయాలను గురించి వారు తర్కించుకుంటూర్. పుష్కిన్, ఇలియట్ కవులు, జాయస్, సాకే రచయితలు, రస్కిన్, నార్వేల్ తత్వవేత్తలు వారి చివరి విషయాలు. వారి తర్కానికి అంతువుండదు. నిజంగా కొన్ని ఉస్సిరింథాలే వ్రాయవచ్చు వారిని గురించి, వారి సమస్యలను గురించి

ఆ రోజు ఆరు గంటలైనా ఎవరూ రాలేదు నేను మినహా. ఆ సమయం మరికొద్ది నిమిషాల్లో కాకపోలేదు. రేడియో అంతకుముందే పాడటం ప్రారంభించింది. 'జనగణమన'తో ప్రారంభించిన రేడియో వినుగెత్తిస్తోంది. ఆ మూల ఒక్కణ్ణే కూర్చుని ఆలోచించుకుంటున్నాను. మిగతా మిత్రులు ఎందుకు రాలేదా అని. నాకు కొద్ది దూరంలో కూర్చున్న పెద్ద మనిషి నావేపు అదేపనిగా చూడటం నేను గమనించక పోలేదు. అభిమానంతో కాకపోయినా, ఏమైనా అనుకొని పోతాడేమోనని అతని కళ్ళలోకి చూడటం తప్పించాను. అంత మాత్రానికి నన్ను వొదలదల్చుకోని వాడిలా నాదగ్గరగావచ్చి. "ఇవ్వాళ వొక్కరే వచ్చారే" అన్నాడు. నేను రోజూ బాలామందితో కలిసి రావటం ఆయనకు తెలుసన్నమాట. ఆయినా, బాలామంది యెక్కడ? మొత్తం ఎటు లెక్కించినా నలుగురకు మించదు, మా సంఖ్య. అంతకన్న ఎక్కువ కావటం మేం సహించలేం. కొత్త రచయిత ఎవరైనా మావేపు రావడానికి శంకించేవాడు. రచయితలలో సహజంగా వుండే ద్వేషం, అసూయ అందుకు కారణం కావచ్చు.

ఆ పెద్దమనిషి ప్రక్కనే తిష్టవేశాడు. ఎలా కాదనడం? మాట్లాడకపోయినా కనీసం యిష్టమైనా చూపించాలి. ఆయన నాలోకి చూస్తుంటే బేజారెత్తిపోతోంది. ఏదో భయం కలుగుతోంది. ఆ పెద్దమనిషి చూపుల్లోని శక్తి అలాంటిది. "మీ ఫ్రెండ్స్‌రారా ఈపూట" అడిగాడు. ఏం చెప్పేది వస్తారో, రారో....ఎవరికి తెలుసు. నాకు తెలిస్తే యిక్కడెందుకుండేవాణ్ని. అందుకనే గౌరవంగా "తెలీదండీ"అన్నాను.

"పాపం: వొంటరిగా వుండాలి గావును ఈ పూట"అన్నాడు నా జీవితం యావత్తు ఒంటరిగా బ్రతుకుతూండటం పనిగట్టినట్టున్నాడు. అయినా నన్ను పొంచలరాడేమిటి చెప్మా; మిగతావాళ్ళు లేకుంటే నేను బ్రతకలేననుకున్నాడో యేమో; నా కేమీ తోచలేదనుకున్నాడో నా కర్మంగాలి........

"ఫరవాలేదు. ఎవరో ఒకరు తోడున్నారుగా....ఈ పేళకి కాలక్షేపం జరుగుతుంది" అన్నాను. నిజానికి ఆ పెద్దమనిషితో కాలక్షేపం చేయటం నాకు సుతరామూ యిష్టంలేదు. అయినా సభ్యత అనేది ఏడ్చింది కనుక ప్రపంచంలో అలా అనక తప్పలేదు ఆ మాట కేవలం ముఖప్రీతికోసం అన్నానని ఆయనగారు తెలుసుకుంటే ఎంత బావున్ను. ఆయన తోడు నాకు ఉపకరించింది- అని చెప్పినందుకు కృతజ్ఞతగా చిరునవ్వునవ్వాడు, 'పాపం: పెద్దమనిషి' అనుకున్నాడు.

"ఇంతకీ మీరేం చేస్తుంటారో చెప్పారుగాదు" అన్నాడు దీనంగా.

"చదువుకుంటున్నాను" అన్నాను. నేనూ రచయితను అని ఆ అప్రయోజకుని ముందు చెప్పుకోవటం యిష్టంలేక.

"చదువుకునేవాళ్ళంటే నాకుచాలాయిష్టం." ఆయన చెప్పటం సాగించాడు. "చదువుకున్నవారిలో సంస్కారం,సభ్యతవాలడున్నతస్థాయిలో వుంటుంది. మీరు కాలేజీలో చదువుతూంటాను చదవటం. చూచారా! నాకూ కాలేజీలో చదవాలని చాలా కుతూహలంగా వుండేది. కానీ లాభం లేకపోయింది చాలాకాలంవరకు ప్రయత్నించాను. లాభం? కాలేజీలో చదవలేకపోయాను. కాలేజీ జీవితం ఎలాంటిదో అనుభవించలేకపోయాను. కారణం ఏమిటంటారు? దరిద్రం. నేను ఒక ధనవంతునికి కొడుకుగా పుట్టివున్నట్లయితే తప్పక చదివేవాణ్ని. నేనూ మీ లాగా ఆనందంగా బ్రతికేవాణ్ని. ఈ దరిద్రం దిగుబా, విచారం వుండేదిగావు'' కప్ప చెప్పాన్నాయి

ఆ పెద్ద మనిషి మాటల్ని బట్టి కొంత వరకు అతనూ చదువుకున్నాడనేది స్పష్టం అవుతోంది. అయితే, ఎందుకింత నిరుత్సాహంగా మాట్లాడుతున్నాడో అర్థంగాలేదు. ప్రపంచంలో ఎంతమంది కాలేజీలో చదివారు కనక: కానంతమాత్రాన బ్రతికే అధ్వాన్నమయినట్లు మాట్లాడడం ఏం సమంజసం:

మళ్ళీ ప్రారంభించాడు; "దరిద్రం అన్నాను చూచారా: చాల భయంకరమైంది, బలవత్తరమైందిన్నీ. ప్రపంచంలో అందరూ ధనవంతులే వుండరు. ఆ మాట కాదనను. కాని దరిద్రం అనుభవించడం మహా కష్టం. ముప్పై త్తడం కన్న దరిద్రంతో చావడం మంచిదంటారు దరిద్రుడికి లోకంలో కొంతైనా గౌరవం వుంటుంది అతన్ని వేలెత్తి చూపేవారుండరు కానిముష్టివాణ్ణి అందరూ ఆడిపోసుకుంటారు పరిహసిస్తారు. అందిరికి అతను లోకువే దరిద్రం చాల విశాలమయింది. అందులో ముప్పైతుకు బ్రతకటం ఒక సాధనం. అదీ కొంతకాలం ప్రజల్ని కాపాడడం కోసం- అంచే "రణరంగానికి, దారిద్రానికి అక్లే తేడా లేదు- అంటారు డాస్టోవ్‌స్కీ. ఆ మాటలు నాకు బాగా నచ్చినయ్. అవే నా జీవిత గమనానికి చూపుడు త్రోవలు" అన్నాడా పెద్దమనిషి.

"డాస్టోవ్‌స్కీ!" అన్నాను అనుమానంగా.

"అవును. ఆయన్ని గురించి మీరు వినేవుంటారు. నవలలు చదవలేదా? అయ్యో! అయినా ఆ నవలలు మీకు పాఠం చెప్పరు కామాలు: చాలా గొప్ప రచయిత. అసలు రష్యన్‌రచయితలంటే నాకుఇష్టం. ముఖ్యంగా గోర్కీ, డాస్టోవ్‌స్కీ అంటే ప్రాణం జీవితపు లోతులకు వెళ్ళి, మనల్ని తమతో లాక్కెడతారు మీరు చదువలేదా యింతవరకూ? పోనీ చదవండి యికనన్నా. దరిద్రం ఎన్నిపనులు చేయిస్తుందో తెలుస్తుంది" అన్నాడు గొప్ప జీనియస్ ధోరణిలో.

నాకు అనుమానం వేసింది. పెద్దమనిషి మొత్తానికి అసాధ్యుడేనని అతన్ని చూస్తుంటే గోర్కీ పుస్తకాలు ఆకివి రూపంలో వొచ్చాయా అనిపించింది. అంత చీకాగ్గా, మూర్తివంతంగా వున్నాడు. ఆయన ముందు నేనూ ఒక రచయితనే నని చెప్పుకోకపోవడం మంచిదైంది. లేకుంటే యిప్పుడు సిగ్గుపడాల్సి వచ్చేది.

ఆయన తిరిగి ప్రారంభించాడు. ఆయనతో నాకు ఉత్సాహం ఎక్కువైంది. ఆయన మాటలు యింకా యింకా విననుద్ధి అవుతోంది పసిపిల్లాడిలా కళ్ళు వప్పగించి వినడం సాగించాను. ఆయన కూడా అమాయకుడికి చెప్పినట్టు చెప్పుకు పోతున్నాడు.

"నన్ను లోగడ మీరు ఎరగరనుకుంటాను ఆయినా ఎలా తెలుస్తుంది లెండి. ఏదో గుమాస్తాగా బ్రతికిన నేను. మీ రా చదువుకుంటున్నవారు అందులోనూ కాలేజీ చదువు అయితే యిప్పుడు నన్ను మీకు గుమాస్తాగా పరిచయం చేసుకోవడం సిగ్గుపుతోంది. ప్రస్తుతంలో నేను ఏమీ కాను. నాకు ఉద్యోగమూ లేదు. నికరమైన బ్రతుకూ లేదు. అన్నిటికీ అదముణ్ణయి కూచున్నాను. రోజూ చూస్తూనే వుంటాడు నన్ను యిక్కడ. ఏ పని పాటా లేకుండా పొద్దు పోయిందాకా కూచోటం.

"గతం ఎప్పుడూ గొప్పగా, ఉజ్వలంగా వున్నట్లు రాస్తారు కవులు ఎప్పుడూ జీవితంలోని తొలి దినాలు ఆనందంగా గడుస్తాయి. రచయితలైన మనుష్యులకు. అయితే నిజమైన ఆనందం, సుఖం యదార్థ జీవితంలో అనుభవించవు. నన్ను గురించి వాసినా అలాగే వ్రాస్తా రనుకుంటాను. కాని నేను వొప్పుకోను. అడుగడుగునా కష్టాలు అనుభవించిన నేను సుఖపడ్డానని వ్రాస్తే ఎలా సహిస్తాను. బొత్తిగా సహించలేని తత్వం నాది. నా మొదటి భార్య బ్రతికిన రోజుల్లో నే సుఖం లేదు.

"చూచారా:అనవసరంగా మిమ్మల్ని శ్రమ పెడుతున్నాను. నా భార్య సంగతి జ్ఞాపకం వొచ్చింది. ఎందుకు రావాలి చెప్పండి. ఆమె ధర్మదేవత. బ్రతికున్న రోజుల్లో అలా అనుకునేవాణ్ని కాదు. చచ్చిన తర్వాత ఇప్పుడనుకుంటున్నాను ఆమె గొప్పదని. ఆమె లోనిబౌన్నత్యమే నన్నింకా బ్రతకనిస్తోందని. ప్రపంచం నవ్వుతుంది- ఈ మాట వింటే ఒకరి ఔన్నత్యం మరొకరికి బ్రతుకెలాగని ప్రపంచం నవ్వటానికే వుంది—సానుభూతి చూపేందుకు కాదు; జాలిపడేందుకు సహాయం చేసేందుకు కాదు కనకనే ప్రపంచం అంటే నాకు విరక్తి నాకే గాదు నాలాటివాళ్లందరికీ విరక్తే నేమో.

నేను మొదట్లో పెళ్ళి ఎందుకు చేసుకున్నానో నాకే తెలీదు అర్థంగాని అమోహమయం అప్పట్లో బ్రతుకు. మంచి పెద్దల మధ్య మార్జిన్ బొత్తిగా కనుపించని రోజులు. ఒక్కణ్ణే వున్నాను గనుక, ఏదో గుమాస్తాగిరీ వుంటేచే తను సుఖంగా బ్రతికేదట. అందుకనే ఆ కసిలో అనవసరంగా కూతుర్ని కొట్టేది. ఎంతకాలం సహిస్తాను. తండ్రిని పూరుకోలేకపోయాను అది చస్తే నా కేం: ఒక్క భారతి మిగిలి. నా కలలన్నీ నిజం చెయ్యటానికి ఒక్క భారతి చాలదా: అక్కడే కపు లనా, నాకూ ఏడింది. వాళ్ళ భార్యకోసం ఏమైనా త్యాగం చేయిస్తారు. కాను యితరత్రా దేనికోసమైనా భార్యని త్యాగంచేయా లంటాను నేను. అంతే నాబ్రతుకు అంతకన్నా ఏంద్వేషం నాకు భార్యఅంటే ఆమెని బాగా ప్రేమించిన వాణ్నిగా మొదట. ఎప్పొచ్చి భారతి పెద్దదై దానికి రోగం వచ్చిందగ్గరనుండేగా పరిస్థితులు ఏక్కెం బొర్లాపడింది.

"నాలోపంకూడ ఎక్కువగానేవుంది. రోగిష్టి మారిదాన్ని పట్టుకుని అన్నిపనులు చేయించేవాణ్ని. నాకోసంగాదు భారతికోసం చెయ్యకపోతే కొట్టేవాణ్ని, తిట్టేవాణ్ని, నానామాటల్లు అనేవాణ్ని అదంతా పైకి ఓర్చుకున్నట్లు అవుపించేది. కాని లోలోపల కుమిలిపోతోందని నాకెలా తెలుస్తుంది. ఆ మనోవ్యాధి, దేహ అనారోగ్యం కలిసే దాన్ని పూర్తిగా క్రుంగదీసినవి. చివరకు క్షయతో చచ్చిపోయింది."

"శివ....శివ"అన్నాను అతనిలోకి కోపంగా చూస్తే.

"క్షమించండి....చివరి దశలో తెలుసుకున్నాను. నేను భారతిని ఎంతగా ప్రేమించానో తనూ అంతగానే ప్రేమించేదని. అయితే, మగవాళ్ళకు, సాధారణంగా ప్రేమ వుండదట. అందుకని నే చూస్తుండగా నా కూతుర్ని హింసిస్తేగాని నాకు దానిమీద ప్రేమ ఎక్కువ కాదని, తాను ఎలాగు చనిపోతానని తెలిసి నన్ను భారతికి ఎప్పటికీ దూరం కాకుండా చేయటంకోసం అన్ని దెబ్బలు. తిట్లు సహించానని చెప్పింది. నిజంగా నాకోసం, నాభారతికోసం ప్రాణాన్ని త్యాగంచేసిన భార్యకోసం ఎంతగా ఏడ్చివుంటానో వూహించ గలరు. ఆమె ధర్మదేవత కాదంటారా: అనగలరా అనీ ఎవరైనా: రోజూ చెయ్యెత్తి దణ్ణం పెట్టేవాణ్ని. ప్రపంచంమీద విరక్తి కనిపించసాగింది వుద్యోగం, బ్రతుకు అన్నీ అనవసరం. ఏ నాడో గుమస్తాగిరికి రిజైన్ యిచ్చేవాణ్ని కాని భారతి, ఆమెకోసం నా భార్య చనిపోయింది- చనిపోయిన భార్యకోసం, నేను భారతికోసం బ్రతకపోయినా భార్య తృప్తికోసమైనా బ్రతకాలి. బ్రతకటం లేదు ముఖ్యం భారతిని బ్రతికించుకోవాలి కనకనే ఉద్యోగ్యం చేశాను."

నాకు అప్పటికే చెమటలు పోసినవి. ఊపిరి బిగబట్టి వినడంవల్ల "సరే చెప్పండి" అన్నాను సిగరెట్ వెలిగించుకుని. ఆయన తన జేబులోంచి బీడీతీసి వెలిగించుకుని మళ్ళీ ప్రారంభించాడు.

"తరవాత అంతా మారిపోయింది. లోకమే మారిపోయిందనను కానీ నాలోని భావనాబలం తగ్గి మారిపోయింది మళ్ళీ పెళ్ళిచేసుకున్నాననుకున్నారా: లేదు. చాలాకాలంవరకు చేసుకోలేదు. చేసుకోవాలని కూడా అనుకోలేదు. ఒంగోలులో ఉద్యోగం చేస్తేప్పుడు విచిత్రమైన సంఘటన జరిగింది నా రెండో భార్య రాజమ్మ....

"రాజమ్మను గురించి ఏ చెప్పను: ఆమె అందమయిందికాదు, తెలివిగలదీ కాదు. అయితే, అలాంటి రాజమ్మను ఎందుకు చేసుకున్నారంటారు. అవునా: అదే నాకూ ఆశ్చర్యం. మొదటి భార్య నిష్కృష్టపువాపు చచ్చిందగ్గరనుండీ ఆడాళ్ళంటే అదో విధమైన జాలి కలిగిందినాకు. అవవాళ్ళంతా ధర్మమూర్తులే నన్నిభావంవొచ్చిందినాలోకి రాజమ్మపరిస్థితులు ఎంతో అధ్వాన్నంగా వున్నప్పుడు ఆమెతో పరిచయం కలిగింది నాకు. నేనున్న యింట్లో రెండో భాగంలో సంసారం రాజమ్మది. ఆవిడ వెలగబెడతున్నాను గనక చేసుకోక తప్పింది గాదు. చేసుకున్నానే చూడండి. దానికేమైనా సుఖం, ఆనందం లభించాయా నా దగ్గర, నమ్మకంలేదు ఎప్పుడూ తన్నులు. గుద్దులు, నా దగ్గర ఎంతగానో సుఖించవచ్చునని ఆశించిన నాభార్య ఏం అనుభవించింది ఉద్యోగస్తుణ్ని గదా. భార్యని బ్రతికించుకోలేనా అనుకుంది లోకం. నా వుద్దేశం ప్రకారం ఈ ఉద్యోగస్థులకు, ముఖ్యం గుమాస్తాలకు పెండ్లి దండగ, వీళ్ళకి భార్యను పోషించుకునే తాహతు బొత్తిగా వుండదు అనుభవం మీద చెపుతున్నానుగా."

అతను చెప్పేమాటల్ని బట్టిచూస్తే ఓ గొప్ప సినిక్‌లా, వేదాంతిలా వున్నాడు నా దృష్టికి.

"అన్నట్టు మీరు ఎరగరనుమంటాను మా అమ్మాయిని. నా మొదటి భార్యకూతురు చాలా అందంగా వుంటుంది. నన్ను చూచారు గదా. నాకూ, మా అమ్మాయి అందానికీ పోలికలు కట్టకండి తండ్రి నంటారూ, తండ్రి పోలికలే కూతురి కుంటాయని నమ్మకం ఎలా? మా భారతి చాల అందమైంది అన్నాను. పొరపాటున డెస్డిమోనాయో, మిరాండాయో నను కుంటారు చూడగానే. కాదు, ముమ్మాటికి కాదు. కాళిదాసు శకున్తలకూడా మా భారతి ముందు తీసికట్టేనంటే నమ్మండి, పెద్దన మా భారతినే చూచి వున్నట్లయితే వరూధినిని యింకా ఉజ్వలంగా చిత్రించగలిగేవాడు. అంత గొప్ప అందం ఆమెది. అదంతా దాని తల్లి పోలికే లెండి. నిజం చెప్పాలంటే అంత గొప్ప అందమైన భార్యని ఎలా చంపుకున్నావ్ అంటారు. అదిగో మీ కళ్ళు అప్పుడే ప్రశ్నిస్తోన్నాయ్ ఏం చేయమంటారు? కూతురు మీద ప్రేమ అలాంటిది మీకు అంత అందమైన కూతురు పుడితే తెలుస్తుంది, ప్రేమ ఎంత గొప్పదో: తండ్రిగా ప్రపంచాన్నే జయించగల గర్వం వొస్తుంది మీలోకి ఆ అమ్మాయికోసం ఏం చేయకుండా వుండగలను చెప్పండి. నేను గాదు మీరు మాత్రం ఏం చేయకుండా వుండగలరంటాను. భారతికోసం, చేయదగ్గ త్యాగాలలో నేను చేసింది స్వల్పం. దాన్ని హింసించడం నే సహించలేక పోయేవాణ్ణి. భారతి మూలంగానే తనకు రోగం వచ్చిందట అది పుట్టకుండా

(మిగతా 6 వ పేజీలో)

డాల్మియా ఇన్సులేటర్లు మరియు ఆసిడ్ జాడీలు

గోపురంకం తయారు. బాగా నుపయోగించును.

డాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్ డాల్మియాపురం తిరుచిరాపల్లి

Mis. 132

రామతీర్థ బ్రాహ్మి స్పెషల్ నెం. 1 తైలము

ఆయుర్వేద ఔషధం రిజిస్టర్డు



బట్టతల పోగొట్టును. జ్ఞాపక శక్తి హెచ్చించును. కంటి చూపు బాగుపరచును. సుఖ నిద్ర పట్టించును.

తెంపిన వెంట్రుకలు నల్లబడును. వెంట్రుకలు రాలుట ఆగును.

అన్ని ఋతువులలోను, స్త్రీ పురుషులందరికిని ఉపయోగించును.

రు. 3-8 పెద్దసీసా, రు. 2/- చిన్నసీసా. ఎల్లచోట్ల అమ్మబడును. పోస్టేజీ, మరియు ప్యాకింగు కలుపుకొని పెద్దసీసాకు రు. 5-13, చిన్నసీసాకు రు. 3-13.

వివిధ యోగాసనములు చూపు పటము రు. 1-12-0 మనియార్డరు చేసినవారికి పంపబడును.

శ్రీ రామతీర్థ యోగాశ్రమం

దాదర్, బొంబాయి-14, సెంట్రల్ రైల్వే, టెలిఫోన్: 62899.

వసంతకుసుమాకరము

మధుమేహము,(DIABETES) అతిమూత్రము మొదలగు వ్యాధులను పోగొట్టి బలము నిచ్చును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ఆంధ్రదేశమందలి ముఖ్య పట్టణములలో 33 బ్రాంచి శాఖలు

...స్వ విధానం

(...వ పేజీ తరువాయి)

...న్న అయిష్టతను తొలగించాలి ...లి. కుప్పుస్వామిగారు సూచించిన 'కృషి' విజ్ఞానానికి, బేసిక్ విద్యా ...ల్లో భేదం వుండదు.

..., యూనివర్సిటీ విద్యా రంగంలో ...కం మరొక స్వర్ణయుగానికి నోచ ...లకు అనాది ...లంగా, పుణ్యసీమగా ఉంటున్న తిరు ...జ్వలమైన అధునాతన, సనాతన ...రంగా కూడా ఉండగలదు. తిరు ...స్థాపించబడే శ్రీ వెంకటేశ్వర విశ్వ ...యం ఆంధ్రజాతి ఉత్తమ సంస్కృతికి ...బింగా ప్రకాశిస్తుంది. ప్రస్తుత ...ధనాలు ఎంత ఉత్కృష్టమైన వైనప్పు ...వి మానవశక్తి సంపదనే సిద్ధింప చేస్తు ...సుఖ, శాంతులను నెలకొల్పలేక పోతు ... లోపాన్ని శ్రీ వెంకటేశ్వర విశ్వ ...యం తీర్చి, విద్యకు సార్థకతను ... గలిగేట్టు కృషి చేద్దాం. ప్రాంతీయ ...బావం ప్రాంతంలో లేదు; మన మన ...ఉంది; మన దృక్పథంలో ఉంది. మన ...న్ను పరిమితమై, సంకుచితమైన దైతే ...న దృక్పథంలో ప్రాంతీయ సంకుచిత ...త్వం ఏర్పడుతుంది. ఇట్టి సంకుచిత తత్వాన్ని ...లగించి, విశాల దృక్పథాన్ని ఈ విశ్వ ...ద్యాలయం మనకు, మన తరువాత తరాల ...కి అందిస్తుందని ఆశిద్దాం.

వ్యక్తి ధ్యేయంగా విభజించినప్పటికీ, సామా...క తత్వానికి ప్రాముఖ్యత వచ్చింది. తత్ఫలి...తంగా క్రమేపీ ప్రభుత్వ బాధ్యతలు హెచ్చి, వ్యక్తి పౌరిమేరలను కూడా అతి...క్రమించవలసి వస్తోంది. సామాజిక కృషి, ప్రభుత్వ కృషి వ్యక్తి సాఫల్యతకే తోడ్పడాలి. ఇదే ప్రజాస్వామ్య లక్షణం. వ్యక్తి సమాజాన్ని వి...నా, సమాజం వ్యక్తిని కబళించి వేసినా, వ్యక్తి, సమాజమూ ఉభయులూ నశిస్తారు. ఈ ప్రమాదాన్ని అరికట్టి, వ్యక్తికీ, సమాజానికీ, ప్రభుత్వానికీ మధ్య సమన్వ...యాన్ని సిద్ధింపజేసేది ఒక్కటే. అది ప్రజా...స్వామ్యం.

కాబట్టి, ప్రభుత్వం ఎంత కృషి చేస్తున్నా ప్రజలు ... ఆ కృషిలో పాల్గొనాలి. కేవలం ...న్నుంది, శాంతి భద్రతలకు అను...వున్నంతమాత్రాన చాలదు. అది ...లక్షణం.

...అనేది కేవలం పాఠశాలలవల్లనే, ...తల్లనే రాదు. నిజమైన అక్షరా...పరస్పర సంబంధాల్లోనే ఆరం...ఇట్లే. 'బతుకే నిజమైన బడి, గురు...ఇట్టి పిల్లలను బడికి పంపించేశాం ...దేవుని చేతులు ముడుచుకొని ...జనంలేదు ... మాస్ట...వారి దాదృశ తీరి...పిల్లవాడిపై ...ప్రభావం వుంటుంది. ఇంటిలో అనుచి...కి, స్కూలులో చదువుకొనేదానికి ...వివేకం వుంటే, పిల్లవాడికి ...ద్వైతను సిద్ధింపజేయ...చిన్నప్పటినుంచే వాడు అయోమయా...నికి, మాటకీ, చేతకు మధ్య ...గురవుతాడు. అప్పుడు చదువు, ... కూడా వాడికి సమగ్రతను చేకూర్చ...

...తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ ...తమకు ప్రపంచంతో, ఆస్తులతో ...ఇతర జీవులతో నున్న సంబంధాన్ని గాఢంగా మార్చుకోవాలి. తల్లి తండ్రుల ...రీతులనుంచి, చదువునుంచి పిల్లవాడు ...జీవితరీతులను ఏర్పరచు...కుంటాడు. తల్లి, తండ్రులు, ఉపాధ్యాయుల ఎలా ఉంటారో, అలాగే ఉంటాడు పిల్లవాడు. బాలవర్... మన విద్య ఇంట్లోనే ఆరంభం కావాలి ... మన పిల్లలు దారిద్ర్యానికి, అజ్ఞానానికి, ... ముఖ్యలకు, ఘర్షణలకు, ... గురికాకుండా వుండా...గురిచేస్తున్న ...జీవన రీతులను మన ...ఇలా రుద్ది, తర్వాత ...అంటి జ్వాలల్లో, తిరుగుబాటుల్లో, ... ఆత్మహత్యల్లో చిక్కుకు... విలపించి ప్రయోజనం ఏమిటి?

...ఆశించిన ఆంధ్రరాష్ట్రం కేవలం ...శాస్త్రంగా మటుకే వుంటే, ఆంధ్ర ...విశిష్టత ఏమీలేదు. మిగతావారిలాగనే ...తొక్కుడుపడుతూనే ఉంటే. ఆతని ...జీవితానికి సక్రమమైన ...ఆంధ్రుడు తనుగానివారి సునిశిత ...మెలకువకు పేరుపొందిన ...ఈ బాధ్యతను నిర్వహించాలి ...తన నిశిత దృష్టిని ...ముందుకు సాగిపోవాలి అప్పుడు ...ఇతరులకు దీపావళ...

...సత్యానికి ద్వారం విద్య. విద్య అనే ఉద్య...లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా...భాగస్వాములు. ప్రభుత్వం చేయూత ... కేవలం పెట్టిపెద్ద డిగ్రీలు సంపా...లనో, మనకు పేరు తెచ్చిపెట్టాలనో ...జీవితంలో నిజమైన సుఖ శాంతులను ...చేకూర్చే... మనమంతా వారికి ...విద్యను సమకూర్చటానికి పాటు ...దాం.

...తిరుపతి, విశాఖపట్నం విశ్వవిద్యాలయాలు ...కి రెండు కన్నులలా వుండాలి. రాష్ట్రీ...వ్యాపిస్తున్న ...కాలలన్నీ వేణ ...లవాలి ... ఈ తెలుగు వేణ ...ఉత్సాహం ప్రసాదిస్తుంది.

...ద్వేషాలచే పీడింపబడుతున్న జనతకు ...సత్య సంగీతం. అలాంటి ...సిద్ధింప చేయాలని ...కోరుతున్నాను.

"ఆల్ ఇండియా రేడియో సౌజన్యంతో"]

కాకినాడ పురపాలక సంఘంవారు ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ దంపతులకు స్వాగతపత్రం సమర్పించిన సందర్భంలో తీసిన ఫొటో

వ్యాసపీఠం

శ్రీ భావదేవుడు

రచయిత: శ్రీమాన్ నారాయణం వెంకట రామాచార్యులుగారు, పొన్నూరు.

గుంటూరు మండలంలోని పొన్నూరులో వేంచేసివున్న శ్రీ భావనారాయణస్వామి వారి సంబంధమైన స్థలపురాణం తేటతెనుగు మాటలలో శ్రీ గ్రంథకర్తగారు రచించారు. క్రౌను సైజున 32 పేజీలున్నవి. ఖరీదు 0-4-0. ప్రతులకు గ్రంథకర్తగారి పేర వ్రాయాలి.

వ్యాసావళి

మానికొండ (కృష్ణాజిల్లా) కళాకల్లోలినీ గ్రంథమాల వారి ప్రచురణ.

ఈ పుస్తకంలో శ్రీ విశ్వనాథసత్యనారాయణ గారి, 'నన్నయ్యగారి ప్రసన్న కథా కవితార్థ యుక్తి', రెండు చింతలవారి 'నాటకము-పద్యములు చదువు పద్ధతి' మొదలైన వ్యాసాలు వున్నవి. క్రౌను సైజున 30 పేజీలున్నై. ఖరీదు ఒక రూపాయి.

శ్రీ బాలగంగాధర శతకము

రచయిత: శ్రీ ఎద్దెపాటి కోటీశ్వరశాస్త్రి, ప్రత్తిపాడు.

'బాల గంగాధరా' అనే మకుటంతోడన గల108 పద్యాలు గల భక్తిరసపూర్ణ శతకం భాష బాగున్నది ఖరీదు 0-8-0. గ్రంథాలకు గ్రంథకర్తగారి పేర వ్రాయవచ్చు.

మహైక

రచయిత: శ్రీ కవిరాజ మూర్తి. కాంత, స్వస్థత లేక స్వార్థపరత్వంతో, పరస్పర వంచనతో, పీడనతో కాలుతూ వున్న ఇటుక ఆవం మాదిరిగా వున్న సంఘాన్ని చూడగా కలిగిన ఆవేదన, దాని ఉపశమన ప్రయత్నాలే ఈ కృతి. దీనిలోని ప్రతిపదం ఉత్తేజంకలిగిస్తుంది ఖరీదు రు 2-0-0. ప్రజా సాహిత్యపరిషత్తు హైదరాబాద్ వారికి వ్రాస్తే పుస్తకం లభిస్తుంది.

నవీన భారతదేశము:

వివేకానంద స్వామి

భారతదేశ ఉన్నతికి శ్రీ వివేకానందులు చేసిన భారతప్రజలకోసి ప్రాత, క్రొత్తతీరుల వివేచనల, విర్మాణాత్మకమైన సూచనలు యీ చిన్న పుస్తకంలో విపులంగా వున్నవి. వివేకానందస్వామివారు బెంగాలీ భాషలో వ్రాసిన 'వర్తమాన భారత్' అనే గ్రంథానికి శ్రీ చిరంతనానంద స్వామివారు వ్రాసిన యీ తెలుగు అనువాదాన్ని 'నవీన భారతదేశం' అనే పేర మైలాపూరు (మద్రాసు) శ్రీ రామకృష్ణమఠంవారు ప్రచురించారు డెమ్మీ 1/16 సైజులో 64 పేజీ లున్నవి. అన్ని విధాలా ఉత్తమ గ్రంథం. ఖరీదు 0-4-0. ప్రతులకు మైలాపూరు శ్రీ రామకృష్ణమఠం వారి పేర వ్రాయాలి.

ఇతరుల నెలా ఆకర్షించాలి?

రచయిత: శ్రీ సి హెచ్. ఆచార్యగారు. పదిమందిలో కలిసి మెలిసి వుండడం, పదిమందిని తనవారిని చేసుకొనడం ఎలాగో యీ గ్రంథంలో శ్రీ ఆచార్యగారు బాగా వివరించారు. ఇటువంటి పుస్తకాలు తెలుగు భాషలో అప్పుడప్పుడు వస్తుంటవి. ప్రతివారూ చదువవలసిన పుస్తకం. ఖరీదు 0-4-0. ప్రతులకు "నవ ప్రచురణ సమితి, కేరాఫ్ గోల్కొండ పత్రిక, హైదరాబాద్ (దక్కన్)" అని వ్రాయాలి.

స్నేహతత్త్వము

(మరికొన్ని ఖండ కావ్యములు)

రచయిత: శ్రీ సోమన బాపనయ్య బి. ఏ., బి. యల్.) రాజమండ్రి.

దీనిలో స్నేహతత్వం మొదలైన పది ఖండ కావ్యా లున్నవి. ప్రతికావ్యంలోను వాస్తవికత ప్రస్ఫురిస్తుంది. శైలి చక్కగా వుంది. ఖరీదు 0-6-0. ప్రతులకు గ్రంథకర్తగారి పేర వ్రాయవలెను.

నవ్యగేయాలు

రచన: శ్రీ సు భా. సుబ్బారావుగారు ఎర్ర వల్లి జాతిభేద నిర్మూలక మండలివారు ప్రచురించిన యీ గేయ సంపుటిలోని ప్రతి గేయంలోను కులభేద నిరాసంవుంది. ఖరీదు 0-2-6. ప్రతులకు "జాతిభేద నిర్మూలకమండలి, ఎర్రవల్లిగుంటూరు" అని వ్రాయాలి.

కెన్యా స్వాతంత్ర్య పోరాటం

శ్రీ వి హనుమంతరావుగారు రచించినది. తూర్పు ఆఫ్రికాలోని కెన్యా జాతీయోద్యమ చరిత్ర యిది. అక్కడి 30 లక్షలమందికి పైగా ఉన్న ఆఫ్రికన్ తెగలవారు బ్రిటిష్‌వారితో సాగిస్తున్న స్వాతంత్ర్య సమరగాథను, 'మావ్ మావ్' ఉద్యమమనే పేరున ఆ జాతీయోద్యమాన్ని త్రుంచివేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు దీనిలో సరళమైన భాషలో వివరించబడ్డాయి. క్రౌన్ సైజు. 48 పుటలు. వెల ఆరణాలు ప్రాప్తిస్థానం: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ.

అభాగ్యుడు

శ్రీ శారద, కోకిల కుమార్‌లు రచించిన రెండు నాటికలు—అభాగ్యుడు; సుందరి అనేవి కలవు. రెండూ సాంఘిక నాటకాలు. క్రౌన్ సైజు. 41 పేజీలు. మూల్యం ఎనిమిదణాలు. ప్రాప్తిస్థానం: జి. వి. ఎస్. కళామందిర్, సరాబుబజార్, తెనాలి.

వాగ్దానం

శ్రీ జి. సంజీవరావుగారు (అర్టిస్టు) రచించిన సాంఘిక నాటకం కుటుంబరావు అనే ఒక గృహస్థుడు తన చెల్లెలుకు చేసిన వాగ్దానాన్ని నిలుపుకొనడానికి పిల్లను కంత అయిన మేనల్లునికిచ్చి పెళ్ళి చెయ్యబోగా ఆమె సంగీతం మేస్టారిని వరించడం, సంఘ సంస్కర్త, ప్రభుత్వోద్యోగి అయిన కొడుకు ప్రకాశరావు బ్లాక్‌మార్కెటీర్ల చేతిలో ప్రాణం వదలడం-చివరకు గృహస్థు కుమార్తెను ప్రేమించినవానికే పరిణయం మాడడం యితివృత్తంగా చిత్రించబడిన ఈ నాటకం రసవత్తరంగా వున్నది. క్రౌను సైజు. 85 పేజీలు. వెల రూపాయి పావలా. పలయువారు "రచయిత, కాశేశ్వరరావు మార్కెట్, విజయవాడ" కు వ్రాయవచ్చు.

నవీన హిందీ స్వయం శిక్షక్

రాష్ట్రభాషా విశారద, హిందీ ప్రచారక్ శ్రీ కంభంపాటి సత్యనారాయణరావుగారు రచించినది. తెలుగు లిపిలో వున్నది. హిందీ చేర్చుకొనగోరేవారికి ఈ పుస్తకం ఎంతో సహాయకారిగా వుండగలదు క్రౌను సైజు: 80 పుటలు. వెల 0-12-0. వలయువారు "రచయిత శ్రీ కంభంపాటి సత్యనారాయణరావు, 7 వ లైన్, అరండల్ పేట, గుంటూరు 2" అని వ్రాయవచ్చు.

నిరపరాధి

శ్రీ సీతంరాజు వెంకటేశ్వరరావుగారు రచించిన సాంఘిక నాటకం నడిమంత్రపు సిరిలాగ అకస్మాత్తుగా ఏ లాటరీలోనో పెద్ద మొత్తం ప్రయిజువస్తే ఆ డబ్బును చూచుకొని చిన్ననాటినుంచి పెంచిన అన్నను, వదినను తిరస్కరించి, వారి చిక్కులతో తన క్షేమ సంబంధం లేనట్లు తొలగిపోయి, దుర్మార్గ సహవాసానికి లోబడిన వారిపైపడ్డ హత్యా నేరాన్ని తానే చేశానని ఒప్పుకొని శిక్షకు సిద్ధపడిన ఒక పేద కుటుంబీకుని కథ.

నిత్యజీవితంలో ఎదురౌతున్న సంఘటనలనే వస్తువుగాగొని రచయిత చక్కని రసభరితమైన నాటకంగా రూపొందించడంలో కృతకృత్యుడైనాడు. శైలి—పాటలు బాగున్నవి క్రౌన్ సైజు 118 పుటలు వెల 1-8-0. దొరకు చోటు: "లక్ష్మీకాంత్ ప్రచురణలు. 16/266, సత్యనారాయణపురం, విజయవాడ-2"

—రాధాకృష్ణ

వాల్డిమార్ కెంఫర్ట్

"కళింగ బహుమాన" గ్రహీత కెంఫర్ట్

"న్యూయార్క్ టైమ్స్" శాస్త్ర విషయ సంచాలకుడు మిస్టర్ వాల్డిమార్ కెంఫర్ట్‌కు 1954 వ సంవత్సరపు "కళింగ బహుమతి" సమర్పించడానికై ప్రపంచ విజ్ఞాన సమితి నిశ్చయించింది. విజ్ఞాన శాస్త్రరచనలో మిస్టర్ కెంఫర్ట్ చేసిన కృషికి ప్రశంసా చిహ్నంగా ఈ బహుమతి సమర్పించబడు తుంది. వచ్చే సెప్టెంబరులో పారిస్‌లో జరుగనున్న ఒక ఉత్సవంలో ప్రపంచ విజ్ఞానసమితి డైరెక్టర్-జనరల్ డాక్టర్ లూథర్ ఎవాన్స్ బహుమాన ప్రదానం చేయనున్నారు.

ఒరిస్సాలో ప్రముఖ శాసన సభ్యుడు శ్రీ బి. పట్నాయక్ యిచ్చిన విరాళంతో ప్రపంచ విజ్ఞానసమితి "కళింగబహుమతి"ని సమర్పిస్తున్నది. విజ్ఞాన శాస్త్రాలను ప్రజలకు నెర్పుగా వివరించినవారి ప్రావీణ్యాన్ని గుర్తించడానికి, ఇండియాకు, శాస్త్ర రంగంలో పురోభివృద్ధి గాంచిన ఇతర దేశాలకు సాంస్కృతిక సంబంధాలు పెంపొందించడానికి శ్రీ పట్నాయక్ "కళింగ బహుమతి"ని 1951 లో సంస్థాపించారు. ఈ బహుమతి పొందేవారు జనవరిలో ఇండియాలో జరిగే భారతీయ శాస్త్రవేత్తల మహాసభకు ఆహ్వానించబడతారు. ఆయన ఇండియాలో నెలరోజులు పర్యటించి శాస్త్ర విషయాలపై ఉపన్యాసా లివ్వడానికి సన్నాహాలు చేస్తారు. బహుమతి విలువ 1,000 పౌనులు.

కళింగ నిధి సంస్థాపకులు ఒరిసా వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి విజ్ఞాన శాస్త్రాలు ఎలా ఉపకరించగలవో గ్రహించి, ప్రపంచ దేశాల మధ్య మరింత సామరస్యానికి, శాస్త్ర విజ్ఞానాన్ని విస్తృతంగా వినిమోగింపజేయడానికి నిధి ఏర్పాటు చేసినారని నిధి సంస్థాపన సమయంలో శ్రీ పట్నాయక్ ప్రకటించారు.

శ్రీ పట్నాయక్ తలపెట్టిన బహుమతికి "కళింగ" పేరు పెట్టడంలో కూడా విశేషం లేకపోలేదు. 2,000 సంవత్సరాల క్రితం ఇండియాలో కొంత భాగం, ఇండొనేసియాలో కొంత భాగం కళింగ సామ్రాజ్యంగా వుండేది. అశోక చక్రవర్తి దీనిని సంస్థాపించిన విమ్మట యుద్ధాలకు స్వస్తి చెప్పి జీవిత శేషం శాంతి వ్యాప్తికి అంకితం చెయ్యడానికి ప్రతిన చేశాడు.

దాదాపు ఇదే లక్ష్యంతో స్థాపించబడిన "కళింగ బహుమతి" ఈ యేడు స్వీకరించనున్న మిస్టర్ కెంఫర్ట్ న్యూయార్క్ నగరంలో జనించారు. అక్కడి క్లార్క్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో డాక్టర్ ఆఫ్ సైన్స్ గౌరవ బిరుదు పొందారు. 1927 లో 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో శాస్త్రవిషయ సంచాలకుడుగా ప్రవేశించారు. దాదాపు 30 సంవత్సరాలు ఆ పదవిని నిర్వహించి ఆదివారం సంచికలో "సైన్స్ ఇన్ రివ్యూ" అనే శీర్షిక చాలా ప్రావీణ్యంతో నిర్వహించారు.

'టైమ్స్' పత్రికకు శాస్త్ర గ్రంథాలపై సమీక్షలు, అమెరికా వార, మాస పత్రికలకు శాస్త్ర విషయాలపై ప్రత్యేక వ్యాసాలు అనేకం రచించారు. ఈయన వ్రాసిన గ్రంథాలలో ముఖ్యమైనవి: "దిన్యూ ఆర్ట్ ఆఫ్ ఫ్లయింగ్" "ది ఏ. బి. సి. ఆఫ్ రేడియో". "ఇన్‌వెన్షన్ అండ్ సొసైటీ", "సైన్స్‌టుడే అండ్ టుమారో" (రెండు సంపుటాలు). "ఎక్స్‌ప్లొరేషన్స్ ఇన్ సైన్స్"

దాదాపు 30 సంవత్సరాలు ఈయన విజ్ఞాన శాస్త్రాలను ప్రజలకు సులభంగా ఒక ... నాటక పద్ధతిలో వివరించడానికి విశేష కృషి జరిపారు

ఈ యేటి బహుమతికి ఆస్ట్రియా, డెన్మార్క్, ఫ్రాన్సు, జర్మనీ, గ్రేట్ బ్రిటన్, ఇండియా, పెరూ, వెనిజులా, అమెరికాలు నామినేషన్లు పంపినవి మిస్టర్ కెంఫర్ట్ పేరును బ్రిటిష్ శాస్త్ర రచయితల సంఘం సూచించింది.

గ్రామ పంచాయతీలు

"ప్రజాస్వామిక వ్యవస్థ నిర్మాణానికి సమర్థంగా పనిచేయడం ముఖ్యం"

స్థానిక స్వపరిపాలనాశాఖల మంత్రులసభలో రాజకుమారి అమృతకౌర్ ఉద్ఘాటన

సిమ్లా, జూన్ 25—

గ్రామ పంచాయతీలు స్వపరిపాలనాధికారం గల సంస్థలవలె సమర్థంగా పనిచేయడం ప్రజాస్వామిక వ్యవస్థను విజయవంతంగా నిర్మించడానికి ముఖ్యావసరమని ఇండియా ఆరోగ్యమంత్రి రాజకుమారి అమృతకౌర్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ప్రజాస్వామిక వ్యవస్థ అనే సౌధాన్ని క్రిందినుంచి కాక పైనుంచి నిర్మించడానికి అనాదినుంచి ప్రయత్నం జరుగుతున్నదని, అదే అలవాటుకు మనంకూడా పూర్తిగా లొంగిపోయామేమోనని విచారంగా వుందని, అది దృఢమైన పునాదిపై నిర్మింపబడకపోతే ప్రజాస్వామిక సంస్థలు విజయవంతంగా ఎన్నటూ పనిచేయలేవని ఆమె చెప్పారు.

రాజకుమారి అమృతకౌర్ నేటి మధ్యాహ్నం ఇక్కడ జరిగిన స్థానిక స్వపరిపాలనాశాఖల మంత్రుల మహాసభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ జి. వి. మౌలంకర్ మహాసభకు ప్రారంభోత్సవం జరిపారు.

యూనియన్ ఆరోగ్యమంత్రి యింకా ఇలా చెప్పారు:-

"ఏ కార్యక్రమంపై ప్రజల యోగక్షేమాలు ఆధారపడివున్నవో అటువంటి అతి ముఖ్యమైన ఈ కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వాలు తగు ప్రాధాన్యమివ్వలేదు. కాబట్టి ఈ సుదాన సమస్యను చర్చించడానికి మీరు సమావేశం కావడం అవసరం.

"దైనందిన పరిపాలనా నిర్వహణలో గ్రామాలలోని మన అసంఖ్యాక ప్రజానీకానికి ఎక్కువ స్వాతంత్ర్యాన్ని, బాధ్యతను కలుగజేస్తూ గ్రామ పంచాయతీలు సమర్థంగా పనిచేయడానికి దేశమంతటికి పనికివచ్చే ఒకే రకమైన కార్యక్రమ విధానాన్ని మనం రూపొందించగలిగితే ప్రజాస్వామిక వ్యవస్థను విజయవంతంగా నిర్మించడంలో మనంకూడా కొంత విస్పష్టమైన కృషిని చేసినవారమౌతాము."

స్థానికపరిపాలనా విధానానికి మూలకందాలైన ఆ సంస్థలకు దిట్టమైన పునాదిని వెయ్యవలసిన ఆగత్యాన్నిగురించి ప్రస్తావిస్తూ రాజకుమారి అమృతకౌర్ యిలా అన్నారు:

"ఒక చిన్న గ్రామపంచాయితీను స్వపరిపాలనాధికారం గల చిన్న సంస్థలవలె సమర్థంగా పనిచేయడానికి అతిశీఘ్రముగావుండేవిధంగా వాటిని నిర్మించాలి. దేశవుకేదెంప సామాన్య మానవునికి శ్రేయస్సు, సమకూర్చడానికి ప్రభుత్వ యంత్రాంగం ఏ పథాన నడుపబడాలో నిరూపించే నిమిత్తం ప్రధానమైన ఉదాహరణలుగా నిలుపడానికి ప్రతి పట్టణం, నగరంకూడా అభివృద్ధి చేయబడాలి."

"పెద్దపెద్ద నగరాల విషయంలో మనం ఒక అంశాన్ని గురించి పరిశీలించాలి, పెద్ద నగరానికి చెందిన ప్రతిభాగాన్నీ, లేదా ప్రతి వార్డుగాని స్వేచ్ఛాయుక్తమైన స్వపరిపాలనా సంస్థగా పని చేయగలిగే విధంగా పరిపాలనాధికారాన్ని వికేంద్రీకరణ చేయడం ఉచితమో కాదో మనం పరిశీలించడం ఉత్తమం పట్టణాలకు, నగరాలకు సంబంధించిన పరిపాలనా విధానం ఫెడరల్ పద్ధతిపై నడుపబడాలి. ప్రతిబస్తీలో చిన్న చిన్న స్వపరిపాలనా సంస్థలతో కూడిన కేంద్ర సమాఖ్యను ఏర్పరచాలి అందువల్ల ప్రతి వాడలోని ప్రజానీకం తమ సమస్యలకు సంబంధించిన పరిపాలనా నిర్వహణలో తాము కూడా భాగస్వాములనే భావించవచ్చు.

"స్థానిక స్వపరిపాలనాభివృద్ధి యావత్తు దేశంలో సర్వాంగీకారమైన ఒకేరకానికి చెందిన విధానాన్ని అమలు పరచడం వల్లనే సాధ్యమౌతుంది ప్రస్తుతపు స్థానిక స్వపరిపాలనా సంస్థలు ప్రముఖంగా ప్రజా సేవాభిలాషులైన వారిలో ఉత్సాహాన్ని కలుగజెయ్యలేక పోయాయి దానికి కులతత్వం, ముఖామన స్తత్వం ప్రబలి వుండడమే నని చెప్పబడింది.

"స్థానిక సంస్థలలో స్త్రీల పాత్రను గురించి చెబుతూ, ఈ సంస్థలలో మహిళా సభ్యులు ఇంకా చాలా తక్కువ సంఖ్యలోనే వున్నారని ఆమె చెప్పారు."

స్వరాజ్యానికి స్థానిక సంస్థయే సుస్థిర పునాది

మన దేశ వ్యాపితమైన స్వరాజ్యానికి సమర్థంగా నడపబడే స్థానిక స్వపరిపాలనా ప్రభుత్వమే సుస్థిర పునాదిని కలుగజెయ్యగలదనే విశ్వాసాన్ని లోక్ సభ స్పీకర్ శ్రీ జి. వి. మౌలంకర్ నేడిక్కడి స్థానిక స్వపరిపాలనా శాఖల మంత్రుల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ వ్యక్తపరిచారు.

పంచాయతీ పరిపాలనా పునర్నిర్మాణానికి సంబంధించిన సకల సమస్యలను చర్చించడానికి యూనియన్ ఆరోగ్యశాఖవారు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ఏ. బి, సి రాష్ట్రాల ప్రతినిధులు, హోం, ఆర్థిక, ఆహార, వ్యవసాయశాఖల మంత్రులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు అఖిలభారత స్థానిక పరిపాలనా సంస్థ, అఖిల భారత స్థానిక సంస్థల సమాఖ్యలవంటి సంస్థల ప్రతినిధులు పాల్గొంటున్నారు.

శ్రీ మౌలంకర్ తన ప్రసంగంలో ఇలా చెప్పారు:

"స్థాపించడానికి అలవైన ఉత్తమోత్తమ

(మిగతా 3-వ కాలంలో)

నిర్వాసులపట్ల విచక్షణ జరుగుతున్నదనే ఆరోపణలు

నిరాధారమైనవని ప్రధాని నెహ్రూ ఖండన

న్యూఢిల్లీ, జూన్ 24—కేంద్ర ప్రభుత్వం నిర్వాసిత పునరావాసశాఖపై బాధ్యతారహితంగా చేయబడుతున్న ఆరోపణలను ఖండిస్తూ ప్రధానమంత్రి పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ నేడొక ప్రకటన చేశారు ఆ ప్రకటన సారాంశం ఇది:—

'తూర్పు బెంగాల్ కాందిశీకుల సమస్యను గురించి నెలరోజుల క్రితం కొందరు పార్లమెంటు సభ్యులతో నేను చర్చించడం జరిగింది తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకుల మధ్య, పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకుల మధ్య ప్రభుత్వం ఏదైనా విచక్షణ చూపుతున్నదని వారు భావిస్తున్నట్లయితే అది పట్టి భ్రమ అనీ, తూర్పు బెంగాల్ కాందిశీకుల సమస్యను గురించి ప్రభుత్వం అత్యంతమైన శ్రద్ధ వహిస్తున్నదని వారికి నేను స్పష్టం చేశాను ప్రారంభంలో కాందిశీకులు పశ్చిమ పాకిస్తాన్ నుంచి రావడంవల్ల, పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చిన ఈ కాందిశీకులు ఇండియాలో శాశ్వతంగా స్థిరపడిపోవడానికి నంతిల్లించుకొన్నవారై వుండడంవల్ల ప్రభుత్వంవారి సమస్యను ముందుగా ఎత్తుకోవలసి వచ్చింది.

"తూర్పు బెంగాలునుంచి కాందిశీకుల వలస తర్వాత కొంతకాలానికిగాని ప్రారంభం కాలేదు. అదీగాక వారిలో అనేకమందికి ఇండియాలో స్థిరపడిపోవాలనే సంకల్పం గూడా వున్నట్లు కన్పించలేదు అందువల్ల పశ్చిమ పాకిస్తాన్ కాందిశీకుల నిమిత్తంచేసిన శాసనాలను తూర్పు బెంగాలు కాందిశీకులకు అన్వయింపజేయడం సాధ్యం కాకపోయింది కాని తర్వాత క్రమంగా వారి పరిస్థితి గూడ ఒక స్పష్టమైన రూపు దాల్చడంతో వారి సమస్యను ప్రభుత్వం శ్రద్ధతో విచారించి పరిష్కారానికి సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేస్తున్నది. ప్రస్తుతం పశ్చిమ పాకిస్తాన్ కాందిశీకుల సమస్యకన్నా తూర్పు బెంగాలు కాందిశీకుల సమస్యే ముఖ్యమైం దనడంలో సందేహం లేదు

"ప్రభుత్వం ఈ విషయంలో ఎంతో శ్రద్ధ వహిస్తున్నదని, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా తగు విధంగా సహకరిస్తున్నదని పార్లమెంటు సభ్యులకు నేను స్పష్టం చేశాను.

"ఇట్టి పరిస్థితిలో, ఈ సభ్యులలో కొందరు కేంద్ర ప్రభుత్వ పునరావాస శాఖ తూర్పు బెంగాల్ కాందిశీకుల పట్ల ఏదో విచక్షణ చూపుతున్నదని ఆందోళనకు దిగడం శోచనీయం, పునరావాస శాఖ మంత్రి రాజీనామా నివ్వాలని కూడా వారు ప్రచారం ప్రారంభించారు. ఎంతో క్లిష్టమైన సమస్యను శక్తి వంచన లేకుండా పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తున్నందుకు ఆయనను మిక్కిలిగా అభినందించ వలసి వుంది పార్లమెంటు సభ్యులైనవారు. ఇంత బాధ్యతా రహితంగా

(మిగతా 3-వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

ఇట్టి ఆరోపణలు చేయడం వింత గొలుపుతున్నది.

"తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన కాందిశీకులు పశ్చిమ బెంగాల్‌లోనే తప్ప ఇతరత్ర స్థిరపడటానికి అంగీకరించక పోవడం, ఈ సమస్యా పరిష్కారానికి ప్రధానమైన అవరోధంగా కన్పిస్తున్నది. ఏదైనా కుటుంబాలు కొన్ని ఇతర రాష్ట్రాలలో స్థిరపడడానికి అంగీకరించినా, రాజకీయ నాయకులు అడ్డుతగిలి ఆ ప్రయత్నాన్ని పడనివ్వటంలేదు. యు. పి. బీహార్లలో స్థిరపడడానికి 300 కుటుంబాలను ఒప్పించడమైతే జరిగిందిగాని బైటివారి కుతంత్రాలవల్ల అది సాగి రాలేదు.

"కాందిశీకుల పునరుద్ధరణకు ప్రభుత్వం చేసే ప్రయత్నాలను ఈ విధంగా విఘ్నం చేయడం వారి స్థితిని మరింత దుర్భరం చేసి వారికి అపకారం చేయడమే తప్ప మరేమీ కాదు ఈ సమస్యను రాజకీయ సమస్యగా పరిగణించజేయవద్దని. అన్ని పార్టీలూ దీనిని పరిష్కరించడంలో హృదయ పూర్వకంగా తోడ్పడాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

ఆస్ట్రేలియాపై కరియప్ప విమర్శ

చర్య అనవసరమని కాన్‌బెర్రా నిర్ణయం

కాన్‌బెర్రా, జూన్ 25—ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇతర దేశాలనుంచి తన దేశానికి వలస వచ్చేవారి విషయమై అవలంబిస్తున్న పైఖరిని ఇండియా హైకమిషనర్ జనరల్ కరియప్ప విమర్శించిన విషయమై ఎట్టి చర్యను తీసికోవాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం అనుకోవడం లేదు.

ఇండియా, పాకిస్తాన్‌లలోని 44 కోట్ల మందిని కమ్యూనిజం పైపుకు ఆస్ట్రేలియా తరుముతున్నదని జనరల్ కరియప్ప అన్న సంగతి పాఠకులకు విదితమే.

ఆస్ట్రేలియా తాత్కాలిక విదేశాంగ మంత్రి సర్ ఫిలిప్ మెక్‌బ్రైడ్ నేడు జనరల్ కరియప్పతో చర్చించారు. 15 నిమిషాల చర్చల అనంతరం ఆదేమీ లేదని, అది కేవలం టీ కప్పులో తుపాను మాత్రమేనని జనరల్ కరియప్ప అన్నారు ఈ చర్చల ఫలితంగా ఆస్ట్రేలియా ప్రభుత్వం ఎలాంటి చర్యను తీసికొనవలసిన పనిలేదని ఆస్ట్రేలియా తాత్కాలిక విదేశాంగ మంత్రి అన్నారు.

బొంబాయి, జూన్ 25—చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లైను జినీవానుంచి న్యూఢిల్లీకి తీసుకొనివచ్చిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ కాన్‌స్టలేషన్ విమానం నేటి సాయంత్రం బొంబాయికి తిరిగి చేరుకున్నది.

వాతావరణం పరిస్థితి

హైడ్రోజన్ బాంబు ప్రేలుడుతో మారబోదట

వియన్నా, జూన్ 23—యాటంబాంబు, హైడ్రోజన్ బాంబుల ప్రేలుడులవల్ల వాతావరణంలో ఎట్టి మార్పు రాబోదని వియన్నా వాతావరణ శాస్త్ర పరిశోధనాలయాధిపతి ప్రొఫెసర్ ఫెర్డినాండ్ స్టీన్‌హౌసర్ నేడిక్కడ వెల్లడించారు.

క్రిందటి వసంతకాలంలో వాతావరణ పరిస్థితి "విపరీతం"గా వుండడానికి కారణం యాటంబాంబుల ప్రేలుడులేనని కొందరు చేస్తున్న వాదాన్ని ఆయన త్రోసిపుచ్చారు.

సూర్యమండలం నుంచి వెలువడుతున్నంతటి మహాశక్తిని ఉత్పత్తి చేయాలంటే రోజుకు 150 కోట్ల యాటంబాంబులను పేల్చవలసి వుంటుందని ఆయన వివరించారు.

పదిగణ్టలపాటు మహా తుపానులో యాటంబాంబు కంటే నూరురెట్లు శక్తి వుంటుందని, నేను సర్వత్రా విశ్వసిస్తున్నదానికి విరుద్ధంగా ప్రపంచం వాతావరణం నానాటికి క్రమంగా వేడెక్కుతున్నదని, అయితే, మన వాతావరణం సగటుగత మూడు సెంటిగ్రేడ్ డిగ్రీలు హెచ్చడానికి వేయి సంవత్సరాలు పడుతుందని పేర్కొన్నారు.

Squarewords — the only competition organisation you can inspect for yourself. Come and see it.

ఎక్కువ బోనసు

లాభములతోకూడిన పాలిసీలకు 31-12-53 తో అంతమైన 3 సంవత్సరముల వాల్యుయేషనులో సాలుకు వేయి రూపాయలకు

యావజ్జీవితముకు	ఎండోమెంటుకు
రు 18/-	రు 15/-

బోనసు డిక్లేరు చేయబడింది.

కెనరా మ్యూచువల్ అష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

ప్రారంభం నుండి ప్రతి సంవత్సరం బోనసు చెల్లించిన కంపెనీ

ఇటీవల ప్రీమియం రేట్లు తగ్గించబడినవి

కావలెను

ఆంధ్ర జిల్లాలలో ఏజన్సీల సూపరింటెండెంట్ ఉద్యోగానికి దరఖాస్తులు కావలెను. మంచి ప్రారంభ జీతము. అలవెన్సులు కార్ సౌకర్యాలు. నిజంగా సమర్థులైన వారికి యివ్వబడును. ఈ వ్యాపారంలో పూర్వానుభవము వుంటే మంచిది. పూర్తి వివరాలతోను, యోగ్యతా పత్రములతోను వ్రాయండి.

చీఫ్ ఏజంట్లు:

కమర్షియల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఉడిపి, దక్షిణ కెనరా జిల్లా.

భారత ప్రభుత్వము

(15 సంవత్సరముల వార్షికపు సర్టిఫికెట్టు)

(ఇండియా ఆదాయపు పన్ను లేకుండా)

ప్రతినెల రు 25/-, రు 50/-, రు. 100/- మరియు రు. 200/- వంతున 15 సంవత్సరముల చెల్లింపు గల వార్షికపు సర్టిఫికెట్లు 1954 జూలై 1-వ తేదీనుండి తిరిగి తెలియజేయబడువరకు దిగువ వివరించిన ఇష్యూ ధరలకు లభింపగలవు:

నెలకు రు. 25/- పొందగల

		వార్షికపు సర్టిఫికెట్టు ఇష్యూ విలువ	రు	3,500/-
డిటో	రు 50/-	డిటో	రు	7,000/-
డిటో	రు 100/-	డిటో	రు	14,000/-
డిటో	రు. 200/-	డిటో	రు	28,000/-

ఈ సర్టిఫికెట్లు వ్యక్తులకు మాత్రమే జారీ చేయబడును. సంస్థలు, వరములు లేక కార్పొరేషనులు ఎంపి దరఖాస్తులు తీసికొనబడవు.

పై సర్టిఫికెట్లలో పెట్టుబడి పెట్టదగిన గరిష్ఠ మొత్తము.

ఒక వ్యక్తికి	....	రు 28,000/-
ఇద్దరు వ్యక్తులకు కలిసి	....	రు 56,000/-

సర్టిఫికెటు కొనుగోలు విలువ చెల్లించిన తేదీ నుండి ఒక క్యాలెండరు నెల పూర్తి అయిన తారీఖు నుండి నెలవారి మొత్తముల చెల్లింపు ప్రారంభమగును ఈ మొత్తములపై ఇండియా ఆదాయపు పన్ను విధింపబడదు ఈ సర్టిఫికెటు పొందియున్నవారి ఆదాయము ఆదాయపు పన్ను విధించుటకై లెక్కించునప్పుడు, పై సర్టిఫికెట్ల మొత్తము లెఖలోకి తీసికొనబడదు.

ఈ వార్షికపు సర్టిఫికెట్లను భద్రపరచుటకు పబ్లిక్ డెట్ ఆఫీసులు తీసికొని, సర్టిఫికెటు దార్లు కోరినచో, నెలవారి మొత్తములు వారికి పంపబడును

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, బెంగుళూరు నందలి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులలోను; హైదరాబాదు స్టేటు నందలి హైదరాబాదు స్టేటు బ్యాంకు బ్రాంచీలలోను; మైసూరు, షిమోగా, మాండ్యా, చిక్‌మగలూరు, చితల్ దుర్గం, తుంకూరు, హస్సాన్ నందలి మైసూరు బ్యాంకు లిమిటెడ్ బ్రాంచీలలోను; ఇండియాలో ఇతర ప్రదేశములలోగల ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను; పై బ్యాంకుల బ్రాంచీలు లేని ప్రదేశములలో ప్రభుత్వపు ఖజానాగా పనిచేయు ట్రెజరీలు, సబ్-ట్రెజరీలలోను పై సర్టిఫికెట్లకు దరఖాస్తులు దాఖలు చేసికొందురు.

దరఖాస్తులు తీసుకొను పై ఆఫీసులకు దేనికైనను పూర్తి వివరములకై వ్రాయవచ్చును.

మీ గుండెకు కష్టం కలగనీయవద్దు

బల-హీన విజమైన హృదయ స్పందనము

ఎగుడు దిగుడు నాడి, సొమ్మసిలిపోవుట,

ఆయాసం, పాలిన ముఖము,

ఎడమచేయి నొప్పి, కీళ్లవాపు,

దగ్గు, కాళ్ల చేతులు చల్లబడడం

ఇవి గుండెజబ్బు లక్షణాలు.

నవరత్న - కల్ప

వజ్రములు, వైడూర్యములు, మరకత మాణిక్యములు మొదలైన నవరత్నముల సమ్మేళన ఔషధము తీసుకొని తిరిగి స్వస్థత కలిగి వుండండి.

కనిపెట్టినవారు కవిరాజ్ పండిట్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి

మిగిలిన వివరములకు:

Manager,
NAVRATNA KALPA PHARMACY,
Jullundur City, (India).
Grams: Navratna. — Phone: 401.

For a Square Deal — try

Squarewords

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

(స్థాపితము : 1907)

హెడ్డాఫీసు: నార్తుబీచ్ రోడ్డు, మద్రాసు-1

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, సౌకారి పేట, ఎగ్మూరు, చెట్‌పట్, తిరువళ్ళిక్కేణి, మౌంట్‌రోడ్డు, రాయపేట, మైలాపూరు, గాంధీనగర్, త్యాగరాయనగర్, పురశవాకం, పెరియమెట్టు, రాయపురం, ఆళ్వార్‌పేట, తేనాంపేట అండ్ తాంబరం (సబర్బన్) దక్షిణఇండియా యందంతటనూ, బొంబాయి, న్యూఢిల్లీలోను బ్రాంచీలు, సబ్-ఆఫీసులు గలవు.

మూలధనము

అనుమతి పొందినది	రు.	1,00,00,000
చందా వేసినది	రు.	72,00,000
చెల్లించినది	రు.	57,80,000
రిజర్వు & ఇతర వంద్సు	రు.	78,00,000
డిపాజిట్లు(31-12-53 న)	రు.	21.85 కోట్లు

అన్నిరకములైన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును.

ఎన్. గోపాల అయ్యర్,

No-I సెక్రటరీ.

నారసింహ లేహ్యము



బంగారుతో చేరినది. మేహము, నిస్సత్తువ, విస్మృతి, బలక్షయం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును. 20తు॥ డబ్బీ రు. 3-4-0. పోస్టేజి అ 15.

పి. సి. పి. అండ్ కో., "ఆయుర్వేదసమాజం"

పేరిదేపి నెల్లూరుజిల్లా

సింధియా

రంగూన్ / మద్రాస్

ఎస్. ఎస్. "జలదుర్గ"

థైస్టీమరు ప్యాసెంజరులతో రంగూనునుండి బయలుదేరి మద్రాసుకు 29-6-1954 తేదీ ఉ॥ 7 గం. వచ్చి చేరును.

హార్బర్ వద్ద చేరినవెంటనే ప్రయాణీకులు దిగుటకు ప్రారంభింతురు.

ఏజంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కో.,

41, లింగిచెట్టి వీధి, మద్రాసు - 1.

టెలిఫోన్: 4972/3.

జండు

ఓవోయుటొలిన్

(ZANDU OVOUTOLIN)

స్త్రీల గర్భాశయ రోగములకు ప్రశస్తమగు మందు. ఇది ముట్టుకట్టు నొప్పి, ఋతు స్రావము సరిగా లేకుండుట, అధికముగా నగుట, శ్వేత ప్రదరము, గర్భస్రావము, గర్భపాతము, గర్భాశయమునందు నొప్పి మున్నగు వాటిని పోగొట్టును.

ఇందు ఎశోక్రిన్, అశోక, అబ్రోమా, అగుస్టా, వైబర్నం, శతావరి, లోధ్ర, గులాంచ, గ్లిజరోజా అనునవి కలవు.

6 ఔన్సులు రు. 4-0-0

మందుల షాపులలో, జండు కంపెనీ ఏజంట్ల వద్దను దొరకును.

సోల్ ఏజంట్లు:

దామోదర్ అండ్ కో.,

113, నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు - 3.

బ్రాంచి: 10/94, మెయిన్ బజార్, విజయవాడ.

"ZANDU"

కొలంబో ప్రణాళిక సలహా సంఘం

అక్టోబర్‌లో సమావేశం

అట్టావా, జూన్ 24—కొలంబో ప్రణాళిక సలహా సంఘ సమావేశం అక్టోబర్ 4 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు జరుగగలదని కెనడా విదేశాంగ మంత్రి పియర్సన్ నేడు ప్రకటించారు.

గత సంవత్సరం దూరప్రాచ్య ఆర్థిక పరిస్థితి కూడా సమీక్షించబడగలదని ఇందులో వివరించబడింది.

గోధుమ రవాణా నిర్బంధాల సడలింపు

న్యూఢిల్లీ, జూన్ 25—బొంబాయి (బొంబాయి నగరం మినహా), మధ్యప్రదేశ్, మధ్యభారత్, రాజస్థాన్, భోపాల్, మైసూరుల మధ్య గోధుమను స్వేచ్ఛగా రవాణా చెయ్యడానికి లోగడ అనుమతిఇవ్వబడి వుంది. ఇప్పుడు సౌరాష్ట్ర కచ్‌లను కూడా ఈ రవాణా నిర్బంధాలు లేని ఈ మండలంలో చేర్చడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

(4 వ పే జీతరువాయి)

భర్తకు ఆశస్మాత్తుగాగుండె జబ్బుచేసి చనిపోయారు. ఆమెకు నా అనేవాళ్ళు లేరు. ఒంటరిగా మిగిలిపోయింది. ఇక ముష్టెత్తుక బతకడం తక్కం. దరిద్రమన్నా అనుభవించవచ్చుగాని ముష్టెత్తటం నాకు యిష్టం లేదని చెప్పానుగా! పక్కింటి రాజమ్మ ఒక్కగా నొక్క కొడుకుతో ముష్టెత్తుకు బ్రతకటం ఎలా సహించేది. అందుకే ఆమెతోగల చిర పరిచయాన్ని పురస్కరించుకొని అన్నాను "మీరు చేయబోయేపని అంత సభ్యతగలది కాదేమో"నని. "గత్యంతరం లేదు" అన్నది రాజమ్మ నా కళ్ళలోకి విచారంగా చూసి. ఆ చూపే యిద్దరినీ ఒకగూటికి చేర్చింది.

"రాజమ్మను ప్రేమించానా? లేదు ఆమె దర్శనం, అశోగతి చూచి సహించలేక జాలి దలిచాను. ఆ గౌరవాన్ని ఆమె దక్కించుకుని వుండవలసింది. నసేమీ అలా చేయలేదు నన్ను తన ఆదుపులో పెట్టుకోసాగింది. ఆమెను గౌరవంగా చూస్తున్నకొలదీ నన్ను అగౌరవంగా చూడటం ప్రారంభించింది.

అది అగౌరవం అని నేను భావించకపోగా ఆమె తత్వం అంతేనని సమర్థించుకున్నాను అంతగారాబం చివరకు ప్రమాదానికి దారి తీసింది.

మధ్యలో ఆపినాలోకి చూచాడు. "ఏమిటండి" అన్నాను సమాధానంగా.

"ఏమీలేదు మీరొక్కసారి రాజమ్మను చూస్తారా? అయినా ఎందుకు చూడగూడదు గనుక. ఒక్కొక్కరి మనస్థితి ఎలాంటిదో మీకు తెలుస్తుంది. ఆవిడ గుణగుణమంతా నన్నెంత వరకు లాక్కెళ్లిందో తెలుసా? ఉద్యోగం చేయటం తలనొప్పి అయింది. హాయిగా ప్రశాంతంగా కాలం గడపడం ఎలాగా అని ఆలోచించాను. "నేను ఉద్యోగం చెయ్యను" అన్నాను రాజమ్మతో. "నన్ను చెయ్యమంటావా" అంది. నన్ను గౌరవంగా పలకరించి ఎంతకాలం అయిందో అందుకు నేనేమీ బాధపడలేదనుకోండి. ఆస్తితి దాటిపోయి చాలా కాలమైంది. అన్నిటినీ సహించేస్థితికివొచ్చాను వేదాంతపరంగా చెప్తున్నారా? వొద్దులెండి మీ కెందుకు వేదాంతం, కుర్రాళ్ళకు.

"మీరు నమ్మరు: ఆమెనన్ను నానాహింసలు పెట్టిందంటే. జుట్టు పట్టుకుని పీకి గుద్దేది పిజంగా ఏడుపొచ్చేది. అది సరసం అనుకునేరు పొరపాటు నన్ను చింత నిప్పులా కళ్ళుపెట్టుకుని జుట్టుపీకుతుంటే సరసమేమిటి? అసహ్యం: చేసే ఉద్యోగం మానుకున్నాను. నానాటికీ నా అద్దు ఆధికం చేయసాగాను

"మా భారతి యింటికి రావటం మానుకుంది. ఆ విచారం రాజమ్మలో ఏ మూలా కనిపించలేదు. నేను ఎంతగా తహ తహ పడ్డానో ఆ భగవంతుడికి తెలియాలి. లోపల్లోపల ఏడ్చాను భారతి కోసం. చివరకు తెలిసింది. ఎక్కడో స్నేహితుని దగ్గరవున్నదని రాజమ్మ నన్ను పెట్టే బాధలు తాను చూడలేక పోయిందట. తాను ఏమీ చేయలేక యింటినుండి వొచ్చేసింది; స్నేహితుని దగ్గరకు వొచ్చింది స్నేహితు దేవిటి లెండి. అతన్నే చేసుకుంది. అతన్ని ప్రేమించిందట. చదువుకునే రోజుల స్నేహం, ఇప్పుడు అతనితో యిక్కడే వుంటోంది.

"నాకు అంతకన్న యింకేం కావాలి; రాజమ్మ ఎన్ని బాధలు పడితే నాకేం అదిచస్తే నాకేం, బ్రతికితే నాకేం? నా భారతి సుఖపడితే అంతే చాలు.

"ఇక్కడ నువ్వేం చేస్తున్నావ్ అంటారు. మీరు అనక తప్పదు. పదిరోజు లైంది యింటి దగ్గర బయల్దేరి. రాజమ్మ ఎలాగో సంపాదించుకుంటుంది, వెనక అంతగా బాధపడటం లేదు యిప్పుడు. కనుకనే ఉద్యోగం మానేశానుగా నేను. మొన్న రహస్యంగా వంద రూపాయలు కాజేశాను అర్ధరాత్రి. ఇంకా చాలా డబ్బు వుంది రాజమ్మవద్ద. అది ఎలాగైనా బ్రతుకుతుంది. ఇక మళ్ళీ పోను. అది చచ్చినా నేను చచ్చినా దిగుల్లేదు. అందుకే మా అమ్మాయి దగ్గరకు వొచ్చాను. ఈ పార్కులో ఈ మూల హాయిగా కూర్చోగలుగుతున్నాను. ముప్పయి సంవత్సరాల జీవితంలో పొందని ఆనందం యివ్వాళ మీ కారణంవల్ల పొందగలిగాను" అన్నాడు పెద్ద మనిషి ఉపన్యాసం ఆపి.

"హృదయంలోని బాధ ఎలాగైనా బయటపడితే అదే ఉపశమనం మనిషికి, అదే సంతోషం" అన్నాను. అతన్ని సముదాయిస్తున్న ధోరణిలో. నాలోని కుంటి కోర్కె ఎందుకో భారతిని చూడాలనిపించింది. ఎలా అడగడం?

"మీ భారతి" అన్నాను అర్థోక్తిలో.

"చూస్తారా... వెడదాం రాండి. ఈ ఊళ్ళోనేగా" అన్నాడు. తనతో నన్ను తీసుకెళ్లాడు. ఇప్పుడు రచయితల సాయం సమావేశంలో మెంబర్లు నలుగురు కాదు, అయిదుగురు. అయినా పార్కులో ఆ మూలవుండే రత్నాలు ఆర్ధాంతంగానే వున్నట్లు....

"మంత్రివర్గంలో వుంటూనే కాంగ్రెసు సంస్థను బలపరచుకోవాలి"

స్వల్ప సమస్యలపై కాంగ్రెసు మంత్రులు రాజీనామా చేయాలనడం వివేకం కాదని శ్రీ సంజీవ రెడ్డిగారి అభిభాషణ

విజయవాడలో ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

విజయవాడ, జూన్ 26—

మంత్రి వర్గంలో వుంటూనే ప్రజలమధ్య కాంగ్రెసు సంస్థను బలపరుచుకోవాలేగాని స్వల్ప విషయాలపై కాంగ్రెసు మంత్రులు రాజీనామా చేయాలనడం వివేకమైన మాటకాదని నిన్న యిచ్చట ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఉప ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హెచ్చరించారు.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రతిష్ఠ గత మూడేళ్లలో ఎన్నడూ లేనంత ఉచ్ఛస్థాయిని ఇప్పుడు అందుకొన్నదని కూడా ఆయన ఉద్ఘాటించారు.

మంత్రులలో శ్రీ ప్రకాశం, విశ్వనాథం, తిమ్మారెడ్డిగార్లు కాంగ్రెసులో చేరాలని సభకు అధ్యక్షతవహించిన శ్రీ గోపాలరెడ్డిగారు విజ్ఞప్తిచేయగా, శ్రీ ప్రకాశంగారిని పార్టీలకు అతీతులుగా వుంచడమే మంచిదని శ్రీ సంజీవరెడ్డిగారు పేర్కొన్నారు.

శ్రీ గోపాలరెడ్డిగారి అధ్యక్షతను నిన్న ఇచ్చట జరిగిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ఉపన్యసించిన సభ్యులందరు మద్యనిషేధాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు పరచవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి చెప్పారు.

అధ్యక్షులు శ్రీ గోపాలరెడ్డిగారు ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి శ్రీ టి ప్రకాశం, ఆర్థిక మంత్రి శ్రీ టి. విశ్వనాథం, వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగార్లు తిరిగి కాంగ్రెసులో చేరి సంస్థను పటిష్ఠం చేయాలని అభ్యర్థించారు

ప్రారంభంలో గత ఆరు మాసాల జమా ఖర్చులకు సంబంధించిన ఆడిట్ రిపోర్టును, వచ్చే ఆరు మాసాలకు బడ్జెటును సభవారు ఆమోదించారు.

తర్వాత రాజకీయ మద్యనిషేధ సమస్యలను చర్చకు తీసుకునే ముందు శ్రీ అవుకు రామిరెడ్డి, శ్రీ అనుముల రామగోవింద శర్మగార్ల మృతికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానాలు చేశారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. చంద్రమౌళి, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (యం. పి), ఉపముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవరెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ యస్. వి. పి బ్బూలిరామారావు, ప్లానింగ్ మంత్రి శ్రీ డి సంజీవయ్య, రెవిన్యూమంత్రి శ్రీ కె. కోటిరెడ్డి, యూనియన్ మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ యం. తిరుమలరావు, సమష్టి మద్రాసు మాజీమంత్రులు డాక్టరు యం. వి. కృష్ణారావు, శ్రీ వేముల కూర్మయ్యగార్లు, శ్రీ ఎ కాళేశ్వరరావు, జి. వార్ధసారధి, దుగ్గిరాల నియోజకవర్గంనుంచి ఇటీవల అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నికైన శ్రీ మేకూరి నాగేశ్వరరావుగార్లు మున్నగు ప్రముఖులు సమావేశానికి హాజరైనారు.

అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమావేశాన్ని ప్రారంభిస్తూ, గత జనరల్‌బాడీ సమావేశానికి ఈ సమావేశానికి మధ్యజరిగిన సంఘటనలను సమీక్షించారు. ఈ కాలంలో ఆంధ్రప్రభుత్వం ఎన్నోవిషమఘట్టాలను జయప్రదంగా ఎదుర్కొని నిలబడగలిగినందుకు ఆయన సంతోషం ప్రకటించారు.

ప్రస్తుత ప్రభుత్వానికి స్థిరమైన విధానాలు లేవనే ఆరోపణలను శ్రీ గోపాలరెడ్డిగారు ఖండించారు. ప్రభుత్వ విధానాలలో అస్థిరత్వమనేది ఏమైనా వుంటే దానికి కారణం మంత్రివర్గ నిర్ణయాలలోని బలహీనతేననీ, శాసన సభ నిర్ణయాలకు మంత్రివర్గం కట్టుబడి తమ నిర్ణయాలను కూడా మార్చుకొనడం మంత్రివర్గం వివేకానికి మాత్రమే నిదర్శనమనీ అన్నారు. ఇప్పటి మంత్రివర్గం పూర్తిగా కాంగ్రెసు మంత్రివర్గం కాదనే విషయం సభ్యులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు

త్వరలో జనరల్ ఎన్నికలు రానున్నందున శ్రీ ప్రకాశం, శ్రీ విశ్వనాథం, శ్రీ తిమ్మారెడ్డిగార్లు కాంగ్రెసులో చేరి, ఆ సంస్థద్వారా ఆంధ్ర దేశానికి సేవచేయడం ఎక్కువ బాగా వుంటుం దన్నారు.

మద్యనిషేధ సమస్యపై అసెంబ్లీ తీర్మానాన్ని గురించి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రస్తావిస్తూ, ఈ విషయంలో కాంగ్రెసు పరిస్థితి స్పష్టంగా తెలిపినదేననీ, మద్యనిషేధం రద్దులో కాంగ్రెసు ఎన్నటికీ భాగస్వామి కాజాలదనీ అన్నారు. అయితే, అసెంబ్లీ తీర్మానం ఏమి కావాలనే విషయం తీవ్రంగా దర్శింపబడుతున్న సంగతి కూడా తమకు తెలుసునన్నారు.

ఆంధ్రరాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల అమలును గురించి ప్రజలలో ఒక రకమైన నిరాశ వ్యాపించిందనీ, మధ్యాహ్నం యూనియన్ ఆర్థిక మంత్రిని తాము కలుసుకున్నపుడు ఈ విషయంలో ఆంధ్ర ప్రజల ఆందోళనను తప్పక తెలియ జేయగలమని అన్నారు.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు సమస్య యింకా అపరిష్కృతంగా వుండి పోయిందనీ, ఈ సమస్య ఎంత త్వరితంగా పరిష్కారమైతే అంత మంచిదనీ చెప్పారు కనీసం వచ్చే ఆరు మాసాలలో ఈ సమస్య పరిష్కారం కావాలన్నారు. అలాగే పేదలకు బంజరుభూముల పంపకం సమస్య కూడా త్వరగా పరిష్కరింపబడా లన్నారు

దుగ్గిరాల బై-ఎలక్షన్‌ను గురించి మాట్లాడుతూ, ముస్లింలు, హరిజనులు, క్రిస్టియన్లు మరికొన్ని ఇతరకులాలవారు, వారి సంస్థలు కాంగ్రెసును బలపరచినప్పటికీ కూడా కమ్యూనిస్టులకే అనుకూలంగా వుంటున్నారనే సంగతి ప్రతి కాంగ్రెసువాది గుర్తించాలని హెచ్చరించారు. కాంగ్రెసువాదులు హరిజనులతోను, తదితరులతోను సన్నిహిత సంబంధం ఏర్పరచుకోవాలనీ, ఇంతవరకు సముచితమైన పద్ధతిలో వారి వద్దకు వెళ్ళి, కాంగ్రెసు చేసిన సేవలను గురించి సత్ప్రచారం జరగలేదని తాము నమ్ముతున్నామనీ చెప్పారు దుగ్గిరాల బై-ఎలక్షన్‌లో వివిధ పార్టీలకు లభించిన వోట్ల సంఖ్యలను బట్టి ఆత్మ విమర్శ చేసుకుంటూ, ఆంధ్రలో పోయిన ప్రతిష్ఠను తిరిగి సంపాదించడానికి కాంగ్రెసు కృషి చేయాలన్నారు.

పజల్‌ఆలీ కమిషన్‌కు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ సమర్పించిన మెమొరాండం తయారు చేయుడంలో శ్రీ కళా వెంకటరావుగారు చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆయన ఆరోగ్యం త్వరలో కోలుకోగలదని శ్రీ గోపాలరెడ్డిగారు ఆశించారు

తర్వాత రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చను శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రారంభిస్తూ, కాంగ్రెసును ఒక రాజకీయ పార్టీగా నిర్మించే నిమిత్తం సుశిక్షితమైన పార్టీ కార్యకర్తలకు వేతనాలు యిచ్చి ప్రచారానికి నియమించాలన్నారు ప్రజాస్వామిక శక్తులకు చెందిన వారందరు సమైక్యంగా వుండి అందరికీ ఉమ్మడి శత్రువులైన కమ్యూనిస్టులతో పోరాడాలని తమ అభిమతమన్నారు.

తర్వాత శ్రీయుతులు వి వెంకటరత్నం, రామచంద్రుడు (కైకలూరు) పి నరసింహ అప్పారావు, యం రంగాచారి, టి. రామారావు గుప్త, వేముల కూర్మయ్య, శ్రీమతి రామసుబ్బమ్మగార్లు రాజకీయ పరిస్థితిని గురించి, ముఖ్యంగా మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు జరుపవలసిన ఆగత్యాన్ని గురించి ఉపన్యసించారు

ఏమ ఆ శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు రాజకీయ పరిస్థితిని గురించి సమీక్షిస్తూ ఇలా ఉపన్యసించారు:

"ఆంధ్రరాష్ట్రానికి ప్రారంభోత్సవం చేస్తూ మన మంత్రివర్గంపై కాంగ్రెసుదే పెత్తనమని ప్రధాని నెహ్రూ చెప్పారు. కాని ఈ పరిపాలనలో ప్రజలకు ఎవరికీగాని మేలు చేయగలమని హామీ యివ్వగలమనే విశ్వాసం కాంగ్రెసువారికి లేకుండా పోయింది. అసలు ఈ మంత్రివర్గంలో కాంగ్రెసేతరుల పలుకుబడే హెచ్చుగా వుందని నా విశ్వాసం. శ్రీ ప్రకాశంగారు కాంగ్రెసును విగ్గం చేయాలనే తన పాత వైఖరిని విడనాడలేదని నా అభిప్రాయం"

అంతట శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు లేచి, మూతనశాస్త్రిం (శ్రేయస్సు) దృష్ట్యాగాని, కాంగ్రెసు శ్రేయస్సుదృష్ట్యాగాని ఇలాంటి వివాదగ్రస్త సమస్యలను గురించి సభలో ప్రస్తావించడం సముచితం కావని అభ్యంతరం చెప్పారు.

శ్రీ తిరుమలరావుగారు ప్రసంగిస్తూ, శ్రీ సత్యనారాయణరాజుగారి అభిప్రాయంతో తాము కూడా ఏకీభవిస్తున్నామనీ, పూర్తిగా కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడవలసిన ఆగత్యాన్ని గురించి సద్విమర్శ చేయడమే తమ వుద్దేశమనీ అన్నారు.

మొత్తం నాలుగు గంటలకాలం సభ్యులు చర్చ జరిపారు. పిమ్మట ఉప ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చర్చకు సమాధాన మిస్తూ ఇలా చెప్పారు:

"మంత్రివర్గంలోని కాంగ్రెసు సభ్యులు ఏ క్షణంలో కావాలంటే ఆ క్షణంలో రాజీనామా యిచ్చి బయటకు రావడానికి సిద్ధంగా వున్నారు. కాని అందుకు ఇంకా సమయం పరిపక్వం కాలేదు. ఆంధ్రరాష్ట్రంలో రాజకీయ పార్టీల పరిస్థితిని గురించి పూర్తిగా తెలుసుకున్న పిమ్మటనే ప్రారంభంలోనే ప్రెసిడెంటు పరిపాలనను తప్పించే నిమిత్తం కాంగ్రెసు అధిష్ఠానవర్గం నాయకత్వాన్ని కాంగ్రెసేతర పార్టీ నాయకుల చేతులలో పెట్టింది. శ్రీ విశ్వనాథంగారు మినహా శ్రీ ప్రకాశం, తిమ్మారెడ్డిగార్లు యిద్దరు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో అసోసియేట్ సభ్యులుగా వున్నారు. మనం కావాలంటే శ్రీ తిమ్మారెడ్డిగారికి కాంగ్రెసులో చేరడానికి అభ్యంతరం ఏమీ లేదనే నా విశ్వాసం.

శ్రీ విశ్వనాథంగారిని కాంగ్రెసులోకి తేవడానికి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రయత్నించారు. కాని ఏ పనిగాని త్వరపడి చేయటం మాలో ఎవ్వరికీ నమ్మకం కాదు. ఇక శ్రీ ప్రకాశంగారు వున్నారు. ఆయనను కాంగ్రెసులో చేరమని కోరడంలో అర్థంలేదు. ఆయనను అన్ని పార్టీలకు అతీతంగా వుండడమే మంచిది. వీరందరిని కాంగ్రెసులోకి తెచ్చినప్పటికీ అసెంబ్లీలో నర్చితమైన మెజారిటీ వచ్చేదిలేదని మనం గ్రహించాలి. పదవులను వదలకుండా అంటి పెట్టుకుని వుండాలనే వుద్దేశం మా కెంతమాత్రంలేదని స్పష్టంచేస్తున్నాను-ఇంతేకాక ఈపేడాదిలో సార్వమైనన్ని ఎక్కువసార్లు అసెంబ్లీని సమావేశపరిచాము, శాసనసభలంతో గరిష్ఠ ప్రయోజనాన్ని సాధించగలిగాము. రాష్ట్ర కాంగ్రెసు ఏమి చేయమని ఆదేశిస్తే అది చేస్తున్నాము.

"ఆంధ్రరాష్ట్రంలో మద్యనిషేధ సమస్యను గుతించి కాంగ్రెసు వర్కింగ్ ఆ విధంగా తీర్మానించడానికి బాధ్యత నాదే. కాని రాజదాని, హైకోర్టు సమస్యలమీద మాత్రమే కాంగ్రెసు నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నామని చెప్పిన శాసన సభ్యులు ఈ సమస్యపై కూడా వోటింగు వచ్చేసరికి ఏదో మిషతో సభలో లేకుండా గైర్ హాజరైనారు. ఈ సభలో ఉపన్యాసాలనుబట్టి మంత్రివర్గం నుంచి తప్పుకోవలసివచ్చినప్పటికీ, అసెంబ్లీని రద్దుచేసి ప్రెసిడెంటు పరిపాలన ఏర్పాటు చేయవలసివచ్చినప్పటికీ కూడా మద్య నిషేధాన్ని కచ్చితంగా అమలు జరపాలని సభ్యులు కోరుతున్నట్లు స్పష్టమవుతున్నది.

"కాని బయట కాంగ్రెసు సంస్థను బలపరచకుండా ఈ సమయంలో కాంగ్రెసువారు మంత్రివర్గంనుంచి తప్పుకొనడం వాంఛనీయం కాదని నా అభిప్రాయం. స్వల్పసమస్యలపై కాంగ్రెసువారు రాజీనామా యివ్వడంకాని, మంత్రివర్గంనుంచి తొలిగిపేయబడే పరిస్థితి లేవడంగాని వివేకమైన పనికాదు ముందుగా ప్రజలలో కాంగ్రెసును బలపరచండి గడచిన జనరల్ ఎన్నికల పిమ్మట ఈ మూడు సంవత్సరాల కాలంలోను కాంగ్రెస్ ప్రతిష్ఠ నేడు అత్యున్నత స్థాయిలో వున్నదనే సంగతి విస్మరించకండి ఆంధ్రలో కాంగ్రెస్ మంత్రివర్గం ప్రజలకు చేసిన అనేక మేళ్ళను వారికి తెలియజెప్పి సంస్థను బలపరచండి. కమ్యూనిస్టులలోను, ఇతర రాజకీయ పార్టీలలోను ప్రస్తుతం ఏర్పడిన విభేదాలను సద్వినియోగం చేసుకొనండి ఆంధ్ర అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యులు 46 మంది వున్నారు కాని, వీరందరు మద్యనిషేధ సమస్యపై ఒకటిగా నిలబడక పోవడం శోచనీయం. కొందరు సభ్యుల వైఖరి మరీ శోచనీయంగా వున్నది. ప్రధాన సిద్ధాంతాల విషయంలో కూడా వీరు కాంగ్రెస్ మంత్రులతో ఏకీభవించలేక పోతున్నారు.

"మద్యనిషేధం రద్దు చేయబడితే రాష్ట్రంలో కాంగ్రెసు మరింత బలహీన మవుతుంది ప్రధాన విషయాలలో కాంగ్రెసును బలహీన పరిచే కార్యాలను కాంగ్రెసు మంత్రులు ఎన్నడు చేయరని నేను హామీ యిస్తున్నాను మద్యనిషేధాన్ని విజయవంతం చేయడం ప్రతి కాంగ్రెసువాది తన ధర్మంగా భావించాలి.

"గీత పనివారి సత్యాగ్రహంవల్ల లాభం పొందేది ఆబ్కారీ కంట్రాక్టర్లేగాని గీత పనివారు మాత్రం కాదు. శ్రీ రామమనోహరి లోహియా, శ్రీ తానుపిళ్లె వంటి ప్రజా-సోషలిస్టు నాయకులు ఇతర రాష్ట్రాలలో మద్యనిషేధాన్ని పూర్తిగా బలపరుస్తున్నారు కాని కొందరు ఆంధ్ర ప్రజా-సోషలిస్టు నాయకులు మద నిషేధాన్ని వ్యతిరేకించడమే గాక గీత పనివారి సత్యాగ్రహాన్ని బలపరుస్తున్నారు.

"మంత్రివర్గంలో కాంగ్రెసువారు కొన్ని హద్దులకు లోబడి పనిచేయవలసిందనిమీరు గుర్తించాలి. ప్రదేశ్ కాంగ్రెసు ఎప్పుడు కోరితే అప్పుడు రాజీనామా యిచ్చి బయటకు రావడానికి మేము సిద్ధంగా వున్నాము. కాంగ్రెసు శాసన సభ్యులలో క్రమశిక్షణకూడా తక్కువగా వుంది. పదేపదే కోరినప్పటికీ దుగ్గిరాల బై-ఎలక్షన్‌లో పని చేయడానికి చాలామంది శాసనసభ్యులు రానే లేదు. కాంగ్రెసు ప్రతిష్ఠ వుండదమా, వూడటమా అనే పరిస్థితిలోకూడా ఆ నియోజక వర్గంలో ప్రచారం చేయవలసిన ఆగత్యం కలదని పార్లమెంటు సభ్యులైన శ్రీ కొత్త రఘురామయ్యగారు భావించలేదు. కాంగ్రెసువాదులు సూచనలుచేయడానికి ముందు తమ బాధ్యతలను కూడా గుర్తించాలి మేము యింతవరకు సాధించినది మీకు సంతృప్తికరంగా లేకపోతే మా పదవులకు రాజీనామాయిచ్చి బయటకు రావాలని సభవారు తీర్మానించవచ్చు. మాజీ మంత్రుల హోదాలో బయటకు రావడానికి మేము సిద్ధంగా వున్నాము."

భూమిలేని పేదలకు బంజర్లు పంచడంలో ప్రభుత్వానికి కాంగ్రెసు కమిటీలు సహకరించాలని శ్రీ సంజీవరెడ్డిగారు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు మంత్రులు రాజీనామా ఇవ్వాలనే సమస్యను, ఎన్నికలలో పోటీ చేయాలనే సమస్యను ముడిపెట్టరాదని శ్రీ ఎం. తిరుమలరావు, శ్రీ కాకాని వెంకటరత్నంగార్లు సంజీవరెడ్డిగారిని కోరారు కాంగ్రెసు విధానాలను అసెంబ్లీ బలపరచని పక్షంలో మంత్రులు రాజీనామా చేయవలసివుంటుందనే విషయాన్ని, సంస్థను పటిష్ఠంచేయడానికి, కాంగ్రెసు మంత్రులకు కాంగ్రెసు, కమిటీలకు మధ్య సంబంధాలు సుహృద్భావ పూరితంగా వుండాలనే విషయాన్ని గురించాలనికూడా వారు శ్రీ సంజీవరెడ్డిగారికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ సంజీవరెడ్డిగారు తమ ఉపన్యాసం ముగిస్తూ, రాష్ట్రంలో ప్రజల సమస్యలను త్వరితంగా పరిష్కరించడానికిగాను కాంగ్రెస్‌వాదులందరు కాంగ్రెసు మంత్రులను పూర్తిగా బలపరచాలనీ, ముందు అసాధ్యమైన కోరికలు కోరి తర్వాత వాటిని నెరవేర్చలేదని మంత్రులను నిందించరాదని విజ్ఞప్తి చేశారు.

అంతటితో ఉదయ సమావేశం ముగించబడింది మధ్యాహ్నం సమావేశంలో యూనియన్ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గార్లు ఉపన్యసిస్తారు.

విశాఖపట్నంలో డాక్టర్ యం. వి. కృష్ణారావుగారి అధ్యక్షతన జరిగిన చేనేత సహకార స్వర్ణోత్సవ సభ సందర్భపు ఫొటో

300 మంది రైల్వే పనివారి బైటాయింపు సమ్మె

సూళూరు పేటలో

గూడూరు, జూన్ 23—సూళూరుపేట రైలు స్టేషన్ పునర్నిర్మాణం, కొత్తలైను వేయడం వగైరా పనులు చేస్తున్న ఇంజనీరింగ్ సిగ్నల్ శాఖలకు చెందిన కూలీలు సుమారు 300 మంది నేటిపుదయం 2½ గంటలసేపు బైఠాయింపు సమ్మె చేశారు

అయిదుగురు కార్మికులను స్టేషన్ స్పెషల్ టిక్కెట్లు చెకింగ్ ఉద్యోగులు అరెస్టు చేసినందుకు నిరసన తెలియ జెయ్యడమే సమ్మె ఉద్దేశం.

అయిదుగురు పనివారు తమ పరికరాలు తెచ్చుకునే నిమిత్తం ప్లాటుఫారం మీదికి వెళ్లారట. సరిగా అప్పుడే ప్లాటుఫారం మీదికి రైలు వచ్చింది.

పనివారు ప్రయాణికులని పొరబడి టిక్కెట్లు యిమ్మని అడిగారు. తాము స్టేషన్‌లో పని చేస్తున్న కార్మికులమని వారెంతచెప్పినా ఉద్యోగులు వినలేదు. వీరి తరఫున పర్మనెంటువే ఇన్‌స్పెక్టర్, అసిస్టెంటు ఇంజనీర్ చెప్పినా ఉపయోగం లేకపోయింది. విచారణకు పర్కు్లను నెల్లూరుకు తీసుకువెళ్లవలసిందేనని టిక్కెట్లు చెకింగ్ ఉద్యోగులు పట్టుపట్టారు. అందుకు నిరసనగా పనివారు 300 మంది బైఠాయింపు సమ్మె చేశారు.

దక్షిణ-రైల్వేపనివారి యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరాములుగారు కలుగజేసికొనగా నెల్లూరు ఇన్‌స్పెక్టరు విచారణ చెయ్యకుండానే అరెస్టు చెయ్యబడ్డవారిని విడుదల చేసి, తిరిగి సూళూరుపేటకు పంపివేశారు.

మద్రాసు, జూన్ 26 — ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్‌ఎడిటర్ శ్రీ సి. పి. శేషాద్రిగారు నేడు విమానంలో బయలుదేరి లండన్ వెళ్లారు. బొంబాయినుంచి వీరు ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానంలో ఇంగ్లండు వెళ్ళి, అటుపిమ్మట మూడు నెలల పాటు ఇంగ్లండు, యూరప్‌లలో పర్యటించి వస్తారు.

వ్యాపార సౌకర్యాల బందరు రేవు అభివృద్ధి

నౌకాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కు వి

బందరు, జూన్ 25—ఆంధ్రరాష్ట్రంలోని ముఖ్యమైన చిన్నరేవులలో ఒకటి అయిన బందరు రేవును అభివృద్ధిపరచి, సముద్రయానానికి అనువైనదిగాచేయడం ద్వారా కోస్తా వ్యాపారాన్ని అభివృద్ధి చెయ్యడానికిగల అవకాశాలను దర్యాప్తు చేయడానికి కేంద్ర ప్రభుత్వ నౌకాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మిస్టర్ బచ్ గత రెండు రోజులుగా యిక్కడ మకాం చేసి రేవుకు సంబంధించిన విషయాలు సేకరిస్తున్నారు.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నిన్న వుదయం స్థానిక పురమందిరంలో సముద్ర ప్రయాణ భారీ పడవల యజమానుల సభ జరిగింది. భారీ పడవల యజమానులేగాక పడవలను నడిపే నావికా బృందంకూడ కొన్ని వందల మంది సభలో పాల్గొన్నారు.

బందరు పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ కోట్లవర్తి నరసింహారావుగారు సభకు అధ్యక్షత వహించారు. ఆయన బందరురేవు, దాని చరిత్ర, చరిత్రలో దానికిగల స్థానం, 1864 ఉప్పెనవల్ల కలిగిన మార్పులు రవాణా వ్యాపారంలో, గత మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో, అనంతరం కొన్ని సంవత్సరాల వరకు ఈ రేవు వహించిన పాత్ర మున్నగు విషయాలను సాకల్యంగా తెలియజేశారు సముద్రయానానికి యోగ్యమైన పెద్ద పడవలు ఈ రేవులో ఎక్కువగా ఉన్నవనీ, వెంటనే భారత ప్రభుత్వం పూనుకొని రవాణావ్యాపారం తిరిగి అవిచ్ఛిన్నంగా సాగడానికి అనువుగా రేవును అభివృద్ధి పరచని పక్షంలో యిప్పుడున్న కొలది ఓడలు కూడ శిధిలం కాగలవన్నారు. రేవు అభివృద్ధికి, శాశ్వతంగా ఒక డ్రెడ్జర్‌ను పంపాలని, నైజాం, రాయలసీమల నుంచి ఎగుమతులు ఈ రేవు నుంచి ఎక్కువగా చేయించాలని, అందు కనువుగా బందరు బెజవాడ రైల్వేలైను మిక్స్‌డ్ గేజిగా అభివృద్ధి చెయ్యాలని ఆయన సూచించారు.

సభకు హాజరైన శ్రీ సి ఎ బచ్‌గారికి సంఘం తరఫున శ్రీ జల్లు మాణిక్యాల రావుగారు స్వాగతపత్రం సమర్పించారు. బందరు రేవు అభివృద్ధి సంఘం పక్షాన, ఈ రేవు అభివృద్ధికి గల అవకాశాలను గూర్చి, వెంటనే భారతరాష్ట్ర ప్రభుత్వాలు చేయదగు అభివృద్ధి కార్యక్రమాలను పేర్కొంటూ శ్రీ ఎన్. భక్తవత్సలంగారు మెమొరాండం సమర్పించారు

పుర ప్రముఖులు కొందరు ఈ సందర్భంలో మాట్లాడారు శ్రీ కె. వి. మల్లికార్జునుడుగారు, పెదపట్నం రేవు సమీపంలో సముద్రం లోతు ఎక్కువ అని మనీ. ఆ ప్రాంతాలలో రేవు అభివృద్ధి అవకాశాలను గూర్చి ఆలోచింప ఆయన అన్నారు.

శ్రీ కె వి. రమణయ్య నాయుడు మాట్లాడుతూ, పడునను కొన్ని ఏళ్ళపాటు రేవు ద్వారా జరిగిన వ్యాపారాన్నే పరిస్థితితో పోల్చి చెప్పారు. నేటి రేవు దీనస్థితికి కారణం రాష్ట్ర శాసనసభ గని, కేంద్ర పార్లమెంటులోగాని మన తగిన ప్రతినిధులు లేకపోవడమే నన్నారు

శ్రీ వేమూరి వెంకటరత్నంగారు రైలు రవాణా వత్తిడి ఎక్కువగా నున్నదనీ, కోస్తా భద్రత, ఇతర సదుపాయాలు కల్పించినచో వర్తకులు సరుకు రవాణాకు సముద్రమార్గాన్ని తప్పక అభిమానిస్తారని అన్నారు స్వాగతపత్రానికి, మెమొరాండముకూ సమాధానంగా శ్రీ బచ్ ఇలా చెప్పారు.

"మీ రేవు సమస్యలన్నీ అత్యవసరమైనవి. పరిస్థితులు ఒడుదుడుకులుగా వున్నవి. వెంటనే చర్య తీసుకొనడం అవసరం. కేంద్ర ప్రభుత్వానికి మీ మాటలు తెలియ పరుస్తున్నాయి. గాని హృదయానికి హత్తుకునేట్లు చేయడం అవసరం. ఈ నాడు సభ శక్తి ద్వారా పనులు సాగించుకోవడమే ఉత్తమ మార్గం. కాబట్టి మీరు సుసంఘటితపరచుకొని మీ అవసరాలను కేంద్రప్రభుత్వానికి నచ్చ చెప్పండి.

"పలుముఖ ప్రతిపాదనలు చెప్పడంకంటే ఫలితంవుండదు ఏకోన్ముఖంగా గట్టిగాచేసే అవసరం సుసంఘటితమైన నావికాసంఘం కడలూరు, టూటికోరన్, నాగపట్నం మున్నగు రేవుపట్టణాలలో పనిచేస్తున్న అచిరకాలంలో అఖిల భారతసంస్థ నౌకాదళ స్థాపించడానికి బొంబాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి. కేంద్ర రవాణాశాఖ మంత్రి శ్రీ అళగేశన్‌గారు దానిని ప్రారంభిస్తారు. మీరూ ఆహ్వానింప బడుతారు అందులో పాల్గొనండి.

"మీ రేవు అభివృద్ధికి అవసరమైన చర్య వెంటనే తీసుకుంటేనే గాని మీ పడవలకు మంచి భవిష్యత్తు వుండదు. నా చేతనైన విధంగా తోడ్పడ సిద్ధంగా నున్నాను. సంఘటితశక్తితో నన్ను బలపర్చండి"

శ్రీ నరసింహారావుగారు ముగింపు సంభాషణలో, అఖిల భారత సభ జరిగే మొదట అఖిలాంధ్ర నావికా మహాసభను బందరులో

(మిగతా 10 వ పేజీలో)



జస్మిన్ రేయాన్ సిల్కులు-పండుగలకు

సౌకర్యవర్యములైన మన ఉత్సవాలు మన దేశ సంస్కృతి చైతన్య చిహ్నములు. అన్ని ఉత్సవ సమయాలలోను జస్మిన్ రేయాన్ సిల్కులు ధరించండి.

జస్మిన్ మిల్స్‌లో అతినవీన యంత్ర సహాయముతో మన్నికగల బాళ్ళమైన రేయాన్ సిల్కులు కొత్త మాదిరిలో తయారవుతున్నాయి.

ప్రతి పేస్పీక్లాత్ షాపులలోను దొరకును.

జస్మిన్ మిల్స్ లిమిటెడ్, బొంబయి-18

A. 54. I - TELUGU

ఆసియా దేశాల మధ్య ఇతోధిక సహకారం

పండిట్ నెహ్రూ, చౌ ఎన్-లై ల మంతనాల ఫలితంగా పొసగడం తథ్యమట

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 25—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై ల మధ్య ప్రస్తుతం సాగుతున్న సంభాషణల ఫలితంగా ఆసియా దేశాలమధ్య అనుబంధం దృఢతరం కావడం, అంతర్జాతీయ వ్యవహారాలలో వాటిమధ్య సహకారం పొసగడం తథ్యమని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

నేటి సాయంత్రం దాదాపు మూడుగంటల పాటు జరిగిన చరిత్రాత్మక సమావేశంలో వీరుభయులు జరిపిన సంభాషణలను గురించి ఒక్క మాట కూడా తెలియడంలేదు. ప్రధాని భవనలో విందు అయిన పిమ్మట కూడా జటిలమైన నేటి అంతర్జాతీయ వ్యవహారాలను గురించి వారు చర్చలు కొనసాగించారు. ప్రధాను లిరువురికీ, వారి వెంట వున్న చైనీస్ దుబాసీకి మాత్రమే ఈ సంభాషణల వైనం తెలుసు.

ఇండో—చైనా, కొరియా సమస్యలను గురించి, ఆసియా దేశాలమధ్య—ముఖ్యంగా అంతర్జాతీయ వ్యవహారాలలో ఒకే విధంగా [illegible]చిస్తున్న వీరి మధ్య తరచు సంప్రతింపులు జరపడానికి వీలుగా తగు యేర్పాటు చేసే విషయం గురించి, ఆసియా దేశాల స్వాతంత్ర్యానికి, అఖండత్వానికి భంగం కలగకుండా [illegible]సే విషయం గురించి వీరు సంప్రతింపులు జరిపివుంటారని భావించడంలో తప్పులేదు.

ఇండో-చైనా విషయంలో ఈ ఉభయ[illegible] కూడా త్వరలో యుద్ధవిరమణ [illegible]గాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఇండో-[illegible]నా యుద్ధం ప్రపంచ యుద్ధంగా విస్తరిల్ల[illegible]దని వీరు కాంక్షిస్తున్నారు.

బర్మా, ఇండొనేసియా, సింహళంవంటి ప్రముఖ ఆగ్నేయాసియా దేశాలతో తరచు సంప్రతింపులుజరపడంలోను, స్నేహపూర్వక సంబంధాలు నెలకొల్పుకోడంలోను పండిట్ నెహ్రూ పూనిక చూపారు. ఈ ప్రాంతంలో శాంతిభద్రతల రక్షణదృష్ట్యా, ఆసియాదేశాలు పరస్పరం తరచు సంప్రతింపులు జరుపుకోవాలని, సమష్టి శ్రేయస్సుకు సంబంధించిన ఈ విషయాలలో కలిసికట్టుగా వ్యవహరించాలని మిస్టర్ చౌ కాంక్షిస్తున్నారు. ఈ ఆశయాన్ని సాధించడానికి తగు సాధన విధానాలను ప్రధాను లిరువురు అన్వేషించవచ్చు.

అసలు ఇండియా, చైనా ప్రభుత్వాలు ఈ ఉభయ దేశాలమధ్యను సంబంధ బాంధవ్యాలను నెలకొల్పే నిమిత్తం కొన్ని ప్రధాన సూత్రాలను ఇదివరకే రూపొందించినాయి [illegible] ప్రాంతంపై వారికి గల సర్వ స్వాతంత్ర్యాధికారాలను ఉభయులు గుర్తించి, గౌరవించడం, నిరాక్రమణ, ఒకరి వ్యవహారంలో ఒకరు జోక్యం చేసుకోకపోవడం, ఒకరి సరసన ఒకరు శాంతియుతంగా వర్ధిల్లడం. ఆసియా దేశాలమధ్య—ముఖ్యంగా ఆగ్నేయ ఆసియా దేశాలమధ్య విస్తృత ప్రాతిపదికపై సమైక్యాన్ని సాధించడానికి ఇవి ప్రాతిపదికగా ఉపకరించగలవు.

నెహ్రూ-చౌ మంతనాలు నేడు 175 నిముషాలసేపు సాగినాయి. స్నేహపూర్వకంగా సద్భావపూర్వకంగా, ఇష్టాగోష్ఠిగా మాయా మర్మం లేకుండా మాట్లాడుకొన్నారని వర్ణించబడింది.

ప్రధాని నెహ్రూ భవనలోని మొదటి అంతస్థులో సాయంత్రం 3-30 గంటలకు ఈ ఉభయులు సమావేశమై సంభాషణలు ప్రారంభించి, 6-15 గంటలవరకు కొనసాగించారు. ఒక్క చైనా దుబాసీతప్ప మరెవరూ ఈ సమావేశానికి హాజరు కాలేదు.

ప్రధాని నెహ్రూ ఇంగ్లీషులో మాట్లాడారు. చైనా ప్రధాని చైనీస్ భాషలో మాట్లాడగా దుబాసీ తర్జుమాచేసి చెప్పారు.

ఉద్యోగుల సమావేశం

మిస్టర్ చౌ ఎన్-లై సలహాదారులు, కార్యదర్శులు కలిసి విదేశాంగశాఖ సెక్రటరీ-జనరల్ శ్రీ ఎన్. ఆర్. పిళ్లెను, విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూను నేటి మధ్యాహ్నం కలిసికొని ఒక గంటసేపు సంప్రతింపులు జరిపారు.

ప్రెసిడెంటు విందు

చైనా ప్రధాని గౌరవార్థం ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి భవనంలో విందుచేశారు.

ప్రధాని, మంత్రులు, కొంతమంది విదేశ రాయబారులు, పార్లమెంటు సభ్యులు, ఉద్యోగులు, అనధికార ప్రముఖులు హాజరైనారు.

మిస్టర్ చౌ ఎన్-లై అతిథుల మధ్య తిరుగుతూ, దుబాసీసహాయంతో మాట్లాడారు.

ఆహ్వానానికి అమెరికా, జపాన్ రాయబారుల నిరాకృతి

ఈ విందుకు హాజరు కావలసిందిగా ప్రెసిడెంట్ పంపిన ఆహ్వానాన్ని అమెరికన్ రాయబారి కార్యాలయపు సిబ్బంది నిరాకరించినట్టు తెలియవచ్చింది అమెరికా రాయబారి మిస్టర్ జార్జి ఎలెన్ ప్రస్తుతం కాశ్మీరులో వున్నారు కాని, అమెరికా ఛార్జి డి ఎఫెయిర్స్, యితర ఉద్యోగులు ఆహ్వానాన్ని నిరాకరించారు.

ఇటువంటి కార్యక్రమానికి రాజ్యాధినేత పంపే ఆహ్వానాన్ని సామాన్యంగా రాయబారులెవరూ నిరాకరించరు. ప్రెసిడెంట్‌ను

Compare Squarewords to other competitions — and enter for the best!

కంబోడియాలో యుద్ధవిరమణపై చర్చ

వచ్చేవారంనుండి ప్రారంభం

జెనీవా జూన్ 25—కంబోడియా, వియత్‌నాముల మధ్య యుద్ధ విరమణ సంభాషణలు వచ్చే వారారంభంలో ప్రారంభం కాగలవని ఒక కంబోడియన్ ప్రతినిధి నేడు అన్నాడు.

తొమ్మిది రాజ్యాల ఇండో - చైనా సమావేశం గత శనివారంనాడు వీటికి ఆదేశించింది.

లావోస్—వియత్‌మిన్‌ల మధ్య యుద్ధ విరమణపై నిన్న రాత్రి జెనీవాలో చర్చలు ప్రారంభమైనాయి.

ఫ్రాన్సు, వియత్‌నామ్‌లకు, వియత్‌మిన్‌లకు మధ్య గత మూడు వారాలుగా చర్చలు కొనసాగుతున్నాయి.

వీటి ఫలితం జులై 10 వ తేదీ నాటి సమావేశానికి నివేదించవలసి వుంది.

గ్వాటిమాలాలో ఒక చిన్న అమెరికన్ సైనిక శిక్షణ సలహాసంఘం పని చేస్తున్నట్లు అమెరికా సైనికశాఖా కార్యాలయం నేడు విశదం చేసింది. ఆ సంఘంలో నలుగురు కమిషన్డ్ ఆఫీసర్లు, ఇద్దరు సర్జెంట్‌లు వున్నారట. 1945 లో గ్వాటిమాలాకు, అమెరికాకు మధ్య జరిగిన ఒడంబడికరీత్యా ఈ సలహాసంఘం అక్కడ పని చేస్తున్నదట

త్వరలో నెహ్రూ, ఈడెన్‌ల సమావేశం సంభవం

ఢిల్లీ, వాషింగ్టన్ చర్చల పరిణామంగా

(నార్మన్‌క్లిఫ్) న్యూఢిల్లీ, జూన్ 25—

ఇండియా, చైనాల ప్రధానులు యిప్పుడు న్యూఢిల్లీలో జరుపుతున్న చర్చలకు, వాషింగ్టన్‌లో ఆంగ్లో - అమెరికన్ నాయకులమధ్య జరుగుతున్నచర్చలకు పరిణామంగా పండిట్ నెహ్రూ, మిస్టర్ ఈడెన్‌ల మధ్య త్వరలోనే సమావేశం జరగవచ్చు.

ఇటు ఢిల్లీలో పండిట్ నెహ్రూ, మిస్టర్ చౌ ఎన్-లై లైనా, అటు వాషింగ్టన్‌లో చర్చిల్, ఈడెన్, ఐసెన్‌హోవర్, డల్లెస్ లైనా ఆసియా వ్యవహారాలను గురించి— ముఖ్యంగా ఇండో-చైనాను గురించి మాత్రమే చర్చిస్తారు.

బ్రిటిష్ నాయకులు అమెరికన్ నాయకులతోను, ఇండియా ప్రధాని చైనీస్ ప్రధానితోను సాగిస్తున్న చర్చల ఫలితంగా ఇండియా, బ్రిటన్‌లు భిన్నమార్గాలను నడిచి యిటీవల కొన్ని మాసాలుగా శాంతిస్థాపన కృషిలో పెంపొందిన సామరస్య సాన్నిహిత్యాలకు ప్రమాదం వాటిల్లకుండా జాగ్రత వహించబడుతూవుంది. ఇటీవల పండిట్ నెహ్రూను కలుసుకొని, యిప్పుడు లండన్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి మిస్టర్ రిచర్డ్ కేసీ, బ్రిటిష్ ప్రధాని సర్ విన్‌స్టన్ చర్చిల్ వాషింగ్టన్‌కు బయలుదేరడానికి పూర్వం ఇండియా ప్రధానితో తాను జరిపిన సంభాషణను గురించి నివేదించడం గమనార్హం.

అమెరికా, చైనాలమధ్య ప్రత్యర్థి కూటాల మధ్య ఎంత వ్యత్యాసం వుంటుందో అంతా వున్నది. అయితే బ్రిటిష్, ఇండియా ప్రధానుల మధ్య సంబంధం కలదు. ప్రపంచ శాంతి స్థాపనకు వీలుగా ఈ వ్యత్యాస విభేదాలను తొలగించే భారం ప్రస్తుతానికి మిస్టర్ ఈడెన్, పండిట్ నెహ్రూలపైనే వుంది

మామూలు సంప్రదాయాలకు అనుగుణంగా న్యూఢిల్లీలో యిప్పుడు సాగుతున్న చర్చల వివరాలను పండిట్ నెహ్రూ మిస్టర్ ఈడెన్‌కు, యితర కామన్వెల్త్ దేశాల ప్రధానులకు తెలియజేస్తారు. బ్రిటిష్ ప్రధాని వాషింగ్టన్ చర్చల సరళిని పండిట్ నెహ్రూకు తెలుపవచ్చు. ఈ సందర్భంలో ఏ విధమైన అపోహలకు అవకాశం లేకుండా యిటుపైన కూడా సహకారం కొనసాగడానికి నెహ్రూ-ఈడెన్‌ల సమావేశం అవసరం కావచ్చు.

వాషింగ్టన్‌లో చర్చలకు పిమ్మట సర్ విన్‌స్టన్ చర్చిల్, మిస్టర్ ఈడెన్ ఒట్టావాకు వెళ్ళినపుడు త్వరలో కామన్వెల్త్ రాజ్యాల సమావేశం జరిపించడానికి గల అవకాశాలను గురించి చర్చించవచ్చు. అటువంటి సమావేశం కనుక జరిగితే చర్చిల్, ఈడెన్‌లకు, పండిట్ నెహ్రూను, యితర కామన్వెల్త్ రాజ్యాల ప్రధానులను కలుసుకొనే అవకాశం కలుగుతుంది కామన్వెల్త్ దేశాల సమావేశం జరిగితే తిరిగి ఆసియా సమస్యలను గురించే ముఖ్యంగా చర్చించవలసి వుంది. కనుక ఆ సమావేశం ఆసియాలో జరగడమే యుక్తం. మిస్టర్ చర్చిల్ ఈ వేసవిలో అంతదూరం ప్రయాణం చెయ్యడం కష్టమని భావిస్తే తప్ప అది బహుశా లంకలోనే జరగవచ్చు.

కామన్వెల్త్ రాజ్యాల సమావేశం ఎంత త్వరలో జరగవచ్చుననేది ఇండో-చైనాలో శాంతి స్థాపన కృషి ఫలితంపైనే ఆధారపడి వుంటుంది. ఈ సందర్భంలో విశేషమైన ఫలితాన్ని సాధించడానికే పండిట్ నెహ్రూ, మిస్టర్ చౌ ఎన్-లై తీవ్రంగా ప్రయత్నించగలరనుకొంటున్నారు పేరుకు తగినట్టు ఇండియా, చైనాల ప్రజలు కలిసిమెలిసి మసలే ఇండో-చైనా సమస్యా పరిష్కారానికి వీరిద్దరు కృషి చెయ్యడంకంటె సముచితమైనది మరొకటి లేదు ఇండియా, చైనాల మైత్రిని దృఢతరం కావించడానికి యింతకంటె సముచితమైన తరుణమూలేదు

జెనీవాకు చౌ ఎన్-లై తిరిగి రావచ్చు

న్యూఢిల్లీ, జూన్ 25—చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై పెకింగ్‌లో కొన్ని రోజులుండి జెనీవాకు తిరిగి రావచ్చునని నేడు యిక్కడ తెలియవస్తున్నది.

చైనీస్ ప్రతినిధి వర్గానికి చెందిన పెక్కుమంది ఉద్యోగులు యింకా జెనీవాలోనే వున్నారు. మిస్టర్ చౌ ఎన్-లై ఎంత త్వరలో జెనీవాకు తిరిగి రాగలరనేది ప్రస్తుతం వియత్‌నామ్‌లో యుద్ధవిరమణకు సైనిక నిపుణుల మధ్య సాగే చర్చలపైన, తదితర అంశాలపైన ఆధారపడి వుంటుంది.

ఇండో - చైనాలో యుద్ధ విరమణ సమస్యలు

నిపుణుల నియామకానికి కమ్యూనిస్టుల సమ్మతి

జెనీవా, జూన్ 25—ఇండో - చైనాలో యుద్ధవిరమణ సంధి కంట్రోల్ సమస్యలలో ముఖ్యమైన వాటిని పరిశీలించి పరిష్కారమార్గాల నన్వేషించే నిమిత్తం ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలనే ఫ్రాన్సు సూచనను రష్యా, చైనాలు ఆమోదించినట్లు సమావేశ వర్గాలవారు నేడు అన్నారు.

నిపుణుల సంఘాన్ని నియమించడానికి ముందు ఉభయపక్షాలు యుద్ధవిరమణ సంధి కంట్రోల్‌కు సంబంధించిన భిన్న ప్రతిపాదనలను పరిశీలించే నిమిత్తం తొమ్మిది రాజ్యాల ప్రతినిధివర్గాల నాయకులు సమావేశం కావాలని సోవియట్ ఉప విదేశాంగ మంత్రి మిస్టర్ వి. వి. కుజ్నెత్సోవ్ నేడు జరిగిన 18 వ రహస్య సమావేశంలో పేర్కొన్నాడు.

యుద్ధవిరమణ సంధి కంట్రోల్ సమస్యపై చర్చలు ఎనిమిది వారాల క్రితం ప్రారంభమైనప్పటినుంచీ ప్రతిష్టంభన కొనసాగుతూవుంది

నిపుణుల సంఘం ఏర్పాటుకు ఫ్రాన్సు చేసిన ప్రతిపాదనపై ముఖాముఖీ చర్చలు జరపడానికి, ఈ సంఘం విషయంలో రష్యా అభిప్రాయాలు తెలుసుకొనడానికి సమావేశం మంగళవారం వరకు వాయిదా వేయబడింది.

నిపుణుల సంఘం ఏర్పాటుచెయ్యబడితే యుద్ధ విరమణ సంధి పర్యవేక్షక సంఘం విధులను, ఉభయ ప్రతినిధి వర్గాలతోను యుద్ధ విరమణ శ్రేణుల పర్యవేక్షణకు నియమించేటందుకు జట్టుల బాధ్యతలను పరిశీలిస్తుంది. ఈ జట్టులకూ, పర్యవేక్షక సంఘానికీ మధ్య వుండగల సంబంధాలను గురించి కూడా [illegible]శీలిస్తుంది అయితే సంఘంలో [illegible]లకు సభ్యత్వం వుండాలనేది, ఆ సంఘాని[illegible] రాజ్యాలకు మధ్య గల సంబంధాలను నిర్ణయించే బాధ్యత తొమ్మిది రాజ్యాల సమావేశానిదే.

అమెరికన్ సెనెటర్ విమర్శ

వాషింగ్టన్, జూన్ 24—[illegible] ప్రాచ్యంతో కూడా [illegible] ప్రధాని ముష్యూరి మెండేస్ ఫ్రాన్స్, చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై [illegible] సెనెటర్ విలియం [illegible] అన్నాడు.

"కమీనంలో టోన్కిన్ డెల్టాను [illegible] పూర్తిగా వియత్‌మిన్‌లకు యిచ్చివేస్తే [illegible] చైనా పట్టుపట్టగలదు ఆసియాలో [illegible] విజం ఘనవిజయాన్ని సాధించిందనే [illegible]వచ్చు. వియత్‌నామ్ పరిష్కారం ఎలా వున్నా, మిగిలిన భాగం కూడా సులభంగా పడిపోవచ్చు."

చైనా ప్రధాని చౌ ఎన్-లై

గ్వాటిమాలా ఫిర్యాదుపై చర్య తీసుకోడానికి భద్రతాసంఘం నిరాకరణ

న్యూయార్క్, జూన్ 25—

తన భూభాగంపై దురాక్రమణ జరుగుతున్నట్టు గ్వాటిమాలా చేసిన ఫిర్యాదుపై తాను ఇంతకుముందు తీసుకున్నదానికి మించి చర్య తీసుకోడానికి నేటిరాత్రి మిత్రరాజ్యసమితి భద్రతాసంఘం నిరాకరించింది.

తమ రాజధానీ నగరంపై తిరుగుబాటుదార్ల విమానాలు బాంబులువేసి, మరతుపాకులను ప్రయోగిస్తున్నట్టు గ్వాటిమాలన్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి ఒక వైపున ప్రకటిస్తూవుండగా, దాదాపు అదే సమయంలో భద్రతాసంఘం పై విధంగా నిరాకరించింది నేటిరాత్రి భద్రతాసంఘంలో గ్వాటిమాలా ఫిర్యాదుతోకూడిన ఎజెండాను ఆమోదించరాదనే అమెరికా ప్రతిపాదనకు అనుకూలంగా అయిదు వోట్లు, వ్యతిరేకంగా నాలుగు వోట్లు వచ్చాయి. రెండు రాజ్యాలు తాటస్థ్యం వహించాయి.

గ్వాటిమాలా సమస్య, అక్కడకు వెళ్ళి అప్పటి పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ఒక దరియాప్తు సంఘాన్ని నియమించిన అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు విడిచిపెట్టజాలని వాదించిన అమెరికాకు నేటి వోటింగ్ ఫలితం ఒక ఘన విజయంగా భావించబడుతున్నది

అమెరికా ప్రతిపాదనను టర్కీ, బ్రెజిల్, కొలంబియా, నేషనలిస్టు చైనాలు బలపరిచాయి. బ్రిటన్, ఫ్రాన్సులు తాటస్థ్యంవహించాయి

గ్వాటిమాలా ఫిర్యాదుతోకూడిన ఎజెండాను ఆమోదించరాదనే అమెరికన్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా డెన్మార్క్, న్యూజిలెండ్, సోవియెట్ యూనియన్, లెబనాన్‌లు నాలుగు వోటువేశాయి.

గ్వాటిమాలాలో అమెరికన్ రాజ్యాల దరియాప్తు సంఘం ప్రవేశానికి అనుమతి నిరాకరణ

వాషింగ్టన్, జూన్ 25—తమ ఫిర్యాదును గురించి పరిశీలించే నిమిత్తం అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభ శాంతిసంఘం పంపదలచిన దరియాప్తు సంఘం తమ దేశంలో ప్రవేశించడానికి తమ ప్రభుత్వం అనుమతిని నిరాకరించినట్టు ఒక గ్వాటిమాలా రాయబారి కార్యాలయ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించాడు.

తమ ఫిర్యాదు ప్రస్తుతం భద్రతా సంఘం విచారణలో వున్నందున ఇప్పుడు శాంతిసంఘం జోక్యానికి తాను అనుమతించజాలనని తమ ప్రభుత్వం అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభకు తెలియ పరచినట్టు ఇతడు వివరించాడు.

గ్వాటిమాలాపై తిరిగి విమాన దాడి

గ్వాటిమాలా నగరంపై తిరుగుబాటుదార్ల విమానాలు దాడులు జరుపుతున్నవని ప్రతికా విలేకరులకు తెల్పుతూ నేటి రాత్రి తాను తమ విదేశాంగ మంత్రికి టెలిఫోన్ చేసిన సమయంలో తమ రాజధానిపై బాంబులు వేయబడుతున్నవని ఇతడు పేర్కొన్నాడు కూడా.

నేటి రాత్రి గ్వాటిమాలా నగర మధ్య భాగంలో 100 బాంబులు వేయబడ్డాయనీ, తత్ఫలితంగా ఒక చర్చి, ఒక పేట ధ్వంసమైపోయాయనీ ఇతడు తెలియజేశాడు.

స్విట్జర్లెండ్‌కు గ్వాటిమాలా విజ్ఞప్తి

జెనీవా, జూన్ 25—తిరుగుబాటుదార్ల విమాన దాడుల ఫలితంగా తమ దేశంలో జరుగుతున్న రక్తపాతాన్ని నివారించడంలో తోడ్పడవలసిందిగా గ్వాటిమాలా ప్రభుత్వం నేడు స్విస్ ఫెడరల్ కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేసింది.

పై విధంగా విజ్ఞప్తి చేస్తూ తమ ప్రభుత్వం పంపిన టెలిగ్రామ్‌ను బెర్నీలోని స్విస్ ఫెడరల్ అధికారులకు తాను పంపించినట్టు గ్వాటిమాలన్ కాన్సలేట్-జనరల్ నేడిక్కడ ప్రకటించింది.

[illegible] గ్వాటిమాలానగరంలోని సివిలియన్ [illegible] తిరుగుబాటుదార్ల విమానాలు పెద్ద [illegible] వేసినవనీ, అవి గొలాన్, [illegible]లోని పౌరులపై కూడా [illegible] ప్రయోగించినవనీ. తిరుగుబాటుదార్ల విమానాలు హోండురాస్ సరిహద్దులోని ప్రభుత్వ విమానాశ్రయాలనుంచి, అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ విమానాశ్రయాలనుంచి, నికరాగ్వాలోని విమానాశ్రయాలనుంచి బయలుదేరి వస్తున్నవనీ ఈ విజ్ఞప్తిలో పేర్కొనబడింది.

యుద్ధానికి స్వస్తి చెప్పడానికి కృషి

సమితిలోని తన ప్రతినిధికి రష్యా లేఖ

లండన్, జూన్ 25— యుద్ధానికి స్వస్తి చెప్పించే నిమిత్తం జూన్ 20వ తేదీని భద్రతా సంఘం చేసిన నిర్ణయం అమలుజరిగేట్టు చేయడానికి అవసరమైన చర్యలన్నింటిని భద్రతా సంఘంలోని తన ప్రతినిధి తీసుకొనగలదని సోవియెట్ విదేశాంగ మంత్రి మిస్టర్ మొలటాఫ్ గ్వాటిమాలా ప్రభుత్వానికి తెలియపరచినట్టు నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

భద్రతాసంఘ తీర్మానం అమలుజరపబడడం లేదని జూన్ 24 వ తేదీని గ్వాటిమాలా విదేశాంగమంత్రి మిస్టర్ మొలటాఫ్‌కు ఒక టెలిగ్రాంద్వారా తెలియపరచడాడు. దానికి మిస్టర్ మొలటాఫ్ సమాధానమిస్తూ ఆ తీర్మానాన్ని అమలుజరిపించడానికి అవసరమైన చర్యలనన్నిటిని తీసుకోవలసిందిగా భద్రతా సంఘంలోని తమ ప్రతినిధిని ఆదేశిస్తూ ఒక లేఖ పంపబడిందని విశదం చేశాడు.

"లిబరేషన్ రేడియో" ప్రకటన

గ్వాటిమాలా సిటీ, జూన్ 25—నేడో, రేపో గ్వాటిమాలా నగరం పతనం తథ్యమని తిరుగుబాటుదార్ల "లిబరేషన్ రేడియో" నేడు ప్రకటించింది. నగరంలోని సైనిక స్థావరాలకు దూరంగా వుండవలసిందిగా పౌరులకు హెచ్చరిక చేసింది కూడా.

తమ సేనలు చికిమూలా, జకాపా, గొలాన్ నగరాలను పూర్తిగా ఆక్రమించుకున్నవనీ. ఇప్పుడు అవి రాజధాని గ్వాటిమాలా నగరంపైకి పురోగమిస్తున్నవనీ ఈ రేడియో పేర్కొన్నది.

విదేశీయుల జోక్యానికి స్వస్తి జరగాలని అర్జెంటీనా హెచ్చరిక

బ్యూనాస్ ఎర్స్, జూన్ 25-గ్వాటిమాలా యుద్ధానికి సంబంధించిన వార్తలను యథేచ్ఛగా, పూర్తిగా ప్రచురించవలసిందిగా అర్జెంటీనా ప్రెసిడెంట్ పెరాన్ నిన్న స్థానిక పత్రికలను కోరాడు.

ఆ వెనువెంటనే, గ్వాటిమాలాలో విదేశీయుల జోక్యాన్ని అప్పటి అమెరికన్ యునైటెడ్ ఫ్రూట్ కంపెనీ ప్రేరేపించినట్టు నిందారోపణ చేస్తూ విద్యార్థులు చేసిన ఒక ప్రకటనను ప్రెసిడెంట్ ప్రచురణ కార్యాలయం ప్రకటించింది.

గ్వాటిమాలాలో శాంతి పునస్థాపనకు తగు చర్యలు తీసుకొనే నిమిత్తం అఖిల అమెరికన్ రాజ్యాల మహాసభ సమావేశాన్ని ఏర్పాటు చేయించడానికి నిన్న అర్జెంటీనా కాంగ్రెస్ పెద్ద మెజారిటీ వోట్లతో నిర్ణయించింది.

సమితి కార్యాలయంవద్ద ప్రదర్శనం

న్యూయార్క్, జూన్ 25—న్యూయార్క్ శాంతిసంఘం ఆధ్వర్యంక్రింద నిన్న వందలాది మంది ప్రదర్శకులు మిత్రరాజ్యసమితి సైనిక ప్రధాన కార్యాలయం వెలుపల చేరి ప్రదర్శనం జరిపి గ్వాటిమాలాలో రక్తపాతానికి స్వస్తి చెప్పవలసిందిగా సమితిని కోరుతూ నినాదాలు చేశారు

కేప్‌టౌన్‌లోని ఇండియా హైకమిషనర్ కార్యాలయం

జులైనుంచి మూసివేయడానికి ఢిల్లీ సమ్మతి

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయంనుంచి) న్యూఢిల్లీ, జూన్ 25—

దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయాన్ని జులై ఒకటవ తేదీనుంచి మూసివేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

కేప్‌టౌన్‌లోని ఇండియా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించుకోవడం మంచిదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి లోగడ తెలియజేసింది.

గత రెండేండ్లుగా ఈ రెండు దేశాలకు మైత్రి చిహ్నంగా వున్న ఈ కొద్ది ఏర్పాటును కూడా తొలగించాలని దక్షిణాఫ్రికా చెప్పినందున ఇండియా ప్రభుత్వానికి గత్యంతరం లేక అంగీకరించ వలసి వచ్చింది

ఈ విషయాలను వివరిస్తూ ఇండియా ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది. ఇకమీదట దక్షిణాఫ్రికా, ఇండియాలకు సంబంధించిన సమస్యలు ప్రభుత్వపు స్థాయిలోకాని, లండన్‌లో ఈ రెండు దేశాల హైకమిషనర్ల ద్వారాగాని చర్చించబడగలవని ఆ ప్రకటనలో వెల్లడించింది.

విదేశ వ్యవహారాల శాఖ చేసిన ఆ ప్రకటనలో ఇంకా క్రింది వివరాలు కలవు:

మాలపల్లి బిల్లును దక్షిణాఫ్రికా పార్లమెంటు ఆమోదించిన పిమ్మట 1946 మే లో దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనర్‌ను సంప్రతింపుల నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఢిల్లీకి పిలిపించింది. బిల్లు వాయిదా వేయవలసిందని ఇండియా పదే పదే కోరినప్పటికీ దక్షిణాఫ్రికా సరకు చెయ్యలేదు పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టగానే దక్షిణాఫ్రికాతో వాణిజ్య ఒడంబడికను రద్దు చెయ్యబోతున్నామని ఇండియా నోటీసు యిచ్చింది. దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనర్‌ను కూడా పిలిపించి వేసింది. ముమ్ముందు పరిస్థితులు బాగుపడవచ్చుననే ఆశాభావం తో ఇండియా హైకమిషనర్ కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయించక ఒక జూనియర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వుంచింది.

ఇప్పుడు ఈ జూనియర్ ఆఫీసర్‌ను కూడా వుంచ నవసరం లేదని, కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయించాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వం సూచించింది. ఇండియా, దక్షిణాఫ్రికాల కొద్దిపాటి రాజకీయ సంబంధం కూడా తొలగించాలని దక్షిణాఫ్రికాయే కోరినప్పుడు ఇండియా అందుకు విచారంతోనైనా అంగీకరించక తప్పలేదు, అందుచేత జులై ఒకటవ తేదీనుంచి దక్షిణాఫ్రికాలోని తమ హైకమిషనర్ కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయాలనే సూచనను దక్షిణాఫ్రికా ప్రభుత్వం గత మే 27 వ తేదీన ఒక "నోట్" ద్వారా చేసింది, లండన్‌లోని తమ హైకమిషనర్‌కు దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఆ "నోట్" పంపగా ఆయన అక్కడి (లండన్) ఇండియా తాత్కాలిక హైకమిషనర్‌కు దానిని అందజేశారు.

"మిత్రరాజ్యసమితి సిద్ధాంతాలకు విరుద్ధం"

దక్షిణాఫ్రికా ప్రభుత్వం కోరికపై తాము దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయడానికి నిశ్చయించినట్లు విశదం చేస్తూ ఇండియా ప్రభుత్వం పంపిన 'నోట్'లో ఇలా పేర్కొనబడింది;

"1938 వాణిజ్య ఒడంబడికను రద్దు చేసి దక్షిణాఫ్రికాలోని ఇండియా హైకమిషనర్‌ను సంప్రతింపుల నిమిత్తం ఢిల్లీకి ఇండియా ప్రభుత్వం పిలిపించడానికి గల కారణాలు దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి సువిదితమే. మాలపల్లి బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టబోతున్నామని 1946 ఫిబ్రవరి 21 వ తేదీని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటించింది. నేటాల్‌లో ఏవో కొద్ది ప్రదేశాలు తప్పితే తక్కిన చోట్ల భారతీయులకు ఆస్తులు వుండకూడదని ఆ బిల్లు పేర్కొన్నది. అది 1926లో కలపెట్టబడి కేప్‌టౌన్ ఒడంబడిక మూలంగా ఉపసంహరించబడిన జాతి ప్రాంతాల బిల్లు కంటె తీవ్రమైనది.

1947లో ఇండియా ప్రధానికి, అప్పటి దక్షిణాఫ్రికా ప్రధాని ఫీల్డ్ మార్షల్ స్మట్స్‌కు ఉత్తరప్రత్యుత్తరాలు జరిగినవి. దక్షిణాఫ్రికాకు ఇండియా తమ హైకమిషనర్‌ను తిరిగి పంపకపోవడానికి గల కారణాలను ఇండియా ప్రధాని స్పష్టం చేశారు.

అప్పటినుంచి దక్షిణాఫ్రికాలో భారతీయుల పరిస్థితి మరింత అధ్వాన్నమౌతూ వచ్చింది. మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాలను కూడా సరకుచెయ్యక భారతీయులపై ప్రభుత్వం కత్తికట్టింది.

1946 నుండి ఇండియా, దక్షిణాఫ్రికాల రాజకీయ సంబంధం నామమాత్రంగా వుంది దీనిని కూడా తొలగించాలని—తమ దేశంలోని ఇండియా హైకమిషనర్ కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయాలని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఇప్పుడు కోరినందువల్ల ఇండియా ప్రభుత్వం అందుకు సమ్మతించక తప్పడం లేదు.

1954 జులై ఒకటవతేదీనుంచి ఆ కార్యాలయాన్ని పూర్తిగా మూసివేయడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది. ఆ కార్యాలయానికి సంబంధించిన ఆస్తిపాస్తుల పూర్తి పరిష్కారానికి మరికొంతకాలం పట్టవచ్చు. ఇండియా ప్రతినిధి ఆ కార్యభారాన్ని నిర్వహించడంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం పూర్తిగా సహకరించగలదని ఆశిస్తున్నాము. ఆగస్టు మొదటివారానికి ఆయన తన పనులన్నీ పూర్తిచేసుకొని ఇండియాకు తిరిగి రాగలడని ఆశిస్తున్నాము.

ఇకముందు ఇండియా, దక్షిణాఫ్రికాలకు సంబంధించిన విషయాలను తిన్నగాప్రభుత్వాం ద్వారాకాని, లండన్‌లోని తమ హైకమిషనర్ల ద్వారాకాని పరిష్కరించడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతిస్తున్నది."

దక్షిణాఫ్రికా ప్రభుత్వం ప్రకటన

ప్రిటోరియా, జూన్ 25—జులై ఒకటవ తేదీనుంచి దక్షిణాఫ్రికాలోని తమ ప్రతినిధిని ఉపసంహరించుకోడానికి ఇండియా ప్రభుత్వం సమ్మతించినట్లు విదేశ వ్యవహారాలశాఖ ప్రకటించింది.

ఇండియా, దక్షిణాఫ్రికాలకు సంబంధించిన విషయాలు ఇకముందు కూడా ప్రభుత్వ స్థాయిలోకాని, లండన్‌లోని ఉభయ దేశాల హైకమిషనర్లద్వారాకాని చర్చించబడుతవని కూడా ప్రభుత్వం విశదపరచింది.

గ్వాటిమాలా సరిహద్దులో తీవ్రయుద్ధం

గ్వాటిమాలా సిటీ, జూన్ 25—కల్నల్ కార్లాస్ ఆర్మాస్ నాయకత్వం క్రింద హోండురాస్‌తో సరిహద్దులోని పర్వత ప్రాంతంలో వున్న తిరుగుబాటుదారులను గ్వాటిమాలా ప్రభుత్వ సేనలు ఎదిరించి తీవ్రంగా పోరాడుతున్నట్లు నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించబడింది.

పూర్తి విజయాన్ని సాధించడానికి ప్రభుత్వ సేనలు కంకణం కట్టుకున్నవని ఈ ప్రకటనలో వివరించబడింది.

తిరుగుబాటు సేనలు మొట్టమొదట ప్రవేశించి ఆక్రమించుకున్న రేవుపట్టణం ప్యూర్టో బారియోస్‌నుంచి, తీరానికి 60 మైళ్ళదూరంలో వున్న గొలాన్ నగరంనుంచి, తిరుగుబాటుదార్లు ఆక్రమించుకున్న మరొక పట్టణం మోరాలిస్‌నుంచి తిరుగుబాటు దళాలు తరిమివేయబడి అవి ప్రభుత్వ సేనలచే పునరాక్రమించుకోబడినట్లు ఇంతకు ముందు చేయబడిన వేరొక ప్రకటనలో పేర్కొనబడింది.

తదుపరి చేయబడిన మరొక ప్రకటనలో ఇక్కడకు 60 మైళ్ళ దూరంలో వున్న చికిమూలా ప్రాంతంలో విమానదాడులు తరచు జరుగుతున్నవనీ, ప్రభుత్వ విమానాలు తిరుగుబాటుదార్ల సప్లయి మార్గాలను బాంబు చేసినవనీ చికిమూలా పట్టణంపై నిన్న తిరుగుబాటుదార్ల విమానాలు 20 నిమిషాలసేపు బాంబులువేసి, మరతుపాకులను ప్రయోగించినవనీ వివరించబడింది.

దండయాత్రపరుల విమానాలు పౌరగృహాలపై బాంబులు వేస్తున్నవనీ, ప్రజలపై మరతుపాకులను ప్రయోగిస్తున్నవనీ తాజా వార్తలు తెల్పుతున్నవి.

చట్టసమ్మతమైన ప్రెసిడెంట్ జాకోబో ఆర్బెంజ్ ప్రభుత్వాన్ని బలపరుస్తూ తిరుగుబాటుదార్లను పారద్రోలవలసిందిగా ప్రజలకు-ముఖ్యంగా రైతులకు గ్వాటిమాలా రేడియో ద్వారా పదేపదే విజ్ఞప్తిచేయబడుతున్నది.

క్రీడాలోకం

ఆంధ్రదేశంలో ఆటల పోటీలు

రాష్ట్రస్థాయిలో నిర్వహించడంపై ఒలింపిక్ అసోసియేషన్ హెచ్చరిక

విజయవాడ, జూన్ 26—ఆంధ్ర దేశంలోని కొన్ని క్రీడా సంఘాలు రాష్ట్ర సంఘాల అనుమతికాని, ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ సమ్మతికాని లేకుండా రాష్ట్రస్థాయిలో ఆటల పోటీలు నిర్వహించడం అక్రమమని ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి శ్రీ జి యస్. ఆర్. మూర్తిగారు ఒక ప్రకటన ద్వారా హెచ్చరిస్తున్నారు.

క్రీడోత్సవాల నిర్వాహకులు రాష్ట్రస్థాయిలో వాటిని నడపడానికి ముందుగానే ఆయా రాష్ట్ర క్రీడా సంఘాల అనుమతి విధిగా పొందవలెనని, ఈ సందర్భంలో ఏమైన అనుమానాలు వుంటే ఆంధ్ర ఒలింపిక్ అసోసియేషన్ ద్వారా దరఖాస్తులు పంపుకోవచ్చునని ఆయన తెలియజేశారు. ఇందుకు విరుద్ధంగా ప్రవర్తించే క్లబ్బులు, చిన్న క్రీడా సంఘాలు అధికార పోటీలలో ప్రాతినిధ్యం పోగొట్టుకొనగలవని ఇదే సందర్భంలో హెచ్చరించారు కూడా.

హైదరాబాద్ బాడ్మింటన్ పోటీలు

రామకృష్ణ, వెంకటేశ్వరరావు గారల విజయం

హైదరాబాద్, జూన్ 22—అబిడ్స్‌లోని [illegible] గ్రౌండ్స్‌లో జరిగిన ఐ.ఓ.టి.టి. బాడ్మింటన్ టోర్నమెంటు జంటపోటీల ఫైనల్సులో ప్రముఖ ఆటగాండ్రు, మహమ్మద్ ఫైజ్ లోని వారు అయిన దస్తగిరి, అలీ మహమ్మదులను, ఆర్ ఆర్. సి. ప్రతినిధులు శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ రామకృష్ణారావుగారలు 14-29, 29-21, 29-26 పాయింట్లతో ఓడించారు.

పాక్, సర్వీసెస్ క్రికెట్ పోటీ 'డ్రా'

కాటిరిక్ (యార్క్‌షైర్), జూన్ 26— మూడు రోజులుగా ఇక్కడ పాకిస్తాన్, కంబైన్డ్ సర్వీసెస్ జట్టులకు జరిగిన క్రికెట్ పోటీ నేడు 'డ్రా'గా అంతమైంది. స్కోరు వివరాలివి:

పాకిస్తాన్: మొదటి ఇన్నింగ్స్-387.

కంబైన్డ్ సర్వీసెస్: మొదటి ఇన్నింగ్స్ ఆరు వికెట్లకు 'డిక్లేర్' చేయగా 319.

పాకిస్తాన్: రెండవ ఇన్నింగ్స్-ఆరు వికెట్లకు 'డిక్లేర్' చేయగా 232 (హనీఫ్ మహమ్మద్ 70; సెయిన్బరీ 37 పరుగులకు నాలుగు వికెట్లు).

కంబైన్డ్ సర్వీసెస్: రెండవ ఇన్నింగ్స్ రెండు వికెట్లకు 78 పరుగులు.

ప్రభాకర్ హరికన్ లాంతర్లు



ప్రభాకర్ హరికన్ లాంతర్లు అందమైనవి మీకు అందుబాటైన ధరలు కలవి.

చేసినవి: ఓగల్ గ్లాస్ వర్క్సు లిమిటెడ్
ఓగల్ వాడి, డిస్ట్రిక్టు నార్తు సతారా (బొంబాయి స్టేట్)

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
30-6-54 64 పేజీలు వెల. 4 అ.
ఇందులో

నవోదయం (గేయం)
జీవితం (జర్మన్ కథ) డాక్టర్ వి. ఎస్. శర్మ
మామిడిపండు (కథ) —శ్రీ ప్రసాద్
ఆహుతి (కథ) —శ్రీ కేతినీడి నరసింహారావు
మీ భాగ్యం —(సాముద్రికం)
భూమి —సీరియల్.
సంభాషణ, అరటి వడలు —(ప్రమదావనం)
పేరమ్మ దావా—(బాలప్రభ)
శ్రీ పాలంకి వెంకటరామచంద్రమూర్తి
భారత చిత్రాలు పూర్వ ప్రాభవాన్ని నిలబెట్టాలి
—(చిత్రప్రభ) శ్రీమతి అజూరి
యింకా
గొలుసుకట్టు, పల్లె పాటలు, బొమ్మల కథ, పిల్లల నవల, గేయ కథ, గేయం, వర్ణ చిత్రాలు, చిత్రాలు, ఫొటోలు వగైరా.

రైల్వే సర్వీస్ కమీషన్ కలకత్తా

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు నెం.23

దిగువ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఈస్టరన్ రైల్వే

తరగతి 1: కుర్దారోడ్, యూరోపియన్ ప్రైమరీ స్కూలులో అసిస్టెంట్ మిస్ట్రెస్ పర్మనెంట్ ఉద్యోగం.

జీతం స్కేలు: రు. 68-4-120 ఇ.బి.-5-170 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు. అర్హులైన వారికి స్కేలులో ప్రారంభ జీతం నెలకు రు 120/- యివ్వబడును. వయస్సు: 1-7-54 నాటికి, 21, మరియు 40 సం. ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. కనీస యోగ్యతలు: (ఏ) మెట్రిక్యులేషన్‌గాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసు కావలెను. (బి) ప్రైమరీ గ్రేడ్ ట్రెయిండు. సంగీతం నేర్పడానికి అర్హతగల వారికి ప్రాముఖ్య మివ్వబడును.

తరగతి 2: కుర్దారోడ్, హైస్కూలులో అసిస్టెంటు టీచర్ (ఆడ్లు) పర్మనెంటు ఉద్యోగము. నిమ్న తరగతులకు రిజర్వుచేయబడింది. ఆ కులంలో తగిన అభ్యర్థి లభించకపోతే, ఇతరులు ఆలోచింపబడుదురు. జీతం స్కేలు: రు 68-4-120 ఇ బి - 5-170 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు తగిన అభ్యర్థులకు స్కేలులో ప్రారంభ జీతం నెలకు రు. 100/-ల వంతున మొదలు పెట్టబడును. వయస్సు: 1-7-54 నాటికి 18 మరియు 35 సం. ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. కనీస అర్హతలు: (ఏ) మెట్రిక్యులేషన్‌గాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసు కావలెను. (బి) ఆడ్లులో డిప్లమో (సి) ఒరియా భాష బాగా తెలిసివుండవలెను అనుభవం గల ఆడ్లు టీచర్లకు ప్రాముఖ్యమివ్వబడును.

తరగతి 3: జాజా, ఒండాల్, ధన్‌బాద్, జమాల్‌పూర్, అసన్‌సాల్‌లో ఒక్కొక్కరు వంతున ఆంగ్లో ఇండియన్ ప్రైమరీ స్కూళ్లలో అసిస్టెంట్ మిస్ట్రెస్సుల అయిదు పర్మనెంట్ ఉద్యోగాలు. నిమ్న తరగతులకు ఒక ఉద్యోగం రిజర్వు చేయబడింది. జీతం స్కేలు; రు. 68-4-120 - ఇ బి - 5-170 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు. తగిన అభ్యర్థులకు స్కేలులో ప్రారంభ జీతం నెలకు రు. 100/-ల వంతున మొదలు పెట్టబడును. వయస్సు: 1-7-54 నాటికి, 18 మరియు 35 సం. ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. కనీస యోగ్యతలు; (ఏ) మెట్రిక్యులేషన్‌గాని, సీనియర్ కేంబ్రిడ్జిగాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసు కావలెను. (బి) ప్రైమరీ స్కూల్ టీచర్ ట్రెయినింగ్ సర్టిఫికేట్ (సి) ఇంగ్లీషు ద్వారా ప్రైమరీ తరగతులకు బోధన చేయగలిగి వుండవలెను.

తరగతి 4: జమాల్‌పూర్, ఆంగ్లో ఇండియన్ ప్రైమరీ పగటిపూట స్కూలుకు అసిస్టెంట్ మిస్ట్రెస్సుల రెండు ఉద్యోగాలు. జీతం స్కేలు: రు. 68-4-120 - ఇ బి - 5-170 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు తగిన అభ్యర్థులకు స్కేలులో ప్రారంభ జీతం నెలకు 170/-ల నుంచి మొదలు పెట్టబడును. వయస్సు: 1-7-54 నాటికి, 18 మరియు 40 సం. ల మధ్య వయస్సు కలిగివుండవలెను. కనీస యోగ్యతలు: (ఏ) మెట్రిక్యులేషన్‌గాని, సీనియర్ కేంబ్రిడ్జిగాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసు కావలెను. (బి) జూనియర్ స్కూల్ టీచర్ ట్రెయినింగ్ సర్టిఫికేటు, కిండర్ గార్డెన్ ట్రెయినింగు అయిన వారికి ప్రాముఖ్య మివ్వబడును.

తరగతి 5: ఖర్గపూర్ గరల్సు హైస్కూలులో ఒక అసిస్టెంటు మిస్ట్రెస్ (హిందీ) పర్మనెంటు ఉద్యోగము. జీతం స్కేలు: రు. 68-4-120 ఇ బి - 5-170 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు. వయస్సు: 1-7-54 నాటికి 40 సం. ల లోపు వయస్సు కలిగివుండవలెను. కనీస యోగ్యతలు: (ఏ) మెట్రిక్యులేషన్‌గాని, దానికి సమానమైన పరీక్షగాని ప్యాసు కావలెను (బి) సి. టి లేదా వి. ఎం లేదా సీనియర్ ట్రెయినింగ్ (సి) బోధనలో 2 సం. ల అనుభవము. అభ్యర్థులు హిందీ, లెక్కలు, హిస్టరీ, జాగ్రఫీ, ఆరోగ్యం ప్రయిమరీ తరగతులకు బోధింపగలిగి వుండవలెను. ఆటలు, గైడింగ్, సంగీతం, కుట్టుపని, సూది పనులలో అభిరుచి గల వారికి ప్రాముఖ్య మివ్వబడును.

తరగతి 6: బిలాస్‌పూర్, మిడిల్ స్కూలులో ఒక అసిస్టెంట్ టీచర్ టెంపరరీ ఉద్యోగము. జీతం స్కేలు: రు. 100-5-150-8-190 ఇ బి-10-250 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు, వయస్సు 1-7-54 నాటికి 30 సం. ల వయస్సు మించి వుండగూడదు. కనీస యోగ్యతలు: (ఏ) బి ఎస్ సి. (బి) జే. ఏ. వి., ఎస్. ఏ. వి బి టి లేదా వాటికి సమానమైనది (సి) బోధనలో రెండు సంవత్సరాల అనుభవ ముండి, సైన్సు, లెక్కలు నేర్పగలిగి వుండవలెను. (డి) ఆటలు, స్కౌటింగులో సమర్థత కలిగి వుండవలెను.

తరగతి 7: జమాల్‌పూర్ నం. 2 మిడిల్‌స్కూలులో, ఒక నాన్ - లాంగ్వేజి టీచరు పర్మనెంట్ ఉద్యోగము. జీతం స్కేలు: రు. 100-5-150-8-190 ఇ బి - 10-250 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు, వయస్సు; 1-7-54 నాటికి 18 మరియు 35 సం. ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. కనీస యోగ్యతలు: (ఏ) బి ఎస్ సి. ప్యాసు కావలెను. (బి) టీచర్ ట్రెయినింగ్ డిగ్రీగాని, దానికి సమానమైనదిగాని, రికగ్నైజు కాబడిన స్కూలులో బోధనయందు అయిదు సంవత్సరాల అనుభవముగాని కలిగి వుండవలెను. (సి) మెట్రిక్యులేషను హిందీలో ప్యాసై, సబ్జెక్టులు హిందీలో బోధింపగలిగి వుండవలెను (డి) ఆటలు మొదలైన వాటిలో అభిరుచి వున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.

తరగతి 8: మొగల్‌సారై హెచ్. ఎస్ స్కూలులో ఒక లైబ్రేరియన్ పర్మనెంట్ ఉద్యోగము. జీతం స్కేలు; రు. 68-4-120-ఇ బి-5-170. మరియు రూల్సుప్రకారం అలవెన్సులు. వయస్సు 1-7-54 నాటికి 18 మరియు 40 సం. ల మధ్య వయస్సు కలిగి వుండవలెను. కనీస యోగ్యతలు: (ఏ) లైబ్రేరియన్‌షిప్‌లో డిప్లమోతో అండర్ గ్రాడ్యుయేట్ (బి) క్యాటలాగు తయారు చేయడంలో అనుభవము. లోగడ అనుభవమున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.

5, 6, 8 తరగతుల అభ్యర్థులు, నియామకమైన తరువాత, నివాస వసతికి తామే స్వంత ఏర్పాట్లు చేసుకొనవలెను.

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్సు

తరగతి 9: ముగ్గురు అసిస్టెంట్ కెమిస్టుల ఉద్యోగాలు. ఒక్కొక్క ఖాళీ నిమ్న తరగతులకు, ఆనాది జాతులకు రిజర్వు చేయబడింది. ఈ ఉద్యోగాలు తాత్కాలికములు అయినా పర్మనెంటు కావచ్చును. జీతం స్కేలు: రు. 80-5-120-ఇ బి-8-200-10/2-220 మరియు రూల్సు ప్రకారం అలవెన్సులు. తగిన అభ్యర్థులకు స్కేలులో ప్రారంభ జీతం నెలకు రు 120/-ల నుండి మొదలు పెట్టబడును. వయస్సు; 1-7-54 నాటికి 25 సం. కు మించి యుండగూడదు గవర్నమెంటు ఉద్యోగుల విషయంలో 30 సం. లకు సడలింపబడును. కనీస యోగ్యతలు: కెమిస్ట్రీ లేదా మెటలర్జీ మెయిన్ సబ్జెక్టుగా బి. ఎస్ సి. ప్యాసు కావలెను. అనుభవము, పరిశోధనాశక్తి కలిగివున్న వారికి ప్రాముఖ్య మివ్వబడును.

2. పైన తెలిపిన గరిష్ఠ ప్రమాణం వయోపరిమితి దిగువ సందర్భములలో సడలింపబడును. (ఏ) నిమ్న తరగతులకు, ఆనాది జాతులకు 5 సం. లు (బి) పాకిస్తాన్ నుండి, జమ్మూకాశ్మీర్‌లో వియుక్తకాని ప్రాంతాలనుండి వచ్చి ఇండియాలో స్థిర నివాస మేర్పరచుకొన్న నిర్వాసులకు 40 సం. ల వరకు. అయితే అట్టివారు, తాము ఆయా ప్రాంతాల నుండి వచ్చిన నిర్వాసులమని ఒక మేజస్ట్రేటు నుండిగాని, గెజెటెడ్ ఆఫీసరు నుండిగాని, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజి నుండిగాని సర్టిఫికెట్టు దాఖలు చేయవలెను. (సి) యుద్ధం సర్వీసు అభ్యర్థుల విషయంలో వారి యుద్ధం సర్వీసు కాలపరిమితివరకు (బి) మరియు (సి) పేరాలలోని సందర్భములలో, దరఖాస్తులు ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ద్వారాగాని, గవర్నమెంటు డిపార్టుమెంటులో పనిచేస్తుంటే, డిపార్టుమెంటు ఉన్నతాధికారి ద్వారాగాని పంపబడిన దరఖాస్తుల విషయములోనే వయో పరిమితి సడలించబడును.

3. దరఖాస్తులు నిశ్చిత ఫారములో పంపవలెను ఫారములు స్వయంగా ఒకరూపాయ చెల్లించి (నిర్వాసులు, నిమ్న తరగతులు, ఆనాది జాతులు నాలుగు అణాలు మాత్రమే) ఇండియాలో ముఖ్యమైన రైల్వేస్టేషన్ల స్టేషన్ మాస్టర్లనుండి, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీల నుండి పొందవచ్చును దరఖాస్తులతో వయస్సు, అర్హతలు. ఆటలలో సమర్థత, లోగడ అనుభవము మున్నగు వాటి నిరూపణలు జతపరిచి పంపవలెను దరఖాస్తులు శెక్రటరీ, రైల్వే సర్వీస్ కమిషన్, క్లైవ్‌హౌస్ ఇన్‌స్టిట్యూట్, (సిల్గా) కలకత్తా-14 కు 29-7-54 లోగా అందునట్లుపంపవలెను.

కర్నూలులో ఇతర జిల్లాలకు చెందిన పోలీసు బలం

ప్రత్యేక భత్యం చెల్లించబడుతుందట

కర్నూలు, జూన్ 25 — గత అక్టోబరులో ఆంధ్రరాజధానికి తాత్కాలికంగా బదిలీ చేయబడ్డ పోలీసు కానిస్టేబుల్సుకు, హెడ్ కానిస్టేబుల్సుకు వరుసగా 8, 12 రూ॥ల చొప్పున ప్రత్యేక భత్యం ఇవ్వబడుతుంది. కర్నూలులో వారు డ్యూటీలో చేరినదగ్గరినుంచి భత్యం చెల్లించబడుతుంది.

నెల్లూరు, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాలనుంచి ఇక్కడికి 17 మంది హెడ్‌కానిస్టేబుల్సు, 80 మంది కానిస్టేబుల్సు బదిలీ చేయబడ్డారు కర్నూలులో సుశిక్షితులైన వారు తక్కువగా వుండడంవల్ల వారిక్కడికి బదిలీ చేయబడ్డారు.

ఇటీవల రిక్రూట్ చేయబడినవారు శిక్షణ పొందడం పూర్తయిన తర్వాత ఒక ఏడాదిలో వారు తిరిగి తమ ప్రదేశాలకు పంపింపబడుతారు.

ఇందువల్ల అదనంగా ఆరువేల రూపాయలను ఆంధ్ర ప్రభుత్వం ఖర్చు చేయవలసి వుంటుంది.

దిక్కులేని శవాల పరీక్షకు త్వరలో బిల్లు

హైదరాబాద్, జూన్ 24 —

దిక్కులేని శవాలను మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధన నిమిత్తం పరీక్ష, ఛేదనం మున్నగువాటి నిమిత్తం వుపయోగపడడానికి వీలుగా నిజాం ప్రభుత్వం వచ్చే ఆగస్టులో సెంబ్లీ సమావేశంలో ఒక బిల్లును ప్రతిపాదించనున్నది.

ఇంతవరకు అలాటి దిక్కులేని శవాలు అంత్యసంస్కారం నిమిత్తం ఆయా కులాల పెద్దలకు అప్పగించబడుతున్నాయి.

• • •

నిన్న నిజామాబాద్ కలెక్టర్‌ను కొట్టడానికి ప్రయత్నించిన జహెపీ అలీ అనే మాజీ సైనికుడు అరెస్టు చేయబడ్డాడు.

ఈ మాజీ సైనికుడు భూమికోసం దరఖాస్తు పెట్టుకున్నాడట. దరిఖాస్తును ఆ తాలూకా తహసీల్దారు పరిశీలనకు పంపానని కలెక్టర్ చెప్పగా, మాజీ సైనికుడు వెంటనే ఆ భూమి తనకు చెందేట్టు ఉత్తరువు జారీ చేయాలని పట్టుబట్టాడట. కలెక్టర్ ఎంతో నచ్చచెప్పినా ఆయన వినక కోపంతో పక్కనవున్న ఇంట్రోతును తీసివేసి కలెక్టర్‌ను కొట్టబోయాడట. కాని, యింతలో పోలీసులకు కబురుపంపగా, వారు వచ్చి, ఆయనను అరెస్టుచేశారు.



కాకినాడలో ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ దంపతులకు శ్రీ పళ్ళంరాజుగారు విందు చేసిన సందర్భంలో తీసిన ఫొటో. శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ తిరుమలరావు గారలు కూడా ఫొటోలో కలరు

చెరుకు పంటకు రైతులకు సొమ్ము చెల్లింపు పద్ధతులు

ఫ్యాక్టరీలపై షరతులు విధింపుకు ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రపత్రిక" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 25 —

రాష్ట్రంలోని పంచదార ఫ్యాక్టరీలకు చెరుకు సప్లయల ధరల చెల్లింపును, ఆ ధరలను ఎప్పుడు ఏ పద్ధతిని చెల్లించవలసిందీ వివరిస్తూ కొన్ని షరతులను విధించే అధికారాన్ని పొందడానికి ఆంధ్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

ఈ నిర్ణయానుసారం మద్రాసు పంచదార ఫ్యాక్టరీల కంట్రోల్ నిబంధనాలను సవరించడానికి ప్రభుత్వం పూనుకున్నది. ఆ సవరణ వివరాలు ఇవి:—

"మద్రాసు పంచదార ఫ్యాక్టరీల కంట్రోల్ చట్టం కింద మంజూరు చేయబడిన లేదా పునరుద్ధరింపబడిన ప్రతి లైసెన్సుదారు ఫ్యాక్టరీలకు సప్లయి కాగల చెరుకునకు ధరలు చెల్లింపులోను, ఆ ధరలు ఎప్పుడు ఏ విధంగా చెల్లించాలనే విషయంలోను సలహా సంఘంతో సంప్రతించిన మీదట ప్రభుత్వం విధించగల షరతులకు లోబడి వుండాలి."

వెనకబడిన జాతుల స్థితిగతుల దర్యాప్తు

ఆగస్టు 2 వ తేదీన ఆంధ్రరాష్ట్రానికి కమిషన్ రాక

కర్నూలు, జూన్ 25 — వెనకబడిన తరగతుల స్థితిగతుల పరిశీలక సంఘం వారు ఆగస్టు 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు ఆంధ్రరాష్ట్రంలో వుంటారని నేడు అధికార ప్రకటన జరిగింది. వారు ఆంధ్ర రాష్ట్రంలోని కొన్ని ప్రధాన కేంద్రాలను సందర్శించ దలచారని, మెమొరాండాలు సమర్పించ దలచిన సంస్థలను, వ్యక్తులను వెంటనే జులై 5 వ తేదీలోగానే ఢిల్లీలోని దాని కార్యాలయానికి (2, మాన్‌సింగ్ రోడ్, ఢిల్లీ) పంపించాలని ఈ ప్రకటనలో వివరణ జరిగింది. ఈ కమిషన్ వారు తమ పర్యటనలలో ఆయా తెగల జాతుల ప్రతినిధులను కలుసుకుంటారు కూడా

మంత్రి డాక్టర్ కట్జూ

కర్నూలు, జూన్ 25 — ఆంధ్రహైకోర్టును ప్రారంభోత్సవం చేయడానికి హోంమంత్రి డాక్టర్ కట్జూ జులై 4 వ తేదీన వాల్తేరుకు వచ్చినప్పుడు ఆంధ్రన్యాయమంత్రి శ్రీ విశ్వనాథంగారు ఆయనకు స్వాగతం చెబుతారు. గుంటూరులో హైకోర్టుకు 5 వ తేదీన ప్రారంభోత్సవం చేసిన తరువాత డాక్టర్ కట్జూ 6 వ తేదీ ఉదయం అమరావతి వెళ్ళి ఆ సాయంకాలానికి విజయవాడ చేరతారు. 7 వ తేదీన అనంతపురం వెళ్ళి, 8 వ తేదీకి కర్నూలు చేరతారు. విజయవాడ, అనంతపురం, కర్నూలు పట్టణాలలో స్థానిక బార్ అసోసియేషన్ సమావేశాలలో ఉపన్యసిస్తారు. కర్నూలులో మంత్రులను కలుసుకొని, సాయంకాలం బహిరంగసభలో పాల్గొని, రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

ఫ్రెంచి విమానంలో దొరికిన వస్తువులు

కస్టమ్స్ కార్యాలయానికి నివేదిక

కలకత్తా, జూన్ 24 — గత వారంలో ఫ్రెంచి రవాణా విమానంలో కస్టమ్స్ అధికారులు పట్టుకున్న వస్తువుల పరిశీలన పూర్తి అయింది.

ఫ్రెంచి మిలిటరీ ఆఫీసు ముద్రతో వున్న ఎయిరో-ఫిల్మ్స్, అమెరికా సైన్యం చిహ్నాలు గల బిళ్ళలు వీనిలో గలవని అధికారులు చెప్పారు.

ఈ సంగతి కస్టమ్స్ ప్రధాన కార్యాలయానికి నివేదించబడుతున్నది.

గమనిక

నిన్నటి "ఆంధ్రపత్రిక"లో చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లైను గురించి ప్రకటించబడ్డ వ్యాసాన్ని రచించింది. బి. బి. సి. వ్యాఖ్యాత ఆర్చర్ మాథర్స్ అని గ్రహించవలసిందిగా పాఠకులకు ప్రార్థన —ఎడిటర్.

గుంటూరు మెడికల్ కాలేజీ

మూడవ సంవత్సరం కోర్సుల ప్రారంభానికి ఉత్తరువు

కర్నూలు, జూన్ 25 — గుంటూరు మెడికల్ కాలేజీలో ఎం. బి. బి. యస్. మూడవ సంవత్సరం కోర్సును 1954 జులైనుంచి ప్రారంభించడానికి ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు జులై 6 వ తేదీన ఈ కోర్సులకు ప్రారంభోత్సవం చేస్తారు.

కర్నూలు, జూన్ 25 — కలంకారీ గుడ్డల అమ్మకంపై అమ్మకం పన్నును మినహాయిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటన చేసింది.

పార్టీ విశ్వాసం పొందాలని మైసూరు మంత్రివర్గానికి పండిట్ నెహ్రూ హితవు

బెంగుళూరు, జూన్ 25 —

మైసూరు రాష్ట్రంలోని రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించడానికి రాష్ట్ర మంత్రివర్గం కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ విశ్వాసాన్ని చూరగొనాలని కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ సూచించినట్టు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె హనుమంతయ్య, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హెచ్. కె. వీరణ్ణ గౌడగార్ల మధ్య విభేదాలు ఏర్పడిన కారణంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ ఇటీవల మైసూరుకువచ్చి, పరిస్థితిని పరిశీలించి, కాంగ్రెస్ అధ్యక్షునికి నివేదిక అందజేశారు.

ముఖ్యమంత్రికి, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి కాంగ్రెస్ అధ్యక్షుడు పంపిన రహస్య లేఖలో తను సూచించిన పద్ధతిని మంత్రివర్గం అనుసరించినమీదట ప్రదేశ్ కాంగ్రెస్ ఆందోళన కట్టిపెట్టాలని సూచించినట్టు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య, శ్రీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరణ్ణ గౌడగార్లకు పండిట్ నెహ్రూ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బల్వంత్‌రాయ్ మెహతా ద్వారా పంపిన లేఖలోని భాగాలు క్రింద పేర్కొన విధంగా వున్నట్టు తెలుస్తున్నది.

"ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్యపై చేసినఆరోపణలన్నీ అస్పష్టమైనవి. అవన్నీ, చాలవరకు ఒక రకం ప్రవర్తనపై చేసిన ఆరోపణలే. కొత్త ఆరోపణలకు సంబంధించినంతవరకు (పలానా పరిపాలనకు సంబంధించిన వ్యవహారంలో) ఎలా జోక్యం కలిగించుకొనదమో నాకు తెలీకుండా వుంది.

"ఇక ప్రభుత్వం 22 ట్రక్కులను ఖరీదు చేయడం విషయమై చేసిన ఆరోపణల విషయం. ఈ ఖరీదు చేయడం లాభసాటి బేరమేనని, ఈ బేరంలో ప్రభుత్వానికి చాల డబ్బు మిగిలిందని శ్రీ అగర్వాల్ పరిశీలన వల్ల తేలింది.

"ఇక ముఖ్యమంత్రి శ్రీ హనుమంతయ్య ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిపై చేసిన ఆరోపణల సంగతి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు, ఇతరులు మంత్రివర్గాన్ని అప్రతిష్ఠపాలుచేసి, విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించారనడం నిస్సందేహం. కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు ఈ ఫిర్యాదులను పరిశీలించి నిర్ణయాలు చేసినప్పుడు ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ఆ నిర్ణయాన్ని ఉదారంగా అంగీకరించకపోయారు. మంత్రివర్గం కొనసాగాలంటే ఇలాటి క్రమబద్ధమైన వ్యతిరేక ప్రచారం జరుగుతుండడం అనుచితం. ఈ సమస్యా పరిష్కారానికి ఒక్కటే మార్గముంది. అది పార్టీ విశ్వాసాన్ని చూరగొనడం లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీకి ఒక నిర్ణయం చేస్తే, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దానిని ఎదిరించడం భావ్యంకాదు.

"ఈ విషయాన్ని పరీక్షకు పెట్టాలనడంలో నేను ఏకీభవిస్తున్నాను. లాంఛనంగా విశ్వాస రాహిత్య తీర్మానం ప్రసక్తి అవసరం లేదనుకుంటాను లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ సముచితరీతిని పార్టీ నాయకత్వం సమస్యను పరిష్కరించవచ్చు. కాగా, మంత్రివర్గానికి ప్రతికూలంగా సంతకాలు సేకరించడం అనుచితం, అప్రతిష్ఠాకరంకూడా."

రాష్ట్రంలో ప్రభుత్వానికి, ప్రదేశ్ కాంగ్రెస్‌కు సామరస్యం కలిగించడానికి నియమించబడిన సంఘం శ్రీ అగర్వాల్ సూచించినట్టు నియమించడం అవసరమని కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయించినట్టు తెలుస్తున్నది. కాని, ఈ సామరస్య సాధక సంఘానికి ఇక్కడ ఒకవర్గంవారు అంగీకరిస్తున్నారు. మరొక వర్గంవారు దీనివల్ల ప్రయోజనం లేదంటున్నారు అయినా ఈ సంఘాన్ని ఎలా నియమించాలి-ఎన్నికలతోనా, నామినేషన్‌తోనా-ఎందరు సభ్యులుండాలని అనే విషయాలు అతి రహస్యంగా చర్చింపబడుతున్నాయి. ఈ ప్రతిష్టంభనను సాధ్యమైనంత త్వరలో తొలగించాలని పార్టీలోని వివేకవంతులు ఆలోచిస్తున్నారు విరుదు బడ్జెటు సమావేశాల సందర్భంలో జరిగిన అభాసే ఈసారి జరుగకుండా వుండాలని వీరు ప్రయత్నిస్తున్నారు.

లంక భారతీయుల రిజిస్ట్రేషన్

త్వరితగతిని సాగకపోవడంపై ఢిల్లీ ఆక్షేపణ

కొలంబో, జూన్ 25 — లంక భారతీయులను లంక పౌరులుగా స్వీకరించే కార్యక్రమం చాలా నెమ్మదిగా జరుగుతున్నదని, ఇండో-సిలన్ ఒడంబడిక ప్రకారం ఈ కార్యక్రమం రెండేండ్లలో పూర్తి కావలసి వున్నప్పటికీ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరిబట్టి అది 20 ఏండ్లకు గాని పూర్తి కాసట్టున్నదని లంకలోని ఇండియా హైకమిషనర్ శ్రీ సి. సి. దేశాయ్, లంక ప్రధాని సర్ జాన్ కొటెలెవాలాకు ఒక లేఖద్వారా తెలియజేశారు.

కుంటి సాకులతో ఇండియనులకు పౌరసత్వం నిరాకరించబడిన సందర్భాలను, ఇతర వివరాలనుకూడా శ్రీ దేశాయ్ సమర్పించగా ప్రధాని కొటెలెవాలా అందుకు సమాధానమిస్తూ రిజిస్ట్రేషన్ గడువు రెండేండ్లు పూర్తి అయ్యేవరకు ఇట్టి ఫిర్యాదులతో తనను బాధించవలదని చెప్పినట్లు తెలుస్తున్నది ఇప్పటి పరిస్థితులను బట్టి రెండేండ్లకు రిజిస్ట్రేషన్ పూర్తిచేయగలమని హామీకూడా యివ్వలేమని, పూర్తిఅవుతుందని మటుకు ఆశించవచ్చునని పేర్కొన్నాడట.

లంక పౌరసత్వం కోరిన దరఖాస్తులలో బోగట నూరింట 50 అంగీకరిస్తే ఇప్పుడు నూరింట 25 మాత్రమే ఆమోదిస్తున్నట్లు భారతీయ వర్గాలలో విచారించగా తెలియవచ్చింది. బైటివారి జోక్యమేమో ఉండడం వల్ల ఈ విధమైన రిజిస్ట్రేషనూ, రిజిస్ట్రేషన్‌లో ఆలస్యమూ జరుగుతున్నట్లు అనుమానించబడుతున్నది కూడా.

ప్రభుత్వ అవసరాలకు చేనేతబట్ట వినియోగం

కొత్త ఉత్తరువు

తిరుపతి, జూన్ 23 — ప్రభుత్వ అవసరాలకు చేనేత బట్టను కొనడం విషయమై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి వెనుకటి ఉత్తరువులను రద్దుచేస్తూ క్రిందివిధంగా ఉత్తరువు చేసింది

పోలీసు: ఫైర్ సర్వీసు శాఖలకు: పోలీసు కానిస్టేబిల్స్ తలపాగాలకు, జంఖానాలకు, దుప్పట్లకు, (ఆంబ్యులెన్స్) సాధ్యమైనంతవరకు చేనేత బట్టను (సరుకు నాణ్యమైనది కానప్పుడు, దీనిని కొనడం లాభసాటి కానప్పుడు తప్ప) కొనాలి. ఈ కారణాలవల్ల చేనేత బట్టను కొనడానికి వీలుకాకపోతే అందుకు పోలీసు ఇన్‌స్పెక్టర్ - జనరల్ ముందుగా ప్రభుత్వం అనుమతి పొందాలి. టెండర్లను ఆమోదించడంలో-అందరు పేర్కొన్న తక్కువధరకు (కుమ్మక్కు అయి పాట మరీతక్కువ పాడినప్పుడుతప్ప) నూటికి పదివంతులకంటె హెచ్చు కాకుండా వుంటే చేనేతబట్టకే ప్రాధాన్యమివ్వాలి.

అటవీ, మద్యనిషేధం, ఎక్సైజుశాఖలు: ఈ శాఖలకు (అటవీశాఖ మినహా) యూనిఫారాలకు చేనేతబట్టనే కొనాలి అటవీశాఖ సిబ్బంది తలపాగాలకు ఖాదీబట్టను వాడాలి అటవీశాఖ సిబ్బంది యూనిఫారాలకు మిల్లుబట్ట కొనవచ్చుననే అనుమతి ఉపసంహరించుకొనబడింది ఈ శాఖ తన అవసరాలన్నిటికి చేనేతబట్టకే టెండర్లు పిలవాలి.

జెయిలుశాఖ: శిక్షపడ్డ ఖైదీల దుస్తులకు నేతబట్టను ఉపయోగించాలి. వార్డర్ల యూనిఫారాల విషయంలో కాంపిల్స్ జెయిళ్ళ శాఖ ఇన్‌స్పెక్టర్ - జనరల్‌కు చూపాలి. ఆయన ఆమోదానికి లోబడి నేతబట్టకు టెండర్లు పిలవాలి.

వైద్యశాఖ: ఆసుపత్రులలో కట్లుకట్టడానికి చేనేత బట్టనే (సెప్టిక్ కాకుండా ఉపకరించకపోతే తప్ప) కొనాలి.

స్థానిక సంస్థలు: నేత బట్టనే కొనవలసిందిగా సలహా యివ్వడమైనది ఈ విషయంలో స్థానిక సంస్థల, మునిసిపాలిటీల ఇన్‌స్పెక్టర్ అవసరమైన చర్య తీసుకొనాలి.

ఈ ఏర్పాటు ప్రస్తుతం ఒక సంవత్సరం వరకు అమలులో వుండగలదు. ఈ గడువు ముగిసేసరికి కో-ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రార్ పరిస్థితిని సమీక్షించి ఈ విధానాన్ని మరికొంతకాలం అమలులో వుంచవచ్చునో లేదో సూచన చెయ్యవలసిందిగా కోరడమైనది.

నందికొండ ప్రాజెక్టు

ఆంధ్ర ప్రభుత్వం వైఖరిపై విమర్శ

తెనాలి, జూన్ 18 నందికొండ ప్రాజెక్టు కమిటీ ప్రెసిడెంటు శ్రీ కె. కన్నయ్యగారు నేడిక్కడ పత్రికా విలేకరులతో ఇలా చెప్పారు:

"నందికొండప్రాజెక్టు, వంశధార ప్రాజెక్టు, తుంగభద్ర ఎగువ కాలువలను ఒకేసారి ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని ఆంధ్రప్రభుత్వం చేసిన సూచన ఆచరణ యోగ్యమైనదికాదు. నందికొండ ప్రాజెక్టును గురించి దర్యాప్తు జరుపబడింది. మిగతా వాటి విషయమై దర్యాప్తు జరుపవలసివుంది.

"నందికొండ ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలనే విషయాన్నిగాని, దానిని అమలు జరపాలనే విషయాన్ని కూడా ఇతర ప్రాజెక్టులతో ముడిపెట్టరాదు.

"ప్రథమ పంచవర్ష ప్రణాళికలో కృష్ణపై ఒక ప్రాజెక్టును నిర్మించాలని పేర్కొనబడింది, అందుకు సొమ్ముకూడా కేటాయించబడింది. ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు రెండు 1954 ఏప్రిల్‌లో నందికొండ ప్రాజెక్టును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని సూచించాయి కాబట్టి, తుంగభద్ర ఎగువకాల్వ, వంశధార ప్రాజెక్టులతో కలిపి నందికొండ ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలనడంలో అర్థమేలేదు.

"ఆంధ్ర ప్రభుత్వం ఆ విషయమై కుతూహలంగా వుండే పక్షంలో కృష్ణపై ఒక ప్రాజెక్టును నిర్మించడానికి ప్లానింగ్ కమిషన్ సిద్ధంగానే వుందని ఇండియా ఆర్థికమంత్రి ఇటీవల స్పష్టపరిచారు. అందుచేత, ఈ విషయంలో విలంబన జరిగితే ఆంధ్ర ప్రభుత్వపు అనిష్టమే వెల్లడి అవుతుంది."

వెంటనే నిర్మించాలని ఒంగోలు యువజన కాంగ్రెసు అభ్యర్థన

ఒంగోలు, జూన్ 20-ఒంగోలు పట్టణ యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం గత 14 వ తేదీన శ్రీ నాయని పార్థసారథిగారి అధ్యక్షతనుజరిగింది. అఖిలభారత వ్యవసాయ కూలి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సి. కేశవరావుగారు సభను ప్రారంభించారు.

శ్రీ గుళ్ళపల్లి ఆదినారాయణ, శ్రీ ఏ. వి. సుబ్బారావుగార్లు ఉపన్యసించారు.

నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చి వెంటనే పని ప్రారంభించాలనీ, వినుకొండ, నర్సారావుపేట, పల్నాడు, దర్శి, పొదిలి, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, ఒంగోలు తాలూకాలు కలిపి, ఒంగోలు కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలనీ, ఒంగోలునుంచి కంభం వరకు కొత్త రైలుమార్గాన్ని నిర్మించాలనీ, గుండ్లకమ్మ నదిపై ప్రాజెక్టును కట్టాలనీ, ఒంగోలు కర్నూలు రోడ్డును నేషనల్ హైవే క్రింద ప్రకటించి దానిని అభివృద్ధి చేయాలనీ, కొత్తపట్నము రేవును అభివృద్ధి పరచాలనీ, ఒంగోలు పట్టణంలో వెటరినరీ కాలేజీని స్థాపించాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు.

దిగువ పేర్కొన్నవారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు :—

అధ్యక్షుడు: శ్రీ నాయని పార్థసారథి, ఉపాధ్యక్షులు: శ్రీ గాదె సత్యనారాయణ, శ్రీ వి. ఐ. సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ కరణం సుబ్బారావు, సహాయ కార్యదర్శులు: శ్రీ చదలవాడ ఆంజనేయులు, శ్రీ సీతారామ్ సింగ్, కోశాధిపతి: షేక్ హుస్సేనుసాహెబ్, మరి 12 మంది సభ్యులు.

శ్రీ కె. సుబ్బారావుగారి వందన సమర్పణతో సభ ముగిసింది. సభానంతరం శ్రీ యన్. పార్థసారథిగారు అల్పాహార విందు చేశారు.

ఆంధ్ర ప్రభుత్వం ఆఫీసులు

మరొక ఆరు నెలలపాటు మద్రాసులోనే వుండక తప్పదట

("ఆంధ్రపత్రిక" కార్యాలయం) కర్నూలు, జూన్ 26 —

ఆంధ్ర రాజధానిలో గృహనిర్మాణ కార్యక్రమాలు చురుకుగా సాగని కారణాన ఆంధ్ర ప్రభుత్వం ఆఫీసులు మరి ఆరు నెలలపాటు మద్రాసులోనే వుండక తప్పదని భావించబడుతున్నది.

ఆంధ్ర సెక్రటేరియట్ ఆఫీసు లన్నింటినీ ఒకచోట ఏర్పాటు చేయడానికి అనువుగా కర్నూలులో చీఫ్ సెక్రటేరియట్‌కు జరుగుతున్న అదనపు భవనాల నిర్మాణం వచ్చే నాలుగు నెలలోను పూర్తి కాగలదని తలంచబడుతున్నది. వివిధ శాఖల అవసరాలదృష్ట్యా, కొత్త భవనంపై ఒక అంతస్తు నిర్మాణానికి కూడా ఉత్తరువులు మంజూరు చేయాలని ఆంధ్ర ప్రభుత్వం తలపోస్తున్నది. తగినంతగా సిమెంటు, ఉక్కు దొరకని కారణాన భవన నిర్మాణం చురుకుగా సాగడంలేదని చెప్పబడుతున్నది.

అందువల్ల కనీసం మరి ఆరు నెలలపాటు ఆంధ్ర ప్రభుత్వం ఆఫీసులు మద్రాసులో వుండకతప్పదని భావించబడుతున్నది. అదీకాక మద్రాసులోని ఆఫీసులను తరలించడానికి భవనాల కొరతమాత్రమే కారణం కాదని, ఆఫీసు సిబ్బందికి గృహవసతులు తక్కువగా వుండడమే పెద్ద చిక్కుగా వున్నదని చెప్పబడుతున్నది కూడా.

ఆంధ్ర అసెంబ్లీహాలు, ఆంధ్రప్రభుత్వం అతిథిభవనాల నిర్మాణానికి చక్కని డిజైనులు తయారుచేయడానికి నిపుణుడైన ఒక శిల్పి (ఆర్కిటెక్ట్) సహాయాన్ని ఆంధ్రప్రభుత్వం పొందదలచినట్టు తెలుస్తున్నది.

ఆ సెంబ్లీ హాలుకు 'ప్రకాశం హాలు' అనిపేరు పెట్టారు దీనికి డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈ మధ్యనే శంకుస్థాపన చేశారు. హంద్రీనది గట్టున నిర్మించే ఈ హాలుకు పది లక్షలు ఖర్చుకాగలదు. పోతే ప్రభుత్వం అతిథిభవనం నిర్మాణానికి దాదాపు లక్ష 90 వేలు కావాలి కూడా. (మ. వి.)

ఇండియన్ జనపనార మిల్లుల సంఘం కలకత్తానుంచి శుక్రవారంనాడు ఒక ప్రకటన చేస్తూ, జులై 12 వ తేదీనుంచి మిల్లుల పని వారానికి 42½ గంటలనుంచి 45 గంటలకు పెంచుతున్నట్టు వివరించింది.

గోదావరి ఏటికట్టల గండ్లు

దర్యాప్తు సంఘం నియామకం

కర్నూలు, జూన్ 25 — 1953 లో గోదావరి కట్టలకు గండ్లు పడడానికి గల కారణాలను పరిశీలించడానికి నలుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీని ఆంధ్ర ప్రభుత్వం నియమించింది. ఇక ముందు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకొనదగు చర్యలను సూచించాలని కూడా ఈ కమిటీని కోరినారు.

ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజనీర్ ఈ కమిటీకి చెయిర్మన్‌గా వుంటారు శ్రీయుతులు ఐ. నాగభూషణం, శ్రీ ఎ. బాపినీడు, శ్రీ ఎ. బి. నాగేశ్వరరావుగార్లు సభ్యులు. తమ నివేదికను ఈ కమిటీవారు సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని సూచించారు.

సర్ ఎడ్మండ్ హిల్లరీ కలకత్తానుంచి శుక్రవారంనాడు నేపాల్ రాజధాని ఖట్మండూకు చేరారు

Squarewords — for sensible Clues and Solutions

బహిష్టు!

ఆగినదా కలవర పడవద్దు. కుమారి మాత్రలు అతిశీఘ్రకాలములో ఎన్ని రోజులనుండి ఏ కారణమువల్లనైనను ఆగిపోయిన బహిష్టును మరల జారీచేయును. నిరపాయకరమైనవి. సాదా రూ. 3/- స్పెషల్ 5/-. స్పెషల్ ఎక్స్ట్రా 8/- వి. పి. పి. ప్రత్యేకము.

Mrs. P. DEVEE F.D.S. (M.A.) Calcutta-40.

దొరకు చోటు:—

INDO-MEDICAL SUPPLIES, 29, Vaidyanadha Mudali Street, Madras-1.

ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లికేషన్ 1955

అన్ని వేళలలో అన్ని అవసరాలకు

సులభంగా ఉపకరించే

EVEREST ENGLISH GUIDE

By

N. Paramasiva Iyer, B. A. L. T.,

ఖరీదు రు. 2—12—0.

నాన్‌డిటైల్డు నోట్సు ఒక్కొక్కటి 8 అణాలు.

PALANIAPPA BROTHERS,

Trichinopoly Publishers, Madras - 5.

మలాశయమును క్రమపరచండి— ఉత్సాహంగా ఉండండి



మంచి ఆరోగ్యమే సుఖమును కలిగించును—మంచి ఆరోగ్యముయొక్క రహస్యము ఏమంటే, జీర్ణకోశములో విష మాలిన్యములు చేరకుండుటయే. తళతళ మెరయుచు పొంగే ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"యొక్క సౌమ్య విరేచన గుణమువల్ల హానికరమగు మాలిన్యములు నిశ్శేషముగా తొలగించబడును. ఒక గ్లాసు ఈనోస్ "ఫ్రూట్ సాల్ట్"ను పుచ్చుకొంటే మీ రక్తమును శుభ్రపరచుటలోను మరియు మీకు పూర్తి ఆరోగ్యము సత్తువ కలిగించుటలోను అది సహాకరించును.

ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'



మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కులు

ENO. 8164

లేఖలు

8 వ తరగతి పరీక్షా ఫలితాలు

అర్యా!

మైదుకూరు హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు విద్యార్థులు 31 మంది ఈ సంవత్సరం 8 వ తరగతి పబ్లిక్ పరీక్షకు కూర్చున్నారు. ఆ పరీక్షా ఫలితాలు స్కూళ్ళకు ఇంతవరకూ అందలేదు తప్పక వుత్తీర్ణులౌతామని విశ్వాసం వున్న విద్యార్థులు హైస్కూళ్ళకు పోవాలనే ఎంతో వుత్సాహంతో, వారి వారి అవకాశాలకు అనుగుణంగా హైస్కూళ్ళలో సీట్లు గూడా ఖాయపరచుకొన్నారు. ఇంకా కొందరు బీద విద్యార్థులు హాస్టల్ సదుపాయాలు, వారాల భోజన వసతులను కలుగు జేసుకొన్నారు.

కాని, నేటివరకూ ఎంతమంది ఉత్తీర్ణులైనది సర్టిఫికేట్స్ పంపలేదు. దీనివల్ల విద్యార్థులు విరాళచే, దిక్కుతోచక వున్నారు.

ఇప్పటికి అన్ని హైస్కూళ్ళు తెరిచారు. ఫలితాలు తెలియనందున, విద్యార్థులు ఏర్పరచుకొన్న సదుపాయాలన్నీ వ్యర్థమైనాయి ... కు వుత్తీర్ణులయిన విద్యార్థులు యింటి యందే వుండిపోవలసి వస్తుంది.

—గుంటి సుబ్బారాయుడు, కార్యదర్శి, ... ప్రజా-సోషలిస్టు పార్టీ, మైదుకూరు.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు

అర్యా,

ప్రభుత్వంవారు అమలు జరుపుచున్న కమ్యూనిటీ ప్రాజెక్టు, నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసు స్కీములలో పనిచేయు ఉద్యోగులలో గ్రామీణ ప్రజల మనస్తత్వాలను గుర్తెరిగి, అభివృద్ధి కార్యక్రమాల పట్ల వారి సానుభూతి సహకారములను విరివిగా లభించునట్లు కృషి చేయు స్వచ్ఛంద సేవకులకు ఇంగ్లీషు విద్యార్హత పాటించకుండా, సాంఘిక సేవారంగంలో అనుభవం గలవారికే ఎక్కువ అవకాశం కల్పించాలని ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యకర్తల సంఘం తీర్మానముల ద్వారాను, ప్రత్యేక విజ్ఞప్తుల ద్వారాను తొలుతనుండి ఆంధ్రప్రభుత్వాన్ని కోరుచున్నది.

ఇంతవరకు సేవాశక్తిగలిగి అభివృద్ధి కార్యక్రమాలు చక్కగా నిర్వహింపగల శక్తి సామర్థ్యాలు, అనుభవం వుండినవారికి, ప్రభుత్వం ప్రథమంలో పరిగణించు ఇంగ్లీషు విద్యార్హత లేకపోవుటచే వారు ప్రభుత్వ సేవా కార్యక్రమాలలో పాల్గొనలేకపోయారు.

ఇటీవల 22 వ తేదీ పత్రికలలో ఆంధ్ర ప్రభుత్వం పై స్కీములలో సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు కావలయునని, వారికి ఇంగ్లీషు విద్యార్హత మినహాయిస్తూ ఈ క్రింది ప్రకటన చేసినారు.

"రికగ్నైజు కాబడిన యూనివర్శిటిలో బ్యాచిలర్ డిగ్రీ కలిగివుండవలెను సోషల్ ... యు విలేజి రీకన్‌స్ట్రక్షన్ పనులను చేస్తూ ప్రదాన ... కనీసం మిడ్డిల్ ... కలిగివున్న వారి ... పద్ధతిని ... సేవకులకు (విలేజి ...) కూడ వర్తింపజేయుటకు ప్రభుత్వం పునరాలోచించవలయును."

సంఘ సేవాశక్తి గలిగి, అనుభవం గల కార్యకర్తలు ఈ అవకాశమును వినియోగించుకొని గ్రామాభివృద్ధి ప్రణాళికలను ఆంధ్రలో విజయవంతం గావించుటకు ప్రభుత్వంతో సహకరింతురని ఆశిస్తున్నాను.

—వి. వీరబ్రహ్మం (ఆంధ్రరాష్ట్ర నిర్మాణ కార్యకర్తల సంఘ కార్యదర్శి)

ఆంధ్ర థియేటర్స్ ఫెడరేషన్ మహాసభ

ఆహ్వాన సంఘం ఏర్పాటు

రాజమండ్రి, జూన్ 21—ఆంధ్ర థియేటర్స్ ఫెడరేషన్ ప్రథమ మహాసభ రాజమండ్రిలో జరుగనున్న సందర్భంలో మొన్న రాత్రి శ్రీ గౌతమీ గ్రంథాలయంలో 21 స్థానిక నాటక కళా సంఘాల, తదితర కళాభిమానుల సమావేశం శ్రీ ఎం. యస్. ఎన్. మూర్తిగారి అధ్యక్షతను జరిగింది.

సమావేశంలో తాత్కాలిక ఆహ్వాన సంఘం కన్వీనర్ డాక్టర్ జి. రాజారావుగారు ఆంధ్రదేశంలోని నాటక కళారంగాన్ని యేకోన్ముఖం చేసి, అమెచ్యూర్ సంఘాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలనే మహత్తర ఆశయంతో ఫెడరేషన్ స్థాపించబడినదనీ, ఈ సంస్థకు సరియైన నిబంధనావళిని యేర్పరచుకుని పటిష్ఠమైన కార్యక్రమాన్ని రూపొందించుకొనుటకు ఈ నాటికి ఫెడరేషన్‌లో అనుబంధింపబడిన ఆంధ్రదేశంలోని 92 వివిధ ప్రాంతాల నాటకసంఘముల ప్రతినిధులు జులై 3, 4 తేదీలలో జరిగే ప్రథమ మహాసభకు వస్తారనీ, ఆ కళాకారులకు యథోచితంగా ఆతిథ్యమిచ్చి గౌరవించుటకు విస్తృతమైన ఆహ్వానసంఘం యేర్పాటుచేసి పట్టణంలోని కళాకారులు, ప్రజలు అన్నివిధాల సహకరించాలనీ విజ్ఞప్తి చేశారు.

మహాసభకు అధ్యక్షులుగా శ్రీ గోపీచంద్ గారు, ప్రారంభకులుగా బలరాజ్ సహానీ గారు ఆహ్వానించబడ్తారనీ, మహాసభ రెండు రోజులలో ఇటీవల ఆంధ్ర నాటక కళా పరిషత్తు పోటీలలో ప్రథమ బహుమతులు పొందిన ఆసామీ (నాటకం), నా బాబు (నాటిక) లను ప్రదర్శించుటకు ఆ సంస్థలు అంగీకరించాయని చెప్పారు

తుదిసారిగా దిగువ కార్యకర్తలతో ఆహ్వాన సంఘం యెన్నుకొనబడింది.

అధ్యక్షులు: శ్రీ దేవత రామమోహనరావుగారు ఉపాధ్యక్షులు: శ్రీయుతులు నిడమర్తి నరసింహం. ఆర్. ఎమ్. చల్లా, బత్తుల మల్లికార్జున రావు గార్లు. కార్యదర్శి: డాక్టరు జి. రాజారావుగారు సంయుక్త కార్యదర్శులు: శ్రీ కాపుగంటి రమణరావు, శ్రీ బి. నరసింహారావు చౌదరిగార్లు.

వివిధ స్థానిక నాటక సమాజముల తరపున ఒక్కొక్క ప్రతినిధిని సభ్యులుగాను, ఆర్థిక సహకారంచేసే ప్రముఖులను ఉపాధ్యక్షులుగాను చేసి ఆహ్వాన సంఘాన్ని విస్తృతపర్చుటకు తీర్మానించారు.

ప్రజా-సోషలిస్టు పార్టీ ప్రచారం

రాజమండ్రి, జూన్ 21—స్థానిక ప్రజా-సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన అన్నపూర్ణమ్మపేటలో నిన్న సాయంత్రం బహిరంగసభ జరిగింది సభలో ఆంధ్ర ప్రజా-సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ కాతా జనార్దనరావుగారు ప్రసంగిస్తూ నేడు దేశంలో నున్న ప్రధాన రాజకీయ పక్షాలన్నీ సరియైన విధానాన్ని నిర్ణయించుకోలేకుండా ఉన్నాయనీ, ప్రజలకు ఎన్నో వాగ్దానాలు చేసి అత్యధికమైన మెజారిటీతో కేంద్రంలో ప్రభుత్వమును స్థాపించిన కాంగ్రెసు ప్రజలకు ఏమీ మేలు చేయలేదన్న సంగతి రూఢి అయిపోయినదనీ, తమ ప్రజా-సోషలిస్టు పార్టీ నిన్న ప్రకాశం గారిని ఏకైక నాయకునిగా ప్రస్తుతించి, నేడు విమర్శిస్తూ రేపు ఏమి మాట్లాడుతామో తెలియని అయోమయ అవస్థలో నున్నామనీ, తిరిగి జనరల్ ఎన్నికలు వచ్చిన తరువాత ప్రజలు తమ పార్టీవారిని ఎన్నుకుంటే ప్రజాస్వామిక సోషలిజాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామనీ, అంతవరకు ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెసుకు సలహా సంఘంగా మాత్రమే తమ పార్టీ పనిచేస్తుందని అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ అధికారంలోనికి వస్తే ఘోరమైన నియంతృత్వం ఏర్పడుతుందనీ, కమ్యూనిస్టుల రాజ్యంలో తిండీ, గుడ్డ ఉన్నప్పటికీ వాక్సభా స్వాతంత్ర్యాలు మంట గలిసిపోతాయనీ అంటూ కమ్యూనిస్టు నాయకులపై కొన్ని ఆరోపణలు చేశారు.

సభలో చాలమంది అవి నిజం కావని, శ్రీ జనార్దనరావుగారు పొరబాటు సవరించుకోవాలని కేకలు వేశారు. కాని శ్రీ జనార్దనరావుగారు అందుకు అంగీకరించక వేదిక దిగి వెళ్ళిపోయారు. రభసతో సభ సమాప్తమయింది.

నిడదవోలు కెమికల్స్ కంపెనీకి సహాయం

యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ వాగ్దానం

నిడదవోలు, జూన్ 25—దేశముఖ్ దంపతులు ఆంధ్ర ప్రభుత్వ డెవలప్‌మెంటు కమిషనరీ డాక్టర్ నటరాజన్‌గారితోను, జిల్లా కలెక్టరుగారితోను కలిసి ధవళేశ్వరం నుండి ఇచ్చటకురాగా కెమికల్స్ లిమిటెడ్ డైరెక్టర్లు వారికి ఘనంగా స్వాగతమిచ్చారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. కొండయ్యగారు వారికి పూలమాలలువేసి కంపెనీ డైరెక్టర్లను, పంచాయతీబోర్డు ప్రెసిడెంట్‌ను, స్థానిక అసెంబ్లీ సభ్యులను, పార్లమెంటు మెంబరు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారిని పరిచయం చేశారు.

తర్వాత అచ్చట తయారయ్యే రసాయన ద్రవ్యాలకు సంబంధించిన వివిధ ముడి పదార్థాలను శ్రీ కొండయ్యగారు వారికి చూపించారు. వివిధ దశలలో ఉత్పత్తి విధానాలను గురించి శ్రీ దేశముఖ్ అడిగి తెలుసుకున్నారు. అమూల్యమైన ముడి లోహాలను ఎగుమతి చేయరాదని శ్రీ కొండయ్యగారు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

తర్వాత కంపెనీ ఆవరణలో శ్రీ దేశముఖ్ దంపతులకు సన్మానపత్రాలు సమర్పింపబడినవి వాటిలో కంపెనీ అభివృద్ధిని గురించి, ఆర్థికపు చిక్కులను గురించి పేర్కొన్నారు.

మంత్రి సమాధానమిస్తూ కంపెనీ చేస్తున్న పని తమకు సంతృప్తికలిగించినదనీ, మొత్తం మీద చిన్న పరిశ్రమలకు సహాయం చేయడం పట్ల ఇండియా ప్రభుత్వం శ్రద్ధవహిస్తున్నదనీ, ఈ కంపెనీలో తయారైన సరుకులకు మార్కెట్టు సౌకర్యాలు కల్పించవలసినదిగా వాణిజ్య పారిశ్రామిక శాఖకు సిఫార్సు చేయగలమనీ తెలిపారు. ఆర్థిక సహాయం విషయంలో కూడా కొంత ఆశాభావం కలిగించారు.

అనంతరం శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ ఈ సంస్థ స్థాపనను ప్రోత్సహించిన వారిలో తాము కూడా ఒకరమనీ, దీనిలో కార్మికులు, నిర్వాహకులు కూడా స్వార్థబుద్ధి లేకుండా కలిసిమెలిసి పనిచేయడం ముదావహమని అన్నారు. నేడీ సంస్థను సందర్శించగలగడం తమ అదృష్టమన్నారు.

విజ్ఞానం ఇండస్ట్రీస్ భాగస్వామి శ్రీ డి శ్రీ రామమూర్తిగారు ఈ సంస్థకు ఆర్థిక సహాయం చేస్తున్నందుకు ఆమె ప్రశంసించారు కార్మికుల సౌఖ్యం కోసం ఈ సంస్థలో సాంకేతిక శిక్షణ శాఖను ప్రారంభిస్తే, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు కలిసి సగం సొమ్ము యిచ్చే పక్షంలో మిగిలిన సగం కేంద్ర సంఘ సంక్షేమ బోర్డు నుంచి యిస్తామని శ్రీమతి దుర్గాబాయి హామీ యిచ్చారు.

నిడదవోలు అభ్యుదయ సమితికి, మహిళా సమాజానికి, బీగం అజాద్ మెమోరియల్ బాలికల పాఠశాలకు వెచ్చించే యీసాయం విరాళం మంజూరు చేయబడిందని కూడా ఆమె తెలిపారు సంఘ సేవాసంస్థలకు కేంద్ర సంఘ సంక్షేమబోర్డు నుంచి సాధ్యమైన యావత్తు సహాయం లభించగలదని ఆమె హామీ యిచ్చారు.

స్థానిక విజ్ఞాన పరిషత్తు (విజ్ఞాన శాస్త్రవేత్తల సంఘం) వారిచ్చిన మెమొరాండంలో కాస్టిక్ సోడా, సోడాయాష్ లవణం రసాయనిక ద్రవ్యాలు తయారు చేయటానికి తాము కనిపెట్టిన నూతన విధానాలను వివరించారు.

పిమ్మట దేశముఖ్ దంపతులు ఇచ్చటినుండి ఏలూరుకు పయనమై వెళ్లారు.

మురికిపేటలలో పాఠశాల

మద్రాసు, జూన్ 24—గిండీలోని జమీన్ వెంకటపురంలో మురికిపేటలలో నివసించే వారి బిడ్డలకోసం మక్కళ్ మున్నేట్ర సంఘం వారిచే స్థాపించబడిన ఒక స్కూలుకు నేడు శ్రీ గుంటూరు నరసింహారావుగారు ప్రారంభోత్సవం జరిపారు మురికిపేటలలో నివసించేవారు ఆర్థికంగా అభివృద్ధి పొందడానికి కూడా తగు అవకాశాలు కల్పించబడుతాయని ఆయన హామీ ఇచ్చారు శ్రీ యం కన్నియప్పన్ అధ్యక్షత వహించారు. సంఘం కార్యదర్శి శ్రీ ఆర్. జి షణ్ముఖంగారు అతిథులకు స్వాగత మిచ్చారు.



ఆంధ్రా సెక్రటేరియట్ పార్టీ కార్యవర్గ సభ్యులు. గత 19 వ తేదీన కర్నూలులో పార్టీ సమావేశం జరిగినప్పటి ఫోటో

హిందీ నికేతన్ చతుర్థ వార్షికోత్సవం

ఆంధ్ర సారస్వత ప్రచారానికి కూడా కృషి

ఏలూరు, జూన్ 18—ఏలూరు హిందీ నికేతనపు చతుర్థ వార్షికోత్సవాలు ఈ నెల 10, 11 తారీఖులలో వైభవంగా జరుపబడినవి.

10 వ తేదీ ఉదయం ఏలూరు మాజీ శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారి జాతీయజెండా ప్రతిష్ఠాపనోత్సవం చేశారు.

తదుపరి సుప్రసిద్ధ చిత్రకారులు శ్రీయుతులు మొక్కపాటి కృష్ణమూర్తి, వై. రామన్ సూరిగార్ల ప్రఖ్యాత చిత్రాలు, శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తిగారి 12 సంవత్సరాల కుమార్తె చి॥ భారతి, 10 సంవత్సరాల కుమారుడు చి॥ రామకృష్ణ 5 సంవత్సరాల కుమార్తె ప్రభావతుల చిత్రములతో ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. దీనికి ప్రారంభోత్సవం శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తిగారు జరిపారు.

ఆ సాయంత్రం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి భవనంలో జరిగిన బహిరంగ సభకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారు "బృహత్తరాంధ్ర సారస్వతము" గురించి మాట్లాడారు.

ఆటపాటలలో మునిగిన బాలలు పనిపాటలలో పాటలు పాడే కూలీలు, కర్షకులు, తల్లులు, భిక్షాటనం చేసే జంగములు, గుంపుగా పోయే యాత్రికులు మొదలయినవారు స్వేచ్ఛగా తమ తమ ఆనంద, విషాద, శృంగార భావాలను, శబ్దయతి ననుసరించి పాడిన జానపదగేయాల సంగ్రహమే బృహత్తరాంధ్ర సారస్వతమని వివరిస్తూ, ఆకులనే పిల్లల ఆటల కూతలలోని యతి, ప్రాసల సౌందర్యం మన భావి ఆంధ్రపౌరుల రక్తనాళాలలో కెక్కుతుందని, ఇచ్చట శబ్దయతి, అక్షరయతిని జయించిందని వీరందరు వినికిడి కోసరమే కూర్చారని ఈ సాహిత్యం దారితెన్నులు, ఎదుగు బొదుగూ లేనిదికాదని క్రమేణా అభివృద్ధిపొంది చరిత్ర కలిగిందని అన్నారు.

దంపు పాటలు ఆంధ్ర సారస్వతానికి తొలిరూపు అని ద్విపదలు తరువాత క్రీస్తుశకం 1240 ప్రాంతంలో పాల్కురికి సోమనాథునితో ప్రచారంలోనికి వచ్చినవని వివరిస్తూ ఇలా అన్నారు.

"తుమ్మెద పదములు, నివాళి పదములు, ఆనంద పదములు-అన్నీ తరోజలే. ద్విపద పదవుటకు, పారాయణకు ఉద్దేశించబడివుండవచ్చు. ఇది గేయబద్ధము జానపద గేయాలు మాత్రం అర్థము లు. వందిరులు కూడా జానపద చరిత్ర వ్రాయ మొదలపెట్టారు. అటువంటి వాటిలో పల్నాటి వీర చరిత్ర ప్రశస్తం. భావావేశం లేని గణదారులు పద్య రచయితలు, కవులుగా చెలామణి అయ్యారు. గుండెకు తగిలే భావాలు లేవు. వారిరచనలలో. శతవహ్నసవదుపులతో విరాజిల్లు రాజులకై వ్రాసి నటువంటిది ప్రబంధ కవిత్వం. జీవితంలో వుండే దాయలన్నీ కూడా జానపద గేయాలలో కనబడుతున్నవి. అందువల్లనే ఇది బృహత్తరాంధ్ర సారస్వతం."

యువకవులు శ్రీ నాగభూషణంగారు మాట్లాడుతూ ప్రాచీన ధోరణులలో గాక, ఆర్థిక సాంఘిక జీవనాన్ని సరిదిద్దే సూచనలతో నవకవులు వ్రాయా లన్నారు.

ప్రఖ్యాత చారిత్రకోపన్యాసకులు శ్రీ దామెర్ల వెంకట్రావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో "జానపదగేయాలు ప్రతి సామాన్య వ్యక్తికి కూడా జీవితంలో సౌందర్యోపాసన యందు తృష్ణ కలిగిస్తున్నాయని, ఇది లౌకిక వ్యక్తులకే గుత్తకీయబడలేదని తెలియజేస్తోం దని అన్నారు.

తదుపరి శ్రీ మొక్కపాటి కృష్ణమూర్తి శ్రీ వై. రామన్‌సూరిగార్లకు సన్మానం జరిగింది.

రెండవరోజు కార్యక్రమంలో హిందీ సాహిత్యగోష్ఠి, వక్తృత్వ, వ్యాసరచన పోటీలతోను, సాయంత్రం బహిరంగ సభ. వీణాగానం, వేషాలు, నాటికలు, చలనచిత్ర, వివిధ ప్రదర్శనాలతోను ముగిసింది బహిరంగసభ, స్థానిక సాహిత్యమండలి ఆవరణలో శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగింది శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు హిందీలో ఉపన్యసిస్తూ, ఆంధ్ర ప్రభుత్వం హిందీ ప్రచారానికి చేయవలసినంత సహాయం చేయడం లేదన్నారు దక్షిణాది వారు జాతీయ నాయకత్వాన గాని, కేంద్ర ప్రభుత్వాధికారాన్ని గాని చేకొనవలెనంటే, హిందీని బాగా అభ్యసించవలెనని శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు అన్నారు

తరువాత శ్రీ నండూరి రామకృష్ణరావుగారు మాట్లాడుతూ, ప్రస్తుతం స్కూళ్లలో జీతాలు తీసుకొని పని చేస్తున్న హిందీ పండితులు పిల్లలకు హిందీ నేర్పుట నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రభుత్వం హిందీని నిర్బంధ పాఠ్యవిషయంగా చేయాలని అన్నారు. తదుపరి స్థానిక హైస్కూలులో ఉరుదూ ఉపాధ్యాయులుగావున్న జనాబ్ అబ్దుల్ గనీ సాహెబ్ మాట్లాడారు

శ్రీ ఉన్నవ గోపాలకృష్ణయ్యగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఏలూరు హిందీ నికేతన్ ఒక్క హిందీ ప్రచారానికేగాక, ఆంధ్ర సారస్వత ప్రచారానికికూడా ప్రయత్నం చేయడం ముదావహమని హిందీ ప్రచారం ప్రాంతీయ భాషల అభివృద్ధికి ఇది ఒక గొడ్డలిపెట్టు అన్న అపవాదులకిది చక్కని జవాబన్నారు.

వివిధవేషములు, నాటికలు, వక్తృత్వం, వ్యాస రచన మొదలైన పోటీలలో పాల్గొన్న వారికి హిందీ నికేతన్ చే యోగ్యతా పత్రాలు, బహుమతులు ప్రసాదించబడినవి.

తెలుగునాడు

పామర్రు శ్రీ యస్. గోపాలాచార్యులుగారిని మోటూరు హైస్కూలుకు, శ్రీ యం. మోహనరావుగారిని కవుతరం హైస్కూలుకు, శ్రీ జి. ఈనాక్‌గారిని నందిగామ హైస్కూలుకు, శ్రీ వెలగపూడి బసవయ్యగారిని గొల్లపల్లి హైస్కూలుకు పామర్రు హైస్కూలునుండి బదిలీ చేసిన సందర్భంలో ఉపాధ్యాయ సంఘంవారు యిటీవల హైస్కూలులో తేనీటివిందుచేశారు (శ్రీ ఎం. వీరభద్రరావు (బి. ఏ. బి ఇడి-హెడ్మాస్టరు) గారి అధ్యక్షత క్రింద వీడ్కోలు సభ జరిగింది. గోపాలాచార్యులు, మోహనరావు, ఈనాక్, బసవయ్య గార్ల సౌజన్యమును గురించి శ్రీ వడ్లమూడి హేమాంబరదాసు, కోగంటి దుర్గామల్లిఖార్జునరావు గార్లు ప్రసంగించారు.

తాడిపత్రి ఈ నెం 20 వ తేదీ వుదయం స్థానిక కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకి ఆవరణలో బ్యాంకి సర్వసభ్య సమావేశం కార్యదర్శి శ్రీ కె. వెంకటాచార్యులవారి అధ్యక్షతన జరిగింది. 1954-55 వ సంవత్సర బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించబడిన పిమ్మట నూతన పాలకవర్గ సభ్యులుగా పాతవారినే ఎన్నుకోవాలని శ్రీ వై. భక్తవత్సలంగారు ప్రతిపాదించగా శ్రీ ఆర్. వెంకటస్వామి శ్రేష్ఠిగారు బలపరిచారు. కొంత వాగ్వాదం పిమ్మట వారినే తిరిగి పాలకవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. వారి పేర్లు: శ్రీ కర్నాటి రంగయ్య శ్రేష్ఠిగారు, జనాబ్ వి. ఎస్. సి కోంసాహెబ్‌గారు, శ్రీ చెన్నాగోవిందరాజులు, శ్రీ వై. సూర్యప్రకాశరావు, శ్రీ వి. వి. ఎస్. శర్మ, శ్రీ కె వెంకటాచార్లు, శ్రీ ఎస్. రంగారెడ్డి గార్లు.

సంజామల ఈ నెల 20 వ తేదీన ఇచ్చట శ్రీ కండె రామస్వామి దేవాలయంలో పట్టణ భావసార క్షత్రియులు సమావేశమై టైలరింగ్ సహకార సంఘం స్థాపించుకొనడానికి నిశ్చయించారు శ్రీ పతంగే గోవిందరావుగారు సభకు అధ్యక్షత వహించారు. సహకార సంఘం ప్రయోజనాలను గురించి శ్రీ రామచంద్రరావు ఉపన్యసించారు. మహేంద్రకర్ వేంకట సుబ్బారావుగారి వందనములతో సభ సమాప్తి అయింది. క్రింది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు (ప్రెసిడెంటు: దాయపులే రామచంద్రరావు, వైస్-ప్రెసిడెంటు; మహేంద్రకర్ వేంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి: హందాడె మహదేవరావు, సంయుక్త కార్యదర్శులు: పతంగే వేంకట సుబ్బారావు, దాముపులే వేంకటసుబ్బారావు, కోశాధికారి: దాయపులే నడిపి వేంకటరవణరావుగార్లు మరి 10 మంది కమిటీ సభ్యులను కూడా ఎన్నుకొన్నారు.

పెద్దకొమెర్ల జమ్మలమడుగు తాలూకా పెద్దకొమెర్ల గ్రామానికి ఇటీవల జాతీయ విస్తరణ ప్రణాళిక బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ పి ఆర్. బావాజీగారు వచ్చిన సందర్భంలో ఆయన పెద్దకొమెర్ల గ్రామస్తులు తమ స్వయం కృషితో స్థాపించుకున్న ఆంధ్రకేసరి గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు గ్రంథాలయం అధ్యక్షులు శ్రీ ఆర్ చిన్నగురుమూర్తిగారు గ్రామంలోని ప్రజలు నారికురుపులతో బాధపడుతున్నారని ఈ పూరబావి పడిపోయేటట్లుగా వున్నదని, ఆ బావిని చేదుడు బావిగా మార్చడమో, లేక క్రొత్త చేదుడు బావిని త్రవ్వడమో అవసరమని శ్రీ బావాజీగారికి విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోరిన కోర్కెలను నెరవేర్చగలమని అధికారులు హామీ ఇచ్చారు.

అంగర రామచంద్రపురంతాలూకా అంగర గ్రామంలో గత సోమవారం రాత్రి ప్రజా-సోషలిస్టు పార్టీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది ఆ సభకు జిల్లా ప్రజా-సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ పిల్లా లోవరాజుగారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రజా-సోషలిస్టు పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ కాతా జనార్దనరావుగారు ఉపన్యసించారు.

పాలకొల్లు గత ఆదివారం సాయంకాలం పాలకొల్లు మునిసిపల్ చైర్మన్ శ్రీ పోలిసెట్టి వెంకటసుబ్బారావుగారు మునిసిపల్ ఆఫీసు భవనమందు పాలకొల్లు సబ్-మేజిస్ట్రేటు శ్రీ బి ఎ బి. శాస్త్రి (బి ఎ. యల్. ఎల్. బి.)గారు బదిలీఅయిన సందర్భంలోను శ్రీ బి. దలపతిరావు (వెటర్నరీ డాక్టర్)గారు ఏలూరు బదిలీఅయిన సందర్భంలోను వారి గౌరవార్థం తేనీటి విందు చేశారు పలువురు పురప్రముఖులు ఆఫీసర్లు విందులో పాల్గొన్నారు.

పాలకొల్లు వర్తక వాణిజ్య మండలి కార్యనిర్వాహక వర్గ సమావేశం గత ఆదివారం నాడు శ్రీ బొండాడ వెంకటరాజు గుప్తగారి అధ్యక్షతను జరిగింది. పాలకొల్లు ఇంపీరియల్ బ్యాంకి ఏజంటు శ్రీ కె శ్రీనివాసన్ (యం. ఎ.) గారు పాల్గొని చేంబర్ అభివృద్ధికి సలహాలు యిచ్చారు. కొబ్బరికాయల ఎగుమతికి వ్యాగన్లు విరివిగా సప్లయి చేయాలనీ, రైల్వే పార్శిళ్ళు తొందరలో గమ్యస్థానం చేర్చాలనీ, పాలకొల్లులో పప్పుల ప్యాక్టరీ, కొబ్బరిపీచు పరిశ్రమలో పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

ఒంగోలు ఒంగోలు యువజన వైజ్ఞానిక సమితివారి ప్రథమ వార్షికోత్సవం గత ఆదివారంనాడు పి. వి ఆర్. మునిసిపల్ సెకండరీ స్కూలులో శ్రీ భారతుల మార్కండేయశర్మగారి అధ్యక్షత క్రింద జరిగింది. శ్రీ వావిలాల సోమయాజులు (గుంటూరు హిందూ కాలేజి తెలుగు లెక్చరర్) గారు "లలితకళలు-సారస్వతము"నుగురించి ఉపన్యసించారు. శ్రీ విటుగుంట ఆంజనేయులుగారు కార్యదర్శి నివేదికను చదివారు. శ్రీ సీలంరాజు శ్రీనివాసరావు (హిమకర్ ఆర్టిస్టు) గారు "చిత్రనళీయము"నుండి కొన్ని సీనులు, ఒంగోలు గోపాలరావుగారు హాస్యపట్టాలు ప్రదర్శించారు. శ్రీ యడవల్లి వెంకటశేషయ్యగారి వందనములతో సభ ముగిసింది. మరునాటి సభకు శ్రీ కె వి. సుబ్రహ్మణ్యశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ తల్లావఝుల కృత్తివాస తీర్థులు (కాలేజి సంస్కృతాధ్యాపకులు) "సంస్కృతి-మానవ జీవితము"ను గురించి ఉపన్యసించారు డాక్టర్ సి. ఏ. కె. చార్య గారు (పళ్ళ స్పెషలిస్టు) "హామ్‌లెట్" గ్రంథమునుండి కొన్నిసీనులు ఏకపాత్రాభినయం గావించారు. జనాబ్ యం. డి. హఫీజ్, శ్రీ నేలకొల్లు సత్యనారాయణగారలు బాలనాగమ్మనుండి కొన్ని రంగములు, హాస్య ప్రదర్శనములు ప్రదర్శించారు.

ఒంగోలు సంస్కృతి సమితి గత మంగళవారం సమావేశమై నూతన సంవత్సరమునకు యీ క్రిందివారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ ఉప్పలపాటి గోపాలకృష్ణయ్య; ఉపాధ్యక్షులు: శ్రీ యడవల్లి వెంకటశేషయ్య, కార్యదర్శి: శ్రీ విటగుంట ఆంజనేయులు; కోశాధికారి: శ్రీ వదాల బాలకృష్ణమూర్తి; సభ్యులు: శ్రీయుతులు మండవల్లి రామకృష్ణ ముదుగు బాలకోటేశ్వరరావు. రావినూతల హనుమంతరావు, రామాయణం నరసింహారావుగార్లు.

ఆరితేరిన జేబుదొంగ

తిరుపతి, జూన్ 23—పేరుపొందిన జేబుదొంగ కన్నన్ అనే భాస్కరన్‌ను చంద్రగిరి పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. అమోఘ్య గత సోమవారంనాడు అరెస్టు చేశారు

ఇళ్ళ దొంగతనాలకు సంబంధించిన కేసుల సందర్భంలో ముద్దాయిని మరొక ముద్దాయితో కలిపి తిరుపతి సబ్-జెయిలునుంచి చంద్రగిరికి బస్సులో తీసుకుపోతుండగా భాస్కరన్ కోర్టుకు వెళుతున్న ఒక ప్రయాణీకుని జేబు కొట్టివేశాడని ఆరోపింపబడింది.

అతనికోసం ఆయిదు కేసులలో వివిధ పోలీసు స్టేషన్‌లకు చెందిన పోలీసువారు వెదకుతున్నారు. అతనిని స్థానిక సబ్-జెయిలులో రిమాండు నందుంచారు.

నెలలోగా తెలంగాణా పి. ఎస్. పి. డెలిగేట్ల సమావేశం

హైదరాబాద్, జూన్ 24—హైదరాబాద్ సంస్థానాన్ని విచ్ఛిన్నంచేసి, విశాలాంధ్రను నెలకొల్పాలని హైదరాబాద్ ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గం ... ఆంధ్ర ప్రజా-సోషలిస్టుపార్టీ కార్యవర్గంతో సమష్టిగా చేసిన నిర్ణయాన్ని ఆమోదించడంకోసం నెలలోగా తెలంగాణా పి. ఎస్. పి. డెలిగేట్లను సమావేశపరచడానికి హైదరాబాద్ ప్రజా-సోషలిస్టు పార్టీ కార్యవర్గం నిర్ణయించింది.

ఈలోగా పి. ఎస్. పి. లోని విశాలాంధ్రవాదులు, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రవాదులు బహిరంగంగా వాద ప్రతివాదాలు మానాలని కార్యవర్గం అభ్యర్థించింది.

గోపన్నపాలెం విద్యాలయం

గ్రామీణ కార్యకర్తల శిక్షణకు ఏర్పాట్లు

ఏలూరు, జూన్ 25—దెందులూరు ఫిర్కాలోని గోపన్నపాలెం గ్రామంలో గల గ్రామ సేవకుల విద్యాలయాన్ని జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద గ్రామీణ కార్యకర్తలకు శిక్షణ యిచ్చే కేంద్రంగా మార్చడానికి ఒక స్కీము మంజూరైనదని డెవలప్‌మెంటు కమిషనర్ డాక్టర్ నటరాజన్ నేడిక్కడ ప్రకటించారు. ఈ స్కీమును ఆహారశాఖ, ఆంధ్రప్రభుత్వం, దాని ప్లానింగ్ శాఖలు పూర్తిగా బలపరచగలవని కూడా ఆయన తెలిపారు.

యూనియన్ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్, ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌లతోకలిసి నిన్న సాయంత్రం డాక్టర్ నటరాజన్ ఇచ్చటికి వచ్చారు.

ప్రస్తుతం గోపన్నపాలెం విద్యాలయంలో పాత ఫిర్కా డెవలప్‌మెంటు స్కీము క్రింద గ్రామ సేవకులకు శిక్షణ యివ్వబడుతున్నదనీ, క్రొత్త స్కీముక్రింద వ్యవసాయం, పశుపోషణ అందులకు సంబంధించిన యితర విషయాలలో కూడా శిక్షణ ఇవ్వబడగలదనీ, ఇందుకుగాను భవన నిర్మాణాలకు, పరికరాలకు ఒకలక్ష రూపాయలు వెచ్చించబడగలదనీ, తరచుగా సుమారు 50 మంది గ్రామీణ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వబడగలదనీ ఆయన తెలిపారు.

ఆంధ్రరాష్ట్రంలో గ్రామీణ కార్యకర్తలకు ఇది రెండవ శిక్షణ కేంద్రం కాగలదు. తూర్పు గోదావరి జిల్లాలోని సామర్లకోటలో కూడా జాతీయ విస్తరణ ప్రణాళిక క్రింద ఇట్టిదే మరొక శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయబడుతున్నది.

సహకారోద్యమం విశిష్టత

తాపేశ్వరం సభలో వివరణ

తాపేశ్వరం, జూన్ 19—13 వ తేదీన తాపేశ్వరం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆవరణలో ఈ గ్రామంలోని సహకార సంస్థల యాజమాన్యాన వైభవంగా సహకార స్వర్ణోత్సవం జరుపబడింది. సభకు శ్రీ ముత్యాల సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. మండపేట పంచాయతీబోర్డు అధ్యక్షులు శ్రీ వల్లూరి పనసరామన్నగారు సహకార సప్తవర్ణ పతాక ప్రతిష్ఠించారు.

తాపేశ్వరం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీ పెనుమర్తి పాపారావుగారు సహకార పతాక ప్రాముఖ్యాన్ని గురించి సహకార స్వర్ణోత్సవాన్ని గురించి ఉపన్యసించారు తాపేశ్వరం సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ రిమ్మలపూడి వెంకట్రాజుగారు తాపేశ్వరం కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ నివేదిక చదువుతూ, స్వర్ణోత్సవాన్ని గూర్చి ఉపన్యసించారు. సకలార్థ సహకార పరపతి సంఘం కార్యదర్శి శ్రీ బోడే బాపిరాజుగారు సహకార సంస్థలను గురించి ఉపన్యసించారు. సభానంతరం సహకార సంస్థల తరపున అధ్యక్షులు బీదలకు వస్త్రదానం చేశారు.

పిఠాపురంలో

పిఠాపురం, జూన్ 14—సహకారోద్యమ స్వర్ణోత్సవం యిక్కడ కో-ఆపరేటివ్ బ్యాంకిలో జరుపబడింది.

కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ శ్రీ బి. హెచ్ ఆదినారాయణమూర్తిగారు సహకార పతాకాన్ని ప్రతిష్ఠించారు నిన్న బ్యాంకిలో బహిరంగ సభ జరుపబడింది. సహకారోద్యమ 50 సంవత్సరాల చరిత్రను శ్రీ ఆదినారాయణమూర్తిగారు, తదితరులు తెలియజేశారు.

బ్యాంకి భవనం అలంకరించబడింది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టబడింది.

రామచంద్రపురంలో

రామచంద్రపురం, జూన్ 16—రామచంద్రపురం సహకార కేంద్ర బ్యాంకి భవనంలో (రత్నభవనమున) నేడు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారి అధ్యక్షతను సహకారోద్యమ స్వర్ణోత్సవం జరుపబడింది అధ్యక్షుడు సహకార చరిత్రవల్ల వ్యవసాయ దారులకు జరుగగల ప్రయోజనాలు వివరించినారు సెంట్రల్ బ్యాంకి ప్రెసిడెంటు శ్రీ బిక్కిన వెంకటరత్నంగారి అంత్యోపన్యాసంతో సభ ముగిసింది ... అల్పాహార విందు జరుపబడింది

దక్షిణ కలకత్తాలో ఒక భూస్వామికి, జిరాయతీదార్లకు తగాయిదా వచ్చి కొట్లాట జరుగగా ఒక వ్యక్తి మరణించాడు.

రేడియో

(జూన్ 28, సోమవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వరి; 7-30 మద్రాసు వరి; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు బి వరి; 1-30 మద్రాసు ఎ వరి; 1-40 (హిం. తె. వా); 4-0 (రి); సాయంత్రం 5-30 తె. రాజామణి (గా); 6-0 సంగీత శిక్షణ; 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్తుల కార్యక్రమం-వరస ...: పాట: విశేషాలేమిటి; ...: విగ్రహాల ప్రతిష్ఠ-ప్రసంగం: టి రామచంద్ర; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం—గోష్ఠిగానం; 7-30 (రి); 7-45 ప్రస్తుత విశేషము-(ప్ర); 8-0 (స్టూ. రి); 9-0 (ఆం. వా); 9-15 ప్రసంగం (ఆం); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఏ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 తె. ఎమ్. లక్ష్మి, జి. రుక్మిణి (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 చెల్లం వేణుగోపాలన్ (గా); 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 (రి); సాయంత్రం 5-30 ఎస్. ఆర్. వేది (గా); 5-45 ఎస్. రాజం (గా); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆం); 6-25 పాల్ఘాట్ సుబ్రహ్మణ్యయ్యర్ (గా); 7-0 (స్టూ. రి); 7-45 (రి); 8-30 చిత్తూర్ వి. రామచంద్రన్(గా); 9-0 (ఆం. వా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా)—వాతావరణ సూచన; 7-15(రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రి); 1-30 (ఆం. వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 విలయ విద్వాంసుడు (క్లా); 2-15 ఎమ్. డి. రామనాథయ్యర్ (మైసూర్ వాసుదేవాచార్ కృతులు); 4-0 తె. ఎస్. మునివెంకటప్ప (వీ); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్తుల కార్యక్రమం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్తుల కార్యక్రమం; 7-30 జంత్ర సమ్మేళనం; 8-0 ఇందిరా పార్థసారథి; 8-15 ఆగిపోయిన ప్రయాణము: నాటిక; 9-30 షేక్ చిన్నపీరు సాహెబ్ (నా); 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం 6-55 (రి); 7-0 (తె. వా); 7-15 టి. వి విశ్వనాథన్ (గా); 7-45 మహమ్మద్ వజీర్ (గి); 8-0 (ఆం. హిం. వా); 8-30 రియాజుద్దీన్‌ఖాన్ (ఖ); 8-45 మహమ్మద్ వజీర్ (షు); మధ్యాహ్నం 12-30 (రి); 1-0(రి); 1-50 (తె. వా); సాయంత్రం 5-30 పి చెల్లప్ప (గా); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ — పాదుకా పట్టాభిషేకం; హరికథా కాలక్షేపం-వెంపటి సుబ్బనారాయణ భాగవతర్; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ — పాదుకా పట్టాభిషేకం (రెండవ భాగం); 8-0 పుస్తకసమీక్ష (ఉ); 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 రియాజుద్దీన్‌ఖాన్ (ఖ); 8-30 ఆధునిక్ గాయకి-తానోంకే ప్రకార్; రూపక కార్యక్రమం; 9-0 (ఆం. ఉ. వా); 9-30 టి వి విశ్వనాథన్ (గా); 10-15 (రి); 10-30 ప్రసార సమాప్తి.

It's only in Squarewords that the photographic (the most foolproof) system is used

... సెంట్లు ... అన్ని షాపుల్లో దొరకును

N. C. Z
స్ప్రే ప్రాసెస్
స్కిమ్ మిల్క్ పౌడర్
శ్రేష్ఠతకు, మంచి ప్యాకింగుకు మిక్కిలి ప్రసిద్ధి. ప్రజాదరణ గాంచిన పాలగుండ. అందరు దిగుమతిదారుల ద్వారా ధారాళంగా, క్రమంగా లభిస్తుంది. అతి సరసమైన ధరలకు అమ్మబడుతున్నది.
ఉత్పత్తి చేసేవారు:
నేషనలు కో ఆపరేటివ్ జూవెల్‌వర్ కూప్ సెంట్రల్ ఆమ్‌స్టర్‌డామ్ (హాలెండ్)
80 ఫ్యాక్టరీలను కంట్రోలు చేస్తూ పాలనుండి తయారయ్యే వస్తువులను సంవత్సరమునకు 88,840 టన్నుల చొప్పున ఉత్పత్తి చేసే బ్రహ్మాండమైన సహకార సంస్థ.
ఇండియాలో సోల్ ఏజెంట్లు:
టి. టి. కృష్ణమాచారి అండ్ కో.,
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ.

DEAFNESS CURE
No matter who has failed, Guaranteed cure permanently with complete restoration of auditory power by "RAPID AURAL DROP & EMERALD PILL". Rs. 37|13|- chronic and perforated drum Rs. 151|4|-. Dr. Sherman. F.C.S. (U.S.A.), 28, Ramdhone Mitra Lane, Calcutta-4.

DAYAL INK (REGD)
సర్వజన ప్రియమైన
దయాల్ ఇంక్
ఎల్లప్పుడు ఉపయోగించుడు.
DAYALBAGH INK FACTORY
KAKINADA



వాటర్ బరీస్ కాంపౌండుతో పొందండి



మీ రోజువారి ఆహారమునకు తోడుగా వాటర్ బరీస్ కాంపౌండునుచేర్చి భుజించినచో, మీబలం వృద్ధియై అలసట, దగ్గు, పడిసెము మొదలైన జబ్బులను నిరోధించు శక్తి హెచ్చును. ఇది మీ కవసరమైన సౌష్ఠవ నిరోధ శక్తిని అదనంగా నిచ్చు పుష్టికర పదార్థములతో నిండియున్న నిరూపిత టానిక్.
వటిష్ఠమగు ఆరోగ్యమును వృద్ధిచేయుటకు బిడ్డలకు సహకారిగా వాటర్‌బరీస్ పేరుగాంచినది. సేవించుటకు మిక్కిలి రుచికరమైనది. నేడే కొనండి.

వాటర్ బరీస్ కాంపౌండ్
మిమ్ములను శక్తివంతులుగా నుంచును
J. 72-53

మాహేలో నిత్యజీవితావసర వస్తువులకు కరవు

ఫ్రెంచి అధికారులవద్దకు 200 మంది రాయబారం

("ఆంధ్రప్రభ" విలేకరి)

తెల్లిచెర్రి, జూన్ 25 — ఫ్రెంచి మాహే పౌరులు 200 మందికిపైగా నిన్న ఫ్రెంచి అడ్మినిస్ట్రేటరు వద్దకు రాయబారం వెళ్ళి ఇండియా నుంచి సరుకులు రానందువల్ల నిత్యజీవితావసర వస్తువులు కరువై సులమల మాడిపోతున్నామని విజ్ఞప్తి చేసుకొన్నారు. ఉన్న కొద్ది నిల్వల ధరలు క్రమక్రమంగా పెరిగిపోతున్నవట.

రాయబారం వెళ్ళినవారిలో వర్తకులు, దుకాణాదారులు కూడా కలరట.

మహాజన సభ వాలంటీర్లు, కమ్యూనిస్టు వాలంటీర్లు ఇండియానుంచి మాహేకు సరుకులు పోకుండా పికెట్ చేస్తున్నారు. మాహే నిత్యజీవితావసర వస్తువులకు పూర్తిగా ఇండియాపై ఆధారపడవలసి వున్నది.

సరుకుల దిగుమతికి తాము సర్వవిధాలా కృషి చేస్తున్నామని, చెయ్యగలమని ఫ్రెంచి అడ్మినిస్ట్రేటర్ సమాధాన మిచ్చినట్లు తెలుస్తున్నది.

పుదుచ్చేరికి ఫ్రెంచి సైనికదళాలు చేరిన కారణంగా ఫ్రెంచి ఇండియా విమోచనకు మరింత త్వరగా కృషి సాగించవలసిన అవసర మేర్పడిందని ఇటీవల స్వాతంత్ర్యం ప్రకటించుకొన్న నేర్‌ధారా అడ్మినిస్ట్రేటివ్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. పురుషోత్తమన్ ఒక ప్రకటనలో పేర్కొన్నట్లు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

ఫ్రెంచి సరిహద్దులో మద్రాసు అధికారి పర్యటన

కడలూర్, జూన్ 25— ఇండియా, ఫ్రెంచి ఇండియా సరిహద్దులలో బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చెయ్యడం నిమిత్తం మద్రాసు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి. ఆర్. రాజరత్నం నిన్న యిక్కడకు వచ్చారు.

"ఆంధ్రప్రభ" విలేకరితో ఆయన ముచ్చటిస్తూ, పుదుచ్చేరికి ఫ్రెంచి సేనలు వచ్చినంత మాత్రాన ఇండియన్ పౌరులు భీతిచెందనవసరంలేదని, ఇండియా ప్రభుత్వం ఈ విషయాలన్నీ అప్రమత్తతతో పరిశీలిస్తున్నదని అన్నారు. సరిహద్దు ప్రజలలో ఆత్మ విశ్వాసం కలిగేటట్లుగా సరిహద్దులలో తాము బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు.

ఫ్రెంచి అనుకూలపక్షంనుంచి ముస్లిం నాయకుని రాజీనామా

తిరువాన్నూర్, జూన్ 24 — కారైక్కాల్‌లోని ఒక ఫ్రెంచి అనుకూల పక్షం కార్యవర్గానికి అధ్యక్షుడు, పెద్ద వర్తకుడు అయిన ముస్లిం నాయకుడు మిస్టర్ ఎమ్. వై. ఎస్. మారికార్ నేడు తన అధ్యక్ష పదవికి, ఆ పక్షం సభ్యత్వానికి రాజీనామా నిచ్చారు.

ఫ్రెంచి ఇండియా ఇండియాలో ఒక భాగమేనని, ఇండియా యూనియన్‌తో చేరి వున్నప్పుడే ఫ్రెంచి ఇండియా ప్రజలు అభివృద్ధి పొందగలరని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఫ్రెంచి ఇండియా ముస్లింలు దేశభక్తి కలిగివుండాలని, విలీనీకరణోద్యమాన్ని బలపరచాలని ఆయన ఉద్బోధించారు.

విద్యార్థి నాయకులకు స్వాగతం

పుదుచ్చేరి, జూన్ 24— నిన్న ఇక్కడ సత్యాగ్రహంచేసి ఫ్రెంచి పోలీసులచే ఈడ్చుకుపోబడ్డ విద్యార్థులు నేడు విడుదల చెయ్యబడగా వారికి ప్రజలు ఘనమైన స్వాగతాన్ని ఇచ్చారు.

పోలీసు లాకప్‌లో ఈ విద్యార్థులు ఆరు గంటలసేపు డిటెయిన్ చేయబడ్డారు. ఆ సమయంలో వీరిని పోలీసులు తీవ్రంగా కొట్టారు. బూటుకాళ్ళతో తమ ముఖాలమీద పోలీసులు తన్నారని, ఎడవేసి తొక్కారని ఒక విద్యార్థి వెల్లడించాడు.



ఢిల్లీ విమానాశ్రయంలో సైనికవందనాన్ని స్వీకరిస్తున్న చైనా ప్రధాని

జెనీవానుంచి వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్-లైకి ఇండియా ప్రధాని నెహ్రూ స్వాగతం

రాజ్‌ఘాట్‌లో గాంధీజీ సమాధిపై భక్తిప్రపత్తులతో చౌ ఎన్-లై పుష్పమాల వుంచినప్పటి ఫోటో

ఇండియా-కాశ్మీర్ అవినాభావసంబంధం

ప్రధాని బక్షీ పునరుద్ఘాటన

శ్రీనగర్, జూన్ 24 — కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ ఇక్కడికి 18 మైళ్ళలోవున్న పట్టన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, కాశ్మీర్‌ను ఇండియా నుంచి వేరుచేయడం ఎన్నటికీ సాధ్యం కాదన్నారు. కాశ్మీరీలు ఇండియాతో కలిసి వుండడానికే శాశ్వతంగా నిశ్చయించారని నొక్కి వక్కాణించారు.

ఇంతకు ముందు పరిపాలనలో ప్రజలు పడిన బాధలను ఆయన ప్రస్తావించి, మూడు సంవత్సరాలకు సరిపోయినంత ఆహార ధాన్యం కాశ్మీర్‌లో నేడు వున్నదని, ఆహార ధాన్యాలకు సంబంధించినంతవరకు ప్రజలు నిశ్చింతగా వున్నారని ఆయన అన్నారు.

కాని, మనం ఆహార ధాన్యాల విషయంలో స్వయం పోషకం కావాలని ప్రయత్నిస్తున్నాము. ఈ ప్రయత్నసిద్ధి కోసం కొత్త కాలువలు త్రవ్వుతున్నాము. ఇతర సాధనాలు వినియోగిస్తున్నాము. ఈ విషయంలో ప్రజలు సహకరించాలని కోరుతున్నామని ఆయన ప్రసంగించారు.

విద్యాశాఖామంత్రి మిస్టర్ సాదిక్ ప్రసంగిస్తూ, ఈ తొమ్మిది నెలలలో సాధించినది గడచిన ఆరు సంవత్సరాల పరిపాలనలో సాధించబడలేదని అన్నారు.

కరాచీ సహాయం కోసం "ఆజాద్" కాశ్మీర్ అభ్యర్థన

లాహోర్, జూన్ 22— "ఆజాద్" కాశ్మీర్ ప్రభుత్వం ప్రెసిడెంట్ కర్నల్ షేక్ రహమాన్ నిన్న ముర్రేకొండలలో పాకిస్తాన్ ఆర్థిక మంత్రి చౌధురీ మహమ్మద్ ఆలీని కలుసుకొని అభివృద్ధి పథకాల నిర్వహణ కోసం ఆర్థిక సహాయం కోరాడని తెలుస్తున్నది.

ఆంధ్ర విజ్ఞానసమితి

మద్రాసు, జూన్ 26—ఆంధ్ర విజ్ఞాన సమితివారు రాయపేటలోని వారి సొంత కళా మందిరంలో శ్రీ డి. వి. నరసరాజుగారు రచించిన "నాటకం" అనే నాటకాన్ని 27 వ తేదీ ఆదివారం సాయంకాలం 6-30 గంటలకు ప్రదర్శిస్తారు.

శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావుగారు అధ్యక్షత వహిస్తారు.

పాకిస్తాన్ సరిహద్దులో దొంగలముఠాతో పోరు

ఒక్క గజ దొంగ గాయపడిన వైనం

జోధ్‌పూర్, జూన్ 24 — ఇండో - పాకిస్తాన్ సరిహద్దులోని బర్మేర్ ప్రాంతంలో రెండు రోజుల క్రితం సాయుధులైన దోపిడీ దొంగలకు, పోలీసులకు తీవ్రమైన సంఘర్షణ జరిగిందని ఇక్కడికి చేరిన వార్తలు తెలుపుతున్నాయి.

ఒంటెలపై స్వారీఅయిన 25 మంది పాకిస్తాన్ సరిహద్దు దాటుతుండగా సరిహద్దు రక్షణకు నియోగించబడిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ జనక్‌సింగ్ కొందరు పోలీసులతో సవాలు చేశారని, ఒంటెలపై వున్నవారు జవాబుగా కాల్పులు సాగించారని, మూడు గంటలపాటు కాల్పులు సాగగా, సౌదా జగత్‌సింగ్ అనే గజదొంగ గాయపడగా, తక్కినవారు ఆ దొంగను, కొన్ని ఒంటెలను వదలి పారిపోయారని తెలుస్తున్నది. తర్వాత పోలీసులు ఆ దొంగల ముఠాను పాకిస్తాన్ సరిహద్దు వైపుకు తరుముతూ వెళ్లారట.

గాయపడిన జగత్‌సింగ్ చికిత్స నిమిత్తం మహాత్మాగాంధీ ఆస్పత్రిలో చేర్చబడ్డాడు.

బొంబాయి స్వదేశీ లీగ్‌కు చెందిన శ్రీ ప్రాన్‌లాల్ దేవకరన్ నాన్‌జీ కలకత్తాలో శనివారం నాడు ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యోద్యమం రోజులలో స్వదేశీ ప్రచారం జరిగినట్టుగా ఇప్పుడు కూడా జరుగవలసివున్నదని, ఇండియా ఆర్థిక అభివృద్ధికి ఇది అత్యవసరమని అన్నాడు.

"సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు ప్రథమ స్థాన మివ్వాలి"

కర్నూలుజిల్లా కాంగ్రెసు కమిటీ అభ్యర్థన

కర్నూలు, జూన్ 25—

రాయలసీమ ప్రజావసరాలకు ప్రథమస్థానం ఇవ్వాలని కోరుతూ కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక కమిటీ నిన్న ఇక్కడ జరిగిన తన సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కమిటీ ప్రెసిడెంటు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు సమావేశానికి అధ్యక్షత వహించారు.

కమిటీ ఆమోదించిన తీర్మానంలో దిగువ విధంగా పేర్కొనబడింది:—

"కృష్ణానది జల వినియోగ సమస్యను జాగ్రత్తగా పరిశీలించిన పిదప కమిటీ ఒక అభిప్రాయానికి వచ్చింది. ఆ నదికి ఎగువ భాగాన వున్న జిల్లాల అవసరాలను, హక్కులను ఆంధ్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండునూ సిద్ధాంత రీత్యాయే కాక కార్యాచరణలో కూడా గుర్తించాలి. అంతేగాక, ఇవి తరచుగా కరువు కాటకాలకు గురయ్యే ప్రాంతాలు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలు కూడా కాబట్టి ఈ ప్రాంతాలకు ప్రథమస్థానం ఇవ్వాలి. రాయలసీమ ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతమని, కరువు కాటకాలకు నిలయమని అందరూ ఆమోదించారు. కాలమానం సరిగా లేని సమయాలలో రైతులకు తగురక్షణ కల్పించడానికి ఇరిగేషన్ సౌకర్యాలు సమగ్రంగా లేవు.

"ఈ ప్రాంతానికి ప్రయోజనకరమైన ప్రాజెక్టులు ఒక్క తుంగభద్ర ప్రాజెక్టుతప్ప ఇంకేమీ తలపెట్టబడలేదు. వీటన్నిటిదృష్ట్యా కృష్ణానదీ జలాల వినియోగం సందర్భంలో సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు ఎక్కువ ప్రాధాన్య మివ్వాలి.

"తద్వారా ఆ నదికి ఎగువనవున్న కడప, కర్నూలు జిల్లాలకు ఇరిగేషన్ సౌకర్యాలు ఏర్పడగలవు. క్షామ నివారణకు తోడ్పడుతుంది. కృష్ణానదిపై పెద్దప్రాజెక్టులను నిర్మించే విషయంలో ఆంధ్ర ప్రభుత్వం, శాసన సభ్యులు ప్రజలకు న్యాయం కల్గించగల ఆర్థికావసరాలకు కాక రాజకీయ కారణాలకు ప్రాధాన్యమివ్వడం శోచనీయం.

"రాయలసీమ ప్రజలు నందికొండ ప్రాజెక్టుకు వ్యతిరేకులుకారు కాని, దిగువప్రాంతాల వారిచే నదీజలాలు వినియోగింపబడేముందు రాయలసీమ ప్రజల అవసరాలను, కోరికలను తీర్చాలి. ఆహారం విషయంలో ఆంధ్ర రాష్ట్రం మిగులురాష్ట్రం కాబట్టి ప్రాజెక్టుల అమలు విషయంలో ఆహారోత్పత్తికంటె క్షామ నివారణమే ప్రధానమైన విషయంగా గుర్తింపబడేది ఇందువల్ల సుస్పష్టమౌతున్నది.

"రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కారణాలకు, ఒత్తిడికి లొంగిపోయి [illegible] పంచవర్ష ప్రణాళికలో సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు ప్రథమస్థానం ఇవ్వాలనే వాదంలో కల సహేతుకాన్ని ఆంధ్ర ప్రభుత్వం గుర్తించగలదని కమిటీ అభిప్రాయం.

"సిద్ధేశ్వరం ప్రాజెక్టు కృష్ణా- పెన్నార్ ప్రాజెక్టులో ఒక భాగమే. దానిని గురించి దర్యాప్తు ఇదివరకే జరుపబడింది. అవసరమైన మార్పులను చేసి దానిని కూడా ప్రారంభించడంలో ఏమీ చిక్కు వుండబోదు.

"ఈ సందర్భంలో లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకునకు, రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి ఒక విషయాన్ని జ్ఞప్తికి తేదలచాము. ఆంధ్ర రాష్ట్రావతరణానంతరం తొలి సంవత్సరాలలో రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రథమ స్థానం ఇవ్వాలని శ్రీబాగ్ ఒడంబడికలో ఒక షరతుగా పేర్కొనబడింది. నదీ జలాలను రాయలసీమ ప్రజావసరాలకు మొట్టమొదటగా వినియోగించాలని సూచింపబడింది. శ్రీబాగ్ ఒడంబడిక అమలు పరచబడుతుందని రాష్ట్రకాంగ్రెసు కమిటీ హామీ ఇచ్చింది. ఈ హామీని గౌరవించాలని ఈ కమిటీ కోరుతున్నది. సిద్ధేశ్వరం ప్రాజెక్టు మొట్టమొదటగా ప్రారంభించబడేటట్లు వారు కృషి చెయ్యాలి. అలా కాకపోతే, రాయలసీమకు ప్రజలు చాలా అసంతృప్తి చెందుతారు.

"ఈ సమస్యను కేంద్రం కూడా పరిశీలించాలని కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. కేంద్రం క్షామపీడిత ప్రాంతాలకు సహాయం చెయ్యాలి. అందుకోసం ప్రథమ పంచవర్ష ప్రణాళికలో సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు ప్రథమస్థానం ఇవ్వాలి."

కలకత్తాలోని ఒక వీధిని త్రవ్వి భూమిలోపల వున్న టెలిఫోన్ కేబుల్స్‌ను దొంగలు ఎత్తుకొనిపోయినందున శనివారంనాడు నగరంలో టెలిఫోన్ ఎక్స్‌చేంజీలు చెడిపోయినవి.

(6 వ పేజీ తరువాయి)

జరపడానికి ఈ సంఘంవారు వెంటనే పూనుకోవాలని కోరారు. శ్రీ తాడేపల్లి బసవయ్యగారు వందనము లర్పించారు.

23 వ తేదీని అధ్యక్షులు శ్రీ నర్రా సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగిన ప్రత్యేక సమావేశంలో శ్రీ సి. వి. బసవగారు మైనర్ రేవుల అభివృద్ధి, కోస్తా వ్యాపారము లను గూర్చి ప్రస్తావించారు.

బళ్లారిలో 144 వ సెక్షన్

పట్టణానికి అయిదుమైళ్ల దూరంలో నెల రోజులవరకు సభలు, ఊరేగింపులు వగైరా జరపరాదని ఉత్తరువు

బళ్లారి, జూన్ 26—బళ్లారి మునిసిపల్ ఏరియాకు చుట్టుపట్ల అయిదుమైళ్ళ దూరంలో ఎవ్వరూ ఊరేగింపులు, ప్రదర్శనలు, బహిరంగ సభలు జరపరాదని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 వ సెక్షన్ క్రింద నిన్న సాయంత్రం జిల్లా మేజిస్ట్రేటు ఉత్తరువు జారీ చేశారు. ఉత్తరువు నెల రోజుల వరకు అమలులో వుంటుంది.

బళ్లారిని మైసూరు రాష్ట్రం నుంచి వేరుచేసి ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని ఆందోళన చేసే నిమిత్తం రేపు జరుగనున్న బహిరంగ సభలో ప్రతిజ్ఞ తీసుకొనడానికిగాను సమైక్యంగా సన్నద్ధులు కావలసిందిగా బళ్లారి మునిసిపల్ ఏరియాలోని ఆంధ్రులకు విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంచిపెట్టబడినవి. బళ్లారి తాలూకాను మైసూరు రాష్ట్రంలో చేర్చినందుకు ఆంధ్రులెల్లరు వజల్ అలీ కమిషన్‌కు తీవ్రనిరసన తెలుపుతూ మౌనంగా ప్రదర్శనలు జరుపవలసిందనికూడా కరపత్రంలో విజ్ఞాపన చెయ్యబడింది.

ఈ కరపత్రాలు పంచిపెట్టబడ్డమే పైని పేర్కొన్న విధంగా 144 వ సెక్షన్ జారీ చెయ్యడానికి కారణమని విశ్వసించబడుతున్నది.

గత అక్టోబర్ 1 వ తేదీని ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయినప్పుడు బళ్లారి తాలూకా మైసూరు రాష్ట్రంలో చేర్చబడింది.

పెళ్ళి ఊరేగింపులకు, శవాన్ని గొనిపోయే ఊరేగింపులకు ఈ ఉత్తరువు వర్తించదు.

బడుగు దేశాలకు సాంకేతిక సహాయం

1954 లో కొంత మొత్తం తగ్గింపు

జెనీవా, జూన్ 24— మిత్రరాజ్యసమితి 1954 లో బడుగుదేశాలకు సాంకేతిక సహాయ కార్యక్రమం క్రింద 1,90,00,000 డాలర్లు మాత్రమే ఖర్చుపెట్టదలచింది. ఇది క్రిందటి సంవత్సరం కేటాయించబడిన మొత్తంకంటె 45,00,000 డాలర్లు తక్కువ.

మిత్రరాజ్యసమితి సాంఘిక, ఆర్థిక సంఘానికి సాంకేతిక సహాయక సంఘం సమర్పించిన ఆరవ వార్షిక నివేదికలోనే ఈ సంగతి వెల్లడించబడింది. సమితి ఆర్థిక, సాంఘిక సమస్యల సంఘం జెనీవాలో జూన్ 29 వ తేదీని సమావేశమౌతున్నది.

1954 లో 76 దేశాలలో 926 ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయి. వీటిలో నూరింట 60 వంతులు క్రిందటి సంవత్సరంనుండిగాని, అంతకుక్రితంనుంచిగాని కొనసాగుతున్నవే.

మొత్తం 2,20,00,000 డాలర్లు 1954 కార్యక్రమానికి అవసరమని అంచనా వేయబడినప్పటికీ మూడుకోట్ల డాలర్లు రిజర్వు నిధిగాను, పెట్టుబడిగాను వుండడానికి అవసరమని కార్యక్రమం వ్యయం 1,90,00,000 డాలర్లకే పరిమితం చెయ్యబడ్డట్లు నివేదిక సూచిస్తున్నది.

1953 లో సమితి సాంకేతిక సహాయం విశేషంగా పొందిన దేశాలలో ఇండియా రెండవది. 1954 లో కూడా ఇండియాలో ప్రాజెక్టులు అనుకున్న ప్రకారం కొనసాగితే 1954 లో కూడా ఇండియా ఎక్కువ సహాయం పొందిన దేశం కాగలదు.

సమితి సాంకేతిక సహాయక సంఘ కార్యవర్గాధ్యక్షుడైన మిస్టర్ డేవిడ్ ఓవెన్ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ప్రసంగిస్తూ, యీ సహాయాన్ని పూర్తిగా వినియోగించుకొనడానికి ఇండియా ఒక కార్యనిర్వాహక సంఘాన్ని ఏర్పాటు చేసుకొన్నదని అన్నారు.

జులై 2 నుంచి కోర్టులవద్ద పికెటింగ్

గీతపనివారి కార్యాచరణ సంఘ నిర్ణయం

విజయవాడ, జూన్ 26— ఆంధ్రరాష్ట్ర మాజీ గీతపనివారి కార్యాచరణ సంఘ సమావేశం నిన్న యిక్కడ జరిగింది. జూన్ 10 వ తేదీనుంచి జరుపబడుతున్న మాజీ గీతపనివారి సత్యాగ్రహోద్యమాన్ని సమీక్షించి, గ్రామాలలో ఉద్యమాన్ని తీవ్రతరం చెయ్యవలసిందిగా జిల్లా కార్యాచరణ సంఘాలను కోరారు.

విజయవాడలో సత్యాగ్రహ శిబిరాన్ని స్థాపించడానికి, జులై 2 వ తేదీనుంచి కోర్టుల వద్ద పికెటింగ్ చెయ్యడానికి కూడా నిర్ణయించారు.

జెయిళ్ళలో వున్న మాజీ గీత పనివారి స్థితిగతులను విచారించడానికి, సత్యాగ్రహోద్యమాన్ని విస్తృతం చెయ్యడానికి శ్రీ గౌతు లచ్చన్నగారు అధ్యక్షులుగా పాలక సంఘం ఏర్పాటు చెయ్యబడింది.

అరెస్టు చెయ్యబడ్డ మాజీ గీత పనివారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

అస్సాం రాష్ట్రానికి లోక్ సభలో 12 స్థానాలు కేటాయించబడినవి. అస్సాం అసెంబ్లీలో 108 సీట్లు వుండగలవు.

అనంతపురానికి యూనివర్సిటీ కమిషన్ రాక

అనంతపురం, జూన్ 21— అనంతపురం ఆర్ట్సు కాలేజీలో కొత్తకోర్సులు (బి.ఎ., జువాలజీ మెయిన్, బాటనీ సబ్సిడీగా) ప్రారంభింపబడనున్న సందర్భంలో మద్రాసు యూనివర్సిటీ కమిషన్ (ఇద్దరు సభ్యులు) ఇక్కడికి వచ్చింది. కాలేజీ ప్రిన్సిపాలు మిస్టర్ ఆర్. వి. హెచ్. హల్మన్ కమిషన్‌కు స్వాగత మిచ్చారు. కొత్తకోర్సు ఈ యేటి నుంచే ప్రారంభించబడ గలదని తెలుస్తున్నది.

విపణివీధి

నవరసు రేట్లు

మద్రాసు, జూన్ 26—

అమ్మకం వస్తువు	రూ.	అ.	పై.
నవరం చిల్లరధర	58	0	0
పొల్లా బంగారం	86	8	0
మూరా బంగారం	85	0	0
వెండి వందతులాలు	153	0	0
వెండి తులం 1-కి	1	10	0

వేరుసెనగ గింజలు

531 పౌనులు) 143 146-0-0

వేరుసెనగనూనె బజారు ధర:—

3 ఎస్ ఎస్ ఎ. రెడీ 268-0-0

ఆముదం 500 [illegible] 200-0-0

వేపు రోటసి, స్పైస్ (బ్రాండ్ పౌనుల) [illegible]

కొబ్బరినూనె కొలంబో 37½ పౌను

రాజా బ్రాండ్	28-8
ఆరోన్స్ బ్రాండ్	29-8
ఎపరిసు బ్రాండ్	29-8

పంచదార (224 పౌనుల బస్తా)

పార్కోసాన్	[illegible]
వ్యానిప్(133 పౌనులు)	49-[illegible]
ఉయ్యూర్	88-[illegible]

ఆదోని వేరుసెనగ, ప్రత్తి

ఆదోని, జూన్ 26—

వేరుసెనగ వప్పు రెడీ 143-8-0; వేరు సెనగనూనె రెడీ 12-13-0 ఆగస్టు 13-13-6; ఆగస్టు 12-11-6; వేరు సెనగపిండి రెడీ; 190-0-0 జూలై 194-0-0, ఆగస్టు 199-0-0; గుత్తి వేరుసెనగకాయ 5-13. కోరమండలి 5-11-0.

దూది: లకి —358/40; పారం 32[illegible] ప్రత్తి లకి 138, ముంగారి 113, పారం 115; ప్రత్తిగింజలు రెడీ లకి, రు 12/[illegible] పారం 10-0-0.

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూన్ 26—

అమ్మకం వస్తువు	రు.	అ.	పై.
పొల్లా బంగారం రెడీ	85	7	
వెండి 100 తులాలు	150	6	
నవరసు	57	4	

న్యూయార్క్ ప్రత్తి (అక్టోబర్)

న్యూయార్క్, జూన్ 25—

నేటి ఓపెనింగ్	—	33 77
నేటి క్లోజింగ్	—	33 90

1954 జూన్ 27, ఆదివారం

జయనామ సంవత్సర

జ్యేష్ఠ [illegible] (M.A.P.)

[illegible] ICAL SUPPLIES, [illegible] dha Mudali Street, [illegible] ras-1.







ఇండియా సిరమిక్స్ లిమిటెడ్

(ఫ్యాక్టరీ: నెల్లూరు)

ఆంధ్రలో కెల్ల పెద్ద సెరమిక్ ఫ్యాక్టరి



ఉత్తమ రకం పింగాణీ టీ సెట్లు, కప్పులు, సాసర్లు, లోటాలు, పెరుగు కప్పులు, నీళ్ళ జాడీలు



వివిధ సైజులలోను, ఆకారములలోను, గుండ్రపు జాడీలు, ఆవకాయ, జాం, ద్రావకం జాడీలు, [illegible] ప్లేట్ పానులు, వాష్‌బేసినులు, [illegible] పేర్ ఫిట్టింగులు మొదలైన కానిక సామానులు తయారుచేయువారు:



[illegible] 1/95 [illegible]

కే. వి. సుబ్బారావు, గుంటూరు:

మైసూరు స్టేట్సు సేల్సు ఏజన్సీస్, బెంగుళూరు

గుంటూరు, కృష్ణా జిల్లాలకు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the Indian Express Press, Old Madras Club Compound. CLUB HOUSE. Mount Road, Madras.

Regd. No. M. 3938.
ANDHRA PRABHA, MADRAS.
సంపుటి: 17 సంచిక: 151
6 పేజీలు: వెల ఒక అణా
మద్రాసు: సోమవారం
28-6-1954

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు ౮౦౦౮౮౦

ASAFIYAH STATE LIBRARY HYDERABAD

ఈ ఏడాదిలోనే చైనాలో పండిట్ నెహ్రూ పర్యటన

న్యూ ఢిల్లీ, జూన్ 26—ప్రధాని పండిట్ నెహ్రూ ఈ ఏడాదిలో ఎప్పుడో ఒకప్పుడు చైనా వెళ్లి రాగలడని నేడు తెలుస్తున్నది. అయితే, ఆయన ఎప్పుడు వెళ్లేదీ ఆయనకు గల ఇతర పనుల వొత్తిడిపై ఆధారపడి వుంటుంది.

బర్మా ప్రధాన మంత్రితో కూడా చౌ ఎన్-లై చర్చలకు ఏర్పాటు

ఢిల్లీనుంచి పెకింగ్‌కు తిరిగి వెడుతూ రంగూన్‌లో ఆగడానికి చైనా ప్రధాని సమ్మతి

రామమూర్తి కమిటీ నివేదికపై నిర్ణయాలు

వెంటనే జరగవలసిన అవసరం లేదని శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ప్రకటన

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 27—

మద్యనిషేధ విధానాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు జరిపించడానికి గాను ఆయా రాష్ట్రాలలో మద్యనిషేధం అమలు జరుగుతున్న పద్ధతినిగురించి రిపోర్టుపంపమని ప్లానింగ్‌కమిషన్ ఆదేశంవచ్చినందున రామమూర్తికమిటీ నివేదికపై తగు నిర్ణయం చేయవలసిన అవసరం లేదని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిచ్చట ప్రకటించారు.

మద్యనిషేధ సమస్యపై దేశం అంతటికీ ఒకే విధానాన్ని ప్లానింగ్ కమిషన్ రూపొందించవచ్చుననికూడా డిప్యూటీ ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రం మొత్తంమీద తీపికల్లు తీతకు అనుమతించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వము అమలుజరపగలదనీ, అయితే అలా అనుమతించడానికి ముందు ఆ అవకాశం దుర్వినియోగంకాకుండా చూడ్డానికి తగు చర్యలను ప్రభుత్వం తీసుకొనవలసి వుంటుందన్నారు.

ప్రాంతాలలో సత్యాగ్రహం సాగుతున్నందున త్వరితంగా తీపికల్లు తీతకు ప్రభుత్వం అనుమతించగలదా? అన్న ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డిగారు సమాధానం చెబుతూ, ప్రభుత్వం హడావిడిగా గాని, వత్తిడికి గాని లొంగి ఎలాంటి పనులు చేయదని, అలా చేయడంవల్ల తప్పులు జరగవచ్చుననిఅన్నారు. ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని చేసింది కనక అందుకు సంబంధించిన అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించిన తరువాత ఆ నిర్ణయాన్ని అమలు జరిపించగలమని వివరించారు.

"మద్యనిషేధమే ఆంధ్ర ప్రభుత్వం నిశ్చిత విధానం. దానిని ఎలా ఎంతవరకు సమర్థతతో అమలు జరపవచ్చుననే విషయంలోనే ప్రభుత్వం కృషిచేస్తుంది" అని కూడా శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు. రామమూర్తికమిటీ నివేదికలో కూడా మద్యనిషేధం రద్దు కావాలన్న సూచనలు జరగలేదని, మద్యనిషేధం అమలునుగురించి అది కొన్ని సూచనలు చేసిందని, వాటిని ఇంకా పరిశీలించవలసి వుందని చెప్పారు. అంతేకాదు. ఈ సూచనలు కూడా ప్రభుత్వం కట్టుబడి వున్న మద్యనిషేధ విధానానికి సంబంధించిన వివరాలుగా వున్నవే కాని అసలు విధానాన్ని వ్యతిరేకించేవిగా లేవనికూడా తెలియజేశారు: తిరిగి కల్లు దుకాణాలు పెట్టాలని వారుచేసిన సూచనను ఆమోదించడానికి వీలులేదని చెబుతూ ఆ సూచన మినహా మిగిలినవాటిని సుముఖంగా పరిశీలించడంలో చిక్కులు వుండవన్నారు. దీనిపై వచ్చే నెలలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదనికూడా సూచించారు.

మద్యనిషేధాన్ని అమలుజరపడంలో కొన్ని లోపాలు వున్నమాట నిజమేనని అంటూ ప్రతిపక్షాలవారు చెబుతున్నంత చెడ్డ పరిస్థితి పల్లె ప్రాంతాలలో లేదన్నారు. మద్యనిషేధంవల్ల ప్రజలకు ముఖ్యంగా పల్లెవాసులకు పూర్తి లాభం కలిగిందని అంటూ ప్రజల మేలుకోసం మద్యనిషేధాన్ని ఇంకా కట్టుదిట్టంగా అమలు జరిపించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మద్యనిషేధం రద్దు కావాలనడాన్ని ప్రజలు సమర్థిస్తున్నారనే వాదాన్ని నిరాకరించారు.

తీపి కల్లుతీతకు, రాగడానికి రాష్ట్ర వ్యాపితంగా ఆమోదించాలని మంత్రివర్గం చేసిన నిర్ణయాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఆ నిర్ణయాన్ని అమలు జరపడం జరుగుతుందికాని వివక్షత లేకుండాను, వత్తిడికి లొంగి మాత్రం అమలు జరపమన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకొనడానికి మద్యనిషేధ మంత్రికి స్వేచ్ఛ కలదన్నారు. అయితే అవకాశాలను దుర్వినియోగం చేసిన సీరా సొసైటీలను రద్దు చేయవలసివుంటుందని, రాగాపని చేస్తున్న సొసైటీలకు యింకా అవకాశాలు ఇవ్వవచ్చుననిఅన్నారు.

చివరకు ప్లానింగ్ కమిషన్ కూడా నూతనముగా విధానాన్ని గురించి చెప్పమన్నదే కాని విశేష మద్యం పర్మిట్లు ఎలా ఇస్తున్నారు వగైరా వివరాలను కోరలేదన్నారు. విభిన్న విధానాన్ని గురించి చెప్పమని ప్లానింగ్ కమిషన్ కోరి వున్నందున మంత్రివర్గం పరిశీలనలు జరగవలదా? అన్న ప్రశ్నకు అలాంటి అవసరం లేదని, మద్యనిషేధం అమలు జరగాలనేది స్థిరంగా నిర్ణయమై పోయిందని డిప్యూటీ ముఖ్యమంత్రి నొక్కి వక్కాణించారు.

తెలుగునాడుకు రెండు రాష్ట్రాలనే వాదం

ఆత్మవినాశకరమని శ్రీ సంజీవరెడ్డిగారి హెచ్చరిక

కర్నూలు, జూన్ 27—ఆంధ్రప్రభుత్వం ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ, తెలుగు దేశాన్ని రెండు మూడు రాష్ట్రాలు చేయడం ఆంధ్రుల వినాశానికి దారితీయగలదన్నారు.

ఒకే భాష మాటాడే ప్రాంతాలను ఒకటి కంటె ఎక్కువ రాష్ట్రాలుగా నెలకొల్పడం సిద్ధాంతరీత్యా తప్పుకాకపోయినా, జనాభాను కూడా దృష్టిలో పెట్టుకోవాలంటూ ఆయన ఇలా అన్నారు:

"ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలుగావున్న హిందీ మాతృభాషగా గల ప్రాంతాల జనాభా అత్యధికం గనుక ఒకే రాష్ట్రంగా నెలకొల్పితే పరిపాలన కష్టతరమౌతుంది. ఇప్పటి రాష్ట్రాల విస్తరణ, జనసంఖ్య కూడా సరి సమానంగా లేదు. ఉత్తర ప్రదేశ్ జనసంఖ్య ఆరుకోట్లు, ఒరిస్సా జనసంఖ్య కోటి. కనుక రాష్ట్ర పునర్నిర్మాణంలో రాష్ట్రాల ఆకారం గూడా పరిశీలించి, జనాభా ఆరు కోట్లంత హెచ్చుగా కాకుండా, కోటంత కొద్దిగా కాకుండా చూడడం ఉచితం.

"రెండు రాష్ట్రాలు నిర్మించాలనే వాదాన్ని సమర్థిస్తే, మరొక తెలుగు ప్రాంతంనుంచి తమకొక ప్రత్యేకరాష్ట్రం కావాలనే కేకలు బయలుదేరుతాయి. దీనివల్ల మనం నిర్మించ దలచుకున్నదంతా భగ్నమౌతుంది.

బద్రీనాధ్‌లో హరిజన ప్రవేశం

షాపూర్ (గఢ్వాల్), జనవరి 25—12 మంది హరిజనులతో సహా తాను బద్రీనాథ్ దేవాలయాన్ని ప్రవేశిస్తున్నానని శ్రీ ప్రయాగలాల్ (ఎం. పి., సీతాపూర్) పోలీసు అధికారులకు, దేవాలయాధికారులకు తెలియజేశారు.

నెహ్రూతో మూడవరోజున తుదిసారిగా సమాలోచనలు

న్యూఢిల్లీ, జూన్ 27—

చైనా ప్రధాని చౌ ఎన్-లై రేపు బర్మా ప్రధాని ఉ నూతో సంప్రతింపులు జరుపగలడని నిన్న సాయంత్రం ప్రకటించబడింది.

పెకింగ్‌కు వెళ్ళేటప్పుడు రంగూన్‌లోఆగి, కొంతకాలం గడపవలసిందని బర్మా ప్రధాని ఆప్యాయంగా, సుహృద్భావపూర్వకంగా పంపిన ఆహ్వానాన్ని చైనా ప్రధాని సంతోషంతో ఆమోదించినట్టు ఈ ప్రకటనలో వివరించబడింది.

చైనా ప్రధాని 28 వ తేదీ మధ్యాహ్నం రంగూన్ చేరి, ఆ రాత్రంతా అక్కడవుండి, 29 వ తేదీ ఉదయం అక్కడినుంచి బయలుదేరి పెకింగ్ వెళ్ళతాడు. ఇందువల్ల పండిట్ నెహ్రూ, చౌ ఎన్-లైల మధ్య జరిగిన సంప్రతింపులను వివరంగా బర్మా ప్రధాని ఉ నూ తెలుసుకొనడానికి అవకాశం ఏర్పడ్డమేగాక బర్మా, చైనాల మధ్యగల సమస్యలను గురించికూడా వా రిద్దరు చర్చించుకోడానికి వీలౌతుంది.

చైనా ప్రధాని చౌ ఎన్-లై రంగూన్ పర్యటన నిర్ణయం ఢిల్లీలో హర్షించబడిందని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

భౌగోళికంగా చైనా ప్రక్కనే బర్మా వుండడమే గాక కల్లోలితమై వున్న ఆసియా దేశాలకు కూడా సరసనే వుంది. సాయుధ చైనా దళాలను తమ దేశంనుంచి వెళ్ళగొట్టడానికి తగు చర్య తీసికొనవలసిందని అప్పుడే బర్మా విజ్ఞప్తి చేసింది. బర్మాలో వున్న ఈ చైనావారు పీపుల్స్ రిపబ్లిక్‌కు వ్యతిరేకులు, అప్పుడే బర్మాలోని కొన్ని వర్గాలవారు నవ చైనాను గురించి భయపడుతున్నారు. ఇప్పుడో చైనాపై బర్మావారికి భయానుమానాలు తొలగి బర్మా, చైనాలమధ్య పరస్పరం సుహృద్భావం స్నేహభావం పొసగడానికి అది దోహదమివ్వవచ్చునని భావించబడుతున్నది.

రెండు రోజులు రంగూన్‌లో మకాం?

బర్మా ప్రకటన

రంగూన్, జూన్ 27—చైనా ప్రధాని, విదేశాంగమంత్రి అయిన చౌ ఎన్-లై సోమవారం ఉదయం బర్మా ప్రధానికి అతిథిగా రంగూన్‌కు రాగలడని బర్మా ప్రభుత్వం విదేశాంగశాఖా కార్యాలయం నేడు ప్రకటించింది.

చైనాప్రధానిరంగూన్‌లోఎంతకాలంవుండేదీ అధికార ప్రకటనలో వివరించబడలేదు. కాని ఆయన బహుశా 48 గంటలవరకు ఇక్కడ వుండవచ్చునని బర్మా ప్రధాని సన్నిహిత వర్గాలవారు అన్నారు.

జెనీవానుంచి ఢిల్లీకి చైనా ప్రధానిని తీసికొని వచ్చిన ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ విమానమే ఢిల్లీనుంచి ఆయనను రంగూన్‌కు తీసికొని వస్తుంది. బర్మా ప్రెసిడెంట్ డాక్టర్ బాఉకు అతిథిగా గవర్నమెంట్ హౌస్‌లో వుంటాడు.

నెహ్రూ-చౌల మధ్య జరిగిన సంప్రతింపులను పోలినవే ఉ నూ, చౌ ఎన్-లైల మధ్య ఇక్కడజరగగలవని అభిజ్ఞులు తలపోస్తున్నారు.

4 గంటల సేపు నెహ్రూ-చౌ చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 27—

నిన్న ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు మొత్తం 4 గంటల సేపు ఇండియా, చైనాల ప్రధానులు సమాలోచనలు జరిపినప్పటికీ వారి విషయాలను గురించి అధికార ప్రకటన వెలువడలేదు ఇండో-చైనా, కొరియాలలో శాంతిసాధన సమస్యలను గురించి వీరు చర్చించినారని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఆసియా రాజ్యాలన్నింటికీ ప్రాతినిధ్యం వుండగల సలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలని జెనీవాలో చౌ ఎన్-లై చేసిన సూచనను గురించి కూడా వీరు వివరంగా చర్చించి వుంటారని కూడా అభిజ్ఞులు సూచిస్తున్నారు.

నిన్న నాలుగు గంటలసేపు జరిగిన చర్చలు ప్రధాని నెహ్రూ బసలోని స్టడీరూమ్‌లోనే జరిగినవి. నిన్నటితో ఇండియా, చైనాల ప్రధాన మంత్రులు మొత్తం తొమ్మిదిన్నర గంటలసేపు అంతర్జాతీయ పరిస్థితులపై చర్చలు జరిపారు.

ఇండియా ఉపాధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు సాయంత్రం చైనా ప్రధానికి తేనీటి విందు చేశారు. ఆ సందర్భంలో వా రిద్దరూ కాస్సేపు ఇష్టాగోష్ఠిగా చర్చలు జరిపారు.

రేపు ఉదయం చైనా ప్రధాని ఇక్కడినుంచి బయలుదేరి రంగూన్ వెళ్ళుతున్నారు కనుక ఉభయ దేశాల ప్రధానుల మధ్య తుది సమాలోచనలు పూర్తి కావచ్చు. అటుపిమ్మట అధికార ప్రకటన వెలువడగలదు.

ఇంతవరకు చర్చలు పూర్తిగా సంతృప్తికరంగా వున్నవని అధికారవర్గాలవారు అంటున్నారు.

వాణిజ్య సంప్రతింపులు

చైనా ప్రధాని సలహాదార్లు యిద్దరు ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ కార్యదర్శి ఆర్. కె. నెహ్రూతో సమాలోచనలు జరుపుతున్నారు.

కొంతకాలం క్రితం చైనా రాయబారి కార్యాలయం పూనికపై ప్రారంభించబడిన చైనా-ఇండియా వాణిజ్య రాయబారాలు మొన్న జరిగినవి. తిరిగి శుక్రవారంనుంచి ఈ చర్చలు ప్రారంభించబడగలవు.

చైనా రాయబారి విందు

చైనా రాయబారి ఫుంగ్-సీన్ నిన్న సాయంత్రం చైనా ప్రధాని గౌరవార్థమై విందు చేశారు దానికి ఇండియా ప్రధాని నెహ్రూ, వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, చాలామంది అతిథులు హాజరైనారు. అతిథులలో మంత్రులు, కొన్ని దేశాల రాయబారులు, పార్లమెంట్ సభ్యులు, ఉన్నతోద్యోగులు వున్నారు. వచ్చిన అతిథులందరితోను కరస్పర్శచేసి, అందరితోను చౌఎన్-లై కలిసి మెలిసి తిరిగాడు.

పెకింగ్ పత్రిక హెచ్చరిక

లండన్, జూన్ 26—"పెకింగ్ పీపుల్స్ డైలీ" పత్రిక నేడు సంపాదకీయం వ్రాస్తూ శాంతిసాధనకు దీక్షవైకొన్న ఇండియా వంటి మహత్తర దేశం తమకు పొరుగు దేశమై వుండడం చైనా ప్రజల అదృష్టమని పేర్కొన్నట్టు పెకింగ్ రేడియో వెల్లడించింది.

ఇండియా ప్రధానితో చర్చలకై చైనా ప్రధాని ప్రయాణం గురించి వ్యాఖ్యానం చేస్తూ చైనా ప్రజల సుహృద్భావాన్ని, గాఢానురాగాన్ని భారత ప్రజలకు చౌ ఎన్-లై అందజేయగలడని పేర్కొన్నది.

చైనా, ఇండియాల స్నేహానుబంధం, ఆసియా రాజ్యాల మధ్య సుహృద్భావానికి నిదర్శనమని వివరిస్తూ ఆ పత్రిక ఇంకా ఇలా వ్రాసింది:

"ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు, ప్రధానులు అయిన వీరిద్దరూ ఢిల్లీలో సమావేశం కావడంవల్ల ఉభయ దేశాలమధ్య సుహృద్భావం గాఢమై, పరస్పర సహకారావకాశాలను సుదృఢం చేయగలదనడంలో సందేహం లేదు. రెండు దేశాలలోను గల 100 కోట్లమంది ప్రజలు స్నేహం, పరస్పర సహకారం ఆసియాలో శాంతి సాధనకు, తద్వారా ప్రపంచ శాంతికి దోహదమివ్వగలవనడంలో అనుమానం లేనేలేదు."

"దూరప్రాచ్యంలోను, ప్రపంచంలోను

(మిగతా 2 వ పేజీలో)

చైనా ప్రధాని తాజ్‌మహల్ సందర్శనం

న్యూఢిల్లీ, జూన్ 27— చైనా ప్రధాని చౌ ఎన్-లై నేటి ఉదయం ఆగ్రా వెళ్ళి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తాజ్‌మహల్‌ను, ఇత్‌మేద్-ఉత్-దౌలాను కూడా చూసి మధ్యాహ్నానికి ఇక్కడికి తిరిగి వచ్చారు.

ఆగ్రాలో ఆయనకుపౌరసన్మానం చేయబడింది. జ్ఞాపకార్థం తాజ్‌మహల్ నమూనా కూడా ఆయనకు బహూకరించ బడింది ఉత్కృష్ట లక్ష్యమైన శాంతిసాధనకు ఇండియా, చైనాలు కలిసి కృషి చేయగలవనే ఆశాభావాన్ని చైనా ప్రధాని వెల్లడించారు.

సర్క్యూట్ హౌస్‌లో జరిగిన పౌరసన్మాన సభలో చైనా ప్రధాని ఉపన్యసిస్తూ రెండు అగ్రరాజ్యాలు ఇండియా, చైనాల మధ్య స్నేహాభివృద్ధికి తన శక్తికొలదీ కృషిచేయగలవని చైనా ప్రధాని అన్నారు. ఆగ్రా పౌరుల తరఫున ఈ సన్మానం చేయబడింది.

చైనా ప్రధాని అయిదు నిమిషాలసేపు మాత్రమే ఉపన్యసించారు.

ఇండియా సందర్శించడానికి తనకు అవకాశం దొరికినందుకు తను ఎంతోగానూ సంతోషిస్తున్నాని ఆయన అన్నారు.

పార్లమెంట్ సభ్యుడు నగర కాంగ్రెసు అధ్యక్షుడు అయిన సేఠ్ అచలసింగ్ చైనా ప్రధానికి స్వాగతం చెప్పారు. కాంగ్రెసు, కమ్యూనిస్టు, ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు, విద్యాసంస్థల ప్రతినిధులు, ఈ సన్మానానికి హాజరైనారు.

దాదాపు 20 వేలమంది ప్రజలు ఈ సన్మాన సభకు హాజరైనారు.

ఉదయం 7-14 గంటలకు ఆగ్రా చేరిన చైనా ప్రధాని తిరిగి 10-50 గంటలకిల్లా అక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వచ్చారు.

చైనా ప్రధాని, ఆయన సలహాదార్లు తాజ్‌మహల్‌లో 45 నిమిషాలసేపు వుండి, అక్కడి అధికారులను గుచ్చి గుచ్చి అడిగి అన్ని విషయాలు సమగ్రంగా తెలుసుకున్నారు.

యుద్ధ ప్రేరేపకులకు చౌ ఎన్-లై హెచ్చరిక

ఆసియా వ్యవహారాలలో జోక్యం తగదని

("ఆంధ్రప్రభ" ఢిల్లీ కార్యాలయం నుంచి) న్యూఢిల్లీ, జూన్ 25—

"ఆసియానుంచి వైదొలగిపొండి" అని చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై నేటి రాత్రి తన గౌరవార్థం ఇక్కడ ప్రభుత్వం తరఫున చేయబడిన పెద్ద విందులో ప్రసంగిస్తూ "యుద్ధ ప్రేరేపకులను" హెచ్చరించారు.

నిన్నటి ఆసియాకు నేటి ఆసియాకు చాలా వ్యత్యాసం కలదనీ, యుద్ధ ప్రేరేపకుల కుతంత్రాలను శాంతిప్రియ దేశాలవారిలోను, ఆసియా ప్రజలలోను వెల్లివిరుస్తున్న నూతన ఆశాభావం పూర్తిగా భగ్నంచేయగలదని తాను ఘంటాపథంగాచెప్పగలననిమిస్టర్ చౌ ఎన్-లై పేర్కొన్నారు కూడా.

టిబెట్‌పై ఇండియా, చైనాలమధ్య జరిగిన ఒడంబడికలోని సూత్రాలు వివిధ దేశాల మధ్య సమస్యల సామరస్య పూర్వక పరిష్కారం సాధ్యమనే విషయాన్ని చక్కగా నిరూపిస్తున్నదని ఇండియా, చైనాల ప్రధాన మంత్రులిద్దరు కూడా ఖాయించారు.

ఈ ఉత్తమ సూత్రాలు విస్తృతతరంగాలలో కూడా గుర్తించబడిననాడు యుద్ధభయం పటాపంచలై పోయి, వివిధ దేశాలమధ్య పరస్పర సహకారభావం పెంపొందగలదని ఈ విందులో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ స్పష్టంచేశారు.

ఆయన ఇంకా యిలా వివరించారు:

"ఇండియా, చైనాలకు విశిష్టమైన సొంత ఆచార సంప్రదాయాలు, ప్రత్యేకమైన సంస్కృతులు, వున్నప్పటికీ, అవి రెండు చిరకాలంగా, రెండు ఆదర్శప్రాయమైన ఇరుగు పొరుగు మిత్రరాజ్యాలుగా మనుతున్నవి. గత 2,000 ఏండ్లుగా వాటి మధ్య ఎన్నడూ సంఘర్షణ అనేదే సంభవించి వుండలేదు.

"ఇది గత చరిత్ర, మనం యిప్పుడు ఈ సంక్షుభిత ప్రపంచంలో వర్తమానం అంచుపై నిలిచి వున్నాము. ఆదర్శప్రాయమైన మన గత చరిత్రనే మనం ఒరవడిగా స్వీకరించి వర్తమానంలోను, భవిష్యత్తులోను కూడా వ్యవహరించి కృతార్థులం కావలసి వున్నది."

ఇండియాతో చెలిమి

చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై ఇలా అన్నారు:

"ఆసియా భవితవ్యాన్ని తమ చిత్తం వచ్చినట్టు అన్యరాజ్యాలు నిర్ణయించే యుగం పూర్తిగా గతించిపోయింది.

"ఆసియా దేశాల ప్రజలు యావన్మంది కూడా శాంతినే ప్రబలంగా కాంక్షిస్తున్నారు. ఆసియాకు వెలుపలనున్న శక్తులే ఎప్పుడూ ఆసియా శాంతికి ముప్పు తెచ్చిపెడుతున్నవి అయితే, నిన్నటి ఆసియాకు, నేటి ఆసియాకు చాలా వ్యత్యాసం వున్నది.

"ఇండియా ప్రభుత్వంతోను, ప్రజలతోను తమ మైత్రికి చైనీస్ ప్రభుత్వం, ప్రజలు అమిత ప్రాధాన్యాన్ని యిస్తున్నారు.

"శాంతి ప్రియమైన, శాంతిసాధనకై త్రికరణ శుద్ధిగా కృషి చేస్తున్న ఇండియా తమకు పొరుగు దేశంగా వున్నందుకు వారు అమితంగా ఆనందిస్తున్నారు. కొరియాలో యుద్ధ విరమణను సాధించడంలో ఇండియా ప్రముఖ పాత్రను నిర్వర్తించింది. అలాగే ఇండో-చైనాలో యుద్ధానికి స్వస్తి చెప్పించడానికి కూడా అది నిర్విరామంగా కృషి చేస్తూనే వున్నది.

"కనుక ఆసియాలో శాంతి పరిరక్షణలో ఇండియా అమోఘమైన పాత్రను నిర్వర్తించవలసి వున్నదని నేను వేరే చెప్ప నవసరం లేదు."

మనోరథ సాఫల్యం

పిమ్మట, ప్రధాని నెహ్రూ ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"పదిహేను సంవత్సరాల క్రిందట నేను చైనాకు వెళ్ళినప్పుడు అక్కడ నాలుగైదు వారాలపాటు గడపాలని అనుకున్నాను ముఖ్యంగా మిస్టర్ చౌ ఎన్-లైని కలుసుకోవాలని ఉవ్విళ్ళూరాను అయితే, నేను అక్కడకు వెళ్ళిన కొద్ది రోజులకే యూరప్‌లో యుద్ధం ప్రకటించబడింది. అదే తరువాత ద్వితీయ ప్రపంచ మహా యుద్ధంగా పరిణమించింది. దానితో నేను హడావుడిగా స్వదేశానికి తిరిగి వచ్చివేయవలసివచ్చినందున, అప్పుడు మిస్టర్ చౌను కలుసుకోవడం పడింది కాదు.

"తర్వాత గడిచిన 15 ఏళ్ళలో ప్రపంచం అనేక విధాల సంక్షోభించింది. బ్రహ్మాండమైన అనేక మార్పులు వచ్చాయి. అయితే, ఆ నాటి నాకోరిక ఇప్పుడు ఫలించింది. ఒక మహత్తర రాజ్యం ప్రతినిధిని, మన పొరుగు రాజ్యమైన చైనాకు చెందిన గొప్ప రాజకీయ దురంధరుడైన మిస్టర్ చౌను కలుసుకో గలిగినందుకు నా కిప్పుడెంతో ఆనందంగా వున్నది.

(మిగతా 2 వ పేజీలో)

దేవాలయాల భూములు

ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు కౌలుకు ఇవ్వాలని ఆంధ్రప్రభుత్వం ఉత్తరువు

("ఆంధ్రప్రభ" కార్యాలయంనుంచి) కర్నూలు, జూన్ 27—

దేవాలయం భూములను వేలం పాటకు పెట్టడం నిలిపివేయాలని, కౌళ్ల గడువు పూర్తి అయిన భూములను ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీలకు కొత్తగా కౌలుకు ఇవ్వాలని ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

ఇదివరలో వేలంపాటలో ఇచ్చిన కౌళ్ళ గడువు పూర్తి అగునాటికి, గత మూడు సంవత్సరాలలోను సరాసరిని వచ్చిన కౌలు రేట్లను ఆధారంగా తీసుకొని ఫీల్డులేబరు కో-ఆపరేటివ్ సొసైటీలకు కౌలు రేట్లు నిర్ణయించాలని కూడా ప్రభుత్వం ఉత్తరువులలో వుంది ప్రభుత్వం ఇప్పుడు తలపెట్టిన మార్పువల్ల దేవాలయాల ఆదాయం తగ్గకుండా చూడ్డానికి గాను ఈ నిర్ణయం జరిగినదట కూడా.

ఈనాము రైతుల కష్ట నష్టాలు

జులై 2 వ తేదీన ఆంధ్ర మంత్రివర్గం పరిశీలన

కర్నూలు, జూన్ 26—నందికొట్కూరు తాలూకాలోని కిరివీన, ఆదోని తాలూకాలోని మంచల ఈనాము రైతుల కష్ట నష్టాలను కోయిలకుంట్ల శాసనసభ్యుడు శ్రీ యం వెంకటసుబ్బారెడ్డిగారు నిన్నను న్యాయశాఖా మంత్రి శ్రీ విశ్వనాథంగారికి వివరించారు.

ఈనాము రైతులు, కౌలుదార్ల రక్షణకు తీసుకొన దగు చర్యలను గురించి ఆంధ్ర మంత్రివర్గం జులై 2 వ తేదీ సమావేశమైనప్పుడు పరిశీలించగలదని మంత్రి శ్రీ విశ్వనాథంగారు వీరికి వాగ్దానం చేసినట్టు తెలుస్తున్నది. కిరివీన శ్రోత్రియం రైతుల సంఘం అధ్యక్షుడు, కర్నూలుజిల్లా పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ మొగిలపల్లి వెంకటసుబ్బయ్యగారు, మంచల ఈనాము ఎస్టేటు రైతుల యూనియన్ ప్రెసిడెంటు మంచెల ఎంపాయితీ దోస్త అధ్యక్షుడు శ్రీ హెచ్. కృష్ణమాచారిగారు కూడా ఈ రాయబారంలో పాల్గొన్నారు.

దక్షిణ కొరియన్ మంత్రివర్గం రాజీనామా

సోల్, జూన్ 26—దక్షిణ కొరియన్ మంత్రివర్గం రాజీనామా యిచ్చినట్టు ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ నేడు ప్రకటించారు.

ఈ రాజీనామాను తా నింకా ఆమోదించలేదని, విదేశాంగ మంత్రి మిస్టర్ ప్యూన్ యంగ్‌టాయ్ సోల్‌కు రేపు వచ్చినపుడు కొత్త మంత్రివర్గం నిర్మాణాన్ని గురించి చర్చిస్తాననీ ఆయన అన్నాడు.

ప్రధానిగా మిస్టర్ ప్యూన్‌యంగ్‌టాయ్ నియామకంపై దక్షిణ కొరియన్ నేషనల్ ఆసెంబ్లీ రేపు వోటు వెయ్యగలదు,

పూర్తిగా కొత్త మంత్రివర్గం ఏర్పరచదనీ, ప్రధాని, విదేశాంగ మంత్రి పదవి ప్యూన్ యంగ్ టాయ్ కివ్వే పద్ధతిని మంత్రివర్గంలో కొన్ని మార్పులు మాత్రమే జరగవచ్చునని యిక్కడి రాజకీయ పరిశీలకులు అన్నారు.

జూన్ 12 వ తేదీని రాజీనామా ఇచ్చిన ప్రధాని పైక్ టూ చిన్ స్థానంలోనే ప్యూన్ యంగ్ టాయ్‌ని ప్రెసిడెంట్ సింగ్మన్ రీ నేడు ప్రధానిగా నియమించాడు.

ప్రధాని పదవిని తాను రద్దు చెయ్యడానికి వీలుగా రాజ్యాంగ చట్టాన్ని సవరింప చేయదలచినానని, అది జరిగేవరకు తాత్కాలిక ప్రధానినే నియమిస్తానని ఆయన అన్నాడు

బెల్‌గ్రేడ్, జూన్ 26—మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు జాగ్రెబ్‌కు వచ్చిందని యూగోస్లావియా న్యూస్ ఏజెన్సీ "టాంజగ్" నేడు ప్రకటించింది.

తిరుపతి బోర్డు

10 మంది సభ్యులతో పునర్నిర్మాణం

కర్నూలు, జూన్ 27—మద్రాసు హైకోర్టు రిటైర్డు జడ్జి శ్రీ బి. సోమయ్యగారు చెయిర్మన్‌గా పదిమంది సభ్యులతో తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టీల బోర్డును ఆంధ్ర ప్రభుత్వం పునర్నిర్మాణం చేసింది. పదిమంది సభ్యులలోను అయిదుగురు ఆసెంబ్లీ సభ్యులు కూడా వున్నారు. సభ్యులపేర్ల వివరాలు ఇవి:—

శ్రీ బి సోమయ్య (కుప్పం). శ్రీ వై. సుబ్బారావు రిటైర్డు జిల్లాజడ్జి (రాజమండ్రి), శ్రీ భాగవతుల అన్నపూర్ణమ్మ (తెనాలి), శ్రీ జి. వెంకటరెడ్డి (అనంతపురం), శ్రీ బి. యల్. నరసింహరాజు, (య. ఎల్. ఏ. పశ్చిమ గోదావరి), శ్రీ పంచాగ్నుల సూర్యనారాయణ (మద్రాసు), శ్రీ కె. వెంకట చెట్టి (యం. యల్. ఏ. ద్రోణాచలం), శ్రీ బి. అప్పలస్వామి (యం. యల్. ఏ. తూర్పు గోదావరి), శ్రీ ఆర్. నాదమునిరెడ్డి (చంద్రగిరి) శ్రీ పి. సూర్యచంద్రరావు (డిప్యూటీ స్పీకర్, తాడేపల్లిగూడెం), శ్రీ అలపాటి వెంకట్రామయ్య (యం. యల్. ఏ. తెనాలి).

మద్రాసు హిందూ ధర్మాదాయ సంస్థల చట్టానికి ఆంధ్ర అసెంబ్లీ చేసిన సవరణ ప్రకారం ఈ బోర్డు పునర్నిర్మాణం జరిగింది. ఈ సవరణ ప్రకారం ట్రస్టీల బోర్డులో ముగ్గురు శాసనసభ్యులు, ఇక షెడ్యూల్ కాస్టు సభ్యుడు వుండాలి. ఈ బోర్డు మూడు సంవత్సరాల పాటు వుంటుంది.

కార్యాలయాలు

ఎప్పుడు తరలించేది చెప్పలేమని శ్రీ సంజీవరెడ్డిగారి వివరణ

కర్నూలు, జూన్ 27—ఆంధ్ర ఉపముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడిక్కడ పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ, చెన్నపురిలోని ఆంధ్రప్రభుత్వ కార్యాలయాలు కర్నూలుకు తరలించడానికి ఎంతకాలం పడుతుందో చెప్పలేమన్నారు.

కొత్త సెక్రటేరియట్ భవనం పూర్తయినప్పటికీ చెన్నపురిలోని ఒకటి, రెండు కార్యాలయాలు తరలించడానికి మాత్రమే వసతి కలుగుతుందని ఆయన అన్నారు. కార్యాలయాలకు మాత్రమే కాక, వాటితోపాటు తరలివచ్చే సిబ్బందికి కూడా వసతి చూపవలసి వుంటుందని, సిబ్బందికి వసతి చూపడానికి కొంతకాలం పడుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం క్యాంపులలోని గుడారాలు కూడా చినిగిపోతున్నవి గనుక వసతి మరింత పరిమితమై, విషయం మరింత తీవ్రమైందని ఆయన అన్నారు.

బర్మా ప్రధానమంత్రి రాజీనామా సూచన

తగిన సమయం కాదని పార్టీ సభ్యుల అభిప్రాయం

రంగూన్, జూన్ 26—బర్మా ప్రధాని పదవినుంచి తాను విరమించుకొనడానికి అనుమతించవలసినదిగా ప్రధాని యునూ చేసిన సూచనపై ఫాసిస్టు వ్యతిరేకమైన పీపుల్స్ ఫ్రీడం లీగ్ కార్యవర్గం యింకా ఏ నిర్ణయం చెయ్యలేదని తెలుస్తున్నది.

స్వదేశంలోను, విదేశాలలోను గల రాజకీయ పరిస్థితుల దృష్ట్యాయినూ యింకా కొంతకాలం ప్రధాని తన పదవిలో వుండడం అవసరమనే కార్యవర్గంలోని కొందరు ప్రముఖ సభ్యులు అన్నారు.

ఓవర్‌సీర్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. అభ్యర్థులు (ప్యాసైనా, తప్పినా) ఈ కోర్సుకు స్వయంగా గాని, పోస్టు ద్వారాగాని మద్రాసు-ఆంధ్ర గవర్నమెంట్ పరీక్షకు చదవ వచ్చును. పోస్టల్ విద్యార్థులకుగూడ ప్రాక్టికల్ ట్రెయినింగు యివ్వబడును. హాస్టలు వసతికలదు. తగిన ఉద్యోగాలు సంపాదించే నిమిత్తం విద్యార్థులకు ఈ సంస్థ గ్యారంటీ ఇస్తుంది. ప్రాస్పెక్టసుకు, మణిఆర్డరు ద్వారా ఎనిమిది అణాలు ప్రిన్సిపాల్, మద్రాసు కాలేజి, 97, స్వామినాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 కు పంపండి. మీ పేరు అడ్రెసు విడి అక్షరాలలో మణి ఆర్డరు కూపను మీద వ్రాయవలెను. కాలేజి 21-6-54 తేదీన తెరవబడింది. అడ్మిషనులు 5-7-54 వరకు తీసుకొనబడును.

సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్‌సి.,
బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. (ఇండియా)
ప్రిన్సిపాల్.

Squarewords — the only competition organisation you can inspect for yourself. Come and see it.

పూరీలో
రథ యాత్ర



ముఖ్యమైన ఉత్సవదినం
2-7-54.

తిరుగు రథోత్సవం
10-7-54

రిటరన్ చౌక టిక్కెట్లు:— ఇంటర్, మూడవ తరగతిలో యిపుడు జారీ చేయబడుతున్నవి, ఇవి 21 రోజుల వరకు చెల్లును.

స్పెషల్ రైలు బండ్లు:- హౌరా, కటక్ నుండి పూరీకి వేయబడును.

అదనపు పెట్టెలు పూరీకిపోవు మామూలు రైళ్లకు తగిలించబడును.

పూర్తి వివరాలు నటి బుకింగ్ ఆఫీసులలోను, స్టేషన్ మాష్టర్ల నుండియు తెలిసికొనవచ్చును.

ఈస్టరన్ రైల్వే

దక్షిణ రైల్వే

1-7-54 నుండి ప్రయాణీకుల సౌకర్యార్థం ఏలూరు రైల్వేస్టేషనులో ఒక శాకాహార ఫలహారశాల స్థాపించబడును.

ఎస్. ఆర్. కల్యాణరామన్,
చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.
మద్రాసు, 23-6-54.

షార్ట్‌హేండ్ పరీక్షా ఫలితాలు

ఆంధ్రరాష్ట్రంలో ఉత్తీర్ణులైనవారు

మద్రాసు, జూన్ 27—గత ఏప్రిల్‌లో ఆంధ్రరాష్ట్రంలో జరిగిన ఇంగ్లీషు, తెలుగు షార్ట్‌హేండ్ పరీక్షలలో ఆయా కేంద్రాలలో ఉత్తీర్ణులైనవారి నెంబర్లక్రింద ప్రచురిస్తున్నాము:

SHORTHAND (ENGLISH)
Lower Grade

FIRST CLASS: Rajahmundry 1439; Masulipatam 1958; Bapatla 3091 3094; Guntur 3325 3424; Cuddapah 4453 4454; Chittoor 4611.
SECOND CLASS: Berhampur 32 43 44 and 110; Visakhapatnam 262 263 459 532 585 586 587 591 596; Kakinada 676 744 746 747 790 819 876 941 1021 1080 1081; Rajahmundry 1197 1200 1230 1432 33 36 37 41 44; Eluru 1648 95 1700 07 59 82 1823 46 48 50; Masulipatam 1897 98 99 1907 60 63 and 2103; Vijayawada 2305 06 2562 64 2687 2703 07 45; Bapatla 2967 3027 28 29 30 56 57 61 62 86-A 89 92 93 Guntur 3113 17 22 23 27 84 3317 26 63 3425 30 32 33 35; Nellore 3606 62 66 3758; Kurnool 3885 and 3887; Anantapur 4223 29 4319 21 4401; Cuddapah 4455; Chittoor 4692.

SHORTHAND (ENGLISH)
Higher Grade

FIRST CLASS: Nil.
SECOND CLASS: Srikakulam:—147 186; Visakhapatnam:—265 266 268 534 535 600; Kakinada:—684; Eluru:—1860; Masulipatam:—2214 2215; Vijayawada:—2310 2598; Nellore:—3761; Kurnool:—4071 4079; Anantapur:—4403
No candidate passed in shorthand (English) high speed tests (150 words and 180 words per minute).

SHORTHAND (TELUGU).
Lower Grade

FIRST CLASS: Eluru:—1698; Masulipatam:—1908; Guntur:—2769-A.
SECOND CLASS: Eluru:—1700; Masulipatam:—1904 1967; Guntur:—2770-B only.

Higher Grade

FIRST CLASS: Nil.
SECOND CLASS: Nil.

జాతీయ ప్రణాళిక ఋణంలో 25 లక్షల రూపాయలను అప్పు పెట్టటానికి రాజస్థాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

రైల్వే శతవార్షికప్రదర్శనం రైలు మదురై నుంచి శనివారంనాడు క్విలన్ చేరింది.

సింధు జలాల వినియోగం

పాకిస్తాన్‌చే ప్రపంచ బ్యాంకి ప్రణాళిక తోసివేత

న్యూఢిల్లీ, జూన్ 26—

సింధు నదీ జలాల విషయమై ఇండియా, పాకిస్తాన్‌లకు ఏర్పడిన వివాద పరిష్కారానికి ప్రపంచ బ్యాంకి సూచించిన ప్రతిపాదనలను పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరించింది. దీనితో ఈ జలాల వినియోగం గురించి 1952 మే నుంచి ఢిల్లీ, కరాచీ, వాషింగ్టన్ నగరాలలో జరుగుతున్న సంప్రతింపులు భగ్నమైనవి.

ఈ సంప్రతింపులు విఫలం కావడంవల్ల నీటి సరఫరా పరిస్థితి 1948 మే 4 వ తేదీన ఇండియా, పాకిస్తాన్‌లకు జరిగిన ఒడంబడిక ప్రకారమే అమలులో వుండగలదు. ఈ ఒడంబడిక ప్రకారం పాకిస్తాన్‌కు వేరే జలాధారాలు చూచుకొనడానికి తగినంత అవకాశమివ్వాలి. పాకిస్తాన్ కాలువలకు ఇండియానీటిసరఫరాను క్రమంగా ఆపివేయడానికి పాకిస్తాన్ అంగీకరించింది.

ఈ సంప్రతింపులు ముగియడం అంతర్జాతీయ సంస్థ ఆధ్వర్యాన వివిధ దేశాల సహకార పద్ధతిని వివాదాలు పరిష్కార ప్రయత్న వైఫల్యంగా భావించబడింది

సింధు లోయలో పనిచేసే ఇండియా, పాకిస్తాన్ ఇంజనీర్లతో ప్రపంచపు బ్యాంకి ప్రతినిధులు చర్చలు జరిపి వివాద పరిష్కారానికి సమగ్ర ప్రణాళికను 1954 ఫిబ్రవరి 5వ తేదీన ప్రతిపాదించింది. ఈ ప్రణాళికలో ముఖ్యాంశాలివి:—

(1) పశ్చిమ నదుల (సింధు, జీలమ్, చీనాబ్‌ల) ప్రవాహం పూర్తిగా, కాశ్మీర్‌కు కొంతపోను-పాకిస్తాన్‌కే వినియోగపడాలి.

(2) తూర్పున పారే నదుల (రావి, బ్యాస్, సట్లెజ్‌ల) పూర్తి ప్రవాహం లోగడ పాకిస్తాన్‌కు నీటిసరఫరా చేయడానికి నిర్ణయించుకున్న గడువు మినహా భారతదేశానికే వినియోగించబడాలి. పాకిస్తాన్‌లో పెద్దకాలువలను కలపడానికి వేరే పిల్లకాలువలు తవ్వడానికి వీలుగా ఈ నీటిసరఫరా గడువు ఐదు సంవత్సరాలని నిర్ణయించబడింది.

(3) నీటిసరఫరా కోసం నెలకొల్పే యంత్రాగారం మొదలయిన వాటిస్థాపన వ్యయం నీటిపారుదలవల్ల లాభం పొందే దేశం భరించాలి.

ఈ ప్రణాళికవల్ల తనకు చాలా నష్టంకలుగనున్నప్పటికీ, నీటి పారుదలలేని ప్రాంతాల అభివృద్ధి ఆశను కూడా శాశ్వతంగా వదులుకుని తన నీటివినియోగంకోసం ఎంతో డబ్బు త్యాగం చేయవలసి వున్నప్పటికీ ఈ దీర్ఘ వివాదం ఏదో విధంగా పరిష్కార మౌతుందిగదా అనే దృష్టితో ఈ ప్రణాళికను 1954 మార్చిలో భారత ప్రభుత్వం అంగీకరించింది. ప్రపంచపు బ్యాంకి ప్రతినిధులు, భారత ప్రభుత్వం ఆలోచనకు ఎంత అవకాశ మిచ్చినప్పటికీ పాకిస్తాన్ ప్రభుత్వం తోసివేసింది.

దురదృష్ట వశాత్తు ఈ సంప్రతింపులు భగ్నం కావడంవల్ల, 1948 మే 14 ఒడంబడికనాటి పరిస్థితే తిరిగి ఏర్పడింది.

సట్లెజ్‌నది నుంచి దేశ విభజనకు ముందుగానే ప్రారంభమైన భాక్రా కాలువల తవ్వకం పనులు పూర్తయాయి. ఈ కాలువలు తూర్పు పంజాబ్, పెప్సూ, రాజస్థాన్‌లలో నీటి పారుదలకు ఉపయోగపడుతాయి. తనలాగే పాకిస్తాన్ కూడా ప్రపంచ బ్యాంకి ప్రణాళికను ఆమోదిస్తుందనే ఆశతో, భారత ప్రభుత్వం సమగ్రమైన ఒడంబడిక కుదురుతుందనే ఆశతో పాకిస్తాన్‌లోని బల్లోకి-సులేమన్‌కి ఇండియాలోని భాక్రా కాలువల వంటి ముఖ్యమైన పనులపై తాత్కాలికపు ఒడంబడిక జరుపుకోవచ్చునని అభిప్రాయపడింది పాకిస్తాన్ ఈ ప్రతిపాదనలను తోసివేయడం కారణంగా, ఈ తాత్కాలికపు ఒడంబడిక కుదరడం సంభవం కాదు. కాని, పాకిస్తాన్ మాత్రం 1954 ఏప్రిల్‌లోనే బల్లోకి-సులేమన్‌కి కాలువలను అమలులో పెట్టింది. దీనివల్ల ఇండియాలోని భాక్రా కాలువలు నీటి కద్దువేసినా పాకిస్తాన్‌లో నీటి పారుదలకు దెబ్బ తగలదు.

టర్కీ-పాక్ ఒడంబడిక

పాకిస్తాన్‌ను చీల్చడానికే తోడ్పడగలదని "ఎకనమిస్ట్" వ్యాఖ్య

లండన్, జూన్ 25—టర్కీ, పశ్చిమ పాకిస్తాన్‌ల విభేదాలు తొలగేవరకు మధ్యప్రాచ్యంలో పాకిస్తాన్ పలుకుబడి హెచ్చు కాగలదనడానికి వీలులేదని బ్రిటిష్ స్వతంత్ర పత్రిక "ఎకనమిస్ట్" నేడు సంపాదకీయంలో వ్రాసింది.

దీనివల్ల టర్కీని ఉత్తర అట్లాంటిక్ రక్షణవ్యవస్థతోను ఇకమీద మధ్యప్రాచ్యంలో నెలకొల్పబోయే అమూల్యమైన విధానంలో దానికి సంబంధం కలిగించడమనే రెండు పనులు నెరవేరుతాయని పత్రిక తెలిపింది; ఈ పత్రిక ఇంకా ఇలా అన్నది:—

"పాకిస్తాన్‌కు ఈ పొత్తువల్ల మూడు ప్రయోజనాలున్నాయి. టర్కీవారివలె పాకిస్తాన్ కూడ మధ్యప్రాచ్యంలో నాయకత్వానికి తనే ఏర్పడిందని భావిస్తున్నది కాని ఈ స్థానాన్ని పూర్తిచేయడంలో అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి.

"ఇస్లాం రాజ్యాల కూటం ఏర్పడితే దానిలో తను అగ్రపాత్ర నిర్వహించవచ్చునని పాకిస్తాన్ ఇదివరకు భావించింది కాని, టర్కీ-పాకిస్తాన్‌లకు ఏర్పడిన కొత్త ఒడంబడికలో ఇస్లాం మతప్రపత్తికి తావు వుండబోదని టర్కీవారు పట్టుపట్టారట.

"కాని, ఈ ఒడంబడికవల్ల కలిగే ఇతర విషయాలు ఉపేక్షించబడ్డాయి. ఈ ఒడంబడిక మధ్యప్రాచ్య రాజకీయ వాతావరణంలోకాక, ఆగ్నేయ ఆసియా రాజకీయ వాతావరణంలో వున్న తూర్పు పాకిస్తాన్ ప్రజలకు అంతగా నచ్చదు.

"పాకిస్తాన్ అంతర్జాతీయ వ్యవహారాలలో తీసుకున్న చర్యలలో అమెరికా ఆయుధ సహాయపు ఒడంబడికకాక, టర్కీ మైత్రి కూడా నిర్ణాయక మైన చర్యే.

"ఈ ఒడంబడిక దేశం పాశ్చాత్య రాజ్యాభిముఖం కావడానికి ప్రయత్నించడంవల్ల ఇది వరకే కరాచీతో తూర్పు బెంగాల్ వేరిపడి వుంది. గనుక, దేశంలో మరికొంత చీలికలకు కారణ మౌతుంది.

"ప్రస్తుతం తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ విభేదాలు తొలగనంతవరకు మధ్యప్రాచ్యంలో పాకిస్తాన్ పలుకుబడి హెచ్చుకావడం కష్టం."

ఇండియాపై "డాన్" ఆగ్రహం

కరాచీ, జూన్ 28—భారత దేశంలోని ముస్లిముల దుస్థితిని గురించి మిత్రరాజ్య సమితి శ్రద్ధవహించాలని 'డాన్' పత్రిక నేడు రెండు కాలముల సంపాదకీయంలో కోరింది.

భారత దేశంలోని మతదుస్థితి ప్రపంచ ప్రజాస్వామ్య సిద్ధాంతానికే సవాలు వంటిదని, నాగరిక మానవజాతి పోరాడి స్థాపించిన ప్రాథమిక జీవిత ధర్మాలకే భంగకరమని విమర్శించబడింది. నాలుగు కోట్ల మంది ముస్లింలు భారత దేశంలో ఎన్నో ఇడుములు పడుతున్నారని, వారికి ప్రాథమిక స్వాతంత్ర్యమే లేదని ఈ విషయం వెంటనే ప్రపంచ పరిశీలనార్హమని, ఆసియాకు ప్రమాదకరంగా ఏర్పడుతున్న ఈ విషయాన్ని మిత్రరాజ్యసమితి గుర్తించాలని పత్రిక కోరింది.

పాక్ మిలిటరీ సలహాదారుని రాక

న్యూఢిల్లీలో పాకిస్తాన్ రాయబారి కార్యాలయంలోని మిలిటరీ సలహాదారు కర్నల్ నసీర్ అహమదఖాన్ ఇక్కడికి వచ్చాడు ఈయనను వంపివేయాలని ఇండియా ప్రభుత్వం పట్టుపట్టడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

తూర్పు బెంగాల్ పరిస్థితిపై చర్చ

పాకిస్తాన్ పార్లమెంటు సోమవారంనాడు తూర్పు బెంగాల్ పరిస్థితిని గురించి చర్చలు జరుపుతుందని ప్రధాని మహమ్మద్ ఆలీకి సన్నిహితులుగా వున్న వర్గాలనుంచి తెలుస్తున్నది.

కొత్త పాక్ చీఫ్ జస్టిస్

లాహోర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగావున్న మహమ్మద్ మునీర్ పాకిస్తాన్ హైకోర్టు ప్రధానన్యాయమూర్తిగా నియమించబడ్డాడని పాక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

పాక్ రాజ్యాంగసభ చర్చ

పాక్ రాజ్యాంగసభ నేడు 10 నిమిషాలలో ప్రధానసూత్రాల కమిటీ నివేదికలోని ఐదు అధ్యాయాలను, 21 క్లాజులను ఆమోదించింది.

"ఫెడరేషన్‌కు రాష్ట్రాలకు గలసంబంధం గురించిన అధ్యాయం మాత్రమే ఇక మిగిలి వుంది.

సంస్థానాల భవిష్యత్తును గురించిన కొత్త అధ్యాయం నూతన రాజ్యాంగానికి చేర్చబడుతుంది.

రాజ్యాంగసభ తిరిగి జులై నెలలో సమావేశమౌతున్నది. ఆలోగా రాష్ట్రాలకు కేంద్రానికి వుండగల సంబంధాలను గురించి రహస్య చర్చలలో నిర్ణయించబడుతుంది,

సింధ్ జెయిలులో కాల్పులు

ఒక ఖైదీ మరణం
ఇద్దరికి గాయాలు:

సింధ్ హైదరాబాదు సమీపంలోని నారా జెయిలులో కావలావారు నిన్న కాల్పులు సాగించడం కారణంగా ఒక ఖైదీ మరణించాడు ఇద్దరికి గాయాలు తగిలాయి.

ఈ ముగ్గురు ఖైదీలు పరుగెత్తి వెళ్ళడానికి ప్రయత్నించగా, కావలావారు ఆపారని, ఒక ఖైదీ ఒక ఇనుప చువ్వతో కావలావారిలో ఒకరి తలపై కొట్టాడని, ఆమీద కాల్పులు జరుపవలసి వచ్చిందని జెయిలు అధికారులు అంటున్నారు.

ఈ అలజడిలో మరికొందరు ఖైదీలు కూడా తమ గదులనుంచి వెలుపలికివచ్చి, కావలావారిపై రాళ్లు రువ్వారని, దానివల్ల ఒక కావలావానికి తీవ్రమైన గాయాలు తగిలాయని అధికారులు తెలిపారు.

ట్రాము సర్వీసు పునరుద్ధరణ

మేయర్ హామీ

మద్రాసు, జూన్ 27—నేటిఉదయం ప్రభాత్ టాకీస్‌లో జరిగిన మద్రాసు పురజనుల సమావేశంలో ట్రాము సర్వీసును పునరుద్ధరించే బాధ్యతను కార్పొరేషన్ స్వీకరించగలదని మద్రాసుమేయర్ హామీనిచ్చారు.

డాక్టర్ పి. వరదరాజులు నాయుడుగారి అధ్యక్షతను జరిగిన ఈ సభ మేయర్‌కు ధన్యవాదాలు సమర్పించడానికి ఏర్పాటు చేయబడింది.

చౌ ఎన్-లై బర్మా ప్రయాణం

(1 వ పేజీ తరువాయి)

శాంతి సాధనకు చైనా-ఇండియా సమైక్యం" అని ఈ సంపాదకీయానికి శీర్షిక. ఉభయ దేశాలు శాంతి సాధనకు చేసిన కృషిని సమీక్షించి, టిబెట్ సమస్యపై అవి చేసుకున్న సంధిని ఉదహరించింది.

చైనా ప్రధాని చౌ ఎన్-లై ఇప్పుడు ఇండియా వెళ్ళడం చైనా ప్రజలకు అత్యంత సంతోషకరమని వివరిస్తూ, చైనా, ఇండియాలమధ్య స్నేహబంధం దృఢతరమై, ఆసియా శాంతి సుస్థిరంకావడానికి దోహద మిచ్చి మొత్తం ప్రపంచానికి ఇది శాంతి దాయకం కాగలదనికూడా ఈపత్రిక వ్రాసింది

"చైనా, ఇండియాలు ఒకదాని సరసన మరొకటి వున్నవి. అతిప్రాచీనమైన, విశిష్టమైన సంస్కృతిని రెండూ కలిగివున్నవి ఉభయదేశాలమధ్య గట్టి ఆర్థిక సంబంధాలు. సుదృఢమైన స్నేహానుబంధం వృద్ధి పొందినవి.

"చైనా రిపబ్లిక్ అవతరించినప్పటి నుంచి కేవలం రాజకీయ సంబంధబాంధవ్యాలు మాత్రమేగాక ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు కూడా వృద్ధిపొందినవి,

"స్నేహసంబంధాల దినదినాభివృద్ధితో రోజురోజుకు ఉభయ దేశాల ప్రజలమధ్య సాన్నిహిత్యం వృద్ధి అవుతున్నది. "ఇండియా, చైనా ప్రజల స్నేహాన్ని, సమైక్యతను సర్వదా అత్యంత ప్రధానంగా చైనా భావిస్తున్నది.

స్వతంత్రంగా చైనా నడవడి

న్యూఢిల్లీ, జూన్ 25—ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని చర్చిల్ సమావేశం ఒక వైపున ఇక్కడ జరుగుతూ వున్నప్పటికీ, న్యూఢిల్లీలో జరుగుతున్న నెహ్రూ-చౌ సమావేశంపట్ల అమెరికా పత్రికలు అత్యంతాసక్తిని ప్రకటిస్తున్నవి.

చైనా ప్రధాని చౌ ఎన్-లై, ఫ్రాన్సు ప్రధాని మెండే-ఫ్రాన్సుల సమావేశానంతరం బెర్నీ నుంచి "క్రిస్టియన్ సైన్స్ మోనిటర్" కు ఎడ్మండ్ స్టీవెన్స్ ఒక వార్తను పంపుతూ ఢిల్లీకి చౌ ఎన్-లై ప్రయాణం రాజకీయాలలో మాస్కో అడుగులకు మడుగులొత్తకుండా చైనా స్వతంత్రంగా వ్యవహరిండడానికి యత్నిస్తున్నదనడానికి నిదర్శనమని పేర్కొన్నారు.

చైనా ప్రధాని మాస్కోమీదుగా స్వదేశానికి తిరిగి వెళ్ళకుండా న్యూఢిల్లీ వెళ్ళి అక్కడ మకాంచేసి ఇంటికి వెళ్ళ నుండడం, ప్రస్తుతానికి అంత ప్రధానమైనది కాకపోయినా జాగ్రత్తగా నిదానించి పరిశీలించవలసిన విషయమేనని కూడా వ్రాశాడు.

చైనాతో వ్యవహరించడం అంత తేలికపని కాదని సోవియెట్ రష్యా అధినేతలు బహిరంగంగానే అంటున్నారని వివరిస్తూ ఫ్రాన్సు కొత్త ప్రధాని మెండే-ఫ్రాన్సుతో చౌ ఎన్-లై సమావేశం ఏర్పాటు చేసుకోవడం లావోస్, కంబోడియాల ప్రజలనుపైన ఆప్యాయత వెల్లడించడం మున్నగునవి కూడా చైనా స్వతంత్రంగా వ్యవహరిస్తున్నదనడానికి సూచనలని పేర్కొన్నారు.

చైనా ప్రధాని సూచనను పూర్తిగా వ్యతిరేకించాలన్న మోలటావ్ సూచనలను రష్యన్ పత్రికలు స్తుతించడం కూడా ఆయన ఉదహరించాడు.

పండిట్ నెహ్రూను విమర్శిస్తున్న పాశ్చాత్య రాజ్యాల నాయకులు ఆయనను గురించి ఏమంటున్నప్పటికీ ఆయనపై బ్రిటన్‌కు ఎంత మాత్రం విశ్వాసంలేదని, అట్టి రాజకీయ వేత్తతో సమాలోచనలకు చౌ ఎన్-లై వెళ్ళ తున్నాడని కూడా ఈ విలేకరి వ్యాఖ్యానించాడు

ఈ క్రిస్టియన్ మోనిటార్ పత్రిక వాషింగ్టన్ ఛీఫ్ అయిన విలియమ్ స్ట్రింగర్ వ్యాఖ్యానం చేస్తూ, లాకోర్నానుపోలిన ఆసియా రాజ్యాలమధ్య ఒడంబడిక జరగాలన్న ఈడెన్ సూచనతో తాటస్థ్యాన్ని అనుసరిస్తున్న ఇండియాకే ప్రాధాన్యత సిద్ధిస్తుందని, ఈ ఒడంబడిక ఇండియా చేరి నిరాక్రమణ సంధిసి కమ్యూనిస్టు రాజ్యాలు ధిక్కరించడం సంభవించినపుడు విధిగా కమ్యూనిస్టు రాజ్యాలకు వ్యతిరేకంగా ఇండియా యుద్ధరంగంలో నిలువవలసి రాగలదని అన్నాడు.

"న్యూయార్క్ పోస్టు "కాలమిస్టు సీమరి ఫ్రీడన్ ఇందును గురించి వ్రాస్తూ, చౌ ఎన్-లై, నెహ్రూల సమావేశం ఏర్పాటు చేసినవాడు కృష్ణమీనన్ అని, జెనీవాలో చౌ ఎన్-లైతో అనేక గంటలసేపు శ్రీ మీనన్ చర్చించాడని ఆయన అంతర్జాతీయ వ్యవహారాలలో రాయబారాలు జరపడంలో మొనగాడని కూడా వ్రాశాడు.

పండిట్ నెహ్రూకు సలహా చెప్పదగ్గ తెలివితేటలు, అమెరికన్‌లచేత తనమాట వినిపించగల నేర్పరితనం, బ్రిటిష్‌వారిచేత చెప్పినట్టు చేయించగల సామర్థ్యం, కమ్యూనిస్టులను భుజాలు ఎగురవేయించగల సామర్థ్యం ఆయనకు ఒక్కడికే కలవని కూడా ఈతడు వ్రాశాడు.

"స్క్రిప్స్ హోవర్డ్" విదేశ శాఖా ఎడిటర్ సి. ఇ. ఫెషర్ వ్రాస్తూ తూర్పు ఆసియా రాజ్యాలలో తటస్థంగా వున్న దేశాలను, ముఖ్యంగా ఇండియా సహకార సానుభూతులను పొందడానికి చైనా ప్రధాని వేస్తున్న ఎత్తున ఇది చాలావరకు చైనాకే లాభదాయకం కాగలదని, ఒకవేళ, ఈ చర్చలు ఫలించకపోయినా చైనాకు పోయేదేమీ వుండదని వ్రాశాడు.

అమెరికా, దాని మిత్రరాజ్యాల దృష్టితో పరిశీలిస్తే ఈ సమావేశాల వల్ల ఒరిగేదేమీ వుండదని చెప్పవచ్చునని, కమ్యూనిస్టులను సంతృప్తి పరచడానికి నెహ్రూ ఆరాటపడుతూ వున్నట్లు స్పష్టం కావడమే దానికి కారణమని అన్నాడు

చౌ ఎన్-లై కృషి మాత్రం హరించినా దీని పరిణామాలు తటస్థంగా వున్న బర్మా,

తెలుగు బస్తీలకు నీటి సప్లయి ప్రణాళికలు

జులై 4 వ తేదీన మద్రాసులో చర్చలు

కర్నూలు, జూన్ 26—ప్లానింగ్ కమిషన్ ఆరోగ్యశాఖ సలహాదారు డాక్టర్ టి లక్ష్మీనారాయణగారు తొలి పంచవర్ష ప్రణాళిక మిగిలిన గడువులో చేర్చదగు ఆరోగ్య ప్రణాళికలను గురించి చర్చించడానికిగాను ఆంధ్ర ప్రభుత్వం అధికారులను జులై 4 వ తేదీన మద్రాసులో సమావేశ పరుస్తున్నారు. ఆంధ్ర ప్రభుత్వం పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి, భవనాల ఛీఫ్ ఇంజనీర్, మెడికల్ సర్వీసుల డైరెక్టరు ఈ సమావేశంలో పాల్గొంటారు. అమలు జరపవలసిన నీటి సప్లయి, మురుగు నీటి వసతి ప్రణాళికలను గురించి ఈ సమావేశంలో ప్రధానంగా చర్చలు జరగగలవు. తొలి పంచవర్ష ప్రణాళిక గడువును అమలు జరపడానికి 19 బస్తీల నీటి సప్లయి, మురుగు నీటి వసతి ప్రణాళికలను ఆంధ్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్‌కు సమర్పించింది.

ఈ ప్రణాళికలను అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం అప్పులు ఇవ్వడానికి సిద్ధపడ గలదని, మునిసిపాలిటీలు, స్థానిక సంస్థలు కూడా రేటుపేయర్సు నుంచి సొమ్ము వసూలుచేసి ఈ అప్పులను తీర్చగలవు. గనక ఇంత మొత్తం మాత్రమే అప్పుగా ఇవ్వాలన్న నిబంధన ఏదీ లేదన్నారు, ఈ అప్పులను 30 నుంచి 40 సంవత్సరాలమీద వాయిదా పద్ధతిని చెల్లించవచ్చునని అన్నారు కూడా. రాష్ట్రాలకుపనక తయారైన ప్రణాళికలు వాటిని అమలుజరపడానికి ఏర్పాట్లు సిద్ధంగా వుంచే కేంద్రం నుంచి సొమ్ము వెంటనే రాగలదని కూడా తెలియజేశారు. బస్తీలలో నీటిసప్లయి, మురుగునీటి వసతి ప్రణాళికలకు వచ్చే రెండు సంవత్సరాలలో ఖర్చుకు ఆరు కోట్లను మాత్రమే కేటాయించడం జరిగినా అవసరమైతే ఇంకా ఎక్కువ సొమ్మును కూడా కేంద్రం అందజేయగలదని చెప్పారు.

టెహరాన్, జూన్ 26—పాశ్చాత్య రాజ్యాలకు చెందిన ఎనిమిది పెట్రోల్ కంపెనీల ప్రతినిధులకు, పర్షియన్ ప్రతినిధులకు పెట్రోల్ వివాదం పరిష్కార కృషి సందర్భంగా విశేషంగా సమాధానం కుదిరిందని నేటి రెండు గంటల సమావేశానికి పిమ్మట పర్షియన్ ప్రతినిధులు అన్నారు.

ఇండో-చైనా, సింహాలాలలో కూడా గోదరింపగలవని ఈతడు వ్రాశాడు.

ఆసియా వ్యవహారాలలో మాస్కో తో నిమిత్తం లేకుండా చైనా వ్యవహరిస్తున్నదనడానికి ఇది నిదర్శనమని, కామన్‌వెల్తు అధ్యర్థులు భావిస్తున్నారని కూడా ఈతడు వ్రాశాడు.

సింహళం హర్షం

కొలంబో, జూన్ 25-నెహ్రూ-చౌల సమావేశం ఆసియాలో శాంతిసాధనకు దోహదమివ్వగలదని సింహళంలోని అధికారవర్గాలవారు, రాజకీయవర్గాలవారు నేడు ఆశాభావం ప్రకటించారు.

వాషింగ్టన్‌లో జరుగుతున్న చర్చిల్-ఐసెన్‌హోవర్‌ల సమావేశానికి కంటె దీనికే పిరెక్కువ ప్రాధాన్యమిస్తున్నారు. ప్రపంచ జనాభాలో అధికభాగం ఇండియా, చైనాలలోనే వున్నందువల్లను, ప్రస్తుతం ప్రపంచ రాజనీతిజ్ఞులను కలవరపెడుతున్న ప్రాంతం పట్ల వారికి శ్రద్ధాసక్తులున్నందువల్లను ఈ సమావేశానికే ఎక్కువప్రాముఖ్యమివ్వబడుతున్నది.

సింహళం విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ ఇండో-చైనా సమస్య జెనీవాలో పరిష్కారం కావడానికి ఈ సమావేశం దోహద మివ్వగలదని ఆశిస్తున్నామని తెలిపారు. సింహళ ప్రధాని సర్ జాన్ కొత్లావాలా ప్రధాని నెహ్రూకు ఒక లేఖవ్రాస్తూ, ఈ ఆశాభావాన్నే ప్రకటించారని, తాజా పరిణామాలను గురించి సింహళానికి హామీ యిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారని ఆయన పేర్కొన్నారు.

నెహ్రూ-చౌల సమావేశం మూలంగా కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర రాజ్యాలు ఒకదాని సరసన ఒకటి ఎట్టి సంఘర్షణలేకుండా శాంతియుతంగా వర్ధిల్లవచ్చునని లోకానికి ఋజువు కాగలదని రాజకీయ వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ సమావేశంవల్ల ఇండియా రాజనీతి చతురత వ్యక్తమయిందని ఒక పరిశీలకుడు పేర్కొన్నాడు.

ఇండియా, చైనాలు రెండూ ఏకమైతే ఆసియాలో శాంతి స్థాపనకు చాలా దోహదమివ్వగలవని సింహళ పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ భండార నాయకే పేర్కొన్నారు.

బర్మా ఆశాభావం

మిస్టర్ చౌ ఎన్-లై ఇండియాకు రావడంవల్ల బర్మా వర్గాలలోను, రంగూన్‌లోని విదేశ వర్గాలలోను చాలా ఆసక్తి రేకెత్తింది.

ఈ ఉభయ నాయకులు ఒకరి అభిప్రాయలను ఒకరు తెలిసికొన్నందువల్ల చైనా ప్రజల మధ్య యితర ఆసియా దేశాల ప్రజల మధ్య సద్భావం పెంపొందగలదని రాజకీయ వర్గాలవారు ఆశిస్తున్నారు.

చైనా ప్రజలపట్ల ఆసియా దేశాలకు ఎంతో సుహృద్భావమున్నదని, ఆసియా దేశాలతో చైనా దృఢమైన అనుబంధాలను నెలకొల్పుకోడానికి చైనా ప్రధాని ఈ సమావేశంలో ప్రయత్నించాలని "న్యూ టైమ్స్ ఆఫ్ బర్మా" అనే పత్రిక పేర్కొన్నది.

నేపాలీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. పి. కోయిరాలా ఒక ప్రకటనచేస్తూ ఈ రెండు దేశాలకు మధ్య నేపాల్ బారుగున వున్నది కనక, నెహ్రూచౌల సమావేశంపట్ల తాము శ్రద్ధాసక్తులు కలిగి వున్నామని పేర్కొన్నారు.

చైనా ప్రధాని హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

"మే మిప్పుడు ఇద్దరు వ్యక్తులవలె మాత్రమే కాక, మహా వైభవోపేతమైన ప్రాచీన చరిత్రలుగల ఇండియా, చైనా లనే రెండు మహత్తర రాజ్యాల ప్రతినిధుల హోదాలో కూడా కలుసుకుంటున్నాము. ఈ రెండు రాజ్యాలమధ్య కొనసాగుతున్న సంబంధ బాంధవ్యాలపైన, ప్రపంచ శాంతి అభ్యుదయాల సాధన కృషిలో అవి ప్రదర్శించే పరస్పర సహకారంపైన నేడు ఆసియా దృష్టి, మొత్తం ప్రపంచదృష్టి కూడా కేంద్రీకరించబడి వున్నది.

"ఈ రెండు దేశాల మధ్య సంబంధ బాంధవ్యాల సరళికి గత 2,000 ఏండ్ల చరిత్రే చక్కని నిదర్శనం. ఈ ఇరవై శతాబ్దాల నుంచి కూడా ఈ రెండు దేశాలు ఆదర్శప్రాయమైన సభ్యతను నెరపుతూ, మహత్తర రాజ్యాలుగా పరిఢవిల్లుతూ, తమ భావాలను, సంస్కృతులను తమలో తామే మాత్రమే కాక తక్కిన యిరుగు పొరుగు దేశాలకు కూడా వ్యాపింపజేస్తూ వచ్చాయి.

"అనేక దేశాలలో, ముఖ్యంగా ఆగ్నేయ ఆసియాలోని దేశాలలో మన ఉభయ దేశాల ప్రజలు తరచు కలుసుకుంటూ వుండేవారు. అయినా, ఈ ఇరవై శతాబ్దాలలోను మన రెండు దేశాల మధ్య ఎన్నడూ యుద్ధం అనేది మాత్రం సంభవించి వుండలేదు. ఇంతకాలం కూడా మనం శాంతియుతంగా, మన అభిప్రాయాలను, మత సంప్రదాయాలను, సంస్కృతులను పరస్పరం పంచుకుంటూ మిక్కిలి అన్యోన్యంగా జీవిస్తున్నాము.

"మన ఉభయదేశాలుకూడా ఇటీవలనే స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొని, తమ భవితవ్యాన్ని తామే యథేచ్ఛగా నిర్ణయించుకొనే అవకాశాన్ని సాధించుకొన్నవి. అయితే, ఇవి తమ స్వాతంత్ర్యాన్ని విభిన్న పరిస్థితులలో విభిన్నమైన మార్గాలద్వారా సంపాదించుకున్నవి. మా నాయకుడు భారతజాతి పిత గాంధిమహాత్ముడు మేము ఎదుర్కొనవలసి వచ్చిన కష్ట నష్టాల నన్నింటినికూడా శాంతియుతంగా ఎదుర్కొనేటట్టు ఉద్బోధించి, స్వాతంత్ర్య సాధనకై అహింసా మార్గంలో శాంతిపథంలో మమ్ములను నడిపించాడు. కాగా, చైనా స్వాతంత్ర్యసాధనకై ఇందుకు భిన్నమైన మార్గాన్ని అవలంబించింది ఇప్పుడు మన ఉభయదేశాల ప్రభుత్వాలు కూడా ప్రజా సామాన్యం శ్రేయోభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నవి. శతాబ్దాల తరబడి నిర్లక్ష్యం చేయబడి దుర్భర జీవితాన్ని అనుభవించిన కోట్లాది సామాన్యప్రజలను సముద్ధరించి, తమకు ఉజ్వల భవితవ్యం తప్పక కలదని వారు ఆశించడానికి తగు పరిస్థితులను కల్పించడానికి మన ప్రభుత్వాలు తమకు ఉచితమని తోచిన మార్గాలలో కృషి కొనసాగిస్తున్నవి. మనకుగాని, మరే దేశానికి గాని అట్టి సముజ్జ్వల భవితవ్యం కలగాలంటే ముందు యుద్ధాలకు స్వస్తి చెప్పబడాలి; శాంతి భద్రతలకు ఇక భంగం కలగబోదనే హామీ వుండాలి.

"కాగా, అనేక దేశాల ప్రజల మనస్సులను నేడు బాధిస్తున్న భయ విద్వేషాలను, యుద్ధ పిశాచాన్ని పారద్రోలడం ఎలాగ అన్నదే ఇప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య."

పిమ్మట ప్రధాని నెహ్రూ మిస్టర్ చౌ ఎన్-లైని ఉద్దేశించి ఇలా అన్నారు:

"ఇటీవల మీరు జెనీవాలో తక్కిన రాజకీయ ధురంధరులతో కలిసి శాంతికి, యుద్ధానికి సంబంధించిన మహత్తర సమస్యలను గురించి తీవ్ర చర్చలు జరిపారు జెనీవా సమావేశంలో మీ చర్చలు కొంతవరకు ఫలించినట్టు విని మేము ఎంతో ఆనందించాము. ఇందుకు మేము జెనీవా సభలో పాల్గొన్న మిమ్ముల నందరను అభినందిస్తున్నాము. ఇది ఇండో-చైనాలో సత్వర యుద్ధవిరమణకు, ఆ ప్రాంతంలో శాంతిపునస్థాపనకు దారితీయగలదని మేము హృదయపూర్వకంగా ఆశిస్తున్నాము"

నేటి రాత్రి ప్రధాని చౌ ఎన్-లై గౌరవార్థం జరిగిన విందుకు మిస్టర్ చౌ ఎన్-లై, ఆయన పరివారసభ్యులు, ఢిల్లీలోని చైనీస్ రాయబారి, ఇండియా వైస్-ప్రెసిడెంట్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు, వివిధ దేశాల రాయబారులు, కామన్‌వెల్త్ దేశాల హైకమిషనర్లు, ఇండియా మంత్రివర్గ సభ్యులు, త్రివిధ సాయుధ బలాల శాఖల అధిపతులు, సర్దార్ కె. ఎమ్. పణిక్కర్, ఇండియా ప్రభుత్వానికి చెందిన ఇతర ఉన్నతోద్యోగులు హాజరైనారు.

విందు పూర్తికావడంతోనే ప్రధాని నెహ్రూ సంప్రదాయం ప్రకారం చైనీస్ రిపబ్లిక్ చైర్మన్ మావ్ సే-టుంగ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యైశ్వర్యాలు కలగాలనీ, ప్రధాని చౌ ఎన్-లై ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌కు సంపూర్ణ ఆయురారోగ్యైశ్వర్యాలు కలగాలని కోరుతూ ప్రసంగించారు.

ప్రధాని నెహ్రూ హిందీలోను, మిస్టర్ చౌ ఎన్-లై చైనీస్ భాషలోను మాట్లాడారు.

అగర్వాల్ ప్రకటన

సిమ్లా, జూన్ 26—ఆసియాపై పాశ్చాత్య రాజ్యాలు చలాయిస్తున్న ఆర్థిక రాజకీయ ఆధిపత్యానికి స్వస్తి చెప్పే నిమిత్తం చైనా ఇండియాలు చేయిచేయి కలిపి కృషి చేయాలని కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ నేడిక్కడ స్థానిక కళాశాలా విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు

చౌ-నెహ్రూ సమావేశం అంతర్జాతీయ చరిత్రలోని అత్యంత ప్రముఖ ఘట్టాలలో ఒకటి అని ఆయన అన్నాడు కూడా.

అంబాలా సమీపంలోని నాంగల్ హైడల్ ప్రాజెక్టుకు చెందిన కిరు ఎక్స్‌ప్రెస్ పై బండ్ల రాకపోకలకు శనివారంనాడు ప్రారంభోత్సవం జరుపబడింది.

నందికొండకు ఖర్చు కేటాయింపు

12 కోట్లని తాను చెప్పలేదని శ్రీ దేశముఖ్ ప్రకటన

గుంటూరు, జూన్ 28—ఇండియా ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి ద్వారకనాథ్ దేశముఖ్ తన సతిమణి శ్రీమతి దుర్గాబాయిగారితో కలిసి నేటి ఉదయం విజయవాడనుంచి యిక్కడికి వచ్చారు. దారిలో వారు బేతపూడిలోని హరిజనకాలనీనిసందర్శించారు.

అంజుమాన్ ఇస్లామియా వద్ద షేక్ గాలిబ్ సాహెబ్ (యం. పి) ప్రభృతులు దేశముఖ్ దంపతులకు ఘనస్వాగత మిచ్చి, సన్మాన పత్రాలు సమర్పించారు.

సన్మాన పత్రాలకు శ్రీ దేశముఖ్ సమాధాన మిస్తూ, వివిధ సంస్కృతులకు—ముఖ్యంగా హైందవ, ఇస్లాం సంస్కృతులకు—సమన్వయాన్ని సాధించాలనే ఆశయం తనకు విద్యార్థిదశనుంచి కలదన్నారు. ఈ దేశంలో ఇప్పుడున్న వివిధసంస్కృతులలో ప్రధానంగా పేర్కొనతగినవి ఈ రెండే నన్నారు.

పిదప నందికొండప్రాజెక్టువిషయమై ప్రస్తావించి, నందికొండప్రాజెక్టుకు 12 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడగలవని తాను చెప్పినట్టు పత్రికలలో ప్రచురింపబడ్డ వార్త నిజం కాదన్నారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడ్డ నాలుగు ప్రాజెక్టులలో నందికొండవద్ద కృష్ణానదిపై నిర్మించవలసిన ప్రాజెక్టు ఒకటి అని, దానికి ప్లానులు, ఎస్టిమేట్లు తయారు చెయ్యబడినవని ఆయన తెలియజేశారు.

అక్కడనుంచి దేశ్‌ముఖ్ దంపతులు ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్‌కు వెళ్లారు. అక్కడ శ్రీ దేశముఖ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు.

గుంటూరులో వాణిజ్య మండలి భవన ప్రారంభోత్సవం

(మన విలేకరి)

గుంటూరు, జూన్ 28—ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవనానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ ప్రారంభోత్సవం జరిపారు. ఛాంబర్ అధ్యక్షుడు శ్రీ మద్ది సుదర్శనం గారు ఆంధ్ర రాష్ట్రంలో వ్యాపారిక, పారిశ్రామిక అభివృద్ధి గల అవకాశాలను వివరిస్తూ, దేశముఖ్ దంపతులకు సుదీర్ఘమైన నివేదికను చదివి వినిపించారు. ఆ నివేదిక వివరాలను ఆంధ్ర ప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే.

ప్రారంభోత్సవం జయప్రదం కావాలని ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్, వైస్-ప్రెసిడెంట్ రాధాకృష్ణన్, గవర్నరు డాక్టర్ పట్టాభి సీతారామయ్య, కేంద్ర మంత్రులు శ్రీ కె. సి. రెడ్డి, సర్దార్ స్వర్ణసింగ్‌గార్లు వివిధ వాణిజ్య సంస్థలు పంపిన సందేశాలను శ్రీ వి. వి పున్నయ్యగారు చదివి వినిపించారు:

ఈ ప్రారంభోత్సవానికి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు అధ్యక్షతవహించారు; మంత్రి శ్రీ దేశముఖ్ హర్షధ్వానాలమధ్య భవనానికి ప్రారంభోత్సవం చేసినతరువాత ఉపన్యసిస్తూ, కేవలం ప్రభుత్వంనుంచి ఆర్థిక వసతులను కోరడం మాత్రమేకాక శక్తికొలది దేశాభివృద్ధికి సొమ్మును ఇస్తూ వుండాలని వ్యక్తులకు, సంస్థలకు విజ్ఞప్తిచేశారు. శ్రీ డి. ఎస్. మూర్తిగారు అభివందనాలు చెప్పారు.

తుంగభద్ర బోర్డు

బెంగుళూరులో సమాలోచనలు

కర్నూలు, జూన్ 27—తుంగభద్రబోర్డు మరింత దక్షితతో పనిచేయడానికి అనువుగా పునర్నిర్మాణం జరగవలసిన ఆవసరాన్ని ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలు ఆమోదించినవని డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిచ్చట పత్రికా విలేకరులతో చెప్పారు. ఈ విషయమై సంప్రతింపులకుగాను ఈ నెల 29 వ తేదీన ప్లానింగ్ మంత్రి శ్రీ నందా బెంగుళూరులో రెండు రాష్ట్రాల ప్రతినిధుల సమావేశాన్ని జరుపుతున్నారు. ఆయన కొన్ని సూచనలు చేయగలరని, ఆంధ్ర ప్రభుత్వం కూడా కొన్ని ప్రతిపాదనలు అందచేసిందని తెలుస్తున్నది కూడా. ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం ప్రతివిషయం ఢిల్లీలోవున్న బోర్డు చెయిర్మన్ ఆమోదాన్ని పొందవలసి వస్తున్నందున పని జరగడం లేదని చెప్పబడుతున్నది కూడా.

ఈ సందర్భంలోనే బెంగుళూరు సంప్రతింపులలో పాల్గొనడానికిగాను డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడిచ్చటనుంచి బయలుదేరి బెంగుళూరు వెళ్ళారు అక్కడనే వున్న ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశం పంతులుగారు ఈ సమాలోచనలలో పాల్గొంటారని తలంచబడుతున్నది.

మైసూరునుంచి రాయలసీమకు విద్యుచ్ఛక్తి సప్లయిని హెచ్చు చేసే విషయాలను కూడా తాను ఈ సందర్భంలోనే మైసూరు ప్రభుత్వంతో మాట్లాడి రాగలనన్నారు కూడా.

పంచాంగ సంస్కరణ

ఆగస్టులో ప్రభుత్వానికి ప్రత్యేక సంఘం సిఫార్సులు

కలకత్తా, జూన్ 26—పంచాంగ సంస్కరణకు నియమింపబడిన ప్రత్యేక సంఘం పని చాలవరకు పూర్తయిందని, ఆగస్టులో నూతన పంచాంగ నిర్ణయానికి సంబంధించిన సిఫార్సులు ఆగస్టు నెలలో ప్రభుత్వానికి అందజేస్తుందని తెలుస్తున్నది.

ఈ సంఘం సౌరమాన సంవత్సరాదిని మార్చి 22 వ తేదీకి నిర్ణయించిందట ఇప్పుడున్నట్టు కొత్త సంవత్సరం "వైశాఖ" (వైశాఖం)తో ప్రారంభం కాకుండా చైత్ర మాసంతోనే ప్రారంభం కావాలని నిర్ణయించింది.

క్రీడా లోకం

యార్క్‌షైర్-పాకిస్తాన్ క్రికెట్

షెఫీల్డ్, జూన్ 26—ఇక్కడ నేడు యార్క్‌షైర్ జట్టుకు, పాకిస్తాన్ పర్యటన జట్టుకు మధ్య ప్రారంభమైన క్రికెట్ ఆటలో యార్క్‌షైర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 433 పరుగులు చేసింది.

ఈ పోటీలో నేటి ఆట ముగిసేటప్పటికి యార్క్‌షైర్ ఆటగాడు డి. బి. క్లోజ్ 12 పరుగులు చేసి, ఆవుట్ కాలేదు.

టాస్ పాకిస్తానే గెలిచింది. అయినా బ్యాటింగుకు యార్క్‌షైర్‌ను పంపింది వినోదకరంగా వున్న నేటి ఆటను సుమారు 12,000 మంది ప్రేక్షకులు చూచి ఆనందించారు.

పాకిస్తాన్ జట్టులోని వికెట్ కీపర్ వజ మహమ్మద్ కాలు కొంచెం బెణకడం వల్ల విశ్రాంతి తీసుకొంటున్నాడు రేపు గురువారం నట్టింగ్‌హామ్‌లో ప్రారంభం కాగల రెండవ టెస్టు పోటీనాటికి ఆయన పూర్తిగా స్వస్థుడు కాగలడంటున్నారు.

కృష్ణన్ ఓటమి

వింబుల్‌డన్, జూన్ 26—ఇక్కడ జరుగుతున్న లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ ఆటల పోటీలలో పురుషుల సింగిల్స్‌లో నేడు అమెరికా ఛాంపియన్ టానీ ట్రాబర్ట్ స్వీడిష్ అంతర్జాతీయ ఆటగాడైన సైన్ డే విడ్సన్ 3-6, 12-10, 6-0, 7-9, 623 పాయింట్లతో ఓడించాడు.

మిక్సెడ్ డబుల్స్‌లో ఇండియా జట్టు ఆ. కృష్ణన్, మిస్. జె దేవార్‌గార్లను బ్రిటిష్ జట్టు జె ఆర్. ప్రాతం, మిస్ హెలెన్స్‌గార్లు 3-6, 6-2, 6-4 పాయింట్లతో ఓడించారు.

ఇండియా జట్టు ఇద్దరు మొదటి సెట్టు విజయం సాధించారు. కాని తరువాత రెండు సెట్ల విజయం బ్రిటిష్ జట్టుకే దక్కింది.

మొదటి రౌండు మిక్సెడ్ డబుల్స్ ఆటలో నరేష్‌కుమార్ (ఇండియా), మిసెస్ హవ్నెలీ (బ్రిటన్)గార్లు జి. పి. [illegible] (ఐర్లాండు), మిసెస్ జె కాథార్న్ (బ్రిటన్)గార్లను 8-6, 6-4 పాయింట్లతో ఓడించారు. ఈ ఆటలో శ్రీ కుమార్ అద్భుతమైన ఆట ప్రదర్శించారు.

ఆంధ్ర బాలానంద సంఘం ఆటలు

మద్రాసు, జూన్ 27—గత సాయంత్రం ఇక్కడ స్టేడియంలో ఆంధ్ర బాలానంద సంఘం సాలుసరి వేసవి ఆటల పోటీలు జరిగాయి.

చెన్నపట్నంలో బాలబాలికల ఆటపాటల అభివృద్ధికి కృషి చేస్తున్న సంఘం నగరాన్ని 6 మండలాలుగా విభజించి, ఏ మండలానికి ఆ మండలం స్వతంత్రంగా, సమర్థంగా ఈ కృషిని నిర్వహించడానికి ఏర్పాట్లు చేసివుంది.

ఈ ఆటలలో కొత్త కొత్త విశేషాలు ప్రవేశ పెట్టబడ్డాయి. శ్రీ ఎస్. రాఘవం గారి ఆజమాయిషీ క్రింద ఈ ఆటలు జరిగాయి. బహుమతులు వచ్చే నెలలో జరుగగల వార్షిక దినోత్సవ సందర్భంలో పంచిపెట్టబడగలవు.

బందరులో దేశముఖ్ దంపతులు

పురపాలక సంఘంవారి సన్మానం

మచిలీపట్టణం, జూన్ 27—ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్‌కు, ఆయన సతీమణి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌కు మచిలీపట్టణం పురపాలక సంఘంవారు నేడు పౌరసన్మానపత్రం సమర్పించారు. కృష్ణాజిల్లాలోని సాంఘిక సేవా సంస్థల సభ్యులుకూడా వారికి స్వాగత పత్రాన్ని సమర్పించారు.

పురపాలక సంఘంవారు తమ సన్మాన పత్రంలో పట్టణానికి మంచినీటి సప్లయి, మురుగునీటి వసతి ప్రణాళికలను తొలి పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలని, బందరురేవును పునర్నిర్మాణం చేయించాలని కోరారు.

ట్రాంబేనూనె పారిశుద్ధ్య కేంద్రం

బొంబాయి, జూన్ 22—కాటాలిటిక్ క్రేకర్‌కు సంబంధించిన భాగాలలో కొన్ని ఇండియాకు తీసుకొని రాబడ్డాయి. అది అత్యంత క్లిష్టమైన యంత్రం. ఈ యంత్రాన్ని బర్మా షెల్ రిఫైనరీస్ కంపెనీవారి ట్రాంబేలోని నూనె పారిశుద్ధ్య కర్మాగారంలో ఏర్పాటు చేయబడుతున్నది. ట్రాంబేలో బర్మా-షెల్ రిఫైనరీస్ కంపెనీవారిచే అత్యంత ఆధునాతనమైన నూనె పారిశుద్ధ్య కర్మాగారం నిర్మింపబడుతున్నది. అది 250 అడుగుల హెవీ డ్యూటీ డెరిక్ క్రేన్ సహాయంతో అక్కడ నెలకొల్ప బడుతుంది.

కాట్-క్రేకర్ యూనిట్ స్థాపించబడే స్థలంలో ఇదివరకే ఒక ఫ్రాక్షనింగ్ కాలమ్, రెండు స్ట్రిప్పింగ్ కాలమ్స్, రియాక్టర్, స్పెంట్ కాటలిస్టు, హోపర్ రీజనరేటర్ మున్నగునవి ఏర్పాటు చేయబడ్డాయి. వీటన్నిటినీ సమకూర్చి నూనె పారిశుద్ధ్య కర్మాగారంలో ఒక పెద్ద యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. కాట్-క్రేకర్ యూనిట్ మోటార్ స్పిరిట్ నాణ్యాన్ని అభివృద్ధిపరచడమే కాక ఉత్పత్తినే పెంచుతుంది. ఈ కర్మాగారంలో ప్రతిఏటా 15-6 లక్షల గ్యాలన్ల నూనె ఉత్పత్తి చేయబడుతుంది.

ఆ యంత్రం చాలా పెద్దది కావున ప్రస్తుతం కొన్ని భాగాలు మాత్రమే తీసుకొని రాబడ్డాయి. మిగతావి ఒకేసారిగా తీసుకొని రాబడుతాయి.

ఆగ్నేయ ఆసియా సమస్యల పరిశీలన

ఉపసంఘం నియామకానికి డల్లెస్, ఈడెన్‌ల నిర్ణయం

వాషింగ్టన్, జూన్ 28 —

ఆంగ్లో-అమెరికన్ సంబంధాలు విషమస్థితిలో పడడానికి కారణమైన ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడికను గురించి తొలి చర్చలు జరపడం నిమిత్తం అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ డల్లెస్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ ఈడెన్ నేటి ఉదయం సమావేశమైనారు.

ఆగ్నేయ ఆసియా సమస్యల పరిశీలన ...గించడం నిమిత్తం ఒక ఉపసంఘాన్ని ...ంచడానికి విదేశాంగమంత్రులు నిర్ణయించినట్లు ప్రకటించబడింది.

ఉపసంఘంలో బ్రిటన్ తరపున ఉప... సహాయమంత్రి మిస్టర్ డెన్నిస్ ... నియమించబడ్డారు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, సర్ విన్‌స్టన్ ... నేటి మధ్యాహ్నం జరపనున్న సమా... సంబంధించిన 'వివరాలను' గురించి ...డం కోసమే ఉభయ దేశాల విదే...ంత్రులు అమెరికన్ విదేశాంగ కార్యా... సమావేశమైనారని రాజకీయ ...రు అన్నారు.

...య ఆసియా రక్షణ ఒడంబడికను ఏ విధంగా సాధించాలనే సమస్యపై ...ద్య కలిగిన విభేదాలను గురించి విదే...మంత్రులు ప్రెసిడెంట్ ఐసెన్‌హోవ... సర్ విన్‌స్టన్ చర్చిల్‌కు తెలియ...

సూయజ్ కాలువ సమస్య

సూయజ్ మండలంనుంచి బ్రిటిష్ సేనల ...రణపై ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడం...ల అవకాశాలను గురించికూడా ...డల్లెస్, మిస్టర్ ఈడెన్‌లు చర్చించా...రాలవారు అన్నారు. ఈ సంవత్సరం ... ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడి...దనే ఉభయులు ఆశిస్తున్నారు.

సూయజ్ స్థావరంలోని సాధన సంపత్తిని ...ంచడానికి ఈ ఒడంబడిక అనుమ... అత్యవసర పరిస్థితిలో బ్రిటిష్ ... ఈ స్థావరానికి తిరిగి రాగల పరిస్థితు... వివరిస్తుంది.

...న్, అమెరికాల విభేదాలు

...య ఆసియా రక్షణ ఒడంబడికపై ...అమెరికాలు అప్పుడే తమ విభేదా...చుకొన్నట్లు వస్తున్న వార్తలు నేడు ...నేదు.

ముఖ్యమైన వారి మధ్య ...చనలు యింకా జరగలేదనీ, ప్రధాన ... తొలగిపోలేదనీ అధికారులు ...

...టన్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజి... థాయ్‌లెండ్, ఫిలిప్పీన్స్‌లతోను, ఒడంబడికలో చేరగోరే యితర ...లతోను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ...డంబడికను సాధించాలని అమెరికా ...దగా ఇండో-చైనా సమస్యపై జెనీవా ...ల ఫలితం తేలేవరకు అట్టిప్రయత్నం ...దని బ్రిటన్ భావిస్తున్నది. తన యీ ...న్ని ఇండియా, బర్మావంటి దేశాలు ...లవరగలవని బ్రిటన్ విశ్వసిస్తున్నది

జఫ్రుల్లాలతో సంప్రతింపు

...యానిపై చర్చలు జరిపే సందర్భాన ...న్ విదేశాంగ మంత్రి మిస్టర్ రిచర్డ్ ...కేసీ సంప్రతింపులకై పిలిపించబడవచ్చునని, ప్రస్తుతం వాషింగ్టన్‌లో వున్న పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లా ఖాన్‌తో కూడా మిస్టర్ ఈడెన్ సంప్రతించ వచ్చునని తెలుస్తున్నది.

వారాంతంలో ఆగ్నేయ ఆసియా రక్షణ ఒడంబడికపై జరిగే సంభాషణల ఫలితం బుధవారంనాడు పసిఫిక్ రక్షణ ఒడంబడిక రాజ్యాల సమావేశంలో చర్చించబడగలదని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌ల మధ్యనే పసిఫిక్ రక్షణ సంధి జరిగింది.

టర్కీపై ముట్టడి జరిగే పక్షంలో సూయజ్ రక్షణ థావాన్ని బ్రిటిష్ సేనలు వహించడానికి తాము అనుమతిస్తామని ఈజిప్టు చెప్పడంతో సూయజ్ సమస్యపై ఆంగ్లో-ఈజిప్షియన్ సామరస్యానికి అవరోధాలు తొలగిపోయినవని అధికార పూర్వకంగా చెప్పబడుతున్నది.

టర్కీపై దాడి జరిగితే సూయజ్ మండలానికి బ్రిటిష్ సేనలు తిరిగి రావచ్చునన్న సూచనను ఒడంబడికలో చేర్చడానికి ప్రెసిడెంట్ నజీబ్ యింతవరకు తిరస్కరిస్తూ వచ్చారు. ఈజిప్టు అంగీకరించిన యీ సౌకర్యానికి బదులుగా టెక్నీషియనులు సైనికుల ఉడుపులు ధరించరాదన్న కెయిరో సూచనను బ్రిటన్ ఆమోదించవచ్చుననుకొంటున్నారు.

ఈ వివాదం తేలిపోతే పాశ్చాత్య రాజ్యాలు మధ్యప్రాచ్య రక్షణకుసూచించే ఒడంబడికలో పాల్గొనడానికి ఈజిప్టు అంగీకరించవచ్చు.

వాషింగ్టన్‌లోని ఫ్రెంచి రాయబారి ముస్యూర్ హెన్రీ హోపెనెట్ తనప్రభుత్వం పంపిన కొంత భోగట్టా అందజేయడానికి రావడంవల్ల డల్లెస్-ఈడెన్ సంభాషణలకు పదునైదు నిమిషాలు అంతరాయం కలిగింది.

తాను అందజేసిన 'భోగట్టా' ముఖ్యంగా ఆగ్నేయ ఆసియాకు సంబంధించినదే అని ఫ్రెంచి రాయబారి ఆ తర్వాత పత్రికా ప్రతినిధులతో అన్నారు.

యూరప్ రక్షణ ఒడంబడికను ఫ్రాన్సు ధ్రువపరచక పోయినట్లయితే జర్మనీ ఆయుధ పునరుద్ధారణకు స్వతంత్రంగా యత్నించడానికై ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్, సర్ విన్‌స్టన్ చర్చిల్ అంగీకరించినట్లు వ్యాపించిన వార్త నిజం కాదని కూడా మిస్టర్ హోప్పెనాట్ అన్నారు.

...rewords protect you ...very entry is photographed

గౌరీశంకర శిఖర అధిరోహణ

టెన్‌సింగ్ చేరాలని లాంబర్ట్ అభ్యర్థన

జెనీవా, జూన్ 26 — ఈ సంవత్సరం రేమండ్ లాంబర్ట్ నాయకత్వాన జరిగే గౌరీశంకర శిఖరాధిరోహణలో పాల్గొనడానికి ఎవరెస్ట్ విజేత షేర్పా టెన్‌సింగ్ తాత్కాలికంగా అంగీకరించాడని ఇక్కడ నేడు తెలుస్తున్నది.

శిఖరాధిరోహణకోసం సాధన సామగ్రి సేకరించుకొనడానికి లయాన్ (ఫ్రాన్స్) వెళ్ళిన లాంబర్ట్ ఇక్కడివారితో ఫోనులో మాట్లాడుతూ, తను టెన్‌సింగ్‌తో సంభాషించానని, మరొక పని లేకపోతే తాను వస్తానని టెన్‌సింగ్ అన్నట్లు తెలిపాడు.



ప్రెసిడెంట్ ప్రసాద్‌తో చైనా ప్రధాని చౌ ఎన్-లై



వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణన్‌తో చైనా ప్రధాని చౌ ఎన్-లై

వియత్‌నామ్‌లో యుద్ధ విరమణ సంధిపై సైనిక ప్రతినిధుల చర్చ

—జూన్ 28 నుంచి ప్రారంభం

హాంగ్‌కాంగ్, జూన్ 28 —

వియత్‌నామ్‌లో యుద్ధ విరమణ సాధనపై ఫ్రెంచి యూనియన్, వియత్‌మిన్ సైనిక ప్రతినిధివర్గాల మధ్య సోమవారంనుంచి (జూన్ 28) ఉత్తర వియత్‌నామ్‌లోని థాయ్‌నుగుయెన్‌వద్ద సంభాషణలు ప్రారంభం కాగలవని వియత్‌మిన్ రేడియో నేడు ప్రకటించింది.

ఉభయపక్షాల సైనిక ప్రతినిధులమధ్య జెనీవాలోను, ఆయా యుద్ధ రంగాలవద్దకూడా సమాలోచనలు జరగాలని తొమ్మిది రాజ్యాల సభ మే నెల 29 వ తేదీని, జూన్ 2 వ తేదీని చేసిన ఏర్పాట్లపరంగానే ఈ సమావేశం జరుగుతూ వుంది.

హనోయ్‌కి ఉత్తరంగా 40 మైళ్ళ దూరాన మూడవ రహదారిలో, హనోయ్ థాయ్ నుగుయెన్‌లకు మధ్యగావున్న ఒక స్థానందగ్గర ఈ సంభాషణలు జరిపించడానికి లయజాన్ ఉద్యోగులు సమ్మతించారని వియత్‌మిన్ రేడియో అన్నది.

వియత్‌మిన్ ప్రతినిధివర్గానికి బ్రిగేడియర్ జనరల్ వాన్‌టిన్ డంగ్ నాయకత్వం వహించగలరు, ఆయనతో ఇద్దరు కర్నల్స్ ఇద్దరు లెఫ్టినెంట్ కర్నల్స్ వుంటారు.

యుద్ధ విరమణకు సైన్యాల పునః కేంద్రీకరణకు సంబంధించిన వివరాలను సైనిక నిపుణులు సిద్ధం చెయ్యవలసినదని జెనీవాలోని సీనియర్ ప్రతినిధులు ఆదేశించారు.

జెనీవాలో కూడా ఫ్రెంచి వియత్‌మిన్ ప్రతినిధుల మధ్య మూడు వారాలుగా చర్చలు కొనసాగుతూ వుండగా ఫ్రెంచి, లావోషియన్ ప్రతినిధులకు, వియత్‌మిన్ ప్రతినిధులకు మధ్య నిన్న రాత్రి నుంచీ చర్చలు ప్రారంభమైనాయి.

చౌ, మెండే-ఫ్రాన్సుల చర్చ ఫలితం

జెనీవా సమావేశం తిరస్కరించవచ్చునట

జెనీవా, జూన్ 26— ఇండో-చైనాలోని లావోస్, కంబోడియా, వియత్‌నామ్‌లకు ఫ్రాన్సుకు మధ్యగల సన్నిహిత సంస్కృతి సంబంధాలను చైనా గుర్తించిందనీ, ఈ "చారిత్రక సంబంధాలు" కొనసాగడానికి మార్గాలు అన్వేషించబడగలవనే తాను తలపోస్తున్నాననీ చైనీస్ ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై ఫ్రెంచి ప్రధాని ముస్యూర్ మెండే-ఫ్రాన్సుకు సూచించినట్లు నేడు తెలియవస్తున్నది.

అయితే, చౌ-మెండే-ఫ్రాన్సుల సమావేశ ఫలితాన్ని తొమ్మిది రాజ్యాల ఇండో-చైనా సమావేశం వచ్చే వారంలో సమావేశమైనప్పుడు తిరస్కరించవచ్చుననుకొంటున్నారు.

ఇండో-చైనాకే ముందు ప్రాధాన్యం

మెండే-ఫ్రాన్స్ వివరణ

పారిస్, జూన్ 28— ఫ్రెంచి ప్రధాని ముస్యూర్ మెండే-ఫ్రాన్స్ నేటిరాత్రి రేడియోలో ఒక ప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేస్తూ ఇండో-చైనా సమస్యా పరిష్కారానికే ముందు ప్రాధాన్యమీయబడినదని యూరోప్ సైన్యం సమస్య దీని తర్వాతనే పరిశీలించబడగలదని అన్నారు.

ఇండో-చైనాలో జులై 20 లోపుగా శాంతిని సాధించలేకపోయినట్లయితే రాజీనామా ఇస్తానన్న ప్రకటన ఫలితం రాయబారాలలో కనిపించిందని ఆయన అన్నారు.

బెర్నులో చైనీస్ ప్రధానితోను, జెనీవాలో ఫ్రెంచి ప్రతినిధులతోను తాను జరిపిన సంభాషణలవల్ల ఇటువంటి సమస్యల విషయంలో సత్వర నిర్ణయాలు ఫలించగలవన్న విశ్వాసం ధ్రువపడ్డది.

"ఫ్రెంచి ప్రభుత్వం తన విధుల నిర్వహణకు పూనుకొన్న సమయంలోనే విదేశాలలోని మన మిత్రులు మన కృషిని గుర్తించడం యుక్తం కాగలదు" అనికూడా ఆయన అన్నారు.

శ్రీ బల్వంతరాయ్ మెహతా ఆంధ్రదేశ పర్యటన

కర్నూలు, జూన్ 27— కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బల్వంతరాయ్ మెహతా పది రోజుల పాటు ఆంధ్రదేశంలో పర్యటన చేస్తారు. జులై 7 వ తేదీన అనంతపురంనుంచి ఇక్కడికి వచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను సందర్శిస్తారు.

భారత వైమానికులకు చైనా ప్రధాని బహుమతులు

చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్ ఆపరేషన్ మేనేజర్ మిస్టర్ ఎ. వి. గజ్‌దర్‌కు "పిక్టోరియల్ చైనా" ప్రతి నొకదానిని, "న్యూ చైనా" ఇంగ్లీష్ ప్రతిని బహూకరించారు. "న్యూ చైనా" ప్రతిపై ఆయన సంతకం చేసి యిచ్చారు.

మిస్టర్ చౌను జెనీవానుంచి ఢిల్లీ తీసుకొని వచ్చిన విమానాన్ని నడిపింది మిస్టర్ గజ్దర్. ఈ విమానం తాలూకు వైమానికులందరికీ చైనా ప్రధాని మేలురకం సిగరెట్లను బహూకరించారు.

పుదుచ్చేరి సరిహద్దులలో రోడ్లకు అవరోధాలు

ఫ్రెంచి అధికారుల చర్య

పుదుచ్చేరి, జూన్ 26— పుదుచ్చేరినుంచి ఇండియన్ సరిహద్దులవరకు గల మట్టి రోడ్లను సిమెంటు చేయడానికి, సరిహద్దులలోని అన్ని ప్రవేశ మార్గాలకు అవరోధంగా పీపాలు, బండలు మున్నగునవి పెట్టడానికి ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం హుటా హుటిగా కృషిచేస్తున్నది. పుదుచ్చేరికి వెళ్ళే ప్రతి మార్గానికి అవరోధాలు ఏర్పరచబడినవి. వాటిని కూడా ఫ్రెంచి సైనికులు కాపలా కాస్తున్నారు.

కొన్ని సరిహద్దురోడ్లలో దాదాపు ఆరు మిలిటరీ శిబిరాలు త్రవ్వబడినవి. ఇసుక బస్తాలు పేర్చడం హుటా హుటిగా సాగుతున్నది, ఇవి రణరంగంలోని ఏర్పాట్లను పోలివున్నవి.

బ్రూస్‌కు 'అశోక చక్ర' ప్రదానం

లండన్, జూన్ 25— మిస్టర్ అలిస్టర్ సీవిల్ బ్రూస్ అనే స్కాచ్ తేయాకుతోటల యజమానికి నేటిరాత్రి ఇక్కడ తాత్కాలిక ఇండియా హైకమిషనర్ శ్రీ ఎమ్. జె. దేశాయ్ "అశోక చక్ర" (మూడవ తరగతి) పతకం బహూకరించారు.

అద్భుత శౌర్యసాహసాలు ప్రదర్శించినందుకై ఈ పతకం ఇవ్వబడింది. లండన్‌లో ఇట్టి ఉత్సవం జరగడం ఇదే తొలిసారి.

మిస్టర్ బ్రూస్ ఇండియాలో ఐదు సంవత్సరాలు వుండి గత డిసెంబర్‌లో లండన్‌కు తిరిగి వచ్చారు. ఈయన 1952 జులై 11 వ తేదీ అర్ధరాత్రి పశ్చిమ బెంగాల్‌లోని బ్రైంట్‌గూరీ తేయాకు తోటలవద్ద తీవ్ర ప్రవాహానికి గురైన ఒక లారీనుంచి నలుగురిని రక్షించడంలో తన ప్రాణాన్ని పణంగా పెట్టినందుకు గాను ఈ బహుమానం యివ్వబడింది. లారీ వాలా ఎక్కువంతెనను దాటి ఒక వంపులో పడబోతూ వున్నదట. నీరుపడిన నది వరదలలో ప్రళయ భావంలో వున్న ... అట్టి లారీనుంచి బ్రూస్ నలుగురిని కాపాడాడు.

కొరియా సమైక్యసాధనకు యుద్ధం

ప్రెసిడెంట్ రీ సంసిద్ధత

హాంగ్‌కాంగ్, జూన్ 25— దక్షిణ కొరియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ ప్యూన్ యుంగ్‌టాయ్ జెనీవా నుంచి దక్షిణ కొరియాకు తిరిగి వెడుతూ కొరియా సమైక్యసాధనకు యుద్ధం తప్ప మరొక మార్గం లేకపోయినట్లయితే దక్షిణ కొరియా అందుకు సిద్ధంగా వున్నదని అన్నారు.

కమ్యూనిస్టులతో చర్చలు "నిష్ప్రయోజకమని" మరొకసారి నిరూపించడంలో జెనీవా సమావేశం జయప్రదమైనదని చెప్పవచ్చునని ఆయన అన్నారు.

కమ్యూనిజానికి వ్యతిరేకంగా కొరియా ఫార్మోజాలు ఏకం కాగలవా అని ప్రశ్నించగా రెండు దేశాలు ఒకే లక్ష్యంకోసం పాటుపడుతున్నవని అన్నారు.

మిత్రరాజ్యాలకు వినతిచేసే సమయం

ప్రపంచాధిపత్య సాధనకే కృతనిశ్చయుడైన శత్రువును తెగువ, బలం ఉపయోగించి నిర్జించడానికి పూనుకోవలసినదిగా మిత్రరాజ్యాలను కోరడానికి యిది తగిన సమయమనే తాను భావిస్తున్నానని దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ నేడు సోల్ నగరంలో పేర్కొన్నాడు.

జెనీవా చర్చల వివరాలు పూర్తిగా తెలుసుకొన్న పిదప కొరియా సమైక్యసాధనకు తాను నిర్దిష్టమైన ప్రణాళికలను రూపొందిస్తాననీ, మిత్రరాజ్యాలు కలిసిరాకపోయినా కొరియనులు కమ్యూనిస్టులకు బానిసలై పోయేవరకూ వేచివుండజాలరని కూడా ప్రెసిడెంట్ రీ అన్నాడు.

ఫార్మోజా ప్రాంతంలో రష్యన్ నౌక

నిర్బంధించినది చైనీస్ నేషనలిస్టు నౌకలట

తైపే ఫార్మోజా, జూన్ 25— టోప్సే అనే రష్యన్ పెట్రోల్ నౌక చైనాకు పెట్రోలు గొనిపోతున్నందున స్వాధీనం చేసుకోబడ్డదని చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వం నేడు ప్రకటించింది. (రష్యా నేడు అమెరికాకు ఒక ఆక్షేపణ పంపజేస్తూ జూన్ 23 వ తేదీన ఫార్మోజా కోస్తా ప్రాంతంలో ఒక అమెరికన్ యుద్ధ నౌక నిర్బంధించిందని తెలిపింది.)

ఈ నౌక ... పెట్రోలును గొనిపోతున్నదనీ, కోస్తా ... కోస్తా ప్రాంతంలో దీనిని ... స్వాధీనం చేసుకొన్నవనీ, కావోహిసియుంగ్ దగ్గర ... నౌక నిర్బంధంలో వున్నదనీ, ఈ సందర్భంలో దర్యాప్తు కొనసాగుతున్నదనీ చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వ ప్రకటన సూచిస్తున్నది.

అమెరికన్ విదేశాంగశాఖ తిరస్కృతి

సోవియెట్ ప్రభుత్వంనుంచి ఒక పెట్రోల్ రవాణా నౌక, అందులోని నావికులు ఫార్మోజా కోస్తా ప్రాంతంలో ఒక యుద్ధనౌకచే అటకాయించబడ్డట్లు అందిన ఆక్షేపణను తిరస్కరిస్తూ ఒక జవాబును సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ నౌకాదళం వున్న యీ కోస్తా ప్రాంతంలో తమ నౌకను స్వాధీనపరచుకొన్నది అమెరికన్ నౌకే ఆయివుండాలని రష్యా తన సందేశంలో పేర్కొన్నదట.

విజయలక్ష్మికి ఎలిజబెత్ స్వాగతం

లండన్‌లో సన్మానాలు

లండన్, జూన్ 28—

బ్రిటన్‌లో వారంరోజులు పర్యటించడం నిమిత్తం జులై ఐదవ తేదీన మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షురాలు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇక్కడకు వచ్చినప్పుడు ఆరవ తేదీన ఆమెకు బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ స్వాగతం యివ్వనున్నదని నిన్న యిక్కడ ప్రకటించబడింది.

శ్రీమతి విజయలక్ష్మి పండిత్ రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ అఫెయిర్స్ ఆధ్వర్యాన జరిగే ఒక సభలో ప్రసంగింపనున్నట్లు తెలుస్తున్నది.

డుబ్రావ్నిక్ పట్టణ సందర్శనం

బెల్‌గ్రేడ్, జూన్ 25—

దక్షిణ ఏడ్రియాటిక్‌లోని సముద్రతీర పట్టణం డుబ్రావ్నిక్‌ను శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు తలవనితలంపుగా సందర్శించినట్లు ఇక్కడకు వార్త చేరింది.

ఆమె లోగడ నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం మాసిడోనియాలోని స్కోప్జీనుంచి సరాజీవోకు విమానంలో వెళ్ళవలసింది. కాని తలవనితలంపుగా డుబ్రావ్నిక్‌కు వెళ్ళింది.

ఆగస్టులో పెకింగ్‌కు దలైలామా ప్రయాణం

కాలింపాంగ్, జూన్ 28— చైనా ప్రభుత్వం ఆహ్వానంపై టిబెట్ పీఠాధిపతి దలైలామా చైనా రాజధాని పెకింగ్‌కు వెళ్ళనున్నారని మామూలుగా విశ్వసనీయవర్గాల నుండి తెలుస్తున్నది.

ఆగస్టు మొదటి వారంలో దలైలామా టిబెట్ రాజధాని లాసా నుంచి బయలుదేరతారు. వెంట పంచెన్‌లామా, ఉన్నతోద్యోగులు వెళ్తారు.





ఆంధ్రకు కేంద్రం ప్రత్యేక సహాయం

ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ వివరణ

విజయవాడ, జూన్ 28—"కాంగ్రెసువాదులు తమ ప్రభుత్వాన్ని కోరికలు కోరటంలోనే ఇతరుల కంటె కొంత పరిమితమైన ధోరణిలో అవసరమైనంత వరకు మాత్రమే కోరాలి. అంతేకాదు కోరికలకు తగినస్తోమత వున్నదీ లేనిదీ చూసుకొనడం కూడా అవసరమే" అని ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ నేడిక్కడ తూర్పు కృష్ణా, పశ్చిమ కృష్ణా కాంగ్రెసు సేవకులు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సభ్యుల సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతను ఆంధ్ర రత్న భవనంలో జరిగిన ఈ సమావేశానికి ఐదు వందలకు పైగా కాంగ్రెసు సేవకులు హాజరైనారు. శ్రీ గోపాలరెడ్డిగారు దేశముఖ్ దంపతులకు స్వాగతం చెబుతూ, దేశాభ్యుదయానికి వారు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆంధ్ర రాష్ట్రం కొత్తరాష్ట్రం కనుక, దాని జీవనదులు కృష్ణా, గోదావరుల జలాన్ని పూర్తిగా వినియోగంలోకి తెచ్చుకొనలేకుండా వున్నదని, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు ఆంధ్ర రాష్ట్రానికి అత్యవసరంగా వున్నవని, వానికే అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. అసెంబ్లీలోని అతివాద వర్గాలు ప్రభుత్వానికి ఆలోచించడానికి, చివరకు హెచ్చరిక చేయడానికి కూడా అవకాశమివ్వడం లేదని అంటూ, కేంద్రప్రభుత్వం తగురీతిని ఆంధ్ర రాష్ట్రానికి సహాయంచేసి దాని ప్రాజెక్టులను పూర్తి చేయించాలని కోరుతూ ఆశాపూరితమైన సలహాను, సందేశాన్ని ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరారు.

ఆ తరువాత ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ ఉపన్యసిస్తూ తొలి పంచవర్ష ప్రణాళికలోని ప్రధానాంశాలను వివరించి ఈ ప్రణాళిక పని ఏ విధంగా జరుగుతున్నదీ, ప్రజల సహకారం ఎంతవరకు వుంటున్నదీ, జాతీయ ప్రణాళిక ఋణానికి ఎంతెంత మొత్తాలు వసూలు అవుతున్నదీ తెలుసుకొనడానికి మాత్రమే కాక ప్రజల అవసరాలు, కోర్కెలు తెలుసుకొని, ఆయా ప్రణాళికల పూర్తి వివరాలు గ్రహించడానికిగాను తాము ప్రస్తుతం పర్యటన చేస్తున్నామన్నారు.

తొలిపంచవర్ష ప్రణాళికలో ఆహారవ్యయం పోషకానికి, ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఇచ్చిన ప్రాధాన్యతనుగురించి ప్రస్తావిస్తూ, ఈ ప్రణాళికలో మరితర విషయాలకు ప్రాధాన్యత వుండగలదని, ప్రణాళిక కూడా పెద్దదిగా వుంటుందని అన్నారు. ప్రజా సంస్థలతోను, నిపుణులతోను సంప్రతించినమీదట తమ ప్రతిపాదనలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు [illegible] వల్ల ఆలస్యం లేకుండా వాటిని మంజూరు చేయడానికి ప్లానింగ్ కమిషన్‌కు అవకాశం కలుగుతుందన్నారు. ఈ ప్రతిపాదనలు కూడా అన్ని సమస్యలకు అంటే ఇరిగేషన్ రవాణా సదుపాయాలు, వార్తా సౌకర్యాలు, నిరుద్యోగ నివారణ, స్థానిక సంస్థలకు మంచినీరు మురుగునీరు వసతులు, మురికి పేటల అభివృద్ధి వగైరాలన్నింటికి సంబంధించి వుండాలని అన్నారు. రెండు వందల కోట్లకు పైగా ఖర్చు జరిగే ప్రాజెక్టులను ప్రారంభిస్తే పైన వివరించిన సదుపాయాలకు మాత్రమే కాక చిన్న ప్రాజెక్టులకుకూడా అవకాశం వుండకపోవచ్చునని అన్నారు. చిన్న ప్రాజెక్టులవల్లనే అధికసంఖ్యాకులకు సంతృప్తి కలిగిందని తాను అనుభవంలో తెలుసుకొనగలిగానని అంటూ కాంగ్రెసు వాదులుకూడా ఈ ధోరణిలో ఆలోచించడానికి అలవాటుపడాలని కోరారు.

ఆంధ్రరాష్ట్రాన్ని గురించి ప్రస్తావిస్తూ, అది కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనప్పటికీ అఖిలభారత దృష్ట్యా ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి మధ్య తేడా చూపడానికి అవకాశం వుండదని. మద్రాసు రాష్ట్రానికి, ఆంధ్ర రాష్ట్రానికి మధ్య అలాంటి తేడా వున్నట్టు తాను గుర్తించానని, అయితే అత్యవసర పరిస్థితులలో కేంద్రం ప్రత్యేకత చూపగలదన్నారు. ఆంధ్ర రాష్ట్రం బడ్జెట్టులో లోటును భర్తీ చేయడానికి మూడు కోట్లు వడ్డీలేకుండా ఇచ్చి, పెట్టుబడుల ప్రణాళికలకు ఏడుకోట్లు సహాయం చేయడానికి కేంద్రం వాగ్దానం చేసినదని అంటూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో కూడా ఈ విధంగానే ప్రత్యేకత చూపడం జరుగుతుందో జరగదో తాను చెప్పలేనన్నారు.

కేంద్రానికి ప్రణాళికలు పంపడంలో కూడా ఆమోద యోగ్యమైనవిగా వుండి, అందులో వుండే వాటిని పంపాలని కూడా అన్నారు, అలాంటి వాటికే అత్యధిక ప్రాధాన్యత దృష్ట్యా ప్లానింగ్ కమిషన్ ఆమోదం పొందగలవన్నారు.

కృష్ణానదిపై ప్రాజెక్టులను గురించి ప్రస్తావిస్తూ, అనేక ప్రాజెక్టులకు తగిన రూపాన్ని రాష్ట్రప్రభుత్వం మివ్వలేదన్నారు. నందికొండ ప్రాజెక్టును ఆంధ్ర, హైదరాబాదు ప్రభుత్వాలు కోరుతున్నవని, అంతమాత్రాన దానికి ప్రాధాన్యత ఇవ్వాలనడం జరుగుతున్నదని అంటూ, పెద్ద మొత్తాలు ఖర్చు మాత్రమేకాక దీర్ఘకాలంలో పూర్తికాగల పథకాలను గురించి కూడా ప్లానింగ్ సందర్భంలో శ్రద్ధగా ఆలోచించవలసి వుంటుందన్నారు. తమక ప్రాజెక్టులను కోరడంలో శక్తిస్తోమతలను కూడా గుర్తించుకోవాలని కాంగ్రెసు వాదులకు ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్ విజ్ఞప్తి చేశారు.

ఆ తరువాత శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఉపన్యసిస్తూ, పంచవర్ష ప్రణాళికలో కాంగ్రెసు వాదులు గ్రామీణులను సేవచేయడానికి గల అవకాశాలను వివరించారు. కొంతకాలంపాటు రాజకీయాలను విస్మరించి, సాంఘిక సేవా కార్యక్రమాలద్వారా ప్రజలను సన్నిహితం కావాలని విజ్ఞప్తిచేశారు. సాంఘిక సేవా కార్యక్రమాలకు ప్రత్యేకించిన సొమ్ము ఖర్చు కాకుండా వున్నదని, గత ఏడాది 40 లక్షల రూపాయలు ఆర్థికశాఖకు తిరిగి ఇచ్చి వేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెసులోని మహిళలు ముందుకు వచ్చి సాంఘిక సేవా భావాలను ప్రజలలో ప్రచారం చేసి కాంగ్రెసు సంస్థను బలపరచాలని అన్నారు.

పిమ్మట దేశముఖ్ దంపతులకు, పశ్చిమ కృష్ణా, తూర్పు కృష్ణా జిల్లా కాంగ్రెసు కమిటీలు, కాంగ్రెసు సేవకుల తరఫున పుష్పమాలలు వేశారు. ఆ తరువాత దేశముఖ్ దంపతులు విజయవాడ మునిసిపాలిటీ పౌరసన్మానం స్వీకరించడానికిగాను మద్రాసు మండపానికి వెళ్లారు.

వర్జీనియా పొగాకు ఉత్పత్తిదారులకు సాయం

భారత ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్‌కు విజ్ఞాపన

గుంటూరు, జూన్ 28—ఆంధ్రరాష్ట్ర ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు శ్రీ జె. చంద్రమౌళి, కార్యదర్శి శ్రీ బాదిన సుబ్బారావుగార్లు కేంద్ర ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ దేశముఖ్‌కు ఒక మెమొరాండం సమర్పించారు. మెమొరాండంలో దిగువ పేర్కొన్న విషయాలు తెలియజేశారు:

"మనదేశంలో ప్రతి రాష్ట్రంలో గూడ ఏదో ఒక రకమైన పొగాకు కొద్దిగానో, గొప్పగానో ఉత్పత్తి చేయబడుతున్నది. బేరన్ వర్జీనియా పొగాకు మాత్రం ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే ఉత్పత్తి జరుగుతున్నది. ఉత్పత్తి, అమ్మకం వినియోగాలలో దీనికి, ఇతర రకాల పొగాకుకు ఎంతో తేడా వున్నది అందువలన మొత్తం పొగాకు సమస్యల పరిష్కారానికి తీసికొనబడే చర్యలు గాక బేరన్ వర్జీనియా పొగాకు విషయంలో కొన్ని ప్రత్యేక చర్యలు తీసుకోవలసి వున్నది. ఈ బేరన్ వర్జీనియా ఉత్పత్తి, క్యూరింగ్, అమ్మకాల మొదలగు వాటిలో ఏర్పడిన విపరీత సంక్షోభం, దీని సమస్యలు, వాటికి పరిష్కార మార్గాలు గత ఫిబ్రవరి నెల 7 వ తేదీన గుంటూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల మహాసభలో కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమాచారిగారి సమక్షంలో చర్చించి, వాటిపై తీర్మానాలు చేయడం జరిగింది. ఈ మహాసభ జరగడం వల్లను, శ్రీ కృష్ణమాచారిగారు సభలో పాల్గొన్నందువల్లను పొగాకు సమస్యల ప్రాధాన్యం కేంద్ర ప్రభుత్వ దృష్టికి వచ్చే అవకాశం కలిగింది. ఎక్సయిజు పన్నుల తగ్గింపు, విదేశాలకు రాయబార వర్గాన్ని పంపుట వంటి చర్యలు కేంద్ర ప్రభుత్వానికి పొగాకు పరిశ్రమ రక్షణ పట్ల కొంత శ్రద్ధ కలిగినట్లు అనుకొనుటకు నిదర్శనాలే కాని అవి అసలు సమస్యా పరిష్కారానికి తగినంతగా ఉపకరించవనే చెప్పవలసి వున్నది.

"పొగాకు వుత్పత్తి, వినియోగాలు పరిశ్రమ దేశంలోను, విదేశాలలోను గల మార్కెటు స్థితిగతులకు సంబంధించిన స్పష్టమైన వివరాలు ఇప్పటివరకు ఎవరికీ తెలియవు. అందువలన వుత్పత్తిదారులో, వ్యాపారస్థులో అప్పు డప్పుడు వారి కేర్పడిన కష్టనష్టాలను గురించి చెప్పుకొని ఆ సమయానికి వారికి తోచినతజ్ఞాయింపు సూచనలు చేయడం, వాటి నాధారంగా తీసుకొని ప్రభుత్వం ఏదో ఒక తాత్కాలిక చర్య తీసుకోవడం జరుగుతున్నది. ఇలాంటి తాత్కాలికమైన, ఊహాజనితమైన చర్యలవల్ల అనుకున్న ఫలితం [illegible] కలుగకపోగా కొత్త చిక్కులకు దారితీసిన సందర్భాలు గూడ కలవు ఉదాహరణకు, గుంటూరు ప్రాంతంలో గత రెండుగేండ్లుగా అమలుజరపబడిన పొగాకు నిర్బంధ వేలం విధానం తీసుకోవచ్చు. సిద్ధాంతరీత్యా ఈ విధానం వుత్తమమైనదే కాని, ప్రస్తుతం ఏర్పడివున్న విచిత్ర పరిస్థితులలో దీనివల్ల రైతులు విపరీతంగా నష్టపడడం జరిగింది ఏ రైతుల ప్రయోజనం కొరకు ఈ స్కీము పెట్టబడిందో ఆ రైతులే దీనిని రద్దుచేసే వరకు తీవ్ర ఆందోళన చేయవలసిన దుస్థితి ఏర్పడింది. కనుక ఈ పొగాకు సమస్యల పరిష్కారానికి తాత్కాలిక చర్యలు తీసుకుంటూనే అన్ని దృక్పథాల నుంచి బేరన్ వర్జీనియా వివిధ దశలకు సంబంధించిన సమాచార మంతా సక్రమ పద్ధతులలో సేకరించి, సమగ్రమైన నివేదికను సిద్ధపరచుటకు ఒక పొగాకు విచారణ సంఘమును వెంటనే నియమించుటకు చర్య తీసికొనడం ముఖ్యమైన విషయం. కాఫీ, టీ, రబ్బరు, నార, చేనేత పరిశ్రమ మొదలైన వాటి విషయంలో ఇలాంటి సంఘాలను నియమించి, వాటి నివేదికల నాధారంగా చర్యలు తీసుకొంటున్నట్లుగానే పొగాకు విషయంలో కూడా యిలాంటి సంఘాన్ని నియమించడానికి శ్రద్ధ వహించవలసి వున్నది.

"బేరన్ వర్జీనియా వుత్పత్తి ఒక్క ఆంధ్రలో మాత్రమే జరుగుతున్నదని, యిది మిగతా రకాల పొగాకు కంటె భిన్నమైనదని పైన చెప్పబడింది. ఈ పొగాకు రైతులు దీనిని పండించుటలోను, అమ్ముకొనుటలోను అనుభవిస్తున్న ఘోర నష్టాలగురించి పూర్తిగా వివరించుటకు ఇప్పుడు సాధ్యము కాకపోవచ్చు. కాని, దీని వుత్పత్తి అంటే ఏమిటో స్థూలంగా చెప్పుట అనవసరం కాకపోవచ్చు. అన్ని రకాల ఖర్చులు కలిసి ఎకరాకు రూ 675 లు అవుతుందని చెప్పితే మీరు ఆశ్చర్యపడవచ్చు.

"వివరాలు యీ దిగువ యివ్వబడినవి. ఎకరాకు వుత్పత్తి ఖర్చులు:—

"భూమి కౌలు రూపాయలు 200, వ్యవసాయము, పశువుల ఖర్చు 75, ఎరువు తోలకం 75, నారు 50, తోటలువేయుట 15, కలుపు, మట్టితీయుట 20, కొమ్మకొట్టుట, సిలకతీయుట 5, ఆకు విరుపు 40, ఆకు తోలకం 10, బేరన్‌వద్ద పందిళ్లు 10, బొగ్గు, కర్రలు వగైరా, తోలకం కలిపి 65, పురికొన 10, క్యూరర్, మైస్త్రీ మన్ ఖర్చులు 25, బేరన్ అద్దె 46, కిరోసిన్, బాటరీలు 5, అప్పు తప్పుడు వచ్చే ఖర్చులు 15, గ్రేడింగు, బేళ్ల గట్టుట 15,- మొత్తం రూ 675.

"పొలం కౌలు, స్వంత వ్యవసాయం కాకనే ఎకరాకు రూ 400 లు రైతు ఖర్చు పెట్టుతున్నాడు, 10 ఎకరాలలో పండే పొగాకును క్యూర్‌చేయుటకు ఒక బేరను అవసరం. ఒక్కొక్క బేరను కట్టుటకు సుమారు రూ 2,000 లు అవసరం. ఇటువంటి బేరన్లు ఆంధ్రదేశంలో 15 వేలు వున్నవి. అంటే ఈ బేరన్లు కట్టడానికి రైతులు 3 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టినా రన్నమాట.

"బేరన్ వర్జీనియా పొగాకు వుత్పత్తి 20 సంవత్సరాలకు పూర్వం ఐ. ఎల్. టి. డి కంపెనీవారి ప్రోత్సాహంతో ప్రారంభింపబడింది రెండవ ప్రపంచయుద్ధానికి పూర్వం ఒక సంవత్సరం వచ్చిన నష్టాలకు, ఆ మరు సంవత్సరం వచ్చే లాభాలకు సరిపుచ్చుకుంటూ వుండేది యుద్ధకాలంలోను ఆ తరువాత 2, 3 సంవత్సరాలవరకు కూడా ఈ పొగాకు పంట కొద్దో గొప్పో లాభమని భావించబడింది. ఏటా ఈ పంట అమ్మకంలో కనుపించిన పెరుగుదల కంటె వుత్పత్తి ఖర్చు అదనపు నిష్పత్తిలో పెరుగుతున్న సంగతిని అప్పట్లో రైతులు గమనించలేదు. కనుక, లాభదాయకమనుకొన్న సంవత్సరాలలో గూడ రైతులకు మిగిలిందేమీలేదని చెప్పవచ్చు.

"మూడు, నాలుగు సంవత్సరాలనుంచి నాణ్యమైన రంగులు రానందునను, ధరలు విపరీతంగా పెరిగినందువలనను చాల సరుకు అసలు కొనేవారే లేక నిలిచిపోయినందునను రైతులు విపరీత నష్టానికి గురైనారు. అందువల్ల ఈ పొగాకు వుత్పత్తి ఖర్చులకు చేసిన ఋణాలు తీరక ఏటా పెరుగుతూ రైతులలో చాలమంది ఈ నాడు ఋణ బాధలతో కృంగిపోతున్నారు.

"పైన వివరించిన సంగతులనుబట్టి గమనించవలసిన దేమంటే పాత ఋణాలతో తల మునిగిన రైతులు ఏటా ఈ పొగాకు పండించుట, కొత్త రూపంలో కావలసిన ఇంత పెద్ద మొత్తాలు పెట్టుబడిని సంపాదించుట అసాధ్యము. గత మూడు నాలుగేళ్లనుంచి ఒక సంవత్సరం కంటె ఆ మరు సంవత్సరం ఋణాల రూపంలో ఈ పెట్టుబడి సమకూర్చుకోవడం రైతులకు అతికష్టమై పోయింది. నూటికి సంవత్సరానికి యీ 30 ల వడ్డీ మామూలు అయిపోయింది.

"కనుక కేంద్ర ప్రభుత్వమే రైతులకు ఋణ సౌకర్యం కలిగించడం తప్ప గత్యంతరం లేదు. కేంద్రానికి అన్ని వస్తువులమీద వచ్చే ఎక్సయిజు సుంకం 86 కోట్ల రూపాయలలో పొగాకుమీదనే 36 కోట్లు రావటం వుంటుంది. ఇందులో బేరన్ వర్జీనియావల్ల వచ్చేది ఎంతో వివరాలు లభ్యం కాలేదు గాని చాల పెద్దమొత్తమే వుండి వుంటుంది. మన దేశంలోగల సిగరెట్ ఫ్యాక్టరీల అవసరాలు తీరగా మిగతా సరకు ఎగుమతివల్ల ఏటా 12 నుండి 15 కోట్ల రూపాయల వరకు విలువజేసే విదేశీ నాణెములు మన జాతి సంపదకు సమకూర్చుటుగనుక ఈ పొగాకు రైతులకు ఋణ సౌకర్యం వంటి కనీసరక్షణ కలిగించుట ఎంత అవసరమో వూహించవచ్చు.

"ఈ పొగాకు వుత్పత్తికి అవసరమైన పెట్టుబడిని రైతులకు అప్పుగా యిచ్చుటకు కేంద్రప్రభుత్వం నిర్ణయించుకున్నట్లయితే యీ అప్పులను రైతుల కందించుటకు గాని తిరిగి వసూలుచేసుకొనుటకు గాని, అదనపు సిబ్బంది ఖర్చులేకుండానే జరుగుతుంది. అంతేగాదు ఒక్కదమ్మిడీ కూడ తరుగు లేకుండా అప్పులు వసూలు చేసుగోవచ్చును పొగాకు పంట క్యూరింగ్, అమ్మకం, కొనుగోలు, సిగరెట్లు వగైరా తయారుచేయుట— మొదలైన అన్ని దశలలోను సెంట్రల్ ఎక్సైజు ఉద్యోగుల కనుసన్నలలో జరగాలి. ఎక్సైజు శాఖవారి అనుమతి లేకుండా పొగాకు కదిలించుటకే వీలు లేదు. రైతు ముందుగా ఏ సర్వే నంబరులో, ఎంత విస్తీర్ణములో, ఏ రకమైన పొగాకు ఉత్పత్తి చేయదలచినదీ వివరంగా వ్రాత పూర్వకంగా ఎక్సైజు రేంజి ఇన్‌స్పెక్టరుకు తెలుపుకోవాలి ఈ డిక్లరేషన్‌తో పాటు అప్పు దరఖాస్తు కూడా రైతులు పెట్టుకొనవచ్చును. ఏ బేరనులో ఈ పొగాకు క్యూరు చేయబడేదీ, దీని వివరాలు కూడా రైతు తెలుపుతారు కనుక ఆ వివరాలన్నీ గ్రామాధికారులనుండి యథార్థములో, కాదో తెలిసికొని, సరైన వాటిని రేంజి ఆఫీసరు అప్పుకు సిఫారసు చేయవచ్చు. పై అధికారుల అనుమతితో మంజూరైన మొత్తాన్ని రైతు తాలూకా ట్రెజరీనుండి గాని లేక ఏదైన బ్యాంకు నుండిగాని తీసుకొను ఏర్పాటు చేయవచ్చు.

"వాణిజ్యమంత్రి శ్రీ కృష్ణమాచారిగారితో పొగాకు సమస్యల పరిష్కారానికి ప్రారంభోత్సవం జరిగిందనవచ్చు ఇప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి గారితో రైతులకు ఈ పరపతి సౌకర్యం లభించగలదనీ, ఈ ఆగస్టు, అక్టోబరు మాసాల మధ్య ఈ స్కీము ప్రారంభించబడగలదని ఆశిస్తున్నాము."

ద్రోణాచలంలో 320 తులాల గంజాయి స్వాధీనం

కర్నూలు, జూన్ 25—రైల్వే పోలీసులు నిన్న సాయంకాలం ద్రోణాచలంలో 320 తులాల గంజాయిని దొంగతనంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. రైల్వే పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రఘునాథరావుగారు మరికొంతమంది పి. సి. ల సహాయంతో ఒక పాసింజరును సికిందరాబాద్-ద్రోణాచలం ఎక్స్‌ప్రెస్ నుంచి దిగగానే పట్టుకున్నారు. రాయచూరు జిల్లాకు చెందిన నరసింహులు అనే వానిని ఈ సందర్భంలో అరెస్టు చేశారు.

'విశాలాంధ్రకు నిజాం ప్రభుత్వం ఒప్పుకున్నట్టే'

మంత్రి శ్రీ విశ్వనాధంగారి ఆశాభావం

కర్నూలు, జూన్ 26—ఆంధ్ర ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాధం గారు నేడు ఇక్కడ ప్రసంగిస్తూ, "విశాలాంధ్ర నిర్మాణానికి ప్రతికూలులు కాని వారందరూ మా అభిప్రాయంతో ఏకీభవించినట్టుగానే భావిస్తున్నాము గనుక ఆంధ్ర ప్రభుత్వం ఫజల్ అలీ కమిషన్‌కు అందజేసిన మెమొరాండంలో పేర్కొన్న విశాలాంధ్ర ప్రతిపాదనతో హైదరాబాద్ ప్రభుత్వం ఏకీభవిస్తుందనే భావిస్తున్నాను" అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"రెండు తెలుగు రాష్ట్రాల నిర్మాణాన్ని ప్రతిపాదిస్తూ నేను ఇటీవల హైదరాబాదులో చేసిన ప్రకటనను ఈ దృష్టితో చూడాలి. నేను హైదరాబాద్‌లో ప్రభుత్వం అతిథిగా వుండగా, విశాలాంధ్ర నిర్మాణం విషయంలో ఆంధ్ర ప్రభుత్వం అభిప్రాయాలతో హైదరాబాద్ ప్రభుత్వం ఏకీభవించిందనే విశ్వాసం ఏర్పడిన తర్వాత ఆ ప్రకటన చేశాను. కాని, నా ప్రకటన సముచితంగా లేదని ఒక హైదరాబాద్ పత్రికలో వ్యాఖ్య చదివి ఆశ్చర్యపడ్డాను హైదరాబాద్ ప్రభుత్వం ఎలాటి మెమొరాండం ఫజల్ అలీ కమిషన్‌కు అందజేయలేదు గనుక నేను అతిథిగా వుండిన హైదరాబాద్ ప్రభుత్వం అభిప్రాయాన్ని నా ప్రకటన విమర్శించినట్లుగా భావించ కూడదు."

హైదరాబాద్‌కు ఫజల్ అలీ కమిషన్ ఆగమనం

మూడు వారాలపాటు రాష్ట్రంలో పర్యటన

సికిందరాబాద్, జూన్ 28—రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం అధ్యక్షుడు మిస్టర్ ఫజల్ అలీ, సభ్యుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ హైదరాబాద్ పరిశీలన నిమిత్తం నేడు వుదయం బెంగుళూరునుంచి ఇక్కడికి వచ్చారు.

చైనా ప్రధాని చౌ ఎన్-లైకి స్వాగతమివ్వడంకోసం ప్రస్తుతం న్యూఢిల్లీలోనే వున్న మూడవ సభ్యుడు సర్దార్ కె. ఎం. పణిక్కర్ 29 వ తేదీనగాని, 30 వ తేదీనగాని ఇక్కడికి రానున్నాడని కమిషన్ సెక్రటేరియట్ తెలిపింది.

ఫజల్ అలీ కమిషన్ కార్యదర్శి శ్రీ పి. సి. చౌదరీ రేపు ఇక్కడికి రానున్నారు. కమిషన్ మూడు వారాలపాటు హైదరాబాద్ రాష్ట్రంలో గడుపుతుంది. బహుశా ఏ రాష్ట్రంలోను ఇంత దీర్ఘకాలం వుండకపోవచ్చును. కాని, సర్దార్ పణిక్కర్ వచ్చేవరకు కమిషన్ తన కార్యక్రమాన్ని ప్రారంభించదని తెలుస్తున్నది. ఆటుతర్వాత కమిషన్ హైదరాబాద్ ప్రముఖులతో ఇంటర్వ్యూలు చర్చలు ప్రారంభిస్తుందట. మూడు భాషారాష్ట్రాలలోను ఎన్నుకున్న కొన్నిజిల్లాలలో పర్యటనకే రెండు వారాలు పడుతుందని తెలుస్తున్నది. కమిషన్ హైదరాబాద్ నగరవాసుల అభిప్రాయాలను సేకరించడం మాత్రమే కాక, గ్రామసీమల ప్రజలభావాలను గూడా సేకరిస్తుంది.

హైదరాబాద్ మంత్రివర్గం హైదరాబాద్ భవిష్యత్తునుగురించి ఏకీభావం లేనికారణంగా ఫజల్ అలీ కమిషన్‌కు ఎలాటి మెమొరాండం సమర్పించలేదు. రాజకీయ పార్టీలలో కమ్యూనిస్టుపార్టీమాత్రమే హైదరాబాద్ విచ్ఛిత్తిని, విశాలాంధ్ర, సంయుక్తకర్నాటక, సంయుక్త మహారాష్ట్రాలలో వాటి విలీనీకరణను ఏకగ్రీవంగా కోరింది. తెలంగాణా కాంగ్రెస్ ప్రతినిధులలో అభిప్రాయభేదం వుండడంవల్ల ప్రదేశ్ కాంగ్రెస్ మెమోరాండంలో విశాలాంధ్ర, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రవాంఛలు రెండూ పొందుపరచడం పాఠకులకు విదితమే. ప్రజాసోషలిస్టు పార్టీవారు తెలంగాణాకు కొన్ని ప్రత్యేకపు హామీలతో విశాలాంధ్ర రాష్ట్రం నిర్మించాలని ఆంధ్ర పి. ఎస్. పి. తో సహా సంయుక్త తీర్మానం చేసింది.

పండిట్ కుంజ్రూ పత్రికా ప్రతినిధు లడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడం తప్పించుకుంటూ, రాష్ట్ర పునర్నిర్మాణం విషయమై కమిషన్ ఇంతవరకు ఎలాటి అభిప్రాయమూ ఏర్పరచుకోలేదని, అయినప్పుడు దానికి భావాలు ప్రకటించే ప్రశ్నే లేదని అన్నారు. ఫజల్ అలీ కమిషన్ స్వతంత్ర సంస్థ అని, తన పరిశీలన, నిర్ణయాలపైనే ఏ ఉద్వేగానికి రావడమైనా వుంటుందని, ఇంతకూ భావి రాష్ట్రాల నిర్మాణం గురించి తామేదీ తలపోయలేదనీ, రాష్ట్ర ప్రభుత్వాల భావాలు తప్పక సేకరిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం మెమొరాండం ఇవ్వక పోడానికి కారణం అభిప్రాయభేద మనడం స్పష్టమని, రాష్ట్ర భవిష్యత్తును గురించి స్పష్టపరచని ప్రభుత్వం ఇదొకటే కాదని ఆయన అన్నారు.

బడులలో పంతుళ్ల నియామకం

ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ద్వారా జరపాలని మద్రాసు ప్రభుత్వం ఆదేశం

మద్రాసు, జూన్ 26—దేశంలోని విద్యావంతులలోగల నిరుద్యోగ నిర్మూలనకోసం ప్లానింగ్ కమిషన్ ఒక కార్యక్రమాన్ని సూచించిన సందర్భంలో కొత్త ప్రాథమిక పాఠశాలలను తెరవడంవల్ల నైతేనేమి ప్రస్తుతంవున్న పాఠశాలలను విస్తృత పరచడంవల్లనైతేనేమి కొత్తగా నియమించబడే ఉపాధ్యాయులు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిద్వారానే నియమింపబడాలని మద్రాసు ప్రభుత్వం ఆదేశించింది.

ఈ విషయమై ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్‌ద్వారా వివరాలతోకూడిన ఉత్తరువులను జారీచేసింది.

జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్లు, మునిసిపాలిటీల కమిషనర్లు చేసిన కొన్ని విజ్ఞాపనలను అనుసరించి ప్రభుత్వం ఆ ఉత్తరువులను జారీచేసింది.

కలకత్తా జనరల్ పోస్టు ఆఫీసులో గురువారంనాడు జరిగిన ప్రేలుడు ప్రమాదంలో అనేక పార్శిళ్ళకు నష్టం వాటిల్లింది.

రాజస్థాన్ వ్యవహారాలు

పండిట్ నెహ్రూకు తాత్కాలిక నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, జూన్ 24—రాజస్థాన్ ప్రభుత్వ వ్యవహారాలు, కాంగ్రెస్ కార్యక్రమం, ముఖ్యంగా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో జాగీర్దార్ల ప్రవేశం వ్యవహారాల పరిణామాలను వివరిస్తూ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. అగర్వాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పండిట్ [illegible] తాత్కాలిక నివేదిక అందజేశారు.

రాజస్థాన్ క్షత్రియ మహాసభ (జాగీర్దార్ల సంఘం) ఉపాధ్యక్షుడు ఠాకూర్ [illegible] సింగ్ నేడు చేసిన అభ్యర్థనలో [illegible] జాగీర్దార్లు హైకోర్టులో దాఖలుచేసిన దరఖాస్తును ఉపసంహరించుకుని స్వాధీనం చట్టం అనుకూలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

నైరోబీనుంచి విమానంలో [illegible] నాడు బొంబాయి చేరిన 8 మాసాల పాపకు ఎల్లో జ్వరం రాకుండా టీకాలు వేసినట్టు సర్టిఫికేట్ లేనందున క్వారంటైన్‌లో వుంచబడింది.

For a Square Deal —

Squarewords

రూ. 20,000 తప్పక గెలవండి

మొదటి బహుమతి రూ. 15,000
రన్నర్స్-అప్ రూ. 5,000
(మూడు, అంతకంటె తక్కువ తప్పులకు)

ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్సు నెం. 9

		1 జవాబులు	2
1	మనం ఆచరించుటలో ___ విషయమై ప్రశ్నించబడి నప్పుడు మనం సాధారణంగా సాకులు చెప్పుతాము.	లక్ష్యముంచని	సాహసించని
2	తన అపజయాన్ని ___ భావించినప్పుడు అది, ప్రత్యర్థి యెడల మనం ఎక్కువ సానుభూతి చూపునట్లు చేయుట సంభవం.	ప్రయోజనకారిగా	నష్టాలుగా
3	సర్వసామాన్యంగా, వాదం కోసమే వాదించే వ్యక్తులలో అత్యధికులు తమ తప్పును అంగీకరించుటకు ___	ఇష్టపడరు	ఒప్పుకోవాలి
4	ఏదిరి ___ ఉంటాడని తలంచుటలో మనం పొరపడినట్లు తెలిసికొన్నప్పుడు మనం సాధారణంగా సంతోష విభ్రమాన్వితుల మవుతాము.	జాగరూకుడుగా	[illegible]
5	యజమాని తమ మీద ___ చూపించునప్పుడు అది సాధారణంగా, న్యాయబుద్ధిగల పనివాళ్లను మరింత న్యాయబుద్ధి కలవాళ్లను చేస్తుంది.	అవిశ్వాసం	అధిక విశ్వాసం
6	___ అంటే లక్ష్యంలేని వ్యక్తుల మీద మనకు అంతర్గతంగా మెప్పు ఉండటం సంభవం.	దాంభికులు	చీదరింపులు
7	[illegible] ___ సప్పుడు కూడ స్త్రీలు వాళ్ళమీద తరచు చాలా విమర్శలు చేస్తుంటారు.	సంపాదించువారు	ఉన్నట్లు కనిపించు
8	స్త్రీ మీద పురుషుడు ఎంత ఎక్కువ లక్ష్యముంచితే అంత ఎక్కువ ___ తెలిసికొనవచ్చును.	ఆమెను గూర్చి	[illegible]
9	తప్పు చేసినందుకు ఒక వ్యక్తిని నిందించుటంవల్ల అతడు దానికి ___ అని అనుకుంటే నిందించడానికి మనం వెనుకాడుటకు ఆలోచించుట సంభవం.	సందిగ్ధముగా ఉంటాడు	చికాకు పడతాడు
10	తమ పిల్లలు తమ్ముల్ని ___ చేసినప్పుడు తల్లిదండ్రులు తామే తరచు నిందార్హులు.	ఓర్పులేనివారిని	నిరాశాపరులను
11	నిందలు మోపేవాడే మరియొక నిందలు మోపేవాని ___ నిజంగా మెచ్చుకోగల్గుతాడు!	ఉద్దేశాలను	కల్పనలను
12	యజమాని ఎంత ఎక్కువ పూర్వపద్ధతివాడైతే తన వ్యాపారంలో ___ ఆతడు అంత ఎక్కువ ఖండించవచ్చును.	తొందరపాటును	దుబారాను
13	యువకుడు ఎంత ఎక్కువ బాపుకుడైతే తన భావిని గూర్చి ఆతడు అంత ఎక్కువ ___	భయపడును	కలలుగనును
14	___ ఉన్నదని ధ్వనిసైనా మనం తలచినప్పుడు సాధారణంగా మన మాటలోనే చెప్పేస్తాము.	ఆవేశంగా	ఉల్లాసకరంగా
15	ఏదీ పట్టించుకోని వ్యక్తులు ___ తరచు ఎక్కువ ప్రాముఖ్య మివ్వరు.	కలహాలకు	ప్రతిజ్ఞలకు
16	తన పని చేయడానికి ___ బదులనవాడు ఎప్పుడోకాని మంచి పనివాడు కాడు.	తిట్ట	బుజ్జగింప
17	ఇతరుల ___ విషయంలో విసుగు చెందటమనేది తరచు ఎంత సులభం!	విడియము	తంత్రం
18	___ పద్ధతిలో హెచ్చింపు కొరకు విజ్ఞప్తి చేయబడి నప్పుడు, దానిని యజమాని త్రోసిపుచ్చునట్లు చేయుట కవకాశముండును.	దేవురించే	కృత్రిమమైన

ఎంట్రీకాలం నంబర్లు	1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20
ఒక్కొక్క కాలంకు ఎంట్రీ రుసుము	-/8/	-/8/	-/8/	-/8/	ఉచితం	-/8/	-/8/	-/8/	-/8/	ఉచితం	-/8/	-/8/	-/8/	-/8/	ఉచితం	-/8/	-/8/	-/8/	-/8/	ఉచితం
1																				
2																				
3																				
4																				
5																				
6																				
7																				
8																				
9																				
10																				
11																				
12																				
13																				
14																				
15																				
16																				
17																				
18																				

పైన చూపబడిన సమాధానముల జాబితాలో 1, 2 అని రెండు కాలములుగా విభజింపబడినది. ఆ సమాధానాలలో మీరు కోరుకొన్న దానిని ఎన్నుకొనండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 1 లో వున్నయెడల ప్రశ్నల వరుసకు ఎదుట చూపిన ఎంట్రీ ఫారంలో 1 అని వ్రాయండి. మీరు ఎన్నుకొన్న సమాధానం 2 లో వున్నయెడల, ప్రశ్నల నంబరుకు యెదుట చూపిన ఎంట్రీ ఫారంలో 2 అని వ్రాయండి. ఒక్కొక్క కాలములో పై నుండి క్రిందివరకు ఎంట్రీలు పూర్తిగా వ్రాయవలెను.

మీరు వ్రాసి పంపే ప్రతి 5 వ కాలం ఫ్రీ ఎంట్రీ అవుతుంది. అనగా మీరు రుసుము చెల్లించే ప్రతి నాలుగు కాలములకు, రుసుము లేకుండ ఇంకొక కాలం ఉచితంగావ్రాసి పంపవచ్చును.

ముగింపు తేది
6-7-54 శనివారము
సా. 4 గం.లు లోకల్ ఎంట్రీపెట్టెల్లో వేయడానికి
సా. 6 గం.లు పోస్టులో పంపే ఎంట్రీలకు

పోస్టులో పంపు ఎంట్రీలు "ఇండియన్ లాన్‌గ్వేజి స్క్వేర్‌వర్డ్ నెం. 9, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్సు మద్రాసు 2" అడ్రెసుకు పంపవలెను.

ప్రవేశ రుసుములు:
ఇండియన్ లేదా బ్రిటిష్ పోస్టల్ ఆర్డర్లు, స్క్వేర్‌వర్డు నగదు రశీదులు, లేదా మనీఆర్డర్లు (మనీ ఆర్డర్ రశీదు జత పరచి) పంపాలి.

అఫిషియల్ సొల్యూషన్ 10-7-54 ఆంధ్రప్రభ, దినమణిలోను, 16-7-54 జనశక్తి లోను ప్రకటింపబడును. బహుమతుల జాబితా ఆంధ్రప్రభ పత్రిక వారి పత్రికలో 4-8-54 తేదీ నాడున్నూ, జనశక్తి వారి పత్రికలో 1-8-54 తేదీ నాడున్నూ, దినమణి కదిర్ లో 8-8-54 నాడున్నూ ప్రకటింపబడును.

నెం. 9

నేను దినితో

ఈ పోటీలో పాల్గొనడంలో పోటీ షరతులు, నిబంధనలు పాటించడానికి కాంపిటీషన్ ఎడిటర తీర్పు ఖాయమైనది గాను, చట్టబద్ధమైనది గాను ఒప్పుకోడానికి అంగీకరిస్తున్నాను

పోస్టల్ ఆర్డర్లు / మనీ ఆర్డరు రశీదులు / స్క్వేర్‌వర్డు నగదు రశీదులు ....
రూ .... విలువగలవి జతపరచి పంపుచున్నాను

పేరు శ్రీ / శ్రీమతి / మిస్ ....
ఇంటిపేరు
చిరునామా ________

పై ముద్రించిన "క్లూస్" ఇంగ్లీషు స్క్వేర్‌వర్డ్సునుండి తర్జుమా చేయబడినవి. ఇంగ్లీషు క్లూసులోవున్న భావాన్ని భాషాంతరీకరణంలో వ్యక్తీకరించడానికి శక్తివంచనలేకుండా ప్రయత్నించబడింది.

కృష్ణా జిల్లానుంచి బియ్యం రవాణా

కొన్ని రోడ్లపై రాత్రివేళ జరగరాదు: నిషేధం

కర్నూలు, జూన్ 26—కృష్ణాజిల్లానుంచి ఉత్తరరాష్ట్రాలకు బియ్యం, ధాన్యం దొంగ రవాణాను అరికట్టేనిమిత్తం క్రింది రోడ్లపై రాత్రి ఏడు గంటలనుంచి ఉదయం ఆరు గంటలవరకు మోటారుబండ్లపై బియ్యం, వడ్లు తప్పుడు మినహా వాటికి సంబంధించిన ఇతర పదార్థాలు రవాణా చేయరాదని జిల్లా కలెక్టర్ ఉత్తరువుచేశారు.

నిషేధించబడిన రహదారులు: చిల్లకల్లు నుంచి హైదరాబాదులోని బోనకల్లుకు పోయే మార్గం, జగ్గయ్యపేటనుంచి మునగాల పరగణాలోని మాధవరంకు పోయేరోడ్డు, జగ్గయ్యపేట- ఇలుసుపాడు, జగ్గయ్యపేట ముక్త్యాల తంచికచర్ల - ఎఱ్ఱుపాలెం, విజయవాడ-జగ్గయ్యపేట, విజయవాడ - తిరువూరు, తిరువూరు-ముత్తగూడెం, తిరువూరు-మధిర, విస్సన్నపేట-వెంకటాపురం, చిల్లకల్లు-పాలేరు (నది) రోడ్లు.

నర్సాపురం కాజీ

కర్నూలు, జూన్ 26—పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం పట్టణంలో కాజీగావున్న మిస్టర్ జియుద్దీన్ రాజీనామాను ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించి ఆయనస్థానే మిస్టర్ మహమ్మదీ జహీరుద్దీన్‌ను నియమించింది.

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు కార్యాలయం

కర్నూలు, జూన్ 26—విజయవాడలో తాత్కాలికంగా ఏర్పాటుచేయబడిన కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటు ప్రధాన కార్యాలయం మచిలీపట్నానికి మార్చబడుతుంది. ఈ కార్యాలయం మచిలీపట్నంలో జులై 1 వ తేదీనుంచి పనిచేస్తుంది.

నిర్వాసిత బాల బాలికలకు స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జూన్ 24—పశ్చిమ పాకిస్తాన్ నుంచి వచ్చి ఇండియాలోని 12వివిధ రాష్ట్రాలలోను వున్న నిర్వాసిత వితంతువుల పిల్లలకు గాని, వారి పోషణలోవున్న పిల్లలకుగాని నెలసరి స్కాలర్ షిప్పులు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వ పునరావాసశాఖవారు నిర్ణయించారు.

ఈ పథకం క్రింద మొత్తం 1840 స్కాలరుషిప్పులు ఇవ్వబడ్డాయి. పంజాబుకు 250, ఉత్తరప్రదేశ్‌కు 140, ఢిల్లీకి 120; పెప్సు రాజస్థాన్ 40, భోపాల్ 40, [illegible] 40, సౌరాష్ట్ర 40, కచ్ 40, వింధ్యప్రదేశ్‌కు 20 యివ్వబడ్డాయి. ఒకటవతరగతినుంచి 6 వ తరగతివరకు విద్యార్థులకు నెలకు 10 రూపాయలచొప్పున, 7 వ తరగతినుంచి స్కూల్ ఫైనల్ వరకు నెలకు 15 రూపాయలచొప్పున యివ్వడానికి నిర్ణయించబడింది.

Squarewords — the best and most foolproof competition

సహకార పద్ధతిని ప్రజలకు వైద్యసేవ

నెల్లూరు సభలో సూచన

నెల్లూరు, జూన్ 23—నెల్లూరుజిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి యాజమాన్యాన ఈ నెల 19, 20 తేదీలలో సహకార స్వర్ణోత్సవం జరుపబడింది.

తొలినాటి సభకు శ్రీ ఒట్వేటి విశ్వనాధరావుగారు అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ కె. వి. మాదప్పగారు సహకార పతాకను ఎగురవేశారు. శ్రీ మోచర్ల రామకృష్ణయ్యగారు సహకారోద్యమాన్ని గురించి పద్యాలు చదివారు.

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు గాంధీజీ తైలవర్ణ చిత్రాన్ని ఆవిష్కరిస్తూ సహకారోద్యమ ప్రారంభదశలో పట్టుదలతో నిర్విరామ కృషి సలిపిన మహనీయులకు జోహార్లు అర్పించారు. ఈ సమయంలో భవిష్యత్‌లోని బాధ్యతలనుకూడా గుర్తించుకోవాలని, ఈ సంస్థల నిర్వాహకులు ఉద్యమ ప్రధాన లక్ష్యాలను ఎల్లప్పుడూ గుర్తించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సహకారోద్యమ విస్తరణకు పాటుపడేవారికి ఈ గాంధీజీ చిత్రము ఉత్సాహ, ఉత్తేజములు కలిగిస్తూ, మార్గదర్శకుడుగా ఉపకరించగలదని భావిస్తున్నామని అన్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ, గత 50 ఏండ్ల ఉద్యమాన్ని ఒక దఫా సమీక్షచేసి దానిలోని లోపములు సవరించవలసివున్నదన్నారు సహకారసంస్థల నిర్వహణలో ప్రభుత్వోద్యోగుల ప్రమేయం నష్టదాయకంకాదనికూడా చెప్పారు జాతీయాభివృద్ధి ఋణమునకు ప్రజలు ఎక్కువగా సహాయపడవలెనని విజ్ఞప్తి చేశారు తర్వాత కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్లు శ్రీయుతులు టి. ఎ. సూరి, కె. సూర్యనారాయణగార్లు కూడా మాట్లాడారు.

సాయంత్రం ఈ ఉత్సవ సందర్భంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనకు శ్రీ వంగల్లు కోదండ రామిరెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు పిమ్మట స్థానిక ఎ. బి. యం. స్కూలు ప్రిన్సిపాల్ మిస్ డి. ఇ. వైలీ సహకారోద్యమం ద్వారా సంఘసేవకు గల అవకాశాలను గూర్చి ముచ్చటిస్తూ, అమెరికాలో వలె సహకార వైద్య సంస్థలు ప్రారంభించడం ద్వారా దేశంలోని మారుమూలల కూడా వైద్యసహాయం లభించినట్లు చేయవచ్చునని అన్నారు.

స్థానిక శాసనసభ్యులు శ్రీ ఖండవల్లి కృష్ణారావుగారు మాట్లాడుతూ, సహకార సంస్థలో ప్రభుత్వ ప్రమేయం మితిమీరుతున్నందువల్ల వాటి సహజస్వరూపము నశిస్తున్నదని, ఈ మధ్య ఈ ఉద్యమవ్యాప్తిలో కొన్ని లోపములు కనుపిస్తున్నవని చెప్పారు. అందువల్ల దీని పునరుద్ధరణకు కొన్ని మార్పులు అవసరమన్నారు. తక్కావీ అప్పులు ప్రభుత్వం పంచిపెట్టుటను విమర్శిస్తూ, అట్టి సహాయమంతా సహకార సంస్థలద్వారా ఏర్పాటు చేయుట శ్రేయస్కరమని సూచించారు.

నేటిరాత్రి జైహింద్ నాట్యమండలివారు శ్రీ కోటా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి దర్శకత్వము క్రింద నాట్య ప్రదర్శనాలిచ్చారు. తర్వాత సహకార శాఖోద్యోగులు 'నవజీవనం' నాటకము ప్రదర్శించారు. మరుసటి రోజు సాయంత్రం పాటకచ్చేరీ, రాత్రి కో-ఆపరేటివ్ బ్యాంకి ఉద్యోగి బృందంవారిచే నాటక ప్రదర్శనం జరిగినవి.

శ్రీ యం. యస్. నరసింహారావుగారు వందన సమర్పణ చేశారు.



శ్రీ దేశముఖ్ దంపతులు యిటీవల రాజమండ్రిలో దామెర్ల రామారావు ఆర్టు గ్యాలరీభవనానికి శంకుస్థాపన మహోత్సవం చేసినప్పటి ఫొటో

శ్రీ దేశముఖ్ దంపతులు రాజమండ్రి వచ్చినప్పుడు కాంగ్రెసు వర్కర్సుసభలో ఉపన్యసించినప్పటి ఫొటో

అధ్యయన కేంద్రాలు

పట్టణానికొకటి స్థాపించబడాలని ఏలూరులో శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ హెచ్చరిక

ఏలూరు, జూన్ 25—"పురపాలక సంఘాలు తమ తమ పట్టణాలలో అధ్యయన కేంద్రాలను స్థాపించి వాటి ద్వారా ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న వివిధ ప్రణాళికలను, పురపాలక సంఘాలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజెప్పి ప్రచారంచేయడం ఎంతగానో అవసరం" అంటూ నిన్న సాయంకాలం ఏలూరు పురపాలక సంఘంవారు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘాధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఉద్ఘాటించారు.

సన్మానం నిమిత్తం పురపాలక సంఘ భవన అవరణలో బహిరంగసభ ఏర్పాటు చేయబడింది.

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్, ఆయన సతీమణి కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘాధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ నిన్న మధ్యాహ్నం, అభివృద్ధిశాఖ కమిషనర్ శ్రీ వి. నటరాజన్, ఆంధ్ర సాంఘిక సంక్షేమబోర్డు, అధ్యక్షురాలు శ్రీమతి చెన్న గంటమ్మ, స్టేటు శీల సంక్షేమ శాఖా ఆఫీసరు శ్రీమతి జమునాబాయి, జిల్లా కలెక్టర్ శ్రీ జి. సింహాద్రి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎల్. జె. విక్టరు, జిల్లా ప్లానింగ్ ఆఫీసరు శ్రీ జి. నారాయణచెట్టిగార్లతో కలసి నిడదవోలునుంచి ఇక్కడకు వచ్చారు.

జిల్లా కాంగ్రెసు ఆఫీసు భవనంవద్ద వారికి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు, ఉపాధ్యక్షులు డాక్టరు దుగ్గిరాల రాజశేఖరరావు, పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ శీర్ల బ్రహ్మయ్య, కార్యదర్శి శ్రీ అముదాల అప్పలస్వామి, తాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు శ్రీ అప్పారావు, శ్రీ కొత్త మాసు కృష్ణారావు, శ్రీ మాలే వెంకటనారాయణ, మహిళా కాంగ్రెసు సంఘ అధ్యక్షురాలు శ్రీమతి ముళ్ళూరి చుక్కమ్మగార్లు పూలమాలలతో సత్కరించి స్వాగతమిచ్చారు.

తరువాత శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ మహిళా కాంగ్రెసు భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఉత్సవానికి చాలా మంది శీలు హాజరయ్యారు. హాజరైనవారిలో ముఖ్యులు: శ్రీమతులు ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, పెండ్యాల అనసూయాదేవి. చుండూరి రత్తమ్మ, గారపాటి హైమావతీదేవి. కారుమంచి శ్యామలాదేవి మోతే వేదకుమారిగార్లు

తరువాత దేశముఖ్ దంపతులు జిల్లా కాంగెసు అధ్యక్షులు శ్రీ అల్లూరు బాపినీడుగారు వారి గౌరవార్థం యిచ్చిన చక్కని విందులో పాల్గొన్నారు. విందుకు వచ్చిన పెద్దలను, కాంగ్రెస్ వర్కర్లను కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ సభ్యులు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు శ్రీ దేశముఖ్ దంపతులకు పరిచయం చేశారు. తరువాత కాంగెసు వర్కర్లతో కొంతసేపు ఇష్టాగోష్ఠి జరిపి దేశముఖ్ దంపతులు ఏలూరుకు అయిదు మైళ్ళ దూరంలో వున్న గోపన్నపాలెం వెళ్ళారు

గోపన్న పాలెంలో గ్రామీణ సంక్షేమ అభివృద్ధి శాఖ క్రింద జరుగుతున్న వివిధ శాఖల కార్యక్రమాలను తిలకించి తిరిగి ఏలూరును వచ్చారు.

పౌర సన్మానం

సాయంకాలం ఏలూరు పురపాలక సంఘంవారు పురపాలక సంఘ భవన అవరణలో దేశముఖ్ దంపతులకు సన్మాన పత్రం సమర్పించారు.

దేశముఖ్ దంపతులు పురపాలక సంఘానికి రాగానే చెయిర్మన్ శ్రీ దామరాజు వెంకటావు, వైస్-చెయిర్మన్ శ్రీ రాజనాల గోపాలరావు నాయుడుగార్లు స్వాగతమిచ్చి, పూలమాలలతో సత్కరించి, సభావేదిక మీదికి తీసుకొని వచ్చి ఆసీనులను జేశారు.

తరువాత పురపాలక సంఘం తరఫున చెయిర్మన్ శ్రీ దామరాజు వెంకటావుగారు సన్మానపత్రం చదివి దేశముఖ్ దంపతులకు సమర్పించారు.

సన్మాన పత్రంలో పట్టణ ఆరోగ్యానికి ప్రధానమైన డ్రెయినేజి ప్రణాళికను అమలు జరుపుటకు కావలసిన మొత్తాన్ని గ్రాంటుగా యిప్పించవలసినదని, పురపాలక సంఘం నెలకొల్పనున్న మాతా శిశుసంరక్షణాలయానికి, కుటుంబ నియంత్రణకు సబ్సిడీని, విరాళం యివ్వవలసిందని, రైల్వేలైను ఈ పట్టణానికి మధ్యగా పోతున్నందున పట్టణ ప్రజల రహదారి సౌకర్యాల ఇబ్బందిని తొలగించడానికిగాను రెండుచోట్ల వంతెనలను నిర్మించవలసి వున్నందున సబ్సిడీ యిప్పించడమేగాక ప్రత్యేకంగా కేటాయించిన 50 లక్షల మొత్తంలోనుంచి అప్పు గూడా మంజూరు చేయవలసిందని కోరారు.

సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ చింతామణి దేశముఖ్ తనకు, తన భార్యకు పురపాలక సంఘంవారు ఇచ్చిన స్వాగతానికి వందనముల నర్పించి, ఏలూరు పట్టణం సాంఘిక సేవలోను, రాజకీయాలలోనూ అరితేరినదిగా నున్నందుకు అభినందిస్తున్నానని చెప్పారు

సన్మానపత్రంలో తాను జాతీయస్వాతంత్ర్య సమరంలో చేసిన సేవను ప్రశంసించిన వాక్యాలను పేర్కొని తాను జాతీయ స్వాతంత్ర్య సమరంలో పాల్గొనలేదని, కాని దేశమునకై అశేషసేవచేసి, ఉప్పు సత్యాగ్రహాన్ని నడిపిన ఆంధ్ర నారీమణిని భార్యగా చేబట్టడంచేత ఆఖరికి తానుకూడా తగుదునేమోయని చమత్కరించారు.

డ్రెయినేజి స్కీముకుగాను కోరిన గ్రాంటును గురించి ముచ్చటిస్తూ మీ డ్రెయినేజీ ప్రణాళిక అమలు జరపడానికి కావలసిన సబ్సిడీ రు 53 లక్షలు, కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని ఇప్పట్లో యిచ్చే పరిస్థితులలో లేదని తన అభిప్రాయమని, ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన దిగుబడిచేత ఈ ప్రణాళిక అమలుపట్ల కేంద్ర ప్రభుత్వానికి శ్రద్ధవున్నప్పటికిని, ప్రణాళికను అమలుపరచవలసిన గురుతర బాధ్యత స్థానిక సంస్థకు, రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినదని,. రెండవ పంచవర్ష ప్రణాళికలో స్థానిక సంస్థలకు యిలాంటి ప్రణాళికలకు ధన సహాయం చేయడానికి అవకాశం వుంటుందేమో ఆలోచించవలసి వుంటుందని ఒకవేళ వుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకిచ్చే గ్రాంటుల నుంచి యిటువంటి ప్రణాళికలకు రాష్ట్రప్రభుత్వాలనుంచి గ్రాంటులను కోరవచ్చునని చెప్పారు

రైల్వేలైను మీదుగానో, క్రిందుగానో వంతెనలను నిర్మించడానికి కావలసిన సబ్సిడీని గురించి, అప్పునుగురించి ముచ్చటిస్తూ, ఈ విషయం తనకు సంబంధించినది కాదని, మీ కోర్కెలను రైల్వేశాఖామంత్రి వద్దకువారికి తెలియజేస్తానని చెప్పారు. అనంతరం శ్రీ దేశముఖ్ భారతరాజ్యాంగచట్టం ప్రకారం స్థానిక సంస్థలకు, రాష్ట్రప్రభుత్వాలకు, కేంద్రప్రభుత్వానికిగల ఆర్థిక సంబంధాలను వివరించి, పురపాలకసంఘం కోర్కెలనట్లు తాము ఏమీ చేయజాలనందుకు విచారిస్తున్నానన్నారు.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ తనకు యిచ్చిన సన్మానపత్రానికి కృతజ్ఞతను తెలియజేసి, పంచవర్ష ప్రణాళికను గురించి తెలియజేశారు. పంచవర్ష ప్రణాళిక క్రింద సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకుగాను 500 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా కేటాయించబడిందని, మొత్తం పంచవర్ష ప్రణాళికను అమలుజరుపడానికి కావలసిన మొత్తం 2250 కోట్ల రూపాయలలోంచి యివ్వబడిందని తెలియజేశారు.

పురపాలక సంఘం నెలకొల్పనున్న మాతాశిశు సంరక్షణాలయం "కుటుంబ నియంత్రణ"కు కావలసిన ధన సహాయం గూర్చి ముచ్చటిస్తూ ప్రస్తుతం అమలులో వున్న నిబంధనలప్రకారం స్థానికసంస్థల వలనగాని, రాష్ట్ర ప్రభుత్వాల వలనగాని, స్థాపించి, నిర్వహించబడుతున్న సాంఘిక సంక్షేమ సంఘాలకు ధన సహాయం చేయడానికి వీలులేదని, ఉదారవంతులగు దాతల ధన సహాయంతో స్థాపించబడిన సాంఘిక సంక్షేమ సంఘాలకు మాత్రమే ధన సహాయం చేయడానికి సంకల్పించబడిందని, అట్టి సంఘాలకు, వాటి కార్యకలాపాలకు ప్రభుత్వం తప్పకుండా ధన సహాయంచేసి ఆ ప్రణాళికలను పూర్తిగా అమలుజరుపుతుందని, అందుచేత ఉదారులు ముందుకు వచ్చి సాంఘిక సంక్షేమ సంస్థలను విరివిగా స్థాపించాలని ఉద్బోధించారు. ఈ ఉద్యమంపట్ల జిల్లా కలెక్టర్ శ్రీ జి సింహాద్రి గారు చూపుతున్న శ్రద్ధకు, భక్తికి తాము వారిని అభినందించుచున్నామని చెప్పారు.

వైస్-చెయిర్మన్ శ్రీ రాజనాల గోపాలరావు నాయుడుగారి వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగింపు చేయబడింది.

రహదారి బంగాళాలో శ్రీ చింతామణి దేశముఖ్ శ్రీయుతులు అల్లూరి బాపినీడు, ఆంధ్ర అసెంబ్లీ సభ్యులు శ్రీయుతులు యం. రాజేశ్వరరావు, గారపాటి సత్యనారాయణ, బి. లక్ష్మీ నరసరాజు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, వి వెంకటరత్నం, కే. పుట్టయ్య, డాక్టరు యస్. ఆర్. అత్తిలిగార్లు, మరికొందరు సమర్పించిన వినతిపత్రాలను స్వీకరించారు

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ సాంఘిక సంక్షేమ వర్కర్లతో యిష్టాగోష్ఠి జరిపి, ఆంధ్రదేశంలో పని చేస్తున్న సాంఘిక సంక్షేమ సంస్థల కార్యకలాపాలను గూర్చి తెలుసుకున్నారు.

తరువాత శ్రీ దేశముఖ్ దంపతులు కృష్ణాజిల్లాలోని తిరువూరుకు పయనమై వెళ్ళిపోయారు.

బ్రహ్మపుత్రానది వరద

20,000 మందికి దెబ్బ

గౌహతి, జూన్ 25—బ్రహ్మపుత్ర నది, నౌగాంగ్ జిల్లాలోని తదితర నదులు పొంగినందున 20,000 మందికి దెబ్బ తగిలిందని తెలుస్తున్నది. వరద ముంపుకు లోనైన ప్రాంతాలలోనే యింకా 5,000 మంది వారి పశువులతో సహా వున్నారని తెలుస్తున్నది. దాదాపు 400 చదరపు [illegible] భూమిలోని పంటలు [illegible] వున్నవి.

హిమాచల ప్రదేశ్‌లో వేసంగి సెలవులు ప్రారంభం కానున్నందున ఆ నెలలోపున భూదానోద్యమ ప్రచారాన్ని సాగించవలసిందిగా విద్యార్థులకు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అగర్వాల్ విజ్ఞప్తి చేశారు.

రేడియో

(జూన్ 29, మంగళవారం)

విజయవాడ 357.1 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 (తె. వా); 7-15 మద్రాసు బి వలె; 7-30 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 1-0 మద్రాసు ఎ వలె; 1-40 (హిం. తె. వా); 4-0 (రి); సాయంత్రం 5-30 వి. బి. సీలాబాయ్ (వీ); 6-0 సంగీతశిక్షణ; 6-15 ప్రాంతీయవార్తలు; 6-25 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-30 గ్రామస్థుల కార్యక్రమం— తనలోతాను; విశేషాలేమిటి? వ్యవసాయగోష్ఠి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం-గీతావళి సి నాగేశ్వరరావు; 7-30 వాద్యబృందం; 7-45 రూప్‌రాణి: నాటిక (హిం)— రచన: కుమార్ కృష్ణ. కుమార్ సింగ్; 8-0 వి. బి. సీలారాయ్(వీ); 8-30 జాలూరి అరుంధతి (గా); 9-0 (ఆం. వా); 9-15 భహకార పద్ధతి, గృహ నిర్మాణం: ప్రసంగం నరసింహదేవర సత్యనారాయణ (ఆం); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ) 211.3 మీటర్లలో ఉదయం 6-55 స్వాగతం; 7-0 వాద్య సమ్మేళనం; 7-30 ఎస్, కృష్ణమూర్తి (గా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం 12-30 ఎ. డి. ఇందిర (గా); 1-0 మహిళామండలి — చెప్పుకోండి చూద్దాము: ప్రశ్నోత్తర కార్యక్రమం—నిర్వహణ: కె. రామలక్ష్మి: 1-30 (రి); 1-40 (హిం. వా); 1-50 (రి); 4-30 పాశ్చాత్య సంగీతం; సాయంత్రం 5-30 ఎ, సుబ్రహ్మణ్యం (వీ); 6-0 (ఆం. వా)—స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆం); 6-25 మీనాక్షి రామకృష్ణన్ (గా); 7-0 (స్టూ. రి); 7-45 తిరుప్పివలె—మరంగాపురి జి. గోపాలకృష్ణయ్యాన్ (వ); 9-0 (ఆం. వా); 9-15 (హిం. పా); 9-30 బి. అచ్యుతరామన్ (గా); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి) 270.3 మీటర్లలో ఉదయం 7-0 (తె. వా) — వాతావరణ సూచన; 7-15 (స్టూ. రి); మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (స్టూ. రి); 1-30 (ఆం వా); 1-40 (రి); 1-50 (తె. వా); 2-0 నిలయ విద్వాంసుడు (సా); 2-15 ఆర్. శ్రీనివాసన్ (గా); 4-0 ఎమ్ కె. రంగనాధంపిళ్ళె (వ); సాయంత్రం 6-15 ప్రాంతీయ వార్తలు; 6-25 (స్టూ రి); 6-30 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె.వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 చట్టాన్ని అనుసరిస్తే- ప్రసంగం, పి.బాలసుబ్రహ్మణ్యం; 9-30 తిరుచ్చివలె — మధుర బి ఎ. రామమూర్తి వాద్యబృందంసహా; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ 411.0 మీటర్లలో ఉదయం [illegible] 7-15 ఎస్. ఎల్ ఎస్. శాస్త్రి (వ); 7-45 ఆరీఫ్ రవూఫ్ (వు); 8-0 (ఆం. హిం. వా); 8-30 శ్యామలాదేవి (ఖయాల్, రామ్‌కలి); మధ్యాహ్నం 12-30 (రి); 1-0 మహిళాసమాజం కార్యక్రమం; 1-50 (తె వా); సాయంత్రం 5-30 శ్యామలాదేవి (ఖయాల్, పూర్వ); 5-45 ఆరీఫ్ రవూఫ్ (వు); 6-30 (రి); 6-40 స్థానిక ప్రకటనలు; 6-45 గ్రామసీమ-వచ్చేమాసానికి రైతులకు సూచనలు; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ-వ్యవసాయకూలీలు: ప్రసంగం; విశేషాలు, వాతావరణం, రేపటి కార్యక్రమం, ధరలు; 8-0 హైదరాబాద్ నగరచరిత్ర—ప్రసంగం, ఎ. వీరభద్రరావు; 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 8-20 (గీ); 8-30 (స్టూ. రి); 9-0 (ఆం. ఉ. వా); 10-0 శ్యామలాదేవి (ఖయాల్, జై జయవంతి); 10-30 ప్రసార సమాప్తి.

1954 జూన్ 28, సోమవారం
జయనామ సంవత్సర
జ్యేష్ఠ బహుళ త్రయోదశి
త్రయోదశి రా॥ 8-57 గంటలవరకు
కృత్తిక ఉ॥ 6-38 గంటలవరకు
రోహిణి తె॥ 5-11 గంటలవరకు
వర్జ్యం: రా॥ 9-41 నుంచి 11-11 గం॥వరకు

ప్రకటన

మేము సంతోషపూర్వకంగా తెలియపరచున దేమనగా మెసర్స్ పారీ అండ్ కో లిమిటెడ్
పో. బా. నెం. 12 :: మద్రాసు-1
వారిని మద్రాసు, ఆంధ్ర, హైద్రాబాద్, మైసూరు, తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రాలలో మా బైసికిల్ బ్రాండ్ శాక్రైన్-550 బి. పి. ఏజంట్లుగా నియమించినాము.

స్టాండర్డ్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ కంపెనీ,
విశాల్ నయానా బిల్డింగ్, లోహార్ చాల్, బొంబాయి-2.

బదరీ - ఉత్తరదేశ యాత్రలు

7-7-54 శుభముహూర్తమున రాజమండ్రి నుండి లక్ష్మియాత్రా స్పెషలు వారి రిజర్వుడు కేరేజీలు బయలుదేరును



60 క్షేత్రములు 5000 మైళ్ళ భూప్రదక్షిణము 66 రోజుల ప్రయాణము
తక్కువ డబ్బుతో ఎక్కువ యాత్రలు చేయండి.
బదరీలో జరుగబోవు మహాక్రతువులో పాల్గొనండి
ఉత్తరదేశయాత్రతో బదరీయాత్రకు భోజనంతోసహా రు. 350/-
ఈ మహాక్రతువులో పాల్గొనుటకు చాలామంది యాత్రికులు ఎక్కువ ఉత్సాహము చూపుచున్నారు కాబట్టి అర్జంటుగా యాత్రికుని 1 కి రు 50-0-0 చొప్పున అడ్వాన్సులు పంపి కావలసిన సీట్లు రిజర్వు చేసుకొనవలెను.
తంతి: లక్ష్మిప్రెస్, రాజమండ్రి. పూర్తి వివరములకు వ్రాయండి:
మేనేజరు, లక్ష్మిప్రెస్, మెయిన్‌రోడ్డు, రాజమండ్రి.

మాజ్దా దీపములు (ఇండియా తయారీ)
ఎక్కువకాలము ప్రకాశవంతముగా వెలుగును



బి టి హెచ్ పారంపరకు చెందిన దీపములు
అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లి.,
కలకత్తా, బొంబాయి, క్రొత్త ఢిల్లీ, మద్రాసు
బెంగుళూరు కోయంబత్తూరు నాగ్‌పూర్
AIX-126

ఈస్టరన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
మేనేజింగు ఏజెంట్లు:
ది సెంధియా స్టీం నావిగేషన్ కం॥ లి॥
మద్రాసు-నాగపట్టణం-మలయా
S. S. "జలగోపాల్"
మద్రాస్ నుండి 19-7-54 నాగపట్టణం నుండి 20-7-1954 బయలుదేరును.



క్లాస్ వసతి పూర్తిగా బుకింగ్ అయినది బర్తులులేని ప్యాసేజి టిక్కెట్లు సహాసరి కంపెనీ ఏజంట్లనుండి పొందవచ్చును.
బర్తులులేని ప్రయాణీకులకు ఈ స్టీమరులో పరిమితమైన సంఖ్యలో బంకులు అమర్చబడినవి. చార్జీల వివరాలు వగైరా ఏజంట్లనుండి తెలిసికొనవచ్చును.
పెనాంగు, పోర్టు స్వెటెన్‌హాం, సింగపూరులకు సరుకులు అంగీకరింపబడును.
మిగిలిన వివరములకు.
ఏజంట్లు:
కె పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ,
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1
టెలిఫోన్ నెం. 4972/3.
Telegrams: "EASTSHIPCO"
పంతగ శాలై, నాగపట్టణం.
టెలిఫోన్: నెం. 72.
Telegrams: "EASTSHIPCO"

సిటీ టెక్నికల్ కాలేజీ
23/127 ఏలూరు రోడ్డు — విజయవాడ—2.
ఈ సంవత్సరము 25-6-54 నుండి తిరిగి ప్రారంభము.
ఓవర్సీర్ (డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు): 10 మాసములు. ఎస్. ఎస్. ఎల్. సి గాని మెట్రిక్ గాని చదివితప్పినను చదువ నర్హులు. మా కాలేజీనుండి క్రిందటి మూడు సంవత్సరములలో చదివినవారు సుమారు 90% ఉద్యోగములలో ఉన్నారు.
ఎ. ఎమ్. ఐ. ఇ. కోర్సు 3 సం॥లు: వస్తు గ్రూపు ఎమ్. పి. సి. తో యింటరు ప్యాసయినవారు చదువ నర్హులు. ప్యాసయినవారు బి. ఇ., లేక బి. ఎస్‌సి. ప్యాసయినవారితో ఉద్యోగములకు సమానార్హులు ప్రాస్పెక్టసుకు అడ్మిషన్ ఫారంకు ఒక రూపాయి ఎం. ఒ. ద్వారా పంపవలెను.
ప్రిన్సిపాలు.



సునాయాసముగా ఉతుకుటకు
నిరాలా సబ్బునే వాడండి
ఇందు క్రొవ్వు పదార్థము లేదు
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు
టెరిటోరీ డిస్ట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
విజయవాడ-2
ఆంధ్ర స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచి ఒకటి మద్రాసు, 11/12, సెకండ్‌లైన్ బీచిలో స్థాపింపబడి పని చేస్తున్నది
అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును. ఫిక్సెడ్ డిపాజిట్లమీద ఆకర్షణీయమైన రేట్లు ఇవ్వబడును. హెడ్డాఫీసుకు గాని, మద్రాసు బ్రాంచి ఏజంటుకు గాని వ్రాసి రేట్లు తెలిసికొనవచ్చును.
టి ఎస్. కృష్ణారావు, కార్యదర్శి.
బి. వెంకటరత్నం. అధ్యక్షులు.

NAS 152



ఒక్క నిమిషం అనుకోండి..
.... ప్రమాదవశాత్తు — కావాలంటే, దైవికమే అనండి —
మీ బుల్లి కూతురు ప్రపంచంలో ఏకాకి అయిందనుకోండి ....
ఆమె ఏ ప్రణానస్థలో నైనా చేరి వృద్ధికి రావలెనని మీరుకోరుకుంటారా లేక మీ యే బంధువుల రక్షణలోనైనా వుండాలని యిష్టమా?
లేదా అంతకంటె మీ స్వంతయింట్లోనేవుంటూ ఆమె మీరనుకొన్న మాదిరి పెరిగి పెద్దకావలెనని వుంటుందా?
మీకు రెండవపద్ధతి కావాలంటే యిప్పుడే ఏర్పాటు చేయాలి. బాంబే మ్యూచువల్ ఏజంటును కలుసుకోండి. ఏవిధంగా చేయవలెనో చూపించగలడు.
బాంబే మ్యూచువల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
(స్థాపితము 1871)
బాంబే మ్యూచువల్ బిల్డింగ్, దాదాభాయ్ నవరోజి రోడ్డు, బొంబాయి-1.



EVERY POLICYHOLDER A SHAREHOLDER
ప్రతి పాలిసీ హోల్డర్ ఒక షేర్ హోల్డరు
సరళమైన షరతులమీద ఏజంట్లు కావాలి.
చీఫ్ ఏజంట్లు: ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, బాంబే మ్యూచువల్ బిల్డింగ్ అనెక్సు, 322-23, లింగిచెట్టివీధి, మద్రాసు-1

బెంగుళూరునుంచి తిరుపతికి ఎక్స్‌ప్రెస్ బస్సులు

నడపడానికి మైసూరు ప్రభుత్వం ఆలోచన

తిరుపతి, జూన్ 24— మైసూరు రాష్ట్ర ప్రభుత్వ పోలీసుశాఖామంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్ప నేడిక్కడికి వచ్చిన సందర్భంలో ఆయనకు తిరుపతి పౌరులు ఘనస్వాగత మిచ్చారు. ఆయనకు స్వాగత మిచ్చిన ప్రముఖులలో చంద్రగిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ సింహాద్రిరావుగారు, శ్రీ వి. ఆర్. నాయుడు (యం. యల్. ఏ, బెంగుళూరు)గారు శ్రీ బి. నారాయణరావు (పేష్కార్, మైసూరు ఛారిటీస్, తిరుపతి) గారు మున్నగువారున్నారు.

శ్రీ సిద్ధవీరప్ప పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ ఇలా తెలియజేశారు:—

"మైసూరు రాష్ట్రంనుంచి తిరుపతికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం బెంగుళూరు నుంచి తిరుపతికి రెండు ఎక్స్‌ప్రెస్ బస్సులను నడపడానికి మైసూరు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విషయమై మైసూరు ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నది."

తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ శ్రీ సి. అన్నారావుగారు మంత్రిని కలుసుకున్నారు. దేవస్థానంవారు యిక్కడి నుంచి బెంగుళూరుకు బస్సులను నడపాలని ఆలోచిస్తున్నారని శ్రీ అన్నారావుగారు మైసూరు మంత్రికి తెలియజేశారు, మైసూరు ప్రభుత్వం రెండు బస్సులను, తిరుపతి దేవస్థానంవారు రెండు బస్సులను నడపవచ్చునని సూచించారు, ఆంధ్ర ప్రభుత్వం రవాణాశాఖామాత్యులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ వారాంతానికి బెంగుళూరులో వుంటారు కనుక ఆయనను కలుసుకొని మాట్లాడి, ఈ విషయమై తుదినిర్ణయం చెయ్యవచ్చునని సూచించారు.

తిరుపతిలోని మైసూరు ప్రభుత్వ ఛారిటీస్ పేష్కార్ శ్రీ బి. నారాయణరావుగారిచే తిరుమలలో నిర్వహింపబడుతున్న వివిధ ధర్మ సంస్థలను గురించి చెప్పారు.

మంత్రి నేటిసాయంకాలం శ్రీ అన్నారావు శ్రీ వి ఆర్. నాయుడు (యం యల్. ఏ) గార్లు మున్నగువారితో కలసి తిరుమలకు వెళ్ళారు.

తిరుపతి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకి డైరెక్టర్ శ్రీ టి. యన్. గోవిందస్వామి చెట్టిగారు మంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్పగారి గౌరవార్థం విందుచేశారు. ఈ సందర్భంలో మంత్రి ముచ్చటిస్తూ, "మైసూరు ఆంధ్రకు మంచి పొరుగు" అన్నారు.

శ్రీ అన్నారావుగారు మాట్లాడుతూ, తిరుపతి యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం కోసం దేవస్థానంవారు తీసుకుంటున్న చర్యలు తెలియజేశారు,

శ్రీ వి. ఆర్. నాయుడుగారు వందనసమర్పణ చేశారు.

రైతులకు ఎరువుల కింద ఎకరాకు 35 రూపాయల అప్పు: 128 లక్షలు పంచిపెట్టడానికి ఆంధ్ర ప్రభుత్వం ఉత్తరువు

కర్నూలు, జూన్ 26—

1954-55 లో రసాయనిక ఎరువులు కొనడానికి రైతులకు అప్పుల రూపంలో 128 లక్షల రూపాయలను ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కొక్క రైతుకు 500 రూ. మించిన మొత్తాన్ని ఇవ్వరాదని, ఎకరాకు 35 రూ. చొప్పున ఇవ్వవచ్చునని నిర్ణయించారు కూడా.

జిల్లాలవారీగా కేటాయించిన మొత్తాల వివరాలు ఇవి:—

విశాఖపట్నం 8 లక్షలు: శ్రీకాకుళం 8 లక్షలు తూర్పు గోదావరి 20 లక్షలు పశ్చిమ గోదావరి 20 లక్షలు. కృష్ణా 20 లక్షలు గుంటూరు 20 లక్షలు నెల్లూరు 20 లక్షలు కడప 3 లక్షలు చిత్తూరు 3 లక్షలు. కర్నూలు 3 లక్షలు అనంతపురం 3 లక్షలు.

ఈ ఏడాది కూడా విరివిగా ఎరువుల వాడకము ప్రణాళికను అన్ని జిల్లాలలోను అమలు జరపాలని కూడా ప్రభుత్వం ఉత్తరువుకు జారీ చేసింది. ఈ ప్రణాళిక తూర్పు గోదావరి. పశ్చిమ గోదావరి. కృష్ణా. గుంటూరుజిల్లాలలో 1954 మే ఒకటవ తేదీనుంచి ప్రారంభమైనది. అక్టోబరు 31 వరకు అమలు జరుగుతుంది. మిగిలినజిల్లాలలో జూన్ 1 వ తేదీనుంచి నవంబరు 30 వ తేదీ వరకు అమలు జరుపుతారు.

మాగాణి పంటలు

1954 మే నెలాఖరుకు ఆఖరగు 15 రోజులలోను విశాఖపట్నం, అనంతపురం, కృష్ణా జిల్లాలలో రెండవపంట కోతలు విరివిగా జరుగుతున్నవని, విశాఖపట్నం, అనంతపురం జిల్లాలలో రాలుబడి బాగావుందని, కృష్ణా జిల్లాలో రాలుబడి మామూలుగా వుందని ఆంధ్రప్రభుత్వం సమాచారశాఖ డైరెక్టరు నేడొక ప్రకటన చేశారు.

చిత్తూరు, కడపజిల్లాలలో మాగాణి పంట తక్కువైనప్పటికి చిత్తూరుజిల్లాలో బాగాను, కడపజిల్లాలో మామూలుగాను రాలుబడికలదని కూడా వివరించారు. చిత్తూరు జిల్లాలో జొన్న పంటతక్కువగావున్నా రాలుబడి బాగావుంది. శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలలో రాగిపంట తక్కువ అయినప్పటికీ రాలుబడి శ్రీకాకుళంలో మామూలుగాను, చిత్తూరుజిల్లాలో హెచ్చుగాను కలదని వివరించారు.

మంత్రి శ్రీ సంజీవరెడ్డి

ముఖ్య... తేదీన కర్నూలునుంచి బయలుదేరి అనంతపురంమీదుగా బెంగుళూరు వెడుతారు అక్కడ మంత్రి శ్రీ నందాతో తుంగభద్ర బోర్డు వ్యవహారాలపై సంప్రతింపులు జరిపి తిరిగి అనంతపురం మీదుగా జులై 1 వ తేదీకి కర్నూలు చేరతారు,

ఝాన్సీరాణి వీరగాథ

చలనచిత్రం చూడాలని చౌ ఎన్-లై ఉత్కంఠ

న్యూఢిల్లీ, జూన్ 26—ప్రసిద్ధ చలనచిత్ర నిర్మాత మిస్టర్ సొహరాబ్ మోడీ నిర్మించిన టెక్నికలర్ చిత్రం "ఝాన్సీ-కి-రాణీ"ని చూడాలని అభికాంక్షను చైనా ప్రధాని మిస్టర్ చౌ ఎన్-లై వ్యక్త పరచారు. 1857 లో బ్రిటిష్‌వారిపై తిరుగుబాటు సాగించిన ఝాన్సీ రాణి వీరగాథ దీనిలో చిత్రించబడింది.

జెనీవానుంచి న్యూఢిల్లీకి బయలుదేరే ముందే ఆయన ఈ కోర్కె తెలియజేశాడట

ఇండియా ప్రభుత్వం ఈ చిత్ర ప్రదర్శనానికి ప్రత్యేకపు ఏర్పాట్లు చేసింది.

టైప్-రైటర్ పరిశ్రమాభివృద్ధి

ఇండియా ప్రభుత్వం సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 25—టైప్-రైటర్ పరిశ్రమ ఇండియాలో త్వరగా స్థాపించబడడానికి తోడ్పడే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఈ దిగువ నిర్ణయాలను తీసుకొంది:

(1) టైప్‌రైటర్లను ఉత్పత్తిచేయడంలో ఆసక్తిగల అన్ని కంపెనీలవారు ఇండియా ప్రభుత్వానికి లోగడ తమ కార్యక్రమాలను సమర్పించకపోయినా ఇప్పుడు 1954 ఆగస్టు ఆఖరులోగా తమ కార్యక్రమాలను ఇండియా వాణిజ్య, పరిశ్రమల శాఖకు సమర్పించాలి.

(2) కంపెనీలవారు సమర్పించిన పథకాలను పరిశీలించిన పిదప ఎంత త్వరితంగా అభివృద్ధిని సాధించవచ్చో ఇండియాప్రభుత్వం నిర్ణయిస్తుంది.

(3) ఏ కంపెనీల కార్యక్రమాలు ఆమోదించబడుతాయో ఆ కంపెనీలకే టైప్‌రైటర్లను కొనుగోలుచేసే అధికారం ఇవ్వబడుతుంది. వాటి ధరలు సక్రమంగా వుండేనే అవి వర్తిస్తుంది

సంతాన నిరోధం

ఇండియా సమస్యపై మేరీ స్టైలర్ వివరణ

న్యూయార్క్, జూన్ 24—ఇండియాలో సంతాన నిరోధానికి ఋతుధర్మాల పాటింపు ఉత్తమ మార్గంగా పాటించ వీలులేదని మిసెస్ మేరీ స్టైలర్ నేడు ఇక్కడ ప్రకటించింది.

మొన్నటివరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారుగా పనిచేసిన ఈమె ఇండియాలో సంతాన నిరోధానికి అమలు పరచదగు చిన్న రెండేండ్లు పరిశీలన జరిపి ఇటీవలనే ఇక్కడకు తిరిగి వచ్చింది. ఆ సంవత్సరం పాటు పరిశీలనలు కొనసాగించవలసి వున్నదట.

తాను ఇండియాలో పరిశీలనలు జరిపిన ప్రాంతాలలో నూటికి 75 మంది ఏదో ఒక సంతాన నిరోధమార్గం అవలంబించాలనే కుతూహలం చూపినారని ఆమె వెల్లడించింది. పరిశీలనలపై తుది నిర్ణయాలు ఇవ్వ వీలులేదని [illegible]

ఇండియాలోని పల్లె ప్రాంతాలలో సంతాన నిరోధం గురించి విశేష ప్రచారం చెయ్యవలెనని, సంతాన నిరోధానికి అతి సులభమైన మార్గం అనుసరించాలని ఆమె పేర్కొన్నది.

విమానంలో దొంగలు

బాసీన్‌వద్ద బలవంతంగా నేలకు దింపించి కరెన్సీ పెట్టెలను అపహరించిన వైనం

రంగూన్, జూన్ 25—రంగూన్‌నుంచి నేడు అక్యాబ్‌కు వెడుతున్న ఒక 'యూనియన్ ఆఫ్ బర్మా' డకోటా విమానాన్ని, దానిలో ప్రయాణం చేస్తున్న ముగ్గురు వ్యక్తులు రివాల్వర్లు చూపి, వైమానికుని బెదిరించి, బాసీన్ సమీపంలో సముద్రతీరంలో బలవంతంగా దింపించి 2,25,000 స్టర్లింగ్ పౌనుల విలువగల కరెన్సీనోట్లు పెట్టెలను ఎత్తుకొని పారిపోయారు.

ఈ కరెన్సీనోట్లు ప్రభుత్వపు ట్రెజరీలకు పంపబడుతున్నవి ఈ ముగ్గురు వ్యక్తులు మామూలు ప్రయాణీకుల వలె విమానంలో రంగూన్‌లో ఎక్కారు, విమానం రంగూన్‌కు పశ్చిమంగా సుమారు 100 మైళ్ళదూరంలో ఐరావతినది ముఖద్వారంలోవున్న బాసీన్ నగరాన్ని సమీపించగానే వారు రివాల్వర్లను చూపి, విమానాన్ని నడుపుతున్న బ్రిటిష్ వైమానికుని బెదిరించి,దానిని సముద్రతీరంలో బలవంతంగా దింపించి 14 కరెన్సీనోట్లపెట్టెలను తీసుకొని పారిపోయారు. విమానంలో వున్న నలుగురు వైమానికులనుగాని, తక్కిన 11 మంది ప్రయాణీకులను గాని వారు ఏమీ హాని చేయ లేదు,

ఈ ముగ్గురు పారిపోయిన వెంటనే వైమానికుడు ఈ సంఘటనను వైర్లెస్ ద్వారా రంగూన్‌కు తెలియపరచి విమానాన్ని అక్కడనుంచి సురక్షితంగా అక్యాబ్‌కు చేర్చాడు. అక్యాబ్ బాసీన్‌కు ఉత్తరంగా 275 మైళ్ళలో వున్నది. రంగూన్‌లో ప్రభుత్వం దొంగలను పట్టి బంధించవలసిందిగా బాసీన్ జిల్లాలోని పోలీసు, సైనిక కార్యాలయాలను ఆదేశించింది.

'గోవా ప్రజలపై నిర్బంధ విధానం సాగుతూవుంటే ఇక చూస్తూ వూరుకోలేము'

—లిస్బన్‌కు ఢిల్లీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 26—

గోవాలో పోర్చుగీసు అధికారులు ఇంతవరకు సాగిస్తున్న దమన నీతిని ఇకముందు కూడా సాగించదలిస్తే తాను చూస్తూ ఊరుకోజాలనని ఇండియా ప్రభుత్వం పోర్చుగల్‌కు స్పష్టం చేసింది.

ఈ నెల 18 వ తేదీని గోవాలో భారత జాతీయ పతాకను ఎగురవేసిన కారణంగా గోవా పౌరులను పోర్చుగీసు అధికారులు అరెస్టు చేసినందుకు ఇండియా ప్రభుత్వం పోర్చుగీసు ప్రభుత్వానికి నిరసన తెల్పింది. ఈ నిరసన లేఖ ఇక్కడి పోర్చుగీసు రాయబారికి అందజేయబడింది.

దేశంలో కలిగిన చరిత్రాత్మకమైన మార్పులను గుర్తించకుండా, తదనుగుణమైన వాస్తవ దృక్పథాన్ని ప్రదర్శించకుండా పోర్చుగీసు అధికారులు తమ పాత ధోరణినే పట్టుకొని వ్రేలాడేటట్టయితే, అందువల్ల కలిగే దుష్ఫలితాలకు వారే బాధ్యత వహించవలసి వుంటుందని ఆ లేఖలో ఇండియా ప్రభుత్వం స్పష్టం చేసింది.

గోవాలో జాతీయ భావాలను. ఇండియాలో చేరడం మంచిదనే అభిప్రాయాలు కలిగివున్న ప్రజలను పోర్చుగీసు ప్రభుత్వం క్రూరహింసలకు, కఠిన శిక్షలకు గురి చేస్తున్నదని, ఈ నిర్బంధ విధానంపట్ల ఇండియా ప్రభుత్వం పదేపదే నిరసనను తెలియజేస్తున్నప్పటికీ పోర్చుగీసు అధికారులు లక్ష్యపెట్టకుండా వున్నారని అందు పేర్కొనబడింది.

గోవాలో పౌర స్వాతంత్ర్యం లేకుండా చెయ్యబడిందని, ప్రజలకు వాక్ స్వాతంత్ర్యం, ప్రకటనా స్వాతంత్ర్యం నిరాకరించబడ్డాయని, సభలు జరుపుకోడానికి వీలులేదని, జాతీయ భావాలు వ్యక్తపరిచేవారిపై క్రూర హింసాకాండ ప్రయోగించబడుతున్నదని చెపుతూ, అయినప్పటికీ ధైర్యంగల గోవా ప్రజలు తమ వాంఛను ప్రకటిస్తూనే వున్నారని ఆ లేఖలో పేర్కొనబడింది ప్రజలు తమను ద్వేషించడం లేదని పోర్చుగీసు అధికారులు చెప్పడంలో ఎంత నిజంవుందో, అక్కడ ప్రజలను, ప్రజాభిప్రాయాన్ని అణచివేయడంకోసం ఆ స్థావరాలను ఆఫ్రికన్, పోర్చుగీసు సైన్యాలతో నింపడం వల్లనే స్పష్టమవుతున్నదని అందు పేర్కొనబడింది.

ఇండియాతో చేరిపోతామని ధైర్యంగా చెప్పినందుకే ప్రజలను హింసించడం, నిర్బంధించడం పోర్చుగీసు అధికారులు ఆపాలని, ప్రజల వాంఛలను గురించి అందుకు అనుగుణమైన చర్యలకు ఇకనైనా పోర్చుగీసు ప్రభుత్వం పూనుకోవాలని ఆ లేఖలో ఇండియా ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఈ నెల 18 వ తేదీని గోవా విమోచన దినోత్సవ సందర్భంలో గోవాలో 60 మంది అరెస్టు చెయ్యబడ్డట్టు తెలుస్తున్నది.

జపాన్ జాలరులకు నష్టపరిహారం

అమెరికా తరఫున జాపనీస్ ప్రభుత్వం ఇస్తుందట

టోకియో, జనవరి 25— బికినీ దీవులలో అమెరికా జరిపిన హైడ్రోజన్ బాంబు పాటవ పరీక్షలవల్ల నష్టపడిన "ఫ్యుకురుమారు" నౌక యజమానికి, "మృత్యుధూళి" పాతపడిన ఆ నౌకలోని 23 మందికి 50 లక్షల యెన్నులు (5,000 పౌనులు) పరిహారంగా యివ్వబడుతుందని ఫిషరీస్‌బోర్డు నేడు యిక్కడ ప్రకటించింది.

అమెరికా ప్రభుత్వం తరఫున జాపనీస్ ప్రభుత్వం నష్టపరిహారమిస్తుందని బోర్డు ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

హైడ్రోజన్ బాంబు ప్రయోగంవల్ల నష్టపడిన మరి 16 చేపల నౌకల అధిపతులకు, నావికులకు ఈ మాసాంతంలోగా పరిహారం చెల్లించబడుతుందని కూడా ఆయన అన్నారు.

మరికొన్ని నౌకలకు స్థానిక ప్రభుత్వాల నుంచి దరఖాస్తులు రాగానే 120 లక్షల యెన్నులు (12,000 పౌనులు)పరిహార మివ్వబడుతుందట.

బెంగాల్ ఖైదీలకు నిర్బంధంగా వయోజన విద్య

కలకత్తా, జూన్ 24—పశ్చిమ బెంగాల్‌లో మూడు మాసాలకుపైగా శిక్షలు విధించబడి, జైళ్ళలో వున్న ఖైదీలందరు ఈ ఏడాదినుంచి బడులకు హాజరు కావలసివుంది. 14 జిల్లా జెయిళ్ళకు, 4 సెంట్రల్ జెయిళ్ళకు ఇది వర్తిస్తుంది. 50 సంవత్సరాలు లోపు గల ఖైదీలే చదువుకొనవలసివుంది.

[illegible] విద్య నిర్బంధంగా నేర్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది ఇందుకోసం పంతుళ్ళు నియమింపబడుతున్నారు.

50 ఏళ్ళకు పైబడి మూడు మాసాలకంటె తక్కువగా శిక్షలు విధింపబడివున్న ఖైదీలు నిర్బంధంగా చదువుకొనాలనే నిబంధన లేదు.

అన్ని నొప్పులకు, బాధలకు

తలనొప్పులు మీకణతలలో మేకులు దిగగొట్టినట్లుగాని లేక బిగుతుగా బంధించినట్లుగాని బాధపెట్టుచున్నప్పుడు, ఆ బాధను లిటిల్స్ ఓరియంటల్ బామ్‌తో ఉపశమింప జేసుకొనుడు,

రొమ్ముపడిశములు రొమ్ము మీద లిటిల్స్ ఓరియంటల్ బామ్‌రాచుకుని తరువాత ఉన్ని లేక ఫ్లానల్ చొక్కాను ధరించి మీ రొమ్మును పడిశమునుండి కాపాడుకొనుడు.

కీళ్ల వాతము క్రిముల సంబంధమైన విషములు రక్తములో చేరుటవలన దేహారోగ్యముచెడుట. లిటిల్స్ ఓరియంటల్ బామ్‌తో మర్దనచేసినయడల కీళ్ల బిగుసుకొనుట, కీళ్లలోనొప్పి చాలావరకుతగ్గిపోవును.

గొంతునొప్పి మొదట గోరువెచ్చని ఉప్పునీరు పుక్కిలించి, గొంతుమీద లిటిల్స్ ఓరియంటల్ బామ్ రాచి ఆ పిమ్మట ఉన్నిరుమాలు కప్పుడు.

వాతశూల మామూలుగా శిరసులో ఒక నాడి వెంటకలుగు తీవ్రమైన శూలనొప్పి లిటిల్స్ ఓరియంటల్ బామ్ రాచి తరువాత వేడికాపువేసినయడల నొప్పితగ్గిపోవును.

బెణుకులు బెణికిన కీలుపై లిటిల్స్ ఓరియంటల్ బామ్ నెమ్మదిగా దట్టిగట్టిగా కట్టువేయవలెను.

నడుమునొప్పులు వెన్నుక్రింది భాగమున కండరములను సడలించుటకును, నొప్పిని తొలగించుటకును లిటిల్స్ ఓరియంటల్ బామ్ బాగుగా మర్దన చేయవలెను.

లిటిల్స్ ఓరియంటల్ బామ్

తాకినంతనే ఉపశమనము

తయారు చేయువారు: లిటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికల్స్, మద్రాసు బొంబాయి ఢిల్లీ.

Squarewords — for sensible Clues and Solutions

Compare Squarewords with other competitions — and enter for the best!

రైతు లక్ష్యం అధికాహారోత్పత్తి

వచ్చే కొద్ది సంవత్సరాలలోను, డెబ్బయి లక్షలటన్నుల ఆహార ధాన్యం, అదనంగా పండించడంలో సహాయపడడం, ఇతని ఆశయం, ఇది చాలసులభ సాధ్యమని ఎవరూ ఊహాగానం చేయడంలేదు, ఇతని విజయం మీద మరి ఇతని పిల్లల ఆరోగ్యం ఇతనివంటి వేలాదిరైతుల విజయం మీద దేశభవిష్యత్తు ఆధారపడివుంది. ఈ సమస్య గంభీరత ఇతనికి బహుశ పూర్తిగాఅర్థముకాకపోవచ్చు. ఇతను నడిపే ట్రాక్టరు వెనుక, ఈ ట్రాక్టరు చలనానికి సహాయపడే ఒక బ్రహ్మాండమైనసంస్థ వుందనికూడా ఇతనికి తెలియక పోవచ్చు. భారతదేశంలో మారుమూలగ్రామాలకు సహితం ట్రాక్టరుకు అవసరమయ్యే కందెన నూనెలు, చమురూ సరఫరాచేయడంద్వారా, ఈ ప్రధానబాధ్యతను నిర్వహించడంలో, ఈ రైతుకు, మేము సహాయపడుతున్నాము.

లక్షలకొలది ప్రజలు సంతుష్టిగా జీవించడానికి ఈ రైతు సాగిస్తున్న కృషికి మేము చేయూతనిస్తున్నాము. బర్మా-షెల్ ఈ దేశములో ఈ క్రొత్త పెట్రోలియమ్ కెమికల్ ఇన్‌సెక్టిసైడ్సు (అనగాపురుగులను చంపు రసాయనము) ను అమ్ముచున్నారు. దీని మూలముగా రైతుకుతన పంట, పురుగుల దాడినుండి కాపాడుటకు కూడ ఎక్కువగా సహాయపడుచున్నారు.

పంటల రక్షణకై

పెట్రోలియమ్ నుండి ఆల్‌డ్రిన్, డీల్‌డ్రిన్, ఎన్‌డ్రిన్ అనుపురుగుల నాశనకారులను షెల్ వారు తయారుచేయుచున్నారు. ఇవి క్రొత్తగా కనిపెట్టబడినప్పటికి బాగుగా పనిచేయుచున్నవి ఇవి అనేక నాశనకారులగు పురుగులమీద పరీక్షింపబడుచున్నవి. భయంకరమైన లోకస్టు పురుగు మీద ఆల్‌డ్రిన్ ఇదివరకే ఉపయోగములో నున్నది.

బర్మా-షెల్... భారత జీవితంలో ముఖ్య భాగమై యున్నది

BSY-731 TEL.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, CLUBHOUSE, Mount Road, Madras.